అర్వీనగర్ ప్రాంతీయ కాఫీ పరిశోధనాక్షేత్రంలో మిసెస్ ఇండియా అవార్డు గ్రహీత సుష్మ తదితరులు

జీవ వైవిధ్య పరిరక్షణ అందరి బాధ్యత

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: ఎటుచూసినా పచ్చదనంతో నిండిన అడవులు.. అనేకరకాల పక్షులు, వన్యప్రాణులు, గిరిజనుల జీవనోపాధికి ఆధారమైన కాఫీ, మిరియాలు, రాజ్మా వంటి భిన్నమైన పంటలు.. ఇలా అల్లూరి జిల్లా పూర్తిగా జీవవైవిధ్యంతో నిండి ఉందని మిసెస్ ఇండియా అవార్డు గ్రహీత, తెలంగాణ రాష్ట్ర బయోడైవర్సిటీ బ్రాండ్ అంబాసిడర్ ముప్పిడి సుష్మ అన్నారు. తన స్నేహితులతో కలసి శనివారం గూడెంకొత్తవీధి మండలంలో పర్యటించారు. ఆర్వీ నగర్‌లోని ప్రాంతీయ కాఫీ పరిశోధనాస్థానంతో పాటు క్షేత్రాల్లో సాగవుతున్న కాఫీ, మిరియాలు, జాఫ్రా పంటలను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ.. జీవవైవిధ్య పరిరక్షణను చిన్నతనం నుంచే పిల్లలకు నేర్పాల్సిన అవసరం ఉందన్నారు. పాలిథిన్, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని సూచించారు. మన్యంలో పర్యావరణానికి హాని లేకుండా పర్యాటకాభివృద్ధికి అనేక అవకాశాలున్నాయని పేర్కొన్నారు. మన్యంలో కాఫీ, మిరియాల సాగు తీసుకువచ్చిన సమూల మార్పులను ప్రాంతీయ కాఫీ పరిశోధనా స్థానం అధిపతి, శాస్త్రవేత్త డి.సునీల్‌బాబు వివరించారు. ఆర్వీ నగర్ కాఫీబోర్డు ఫారం మేనేజరు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

తప్పుల తూనికలు.. తక్కువ కొలతలు

పరిశీలన

ఈనాడు డిజిటల్, పాడేరు - చింతపల్లి, డుంబ్రిగుడ, హుకుంపేట, ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

మన్యంలో ప్రధాన మార్కెట్లుగా పేరొందిన వారపు సంతల్లో కాటాల్లో తీవ్ర వ్యత్యాసం కనిపిస్తోంది. తూనికలు, కొలతల శాఖ నిర్ధారించిన సీల్డ్ కాటాలు వాడటం లేదు. మార్పుచేర్పులు చేయించిన డిజిటల్ కాటాలతో రైతులను దోచుకుంటున్నారు. మన్యంలోని అరకు, హుకుంపేట, గుత్తులపుట్టు, పెదబయలు, ముంచంగిపుట్టు, చింతపల్లి, కాశీపట్నం తదితర వారపు సంతలకు రైతులు పండించిన పంటలతోపాటు అటవీ ఉత్పత్తులు తీసుకొస్తుంటారు. మైదాన ప్రాంతాల నుంచి వచ్చిన వ్యాపారులు, దళారులు వీటిని కొనుగోలు చేస్తారు. వారపు సంతల్లో గతంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధర్మకాటాలు ప్రస్తుతం ఎక్కడా కనిపించడం లేదు. దీంతో దళారులు, వ్యాపారుల ఇష్టారాజ్యంగా మారింది. కాటాలను తారుమారు చేసి ఫలసాయం దోచేస్తున్నారు.

హుకుంపేట వారపు సంతలో తనిఖీలు చేస్తున్న తూనికలు, కొలతల, శాఖ అధికారులు

కాఫీ, మిరియాలు, అల్లం, పసుపు, రాజ్మా, రాగులు ఇలా వ్యవసాయ, ఉద్యాన, సుగంధ ఉత్పత్తులను గిరిజనులు పండిస్తుంటారు. సంతల్లో వీటి కొనుగోళ్లకు పూర్వకాలం నుంచి ఉన్న స్ప్రింగ్ కాటాలు ఇప్పటికీ వినియోగిస్తున్నారు. చాలాచోట్ల చరవాణిని పోలి ఉండి అరచేతిలో ఇమిడే అతిచిన్న డిజిటల్ కాటాలు వినియోగిస్తున్నారు. వీటితో 25 కేజీల నుంచి 200 కేజీల వరకూ బరువును తూచే అవకాశం ఉంది. వాటిలో చాలావరకు తూనికలు, కొలతల శాఖ సీల్‌వేసినవి కావు. వీటిలో ముందే మార్పులు చేయడం వల్ల 100 కేజీల బస్తా బరువును కాటాపై తూస్తే ముందుగా చేసిన మార్పుల వల్ల ఐదు కేజీల వరకూ తక్కువగా చూపిస్తుంది.

వారపు సంతల్లో గిరిరైతుల జేబులకు చిల్లు

మొక్కుబడి తనిఖీలు: మన్యంలో తూకాల్లో మోసాలు జరుగుతున్నా తూనికలు, కొలతల శాఖ అధికారులు మొక్కుబడి తనిఖీలు నిర్వహించి మమ అనిపిస్తున్నారు. కేజీ కాఫీ గింజల ధర ప్రస్తుతం మార్కెట్‌లో రూ. 230 ఉంది. వంద కేజీల బస్తా విలువ రూ. 23 వేలు ఉంటుంది. బస్తా తూకంలో మోసం ద్వారా ఐదు కేజీలు తక్కువగా లెక్కిస్తారు. తరుగు పేరుతో మరో కేజీ తగ్గిస్తారు. ఇలా ఆరు కేజీలు తగ్గుతుంది. దీని విలువ రూ. 1,380. ఒక్కో రైతు నుంచి సగటున పదినుంచి 20 బస్తాల వరకూ కొంటారు. ఇలా బస్తాకు కనీసం రూ. వెయ్యి నుంచి రూ. 1400 వరకూ మోసం ద్వారా వ్యాపారులు సంపాదిస్తారు.

✦ హుకుంపేటలో శనివారం జరిగిన సంతలో కాటాలో మోసాలు, అధిక ధరలకు విక్రయాలపై ఒక్కరోజే 12 కేసులు నమోదు చేశారు. పిప్పళ్లు, పసుపు, మిరియాలు విక్రయించే కాటాల వద్ద తూనికల్లో మోసాలు గుర్తించారు.

● వారపు సంతల్లో తూకాల్లో వ్యాపారులు అవకతవకలకు పాల్పడుతూ గిరిజనులు మోసగిస్తే సహించేది లేదని కొలతలు, తూనికలశాఖ విశాఖ సిటీ అసిస్టెంట్ కంట్రోలర్ పి.డి.వి.అప్పలరాజు పేర్కొన్నారు. తూనికల్లో తేడాలతో పాటు అధిక ధరలకు సామగ్రి విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ప్రభుత్వ కాటాలు కనుమరుగు..

వారపు సంతలో రైతులు విక్రయానికి తీసుకువచ్చిన ఉత్పత్తులను తూకం వేసి బరువును చూసుకునేందుకు గతంలో వెలుగు, గిరిజన సహకార సంస్థ ద్వారా ధర్మకాటాలను ఏర్పాటు చేశారు. ఇక్కడ రైతు ముందుగా ఉచితంగా బరువు తూచుకునే అవకాశం ఉండేది. దీంతో దళారుల మాయాజాలం సాధ్యమయ్యేది కాదు. కొన్నేళ్లుగా ఆ కాటాలు కనిపించడం లేదు. ఫలితంగా వ్యాపారి చెప్పిన బరువుకు విక్రయించక తప్పడం లేదు. మార్కెట్‌లో ధరలు తెలిసే విధంగా బోర్డులు ఏర్పాటు చేసి, ధర్మకాటా ఏర్పాటు చేస్తే, రైతులు మోసాల నుంచి బయటపడతారని గిరిజన సంఘాల ప్రతినిధులు చెబుతున్నారు.

పరిశుభ్ర గ్రామాలే లక్ష్యం

పాడేరు, న్యూస్‌టుడే: ప్రకృతి అందాలకు నిలయమైన జిల్లాలోని గ్రామాలను ప్లాస్టిక్‌కు దూరంగా ఉంచడమే ధ్యేయంగా పనిచేయాలని కలెక్టర్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పాడేరు మండలం తుంపాడ గ్రామంలోని జి.పి.ఎస్. పాఠశాల, గ్రామ పరిసర ప్రాంతాల్లో శనివారం నిర్వహించిన స్వచ్ఛ భారత్‌లో ముఖ్య అతిథిగా కలెక్టర్, సహాయ కలెక్టర్ సాహిత్, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో ప్లాస్టిక్ వాడకానికి దూరంగా ఉంటామంటూ ప్రతి ఒక్కరితో ప్రతిజ్ఞ చేయించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి మాట్లాడుతూ.. అభివృద్ధి చెందే దేశలతో పోటీపడాలంటే ముందుగా గ్రామాలు స్వచ్ఛంగా ఉండాలన్నారు. పాలిథిన్ సంచులు విక్రయిస్తే జరిమానా విధించాలని పేర్కొన్నారు. తుంపాడ గ్రామంలో తడిపొడి చెత్త సేకరించే ఆటో, రిక్షాలను కలెక్టర్ ప్రారంభించారు. గ్రామంలో మొక్కలు నాటారు. సర్పంచి సూర్యకాంతం, మాజీ ఎంపీపీ విజయరాణి, జిల్లా పంచాయతీ అధికారి కేపీ చంద్రశేఖర్, డీఎల్‌పీఓ పి.ఎస్.కుమార్, డీఎల్‌డీఓ జయశంకర్, ఐసీడీఎస్ సీడీపీఓ శారద పాల్గొన్నారు.

తుంపాడలో గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్, చిత్రంలో సహాయ కలెక్టర్ సాహిత్, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి

అద్దె ఖాతాల గుట్టురట్టయ్యేలా!

అనంతగిరి గ్రామీణం న్యూస్‌టుడే: చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో నగదు లావాదేవీలకు ఉపయోగించేందుకు సైబర్ నేరగాళ్ల ముఠాలు అమాయకులతో బ్యాంకు ఖాతాలు తెరిపిస్తున్నాయి. వీటితో పెద్దఎత్తున బెట్టింగులు, సైబర్ నేరాల్లో కొల్లగొట్టిన సొమ్మును బదిలీ చేస్తున్నారు. చివరకు దర్యాప్తులో అమాయకులే బలవుతున్నారు. ఫిర్యాదు వచ్చాకే ఇవి వెలుగు చూస్తున్నాయి. బ్యాంకర్ల స్థాయిలోనే పసిగట్టి వివరాలు రాబట్టేలా వారికి పోలీసులు ప్రత్యేకంగా లాగిన్ ఐడీ, పాస్‌వర్డ్ ఇచ్చారు.

గిరిజన యువతకు వల: గిరిజన ప్రాంతాల్లోని నిరుద్యోగ యువత, విద్యార్థులకు సైబర్ నేరగాళ్లు వల వేస్తున్నారు. ఒక ఖాతాకు రూ. 50 వేలు ఇస్తామని.. అకౌంట్ బుక్, ఏటీఎం కార్డు, చెక్ బుక్, కొత్త సిమ్‌కార్డు తీసుకుని తమకు అందజేయాలని, ఖాతాల్లో విదేశాల నుంచి డబ్బులు పడతాయని చెబుతున్నారు. మొదటి సారి వచ్చిన డబ్బుల్లో మీకు రూ. 50 వేలు ఇస్తామని, అనంతరం వారం మాత్రమే మీ అకౌంట్‌ను వాడతామని, అనంతరం నిలిపివేస్తామని మధ్యవర్తులు బేరాలు ఆడుతున్నారు.

● సైబర్ నేరాల నియంత్రణకు బ్యాంకు సిబ్బందికి క్రెడెన్షియల్స్ ఇచ్చారు. దీన్ని ప్రయోగాత్మకంగా బ్యాంకుల్లో అమలు చేస్తున్నారు. ఇది విజయవంతమైతే జిల్లావ్యాప్తంగా విస్తరిస్తారు. బ్యాంకు శాఖల్లో అనుమానాస్పద ఖాతాలు, లావాదేవీలు గుర్తిస్తే ఆ వివరాలను ఇందులో నమోదు చేస్తారు. ఇవి పోలీసులకు చేరుతాయి. ఇప్పటివరకు లాగిన్‌లో గుర్తించిన అనుమానాస్పద ఖాతాల వివరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఇలాంటివాటిని గుర్తించి దగ్గరలోని పోలీస్‌స్టేషన్‌కు వివరాలు తెలియజేయాలని పోలీసులు కోరుతున్నారు.

ఆహ్లాదం... మత్స్యగెడ్డ సోయగం

ఆంధ్రా, ఒడిశా రాష్ట్రాల సరిహద్దున జోలాపుట్టు జలాశయం పరిధిలో విస్తరించి ఉన్న మత్స్యగెడ్డ అందాలు ఆహ్లాదకరంగా దర్శనమిస్తున్నాయి. ఎత్తయిన కొండల మధ్య, నీలివర్ణపు ఛాయలో విస్తరించి ఉన్న నీటితో పర్యాటకులకు కనువిందు చేస్తోంది. జలాశయం నుంచి జలవిద్యుత్తు కేంద్రాలకు నీటిని విడుదల చేస్తుండటంతో నీటిమట్టం తగ్గి.. గెడ్డ మధ్యలో ఉన్న కొండలు దీవులను తలపిస్తున్నాయి. సుజనకోట సమీపంలో మత్స్యగెడ్డ పరివాహక ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసి.. స్థానికులకు ఉపాధి కల్పించాలని పలువురు కోరుతున్నారు. **- ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే**

అడవిలో ఆతిథ్యం!

★ 'టైడా'లో టెంట్ సిటీ

★ లంబసింగిలో కొండలపై మరొకటి

ఈనాడు, విశాఖపట్నం

పర్యాటకులకు అరుదైన ఆతిథ్యాన్ని ఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) అందిస్తోంది. పచ్చని కొండలపై ప్రకృతి అందాల నడుమ సందర్శకులను ఆకట్టుకునేలా 'టెంట్ సిటీ'లు నిర్మిస్తోంది. అల్లూరి సీతారామరాజు జిల్లా టైడా, లంబసింగిలో ఈ ప్రాజెక్టులు చేపట్టారు. టైడాలో నిర్మాణాలు ఇప్పటికే పూర్తవ్వగా అందుబాటులోకి తీసుకొచ్చారు.

టెంట్ రిసార్ట్

రెండు నమూనాల్లో: కొరియా నుంచి దిగుమతి చేసిన ఫ్యాబ్రిక్‌తో ప్రత్యేకంగా టెంట్లు నిర్మిస్తున్నారు. ఒక్కో టెంట్ సైడ్ వాల్స్ ఏడు అడుగులుంటున్నాయి. మధ్యలో 12 అడుగుల ఖాళీ ప్రదేశం ఉంటుంది. వేడి, చల్లదనాన్ని నియంత్రించేలా మూడు, నాలుగు పొరలతో ఆకట్టుకునేలా నిర్మిస్తున్నారు. కొన్ని టెంట్లను త్రిభుజాకారం, మరికొన్నింటిని ఇగ్లూ నమూనాల్లో నిర్మిస్తున్నారు. లోపల అన్ని రకాల వసతులు కల్పిస్తున్నారు. ప్రత్యేక పడక గది, పందిరి మంచం, ఆరుబయట కుర్చీలు, విద్యుత్తు అలంకరణలు, టీవీ సౌకర్యం ఏర్పాటు చేశారు. ముఖ్యంగా పచ్చదనం మధ్యలో బయట వాతావరణం కనిపించేలా గ్లాసులతో టెంట్లు నిర్మించడం వీటి ప్రత్యేకత. వెన్నెల రోజుల్లో మరింత మనోహరంగా ఉంటుంది.

లోపల ఇలా..

'టైడా' వద్ద జంగిల్ బెల్స్‌లో గతంలో వెదురుతో గదులు నిర్మించారు. అవి శిథిలమవగా వాటి స్థానంలో కొత్తగా టెంట్ సిటీ నిర్మించారు. ఇక్కడ 12 గదులు పర్యాటకులకు అందుబాటులో ఉంచారు. ఎంతో మంది ప్రముఖులు వీటిపై ఆసక్తి చూపుతున్నారు. ఒకసారి వచ్చిన వారు మళ్లీ మళ్లీ వస్తున్నారు.

రూ.4 కోట్లతో..

● హైదరాబాద్ నుంచి ఐటీ ఉద్యోగులు వాహనాలు బుక్ చేసుకొని మరీ వస్తున్నారు. ఈ డిమాండు నేపథ్యంలో లంబసింగిలో 15 గదుల నిర్మాణ పనులు ఇప్పటికే ప్రారంభించారు. ఇందు కోసం రూ.4 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇక్కడ కొండలపై సమతల ప్రదేశాన్ని అభివృద్ధి చేసి ఇగ్లూ తరహా టెంట్లు నిర్మించనున్నారు.

గదులన్నీ నవీకరణ

'అరకులో మయూరి రిసార్టులో 101 గదులు, వ్యాలీ రిసార్టులో 68 గదులను పూర్తిగా నవీకరించాం. ఆధునిక వసతులతో సిద్ధం చేశాం. మయూరి వద్ద బడ్జెట్లో నిర్మించిన అమీబా గదులు 12 అందుబాటులోకి వచ్చాయి. రూ.14 కోట్లతో పునరుద్ధరణ పనులు చేపట్టాం. విశాఖ అప్పూఘర్ రిసార్టులో వంద మందికి సరిపడే హాలు అన్ని రకాలుగా ఉపయోగించుకోవచ్చు. అరకులోనూ ఒక హాలు ఉంది. టైడాలోని టెంట్లకు... బడ్జెట్‌వి రూ.2,940, ఏసీ ప్రీమియం రూ.4,200, ఏసీ డీలక్స్ రూ.3,360, ఏసీ లగ్జరీకి రూ.5,250గా ధరలు నిర్ణయించాం' అని ఏపీటీడీసీ డీవీఎం **జి.జగదీష్** పేర్కొన్నారు.

నిధుల పక్కదారిపై విచారణ

అనంతగిరి, న్యూస్‌టుడే: అనంతగిరి మండలం మారుమూల పినకోట పంచాయతీలో నిధులు పక్కదారి వ్యవహారంపై త్వరలో విచారణ చేపట్టనున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి చంద్రశేఖర్ తెలిపారు. శనివారం 'ఈనాడు'లో 'పంచాయతీ నిధులు పక్కదారి' శీర్షిక వెలువడిన కథనానికి స్పందించిన ఆయన విచారణాధికారిగా డివిజనల్ పంచాయతీ అధికారిని (డీఎల్‌పీఓ) నియమించినట్లు చెప్పారు.

✦ ఇంత భారీ మొత్తంలో నిధులు దుర్వినియోగం వ్యవహారంలో పంచాయతీ కార్యదర్శి పాత్రపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఫిర్యాదుదారులు అప్పలకొండ, నాగేశ్వరరావు తదితరులు కోరుతున్నారు.

విరామం ఉందిగా.. ఒత్తిడి ఎందుకు..?

ఇంటర్ విద్యార్థులకు ఉపశమనం

పాడేరు, న్యూస్‌టుడే

ఇంటర్ పరీక్షలకు సమయం దగ్గర పడుతోంది. రాత్రి, పగలు తేడా లేకుండా కష్టపడి చదివిన పాఠ్యాంశాలను పరీక్ష రాసే సమయంలో కొందరు విద్యార్థులు ఒత్తిడికి గురై మర్చిపోతుంటారు. ఫలితంగా ఆశించిన మేర మార్కులు రాక నిరాశకు లోనవుతుంటారు. వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి, పరీక్షల మధ్య విరామం ఉండేలా ఇంటర్ విద్యా మండలి షెడ్యూల్ ప్రకటించింది.

✦ గతేడాది వరకు పరీక్షకు.. పరీక్షకు మధ్య ఒకట్రెండు రోజుల విరామం మాత్రమే ఉండేది. ఈసారి ఫిబ్రవరి 23న ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రారంభమై.. వచ్చే నెల 24న ద్వితీయ సంవత్సర పరీక్షలు ముగుస్తాయి. ప్రథమ సంవత్సరంలో భౌతిక శాస్త్రం పరీక్షకు అత్యధికంగా 8 రోజులు, రసాయన శాస్త్రానికి ఆరు, బయాలజీ పరీక్షకు నాలుగు రోజుల విరామం ఇచ్చింది. ఆంగ్లం, బయాలజీ పరీక్షల మధ్య ఏడు రోజుల విరామం ఉంది.

✦ ద్వితీయ సంవత్సరానికి సంబంధించి గణితానికి 4 రోజులు, భౌతిక శాస్త్రానికి 3, రసాయన శాస్త్రానికి 4 రోజుల విరామం ఉంది. ఆ సమయాన్ని సక్రమంగా వినియోగించుకుంటే మంచి మార్కులు సాధించొచ్చని డీఐఓ ఎస్.భీమశంకరరావు పేర్కొన్నారు. ఒప్పంద, పొరుగు సేవలు, అతిథి అధ్యాపకులతోపాటు 330 మంది ఎస్జీటీలను ఇన్విజిలేటర్లుగా నియమించామని తెలిపారు. ఒక్కో గదిలో 24 మంది నుంచి 30 మంది పరీక్ష రాస్తారని పేర్కొన్నారు.

ఉమ్మడి అల్లూరి జిల్లాలో..

పరీక్ష కేంద్రాలు	: 26
ప్రథమ సంవత్సరం విద్యార్థులు	: 6747
ద్వితీయ సంవత్సరం	: 7861
ఇన్విజిలేటర్లు	: 1800
సిట్టింగ్ స్క్వాడ్స్	: 2
ఫ్లయింగ్ స్క్వాడ్‌లు	: 4
చీఫ్ సూపరింటెండెంట్లు	: 26

నర్సీపట్నంలో మెగా జాబ్‌మేళా 24న

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా నర్సీపట్నం రిషి డిగ్రీ కళాశాలలో ఈనెల 24న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు సంస్థ జిల్లా అధికారి ఎన్.గోవిందరావు ఓ ప్రకటనలో తెలిపారు. బహుళజాతి కంపెనీలతో జరిగే జాబ్‌మేళాకు పదో తరగతి, ఐటీఐ, డిప్లమా, డిగ్రీ, పీజీ చదువుకొని, 18 నుంచి 40 ఏళ్ల వయసున్న యువత పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ వివరాలను https://naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు. నమోదు చేసుకొన్న రిఫరెన్స్ నంబర్‌తో పాటు బయోడేటాలు, ఆధార్‌కార్డు, విద్యా అర్హత ధ్రువపత్రాలతో ఉదయం 9 గంటలకు జాబ్‌మేళా జరిగే ప్రదేశానికి ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు. వివరాలకు 90000 92227 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

GAYATRI VIDYA PARISHAD
INSTITUTE OF HEALTH CARE AND MEDICAL TECHNOLOGY, VISAKHAPATNAM

MANAGEMENT SEATS AVAILABLE

2025-26 సంవత్సరమునకు పారామెడికల్ (అలైడ్ హెల్త్ కేర్) కోర్సులు (MLT, Imaging Technology & Optometry)లలో MANAGEMENT QUOTA సీట్లకు ఈ టెలిఫోన్ నంబర్లకు (9490235902 & 7675855269), 9 AM TO 5 PM సమయంలో సంప్రదించగలరు. మరిన్ని వివరములకు మా వెబ్‌సైట్ www.gvpmc.in చూడగలరు.

హుకుంపేట వారపు సంతలో అడ్డపిక్కల విక్రయాలు

ఆకాశాన్నంటిన అడ్డపిక్క ధర

గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్యకరమైన అడ్డపిక్కల కొనుగోలుకు ప్రజలు అధికంగా మక్కువ చూపిస్తున్నారు. శివరాత్రి తరువాత ఇవి లభిస్తుంటాయి. వీటిని తింటే నులిపురుగులు, కఫం, చర్మవ్యాధులు తగ్గుతాయని గిరిజనులు, మైదాన ప్రాంతాల వారు కొనుగోలు చేస్తుంటారు. హుకుంపేట వారపు సంతలో శనివారం వీటి విక్రయాలు జోరుగా సాగాయి. గిరిజనులు కొండలకు వెళ్లి వీటిని సేకరించి మంటలో కాల్చి సంతకు తీసుకొచ్చి విక్రయించారు. మూడు, నాలుగు కేజీలుండే ప్యాకెట్ ధర రూ.500 పలికింది. కష్టానికి తగిన ఫలితం దక్కిందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. **- హుకుంపేట, న్యూస్‌టుడే**

సరకు రవాణాలో తూ.కో. రైల్వే రికార్డు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని 324 రోజుల్లో తూ.కో.రైల్వే 250 మిలియన్ టన్నుల సరకును రవాణా చేసి రికార్డు సాధించిందని వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. దీంతో దేశంలోనే 250 మిలియన్ టన్నుల మార్కును చేరుకున్న మొదటి జోన్‌గా తూ.కో.రైల్వే నిలిచిందన్నారు. గత ఏడాదితో పోల్చుకుంటే 31 రోజులు ముందుగానే లక్ష్యాన్ని సాధించి, 10.6 శాతం వృద్ధిని నమోదు చేసిందన్నారు.

రంజాన్ వేళలు

ఇఫ్తార్: ఆదివారం సాయంత్రం 6:10 గం॥లకు

సహరి: సోమవారం తెల్లవారుజాము 5:01 గం॥లకు

22న నీతి ఆయోగ్ సీఈఓ రాక

విశాఖపట్నం, న్యూస్‌టుడే: భారత ప్రభుత్వ నీతి ఆయోగ్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈఓ) వీవీఆర్.సుబ్రహ్మణ్యం 22న ఉదయం విశాఖపట్నం రానున్నారు. స్థానికంగా ఏర్పాటు చేసే పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారు. 23న ఉదయం తిరుగు పయనమవుతారని జిల్లా అధికారులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు అన్ని కులాల సాఫ్ట్‌వేర్ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' అన్ని కులాల సాఫ్ట్‌వేర్ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది. ★ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, ఫిబ్రవరి 22న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ★ వివరాలకు 9154918858, 8008621414 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

- న్యూస్‌టుడే, విశాఖపట్నం

ఉపమాక ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఉపమాక వెంకన్న కల్యాణోత్సవ ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లున్నా సహించేది లేదని హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ఉత్సవ ఏర్పాట్ల పరిశీలనకు శనివారం సాయంత్రం ఆమె ఆలయానికి వచ్చారు. ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు స్వామివారి దర్శనం చేయించి, తీర్థప్రసాదాలు అందించారు. పలుశాఖల అధికారులతో మంత్రి సమీక్షించారు. ఉత్సవాలు ముగిసేనాటికి నాలుగు లక్షల మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. తితిదే నుంచి ఏఐ ఆధారిత కెమెరా రప్పించి భక్తుల సంఖ్య అంచనా వేయడానికి ప్రతిపాదించారు. ట్రాఫిక్ అవాంతరాలు లేకుండా చూడాలని డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ మురళీ తదితరులకు సూచించారు. వృద్ధుల రాకపోకల నిమిత్తం కోసం బ్యాటరీ వాహనాలు రప్పించే అంశంపైనా చర్చించారు. 25 బయోటాయిలెట్స్ సిద్ధం చేయాలని, దీనిపై కలెక్టర్‌తో మాట్లాడాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ శచీదేవి, డీఎఫ్ఓ విజయకు సూచించారు. అనంతరం మంత్రి పుష్కరిణిని పరిశీలించారు. అంతకుముందు ఆలయం ఆవరణలోకి వాహనాలను అనుమతించడంపై భద్రతా సిబ్బందిపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తనతోపాటు ఎవరి వాహనాలైనా బయటే ఉంచాలన్నారు. ఉత్సవాల తొలి ఆహ్వానపత్రికను మంత్రి అనితకు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి గెడ్డం బుజ్జికి రెండో పత్రికను నాయకులు కొప్పిశెట్టి బుజ్జి, కొప్పిశెట్టి వెంకటేష్, గింజాల లక్ష్మణరావు తదితరులు అందించారు.

అమెరికా "అమ్మకు" అశ్రుతాంజలి

"I have fought the good fight, I have finished the race, I have kept the faith." - 2 Timothy 4:7

జననం 31-3-1935

మరణం 16-2-2026

Smt. DARLENE D LARGE (Late)
ఫౌండర్ ఆఫ్ - HOINA

ఖండాంతరాలు దాటి భారతదేశానికి వచ్చి HOINA సంస్థను స్థాపించి అనాథ పిల్లల మరియు నిరుపేదల సేవే పరమావధిగా భావించి ఎంతోమంది అనాథ పిల్లలను ఉన్నతులుగా తీర్చిదిద్దిన డార్లిన్ డి లార్జ్ గారు మా నుండి భౌతికంగా దూరమైననూ వారి మార్గనిర్దేశం, మధురస్మృతులు మా మదిలో పదిలం. బాధాతప్త హృదయాలతో...

HOINA CHILDREN, GRADUATES, STAFF FAMILY MEMBERS & TRUSTEES

HOMES OF THE INDIAN NATION
కొత్తసుంకరపాలెం, కొత్తవలస

పరిసరాల శుభ్రత జీవితంలో భాగం కావాలి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని సంయుక్త కలెక్టర్ శౌర్యమాన్ పటేల్ పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో శనివారం చెత్తాచెదారం తొలగించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వల్ల కాలుష్యం లేని వాతావరణాన్ని పొందవచ్చన్నారు. ప్రజలు, అధికారులు, సిబ్బంది కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లాలన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకూడదన్నారు. ఇళ్ల పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. వ్యర్థాలను తొలగించాలని, ప్లాస్టిక్ రహిత పద్ధతులు, ఘన వ్యర్థాల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం తప్పకుండా ఉండాలన్నారు. అనంతరం అధికారులతో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ, ఏఓ విజయకుమార్, ఎంపీడీఓ ఆశాజ్యోతి, డీఎల్‌పీవో మూర్తి, డిప్యూటీ ఎంపీడీఓ రాము పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఆవరణలో చెత్త సేకరిస్తున్న జేసీ శౌర్యమాన్ పటేల్, డీఆర్వో సత్యనారాయణ

ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ రహిత సమాజమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని జిల్లా అదనపు ఎస్పీలు దేవప్రసాద్, మోహనరావు తెలిపారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎస్పీ కార్యాలయంలో శనివారం పరిసరాల పరిశుభ్రతలో భాగంగా సిబ్బంది శ్రమదానం చేశారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలని సూచించారు.

ఎస్పీ కార్యాలయం వద్ద శ్రమదానంలో పాల్గొన్న సిబ్బంది

జాతీయ తైక్వాండో పోటీలకు నక్కపల్లి విద్యార్థి

నక్కపల్లి, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి విశ్వవిద్యాలయాల పరిధి తైక్వాండో పోటీలకు నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. శివయ్య శనివారం తెలిపారు. విశాఖపట్నంలో ఈనెల 19న నిర్వహించిన ఎంపికల్లో 87 కేజీల విభాగంలో డిగ్రీ బీఎస్సీ రెండో ఏడాది చదువుతున్న గొన్నాబత్తుల మోహన్‌గణేష్ సత్తా చాటడంతో జాతీయ పోటీలకు ఎంపికయ్యారన్నారు. మార్చి 16 నుంచి 20వ తేదీ వరకు పంజాబ్‌లోని జలంధర్‌లో నిర్వహించే పోటీల్లో గణేష్ పాల్గొంటాడని అన్నారు. గణేష్‌ను ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు.

మోహన్‌గణేష్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపల్ తదితరులు

ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచాలి

కశింకోట, న్యూస్‌టుడే: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాలను పెంచి ఆసుపత్రుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కలగా లక్ష్మీ సూచించారు. తాళ్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం వైద్య, ఆరోగ్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అభివృద్ధి పనులపై చర్చించారు. సర్పంచి రెల్లి నాగాయ్యమ్మ, వైద్యాధికారి సుమ పాల్గొన్నారు.

అతివల అక్షర యజ్ఞం

అచ్యుతాపురం, కశింకోట, న్యూస్‌టుడే

మహిళలను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం ముందుగా వీరిని అక్షరాస్యులు చేయడానికి నాంది పలికింది. విద్యకు దూరమైన మహిళలను గుర్తించి వారితో అక్షరయజ్ఞం చేయిస్తోంది. అతివల ఇంట అక్షరాస్యత ఉద్యమానికి శ్రీకారం చుట్టి విజయవంతంగా నడిపిస్తోంది. అక్షరాంధ్ర పేరుతో గ్రామీణ మహిళలకు చదువు తీపి అందిస్తోంది.

జిల్లాలో 24 మండలాలతోపాటు రెండు మున్సిపాల్టీలు, ఒక నగరపాలక సంస్థల పరిధిలో అక్షరాంధ్ర కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. అక్షరాంధ్ర ఉద్యమంలో అచ్యుతాపురం మండలం జిల్లాలో మొదటిస్థానంలో ఉంది. 3335 మంది రిజిస్ట్రేషన్ చేయించుకోగా వీరంతా 99 శాతం తరగతులకు హాజరవుతూ రికార్డు నెలకొల్పారు. తరగతులకు హాజరయ్యే మహిళలకు పుస్తకాలు పంపిణీ చేస్తున్నారు. అక్షర ఆంధ్రా (అ ఆ) అనే పేరు పెట్టి దీనిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. గత ఏడాది సెప్టెంబర్ 8 నుంచి మహిళలకు ప్రారంభమైన అక్షరయజ్ఞం ఇప్పుడిప్పుడే ఫలితాలు ఇస్తోంది. జీవితంలో అక్షరాలు రాయలేం, సంతకం చేయలేం అనుకొని నిరాశ చెందిన మహిళలు అక్షరాలు నేర్చి వారి ముఖాల్లో ఆనందాన్ని చూస్తున్నారు. డీఆర్‌డీఏ (వెలుగు), మున్సిపాలిటీ, జాతీయ ఉపాధి హామీ పథకం, వయోజన విద్యాశాఖ సంయుక్తంగా ఈకార్యక్రమాన్ని చేపట్టాయి. జిల్లా వ్యాప్తంగా 518 సచివాలయాల పరిధిలో 1255 మంది విద్యా వాలంటీర్ల ద్వారా దీనిని నడిపిస్తున్నారు. ఇప్పటివరకు 93068 మంది పేర్లు నమోదు చేసుకొని అక్షరాలు దిద్దుతుండగా ఇప్పటికే 40 శాతం మంది మహిళలు సంతకాలు చేస్తూ, చిన్నచిన్న పదాలు చదువుతున్నారు. ఈనెల 28న జిల్లాలో ఉన్న 8944 కేంద్రాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రీఫైనల్ పరీక్ష, మార్చి 29న పునాది భాషా సంఖ్య పరిజ్ఞానంపై అంచనా పరీక్ష నిర్వహించనున్నారు.

హరిపాలెంలో కేంద్రంలో వయోజనులు, ఎంపీడీఓ చిన్నారావు, ఏపీఎం శ్రీనివాసరావు

పది మందికి ఒక వాలంటీర్

జిల్లాలో 89,844 మందిని అక్షరాస్యులు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. పది మందికి ఒక వాలంటీర్‌ను నియమించాం. డ్వాక్రా, ఉపాధి హామీలో ఉన్న నిరక్షరాస్యులపై దృష్టి పెట్టాం. వాలంటీర్లకు శిక్షణ ఇచ్చాం. జిల్లాలో 81 శాతం హాజరు నమోదు అవుతోంది. రాష్ట్రంలోనే జిల్లా మూడోస్థానంలో ఉంది. లక్ష్యానికి మించి 3034 పేర్లు నమోదు చేసి పనిచేస్తున్నాం. ప్రతి వారం రెండుసార్లు కలెక్టర్ విజయకృష్ణన్ ప్రత్యేక చొరవ తీసుకొని దీనిని సమీక్షిస్తున్నారు.

– డి.చిన్నికృష్ణ, వయోజనవిద్య సహాయ సంచాలకులు

పెట్రో కారిడార్ అభివృద్ధికి బృహత్తర ప్రణాళిక

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: విశాఖపట్నం-కాకినాడ పెట్రో కెమికల్, పెట్రోలియం పెట్టుబడి ప్రాంతీయ పట్టణాభివృద్ధి సంస్థ బృహత్తర ప్రణాళికను ఆగస్టులోగా పూర్తి చేయాలని వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్‌భరత్ తెలిపారు. అనకాపల్లిలో శనివారం బృహత్తర ప్రణాళికపై అభిప్రాయ సేకరణ వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రో కారిడార్ విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాలోని 10 మండలాలు, 97 గ్రామాల్లో విస్తరించిందన్నారు. 640 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉందని, బృహత్తర ప్రణాళికలో భాగంగా సంబంధిత ప్రాంతాల్లో సమస్యలు తెలియజేయాలని కోరారు. పరిశ్రమలు, రోడ్లు, రేవులను కలుపుతూ అభివృద్ధి ప్రణాళిక సమగ్రంగా ఉండాలని ఆదేశించారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ నీతి ఆయోగ్ ప్రకటించిన తొమ్మిది జిల్లాలతో కూడిన విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ వల్ల అనకాపల్లి, కాకినాడ, విశాఖపట్నం జిల్లాల్లో ప్రైవేటు సంస్థలు ఎంఓయూలతో వస్తున్నాయన్నారు. కాకినాడ గేట్‌వే పోర్టు, నక్కపల్లి యాంకర్ పోర్టు వంటి కొత్త ఓడరేవులు సముద్ర ఎగుమతి సామర్థ్యాన్ని గణనీయంగా పెంచడంతోపాటు ప్రపంచ వాణిజ్య సంబంధాలను మెరుగు పరుస్తాయన్నారు. జేసీ శౌర్యమాన్ పటేల్, వీకేవీసీపీఐఆర్ జాయింట్ డైరెక్టర్ శిల్ప, కాకినాడ జడ్పీ సీఈఓ లక్ష్మణ్, అనకాపల్లి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రామారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్‌భరత్

హిందువుల మనోభావాలు దెబ్బతీస్తే సహించం

అనకాపల్లి, న్యూస్‌టుడే: పవిత్రమైన వేంకటేశ్వర స్వామి ఫొటోతో వైకాపా నాయకులు వికృత చేష్టలు చేస్తున్నారని తెదేపా, భాజపా, జనసేన జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, పంచకర్ల రమేష్ బాబు ఆరోపించారు. ఎంపీ క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. శాసనమండలిలో జోళ్లు వేసుకుని వెంకన్న చిత్రపటాలు పట్టుకున్నారని తెలిపారు. వైకాపా హయాంలో భక్తులు సమర్పించే తల నీలాల్లోనూ కోట్లాది రూపాయలు స్వాహా చేశారన్నారు. జగన్ హిందూ సంప్రదాయాలను తుంగలో తొక్కారన్నారు. దేవాలయానికి పట్టువస్త్రాలను భార్యాభర్తలు తీసుకెళ్లాల్సి ఉన్నా.. జగన్ ఏనాడూ తన భార్యను తీసుకెళ్లలేదని గుర్తు చేశారు. హిందువుల మనోభావాలు దెబ్బతీస్తే సహించేది లేదన్నారు. నాయకులు పీలా గోవిందసత్యనారాయణ, బుద్ధ నాగజగదీశ్వరరావు, ప్రగడ నాగేశ్వరరావు, మళ్ల సురేంద్ర, ఈర్ల శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న భాజపా, జనసేన, తెదేపా జిల్లా అధ్యక్షులు

అభివృద్ధిని గుర్తించండి: సుందరపు

ఎలమంచిలి, అచ్యుతాపురం, న్యూస్‌టుడే: అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ కోరారు. శనివారం ఎలమంచిలిలో నియోజకవర్గ స్థాయిలో వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజావాణిలో వచ్చిన వినతులన్నీ సత్వరం పరిష్కరించాలన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి వాటిని సత్వరం పరిష్కరించాలన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పనే లక్ష్యంగా పెట్టుకున్నానన్నారు. యానాద్రి కాలువ పనులు పూర్తి చేయడానికి కొత్త గుత్తేదారును పిలవాలన్నారు. ఆక్రమణలు తొలగించడంలో అధికారులు చొరవ చూపాలన్నారు.

పోలీసులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే విజయకుమార్

ఈనెల 28న రాంబిల్లి మండలంలో మంత్రి లోకేశ్ ఫార్మా కంపెనీకి శంకుస్థాపన చేస్తారన్నారు. నియోజకవర్గంలో పరిశ్రమలు భారీగా వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నుంచి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అచ్యుతాపురంలో పైవంతెన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. జగన్ ఐదేళ్లు చేసిన విధ్వంసాన్ని, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలు గుర్తించాలని కోరారు. విస్తరణలో భాగంగా తొలగించాల్సిన భవనాలపై సమీక్ష నిర్వహించారు. పైవంతెన వల్ల కొంత ట్రాఫిక్ ఇబ్బందులు ఉంటాయని, ప్రజలు సహకరించాలన్నారు. ప్రమాదాల నివారణకు అందరూ రోడ్డు విస్తరణకు సహకరించాలన్నారు. రాంబిల్లికి గూగుల్ సంస్థను తీసుకొచ్చామని పూడిమడక వద్ద ఎన్టీపీసీ నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. రికార్డుస్థాయిలో పైవంతెన పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

ప్రారంభానికి బస్‌స్టేషన్ సిద్ధం

కశింకోట, న్యూస్‌టుడే: కశింకోటలో బస్‌స్టేషన్‌ను ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నారు. పాత బస్‌స్టేషన్ మరమ్మతులకు గురవడంతో మట్టి రహదారి కావడంతో కొద్దిపాటి వర్షానికి బురదగా మారేది. బస్సులు లోపలకు రావడానికి అవకాశం లేక జాతీయ రహదారి మీదుగానే వెళ్లిపోయేవి. దీంతో బస్సుల కోసం ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడడంతో కూటమి నాయకులు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే చొరవ చూపడంతో పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో ఎంపీపీ నిధుల కింద రూ.3 లక్షలతో అభివృద్ధి పనులు, రూ.2.5 లక్షలతో సామాజిక మరుగుదొడ్లు, జిల్లా పరిషత్ నిధుల రూ.20 లక్షలతో ప్లాట్‌ఫాం పనులు పూర్తయ్యాయి.

రూపుదిద్దుకున్న బస్‌స్టేషన్

గుప్త నిధుల పేరిట మోసం

కొత్తకోట గ్రామీణం, న్యూస్‌టుడే : గుప్త నిధులున్నాయని, వాటిని బయటకు తీస్తామని నమ్మించి మోసం చేసిన నిందితులను శనివారం పోలీసులు రిమాండ్‌కు పంపించారు. తెలంగాణ రాష్ట్రం వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు కొత్తకోట పోలీసు స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పెబ్బేరుకు చెందిన కుమ్మరి వెంకటేశ్ భార్య పద్మకు నాలుగేళ్ల క్రితం అనారోగ్యానికి గురైతే జోగులాంబ గద్వాల జిల్లా శాంతినగర్‌కు చెందిన బావమరిది నగేశ్‌కు చెప్పారు. ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా ఆదోని మండలం బైచిగేరి గ్రామానికి చెందిన జావలగిరి దుర్గా సింగ్ వద్దకు తీసుకెళ్లారు. పొలంలో లేదా ఇంట్లో గుప్త నిధులున్నాయని అందుకే పద్మ అనారోగ్యానికి గురవుతోందని, వాటిని బయటకు తీయకపోతే ఆమె ప్రాణాలకు ప్రమాదమని భయభ్రాంతులకు గురిచేశాడు. భయపడిన వెంకటేశ్ వాటిని తీసేందుకు ఒప్పుకొన్నారు. ఉండవల్లిలోని పొలంలో దుర్గాసింగ్, విశాఖపట్నంకు చెందిన రవిశంకర్, హైదరాబాద్‌కు చెందిన ప్రవీణ్ కుమార్, అనూష, విజయవాడకు చెందిన సాయిమాస్టర్‌తో కలిసి తవ్వకాలు జరిపారు. అక్కడ ఏమీ లభించకపోవడంతో పెబ్బేరులోని ఇంట్లో పూజలు చేసి తవ్వకాలు జరిపారు. ఆ సమయంలో యజమానిని బయటకు పంపించి, ఇదివరకే హైదరాబాద్‌లో కొనుగోలు చేసిన లక్ష్మీదేవి విగ్రహాన్ని భూమిలో పాతి పెట్టారు. కొద్ది సేపటికి వెంకటేశ్, పద్మను పిలిచి వారి సమక్షంలో మళ్లీ గుంత తవ్వి లక్ష్మీదేవి విగ్రహాన్ని బయటకు తీశారు. బహిరంగ మార్కెట్లో విలువ రూ.150 కోట్ల నుంచి రూ.180 కోట్ల వరకు ఉంటుందని, దీన్ని విక్రయించాలంటే దిల్లీకి వెళ్లాలని, అక్కడ హైదరాబాద్‌కు చెందిన ముకుందం కుమార్, సాయిమాస్టర్ విక్రయిస్తారని దుర్గా సింగ్ నమ్మించాడు. అక్కడికి వెళ్లడానికి పలు విడతల్లో రూ.40 లక్షలు వసూలు చేశాడు. విగ్రహం అమ్మకం కాకపోవడంతో మోసపోయామని గుర్తించి బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు శనివారం దుర్గాసింగ్, ముకుందం కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. మిగతా వారు పరారీలో ఉన్నారని డీఎస్పీ వివరించారు. కేసును ఛేదించిన సీఐ రాంబాబు, పెబ్బేరు ఎస్సై యుగంధర్‌రెడ్డిలకు రివార్డులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. నిందితుల నుంచి రూ.12 లక్షలు విలువ చేసే కారు, చరవాణులను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

కోళ్ల దొంగల కోసం కాస్తే! కలప దొంగలు దొరికారు!!

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: కోళ్లు, మేకల దొంగలను పట్టుకోవడానికి రాత్రివేళ వాహన తనిఖీలు నిర్వహిస్తున్న నాతవరం పోలీసులకు ఎలాంటి అనుమతులు లేకుండా వ్యాన్‌లో తరలిస్తున్న తునికి కలప పట్టుబడింది. శుక్రవారం రాత్రి కొయ్యూరు మండలం ఆడాకుల సమీపంలో పట్టుబడిన ఈ వ్యాన్‌ను నాతవరం ఎస్సై తారకేశ్వరరావు అటవీ అధికారులకు అప్పగించారు. ఇది కృష్ణదేవిపేట అటవీ రేంజ్ పరిధి కావడంతో కలపని శనివారం నర్సీపట్నం నుంచి గొలుగొండ కలప డిపోకి తరలించారు. పోలవరం జిల్లా రాజవొమ్మంగి అడవుల్లో తునికి చెట్లు నరికించి ఇలా తరలిస్తున్నారని ఎస్సై పరిశీలనలో వెల్లడైంది. తునిలో దాదాపు రూ. 50 వేల విలువ చేసే ఈ కలప.. తమిళనాడు చేరేసరికి దాదాపు రూ.2 లక్షలు వరకు పలుకుతుందని చెబుతున్నారు.

నాతవరం పోలీసులకు పట్టుబడిన తునికి కలప

నకిలీ కరుంగలి మాలలు?

ఇటీవలి కాలంలో అనేకమంది కరుంగలి మాలలు ధరిస్తున్నారు. గట్టిగా నల్లగా ఉండే కరుంగలి కలప నుంచి చేసిన పూసలతో మాలలు వేల రూపాయలు ఖరీదు చేస్తుంటాయి. దాదాపు వీటిని పోలి ఉండేలా తునికి చెట్ల నుంచి పూసలు తయారు చేసి నకిలీ మాలలు మార్కెట్లలో విక్రయాలకు ఉంచుతున్నారని పోలీసు, అటవీ సిబ్బంది చెబుతున్నారు. దాదాపు మూడేళ్ల క్రితం యర్రవరం చెక్‌పోస్టు వద్ద కలపతో వస్తున్న వ్యాన్‌ను స్వాధీనం చేసుకుని పరిశీలించి నల్ల తుమ్మగా గుర్తించి వదిలిపెట్టేశారు. అదే వ్యాన్‌ను కాకినాడ జిల్లా కోటనందూరు వద్ద తుని అటవీ అధికారులు స్వాధీనం చేసుకుని పరిశీలించినప్పుడు వ్యాన్‌లో కలప తుమ్మికగా నిర్ధారించారు. ఈ ప్రాంతంలోని గిరిజనులు బీడీ ఆకులు సేకరించుకోవడానికి తప్ప మరెందుకూ పనికి రావని భావించే ఈ చెట్లు రాష్ట్రాలు దాటి తరలించడం వెనుక కరుంగలి మాలలకు పెరుగుతున్న డిమాండే కారణమని చెబుతున్నారు.

★ తుమ్మిక చెట్లని నరికేసిన ఘటన 2023లో వెలుగుచూసినప్పుడు ఎక్కడెక్కడ చెట్లు నరికివేతకు గురయ్యాయో అధికారులు అడవుల్లోకి వెళ్లి గుర్తించారు. పట్టుబడ్డ వాటిలో కొన్ని చెట్లు అటవీ హక్కు చట్టం ప్రకారం గిరిజనులు పొందిన భూమిలోనివని విజిలెన్స్ అధికారులు అప్పట్లో గుర్తించారు. మళ్లీ ఇప్పుడు అనుకోకుండా నాతవరం పోలీసులకు తునికి కలప పట్టుబడింది. రాజవొమ్మంగి ప్రాంతం నుంచి ఈ చెట్ల అక్రమ రవాణా ఎక్కువగానే ఉందని ఆ ప్రాంతీయులు చెబుతున్నారు. తనిఖీలో 97 తునికి ముక్కలు పరిమాణం 1.2 సీఎంటీలని గొలుగొండ అటవీ సిబ్బంది తెలిపారు.

ఆకట్టుకున్న భువన విజయం

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ప్రపంచ మాతృభాషా దినోత్సవం పురస్కరించుకుని ఎలమంచిలి జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన భువనవిజయం సభ ఆకట్టుకుంది. శ్రీకృష్ణదేవరాయలు, అష్టదిగ్గజాల వేషధారణలో విద్యార్థులు ప్రదర్శనలు రక్తికట్టించారు.

28న జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: మహా విశాఖ నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశాన్ని ఈనెల 28న నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మేరకు 37 అంశాలతో సిద్ధం చేసిన అజెండా కాపీలను శనివారం కార్పొరేటర్లకు అందజేశారు. ఆయా అంశాల్లో ఉద్యోగులకు సంబంధించి కొన్నింటికి చోటిచ్చారు. విద్యుత్తు విభాగం ఒప్పంద కార్మికులు 68 మందిని కొనసాగించేలా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి వేతనాలు మంజూరు చేశారు. పారిశుద్ధ్యం, భూగర్భ మురుగునీటి వ్యవస్థలో పని చేస్తున్న కార్మికులకు పెంచిన వేతనాలు అమలు చేసేలా ప్రతిపాదించారు. అనకాపల్లి 81వ వార్డులో అభివృద్ధి పనులకు, రూ.5.57 కోట్ల వ్యయంతో రైల్వే క్రాసింగ్‌ల వద్ద తాగునీరు, భూగర్భ మురుగునీటి వ్యవస్థ పైపులైన్లు మార్చడానికి ప్రతిపాదించారు. రూ.4 కోట్ల వ్యయంతో 95వ వార్డులో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రస్తావించారు. రూ.4.49 కోట్ల వ్యయంతో ఒకటో వార్డులో కాలువల నిర్మాణ అంశాన్ని అజెండాలో చేర్చారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి

ఎస్.రాయవరం, నక్కపల్లి, న్యూస్‌టుడే: ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని డిప్యూటీ డీఈఓ అప్పారావు తెలిపారు. హెచ్‌ఎం ప్రసాద్, ఉపాధ్యాయులతో కలిసి శనివారం రాత్రి కొరుప్రోలు జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు కొర్ని అప్పలకొండ ఇంటి వద్ద సాయంత్రం ఆరు నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్వహిస్తున్న తరగతులను పరిశీలించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. జానకయ్యపేటకు చేరుకుని అక్కడి విద్యార్థులతో మాట్లాడి ప్రగతిని అంచనా వేశారు.

విద్యార్థులకు సూచనలిస్తున్న డిప్యూటీ డీఈఓ

విస్తరణ పనుల అడ్డగింత

మునగపాక, న్యూస్‌టుడే: అనకాపల్లి-అచ్యుతాపురం రహదారి విస్తరణకు తమ జిరాయితీ భూములు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా, పరిహారం చెల్లించకుండా తమ భూముల్లో విస్తరణ పనులు ఎలా చేపడతారని తహసీల్దార్ సత్యనారాయణను నిర్వాసితులు నిలదీశారు. మునగపాక పరిధిలో రహదారి విస్తరణలో భాగంగా విద్యుత్తు స్తంభాల ఏర్పాటుకు శనివారం అధికారులు మార్కింగ్ ఇచ్చే పనులను నిర్వాసితులు కాండ్రేగుల జగ్గారావు, ఆడారి అచ్చింనాయుడు, కొణతాల వెంకటరావు, జగ్గఅప్పారావు, ఆళ్ల సాంబశివరావు తదితరులు అడ్డగించారు. దీంతో అధికారులు వెనుదిరిగారు.

విద్యార్థి మృతికి కారణమైన వారిని శిక్షించాలి

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: కొండెంపూడిలో విద్యార్థి మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని మృతుని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. పదో తరగతి విద్యార్థి రెండు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఏ తప్పు చేయకపోయినా తనపై నింద మోపి బెదిరించడం వల్లే చనిపోతున్నానని.. ముగ్గురు పేర్లను ఫోన్‌లో రికార్డుచేసి బలవన్మరణానికి పాల్పడ్డాడని అన్నారు. విద్యార్థి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కలిసి శనివారం సాయంత్రం స్టేషన్‌కి వెళ్లి పోలీసులను కలిశారు.

వడ్డాది ప్రీమియర్ లీగ్‌కు సన్నాహాలు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాది ప్రీమియర్ లీగ్ (వీపీఎల్) పేరుతో క్రికెట్ టోర్నమెంటును నిర్వహించడానికి స్థానిక యువకులు సన్నాహాలు చేస్తున్నారు. వెంకటేశ్వరస్వామి 153వ కల్యాణోత్సవాల సందర్భంగా మార్చి 1న పోటీలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి గోడ పత్రికలను ముద్రించి ప్రచారం చేస్తున్నారు. పూర్వ విద్యార్థులందరూ ఈ పోటీలలో పాల్గొననున్నారు. క్రీడల్ని ప్రోత్సహించడానికి ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

వడ్డాదిలో వీపీఎల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

1న సాగర ఘోష బహిరంగ సభ

అనకాపల్లి పట్టణం: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలుచేయాలని కోరుతూ మార్చి 1న విశాఖపట్నంలో నిర్వహించనున్న సాగర ఘోష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రీ పింఛన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను శనివారం యూనియన్ సభ్యులతో కలిసి విడుదల చేశారు. విశాఖలోని జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగులకు రావాల్సిన రూ. 33 వేల కోట్ల బకాయిలు విడుదల చేయాలని, లేకుంటే సరైన ప్రత్యామ్నాయం చూపాలన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. సంఘ సభ్యులు రాజన్న, సన్యాసినాయుడు, ఎడ్ల కిశోర్ పాల్గొన్నారు.

పోస్టర్‌ను విడుదల చేస్తున్న సంఘ సభ్యులు

జీడిమామిడి తోట దగ్ధం

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: కొక్కిరాపల్లి శివారు రెల్లి కాలనీలో శనివారం మధ్యాహ్నం జీడిమామిడి తోటల్లో భారీగా మంటలు చెలరేగాయి. కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, స్థానిక యువకులు అగ్నిమాపక, విద్యుత్తు అధికారులకు సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకొని మంటలను అదుపు చేశారు. అప్పటికే సుమారు 16 ఎకరాల్లో పూత దశలో ఉన్న జీడిమామిడి తోటలు కాలిపోయాయి. పూత దశలో ఉన్న తోటలు కాలిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు నష్ట పరిహారం ఇప్పించాలని కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ మృతి

మునగపాక, న్యూస్‌టుడే: మునగపాక మండలం గణపర్తి వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ మృతిచెందింది. మతిస్థిమితంలేని మహిళ గణపర్తి వంతెన వద్ద తిరుగుతూ వాహనంపై వెళ్తున్న వారికి అడ్డంగా రావడంతో ప్రమాదం జరిగింది. తీవ్రంగా గాయపడిన మహిళను అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ప్రసాదరావు తెలిపారు.

తూలిపడి తలకు గాయం.. ఆటో ఢీకొని దుర్మరణం

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: పొట్టకూటి కోసం బిహార్ నుంచి బియ్యం మిల్లులో పని చేసేందుకు వచ్చాడు. మూత్ర విసర్జనకు రోడ్డు దాటి వెళ్లాడు. తూలిపడి రోడ్డుపై వెనక్కి పడటం, ఆ సమయంలో అటుగా వేగంగా వస్తున్న ఆటో అతడి మీదుగా వెళ్లడంతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. ఈ ఘటన నాతవరం మండలం వైబీపట్నంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై తారకేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్‌కు చెందిన నరేష్ మహతో (40) వైబీ అగ్రహారంలోని రైస్ మిల్లులో కూలీగా పనిచేస్తున్నాడు. ఉదయం 9 గంటల సమయంలో మిల్లు నుంచి బయటకు వచ్చిన అతడు మూత్ర విసర్జన చేసేందుకు రోడ్డు దాటి వెళ్లాడు. అనారోగ్యంతోపాటు మద్యం తాగి ఉండటంతో ఆ మత్తులో తూలి రోడ్డుపై పడటంతో తలకు గాయమైంది. ఆ సమయంలో గన్నవరం మెట్ట నుంచి వైబీపట్నం వైపు వస్తున్న ఆటో డ్రైవర్ గమనించి ముందు చక్రాన్ని తప్పించినప్పటికీ వెనుక చక్రం అతడి మీదుగా ఎక్కేసింది. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. సీసీ కెమెరా పుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సబ్బవరంలో జాతీయ వీల్‌ఛైర్ క్రికెట్ పోటీలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం గుల్లేపల్లిలో 5వ జాతీయ వీల్‌ఛైర్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించనున్నట్లు ఏసీఏ డిఫరెంట్ ఏబుల్ కమిటీ ఛైర్మన్ ఎస్.రామన్‌సుబ్బారావు, కార్యదర్శి వై.సూర్యనారాయణ తెలిపారు. శనివారం పీఎం పాలెం ఏసీఏ-వీడీసీఏ బి-మైదానంలో సంబంధిత వివరాలను వెల్లడించారు. ఏసీఏ ఆధ్వర్యంలో వీల్‌ఛైర్ క్రికెట్ అసోసియేషన్ (డబ్ల్యూసీఏఐ), దివ్యాంగుల క్రికెట్ అసోసియేషన్ (డీసీఏ) సంయుక్తంగా ఈ నెల 23 నుంచి 26 వరకు పోటీలు జరుగుతాయన్నారు. ఈస్ట్ జోన్ విభాగంలో ఏపీ, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల జట్లు పోటీల్లో పాల్గొంటాయన్నారు. సంబంధిత టోర్నీ బ్రోచర్‌ను ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ (చిన్ని), ఎంఎస్‌ఎంఈ ఛైర్మన్ టి.శివశంకర్‌రావు, ఎమ్మెల్యే పంచకర్ల సందీప్, నాయకులు గండి బాబ్జీ తదితరులు వేర్వేరుగా ఆవిష్కరించారన్నారు. ఏపీ పవర్ కమిటీ సభ్యుడు బొడ్డేపల్లి రఘు, అభయ్‌ప్రతాప్‌సింగ్ తదితరులు హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులు సంబంధిత టోర్నమెంట్ బ్రోచర్‌ను ప్రదర్శించారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	115	110
లైవ్	142	130
డ్రెస్డ్	206	230
స్కిన్‌లెస్	234	240

EENADU e Classifieds

REAL ESTATE

JOBS

GENERAL

TOURS AND TRAVELS

HOUSE FOR SALE

GENERAL

LAND FOR SALE

GENERAL

ప్రకృతి వ్యవసాయం విస్తరణకు చర్యలు

పాడేరు, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రకృతి వ్యవసాయం విస్తరించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ లాలం భాస్కరరావు పేర్కొన్నారు. వంతాడపల్లి గ్రామ శివారులోని పొలాల్లో శనివారం నేషనల్ మిషన్ ఫర్ నేచురల్ ఫార్మింగ్ ప్రాజెక్టులో భాగంగా రైతుల నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించే శిక్షణ నిర్వహించారు. 8 మండలాల ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి పలు అంశాలపై అవగాహన కల్పించారు. రైతుల భూ, పంట వివరాలు, సాగు విధానం వంటి సమాచారాన్ని కచ్చితంగా నమోదు చేయడం ద్వారా ప్రభుత్వ పథకాల అమల్లో పారదర్శకత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనంతరం మట్టినమూనాల సేకరణపై ప్రత్యేక శిక్షణ అందించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ భాస్కరరావు

సాంకేతికతతో ఉపాధి అవకాశాలు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకుని, ఉపాధి అవకాశాలు పొందాలని ప్రిన్సిపల్ విజయభారతి అన్నారు. స్థానిక డిగ్రీ కళాశాలలో ఎడ్రెస్ ఆగ్రో లిమిటెడ్ ఆధ్వర్యంలో అయిదురోజులుగా నిర్వహిస్తున్న డ్రోన్ టెక్నాలజీ శిక్షణ శిబిరం శనివారంతో ముగిసింది. విద్యార్థులకు థియరీ, ప్రయోగాత్మక శిక్షణ నిర్వహించారు. గ్రూప్స్ ద్వారా పలి తాలు విడుదల చేశామన్నారు. వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసు, శిక్షకులు శ్రీకాంత్, వైష్ణవి, జయరామ్, దుర్గాప్రసాద్, పీఎం ఉషా కోఆర్డినేటర్ రమణ, పూర్వారావు, ఉమ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ విజయభారతి, అధ్యాపకులు

పరీక్షల సమయం.. ఫోన్ వదిలేద్దాం

పాడేరు, చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పరీక్షల సమయంలో విద్యార్థులు తల్లిదండ్రుల సెల్‌ఫోన్ తీసుకుని కాలక్షేపం చేస్తున్నారు. వారి వినియోగానికి పిల్లలు చదువులో వెనుకబడిపోతున్నారు. పరీక్షలకు పూర్తి సమయం కేటాయించేందుకు సెల్‌ఫోన్ వినియోగాన్ని తగ్గించాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని జాగ్రత్తలు పాటిస్తే పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉందని విద్య, వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

స్థితి (అసర్) సర్వే ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పది మంది.. పది, ఇంటర్మీడియట్ విద్యార్థుల్లో అయిదుగురు స్మార్ట్ ఫోన్‌తో గడుపుతున్నారు. డిగ్రీ, ఆపై చదివే వారిలో 99 శాతం మందికిపైగా స్మార్ట్ ఫోన్లు వినియోగిస్తున్నారు. వీరంతా అత్యధిక సమయం సామాజిక మాధ్యమాలు చూసేందుకు వెచ్చిస్తున్నారని తేలింది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలివీ..

★ స్నేహితులతో చాటింగ్ తగ్గించాలి. ★ యూట్యూబ్ వీడియోలు, రీల్స్ చూడటం వల్ల ఎక్కువ సమయం వృథా అవుతోందని గ్రహించాలి. ★ తరచూ సెల్‌ఫోన్ చూడటం వల్ల చదువుపై ఏకాగ్రత తగ్గుతుంది. పరీక్షల సమయంలో దీనికి దూరంగా ఉండాలి. ★ సందేహాల నివృత్తి, గతంలో ప్రశ్నపత్రాలు, ఇతర సమాచారం కోసం సెల్‌ఫోన్ వినియోగం పేరిట ఇతర అంశాలు చూడడం మంచిది కాదు. ★ తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ వారిని చరవాణి నుంచి దూరంగా ఉంచాలి. ★ సెల్‌ఫోన్ వ్యసనంగా మారిన విద్యార్థులకు ప్రత్యేక కౌన్సెలింగ్ ఇప్పించాలి. ★ గత విద్యా

ఏకాగ్రత దెబ్బతింటుంది

సెల్‌ఫోన్ ఎక్కువగా వాడితే విద్యార్థుల ఏకాగ్రత దెబ్బతింటుంది. జ్ఞాపకశక్తి తగ్గి పరీక్షలు సరిగా రాయలేరు. విద్యార్థులు సందేహ నివృత్తికి సెల్‌ఫోన్ అవసరం లేదు. నిపుణులైన ఉపాధ్యాయులను సంప్రదించాలి. వారు చెప్పిన పాఠ్యాంశాలను అనుసరిస్తే మంచి మార్కులు సంపాదించవచ్చు. అధికంగా ఫోన్ వినియోగిస్తే ఆరోగ్యపరంగా సమస్యలు కూడా వస్తాయి. – రామకృష్ణారావు, జిల్లా విద్యాశాఖాధికారి

డిజిటల్ డ్రగ్

స్మార్ట్ ఫోన్ రెండు వైపులా పదును ఉన్న కత్తి వంటిది. వీటితో చాలా మంది విద్యార్థులు విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారు. దీనిని వైద్యభాషలో డిజిటల్ డ్రగ్‌గా పరిగణిస్తారు. నిద్రకు గంట ముందు స్క్రీన్ చూడొద్దు. ఫోన్ ఆకర్షణ తగ్గించుకోవాలంటే స్నేహితులు, క్రీడలకు సమయాన్ని వెచ్చించాలి. ధ్యానం, వ్యాయామం చేస్తే కొంత ఉపశమనం కలుగుతుంది. – నీలవేణి, డీసీహెచ్‌ఎస్, సూపరింటెండెంట్, ఏరియా ఆసుపత్రి చింతపల్లి

అల్లూరి జిల్లాలో..
పది విద్యార్థులు: 11,988 మంది
ఇంటర్ విద్యార్థులు: సుమారు పదివేల మంది

తొలగిన తాగునీటి కష్టాలు

స్పందనకు వందనం

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: ఎర్రవరంలో స్థానికుల తాగునీటి కష్టాలు గట్టెక్కాయి. ఇక్కడ తాగునీటి పథకాలు పనిచేయకపోవడంతో స్థానికులు అనేక అవస్థలు పడుతున్నారు. ఈ ఇబ్బందులను అక్కడ వార్డుసభ్యుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. 'ఈనాడు'లో శనివారం 'గొంతెండుతోంది' శీర్షికన చిత్రకథనం ప్రచురితమైంది. దీనికి ఎంపీడీఓ రమణబాబు, తాగునీటి సరఫరా విభాగం జేఈ కళ్యాణ్‌బాబు స్పందించారు. చేతిపంపునకు శనివారం మోటారును అమర్చి సమస్య పరిష్కరించారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు

కొయ్యూరు, న్యూస్‌టుడే: కాకరపాడు గిరిజన సంక్షేమ బాలుర జూనియర్ గురుకుల కళాశాలలో సోమవారం నుంచి జరుగనున్న ఇంటర్ పరీక్షల ఏర్పాట్లను తహసీల్దార్ మురళీబాబు శనివారం పరిశీలించారు. విద్యుత్తు, తాగునీరు తదితర సదుపాయాలపై ప్రిన్సిపల్ లక్ష్మణ్ ఆరా తీశారు. ప్రథమ సంవత్సరం 190 మంది, ద్వితీయ ఏడాది 157 మంది కలిపి 347 మంది పరీక్షలు రాయనున్నారని ప్రిన్సిపల్ తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని వివరించారు.

కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

అసంపూర్తిగా అదనపు భవనం

మర్రిపాలెం గ్రామంలోని గిరిజన సంక్షేమ బాలికల పోస్ట్‌మెట్రిక్ వసతిగృహం అదనపు భవన నిర్మాణం ఆరేళ్లుగా అసంపూర్తిగా దర్శనమిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో భవన నిర్మాణానికి రూ.రెండు కోట్లు మంజూరు చేశారు. 2020 జులై 7న ఈ పనులకు అప్పటి మంత్రి పుష్పశ్రీవాణి, అప్పటి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి శంకుస్థాపన చేశారు. ఆ వెంటనే పనులు ప్రారంభమయ్యాయి. బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో గుత్తేదారు మొదటి అంతస్తు స్లాబు వేసి వదిలేశారు. అప్పటినుంచి అసంపూర్తిగా దర్శనమిస్తోంది. ప్రస్తుతం ఉన్న భవనం సరిపోకపోవడంతో బాలికలు ఇబ్బందులు పడుతున్నారు.

– కొయ్యూరు, న్యూస్‌టుడే

అదే తీరు.. మారని పేరు!

రైతు భరోసా కేంద్రాలను కూటమి ప్రభుత్వం 'రైతు సేవా కేంద్రాలు'గా మార్చింది. ఇది జరిగి నెలలు గడుస్తున్నా డౌనూరు కేంద్రం పేరు నేటికీ మార్చలేదు. రైతు భరోసా కేంద్రానికి ముందున ఉన్న 'వైఎస్‌ఆర్' పదంపై తెలుపు రంగు వేశారు తప్పితే పేరుమార్చకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పేరు మార్పు చేయాలని పలువురు కోరుతున్నారు.

– కొయ్యూరు, న్యూస్‌టుడే

ఆశ్రమాల్లో అవస్థల విద్య

ఆశ్రమ వసతిగృహాల్లో మౌలిక సౌకర్యాలు కొరవడి విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. గిరిజన విద్య కోసం ప్రభుత్వం రూ.కోట్లు నిధులు వెచ్చిస్తున్నా.. సౌకర్యాల లేమి విద్యార్థులను వెంటాడుతోంది. గిరిజన సంక్షేమ అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే ఇబ్బందులు తప్పడం లేదు. తలుపులు, కిటికీలు, మంచాలు లేక గదుల్లో బాలలు కాలం వెళ్లదీస్తున్నారు. పెదబయలు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల అనుబంధంగా ఉన్న ఆశ్రమ వసతిగృహంలో తలుపులు, కిటికీలు లేవు. విద్యార్థులు కటిక నేలపై పడుకుంటున్నారు. పదేళ్లుగా ఇదే పరిస్థితి ఉన్నా పట్టించుకునే నాథుడే కరవయ్యారు. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

– పెదబయలు, న్యూస్‌టుడే

మూగజీవాలతో ముప్పుతిప్పలు

ప్రధాన రహదారులపై పశువుల సంచారం వాహన చోదకులకు ప్రాణ సంకటంగా మారుతోంది. నిత్యం రద్దీగా ఉండే మార్గాల్లో పశువులు విచ్చలవిడిగా సంచరిస్తున్నాయి. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవ్వడంతోపాటు తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. సంక్రాంతి తరువాత నుంచి గిరిజనులు పశువులను కట్టకుండా విడిచిపెట్టేస్తుండటంతో ఈ సమస్య ఉత్పన్నమవుతోంది. వీటి నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

– గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే

నిధుల్లేక నిరుపయోగంగా..

వైకాపా ప్రభుత్వంలో ప్రారంభించిన అభివృద్ధి పనులకు బిల్లులు మంజూరుకాని కారణంగా నేటికీ పూర్తి కాలేదు. ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. పెదబయలు మండలంలో 15 సచివాలయాల నిర్మాణాలు ప్రారంభించగా.. ఒక్క సచివాలయాన్నే పూర్తిచేశారు. ఆయుష్మాన్ భారత్, రైతు భరోసా కేంద్రాలు అసంపూర్తిగా ఉన్నాయి. పర్రెడలో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కేంద్రం పనులు స్లాబు దశలో నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం స్పందించి భవనాల నిర్మాణాలు పూర్తిచేసి, అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

– పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే

అ వీ ఇ వీ

ప్రతి సోమవారం 'మీ కోసం'

జి.మాడుగుల, న్యూస్‌టుడే: జి.మాడుగుల మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక- మీ కోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో డేవిడ్‌రాజు, తహసీల్దారు రాజ్‌కుమార్ తెలిపారు. ఉదయం 10 నుంచి 1 గంట వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్నిశాఖల అధికారులు హాజరవుతారన్నారు. ప్రజలు తమ సమస్యలపై అర్జీలు ఇవ్వొచ్చని పేర్కొన్నారు.

ఆశా కార్యకర్త ఎంపికకు సమావేశం

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు పీహెచ్‌సీ పరిధిలోని 6డీ క్యాంపులో ఆశా కార్యకర్త నియామకానికి శనివారం సమన్వయ సమావేశం నిర్వహించారు. వైద్యాధికారి అఖిల్ ఆధ్వర్యంలో అల్లూరి వీధిలోని సామాజిక భవనంలో ఈ సమావేశం ఏర్పాటుచేశారు. సుమారు 15 మంది దరఖాస్తు చేసుకోగా.. ఇందులో గ్రామస్థాయి కమిటీ ముగ్గురిని ఎంపిక చేసి నివేదికను జిల్లా వైద్యారోగ్యశాఖాధికారికి పంపించనున్నట్లు వైద్యాధికారి తెలిపారు. సర్పంచి దుర్జో, ఎంపీటీసీ సభ్యుడు సాంబమూర్తి, ఉప సర్పంచి వల్లీప్రసాద్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి అఖిల్

సీసీరోడ్ల నిర్మాణానికి వినతి

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: రింతాడ పంచాయతీలోని కొన్ని గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని తెదేపా మండల అధ్యక్షుడు పొత్తూరు కొండలరావు కోరారు. పార్టీ క్లస్టరు ఇన్‌ఛార్జి పాండురాజుతో కలిసి శనివారం గూడెంకొత్తవీధి ఎంపీడీఓ రమణబాబుకు వినతిపత్రం అందజేశారు. గత వైకాపా ప్రభుత్వం మారుమూల గిరిజన గ్రామాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. నేటికీ చాలాగ్రామాలకు సీసీరోడ్లు, అనుసంధాన రహదారులు లేవని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతులు ఇవ్వాలని, ప్రాధాన్యతాక్రమంలో వాటి పరిష్కారానికి ప్రయత్నం చేస్తామని ఎంపీడీఓ పేర్కొన్నారు.

గిరిజనులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై సురేష్

మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం

గూడెంకొత్తవీధి: మత్తు పదార్థాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దని గూడెంకొత్తవీధి ఎస్సై సురేష్ అన్నారు. మారుమూల జర్రెల, రాళ్లగెడ్డ గ్రామాల్లో గిరిజనులతో శనివారం సమావేశమయ్యారు. వ్యాపారుల మాయమాటలు నమ్మి, డబ్బుకు ఆశపడి గంజాయి సాగు, రవాణా వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే జైలు జీవితాన్ని అనుభవించాల్సి వస్తుందన్నారు. ఇటీవల మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, దాడులు, సైబర్ మోసాల నియంత్రణపై అవగాహన కల్పించారు. అనుమానిత కాల్స్, సందేశాలకు స్పందించకూడదన్నారు. గ్రామాల్లో చదువుకున్న యువత అప్రమత్తంగా ఉండి, అక్షర జ్ఞానం లేని వారికి అవగాహన కల్పించాలన్నారు.

దేవుడి పేరుతో రాజకీయాలు సిగ్గుచేటు

అరకులోయ, న్యూస్‌టుడే: దేవుడి పేరిట వైకాపా నీచ రాజకీయాలు చేస్తుండటం సిగ్గుచేటని ఆర్టీసీ ప్రాంతీయ ఛైర్మన్ దొన్నుదొర అన్నారు. అరకులోయలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వైకాపా నాయకులకు దేవుడంటే భక్తి లేదన్నారు. శాసనమండలిలో వేంకటేశ్వరస్వామి చిత్రపటాలను చెప్పులు వేసుకొని ప్రదర్శించటం అన్యాయమన్నారు. భక్తుల మనోభావాలతో వైకాపా ఆడుకుంటోందని విమర్శించారు. పరకామణిలో విదేశీ కరెన్సీని కొల్లగొట్టిన నిందితుడితో రాజీ చేసుకున్న ఘనత వైకాపా నాయకులదని ఎద్దేవా చేశారు. తెదేపా నాయకులు కుమార్, వెంకట్రావు, లైచోన్, కొములునాయుడు, భగత, మోహన్‌రావు పాల్గొన్నారు.

స్వచ్ఛ రథం ప్రారంభం

కొయ్యూరు, న్యూస్‌టుడే: కొయ్యూరు మండలానికి కేటాయించిన స్వచ్ఛ రథాన్ని ఎంపీపీ రమేష్‌బాబు, ఎంపీడీవో ప్రసాదరావు శనివారం ప్రారంభించారు. ఎంపీడీవో మాట్లాడుతూ.. స్వచ్ఛాంధ్ర సాకారానికి అందరూ కృషిచేయాలన్నారు. పంచాయతీల వారీగా చెత్త సేకరించనున్నట్లు పేర్కొన్నారు. తహసీల్దార్ మురళీబాబు, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యురాలు గంగాభవానీ తదితరులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సర్పంచి తదితరులు

రూ.4.5 కోట్లతో రహదారి నిర్మాణం

సీలేరు, న్యూస్‌టుడే: గుమ్మిరేవుల పంచాయతీ పులుసుమామిడి నుంచి దొరగొంది వరకూ రహదారి నిర్మాణానికి సర్పంచి ముర్ల కమలమ్మ శనివారం శంకుస్థాపన చేశారు. ఐదు కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి రూ.4.5 కోట్లు నిధులు విడుదలయ్యాయని తెలిపారు. ఈ రహదారి నిర్మాణానికి గత కొన్నేళ్లుగా ఈ ప్రాంతీయులు ఎదురుచూస్తున్నారు. కూటమి ప్రభుత్వం హయాంలో నిధులు విడుదల కావడంతో ఈ ప్రాంతీయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉప సర్పంచి జోరంగి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం

సీలేరు, న్యూస్‌టుడే: ధారకొండలో ఎస్టీ కమిషన్ ఛైర్మన్ సీహెచ్ బొజ్జిరెడ్డి శనివారం పర్యటించారు. ముందుగా ధారాలమ్మ ఆలయాన్ని సందర్శించారు. ఆయనకు అమ్మవారి చిత్రపటాన్ని నిర్వాహకులు అందజేశారు. ఆలయ సమస్యలను పురోహితుడు నారాయణమూర్తి, కమిటీ సభ్యులు ఆయనకు వివరించారు. అనంతరం ధారకొండ బాలుర ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. మరుగుదొడ్ల సమస్య, వసతిగృహంలో వర్కర్స్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు వివరించారు. అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అక్కడినుంచి పీహెచ్‌సీకి వెళ్లి రోగులతో మాట్లాడారు. వైద్యసేవలపై ఆరా తీశారు. పీహెచ్‌సీ ప్రాంగణంలో నిర్మిస్తున్న ల్యాబ్‌ను పరిశీలించారు. ఆర్వీనగర్ నుంచి పాలగెడ్డ వరకూ రహదారి దుస్థితిని సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యుడు విష్ణుమూర్తి ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

పీహెచ్‌సీ ఆవరణను పరిశీలిస్తున్న ఎస్టీ కమిషన్ ఛైర్మన్

సచివాలయాలతో పాలన చేరువ

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజల వద్దనే పాలన అందించేలా గత ప్రభుత్వం గ్రామ సచివాలయాలను నిర్మించిందని, గిరిజనులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు అన్నారు. మండలంలోని మారుమూల తమ్మంగుల పంచాయతీ కేంద్రంలో రూ.43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని శనివారం ప్రారంభించారు. గిరిజనులు మండల కేంద్రానికి వెళ్లకుండా కులు, ఆదాయ, తదితర ధ్రువపత్రాలను సచివాలయంలో పొందవచ్చునన్నారు. సచివాలయ సిబ్బంది రోజూ అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. జడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, ఎంపీడీవో సీతామహలక్ష్మి, సర్పంచి సలిమితి లక్ష్మయ్య, ఎంపీటీసీ సభ్యుడు అప్పారావు, జేఈ బాలకిషోర్, జల్లి సుధాకర్, బూసరి కృష్ణారావు, మోరి రవి తదితరులు పాల్గొన్నారు.

తమ్మంగుల్లో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు తదితరులు

గంజాయి రవాణాపై ప్రత్యేక దృష్టి

అరకులోయ, న్యూస్‌టుడే: గంజాయి రవాణా నియంత్రణపై అరకులోయ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. కిరండూల్ రైలులో సీఐ హిమగిరి, సిబ్బంది శనివారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికుల లగేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు.

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు రామాలయం కూడలి వద్ద శనివారం ఉదయం ఎస్సై యాసిన్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. నిషేధిత వస్తువుల రవాణా నియంత్రణపై దృష్టి పెట్టామని ఎస్సై తెలిపారు.

అరకు రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల లగేజీని తనిఖీ చేస్తున్న సీఐ హిమగిరి

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: పరిసరాల శుభ్రత అందరి బాధ్యతని ఎంపీడీఓ ధర్మారావు పేర్కొన్నారు. ముంచంగిపుట్టులో శనివారం స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్, వెలుగు కార్యాలయాల ఆవరణలో అధికారులు, సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు కలిసి చెత్తను తొలగించారు. ర్యాలీ చేపట్టారు. నాలుగు రోడ్ల కూడలి వద్ద ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఏఓ సూర్యనారాయణ మూర్తి, ఉపాధిహామీ ఏపీఓ వెంకటేశ్వర్లు, వెలుగు ఏపీఎం కళావతి పాల్గొన్నారు.

కొయ్యూరు: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తహసీల్దార్ మురళీబాబు అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లి ఐటీఐ కళాశాల వద్ద విద్యార్థులతో కలిసి స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఐటీఐ ప్రాంగణంలో మొక్కలు నాటి ర్యాలీ చేపట్టారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, ప్రిన్సిపల్ రామ్మోహనరావు, సిబ్బంది రమణ, తేజస్విని, ఆనంద్, దొర, రాంప్రసాద్, సతీష్, రణదీప్ పాల్గొన్నారు.

అరకులోయ, న్యూస్‌టుడే: పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులకు దూరంగా ఉండొచ్చని ఆర్టీసీ ప్రాంతీయ ఛైర్మన్ దొన్నుదొర అన్నారు. అరకులోయలోని ప్రాంతీయ వైద్య కేంద్రం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వ్యక్తిగత, పరిసరాల శుభ్రత ఎంతో అవసరమన్నారు. అనంతరం ర్యాలీ చేపట్టారు. తెదేపా నాయకులు దాసుబాబు, మహదేవ్, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలని ఎంపీడీవో డేవిడ్ రాజు పేర్కొన్నారు. జి.మాడుగులలో ప్లాస్టిక్ వినియోగంతో అనర్థాలు వివరించారు. ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎంఆర్‌సీ సావిత్రి, వెల్ఫేర్ అసిస్టెంట్ మనోజ్, ఉపాధ్యాయులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

చింతపల్లిలో వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు బాలయ్య

జి.మాడుగులలో ర్యాలీ

ముంచంగిపుట్టులో చెత్త ఏరుతున్న సిబ్బంది

అరకులోయలో..

బాక్సైట్ తవ్వకాలను వ్యతిరేకిస్తున్నాం

పాడేరు, న్యూస్‌టుడే: జిల్లాలో బాక్సైట్‌పై ప్రభుత్వానికి అందిన నివేదికలో వాస్తవాలు ప్రకటించాలని ఆదివాసీ ప్రజా సంఘాల నేతలు అప్పలనర్సయ్య, రాధాకృష్ణ తదితరులు కోరారు. జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. బాక్సైట్ తవ్వకాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. అరకు- చింతపల్లి అటవీ ప్రాంతంలోని ఆరు బ్లాకులు (చింతపల్లి, సప్పర్ల, అనంతగిరి, గుర్తేడు, గూడెం, కాటంరాజ్ కొండలు)లో సుమారు 615 మిలియన్ టన్నుల బాక్సైట్ నిల్వలు ఉన్నాయని గుర్తుచేశారు. ఏపీఎండీసీ పేరిట లీజులు మంజూరు చేసి.. మైనింగ్ పునఃప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తున్నట్లు వస్తున్న కథనాలతో ఆందోళనకు గురవుతున్నామన్నారు. గిరిజన సలహా మండలిలో బాక్సైట్ తవ్వకాలను వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆదివాసీలకు శతశాతం రిజర్వేషన్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ పి.అప్పలనర్సయ్య, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు వి.నాగేశ్వరరావు, ధర్మాన్నపడాల్, వై.కుమార్, సత్యనారాయణ, కార్తీక్, పోతురాజు, జగన్, భాను పాల్గొన్నారు.

కలెక్టర్ దినేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆదివాసీ ప్రజా సంఘాల ఐక్యవేదిక నేతలు

అధికారులు రాని సమావేశాలెందుకు?

కొయ్యూరు, న్యూస్‌టుడే: మండల సమావేశాలకు అధికారులు రావడం లేదంటూ ప్రజాప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ రమేష్‌బాబు అధ్యక్షతన శనివారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి అటవీశాఖ, ఎక్సైజ్, హార్టికల్చర్, జీసీసీ, సర్వశిక్షా అభియాన్ జేఈ, ఆర్‌అండ్‌బీ అధికారులు హాజరుకాకపోవడంపై ఎంపీపీ సహా ప్రజాప్రతినిధులంతా మండిపడ్డారు. అన్నిశాఖల అధికారులకు సమాచారం అందించామని ఎంపీడీవో ప్రసాదరావు తెలిపారు. మూడు మాసాలకు ఒకసారి జరిగే సమావేశానికి అధికారులు హాజరుకాకపోతే సమస్యలు ఎవరికి చెప్పుకోవాలంటూ సభ్యులు ప్రశ్నించారు. అధికారులు ఎంతకూ రాకపోవడంతో సమావేశం నుంచి బయటకు వచ్చి కార్యాలయం బయట బైఠాయించి నిరసన తెలిపారు. మండల ఉపాధ్యక్షురాలు నూకాలమ్మ, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ముసిలినాయుడు, ఎంపీటీసీ సభ్యులు అప్పారావు, గంగాభవానీ, సత్యవేణి, రత్నంతోపాటు సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయం వద్ద బైఠాయించి ప్రజాప్రతినిధుల నిరసన

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు 89853 66570	అరకులోయ: 63034 86346 చింతపల్లి: 94404 07658

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: కుమడ పంచాయతీలోని కెందుగుడ పాఠశాల పైకప్పు రేకులు పోయి విద్యార్థులు చదువుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. రేకులు అమర్చి మరమ్మతులు చేపట్టాలి. – **రామారావు, స్థానికుడు**

✔: కెందుగుడ పాఠశాలను పరిశీలించాం. మరమ్మతులు చేయిస్తాం. – కె.కృష్ణమూర్తి, ఎంఈఓ, ముంచంగిపుట్టు

రహదారి పనులు ప్రారంభం

చింతపల్లి, న్యూస్‌టుడే: తమ్మంగుల నుంచి కిలిమిసింగి రహదారి నిర్మాణ పనులను శనివారం ప్రారంభించారు. మూడు కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి గుత్తేదారు పిక్క రాయి వేసి వదిలేశారు. వీటి వల్ల ఈ మార్గంలో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయంటూ 'ఈనాడు'లో మేమున్నాం మీకుతోడుగా శీర్షికన చిత్రకథనం శనివారం ప్రచురితమైంది. దీనికి పీఆర్ ప్రాజెక్టు ఇంజినీరింగ్ అధికారి వెంకటేష్ వెంటనే స్పందించారు. గుత్తేదారులతో మాట్లాడి రహదారిని చదును చేయించే పనులు ప్రారంభించారు.

స్పందనకు వందనం

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

జి.మాడుగుల, న్యూస్‌టుడే: జి.మాడుగుల ఏకలవ్య పాఠశాల విద్యార్థి కిల్లో ఫెలిక్స్ ఆల్బర్ట్ శుక్రవారం గెడ్డలో మునిగి మృతి చెందిన విషయం తెలిసిందే. విద్యార్థి మృతితో కుటుంబసభ్యులు పాఠశాల వద్ద శనివారం ఆందోళన చేపట్టారు. ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు, బీసీవై పార్టీ ఇన్‌ఛార్జి రాజన్, పలు విద్యార్థి సంఘ నాయకులు పాఠశాలకు చేరుకొని ఘటనకు సంబంధించిన వివరాలు ఉపాధ్యాయులు, కుటుంబసభ్యులు, పోలీసులను అడిగి తెలుసుకున్నారు. దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ప్రభుత్వం నుంచి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. గురుకులాల కోఆర్డినేటర్ మూర్తి పాఠశాలకు చేరుకున్నారు. కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటామని, ఒకరికి ఉద్యోగం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన హామీతో కుటుంబసభ్యులు ఆందోళన విరమించారు. ఏటీడబ్ల్యూవో నాగశిరీష పాల్గొన్నారు.

గురుకులాల కోఆర్డినేటర్ మూర్తితో మాట్లాడుతున్న నాయకులు, బాధిత కుటుంబసభ్యులు

(c) eenadu

ఈనాడు
అమరావతి
గుంటూరు
ఆదివారం ఫిబ్రవరి 22, 2026

నేడు గుంటూరుకు సీఎం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివారం గుంటూరు రానున్నారు. భారతీయ టెక్ సంబంధించి కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో ఒప్పంద పత్రాలపై సంతకం చేయనున్నారు. ఇదే వేదికగా నిర్వహించే గ్రామీణ డాక్ సేవక్ సమ్మేళనంలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించనున్నారు. ఇందుకుగాను ఆదివారం మధ్యాహ్నం 3.15 గంటలకు తాడేపల్లిలోని నివాసం నుంచి ఆయన హెలికాప్టర్‌లో బయలుదేరి గుంటూరు నగరపాలక బొమ్మిదాలనగర్‌లోని శ్రీసత్యసాయి ఆధ్యాత్మిక సొసైటీ ప్రాంగణ సమీపంలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గాన బొమ్మిదాలనగర్‌కు చేరుకుంటారు. కార్యక్రమం అనంతరం 5.30 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి తాడేపల్లిలోని నివాసానికి వెళ్తారు.

భోజనం బాగుందా? వసతులున్నాయా?

జిల్లా జైలులో కలెక్టర్, జిల్లా జడ్జి ఆకస్మిక తనిఖీ

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లా జైలులో కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కల్యాణ్ చక్రవర్తి ఆకస్మిక తనిఖీలు చేశారు. వివిధ శాఖల అధికారులు కూడా పాల్గొన్నారు. బ్యారక్ చర్యలు, జైలు వసతి సదుపాయాలు, సంక్షేమ పథకాల అమలు, పారిశుద్ధ్యం, వంటశాల, సందర్శకుల గది, ఆసుపత్రిని పరిశీలించారు. ఖైదీలతో మాట్లాడి వసతులు, భోజన నాణ్యతపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. కుల వివక్ష వంటి సమస్యలున్నాయా? అని ఆరా తీశారు. జైలులో వసతులు, ఖైదీలకు అందిస్తున్న సదుపాయాలు, అమలు చేస్తున్న కార్యక్రమాలను జైలు పర్యవేక్షకుడు కాంతారావు వివరించారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసరావు, ఎస్పీ రమణమూర్తి, డీఎస్పీ అరవింద్, డీఎంహెచ్‌వో విజయలక్ష్మి, వ్యవసాయశాఖ జేడీ పద్మావతి, డీఈవో షేక్ సలీం బాషా, జిల్లా సాంఘిక సంక్షేమశాఖాధికారి చెన్నయ్య, పరిశ్రమల కేంద్రం జీఎం జయలక్ష్మి, జిల్లా ఉపాధి కల్పనశాఖ అధికారి దుర్గాబాయి, వయోజన విద్యాశాఖ ఉపసంచాలకులు అంజనేయులు, జైలర్లు, డిప్యూటీ జైలర్లు పాల్గొన్నారు.

జైలులో తనిఖీలు చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి కల్యాణ్ చక్రవర్తి, కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారుల బృందం

పాఠ్యాంశాలపై పట్టు.. అత్యుత్తమ మార్కులకు మెట్టు

న్యూస్‌టుడే – గుంటూరు విద్య, ఏటీ అగ్రహారం

'ఈనాడు – జిల్లా విద్యాశాఖ' ఆధ్వర్యంలో ఫోన్ ఇన్‌కు విశేష స్పందన

విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసిన పాఠ్యాంశాల నిపుణులు

పదో తరగతి పరీక్షల సమయం సమీపిస్తోంది. విద్యాశాఖ వంద రోజుల ప్రణాళిక ద్వారా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తోంది. ఆయా సబ్జెక్టుల్లో అత్యధిక మార్కులు సాధించడమెలా? ఒత్తిడిని ఎలా అధిగమించాలి? మిగిలిన సమయాన్ని ప్రణాళికాబద్ధంగా ఎలా సద్వినియోగం చేసుకోవాలి? ఆయా సబ్జెక్టుల్లో సందేహాలను నివృత్తి చేసేందుకు 'ఈనాడు – జిల్లా విద్యాశాఖ' ఆధ్వర్యంలో శనివారం ఫోన్ ఇన్ కార్యక్రమం గుంటూరులోని పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ కార్యాలయ హాలులో నిర్వహించారు. **ఉమ్మడి గుంటూరు జిల్లాతోపాటు ప్రకాశం, విజయనగరం జిల్లాల విద్యార్థులు కూడా ఫోన్లు చేశారు. మొత్తం 178కిపైగా ఫోన్‌కాల్స్ వచ్చాయి.** పరీక్షల వేళ ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని జిల్లా విద్యాశాఖాధికారి సలీం బాషా చెప్పారు. ఆయన ఆదేశాల మేరకు డీసీఈబీ కార్యదర్శి తిరుమలేశ్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

విద్యార్థులు, తల్లిదండ్రుల ప్రశ్నలకు ఫోన్‌లో సమాధానాలు చెబుతున్న ఉపాధ్యాయులు, చిత్రంలో డీఈవో సలీం బాషా

తెలుగు – చక్కని దస్తూరి.. అత్యధిక మార్కులకు దారి

అక్షర దోషాల్లేకుండా స్పష్టంగా చక్కని దస్తూరితో సమాధానాలు రాయాలి. వ్యాసరూప ప్రశ్నలకు కనీసం పది లేక పన్నెండు వాక్యాల్లో జవాబు ఉండాలి. విషయాన్ని బట్టి చిన్నచిన్న పేరాలుగా విభజిస్తే మంచిది. లఘు సమాధాన ప్రశ్నలకు కనీసం నాలుగైదు వాక్యాల్లో జవాబు ఉండాలి. బహుళైచ్ఛిక ప్రశ్నలకు సమాధానం రాసేప్పుడు అ, ఆ, ఇ, ఈ ఐచ్ఛిక అక్షరాలతోపాటు సంబంధిత పదాలు కూడా రాయాలి. పరిచిత పద్యాల్లో మొదటి రెండు పాఠాల్లోని (ప్రత్యక్ష దైవాలు, శతక మాధుర్యం) 11 పద్యాలు వాటి భావాలు క్షుణ్నంగా చదవాలి. పద్యం కింద ఇచ్చిన ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానాలు రాయాలి. పరిచిత గద్యాలు, గద్యభాగ పాఠాల్లోని ముఖ్యమైన పేరాలిస్తారు. వాటికింద ఇచ్చిన నాలుగు ప్రశ్నలకు ఒక్కో వాక్యంలో సమాధానం రాయాలి. ఉపవాచకంలో సంబంధించి రామాయణంలోని ఆరు కాండల నుంచి ఏదైనా నాలుగు సంఘటనలు అడుగుతారు. అది ఏ కాండకు సంబంధించిందో వాక్యరూపంలో రాయాలి. లఘు సమాధాన ప్రశ్నల్లో పద్యభాగం నుంచి ఐదు పాఠాల కవి పరిచయాలు చదవాలి. వ్యాసం, కథానిక, నాటకంలోని పాఠ్యభాగ నేపథ్యం చదవాలి. ఉపవాచకం నుంచి ఇచ్చిన 16 పాత్రల స్వభావాల్లో ఏదైనా ఒకటి అడుగుతారు.

- బి.ధర్మారెడ్డి, నారాకోడూరు జడ్పీహెచ్ఎస్, పి.శ్రీనివాసరావు జీఎంసీ ఉన్నత పాఠశాల, స్తంభాలగరువు తెలుగు ఉపాధ్యాయులు

సాంఘిక శాస్త్రం – సమాచార నైపుణ్యంతో మార్కులు

4, 8 మార్కుల ప్రశ్నలకు సైడ్ హెడ్డింగ్స్‌తో సమాధానాలు రాయాలి. 8 మార్కుల ప్రశ్నలను అర్థం చేసుకుని పాయింట్లవారీగా పూర్తి వివరాలతో రాస్తే మంచి మార్కులొస్తాయి. భారతదేశం, ప్రపంచపటం మ్యాప్‌లపై పక్కాగా సాధన చేస్తే 15 మార్కులు సులువుగా వస్తాయి. గతంలోని మోడల్ ప్రశ్నపత్రాలను తరచూ సాధన చేయాలి. చరిత్ర, భౌగోళికశాస్త్రం, పౌరశాస్త్రం, అర్థశాస్త్రంలోని ప్రాథమిక అంశాలపై పట్టు పెంచుకుంటే మార్కులు సులువుగా వస్తాయి. పాఠ్యపుస్తకం చదవడం వల్ల ఒక మార్కు ప్రశ్నల్లో 12 మార్కులు సాధించొచ్చు. గ్రాఫ్‌లు, పట్టికలు క్షుణ్ణంగా నేర్చుకుంటే వాటికి సంబంధించిన ప్రశ్నలకు సులువుగా సమాధానాలు రాయొచ్చు.

- ఎన్.కేశవరెడ్డి, జడ్పీహెచ్ఎస్, అనంతవరం, తుళ్లూరు మండలం; ఎం.నరేంద్ర, జడ్పీహెచ్ఎస్, ముట్లూరు, వట్టిచెరుకూరు మండలం

గణితం – సాధన.. పునశ్చరణ

ప్రమేయాలు, వృత్తాలు, ఉపరితల వైశాల్యాలు, త్రికోణమితి, త్రికోణమితి అనువర్తనల అధ్యాయాల్లోని సూత్రాలు, ముఖ్యాంశాలను జాగ్రత్తగా అధ్యయనం చేస్తే మంచి మార్కులు పొందొచ్చు. వాస్తవ సంఖ్యలు, పెయిర్ ఆఫ్ లీనియర్ ఈక్వేషన్స్, అరిథమెటిక్ ప్రోగ్రెషన్, కోఆర్డినేట్ జామెట్రీ, స్టాటిస్టిక్స్, ప్రాబబిలిటీ అధ్యాయాలను సాధన చేస్తే 40 మార్కులు సాధించొచ్చు. వీటిని బాగా పునశ్చరణ చేయాలి. గ్రాఫ్ పెయిర్ ఆఫ్ లీనియర్ ఈక్వేషన్స్‌లో ఒక్కో లీనియర్ ఈక్వేషన్‌కు రెండు పాయింట్లు తయారు చేసి వాటిని గ్రాఫ్‌లో గీయాలి. స్కేలు కూడా సమానంగా తీసుకోవాలి.

- తాతా సాంబశివరావు, గణితం ఉపాధ్యాయులు, జడ్పీహెచ్ఎస్ ఐనవోలు

ఆంగ్లం – ఛాయిస్ ప్రశ్నలను కూడా వదలొద్దు

కాంప్రహెన్షన్ ప్యాసేజ్‌కు జవాబులు రాసేప్పుడు పేరాగ్రాఫ్ క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకుని సమాధానాలు రాయాలి. పేరాగ్రాఫ్ కింద పాఠం పేరు ఇస్తారు. అది చూసి సారాంశం గుర్తు చేసుకుని పేరాగ్రాఫ్/పద్యం చదివి రాస్తే మంచి మార్కులొస్తాయి. 16వ ప్రశ్న దయాగ్రం పరిశీలించి సమాధానం గుర్తించాలి. సెక్షన్ 'బి'లో పాఠ్యపుస్తకం, వర్క్‌బుక్ నుంచి ప్రశ్నలుంటాయి. పాఠ్యాంశాల ఆధారిత ఇచ్చే ప్రశ్నలను తప్పనిసరి చదవాలి. విద్యాజ్యోతి పుస్తకంలోని గ్రామర్, వొకాబులరీ అంశాలను సాధన చేయాలి.సమాధానాలు సూటిగా, స్పష్టంగా రాయాలి. గ్రామర్ తప్పులు లేకుండా చూడాలి. ఛాయిస్ ప్రశ్నలకు కూడా సమాధానాలు రాసేందుకు ప్రయత్నించాలి.

- చావా శ్రీనివాసరావు సీనియర్ అధ్యాపకులు, డైట్ బోయపాలెం; జీవీఎల్ నరసింహారావు, చినకోండ్రుపాడు జడ్పీహెచ్ఎస్ ఆంగ్లం ఉపాధ్యాయులు

జీవశాస్త్రం

ఒక మార్కు ప్రశ్నల్లో ఏటీపీ, సీఎఫ్‌సీ, డీఎన్‌ఏ వంటి అబ్రివేషన్లు సాధన చేయాలి. రెండు మార్కులకు ప్రశ్నలను అర్థం చేసుకుని పాయింట్లవారీగా రాయాలి. ప్రయోగాల వివరణలు సైడ్ హెడ్డింగ్స్‌తో ఉద్దేశ్యం, పరికరాలు, ప్రయోగ విధానం, పరిశీలన తదితర అంశాలన్నీ రాయాలి. పటాలు చక్కగా గీయాలి. పట్టికల కింద ఇచ్చిన ప్రశ్నలను అర్థం చేసుకుని రాయాలి. జీవక్రియలు, ప్రత్యుత్పత్తి నుంచే 24 ప్రశ్నలు వస్తాయి. బొమ్మలు, బొమ్మ ఆధారిత ప్రశ్నలు, ఫ్లోచార్టులు, ప్రయోగాలు, ప్రయోగ ఆధారిత ప్రశ్నలు, పట్టికలు, పట్టిక ఆధారిత ప్రశ్నల మీద ప్రత్యేక దృష్టి పెడితే మంచి మార్కులొస్తాయి.

- జి.శాంతిప్రియ, జడ్పీహెచ్ఎస్, అంకిరెడ్డిపాలెం; డి.శివశంకరరావు, జడ్పీఉన్నత పాఠశాల, కంతేరు

హిందీ – ప్రశ్నలను అవగాహన చేసుకోండి

పరిచిత గద్యాంశం, పరిచిత పద్యాంశం, ఉపవాచకం, అపరిచిత గద్యాంశం, అనుసరిత పద్యాంశాల నుంచి ప్రశ్నలుంటాయి. కవి పరిచయాల్లో ఇచ్చిన సంకేత పదాలను జాగ్రత్తగా చదివి రాయాలి. 4 మార్కుల ప్రశ్నలకు నాలుగు లైన్లలో జవాబులు రాయాలి. ప్రశ్న ఏ పాఠం నుంచి అడిగారు? రచయిత ఎవరు? అనేది ప్రస్తావిస్తే బాగుంటుంది. నిబంధ్‌లేఖన్‌లో స్వచ్ఛ భారత్, రాష్ట్ర భాషా హిందీ, రాష్ట్రీయత్యోహార్ వంటివి సాధన చేయాలి. చేతిరాతలో తప్పుల్లేకుండా పదాలు, వాక్యాల మధ్య తగిన ఖాళీ ఇస్తూ దస్తూరి అందంగా ఉండేలా చూడాలి. సారాంశాల్లో లఘు ప్రశ్నల జవాబుల్లో ముఖ్యమైన బుల్లెట్ పాయింట్స్ అండర్‌లైన్ చేస్తే పూర్తి మార్కులు పొందే అవకాశం ఉంది. 16 నుంచి 30 ప్రశ్నలకు సరైన సమాధానం రాసేందుకు భాషాకీ బాత్ అభ్యాసాలను సాధన చేయాలి.

- షేక్ జిలానీ బాషా, కాసు శాయమ్మ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు

భౌతిక శాస్త్రం – తికమక పడొద్దు

ఎస్‌సీఈఆర్టీ ఇచ్చిన బ్లూప్రింట్ ప్రకారం చదివితే మంచి మార్కులొస్తాయి. బొమ్మలకు సంబంధించి కాంతి కిరణ చిత్రాలు, ఆమ్లాలు-క్షారాలు సాధన చేయాలి. ఎస్‌ఏ-1, గ్రాండ్ టెస్ట్‌లో ఇచ్చిన ప్రశ్నలన్నిటికీ సమాధానాలు నేర్చుకోవాలి. బాష్పీభవనం, ద్రవీభవనం, ఉష్ణోగ్రతల సహరణ, ఎండమావులు, ఇంద్రధనస్సు ఏర్పడే విధానం, ఏసీ, డీసీ జనరేటర్ పనిచేసే విధానం, క్వాంటం సంఖ్యలు, నూతన ఆవర్తన పట్టిక నిర్మాణం సాధన చేయాలి. ఆమ్లాలు- క్షారాలు, పరమాణు నిర్మాణం, లోహసంగ్రహణ శాస్త్రంపై పట్టు సాధించాలి.

- కెల్లంపల్లి నాగేశ్వరరావు, ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల, పాతబస్టాండ్

చంద్రగ్రహణంతో నృసింహుని సేవల్లో మార్పులు

మంగళగిరి, న్యూస్‌టుడే: వచ్చే నెల 2, 3 తేదీల్లో మంగళగిరి లక్ష్మీనృసింహస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించే పూజా కార్యక్రమాల్లో చంద్రగ్రహణం కారణంగా మార్పులు చేసినట్లు ఆలయ సహాయ కమిషనర్ పోగంటి సునీల్‌కుమార్ తెలిపారు. 2వ తేదీ ఉదయం 6 గంటలకు సాయంకాలార్చన, తీర్థగోష్ఠి, 7 గంటలకు శ్రీవారు, అమ్మవారి ఎదుర్కోలు ఉత్సవం, రాత్రి 10 గంటలకు స్వామివారిని కల్యాణ వేదికపైకి తోడ్కొని వెళ్లడం, 12 గంటలకు స్వామివారి కల్యాణం, తెల్లవారుజాము 3 గంటలకు మాడ వీధుల్లో గరుడోత్సవం ఉంటాయన్నారు. 3వ తేదీ వేకువ జామున 4 గంటలకు తీర్థ బిందె, 4:20 గంటలకు ప్రాతఃకాలార్చన, 5 గంటలకు బలిహరణ, తీర్థగోష్ఠి, ఉదయం 6:30 గంటల నుంచి 7:30 వరకు రథంపై శ్రీస్వామివారి దర్శనం భక్తులకు కల్పిస్తారు. తరువాత స్వామివారిని ఆలయ ప్రవేశం చేయించి.. ఆలయ ద్వార బంధనం చేస్తారని ఈవో చెప్పారు.

పానకాల స్వామి దర్శనం గంటన్నర మాత్రమే

మంగళగిరి కొండపై పానకాల స్వామి దర్శనం ఈ నెల 3వ తేదీ గంటన్నర మాత్రమే కల్పించనున్నారు. ఉదయం 7 గంటల నుంచి 8.30 వరకు భక్తులను అనుమతిస్తారు. ఆ తరువాత ఆలయాన్ని మూసివేయనున్నట్లు ప్రకటించారు.

రంజాన్ వేళలు
ఇఫ్తార్: (ఆదివారం)
సాయంత్రం: 6.18
సహరి: (సోమవారం)
ఉదయం: 5.12

కాలువలకు 15 వరకు నీరు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : గుంటూరు, బాపట్ల తదితర జిల్లాలకు మార్చి 15 వరకు నీరు ఇవ్వాలని జలవనరుల శాఖ అధికారులు నిర్ణయించారు. నగరంలోని ప్రకాశం బ్యారేజీ నుంచి శనివారం 2,656 క్యూసెక్కులు విడుదల చేశారు. వీటిలో కృష్ణా తూర్పు ప్రధాన కాలువకు 502 క్యూసెక్కులు, కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు 200, గుంటూరు ఛానల్‌కు 144 క్యూసెక్కుల మేర ఇస్తున్నారు. కృష్ణా తూర్పు ప్రధాన కాల్వ నుంచి కేఈబీకి 302, బందరు కాలువకు 200 క్యూసెక్కుల చొప్పున వదిలారు. ప్రకాశం బ్యారేజీ వద్ద నీటి మట్టం 12 అడుగులకు గాను.. 11.9 అడుగులు ఉంది. పులిచింతల ప్రాజెక్టు నుంచి విద్యుత్తు ఉత్పాదన ద్వారా దిగువకు సుమారు 2,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. వాగులు, వంకల నుంచి వచ్చే నీటితో కలిపి ప్రకాశం బ్యారేజీకి సుమారు 2,650 క్యూసెక్కుల మేర నీరు వస్తోంది.

ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

- రేపటి నుంచే ప్రారంభం
- జ్ఞానభూమి యాప్‌లో పరీక్ష కేంద్రాలకు రూట్‌మ్యాప్

పరీక్షలకు సంబంధించి సందేహాలు, సమస్యలుంటే ఫోన్ చేయాల్సిన హెల్ప్‌లైన్ నంబరు: 0863- 2221544

ఇంటర్ పరీక్ష కేంద్రాలు: 87
విద్యార్థులు: 68,898
సమయం: ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు
పరీక్ష కేంద్రాల్లో: ఐదు ప్రభుత్వ కళాశాలలు.. మిగిలినవి ప్రైవేటు కళాశాలలు
సీసీ కెమెరాలు: 1,347

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: ఇంటర్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. వచ్చే నెల 24 వరకు నిర్వహిస్తారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశామని **ఆర్ఐవో జి.సునీత** శనివారం చెప్పారు.

☛ పరీక్ష హాలులోకి విద్యార్థులను ఉదయం 8.30 గంటలకు అనుమతిస్తారు. ☛ హాల్ టికెట్, పెన్‌లు మినహా ఇతర వస్తువులను తీసుకెళ్లకూడదు. ☛ నిరంతర తనిఖీలకు మూడు సిట్టింగ్, నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేశారు. ☛ డీఈసీ సభ్యులు కూడా పరీక్షల తీరును పర్యవేక్షిస్తారు. ☛ పరీక్ష కేంద్రాలను నో ఫోన్ జోన్లుగా ప్రకటించారు. ☛ చీఫ్ సూపరింటెండెంట్లు పరీక్షకు అరగంట ముందు ప్రక్రియ నిర్వహణలో భాగంగా బేసిక్ ఫోన్ వినియోగించొచ్చు. ☛ విద్యార్థులకు పరీక్ష కేంద్రాలు సులువుగా తెలిసేలా ఆయా కూడళ్లలో బ్యానర్లు ఏర్పాటు చేయించారు. కేంద్రాలన్నింటినీ జియో ట్యాగ్ చేశారు. ☛ జ్ఞానభూమి యాప్ ద్వారా పరీక్ష కేంద్రాల రూట్ మ్యాప్ సులువుగా తెలుసుకోవచ్చు. ☛ మూడు సెట్ల మెటీరియల్‌ను ఇప్పటికే ఆయా కేంద్రాలకు పంపించారు.

హాల్ టికెట్లు ఇలా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

ఫీజులు చెల్లించలేని విద్యార్థులకు హాల్‌టికెట్లు ఆపకూడదని, ప్రైవేటు యాజమాన్యాలు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సునీత హెచ్చరించారు. విద్యార్థులు https://bie.ap.gov.in వెబ్‌సైట్‌లో గత హాల్‌టికెట్ నంబరు/ఆధార్ నంబరు/పుట్టిన తేదీ వివరాలు నమోదు చేసి పొందొచ్చు. మనమిత్ర వాట్సాప్ నం. 95523 00009 సర్వీస్ ద్వారా హాయ్ అని మెసేజ్ పెట్టి హాల్ టికెట్ పొందొచ్చు. వాటిపై ప్రిన్సిపల్ సంతకం లేకపోయినా పరీక్షకు అనుమతిస్తారని సునీత వివరించారు.

విద్యార్థుల కళా ప్రదర్శన

సాంస్కృతిక సంబరం.. సంప్రదాయ సౌరభం

వీఐటీ-ఏపీలో ఘనంగా విటోపియా-2026

ఈనాడు, అమరావతి–న్యూస్‌టుడే, తుళ్లూరు

సంస్కృతి పరిఢవిల్లింది.. సంప్రదాయం ఉట్టిపడింది.. ఆకట్టుకునే వేషధారణలు, కనువిందు చేసే నృత్యాలతో అమరావతిలోని వీఐటీ-ఏపీ ప్రాంగణం సందడిగా మారింది. రంగురంగుల విద్యుద్దీపాలంకరణల మధ్య ఈలలు, కేరింతలతో యువత సందడి చేసింది. వార్షిక క్రీడా సాంస్కృతిక ఉత్సవం 'విటోపియా-2026' ఈసారి ఆద్యంతం భిన్నంగా సాగింది. శనివారం సాయంత్రం 5 గంటలకు కార్యక్రమాలు ప్రారంభం కాగా.. తొలుత వివిధ దేశాలు, భారత్‌లోని అనేక రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో వసుధైకం ర్యాలీ నిర్వహించారు. అనంతరం వీఐటీ-ఏపీ విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ పి.అరుల్మోళివర్మన్ ఆధ్వర్యంలో కళా ప్రదర్శన ప్రారంభమైంది. తొలుత నేపాల్, బంగ్లాదేశ్, ఉగాండా, శ్రీలంక, ఇరాక్, టాంజానియా, ఘనా తదితర దేశాలకు చెందిన వీఐటీ-ఏపీ విద్యార్థులు తమ జాతీయ పతాకాలు చేతబూని.. తమ ప్రాంత వస్త్రధారణ, సంప్రదాయాలను ప్రతిబింబించేలా వారి మాతృభాషలో గీతాలను ఆలపిస్తూ సందడి చేశారు.

కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు..

విదేశీ విద్యార్థుల ప్రదర్శనల అనంతరం భారతదేశంలోని అనేక రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు తమ ప్రాంత నాగరికత, సంస్కృతికి అద్దం పట్టేలా కళారూపాలు ప్రదర్శించారు. తెలంగాణ బృందం గుస్సాడీ నృత్యాన్ని ప్రదర్శించి, దాని గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించింది. ఆంధ్రప్రదేశ్ నుంచి 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ' గీతాన్ని నృత్య రూపకంగా ప్రదర్శించి.. లంబాడీ, కోయ నృత్యాలు, 'రఘుకుల తిలకా' అంటూ చెక్కభజన చేశారు. బిహార్‌కు చెందిన విద్యార్థులు సీతారామకల్యాణం ఘట్టాన్ని రమ్యంగా ప్రదర్శించారు. గుజరాత్ బృందం దాండియా నృత్యంతో.. మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్ విద్యార్థులు తలపై నెమలి పింఛాలతో పల్లకీతో ఊరేగింపుగా వచ్చి తమ సంస్కృతిని చాటిచెప్పారు. విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ జగదీష్ చంద్ర ముదిగంటి, విటోపియా కన్వీనర్ ఎస్.గోపీకృష్ణన్, స్టూడెంట్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఖదీర్‌పాషా పాల్గొన్నారు.

ప్రతిభకు చక్కటి వేదిక

వివిధ కళలు, క్రీడా పోటీల ద్వారా విద్యార్థుల్లో ప్రతిభ వెలికితీయడానికి ఇలాంటివి దోహదపడతాయి. వివిధ రాష్ట్రాలు, దేశాల విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

- నిహారిక, బీటెక్ ప్రథమ, దుబాయ్

పరై కళ ప్రదర్శన చేశాం

మా రాష్ట్రంలో ఏ కార్యక్రమమైనా పరై వాయిద్యాలతో ప్రారంభిస్తారు. ఆలయాలు, ఊరేగింపుల్లో ఈ కళ తప్పనిసరి. ఇక్కడి ఉత్సవ్‌లో ఆ కళను ప్రదర్శించడం ద్వారా మంచి గుర్తింపు వచ్చింది.

- భగవత్, బీటెక్ తృతీయ, తమిళనాడు

భిన్నత్వంలో ఏకత్వం

వివిధ రాష్ట్రాలు, దేశాల విద్యార్థులు భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటారు. ఒకరినొకరు గౌరవించుకుంటూ.. స్నేహపూర్వక వాతావరణంలో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

- అమిందిత సినోమీ, ఇంగ్లిష్ అసిస్టెంట్ ప్రొఫెసర్

తేలిన జరీబు భూముల లెక్క

71 దరఖాస్తుల ఆమోదం

ఈనాడు, అమరావతి: రాజధాని అమరావతి ప్రాంతంలోని తుళ్లూరు మండలంలో బోరుపాలెం, అబ్బరాజుపాలెం, రాయపూడి, కొండమరాజుపాలెం, తుళ్లూరు గ్రామాల్లో భూసమీకరణకు భూములిచ్చిన రైతుల్లో 71 మంది భూములను జరీబుగా ప్రభుత్వం గుర్తించింది. మరో 17 మందికి చెందిన భూములను మెట్టగా తేల్చింది. ఏడాది పొడవునా మూడు పంటలు పండే అత్యంత సారవంతమైన భూములను జరీబుగా పరిగణిస్తున్నారు. సీఆర్డీఏ భూసమీకరణ సమయంలో మెట్ట, జరీబుగా వర్గీకరించి అందుకు అనుగుణంగా రిటర్నబుల్ ప్లాట్లు, ప్రయోజనాలు కల్పించింది. ఈ నేపథ్యంలో తమ భూములను జరీబుగా గుర్తించాలని గతంలో 88 మంది దరఖాస్తు చేశారు. దీనిపై ప్రభుత్వం నియమించిన రాష్ట్రస్థాయి కమిటీ క్షేత్రస్థాయిలో పరిశీలించి, భూసారపరీక్షల నివేదికలు, రికార్డులతోపాటు సాంకేతిక అంశాలను పరిగణనలోకి తీసుకుంది. ఇందుకు డిసెంబరు 8, 2014 తేదీని ప్రాతిపదికగా తీసుకుని 2016లో ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా 202.25 ఎకరాలను పరిశీలించి నివేదిక ఇచ్చింది. పరిశీలించిన ప్రభుత్వం తుదినిర్ణయం తీసుకోవడంతో మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ శనివారం ఉత్తర్వు 196 జారీ చేసింది. ఇందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సీఆర్‌డీఏ కమిషనర్‌ను ఆదేశించింది.

MARGADARSI CHIT FUND PVT LTD.
Chit Groups are available at our ARUNDELET Branch.

Chit Group	Duration In Months	Monthly Installment	Chit Value
LT VV	50	2,00,000	1,00,00,000
LT V	50	1,00,000	50,00,000
LT D	50	50,000	25,00,000
LT C	50	30,000	15,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
FT B	40	5,000	2,00,000
TT V	30	1,00,000	30,00,000
TT C	30	30,000	9,00,000

Please Contact Branch Manager Mr.G.SIVA RAMA KRISHNA, for further details. Mobile Nos. 96187-71325, 91549-87873 Landline: 0863-2353932.

జడ్పీ బడ్జెట్‌కు వైకాపా మోకాలడ్డు

అభివృద్ధి పనుల ప్రతిపాదనలపై అభ్యంతరం

జిల్లా పరిషత్తు, న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లాపరిషత్తు 2026-27 అంచనా బడ్జెట్‌ను ఆమోదించకుండా వైకాపా జడ్పీటీసీ సభ్యులు మోకాలడ్డారు. నిధులు లేకుండా రూ.30 కోట్ల విలువైన పనులను ఎలా ప్రతిపాదిస్తారని రొంపిచర్ల వైకాపా సభ్యుడు పిల్లి ఓబుల్‌రెడ్డి ప్రశ్నించి వ్యతిరేకిస్తున్నామన్నారు. శనివారం గుంటూరులోని జడ్పీ సమావేశ మందిరంలో జిల్లాపరిషత్తు సర్వసభ్య సమావేశం క్రిస్టినా అధ్యక్షతన నిర్వహించారు.

చైర్‌పర్సన్ క్రిస్టినాని ప్రశ్నించి బయటకు వెళుతున్న అమరావతి జడ్పీటీసీ మామ సాంబయ్య

జడ్పీ గణాంకాధికారి పి.శామ్యూల్‌పాల్ చదివి వినిపించిన బడ్జెట్ ప్రతిపాదనలు

వివరాలు	2025–26 సవరణ	2026–27 అంచనా
	(రూ.లలో)	
ఆదాయం	53,85,75,000	54,10,05,000
వ్యయం	50,45,75,000	51,40,15,000
మిగులు బడ్జెట్	3,40,00,000	2,69,90,000

వాదోపవాదాల మధ్య..

చైర్‌పర్సన్ క్రిస్టినా మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నుంచి మొదటి విడతలో రూ.8.50 కోట్లు విడుదలయ్యాయని, రెండో విడతలో రూ.9 కోట్లు వస్తాయని చెప్పారు. స్టాంప్ డ్యూటీ కింద రూ.18 కోట్లకు రూ.కోటి విడుదలైందన్నారు. జడ్పీటీసీ ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ రూ.37 కోట్ల పనులకు ముందస్తుగా మంజూరు చేస్తే.. రూ.17 కోట్లే అందుబాటులో ఉన్నప్పుడు..కొత్తగా మరో రూ.30 కోట్ల పనులకు ఎలా ముందస్తు అనుమతులిచ్చారని ప్రశ్నించారు. జంగా వెంకటకోటయ్య, ఈడ్పుగంటి కరుణకుమారి, కో-ఆప్షన్ సభ్యుడు సర్దార్ హష్మి మాట్లాడుతూ జడ్పీటీసీ సభ్యుల ప్రతిపాదనలకు చోటులేకుండా చేశారన్నారు. బడ్జెట్‌లో ప్రతిపాదించిన పనులను తిరస్కరిస్తున్నామని ఓబుల్‌రెడ్డి చెప్పడంతో ఛైర్‌పర్సన్ క్రిస్టినా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరి మధ్య వాదోపవాదాలు జరిగాయి. ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు మాట్లాడుతూ గత ఐదేళ్లలో నిధులు పక్కదారి పట్టించారని, అభివృద్ధి పనులు విస్మరించారన్నారు. ఓబుల్‌రెడ్డి తాము బడ్జెట్‌ను తిరస్కరిస్తున్నామని చెప్పి కొంతమందితో బయటకెళ్లారు. అజెండాను ఆమోదిస్తున్నట్లు ప్రకటన చేయాలని క్రిస్టినా కోరగా.. ఓటింగ్ నిర్వహించాలని భావించినా సరిపడా సభ్యుల్లేక విరమించుకున్నారు.

కోరం లేక వాయిదా

ఉదయం 11.30 గంటలకు 32 మంది జడ్పీటీసీలు, ఇద్దరు ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సీ, కో-ఆప్షన్ సభ్యుడు ఒకరు చొప్పున మొత్తం 36 మంది హాజరు కాగా.. మధ్యాహ్నం 2.15 గంటలకు 15 మందే ఉన్నారు. సభ్యులు 27 మంది ఉంటేనే కోరం సరిపోతుంది. దీంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నామని క్రిస్టినా ప్రకటించారు. వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు, కలెక్టరు ఎ.తమీమ్ అన్సారియా, జడ్పీ ఉపాధ్యక్షురాలు బత్తుల అనురాధ, డీసీఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ భీమినేని వందనాదేవి పాల్గొన్నారు.

షాడోలు కూర్చున్నా పట్టించుకోరే..?

అమరావతి సభ్యురాలు ఈడ్పుగంటి కరుణకుమారి మామయ్య చిలకా సాంబయ్య, పెదనందిపాడు జడ్పీటీసీ సభ్యురాలు కల్లూరి అన్నపూర్ణ భర్త కల్లూరి నాగేశ్వరరావు సభ్యులతో కలిసి కూర్చున్నా సిబ్బంది పట్టించుకోలేదు. నిబంధనల ప్రకారం సభ్యులు మాత్రమే కూర్చోవాలి. వద్దకు వెళ్లి ఛైర్‌పర్సన్ క్రిస్టినాను చిలకా సాంబయ్య ప్రశ్నించడం గమనార్హం.

నిర్యాణము

ప్రముఖ పారిశ్రామికవేత్త,
కీ.శే. భావన రామచంద్రరావు (రాము) గారు
ది: 09-02-2026న స్వర్గస్థులైనారు.
పెద్దకర్మ: ది: 23.02.2026 (సోమ)
సోమవారం తెనాలి సుల్తానాబాద్‌లోని సువర్ణదాయ ఫంక్షన్ హాల్ నందు జరుగును.
కావున తెలియపరచటమైనది.

B.SRINIVASARAO
POWER CONSTRUCTIONS PVT.LTD.
Autonagar, TENALI

(c) eenadu

23, 24 తేదీల్లో కేఎల్‌యూలో మహిళా సమిట్

తాడేపల్లి, న్యూస్‌టుడే: అంతర్జాతీయ మహిళా సమిట్‌ను కేఎల్‌యూలో ఈ నెల 23, 24 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ రూతు రమ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించే ఈ కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ సలహాదారు సీతాశర్మ, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ, పలువురు పారిశ్రామికవేత్తలు హాజరవుతారని తెలిపారు. మహిళల్లో నాయకత్వం, ఆరోగ్యం, ఆవిష్కరణలు, పరిశ్రమల స్థాపన సామాజిక న్యాయం వంటి అంశాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

పంచాయతీ సొమ్ము కాజేశారు..!

కొల్లిపర, న్యూస్‌టుడే: గ్రామాల అభ్యున్నతికి ప్రభుత్వం కేటాయించిన నిధులను దుర్వినియోగం చేశారు. ఈ నెల 17న ఈనాడులో ప్రచురితమైన 'పంచాయతీల నిధులు రూ. కోటికి పైగా స్వాహా' కథనంతో అధికారులు అప్రమత్తమయ్యారు. మండల పరిధిలోని తూములూరు, చెముడుబాడు, చక్రాయపాలెం, మున్నంగి గ్రామాల్లో నిధులు దుర్వినియోగం విషయం తెలిసిందే. కేంద్రప్రభుత్వం 2021-22 ఆర్థిక సంవత్సరంలో పీఎంఏజీవై పథకంలో భాగంగా మండల పరిధిలోని చెముడుబాడు, సిరిపురం, దంతలూరు, పెదప్రరుకు రూ. 80 లక్షల నిధులు విడుదల చేసింది. ఈ క్రమంలో చెముడుబాడు గ్రామానికి రూ. 19.65 లక్షల నిధులు పంచాయతీ ఖాతాలో ప్రభుత్వం జమ చేసింది. ఈ నేపథ్యంలో పరిశీలించిన అధికారులు సంబంధిత నిధులు 2021-22, 2022-23 ఆర్థిక సంవత్సరాల్లో వినియోగించినట్లు రికార్డుల్లో నమోదు చేయని విషయాన్ని గుర్తించారు. తరువాత ఆర్థిక సంవత్సరంలో గంపగుత్తగా రూ. 15.93 లక్షలు డ్రా చేసినట్లు.. ఓడీ ఖాతాలోని మరో రూ. 3 లక్షల నిధులు డ్రా చేసుకున్నట్లు తెలుసుకున్నారు. ఈనాడు కథనంతో స్పందించిన డీఎల్‌పీవో, ఎంపీడీవోలు అదనపు ఎంపీడీవోకు లేఖ (మెమో)ను జారీ చేయడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో చర్యలకు ఉపక్రమించాల్సి వచ్చింది. గత ఐదు సంవత్సరాలు కార్యదర్శులుగా విధులు నిర్వహించిన లక్ష్మి, ఉషల నుంచి వివరణ తీసుకున్నారు. నిధుల దుర్వినియోగంపై నిగ్గుతేల్చేందుకు సంబంధిత క్యాష్‌బుక్‌లు అందుబాటులో లేవని పేర్కొనడం విశేషం.

స్వచ్ఛతతోనే ఆరోగ్య జీవనం సాధ్యం

అధికారులతో కలిసి చెత్త ఊడుస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

మేడికొండూరు: 'ఇళ్లు, వీధుల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత. సీఎం చంద్రబాబు నేతృత్వంలో స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యాలు చేరుకోవాలి. స్వచ్ఛతతోనే ఆరోగ్య జీవనం సాధ్యపడుతుంది' అని కలెక్టర్ తమీమ్ అన్సారియా అన్నారు. మేడికొండూరు మండలం పేరేచర్లలో శనివారం నిర్వహించిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అధికారులతో కలిసి వీధులు శుభ్రం చేయడంతో పాటు మొక్కలు నాటారు. స్థానిక మహిళలతో మాట్లాడి చెత్త సేకరణపై ఆరా తీశారు. అనంతరం ఇక్కడి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సదస్సులో అన్సారియా మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యాలను వివరించారు. పాఠశాల 9వ తరగతి విద్యార్థిని పలకలూరి పూజిత స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమ ప్రాధాన్యాన్ని వివరిస్తూ పాడిన పద్యం ఆకట్టుకుంది. అనంతరం కలెక్టర్ పారిశుధ్య కార్మికులకు రక్షణ పరికరాలు (కిట్లు) అందించారు. పంచాయతీ ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటు చేసిన సామూహిక మరుగుదొడ్ల నిర్వహణను పరిశీలించారు. అదనపు తరగతి గదులు కట్టించాలని, రోడ్లు, డ్రెయిన్లు నిర్మించాలని స్థానికులు ఆమెకు విజ్ఞప్తి చేశారు. తొలుత కలెక్టర్ మహాత్మా గాంధీ, బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. డీపీవో నాగసాయి కుమార్, జడ్పీటీసీ సభ్యుడు కందుల సిద్ధయ్య, సర్పంచి దేవరకొండ రాజ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted Investors in Guntur for India's Fastest Growing Education Institutions. Contact: 9542513426.

Solar Franchisee in Guntur District, agents also Welcome further Information Call: 9177721609.

మా దగ్గర లాటిన్ అమెరికా నుండి వచ్చిన మహాగాని శాంటామారియా మరియు గ్రెనాడిల్ రోజ్‌వుడ్ తరహా హార్డ్‌వుడ్ స్టాకు ఉన్నది. గుంటూరు. 90031 78337.

FOR SALE

80 bed capacity Hospital building for sale, in Old club road, Guntur, 5floors with cellar, 15000 sq.ft built in area. contact: 9394101911, 9346119595.

గుంటూరులో వున్న మా కోళ్ళ ఫారం నందు గల కోళ్ళ ఎరువు, గోతాలు అమ్మబడును. గుంటూరు-7. ఫోన్: 93462 27777.

BUILDING CONSTRUCTION

మీ సొంత స్థలంలో మీకు నచ్చిన విధంగా, చ॥అ॥ ప్రకారం పూర్తి కాంట్రాక్ట్ పద్ధతిలో కన్‌స్ట్రక్షన్స్ చేయబడును. శిష్టా శ్రీనివాసులు, బిల్డర్. ✆ 93907 05477.

AP Govt Municipal TDR Bonds కలిగియుండి అమ్మదలచిన వారు సంప్రదించండి. 99082 76856.

కోటి పాత బిల్డింగ్స్, పెంకుటిల్లు, రేకులషెడ్లు పగలకొట్టి నేలమట్టం చేయబడును. పాతదర్వాజాలు, కిటికీలు, కలప, ఐరన్ కొనబడును. సెల్లార్ తీయబడును. 9949760367.

WATER PROOFING

బాత్‌రూమ్ లీకేజీ గోడలపై చెమ్మ,శ్లాబ్‌లీక్, సంప్‌లీక్, శ్లాబ్‌క్రాక్స్, వాల్‌క్రాక్స్, ఏలీకేజీనైనా గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. 8096113137, 9642458892.

BOREWELLS

నాగార్జున బోర్‌వెల్స్: బోర్‌వెల్స్ వేయబడును. గ్రౌండ్ వాటర్ సర్వేచేయబడును. సంప్రదించండి. దేవినేని ప్రసాద్: గుంటూరు 94901 14326.

EDUCATION

HOME TUITIONS

1 to 10th / Inter / Degree Studentsకు Maths Home Tution మీ ఇంటి వద్దనే చెప్పబడును. Ph 99518 29308.

HOME NEEDS

PEST CONTROL

చెద పురుగుల నివారణ 10సంవత్సరాల గ్యారంటీ ISOసంస్థ యూనివర్సల్ పెస్ట్‌కంట్రోల్ ITC దగ్గర, గుంటూరు. ✆: 90305 09880, 7702127789.

INDUSTRY

రైస్‌మిల్ అమ్మకం
బాపట్ల జిల్లా కొల్లూరు మండలం దోనేపూడి గ్రామంలో మంచి రన్నింగ్‌లో ఉన్న శ్రీ లక్ష్మీ రైస్‌మిల్లు ఖాళీ స్థలముతో సహా అమ్మకమునకు కలదు.
✆ 94902 37537

PROFESSIONAL SERVICES

ASTROLOGY

తమిళనాడు వైద్యశ్వరన్ కోయిల్ శ్రీ అగస్త్యనాడి జ్యోతిష్యాలయం మీ చేతివేలిముద్రతో మీ భవిష్యత్తు పూర్తిగా చెప్పబడును. అన్నిసమస్యలకు పరిష్కారంచెప్పబడును. 8978215913.

REAL ESTATE

GENERAL

గుంటూరుసిటీ MG ఇన్నర్ రింగ్‌రోడ్డు ఫేస్-1, ఫేస్-2, ఫేస్-3 & జనచైతన్య ప్లాట్స్, గోరంట్ల, లాం నందు ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు అమ్మాలన్నా కొనాలన్నా 89780 56257.

శ్రీ సాయి రియల్ ఎస్టేట్ & కన్సల్టెన్సీ. గుంటూరు రాజధాని ప్రాంతాల్లో ఇల్లు స్థలాలు, పొలాలు, అపార్ట్‌మెంట్స్, కమర్షియల్ స్థలాలు, బిల్డింగ్స్ కొన॥ అమ్మ॥ & లోన్స్‌కు సంప్ర॥ చంద్రమౌళినగర్, 7/2 ఎన్జీఓర్ స్టేడియం, మెయిన్‌గేటు ఎదురురోడ్డు 98490 38672, 81869 46260.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్డు, ఇన్నర్ రింగ్‌రోడ్, వెనిగండ్ల పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 93999 55545.

గుంటూరు - భ్రమరాంబకాలనీ పెదకాకాని, వెనిగండ్ల, G.P.R. పెదకాకాని ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు అమ్మాలన్నా, కొనాలన్నా - 93466 47202, Retd టీచర్.

FLAT FOR SALE

TADEPALLI

తాడేపల్లి: CSR కళ్యాణ మండపం & ఆశ్రమం రోడ్డులో 2BHK (1233 S.Ft) ఫ్లాట్ అమ్మకం. 100% వాస్తు. Car పార్కింగ్. ✆ 90000 64949.

AMARAVATHI ROAD

EAST / WEST - 2BHK - 1210 sft @ Nakshath Enclave @ Himani Nagar, Amaravathi Road, Guntur. No Brokers. Cont:88853 69999.

BRODIPET

గుంటూరు, 6/18 బ్రాడీపేట, భవ్య ఓరియన్ అపార్ట్‌మెంట్ నార్త్‌ఫేస్ 100% వాస్తు. ప్రతిఫ్లోర్ 2000sft ఫుల్లీ ఫర్నిషర్డ్ 1st & 5th ఫ్లోర్స్ అమ్మబడును. ✆ 93962 72999, 92487 13999.

INNER RING ROAD

గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్డు, రైల్వే ట్రాక్ వద్ద, దివ్యశ్రీ అపార్ట్‌మెంట్ 102 & 404 1B/R, 640S.Ft.,W/F, కార్ పార్కింగ్ ఫ్లాట్ అమ్మకం. 81212 31470, 79819 31422.

SATTENAPALLI

సత్తెనపల్లి, రఘురామనగర్‌లో శ్రీ కాశీబాబా రెసిడెన్సీలో 2BHK-4 ఫ్లాట్స్ అమ్మకము. 1277sft E/F & W/F & 1087sft - 2 N/F ✆ 94405 22721.

TADEPALLI

తాడేపల్లి/ AIIMS దగ్గర్లో APCRDA అప్రూవ్డ్ గృహ ప్రవేశానికి సిద్ధంగా తూర్పు ఫేస్, 5th ఫ్లోర్, న్యూ 3BHK ఫ్లాట్ (1615 S.Ft) సీలింగ్, కబోర్డ్స్, లిఫ్ట్, ROప్లాంట్, బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మబడును. Tejas Residency. ✆ 87901 84566.

VIDYANAGAR

గుంటూరు విద్యానగర్ 4th లైన్ ITC హోటల్ ప్రక్కన రాధాకృష్ణ టవర్స్ "D" బ్లాకు, Flat No: 503 అమ్మకానికి కలదు. 94942 88649.

రెయిన్‌బో గ్రాండ్ విద్యానగర్ 1/8 New 3BHK, 1820 Sft తూర్పు ఫేస్ Ready to Occupy For Sale. ✆ 75693 70663.

GENERAL

Guntur Symalanagar 4th lane Serene Park 3 B/R Luxury Flats For Sale Move in April, 2026. ✆ 96189 54269/ 98498 28996.

నెహ్రూ నగర్ 1st లైను మహాలక్ష్మమ్మ గుడి ప్రక్కన, యర్రంశెట్టి డైమండ్ హోమ్స్ 3BHK, 2140sft గల ఫుల్ ఫర్నిష్డ్ ఫ్లాట్స్ అమ్మకం కలవు. ✆ 96529 27952.

గుంటూరు లోని విద్యానగర్ 1 లైనులోని నిర్మలనివాస్ అపార్ట్‌మెంట్ ఫ్లాట్‌నెం: 302, 1200 చ॥అ॥ గల పడమర ఫేస్ ఫ్లాట్ అమ్మకం. Ph: 83745 50999.

శ్యామలనగర్ 8వ లైన్, శ్రుతి కళ్యం హోమ్స్, 2వ ఫ్లోర్, 3 BHK, 1500 S.Ft., E/F, 2 ACలు, కార్ పార్కింగ్, 55 చ॥గ॥ ఫ్లాట్ అమ్మకం. 95159 40259.

సాయిబాబా రోడ్, విష్ణునగర్ 3వలైను, శ్రీ శ్రీనివాసమ్ 3BHK, 2300Sft తూర్పు ఫేస్ శ్రీహరివాసమ్ 2BHK వెస్ట్‌ఫేస్ 1225 Sft ఫుల్లీ ఫర్నిష్డ్ రెడీటు ఆక్యూపై ✆: 75693 70663.

1BK Flat For Sale, అమరావతి రోడ్, అన్నపూర్ణా నగర్, opp. వెంకటేశ్వర స్వామి టెంపుల్, 18 లక్షలు. Ph: 98481 04040.

HOUSE FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు సిటీ, గోరంట్ల కొత్తగా నిర్మించిన ఇండిపెండెంట్ గృహము 215 చ.గ. సిద్ధముగా ఉన్నది. వాటర్, బ్యాంక్‌లోన్, 2 కార్ల పార్కింగ్. ✆ 98495 10021.

గుంటూరు అమరావతి రోడ్, ద్వారకా నగర్ 6వలైన్, 200 చ॥గ॥ G+2, ఒక్కొక్కఫ్లోర్ 1600 చ॥అ॥ GF-1B/R, 1st & 2nd ఫ్లోర్ విశాలమైన 2B/R, లిఫ్ట్, సోలార్, కారుపార్కింగ్ గల హౌస్ అమ్మకం. 94414 23239.

A.T.AGRAHARAM

ఏటి అగ్రహారం 4వ లైను బోరింగ్ పంపు సెంటర్ దగ్గరలో 80 గజము స్థలములో 2పోర్షన్ల రేకుల ఇల్లు అమ్మకం. రేట్ 38లక్షలు. సం॥ అనిల్. 70131 88668.

CHUTTUGUNTA

A.T.అగ్రహారం 17వ లైన్ ఎదురు, శాంతినగర్ 1వలైన్ లారీఆఫీస్, సాయిగారి ఇల్లు శ్రీ పోలేరమ్మ గుడి ప్రక్క లైన్, చుట్టుగుంట 153 గజాలు దక్షిణం ఫేసింగ్ 28x50 REG ఇల్లు 2 స్టేర్లు, గ్రౌండ్ ఫ్లోర్ 2BHK ఇల్లు పైన 2 పోర్షన్లు 26 వేలు అద్దె వచ్చును. ✆ 9440715707, 8523822212.

DONKA ROAD

గుంటూరు, డొంక రోడ్డు, ఓంకారం గుడి ప్రక్కన, 230 చ॥గ॥ నెలకు 50,000/- అద్దెలు వచ్చే కమర్షియల్ బిల్డింగ్ (G+1 మెయిన్ రోడ్ ఫేస్) అమ్మబడును. గోడౌన్‌లకు అద్దెకు ఇవ్వబడును. 83743 09436.

NALLAPADU ROAD

గుంటూరు హౌసింగ్ బోర్డు కాలనీ నల్లపాడు రోడ్‌లో వెస్ట్ ఫేసింగ్ 217 sq.yd ఇల్లు అమ్మకానికి ఉంది. ✆ 63025 49602.

PATTABHIPURAM

గుంటూరు పట్టాభిపురం ఆర్మీ ECHS హాస్పిటల్ ఎదురు ఇండిపెండెంట్ 208 చ.గ. సౌత్‌ఫేస్ ఇల్లు అమ్మకమునకు కలదు. 95738 93789.

TENALI

Independent House. South facing 250 Sq. Yards, Near Muthabavi, Gandhi Nagar, Nandulapeta, TENALI. Contact: 87906 67557.

తెనాలి సెంటర్, నాజరుపేటలో 500 చ॥గ॥లో పడమర ఫేసింగ్ 2 అంతస్తుల డాబా యిల్లు అమ్మబడును. ✆: 79957 59851.

YETUKURU ROAD

గుంటూరు, సంగడిగుంట, లాంచెస్టర్ రోడ్డు 160 చ॥గ॥ నార్త్ వెస్ట్ కార్నర్, గ్రౌండ్ 2 పోర్షన్స్, 1st & 2nd ఫస్ట్ డూప్లెక్స్ ఇల్లు అమ్మకానికి కలదు. 98660 26326.

GENERAL

HURRY * Hurry 95 sq.y. House Sale. Only Rs.45Lakhs. (Negotiate) Middle of the Narasaraopet Town (Money Required) ✆ 99498 58727.

House For Sale చీరాల కొత్తపేట RTC కాలనీలో 9 సెంట్ల విస్తీర్ణములో 2 అంతస్తుల డాబా ఇల్లు సౌత్ (ఈస్ట్ రోడ్) అమ్మకానికి కలదు. ✆ 91776 44898, 70933 21399.

గుంటూరు, చుట్టుగుంట VIP రోడ్ చివర, భవానీపురంలో 120 చ॥గ॥ వెస్ట్ ఫేస్ ఇండివిడ్యువల్ హౌస్ రెడీ టు ఆక్యూపై. 67 ల॥ 98483 31042.

గుంటూరు గోరంట్ల, నెక్స్ట్‌జెన్ స్కూల్‌వెనుక, సాయిచరణ్ కాలనీలో నార్త్‌ఫేస్ (నార్త్/వెస్ట్ రోడ్స్) 100 చ.గ.లలో న్యూ 2BHK ఇండిపెండెంట్ హౌస్ అమ్మకమునకు కలదు. ✆ 91778 32679.

గుంటూరు నగరం వారాహి వెంచర్ దగ్గర GV పాలెంలో 347 గ॥ల్లో తూర్పుఫేస్ గల RCC డాబా అమ్మకమునకు కలదు. ✆ 99086 99742.

గుంటూరు, తాడికొండ మండలము, పొన్నెకల్లు గ్రామంలో 220 చ॥గ॥ల స్థలములో 3 అంతస్తుల ఇల్లు అమ్మకమునకు కలదు. 79896 11989.

LAND FOR SALE

OLD GUNTUR

Guntur Chowdavaram, Chelakaluripeta NH Road, Backside of SBI, Nr. RVR Engg. College, opp. 2.05 Acers W/F for Urgent Sale. ✆ 83094 94629, 98851 80930.

GENERAL

కంకటపాలెం మెయిన్ రోడ్ సైడ్ బాపట్ల, బీపీసీఎల్ పెట్రోల్ పంప్ దగ్గర 55 సెంట్లు, 35 సెంట్లు, భూమి అమ్మకానికి ఫోన్ నంబర్: 95533 22091, 95533 22081.

సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా - 15 ఎకరాల కొబ్బరి తోట, 2 బోర్లు, డ్రిప్, NH-16 కి దగ్గరలో, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సంప్రదించవలసిన కాంటాక్ట్ నెంబర్: 97043 22999, 73372 28262.

పేరేచర్ల అమీనాబాద్ గ్రామం, కొండవీడు రోడ్డు, మంచినీటి బోరు, ఫెన్సింగ్‌తో 2 ఎకరాలు అమ్మకం. 60అ" రోడ్డు (ప్రకృతి వనం దగ్గర). ✆ 73309 16499.

కృష్ణాజిల్లా మల్లవల్లి A.P. ఇండస్ట్రియల్ ఫుడ్‌పార్క్‌కు ఆనుకుని 6 ఎకరములు ఆదాయం వచ్చు మామిడితోట అమ్మకము. కాంటాక్ట్: 98483 16161.

ఫ్లాష్.... ఫ్లాష్....
వినుకొండ (పల్నాడు జిల్లా)
అవకాడో ప్లాంటేషన్‌లో
11 సెంట్లు
6 లక్షలు మాత్రమే
లిమిటెడ్ ఆఫర్ only
24 నెలల సులభ వాయిదాలు కలవు.
✆ 9133574455

స్టోన్ క్రషర్ స్థలం అమ్మకమునకు కలదు
పేరేచర్లకు సమీపంలో ఎ.7.66 సెంట్లు స్థలం స్టోన్‌క్రషర్‌కు అనువైనది అన్ని పర్మిషన్లు కలిగి ఉన్న స్థలం అమ్మకమునకు కలదు.
PH:8340004624

320 గజాల స్థలం, పొన్నూరు రోడ్, ఉర్దూ కాలేజీ ఎదురుగా, నారా చంద్రబాబు కాలనీలో అమ్మకానికి కలదు. గజం 32000/- ✆ 98481 04040.

బాపట్ల జిల్లా, బాపట్ల నుంచి 15 KM పంటలు పండే పొలాలు ఎకరం 15 లక్షల నుండి కలవు. రోడ్ ఫేసింగ్‌లో కూడా కలవు. 90320 63116.

PLOT FOR SALE

GORANTLA

గుంటూరు, ఇన్నర్‌రింగ్‌రోడ్డు 3rd ఫేజ్‌లో భాష్యం నారాయణ మాదాల జయశ్రీ స్కూల్స్&కాలేజీలకు దగ్గరలో "సన్‌సిరి ప్రాజెక్ట్స్"వారి CRDA అప్రూవ్డ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్స్ బ్యాంకులోన్ సౌకర్యంతో కలవు. 91772 65959.

INNER RING ROAD

గుంటూరు, అగతవరప్పాడులో, 275చ॥గ॥ (పొ॥ 55 xవె॥ 45) సౌత్ ఫేస్ ఖాళీ స్థలం అమ్మబడును. గ॥ 15,000/-. రైల్వే ట్రాక్‌కి 2 KM దూరంలో. 93941 68072.

GENERAL

NH-16 (బాపట్ల జిల్లా) కనగాల బైపాస్ దాటాక గూడవల్లి మొదట్లో 707 చ॥గ॥ (14.5 సెంట్లు) కమర్షియల్ ప్లాటు అమ్మకానికి కలదు. గజం రూ. 11,000/- మాత్రమే. సంప్ర: 70133 78115.

హైవే సర్వీస్ రోడ్‌కి 200 అడుగుల దూరం నడింపాలెం రోడ్ ఆనుకొని ఉన్న200 గజాల పంచాయతీ ప్లాట్ అమ్మకమునకు కలదు. ఫోన్: 70329 16689.

గుంటూరు మార్కెట్ నుండి 7 కిలోమీటర్ల దూరంలో పొత్తూరులో నేషనల్ హైవే దగ్గరలో 360 గజాలు, 7 1/2 సెంట్లు స్థలం అమ్మబడును. ✆ 95504 98827.

గుంటూరు నగరంలో గుజ్జనగుండ్ల ఏరియాలో ఉత్తరం ఫేసింగ్ 112 గ॥ స్థలం రెసిడెన్షియల్ ఏరియాలో ఉన్నది. సంప్ర: 96523 69676, 81259 06036.

గుంటూరు విజయవాడ హైవే కి 0.5 కి. మీ. దూరం లో 200 చ. గ. ఖాళీ ప్లాట్ అమ్మకానికి గలదు. కంతేరు - నంబూరు రోడ్ లో వెస్ట్ ఫేసింగ్. ఫోన్: 74160 47919.

ఫ్లాట్స్ అమ్మకానికి కలవు నల్లపాడులో చ.గ. 14,000/ కొప్పురావూరు రోడ్డులో 17000 డైరెక్ట్ పార్టీ. సంప్ర. ✆ 93478 15466.

మంగళగిరి NH-16కి, DGP ఆఫీసుకు AIMSకు మరియు Future Cityలో Open Plots కలవు. ✆ 99852 39383.

మధ్యతరగతి వారి కోసం 2 లక్షల 90 వేలకే సొంత ఇంటి స్థలం వినుకొండ మహపట్టణానికి 5 ని॥లో 100 అ॥ బస్ రూట్ క్లి-టైటిల్ 95507 63551.

AP CRDA పరిధిలో అమరావతి నుండి అనంతపురం ఎక్స్‌ప్రెస్ హైవే ఫేసింగ్‌తో ఓపెన్ ప్లాట్స్ అమ్మబడును. చదరపు గజం కేవలం 9000/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. 73962 46599, 91826 68447.

గుంటూరు 16వ డివిజన్లో వెంచర్. నారాకోడూరు వెళ్ళే రోడ్డుకి దగ్గర్లో 30॥అ. రోడ్డు ఫెన్సింగ్ ఎంట్రన్స్ గేట్లు చ॥గ॥ రూ.13,500/- మాత్రమే. స్పాట్ రి. ✆ 83175 28192.

తెనాలి-GNT రోడ్ రత్న కన్వెన్షన్ ఏరియా పినపాజరోడ్‌లో E/F గల 202 గ॥ రెడీ టు కన్‌స్ట్రక్షన్ ప్లాట్ గ॥ 17 వేలకే సేల్ ✆99663 24977/ 95427 56666.

SHOP FOR SALE

GENERAL

నరసరావుపేట అరండల్‌పేటలోని వాజ్‌పేయి రహదారిలో గల 66 గజాల కమర్షియల్ షాపు అమ్మకానికి కలదు. సెల్ 94903 42266, 94949 52020.

LEASE

GENERAL

గుంటూరు విజయవాడ National హైవే పక్కన సర్వీస్ రోడ్‌లో కాకాని గుడి దగ్గర ఎండోమెంట్స్ office పక్కన అర ఎకరం కార్ show-rooms మరియు కంపెనీ గోడౌన్ కొరకు కలదు కాంటాక్ట్ నెంబర్: 98498 27022.

WANTED

GENERAL

లీజుకు కావలెను
గుంటూరు జిల్లా/బాపట్ల జిల్లా/ ప్రకాశం జిల్లా/పల్నాడు జిల్లా ప్రాంతాల్లో పాఠశాల నడుస్తున్న భవనాలు లేదా పాఠశాల నిర్వహణకు అనుకూలమైన భవనాలను లీజ్‌కు ఇవ్వదలచిన భవన యజమానులు దయచేసి
9985537617
నంబర్‌ను సంప్రదించగలరు.

పొలము కావలెను. ★విజయవాడ నున్న వెస్ట్ బైపాస్‌ని ఆనుకొని మరియు బందరురోడ్డు, గొల్లపూడి, తాడేపల్లికి దగ్గరలో వెంచర్స్‌కు అనువైన 3ఎకరములు నుండి 5ఎకరముల పొలము కావలెను. సంప్ర ✆ 91339 79997.

TO LET

పాతపట్టాభిపురం 1వ లైనులోఉన్న కుందన అపార్ట్‌మెంట్స్ 2BHK అపార్ట్‌మెంట్ No: 402 అద్దెకు ఇవ్వబడును. AC, లిఫ్ట్, జనరేటర్, సం॥ 92484 94407.

గుంటూరు, శ్యామలనగర్ 3వ లైన్, బాలకుటీర్ స్కూల్ ప్రక్కన సందులో సింగల్ బెడ్‌రూమ్ హౌస్ అద్దెకు ఇవ్వబడును. 92473 36433.

2BHK విత్ కబోర్డ్స్ గ్రౌండ్ ఫ్లోర్ ఇల్లు అద్దెకి ఇవ్వబడును. మనీ హోటల్ ఓల్డ్ గుంటూరు, గుంటూరు బస్టాండ్ గుంటూరు. 8639627343, 9963341162.

అమరావతి రోడ్డు ప్రక్క 4200 చ॥గ॥ల స్థలములో భవనము నిర్మించి అద్దెకు ఇవ్వబడును. ✆: 99498 27656, 91779 59529.

COMMERCIAL

GNT Gujjanagundla Opp: Current Office 1500 S.Ft. full Furnished IT-Office with Cubicles forRENT/ LEASE for Offices, 83093 14773.

గుంటూరు అరండల్‌పేట 10వ లైన్ స్వగృహ ఫుడ్స్ ప్రక్కన 1st ఫ్లోర్ 1400 sft ఆఫీసులకు అద్దెకు కలదు. ✆ 96665 57718, 79894 29984.

బ్రాడీపేట 4/18వ లైను 3 ఫ్లోర్స్ బిల్డింగ్ సెల్లార్ పార్కింగ్‌తో each ఫ్లోర్ 2300sft ఎడ్యుకేషన్, జిమ్, సూపర్ మార్కెట్, ఆఫీసులకు అనువైన బిల్డింగ్ అద్దెకు గలదు. Ph 87907 77111, 63003 66306.

సత్తెనపల్లి టౌన్ SBIమెయిన్ బ్రాంచ్ ప్రక్కన కొండారెడ్డి హాస్పిటల్ ఎదురు G+3 కొత్తబిల్డింగ్ బ్యాంకులకు, హాస్పిటల్స్‌కు, ఆఫీసులకు అద్దెకు కలదు. ✆ 99490 69611.

గుంటూరు, పలకలూరు రోడ్, విజ్ఞాన్ కాలేజీ దగ్గర 3 షాప్స్, మొత్తం 880 Sft విడివిడిగా/మొత్తంగా ఆఫీస్, గోడౌన్స్, హాస్పిటల్స్ అద్దెకు కలదు. 98482 24126.

3000 చ॥అ॥ల కమర్షియల్ స్పేస్ బ్యాంకులకు/ హాస్పిటల్స్‌కు అద్దెకు ఇవ్వబడును. రిషీ వాల్యు హోమ్స్, జి.టి. రోడ్, ✆: 93941 01244, 93908 27957.

JOBS

Wanted Field Engineer for Power Plant Operations: B.Tech (Mech) with 3yrs. Exp. 2. Boiler Operator 2nd Class and DMPlant Lab Technician: B.Sc. (Chem) with 3yrs Exp. @ Work-Vizag. ✆98665 00432.

Wanted Accountant Q: Graduate/ CA or CMA Inter with experience of Accounts in Tally and Having MS Excel, word knowledge to work at Coldstorage & Chillies business at Guntur. ✆:93941 52990.

WANTED Experienced Accountant in a Company at Auto Nagar, Guntur. Salary Package follows Experience. Ph.90631 83834.

SARIPUDI Suzuki, Guntur - Hiring Managers, Cashier, CRM, CREs and Service Advisors. Both Freshers and experienced Candidates can apply. Attractive Salary + Incentives. Interview on 23-02-2026. ✆ 77999 60199, 149.

EXP. Designers with Security features in Printing for Parjanya paper production Guntur ✆ 96768 11066, 90594 05366.

Wanted 1st & 2nd Class Mother Teachers 3rd to 5Class English Teacher. Cont: Teja School, Old Guntur. 81428 31180, 89194 45895.

Wanted Diploma in Architecture/ Civil Engi./ any Degree with ComputerScience/ B.Tech. in Civil/BBM- BioData: srisaiarchitects@gmail.com. ✆: 70323 47844.

Wanted an employee with : Excel, Power Point, Video Editing Freshers & Exp with Good Salary, More Benefits ✆ 98499 89951.

Wanted B or D Pharmacy candidates to work in a pharmacy, n Guntur city, pci registration mandatory. Call: 63009 75241.

Wanted b.com or M.B.A candidates to work as an accountant in medical distribution firm in guntur city. ✆ : 63009 75241.

Wanted Incharge, PROs, with Good Communication at Surekha Educational Services, Lakshmipuram, Guntur. 93915 75078.

Wanted Teachers Qual: B.Sc, B.A, Hindi, B.Ed, D.Ed, Sal 10k to 15k NTR U.R Vidya Mission, Guntur. 99859 96591, 96423 94248.

Wanted E Publishing Analysts (Q: Inter, Typing speed 30 WPM with sound English knowledge). Attractive Salary. Interested candidates can walk-in written test & Interview on all weekdays at 10:30AM at Apex Solutions Ltd. ✆ 93927 57696.

Wanted Female MBA Graduate to work as Mktg Manager in a reputed real estate company for their site office in Lam, Guntur. Age below: 30 Yrs & exp. ✆ 95531 55743.

నిడమర్రు, మంగళగిరిటౌన్ ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు సీనియర్ మార్కెటింగ్ మేనేజర్స్ కావలెను. మంత్లీ మెయింటెనెన్స్ & కమీషన్. ✆ 99899 99057.

భారతదేశ అగ్రగామి సంస్థలో పార్ట్/ఫుల్‌టైం బిజినెస్ పార్టనర్‌గా చేరండి. అధిక కమీషన్ పొందండి. అ: 10th, వ: 30-65 సం॥ ✆ 79892 46788.

గుంటూరు లోకల్ హోల్‌సేల్ మెడికల్ షాప్ నందు పని చేయుటకు అనుభవం కలిగిన బాయ్స్ స్టాఫ్ 2వీలర్ తప్పనిసరి జీతం: 12500, టైమింగ్స్: 9:30 am to 8:30 pm, అర్హత: 10th గుంటూరు లోకల్ వారికి ప్రాధాన్యత. 99120 25295.

గుంటూరు, నగరాలులో Smaash బ్యాడ్మింటన్ అకాడమీ నందు అనుభవమున్న సూపర్ వైజర్ కావలెను. శాలరీ: 14K. లోకల్ బాయ్స్ మాత్రమే. అ:ఇంటర్. 98851 09440.

గుంటూరులో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు మేల్ రిసెప్షనిస్ట్, ఫార్మాసిస్ట్ మరియు స్టాఫ్ కావలెను. సంప్ర॥ 88855 90905.

గుంటూరు మిర్చి యార్డులో దిగుమతి షాపు నందు పనిచేయుటకు గుమస్తా కావలెను. 77310 66066.

గుంటూరు, పాత బస్టాండ్ దగ్గర ఆయుర్వేదం షాప్ నందు పని చేయుటకు లేడీస్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్(M/F) కావలెను.వ: 18 సం॥ పైన. అ:10th. 8977522599.

నిరుద్యోగ యువతకి సువర్ణావకాశం. డా.రెడ్డీస్ ఫౌండేషన్ వారిచే కమ్యూనికేషన్ ఇంటర్వ్యూ, స్కిల్స్, కంప్యూటర్ కోర్స్‌లో 60రోజుల ఉచిత శిక్షణ, ఉద్యోగం కల్పించబడును. వ:18-28, 90638 17157.

కావలెను. గుంటూరు టౌన్‌లో మ్యారేజ్ బ్యూరోలో &రియల్‌ఎస్టేట్ ఆఫీసులో ఫిమేల్ టెలికాలర్స్ టైపింగ్ వచ్చినవారు కావలెను. జీతం: 12Kto15000. సెల్ 9393763666, 9052233399.

మంగళగిరిలో ప్రముఖ హాస్పిటల్ నందు పని చేయుటకు నర్సులు, OT టెక్నీషియన్లు, ఆయాలు, ICU స్టాఫ్, రిసెప్షనిస్టు కావలెను. ✆ 94418 38083.

గుంటూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్స్ సంస్థ నందు పనిచేయుటకు లేడీ టెలీ కాలర్స్, PRO's మరియు అనుభవం కలిగిన మార్కెటింగ్ సిబ్బంది వెంటనే కావలెను. 93473 09332.

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో పనిచేయుటకు 5 సం॥ల కనీస అనుభవంకల్గిన సైట్ సూపర్‌వైజర్ కావలెను. నగర పరిధిలో నివసించే వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ఫోన్: 91338 30555.

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 75691 03916.

జయలక్ష్మి హోండా టూవీలర్ షోరూం గుంటూరు నందు పనిచేయుటకు సేల్స్ బ్రాంచ్ మేనేజర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, Sr.అకౌంటెంట్స్, Jr.అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సర్వీస్ అడ్వయిజర్స్, PDI ఇంచార్జ్, PDI మెకానిక్స్, మెకానిక్స్ కావలెను. 96144 55555, 91526 55555.

పట్టాభిపురంలో శ్రీ గిరిజ శంకర్ సెలెక్షన్ షాపు నందు పని చేయుటకు M/F స్టాఫ్ కావలెను. Q: 10th క్లాస్. జీతం: 8-15K. @ 98481 13734.

ఆఫీస్ స్టాఫ్, నర్సెస్ (MPHW) కావలెను. కొత్తవారికి కూడా ప్రాధాన్యత. అహల్యా నర్సింగ్ హోమ్, శివాలయం వెనుక, కొత్తపేట, గుంటూరు. ✆ 92464 27459.

గుంటూరు ఓల్డ్‌క్లబ్ రోడ్, ఆపిల్ డెంటల్ కేర్‌లో పని చేయుటకు Male/Female అసిస్టెంట్స్ కావలెను. గుంటూరు లోకల్‌వారు మాత్రమే. ✆ 63022 43437.

గుంటూరు సిటి RTC బస్టాండ్ దగ్గరలో ప్రముఖ బిర్యానీ హోటల్ నందు పనిచేయుటకు సప్లయిర్ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. ✆ 96668 41537.

MNY ఫామ్ ల్యాండ్స్ కోసం గుంటూరు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. ఆకర్షణీయమైన జీతం + Inc. ఇవ్వబడును. వయస్సుతో పనిలేదు. సంప్ర: 10am-6pm. ✆ 0863 - 4616071.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు స్టోర్ కీపర్‌గా పనిచేయుటకు డిగ్రీ వుండి కంప్యూటర్ నాలెడ్జ్ ఉన్న పురుషులు కావలెను. జీతం: 15000/-, వర్కుచేయు ప్లేస్: గుంటూరు, పెదపలకలూరు. ఫోన్: 89784 80429.

TATA AIA లైఫ్ ఇన్సూరెన్స్ నందు పనిచేయుటకు టీమ్ లీడర్స్, మార్కెటింగ్ మేనేజర్స్, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) రిటైర్డ్ వారు, గృహిణులు, స్టూడెంట్స్ కావలెను. 9705313661.

మెస్ ఇన్‌ఛార్జీలు కావలెను. కనీసం మూడు సంవత్సరాలు హోటల్ మరియు కాలేజి మెస్‌లో పనిచేసిన అనుభవం ఉండాలి. వంటకు ఉపయోగించే ఆధునిక పరికరాలు అయిన గ్యాస్‌స్టీమ్, తరిగే పరికరాలు, గ్రైండర్లు, చపాతి తయారీ యంత్రాలు వాడటం తెలిసి ఉండాలి. పనిచేయు ప్రదేశం: గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి, జీతం: 25000 వరకు ఇవ్వబడును. సంప్ర॥ ఫోన్ నెం: 89784 80435.

గుంటూరులోని ప్రముఖ హోమ్ ఫుడ్స్‌లో పనిచేయుటకు పిండి వంటల్లో అనుభవం గల వంట మాస్టర్లు, ప్యాకింగ్ హెల్పర్స్ (F), ఆఫీస్ వర్క్ కొరకు కంప్యూటర్ అనుభవం ఉన్న కంప్యూటర్ ఆపరేటర్, స్టోర్ సూపర్‌వైజర్ కావలెను. అర్హత: డిగ్రీ ఆకర్షణీయమైన జీతం కలదు. 93906 96514.

75 ఏళ్ళ ఆరోగ్యంగా ఉన్న ఒంటరి ఆంధ్ర బ్రాహ్మణ మగవారికి అక్కడే ఉండి వంట పని ఇంటి పనులు చూసుకొనుటకు ఆడ/మగవారు అయినా బ్రాహ్మణ మనిషి కావలెను. ✆ 98480 12369.

గుంటూరులో ప్రముఖ బార్ & రెస్టారెంట్‌లో పని చేయుటకు అనుభవజ్ఞులైన కెప్టెన్స్, వెయిటర్స్ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ✆ : 96400 86325, 75693 70663.

పెదకూరపాడు 6 ఎకరాలలో పాలేకర్ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండ్లతోట, కూరగాయలు పెంచి పండించవలెను. వసతి భార్య, భర్తలు. ✆ 98852 79349.

ప్రముఖ స్వీట్ షాప్ నందు పిండి వంటలు తయారు చేయుటలో అనుభవం గల స్త్రీలు కావలెను. Mangalagiri. ✆ 91776 63444.

గుంటూరు, హౌసింగ్ బోర్డు మామిడి కళ్యాణమండపం నందు గుమస్తా కావలెను. వయస్సు: 30 సం॥-40 సం॥లోపు. ఉ॥9గం॥ తరువాత సంప్ర॥ 94414 35555.

జ్యూయలరీ షోరూం నందు సేల్స్ గర్ల్స్ కావలెను. Q:10th, జీ: 15K, హాస్టల్ వసతి ఫొటో బయోడేటాతో వాట్సాప్ 9494794686. sravanagold5@gmail.com

తెనాలి శ్రీలలితా & కో బుక్ షాప్‌కు సేల్స్ హెల్పర్స్‌గా చేయుటకు యువతి, యువకులు కావలెను. జీతం: 15వేలు, 10వేలు. Q: 10th, డిగ్రీ. లోకల్ వారు మాత్రమే. ✆: 9848158854.

ప్రముఖ విద్యా సంస్థకు 1 నుండి 10 తరగతులకు బోధించుటకు టీచర్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆: 96038 65657/ 658, తెనాలి.

తెనాలిలో మా షాపులో పనిచేయుటకు "యువకులు" కావలెను. అర్హత: 10th to డిగ్రీ. జీతం: 10,000/-. సంప్ర॥ ✆: 98851 28384.

ప్రముఖ శాంసంగ్ కంపెనీ గుంటూరునందు ఉచితంగా ఎ.సి మరియు ఎలక్ట్రానిక్ రిపేర్ కొరకు శిక్షణఇవ్వబడును. ఐ.టి.ఐ డిప్లొమా అప్రెంటిస్ సర్టిఫికేట్ & ఏప్రదేశంలో అయినా ఉద్యోగం కలిపించబడును. భోజనం & వసతి కలదు. 97013 63586, 73823 43839.

గుంటూరు టౌన్‌లో కోడి గ్రుడ్ల షాపు నందు క్యాషియర్, కోళ్ళ ఫారం నందు ఎలక్ట్రీషియన్, వ్యాన్ డ్రైవర్, సూపర్ వైజర్స్ కావలెను. నెం: 38, NTR స్టేడియం, బృందావన్‌గార్డెన్స్, గుంటూరు -7. సం: 93462 27777.

విజయవాడ అన్నదానంలో శాఖాహార వంట చేయుటకు అనుభవంగల వంటమేస్త్రీ కావలెను. హిందువులు మాత్రమే. వంటసమయం: 5AM to 7PM ✆91004 27894.

తాడికొండ, అడ్డరోడ్ హోటల్ KK గ్రాండ్ రూమ్స్ & కన్వెన్షన్. కంప్యూటర్ నాలెడ్జి కలిగి హోటల్ నిర్వహణ చేయుటకు సూపర్‌వైజర్ కావలెను. 98492 14413.

వడ్లమూడి క్రాస్ రోడ్‌లోని ప్రముఖ సూపర్‌మార్కెట్‌కు లేడి వర్కర్స్, ఇంటర్/డిగ్రీ చదివిన కంప్యూటర్ నాలెడ్జి గల స్టాఫ్ (M/F) కావలెను. ✆ 83747 33422.

గుంటూరు పరిధిలోని ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీలో పని చేయుటకు 10th/inter చదివిన ఫుల్ టైం లేడీ వార్డెన్ కావలెను. Ph: 93944 47117, 92477 45046.

గుంటూరు శాఖాహార రెస్టారెంట్‌లో పనిచేయుటకు సీనియర్ ఫ్లోర్ మేనేజర్, కిచెన్ సూపర్ వైజర్, వెయిటర్స్, స్టాల్‌బాయ్స్, మోరి పనివారు మరియు ఆల్‌రౌండ్ మాస్టర్ కావలెను. ✆: 63050 54647.

గుంటూరు పట్టణంలో ఇంట్లో వంట చేయుటకు మరియు ఇంటిపని చేయుటకు పని మనిషి కావలెను. సం॥ 88972 73845.

గుంటూరు సిటీలో ప్రముఖ విద్యా సంస్థకు అనుభవం కలిగిన టెలీకాలర్స్ కావలెను. హరిహర మహల్ ఎదురు, కొరిటెపాడు. ✆: 80962 06457.

గుంటూరు లక్ష్మీపురం మెయిన్ రోడ్‌లోని ప్రముఖ స్వీట్ షాప్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సేల్స్ వర్కర్స్ కావలెను. 98665 15695.

గుంటూరు మా కన్‌స్ట్రక్షన్ కంపెనీ నందు పనిచేయుటకు బీటెక్ సివిల్ చదివిన సైట్ ఇన్ఛార్జ్ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. 93932 21155.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి, భో.జి. 20K. ✆ 99120 11499, 99120 11899.

గుంటూరు కొత్తపేటలోని మా షాప్ నందు పనిచేయుటకు టెన్త్ లేదా ఇంటర్ చదివిన మహిళలు కావలెను శాలరీ 10000. ✆ 89199 79571, 83286 25605.

గుంటూరు బస్టాండ్ వద్ద ఇంటర్నెట్, జిరాక్స్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన Male/ Female వారు కావలెను. 99123 45688.

గుంటూరు - నారాకోడూరు ప్రముఖ కంపెనీ SO, సెక్యూరిటీ గార్డ్స్ 8H 14 వేలు - 10 వేలు 4 శెలవులు. ✆ 85209 77729, 85209 77759.

గుంటూరు, అమరావతి రోడ్డులోని బొటిక్‌లో లేడీస్ ఐటమ్స్ కట్ చేయడానికి జంట్స్ కటింగ్ మాస్టర్, హెమ్మింగ్ వర్క్ చేసే లేడీస్ కావలెను. కాంటాక్ట్. ✆ 73370 64784.

WANTED
తాడేపల్లి, విజయవాడలో నూతనంగా ప్రారంభమవుతున్న 200 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కొరకు నర్సింగ్ స్టాఫ్, టెక్నీషియన్స్, ల్యాబ్, ఫార్మసీ అవసరమైన ఇతర డిపార్ట్‌మెంట్స్ కొరకు స్టాఫ్ కావలెను.
ఇంటర్వ్యూ: 25, 26, 27 ఫిబ్రవరి
✆ 9053 755 999

MARKETING/ SALES

Medical Equip Sales & Service rep, Any deg salary 15000+allowance field travel. Fresher and exp. Ph: 94443 43595.

ACCOUNTING

Learn GST, TDS, EPF, ESI returns in 9 sundays with live examples (online zoom classes). ✆ 92929 59527, 96400 54074.

SECURITY GUARDS

గుంటూరు జిల్లా దాచేపల్లి నందు సిమెంట్ ఫ్యాక్టరీకై సెక్యూరిటీ గార్డ్స్,సెక్యూ" వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ కా.జీ: 19-30K.ఉచిత రూం, క్యాంటీన్. 95738 84686, 98492 07174.

TOURS AND TRAVELS

మార్చి 5 అస్సాం, కామాఖ్య, నేపాల్, ముక్తినాథ్, కాశీ, అయోధ్య, గుజరాత్, షిరిడీ, రామేశ్వరం,11 జ్యోతిర్లింగాలు,13 శక్తి పీఠాలు, ఒకే ట్రిప్పులో స్లీపర్ బస్ 9848782131.

శ్రీలంక 4/ 8న, 4/ 4న ముక్తినాథ్, నేపాల్, 26/ 5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-

5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

(c) eenadu

'అర్హులందరికీ సీఎం సహాయ నిధి అందిస్తున్నాం'

లబ్ధిదారులకు చెక్కులు అందించి నమస్కరిస్తున్న మంత్రి మనోహర్

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: అర్హులందరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చేయూత అందిస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. తెనాలిలోని తన కార్యాలయంలో శనివారం 61 మంది లబ్ధిదారులకు రూ.46.59 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 483 మంది లబ్ధిదారులకు రూ.5.05 కోట్ల విలువైన తోడ్పాటును అందించినట్లు వివరించారు.

తెనాలి
•తెనాలి •పొన్నూరు

సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఈ నెల 26వ నుంచి జరగనున్న జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి నాదెండ్ల మనోహర్ కోరారు. తెనాలిలోని కార్యాలయంలో శనివారం సాయంత్రం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. వివిధ అంశాలపై చర్చించి నాయకులకు పలు సూచనలు చేశారు.

తెనాలి మార్కెట్ యార్డులో..
నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)

అత్యధికం:	9000
అత్యల్పం:	8000
సగటు:	8500

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? తెనాలి మండలం సోమసుందరపాలెం నుంచి కొలకలూరు వెళ్లే రోడ్డు వెంబడి ఇతర ప్రాంతాల నుంచి చెత్త తెచ్చి వేస్తున్నారు. తెనాలి ప్రవేశ ద్వారం వద్ద ఈ పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది. - **రమణ, తెనాలి** ✔ వ్యర్థాలను తొలగింపజేస్తాం.

? తెనాలి మండలం జగ్గడిగుంటపాలెం, పెదరావూరు మార్గంలో వీధి దీపాలు వెలగడం లేదు. - **నరసింహారావు, పెదరావూరు** ✔ సత్వరం మరమ్మతులు చేయిస్తాం.
- **వైవీడీ ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో, తెనాలి**

స్పందన: ★ తెనాలి ఐతానగర్ గోలీడొంక రోడ్డు నుంచి చెత్త తరలించడం లేదని స్థానికుల ఫిర్యాదు మేరకు మున్సిపల్ సిబ్బంది స్పందించారు. రోజూ ఈ కార్యక్రమం కొనసాగిస్తాని అధికారులు స్పష్టం చేశారు. ★ తెనాలి పట్టణ మారిసుపేటలో కుక్కల బెడదపై స్థానికుల ఫిర్యాదు చేయడంతో మున్సిపల్ అధికారులు స్పందించి, సమస్యను పరిష్కరించారు. - **న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

చిట్టి బుర్రలు.. గట్టి ఆవిష్కరణలు
వివిధ ప్రాజెక్టులతో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందుతున్న విద్యార్థులు

చేబ్రోలు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను నేటి సాంకేతిక పరిజ్ఞానం జోడిస్తూ యువ శాస్త్రవేత్తలుగా తయారు చేసేందుకు అటల్ టింకరింగ్ ల్యాబ్‌లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. చేబ్రోలు మండలం నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ల్యాబ్‌లో సర్క్యూట్ బోర్డ్, మానవ రహిత పొడి పొడి చెత్త తొలగింపు పరికరం, మంచం, స్మార్ట్ బెడ్, తడి పొడి చెత్తను వేరు చేయడం, వర్షం వస్తే ఆరేసిన బట్టలు తడవకుండా కర్రలు ఇంటి చూరు కిందకు వెళ్లిపోవడం, మానవ రహితంగా వాహనాల వేగాన్ని గుర్తించే పరికరం వంటివి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందాయి.

మంచం పైనుంచి కింద పడకుండా..

తయారు చేసిన పరికరంతో సాహితి

నేడు ఎక్కువగా ఉమ్మడి కుటుంబాల కంటే భార్యాభర్తలు మాత్రమే అధిక సంఖ్యలో జీవనం సాగిస్తున్నారు. అలాంటి కుటుంబాల వారికి ఉపయోగ పడేలా స్మార్ట్ బెడ్‌ను తయారు చేసింది 8వ తరగతి విద్యార్థిని సాహితి. మంచంపై నిద్రిస్తున్న పసిబిడ్డలు అంచుకు వస్తే అక్కడ ఏర్పాటు చేసిన సెన్సార్ సహాయంతో తల్లిదండ్రుల చరవాణికి సమాచారం అందుతుంది. ఆదే సమయంలో మంచానికి ఏర్పాటు చేసిన వల తెరుచుకుంటుంది. ఆ చిన్నారి కింద పడకుండా వలలో చేరిన ఊయలలో పడే విధంగా ఉంటుంది. ఈ ప్రాజెక్టుకు విజయవాడలో జరిగిన ప్రాజెక్టు ఇన్‌ఫోక్ ఎంపికై అవార్డు సాధించింది.

తడి పొడి చెత్త వేరు చేసేలా..

పంచాయతీలు సేకరించిన తడి పొడి చెత్తను వేరు చేసేందుకు కూలీల ఖర్చు అధికంగా అవుతోంది. దీనిని దృష్టిలో పెట్టుకుని మానవ రహిత తడి పొడి చెత్త వేరు చేసే పరికరాన్ని కనుగొన్నారు 8, 9వ తరగతికి చెందిన షారోన్, హరి అనే విద్యార్థులు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యంత్రంపై సేకరించిన చెత్తను తీసుకొచ్చి పోయగా సెన్సార్ సహాయంతో తడిగా ఉన్న చెత్త ఓ వైపు, పొడిగా ఉన్న చెత్త మరోవైపు వేరేలా తయారు చేసిన ప్రాజెక్టు జిల్లాస్థాయి సైన్సు ప్రదర్శనలో గుర్తింపు పొందింది.

రూపొందించిన ప్రాజెక్టుతో షారోన్, హరి

ప్రయోగాలతో పాఠాలు.. - జి.హరిప్రసాద్, సైన్సు ఉపాధ్యాయులు

ప్రయోగాలతో విద్యార్థులకు పాఠాలు చెబితే త్వరగా అర్థమవుతుంది. 9, 10వ తరగతి విద్యార్థులకు అలా బోధన చేయడంతో ఇష్టంగా చదువుతున్నారు. పాఠాలు సులభంగా అర్థం చేసుకుంటున్నారు.

27, 28 తేదీల్లో జాతీయ సదస్సు

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఫార్మసీ కళాశాలలో ఈ నెల 27, 28 తేదీల్లో నిర్వహించే జాతీయ సదస్సు బ్రోచర్‌ను ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ ఆవిష్కరించారు. ఏఐ-మెషీన్ లెర్నింగ్ ఇన్ ఫార్మాస్యూటికల్ సైన్స్ పేరుతో రెండు రోజుల పాటు జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు సంచాలకులు డాక్టర్ సుజన చెప్పారు. మందుల తయారీలో ఏఐ, మెషీన్ లెర్నింగ్ టూల్స్‌ను ఎలా వినియోగించాలి? పరిశోధన అంశాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై ఈ సదస్సులో చర్చిస్తామన్నారు. రెక్టార్ ఆచార్య శివరామప్రసాద్, రిజిస్ట్రార్ సింహాచలం, రిసోర్స్ సెల్ సమన్వయకర్త డాక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

✦ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల కోసం నిర్వహించే ఎంట్రప్రెన్యూర్ డెవలప్‌మెంట్, కెరీర్ రెడినెస్ ప్రోగ్రాం(ఈడీసీఆర్‌పీ) పోస్టర్‌ను ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ శనివారం ఆవిష్కరించారు. దీనిపై వారంరోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ తౌసీఫ్ అహ్మద్ చెప్పారు.

మత్తు పదార్థాలను నివారిద్దాం

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శనివారం మంగళగిరి మండలం కాజ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ఏడు రోజుల శిక్షణలో భాగంగా శనివారం కాజలో మానవహారం నిర్వహించారు. మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలను ప్రజలకు వివరించారు. మత్తుకు నో చెప్పండి-ఆరోగ్యకర జీవితానికి ఎస్ చెప్పండి అంటూ కరపత్రాలు పంపిణీ చేశారు. మత్తు పదార్థాల నిర్మూలనకు కట్టుబడి ఉంటామని గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎన్ఎస్ఎస్ అధికారులు సునీత, రాధిక, సుమలత తదితరులు పాల్గొన్నారు.

చెత్త రహిత పట్టణమే లక్ష్యం

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: చెత్తతో ఎరువు తయారు చేయడం ద్వారా చెత్త రహిత తెనాలి సాకారమవుతుందని కమిషనర్ రామ అప్పలనాయుడు పేర్కొన్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శనివారం మారిస్‌పేట పురపాలక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చెత్త రహిత పట్టణంగా తెనాలిని తీర్చిదిద్దాలని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

పొన్నూరు: గృహాల నుంచి చెత్త సేకరించేందుకు వచ్చే పారిశుద్ధ్య కార్మికులకు గృహిణులే తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు అన్నారు. శనివారం స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక ఐలాండ్ సెంటర్ నుంచి సెయింట్ ఆన్స్ పాఠశాల వరకు చెత్త రహిత పరిసరాలు అనే అంశంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా ప్రతినిధులు, పాఠశాల విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

'పేదల భూముల జోలికొస్తే ఊరుకోం'

సుందరయ్యకాలనీ ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో నిరసన

పెదకాకాని, న్యూస్‌టుడే: సుందరయ్య కాలనీ భూముల జోలికి ఎవరైనా వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని సీపీఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ హెచ్చరించారు. సుందరయ్యకాలనీ తమదేనని గతంలో కోర్టులో కేసు వేసి ఓడిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులను తీసుకుని శనివారం స్థానిక వీఆర్వో సందర్శించడం ఏంటని ప్రశ్నించారు. భూముల ఇతర వ్యక్తులకు కట్టబెట్టాలని రెవెన్యూ అధికారులు చూస్తున్నారని ఆరోపించారు. ఇలాగే వ్యవహరిస్తే పోరాటం చేస్తామన్నారు. జరిగితే కాలనీలో 300 పేదల కుటుంబాలు ఏమైపోతాయని ప్రశ్నించారు. ఏమైనా తగిన రీతిలో బుద్ధిచెబుతారని హెచ్చరించారు. దీనిపై న్యూస్‌టుడే తహసీల్దార్ కృష్ణకాంతను వివరణ కోరగా.. భూమి తన కుటుంబానిదని ఒకరు పీజీఆర్ఎస్‌లో అర్జీ పెట్టారు. విచారణలో భాగంగా అక్కడికి వెళ్లాం. దీనిపై కాలనీవాసులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు.

కారుణ్య నియామకాలు చేపట్టాలి

చేబ్రోలు, న్యూస్‌టుడే: ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వీఏఓలు, వారసులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని.. ప్రజలకు పనిచేస్తూ మృతి చెందిన వీఆర్ఏల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్.నాగేశం అన్నారు. ఈ మేరకు ఏపీ వీఆర్ఏ వెల్ఫేర్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో శనివారం చేబ్రోలు తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ప్రధాన కార్యదర్శులు శ్రీహరి, ఎం. అంకయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలను బలోపేతం చేద్దాం

మాట్లాడుతున్న ఎంపీడీవో విజయలక్ష్మి

కొల్లిపర, న్యూస్‌టుడే: పంచాయతీల స్వయం సమృద్ధికి కార్యదర్శులు క్రియాశీలకంగా బాధ్యతలు నిర్వహించాలని ఎంపీడీవో వి.విజయలక్ష్మి అన్నారు. శనివారం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ తరగతుల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆర్థిక వనరుల సమీకరణకు చేపట్టాల్సిన చర్యలపై స్థానిక నేతల తోడ్పాటును అందిపుచ్చుకోవాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో దానయ్య, ఈవోపీఆర్డీ భార్గవ తదితరులు పాల్గొన్నారు.

'ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహిస్తాం'

పొన్నూరు: దేశ వ్యాప్తంగా ప్రతిభావంతులైన విద్యార్థుల ఆవిష్కరణలను గుర్తించి ప్రోత్సహించే లక్ష్యంతో వింగ్ క్యూబేటర్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు నాస్కామ్ ఫౌండేషన్ సోషల్ ఇన్నోవేషన్ యూత్ ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ శ్రేయ శేఖర్ అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో శనివారం డీఎస్‌ఏఏ ఎఫ్ఏ కార్యాలయం, విజ్ఞాన్ టీబీఐ కౌన్సిల్ ఈసెల్ సంయుక్త ఆధ్వర్యంలో నాస్కామ్ ఫౌండేషన్ సౌజన్యంతో ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. శ్రేయ శేఖర్ మాట్లాడుతూ.. అంకుర ఆలోచనలను విజయవంతమైన వ్యాపారాలుగా ఎలా మార్చుకోవాలో విద్యార్థులకు వివరించారు. వివిధ విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉప తపాలా కార్యాలయాలను పునరుద్ధరించాలి

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: చినరావూరు, ఐతానగర్, పినపాడు ఉప తపాలా కార్యాలయాలను మూసివేసి ఖాతాదారులు, వినియోగదారులకు తీవ్ర అసౌకర్యం కలిగించారని తెనాలి పట్టణ పరిరక్షణ ప్రాంత అభివృద్ధి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు దరిశి శివకోటేశ్వరరావు, నారాయణం కమలకుమార్‌లు పేర్కొన్నారు. మూతవేసిన ఐతానగర్‌లోని ఉపతపాలా కార్యాలయం వద్ద శనివారం వారు మాట్లాడారు. కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చొరవ తీసుకుని మూతవేసిన వాటిని తెరిపించాలని కోరారు.

మా ఏపీ సభ్యత్వ కార్డుల పంపిణీ

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: మా ఏపీ సభ్యత్వ కార్డులు దర్శకుడు దిలీప్‌రాజా ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా అందజేస్తున్నారని మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి పేర్కొన్నారు. ఆమె శనివారం పట్టణంలో నిర్వహించిన కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

బోయలకు దుస్తుల వితరణ

తాడేపల్లి: మంగళగిరిలో శ్రీలక్ష్మీనృసింహస్వామివారి ఉత్సవాల్లో పల్లకీ మోసే వడియరాజుల సంఘం బోయలకు దాతలు దామర్ల వీరాస్వామి, పుచ్చల వెంకటేశ్వరరావు, ఆలయ అధికారులు శనివారం నూతన వస్త్రాలు బహూకరించారు.

వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఆర్కిటెక్చర్ కళాశాల విద్యార్థులకు శనివారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ విభాగం కన్వీనర్ డాక్టర్ దివ్యతేజోమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వికసిత్ భారత్ 2047 కార్యక్రమంలో భాగంగా చెత్త నుంచి సంపద సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఆచార్య నిరుపమ, మంజుశ్రీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు వృథా.. అరికట్టకుంటే ఎలా..?

తెనాలి పట్టణ గాంధీనగర్ ఆయేషా మసీదు వెనుక రోడ్డులో రెండు ప్రధాన పైపులు పగిలి తాగునీరు వృథాగా పోతోంది. దానిని అరికట్టడానికి స్థానికులు రబ్బరు తాళ్లు, పాత దుస్తులతో లీకులు ఉన్నచోట పైపులను చుట్టినా ఫలితం కనిపించడం లేదు. జలాలు కలుషితం అయ్యే ప్రమాదం కూడా ఉంది. అధికారులు వెంటనే మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.
- **న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

కొత్త తలుపు ఏర్పాటు చేయరూ..!

ఉప్పలపాడులోని విదేశీ పక్షుల సంరక్షణ కేంద్రంలో మహిళలు మరుగుదొడ్డికి వెళితే.. ఊడిపోయిన తలుపును అడ్డుపెట్టుకునే పరిస్థితి. దీంతో అక్కడికి వెళ్లినవారు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. నెలల తరబడి ఈ సమస్య ఉన్నా అటవీశాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. పాలక మండలి సభ్యులూ కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. 30కి పైగా జాతులు, వేల సంఖ్యలో పక్షులు ఉన్న ఈ కేంద్రానికి నిత్యం మహిళా పర్యాటకులు వస్తుంటారు. గత కొన్నేళ్లుగా రూ.కోట్లతో అభివృద్ధి చేసిన ఈ ప్రదేశంలో అటవీశాఖ, పాలక మండలి సభ్యుల కనీస పర్యవేక్షణ లేకపోవడంతో పలువురు విమర్శిస్తున్నారు.

- **న్యూస్‌టుడే, ఉప్పలపాడు (పెదకాకాని)**

కోతుల బెడద.. తప్పని వ్యధ

చేబ్రోలు మండలంలోని శలపాడులో కోతుల బెడద ఎక్కువైంది. తరచూ గుంపులుగా వచ్చి కూరగాయ పంటలపై దాడి చేసి పాడు చేస్తున్నాయి. కోతుల బెడద తగ్గించుకునేందుకు ఓ రైతు పొలం చుట్టూ పాత చీరలు కట్టడంతో పాటు కొండముచ్చు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఆ ఫ్లెక్సీలు ఉండడంతో కొంత మేర కోతుల దాడి తగ్గిందని రైతు అంటున్నారు. దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని స్థానిక రైతులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, చేబ్రోలు**

బాబోయ్ కుక్కలు..

తెనాలి పట్టణ రామలింగేశ్వరపేటలో కుక్కల బెడద తీవ్రంగా ఉంది. దేవీచౌక్ నుంచి చినరావూరు పార్కుకు వెళ్లే మార్గంలో గుంపులుగా సంచరిస్తూ వచ్చిపోయే వారితో పాటు స్థానికుల వెంట పడుతున్నాయి. దీంతో పాఠశాలల నుంచి ఇళ్లకు వచ్చే విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారు. వాహనదారులు కంగారు పడుతుండడంతో అదుపు తప్పి కిందపడుతున్నారు. అధికారులు సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

స్థలం లేక.. వాహనం ముందుకు కదలక..

చేబ్రోలు పరిసర గ్రామాల్లో పండించిన కూరగాయలను విక్రయించేందుకు రైతులు వాటిని వాహనాలపై నారాకోడూరు కూడలి వద్దకు తీసుకొస్తారు. అక్కడ వాహనాలు నిలుపుకునేందుకు స్థలం లేక గుంటూరు చీరాల ప్రధాన రహదారిపైనే నిలపాల్సిన పరిస్థితి. వీరితో పాటు కూరగాయలు కొనుగోలు చేసేందుకు వచ్చే చిరు వ్యాపారులూ వాహనాలు అక్కడే నిలుపుతున్నారు. దీంతో నిత్యం ఉదయం సాయంత్రం వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. పంటను అమ్ముకునేందుకు వీలుగా స్థలం కేటాయించాలని రైతులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, చేబ్రోలు**

ఏఐఎస్ఎఫ్ ఏఎన్‌యూ అధ్యక్షుడిగా వెంకటేష్

నూతన కమిటీ సభ్యులు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడిగా వెంకటేష్ నాయక్ ఎన్నికయ్యారు. శనివారం నిర్వహించిన ఎన్నికలో భూక్యా వెంకటేష్ నాయక్‌ను అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా అఖిల్ ఎన్నుకున్నట్లు మహిళా కార్యదర్శి అంజలి ప్రకటించారు. వెంకటేష్ మాట్లాడుతూ.. బోధనా రుసుముల విడుదల, అధ్యాపక పోస్టుల భర్తీ, ఫీజుల పెంపు, ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులను సమీకరించి పోరాటం చేస్తానని చెప్పారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ప్రధాన కార్యదర్శి అఖిల్ మాట్లాడుతూ.. ఈ ఎన్నికపై అనేక మంది ఆసక్తి చూపించినా.. చివరకి ఓటింగ్ ద్వారా తమకు ఈ అవకాశం దక్కిందన్నారు. గణేష్, దనీల్, జాన్ సైదా, డేవిడ్, వరప్రసాద్, నాసరయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాష పరిరక్షణ మనందరి బాధ్యత

ఉపాధ్యాయిని మేరి కేథరిన్‌ను సత్కరిస్తున్న సాయి లక్కరాజు, ఉపాధ్యాయులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: దేశంలో హిందీ తర్వాత అత్యధికులు మాట్లాడే భాష తెలుగేనని, భాషా పరిరక్షణ మనందరి బాధ్యతని తెలుగు భాషోద్యమ సమితి అధ్యక్షుడు సాయి లక్కరాజు తెలిపారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెనాలి ఎన్ఎస్ఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలుగు ఉపాధ్యాయిని మేరి కేథరిన్‌ను ఘనంగా సత్కరించారు. మాతృభాష పరిరక్షణకు పాటుపడతామని విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రధానోపాధ్యాయురాలు రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ లోక్‌అదాలత్‌పై అవగాహన కల్పించండి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: మార్చి 14న నిర్వహించనున్న జాతీయ లోక్‌అదాలత్‌పై కక్షిదారులకు అవగాహన కల్పించాలని.. వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా ప్రయత్నించాలని న్యాయమూర్తి పి.రాజశేఖర్ కోరారు. తెనాలి న్యాయస్థానాల ప్రాంగణంలో శనివారం ఆయన తెనాలి వన్, టూ, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ల ఎస్సైలతో సమావేశమయ్యారు.

ఆదాయ వనరులను గుర్తించాలి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: గ్రామాలకు ఆదాయం వచ్చే వనరులను గుర్తించాలని, స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా పన్ను చెల్లింపుపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించాలి ఎంపీడీవో ఏ.దీప్తి, డిప్యూటీ ఎంపీడీవో వైవీడీ ప్రసాద్ సూచించారు. తెనాలి మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో శనివారం పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు.

రోడ్డు ప్రమాదంలో యువ ఇంజినీర్ దుర్మరణం

గుమ్మడిదల, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో యువ ఇంజినీర్, బైక్ రైడర్ మృతి చెందిన ఘటన నల్లవల్లి అటవీ ప్రాంతంలో చోటుచేసుకుంది. గుమ్మడిదల ఎస్సై లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపిన వివరాలు.. కూకట్‌పల్లిలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న మేర్విన్ లింకలన్(22)కు బైక్ రైడింగ్ చేయాలనే ఉత్సాహం ఉండేది. తోటి మిత్రులతో కలిసి శనివారం ఉదయం కూకట్‌పల్లి నుంచి మెదక్ వరకు బైక్ రైడింగ్ చేయడానికి బయలుదేరారు. నల్లవల్లి అటవీ ప్రాంతంలోని మేడాలమ్మ మలుపు వద్ద విభాగినిని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో అతడి తలకు తీవ్ర గాయాలై.. ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. మృతునిది గుంటూరు జిల్లా తెనాలి. బంధువు సతీష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

కఠెవరంలో చోరీ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి మండలం కఠెవరంలో తాళం వేసి ఉన్న మైకుల దుకాణంలో దొంగతనం జరిగిందని, సుమారు రూ.లక్ష విలువైన వస్తువులు చోరీకి గురయ్యాయని దుకాణ నిర్వాహకుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు శనివారం తెలిపారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింటు అయిన గుంటూరు సిటీ, లక్ష్మీపురం 1వ లైను డోర్.నెం.5-86-31 కాపురస్తురాలు కాసరనేని అనురాధ, W/o. సాంబశివరావు గారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, మా క్లయింటు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించి POSSESSION వగైరాల కొరకు మహారాజశ్రీ 11వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు తెనాలి నందు ఓ.యస్.నెం. 7/2017గా దావాను గుంటూరుజిల్లా, తెనాలిటౌను, బుర్రిపాలెం రోడ్డు, డోర్.నెం.1-1-12 కాపురస్తులు ఉమ్మలనేని విజయభాస్కరరావు గారి కుమారుడు రామగోపాల కృష్ణ గారిపై దాఖలు చేసుకొని సదరు దావాలో గౌరవనీయ కోర్టువారి నుండి మా క్లయింటుకు అనుకూలంగా డిక్రీ ఉత్తర్వులను పొందియున్నారు. ఇట్టి స్థితిలో దావాలోని ప్రతివాది అయిన రామగోపాల కృష్ణ గారు షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎటువంటి హక్కులు, వగైరాలు లేకున్ననూ కొంత మంది వ్యక్తులతో కలసి షెడ్యూలు దాఖలా ఆస్తికి తప్పుడు దస్తావేజులు, అగ్రిమెంట్లు, వగైరాలు సృష్టించడానికి ప్రయత్నములు చేయుచున్నట్లుగా మా క్లయింటుకు తెలియవచ్చినది. కావున ఎవరైనా షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించి ఎటువంటి తప్పుడు దస్తావేజులు, అన్యాక్రాంతములు వగైరా చేసినయెడల మా క్లయింటు తీసుకొను చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులుకాగలరు.

షెడ్యూలు: గుంటూరు డి॥, తెనాలి సబ్.డి॥, తెనాలిటౌను, టి.యస్.నెం.520/1లో యు.3-02సెంట్లు మింజుమలె చ.గ. 237 5/9లు, వార్డు నెం.8, బ్లాక్ నెం.10, డోర్.నెం. 1-1-12, అసిస్మెంట్ నెం.1028020954, బుర్రిపాలెం రోడ్డు, రామాలయం గుడి దగ్గరలోని ఆర్.సి.సి. బిల్డింగు మరియు రేకుల ఇల్లు వగైరాలకు **హద్దులు. తూర్పు:** అత్మూరి బాలకృష్ణయ్య వగైరాలు, అ.64లు, **దక్షిణం:** ఉమ్మలనేని విజయభాస్కరరావు, అ.33-5లు, **పడమర:** రోడ్డు, అ.64లు, **ఉత్తరం:** బుర్రిపాలెం రోడ్డు, అ.33-5లు

కొండూరి కృష్ణారావు, కొండూరి నంద కిషోర్,
అడ్వకేట్స్, 9వ లైను, ఏ.టి. అగ్రహారం, గుంటూరు. సెల్: 9849183472

భిన్నత్వంలో ఏకత్వమే దేశ గొప్పతనం

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో కేంద్ర యువజన, వ్యవహారాలు, క్రీడాశాఖ ఆధ్వర్యంలో అంతరాష్ట్ర యువజన సమ్మేళనాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఒడిషాకు చెందిన ఐదు జిల్లాల్లోని 37 మంది యువతీ, యువకులు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఐదు రోజుల సదస్సును ఏఎన్‌యూ ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ ప్రారంభించి ప్రసంగించారు. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ గొప్పతనమని చెప్పారు. దేశ ప్రజల మధ్య సంప్రదాయకంగా ఉన్న భావోద్వేగ బంధాలను బలోపేతం చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపకరిస్తాయన్నారు. రెక్టార్ ఆచార్య శివరామప్రసాద్ మాట్లాడుతూ.. ఇలాంటి సమ్మేళనాల ద్వారా సంస్కృతి, సంప్రదాయాలు తెలుసుకునే అవకాశం ఉంటుందని.. అదే సమయంలో రాష్ట్రాల మధ్య సమగ్రత బలోపేతం అవుతుందన్నారు. మై భారత్ ఏపీ సంచాలకులు అంశుమాన్ ప్రసాద్ మాట్లాడుతూ.. ఈ సంవత్సరం 90 అంతరాష్ట్ర సమ్మేళనాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా సంచాలకులు దేవిరెడ్డి కిరణ్మయి, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, ఓఎస్‌డీ ఆచార్య రవికుమార్, ఆచార్య దివ్యతేజోమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఐదు మట్టి లారీలు సీజ్

కొల్లిపర: అక్రమంగా మట్టి తరలిస్తున్న ఐదు లారీలను సీజ్ చేసినట్లు కొల్లిపర ఎస్సై ఎన్‌సీ ప్రసాద్ శనివారం తెలిపారు. రాజధాని ప్రాంతం నుంచి మట్టి తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో ఏఎస్ఐ పోతురాజు తనిఖీలు నిర్వహించారని చెప్పారు. లారీ యజమానుల వద్ద ఎలాంటి బిల్లులు లేనందున కేసు నమోదు చేసి కోర్టుకు సమర్పించనున్నట్లు తెలిపారు.

ఒప్పందం ప్రకారం కట్టుకో.. సకాలంలో బిల్లులు అందుకో..!

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే

'టెండర్ నిబంధనల ప్రకారం పనులు చేయకుంటే దస్త్రాలపై సంతకాలు చేసేది లేదు. అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా చూశాకే బిల్లులు చెల్లిస్తాం' అని తెనాలి మున్సిపల్ అధికారులు తేల్చి చెబుతున్నారు. ప్రజాప్రతినిధులు, పాలక వర్గం పెద్దల మాటలు పక్కన పెట్టి టెండర్ ఒప్పందం ప్రకారం రోడ్లు కాలువలు, భవనాలు నిర్మించాలని స్పష్టం చేస్తున్నారు. ఇష్టమొచ్చినట్లు పనులు చేసేసి బిల్లులు చేయమంటే చేసేది లేదంటున్నారు. నిర్మించిన రోడ్లు, కాలువల, కల్వర్టులపై నిబంధనల ప్రకారం 28 రోజులు వరకు వాహనాల రాకపోకలు సాగించడానికి వీల్లేదని ప్రకటనల ద్వారా పట్టణ వాసులకు తెలియజేస్తున్నారు. పనుల్లో జాప్యం జరిగినా పర్లేదు.. కానీ నాణ్యతలో రాజీ పడేది లేదంటున్నారు. గతంలో చూసీచూడనట్లు ఉండే ఇంజినీర్లు ఒకటికి రెండు సార్లు పరిశీలించటం చూసి గుత్తేదార్లు విస్తుపోతున్నారు. నిబంధనల ప్రకారం చేయకున్నా చేసినట్టు రాస్తే ఎక్కడ పట్టుబడిపోతామోనని ఆందోళనకు గురవుతున్నారు. నాణ్యతా ప్రమాణాలు పత్రాలు మంజూరు చేసే క్వాలిటీ కంట్రోలు అధికారులు ఆచితూచి చేస్తున్నారు.

రోడ్డుపైకి వాహనాలు వెళ్లకుండా కర్రలు అడ్డుపెట్టారిలా..

పునరావృతమైతే కోత తప్పదు.. : ఇటీవల క్వాలిటీ కంట్రోలు అధికారులు పట్టణంలోని పలు వార్డుల్లో చేసిన కోట్లాది రూపాయల విలువైన రోడ్లు, కాలువలు, కల్వర్టుల వంటి అభివృద్ధి పనుల నాణ్యత పరిశీలించి వాటి వివరాలను ఇంజినీర్లకు అందించారు. వీటి ప్రకారం కొన్ని లోపాలున్నాయని మొదటిసారని వదిలేస్తున్నామని.. పునరావృతమైతే కోత తప్పదని హెచ్చరించారు మున్సిపల్ అధికారులు.

శ్రద్ధాంజలి

శ్రీమతి కొసరాజు కృపావతి గారు
మరణం : తేది.21-02-2026 W/o. స్వర్గీయ కొసరాజు శివాజీరావు

మంచితనానికి, సేవాభావానికి, దాతృత్వానికి, దానధర్మానికి మారుపేరుగా నిలిచి, అందరి హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న శ్రీమతి కొసరాజు కృపావతి గారు తేది.21-02-2026 ఉదయం 1.35 ని॥లకు స్వీడన్‌లో స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాము. వారి మరణం మా అందరికీ తీరని లోటు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...

శోకతప్త హృదయాలతో...
కుమారులు - కోడళ్ళు :
కొసరాజు రాజేంద్రప్రసాద్ - విజయలక్ష్మి
కొసరాజు రవిప్రసాద్ - మాధవి
కూతురు - అల్లుడు :
నల్లూరి లక్ష్మేశ్వరి - నల్లూరి శ్రీనివాసరావు
మనుమళ్ళు, మనుమరాళ్ళు & బంధుమిత్రులు

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

నేటి నుంచి నృసింహుని బ్రహ్మోత్సవాలు



విద్యుద్దీపాలంకరణలో గాలిగోపురం

మంగళగిరి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబైంది. విద్యుద్దీపాలంకరణతో ఆలయ ప్రాంగణం ధగధగలాడుతోంది. ఆదివారం ఉదయం 7 గంటలకు నిర్వహించే పెండ్లికుమారుడి ఉత్సవంతో పూజలు ప్రారంభం కానున్నాయి. సాయంత్రం గ్రామోత్సవం ఉంటుంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఈవో కోగంటి సునీల్ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

స్పందన: పెదనందిపాడు, న్యూస్‌టుడే: వరగాని పడమర వీధిలోని మురుగు కాలువల్లో పూడిక పడి నీరు నిలిచిందని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా గ్రామ కార్యదర్శి అపర్ణ కృష్ణకుమారి దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆమె కార్మికులతో పూడిక తీయించారు.

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ప్రత్తిపాడులో ఎస్సీ వసతి గృహం, నివాసాలకు వెళ్లే దారి వెంట ఉన్న చెత్త, వ్యర్థాలతో దుర్వాసన వస్తోందని స్థానికులు 'మేమున్నాం...మీకు తోడుగా' ద్వారా డిప్యూటీ ఎంపీడీవో షేక్.ఆదామ్ షఫీ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన వాటిని పారిశుద్ధ్య కార్మికులతో తొలగింపజేశారు.

తాడికొండ, న్యూస్‌టుడే: పొన్నెకల్లు గ్రామ శివారు రహదారిపై చెత్త, రాళ్లు అడ్డుగా ఉన్నాయి. ఈ సమస్యను స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా పంచాయతీ కార్యదర్శి జానీ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన స్పందించి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించారు.

బోయలకు దుస్తుల పంపిణీ

తాడేపల్లి, న్యూస్‌టుడే: మంగళగిరిలో శ్రీలక్ష్మీనృసింహస్వామి వారి ఉత్సవాల్లో పల్లకీ మోసే వడియరాజుల సంఘం బోయలకు దాతలు దామర్ల వీరాస్వామి, పుచ్చల వెంకటేశ్వరరావు, ఆలయ అధికారులు శనివారం నూతన వస్త్రాలు బహూకరించారు. ఒక్కొక్కరికీ రెండేసి జతల వస్త్రాలు అందజేశారు. ఆలయ సహాయ కమిషనర్ కోగంటి సునీల్‌కుమార్, రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి పూర్వ అధ్యక్షుడు గాజుల శ్రీనివాసరావు, ఆలయ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

జలమా.. గరళమా..

దుగ్గిరాలలో కలుషిత నీటితో బెంబేలు

దుగ్గిరాల, న్యూస్‌టుడే

దుగ్గిరాలలో కలుషిత నీరు జనాన్ని బెంబేలెత్తిస్తోంది. ఏడేళ్లుగా ఈ పరిస్థితి ఉన్నా పట్టించుకునే నాథుడే లేడని గ్రామస్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతి పంపుల నీరు అయినా, ఓవర్‌హెడ్ ట్యాంక్ నుంచి వస్తున్న నీరైనా పరిస్థితి దారుణంగానే ఉంది. జల్‌జీవన్ మిషన్ పనులు పూర్తయితే కష్టాలు తప్పుతాయని భావించినా..అవీ పూర్తికాని పరిస్థితి. గ్రామ జనాభా 13 వేలు పై మాటే. మేజర్ పంచాయతీలో ప్రజలు శుద్ధ జలం అందించ లేని పరిస్థితి ఏంటని పలువురు గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు.

ఓ ఇంట్లో కుళాయి నుంచి వస్తున్న నీరు

మరో గృహంలో ఇలా..

★ గ్రామంలోని బల్లకట్టు వంతెన సమీపం లోని ఇంట్లో శనివారం ఓవర్‌హెడ్ ట్యాంక్ నుంచి వస్తున్న నీరు రంగు మారాయి. మోటారు ద్వారా ఓవర్‌హెడ్ ట్యాంకుకు నీరు పట్టిన తర్వాత చూస్తే అడుగున వ్యర్థాల తెట్టు పేరుకుపోయి కన్పిస్తోంది. ట్యాంకు, పైపులైన్లు, వాటర్ ప్యూరిఫైయర్ ఉన్నా ఈ పరిస్థితి ఏంటని ఆ ఇంట్లోని వారు ఆశ్చర్యపోతున్నారు. చాలా మంది ఇళ్లలోని ఓవర్‌హెడ్ ట్యాంకుల్లోని అడుగు భాగంలో ఇదే విధంగా వ్యర్థాలు పేరుకుంటున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. గ్రామానికి చెందిన గద్దె వాసు ఈ నీటిని సేకరించి పంచాయతీ, ఎంపీడీవో కార్యాలయాల్లో అందజేశారు. రథశాల సమీపంలోని ఇళ్లలో చేతి పంపు నుంచి నీటిని సేకరించి వేడి చేస్తే తెల్లటి తెట్టు పేరుకుంటోంది. గ్రామంలోని నీటి పరిస్థితిపై సామాజిక మాధ్యమాల్లోనూ చిత్రాలు హల్‌చల్ చేస్తున్నాయి. గతంలో ఇదే పరిస్థితి ఏర్పడితే నీటి నాణ్యత పరీక్షలు తూతూమంత్రంగా చేసి సరిపెట్టారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నీటి నమూనాలను ల్యాబ్‌కు పంపాం: రంగు మారిన నీటి నమూనాలను తెనాలిలోని ప్రయోగశాలకు పంపాం. ఆ ఫలితాల ఆధారంగా విజయవాడ ల్యాబ్‌కు పంపి.. తగు చర్యలు తీసుకుంటాం.

- టి.మురళీకృష్ణ, పీడీవో (కార్యదర్శి), దుగ్గిరాల

సీఆర్డీఏ గ్రీవెన్స్ డేకు 34 అర్జీలు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాయపూడి సమీపంలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో శనివారం నిర్వహించిన గ్రీవెన్స్ డేకు రైతులు, రైతుకూలీలు, స్థానికులు హాజరై గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి జయశ్రీకి అర్జీలు అందజేశారు. రాజధాని పింఛన్లు, రిటర్నబుల్ ప్లాట్ల ప్రత్యామ్నాయ కేటాయింపులు, వీధి పోటు ఉన్న ప్లాట్లు తదితర సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయి. అమరావతిలో భూమి వ్యవహారాలకు సంబంధించి 19, సామాజిక సంక్షేమం 6, ప్లానింగ్ 4, అభివృద్ధి3, ఎస్టేట్స్ 1, సామాజిక సంక్షేమం 1 చొప్పున మొత్తం 34 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో సీఆర్డీఏ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాయమాటలు చెప్పి.. కారుతో ఉడాయించి..

మేడికొండూరు, న్యూస్‌టుడే: హైదరాబాదులో అదృశ్యమైన కారు మేడికొండూరులో ప్రత్యక్షమైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు హైదరాబాద్‌లో నివాసం ఉండే మహేష్ అనే వ్యక్తి కారును బాడుగకు తిప్పుతుంటారు. ఈ క్రమంలో ఈ నెల 20వ తేదీ రాత్రి ఓ గుర్తు తెలియని వ్యక్తి గుంటూరు వెళ్లేందుకు రూ.10 వేలకు కిరాయికి మాట్లాడుకున్నాడు. మిర్యాలగూడ వద్ద కారును ఓ చోట ఆపించి డ్రైవర్‌కు మాయమాటలు చెప్పి కిందకు దిగేలా చేశాడు. అనంతరం ఆ వ్యక్తి కారును స్టార్ట్ చేసుకుని అక్కడి నుంచి పరారయ్యాడు. జీపీఎస్ ఆధారంగా గుంటూరు జిల్లా మేడికొండూరు ప్రధాన రహదారి పక్కన కారు ఉన్నట్లు గుర్తించిన డ్రైవర్ శనివారం ఉదయం కారు వద్దకు చేరుకున్నాడు. పోలీసులను ఆశ్రయించడంతో వారు వివరాలు సేకరించి కారును స్టేషన్‌కు తరలించారు.

మంగళగిరిలో 'చేనేత గర్జన' నేడు

మంగళగిరి, న్యూస్‌టుడే: చేనేత పరిశ్రమ పరిరక్షణకు ప్రభుత్వం చేయూతనివ్వాలని కోరుతూ మంగళగిరిలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ చేనేత సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యాన 'చేనేత గర్జన' నిర్వహించనున్నట్లు ఆ కమిటీ రాష్ట్ర ప్రతినిధులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, రామనాథం పూర్ణచంద్రరావు, కార్పాటి కోటేశ్వరరావు, పిల్లలమర్రి బాలకృష్ణ శనివారం తెలిపారు. పట్టణంలోని వేములపల్లి శ్రీకృష్ణభవన్‌లో వారు విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు మంగళగిరి గాలిగోపురం వద్ద నుంచి భారీ ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. అనంతరం బహిరంగ సభ ఉంటుందన్నారు.

రాజధానిలో ఆక్రమణల తొలగింపు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని అమరావతి పరిధిలో సీఆర్డీఏ అధికారుల భూముల్లో అనుమతులు లేకుండా నిర్మించే కట్టడాలు, ఆక్రమణలపై సీఆర్డీఏ వేగంగా చర్యలు తీసుకుంటోంది. రాజధాని రహదారుల పక్కన అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన కంటైనర్లు, బంక్‌లు, కియోస్కులు, తాత్కాలిక షెడ్లను తొలగించే కార్యక్రమాన్ని సీఆర్డీఏ చేపట్టింది. ఎటువంటి నోటీసులు లేకుండా ఆక్రమణలను తొలగించి వాటి ఖర్చులను ఆక్రమణదారుల నుంచి వసూలు చేస్తామని సీఆర్డీఏ అధికారులు హెచ్చరించారు. సీఆర్డీఏ పరిధిలో ఆమోదించిన ప్లాన్‌కు విరుద్ధంగా భూమి, భవనాల వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తున్నట్లు సీఆర్డీఏ ప్రకటించింది. ఏపీ సీఆర్డీఏ చట్టం 2014 నిబంధనల ప్రకారం అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే రిజిస్ట్రేషన్‌శాఖ నిర్ణయించిన భూమి విలువలో 20 శాతం వరకు జరిమానా విధిస్తామని వెల్లడించారు.

దుకాణాన్ని తొలగిస్తున్న క్రేన్

వ్యర్థాల రీసైక్లింగ్‌తో కాలుష్య నివారణ

తాడేపల్లి, న్యూస్‌టుడే: పొడి వ్యర్థాల రీసైక్లింగ్‌తో కాలుష్యాన్ని నివారించవచ్చని తెదేపా మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు వీరవెంకట సత్యనారాయణ అన్నారు. తాడేపల్లి పరిధిలోని ప్రకాష్‌నగర్‌లో రూ.97.68 లక్షలతో నిర్మించిన మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్‌ను ఆయన స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బాలకృష్ణతో కలిసి శనివారం ప్రారంభించారు. నగరపాలక కమిషనర్ అలీంబాషా, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, నాయకులు పాల్గొన్నారు.

ఆవిష్కరణలకు గణితం మూలాధారం

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: సాంకేతిక అభివృద్ధికి, ఆవిష్కరణలకు గణితం మూలాధారమని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.కన్నన్ అన్నారు. ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ గణిత ఉపాధ్యాయుల సంఘం(ఏపీఏఎంటీ) ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఒలింపియాడ్ విజేతలకు శనివారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయస్సు నుంచి గణితంపై ఆసక్తి పెంచుకుంటే అద్భుతాలు సాధించవచ్చన్నారు. ఆరు విభాగాల్లో పోటీలు నిర్వహించగా.. విజేతలకు బంగారు, వెండి పతకాలు అందజేశారు. సెక్రటరీ రాయపాటి గోపాలకృష్ణ, ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, ఏపీఏఎంటీ జాయింట్ సెక్రటరీ ఐజీరెడ్డి, ఏపీఏఎంటీ ప్రెసిడెంట్ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలతో ప్రొ.కన్నన్, ప్రిన్సిపల్ తదితరులు

విద్యార్థులకు అభినందనలు: గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: ఏఐ సమ్మిట్‌లో పాల్గొనడం ద్వారా విద్యార్థులు గ్లోబల్ స్థాయి పరిజ్ఞానం సంపాదించడంతో పాటు భవిష్యత్తుకు ఉపయోగపడే అనుభవం పొందారని ఆర్వీఆర్ అండ్ జేసీ కళాశాల అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. దిల్లీలో ఇటీవల జరిగిన గ్లోబల్ ఏఐ సమ్మిట్‌లో పాల్గొన్న విద్యార్థులు పరాన్ రాఫియా, ధూళిపాళ్ల నేహ తదితరులను శనివారం కళాశాలలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సమ్మిట్‌కు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబును తమ విద్యార్థులు మర్యాదపూర్వకంగా కలవగా.. రాష్ట్రాన్ని టెక్నాలజీ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేయాలని సీఎం సూచించారన్నారు.

నృసింహ దీక్షల స్వీకరణ

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: నృసింహుని ఏకాదశ దీక్షల స్వీకరణ మహోత్సవం శనివారం మంగళగిరి ఎగువ సన్నిధిలోని పానకాల స్వామి ఆలయ ప్రాంగణంలో వేడుకగా జరిగింది. ప్రధాన అర్చకుడు శ్రీనివాసదీక్షితులు భక్తులకు మాలధారణ దీక్ష ఇచ్చారు. స్వామివారే తల్లి, తండ్రి, గురువుగా ఉండి కాపాడుతున్నారని అన్నారు. శ్రీలక్ష్మీనరసింహ స్వామి సేవా ట్రస్ట్ ఛైర్మన్ తోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సుమారు 250 మంది భక్తులకు దీక్షా వస్త్రాలు ఉచితంగా అందజేశారు. 18 ఏళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, మధ్యాహ్నం సద్ది ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

వేడుకగా భావనారుషి కల్యాణం

మంగళగిరి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరి నాంచారమ్మ చెరువు ప్రాంగణంలోని ఆలయంలో శనివారం శ్రీభద్రావతి సమేత భావనారుషి కల్యాణ మహోత్సవాన్ని పద్మశాలీయ బహుత్తమ సంఘం ఆధ్వర్యంలో అత్యంత వేడుకగా నిర్వహించారు. స్వామివారికి సంఘం అధ్యక్షుడు గుత్తికొండ ధనుంజయరావు దంపతులు పట్టువస్త్రాలు బహూకరించారు. అర్చకులు ఉత్సవమూర్తులను పెండ్లికుమారుని, కుమార్తెగా అలంకరించి సంప్రదాయబద్ధంగా క్రతువు జరిపించారు. శాసనమండలిలో చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఏపీ ఎంఎస్ఎంఈడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పద్మశాలీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఆప్కో మాజీ ఛైర్మన్ గంజి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవ మూర్తులకు తలంబ్రాలు పోస్తున్న అర్చకులు

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

మేడికొండూరు, న్యూస్‌టుడే: పేరేచర్ల శివారు బండారుపల్లి డొంక రోడ్డులోని అర్బన్ లేఅవుట్‌ను శనివారం కలెక్టర్ తమీమ్ అన్సారియా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇక్కడ ఒక్క చోటే మొత్తం 18 వేల గృహాలకు గాను నిర్మాణం జరుగుతున్నాయన్నారు. వాటిలో 9,600 ఇళ్లు త్వరగా పూర్తయ్యేలా పనులు వేగం పెంచాలని అధికారులకు సూచించారు. లేఅవుట్‌లోకి భారీ వాహనాలు వచ్చేలా రోడ్లు అభివృద్ధి చేయాలని స్థానికులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

లేఅవుట్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, అధికారులు

నా కుమార్తెను రక్షించండి.. గుంటూరులో ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేసే తన కుమార్తె నాలుగు రోజులుగా కనిపించడం లేదని, దీనిపై గుంటూరు దిశా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని పేరేచర్ల వచ్చిన కలెక్టర్ తమీమ్‌అన్సారియా వద్ద ఓ మహిళ కన్నీటిపర్యంతమైంది. చొరవ చూపి రక్షించాలని వాపోయింది. స్పందించిన కలెక్టర్ ఆయా వివరాలు కనుక్కోవాలని తన వ్యక్తి గత సిబ్బందికి సూచించారు. అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు.

శనగ పంటను ఆరబెట్టుకుని తీసుకురండి

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: శనగ పంటను ఆరబెట్టుకుని విక్రయానికి రైతులు తీసుకుని రావాలని మార్క్‌ఫెడ్ డీఎం నరసింహారెడ్డి సూచించారు. మల్లాయపాలెం సొసైటీలో శనగ పంటను రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. ఇందులో భాగంగా సేకరించిన నమూనాలకు ప్రత్తిపాడులోని అగ్రిల్యాబ్‌లో శనివారం తేమ పరీక్షలు చేశారు. 14 శాతం కంటే ఎక్కువగా తేమ ఉండటంతో 2-3 రోజులు పంటను ఆరబెట్టుకోవాలని రైతులకు సూచించారు. మండల వ్యవసాయాధికారి షేక్. సుగుణ బేగం, మల్లాయపాలెం సొసైటీ ఛైర్మన్ కుర్రి సుబ్బారెడ్డి, సొసైటీ సీఈవో బి.శ్రీనివాసరెడ్డి, వీఏఏ నిహారిక, రైతులు పాల్గొన్నారు.

తేమ శాతాన్ని పరిశీలిస్తున్న మార్క్‌ఫెడ్ డీఎం నరసింహారెడ్డి, ఏవో, తదితరులు

ప్రకటన

నా క్లయింట్స్ ప్రకాశం జిల్లా, జె.పంగులూరు మండలం, కొండమూరు గ్రామ కాపురస్తుడు రావిపాటి సుబ్బారావు కుమారుడు రావిపాటి వీరయ్య మరియు బాపట్ల జిల్లా, మార్టూరు మండలం, ద్రోణాదుల గ్రామం కాపురస్తుడు పెంట్యాల వెంకటేశ్వర్లు గారి కుమారుడు పెంట్యాల బసవేశ్వరరావు గార్లు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా :

నా క్లయింట్స్ ఈ దిగువ షెడ్యూల్ దాఖల ఆస్తిని గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, మోతడక గ్రామస్తుడైన ఉప్పులూరి వెంకటపతిరావు గారి కుమారుడు ఉప్పులూరి రామారావు గారి స్వార్జితమైన ఈ దిగువ షెడ్యూల్ దాఖల ఆస్తిని నా క్లయింట్స్ క్రయం పొంది కొంత సొమ్మును అడ్వాన్స్‌గా ఇచ్చి ది.14.02.2026వ తారీఖున విక్రయ ఖరారు అగ్రిమెంట్‌ను వ్రాయించుకోవటమైనది. నా క్లయింట్స్ మిగిలిన క్రయ ధనమును చెల్లించి రిజిష్టర్ చేసుకొనుటకు సిద్ధముగా ఉన్నారు. ఈ దిగువ షెడ్యూల్ దాఖల ఆస్తిపై ఎవరికైనా అభ్యంతరాలు ఉన్న యెడల ప్రకటన అందిన వారం రోజులలోగా అభ్యంతరాలు తెలియజేయవలసిందిగా లేని యెడల దర్మిలా వచ్చు అభ్యంతరాలు నా క్లయింట్స్‌ను బైండ్ చేయజాలవు.

షెడ్యూల్ : పల్నాడు జిల్లా, అమరావతి సబ్ రిజిష్టర్ వారి యిలాకా, అమరావతి మండలం, కర్లపూడి శివారు లెమల్లె గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన కర్లపూడి గ్రామ సర్వే నెం.381రులో గల య.2.00 సెంట్లులో య.1.00 సెంట్లు స్థిరాస్తి శేరి మెరక భూమికి హద్దులు: తూర్పు: నల్లూరు రాంబాబు, దక్షిణం : నా తాలూకు మిగిలిన భూమి, పడమర : కంకణాల రవికుమార్, ఉత్తరం : ఏలూరి ధనలక్ష్మి పై హద్దుల మధ్య గల య.1.00 సెంట్లు భూమిని విక్రయ ఖరారు చేసుకొనడమైంది అని యావన్మందికి తెలియపరచటమైనది.

ఇట్లు
సి.హెచ్.అంజయ్య.
న్యాయవాది / నోటరి, గన్నవరం.
సెల్‌నెం. 8985670762
9440471202, 9247445849

గన్నవరం
తేది.21.02.2026

మంగళగిరి అభివృద్ధికి మంత్రి లోకేశ్ కృషి

మంగళగిరి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరి ఆర్టీసీ బస్‌స్టాండ్ వద్ద మంత్రి నారా లోకేశ్ చొరవతో 'ప్రైడ్ ఆఫ్ మంగళగిరి' పేరుతో 'సెల్‌కాన్' కంపెనీ సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన ఈ-టాయిలెట్స్, లూకేఫ్‌ను తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు శనివారం ప్రారంభించారు. ఉచితంగా ప్రజలు, ప్రయాణికులు టాయిలెట్స్‌ను వినియోగించుకోవచ్చన్నారు. మంగళగిరిని మోడల్ నియోజకవర్గంగా మంత్రి లోకేశ్ తీర్చిదిద్దుతున్నారన్నారు. నగరపాలక కమిషనర్ అలీంబాష, తితిదే పాలకవర్గ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

లూకేఫ్‌ను ప్రారంభిస్తున్న పోతినేని శ్రీనివాసరావు, చిత్రంలో కమిషనర్ అలీంబాషా తదితరులు

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

ర్యాలీలో ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, విద్యార్థులు

తాడికొండ, న్యూస్‌టుడే: పరిసరాల శుభ్రత అందరి బాధ్యతని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. పొన్నెకల్లు గ్రామంలో శనివారం నిర్వహించిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల వద్దకు వెళ్లి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ర్యాలీలో పాల్గొన్నారు. తహసీల్దార్ మెహర్ కుమార్, ఎంపీడీవో సమతావాణి తదితరులు పాల్గొన్నారు.

'వైకాపా నేతలు క్షమాపణలు చెప్పాలి'

తాడికొండ, న్యూస్‌టుడే: కలియుగ దైవం వేంకటేశ్వరస్వామివారి ఫోటోలను వైకాపా నేతలు శాసన మండలికి తీసుకొచ్చి మహాపచారం చేశారని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. మోతడక గ్రామంలోని శ్రీఅభయాంజనేయస్వామి వారి దేవస్థానంలో తెదేపా నాయకులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర, గుంటూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ కుర్రా అప్పారావులు పాల్గొని మాట్లాడారు. ఆలయాల పవిత్రతను దెబ్బతీసిన వైకాపా నాయకులు హిందువులకు క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

అబ్బినేనిగుంటపాలెంలో సచివాలయం ప్రారంభం

పెదనందిపాడు, న్యూస్‌టుడే: అబ్బినేనిగుంటపాలెంలో శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన సచివాలయాన్ని సర్పంచి ఆర్. కృష్ణప్రసాద్ తహసీల్దార్ హేనాప్రియ, ఎంపీడీవో లక్ష్మీదేవి, గుంటూరు పార్లమెంట్ తెదేపా ఉపాధ్యక్షుడు హనుమంతరావు, తెదేపా నాయకులు నాగరాజు, శివరామకృష్ణయ్య, శ్రీకాంత్, అబ్బినేనిగుంటపాలెం సొసైటీ ఛైర్మన్ పార్వతి, భాజపా నాయకుడు మధుసూదనరావు, ఎం. అప్పారావులతో కలిసి ప్రారంభించారు. సర్పంచి మాట్లాడుతూ గతంలో రాజకీయ ఒత్తిడి కారణంగా సచివాలయం గోరిజవోలుగుంటపాలెంలో ఏర్పాటు చేశారన్నారు.

ప్రారంభిస్తున్న సర్పంచి కృష్ణ ప్రసాద్, అధికారులు

'మా సచివాలయం మాకే కావాలి'

పెదనందిపాడు, న్యూస్‌టుడే: గోరిజవోలుగుంటపాలెంలో ఏడేళ్ల నుంచి కొనసాగుతున్న సచివాలయాన్ని అబ్బినేనిగుంటపాలేనికి మార్చడం అన్యాయమని ఆ గ్రామస్థులు నిరసిస్తూ శనివారం సచివాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సచివాలయంలోని కంప్యూటర్లు, ఇతర సామగ్రి ట్రాక్టర్లపై తరలించే యత్నం చేయడం తగదని వారు పేర్కొన్నారు. సీఐ శ్రీనివాసరావు గ్రామాన్ని సందర్శించి సర్పంచి, గ్రామస్థులతో మాట్లాడారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని సూచించారు. ఎస్సై సత్యనారాయణ, సిబ్బంది ఉన్నారు.

సచివాలయం వద్ద ధర్నా చేస్తున్న గ్రామస్థులు

24న మెగా ఉద్యోగ మేళా

మేడికొండూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మేడికొండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ నెల 24వ తేదీ ఉద్యోగ మేళా జరుగుతుందని ఎంపీడీవో కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభం అవుతుందని, ఎనిమిది, పది, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, ఎంబీఏ, ఎంకాం ఉత్తీర్ణులై, 18 నుంచి 40 ఏళ్లలోపు ఉన్నవారు అర్హులని పేర్కొన్నారు.

తెలుగు సాహిత్యాన్ని కాపాడుకోవాలి

తుళ్లూరు, న్యూస్‌టుడే: నవ్యాంధ్రప్రదేశ్‌కు అమరావతి నిర్మాణం నవశకం కావాలని ఆదిలీల ఫౌండేషన్ దిల్లీ ఛైర్మన్ డా. యస్.ఆదినారాయణ పేర్కొన్నారు. నవ్యాంధ్ర చైతన్య వేదిక, ఆది లీల ఫౌండేషన్, ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక సంయుక్త ఆధ్వర్యంలో శనివారం తుళ్లూరులోని జిల్లా పరిషత్ హైస్కూల్లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల చైతన్య వేదిక అధ్యక్షుడు కోట వెంకటేశ్వర రెడ్డి ప్రసంగించారు. తెలుగు సంస్కృతి, సాహిత్యాలను కాపాడుకోవాల్సిన అవసరం ప్రజలు, ప్రభుత్వంపై ఉందని తెలిపారు. విద్యార్థులు ఆలపించిన తెలుగు గేయాలు ఆకట్టుకున్నాయి.

యువతి ఆత్మహత్య కేసు విచారణ వేగవంతం

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి మండలానికి చెందిన డిగ్రీ విద్యార్థిని మీనాక్షి (20) ఆత్మహత్య కేసుపై పోలీసులు ముమ్మర దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామానికి చెందిన రహీమ్‌గా గుర్తించి అతడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అతని జాడ కోసం సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా గుర్తించే ప్రయత్నం చేస్తుండగా నెల్లూరు జిల్లాలో ఉన్నట్లు అనుమానిస్తున్నారు. సదరు విద్యార్థిని వ్యక్తిగత వీడియోలు, ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పెడతానంటూ బెదిరింపులకు పాల్పడ్డాడు. తనతోనే కాకుండా తన స్నేహితులతో కూడా కలవాలంటూ ఒత్తిడి తెచ్చి బెదిరింపులకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో గుర్తించారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థులు ఆందోళనకు దిగి నిందితుడిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసినట్లు తాడేపల్లి సీఐ తెలిపారు.

అంతరిక్ష రంగంలో విస్తృత అవకాశాలు

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: అంతరిక్ష రక్షణ, ఉపగ్రహ, వైర్‌లెస్, కమ్యూనికేషన్, రాడార్, నావిగేషన్ తదితర రంగాల్లో ఈసీఈ విద్యార్థులకు విస్తృత అవకాశాలున్నాయని విశ్రాంత శాస్త్రవేత్త సుబ్బారావు అన్నారు. పలకలూరులోని విజ్ఞాన్ నిరుల మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో 'రేంజ్ ఆపరేషన్స్ ఫర్ లాంచ్ ఫెసిలిటీస్' అనే అంశంపై శనివారం ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రిన్సిపల్ డాక్టర్ రాధిక పాతూరి, ఈసీఈ విభాగాధిపతి సంధ్య పాల్గొన్నారు.

ఐలాపురం వెంకయ్య జీవితం ఆదర్శం

మంగళగిరి, న్యూస్‌టుడే: కార్మికుడి నుంచి కార్పొరేట్ స్థాయి వ్యాపారవేత్తగా ఎదిగిన ఐలాపురం వెంకయ్య జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. మంగళగిరిలోని కార్యాలయంలో వెంకయ్య సంస్మరణ సభను శనివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెండుసార్లు ఎమ్మెల్సీగా ప్రజలకు విశేష సేవలందించారని కొనియాడారు.

పాడి పరిశ్రమతో మంచి ఆదాయం

కాకుమాను, న్యూస్‌టుడే: పాడి పరిశ్రమతో మంచి ఆదాయాన్ని పొందవచ్చని జిల్లా లైవ్ స్టాక్ శాఖ పర్యవేక్షణ అధికారి డాక్టర్ వై. సుధాకర్ అన్నారు. కాకుమానులోని పశువైద్యశాల వద్ద లేగ దూడల ప్రదర్శన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏడాదికి ఒక దూడ జన్మించేలా పాడి రైతులు పశువులను సిద్ధం చేయాలన్నారు. లేగ దూడల ప్రదర్శనలో పాల్గొని ప్రథమ, ద్వితీయ, తృతీయ సాధించిన రైతులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బోడపాటి ప్రసాద్, వైద్యాధికారి బి.శేఖర్, వైద్యులు, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

26 నుంచి జనసేన సభ్యత్వ నమోదు

గుంటూరు రూరల్, ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపు మేరకు ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలో ఈ నెల 26 నుంచి చేపట్టనున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కొర్రపాటి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

సస్యరక్షణ చర్యలపై అవగాహన

ఫిరంగిపురం న్యూస్‌టుడే: శనగ పంటలో వచ్చే ఎండు తెగులు, చీడపీడల నివారణ చర్యల గురించి మేరికపూడిలో ఎంపిక చేసిన 30 మంది రైతులకు శనివారం మండల వ్యవసాయాధికారి జె. వాసంతి సూచనలు చేశారు. 'పొలం బడి' కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ఆమె పలు సూచనలు చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ఫిరంగిపురం న్యూస్‌టుడే: ఫిరంగిపురంలోని ఇండియన్ పెట్రోలు బంకు సమీపంలో శనివారం లారీ, ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో బైక్‌పై వస్తున్న ఇర్ల నాగార్జున అనే వ్యక్తి తలకు తీవ్ర గాయమైంది. 108 వాహనంలో అతడిని గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు.





(c) eenadu

గుంటూరు తూర్పు

సెలవు రోజుల్లో నగదు కౌంటర్లు పనిచేస్తాయి

నగరపాలక సంస్థ: పన్ను చెల్లింపుదారుల సౌకర్యార్థం జీఎంసీ ప్రధాన, సర్కిల్ కార్యాలయాల్లో సెలవు రోజుల్లో కూడా నగదు కౌంటర్లు పని చేస్తాయని కమిషనర్ మయూర్ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు నగదు కౌంటర్లలో ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులు, నీటిఛార్జీలు చెల్లించవచ్చన్నారు.

వృద్ధురాలి అదృశ్యం

గుంటూరు నేరవార్తలు: హనుమాన్ నగర్‌కు చెందిన సత్యవతి (55) అదృశ్యమైనట్టు కుమారుడు వెంకట్రావు ఇచ్చిన ఫిర్యాదుపై శనివారం కేసు నమోదు చేసినట్టు నగరంపాలెం సీఐ సత్యనారాయణ తెలిపారు.

విద్యుత్తు చౌర్యం.. రూ.4.03 లక్షల జరిమానా

గుంటూరు నగరం: పల్నాడు జిల్లాలోని పలు ప్రాంతాల్లో విద్యుత్తు అక్రమ వినియోగంపై కేసులు నమోదు చేసి రూ.4.03 లక్షల అపరాధ రుసుం విధించామని విద్యుత్తుశాఖ విజిలెన్స్ అధికారులు తెలిపారు. విద్యుత్తు భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. సీఆర్డీఏ సర్కిల్ పర్యవేక్షక ఇంజినీరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 40 మంది అధికారులు 125 మంది సిబ్బంది 40 బృందాలుగా ఏర్పడి 2,189 సర్వీసులు తనిఖీ చేశారు. పెదకూరపాడు, కాశిపాడు, బుచ్చాయపాలెం, గారపాడు, హుస్సేన్‌నగర్, లగడపాడు, పరస, పాటిబండ్ల, పొడపాడు, రామాపురం గ్రామాల్లో తనిఖీలు కొనసాగాయి. మీటర్ ఉన్నా.. విద్యుత్తు చౌర్యానికి పాల్పడిన ముగ్గురు, అనుమతించిన లోడు కంటే అదనంగా వాడుతున్న 58 మందిపై కేసులు నమోదు చేశారు.

ఆవిష్కరణలకు గణితం మూలాధారం

బహుమతులు సాధించిన విద్యార్థులతో ప్రొ.కన్నన్, ప్రిన్సిపల్ తదితరులు

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: సాంకేతిక అభివృద్ధికి, ఆవిష్కరణలకు గణితం మూలాధారమని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.కన్నన్ అన్నారు. ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ గణిత ఉపాధ్యాయుల సంఘం(ఏపీఏఎంటీ) ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఒలింపియాడ్ విజేతలకు శనివారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయస్సు నుంచి గణితంపై ఆసక్తి పెంచుకుంటే అద్భుతాలు సాధించవచ్చన్నారు. ఆరు విభాగాల్లో పోటీలు నిర్వహించగా.. విజేతలకు బంగారు, వెండి పతకాలు అందజేశారు. టాప్-10లో నిలిచిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కళాశాల సెక్రటరీ రాయపాటి గోపాలకృష్ణ, ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, ఏపీఆర్ఈఐఎస్ జాయింట్ సెక్రటరీ ఉబేదుల్లా, ఏపీఏఎంటీ ప్రెసిడెంట్ శ్రీనాథ్, సెక్రటరీ అనిల్‌నాయుడు పాల్గొన్నారు.

ప్రదర్శనను ఆసక్తిగా తిలకిస్తున్న విదేశీ యువతి

వైద్య ప్రదర్శన 28 వరకు పొడిగింపు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: వైద్య కళాశాల విభాగాధిపతుల అభిప్రాయాలు, ప్రజల విజ్ఞప్తుల మేరకు ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహిస్తున్న వైద్య ప్రదర్శనను ఈ నెల 28 వరకు పొడిగిస్తున్నట్లు నిర్వాహకులు శనివారం ప్రకటించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుందరాచారి మాట్లాడుతూ పొడిగింపు ఇదే చివరిసారని చెప్పారు. ఎండలు పెరిగిన నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా తాగునీరు, శౌచాలయాలు తదితర మౌలిక వసతులు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు.

రాజీవ్‌గాంధీ భవనం వద్ద ఉద్రిక్తత

పరస్పరం దూషించుకున్న కాంగ్రెస్, భాజపా శ్రేణులు

రాజీవ్‌గాంధీభవన్ ఎదుట భాజపా శ్రేణులు, కాంగ్రెస్ నాయకులను అడ్డుకొంటున్న పోలీసులు

పట్నంబజారు, గుంటూరు నగరం, న్యూస్‌టుడే: హిందూ కళాశాల సెంటర్లోని కాంగ్రెస్ కార్యాలయం రాజీవ్‌గాంధీ భవన్ వద్ద శనివారం కాంగ్రెస్ - భాజపా శ్రేణుల మధ్య ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. కార్యాలయం లోపల మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్ వలి, కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ లింగంశెట్టి ఈశ్వరరావు, సీనియర్ నాయకులు అంబటి రత్తయ్య, కరీం, మోషే, సునీల్ తదితరులు ఉండగా. ఉదయం 10 గంటల సమయంలో భాజపా కార్యకర్తలు జెండాలు చేతబూని అక్కడికి చేరుకున్నారు. దీంతో కాంగ్రెస్ నాయకులు బయటకు వచ్చేందుకు ప్రయత్నించారు. అప్రమత్తమైన పోలీసులు గేటు మూసేయడంతో భాజపా శ్రేణులు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశాయి. సోనియాగాంధీ ఫ్లెక్సీని చించేశాయి. కొంతమంది కార్యకర్తలు.. కాంగ్రెస్ నేతలపై కోడిగుడ్లు, రాళ్లు విసిరారు. ఆగ్రహంతో మస్తాన్ వలి, ఈశ్వరరావు తదితరులు బయటకు వచ్చేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. కొద్దిసేపు ఇరుపార్టీల మధ్య వాగ్వాదం నడిచింది. ఈ గొడవ కారణంగా అరగంటకుపైగా ట్రాఫిక్ స్తంభించిపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చివరకు పోలీసులు భాజపా కార్యకర్తలను అక్కడి నుంచి పంపించేయడంతో పరిస్థితి సద్దుమణిగింది.

☛ ఎఐ ఇంపాక్ట్ సమిట్‌లో యూత్ కాంగ్రెస్ చర్యలు సిగ్గు చేటని భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాయితి ప్రదీప్ అన్నారు. కాంగ్రెస్ జాతి వ్యతిరేక వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. యశ్వంత్, శ్రీనివాస్, సాయి, శశాంక్, గణ, ఆనంద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కూటమి పక్షాల స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

రోడ్డు శుభ్రం చేస్తున్న హరి తదితరులు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: భావి తరాలకు ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌ను బహుమతిగా ఇద్దామని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ల హరి పిలుపునిచ్చారు. కూటమి పార్టీల ఆధ్వర్యంలో శ్రీనివాసరావుతోటలో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా రహదారులను శుభ్రం చేశారు. చెత్త ఎక్కడపడితే అక్కడ వేయవద్దని సూచించారు. అనంతరం స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. నగరపాలక సంస్థ నోడల్ అధికారి సతీష్‌కుమార్, పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్ పాపారావు, తెదేపా డివిజన్ అధ్యక్షుడు వెంకటసాయి తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు బందోబస్తు

గుంటూరు నేరవార్తలు: బొమ్మిడాల నగర్‌లో ఆదివారం భారత తపాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డాక్ సేవక్ సమ్మేళన్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాజరుకానున్నందున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. శనివారం ముందస్తు భద్రత చర్యలను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఎల్ఐసీ ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి సమష్టి కృషి

సమావేశంలో మాట్లాడుతున్న మార్కండేయులు

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఎల్ఐసీ ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేయాలని లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ బి. మార్కండేయులు అన్నారు. నగరంలోని ఒక హోటల్‌లో శనివారం ఎల్ఐసీ 706 బ్రాంచి లియాఫి 30 సంవత్సరాల వేడుక సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సమావేశంలో బ్రాంచి అధ్యక్షుడు పులిపర్తి సుబ్బారావు అధ్యక్షత వహించారు. మార్కండేయులు మాట్లాడుతూ ఎల్ఐసీ ఏజెంట్లకు 69 సంవత్సరాల నుంచి 85 సంవత్సరాల వరకు గ్రూపు ఇన్సూరెన్స్ పొడిగించాలని అధికారులను కోరినట్లు ఆయన చెప్పారు. బ్రాంచి అధ్యక్షుడు సుబ్బారావు మాట్లాడుతూ ఎల్ఐసీను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. సమావేశంలో తోకల నాగేశ్వరరావు, సురేష్‌బాబు, ఎస్.జగదీష్, జి.శ్రీనివాసరావు, పి.భావన్నారాయణ, పి.నాగేశ్వరరావు, అలిమియా, రవీంద్రరెడ్డి సుబ్బయ్య పాల్గొన్నారు.

'కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు వైకాపా కుట్ర'

సమావేశంలో పాల్గొన్న జనసేన నేతలు శ్రీనివాస్, వెంకటేశ్వరరావు తదితరులు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు అంబటి రాంబాబును ఆ పార్టీ అధినేత జగన్ పావులా వాడుకుంటున్నారని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ ఆరోపించారు. జనసేన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైకాపా కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు కుట్రలు చేస్తూనే ఉందన్నారు. వైకాపాలో కొత్తరకం శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారని, వాటిలో భాగంగానే గొడవలు ఎలా సృష్టించాలో శిక్షణ ఇచ్చి బయటకు పంపుతున్నారని చెప్పారు. గుంటూరు జిల్లాలో ఆ బాధ్యత అంబటికి అప్పగించారన్నారు. కల్తీ నెయ్యి వ్యవహారాన్ని పక్కదోవ పట్టించేందుకే వైకాపా ఇదంతా చేస్తోందన్నారు. అంబటి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో మాజీ సీఎం జగన్ పాత్రను బయటకు తీయాలని ప్రభుత్వాన్ని కోరారు. జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... గుంటూరులో జరిగిన పరిణామాలపై రాంబాబు రోజుకోవిధంగా మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు పేదలకు, పెత్తందారులకు మధ్య పోరాటం అంటూ సిద్ధం పేరుతో రాష్ట్రం అంతటా ఫ్లెక్సీలు కట్టిన విషయం మరచిపోయారా? అని ప్రశ్నించారు. అంబటిపై దాడికి సంబంధించి తగిన శాస్తి జరిగిందంటూ వైకాపా నేతలే అంటున్నారన్నారు. పవన్ కల్యాణ్ విషయంలో వైకాపా నేతలు ఎన్ని మాటలు మాట్లాడారో మరచిపోయారా? అని ప్రశ్నించారు. కులం కోసం పోరాటం చేశానని రాంబాబు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కాపు కులానికి అంబటికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.

తీరు మారలేదు!

మళ్లీ చెత్త, వ్యర్థాలతో నిండిపోయిన ఖాళీ స్థలం

న్యూస్‌టుడే - గుంటూరు నగరం

ఖాళీ స్థలంలో పోసిన వ్యర్థాలు

బీఆర్ స్టేడియం పక్కనే ఉన్న ఖాళీ స్థలం వ్యర్థాల గుట్టలతో నిండిపోయింది. ఇక్కడ గతంలో కొండలుగా పేరుకుపోయిన వ్యర్థాలను అప్పటి కమిషనర్ గుర్తించి వెంటనే తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. నెల రోజుల్లో వాటిని తొలగించి పరిశుభ్రంగా మార్చారు. ఎవరూ చెత్త వేయకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. నిబంధన అతిక్రమిస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించడంతో ఇటువైపు ఎవరూ రాలేదు. గేటు ఏర్పాటు చేసి తాళం కూడా వేయించారు. కమిషనర్ బదిలీ కావటంతో పరిస్థితి మొదటికొచ్చింది. పాత గుంటూరులోని పలు ప్రాంతాల ప్రజలు భవనాల వ్యర్థాలను తీసుకొచ్చి ఇక్కడ పడేస్తున్నారు. సమీపంలోని వ్యాపారులు సైతం చెత్త తీసుకొచ్చి పడేస్తున్నారు. గతంలో వ్యర్థాల తొలగింపునకు రూ.10 లక్షలు ఖర్చయింది. ప్రస్తుతం ఆ ప్రాంతం చెట్లతో చిట్టడివిని తలపిస్తోంది. స్టేడియం లోపలకు వెళ్లేందుకు ఈ ఖాళీ స్థలం పక్కగానే దారి ఉంది. ఇటుగా వెళ్లాలంటే ప్రజలు భయపడుతున్నారు. రాత్రివేళల్లో దారిలో పాములు తిరుగుతున్నాయని సిబ్బంది వాపోతున్నారు. స్వచ్ఛ నగరంగా గుంటూరును తీర్చిదిద్దేందుకు అధికారులు శ్రమిస్తుంటే కొన్ని ప్రాంతాల ప్రజలు స్వచ్ఛతకు తూట్లు పొడుస్తున్నారు.

చదువుతోపాటు నైపుణ్యాలూ అవసరమే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నసీర్

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతోపాటు భావ వ్యక్తీకరణ, నాయకత్వ నైపుణ్యాలు పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అన్నారు. శనివారం శ్రీవేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఆర్టీసీ కాలనీ సెయింట్ లారెల్స్ స్కూల్ 31వ వార్షికోత్సవం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మేకల రవీంద్రబాబు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో డైరెక్టర్ మేకల శేషకుమారి, రెడ్‌క్రాస్ వైస్‌ఛైర్మన్ రామచంద్రరాజు, పాఠశాల విద్య ఏడీ ఆర్. నరసింహారావు, ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

మారుతున్న పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న అనంతశ్రీరామ్, బాలలత

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: విలువలతో కూడిన ఉత్తమ విద్యనందించడమే తమ లక్ష్యమని సిమ్స్ గ్రూప్ సంస్థల డైరెక్టర్ బి. భరత్‌రెడ్డి, విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ బి.శివశిరీష పేర్కొన్నారు. శనివారం సంగడిగుంట సిమ్స్ మైస్కూల్‌లో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. అతిథులుగా సినీ గీత రచయిత అనంతశ్రీరామ్, సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ ఛైర్‌పర్సన్ బాలలత పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులకు ఎంత బాధ్యత ఉందో తల్లిదండ్రులకు కూడా అంతే బాధ్యత ఉందని పేర్కొన్నారు. మారుతున్న పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందిపుచ్చుకునేలా విద్యావిధానం ఉండాలన్నారు. విద్యార్థులు సాంస్కృతిక, సంప్రదాయ నృత్యాలతో ఆకట్టుకున్నారు.

ప్రమాదకరంగా కల్వర్టు

ఆర్టీసీ బస్టాండ్ వెనక అంకమ్మతల్లి దేవస్థానానికి వెళ్లే మార్గంలో కల్వర్టు వద్ద గుంతలు పడటంతో ప్రమాదకరంగా మారిందని వాహనచోదకులు వాపోతున్నారు. రాత్రి వేళల్లో ఎత్తుగా ఉన్న కల్వర్టు దిగే క్రమంలో ఆ గుంతలో వాహనాలు అదుపుతప్పి పడిపోతున్నాయని ఆందోళన చెందుతున్నారు.
న్యూస్‌టుడే, గుంటూరు నేరవార్తలు

వెలగని వీధి దీపం

శాపు ఎంప్లాయిస్ కాలనీ 6వ వీధి ఎదురుగా గత రెండు నెలలుగా వీధి దీపం వెలగడం లేదు. రాత్రి వేళ చీకట్లో మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ కుక్కల బెడద అధికంగా ఉంది.
- న్యూస్‌టుడే, నెహ్రూనగర్

బోరు బాగు చేయించండి

డొంకరోడ్డు రామాలయం ఎదురు కాకుమానువారితోటలోని మంచినీటి బోరు పాడైపోయింది. కొన్ని నెలలుగా నీరు రావడం లేదని స్థానికులు చెప్పారు.
- న్యూస్‌టుడే, గుంటూరు నేరవార్తలు

ఖాళీ స్థలాలతో పాట్లు

గాంధీనగర్ పరిసర ప్రాంతవాసులు ఖాళీ స్థలాలతో ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్ల మధ్య ఉన్న ఖాళీ స్థలాల్లో స్థానికులు వ్యర్థాలు పారబోస్తున్నారు. విష సర్పాలు చేరి ఇళ్లల్లోకి వస్తున్నాయని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు.
- న్యూస్‌టుడే, పట్నంబజారు

ఆంథోనికి నివాళి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రగతిశీల కార్మిక సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొట్లూరి ఆంథోనీ కార్మిక నాయకులకు ఆదర్శనీయులని విరసం నాయకుడు సీఎస్ఆర్ ప్రసాద్ అన్నారు. శనివారం వసంతరాయపురంలో ఆంథోని సంస్మరణ సభ నిర్వహించారు. రామకృష్ణ, కొండారెడ్డి, స్నేహలత, అంజమ్మ, భరద్వాజ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య నేత్రాలే మనుగడకు ఆధారం

మాట్లాడుతున్న తులసి ధర్మచరణ్

గోరంట్ల, న్యూస్‌టుడే: అభయ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రెడ్డిపాలెంలోని వేద సీడ్స్ కార్యాలయంలో మెడెక్స్ ఆసుపత్రి సహకారంతో శనివారం ఉచిత దంత, కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని ట్రస్టు ప్రతినిధులు తులసి ధర్మచరణ్, డాక్టర్ పి.చంద్రశేఖర్ ప్రారంభించి ప్రసంగించారు. తులసి ధర్మచరణ్ మాట్లాడుతూ ఆరోగ్యకర నేత్రాలే మానవాళికి మనుగడకు మూలాధారమన్నారు. వేదసీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రాథమిక దశలోనే దంత సమస్యలను వైద్యుల సహకారంతో పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం ప్రజలకు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో తులసి విశ్వంబర్, పి.ఉదయరాజ్, తాయి శ్రీనివాసరావు, గుడి సతీష్‌కుమార్, తోట రంగారావు, గాజుల సాయిరాం, తేలప్రోలు వెంకట్రావు, మంగిశెట్టి రాజశేఖర్, వైద్యులు పొట్లూరి అపర్ణ, కావ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

హాల్ టికెట్లు ఇవ్వని యాజమాన్యాలపై చర్యలకు డిమాండ్

మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యశ్వంత్ రఘువీర్

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: ఫీజులు చెల్లించలేదని, హాజరు సరిపోలేదంటూ జిల్లాలోని పలు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఇంటరు విద్యార్థులకు హాల్‌టికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాయని, అలాంటివారిపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా కార్యదర్శి యశ్వంత్ రఘువీర్ డిమాండ్ చేశారు. శనివారం కొత్తపేటలోని కార్యాలయంలో సమావేశంలో మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితి బాగాలేని పలువురు విద్యార్థులు పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేసుకుంటూ చదువుకుంటున్నారన్నారు. వారిని ఇబ్బంది పెట్టొద్దని సూచించారు. సమావేశంలో సుదర్శనం, అమర్నాథ్, మహేష్, తేజ, బాలు పాల్గొన్నారు.

నల్లచెరువులో బాలుడిపై వీధి కుక్క దాడి

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఫణీంద్రరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎంహెచ్‌వో లక్ష్మీనారాయణ

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నల్లచెరువులో శుక్రవారం రాత్రి వీధికుక్కల దాడిలో ఫణీంద్రరెడ్డి అనే బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే జీజీహెచ్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న తూర్పు ఎమ్మెల్యే నసీర్ ఆసుపత్రికి వెళ్లి బాలుడిని, అతని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మెరుగైన వైద్యసేవలందించాలని వైద్యులకు సూచించారు. ఈ ఘటనపై కమిషనర్ మయూర్ అశోక్ స్పందించారు. బాలుడి ఆరోగ్యం కుదుటపడే వరకు సీఎంవోహెచ్, ఎంహెచ్‌వో పర్యవేక్షించాలని ఆదేశించారు. జీజీహెచ్ సూపరింటెండెంట్‌తో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంహెచ్‌వో లక్ష్మీనారాయణ ఆసుపత్రికి వెళ్లి బాలుడికి అందిస్తున్న వైద్యసేవలు పరిశీలించి కుటుంబసభ్యులను పరామర్శించారు. పూర్తిస్థాయిలో వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని వైద్యులకు సూచించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వీధికుక్కల దాడి దురదృష్టకరమన్నారు. బాలుడి ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. నల్లచెరువు ప్రాంతంలో వీధికుక్కలకు యాంటీ రేబిస్ టీకా వేయించాలని వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌ను ఆదేశించారు. పొన్నూరు రోడ్డులో యానిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) కేంద్ర నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి నెలాఖరులోగా అందుబాటులోకి తెస్తామని చెప్పారు. స్నేహ ఏజెన్సీ ప్రతినిధులతో శనివారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి ప్రతి రోజు వంద కుక్కలకు శస్త్రచికిత్సలు చేసేలా వైద్యులు, సిబ్బందిని సిద్ధం చేసుకోవాలని ఆదేశించామన్నారు. ☛ వీధికుక్కల దాడిలో గాయపడిన బాలుడి పరిస్థితిని పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యసేవలందించాలన్నారు. నగరంలో వీధికుక్కల నియంత్రణకు జీఎంసీ వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.

మెదడుకు అత్యాధునిక చికిత్స

చికిత్స పొందిన శ్రీనివాసరావుతో ఆసుపత్రి వైద్య బృందం

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: ఎన్‌ఈక్యూ స్టెంట్ సాంకేతికతతో మెదడు ఎన్యూరిజం చికిత్సను తెలుగు రాష్ట్రాల్లో తొలిసారి కిమ్స్ శిఖర హాస్పిటల్ వైద్య బృందం విజయవంతంగా నిర్వహించిందని డాక్టర్ గొట్టిపాటి పుష్పక్ వెంకట్ చౌదరి తెలిపారు. ఆసుపత్రిలో శనివారం వివరాలు తెలిపారు. గుంటూరు నగరానికి చెందిన వై.శ్రీనివాసరావుకు మెదడులో రక్తనాళం ఉబ్బడంతో రక్తస్రావమై ఇబ్బంది పడుతుండగా డాక్టర్ లక్ష్మణ్ ద్వారా కిమ్స్ ఆసుపత్రిలో సంప్రదించారు. శ్రీనివాసరావుకు పరీక్షలు చేసిన అనంతరం క్లిష్టమైనదిగా గుర్తించారు. వైద్యులు సూరా ప్రదీప్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ కల్యాణ్‌ల సహకారంతో ప్రత్యేకంగా రూపొందించిన ఎన్‌ఈక్యూ స్టెంట్ పరికరాన్ని ఉపయోగించి మెదడుకు చికిత్స చేసి సమస్యను పరిష్కరించామన్నారు. కిమ్స్ శిఖరలో న్యూరో సేవల్లో ఇది ముందడుగు అని పేర్కొన్నారు.

ఎస్పీకి ఆలయ ఈవోల సత్కారం

ఎస్పీ వకుల్ జిందాల్‌ను సత్కరించిన ఈవోలు

గుంటూరు నేరవార్తలు: వడ్లమూడిలోని బాలకోటేశ్వరస్వామి శివరాత్రి తిరునాళ్లు ప్రశాంతంగా ముగిశాయని ఆలయ ఈవోలు నరసింహారావు, వినాయక కృష్ణ తెలిపారు. భద్రత చర్యలు తీసుకున్న ఎస్పీ వకుల్ జిందాల్‌ను శనివారం ఆయన కార్యాలయంలో సత్కరించి ప్రసాదం అందించారు. పోలీసు అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు.

బడిఈడు పిల్లలు పాఠశాలల్లో ఉండాలి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: బడిఈడు పిల్లలు పాఠశాలల్లో ఉండాలని కార్మికశాఖ ఉప కమిషనర్ గాయత్రీదేవి అన్నారు. చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ (క్రాఫ్) ఆధ్వర్యంలో శనివారం నగరంలోని ఓ హోటల్‌లో జిల్లాస్థాయి బాలల పంచాయితీ ముఖాముఖి నిర్వహించారు. క్రాఫ్ డైరెక్టర్ డాక్టర్ ఫ్రాన్సిస్ తంబి అధ్యక్షత వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి ఎస్కే సలీం బాషా మాట్లాడుతూ ప్రభుత్వం బాలలకు పాఠశాలల్లో భోజనం, పుస్తకాలు ఉచితంగా ఇస్తోందన్నారు. జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖాధికారి ప్రసూన మాట్లాడుతూ బాలలు చిన్న వయసు నుంచి నాయకత్వ లక్షణాలను అలవరచుకోవాలన్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్‌పర్సన్ ఆరోగ్యప్రమీల మాట్లాడుతూ బాలలందరూ సెల్‌ఫోన్, ఆన్‌లైన్ గేమ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. ఇబ్బందుల్లో ఉంటే అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లు 1098, 112, 100, 181కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీసీపీవో విజయ్‌కుమార్, తిరుపతిరావు, సమీర్‌కుమార్, వెంకట్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కార్మికశాఖ ఉప కమిషనర్ గాయత్రీదేవి. చిత్రంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎస్కే సలీం బాషా, ప్రసూన, ఆరోగ్యప్రమీల, ఫ్రాన్సిస్ తంబి

క్లస్టర్, హోం కంపోస్టు తయారీని ప్రోత్సహిస్తాం

క్లస్టర్ కంపోస్ట్ యూనిట్ ప్రారంభిస్తున్న కమిషనర్ మయూర్ అశోక్, పక్కన మేయర్ రవీంద్ర

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగర పరిధిలో రోజూ ఉత్పత్తయ్యే వ్యర్థాల సమర్థ నిర్వహణకు క్లస్టర్, హోం కంపోస్టు తయారీని ప్రోత్సహిస్తామని మేయర్ కోవెలమూడి రవీంద్ర చెప్పారు. శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో 'జీరో లిట్టర్ గవర్నెన్స్' థీమ్‌లో భాగంగా కార్యక్రమం నిర్వహించారు. కమిషనర్ మయూర్ అశోక్, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఉద్యోగనగర్ సచివాలయంలో క్లస్టర్ కంపోస్టు యూనిట్ ప్రారంభించి హోమ్ కంపోస్టు తయారీ, పెరటి, మిద్దె తోటల ఇళ్లను పరిశీలించి, విద్యార్థులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. మేయర్ మాట్లాడుతూ ఇళ్ల నుంచి వచ్చే వ్యర్థాలను కంపోస్టుగా మార్చుకుని, పెరటి తోట ఏర్పాటు చేసుకుంటే చెత్త సమస్య పరిష్కారమవుతుందన్నారు. కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛత కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో సీఎంవోహెచ్ డాక్టర్ శాంతికళ, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలివ్వండి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు డీఏతో కూడిన కనీస వేతనం అమలు చేయాలని, ప్రతి నెలా జీతాలు చెల్లించాలని కాంట్రాక్టు కార్మికుల సంఘం (సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి మందా రాజేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముత్యాలరావు, నాగరాణి, ప్రమీల, అన్నపూర్ణ పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించండి

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ సూచించారు. అంజుమన్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఆయన ప్రారంభించారు. ఇప్పట్నుంచి పకడ్బందీ ప్రణాళికతో సబ్జెక్టులవారీగా సమయం కేటాయించుకుని చదవాలని సూచించారు. విద్యార్థులకు ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉంటానని చెప్పారు. ☛ ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తున్నట్లు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పేర్కొన్నారు. ఏపీ సిటిజన్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ జిలాని ఆధ్వర్యంలో ఉచిత అడ్మిషన్ల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్య అందించాలన్నది మంత్రి లోకేశ్ ధ్యేయమన్నారు. ఒకటో తరగతిలో 25 శాతం సీట్లు ఉచితంగా కేటాయించారన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మహంకాళి నరసింహారావు, షేక్ రఫీ, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

Bharatiya Vidya Bhavan's
VIDYASHRAM, GUNTUR
Affiliated to C.B.S.E., Affil. No: 130315
Collector's Bungalow Road, Nagarampalem, GUNTUR.

WANTED

Applications are invited for the following posts:

- PGT (Mathematics) / PGT (Biology) / PGT (Physics) / PGT (English) / PGT (I.P./A.I.) / PGT (Phy. Edu.) - Male/Female.
  Qualification: Post Graduation with B.Ed., proficiency in English, Computer Knowledge
- TGT (Sanskrit): Qualification: Post Graduation/Diploma in Sanskrit along with B.Ed.
- Computer Operator: Qualification: Graduation with proficiency in MS Office, Photoshop, Typing Speed: 30-40 WPM.
- DANCE TEACHER (Part-Time).
  Qualification: Diploma or Bachelor's Degree in Dance

Minimum 5 years of relevant experience for above all posts. Preference will be given to the candidates with experience in the CBSE stream with +2.

We are looking for committed and devoted staff
Apply within 7 days to bhavansguntur@gmail.com

P.R.C. Raju, Secretary

గుంటూరు పశ్చిమ

కలెక్టరేట్‌లో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర

కలెక్టరేట్ ఆవరణలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ ఆధ్వర్యంలో నిర్వహించారు. కలెక్టరేట్ ఆవరణ శుభ్రం చేసి మొక్కలను నాటారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ ఎన్.ఎస్.కె.ఖాజావలి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. - కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80086 22566, 97042 53525, 80085 74897

స్పందన ❖ కలెక్టరేట్ రోడ్డులోని రిజిస్ట్రార్ కార్యాలయం వెంట ఉన్న డ్రెయిన్‌లో వ్యర్థాలు పేరుకుపోవడంతో దోమలు వస్తున్నాయని 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా స్థానికులు సమస్యను జీఎంసీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంగడి వెంకటేశ్వరరావు దృష్టికి తెచ్చారు. ఆయన స్పందించి సిబ్బందితో కాలువలోని వ్యర్థాలను తొలగించేలా చర్యలు తీసుకున్నారు. - న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం

వైభవంగా శ్రీనివాస కల్యాణం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: కృష్ణానగర్ 1వ లైనులోని లక్ష్మీనారాయణస్వామి ఆలయ 80వ వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం విశేష పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో హయగ్రీవ విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. కార్యక్రమంలో భారతీ దార్శిక విజ్ఞాన పరిషత్ వ్యవస్థాపకులు బొల్లేపల్లి సత్యనారాయణ, బృందావన గార్డెన్స్ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఉపాధ్యక్షుడు లంకా విజయబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీదేవిభూదేవి సమేత శ్రీనివాస కల్యాణం నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకుడు ధనకుదురు సీతారామానుజాచార్యులు అన్నమయ్య సంకీర్తనా గానంతో కల్యాణ విశేషాలను వివరించారు. లక్ష్మీనారాయణ హవనం జరిగింది. సాయంత్రం విష్ణుసహస్ర నామపారాయణ, గరుడ వాహనంపై కల్యాణమూర్తుల తిరువీధి ఉత్సవం కనుల పండువగా నిర్వహించారు.

ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి

కలెక్టరేట్: ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం గుంటూరు నగర పర్యటనకు రానున్న నేపథ్యంలో శ్రీసత్యసాయి ఆధ్యాత్మిక సొసైటీ ఆవరణలో ఏర్పాట్లు పూర్తి చేశారు. వాహనాల పార్కింగ్, వచ్చిన వారికి తాగునీరు, ఆహారం తదితర ఏర్పాట్లను యంత్రాంగం సిద్ధం చేసింది. జిల్లా యంత్రాంగంతో తపాలా శాఖ ఉన్నతాధికారులు సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లను పూర్తి చేశారు.

పీకలవాగు ముప్పు తప్పదా..?

పట్టాభిపురం, న్యూస్‌టుడే

గుంటూరు నగరంలో ప్రధాన మురుగు కాలువైన పీకలవాగు సమస్య శాశ్వత పరిష్కారానికి అడుగులు ముందుకు పడటం లేదు. నగరంలో పలు ప్రాంతాల నుంచి వచ్చే మురుగునీరంతా ఈ వాగు నుంచి వెలుపలకు వెళుతోంది. వర్షాకాలం వస్తే వాగు పరిసర ప్రాంతాల ప్రజలు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని జీవించాల్సిన దుస్థితి. పలు సందర్భాల్లో ఎంతో మంది ఈ వాగు బారిన పడి మృత్యువాత పాలయ్యారు. నగర ప్రజలకు ఇబ్బందికర ప్రమాదాన్ని తెచ్చిపెడుతున్న డ్రెయిన్ తాత్కాలిక పనులపై యంత్రాంగానికి ఉన్న దృష్టి శాశ్వత పరిష్కారంపై లేదు. సంఘటనలు జరిగినప్పుడు హడావుడి చేసి చేతులు దులుపుకుంటున్నారు. ఎక్కడెక్కడ నుంచో కొట్టుకు వచ్చే వ్యర్థాలను పూర్తిగా తొలగించడం లేదు. అరకొరగా పనులు చేసి నిధులు కొల్లగొడుతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. పీకల వాగు అభివృద్ధిలో భాగంగా రక్షణ గోడలు నిర్మించాలని ఎప్పటినుంచో ప్రతిపాదనలు ఉన్నప్పటికీ కార్యరూపం దాల్చడం లేదు.

దేవాపురం అయిదోలైను వద్ద వాగులో పేరుకుపోయిన వ్యర్థాలు

స్థానికులు పలుమార్లు విజ్ఞాపనలు చేసినా అవన్నీ బుట్టదాఖలవుతున్నాయి.

ఏమి చేయాలంటే.. పీకలవాగుపై నిర్మించే వాటిలో ఆక్రమణలను తొలగించాలి. ముందుగా డ్రెయిన్‌లో పూడిక తొలగించి, మురుగునీరు సాఫీగా పోయేలా చర్యలు చేపట్టాలి. పూడిక పూర్తిగా తొలగించి మళ్లీ వ్యర్థాలు వేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. వాగుకు ఇరువైపులా ఫెన్సింగ్ (గ్రిల్స్) ఏర్పాటు చేయాలి. అరకొరగా పూడిక తొలగింపుతో కొన్నాళ్లకే మళ్లీ వ్యర్థాలు చేరుతున్నాయి. అలా జరగకుండా ఉండాలంటే ఇదే మార్గం. ఇంత పెద్ద వాగులో పూడిక తీసేందుకు ప్రత్యేకంగా గ్యాంగును కేటాయించాలి. ఇద్దరి, ముగ్గురు కార్మికులతో ఇది అయ్యే పని కాదు. వర్షాకాలం వచ్చేలోగా ఈ పనులు పూర్తి చేయాలి.

బడిఈడు పిల్లలు పాఠశాలల్లో ఉండాలి

మాట్లాడుతున్న కార్మికశాఖ ఉప కమిషనర్ గాయత్రీదేవి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: బడిఈడు పిల్లలు పాఠశాలల్లో ఉండాలని కార్మిక శాఖ ఉప కమిషనర్ గాయత్రీదేవి అన్నారు. చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ (క్రాఫ్) ఆధ్వర్యంలో శనివారం నగరంలోని ఓ హోటల్‌లో జిల్లాస్థాయి బాలల ఇంటర్‌ఫేస్ సమావేశం నిర్వహించారు. క్రాఫ్ డైరెక్టర్ డాక్టర్ ఫ్రాన్సిస్ తంబి అధ్యక్షత వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి ఎస్‌కే సలీం బాషా మాట్లాడుతూ ప్రభుత్వం బాలలకు పాఠశాలల్లో భోజనం, పుస్తకాలు ఉచితంగా ఇస్తోందన్నారు. జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖాధికారి ప్రసూన మాట్లాడుతూ బాలలు చిన్న వయసు నుంచి నాయకత్వ లక్షణాలను అలవరచుకోవాలన్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్‌పర్సన్ ఆరోగ్యప్రమీల మాట్లాడుతూ బాలలందరూ సెల్‌ఫోన్, ఆన్‌లైన్ గేమ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. ఇబ్బందుల్లో ఉంటే అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లు 1098, 112, 100, 181కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీసీపీవో విజయ్‌కుమార్, తిరుపతిరావు, సమీర్‌కుమార్, వెంకట్ పాల్గొన్నారు.

విద్యుత్తు చౌర్యం.. రూ. 4.03 లక్షల జరిమానా

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లాలోని పలు ప్రాంతాల్లో విద్యుత్తు అక్రమ వినియోగంపై కేసులు నమోదు చేసి రూ.4.03 లక్షల అపరాధ రుసుం విధించామని విద్యుత్తుశాఖ విజిలెన్స్ అధికారులు తెలిపారు. విద్యుత్తు భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. సీఆర్డీఏ సర్కిల్ పర్యవేక్షక ఇంజినీరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 40 మంది అధికారులు 125 మంది సిబ్బంది 40 బృందాలుగా ఏర్పడి 2,189 సర్వీసులు తనిఖీ చేశారు. పెదకూరపాడు, కాశిపాడు, బుచ్చాయపాలెం, గారపాడు, హుస్సేన్‌నగర్, లగడపాడు, పరస, పాటిబండ్ల, పొడపాడు, రామాపురం గ్రామాల్లో తనిఖీలు కొనసాగాయి. మీటర్ ఉన్నా.. విద్యుత్తు చౌర్యానికి పాల్పడిన ముగ్గురు, అనుమతించిన లోడు కంటే అదనంగా వాడుతున్న 58 మందిపై కేసులు నమోదు చేశారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

ఏటీ అగ్రహారం: ఏటీ అగ్రహారంలోని జీకేఆర్ హైస్కూల్ క్యాంపస్‌లో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమేధా సంస్థల వ్యవస్థాపకులు, డైరెక్టర్ నందకిశోర్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని సూచించారు. డైరెక్టర్లు కొండారెడ్డి, జనార్దన్‌రెడ్డి మాట్లాడారు. అనంతరం విద్యార్థుల నృత్య ప్రదర్శనలు జరిగాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ శైలజ, సుశీల పాల్గొన్నారు .

మాతృభాషను పరిరక్షిద్దాం

విజేతలతో ప్రిన్సిపల్ కామేశ్వరశాస్త్రి తదితరులు

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: సమాజ జీవన స్థితిగతులు మాతృభాషతో ముడిపడి ఉన్నాయని, అమ్మ భాషతో అవనిలో ఉన్న ఎన్ని భాషలనైనా నేర్చుకోగల శక్తి వస్తుందని ప్రముఖ రచయిత బండికల్లు జమదగ్ని తెలిపారు. టీజేపీఎస్ కళాశాలలో తెలుగు విభాగం వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా శనివారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలోని అంతర కళాశాలల కవితల పోటీలు విజయవంతంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.వి.హెచ్. కామేశ్వరశాస్త్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ రచయిత బండికల్లు జమదగ్ని, రచయిత్రి మేడిశెట్టి సుభద్రాలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ మాతృభాషా పరిరక్షణ బాధ్యత యువత పైనే ఉందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 'భాష-మాతృ భాష' కవితల పోటీలలో ప్రథమ స్థానం కె.షేక్షావలి (జేసీ న్యాయ కళాశాల), ద్వితీయ స్థానం గుమ్మడి మహేష్‌బాబు (హిందూ డిగ్రీ కళాశాల), తృతీయ స్థానం ఎ.స్వరాజ్యలక్ష్మి (టీజేపీఎస్ కళాశాల), ప్రోత్సాహక బహుమతి ఎస్.కృష్ణవంశీ (చలపతి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ) కైవసం చేసుకున్నారు. వీరికి నగదు బహుమతి, ప్రశంసాపత్రాలను ప్రిన్సిపల్ అందజేశారు. కార్యక్రమంలో తెలుగు శాఖాధిపతి డాక్టర్ అమ్ము వెంకట సుధీర్ కుమార్, ఇంటర్మీడియెట్ ఇన్‌ఛార్జి జె. సురేష్ కుమార్, అధ్యాపకులు వరలక్ష్మి, ఆర్ జయశైలజ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్వీఎన్‌కాలనీ: మాతృభాషను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రముఖ రచయిత్రి మంజులూరి కృష్ణకుమారి అన్నారు. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని జేకేసీ కళాశాల భారతీయ భాషల విభాగం ఆధ్వర్యంలో 'మాతృభాష-మనభాష' అంశం మీద ఉపన్యాసం శనివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కృష్ణకుమారి తెలుగులో ధ్వన్యనుకరణ పదాలు, ద్విత్వ సంయుక్తాక్షరాలు, పదాల అర్థాలను వివరించారు. పాలకవర్గ సభ్యులు మాదల రత్నగిరిబాబు, ప్రిన్సిపల్ పి. గోపీచంద్ మాతృభాష ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. సాంబశివరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కృష్ణకుమారిని సత్కరిస్తున్న పాలకవర్గ ప్రతినిధులు, అధ్యాపకులు

గోరంట్ల, న్యూస్‌టుడే: అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ సందర్భంగా శనివారం అరండల్‌పేట 4వలైనులోని పార్కులో ఉన్న తెలుగు తల్లి విగ్రహానికి జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి.సుబ్బరత్నమ్మ, రచయితల సంఘం ప్రతినిధులు బొమ్ము ఉమామహేశ్వరరెడ్డి, ఎస్.ఎం.సుభాని, నానా తదితరులు పాల్గొన్నారు.

'వైకాపా సభ్యులది క్షమించరాని నేరం'

పట్టాభిపురం: శాసనమండలిలో వైకాపా నేతలు శ్రీవారి ఫొటోలు చేతపట్టుకుని కాళ్లకు చెప్పులు, బూట్లు వేసుకుని నినాదాలు చేస్తూ సభలోకి రావడం క్షమించరాని నేరమని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి విమర్శించారు. క్యాంప్ కార్యాలయంలో ఆమె విలేకర్లతో మాట్లాడారు. శ్రీవారి ఫొటోలను సభలో ప్రదర్శిస్తూ గలాటా చేయడం, మండలి వాయిదా పడిన వెంటనే టేబుళ్ల పై విసిరేయడం ఎంతవరకు సమంజసం. హిందువుల మనోభావాలను వైకాపా నేతలు కించపరిచేలా వ్యవహరించారు. దేవదేవుడైన శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి మహాపరాధం చేశారు.

వీధి కుక్కలను నియంత్రించాలి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: వీధికుక్కలను నియంత్రించేందుకు సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు చేపట్టాలని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి సూచించారు. నల్లచెరువులో వీధికుక్కల దాడిలో బాలుడు పణీంద్ర గాయాలపాలై ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఆమె మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు తెలిపారు. జీజీహెచ్ సూపరింటెండెంట్‌కు ఫోన్ చేసి బాలుడి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. కుక్క సమస్యలో తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

వైద్య ప్రదర్శన 28 వరకు పొడిగింపు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: వైద్య కళాశాల విభాగాధిపతుల అభిప్రాయాలు, ప్రజల విజ్ఞప్తుల మేరకు ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహిస్తున్న వైద్య ప్రదర్శనను ఈ నెల 28 వరకు పొడిగిస్తున్నట్లు నిర్వాహకులు శనివారం ప్రకటించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుందరాచారి మాట్లాడుతూ పొడిగింపు ఇదే చివరిసారని చెప్పారు. ఎండలు పెరిగిన నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా తాగునీరు, శౌచాలయాలు తదితర మౌలిక వసతులు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు.

ప్రదర్శన ఆసక్తిగా తిలకిస్తున్న విదేశీ యువతి

పైపులైను వేశారు.. గుంతలు పూడ్చడం మరిచారు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: నగరంలో అభివృద్ధి పనుల్లో భాగంగా జీఎంసీ అధికారులు బ్రాడీపేటలో తాగునీటి పైపులైన్ కోసం రోడ్డును తవ్వించి పనులు గుత్తేదారులతో అమర్చారు. ఇవి జరిగి రెండు నెలలవుతున్నా నీటి గొట్టం కోసం తవ్విన గుంతలు పూడ్చడం మరవడంతో వాహనదారులతో పాటు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. బ్రాడీపేట 3వ లైన్ నుంచి 7వ లైన్ వరకు తవ్విన గుంతల్లో కంకర వేసి వదిలేశారు. దీంతో సిమెంటు రోడ్ల అంచులు పక్కన గుంతలు పల్లంగా ఉండటంతో ప్రమాదకరంగా మారాయి. దుకాణాల నిర్వాహకులతో పాటు వినియోగదారులు ఏవైనా వస్తువులు, సరకులు కొనుగోలు చేసి రావాలంటే గుంతలను దాటాల్సి వస్తోంది. 7వ లైన్‌లో జిల్లా ఎక్సైజ్ శాఖ కార్యాలయం ఎదుట వాటర్ పైపులైన్‌కు పెద్ద గుంత తీసి ఎయిర్ వాల్వ్ అమర్చారు. ఎయిర్ వాల్వ్ గుంత పైన ఏవిధమైన మూత అమర్చకపోవడంతో వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు ఎక్కడ గుంతలో పడాల్సి వస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. జీఎంసీ అధికారులు స్పందించి పైపులైన్ గుంతలు పూడ్చి జనాల ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు.

బ్రాడీపేట 3వ లైన్‌లో పైపులైన్ గుంతపై కంకర వేసి వదిలేయడంతో పల్లంగా కనిపిస్తున్న రోడ్డు

బ్రాడీపేట 7వ లైన్‌లో ఖాళీగా వదిలేసిన ఎయిర్ వాల్వ్

ప్రకృతి వ్యవసాయానికి ప్రోత్సాహం

మాట్లాడుతున్న రైతు సాధికార సంస్థ సీఈవో రామారావు

కలెక్టరేట్ (గుంటూరు), న్యూస్‌టుడే: రసాయన వ్యవసాయంతో వాతావరణంలో అనేక మార్పులు జరుగుతున్నాయని, వాటిని అధిగమించాలంటే ప్రకృతి వ్యవసాయమే మార్గమని రైతు సాధికార సంస్థ కార్యనిర్వహణాధికారి రామారావు అన్నారు. ఏపీ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంలో భాగంగా కొనుగోలుదారులు, విక్రేతలకు అవగాహన కార్యక్రమం ఏపీ ఎన్జీఓ కల్యాణ మండపంలో జరిగింది. సదస్సుకు డీపీఎం రాజకుమారి అధ్యక్షత వహించారు. రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే 12 లక్షల మంది రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాయని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు సర్టిఫికేషన్ ఎంత కీలకమో వివరించారు. థీమాటిక్ లీడ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేస్తే దిగుబడి తగ్గుతుందనే అపోహలను వీడాలన్నారు. సదస్సుకు ముందుగా రైతులు, వ్యాపారులు ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనలను పరిశీలించారు. సదస్సులో సీనియర్ కన్సల్టెంట్ ప్రణవ్ భార్గవ్, మార్కెటింగ్ థీమాటిక్ లీడ్ వి.సి.బీజేష్, రైతు నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెంకటేశ్వరరావు, వివిధ జిల్లాల డీపీఎంలు సుభాషిణి, షణ్ముఖ, సయ్యద్ ఉస్సేన్ షా తదితరులు పాల్గొన్నారు.

మసీదు ఎదుట ఏర్పాటు చేసిన బార్ తొలగించాలి

గోరంట్ల, న్యూస్‌టుడే: స్థానిక అమరావతిరోడ్డు అంబేడ్కర్ నగర్ వద్ద ఉన్న మసీదుకు ఎదురుగా ఏర్పాటు చేసిన బార్‌ను వేరేచోటుకు మార్చాలని డిమాండ్ చేస్తూ ముస్లింలు శనివారం బార్ ఎదుట ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దేవాలయం, ప్రార్థనా మందిరం, స్కూల్స్‌కి వంద మీటర్ల దూరంలో బార్‌లు ఏర్పాటు చేయకూడదని, ఇక్కడున్న బార్‌ను వేరేచోటకి మార్చాలని కోరారు.

ఆందోళన చేస్తున్న ముస్లింలు

ఆవిష్కరణలకు గణితం మూలాధారం

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: సాంకేతిక అభివృద్ధికి, ఆవిష్కరణలకు గణితం మూలాధారమని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. కన్నన్ అన్నారు. ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ గణిత ఉపాధ్యాయుల సంఘం(ఏపీఏఎంటీ) ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఒలింపియాడ్ విజేతలకు శనివారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయస్సు నుంచి గణితంపై ఆసక్తి పెంచుకుంటే అద్భుతాలు సాధించవచ్చన్నారు. ఆరు విభాగాల్లో పోటీలు నిర్వహించగా.. విజేతలకు బంగారు, వెండి పతకాలు అందజేశారు. టాప్-10లో నిలిచిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కళాశాల సెక్రటరీ రాయపాటి గోపాలకృష్ణ, ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, ఏపీఆర్ఈఐఎస్ జాయింట్ సెక్రటరీ ఉబేదుల్లా, ఏపీఏఎంటీ ప్రెసిడెంట్ శ్రీనాథ్, సెక్రటరీ అనిల్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు సాధించిన విద్యార్థులతో ప్రొ.కన్నన్, ప్రిన్సిపల్ తదితరులు

యువ సంగీతరత్న బిరుదు ప్రదానం

కచేరి చేస్తున్న విష్ణుప్రియ

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికపై శనివారం రాత్రి గాయత్రీ మహిళా సంగీత సమ్మండలి ఆధ్వర్యంలో సోమయాజుల విష్ణుప్రియ గాత్ర కచేరి జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమాన్ని సంగీత విద్వాంసురాలు పాటిబండ్ల జానకి, కొంపెల్ల బి.ఎన్.శర్మ, రామరాజు లక్ష్మీశ్రీనివాస్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం అతిథులు, నిర్వాహకులు సోమయాజుల విష్ణుప్రియకు గాయత్రీ యువ సంగీత రత్న బిరుదు ప్రదానం చేసి సత్కరించారు. సంస్థ ప్రతినిధులు ఎంవై శేషురాణి, పాటిబండ లలితాదేవి, ఏవీ మంగాదేవి కళాకారులను, అతిథులను సత్కరించారు.

మన్‌కీ బాత్‌లో పాల్గొనాలి

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న శాంతకుమార్ తదితరులు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: ఈనెల 22న జరగనున్న మన్‌కి బాత్ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొనాలని భాజపా ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు శాంతకుమార్ సూచించారు. డాక్టర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ప్రధాని నరేంద్రమోదీ మన్‌కీ బాత్ కార్యక్రమం శనివారం జరిగింది. అనంతరం గుంటూరు జిల్లా మన్‌కీ బాత్ కార్యక్రమం కన్వీనర్‌గా తమ్మినేని రామలక్ష్మణ్, కోకన్వీనర్‌గా సురే వెంకటేశ్వర్లును ప్రకటించి నియామక పత్రాలు అందజేశారు. నాయకులు దార అంబేడ్కర్, తిరపతిరావు, అబ్రహం, ఏసుబాబు, కృపామణి, ప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నల్లపాడు స్టేషన్‌కు వెళ్లిన అంబటి రాంబాబు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: మాజీ మంత్రి అంబటి రాంబాబు శనివారం నల్లపాడు స్టేషన్‌కు వెళ్లారు. బెయిల్‌పై ఉన్న ఆయన ఐదు రోజులకోసారి స్టేషన్‌లో సంతకం చేయాలని సూచించటంతో శనివారం నల్లపాడు స్టేషన్‌కు ఆయన తరపు న్యాయవాదులతో కలిసి వెళ్లి సంతకం చేసి వచ్చారు.

విజ్ఞాన్ విశ్వవిద్యాలయం జట్టు

తుది పోరుకు విజ్ఞాన్, ఆర్‌కే జట్లు

ఎస్వీఎన్‌కాలనీ, న్యూస్‌టుడే: కళాశాల అధ్యాపకుల కోసం జేకేసీ కళాశాల ఆధ్వర్యంలో జరుగుతున్న 29వ చందూస్ సిల్వర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ తుది దశకు చేరుకుంది. జేకేసీ మైదానంలో జరిగిన సెమీఫైనల్స్ పోటీల్లో ఆర్‌కే ఇంజినీరింగ్ కళాశాల, విజ్ఞాన్ విశ్వవిద్యాలయ జట్లు ప్రత్యర్థుల మీద విజయాలు నమోదు చేసుకొని ఆదివారం జరిగే ఫైనల్స్‌కు అర్హత సాధించాయి. మొదటి సెమీఫైనల్ పోటీలో ఎస్‌ఆర్‌కెఆర్-ఎ జట్టు మీద ఆర్‌కే జట్టు మీద విజయం సాధించగా, రెండో సెమీఫైనల్స్‌లో ఎస్‌ఆర్‌ఎం-ఎ జట్టు మీద విజ్ఞాన్ విశ్వవిద్యాలయ జట్టు ఘనవిజయం సాధించింది.

జేకేసీ విద్యార్థులకు ఉద్యోగాలు

నవభారత్‌నగర్, న్యూస్‌టుడే: హైదరాబాద్‌కు చెందిన గ్లోబల్ లాజిక్ లిమిటెడ్ సంస్థ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో జేకేసీ కళాశాలలో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న 19 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ పి.గోపీచంద్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల యాజమాన్యం శనివారం అభినందించింది. సంస్థ నిర్వహించిన ఆన్‌లైన్ పరీక్ష, బృంద చర్చ, వ్యక్తిగత మౌఖిక పరీక్ష ఆధారంగా ఎంపికలు జరిగినట్లు ఆయన పేర్కొన్నారు. వీరికి ఏడాదికి 2.4 లక్షల వేతనం లభిస్తుందని చెప్పారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల పాలక మండలి అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, కార్యదర్శి జాగర్లమూడి మురళీమోహన్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.సాంబశివరావు, ప్రాంగణ ఎంపికల అధికారి డాక్టర్ వై.సురేష్‌బాబు తదితరులు అభినందించారు.

ఎంపికైన వారితో అధ్యాపకులు

కారు దగ్ధం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: గార్డెన్స్ సెంటర్‌లో కారు దగ్ధమైంది. కారు ముందు భాగం నుంచి ఒక్కసారి మంటలు వచ్చాయి. యజమాని అప్పుడే పార్కింగ్ చేసి వెళ్లారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంజిన్‌లో నుంచి మంటలు వచ్చాయి. మంటలు రావడంతో స్థానికులు పరుగులు తీశారు. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు అక్కడకు చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనపై పట్టాభిపురం పోలీసులకు ఎటువంటి ఫిర్యాదు అందలేదు.

మంటలు ఆర్పుతున్న సిబ్బంది

మాట్లాడుతున్న తులసి ధర్మచరణ్

ఆరోగ్య నేత్రాలే మనుగడకు ఆధారం

గోరంట్ల, న్యూస్‌టుడే: అభయ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రెడ్డిపాలెంలోని వేద సీడ్స్ కార్యాలయంలో మెడెక్స్ ఆసుపత్రి సహకారంతో శనివారం ఉచిత దంత, కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని ట్రస్టు ప్రతినిధులు తులసి ధర్మచరణ్, డాక్టర్ పి.చంద్రశేఖర్ ప్రారంభించి ప్రసంగించారు. తులసి ధర్మచరణ్ మాట్లాడుతూ ఆరోగ్యకర నేత్రాలే మానవాళికి మనుగడకు మూలాధారమన్నారు. వేదసీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రాథమిక దశలోనే దంత సమస్యలను వైద్యుల సహకారంతో పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం ప్రజలకు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో తులసి విశ్వంభర్, పి.ఉదయరాజ్, తాయి శ్రీనివాసరావు, గుడి సతీష్‌కుమార్, తోట రంగారావు, గాజుల సాయిరాం, తేలప్రోలు వెంకట్రావు, మంగిశెట్టి రాజశేఖర్, వైద్యులు పొట్లూరి అపర్ణ, కావ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మెదడుకు అత్యాధునిక చికిత్స

చికిత్స పొందిన శ్రీనివాసరావుతో ఆసుపత్రి వైద్య బృందం

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: ఎన్‌ఈక్యూ స్టెంట్ సాంకేతికతతో మెదడు ఎన్యూరిజం చికిత్సను తెలుగు రాష్ట్రాల్లో తొలిసారి కిమ్స్ శిఖర హాస్పిటల్ వైద్య బృందం విజయవంతంగా నిర్వహించిందని డాక్టర్ గొట్టిపాటి పుష్పక్ వెంకట్ చౌదరి తెలిపారు. ఆసుపత్రిలో శనివారం వివరాలు తెలిపారు. గుంటూరు నగరానికి చెందిన వై.శ్రీనివాసరావుకు మెదడులో రక్తనాళం ఉబ్బడంతో రక్తస్రావమై ఇబ్బంది పడుతుండగా డాక్టర్ లక్ష్మణ్ ద్వారా కిమ్స్ ఆసుపత్రిలో సంప్రదించారు. శ్రీనివాసరావుకు పరీక్షలు చేసిన అనంతరం క్లిష్టమైనదిగా గుర్తించారు. వైద్యులు సూరా ప్రదీప్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ కల్యాణ్‌ల సహకారంతో ప్రత్యేకంగా రూపొందించిన ఎన్‌ఈక్యూ స్టెంట్ పరికరాన్ని ఉపయోగించి మెదడుకు చికిత్స చేసి సమస్యను పరిష్కరించామన్నారు. కిమ్స్ శిఖరలో న్యూరో సేవలకు ఇది ముందడుగు అని పేర్కొన్నారు.

Bharatiya Vidya Bhavan's
VIDYASHRAM, GUNTUR
Affiliated to C.B.S.E., Affil. No: 130315
Collector's Bungalow Road, Nagarampalem, GUNTUR.

WANTED

Applications are invited for the following posts:

- PGT (Mathematics) / PGT (Biology) / PGT (Physics) / PGT (English) / PGT (I.P./A.I.) / PGT (Phy. Edu.) - Male/Female.
  Qualification: Post Graduation with B.Ed., proficiency in English, Computer Knowledge
- TGT (Sanskrit): Qualification: Post Graduation/Diploma in Sanskrit along with B.Ed.
- Computer Operator: Qualification: Graduation with proficiency in MS Office, Photoshop, Typing Speed: 30-40 WPM.
- DANCE TEACHER (Part-Time).
  Qualification: Diploma or Bachelor's Degree in Dance

Minimum 5 years of relevant experience for above all posts.
Preference will be given to the candidates with experience in the CBSE stream with +2.

We are looking for committed and devoted staff
Apply within 7 days to bhavansguntur@gmail.com

P.R.C. Raju, Secretary

(c) eenadu

మిర్చియార్డును పరిశుభ్రంగా ఉంచండి

★ రైతులకు అల్పాహారం, భోజన పథకం త్వరగా ప్రారంభించాలి

కాంట్రాక్టర్‌తో మాట్లాడుతున్న ఛైర్మన్ అప్పారావు

మిర్చియార్డు: మిర్చియార్డును శుభ్రంగా ఉంచకపోతే చర్యలు తప్పవని ఛైర్మన్ కుర్రా అప్పారావు హెచ్చరించారు. శనివారం ఆయన మిర్చియార్డులో పర్యటించారు. పలు ప్రాంతాల్లో మిర్చి వ్యర్థాలు కుప్పలు తెప్పలుగా ఉండడం గమనించారు. పారిశుద్ధ్యం కాంట్రాక్టర్‌ను పిలిపించి మందలించారు. ఎప్పటికప్పుడు వ్యర్థాలను ఎందుకు తొలగించడం లేదని ప్రశ్నించారు. వారం రోజుల్లో పారిశుద్ధ్యం మెరుగు పడకపోతే కాంట్రాక్టు రద్దు చేస్తామని స్పష్టం చేశారు. ప్రతి వారం రోడ్లను శుభ్రం చేసి రైతులు, వ్యాపారులు, హమాలీలు కోరు బారిన పడకుండా చూడాలన్నారు. తొడాలు తీసి రహదారులకు ఇరువైపుల వేసి నిప్పు పెట్టడం సరికాదన్నారు. వాటిని రీసైక్లింగ్ చేసే అంశాలను పరిశీలించాలన్నారు. వీలైనంత త్వరగా రైతులకు అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే టెండర్లు ఖరారైన నేపథ్యంలో ఎవరైతే తక్కువకు టెండర్ వేశారో ఆ గుత్తేదారుతో ఒప్పందం కుదుర్చుకోవాలని, ఎప్పుడు నాణ్యత లోపిస్తే అప్పుడే కాంట్రాక్టు రద్దు చేసేలా అగ్రిమెంట్ చేయాలన్నారు. రైతు విశ్రాంతి భవనంలో, డైనింగ్ హాలులో వసతులు మెరుగుపర్చాలని సూచించారు. రైతుల సహాయార్థం హెల్ప్‌డెస్క్, హెల్త్ క్లినిక్‌ను ఏర్పాటు చేసి ఒక డాక్టర్‌ను అందుబాటులో ఉంచుతామన్నారు. కార్యక్రమంలో మిర్చి యార్డు కార్యదర్శి చంద్రిక, తదితరులు పాల్గొన్నారు.

జగన్ చిత్రాలు తొలగించండి: యార్డు కార్యాలయంలో రికార్డులు భద్రపరిచిన బీరువాలపై మార్కెటింగ్ యూనియన్ నేతలు గత వైకాపా పాలనలో ప్రచురించిన క్యాలెండర్లు, స్టిక్కర్లను అంటించారు. వాటిని గమనించిన యార్డు ఛైర్మన్ అప్పారావు ఇప్పటికీ జగన్ చిత్రాలు ఉండడం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే వాటిని తొలగించాలని సూచించారు.

బీఆర్ అంబేడ్కర్ గురుకులాల్లో నాణ్యమైన విద్య

ఐదో తరగతి, జూనియర్ ఇంటర్‌లో ప్రవేశాలు

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నారు. ఐదో తరగతి, జూనియర్ ఇంటర్‌లో ప్రవేశాలతో పాటు 6 నుంచి 10వ తరగతుల్లో బ్యాక్‌లాగ్ ఖాళీ సీట్ల భర్తీకి ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకుని ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానించారు. జనవరి 20 నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఫిబ్రవరి 19వ తేదీతో దరఖాస్తు గడువు ముగియనుంది.

ఉమ్మడి గుంటూరు జిల్లాలో 21 అంబేడ్కర్ గురుకులాలు ఉన్నాయి. ఉచిత విద్యతోపాటు వసతిని ప్రభుత్వం కల్పిస్తోంది. పోస్టు గ్రాడ్యుయేట్, బీఈడీ విద్యార్హత కలిగిన పట్టభద్రులతో బోధన తరగతులు నిర్వహిస్తున్నారు. నాణ్యమైన విద్య అందజేస్తున్నారు. ఇంటర్ విద్యార్థులకు కార్పొరేటు విద్యాసంస్థల తరహాలో ఐఐటీల్లో ప్రవేశాలకు జేఈఈలో శిక్షణ, వైద్య కళాశాలల్లో ప్రవేశాలకు నీట్, న్యాయ కళాశాలల్లో ప్రవేశాలకు క్లాట్ ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తారు. 5వ తరగతి నుంచి ఇంటర్ విద్యార్థులకు ఏకరూప దుస్తులతోపాటు పాఠ్య, రాత పుస్తకాలు ఉచితంగా ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. విద్యార్థినీ, విద్యార్థుల అలంకరణ ఖర్చులకు కాస్మోటిక్స్ ఛార్జీలను చెల్లిస్తోంది. శారీరక దృఢత్వం కోసం మైదానాల్లో క్రీడల్లో శిక్షణ ఇస్తారు.

సీట్లు ఇలా.. ఐదో తరగతిలో ఒక్కో గురుకులానికి 80 సీట్ల చొప్పున 21 గురుకులాల్లో 1,680 సీట్లు, జూనియర్ ఇంటర్ 14 గురుకులాల్లో 1,120 సీట్లు ఉన్నాయి. ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన చేస్తారు. జూనియర్ ఇంటర్‌లో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ, హెచ్‌ఈసీ గ్రూపుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. మార్చి 1న ఉదయం 9.30 గంటలకు..ఐదో తరగతి విద్యార్థులకు.. జూనియర్ ఇంటర్ అభ్యర్థులకు మధ్యాహ్నం 12 గంటలకు పరీక్షలు నిర్వహిస్తారు.

అర్హతలు.. ఐదో తరగతికి ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యాసంస్థల్లో 3, 4వ తరగతులు చదివిన విద్యార్థులు, జూనియర్ ఇంటర్ కోర్సుల్లో ప్రవేశాలకు 2025-26 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు. విద్యార్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.లక్ష లోపు ఉండాలి.

అవసరమైన పత్రాలు.. విద్యార్థి ఆధార్ కార్డు, విద్యార్థి తల్లిదండ్రుల వార్షికాదాయం, కుల ధ్రువీకరణ పత్రాలు, పాస్‌పోర్టు సైజ్ ఫొటో, గత తరగతికి సంబంధించిన స్టడీ సర్టిఫికెట్

అన్ని కులాల సాఫ్ట్‌వేర్ ఉద్యోగ వధూవరులకు సువర్ణావకాశం

నేడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగ వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, **అన్ని కులాల సాఫ్ట్‌వేర్ ఉద్యోగ** అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (22 ఫిబ్రవరి 2026) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **92475 20500 & 95501 28306** ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

చిరునామా: ఈనాడు లోకల్ ఆఫీస్, 9వ లైను, పోలీసుస్టేషన్ ఎదురుగా, అరండల్‌పేట, గుంటూరు

వైకాపా సభ్యులు ప్రజలకు క్షమాపణ చెప్పాలి

మాట్లాడుతున్న మంత్రి మనోహర్

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: రాజకీయ లబ్ధి కోసం భగవంతుడిని సైతం వాడుకునే వైకాపా సభ్యుల తీరు, శాసన మండలిలో వారి ప్రవర్తనపై ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. తెనాలిలో శనివారం సాయంత్రం ఆయన మాట్లాడారు. 'వైకాపా సభ్యుల ప్రవర్తన చూస్తే వారికి భక్తి, భయం లేవని, ప్రజాస్వామ్యం, ప్రజలంటే ఎటువంటి గౌరవం లేదని స్పష్టం అవుతుంది. జగన్ క్షేత్ర స్థాయి వాస్తవాలు తెలుసుకోరు. ఎటువంటి ఆలోచనా లేకుండా కేవలం ఆయన చెప్పినట్లు నడుచుకుంటే పరిస్థితి ఎలా ఉంటాయో వైకాపా నాయకులు ఇప్పటికైనా గ్రహించాలి. రాజకీయాల్లోకి దేవుడిని లాగడం.. దేవుడితో చెలగాటం ఆడితే ఏం జరుగుతుందో చెప్పేందుకు ఈరోజు సభలో జరిగిన ఘటనే నిదర్శనం. ప్రజా సమస్యలను తెలియజేయాల్సిన వేదికపై ఈ తరహా రాజకీయాలు చేయొద్దు. కులాలు, మతాల వారీగా చిచ్చు పెట్టాలనుకున్న వారి ప్రయత్నాలు ఫలించవు' అని పేర్కొన్నారు.

స్థాయీ సంఘం సమావేశంలో అభివృద్ధి పనులకు ఆమోదం

సమావేశంలో ఛైర్‌పర్సన్ కత్తెర హెని క్రిస్టినా, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

జిల్లాపరిషత్తు(గుంటూరు),, న్యూస్‌టుడే: 15వ ఆర్థిక సంఘం నిధులతో పాటు జడ్పీ సాధారణ నిధి నుంచి చేపట్టనున్న ప్రతిపాదిత పనులకు సంబంధించి తీర్మానాన్ని జడ్పీ ఒకటో స్థాయీ సంఘం ఆమోదించింది. శనివారం ఉదయం 9.30 గంటలకు జడ్పీపరిషత్తు ఛైర్‌పర్సన్ కత్తెర హెని క్రిస్టినా అధ్యక్షతన ఆమె ఛాంబర్‌లో ఒకటో కమిటీ సమావేశం జరిగింది. కమిటీలో సభ్యులైన కర్లపాలెం, పిడుగురాళ్ల జడ్పీటీసీ సభ్యులు పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, జంగా వెంకటకోటయ్య, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు హాజరయ్యారు. వెంకటకోటయ్య హాజరు రిజిస్టర్‌లో సంతకం చేసి బయటికి వెళ్లారు. మిగిలిన సభ్యులు 10.20 వరకు రాకపోవడంతో ఛైర్‌పర్సన్ క్రిస్టినాతో కలిపి నలుగురి సభ్యులతో కోరం ఉన్నందున సమావేశం ప్రారంభించాలని ఎమ్మెల్యే ఆనందబాబు జడ్పీ సీఈవో జ్యోతిబసును కోరారు. అప్పటికే జడ్పీ పాత సమావేశ మందిరం వద్ద కమిటీలో సభ్యులుగా ఉన్న వైకాపా జడ్పీటీసీ సభ్యులతో పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షుడు షేక్ జాన్‌సైదా చర్చలు జరిపారు. వారితో మాట్లాడి వారిని తీసుకుని వైస్‌ఛైర్మన్ ఛాంబర్‌లోకి వెళ్లి అక్కడ నేరుగా యాంటీ రూమ్‌కు తీసుకెళ్లారు. కొద్దిసేపు మాట్లాడుకున్న తర్వాత సభ్యులు కట్టగడ్డ మస్తాన్‌రావు, తుమ్మ విజయప్రతాప్‌రెడ్డి, పదముత్తం చిట్టిబాబు, జంగా వెంకటకోటయ్య, కందుల సిద్దయ్య, తదితరులు గంట కరుణకుమారి స్థాయీ సంఘ సమావేశ మందిరంలో పాల్గొని అజెండా ఆమోదిస్తున్నట్లు తెలిపారు. నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలోని జడ్పీ క్వారీ భూమిని ఏడాదికి రూ.1.75 లక్షలకు లీజుకు తక్కువ ధరకు ఇచ్చారని.. దీనిని రద్దు చేసి జడ్పీలో వేలం నిర్వహించాలని నాదెండ్ల జడ్పీటీసీ సభ్యుడు కాట్రగడ్డ మస్తాన్‌రావు కోరడంతో లీజును రద్దు చేసేందుకు తీర్మానించారు. రెండు సార్లు డిసెంట్ నోటీస్ ఇచ్చిన వైకాపా జడ్పీటీసీ సభ్యులు పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షుడి జోక్యంతో స్థాయీ సంఘం అజెండాను ఆమోదించడం గమనార్హం.

ఏఎన్‌యూలో మరోసారి ఉద్రిక్త వాతావరణం

అంబటి మురళీకృష్ణ వాహనానికి అడ్డుగా కూర్చున్న టీఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వద్ద శనివారం మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇంజినీరింగ్ కళాశాలకు వైఎస్ఆర్ పేరు తొలగించడంపై నిరసన తెలిపేందుకు వచ్చిన పొన్నూరు వైకాపా బాధ్యులు అంబటి మురళీకృష్ణ వాహనాన్ని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య నాయకులు అడ్డుకున్నారు. అదే సమయంలో వైకాపా విద్యార్థి విభాగం నాయకులు, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు పోటాపోటీగా నినాదాలు చేశారు. ఇరు వర్గాల మధ్య స్వల్ప తోపులాట జరిగింది. వెంటనే అక్కడికి చేరుకున్న పెదకాకాని పోలీసులు ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడారు. కేవలం నలుగురిని మాత్రమే లోపలికి అనుమతిస్తామని సీఐ నారాయణ స్వామి చెప్పారు. అనంతరం అంబటి మురళీ మరో ముగ్గురు నేతలు ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్‌కు వినతి పత్రం ఇచ్చారు. వైఎస్ఆర్ పేరును మళ్లీ పెట్టాలని పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య లిమిటెడ్
డి.నెం. 56-2-11, 3వ ఫేజ్, APIIC కాలనీ రోడ్, జవహర్ ఆటో నగర్, విజయవాడ - 520 007.
E-mail: procurement.apmarkfed@gmail.com
Webpage: https://apmarkfed.ap.gov.in//
షార్ట్ టెండర్ ప్రకటన
ఆంధ్రప్రదేశ్‌లో వివిధ గోదాములలో ఉన్న HDBRG-TOBACCO ను e-Auction Platform ద్వారా విక్రయము చేయుటకు ప్రకటన
ఈ ఆక్షన్ 02.03.2026వ తేదీ నుండి [illegible] RFP కొరకు https://apmarkfed.ap.gov.in// మరియు www.neml.in [illegible]
9866012690 / 9962059599.
[illegible] మేనేజింగ్ డైరెక్టర్

శనగ కొనుగోలు ప్రక్రియ ప్రారంభం

కలెక్టరేట్(గుంటూరు): జిల్లాలో శనగ కొనుగోలు ప్రక్రియ ప్రారంభించినట్లు జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రబీ-2025-26లో శనగ సాగు చేసిన రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రభుత్వం కనీస మద్దతు ధర రూ.5,875 ప్రకటించిందని, జిల్లాలో 9 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 13 మండలాల్లో సుమారు 16,600 హెక్టార్లలో శనగ పంట సాగు చేయగా, 45 వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అవుతుందని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. పంటను దళారులకు అమ్మి రైతులు మోసపోవద్దని, ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకు విక్రయించాలని కోరారు.

TENALI MUNICIPALITY
E-Procurement Short Tender Notice

E-Procurement Recall & Short Tender Notice NIT No.7,8,12 & 21/2025-26/ General Funds Online Tenders are hereby invited from the contractors/ contracting Agencies for No.of Tender Works: 6 for Estimate amount of **Rs.37.39** Lakhs. The Tender Document is available for download from **21.02.2026 (03.00pm)** onwards and last Date for bid submission for Tender is on **27-02-2026 (4.30pm)**, Further details can be seen at 'e'Procurement Market Place i.e., **"www.approcurement.gov.in"**

Sd/- COMMISSIONER
TENALI MUNICIPALITY

దివ్యాంగుల హక్కులపై అవగాహన

మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హరి

మంగళగిరి, న్యూస్‌టుడే: దివ్యాంగుల హక్కులకు సంబంధించిన అంశాలపై న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు అవగాహన సమావేశాన్ని మినిస్టర్ ఆఫ్ హోం అఫైర్స్ మార్గదర్శకాల మేరకు ఏపీ హైకోర్టు ఆధ్వర్యాన చినకాకాని వద్ద ఉన్న ఏపీ జుడీషియల్ అకాడమీలో శనివారం నిర్వహించారు. ఏపీ జుడీషియల్ అకాడమీ, బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ అధ్యక్షుడు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హరి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. డబ్ల్యూడీ ఏటీ, ఎస్సీ విభాగం మాజీ డైరెక్టర్ బీడీవీ ప్రసాదమూర్తి, ఏపీజేఏ (విరమణ) సహాయ డైరెక్టర్ డాక్టర్ ఎన్. జేసు రత్నకుమార్ మాట్లాడుతూ సెన్సిటైజేషన్, యాక్సెసిబిలిటీ, సమగ్ర విద్య, న్యాయ నిర్ణయాలతో ఉత్తమ పద్ధతులు, వికలాంగుల హక్కుల చట్టం 2016పై సమగ్ర అవగాహన కల్పించారు. ఏపీజేఏ డైరెక్టర్ సి.పురుషోత్తమకుమార్ చింతలపూడి, అదనపు డైరెక్టర్ ఎల్.శ్రీధర్, సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులు పి.కేశవాచార్యులు, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వై.బిందుమాధవి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎం.శ్రీను ఏర్పాట్లను పర్యవేక్షించారు. జూనియర్ డివిజన్ సివిల్ జడ్జిలు, జిల్లా న్యాయ సేవా సంస్థల కార్యదర్శులు, జిల్లా న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు అవగాహన సమావేశంలో పాల్గొన్నారు.

విద్యార్థులకు భవిష్యత్తుపై స్పష్టత ఉండాలి

విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్, మేయర్ కోవెలమూడి రవీంద్ర, కుర్రా అప్పారావు, వైవీ ఆంజనేయులు తదితరులు

తాడికొండ, న్యూస్‌టుడే: విద్యార్థులు సరైన లక్ష్యాన్ని నిర్ణయించుకుని భవిష్యత్తుపై స్పష్టత కలిగి ఉండాలని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. మోతడక చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ఉద్ఘోష్-2026 నేషనల్ లెవల్ టెక్నో, కల్చరల్ అండ్ స్పోర్ట్స్ ఫెస్ట్ ముగింపు వేడుకల్లో ఆయన.. గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర, మార్కెట్ యార్డు ఛైర్మన్ కుర్రా అప్పారావు, భాష్యం విద్యా సంస్థల అధినేత భాష్యం రామకృష్ణలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. ఓటమే గెలుపునకు పునాదిగా నిలుస్తుందన్నారు. ఓడితే నిరుత్సాహపడకుండా పట్టుదలతో సాధన చేస్తే గెలుపు వశమవుతుందన్నారు. కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి చలపతి విద్యాసంస్థలు ఎంతగానో కృషి చేస్తున్నాయన్నారు. భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి పోటీల్లో గెలుపు, ఓటములు సహజమన్నారు. ఏఐను శాసించే స్థాయికి విద్యార్థులు ఎదగాలన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వై. సుజిత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తమ విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విజేతలుగా నిలిచిన వారికి నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు. కళాశాల డైరెక్టర్ వినయ్ కుమార్, చలపతి సొసైటీ సభ్యులు జి.సుబ్బారావు, డీన్ ఆఫ్ అడ్మిషన్స్ అండ్ ఆపరేషన్స్ కె. కిరణ్ కుమార్, ప్రొ. రామచంద్రరావులు పాల్గొన్నారు.

సీబీఐ దర్యాప్తు సక్రమంగా చేయలేదు

పాత దర్యాప్తును సమీక్షించేందుకే పరిమితం ★ ఆయేషామీరా తల్లిదండ్రుల అభ్యంతరాలు

ఈనాడు - అమరావతి

సీబీఐ తన దర్యాప్తును సక్రమంగా చేయలేదు. గతంలో దర్యాప్తు అధికారులు సేకరించిన ఆధారాలనే నమ్ముకుంది. హైకోర్టు గతంలో కేసు కొట్టివేసినప్పుడు.. వీటిని పక్కనపెట్టింది. కేంద్ర దర్యాప్తు సంస్థ కొత్తగా దర్యాప్తు చేయాల్సింది పోయి.. పాత దర్యాప్తును సమీక్షించేందుకే ఎక్కువ దృష్టి పెట్టింది. దీని వల్ల కొత్తగా ఆధారాలు సేకరించలేకపోయిందని' ఆయేషా మీరా తల్లిదండ్రులు సీబీఐ దర్యాప్తు తీరు, తుది నివేదికపై పలు అభ్యంతరాలను వ్యక్తం చేశారు. వీటిని సీబీఐ కోర్టు న్యాయాధికారి తన ఉత్తర్వుల్లో ప్రస్తావించారు. ఈ కేసు మూసివేతపై సీబీఐ కోర్టు న్యాయాధికారి ఇచ్చిన ఉత్తర్వుల కాపీ శనివారం బయటకు వచ్చింది. తమ అభ్యంతరాలను మృతురాలి తల్లిదండ్రులు షంషాద్ బేగం, ఇక్బాల్ బాషాలు.. ఈ నెల 6, 18న లిఖితపూర్వకంగా కోర్టులో ఫైల్ చేశారు. సాక్షుల వాంగ్మూలాలు, పాత దర్యాప్తులోని లొసుగులు, వైద్య, ఫోరెన్సిక్ నివేదికల్లో తేడాలను వారు అభ్యంతరాల్లో ప్రస్తావించారు. ★ అవసరమైన అన్ని సాక్ష్యాలను సేకరించామని, గత సాక్ష్యాలతో పాటు నిపుణుల అభిప్రాయాలను కూడా తీసుకున్నట్లు సీబీఐ తరఫు న్యాయవాది చెప్పారు. ఏపీ హైకోర్టు ఆదేశాల మేరకు ఫోరెన్సిక్ మెటీరియల్‌ను సంపాదించామని, స్వతంత్రంగా వీటిని విశ్లేషించినట్లు కేంద్ర దర్యాప్తు సంస్థ పేర్కొంది. సమగ్రంగా దర్యాప్తు చేసినా.. ఇది ఏళ్ల తరబడి సాగడంతో ఎటువంటి ఆధారాలు దొరకలేదని సీబీఐ పేర్కొంది. వ్యక్తిగతంగా ఎవరినీ నిందితుడిగా తేల్చేందుకు సరైన ఆధారాలు లభించలేదని సీబీఐ కోర్టుకు సమర్పించింది. ★ ప్రైవేటు కేసు లేదా ప్రొటెస్ట్ పిటిషన్ వేసి ముందుకు సాగేందుకు తాము ఆర్థికంగా తట్టుకునే స్థాయిలో లేమని ఆయేషా తల్లిదండ్రులు కోర్టుకు చెప్పారు. 'అందుబాటులో ఉన్న సాక్ష్యాలు, వాంగ్మూలాలు, ఫోరెన్సిక్ నివేదికలను పరిగణనలోకి తీసుకున్నాం. కేసు తీవ్రతను గుర్తించినా.. కేవలం అనుమానం లేదా ప్రజల సెంటిమెంట్‌పై ఆధారపడి కాకుండా.. చట్టపరమైన ఆధారాల మేరకే విచారణ జరగాలి. సీబీఐ సమర్పించిన తుది నివేదికను ఆమోదిస్తూ.. కేసును మూసివేస్తున్నామని' న్యాయాధికారి అన్నపూర్ణ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !

అస్సెట్ రికవరీ మోనిటరింగ్ బ్రాంచ్
డి.నెం. 9-13-45/2/9/1, 5వ అంతస్తు, ఎమ్‌వీఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం - 530003.
మొబైల్ : 98312 00669, 96409 33383

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 9(1)తో చదువుకోవలసిన రూలు 8(6) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

బ్రాంచ్ ఆఫీస్: పంజాబ్ నేషనల్ బ్యాంక్, అరండల్‌పేట(423800) : ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ శ్రీనిధి ట్రేడర్స్ (ఖాతా నెం.42380087000014 29&423800IL00000378) ప్రొప్రయిటర్ : శ్రీ దాసరి వెంకటేశ్వరరావు, డి.నెం.57-273, జీవీఎంసి నెం.25, వార్డు నెం.15, పద్మ నగర్, పాత గుంటూరు, కొత్తపేట, వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర, గుంటూరు - 522001. శ్రీ దాసరి వెంకటేశ్వరరావు, తండ్రి : డి. రామయ్య, డి.నెం.57-273, జీవీఎంసి నెం.25, వార్డు నెం.15, పద్మ నగర్, పాత గుంటూరు, కొత్తపేట, వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర, గుంటూరు - 522001. హామీదారు: శ్రీమతి అబ్బూరి ఉదయ లక్ష్మి, భర్త: ఎ. భాస్కరరావు, డి.నెం.3-14-118, ఫ్లాట్ నెం.బి-4, సాయి సునంద టవర్స్, 2వ లైన్, పాత పట్టాభిపురం, గుంటూరు - 522006. డిమాండ్ నోటీసు తేది.30-11-2022, బకాయి మొత్తం: తేది.30-09-2023 నాటికి రూ.1,05,40,682/- మరియు తేది.01.10.2023 నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). లాంఛనాత్మక స్వాధీనత తేది : 20-02-2023

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 27-03-2026, మధ్యాహ్నం 3 గం॥ల వరకు | బిడ్ పెంపుదల మొత్తం : 25,000/-

ఇ -వేలం తేది మరియు సమయం : 27-03-2026 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
తేది.25.11.2020 నాటి రిజిస్టర్డు విల్ నెం.50/2020 ద్వారా సంపాదించబడిన శ్రీమతి అబ్బూరి ఉదయ లక్ష్మి (భర్త : ఎ. భాస్కరరావు) (మరణించిన ఆస్తి యజమాని శ్రీ కొరలత తిరుపతయ్య గారి చట్టరీత్యా వారసులు) గారి పేరున గల ఆస్తి: ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, రామిరెడ్డి నగర్, ప్లాట్ నెం.2, సమీప డి.నెం.26-39-129/36ఎ, నల్లపాడు డి.నెం.118 పద్ద 2304 చ॥గ॥ల స్థల విస్తీర్ణంలో 328.60 చ॥గ॥లు విస్తీర్ణం గల నివాస ఖాళీ భూమి యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.6 స్థలం - 35.00 అ॥లు, దక్షిణం : కొనుగోలుదారుని ప్లాట్ నెం.3 స్థలం - 82.60 అ॥లు, పడమర : 40 అ॥ల వెడల్పు రోడ్డు - 35.00 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం.1 స్థలం - 86.60 అ॥లు..	రూ. 78.80 లక్షలు	రూ. 7.88 లక్షలు

సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు

నియమ నిబంధనలు:
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://BAANKNET.COM ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.27.03.2026న ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయజేసి https://BAANKNET.COM & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది : 21-02-2026
ప్రదేశం : విశాఖపట్నం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

పంజాబ్ నేషనల్ బ్యాంక్ punjab national bank (భారత ప్రభుత్వరంగ సంస్థ)

అసెట్ రికవరీ మానిటరింగ్ బ్రాంచ్
డి నెం.9-13-45/2/9/1, 5వ అంతస్తు, ఎమ్‌వీఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, వివిపి రోడ్డు విశాఖపట్నం-530020. ఫోన్ : 96409 33383, 98312 00669

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 9(1) తో చదువుకోవలసిన రూలు 8(6) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు బ్యాంక్/సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా/లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన దిగువ తెలిపిన పట్టికలోని తేదిలో విక్రయించబడునని ప్రజానీకానికి, ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, జమ చేయవలిసిన ధరావత్తు సొమ్ము వివరములు దిగువ పట్టికలోని సంబంధిత ఆస్తుల వద్ద తెలియజేయడమైనది.

బ్రాంచ్ పేరు : స్టేషన్ రోడ్డు బ్రాంచ్, గుంటూరు (019500)

ఇ-వేలం తేది & సమయం: 27.03.2026, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు
ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 27.03.2026, మ॥ 3.00 గం.ల వరకు

ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి గద్దం రాధిక (అకౌంట్ నెం.019500SA00000014),భర్త: జి బాలాజీ రావు, #188, NH 5 రోడ్డు దగ్గర, గణపవరం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522619. హామీదారులు : 1) శ్రీ జంపాల సత్యనారాయణ, తండ్రి: వెంకట సుబ్బయ్య, 9-388 చిన్నకోట వీధి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522616. 2) శ్రీ జంపాల వెంకటేశ్వర రావు, తండ్రి: జంపాల సత్యనారాయణ, ఫ్లాట్ నెం.4, కమలేష్ ఎస్టేట్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఎదురుగా, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. 3) శ్రీ గద్దం బాలాజీ రావు, తండ్రి: నాగేశ్వరరావు, డోర్ నెం.42-1-53, కమ్మపాలెం, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523001. డిమాండ్ నోటీసు తేది : 10.04.2025, మొత్తం బకాయి : తేది.31.03.2025 నాటికి బకాయి రూ.63,07,860.57/- (అక్షరాల అరవై మూడు లక్షల ఏడు వేల ఎనిమిది వందల అరవై రూపాయల యాభై ఏడు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలతో కలిపి డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఏమైనా చెల్లింపులు ఉన్నచో తీసివేసి చెల్లించవలెను.

స్వాధీనత నోటీసు తేది : 25.09.2025 స్వాధీనత యొక్క స్వభావం : లాంఛనాత్మక స్వాధీనత

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరాలు మరియు ఆస్తి యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు

ఆస్తి నెం. 1: శ్రీమతి గద్దం రాధిక (భర్త: గద్దం బాలాజీరావు) పేరుతో ఉన్న రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 4626 /2007 తేది: 23.08.2007, రిజిస్టర్డ్ ఎమ్ఒడి నెం. 1185/2014 తేది: 12.03.2014 ప్రకారం గల ఆస్తి :
నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరి పేట సబ్-జిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామం, డి.నెం.188, మొత్తం ఎ. 7.56 సెంట్లులో ఎ. 1.70 సెంట్లులో ఉమ్మడి ఎ. 0.96 సెంట్లుకు హద్దులు: తూర్పు: పోతూరి కోటేశ్వరరావు భూమి 195 లింకులు; దక్షిణం: ఉమ్మడి దారి 143 లింకులు; మరలా తూర్పు: ఉమ్మడి దారి 75 లింకులు; మరలా దక్షిణం: పెంటల సాంబశివరావు భూమి 590 లింకులు; పడమర: పెంటల సాంబశివరావు భూమి 243 లింకులు; మరలా దక్షిణం: పెంటల సాంబశివరావు భూమి 92 లింకులు; మరలా పడమర : పెంటల సాంబశివరావు భూమి 56 లింకులు; ఉత్తరం: గోరంట్ల కోటేశ్వరరావు భూమి 751 లింకులు.

రిజర్వు ధర : రూ.211.10 లక్షలు ధరావత్తు : రూ.21.11 లక్షలు బిడ్ పెంపుదల మొత్తం : రూ.0.50 లక్షలు

సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు : (1). సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును. (2). ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి. (3). అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు. (4). అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://BAANKNET.COM ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది. 27.03.2026 న ఉదయం 11.00 గం॥ల నుండి సా 4.00 గం॥ల వరకు నిర్వహించబడును. (5) అమ్మకం యొక్క పూర్తి వివరములతో కూడిన నియమ నిబంధనలు మరియు షరతుల కొరకు దయజేసి https://BAANKNET.COM & www.pnbindia.in వెబ్ సైటులు చూడవలెను.

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది: 20.02.2026, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

రౌడీషీటర్లను బైండోవర్ చేయండి

మాట్లాడుతున్న ఎస్పీ వకుల్‌జిందాల్, ఏఎస్పీలు రవికుమార్, రమణమూర్తి, హనుమంతు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: రౌడీషీటర్లను బైండోవర్ చేయడంతోపాటు వారిపై నిఘా ఉంచాలని ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశించారు. శనివారం పోలీసు కార్యాలయంలో జిల్లాస్థాయి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ ఫిర్యాదులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలన్నారు. హైవేపై నిబంధనలు అతిక్రమించినవారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాల నివారణకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పగలు, రాత్రి పోలీసు పెట్రోలింగ్ పెంచాలన్నారు. సమావేశంలో ఏఎస్పీలు రవికుమార్, రమణమూర్తి, హనుమంతు, డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

'హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్న జగన్'

మాట్లాడుతున్న తెనాలి శ్రావణ్‌కుమార్, పక్కన పిల్లి మాణిక్యరావు, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మత కల్లోలాలు సృష్టించేలా జగన్ చర్యలు ఉన్నాయని తెదేపా జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు విమర్శించారు. జిల్లా తెదేపా కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తిరుమల శ్రీవారిని, హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా జగన్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. శాసనమండలిలో వైకాపా సభ్యులు బరి తెగించి చెప్పులు వేసుకుని శ్రీవారి చిత్రపటాలను ఊరేగించారు. చెప్పులు వేసుకుని శ్రీవారి పటాలను పట్టుకున్నట్లు ఆధారాలు ఉన్నప్పటికీ బొత్స సత్యనారాయణ బుకాయించడం సిగ్గుచేటు. జగన్ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారు. వైకాపాను భూస్థాపితం చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ కల్తీ నెయ్యి అంశాన్ని పక్కదోవ పట్టించేందుకు హెరిటేజ్‌ను ముందుకు తీసుకొచ్చారు. శ్రీవారి విషయంలో వైకాపా నాయకులు చేస్తున్న తప్పులకు పశ్చాత్తాపం లేకపోగా ఎదురుదాడికి దిగుతున్నారు. శ్రీవారికి చేసిన అపచారానికి వైకాపా నాయకులు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. జనసేన రాష్ట్ర ప్రధానకార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ అంబటి రాంబాబు కులాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారన్నారు. భాజపా జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ శాసనమండలిలో వైకాపా సభ్యులు ప్రవర్తించిన తీరు దుర్మార్గం అన్నారు. సమావేశంలో తెదేపా నాయకులు కంచర్ల శివరామయ్య, నాయుడు ఓంకార్, గుంటుపల్లి మధుసూదనరావు, తలశిల ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో ఒక్కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 115, రిటైల్ ధర - 142, చికెన్ విత్‌స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206 చికెన్ స్కిన్‌లెస్ - 234.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎం కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
# హాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

వివాహితను బెదిరించి అత్యాచారం

హైదరాబాద్, న్యూస్‌టుడే: వివాహితను బెదిరించి పలుమార్లు అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిపై హైదరాబాద్‌లో ఎస్సార్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని గుంటూరు జిల్లాకు చెందిన మహిళ(28) సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ ఎస్సార్‌నగర్ ఠాణా పరిధిలో నివసిస్తోంది. ఎనిమిదేళ్ల క్రితం బాలానగర్‌లో సాఫ్ట్‌వేర్ సంస్థ నిర్వహించిన బంజారాహిల్స్‌కు చెందిన మల్లికార్జునరెడ్డి(50) వద్ద ఆమె పనిచేసింది. కొన్నాళ్లకు అక్కడ పనిమానేసి.. మరొకరిని వివాహం చేసుకుంది. 2024లో మల్లికార్జునరెడ్డి ఆమెను తిరిగి సంప్రదించాడు. గతంలో ఉన్న పరిచయంతో.. అతడు సూచించిన మేరకు మధురానగర్‌లోని ఓ ఇంటికి వెళ్లింది. ఈ క్రమంలో మల్లికార్జునరెడ్డి తన నిజస్వరూపం బయటపెట్టాడు. ఆమె వ్యక్తిగత ఫొటోలు, వీడియోలు తన వద్ద ఉన్నాయని.. శారీరకంగా కలవాలని బెదిరించాడు. లేనిపక్షంలో వాటిని సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేస్తానని బెదిరించాడు. ఆ తర్వాత కూడా మధురానగర్‌లో, తిరుపతి తదితర ప్రాంతాలకు తీసుకెళ్లి పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఇటీవల ఆమె గర్భం దాల్చినా. . మల్లికార్జునరెడ్డి బెదిరింపులు కొనసాగిస్తుండటంతో తన మిత్రురాలి ద్వారా కోర్టును, ఎస్సార్‌నగర్ పోలీసులను ఆశ్రయించింది. తొలుత ఎస్సార్‌నగర్ పోలీసులు నిందితుడిపై జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి.. ఆ తర్వాత మధురానగర్ ఠాణాకు బదిలీ చేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

దుర్గమ్మ హుండీ ఆదాయం రూ.2.89 కోట్లు

నగదు లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలోని హుండీలను శనివారం లెక్కించారు. మొత్తం రూ.2,89,12,052 నగదు వచ్చిందని ఆలయ అధికారులు తెలిపారు. నగదుతోపాటు బంగారం 171 గ్రాములు, వెండి 880 గ్రాములు వచ్చాయని చెప్పారు. వీటితోపాటు 820 యూఎస్‌ఏ డాలర్లు, 40 ఇంగ్లండ్ డాలర్లు, 31 మలేషియా రెగ్నిట్, 22 సింగపూర్ డాలర్లు, 105 యూఏఈ దిర్హామ్స్, 20 ఆస్ట్రేలియా డాలర్లు, 1/4 కువైట్ దినార్, 1 ఒమన్ రైల్, 400 ఒమాన్ బైసా, 55 యూరప్ యూరోస్, 505 కెనడా సీఏడీ, 1 సౌదీ రియాల్ వచ్చాయని అధికారులు వెల్లడించారు. ఆలయ ఈవో వీకే శీనానాయక్, ట్రస్టు బోర్డు ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ పర్యవేక్షించారు.

సాంస్కృతిక సంబరం.. సంప్రదాయ సౌరభం

ఈనాడు, అమరావతి: సంస్కృతి పరిఢవిల్లింది.. సంప్రదాయం ఉట్టిపడింది.. ఆకట్టుకునే వేషధారణలు, కనువిందు చేసే నృత్యాలతో అమరావతిలోని వీఐటీ-ఏపీ ప్రాంగణం సందడిగా మారింది. వార్షిక క్రీడా సాంస్కృతిక ఉత్సవం 'విటోపియా-2026' శనివారం ఆద్యంతం భిన్నంగా సాగింది. వివిధ దేశాలకు చెందిన వీఐటీ-ఏపీ విద్యార్థులు తమ జాతీయ పతాకాలు చేతబూని.. తమ ప్రాంత వస్త్రధారణ, సంప్రదాయాలను ప్రతిబింబించేలా వారి మాతృభాషలో గీతాలను ఆలపిస్తూ సందడి చేశారు.

ప్రకృతి ప్రేమికులు.. సేంద్రియ సైనికులు

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే - ఎ.కొండూరు

- రసాయన రహిత సాగులో కర్షకుల అద్భుతాలు
- ఆర్గానిక్ రైతోత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా స్టాళ్లు

నేల తల్లిని కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న ప్రకృతి ప్రేమికులు వారు.. రసాయనాలు లేకుండా పంటలు పండించాలన్న ప్రభుత్వ పోరులో సేంద్రియ సైనికులు.. బియ్యం మొదలు కూరగాయలు, ఆకులు, పళ్లను సేంద్రియ విధానంలో పండిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. శనివారం ఎ.కొండూరు మండలం కృష్ణారావుపాలెంలో నిర్వహించిన ఆర్గానిక్ రైతోత్సవంలో ఉత్పత్తులను ప్రదర్శించారు.

రెండెకరాలు.. 25 పంటలు

- గంపలగూడెం మండలం మేడూరుకు చెందిన టి.కోటేశ్వరమ్మ బీఎస్సీ అగ్రికల్చర్ చదువుకున్నారు. 2 ఎకరాల్లో 25 పంటలు పండిస్తున్నారు. బీజామృతం, ఘన, ద్రవ జీవామృతం స్వయంగా తయారు చేసి వాడుతున్నారు.
- ప్రధాన పంటలుగా వరి, మొక్కజొన్న, మినుములతో పాటు జీవవైవిధ్య పంటలైన నువ్వులు, అలసందల తదితర చిరుధాన్యాలు, కూరగాయలు, ఆకుకూరలు సాగు చేస్తున్నారు.
- ప్రధాన పంటను ఆశించే చీడపీడల దృష్టిని జీవ వైవిధ్య పంటల పైకి మళ్లించి అధిక ఆదాయం పొందుతున్నారు.

మినుము, వరి, మొక్కజొన్నకు ఎకరానికి రసాయన సాగులో రూ.40 వేలు ఖర్చు అయితే.. ఈ విధానంలో రూ.18 వేల నుంచి రూ.20 వేలు లోపే అవుతోంది. కేజీ బియ్యం రూ.100-రూ.200, మినుము కేజీ రూ.180కు అమ్ముతూ లాభాల బాటలో ఉన్నారు.

వైవిధ్య రకాల అన్నదాత

ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లికి చెందిన **ప్రసాద్** రెండెకరాల్లో రొటేషన్ విధానంలో ఏడు వరి రకాలు పండిస్తున్నారు. కూజిపటాలియా, రత్నశాలి, చిట్టిముత్యాలు, రాజముడి, బ్లాక్ రైస్ తదితర రకాలు సాగు చేస్తున్నారు. వాటిలో రక్తహీనత నివారణ, రక్త శుద్ధి, పీసీవోడీ సమస్య నివారించే ఔషధ గుణాలున్నాయని చెబుతున్నారు. ఘన, ద్రవ జీవామృతాలతో పాటు వేప గింజల కషాయం, జామ, వేప, సీతాఫలం, రావి, జిల్లేడు వంటి ఆకులు, బెల్లంతో తయారు చేసిన కషాయాలు వాడుతున్నారు.

రసాయనాల వరికి ఎకరానికి రూ.40 వేలు పెట్టుబడి.. వీటికి రూ.25 వేలే. దిగుబడి ఎకరానికి 30 బస్తాలు దాటుతోంది. సాధారణ బియ్యం కేజీ రూ.50-రూ.70, వాటి ధర కేజీ రూ.100-రూ.200.

RAILWAY RECRUITMENT BOARD
ANNUAL CALENDAR RECRUITMENTS
Notification Released
GROUP-D 21997 VACANCIES
LAST DATE: 2-3-26
16-3-2026 (1.30 pm - 8.00 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

ఉద్యోగం వదిలిపెట్టి..

చందర్లపాడు మండలం కాండ్రపాడుకు చెందిన **గోటిక వెంకటప్పరెడ్డి** ఎంబీఏ చదివారు. మంచి వేతనం వచ్చే ఉద్యోగం వదిలి అన్నయ్య ప్రోత్సాహంతో సేంద్రియ సాగు చేస్తున్నారు. నాలుగెకరాల్లో సుభాష్ పాలేకర్ విధానం 5 లేయర్ల పద్ధతిలో ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్, దేశవాళీ ఆవులు, కోళ్లు, మేకలు పెంచుతున్నారు. బీఆర్సీ (బయో రిసోర్స్ సెంటర్) ఏర్పాటు చేసి ప్రకృతి సాగు రైతులకు సేంద్రియ ఎరువులు అందిస్తూ శిక్షణ కూడా ఇస్తున్నారు.

జామ, బొప్పాయి, సీతాఫలం తదితర పళ్లు, కూరగాయలు సాగు చేస్తున్నారు. నందిగామలో సొంతంగా స్టోర్ ఏర్పాటు చేసి ఉత్పత్తులు విక్రయిస్తున్నారు. ఏటా దాదాపు రూ.7 లక్షల ఆదాయం పొందుతున్నారు.

బందరును సీఆర్‌డీఏ పరిధిలోకి తెస్తాం

స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయిస్తున్న మంత్రి రవీంద్ర, పక్కన ఆర్టీసీ ఛైర్మన్, డీసీఎంఎస్ ఛైర్మన్, కలెక్టర్ తదితరులు

మచిలీపట్నం(కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: ఓడరేవుతో రాజధాని అమరావతికి గేట్‌వేగా ఉండే మచిలీపట్నంను సీఆర్‌డీఏ పరిధిలోకి తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నట్టు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కలెక్టర్ డీకే బాలాజీ, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణలతో కలిసి నగరంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన వారితో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ.. మచిలీపట్నంలో కొంత పరిధి సీఆర్‌డీఏ, మరికొంత ముడా పరిధిలో ఉన్న విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, సీఆర్‌డీఏ కమిషనర్‌ల దృష్టికి తీసుకు వెళ్లామన్నారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ పూర్తిస్థాయిలో సీఆర్‌డీఏలో చేర్చే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారన్నారు. స్వచ్ఛత కార్యక్రమాల్లో నగరం రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపినందుకు కలెక్టర్‌తో పాటు కమిషనర్ బాపిరాజుల కృషిని ప్రశంసించారు. మురుగు నీటి వ్యవస్థను మెరుగు పర్చేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.13 కోట్లతో పనులకు టెండర్ల ప్రక్రియ సిద్ధమైందని, రెండు మూడు రోజుల్లో పనులు ప్రారంభించే అవకాశం ఉందన్నారు. కొనకళ్ల మాట్లాడుతూ.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రజారవాణా అధికారి వెంకటేశ్వర్లు, డీఎం పెద్దిరాజులు, అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ దిలీప్ కుమార్, ఏఎంసీ ఛైర్మన్ కుంచె నాని, నాయకులు గోపు సత్యనారాయణ, బాబాప్రసాద్, పీవీ ఫణికుమార్, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Exclusive
SSC
(Staff Selection Commission)
CGL / CHSL / MTS / GD CONSTABLES
and All other Competitive Exams
Batches on 24-2-2026 (1.30 pm - 8.00 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

కూలకముందే.. కదలిరండి



నందివాడ మండలం అరిపిరాల, కురిపిరాల, రామాపురం మధ్య విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా మారాయి. రోడ్డు మీదకు కొన్ని, పంట పొలాల్లో కొన్ని ఒకపక్కకు ఒరిగిపోయి ఎప్పుడు మీద పడతాయోనని అటు చోదకులు, ఇటు రైతులు హడలిపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్తు స్తంభాలు సరిచేయాలని కోరుతున్నారు.

- ఈనాడు, కృష్ణా

నదుల అనుసంధానంతోనే రైతు సుభిక్షం

రెగ్యులేటర్ పనులకు భూమిపూజ చేస్తున్న ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే రాము తదితరులు

గుడివాడ, న్యూస్‌టుడే: కృష్ణా నదిని గోదావరితో అనుసంధానం చేస్తేనే కృష్ణా డెల్టా రైతులు సుభిక్షంగా ఉంటారని ఎంపీ వల్లభనేని బాలశౌరి పేర్కొన్నారు. గుడివాడ మండలం మోటూరులో రూ.23.75 లక్షలతో నిర్మించనున్న నీటిపారుదల శాఖ రెగ్యులేటర్ పనులకు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావులతో కలిసి ఎంపీ శనివారం శంకుస్థాపన చేశారు. బాలశౌరి మాట్లాడుతూ రాష్ట్ర విపత్తుల శాఖ నిధులతో నిర్మిస్తున్న ఈ రెగ్యులేటర్ ద్వారా చుట్టు పక్కల 12 వేల ఎకరాలకు సాగు నీరు అందనుందన్నారు. ఎవరైతే రైతు కష్టాలను తీరుస్తారో వారి పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతుందన్నారు. పోలవరాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారని త్వరలో నిర్మాణం పూర్తి కానుందన్నారు. పోలవరం పూర్తయితే రైతులకు రెండు పంటలకు నీరందించి అందరి కష్టాలు తీరుతాయన్నారు. విజయవాడ ఔటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానంగా గుడివాడ నుంచి విజయవాడకు గ్రీన్‌ఫీల్డు రోడ్డు నిర్మాణం చేస్తామన్నారు. త్వరలో గుడివాడలో 10 ఎకరాలు స్థలం చూసి కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేస్తామన్నారు. కేంద్ర విద్యా మంత్రితో మాట్లాడి ఈ హామీ నెరవేరుస్తామని బాలశౌరి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ఈ రెగ్యులేటర్ కోసం గత పాలకులు ఆరేళ్లు ప్రయత్నిస్తున్నా జరగలేదని, ఈ రోజు అది సాధ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. జనసేన గుడివాడ బాధ్యుడు బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డు ఛైర్మన్ రవికుమార్, పార్టీ మండల అధ్యక్షుడు వాసే మురళీ, ఎంపీపీ పుష్పరాణి, ఎంపీటీసీ సభ్యురాలు వరలక్ష్మి, సర్పంచి పద్మ, ఎంపీడీవో విష్ణుప్రసాద్, పీఏసీఎస్ ఛైర్మన్ శేషగిరిరావు, ఇరిగేషన్ డీఈ భరత్, నాయకులు బాలాజీ, రంగా తదితరులు పాల్గొన్నారు.

BANK { Clerks POs
RRB (Railway Recruitment Board) SSC Staff Selection Commission
and All other Competitive Exams
Batches on 26-2-2026 (10 am - 1 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

అబ్బురం.. సాంకేతిక సంబరం

టెక్నోఫెస్టివల్ సుప్రజ్ఞ-2026లో సత్తా చాటిన యువత

సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న జాతీయ స్థాయి టెక్నోఫెస్టివల్ సుప్రజ్ఞ- 2026లో సాంకేతిక విద్యార్థులు తమ నైపుణ్యంతో టెక్నాలజీని ఉపయోగించి అబ్బురపరిచే ప్రాజెక్టులు రూపొందించారు. వివిధ బ్రాంచులకు చెందిన విద్యార్థులు తమ లైవ్ ప్రాజెక్టులతో హోరాహోరీగా తలపడ్డారు.

- కానూరు, న్యూస్‌టుడే

కారులో షికారు..

సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మెకానికల్ విభాగంలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న సాయి వెంకట్ పవన్, షేక్ వలి, అజర్ మహమ్మద్ బృందం సభ్యులు గో-కార్ట్ మోడల్ రేసింగ్ కారును రూపొందించారు. ఇందులో యాక్టివా-2జీ ఇంజిన్, హైడ్రాలిక్ బ్రేక్స్, మాన్యువల్ స్టీరింగ్‌తో కారును రూపొందించారు. 110 సీసీ ఇంజిన్, గంటకు 60 కిలోమీటర్ల వేగంగా వెళ్లేలా తయారుచేశారు. ఇందుకు రూ.20వేలు ఖర్చు చేశామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మెకానికల్ విభాగాధిపతి నర్రా రవికుమార్ సాంకేతిక సహకారంతో తాము ఈ ప్రాజెక్టు రూపొందించామని వివరించారు. సుప్రజ్ఞలో ఈ ప్రాజెక్టు అత్యంత ఆకర్షణగా నిలిచింది.

ఎక్కువ లోడ్‌లు మోసేస్తుంది..:

సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయం సివిల్ విభాగానికి చెందిన వినయ్, ప్రశాంత్, దుర్గాప్రసాద్‌లు ఎక్కువ బరువులు మోసే తక్కువ బరువున్న ట్రస్ గిర్డర్ బ్రిడ్జిని రూపొందించారు. ఇందులో మొత్తం వుడ్, వాటిని కలపడానికి జిగురు ఉపయోగించారు. ఈ ప్రాజెక్టు చేయటానికి రూ.2 వేలు ఖర్చు చేశామన్నారు. ఈ మోడల్‌లో బ్రిడ్జిలు రూపొందించడం వల్ల భవిష్యత్తులో అతి తక్కువ ఖర్చుతో ఎక్కువ లోడ్‌లను మోసే చెక్క బ్రిడ్జిలను రూపొందించవచ్చన్నారు. ఈ ప్రాజెక్టుకు గైడ్‌గా బి.వెంకటరావు వ్యవహరించారన్నారు.

సంజ్ఞ అందిస్తే..

సంజ్ఞలు అందించడం ద్వారా నిర్ణీత కక్ష్యలో వెళ్లే రోబోను రూపొందించారు సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయం మెకానికల్ విద్యార్థులు మనోభిరామ్, దేవిశ్రీఅఖిల్, ప్రేమ్‌లు. ఇందులో ఈఎస్పీ -32 కంట్రోలర్, అల్ట్రాసోనిక్ సెన్సార్లు, ఆటోమెటిక్ డిటెక్టర్లను వినియోగించి రోబోకు సంజ్ఞల ద్వారా సూచించిన దారిలో వెళ్లేలా తయారు చేశారు. ఈ ప్రాజెక్టు చేయడానికి రూ.2 వేలు ఖర్చు చేశామని వివరించారు.

అనివార్య కారణాలతో విజయవాడ- షార్జా సర్వీసు రద్దు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే : విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి షార్జా వెళ్లాల్సిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానం అనివార్య కారణాలతో శనివారం రద్దు అయ్యింది. దీంతో విమాన ప్రయాణికులు ఆందోళనకు దిగారు. వివరాలు ఇలా ఉన్నాయి.. మధ్యాహ్నం 12 గంటలకు బయలుదేరే షార్జా విమానం కోసం 163 మంది ప్రయాణికులు రెండు గంటలు ముందుగానే విమానాశ్రయానికి చేరుకున్నారు. షార్జా నుంచి రావాల్సిన విమానాన్ని అక్కడి పరిస్థితుల కారణంగా అధికారులు రద్దు చేశారు. ఈ క్రమంలో ప్రత్యామ్నాయ విమానాన్ని ఏర్పాటు చేయాలని ప్రయాణికులు నిరసన చేపట్టారు. ఆదివారం మధ్యాహ్నం 12.30 గంటలకు షార్జా పంపించేందుకు విమానయాన ప్రతినిధులు అంగీకరించడంతో ప్రయాణికులు ఆందోళన విరమించారు.

ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు

రంజాన్ వేళలు
ఇఫ్తార్: (ఆదివారం) సాయంత్రం: 6.16
సహరి: (సోమవారం) ఉదయం: 5.09

FREE EDUCATION @ GERMANY
Get Admission to Top Public Universities
STUDY MASTER'S PROGRAMS
FREE COUNSELING
SEPTEMBER 2026 IN TAKE OPEN
EXPLORE NEW HORIZONS
FRANCE CYPRUS ITALY SWEDEN
FINLAND HUNGARY IRELAND
Benz Circle, Vijayawada
Contact Us
9666 27 8888
950 590 2476
GLOBAL DEGREES
EDUCATION & MORE

DHARMAKSHETRA
INTERNATIONAL SCHOOL
MACHILIPATNAM
A 4.5-Acre Premium CBSE Campus | Fully Air-Conditioned | Expansion planned up to Grade 12
APPLICATIONS INVITED FROM QUALIFIED & EXPERIENCED PROFESSIONALS FOR THE FOLLOWING:
TEACHING STAFF
Pre-Primary (Nursery-Grade 2): Mother Teachers & TAs
Qualification: Graduation + ECCEd/Montessori + Phonics (B.Ed preferred)
Primary/Middle (Grade 3–7): All Subjects/ Telugu/Hindi
Qualification: Graduation /PG + B.Ed | CTET/TET preferred
Physical Education: Gr.1-7
Qualification: Graduation + B.P.Ed | Swimming/Skating preferred
Librarian: B.Lib/M.Lib
Art: Fine Arts Degree (B.Ed preferred)
Music: Degree/Diploma in Music
Dance: Degree/Diploma in Dance
Mandatory Requirements for all Positions:
2-5 yrs CBSE experience| Fluent English Communication
ACADEMIC & ADMIN
Principal | Academic Dean | Vice Principal | Coordinators
PG + B.Ed/M.Ed | 3-10 yrs leadership exp.
Receptionist | Parent Counsellor | Transport Coord. | IT Executive
Graduation/PG + relevant experience
BENEFITS
Attractive Salary + Accommodation + Transport & Lunch
Smart Classrooms + Continuous Training
Forward Resumes to: contact@dharmakshetraschools.org
www.dharmakshetraschools.org 9948 003311 / 9948 003322

కర్కశ తండ్రి.. కటకటాలపాలు

విజయవాడ(చిట్టినగర్), న్యూస్‌టుడే: కూతురితో అసభ్య ప్రవర్తన కేసులో నిందితుడిని కొత్తపేట పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. విజయవాడ శివారు ప్రాంతమైన వైఎస్‌ఆర్ కాలనీకి చెందిన 6వ తరగతి చదువుతున్న కూతురిపై తండ్రి (40) మద్యం మత్తులో పలుమార్లు అసభ్యంగా వ్యవహరించినట్లు కుమార్తె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించారు. అనంతరం అతడిని కోర్టులో న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచినట్లు సీఐ చిన కొండలరావు తెలిపారు. బాలిక వసతి గృహంలోనే ఉన్నట్లు వివరించారు. తండ్రితో పాటు మేనమామ కూడా బాలిక పట్ల తప్పుగా వ్యవహరించినట్లు వస్తున్న ఆరోపణలు నిరాధారమని, నిజం కాదని సీఐ చిన కొండలరావు, ఏసీపీ దుర్గారావు వివరించారు.

మృత్యు వేగం.. సివిల్ ఇంజినీర్ దుర్మరణం

ఘటనా స్థలంలో నుజ్జయిన వాహనం

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా పామర్రు మండలం కురుమద్దాలిలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ సివిల్ ఇంజినీర్ దుర్మరణం పాలయ్యారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సుగ్గున రంగబాబు(40) సివిల్ ఇంజినీర్‌గా పనిచేస్తూ హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. మచిలీపట్నంలో ఉన్న తన తల్లిని చూసేందుకు హైదరాబాద్ నుంచి కారు డ్రైవ్ చేసుకుంటూ బయలుదేరారు. ఈ క్రమంలో విజయవాడ- మచిలీపట్నం జాతీయ రహదారిపై ప్రయాణిస్తూ మచిలీపట్నం వెళ్తుండగా మార్గమధ్యలో పామర్రు మండలం కురుమద్దాలి అండర్‌పాస్ వద్ద ఉన్న ఫ్లైఓవర్ వద్దకు వచ్చేసరికి కారు అదుపు తప్పి పక్కనే ఉన్న డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో రంగబాబు కారులో ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతి చెందగా కారు ముందు భాగం నుజ్జునుజ్జయ్యింది. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడగా విషయం తెలుసుకున్న పామర్రు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్రేన్ సాయంతో వాహనాన్ని పక్కకు నెట్టించి మృతదేహాన్ని వెలికి తీశారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నట్లు సమాచారం.

తిరుపతమ్మ తిరునాళ్లలో నిబంధనలు పాటించాలి

పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలులోని తిరుపతమ్మ అమ్మవారి తిరునాళ్లలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు నిబంధనలు పాటించాలని ఆర్డీవో కె.బాలకృష్ణ సూచించారు. స్థానిక అమ్మవారి సత్రాల్లో శనివారం మార్చి 4 నుంచి జరగనున్న తిరునాళ్లపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఆర్‌అండ్‌బీ, దేవాదాయ, విద్యుత్తు శాఖ అధికారులు పరిశీలించిన తర్వాతే దుకాణాలు, ఎగ్జిబిషన్‌కు అనుమతులు ఇవ్వాలన్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 98496 97616

ఏమందురు.. ఈ దారుణాన్ని..?

- కాలం చెల్లిన ఔషధాలకు కొత్త తేదీలు
- 22 నకిలీ స్టాంపులు.. మందుల స్వాధీనం

ఈనాడు, అమరావతి

కాలం చెల్లిన ఔషధాలకు.. నకిలీ స్టాంపులతో కొత్తగా మళ్లీ తేదీలను మార్చేసి మార్కెట్‌లో విచ్చలవిడిగా అమ్మేస్తున్నారు. విజయవాడ, విశాఖ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు రెండు రోజులుగా నిర్వహించిన దాడుల్లో ఈదారుణం వెలుగుచూసింది. సత్యనారాయణపురంలో 'డైకాన్ హెల్త్ కేర్' ఔషధాల హోల్‌సేల్ సరఫరా సంస్థలో అధికారులు నిర్వహించిన తనిఖీల్లో కళ్లుబైర్లు కమ్మే వాస్తవాలు వెలుగుచూశాయి.

తొమ్మిది రకాల మందులకు...

మధుమేహం, గ్యాస్ సమస్యలకు వాడే తొమ్మిది రకాల మందులకు గడువు తేదీలు, వివరాలన్నీ నకిలీ రబ్బరు స్టాంపుల సాయంతో మార్చేస్తున్నారు. ఈ మందులకు ఇంకా గడువు 1, 2 నెలలు ఉండగానే.. మరో ఆరు నెలలు అదనంగా పెంచేస్తూ.. నకిలీ ముద్రలు వేస్తున్నారు. డైకాన్ సంస్థ నుంచి రూ.4 లక్షల విలువైన మందులు.. 22 నకిలీ స్టాంపులు, మందులపై పాత వివరాలను చెరిపేందుకు వినియోగించే షినాలిక్ డీ13ఎక్స్ ఎన్సీ టిన్నర్, మార్చేసిన బ్యాచ్ నంబర్లు, తయారీ తేదీలు, గడువు తేదీల ముద్రలతో కూడిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

ఫిబ్రవరితో కాలం చెల్లిన మందులు | గడువు తేదీ కనిపించకుండా చెరిపేశారిలా.. | ఆగస్టు వరకు గడువు ఉన్నట్లు ముద్రించారిలా..

ఆర్‌ఎంపీలు లైసెన్స్‌లు లేకుండా..

జిల్లాలో పలువురు ఆర్‌ఎంపీలు కూడా లైసెన్స్ లేకుండా పెయిన్ కిల్లర్ మందు బిళ్లలు, ఇంజక్షన్లు, యాంటీ బయాటిక్స్ విచ్చలవిడిగా అమ్మేస్తున్నారు. వీరిపైనా డ్రగ్ కంట్రోల్ అధికారులు దాడులు నిర్వహించారు.

★ జగ్గయ్యపేట మండలం బలుసుపాడులో ఆర్‌ఎంపీ వల్లంకొండ గోపి వద్ద రూ.లక్ష విలువైన మందులను పట్టుకుని సీజ్ చేశారు.

★ జగ్గయ్యపేటలో తాజ్ క్లినిక్ పేరుతో వైద్య సేవలు అందిస్తున్న ఆర్‌ఎంపీ షేక్ తాజుద్దీన్ నుంచి రూ.2 లక్షల విలువైన మందులు స్వాధీనం చేసుకున్నారు.

★ పెనుగంచిప్రోలు మండలం తోటచర్లలో ఆర్‌ఎంపీ బిత్రా బాలకృష్ణ వద్ద రూ.లక్షల విలువైన మందులను సీజ్ చేశారు.

★ దాడుల్లో జిల్లా డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ సహాయ సంచాలకులు పి.శ్రీరామమూర్తి, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు డి.సునీత, ఎ.కృష్ణ, కె.వి.భూపేష్, బి.గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

బుద్ధి చెప్పినా వైకాపా నాయకులు మారడం లేదు: కొల్లు

మచిలీపట్నం(కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా వైకాపా నాయకుల తీరులో మార్పు రావడం లేదని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. మచిలీపట్నంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మాజీ మంత్రి, వైకాపా జిల్లా అధ్యక్షుడు పేర్ని వెంకట్రామయ్య(నాని) వ్యవహారశైలిపై మండిపడ్డారు. నియోజకవర్గ ప్రజల ఆగ్రహానికి గురై ఎన్నికల్లో పోటీ చేసేందుకు భయపడి పారిపోయిన పేర్నికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లను విమర్శించే స్థాయి లేదన్నారు. రాష్ట్రానికి గూగుల్ సంస్థ తీసుకొచ్చిన ఘనత మంత్రి లోకేశ్‌కే దక్కుతుందని, ఆయన పేరు పలికే అర్హత పేర్నికి లేదని చెప్పారు. సొంత బాబాయి హంతకులను కాపాడడం, తిరుమల లడ్డూ విషయంలో క్షమించలేని తప్పులు చేసి వికృత చర్యలకు పాల్పడిన జగన్‌రెడ్డి, జైలుకు వెళ్లి వచ్చి నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్న అంబటి రాంబాబు, పేరు కోసం తాపత్రయం పడుతున్న పేర్ని వ్యాఖ్యలు అత్యంత జుగుప్సాకరంగా ఉన్నాయన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో జగన్‌రెడ్డి తన వ్యక్తిగత పర్యటనల కోసం విమానాలు, హెలికాప్టర్ల కోసం దాదాపు రూ.500 కోట్లు, సొంత పత్రిక సాక్షిని ప్రభుత్వ కార్యాలయాల్లో వేయించినందుకు, యాడ్‌ల రూపంలో రూ.400 కోట్ల వరకూ ప్రజాధనాన్ని దోచుకున్నారన్నారు. పేదలకు చెందాల్సిన 8000 బస్తాల బియ్యాన్ని దోచుకుని అందుకు డబ్బు చెల్లించానంటూ చెబుతున్న పేర్నికి సొంత ఖర్చులతో క్రికెట్ చూసేందుకు వెళ్లిన మంత్రి లోకేశ్ డబ్బు ఎక్కడి నుంచి ఖర్చు పెట్టారో చూపాలని అడిగే హక్కులేదన్నారు. ఎన్నడూ లేని విధంగా శాసనమండలిలో స్వామి వారి చిత్రాలతో రాజకీయం చేయాలని చూస్తున్న వారు తగు మూల్యం చెల్లించక తప్పదన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్న వైకాపా నాయకులను ప్రజలు ఏమాత్రం నమ్మడం లేదని చెప్పారు.

స్వచ్ఛతలో అందరం భాగస్వాములవుదాం

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: ఆరోగ్య, ఆహ్లాదకరమైన రాష్ట్రం కోసం అందరం స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపు నిచ్చారు. బాలభవన్ ప్రాంగణంలో శనివారం ఆయన కలెక్టర్ డీకే బాలాజీ ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ వారం జీరో వేస్ట్ లిట్టర్ గవర్నెన్స్ అనే ఇతివృత్తంతో కార్యక్రమాన్ని చేపట్టినట్టు వివరించారు. బాలభవన్ ప్రాంగణంలో పేరుకుపోయిన మురుగు, గుర్రపుడెక్కలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమం అనంతరం బాలభవన్ ఇండోర్ స్టేడియంలో మంత్రి, కలెక్టర్ షటిల్ బాడ్మింటన్ ఆడారు.

బాలభవన్ వద్ద పరిశుభ్రత కార్యక్రమంలో మంత్రి, కలెక్టర్, ప్రజాప్రతినిధులు

ప్రకృతి వ్యవసాయంపై సమీక్ష

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులకు సూచించారు. ప్రకృతి వ్యవసాయ విస్తరణలో భాగంగా శనివారం కలెక్టరేట్‌లో సంబంధిత విభాగాల జిల్లా, డివిజన్ స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఎక్కువ మంది రైతులతో తక్కువ సమయంలో సాగు ప్రారంభించేలా ప్రణాళిక సిద్ధం చేస్తూ ఈనెల 27న డ్రోన్ ఆపరేటర్లు, వివిధ విభాగాల అధికారులతో కార్యశాల నిర్వహించాలని నిర్ణయించారు. డ్రోన్ ద్వారా విత్తనాలు వేసే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన కేవీకే శాస్త్రవేత్తలు, డీపీఎం తదితరులు పరిశీలించిన అంశాలను కలెక్టర్‌కు వివరించారు. ప్రకృతి వ్యవసాయంపై వ్యవసాయశాఖ రూపొందించిన గోడ పత్రికలను కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగ వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదిక**గా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (22 ఫిబ్రవరి 2026)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు: 95501 28306 & 92475 28829 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ప్రభుత్వ ఉద్యోగాలకు తెలుగు అర్హత తప్పనిసరి చేయాలి

వేదికపై వెంకయ్యనాయుడు, ఉమామహేశ్వరరావు, గోపాలకృష్ణ తదితరులు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఆల్ ఇండియా సర్వీసులు మినహా అన్ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు తెలుగు భాష అర్హత తప్పనిసరి చేయాలని... తెలుగు తెలిసిన వారికే ఉద్యోగాలు ఇవ్వాలని మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు సూచించారు. [illegible]

బ్రాయిలర్ ధరలు (కిలో రూపాయలు) [illegible]

అన్నే నరసింహారావు దంపతుల సేవలు ఆదర్శనీయం

గుడివాడ, న్యూస్‌టుడే: అన్నే నరసింహారావు దంపతులు అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ పేర్కొన్నారు. గుడివాడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి భారీగా విరాళం అందించిన అన్నే నరసింహారావు, పుష్పలీలావతిల విగ్రహాలను శనివారం ఆసుపత్రి ఆవరణలో ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావులతో కలిసి కామినేని ఆవిష్కరించారు. [illegible] లక్షణం అన్నే కుటుంబానికి ఉందన్నారు. ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ గుడివాడలో పేదలకు నాణ్యమైన వైద్యం అందించడానికి అన్నే దంపతులు అందించిన విరాళం ఎంతో విలువైనదని అన్నారు. ఏరియా ఆసుపత్రిలో రూ.1.86 కోట్లతో సిటీ స్కానర్, రూ.76 లక్షలతో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో, రూ.45 లక్షలతో హోమియో ప్రభుత్వ ఆసుపత్రిలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు [illegible] ఛైర్మన్ రవికుమార్, జనసేన గుడివాడ బాధ్యుడు బూరగడ్డ శ్రీకాంత్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఇందిరాదేవి, తెదేపా పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నాయకులు మజ్జాడ నాగరాజు, పిన్నమనేని బాబ్జి, పంద్రాజు సాంబయ్య, అడుసుమిల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొని అన్నే నరసింహారావు దంపతులను ఘనంగా సత్కరించారు.

అన్నే దంపతులను సత్కరిస్తున్న నాయకులు

ముందుగా గుర్తిస్తే క్యాన్సర్ నివారణ సాధ్యమే

వైద్య బృందంతో ఎమ్మెల్యే కుమార్‌రాజా

పామర్రు, న్యూస్‌టుడే: ముందుగా గుర్తిస్తే క్యాన్సర్ నివారణ సాధ్యమేనని ఎమ్మెల్యే కుమార్ రాజా అన్నారు. శనివారం [illegible] శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. వైద్యులు మాట్లాడుతూ 30 ఏళ్లు పైబడిన వారికి, మద్యం, పొగాకు అలవాటు ఉన్నవారికి, కుటుంబ సభ్యుల్లో క్యాన్సర్ అనుమానిత లక్షణాలున్న వారికి ఈ శిబిరంలో పరీక్షలు చేసి వ్యాధి ఉంటే గుర్తించడం జరుగుతుందన్నారు. క్యాన్సర్‌ను ఆరంభ దశలో గుర్తిస్తే చికిత్స సులభం అవుతుందన్నారు. ఈ శిబిరంలో 150 మంది ఈ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు శ్రావణ్‌కుమారి, రవిశంకర్, జ్యోతి, మన్విత, సురేష్‌గోపి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలను యువత వినియోగించుకోవాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్

కానూరు, తాడిగడప, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువత జాబ్ మేళాల ద్వారా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ సూచించారు. శనివారం వందడుగుల రోడ్డులోని శ్రీకృష్ణవేణి డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, యువనేత బోడే వెంకట్రామ్ నేతృత్వంలో నిర్వహించిన జాబ్‌మేళాలో ఆయన మాట్లాడారు. నేటి యువత చదువుకు తగ్గ ఉద్యోగం రాలేదని నిరుత్సాహపడకుండా, అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. చిన్న ఉద్యోగం అని సిగ్గు పడకుండా ఉండడం నిమిత్తం నేను స్విగ్గీబాయ్‌గా పనిచేశానన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో యువతకు అత్యధిక సంఖ్యలో కొలువులు వస్తున్నాయన్నారు. బోడే వెంకట్రామ్ మాట్లాడుతూ..ఈ మేళాలో 16 సంస్థలు ఇంటర్వ్యూలు నిర్వహించాయన్నారు. మొత్తం 500 మంది అభ్యర్థులు పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.నరేష్, అనుమోలు ప్రభాకరరావు, సంగేపు రంగారావు, పీతా గోపీచంద్, ప్రిన్సిపల్ భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దేనికైనా ఓపిక పట్టాల్సిందే

సీహెచ్‌సీలో మందుల కోసం వేచిఉన్న రోగులు

సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో కంప్యూటరైజ్డ్ విధానంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కంకిపాడు సీహెచ్‌సీలో రోగుల సంఖ్య రోజురోజుకూ గణనీయంగా పెరిగింది. దీంతో ఉదయం ఓపీ రాసేచోట, మందులు తీసుకునే దగ్గర రోగులు గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. దీనికి కారణం కాగితరహిత విధానం అములులో భాగంగా ప్రతి రోగి, తన మందుల వివరాలను కంప్యూటరైజ్డ్ చేస్తున్నారు. ఈ విధానం మంచి పరిణామమే అయినా సిబ్బంది ఒక్కో రోగి వివరాలను నమోదు చేసుకునే సమయం సుమారు 10 నిమిషాలు పడుతోంది. ఆసుపత్రిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మాత్రమే ఓపీ చూస్తారు. ప్రతిరోజు సుమారు 100కు పైగానే ఓపీ ఉంటుంది. ఈ మధ్యలో రోగులు ఎక్కువ సమయం ఓపీ కోసం, వైద్య పరీక్షల అనంతరం మందులు తీసుకోవడానికే సరిపోతోంది. ఈ సమయంలో రోగుల మధ్య, సిబ్బంది మధ్య సమన్వయ లోపాలు ఏర్పడి తరచూ వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ సమస్యను ఉన్నతాధికారులు గుర్తించి పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కంకిపాడు గ్రామీణం**

ప్రజలకు చిరునవ్వుతో మెరుగైన సేవలందించేందుకు కృషి

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే : సమాజంలో ఉత్తమ వైద్యులుగా ఎదగాలంటే.. దయా హృదయంతో సేవలందించాలని విజయవాడ ఆయుష్ హాస్పిటల్స్ ఎండీ, ప్రముఖ గుండె వైద్య నిపుణుడు డా.కె.గోపాలకృష్ణ సూచించారు. చిన్నఅవుటపల్లిలోని డా.పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేసిన 2020- 21 బ్యాచ్, 2022- 23 పీజీ విద్యార్థుల స్నాతకోత్సవం శనివారం నిర్వహించారు. ఈ మేరకు డా.గోపాలకృష్ణ.. వైద్య కళాశాల డీజీ చదలవాడ నాగేశ్వరరావుతో కలిసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఎంబీబీఎస్‌తో ఆగిపోకుండా ఉన్నత చదువులు, పరిశోధనల వైపునకు అడుగులు వేయాలన్నారు. ప్రజలకు చిరునవ్వుతో మెరుగైన సేవలందించేందుకు కృషి చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు డాక్టర్ పట్టాలతో పాటు ఉత్తమ ప్రతిభ చాటిన వారిని అతిథులు సత్కరించి బహుమతులు అందజేశారు. అతిథి గోపాలకృష్ణను కళాశాల యాజమాన్యం, సిద్ధార్థ అకాడమీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపల్ డా.మేజర్ భీమేశ్వర్ రంగారావు, సిద్ధార్థ అకాడమీ సంయుక్త కార్యదర్శి నిమ్మగడ్డ లలితప్రసాద్, కోశాధికారి సూరెడ్డి వెంకటేశ్వరరావు, మెడికల్ సూపరింటెండెంట్ డా. అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి డాక్టరేట్ అందిస్తున్న డా.గోపాలకృష్ణ, నాగేశ్వరరావు, భీమేశ్వర్

బీ-ఫార్మసీ 5వ సెమిస్టర్ ఫలితాల విడుదల

రుద్రవరం(మచిలీపట్నంరూరల్), న్యూస్‌టుడే: బీ-ఫార్మసీ 5వ సెమిస్టర్(రెగ్యులర్, సప్లిమెంటరీ) ఫలితాలు శనివారం విడుదల చేసినట్లు కృష్ణా విశ్వవిద్యాలయ ఉపకులపతి కె.రాంజీ, పరీక్షల నియంత్రణాధికారి డా.పి.వీరబ్రహ్మచారి ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత విద్యార్థులు తమ ఫలితాలను కృష్ణా విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్‌లో చూసుకోవాలని చెప్పారు. పునఃమూల్యాంకనానికి దరఖాస్తు చేసే విద్యార్థులు ఈనెల 27వ తేదీ లోపు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో సూచించిన రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పునఃమూల్యాంకనానికి సంబంధించిన పూర్తి వివరాలు విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్ www.kru.ac.inలో ఉంచినట్లు తెలిపారు.

స్వామివారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

మోపిదేవి, న్యూస్‌టుడే: హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాల కృష్ణారావు దంపతులు మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో దాసరి రామ వరప్రసాదరావు పట్టువస్త్రాలతో సత్కరించి, ప్రసాదం, స్వామి ప్రతిమను న్యాయమూర్తికి అందించారు. అవనిగడ్డ సబ్ జడ్జి అరుణకుమారి, తహసీల్దార్ హరనాథ్, సీఐ ఈశ్వరరావు, ఎస్ఐ గౌతమ్ కుమార్‌లు పాల్గొన్నారు.

న్యాయమూర్తి జస్టిస్ గోపాల కృష్ణారావు దంపతులకు స్వామి చిత్రపటం అందిస్తున్న ఆలయ ఈవో

కామన్‌సైట్ స్థలాల రిజిస్ట్రేషన్ రద్దుకు ఆదేశాలు

ఉయ్యూరుగ్రామీణం, న్యూస్‌టుడే : గండిగుంట గ్రామపంచాయతీ పరిధిలోని అనధికార లేఔట్‌లో 1.47 ఎకరాల కామన్‌సైట్ రిజిస్ట్రేషన్ రద్దుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ బీఆర్ అంబేడ్కర్‌ను ఆదేశిస్తూ రెవెన్యూశాఖ సంయుక్త కార్యదర్శి ఎన్.శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నంబర్లు 218, 219, 228/1, 228/2బీ, 228/2సీ, 226/3, 229/2లలో 14.38 ఎకరాల అనధికార లేఔట్ వేశారు. ఇందులో 226/3 సర్వే నంబర్‌లో 1.47 ఎకరాల కామన్‌సైట్‌ను గండిగుంటకు చెందిన ఉయ్యూరు మున్సిపల్ ఛైర్మన్ వల్లభనేని సత్యనారాయణ కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. గ్రామపంచాయతీకి చెందిన ఈ కామన్‌సైట్ అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని, కామన్ సైట్‌ను రిజిస్టర్ చేసిన అప్పటి ఉయ్యూరు సబ్‌రిజిస్ట్రార్‌పై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ రాష్ట్ర రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శికి 29.12.2025న ఫిర్యాదు చేశారు. ఆ మేరకు రిజిస్ట్రేషన్ రద్దుపై తగు చర్యలు తీసుకోవాలని ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్‌ను ఆదేశిస్తూ రాష్ట్ర రెవెన్యూ శాఖ సంయుక్త కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు.

విజయవాడలోనూ రైల్వే ఉద్యోగాల బాధితులు

డీఆర్ఎం కార్యాలయం కేంద్రంగా దందా

విజయవాడ, న్యూస్‌టుడే

రైల్వే శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిన కేసులో బాధితుల సంఖ్యలో భారీగా పెరుగుతోంది. మచిలీపట్నం కేంద్రంగా రెండేళ్లుగా జరుగుతున్న ఈ దందాలో విజయవాడకు చెందిన బాధితులు పెద్ద సంఖ్యలో ఉన్నట్లు పోలీసుల విచారణలో తేలింది. మచిలీపట్నానికి చెందిన రైల్వే ఉద్యోగి కిషోర్‌తో పాటు విజయవాడకు చెందిన కొంతమంది రైల్వే ఉద్యోగులు, కార్మిక సంఘ నాయకులు సహకరించినట్లు సమాచారం. విజయవాడ డీఆర్ఎం కార్యాలయం కేంద్రంగా ఈ మొత్తం తతంగం కొనసాగింది. రైల్వేలో టీసీ, క్లర్క్ ఇతర విభాగాల ఉద్యోగాల పేరుతో నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్లు సృష్టించి చాలా మంది బాధితులను మోసం చేసిన విషయం తెలిసిందే. ఈ దందాలో డీఆర్ఎం కార్యాలయంలో పని చేసే కొందరు ఉద్యోగుల పాత్ర ఉన్నట్లు రైల్వే విజిలెన్స్, మచిలీపట్నం పోలీసుల విచారణలో బయటపడింది. ఈ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న రైల్వే ఉద్యోగి కిషోర్ ఇచ్చిన సమాచారంతో విచారణను వేగవంతం చేశారు. రబ్బరు స్టాంపులతో పాటు నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్లు తయారు చేసింది డీఆర్ఎం కార్యాలయంలోనే అని తేలింది. ఇప్పటి వరకు మచిలీపట్నం పరిసర ప్రాంతాలకు చెందిన బాధితులే ఎక్కువగా ఉన్నట్లు తేలగా.. తాజాగా విజయవాడలోనూ సుమారు 50 మందికిపైగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఒక్కో బాధితుల దగ్గర రూ.ఐదు లక్షల నుంచి రూ.10 లక్షల చొప్పున వసూలు చేసినట్లు పోలీసులు విచారణలో తేలింది. ఈ లెక్క ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. విజయవాడ కేంద్రంగా గతంలోనూ ఇటువంటి సంఘటనలు జరగగా రైల్వే విజిలెన్స్, రైల్వే ఇంటెలిజెన్స్ విభాగం చూసీచూడనట్లు వ్యవహరించడంతో బాధితులు సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. డీఆర్ఎం కార్యాలయంలో పని చేసే కొందరు సిబ్బందితో పాటు కొందరు రైల్వే కార్మిక సంఘం నేతలు కూడా ఈ ఘటనతో సంబంధం ఉన్నట్లు సమాచారం.

బాధితులకు న్యాయం దక్కేనా..?

గతంలోనూ ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోగా రైల్వే విజిలెన్స్ విభాగం తూతూ మంత్రంగా విచారణ జరిపి చేతులు దులుపుకొన్నారు. రైల్వే కార్యాలయాల్లో విజిలెన్స్ ఫోన్ నెంబర్లు, అడ్రస్సుతో బోర్డులు ఏర్పాటు చేసినా అలంకార ప్రాయంగా మిగిలిపోతున్నాయి. భారీగా స్థాయిలో అవినీతి జరుగుతున్నా గడిచిన ఐదేళ్లుగా ఒక్క కేసు కూడా విజిలెన్స్ విభాగం నమోదు చేయకపోవడం గమనార్హం. ఈ వ్యవహారంపై రైల్వే జీఎం కార్యాలయం నుంచి ఉన్నతాధికారులు ఆరా తీసినట్లు సమాచారం.

26, 27 తేదీల్లో ఆలయ పునఃప్రతిష్ఠా మహోత్సవాలు

కోడూరు: స్థానిక గంగాభవానీ అమ్మవారి ఆలయంలో ఈ నెల 26, 27 తేదీల్లో పునఃప్రతిష్ఠా మహోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త కోట యుగంధరరావు శనివారం తెలిపారు. 26న ఉదయం అమ్మవారి మూలవిరాట్‌కు విశేష అభిషేకాలు, 27న ఉదయం మహాచండీ యాగం నిర్వహించనున్నట్లు తెలిపారు.

బాలికపై లైంగిక వేధింపుల కేసులో వృద్ధుడికి జైలు

పెనమలూరు, న్యూస్‌టుడే: బాలికను లైంగికంగా వేధించిన కేసులో నిందితుడైన వృద్ధుడికి పోక్సో కోర్టు న్యాయమూర్తి జైలు శిక్ష విధించారు. వివరాల్లోకెళ్తే.. 2021వ సంవత్సరంలో కృష్ణాజిల్లాలోని ఓ గ్రామానికి చెందిన ఓ బాలిక(11) ఇంట్లో ఒంటరిగా ఉండగా అదే గ్రామానికి చెందిన కలపాల సామియేలు అనే వృద్ధుడు మంచినీరు అడుగుతున్నట్లు ఇంట్లోకి ప్రవేశించి.. బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ సంఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పెనమలూరు పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేశారు. అనంతరం ఛార్జిషీటు దాఖలు చేయగా కేసు విచారణ అనంతరం న్యాయస్థానం 8 మంది సాక్షులను విచారించింది. నిందితుడిపై నేరం రుజువు కావడంతో పోక్సో కోర్టు న్యాయమూర్తి వేల్పుల భవాని శుక్రవారం తుది తీర్పు వెలువరించారు. ముద్దాయికి ఐదేళ్ల జైలుశిక్ష, రూ.2 వేల జరిమానా విధించారు.

వ్యక్తి ఆత్మహత్య

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: రుణ వేధింపుల కారణంగా ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన నగర పరిధిలోని కాసానిగూడెంలో చోటు చేసుకుంది. సేకరించిన సమాచారం మేరకు గిరీష్ కుమార్(30) వ్యక్తిగత అవసరాల కోసం రుణ యాప్‌ల ద్వారా నగదు తీసుకున్నాడు. తిరిగి చెల్లించే విషయంలో యాప్ నిర్వాహకుల నుంచి తీవ్ర ఒత్తిడి పెరగడంతో తట్టుకోలేక శుక్రవారం రాత్రి పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి కుటుంబ సభ్యులు ఇనగుదురుపేట స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈస్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
#హాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

బ్యాంక్ ఆఫ్ ఇండియా
Bank of India — Relationship beyond banking
విజయవాడ బ్రాంచి, చిరునామా: డి.నెం.27-21-39, మా నాన్న నిలయం, కొత్తేశ్వరరావు రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ, ఎన్‌టీఆర్ జిల్లా, ఏపీ-520002. ఫోన్: 0866-2573165
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
[illegible]
రిజర్వుధర: రూ.4,93,00,000/- ఇంకా రిజర్వుధర యొక్క 10% ఈఎండీ: రూ.49,30,000/-
ఇ-వేలం తేదీ & సమయం: 25-03-2026 న ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 05.00 గం.ల వరకు (ప్రతి 10 నిమిషాల ఆటో పొడిగింపుతో)
[illegible]
తేదీ: 21.02.2026, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
ప్రధాన కార్యాలయం: లెవెల్-3, ఒకే ఫ్లోర్ టవర్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్). ముంబయి - 400051. ఫోన్: 022-42410400, 022-40603100, వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction
జోనల్ కార్యాలయం చిరునామా: [illegible] గుంటూరు - 522034 మరియు బ్రాంచ్ ఆఫీస్: వినుకొండ
అనుబంధం - IV-A (రూల్ 8(6) r/w 9(1) యొక్క నిబంధనను చూడండి) స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
[illegible]
డిమాండ్ నోటీసు తేదీ: 24-01-2023; బకాయి: రూ.1,34,28,121/-; GUNBRTF1301300012
రిజర్వు ధర మొత్తం: రూ.62,24,440/-, ఇంకా మొత్తం: రూ.6,22,440/-
వేలం జరిగే తేదీ & సమయం: 28 మార్చి, 2026 సమయం: ఉ॥ 11.00 గం॥ల నుంచి మ॥ 1.00 గం॥ల
సంప్రదించవలసిన వ్యక్తి మరియు తనిఖీ తేది: అధీకృత అధికారి ఎమ్. కాశీ వీరాంజనేయులు 9885888929, బాషా 90598 19351, కస్టమర్ కేర్: 022-40081572, ఆస్తి తనిఖీ చేయు తేది: 26-03-2026, సమయం: ఉ॥ 11.00 గం॥ల నుంచి సా॥ 5.00 గం॥ల వరకు
[illegible]
ప్రదేశం: గుంటూరు, తేదీ: 20-02-2026 — అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

మచిలీపట్నం

●మచిలీపట్నం ●పెడన

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందన: ❖ నగరంలోని చిలకలపూడి పాండురంగస్కూల్ సమీపంలోని డ్రెయిన్‌లో వ్యర్థాలు మేట వేసుకుపోవడంతో మురుగు పారుదలకు ఆటంకంగా మారింది. ఈ సమస్యను ఆ ప్రాంతవాసులు మేమున్నాం మీకుతోడుగా దృష్టికి తీసుకు రాగా అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపి పూడిక తొలగించేలా చర్యలు తీసుకున్నారు. ❖ నగరంలోని సర్కారుతోట రామాలయం సమీపంలో రహదారి పక్కన వేసిన చెత్త తొలగించకపోవడంతో స్థానికులతోపాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. సమస్యను ఆ ప్రాంతవాసులు మేమున్నాం మీకుతోడుగా దృష్టికి తీసుకు రాగా అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపి చెత్త తొలగించేలా చర్యలు తీసుకున్నారు. - **న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్**

? అరిశేపల్లి, చిట్టిపాలెం గ్రామాలకు ఇళ్ల కేటాయించిన జగనన్న కాలనీల్లో మంచినీరు సరఫరా కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. వీధి దీపాలు ఏర్పాటు చేయాలి.

- **శ్రీనివాస్, జగనన్న కాలనీ, అరిశేపల్లి**

✔ పది రోజుల్లో వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. మంచినీటి పైప్‌లైన్ ఏర్పాటు విషయమై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.. - **ఎం. మీరా, పంచాయతీ కార్యదర్శి, అరిశేపల్లి.** – న్యూస్‌టుడే, మచిలీపట్నంరూరల్

? అచ్చయ్యవారిపాలెం శివారు గౌడపాలెంలో మైక్రోవాటర్ ఫిల్టర్ ఏర్పాటులో జాప్యం జరుగుతోంది. త్వరగా నిర్మించండి. - **స్థానికులు**

✔ గ్రామంలో చెరువు ఏర్పాటుకు స్థలం చూపాల్సి ఉంది. స్థలం చూసి మైక్రోవాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేస్తాం.

- **నాగేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌ఛార్జి ఏఈ పెడన మండలం** – న్యూస్‌టుడే, పెడన గ్రామీణం

'పది' పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధం

పెడన, పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలకు విద్యార్థుల్ని సన్నద్ధం చేశామని ఎంఈవో-2 వైవీ హరినాథ్ అన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈవో

స్థానిక జ్ఞాన కోటయ్య హైస్కూల్లో జరుగుతున్న రెమిడియల్ (ప్రత్యేక) తరగతుల్ని శనివారం ఆయన పరిశీలించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. వంద రోజుల కార్యక్రమంలో విద్యార్థుల్లో మంచి పురోగతి కనిపించిందన్నారు. డీఈవో ప్రవేశపెట్టిన మండల ఎకడమిక్ ఫోరం కింద నందమూరు, చెన్నూరు హైస్కూళ్లను బందరు మండల ఉపాధ్యాయుల బృందం సందర్శించి వివిధ సబ్జెక్టుల్లో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు.

ధర వరలు

టమాట 15, వంగ 20, బెండ 24, పచ్చిమిర్చి 44, కాకర 30, క్యాబేజీ 16, క్యారెట్ 24, దొండ 33, బంగాళదుంప 23, ఉల్లిపాయలు 22, గోరుచిక్కుడు 26, దోస 27, సొర 10,08, అరటికాయ 7,6, చిక్కుళ్లు 26, బీర 24, చామదుంప 24, మునగ 08/10, కంద 40, బీట్‌రూట్ 26, కీరదోస 40, బీన్స్ 60, క్యాప్సికం 64, అలసందలు 24, చిలకడదుంప 30, కొత్తిమీర 12/06, పుదీనా 15/05 ఆదివారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలే వర్తిస్తాయి. ఫిర్యాదులుంటే ఎస్టేట్ అధికారి బలిచక్రవర్తిని ఫోన్ 91823 61295లో సంప్రదించవచ్చు. - **న్యూస్‌టుడే, మచిలీపట్నం(గొడుగుపేట)**

సినిమాలు

రేవతి: నవాబ్ కేఫ్ **మినీరేవతి:** బూకీ **సిరికృష్ణ:** మన శంకరవర ప్రసాద్ గారు **సిరివెంకట్:** హే బల్‌వంత్

నిధులు రాక.. అభివృద్ధి లేక

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే

బందరు మండలంలో 34 పంచాయతీలు ఉంటే వాటిలో సుల్తానగరం, అరిశేపల్లి, పోతేపల్లి, చినకరగ్రహారం, పెదకరగ్రహారం, మేకావానిపాలెం. గరాలదిబ్బ, రుద్రవరం, ఎస్‌ఎన్‌గొల్లపాలెం ఈ తొమ్మిది గ్రామాలను గతంలో నగర పాలక సంస్థలో విలీనం చేస్తున్నట్లు ప్రకటించినా వివిధ కారణాలతో ప్రక్రియ ఆగిపోయింది. దీంతో ఆ గ్రామాలు అటు నగరంలో కలవలేదు, ఇటు వాటికి ఎన్నికలు నిర్వహించలేదు. పాలకవర్గాలు లేని కారణంగా ఆయా పంచాయతీలకు ఆర్థిక సంఘ నిధులు కూడా ఆగిపోయాయి. గతంలో జనాభా ప్రాతిపదికన ఒక్కో పంచాయతీకి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఆర్థిక సంఘ నిధులు వచ్చేవి. గత కొన్నేళ్లుగా ఆ నిధులు ఆగిపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కూడా కుంటుపడింది. నిధులు లేమితో గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉంటున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

సుల్తానగరంలో పాడైపోయిన ఫిల్టర్ బెడ్‌లు

ఏం చేస్తారో.. ఎప్పటికి తేలుస్తారో?

పంచాయతీల పాలకవర్గ గడువు ముగింపు సమయం సమీపిస్తోంది. ఎన్నికల సంఘ ఆదేశాలతో అధికారులు క్షేత్రస్థాయి కసరత్తు ప్రారంభించారు. బందరు మండల పరిధిలోని విలీన ప్రతిపాదిత గ్రామాల గురించి ఇప్పటికీ ప్రభుత్వం నుంచి స్పష్టత రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు.

వీడని ఉత్కంఠ

విలీన ప్రతిపాదిత గ్రామాలు అన్నీ బందరు నగరానికి అనుకునే ఉంటాయి. సుల్తానగరం, పోతేపల్లి, అరిశేపల్లి లాంటి కొన్ని గ్రామాలు అయితే నగరంలో కలిసిపోయి ఉన్నాయి. ఈ పంచాయతీల్లో పలువురు నగర పాలక సంస్థలో విలీనం చేయాలని కోరుతుంటే ఇంకొంత మంది పన్నులు పెరుగుతాయి. ఉపాధి హామీ పథకం లాంటి పనులు కోల్పోవాల్సి వస్తుందని, పంచాయతీలుగా కొనసాగిస్తే మంచిదని అభిప్రాయాలను కూడా వెల్లడిస్తున్నారు. ఇటీవల ఆయా గ్రామాలకు చెందిన నాయకులు, ప్రజలు ఇదే విషయాన్ని మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకొచ్చారు. ఏం తేలుస్తారో అని ఉత్కంఠగా ఎదురు చూస్తున్న క్రమంలో ప్రభుత్వం వాటిని పంచాయతీలుగా కొనసాగించేందుకు చూస్తున్నట్లు కొందరు నాయకులు మాట్లాడుతున్నట్లు వ్యాఖ్యలు కూడా వినిపిస్తున్నాయి.

కానుకల ఆదాయం రూ.14.09 లక్షలు

గుడిదిబ్బ (కృత్తివెన్ను), న్యూస్‌టుడే: కృత్తివెన్ను పంచాయతీ గుడిదిబ్బలోని శ్రీదుర్గాపార్వతి సమేత నాగేశ్వరస్వామికి శివరాత్రి సందర్భంగా భక్తులు సమర్పించిన కానుకల ఆదాయం రూ.14.09లక్షలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శింగనపల్లి శ్రీనివాసరావు శనివారం తెలిపారు. ఆలయ ఛైర్మన్ చేకూరి వెంకట్రావు ఆధ్వర్యంలో మచిలీపట్నం దేవాదాయ శాఖ తనిఖీదారు కె.శ్రీనివాసరావు సమక్షంలో ఈ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. గతేడాది కంటే రూ.8.94 లక్షలు అధికంగా ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు.

వనరులను పెంచేందుకు కృషి

పెడన, పెడనగ్రామీణం, న్యూస్‌టుడే: పంచాయతీల ఆదాయాన్ని పెంచి అభివృద్ధి బాటలో నడిపించాలని ఎంపీడీవో అరుణకుమారి సూచించారు. పంచాయతీల్లో ఆదాయ వనరుల పెంపుదలపై స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం పంచాయతీ కార్యదర్శులకు ఒక రోజు శిక్షణ నిచ్చారు. రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించిన అచ్చయ్యవారిపాలెం పంచాయతీ కార్యదర్శి ఆర్. శివనాగరాజు కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో చెన్నూరు కార్యదర్శి పరకేతులల్లాతోపాటు, మండలంలోని 15 మంది కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో అప్రమత్తత ముఖ్యం

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే: బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో భాగంగా శనివారం మంత్రి రవీంద్ర మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు. ఆసుపత్రిలో బయో మెడికల్ వ్యర్థాల ట్రాకింగ్ కోసం ఏర్పాటు చేసిన బార్‌కోడ్ ఆధారిత వ్యవస్థను పరిశీలించారు. మెడికల్ ఎక్విప్‌మెంట్ ఏమైనా అవసరం ఉంటే చెప్పాలని, తక్షణమే తెప్పించి అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చారు. గత ఐదేళ్ల ఆసుపత్రుల్లో నిర్వహణ సరిగా లేకపోవడంతో రోగులు కూడా అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేలా కృషి చేస్తామన్నారు. ఆసుపత్రి ఇన్చార్జి సూపరింటెండెంట్ భానుమూర్తి, వైద్యులు శ్రీనివాస్, లీలాప్రసాద్, రేడియోగ్రాఫర్ అంజనీకుమార్, తెదేపా నాయకులు గొర్రెపాటి గోపీచంద్, గోపు సత్యనారాయణ, బోయన రాజు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సిబ్బందితో మాట్లాడుతున్న మంత్రి రవీంద్ర

వైద్యుల హాజరుపై మంత్రి అసంతృప్తి

సీఎం పేషీ నుంచి వచ్చిన ఆదేశాలను ఆసుపత్రి వైద్యులు పాటించకపోవటం పట్ల మంత్రి రవీంద్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రి రవీంద్ర ఆసుపత్రిలో వైద్యులతో సమావేశమవుతారని, సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు అందుబాటులో ఉండాలని సీఎం పేషీ నుంచి ఆసుపత్రికి ఆదేశాలు వచ్చాయి. మంత్రి రవీంద్ర రోగులతో సమావేశమైనపుడు వైద్యులను పిలువగా సాయంత్రం 4 గంటలకే కొందరు వైద్యులు వెళ్లిపోవడం సరికాదని మంత్రి వ్యాఖ్యానించారు. వైద్యుల గైర్హాజరు గురించి కలెక్టర్‌కు, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌కు ఫిర్యాదు చేశారు.

స్వచ్ఛత.. ప్రతి ఒక్కరి బాధ్యత

మచిలీపట్నం కార్పొరేషన్, గూడూరు, న్యూస్‌టుడే: స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత అని పలువురు అధికారులు పేర్కొన్నారు. స్వచ్ఛాంధ్ర...స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా బందరు, పెడన నియోజకవర్గాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. బందరు నగరంలోని వివిధ డివిజన్‌ల్లో అధికారులు, సచివాలయ ఉద్యోగులు ర్యాలీలతో పాటు సదస్సులు, శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ❖ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో డీఎంహెచ్‌వో యుగంధర్ ఉద్యోగులతో కలిసి స్వచ్ఛత పనులు చేపట్టడంతోపాటు ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. గూడూరు మండలంలోని వివిధ గ్రామాల్లో కార్యక్రమాలు జరిగాయి. ❖ ఆర్తీపల్లిలో మల్లవోలు పీహెచ్‌సీ వైద్యులు మహిత, వైద్యసిబ్బంది కలిసి ర్యాలీ నిర్వహించడంతోపాటు స్వచ్ఛత ఆవశ్యకత, దోమల నిర్మూలన తదితర అంశాలపై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు.

నగరంలో ర్యాలీ..

ఆర్తీపల్లిలో అవగాహన కల్పిస్తూ..

పార్వతీ దేవికి ప్రత్యేక పూజలు

గూడూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఐదుగుళ్లపల్లిలో పార్వతీసమేత సోమేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి వేదపండితుల ఆధ్వర్యంలో పూజలు జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో దైవదర్శనం చేసుకున్నారు.

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

రాష్ట్ర స్థాయిలో ప్రతిభ

బంటుమిల్లి, న్యూస్‌టుడే: స్థానిక కొమ్మారెడ్డి హైస్కూల్‌లో 5వ తరగతి విద్యార్థిని సామా షణ్ముఖ ప్రియ ఇటీవల రాజమహేంద్రవరం ఎడ్యుకేషన్ స్పెషల్ నిర్వహించిన గోదావరి టాలెంట్ టెస్ట్ రాష్ట్ర స్థాయి తెలుగు ప్రతిభా పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానం సాధించింది. పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్, కరస్పాండెంట్ శోభ, ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ చైతన్య, వైస్ ప్రిన్సిపల్ హరిణి, హెచ్‌ఎం శ్రీనివాసరావు తదితరులు బాలికను అభినందించారు.

షణ్ముఖ ప్రియ

చైతన్య కార్యక్రమాల్లో రచయితల పాత్ర కీలకం

మచిలీపట్నం (గొడుగుపేట): ప్రజా చైతన్య కార్యక్రమాల్లో రచయితల పాత్ర కీలకమని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. నగరానికి చెందిన రచయిత భవిష్య రాసిన నివేదన నాటక పుస్తకాన్ని శనివారం మంత్రి, కలెక్టర్ డీకే బాలాజీ తదితరులు ఆవిష్కరించారు. ఆర్టీసీ డిపో మేనేజర్ టి. పెద్దిరాజు, తెదేపా రాష్ట్ర నాయకులు గొర్రెపాటి గోపీచంద్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ తదితరులు ప్రసంగించారు. రచయిత భవిష్య మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ, జల, వాయు కాలుష్యం నివారణ ఆవశ్యకత అంశంతో నాటక పుస్తకాన్ని రచించడం జరిగిందని తెలిపారు. ఈ నాటకాన్ని ఆదివారం సాయంత్రం నగరంలోని మహతీ కళావేదికలో ప్రదర్శిస్తారని చెప్పారు భావతరంగిణి సంస్థ గౌరవ అధ్యక్షుడు కె.కృష్ణమోహన్, కార్యదర్శి పి. శాంతి తదితరులు పాల్గొన్నారు.

త్వరలో 30 పడకల ఆసుపత్రి

కృత్తివెన్ను, న్యూస్‌టుడే: త్వరలో 30 పడకల ఆసుపత్రి సేవలు అందుబాటులోకి తీసుకొస్తానని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తెలిపారు. మండలంలోని చినపాండ్రాకలో మూడో శనివారం పురస్కరించుకొని స్వచ్ఛాంధ్ర.. స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆసుపత్రి ఆవరణలో మొక్కనాటారు. ఆసుపత్రిలో రోగులను పరామర్శించి అక్కడ అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు.

అదే సంచారం.. అవే అవస్థలు

నగరంలో పశువుల సంచారం కారణంగా ఆయా ప్రాంతాల ప్రజలతోపాటు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. పలువురు ప్రమాదాల బారిన పడిన సంఘటనలు ఉండడంతో నగరపాలక సంస్థ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి రోడ్లపై సంచరించే పశువులను గోశాలకు తరలించారు. అయితే ఇంకా అనేక చోట్ల ప్రధాన రహదారుల వెంట పశువులు సంచరిస్తూనే ఉన్నాయి. రహదారి మధ్యలో పశువులు ఉండటంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్**

పాడైపోతున్న పైపులు.. ఆవరించిన పొదలు

బందరు మండలంలో హుస్సేన్‌పాలెం సమీపంలో రహదారి పక్కన ఉన్న ఖాళీ స్థలంలో వేసిన పైపులు పాడై పోతున్నా పట్టించుకోకపోవడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పెడనలో పైపులైన్ల ఏర్పాటు నిమిత్తం తీసుకొచ్చిన పైపులు అక్కడ నిల్వ చేశారు. అయితే ఆ ప్రాజెక్టు ఆగిపోవడంతో పైపులు అక్కడే ఉండిపోయాయి. చుట్టూ పొదలు వ్యాపించి పైపులు కూడా కనిపించని విధంగా తయారవుతున్నాయి. అధికారులు స్పందించి వాటిని వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్**

గురుకులానికి రోడ్డు వేయించరూ..

రుద్రవరం గురుకుల పాఠశాల రహదారి ఆందోళన కలిగిస్తుంది. రహదారిపై సన్న కంకర పోసి వదిలేయడంతో ద్విచక్ర వాహనాలకు గండంలా మారింది. వాహనాలు జారి పోతుండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వందల సంఖ్యలో విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. రహదారిని బీటీ రోడ్డుగా అభివృద్ధి చేయాలని కోరుతున్నారు.

- **న్యూస్‌టుడే,రుద్రవరం(మచిలీపట్నం రూరల్)**

ఇది పార్కే.. నమ్మండి..

మచిలీపట్నం కార్పొరేషన్ పరిధిలోని విశ్వబ్రాహ్మణ కాలనీలో పార్కుకు కేటాయించిన స్థలం అధ్వానంగా తయారైంది. కాలనీ ఏర్పడి 20 ఏళ్ల గడిచినా పార్కు అభివృద్ధిపై ప్రభుత్వాలు దృష్టి పెట్టలేదు. రోడ్డుకు 4 అడుగుల దిగువన ఉండటంతో వర్షాలలో వాన నీరంతా నిండిపోయి అధ్వానంగా మారిపోతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్కు స్థలాన్ని మెరక చేసి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, భాస్కరపురం(మచిలీపట్నం)**

అగ్నిప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం

పోతేపల్లి (మచిలీపట్నంరూరల్), న్యూస్‌టుడే: పోతేపల్లిలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాద బాధితుడు కటికల సుబ్బారావుకు రాధా రంగా మిత్ర మండలి ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షుడు బుల్లెట్ ధర్మారావు శనివారం రూ.10116 ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ఉమాదేవి, ప్రభావతి, మల్లిక, చంద్రం, రమేష్‌బాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

31వ వర్ధంతి

జననం 15-08-1940 మరణం 22-02-1995

కీ॥శే॥ గరికిపాటి నాగేశ్వరరావు గారు

Dist. Extension & Media Officer, Krishna District, మచిలీపట్నం

మీరు మా నుండి దూరమై నేటికి 31 సం॥లు గడిచినవి. మీ జ్ఞాపకాలతోనే జీవిస్తున్నాం. మీ నిత్య స్మృతులతో మీరు చూపిన జీవనపథంలో ప్రయాణిస్తున్నాం. మీ ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

భార్య : (లేటు) గరికిపాటి అన్నపూర్ణ (బేబి) (మరణం: 22-12-2024)

కుమారులు: గరికిపాటి శ్రీనివాసరావు B.E (CS) కోడళ్ళు: మాలతి B.E (CS) గరికిపాటి శ్రీధరరావు B.E (CS)

కుమార్తె: బలివాడ శ్రీలక్ష్మి M.Sc. అల్లుడు: బలివాడ జయకుమార్ I.R.S

మనుమడు, మనుమరాండ్రు మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు

శ్రీకౌస్తుభ, కొబ్బరితోట, కలెక్టరు ఆఫీసు వెనుక, డో.నెం. 20-149 మచిలీపట్నం ✆ 99599 05554

మాతృభాష ఔన్నత్యాన్ని చాటి చెప్పాలి

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ మాతృ భాష ఔన్నత్యాన్ని చాటి చెప్పేందుకు కృషి చేయాలని ఆర్టీసీ డిపో మేనేజర్ టి.పెద్దిరాజు అన్నారు. ప్రపంచ మాతృభాషా దినోత్సవం సందర్భంగా వెలుగు ఫౌండేషన్, తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచంలో అనేక భాషలు ఉన్నాయని, అన్ని భాషల పరిరక్షణ ద్వారా ప్రపంచ మరింత మైత్రియుతంగా మారుతుందన్నారు. వెలుగు ఫౌండేషన్ బాధ్యులు చందమామ బాబు, తెలుగుభాషా సాంస్కృతిక సమాఖ్య ప్రతినిధులు మడమల రాంబాబు, అప్పినేడి పోతురాజు, ఆయా సంస్థల సభ్యులు కంచనపల్లి కృష్ణమోహనరావు, ఆర్‌వీవీ వసంతరావు, పుప్పాల సాంబశివాజీ, యర్రపోతు సురేష్, అంబటిపూడి సుబ్రహ్మణ్యం తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ప్రాంగణంలోని తెలుగుతల్లి విగ్రహానికి పూల మాలలు వేశారు.

తెలుగుతల్లి విగ్రహం వద్ద డిపో మేనేజర్ పెద్దిరాజు, ఆయా సంస్థల ప్రతినిధులు

పల్లెపాలెం (కృత్తివెన్ను), న్యూస్‌టుడే: మండలంలోని లక్ష్మీపురం పల్లెపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు టి.వి.ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్యప్రకాష్ మాతృభాష ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యేసుపాదం, విజయ్‌కుమార్, మురళీకృష్ణ, ప్రభ, రేఖ, దుర్గాజ్యోతి, త్రివేణి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టి.వి.ప్రసాద్, ఉపాధ్యాయులు

ఖాతాదారులకు మెరుగైన సేవలు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో ఖాతాదారులకు మెరుగైన సేవలతోపాటు అనేక పథకాలు అందుబాటులోకి తెస్తున్నట్లు బ్యాంకు రీజనల్ మేనేజర్ కె. వెంకట్రావు అన్నారు. బ్యాంకు ఆధ్వర్యంలో కొత్తగా ప్రవేశ పెట్టిన 444 రోజుల ప్రత్యేక డిపాజిట్ పథకంపై అవగాహన కల్పించేందుకు శనివారం నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకర్షణీయమైన వడ్డీరేట్లతో, వినియోగదారులకు ఎక్కువ ప్రయోజనం కలిగేలా పథకాలు ఉన్నాయని, అందరూ వినియోగించుకోవాలని కోరారు. అధికారులు కె.యు రామలింగారెడ్డి, హెచ్‌పీ దాస్, మణిధర్, బ్యాంకు ఉద్యోగుల సంఘ నాయకులు రాజేష్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో అధికారులు, ఉద్యోగులు

కవి కొప్పాడకు సన్మానం

పల్లెపాలెం (కృత్తివెన్ను): కృత్తివెన్ను మండలం ఏటిమొండిపల్లె పాలెం గ్రామానికి చెందిన తెలుగు ఉపాధ్యాయుడు కొప్పాడ శ్రీనివాసరావుకు అరుదైన ఘనత దక్కింది. ఆయన రాసిన 'అరవిరిసిన మొగ్గలు' అనే తొలిపద్య సంకలనం పుస్తకాన్ని ఆయన గురువు శ్రీపూసపాటి కృష్ణసూర్యకుమార్ ఆధ్వర్యంలో గుంటూరులోని అమరావతి సాహితీమిత్రులు సంఘ అధ్యక్షుడు శ్రీరావి రంగారావు ఆవిష్కరించారు. ఈ పుస్తకం పలువురు కవుల మన్ననలు పొందిన నేపథ్యంలో శనివారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం పురస్కరించుకొని శ్రీనివాసరావును సంగమూడి పాఠశాలలో సన్మానించారు. ఎంఈవో-2 ఎస్‌కేడీవీ.ప్రసాదరావు తెలుగు ఉపాధ్యాయులు, ఇతర సాహితీరంగ ప్రముఖులు పుస్తకాన్ని విశ్లేషించారు.

శ్రీనివాసరావును సన్మానిస్తున్న ప్రసాదరావు, ఇతర ఉపాధ్యాయులు

కాలుష్యాన్ని అరికడదాం.. ఆరోగ్యంగా ఉందాం

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: ధ్వని, వాయు కాలుష్యాలను అరికట్టడం ద్వారా ఆరోగ్యకరంగా ఉంటామని కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. కాలుష్య నివారణ చర్యల్లో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేలా శనివారం ఆయన నగరంలో సైకిల్‌పై పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణాన్ని పరిరక్షించాలనే సంకల్పంతో ప్రతి శనివారం కలెక్టరేట్ ప్రాంగణానికి సైకిల్‌పై లేదా కాలినడకన రావాలని చేసుకున్న నిర్ణయాన్ని పలువురు స్వచ్ఛందంగా అమలు చేయడం శుభపరిణామమన్నారు. ఈ-సైకిల్ కావాలంటూ పలువురు కోరుతున్నారని, రాయితీపై రూ.24 వేలకు వచ్చే సైకిల్‌పై ఆసక్తి ఉన్న వారు తమ పేర్లను డీఆర్డీఏ పీడీకి తెలియచేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గ్రామ సేవలో వర్సిటీ విద్యార్థులు

మచిలీపట్నం రూరల్, న్యూస్‌టుడే: కేంద్రప్రభుత్వ ఉన్నత్ భారత్ అభియాన్, రాష్ట్ర ప్రభుత్వ స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను కృష్ణా యూనివర్సిటీ 8 ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్లు సభ్యులు శనివారం పలు గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించారు. ఉపకులపతి కె.రాంజీ ప్రోత్సాహంతో పల్లెతుమ్మలపాలెం, కోన, పొలాటితిప్ప, రుద్రవరం, శారదానగర్, గుండుపాలెం, ఆర్.గొల్లపాలెం గ్రామాల్లో వాలంటీర్లు వీధులు శుభ్రం చేశారు. మంచినీటి పథకాల వద్ద బ్లీచింగ్ చల్లారు. పరిసరాల పరిశుభ్రత గురించి కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు. మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు డా.పరుచూరి గోపి, ఆర్.దుర్గాప్రసాద్, కె.కవిత, డా.శేషారెడ్డి, శాంతికృప, డా.సల్మాబేగం, రంగశ్రీ, బోధన సిబ్బంది, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

కోన గ్రామంలో బ్లీచింగ్ చల్లుతున్న ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు

నాటుసారా విక్రేతల అరెస్టు

పడతడిక (కృత్తివెన్ను),న్యూస్‌టుడే: పడతడిక పంచాయతీ దండుదారిలో బొర్రా బాలకృష్ణ అనే వ్యక్తి నాటుసారా తయారు చేస్తూ పట్టుబడ్డాడు. అతని వద్ద 5 లీటర్ల నాటుసారా, 800 లీటర్ల బెల్లం ఊట స్వాధీనం చేసుకొని ధ్వంసం చేసినట్లు ఎస్సై ఎ.పైడిబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పడతడికలో నాటుసారా అమ్ముతున్న రాజులపాటి కనకదుర్గ వద్ద 2 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వ్యక్తిగత కక్షతో యువకుడిపై దాడి

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: వ్యక్తిగత కక్షతో ఒక యువకుడిపై దాడి చేసిన సంఘటనపై కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఈడేపల్లి ప్రాంతానికి చెందిన సాయిగణేష్, సోమశేఖర్, కన్నాలు గతంలో స్నేహితులు. ఇటీవల కాలంలో వారికి దూరంగా ఉంటున్న సాయిగణేష్‌పై కక్ష పెంచుకున్న సోమశేఖర్, కన్నా శుక్రవారం రాత్రి సమయంలో ద్విచక్రవాహనంపై వెళ్తున్న అతన్ని నిలువరించి వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో మాటామాటా పెరగడంతో పక్కనే పడి ఉన్న ట్యూబ్‌లైట్‌ను పగలగొట్టి సాయి గణేష్‌పై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. బాధిత కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిలకలపూడి స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

శ్రద్ధాంజలి

జననం 04-11-1939 మరణం 10-02-2026

కీ॥శే॥ డా॥ శాయల రామారావు గారు

జానకిరాంపురం, బంటుమిల్లి మండలం

మీ మాటలే మాకు స్ఫూర్తి దాయకమై
మీ జ్ఞాన జ్యోతే మాకు మార్గమై
మమ్మల్ని విజయం వైపు నడిపించింది
మీ వ్యక్తిత్వాన్ని మీ జ్ఞాపకాలను సదా స్మరిస్తూ..

మీ కుమార్తె
శాయల భారతి
మరియు
కుటుంబ సభ్యులు

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

స్పందన: ★ కానూరు గౌరీశంకర్‌నగర్‌లో చెత్త పేరుకుపోయిందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై స్పందించిన కమిషనర్ షేక్ నజీర్ సిబ్బందిని పంపి చెత్తతీయించి సమస్య పరిష్కరించారు.
★ యనమలకుదురు లాకులసెంటర్లో చెత్తతీయించాలని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా తెలుపగా స్పందించిన అసిస్టెంట్ కమిషనర్ కిరణ్‌కుమార్ సిబ్బందిని పంపి సమస్య పరిష్కరించారు. - **న్యూస్‌టుడే, కానూరు, యనమలకుదురు**

విద్యుత్తు సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన నేడు

పెనమలూరు, న్యూస్‌టుడే: పెదపులిపాకలో రూ.4.08 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33-11 కేవీ విద్యుత్తు సబ్‌స్టేషన్‌కు ఆదివారం ఉదయం 8 గంటలకు పెనమలూరు ఎమ్మెల్యే బోడేప్రసాద్ శంకుస్థాపన చేయనున్నారు. కార్యక్రమానికి గ్రామస్థులు, రైతులు హాజరు కావాల్సిందిగా అధికారులు కోరారు.

ఘనంగా సహస్రదీపాలంకరణ సేవ

తాడిగడప, న్యూస్‌టుడే : తాడిగడప శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో శనివారం సాయంత్రం సహస్రదీపాలంకరణ సేవ వైభవంగా నిర్వహించారు. దీపాల వెలుగులో స్వామివారు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీసభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి ఆలయ ప్రతిష్ఠాపనోత్సవం

ప్రొద్దుటూరు (కంకిపాడు), న్యూస్‌టుడే : ప్రొద్దుటూరు పరిధి దావులూరు టోల్‌ప్లాజా సమీపంలో కొత్తగా నిర్మించిన శ్రీప్రసన్నవేంకటేశ్వర స్వామి దేవస్థాన ప్రతిష్ఠాపనోత్సవం శనివారం వైభవంగా జరిగింది. స్వామివారి విగ్రహం, ధ్వజ స్తంభ ప్రతిష్ఠ, దివ్యదర్శనం, విశేషపూజలు, అన్న ప్రసాద సంతర్పణలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. స్థల దాత, నిర్మాణ కర్త భీమవరపు శేషమ్మను గ్రామస్థులు సత్కరించారు. గన్నవరం మండలానికి చెందిన సీతారామభజన సమాజం మహిళలు ప్రదర్శించిన చెక్కభజన ఆకట్టుకుంది.

చెక్క భజనతో ఆకట్టుకున్న మహిళలు

నూతన పాలకవర్గం ఎన్నిక

ఉయ్యూరు, న్యూస్‌టుడే: స్థానిక శ్రీ వేణు గోపాల స్వామి(విష్ణాలయం) ఆలయం నూతన ధర్మకర్తల మండలి పాలకవర్గం ఏర్పాటు ఆలయ ప్రాంగణంలో శుక్రవారం రాత్రి జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పాల్గొని పాలకవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు. మాజీ ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్, పురపాలక సంఘం ఛైర్మన్ వల్లభనేని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నూతన పాలక వర్గంతో ఎమ్మెల్యే బోడే ప్రసాద్

నాటడం.. రక్షణ మరవడం

ఎక్కడికక్కడ ఎండిపోతున్న మొక్కలు

కంకిపాడు, పెనమలూరు, న్యూస్‌టుడే : మొక్కలు నాటడానికి ఉండే ఉత్సాహం సంరక్షణపై లేదు.. దీంతో పర్యావరణ పరిరక్షణ లక్ష్యం నెరవేరడంలేదు. వివిధ పేర్లతో..ప్రభుత్వ నిధులతో గత నాలుగేళ్లలో నాటిన మొక్కల్లో ఒక శాతం కూడా బతకలేదు. స్వచ్ఛంద సేవా సంఘాల ఆధ్వర్యంలో నాటిన వాటి పరిస్థితీ అంతే. వేసవిలో ప్రయాణికులు సేదదీరడం, బస్‌లు, ఆటోల కోసం వేచి ఉండడానికి నీడ కరవైంది. అతిథుల సందర్శన, శిబిరాల నిర్వహణ, పర్యావరణ దినోత్సవం తదితర సమయాల్లో మొక్కలు నాటడం సాధారణమైంది. ఆ తర్వాత వాటిని పట్టించుకునేవారు కరవయ్యారు.

రూ.60 ఖర్చు..: 2022-23లో గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో పెనమలూరు నియోజకవర్గంలోని ప్రధాన రహదారుల అంచుల్లో వేలాది మొక్కలు నాటారు. ఒక్కోటి నాటి, కంచె కట్టడానికి రూ.35, నీరు పోయడానికి రూ.25 వెచ్చించారు. ఇలా దాదాపు రూ.15 లక్షల వరకు ఖర్చు చేసినా ఫలితం లేదు.

ఈ ప్రాంతాల్లో..: కంకిపాడు, ఈడుపుగల్లు, గొడవర్రు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణాలు, కంకిపాడు గాంధీపార్కు తదితర ప్రదేశాల్లో సేవా సంఘాల ఆధ్వర్యంలో నాలుగైదు పర్యాయాలు మొక్కలు నాటినా ప్రస్తుతం వెలవెలబోతున్నాయి. మంతెన జడ్పీ ఉన్నత పాఠశాల, పునాదిపాడు-గొల్లగూడెం మధ్య మాత్రం కొన్ని మొక్కలు ఉన్నాయి. కంకిపాడు మార్కెట్ యార్డ్‌లో మేలు జాతికి చెందిన 30 మామిడి మొక్కలు నాటగా ఐదు మాత్రమే బతికాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని కొత్తగా దక్షిణం వైపు నాటిన మొక్కలను సంరక్షిస్తున్నారు. ★ విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారి అంచుల్లో కానూరు నుంచి ఉయ్యూరు వరకు ఐదు పర్యాయాలు వేల సంఖ్యలో మొక్కలు నాటగా ప్రస్తుతం అక్కడక్కడే దర్శనమిస్తున్నాయి.

మొక్క కనపడని కంకిపాడు మార్కెట్ యార్డ్ ఉత్తరం వైపు ఆవరణ

★ పునాదిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విశాలమైన ప్రాంగణంలో జపాన్ 'పర్యావరణ పరిరక్షణ బృందం' ఐదు వందల మొక్కలు నాటారు. ఇవి నెల రోజుల్లోనే ఎండిపోయాయి.

ప్రణాళిక లోపం..: రక్షణ కవచాలు (ట్రీగార్డులు) ఏర్పాటు చేయకపోవడం, వాతావరణం, నేలకు అనుకూలమైన రకాల ఎంపికలో లోపం, సక్రమంగా నీరు పెట్టకపోవడం, పశువుల బారిన పడడం, ఎదురుగా ఉన్న భూ యజమానులు తొలగించడం.

ఇలా చేస్తే ఫలితం..: పండ్ల మొక్కలు నాటడం, విద్యార్థులకు దత్తత, గ్రామ పంచాయతీల శ్రద్ధ, స్వచ్ఛంద సేవా సంఘాల తదుపరి పర్యవేక్షణ, బాధ్యులకు అప్పగింత, ఎత్తుకు అనుగుణంగా ప్రదేశం ఎంపిక.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

లబ్ధిదారులతో ఎమ్మెల్యే బోడే ప్రసాద్

పెనమలూరు, న్యూస్‌టుడే: పెనమలూరు నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన 9 మంది అనారోగ్యబాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.7.63 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే బోడేప్రసాద్ పోరంకిలోని తన కార్యాలయంలో శనివారం అందజేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు తిప్పికొట్టాలి

కంకిపాడు గ్రామీణం: శ్రీవారి లడ్డూపై వైకాపా నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని మాజీ ఎంపీపీ దేవినేని రాజా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం ఈడుపుగల్లు శ్రీనివాసపురం కాలనీలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్ని గ్రామాల్లో శ్రీవారి పవిత్రతను కాపాడేలా పూజలు జరిపించాలని కోరారు.

మండల సర్వసభ్య సమావేశం

గన్నవరం గ్రామీణం: ఉంగుటూరు మండల సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎంపీపీ సరోజిని అధ్యక్షతన పంచాయతీలలో వివిధ సమస్యలపై చర్చించారు. రూ.10.20 లక్షల అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. ఎంపీడీవో సత్యకుమార్, తహసీల్దార్ విమలకుమారి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన రీసర్వే గ్రామ సభ

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని కొండపావులూరులో రీసర్వే గ్రామ సభ శనివారం జరిగింది. తహసీల్దార్ వెంకట శివయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో 409 మంది రైతులు పాల్గొన్నారు. రీసర్వే ప్రక్రియ జాయింట్ ఎల్పీఎమ్ విధానం, ఎనోవేల గురించి అధికారులు వారికి వివరించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన సత్తా చాటాలి

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : సార్వత్రిక ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేటుతో దేశ రాజకీయాల్లో పవన్ కల్యాణ్ చరిత్ర సృష్టించారని, ఇదే స్ఫూర్తితో రానున్న స్థానిక ఎన్నికల్లో జనసేన సత్తా చాటాలని బందరు ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు. పార్టీ సభ్యత్వ నమోదులో అందరూ పాల్గొని, గతంలో కంటే రెట్టింపు చేయాలని కోరారు. మచిలీపట్నం పోర్టు, పోలవరం ప్రాజెక్టు, రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని వెల్లడించారు. పోర్టుకు అనుసంధానంగా ఉన్న జాతీయ రహదారులు, రైల్వే లైన్లు అభివృద్ధి చెంది జిల్లా సారధీ, రాబోయే రోజుల్లో పోర్టుతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయన్నారు. ఈ సందర్భంగా మచిలీపట్నం వెళ్తున్న ఎంపీ వాహనం నడుపుతూ కార్యకర్తల మధ్యకు వచ్చిన ఎంపీ వారితో ఉత్సాహం నింపారు. గన్నవరం నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 200 మంది పార్టీ ఇన్‌ఛార్జి చలమలశెట్టి రమేష్ ఆధ్వర్యంలో జనసేనలో చేరారు. వీరికి బాలశౌరి, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, సామినేని ఉదయభాను కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పెద్ద సంఖ్యలో జన సైనికులు, వీర మహిళలు తరలివచ్చారు. అంతకు ముందు ఆరుగొలనులో వంగవీటి రంగా విగ్రహాన్ని ఆవిష్కరించారు.



మాట్లాడుతున్న ఎంపీ బాలశౌరి, పక్కన రామకృష్ణ, ఉదయభాను, రమేష్

ఆలయాభివృద్ధికి నగదు వితరణ

కేసరపల్లిలోని శ్రీగంగా పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి మూల్పూరు సత్యనారాయణ, విజయలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారులు సాంబశివరావు, యుగంధర్, శ్రీనివాసరావు, గాంధీ, మాధవన్ రూ.1,00,116ను విరాళంగా అందజేశారు. వీటిని దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు అన్నే శ్రీనివాస్, ఆలూరి కోటేశ్వరరావు, అంజిబాబుకు ఇచ్చారు.

- **న్యూస్‌టుడే, గన్నవరం గ్రామీణం**

సమగ్ర సమాజ నిర్మాణమే లక్ష్యం

రామవరప్పాడు, న్యూస్‌టుడే : భిన్న భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలు ఉన్న ప్రతికి హిందువులందరూ భారతమాత బిడ్డలేనని విశ్వ హిందూ పరిషత్(వీహెచ్‌పీ) కేంద్రీయ సహ సంగఠన మహామంత్రి వినాయక్‌రావు దేశ్‌పాండే, వీహెచ్‌పీ జాతీయ ట్రస్టీ పుట్లగుంట వెంకట సతీష్ అన్నారు. సమాజంలో ఐక్యత, సామరస్యత విలువలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో వీహెచ్‌పీ సామాజిక సామరస్యత విభాగం ఆధ్వర్యంలో శనివారం రామవరప్పాడులోని ఎస్ఎల్‌వీ హాల్‌లో జాతీయ స్థాయి సదస్సు ప్రారంభమైంది. అఖిల భారత కార్యకారిణి సభ్యులు రాములు, వీహెచ్‌పీ కేంద్రీయ కార్యదర్శి దేవ్ రావత్, భాగ్యనగర్ క్షేత్ర కార్యదర్శి తనికెళ్ల సత్య రవికుమార్, ఎస్ఎల్‌వీ అధినేత పెనుమత్స శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకం ఆవిష్కరిస్తున్న వినాయక్‌రావు దేశ్‌పాండే, వెంకట సతీష్

చలో కలెక్టరేట్ జయప్రదానికి పిలుపు

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రాణాలను పణంగా పెట్టి పంచాయతీలను శుభ్రపరుస్తున్న పారిశుద్ధ్య కార్మికుల జీతాల పెంపును కోరుతూ ఈనెల 27న నిర్వహించనున్న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆశా వర్కర్స్ సంఘ జిల్లా అధ్యక్షురాలు జి.కుమారి పిలుపునిచ్చారు. శనివారం కంకిపాడు పంచాయతీ కార్యాలయంలో రైతు సంఘ నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన కార్యాచరణ సమావేశంలో స్థానిక పారిశుద్ధ్య కార్మికులతో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతుసంఘ జిల్లా నాయకుడు సీహెచ్.శ్రీహరి, వి.శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతున్న కుమారి

ఈ-సైకిళ్లతో మహిళలకు మేలు

పెనమలూరు, న్యూస్‌టుడే : డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం రాయితీపై అందజేస్తున్న ఈ-సైకిళ్లు బహుళ ప్రయోజనకరమని డీఆర్‌డీఏ పీడీ హరిహరనాథ్ చెప్పారు. పెనమలూరు మండలానికి చెందిన ఆరుగురికి శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సైకిళ్లు పంపిణీ చేశారు. బ్యాంకులు, కార్యాలయాలు, వ్యక్తిగత పనుల నిమిత్తం వీటిని వాడుకోవచ్చన్నారు. రాయితీతో పాటు నెలవారీ చెల్లించే (ఈఎంఐ) అవకాశం ఉందన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ-సైకిళ్లు అందజేస్తున్న డీఆర్‌డీఏ పీడీ హరిహరనాథ్

గుండెపోటుతో కండక్టర్ మృతి

ఉయ్యూరు, న్యూస్‌టుడే: విజయవాడ-వేమండ రూట్‌లో తిరిగే ఉయ్యూరు ఆర్టీసీ డిపో బస్సు కండక్టర్ శుక్రవారం తెల్లవారుజామున బస్సులో గుండెపోటుతో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. విజయవాడ నుంచి వేమండకు రాత్రి వెళ్లిన బస్సు అక్కడే ఉండి తెల్లవారుజామున తిరిగి విజయవాడకు బయలుదేరుతుంది. బస్సు డ్రైవరు, కండక్టర్ ఆ గ్రామంలోని ఓ గదిలో నిద్రిస్తారు. కాగా గురువారం రాత్రి ఆ గదిలో కండక్టర్ బి.వి.రామారావు, డ్రైవర్ జి.రత్నశేఖరరావు నిద్రించారు. తెల్లవారుజామున బస్సు బయలుదేరే సమయానికి డ్రైవరు లేచి చూడగా కండక్టర్ గదిలో లేకపోవడంతో బస్సులోకి వెళ్లి చూడగా మరణించి ఉన్నాడు. వెంటనే సమాచారాన్ని రత్నశేఖరరావు డిపో అధికారులకు, కుటుంబ సభ్యులకు అందించారు. రామారావుది ఇబ్రహీంపట్నం సమీపంలోని కీలేశ్వరపురం కాగా 5 నెలల కిందటే ఉయ్యూరు డిపోనకు బదిలీపై వచ్చారని తోటి ఉద్యోగులు తెలిపారు. కేసును ఉంగుటూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బహిరంగ ప్రకటన

... జిల్లా, విజయవాడ రూరల్ మండలం, నున్న రెవిన్యూ గ్రామ పరిధిలోని సర్వే నెం.628/2లో గల ఎ. 0.50 సెంట్లు క్రింది షెడ్యూలు దాఖలా భూమికి నా క్లయింటు సహా భాగస్తురాలు అయివున్నారు. అట్టి భూమిపై ఎటువంటి క్రయ విక్రయ లావాదేవీలు చెల్లనేరవని తెలియ చేయుచూ సదరు షెడ్యూలు దాఖలా భూమికి సంబంధించి పార్టీషన్ దావాను శ్రీ మూడవ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు యందు ఓ.ఎస్.నెం. 2078 ఆఫ్ 2024 దాఖలు చేసియున్నారు. సదరు దావా ఇంకా విచారణలో ఉన్నది.
పై దావా విచారణలో యుండగానే దావాలో గల క్రింది షెడ్యూలు దాఖలా భూమిని అమ్ముటకు ప్రయత్నం చేయుచున్నట్లు తెలిసినది. పై దావా పూర్తి అయ్యే వరకు క్రింది షెడ్యూలు భూమిని ఏ విధమైన అన్యాక్రాంతం చేయుటకు వీలుకాదు. అయిననూ ఎవరైనా క్రింది షెడ్యూలు దాఖలా భూమి విషయంలో ఎటువంటి క్రయ విక్రయ లావాదేవీలు, అగ్రిమెంట్లు చెల్లవు. అంతేకాక అట్టి వారు నా క్లయింటు తీసుకోబోవు చట్టపరమైన చర్యలకు బాధ్యులగుదురని తెలియజేయుచున్నాను.
షెడ్యూలు: NTR జిల్లా, విజయవాడ రూరల్ మండలం, నున్న రెవిన్యూ గ్రామ పరిధిలోని సర్వే నెం. 628/2 లో గల ఎ. 0.50 సెంట్లుకు **హద్దులు: తూర్పు:** గుంటక సుబ్బారెడ్డి గారి భూమి (R.S.No.628/3), **పడమర:** పంట కాలువ, **ఉత్తరం:** పంట కాలువ, **దక్షిణం:** చాగంటి బశివిరెడ్డి గారి భూమి, కావున గమనించగలరు.
మత్తి శ్యామ్, రామకృష్ణ పాడిపిరెడ్డి, న్యాయవాదులు
విజయవాడ, సెల్: 81432 78899.
తేది: 21-02-2026

SALE
IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VUYYURU
E.P. No. 16/2025 IN O.S. No. 55/2020
Between:
Kruthiventi Sambasiva Rao. S/o. Ranga Rao, Hindu, aged about 56 Yrs, Properties, R/o. D.No. 12-206, Vuyyuru Town, Vuyyuru Mandal, Krishna District. ... DHR
And
Mudda Nageswara Sarma, S/o, Raghava Sarma, Hindu, aged about 69 years, Properties, R/o. Door No. 7-526, Back side of C.D.C. Office, A.G.K.Nagar, Thotlavalluru Road, Vuyyuru village and Mandal, Krishna District ...J.D.R
ఈ నెంబరులో డిక్రీ బాకీ వగైరాల ఖర్చులకు గాను J.D.R. తాలూకు యీ దిగువ షెడ్యూలు, ఆస్తి జప్తు కాబడి, వేలము నిమిత్తం ది. 09-03-2026వ తేదీకి వాయిదా వున్నది. కనుక వాయిదా రోజు ఉదయం గం. 10-30 లగాయతు పై కోర్టు వారి యెదుట వేలం జరుగును. కనుక పాటదారులు పాటలో పాల్గొనవచ్చును.
SCHEDULE: Document No.689/2012 An extent of 186.36 Sq. Yards or 155.52 Sq. Mts of house site and ground, First, Second floors RCC building therein bearing D.No. 7-526, Assessment No. 1144004978 in R.S. No. 983 situated at Vuyyuru, Vuyyuru Mandal, Krishna District within the limits of Vuyyuru Nagara Panchayat area and within the Sub Registry of Vuyyuru, Krishna District is being **bounded by: East :** Property Wall of Battu Bhaskara Rao, **South:** Property Wall of Gadde Hemalatha, **West:** Property of Tripuraneni Balaji, **North:** Road. Within the above said boundaries an extent of 186.36 Sq. Yds. of house site and ground, First, Second floors RCC building therein bearing D. No. 7-526, of Vuyyuru.
D.H.R. Value is - Rs. 14,00,000/-, Amin's value - Rs. 95,00,000/-
SRO Market value - Rs. 24,42,200/-, House Tax per year - Rs. 3,000/-
N.B.:- వుయ్యూరు సబ్ రి॥ ఆఫీసులో ది. 01-01-2000 నుండి 09-10-2025వ తేదీ వరకు ఇ.సి. తీసుకోవడమైనది. ఇ.సి. దాఖలా 3వ ఎంట్రీ ప్రకారము ది. 10-02-2012వ తేదీన శివకవి విజయలక్ష్మి గారి వద్ద జె.డి.ఆర్. కొనుగోలు చేసి క్రయ దస్తావేజు పొందుట ద్వారా జె.డి.ఆర్.కు హక్కు సంక్రమించినందున Free of Encumbranceగా వేలము కావలెను.
వేలము తేది: 09-03-2026.
P. SRI RAMPRASAD, J. NAGA DURGA, Advocates
6-444/2, Sri Lanka Colony, Vuyyuru-521 165, Cell: 81212 61822
వుయ్యూరు, ది. 22-02-2026

స్వచ్ఛ గన్నవరమే లక్ష్యం

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే : స్వచ్ఛ గన్నవరమే లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నట్లు విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. మండలంలోని బుద్ధవరంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలకు శుభ్రతపై అవగాహన కల్పించడాన్ని అధికారులు నిరంతర ప్రక్రియగా తీసుకోవాలని సూచించారు. ఏఎంసీ ఛైర్మన్ గూడవల్లి నరసింహరావు, సర్పంచి బడుగు బాలమ్మ, తెదేపా మండల అధ్యక్షుడు గూడపాటి తులసీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

శుభ్రతను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

చిన ఓగిరాల(ఉయ్యూరు(గ్రామీణం), న్యూస్‌టుడే : ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే తమ వీధులను స్వచ్ఛంగా ఉంచాలని ఎంపీడీవో జీవీస్వీ శేషగిరిరావు అన్నారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా చిన ఓగిరాలలో పారిశుద్ధ్య సిబ్బంది వీధులను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఎంపీడీవో పాల్గొన్నారు. గృహాల్లో వినియోగించిన ప్లాస్టిక్ వ్యర్థాలను మహిళలు స్వచ్ఛ రథంలో వేయగా వారికి నిత్యావసర సరకులు అందజేశారు.

అవగాహన కార్యక్రమంలో ఎంపీడీవో శేషగిరిరావు, సిబ్బంది

పోలీసు విధులపై అవగాహన

హనుమాన్‌జంక్షన్: వీరవల్లి పోలీస్ స్టేషన్‌లో శనివారం ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో స్థానిక గీతాంజలి పాఠశాలకు చెందిన విద్యార్థులకు పోలీసు విధులు, ఆయుధాల గురించి అవగాహన కల్పించారు. ఎఫ్ఐఆర్ నమోదు, శాంతి, భద్రతల పరిరక్షణలో తీసుకునే చర్యలు, అత్యవసర సమయాల్లో పోలీసులకు ఎలా ఫిర్యాదు చేయాలి తదితర అంశాలను ఎస్సై సురేష్ వివరించారు.

SRI MALLIKARJUNA COLLEGE OF NURSING
GANNAVARAM - 521 101, KRISHNA Dt.-A.P
Affiliated with Dr. NTR University of Health Sciences
➢ Qualified & Experienced Faculty
➢ Lab Facilities
➢ Men & Women Separate Hostel Facility
➢ Scholarship for Eligible Students
ADMISSION OPEN | B.Sc.,NURSING 4-Years
For More Details: ✆ 90521 91190

రోడ్డు భద్రత.. ప్రతి ఒక్కరి బాధ్యత

రామవరప్పాడు, న్యూస్‌టుడే : రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పటమట సీఐ పవన్ కిషోర్ అన్నారు. హెల్మెట్‌పై అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం పోలీసులు, స్థానిక ప్రజలు, విద్యార్థులతో కలిసి నిడమానూరు నుంచి గూడవల్లి వరకు హెల్మెట్లు ధరించి మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించి ర్యాలీలో పాల్గొన్న సీఐ పవన్ కిషోర్, ఎస్సైలు, సిబ్బంది

గన్నవరం సబ్ జైలు సందర్శన

సమావేశమైన అధికారుల బృందం

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే : గన్నవరం సబ్ జైలును వివిధ శాఖల ఉన్నతాధికారుల బృందం శనివారం సందర్శించారు. ఖైదీలకు అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. న్యాయ సేవలు, ఆరోగ్య పరిస్థితులను ఆరా తీశారు. గుడివాడ ఆర్డీవో బాలసుబ్రహ్మణ్యం, మండల న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు జడ్జి అరుణశ్రీ, జడ్జి గాయత్రీ, ఎంఈవో కొండా రవికుమార్, కమల, పద్మావతి, పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీనివాస్, అడ్వకేట్ ఆర్.ప్రకాశరావు పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి
వైద్య వృత్తిలో విశిష్ట సేవలందించి అందరి మన్ననలు పొందిన మహనీయుడు, అజాత శత్రువుగా పేద ప్రజలకు వైద్య సేవలు అందించిన మా ఆత్మీయ శ్రేయోభిలాషులు
డా॥ తెన్నేటి సత్యనారాయణ గారి
మరణానికి చింతిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ..

డా॥ తెన్నేటి సత్యనారాయణ గారు
పోరంకి
బోడే ప్రసాద్
శాసనసభ్యులు, పెనమలూరు నియోజకవర్గం
అనుమోలు ప్రభాకరరావు
తాడిగడప మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పోరంకి

చిన్నారుల్లో మనోధైర్యం నింపాలి

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : చిన్నారులపై లైంగిక దాడులు నివారించడానికి వారిలో మనోధైర్యం నింపాలని వీరవల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు కిరణ్మయి సూచించారు. పీహెచ్‌సీ ఆవరణలో స్త్రీ, శిశు సంక్షేమ అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా పోలీసులు, ఏఎన్ఎంలకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు.

అవగాహన కల్పిస్తున్న వైద్యురాలు కిరణ్మయి తదితరులు

ఉత్సాహంగా స్పెల్‌బీ పోటీలు

కానూరు, న్యూస్‌టుడే : స్థానిక అశోక్‌నగర్ నారాయణ స్కూల్‌లో శనివారం ప్రీప్రైమరీవిద్యార్థులకు జిల్లా స్థాయి స్పెల్‌బీ పోటీలు ఉత్సాహంగా సాగాయి. కృష్ణాజిల్లాలోని 19 నారాయణ పాఠశాలల విద్యార్థులు పోటాపోటీగా తలపడ్డారు. స్కూల్ ఏజీఎం మురళీకిషోర్, ఆర్అండ్‌డీ మేడం మేరియా ప్యాట్రిక్‌లు విజేతలకు బహుమతులు అందించారు.

లయన్స్ సేవలు విస్తృతం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే : లయన్స్ క్లబ్ ద్వారా సామాజిక సేవలు విస్తృతం చేస్తున్నామని క్లబ్ గవర్నర్ వీపీఎస్ ఆంజనేయులు తెలిపారు. బాపులపాడు మండలంలో శనివారం పర్యటించిన ఆయన పెరికీడు ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కలు నాటారు. అనంతరం హనుమాన్‌జంక్షన్ శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో అవిర్నేని తారకబ్రహ్మం- దోనవల్లి పుష్పావతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నదానంలో పాల్గొన్నారు. లయన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న గవర్నర్ దంపతులు

ఇంటర్ హాల్ టికెట్లు పొందొచ్చు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : మార్చి 2 నుంచి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి అభ్యర్థులు హాల్‌టికెట్లను సంబంధిత స్టడీ సెంటర్ల నుంచి పొందవచ్చని జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ ఓ ప్రకటనలో తెలిపారు. లేని పక్షంలో వాట్సాప్ మన మిత్రలో డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు.

23 నుంచి బ్రహ్మోత్సవాలు

పెనమలూరు: పెదపులిపాక శ్రీ విజయరాజరాజేశ్వరీదేవి ఆలయంలో ఈనెల 23 నుంచి 25 తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ట్రస్టు ప్రతినిధులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

అశ్రునివాళి
మా అందరికీ ప్రేమ, ఆప్యాయతలను పంచి, మా అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన మా ఇంటి దైవం అకాల మరణానికి చింతిస్తూ...
కీ॥శే॥ డా॥ తెన్నేటి సత్యనారాయణ గారు
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ... అశ్రునయనాలతో...

కీ॥శే॥ డా॥ తెన్నేటి సత్యనారాయణ గారు
జననం : 01-02-1940 మరణం : 11-02-2026
భార్య కీ॥శే॥ శ్రీమతి తెన్నేటి వీరరాఘవమ్మ గారు
కుమారుడు-కోడలు
తెన్నేటి గోపాలకృష్ణ - మాధవి
మనుమడు: రోహిత్
కుమార్తెలు - అల్లుళ్ళు
మరకంటి లక్ష్మీకల్పవల్లి - నాగేశ్వరరావు
నడకుదురు నాగమల్లేశ్వరి - లక్ష్మీనారాయణరావు
బత్తుల పద్మావతి - వెంకటేశ్వరరావు
మనుమలు : నడకుదురు నవీన్ (లేటు), బత్తుల కార్తీక్
మనుమరాండ్రు : మద్దూరు కల్పన, పావులూరి కౌముది, యలవర్తి నీలిమ, యర్ర దివ్య
పెద్దకర్మ: ది. 22-02-2026 ఆదివారం పోరంకిలోని మా స్వగృహము నందు జరుగును.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

గుడివాడ
• గుడివాడ • పామర్రు • అవనిగడ్డ

అమ్మవారి ఆదాయం రూ.4,55,862

కానుకలు లెక్కిస్తున్న గ్రామస్థులు, కమిటీ సభ్యులు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: గ్రామ దేవత లంకమ్మ అమ్మవారి దేవాలయ హుండీల్లో కానుకలను శనివారం లెక్కించారు. రూ.4,55,862 ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ అన్నపరెడ్డి వెంకటస్వామి తెలిపారు. దేవాదాయశాఖ తనిఖీ అధికారి కోటేశ్వరరావు, ఈవో వాసు, కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో నాణ్యమైన దిగుబడులు

పాతఎడ్లంక(అవనిగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: మామిడి సాగులో యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని ఉద్యాన శాఖ అవనిగడ్డ సబ్ డివిజన్ అధికారి ఎస్.రమేష్ చెప్పారు. శనివారం స్థానిక మామిడి తోటలో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో రైతులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. రమేష్ మాట్లాడుతూ ప్రస్తుతం పంట పూత, పిందె దశలో ఉందన్నారు. మంటసాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు మంజువాణి, ఉద్యాన సహాయకురాలు శ్రీజ, సర్పంచి పామర్తి, రైతులు పలువురు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వరుని సేవలో మంత్రి రవీంద్ర

స్వామి చిత్రపటం అందిస్తున్న ఆలయ ఈవో

మోపిదేవి, న్యూస్‌టుడే: మంత్రి కొల్లు రవీంద్ర శనివారం మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించారు. ఆయనకు ఆలయ వేద పండితులు, ప్రధాన అర్చకులు, ఈవో స్వాగతం పలికారు. పూజల అనంతరం మంత్రికి ఈవో దాసరి శ్రీరామవరప్రసాదరావు స్వామి చిత్రపటం అందజేసి సత్కరించారు.

అభివృద్ధికి దిక్సూచి మొవ్వ

మొవ్వ(కూచిపూడి), న్యూస్‌టుడే: పామర్రు నియోజకవర్గంలో మొవ్వ అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తుందని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా పేర్కొన్నారు. రూ.63 లక్షలతో నిర్మించిన వ్యాపార గదుల సముదాయాన్ని శనివారం ఎమ్మెల్యేతో కలిసి సర్పంచి తూము పూర్ణచంద్రరావు మొవ్వలో ప్రారంభించారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామలింగేశ్వరరావు, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు వేమూరి పరిశుద్ధ రాజు, ఉపసర్పంచి మండవ రామమోహనరావు, తహసీల్దార్ మస్తాన్, పంచాయతీ కార్యదర్శి నరసింహారావు, తెదేపా నాయకులు పూర్ణచంద్రరావు, బుజ్జికోటేశ్వరరావు, బాబూరావు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, మస్తాన్‌రావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సముదాయాన్ని ప్రారంభిస్తున్న పూర్ణచంద్రరావు, పక్కన ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా, నాయకులు

పెదపారుపూడి, న్యూస్‌టుడే: గ్రామాలు అభివృద్ధి చెందితే రాష్ట్రం పురోగతి సాధిస్తుందని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మండలంలోని యలమర్రు గ్రామంలో ఉన్న శ్రీరామాలయం ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. అభివృద్ధే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. స్థానిక తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బైక్ దొంగలున్నారు జాగ్రత్త!

నిలిపి ఉన్న ద్విచక్ర వాహనాలే లక్ష్యంగా చోరీలు

గుడివాడ, న్యూస్‌టుడే

గుడివాడ డివిజన్ పరిధిలో పోలీసు శాఖ నిఘా ఏర్పాటు చేసినా ద్విచక్ర వాహనాల చోరీలు ఆగడం లేదు. ఇంటి ముందు, రైతు బజారు, బస్టాండ్ తదితర ప్రాంతాల్లో బైక్‌లను పార్కు చేస్తే మాయమవుతున్నాయి. ముఖ్యంగా రద్దీగల ప్రదేశాల్లో నిలిపి ఉన్న బైక్‌లే లక్ష్యంగా గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనాలకు పాల్పడుతున్నారు. ద్విచక్ర వాహనాలకు హ్యాండిల్ లాక్ వేసినా దానిని విరగ్గొట్టి అనంతరం ఏదోలా స్టార్ట్ చేసి మాయం చేస్తున్నారు. ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని యూట్యూబ్ ద్వారా దొంగలు నేర్చుకుని మరీ బైక్‌లను చోరీ చేస్తున్నట్లు గత డిసెంబరులో రూరల్ పోలీసుల విచారణలో కనుగొన్నారు. గుడివాడ డివిజన్‌లో 10 పోలీస్ స్టేషన్ల పరిధిలో 2025 ఫిబ్రవరి నుంచి ఇప్పటి వరకు 81 బైక్‌లు చోరీకి గురైనట్లు బాధితుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి.

❖ ఈ చోరీలపై వచ్చిన ఫిర్యాదులపై పోలీసులు తమ బృందాలతో గాలింపు చర్యలు చేపట్టి కొంతమంది నిందితులను పట్టుకున్నారు. ఇంతవరకు 66 బైక్‌లను రికవరీ చేసి బాధితులకు అప్పగించారు. నిందితుల్లో కొంతమంది గుడివాడ పట్టణంలో ఉన్న గంజాయి మాఫియాతో చేతులు కలిపి పట్టణ పరిసర ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలు దొంగిలించినట్లు దర్యాప్తులో తేలింది. ఆ బైక్‌లను తీసుకువెళ్లి నర్సీపట్నం ఏజెన్సీలో గంజాయి వారికి ఇచ్చి దాని మొత్తం విలువకు గంజాయి తెచ్చుకుని అమ్ముకుంటున్నారని గుర్తించారు. ఇలాంటి తప్పు. మిగిలిన ద్విచక్ర వాహనాలను పోలీసులు వెంటనే కనుగొని బాధితులకు అప్పగిస్తున్నారు. గుడివాడ 2వ టౌన్, నందివాడ, పెదపారుపూడి పోలీసులు తమ పరిధిలో నమోదైన బైక్ చోరీ కేసులను రికవరీ చేశారు.

నిందితులతో పోలీసులు (పాత చిత్రం)

❖ 81 మాయం... 66 రికవరీ: గుడివాడ వన్ టౌన్ స్టేషన్‌లో బైక్ చోరీ కేసులు 21 నమోదు కాగా.. 17 రికవరీ అయ్యాయి. గుడివాడ 2వ టౌన్‌లో 17కు 17 రికవరీ అయ్యాయి. గుడివాడ రూరల్ పరిధిలో 10కి 8, నందివాడలో 2కు 2, గుడ్లవల్లేరులో 8కి 6, పామర్రులో 17 బైక్‌లకు 12, పెదపారుపూడిలో 2కు 2, కూచిపూడిలో 2కు 1, పమిడిముక్కలలో ద్విచక్ర వాహనాలు రెండు చోరీ కాగా.. ఒకటి రికవరీ చేశారు.

నేడు ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

చల్లపల్లి, న్యూస్‌టుడే: బసవ తారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి వారిచే ఎస్ఆర్ ట్రస్ట్ సహకారంతో చల్లపల్లిలో ఆదివారం ఉదయం 9 నుంచి ఉచిత క్యాన్సర్ పరీక్షా వైద్య శిబిరం జరుగుతుందని ఏపీసీసీ ఛైర్మన్ మల్లు పెద్ది దుర్గామహేష్ తెలిపారు. వెలివెం సీతారామాంజనేయులు నివాసం వద్ద వైద్యశిబిరం జరుగుతుందని తెలిపారు. 35 ఏళ్లు దాటినవారు, అనుమానిత లక్షణాలు ఉన్నవారు ముందస్తు పరీక్షలు చేయించుకోవచ్చని చెప్పారు.

చాగంటికి సన్మానం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక విశ్వాలయం అనువంశిక ధర్మకర్త పోతరాజు భాస్కరరావు ఆహ్వానం మేరకు ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు శనివారం స్థానిక విశ్వాలయాన్ని సందర్శించారు. చాగంటిని ఆలయ కమిటీ ఛైర్మన్ పోతరాజు భాస్కరరావు, మంటసాల రామమోహనరావు సత్కరించారు. ఆయన వెంట ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పాల్గొన్నారు.

అవనిగడ్డ: మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, చిత్రంలో సభలు, రచయితలు; కూచిపూడి: తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాట్యాచార్యులు; పామర్రు: సన్మానం అందుకున్న ఉపాధ్యాయులతో మురళీకృష్ణ

దివిసీమ మహోన్నత వారసత్వం నిలిపేలా ఎదగాలి

అవనిగడ్డ, న్యూస్‌టుడే: దివిసీమ మహోన్నత వారసత్వం నిలిపేలా ఎదగాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చెప్పారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. భాష మరుగున పడితే భవితరాలు అక్షరాలు నేర్చిన జాతిగా మారితే వేయేళ్ల సాహిత్యం కూడా మరుగున పడుతుందన్నారు. విద్యార్థులతో ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేయించారు.

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంలో తెలుగు భాషా ప్రాచీనతపై డాక్టర్ బిలుజూరి శ్రీనివాసరావు ప్రసంగించారు. దివిసీమ దివిటీలు అనే చేతిరాత పత్రిక ప్రదర్శించారు.

కూచిపూడి, న్యూస్‌టుడే: కూచిపూడిలోని పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, సిద్ధేంద్రయోగి కూచిపూడి నాట్యకళాపీఠంలో ప్రిన్సిపల్ డా.ఎం.శ్రీనివాసరరావు ఆధ్వర్యంలో తొలుత తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పామర్రు, న్యూస్‌టుడే: స్థానిక డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖాధిపతి కేతిరెడ్డి శేషకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్, అధ్యాపకులు డి.రవి, శ్రీనివాసరెడ్డి, సునీత విద్యార్థులు పాల్గొన్నారు. ❖ మంటసాల ఎన్టీఆర్ కళాపీఠం ఆధ్వర్యంలో... అధ్యక్షుడు మురళీకృష్ణ, ప్రిన్సిపల్ పూర్ణచంద్రారెడ్డి నేతృత్వంలో ఏఎన్ఎం పాఠశాలలో మనం నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

మోపిదేవి, న్యూస్‌టుడే: మోపిదేవిలో విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభాపాటవ పోటీల్లో విజేతలకు శనివారం ఇన్‌ఛార్జి ఎంపీపీ నడకుదిటి జనని కుమారి, ఎంపీడీవో స్వర్ణభారతి, ఎంఈవోలు గోపాల్, ఏవీ రమణ తదితరులు బహుమతులను పంపిణీ చేశారు.

గుడివాడ(సత్యనారాయణపురం): మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవాన్ని పట్టణంలోని ఎస్‌పీఎస్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించారు.

సహకార ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి డిమాండ్

మాట్లాడుతున్న ప్రసాద్‌బాబు

చల్లపల్లి, న్యూస్‌టుడే: సహకార ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి, రైతు సంఘం రాష్ట్ర నాయకుడు అడ్డాడ ప్రసాద్‌బాబు, సురేంద్రనాథ్‌బెనర్జీ డిమాండ్ చేశారు. శనివారం చల్లపల్లిలోని చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల వలే పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని, చట్టబద్ధత గ్రాట్యుటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సహకార ఉద్యోగులకు సీపీఐ, ఏపీ రైతు సంఘం మద్దతుగా ఉంటాయని తెలిపారు. సీపీఐ నాయకులు ఎన్.శ్రీనివాసరావు, రైతు సంఘ నాయకులు అల్లూరి బాబూరావు, లెనిన్, దాసరి వంటి పాల్గొన్నారు.

మూడు నెలలుగా గొంతు తడవడం లేదు

రోడ్డెక్కిన అంబేడ్కర్‌నగర్ కాలనీ వాసులు

మోపిదేవి, న్యూస్‌టుడే

ఖాళీ బిందెలు, బకెట్లు చూపుతున్న స్థానికులు

జల్‌జీవన్ పథకం మొరాయించడంతో మోపిదేవి పంచాయతీ పరిధిలోని అంబేడ్కర్ కాలనీకి మూడు నెలలుగా చుక్కనీరు కూడా రావడం లేదు. ఇక్కడ దాదాపు 1600 జనాభా నివసిస్తున్నారు. కాలనీకి సమీపంలో ఉన్న గంజివానిపాలెం రక్షిత మంచినీటి పథకం నుంచి తాగునీటిని సరఫరా చేస్తున్నారు. పైపులు దెబ్బతినడంతో తాగునీరు రావడం లేదు. కాలనీ వాసులు ఫిర్యాదు చేస్తున్నా పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదని వారు పోతున్నారు. దీంతో కాలనీ వాసులు శనివారం ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు.

◆ రూ.30 నుంచి రూ.50 ఖర్చు◆ బత్తుల వెంకటసుబ్బారావు, కూతాడి నాగమల్లేశ్వరరావు ◆మా కాలనీని అధికారులు చిన్నచూపు చూస్తున్నారు. మూడు నెలలుగా తాగునీరు అందడం లేదని మొరపెట్టుకుంటున్నా ఎవరూ స్పందించడం లేదు. కనీసం లోపం ఎక్కడ ఉందో కూడా గుర్తించలేదు. రోజూ ఒక్కో కుటుంబం రూ.30 నుంచి రూ.50 వెచ్చించి క్యాన్లు కొంటున్నాం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని తాగునీటి సమస్య పరిష్కరించాలి.

ప్రతిభావంతులకు సత్కారం

చల్లపల్లి, న్యూస్‌టుడే: ఒలింపియాడ్‌లో ప్రతిభ చూపిన చల్లపల్లి రాజా హైస్కూల్‌కు చెందిన 30 మంది విద్యార్థులకు శనివారం పతకాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. 2023-24లో పదో తరగతిలో స్కూల్ ఫస్ట్ వచ్చిన గంజాల జ్యోత్స్నకు, 2024-25లో స్కూల్ ఫస్ట్ వచ్చిన డి.రమ్య, ఎ.వీరరాజేశ్వరిలకు హిందీ టీచర్ మాతంగి ప్రమీల రూ.3500 చొప్పున నగదు బహుమతులు అందించారు. 1972-74 కళాశాల పూర్వ విద్యార్థులు పాఠశాలకు మరమ్మతులు నిర్వహించినందున యార్లగడ్డ హనుమంతరావు, మల్లంపాటి ప్రేమానంద్ మోహన్‌లను సన్మానించారు. అందుడైన పూర్వ విద్యార్థి నందం నాగరాజు (గ్రూప్-2 విజేత)ను నిలవడం అభినందనీయమని పలువురు అతడిని అభినందించారు. మరో పూర్వవిద్యార్థి కొడాలి రత్నకు మాజీ రూ.5వేలు నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. ఎన్నారై మండవ శేషగిరి, హెచ్ఎం సుధర్మప్రసాద్, చల్లపల్లి క్లస్టర్ కార్యదర్శి తైతైపల్లి దాస్, మట్ట రాజు, తుమ్మల రేణు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఒలింపియాడ్ విజేతలతో ఎన్నారై శేషగిరి, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

కాలువ ఇలా.. మురుగు పారేదెలా?

మండలంలో ప్రధాన మురుగు కాలువలు పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలతో నిండిపోయి మురుగు పారుదలకు అవరోధంగా మారింది.

వక్కపట్లవారిపాలెం వంతెన నుంచి రేమాల వారిపాలెం వంతెన వరకు గుర్రపు డెక్క దట్టంగా అల్లుకుంది. దీనికితోడు సమీపంలో ఉంటున్న నివాస గృహాలవారు తమ అవసరాల కోసం డ్రైనేజీని ఆక్రమించుకోవడంతో వర్షాల సమయంలో నీరు ముందుకు కదలక రోడ్లన్నీ జలమయంగా మారుతున్నాయి. పొలాల్లో వర్షపునీరు బయటకు పోవడం లేదు. అధికారులు చొరవచూపి సమస్య పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నాగాయలంక

హోమాలు చేస్తున్న భక్తులు

ఘనంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక మూడో వార్డులో వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు శనివారం వైభవంగా నిర్వహించారు. పలువురు దంపతులు పాల్గొని పూజలు చేశారు. సాయంత్రం అమ్మవారి విగ్రహాన్ని ఊరేగించారు. ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఘంటసాల, న్యూస్‌టుడే: రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి విగ్రహ పునః ప్రతిష్ఠా కార్యక్రమాన్ని రుత్వికులు దివి శేషాచార్యులు బృందం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఘంటసాలకు చెందిన ప్రవాస భారతీయులు ప్రొఫెసర్ మూల్పూరి వెంకట్రావు-సావిత్రి దంపతులు రూ.10 లక్షలతో నూతనంగా రాజగోపురాన్ని పునర్ నిర్మించారు. నల్లరాతి శ్రీకృష్ణ విగ్రహాన్ని వితరణగా అందజేశారు. ఆలయ ధర్మకర్తలు తుమ్మల వరప్రసాద్, వేమూరి దుర్గాప్రసాద్(శివయ్య) పూజా కార్యక్రమాలను పర్యవేక్షించారు. వేలాది మందికి అన్న సమారాధన నిర్వహించారు.

గ్రామోత్సవం ప్రశాంతంగా నిర్వహించాలి

పెదప్రోలు(మోపిదేవి), న్యూస్‌టుడే: పెదప్రోలు శక్తిపీఠం అద్దంకి నాంచారమ్మ గ్రామోత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించాలని మండలి వెంకట్రామ్ గ్రామస్థులను కోరారు. వార్షిక సంబరాన్ని పురస్కరించుకుని మార్చి 4 నుంచి అమ్మవారు ఇంటింటికి తిరిగి పూజలందుకుంటారని ఆలయ అభివృద్ధి, ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఆకుల వెంకట్రామయ్య, కుర్రా గురుప్రసాద్, కార్యదర్శి కూరపాటి కోటేశ్వరరావులు తెలిపారు.

వైభవంగా పోతురాజుస్వామి జాతర

నాగాయలంక, న్యూస్‌టుడే: స్థానిక శ్రీపోతురాజుస్వామి ఆలయంలో శనివారం జాతర మహోత్సవం వైభవంగా ప్రారంభమయ్యింది. రెండు రోజుల వేడుకల్లో భాగంగా మొదటి రోజు స్వామి వారి ఘటాలను డప్పు వాయిద్యాల మధ్య కృష్ణా నదిలో శుద్ధిపర్చి అనంతరం పురవీధుల్లో ఊరేగించారు. భక్త బృందం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కృష్ణా నది ఒడ్డున పూజలు చేస్తున్న భక్తులు

40 మందికి కంటి పరీక్షలు

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి లయన్స్ క్లబ్ వి.ఆర్.కె.నగర్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సర్వీస్ కేంద్రంలో శనివారం ఉచిత నేత్ర వైద్యశిబిరం జరిగింది. డాక్టర్ వెంకట్రావ్ 40 మందిని పరీక్షించి 10 మందికి ఐఎల్ ఆపరేషన్‌లు అవసరమని గుర్తించారు. లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ముమ్మనేని నాని, వరదా హరిగోపాల్, మోపిదేవి వెంకటేశ్వరరావు, సాంబశివరావు, రాయపాటి రాధాకృష్ణ పాల్గొన్నారు.

చల్లపల్లి: నేత్ర పరీక్షలు చేస్తున్న వైద్యుడు

కపిలేశ్వరపురం(పమిడిముక్కల): కపిలేశ్వరపురం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. పెద్దేశ్వర్ హెల్త్‌సెంటరు విజయవాడ వారి సహకారంతో వైద్యనిపుణులు పళ్లెం ఆకాష్, కారుణ్య చక్రవర్తి వివిధ రకాల పరీక్షలు నిర్వహించి రోగులకు మందులు పంపిణీ చేశారు. లయన్స్ అధ్యక్షుడు సాయిదత్, కార్యదర్శి వెంకటగంగాధరరావు, కోశాధికారి కృష్ణా బ్రహ్మానందరావు పాల్గొన్నారు.

బర్డ్ ఫ్లూపై అప్రమత్తత అవసరం

పామర్రు(గ్రామీణం), న్యూస్‌టుడే: బర్డ్ ఫ్లూపై రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ డి.సృజన్‌కుమార్ సూచించారు. మండలంలోని కొమరవోలు, కొండిపర్రు గ్రామాల్లో ఆయన సిబ్బందితో కలిసి శనివారం పర్యటించారు. కోళ్ల ఫారాలు, గొర్రెలు, మేకల శాలలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బర్డ్‌ఫ్లూ లక్షణాలు కనిపిస్తే సమీపంలో ఉన్న పశువైద్యశాలకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

రైలులో మర్చిపోయిన బ్యాగు అందజేత

గుడివాడ, న్యూస్‌టుడే: రైలులో ఓ ప్రయాణికురాలు మర్చిపోయిన బ్యాగ్‌ను గుడివాడలోని ప్రభుత్వ రైల్వే పోలీసులు కనుగొని ఆమెకు శనివారం అందజేశారు. వారి కథనం మేరకు.. విశాఖపట్నంకు చెందిన చంద్రపాటి వరలక్ష్మి తన మేనల్లుడి వివాహం నిమిత్తం మచిలీపట్నం వెళ్లడానికి ఈ నెల 20న విశాఖపట్నంలో రైలు ఎక్కారు. ఏ1 కోచ్‌లో 45, 46, 47, 48 బెర్తుల్లో బంధువులతో ప్రయాణిస్తున్న ఆమె తన చేతి బ్యాగును రైలులో మర్చిపోయారు. దీంతో భీమవరంలో ఆమె రైలు దిగి గుడివాడ రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వగా.. వారు బీటు పోలీసులకు సమాచారం ఇచ్చి బ్యాగ్‌ను గుర్తించి ఆమెకు అందజేశారు. ఆ బ్యాగ్‌లో 110 గ్రాముల బంగారు ఆభరణాలు(రూ.14 లక్షల విలువైనవి) రూ.5 వేల నగదు, ఓ సెల్ ఫోన్ ఉన్నాయి. దీంతో రైల్వే పోలీసు సిబ్బంది షణ్ముఖ, ఖదీర్‌లను అభినందించారు.

రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

ఘంటసాల, న్యూస్‌టుడే: మల్లాయిచిట్టూరు-పూషడం రోడ్డు నిర్మాణానికి శనివారం మల్లాయిచిట్టూరు సర్పంచి ఆవుల రేవతి, నీటిసంఘం అధ్యక్షుడు ఆవుల ధర్మవెంకట నరసయ్య దంపతులు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చొరవతో రోడ్డు నిర్మాణానికి రూ.కోటి నిధులు మంజూరయ్యాయని తెలిపారు.

శ్రమదానంతో గ్రామాలు పరిశుభ్రం

మొవ్వ(కూచిపూడి), న్యూస్‌టుడే: శ్రమదానంతో గ్రామాలు పరిశుభ్రమవుతాయని త్వదారా అందరూ ఆరోగ్యంగా జీవించాలని ఎమ్మెల్యే కుమార్ రాజా సూచించారు. ఈ మేరకు మొవ్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామలింగేశ్వరరావు, డాక్టర్ సీహెచ్ రాజేశ్వరి, బాబూరావు పాల్గొన్నారు. ❖ మొవ్వ వీఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్.మాధవి అధ్యక్షతన ప్రతిజ్ఞ చేశారు. ❖ పెదపూడి సర్పంచి తాతా రజని, తాతా రాంబాబు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గుడివాడ, న్యూస్‌టుడే: మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉన్న రోజే సమాజంలోని అందరూ ఆరోగ్యంగా ఉంటారని ప్రాంతీయ రవాణా కార్యాలయ సూపరింటెండెంట్ పి.కవిత పేర్కొన్నారు. స్థానిక ఆర్టీవో కార్యాలయంలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా సిబ్బందితో ప్రమాణం చేయించారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధునికి గాయాలు

గుడివాడ, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం ఢీకొని ఓ వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయి. గుడివాడ రూరల్ పోలీసుల కథనం ప్రకారం.. పట్టణ శివారు బైపాస్ రోడ్డులో వేద అపార్టుమెంటులో నివాసం ఉండే గుల్లిపల్లి త్రిమూర్తులు శనివారం ఉదయం నడిచి వెళుతుండగా వెనుక నుంచి వచ్చిన ఓ ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. దీంతో తీవ్రగాయాలైన త్రిమూర్తులును వైద్యం కోసం విజయవాడకు తరలించారు. గుడివాడ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రామమందిర ప్రతిష్ఠ నేడు

పెదపారుపూడి, న్యూస్‌టుడే: మండలంలోని నాగాపురం పంచాయతీ పరిధిలో ఉన్న సోమవరప్పాడు గ్రామంలో 100 సంవత్సరాలుగా విరాజిల్లుతున్న శ్రీరామ మందిరాన్ని పునర్నిర్మించామని కమిటీ సభ్యుడు కె.హరిప్రసాద్ శనివారం తెలిపారు. ఆదివారం ఉదయం 11.11 గంటలకు పునః ప్రతిష్ఠ చేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా, గ్రామానికి చెందిన చిలుకూరి వెంకట నారాయణరావు, తంగిరాల బాలకృష్ణ, కేతినేని వీర్రాజు, కరిముల్లా బాబు, కేతినేని వెంకటేశ్వరరావు, గ్రామస్థుల సహాయ సహకారం ఉందన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.

పనులు వేగవంతం చేయండి

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ పురపాలక సంఘంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పురపాలక పాలనా విభాగం ప్రాంతీయ సంచాలకులు సీహెచ్ నాగ నరసింహారావు పేర్కొన్నారు. స్థానిక నాగవరప్పాడు శివారులోని డంపింగ్ యార్డులో లెగసీ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాసెసింగ్ పనులను ఆయన పరిశీలించి మిగిలిన పనులను వేగవంతం చేయాలని సూచించారు. గుడివాడలో నిర్మాణంలో ఉన్న 5 ఎంఎల్‌డీ సామర్థ్యం గల మురుగు నీటి శుద్ధి కేంద్రం(ఎస్టీపీ) పనులను పరిశీలించారు. డ్రైనేజీ వ్యవస్థను పటిష్ఠం చేసి పట్టణంలోని మలమూత్రాలను ట్యాంకర్ల ద్వారా ఎస్టీపీకి తరలించి శుద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. శాంతినగర్‌లోని కంపోస్ట్ యార్డును సందర్శించి వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణపై సలహాలు అందించారు. కమిషనర్ సింహాద్రి మనోహర్, సిబ్బంది పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న ప్రాంతీయ సంచాలకులు నాగనరసింహారావు

నిత్యాన్నదానానికి విరాళం

మోపిదేవి, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లాకు చెందిన చెన్నంశెట్టి వెంకటేశ్వరరావు కుటుంబం మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి శాశ్వత నిత్యాన్నదానానికి రూ.1,02,555 వితరణ శనివారం అందించారు. ఆలయ పర్యవేక్షకులు అచ్యుత మధుసూదనరావుకు చెక్కు రూపంలో అందించారు. దాత కుటుంబానికి శేష వస్త్రాలు, స్వామి చిత్రపటం అందించారు. ❖ ఆర్టీసీ ఎండీ బాలసుబ్రహ్మణ్యం శనివారం రాత్రి స్వామిని దర్శించుకున్నారు. స్వామి చిత్రపటం, ప్రసాదం, పట్టువస్త్రాలను ఆయనకు ఆలయ ఈవో ప్రసాదరావు అందించారు. అవనిగడ్డ-విజయవాడ (కరకట్ట) బస్సుల సర్వీసులు చాలడం లేదని, విజయవాడ డిపో నుంచి సర్వీసులు కొత్తవి నడపాలని కోసూరు రామాంజనేయులు వినతిపత్రం ఇచ్చారు.

చెక్కు అందిస్తున్న దాత వెంకటేశ్వరరావు కుటుంబం

అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే: గుడివాడ అగ్నిమాపక విపత్తు సిబ్బంది ఆధ్వర్యంలో రాజేంద్రనగర్‌లోని విశ్వభారతి ఆంగ్ల పాఠశాల విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి జి.ఆంజనేయులు శనివారం అవగాహన కల్పించారు. అగ్నిమాపక సిబ్బంది ఉపయోగించే పరికరాలతో మంటలను ఎలా అదుపు చేయాలో విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరి

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే : ప్రభుత్వం అందించే పథకాలు పొందాలంటే ప్రతి రైతు 11 అంకెల విశిష్ట సంఖ్య తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి జి.శ్రీదేవి పేర్కొన్నారు. పీఎం కిసాన్, కిసాన్ క్రెడిట్‌కార్డు, పంటల బీమా, నష్టపరిహారం, భూసార పరీక్షలు వంటి పథకాలకు రైతు విశిష్ట సంఖ్య కచ్చితంగా ఉండాలని తెలిపారు. అవగాహన లేని వారు రైతు సేవా కేంద్రాలకు వచ్చి నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ పంట నమోదు ఫిబ్రవరి 25వ తేదీతో ముగియనున్నడంతో త్వరగా నమోదు చేసుకోవాలని ఏవో తెలిపారు.

ఆదాయం పెంపుపై శిక్షణ

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే : ఆదాయ వనరులు ఏ విధంగా పెంచుకోవాలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఒక రోజు శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఎంపీడీవో రవికాంత్, డిప్యూటీ ఎంపీడీవో శ్యాంసన్ బాబు, కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు హాల్‌టికెట్ల పంపిణీ

పామర్రు(గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని అడ్డాడ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శనివారం హాల్‌టికెట్లు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు కృష్ణమోహనరావు మాట్లాడుతూ ఈ నెల 23 నుంచి జరిగే ఇంటర్ పరీక్షలకు తమ కళాశాల నుంచి ద్వితీయ సంవత్సరం 12 మంది, ప్రథమ సంవత్సరం 14 మంది విద్యార్థులు హాజరుకానున్నారని చెప్పారు.

కార్యకర్తలకు అండగా లోకేశ్

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న శివరామప్రసాద్, తదితరులు

తోట్లవల్లూరు, : తెదేపా కార్యకర్తలకు అండగా మంత్రి నారా లోకేశ్ ఉన్నారని తెదేపా మండల అధ్యక్షుడు శివరామప్రసాద్ పేర్కొన్నారు. వల్లూరుపాలెం గ్రామంలో 'మై టీడీపీ' యాప్‌నకు సంబంధించిన గోడప్రతులను శనివారం ఆవిష్కరించారు. మంత్రి నారా లోకేశ్ ఆలోచనకు అనుగుణంగా ప్రతి తెదేపా కార్యకర్తకు ఉపయోగపడేలా ఈ యాప్‌ను రూపొందించినట్లు తెలిపారు. తెదేపా నాయకులు చింతపల్లి వెంకటేశ్వరరావు, పరుశురామ్, గోపయ్య, పండు స్వామి, కిరణ్, కోటిబాబు, వాసు పాల్గొన్నారు.

ఆటల పోటీలు ప్రారంభం

అగినపర్రు(పమిడిముక్కల): ఉన్నత పాఠశాలల మండల స్థాయి ఆటల పోటీలను అగినపర్రు జిల్లా పరిషత్ పాఠశాలలో డీవైఈవో పద్మారాణి ప్రారంభించారు. బాలికలకు ఖోఖో, కబడ్డీ, త్రోబాల్, పోటీలు నిర్వహించారు. మండలంలోని 7 పాఠశాలల నుంచి బాలికలు పాల్గొనగా అగినపర్రు ఉన్నత పాఠశాల బాలికలు ప్రథమస్థానంలో నిలిచారని ప్రధానోపాధ్యాయుడు బి.శ్రీనివాసరావు తెలిపారు.

అత్యవసర నంబర్లను ఉపయోగించుకోవాలి

డోకిపర్రు(గుడ్లవల్లేరు): మండలంలోని డోకిపర్రు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు వివిధ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ సత్యనారాయణ పాల్గొని రోడ్డు, బాలికల భద్రత, పోక్సో చట్టం, బాల్యవివాహాలు, మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన కల్పించారు. అత్యవసర సందర్భాల్లో 112, 1930 నెంబర్లను ఉపయోగించుకోవాలని సూచించారు.

AKKINENI NAGESWARA RAO COLLEGE
(Autonomous & Affiliated to Krishna University , Machilipatnam)
GUDIVADA-521 301, Krishna Dist., A.P., Ph: 08674-242145

One Time Opportunity Exams - UG & PG Courses

Applications are invited from the eligible students of **UG (2018-19, 2019-20 admitted batches) and PG (2018-19, 2019-20, 2020-21 admitted Batches)** of all semesters, who have arrears/failed subjects and wish to appear for the examination under the One Time Opportunity scheme are instructed to pay the **examination fee on or before 07-03-2026** in the college office. For further details you may contact in the college office or **visit www.anrcollege.edu.**

Dr. P.J.S. KUMAR Principal
K.S. APPA RAO Secretary & Correspondent

(c) eenadu

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

2020 మోడల్ టాటా 14 టైర్స్, వెహికల్స్ మంచి కండిషన్‌లో ఉన్నవి అమ్మబడును, (తెలంగాణ రిజిస్ట్రేషన్) సంప్రదించండి: 73311 91175.

2017మోడల్ VDI(O) మారుతీ Breeza (డీజిల్) First Owner ఎక్సలెంట్ రన్నింగ్ కండిషన్‌తో అమ్మకమునకు కలదు. ✆ 98490 56876.

కారు సేల్ AP39AU7749 TataTiago XZA1.2RTN BS4, 04/2019మోడల్ పెట్రోల్ Color బెర్రిరెడ్. ✆77027 17088, 94920 30404

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted Investors in Vijayawada for India's Fastest Growing Education Institutions. Contact: 95425 13426.

విజయవాడ గుంటూరు జిల్లాలో ఉద్యోగ అవకాశాలు మీ ఇంటి నుంచి సంపాదించే అవకాశం. ఏవిధమైన పెట్టుబడి లేని వ్యాపార ఉద్యోగాల కోసం 93999 99867.

మా దగ్గర లాటిన్ అమెరికా నుండి వచ్చిన మహాగాని శాంటామారియా మరియు గ్రెనాడిల్ రోజ్‌వుడ్ తరహా హార్డ్‌వుడ్ స్టాకు ఉన్నది. గుంటూరు. 90031 78337.

బ్రాండెడ్ మరియు నాన్‌బ్రాండెడ్ రెడీమేడ్ చపాతి & పూరీ ప్యాకెట్స్ హోల్‌సేల్‌గా సప్లై చేయబడును. 100% క్వాలిటీతో - ✆ 77990 65046, 96183 25325.

రత్నం రత్నాలు 100క్యారెట్లు వరకు లభిస్తాయి. తెలుపు, ఎమరాల్డ్, గులాబిరంగు అందుబాటులో అమ్మకంనకు కలవు. సంప్ర|| ✆ 90302 04900

FOR SALE

Sale- ఎలెక్ట్రోప్లేటింగ్ రెక్టిఫైర్లు, నికెల్ సొల్యూషన్, టైటానియం బాస్కెట్స్, కేబుల్స్. Cont: 94401 95400, 93476 80600

PACKERS & MOVERS

Tirumala Packers &Movers an ISO 9001:2015 Certified Co. Household Goods Shifting any time any Where ✆ 97043 64389

BUILDING CONSTRUCTION

Raghava Associates. We do Building Contracts for VMC/ APCRDA/ LRS/ BPS Approvals, Elevations & Structural Designs. ✆ 98851 12999

AP Govt Municipal TDR Bonds కలిగియుండి అమ్మదలచిన వారు సంప్రదించండి. 99082 76856.

WATER PROOFING

Tarun Slab Leakage Works ★ 25 yrs Exp. ★ 5 yrs Warranty ★ Bathroom Leakage Grouting Epoxy Works. ✆ 94940 02285, 99516 07504

BEAUTY & PERSONAL CARE

ఉద్యోగస్తుల పిల్లలకు సువర్ణవకాశం! ఉద్యోగస్తులు, Housewives పిల్లల కోసం ప్రత్యేక విద్య మరియు సంరక్షణ కేంద్రం, గుణదల, VJA ✆ 91822 80844

EDUCATION

SPOKEN HINDI

Learn Online/Office line Spoken Hindi/ English, French & German within 30Days. 100% Guarantee for all Ages. Free Demo. ✆ 98495 42456

HOME TUITIONS

ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్ LKG to PG All Objective సబ్జెక్ట్స్. NEET, IIT ట్యూటర్స్‌కు. ✆ 92900 05677, 74165 35749.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఎక్కడ ఉన్నా ఏసంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. 50 లక్షలులోపు, అయోధ్య కోఆపరేటివ్ బ్యాంక్. ✆ 93969 99669.

మీ ఇళ్లు బిల్డింగ్స్ కాంప్లెక్స్‌ల మీద తనఖా పద్ధతిలో రూ. 1 వడ్డీకి ఫైనాన్స్ ఇప్పించబడును. వేరే ఏ బ్యాంకులో ఉన్ననూ విడిపించబడును. ✆ 83099 11995

HOME NEEDS

WATER PURIFIER

రోజుకి లీటర్లు 600

9246470001

MOSQUITO SCREENS

మెష్ డోర్స్, కర్టెన్ రాడ్స్, కర్టెన్స్, కప్‌బోర్డ్స్ UPVC విండోస్ బ్లైండ్స్, వాల్‌పేపర్, Anti Bird మెష్, ఇన్విజిబుల్ గ్రిల్స్, దుర్గాప్రసాద్. ✆ 98495 69111

PEST CONTROL

Tarun Pest ★25yrs Exp. 5yrs Warranty ★ Smell Less ★ Bayers Chemicals (Pest & Other Insects Control). ✆ 94940 02285, 99516 07504

ప్రియాంక పెస్ట్ & బాత్‌రూమ్ లీకేజీ వర్క్స్ 30సం|| అనుభవం 5సం|| గ్యారంటీ, వాసన లేని బేయర్స్ కెమికల్స్‌తో చెదలు, బొద్దింకలు నివారించు సంస్థ ✆ 94924 82494, 93932 30136

INDUSTRY

రైస్‌మిల్ అమ్మకం

బాపట్ల జిల్లా కొల్లూరు మండలం దోనేపూడి గ్రామంలో మంచి రన్నింగ్‌లో ఉన్న శ్రీ లక్ష్మీ రైస్‌మిల్లు ఖాళీ స్థలముతో సహా అమ్మకమునకు కలదు.
✆ 94902 37537

PEOPLE CARE

OLD AGE HOME

నెస్ట్ కేర్ హోమ్ వృద్ధాశ్రమం, కానూరు. వృద్ధులకు, బెడ్ పేషెంట్లకు ఆహ్లాదకరమైన ఇంటి వాతావరణంలో మంచి ఆహారం, సేవలు కలవు. ✆ 98483 40496

REAL ESTATE

గచ్చిబౌలి, కొండాపూర్, నల్లగండ్ల, తెల్లాపూర్ & మోకిలా, తుక్కుగూడ పరిసరాలలో ప్లాట్స్ అమ్మదలచిన కొనదలచిన. సంప్రదించండి: 99630 77477.

అమరావతి రాజధానిలో గల ల్యాండ్ పూలింగ్ ప్లాట్లు, పొలాలు విజయవాడ - గుంటూరు మధ్య అన్ని వెంచర్లలో ప్లాట్లు అమ్మదలచిన, కొనదలచిన Ph.77949 12324

గుంటూరుసిటీలో, గోరంట్లలాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 93999 55545.

FLAT FOR SALE

KANURU

3BHK 1750 S.Ft., 1st Floor E/F Flat for Sale. With Car Parking. Deepika Grandeur Apt., Road No:3, Amaravathi Colony, Kanuru, VJA. ✆ 99081 12244.

3BHK - 1470Sft North, 2BHK- 1240Sft East, Full cupboards, ready to move at Srinivasa Residency, Near Sitapuram Colony, Aravapalli Purnaiah Veedi, Opposite Priya Foods, Poranki, VJA. Ph: 77028 76445

కానూరు చిన్నమనేని టీచర్స్‌కాలనీ మైనేనిప్లాజా 5thఫ్లోర్ నందు పడమరఫేస్ 1185 S.Ft.తో న్యూ 2BHK ఫ్లాట్ లిఫ్ట్‌కార్ పార్కింగ్‌తో అమ్మకం. 80740 52745

100% బ్యాంక్ లోన్‌తో కానూరు బల్లెంవారి వీధిలో Occupancyకి సిద్ధంగా ఉన్న న్యూ 2BHK & 3BHK తూర్పు ఫేస్ Flats అమ్మకం.✆ 81214 07585.

3BHK న్యూ డీలక్స్‌ఫ్లాట్స్ అన్నిసౌకర్యాలు గల 100%బ్యాంక్ లోన్‌తో గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. బల్లెంవారివీధి, కానూరు. ✆ 97017 98726, 89196 79256

కానూరు, మురళీనగర్ బల్లెంవారివీధిలో అక్షయ మెడోస్‌నందు న్యూ 3 BHK (1400 Sft) ఫ్లాట్స్ అన్ని సౌ||తో 53 లక్షలు. 89195 70872, 96428 47736.

TADIGADAPA

బందరు రోడ్డు, సిద్ధార్థ Engg. కాలేజి ఎదురు, తాడిగడప, పద్మజానగర్ కాలనీలో న్యూ 3BHK ఫ్లాట్ 1800S.Ft. అమ్మకం. (ఫ్లోర్‌కి1ఫ్లాట్) ✆ 94400 31268

PENAMALURU

న్యూ 3BHK ఫ్లాట్స్
బందరురోడ్డుకి 100 అ|| దగ్గరగా గోసాల సెంటర్‌కి అతి సమీపముగా 1700 S.Ft.తో న్యూ 3 BHK ఫ్లాట్స్ అమ్మకం.
✆ 94852 90846

CURRENCY NAGAR

Vijayawada Currency Nagar near Aayush Hospital Kamala Residency 3BHK Furnished, N/E Face 1800 Sft Car Park. 97393 80905.

TADEPALLI

తాడేపల్లి: CSR కళ్యాణ మండపం & ఆశ్రమం రోడ్డులో 2BHK (1233 S.Ft) ఫ్లాట్ అమ్మకం. 100% వాస్తు, Car పార్కింగ్. ✆ 90000 64949

తాడేపల్లి/ AIIMS దగ్గర్లో APCRDA అప్రూవ్డ్ గృహప్రవేశానికి సిద్ధంగా తూర్పుఫేస్, 5th ఫ్లోర్, న్యూ 3BHK ఫ్లాట్ (1615 S.Ft) సీలింగ్, కబోర్డ్స్, లిఫ్ట్, ROప్లాంట్, బ్యాంక్‌లోన్ సౌకర్యంతో అమ్మబడును. Tejas Residency. ✆87901 84566

SATYANARAYANAPURAM

VJA సత్యనారాయణపురం 1200 S.Ft., ప్రీమియం న్యూ 2BHK ఫ్లాట్స్ కార్ పార్క్, లిఫ్ట్, సిసిటీవి, జనరేటర్‌తో BRTS రోడ్ దగ్గరలో అమ్మకానికి కలవు. ✆ 91826 89909

GENERAL

Ready to Move in Geted Community 2,3,4 BHK Flats for Sale in Currency Nagar. 100% Loan. ✆ 86884 66789

Flat for Sale Vignesh Apartment, D.No.56-4-23/B, Block 2 G1 Ground Floor, Nr. Rythubazar, Patamata, Vijayawada. 77024 44575.

3 BHK FLAT for SALE
పోరంకి కామినేని హాస్పిటల్ దగ్గర మంచి పేరు ప్రఖ్యాతులు గల బిల్డరు KMV VIVAN వారిచే విజయవాడ సిటీ మొత్తంలో అత్యంత ఎత్తైన (హై రైజ్) నిర్మించబడిన గేటెడ్ కమ్యూనిటీలో క్లబ్ హౌస్, జిమ్, స్పా, స్విమ్మింగ్ పూల్, హెలిపాడ్, స్కైవాక్, ఇంకా అనేక అధునాతన వరల్డ్ క్లాస్ సౌకర్యాలు కలిగిన 2,133 sft, 3 BHK, 2కార్ల పార్కింగ్‌గల ఫ్లాట్ రీజనబుల్ ధరకు అమ్మకంనకు కలదు.
సంప్ర: సూర్య వంశీ
70134 40880

3BHK సెమి ఇండిపెండెంట్ ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధంగా పోరంకి-నిడమానూరు రోడ్డులో ఉగాది స్పెషల్ ఆఫర్‌తో అమ్మకంనకు కలవు. ✆ 85229 12999

నిడమానూరు ఢిల్లీ పబ్లిక్‌స్కూల్ ప్రక్కన హైవే ఆనుకుని ప్రముఖ గేటెడ్ 10ఫ్లోర్ల హైరైజ్ అపార్ట్‌మెంట్లు విశాలమైన 2BHK ఫ్లాట్స్ 90% బ్యాంక్ లోన్‌తో. 99514 95555

గన్నవరం: 3rd ఫ్లోర్ 3BHK ఫ్లాట్ అమ్మబడును & లగ్జరీ 2BHK ఫ్లాట్స్ అమ్మబడును. బుకింగ్ ఆఫర్స్ కలవు. సంప్ర: ✆ 98666 69123, 76748 19123.

సింగ్‌నగర్ తోటవారివీధి 9వ లైన్ శ్రీలక్ష్మీనరసింహ రెసిడెన్సీలో న్యూ 2BHK ఫ్లాట్ వెస్ట్ ఫేసింగ్‌తో తక్కువ ధరకే అమ్మకం. ✆ 98662 01239.

విజయవాడ, NTR కాలనీలో అన్ని సౌ||తో గృహప్రవేశంకు సిద్ధముగా ఉన్న ఈస్ట్ ఫేసింగ్ 3BHK ఫ్లాట్స్. ✆ 93946 26067/ 94903 53541

3 BHK Flat in Loyola Gardens Near Loyola College Main Gate, Cupboards, Lift, Car Parking. Ph: 8184838980

3&4 BHK Deluxe Floorwise FLATS for SALE
Near Kennedy School, Kanuru.
G+2 Independent House for Sale in 154 Sq.yds
(Lift & 2 Car Parking) @ Tadigadapa.
✆7075017255

2 BHK Flat in SN Puram, VJA for Sale 24 Yrs Old around 1350 S/ft including Free Space. No Car Parking. ✆ 8179800259.

విజయవాడ మహానాడురోడ్డు దగ్గర గణేష్‌నగర్ 4thరోడ్‌లో శ్రీనిలయం అపార్ట్‌మెంట్ 5th ఫ్లోర్‌లో 2BHK ఫ్లాట్ లిఫ్ట్‌కార్ పార్కింగ్‌తో అమ్మకం. 99595 16777

బందరురోడ్డులోని PVPమాల్ ఎదురుగా చెన్నుపాటి పెట్రోల్ బంక్ వీధిలో సాయిబలరాం టవర్స్‌లో 2BHK ఫ్లాట్ నెంబర్ 303 అమ్మకం. ✆ 98498 16076.

2 BHK FLAT FOR SALE
పటమటలంక, బెంజసర్కిల్ దగ్గర, అపార్టుమెంట్‌నందు, 3వ ఫ్లోరులో 2 BHK లిఫ్టు, కార్ పార్కింగ్ సౌ||లతో అమ్మకము.
✆ 94412 21919

VJA ఆయుష్ హాస్పిటల్, కరెన్సీనగర్ వద్ద W/F 3BHK ఫుల్లీఫర్నిష్డ్ 2475 S.Ft. ఫ్లోర్ వైజ్ Dr. గారి ఫ్లాట్ రీసేల్ (4Y) 1.10 Cr. 95427 56666

3 BHK లగ్జరీ ఫ్లాట్
VJA, రామవరప్పాడు Prime Locationలో తూర్పు-పడమర రోడ్లతో 5th ఫ్లోర్ న్యూ 3 BHK ఫ్లాట్ (ఫ్లోర్‌కి ఒక్కటే) అమ్మకం
✆ 98485 98331

తాడేపల్లి (మం) కుంచనపల్లి KLU రోడ్‌లోని శ్రీనివాసమ్ అపార్ట్‌మెంట్‌లో 3BHK, ఫ్లాట్‌నెం: 201, మొదటి ఫ్లోర్ అమ్మకమునకు కలదు. ✆ 94408 01883.

తాడేపల్లి లగ్జరీ రాయల్ అపార్ట్‌మెంట్స్‌లో 5వ ఫ్లోర్, Bబ్లాక్, ఫ్లాట్ నెం.506, అన్ని వసతులతో అమ్మకానికి కలదు. సంప్ర: Ph: 90000 59583, 90000 46605.

నెలకు రూ. 19,500/- అద్దెతో 37 లక్షలకే 2 BHK
చైతన్య కాలేజి బిల్డింగ్, విజయవాడ, కేసరపల్లి NHని ఆనుకుని
✆ 91609 06566

విజయవాడ క్రీస్తు Govt హాస్పిటల్ దగ్గర NTR కాలనీలో న్యూ 4BHK ప్రీమియం ఫ్లాట్, (3,200 Sft) ఫ్లోర్‌కి 1ఫ్లాట్ అమ్మబడును. ✆ 79957 29464.

న్యూ 2 BHK 40 లక్షలు
విజయవాడ, రాజధాని దగ్గర, గొల్లపూడిలో వెస్ట్ బైపాస్‌కి అతి సమీపంలో 1100 S.Ft.
✆ 93475 53145

గాయత్రి నగర్ ఆచార్య రంగా వీధిలోని శృతి శ్రావణ్ మైసోనెట్స్ నందు గల ఫ్లాట్ లో 1 Kitchen 1 Dining 2 Halls 3 Bedrooms with Attached Bathrooms Duflex అమ్మకమునకు కలదు. 73374 66659, 94404 31659.

గన్నవరం శ్రీనగర్ కాలనీలో సెంట్‌జాన్స్ స్కూలు ప్రక్కన కొత్తగా నిర్మించిన భాను ఎంపైర్‌లో 5 ఫ్లోర్లో రోడ్డుసైడ్ 2BHK ఫ్లాట్ అమ్మకం. ఓన్లీ నగదు మాత్రమే. వెంకట్ ✆ 98481 47485.

2 BHK FLATS SALE

96427 74699, 80961 23123

విజయవాడలో ఏలూరు రోడ్, మారుతినగర్ మెయిన్ రోడ్డు నుండి 5వ బిల్డింగ్ 2వ అంతస్తు రెండు-2BHK, నార్త్ ఫేసింగ్ ఫ్లాట్స్ పక్క పక్కన కారు పార్కింగ్స్ తో సహా అమ్మబడును. నో బ్రోకర్స్. 78935 41491

3 BHK LUXURIOUS FLATS FOR SALE
JD Nagar-2 @ Patamata
❖ 2100 Sft. ❖ NO GST
❖ 85 sq.yds UDS
❖ 2 Car Parking
❖ Ready to Occupy
✆ 77993 10777, 88011 10777

పటమట హైస్కూల్ రోడ్డు బందరురోడ్డు ఫేసింగ్‌తో గోల్డెన్ టవర్స్ 4th ఫ్లోర్‌లో E/F 2 BHK ఫ్లాట్ అమ్మకం. ✆ 0866- 2477248.

ప్రసాదంపాడు హైవేకి 500మీ|| దూరములో 2 B/R, సింగిల్ B/R రెండు కలిపి అమ్మకం. కారు పార్కింగ్ కలదు. ✆ 94949 79777

విజయవాడ దేవీనగర్ 1వ రోడ్‌లో ఇండిపెండెంట్ 1BHK ఇల్లు ఉత్తరముఖం అమ్మకానికి కలదు. సంప్ర|| ✆ 98853 55538

3BHK Flat For Sale
Near to NSM school and MG Road. North Facing Plot, West Entrance, 100% Vaastu Compliant, Only one flat per floor. Features like car parking, lift, generator, treated water, granite door frames, UPVC windows, and pest control system.
Contact: 73370 50321
Scan Below QR for More details

VJA, రామచంద్రానగర్, ఆయుష్ హాస్పిటల్ దగ్గర శకుంతల రెసిడెన్సీలో 2BHK 1250S.Ft., 4వఫ్లోర్‌లో, ఇంటీరియర్స్‌తో డీలక్స్‌ఫ్లాట్ లిఫ్టు కార్ పార్కింగ్‌తో 9సం||Old. ✆95050 06651

HOUSE FOR SALE

KANURU

తాడిగడప 100అ||రోడ్డులో కామినేనిహాస్పిటల్ ఎదురురోడ్డులో 200 చ||గ||లో G+2 (5000S.Ft.) ఇండిపెండెంట్ హౌస్ Liftతో ✆94914 43283, 94401 45136

SATYANARAYANAPURAM

W/F G+2 INDP House 172 Sq.Yds @Mutyalampadu. Teachers Colony, 3rd Ln Govt. Press Vijayawada ✆ 92814 42425/ 91540 24700.

257 Sq.Yds Site with Old Building, Beside Chebrolu Towers, Brahmaiah Pantulu Street, SYN.Puram, Vij. ✆ 91540 24700

GENERAL

VJA, భవానీపురం, స్వాతి థియేటర్ దగ్గరలో బ్యాంకు సెంటర్‌లో NH నుండి 2వ బిట్ 40Ft లోపల 150 గ||ల G+1 ఇల్లు అమ్మకం ✆ 95730 59117

HOUSE FOR SALE
East Facing, 3 Floor Building, 485 Sq.Yds, Plot No.93, Maruthi Colony, 2nd Lane, Behind Rythu Bazar, (20Meters from Panta Kaluva Road), Patamata, Vijayawada-520010 (NOT FOR DEVELOPMENT)
7702444575

20 లక్షలకే 3 షాపులు, 30 లక్షలకే 2 BHK ఫస్ట్ ఫ్లోర్, రాజీవ్‌నగర్ ఉడా కాలనీ EWS 31నందు అమ్మకానికి కలవు. ✆ 98488 64220.

పటమట స్వీట్‌మ్యాజిక్ దగ్గర, 250 గజాలలో G+1 బిల్డింగ్ ★ ఇబ్రహీంపట్నంలో 600 గజాలలో 4 అంతస్తుల బిల్డింగ్ ★ మంగళగిరి నేషనల్ హైవేని ఆనుకొని 445 గ. స్థలం అమ్మబడును. 98484 16864

గుడివాడ ఏలూరు రోడ్డులో పడమర ఉత్తరం కార్నర్‌లో 4 గదుల 277 చ||గ|| బిల్డింగ్ అమ్మకానికి కలదు. కావలసినవారు సంప్రదించగలరు. ✆ 91544 58734.

గుడివాడ 200 గజాలు, నీలామహల్ దగ్గరలో సూరంవారి వీధి నందు రెండు అంతస్తుల ఇంటితో అమ్మకానికి కలదు. గజం-75వేలు. సంప్ర: 81064 03490

విజయవాడ కేదారేశ్వరపేట, ఖుద్దూస్‌నగర్ నార్త్‌ఫేస్ 350 గజాల G+2 బిల్డింగ్ అమ్మకంనకు కలదు. మంగళగిరి కాజా టోల్‌గేట్ దగ్గర, RK హౌసింగ్‌లో వెస్ట్ ఫేసింగ్ 189గ|| విల్లా అమ్మబడును. ✆ 96668 51987/ 77939 31213

LAND FOR SALE

సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా - 15 ఎకరాల కొబ్బరి తోట, 2 బోర్లు, డ్రిప్, NH-16 కి దగ్గరలో, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సంప్రదించవలసిన కాంటాక్ట్ నెంబర్: 97043 22999, 73372 28262.

ఫ్లాష్.... ఫ్లాష్....
వినుకొండ (పల్నాడు జిల్లా)
అవకాడో ప్లాంటేషన్‌లో 11 సెంట్లు 6 లక్షలు మాత్రమే
లిమిటెడ్ ఆఫర్ only
24 నెలల సులభ వాయిదాలు కలవు.
✆9133574455

కృష్ణాజిల్లా మల్లవల్లి A.P. ఇండస్ట్రియల్ ఫుడ్‌పార్క్‌కు ఆనుకుని 6 ఎకరములు ఆదాయం వచ్చు మామిడితోట అమ్మకము. కాంటాక్ట్: 98483 16161.

స్టోన్ క్రషర్ స్థలం అమ్మకమునకు కలదు
పేరేచర్లకు సమీపంలో ఎ.7.66 సెంట్లు స్థలం స్టోన్‌క్రషర్‌కు అనువైనది అన్ని పర్మిషన్లు కలిగి ఉన్న స్థలం అమ్మకమునకు కలదు.
PH:8340004624

Guntur Chowdavaram, Chelakaluripeta NH Road, Backside of SBI, Nr. RVR Engg. College, opp. 2.05 Acers W/F for Urgent Sale. ✆ 83094 94629, 98851 80930.

గుండిమెడ దగ్గర 9ఎ|| & పరిసర ప్రాంతాలలో పొలములు & జగ్గయ్యపేటలో 17ఎ|| నందమూరి నగర్, తోటచర్లవద్ద రోడ్‌ఫేస్‌తో స్థలాలు, లయోలా కాలేజ్ దగ్గర 267గ||లలో ఇల్లు అమ్మకం. ✆ 98496 33982

VJA గుణదల కార్మెల్‌నగర్‌లో నెక్స్‌జెన్ విల్లాస్ వద్ద కమర్షియల్ & కన్‌స్ట్రక్షన్‌కు అనువైన 6150 చ||గ||ల స్థలం అమ్మకము. చ||గ|| 32 వేలు. 78939 93999

గుడివాడ దగ్గర, వెంట్రప్రగడ గ్రామంలో, మెయిన్‌రోడ్డు, పంట కాలువ ఆనుకొని ఎ|| 2.56సెంట్లు (1+1.56) వ్యవసాయభూమి అమ్మబడును. ✆ 85007 37579

9ఎకరాల మామిడితోట అమ్మబడును. విస్సన్నపేట సిటీకి 4KM రెడ్డిగూడెం వెళ్లే రూటు తారురోడ్డు ఫేసింగ్ 1ఎకరం 35లక్షలు. ✆ 94915 86009/ 88856 12999

నూజివీడు IIIT కి దగ్గరలో య 1.52 లు వ్యవసాయ భూమి అమ్మకంనకు కలదు. రేట్ 70 లక్షలు. ఫోన్: 94401 94742

ప్రకాశం జిల్లా కురిచేడు మండలం, 15 ఎకరాల మంచి వ్యవసాయ పొలం, NSP మేజర్ కాల్వ ఆనుకొని పొలం అమ్మబడును. Ph: 78425 99975.

PLOT FOR SALE

KANURU

కామినేని హాస్పిటల్ రోడ్డు పోరంకి నిడమానూరు ఈడుపుగల్లు నందు 215 చ||గ||, 500చ||గ||, 920 చ||గ|| ప్లాట్లు అమ్మకము. ✆ 93922 72888, 96407 84953

ఈడుపుగల్లు విజయవాడ 450 గజాల ప్లాటు శ్రీనివాసపురం కాలనీ ఇండ్ల మధ్యలో డెవలప్‌మెంటుకు కలదు. Appt. బిల్డర్స్ సంప్రదించండి. ✆ 91332 11616.

TADIGADAPA

తాడిగడపలో 1109 చ||గ||ల పడమర స్థలము మొత్తంగా/విడిగా అమ్మకం. యనమలకుదురు to తాడిగడప రోడ్డులో వెంకటేశ్వర మిల్లు ఎదురు. ✆ 90000 64949

PENAMALURU

Edupugallu Layout, Saipriya constructions 2 Plots (226 yards each). Rate Neg. Contact: +91 8523 852064

బందరు రోడ్డు ఈడుపుగల్లులో N/E & W/E కార్నర్ 324 చ||గ|| ప్లాట్లు-2 ప్రక్కప్రక్కనే అమ్మకమునకు కలవు. చ||గ|| 17,000/- రూ. (నోబ్రోకర్స్) ✆ 98661 71345.

CURRENCY NAGAR

విజయవాడ, భారతీనగర్‌లో North & East ఫేసింగ్‌తో గల 451చ||గ||ల స్థలం. మొత్తంగా లేదా విడిగా అమ్మకం. ✆ 93946 26067/ 94903 53541

GANNAVARAM

గన్నవరం GNT రోడ్డు, చైతన్య స్కూల్ దగ్గర 182.50 గజముల తూర్పు ఫేస్ స్థలం అమ్మబడును. ఫోన్: 90302 46940, 99893 82763.

NUNNA ROAD

అంబాపురం, నున్న రోడ్, తన్మయి ఓల్డ్ ఏజ్ హోమ్ దగ్గర, 147 చ.గ. తూర్పు ఫేసింగ్ వెంచర్ ప్లాట్ (UDA) 30000/- చ.గ. ✆ 80089 63269, 81254 64323

SATYANARAYANAPURAM

206 Yds. Plot inclding 39 Yds. Path to Street. 2 Story RCC Bldng in Sivarao St. Satyanarayanapuram. ✆ 88852 31087 No Broker.

GENERAL

పోరంకి, నిడమానూరు ఏరియాలో ఇన్వెస్ట్‌మెంట్ ఓపెన్ ప్లాట్లు మరియు పోరంకి బందరు రోడ్డుకి దగ్గరగా 3BHK ఫ్లాట్ అమ్మకం. ✆ 99636 43777.

విజయవాడ ప్రైమ్ లొకేషన్‌లో ఇళ్ళస్థలములు, అపార్ట్‌మెంట్ సైట్లు మరియు వెంచర్స్ అనువైన పొలములు అమ్మాలన్నా- కొనాలన్నా. సంప్ర- వేమూరి. ✆ 99857 78999.

తక్కువ ధరలో ప్లాట్లు
బందరు రోడ్డు 6 లైన్ల హైవేకి అతి సమీపముగా ఇళ్లకు అనుకుని కురుమద్దాలి నూతన వెంచర్‌లో గజం 7,500 మాత్రమే
(మార్కెటింగ్ మిత్రులు కావలెను)
✆ 99514 95555

గజం 11999/- బందర్ రోడ్‌లో 80 ఎకరాల గేటెడ్‌కమ్యూనిటీ స్పోర్ట్స్, స్విమ్మింగ్‌పూల్, హౌసింగ్ 46L గవర్నమెంట్ ఆఫీసులకు దగ్గరలో. ✆ 99495 05050

హరివిల్లు గేటెడ్ కమ్యూనిటీలో క్లబ్‌హౌస్, CCరోడ్స్‌తో విల్లాస్ & విల్లా ప్లాట్స్ పెనమలూరు, గన్నవరం, గండిగుంట, మచిలీ పట్నం, ఆగిరి పల్లి, పరిటాలలో ✆ 99633 28823

ఆకునూరు నారయ్యగారి వెంచర్‌లో E/F 105 చ||గ||లు 8 లక్షలకే ఈడుపుగల్లు జనచైతన్యలో W/F 196 చ||గ||లు 25 లక్షలకే అమ్మకం. ✆ 73824 22777, 94942 87778.

VJA, బందరురోడ్డు, తులసినగర్ 4వ లైన్‌లో 40.9X53, W/F, 33 అ||ల రోడ్డు గల 240 గజాల స్థలం అమ్మకం. ✆ 94919 53938.

VJA అజిత్‌సింగ్‌నగర్ వాటర్ ట్యాంక్ ఎదురు డిస్నీల్యాండ్ రోడ్డు E/F, 33అ|| రోడ్డుతో 250చ||గ|| (45x50)ల ఉడా లేఅవుట్ ప్లాటు అమ్మకం. ✆ 9127869999

కంకిపాడు సెంటర్‌లో 10/5 సెంట్లు స్థలాలు అమ్మకం. సెంటు 6.50ల|| గొడవర్రు ఇళ్ల మధ్యలో 83గజాల స్థలం 6.50ల|| మాత్రమే ✆ 93949 64999

పోరంకి సీతాపురం కాలనీ ఫేజ్-2 ఉడా లేఅవుట్ 40అ||రోడ్ తూర్పు ఫేస్ 320చ||గ|| (40X72) అమ్మకమునకు కలదు. No Brokers. ✆ 63036 31004

12 1/2 సెంట్లు స్థలం పాస్‌బుక్‌తో 5లక్షలు రూ|| మాత్రమే. రాబడిని ఇచ్చే 50ఎర్రచందనం చెట్లను 10సం||లు సాగుచేసి 70% లాభం ఇస్తాము. ✆ 86887 54599

కానూరు నుండి ప్రసాదంపాడు రోడ్డులో గ్యాస్ గోడౌన్ దగ్గరలో లేఅవుట్ ప్లాట్స్, మరియు కంకిపాడు దగ్గర పునాదిపాడులో లేఅవుట్ ప్లాట్స్ అమ్మకం. ✆ 95335 43444.

ఓపెన్ ప్లాట్ 169 గ|| మంచి ప్రైమ్ లొకేషన్ రామలింగేశ్వర నగర్, బెంజిసర్కిల్ దగ్గర. తక్కువ ధరకే, బ్యాంక్‌లోన్ సదుపాయంతో కలదు. ✆ 91778 57001

VJA, ఉయ్యూరు 75ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో 60.40 రోడ్లతో ఓపెన్ ప్లాట్లు, విల్లాస్ 10,999కి అమ్మకం. ✆ 70937 56789

బందరు రోడ్ నేషనల్ హైవే ఫేసింగ్ నార్త్‌సైడ్ కంకిపాడు దగ్గరలో 450 చ||గ|| ప్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 98483 43355

PLOT FOR SALE
విజయవాడ, పోరంకి సీతాపురం కాలని వెనుక 1307 చ||గ|| (112 X 105) తూర్పుఫేస్ 33 అడుగుల రోడ్ గల ఖాళీస్థలం. ★ నున్నబైపాస్, వెస్ట్‌బైపాస్ రోడ్ దగ్గరలో 1704చ||గ|| (100 X 155) 60 Ft. రోడ్ ఖాళీస్థలం మరియు ★ గుంటూరు నవభారత్‌నగర్, 3వ లైన్‌లో 1000 చ||గ|| (65X134) తూర్పుఫేస్ స్థలం అమ్మకానికి కలవు.
Contact : 81257 22450

కానూరు మురళీనగర్ 1225గ|| N/E కార్నర్ అమ్మకం. బల్లెం వారివీధి - శక్తి కళ్యాణ మండపం వెళ్లే 80అ|| రోడ్డులో గజం: 35K. ✆ 94915 86009/ 88856 12999

VJA-Hyd హైవే పరిటాలలో 30ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ "ది రాయల్"లో ఓపెన్‌ప్లాట్స్ తక్కువ ధరలో. వెస్ట్‌బై-పాస్, ORR& IRR దగ్గర. ✆ 89859 66069.

గుణదల, విజయవాడ, AMBITIOUS School దగ్గర 325చ||గ|| తూర్పుఫేస్ స్థలం అమ్మకం. తూర్పు 40అ||రోడ్. ✆ 99592 19223.

కంకిపాడు టోల్‌గేట్ ఇవతల అమరావతి ఔటర్ రింగ్ రోడ్డులోపల, CRDA LP: 5/2026 కోలవెన్నులో గ|| 13,500/- రెడీ టు కన్‌స్ట్రక్షన్. ✆ 98850 56753

రాజధాని అమరావతి, ఔటర్‌రింగ్ రోడ్డు, కొత్త రైల్వే లైన్, ఇళ్ల ప్రక్కన సెంటు కేవలం 2,49,999/- కొద్ది ప్లాట్స్, స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 84989 73586

బందరు రోడ్డుకు 900మీటర్స్ రింగ్‌రోడ్‌కు 1KM ఆకునూరు దగ్గరలో CRDA LP40/25 గేటెడ్ కమ్యూనిటీలో 138, 165,1 83, 222 చ||గ ప్లాట్స్ స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంకులోన్ 70%తో Baburao ✆ 9160312999

కంకిపాడు @ కోలవెన్నులో చ||గ|| 13,500/- మాత్రమే
కంకిపాడు టోల్‌గేట్ ఇవతల, అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డుకి లోపల వైపునే, CRDA LP No: 5/2026, అప్రూవల్‌తో, అందరికీ అందుబాటు ధరలో రెడీ టూ కన్‌స్ట్రక్షన్ ఓపెన్ ప్లాట్స్ కలవు.
✆ 90100 55678

VJA, ఉయ్యూరు CRDA 84ఎ|| నూతన వెంచర్ ప్రారంభం. గ||11,999/-, 75% లోన్ ★ ప్లాట్స్ ★ హౌసెస్ ★ విల్లాలు ✆95531 29369, 97054 33765

కంకిపాడు గాయత్రి విహార్‌లో వెస్ట్ 298 చ||గ||లు, వణుకూరు RK లో వెస్ట్‌ఫేస్ 200, 134 చ||గ||ల సొంత ప్లాట్లు అమ్మకం. సంప్ర: ✆ 96525 01249.

VJA, సింగ్‌నగర్ పైపులరోడ్ దగ్గర శాంతినగర్‌లో 225గ|| స్థలం సౌత్ ఫేస్ అమ్మకం. గజం: 27000/-. ✆ 98481 21508, 99480 60787.

కంచికచర్ల 250 గజాలు E/F 30 అడుగుల రోడ్డు BZA to HYD హైవేకి 200 మీటర్ల దూరంలో ప్లాట్ కలదు. సెల్ 97053 47906.

హరివిల్లు వారి ప్రాజెక్టులో చ||గ|| 9,999 కే. విజయవాడ 20 ని||లు, అమరావతి ORR 1Km లో అన్ని సౌ||లతో కలదు. సైట్ విజిట్. 95507 63551

విజయవాడ, పోరంకి, పెనమలూరు, కానూరు, ఈడుపుగల్లు, కంకిపాడు, పునాదిపాడు, ఉయ్యూరు ఏరియాలలో ప్లాట్లు అమ్మాలన్నా, కొనాలన్నా సంప్ర ✆ 88857 66889.

గాంధీనగర్ జయరాం థియేటర్ దగ్గర 450గ||, న్యూ RTCకాలనీ 2వలైన్ 400గ|| గొల్లపూడి జైన్ కాలనీలో 400గ||, బృందావన్ కాలనీ 600గ|| ✆ 98493 48066

విజయవాడ పోరంకిలో గేటెడ్ కమ్యూనిటీలో 256 చ||గ|| దక్షిణం ఫేస్ 188, 275 చ||గ||ల E/W ఫేస్ ప్లాట్లుకై సంప్ర. గజం 23వేలుకే ✆ 98498 65959

కానూరు కామినేని హాస్పిటల్ ఎదుట ఇళ్ల మధ్యలో తూర్పు ఫేస్ 150గ|| నున్న రెడ్లబజార్ ఇళ్ల మధ్యలో తూర్పు ఫేస్ 156గ|| స్థలాలు అమ్మకం. ✆ 93989 37722.

అశోక్‌నగర్‌లో 90చ||గ||, ఈడుపుగల్లులో 650చ||గ|| అమ్మకం. మరియు గవర్నర్‌పేట, మ్యూజియం రోడ్‌లో, 1stఫ్లోర్‌లో 750చ||అ|| అద్దెకు ✆ 80743 81992.

బందర్‌రోడ్ పెనమలూరుసెంటర్ దగ్గర్లో E/F235గ|| W/F 216గ|| E S/F 305గ|| (కమర్షియల్) కానూరు మురళీనగర్ E/F321గ|| గురునానక్‌కాలనీలో E/F 293గ|| సేల్. ✆ 95427 56666

VJA, కొత్తవంతెన దగ్గర, ఐ.ఎన్ నాయుడువీధి, డోర్‌నెం.30-10-4/1లో 88చ||గ||ల గ్రౌండ్, మొదటి మరియు రెండవ అంతస్తుగల 10సం|| క్రితం నిర్మించిన భవనం అమ్మకం ✆ 92475 68136

మంగళగిరి, NH-16కి DGP ఆఫీసుకు AIMSకు మరియు Future Cityలో Open Flats కలవు. ✆ 93907 15079.

కంకిపాడు NH ఫేస్ 70సెంట్లు, పుష్ప హోటల్ & నక్కల్‌రోడ్ 650, 800, 700, 1100, తాడేపల్లి 1600, 500, 3500, 1.5ఎ, సుబ్బారావు కాలనీ 460, 600, 250, 400, 3000 బందరు రోడ్ 3000, 2000, 1500 మరియు కమర్షియల్ బిల్డింగ్స్ అమ్మాలన్నా, కొనాలన్నా. ✆ 98484 88999

పటమట న్యూ RTCకాలనీ అయ్యప్పనగర్, అశోక్‌నగర్ కానూరు పోరంకి కంకిపాడులల్లో 150చ||గ||ల నుండి స్థలములు, ఇల్లు కావలసినవారు. ✆ 94405 79697.

విజయవాడ నేతాజీ రోడ్ సీతారాంపురం మొగల్రాజపురం 318 Sq.Yds ఖాళీ స్థలం పడమర దిక్కు 33' రోడ్ అమ్మకమునకు కలదు. ✆ 94409 18842

COMMERCIAL SPACE FOR SALE

నందిగామ, చందాపురం బైపాస్ రోడ్‌కి కమర్షియల్ సెడ్స్ 1000 చ||గ|| అమ్మకం/ లీజు/ డెవలప్‌మెంట్‌కు కలదు సం||ప్ర|| ✆ 98495 46408.

VJA BRTS Road Commercial 10 Cents Old Building. N/S Roads. Suitable for Hotels/ Hospitals. Contact ✆ 98662 06569.

గొల్లపూడి హోల్‌సేల్ మార్కెట్ నందు నూతనముగా నిర్మించిన G+4 కమర్షియల్ కాంప్లెక్స్ నందు షాపులు అమ్మకమునకు కలవు. సంప్ర: 99851 51976.

SHOP FOR SALE

విజయవాడ గాంధీనగర్, శైలజ థియేటర్ రోడ్డులో, రవి పునుగులు ఎదురుగా 10x20 కొ|| గల షాపులు-2 అమ్మకమునకు కలవు. ✆ 86606 77987.

WANTED

పొలము కావలెను. ★విజయవాడ నున్న వెస్ట్ బైపాస్‌ని ఆనుకొని మరియు బందరురోడ్డు, గొల్లపూడి, తాడేపల్లికి దగ్గరలో వెంచర్స్‌కు అనువైన 3ఎకరములు నుండి 5ఎకరముల పొలము కావలెను. సంప్ర ✆ 91339 79997

విజయవాడ పరిసర ప్రాంతాలలో (తాడిగడప, మధురానగర్, గొల్లపూడి మొ||) నివాసయోగ్యమైన 130 to 150 గజాలలో నిర్మించిన G+1 ఇండివిడ్యువల్ ఇల్లు కొత్తది లేదా పాతది కొనడానికి కావలెను. ✆ 92461 61188

LEASE/ SALE

నున్న దోబీఖానా రోడ్‌లో 80HP ఇండస్ట్రియల్ కరెంట్‌తో 628 చ||గ||లలో GF&FF, RCC, 2వ ఫ్లోర్ క్వార్టర్స్ గల బిల్డింగ్ లీజు/అమ్మకము. ✆ 98482 34444.

20వేల SFt x2 షెడ్లు 100 HP 24గం||ల కరెంట్‌తో నూజివీడు IIIT దగ్గర, స్టేట్ హైవే ప్రక్కన అద్దెకు/అమ్మకంనకు కలదు. ✆ 83176 49046.

TO LET

For Rent 3BHK Apt.1600 S.Ft., 2attached bath, Parking & Security, Painted Renovated Likenew. Dornakal Road, VJA. ✆ 70752 10521

For Rent: LIC Colony, Opp: ITI College, Park Avenue Apt., Flat No: 101,3 BHK, 3 Bath 1,900 SFT with Car Parking ✆ 98480 87357

కానూరు వృద్ధాశ్రమం రోడ్ శ్రీవాణి నిలయం 2nd ఫ్లోరు 3 BHK, 1700 S.Ft., ఈస్ట్‌ఫేస్, కార్ పార్కింగ్ సౌ||లతో అద్దెకు ఇవ్వబడును. ✆ 94401 32746.

VJA, గుణదల Ambitius ఇంటర్నేషనల్ స్కూల్ దగ్గర్లో APACE హిల్‌వ్యూ గేటెడ్ కమ్యూనిటీ నందు 2 విల్లాలు అన్ని సౌ||తో అద్దెకు కలవు. ✆ 90112 99983

VJA, బృందావన్‌కాలనీ, సాయికృష్ణ రెసిడెన్సీనందు, E/F, 3rd ఫ్లోరు, 3 BHK అద్దెకు కలదు. Contact ✆ 98494 54534.

Vijayawada Eluru Road 2 & 1 Bed A/C Rooms with Full Amenities Available for Bachelors. Whats App: 98496 60272.

ఆఫీస్ స్పేస్ అద్దెకు, మాన్యవర్ షోరూం ఎదురుగా, ఎమ్.జి.రోడ్, విజయవాడ. ఫోన్: 73307 17770.

COMMERCIAL

Ground Floor for Rent 4000+ Sq.ft Office / Godown Jyothi Vidyalayam Street, Patamata Centre, Vijayawada ✆ 70329 06808

ఆటోనగర్ గేట్ హిందూ పేపర్ దాటిన వెంటనే N/E/W 100అ|| రోడ్డుఫేస్ గ్రౌండ్ ఫ్లోర్ 1900 Sft. గల బిల్డింగ్ కమర్షియల్స్‌కి అద్దెకు ✆ 90598 62699

మాచవరంలో ఏలూరు రోడ్ ఫేసింగ్‌తో కమర్షియల్ బిల్డింగ్ నందు 1st, 2nd, 3rd ఫ్లోర్లు అద్దెకు ఇవ్వబడును. ✆ 98481 20142, 98492 86877.

గుడివాడ SN పురంలో మెయిన్‌రోడ్ ఆనుకొని ఉన్న బిల్డింగ్ బ్యాంకులకు, గోడౌన్స్‌కు, ఇన్సూరెన్స్‌లకు, హాస్పిటల్స్‌కు ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. ✆ 94401 50686

విజయవాడ గవర్నర్‌పేట గూడవల్లి వారి వీధి, బకింగ్‌హామ్ పోస్టాఫీస్ దగ్గర (11x30) 330చ||అ|| కమర్షియల్ షాపు అద్దెకు కలదు. ✆ 94404 57332.

1600 S.ft GF Plug & Play + 1600 S.ft FF Semi fur. Beside Prasanth Hos. MG Road, Labbipet. VJA. Con: 94401 80280, 85001 80280

హాస్టల్స్/హాస్పిటల్స్‌కు అనువైన 12 B/R విత్‌అటాచ్ బాత్‌రూమ్స్ 1&2 ఫ్లోర్లు అద్దెకు, చుట్టుగుంట సెంటర్ సిగ్నల్స్ దగ్గర, ఏలూరు రోడ్, విజయవాడ. ✆ 94905 11849.

3 షాపులు అద్దెకు
విజయవాడ, జవహర్ ఆటోనగర్ 3వ క్రాస్, 4వ రోడ్డులో మెయిన్‌రోడ్డు ఫేసింగ్‌తో మంచి వ్యాపార కూడలిలో షాపులు అద్దెకు కలవు.
✆ 96181 26161

VJA, భవానీపురం ఐరన్ కాంప్లెక్స్‌లో, హైదరాబాద్ మెయిన్ రోడ్‌కి దగ్గర, ప్లాటు నెం.45లో 1st ఫ్లోర్ 4,400 S.Ft. కమర్షియల్ స్పేస్ అద్దెకు. ✆ 94403 13198

విజయవాడ, సూరంపల్లి దగ్గర నూజివీడురోడ్‌కి 100 మీ|| దగ్గరలో 4,000గ|| 35x135 షెడ్డు మరియు 2,000గ|| స్థలం చుట్టూ కాంపౌండ్‌వాల్‌తో అద్దెకు కలదు వివరాలకు. ✆ 9440313198

2 WARE HOUSES FOR RENT
4000 Sft. కలిగిన 2 RCC స్లాబ్ వేర్ హౌస్‌లు లోడింగ్, అన్‌లోడింగ్‌కి అనువైన గ్రౌండ్ ఫ్లోర్స్, CNF ఏజెన్సీలకు, ముదలగువాటికి గొల్లపూడి, రాయనపాడు రోడ్డులో అద్దెకు కలవు.
✆ 81063 98466

గవర్నర్‌పేట చెరుకుపల్లివారి వీధిలో 1st ఫ్లోర్-3500, 2nd ఫ్లోర్ 3,500 & సెల్లార్ 2000 S.Ft. కమర్షియల్ స్పేస్ అద్దెకు. ✆ 82477 04069, 70931 77429

బందరురోడ్, పశువుల హాస్పిటల్ రోడ్‌లో (గ్రౌండ్+4ఫ్లోర్స్) 5ఫ్లోర్స్ కమర్షియల్ కాంప్లెక్ హోటల్స్, బ్యాంక్స్, ఆఫీస్‌లకు, C&Fలకు అద్దెకు (సెల్లార్ పార్కింగ్‌తో). ✆ 93962 21024

విజయవాడలో హైవే ఫేసింగ్‌తో కమర్షియల్ / రిటైల్ స్పేస్
లీజు / అద్దెకు
10,500 చ.అ.
మెజ్జనైన్ 2500 చ.అ.,
వెస్ట్‌సైడ్ ఎదురుగా, ఎనికేపాడు, విజయవాడ
9866 9966 44
8712 3355 77

మంగళగిరి, డాన్‌బాస్కో స్కూల్ సమీపంలో 60 అడుగుల రోడ్‌లో 6000S.Ft., గోడౌన్ అద్దెకు కలదు. Cont: ✆ 97034 52222.

VJA, గుణదల కార్మెల్ నగర్ చెవిటి, మూగ స్కూల్ ఎదురుగా 300 చ||గ||లలో 2000చ||అ|| రేకుల షెడ్ గోడౌన్ అద్దెకు కలదు. ✆ 95811 12222,77999 96666.

రామవరప్పాడులో 1500 S.Ft. గోడౌన్ నెల అద్దె 33 వేలకి ఇవ్వబడును. ✆ 94402 85626, 99483 41026.

VJA గవర్నర్‌పేట బిగ్ బజార్ వెనుక కార్నర్ బిల్డింగ్‌లో 1st ఫ్లోర్ 10x12 రూము అద్దెకు కలదు. ✆ 98482 43671.

VJA భవానీపురం RTC వర్క్‌షాప్ రోడ్, Flyover దగ్గర న్యూబిల్డింగ్ GF: 2,150S.Ft., 1st 2,150S.Ft., లిఫ్ట్‌తో ఆఫీస్/ గోడౌనుకు అద్దెకు ✆ 99626 70678, 74165 36153

WANTED

5000 S.Ft - 8000 S.Ft Shed / Godown Needed in and Around Vijayawada City Limits for Rent. ✆ 91770 01020, 98482 28128.

విజయవాడలో 10 సం. లు మరియు ఆ పైన సం.లు ఖాళీ స్థలం అర ఎకరం ఆ పైన లేదా గోడౌన్ తో కలిపి స్థలం లీజు కావలెను. ✆ 73311 36759

SECOND SALE

Commercial Gym Equipment for Sale in Vijayawada. Premium Quality, Well-Maintained. Ideal for Gyms & Studios ✆ 99121 28333.

JOBS

Required Male/Female to work in reputed brand Ice Cream and Shakes Store at Gurunanak Colony, Vijayawada. ✆ 95503 66766

Wanted Field Engineer for Power Plant Operations: B.Tech (Mech) with 3yrs. Exp. 2. Boiler Operator 2nd Class and DMPlant Lab Technician: B.Sc. (Chem) with 3yrs Exp. @ Work- Vizag. ✆98665 00432

Hiring Freshers! On the Job Training Provided Us IT Recruiter (Night Shift), Vijayawada. Any Degree, analytical Computer Communication Skills. Send resume. apply@certeconsulting.com

విజయవాడలో కరెంటు మీటర్లు మార్చుటకు అనుభవం కలిగిన ఎలక్ట్రీషియన్స్ కావలెను. వీక్లీ పేమెంట్స్. చదువు అవసరం లేదు. ✆ 97035 51122.

ట్రాన్స్‌పోర్ట్‌ఆఫీసులో అనుభవంగల డేటాఎంట్రీ ఆపరేటర్ M/F, Tally, GST బేసిక్ నాలెడ్జ్ Q: ఇంటర్, డిగ్రీ E:3Y టైం: 9.30-6.30 ఆటోనగర్ ✆ 90325 11412

ప్రముఖ కార్పొరేట్ సంస్థలో పని చేయుటకు Business Associates కావలెను. Sal: 25K + Ins. ✆ 93921 06179, 91214 91729

విజయవాడ, బెంజ్ సర్కిల్ దగ్గర KSS కన్సల్టెన్సీ (B.Tech & MBBS అడ్మిషన్స్) టెలికాలర్స్ (Female) కావలెను. 85009 24449, 85009 88399.

MORE CLASSIFIEDS ON PAGES 9

(c) eenadu

JOBS

ఆం.ప్ర. ప॥గో॥జిల్లా భీమవరం హోటల్‌లో చేయుటకు ఇండియన్ ఛైనీస్ మాస్టర్, ఆల్‌రౌండర్ మాస్టర్, సర్వీస్‌కు స్త్రీ/పు కావలెను. జీతం + వసతి + భోజనం. ✆ 99127 44447

నిరుద్యోగ యువతకి సువర్ణావకాశం. డా.రెడ్డీస్ ఫౌండేషన్ వారిచే కమ్యూనికేషన్ ఇంటర్వ్యూ, స్కిల్స్, కంప్యూటర్ కోర్స్‌లో 60 రోజుల ఉచిత శిక్షణ, ఉద్యోగం కల్పించబడును. వ: 18-28. 9381 668359

హనుమాన్‌జంక్షన్‌లో ఉన్న షాపునకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. హనుమాన్ జంక్షన్ లోకల్ వారు మాత్రమే సంప్రదించండి. ✆ 76808 27755.

రిసెప్షనిస్ట్ మరియు డైటీషియన్ కావలెను. విజయవాడలో ప్రముఖ షుగర్ హాస్పిటల్ నందు పని చేయుటకు అనుభవం కలిగిన రిసెప్షనిస్ట్ మరియు డైటీషియన్ B.Sc /M.Sc Nutrition వారు కావలెను. ✆ 90149 75729

Wanted Female Telecallers, Counsellors & Male Class Incharges for a reputed College in Labbipet. Pay upto 15K + Incentives. Qual: Any Degree. Age: 25-45 Yrs. Min 2 Yrs Exp. Ph : 91542 10069.

Wanted Packing boys for Medical Agencies Srinivasa Drugs, Bhavanipuram, Vijayawada. Ph: 97040 71271.

WANTED
తాడేపల్లి, విజయవాడలో నూతనంగా ప్రారంభమవుతున్న 200 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కొరకు నర్సింగ్ స్టాఫ్, టెక్నీషియన్స్, ల్యాబ్, ఫార్మసీ అవసరమైన ఇతర డిపార్ట్‌మెంట్స్ కొరకు స్టాఫ్ కావలెను.
ఇంటర్వ్యూ: 25, 26, 27 ఫిబ్రవరి
✆ 9053 755 999

Wanted– Sr. Manager (Business Development) Reputed Tyre Retreading Materials Distributor requires experienced Sr. Manager to develop dealer & customer network in Andhra Pradesh. Experience in Tyres, Lubricants, Automobile field essential. Attractive Salary + Incentives. Ph: 9000 009122.

Immediate openings for Customer Service Executives and Branch Managers in Cherukuri Group. Job Location: Andhra Pradesh. Quali: Min. Degree. Salary: Attractive Salary+ Incentives, Call: 9885206666, E-mail ID: hr@cherukurigroup.org.

Required for facility in Mallavalli: B.Tech, Diploma /Ag.BSc Freshers or Experienced & MBA/ Degree Commerce background Accounts (Tally Mandatory). TECH STAFF: ITI Fitters (3yrs exp in HVAC/ Ammonia/ Cold Room) & IOF Operators (Diploma / ITI). APPLY: opening.vja.sg@gmail.com WHATSAPP: +91 8886665311

WANTED
A Reputed Business Organisation Requires:
Male: Office Assistant / Accountant (1) Minimum 10 Years Exp. in Tally ERP 9 & Cloud Version
Capable of Handling the Following: (2) GST Working's & Filings (3) TDS Working's & Filings (4) Income Tax Working's & Filings (5) M.S.Office, Communication Through Mails (Letter's Drafting and Forwarding) (6) Priority given for 4 Wheeler Handling Person.
✆ 92464 76459

Required Accountant Cum Computer Operator with Tally Knowledge for Reputed NGO Rides to work in Nuzvid, Eluru Dist. ✆ 96037 44555, Mail: noblenagesh@gmail.com

Wanted Male Admin Incharges Qualification any Degree, Age Limit: 25 to 45 Years (must be married) Salary: 12000/- to 35000/- Working Location: Master Minds College, Vijayawada. Contact: 96761 96218.

Wanted workers LED walls for events, Age: 25-35, Degree/Diploma, good pay, full time/part time. ✆ 9948988915, 8520965661

Sales/Service Engg Q: Bsc/ Msc DIP. In Mech/ Chemical/ Electrical to Market Industrial Chemicals. Must Have Fluency in English & Hindi, Two Wheeler. 9963377188.

Office Asst. Reqd at FAPCCI. Degree & office exp. preferred. MS Word, Excel skills. Good communication skills. Send Resume: info@fapcci.in or WhatsApp: 9391422821.

Wanted Experience Housekeeping Supervisor for Hotel SK Riverfront, onetown, Vijayawada. ✆ 89783 00299.

Wanted Assistant Accountants B.Com. Grad, with Tally for Office @ Vijayawada, NTR Circle, 1 to 2Yrs. experience ✆ 94910 30372

EENADU e Classifieds

Wanted exp. L/U Supervisors & Computer Operators and Drivers to Work in C&F Agency depot Situated at Kankipadu vij. Mail: srilakshmienterprisesvjw@gmail.com. ✆ 92461 11973.

SAAVI GOLD & DIAMONDS
MARKETING Experience:Minimum 2 years Experience in Jewellery Industry
DRIVER Minimum Qualification 10th
GOLDSMITH Minimum of 3 to 4 years of Exp in Jewellery
PLEASE SEND YOUR CV OR CALL US ON
9885241372
hr@bombayjewellery.com
ON 24TH Feb, Tuesday.
MG ROAD, VIJAYAWADA.

Wanted Accountant with Tally Experience for a Reputed Firm. Female Preferred. Contact: ✆ 98489 12544.

Wanted Auto Cad Assistant Work at VJA, Qualification ITI draftsman. ladies Only. ✆ 99086 68913.

Wanted Female Tele callers for Loan Recovery, EMI Collections. Siddhartha Nagar Vijayawada. Ph: 93465 65807

Wanted Lady Assistants and Helper for a Dental Hospital, Kondapalli. Cont: ✆ 73868 05515

కావలెను: ప్రముఖ టూ వీలర్ ఫైనాన్స్ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవంగల కలెక్షన్ ఏజెంట్స్. జీతం15k -20k మరియు టెలికాలర్స్ జీతం12k-15k పటమట. ✆ 63098 80999

WANTED
▸ TELE CALLERS (Female) Any Degree, English fluency is must.
▸ ACCOUNTANTS (Female) Degree with Tally Knowledge.
▸ OFFICE ASSISTANTS (Female) Degree with Computer Knowledge.
▸ HARDWARE ENGINEERS (Male) Should have Knowledge in Printer Installations and Network Sharing.
▸ MARKETING EXECUTIVES (Male) Experience in Computers/Printers/ AC's / TV's/ Office Stationary for Banks & Corporates
▸ DRIVERS (Male) Below 40 Yrs.
▸ ELECTRICIANS
K.L COMPUTERS & PRINTERS
Opp.S.S.Convention, PVP Mall Opp. Road, Vijayawada.
Cont: 9032041574, 9246475192,
e-Mail: klcps2@gmail.com

విజయవాడ ప్లాస్టిక్ పరిశ్రమ నందు పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. అర్హత: 10th, ఇంటర్, ITI, డిప్లొమా. Email: infoampp2016@gmail.com ✆ 62810 45178. అడ్రస్: అమరావతి పాలీప్యాక్, D.No: 25-38, 4వ క్రాస్ రోడ్, కబేళా, VJA-12

విజయవాడ పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 25000+ (పెట్రోలు అలవెన్స్+ఇన్సెంటివ్స్) కలదు. 99662 71155, 92467 88755.

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

విజయవాడ ఎనికేపాడులో ప్రముఖ సంస్థ నందు పని చేయుటకు ★ అకౌంటెంట్ ★ లేడీ ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ ★ ఆఫీస్ బాయ్ కావలెను. ✆ 83673 36633

VJA, బందరురోడ్డులో ప్రముఖ 3 స్టార్‌హోటల్‌లో పనిచేయుటకు అనుభవం ఉన్న ★ ఫ్రంట్‌ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ ★ కిచెన్ సూపర్‌వైజర్స్ ★ కంప్యూటర్ బిల్లింగ్ ★ రెస్టారెంట్ వెయిటర్స్ ★ బెల్ బాయ్ కావలెను. ✆ 99515 19777

ప్రతాప్ హాస్పిటల్ ప్లాస్టిక్ సర్జరీ ఇనిస్టిట్యూట్‌కి విజయవాడకు ★ నర్సింగ్ స్టాఫ్, వీడియో ఎడిటర్, రిసెప్షనిస్ట్, సోషల్ మీడియా మేనేజర్ పోస్ట్‌లకు అర్హులైన అనుభవం ఉన్న అభ్యర్థులు కావాలి ✆ 77998 80139.

నర్సింగ్ హోమ్ నందు పని చేయుటకు నర్సులు (ANM) మరియు ల్యాబ్ టెక్నీషియన్లు కావలెను. ఉచిత వసతి కలదు. కానూరు, విజయవాడ. ✆ 96667 08089

వర్కర్స్ పోస్టుకు పురుషులు మరియు మహిళలు కావలెను. 10వ తరగతి పాసైనవారు మన్‌ఫార్ ఆయుర్వేదిక్ డ్రగ్స్, దూబగుంట వారి వీధి, గవర్నరుపేట, విజయవాడలో సంప్రదించండి. ఫోన్: 96037 88881. ఇంటర్వ్యూ టైమింగ్స్ (సోమ-శని)-సా॥ 5గం.లకు.

విజయవాడ గాంధీనగర్‌లో అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్ & జిరాక్స్ ఆపరేటర్ కావలెను. ✆ 91779 99831

భవానీపురం, గొల్లపూడి ప్రాంతాలలో పనిచేయుటకు Female Employee కావలెను. Q: Degree, జీతం: 10 - 15K + Inc ✆86950 69997, 72078 44457

75 ఏళ్ళ ఆరోగ్యంగా ఉన్న ఒంటరి ఆంధ్ర బ్రాహ్మణ మగవారికి అక్కడే ఉండి వంట పని ఇంటి పనులు చూసుకొనుటకు ఆడ/మగవారు అయినా బ్రాహ్మణ మనిషి కావలెను. ✆ 98480 12369

విజయవాడలో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు మార్కెటింగ్, టెలికాలర్స్, ఆఫీస్ అసిస్టెంట్స్ కమీషన్ మరియు శాలరీ పద్ధతిలో పనిచేయుటకు యువతి, యువకులు కావలెను. 95819 92977.

WANTED
A leading Community Service Trust in Krishna District, Andhra Pradesh is looking for experts to monitor their Civil projects within the district.
1. Accountant
Qul: B.Com / M.Com
Exp: 5 Years
2.Accounts/ Purchase Assistant
Qul: B.Com / M.Com
Exp: 3 Years
3. Civil Supervisor
Qul: Dip. In Civil Engg.
Exp: 3 Years
4.Deputy/ Asst. Manager
Qul: B.Tech. / Dip. In Civil Engg.
Exp: 3-5 Years
Interested candidates may send their Resume to the following email address within Ten days.
Email: raockv@yahoo.com

విజయవాడలో ప్రముఖఆఫీస్ MS Office, కంప్యూటర్ నాలెడ్జి గల టెలికాలర్స్ (F) కావలెను. శాలరీ: 12k - 15k + ఇన్సెంటివ్స్. 9133648666, 8919148666.

ప్రముఖ రియల్ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్‌చేయుటకు ఏజెంట్స్ కావలెను. ఫ్రీగా రియల్ఎస్టేట్ డిజిటల్‌మార్కెట్ ట్రైనింగ్ ఇచ్చి అత్యధిక కమీషన్‌ఇవ్వబడును ✆ 7386646808, 9059432775

పౌల్ట్రీ ఫారమ్స్‌లో పనిచేయుటకు షెడ్ సూపర్‌వైజర్లు కావలెను. (అర్హత: 10thపాస్). వివరాలకు: 94910 37194 చిరునామా: లీలానగర్ గ్రామం, నూజివీడు-విస్సన్నపేట రోడ్డు.

విజయవాడ అన్నదానంలో శాఖాహార వంటచేయుటకు అనుభవంగల వంటమేస్త్రీ కావలెను. హిందువులు మాత్రమే. వంటసమయం: 5AM to 7PM ✆9100427894

ప్రముఖ ప్లాస్టిక్ కంపెనీకి అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ మరియు డిజిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర ✆ 99494 78789.

డిజైనింగ్ వచ్చిన DTP ఆపరేటర్స్ సీనియర్స్/ జూనియర్స్ కావలెను. (Page Maker, ఫొటోషాప్, Coreldraw, Illustrater etc.) Rjy, 92466 57116

విజయవాడ చెర్రీస్ స్వీట్ షాప్‌నందు పనిచేయుటకు సేల్స్ బాయ్స్ & సేల్స్ గరల్స్ కావలెను. ✆ 91778 17557.

ఫర్నీచరు షోరూంనకు హెల్పర్లు కావలెను. Only Male. Q: 10th/Inter. 25-40 సం॥. అలంకార్ స్టీలు ప్రొడక్ట్స్, మ్యూజియంరోడ్డు విజయవాడ ✆ 70325 76667

ఆఫీస్ ఇన్‌ఛార్జ్ (M/F) మరియు ఆఫీస్‌బాయ్ కావలెను. VJA, లబ్బీపేటలో ప్రముఖ ఎడ్యుకేషన్ ఆఫీస్ నందు పనిచేయుటకు కావలెను. ✆ 79953 51919.

SV Express ఇంటర్నేషనల్ కొరియర్ సంస్థలో పనిచేయుటకు పికప్& ప్యాకింగ్ చేయుటకు ఆసక్తి ఉన్న బాయ్స్ కావలెను. Q:ఇంటర్, జీ:15K, గురునానక్ నగర్. VJA. ✆99596 46139

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ & రియల్ ఎస్టేట్ కంపెనీకి మార్కెటింగ్ పర్సన్స్, కార్ డ్రైవర్, DTP ఆపరేటర్ కావలెను. జీతం: 12,000 to 18,000 ✆ 94901 84848

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి, భోజ. 20K. ✆ 99120 11499, 99120 11899

RSSL అను ప్రముఖ సంస్థలో పనిచేయుటకు మోషిన్ ఆపరేటర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డెలివరి పర్సన్స్ కావలెను. అర్హత: 10th, ITI & ఏని డిగ్రీ. విజయవాడ. ✆ 91000 19295/89

విజయవాడ సూర్యారావుపేటలో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్, నర్సింగ్ స్టాఫ్, ఫార్మసిస్ట్ మరియు స్టాఫ్ కావలెను. ✆ 98856 66640.

విజయవాడలో హిందూ ఛారిటబుల్ ట్రస్టు నిర్వహించు అన్నదానము మరియు ట్రస్ట్ నిర్వహించు వివిధ కార్యక్రమాలను పర్యవేక్షించుటకు హిందూ సూపర్‌వైజర్ కావలెను. ✆ 89776 10237

నర్సులు, Lab Tech, ఫార్మసిస్ట్ ఆయాలు, సెక్యూరిటీలు బయోడేటాతో కలవండి. మక్కెన హాస్పిటల్స్, నక్కలరోడ్, విజయవాడ. ✆ 85000 74075, 0866-2441010

ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు: 18-30సం॥లోపు, హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 93921 33234

విజయవాడలో ఆటో మొబైల్ ఫైనాన్స్ కంపెనీలో ఫైనాన్స్ కలెక్షన్ చేయుటకు టూ వీలర్ డ్రైవింగ్ లైసెన్సు గల మేల్ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. ✆ 92478 64544

కార్‌డ్రైవర్ కావలెను. బెంజ్, ఆడి, జాగ్వర్ కార్స్ నడుపుటకు విజయవాడ, సూర్యారావుపేట పరిసర ప్రాంతాల్లో నివసించే అనుభవం గల 40-45 సం॥లోపు వారు సంప్ర. ✆ 94412 72777.

CC TV/ Solar సిస్టం సేల్స్ & సర్వీస్ సీసీ టీవీ టెక్నీషియన్స్ కావలెను. Qul: 10th, ఇంటర్, టూ వీలర్ మస్ట్. ✆ 94942 33533

రియల్ఎస్టేట్‌లో పనిచేయుటకు ఆఫీస్ స్టాఫ్ మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. MP. Developers సంప్ర. ✆ 94944 03040

సెంట్రల్ ఫర్నిచర్ షాపు నందు పనిచేయుటకు మగవాళ్ళ ఫిట్టర్ & Accountant కావలెను. విజయవాడ. ✆ 94903 98826

MARKETING/ SALES

Wanted Sales Executives to Promote School Books. Any Graduate with 2 to 3Y. Exp. with 2-Wheeler. Salary 15-25K+ TA+ Incentives. Whatsup Resume 8886436978.

FACULTY/ TEACHERS

Wanted Teachers (Fluent English) Front Office, Telecallers, PROs @ Bhavanipuram, VJA-12. ✆ 89773 04261, 97033 04261.

DRIVERS

Ashok Leyland 4 wheel auto driver required. Only for Vijayawada people Salary: 16,000 to 17,000/- ✆ 94401 53000.

BMPS ట్రాన్స్‌పోర్ట్ కంపెనీకి అనుభవం గల లైట్ & హెవీ లైసెన్స్ గల దోస్త్ డ్రైవర్స్ కావలెను
✆ 92480 18193

ACCOUNTING

Learn GST, TDS, EPF, ESI returns in 9 sundays with live examples (online zoom classes). ✆ 9292959527, 9640054074

MEDICAL

Wanted Doctors MD/MS with 3Yrs., Experience GM/GS/ Ortho/ Pedia/ Endro/ Uro/ Neuro at Vijayawada ✆ 93936 09999.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

Book your 5 lines Classified Colour Rs.1200/-
3Ads Package Rs.3250/-
5 lines Classified B/W Rs.1025/-
3Ads Package Rs.2575/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం
PH: 98496 97616

'విద్యుత్తు సుంకం సరికాదు'

గవర్నర్‌పేట: వినియోగదారులపై రూ.3,500 కోట్ల విద్యుత్తు సుంకం భారం మోపుతూ 'ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు సుంకం చట్టం 2026' ఆమోదించడం దుర్మార్గమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సి.హెచ్.బాబూరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వ చట్ట విరుద్ధ చర్యలకు కూటమి ప్రభుత్వం చట్టబద్ధత కల్పించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022, ఏప్రిల్ 8న వైకాపా ప్రభుత్వం.. 6 పైసలు ఉన్న విద్యుత్తు సుంకాన్ని 100 పైసలకు పెంచిందని గుర్తు చేశారు. వైకాపా జీవోలు చట్ట విరుద్ధమంటూ హైకోర్టు స్పష్టం చేసిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఈ తప్పును సరిదిద్దకపోగా.. సుంకం పెంపును సమర్థిస్తూ ఆదేశాలు జారీ చేయడం తగదన్నారు. చట్ట సవరణతో రూ.3,500 కోట్ల భారం పడుతుందని పేర్కొన్నారు. కోర్టు ఆదేశాల మేరకు యూనిట్‌కు 6 పైసలు మాత్రమే వసూలు చేయాలని, ఇప్పటికే వసూలు చేసిన బకాయిలను తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమిస్తామని ఆయన పేర్కొన్నారు.

మధ్యవర్తుల్లేని మార్కెటింగ్‌తో అన్నదాతలకు లాభం

ఆర్గానిక్ రైతోత్సవంలో కలెక్టర్ లక్ష్మీశ వెల్లడి

యంత్రాలు పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, దేవరత్, అంజనేయులు తదితరులు

సేంద్రియ కూరగాయలు పరిశీలిస్తున్న జేసీ ఇల్కియా, ఆర్డీవో మాధురి తదితరులు

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే - ఎ.కొండూరు: 'సేంద్రియ సాగు చేస్తున్న రైతులకు ప్రధాన సమస్య మార్కెటింగ్ చేసుకోవడం. . కొందరు తమ ఉత్పత్తులను తామే అమ్ముకుంటున్నారు.. చాలా మందికి ఎలా అమ్మాలో తెలియక మధ్యవర్తులతో నష్టపోతున్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రైతులే పంటలు అమ్ముకునేలా చేయడమే మా లక్ష్యం. మార్కెటింగ్ స్ట్రాటజీపై వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన రిసోర్స్ పర్సన్స్ రైతులకు అవగాహన కల్పిస్తారు.. ఆయా అంశాలను అందిపుచ్చుకొని లాభాల బాటలో పయనించవచ్చని' కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. సేంద్రియ సాగు విస్తరణే లక్ష్యంగా శనివారం కృష్ణారావుపాలెంలో ఆర్గానిక్ రైతోత్సవం పేరుతో నేచురల్ ఫార్మింగ్ మేళా నిర్వహించగా చక్కటి స్పందన లభించింది.

ట్రేసబులిటీతో మోసాలకు చెక్...

ప్రస్తుతం మార్కెట్‌లో సేంద్రియ ఉత్పత్తుల ముసుగులో మోసాలు జరుగుతున్నాయి. మనం కొనుగోలు చేస్తున్నది సేంద్రియ ఉత్పత్తులా కాదా అని నిర్ధారణ లేదు. దీనికి పరిష్కారంగా ప్రభుత్వం ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారిటీ నుంచి ధ్రువపత్రం అందిస్తోంది. ప్రత్యేక క్యూఆర్ కోడ్ మంజూరు చేస్తోంది. దాన్ని స్కాన్ చేస్తే ఆ పంట పండించిన రైతు వివరాలు, వాడిన సేంద్రియ ఎరువుల వివరాలు వస్తాయి. తద్వారా వినియోగదారులు అధికారికంగా నిర్ధారించుకుని కొనవచ్చని' కలెక్టర్ తెలిపారు.

ఓ ఆలోచనా... విప్లవం

సభకు అధ్యక్షత వహించిన ఏపీ ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారిటీ డైరెక్టర్ శ్యామల దేవరత్ మాట్లాడుతూ, 'మన పూర్వీకులు పర్యావరణాన్ని భద్రంగా మనకు ఇచ్చారు. మన వారసులకు అలాగే ఇవ్వాలంటే సేంద్రియ సాగులో ముందుకెళ్లాలి. సాగు ఖర్చులు తగ్గిస్తూ, నేలల సారవంతం కావాలన్నా, దిగుబడిలో ఉత్పాదకత పెరగాలన్నా ఆర్గానిక్ వ్యవసాయంతోనే సాధ్యం. జిల్లాలో సహజ వనరులు, వాతావరణం, భౌగోళిక పరిస్థితులు ప్రకృతి సాగుకు అనుకూలం.. రైతులంతా 'సేంద్రియ సాగు వైపు మొగ్గుచూపాల'ని' అన్నారు.

☛ కార్యక్రమంలో జేసీ ఇల్కియా, ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారిటీ డైరెక్టర్ సతీశ్, విజయ డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, రైతుసాధికార సంస్థ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శంకర్ నాయక్, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

విజయవాడలో నేడు..

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో ఆదివారం ఉదయం 10 గంటలకు ఎన్టీఆర్ ఆర్గానిక్ రైతోత్సవాన్ని (ప్రకృతి వ్యవసాయ మేళా) నిర్వహిస్తారు. వ్యవసాయంపై విస్తృత అవగాహన కల్పిస్తారు. రైతు-నిపుణుల పరస్పర చర్చ వేదికల ద్వారా సందేహాలను నివృత్తి చేస్తారు.

స్టాల్స్ వద్ద రైతుల సందడి

ఆర్గానిక్ ఉత్పత్తులతో తీర్చిదిద్దిన రంగవల్లులను తిలకిస్తూ..

కృత్రిమ మేధ సమాజ శ్రేయస్సుకే వినియోగించాలి

వెంకయ్యనాయుడిని సత్కరిస్తున్న అమరేంద్ర, రాజయ్య, రమేశ్, లలిత ప్రసాద్ తదితరులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: 'కృత్రిమ మేధ సమాజ శ్రేయస్సుకు ఉపయోగించాలి తప్ప విపరీత ధోరణులకు వినియోగించరాదని పూర్వ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు సూచించారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ మొగల్రాజపురంలోని పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ కళాశాలలో శనివారం జరిగిన పూర్వవిద్యార్థుల సంఘ స్వర్ణోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'ఏఐ వస్తే మానవ సంబంధాలు మంటగలుస్తాయనే భయం నెలకొంది. విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉండకుండా కట్టడి చేయాలి. ఉపాధి అవకాశాలు తగ్గే అవకాశం ఉందనే ఆందోళనకు తెరదించుతూ కొత్త అవకాశాలకు దారిచూపేలా చూడాలని వెంకయ్యనాయుడు సూచించారు. సామాజిక మాధ్యమాలు తప్పుడు అంశాలకు వేదికలుగా కాకుండా భావితరాలను మంచి మార్గంలో నడిపేలా ఉండాలన్నారు. క్రమశిక్షణ, నైతిక విలువలు, నిబద్ధత కలిగిన విద్యార్థులను సిద్ధార్థ కళాశాల అందిస్తూ దేశ, రాష్ట్ర ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. పూర్వ విద్యార్థులు పరిశోధనలపై దృష్టి పెట్టి జూనియర్లకు మార్గదర్శకంగా నిలవాలని సూచించారు. ఎక్కడ స్థిరపడ్డా మాతృ భాషను, చదువుకున్న విద్యాలయాన్ని, గురువులను మరువకూడదని వెంకయ్యనాయుడు సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ మేకా రమేశ్, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం కన్వీనర్ బోడేపూడి అమరేంద్ర, సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు మలినేని రాజయ్య, కళాశాల కన్వీనర్ నిమ్మగడ్డ లలిత ప్రసాద్ తదితరులు వెంకయ్యనాయుడిని సత్కరించారు. అనంతరం నిర్వహించిన వేడుకల్లో తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను పూర్వ విద్యార్థులు సత్కరించారు. కళాశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా ఉద్యమాలు

నాయకులతో చర్చిస్తున్న విద్యాసాగర్

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా సంఘం ద్వారా అనేక ఉద్యమాలు చేస్తున్నట్లు ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ పేర్కొన్నారు. శనివారం ఆయన నగరంలోని సంఘ జిల్లా కార్యాలయాన్ని సందర్శించి అక్కడ చేపట్టిన పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లా సంఘ కార్యాలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఆ దిశగా నాయకులు అందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. రాష్ట్ర కమిటీ పరంగా కూడా సహకారాలు అందిస్తామని చెప్పారు. దాదాపు రూ.14 వేల కోట్ల బకాయిలు ఈ ప్రభుత్వం చెల్లించేలా కృషి చేశామన్నారు. సంక్రాంతికి కూడా రూ.1180 కోట్ల డీఏ, డీఆర్‌ను ఉద్యోగులు, పింఛనుదారులకు చెల్లించే విధంగా ప్రయత్నించామని తెలిపారు. వేతన సవరణ కమిటీ ఛైర్మన్‌ను నియమించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సంఘ జిల్లా అధ్యక్షుడు ఆకూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. జిల్లా అన్ని తాలూకా యూనిట్‌లకు చెందిన నాయకులతో కలిసి వేగవంతంగా భవన నిర్మాణం పూర్తి చేసేలా కృషి చేస్తామని అన్నారు. సంఘ కార్యదర్శి వి.సీతారామయ్య, కోశాధికారి శోభన్‌బాబు, ఉపాధ్యక్షుడు సునీల్, నాయకులు హేమప్రకాష్, రమాదేవి, రజని, చలమలశెట్టి లక్ష్మీశ్రీనివాస్, కార్యదర్శి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యాసాగర్ ఆర్అండ్‌బీ అతిథి గృహంలో మంత్రి కొల్లు రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు.

సామాజిక సేవలో కెనరా బ్యాంక్ భాగస్వామ్యం

వసతి గృహాలకు ఇచ్చే వస్తువుల ఫెక్లీతో బ్యాంక్ అధికారులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : సామాజిక సేవా కార్యక్రమాల్లో కెనరా బ్యాంక్ భాగస్వామ్యం అవుతోందని విజయవాడ రీజనల్ హెడ్ ఎ.రత్నాకర్ అన్నారు. బ్యాంక్ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా వెలగలేరు, జి.కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాయకాపురంలోని రెండు సాంఘిక సంక్షేమ కళాశాలల బాలికల వసతి గృహాలు, కస్తూరిబాయిపేటలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాలకు టీవీ, ఎయిర్ కూలర్, కుర్చీలు వంటి వస్తువులు అందజేసినట్లు పేర్కొన్నారు. సమాజ సంక్షేమం, అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్నామని తెలిపారు.

ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌కు రూ.12 వేల లంచం

డిప్యూటీ తహసీల్దారు అరెస్టు

అనిశా అధికారులకు పట్టుబడిన అప్పారావు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం రూ.12వేలు లంచం తీసుకున్న డిప్యూటీ తహసీల్దారు (ఇన్‌ఛార్జి ఆర్ఐ)ను అనిశా అధికారులు వలపన్ని పట్టుకున్నారు. వాంబేకాలనీ జీ బ్లాక్ 265 ఫ్లాట్‌కు చెందిన ఉప్పాడ సాయి ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తున్నారు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం నార్త్ ఎమ్మార్వో కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. సదరు దరఖాస్తు ఇన్‌ఛార్జి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న డిప్యూటీ తహసీల్దారు చింతకాయల అప్పారావు వద్దకు వచ్చింది. సర్టిఫికెట్ మంజూరు కోసం రూ.15వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రూ.12వేలు ఇచ్చేందుకు సాయి అంగీకరించారు. తర్వాత అనిశా అధికారులకు ఫిర్యాదు చేశారు. అప్పారావును పట్టుకునేందుకు అనిశా అధికారులు రంగం సిద్ధం చేశారు. శనివారం ఉదయం రూ.12వేల నగదును సాయికి ఇచ్చి పంపించారు. ఇన్‌ఛార్జి ఆర్ఐ.. నగదు తీసుకుని లెక్కించి తన టేబుల్ సొరుగులో పెట్టుకున్నారు. ఆ వెంటనే అనిశా అధికారులు మధ్యవర్తుల సమక్షంలో దాడులు చేశారు. రసాయన పరీక్షలు చేసి.. లంచంగా తీసుకున్న సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. అప్పారావును అరెస్టు చేశారు.

సాంకేతిక ప్రతిభకు సాంస్కృతిక శోభ

విద్యార్థినుల నృత్యం

కానూరు, న్యూస్‌టుడే : సిద్ధార్థ డీమ్డు విశ్వవిద్యాలయంలో సుప్రజ్ఞ- 2026 కార్యక్రమంలో భాగంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అదరహో అనిపించాయి. శనివారం విశ్వవిద్యాలయం ప్రాంగణంలో జరిగిన ముగింపు కార్యక్రమంలో భాగంగా 50 విభాగాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు రూ.10 లక్షల నగదు బహుమతులు అందజేశారు. సాహిత్య పోటీల్లో భాగంగా విద్యార్థులకు క్విజ్, క్రియేటివ్ రైటింగ్, ఎక్స్‌టెంపోర్, స్పెల్‌బీ, కవితా రచనలు, వావవివాదం, సోలో, గ్రూపు డ్యాన్స్, సోలో, బృంద సింగింగ్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి పి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..మొత్తం దేశ వ్యాప్తంగా టెక్నో ఫెస్టివల్‌కు 3,500 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. సాంకేతిక ప్రతిభకు సాంస్కృతిక శోభ మరింత వన్నెతెచ్చిందన్నారు. కార్యక్రమంలో ప్రోవైస్‌ఛాన్సలర్ ఏవీ రత్నప్రసాద్, ప్రోగ్రాం కన్వీనర్ వి.మల్లిఖార్జున, రిజిస్ట్రార్ రవిచంద్, బావినేని పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

కలంకారీ కళను పరిరక్షించుకోవాలి

పెడన, న్యూస్‌టుడే: దేశ సంస్కృతి సంప్రదాయాలకు కలంకారీ హస్తకళలు ప్రతీకగా నిలుస్తాయని విజయవాడ జేడీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ విద్యార్థులన్నారు. పెడనలో ఈ పరిశ్రమను శనివారం సందర్శించిన విద్యార్థులు కలంకారీ ఆవిర్భావం, హస్తకళలు రూపుదిద్దుకునే విధానాన్ని పరిశీలించారు. కలంకారీకి ఫ్యాషన్ రంగంలో మంచి ఆదరణ ఉందని దేశ విదేశాల్లో ఈ దుస్తులకు యువత ఆసక్తి చూపిస్తోందన్నారు. సహజమైన రంగులతో రూపుదిద్దుకునే ఈ హస్తకళను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సులో కలంకారీ ఒక సబ్జెక్టుగా ఉందని విద్యార్థులు చెప్పారు. బ్లాక్ మేకింగ్‌లో జాతీయ అవార్డు గ్రహీతలు కొండ్రు గంగాధర్, కొండ్రు నరసయ్యను మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. అధ్యాపకులు మౌలిక, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రింటింగ్ విధానం తెలుసుకుంటున్న విద్యార్థులు

వారం రోజులే కాల్వలకు నీరు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలోని పంట కాల్వలకు ఈ నెలాఖారు వరకే నీటిని విడుదల చేయనున్నారు. ఆ తర్వాత నీటి విడుదలను నిలిపివేయాలని జలవనరుల శాఖ అధికారులు నిర్ణయించారు. గుంటూరు, బాపట్ల తదితర జిల్లాలకు మాత్రం మార్చి 15 వరకు ఇవ్వనున్నారు. నగరంలోని ప్రకాశం బ్యారేజీ నుంచి శనివారం 2,656 క్యూసెక్కులు విడుదల చేశారు. వీటిలో కృష్ణా తూర్పు ప్రధాన కాల్వకు 502, కృష్ణా పశ్చిమ ప్రధాన కాల్వకు 200, గుంటూరు ఛానల్‌కు 144 క్యూసెక్కుల మేర ఇస్తున్నారు. కృష్ణా తూర్పు ప్రధాన కాల్వ నుంచి కేఈబీకి 302, బందరు కాల్వకు 200 క్యూసెక్కుల చొప్పున వదిలారు. ప్రకాశం బ్యారేజీ వద్ద నీటి మట్టం 12 అడుగులకు గాను.. 11.9 అడుగులు ఉంది. పులిచింతల ప్రాజెక్టు నుంచి విద్యుత్తు ఉత్పాదన ద్వారా దిగువకు సుమారు 2,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. వాగులు, వంకల నుంచి వచ్చే నీటితో కలిపి ప్రకాశం బ్యారేజీకి సుమారు 2,650 క్యూసెక్కుల మేర వస్తోంది.

ప్రపంచానికి వామపక్ష సాహిత్యం అవసరం

'సామ్రాజ్యవాదం పెట్టుబడిదారి విధానపు అత్యున్నత దశ' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న శ్రీనివాసరావు, ఈశ్వరయ్య తదితరులు

విజయవాడ (గవర్నర్‌పేట), న్యూస్‌టుడే : సామ్రాజ్యవాద దోపిడీదారుల నియంతృత్వ పోకడలను అడ్డుకునేందుకు వామపక్ష సాహిత్యం ప్రపంచానికి చాలా అవసరమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. శనివారం రాత్రి గవర్నర్‌పేటలోని లెనిన్ విగ్రహం వద్ద విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ప్రజాశక్తి బుక్ హౌస్ సంయుక్త ఆధ్వర్యంలో 'రెడ్ బుక్ డే' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 'సామ్రాజ్యవాదం పెట్టుబడిదారి విధానపు అత్యున్నత దశ' అనే పుస్తకాన్ని సీపీఐ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శులు గుజ్జుల ఈశ్వరయ్య, వి.శ్రీనివాసరావు తదితరులు ఆవిష్కరించారు. ఈశ్వరయ్య మాట్లాడుతూ.. నేడు ప్రపంచవ్యాప్తంగా వామపక్ష, అభ్యుదయవాదుల ఆధ్వర్యంలో రెడ్ బుక్ డే ఆవిష్కరణలు జరుగుతున్నాయన్నారు. కమ్యూనిజం ఉన్నతమైందని, లెనిన్ భావజాలం ఈ ప్రపంచానికి అవసరమని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా రెడ్ బుక్‌ను కోట్లాది మంది కొనుగోలు చేసి అభ్యుదయ భావజాలాన్ని పెంచుకోవాలని కోరారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. వామపక్ష సాహిత్యాన్ని ప్రజలకు అందించేందుకు విశాలాంధ్ర, ప్రజాశక్తి సంయుక్తంగా ముందుకు రావడం శుభపరిణామమన్నారు. 2020లో వామపక్ష ప్రచురణకర్తలు ఏకమై రెడ్ బుక్ ప్రచురణలు ప్రపంచానికి అందించారని గుర్తు చేశారు. మార్క్సిజం, లెనినిజంపై వేలాది పుస్తకాలు అమ్ముడయ్యాయని తెలిపారు. తొలుత ప్రజానాట్యమండలి కళాకారులు విప్లవగేయాలను ఆలపించి.. ఆకట్టుకున్నారు. విశాలాంధ్ర విజ్ఞానసమితి డిప్యూటీ జనరల్ మేనేజర్ టి.మనోహర్‌నాయుడు అధ్యక్షత వహించారు. సమావేశంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, సీపీఐ ఎంఎల్ నాయకులు ఎన్.డి.పి.ప్రసాద్, లిబరేషన్ నాయకులు బంగారురావు, వామపక్ష నాయకులు జె.కిషోర్‌బాబు, ఎం.రామకృష్ణ, నాగభూషణ్, సుందర రామరాజు, జానకిరాములు, కాశీనాథ్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ హుండీ ఆదాయం రూ.2.89 కోట్లు

నగదు లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలోని హుండీలను శనివారం లెక్కించారు. మొత్తం రూ.2,89,12,052 నగదు వచ్చిందని ఆలయ అధికారులు తెలిపారు. నగదుతోపాటు బంగారం 171 గ్రాములు, వెండి 880 గ్రాములు వచ్చాయని చెప్పారు. వీటితోపాటు 820 యూఎస్‌ఏ డాలర్లు, 40 ఇంగ్లండ్ డాలర్లు, 31 మలేషియా రెగ్నిట్, 22 సింగపూర్ డాలర్లు, 105 యూఏఈ దిర్హామ్స్, 20 ఆస్ట్రేలియా డాలర్లు, 1/4 కువైట్ దినార్, 1 ఒమన్ రైల్, 400 ఒమాన్ బైసా, 55 యూరప్ యూరోస్, 505 కెనడా సీఏడీ, 1 సౌదీ రియాల్ వచ్చాయని అధికారులు వెల్లడించారు. ఆలయ ఈవో వీకే శీనానాయక్, ట్రస్టు బోర్డు ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ పర్యవేక్షించారు.

సాంస్కృతిక సంబరం.. సంప్రదాయ సౌరభం

ఈనాడు, అమరావతి: సంస్కృతి పరిఢవిల్లింది.. సంప్రదాయం ఉట్టిపడింది.. ఆకట్టుకునే వేషధారణలు, కనువిందు చేసే నృత్యాలతో అమరావతిలోని వీఐటీ-ఏపీ ప్రాంగణం సందడిగా మారింది. వార్షిక క్రీడా సాంస్కృతిక ఉత్సవం 'విటోపియా-2026' శనివారం ఆద్యంతం భిన్నంగా సాగింది. వివిధ దేశాలకు చెందిన వీఐటీ-ఏపీ విద్యార్థులు తమ జాతీయ పతాకాలు చేతబూని.. తమ ప్రాంత వస్త్రధారణ, సంప్రదాయాలను ప్రతిబింబించేలా వారి మాతృభాషలో గీతాలను ఆలపిస్తూ సందడి చేశారు.

ప్రకృతి ప్రేమికులు.. సేంద్రియ సైనికులు

- రసాయన రహిత సాగులో కర్షకుల అద్భుతాలు
- ఆర్గానిక్ రైతోత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా స్టాళ్లు

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే - ఎ.కొండూరు

నేల తల్లిని కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న ప్రకృతి ప్రేమికులు వారు.. రసాయనాలు లేకుండా పంటలు పండించాలన్న ప్రభుత్వ పోరాటంలో సేంద్రియ సైనికులు.. బియ్యం మొదలు కూరగాయలు, అపరాలు, ఫలాలను సేంద్రియ విధానంలో పండిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. శనివారం ఎ.కొండూరు మండలం కృష్ణారావుపాలెంలో నిర్వహించిన ఆర్గానిక్ రైతోత్సవంలో ఉత్పత్తులను ప్రదర్శించారు.

రెండెకరాలు.. 25 పంటలు

- **గం**పలగూడెం మండలం మేడూరుకు చెందిన **టి.కోటేశ్వరమ్మ** బీఎస్సీ అగ్రికల్చర్ చదువుతున్నారు. 2 ఎకరాల్లో 25 పంటలు పండిస్తున్నారు. బీజామృతం, ఘన, ద్రవ జీవామృతం స్వయంగా తయారు చేసి వాడుతున్నారు.
- ప్రధాన పంటలుగా వరి, మొక్కజొన్న, మినుముతో పాటు జీవవైవిధ్య పంటలైన నువ్వులు, అలసందలు తదితర చిరుధాన్యాలు, కూరగాయలు, ఆకుకూరలు సాగు చేస్తున్నారు.
- ప్రధాన పంటను ఆశించే చీడపీడల దృష్టిని జీవ వైవిధ్య పంటల పైకి మళ్లించి అధిక ఆదాయం పొందుతున్నారు.

మినుము, వరి, మొక్కజొన్నకు ఎకరానికి రసాయన సాగులో రూ.40 వేలు ఖర్చు అయితే.. ఈ విధానంలో రూ.18 వేల నుంచి రూ.20 వేలు లోపే అవుతోంది. కేజీ బియ్యం రూ.100-రూ.200, మినుము కేజీ రూ.180కు అమ్ముతూ లాభాల బాటలో ఉన్నారు.

వైవిధ్య రకాల అన్నదాత

ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లికి చెందిన **ప్రసాద్** రెండెకరాల్లో రొటేషన్ విధానంలో ఏడు వరి రకాలు పండిస్తున్నారు. కూజీపటాలియా, రక్తశాలి, చిట్టిముత్యాలు, రాజముడి, బ్లాక్ రైస్ తదితర రకాలు సాగు చేస్తున్నారు. వాటిలో రక్తహీనత నివారణ, రక్త శుద్ధి, పీసీవోడీ సమస్య నివారించే ఔషధ గుణాలున్నాయని చెబుతున్నారు. ఘన, ద్రవ జీవామృతాలతో పాటు వేప గింజల కషాయం, జామ, వేప, సీతాఫలం, రావి, జిల్లేడు వంటి ఆకులు, బెల్లంతో తయారు చేసిన కషాయాలు వాడుతున్నారు.

రసాయనాల వరికి ఎకరానికి రూ.40 వేల పెట్టుబడి.. వీటికి రూ.25 వేలే. దిగుబడి ఎకరానికి 30 బస్తాలు దాటుతోంది. సాధారణ బియ్యం కేజీ రూ.50-రూ.70. వాటి ధర కేజీ రూ.100-రూ.200.

RAILWAY RECRUITMENT BOARD
ANNUAL CALENDAR RECRUITMENTS
Notification Released
GROUP-D 21997 VACANCIES
LAST DATE: 2-3-26
మా ప్రత్యేకతలు :
2000 పేజీల మెటీరియల్ (తెలుగు / ఇంగ్లీషులలో)
తెలుగు మీడియంలో క్లాసుల నిర్వహణ
అనుభవజ్ఞులైన విషయ నిపుణులచే బోధన
ప్రతిరోజూ 6 గంటల చొప్పున కోచింగ్
లైబ్రరీ సదుపాయం, ఆన్‌లైన్ మోడల్ టెస్టుల నిర్వహణ
తెలుగు మీడియం క్లాసులు ప్రారంభం 16-3-2026 (1.30 pm - 8.00 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

ఉద్యోగం వదిలిపెట్టి..

చందర్లపాడు మండలం కాండ్రపాడుకు చెందిన **గోటిక వెంకటప్పరెడ్డి** ఎంబీఏ చదివారు. మంచి వేతనం వచ్చే ఉద్యోగం వదిలి అన్నయ్య ప్రోత్సాహంతో సేంద్రియ సాగు చేస్తున్నారు. నాలుగెకరాల్లో సుభాష్ పాలేకర్ విధానం 5 లేయర్ల పద్ధతిలో ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్, దేశవాళీ ఆవులు, కోళ్లు, చేపలు పెంచుతున్నారు. బీఆర్‌సీ (బయో రిసోర్స్ సెంటర్) ఏర్పాటు చేసి ప్రకృతి సాగు రైతులకు సేంద్రియ ఎరువులు అందిస్తూ శిక్షణ కూడా ఇస్తున్నారు.

జామ, బొప్పాయి, సీతాఫలం తదితర ఫలాలు, కూరగాయలు సాగు చేస్తున్నారు. నందిగామలో సొంతంగా స్టోర్ ఏర్పాటు చేసి ఉత్పత్తులు విక్రయిస్తున్నారు. ఏటా దాదాపు రూ.7 లక్షల ఆదాయం పొందుతున్నారు.

నేలమ్మ మురిసేలా.. రైతన్న మెరిసేలా..

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, ఆర్డీవో మాధురి, జేసీ ఇలక్కియా, ఏపీ ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారిటీ ఛైర్మన్ దేవదత్ తదితరులు

Exclusive
SSC
(Staff Selection Commission)
CGL / CHSL / MTS / GD CONSTABLES
and All other Competitive Exams
Batches on 24-2-2026 (1.30 pm - 8.00 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే - ఎ.కొండూరు: 'ఎన్టీఆర్ జిల్లాలో ప్రస్తుతం పండిస్తున్న వ్యవసాయ ఉత్పత్తులు స్థానిక అవసరాలకు సరిపోవడం లేదు. అందుకే లక్ష ఎకరాల్లో ప్రకృతి సేద్యాన్ని విస్తరించాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నామని' కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. సేంద్రియ సాగు విస్తరణే లక్ష్యంగా శనివారం ఎ.కొండూరు మండలం కృష్ణారావుపాలెంలో ఆర్గానిక్ రైతోత్సవం పేరుతో నేచురల్ ఫార్మింగ్ మేళా నిర్వహించారు. సేంద్రియ ఉత్పత్తులతో ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేశారు. రైతులు, వినియోగదారులకు నిపుణులతో శిక్షణ, అవగాహన కల్పించారు. వెయ్యి మంది రైతులు పాల్గొన్న కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి వివిధ అంశాలపై సేంద్రియ సాగు అభ్యున్నతికి చక్కటి ప్రణాళికలను వివరించారు.

సదస్సుకు హాజరైన రైతాంగం

- సమగ్ర వార్త 9లో

ఏమందురు.. ఈ దారుణాన్ని..?

- కాలం చెల్లిన ఔషధాలకు కొత్త తేదీలు
- 22 నకిలీ స్టాంపులు.. మందుల స్వాధీనం

ఈనాడు, అమరావతి

కాలం చెల్లిన ఔషధాలకు.. నకిలీ స్టాంపులతో కొత్తగా మళ్లీ తేదీలను మార్చేసి మార్కెట్‌లో విచ్చలవిడిగా అమ్మేస్తున్నారు. విజయవాడ, విశాఖ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు రెండు రోజులుగా నిర్వహించిన దాడుల్లో ఈదారుణం వెలుగుచూసింది. సత్యనారాయణపురంలో 'డైకాన్ హెల్త్ కేర్' ఔషధాల హోల్‌సేల్ సరఫరా సంస్థలో అధికారులు నిర్వహించిన తనిఖీల్లో కళ్లుబైర్లు కమ్మే వాస్తవాలు వెలుగుచూశాయి.

తొమ్మిది రకాల మందులకు...

మధుమేహం, గ్యాస్ సమస్యలకు వాడే తొమ్మిది రకాల మందులకు గడువు తేదీలు, వివరాలన్నీ నకిలీ రబ్బరు స్టాంపుల సాయంతో మార్చేస్తున్నారు. ఈ మందులకు ఇంకా గడువు 1, 2 నెలలు ఉండగానే.. మరో ఆరు నెలలు అదనంగా పెంచేస్తూ.. నకిలీ ముద్రలు వేస్తున్నారు. డైకాన్ సంస్థ నుంచి రూ.4 లక్షల విలువైన మందులు.. 22 నకిలీ స్టాంపులు, మందులపై పాత వివరాలను చెరిపేందుకు వినియోగించే షినాలిక్ డీ13ఎక్స్ ఎన్‌సీ టిన్నర్, మార్చేసిన బ్యాచ్ నంబర్లు, తయారీ తేదీలు, గడువు తేదీల ముద్రలతో కూడిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.



ఫిబ్రవరితో కాలం చెల్లిన మందులు | గడువు తేదీ కనిపించకుండా చెరిపేశారిలా.. | ఆగస్టు వరకు గడువు ఉన్నట్లు ముద్రించారిలా..

ఆర్‌ఎంపీలు లైసెన్స్‌లు లేకుండా..

జిల్లాలో పలువురు ఆర్‌ఎంపీలు కూడా లైసెన్స్ లేకుండా పెయిన్ కిల్లర్ మందు బిళ్లలు, ఇంజక్షన్లు, యాంటీ బయాటిక్స్ విచ్చలవిడిగా అమ్మేస్తున్నారు. వీరిపైనా డ్రగ్ కంట్రోల్ అధికారులు దాడులు నిర్వహించారు.

★ జగ్గయ్యపేట మండలం బలుసుపాడులో ఆర్‌ఎంపీ వల్లంకొండ గోపి వద్ద రూ.లక్ష విలువైన మందులను పట్టుకుని సీజ్ చేశారు.

★ జగ్గయ్యపేటలో తజ్ క్లినిక్ పేరుతో వైద్య సేవలు అందిస్తున్న ఆర్‌ఎంపీ షేక్ తాజుద్దీన్ నుంచి రూ.2 లక్షల విలువైన మందులు స్వాధీనం చేసుకున్నారు.

★ పెనుగంచిప్రోలు మండలం తోటచర్లలో ఆర్‌ఎంపీ బిత్రా బాలకృష్ణ వద్ద రూ.లక్షల విలువైన మందులను సీజ్ చేశారు.

★ దాడుల్లో జిల్లా డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ సహాయ సంచాలకులు పి.శ్రీరామమూర్తి, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు డి.సునీత, ఎ.కృష్ణ, కె.వి.భూపేష్, బి.గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ వేళలు
ఇఫ్తార్: (ఆదివారం) సాయంత్రం: 6.17
సహరి: (సోమవారం) ఉదయం: 5.11

అనివార్య కారణాలతో విజయవాడ- షార్జా సర్వీసు రద్దు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే : విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి షార్జా వెళ్లాల్సిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానం అనివార్య కారణాలతో శనివారం రద్దు అయ్యింది. దీంతో విమాన ప్రయాణికులు ఆందోళనకు దిగారు. వివరాలు ఇలా ఉన్నాయి.. మధ్యాహ్నం 12 గంటలకు బయలుదేరే షార్జా విమానం కోసం 163 మంది ప్రయాణికులు రెండు గంటలు ముందుగానే విమానాశ్రయానికి చేరుకున్నారు. షార్జా నుంచి రావాల్సిన విమానాన్ని అక్కడి పరిస్థితుల కారణంగా అధికారులు రద్దు చేశారు. ఈ క్రమంలో ప్రత్నామ్నాయ విమానాన్ని ఏర్పాటు చేయాలని ప్రయాణికులు నిరసన చేపట్టారు. ఆదివారం మధ్యాహ్నం 12.30 గంటలకు షార్జా పంపించేందుకు విమానయాన ప్రతినిధులు అంగీకరించడంతో ప్రయాణికులు ఆందోళన విరమించారు.

BANK Clerks POs
RRB (Railway Recruitment Board) SSC Staff Selection Commission
and All other Competitive Exams
Batches on 26-2-2026 (10 am - 1 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

FREE EDUCATION @ GERMANY
Get Admission to Top Public Universities
STUDY MASTER'S PROGRAMS
FREE COUNSELING
SEPTEMBER 2026 IN TAKE OPEN
EXPLORE NEW HORIZONS
FRANCE CYPRUS ITALY SWEDEN
FINLAND HUNGARY IRELAND
Benz Circle, Vijayawada
Contact Us
9666 27 8888
950 590 2476
GLOBAL DEGREES EDUCATION & MORE

మేయర్ భాగ్యలక్ష్మి సమక్షంలో చర్చ నేపథ్యంలో వాదోపవాదనలు

వీధి పేర్ల పంచాయితీ.. దద్దరిల్లిన కౌన్సిల్

- అజెండాలోని 165 అంశాల్లో 38 అవే..
- వైకాపా కార్పొరేటర్ల సొంత ప్రయోజనాలకు పెద్దపీట

ఈనాడు, అమరావతి - నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం శనివారం రసాభాసగా మారింది. పాలకవర్గ పదవీ కాలం మార్చి 18తో ముగుస్తోంది. ఇదే ఆఖరి సమావేశం. మొత్తం 165 అంశాలు అజెండాలో పెట్టారు. ఐదారు తప్ప.. మిగతావి మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో పాలక పక్షమైన వైకాపా సభ్యులు ఆమోదించుకున్నారు. అందులో ప్రజోపయోగ పనుల కంటే వైకాపా కార్పొరేటర్ల సొంత ప్రయోజనాల కోసం పెట్టినవే ఎక్కువ ఉన్నాయి. అజెండాలో 38 అంశాలు రహదారులకు పేర్లు పెట్టేవే ఉండడం గమనార్హం.

పుట్టబోయే పిల్లల పేర్లూ పెట్టుకోండి..

- పేర్లను ఆమోదించుకోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి. ఒకటో డివిజన్ కార్పొరేటర్ ఉద్దండు సునీత, ఆమె భర్త ఉద్దండు సురేష్, మరికొందరి పేర్లను రోడ్లకు పెట్టుకున్నారు. ఆ పేర్లను చూసి.. వైకాపా కార్పొరేటర్లే అసహ్యించుకుంటున్నారని, పుట్టబోయే పిల్లలు, మనవళ్ల పేర్లు కూడా పెట్టుకోవాలని తెదేపా ఫ్లోర్‌లీడర్ బాలస్వామి సహా పలువురు ఎద్దేవా చేశారు.
- ఇదే చివరి కౌన్సిల్ సమావేశం. కానీ.. మరోసారి సమావేశం ఏర్పాటు చేస్తామని మేయర్ ప్రకటించారు. కనీసం 30 రోజులు దాటాక.. 90 రోజుల్లోపు సమావేశం జరగాలి. అంత సమయం లేనప్పుడు.. మరో కౌన్సిల్ ఎందుకని తెదేపా కార్పొరేటర్లు ప్రశ్నించారు. నిధుల దుర్వినియోగం తప్ప ప్రయోజనం లేదన్నారు.
- పీపీపీ విధానంలో రోడ్ల నిర్వహణపై ఓ కార్పొరేటర్ నిరసనకు దిగారు. జీవో పత్రాలు చింపి పడేశారు. కౌన్సిల్ హాలులో చెత్త పోయడం సరికాదని మేయర్ మండిపడ్డారు.
- గుణదలలో మిగిలిన 70 ఇళ్ల స్థలాల్లో.. 37 మౌలిక వసతులకు, మిగతా 33 సీనియారిటీ ప్రకారం ఉద్యోగులకు కేటాయించేలా తీర్మానించారు.
- వైకాపా హయాంలో నాడు-నేడు పేరుతో పాఠశాలల్లో చేసిన అభివృద్ధి ఏమీ లేదని, నిధులు గోల్‌మాల్ చేశారని తెదేపా ఫ్లోర్‌లీడర్ బాలస్వామి ఆరోపించారు.
- కూటమి ప్రభుత్వం వచ్చాక కావాలనే నగర పరిధిలో.. వైకాపా పాలకపక్షం పారిశుద్ధ్య నిర్వహణను గాలికొదిలేసిందని తెదేపా తదితర కార్పొరేటర్లు పేర్కొన్నారు.

అబ్బురం.. సాంకేతిక సంబరం

టెక్నోఫెస్టివల్ సుప్రజ్ఞ-2026లో సత్తా చాటిన యువత

సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న జాతీయ స్థాయి టెక్నోఫెస్టివల్ సుప్రజ్ఞ- 2026లో సాంకేతిక విద్యార్థులు తమ నైపుణ్యంతో టెక్నాలజీని ఉపయోగించి అబ్బురపరిచే ప్రాజెక్టులు రూపొందించారు. వివిధ బ్రాంచులకు చెందిన విద్యార్థులు తమ లైవ్ ప్రాజెక్టులతో హోరాహోరీగా తలపడ్డారు.

- కానూరు, న్యూస్‌టుడే

కారులో షికారు..

సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మెకానికల్ విభాగంలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న సాయి వెంకట్ పవన్, షేక్ వలి, అజర్ మహమ్మద్ బృందం సభ్యులు గో-కార్ట్ మోడల్ రేసింగ్ కారును రూపొందించారు. ఇందులో యాక్టివా-2జీ ఇంజిన్, హైడ్రాలిక్ బ్రేక్స్, మాన్యువల్ స్టీరింగ్‌తో కారును రూపొందించారు. 110 సీసీ ఇంజిన్, గంటకు 60 కిలోమీటర్ల వేగంగా వెళ్లేలా తయారుచేశారు. ఇందుకు రూ.20వేలు ఖర్చు చేశామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మెకానికల్ విభాగాధిపతి నర్రా రవికుమార్ సాంకేతిక సహకారంతో తాము ఈ ప్రాజెక్టు రూపొందించామని వివరించారు. సుప్రజ్ఞలో ఈ ప్రాజెక్టు అత్యంత ఆకర్షణగా నిలిచింది.

ఎక్కువ లోడ్‌లు మోసేస్తుంది..:

సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయం సివిల్ విభాగానికి చెందిన వినయ్, ప్రశాంత్, దుర్గాప్రసాద్‌లు ఎక్కువ బరువులు మోసే తక్కువ బరువున్న ట్రస్ గిర్డర్ బ్రిడ్జిని రూపొందించారు. ఇందులో మొత్తం వుడ్, వాటిని కలపడానికి జిగురు ఉపయోగించారు. ఈ ప్రాజెక్టు చేయటానికి రూ.2 వేలు ఖర్చు చేశామన్నారు. ఈ మోడల్‌లో బ్రిడ్జిలు రూపొందించడం వల్ల భవిష్యత్తులో అతి తక్కువ ఖర్చుతో ఎక్కువ లోడ్‌లను మోసే చెక్క బ్రిడ్జిలను రూపొందించవచ్చన్నారు. ఈ ప్రాజెక్టుకు గైడ్‌గా బి.వెంకటరావు వ్యవహరించారన్నారు.

సంజ్ఞ అందిస్తే..

సంజ్ఞలు అందించడం ద్వారా నిర్ణీత కక్ష్యలో వెళ్లే రోబోను రూపొందించారు సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయం మెకానికల్ విద్యార్థులు మనోభిరామ్, దేవిశ్రీఅఖిల్, ప్రేమ్‌లు. ఇందులో ఈఎస్పీ -32 కంట్రోలర్, అల్ట్రాసోనిక్ సెన్సార్లు, ఆటోమెటిక్ డిటెక్టర్లను వినియోగించి రోబోకు సంజ్ఞల ద్వారా సూచించిన దారిలో వెళ్లేలా తయారు చేశారు. ఈ ప్రాజెక్టు చేయడానికి రూ.2 వేలు ఖర్చు చేశామని వివరించారు.

అర్ధరాత్రి దాటితే.. అక్రమార్కుల అలజడి!

ప్రభుత్వ భూముల్లో విచ్చలవిడి మట్టి తవ్వకాలు

ఈనాడు, అమరావతి

జిల్లాలో అర్ధరాత్రి మట్టి తవ్వకాలు ఊపందుకున్నాయి. అసైన్డ్, ప్రభుత్వ అనాధీన, డొంక భూముల్లో అక్రమార్కులు విచ్చలవిడిగా మట్టి తవ్వి తరలిస్తున్నారు. స్థానికుల నుంచి అధికారులకు తవ్వకాలపై సమాచారం అందడం.. వాళ్లొచ్చేలోపు లారీలు, జేసీబీలకు తాళాలు వేసి తవ్వేవాళ్లు పారిపోవడం.. కొన్ని రోజులుగా ఇదేతంతు. అధికారులొచ్చి.. కాసేపు వేచిచూసి వెళ్లిపోతున్నారు. వాళ్లు వెళ్లగానే.. మళ్లీ గద్దల్లా వాలి.. భూమిని గుల్ల చేస్తున్నారు. ప్రస్తుతం మట్టి ధరకు రెక్కలు రావడం.. ఎక్కడా దొరక్కపోవడంతో.. అక్రమార్కులు బరితెగించి.. తవ్వేస్తున్నారు.

సర్వే నంబరు 46, 39లో భారీ యంత్రాలు, టిప్పర్లను మోహరించి తవ్వకాలు

మూడు రోజులుగా...

కొత్తూరు పరిధిలోని సర్వే నంబరు 227లో వసంతరాయుల తిప్ప సమీపంలోని అసైన్డ్ భూములన్నీ.. కొంతకాలంగా అగాధాలుగా మారిపోతున్నాయి. అసైన్డ్ భూముల్లో కేవలం ఎన్వోసీలను చూపించి తవ్వుతుండడంతో అధికారులకు గ్రామస్థులు గత గురువారం సమాచారం ఇచ్చారు. వాళ్లొచ్చేసరికే.. యంత్రాలను వదిలేసి పారిపోయారు. మళ్లీ శుక్రవారం సాయంత్రం 6గంటల తర్వాత వచ్చి తవ్వకాలు మొదలెట్టారు. మైనింగ్ అధికారులు రాత్రివేళ రావడంతో మళ్లీ పారిపోయారు. ఆ తర్వాత శనివారమూ ఉదయాన్నే తవ్వకాలు మొదలెట్టారు. తాడేపల్లి వీఆర్వోలు సాయి, దుర్గారావు, గ్రామస్థులతో కలిసి రావడంతో తవ్వుతున్న వాళ్లంతా లారీలతో పరారయ్యారు. ఒక జేసీబీని పట్టుకున్నారు.

భూమి గుల్ల చేస్తూ...

కొత్తూరు పరిధిలో సర్వేనంబరు 45లో ప్రైవేటు భూముల్లో తవ్వకాలకు.. అనుమతులు తీసుకున్నారు. కానీ.. పక్కనున్న 46, 39లోని ప్రభుత్వ అనాధీన, డొంక భూముల్లో తవ్వేస్తున్నారు. రెండు జేసీబీలు, 15 లారీలను పెట్టి భూమిని గుల్ల చేసేస్తున్నారు. పది రోజుల కిందట రెవెన్యూ అధికారులకు సమాచారం రాగా.. వారొచ్చి వాహనాలను సీజ్ చేశారు. తవ్వేసిన గోతుల్లో కొన్నిచోట్ల మట్టి పోయించారు. ఆ తర్వాత నుంచి అర్ధరాత్రి మొదలుపెట్టి.. తెల్లవారుజాము వరకూ ప్రభుత్వ భూముల్లో తవ్వుతున్నారు. ఏకంగా.. భూమి నుంచి నీళ్లు బయటకొచ్చేంత లోతు వరకూ తవ్వేసి మట్టిని ఎత్తుకుపోతున్నారు. రాత్రంతా తవ్వడం.. ఉదయం వేళ అటువైపు ఎవరూ వెళ్లకుండా ముళ్లకంపలను వేయడం ఇదే తంతు. చివరికి గోతుల్లో అధికారులు కప్పించిన మట్టిని కూడా ఎత్తుకుపోతున్నారు.

నిర్యాణం
మా తండ్రి గారైన
శ్రీ రావెళ్ళ రామారావు గారు
తేది. 11-02-2026 బుధవారం మధ్యాహ్నం 1:45 ని.లకు స్వర్గస్థులైనారని తెలియజేయుటకు చింతించుచున్నాము. కావున తామెల్లరూ విచ్చేసి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని తెలియజేయడమైనది.
తేది : 25-02-2026 బుధవారం
విందు: ఉ॥ 12.00 గం॥ల నుండి
Scan for Location
కీ॥శే॥ శ్రీ రావెళ్ళ రామారావు గారు
జననం: 28-08-1950
మరణం: 11-02-2026
కుమారులు
అజయ్ బాబు, విజయ్ బాబు
సెల్ : 95151 32194, 99494 10433
కార్యస్థలం: కోలన్ రాఘవ రెడ్డి గార్డెన్స్ నిజాంపేట, హైదరాబాద్.

DHARMAKSHETRA INTERNATIONAL SCHOOL
MACHILIPATNAM
A 4.5-Acre Premium CBSE Campus | Fully Air-Conditioned | Expansion planned up to Grade 12
APPLICATIONS INVITED FROM QUALIFIED & EXPERIENCED PROFESSIONALS FOR THE FOLLOWING:
TEACHING STAFF
Pre-Primary (Nursery-Grade 2): Mother Teachers & TAs
Qualification: Graduation + ECCEd/Montessori + Phonics (B.Ed preferred)
Primary/Middle (Grade 3–7): All Subjects/ Telugu/Hindi
Qualification: Graduation /PG + B.Ed | CTET/TET preferred
Physical Education: Gr.1-7
Qualification: Graduation + B.P.Ed | Swimming/Skating preferred
Librarian: B.Lib/M.Lib
Art: Fine Arts Degree (B.Ed preferred)
Music: Degree/Diploma in Music
Dance: Degree/Diploma in Dance
Mandatory Requirements for all Positions:
2-5 yrs CBSE experience| Fluent English Communication
ACADEMIC & ADMIN
Principal | Academic Dean | Vice Principal | Coordinators
PG + B.Ed/M.Ed | 3-10 yrs leadership exp.
Receptionist | Parent Counsellor | Transport Coord. | IT Executive
Graduation/PG + relevant experience
BENEFITS
Attractive Salary + Accommodation + Transport & Lunch
Smart Classrooms + Continuous Training
Forward Resumes to: contact@dharmakshetraschools.org
www.dharmakshetraschools.org 9948 003311 / 9948 003322

నేడూ విద్యుత్తు బిల్లులు చెల్లించొచ్చు

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : సెలవు దినమైనప్పటికీ ఆదివారం జిల్లాలోని అన్ని విద్యుత్తు బిల్లుల వసూలు కేంద్రాలు తెరిచి ఉంటాయని ఎస్‌ఈ యు.హనుమయ్య తెలిపారు. వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏపీ సీపీడీసీఎల్ కస్టమర్ యాప్, గూగుల్‌పే, ఫోన్ పే, అమెజాన్ పే, బిల్ డెస్క్ యాప్‌ల ద్వారా చెల్లించవచ్చని ఆయన తెలిపారు.

కర్కశ తండ్రి.. కటకటాలపాలు

విజయవాడ(చిట్టినగర్), న్యూస్‌టుడే: కూతురితో అసభ్య ప్రవర్తన కేసులో నిందితుడిని కొత్తపేట పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. విజయవాడ శివారు ప్రాంతమైన వైఎస్‌ఆర్ కాలనీకి చెందిన 6వ తరగతి చదువుతున్న కూతురిపై తండ్రి (40) మద్యం మత్తులో పలుమార్లు అసభ్యంగా వ్యవహరించినట్లు కుమార్తె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించారు. అనంతరం అతడిని కోర్టులో న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచినట్లు సీఐ చినకొండలరావు తెలిపారు. బాలిక వసతి గృహంలోనే ఉన్నట్లు వివరించారు. తండ్రితో పాటు మేనమామ కూడా బాలిక పట్ల తప్పుగా వ్యవహరించినట్లు వస్తున్న ఆరోపణలు నిరాధారమని, నిజం కాదని సీఐ చినకొండలరావు, ఏసీపీ దుర్గారావు వివరించారు.

ధర వరలు

వంకాయలు-20/22, టమాటా-14, బెండ-24, పచ్చిమిర్చి-44, కాకర-30, బీర-26/24, క్యాలీ ఫ్లవర్-15/20, క్యాబేజి-14, క్యారెట్-24, దొండ-32, బంగాళదుంప-22, ఉల్లిపాయలు-22, గోరుచిక్కుళ్లు-26, దోస-16/26, సొర-8/10, పొట్ల-30, అరటికాయ-7/6, చామదుంప-24, అల్లం-76, మునగ-10/8, ఆకు కూరలు (కట్ట)-2. 50, కంద-40, బీట్ రూట్-26, కీర దోస-40, బీన్స్-60/70, క్యాప్సికమ్-60, చింతకాయలు-65, నిమ్మ (డజను)-36/48, కొత్తిమీర-5/10, పుదీనా-5/15, ముల్లంగి-8, పచ్చిమామిడి-20/25/30. (నిన్నటివి). నగరంలోని రైతుబజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి. - **న్యూస్‌టుడే, విజయవాడ రైతుబజారు**

భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ -2 - హైదరాబాద్

1వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్ - 500001. ఫోన్ : 040-24756467.

ఇ-వేలం ద్వారా అమ్మకపు ప్రకటన

RP No.1124 of 2024 తేది:11.02.2026

(బ్యాంక్‌లు మరియు ఫైనాన్షియల్ సంస్థల ఋణ బకాయిల వసూలు చట్టం, 1993తో చదువబడే ఆదాయపుపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూల్ రూల్ 38, 52(2) ప్రకారం అమ్మకం ప్రకటన)

(సిహెచ్-1): స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్ బ్రాంచ్, 5వ అంతస్తు, వెనుక బ్లాక్, హెచ్‌ఎమ్‌డబ్ల్యుఎస్‌ఎస్‌బి కాంపౌండ్, డి.నెం.6-2-915, ఖైరతాబాద్, హైదరాబాద్ - 500004. ప్రాతినిధ్యం వహిస్తున్న అసిస్టెంట్ జనరల్ మేనేజర్. ... సర్టిఫికేట్ హోల్డర్

(సిడి-1) మెస్సర్స్ పల్లవి ఎంటర్‌ప్రైజెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్, డి.నెం.6-22, ఎనికెపాడు, విజయవాడ - 521108.
(సిడి-2) గిరిజ మోడరన్ రైస్‌మిల్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్, డి.నెం.6-22, ఎనికెపాడు, విజయవాడ - 521108.
(సిడి-3) శ్రీమతి తాటికొండ సావిత్రి, భర్త: విశ్వనాథం, డి.నెం.29-2-12, రామ మందిరం వీధి, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002.
(సిడి-4) శ్రీమతి ఎ. వెంకట లక్ష్మీ గిరిజ, భర్త : రవి కుమార్ అట్లూరి, వృత్తి : బిజినెస్, డి.నెం. 29-1-30 & 29-1-23, మాలాది వారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ - 520002.
(సిడి-5) శ్రీమతి పోతూరి వెంకట రామ వనజ, భర్త: పి. శ్రీనివాస కుమార్, వృత్తి : బిజినెస్, నివాసం : డి.నెం. 40-15-2, నందమూరి వీధి, లైఫ్ స్టైల్, లబ్బీపేట, విజయవాడ - 520010.
(సిడి-6) పోతూరి శ్రీనివాస కుమార్, తండ్రి : పి. వెంకట రత్నం, వృత్తి : బిజినెస్, నివాసం : డి.నెం. 40-15-2, నందమూరి వీధి, లైఫ్ స్టైల్, లబ్బీపేట, విజయవాడ - 520010.
(సిడి-7) కరమూరి వెంకట పల్లవి, భర్త: కె.వి. ఉదయ్ మాధవ్, వృత్తి : బిజినెస్, డి.నెం.22-12-1/3, కారుమూరి వారి వీధి, ఎలిమెంటరీ స్కూల్ ఎదురుగా, గ్రామకంఠం, భీమవరం - 534201.
(సిడి-8) పూటుకూరి వైశాలి, భర్త: వెంకట అజయ్ కృష్ణ, వృత్తి : బిజినెస్, డి.నెం. 29-2-12, రామ మందిరం వీధి, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002.
(సిడి-9) పూటుకూరి వెంకట అజయ్ కృష్ణ, తండ్రి : వెంకట వీరేశ్వరరావు, వృత్తి : బిజినెస్, డి.నెం.29-2-12, రామ మందిరం వీధి, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002.
(సిడి-10) తాటికొండ విశ్వనాథం, తండ్రి : లక్ష్మీ కాంతయ్య, వృత్తి : బిజినెస్, డి.నెం.29-2-12, రామ మందిరం వీధి, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002. ... సర్టిఫికేట్ డెటార్స్

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్‌లు మరియు ఫైనాన్షియల్ సంస్థల ఋణ బకాయిల వసూలు చట్టం 1993 యొక్క 19(22) విభాగం పరిధిలో మహారాజశ్రీ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-2, హైదరాబాద్ వారిచే రికవరీ సర్టిఫికేట్ ఆర్‌పి నెం.1124/2024, తేది.10.12.2024న జారీచేయబడినది.

రికవరీ సర్టిఫికేట్‌లో సూచించిన రూ.34,33,41,486.23 పై (అక్షరాల ముప్పై నాలుగు కోట్ల ముప్పై మూడు లక్షల నలభై ఒక్క వేల నాలుగు వందల ఎనభై ఆరు [illegible]

[illegible]

అస్తుల వివరణ

[illegible]

13. కృష్ణాజిల్లా, విజయవాడ, గుణదల సబ్ రిజిస్ట్రార్, కృష్ణాజిల్లా, విజయవాడ రూరల్, ఎనికెపాడు గ్రామం - 521108, ఆర్.ఎస్.నెం.159/1 లోని ఎ.0.04.1/4 సెంట్లు విస్తీర్ణం గల ఫ్యాక్టరీ స్థలం శ్రీ తాటికొండ విశ్వనాథం, తండ్రి : లక్ష్మీ కాంతయ్య గారికి చెందినది. హద్దులు: ఉత్తరం : తాటికొండ విశ్వనాథం గారి భూమి, దక్షిణం : పొట్లూరి జనార్థన మూర్తి గారి భూమి, తూర్పు : తాటికొండ విశ్వనాథం గారి భూమి కొంతమేర మరియు పొట్లూరి జనార్థన మూర్తి గారి భూమి కొంతమేర, పడమర : తాటికొండ విశ్వనాథం గారి భూమి.

పైన తెలిపిన ఆస్తులు మొదటగా ప్రతివాది నెం.2 అనగా గిరిజ మోడరన్ రైస్‌మిల్స్‌నకు తనఖా పెట్టినారు. అవే ఆస్తులను ప్రతివాది నెం.1 అనగా పల్లవి ఎంటర్‌ప్రైజెస్‌కు మంజూరు చేసిన ఋణ సౌకర్యాలను కవర్ చేయడానికి పొడిగించారు.

షెడ్యూలు - డి:

వ.సం.	మెషినరీ / ఎక్విప్‌మెంట్ వివరములు	తయారీ / సప్లయర్ / మోడల్	వయస్సు (సం॥లలో)	పరిమాణం	మెషినరీ యొక్క సామర్థ్యం
1	Steam Boiler (husk fired) with FD Fan-1 No., PPA Fan-1 No., ID Fan-1 No., Fuel Handling System, Ash Handling, Bag Filer-2 No., Cyclone Filter-1 No., Boiler Feed, Water Pumps-2 Nos., Electrical panels, cables & fittings, Steam lines & Supporting structures etc.,	Thermax	15	1	25 TPH
2	Steam Turbo generator set	Triveni/Toyo Denki Power Systems	15	1	2.5 MW/3125 KVA
3	Distributed Control System (DCS)	Rock Well Automation	15	1	....
4	Battery System	Micro Power System	15	1	....
5	Water Treatment Plant incl. RO & DM plants	.....	15	1	30 TPH
6	EOT Crane	Grip Engineers Pvt Ltd.	15	1	5 Ton
7	Cooling Tower (2 Cell)	Paharpur	15	1	....
8	Air Compressor with Dryer & Receiver	Elgi/E30	15	1	....
9	Air Compressor with Dryer & Receiver	Atlas Capco/GA45	15	129 LPS	....

వేలం వివరములు

వేలం తేది	బిడ్ సమర్పించుటకు చివరి తేది	వేలం సమయం	రిజర్వు ధర	ధరావత్తు (10%)	బిడ్ పెంపుదల మొత్తం
26-03-2026	24-03-2026	ఉ॥ 11.30 గం.ల నుండి మ॥ 12.30 గం.ల వరకు	రూ. 115,83,88,000/-	రూ. 11,58,38,800/-	రూ. 1,00,000/-

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో హైదరాబాద్ వద్ద 11వ రోజు ఫిబ్రవరి, 2026న జారీచేయబడినది)

సం/- (డి.వి. సుబ్రహ్మణ్యం), రికవరీ ఆఫీసర్,
డెట్ రికవరీ ట్రిబ్యునల్ - 2, హైదరాబాద్ - 500001

సౌర విద్యుత్తు వినియోగదారులకు ఊరట

రూ.59.83 లక్షల మిగులు బకాయిల చెల్లింపు ★ 'ఈనాడు' కథనానికి స్పందన

సూర్యారావుపేట, న్యూస్‌టుడే

ఎన్టీఆర్ జిల్లా సౌర విద్యుత్తు వినియోగదారులకు 'మిగులు' విద్యుత్తు చెల్లింపు ప్రక్రియను ఆ శాఖాధికారులు చేపట్టారు. ప్రతి నెలా ఉత్పత్తి అయిన సౌర విద్యుత్తును వాడుకోగా.. మిగిలిన విద్యుత్తును ప్రభుత్వం తీసుకుంటుంది. యూనిట్‌కు రూ.2.09ల మేర చెల్లిస్తుంది. కానీ దాదాపు 7 నెలలుగా నగదు ఇవ్వడం లేదు. ఈ ప్రక్రియ జాప్యమవుతున్న వైనంపై ఈ నెల 4న 'మిగులు నగదు... అందక దిగులు' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది.

విద్యుత్తు శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించారు. వినియోగదారుల మిగులు యూనిట్ల బకాయిలను తక్షణమే చెల్లించాలంటూ ఈ నెల 4వ తేదీనే ఏపీసీపీడీసీఎల్ అన్ని జిల్లాల సర్కిల్ అధికారులు చీఫ్ జనరల్ మేనేజర్ ఆర్‌సీహెచ్.శ్రీనివాసరావు ఆదేశాలు జారీ చేశారు. దీంతో చెల్లింపు ప్రక్రియను మొదలుపెట్టారు.

4,400 మందికి రూ.59.83 లక్షలు.. ఎన్టీఆర్ జిల్లాలో 4,400 మంది విద్యుత్తు వినియోగదారులు ఉన్నారు. వీరికి మే నెల వరకు బకాయిల మొత్తాన్ని జనవరి నెలలో చెల్లించారు. తాజాగా జూన్ నుంచి 5 నెలల బకాయిలు రూ.59.83 లక్షలు విడుదల చేశారు. వీటికి సంబంధించిన చెక్కులను శనివారం బ్యాంకుకు పంపించారు. సోమవారం ఖాతాదారుల ఖాతాల్లో సొమ్ము జమవుతుంది. ఇకపై మార్చి నెల నుంచి ఏ నెల మిగులు నగదు.. అదే నెలలో ఖాతాలో జమ అవుతుందని అధికారులు ప్రకటించారు. కాగా కృష్ణాజిల్లాలో 4,636 మంది వినియోగదారులకు రూ.33.45 లక్షలు జమయ్యాయి.

విజయవాడలోనూ రైల్వే ఉద్యోగాల బాధితులు

డీఆర్ఎం కార్యాలయం కేంద్రంగా దందా

విజయవాడ, న్యూస్‌టుడే

రైల్వే శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిన కేసులో బాధితుల సంఖ్యలో భారీగా పెరుగుతోంది. మచిలీపట్నం కేంద్రంగా రెండేళ్లుగా జరుగుతున్న ఈ దందాలో విజయవాడకు చెందిన బాధితులు పెద్ద సంఖ్యలో ఉన్నట్లు పోలీసుల విచారణలో తేలింది. మచిలీపట్నానికి చెందిన రైల్వే ఉద్యోగి కిషోర్‌తో పాటు విజయవాడకు చెందిన కొంతమంది రైల్వే ఉద్యోగులు, కార్మిక సంఘ నాయకులు సహకరించినట్లు సమాచారం. విజయవాడ డీఆర్ఎం కార్యాలయం కేంద్రంగా ఈ మొత్తం తతంగం కొనసాగింది. రైల్వేలో టీసీ, క్లర్క్ ఇతర విభాగాల ఉద్యోగాల పేరుతో నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్లు సృష్టించి చాలా మంది బాధితులను మోసం చేసిన విషయం తెలిసిందే. ఈ దందాలో డీఆర్ఎం కార్యాలయంలో పని చేసే కొందరు ఉద్యోగుల పాత్ర ఉన్నట్లు రైల్వే విజిలెన్స్, మచిలీపట్నం పోలీసుల విచారణలో బయటపడింది. ఈ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న రైల్వే ఉద్యోగి కిషోర్ ఇచ్చిన సమాచారంతో విచారణను వేగవంతం చేశారు. రబ్బరు స్టాంపులతో పాటు నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్లు తయారు చేసింది డీఆర్ఎం కార్యాలయంలోనే అని తేలింది. ఇప్పటి వరకు మచిలీపట్నం పరిసర ప్రాంతాలకు చెందిన బాధితులే ఎక్కువగా ఉన్నట్లు తేలగా.. తాజాగా విజయవాడలోనూ సుమారు 50 మందికిపైగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఒక్కో బాధితుల దగ్గర రూ.ఐదు లక్షల నుంచి రూ.10 లక్షల చొప్పున వసూలు చేసినట్లు పోలీసులు విచారణలో తేలింది. ఈ లెక్క ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. విజయవాడ కేంద్రంగా గతంలోనూ ఇటువంటి సంఘటనలు జరగగా రైల్వే విజిలెన్స్, రైల్వే ఇంటెలిజన్స్ విభాగం చూసీచూడనట్లు వ్యవహరించడంతో బాధితులు సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. డీఆర్ఎం కార్యాలయంలో పని చేసే కొందరు సిబ్బందితో పాటు కొందరు రైల్వే కార్మిక సంఘం నేతలు కూడా ఈ ఘటనతో సంబంధం ఉన్నట్లు సమాచారం.

బాధితులకు న్యాయం దక్కేనా..?

గతంలోనూ ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోగా రైల్వే విజిలెన్స్ విభాగం తూతూ మంత్రంగా విచారణ జరిపి చేతులు దులుపుకొన్నారు. రైల్వే కార్యాలయాల్లో విజిలెన్స్ ఫోన్ నెంబర్లు, అడ్రస్సుతో బోర్డులు ఏర్పాటు చేసినా అలంకార ప్రాయంగా మిగిలిపోతున్నాయి. భారీగా స్థాయిలో అవినీతి జరుగుతున్నా గడిచిన ఐదేళ్లుగా ఒక్క కేసు కూడా విజిలెన్స్ విభాగం నమోదు చేయకపోవడం గమనార్హం. ఈ వ్యవహారంపై రైల్వే జీఎం కార్యాలయం నుంచి ఉన్నతాధికారులు ఆరా తీసినట్లు సమాచారం.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా

అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగ వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, అన్ని కులాల ప్రభుత్వ ఉద్యోగ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. **విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదిక**గా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (22 ఫిబ్రవరి 2026)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు: 95501 28306 & 92475 28829 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

'హిందువుల మనోభావాలు దెబ్బతీశారు'

మాట్లాడుతున్న గద్దె అనూరాధ. వేదికపై శ్రీరామ్, అమ్ములు, చిట్టిబాబు, రఘురామరాజు తదితరులు

పటమట, న్యూస్‌టుడే: శాసనమండలిలో వైకాపా ఎమ్మెల్సీలు వెంకటేశ్వర స్వామి చిత్రపటాలను రాజకీయ ప్రదర్శనల ఉపయోగించడం సరికాదని, దేవుని చిత్రపటాలతో రాజకీయాలు తగవని ఎన్టీఆర్ జిల్లా తెదేపా అధ్యక్షురాలు గద్దె అనూరాధ మండిపడ్డారు. శాసనమండలిలో వైకాపా సభ్యుల తీరును నిరసిస్తూ శనివారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో కూటమి నేతలతో కలిసి ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. వైకాపా ఎమ్మెల్సీలు ఇప్పటికైనా చేసిన తప్పును ఒప్పుకుని హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా భాజపా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ దేవుడి చిత్రాలను అడ్డు పెట్టుకుని రాజకీయం చేయడం వైకాపా నేతల దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. జగన్ సూచనతో వారు వ్యవహరించిన తీరు అత్యంత బాధాకరమని విమర్శించారు. జనసేన నేత గాదిరెడ్డి అమ్ములు మాట్లాడుతూ హిందూ మత విశ్వాసాలను కించపరిచే విధంగా వ్యవహరించడం ప్రజలు సహించరన్నారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఎన్టీఆర్ జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు, ఏపీ బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ సలహా కమిటీ ఛైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ ఛైర్మన్ ఎరుబోతు రమణారావు, నాయకులు పాల్గొన్నారు.

తిరుపతమ్మ తిరునాళ్లలో నిబంధనలు పాటించాలి

మాట్లాడుతున్న ఆర్డీవో బాలకృష్ణ. పక్కన అధికారులు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలులోని తిరుపతమ్మ అమ్మవారి తిరునాళ్లలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు నిబంధనలు పాటించాలని ఆర్డీవో కె.బాలకృష్ణ సూచించారు. స్థానిక అమ్మవారి సత్రాల్లో శనివారం మార్చి 4 నుంచి జరగనున్న తిరునాళ్లపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గతేడాది జెయింట్‌వీల్ తొట్టి ఊడిపోయి రోడ్డుపై పడటంతో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలైన విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇటువంటి ఘటనలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆర్‌అండ్‌బీ, దేవాదాయ, విద్యుత్తు శాఖ అధికారులు పరిశీలించిన తర్వాతే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఇవ్వాలని చెప్పారు. ఇష్టానుసారం పెడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశానికి వేర్వేరు శాఖల అధికారులు గైర్హాజరు కావడంపై ఆర్డీవో అసహనం వ్యక్తంచేశారు. ఈ నెల 26న మరోసారి సమావేశం నిర్వహిస్తానని.. అప్పుడు కూడా రాకపోతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానన్నారు. మార్చి 7న అనిగండ్లపాడు నుంచి అమ్మవారి పుట్టింటి పసుపు కుంకుమల బండ్లు వస్తాయని తెలిపారు. ఆలయ ఈవో మహేశ్వరరెడ్డి, ఈఈ రమాదేవి, తహసీల్దారు శాంతలక్ష్మి, ఎంపీడీవో శ్రీను, ఎస్సై అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

శస్త్రచికిత్సకు రూ. 7 లక్షల ఆర్థిక సాయం

కానిస్టేబుల్ కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఏసీపీ దామోదర్, సజ్జా లక్ష్మి, కిశోర్

పటమట, న్యూస్‌టుడే: మాచవరం పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న దిలీప్ కుమారెకు జన్యుపరమైన సమస్యలు రావడంతో మాటలు రాలేదు. దొరికిన ప్రతి చోట అప్పు చేసి రూ.16 లక్షలతో పాపకు శస్త్రచికిత్స చేయించారు. పాప మాట్లాడుతోంది. ఇప్పుడు బాబుకు కూడా అదే సమస్య రావడంతో మళ్లీ శస్త్ర చికిత్స చేయాలని వైద్యులు పేర్కొన్నారు. దానికి రూ.16 లక్షలు అవసరమైంది. ఇప్పటికే అప్పుల భారంతో కూరుకుపోయిన అతనికి ఏం చేయాలో అర్థం కాలేదు. సీఎంఆర్ఎఫ్ కోసం ప్రభుత్వ సాయం కోరితే నీవు ప్రభుత్వ ఉద్యోగివి అర్హత లేదన్నారు. డబ్బులు దొరికే పరిస్థితి లేదు. ఆ సమయంలో ఏసీపీ దామోదర్ తన తోటి సిబ్బందికి విషయాన్ని తెలిపారు. దీంతో కమిషనరేట్‌లో పోలీసులంతా ఏకమై సుమారు రూ.6 లక్షల వరకు సమకూర్చారు. వ్యక్తిగత రుణం రూ.3 లక్షలు తీసుకున్నారు. ఇంకా శస్త్ర చికిత్సకు రూ.7 లక్షలు కావాలి.

పెద్ద మనసు చాటుకున్నారు .. మిగిలిన నగదు సర్దుబాటుకాకపోయినా, మిగిలిన నగదు తాను సమకూర్చుతానని ఏసీపీ దామోదర్ వైద్యులకు చెప్పడంతో వారం రోజుల క్రితం శస్త్రచికిత్స చేశారు. ప్రస్తుతం బాబు పరిస్థితి బాగానే ఉంది. ఏసీపీ దామోదర్ తన పరిచయస్తులు, పవర్ మెక్ సంస్థల అధినేతలు సజ్జా లక్ష్మి, కిశోర్‌ను సంప్రదించడంతో వారు స్పందించి రూ.7 లక్షలను శనివారం ఏసీపీ దామోదర్ సమక్షంలో దిలీప్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కానిస్టేబుల్ కుటుంబం తమ కుమారుడి శస్త్ర చికిత్సకు సహకరించిన ఏసీపీ దామోదర్‌తోపాటు పవర్ మెక్ సంస్థల అధినేతలు సజ్జా లక్ష్మి, కిశోర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగాలకు తెలుగు అర్హత తప్పనిసరి చేయాలి

వేదికపై వెంకయ్యనాయుడు, ఉమామహేశ్వరరావు, గోపాలకృష్ణ తదితరులు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఆల్ ఇండియా సర్వీసులు మినహా అన్ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు తెలుగు భాష అర్హతను తప్పనిసరి చేయాలని... తెలుగు తెలిసిన వారికే ఉద్యోగాలు ఇవ్వాలని మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు సూచించారు. శనివారం తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ భాషాసాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో పొట్లూరి హరికృష్ణ ఆధ్వర్యంలో ప్రపంచ తెలుగు కవుల మహాసభలు కార్యక్రమం నిర్వహించారు. దీనికి వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రష్యా, చైనా, జర్మనీ, ఫ్రాన్స్ వంటి దేశాలు ఉన్నత విద్యను మాతృభాషలోనే అందిస్తున్నాయని గుర్తుచేశారు. కొత్త జాతీయ విద్యా విధానం కూడా ప్రాథమిక విద్య మాతృభాషలోనే జరగాలని సూచిస్తోందని తెలిపారు. తెలుగు కవులు, రచయితలను సత్కరించడం ద్వారా భాషా సంస్కృతిని ప్రోత్సహించవచ్చని పేర్కొన్నారు. స్మార్ట్ ఫోన్ల ప్రభావంతో కుటుంబ బంధాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యమైన బాల సాహిత్యాన్ని ప్రోత్సహించేందుకు చందమామ, బాలమిత్ర వంటి పత్రికలను పునరుద్ధరించాలని కోరారు. తెలుగు భాషా పరిరక్షణ [illegible] కళ్యాణంలో తెలుగును తప్పనిసరి చేయాలన్నారు. [illegible] చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, బాలసాహితీవేత్త, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత నారంశెట్టి ఉమామహేశ్వరరావు, జి.ఆర్.కె.పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షుడు గోళ్ళ నారాయణరావు, జగన్నాథ్, యామవరం రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై చేపట్టిన్న అభివృద్ధి పనులను కలెక్టర్ జి.లక్ష్మీశ శనివారం తనిఖీ చేశారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈవో వీకే శీనానాయక్ అమ్మవారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందించారు. అనంతరం భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, అభివృద్ధి పనులు, మాస్టర్‌ప్లాన్ తదితర అంశాలను పరిశీలించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206 చికెన్ స్కిన్‌లెస్ - 234. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

మిర్చి తోటలో గంజాయి సాగు

స్వాధీనం చేసుకున్న గంజాయిని పరిశీలిస్తున్న తహసీల్దారు, ఎస్సై

చందర్లపాడు, న్యూస్‌టుడే: చందర్లపాడు మండలం గుడిమెట్ల, లక్ష్మీపురం గ్రామాల మధ్య మిర్చితోటలో గంజాయి సాగు సంచలనంగా మారింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు లక్ష్మీపురం గ్రామానికి చెందిన అంగిరేకుల జ్యోతి తన మిరప పంటలో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి మొక్కలు పెంచింది. అవి పక్వానికి రావడంతో పీకి ఎండబెట్టి బస్తాలో వేసి పొలంలోనే దాచి.. గ్రామానికి చెందిన యువకులకు విక్రయించడం ప్రారంభించింది. స్థానిక ఎస్సై ధర్మరాజు ఓ కేసు విచారణ నిమిత్తం గుడిమెట్ల వెళ్తుండగా మార్గమధ్యలో గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు అనుమానాస్పదంగా కనిపించారు. వాహనాన్ని నిలిపి విచారిస్తుండగా యువకులు పొలాల్లోకి పరిగెత్తారు. ఎస్సై వారిని వెంబడించి ఇద్దరిని పట్టుకొని ప్రశ్నించగా గంజాయి విషయం వెలుగులోకి వచ్చింది. వెంటనే పొలం వద్దకు వెళ్లి తనిఖీ చేయగా బస్తాలో మూటగట్టిన గంజాయి లభ్యమైంది. తోటలో మొలిచిన చిన్న చిన్న గంజాయి మొక్కలను గుర్తించి పీకేశారు. జ్యోతితోపాటు ఆమె తల్లి గుడారు రమణను, ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్నారు. విషయం ఉన్నతాధికారులకు తెలియజేశారు. అనంతరం తహసీల్దారు వాసిరెడ్డి రామకోటేశ్వరరావు సమక్షంలో సుమారు 10 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వివరించారు.

91.9 FM Vijayawada

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
#హాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008003297

బ్యాంక్ ఆఫ్ ఇండియా

Bank of India — Relationship beyond banking

విజయవాడ బ్రాంచి, చిరునామా: డి.నెం.27-21-39, మా నాన్న నిలయం, కాళేశ్వరరావు రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా, ఎపి-520002. ఫోన్: 0866-2573165

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) నిబంధనలతో చదవబడే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

యావన్మంది ప్రజలు మరియు ప్రత్యేకించి దిగువ ఋణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(లు) లకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ ఆఫ్ ఇండియా (హామీగల ఋణదాత)కు తనఖా ఉంచిన/ చార్జ్ చేయబడిన దిగువ పేర్కొన్న స్థిరాస్తులు బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనత చేపట్టినందున **ఋణగ్రహీతలు: 1) M/s.నూజెన్ ఎంటర్‌ప్రైజెస్ - యజమానురాలు: శ్రీమతి తోటకూర సుష్మిత, హామీదారులు: శ్రీ శ్రీనివాస రాజశేఖర్ తోటకూర, శ్రీ రాహుల్ చౌదరి తోటకూర, 2) M/s.నూజెల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ - డైరెక్టర్-1: శ్రీమతి సుష్మిత తోటకూర, డైరెక్టర్-2: శ్రీ శ్రీనివాస రాజశేఖర్ తోటకూర, 3) హౌసింగ్ లోన్ - శ్రీ శ్రీనివాస రాజశేఖర్ తోటకూర & శ్రీమతి సుష్మిత తోటకూర** నుండి బ్యాంక్ ఆఫ్ ఇండియా, విజయవాడ శాఖ వారికి బాకీ ఉన్న రూ.**6,23,97,075.06 (అక్షరాల ఆరు కోట్ల ఇరవై మూడు లక్షల తొంభై ఏడు వేల డెబ్బై ఐదు రూపాయలు మరియు ఆరు పైసలు మాత్రమే) మరియు** వడ్డీ మరియు ఖర్చులు, ఛార్జీలు రాబట్టుకొనుట కొరకు **25.03.2026**న "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగానే" మరియు "అక్కడ ఏది ఉంటే అలాగే" ప్రాతిపదికన విక్రయించబడును. రిజర్వు ధర, ఇఎండి మొత్తం మరియు ఆస్తి వివరాలు దిగువ పేర్కొనబడినవి.

స్థిరాస్తి వివరణ

1) కృష్ణా జిల్లా-520008, విజయవాడ, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ యొక్క అధికార పరిధిలో, గుణదల, వెటర్నరీ కాలనీ, డోర్ నెం.54-16-1/7C, మునిసిపల్ వార్డు నెం.33, గుణదల, అసెస్‌మెంట్ నెం.1073201497 ఆర్.యస్.నెం.396/3A నందు **శ్రీ టి.శ్రీనివాస రాజశేఖర్ మరియు శ్రీమతి టి.సుష్మితలకు ఉమ్మడిగా సొంతమైన** 450 చ॥గ॥ లేదా 376.256 చ॥మీ॥ విస్తీర్ణము గల రెసిడెన్షియల్ స్థలము మరియు అందులో నిర్మించిన గ్రౌండ్, ఫస్ట్ మరియు సెకండ్ ఫ్లోర్స్ కలిగిన రెసిడెన్షియల్ భవనమునకు సంబంధించిన యావదాస్తి. **భవనము యొక్క సరిహద్దులు: తూర్పు:** వెంకటేశ్వర ఐకాన్ అపార్ట్‌మెంట్స్ ప్లాట్ నెం.26; **దక్షిణం:** 60 అ॥ వెడల్పుగల మునిసిపల్ కార్పొరేషన్ రోడ్డు; **పడమర:** సబ్బినేని భవానీ యొక్క ఆస్తి; **ఉత్తరం:** పెద్ది వెంకట రత్నం యొక్క ఆస్తి ప్లాట్ నెం.53. ఈ పై హద్దుల మధ్యలోని 450 చ॥గ॥ లేదా 376.256 చ॥మీ॥ విస్తీర్ణము గల ఇంటి స్థలము మరియు అందులో ప్లింత్ ఏరియా 1828 చ॥అ॥లలోని గ్రౌండ్, 1732 చ॥అ॥లలోని ఫస్ట్, 1732 చ॥అ॥లలోని సెకండ్ ఫ్లోర్ కలిగిన ఆర్‌సిసి భవనము, అందలి అన్ని అనుబంధములు, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, ఎలక్ట్రికల్ డిపాజిట్ మరియు అన్ని అనుషంగిక హక్కులతో సహా యావత్తు.

రిజర్వుధర: రూ.4,93,00,000/- ఇఎండి రిజర్వుధర యొక్క 10% అనగా : రూ.49,30,000/-

ఇ-వేలం తేదీ & సమయం: 25-03-2026 న ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 05.00 గం.ల వరకు (ప్రతి 10 నిమిషాల ఆటో అపరిమిత పొడిగింపుతో)

అధీకృత అధికారి యొక్క ఉత్తమ పరిజ్ఞానం మరియు సమాచారం మేరకు పైన ఉదహరించిన ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు అయితే ఆసక్తిగల బిడ్డర్లు ఋణభారాలు, ఆస్తి యొక్క టైటిల్ మరియు వాటిని పరిశీలించుట మరియు సంతృప్తి చెందుటకు సంబంధించి వారు స్వయంగా వ్యక్తిగతంగా విచారణ చేపట్టగలరు. వేలం ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం / బిడ్డింగ్ ద్వారా ఉండును మరియు వెబ్‌సైట్: https://baanknet.com ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్ ప్రక్రియ" ద్వారా మాత్రమే జరుగును. అమ్మకం యొక్క పూర్తి నియమనిబంధనల కొరకు https://www.bankofindia.bank.in/tenders లో ఇవ్వబడిన లింకును దయచేసి పరిశీలించగలరు మరియు ఆసక్తిగల కొనుగోలుదారులు దిగువ సంతకందారుని ఫోన్ నెం. 0866-2573165 మరియు శ్రీమతి టి.కృష్ణకుమారి, చీఫ్ మేనేజర్, విజయవాడ బ్రాంచి వారిని వారి మొబైల్: +91-8500324789 ను సంప్రదించవచ్చును. ఇ-వేలం తేది & సమయం: 25-03-2026న ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు. (ప్రతి 10 నిమిషాల ఆటో అపరిమిత పొడిగింపుతో)

ఈ-వేలం "ఉన్నది ఉన్నట్లుగా ఎక్కడ ఉంటే అక్కడ", "ఏ స్థితిలో ఉంటే ఆ స్థితిలో" మరియు "అక్కడ ఏది ఉంటే అది" అనే ప్రాతిపదికన ఆన్‌లైన్ ద్వారా [illegible]

ఋణగ్రహీతలు / గ్యారంటార్లకు అమ్మకపు ప్రకటన

[illegible]

తేది: 21.02.2026, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

తిరువూరు

• తిరువూరు • మైలవరం

మసీదుల వద్ద ఆష్ పంపిణీ

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే : రంజాన్ మాసం సందర్భంగా కేతనకొండ, కాచవరం, గుంటుపల్లి, ఇబ్రహీంపట్నం, కొండపల్లిలోని మసీదుల వద్ద తక్షణం శక్తిని ఇచ్చే పానీయం(ఆష్)ను తయారు చేస్తున్నారు. సాయంత్రం వేళ ఇఫ్తార్ విందు సమయంలో ముస్లింలకు ఉచితంగా అందిస్తున్నారు.

యూటీఎఫ్ పాకెట్ డైరీ ఆవిష్కరణ

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : రెడ్డిగూడెం, నాగులూరు జడ్పీ ఉన్నత పాఠశాలల్లో శనివారం యూటీఎఫ్ పాకెట్ డైరీలను ఆవిష్కరించారు. రెడ్డిగూడెంలో జరిగిన కార్యక్రమంలో డీవైఈవో టి. శ్యాంసుందరరావు, ఎంఈవో- 2 పి.రమేష్ బాబు, పి.భవాని, డి.ప్రకాష్, బి.వి.ఎస్.నాగలక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసునికి అలంకరణ



గంపలగూడెం, న్యూస్‌టుడే : మండలంలోని మెట్టగుట్టలో గజలక్ష్మి సమేత శేషాచల శ్రీనివాస స్వామి ఆలయంలో ప్రధానార్చకుడు శ్యామ్‌సుందరాచార్యులు ఆధ్వర్యంలో శనివారం విశేష పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాల భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. గుడి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పి.వెంకట్రావు, సభ్యులు పర్యవేక్షించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

? కోడూరు ఎస్సీ ఏరియాలో నియంత్రిక పాడైపోయి విద్యుత్తు సరఫరా నిలిచి నెలలు కావస్తున్న మరమ్మతులు చేపట్టలేదు. తక్షణమే నియంత్రిక ఏర్పాటు చేసి విద్యుత్తు సరఫరా అందించాలి. **- ఆర్.బసవేశ్వరరావు, గ్రామస్థుడు**

✔ సమస్య మా దృష్టికి వచ్చింది. నియంత్రిక మరమ్మతులు చేపట్టి విద్యుత్తు సరఫరా అందించేందుకు చర్యలు చేపడతాం. **- సురేష్, లైన్‌మెన్ - న్యూస్‌టుడే, జి.కొండూరు**

? కవులూరు కొత్త కాలనీలోని పంచాయతీ బోరు మరమ్మతులకు గురై నీటి కోసం అవస్థలు పడుతున్నాం. తక్షణమే మరమ్మతులు చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలి. **- సునీల్, గ్రామస్థుడు**

✔ సమస్య మా దృష్టికి వచ్చింది. తక్షణమే సంబంధిత సిబ్బందిని పంపించి బోరుకు మరమ్మతులు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరిస్తాం. **- సరోజ, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, జి.కొండూరు**

స్పందన: మండలంలోని వెల్వడం ఎస్సీ ఏరియా వద్ద వాటర్ ట్యాంకునకు ఎదురు బజారులో చెత్తా చెదారంతో అపరిశుభ్రంగా ఉందని స్థానికులు 'ఈనాడు' మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేశారు. కార్యదర్శి సురేష్ స్పందించి కార్మికులను పంపి చెత్తను తొలగించారు. **- న్యూస్‌టుడే, మైలవరం**

మామిడి సాగు విధానంపై రైతులకు శిక్షణ

పెనుగంచిప్రోలు, వత్సవాయి(న్యూస్‌టుడే): మామిడి పూతలో తేనె మంచు, నల్ల తామర పురుగుల ఉద్ధృతి ఎక్కువగా ఉందని నూజివీడు మామిడి పరిశోధనా కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ రాధారాణి తెలిపారు. పెనుగంచిప్రోలు, వత్సవాయి మండలం డబ్బాకుపల్లి గ్రామాల్లో శనివారం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మామిడి రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మామిడి తోటలు పూతకు రాక ముందు, కాయలు కోసిన తర్వాత రెండు నెలలకోసారి వేపనూనె, వేప గింజల కషాయం పిచికారీ చేయాలని సూచించారు. తెల్లపూత వచ్చాక మందులు పిచికారీ చేయకూడదని చెప్పారు. కాయ నిమ్మకాయ సైజులో ఉన్నప్పుడు కవర్లు కట్టాలని సూచించారు. కవర్లకు ప్రభుత్వం హెక్టారుకు రూ.25 వేలు రాయితీ ఇస్తుందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఉద్యాన అధికారి నీలిమ, మునేరు ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పొన్నం బాలాజీ పాల్గొన్నారు.

వేసవి రాక ముందే.. దాహం కేకలు

విస్సన్నపేట, తిరువూరు, న్యూస్‌టుడే

వేసవి రాక ముందే తిరువూరు నియోజకవర్గ ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రక్షిత నీరు సరఫరా చేసే మంచినీటి ట్యాంకులు మరమ్మతులకు నోచుకోక పోవడం, ఏళ్ల నాడు వేసిన పైపులైన్లు తుప్పుపట్టడం, చేతి పంపుల నిర్వహణ గాలికి వదిలేయడంతో నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా కుళాయి నీటిని ఇంటింటా అందిస్తామని పాలకుల మాటలు నీటి మీద రాతలా మారాయని విమర్శిస్తున్నారు.

శిథిలావస్థకు చేరిన వేమిరెడ్డిపల్లి తాగునీటి ట్యాంకు

పొలాల బోర్ల వద్దకు..

విస్సన్నపేట మండలం వేమిరెడ్డిపల్లిలోని ఓవర్ హెడ్ ట్యాంక్‌లు శిథిలావస్థకు చేరి ఏళ్లు గడుస్తున్నా ఆర్‌డబ్ల్యూఎస్, మండల పరిషత్తు, పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో నీటి ఎద్దడితో పంచాయతీ పరిధిలోని నాలుగు శివారు గిరిజన తండాల ప్రజలు నానా అవస్థలకు గురవుతున్నారు. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే వేసవిలో కి.మీ దూరంలోని పొలాల బోర్ల వద్దకు తాగునీరు కోసం వెళ్లాల్సి వస్తోందని జనాలు భయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

విజ్ఞప్తి చేసినా..

వేమిరెడ్డిపల్లిలోని తాగునీటి ట్యాంకు శిథిలావస్థకు చేరి నాలుగేళ్లు గడుస్తోంది. నీటి సరఫరా నివాసితులు ఇబ్బందులు పడుతున్నారు. నూతన ట్యాంకు నిర్మించి రక్షిత జలాలు సరఫరా చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేసినా ట్యాంకుకు ఫిట్‌నెస్ ఉందని, మరో రెండేళ్లు ఆగాలంటున్నారు. **- జువ్వా పూర్ణచంద్రరావు, గ్రామస్థుడు, వేమిరెడ్డిపల్లి**

వృథా అరికట్టాలి

కొండపర్వలో మంచినీరు అందించే బోరు పైపులకు మరమ్మతులు చేపట్టక పోవడంతో నీరు లీకై నేలపాలు అవుతుంది. పంచాయతీ అధికారులు స్పందించి వాటిని బాగు చేయించి నీటి వృథా అరికట్టాలి. **- బోట్ల శివకుమార్, సామాజిక కార్యకర్త, కొండపర్వ**

నీటి ఎద్దడి లేకుండా చేస్తాం

ఆగిరిపల్లి, నూజివీడు, విస్సన్నపేట, తిరువూరు వరకు లెవెల్ సర్వే చేయడం జరిగింది. ఆయా పనులు త్వరలో ప్రారంభమవుతాయి. దీంతో నీటి ఎద్దడిని నివారించవచ్చు. మండల పరిషత్తు, పంచాయతీ నిధులతో బోర్లకు మరమ్మతులు, పైపులైన్లు మార్చడం వంటి పనులు చేస్తాం. **- లక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ**

సైన్స్‌పై ఆసక్తి పెంపొందించేందుకు కృషి

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎంఈవో కేశవరావు తదితరులు

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : సైన్స్ ఎక్స్‌పోను విజయవంతం చేయాలని ఎంఈవో ఎల్.కేశవరావు అన్నారు. ఈ మేరకు శనివారం కంభంపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో దీనికి సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. పిల్లలకు సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో దీన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. హెచ్ఎం ప్రసాదరావు, శోభన్ బాబు, శరత్, జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, మండల అధ్యక్షుడు వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

మైలవరం, న్యూస్‌టుడే : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు మైలవరంలోని కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. స్థానిక వీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎస్వీఆర్‌జీఎన్నార్ కళాశాలలో కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీవీఆర్‌లో మొదటి ఏడాది 324 మంది, ద్వితీయ ఏడాది 264 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు సీఎస్ రాధాకృష్ణ తెలిపారు. ఎస్వీఆర్జీలో ప్రథమ సంవత్సరం 261 మంది, ద్వితీయ సంవత్సరం 260 మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు సీఎస్ బుచ్చిబాబు వెల్లడించారు. ఆయా కేంద్రాల వద్ద పోలీసు ఆధ్వర్యంలో 144 సెక్షన్ అమలు చేస్తున్నామన్నారు.

గంపలగూడెం, న్యూస్‌టుడే : మండలంలోని పెదకొమిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం నుంచి ఇంటర్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపల్ జి.అనూరాధ తెలిపారు. ఇక్కడ ప్రథమ ఇంటర్ 321, ద్వితీయ ఇంటర్ 204 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉందని సీఎస్‌గా ఉన్న అనూరాధ శనివారం తెలిపారు.

ఇన్‌ఛార్జి ఏసీపీగా బాధ్యతల స్వీకరణ

నందిగామ, న్యూస్‌టుడే : నందిగామ ఇన్‌ఛార్జి ఏసీపీగా లలితకుమారి శనివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలో టాస్క్‌ఫోర్స్ ఏసీపీగా పని చేస్తున్న ఆమెను నందిగామకు ఇన్‌ఛార్జిగా నియమించారు. ఇక్కడ పని చేసిన ఏసీపీ బాలగంగాధర్ తిలక్‌ను డీజీపీ కార్యాలయంలో సీఐడీ విభాగానికి పంపించారు.

రాజకీయాలకు అతీతంగా పేదలకు సాయం

గంపలగూడెం, న్యూస్‌టుడే : రాజకీయాలకు అతీతంగా పేదల వైద్యం కోసం సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందిస్తామని తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు సీహెచ్.రాజేశ్వరరావు, తెదేపా మండల అధ్యక్షుడు ఎం.రామకృష్ణ స్పష్టం చేశారు. స్థానిక మార్కెట్ యార్డులో శనివారం మండలంలోని తొమ్మిది గ్రామాలకు చెందిన 18 మందికి రూ.9.75 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను వారు పంపిణీ చేశారు. ఇకపై సీఎంఆర్ఎఫ్ కోసం మండలం నుంచి దరఖాస్తులతో ఏ కార్యాలయానికి వెళ్లక్కర్లేదని, తెదేపా కార్యాలయానికి వస్తే పత్రాలు సరిచూసి ఎంపీ కేశినేని చిన్ని ద్వారా మంజూరు చేయిస్తామన్నారు. ఏఎంసీ ఛైర్‌పర్సన్ ఆర్.లక్ష్మీ అనిత, సర్పంచి కె.పుల్లమ్మ, మండల నాయకులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు ఇస్తున్న తెదేపా నాయకులు

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

మైలవరం, న్యూస్‌టుడే : సహకార సంఘాల్లో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీవీ ఆంజనేయులు కోరారు. డిమాండ్ల సాధనలో భాగంగా స్థానిక కేడీసీసీ బ్యాంకు ఎదుట శనివారం నిరవధిక నిరసన దీక్షను ఆయన ప్రారంభించగా, ప్రజా సంఘాల నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. ప్రధాన రహదారి వెంట ప్రదర్శన చేశారు. సుధాకర్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆంజనేయులు

శ్మశానవాటికల బాగుకు నిధుల కేటాయింపు

కొండపల్లి, న్యూస్‌టుడే : కాలుష్య ప్రభావిత ప్రాంతాలకు ఎన్టీటీపీఎస్ మొదటి విడతగా కేటాయించిన నిధులను శ్మశాన వాటికల అభివృద్ధికి వినియోగించనున్నామని మున్సిపల్ ఛైర్మన్ చిట్టిబాబు తెలిపారు. కొండపల్లి పురపాలిక కార్యాలయంలో శనివారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ చొరవతో ఎన్టీటీపీఎస్ నుంచి సీఎస్ఆర్ నిధులు విడుదల అయ్యాయని చెప్పారు. వీటితో శ్మశాన వాటికలకు రక్షణ గోడలు, మౌలిక వసతులు కల్పించనున్నామని తెలిపారు. పురపాలిక పారిశుద్ధ్య వాహనానికి సంబంధించి రూ.50 లక్షలు కేటాయించామని వివరించారు. వీటితో పాటు ఎమ్మెల్యే సూచన మేరకు మూలపాడులో వెల్‌నెస్ ఆసుపత్రి భవన నిర్మాణానికి రూ.40 లక్షలు వెచ్చించేలా నిర్ణయాలు జరిగాయన్నారు. రెండో విడతలో వచ్చే సామాజిక నిధులను పురపాలిక అభివృద్ధికి కేటాయిస్తామన్నారు. వైస్ ఛైర్మన్ శ్రీను, ఇన్‌ఛార్జి కమిషనర్ వెంకటరత్నం, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

కౌన్సిల్లో ప్రసంగిస్తున్న ఛైర్మన్ చిట్టిబాబు

హుండీల ఆదాయం రూ.3.61 లక్షలు

జగ్గయ్యపేట గ్రామీణం: ముక్త్యాలలో వెలసిన శ్రీభవానీ ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం హుండీలను లెక్కించారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ నందిగామ డివిజన్ తనిఖీదారు పవన్ కల్యాణ్ పర్యవేక్షణలో ఆలయ ఈవో కానూరి సురేష్, కేసీపీ ఏజీఎం రాంప్రసాద్ సమక్షంలో హుండీలు లెక్కించారు. మొత్తం రూ. 3.61 లక్షల ఆదాయం సమకూరిందని వారు తెలిపారు.

దశల వారీగా రైల్వేస్టేషన్ల అభివృద్ధి

కొండపల్లి, న్యూస్‌టుడే : రైల్వే స్టేషన్లను ఆధునీకరించి దశల వారీగా కేంద్ర రైల్వే శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్టేషన్లలో పనులు జరుగుతున్నాయని విజయవాడ రైల్వే డివిజన్ మేనేజర్ మోహిత్ సోనాకియా తెలిపారు. ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) సూచన మేరకు కొండపల్లి రైల్వే స్టేషన్‌ను ఆయన శనివారం సందర్శించారు. ఎన్టీటీపీఎస్‌కు బొగ్గు వ్యాగన్ల ట్రాక్‌లను పరిశీలించారు. బొగ్గు వ్యాగన్లు నిలిచిన సమయంలో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. అందుకు తీసుకోవాల్సిన చర్యలపై స్థానిక అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి అక్కల రామ్మోహనరావు స్టేషన్ అభివృద్ధి కోసం కొన్ని అంశాలను ఆయన ముందుకు తీసుకొచ్చారు. వృద్ధులు, చిన్నారులకు లిఫ్ట్ సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. ప్యాసింజర్‌కు తిరిగి స్థానిక స్టేషన్‌లో స్టాప్ ఇవ్వాలన్నారు. ప్రస్తుతం స్టాప్ ఉన్న ఎక్స్‌ప్రెస్‌లతో పాటు శాతవాహన, ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌లకు కూడా స్టాప్ ఇచ్చే ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, సాంబశివరావు, శ్రీను, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

కొండపల్లి స్టేషన్‌ను పరిశీలిస్తున్న డీఆర్ఎం సోనాకియా, పక్కన జనసేన నాయకులు

సీజన్ ప్రారంభం.. ధరలు ఆశాజనకం

కిలో రూ.600 వరకు గిరాకీ

మైలవరం, న్యూస్‌టుడే

మల్లె పూలు గుబాళిస్తున్నాయి. పెళ్లిళ్ల సీజన్, శుభకార్యాలు ప్రారంభం కావడంతో ధరలు వికసిస్తున్నాయి. మల్లె మార్కెట్‌కు ప్రసిద్ధి గాంచిన మండలంలోని చంద్రగూడెంలో స్థానిక వ్యాపారులు పోటీలు పడి మరీ పూలను కొంటున్నారు. శుక్రవారం మార్కెట్‌కు వచ్చిన రైతుల నుంచి పోటీ పడి బేరం పెంచడంతో ఆశాజనకమైన ధరలు లభించాయని రైతులు చెబుతున్నారు. గరిష్ఠ ధరలు కొనసాగితే అన్నదాతలకు మేలు కలుగుతోందని ఆశ పడుతున్నారు.

రెండున్నర దశాబ్దాలుగా.. రాష్ట్రంలోనే అత్యధిక విస్తీర్ణంలో మల్లె సాగు దిశగా మైలవరం ప్రాంతం ప్రసిద్ధి గాంచుతోంది. సుమారు 800 ఎకరాలకు పైగా సాగు అవుతుండగా గడిచిన 20 రోజులుగా పూల దిగుబడి ప్రారంభమైంది. మండలంలోని చంద్రగూడెం శివాలయం కేంద్రంగా రెండున్నర దశాబ్దాలుగా పూల మార్కెట్ నిర్వహిస్తుండగా స్థానిక వ్యాపారులు పదుల సంఖ్యలో పూలను కొని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. గత రోజుల వరకు కొద్ది మొత్తంలోనే పూల దిగుబడులు రావడంతో కిలో రూ. 1000 వరకు ధరలు వచ్చాయి. తిరిగి మూడు, నాలుగు రోజుల పాటు కిలో రూ.150 పడిపోయింది. ప్రస్తుతం శుభకార్యాలకు ముహూర్తాలు కుదరడంతో తిరిగి గిరాకీ పెరిగింది.

మార్కెట్ ద్వారం వద్దే రైతుతో బేరమాడుతున్న వ్యాపారులు

పరుగులు పెట్టారు.. శుక్రవారం ఉదయం కిలో రూ. 400 నుంచి కొనుగోలు చేసిన వ్యాపారులు క్రమేపీ ధర పెంచుతూ వచ్చారు. నాణ్యమైన పూల కోసం పోటీలు పడి మార్కెట్ ద్వారానికి ముందే రైతుల నుంచి సంచులు చేజిక్కించుకొనేందుకు పరుగులు పెట్టారు. ఈ క్రమంలో ఉదయం 11 గంటలకే కిలో రూ.600 వరకు చేరింది. పూల దిగుబడులు పెరగడంతో తోటలన్నీ మహిళా కూలీలతో నిండిపోగా ప్రస్తుతం రోజుకీ నాలుగైదు టన్నుల వరకు పూలు వస్తున్నాయని రైతులు చెబుతున్నారు. ఇవి స్థానిక, చుట్టు పక్కల ప్రాంతాల అవసరాలకే సరిపోతున్నాయని త్వరలోనే హైదరాబాద్‌కు సైతం రవాణా చేయనున్నట్లు వ్యాపారులు పేర్కొంటున్నారు.

మైలవరం: మాట్లాడుతున్న దేవానంద్ కుమార్

పెనుగొలను : తెలుగు కవుల చిత్రాల ప్రదర్శన

విస్సన్నపేట: సుధాకర్ ఆధ్వర్యంలో..

మైలవరంలో రామ్మూర్తి పంతులు వేషధారణ

కాచవరంలో సంప్రదాయ దుస్తుల్లో చిన్నారులు

మాతృభాషను మరవొద్దు

అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవాన్ని తిరువూరు, మైలవరం నియోజకవర్గాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. సంస్కృతి, సంప్రదాయాలు మాతృ భాష తెలుగుకు ముడిపడి ఉన్నాయని పలువురు వక్తలు తెలిపారు. అమృతం వంటి మాతృ భాషను మరవొద్దు అని సూచించారు. ప్రస్తుతం అత్యధిక మంది విద్యార్థులకు తెలుగు సరిగా మాట్లాడడం రాకపోవడం విచారకరమన్నారు. **- న్యూస్‌టుడే బృందం**

చెవుటూరులో..

తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

కొండపల్లి క్రాంతి పాఠశాలలో..

సిలువగిరి తిరునాళ్లు ప్రారంభం.. **నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే:** పల్లగిరి శివారు సిలువగిరి తిరునాళ్లు శనివారం రాత్రి ప్రారంభమయ్యాయి. మంగళగిరికి చెందిన రెవరెండ్ ఫాదర్ జేసన్ క్రీస్తు సువార్త స్వస్థత ప్రార్థనలు, సమష్టి దివ్యబలిపూజ నిర్వహించారు.

బోధనా సామర్థ్యాలు మెరుగుకు చర్యలు

గంపలగూడెం : మండలంలోని పెనుగొలను జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్జీటీలు, గంపలగూడెం జడ్పీ స్కూల్‌లో ఎస్ఏలకు శనివారం క్లస్టర్ సముదాయ సమావేశాలు నిర్వహించారు. ఎస్ఏలకు పది పరీక్షలకు సంబంధించి సబ్జెక్టు వారీగా మెలకువలను రిసోర్స్‌పర్సన్ తెలిపారు. వంద రోజుల కార్యాచరణ అమలుపై చర్చించారు. ఎస్జీటీలకు పిల్లలు చదవడం, రాయడం, గణితం నేర్పించడంపై అవగాహన కల్పించారు.

పెనుగొలను: క్లస్టర్ సమావేశంలో ఉపాధ్యాయులు

జి.కొండూరు, న్యూస్‌టుడే : పదిలో నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని డీవైఈవో సాంబశివరావు సూచించారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన పాఠశాల ఉపాధ్యాయుల సముదాయాన్ని ఆయన సందర్శించారు. ఎంఈవో బండి రాజు, హెచ్ఎం ఎం.శ్రీలత, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జి.కొండూరులో సూచనలిస్తున్న డీవైఈవో సాంబశివరావు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశానికి తిరువూరు డీవైఈవో జి.శ్యాంసుందరరావు హాజరయ్యారు. ప్రభుత్వం చేపట్టిన జీఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంపై ప్రతి ఉపాధ్యాయుడు శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐ.ధర్మశీల, కె.శంకరరావు, పి.రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో మాట్లాడుతున్న డీవైఈవో శ్యాంసుందరరావు

ఆంగ్ల పుస్తకాల వితరణ

విస్సన్నపేట, న్యూస్‌టుడే : తరగతి గదిలో అవసరమైన ఇంగ్లిష్‌ను ఉపాధ్యాయ సిబ్బంది ఉపయోగించడానికి వీలుగా ఆంగ్ల ఉపాధ్యాయుడు, జేవీవీ ప్రతినిధి యం.రాం ప్రదీప్ రూపొందించిన 'క్లాస్ రూమ్ ఇంగ్లిష్' పుస్తకం దోహదపడుతుందని ఎంఈవో ఈలప్రోలు సుధాకర్ తెలిపారు. శనివారం విస్సన్నపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆ పుస్తకాన్ని ఆయన పరిచయం చేసి మాట్లాడారు. అనంతరం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వీటిని మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా పంపిణీ చేశారు. హెచ్ఎంలు ఆర్.శోభారాణి, పి.రవికుమార్, జేవీవీ మండల అధ్యక్షుడు గోపాల్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ఎంఈవో సుధాకర్, జేవీవీ ప్రతినిధులు

పరిసరాల శుభ్రత మనందరి బాధ్యత

ఎ.కొండూరు : స్వచ్ఛాంధ్ర ర్యాలీలో కలెక్టర్ లక్ష్మీశ

రెడ్డిగూడెం ఎమ్మార్సీ కార్యాలయం వద్ద ఊడుస్తున్న శంకరరావు

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని చీమలపాడు స్వర్ణ గ్రామ సచివాలయం వద్ద అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీనికి కలెక్టర్ జి.లక్ష్మీశ హాజరై సచివాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ప్లాస్టిక్ వాడకం నిషేధంపై విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. గ్రామంలోని హరిత రాయబారులను సత్కరించి వారికి బియ్యం, నిత్యావసరాలను అందజేశారు. జిల్లా పంచాయతీ అధికారి పి.లావణ్య కుమారి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం పూర్తిగా తగ్గించి, పేపర్, గుడ్డ సంచులను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఎం.నాగలక్ష్మి, ఎంపీడీవో బి.శ్రీనివాసరావు, పాలమర్తి సుందర్‌లాల్, సిబ్బంది పాల్గొన్నారు.

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : రెడ్డిగూడెం ఎమ్మార్సీ కార్యాలయం పరిసరాల్లోని చెత్తను ఎంఈవో- 1 కె.శంకరరావు, సిబ్బంది తొలగించారు.

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : రెడ్డిగూడెం అధికారులు, సిబ్బంది ప్రదర్శన నిర్వహించారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరుతూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జె.సుశీలాదేవి, ఎంపీడీవో టి.కె.వి.రమణ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

గుండెపోటుతో కండక్టర్ మృతి

ఉయ్యూరు, న్యూస్‌టుడే: విజయవాడ-వేమండ రూట్‌లో తిరిగే ఉయ్యూరు ఆర్టీసీ డిపో బస్సు కండక్టర్ శుక్రవారం తెల్లవారుజామున బస్సులో గుండెపోటుతో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. విజయవాడ నుంచి వేమండకు రాత్రి వెళ్లిన బస్సు అక్కడే ఉండి తెల్లవారుజామున తిరిగి విజయవాడకు బయలుదేరుతుంది. బస్సు డ్రైవరు, కండక్టర్ ఆ గ్రామంలోని ఓ గదిలో నిద్రిస్తారు. కాగా గురువారం రాత్రి ఆ గదిలో కండక్టర్ టి.వి.రామారావు, డ్రైవర్ జి.రత్నశేఖరరావు నిద్రించారు. తెల్లవారుజామున బస్సు బయలుదేరే సమయానికి డ్రైవరు లేచి చూడగా కండక్టర్ గదిలో లేకపోవడంతో బస్సులోకి వెళ్లి చూడగా మరణించి ఉన్నాడు. వెంటనే సమాచారాన్ని రత్నశేఖరరావు డిపోనకు, కుటుంబ సభ్యులకు అందించారు. రామారావుది ఇబ్రహీంపట్నం సమీపంలోని కీలేశ్వరపురం కాగా 5 నెలల కిందటే ఉయ్యూరు డిపోనకు బదిలీపై వచ్చారని తోటి ఉద్యోగులు తెలిపారు. కేసును ఉంగుటూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పంచాయతీలు సొంత వనరులు సమకూర్చుకోవాలి

రెడ్డిగూడెం: స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం డిజిటల్ అసిస్టెంట్‌లకు పంచాయతీలు సొంత వనరులు ఏ విధంగా సమకూర్చుకోవాలి అనే అంశంపై శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి.కె.వి.రమణ, డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకరరావు, టీవోటీలు పాల్గొని శిక్షణ ఇచ్చారు.

విచ్చలవిడిగా వాడకం.. పర్యావరణానికి అనర్థం

ఇబ్రహీంపట్నం గ్రామీణం, కొండపల్లి, న్యూస్‌టుడే

కొండపల్లి పురపాలిక పరిధిలోని ప్రధాన మురుగు కాలువల్లో టన్నుల కొద్దీ ప్లాస్టిక్ సంచులు, సీసాలు పేరుకు పోవడంతో మురుగు నీరు ప్రవహించక దుర్వాసన వెదజల్లుతోందని పరిసర ప్రాంతాల నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పురపాలిక పరిధిలోని ఇబ్రహీంపట్నం, కొండపల్లి గ్రామాల్లో హోటళ్లు, మాంసం దుకాణాలు, చిరు వ్యాపారులు, ఇతర వాణిజ్య సముదాయాల్లో విచ్చలవిడిగా పాలిథిన్ సంచులు, ప్లాస్టిక్ సీసాలను వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో వినియోగదారులు వాటిని ఎక్కడ పడితే అక్కడే పడేస్తుండడంతో టన్నుల కొద్దీ ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. అవి నివాస గృహాల సమీపంలోని మురుగు కాలువల్లోకి చేరుతున్నాయి. పారిశుద్ధ్య కార్మికులకు కూడా వాటిని తొలగించడం శ్రమకు మించిన పనే అవుతోంది.

ఇబ్రహీంపట్నం ఖాజీపేట డ్రెయిన్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగిస్తున్న కార్మికులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

నందిగామ

• నందిగామ • జగ్గయ్యపేట

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

స్పందన: ★ చందర్లపాడులోని వెలదికొత్తపాలెం రహదారి వెంబడి, పాత సినిమా హాల్ రోడ్డు వెంట వీధి దీపాలు వెలగడం లేదని మేమున్నాం..మీకు తోడు ద్వారా పంచాయతీ కార్యదర్శి సాయిరాంకు తెలియజేయగా వెంటనే స్పందించి దీపాలు ఏర్పాటు చేయించారు. ★ స్థానిక బండ స్థావరాలు, ముస్లిం బజారులోని పలు ప్రాంతాల్లో మురుగు కాలువలు పూడుకుపోయాయని పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లగా పారిశుద్ధ్య కార్మికులతో పూడిక తీయించారు. - న్యూస్‌టుడే, చందర్లపాడు

డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ నేడు

జగ్గయ్యపేట గ్రామీణం: పోలీస్‌శాఖ ఆదేశాల మేరకు సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చిల్లకల్లు ఆల్‌సైన్స్ పాఠశాల నుంచి గ్రామంలోని ప్రధాన కూడలి వెంబడి డ్రగ్స్ నిర్మూలనపై ఆదివారం అవగాహన ర్యాలీ నిర్వహిస్తునట్లు ఎస్ఐ సూర్యశ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ముఖ్య అతిథిగా పాల్గొంటారని చెప్పారు. అన్ని శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు, విద్యార్థులు పాల్గొనాలని కోరారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విద్యార్థికి ప్రశంసాపత్రం అందిస్తున్న మున్సిపల్ కమిషనర్ లోవరాజు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ శివారు అనాసాగరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన వారికి మున్సిపల్ కమిషనర్ లోవరాజు, తెదేపా నాయకుడు దుగ్గిదేవి గోపీకృష్ణ ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ తాటి వెంకటకృష్ణ, సొసైటీ అధ్యక్షుడు కొట్టే హరికృష్ణ, హెచ్‌ఎం చిరుమామిళ్ల శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

వత్సవాయి, పెనుగంచిప్రోలు (న్యూస్‌టుడే): జయప్రద ఫౌండేషన్ ఛైర్మన్, తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు టి.డి. జనార్దన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు. 1278 మందికి వైద్య సేవలు అందించినట్లు పేర్కొన్నారు. వత్సవాయి మండలం భీమవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండోరోజు శనివారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రెండురోజుల్లో 652 మందికి నేత్ర వైద్య సేవలు అందించామని.. 324 మందికి కళ్లజోళ్లు, 112 మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. శస్త్రచికిత్సలు ఉచితంగా చేయిస్తామని ఫౌండేషన్ కో ఆర్డినేటర్ కట్టా వెంకటనరసింహారావు చెప్పారు. గ్రామ నాయకులు రామారావు, నరసరాజు, ముల్లంగి రామకృష్ణారెడ్డి, సుంకర సాయి సుధాకర్, అబ్దుల్ మజీద్, షేక్ హిదయతుల్లా, సర్పంచి మాధురి, నీటి సంఘం అధ్యక్షుడు షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మందులు పంపిణీ చేస్తున్న వెంకటనరసింహారావు, నాయకులు

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

నందిగామ, న్యూస్‌టుడే: పరిసరాల శుభ్రత అందరి బాధ్యతని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. స్థానిక ఏడో వార్డులో శనివారం స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించగా సౌమ్య, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి పాల్గొని పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ప్రధాన రహదారులను శుభ్రం చేశారు. అనంతరం ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఇంటి నుంచి పరిశుభ్రత కార్యక్రమం ప్రారంభించాలన్నారు. దీనిపై మున్సిపల్ అధికారులు అవగాహన కల్పించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ లోవరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్, నాయకులు బజ్జి, లక్ష్మీనారాయణ, గోవిక్రృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రహదారులు శుభ్రం చేస్తున్న విప్ సౌమ్య పక్కన ఛైర్‌పర్సన్ కృష్ణకుమారి

మామిడి సాగు విధానంపై రైతులకు శిక్షణ

పెనుగంచిప్రోలు, వత్సవాయి(న్యూస్‌టుడే): మామిడి పూతలో తేనె మంచు, నల్ల తామర పురుగుల ఉద్ధృతి ఎక్కువగా ఉందని నూజివీడు మామిడి పరిశోధనా కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ రాధారాణి తెలిపారు. పెనుగంచిప్రోలు, వత్సవాయి మండలం దబ్బాకుపల్లి గ్రామాల్లో శనివారం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మామిడి రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మామిడి తోటలు పూతకు రాక ముందు, కాయలు కోసిన తర్వాతా రెండు నెలలకోసారి వేప నూనె, వేప గింజల కషాయం పిచికారీ చేయాలని సూచించారు. తెల్లపూత వచ్చాక మందులు పిచికారీ చేయకూడదని చెప్పారు. కాయ నిమ్మకాయ సైజులో ఉన్నప్పుడు కవర్లు కట్టాలని సూచించారు. కవర్లకు ప్రభుత్వం హెక్టారుకు రూ.25 వేలు రాయితీ ఇస్తుందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఉద్యాన అధికారి నీలిమ, మునేరు ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పొన్నం బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సూచనలు ఇస్తున్న శాస్త్రవేత్త రాధారాణి

మొదటి నుంచే మెరుగుపడేలా

ప్రభుత్వ బడుల్లో ప్రాథమిక విద్య బలోపేతానికి కార్యాచరణ

కంచికచర్ల, చందర్లపాడు, న్యూస్‌టుడే

గత వైకాపా ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలతో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక విద్య నిస్తేజంగా మారింది. 5వ తరగతి విద్యార్థులు సైతం అక్షరాలను గుర్తించలేకపోవడం, గణితంపై కనీస అవగాహన లేకపోవడం వంటి విషయాలను గుర్తించిన కూటమి ప్రభుత్వం ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించే లక్ష్యంతో గ్యారంటీడ్ ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ(జీఎఫ్ఎల్ఎన్) బోధనకు శ్రీకారం చుట్టింది.

ప్రత్యేక కార్యాచరణ అమలు..: జీఎఫ్ఎల్ఎన్ అమలుకు ప్రభుత్వం 75 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుంది. 1 నుంచి 5 వ తరగతి విద్యార్థుల్లో అక్షర పరిజ్ఞానం, వివిధ అంశాలలో నైపుణ్యం సాధించేలా కార్యక్రమాన్ని రూపొందించారు. శిక్షణలో భాగంగా విద్యార్థులను స్కై, మౌంటెన్, స్ట్రీమ్ గ్రూపులుగా విభజిస్తారు. మధ్యాహ్నం 1 నుంచి 3:30 గంటల వరకు ప్రత్యేక పాఠాలు, ఆటలు, పాటలతో చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం, ప్రాథమిక గణిత అవగాహన తదితర అంశాల్లో శిక్షణిస్తారు.

చందర్లపాడులోని ప్రాథమిక పాఠశాలలో జీఎఫ్ఎల్ఎన్ పద్ధతిలో బోధిస్తూ..

నందిగామ డివిజన్‌లోని వివరాలు

మండలం	పాఠశాలలు	విద్యార్థులు
చందర్లపాడు	45	1630
జగ్గయ్యపేట	42	2224
కంచికచర్ల	39	3688
నందిగామ	48	2050
పెనుగంచిప్రోలు	25	1041
వత్సవాయి	14	1082
వీరులపాడు	36	1197

దినచర్య ఇలా..: మధ్యాహ్నం 1:00 - 1:10 మానసిక ప్రశాంతత, 1:10 - 1:40 తెలుగు అక్షరాలు, పదాలు చదివించడం, అంకెలు గుర్తించడం, 1:40 - 1:50 వాటర్ బెల్, 1:50 - 2:30 గణితం, 2:30 - 2:40 విరామం, 2:40 - 3:20 పరీక్షలు, 3:20 - 3:30 పునశ్చరణ, హోం వర్క్.

పటిష్ఠ పునాది లక్ష్యం.. యు.గురునాథం, డీవైఈవో, నందిగామ

విద్యార్థులలో ప్రాథమిక స్థాయి నుంచే పటిష్ఠ పునాది లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. డివిజన్ పరిధిలోని ఏడు మండలాల్లో మొత్తం 249 ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. దీని ద్వారా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమవుతాయి.

రామకోటి ఉత్సవాలకు ఏర్పాట్లు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ రామాలయం 73వ రామకోటి ఉత్సవాలకు ముస్తాబైంది. ఈనెల 23 నుంచి వారంరోజుల పాటు వేడుకలు నిర్వహించనున్నారు. రామాలయంలో రామకోటి స్తూపాన్ని ముస్తాబు చేశారు. 1953వ సంవత్సరంలో దివంగత అయ్యదేవర ఆదినారాయణ, చతుర్వేదుల రామలింగేశ్వర శాస్త్రి, అయ్యదేవర వీరభద్రరావు సీతారామనామ సంకీర్తనా సంఘం ఏర్పాటుచేశారు. అప్పటి నుంచి ఏటా రామకోటి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. భక్తులు తమ ఇళ్ల వద్ద పుస్తకాల్లో రామనామాన్ని లక్షలు, కోట్లసంఖ్యలో రాసి ఉత్సవాలకు తీసుకువస్తారు. ఈ పుస్తకాలను గ్రామోత్సవం నిర్వహించి పూజిస్తారు. ఉత్సవాల్లో ఆఖరి రోజు రామకోటి స్తూపం స్తూపంలో వేస్తారు. రామబాణం కంటే రామనామం గొప్పదని చెబుతారు. అందుకే భక్తులు రామకోటి నామాలను రాసి ఈ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు.

రామకోటి స్తూపం

ఇన్‌ఛార్జి ఏసీపీగా బాధ్యతల స్వీకరణ

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామ ఇన్‌ఛార్జి ఏసీపీగా లలితకుమారి శనివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలో టాస్క్‌ఫోర్స్ ఏసీపీగా పని చేస్తున్న ఆమెను నందిగామకు ఇన్‌ఛార్జిగా నియమించారు. ఇక్కడ పని చేసిన ఏసీపీ బాలగంగాదర్ తిలక్‌ను డీజీపీ కార్యాలయంలో సీఐడీ విభాగానికి పంపించారు. స్థానిక సీఐ వైవీవీఎల్ నాయుడు, నందిగామ గ్రామీణ సీఐ చవాన్, ఎస్సైలు ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు.

లలిత కుమారి

పడవ నిర్వహణ వేలం వాయిదా

చందర్లపాడు, న్యూస్‌టుడే: చందర్లపాడు మండలం పొక్కునూరు, పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం కోగంటివారిపాలెం రేవుల మధ్య కృష్ణానదిలో పడవ నిర్వహణ వేలం అనివార్య కారణాల వల్ల వాయిదా పడినట్లు ఏవో నాంచారయ్య తెలిపారు. త్వరలో మరో తేదీని ప్రకటిస్తామన్నారు.

గ్రామాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని గండ్రాయిలో నూతనంగా చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురాం, చలసాని ఆంజనేయులు శనివారం ప్రారంభించారు. రూ.70 లక్షలతో సీసీ రోడ్డు, రూ.10 లక్షలతో కమ్యూనిటీ గోకులం షెడ్డు, రూ.7 లక్షలతో నిర్మించిన కల్వర్టులు, మినీ గోకులాలను ప్రారంభించి, రూ.15 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఎంపీ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధే లక్ష్యంగా పాలన సాగుతోందన్నారు. పాడి రైతుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం ఆయన ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యతో కలిసి గ్రామంలోని మసీదును సందర్శించారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు వారిని ఘనంగా సన్మానించారు. ముస్లింల సమస్యల పరిష్కారానికి వారు హామీనిచ్చారు. నాయకులు కొఠారు సత్యనారాయణప్రసాద్, కట్టా వెంకటనరసింహారావు, మల్లెల సీతమ్మ, ఎంపీడీఓ జి.నితిన్ తదితరులు పాల్గొన్నారు.

గోకులం షెడ్డును ప్రారంభించిన ఎంపీ చిన్ని, ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, నెట్టెం రఘురాం, చలసాని ఆంజనేయులు

నూరుశాతం ఉత్తీర్ణతకు కృషిచేయాలి

నందిగామ కాంప్లెక్స్ సమావేశానికి హాజరైన ఉపాధ్యాయినులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: పదోతరగతిలో నూరుశాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు కృషిచేయాలని ఎంఈవో-2 ఎం.పద్మ కోరారు. శనివారం మండలంలోని నందిగామ, ఐతవరం, మాగల్లు, లింగాలపాడు, రుద్రవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. ఐతవరం కాంప్లెక్స్ సమావేశానికి హాజరైన ఆమె మాట్లాడుతూ..పదిలో సీ, డీ గ్రేడ్‌ల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా సబ్జెక్టు ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక తరగతుల విద్యార్థులకు చదవడం, రాయడం వచ్చేలా కృషిచేయాలని చెప్పారు. ఉన్నత తరగతుల్లో సబ్జెక్టులు బోధన గురించి రిసోర్సుపర్సన్లు ఎ.రాజశేఖర్, సీహెచ్.శ్రీనివాసరావు, ఎం.రాజ్యలక్ష్మి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయా స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మన్లు పి.విజయలక్ష్మి, బి.నరేంద్ర, ఎ.మాధవీలత, ఆళ్ల రాంబాబు, బత్తిన అరుణకిషోర్, సీఎంఆర్‌టీలు విజయ్, రాంబాబు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మద్దతు దక్కేనా.. మభ్యపెట్టేనా..?

కంచికచర్ల, న్యూస్‌టుడే

ఈ ఏడాది ఇప్పటికే పెసర, మొక్కజొన్నలను మార్క్‌ఫెడ్ సకాలంలో కొనుగోలు చేయకపోవడంతో రైతులు భారీగా నష్టపోయారు. పంట చేతికొచ్చిన నాలుగైదు నెలల తర్వాత అధికారులు రైతుల నుంచి అరకొరగా కొనుగోలు చేసి చేతులు దులిపేసుకున్నారు. తాజాగా కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో రైతులు సాగు చేసిన శనగ పంట కోతలు దాదాపుగా పూర్తయ్యాయి. కంచికచర్ల మండలంలో 10,500 ఎకరాలు, వీరులపాడు మండలంలో 2,250 ఎకరాల్లో శనగ సాగు చేశారు.

పండింది తక్కువ..పెట్టుబడి ఎక్కువ..: ఈ ఏడాది శనగ పంట దిగుబడి గణనీయంగా తగ్గిందని, పెట్టుబడి మాత్రం గత ఏడాది కన్నా ఎక్కువ అయిందని రైతులు వాపోతున్నారు. ఎకరానికి రూ.18 వేల నుంచి రూ.25 ఖర్చు పెట్టామని. .దిగుబడి మాత్రం ఎకరానికి 5 క్వింటాళ్ల లోపే వస్తుందని వాపోతున్నారు. తమ పంటను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు వెంటనే కొనుగోలు చేయాలని, లేని పక్షంలో తమకు నష్టాలు తప్పవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తగ్గిస్తే ఎలా..: జిల్లాలో శనగ పంట దిగుబడి 13,003 టన్నులుగా నిర్ధారించిన అధికారులు కొనుగోలుకు కేవలం 1,632 టన్నులకు మాత్రమే అనుమతి ఇవ్వడంతో రైతుల్లో అయోమయం నెలకొంది. దీంతో మిగిలిన పంటను రైతులు దళారులకు అమ్ముకోక తప్పని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు తాము పండించిన మొత్తం పంటను కొనుగోలు చేసేలా తగు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

శనగలు జల్లెడ పడుతున్న రైతులు

రెండు, మూడు రోజుల్లో కొనుగోలు చేస్తాం :

శనగ పంట కొనుగోలుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఫార్మర్ రిజిస్ట్రేషన్ జరుగుతుంది. స్థానిక ఆర్ఎస్‌కేల ద్వారా రెండు, మూడు రోజుల్లో పంట కొనుగోలు మొదలవుతుంది.

- నాగ మల్లిక, డీఎం, మార్క్‌ఫెడ్

మాతృభాషను గౌరవించాలి

నందిగామ, న్యూస్‌టుడే: స్థానిక గ్రంథాలయంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి దేవి చిత్రపటానికి పూజలు చేశారు. గ్రంథాలయ అధికారి అల్లూరు రామచంద్రుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మాతృభాషను గౌరవించాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని లింగాలపాడు పీఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా జరిగింది. సమగ్రశిక్ష ఆధ్వర్యంలో భాషోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంప్రదాయ వస్త్రాల్లో విద్యార్థినుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. తెలుగు భాష చరిత్ర, గొప్పదనం, తెలుగు కవులు, గ్రంథాల గురించి తెలుగు ఉపాధ్యాయులు జోసెఫ్‌తంబి, బాల నరసింహారావు వివరించారు. విద్యార్థినులను ప్రధానోపాధ్యాయుడు ఆళ్ల రాంబాబు, ఉపాధ్యాయులు అభినందించారు.

నందిగామ గ్రామీణం: విద్యార్థినుల నృత్యం

జగ్గయ్యపేట గ్రామీణం: అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా తిరుమలగిరి పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న టి.ప్రసాద్‌బాబు అక్షరాలు, వత్తులు, గుణింతాలతో తెలుగుతల్లి చిత్రాన్ని అద్భుతంగా చిత్రికరించారు. తెలుగుభాష గొప్పతనం, సృజనాత్మకతను పెంపొందించే విధంగా ఈ చిత్రాన్ని గీశారు. ఈ సందర్భంగా ప్రసాద్‌బాబును ఎంఈవో చిట్టిబాబు, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు తదితరులు అభినందించారు.


జగ్గయ్యపేట: అక్షరాలతో తెలుగుతల్లి

గుంత పూడ్చండి.. చింత తీర్చండి

నందిగామ-జొన్నలగడ్డ ఆర్అండ్‌బీ రహదారిపై పలుచోట్ల గుంతలు ప్రమాదకరంగా మారాయి. ప్రధానంగా మాగల్లు తాళ్లడొంక సమీపంలో రహదారిపై వరుసగా గుంతలు పడ్డాయి. రాత్రివేళ అవి కనిపించక ద్విచక్ర వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. రహదారికి రెండువైపులా కంప చెట్లు పెరిగి ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించడంలేదు. ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి గుంతలను పూడ్చాలని ప్రయాణికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, నందిగామ గ్రామీణం**

మాగల్లు తాళ్లడొంక వద్ద ఇలా..

మత్తుకు బానిస అవ్వొద్దు

ర్యాలీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

కంచికచర్ల, న్యూస్‌టుడే: మాదకద్రవ్యాలకు అలవాటు పడితే అనారోగ్యానికి గురికావడమే కాక.. సమాజంలో అవమానాలు ఎదుర్కొంటారని కంచికచర్ల జడ్పీ ఉన్నత పాఠశాల(ప్లస్) ప్రధానోపాధ్యాయుడు పి.సుబ్బారెడ్డి పేర్కొన్నారు. 'నో డ్రగ్స్' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి కంచికచర్ల ప్రధాన రహదారిలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలను తెలుసుకొని, ఇతరులకు అవగాహన కల్పించాలన్నారు.

కళాశాలలో సందడే సందడి

పరిటాల (కంచికచర్ల), న్యూస్‌టుడే : పరిటాల సమీపంలోని అమ్రిత సాయి ఇంజినీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ కె.రామమోహనరావు, మాట్లాడుతూ..విద్యార్థులు మొదటి సంవత్సరం నుంచే స్పష్టమైన లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా చదవాలని సూచించారు. ప్రిన్సిపల్ డా.ఎం.శశిధర్ మాట్లాడుతూ..అందరూ స్నేహపూరిత వాతావరణంలో ఉండాలని సూచించారు.

జ్యోతి వెలిగిస్తున్న రామమోహనరావు, శశిధర్ తదితరులు

హుండీల ఆదాయం రూ.3.61 లక్షలు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ముక్త్యాలలో వెలసిన శ్రీభవానీ ముక్తేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం హుండీలను లెక్కించారు. దేవాదాయ, ధర్మాదాయశాఖ నందిగామ డివిజన్ తనిఖీదారు పవన్ కల్యాణ్ పర్యవేక్షణలో కార్యనిర్వాహణాధికారి కానూరి సురేష్, కేసీసీ ఏజీఎం రాంప్రసాద్ సమక్షంలో హుండీలు లెక్కించారు. మొత్తం రూ.3.61 లక్షల ఆదాయం సమకూరిందని వారు తెలిపారు. హుండీల లెక్కింపులో శ్రీసత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

సిలువగిరి తిరునాళ్లు ప్రారంభం

నందిగామ గ్రామీణం: పల్లగిరి శివారు సిలువగిరి తిరునాళ్ల శనివారం రాత్రి ప్రారంభమయ్యాయి. మంగళగిరికి చెందిన రెవరెండ్ ఫాదర్ జేసన్ క్రీస్తు సువార్త స్వస్థత ప్రార్థనలు, సమష్టి దివ్యబలిపూజ నిర్వహించారు. కమ్మవారిపాలెం గాయక బృందం భక్తిపాటలు ఆలపించారు. రామిరెడ్డిపల్లి మేరీమాత దేవాలయం మహిళలు కోలాటం ప్రదర్శించారు. చుట్టుపక్కల గ్రామాల క్రైస్తవ విశ్వాసులు తరలివచ్చారు. సిలువగిరి కొండను విద్యుద్దీపాలతో అలంకరించారు. స్థానిక సిలువగిరి ఆర్సీఎం చర్చి విచారణకర్త రెవరెండ్ ఫాదర్ ఎం.ఫిలోమెన్‌రాజు ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఆర్సీఎం సంఘస్థులు పులి ఆంథోనిరాజు, బి.మరియన్న, కట్టా పెద్దమరియన్న పాల్గొన్నారు.

ప్రార్థనలకు హాజరైన క్రైస్తవ విశ్వాసులు

చీకటి పడినా వెలుగులేదు..

నిత్యం వందల సంఖ్యలో వాహనాలు తిరిగే జాతీయ రహదారి-65పై అంధకారం రాజ్యమేలుతోంది. కంచికచర్ల సమీపంలోని బైపాస్‌పై వీధి దీపాలు వెలగకపోవడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. అ చీకట్ల కారణంగా జాతీయ రహదారిపై వచ్చే వాహనాలు స్థానికంగా ఉన్న సర్వీసు రహదారుల నుంచి వచ్చే వాహనాలను గమనించే లోపే ప్రమాదాల బారిన పడుతున్నారు. గత కొద్ది నెలలుగా ఈ పరిస్థితి నెలకొన్నప్పటికీ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు.

- న్యూస్‌టుడే, కంచికచర్ల

ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కృషి

నందిగామ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రజారోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య తెలిపారు. స్థానిక డీవీఆర్ ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో శనివారం నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. వైద్యశాలలో రోగులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. నందిగామ ఏరియా వైద్యశాలలో మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అన్ని సౌకర్యాలతో వైద్యశాల భవనం నిర్మిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైద్యశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, సూపరింటెండెంట్ సత్యనారాయణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

విజయవాడ తూర్పు

స్కాన్ చేయ్.. అభిప్రాయం చెప్పేయ్!

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: విజయవాడ కొత్త ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై ప్రజల అభిప్రాయాలను తెలిపే విధంగా క్యూఆర్ కోడ్ స్కాన్ స్టిక్కర్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మూడు బ్లాకులు, సూపర్‌స్పెషాలిటీ బ్లాక్, రోగులు తిరిగే ప్రాంతాలు, ఓపీ, ఐపీ గదుల్లో సూపరింటెండెంట్ పేరిట క్యూఆర్ కోడ్ స్టిక్కర్లను ఏర్పాటుచేశారు.

క్యూఆర్ కోడ్ స్కాన్ స్టిక్కర్లు

ఉచితంగా పుస్తకాల పంపిణీ అభినందనీయం

పటమట, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం ఆధ్వర్యంలో శనివారం సర్వోత్తమ గ్రంథాలయంలో ఉచితంగా పుస్తకాల పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని విశ్రాంత ఐపీఎస్ అధికారి డి.శ్రీనివాసులు ప్రారంభించి మాట్లాడారు. తమ దగ్గర ఉన్న పుస్తకాలను ఉచితంగా ఇతరులకు అందించాలని పౌరులకు ఆహ్వానం పలకడం గొప్ప విషయమన్నారు. ఏటా ఉచిత పుస్తకాల పంపిణీ ద్వారా వేలాదిమందికి పుస్తక విజ్ఞానాన్ని అందిస్తున్న ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం సేవలు అభినందనీయమన్నారు. సర్వోత్తమ గ్రంథాలయం అధ్యక్షుడు పట్టాభిరామయ్య మాట్లాడుతూ ఇతర జిల్లాల నుంచి వందలాది మంది వచ్చి పుస్తకాలు తీసుకెళ్లడం ఆనందంగా ఉందన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి రావి శారద మాట్లాడుతూ గత 9 ఏళ్లలో 2.5 లక్షల పుస్తకాలను పంపిణీ చేశామన్నారు. రాష్ట్రపౌర గ్రంథాలయాల సంచాలకులు ఏ.కృష్ణమోహన్, సాహితీవేత్తలు గుమ్మా సాంబశివరావు, జి.వి.పూర్ణచంద్, పుస్తక ప్రియులు పాల్గొన్నారు.

పుస్తక ప్రదర్శనను ప్రారంభిస్తున్న విశ్రాంత ఐపీఎస్ అధికారి డి.శ్రీనివాసులు

చదువులమ్మ చెట్టు నీడలో..

ఉత్సాహంగా పీబీ సిద్ధార్థ పూర్వ విద్యార్థుల గోల్డెన్ జూబ్లీ వేడుకలు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

పీబీ సిద్ధార్థ కళాశాల పూర్వ విద్యార్థులతో పులకించింది. చదువులమ్మ చెట్టు నీడలో నాటి జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ రోజంతా ఆనందంగా గడిపారు. శనివారం కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం గోల్డెన్ జూబ్లీ వేడుకలకు దేశ విదేశాల్లో ఉంటున్న వీరంతా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తమ మిత్రులను ఆప్యాయంగా కౌగిలించుకొని నాటి జ్ఞాపకాలను పంచుకున్నారు.

చెప్పలేనంత ఆనందం కలిగింది

మాది గుణదల. 1976-81 మధ్య కళాశాలలో ఇంటర్, డిగ్రీ చదివాను. పిల్లల చదువుల రీత్యా అమెరికా వెళ్లి అక్కడే ఉద్యోగం చేస్తూ స్థిరపడ్డాను. ఆనాటి స్నేహితులను కలవాలని ఎంతో ఉత్సుకతతో వచ్చాను. 48 సంవత్సరాల తర్వాత మిత్రులందరినీ కలవడంతో చెప్పలేనంత ఆనందమేసింది. -కె.జగదీశ్, అమెరికా

కుటుంబ సభ్యులుగా భావిస్తాను



ఉద్యోగ రీత్యా అమెరికాలో ఉన్నా పుట్టిపెరిగిన విజయవాడ నగరాన్ని మర్చిపోలేను. పూర్వవిద్యార్థుల సమావేశ ఆహ్వానం చూసి చెప్పలేనంత ఆనందం కలిగింది. 1976 నుంచి 81 సంవత్సరం వరకు కళాశాలలో ఇంటర్, డిగ్రీ చదివాను. ఈ కళాశాలలో చదువుకున్నావని ఎవరైనా అంటే కుటుంబ సభ్యులుగా భావిస్తాను. -వి.సత్యనారాయణ, అమెరికా

ఉన్నతికి దోహదపడింది

నాడు పీబీ సిద్ధార్థ కళాశాల రాష్ట్రంలోనే గొప్ప విద్యాసంస్థగా పేరుంది. అందుకే నెల్లూరు నుంచి వచ్చి ఇక్కడ చదువుకున్నా. చదువుతోపాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సేవాభావం అలవరుచుకున్నా. వీటి వల్ల సమాజంలో ఉన్నత స్థానానికి ఎదిగాను. అప్పటి గురువులు విద్యార్థుల్లో లోపాలను తరిమేసి సన్మార్గంలో నడిపించారు. - అనిల్‌కుమార్ రెడ్డి, చెన్నై పొట్టి శ్రీరాములు స్మారక భవనం ఛైర్మన్ (నెల్లూరు)

క్రీడా కోటాలోనే కొలువు సాధించా

1995-2000 మధ్య ఇంటర్, డిగ్రీ వరకు చదివాను. క్రీడలు అంటే ఆసక్తి. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అంకమ్మచౌదరి నన్ను ఎంతో ప్రోత్సహించేవారు. పలు క్రీడల్లో పాల్గొని రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటాను. క్రీడా కోటాలో దక్షిణ మధ్య రైల్వేలో జూనియర్ ఇంజినీర్ ఉద్యోగం సాధించాను. - శ్రీకాంత్, రైల్వే శాఖ జూనియర్ ఇంజినీర్

గురువుల సూచనలు మేలు చేశాయి

1977-80 సంవత్సరాల్లో డిగ్రీ చదివాను. ప్రతి రోజూ కంకిపాడు మండలం ఈడుపుగల్లు నుంచి కళాశాలకు బస్సులో వచ్చేవాడిని. అధ్యాపకులు చెప్పే పాఠ్యాంశాలను శ్రద్ధగా వింటూ వారు చెప్పిన సూచనలను అనుసరించినందునే జీవితంలో స్థిరపడగలిగాను. డిగ్రీ పూర్తవగానే హైదరాబాద్ వెళ్లి గుత్తేదారుగా స్థిరపడ్డాను. - పి.బాలకృష్ణ, ఈడుపుగల్లు

ఇంటర్ హాల్ టికెట్లు పొందొచ్చు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: మార్చి 2 నుంచి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించిన అభ్యర్థులు హాల్ టికెట్లను సంబంధిత స్టడీ సెంటర్ల నుంచి పొందవచ్చని జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ ఓ ప్రకటనలో తెలిపారు. లేని పక్షంలో వాట్సాప్ మనమిత్రలో డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు.

విద్యుత్తు స్తంభం తొలగింపుపై మల్లగుల్లాలు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: రమేష్ ఆస్పత్రి కూడలి వద్ద రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్తు స్తంభాన్ని తొలగించడంపై అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. రెండు రోజుల క్రితం కొత్తది ఏర్పాటు చేస్తామని విద్యుత్తు అధికారులు చెప్పిన నేపథ్యంలో కార్పొరేషన్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు మార్కింగ్ ఇవ్వలేదని తాత్సారం చేశారు. మూడు సార్లు మార్కింగ్ ఇచ్చామని కార్పొరేషన్ అధికారులు చెబుతున్నారు. ఈలోగా తీగలు తమ స్థలంలో నుంచి వెళ్తాయని ప్రైవేటు స్థల యజమాని ఎదురు తిరిగారు. బాండ్లు తీసుకున్న తర్వాత మీ స్థలం ఎలా అవుతుందని అధికారులు అన్నారు. ఈలోగా కొత్తగా కార్పొరేషన్ అధికారులు మార్కింగ్ చేయగా, విద్యుత్తు అధికారులు స్తంభాలు పెట్టేందుకు ఉపక్రమించారు. ఈలోగా విద్యుత్తు శాఖ మంత్రి పేషీ నుంచి మాట్లాడుతున్నారని స్థల యజమాని ఫోన్ తీసుకొని విద్యుత్తు అధికారుల వద్దకు వచ్చారు. రెండు రోజుల సమయం ఇస్తే సమస్య పరిష్కరిస్తామని పేషీ వాళ్లు చెప్పినట్లు ఏం చేయాలో పాలుపోక అధికారులు వెనుదిరిగి వెళ్లిపోయారు.

విగ్రహాలు వద్దు.. పేర్లే ముద్దు

కౌన్సిల్ సమావేశంలో అధికార పక్షం తీరుపై సభ్యుల మండిపాటు

మాట్లాడుతున్న మేయర్ భాగ్యలక్ష్మి

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వైకాపా, సీపీఎం సభ్యులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో విపక్షాల ప్రతిపాదనలు పట్టించుకోకుండా, అధికార పక్షం ప్రతిపాదనలకు ఆమోదం తెలుపుతూ తీసుకున్న నిర్ణయాలపై సభ్యులు మండిపడ్డారు. మేయరు రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశం వాడివేడిగా జరిగింది. పద్మవిభూషణ్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ గురువు పారుపల్లి రామకృష్ణయ్య పంతులు విగ్రహాన్ని రామకృష్ణాపురంలో ఏర్పాటు చేయాలంటూ శాసనసభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు చేసిన ప్రతిపాదనను, పోలీస్ కంట్రోల్ రూం ఎదురుగా రాధా రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా విగ్రహాన్ని ఏర్పాటు చేయాలంటూ 29వ డివిజన్ కార్పొరేటర్ బాలస్వామి చేసిన ప్రతిపాదనలను కౌన్సిల్ తిరస్కరించింది. సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం విగ్రహాల ఏర్పాటుకు అనుమతి లేదని మేయరు భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. మరోవైపు సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నా ఏదో డివిజన్ నెహ్రూనగర్‌లో బజార్ పేరుతో ఉన్న వీధిని ముస్సంగి జైపాల్ వీధిగా మార్చుతూ సభ్యురాలు ఎం.మాధురి ప్రతిపాదనను ఆమోదించారు. రామరాజ్యనగర్‌లోని సామాజిక భవనానికి మాజీ కార్పొరేటర్ సంధ్యారాణి భర్త బట్టిపాటి శివ పేరును పెట్టాలంటూ వైకాపా ఫ్లోర్ లీడర్ వెంకటసత్యనారాయణ ప్రతిపాదించగా ఆఫీసు రిమార్కులు కోరుతూ తీర్మానించారు. అంతకుముందు మైలవరపు కనకరత్నం ఆదినారాయణ పేరు పెట్టాలని కార్పొరేటర్ రత్నకుమారి పెట్టిన తీర్మానాన్ని తిరస్కరించారు.

సుప్రీం కోర్టు ఉత్తర్వులంటూ అడ్డుకుంటారా..

నగరంలో వంగవీటి మోహనరంగా, పారుపల్లి రామకృష్ణయ్య పంతులు విగ్రహాల ఏర్పాటుకు అనుమతించకుండా అడ్డుకోవడం దారుణమని తెదేపా ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, మాజీ మంత్రి దేవినేని రాజశేఖర్ తదితరుల విగ్రహాలను ఏర్పాటు చేశారని, ఇప్పుడు సుప్రీం కోర్టు ఉత్తర్వులంటూ అడ్డుకోవడం సరికాదన్నారు. నగరంలోని వీధులకు పేర్లు పెట్టేందుకు సభ్యులు ఒక్కో పేరుకు రూ.లక్ష చొప్పున రూ.38 లక్షలు తీసుకున్నారని కార్పొరేటర్ బుల్లా విజయ్‌కుమార్ ఆరోపించారు. ఆ పార్టీ ఫ్లోర్‌లీడర్ సత్యనారాయణ బదులు పేర్లు పెట్టించాలన్నారు.

◆ కాగా ఇటీవల మరణించిన శాసనమండలి మాజీ సభ్యుడు ఐలాపురం వెంకయ్యకు కౌన్సిల్ సంతాపం తెలిపింది. నగర ప్రజలకు, బీసీల సంక్షేమానికి ఆయన చేసిన కృషిని సభ్యులు కొనియాడారు. జేఎన్ఎన్‌యూఆర్ఎం గృహాల కేటాయింపుపైనా చర్చ జరిగింది.

ఉన్నత వ్యక్తిత్వానికి వీరు చిరునామా!

న్యూస్‌టుడే, కృష్ణలంక

సత్ప్రవర్తనతో కూడిన నడత వ్యక్తుల ఉన్నత వ్యక్తిత్వాన్ని తెలుపుతుంది. ఆటోలు, బస్సులు తదితర వాహనాల్లో ప్రయాణించేవారు తమ విలువైన బ్యాగులను, వస్తువులను మర్చిపోయిన విషయాన్ని ఇట్టే తెలుసుకుని పోలీస్ స్టేషన్లకు వెళ్లకముందే తమ వాహనాల్లో ప్రయాణికులు మర్చిపోయిన వస్తువులను స్వచ్ఛందంగా పోలీసులకు అప్పగిస్తూ వాహనాల డ్రైవర్లు తమ ఉన్నత వ్యక్తిత్వాన్ని చాటుకుంటూ ప్రశంసలు అందుకుంటున్నారు.

ఆభరణాల సంచి అందజేసి..

కృష్ణా జిల్లా చల్లపల్లికి చెందిన భార్యాభర్తలు ఐందరి, రాజు గడిచిన నెల 7వ తేదీ రాత్రి పూర్ణానందంపేట వెళ్లేందుకు ఆటో ఎక్కారు. బంగారు ఆభరణాల సంచిని అందులో మరిచి వెళ్లిపోయారు. ఆటో డ్రైవర్ పైడినాయుడు సంచిని గమనించి తరువాత రోజు కృష్ణలంక పోలీసులకు అప్పగించారు. సుమారు 250 గ్రాముల బంగారు ఆభరణాలున్నట్లు గుర్తించారు. విచారణ అనంతరం బ్యాగును బాధితులకు అందజేశారు. పైడినాయుడిని పోలీసులు సత్కరించారు.

తోటి ప్రయాణికుడి నిజాయతీ

విశాఖపట్నం మధురవాడ పీఎం పాలేనికి చెందిన సునీల్ కుమార్ గడిచిన నవంబరు 11వ తేదీ రాత్రి విశాఖలో బస్సెక్కి మర్నాడు విజయవాడ బస్ స్టేషన్‌లో దిగారు. 6 లక్షల నగదుతో ఉన్న బ్యాగును బస్సులో వదిలి వెళ్లిపోయారు. అదే బస్సులో ప్రయాణించిన వేరొక ప్రయాణికుడు ఆ సంచిని కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. బ్యాగును పోగొట్టుకున్న సునీల్ కుమార్ కొద్దిసేపటికి స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారు. విచారణ అనంతరం బ్యాగు అందజేశారు.

నగదు సంచి అందజేశారు

జగ్గయ్యపేటలో గతేడాది ఆగస్టు 8న ప్రయాణికులతో విజయవాడ బయలుదేరిన ఆర్టీసీ అద్దెబస్సులో గౌరవరం వద్ద ఎక్కిన నర్సిరెడ్డి అనే ప్రయాణికుడు బస్సులో ఉన్న సంచిని మరిచిపోయి విజయవాడలో దిగారు. కొద్దిసేపటికి డ్రైవర్, కండక్టర్లు రవీంద్ర నాయక్, సురేష్ ఆ సంచిని గుర్తించి ఆర్టీసీ ఏటీఎం కేంద్రానికి తీసుకెళ్లారు. రూ.1,70,000 నగదు ఉన్న బ్యాగును బస్సులో మర్చిపోయినట్లు నర్సిరెడ్డి కృష్ణలంక పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణానంతరం సంచిని ప్రయాణికుడికి అందజేశారు. డ్రైవర్, కండక్టర్లు రవీంద్ర నాయక్, సురేష్‌ను అభినందించారు.

నిమిషాల వ్యవధిలోనే..

బెంజ్ సర్కిల్ సమీపంలో ఇటీవల ఒక మహిళ సుమారు ఎనిమిది కాసుల విలువైన బంగారు ఆభరణాలున్న బ్యాగును ఆటోలో మర్చిపోయారు. కొద్దిసేపటికి గుర్తించి ఆమె ఆటో దిగిన చోట విధుల్లో ఉన్న పోలీసులకు విషయాన్ని వివరించారు. కొద్దిసేపటికి రాణిగారితోట ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ సుబ్రహ్మణ్యం పోలీసుల వద్దకు వచ్చి బ్యాగును అందజేసి మన్ననలు అందుకున్నారు.

నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం

మొక్క నాటుతున్న భాగ్యలక్ష్మి, చిత్రంలో కమిషనర్ ధ్యానచంద్ర, విద్యార్థులు

భవానీపురం, న్యూస్‌టుడే: విజయవాడ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం భవానీపురంలోని పున్నమిఘాట్ వద్ద శనివారం నిర్వహించారు. మేయర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయవద్దని, కేవలం చెత్త బుట్టల్లో మాత్రమే వేయాలని పేర్కొన్నారు. నగర పౌరులు పరిశుభ్రత కార్యక్రమాలకు తోడుగా ఉండాలన్నారు. ఇంటి వద్దే వ్యర్థాలను విభజించి నగర పాలక సంస్థ సిబ్బందికి అందించాలని కోరారు. కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ.. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయవద్దని, చెత్త బుట్టలు వాడాలని పేర్కొన్నారు. దోమలు పెరగకుండా వ్యక్తిగతంగా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. విద్యార్థులతో కలిసి ఘాట్ వద్ద మొక్కలను నాటారు. వ్యర్థాలను రీసైకిల్ చేసే స్టాళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, సీఎంహెచ్‌వో కె.అర్జునరావు, యూసీడీ ప్రాజెక్టు అధికారి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నృత్య ప్రదర్శన

సిద్ధార్థ ఆడిటోరియంలో పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం స్వర్ణోత్సవంలో భాగంగా కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యప్రదర్శనలు అలరించాయి. - న్యూస్‌టుడే, విజయవాడ సిటీ

అదిరే... అదిరే

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: సిద్ధార్థ నగర్‌లోని లిటిల్ బ్రెయిన్స్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం రాత్రి నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన శాస్త్రీయ, సంప్రదాయ నృత్యాలు, లఘు నాటికలు ఆకట్టుకున్నాయి.

ప్రయోగశాల పరికరాల నిర్వహణపై అవగాహన సదస్సు

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: వివిధ ప్రయోగశాల్లో పరికరాల నిర్వహణ, వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిద్ధార్థ కళాశాల విద్యార్థులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి పలు వైద్య కళాశాల విద్యార్థులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. సిద్ధార్థ వైద్య కళాశాలలోని ఆడిటోరియంలో ఈకార్యక్రమాన్ని ప్రిన్సిపల్ డా. ఏడుకొండలరావు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యులు ఈ.అనీల్, వెంకట చెన్ను, పి.సుమంగళి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం

పటమట, న్యూస్‌టుడే: స్థానిక 15 డివిజన్ రామలింగేశ్వరనగర్ గాంధీ కాలనీలో శనివారం తెదేపా నాయకుడు గద్దె క్రాంతికుమార్ పర్యటించారు. కాలనీలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించారు. అనంతరం బత్తుల ఆదరణ ఇద్దరు పిల్లలు పాఠశాల ఫీజు నిమిత్తం రూ.30 వేల ఆర్థిక సాయాన్ని తన సొంత నిధుల నుంచి అందజేశారు

మానసిక సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న రిజిస్ట్రార్ సాయిసుధీర్, కమిషనర్ సునీత

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: అన్ని రంగాల్లోనూ మానసిక సమస్యలతో బాధపడుతున్నవారు ఎందరో ఉన్నారని, నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించి నయం చేసుకోవాలని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ టి.సాయిసుధీర్ అన్నారు. ఎంజీ రోడ్డులోని ఓ హోటల్లో ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ ఏపీ చాప్టర్, ఇండ్లాస్ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో రెండ్రోజులు పాటు నిర్వహించే ఏపీ మిడ్‌టర్మ్ సీఎంఈ -2026 శనివారం ప్రారంభమైంది. మానసిక వ్యాధులు..అధునాతన చికిత్సా పద్ధతులు అనే అంశం పై సదస్సు నిర్వహించారు. ఆదాయపు పన్ను చీఫ్ కమిషనర్ సునీత బిల్లా మాట్లాడుతూ మానసిక వైద్యం అందించకపోతే ఆ ప్రభావం కుటుంబం, సమాజంపై పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ రాష్ట్ర చాప్టర్ అధ్యక్షుడు డాక్టర్ పి.లోకేశ్వరరెడ్డి, ఆర్గనైజింగ్ ఛైర్మన్ డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి, కార్యదర్శి డాక్టర్ ఇండ్ల విశాల్‌రెడ్డి పాల్గొన్నారు. సదస్సుకు సంబంధించిన బ్రోచర్‌ను అతిథులు ఆవిష్కరించారు.

అమ్మ భాషను విస్మరించొద్దు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలు ఎక్కువగా మాతృభాషలోనే విద్యాబోధన కొనసాగిస్తున్నాయని, రానున్న కాలంలో భాషా సరిహద్దులు తొలగిపోతాయని తెలుగు భాషా సేవకులు గోళ్ల నారాయణరావు అన్నారు. ఆంధ్రా లయోల కళాశాలలో తెలుగు, హిందీ, సంస్కృత విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం నిర్వహించారు. తెలుగే వినపడాలి..తెలుగే కనబడాలి అని విద్యార్థులతో నారాయణరావు ప్రతిజ్ఞ చేయించారు. మాతృభాషలో సాహిత్యం నేర్చుకోవడం వల్ల కంటెంట్ రైటర్స్‌గా ఎన్నో ఉపాధి అవకాశాలున్నాయని తెలుగు విభాగాధిపతి కోలా శేఖర్ అన్నారు. కళాశాలలో 23 రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు చదువుతుండగా వారంతా మాతృభాషలో మాట్లాడి, మాతృభాష పట్ల వారికున్న ప్రేమను చాటారు. తొలుత ప్రిన్సిపల్ ఫాదర్ మిల్కీయోర్ విద్యార్థులకు మాతృభాష దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లను అందించిన గోళ్ల నారాయణరావు, శేఖర్ తదితరులు

సీపీఎం ఫ్లోర్ లీడర్ నిరసన

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని రహదారులను పీపీపీ విధానంలో కేటాయించవద్దంటూ సీపీఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు నిరసన తెలిపారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం ప్రారంభానికి ముందు నిరసన తెలియజేశారు. పీపీపీ విధానం వలన ప్రజలపై భారం పడే అవకాశం ఉంటుందని సత్యబాబు పేర్కొన్నారు.

IN THE COURT OF I ADDL JUNIOR CIVIL JUDGE : VIJAYAWADA

O.S No. 539 OF 2024

Between :
Canara Bank, Madhunagar Branch, Vijayawada, Andhra Pradesh, Rep.by its Chief Manager ... Plaintiff
AND
M/s Sowjanya Fly Ash Bricks Rep by its Proprietrix : P.Sowjanya ... Defendants
To:
Defendant
M/s Sowjanya Fly Ash Bricks Rep by its Proprietrix : P.Sowjanya W/o Sunil Kumar, aged 39 years, R/o D.No.59A-17/11/6, Pantakaluva Road, Plot No.14, Road No.5, Nalluri Sitharamaiah Nagar, Vijayawada, NTR District, A.P - 520010.

పై నెంబర్ దావాలో ప్రతివాది అయిన మీకు పై దావా నెంబర్ 539/2024 నోటీసులు పంపగా తీసుకొనక కాలయాపన చేయుచునందున, ఈ పేపర్ ప్రకటన ద్వారా పై దావా సంగతులు తెలియ చేయవలసినదిగా పై కోర్టు వారు ఆదేశించియున్నారు. కావున ది: 27/02/2026 ఉదయం గం. 10-30 ని. లకు పై కోర్ట్ వారి ఎదుట స్వయంగా గాని లేదా మీ న్యాయవాది ద్వారా గాని హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించెదరని ఈ మూలంగా తెలియచేయడమైనది.

వాయిదా తేది. 27/02/2026
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

B. SURYANARAYANA KUMAR, B.Com; BL;
B. SAI KRISHNA KARTHIK, MBA, LLB
ADVOCATES, BSNK Law Associates
D.No:32-15-104, Flat No: 01, Classic Towers, Ratnamamba Steet, Moghalrajpuram, Vijayawada-10
Cell No. 9848017859, 8185956019

ఓవరాల్ ఛాంప్ 'కేవీఎస్ఆర్ సిద్ధార్థ ఫార్మసీ'

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక కేవీఎస్ఆర్ సిద్ధార్థ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన 'స్కోప్స్ యుటోరియా-2కె26' పేరుతో క్రీడా సాంస్కృతిక పోటీల్లో ఆతిథ్య కళాశాల బృందం ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకోగా.. చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కళాశాల జట్టు రన్నరప్ ట్రోఫీని సొంతం చేసుకుంది. శనివారం రాత్రి జరిగిన ముగింపు కార్యక్రమానికి ప్రాంతీయ ఆయుర్వేద పరిశోధన కేంద్రం ఇన్‌ఛార్జి సహాయ సంచాలకుడు డాక్టర్ బండి వెంకటేశ్వర్లు, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కాకర్ల కోటేశ్వరరావు, తెదేపా యువనాయకుడు గద్దె క్రాంతికుమార్ అతిథులుగా హాజరై విజేతలకు ట్రోఫీలు, వ్యక్తిగత బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ఆచంటి సునీత అధ్యక్షత వహించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి పాల్గొన్న పలు కళాశాలల విద్యార్థులు, ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కన్వీనర్ చుక్కపల్లి అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

కళాశాల పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వండి

ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి కళాశాల పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఎ.శివప్రసాద్ అన్నారు. స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడో శనివారం కళాశాల ఆవరణలోని మైదానాన్ని విద్యార్థులు శుభ్రం చేశారు. విద్యార్థులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధిపతులు పద్మ, సుభాషిణి, శైలజ, కట్లయ్య, బాబూరావు, శ్రీనివాసరెడ్డి, వేణుగోపాల్, మధుసూదనరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతో వ్యాధులు దూరం

మొక్క నాటుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్

కృష్ణలంక, న్యూస్‌టుడే: కొద్దిపాటి పరిశుభ్రతను పాటించడం ద్వారా పలు రకాల వ్యాధులకు దూరంగా ఉండవచ్చని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. కృష్ణలంక ఏపీఎస్సారెమ్ పాఠశాలలో నిర్వహించిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొన్నారు. పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని రామ్మోహన్ సూచించారు. సర్కిల్-3 జోనల్ కమిషనర్ షమ్మి, కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, కొర్ర అప్పన్న, వేములపల్లి రంగారావు, గల్లా శ్రీను, పెద్ది అన్నారావు, వెన్నా శంకర్, ఈఈ సామ్రాజ్యం, హెచ్ఎం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మాతృభాషపై పట్టు సాధిస్తే మేలు

జ్యోతి వెలిగిస్తున్న శ్రీనివాస చక్రపాణి, పక్కన ప్రిన్సిపల్ కుమార్

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: ఇతర భాషల్లో ప్రావీణ్యం సాధించాలంటే ముందు మాతృభాషపై పట్టు సాధించాలని ఆధ్యాత్మికవేత్త ఐనవోలు శ్రీనివాస చక్రపాణి అన్నారు. అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం సందర్భంగా సిద్ధార్థ మహిళా కళాశాలలో శనివారం జాతీయ సదస్సు నిర్వహించారు. వివిధ భాషలను నేర్చుకోవడం వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భిన్న సంస్కృతులపై అవగాహన కలుగుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వి.వి.సుబ్రహ్మణ్యకుమార్, తెలుగు విభాగాధిపతి కె.సరళ తదితరులు పాల్గొన్నారు. అనంతరం భాషా ప్రాముఖ్యత పై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు నిర్వహించి విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు.

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా పీబీ సిద్ధార్థ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ పోటీలు శనివారం నిర్వహించారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కళాశాల కన్వీనర్ నిమ్మగడ్డ లలిత ప్రసాద్ బహుమతులు అందజేశారు.

నిరంతర ప్రతిభతోనే ఎదుగుదల

విద్యార్థినుల నృత్యప్రదర్శన

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యాలను సమాజ శ్రేయస్సుకే వినియోగించాలని కాకినాడ జేఎన్‌టీయూ ఉపకులపతి ఆచార్య సి.ఎస్.ఆర్.కె.ప్రసాద్ అన్నారు. ఆంధ్రా లయోల ఇంజినీరింగ్ కళాశాల 18వ వార్షికోత్సవం శనివారం కళాశాల దేవయ్య ఆడిటోరియంలో జరిగింది. విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ ప్రతిభ ఒక చర్య కాదని, దాన్ని నిరంతరం చూపుతూ ఎదగాలని సి.ఎస్.ఆర్.కె. ప్రసాద్ ఉద్బోధించారు. గౌరవ అతిథిగా నిట్ వరంగల్ ఆచార్యులు అనూష వంగల విచ్చేసి విద్యార్థులు ప్రత్యేక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. తొలుత కళాశాల డైరెక్టర్ ఫాదర్ బి.జోజిరెడ్డి కళాశాల లక్ష్యాలను వివరించారు. ప్రిన్సిపల్ ఒ.మహేష్ వార్షిక నివేదికను వెల్లడించారు. ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ కె.చిన్నబాబు విభిన్న కెరీర్ అవకాశాలపై మాట్లాడారు. వివిధ విభాగాల్లో అకడమిక్ ఎక్సలెన్స్ అవార్డులు, జాతీయ స్థాయి సర్టిఫికేషన్లు సాధించిన టాపర్లు, రాష్ట్రస్థాయి క్రీడా విజేతలకు అతిథుల చేతుల మీదుగా ట్రోఫీలు, పతకాలు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

లడ్డూ రాజకీయం తగదు : లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: తిరుమల వేంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదం మీద చంద్రబాబు ప్రభుత్వం రాజకీయం చేయడం తగదని మాజీ ఎమ్మెల్యే, సెంట్రల్ నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త మల్లాది విష్ణు అన్నారు. శనివారం లబ్బీపేటలోని ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌మోహన్ రెడ్డిని, పార్టీని హిందూ సమాజానికి దూరం చేయాలని, లేని తప్పును తెర మీదకు తీసుకొచ్చారన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాలను పక్కనపెట్టి ఏకసభ్య కమిషన్ వేశారని, ఇది తెదేపా కమిషన్ అని ఆరోపించారు.

అంతిమయాత్ర



జననం 04-05-1966
మరణం 20-02-2026
శ్రీమతి కోనేరు ఇందిరాదేవి గారు
ది. 20-02-2026 శుక్రవారం పరమపదించినారని తెలియజేయుటకు చింతిస్తున్నాము. శోకతప్త హృదయాలతో...
భర్త: కోనేరు వెంకట విష్ణువర్ధన ప్రసాద్ (విష్ణు)
కుమార్తెలు - అల్లుళ్ళు
డా॥ కోనేరు మానసదేవి - పమిడి భానుచందర్
కోనేరు సౌమ్యాదేవి - కర్లపూడి మురళీకృష్ణ
తమ్ముడు - మరదలు
ఆరిగపూడి శ్యామ్‌కుమార్
మాధవి
అంతిమయాత్ర: ది. 22-02-2026 ఆదివారం ఉ. 9 గంటలకు విజయవాడ, అయ్యప్పనగర్ వెలగపూడి వారి వీధి, ప్లాటు నెం. 41లోని మా స్వగృహము నుండి బయలుదేరును.

(c) eenadu

విజయవాడ పశ్చిమ

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందన: ✤ సితార సెంటర్ కూడలిలో రోడ్డు పక్కనే మంచినీటి పైపులైను లీకుతో నీరంతా వృథాగా పోతుందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనికి స్పందించిన మంచినీటి విభాగం అధికారులు నీటి వృథా అరికట్టారు.

✤ భవానీపురం లారీస్టాండ్‌లో పలువురు ప్రతి రోజు మద్యం తాగుతున్నారని, రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారుతుందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనికి స్పందించిన పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు.

- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

? పంజాసెంటర్ బీఆర్పీ రోడ్డులో కుక్కల విపరీతంగా ఉన్నాయి. **- సుజాత, స్థానికురాలు.** ✔ వాటిని పట్టేందుకు చర్యలు తీసుకుంటాం. **- సోమశేఖర్, అసిస్టెంట్ వెటర్నరీ విభాగం అధికారి.**

? కబేళా నుంచి సీవీఆర్ పైవంతెన మార్గంలో రోడ్డుపై ఇసుక పడి ఉంటుంది. వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. **- సురేంద్ర, స్థానికుడు** ✔ ఇసుక ఊడ్చేందుకు చర్యలు తీసుకుంటాం. - వెంకటేశ్వరరావు, స్థానిక శానిటరీ అధికారి

- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

ఘనంగా మాతృభాషా దినోత్సవం

బహుమతులు పొందిన వారితో రచయితలు

భవానీపురం, న్యూస్‌టుడే: ఏపీ రచయితల సంఘం ఆధ్వర్యంలో రామరాజ్యనగర్‌లోని గొల్లపల్లి నాగేశ్వరరావు నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో మాతృభాషా దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. సాహితీవేత్త సోమేపల్లి వశిష్ట ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులకు పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. రచయితల సంఘం నాయకులు ఎస్.ఎం.సుభానీ, చలపాక ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ హాల్ టికెట్లు పొందొచ్చు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : మార్చి 2 నుంచి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి అభ్యర్థులు హాల్ టికెట్లును సంబంధింత స్టడీ సెంటర్ల నుంచి పొందవచ్చని జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ ఓ ప్రకటనలో తెలిపారు. లేని పక్షంలో వాట్సాప్ మనమిత్రలో డౌన్‌లోడ్ చేపసుకోవచ్చున్నారు. హెచ్‌టీటీపీఎస్://డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఏపీఓపెన్‌స్కూల్.ఏపీ.జీఓవీ.ఇన్ వెబ్ సైట్ ద్వారా తీసుకోవచ్చని తెలిపారు.

చదువులమ్మ చెట్టు నీడలో..

ఉత్సాహంగా పీబీ సిద్ధార్థ పూర్వ విద్యార్థుల గోల్డెన్ జూబ్లీ వేడుకలు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

పీబీ సిద్ధార్థ కళాశాల పూర్వ విద్యార్థులతో పులకించింది. చదువులమ్మ చెట్టు నీడలో నాటి జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ రోజంతా ఆనందంగా గడిపారు. శనివారం కళాశాల పూర్వ విద్యార్థుల సంఘ గోల్డెన్ జూబ్లీ వేడుకలకు దేశ విదేశాల్లో ఉంటున్న వీరంతా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తమ మిత్రులను ఆప్యాయంగా కౌగిలించుకొని నాటి జ్ఞాపకాలను పంచుకున్నారు.

చెప్పలేనంత ఆనందం కలిగింది

మాది గుణదల. 1976-81 మధ్య కళాశాలలో ఇంటర్, డిగ్రీ చదివాను. పిల్లల చదువుల రీత్యా అమెరికా వెళ్లి అక్కడ ఉద్యోగం చేస్తూ స్థిరపడ్డాను. ఆనాటి స్నేహితులను కలవాలని ఎంతో ఉత్సుకతతో వచ్చాను. 48 సంవత్సరాల తర్వాత మిత్రులందరినీ కలవడంతో చెప్పలేనంత ఆనందమేసింది. **- కె.జగదీశ్, అమెరికా**

కుటుంబ సభ్యులుగా భావిస్తాను



ఉద్యోగ రీత్యా అమెరికాలో ఉన్నా పుట్టిపెరిగిన విజయవాడ నగరాన్ని మర్చిపోలేను. పూర్వవిద్యార్థుల సమావేశ ఆహ్వానం చూసి చెప్పలేనంత ఆనందం కలిగింది. 1976 నుంచి 81 సంవత్సరం వరకు కళాశాలలో ఇంటర్, డిగ్రీ చదువుకున్నా. ఈ కళాశాలలో చదువుకున్నామని ఎవరైనా అంటే కుటుంబ సభ్యులుగా భావిస్తాను. **- వి.సత్యనారాయణ, అమెరికా**

ఉన్నతికి దోహదపడింది

నాడు పీబీ సిద్ధార్థ కళాశాలకు రాష్ట్రంలోనే గొప్ప విద్యాసంస్థగా పేరుంది. అందుకే నెల్లూరు నుంచి వచ్చి ఇక్కడ చదువుకున్నా. చదువుతోపాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సేవాభావం అలవరచుకున్నా. వీటి వల్లే సమాజంలో ఉన్నత స్థానానికి ఎదిగాను. అప్పటి గురువులు విద్యార్థుల్లో లోపాలను తరిమేసి సన్మార్గంలో నడిపించారు. **- అనిల్‌కుమార్‌రెడ్డి, చెన్నై, పొట్టి శ్రీరాములు స్మారక భవనం ఛైర్మన్ (నెల్లూరు)**

క్రీడా కోటాలోనే కొలువు సాధించా

1995-2000 మధ్య ఇంటర్, డిగ్రీ వరకు చదివాను. క్రీడలు అంటే ఆసక్తి. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అంకమ్మచౌదరి నన్ను ఎంతో ప్రోత్సహించేవారు. పలు క్రీడల్లో పాల్గొని రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటాను. క్రీడా కోటాలో దక్షిణ మధ్య రైల్వేలో జూనియర్ ఇంజినీర్ ఉద్యోగం సాధించాను. **- శ్రీకాంత్, రైల్వే శాఖ జూనియర్ ఇంజినీర్**

గురువుల సూచనలు మేలు చేశాయి

1977-80 సంవత్సరంలో డిగ్రీ చదివాను. ప్రతి రోజూ కంకిపాడు మండలం ఈడుపుగల్లు నుంచి కళాశాలకు బస్సులో వచ్చేవాడిని. అధ్యాపకులు చెప్పే పాఠ్యాంశాలను శ్రద్ధగా వింటూ వారి చెప్పిన సూచనలు అనుసరించినందునే జీవితంలో స్థిరపడగలిగాం. డిగ్రీ పూర్తవగానే హైదరాబాద్ వెళ్లి గుత్తేదారుగా స్థిరపడ్డాను. **- పి.బాలకృష్ణ, ఈడుపుగల్లు**

దుర్గమ్మ ఆలయంలో క్షేత్రస్థాయి పరిశీలన

సిబ్బందికి సూచనలిస్తున్న ఆలయ ఈవో శీనానాయక్

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై ఇంజినీరింగ్ అధికారులు సారథ్యంలో జరుగుతున్న పలు పనులను ఆలయ ఈవో వీకే శీనానాయక్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మహా మండపం దిగువన వాహనాల రాకపోకలను నియంత్రించేందుకు ర్యాంప్, టోల్‌ప్లే కౌంటర్ వద్ద స్టీల్‌పోస్ట్(స్టాపర్) ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. వేసవి కాలం సమీపిస్తుండడంతో చలువ పందిళ్లు ఏర్పాటు చేసేలా అధికారులకు సూచించారు. గోశాల, చెప్పుల స్టాండ్ వద్ద నాణ్యత కలిగిన ఫ్లోర్ మ్యాట్స్, ప్రసాదాల కౌంటర్లు, కనకదుర్గనగర్ ప్రాంతాల్లో భక్తులు కూర్చునేందుకు సిద్ధంగా ఉండేలా కుర్చీలు, దీపాలు, తాగునీటి ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచనలిచ్చారు. అమ్మవారి ఆర్జిత సేవలు, సమాచారం, విశేషాలు నిరంతరం ప్రసారం చేసేలా 75 అంగుళాల ఎల్‌ఈడీ తెర ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం అన్నదాన ప్రసాదం మండపంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఆయన కూడా భక్తులతో పాటు భోజనం చేశారు. ఆహార పదార్థాల రుచి, వడ్డన కార్యక్రమంపై అభిప్రాయం సేకరించారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

దాత వెంకటేశ్వరరావు దంపతులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న అధికారులు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ నిత్యాన్నదాన పథకానికి అయోధ్యనగర్ ప్రాంతానికి చెందిన మేత్ర వెంకటేశ్వరరావు దంపతులు రూ.1,000,116 లను విరాళంగా అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం వారికి దేవస్థానం అధికారులు విరాళం రసీదు అమ్మవారి ప్రసాదాలు, చిత్రపటం అందజేశారు.

అలరించిన కూచిపూడి నృత్యం

చిన్నారుల నృత్యాభినయం

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై మహా మండపం వద్ద ధర్మపథంలో భాగం నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు శనివారం భక్తులను అలరించాయి. జేఎంజేస్ నృత్య కళా అకాడమీకి చెందిన చిన్నారులు, కళాకారులు కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించారు. భారతీయ సనాతన ధర్మాన్ని, కళలను ప్రోత్సహించేందుకు నృత్య ప్రదర్శన కొనసాగుతుందని కళాకారులు అభిప్రాయపడ్డారు.

ప్రతి విద్యార్థి క్రీడలపై ఆసక్తి చూపాలి

వివిధ రకాల బెల్టులు సాధించిన వారితో ప్రిన్సిపల్ కృష్ణవేణి, వైస్ ప్రిన్సిపల్ రమేష్

చిట్టినగర్, న్యూస్‌టుడే: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శరీర దృఢత్వాన్ని పెంపొందిస్తాయని, ప్రతి ఒక్కరు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ జి.కృష్ణవేణి అన్నారు. కొత్తపేటలోని కళాశాల ప్రాంగణంలో ది వరల్డ్ షోటోఖాన్ కరాటే-డు ఫెడరేషన్ ఆధ్వర్యంలో కరాటే నేర్చుకుంటున్న విద్యార్థులకు పరీక్షలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిన్ననాటి నుంచే కరాటేలో శిక్షణ పొందడం వల్ల బాలలో ఆత్మస్థైర్యం పెంపొందుతుందని అన్నారు. కరాటే శిక్షకులు జె.సరళక్ష్మీదేవి మాట్లాడుతూ.. పాఠశాల, కళాశాల విద్యార్థులకు కేబీఎన్ కళాశాల యాజమాన్యం ఉచితంగా కరాటే శిక్షణ అందించడం హర్షణీయమని తెలిపారు. అనంతరం పరీక్షల్లో చూపిన ప్రతిభ ఆధారంగా 27 మందికి వివిధ రకాల బెల్టులు ప్రదానం చేసినట్లు తెలిపారు. కళాశాల కార్యదర్శి టి.శ్రీనివాస్, ఏవో వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపల్ పి.ఎల్.రమేష్, ఎం.వెంకటేశ్వరరావు తదితరులు విద్యార్థులను అభినందించారు.

పాఠశాలలో ఖర్జూరం ప్యాకెట్ల పంపిణీ

ప్యాకెట్లను ఇస్తున్న మాజీ కార్పొరేటర్ ఖాదర్

భవానీపురం, న్యూస్‌టుడే: రంజాన్ మాసం పురస్కరించుకుని ముస్లిం విద్యార్థులకు ఖర్జూరం పండ్లను మాజీ కార్పొరేటర్ అబ్దుల్ ఖాదర్ శనివారం పంపిణీ చేశారు. భవానీపురంలోని ఎస్.ఎం.ఏ.బుఖారి ఉర్దూ నగరపాలక సంస్థ పాఠశాలలోని 200 మంది విద్యార్థులకు అర కేజీ చొప్పున వంద కేజీలు అందజేశారు. ఈ సందర్భంగా ఖాదర్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉపవాస దీక్షలో ఉంటున్నందున ఉద్దేశంతో వారికి పండ్లు ఇస్తున్నట్లు తెలిపారు.

నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

మొక్క నాటుతున్న మేయర్ భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర, అధికారులు

భవానీపురం, న్యూస్‌టుడే: విజయవాడ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా భవానీపురంలోని పున్నమిఘాట్ వద్ద శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయవద్దని, కేవలం చెత్త బుట్టల్లో మాత్రమే వేయాలని పేర్కొన్నారు. నగర పౌరులు పరిశుభ్రత కార్యకలాపాల్లో తోడుగా ఉండాలన్నారు. ఇంటి వద్దనే వ్యర్థాలను విభజించి నగర పాలక సంస్థ సిబ్బందికి అందించాలని కోరారు. కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ.. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయవద్దని, చెత్త బుట్టలు వాడాలని పేర్కొన్నారు. దోమలు పెరగకుండా వ్యక్తిగతంగా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. విద్యార్థులతో కలిసి ఘాట్ వద్ద మొక్కలు నాటారు. రీసైకిల్ చేసే ప్రాంతాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, సీఎంహెచ్‌వో కె.అర్జునరావు, యూనిసెఫ్ ప్రాజెక్టు అధికారి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సుజనా ఫౌండేషన్ వైద్య సేవలకు స్పందన

రోగిని పరీక్షిస్తున్న వైద్యురాలు

చిట్టినగర్, న్యూస్‌టుడే: పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 46వ డివిజన్ సయ్యద్ అప్పలస్వామి కళాశాల ప్రాంగణంలో సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య సేవలకు మంచి స్పందన వచ్చింది. దంత, కంటి, వైద్యంతో పాటుగా ఈసీజీ, 2డీ, ఎకో, ఎక్స్‌రే, రక్త పరీక్షలు వంటి వైద్య సేవలను మొబైల్ వ్యాన్ల ద్వారా ప్రజలకు అందించారు. పీవీఆర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్య బృందం వైద్య సేవలు అందించారు. పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందించారు. ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి పొట్లూరి శ్రీధర్, భాజపా జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ వైద్య శిబిరాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో సుజనా మిత్ర సిబ్బంది, దుర్గగుడి పాలక మండలి సభ్యులు అవ్వారు బుల్లబ్బాయి, కూటమి నాయకులు గుర్రం కొండ, పోతిన రాము, ఉమా కాంత్, గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఫ్లోర్ లీడర్ నిరసన

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని రహదారులను పీపీపీ విధానంలో కేటాయించవద్దంటూ సీపీఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు నిరసన తెలిపారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం ప్రారంభానికి ముందు నిరసన తెలియజేశారు. పీపీపీ విధానం వల్ల ప్రజలపై అధిక భారం పడే అవకాశం ఉంటుందని సత్యబాబు పేర్కొన్నారు.

నేటి బాలలు.. రేపటి తారలు..!

అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నీలో సత్తా

చదువుతో పాటు క్రికెట్‌లో రాణిస్తున్నారు నగరానికి చెందిన బాల క్రికెటర్లు. ఈ నెల 16 నుంచి 19వ తేదీ వరకు గుంటూరు జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఏసీఏ సెంట్రల్ జోన్ అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నీలో. తమ బౌలింగ్ విన్యాసాలతో ఆకట్టుకున్నారు. జిల్లా జట్టు ద్వితీయ స్థానంలో నిలవడానికి దోహదపడ్డారు. ఆడిన మూడు మ్యాచ్‌ల్లో రెండు జట్లపై విజయం సాధించడంతో రన్నర్‌గా నిలిచింది. వారి సాధన, విద్య, లక్ష్యం వంటి అంశాలపై 'న్యూస్‌టుడే' కథనం.

- విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే

ఆల్‌రౌండర్‌గా రాణించాలని..

వన్‌టౌన్ చిట్టినగర్‌కు చెందిన వడిపిన సురేష్, సౌమ్య దంపతుల కుమారుడు **పవన్ కుమార్ (11).** తండ్రి ప్రైవేటు ఉద్యోగికాగా.. తల్లి గృహిణి. పవన్‌కుమార్ టీవీలో వచ్చే క్రికెట్ మ్యాచ్‌లను ఎక్కువగా చూసేవాడు. దీంతో ఆటపై ఆసక్తి పెంచుకున్నాడు. 2023, జులైలో అజిత్‌సింగ్‌నగర్‌లోని ఏసీఏ-కేడీసీఏ వీఎంసీ క్రికెట్ అకాడమీలో శిక్షణకు ప్రవేశించాడు. అతడిని తండ్రి రోజూ వెంటబెట్టుకొని తీసుకెళ్లేవారు. కోచ్ కె.శ్రీనివాసరావు పర్యవేక్షణలో రోజూ 4 గంటల పాటు సాధన చేస్తున్నాడు. ఆల్‌రౌండర్‌గా రాణిస్తున్నాడు. ప్రధానంగా రైట్ ఆర్మ్ లెగ్ స్పిన్నర్, ఎడమచేతి వాటం కలిగిన బ్యాట్స్‌మన్. 2024లో కేడీసీఏ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా అండర్-12 జట్టు ఎంపిక పోటీల్లో తలపడి స్టాండ్ బైగా నిలిచాడు. జట్టులో స్థానం లభించనప్పటికీ.. నిరుత్సాహపడకుండా సాధన కొనసాగించాడు. గత ఏడాది డిసెంబరు 7న జరిగిన కేడీసీఏ అండర్-12 జట్టు ఎంపిక పోటీల్లో తలపడి స్థానం సాధించాడు. ఇటీవల అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నీలో జిల్లా జట్టుకు ఆడి.. బౌలింగ్‌లో మూడు వికెట్లు తీశాడు. ప్రస్తుతం అజిత్‌సింగ్‌నగర్‌లోని శ్రీరామ్ ఇంగ్లిషు మీడియం స్కూల్‌లో ఆరో తరగతి చదువుతున్నాడు. భవిష్యత్తులో మంచి క్రికెటర్‌గా గుర్తింపు పొందాలనే దిశగా సాధన చేస్తున్నాడు.

భారత జట్టులో స్థానమే లక్ష్యం



కృష్ణలంక సీతాబసవయ్య వీధికి చెందిన వంకా రామకృష్ణ, రేవతి దంపతుల కుమారుడు **లక్ష్మీనరసింహ సుబ్రహ్మణ్యం (11).** తండ్రి ప్రైవేటు ఉద్యోగి కాగా.. తల్లి గృహిణి. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో సుబ్రహ్మణ్యం 2019లో ఐజీఎంసీ స్టేడియంలోని కేడీసీఏ క్రికెట్ నెట్స్‌లో శిక్షణకు ప్రవేశించాడు. రోజూ తండ్రి స్టేడియానికి తీసుకుని వెళ్లేవారు. కోచ్ గాంధీ పర్యవేక్షణలో క్రికెట్ సాధన చేస్తుండగా.. ఉదయం బాబూరావు పర్యవేక్షణలో ఫిట్‌నెస్ చేస్తాడు. 2024 డిసెంబరులో జరిగిన కేడీసీఏ అండర్-12 క్రికెట్ జట్టు ఎంపిక పోటీలో తలపడి.. స్థానం సాధించాడు. మూలపాడులో జరిగిన ఏసీఏ సెంట్రల్ జోన్ అంతర్ జిల్లాల అండర్-12 క్రికెట్ టోర్నీలో కేడీసీఏ జట్టుకు ఆడాడు. గత ఏడాది డిసెంబరులో జరిగిన కేడీసీఏ అండర్-12 క్రికెట్ జట్టు ఎంపిక పోటీలో తలపడి స్థానం సాధించాడు. మంగళగిరిలోని ఏసీఏ స్టేడియంలో శిక్షణ శిబిరంలో పాల్గొన్నాడు. ఈ నెల 16 నుంచి 19వ తేదీ వరకు గుంటూరు జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఏసీఏ సెంట్రల్ జోన్ అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నీలో ఆడాడు. రైట్ ఆర్మ్ మీడియం ఫాస్ట్ బౌలర్‌గా రాణించి.. ఆరు వికెట్లు పడగొట్టాడు. ప్రస్తుతం అశోక్‌నగర్‌లోని భాష్యం స్కూల్‌లో ఏడో తరగతి చదువుతున్నాడు. స్కూల్ యాజమాన్యం ప్రోత్సాహంతో తరగతులకు అనుమతి తీసుకొని.. శిక్షణలో పాల్గొంటున్నాడు. భారత్ జట్టులో స్థానం సాధించడమే తన లక్ష్యమంటున్నాడు లక్ష్మీనరసింహ సుబ్రహ్మణ్యం

వెంకయ్య సేవలు స్ఫూర్తిదాయకం

వెంకయ్య చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: బలహీన వర్గాల అభ్యున్నతికి వెంకయ్య చేసిన కృషి స్ఫూర్తిదాయకమని బీసీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వి.రావు అన్నారు. కేవీఎల్‌రావునగర్, సిండికేటు బ్యాంకుకాలనీలోని బీసీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ ఐలాపురం వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీల హక్కుల సాధన కోసం ఆయన ఎన్నో సేవలు అందించారని అన్నారు. తమ సంఘానికి గౌరవ అధ్యక్షుడిగా కూడా పని చేశారని వివరించారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి నమ్మి అప్పారావు, కార్యదర్శి బాయన శేఖర్‌బాబు, బీసీ ఐక్యవేదిక వ్యవస్థాపకుడు ధన్వంతరి, నగర అధ్యక్షుడు నాగేశ్వరరావు, అబ్దుల్ కలాం సేవా సమితి అధ్యక్షుడు వెంకట్రావు, సిండికేటు బ్యాంకు కాలనీ ప్రధాన కార్యదర్శి సిహెచ్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యం

అర్జీలు స్వీకరిస్తున్న తెదేపా నాయకులు

పెజ్జోనిపేట, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తామని తెదేపా నాయకులు పేర్కొన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ ఆదేశాల మేరకు శనివారం 35వ డివిజన్‌లో ప్రభుత్వ అధికారులు, పశ్చిమ తెదేపా నాయకులు కలిసి ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రతి అర్జీపై సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరగా అధికారులు పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. కొత్త రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, పింఛన్లు, ఇళ్ల పట్టాల సమస్యలపై ఎక్కువగా డివిజన్ ప్రజలు అర్జీలు పెట్టుకున్నారు. కార్యక్రమంలో నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ సుకాశీ కిరణ్, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ పాల మాధవ్, పైడామాల సుభాషిణి, పితాని పద్మ, చైతన్య, రమేష్, ఆర్.మాధవ్, అడ్డూరి కొండ, ఇత్తడి చార్లెస్, రాజు పాల్గొన్నారు.

తెరచుకున్న మోతీ మసీదు దుకాణాలు

సీలు తీస్తున్న సిబ్బంది

చిట్టినగర్, న్యూస్‌టుడే: చిట్టినగర్‌లోని మోతీ మసీదుకు సంబంధించిన 9 దుకాణాలకు వేసిన సీలును నగరపాలక సంస్థ అధికారులు శనివారం తెరిచారు. దుకాణాలకు చెల్లించాల్సిన బకాయి పన్నును కమిటీ సభ్యులు శనివారం చెల్లించారు. సీలు తీయడంతో వ్యాపారులు సంతోషం వ్యక్తం చేశారు.

పరిశ్రమల నిర్వహణపై అవగాహన

కార్యక్రమంలో విద్యార్థులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: పరిశ్రమల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన అవసరమని పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల కార్యదర్శి అమర్‌సుధీర్ అన్నారు. ఆ కళాశాల మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో ఎంబీఏ విద్యార్థులు ఉయ్యూరు కేసీపీ పంచదార ఫ్యాక్టరీ సందర్శన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. . పారిశ్రామిక సందర్శన వల్ల విద్యార్థుల్లో వాస్తవిక అనుభవాన్ని పెంపొందించి, పరిశ్రమల స్థాపనకు అవసరమైన అంశాలపై పట్టు సాధించవచ్చని అన్నారు. విద్యార్థులు ఆయా పరిశ్రమలు అనుసరిస్తున్న విధానాలు, నిర్వహణ, మార్కెటింగ్, ఆ సంస్థ వ్యూహాలు, సాంకేతిక పరిజ్ఞానం వంటి అంశాలపై దృష్టి సారించాలని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల కోశాధికారి రాఘవయ్య, ప్రిన్సిపల్ ఎస్.శరవణకుమార్, విభాగాధిపతి చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలి

ఎం.ఎస్.బేగ్‌ను సన్మానిస్తున్న రచయితల సంఘం నాయకులు

భవానీపురం, న్యూస్‌టుడే: జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలని నవ్యాంధ్ర రచయితల సంఘం నాయకులు కోరారు. గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా నియమితులైన ఎం.ఎస్.బేగ్‌ను భవానీపురంలోని నివాసంలో రచయితలు శనివారం కలిశారు. అనంతరం ఎం.ఎస్.బేగ్ మాట్లాడుతూ.. గ్రంథాలయాల్లోని పుస్తకాలను డిజిటలైజేషన్ చేసే ప్రక్రియను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎం.ఎస్.బేగ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ, అభివృద్ధి కమిటీ కన్వీనర్ యేమినేని వెంకటరమణ, కోశాధికారి రాఘవేంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఓవరాల్ ఛాంప్ 'కేవీఎస్ఆర్ సిద్ధార్థ ఫార్మసీ'

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక కేవీఎస్ఆర్ సిద్ధార్థ ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన 'స్కోప్స్ యుటోరియా-2కె26' పేరుతో క్రీడా సాంస్కృతిక పోటీల్లో ఆతిథ్య కళాశాల బృందం ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకోగా.. చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కళాశాల జట్టు రన్నరప్ ట్రోఫీని సొంతం చేసుకుంది. శనివారం రాత్రి జరిగిన ముగింపు కార్యక్రమానికి ప్రాంతీయ ఆయుర్వేద పరిశోధన కేంద్రం ఇన్‌ఛార్జి సహాయ సంచాలకుడు డాక్టర్ బండి వెంకటేశ్వర్లు, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కాకర్ల కోటేశ్వరరావు, తెదేపా యువనాయకుడు గద్దె క్రాంతికుమార్ అతిథులుగా హాజరై విజేతలకు ట్రోఫీలు, వ్యక్తిగత బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ఆచంటి సునీత అధ్యక్షత వహించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి పాల్గొన్నారు.

విగ్రహాలు వద్దు.. పేర్లే ముద్దు

కౌన్సిల్ సమావేశంలో అధికార పక్షం తీరుపై సభ్యుల మండిపాటు

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సభ్యులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో విపక్షనేతల ప్రతిపాదనలు వ్యతిరేకిస్తూ, అధికార పక్షం ప్రతిపాదనలకు ఆమోదం తెలుపుతూ తీసుకున్న నిర్ణయాలపై సభ్యులు మండిపడ్డారు. మేయరు రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశం వాడీవేడిగా జరిగింది. పద్మవిభూషణ్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ గురువు పారుపల్లి రామకృష్ణయ్య పంతులు విగ్రహాన్ని రామకృష్ణాపురంలో ఏర్పాటు చేయాలంటూ శాసనసభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు చేసిన ప్రతిపాదనను, పోలీసు కంట్రోల్ రూం ఎదురుగా రాధా రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా విగ్రహాన్ని ఏర్పాటు చేయాలంటూ 23వ డివిజన్ కార్పొరేటర్ బాలస్వామి చేసిన ప్రతిపాదనలను కౌన్సిల్ తిరస్కరించింది. సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం విగ్రహాల ఏర్పాటుకు అనుమతి లేదని మేయరు భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. మరోవైపు సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నా ఏడో డివిజన్ నెహ్రూనగర్‌లో ఐజాక్ పేరుతో ఉన్న వీధిని మున్నంగి జైపాల్ వీధిగా మార్చుతూ సభ్యురాలు ఎం.మాధురి ప్రతిపాదనను ఆమోదించారు. రామరాజ్యనగర్‌లోని సామాజిక భవనానికి మాజీ కార్పొరేటర్ సంధ్యారాణి భర్త బట్టిపాటి శివ పేరును పెట్టాలంటూ వైకాపా ఫ్లోర్ లీడర్ వెంకటసత్యనారాయణ ప్రతిపాదించగా ఆఫీసు రిమార్కులు కోరుతూ తీర్మానించారు. అంతకుముందు మైలవరపు కనకరత్నం ఆదినారాయణ పేరు పెట్టాలని కార్పొరేటర్ రత్నకుమారి పెట్టిన తీర్మానాన్ని తిరస్కరించారు.

ఏర్పాటును అడ్డుకోవడం దారుణం

నగరంలో వంగవీటి మోహనరంగా, పారుపల్లి రామకృష్ణయ్య పంతులు విగ్రహాల ఏర్పాటుకు అనుమతించకుండా అడ్డుకోవటం దారుణమని తెదేపా ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి, మాజీ మంత్రి దేవినేని రాజశేఖర్ తదితరుల విగ్రహాలను ఏర్పాటు చేశారని, ఇప్పుడు సుప్రీంకోర్టు ఉత్తర్వులంటూ అడ్డుకోవటం సరికాదన్నారు. నగరంలోని వీధులకు పేర్లు పెట్టేందుకు వైకాపా సభ్యులు ఒక్కో పేరుకు రూ.లక్ష చొప్పున రూ.38 లక్షలు తీసుకున్నారని కార్పొరేటర్ బుల్లా విజయ్‌కుమార్ ఆరోపించారు. ఆ పార్టీ ఫ్లోర్‌లీడర్ సత్యనారాయణ ఐదారు పేర్లు పెట్టించారన్నారు.

✤ కాగా ఇటీవల మరణించిన శాసనమండలి మాజీ సభ్యుడు ఐలాపురం వెంకయ్యకు కౌన్సిల్ సంతాపం తెలిపింది. నగర ప్రజలకు, బీసీల సంక్షేమానికి ఆయన చేసిన కృషిని సభ్యులు కొనియాడారు. జేఎన్‌ఎన్‌యూఆర్ఎం గృహాల కేటాయింపుపైనా చర్చ జరిగింది.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

ప్రకటన

నా క్లయింటు విజయవాడ కాపురస్తులు శనగపల్లి లేటు వెంకటసుబ్బయ్య గారి కుమారుడు కోటేశ్వరరావు గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా, విజయవాడ కాపురస్తులు కొర్రపోలు కోటేశ్వరరావు, శివవెంకట కనకదుర్గారావు, శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం,నాగరాజు,లేటు నాగిశెట్టి అనే నాగేశ్వరరావు గారి భార్య సరస్వతి,వీరి కుమారులు విశ్వనాథం,మల్లేశ్వరరావు,రామకృష్ణ,వెంకట నాగ సురేష్ బాబు,ఐసపోలు సాంబశివరావు గారి భార్య అంజలి కుమారి గార్లకు చెందిన ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని కొనదలచి కొంత సైకము బయనాగా చెల్లించియున్నారు.ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని కొర్రపోలు నారాయణ,వీరయ్య గారున్ను,నాగిశెట్టి అనే నాగేశ్వరరావు గార్లు కలసి జాయింటుగా నూకల సుబ్బారావు గారి వలన క్రయమును పొంది వారిచే క్రయ దస్తావేజు నెం.4602/1981 రుగా రిజిస్టరు కాబడి తదుపరి పైన తెలిపిన ముగ్గురున్ను పరమపదించగా వారల మరణానంతరము పైన తెలిపిన వారు ముఖ్య సన్నిహిత వారసులు మేమే అని వేరెవ్వరూలేరని తెలుపుతూ జాయింటుగా స్వాధీనపరచుకొని నా క్లయింటుకు విక్రయించదలచినారని తెలియచేయుచున్నారు. కనుక ఈ దిగువ షెడ్యూలు ఆస్తిపై ఎవరికైనను ఏవిధములైన చెల్లదగు అభ్యంతరములు, కోర్టు జప్తులు,ఇంజక్షన్లు, భాగలబ్ద తగాదాలు వగైరాలు ఏదైనా వున్నచో ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజులలోపు ఈ దిగువ తెలిపిన అడ్రస్‌నకు రిజిస్టరు పోస్టు తిరుగుటపా ద్వారా పంపవలసినది,లేనిచో అభ్యంతరములు లేవని ఎంచి నా క్లయింటు పైన తెలిపిన వారికి పూర్తి క్రయ ధనమును చెల్లించి వారిచే సంబంధిత రిజిస్ట్రారు వారి ఆఫీసులో క్రమమైన విక్రయ దస్తావేజును నాక్లయింటు రిజిస్టరు చేయించుకొనగలరు. తదుపరి వచ్చు క్లయిములు, అభ్యంతరములు నాక్లయింటును ఏవిధముగాను బైండు చేయజాలవు.ఆస్తి షెడ్యూలు: ఎన్.టి.ఆర్.జిల్లా,విజయవాడ,పులిపాటి వారి వీధి,పాత మునిసిపల్ వార్డు నెం.11,ప్రస్తుత వార్డు నెం.39,రెవెన్యూ వార్డు నెం.6,బ్లాకు నెం.1, ఎన్.టి.ఎస్. నెం.104,పాత అసెస్మెంట్ నెం.7304 దరిమిలా అసెస్మెంట్ నెం.8156 రు 62618 రు,ప్రస్తుత అసెస్మెంట్ నెం.1073025700,పాత డోర్ నెం.11/613.ప్రస్తుత డోర్ నెం.11-40-135 ర్లు స్థిరాస్తికి హద్దులు.తూర్పు:ఈ ఆస్తికి పులిపాటి చినసుబ్బారావు గారి ఆస్తి హద్దు,దక్షిణము:మునిసిపల్ రోడ్డు,పడమర:వంకదారు నటేష్,సత్యనారాయణ గారి ఆస్తికి రు ఆస్తికి మీద,ఉత్తరము:కాంతిలాల్ జైన్ మరియు ఇతరుల ఆస్తి. పై నాలుగు హద్దుల మధ్య చ.గ 107.4/9 ర్లు లేక చ.మీ 89.83ర్లు స్థిరాస్తి నివేశన స్థలము అందలి కట్టడములు అందలి యావత్తు ఈజ్ మెంటు హక్కులతో సహా.

పి. రామమోహనరావు, దామ లక్ష్మణ కుమార్, పి.ఎస్.టి. వెంకటేశ్వర్లు, అడ్వకేట్స్,

డోరు నెం.23-2-1, సత్యనారాయణపురం, విజయవాడ-11, సెల్: 9392114922

(c) eenadu

విజయవాడ మధ్య

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సీతారాంపురం-63036 11232, పాయకాపురం- 90631 44761

స్పందన: పాయకాపురం, న్యూస్‌టుడే : అజిత్‌సింగ్ డాబా కొట్లు సెంటర్, పెట్రోల్ బంక్ వెనుక వీధిలో గుంతలు ఏర్పడ్డాయి. సమస్యను స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై శుక్రవారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన ఇంజినీరింగ్ అధికారులు.. గుంతలను పూడ్చారు.

★ కొత్తరాజరాజేశ్వరీపేట రైల్వేగేటు సమీపంలో బార్ వద్ద కొందరు యువకులు అసాంఘిక కార్యక్రమాలు పాల్పడుతున్నారు. దీనిపై ప్రచురితమైన వార్తకు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు స్పందించారు. ఆ ప్రాంతంలో పోలీసు నిఘా ఏర్పాటు చేశారు.

★ **తాగునీటి నమూనాల సేకరణ..** స్థానిక రాజీవ్‌నగర్, కండ్రిక తదితర ప్రాంతాల్లో రంగుమారిన నీరు వస్తున్నాయి. దీనిపై 'ఈ నీటిని మీరైతే తాగుతారా?' శీర్షికతో గురువారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. గత మూడు రోజులుగా ఆయా ప్రాంతాల్లోని గృహాలకు వెళ్లి మంచి నీటి నమూనాలు సేకరించారు. వాటిని ల్యాబ్‌కు పంపుతున్నామని, ఫలితాలు వచ్చాక చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

అలరించిన సినీ సంగీత విభావరి

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : స్వర మాధుర్యం పెంపొందించుకుంటే అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని మహానటి సావిత్రి కళాపీఠం అధ్యక్షురాలు పరుచూరి విజయలక్ష్మి అన్నారు. శనివారం గాంధీనగర్‌లోని కౌతా పూర్ణానంద కళా వేదికపై పీఎస్ఆర్ ఫ్రెండ్స్ సరాగాలు అధినేత పసుపులేటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి నిర్వహించారు. గాయకులు లక్ష్మణ్ నాయక్, శర్మ, గోవింద్, రాయరాజు, శ్రీనివాస్, రజని, సుకన్య, కల్పన తదితరులు సినీ గేయాలు ఆలపించి ప్రేక్షకులను అలరించారు. కె.డేవిడ్ రాజు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. మధు, జయప్రభ, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : విద్యుత్తు లైన్ల తనిఖీలు, మరమ్మతుల కారణంగా గవర్నర్‌పేట సెక్షన్ పరిధిలోని పలు ప్రాంతాలకు ఆదివారం సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.రవీంద్రబాబు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్, కారల్ మార్క్స్ రోడ్డు, ప్రకాశం రోడ్డు, అలీబేగ్ వీధి, ఎన్టీఆర్ కాంప్లెక్సు, అట్లా రత్తయ్య వీధి, డీటీ రావు వీధి, గోపాలరెడ్డిరోడ్డు తదితర ప్రాంతాల్లో విద్యుత్తు ఉండదని ఈఈ తెలిపారు.

గ్రంథాలయాల అభివృద్ధికి సహకారం

పుస్తకావిష్కరణ చేస్తున్న ఎం.ఎస్.బేగ్, వశిష్ఠ, మాధురి, రమాదేవి, తిలక్, ఆల్వార్, సుభానీ

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : మాతృభాష.. మన ఆలోచనలకు మూలమని, మన సంస్కృతికి అదే ఆధారమని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎం.ఎస్.బేగ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా మహాత్మా గాంధీ రోడ్డులోని రాగూర్ గ్రంథాలయంలో 'ఆర్టిఫిషియల్ కథలు' పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. మాతృభాషను ప్రేమించడమంటే మనలను మనం గౌరవించుకోవడమేనన్నారు. జిల్లాలోని రచయితలు, కవులు, సాహితీవేత్తలు, పాఠకులు, విద్యార్థుల సూచనలను స్వీకరించి గ్రంథాలయాలను అభివృద్ధి పథంలోకి తీసుకువస్తానని తెలిపారు. ప్రెస్ అకాడమీ పూర్వ కార్యదర్శి ఎం.తిలక్ పుస్తక సమీక్ష చేశారు. పుస్తక రచయిత ఆల్వార్ గొప్పతనం వివరించారు. అనంతరం రచయితను ఘనంగా సత్కరించారు. గ్రంథాలయాధికారిణి కె.రమాదేవి అధ్యక్షత వహించారు. కలిమిశ్రీ, చలపాక ప్రకాశ్, ఎం.ఎస్.సుభానీ, వశిష్ఠ, స్నిగ్ధమాధురి, ఆజామ్, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

మేటి బాలలు.. రేపటి తారలు..!

అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నీలో సత్తా

చదువుతో పాటు క్రికెట్‌లో రాణిస్తున్నారు నగరానికి చెందిన క్రికెటర్లు. ఈ నెల 16 నుంచి 19వ తేదీ వరకు గుంటూరు జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఏసీఏ సెంట్రల్ జోన్ అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నీలో.. తమ బౌలింగ్ విన్యాసాలతో ఆకట్టుకున్నారు. జిల్లా జట్టు ద్వితీయ స్థానంలో నిలవడానికి దోహదపడ్డారు. ఆడిన మూడు మ్యాచ్‌ల్లో రెండు జట్లపై విజయం సాధించడంతో రన్నరప్‌గా నిలిచింది. వారి సాధన, విద్య, లక్ష్యం వంటి అంశాలపై 'న్యూస్‌టుడే' కథనం.

– విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే

ఆల్‌రౌండర్‌గా రాణించాలని..

వన్‌టౌన్ చిట్టినగర్‌కు చెందిన వడ్డిపల్లి సురేష్, సౌమ్య దంపతుల కుమారుడు **పవన్ కుమార్ (11).** తండ్రి ప్రైవేటు ఉద్యోగి కాగా.. తల్లి గృహిణి. పవన్‌కుమార్ టీవీలో వచ్చే క్రికెట్ మ్యాచ్‌లను ఎక్కువగా చూసేవాడు. దీంతో ఆటపై ఆసక్తి పెంచుకున్నాడు. 2023, జులైలో అజిత్‌సింగ్‌నగర్‌లోని ఏసీఏ-కేడీసీఏ మీంట్ క్రికెట్ అకాడమీలో శిక్షణకు ప్రవేశం పొందాడు. అతడిని తండ్రి రోజూ వెంటబెట్టుకుని తీసుకెళ్లేవారు. కోచ్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో రోజూ 4 గంటల పాటు సాధన చేస్తున్నాడు. ఆల్‌రౌండర్‌గా రాణిస్తున్నాడు. ప్రధానంగా రైట్ ఆర్మ్ లెగ్ స్పిన్నర్, ఎడమచేతి వాటం కలిగిన బ్యాట్స్‌మన్. 2024లో కేడీసీఏ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా అండర్-12 జట్టు ఎంపిక పోటీల్లో తలపడి స్టాండ్ బైగా నిలిచాడు. జట్టులో స్థానం లభించనప్పటికీ.. నిరుత్సాహపడకుండా సాధన కొనసాగించాడు. గత ఏడాది డిసెంబరు 7న జరిగిన కేడీసీఏ అండర్-12 జట్టు ఎంపిక పోటీల్లో తలపడి స్థానం సాధించాడు. ఇటీవల అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నీలో జిల్లా జట్టుకు ఆడి.. బౌలింగ్‌లో మూడు వికెట్లు తీశాడు. ప్రస్తుతం అజిత్‌సింగ్‌నగర్‌లోని శ్రీరామ్ ఇంగ్లిషు మీడియం స్కూల్‌లో ఆరో తరగతి చదువుతున్నాడు. భవిష్యత్తులో మంచి క్రికెటర్‌గా గుర్తింపు పొందాలనే దిశగా సాధన చేస్తున్నాడు.

భారత జట్టులో స్థానమే లక్ష్యం

కృష్ణలంక సీతాబసవయ్య వీధికి చెందిన వంకా రామకృష్ణ, రేవతి దంపతుల కుమారుడు **లక్ష్మీనరసింహ సుబ్రహ్మణ్యం (11).** తండ్రి ప్రైవేటు ఉద్యోగి కాగా.. తల్లి గృహిణి. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో సుబ్రహ్మణ్యం 2019లో ఐజీఎంసీ స్టేడియంలోని కేడీసీఏ క్రికెట్ నెట్స్‌లో శిక్షణకు ప్రవేశించాడు. రోజూ తండ్రి స్టేడియానికి తీసుకుని వెళ్లేవారు. కోచ్ గాంధీ పర్యవేక్షణలో క్రికెట్ సాధన చేస్తుండగా.. ఉదయం బాబూరావు పర్యవేక్షణలో ఫిట్‌నెస్ చేస్తాడు. 2024 డిసెంబరులో జరిగిన కేడీసీఏ అండర్-12 క్రికెట్ జట్టు ఎంపిక పోటీలో తలపడి.. స్థానం సాధించాడు. మూలపాడులో జరిగిన ఏసీఏ సెంట్రల్ జోన్ అంతర్ జిల్లాల అండర్-12 క్రికెట్ టోర్నీలో కేడీసీఏ జట్టుకు ఆడాడు. గత ఏడాది డిసెంబరులో జరిగిన కేడీసీఏ అండర్-12 క్రికెట్ జట్టు ఎంపిక పోటీలో తలపడి స్థానం సాధించాడు. మంగళగిరిలోని ఏసీఏ స్టేడియంలో శిక్షణ శిబిరంలో పాల్గొన్నాడు. ఈ నెల 16 నుంచి 19వ తేదీ వరకు గుంటూరు జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఏసీఏ సెంట్రల్ జోన్ అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నీలో ఆడాడు. రైట్ ఆర్మ్ మీడియం ఫాస్ట్ బౌలర్‌గా రాణించి.. ఆరు వికెట్లు పడగొట్టాడు. ప్రస్తుతం అశోక్‌నగర్‌లోని భాష్యం స్కూల్‌లో ఏడో తరగతి చదువుతున్నాడు. స్కూల్ యాజమాన్యం ప్రోత్సాహంతో తరగతులకు అనుమతి తీసుకొని.. శిక్షణలో పాల్గొంటున్నాడు. భారత్ జట్టులో స్థానం సాధించడమే తన లక్ష్యమంటున్నాడు లక్ష్మీనరసింహ సుబ్రహ్మణ్యం.

పక్కాగా వంద రోజుల కార్యాచరణ అమలు

మాట్లాడుతున్న డీఈవో చంద్రకళ

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : పదో తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన వంద రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను పక్కాగా అమలు చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ ఆదేశించారు. శనివారం స్థానిక ఎం.కె.బేగ్ మున్సిపల్ పాఠశాలలో శనివారం క్లస్టర్ ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో పరీక్షలు నిర్వహించాలని, వ్యక్తిగత శ్రద్ధతో బోధించాలని సూచించారు. గ్రాండ్ టెస్టులు నిర్వహించి బోర్డు పరీక్షలకు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. మార్చి 16 నుంచి 9వ తరగతి విద్యార్థులకు పదో తరగతి అంశాలపై బ్రిడ్జ్ కోర్స్ నిర్వహిస్తామని వెల్లడించారు. పాఠశాలలోని స్టెమ్ ల్యాబ్‌లో సదుపాయాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాతృభాషతో మనోవికాసం సాధ్యం

విజేతలతో సాంబశివరావు, అధ్యాపకులు

మాచవరం, న్యూస్‌టుడే : విద్యార్థుల మనోవికాసానికి మాతృ భాషను మించినది మరొకటి లేదని ప్రముఖ సాహితీవేత్త గుమ్మా సాంబశివరావు పేర్కొన్నారు. స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల (మహిళ)లో శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. ఐక్యూఏసీ, తెలుగు విభాగం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కవి కృతుల్లో సమకాలీన సమాజం ప్రతిఫలిస్తుందన్నారు. సంస్కృతిలో వేషభాషలు ప్రధానమైనవని వివరించారు. మాతృభాషను అన్ని చోట్లా వాడడం వల్లనే అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రిన్సిపల్ వల్లూరు నీరజ మాట్లాడుతూ.. మాతృభాషలో ప్రావీణ్యంగల వారు ఎన్ని భాషలనైనా అవలీలగా నేర్చుకోగలుగుతారన్నారు. పోటీల విజేతలకు రాష్ట్ర తెలుగు భాషా చైతన్య సమితి బహుమతులు అందించింది. కార్యక్రమంలో కె.బాలకృష్ణ, శ్రీరుణ, సుధారాణి, సుమిత్ర, సత్యవాణి, లావణ్య, నాగలక్ష్మి, దివ్య పాల్గొన్నారు.

తెలుగు మాధుర్యాన్ని తెలుసుకోండి

మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

మాచవరం, న్యూస్‌టుడే : తెలుగు భాషాభివృద్ధికి యువత కృషి చేయాలని కవి, నటుడు, ప్రవచనకర్త పంతులు వెంకటేశ్వరరావు ఆకాంక్షించారు. ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 'అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాని'కి ఆయన హాజరయ్యారు. మాతృభాషని, మాతృమూర్తిని, మాతృ భూమిని మరువకూడదన్నారు. మాతృభాష మాధుర్యాన్ని తెలుసుకోవాలని కోరారు. ప్రిన్సిపల్ కె.భాగ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. తెలుగుశాఖ అధ్యక్షురాలు ఎన్.అనిత మార్గరెట్, కేవీ శాంతకుమారి, ఎన్.శ్రీకాంత్, ఎం.శ్రీనివాస ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

చక్కని రచనలకు పాఠకాదరణ

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : పింగళి వెంకటకృష్ణారావు రచనలు పాఠకుల ఆదరణ పొందుతాయని శాతవాహన కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ ఉయ్యూరు సాంబిరెడ్డి అన్నారు. శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో శ్రీరామలింగేశ్వర కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కవితా కృష్ణ పింగళి వెంకటకృష్ణారావు రచించిన 'శతపత్రం ప్రభావతి ప్రద్యుమ్నం' గ్రంథావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోధనతో పాటు ఉపన్యాసాలు, కావ్యాలు, నాటకాల ద్వారా సాహిత్యానికి విశేష సేవలందించారని ప్రశంసించారు. గోళ్ళ నారాయణరావు సాహిత్య వికాసానికి గ్రంథకర్త చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. సాహితీ కిరణం మాసపత్రిక సంపాదకులు పుత్తూరు సుబ్బారావు మాట్లాడుతూ.. సహస్ర దళ పద్మం.. మన తెలుగు పద్యం వంటి శీర్షికల ద్వారా ప్రాచీన కావ్య వైభవాన్ని పింగళి సమర్థంగా ఆవిష్కరించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలపర్తి శ్యామలానంద ప్రసాద్, పింగళి కమలాకేసరి, గుమ్మా సాంబశివరావు, కానుకొల్లు బాలకృష్ణ, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.వి.ఎస్.రామారావు తదితరులు పాల్గొన్నారు.

లడ్డూ రాజకీయం తగదు : మల్లాది

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: తిరుమల వేంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదం మీద చంద్రబాబు ప్రభుత్వం రాజకీయం చేయడం తగదని మాజీ ఎమ్మెల్యే, సెంట్రల్ నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త మల్లాది విష్ణు అన్నారు. శనివారం లబ్బీపేటలోని ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌మోహన్ రెడ్డిని, పార్టీని హిందూ సమాజానికి దూరం చేయాలని లేని తప్పును తెర మీదకు తీసుకొచ్చారని ఆయన ధ్వజమెత్తారు. సుప్రీం కోర్టు ఆదేశాలను పక్కన పెట్టి ఏకసభ్య కమిషన్ వేశారని, ఇది తెదేపా కమిషన్ అని ఆరోపించారు.

హిందువుల మనోభావాలు కించపరిస్తే సహించం

సాంబశివరావు, రమణారావు, కృష్ణమోహన్ తదితరుల నిరసన

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : వైకాపా నాయకులు హిందువుల మనోభావాలను కించపరిస్తే సహించబోమని తెదేపా రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, నాగవంశ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ రమణారావు అన్నారు. మండలిలో వైకాపా ఎమ్మెల్సీలు.. వేంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని ప్రదర్శించడంపై స్థానిక తెదేపా నాయకులు నిరసన తెలిపారు. శనివారం అజిత్‌సింగ్‌నగర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడారు. శాసన మండలిలో వైకాపా ఎమ్మెల్సీలు చేసిన అపచారాన్ని ఖండించారు. కోట్లాది భక్తుల మనోభావాలను కించపరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దైవాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడం దారుణమన్నారు. ఈ ఘటనపై జగన్ బహిరంగ క్షమాపణ చెప్పాలని, సదరు ఎమ్మెల్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణమోహన్, పలు డివిజన్ల నాయకులు పాల్గొన్నారు.

చదువులమ్మ చెట్టు నీడలో..

ఉత్సాహంగా పీబీ సిద్ధార్థ పూర్వ విద్యార్థుల గోల్డెన్ జూబ్లీ వేడుకలు

విజయవాడ సిటీ, సీతారాంపురం, న్యూస్‌టుడే

పీబీ సిద్ధార్థ కళాశాల పూర్వ విద్యార్థులతో పులకించింది. చదువులమ్మ చెట్టు నీడలో నాటి జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ రోజంతా ఆనందంగా గడిపారు. శనివారం కళాశాల పూర్వ విద్యార్థుల సంఘ గోల్డెన్ జూబ్లీ వేడుకలకు దేశ విదేశాల్లో ఉంటున్న వీరంతా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తమ మిత్రులను ఆప్యాయంగా కౌగిలించుకొని నాటి జ్ఞాపకాలను పంచుకున్నారు.

చెప్పలేనంత ఆనందం కలిగింది



మాది గుణదల. 1976-81 మధ్య కళాశాలలో ఇంటర్, డిగ్రీ చదివాను. పిల్లల చదువుల రీత్యా అమెరికా వెళ్లి అక్కడ ఉద్యోగం చేస్తూ స్థిరపడ్డాను. ఆనాటి స్నేహితులను కలవాలని ఎంతో ఉత్సుకతతో వచ్చాను. 48 సంవత్సరాల తర్వాత మిత్రులందరినీ కలవడంతో చెప్పలేనంత ఆనందమేసింది.

-కె.జగదీశ్, అమెరికా

కుటుంబ సభ్యులుగా భావిస్తాను



ఉద్యోగ రీత్యా అమెరికాలో ఉన్నా పుట్టిపెరిగిన విజయవాడ నగరాన్ని మర్చిపోలేను. పూర్వవిద్యార్థుల సమావేశ ఆహ్వానం చూసి చెప్పలేనంత ఆనందం కలిగింది. 1976 నుంచి 81 సంవత్సరం వరకు కళాశాలలో ఇంటర్, డిగ్రీ చదువుకున్నా. ఈ కళాశాలలో చదువుకున్నామని ఎవరైనా అంటే కుటుంబ సభ్యులుగా భావిస్తాను. -వి.సత్యనారాయణ, అమెరికా

ఉన్నతికి దోహదపడింది



నాడు పీబీ సిద్ధార్థ కళాశాలకు రాష్ట్రంలోనే గొప్ప విద్యాసంస్థగా పేరుంది. అందుకే నెల్లూరు నుంచి వచ్చి ఇక్కడ చదువుకున్నా. చదువుతోపాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సేవాభావం అలవరచుకున్నా. వీటి వల్లే సమాజంలో ఉన్నత స్థానానికి ఎదిగాను. అప్పటి గురువులు విద్యార్థుల్లో లోపాలను తరిమేసి సన్మార్గంలో నడిపించారు.- **అనిల్‌కుమార్‌రెడ్డి, చెన్నై పొట్టి శ్రీరాములు స్మారక భవనం ఛైర్మన్ (నెల్లూరు)**

క్రీడా కోటాలోనే కొలువు సాధించా

1995-2000 మధ్య ఇంటర్, డిగ్రీ వరకు చదివాను. క్రీడలు అంటే ఆసక్తి. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ అంకమ్మచౌదరి నన్ను ఎంతో ప్రోత్సహించేవారు. పలు క్రీడల్లో పాల్గొని రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటాను. క్రీడా కోటాలో దక్షిణ మధ్య రైల్వేలో జూనియర్ ఇంజినీర్ ఉద్యోగం సాధించాను. - **శ్రీకాంత్, రైల్వే శాఖ జూనియర్ ఇంజినీర్**

గురువుల సూచనలు మేలు చేశాయి

1977-80 సంవత్సరంలో డిగ్రీ చదివాను. ప్రతి రోజూ కంకిపాడు మండలం ఈడుపుగల్లు నుంచి కళాశాలకు బస్సులో వచ్చేవాడిని. అధ్యాపకులు చెప్పే పాఠ్యాంశాలను శ్రద్ధగా వింటూ వారి చెప్పిన సూచనలు అనుసరించినందునే జీవితంలో స్థిరపడగలిగాం. డిగ్రీ పూర్తవగానే హైదరాబాద్ వెళ్లి గుత్తేదారుగా స్థిరపడ్డాను. - **పి.బాలకృష్ణ, ఈడుపుగల్లు**

ఆలోచింపజేసిన నాటికలు

ప్రియమైన శత్రువులు నాటికలో ఓ సన్నివేశం

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే : నాటికలు ప్రేక్షకులను ఆలోచింపజేస్తాయని పుచ్చలపల్లి సుందరయ్య కళానిలయం అధ్యక్షుడు ముత్తవరపు సురేష్‌బాబు అన్నారు. శనివారం గాంధీనగర్‌లోని హనుమంతరాయ గ్రంథాలయంలో ఆంధ్రప్రదేశ్ సృజనాత్మక, సాంస్కృతిక సమితి సౌజన్యంతో శ్రీకృష్ణ తెలుగు థియేటర్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో 26వ నాటకోత్సవాల్లోని నాటికల ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అడ్డాడ అప్పలనాయుడు రచన, చలసాని కృష్ణప్రసాద్ దర్శకత్వం వహించిన 'చిటికిన వేలు' నాటికను విశాఖపట్నంకు చెందిన తెలుగు కళా సమితి బృందం చక్కగా ప్రదర్శించింది. ఉమా రచన, నాట్యాచార్య రమణ దర్శకత్వం వహించిన 'ప్రియమైన శత్రువు' నాటికను కాకినాడకు చెందిన కళాహారతి తిరుమాలి బృందం ప్రదర్శించింది. దృశ్యవేదిక ఉపాధ్యక్షుడు హిమసాగర్ చంద్రమూర్తి మాట్లాడుతూ.. కళాకారుల్లో ఉత్సాహం కలగాలంటే ప్రోత్సహించేవారు ఉండాలని పేర్కొన్నారు. నేటి సమాజంలో కళాకారులు మరుగున పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత నాటక రంగంపై మక్కువ చూపాలని సూచించారు. కార్యక్రమంలో బి.వి.ఆర్. కళా కేంద్రం వ్యవస్థాపకుడు బుద్దాల వెంకట రామారావు, నాటకరంగ విశ్లేషకులు, గుణ నిర్ణేత దేవిరెడ్డి రమాకోటేశ్వరరావు, సంస్థ సహ కార్యదర్శి మక్కపాటి అవంతి, అధ్యక్షుడు రంగనాథం, ఉపాధ్యక్షుడు పోతుల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

పాయకాపురం, న్యూస్‌టుడే : ఇటీవల ప్రకాష్‌నగర్‌లో విద్యుదాఘాతంతో యూసఫ్‌కు చెందిన ఇల్లు కాలిపోయింది. బాధిత కుటుంబానికి ఆజాద్ ముస్లిం కమిటీ సభ్యులు శనివారం రూ.8వేల ఆర్థిక సాయంతోపాటు నిత్యావసరాలు పంపిణీ చేశారు. కండ్రికలోని కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి సభ్యులు మౌలానా, సాజిద్, మహమ్మద్ కాలేషా, తదితరులు పాల్గొన్నారు.

తొలి తెలుగు శాసనకర్త ధనుంజయుడు

గాంధీనగర్, న్యూస్‌టుడే : అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం రోజున తెలుగు భాషను తొలిగా అధికార భాషగా చేసిన ఎరికల్ ముత్తరాజు ధనుంజయుడిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా స్మరించుకోవాలని తొలి తెలుగు దివ్వె, తెలుగు మూలాల అధ్యయన సంఘం వ్యవస్థాపకుడు పి.వి.ఎల్.ఎన్.రాజు విజ్ఞప్తి చేశారు. శనివారం గాంధీనగర్‌లోని సంస్థ కార్యాలయంలో ధనుంజయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. కడప జిల్లా చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణంలో తొలి తెలుగు శాసనం చెక్కించిన శాసనకర్త ధనుంజయుడని పేర్కొన్నారు. తెలుగును దశదిశలా వ్యాపింపజేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పిల్లి లక్ష్మీతులసీ, బి.ఆంజనేయరాజు తదితరులు పాల్గొన్నారు.

పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

సత్యనారాయణపురం(గాంధీనగర్), న్యూస్‌టుడే : విద్యార్థుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అను ఆస్పత్రి వైద్యుడు బైనేని రేవంత్ అన్నారు. శనివారం స్థానిక రవీంద్రభారతిలో నిర్వహించిన స్నాతకోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లలతో ఎక్కువ సమయం గడపాలని.. స్నేహభావంతో మెలగాలని సూచించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపల్ హెప్సీబా, ఎన్.రమాదేవి, వి.రమేష్, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : హనుమాన్‌పేటలోని ఒక హోటల్ వద్ద అపస్మారక స్థితిలో ఉన్న గుర్తు తెలియని ఓ వ్యక్తి (45) ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు గవర్నర్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 18న రోడ్డుపై పడి ఉండగా.. అతడిని 108 వాహన సిబ్బంది ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

విగ్రహాలు వద్దు.. పేర్లే ముద్దు

కౌన్సిల్ సమావేశంలో అధికార పక్షం తీరుపై సభ్యుల మండిపాటు

మాట్లాడుతున్న మేయర్ భాగ్యలక్ష్మి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో విపక్షనేతల ప్రతిపాదనలు వ్యతిరేకిస్తూ, అధికార పక్షం ప్రతిపాదనలకు ఆమోదం తెలుపుతూ తీసుకున్న నిర్ణయాలపై సభ్యులు మండిపడ్డారు. మేయరు రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశం వాడీవేడిగా జరిగింది. పద్మవిభూషణ్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ గురువు పారుపల్లి రామకృష్ణయ్య పంతులు విగ్రహాన్ని రామకృష్ణాపురంలో ఏర్పాటు చేయాలంటూ శాసనసభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు చేసిన ప్రతిపాదనను, పోలీసు కంట్రోల్ రూం ఎదురుగా రాధా రంగా మిత్రమండలి ఆధ్వర్యంలో వంగవీటి మోహనరంగా విగ్రహాన్ని ఏర్పాటు చేయాలంటూ 23వ డివిజన్ కార్పొరేటర్ బాలస్వామి చేసిన ప్రతిపాదనలను కౌన్సిల్ తిరస్కరించింది. సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం విగ్రహాల ఏర్పాటుకు అనుమతి లేదని మేయరు భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. మరోవైపు సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నా ఏడో డివిజన్ నెహ్రూనగర్‌లో ఐజాక్ పేరుతో ఉన్న వీధిని మున్నంగి జైపాల్ వీధిగా మారుస్తూ సభ్యురాలు ఎం.మాధురి ప్రతిపాదనను ఆమోదించారు. రామరాజ్యనగర్‌లోని సామాజిక భవనానికి మాజీ కార్పొరేటర్ సంధ్యారాణి భర్త బట్టిపాటి శివ పేరును పెట్టాలంటూ వైకాపా ఫ్లోర్ లీడర్ వెంకటసత్యనారాయణ ప్రతిపాదించగా ఆఫీసు రిమార్కులు కోరుతూ తీర్మానించారు. అంతకుముందు మైలవరపు కనకరత్నం ఆదినారాయణ పేరు పెట్టాలని కార్పొరేటర్ రత్నకుమారి పెట్టిన తీర్మానాన్ని తిరస్కరించారు.

విగ్రహాల ఏర్పాటును అడ్డుకోవటం దారుణం..

నగరంలో వంగవీటి మోహనరంగా, పారుపల్లి రామకృష్ణయ్య పంతులు విగ్రహాల ఏర్పాటుకు అనుమతించకుండా అడ్డుకోవటం దారుణమని తెదేపా ఫ్లోర్ లీడర్ నెలిబండ్ల బాలస్వామి పేర్కొన్నారు.

ట్రాఫిక్ నియమాలు పాటించాల్సిందే



ర్యాలీ ప్రారంభిస్తున్న డీసీపీ షిరీన్‌బేగం. పక్కన సీఐ కిషోర్‌బాబు

సత్యనారాయణపురం(గాంధీనగర్), న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిందేనని.. ఇందులో ఎవరికీ మినహాయింపు లేదని ట్రాఫిక్ డీసీపీ షిరీన్‌బేగం అన్నారు. సీపీ రాజశేఖరబాబు ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం మూడో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాహనచోదకుల భద్రతే లక్ష్యంగా.. ఆటోల ద్వారా మైక్ అనౌన్స్‌మెంట్ కార్యక్రమాన్ని సీఐ కొత్తూరు కిషోర్‌బాబుతో కలిసి ఆమె ప్రారంభించారు. ద్విచక్ర వాహనాల చోదకులు శిరస్త్రాణం ధరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సై జి.వి.ఎస్.కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

సంపులో పడిన బాలుడు

చిన్నారిని ఆస్పత్రికి తరలిస్తున్న తల్లి

సత్యనారాయణపురం(గాంధీనగర్), న్యూస్‌టుడే : స్థానిక రైల్వే కాలనీకి చెందిన ఓ ఉద్యోగి కుమారుడు సంపులో పడడంతో త్రుటిలో ప్రాణాపాయం తప్పింది. కాలనీలో నీటి సంపులు ఏర్పాటు చేసిన సిబ్బంది వాటిపై మూతలు పెట్టకుండా అలాగే నిర్లక్ష్యంగా వదిలివేశారు. శనివారం సాయంత్రం కాలనీలోని 154/డీ రైల్వే క్వార్టర్‌లో నివసించే భవల్‌లాల్ మీనా కుమారుడు యాష్‌మీనా(4) ఆడుకుంటూ వెళ్లి సంపులో పడిపోయాడు. అక్కడే ఉన్న పలువురు గమనించి.. పైకి తీసి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. వారు వెంటనే వచ్చి నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. బాలుడు చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై అధికారులు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

'అరాచకవాది అనంతబాబు'

గాంధీనగర్, న్యూస్‌టుడే : వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు అరాచకాలపై కూటమి ప్రభుత్వం పునర్ విచారణ చేపట్టాలని తెదేపా రాష్ట్ర కార్యదర్శి గన్నె వెంకట నారాయణ ప్రసాద్ కోరారు. శనివారం స్థానిక తెదేపా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారం, డబ్బు మదంతోనే దళిత యువకుడైన డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య చేశాడని ఆరోపించారు. శవాన్ని డోర్ డెలివరీ చేశాడని.. వైకాపా ప్రభుత్వం సాక్ష్యాధారాలను మార్చేందని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం సిట్ వేయడంతో.. వాస్తవాలు బయటపడ్డాయని పేర్కొన్నారు. అనంతబాబు వెనుక ఉన్న వ్యక్తులను బయటకు లాగి, కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఘనంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

సూర్యారావుపేట : విద్యార్థులకు వివరిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు జయశ్రీ. పక్కన కార్పొరేటర్ బాలస్వామి తదితరులు

6వ డివిజన్‌లో అవగాహన ప్రదర్శనలో నాయకులు, అధికారులు

విజయవాడ నియోజకవర్గ వ్యాప్తంగా శనివారం 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అవగాహన కార్యక్రమాలు, ప్రదర్శనలు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రం చేశారు. పరిసరాలు, వ్యక్తిగత శుభ్రతపై విద్యార్థులు, ప్రజలకు వివరించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. - **న్యూస్‌టుడే బృందం**

రాయితీలు పునరుద్ధరించాలని విజ్ఞప్తి

కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్

గాంధీనగర్, న్యూస్‌టుడే : సీనియర్ సిటిజన్స్‌కు రైల్వే రాయితీలు పునరుద్ధరించాలని ఆలిండియా సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం నాయకులు వేమూరు బాబూరావు, మోతుకూరి వెంకటేశ్వరరావు, వెలగపూడి ఆజాద్ కోరారు. ఈ నెల 22, 23 తేదీల్లో భువనేశ్వర్‌లో నిర్వహించే ఆలిండియా సీనియర్ సిటిజన్స్ జాతీయ మహా సభలకు శనివారం విజయవాడ నుంచి తరలివెళ్లారు. తల్లిదండ్రుల పోషణ, వృద్ధుల సంక్షేమ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. వివిధ అంశాలపై మహాసభల్లో చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని వారు పేర్కొన్నారు.

శారదా జూనియర్ కాలేజ్
BRTS రోడ్ దగ్గర, గాంధీనగర్, విజయవాడ. Ph: 2433630
ఇంటర్ : MPC, BiPC, MEC, CEC, HEC & Vocational courses

WANTED TEACHERS
6th to 10th All Languages, All subjects
❖ Primary & Upper Primary Teachers
❖ Computer Faculty
❖ Drawing ❖ Dance Teachers
❖ Handwriting Trainer
SRI KRISHNAVENI HIGH SCHOOL
A.S. Nagar, VIJAYAWADA.
✆ 80745 28582

(c) eenadu

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

2020 మోడల్ టాటా 14 టైర్స్. Ph: 73311 91175.

2017మోడల్ VDI(O) మారుతి Breeza (డీజిల్) First Owner ఎక్సలెంట్ రన్నింగ్ కండిషన్. ✆ 99490 56876.

కారు సేల్ AP39AU7749 TataTiago XZA1.2RTN BS4, 04/2018మోడల్ పెట్రోల్ Color ✆77027 17088, 94920 30404

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted Investors in Vijayawada for India's Fastest Growing Education Institutions. Contact: 95425 13426.

✆ 93999 99867.

✆ 90031 78337.

✆ 77990 65046, 96183 25325.

✆ 90302 04900

FOR SALE

Sale- ఎలక్ట్రోప్లేటింగ్ ... Cont: 94401 95400, 93476 80600

PACKERS & MOVERS

Tirumala Packers & Movers an ISO 9001:2015 Certified Co. Household Goods Shifting any time any Where ✆ 97043 64389

BUILDING CONSTRUCTION

Raghava Associates. We do Building Contracts for VMC/ APCRDA/ LRS/ BPS Approvals, Elevations & Structural Designs. ✆ 98851 12999

AP Govt Municipal TDR Bonds ... ✆ 99082 76856.

WATER PROOFING

Tarun Slab Leakage ★ 25 yrs Exp. ★ 5 yrs Warranty ★ Bathroom Leakage Grouting Epoxy Works. ✆ 94940 02285, 99516 07504

BEAUTY & PERSONAL CARE

✆ 91822 80844

EDUCATION

SPOKEN HINDI

Learn Online/Office live Spoken Hindi/ English, French & German within 30Days. 100% Guarantee for all Ages. Free Demo. ✆ 98495 42456

HOME TUITIONS

LKG to PG All Objective ... NEET, IIT ... ✆ 92900 05677, 74165 35749.

గమనిక

FINANCIAL SERVICES

✆ 93969 99669.

✆ 83099 11995

HOME NEEDS

WATER PURIFIER

రోజుకి లీటర్లు 600 — Life Guard — 9246470001

MOSQUITO SCREENS

✆ 98495 69111

PEST CONTROL

Tarun Pest ★25yrs Exp. 5yrs Warranty ★ Smell Less ★ Bayers Chemicals (Pest & Other Insects Control). ✆ 94940 02285, 99516 07504

✆ 94924 82494, 93932 30136

INDUSTRY

రైస్‌మిల్ అమ్మకం — ✆ 94902 37537

PEOPLE CARE

OLD AGE HOME

✆ 98483 40496

REAL ESTATE

✆ 99630 77477.

Ph.77949 12324

✆ 93999 55545.

FLAT FOR SALE

KANURU

3BHK 1750 S.F.t., 1st Floor E/F Flat for Sale. With Car Parking. Deepika Grandeur Apt., Road No:3, Amaravathi Colony, Kanuru, VJA. ✆ 99081 12244.

3BHK - 1470Sft North, 2BHK- 1240Sft East, Full cupboards, ready to move at Srinivasa Residency, Near Sitapuram Colony, Aravapalli Purnaiah Veedi, Opposite Priya Foods, Poranki, VJA. Ph: 77028 76445

✆ 80740 52745

100% బ్యాంక్ లోన్ ... Occupancy ... ✆ 81214 07585.

✆ 97017 98726, 89196 79256

✆ 89195 70872, 96428 47736.

TADIGADAPA

✆ 94400 31268

PENAMALURU

న్యూ 3BHK ఫ్లాట్స్ — 1700 S.Ft.లో న్యూ 3 BHK ఫ్లాట్స్ అమ్మకం. ✆ 94852 90846

CURRENCY NAGAR

Vijayawada Currency Nagar near Aayush Hospital Kamala Residency 3BHK Furnished, N/E Face 1800 Sft Car Park. 97393 80905.

TADEPALLI

✆ 90000 64949

✆ 87901 84566

SATYANARAYANAPURAM

✆ 91826 89909

GENERAL

Ready to Move in Geted Community 2,3,4 BHK Flats for Sale in Currency Nagar. 100% Loan. ✆ 86884 66789

Flat for Sale Vignesh Apartment, D.No.56-4-23/B, Block 2 G1 Ground Floor, Nr. Rythubazar, Patamata, Vijayawada. 77024 44575.

3 BHK FLAT for SALE

KMV VIVAN ... 2,133 sft, 3 BHK ... 70134 40880

✆ 85229 12999

✆ 99514 95555

✆ 98666 69123, 76748 19123.

✆ 98662 01239.

✆ 93946 26067/ 94903 53541

3 BHK Flat in Loyola Gardens Near Loyola College Main Gate, Cupboards, Lift, Car Parking. Ph: 8184838980

3&4 BHK Deluxe Floorwise FLATS for SALE

Near Kennedy School, Kanuru. G+2 Independent House for Sale in 154 Sq.yds (Lift & 2 Car Parking) @ Tadigadapa. ✆7075017255

2 BHK Flat in SN Puram, VJA for Sale 24 Yrs Old around 1350 S/ft including Free Space. No Car Parking. ✆ 8179800259.

✆ 99595 16777

2 BHK FLAT FOR SALE

✆ 94412 21919

✆ 98498 16076.

✆ 98853 55538

3BHK Flat For Sale — Near to NSM school and MG Road. North Facing Plot, West Entrance, 100% Vaastu Compliant, Only one flat per floor. Features like car parking, lift, generator, treated water, granite door frames, UPVC windows, and pest control system. Contact: 73370 50321 — Scan Below QR for More details

స్టోన్ క్రషర్ స్థలం అమ్మకమునకు కలదు — PH:8340004624

VJA ... 2475 S.Ft. ... 1.10 Cr. 95427 56666

3 BHK లగ్జరీ ఫ్లాట్

VJA, రామవరప్పాడు Prime Location ... 5th ఫ్లోర్ న్యూ 3 BHK ... ✆ 98485 98331

✆ 94408 01883.

Ph: 90000 59583, 90000 46605.

19,500/- అద్దెతో 37 లక్షలకే 2 BHK ✆ 91609 06566

✆ 79957 29464.

న్యూ 2 BHK 40 లక్షలు — విజయవాడ, ... 1100 S.Ft. ✆ 93475 53145

1 Kitchen 1 Dining 2 Halls 3 Bedrooms with Attached Bathrooms Duflex ... 73374 66659, 99404 31659.

✆ 98481 47485.

2 BHK FLATS SALE

Ananda Lahari — Edupugallu, Bandar Road, Vijayawada — FIVE STAR RETIREMENT HOMES — Multi-Speciality Hospital, Community Dining, Club House and Pool — Ready to Occupy — 96427 74699, 80961 23123

✆ 78935 41491

3 BHK LUXURIOUS FLATS FOR SALE

JD Nagar-2 @ Patamata — • 2100 Sft. • NO GST • 85 sq.yds UDS • 2 Car Parking • Ready to Occupy — ✆ 77993 10777, 88011 10777

✆ 0866- 2477248.

✆ 94949 79777

✆95050 06651

HOUSE FOR SALE

KANURU

✆94914 43283, 94401 45136

SATYANARAYANAPURAM

W/F G+2 INDP House 172 Sq.Yds @Mutyalampadu. Teachers Colony, 3rd Ln Govt. Press Vijayawada ✆ 92814 42425/ 91540 24700.

257 Sq.Yds Site with Old Building, Beside Chebrolu Towers, Brahmaiah Pantulu Street, SYN.Puram, Vij. ✆ 91540 24700

GENERAL

✆ 95730 59117

HOUSE FOR SALE — East Facing, 3 Floor Building, 485 Sq.Yds, Plot No.93, Maruthi Colony, 2nd Lane, Behind Rythu Bazar, (20Meters from Panta Kaluva Road), Patamata, Vijayawada-520010 (NOT FOR DEVELOPMENT) 7702444575

✆ 98488 64220.

✆ 98484 16864

✆ 91544 58734.

✆ 81064 03490

✆ 96668 51987/ 77939 31213

LAND FOR SALE

✆ 97043 22999, 73372 28262.

ఫ్లాష్.... ఫ్లాష్.... 11 సెంట్లు 6 లక్షలు మాత్రమే — లిమిటెడ్ ఆఫర్ only — ✆9133574455

✆98483 16161.

Guntur Chowdavaram, Chelakaluripeta NH Road, Backside of SBI, Nr. RVR Engg. College, opp. 2.05 Acers W/F for Urgent Sale. ✆ 83094 94629, 98851 80930.

✆ 98496 33982

✆ 78939 93999

✆ 85007 37579

✆ 94915 86009/ 88856 12999

Ph: 94401 94742

Ph: 78425 99975.

PLOT FOR SALE

KANURU

✆ 93922 72888, 96407 84953

Appt. ✆ 91332 11616.

TADIGADAPA

✆ 90000 64949

PENAMALURU

Edupugallu Layout, Saipriya constructions 2 Plots (226 yards each). Rate Neg. Contact: +91 8523 852064

✆ 98661 71345.

CURRENCY NAGAR

✆ 93946 26067/ 94903 53541

GANNAVARAM

✆: 90302 46940, 99893 82763.

NUNNA ROAD

(UDA) 30000/- ✆ 80089 63269, 81254 64323

SATYANARAYANAPURAM

206 Yds. Plot including 39 Yds. Path to Street. 2 Story RCC Bldng in Sivarao St. Satyanarayanapuram. ✆ 88852 31087 No Broker.

GENERAL

✆ 99636 43777.

✆ 99857 78999.

తక్కువ ధరలో ప్లాట్లు — 7,500 మాత్రమే — ✆ 99514 95555

✆ 99495 05050

✆ 99633 28823

✆ 73824 22777, 94942 87778.

✆ 94919 53938.

✆ 9127869999

✆ 93949 64999

No Brokers. ✆ 63036 31004

✆ 86887 54599

✆ 95335 43444.

✆ 91778 57001

✆ 70937 56789

✆ 98483 43355

PLOT FOR SALE

Contact : 81257 22450

✆ 94915 86009/ 88856 12999

✆ 89859 66069.

✆ 99592 19223.

✆ 98850 56753

✆ 84989 73586

✆ 9160312999

కంకిపాడు @ కొలవెన్నులో ... ✆ 90100 55678

✆95531 29369, 97054 33765

✆ 96525 01249.

✆ 98481 21508, 99480 60787.

✆ 97053 47906.

✆ 95507 63551

✆ 88857 66889.

✆ 98493 48066

✆ 98498 65959

✆ 93989 37722.

✆ 80743 81992.

✆ 95427 56666

✆ 92475 68136

✆ 93907 15079.

✆ 98484 88999

✆ 94405 79697.

✆ 94409 18842

COMMERCIAL SPACE FOR SALE

✆ 98495 46408.

VJA BRTS Road Commercial 10 Cents Old Building. N/S Roads. Suitable for Hotels/ Hospitals. Contact ✆ 98662 06569.

✆ 99851 51976.

SHOP FOR SALE

✆ 86606 77987.

WANTED

✆ 91339 79997

✆ 92461 61188

LEASE/ SALE

✆ 98482 34444.

✆ 83176 49046.

TO LET

For Rent 3BHK Apt.1600 S.Ft., 2attached bath, Parking & Security, Painted Renovated Likenew. Domakal Road, VJA. ✆ 70752 10521

For Rent: LIC Colony, Opp: ITI College, Park Avenue Apt., Flat No: 101,3 BHK, 3 Bath 1,900 SFT with Car Parking ✆ 98480 87357

✆ 94401 32746.

✆ 90112 99983

✆ 98494 54534.

Vijayawada Eluru Road 2 & 1 Bed A/C Rooms with Full Amenities Available for Bachelors. Whats App: 98496 60272.

73307 17770.

COMMERCIAL

Ground Floor for Rent 4000+ Sq.ft Office / Godown Jyothi Vidyalayam Street, Patamata Vijayawada ✆ 70329 06808

✆ 90598 62699

20142, 98492 86877.

✆ 94401 50686

✆ 94404 57332.

1600 S.ft GF Plug & Play + 1600 S.Ft FF Semi fur. Beside Prasanth Hos. MG Road, Labbipet. VJA. Con: 94401 80280, 85001 80280

✆ 94905 11849.

3 షాపులు అద్దెకు — ✆ 96181 26161

✆ 94403 13198

✆ 9440313198

2 WARE HOUSES FOR RENT

✆ 81063 98466

✆ 82477 04069, 70931 77429

✆ 93962 21024

కమర్షియల్ / రిటైల్ స్పేస్ లీజు / అద్దెకు — 10,500 చ.అ. — 9866 9966 44, 8712 3355 77

Cont: 97034 52222.

✆ 95811 12222,77999 96666.

94402 85626, 99483 41026.

✆ 98482 43671.

✆ 99626 70678, 74165 36153

WANTED

5000 S.Ft - 8000 S.Ft Shed / Godown Needed in and Around Vijayawada City Limits for Rent. ✆ 91770 01020, 98482 28128.

✆ 73311 36759

SECOND SALE

Commercial Gym Equipment for Sale in Vijayawada. Premium Quality, Well-Maintained. Ideal for Gyms & Studios ✆ 99121 28333.

JOBS

Required Male/Female to work in reputed brand Ice Cream and Shakes Store at Gurunanak Colony, Vijayawada. ✆ 95503 66766

Wanted Field Engineer for Power Plant Operations: B.Tech (Mech) with 3yrs. Exp. 2 Boiler Operator 2nd Class and DMPlant Lab Technician: B.Sc. (Chem) with 3yrs Exp. @ Work-Vizag. ✆98665 00432

Hiring Freshers! On the Job Training Provided Us IT Recruiter (Night Shift), Vijayawada. Any Degree, analytical Computer Communication Skills. Send resume. apply@certeconsulting.com

✆ 97035 51122.

M/F, Tally, GST ... ✆ 90325 11412

Business Associates ... Sal: 25K + Ins. ✆ 93921 06179, 91214 91729

KSS ... (B.Tech & MBBS ...) (Female) ... 85009 24449, 85009 88399.

MORE CLASSIFIEDS ON PAGES 9

(c) eenadu

JOBS

EENADU e Classifieds

ఆం.ప్ర. ప.గో.జిల్లా భీమవరం హోటల్‌లో చేయుటకు ఇండియన్ చైనీస్ మాస్టర్, ఆల్‌రౌండర్ మాస్టర్, సర్వీస్‌కు స్త్రీ/పు కావలెను. జీతం + వసతి + భోజనం. ✆ 99127 44447

నిరుద్యోగ యువతకి సువర్ణావకాశం. డా.రెడ్డీస్ ఫౌండేషన్ వారిచే కమ్యూనికేషన్ ఇంటర్వ్యూ, స్కిల్స్, కంప్యూటర్ కోర్సులో 60 రోజుల ఉచిత శిక్షణ, ఉద్యోగం కల్పించబడును. వ: 18-28. 9381 668359

హనుమాన్‌జంక్షన్‌లో ఉన్న షాపునకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. హనుమాన్ జంక్షన్ లోకల్ వారు మాత్రమే సంప్రదించండి. ✆ 76808 27755.

రిసెప్షనిస్ట్ మరియు డైటీషియన్ కావలెను. విజయవాడలో ప్రముఖ షుగర్ హాస్పిటల్ నందు పని చేయుటకు అనుభవం కలిగిన రిసెప్షనిస్ట్ మరియు డైటీషియన్ B.Sc /M.Sc Nutrition వారు కావలెను. ✆ 90149 75729

Wanted Female Telecallers, Counsellors & Male Class Incharges for a reputed College in Labbipet. Pay upto 15K + Incentives. Qual: Any Degree. Age: 25-45 Yrs. Min 2 Yrs Exp. Ph : 91542 10069.

Wanted Packing boys for Medical Agencies Srinivasa Drugs, Bhavanipuram, Vijayawada. Ph: 97040 71271.

WANTED
తాడేపల్లి, విజయవాడలో నూతనంగా ప్రారంభమవుతున్న 200 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కొరకు నర్సింగ్ స్టాఫ్, టెక్నీషియన్స్, ల్యాబ్, ఫార్మసీ అవసరమైన ఇతర డిపార్ట్‌మెంట్స్ కొరకు స్టాఫ్ కావలెను.
ఇంటర్వ్యూ: 25, 26, 27 ఫిబ్రవరి
✆ 9053 755 999

Wanted– Sr. Manager (Business Development) Reputed Tyre Retreading Materials Distributor requires experienced Sr. Manager to develop dealer & customer network in Andhra Pradesh. Experience in Tyres, Lubricants, Automobile field essential. Attractive Salary + Incentives. Ph: 9000 009122.

Immediate openings for Customer Service Executives and Branch Managers in Cherukuri Group. Job Location: Andhra Pradesh. Quali: Min. Degree. Salary: Attractive Salary+ Incentives, Call: 9885206666, E-mail ID: hr@cherukurigroup.org.

Required for facility in Mallavalli: B.Tech, Diploma /Ag.BSc Freshers or Experienced & MBA/ Degree Commerce background Accounts (Tally Mandatory). TECH STAFF: ITI Fitters (3yrs exp in HVAC/ Ammonia/ Cold Room) & IOF Operators (Diploma / ITI). APPLY: opening.vja.sg@gmail.com WHATSAPP: +91 8886665311

WANTED
A Reputed Business Organisation Requires:
Male: Office Assistant / Accountant
(1) Minimum 10 Years Exp. in Tally ERP 9 & Cloud Version
Capable of Handling the Following: (2) GST Working's & Filings (3) TDS Working's & Filings (4) Income Tax Working's & Filings (5) M.S.Office, Communication Through Mails (Letter's Drafting and Forwarding) (6) Priority given for 4 Wheeler Handling Person.
✆ 92464 76459

Required Accountant Cum Computer Operator with Tally Knowledge for Reputed NGO Rides to work in Nuzvid, Eluru Dist. ✆ 96037 44555, Mail: noblenagesh@gmail.com

Wanted Male Admin Incharges Qualification any Degree, Age Limit: 25 to 45 Years (must be married) Salary: 12000/- to 35000/- Working Location: Master Minds College, Vijayawada. Contact: 96761 96218.

Wanted workers LED walls for events, Age: 25-35, Degree/Diploma, good pay, full time/part time. ✆ 9948988915, 8520965661

Sales/Service Engg Q: Bsc/ Msc DIP. In Mech/ Chemical/ Electrical to Market Industrial Chemicals. Must Have Fluency in English & Hindi, Two Wheeler. 9963377188.

Office Asst. Reqd at FAPCCI. Degree & office exp. preferred. MS Word, Excel skills. Good communication skills. Send Resume: info@fapcci.in or WhatsApp: 9391422821.

Wanted Experience Housekeeping Supervisor for Hotel SK Riverfront, onetown, Vijayawada. ✆ 89783 00299.

Wanted Assistant Accountants B.Com. Grad, with Tally for Office @ Vijayawada, NTR Circle, 1 to 2Yrs. experience ✆ 94910 30372

Wanted exp. L/U Supervisors & Computer Operators and Drivers to Work in C&F Agency depot Situated at Kankipadu vij. Mail: srilakshmienterprisesvjw@gmail.com. ✆ 92461 11973.

SAAVI GOLD & DIAMONDS
MARKETING Experience:Minimum 2 years Experience in Jewellery Industry
DRIVER Minimum Qualification 10th
GOLDSMITH Minimum of 3 to 4 years of Exp in Jewellery
PLEASE SEND YOUR CV OR CALL US ON
9885241372
hr@bombayjewellery.com
ON 24TH Feb, Tuesday.
MG ROAD, VIJAYAWADA.

Wanted Accountant with Tally Experience for a Reputed Firm. Female Preferred. Contact: ✆ 98489 12544.

Wanted Auto Cad Assistant Work at VJA, Qualification ITI draftsman. ladies Only. ✆ 99086 68913.

Wanted Female Tele callers for Loan Recovery, EMI Collections. Siddhartha Nagar Vijayawada. Ph: 93465 65807

Wanted Lady Assistants and Helper for a Dental Hospital, Kondapalli. Cont: ✆ 73868 05515

కావలెను: ప్రముఖ టూ వీలర్ ఫైనాన్స్ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవంగల కలెక్షన్ ఏజెంట్స్. జీతం15k -20k మరియు టెలీకాలర్స్ జీతం12k-15k పటమట. ✆ 63098 80999

WANTED
TELE CALLERS (Female) Any Degree, English fluency is must.
ACCOUNTANTS (Female) Degree with Tally Knowledge.
OFFICE ASSISTANTS (Female) Degree with Computer Knowledge.
HARDWARE ENGINEERS (Male) Should have Knowledge in Printer Installations and Network Sharing.
MARKETING EXECUTIVES (Male) Experience in Computers/Printers/ AC's / TV's/ Office Stationary for Banks & Corporates
DRIVERS (Male) Below 40 Yrs.
ELECTRICIANS
K.L COMPUTERS & PRINTERS
Opp.S.S.Convention, PVP Mall Opp. Road, Vijayawada.
Cont: 9032041574, 9246475192,
e-Mail: klcps2@gmail.com

విజయవాడ ప్లాస్టిక్ పరిశ్రమ నందు పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. అర్హత: 10th, ఇంటర్, ITI, డిప్లొమా. Email: infoampp2016@gmail.com ✆ 62810 45178. అడ్రస్: అమరావతి పాలీప్యాక్, D.No: 25-38, 4వ క్రాస్ రోడ్, కబేళా, VJA-12

విజయవాడ పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 25000+ (పెట్రోలు అలెవెన్స్+ఇన్సెంటివ్స్) కలదు. 99662 71155, 92467 88755.

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

విజయవాడ ఎనికేపాడులో ప్రముఖ సంస్థ నందు పని చేయుటకు ★ అకౌంటెంట్ ★ లేడీ ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ ★ ఆఫీస్ బాయ్ కావలెను. ✆ 83673 36633

VJA, బందరురోడ్డులో ప్రముఖ 3 స్టార్‌హోటల్‌లో పనిచేయుటకు అనుభవం ఉన్న ★ ఫ్రంట్‌ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ ★ కిచెన్ సూపర్‌వైజర్స్ ★ కంప్యూటర్ బిల్లింగ్ ★ రెస్టారెంట్ వెయిటర్స్ ★ బెల్ బాయ్ కావలెను. ✆ 99515 19777

ప్రతాప్ హాస్పిటల్ ప్లాస్టిక్ సర్జరీ ఇనిస్టిట్యూట్‌కి విజయవాడకు ★ నర్సింగ్ స్టాఫ్, వీడియో ఎడిటర్, రిసెప్షనిస్ట్, సోషల్ మీడియా మేనేజర్ పోస్ట్‌లకు అర్హులైన అనుభవం ఉన్న అభ్యర్థులు కావాలి ✆ 77998 80139.

నర్సింగ్ హోమ్ నందు పని చేయుటకు నర్సులు (ANM) మరియు ల్యాబ్ టెక్నీషియన్లు కావలెను. ఉచిత వసతి కలదు. కానూరు, విజయవాడ. ✆ 96667 08089

వర్కర్స్ పోస్టుకు పురుషులు మరియు మహిళలు కావలెను. 10వ తరగతి పాసైనవారు మన్‌ఫార్ ఆయుర్వేదిక్ డ్రగ్స్, దూబగుంట వారి వీధి, గవర్నరుపేట, విజయవాడలో సంప్రదించండి. ఫోన్: 96037 88881. ఇంటర్వ్యూ టైమింగ్స్ (సోమ-శని)-సా॥ 5గం.లకు.

విజయవాడ గాంధీనగర్‌లో అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్ & జిరాక్స్ ఆపరేటర్ కావలెను. ✆ 91779 99831

భవానీపురం, గొల్లపూడి ప్రాంతాలలో పనిచేయుటకు Female Employee కావలెను. Q: Degree, జీతం: 10 - 15K + Inc ✆86950 69997, 72078 44457

75 ఏళ్ళ ఆరోగ్యంగా ఉన్న ఒంటరి ఆంధ్ర బ్రాహ్మణ మగవారికి అక్కడే ఉండి వంట పని ఇంటి పనులు చూసుకొనుటకు ఆడ/మగవారు అయినా బ్రాహ్మణ మనిషి కావలెను. ✆ 98480 12369

విజయవాడలో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు మార్కెటింగ్, టెలీకాలర్స్, ఆఫీస్ అసిస్టెంట్స్ కమీషన్ మరియు శాలరీ పద్ధతిలో పనిచేయుటకు యువతి, యువకులు కావలెను. 95819 92977.

WANTED
A leading Community Service Trust in Krishna District, Andhra Pradesh is looking for experts to monitor their Civil projects within the district.
1. Accountant
Qul: B.Com / M.Com
Exp: 5 Years
2.Accounts/ Purchase Assistant
Qul: B.Com / M.Com
Exp: 3 Years
3. Civil Supervisor
Qul: Dip. In Civil Engg.
Exp: 3 Years
4.Deputy/ Asst. Manager
Qul: B.Tech. / Dip. In Civil Engg.
Exp: 3-5 Years
Interested candidates may send their Resume to the following email address within Ten days.
Email:
raockv@yahoo.com

విజయవాడలో ప్రముఖఆఫీస్ MS Office, కంప్యూటర్ నాలెడ్జి గల టెలికాలర్స్ (F) కావలెను. శాలరీ: 12k - 15k + ఇన్సెంటివ్స్. 9133648666, 8919148666.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్‌చేయుటకు ఏజెంట్స్ కావలెను. ఫ్రీగా రియల్‌ఎస్టేట్ డిజిటల్‌మార్కెట్ ట్రైనింగ్ ఇచ్చి అత్యధిక కమీషన్‌ఇవ్వబడును ✆ 7386646808, 9059432775

పౌల్ట్రీ ఫారమ్స్‌లో పనిచేయుటకు షెడ్ సూపర్‌వైజర్లు కావలెను. (అర్హత: 10thపాస్). వివరాలకు: 94910 37194 చిరునామా: లీలానగర్ గ్రామం, నూజివీడు-విస్సన్నపేట రోడ్డు.

విజయవాడ అన్నదానంలో శాఖాహార వంటచేయుటకు అనుభవంగల వంటమేస్త్రీ కావలెను. హిందువులు మాత్రమే. వంటసమయం: 5AM to 7PM ✆9100427894

ప్రముఖ ప్లాస్టిక్ కంపెనీకి అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ మరియు డిజిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర ✆ 99494 78789.

డిజైనింగ్ వచ్చిన DTP ఆపరేటర్స్ సీనియర్స్/ జూనియర్స్ కావలెను. (Page Maker, ఫొటోషాప్, Coreldraw, Illustrater etc.) Rjy, 92466 57116

విజయవాడ చెర్రీస్ స్వీట్ షాప్‌నందు పనిచేయుటకు సేల్స్ బాయ్స్ & సేల్స్ గరల్స్ కావలెను. ✆ 91778 17557.

ఫర్నీచరు షోరూంనకు హెల్పర్లు కావలెను. Only Male. Q: 10th/Inter. 25-40 సం॥. అలంకార్ స్టీలు ప్రొడక్ట్స్, మ్యూజియంరోడ్డు విజయవాడ ✆ 70325 78687

ఆఫీస్ ఇన్‌ఛార్జ్ (M/F) మరియు ఆఫీస్‌బాయ్ కావలెను. VJA, లబ్బీపేటలో ప్రముఖ ఎడ్యుకేషన్ ఆఫీస్ నందు పనిచేయుటకు కావలెను. ✆ 79953 51919.

SV Express ఇంటర్నేషనల్ కొరియర్ సంస్థలో పనిచేయుటకు పికప్& ప్యాకింగ్ చేయుటకు ఆసక్తి ఉన్న బాయ్స్ కావలెను. Q:ఇంటర్, జీ:15K, గురునానక్ నగర్. VJA. ✆99596 46139

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ & రియల్ ఎస్టేట్ కంపెనీకి మార్కెటింగ్ పర్సన్స్, కార్ డ్రైవర్, DTP ఆపరేటర్ కావలెను. జీతం: 12,000 to 18,000 ✆ 94901 84848

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి, భో.జ. 20K. ✆ 99120 11499, 99120 11899

RSSL అను ప్రముఖ సంస్థలో పనిచేయుటకు మోషిన్ ఆపరేటర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డెలివరి పర్సన్స్ కావలెను. అర్హత: 10th, ITI & ఏని డిగ్రీ. విజయవాడ. ✆ 91000 19295/89

విజయవాడ సూర్యారావుపేటలో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్, నర్సింగ్ స్టాఫ్, ఫార్మసిస్ట్ మరియు స్టాఫ్ కావలెను. ✆ 98856 66640.

విజయవాడలో హిందూ చారిటబుల్ ట్రస్టు నిర్వహించు అన్నదానము మరియు ట్రస్ట్ నిర్వహించు వివిధ కార్యక్రమాలను పర్యవేక్షించుటకు హిందూ సూపర్‌వైజర్ కావలెను. ✆ 89776 10237

నర్సులు, Lab Tech, ఫార్మసిస్ట్ ఆయాలు, సెక్యూరిటీలు బయోడేటాతో కలవండి. మక్కెన హాస్పిటల్స్, నక్కలరోడ్, విజయవాడ. ✆ 85000 74075, 0866-2441010

ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు: 18-30సం॥లోపు, హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 93921 33234

విజయవాడలో ఆటో మొబైల్ ఫైనాన్స్ కంపెనీలో ఫైనాన్స్ కలెక్షన్ చేయుటకు టూ వీలర్ డ్రైవింగ్ లైసెన్సు గల మేల్ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. ✆ 92478 64544

కార్‌డ్రైవర్ కావలెను. బెంజ్, ఆడి, జాగ్వార్ కార్స్ నడుపుటకు విజయవాడ, సూర్యారావుపేట పరిసర ప్రాంతాల్లో నివసించే అనుభవం గల 40-45 సం॥లోపు వారు సంప్ర. ✆ 94412 72777.

CC TV/ Solar సిస్టం సేల్స్ & సర్వీస్ సీసీ టీవీ టెక్నీషియన్స్ కావలెను. Qul: 10th, ఇంటర్, టూ వీలర్ మస్ట్. ✆ 94942 33533

రియల్‌ఎస్టేట్‌లో పనిచేయుటకు ఆఫీస్ స్టాఫ్ మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. MP. Developers సంప్ర. ✆ 94944 03040

సెంట్రల్ ఫర్నిచర్ షాపు నందు పనిచేయుటకు మగవాళ్ళు ఫిట్టర్ & Accountant కావలెను. విజయవాడ. ✆ 94903 98826

MARKETING/ SALES

Wanted Sales Executives to Promote School Books. Any Graduate with 2 to 3Y. Exp. with 2-Wheeler. Salary 15-25K+ TA+ Incentives. Whatsup Resume 8886436978.

FACULTY/ TEACHERS

Wanted Teachers (Fluent English) Front Office, Telecallers, PROs @ Bhavanipuram, VJA-12. ✆ 89773 04261, 97033 04261.

DRIVERS

Ashok Leyland 4 wheel auto driver required. Only for Vijayawada people Salary: 16,000 to 17,000/- ✆ 94401 53000.

BMPS ట్రాన్స్‌పోర్ట్ కంపెనీకి అనుభవం గల లైట్ & హెవీ లైసెన్స్ గల దోస్త్ డ్రైవర్స్ కావలెను
✆ 92480 18193

ACCOUNTING

Learn GST, TDS, EPF, ESI returns in 9 sundays with live examples (online zoom classes). ✆ 9292959527, 9640054074

MEDICAL

Wanted Doctors MD/MS with 3Yrs., Experience GM/GS/ Ortho/ Pedia/ Endro/ Uro/ Neuro at Vijayawada ✆ 93936 09999.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాద్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాద్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

Book your 5 lines Classified Colour Rs.1200/-
3Ads Package Rs.3250/-
5 lines Classified B/W Rs.1025/-
3Ads Package Rs.2575/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం
PH: 98496 97616

'విద్యుత్తు సుంకం సరికాదు'

గవర్నర్‌పేట: వినియోగదారులపై రూ.3,500 కోట్ల విద్యుత్తు సుంకం భారం మోపుతూ 'ఆంధ్రప్రదేశ్ విద్యుత్తు సుంకం చట్టం 2026' ఆమోదించడం దుర్మార్గమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సి.హెచ్.బాబూరావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వ చట్ట విరుద్ధ చర్యలకు కూటమి ప్రభుత్వం చట్టబద్ధత కల్పించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2022, ఏప్రిల్ 8న వైకాపా ప్రభుత్వం.. 6 పైసలు ఉన్న విద్యుత్తు సుంకాన్ని 100 పైసలకు పెంచిందని గుర్తు చేశారు. వైకాపా జీవో చట్ట విరుద్ధమంటూ హైకోర్టు స్టే ఇచ్చిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఈ తప్పును సరిదిద్దకుండా.. సుంకం పెంపును సమర్థిస్తూ ఆదేశాలు జారీ చేయడం తగదన్నారు. చట్ట సవరణతో రూ.3,500 కోట్ల భారం పడుతుందని పేర్కొన్నారు. కోర్టు ఆదేశాల మేరకు యూనిట్‌కు 6 పైసలు మాత్రమే వసూలు చేయాలని, ఇప్పటికే వసూలు చేసిన అదనపు సొమ్మును తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమిస్తామని ఆయన పేర్కొన్నారు.

మధ్యవర్తుల్లేని మార్కెటింగ్‌తో అన్నదాతలకు లాభం

ఆర్గానిక్ రైతోత్సవంలో కలెక్టర్ లక్ష్మీశ వెల్లడి

యంత్రాలు పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, దేవదత్, ఆంజనేయులు తదితరులు

సేంద్రియ కూరగాయలను పరిశీలిస్తున్న జేసీ ఇలక్కియా, ఆర్డీవో మాధురి తదితరులు

ఈనాడు, అమరావతి, న్యూస్‌టుడే - ఎ.కొండూరు: 'సేంద్రియ సాగు చేస్తున్న రైతుల ప్రధాన సమస్య మార్కెటింగ్ చేసుకోవడం. కొందరు తమ ఉత్పత్తులను తామే అమ్ముకుంటున్నారు. చాలా మందికి ఎలా అమ్మాలో తెలియక మధ్యవర్తులతో నష్టపోతున్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రైతులే పంటలు అమ్ముకునేలా చేయడమే మా లక్ష్యం. మార్కెటింగ్ ప్లాట్‌ఫామ్‌పై వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన రిసోర్స్ పర్సన్స్ రైతులకు అవగాహన కల్పిస్తారు. ఆయా అంశాలను అందిపుచ్చుకుని లాభాల బాటలో పయనించవచ్చని' కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. 'సేంద్రియ సాగు విస్తరణ లక్ష్యంగా శనివారం కృష్ణాపురంపాలెంలో ఆర్గానిక్ రైతోత్సవం పేరుతో నేచురల్ ఫార్మింగ్ మేళా నిర్వహించగా చక్కటి స్పందన లభించింది.

టెస్ట్‌బరీతో మోసాలకు చెక్..

ప్రస్తుతం మార్కెట్లో 'సేంద్రియ ఉత్పత్తుల' మసుగులో మోసాలు జరుగుతున్నాయి. మన కొనుగోలు చేస్తున్నవి సేంద్రియ ఉత్పత్తులా కాదా అని నిర్ధారణ లేదు. దీనికి పరిష్కారంగా ప్రభుత్వం ఆర్గానిక్ సర్టిఫికేషన్ ఆథారిటీ నుంచి ధ్రువపత్రం అందిస్తోంది. ప్రత్యేక క్యూఆర్ కోడ్ మంజూరు చేస్తోంది. దాన్ని స్కాన్ చేస్తే ఆ పంట పండించిన రైతు వివరాలు, వాడిన 'సేంద్రియ ఎరువుల వివరాలు వస్తాయి. తద్వారా వినియోగదారులు అధికారికంగా నిర్ధారించుకుని కొనవచ్చని' కలెక్టర్ తెలిపారు.

ఓ ఆలోచనా... విప్లవం

సభకు అధ్యక్షత వహించిన ఏపీ ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారిటీ డైరెక్టర్ శ్యామల దేవదత్ మాట్లాడుతూ, 'మన పూర్వీకుల పద్ధతులను భద్రంగా ఉంచాలి. మన పూర్వీకుల నాటి వ్యవసాయం అంటే సేంద్రియ సాగులే ముందుకెళ్లాలి. సాగు ఖర్చులు తగ్గాలన్నా, నేలల సారవంతం కావాలన్నా, దిగుబడిలో ఉత్పత్తుల్లో నాణ్యత కావాలన్నా ఆర్గానిక్ వ్యవసాయంతోనే సాధ్యం. జిల్లాలో సహజ వనరులు, వాతావరణం, భౌగోళిక పరిస్థితులు ప్రకృతి సాగుకు అనుకూలం.. రైతులంతా 'సేంద్రియ సాగు వైపు మొగ్గుచూపాలని' పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో జేసీ ఇలక్కియా, ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారిటీ డైరెక్టర్ సతీశ్, విజయ డెయిరీ డైరెక్టర్ చలసాని ఆంజనేయులు, రైతుసాధికార సంస్థ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శంకర్ నాయక్, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

విజయవాడలో నేడు..

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: విజయవాడ దక్షిణ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో ఆదివారం ఉదయం 10 గంటలకు ఎన్టీఆర్ ఆర్గానిక్ రైతోత్సవాన్ని (ప్రకృతి వ్యవసాయ మేళా) నిర్వహిస్తారు. వ్యవసాయంపై విస్తృత అవగాహన కల్పిస్తారు. రైతు-నిపుణుల పరస్పర చర్చ వేదికల ద్వారా సందేహాలను నివృత్తి చేస్తారు.

స్టాల్స్ వద్ద రైతుల సందడి

ఆర్గానిక్ ఉత్పత్తులతో తీర్చిదిద్దిన రంగవల్లులను తిలకిస్తూ..

కృత్రిమ మేధ సమాజ శ్రేయస్సుకే వినియోగించాలి

వెంకయ్యనాయుడిని సత్కరిస్తున్న అమరేంద్ర, రాజయ్య, రమేశ్, లలిత ప్రసాద్ తదితరులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: కృత్రిమ మేధ సమాజ శ్రేయస్సుకు ఉపయోగించాలి తప్ప వినాశనానికి దారితీసేలా వినియోగించరాదని పూర్వ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు సూచించారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ మొగల్రాజపురంలోని పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ కళాశాలలో శనివారం జరిగిన పూర్వవిద్యార్థుల సంఘ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'ఏఐ వస్తే మానవ సంబంధాలు మంటగలుస్తాయనే భయం నెలకొంది. విదేశాల్లో రెచ్చగొట్టేలా ఉండకుండా కట్టడి చేయాలి. ఉపాధి అవకాశాలు తగ్గే అవకాశం ఉందని ఆందోళనలు తలెత్తుతున్నా కొత్త అవకాశాలకు దారిచూపేలా చూడాలని వెంకయ్యనాయుడు సూచించారు. సామాజిక మాధ్యమాలు తప్పుడు అంశాలకు వేదికలుగా కాకుండా భావితరాలను మంచి మార్గంలో నడిపేలా ఉండాలన్నారు. క్రమశిక్షణ, నైతిక విలువలు, నిబద్ధత కలిగిన విద్యార్థులను సిద్ధార్థ కళాశాల అందిస్తూ దేశ, రాష్ట్ర ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. పూర్వ విద్యార్థుల పరిశోధనల పై దృష్టి పెట్టి జూనియర్లకు మార్గదర్శకంగా నిలవాలని సూచించారు. ఎక్కడ స్థిరపడ్డా మాతృ భాషను, చదువుకున్న విద్యాలయాన్ని, గురువులను మరువకూడదని వెంకయ్యనాయుడు సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ మేకా రమేశ్, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం కన్వీనర్ బోడేపూడి అమరేంద్ర, సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు మలినేని రాజయ్య, కళాశాల కన్వీనర్ నిమ్మగడ్డ లలిత ప్రసాద్ తదితరులు వెంకయ్యనాయుడిని సత్కరించారు. అనంతరం నిర్వహించిన వేడుకల్లో తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను పూర్వ విద్యార్థులు సత్కరించారు. కళాశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా ఉద్యమాలు

నాయకులతో చర్చిస్తున్న విద్యాసాగర్

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా సంఘం ద్వారా అనేక ఉద్యమాలు చేస్తున్నట్లు ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ పేర్కొన్నారు. శనివారం ఆయన నగరంలోని సంఘ జిల్లా కార్యాలయాన్ని సందర్శించి అక్కడ చేపట్టిన పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లా సంఘ కార్యాలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఆ దిశగా నాయకులు అందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. రాష్ట్ర కమిటీ పరంగా కూడా సహకారాలు అందిస్తామని చెప్పారు. దాదాపు రూ.14 వేల కోట్ల బకాయిలు ఈ ప్రభుత్వం చెల్లించేలా కృషి చేశామన్నారు. సంక్రాంతికి కూడా రూ.1180 కోట్ల డీఏ, డీఆర్‌ఎస్ బకాయిలు, పింఛనుదారులకు చెల్లించే విధంగా ప్రయత్నించామని తెలిపారు. వేతన సవరణ కమిటీ ఛైర్మన్‌ను నియమించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సంఘ జిల్లా అధ్యక్షుడు ఆకూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. జిల్లా అన్ని తాలూకా యూనిట్‌లకు చెందిన నాయకులతో కలిసి వేగవంతంగా భవన నిర్మాణం పూర్తి చేసేలా కృషి చేస్తామని అన్నారు. సంఘ కార్యదర్శి వి.సీతారామయ్య, కోశాధికారి శోభన్‌బాబు, ఉపాధ్యక్షుడు సునీల్, నాయకులు హేమప్రకాష్, రమాదేవి, రజని, చలమలశెట్టి లక్ష్మీశ్రీనివాస్, కార్యదర్శి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యాసాగర్ ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో మంత్రి కొల్లు రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు.

సామాజిక సేవలో కెనరా బ్యాంక్ భాగస్వామ్యం

వసతి గృహాలకు ఇచ్చే వస్తువుల ఫెక్లీతో బ్యాంక్ అధికారులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : సామాజిక సేవా కార్యక్రమాల్లో కెనరా బ్యాంక్ భాగస్వామ్యం అవుతోందని విజయవాడ రీజనల్ హెడ్ ఎ.రత్నాకర్ అన్నారు. బ్యాంక్ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా వెలగలేరు, జి.కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాయకాపురంలోని రెండు సాంఘిక సంక్షేమ కళాశాలల బాలికల వసతి గృహాలు, కస్తూరిబాయిపేటలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాలకు టీవీ, ఎయిర్ కూలర్, కుర్చీలు వంటి వస్తువులు అందజేసినట్లు పేర్కొన్నారు. సమాజ సంక్షేమం, అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్నామని తెలిపారు.

ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌కు రూ.12 వేల లంచం

డిప్యూటీ తహసీల్దారు అరెస్టు

అనిశా అధికారులకు పట్టుబడిన అప్పారావు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం రూ.12వేలు లంచం తీసుకున్న డిప్యూటీ తహసీల్దారు (ఇన్‌ఛార్జి ఆర్‌ఐ)ను అనిశా అధికారులు వలపన్ని పట్టుకున్నారు. వాంబేకాలనీ జీ బ్లాక్ 265 ఫ్లాట్‌కు చెందిన ఉప్పాడ సాయి ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తున్నారు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం నార్త్ ఎమ్మార్వో కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. సదరు దరఖాస్తు ఇన్‌ఛార్జి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న డిప్యూటీ తహసీల్దారు చింతకాయల అప్పారావు వద్దకు వచ్చింది. సర్టిఫికెట్ మంజూరు కోసం రూ.15వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రూ.12వేలు ఇచ్చేందుకు సాయి అంగీకరించారు. తర్వాత అనిశా అధికారులకు ఫిర్యాదు చేశారు. అప్పారావును పట్టుకునేందుకు అనిశా అధికారులు రంగం సిద్ధం చేశారు. శనివారం ఉదయం రూ.12వేల నగదును సాయికి ఇచ్చి పంపించారు. ఇన్‌ఛార్జి ఆర్‌ఐ.. నగదు తీసుకుని లెక్కించి తన టేబుల్ సొరుగులో పెట్టుకున్నారు. ఆ వెంటనే అనిశా అధికారులు మధ్యవర్తుల సమక్షంలో దాడులు చేశారు. రసాయన పరీక్షలు చేసి.. లంచంగా తీసుకున్న సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. అప్పారావును అరెస్టు చేశారు.

సాంకేతిక ప్రతిభకు సాంస్కృతిక శోభ

విద్యార్థినుల నృత్యం

కానూరు, న్యూస్‌టుడే : సిద్ధార్థ డీమ్డు విశ్వవిద్యాలయంలో సుప్రజ్ఞ- 2026 కార్యక్రమంలో భాగంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అదరహో అనిపించాయి. శనివారం విశ్వవిద్యాలయం ప్రాంగణంలో జరిగిన ముగింపు కార్యక్రమంలో భాగంగా 50 విభాగాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు రూ.10 లక్షల నగదు బహుమతులు అందజేశారు. సాహిత్య పోటీల్లో భాగంగా విద్యార్థులకు క్విజ్, క్రియేటివ్ రైటింగ్, ఎక్స్‌టెంపోర్, స్పెల్‌బీ, కవితా రచనలు, వావవివాదం, సోలో, గ్రూపు డ్యాన్స్, సోలో, బృంద సింగింగ్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి పి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..మొత్తం దేశవ్యాప్తంగా టెక్నో ఫెస్టివల్‌కు 3,500 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. సాంకేతిక ప్రతిభకు సాంస్కృతిక శోభ మరింత వన్నెతెచ్చిందన్నారు. కార్యక్రమంలో ప్రోవైస్‌చాన్సలర్ ఏవీ రత్నప్రసాద్, ప్రోగ్రాం కన్వీనర్ వి.మల్లిఖార్జున, రిజిస్ట్రార్ రవిచంద్, బావినేని పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

కలంకారీ కళను పరిరక్షించుకోవాలి

పెడన, న్యూస్‌టుడే: దేశ సంస్కృతి సంప్రదాయాలకు కలంకారీ హస్తకళలు ప్రతీకగా నిలుస్తాయని విజయవాడ జేడీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ విద్యార్థులన్నారు. పెడనలో ఈ పరిశ్రమను శనివారం సందర్శించిన విద్యార్థులు కలంకారీ ఆవిర్భావం, హస్తకళలు రూపుదిద్దుకునే విధానాన్ని పరిశీలించారు. కలంకారీకి ఫ్యాషన్ రంగంలో మంచి ఆదరణ ఉందని దేశ విదేశాల్లో ఈ దుస్తులకు యువత ఆసక్తి చూపిస్తోందన్నారు. సహజమైన రంగులతో రూపుదిద్దుకునే ఈ హస్తకళను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సులో కలంకారీ ఒక సబ్జెక్టుగా ఉందని విద్యార్థులు చెప్పారు. బ్లాక్ మేకింగ్‌లో జాతీయ అవార్డు గ్రహీతలు కొండ్రు గంగాధర్, కొండ్రు నరసయ్యను మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. అధ్యాపకులు మౌలిక, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రింటింగ్ విధానం తెలుసుకుంటున్న విద్యార్థులు

వారం రోజులే కాల్వలకు నీరు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలోని పంట కాల్వలకు ఈ నెలాఖారు వరకే నీటిని విడుదల చేయనున్నారు. ఆ తర్వాత నీటి విడుదలను నిలిపివేయాలని జలవనరుల శాఖ అధికారులు నిర్ణయించారు. గుంటూరు, బాపట్ల తదితర జిల్లాలకు మాత్రం మార్చి 15 వరకు ఇవ్వనున్నారు. నగరంలోని ప్రకాశం బ్యారేజీ నుంచి శనివారం 2,656 క్యూసెక్కులు విడుదల చేశారు. వీటిలో కృష్ణా తూర్పు ప్రధాన కాల్వకు 502, కృష్ణా పశ్చిమ ప్రధాన కాల్వకు 200, గుంటూరు ఛానల్‌కు 144 క్యూసెక్కుల మేర ఇస్తున్నారు. కృష్ణా తూర్పు ప్రధాన కాల్వ నుంచి కేఈబీకి 302, బందరు కాల్వకు 200 క్యూసెక్కుల చొప్పున వదిలారు. ప్రకాశం బ్యారేజీ వద్ద నీటి మట్టం 12 అడుగులకు గాను.. 11.9 అడుగులు ఉంది. పులిచింతల ప్రాజెక్టు నుంచి విద్యుత్తు ఉత్పాదన ద్వారా దిగువకు సుమారు 2,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. వాగులు, వంకల నుంచి వచ్చే నీటితో కలిపి ప్రకాశం బ్యారేజీకి సుమారు 2,650 క్యూసెక్కుల మేర వస్తోంది.

ప్రపంచానికి వామపక్ష సాహిత్యం అవసరం

'సామ్రాజ్యవాదం పెట్టుబడిదారి విధానపు అత్యున్నత దశ' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న శ్రీనివాసరావు, ఈశ్వరయ్య తదితరులు

విజయవాడ (గవర్నర్‌పేట), న్యూస్‌టుడే : సామ్రాజ్యవాద దోపిడీదారుల నియంతృత్వ పోకడలను అడ్డుకునేందుకు వామపక్ష సాహిత్యం ప్రపంచానికి చాలా అవసరమని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. శనివారం రాత్రి గవర్నర్‌పేటలోని లెనిన్ విగ్రహం వద్ద విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ప్రజాశక్తి బుక్ హౌస్ సంయుక్త ఆధ్వర్యంలో 'రెడ్ బుక్ డే' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 'సామ్రాజ్యవాదం పెట్టుబడిదారి విధానపు అత్యున్నత దశ' అనే పుస్తకాన్ని సీపీఐ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శులు గుజ్జుల ఈశ్వరయ్య, వి.శ్రీనివాసరావు తదితరులు ఆవిష్కరించారు. ఈశ్వరయ్య మాట్లాడుతూ.. నేడు ప్రపంచవ్యాప్తంగా వామపక్ష, అభ్యుదయవాదుల ఆధ్వర్యంలో రెడ్ బుక్ డే ఆవిష్కరణలు జరుగుతున్నాయన్నారు. కమ్యూనిజం ఉన్నతమైందని, లెనిన్ భావజాలం ఈ ప్రపంచానికి అవసరమని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా రెడ్ బుక్‌ను కోట్లాది మంది కొనుగోలు చేసి అభ్యుదయ భావజాలాన్ని పెంచుకోవాలని కోరారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. వామపక్ష సాహిత్యాన్ని ప్రజలకు అందించేందుకు విశాలాంధ్ర, ప్రజాశక్తి సంయుక్తంగా ముందుకు రావడం శుభపరిణామమన్నారు. 2020లో వామపక్ష ప్రచురణకర్తలు ఏకమై రెడ్ బుక్ ప్రచురణలు ప్రపంచానికి అందించారని గుర్తు చేశారు. మార్క్సిజం, లెనినిజంపై వేలాది పుస్తకాలు అమ్ముడయ్యాయని తెలిపారు. తొలుత ప్రజానాట్యమండలి కళాకారులు విప్లవగేయాలను ఆలపించి.. ఆకట్టుకున్నారు. విశాలాంధ్ర విజ్ఞానసమితి డిప్యూటీ జనరల్ మేనేజర్ టి.మనోహర్‌నాయుడు అధ్యక్షత వహించారు. సమావేశంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, సీపీఐ ఎంఎల్ నాయకులు ఎన్.డి.పి.ప్రసాద్, లిబరేషన్ నాయకులు బంగారురావు, వామపక్ష నాయకులు జె.కిషోర్‌బాబు, ఎం.రామకృష్ణ, నాగభూషణ్, సుందర రామరాజు, జానకిరాములు, కాశీనాథ్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

పాఠం వినాలా... పైకప్పు చూస్తుండాలా?

స్లాబ్ పెచ్చులు ఊడిపడి వంగిపోయిన ఫ్యాన్ రెక్కలు

ఎలమంచిలి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలోని పదో తరగతి గదిలో శనివారం స్లాబ్ పెచ్చులు ఊడిపడ్డాయి. ఆ సమయానికి విద్యార్థులు తరగతి గదిలో లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. పెచ్చులు పడిన తీవ్రతకు ఫ్యాన్ రెక్కలు ఒంగిపోయాయి. ఈ ప్రమాదంలో ఓ ఉపాధ్యాయిని త్రుటిలో తప్పించుకున్నారు. ఈ విషయాన్ని సర్వశిక్షా అభియాన్ డిప్యూటీ ఈఈకి సమాచారం అందించారు. ఆయన ఇక్కడికి చేరుకుని తరగతి గదులు పరిశీలించారు. అన్ని తరగతి గదులు ఇలా పైకప్పు పాడైందని గుర్తించారు. తరగతి గదులను మరమ్మతులు చేయించాలని వీరు సూచిస్తున్నారు.

– ఎలమంచిలి, న్యూస్‌టుడే

ఆకాశాన్నంటిన అడ్డపిక్క ధర

హుకుంపేట, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్యకరమైన అడ్డపిక్కల కొనుగోలుకు ప్రజలు అధికంగా మక్కువ చూపిస్తున్నారు. శివరాత్రి తరువాత ఇవి లభిస్తుంటాయి. వీటిని తింటే నులిపురుగులు, కఫం, చర్మవ్యాధులు తగ్గుతాయని గిరిజనులు, మైదాన ప్రాంతాల వారు కొనుగోలు చేస్తుంటారు. హుకుంపేట వారపుసంతలో శనివారం మూడు, నాలుగు కేజీలుండే ప్యాకెట్ ధర రూ.500 పలికింది. కష్టానికి తగిన ఫలితం దక్కిందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రంజాన్ వేళలు	
ఇఫ్తార్:	ఆదివారం 6:04 గం॥లకు
సహరీ:	సోమవారం 5:04 గం॥లకు

మట్టి కొట్టేస్తున్నారు!

వెంకయ్యగారిపేట లేఅవుట్‌లో తవ్వేసిన మట్టి

ఇల్లు నిర్మించుకుందామని స్థలం కొనుగోలు చేసుకుంటే... అందులో మట్టి తవ్వేసి పట్టుకుపోతున్నారంటూ చోడవరం పట్టణంలో పలువురు స్థలాల యజమానులు గగ్గోలు పెడుతున్నారు. ముందురోజు సాయంత్రం వరకు లేఅవుట్ స్థలం మామూలుగా ఉన్నా.. తెల్లారేసరికి అందులో మట్టి మాయమైపోతోంది. ప్రభుత్వ ఆస్తుల్లో ఈ అక్రమ తవ్వకాలు ఎప్పటి నుంచో జరుగుతుండగా.. ఇప్పుడు ఇవి చాలవన్నట్లు అక్రమార్కులు లేఅవుట్ స్థలాలపై కన్ను వేశారు. లేఅవుట్లన్నీ పట్టణానికి దూరంగా ఉండటంతో అక్కడ స్థలాలను తవ్వేసి.. మట్టిని అమ్ముకుంటూ అక్రమ వ్యాపారులు లబ్ధి పొందుతున్నారు. చైతన్య బీఎడ్ కళాశాల వెనుక వెంకయ్యగారి పేట సర్వే నెం.18లో పదెకరాలలో లేఅవుట్ ఉంది. ఇక్కడ ఇంకా ఇళ్ల నిర్మాణాలు జరగలేదు. దీంతో ఈ లేవుట్ అక్రమార్కులకు కల్పతరువులా మారింది. ప్రజలు దీనిపై రెవెన్యూ వర్గాలను సంప్రదిస్తే పోలీస్‌లకు ఫిర్యాదు చేయాలంటూ సలహా ఇచ్చి చేతులెత్తేస్తున్నారు. – చోడవరం, న్యూస్‌టుడే

నిండా ముంచేశారు.. విచారణ తేల్చేశారు!

వైకాపా పాలనలో ఇళ్లు నిర్మిస్తామంటూ మోసం

లబోదిబోమంటున్న లబ్ధిదారులు

ఈనాడు డిజిటల్, అనకాపల్లి

వైకాపా ప్రభుత్వ హయాంలో పేదల కోసం ఇళ్లు కాదు.. ఊళ్లు నిర్మిస్తామంటూ నేతలు ఊదరగొట్టారు. ఇళ్ల నిర్మాణం పేరుతో నేతలే గుత్తేదారుల అవతారం ఎత్తి ఒప్పందాలు చేసుకున్నారు. నిధులు మింగేయడంతోపాటు సిమెంట్, ఇనుము స్వప్రయోజనాల కోసం వినియోగించుకున్నారు. అప్పట్లో భారీగా అవకతవకలు జరిగినట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించినా.. ఇప్పటికీ కనీసం చర్యలు చేపట్టలేదు. అప్పట్లో నిర్మాణ పనుల కోసం తెచ్చి నిల్వ చేసిన ఇనుము తుప్పు పడుతోంది. సిమెంట్ గడ్డకట్టి పనికిరాకుండా పోయింది. కానీ తప్పెవరిదో తేల్చకుండా అధికారులు కాలం గడిపేస్తున్నారు.

కుంచంగి లేఅవుట్‌లో గడ్డకట్టి వృథాగా మారిన సిమెంట్

సొంతంగా ఇల్లు నిర్మించుకోలేని వారికి ప్రభుత్వమే కట్టించి ఇస్తుందని అప్పట్లో నమ్మబలికారు. ఆప్షన్-3 పేరుతో జిల్లాలో 13 వేల గృహాల నిర్మాణ బాధ్యతలు గుత్తేదారులకు అప్పగించారు. లబ్ధిదారులకు మెప్మా ఆధ్వర్యంలో రూ. 30 వేల నుంచి రూ. 50 వేల వరకు బ్యాంక్ రుణం అందించారు. ప్రభుత్వం ఇచ్చే సాయం రూ. 1.80 లక్షలకు అదనంగా లబ్ధిదారుడి వాటా మరో రూ. 1.2 లక్షలు కలిపి రూ. 3 లక్షలు గుత్తేదారుకు ఇచ్చేలా అప్పట్లో ఒప్పందం చేసుకున్నారు. నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించేందుకు అప్పట్లో గడువు కూడా నిర్దేశించారు. కానీ.. ఇదంతా ఆరంభశూరత్వమే అయింది. ఫలితంగా అత్యధిక నిర్మాణాలు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి.

గత ప్రభుత్వంలో స్థానిక నేతలతో అధికారులు కుమ్మక్కయి. సిమెంట్, ఇనుము స్వప్రయోజనాలకు వాడేసుకున్నారు. గతంతో మునగపాకలో ప్రభుత్వం తరపున ఒక గోదాం ఏర్పాటు చేశారు. అప్పట్లో ఇక్కడ పనిచేసిన డీఈ స్థానిక నేతలతో కలిసి రూ. 25 లక్షల విలువైన సిమెంట్, ఇనుమును పక్కదారి పట్టించారు. దీనిపై అప్పట్లో స్థానికులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా విచారణ చేపట్టగా.. నిజమనే తేలింది. ఈ వ్యవహారంలో డీఈ, వర్క్ ఇన్‌స్పెక్టర్‌ని సస్పెండ్ చేశారు. అలాగే.. అనకాపల్లి మండలం కూండ్రం, రొంగలివానిపేటలో సిమెంట్, ఇసుక ఇళ్ల నిర్మాణాలకు కాకుండా ఇతర అవసరాలకు మళ్లించారు. ఎలమంచిలి, పాయకరావుపేట, రాంబిల్లి మండలాల్లోనూ ఇదే తీరున అక్రమాలకు పాల్పడ్డట్లు వెలుగులోకి వచ్చింది. ఈ వ్యవహారాలపై సమగ్ర విచారణకు ఆదేశించినా చర్యలు తీసుకోవడంలో జాప్యం జరుగుతూనే ఉంది.

ప్రత్యేక దృష్టి సారించాం..: జిల్లాలో ఆప్షన్-3 ఇళ్లతోపాటు అన్ని నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాం. ఆప్షన్-3లో నిర్మాణాలను వేగవంతం చేయాలని గుత్తేదారులకు సూచిస్తున్నాం. కొన్నిచోట్ల అపహరణకు గురైన సామగ్రి కొంత రికవరీ చేశాం. కొన్ని దగ్గర్ల సిమెంట్ గడ్డకట్టింది. ఇనుము తుప్పెక్కింది. వాటిని ఎలా వినియోగించాలనేది ఆలోచిస్తాం. – శ్రీనివాస్, జిల్లా గృహనిర్మాణ సంస్థ పీడీ

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు అన్ని కులాల సాఫ్ట్‌వేర్ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' అన్ని కులాల సాఫ్ట్‌వేర్ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది. ★ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, ఫిబ్రవరి 22న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ★ వివరాలకు 9154918858, 8008621414 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. – న్యూస్‌టుడే, విశాఖపట్నం

సరకు రవాణాలో 'తూ.కో. రైల్వే' రికార్డు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని 324 రోజుల్లో తూ.కో. రైల్వే 250 మిలియన్ టన్నుల సరకును రవాణా చేసి రికార్డు సాధించిందని వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. దీంతో దేశంలోనే 250 మిలియన్ టన్నుల మార్కును చేరుకున్న మొదటి జోన్‌గా తూ.కో.రైల్వే నిలిచిందన్నారు. గత ఏడాదితో పోల్చుకుంటే 31 రోజులు ముందుగానే లక్ష్యాన్ని సాధించి, 10.6 శాతం వృద్ధిని నమోదు చేసిందన్నారు. రైల్వే అధికారులు, సిబ్బంది పనితీరుతోనే రికార్డు సాధ్యమైందని పేర్కొన్నారు.

ఉపమాక ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

విద్యార్థులతో ముచ్చటిస్తున్న మంత్రి అనిత

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఉపమాక వెంకన్న కల్యాణోత్సవ ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లున్నా సహించేది లేదని హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ఉత్సవ ఏర్పాట్ల పరిశీలనకు శనివారం సాయంత్రం ఆమె ఆలయానికి వచ్చారు. ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు స్వామివారి దర్శనం చేయించి, తీర్థప్రసాదాలు అందించారు. పలుశాఖల అధికారులతో మంత్రి సమీక్షించారు. ఉత్సవాలు ముగిసేనాటికి నాలుగు లక్షల మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. తితిదే నుంచి ఏఐ కెమెరా రప్పించి భక్తుల సంఖ్య అంచనా వేయడానికి ప్రతిపాదించారు. వృద్ధుల రాకపోకల నిమిత్తం కోసం బ్యాటరీ వాహనాలు రప్పించే అంశంపైనా చర్చించారు. 25 బయోటాయిలెట్స్ సిద్ధం చేయాలని, దీనిపై కలెక్టర్‌తో మాట్లాడాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ శచీదేవి, డీఎఫ్ఓ విజయకు సూచించారు. అన్నదానం వద్ద ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడటంతోపాటు, 30 వేలకు పెంచేలా దాతలతో మాట్లాడాలన్నారు. అంతకుముందు ఆలయం ఆవరణలోకి వాహనాలను అనుమతించడంపై భద్రతా సిబ్బందిపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తనతో పాటు ఎవరి వాహనాలైనా బయటే ఉంచాలన్నారు. ఉత్సవాల తొలి ఆహ్వానపత్రికను మంత్రి అనితకు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి గెడ్డం బుజ్జికి రెండో పత్రికను నాయకులు కొప్పిశెట్టి బుజ్జి, కొప్పిశెట్టి వెంకటేష్, లక్ష్మణరావు అందించారు.

జంషెడ్‌పూర్ మాదిరి పేట అభివృద్ధి

పాయకరావుపేట గ్రామీణం: పాయకరావుపేట నియోజకవర్గాన్ని మరో జంషెడ్‌పూర్ మాదిరిగా అభివృద్ధి చేయబోతున్నామని మంత్రి అనిత తెలిపారు. వెంకటనగరం, రాజానగరం గ్రామాల్లో శనివారం ఆమె పర్యటించారు. బీచ్ మార్గం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వెంకటనగరం జడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్లి అక్కడి విద్యార్థులతో కలిసి కూర్చుని కాసేపు ముచ్చటించారు.

గెలుపు పొందు వరకు అలుపు లేదు మాకు

పదిలో శతశాతం ఉత్తీర్ణతకు ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఓ సినిమాలోని స్ఫూర్తి గీతంలా 'గెలుపు పొందు వరకు అలుపు లేదు మనకు'.. అనే లక్ష్యంతోనే జిల్లాలో పదో తరగతి ఫలితాల శతశాతం ఉత్తీర్ణతకోసం అధికార యంత్రాంగం కృషి చేస్తోంది. విద్యాశాఖ పిలుపుతో ఆదినుంచే ఉన్నత లక్ష్యం వైపు సాగుతున్నారు. గతానికి మించి స్పష్టమైన కార్యాచరణతో వెళ్తుండగా, మరో మూడు వారాల్లో పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ ఏడాది ఆది నుంచే కలెక్టర్, డీఈఓ ఆధ్వర్యంలో విద్యాశాఖ..ఉపాధ్యాయులు సమష్టిగా పనిచేస్తూ సత్ఫలితాలు సాధించేందుకు సిద్ధమయ్యారు. ఈ ఏడాది పరీక్షలకు జిల్లాలో 20,577 మంది విద్యార్థులు హాజరవుతుండగా, ఇందులో 14,309 మంది ప్రభుత్వ పాఠశాలలకు చెందిన వారే ఉన్నారు.

➤ నవంబరు నాటికే సిలబస్ పూర్తి చేశారు. డిసెంబరు ఒకటి నుంచి వంద రోజుల ప్రణాళిక మొదలు పెట్టి ఉదయం, సాయంత్రం వేళల్లో అదనపు తరగతులను నిర్వహిస్తున్నారు. ఎస్ఈఆర్టీ ఇచ్చిన స్టడీ మెటీరియల్ పిల్లలతో చదివించి, సాధన చేయిస్తున్నారు.

➤ రోజువారీ స్లిప్ పరీక్షలను నిర్వహిస్తూ, వాటిని ఏరోజుకారోజే దిద్ది ఎక్కడైతే వెనుకబడ్డారో ఆయా పాఠాలపై మరింత శ్రద్ధ పెడుతున్నారు. ➤ విద్యార్థుల్లో ఏబీ గ్రేడుల వారిని షైనింగ్, సీడీ గ్రేడులను రైజింగ్ స్టార్లు విభజించారు. ఏబీ, సీడీ వారికి వేర్వేరుగా స్టడీ మెటీరియల్ తయారు చేశారు. ➤ పాఠ్య సందేహాల నివృత్తికి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ప్రతిరోజూ నిర్దేశిత సమయంలో విద్యార్థులు మాట్లాడేలా డయల్ యువర్ టీచర్ కార్యక్రమం అమలు చేస్తున్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈఓ అప్పారావునాయుడు

➤ ఉపాధ్యాయులు బృందాలుగా ఏర్పడి రాత్రులు విద్యార్థులకు స్టడీ సెంటర్లు ఏర్పాటు చేయడంతోపాటు, తల్లిదండ్రులతో పిల్లలకు తోడుగా ఉండేలా భరోసా కల్పిస్తున్నారు.

➤ కలెక్టర్..వివిధ శాఖల అధికారులను బృందాలుగా ఏర్పాటు చేయగా, వీరంతా పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి ప్రగతి స్థాయిని అంచనా వేసి రోజూ పై అధికారులకు నివేదిస్తున్నారు.

➤ ఇప్పటికే ప్రీఫైనల్ పరీక్ష జరిగింది. మార్చి మొదటి వారంలో గ్రాండ్ పరీక్ష జరగనుంది. వీటి ద్వారా విద్యార్థులను పూర్తిస్థాయి సన్నద్ధత చేస్తున్నారు.

గడిచిన మూడేళ్లలో జిల్లా వారీ ఫలితాలు

సంవత్సరం	విద్యార్థులు	ఉత్తీర్ణత శాతం	రాష్ట్రంలో జిల్లాస్థానం	ప్రభుత్వ విద్యార్థులు	ఉత్తీర్ణత శాతం
2022-23	22,151	77.74	5	16,834	76.93
2023-24	21,169	89.04	12	15,870	85.97
2024-25	20,684	88.44	5	15,072	84.68

ఉపాధ్యాయ అభ్యర్థులకు ఉగాది కానుక

అచ్యుతాపురం, ఎలమంచిలి, న్యూస్‌టుడే

ఉపాధ్యాయ కొలువు అంటే బీఈడీ, డీఈడీ అభ్యర్థులతోపాటు ఇతర ఉన్నతశ్రేణి విద్యావంతుల్లోనూ ఎంతో ఆసక్తి. పెళ్లి సంబంధానికి వెళ్లే వారిని ఉపాధ్యాయ ఉద్యోగం చేస్తున్నారా? అని కొందరు ప్రశ్నిస్తున్నారంటే దీని క్రేజ్ ఏస్థాయిలో ఉందో? అర్థం చేసుకోవచ్చు. ఉపాధ్యాయ పోస్టులు ప్రతి ఏటా భర్తీ చేస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయడానికి ముందుకొచ్చింది. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఉగాదికి ఉపాధ్యాయ ఉద్యోగ ప్రకటన (డీఎస్సీ) జారీ చేస్తామని ప్రకటించడం అభ్యర్థుల్లో కొత్త ఆశలు చిగురించాయి. గత డీఎస్సీలో కొద్ది తేడాలో ఉద్యోగం పొందలేని అభ్యర్థులతోపాటు కొత్తవారు అదృష్టాన్ని పరిష్కరించుకోవడానికి సిద్ధమవుతున్నారు.

▶▶ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఏప్రిల్ నెలలో 1139 ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకున్నారు. వీటిలో పాఠశాల సహాయకులకు సంబంధించి తెలుగు 24, హిందీ 28, ఇంగ్లిష్ 52, బయాలజీ 52, గణితం 57, వ్యాయామ విద్య 139, ఫిజికల్ సైన్స్ 36, సోషల్ సబ్జెక్టుకు సంబంధించి 88 మందితో పోస్టులను భర్తీ చేశారు. ఎస్జీటీలు 139 పోస్టులకు అభ్యర్థులను నియమించారు.

▶▶ పురపాలికల్లో ఇంగ్లిష్ 3, తెలుగు 2, బయాలజీ 6, గణితం 2, ఫిజికల్ సైన్స్ 3,

కొత్త డీఎస్సీ హామీతో ఉత్సాహం

సోషల్ 3, ఎస్టీసీ తెలుగు 87 మంది నియమితులయ్యారు. ఉర్దూలో 10 పోస్టులకు ఆరుగురు నియమితులు కాగా, మున్సిపల్ యాజమాన్యంలో ఎస్జీటీ (ఉర్దూ)లో 3 పోస్టులకు ఇద్దరే నియమితులయ్యారు. అభ్యర్థులు లేక 5 పోస్టులు ఖాళీగా మిగిలాయి.

▶▶ **వివరాల సేకరణ:** ప్రతి ఏడాది డీఎస్సీ ప్రకటన ఉంటుందని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించడం, సంబంధిత మంత్రి లోకేశ్ ప్రకటన చేయడంతో అధికారులు ఖాళీలపై దృష్టి పెట్టారు. ఉమ్మడి విశాఖ జిల్లా పరిధిలో ఉన్న అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో ఖాళీలపై విశాఖ జిల్లా డీఈఓ ఆరా తీస్తున్నారు. మే 31వ తేదీ ప్రాతిపదికన కసరత్తు చేస్తున్నారు. పదవీ విరమణతో ఏర్పడిన ఖాళీలు కలుపుకొని జిల్లాలో 230 స్కూలు అసిస్టెంట్లు, 190 ఎస్జీటీలు ఉన్నట్లు సమాచారం. వీటిలో కొన్ని పదోన్నతిపై భర్తీ చేయనున్నారు. పాఠశాల విద్యాశాఖ ఆమోదించిన తరువాత పార్యాంశాల వారీగా ఎన్ని ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయనేది అధికారికంగా ప్రకటిస్తారు.

ఖాళీలపై కసరత్తు చేస్తున్నాం

జిల్లాలో ఏమండలంలో ఎన్ని ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ ఉన్నాయనే వివరాలు సేకరిస్తున్నాం. ప్రభుత్వం నివేదిక కోరిన వెంటనే ఇచ్చేందుకు వీలుగా జాబితాలు తయారు చేస్తున్నాం.

– అప్పారావు నాయుడు, డీఈఓ

పెళ్లింట విషాదం

★ చెట్టును ఢీకొన్న కారు ★ వరుడి సోదరి మృతి

బత్తివానిపాలెం వద్ద చెట్టును ఢీకొన్న కారు

బుచ్చెయ్యపేట, కె.కోటపాడు, న్యూస్‌టుడే: పెళ్లి వేడుక ముగిసి కొద్దిసేపైనా గడవక ముందే ఆ ఇంట విషాదం అలుముకుంది. అప్పటివరకు పెళ్లిబాజాలు మోగిన పచ్చని పందిట్లో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల రోదనలు మిన్నంటాయి. వధూవరులు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో వరుడి సోదరి మృతి చెందగా.. వరుడు తీవ్రంగా గాయపడ్డాడు.

వధూవరులు

★ బుచ్చెయ్యపేట మండలం విజయరామరాజు పేటకు చెందిన ముత్యాల జగన్నాథరావుకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. చిన్న కుమారుడు మోహనకుమార్ (28) మాడుగుల మండలం ఎం.కోటపాడు సచివాలయంలో సర్వేయరుగా పనిచేస్తున్నారు. శ్రీకాకుళం పట్టణానికి చెందిన సునందతో (22) శుక్రవారం రాత్రి ఆయనకు వివాహమైంది. పెళ్లి వేడుక ముగిసిన తర్వాత శనివారం ఉదయం కారులో శ్రీకాకుళం బయలుదేరారు. కారులో వధూవరులతో పాటు పెళ్లికొడుకు సోదరి లావణ్య (24) శిరీష (22), హరీశ్ (25), ప్రదీప్ (34) ఉన్నారు. కె.కోటపాడు సమీపంలో బత్తినపాలెం పెట్రోల్ బంకు వద్ద కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లావణ్య తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. వరుడితోపాటు మృతురాలి భర్తకు తీవ్ర గాయాలయ్యాయి.

తొమ్మిది నెలల కిందటే వివాహం

లావణ్య (పాత చిత్రం)

వరుడి సోదరి లావణ్యకు గతేడాది జూన్‌లో విజయనగరం జిల్లా బొండపల్లి మండలం రాచకిండం గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహమైంది. అన్నయ్య పెళ్లి కోసం భర్తతో విజయరామరాజు పేట గ్రామానికి వచ్చిందామె. పెళ్లి వేడుకలో ఉదయం నుంచి అందరితో సరదాగా డ్యాన్సు చేస్తూ సందడి చేసింది. రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. లావణ్య తల్లి గుండెలవిసేలా ఏడుస్తూ సొమ్మసొల్లి పడిపోయారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నర్సీపట్నంలో మెగా జాబ్‌మేళా 24న

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా నర్సీపట్నం రిషి డిగ్రీ కళాశాలలో ఈనెల 24న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు సంస్థ జిల్లా అధికారి ఎన్.గోవిందరావు ఓ ప్రకటనలో తెలిపారు. బహుళజాతి కంపెనీలతో జరిగే జాబ్‌మేళాకు పదో తరగతి, ఐటీఐ, డిప్లమా, డిగ్రీ, పీజీ చదువుకొని, 18 నుంచి 40 ఏళ్ల వయసున్న యువత పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ వివరాలను https:///naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 90000 92227 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

SRI VENKATESWARA STEELS
WE ARE HIRING
A REPUTED WIRE MESH INDUSTRY
1. TALLY or ACCOUNTING Software Skills for GST
2. SUPERVISOR and MARKETING
Experience 2 Years
Interested Candidates Attend Interview within 10 Days at factory premises THALLAPALEM & SUNDARAYYAPETA
Ph: 8688345655, 8985256666

GAYATRI VIDYA PARISHAD
INSTITUTE OF HEALTH CARE AND MEDICAL TECHNOLOGY, VISAKHAPATNAM
MANAGEMENT SEATS AVAILABLE
2025-26 సంవత్సరమునకు పారామెడికల్ (అల్లైడ్ హెల్త్ కేర్) కోర్సులు (MLT, Imaging Technology & Optometry)లలో MANAGEMENT QUOTA సీట్లకు ఈ టెలిఫోన్ నంబర్లకు (9490235902 & 7675855269), 9 AM TO 5 PM సమయంలో సంప్రదించగలరు. మరిన్ని వివరములకు మా వెబ్ సైట్ www.gvpmc.in చూడగలరు.

ఆయుష్‌కు ఆవాసం

నర్సీపట్నం, న్యూస్‌టుడే

ఆయుష్ సేవలు ఊపిరి పోసుకోనున్నాయి. శిథిలావస్థకు చేరిన భవనాలకు మోక్షం లభిస్తోంది. కూలేందుకు సిద్ధంగా ఉన్న వీటిలో ఆయుష్ వైద్యం ఇన్నాళ్లూ అంతంత మాత్రంగా సాగింది. కూటమి సర్కారు చొరవతో కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో నూతన భవనాలు సమకూరనున్నాయి. జిల్లాల్లో ఆరు వైద్యశాలలకు భవన నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి.

☛ రాష్ట్రంలో రెండు దశాబ్దాలు పైగా శిథిల భవనాల వల్ల ఆయుష్ వైద్యం పలు ప్రాంతాల్లో జనానికి చేరువకాలేదు. ఈ పరిస్థితిపై స్పందించిన కూటమి ప్రభుత్వం కేంద్రం నుంచి నిధులు సాధించింది. జాతీయ ఆయుష్ మిషన్ (నామ్) కింద నిధులు విడుదలయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 152 చోట్ల పాత భవనాల స్థానంలో కొత్తవి నిర్మించేందుకు అనుమతి లభించింది. ఉమ్మడి విశాఖ జిల్లాకు 30 మంజూరుకాగా.. అనకాపల్లి జిల్లాలో ఆరు ఉన్నాయి. ఒక్కో భవనానికి రూ.30 లక్షల చొప్పున కేటాయించారు.

ఎలమంచిలిలో నిర్మాణంలో ఉన్న భవనం

అందుబాటులోకి కొత్త భవనాలు

★ ఎ.ఎల్.పురం, ఖండివరం, గవరవరం, కె.కోటపాడు, ఎలమంచిలి, దేవరాపల్లిలో భవనాల నిర్మాణాలు ఏపీఎంఎస్ఐడీసీ ఇంజినీర్ల పర్యవేక్షణలో కొనసాగుతున్నాయి. ఏఎల్‌పురంలో భవన నిర్మాణానికి సభాపతి అయ్యన్నపాత్రుడు జనవరిలో శంకుస్థాపన చేశారు. ఎలమంచిలిలో స్లాబ్ పూర్తకాగా.. తుది దశ పనులు చేయాల్సి ఉంది. మార్చి నెలాఖరులోగా అందుబాటులోకి తీసుకువస్తామని ఈఈ నాయుడు పేర్కొన్నారు. భవిష్యత్తులో అదనంగా మరి కొన్ని భవనాలు మంజూరుకానున్న దృష్ట్యా ఆయుష్ సేవలు పూర్తి స్థాయిలో జనానికి చేరువవుతాయని ప్రాంతీయ ఉప సంచాలకులు (ఆర్‌డీడీ) కె.శ్రీనివాసులు చెప్పారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

అమెరికా "అమ్మకు" అశ్రుతాంజలి
"I have fought the good fight, I have finished the race, I have kept the faith." - 2 Timothy 4:7

జననం 31-3-1935
మరణం 16-2-2026
Smt. DARLENE D LARGE (Late)
ఫౌండర్ ఆఫ్ - HOINA
ఖండాంతరాలు దాటి భారతదేశానికి వచ్చి HOINA సంస్థను స్థాపించి అనాథ పిల్లల మరియు నిరుపేదల సేవే పరమావధిగా భావించి ఎంతోమంది అనాథ పిల్లలను ఉన్నతులుగా తీర్చిదిద్దిన డార్లిన్ డి లార్జ్ గారు మా నుండి భౌతికంగా దూరమైననూ వారి మార్గనిర్దేశం, మధురస్మృతులు మా మదిలో పదిలం. బాధాతప్త హృదయాలతో...
HOINA CHILDREN, GRADUATES, STAFF FAMILY MEMBERS & TRUSTEES
HOMES OF THE INDIAN NATION
కొత్తసుంకరపాలెం, కొత్తవలస

(c) eenadu

పరిసరాల శుభ్రత జీవితంలో భాగం కావాలి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని సంయుక్త కలెక్టర్ శౌర్యమాన్ పటేల్ పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో శనివారం చెత్తాచెదారం తొలగించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వల్ల కాలుష్యం లేని వాతావరణాన్ని పొందవచ్చన్నారు. ప్రజలు, అధికారులు, సిబ్బంది కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లాలన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకూడదన్నారు. ఇళ్ల పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. వ్యర్థాలను తొలగించాలని, ప్లాస్టిక్ రహిత పద్ధతులు, ఘన వ్యర్థాల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం తప్పకుండా ఉండాలన్నారు. అనంతరం అధికారులతో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ, ఏఓ విజయకుమార్, ఎంపీడీఓ ఆశాజ్యోతి, డీఎల్‌పీవో మూర్తి, డిప్యూటీ ఎంపీడీఓ రాము పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఆవరణలో చెత్త సేకరిస్తున్న జేసీ శౌర్యమాన్ పటేల్, డీఆర్వో సత్యనారాయణ

ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ రహిత సమాజమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని జిల్లా అదనపు ఎస్పీలు దేవప్రసాద్, మోహనరావు తెలిపారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎస్పీ కార్యాలయంలో శనివారం పరిసరాల పరిశుభ్రతలో భాగంగా సిబ్బంది శ్రమదానం చేశారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలని సూచించారు.

ఎస్పీ కార్యాలయం వద్ద శ్రమదానంలో పాల్గొన్న సిబ్బంది

జాతీయ తైక్వాండో పోటీలకు నక్కపల్లి విద్యార్థి

నక్కపల్లి, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి విశ్వవిద్యాలయాల పరిధి తైక్వాండో పోటీలకు నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. శివయ్య శనివారం తెలిపారు. విశాఖపట్నంలో ఈనెల 19న నిర్వహించిన ఎంపికల్లో 87 కేజీల విభాగంలో డిగ్రీ బీఎస్సీ రెండో ఏడాది చదువుతున్న గొన్నాబత్తుల మోహన్‌గణేష్ సత్తా చాటడంతో జాతీయ పోటీలకు ఎంపికయ్యారన్నారు. మార్చి 16 నుంచి 20వ తేదీ వరకు పంజాబ్‌లోని జలంధర్‌లో నిర్వహించే పోటీల్లో గణేష్ పాల్గొంటాడని అన్నారు. గణేష్‌ను ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు.

మోహన్‌గణేష్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపల్ తదితరులు

ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచాలి

కశింకోట, న్యూస్‌టుడే: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలను పెంచి ఆసుపత్రుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఎంపీపీ కలగా లక్ష్మీ సూచించారు. తాళ్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం వైద్య, ఆరోగ్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అభివృద్ధి పనులపై చర్చించారు. సర్పంచి రెల్లి నాగాయ్యమ్మ, వైద్యాధికారి సుమ పాల్గొన్నారు.

అతివల అక్షర యజ్ఞం

అచ్యుతాపురం, కశింకోట, న్యూస్‌టుడే

మహిళలను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం ముందుగా వీరిని అక్షరాస్యులు చేయడానికి నాంది పలికింది. విద్యకు దూరమైన మహిళలను గుర్తించి వారితో అక్షరయజ్ఞం చేయిస్తోంది. అతివల ఇంట అక్షరాస్యత ఉద్యమానికి శ్రీకారం చుట్టి విజయవంతంగా నడిపిస్తోంది. అక్షరాంధ్ర పేరుతో గ్రామీణ మహిళలకు చదువు తీపి అందిస్తోంది.

జిల్లాలో 24 మండలాలతోపాటు రెండు మున్సిపాల్టీలు, ఒక నగరపాలక సంస్థల పరిధిలో అక్షరాంధ్ర కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. అక్షరాంధ్ర ఉద్యమంలో అచ్యుతాపురం మండలం జిల్లాలో మొదటిస్థానంలో ఉంది. 3335 మంది రిజిస్ట్రేషన్ చేయించుకోగా వీరంతా 99 శాతం తరగతులకు హాజరవుతూ రికార్డు నెలకొల్పారు. తరగతులకు హాజరయ్యే మహిళలకు పుస్తకాలు పంపిణీ చేస్తున్నారు. అక్షర ఆంధ్రా (అ ఆ) అనే పేరు పెట్టి దీనిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. గత ఏడాది సెప్టెంబర్ 8 నుంచి మహిళలకు ప్రారంభమైన అక్షరయజ్ఞం ఇప్పుడిప్పుడే ఫలితాలు ఇస్తోంది. జీవితంలో అక్షరాలు రాయలేం, సంతకం చేయలేం అనుకొని నిరాశ చెందిన మహిళలు అక్షరాలు నేర్చి వారి ముఖాల్లో ఆనందాన్ని చూస్తున్నారు. డీఆర్‌డీఏ (వెలుగు), మున్సిపాలిటీ, జాతీయ ఉపాధి హామీ పథకం, వయోజన విద్యాశాఖ సంయుక్తంగా ఈకార్యక్రమాన్ని చేపట్టాయి. జిల్లా వ్యాప్తంగా 518 సచివాలయాల పరిధిలో 1255 మంది విద్యా వాలంటీర్ల ద్వారా దీనిని నడిపిస్తున్నారు. ఇప్పటివరకు 93068 మంది పేర్లు నమోదు చేసుకొని అక్షరాలు దిద్దుతుండగా ఇప్పటికే 40 శాతం మంది మహిళలు సంతకాలు చేస్తూ, చిన్నచిన్న పదాలు చదువుతున్నారు. ఈనెల 28న జిల్లాలో ఉన్న 8944 కేంద్రాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రీఫైనల్ పరీక్ష, మార్చి 29న పునాది భాషా సంఖ్య పరిజ్ఞానంపై అంచనా పరీక్ష నిర్వహించనున్నారు.

హరిపాలెంలో కేంద్రంలో వయోజనులు, ఎంపీడీఓ చిన్నారావు, ఏపీఎం శ్రీనివాసరావు

పది మందికి ఒక వాలంటీర్

జిల్లాలో 89,844 మందిని అక్షరాస్యులు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. పది మందికి ఒక వాలంటీర్‌ను నియమించాం. డ్వాక్రా, ఉపాధి హామీలో ఉన్న నిరక్షరాస్యులపై దృష్టి పెట్టాం. వాలంటీర్లకు శిక్షణ ఇచ్చాం. జిల్లాలో 81 శాతం హాజరు నమోదు అవుతోంది. రాష్ట్రంలోనే జిల్లా మూడోస్థానంలో ఉంది. లక్ష్యానికి మించి 3034 పేర్లు నమోదు చేసి పనిచేస్తున్నాం. ప్రతి వారం రెండుసార్లు కలెక్టర్ విజయకృష్ణన్ ప్రత్యేక చొరవ తీసుకొని దీనిని సమీక్షిస్తున్నారు.

– డి.చిన్నికృష్ణ, వయోజనవిద్య సహాయ సంచాలకులు

పెట్రో కారిడార్ అభివృద్ధికి బృహత్తర ప్రణాళిక

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: విశాఖ పట్నం-కాకినాడ పెట్రో కెమికల్, పెట్రోలియం పెట్టుబడి ప్రాంతీయ పట్టణాభివృద్ధి సంస్థ బృహత్తర ప్రణాళికను ఆగస్టులోగా పూర్తి చేయాలని వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్‌భరత్ తెలిపారు. అనకాపల్లిలో శనివారం బృహత్తర ప్రణాళికపై అభిప్రాయాల సేకరణ వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రో కారిడార్ కాకినాడ పట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లోని 10 మండలాలు, 97 గ్రామాల్లో విస్తరించింది న్నారు. 640 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉందని, బృహత్తర ప్రణాళికలో భాగంగా సంబంధిత ప్రాంతాల్లో సమస్యలు తెలియజేయాలని కోరారు. పరిశ్రమలు, రోడ్లు, రేవులను కలుపుతూ అభివృద్ధిపై సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ నీతి ఆయోగ్ ప్రకటించిన తొమ్మిది జిల్లాలతో కూడిన విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ వల్ల అనకాపల్లి, కాకినాడ, విశాఖపట్నం జిల్లాల్లో ప్రైవేటు సంస్థలు ఎంఓయూలతో వస్తున్నాయన్నారు. కాకినాడ గేట్‌వే పోర్ట్, నక్కపల్లి యాంకర్ పోర్టు వంటి కొత్త ఓడరేవులు సముద్ర ఎగుమతి సామర్థ్యాన్ని గణనీయంగా పెంచడంతోపాటు ప్రపంచ వాణిజ్య సంబంధాలను మెరుగు పరుస్తాయన్నారు. జేసీ శౌర్యమాన్ పటేల్, వీకేవీసీపీఐఆర్ జాయింట్ డైరెక్టర్ శిల్ప, కాకినాడ జడ్పీ సీఈఓ లక్ష్మణ్, అనకాపల్లి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రామారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్‌భరత్

హిందువుల మనోభావాలు దెబ్బతీస్తే సహించం

అనకాపల్లి, న్యూస్‌టుడే: పవిత్రమైన వేంకటేశ్వర స్వామి ఫొటోతో వైకాపా నాయకులు వికృత చేష్టలు చేస్తున్నారని తెదేపా, భాజపా, జనసేన జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, పంచకర్ల రమేష్ బాబు ఆరోపించారు. ఎంపీ క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. శాసనమండలిలో జోళ్లు వేసుకుని వెంకన్న చిత్రపటాలు పట్టుకున్నారని తెలిపారు. వైకాపా హయాంలో భక్తులు సమర్పించే తలనీలాల్లోనూ కోట్లాది రూపాయలు స్వాహా చేశారన్నారు. జగన్ హిందూ సంప్రదాయాలను తుంగలో తొక్కారన్నారు. దేవాలయాలకు పట్టువస్త్రాలను భార్యాభర్తలు తీసుకెళ్లాల్సి ఉన్నా.. జగన్ ఏనాడూ తన భార్యను తీసుకువెళ్లలేదని గుర్తు చేశారు. హిందువుల మనోభావాలను దెబ్బతీస్తే సహించేది లేదన్నారు. నాయకులు పీలా గోవిందసత్యనారాయణ, బుద్ధ నాగజగదీశ్వరరావు, ప్రగడ నాగేశ్వరరావు, మళ్ల సురేంద్ర, ఈర్ల శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న భాజపా, జనసేన, తెదేపా జిల్లా అధ్యక్షులు

అభివృద్ధిని గుర్తించండి: సుందరపు

ఎలమంచిలి, అచ్యుతాపురం, న్యూస్‌టుడే: అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ కోరారు. శనివారం ఎలమంచిలిలో నియోజకవర్గ స్థాయిలో వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజావాణిలో వచ్చిన వినతులను సత్వరం పరిష్కరించాలన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి వాటిని సత్వరం పరిష్కరించాలన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పనే లక్ష్యంగా పెట్టుకున్నానన్నారు. యానాద్రి కాలువ పనులు పూర్తి చేయడానికి కొత్త గుత్తేదారును పిలవాలన్నారు. ఆక్రమణలు తొలగించడంలో అధికారులు చొరవ చూపాలన్నారు. ఈనెల 28న రాంబిల్లి మండలంలో మంత్రి లోకేశ్ పార్కా కంపెనీకి శంకుస్థాపన చేస్తారన్నారు. నియోజకవర్గంలో పరిశ్రమలు భారీగా వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నుంచి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అచ్యుతాపురంలో పైవంతెన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. జగన్ ఐదేళ్లు చేసిన విధ్వంసాన్ని, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజలు గుర్తించాలని కోరారు. విస్తరణలో భాగంగా తొలగించాల్సిన భవనాలపై సమీక్ష నిర్వహించారు. పైవంతెన వల్ల కొంత ట్రాఫిక్ ఇబ్బంది ఉంటుందని, ప్రజలు సహకరించాలన్నారు. ప్రమాదాల నివారణకు అందరూ రోడ్డు భద్రతకు సహకరించాలన్నారు. రాంబిల్లికి గూగుల్ సంస్థను తీసుకొచ్చామని పూడిమడక వద్ద ఎన్టీపీసీ నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. రికార్డుస్థాయిలో పైవంతెన పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

పోలీసులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే విజయకుమార్

ప్రారంభానికి బస్‌స్టేషన్ సిద్ధం

కశింకోట, న్యూస్‌టుడే: కశింకోటలో బస్‌స్టేషన్‌ను ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నారు. పాత బస్‌స్టేషన్ మరమ్మతులకు గురవడంతో మట్టి రహదారి కావడంతో కొద్దిపాటి వర్షానికి బురదగా మారేది. బస్సులు లోపలకు రావడానికి అవకాశం లేక జాతీయ రహదారి మీదుగానే వెళ్లిపోయేవి. దీంతో బస్సుల కోసం ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడడంతో కూటమి నాయకులు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే చొరవ చూపడంతో పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో ఎంపీపీ నిధుల కింద రూ.3 లక్షలతో అభివృద్ధి పనులు, రూ.2.5 లక్షలతో సామాజిక మరుగుదొడ్లు, జిల్లా పరిషత్ నిధుల రూ.20 లక్షలతో ప్లాట్‌ఫాం పనులు పూర్తయ్యాయి.

రూపుదిద్దుకున్న బస్‌స్టేషన్

గుప్త నిధుల పేరిట మోసం

కొత్తకోట గ్రామీణం, న్యూస్‌టుడే : గుప్త నిధులున్నాయని, వాటిని బయటకు తీస్తామని నమ్మించి మోసం చేసిన నిందితులను శనివారం పోలీసులు రిమాండ్‌కు పంపించారు. తెలంగాణ రాష్ట్రం వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు కొత్తకోట పోలీసు స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పెబ్బేరుకు చెందిన కుమ్మరి వెంకటేశ్ భార్య పద్మకు నాలుగేళ్ల క్రితం అనారోగ్యానికి గురైతే జోగులాంబ గద్వాల జిల్లా శాంతినగర్‌కు చెందిన బావమరిది నగేశ్‌కు చెప్పారు. ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా ఆదోని మండలం బైచిగేరి గ్రామానికి చెందిన జావలగిరి దుర్గా సింగ్ వద్దకు తీసుకెళ్లారు. పొలంలో లేదా ఇంట్లో గుప్త నిధులున్నాయని అందుకే పద్మ అనారోగ్యానికి గురవుతోందని, వాటిని బయటకు తీయకపోతే ఆమె ప్రాణాలకు ప్రమాదమని భయభ్రాంతులకు గురిచేశాడు. భయపడిన వెంకటేశ్ వాటిని తీసేందుకు ఒప్పుకొన్నారు. ఉండవల్లిలోని పొలంలో దుర్గాసింగ్, విశాఖపట్నంకు చెందిన రవిశంకర్, హైదరాబాద్‌కు చెందిన ప్రవీణ్ కుమార్, అనూష, విజయవాడకు చెందిన సాయిమాస్టర్‌తో కలిసి తవ్వకాలు జరిపారు. అక్కడ ఏమీ లభించకపోవడంతో పెబ్బేరులోని ఇంట్లో పూజలు చేసి తవ్వకాలు జరిపారు. ఆ సమయంలో యజమానిని బయటకు పంపించి, ఇది వరకే హైదరాబాద్‌లో కొనుగోలు చేసిన లక్ష్మీదేవి విగ్రహాన్ని భూమిలో పాతి పెట్టారు. కొద్ది సేపటికి వెంకటేశ్, పద్మను పిలిచి వారి సమక్షంలో మళ్లీ గుంత తవ్వి లక్ష్మీదేవి విగ్రహాన్ని బయటకు తీశారు. బహిరంగ మార్కెట్లో విలువ రూ.150 కోట్ల నుంచి రూ.180 కోట్ల వరకు ఉంటుందని, దీన్ని విక్రయించాలంటే దిల్లీకి వెళ్లాలని, అక్కడ హైదరాబాద్‌కు చెందిన ముకుందం కుమార్, సాయిమాస్టర్ విక్రయిస్తారని దుర్గాసింగ్ నమ్మించాడు. అక్కడికి వెళ్లడానికి పలు విడతల్లో రూ.40 లక్షలు వసూలు చేశాడు. విగ్రహం అమ్మకం కాకపోవడంతో మోసపోయాయమని గుర్తించి బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు శనివారం దుర్గాసింగ్, ముకుందం కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. మిగతా వారు పరారీలో ఉన్నారని డీఎస్పీ వివరించారు. కేసును ఛేదించిన సీఐ రాంబాబు, పెబ్బేరు ఎస్సై యుగంధర్‌రెడ్డిలకు రివార్డులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. నిందితుల నుంచి రూ.12 లక్షలు విలువ చేసే కారు, చరవాణులను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

కోళ్ల దొంగల కోసం కాస్తే! కలప దొంగలు దొరికారు!!

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: కోళ్లు, మేకల దొంగలను పట్టుకోవడానికి రాత్రివేళ వాహన తనిఖీలు నిర్వహిస్తున్న నాతవరం పోలీసులకు ఎలాంటి అనుమతులు లేకుండా వ్యాన్‌లో తరలిస్తున్న తునికి కలప పట్టుబడింది. శుక్రవారం రాత్రి కొయ్యూరు మండలం ఆడాకుల సమీపంలో పట్టుబడిన ఈ వ్యాన్‌ను నాతవరం ఎస్సై తారకేశ్వరరావు అటవీ అధికారులకు అప్పగించారు. ఇది కృష్ణదేవిపేట అటవీ రేంజ్ పరిధి కావడంతో కలపని శనివారం నర్సీపట్నం నుంచి గొలుగొండ కలప డిపోకి తరలించారు. పోలవరం జిల్లా రాజవొమ్మంగి అడవుల్లో తునికి చెట్లు నరికించి ఇలా తరలిస్తున్నారని ఎస్సై పరిశీలనలో వెల్లడైంది. తునిలో దాదాపు రూ. 50 వేల విలువ చేసే ఈ కలప.. తమిళనాడు చేరేసరికి దాదాపు రూ.2 లక్షలు వరకు పలుకుతుందని చెబుతున్నారు.

నకిలీ కరుంగలి మాలలు?

ఇటీవలి కాలంలో అనేకమంది కరుంగలి మాలలు ధరిస్తున్నారు. గట్టిగా నల్లగా ఉండే కరుంగలి కలప నుంచి చేసిన పూసలతో మాలలు వేల రూపాయలు ఖరీదు చేస్తుంటాయి. దాదాపు వీటిని పోలి ఉండేలా తునికి చెట్ల నుంచి పూసలు తయారు చేసి నకిలీ మాలలు మార్కెట్లలో విక్రయాలకు ఉంచుతున్నారని పోలీసు, అటవీ సిబ్బంది చెబుతున్నారు. దాదాపు మూడేళ్ల క్రితం యర్రవరం చెక్‌పోస్టు వద్ద కలపతో వస్తున్న వ్యాన్‌ను స్వాధీనం చేసుకుని పరిశీలించి నల్ల తుమ్మగా గుర్తించి వదిలిపెట్టేశారు. అదే వ్యాన్‌ను కాకినాడ జిల్లా కోటనందూరు వద్ద తుని అటవీ అధికారులు స్వాధీనం చేసుకుని పరిశీలించినప్పుడు వ్యాన్‌లో కలప తుమ్మికగా నిర్ధారించారు. ఈ ప్రాంతంలోని గిరిజనులు బీడీ ఆకులు సేకరించుకోవడానికి తప్ప మరెందుకూ పనికి రావని భావించే ఈ చెట్లు రాష్ట్రాలు దాటి తరలించడం వెనుక కరుంగలి మాలలకు పెరుగుతున్న డిమాండే కారణమని చెబుతున్నారు.

★ తుమ్మిక చెట్లని నరికేసిన ఘటన 2023లో వెలుగుచూసినప్పుడు ఎక్కడెక్కడ చెట్లు నరికివేతకు గురయ్యాయో అధికారులు అడవుల్లోకి వెళ్లి గుర్తించారు. పట్టుబడ్డ వాటిలో కొన్ని చెట్లు అటవీ హక్కు చట్టం ప్రకారం గిరిజనులు పొందిన భూమిలోనివని విజిలెన్స్ అధికారులు అప్పట్లో గుర్తించారు. మళ్లీ ఇప్పుడు అనుకోకుండా నాతవరం పోలీసులకు తునికి కలప పట్టుబడింది. రాజవొమ్మంగి ప్రాంతం నుంచి ఈ చెట్ల అక్రమ రవాణా ఎక్కువగానే ఉందని ఆ ప్రాంతీయులు చెబుతున్నారు. తనిఖీలో 97 తునికి ముక్కలు పరిమాణం 1.2 సీఎంటీలని గొలుగొండ అటవీ సిబ్బంది తెలిపారు.

నాతవరం పోలీసులకు పట్టుబడిన తునికి కలప

ఆకట్టుకున్న భువనవిజయం

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ప్రపంచ మాతృభాషా దినోత్సవం పురస్కరించుకుని ఎలమంచిలి జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన భువనవిజయం సభ అందరినీ ఆకట్టుకుంది. శ్రీకృష్ణదేవరాయలు, ఆయన ఆస్థానంలోని అష్టదిగ్గజాల వేషధారణలో విద్యార్థులు మాతృభాష గొప్పతనాన్ని వివరిస్తూ ప్రదర్శనను రక్తికట్టించారు. తెలుగు ఉపాధ్యాయులు జయంతి, లీలావతి ప్రధానోపాధ్యాయురాలు సుశీల, రాంబాబు, సునీత తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు.

ఎలమంచిలి జడ్పీ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థుల ప్రదర్శన

28న జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం

విశాఖపట్నం, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశాన్ని ఈనెల 28న నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మేరకు 37 అంశాలతో సిద్ధం చేసిన అజెండా కాపీలను శనివారం కార్పొరేటర్లకు అందజేశారు. ఆయా అంశాల్లో ఉద్యోగులకు సంబంధించి కొన్నింటికి చోటిచ్చారు. విద్యుత్తు విభాగం ఒప్పంద కార్మికులు 68 మందిని కొనసాగించేలా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి వేతనాలు మంజూరు చేశారు. పారిశుద్ధ్యం, భూగర్భ మురుగునీటి వ్యవస్థలో పని చేస్తున్న కార్మికులకు పెంచిన వేతనాలు అమలు చేసేలా ప్రతిపాదించారు. అనకాపల్లి 81వ వార్డులో అభివృద్ధి పనులకు, రూ.5.57 కోట్ల వ్యయంతో రైల్వే క్రాసింగ్‌ల వద్ద తాగునీరు, భూగర్భ మురుగునీటి వ్యవస్థ పైపులైన్లు మార్చడానికి ప్రతిపాదించారు. రూ.4 కోట్ల వ్యయంతో 95వ వార్డులో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రస్తావించారు. రూ.4.49 కోట్ల వ్యయంతో ఒకటో వార్డులో కాలువల నిర్మాణ అంశాన్ని అజెండాలో చేర్చారు. 71వ వార్డులో రూ.1.83 కోట్లతో బీటీ రహదారి ఏర్పాటుకు, 17వ వార్డు ఎంవీపీకాలనీలో గెడ్డపై రక్షణ గోడ నిర్మాణానికి ప్రతిపాదించారు. వీటితో పాటు ఇతర అంశాలను పొందుపరిచారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి

ఎస్.రాయవరం, నక్కపల్లి, న్యూస్‌టుడే: ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని డిప్యూటీ డీఈఓ అప్పారావు తెలిపారు. హెచ్ఎం ప్రసాద్, ఉపాధ్యాయులతో కలిసి శనివారం రాత్రి కొరుప్రోలు జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు కొర్ని అప్పలకొండ ఇంటి వద్ద సాయంత్రం ఆరు నుంచి రాత్రి 9 గంటల వరకు నిర్వహిస్తున్న తరగతులను పరిశీలించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. జానకయ్యపేటకు చేరుకుని అక్కడి విద్యార్థులతో మాట్లాడి ప్రగతిని అంచనా వేశారు.

విద్యార్థులకు సూచనలిస్తున్న డిప్యూటీ డీఈఓ అప్పారావు

విస్తరణ పనుల అడ్డగింత

మునగపాక, న్యూస్‌టుడే: అనకాపల్లి-అచ్యుతాపురం రహదారి విస్తరణకు తమ జిరాయితీ భూములు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నా, పరిహారం చెల్లించకుండా తమ భూముల్లో విస్తరణ పనులు ఎలా చేపడతారని తహసీల్దార్ సత్యనారాయణను నిర్వాసితులు నిలదీశారు. మునగపాక పరిధిలో రహదారి విస్తరణలో భాగంగా విద్యుత్తు స్తంభాల ఏర్పాటుకు శనివారం అధికారులు మార్కింగ్ ఇచ్చే పనులను నిర్వాసితులు కాండ్రేగుల జగ్గారావు, ఆడారి అచ్చింనాయుడు, కొణతాల వెంకటరావు, జగ్గఅప్పారావు, ఆళ్ల సాంబశివరావు తదితరులు అడ్డగించారు. దీంతో అధికారులు వెనుదిరిగారు.

విద్యార్థి మృతికి కారణమైన వారిని శిక్షించాలి

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: కొండెంపూడిలో విద్యార్థి మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని మృతుని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. పదో తరగతి విద్యార్థి రెండు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఏ తప్పు చేయకపోయినా తనపై నింద మోపి బెదిరించడం వల్లే చనిపోతున్నానని.. ముగ్గురు పేర్లను ఫోన్‌లో రికార్డుచేసి బలవన్మరణానికి పాల్పడ్డాడని అన్నారు. విద్యార్థి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు కలిసి శనివారం సాయంత్రం స్టేషన్‌కి వెళ్లి పోలీసులను కలిశారు.

వడ్డాది ప్రీమియర్ లీగ్‌కు సన్నాహాలు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాది ప్రీమియర్ లీగ్ (వీపీఎల్) పేరుతో క్రికెట్ టోర్నమెంటును నిర్వహించడానికి స్థానిక యువకులు సన్నాహాలు చేస్తున్నారు. వెంకటేశ్వరస్వామి 153వ కల్యాణోత్సవాల సందర్భంగా మార్చి 1న పోటీలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి గోడ పత్రికలను ముద్రించి ప్రచారం చేస్తున్నారు. పూర్వ విద్యార్థులందరూ ఈ పోటీలలో పాల్గొననున్నారు. క్రీడల్ని ప్రోత్సహించడానికి ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

వడ్డాదిలో వీపీఎల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

1న సాగర ఘోష బహిరంగ సభ

అనకాపల్లి పట్టణం: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలుచేయాలని కోరుతూ మార్చి 1న విశాఖపట్నంలో నిర్వహించనున్న సాగర ఘోష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రీ పింఛన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను శనివారం యూనియన్ సభ్యులతో కలిసి విడుదల చేశారు. విశాఖలోని జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగులకు రావాల్సిన రూ. 33 వేల కోట్ల బకాయిలు విడుదల చేయాలని, లేకుంటే సరైన ప్రత్యామ్నాయం చూపాలన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. సంఘ సభ్యులు రాజన్న, సన్యాసినాయుడు, ఎడ్ల కిశోర్ పాల్గొన్నారు.

పోస్టర్‌ను విడుదల చేస్తున్న సంఘ సభ్యులు

16 ఎకరాల్లో జీడిమామిడి తోట దగ్ధం

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: కొక్కిరాపల్లి శివారు రెల్లి కాలనీలో శనివారం మధ్యాహ్నం జీడిమామిడి తోటల్లో భారీగా మంటలు చెలరేగాయి. కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, స్థానిక యువకులు అగ్నిమాపక, విద్యుత్తు అధికారులకు సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకొని మంటలను అదుపు చేశారు. అప్పటికే సుమారు 16 ఎకరాల్లో పూతదశలో ఉన్న జీడిమామిడి తోటలు కాలిపోయాయి. పూత దశలో ఉన్న తోటలు కాలిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు నష్ట పరిహారం ఇప్పించాలని కోరుతున్నారు. కాల్చిన పడేసిన సిగరెట్, చుట్టలే ఈ ప్రమాదాలకు కారణంగా భావిస్తున్నారు. ఎక్కడపడితే అక్కడ వీటిని పడివేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అగ్నిమాపక అధికారులు సూచించారు.

మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ మృతి

మునగపాక, న్యూస్‌టుడే: మునగపాక మండలం గణపర్తి వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ మృతిచెందింది. మతిస్థిమితంలేని మహిళ గణపర్తి వంతెన వద్ద తిరుగుతూ వాహనంపై వెళ్తున్న వారికి అడ్డంగా రావడంతో ప్రమాదం జరిగింది. తీవ్రంగా గాయపడిన మహిళను అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ప్రసాదరావు తెలిపారు.

తూలిపడి తలకు గాయం.. ఆటో ఢీకొని దుర్మరణం

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: పొట్టకూటి కోసం బిహార్ నుంచి బియ్యం మిల్లులో పని చేసేందుకు వచ్చాడు. మూత్ర విసర్జనకు రోడ్డు దాటి వెళ్లాడు. తూలిపడి రోడ్డుపై వెనక్కి పడటం, ఆ సమయంలో అటుగా వేగంగా వస్తున్న ఆటో అతడి మీదుగా వెళ్లడంతో అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. ఈ ఘటన నాతవరం మండలం వైబీపట్నంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై తారకేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్‌కు చెందిన నరేష్ మహాతో (40) వైబీ అగ్రహారంలోని రైస్ మిల్లులో కూలీగా పనిచేస్తున్నాడు. ఉదయం 9 గంటల సమయంలో మిల్లు నుంచి బయటకు వచ్చిన అతడు మూత్ర విసర్జన చేసేందుకు రోడ్డు దాటి వెళ్లాడు. అనారోగ్యంతోపాటు మద్యం తాగి ఉండటంతో ఆ మత్తులో తూలి రోడ్డుపై పడటంతో తలకు గాయమైంది. ఆ సమయంలో గన్నవరం మెట్ట నుంచి వైబీపట్నం వైపు వస్తున్న ఆటో డ్రైవర్ గమనించి ముందు చక్రాన్ని తప్పించినప్పటికీ వెనుక చక్రం అతడి మీదుగా ఎక్కేసింది. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సబ్బవరంలో జాతీయ వీల్‌ఛైర్ క్రికెట్ పోటీలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం గుల్లేపల్లిలో 5వ జాతీయ వీల్‌ఛైర్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించనున్నట్లు ఏసీఏ డిఫరెంట్ ఏబుల్ కమిటీ ఛైర్మన్ ఎస్.రామన్‌సుబ్బారావు, కార్యదర్శి వై.సూర్యనారాయణ తెలిపారు. శనివారం పీఎంపాలెం ఏసీఏ-వీడీసీఏ బి-మైదానంలో సంబంధిత వివరాలను వెల్లడించారు. ఏసీఏ ఆధ్వర్యంలో వీల్‌ఛైర్ క్రికెట్ అసోసియేషన్ (డబ్ల్యూసీఏఐ), దివ్యాంగుల క్రికెట్ అసోసియేషన్ (డీసీఏ) సంయుక్తంగా ఈ నెల 23 నుంచి 26 వరకు పోటీలు జరుగుతాయన్నారు. ఈస్ట్ జోన్ విభాగంలో ఏపీ, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల జట్లు పోటీల్లో పాల్గొంటాయన్నారు. సంబంధిత టోర్నీ బ్రోచర్‌ను ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ (చిన్ని), ఎంఎస్ఎంఈ ఛైర్మన్ టి.శివశంకర్‌రావు, ఎమ్మెల్యే పంచకర్ల సందీప్, నాయకులు గండి బాబ్జీ తదితరులు వేర్వేరుగా ఆవిష్కరించారన్నారు. ఏపీ పవర్ కమిటీ సభ్యుడు బొడ్డేపల్లి రఘు, అభయ్‌ప్రతాప్‌సింగ్ తదితరులు హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులు సంబంధిత టోర్నమెంట్ బ్రోచర్‌ను ప్రదర్శించారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	115	110
లైవ్	142	130
డ్రెస్డ్	206	230
స్కిన్‌లెస్	234	240

(c) eenadu

తెరపై ఈనాడు

అనకాపల్లి పట్టణం: రాజా: **హాయ్ బల్వంత్** రామచంద్ర: **నిలవే** వెంకటేశ్వర: **స్కయ్ ఉదయం, మొదటి ఆట, చథా పత్ర మేట్నీ, రెండోఆట,** సత్యనారాయణ స్క్రీన్1: **అనగనగా ఒకరాజు,** స్క్రీన్2: **ఆల్ఫా** పర్తిసాయి: **మన శంకర వరప్రసాద్‌గారు** షిర్డిసాయి: **విత్‌లవ్, అచ్యుతాపురం:** శ్రీబాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-1: **కపుల్ ఫ్రెండ్లీ** స్క్రీన్-2: **ఫంకీ**

పీజీఆర్ఎస్ ఫిర్యాదులపై సమీక్ష

అనకాపల్లి గ్రామీణం: తహసీల్దార్ కార్యాలయంలో శనివారం పీజీఆర్ఎస్ ఫిర్యాదులపై తహసీల్దార్ ఆనందరావు సమీక్షించారు. తుమ్మపాల, కోడూరు, చింతనిప్పుల అగ్రహారం గ్రామాల్లో మ్యుటేషన్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. మండల స్థాయి కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో భూ సమస్యల ఫిర్యాదులపై విచారణ చేపట్టారు. ఎంపీడీవో ఆశాజ్యోతి, వీఆర్‌ఓలు, సర్వేయర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

పంట కాలువలో ప్లాస్టిక్ వ్యర్థాలు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్లాస్టిక్ వ్యర్థాలు పంట కాలువల్లో డంపింగ్ చేస్తున్నారు. ఫలితంగా కాలువలు ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయి సాగునీరు కలుషితం అవుతోంది. ఈ నీరు పొలాలను తడుపుతూ మిగులు నీరు చెరువుల్లోకి చేరడంతో ఇవి గుట్టలుగా పేరుకుపోతున్నాయి. పచ్చని పొలాలకు సాగునీరు అందించే కాలువలు ఇలా రూపు మారి పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పట్టణంలోని చెత్తతో పాటు రాత్రుళ్లు కాలువ గట్టుపై మద్యం తాగి సీసాలు ప్లాస్టిక్ గ్లాసులు కాలువలో పడేస్తున్నారు.

పంటకాలువ గేట్ల వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలు

‘చిరు’ ధాన్యం... ఉపాధి మార్గం

శిక్షణ పొందుతున్న మహిళలు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: మహిళామణుల దృక్పథం మారింది. ఇంటి వద్ద ఉంటూనే ‘చిరు’ పారిశ్రామికవేత్తలుగా మారే దిశగా అడుగులు వేస్తున్నారు. ప్రస్తుతం ఆరోగ్యంపై అందరికీ శ్రద్ధ పెరిగింది. చిరు ధాన్యాల వినియోగం రోజురోజుకి పెరుగుతోంది. వీటితో చేసిన ఆహార పదార్థాలకు డిమాండ్ పెరుగుతోంది.

★ పాయకరావుపేటలోని తాండవ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో పాయకరావుపేట, నక్కపల్లి, తుని మండలాలకు చెందిన మహిళా రైతులకు ట్రైనింగు, ప్యాకింగు, గ్రేడింగు, మార్కెటింగుపై తర్ఫీదు పొందుతున్నారు. కొర్రలు, సామలు, జొన్నలు, అరికెలు, ఊదలతో లడ్డులు, కేకులు, ప్రొటీన్ పౌడరు, బిస్కెట్ల తయారీపై మెలకువలు నేర్పిస్తున్నారు. కాల్షియం, ఫైబర్, ఐరన్ ఎక్కువగా ఉండటం వల్ల మధుమేహ బాధితులు సైతం పిండి పదార్థాలు తినే వీలుంది. మునగాకు, మెంతి, కరివేపాకు పొడిల తయారీ విధానంపై అవగాహన మెంచుకుంటున్నారు. నాబార్డు, భారత చిరుధాన్యాల పరిశోధన సంస్థ సహకారం అందిస్తోంది. మహిళలకు బ్యాంకుల నుంచి రుణసౌకర్యం, ఉచితంగా విత్తనాలు సరఫరా చేస్తున్నామని సంఘం సీఈఓ జీవీవీ సత్యనారాయణ తెలిపారు. ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్‌లో ఉత్పతులు పెట్టి అమ్మకాలు చేపట్టనున్నామన్నారు.

తృణధాన్యాలతో ఆహార ఉత్పత్తుల తయారీపై శిక్షణ పొందుతున్న మహిళలు

స్వయం ఉపాధికి దగ్గర దారి..

తృణధాన్యాల ఉత్పత్తుల మార్కెటింగుతో ఇంటి వద్ద ఉంటూనే స్వయం ఉపాధి పొందే అవకాశం దక్కింది. తక్కువ శ్రమతో ఆరోగ్యకరమైన పదార్థాల తయారీపై పట్టు చిక్కింది. బలవర్ధకమైన ఆహారాన్ని వీటితో వినియోగదారులకు అందించొచ్చు. –కె.సంధ్య, సత్యవరం

మెలకువలు నేర్చుకున్నా...

కరివేపాకు, మెంతి, పుదీనా పొడులు చేయడంపై మెలకువలు నేర్చుకున్నా. ఎక్కువ కాలం నిల్వ ఉండే సూచనలు నిపుణులు అందించారు. ప్రతి మహిళ ఆహారంలో పొడులను భాగం చేయాలి. మంచి ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చు. – సీహెచ్.దుర్గ, డి.ఎల్.పురం

సొంతంగా వ్యాపారం ప్రారంభిస్తా

చిరుధాన్యాల ఉత్పత్తులతో సొంతంగా వ్యాపారం ప్రారంభిస్తా. కొంతమంది మహిళలకు ఉపాధి కల్పించే అవకాశముంది. ఆన్‌లైన్ మార్కెటింగు అవకాశాలను సద్వినియోగం చేసుకుంటాం. – పి.వెంకటలక్ష్మి, చామవరం

పోషకాలు ఘనం

చిరు ధాన్యాల ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉంది. ఆరోగ్య పరంగా మేలు చేస్తాయి. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల అందరికీ ప్రయోజనం. ఆహార పదార్థాల తయారీపై శిక్షణ ఇస్తున్నాం. మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి. – ఎస్.మీనాక్షి, గృహ విజ్ఞానశాస్త్రవేత్త, బీసీటీ కృషి విజ్ఞానకేంద్రం

వైకాపా అపచారంపై వెంకన్నకు పూజలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: వైకాపా నాయకులకు మంచి బుద్ధి ప్రసాదించాలని అంజయ్యకాలనీలోని వేంకటేశ్వరస్వామికి తెదేపా నాయకులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు మాట్లాడుతూ పెద్దల సభ అయిన శాసన మండలిలో సభ్యులు రౌడీల్లా ప్రవర్తించారన్నారు. శాసన మండలిలో స్వామి వారి చిత్రపటాలు పట్టుకొని జోళ్లు ధరించి అపచారం చేశారన్నారు. భోగలింగేశ్వరస్వామి దేవస్థానం ఛైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ, గోవిందరామాలయం ఛైర్మన్ బోడి వెంకటరావు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న తెదేపా నాయకులు

పెంజెరువు వద్ద కంకర తవ్వకాలపై ఫిర్యాదు

ఎలమంచిలి: పెంజెరువు సమీపంలో డీ పట్టా భూముల్లో కంకర తవ్వకాలు చేపడుతున్నారని స్థానికులు శనివారం తహసీల్దార్ వరహాలుకు ఫిర్యాదు చేశారు. ఇక్కడ యంత్రాల సాయంతో రాత్రులు కంకర తవ్వి అమ్ముకుంటున్నారని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ఆయన ఆర్ఐని ఆ ప్రాంతానికి పంపించి విచారణ చేపట్టారు.

WALK IN INTERVIEW on 24th & 25th Feb-2026
Amul THE TASTE OF INDIA
డిస్పాచ్ క్లర్క్ Qlf: Degree with Computer knowledge
ఎలక్ట్రీషియన్ Qlf: Electrical ITI
CIP ఆపరేటర్ Qlf: Elec. ITI/Fitter
రిఫ్రిజిరేషన్ ఆపరేటర్ Qlf: Refregeration ITI/Elec. ITI
*Experience in similar field is an added advantage Freshers also entertained
SUPRAJA DAIRY PVT. LTD.
APIIC Road, Atchutapuram (V), Atchutapuram (M), Anakapalli Dt.
7619257024
kumaraswamy@suprajadairy.in

PUBLIC NOTICE

Under the instructions of my client **M/s. SHRIRAM FINANCE LIMITED, ANAKAPALLI Branch, Anakapalli District**, I issue the following notice to general public. My client intends to grant loan to **Mr. BUDDA SURYA NAGA JAGADEESWARA SIVA NAIDU** S/o. Nooka Appa Rao by keeping the below mentioned schedule property of **SMT. PILLA GANASIRI SANTOSHI SITA LAKSHMI,** W/o Budda Surya Naga Jagadeeswara Siva Naidu as Security by way of Registered Mortgage. As such if any one has any claims, charges, mortgages, Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices, otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Anakapalli District, Anakapalli Revenue Division, Anakapalli District Registrar Area, Anakapalli Sub-District, Anakapalli Mandalam, Venkupalem Gram panchayat area, Sitanagaram Sivaru Venkupalem Village accounts Gramkantam S. No.346-1 site measuring East to West 35 feet or 21.33 meters and North to South 35 feet or 21.33 meters totaling 136.11 Sq. yards or 156.077 Sq. meters of site together with RCC building consisting of ground floor with plinth area of 1190 SFT, first floor with plinth area of 1190 SFT and second floor with plinth area of 1190 SFT bearing D. No.3-515, assessment no.515 is bounded by:

East	Remaining vacant site of donor (Budda Surya Naga Jagadeeswara Siva Naidu)
South	Panchayat CC Road
West	House of Kalla Tatayya Naidu
North	Remaining vacant site of donor (Budda Surya Naga Jagadeeswara Siva Naidu)

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments,
Behind Rythu Bazar, Seethammadhara,
Visakhapatnam-13. Mobile No.**9885166648**
Mail: **sreenivaskoduri@gmail.com**

VISAKHAPATNAM
Dt.21.02.2026.

అ వీ ఇ వీ

మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: మత్తు పదార్థాలకు బానిసలై, బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని ఎస్సై విభీషణరావు విద్యార్థులకు సూచించారు. ధర్మవరం - అగ్రహారం జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి పోక్సో చట్టం, సైబర్ నేరాలు, రహదారి భద్రతపై అవగాహ కలిగి ఉండాలని కోరారు. ప్రధానోపాధ్యాయిని ఎంఎన్ఎస్ ప్రశాంతి, ఉపాధ్యాయులు లలితాంబ, శ్రీను, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలపై శిక్షణ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా శిక్షణ ఇవ్వడం వల్ల ఫలితాలు ఉంటాయని డైట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైకుంఠరావు తెలిపారు. కళాశాలలో ఏంబీఏ విద్యార్థులకు ఆరురోజుల పాటు నిర్వహించిన శిక్షణ శనివారంతో ముగిసింది. మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలపై శిక్షణ అందించారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత రేపు

మునగపాక: పాటిపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు సోమవారం విద్యుత్తు సరఫరా నిలుపుదల చేస్తామని ఈఈ మురళీకృష్ణ తెలిపారు. ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

పాఠశాల సముదాయ సమావేశాలు

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లి, వేంపాడు, గొడిచెర్ల, చినదొడ్డిగల్లు ఉన్నత పాఠశాలల్లో పాఠశాల సముదాయ సమావేశాలు శనివారం నిర్వహించారు. ఎంఈఓలు కె.నరేశ్, ఆర్.నాగన్నదొర మాట్లాడుతూ విద్యార్థులకు నూతన విద్యావిధానాలను అలవాటు చేయాలన్నారు. నోడల్ హెచ్.ఎం. వేమగిరి నూకరాజు తదితరులు పాల్గొన్నారు. నక్కపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు టీవీ రమణ, ఎం.సత్యనారాయణ బుచ్చిరాజుపేట, రాజయ్యపేట, ఎన్.నర్సాపురం గ్రామాల్లో పది విద్యార్థులకు ఇళ్లకు వెళ్లి పరిశీలించారు.

కోటవురట్ల: విద్యార్థులందరికి రాయడం, చదవడం వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులు సుకుమార్ అన్నారు. కోటవురట్ల పీఎంశ్రీ పాఠశాలలో శనివారం పాఠశాల సముదాయ కార్యక్రమాన్ని నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులంతా ఉత్తీర్ణలయ్యేలా తీర్చిదిద్దాలన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ల వితరణ

రోలుగుంట, న్యూస్‌టుడే: స్థానిక ప్రాథమిక పాఠశాలకు ఐడీబీఐ నర్సీపట్నం శాఖ నాలుగు కంప్యూటర్లను వితరణగా అందజేసింది. వీటితో పాటు ప్రింటర్‌ను హెచ్ఎం మారయ్యకు బ్యాంకు మేనేజరు రాహుల్ అందజేశారు.

అవుట్‌లెట్ మరిచారు



పూడిమడక రోడ్డులోని మురుగుకాలువ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని పూడిమడక రోడ్డులో కాలువలు నిర్మించినా మురుగు బయటకు వెళ్లే మార్గం కనిపించడంలేదు. అవుట్‌లెట్ లేకపోవడమే ప్రధాన సమస్యగా మారింది. దీంతో ఇళ్లలోకి మురుగు చేరడంతో ఇక్కడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కాలువ అవుట్‌లెట్ పనులు చేపట్టి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

తాగునీటి కష్టాలు

రాంబిల్లి, న్యూస్‌టుడే: దిమిలి తామరచెర్ల వీధిలో వారం రోజులుగా తాగునీరు అందక గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ వీధిలో సుమారు 2500 జనాభాకు ఈ పథకమే ఆధారం. ట్యాంకు నుంచి కుళాయిలకు నీరందించే ఎయిర్‌వాల్వ్ దెబ్బతినడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. చేతిబోర్లు కూడా లేకపోవడంతో వారం రోజులుగా తాగునీటికి కష్టాలు పడుతున్నామని పలువురు మహిళలు వాపోతున్నారు. ఈ విషయమై ఏఈ కమలవికాశ్ వద్ద ప్రస్తావించగా ట్యాంకు నుంచి కుళాయిలకు సరఫరా అయ్యే పైపులు, వాల్వ్‌లు దెబ్బతింటే పంచాయతీలే మరమ్మతులు చేయించుకోవాలని చెప్పారు. శనివారం మరమ్మతులు చేపట్టామన్నారు. తాగునీరు అందించే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

నీరివ్వని ట్యాంకు

సాగర సంగ్రామ దీక్షను విజయవంతం చేయండి

ఎస్.రాయవరం: సీపీఎస్ ఉద్యోగుల హక్కుల సాధనకు విశాఖలో ఆదివారం చేపట్టనున్న సాగర సంగ్రామ దీక్షను ఉపాధ్యాయులంతా విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరారు. ఎంఈఓ కార్యాలయం వద్ద శనివారం సాగర సంగ్రామ దీక్ష గోడప్రతులు ఆవిష్కరించారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, పీఆర్టీయూ, ఎస్టీయూ నాయకులు శ్రీనివాసరావు, భాస్కరరావు, ప్రకాష్ పాల్గొన్నారు.

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

గెడ్డ ఆక్రమణపై చర్యలకు వినతి

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ఊడేరులో కొండ గెడ్డ ఆక్రమణపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచి గంగరాజు తహసీల్దార్ ఆనందరావుకు వినతి పత్రం అందజేశారు. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో కబ్జాదారులు దొంగ ఎల్‌పీసీలు సృష్టించి అమ్మకాలు చేపడుతున్నారన్నారు. బహిరంగ మార్కెట్‌లో సెంటు స్థలం రూ. 3 లక్షల వరకు ఉందన్నారు. వేణువానిచెరువుకు ఈ గెడ్డ ద్వారా సాగునీరు చేరుతుందన్నారు. కబ్జాకు గురవడంతో రైతులకు సాగునీరు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. తక్షణమే సర్వే చేపట్టి ఆక్రమణకు గురికాకుండా పరిరక్షించాలన్నారు. ఉపసర్పంచి బొబ్బిలి రాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఉప్పుటేరుపై రోడ్డు నిర్మాణంతో నష్టం

నక్కపల్లి: బల్క్ డ్రగ్ పార్కు నిమిత్తం ఏపీఐఐసీ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులతో తమ ఉపాధికి నష్టం కలుగుతోందని, ప్రత్యామ్నాయంగా జీవనోపాధి కల్పించాలని దొండవాక మత్స్యకారులు కోరారు. వీరంతా మత్స్యకార జేఏసీ ఏపీ ఉపాధ్యక్షుడు పిక్కి కోదండరామ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ డి.శ్రీనును శనివారం కలిసి వినతిపత్రం అందించారు. ఉప్పుటేరుపై రోడ్డు వేస్తున్నారని, దీంతో తమ ఉపాధికి నష్టం జరుగుతుందన్నారు. మైలపల్లి అమ్మోరియ్య, తాతరాజు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

తహసీల్దారు శ్రీనుకు వినతిపత్రం ఇస్తున్న మత్స్యకారులు

భక్తిశ్రద్ధలతో అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: భట్లపూడి పంచాయతీ శివారు రాయుడుపేటలో అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పెదతాడి గ్రామానికి చెందిన ముమ్మన అప్పారావు సొంత నిధులతో ఆలయం నిర్మించారు. గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బవరపు గణేష్, పలువురు స్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. దాత ముమ్మన అప్పారావును ఆలయ కమిటీ ప్రతినిధులు సత్కరించారు. మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించారు.

అభయాంజనేయ స్వామి

వేడుకగా వేంకటేశ్వరుని కల్యాణం

ఎస్.రాయవరం: గుడివాడలోని వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు భారీగా తరలివచ్చారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నసమారాధన నిర్వహించారు. స్వామిని మాజీ సర్పంచి నల్లపరాజు వెంకటరాజు, ఆలయ కమిటీ సభ్యులు దర్శించుకున్నారు.

కల్యాణ వేడుకలో ఉత్సవమూర్తులు

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఉపమాక వెంకన్నకు శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు, అర్చకులు కృష్ణమాచార్యులు, శేషాచార్యులు, గోపాలాచార్యులు, సాయిగోపాలాచార్యులు, శ్రీనివాసులు, పవన్ తదితరులు నిజరూపానికి అభిషేకం, నిత్యార్చన చేశారు.

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, MVP Colony Branch, Visakhapatnam,** I issue the following notice to general public. My client intends to grant loan to **Mr. GANTA SESHKANTH** S/o G Rajendra Prasad by keeping the below mentioned schedule property as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE IMMOVABLE PROPERTY

All that piece and parcel of property measuring a total extent of 1263.98 Sq. yards or 1056/851 sq. meters bearing Plot Nos. 2, 77, 78 & 79 situated in a layout approved by VUDA vide LP No.3/2016 comprised in Ac.9.00 cents, in S. No.2-1part out of total extent of Ac.31.70 cents, covered by S. No.2 of Veduruvada Revenue village within the limits of Chodapilli Gram panchayat, Atchutapuram Mandalam, Anakapalli District, and within the Yelemanchili Sub-District is measured and bounded by:

Item no.01: Plot No.2 measuring an extent of 659 Sq. yards or 551.009 Sq. meters is measured and bounded by: **EAST:** 80 feet wide road - 60 feet or 18.29 meters; **SOUTH:** Plot no.1 site - 85 feet or 25.91 meters; **WEST:** 40 feet wide road -60 feet or 18.29 meters; **NORTH:** Plot No.3 site -113 feet or 34.44 meters

Item no.02: Plot No.77 measuring an extent of 201.66 Sq. yards or 168.613 Sq. meters is measured and bounded by: **EAST:** Plot No.56 site - 33 feet or 10.06 meters; **SOUTH:** Plot no.78 site - 55 feet or 16.76 meters; **WEST:** 40 feet wide road -33 feet or 10.06 meters; **NORTH:** Plot No.76 site -55 feet or 16.76 meters

Item no.03: Plot No.78 measuring an extent of 201.66 Sq. yards or 168.613 Sq. meters is measured and bounded by: **EAST:** Plot No.55 site - 33 feet or 10.06 meters; **SOUTH:** Plot no.79 site - 55 feet or 16.76 meters; **WEST:** 40 feet wide road -33 feet or 10.06 meters; **NORTH:** Plot No.77 site - 55 feet or 16.76 meters

Item no.04: Plot No.79 measuring an extent of 201.66 Sq. yards or 168.613 Sq. meters is measured and bounded by: **EAST:** Plot No.54 site -33 feet or 10.06 meters; **SOUTH:** Plot no.80 site- 55 feet or 16.76 meters; **WEST:** 40 feet wide road - 33 feet or 10.06 meters; **NORTH:** Plot No.78 site - 55 feet or 16.76 meters

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Seethammadhara,
Visakhapatnam-13.
Mobile No.9885166648
Mail: sreenivaskoduri@gmail.com

Visakhapatnam
Dt.21.02.2026

నక్కపల్లి, న్యూస్‌టుడే: మార్చినెలలో జరగనున్న హోం మంత్రి అనిత జన్మదినం సందర్భంగా పార్టీ నాయకులు నిర్వహిస్తున్న నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీల గోడప్రతులను నాలుగు మండలాల ముఖ్య నాయకులు మంత్రి అనిత క్యాంపు కార్యాలయం వద్ద విడుదల చేశారు. నక్కపల్లి తెదేపా మండల ఉపాధ్యక్షుడిగా ఎంపికైన అయినంపూడి అప్పలరాజును మంత్రి అనిత అభినందించారు. పాయకరావుపేట మండలం సత్యవరంలో జరిగే గౌరీదేవి పండగ గోడపత్రలను ఆవిష్కరించారు.

క్రికెట్ మైదానానికి రూ. లక్ష విరాళం

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: రేవుపోలవరంలో కొత్తగా సిద్ధం చేస్తున్న క్రికెట్ మైదానం అభివృద్ధికి ఆ గ్రామ తెదేపా నాయకుడు వాసుపల్లి అడవిరాజు రూ. లక్ష ఆర్థికసాయం అందించారు. ఈ మేరకు చెక్కును హోంమంత్రి అనిత మైదానం అభివృద్ధి చేస్తున్న నాయకులకు అందజేశారు. తెదేపా మండల అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, మాజీ అధ్యక్షుడు వెంకటరాజు, తెలుగు యువత అధ్యక్షుడు కోడా లోవరాజు పాల్గొన్నారు.

రూ.లక్ష చెక్కు అందజేస్తున్న హోంమంత్రి అనిత

కోటవురట్ల: మండలానికి చెందిన స్వచ్ఛ రథాన్ని హోంమంత్రి అనిత ప్రారంభించారు. ఈ వాహనానికి తడి, పొడి చెత్తఅందించే వారికి, వారికి ఇష్టమైన నిత్యవసర సరకులు తీసుకెళ్లవచ్చని, తెదేపా మండల అధ్యక్షులు పెట్ల లింగన్ననాయుడు సూచించారు. పీఏసీఎస్ ఛైర్మన్ వేచలపు జనార్దన్, నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్, జానకీ శ్రీను, ఉప ఎంపీడీఓ కూర్మారావు పాల్గొన్నారు.

హోం మంత్రిని కలిసిన మాజీ సైనికులు

అనకాపల్లి గ్రామీణం: అడ్డురోడ్డులో హోం మంత్రి అనితను మాజీ సైనికులు కలిశారు. ఇటీవల విజయవాడలో వెటరన్స్ డే ఘనంగా నిర్వహించడంపై జిల్లా సైనిక వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు అగ్గాల హనుమంతరావు జ్ఞాపిక అందజేశారు. సైనిక్ సంక్షేమ కార్యాలయం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరారు. గొన్న ఆదిరాజు, మాజీ సైనికులు పాల్గొన్నారు.

వాహనం నడిపేటప్పుడు శిరస్త్రాణం తప్పనిసరి

కశింకోట, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనాలు నడిపేటప్పుడు శిరస్త్రాణం తప్పనిసరిగా ధరించాలని సీఐ అల్లు స్వామినాయుడు సూచించారు. కశింకోట మండలం బయ్యవరం శివారులో శనివారం సాయంత్రం వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈమేరకు శిరస్త్రాణం ధరించకుండా వాహనం నడుపుతున్న విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. నిబంధనలు పాటించకుంటే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. సురక్షిత ప్రయాణానికి నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు. ఎస్సై కె.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

పేదల వైద్యుడు ఇకలేరు

రావికమతం: రావికమతం పరిసర ప్రాంతాల్లో నాలుగు దశాబ్దాలుగా వైద్య సేవలందిస్తూ పేదల వైద్యుడిగా పేరొందిన డాక్టర్ ఎం.నాగేశ్వరరావు (65) శనివారం మృతి చెందారు. బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం పరిధిలోని నాగులపాలెంకు చెందిన నాగేశ్వరరావు ఇక్కడికి వచ్చి స్థిరపడ్డారు.

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, YELAMANCHILI Branch, Yelamanchili, Anakapalli District,** I issue the following notice to general public. My client intends to grant loan **Mr. NALLALA NAGESWARA RAO** S/o N Venkata Ramana by keeping the below mentioned schedule properties as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE IMMOVABLE PROPERTY

Erstwhile Visakhapatnam District, presently Anakapalli District, S Rayavaram Mandalam, Pedagummaluru Gram panchayat and village accounts dry land covered by S. No.214 an extent of 117.25 Sq. yards or 97.786 Sq. meters of vacant site is measured and bounded by: **EAST:**10 feet width panchayat Road - 33.0 feet or 10.23 meters; **SOUTH:** Site of Kalidindi Narayanamma -31.6 feet or 9.76 meters; **WEST:** Site of Datla Srinivasa Raju etc., - 34.0 feet or 10.54 meters; **NORTH:** Site sold to Velaga Ganga Suri Babu -31.6 feet or 9.76 meters

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu Bazar
Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam Mobile No.9885166648
Dt.21.02.2026. Mail: sreenivaskoduri@gmail.com

అమ్మలాంటిది తెలుగు భాష

కోటవురట్ల: తెలుగు భాష అమ్మలా గొప్పదని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసమూర్తి అన్నారు. జల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులతో తెలుగు భాష ప్రాధాన్యంపై నాటికలు వేయించారు. పద్యాలు పాడించారు.

తెలుగు ప్రాధాన్యంపై ఉపాధ్యాయుల నాటిక ప్రదర్శన

బాధితునికి అండగా పార్టీ

మునగపాక: తెదేపా ఎస్సీ సెల్ నాయకుడు బీలా లక్ష్మణరావు మృతి పార్టీకి తీరని లోటని రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. లక్ష్మణరావు భార్య స్రవంతిని నాగేశ్వరరావు, దాడి జయవీర్ శనివారం పరామర్శించారు. పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. నాయకులు పెంటకోట విజయ్, శ్రీనివాసరావు, డొక్కా నాగభూషణం ఉన్నారు.

విద్యార్థులకు అట్టల పంపిణీ

పాయకరావుపేట, న్యూస్‌టుడే: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అట్టలు పంపిణీ చేశారు. పట్టణంలోని శ్రీచైతన్య ఇంగ్లిష్ మీడియం స్కూలులో శనివారం వీటిని అందించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్ పట్నాయక్, ప్రిన్సిపల్ పి.మాణిక్యాలరావు, కార్యదర్శి రత్నం, కృష్ణ, అహ్మద్, రాజబాబు పాల్గొన్నారు.

నక్కపల్లి: నక్కపల్లి బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్ విద్యార్థినులకు పరీక్ష సామగ్రి అందజేశారు. ప్రిన్సిపల్ ఉషారాణి ఎస్ఎంసీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. వీరబాబు, రమణ సొంత నిధులతో విద్యార్థులకు అభ్యసన సామగ్రి ఇచ్చారు.

పేటలో విద్యార్థులకు అట్టలు అందజేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722	పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726	

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని సత్యవరంలోని తాండవ వంతెన వద్ద వ్యర్థపదార్థాలు పేరుకుపోతున్నాయి. గ్రామాల్లో సేకరించిన చెత్త, వాడి పారేసిన కొబ్బరిబొండాలు నదిలో వేస్తున్నారు. – ఎ.కుమార్, సత్యవరం, ✔: నదిలో చెత్త వేయకుండా అన్ని చర్యలు తీసుకుంటాం. పంచాయతీ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చాం. – వై.సత్యనారాయణ, ఇన్‌ఛార్జి డిప్యూటీ ఎంపీడీఓ

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని పెదిరెడ్డివారి కొబ్బరితోట కాలనీలో డ్రైనేజీ లేక ఇబ్బందిగా మారింది. మురుగు రోడ్డుపైకి చేరుతోంది. బురదతో ఇక్కట్లు పడుతున్నాం. – కె.శ్రీధర్, స్థానికుడు, ✔: కాలనీల్లో దశలవారీగా డ్రైనేజీల నిర్మాణం చేపడుతున్నాం. – వై.సత్యనారాయణ, ఈవో

అనకాపల్లి, న్యూస్‌టుడే: గవరపాలెం పెదరామస్వామి కోవెల ప్రాంతంలో కాలువలు శుభ్రం చేయడం లేదు. – మళ్ల చిన్నరాము, అనకాపల్లి,

✔: కాలువలు శుభ్రం చేయిస్తాం.
– రవికుమార్, శానిటరీ సూపర్‌వైజర్

ఎలమంచిలి, న్యూస్‌టుడే: కొక్కిరాపల్లికి వెళ్లే రోడ్డు వద్ద స్పీడ్ బ్రేకర్లు వేయించాలి. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. – పి.రమణ కొక్కిరాపల్లి, ✔: అధికారులతో మాట్లాడి రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు వేయిస్తాం. – ఉపేంద్ర, గ్రామీణ ఎస్సై

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: దోసూరులో మురుగు నిలిచి దోమల బెడద పెరిగింది. – అప్పారావు, దోసూరు, ✔: కాలువలను అనుసంధానం చేసి సమస్యను పరిష్కరిస్తాం. – చిన్నారావు, ఎంపీడీఓ

మసీదుల్లో ప్రార్థనలు

కశింకోట: జామియా, నూరీ మసీదుల్లో ప్రార్థనలు చేశారు. నూరీ మసీదులో మతపెద్ద హఫీజ్ ఆధ్వర్యంలో సామూహిక ప్రార్థనలు అనంతరం ఉపవాస విరమణ చేసి విందులో పాల్గొన్నారు. నూరీ మసీదు అధ్యక్షులు ఎస్.కె.బాబరు తదితరులు పాల్గొన్నారు.

కశింకోట నూరీ మసీదులో ముస్లింల ప్రార్థనలు

అందరి భాగస్వామ్యంతో గ్రామాల్లో శుభ్రత

ఎస్.రాయవరం, నక్కపల్లి: గ్రామాల శుభ్రతే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ఏపీఓ ఎరకయ్య పేర్కొన్నారు. గుడివాడలో శనివారం ఉపాధి హామీ పథకం వేతనదారులతో కలిసి స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం చేపట్టారు. సర్పంచి ధూళి శ్రీనుబాబు తదితరులతో కలిసి ర్యాలీ చేపట్టారు. పెట్టుగోళ్లపల్లిలో ప్రత్యేక అధికారి శివప్రసాద్ ఆధ్వర్యాన అవగాహన కల్పించారు. నక్కపల్లి మండలం డీఎల్‌పురంలో కార్యదర్శి నరసింహారావు ఆధ్వర్యంలో స్థానికులు ప్రతిజ్ఞ చేశారు. తెదేపా నేత గింజాల లక్ష్మణరావ పాల్గొన్నారు.

గుడివాడలో అధికారులు, వేతనదారుల ర్యాలీ

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

BUSINESS OFFER

Good Running Ladies Boutique Since 15 Years on PM Palem Main Road, Vizag is for sale. Contact: 9247268246.

Solar Business Franchise. No Investment. Locations: Madhurawada Gajuwaka Duvvada Pendurthi Anakapalli Kancharapalem. Ct.9063188191

Reputed take away food unit requires franchisees. Low investment. High returns. ✆ 9330941217

WANTED
BUSINESS INVESTOR/ SLEEPING PARTNER
for Corporate Saloon Business. Attractive rate of Interest for 3 Years.
Interested can contact
93473 03629

ఫెన్సింగ్ వేయబడును. మీ రియల్ ఎస్టేట్‌లో, మీ పొలంలో గానీ వేయబడును. అన్ని రకాల మొక్కలు 3 Years Warrantyతో వేయబడును. C: 8074323184.

WANTED

Wanted Marketing Agents to book orders for roof top Solar Power, on salary and commission for a reputed solar power providers C: 9966722022.

FOR SALE

HASHTAG KITCHENS
Opp: SBI MADHAVADHARA RESTAURANT
for Sale. Fully equipped Multi Cuisine Restaurant
SELLING PRICE- 20,00,000/- Negotiable
Interior are done and Counter Seating Every thing
Newly Constructed Ready to use
✆**9949139009**

Ladies Blouse & Dress Children Fashion Dot Pattern Cutting Software with Printer is for sale. Ph: 8985180700.

66% Partnership Available Well Established and Smoothly Running School for Sale in MVP Colony. ✆ 8074711510.

మంచి రన్నింగ్‌లో ఉన్న బట్టలషాపు చీరలు,డ్రెస్సులు, మ్యాచింగ్స్, ఫర్నీచర్, ఐరన్‌రాక్స్ మొత్తంగా కానీ, విడిగా కానీ అమ్మబడును. సంప్రః 7981369049.

మంచి రన్నింగ్ లో ఉన్న టిఫిన్ & భోజనం సెంటర్ & దాబా good-will కి అమ్మకమునకు కలదు. @వెంకన్నపాలెం, Nr.చోడవరం. ✆ 9121732661

BUILDING CONSTRUCTION

Premium Quality Constructions for Duplex, Villas, Individual Houses & Apartments with Modern Interiors ✆ 9676762671.

LRS BPS
INITIAL APPLICATION FEE ONLY Rs. 10,000/-
N. SAMPATH REDDY
Licensed Civil Engineer
9989966440, 9908613579

TDR
BUYING/SELLING
(TDR Specialist)
9393991299
9391002982

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

CONTACT FOR..
BPS LRS
✆8885594477

Sahitya Group an ISO Certified Com. ఇండివిడ్యువల్ హౌసెస్, అపార్ట్‌మెంట్స్ మెటీరియల్‌తో 1500/- per Sft. ✆ 9346843006.

WATER PROOFING

27 సం॥ Exp తో పాత, కొత్త వాల్ క్రాక్స్, చెమ్మలు, స్లాబ్, ట్యాంక్, బాత్‌రూమ్‌లీకేజ్, ఫ్రెజర్ గ్రౌంటింగ్, చెదలు, బొద్దింకలు, పెస్ట్‌కంట్రోల్, గ్యారంటీ 9676276693.

BOREWELLS

బోరువేయిస్తున్నారా! మాచే నీటిలభ్యత PQWT పరీక్షలు చేయించుకొని ఖర్చులు తగ్గించుకోండి. A.S.Rao వాటర్ డివైనర్స్. ✆ 8106103627/ 0891-2942568.

EDUCATION

Autism Care Centre IEP, Speach, Behaviour & Occupational Therapy, Remedial Education for Autism, ADHD & Special Children Pedawaltair & Muralinagar, VSP. Ct: 9550360835, 9866094524.

TUITIONS

BE, B.Tech, Polytechnic, Inter, EAMCET, ECET, ICSE, CBSE (4th-12th) Spoken English, Hindi, C, Java, Python, Tally, SAP. 9347046459.

COACHING CENTRES

SAINIK SCHOOL ENTRANCE COACHING
LONG TERM 2026-27
We got 25 Seats in Aissee 2025
HOSTEL FACILITY AVAILABLE
RAO'S SAINIK ACADEMY DWARAKANAGAR, VISAKHAPATNAM-16
9059131444

HOME TUITIONS

IIT- JEE Maths Home Tui/Tui (Exp. 15 yrs.) 6th- 10th, Inter +1, +2, Engg. (Maths) (On/Off Line Avl.) by M.Sc. Gold Medalist. ✆ 7989090341.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఎక్కడ ఉన్నా ఏసంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. 50లక్షలులోపు, అయోధ్య కోఆపరేటివ్ బ్యాంక్. ✆ 93969 99669.

ఇళ్ళు, స్థలాలు, పొలాలు, ఫ్యాక్టరీలు, స్థిరాస్తులు, కాలేజీలపై తక్కువ వడ్డీతో మార్టగేజ్/ టేకోవర్ లోన్స్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ బ్యాంకు లోన్స్‌లో ఉన్నా ఇవ్వబడును. * నో సిబిల్/ నో బ్రోకర్స్. *MSR గ్రూప్, వైజాగ్. Ph: 9121314141

FOOD

రాజుల రుచికరమైన భోజనం : హాస్టల్స్, బ్యాచిలర్స్‌కు, ఓల్డేజ్ హోమ్స్ కు (VEG / NON VEG) ఆర్డరుపై తయారు చేయబడును. ఫోన్ : 6302297538

HEALTH & CARE

General Surgery, ENT, General Medicine, Depts. on Lease with Full Staff & Infrastructure. Low Budget. 100 Bed Running Hospital, Visakhaptnam. Call: 8919251313.

PILES

పైల్స్, భగందరం, ఫిషర్ స్పెషలిస్ట్: Dr.Prem Kumar, Mrs.Deepti వైజాగ్: సింగ్ హోటల్ జంక్షన్, జడ్జికోర్ట్ దగ్గర & గాజువాకః శ్రీహరిపురం చర్చ్‌డౌన్. సంప్రదించండిః 8309200608, 9866070593.

HOME NEEDS

PEST CONTROL

No Smell, No Pollution Safe & Genuine Specialists in Termite & Cockroach Control. Coastal Pest Control. ✆ 7416532121.

INDUSTRY

INDUSTRIAL SHED

Wanted Industrial Shed for Lease with 75 or 100 HP Power at Lankelapalem Area. Contact: 8688137660, 9396555668.

పెందుర్తి MSME ఇండస్ట్రియల్ పార్క్‌లో అద్దెకు షెడ్‌కలదు. సైజు (65x150) సంప్ర॥ 9848294957, 9494126429.

PERSONAL CLASSIFIEDS

LOST

DOCUMENT LOST
I , Arshia Zeenath w/o Mohammed Abdul Azeem. residing at Madhura hills Hyderabad., while travelling from RTC complex Visakhapatnam to my site situated at Muralinagar lost my site link original Document no.6943/1982 on 10.02.2026. at around 11.30 am, I sincerely request any one who found this document kindly call me at the following mobile nos or contact me in person at...
63053 95792
98499 44544
finder will be suitably rewarded

PERSONAL INTEREST COURSES

MUSIC & DANCE CLASSES

భరతనాట్యం, Keyboard, Vocal, సంగీతం అన్ని Crash Courses కలవు. వివరాలకై వెంటనే సంప్రదించగలరు. ✆ 8978666844.

PEOPLE CARE

OLD AGE HOME

Vizag Oldage Home: Nutritious Food, 24 Hrs. Medical Care, Homely Atmosphere. Cont: 9866134357, 9666347885.

Rs. 8000/- Monthly, Food, Bed, General Care, Pujari Bhavan, Highway Rd, Punjab Hotel Jn., Bus Stop, Vizag. ✆ 9553081763.

గోల్డేజ్ హాస్పిటల్
EX.ఆర్మీ డాక్టర్లచే 1979నుండి
100 Luxury Rooms
Sea, Hill & Forest View
RUSHIKONDA & MADHURAWADA
9248445590/91

శ్రీనిజ ఓల్డేజ్ హోమ్: వృద్ధులకు, పేషెంట్లకు ఏసీ, నాన్ ఏసీ రూములతో రిటైర్‌మెంట్ హోమ్స్, ఇంటి వద్దకే సేవలు. రామటాకీస్. PG for Ladies also ఫోన్:8919106992, 9059595022

సీనియర్ సిటిజన్స్‌హోమ్ ఆహ్లాదకర వాతావరణం 24 గం॥ వైద్య సదుపాయం మీ ఇంటి వద్దకే సేవలు. మాధవధార. 8886020606, 9704713010.

అక్కయ్యపాలెం అబీద్‌నగర్‌లో మదర్ & ఫాదర్ రిటైర్మెంట్ హోమ్ ఆధునికవసతులతో డాక్టర్ & నర్సింగ్ పర్యవేక్షణలో వృద్ధులు & పేషెంట్లకు సేవలు 7794948777.

శ్రీవైష్ణవి రిటైర్మెంట్ హోమ్స్, హాస్పిటల్, హోమ్ నర్సింగ్, బేబీకేర్, ఫీజియోథెరపీ, A/C, NonA/C @MVP/ సీతమ్మధార/ విశాలాక్షినగర్ /P.M.పాలెం. నరసింహారెడ్డి: 9676000633

REAL ESTATE

GENERAL

Sale/ Development 6000 SqY /3865 SqY Surrounded by Residential Area Near Tagarapuvalsa. Mob: 9848426532.

గుంటూరుసిటీలో, గోరంట్లలాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా,మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినారు సంప్ర:9399955545.

గూగుల్ డేటా సెంటర్ సమీపంలో రెడ్డిపల్లి దగ్గర కొత్తరిసార్ట్ వెంచర్లో 600Sq E/F Front 50"రోడ్ ప్లాట్స్ కలవు. Price 9,999/- ✆ 9398844051

FLAT FOR SALE

AKKAYYAPALEM

2 BHK 1050 Sft 3 Connecting Balconies at Akkayyaplem Main Rd, Comm. Building New Lift & Spacious Car Parking. 9848455833.

2BHK 900sft W/F, 4th Flr Flat with Fully Furnished Lift, Car Park, CC TV. @ Lalithanagar, Akkayyapalem. ✆ 9346301188

One BHK - 655 Sft. Flat No: 303 of 2003 Year at Srinivasa Nagar, Near Old Sangam Office Adjacent to GVMC Kalyana Mandapam is for sale. Contact: 8985180700.

Akkayypalem, 3BHK Flat for sale, 1515 Sft, UDS 51.20 Sq.yds North facing 3rd Floor, Vivas Grand. Ct: 7675846295.

Pre Booking Flat for Sale at Narasimhanagar, Akkayyapalem. 2000 Sft. and 3600 Sft. 40 Feet Road. ✆ 8367413839.

1200 & 1650 sft old flats lift & car parking at Narasimhanagar area reasonable price. ✆ 7075848889, 9581206148

New Dlx Flat 3 BHK 1850 Sft, W/F, 4th Flr, CarParking TV's, AC's, Fans, All Furnitures, TSN Colony Dondaparthi ✆ 8309594174.

ANAKAPALLI

2&3 BHK Dlx. 100 Ft Rd, Face with Carpark, Lift, Gen, @ Ring Road Nr. Railway Station, Anakapalli work in Progress. 7382357333.

2 & 3 BHK Deluxe Flats, Car Parking, Lift, Generator @New Colony, S.R. Hotel Backside Anakapalli Booking 9885657999.

BEACH ROAD

In Official Colony 3BHK Flat Resale, 1490Sft. Semi furnished Marble Floored 3sides open 4th Flr. with Pujaroom, Sea view, CC Camera, Security, Lift&Parking. 9051573038.

FLATS FOR SALE
SUPER PREMIUM LUXURY 3 BHK Flats (2500 Sq Ft) with Premium Italian Marble, Luxury Kohler Fittings & Complete Luxury Interiors & Home Automation and Beach View at DASPALLA HILLS.
✆6302382058

2BHK 2 Flats in 2nd Floor with Car Parking & 1BHK Flat, No Lift, Rajyalakshmi Residency, D.No: 8-50-7, Old CBI Office Rd., Chinawaltair. ✆ 9849943175

3BHK 2550 Sft.+ 200 Sft. Car Park South Facing 2 Car Park 100 UDS, Furnished Flat @ Pandurangapuram. ✆ 9550131313.

3BHK 1550 Sft. Corner Flat S/F on 3rd Floor 11 Yrs. Old Opp. SBI Eastpoint Colony. 9949042258, 9440631901, 9493888373.

2 BHK 1320 Sft 1st Floor at Kurupam Towers, Beach Road, Corner of 4 Rd Junction of LB Colony-VUDA Park. Price 7,500/Sft. Phone: 9949028871, 7780277343

3 bhk 1550 sft flat west facing Sale at Siri Varshini Enclave , beach road , 93922 33668, 8639045966

CHODAVARAM

ICICI బ్యాంక్ పైన 3rd ఫ్లోర్‌లో 2 ఫ్లాట్స్ మాత్రమే అమ్మకంకు కలవు. కావలసినవారు స్వయంగా చూడండి. అవసరమైనవి అన్నియు అందుబాటులో కలవు. ✆ 8019512349.

GAJUWAKA

FLATS FOR SALE
గాజువాకలో
2 బెడ్‌రూం ఫ్లాట్స్ కేవలం 33.49 లక్షలకే
3 బెడ్‌రూం ఫ్లాట్స్ కేవలం 38.49 లక్షలకే
3 ఫ్లాట్లు మాత్రమే
గృహ ప్రవేశానికి సిద్ధంగా కలవు
✆77939 31000
70938 14153

FLATS FOR SALE
READY TO OCCUPY
3 BHK 1272 SFT | 2 BHK 1069 SFT
NO GST
SPECIAL OFFER AVAILABLE
GAJUWAKA, VISAKHAPATNAM
✆9908734267

Group House 3 BHK 1400 Sft 1st Floor W/F Gajuwaka, VUDA Colony, Opp. Timpany School @ Out Rate 40 Lakhs. ✆ 9959515777.

2BHK 1015 Sft Flats for sale near JUG Junction, Srinagar, Gajuwaka. Contact: ✆ 9848298133, 9849797792.

JAGADAMBA

3BHK 1420 SFt. W/F Road Facing 2nd Floor Sai Lorven Towers Premasamajam Road, Dabagardens, Vizag. Ph: 9848267461.

3 BHK, West Facing, 4th Floor, 1450 Sft, New Flat, Prakash Rao Peta, Opp. Judge Court, VSP. ✆8328305699.

DABA Gardens, 2 BHK, 1075 S.Ft., 48 UDS, North Facing, 13 Yrs Old, Fully Furnished, Car Parking. 9493946120.

Flat for Sale B Block Fully Furnished near Near jagadham and Manorama Theatre. ✆ 8179985141

అల్లిపురం మెయిన్‌రోడ్‌కి దగ్గరలో 3వ ఫ్లోర్ 7 లక్షలు 2వ ఫ్లోర్ 10 లక్షలు, 1వ ఫ్లోర్ 11 లక్షలు, గ్రౌండ్ ఫ్లోర్ 12 లక్షలు. ✆ 9949247210.

KOMMADI

FLATS FOR SALE
FLATS FOR SALE WEST FACING
HARE KRISHNA HOMES
2BHK AND 3BHK
@PARADESIPALEM VISAKHAPATNAM
CONT: 7382836588
7396583399

Flat For Sale: 3 BHK, South Facing 1650 Sft Loacation: Marikavalasa, Aditya College Backside. ✆ 9000140101, 6305929122.

Om Enclve New 2BHK 1100 Sft W/Facing Lift Car Park Ready to occupy BackSide Vijayam School @Kommadi. ✆ 8247227673

KURMANNAPALEM

2nd Sale 1220 Sft. 3BHK Semi Furnished Flat for Immediate Sale Opp. to Kurmannapalem Radio Station (Behind HP PetrolBunk) Car Park Available. 7013388590/ 9038985646

Kurmannapalem Ready to Occupy Bharatnagar ITI Road, 3BHK, 1570Sft, NorthFace Flats in 2nd & 5th Flrs For Sale 9849129992

2BHK 1088 Sft E/F 4th Flr, Cupboards, Lift at Matrusreenagar, Kurmanna palem Outrate. 48Lakhs ✆ 9849272411, 9701347353.

3 BHK 1223 Sft 4 Yrs Old S/W Facing with Cupboard/Lift/ Carparking, Vadlapudi, Nr. Sivalayam, VSEZ Road. Price 48L. ✆ 9949701827

3 BHK FLATS for SALE
888 559 4477

MADHURAWADA

3-BHK Flat For Re-Sale, South Facing, 2355 Sft, UDS 70 Sq.Yards, 2nd Floor, On PM-Palem Main Road. Call: 8800771193

3BHK 1580 Sft. E/F & 2BHK 1220 Sft. W/F Flats Sale 60Ft Road, Nr. 100Ft Road Opp. SBI Sai Priya Layout. ✆ 9966671599.

Excellent 3 BHK 1650 Sft East Facing with Woodwork, Near PM Palem Cricket Stadium Highway Just 100 Mtrs. ✆ 7842258866.

NEW FLATS FOR SALE
MIDHILAPURI VUDA COLONY
MADHURAWADA
3BHK - 1400 Sq.Ft. - EAST FACE
3BHK - 1400 Sq.Ft. - SOUTH FACE
READY TO OCCUPY
NO GST - OC ISSUED BY GVMC
BULK WATER SUPPLY RECEIVED
LAST FEW FLATS AT BEST PRICE
8822882828, 7075425471

FLAT FOR SALE
MADHURAWADA
1350 SFT - 3 BHK
Good Ventilation
Semi Furnished
UDS 53.4 SQ.YDS
✆ 98496 11547

1515 Sft., 3 B/R, W/F, 4 Flats for Sale. Vidhya Lakshmi Enclave, Sound 'N' Sound Layout, P.M.Palem Madhurawada. ✆ 9849084355.

2 BHK 3 BHK Gated Community Flats @ PM Palem Company Price - 5500/- Offer Price 4599/- Contact: 9912172672, 8978126373.

Madhurawada Chandrampalem E/F 1160 Sft Furnished 2 BHK Car Parking 80Sft 10yrs. Old Flat Nr. NH-5 For Sale. ✆ 8125920193

Ready to Occupy 1750+80 Sft 3 BHK Flat E/F With Cupboards & Ceiling Complete. Midhilapuri Colony. ✆9492959596, 9618427958

1100 Sft. 2 BHK Flat Sale, East Facing, Car Parking. Amrutha Arcades, Nr. Car Shed, P.M. Palem. No Brokers. ✆ 9966779784.

Ready to Occupy 2, 3 BHK Dlx Flats Sale. Putty, Car Parking, Generator, PM Palem Nr. 1st Bus Stop, No GST. ✆ 8106696666.

Two_New_3BHKs+Puja_Room, 1410_Sft, NE Entrance, 4200/Sft, 500 Mts from NH-16, Madhurawada. ✆ 9959556818

FLAT FOR SALE
3BHK 2000 Sft
5th Floor Ready to Occupy, Very Nr. to Highway Road
@ MADHURAWADA
Srivalli Nagar Behind GVMC Zonal Office (Cost 75 Lakhs)
Only 1Flat Available
PH: 8985079692

1BR, 2BR, 3BR అన్ని ఫ్లాట్‌లకు కార్‌పార్కింగ్, వరుణ్ బజాజ్ షోరూం దగ్గర చంద్రపాలెం, కొత్త ప్రాజెక్ట్ వాస్తు, అద్దెలు, లోన్స్ వస్తాయి. ✆ 9396558800.

MVP COLONY

Pedawaltair 3 BHK East Facing 1490 Sft. & 4 BHK 3000 Sft. Near. Visakha Eye Hospital, Vijaynagar Palace Layout, Visakhapatnam. ✆ 9888859333.

Pre Launch Commercial spaces and Residential Flats available for Sale at Lawsons bay Colony. Ph: 9391742173

Pedawaltair Main Road, Oceana Apts Semi Gated 3 BHK, 1850 Sft, W/F 3rd Floor, Designer Interiors, Car Parking & Gen Set. ✆ 9948152724

Premium Flats available for Sale at MVP Colony and Siripuram. Contact: 8977612446.

3BHK 2000 sft East facing Flat for Sale, 2nd Floor, Ellamamba Nagar, old Venkojipalem. Contact: 9848616209

Ready to Occupy. New 3Bed Room, 1600 Sft., N/F Flats for sale @ Lawsons Bay Colony, Vizag. Ph: 9949292699

2000 Sft. 3BHK North Facing Semi Furnished Flat 5th Floor Opp. Lane to Satyasai School, MVP Colony. ✆ 9063014243.

3BHK 1250 Sft. Flat for Sale. 1st Floor S/F 12 Yrs. Old at Veternery Colony, Aadarshnagar Highway Face, Vizag. 9849137958.

2BHK Flat For Sale 1250 sft Apartment At Sector-2, MVP Colony, North East Facing With All Amenities. ✆ 9966438325

Pedawaltair Visakha Eye Hospital Opposite Flat for Sale. 3BHK N/F 2 Floor 1450 Sft 12 Years old ✆ 9542162799.

Peddawaltair 3BHK Spacious, 2nd Flr, 1640Sft UDS 69 Sq.Yds. Premium Construction, Car Park, Lift, Generator, Cup Boards, 24/7 Water, CC TV, 100% Vastu Peaceful area. No Agents please. 7658900696.

2 BHK-1115 Sqft E/F Fully Durnished Flat, 1st Flr Sree Complex, Venkojipalem, Direct Parties only. ✆ 8885696789.

MVP ఉషోదయ జంక్షన్ 3BHK 1400 sft NE/F 1st Floor కార్ పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్, 6Yrs Old, కప్‌బోర్డ్స్. ఫోన్: 8885555513

MADDILAPALEM

2 Bed Room flat Near Krishna College (Under Construction) 800 Sft. Flat for Sale Contact: 9989143245.

2BHK Flat Sale 1st Floor, Carparking. At Resapuvanipalem. Nr. Audishowroom. Interested Buyers Contact : 9542777789.

ఫ్లాట్ అమ్మబడును. డైరెక్ట్ పార్టీస్ మాత్రమే. 2 BHK, 800 Sft , East Facing, KRM Colony , శివాలయం దగ్గర, VSP. ఫోన్: 72870 66419

ఫ్లాట్ అమ్మబడును. డైరెక్ట్ పార్టీస్ మాత్రమే. 2 BHK, 800 Sft , East Facing, KRM Colony , శివాలయం దగ్గర, VSP. ఫోన్: 72870 66419

4BHK 2540 Sft. ఫర్నిష్డ్ ఫ్లాట్ 24 గం॥ మున్సిపల్ వాటర్, కార్ పార్కింగ్‌తో చెన్నకేశవ టవర్స్, మిస్టర్ కిచెన్ ఎదురుగా, క్రిష్ణా కాలేజీరోడ్, వైజాగ్‌నందు అమ్మకం. 9063352202

MURALINAGAR

New 2 B.H.k flat for sale at Madhavadhara near East park E\F, car parkg & lift availble. ✆ 9866321992

1741 Sft, 3 BHK Flat with 74 Sq.yds UDS- Gated community @ Birla junction, Vizag. Call: 9866746122, 9515285952. www.hanureddyrealty.com

1050 Sft East Facing Flat Commercial/Residential @ Muralinagar Highway Road is for Sale. ✆ 8341893916, 9398889486.

1450 Sft 3 BHK S/F 5th Floor New Flat for Sale (Lift, Car Park, Generator) @ Pattabhireddy Gardens, No GST. ✆ 9494774074, 9848042661.

Pre Booking Flat for Sale at Madhavadhara 2000 Sft. North and South Facing 60 Feet Road. Contact: ✆ 8367413839.

1905 Sft 12 Yrs Old S/F 3Rd. Cornr Dlx 3BHK Flat @ Muralinagar (1.25L) & Sites Near Data Centre NH-5 for Sale. ✆ 7702212999.

2BHK, 1242 Sft, 5th Floor, W/F @ Birla Junction, Sree Lakshmi Nivasam (Gated Community) for Sale. Ph: 7995530458

Well maintained Semi Furnished 2BHK 8yrs old Flat 1150 sft+ Carpark, lift, Gen. Nr Lansum Greens Madhavadhara. ✆ 9133833338, 8919375062

N A D

1800Sft Penthouse 3B/R, Marble Flr, Direct Parties only, Sai Simha Towers, beside MVV Hill View, Gopalapatnam. 9440675676

గోపాలపట్నం దగ్గర కొత్తపాలెం D.R.నగర్‌లో న్యూ 2BHK 830 Sft S/F రెడీ టు అక్యుపై గల ఫ్లాట్@32L. కార్‌పార్కింగ్, లిఫ్ట్‌కలదు. ✆ 8520065501

PENDURTHI

New 2BHK 1250Sft. Luxury North face Flats (G+3House) Carparking, 30ft CC Road front at Pendurthi. ✆ 9949347651, 8096589747.

పెందుర్తి, చిన్నముషిడివాడ E/F800Sft 26L, S/F930Sft 30L, E/F 1280Sft 38L 2 BHK సెకండ్ హ్యాండ్స్ ఫ్లాట్స్ అమ్మకం. 7075553377

RAMNAGAR

3BHK 2720 Sft. South Facing Full Furnished 4 Years Old Balaji 99 Uplands Sft. 14,000/- Ph.: 7036209907.

1370 Sft, 2 BHK, N/F, 1st flr, 60 UDS, well-ventilated @ Facor Layout, Vizag. Call: 9000730302, 9985597645. www.hanureddyrealty.com

1 BHK North Facing Flat Sale, Car parking, 1st Floor, walkable distance from Circuit House & RTC Complex. ✆ 8341739285

SIRIPURAM

3BHK 2700 sft North facing flat With Servant Room UDS 112 sq.yds, Daspalla hills, per floor one flat. ✆ 9392959008

CHINAWALTAIR

Road Opp. 3 Town Police Station
✆95734 93811

Sale 2 BHK flat in 2nd floor with all cupboards Old CBI down, Chinnawaltair colony, Vskp-3 Ph: 9885073345

CBM Compound 700 Mts from Siripuram Circle-Vizag. 1225 Sft., 60 Sq.Yds. S/F 22 Yrs. Old G/F. 9505383366, 8919385856.

1595 Sft, E/F, 3 BHK Flat with 57 Sq.yds UDS for sale in a Gated community @ Seashells, Siripuram, Vizag. Call: 9394547007, 9515285952. www.hanureddyrealty.com

Gated Community Balaji 99 Apartments 2720 Sqft Fully Furnished Flat with Car Parking S/F Flat Siripuram, Vizag. ✆ 9491911592, 8341055577.

SEETHAMMADHARA

2760 Sft. 4BHK 3rd Floor Fully Furnished Flat with 111 S.Yds. UDS at Seethammadhara North Extn. Ph.: 9849576519/ 9848327027.

FLATS FOR SALE
SEETHAMMADHARA DOCTORS COLONY
3 BHK DELUXE
EAST SIDE ROAD
Road side balconies
South Facing Fully Ventilated Premium Flats
✆9912247666
7386857246

Pre Booking Flat for Sale at Seethammadhara, Vizag. 3600 Sft. North Facing 40 Feet Road. Contact: ✆ 8367413839.

విశాఖసిటీ సీతమ్మధార క్షత్రియకళ్యాణమండపం దగ్గర 2Bhk 1000sft ఈస్ట్‌ఫేసింగ్. Flat అమ్మకం బ్యాంక్‌లోన్ సదుపాయం Ct : 9912628899.

FLAT FOR SALE
1500 Sft. 3 BHK, South Facing, 12 Years Old, with Wood Work, 2nd FLOOR, Doctor's Colony, Seethammadhara, Direct Parties Only @ 1.14 Cr Negotiable
Cont: 99661 95222
81421 95222

SUJATHANAGAR

Ready to Occupy, 2B/R, 1000 Sft. East, West facing, RERA Appd. #SreeSaiMangal Enclave, Teachers Layout, Sujathanagar. 8886868053

3BHK 1904 Sft. N/F UDS 60 Sq.Yards 5 Flrs Teachers Layout 100 Mts from New 80 Ft. Rd. 1.5KM from Sujathanagar BRTS. Cont.: 6360956391, 8886343849.

Ready to Occupy East, South & North Facing 1400 Sft, Sujathanagar Very Close to Main Road, Simhadri Builders. Contact: 7386914448, 7386926668.

FLATS FOR SALE
3BHK -1690 Sft
EAST FACING
East Side Road-40'
North Side Road-30'
North East Corner Flat
7893249844

Sujathanagar New Luxury flats 3BHK E/F 1900 Sft. 30 Ft. Road 300 Mtrs. from Main Road Ready to move. Loan. 9908587901.

Sale Sale New 3BHK each Flr. (Total 515) 1990 Sft. Behind RK Function Hall 5Min. Walk to Main Rd. Sujathanagar. 6281051327.

3 BHK,1800 Sft, East Facing, 3rd Floor, 3 Yrs Old, Furnished, Teacher Layout, Sujathanagar. ✆ 8328305699.

New 2 BHK Extordinary Interior with Premium Flats for Sale now in ChinaMusidiwada. ✆ 7702892529.

260Sq.Yds. 5Flats 3BHK 1818Sft. @ 75L E/F in Krishnarayapuram 1.5KM from Vepagunta 500 Mtrs to BRTS Rd. Car Park. 9866116165

SHEELANAGAR

2 BHK North, 1025 Sft, UD-44 Sqyd, 15 Years Old, Corner Flat 5th Floor Renovated Sheelanagar. ✆ 9030036857, 9652236857.

2BHK 1025 Sft, North Facing Gated Community at Navya Nulife Apartment, Sheelanagar for sale. ✆ 7989983152.

960 Sft 2 BHK Flat for Sale, with Amenities of 60sft Parking, Lift & Generator At Sheelanagar. Mob: 9030134657.

TAGARAPUVALASA

2500 Sft. 3BHK W/F Fully Furnished Flat 1 Flat Per Floor @ ANITS Double Road, Tagarapuvalasa, Nr. Highway. Ph.: 6309524887.

YELAMANCHILI

East & West 3 BHK Ready Occupy Furnished Flat @ Yelamanchili Road (Good Rental) Atchutapuram. ✆ 8341893916, 9398889486.

YENDADA

2BHK Flat for Sale. W/F 1010 S.Ft, Car parking 9Yrs Old. 40 Sq.y UDS. MVV Builders, Prime Location NH Road Near By @ 45L. ✆ 98662 43026

3BHK New N/F with Pooja Room 1625 Sft. Canara Bank Backside, Nr. Sky Park, Yendada. No Brokers Pls. 7993861365/ 9866546660.

Yendada, MVV Signature Apartment 1250 Sft, 3 BHK, E/F, Flat for sale @ Yendada Petrol Bunk Back Side. ✆ 9666881222

MK one
@ YENDADA
FLATS FOR SALE
MK-ONE High-Rise
25 FLOORS APARTMENT
Gated Communiity
2350, 2580, 3030, 3510 Sft Available
733 733 9997

2BR 1015 Sft NF 4th Floor sea view 8yrs old sagar nagar nr. More with all amenities 46 Lakhs ✆ 9848199093, 9059582180.

GENERAL

3 BHK Flat for Sale Near Swarna Bharathi Indoor Stadium Resapuvanipalem Contact: 9948477979.

Flat For Sale P M Palem HPCL Layout Road No. 3 Kiran Arcade 1220+80 Sft ✆ 9440120230

1200 Sft. W/F 3rd Floor, Duvvada Rajivnagar, 1286 Sft. S/F 1st Floor, Vizag. 104 Area. Contact: 7981188649.

2BHK Flats for Sale. E/F, W/F, N/F 1055 & 1025 Sft. Ready to Occupy @ Bhagatsinghnagar, Kottapalem. 7901389997.

3BHK NORTH FACING 1300Sft. with Carparking (USD-33.89)2nd floor 9th Sector, Opp.: Samata College, MVP Colony. Cont:94945 76200

1000 Sft, 2BHK N/F, Lift, Car Parking, 1Min Walk to NH-5 NRI & 4th Town PS, Seetammadhara, Balayya Sastri Layout, Visakhapatnam. Contact : 9390619384.

ఫ్లాట్ అమ్మకం
విశాఖపట్నం, ఐక్కన్నపాలెం వద్ద "విరాట్ బ్లాక్" లోని "ఉత్కర్ష ఎబోడ్స్" యొక్క 4వ అంతస్తులో 1494 చ॥అ॥ల విస్తీర్ణంతో, కార్ పార్కింగ్‌తో సహా గల ఫ్లాట్ నెం.502 యొక్క కనీసపు ధర రూ.51,64,000/- గా నిర్ణయించి వేలము నందు అమ్మబడును.
99486 74546
92466 11933

Continued on Page No's 14 & 15

స్థలము అమ్మకమునకు కలదు
చెన్నై నుండి కలకత్తా వెళ్తున్న నేషనల్ హైవే ఫేసింగ్‌తో వేగంగా అభివృద్ధి చెందుతున్న మరియు ప్రసిద్ధిగాంచిన తాళ్ళపాలెం గ్రామం, అమలోద్‌బవి రెస్టారెంట్ దగ్గరలో ఒక ఎకరము స్థలము అమ్మకమునకు కలదు. కావలసినవారు ఈ క్రింది సెల్ నంబరును సంప్రదించగలరు.
Cont. 89770 75254

LUXURY FLATS FOR SALE
@ MADHURAWADA
LAST FEW FLATS AVAILABLE
All 3BHK Luxury Flats
North, East, West Facing
1335 - 1950sft
Next to Car Shed Signal, Madhurawada
SRI RAJASRI CONSTRUCTIONS
9000772798

TRIPLEX LUXERY VILLAS FOR SALE
RANGING FROM 5000 TO 6000 Sft.



EQUIPPED WITH ELEVATOR
ACCESS TO CLUB HOUSE & SWIMMING POOL
- PRIME LOCATION AT YENDADA
- CLOSE TO 100 FEET ROAD
- NH5 TO GITAM MEDICAL COLLEGE AND RUSHIKONDA BEACH

✆97036 98666

MVV BUILDERS — Building Trust Since 1995 — 100+ projects completed with a reputation for quality, integrity & timely delivery.
MVV GREEN FIELD LIVE THE PRIME LIFE ✆ 95179 91799
SPECIAL OFFER : ~~₹5999~~ ₹4999/- PER SFT ONWARDS
Available:1411-1723 sft., HURRY! LIMITED PERIOD OFFER

BEST PRICE IN YENDADA
NO COMPARISONS | NO COMPETITION
EXCLUSIVE CLUBHOUSE WITH TOP CLASS AMENTIES
READY TO MOVE | NO GST | 5 ACRES | 4 BLOCKS 3 BHK | 550 UNITS
HURRY UP LIMITED FLATS AVAILABLE

3 BHK FLAT@MADHURAWADA FOR THE PRICE OF 2 BHK@YENDADA MVV&GV SUNRISE
Nearest to all upcoming IT companies, Malls,Star Hotels & Metro stations
SPECIAL OFFER ~~4999/-~~ ₹ 3999/- sft
READY TO OCCUPY
NO GST
Limited period offer! hurry

3 BHK FLATS 1925 to 2258 Sft.
RTC Colony, MADHURAWADA
RERA Regd. No.P03280031929
✆ 99486 61600

MVV ORION
LUXURY 2&3 BHK FLATS 1100 sft -1765 sft. KOMMADI

₹4999/- sft
✆ 99486 61600 GRAB NOW

MVV GV THE GRAND
Just Pay 10% NO PRE EMI FOR 24MONTHS
Mega Luxurious Gated Community of Andhra Pradesh
RESORT STYLE LIFE STYLE



Railway Station in 30mins | Zoo Park in 10mins | Airport in 40mins | Highway in 1min | Beach in 10mins
2 & 3 BHK 1390 - 2090 SFT | 75000 SFT CLUBHOUSE | 9.15 Acres | 5-Towers 25 Floors
BLOCK 1 ~~₹6999/-~~ ₹6499/- Onwards | BLOCK 2, 3, 4, 5 ~~₹5999/-~~ ₹5499/- Onwards
OFFER VALID TILL 31ST MARCH 2026
✆ 99486 61600

MVV CRYSTAL HOMES NO GST
LOCATED IN MARIKAVALASA ~~3999/-~~ ₹3799/- sft
EAST FACING - 2 BHK: 1031 SFT & 1137 SFT

EENADU Classifieds

HOUSE FOR SALE

ANANDAPURAM

3BHK 1600 Sft Premium Community Villas @ 72 Lakhs for sale @ Anandapuram Nr. Go Karting. ✆ 9849005627, 9160417227.

BHOGAPURAM

World class Villas with Lift provision Starting @ 1.5 Cr. 100% Vasthu Nr. Bhogapuram Airport and Beach. ✆ 8919342351.

DWARAKANAGAR

68 Sqyds N/F 4 Feet Passage Opposite V.T.High School, Dwarakanagar, Direct Registration, Parties Only. ✆ 9912362625.

GAJUWAKA

3 Floors, 6 Portions in 200 Sq.Yds. E/F Street No.:4 LV Nagar, Drivers Colony, Old GWK. Rental 50K getting. 9704619817.

Gajuwaka 315 Sq.Yds. Site, G+3 Bldg, @ Sree Kanya Theatre 2nd Lane Rightside 10th House for Sale ✆ 9704012866, 7760232232.

House for Sale VUDA Colony East Facing 111 Sq.Yds. Plot No. 189 MIG-1 Sriharipuram. Contact: 9885588346

గాజువాక పంతులుగారిమేడ వద్ద 205 గు॥ నార్త్ ఫేసింగ్ ఇల్లు అమ్మకు కలదు. 8790698889.

MADHURAWADA

311 N/F, 311 S/F Brand New Houses. 200 S/F, 111 E/F, 73 E/F, 67 E/F, 67 N/F, Old Houses. Madhurawada. (Om Sairam). ✆ 8309028771.

MVP COLONY

160 Sq.yds. 3 Floor Building for Sale at Shivajipalem, Nr. 6 Water Taps Jn., Per Monthly Rent: 50,000/- ✆ 7569411138.

MVP Col. 289 Sy Sec 12 N/W Rd 33' Rd 10 Yrs OLd 6432 Sft @ 5 CR 60L * East Point Col 350 Sy 33' Rd N/F @ 1.60 L Sy VUDA. ✆ 9849841915

MURALINAGAR

300 Sq.yds Individual House G+1 South West Facing, Car Parking @ Muralinagar, Nr.Ramalayam. ✆ 9704012866, 7760232232.

436 Sq.yds N/F Ind House @P.R. Gardens @ 5 Cr & 388 Sq.yds (50x90) E/F L.P. @ Chepaluppada, SVR-3. Face 2. ✆ 9849616474.

N A D

గోపాలపట్నం, చంద్రనగర్‌లో 128 గు॥ ఇల్లు అమ్మబడును (42L), 850 Sft, 2BHK Flat 30 లక్షలు. సెల్. 7731895046.

PENDURTHI

Pendurti-Juthada G+1 N/F 140 SYds & Duplex Houses W/F, W/S corner, 85 SqYd Houses for Sale. Loans avail. 9440165171, 9398796679

G+1 133 Sq.Yds East Facing Cellar+1st Floor New Construction @Rampuram Vepagunta to Pinagadi Road. ✆ 7702639416.

Residential And Commercial Houses For Sale Pendurthy Valimeraka Jutada East Facing 110 Sq.yds Contact: 9885260399 MKS Raj constructions.

పెందుర్తి 72 గజాల డబుల్ బెడ్‌రూమ్ ఇండివిడ్యువల్ ఇళ్ళు అమ్మకం. YSR Colony, జుత్తాడ 20 Lakhs. Cont: 9912701817.

SEETHAMMADHARA

359 Sq.yds. E/F 3 Floors Building for Sale at Seethammadhara, ASR Nagar, Genuine Buyers only. ✆ 9989441234, 9246676722.

267Sqy 6BHK Duplex Individual House(40x60) TPT Colony Back to Gurudwara Seethammadhara. Ph: 9894139146, 9000275115

VZM ROAD

VZM JNTU Jn. towards RK township Nr. Orissa Daba, E/F, 222 Sq.Y. (33.3x60) 3B/R Individual House for sale. Full residential area & vastu ✆: 9703116256.

GENERAL

284 Sq.Yds (32X80), 9-7-23 Sivajipalem East Facing 30 Feet Road, 1,20,000/- Sq.Yds No Mediator's Contact: 9493596458.

Ind House 300Sq.yds N/F Sale Official Colony Githanjali School Beside Srikakulam Direct Parties. Ph: 9702019779

వేపగుంటదరి లక్ష్మీపురంలో E/N/F 116, 125, 130 చ॥గ॥లో ఇండివిడ్యువల్ ఇల్లులు అమ్మబడును. బ్యాంక్‌లోన్ సౌకర్యం & స్థలాలు అమ్మకం. 8143142265

LAND FOR SALE

ANAKAPALLI

Land for Sale 48 Cents. Location Anakapalli Opp: Petrol Bunk near by Panjab Dhaba. Site visit serious Buyers only. Contact: 9949468456.

పెందుర్తి నుంచి ఆనందపురం వెళ్ళే లైన్లో నీలకుండీలు జంక్షన్‌కు అతిచేరువలో 8 ఎకరాలు అమ్మకానికి ఉంది. గూగుల్‌డేటా సెంటర్‌కి 7KM దగ్గరలో ఉంటుంది. Cont.: 9392478947, +91 9100682263.

BHOGAPURAM

భోగాపురం ఎయిర్‌పోర్ట్ దగ్గర సవరవిల్లి జంక్షన్ 1 KM దూరంలో 60 సెంట్ల Land అమ్మకమునకు కలదు. Cont: 9440643206, 9966546635

విజయనగరం హైవే రఘు కాలేజ్ ఆపోజిట్ 800 మీటర్స్ 1000 గజాలు అమ్మకానికి కలదు. ఓన్లీ డైరెక్ట్ పార్టీస్. Ph: 8639398897.

భోగాపురం ఎయిర్‌పోర్ట్ దగ్గర్లో 1/2 KM 14 సెంట్లు 37 సెంట్లు అమ్మకానికి కలదు. ఓన్లీ డైరెక్ట్ పార్టీస్. Ph: 8639398897.

VZM ROAD

మామిడితోట మరియు జీడితోట మొత్తం ల్యాండ్ 18 ఎకరాలు దత్తివిలేజ్‌కి 1km దూరంలో ఉంది దత్తిరాజేరు మండలం, విజయనగరం జిల్లా ✆ 8877464748

GENERAL

14Acres Mango Farm Sale Nr. Ramabadrapuram to Rajam Road. VZM to Thatipudi Road Face Only Buyers. ✆ 9652441113.

Commercial Flats with Monthly Rentals Each 1000sft in Boyapalem & 1Acre Land for Sale @ Tarluvada. ✆ 9800729555

80 Cents Land for Sale at Vizianagaram Highway, Beside Fresh Choice Backery. Contact ✆ 9849137958.

Zirayati & D-Farm Lands For Sale within 30Kms Sarroundings only Purchasers Consult. Cont: 8886522999, 7799977100.

సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా - 15 ఎకరాల కొబ్బరి తోట, 2 బోర్లు, డ్రిప్, NH-16 కి దగ్గరలో, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సంప్రదించవలసిన కాంటాక్ట్ నెంబర్: 9704322999, 7337228262.

పూసపాటిరేగ 'మం' గోవిందాపురం రోడ్డు హైవేకి 1/2KM తారురోడ్డు ఫేసింగ్ 9&4 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం & హోటల్ లీజుకు కలదు. ✆ 9440255187.

54 సెంట్లు మెట్టుభూమి (NH16 కి 5KM దూరంలో) అమ్మకం బర్నికం పంచాయితీ, పరవాడ మం॥, అనకాపల్లి జిల్లా. Cont: 7013929308.

PLOT FOR SALE

ANANDAPURAM

New Gated Community Venture, Spot Reg., Loan Avail., E, N Available. Ready for Constr. Nr. NH. ✆ 8885506899/ 8688926789.

VUDA Bit 233 Sy 35x60 N/W 2 Rd Corner @ 31,000/- Sy * Nege'ble @ R,Tallavalasa Resdtal Area, Direct Owner Sale No Medt. ✆ 7780570156

Bhogapuram, Anandapuram & Bheemili Areas VMRDA Approved Layout Plot for Sale. Cont: 9553102330, 8688927947.

VUDA 100, 120, 238, 300 Syds, E/F, W/F , N//F, 100 Mtrs From Nh-16, Neela Kundilu Jn, Close To Google Data. Ph : 9502069015

Tallavalasa-Highway Facing Layout-Nakshatravanam 93 Sq.yds N/F Hasini Glorius Garden 200 Sq.y N/F Ramesh ✆ 9440849114.

600 SqYds. W/F P.No: B-18 Suvama Kuteer (80Ac) 80Ft. Cement Rd. Tangundibilli (Vi) Anandapuram Google Data Center 5KM. ✆ 8309494629, 9885180930.

PLOTS FOR SALE
560 Sq. yds at DORATHOTA ROAD, Beside Indore Stadium, Opp Varun college, BHIMILI.
300 Sq. yds at GANDIGUNDAM, Very near to national highway
URGENT SALE
✆ 9849999852

ఆనందపురం దగ్గరలో 600 గజాలు గజం॥ 13,000. అయినాడ 5KM 1800 గజాలు గజం॥ 4500. రఘు ఇంజనీరింగ్ కాలేజి 6KM 600 గజాలు. E/F 50' రోడ్. గజం॥ 9500. 9912104143.

ఆనందపురం తర్లువాడ, భీమిలి, భోగాపురం, తగరపువలసలలో తక్కువ రేట్లతో VMRDA అప్రూవల్ ప్లాట్స్ 90% బ్యాంకు లోన్ సౌకర్యంతో కలవు. 8919638291.

220 (33x60) స్క్వేర్ యార్డ్స్ VMRDA అప్రూవ్డ్ గోల్డెన్ సిటీలో నార్త్ ఫేసింగ్ ప్లాట్ ఫర్ సేల్ నీలకుండీలు జంక్షన్ సంప్ర : 9000357980

ANAKAPALLI

Highway Facing 24 cents 15 Cents near Anakapalli & 4 Acrs. Sabbavaram. Contact: 8341216717.

అనకాపల్లి AMAL కాలేజీ వెనుక గజం 12 వేలు మాత్రమే 162 గు॥ N/F స్థలం RTC కాంప్లెక్స్‌కి 1.5 KM హైవే దగ్గరగా కలదు. 6302888458

BEACH ROAD

364Sq.Yd. (40x82) W/F 40'Rd. Facing 5 Plots with VMRDA & RERA Layout Per Sq.Yd. 35K 1/2KM to Beach Rd. at INS Kalinga. 8897956418

BHEEMILI

387 Sq.Yds. E&W Facing VMRDA approved Premium Plot for Sale. Backside of INS Kalinga, Bheemunipatnam. Contact: 8008000984.

Fortune Hills (VUDA), 267 & 534 SYDS, E/F, 40x60 & 80x60, Opp. Raghu Engg, Dakamarri, * 2.60Acres Rangapuram, L. Kota Ph: 9502069015

PLOTS FOR SALE
◆ 888.88 Sq.yds 2 Plots South facing (VUDA Approved layout)
◆ 444.44 Sq.yds North facing (LRS Applied Plots)
@ INS KALINGA, BHEEMILI
98488 77544, 91606 78799

Dorathota Road Facing Layout 280 SYd's West Facing, 200 SYd's Bheemili Plots for Sale. Contact ✆ 9989458845.

Bheemili Dorathota VUDA Approved 600 Sqyds South East Corner 289 Sqyds W/F Plots for sale. No Mediators, Only Direct Parties. ✆ 8073033857.

భీమిలి GPR లేవుట్ వుడా పంచాయతీ బిట్స్ అమ్మబడును కొనబడును. పంచాయతీ 300 గు॥ N/F @ 18K/-, 400 గు॥ &200 గు॥ @12K. 7386520369.

దాకమర్రి, భీమునిపట్నం రిజి.. సుభీభవ రియల్‌ఎస్టేట్స్ వారి శ్రీ దుర్గానగర్ వుడా లేఅవుట్ 40ఫీట్ రోడ్స్ N/ Wకార్నర్ 400చ॥గు॥(200x2) రెండు ప్లాట్స్ అమ్మబడును.Cont: 7842366856

భీమిలి దొరతోట రోడ్డు ముక్కామల ఎస్టేట్స్ లో 667గ. E/F పంచాయతీ 700 గ. S/F కుమ్మరిపాలెం రోజ్లో ఫ్రెండ్స్ లేఔట్ లో 267గ. S/F. ✆ 8688380054

BHOGAPURAM

Bhogapuram VMRDA approved Plots 500 Mtrs. to Highway. Ready for Construction with all amenities. Ph: 9394143777.

200 Sqyds Plot for Sale at Bhogapuram, NH facing VMRDA & RERA Approved Layout contact: 6300043281, 9000562466.

Bhogapuram, Bheemili VMRDA Layouts New & Resale Plots 167, 267 500 1000 sq.yds near to Airport. ✆ 9966311167.

Icon Nest Prakruthi near highway/ Bhogapuram, 4 plots measuring 222 sq.yards each 2 north 2 south square bits for immediate sale contact: 9848605355

534 SqYds VUDA Approved 3 Roads Corner Plot in Raja Infra Layout @ Akkivaram Near Bhogapuram for Immediate Sale. Genuine Buyers only. ✆ 7032871499

Nathavalasa Tollplaza Highway Facing Layout Nr. Bhogapuram, 207 Sq.yds. W/F (56.6x33) LP No. 54/2008 for Sale. ✆ 9703110207.

Bhogapuram Highway attach layout Sunray Nr. Raghu College, VUDA Aprvd. Layout plots. Bank Loans. ✆ 9848126195.

Bhogapuram Airport Coastal Coridor & Beach, Nr. VMRDA Plots, 90% Bank Loan & Spot Registration. ✆ 9494371119, 9985543479.

Natavalasa Toll Gate From 3KM VUDA/ RERA. Approved 183 Sqyds Plots from This Site Airport 8KM Only. ✆ 7989080994.

366Sq.Yds North Facing, 700Sq.Yds & 1300Sq.Yds East Facing VUDA Approved Plots for Sale @ Bhogapuram. Ph: 9246672533

Rs.14900/-Per Sqy Bhogapuram Airport 500 Mtrs to Highway 167 sqy W/F with Fencing VUDA Approved Plot. ✆ 7780354216

Rs.23000/-Per Sqy Bhogarapurm Airport Opp.Gum City, Highway Facing, 60Ft Road Facing, Semi Commercial 300sqy S/F, Approved Plot. ✆ 9348738659

PLOT FOR SALE
SUNRAY BEACH FRONT
EAST FACING 871 SQ.YDS
(Measurement 80x98)
at Bhogapuram
9849279035

భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఫ్లైఓవర్ హైవే నుంచి 1/2KM దగ్గరలో S/F 1210 చ॥గ॥ తార్‌రోడ్ ఫేసింగ్ స్థలం అమ్మకానికి కలదు. ఓన్లీడైరెక్ట్ పార్టీస్. 9391889698, 9492746527

PLOT FOR SALE
భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌కి 12కి॥మీ॥ దూరంలో ఎవరు ఇవ్వలేని అతి తక్కువ ధరకే గజం ఇంటి స్థలం కేవలం 5999/- మాత్రమే
కేవలం కొద్దిరోజులు మాత్రమే
7660080270

భోగాపురం, సవరవిల్లి జంక్షన్‌లో ఎయిర్‌పోర్టుకి 4KM దూరంలో 1800 గు॥లు వుడా కమర్షియల్ సైట్ అమ్మకంనకు కలదు. ఫోన్ : 9866052773.

భోగాపురం విమానాశ్రయానికి చేరువలో హైవేకి 1.5 కిమీలో VMRDA అప్రూవ్డ్ 80 ఎకరాల గేటెడ్ లేఅవుట్‌లో ఇండ్ల స్థలాలు బ్యాంక్ లోన్/ స్పాట్ రిజితో అమ్మకంనకు కలవు. 9490962283

భోగాపురంలో గు॥ 9-20 వేలు, కొత్తవలస ఏరియా 6-15వేలు (ఫామ్‌ల్యాండ్ EMI సౌకర్యం 2సం॥) సబ్బవరం గు॥10-16వేలు ప్లాట్లు అమ్మకం. 8978666844

భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు 15KM దగ్గరలో పూసపాటిరేగ వద్ద రానున్నహెల్త్‌కేర్ & IT పార్క్ సమీపంలో 100 గ॥ ఇళ్ల స్థలం 7L మాత్రమే. 9398216663.

Rs.16500/-చ॥గ॥ (Fixed) భోగాపురం ఎయిర్ పోర్ట్ ఫ్లై ఓవర్ దగ్గరలో హైవే ఫేసింగ్ లేఔట్లో 222చ॥గ॥లు S/F అప్రూవ్డ్ ప్లాట్ అర్జెంటు సేల్. ✆ 7893653636

2999వేలకే చ॥గజం భోగాపురం - రణస్థలం హైవేకి 8km లో 69 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీలో ల్యాండ్ కన్వర్షన్, చుట్టూ కాంపౌడ్, స్పాట్ రిజి. ✆ 7995031448

DWARAKANAGAR

Semi Commercial 910 Sqyds N/F Plot for Sale Opp Reliance Bunk, Seethampeta Rd., Nr. Dwarakanagar. ✆ 7075848889, 9581206148

GAJUWAKA

233 Sq.Yd Plot for Sale - East Facing - 20 Ft Road. 35x60 Feet Dimensions. Price Rs.28000 per Sq.Yd. Address: Sri Krishna Nagar. Near Jug Junction and "Shri-Ganga Swimming & Fitness Zone", Pedagantyada. Looking for serious buyers, Single settlement preferred. Contact: 9985764494.

120 Sq. Yds Plot for Sale Near Highway Vadlapudi, Gajuwaka, Vizag. Cont: 9603766669.

గాజువాక ఉడాకాలనీ ప్రగతిపార్కు వెనుక వెస్ట్ ఫేసింగ్ 30' అ॥ రోడ్ (50x75) 417 S.Q. సేల్ 80K, బయర్ 2% కమీషన్ ఇవ్వాలి Cont: 9393127959

KOTHAVALASA

Santhapeta Near Kothavalasa 1 Km To Highway 40 Rds E/F DTCP, 3 Plots 202 sq.Yds (No Brokers) @Rs.6000/-Sq.Yd. ✆ 9542733399

Rs.9500/-Per Sq.Yds కొత్తవలస రైల్వే స్టేషన్ కి 3KMలో 222చ॥గ॥ VUDA అప్రూవ్డ్ అర్జెంటు సేల్ (నో మీడియేటర్స్) ఫోన్ : 9603434344

కొత్తవలస-రాయపూర్ హైవేకి1KMలో 516E పెందుర్తి-అరకు రానున్న హైవేకి 2KMలో VMRDA PLOTS గజం: 12వేలు. 7416862947, 9182857713

KOMMADI

325 Sq.yds 65'x45' NW Corner 30' Rd AU Teachers Layout Kommadi No Broker's. Call: 7993599575

KURMANNAPALEM

Kurmanapalem Size (30/60) 2000 Sq.Yd VUDA Plot 5th Phase North Face Contact: 8332093134.

KAPULUPPADA

Kapuluppada Cheppaluppada Beach near 400, 200 sqyds Tarluwada google data center Vuda Plots for Sale. ✆ 8822909999

LANKELAPALEM

PLOT FOR SALE
267 Sq.Yds,(40x60) PLOT West Facing, 4th bit from Highway @ RAJUPALEM,3KM from LANKELAPALEM (side road of APOLLO TYRES)
7349572001

లంకెలపాలెం జం॥ నుంచి 300 మీ॥ దూరంలో జాతీయ రహదారిని ఆనుకొని 209 చ॥గజాల స్థలం అమ్మకానికి కలదు. ✆ 9704614814.

MADHURAWADA

Excellent VUDA Approved A.U.Teachers Layout 311 Sqy N/F Plot, Opp. Park is for Sale at Madhurawada. Ph: 8978522999

583 Sq.yds. Panchayat Bit. Mahalaxminagar Layout Madhurakallivanipalem, Gambhiram. Cont: 7731919854, 7799188992.

Madhurawada 342 Sq.Yards 1072 Sft. RCC Slabbed House (VA) NGGO Colony, Ayodyanagar. Contact: 8074249575.

East facing, Vuda approved. 278 Sq.yrds. 300 mts from Highway. Contact - 8464088924

PM Palem Cricket Stadium Opp. 267 Sq. 60ft Road, Kommadi 530 Sq 2 Roads Corner, Ayodhyanagar 450 Sq. ✆ 6302379709.

Madhurawada VUDA Approved 200 Sq.yds South Facing Site for sale in Aiswarya Layout Direct Parties Only. ✆ 8073033857.

Site For Sale 191 Sq.yds North West Corner Baba College Road Last Bus Stop, PM Palem. ✆ 9440974059, 8688694166.

NARSIPATNAM

నర్సీపట్నం శారదానగర్ శ్రీరామరాజునగర్ నందు బైపాస్ రోడ్డు E/F, 2BH ప్లాట్స్ (మున్సిపల్ అప్రూవల్) అమ్మకానికి కలవు. SBI లోన్ సదుపాయం. 9908605656

PENDURTHI

40 Acrs VMRDA Gated Comm. Res. Layout with all Amenities 150, 183 & above 75% Loan Spot Regn. Pendurthi. ✆ 9849626454.

308 Sq.Y (N) S.R.Puram 200 Sq. (E) Sai Bharati (Desapatrunipalem) 200 Sq. (E) G+2 House (Midhilapuri Colony). ✆8555881570, 9912102520.

733 Sq.Yds. Site for Sale at Desapatrunipalem in between Kothavalasa-Pendurthi with North & South Facing. 9848606696.

Site for Sale at Duvvapalem Nr. to SR Puram to Juttada Line 768 Sq.Yds. 20 Feet Rd. E/F 245 Sq.Y. W/F 30x74. Ph.: 9963377199.

పెందుర్తి జం॥కి 3KM చింతలపాలెం జనచైతన్య సాయిభారతి P-II లో E/F 33x60, 220 గు॥ & E/F 700 గు॥లు 30' రోడ్స్. 8074870322.

పెందుర్తి BRTS దగ్గరలో డ్వాక్రా ఆఫీస్ దరి N/F 117, 127, 140 చ॥గ॥ 3 బిట్లు లేదా మొత్తంగా అమ్మకం. స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 9985344833.

పెందుర్తి దగ్గర P.S.N.L కంపెనీ ఎదురుగా హైవే ఫేసింగ్‌లో సాయి కామాక్షి ఉడా సైట్‌లో 320 చ॥గ॥లు N&E కార్నర్ 40 ఫీట్ రోడ్ స్థలం అమ్మకం. 9010115999, 7416860699

పినగాడి. జం॥ (అనకాపల్లి to ఆనందపురం వెళ్ళే రోడ్) NH-16 ఫేసింగ్‌లో 5000 చ॥గ॥లు కమర్షియల్ సైట్ అమ్మకం. ✆ 9440335566

RUSHIKONDA

1400 Sqyds 700 Sq.yds, 267 Sqyds, VUDA Plots 60, 40 Ft Roads Nr. IT SEZ, Rushikonda. Pls Direct Buyers only. ✆ 9121967808.

SEETHAMMADHARA

233 Sq.Yds. North Facing with Old House for Sale at Seethammadhara, Vizag. Contact: 7207134455.

300 Sq.Yds N/W 40 Ft Road & 530 Sq.yds Corner at Seethammadhara. Pls Direct Buyers Only. ✆ 8309950167.

SUJATHANAGAR

వేపగుంట జం॥కి 2కి॥మీ॥ దూరంలో 100' రోడ్డు ఆనుకొని GVMC లిమిట్స్‌లో ఇళ్ళు కట్టుకోవడానికి 150 చ॥గ॥ ఇళ్ళ స్థలాలు అమ్మకం. 9440633742

సుజాతనగర్ నాగమల్లి లేఅవుట్ ఉడా అప్రూవడ్ 194 గు॥ W/F & కూర్మన్నపాలెం శివాజీనగర్ 1625 Sft 3 BHK అమ్మకం కలదు. నో బ్రోకర్స్. 7386520369, 9247493949

SIMHACHALAM

Vuda Approved Plot For Sale Simhapuri Layout Phase 2 Simhachalam 168 Sq.yd Sambasivarao: 7675858526.

Vuda Plot 269 Sq.Yds (39X62) Survey No.164/3, W/F 50 ft. Road, Padmavathi Nagar, Main Road ✆ 9966633166, 8309494629.

VUDA Simhapuri Layout Face-2. South 40 Feet Road 267 Sq.Yds Simhapuri Colony. Contact: 8019141014, 9550234666.

167 SqYds. VUDA (30x50) 40Ft. Rd. S/F Simhapuri Colony Nr. BRTS Road, 1/2 km Vepagunta to Gosala. ✆ 8309494629, 9885180930.

Simhachalam Simhapuri Layout 162 Sqyds N/F & Madhurawada, Tagarapuvalasa, Bhogapuram PLots For Sale. ✆ 8074891666.

SHEELANAGAR

440+330=770 Sq. Yards West face at Dockyard Colony, Nearer Sheelanagar, Best Suitable Appartment Construction Cost Rs. 19000 C: 9966722022.

TAGARAPUVALASA

400 SqY, 770 SqY (VUDA approved), 3865 SqY Surrounded by Residential Area Near Tagarapuvalsa. Mob: 9848426532.

192.66 Sq.Yd. VUDA aprd. Plot E/S Corner V.V. Infra Beside Peram Group, Tatituru(V), Tagarapuvalasa. ✆ 8341644611/ 9392320109.

తగరపువలసలో 100 గజాల ఇళ్ళ స్థలం 12.5 లక్షలు మాత్రమే హైవేకి దగ్గరగా అన్ని వసతులతో రెడిగా ఇళ్ల కట్టుకొనే విధంగా కలవు. 8688580541

YENDADA

Plot for sale in Yendada 76 Sqyds Cross Bit, (Square Portion 40 Sqyds) Suitable for small rooms, Warehouse. ✆ 7428290686.

VZM ROAD

167 Sq West, VMRDA Diamond City, Backside of Raghu Engg. College @ Fortune Hills VUDA Layout 5KM to Airport ✆ 8522814321

విజయనగరం టౌన్ రామనారాయణం గుడి వద్ద కేవీఆర్ లే-అవుట్‌లో ఈస్ట్ రోడ్డు పోటు Plots 80 గజాలు 9L 114 గజాలు 12L ✆ 9493707594.

TUNI

తుని, D.మార్ట్ ప్రక్కన మున్సిపల్ లే-అవుట్ 40x60 స్థలములు 265 చ॥గ॥ x 4. అమ్మకంనకు కలవు. నో బ్రోకర్స్. ✆ 98485 82586, 92474 69099.

తుని, D.మార్ట్‌కి ఎదురుగా NH.5కి ఆనుకొని 3500గజాలు (60x600) కమర్షియల్ స్థలము అమ్మకంనకుకలదు. నోబ్రోకర్స్. ✆ 9848582586, 9247469099

GENERAL

DTCP Approved Vishnu Sree Township Pydi Bhimavaram, 60 ft. Road, W/F, 40x60= 266.6 Sq. Front side 6 Line Highway, Back Sagarmala 6 Line Coastal Road. Contact: 8008344009, 7901481189.

VMRDA Approved S/F plots for sale LEGEND KANAK Phase-2, plot No.81 (274.55 Sq.Yards) and Plot No.82 (367.25 Sq.Yrds) at Sontyam. C: 9985234775, 9381538129.

VMRDA Approved Plot of 400 Sq.Yrds East Along with Borewell for Sale Tagarapuvalasa. Cont : 9000553355.

4 Cents 40x43 East Facing, 12 Feet CC Road, Petrol Bunk beside Main Road, Vaddadi. Contact: 9866184959, 9885684959.

Plot 26; 440 Sq.Yds. N/F 30' Rd. Behind Ginger Hotel Sriramnagar Panchayat Layout Vadlapudi. Sale/ Development 9110520262.

Resort Plots 100 Sq Yrds for Sale @ 3750 per Sq yrd at Bilakota, Gummakota. Contact: 8639045966

Papayaraju Palem (Nr. to Sujatha Nagar) LIC Colony, Sri Saisadhan Nagar Plot No: 99, 250 Sq.Yds (45x50) or (22.5x50) W/F Vuda, Fully Developed. ✆ 8688872357.

వైజాగ్ కొమ్మడి ABK వారి Valley గార్డెన్స్ లే అవుట్‌లో వెస్ట్‌ఫేసింగ్ గల 300 చ॥గ॥ ప్లాటు అమ్మకమునకు కలదు. సంప్ర: ✆ 99499 41777.

కలిదిండి గ్రూప్
అందిస్తున్న అద్భుతమైన రిసార్ట్ ప్లాట్లు విజయనగరం మరియు అనకాపల్లి సమీపంలో
- కాపుకాస్తున్న మామిడి చెట్లతో కూడిన ప్లాట్లు
- 33 అడుగుల అంతర్గత రోడ్లు
- రిసార్ట్ సదుపాయాలతో
- 200, 500, 1000 చ॥గ॥లలో
- చ॥గ॥ 3999/- (అనకాపల్లిలో)
- 4999/- (విజయనగరంలో)

మరిన్ని వివరాలకు
కలిదిండి గ్రూప్
88860 88852
88860 88853

వైజాగ్ తర్లువాడ గూగుల్‌డేటాసెంటర్, ITహబ్ దగ్గర ఉడా 300గు॥ నీలకుండీలు-గిడిజాల ఉడా N/F 622,778&1555గు॥ 60&40' రోడ్స్ 9885166445

మధురవాడ- మిథిలాపురికాలనీ రెవిన్యూ లేఅవుట్ ఉడా అప్రూవ్డ్ బిట్ నెం. III, PlotNo: 192, 220చ॥గ॥ (34'x60') అమ్మకం, నోబ్రోకర్స్. 6303235803.

విశాఖలో పరవాడదగ్గర ఉడాఅప్రూవ్డ్ లేఅవుట్‌లో 40 Ft. రోడ్డు, డ్రైనేజీ, పార్క్, విద్యుత్‌తో 267, 200, 167 చ.గ. ప్లాట్లు రిజి.తో గు॥ 8,000/- 9676196983

భోగాపురం ఎయిర్ పోర్ట్ దగ్గరలో VUDA అప్రూవల్ ప్లాట్స్ అమ్మకంకు కలవు. బ్యాంక్ లోను సదుపాయం, క్లబ్ హౌస్, స్విమ్మింగ్‌పూల్, Contact: 98668 20859.

లంకెలపాలెం శ్రీశివానినగర్ ఫేజ్ I వుడా లేఅవుట్‌లో P.No.: 71 W/F 200 గు॥లు అమ్మకం కలదు. 8985069410, 9502104434.

శ్రీకాకుళం దగ్గరలో సింగుపురం గ్రామాన్ని ఆనుకొని హైవేను ఆనుకొని, సర్వీస్ రోడ్ నందు మూడు సెంట్లు బిట్లు మూడు కలవు, 20 ఫీట్ రోడ్డుతో ఇల్లు కట్టుకోడానికి అనుకూలం. సెంటు 6.5 లక్షలు. కాల్ 9179897989

శ్రీకాకుళం దగ్గర సింగుపురం గ్రామాన్ని ఆనుకొని హైవే ఫేసింగ్, సర్వీస్ రోడ్ నందు, షాపులు కట్టుకొనుటకు అనుకూలమైన మూడు సెంట్లు బిట్లు 2 కలవు. సెంటు ధర 9 లక్షలు. కాల్ 9179897989

విజయనగరం, గరివిడి దగ్గర, ఫామ్ ల్యాండ్స్‌లో మనీబ్యాక్/ వడ్డీలేని సులభ వాయిదాల పద్ధతిలో స్థలాలు అమ్మకం. ✆ 8801045999, 8897751115, 9490333331.

PLOT FOR SALE
VUDA Approved 167 Sq.Yards 2 Plots for Sale Near Ramanarayanam Temple. Layout Facing to Chelluru-Gotlam Bypass Road Near to KVR Estate. Bank Loan Available.
✆ 9966044755/66

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

N&E Faced Office space (3250 Sft.) for sale @ Sheelanagar facing NH-16, Opp. D-Mart with rest rooms & 2 Parking ✆ 8885063890.

614 Sft Commercial Space Shop / Office First Floor for Sale at Pedawaltair, VSP. Ct : 9849743484.

Commercial Space for Sale. 2367 Sft. Ground Floor, Opp. BVK College Road, Good Rents (Monthly 75,000/-) Contact: 9885118135.

Commercial Space for sale: 2392 Sft Office space for sale with 3-covered C/P @ Off VIP Road, Vizag. Call: 9394547007, 9515285952. www.hanureddyrealty.com

4000 Sft. Commercial Space, UDS 92 Sq.Yds. (Bank Lease 1,36,000/- Rent PM) for Sale at Ramnagar @ 8999/- Per Sft. 9246643439.

For Sale 1900 sft Commercial Space, East facing, First floor, Road point @Railway New Colony. Contact : 95028 64730

For Sale 1900 sft Commercial Space, East facing, First floor, Road point @Railway New Colony. Contact : 95028 64730

ఊర్వశి జం॥ హైవే ఆనుకుని 1000 గు॥ల్లో 5 అంతస్తులు హాస్పిటల్ పరికరాలు + వసతులతో హాస్పిటల్ అమ్మకం. ✆ 9885390901 / 9347274924

SHOP FOR SALE

GENERAL

2795 Sft Commercial Shop for Sale at Allipuram Main Road, 1 KM Rly. Station 1.5 KM RTC Complex. ✆ 9885026216, 9951545625.

సింహపురి లేఅవుట్ సింహాచలంలో 40 ఫీట్ రోడ్ ఫేస్ 40 Sqyd లో షాపు + సింగిల్ బెడ్‌రూమ్ ఇల్లు అమ్మకంనకు కలదు. ✆ 9381302823.

LEASE

GENERAL

SHED FOR LONG LEASE
10000 Sft SHED, with 40HP Power Available for Long Lease
Main Road Facing Autonager Gajuwaka Suitable for Automobiles and any other Show Rooms.
Cont : 9848190265

LEASE/ RENT

GENERAL

LONG Lease/Rent (under Construction) 6000 sft, 4 Floors, New Building at PM Palem, 2nd Bus Stop. ✆ 99593 90009, 98481 44028.

Satyam Jn, NH-5 Facing, Commercial 17000 sft-1st, flr-2Halls, 4flrs-38rooms+ Attached Baths, Suitable for Hospitals/MNC's/Hostels / Colleges. ✆ 9866233935

Rent/Sale 2BHK N/E Independent House at Naiduthota, Ravi Nagar, Vepagunta, VSKP. Con: 9652845836, 9704303888.

LEASE / RENT
N.A.D. కొత్త రోడ్ దగ్గర N.S.T.L. ఫ్యామిలీ గేట్ దగ్గర 80' రోడ్ లో 4 అంతస్తుల కమర్షియల్ బిల్డింగ్ 10000 Sft లాంగ్ లీజుకు ఇవ్వబడును
✆ 9246616188

WANTED

GENERAL

Wanted Plots for Development upto 500 Sq.Yds in and around Vizag City Utkarsaa Enterprises, Kakaninagar. ✆ 8885516379

Wanted on Lease 2 to 5 Acres Agri. Land with Borewell within Radius of 100 Kms. from Vizag. Ph: 8008771799, 9949157072.

పెందుర్తి, చింతలపాలెంలో S.B.I వెనుక జనచైతన్య లేఅవుట్‌లో ఈస్ట్ ఫేసింగ్ స్థలం కావలెను. స్పాట్ రిజి॥. ✆ 9948745574, 9849222548.

LEASE/ SALE

GENERAL

SALE / LONG LEASE
Five floors building 12000 sft for commercial use. near IT SEZ Preferably Hospitals / IT companies
✆ 9397667799 8464912345

7200 SFt స్కూల్స్/ కాలేజ్/ కోచింగ్ సెంటర్/హాస్టల్స్ 4 ఫ్లోర్ల బిల్డింగ్ మరియు సెల్లార్ అన్ని వసతులతో ఇవ్వబడును. లాసన్స్ బేకాలనీ-పెదవాల్తేర్ లీజ్/సేల్. ✆ 9676462462

TO LET

AKKAYYAPALEM

New 3 Bed Room Flat 1600 SFt. GF, Woodwork / Car Park / Lift @ NGGO's Col, Akkayyapalem for Resi. Ph: 8332825878, 9989024538.

BEACH ROAD

Tolet Defence Officers Flats 3BHK, 3rd Floor A 301, 2200 Sft. Sea Facing Opp. VUDA Park, Ph: 8130531551, 9392868961.

MADHURAWADA

Madhurawada, VSP Sampath Nagar, 2BHK, 1100 Sft # 402, MK Lotus Apt. with Car Park & Lift. Flat for Rent. ✆ 9849586088.

3BHK Brand New Flat 1660 Sft. Unfurnished 14th Floor Panoroma Hills, Madhurawada, VSP. ✆ 6281051327.

3BHK- To-Let- Family 1510 Sq.ft With Interiors- Gated Community- Mk Elite- Club+ Gym+ Swimming Pool- PM Palem. Call @9439192739

MADDILAPALEM

Ind 2nd/ Flr House with 3BHK/ 2Halls/ Kitchen/ 3Baths for Office/ Residence @Pitapuram Colony, Near Kalabharati. 8008131855.

For Rent 3BHK 3Bath E/F 2 Carpark 1850 Sft Only Families Pitapuram Colony Nr: Kalabarati ✆ 9848198421, 9110755406.

N A D

2BHK Deluxe Flats Fully Furnished 4Flats in One Building at Vimannagar 7th Lane, Opp. to Airport. 9885026216, 9951545625

SIRIPURAM

3BHK 1650 Sft. North facing Flat 301 in Saisree Pride near Timpany School, Narayana School, CBM Compound. ✆ 7013784978.

Flat No:102, Govinda Mansion, Beside Kalamandir, Siripuram. 1600Sft 3BHK Flat for Rent Suitable to Banks, Corporate Offices & MNC's ✆ 9347523008

2BHK, 1000Sft Premium Flat for Rent/ Sale. 202, MahaLaxmi Towers, Balaji Nagar, Near Siripuram Jn & AUCE, Vizag. Ph: 9121719429, 9703025220

GENERAL

2BHK Ground Floor with Cupboards in HB Colony for Rent for Vegetarians only. Brahmins preferred. ✆ 9818158258.

Ground Floor only office 100% Vastu, Lawsonsbay colony, Near Post Office. Contact: 7569847547, +91 9848522380.

Office Space with Seaview Available at beach Road for Shipping IT Companies Contact: 9848640500.

New 3bhk North facing flat for Rent in Madurawad near D-Mart, with all facilites, Contact Owner: 9393129718.

2 BHK, 3 BHK, 4 BHK Fully Furnished Flats for Rent with all amenities for Guest House, Office, Companies Etc. 1 KM from Rly. Station, VSP. 9885026216, 9951545625.

To-let 3 BHK Flat A4 Bhavaraju Nilayam, Near 3 Town Police Station Anupama Hotel Lane Rent 18000+ Mainten. ✆8309646707

COMMERCIAL

ANANDAPURAM

Rent at Anandapuram Jn., Shops of 400 Sft. Each @ Ground, 1st Flr. & 800 Sft. Each @ 2&3rd Floor. Cont: 9848798168, 7036775891.

AKKAYYAPALEM

3 Floors-Each Floor 1350 Sft Commercial Space For NBFCS, Offices, Service Centers, Institutes, Narasimhanagar. ✆ 9966611854

OFFICE SPACE FOR RENT
940 Sft. - 3rd Floor SEMI-FURNISHED at Kandarpa Complex, DONDAPARTHY Road, Near Fortune SreeKanya Hotel, Visakhapatnam. Contact:
✆ 75203 36699

1000 SFt. Semi Furnished Commercial Space for Office / Clinic. Opp: Maharani Parlour Akkayyapalem. ✆ 9542323000.

DWARAKANAGAR

2427Sft Commercial Space forRent 2ndFlr MainRoad Facing HDFC Bank Upstairs Nr.RTC Complex, Vizag. 9346963599, 9440577126

To-Let Flat:401 2B/R for Commercial with Car Parking. Eswar Homes, Dwarakanagar, 4th Floor. Contact: 8008655548/ 9908470687.

JAGADAMBA

3000 Sft. Commercial Space Ground Floor, East Facing for long lease, Opp. Melodi Theatre, Jagadamba Jn. 9494666686.

MADHURAWADA

3200 sft commercial space for rent in Ground & 1st floor in prime locality near NH16 Highway of PM Palem 80 feet road with lift and parking. Preferred for Office or Corporates Call or msg. ✆ 9059209162

1000 Sft. Space for Rent. Office or Hotel at Apollo Medical Upstair, Revellapalem, Madhurawada. ✆ 7981009452.

To-Let for Commercial Floor 1200 Sft. at Midhilapuri VUDA Colony, Madhurawada. Only Office/ Godowns. ✆ 6300014824.

MADDILAPALEM

Comml. Property for Rent Total 4 Flrs. Each Flr. 1500 Sft. Suitable Banks/ Guest House/ Corporate Office Opp. Kalabharati Auditorium, Pitapuram Colony, Maddilapalem. 9246640986, 9030090986.

N A D

2000 Sft. First Floor Santhinagar, NAD Jn., Behind Old Spencers for Offices / Schools / Coaching Centers Lease / Rent. Rs: 25,000/- M. ✆ 8522936667.

SEETHAMMADHARA

To-Let for Commercial 2600 SFt, 3rd Floor Beside AMG Hospital, Nakkavanipalem, Visakhapatnam. ✆ 9848579492, 7780396741.

LEASE
Commercial Prime Space 1500 Sq.ft., North facing, 3rd Floor, Car & Scooters Parking, 80' Balayya Sastri Layout, SEETHAMMADHARA, VIZAG. For Banks / Corporate, IT offices / Hospitals / Shops.
✆ 93987 76428

GENERAL

Muralinagar NGGOs colony Main Road Shop and Godown or office for lease Contact:9949942688

2795 Sft Commercial Shop for Rent at Allipuram Main Road. 1 KM Rly. Station. 1.5 KM to RTC Complex. 9885026216, 9951545625

SECOND SALE

LED Video Walls/Screens, 11 Nos, meritt stitching machines, Christmas IRON Star. ✆ 8464068027

Sell& Buy Old Furniture/ Cots/ Almars/ Fridges/ Sofas etc. on your behalf Masetty &Co. Nehru Bazar, Dwk ✆ 0891-2798616, 2563759

JOBS

Wanted A/C Tech Supervisor / Helpers Project Engineer Diploma Holders for VRV ✆ 9912796400, 9848196400.

Computer Hardware, Networking CCTV Technicians Freshers and Experienced Can Apply ITI, Diploma or and Degree Location Visakhapatnam. Contact Whatsapp 8333868686 email: info@serviceat365.com Date 23-02-2026 10:00 Am to 5:00 Pm.

Wanted Sales Executives in a reputed Company in PM Palem male/Female Salary+ High Inventive. ✆ 6301109274

Wanted Faculties for all Subjects PRO's & Receptionists for Inter & Degree College at PM Palem. Contact: 8331906789 / 7981123965.

Wanted exp Female Tele Counsellor with IT background & Marketing Exe. for Software company. Call 8985431644

Req.Computer Operator/ Field Work Purpose (M) Q: Graduation Age: 35-40 Exp: Transport Field, Out Side Trucks Hire Exp. Sal: Based on Exp. Nr. Gajuwaka ✆ 9154900795

Wanted Sales Staff (M/F) Shridurga Enterprises. Exclusive Ayurvedic Showroom, Hotel Green Park Rd., Jagadamba Jn., 9440513448

Shriram Finance Wanted Managers for BDM Role M/F Sly: 20K-45K. Exp in Life, Health, Motor Prefered. Ph: 9391565225.

An environmental consultancy firm in Vizag is seeking a Technical Asst with a degree in Chemical/ Civil Engineering or M.Sc. Environmental Sciences, along with working knowledge of EIA/EMP preparation & environmental regulatory processes. GIS skills and strong technical documentation abilities will be an added advantage. ✆ 9609509999.

*** Accountant with Tally** Male Qlf: B.Com Min 1-2Yrs Exp. *Trainees (Air Conditioners) *Supervisors (Dip in Mech) Damayanti Engg. Systems Gurudwara. 9849983606/ 610

Wanted Lady Maths Teacher for Classes VII to IX Part Time/Full Time Cont: M.S.M School. Ph: 2711649, 93915 88015

Urgently wanted Good looking Part time Personal Assistant girl below 30 aged with pleasing and ultra modern personality. 12th pass or above. Freshers student girls allowed Starting salary 8000 above. Contact mail smartshiv580@gmail.com

Wanted Marketing Executives for Getondial App. M/F Sal : 15K + Petrol Allowance & Incentives, Q: Inter/ Degree Ct: 8688882233

Continued on Page No 15

బకాయిలు చెల్లించని గోదాము సీజ్

గాజువాక, న్యూస్‌టుడే: జీవీఎంసీకి ఆస్తి పన్ను బకాయిలు చెల్లించని గాజువాకలోని ప్రైవేటు కంపెనీ గోదామును శనివారం గాజువాక జోన్ రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.1.90కోట్ల బకాయిలు చెల్లించాలని నోటీసులు ఇచ్చినా గోదాము యాజమాన్యం పట్టించుకోకపోవడంతో సీజ్ చేసినట్లు రెవెన్యూ అధికారి రామనారాయణ, ఆర్ఐలు శివ, రెడ్డిమోహన్, రాజేంద్ర తెలిపారు. సకాలంలో బకాయిలు చెల్లించి సహకరించాలని వ్యాపార, వాణిజ్య సంస్థలకు సూచించారు.

గోదాము గేటుకు తాళం వేస్తున్న సిబ్బంది

గిరిజన పాఠశాలలపై గంజాయి స్మగ్లర్ల కన్ను

ఇక్కడి నుంచే రవాణా కార్యకలాపాలు
ఆందోళన వ్యక్తం చేసిన జడ్పీటీసీ సభ్యులు
తక్షణమే కట్టడి చేయాలని జడ్పీ ఛైర్‌పర్సన్ ఆదేశాలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ఉమ్మడి జిల్లాలోని పలు చోట్ల గిరిజన ప్రాంత పాఠశాలల ఆవరణలోకి గంజాయి వస్తోందని, కొందరు స్మగ్లర్లు సరకు రవాణాకు విద్యార్థులను వినియోగించుకుంటున్నారని జడ్పీటీసీ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని, పాఠశాలల చుట్టూ ప్రహరీలు నిర్మించాలని, ఉపాధ్యాయుల పర్యవేక్షణ పెరిగేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. శనివారం జడ్పీ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన జిల్లా పరిషత్ 1-7 స్థాయీ కమిటీ సమావేశాలు జడ్పీ సమావేశ మందిరంలో జరిగాయి. ఈ సందర్భంగా విద్య, వైద్య ఆరోగ్యశాఖల పనితీరుపై పలువురు సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

✦ అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణమూర్తి నాయక్ విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటున్నారని, వ్యవహార శైలి ఇబ్బందికరంగా ఉంటుందని, ఆయన్ను వెంటనే బదిలీ చేసి మరొక అధికారిని నియమించాలని సభ్యులు కోరడంతో జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర అంగీకరించారు.

✦ అనకాపల్లి వంద పడకల ఆసుపత్రిలో అవినీతి తారస్థాయికి చేరిందని, ప్రసూతి విభాగంలో, శవాగారం వద్ద బహిరంగంగానే వసూళ్లకు పాల్పడుతున్నారని పలువురు ఆరోపించారు.

✦ జడ్పీటీసీ సభ్యులు గంగరాజు, రోషిణి, సత్యనారాయణ, కర్రిసత్యం, గిరిబాబు తదితరులు పలు అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర మాట్లాడుతూ... ఆసుపత్రుల్లో పరిస్థితులు సమీక్షించాలని, పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పెంచాలని, పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, గృహనిర్మాణాలు సత్వరమే పూర్తి చేయాలని, అభివృద్ధి పనులు నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జడ్పీ సీఈఓ నారాయణమూర్తి, డిప్యూటీ సీఈఓ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హాజరైన జడ్పీటీసీ సభ్యులు, జిల్లా అధికారులు

మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర, చిత్రంలో సీఈఓ నారాయణమూర్తి

సౌత్‌జోన్ చదరంగం పోటీలు ప్రారంభం

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం డీమ్డ్ వర్సిటీ వేదికగా అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయూ) ఆధ్వర్యంలో దక్షిణ మండల (సౌత్‌జోన్) అంతర విశ్వవిద్యాలయాల మహిళల చదరంగం పోటీలను గీతం వీసీ ప్రొఫెసర్ ఎరోల్ డిసౌజా శనివారం ప్రారంభించారు. చదరంగం మానసిక సామర్థ్యాన్ని పెంపొందించే అద్భుతమైన క్రీడగా ఆయన పేర్కొన్నారు. ఈ నెల 23వ తేదీ వరకు జరిగే ఈ పోటీలకు లక్ష్మీబాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డీన్ (గ్వాలియర్) కృష్ణకాంత్ సాహు పరిశీలకులుగా వ్యవహరిస్తున్నారు. 80 విశ్వవిద్యాలయాల నుంచి 400 మంది క్రీడాకారిణులు తలపడనున్నారు. గీతం క్యాంపస్ లైఫ్ అసోసియేట్ డీన్ అరుణ్‌కార్తిక్, క్రీడా విభాగం డిప్యూటీ డైరెక్టర్ జి.శ్రీనివాస్, సీనియర్ మేనేజర్ కె.తపస్వి, తదితరులు పాల్గొన్నారు.

పోటీల్లో తలపడుతున్న క్రీడాకారిణులు

26న క్రికెట్ ఫైనల్ పోరు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా జరుగుతున్న డాక్టర్ శేఖరరావు స్మారక క్రికెట్ పోటీల ఫైనల్ పోరు 26న ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతుందని జిల్లా క్రికెట్ సంఘం కోశాధికారి భోగేంద్రబాబు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏసీఏ-వీడీసీఏ బి-మైదానంతో పాటు ఉక్కునగరం త్రిష్ణ మైదానంలో 24న క్వార్టర్ ఫైనల్స్, 25న సెమీఫైనల్స్ మ్యాచ్‌లు జరుగుతాయన్నారు.

సమష్టిగా చందనోత్సవం విజయవంతం చేద్దాం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై ఏప్రిల్ 20న జరగనున్న చందనోత్సవం అన్ని శాఖల సమన్వయంతో సమష్టిగా విజయవంతం చేద్దామని సింహాచలం దేవస్థానం ఈవో జె.వెంకటరావు అన్నారు. చందనోత్సవం నేపథ్యంలో శనివారం సాయంత్రం సింహగిరిపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ భక్తులకు అధిక ప్రాధాన్యమిస్తూ చేసే ఏర్పాట్లకు అన్ని విభాగాలు సహకరించాలని కోరారు. గత అనుభవాల నేపథ్యంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా సమగ్ర ప్రణాళికతో చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డీబీవీ స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు వేగవంతం చేయాలని నిర్ణయించారు.

» ఈ ఏడాది ఏప్రిల్ 20న ఉదయం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిజ రూప దర్శనం కల్పిస్తామన్నారు. అంతరాలయం దర్శనాలపై కలెక్టర్ అధ్యక్షతన జరిగే సమావేశంలో నిర్ణయిస్తామన్నారు.

» రూ.1,500 వీఐపీ టికెట్లు చరవాణి నంబర్ల ఆధారంగా బ్యాంకుల ద్వారా జారీకి ఐటీ విభాగం చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ప్రవేశ ద్వారాల వద్ద క్యూఆర్ కోడ్ స్కానింగ్ వేగంగా జరిగేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

» బస్సుల సంఖ్యను వీలైనంతగా తగ్గించే అంశంపై చర్చించారు. పిటీఏస్ ఉన్న బస్సులనే నడపాలని ఆర్టీసీ అధికారులను సూచించారు.

» ఆయుధ వడపుల క్యూలైన్లతో పాటు ప్రతి వంద మీటర్లకు అత్యవసర ద్వారం ఏర్పాటు చేయాలన్నారు. దివ్యాంగులు, వృద్ధుల కోసం ప్రత్యేక క్యూలైను ఏర్పాటు చేయాలన్నారు.

» భద్రత నేపథ్యంలో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలతో పాటు విద్యుత్తు, అగ్ని రక్షణ ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.

» సింహాచలంలో సివిల్ పనులను మార్చి నెలాఖరు, మిగిలిన ఏర్పాట్లను ఏప్రిల్ 17 నాటికి పూర్తి చేయాలని ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.

» సింహగిరిపై అత్యవసర వైద్య సేవల కోసం ఆరు పడకలతో ఆసుపత్రి అందుబాటులో ఉంచాలని నిర్ణయించారు.

» చందనోత్సవం రోజున సింహాచలంలో అన్ని దుకాణాలు, ఉప దేవాలయాలు మూసివేయాలని నిర్ణయించారు.

» సమావేశంలో దేవస్థానం, జీవీఎంసీ, వైద్య ఆరోగ్య, ఆర్టీసీ, అగ్నిమాపక, ఎక్సైజ్, విద్యుత్తు, రవాణా, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఈవో జె.వెంకటరావు

ఏ కన్నతల్లి బిడ్డో.. భూతల్లి ఒడిలో..

కేజీహెచ్‌లో వెలుగులోకి వచ్చిన అమానవీయ ఘటన

వన్‌టౌన్, న్యూస్‌టుడే

'అమ్మా'.. కడుపులో ప్రాణం పోశావ్.. కళ్లు తెరిచి లోకాన్ని చూడనీయలేదు..! ప్రసవ వేదన అనుభవించావ్.. నా ఊపిరి తీశావ్..! నవ మాసాలు మోసావ్.. గోనె సంచిలో వదిలేశావ్..! ఇంతకీ నేను చేసిన పాపం ఏంటమ్మా...!

- అంటూ కేజీహెచ్ ఆవరణలో మృతి చెందిన నవజాత శిశువు ఆత్మ ఘోషిస్తుంది. కేజీహెచ్‌లో ఆవరణలోని కార్డియాలజీ బ్లాక్ వెనుకభాగంలో నవజాత శిశువు (ఆడ) మృతదేహాన్ని శనివారం ఉదయం పోలీసులు గుర్తించారు. ఈగలు ముసిరి, పురుగులు పట్టి, తీవ్ర దుర్వాసన రావడంతో ఆసుపత్రి వర్గాలు అప్రమత్తమయ్యాయి.

కేజీహెచ్ పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ ఐ.వాణితో చర్చిస్తున్న పోలీసులు, వైద్యులు

✦ ఈ ఘటనపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి ఫిర్యాదుతో వన్‌టౌన్ స్టేషన్ సీఐ వరప్రసాద్, ఇతర సిబ్బంది కేజీహెచ్‌కు చేరుకుని విచారణ చేపట్టారు. శిశువు జన్మించి రెండు, మూడు రోజులు అవుతుందని వారు పేర్కొన్నారు. కేజీహెచ్‌లో ప్రసవం జరిగిన తర్వాత ఇక్కడ వదిలేశారా..? గుర్తుతెలియని వ్యక్తులు బయట నుంచి తీసుకొచ్చి ఇక్కడ పడేశారా..? అనే అంశాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. శిశువుకు సంబంధించి పూర్తి వివరాలు తెలిసిన తర్వాతే శవపరీక్ష చేయిస్తామన్నారు.

ఆధారాల సేకరణ: శిశువు మృతదేహం ఉన్న ప్రదేశానికి రెండు వైపులా సీసీ కెమెరాలు ఉన్నాయి. ఆయా సీసీ ఫుటేజీలను పోలీసులు నిశితంగా పరిశీలిస్తున్నారు. కేజీహెచ్ ప్రసూతి, పిల్లల విభాగంలో ఇటీవల ఎంతమంది పిల్లలు పుట్టారు..? ఎంతమంది చనిపోయారు.? అనే అంశాలపై రికార్డులు తనిఖీ చేశారు. ఇంకా ఎలాంటి స్పష్టత రాలేదు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి, అన్ని ఆధారాలు సేకరిస్తున్నామని సీఐ వరప్రసాద్ తెలిపారు.

గోనె సంచిలో శిశువు మృతదేహం

హిందువులకు జగన్ క్షమాపణలు చెప్పాలి

ఏపీ సాధుపరిషత్తు అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి డిమాండ్

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: వైకాపా ఎమ్మెల్సీలు కాళ్లకు చెప్పులు, బూట్లు వేసుకుని.. చేతుల్లో శ్రీవారి చిత్రపటాలను ప్రదర్శిస్తూ మండలిలో ఆందోళనకు దిగడం దురదృష్టకరమని, ఈ విషయమై మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో హిందువులకు క్షమాపణలు చెప్పాలని ఏపీ సాధుపరిషత్తు అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి డిమాండ్ చేశారు. శనివారం వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. "వెంకటేశ్వరస్వామి పవిత్రతను దెబ్బతీసేందుకు వైకాపా నాయకులు కంకణం కట్టుకున్నారు. ఆ పార్టీలోనూ హిందువులు ఉన్నారు. కాని పైనుంచి వచ్చే ఆదేశాలను అనుసరిస్తూ, హిందూ ధర్మాన్ని అపవిత్రం చేస్తున్నారు. జగన్‌కు హిందూ ధర్మంపై విశ్వాసం లేదు. అందుకే ఆయన ఏనాడు సతీసమేతంగా తిరుమలకు వెళ్లలేదు. రామాయణంలో సీతాదేవి జోలికి వచ్చిన రావణాసురుడికి ఏ గతి పట్టిందో... హిందూ ధర్మాన్ని అవహేళన చేస్తున్న జగన్‌కు అదే పరిస్థితి వస్తుంది. గతంలో వైకాపా హయాంలో హిందూ దేవాలయాలపై జరిగిన దాడులకు సంబంధించి కూటమి ప్రభుత్వం విచారణ చేయించాలి.." అని ఆయన కోరారు.

మాట్లాడుతున్న ఏపీ సాధుపరిషత్తు అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి

ఆకట్టుకుంటున్న పచ్చని అందాలు

ఆకాశాన్ని తాకిన నీలి మేఘాలు, పచ్చని కొండలు, ఆ మధ్య విస్తరించిన భవన సముదాయాలు ఆకట్టుకుంటున్నాయి కదూ! వీటన్నింటి మధ్య అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం మరింత ఆకర్షణీయంగా నిలిచింది. 'కంబాలకొండ' ట్రెక్కింగ్‌కు వెళ్లే పర్యాటకులకు కనువిందు చేస్తున్న మధురవాడ ప్రాంతమిది.
- న్యూస్‌టుడే, పీఎంపాలెం

నూతన నియామకం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: కన్జ్యూమర్ రైట్స్ కౌన్సిల్(సీఆర్‌సీ) విశాఖ జిల్లా అధ్యక్షునిగా శరత్‌చంద్ర నియమితులయ్యారు. శనివారం రామ్‌నగర్‌లోని సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వికాస్‌పాండే చేతుల మీదుగా ఆయన నియామకపత్రం అందుకున్నారు. వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని శరత్‌చంద్ర పేర్కొన్నారు.

ఆరోగ్య భద్రతకు తొలి ప్రాధాన్యం

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: ఆరోగ్య భద్రతకు ప్రతి ఒక్కరూ తొలి ప్రాధాన్యం ఇవ్వాలని వాల్తేర్ డీఆర్‌ఎం లలిత్‌బోహ్రా అన్నారు. శనివారం వాల్తేర్ రైల్వే ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన 'సమగ్ర ఆరోగ్య తనిఖీ శిబిరాన్ని' ఆయన ప్రారంభించారు. నిత్యం పోషకాహారం తీసుకోవడంతో పాటు, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సురక్షితమైన రైల్వే కార్యకలాపాలకు ఆరోగ్యకరమైన శ్రామికశక్తి అవసరమన్నారు. అనంతరం వైద్యులు సేవలు అందించారు. కార్యక్రమంలో చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శరత్‌బాబు, ఏసీఎంఎస్‌లు లక్ష్మణరావు, చారుమతి, మెడికవర్ ఆసుపత్రి మానసిక వైద్యులు శంకర్‌శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

హోటల్ బుకింగ్ పేరిట 'సైబర్' వల

నిందితుడి అరెస్టు

ఎండాడ, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా పేరొందిన ప్రముఖ హోటళ్ల పేరుతో నకిలీ వెబ్‌సైట్లు సృష్టించి అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తున్న అంతరాష్ట్ర సైబర్ ముఠా గుట్టును సైబర్ క్రైం పోలీసులు రట్టు చేశారు. నగరంలోని ఓ హోటల్ పేరుతో జరిగిన మోసంపై ఇటీవల సైబర్ క్రైం స్టేషన్‌లో కేసు నమోదైంది. దీంతో సీపీ శంఖబ్రత బాగ్చీ ఆదేశాలతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో డిజిటల్ మార్కెటింగ్ నైపుణ్యాన్ని అడ్డు పెట్టుకుని తూర్పు దిల్లీలోని గురురామ్‌దాస్ నగర్‌లోని లక్ష్మీనగర్ ప్రాంతానికి చెందిన యతేంద్ర జాతవ్ (22) మోసాలకు పాల్పడినట్లు గుర్తించారు. ఇతను ప్రముఖ హోటళ్ల పేర్లతో డొమైన్లను సృష్టించేవాడు. గూగుల్ సెర్చ్‌లో ఎవరైనా హోటల్ కోసం వెతికినప్పుడు తన నకిలీ వెబ్‌సైట్లు వారికి పైన కనిపించేలా గూగుల్ యాడ్స్ ద్వారా ప్రచారం చేసేవాడు. నిజమైన వెబ్‌సైట్ అనుకుని ప్రజలు వాటిని సంప్రదించగానే ఫోన్ నెంబర్లు, క్యూఆర్ కోడ్‌ల ద్వారా గదుల బుకింగ్ పేరుతో నగదు వసూలు చేసి మోసానికి పాల్పడేవాడు. గోడాడీ, గూగుల్ యాడ్స్ వంటి సంస్థల నుంచి సేకరించిన సాంకేతిక ఆధారాలతో నిందితుడు దిల్లీలో ఉన్నట్లు గుర్తించిన పోలీసుల ప్రత్యేక బృందం అతడిని అరెస్టు చేసింది. నిందితుడి నుంచి ఐఫోన్-13, ల్యాప్‌టాప్ స్వాధీనం చేసుకున్నారు. ఆన్‌లైన్ ద్వారా హోటల్ బుకింగ్ చేసే క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ పోలీసులు సూచిస్తున్నారు. వెబ్‌సైట్‌లో డొమైన్ పేరును క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అపరిచిత వ్యక్తులు పంపే క్యూఆర్ కోడ్‌లు, వ్యక్తిగత యూపీఐ ఐడీలకు నగదు పంపకూడదన్నారు. సైబర్ మోసానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

యతేంద్రజాతవ్ (పాతచిత్రం)

EENADU e Classifieds

JOBS

Wanted Banking Telecallers (Female) Salary+ Incentives (Freshers Only) Contact: 9160694888.

Wanted Exp. Marketing Field Staff to Promote SS Kitchenware items. Two Wheeler is must. ✆ 9346519358, 7993640075.

Female Customer Care Executives. Maruti Suzuki Authorized Service Center, PM Palem. ✆ 8977799888, 9494108108.

Wanted Cooks, Assistant Cooks (Full Time/Part Time) for Guest House in Beach Road Contact : 9848640500.

Wanted Principal, Vice principal, Admin officer, Accountant Min. 5Yrs Exp. Vinex Degree College, Dwarakanagar, VSP. Ph: 9848053431, 9494153431

Wanted A/C Technicians, Assistants & Helpers. Qlf : ITI /10th/Inter. Exp & Freshers are preferable. ✆ 9494992999, 9392444199

Wanted Staff for a Real Estate Company Akkayyapalem Telecallers, Accountant, Executives & Receptionists. Contact: 8186858232, 9888789369.

Wanted Male Admin Incharges, Marketing Staff and Female Telecallers (Must be Married) Qualification any Degree, Age limit: 25to45 Years. Salary: 12000/- to 22000/-. Working Location: Master Minds College, Vizag. Contact: 80085 57071, 92487 22267.

Office Asst. Reqd at FAPCCI. Degree & office exp. preferred. MS Word, Excel skills. Good communication skills. Send Resume: info@fapcci.in or WhatsApp: 9391422821.

Wanted Fresh or Experience Quality Engineers, Production and Site Supervisors, Security and Drivers for Readymix Concrete Company in Madhurawada, Vizag. ✆ 91333 34925, 63040 72436.

Wanted Female Junior Accountant/ Tally Operator to work in Electrical Shop at Dabagardens. ✆ 98481 99780.

Wanted B.com Staff with computer Knowledge and an accountant, work Place Madhurawada. Ph:9848065643

Hiring Sales & Mktg Staff (F): Flexible Hours, Attractive Income, Training, Growth Opportunities. Call/Whatsapp. ✆ 7993336046.

WANTED ప్రముఖ ఆటోమొబైల్ షోరూమ్ (2W/3W) సంస్థకి వైజాగ్, గాజువాక, అనకాపల్లి, మధురవాడ ఏరియాలకి సంబంధించి 10th, 12th, Degree చేసిన Freshers / Experienced Male Executives కావలెను. Srinivasa Rao Madhurawada, Vizag 9666838334, 8712644055

WANTED BTAH, Gajuwaka, Vizag. 1. OPERATORS for Loaders 2. OPERATORS for Excavators 3. SUPERVISORS Mechanical for dumpers 4. WELDERS 5. ELECTRICIAN For Dumpers 6. MECHANICS for Loaders & Excavators 7. SUPERVISORS (STORE) for Dupers Spares 7799506762

WANTED ❖ SALES EXECUTIVES ❖ SPARE PARTS INCHARGE ❖ CRM ❖ TELE CALLERS ❖ WATER WASH ASSISTANT ☛Job Location: Murali Nagar, NAD, Pendurthi ☛Salary: 10,000 to 15,000 (Additional Monthly Incentives) ☛Experience: Not Required HAMSA HONDA Mourya Chambers, NH-16 Muralinagar, Madhavadhara Visakhapatnam - 530007 ✆ 8008694567 8008684567

URGENTLY REQUIRED ◆ School Correspondent- 2 (female only) Basil woods Junior School HKMCF-AP GAMBHEERAM,VSP Contact : 8790160114 Email:hrexecutive@hkmvizag.org Send your CV's to the contact details above

WANTED RECEPTIONIST (FEMALE) for front office operations. Requirements ● Min 3 years of experience in a similar role ● Bachelor's Degree in any discipline ● Good communication and interpersonal skills ● Proficiency in MS Office ● Presentable and well-organized. Interested candidates may apply with their updated resume. e-mail: Vrindap2020@gmail.com VRINDA OFFSHORE LOGISTICS VIP Towers, VIP Road, Vizag

WANTED మీరు ఉద్యోగులా! నిరుద్యోగులా! ఏమైనప్పటికీ, మంచి వాక్చాతుర్యం, పరిచయాలు, కష్టపడి పనిచేసే స్వభావం, రియల్ ఎస్టేట్ రంగంలో పనిచేయాలని మరియు డబ్బు సంపాదించాలని ఆసక్తి కలిగిన యువతీ యువకులు, రిటైర్డ్ పర్సన్స్, ఎంప్లాయిస్, హౌస్ వైఫ్స్, ఏదేని మార్కెటింగ్ రంగంలో అనుభవం కలిగినవారు ఇంటర్వ్యూ కు హాజరుకాగలరు ఆకర్షణీయమైన జీతము + కమీషన్ ఇవ్వబడును. Walk in interview on today 10am to 5 pm TV Ranganadha YELLOW STONE INFRA Sampath Vinayaka Temple Road, Vizag ✆ 9398328852, 9100428852

WANTED GODOWN INCHARGE for a reputed TILES Company in GAJUWAKA. Telugu, Hindi & English Languages with Computer knowledge is must. Qualf: ANY DEGREE PARITAS CERAMICA LLP ✆ 9705160311

క్రాంతి రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వైజాగ్ ఆటోనగర్ బ్రాంచ్ ఆఫీస్ నందు గుమాస్తాలుగా పనిచేయుటకు 10 ఆపై చదివిన వారు మరియు ట్రాన్స్‌పోర్ట్ రంగంలో అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను సంప్ర: ✆ 70324 00999.

కపిల్ చిట్స్ (కోస్తా) ప్రై లిమిటెడ్ వైజాగ్ లీగల్‌సెల్‌లో పనిచేయుటకు కలెక్షన్ అసిస్టెంట్స్ రాజమండ్రి ప్రాంతం అభ్యర్థులు కావలెను. 30 సం||లో వారు. ✆ 9912347892/ 9705909595.

ప్రముఖ పేరుపొందిన కంపెనీలో పనిచేయుటకు రిటైర్డ్ పర్సన్స్ / హౌస్‌వైవ్స్ టెలీకాలర్స్ M/F కావలెను. స్త్రీలకు ప్రాధాన్యత కలదు. సంప్ర|| 8137086677.

ఇంట్లో అన్ని పనులు చేయుటకు సీతమ్మధార దగ్గరలో ఉన్న 25 సం.లోపు పనిమనిషి కావలెను. టైమింగ్స్: ఉ.10:00- సా: 6:30. ఫోన్: 8977574803

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు స్త్రీ / పురుషులు కావలెను. రిటైర్డ్ ఉద్యోగులు /హౌస్ వైఫ్స్‌కి ప్రాధాన్యత. ఫిక్స్‌డ్ శాలరీ + కమీషన్ కలదు. @ 9462555999

వైజాగ్ VZM SKL జిల్లాలో ఔట్‌సోర్సింగ్ & కాంట్రాక్ట్‌లో పనిచేయుటకు MRI X-Ray CT Lab (Tech) స్టాఫ్‌నర్స్ ANM GNM 2-4Yrs (Exp) సూపర్‌వైజర్స్ కమర్షియల్ & బుకింగ్ క్లర్క్స్ జూ||& ర.అసిస్టెంట్స్ DEO's PO's అటెండర్స్ GTE ట్రైనీ Eng 10th Inter, ITI ఆల్ డిప్లొమా, బి.టెక్, డిగ్రీ MBA MCA జీ:19-50K Age:18-42 ఇంటర్వ్యూ: 2,3,4 10-4PM ✆ 9030022830.

పూజారి కావలెను: విశాఖపట్నం సీతమ్మధారలోని ఉన్నతమైన వారి ఇంటివద్ద పూజామందిరంలో ఉదయం, సాయంత్రం నిత్యపూజ చేయుటకు ఏదైనా వేదములోగాని, స్మార్తంలోగాని తగిన విద్యార్హత కలిగి, ఆయా పర్వదినాలకు అనుగుణంగా విశేషంగా పూజాదికాలు చేయగలిగి నిత్యపూజల్లో 10సం||ఆపై అనుభవంఉండి వివాహంఅయ్యి కుటుంబంతోఉన్న పూజారులు కావలెను. అర్హత కలవారికి నెలవారి పారితోషికం కలదు. 9573497799.

ప్రముఖ కార్పొరేట్ సంస్థకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్ వైవ్స్, Rtd, VRS టీచర్స్ కావలెను. F/Pటైం, శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. సంప్రదించండి.9440191736

వర్కర్స్ కావలెను: విశాఖపట్నంకి దగ్గర్లోఉన్న వ్యవసాయక్షేత్రం దానికి అనుబందంగా ఉన్న గోశాలలో పనిచేయుటకు వర్కర్స్ కావలెను, ఎవరైనా కుటుంబంతో సహావచ్చి పనిచేసుకునే అవకాశంకలదు. ఈ గోశాలలో పనిచేయడానికి భార్యాభర్తలిద్దరికీ వేరువేరుగా తగినజీతం, ఫ్రీ వసతి, ఫ్రీ భోజనం ఏర్పాటుచేయబడును. అర్హత గలవారు వెంటనే సంప్ర|| 7399663399.

గోశాల అసిస్టెంట్ కావలెను: విశాఖపట్నంకి 30 కిలోమీటర్ల దూరంలోఉన్న గోశాలలో పనిచేయుటకు అసిస్టెంట్ కావలెను. గోవులకి కావలసిన ఫీడ్, మేత వేయుటకు, గోమాతల ఎడల శ్రద్ధశక్తులు, భక్తిభావంఉన్న అసిస్టెంట్ కావలెను, గోవులకు సంబంధించిన అన్నిపనులు చేయగలిగినవారై ఉండవలెను, అర్హత గలవారికి తగినజీతం, ఫ్రీ భోజనం, ఫ్రీ వసతి ఏర్పాటు చేయబడును. 7680883967.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ SUBHAGRUHA ఉద్యోగావకాశాలు SALARY + INCENTIVES 8106863499 9010988707

Male/ Female హౌస్‌కీపింగ్ స్టాఫ్ ఫ్యామిలీతో PM Palem నందు ఉన్న ఫంక్షన్ హాల్‌కు కావలెను. Ph: 9346184828

ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్‌లో Exp. గల యువతీ/యువకులు, గృహిణులు 30 సం||పైబడినవారు జీతం+ ఇన్సెంటివ్స్ కలవు. 6309307426.

సీతమ్మధారలో ప్రముఖ సంస్థకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఫుల్ టైం/ పార్ట్ టైం కావలెను. 8790698889.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో చేయుటకు మార్కెటింగ్ డైరెక్టర్స్, ఎగ్జిక్యూటివ్స్ లీడర్స్ కావలెను. కమీషన్ + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. 9866820859

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలీకాలర్స్ M/F కావలెను. భోగాపురంలో ప్లాట్స్ అందుబాటులో కలవు. సంప్రదించండి: ✆ 9014367399.

టి.వి.యస్. షోరూమ్ మల్కాపురం నందు పనిచేయుటకు సేల్స్, డెమో ఎగ్జిక్యూటివ్‌లు, మెకానిక్‌లు కావలెను. ఆకర్షణీయమైన జీతం+ఇన్సెంటివ్ ఇవ్వబడును అనుభవంగలవారికి ప్రాధాన్యత ✆ 9951312909.

MVPలో గల రెస్టారెంట్‌లో పనిచేయుటకు వెయిటర్స్ & క్యాషియర్ (F) కావలెను. Qlf: B.Com/B.Tech. ఫోన్ : 6301169467 / 8247721345.

విశాఖ సిటీలో ప్రముఖ Youtube చానల్‌కు వీడియో ఎడిటర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత సంప్రదించగలరు: 9985388699.

శీలానగర్ సత్తివానిపాలెం వద్ద సైట్‌లో మేకలు పెంపకానికి భర్త భార్య 50 సం|| లోపు కావలెను. జీతం నెలకి 20,000/-. రూమ్ ఫ్రీ. Ph: 9948088750.

ప్రముఖ FMCG సంస్థలో పనిచేయుటకు ఫ్రెషర్స్ (M) సేల్స్/ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం, పెట్రోల్+ Inc. ✆ 9390918114, 8367797975.

లాడ్జి నందు పనిచేయుటకు వయస్సు 50 సం.లోపు క్లర్క్ (Male), రూమ్‌బోయ్, స్వీపర్ (Female) కావలెను. లాడ్జి విశ్వభవన్, వైజాగ్. ✆9849181583.

మెకానిక్ వర్క్‌షాపులో పనిచేయుటకు 18-30 సం||లోపు ఉత్సాహవంతులైన హెల్పర్ కావలెను. మధురవాడ కొమ్మాది Time: 10AM to 7.30PM జీ: మొదటి నెల 10,000/- 2వనెల నుండి 13,000/- 9849259919

2 సం||ల అనుభవంగల మెకానిక్స్ కావలెను. Maruti Suzuki Authorized Service Centre.✆ 8977799888, 9494108108

వైజాగ్‌లో రియల్ ఎస్టేట్‌ను కేరీర్‌గాబావించి మంచి ఆదాయం సంపాదించు కోవాలనుకునే ఆలోచన ఉన్న వ్యక్తులు ఫుల్/ పార్ట్‌టైమ్ బేసిస్‌లో పనిచేయుటకు కావలెను. 8919144337, 9398216663

సీతమ్మధార బాలయ్య శాస్త్రి లేవుట్ లో ఇంటిలో ఇంటిపని, వంటపని, చేసుకొని ఇంటిలో ఉండిపోవుటకు ఆడ పనిమనిషి కావలెను. Ph: 8106499542

లంకెలపాలెం to అనకాపల్లి హైవే పెట్రోల్‌బంక్‌లో పనిచేయుటకు పంప్‌బాయ్స్, గర్ల్స్, సూపర్‌వైజర్స్ & ఎయిర్ బాయ్స్ కావలెను మంచి జీతం ✆ 9866530876

కౌంటర్ సేల్స్‌మెన్స్ Q: ఇంటర్/ డిగ్రీ, వ|| 30 సం|| లోపు కావలెను. భువనేశ్వర్ పెయింట్స్ & హార్డ్వేర్, రామాటాకీస్, మర్రిపాలెం, వైజాగ్ 9703009555.

విజయవాడ అన్నదానంలో శాఖాహార వంటచేయుటకు అనుభవంగల వంటమేస్త్రీ కావలెను. హిందువులు మాత్రమే. వంటసమయం: 5AM to 7PM ✆9100427894

గాజువాకలో ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు లేడి PRO's కావలెను. Qlf: Degree. జీతం: 10K. ✆ 9848677745.

ప్రముఖ ఓల్డ్ ఏజ్ హోమ్ లో పనిచేయుటకు ఆయాలు, వార్డు బాయ్స్, నర్సులు కావలెను. భోజనం, వసతి కలదు. ✆ 8919106992

డిజైనింగ్ వచ్చిన DTP ఆపరేటర్స్ సీనియర్స్/ జూనియర్స్ కావలెను. (Page Maker, ఫోటోషాప్, Coreldraw, Illustrater etc.) Rjy, 9246657116

SBI బ్యాంకులో CSE (కస్టమర్ సపోర్ట్ స్టాఫ్) కావలెను. (ఔట్ సోర్సింగ్ జాబ్) Qlf: డిగ్రీ, B.Tech, MBA. Age: 30లోపు M/F. ✆ 8179805919.

వస్త్ర తయారీ కంపెనీలో పనచేయుటకు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సొంత 2 వీలర్ కల్గి ఉండాలి. వ. 20 to 35 సం||. 8919644821, 9866394074.

అచ్యుతాపురం ప్రముఖ ఇండస్ట్రీయల్‌లో పనిచేయుటకు ఎలక్ట్రీషియన్ Qlf: ITI& Dip. ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీలోని కేబుల్ లైన్స్ & కెమెరా వర్క్ ITI ఫిట్టర్స్: లేత్ మిషన్, మిల్లింగ్, గ్రైండింగ్ మెకానిక్‌లో అసెంబ్లీ & మెయింటెనెన్స్. 8143119966

కేర్‌టేకర్ కావలెను. విశాఖలో ప్రభుత్వరంగ గెస్ట్ హౌస్‌లో స్థిరనివాస డ్యూటీలో ఉండి అక్కడే వంటపని, లాండ్రి ఇతర మెయింటెనెన్స్ పనులు చేయుటకు కేర్ టేకర్ కావలెను. ✆ 9989591215, 9848263841.

ఏదైనా ఉద్యోగం & మార్కెటింగ్ రంగంలో అనుభవం ఉన్నవారు డిప్యూటీ డైరెక్టర్లగా, టీమ్ మేనేజర్స్, మహిళా సూపర్‌వైజర్గా వయస్సు: 35+ కల్గి ఫుల్/ పార్ట్‌టైమ్ చేయుటకు కావలెను. జీతం: 15K + ఇన్సెంటివ్. 9912411477

ఐస్‌క్రీం తయారు చేయడంలో 40 సంవత్సరాల అనుభవం గల సంస్థతో కలిసి పనిచేయడానికి ఉభయ గోదావరి, వైజాగ్, ప్రకాశం జిల్లాలలో డిస్ట్రిబ్యూటర్స్ & ఐస్‌క్రీమ్ పుష్‌కార్ట్ డిస్ట్రిబ్యూటర్స్ & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 98485 10168.

హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే మొదటినెల 5వేలు కమీషన్. వర్కర్స్ జీ:15K, ఫ్రీవసతి,ఫుడ్. 8121541212

WANTED SUPERVISORS DIPLOMA & CIVIL Candidates to work for a Construction Company SPLENDID ABODES LLP, Ganesh nagar Road, Kommadi Jn. Madhurawada Ph:9494490079 splendidabodesllp@gmail.com

MARKETING/ SALES

Medical Equip Sales & Service rep, Any deg salary 15000+allowance field travel. Fresher and exp. Ph: 9444343595

సబ్బవరంలో EV 3 వీలర్ షోరూం నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన / ఫ్రెషర్స్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Ph.7661999907

FACULTY/ TEACHERS

Wanted Mother Teachers 1, 2nd Std (Eng Fluency Must) Soc & PET for High School. Shree Chaitanya EM School. ✆ 9704189762.

Wanted Academic floor incharges for classes VI to X(E.M) Attractive salary. Contact: Sri Gayatri Vidyanilayam, Maddilapalem Ph: 9246612798, 9246742789

Wanted 10th Class Staff to Teach Polytechnic Entrance Coaching (Maths, Physics, Chemistry) KU Mar's Coaching Centre Baji JN, Bopalpatnam ✆ 8919818642, 9494410163.

గాజువాకలో విశాఖ డిఫెన్స్ అకాడమీ కొరకు టెలీకాలర్స్ Female కావలెను. ఇంటర్/ డిగ్రీ, జీ|| 8K. 9AM to 6PM. 9848577745/ 9666694545

DRIVERS

Wanted driver for Mahindra Jeeto vehicle and electricians for solar works in VSP/VZM Contact: 7382656789

సీతమ్మధార, బాలయ్యశాస్త్రీ లేఅవుట్‌లో ఇంటి దగ్గర పనిచేయుటకు అనుభవం ఉన్న డ్రైవర్ కావలెను. సంప్రదించండి. ✆ 8106499542.

పరవాడ ప్లాస్టిక్ కంపెనీకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్&డ్రైవర్స్ (హెవీ/లైట్) మరియు హెల్పర్స్ కావలెను.జీతం:15 నుండి 20వేలు సంప్ర 9493969749/9848899279

డ్రైవర్ కమ్ వర్కర్ కావలెను: Dosth బండి డ్రైవింగ్ చేయుటకు అనుభవంగల డ్రైవర్ కమ్ వర్కర్ వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం ✆ 9959512898

ACCOUNTING

Learn GST, TDS, EPF, ESI returns in 9 Sundays with live examples- Institute For Accountants. ✆ 9292959527, 9640054074

HUMAN RESOURCES

Wanted Billing Boys/ Girls, Gumasta, Male Helpers, Sales Girls (Surrounding People is preferable) Daliraju Super Market, Akkayyapalem main road, Visakhapatnam-16. Ph: 98482 98705, 99484 48459

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డులు, సెక్యూరిటీ ఆఫీసర్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్ (Male) కావలెను. (గాజువాక & వైజాగ్ సిటీ) మంచి జీతం ఇవ్వబడును. ఫోన్ : 9642333199.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

కాశీ చార్‌ధామ్ నేపాల్ + ముక్తినాథ్ కర్ణాటక, కేరళ +శబరి గంగాసాగర్+ కామాఖ్య, కులుమనాలి ద్వారకలు+జో|| సిక్కిం, మేఘాలయ. సాయిచరణ్. ✆ 93983 36779.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నర్సీపట్నం
• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

తెరపై ఈనాడు
నర్సీపట్నం: శ్రీకన్య ఆడి1: నీలవేణి, ఆడి3: హే బలవంత్, ఆడి4: కపుల్ ఫ్రెండ్లీ
చోడవరం: సాయిలక్ష్మి: హే బలవంత్, పూర్ణా: మన శంకర వరప్రసాద్ గారు

రోడ్ల నిర్మాణానికి రూ.1.2 కోట్ల మంజూరు

దేవరాపల్లి, న్యూస్‌టుడే: మాడుగుల నియోజకవర్గంలో మూడు రోడ్ల నిర్మాణానికి రూ.1.2 కోట్లు మంజూరయ్యాయి. దేవరాపల్లి మండలం చింతలపూడి శివారు వీరభద్రపేటకు సీసీ రోడ్డు నిర్మించేందుకు రూ.20 లక్షలు కేటాయించారు. సమ్మెద నుంచి వీరభద్రపేట వరకు సిమెంటు రోడ్డు నిర్మించనున్నారు. మాడుగుల మండలం శంకరం పంచాయతీ కృష్ణంపాలెం బీటీ రోడ్డు నుంచి చుట్టిగెడ్డ వరకు రూ.50 లక్షలతో తారు రోడ్డు వేయనున్నారు. శ్రీరాంపురం బీటీ రోడ్డు నుంచి డి.గొట్టివాడ వరకు రూ.50 లక్షలతో తారు రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు శనివారం తెలిపాయి.

ప్రత్యేకాధికారిగా సదాకుమారి

గొలుగొండ, న్యూస్‌టుడే: గొలుగొండ మండల ప్రత్యేకాధికారిగా సదాకుమారి శనివారం విధుల్లో చేరారు. అనంతరం చోద్యం పంచాయతీలో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. సిబ్బందితో కలిసి వీధుల్లో చెత్త, తుప్పలను తొలగించారు.

అప్రమత్తతే ఆయుధం

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: మాటలతో సొమ్మును కాజేసే సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రామీణ ఎస్సై రాజారావు సూచించారు. భాష్యం స్కూల్లో శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి విద్యార్థి కుటుంబ సభ్యులను చైతన్యం చేయాలని సూచించారు. ఎవరైనా మోసపోతే 1930 నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. డిజిటల్ అరెస్టులనేవి లేవన్నారు. ఇదంతా సైబర్ నేరగాళ్ల పన్నాగమన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

లబ్ధిదారుకు చెక్కు అందజేస్తున్న సభాపతి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నిరుపేదల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతోందని శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. నియోజకవర్గంలోని నలుగురికి రూ.12.31 లక్షల నగదు చెక్కులను శనివారం ఆయన అందజేశారు. ఇప్పటివరకు 164 మందికి రూ.1.67 కోట్లు సాయంగా ముఖ్యమంత్రి మంజూరు చేశారన్నారు. తాండవ ప్రాజెక్టు ఛైర్మన్ కరక సత్యనారాయణ, తెదేపా జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగస్వామి పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: లింగభూపాలపుర అగ్రహారానికి చెందిన మొల్లి గణేష్‌కు సీఎం సహాయ నిధి సాయం మంజూరైంది. అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల ఆయన శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఎమ్మెల్యే సిఫార్సుతో దరఖాస్తు చేయగా రూ.50 వేలు మంజూరయ్యాయి. ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు లబ్ధిదారుడికి చెక్కు అందజేశారు. తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు దాసు తదితరులు పాల్గొన్నారు.

చోడవరం, న్యూస్‌టుడే: బాధితులకు సీఎం సహాయ నిధి ఆర్థికంగా తోడ్పాటు అందిస్తుందని ఎమ్మెల్యే రాజు అన్నారు. క్యాంపు కార్యాలయంలో పలువురికి సీఎం సహాయ నిధి చెక్కులు అందజేశారు. నాలుగు మండలాలకు చెందిన 27 మందికి రూ.20 లక్షలు మంజూరయ్యాయని చెప్పారు. మల్లునాయుడు, సత్యనారాయణ, చంద్రమౌళి, డీవీ అప్పారావు, కోటేశ్వరరావు, శ్రీను పాల్గొన్నారు.

లెంపలేసుకుని క్షమాపణలు చెప్పాలి..

'తిరుమల ఏడుకొండల స్వామి జోలికి వస్తే ఏమవుతుందో భక్తులందరికీ తెలుసు. స్వామిని అవహేళన చేసేలా చర్యలు, భక్తుల మనోభావాలు దెబ్బతినేలా వైకాపా నాయకులు వ్యవహరిస్తున్నార'ని ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు మండిపడ్డారు. క్యాంపు కార్యాలయంలో భాజపా, తెదేపా నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చేసిన తప్పులు క్షమించాలని లెంపలేసుకోవాలని సూచించారు. గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ గంగాధర్, కూటమి నాయకులు కేవీ రమణమూర్తి, గూనూరు మల్లునాయుడు, సత్యనారాయణ, చంద్రమౌళి, గోవింద తదితరులు పాల్గొన్నారు.

సాహసం.. శ్వాసగా..

సంకల్పం ముందు ఎవరెస్ట్ తలవంచేలా!
పర్వతారోహణ శిక్షణకు ముగ్గురు దివ్యాంగుల ఎంపిక

నర్సీపట్నం, గొలుగొండ, న్యూస్‌టుడే
సంకల్ప బలంతో ముందడుగు వేస్తే విజయబావుటా ఎగురవేయవచ్చు. అనకాపల్లి జిల్లాకు చెందిన ముగ్గురు దివ్యాంగులు పట్టుదలతో ఎవరెస్ట్‌ను అధిరోహించేందుకు సన్నద్ధమవుతున్నారు. సాహసం.. మా పథం అంటూ ముందుకు సాగుతున్న వీరు పర్వతారోహణ శిక్షణకు ఎంపికయ్యారు. లద్దాఖ్‌లో శిక్షణకు పయనమవుతున్నారు.

▼ అడ్వెంచర్ స్పోర్ట్స్‌లో భాగంగా సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో ఎవరెస్టు బేస్ క్యాంప్ యాత్ర పేరిట అనకాపల్లిలో గతేడాది డిసెంబరులో జోనల్ స్థాయి పోటీలు జరిగాయి. వీటిలో ప్రతిభ చూపి జిల్లా నుంచి ఆరుగురు ఎంపికయ్యారు. వీరిలో నలుగురు ఇటీవల కడప జిల్లా గండికోటలో శిక్షణ తరగతులకు హాజరయ్యారు. అక్కడా సీహెచ్ పవన్‌కుమార్, లెక్కల హరిశ్రీ దుర్గాప్రసాద్, కొట్యాడ రాము సత్తా చాటి ఎవరెస్ట్ బేస్ క్యాంపు యాత్రకు ఎంపికయ్యారు. ఈ నెల 23 నుంచి లద్దాఖ్‌లో వీరికి ప్రత్యేక శిక్షణ జరగనుంది.

వైకల్యం అడ్డుకాదని..

పట్టుదల ఉంటే వైకల్యం అడ్డుకాదని పదో తరగతి విద్యార్థి సీహెచ్ పవన్‌కుమార్ నిరూపిస్తున్నాడు. అనకాపల్లి మండలం కూండ్రం స్వగ్రామం. తల్లిదండ్రులు కూలి పని చేస్తూ చదివిస్తున్నారు. ఐదో తరగతి చదువుతున్నప్పుడు ప్రమాదవశాత్తూ చెరకు మిషన్‌లో కుడి చేయి పడటంతో వైద్యులు తొలగించారు. కుంగిపోకుండా తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఒంటి చేత్తోనే రాణిస్తున్నాడు. పరుగు పోటీల్లో అతడి వేగం అందర్నీ అబ్బురపరుస్తోంది. ఈ ప్రతిభే ఇప్పుడు సాహస యాత్రకు ఎంపికయ్యేందుకు దోహదపడింది. హిమాలయాల యాత్రను విజయవంతంగా పూర్తి చేస్తానని ధీమాగా చెబుతున్నాడు.

వినికిడి లోపంతోనూ..

గొలుగొండ మండలం జోగుంపేట చెందిన లెక్కల హరిశ్రీ దుర్గాప్రసాద్ సాహస కృత్యాలంటే ముందుంటాడు. పదో తరగతి చదువుతున్న ఇతను వినికిడి లోపాన్ని అధిగమిస్తూ చదువుతో పాటు ఆటపాటల్లో రాణిస్తున్నాడు. పరుగు పోటీల్లో ఎన్నో పతకాలు సొంతం చేసుకున్నాడు. తల్లిదండ్రులు నిరుపేదలు. శ్రవణ సమస్య ఉన్నప్పటికీ దుర్గాప్రసాద్‌లో ఆత్మవిశ్వాసం అధికమని ఉపాధ్యాయులు చెబుతున్నారు. గండిపేటలో శిక్షణకు హాజరైన వారందరిలో మంచి ప్రతిభ కనబరుస్తూ మేటిగా నిలిచి ఎవరెస్టు పర్వతారోహణకు ఎంపికయ్యాడు. లద్దాఖ్‌లో చలి వాతావరణాన్ని తట్టుకొని దంతోపాటు శిక్షణ పూర్తి చేసుకుని ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహిస్తానని బలంగా చెబుతున్నాడు.

కాళ్లు, చేతులు పనిచేయకున్నా..

ఇంటర్మీడియట్ చదువుతున్న కొట్యాడ రాము వైకల్యంతో ఎప్పుడూ కుంగిపోలేదు. కాళ్లు, చేతులు పనిచేయకపోయినా పారా క్రీడా పోటీల్లో స్వర్ణ పతకాలు అందుకున్నాడు. రావికమతం మండలం మేడివాడ స్వగ్రామం. కొత్తకోటలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. పేదరికంలోనూ తల్లిదండ్రులు కుమారుడిని క్రీడల్లో ప్రోత్సహిస్తున్నారు. ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించాలన్నదే లక్ష్యం. రెండు దశల్లో ప్రత్యేక శిక్షణతో ఆత్మస్థైర్యం పెంపొందింది. ఇప్పుడు లద్దాఖ్‌లో శిక్షణ పూర్తి చేసుకుని పర్వతారోహణ చేస్తానని చెబుతున్నాడు.

12 రోజుల శిక్షణ..

రావికమతం: ఎవరెస్ట్ బేస్ క్యాంపులో 12 రోజులపాటు మూడో దశ శిక్షణ కొనసాగనుంది. ఇందులో హిమాలయాల్లో వాతావరణ పరిస్థితులకు అలవాటు పడటం, శారీరక శక్తిని పెంపొందించడం, మానసిక స్థితి బలోపేతం, సురక్షితంగా ట్రెక్కింగ్, పర్వతారోహణలో ఎదురయ్యే ఇబ్బందులు, భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పిస్తారని జిల్లా సహిత విద్య సమన్వయకర్త రామకృష్ణనాయుడు చెప్పారు. లక్ష్యం వెళ్తున్న ముగ్గుర్ని డీఈవో అప్పారావునాయుడు, కొత్తకోట కళాశాల ప్రిన్సిపల్ సత్యవతి, ఎంఈవోలు లింగమూర్తి, బ్రహ్మాజీ అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

గొలుగొండ, న్యూస్‌టుడే: లింగంపేట శివారు గవిరంపేట వద్ద తాగునీటి సరఫరా పైపులు దెబ్బతిని నిరంతరం రోడ్డుపై ప్రవహిస్తోంది. రోడ్డంతా చిత్తడిగా మారి రాకపోకలు సాగించేందుకు ఇబ్బంది పడుతున్నాం. - సూరిబాబు, స్థానికుడు.
✓: సమస్య మా దృష్టికి వచ్చింది. పైపులైన్ మరమ్మతుకు చర్యలు చేపడతాం. - శివ, పంచాయతీ కార్యదర్శి

పంచాయతీల ఆదాయం పెంపుపై దృష్టి

గొలుగొండ, న్యూస్‌టుడే: అందుబాటులో ఉన్న వనరులతో ఆదాయం పెంచుకునేందుకు పంచాయతీలు ప్రత్యేకంగా దృష్టిసారించాలని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులకు శనివారం ఒకరోజు శిక్షణ శిబిరం ఏర్పాటైంది. ఖాళీ స్థలాల ఆక్రమణలు గుర్తించాలని చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణం

చీడికాడ: తునివలస పంచాయతీలో అభివృద్ధి పనులు చురుగ్గా జరుగుతున్నాయి. దండిసురవరంలో ఇళ్లలోని వాడుక నీరు, మురుగు రోడ్డుపైకి చేరి జనం ఇబ్బంది పడుతున్నారు. సమస్య పరిష్కారానికి సిమెంటు కాలువ నిర్మాణం చేపట్టారు. తునివలస, వింటిపాలెం గ్రామాల్లోనూ మురుగు కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణాలు చేస్తున్నారు.

లాండ్రీ దుకాణం దగ్ధం

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: కోనాం అతిథి గృహం వద్ద శనివారం అగ్ని ప్రమాదం సంభవించి లాండ్రీ దుకాణం దగ్ధమైంది. కొవ్వాడ మహేష్‌కు చెందిన దుకాణంలో దుస్తులతోపాటు ఇస్త్రీ పెట్టె, సామగ్రి కాలి బూడిదయ్యాయి. రజక సంఘం జిల్లా అధ్యక్షుడు రామకోటేశ్వరరావు, చోడవరం పట్టణ అధ్యక్షుడు కొండపల్లి లక్ష్మణరావు పరామర్శించారు.

పరీక్ష సామగ్రి అందజేత

దేవరాపల్లి, న్యూస్‌టుడే: ఎ.కొత్తపల్లి జడ్పీ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని లోటస్ విద్యా సంస్థ సమకూర్చింది. వీటిని ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్షులు కె.వి.రమణ, శ్రీను శనివారం అందజేశారు. హెచ్ఎం కల్యాణి పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ల వితరణ

రోలుగుంట, న్యూస్‌టుడే: స్థానిక ప్రాథమిక పాఠశాలకు ఐడీబీఐ నర్సీపట్నం శాఖ నాలుగు కంప్యూటర్లను వితరణగా అందజేసింది. వీటితో పాటు ప్రింటర్‌ను హెచ్ఎం మారయ్యకు అందజేశారు. బ్యాంకు మేనేజరు రాహుల్, రోలుగుంట జడ్పీ పాఠశాల హెచ్ఎం శేషగిరిరావు, శ్రీనివాస్, సతీష్ పాల్గొన్నారు.

క్విజ్ పోటీల విజేత 'మహతి' విద్యార్థులు

విజేతలతో ఉపాధ్యాయులు

చీడికాడ, న్యూస్‌టుడే: జి.కొత్తపల్లిలో అభయాంజనేయ స్వామి తీర్థం సందర్భంగా శనివారం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలల నుంచి 20 బృందాలు పోటీల్లో పాల్గొన్నాయి. చోడవరం మహతి పాఠశాల విద్యార్థులు మొదటి రెండు స్థానాల్లో నిలిచారు. మూడో స్థానంలో దండిసురవరం, నాలుగు, ఐదు, ఆరు స్థానాల్లో చీడికాడ, లక్కవరం, తురువోలు పాఠశాలల విద్యార్థులు నిలిచారు. విజేతలకు కొల్లి మహాలక్ష్మినాయుడు నగదు బహుమతులు అందజేశారు.

నాలుగు నెలలుగా నిరుపయోగం!



నర్సీపట్నం మండలం గురందరపాలెం గ్రామంలోని ఐదువేల లీటర్ల నీళ్ల కుండీ నాలుగు నెలలుగా నిరుపయోగంగా ఉంది. ప్లాస్టిక్ ట్యాంకుకు రంధ్రం పడడంతో నీరంతా వృథా అవుతుండడంతో ఉపయోగించుకుండా వదిలేశారు. కొత్తది అమర్చాల్సిన పాలకులు ఉదాసీనత చూపుతున్నారు. 40 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన ట్యాంకు ఉన్నప్పటికీ ఎగువ ప్రాంతాల కొళాయిలకు నీళ్లు రావడం లేదు. వేసవిలో ఈ గ్రామంలో బోర్లు అడుగంటుతుంటాయి. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి మోహనరూప దృష్టికి తేగా కొద్దిరోజుల్లో కొత్త ట్యాంకు అమర్చుతామని తెలిపారు. - నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే

ఆలయ అభివృద్ధిలో కమిటీదే కీలక పాత్ర

మాడుగుల, న్యూస్‌టుడే: మోదకొండమ్మ ఆలయం ఎంతో అభివృద్ధి చెందిందని, అందుకు 30 ఏళ్లగా ఆలయం ఛైర్మన్ పుప్పాల అప్పలరాజు, సభ్యులు దంగేటి సూర్యారావు, శ్రీనాధ శ్రీనివాసరావు, బీమరశెట్టి పైడినాయుడు, ఉళ్ళిన కుమార్ నిబద్ధతే కారణమని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రశంసించారు. రూ. 30 లక్షల వ్యయంతో ఆలయం వద్ద నిర్మించిన మూడో ఏసీ కల్యాణ మండపాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఆలయానికి చేరువగా ఉన్న పాండవుల చెరువు అభివృద్ధికి ఎంపీ సీఎం రమేష్ రూ. 50 లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. వైకాపా వారికి హిందూ ధర్మాన్ని కాపాడే బుద్ధిని ప్రసాదించాలని వేంకటేశ్వరుడిని వేడుకున్నారు. పుప్పాల అప్పలరాజు, అడపాల అప్పరావు, శ్రీనాధ శ్రీనివాసరావు, పుప్పాల లక్ష్మీనారాయణ, నందారపు సన్యాసిరావు, పుప్పాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ మండపం ప్రారంభంలో ఎమ్మెల్యే సత్యనారాయణ మూర్తి, పుప్పాల అప్పలరాజు, కమిటీ సభ్యులు

క్రీడల్లో రాణిస్తే గుర్తింపు

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే విద్యార్థులకు గుర్తింపు వస్తుందని నెహ్రూ యువ కేంద్రం జిల్లా సమన్వయకర్త మహేష్ చెప్పారు. ఉషోదయ విద్యా సంస్థ ప్రాంగణంలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ ఎఫైర్స్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక మేరా యువ భారత్ జిల్లా స్పోర్ట్స్ మీట్ జరిగింది. కబడ్డీ పోటీల్లో విజేతలకు ధ్రువపత్రాలు జ్ఞాపికలు అందజేశారు. ప్రిన్సిపల్ దొరబాబు, ఆర్ట్ ప్రసాద్, వాసు, గణేష్ పాల్గొన్నారు.

కబడ్డీ విజేతలకు ధ్రువపత్రాలు అందజేస్తున్న మహేష్, ఆర్ట్ ప్రసాద్ తదితరులు

కబడ్డీలో ద్వితీయ స్థానం

మాడుగుల గ్రామీణం: మా భారత్ సంస్థ నిర్వహించిన జిల్లా స్థాయి మహిళా కబడ్డీ పోటీల్లో డిగ్రీ కళాశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారని ప్రిన్సిపల్ శాస్త్రి చెప్పారు. అధ్యాపకులతో కలిసి వారిని అభినందించారు.

ప్రశంసాపత్రాలతో విద్యార్థినులు

రైతు విభాగం జిల్లా అధ్యక్షుడిగా రాంబాబు

చోడవరం, న్యూస్‌టుడే: వైకాపా రైతు విభాగం జిల్లా అధ్యక్షుడిగా నాగులాపల్లి రాంబాబు నియమితులయ్యారు. ఆ పార్టీ సామాజిక విభాగం జిల్లా సంయుక్త కార్యదర్శిగా పందిరి శ్రీనును నియమించారు. కేంద్ర కార్యాలయం నుంచి నియామక పత్రాలు వచ్చాయని జిల్లా అధ్యక్షుడు అమర్‌నాథ్ శనివారం చెప్పారు. రాంబాబు స్వస్థలం అంకుపాలెం. ఆయన భార్య సర్పంచిగా వ్యవహరిస్తున్నారు. శ్రీను స్వస్థలం అన్నవరం. ఆయన్ను నాయకులు శనివారం సత్కరించారు.

మాతృ భాషను మరవొద్దు

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునే క్రమంలో మాతృభాషను మరవొద్దని ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని నిర్వహించారు. కామర్స్ విభాగం హెచ్‌వోడీ అప్పలనాయుడు మాట్లాడుతూ.. మాతృభాషతోపాటు ఇతర భాషలనూ నేర్చుకోవాలన్నారు. అనంతరం క్విజ్ పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అధ్యాపకులు సత్యవతి, రత్నభారతి, మాల్యాద్రి, కృష్ణారావు, పిచ్చమ్మ, సంధ్య, లక్ష్మీమంగమ్మ, సూర్యవతి పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: అతిథిదేవోభవ సంస్థ ఆధ్వర్యంలో శనివారం మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. బంగారుమెట్ట పాఠశాల విద్యార్థులకు మాతృభాష ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. మనిషి వికాసానికి మాతృభాష పునాది వంటిదన్నారు. సంస్థ కార్యదర్శి ఆరిపాక కామేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎ.కోడూరులో విద్యార్థుల ప్రదర్శన

కె.కోటపాడు, న్యూస్‌టుడే: ఎ.కోడూరు ఉన్నత పాఠశాలలో మాతృభాష తెలుగు ఆవశ్యకతను వివరిస్తూ శనివారం విద్యార్థులు పలు ప్రదర్శనలు చేశారు. ప్రధానోపాధ్యాయుడు శేఖర్, బాబూరావు, అర్జునరావు, భారతి, గణేశ్ ఈ కార్యక్రమాలను నిర్వహించారు. తెలుగుభాష అమ్మతో సమానమని అయ్యన్న విద్యాసంస్థల అధినేత ఖాసిం అన్నారు. అనంతరం వారందరూ తెలుగు తల్లి చిత్రపటం ఎదుట జ్యోతి వెలిగించారు. డైరెక్టరు నూర్జహాన్, ప్రిన్సిపల్ సుమతి తదితరులు పాల్గొన్నారు.

పేదల వైద్యుడు ఇకలేరు



రావికమతం, న్యూస్‌టుడే: రావికమతం పరిసర ప్రాంతాల్లో నాలుగు దశాబ్దాలుగా వైద్య సేవలందిస్తూ పేదల వైద్యుడిగా పేరొందిన డాక్టర్ ఎం.నాగేశ్వరరావు (65) శనివారం మృతి చెందారు. బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం పరిధిలోని నాగులపాలెంకు చెందిన డాక్టర్ ఎం.నాగేశ్వరరావు 40 ఏళ్ల కిందట రావికమతం వచ్చి స్థిరపడ్డారు. అర్ధరాత్రి సమయంలో రోగులు వచ్చినా వైద్యం అందించే వారు. సేవా కార్యక్రమాలు, వైద్య సేవల ద్వారా పేరు ప్రఖ్యాతలు గడించారు. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు. భౌతికకాయాన్ని స్వగ్రామం నాగులపాలెంకు తరలించారు.

సహకార ఉద్యోగుల ధర్నా

కె.కోటపాడు, న్యూస్‌టుడే: తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సహకార సంఘాల ఉద్యోగులు శనివారం ఇక్కడి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) ఎదుట ధర్నా చేశారు. కె.కోటపాడు, చౌడువాడ, ములకలాపల్లి, దేవరాపల్లి, పెందుర్తి, కలిగొట్ల, ఎం.అలమండ, సబ్బవరం మండలాలకు చెందిన సహకార సంఘాల ఉద్యోగులు, జిల్లా సహకార ఉద్యోగుల సంఘం కార్యదర్శి రమణ, విశాఖ కోపరేటివ్ అధ్యక్షులు శివరామకృష్ణ, ఈశ్వరరావు, వెంకటరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శిబిరంలో సహకార సంఘాల ఉద్యోగులు

మన ఆరోగ్యం.. మన చేతుల్లోనే

చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీడీఓ మంజుల వాణి

దేవరాపల్లి, న్యూస్‌టుడే: మన ఆరోగ్యం మన చేతు(త)ల్లోనే ఉందని అనకాపల్లి డివిజన్ అభివృద్ధి అధికారిణి (డీడీఓ) మంజులా వాణి పేర్కొన్నారు. మామిడిపల్లి గ్రామంలో శనివారం ఆమె పర్యటించారు. వీధుల్లో పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు. సంపద కేంద్రాన్ని తనిఖీ చేసి స్థానికులతో మాట్లాడారు. ఉద్యోగుల పనితీరు, ప్రభుత్వ పథకాల అమలుపై ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. ప్లాస్టిక్ వాడకాన్ని ప్రతి ఒక్కరూ నిషేధించాలన్నారు. బాల్యవివాహాలను రూపుమాపడం అందరి బాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వం పనితీరు, ఉద్యోగుల పనితీరుని తెలుసుకోవడానికి ఫోను కాల్స్ వస్తాయని, వాటికి వాస్తవ విషయాలతో కూడిన సమాధానం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. అవగాహన ర్యాలీతో పాటు ప్రతిజ్ఞలో ఆమెతోపాటు సర్పంచి సూరినాయుడు, వైస్ ఎంపీపీ పంచాడ సింహాచలంనాయుడు, ఎంపీడీఓ సువర్ణరాజు, వ్యవసాయాధికారి కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

గురువులకు సన్మానం

హెచ్ఎంలను సత్కరించిన ఉపాధ్యాయులు

గొలుగొండ, న్యూస్‌టుడే: జోగుంపేట జడ్పీ, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నాగభూషణం, కనకరాజును సహోపాధ్యాయులు శనివారం సన్మానించారు. క్రికెట్‌లో మండల జట్టు విజేతగా నిలిచేందుకు కృషి చేశారని కొనియాడారు. 2025-26లో వీరందించిన సేవలకు మంచి గుర్తింపు వచ్చిందని మోడల్ స్కూల్ హెచ్ఎం దాసు, బాలకృష్ణ, భానూజీరావు పేర్కొన్నారు.

వైభవంగా మోదమాంబ విగ్రహ ప్రతిష్ఠ

చౌడువాడలో మోదమాంబ ఆలయ శిఖర ప్రతిష్ఠలో భక్తులు

కె.కోటపాడు, న్యూస్‌టుడే: చౌడువాడలో రాజివారి కల్లాల వద్ద రాజవారి కుటుంబాల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో మోదమాంబ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ, శిఖర ప్రతిష్ఠలు జరిగాయి. శనివారం పలు హోమాలు, పూజలు చేసిన అనంతరం విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. అనంతరం అన్నసమారాధన ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రామాలయం పునఃప్రారంభం

గొలుగొండ, న్యూస్‌టుడే: కృష్ణదేవిపేటలో హనుమాన్ సమేత సీతారామ లక్ష్మణ ఆలయాన్ని శనివారం పునఃప్రారంభించారు. ప్రత్యేక పూజల్లో పలువురు దంపతులు పాల్గొన్నారు. ధ్వజస్తంభం ప్రతిష్ఠ అనంతరం మహిళలు బిందెలతో నీటిని తీసుకువచ్చి సీతారామలక్ష్మణ విగ్రహాలకు అభిషేకం చేశారు. అనంతరం ఉత్సవ విగ్రహాలకు పాలాభిషేకం చేసి ఊరేగించారు.

గౌరీపరమేశ్వరుల ఉత్సవాలు ప్రారంభం

రోలుగుంట, న్యూస్‌టుడే: కొవ్వూరులో గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 24న నిమజ్జనంతో ఉత్సవాలు ముగుస్తాయని ఎంపీపీ శ్రీనివాసరావు, సర్పంచి కాంతమ్మ, చెప్పారు. అప్పటి వరకు రోజూ సాంస్కృతిక ప్రదర్శనలు కొనసాగుతాయన్నారు.

నేడు అభయాంజనేయస్వామి..

దేవరాపల్లి, న్యూస్‌టుడే: మారేపల్లిలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ ఆదివారం జరగనుంది. రామాలయం పక్కనే ఆలయాన్ని నిర్మించారు. ఆంజనేయ మాలధారణ చేసిన వారంతా శనివారం వాహన ర్యాలీ చేశారు. ప్రతిష్ఠ అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్నదానం జరుగుతుందన్నారు.

మోదమాంబ పాదాల తీర్థం

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: ఒమ్మలి కాటా జంక్షన్ వద్ద మోదమాంబ అమ్మవారి పాదాల తీర్థం ఆదివారం జరగనుంది. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉదయం ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం గుర్రాల పరుగు పోటీలు, రాత్రికి సాంస్కృతిక ప్రదర్శనలు కొనసాగుతాయని నిర్వాహకులు చెప్పారు.

బాల్య వివాహాలు నేరం

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్రీదేవి చెప్పారు. రావికమతం ఐసీడీఎస్ ప్రాజెక్టు గవరవరం సెక్టార్ పరిధిలోని లక్కవరంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. బాల్యవివాహాల వల్ల పలు సమస్యలు తలెత్తుతాయన్నారు. చైల్డ్ హెల్ప్‌లైన్ నంబరు 1098కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వవచ్చన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు సరస్వతి, పార్వతి, కాంతం పాల్గొన్నారు.

రోలుగుంట, న్యూస్‌టుడే: బాల్యవివాహ వ్యవస్థను రూపుమాపాలని రావికమతం ఐసీడీఎస్ సూపర్‌వైజరు హేమావతి అన్నారు. కుసర్లపూడి జడ్పీ పాఠశాలలో కిశోర వికాసం కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్య వివాహాలు, వ్యక్తిగత పరిశుభ్రత, కిశోర దశలో ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించారు. హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లక్కవరంలో అవగాహన ర్యాలీ

అందరి భాగస్వామ్యంతో స్వచ్ఛ నర్సీపట్నం

ప్రతిజ్ఞ చేయిస్తున్న కమిషనర్ సురేంద్ర

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ఇంటితోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పురపాలక కమిషనర్ సురేంద్ర సూచించారు. స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ మినీస్టేడియంలోని గాంధీ విగ్రహం నుంచి అబీద్ కూడలి, పాల్ఘాట్ కూడలి మీదుగా శనివారం ర్యాలీ నిర్వహించారు. అబీద్ కూడలిలో మానవహారంగా ఏర్పడి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. అందరి భాగస్వామ్యంతోనే స్వచ్ఛ నర్సీపట్నం సాకారమవుతుందన్నారు. మెరుగైన పారిశుద్ధ్యం కోసం పురపాలక సంఘం చేపడుతున్న ప్రతి కార్యక్రమంలోనూ పౌరులు భాగస్వాములు కావాలని కోరారు. ప్రత్యేకాధికారిణి జయంతి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెంకటరమణ, ఎంఈవో తలుపులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ

చోడవరం, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ వాడొద్దంటూ చోడవరం పట్టణంలో శనివారం అవగాహన ర్యాలీ జరిగింది. జడ్పీ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు, పంచాయతీ, సచివాలయ ఉద్యోగులు ర్యాలీలో పాల్గొన్నారు. ప్లాస్టిక్ మానేద్దాం, స్వచ్ఛత పాటిద్దామంటూ నినాదాలు చేశారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. సర్పంచి నూకాలమ్మ, ఎంపీడీవో సీతారామస్వామి, సీఐ అప్పలరాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, నాయకులు రూపాదేవి, శ్రీను, డీవీ అప్పారావు, కోటేశ్వరరావు, శ్రీను, మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు వినతి

రావికమతం, న్యూస్‌టుడే: చీమలపాడు పంచాయతీ పరిధిలోని గిరిజన గ్రామాల్లోని 600 మంది ఓటు వేయాలంటే 10 కి.మీ. దూరం నడిచి రావాల్సి వస్తోందని, జడ్.కొత్తపట్నంలో శాశ్వత పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ గిరిజనులు శనివారం తహసీల్దార్ ఎస్.వి.అంబేద్కర్‌కు వినతిపత్రం అందజేశారు. బంగారుబందల, కడగెడ్డ, అజేయపురం, గంగంపేట, రొచ్చుపనుకు, తాడిపర్తి, రాయపాడు, పెదగరువు, నేరేడుబంద తదితర గిరిజన గ్రామాలకు అందుబాటులో ఉండేలా జెడ్.జోగింపేటలో కొత్తగా శాశ్వత పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. గత సార్వత్రిక ఎన్నికల సమయంలో ఈ గ్రామాల్లోని ఓటర్లను ఇక్కడికి 10 కి.మీ దూరంలోని ములకలాపల్లిలోని పోలింగ్ కేంద్రానికి వాహనాల ద్వారా తరలించారన్నారు. జెడ్.జోగింపేటలో ప్రభుత్వ పాఠశాల, తారు రోడ్డు, నెట్ వర్క్ సదుపాయాలు ఉన్నందున పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు అనుకూలమని చెప్పారు. జెడ్.జోగింపేటలో గ్యాస్ సిలిండర్ విక్రయించే పాయింట్ ఏర్పాటు చేయించాలని తహసీల్దార్‌కు అందజేసిన వినతిపత్రంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు గోవిందరావు, గిరిజన సంఘం ప్రతినిధులు కిలో సూరిబాబు, కొర్ర మహేష్ తదితరులు కోరారు.

(c) eenadu

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్
స్ర్కీన్-1: **హే బలవంత్**
స్ర్కీన్-2: **ఆల్ఫా**

పెందుర్తి

పాత నేరస్థులకు కౌన్సెలింగ్

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని పూర్వ పోక్సో కేసులో నిందితులుగా ఉన్న వ్యక్తులకు శనివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. సీఐ మల్లికార్జునరావు తదితర పోలీసు సిబ్బంది పోక్సో కేసు నిందితులను స్టేషన్‌కు రప్పించి వారి ప్రస్తుత పరిస్థితులు, నివాస వివరాలు, కార్యకలాపాలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రవర్తన, కదలికలు, సామాజిక పరిస్థితుల గురించి విశ్లేషించారు. నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. చిన్నారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా వీరికి కౌన్సెలింగ్ నిర్వహించామని సీఐ తెలిపారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

సబ్బవరం, న్యూస్‌టుడే: ఇంటర్ పరీక్షలకు సంబంధించి సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల సెంటర్‌లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరీక్షల సూపరింటెండెంట్ పి.సూర్యశ్రీ, డిపార్టుమెంటు ఆఫీసర్ బి.మురళీధర్ తెలిపారు. సోమవారం ఉదయం 9 నుంచి 12 గంటల వరకు జరిగే పరీక్షల్లో జనరల్ తెలుగు సబ్జెక్టులో 195 మంది, సంస్కృతం సబ్జెక్టులో 72 మంది వృత్తి విద్య జనరల్ కోర్సులో 243 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు. విద్యార్థులకు తాగునీరు, మెడికల్ సదుపాయం, కల్పించామన్నారు. పరీక్షలు పూర్తిగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతాయన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే: ?: లక్ష్మీపురం- పాపయ్యరాజుపాలెం రహదారిలో వీధి దీపాలు లేక రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నాం. –త్రినాథరావు, లక్ష్మీపురం. ✓: వార్డుల్లో అవసరమైన చోట వీధి దీపాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. నిధులు మంజూరు కాగానే చర్యలు తీసుకుంటాం. –సోమేశ్వరరావు, వీధి దీపాల నిర్వహణ అధికారి.

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ గండి వారివీధి, ప్రాథమిక పాఠశాల తదితర ప్రాంతాల్లోని వేగ నిరోధకాలకు రంగులు లేవు. – శివ. ✓: మీ ప్రాంతంలో సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తాం. – లలిత, ఏఈ, ఆర్‌అండ్‌బి

సబ్బవరం న్యూస్‌టుడే: ?: సబ్బవరం శివారు పెదనాయుడుపాలెం సచివాలయం వెనుక వ్యర్థాలు పేరుకుపోయాయి. – ఎస్. నాగరాజు, పెదనాయుడుపాలెం. ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం వ్యర్థాలను తరలించే ఏర్పాటు చేస్తాం. – డి.ప్రసాదరావు, గ్రామ సర్పంచి, సబ్బవరం

?: సబ్బవరంలో కుక్కలు బాగా పెరిగిపోయాయి. రాత్రివేళ రోడ్డుమీద వెళ్తుంటే వెంట పడుతున్నాయి. –ఆర్. మహాలక్ష్మి నాయుడు ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం కుక్కలను పట్టించే ఏర్పాటు చేస్తాం – పి. ఆనందరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం.

పైపులైన్‌కు మరమ్మతులు

స్పందనకు వందనం

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్ సీ-2 జోన్‌లో పైపులైను లీకేజీతో నీరు వృథా అవుతున్న సమస్యపై ఇటీవల 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీంతో జీవీఎంసీ అధికారులు స్పందించారు. తమ సిబ్బందితో పైపులైన్ లీకేజీకి మరమ్మతులు చేయించి నీటి వృథాకు అడ్డుకట్ట వేశారు.

అడ్డంకులు తొలగే.. విస్తరణ సాగే..!

చకచకా రహదారి నిర్మాణ పనులు

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట- పినగాడి రహదారి విస్తరణ పనులు గత కొద్ది రోజుల నుంచి వేగం పుంజుకున్నాయి. నాలుగు రోజుల కిందట పెందుర్తి ఎమ్మెల్యే రమేశ్‌బాబు అధికార యంత్రాంగంతో ఏడు కిలోమీటర్ల పొడవులో పనులు జరుగుతున్న తీరును పరిశీలించి, పలు సూచనలు చేశారు.

వేపగుంట-పినగాడి మార్గంలో జరుగుతున్న పనులు

ఇదీ పరిస్థితి...!

★ ఈ రహదారి నిర్మాణం విషయంలో ఏడాదిన్నరగా ఆర్‌అండ్‌బీ, వీఎంఆర్‌డీఏ, జీవీఎంసీ శాఖల మధ్య గొడవ సాగుతూ వచ్చింది. ★ రహదారి మొత్తం ఆర్‌అండ్‌బీ పరిధిలో ఉన్నప్పటికీ ఆ శాఖ వద్ద తగిన నిధులు లేవని చేతులెత్తేసింది. ★ దీంతో వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో రహదారిని అభివృద్ధి చేయడానికి ముందుకొస్తే.. ఆయా పనులకు ఆర్‌అండ్‌బీ శాఖ అడ్డుపడింది. ★ స్పందించిన ఎమ్మెల్యే ఆర్‌అండ్‌బీ శాఖ నుంచి వీఎంఆర్‌డీఏకు ఎన్‌ఓసీని ఇప్పించగా, 150 అడుగుల మేర రహదారిని వెడల్పు చేయడానికి నిధులు లేవని వీఎంఆర్‌డీఏ వెనక్కి తగ్గింది. ★ చివరకు జీవీఎంసీ కమిషనర్‌తో ఎమ్మెల్యే చర్చలు జరిపారు. 60 అడుగుల వెడల్పులో సగభాగం అభివృద్ధికి ఒప్పించారు. మిగిలిన సగభాగం వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో అభివృద్ధి చేయడానికి ఒప్పందం కుదిరింది. ★ దీంతో వేపగుంట నుంచి చింతలగ్రహారం వద్ద ఉన్న మేహాద్రి రిజర్వాయర్ బ్రిడ్జి వరకు జీవీఎంసీ, అక్కడ నుంచి పినగాడి వరకు వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో పనులు చేపడుతున్నారు.

నాలుగు నెలల్లో...

విస్తరణ పనులను నాలుగు నెలల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో అధికారులు పనులు చేయిస్తున్నారు. జీవీఎంసీ, వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో సుమారు రూ.29 కోట్లు ఖర్చు చేస్తున్నారు.

ఆక్రమణలకు అడ్డుకట్ట ఎప్పుడో..?

కనుమరుగవుతున్న ప్రభుత్వ స్థలాలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: పెందుర్తి జోన్ వేపగుంట పరిసరాల్లోని ప్రభుత్వ స్థలాల్లో ఇటీవల ఆక్రమణలు ఎక్కువయ్యాయి. కొందరు కబ్జాదారులు పేదల ముసుగులో స్థలాలను ఆక్రమిస్తున్నారు. చీమలాపల్లి, వరలక్ష్మీనగర్ కాలనీల శివారులోని ప్రభుత్వ స్థలంలో సుమారు 200లకు పైగా తాత్కాలిక గుడారాలు ఏర్పాటు చేశారు. దీనిపై స్థానికులు ఇప్పటికే పెందుర్తి తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఆక్రమించిన స్థలం విలువ సుమారు రూ.25 కోట్లు ఉంటుందని పలువురు అంచనా వేస్తున్నారు.

కాలనీల శివారులో నిర్మించిన తాత్కాలిక గుడారాలు

ఇదీ జరిగింది..!

★ చీమలాపల్లి, వరలక్ష్మీనగర్ కాలనీల శివారులో కొందరు వ్యక్తులు దళిత సంఘం పేరిట అంబేడ్కర్ ఫ్లెక్సీ ఏర్పాటు చేసి గుడారాలు వేసుకున్నారు. వారిని చూసి, మరికొందరు గుడారాలు వేశారు. ★ రెవెన్యూ అధికారులు, పోలీసులు గత నెల 23న వాటిని తొలగించేందుకు వెళ్లగా, ఆక్రమణదారులు అడ్డుకున్నారు. దీంతో ఆర్డీవో ఎస్.సుధాసాగర్, పెందుర్తి తహసీల్దార్ వెంకట అప్పారావు కలిసి ఆక్రమణదారులతో మాట్లాడారు. ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు చేసుకుంటే పరిశీలించి, మంజూరు చేస్తామన్నారు. అంతేకాని ఆక్రమణలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. వెంటనే గుడారాలు తొలగించాలని ఆదేశించారు. అయితే వాటిని ఖాళీ చేయకపోగా, ఇప్పుడు మరిన్ని గుడారాలు వెలిశాయి.

రాజకీయ అండతోనే..

★ ఇక్కడ ఆక్రమణల వెనుక అన్ని రాజకీయ పార్టీల నాయకుల హస్తం ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కో గుడారం వేయడానికి రూ.12 వేలు నుంచి 15 వేలు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ★ అలా ఆక్రమించిన స్థలానికి ప్రభుత్వ అనుమతులు వస్తే మళ్లీ ధర నిర్ణయిస్తామని, అప్పుడు మిగిలిన డబ్బులు ఇవ్వాల్సి ఉంటుందని ముందుగానే ఒప్పందం చేసుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం..!

ఆక్రమణదారులను గతంలోనే హెచ్చరించాం. మరోసారి క్షేత్ర స్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. విలువైన ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షిస్తాం.
– వెంకట అప్పారావు, పెందుర్తి తహసీల్దార్.

కదలని వాహనాలు.. తప్పని ఇక్కట్లు

పెందుర్తి, న్యూస్‌టుడే : పెందుర్తి బీఆర్టీఎస్ రహదారిలో శనివారం సాయంత్రం పెద్దఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. కూడలికి నలువైపులా వాహనాలు బారులు తీరాయి. నగరం నుంచి అరకు రోడ్డు వైపునకు భారీగా వాహనాలు తరలివచ్చాయి. అలాగే బీఆర్టీఎస్ రహదారిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల నేపథ్యంలో పలు చోట్ల తవ్వకాలు చేపట్టారు. రోడ్డుకు ఇరువైపులా తోపుడుబళ్లు, బడ్డీలతో ఆక్రమణలు పెరిగిపోయాయి. దీంతో రోడ్డు ఇరుకుగా మారాయి. పెందుర్తి కూడలి వద్ద రహదారి పూర్తిగా ధ్వంసమైంది. ఇలాంటి కారణాలతో వాహనాలు నెమ్మదిగా ముందుకు కదిలాయి. ట్రాఫిక్ సీఐ సురేశ్, ఎస్ఐ నరసింహమూర్తి ఆధ్వర్యంలో సిబ్బంది ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. అయితే నిత్యం ఇదే సమస్యతో ఇబ్బంది పడుతున్నామని, శాశ్వత ప్రాతిపదికన సమస్యను పరిష్కరించాలని వాహనచోదకులు కోరుతున్నారు.

బంధువుల చెంతకు వృద్ధురాలు

వృద్ధురాలిని అప్పగించిన పోలీసు, శక్తిసదన్ నిర్వాహకులు

పెందుర్తి, న్యూస్‌టుడే: మానసిక అనారోగ్య సమస్యలతో ఇంటి నుంచి తప్పిపోయిన వృద్ధురాలిని పెందుర్తి పోలీసులు చేరదీసి, బంధువుల చెంతకు చేర్చారు. శనివారం సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపిన వివరాలివి. రోడ్డుపై ఒంటరిగా తిరుగుతున్న ఓ వృద్ధురాలిని గత ఏడాది అక్టోబరు 25న పోలీసులు గుర్తించి, చినముషిడివాడలోని శక్తిసదన్‌కు తరలించారు. ఆమె పూర్తిగా కోలుకున్న తర్వాత, వివరాలు సేకరించామన్నారు. పేరు ఇందల వీరేశమ్మ(65) అని, అనకాపల్లి నుంచి వచ్చానని చెప్పడంతో.. శనివారం ఆమె మనవడు కాండ్రేగుల శ్రీను, ఇతర బంధువులను పిలిపించి అప్పగించామన్నారు.

సీఎం సహాయనిధితో ఆర్థిక భరోసా

లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: అర్హులైన పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఆర్థిక భరోసా కల్పిస్తుందని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. శనివారం రత్నగిరినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని... పలువురి లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు, ప్రొసీడింగ్ పత్రాలు అందించారు. నియోజకవర్గంలో 21 మంది లబ్ధిదారులకు రూ.11.72 లక్షలు విలువైన సాయం మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో పెందుర్తి పీఏసీఎస్ అధ్యక్షుడు అయితి సింహాచలంనాయుడు, మండల జనసేన అధ్యక్షుడు కె.రామునాయుడు, వార్డు అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అ వీ ఇ వీ

నేడు భూలోకమాంబ పండగ

అప్పన్నపాలెం(వేపగుంట), న్యూస్‌టుడే: అప్పన్నపాలెం భూలోకమాంబ అమ్మవారి పండగను ఆదివారం నిర్వహిస్తామని ఆలయ కమిటీ అధ్యక్షులు పీతల విష్ణుమూర్తి తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, 10 గంటలకు అమ్మవారి ఉత్సవమూర్తుల తిరువీధి ఉత్సవం, రాత్రి 7 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.

24న పోలమాంబ ఉత్సవం

పరవాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వ వార్డు పరిధి జాజులవానిపాలెంలోని పోలమాంబ అమ్మవారి ఉత్సవాన్ని ఈనెల 24న నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం గ్రామ పురవీధుల్లో అమ్మవారి ఘటాల ఊరేగింపు, అనంతరం అనుపోత్సవం ఉంటుందన్నారు. రాత్రి 8 గంటల నుంచి సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఉంటాయని కమిటీ ప్రతినిధులు వెల్లడించారు.

తవ్వవానిపాలెంలో..

సబ్బవరం న్యూస్‌టుడే: సబ్బవరం మండలం తవ్వవానిపాలెం పరదేశిమాంబ మహోత్సవం ఈనెల 24న జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. బోకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుమారు కోటి రూపాయలతో అంగరంగ వైభవంగా జరిపిస్తామని సర్పంచి బోకం సోమునాయుడు అన్నారు. శనివారం సబ్బవరం విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందులో భాగంగా ఈనెల 22న రాష్ట్ర స్థాయి మహిళల వాలీబాల్ పోటీలు, 24న ఎడ్ల బండ్ల పోటీలు, గుర్రపు పరుగు పందేలు ఉంటాయన్నారు. సంబంధిత గోడపత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బోకం అప్పలనాయుడు, అర్జునుడు, బండారు సింహాచలం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు లారీలు నిలుపుదల చేయాలని ఆందోళన

పరవాడ, న్యూస్‌టుడే: తీవ్ర కాలుష్యం వెదజల్లుతున్న బొగ్గు లారీలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ పరవాడ మండల పరిషత్తు కూడలిలో శనివారం గ్రామస్థులు ఆందోళన చేపట్టారు. సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు గనిశెట్టి సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. పరవాడ ప్రాంతం మీదుగా ఓవర్ లోడుతో రాకపోకలు సాగిస్తున్న బొగ్గులారీల వల్ల దుమ్ముధూళితో కూడిన కాలుష్యం వెదజల్లడంతో పాటు సమీప దుకాణదారులు, నివాసితులు అవస్థలు పడుతున్నారన్నారు. బొగ్గులారీల వల్ల రోడ్లు ధ్వంసమై ప్రయాణికులు ప్రమాదాలబారిన పడుతున్నారన్నారు. కార్యక్రమంలో శ్రీను, నాగరాజు, రాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.

ముగిసిన వాలీబాల్ పోటీలు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : కంచరపాలెం ప్రభుత్వ కెమికల్ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలు శనివారం ముగిశాయి. మొత్తం ఎనిమిది జట్లు తలపడగా, తుది పోరులో పెట్రో కెమికల్ బ్రాంచ్ జట్టు ప్లాస్టిక్ అండ్ పాలిమర్స్ జట్టుపై విజయం సాధించింది. విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ చేతుల మీదుగా ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే గుర్తింపు ఉంటుందన్నారు.

మొక్కలతో పచ్చదనం పెంపు

మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలను పెంచాలని 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు అన్నారు. వార్డు పరిధి లంకెలపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అందరూ భాగస్వాములై రాష్ట్రాన్ని పరిశుభ్రత వైపు నడిపించాలన్నారు. ఈ కార్యక్రమానికి విరాళం అందించిన టీచర్ సన్యాసిరావును అభినందించారు. హెచ్ఎం రౌతు నాగేశ్వరరావు, నాయకులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

వేంకటాద్రిపై శ్రీనివాస వైభవం

అలంకరణలో స్వామివారు

పెందుర్తి, న్యూస్‌టుడే : వేంకటాద్రిపై కొలువుదీరిన శ్రీనివాసుడి సన్నిధిలో శనివారం విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు మహర్షి రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు వేకువజామున శ్రీవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు జరిపారు. తోమాల సేవలో భాగంగా వివిధ పుష్పాలు, తులసీమాలలతో అలంకరించి సహస్రనామార్చన జరిపారు. ★ వేంకటాద్రిపై జరుగుతున్న పాల్గుణ పక్షోత్సవాల్లో భాగంగా మహాలక్ష్మి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిగాయి. అర్చకుల జగన్నాథను అలంకరించి శ్రీసూక్త సహిత కుంకుమార్చన జరిపారు.

సామూహిక పారాయణంలో పాల్గొన్న భక్తులు

ఈ.భోనంగిలో..

పరవాడ, న్యూస్‌టుడే: ఈ.బోనంగి వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీహరికృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా సుదర్శన హోమం

పూర్ణాహుతిలో పాల్గొన్న ఈఓ ప్రసాద్, తదితరులు

నాయుడు తోట(వేపగుంట), న్యూస్‌టుడే: నాయుడు తోట సమీప రవినగర్ శేషాద్రి శిఖరంపై ఉన్న కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసస్వామి ఆధ్వర్యంలో సుదర్శనహోమం జరిపించారు. ఈఓ బండారు ప్రసాద్ దంపతులు, భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం లక్ష తులసి పూజలు చేశారు.

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే : విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే వ్యక్తిగత శుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని పెందుర్తి జోనల్ కమిషనర్ శంకర్రావు సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం చినముషిడివాడ శాంతినగరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి, వివిధ అంశాలు వివరించారు. హెచ్ఎం శ్రీవాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 97వ వార్డు కార్పొరేటర్ వసంత తదితరులు పాల్గొన్నారు. ★ పెందుర్తి పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్ఐలు, సిబ్బంది స్టేషన్ పరిసరాలను శుభ్రం చేసి, మొక్కల సంరక్షణ చేపట్టారు. ★ పెందుర్తి మండల పరిషత్ కార్యాలయం, పెందుర్తి సీహెచ్‌సీలో స్వచ్ఛ కార్యక్రమాలు జరిగాయి.

శాంతినగరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న జెడ్పీ శంకర్రావు

కంటి ఆసుపత్రికి వైద్య పరికరం వితరణ

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వ ఉక్కు మంత్రిత్వ శాఖ పరిధిలోని మెటల్ స్క్రాప్ ట్రేడింగ్ కార్పొరేషన్ (ఎంఎస్‌టీసీ) సంస్థ సీఎస్ఆర్ నిధుల్లో భాగంగా శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి ఆప్టికల్ బయోమీటర్ పరికరాన్ని వితరణగా అందించింది. శనివారం నాయుడుతోట సమీప శ్రీసాయి మాధవనగర్ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఎస్‌టీసీ సంస్థకు చెందిన రాష్ట్ర మేనేజర్ వి.గణేశ్‌మూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రూ.31 లక్షలతో కొనుగోలు చేసిన పరికరాన్ని ఫౌండేషన్ ట్రస్టీ కృష్ణకుమార్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు టి.రవీంద్ర, కృష్ణ, శిరీష, హెచ్ఎస్ఎల్ బి.శ్రీనివాసరావు, సంస్థ అధికారులు నరేందమోహన్, హరీశ్‌కుమార్, నాగరాజారావు, ఆసుపత్రి ప్రతినిధులు వి.రమేశ్‌కుమార్, కె.బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

పరికరాన్ని ఆవిష్కరిస్తున్న సంస్థ మేనేజర్ గణేశ్‌మూర్తి, తదితరులు

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

శిలాఫలకం వద్ద ఎమ్మెల్యే రమేశ్‌బాబు, తదితరులు

పరవాడ, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. ఆర్‌అండ్‌బీ నిధులు రూ.4.40 కోట్లు వెచ్చించి జాజులవానిపాలెం నుంచి పి.బోనంగి కలపాక మీదుగా దశాయిపాలెం వెళ్లే ప్రధాన ఆర్‌అండ్‌బీ రహదారి అభివృద్ధి పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వైకాపా ప్రభుత్వం రోడ్ల నిర్వహణను పట్టించుకోకపోవడంతో పూర్తిగా ధ్వంసమయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక విడతల వారీగా రోడ్డును అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు పైలా జగన్నాథరావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, సర్పంచి బండారు కల్పన, కూటమి నాయకులు నగిరెడ్డి చిన్నారావు, రాయవరపు దేముడు, బండారు రాజశేఖర్, గొంతిన రాము, తదితరులు పాల్గొన్నారు

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వ వార్డు పరిధి లంకెలపాలెం దుర్గమాంబ ఆలయం నుంచి పైవంతెన మీదుగా వెళ్లే శిథిల రహదారితో పాటు లంకెలపాలెం కూడలి నుంచి పెదముషిడివాడ వెళ్లే గుంతల రహదారిని శనివారం ఎన్టీపీసీ, హిందూజా పవర్ ప్లాంటు, ఫార్మాసిటీ జేఎన్‌పీసీ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ అసోసియేషన్, రాంకీ ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే రమేశ్‌బాబు పరిశీలించారు. ముఖ్యంగా ఈ మార్గంలో ఎన్టీపీసీ, హిందూజా పవర్ ప్లాంటులకు చెందిన లారీలు ఎక్కువగా తిరుగుతున్నాయని ఆయా సంస్థల యాజమాన్యాలు ముందుకొచ్చి రోడ్లకు రెండు, మూడు రోజుల్లో మరమ్మతులు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న రక్షణ గోడలు

దర్పణం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలంలో పలు కల్వర్టులు ప్రమాదాలకు నిలయంగా మారాయి. ఏళ్ల తరబడి అధికారులు కనీస మరమ్మతులు చేపట్టక పోవడంతో వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ★ నిత్యం వాహనాలతో రద్దీ: పరవాడ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. ఎన్టీపీసీ, ఫార్మాసిటీ, ఎస్ఈజెడ్, హిందూజా పవర్ ప్లాంటులు ఏర్పడడంతో సరకులను తరలించే భారీ వాహనాల రాకపోకలు పెరిగాయి. రహదారులు ఇరుగ్గా ఉండడంతో పాటు కల్వర్టుల రక్షణ గోడలు దెబ్బతిని దర్శనమిస్తున్నాయి. ఎదురెదురుగా వచ్చే వాహనాలు తప్పించుకునే క్రమంలో అదుపుతప్పి ప్రమాదాలబారిన పడుతున్నాయి. భారీ వాహనాలు బోల్తాపడి కల్వర్టులు ధ్వంసం కావడంతో పాటు చాలామంది గాయాలపాలైన సందర్భాలు ఉన్నాయి.

పరవాడ నుంచి భరణికం వెళ్లే రహదారిలో ఇలా..

పలు ప్రాంతాల్లో...

ఊటగెడ్డకూడలి సమీపంలోని కల్వర్టు, పరవాడ బాలుర వసతి గృహం సమీపం, మండల పరిషత్తు కూడలి, తహసీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలోని టింబరుడిపో, ముత్యాలమ్మపాలెం, దేశపాత్రునిపాలెం మలుపు, పరవాడ రెడిమిక్స్ ప్లాంటు, భరణికం సమీపంలో ప్రైవేటు పాఠశాల వద్ద, మరికవానిపాలెం చెరువు, పి.బోనంగి వెళ్లే మార్గంలో, జల్లెలపాలెం, పెదముషిడివాడ, ధర్మారాయుడుపేట కూడలికి సమీపంలోని కల్వర్టు గోడలు దెబ్బతిన్నాయి. ఇక్కడ ప్రమాదాలు జరిగితే ట్రాఫిక్ సైతం నిలిచిపోతోందని ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి వీటికి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

రైతులు సాగునీటి పన్ను చెల్లించాలి

రైతులతో మాట్లాడుతున్న రెవెన్యూ అధికారులు

సబ్బవరం, న్యూస్‌టుడే: రైతులంతా సాగునీటి పన్ను చెల్లించాల్సిందేనని సబ్బవరం తహసీల్దారు బి.చిన్నికృష్ణ అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ సాగునీటి చెరువుల కింద సాగు చేసుకునే రైతులు తప్పనిసరిగా ఈ పన్ను చెల్లించాలన్నారు. మండలంలో 23 సాగునీటి చెరువుల కింద సుమారు 8 వేల మంది రైతులు భూములను సాగు చేస్తున్నారన్నారు. ఈ విషయంలో రైతులకు ఎటువంటి అనుమానాలున్నా రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకోవచ్చన్నారు. శనివారం బోదువలస, అయ్యన్నపాలెం, ఎల్లుప్పి గ్రామాల్లో రైతు సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచి నేబర్తి శ్రీనివాసరావు, ఆర్ఐ బి.వీరయ్య, వీఆర్వో రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ వసూళ్లకు పాల్పడితే చర్యలు

ఈనాడు కథనానికి స్పందన

కార్పొరేషన్, న్యూస్‌టుడే : బీపీఎస్ (భవన క్రమబద్ధీకరణ పథకం) దరఖాస్తుదారుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పట్టణ ప్రధాన ప్రణాళికాధికారి ఏ.ప్రభాకరరావు హెచ్చరించారు. శనివారం 'ఈనాడు'లో 'దరఖాస్తు వద్దే తిరకాసు' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. ఎల్టీపీ(లైసెన్స్డ్ టెక్నికల్ పర్సన్)లు అక్రమ వసూళ్లకు పాల్పడితే, లైసెన్సులు రద్దు చేస్తామన్నారు. ఎల్టీపీలతో 24న సూర్యాబాగ్‌లోని కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి, వివిధ అంశాలపై ఆదేశాలు జారీ చేస్తామన్నారు. దరఖాస్తుదారులంతా ఆన్‌లైన్‌లోనే నిధులు జమ చేయాలని, ఎవరికీ నగదు రూపంలో ఇవ్వరాదని పట్టణ ఉప ప్రణాళికాధికారి కె.వెంకటేశ్వరరావు సూచించారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

సబ్బవరం, న్యూస్‌టుడే: బంగారమ్మపాలెంలో మార్చి 5న జరగనున్న ముత్యాలమ్మ పండగ పురస్కరించుకుని శనివారం గ్రామంలో క్రికెట్ టోర్నమెంటును గ్రామ పెద్దలు ఏర్పాటు చేశారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.10 వేలు నగదు బహుమతులను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో యువకులు పొలమరశెట్టి రామకృష్ణ, సంజీవ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

దేశపాత్రునిపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వ వార్డు పరిధి దేశపాత్రునిపాలెం గ్రామంలో పోలమాంబ అమ్మవారి పండగను పురస్కరించుకుని క్రికెట్ పోటీలు నిర్వహించారు. పోలమాంబ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోటీలను ఆలయ కమిటీ ఛైర్మన్ లక్కిరాజు వరప్రసాదు ప్రారంభించారు. విజేతలకు నగదు బహుమతులతో పాటు జ్ఞాపికలు అందజేస్తామన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులు

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

లంకెలపాలెం (పరవాడ), న్యూస్‌టుడే: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పరవాడ సీఐ మల్లికార్జునరావు అన్నారు. జీవీఎంసీ పరిధి గొన్నవానిపాలెం ఏపీఎస్ పాఠశాలలో శనివారం మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో రాణించాలన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలను విక్రయిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతిఒక్కరూ పాటించాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పద్మజ, డైరెక్టర్ య. దీపక్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐ మల్లికార్జునరావు

(c) eenadu

ఈనాడు అనంతపురం

ఆదివారం ఫిబ్రవరి 22, 2026 5

ఉచిత న్యాయ సహాయంపై సందేహాలున్నాయా?

అనంతపురం (మూడోరోడ్డు), న్యూస్‌టుడే: ఉచిత న్యాయ సహాయం పొందటంపై ఏవైనా సందేహాలున్నాయా? తగిన సలహాలు, సూచనలు ఆశిస్తున్నారా? నివృత్తికి 'ఈనాడు' అవకాశం కల్పిస్తోంది. జిల్లా న్యాయసేవాధికార సంస్థ (డీఎల్‌ఎస్‌ఏ) అందించే సేవలకు పాఠకులకు తెలియజెప్పే కార్యక్రమాన్ని రూపొందించింది. ఉచిత న్యాయ సహాయంపై సందేహాలకు డీఎల్‌ఎస్‌ఏ కార్యదర్శి, న్యాయమూర్తి ఎన్.రాజశేఖర్ సమాధానాలు ఇస్తారు. పాఠకులు తమ సందేహాలను ఫోన్ చేసి తెలుసుకోవచ్చు. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, సంవత్సర వార్షిక ఆదాయం రూ.3 లక్షల్లోపు ఉన్న వారికి డీఎల్‌ఎస్‌ఏ ఉచిత న్యాయ సహాయం అందిస్తుంది. జాతీయ విపత్తుల బాధితులు, ఇతర పీడిత వర్గాల వర్గాల ప్రజలు తమకు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.

- తేదీ: 23-02-2026 (సోమవారం)
- సమయం: ఉదయం 11 నుంచి 12 గంటలలోపు

ఫోన్ చేయాల్సిన నంబరు: **94409 01044**

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (సా.)	సహర్ (ఉ.)
అనంతపురం	6.27	5.24
గుంతకల్లు	6.30	5.21
తాడిపత్రి	6.28	5.17

పోటీ పడ్డారు.. ప్రతిభ చాటారు

ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రతిభాపాటవ పోటీలు శనివారం జరిగాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పాఠశాల స్థాయి, ప్రాంతీయ స్థాయి పోటీల్లో నెగ్గిన విద్యార్థులు పోటీపడ్డారు. వివిధ విభాగాల్లో సత్తా చాటి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అనంతపురం జిల్లా విద్యాశాఖాధికారి ప్రసాద్‌బాబు, విద్యాశాఖ ఏడీ మునీర్‌ఖాన్, ఈనాడు అనంతపురం యూనిట్ మేనేజర్ చంద్రశేఖర ప్రసాద్, పీవీకేకే ప్రిన్సిపల్ చంద్రశేఖరరెడ్డి... బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. వివరాలు 6లో..

సాంకేతికతతో తెలివైన సాగు

■ వ్యవసాయం.. డిజిటల్ బాట

యాప్‌లోనే ఈ-పంట నమోదు, సలహాలు

■ రైతులకు అందుబాటులో ఏపీఏఐఎంఎస్ 2.0

అనంతపురం(వ్యవసాయం), కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: వ్యవసాయం డిజిటల్ దారి పట్టింది. ఒక్క క్లిక్‌తో పంట నుంచి పథకం వరకు అన్నీ స్మార్ట్‌ఫోన్‌లోనే చేయవచ్చు. రైతులకు సాంకేతిక సేవలను చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సమాచార నిర్వహణ వ్యవస్థ (ఏపీఏఐఎంఎస్ 2.0) పేరుతో కొత్త మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. ఇప్పటి వరకు పంట నమోదు, వివరాల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఇప్పుడు యాప్‌లోనే నూతన సేవలు తీసుకురావడంతో ఈ-క్రాప్ నమోదు సులభమైంది. సమయం, ఖర్చు ఆదా కావడంతోపాటూ నష్టపరిహారం, పథకాల లబ్ధి త్వరగా అందే అవకాశముంది. అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 13 వేల మంది యాప్ డౌన్‌లోడ్ చేసుకుని పొలం నుంచే పంట నమోదు చేశారు. మొత్తం రైతులకు ఈ సేవలు అందించడమే లక్ష్యమని జేడీఏ ముదిగల్లు రవి తెలిపారు.

డౌన్‌లోడ్ ఇలా.. ప్లేస్టోర్ నుంచి యాప్ డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత సమీప రైతు సేవా కేంద్రాలను సంప్రదించి ఐడీ, పాస్‌వర్డ్ పొందాలి. లాగిన్ అయ్యాక పేరు, పొలం విస్తీర్ణం, ఎన్ని రకాల పంటలు వేశారు, ఏ పంటలో నమోదు చేయాలని యాప్ విధివిధానాల గురించి రైతుసేవా కేంద్రాల్లో రైతులకు వ్యవసాయశాఖ సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. దీంతో నేరుగా రైతుల పొలంలో ఈ-క్రాప్ బుకింగ్ చేసుకునే వీలుంది. తర్వాత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి లాగిన్‌లో అప్‌లోడ్ చేస్తారు. యాప్ ఓపెన్ చేస్తే పొలం మొత్తం చేతిలో కనిపిస్తుంది.

కళ్యాణదుర్గం మండలం గోళ్ల గ్రామంలో ఈ-పంట నమోదును పరిశీలిస్తున్న జేడీఏ రవి, ఏడీఏ ఎల్లప్ప

★ చీడలను తొలగించే మార్గాలు, యంత్ర పరికరాల వినియోగం, గ్రామం నుంచి జిల్లాస్థాయి అధికారుల వరకు మొబైల్ నంబర్లు, వ్యవసాయ, ఉద్యాన పంటలకు చెందిన పలు శిక్షణ వీడియోలు చూడవచ్చు. సాగు పద్ధతులు, ఏ పంట.. ఏ సమయానికి వేయాలో సమాచారం, అధికారులు అందజేసే సూచనలు యాప్‌లో అందుబాటులో ఉంటాయి.

నమోదు ప్రక్రియ: అనంతపురం జిల్లాలో రబీ పంటలను ఈ-క్రాప్ కొనసాగుతోంది.

★ బీడు, పంట భూములు కలిపి 12,26,084 ఎకరాల్లో 10.84 లక్షల ఎకరాలకు ఈ-పంట నమోదు పూర్తయింది. సాగైన పంటలన్నీ ఈ-పంట కింద నమోదు పూర్తి చేశారు. ఈ ఏడాది పంటలు సాగు కాని భూములు కూడా నమోదు జరుగుతోంది.

★ యాప్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఏఐ అసిస్టెంట్ ద్వారా రైతు సలహాదారుగా మొబైల్ మారింది. రైతులకు సందేహాలుంటే ఏఐ అసిస్టెంట్‌ను ప్రశ్నలు అడిగి సమాధానాలు పొందే అవకాశం కల్పించారు.

సాగిందా గుట్టు? ఆగిందా రట్టు!

➤ సంవత్సరం దాటినా సాగుతున్న వైకల్య పరీక్షలు
➤ అర్హులకు ఎదురుచూపులేనా?

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: వైకాపా హయాంలో వైకల్యం పేరుతో సాగిన గుట్టు అది. ఆ గుట్టును రట్టు చేయాలని తీసుకున్న కూటమి ప్రభుత్వ నిర్ణయం ఏళ్ల గడుస్తున్నా నానుతూనే ఉంది. అప్పట్లో వైద్యులకు మామూళ్లు ఇచ్చి మదుపులు ముట్టజెప్పారో, ఎవరికైతే వైకాపా నేతల అండదండలున్నాయో అలాంటి వారందరికీ వైకల్య ధ్రువీకరణ పత్రం ఇచ్చారు. అలాంటి అనర్హుల ఆటలు రాలేదు. తర్వాత కూటమి ప్రభుత్వం వచ్చింది కదా మాకు కాక ఇంకెవరికి ఇస్తారులే అనే ధీమాతో ఉన్నారు. కానీ ఇప్పటికీ అర్హుల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు ఉంది. అర్హతలు ఉండి కూడా ధ్రువపత్రం లేదు, పింఛను లేదు అని నిట్టూర్చాల్సిన పరిస్థితి.

ఏం జరిగింది? ★ దివ్యాంగ పింఛన్లలో పరిశీలనలో కొందరిని అనర్హులుగా తేల్చారు. తొలగిస్తున్నట్లు తాఖీదులు ఇచ్చారు. మళ్లీ వెనక్కి తగ్గారు. ★ పునఃపరిశీలనకు అవకాశం కల్పించారు.

ఫలితం: ప్రభుత్వ సొమ్ము అనర్హులు తింటుండగా అర్హులైన వారు ఆశతో ఎదురు చూస్తున్నారు.

జాప్యం: ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 19 నెలలు అవుతున్నా అనర్హుల ఏరివేత కొలిక్కి రావడం లేదు.

- మొత్తం దివ్యాంగ, అనారోగ్య పింఛన్లు: 47,739
- నెలకు వెచ్చించే సొమ్ము రూ.31 కోట్లు
- తీవ్ర అనారోగ్య పరిశీలన (ప్రారంభం: 6.1.2025)
- పరిశీలన పూర్తి అయింది: 36,085
- 40శాతంలోపు వైకల్యం ఉండి ఇతర పింఛన్‌కు అర్హత ఉన్నవారు: 1186
- అనర్హులుగా తేల్చింది: 9275
- అప్పీలు చేసుకున్న వారిలో పరిశీలన పూర్తి: 7542
- పునఃపరిశీలనకు అప్పీలు: 7642
- దివ్యాంగ, తీవ్ర అనారోగ్యం ఉన్న వారిలో ఇంకా పరిశీలించాల్సింది: 1126

38 మంది బీఎల్‌ఓలకు తాఖీదులు

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) మ్యాపింగ్ నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తున్నారన్న అభియోగంపై అనంత అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 38 మంది బూత్ స్థాయి అధికారుల(బీఎల్‌ఓ)కు షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి. శనివారం ఒక్క ఓటరును కూడా మ్యాపింగ్ చేయని వారి జాబితాలో 38 మంది ఉన్నారు. ఇదే తరహాలో ఈనెల 17న మరో 116 మంది బీఎల్‌ఓలకు తాఖీదులు జారీ చేసిన సంగతి తెలిసిందే. అయినా సరే.. కొందరు బీఎల్‌ఓలల్లో మార్పు రాకపోవడం గమనార్హం. తాజాగా.. తాఖీదులు పొందిన బీఎల్‌ఓలు ఈనెల 24వ తేదీలోపు తగిన సంజాయిషీ ఇవ్వాలని అనంత ఆర్డీఓ కేశవ నాయుడు నోటీసులో పేర్కొన్నారు.

రోహిత్ స్పిన్.. హిట్

అండర్- 14 (బి-టీమ్) జాతీయ పోటీలకు ఎంపిక

హిందూపురం, న్యూస్‌టుడే: ఆ కుటుంబానికి క్రికెట్ శ్వాసతో సమానం. జీవనాధారం వ్యవసాయమైనా ఆ కుటుంబంలోని వారు ఏదో ఒక క్రీడలో ప్రావీణ్యం చాటిన వారే. ఆ కుటుంబం నుంచి వచ్చినవాడే క్రికెట్ స్పిన్నర్ కె.రోహిత్.

ఎంపిక : హిందూపురం పట్టణం నారాయణ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న రోహిత్‌కు చిన్నప్పటి నుంచి క్రికెట్ అంటే ఎంతో ఇష్టం. ఈ ఆసక్తి జాతీయ స్థాయి అండర్- 14 (బి-టీమ్) క్రికెట్ పోటీలకు ఎంపికయ్యేలా చేసింది. ఈ పోటీలకు ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి ఎంపికైన ఏకైక క్రీడాకారుడిగా ఘనత సొంతం చేసుకున్నాడు.

ఆర్డీటీ సహకారం: తొమ్మిదో సంవత్సరంలో బాల్ చేతపట్టిన అతడికి ఆర్డీటీ, గ్రామస్థుల సహకారం దొరికింది. ఉదయం గ్రామంలో, సాయంత్రం పట్టణంలోని ఎంజీఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో, ఆర్డీటీ ఏర్పాటు చేసిన నెట్‌లో సాధన చేస్తాడు.

ముంబయి జట్టుతో.. తమిళనాడు చెన్నైలో ఈ నెల 13 నుంచి 23 వరకు జాతీయ అండర్- 14 (బి-టీమ్) స్థాయి క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. ఇప్పటికే రాష్ట్రానికి చెందిన రోహిత్ సారథ్యంలో టీం ఫైనల్ పోటీలకు ఎంపికైంది. ఆదివారం ముంబయిజట్టుతో తలపడనుంది. మరింత శిక్షణ తీసుకొని క్రికెట్‌లో రాణించి ఇండియా జట్టులో ఆడటం తన లక్ష్యమని రోహిత్ తెలిపారు.

64 కేంద్రాల్లో.. ఇంటర్ పరీక్షలు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈనెల 23 నుంచి ఆరంభమవుతున్నట్లు ఆర్ఐవో వెంకట రమణనాయక్ తెలిపారు. జిల్లాలో 64 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 22,366 మంది, ఒకేషనల్ విద్యార్థులు 2,202 మంది, ద్వితీయ సంవత్సరం జనరల్‌విద్యార్థులు 21,613 మంది, ఒకేషనల్ విద్యార్థులు 1,965 మంది హాజరవుతున్నట్లు తెలిపారు. 9 గంటలకు పరీక్షలు ఆరంభమవుతాయి. 8.15 గంటలకు విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు.

జడల హొయలు చూడతరమా!

ప్రతిభలో విద్యార్థులు పోటీపడ్డారు.. లఘునాటికలు, దేశభక్తి గీతాలు, ఏకపాత్రాభినయం, కర్రసాము, క్లాసికల్ డ్యాన్స్, కోలాటం వీటన్నిటికీ పిల్లల పండగ 'బాలోత్సవం-2026' వేడుక వేదికైంది.. శనివారం అనంతపురం నగరం ఎస్ఎస్‌బీఎన్ కళాశాలలో విద్యార్థులు తమలో దాగి ఉన్న అంతర్గత ప్రతిభను వెలికి తీశారు. ఒకే వేషధారణతో పలువురు చిన్నారులు ఆకట్టుకున్నారు. **- న్యూస్‌టుడే, ఆజాద్‌నగర్ (అనంతపురం)**

అనంతలో అతివలే నిర్ణేతలు!

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికల ఓటరు జాబితా కసరత్తు ప్రారంభం అయింది. ఏకైక నగరపాలకతోపాటు పురపాలికలు, పంచాయతీ, ప్రాదేశిక ఎన్నికల ప్రక్రియపై డివిజన్లు, వార్డులు, పంచాయతీల వారీగా ఓటరు జాబితాలు సిద్ధం చేసే ప్రక్రియ ఇప్పటికే ఆరంభం అయింది. మరోవైపు బోగస్ ఓట్లు తొలగించేందుకు 2002 ఆధారంగా 2025 జాబితా మ్యాపింగ్ ప్రక్రియ సాగుతోంది.

★ అనంతపురం జిల్లాలో మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. ఓటు నమోదు చేసుకోవడానికి ఇంకా అవకాశం ఉంది. కొన్ని పంచాయతీల్లో ఒక్క ఓటు తేడాతోనే నేతల తలరాతలు మారుతాయి. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకొని నచ్చిన నేతను ఎన్నుకొనే అవకాశం ఉంటుంది.

★ అసెంబ్లీ ఎన్నికల కంటే స్థానిక సంస్థల ఎన్నికల్లోనే పోలింగ్ శాతం ఎక్కువగా నమోదవుతుంది. అదే డివిజన్, వార్డు, పంచాయతీకి సంబంధించిన వ్యక్తి బరిలో ఉండటంతో ప్రతి ఒక్కరూ పోలింగ్‌లో పాల్గొనేలా ఒత్తిడి ఉంటుంది.

★ అనంతపురం అర్బన్, రాప్తాడు, కళ్యాణదుర్గం, శింగనమల, తాడిపత్రి, గుంతకల్లు, ఉరవకొండ, రాయదుర్గం ఎనిమిది నియోజకవర్గాల్లోనూ అతివలే అధికంగా ఓటర్లు ఉన్నారు. జిల్లాలో మొత్తం 20,20,441 మంది ఓటర్లు ఉన్నారు. మహిళలు 10,21,412 మంది ఉంటే పురుషులు 9,98,784 మంది ఉన్నారు.

ఆదివారం.. ఆనందాలమయం

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: ఉరుకులు పరుగుల జీవితంలో కుటుంబంతో గడిపే రోజులు నానాటికీ తగ్గిపోతున్నాయి. ఒత్తిడితో పలు అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. పది మందితో కలిసి మాట్లాడుకోవడం, కష్టనష్టాలు పంచుకుంటే సగం సమస్యలు దూరం అవుతాయి. నగర, పట్టణ ప్రజల్లో సంతోషాన్ని నింపడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ఆనంద ఆదివారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

నగరంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఇంజినీరింగ్ అధికారులు

నేపథ్యం: గతంలో తెదేపా హయాంలోనే ఈ కార్యక్రమం అమలు కాగా అప్పట్లో బాగా విజయవంతం అయింది. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత ఇలాంటి కార్యక్రమాలు చేయలేదు.

ఎప్పుడు? అనంతనగరంలోని హౌసింగ్ బోర్డులో రాజీవ్ చిల్డ్రన్స్ చిన్న పిల్లల ఉద్యానం వద్ద ఆరు బయట ఆనంద ఆదివారం (నేడు) నిర్వహిస్తారు. ఉదయం 7 గంటలకు ప్రారంభం కానుంది.

ఉత్తర్వులు: అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలోని 12 పురపాలికల్లో కమిషనర్ల ఆధ్వర్యంలో నిర్వహించే విధంగా ఉత్తర్వులు జారీ చేశారు.

నిర్వహణ : నెలలో రెండు, నాలుగో ఆదివారాలు రెండు నుంచి 3 గంటలపాటు కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవచ్చు. విశాల రోడ్లు ఉన్న వీధుల్లో, కూడళ్లు, కళావేదికలు, ఉద్యానాలు, ప్రజలు ఎక్కువగా గుమిగూడే ప్రాంతాల్లో నిర్వహించుకోవచ్చు.

ఏఏ కార్యక్రమాలు.. మహిళలు, బాలికలు, బాలురు, యువత, సీనియర్ సిటిజన్స్‌కు.. మ్యూజిక్, డ్యాన్స్, లోకల్ టాలెంట్, నైపుణ్యాలు పరస్పర మార్పిడి, ఆహ్లాదం, ఆరోగ్యం, ఆనందం, పర్యావరణహితంగా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు. చిన్నారుల కోసం ఆటలు, కథల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు, రోడ్ల శుభ్రత, మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహిస్తారు.

ఖాద్రీశుని బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిద్దాం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను దశదిశలా చెప్పుకొనేలా వైభవంగా నిర్వహిద్దామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. కదిరి ఆలయంలో శనివారం బ్రహ్మోత్సవాలపై అధికారులు, పురప్రముఖులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

★ తిరునాళ్ల ప్రతి ఇంటా పండగలా చేసుకుందాం. తిరునాళ్లలో పెట్టుకునే దుకాణాలకు రుసుం వసూలు చేయొద్దు. వీధుల్లో భక్తుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలి. శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. విద్యుత్తు అంతరాయం ఉండొద్దు. భక్తులకు చిన్న లడ్డూలు అందించేందుకు చర్యలు చేపట్టాలి. **- ఎమ్మెల్యే**

★ మరుగుదొడ్లను 30 కంటే ఎక్కువ ఏర్పాటు చేస్తాం.. కోనేరులో కుళాయిలు, మహిళలు దుస్తులు మార్చుకోవటం, తాగునీటి కొరత లేకుండా ఏర్పాట్లు చేస్తాం. రూ.8 లక్షలతో కొత్త మోకు వస్తోంది. తేరుకు మొద్దులు, తెడ్లకు చింతచెట్ల సమస్య ఉంది.. దేవాదాయ స్థలంలో చింతవనం పెంచాల్సి ఉంది. ఉత్సవాలకు 50-70 అదనపు బస్సులతో భక్తులకు ప్రయాణ సదుపాయం కల్పిస్తాం. **- ఈవో శ్రీనివాసరెడ్డి**

WANTED

We are looking for **Sales Officers & Field Assistants** for **Anantapur, Chittoor, Nellore & Kadapa Districts** to promote and sell fertilizers.

LOCATIONS
- Anantapur District : Hindupur, Kadiri
- Chittoor District : Tirupati, Madanapalle, Nayudupeta
- Kadapa District : Kadapa (District Headquarters), Proddatur
- Nellore District : Guduru, Kavali

Eligibility: - Sales Officers: Minimum 3 years of experience in Fertilizer Sales
- Field Assistants: Minimum 1 year of experience in Fertilizer Sales

FARMOVA CHEMICALS & FERTILIZERS PVT LTD FARMOVA GLOBAL
Plot No.46, Anusha Avenue, Road Number. 71,
Jubilee Hills, Navanirman Nagar Colony, Hyderabad, 500033. TG.
E-mail:hr@farmova.com

కల్తీకి పాల్పడితే కఠిన చర్యలు

అరవిందనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: కల్తీ సరకులు, నాసిరకం ఆహార పదార్థాలు సరఫరా చేసే, విక్రయించే కంపెనీలు, దుకాణాలపై కఠినచర్యలు తప్పవని జిల్లా సంయుక్త కలెక్టరు విష్ణుచరణ్ వ్యాపారులను హెచ్చరించారు. ఆహార భద్రత, నాణ్యతా ప్రమాణాల అమలు శాఖ అధికారులు మూడు నెలలుగా పలు దుకాణాలు, సంస్థల్లో జరిపిన ఆకస్మిక తనిఖీలో లోపాలు గుర్తించి, జేసీ కోర్టులో కేసులు నమోదు చేశారు. కోర్టులో శనివారం జరిగిన విచారణలో కల్తీదారులకు రూ.1.3 లక్షలు అపరాధ రుసుం విధిస్తూ జేసీ ఆదేశాలు జారీ చేశారు. కల్తీ సరకులు విక్రయిస్తున్న వివిధ సంస్థలు, వ్యాపారులపై విధించిన జరిమానా వివరాలను ఆహార భద్రత, తనిఖీ అధికారిణి తస్లీమ్ తెలిపారు.

జరిమానా చెల్లించింది వీరే..

స్వస్తిక్ కబాబ్ మసాలా (బెంగళూరు) సంస్థ, నగరంలోని వెంకటేశ్వర, మదీనా జనరల్ స్టోర్స్‌లో నాసిరకం కందిపప్పు అమ్మకం, ఫయాజ్ ఎంటర్‌ప్రైజెస్ నిర్వాహకుడు నాసిరకం వెనిగర్, స్థానిక లలితా హోటల్ నిర్వాహకుడు నాసిరకం పెరుగు, పవన్ జనరల్ స్టోరు నిర్వాహకుడు నాసిరకం బెల్లం విక్రయాలు, గుంతకల్లులో ఎస్వీ ఫుడ్స్, బివరేజెస్ నిర్వాహకుడు నాసిరకం నీర్ వాటర్, బెంగళూరుకు చెందిన సాయి ఇండస్ట్రీస్ కంపెనీ సరఫరా చేసిన నెవీస్ ప్యాకేజ్డ్ నీటిని నగరంలో విక్రయిస్తున్న ఆర్.ఆర్.డిస్ట్రిబ్యూటర్స్ నిర్వాహకుడు జరిమానా చెల్లించిన వారిలో ఉన్నారు.

మంజూరు ఇంకెప్పుడు?

మెడికల్ రీయింబర్స్‌మెంట్‌పై ఎన్‌జీవో సంఘం మొర

డాక్టర్ మల్లీశ్వరికి ఉద్యోగుల సమస్యలను వివరిస్తున్న ఏపీఎన్‌జీవో సంఘం నేతలు

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు, విశ్రాంత ఉద్యోగులకు సంబంధించిన మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు 7 నెలలుగా మంజూరు చేయటం లేదని.. వారంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల ఏపీఎన్‌జీవో సంఘం జిల్లా అధ్యక్షులు మాదవ్, రామ్మోహన్, ఉపాధ్యక్షుడు శ్రీధర్ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం అనంతపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరిని వారు కలిసి ఉద్యోగుల సమస్యలపై చర్చించారు.

✦ ఉమ్మడి అనంతపురం జిల్లాలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు దస్త్రాలన్నీ సర్వజన వైద్యశాలకు వస్తాయని తెలిపారు. కొంత మంది ఉద్యోగులు కావాలనే బిల్లులను మంజూరు చేయటం లేదని ఆరోపించారు. ఉద్యోగులు తమ బిల్లులు మంజూరయ్యాయా.. లేదా? అని తెలుసుకునేందుకు వ్యయ, ప్రయాసలకోర్చి సుదూర ప్రాంతాల నుంచి సర్వజన వైద్యశాలకు వస్తున్నారని వివరించారు. సూపరింటెండెంట్ స్పందిస్తూ నెలరోజుల్లోపు బిల్లులన్నీ మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని నేతలకు తెలిపారు.

(c) eenadu

విద్యుత్తు నియంత్రికలకు రైతులే మరమ్మతులు!

పెద్దజలాలపురంలో నియంత్రికకు మరమ్మతులు చేస్తున్న రైతు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: శింగనమల మండల పరిధిలోని జూల కాలవ, పెద్దజలాపురం గ్రామాల్లో పంట పొలాల్లో ఏర్పాటు చేసుకున్న విద్యుత్తు నియంత్రికలకు రైతులే మరమ్మతులు చేసుకుంటున్నారు. తరచూ నియంత్రికలు మరమ్మతులకు గురవుతున్నా విద్యుత్తుశాఖ సిబ్బంది స్పందించడం లేదని అన్నదాతలు వాపోయారు. దీంతో నియంత్రికలపై ఎక్కి 11 కేవీ తీగలకు మరమ్మతులు చేస్తున్నట్లు వారు తెలిపారు. మండల విద్యుత్తుశాఖ అధికారి సుదర్శన్‌రెడ్డిని వివరణ కోరగా రైతులు సమాచారం ఇస్తే మరమ్మతులు చేస్తామన్నారు.

EENADU eClassifieds

AGRI BUSINESS

అనంతపురం నగరంలోని రుద్రంపేట, ఆలమూరు సమీపంలో అన్ని సదుపాయాలతో కూడిన 55x125 సైజుగల విశాలమైన గొర్రెల ఫారం లీజుకు ఇవ్వబడును. ఆసక్తిగలవారు సంప్ర|| 9133399861

BUSINESS SERVICES

BUSINESS OFFER

బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెని 7382114647.

Vedhiamruth మీఇంటివద్ద నుండి పార్ట్/ఫుల్‌టైం చేస్తూ అధిక ఆదాయం అందరూ అర్హులే వీక్లీ 5వేలు - 10వేలు సంపాదించు అవకాశం ✆ 9515706838

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

EDUCATION

COACHING CENTRES

ఉచిత శిక్షణ & ఉద్యోగావకాశం 10th పాస్/ ఇంటర్/ డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ అయినా విద్యార్థి విద్యార్థినులకు In-store Demonstrator/ MS-Office/ Soft Skills కోర్సుల నందు ఉచిత హాస్టల్ & భోజనం సదుపాయాలతో కూడిన ఉచిత శిక్షణకై సంప్ర: Sun Skills ట్రైనింగ్ సెంటర్, 2nd ఫ్లోర్, Agisam Complex, డ్రస్ సర్కిల్ ఎదురుగ, కమలానగర్, అనంతపురం. ✆ 6304081005.

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్ రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 9399955545.

హిందూపురం రైల్వేస్టేషన్‌కి 3kmలో అద్భుతంగా డెవలప్ చేసిన ప్రాజెక్ట్‌లో ప్లాట్లు & 38 లక్షలకే డబుల్ బెడ్‌రూమ్ హౌసెస్ కలవు. సం: 6281824204

HOUSE FOR SALE

House Sale: in Sy.No: 212/2, Plot No: 34, Door No: 3-484, Side of Star Steels, Somanath Nagar, Anantapur. ✆ 9441228059.

LAND FOR SALE

సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా - 15 ఎకరాల కొబ్బరి తోట, 2 బోర్లు, డ్రిప్, NH-16 కి దగ్గరలో, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సంప్రదించవలసిన కాంటాక్ట్ నెంబర్: 9704322999, 7337228262.

PLOT FOR SALE

అనంతపురంటౌన్, సూర్యనగర్ నందు LNS గార్మెంట్స్ వెనుక LP No: 149/90, ప్లాట్ నంబర్ 10 తూర్పుఫేస్ 2.92 సెంట్లు (15x85) ప్లాట్ అమ్మబడును. ✆ 9440285259

ఏటీపీ To చెన్నైరోడ్, అనంతలక్ష్మీ ఇంజనీరింగ్ కాలేజి ఎదురుగా ఇటుకలపల్లి దగ్గర కమర్షియల్‌కు అనుకూలంగా ఉన్న 12 సెంట్లు ప్రైవేట్ అమ్మబడును. (డైరెక్ట్) 9440285259

అరవకూరు దగ్గర, బళ్లారి హైవేకి మొదటి బిట్టు, కార్గో హబ్-ఎయిర్పోర్ట్ దగ్గరలో 50 సెంట్స్ ప్లాటు అమ్మకానికి కలదు. సంప్ర: 9908469828.

SHOP FOR SALE

కర్నూలు కొత్త బస్టాండ్ సమీపమున త్రిగుణ క్లార్క్స్ ఇన్ హోటల్ ప్రక్కన BV రీజెండ్ ప్లాజా అపార్ట్‌మెంటులో గ్రౌండ్‌ఫ్లోర్ షాపులు 1646 Sft అమ్మకానికి కలవు. ప్రస్తుతం 65 వేలు బాడుగ వస్తుంది సంప్ర: 95818 27461, 99080 71153.

TO LET

COMMERCIAL

ATP సాయినగర్ 0 క్రాస్ నందు తూర్పు/ దక్షిణం కార్నర్ Bank ATM, మెడికల్ ల్యాబ్స్, జనరల్ స్టోర్స్, కమర్షియల్ బిజినెస్ కోసం షాపు బాడుగకు కలదు. 9440011481.

JOBS

ప్రొద్దుటూరు శ్రీ వాసవి పారామెడికల్ కాలేజి నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Qua: డిగ్రీ సెల్: 8341041767, 9885837730.

అనంతపురం టౌన్ గుత్తిరోడ్‌లో మాంటిస్సోరి స్కూల్ పక్కన గల JK Enterprises నందు పనిచేయుటకు Tally Billing ఆపరేటర్ కావలెను. ✆ 8008803109

విజయవాడ అన్నదానంలో శాఖాహార వంటచేయుటకు అనుభవంగల వంటమేస్త్రీ కావలెను. హిందువులు మాత్రమే. వంట సమయం: 5AM to 7PM ✆ 9100427894

స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ మరియు కంప్యూటర్ పరిజ్ఞానము కలిగిన యువతి/ యువకుడు కావలెను. శ్రీ గౌరమ్మ ట్రేడ్ & ఇన్వెస్ట్‌మెంట్, ATP. ✆ 9491415111.

హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే మొదటినెల 5వేలు కమీషన్. వర్కర్స్ జీ: 15K, ఫ్రీ వసతి, ఫుడ్. 8121541212

కడపజిల్లా వేంపల్లె లోని ప్రముఖ హైస్కూల్‌లో పనిచేయుటకు టీచర్స్, ఆయమ్మ, సెక్యూరిటీగార్డ్, ఫ్లోర్ ఇన్‌చార్జి, కేర్‌టేకర్లు కావలెను. భోజనం, వసతి కల్పించబడును. సెం: 7396879051, 9502485242.

MARKETING/ SALES

అనంతపురంలో ప్రముఖ హాస్పిటల్‌కి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్-2 కావలెను. జీతం: 12,000 + ఇన్సెంటివ్స్+ DA, అర్హత: డిగ్రీ, 2-3 సం||ల అనుభవం. సెల్: 9441323469.

TOURS AND TRAVELS

మార్చి 5 అస్సాం, కామాఖ్య, నేపాల్, ముక్తినాథ్, కాశీ, అయోధ్య, గుజరాత్, షిరిడీ, రామేశ్వరం, 11 జ్యోతిర్లింగాలు, 13 శక్తి పీఠాలు, ఒకే ట్రిప్పులో స్లీపర్ బస్ 9848782131

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. 94901 19768

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు: 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

మాట్లాడుతున్న డీఈవో ప్రసాద్‌బాబు, చిత్రంలో విద్యాశాఖ ఏడీ మునీర్‌ఖాన్, ఈనాడు యూనిట్ మేనేజర్ చంద్రశేఖర ప్రసాద్, పీవీకేకే ప్రిన్సిపల్ చంద్రశేఖరరెడ్డి

కష్టపడే తత్వం విజయానికి సోపానం

● ఈనాడు-ఈటీవీ జిల్లాస్థాయి ప్రతిభాపాటవ పోటీల్లో వక్తలు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: పట్టుదలకు తోడు కష్టపడే తత్వం ఉన్నప్పుడు కచ్చితంగా విజయం దక్కుతుందని జిల్లా విద్యాశాఖాధికారి ప్రసాద్‌బాబు తెలిపారు. ఈనాడు, ఈటీవీ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని పీవీకేకే డిగ్రీ, పీజీ కళాశాలల్లో జిల్లాస్థాయి ప్రతిభాపాటవ పోటీలు జరిగాయి. ఈనాడు అనంతపురం యూనిట్ మేనేజరు చంద్రశేఖర్ ప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డీఈఓ మాట్లాడుతూ విద్యలో రాణిస్తే ఏరంగంలోనైనా గెలుపు సాధించవచ్చన్నారు. పోటీ పరీక్షల్లో రాణించాలంటే విద్యా అనుబంధ రంగాల్లోనూ నైపుణ్యాలు పెంచుకోవాలన్నారు. త్వరలో పదో తరగతి పరీక్షలు మొదలవుతాయని, మంచి మార్కులు తెచ్చుకోవాలంటే ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాల, ప్రాంతీయ స్థాయి పోటీల్లో నెగ్గి జిల్లా స్థాయికి రావడం ప్రశంసనీయమన్నారు. ఈనాడు యూనిట్ మేనేజర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఈ పోటీలు నిర్వహించామన్నారు. దాదాపు ఆరు లక్షల మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నట్లు చెప్పారు. చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగాల కోసం మౌఖిక పరీక్షకు హాజరైనప్పుడు ఇతర అంశాల్లో ప్రావీణ్యం ఉందో లేదో గమనిస్తారన్నారు. ఈనాడు, ఈటీవీల్లో తాజా వార్తలు అందించడంతో పాటు అన్ని వర్గాలకు చేరువగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బాలాజీ బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్‌రెడ్డి, విద్యాశాఖ సహాయ సంచాలకులు మునీర్‌ఖాన్ మాట్లాడారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు నాగేంద్రకుమార్, విశ్రాంత ఉపాధ్యాయుడు రమేష్‌బాబు, చిత్రలేఖన ఉపాధ్యాయుడు సాజిద్‌బాష పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

నాలుగు విభాగాల్లో పోటీలు

'ఆధునిక విజ్ఞానం-లాభాలు-నష్టాలు' అంశంపై వ్యాసరచన, 'పర్యావరణ కాలుష్యం-పరిష్కార మార్గాలు'పై చిత్రలేఖనం, 'యువతపై సామాజిక మాధ్యమాల ప్రభావం' అంశంపై వక్తృత్వం, వర్తమాన అంశాలు, జనరల్ నాలెడ్జిపై క్విజ్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఒక్కో అంశంలో ప్రాంతీయ స్థాయిలో విజేతలుగా నిలిచిన ముగ్గురు చొప్పున తలపడ్డారు. వీరిలో అనంతపురం, తాడిపత్రి, గుంతకల్లు, కళ్యాణదుర్గం, రాయదుర్గం, హిందూపురం, ధర్మవరం, కదిరి, మడకశిర కేంద్రాల నుంచి వచ్చిన వివిధ పాఠశాలల విద్యార్థులున్నారు. అనంతరం విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు.

విజేతలు వీరే....

✦ **వ్యాసరచన:** జోయనాజ్, ప్రథమ (మాంటిస్సోరి పాఠశాల, అనంతపురం), హాసిని రెడ్డి, ద్వితీయ (విశ్వభారతి, అనంతపురం), తనుశ్రీ, తృతీయ (నారాయణ పాఠశాల, హిందూపురం).

✦ **చిత్రలేఖనం:** లిఖిత, ప్రథమ (జడ్పీ హెచ్‌ఎస్, కదిరి), మాపుతేజ, ద్వితీయ (జేబీ పాఠశాల, కళ్యాణదుర్గం), హప్స, తృతీయ (వాల్మీకి పాఠశాల, కదిరి).

✦ **వక్తృత్వం (ఉపన్యాసం):** గగనప్రియ, ప్రథమ (ఎల్ఆర్‌జీ పాఠశాల, హిందూపురం), పావని, ద్వితీయ (ఎస్‌వీవీఎన్, రాయదుర్గం), జానయ, తృతీయ (జడ్పీజీహెచ్‌ఎస్, హిందూపురం).

✦ **క్విజ్:** జస్వంత్‌కుమార్‌రెడ్డి, ప్రథమ (శ్రీసాయి విద్యానికేతన్, అనంతపురం), మహమ్మద్ అల్తాఫ్, ద్వితీయ (కేసీజీహెచ్, కళ్యాణదుర్గం), నరసింహ, తృతీయ (డాక్టర్ ఆర్యే ఎమ్ఎహెచ్ఎస్, రాయదుర్గం)

హాజరైన విద్యార్థులు, ఉపాధ్యాయులు

సృజనాత్మకతకు దోహదం

ఈనాడు ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి చిత్రలేఖన పోటీల్లో ప్రథమ బహుమతి దక్కింది. ఇలాంటి ప్రతిభా పాటవ పోటీలు మాలో దాగిన సృజనాత్మకతను బయటపెట్టేందుకు దోహదపడతాయి. అంతేగాకుండా పోటీ తత్వం అలవడుతుంది. **- లిఖిత, కదిరి**

చాలా సంతోషంగా ఉంది

ప్రతిభాపాటవ పోటీలు చాలా బాగున్నాయి. నాకు వ్యాస రచనలో ప్రథమ బహుమతి దక్కడం సంతోషంగా ఉంది. విద్యార్థులకు ఇలాంటి పోటీలు అవసరం. వీటిల్లో పాల్గొనడం ద్వారా మన ఆలోచనలు పదునెక్కుతాయి. ఇలాంటివి మరిన్ని నిర్వహించాలి. **-జోయనాజ్, అనంతపురం**

పత్రికలు చదవడం అలవాటైంది

ఈనాడు ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో ప్రథమ బహుమతి పొందా. నాలుగు నెలలుగా పాఠశాలల్లో ఈ పోటీలు జరిగాయి. బహుమతి సాధించాలన్న లక్ష్యంతోనే ఈనాడు పత్రిక చదవడం అలవాటు చేసుకున్నా. దీనివల్ల విజ్ఞానం పెరుగుతుంది. ఇలాంటి పోటీలు మరిన్ని పెట్టాలి. **- జశ్వంత్‌కుమార్‌రెడ్డి, అనంతపురం**

స్టేజీ భయం పోయింది

ఉపన్యాస పోటీల్లో జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి దక్కడం చాలా ఆనందంగా ఉంది. ప్రతిభాపాటవ పోటీల్లో తలపడటం ద్వారా స్టేజీ అంటే ఉన్న భయం పోయింది. అంతకుముందు వేదిక పైకెక్కాలంటే వణికిపోయేదాన్ని. ఇప్పుడు ధైర్యంగా, చక్కగా ఉపన్యసించడం వచ్చింది. **-గగనప్రియ, హిందూపురం**

గంగాజలాన్ని ఊరేగింపుగా తెస్తున్న అర్చకులు, అధికారులు

గవిమఠం బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ఉరవకొండ: ఉరవకొండ కరిబసవస్వామి గవిమఠం చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం రాత్రి ప్రారంభం అయ్యాయి. ఇందులో భాగంగా పీఠాధిపతి చెన్నబసవ రాజేంద్రస్వామి ఆదేశాలతో ఆలయ ప్రాంగణంలోని ట్యాంకుల వద్ద గంగాపూజను నిర్వహించారు. పూజించిన జలాలను ఊరేగింపుగా తీసుకువచ్చి, కంకణ మండపంలో పెట్టారు. ఉత్సవాలు ముగిసేంత వరకు పూజలు చేయనున్నారు. కార్యక్రమంలో మఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి, దేవదాయ సహాయ కమిషనరు మల్లికార్జునప్రసాద్, అర్చకుడు విరూపాక్షి, మఠం సిబ్బంది గోపి, నారాయణస్వామి, మధు, వీరశైవ లింగాయత్ సంఘం ప్రతినిధులు నాగన్నగౌడ్, నిరంజన్‌గౌడ్, జయరామిరెడ్డి, చంద్రమౌళి పాల్గొన్నారు.

కదిరి ఆలయ సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో స్వామివారి దర్శనం నేటి (సోమవారం) ఉదయం ఆరు నుంచి 6.30 గంటల వరకు ఉంటుంది. ఖాద్రీశునికి 6.45 గంటల నుంచి 9 గంటల మధ్య అభిషేక, స్వర్ణ కవచ సేవలు. తర్వాత 9 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు భక్తులకు స్వామివారి సర్వదర్శనం ఉంటుంది. భక్తుల రద్దీని బట్టి దర్శన సమయాన్ని మరింత పొడిగిస్తారు.

ఏఐ ఆధారిత వ్యవసాయ సలహా సేవలు

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న డీడీహెచ్ ఉమాదేవి, ఏడీహెచ్ దేవానంద, తదితరులు

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: చిన్న తరహా రైతులకు ఆదాయం పెంచడంతోపాటు ఏఐ ఆధారిత, వ్యవసాయ సలహా సేవలను విస్తరించేందుకు సిస్కో ప్రాజెక్టు ఉపయోగపడుతోందని ఉద్యానశాఖ ఉపసంచాలకులు ఉమాదేవి పేర్కొన్నారు. శనివారం ప్రాంతీయ ఉద్యాన శిక్షణా కేంద్రంలో సిస్కో ప్రాజెక్టుకు సంబంధించిన గోడపత్రాలను ఆవిష్కరించారు.

" సిస్కో ఇండియా సహకారంతో ఉద్యానశాఖ భాగస్వామ్యంతో చిన్న, సన్నకారు రైతులకు సాంకేతిక, డేటా ద్వారా సాధికారత కల్పించే డిజిటల్ గ్రీన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చాం.. యాప్ ద్వారా ఏఐ ఆధారిత సలహాలు, సూచనలు అందజేస్తాం. ఉద్యాన పంటల సాగు, ఆశించే తెగుళ్లు, పథకాలు రాయితీలు, తదితర వాటిని యాప్‌లో చూసుకోవచ్చు.. ఎక్కువ మంది రైతులను యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునేలా గ్రామ ఉద్యాన సహాయకులంతా సహకరించాలి" **- డీడీహెచ్**

వైద్య కళాశాలకు కొత్తగా నాలుగు పీజీ సీట్లు

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల పరిధి సూపర్ స్పెషాల్టీ వైద్యశాలలో ఉన్న పీడియాట్రిక్ సర్జరీ విభాగానికి కొత్తగా నాలుగు పీజీ సీట్లను నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసీ) మంజూరు చేసింది. 2025-26 ఏడాదికి సంబంధించి కొత్త సీట్లు రావడంతో శనివారం వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయశ్రీ, సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరిని ఆ విభాగం అధిపతి డాక్టర్ చలపతి, వైద్యులు మృదుల, స్వాతి, ఎన్ఎంసీ కమిటీ సభ్యుడు డాక్టర్ మధుసూదన్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన పీజీ సీట్ల కేటాయింపుతో చిన్నపిల్లలకు మెరుగైన వైద్యచికిత్సలు అందుబాటులోకి వస్తాయన్నారు.

ఐదుగురు విద్యార్థుల డిబార్

ఎస్కేయూ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో మొదటి సెమిస్టర్ పరీక్షల్లో మాస్‌కాపీయింగ్‌కు పాల్పడుతున్న 5 మంది విద్యార్థులను డిబార్ చేసినట్లు పరీక్షల విభాగం సంచాలకులు ఆచార్య జీవీ రమణ తెలిపారు. అనంతపురం శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో ముగ్గురు, గుత్తి ఎంఎస్ డిగ్రీ కళాశాలలో ఒకరు, హిందూపురం బాలాజీ విద్యామందిర్‌లో ఒకరిని డిబార్ చేశామన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

బెస్త/ గంగపుత్ర అవివాహితులకు సువర్ణావకాశం

నేడు బెస్త/గంగపుత్ర అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లి పందిరి', బెస్త/గంగపుత్ర అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (ఆదివారం, ఫిబ్రవరి 22న) ఉదయం 9 గం|| నుంచి సాయంత్రం 5.30 గం|| వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099, 91547 72006 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

అలరించిన బాలోత్సవం

సభలో ప్రసంగిస్తున్న జేసీ విష్ణుచరణ్, పక్కన డీఈవో ప్రసాద్‌బాబు తదితరులు

ఆజాద్‌నగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: పిల్లల పండగ 'బాలోత్సవం-2026' నగరంలోని ఎస్ఎస్‌బీఎన్ కళాశాలలో శనివారం సందడిగా మొదలైంది. జిల్లా సంయుక్త కలెక్టర్ విష్ణుచరణ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. చదువులో తలమునకలయ్యే విద్యార్థులకు ఆటవిడుపు ఉండాలన్నారు. బాలోత్సవం పిల్లలకు మానసికానందాన్ని పంచడంతో పాటు వారిలోని అంతర్గత ప్రతిభకు వేదికగా నిలుస్తుందన్నారు. గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని, తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని కోరారు. డీఈవో ప్రసాద్‌బాబు మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకతకు పిల్లల పండగ దోహదపడుతుందన్నారు. బాలోత్సవ కమిటీల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పోటీలు నిర్వహిస్తున్నట్లు గుర్తుచేశారు. బాలోత్సం కమిటీ అధ్యక్షురాలు షమీమ్ మాట్లాడుతూ పుస్తకాలతో కుస్తీపట్టే చిన్నారుల్లో ఉత్సాహం నింపేందుకు ఈ కార్యక్రమం జరుపుతున్నట్లు చెప్పారు.

ఆకట్టుకున్న నృత్యాలు, నాటికలు: ఉత్సవంలో పిల్లలు ప్రదర్శించిన లఘు నాటికలు, జానపద, ఇతర నృత్యాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు గ్రామీణ వేషధారణలో తళుక్కుమన్నారు. గిరిజన జీవితాలను స్ఫురింపజేసే జానపద గీతాలకు చక్కగా నృత్యం చేశారు. కార్యక్రమాలను సాంస్కృతిక, అకడమిక్ విభాగాలు విభజించారు. దేశభక్తి గీతాల ఆలాపన, ఏకపాత్రాభినయాలు, కర్రసాము, క్లాసికల్ డ్యాన్స్, విచిత్ర వేషధారణ, కోలాటం తదితర పోటీల్లో పిల్లలు సత్తాచాటారు. ఆదివారమూ కొనసాగే ఈ ఉత్సవంలో సుమారు 150 పాఠశాలల నుంచి ఎనిమిది వేల మంది విద్యార్థులు భాగమవుతారు.

ఆకట్టుకున్న విద్యార్థినుల నృత్యం

నిందితుల ప్రవర్తనలో మార్పులు రావాలి

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్

హిందూపురం, న్యూస్‌టుడే: క్షణికావేశంలో చేసిన తప్పులకు జైలు జీవితం అనుభవించి కారాగారం నుంచి బయటకు వెళ్లిన తర్వాత ప్రవర్తనలో మార్పు రావాలని సీనియర్ సివిల్ న్యాయమూర్తి వెంకటేశ్వర్లు నాయక్ అన్నారు. శనివారం జడ్జి ఉపకారాగారాన్ని తనిఖీ చేశారు. రిమాండ్‌లో ఉన్న నిందితుల వివరాలు అడిగి తెలుసుకొని న్యాయవాదులను ఏర్పాటు చేసుకోలేనివారు దరఖాస్తు చేసుకుంటే ఏర్పాటు చేస్తామన్నారు. కారాగారంలో సౌకర్యాలు, నాణ్యమైన భోజనం, వైద్యసదుపాయాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏపీపీ గోపాలకృష్ణ, ఉపకారాగారం అధికారి హనుమప్ప, లోక్ అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

'రప్పా..రప్పా అంటే ప్రజలు ఎప్పటికీ నమ్మరు'

తాడిపత్రి: వైకాపా నాయకులు ఇంకా రప్పా రప్పా అంటూ పాత కాలంలోనే ఉన్నారని, ఇలా ఉంటే ఎప్పటికీ ప్రజలు నమ్మే ప్రసక్తే లేదని మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. పురపాలికకు ఆదాయం తెచ్చేందుకు సోలార్ పవర్‌ప్లాంట్, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వంటివి వాటిపై ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి వ్యాఖ్యలను కొందరు వక్రీకరిస్తున్నారని అన్నారు. తాడిపత్రిలో సుమారు రూ. 50 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించామని తెలిపారు. ఏప్రిల్ నెలాఖరికి సోలార్‌ను పూర్తి చేసి పురపాలికకు ప్రతినెలా రూ. 30 లక్షలు ఆదాయం వచ్చేలా చూస్తామని చెప్పారు.

శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్‌తో ట్రోఫీలు అందుకుంటున్న హిందూపురం బాలికలు, తాడిపత్రి బాలుర జట్లు

క్రికెట్ ఛాంపియన్లుగా తాడిపత్రి, హిందూపురం జట్లు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లాస్థాయి బాలబాలికల అండర్-16 విభాగం లీగ్ క్రికెట్ ఛాంపియన్లుగా తాడిపత్రి, హిందూపురం జట్లు అవతరించాయి. లీగ్‌లో అత్యధిక పాయింట్లు సాధించిన ఈ జట్లను విజేతలుగా ప్రకటించారు. మూడు రోజులుగా జరిగిన పోటీలు శనివారంతో ముగిశాయి. బాలుర విభాగంలో తాడిపత్రి జట్టు విన్నర్‌గా నిలవగా, ఏఎస్‌వీ రాప్తాడు జట్టు రన్నరప్‌తో సంతృప్తి చెందింది. బాలికల విభాగంలో ఛాంపియన్‌గా హిందూపురం, రన్నరప్‌గా ధర్మవరం నిలిచాయి. బాలురలో ఉత్తమ బ్యాటరుగా బురానుద్దీన్, బౌలరుగా శ్రీశాంత్ (తాడిపత్రి) వ్యక్తిగత బహుమతులు అందుకున్నారు. బాలికల నుంచి ఉత్తమ బ్యాటరుగా కార్తిక (హిందూపురం), బౌలరుగా తనుజా (ధర్మవరం), ఫీల్డర్‌గా బృందా (ధర్మవరం) వ్యక్తిగత జ్ఞాపికలు అందుకున్నారు. అనంత క్రీడా గ్రామంలో చివరి రోజు జరిగిన బాలుర విభాగం పోటీలో తాడిపత్రి జట్టు ఏఎస్‌వీ రాప్తాడుపై 75 పరుగుల తేడాతో అలవోకగా నెగ్గింది. తొలుత బ్యాటింగ్ చేసిన తాడిపత్రి 40 ఓవర్లలో 183 పరుగులు చేయగా, రాప్తాడు 108 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది. బాలికల పోటీలో ఏఎస్‌వీ రాప్తాడు జట్టు ధర్మవరంపై 32 పరుగుల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన రాప్తాడు జట్టు 30 ఓవర్లలో 2 వికెట్లకు 195 పరుగులు చేసింది. ఎ.తరుణిక (106) సెంచరీ చేయగా, ఎం.లక్ష్య మోహన్ (60) రాణించింది. ఛేదనలో ధర్మవరం జట్టు పోరాడినా 177 పరుగులకే పరిమితమై ఓడింది. ముగింపు కార్యక్రమానికి శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి యుగంధర్‌రెడ్డి, శిక్షకులు ఆర్.ప్రవీణ్, ఆర్.కుమార్, జయభార్గవ్, రాజశేఖర్ హాజరయ్యారు. విజేతలకు ట్రోఫీలు, వ్యక్తిగత బహుమతులు అందజేశారు.

కల్తీ పాపం వైకాపా నేతలదే..

● తితిదే పాలకమండలి సభ్యుడు ఎం.ఎస్.రాజు

మాట్లాడుతున్న తెదేపా జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, భాజపా జిల్లా అధ్యక్షుడు మోహన్ శేఖర్

మడకశిర, న్యూస్‌టుడే : అక్రమ సంపాదన కోసం వెంకటేశ్వరస్వామి భక్తుల నమ్మకాన్ని దెబ్బతీసే విధంగా లడ్డుతో పాటు అన్నప్రసాదాల్లోనూ కల్తీ చేసిన పాపం నాటి వైకాపా ప్రభుత్వానిదే అని తితిదే పాలకమండలి సభ్యుడు, ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు మండిపడ్డారు. శనివారం మడకశిరలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తిరుమల మాడవీధుల్లో నడిచే సమయంలో ప్రధాని సైతం అచార వ్యవహారాలను గౌరవించి చెప్పులు లేకుండా నడుస్తారు. అయితే జగన్ చెప్పులు వేసుకుని నడిచి వెంకటేశ్వరుడి శాపానికి గురై 11 సీట్లకే పరిమితం అయ్యారని ఆరోపించారు. హిందూ మతం, వెంకటేశ్వరుడిపై నమ్మకం లేని కరుణాకర్‌రెడ్డిని ఛైర్మన్‌గా చేసి అక్రమ సంపాదనకు మార్గం చేసుకుని తిరుమల పవిత్రతను భ్రష్టు పట్టించారని అన్నారు. ఎమ్మెల్సీ మాదవరావు మా సభ్యులు చెప్పులు వేసుకుని ఉంటే రాజీనామా చేస్తామని సవాల్ విసిరారని, ప్రస్తుతం శాసనమండలిలో వైకాపా సభ్యులు చెప్పులు వేసుకుని వెంకటేశ్వరుడి చిత్రపటాలను ప్రదర్శించిన వీడియో బయటకు వచ్చిందని వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. భాజపా జిల్లా అధ్యక్షుడు మోహన్‌శేఖర్, జనసేన నాయకుడు ఆనంద్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై ప్రమాదం.. యువకుడి మృత్యువాత

ఘటనా స్థలంలో ప్రమాదానికి గురైన కారు

పెనుకొండ, న్యూస్‌టుడే: మండలంలోని గుట్టూరు శివారులోని 44వ జాతీయ రహదారిపై శనివారం జరిగిన ప్రమాదంలో ద్విచక్రవాహనదారుడు తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. కొత్తచెరువు మండలం కనిశెట్టిపల్లి గ్రామానికి చెందిన సాయికుమార్(30) పెనుకొండ మండలంలోని అమ్మవారిపల్లిలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో రన్నర్‌బాయ్‌గా పనిచేస్తున్నాడు. శనివారం మధ్యాహ్నం గుట్టూరు శివారులోని 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న ఓ హోటల్‌లో భోజనం చేసి ద్విచక్రవాహనం తీస్తుండగా బెంగళూరు వైపు నుంచి అతి వేగంగా వచ్చిన కారు ఆగి ఉన్న టాటాఏస్‌ను ఢీకొట్టింది. అది వచ్చి ద్విచక్రవాహనదారుడిని ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని పెనుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించగా కోలుకోలేక మృతి చెందాడు. మృతుడి సోదరుడు ప్రణీత్‌కుమార్ ఫిర్యాదు మేరకు కియా ఇండస్ట్రియల్ ఏరియా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇద్దరు పాత నేరస్థుల అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు, పోలీసు అధికారులు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: జల్సాలకు అలవాటుపడి ఖర్చుల కోసం దొంగతనాలను ఎంచుకున్న ఇద్దరు నిందితులు అనంతపురం, కడప నగరాల్లో జరిగిన పలు చోరీ కేసుల్లో పట్టుబడి కటకటాల పాలయ్యారు. నగర డీఎస్పీ శ్రీనివాసరావు శనివారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. తొలుత నిందితులు బాషా అలియాస్ కురుబ రామాంజనేయులు (నవోదయ కాలనీ, అనంతపురం), వల్లెపు ప్రసాద్ (శ్రీరామ్‌నగర్, కడప)ను మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. నిందితుల్లో ఒకడైన బాషా బేల్దారి పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. కూలి డబ్బులు జల్సాలకు సరిపోక సులువుగా డబ్బు సంపాదనకు చోరీలను ఎంచుకున్నాడు. గుంతకల్లు, అనంతపురం వన్‌టౌన్, త్రీటౌన్, ఫోర్త్ టౌన్ పరిధిలో దొంగతనాలు చేసి జైలుశిక్ష అనుభవించాడు. ఇతడిపై పామిడి పోలీస్‌స్టేషన్‌లో పోక్సో కేసు ఉంది. ఈ కేసులో కడప జైలుకు పంపగా, అక్కడ వల్లెపు ప్రసాద్‌తో పరిచయమైంది. జైలు నుంచి విడుదలయ్యాక ఇద్దరూ కలిసి మళ్లీ చోరీల బాట పట్టారు. ఈక్రమంలో కడప పట్టణంలో రెండు ద్విచక్ర వాహనాలు, గుత్తి, బుక్కరాయసముద్రం, అనంతపురం వన్‌టౌన్, త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో తాళం వేసిన ఇళ్లకు కన్నాలేసి బంగారు, వెండి నగలు దొంగలించారు. చోరీ సొత్తును బాషా ఇంట్లో దాచి పెట్టారు. వాటిని అమ్మేందుకు శనివారం అనంతపురం నగరంలోకి ద్విచక్ర వాహనంపై వస్తూ పోలీసులకు చిక్కారు. నిందితుల నుంచి సుమారు రూ. 25 లక్షలు విలువచేసే నెక్లెస్‌లు, గొలుసులు, ఉంగరాలు, కమ్మలు, కాళ్లపట్టీలు, కడియాలు, రెండు బైకులు స్వాధీనం చేసుకున్నారు. సమావేశంలో సీఐలు రాజేంద్రనాథ్‌యాదవ్, జయపాల్‌రెడ్డి, శేషగిరి, రాగిరి రామయ్య, ఎస్సైలు రాజశేఖర్‌రెడ్డి, తులశన్న, శరత్‌చంద్ర పాల్గొన్నారు.

(c) eenadu

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

'హిందువుల మనోభావాలను కించపరిచారు'

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: వైకాపా ఎమ్మెల్సీలు శాసన మండలిలో దేవదేవుడిని అపవిత్రం చేసేలా వ్యవహరించి హిందువుల మనోభావాలను కించపరిచారని తెదేపా సీనియర్ నాయకుడు చౌళం మల్లికార్జున, మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వై.పి.రమేష్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. శనివారం మున్సిపల్ కార్యాలయం సమీపంలోని శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకాపా ప్రజాప్రతినిధులకు దేవుడు మంచి బుద్ధి ప్రసాదించాలని ప్రత్యేక పూజలు చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ తలారి గౌతమిసోమశేఖర్, వైస్ ఛైర్మన్ జయం ఫణీంద్ర, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలకు అండగా ప్రభుత్వం

కళ్యాణదుర్గం: ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని డీఎస్పీ రవిబాబు, ఆర్డీవో వసంతబాబు తెలిపారు. శనివారం ఆర్డీవో కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ మోనిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి నెల సివిల్ రైట్స్ డేను అందరి అధికారులతో కలిసి నిర్వహించాలన్నారు. గడిచిన ఎనిమిది నెలల్లో ఎనిమిది అట్రాసిటీ కేసులు నమోదు అయ్యాయని పేర్కొన్నారు. ఎంపీపీ మారుతమ్మ మాట్లాడుతూ ముద్దినాయనపల్లి గిరిజన రెసిడెన్షియల్ పాఠశాలకు నిధులు కేటాయించాలని, ఎస్సీ వసతిగృహాల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాని కోరారు. ఎస్సీ, ఎస్టీల భూములకు సంబంధించి సమస్యలను తక్షణం పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జడ్పీటీసీ గుద్దేళ్ల నాగరాజు అధికారులకు విన్నవించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణం: 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: గొంచిరెడ్డిపల్లి ఎస్సీ కాలనీలోని ఆర్‌డీటీ పాఠశాల వెనక రోడ్డుపై మురుగు నిల్వ ఉండి స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. - **బాలచంద్ర, స్థానికుడు**

సమాధానం: మురుగు తొలగించి కంకర, మట్టి వేసి సమస్యను పరిష్కరిస్తాం. - **యేగేష్, డిప్యూటీ ఎంపీడీవో**

సమస్య: ఎరడికెర గ్రామంలోని పలు కాలనీల్లో వీధి దీపాలు వెలగడంలేదు. రాత్రి సమయంలో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. - **వెంకటేశులు, స్థానికుడు**

సమాధానం: వీధి దీపాలు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తాం. - **ప్రేమలత, పంచాయతీ కార్యదర్శి**

సమస్య: సంతేకొండాపురం గ్రామంలో ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడి రాకపోకలకు అవస్థలు పడుతున్నాం. - **చన్నమల్ల**

సమాధానం: సీసీ రోడ్డు మంజూరైంది. త్వరలో పనులు ప్రారంభమవుతాయి. - **విజయకృష్ణ, పీఆర్ ఏఈ**

సమస్య: బ్రహ్మసముద్రంలోని గురుకుల పాఠశాల ముందు భాగంలోని మురుగు కాలువలో చెత్త పేరుకుపోయి అధ్వానంగా మారింది. - **పరమేశ్**

సమాధానం: కాలువలోని మురుగు తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. - **రాజేశ్, పంచాయతీ కార్యదర్శి**

- న్యూస్‌టుడే, బ్రహ్మసముద్రం

వృత్తివిద్యలో దుర్గం బాలికలు భళా

■ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం

"**రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే:** వృత్తి విద్యలో రాయదుర్గం బాలికోన్నత పాఠశాల బాలికలు సత్తా చాటుతూ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి అందరి మన్ననలు పొందుతున్నారు. విద్యార్థినులు చదువుతో పాటు వృత్తి విద్యలో రాణిస్తే భవిష్యత్తులో సొంత కాళ్లపై నిలబడవచ్చని ప్రభుత్వం ఉన్నత పాఠశాల స్థాయి నుంచే వృత్తి విద్యను ప్రవేశపెట్టింది. దీంతో జిల్లాలోని పలు ఉన్నత పాఠశాలలు, కేజీబీవీలు, ఆదర్శ పాఠశాలల్లో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు చదివే బాలికలకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థినుల ఆసక్తిని గమనించి బృందాలుగా విభజించి శిక్షణ ఇస్తున్నారు. ఇటీవల జిల్లా స్థాయిలో జరిగిన ఒకేషనల్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచారు."

ఈ విభాగాల్లో..: ఫ్యాన్సీ డ్రెస్సెస్, దుస్తుల కత్తిరింపు, చేతి అల్లికల్లు, కుట్లు, గాజుల స్టాండ్, మిని డ్రెస్సెస్, చెవి పోగుల తయారీ, కేశాల అలంకరణ, మహిళల దుస్తులు కుట్టడం, విద్యార్థినుల ఏకరూప దుస్తుల తయారీ తదితర అంశాలపై పోటీల్లో పాల్గొన్నారు. 103 బృందాలు పాల్గొనగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత విద్యార్థినుల బృందం ప్రథమ స్థానంలో నిలిచింది. ఒకేషనల్ టీచర్ రూప ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.

ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందుకుంటున్న విద్యార్థినులు

బృంద సభ్యులు వీరే..

పట్టణంలోని కరివీరప్ప వీధికి చెందిన శశిశేఖర్, రాజేశ్వరి దంపతులకు ఇద్దరు కుమార్తెలు. వీరి చిన్న కుమార్తె జె.హారిక. బృందంలో సభ్యురాలు. తొమ్మిదో తరగతి చదువుతోంది. బొమ్మనహాళ్ మండలం ఏలంజి గ్రామానికి చెందిన రాజన్న, వన్నూర్‌బీలకు ముగ్గురు పిల్లలు. వీరి పెద్ద కుమార్తె అఫ్రిన్‌బీ. బృందంలో సభ్యురాలు. తొమ్మిదో తరగతి చదువుతోంది. పిల్లలను చదివించేందుకు పట్టణంలో వచ్చి నివాసం ఉంటున్నారు.

అన్ని వసతులు కల్పిస్తున్నాం

ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన వృత్తి విద్యపై విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్నాం. చదువుతో పాటు వివిధ అంశాలపై శిక్షణ ఇస్తూ విద్యార్థినులు సొంత కాళ్లపై నిలబడే విధంగా తీర్చిదిద్దుతున్నాం. తల్లిదండ్రులకు సైతం దీని గురించి అర్థమయ్యేలా చెబుతున్నాం. విద్యార్థినులకు అవసరమైన సామగ్రిని అందుబాటులో ఉంచుతున్నాం.

- **జయప్రద, ప్రధానోపాధ్యాయురాలు, బాలికోన్నత పాఠశాల, రాయదుర్గం**

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

రాయదుర్గం గ్రామీణం: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం రాయదుర్గం ఎంపీపీ విద్యావతి అధ్యక్షతన జరిగిన మండల సర్వ సభ్య సమావేశం తెదేపా, వైకాపా సభ్యుల నడుమ వాదోపవాదాలతో సాగింది. వివిధ శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలు వినిపించారు. అనంతరం వైకాపాకు చెందిన వైస్ ఎంపీపీ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ గత ఐదేళ్లుగా ఎంపీటీసీలకు మంజూరైన నిధుల వివరాలు తెలపాలని డిమాండు చేశారు. అలాగే తనకు నిధులు ఇవ్వకుండా రాయదుర్గం ఎంపీడీవో కొండన్న కమీషన్లు ఇచ్చిన వారికి మాత్రమే ఇస్తున్నారని ఆరోపించారు. దీంతో ఎంపీడీవో కొండన్న ఖండిస్తూ అందులో తమకు ఎలాంటి సంబంధం లేదని సభ్యులు చర్చించి తీర్మానం చేసిన మేరకు మాత్రం అమలు చేసే బాధ్యత తమపై ఉంటుందని తెలిపారు. వైస్ ఎంపీపీ తనపై దురుద్దేశంతో ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎంపీడీవోకు మద్దతుగా తెదేపా సర్పంచులు రాజశేఖర్, వన్నూరుస్వామి తదితరులు అభ్యంతరం తెలపడంతో కొద్ది సేపు సభలో వైకాపా, తెదేపా సభ్యుల నడుమ గందరగోళం నెలకొంది. తహసీల్దార్ నాగరాజు, రాయదుర్గం అర్బన్ సీఐ జయనాయక్, కోఆప్షన్ సభ్యుడు దిల్ సభ్యులను శాంతింపజేశారు. వైకాపా నాయకులు ఎంపీపీ ఛాంబర్‌లో వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు కలిసి నిధులు వినియోగంపై చర్చించుకోవాలని, అధికారులపై ఆరోపణలు చేయడం సరైనది కాదని ఆందోళన చేశారు. రాయదుర్గం జడ్పీటీసీ మల్లికార్జున, తహసీల్దార్ నాగరాజు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

వైస్ ఎంపీపీ అరుణ్‌కుమార్, ఎంపీడీవో కొండన్న వాగ్వాదం

మాతృభాషను కాపాడుకుందాం

రాయదుర్గం: మాట్లాడుతున్న ప్రిన్సిపల్ శ్రీనివాసులు

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: మాతృభాషను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలిపారు. శనివారం పట్టణంలోని కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు లక్ష్మీనారాయణ, నారాయణ, కోదండరాములు, బాబు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: పరభాషను గౌరవిద్దాం, మాతృభాష తెలుగని గర్వపడుతూ కాపాడుకుందామని శ్రీసరస్వతి విద్యా మందిరం ప్రధానోపాధ్యాయుడు కరణం తిరుమలరావు అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన 'సంస్కృతి జ్ఞాన పరీక్ష' రాసిన విద్యార్థులకు శనివారం ప్రమాణ పత్రాలను అందజేశారు. తెలుగు భాషను ప్రేమించి, మాట్లాడి తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిమీద ఉందని ప్రధానోపాధ్యాయుడు పేర్కొన్నారు.

కళ్యాణదుర్గం: పత్రాలు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఉరవకొండ, న్యూస్‌టుడే: మాతృభాష పరిరక్షణతోనే సాంస్కృతిక, వైవిధ్యాన్ని కాపాడుకోవడానికి అవకాశం ఉంటుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆదినారాయణ వెల్లడించారు. శనివారం కళాశాలలో తెలుగు శాఖాధిపతి పరమేశ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. మాతృ భాషను ప్రోత్సహించడం ద్వారా అన్ని అంశాల్లో అభివృద్ధిని సాధించడానికి మార్గం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో వెంకటరాముడు, కంప్యూటర్ అధ్యాపకుడు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత అందరి బాధ్యత

రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాలలోని పట్టణాలు, మండలాలు, గ్రామాల్లో స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పురపాలికలు, పంచాయతీల్లో నాయకులు, అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొని ర్యాలీలు చేశారు. కొన్ని చోట్ల స్వచ్ఛ రథాలు ప్రారంభించారు. మరికొన్ని చోట్ల నాయకులు, అధికారులు పరిసరాలను శుభ్రం చేశారు. ● ఎస్వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం 'స్వచ్ఛ చెత్త పరిపాలన' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. స్వచ్ఛ చెత్త లక్ష్యాన్ని సాధించడానికి కళాశాల ముందుంటుందని ప్రిన్సిపల్ హర్షలత సూచించారు. - **న్యూస్‌టుడే బృందం**

రాయదుర్గం: స్వచ్ఛ రథం ప్రారంభిస్తున్న ఎంపీడీవో తదితరులు

కళ్యాణదుర్గం: ప్రతిజ్ఞ చేస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ తలారి గౌతమిసోమశేఖర్, కమిషనర్ వంశీకృష్ణభార్గవ, అధికారులు

ఉరవకొండ: కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉప ఎంపీడీవో సతీశ్‌కుమార్

త్వరలో పప్పుసెనగ కొనుగోళ్లు

విడపనకల్లు: విడపనకల్లు మండలంలోని పప్పుసెనగ రైతులు రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య సూచించారు. పప్పుసెనగకు ప్రభుత్వం క్వింటాల్‌కు మద్దతు ధర రూ.5875 ప్రకటించిందన్నారు. విడపనకల్లులో త్వరలో ఏపీ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో పప్పుసెనగ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

గుంతలు.. ప్రయాణికుల తిప్పలు

ఉరవకొండ నుంచి వజ్రకరూరు మండలం జరుట్లరాంపురం దిశగా వెళ్లే ప్రధాన రహదారి లత్తవరం- షేక్షానుపల్లి గ్రామాల మధ్య అధ్వానంగా మారింది. దారి గుంతలు పడి, శిథిలం అవుతోంది. దీంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అటు ఇటుగా దారి బాగా ఉండటంతో వాహనాలు వేగంగా వస్తుంటాయి. ఆ ప్రదేశానికి రాగానే వాహన వేగాన్ని నియంత్రించలేక ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు ఇప్పటికైనా మరమ్మతులు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. దీనిపై పీఆర్ ప్రాజెక్టు డీఈఈ మదన్‌మోహన్‌ను వివరణ కోరగా గుంతలు పడిన ప్రదేశాల్లో మరమ్మతులు చేయిస్తామన్నారు. - **న్యూస్‌టుడే, ఉరవకొండ**

104 మందికి షోకాజ్ నోటీసులు

శెట్టూరు: విధుల్లో నిర్లక్ష్యం వహించడంతో శెట్టూరు మండలంలో 13 సచివాలయాల్లోని 104 మంది సచివాలయ కార్యదర్శులు, ఇంజనీరింగ్ సహాయకులు, వీఏఏలు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు, మరికొంత మంది సిబ్బందికి షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు ఎంపీడీవో జిలాన్‌బాషా శనివారం తెలిపారు.

వంతెన పనులు వేగవంతం చేయాలి

కణేకల్లు, న్యూస్‌టుడే: రైతులు, ప్రజలు రాకపోకలకు మార్గం సుగమం చేసేలా అసంపూర్తి హెచ్చెల్సీ వంతెన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఎస్‌ఈ సుధాకర్ రావు గుత్తేదారులను ఆదేశించారు. శనివారం ఈఈ పార్థసారధితో కలసి కణేకల్లు వద్ద చెరువు అవుట్‌ఫాల్ రెగ్యులేటర్ వంతెన, మీనహళ్లి వద్ద వంతెన నిర్మాణ పనులతో పాటు 159.277కిమీ వద్ద శిథిలాస్థకు చేరిన అక్విడక్ట్‌ను పరిశీలించారు. పనుల పురోగతిని పర్యవేక్షించి నివేదిక పంపాలని డీఈ, జేఈలను ఆదేశించారు.

ఆదర్శ పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తులు

ఉరవకొండ, న్యూస్‌టుడే: మండలంలోని చిన్న ముష్టూరు వద్ద ఉన్న ఉరవకొండ ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఆరో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ హనుమంతరాయుడు శనివారం వెల్లడించారు. ప్రస్తుతం ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఈనెల 23 నుంచి మార్చి 31లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 99660 38307, 99630 15959 చరవాణుల్లో సంప్రదించాలన్నారు.

ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం చొరవ

ఉరవకొండ, న్యూస్‌టుడే: నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన దిశగా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ప్రతాపరెడ్డి, ఏపీఎం శివయ్య వెల్లడించారు. శనివారం పట్టణంలోని వెలుగు కార్యాలయంలో ఉద్యోగ మేళాను నిర్వహించారు. 10 కంపెనీలు పాల్గొన్నాయని తెలిపారు. మేళాకు 162 మంది నిరుద్యోగులు హాజరు కాగా, 87 మంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారన్నారు. వారికి నియామక పత్రాలను అందించారు. కార్యక్రమంలో వెలుగు మండల సమాఖ్య ప్రతినిధులు సరస్వతి, సునీత తదితరులు పాల్గొన్నారు.

పశువుల తొట్టె శుభ్రం చేయరా!

విడపనకల్లు మండలం కరకముక్కల గ్రామంలోని పశువుల నీటితొట్టె అపరిశుభ్రంగా మారింది. చాలా రోజులుగా శుభ్రం చేయకపోవడంతో పాచిపట్టింది. ఇప్పటికే అందులోకి నీరు అలానే వదలుతుండటంతో పాచి నీటిలో తేలియాడుతోంది. దీంతో పశువులు నీరు తాగడం లేదు. ఈ నీరు తాగితే పశువులు రోగాల బారిన పడే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు స్పందించి తొట్టెను శుభ్రం చేయించాలని పశుపోషకులు కోరుతున్నారు.

- **న్యూస్‌టుడే, విడపనకల్లు**

'చలో విజయవాడ విజయవంతం చేయండి'

రాయదుర్గం, న్యూస్‌టుడే: మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 24న ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున మున్సిపల్ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం పాత మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ కార్మికులు సమావేశమయ్యారు. 12వ పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలని, మున్సిపల్ కార్మికులందరికీ ప్రభుత్వమే జీతాలు చెల్లించాలని, ఔట్ సోర్సింగ్ కార్మికులందరికీ నెలకు కనీసం రూ.26వేలు చెల్లించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు తిప్పేస్వామి, రాము, ఆదిలక్ష్మి, మల్లేశ్, వన్నూరమ్మ, సిద్ధలింగ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగిశివ తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న మున్సిపల్ కార్మికులు

అంగన్‌వాడీ కార్యకర్తపై దాడి

రాయదుర్గం గ్రామీణం: టి.వీరాపురం గ్రామంలో బాల్య వివాహాలను అడ్డుకున్నారంటూ శనివారం అంగన్‌వాడీ సెంటర్-1 కార్యకర్త రాధమ్మపై వైద్య, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఆశావర్కర్ శైలజ, మరి కొందరు దాడికి పాల్పడ్డారని బాధితురాలు రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీఓ పద్మావతికి అంగన్‌వాడీ కార్యకర్త, సూపర్‌వైజర్ నాగరత్న, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ లీడర్ మేరీ కలిసి దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని రక్షణ కల్పించాలని కోరారు. గ్రామంలో రెండు బాల్య వివాహాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు అంగన్‌వాడీ కార్యకర్త రాధమ్మ ఈనెల 19వ తేదిన సీడీపీవోకు ఫిర్యాదు చేసింది. దీంతో ఐసీడీఎస్, రెవెన్యూ, పోలీస్ అధికారులు కలిసి పెళ్లిపెద్దలకు, కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ నెల 19వ తేది గురువారం రాయదుర్గం తహసీల్దార్ నాగరాజు ఎదుట వారిని హాజరుపరచి బైండోవర్ చేయించారు. శనివారం అంగన్వాడీ సెంటర్-1 వద్దకు కొందరు వెళ్లి కార్యకర్తతో ఘర్షణపడ్డారు. అంగన్‌వాడీ కార్యకర్తపై దాడికి పాల్పడ్డారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు రాయదుర్గం అర్బన్ సీఐ జయనాయక్ కేసు దర్యాప్తు చేపట్టారు.

ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: మండలంలో నేమకల్లు గ్రామంలో వెలిసిన ఆంజనేయస్వామి శనివారం ప్రత్యేక పూజలతో ఆంజనేయ నామస్మరణంతో ఆలయం మారుమోగింది. స్వామివారికి ప్రత్యేక జలంతో అభిషేకం, పుష్పాలంకరణ, కుంకుమార్చన, పంచామృతాభిషేకం, మహామంగళహారతి వంటి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆంధ్రా, కర్ణాటక ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు.

మూలవిరాట్

మురడి అంజన్నకు..

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: మండలంలోని మురడిలో వెలసిన శ్రీఆంజనేయస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామున నుంచి స్వామివారికి పంచామృతాభిషేకము, కుంకుమార్చన, వెండికవచాలంకరణ, ఆకుపూజ, మహానివేదన, మహామంగళహారతితో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

వేడుకగా శ్రీవారి పల్లకీసేవ

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ మండలం పెన్నహోబిలం లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శనివారం పల్లకీసేవను వేడుకగా నిర్వహించారు. శ్రీవారి ఉత్సవ విగ్రహాలను అలంకరించి, పల్లకీలో ఆలయం చుట్టూ ఊరేగించారు. అంతకు ముందు ఉదయం నుంచి స్వామి విగ్రహానికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లాతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు.

పల్లకీసేవలో అర్చకులు, సిబ్బంది

విగ్రహాల ప్రతిష్ఠాపన

ఉరవకొండ: పట్టణంలోని డ్రైవర్స్‌కాలనీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఈనెల 24 నుంచి 26 వరకు లక్ష్మీ వెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ శనివారం పేర్కొంది. ఇందులో భాగంగా 24న మహాగణపతి పూజ, యాగశాల ప్రవేశం, ప్రధాన కలశస్థాపన, 25న వెంకటేశ్వస్వామి హోమం, పవమాన హోమం, లలిత సహస్రనామ పారాయణం, 26న వేకువ జామున శ్రీవారి విగ్రహ ప్రతిష్ఠ, కల్యాణోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తామని ప్రతినిధులు తెలిపారు.

గౌనూరులో..

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: మండలంలోని గౌనూరు గ్రామంలో నూతన ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవంలో భాగంగా శనివారం ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. నూతన విగ్రహ ప్రతిష్ఠాపనలో భాగంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి ట్రాక్టర్‌పై ఉంచి కలశాలతో ఊరేగింపు నిర్వహించారు. ఆదివారం ఉదయం 10.30 గంటలకు నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయంలో విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

మహిళతో అసభ్య ప్రవర్తన

బెళుగుప్ప, న్యూస్‌టుడే: మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళ తన వ్యక్తిగత పనుల నిమిత్తం గంగవరం వచ్చి.. తిరిగి స్వగ్రామం వెళ్లడానికి రోడ్డుపై బస్సు కోసం ఎదురుచూస్తోంది. అదే సమయంలో గ్రామానికి చెందిన రుద్ర, సురేష్ ద్విచక్రవాహనంలో వచ్చి ఆమెను పలకరించారు. మేము ఊరికి వెళుతున్నామని.. మాతో పాటు వస్తే ఇంటి వద్దకు చేరుస్తామన్నారు. దీంతో ఆమె బైక్ ఎక్కిన కొద్దిసేపటికే పొలాల్లోకి తీసుకెళ్లి అసభ్యంగా ప్రవర్తించారు. ఈక్రమంలో మహిళ కేకలు వేయడంతో వారు అక్కడ నుంచి పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదుతో నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శివ తెలిపారు.

జీవాల అపహరణ

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని డి.కొండాపురం గ్రామంలో దళవాయి దుర్గప్ప అనే రైతుకు చెందిన ఐదు గొర్రెలు, ఒక పొట్టేలు ఈనెల 15వ తేది ఆదివారం శివరాత్రి రోజు అపహరణకు గురైనట్లు బాధితులు రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చోరీకి గురైన జీవాల విలువ సుమారు ఒక లక్ష రూపాయలు ఉంటాయని చెప్పారు. గ్రామ ప్రజల సమాచారం మేరకు పోలీసులు పొట్టేలును పట్టుకున్నారు. మిగిలిన ఐదు గొర్రెల ఆచూకీ లభించలేదు. దొంగతనానికి పాల్పడిన అదే గ్రామానికి చెందిన కురుబ బసవరాజును రాయదుర్గం పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు.

ప్రకటన

T.నబి S/o T.వన్నూర్‌సాబ్, D.No. 3-2-262-1, ఆత్మకూరు స్ట్రీట్, రాయదుర్గం టౌన్, అనంతపురం జిల్లా. Doct. No. 467/2025, ప్రస్తుతం అసిస్మెంట్ నెంబరు. 1006002799 గల బయలు స్థలంనకు చెక్కుబంది **తూర్పు:** రస్తా, **పడమర :** బయలు స్థలం, **ఉత్తరం :** T.నబి గారి ఇల్లు **దక్షిణం :** రోడ్డు, పై వివరాలుగల ప్లాటును రాయదుర్గం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, రాయదుర్గం బ్రాంచ్ నందు తాకట్టు పెట్టడం జరుగుచున్నది. ఎవరికైనా అభ్యంతరాలు, తకరారులు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపల రాయదుర్గం బ్రాంచ్ మేనేజరును సంప్రదించండి.

కె.మల్లికార్జున, అడ్వకేటు, కళ్యాణదుర్గం

In The Court of The (Junior Division) Junior Civil Judge, Kalyanadurgamu. O.S. 204/2023

Between:-
U.Ranga Swamy ... Plaintiff
V/S
U.Devaraju ... Defendant
To:-
U.Devaraju, aged about 54 years, S/o U.Thimmappa, Hindu, Cultivation, R/o S.C. Colony, Mulakaledu (Village), Settur (Mandal), Ananthapuramu (District).

పై నెంబర్ కేసులో ప్రతివాదులు (ప్రతివాది) అయిన మీ హాజరు నిమిత్తం 24-02-2026వ తేది ఉదయం 10-30 గం॥లకు వాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

T.DEVENDRA, B.Com., BL.
T.SUDARSHAN, B.A., LLB
Advocats , Kalyanadurg,
Cell: 9440427351, 9490549143

గురుకులంలో కలగా ఇంటర్ విద్య

■ పూర్తికాని భవన నిర్మాణం

"**ఉరవకొండ, వజ్రకరూరు, న్యూస్‌టుడే:** పేద పిల్లలకు గురుకులంలో ఇంటర్ విద్యను అందుబాటులోకి తేవాలన్న ఉద్దేశంతో నిర్మిస్తున్న భవనం అర్ధాంతరంగ ఆగిపోయింది. వజ్రకరూరు మండలం కొనకొండ్లలో మహాత్మ జ్యోతిబాపులె బాలుర గురుకులం ఉంది. అందులో ప్రస్తుతం 5 నుంచి 10 వరకు చదువుతున్న విద్యార్థులు 466 మంది ఉన్నారు. అక్కడ ఇంటర్ విద్యను అందుబాటులోకి తేవాలన్న ఉద్దేశంతో 2014-19 మధ్య కాలంలో అప్పటి తెదేపా ప్రభుత్వం జూనియర్ కళాశాల, భోజన సదుపాయ భవన నిర్మాణాలను రూ.4.25 కోట్లతో చేపట్టింది. దాదాపు 70శాతం పనులు పూర్తయ్యాయి. ఆ తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వం దానికి పూర్తి స్థాయిలో నిధులు కేటాయించక పోవడంతో ఆగిపోయింది. బీసీ సంక్షేమ ఉన్నతాధికారులు దానిని పట్టించుకోక పోవడంతో నేటికీ దాని నిర్మాణం ముందుకు సాగడంలేదు."

అసంపూర్తిగా భవనం

పేదలకు వెసులుబాటు

ఈ గురుకులంలో జూనియర్ కళాశాల అందుబాటులోకి వస్తే నాలుగు గ్రూపులు ఏర్పాటుకు అవకాశం ఉంది. ఏటా కనీసం 160 మంది విద్యార్థులకు చదువుకునే అవకాశం ఉంటుంది. ప్రవేశ పరీక్ష ద్వారా సీట్లు కేటాయింపు ఉండటంతో ప్రతిభ కలిగిన పేద పిల్లలు గురుకుల వాతావరణంలో చదువుకునే వెసులుబాటు లభిస్తుంది. కాని నిర్మాణం పూర్తికాక పేద పిల్లలకు ఇంటర్ విద్య దూరం అవుతోంది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం చొరవ చూపితే భవన నిర్మాణం పూర్తయ్యే అవకాశం ఉంది. దీని వల్ల నియోజకవర్గంలో గురుకుల జూనియర్ కళాశాల అందుబాటులోకి రావడంతో పాటు పేద, మధ్య తరగతి కుటుంబాల పిల్లలకు ఎంతో బాసటగా నిలిచే అవకాశం ఉంటుంది. ఆ దిశగా చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

నిర్ణయం తీసుకోవాల్సి ఉంది

- **ఝాన్సీరాణి, ప్రిన్సిపల్**

భవన నిర్మాణం ఆగిపోయిన విషయాన్ని కొన్నాళ్ల క్రితం జిల్లా పరిషత్ దృష్టికి తీసుకెళ్లాం. నిధుల కేటాయింపు అంశంపై ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

మహిళ బలవన్మరణం

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని 74ఉడేగోళం గ్రామంలో శనివారం వేకువ జామున హరిజన మద్దానక్క(46) అనే వివాహిత ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు, గ్రామ ప్రజలు తెలిపిన వివరాల మేరకు ఆమె తరచూ కడుపు నొప్పితో బాధపడేది. వారికి ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆమె బైలు నాటకం ఆడొద్దని భర్త గంగాధర్‌తో రాత్రి గొడవపడింది. అయినా భర్త వినకుండా గ్రామ సమీపంలోని మద్దానేశ్వర స్వామి జాతరలో వేసిన బైలు నాటకం ఆడటానికి వెళ్లాడు. దీంతో ఆమె తీవ్ర మనస్థాపానికి గురై ఇంట్లో ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడినట్లు తెలిపారు. ఇంటికి వచ్చి చూసి కుటుంబసభ్యులు బోరున విలపించారు. రాయదుర్గం అర్బన్ సీఐ జయనాయక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

మద్దానక్క

అక్రమ మద్యం అమ్మకాలపై కఠిన చర్యలు

కణేకల్లు, న్యూస్‌టుడే: అక్రమ మద్యం అమ్మకాలపై కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని నర్మద మద్యం దుకాణంలో తనిఖీలు చేపట్టారు. నాణ్యత పరీక్షల నిమిత్తం పలు మద్యం నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపనున్నట్లు తెలిపారు. ఆంధ్రా సరిహద్దు వెంబడి క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు.

ఎడ్లబండి కింద పడి రైతు మృతి

కంబదూరు, న్యూస్‌టుడే: మండలంలోని మరిమాకుల పల్లి గ్రామానికి చెందిన రైతు కురుబ రామాంజనేయులు టైరు బండి కిందపడి మృతి చెందిన ఘటన శనివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్థుల వివరాల మేరకు రామాంజనేయులకి ఇద్దరు కుమారులు, నలుగురు కూతుర్లు ఉన్నారు. కుమార్తెలకు పెళ్లిళ్లు అయ్యాయి. కుమ్మర పనుల నిమిత్తం మట్టిని తీసుకురావడానికి ఎద్దులతో టైరుబండిపై బయలుదేరాడు. ఊరవుతుల ఎద్దులు వేగంగా వెళ్లడంతో బండి కింద పడింది. ఆయన బండి కింద పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న భార్య, కుటుంబ సభ్యులు విగతజీవిగా పడి ఉన్న మృతుడిని చూసి కన్నీరుమున్నీరయ్యారు.

DISTANCE EDUCATION
ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, గుంటూరు, ఏ.పి.
Study Centre & Exam Centre: రాయదుర్గం
2026 సం॥నకు అడ్మిషన్లు జరుగుచున్నవి. త్వరపడండి
కోర్సులు: UG: BA., B.Com., B.Sc., - All Groups.
PG: MA, M.Com., MSW, MHRM, M.Sc. - All Groups
MBA, MCA మరియు MLISC డిప్లొమా కోర్సులు
అడ్మిషన్లకు చివరి తేది: 28-02-2026
వివరాలకు: మాధవి ట్రావెల్స్ బిల్డింగ్, 2వ ఫ్లోర్, రాయదుర్గం - 515 865
8639625668, 8333085320

గుంతకల్లు

• గుంతకల్లు • శింగనమల • తాడిపత్రి

లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరిద్దాం

న్యాయవాదులతో చర్చిస్తున్న న్యాయమూర్తి మంజుల

గుంతకల్లు, న్యూస్‌టుడే: లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించడానికి పోలీసులు, న్యాయవాదులు సహకారం అందించాలని గుంతకల్లు జ్యుడీషియల్ మొదటి తరగతి న్యాయమూర్తి ఎం.మంజుల అన్నారు. న్యాయసేవలో మార్చి 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయడానికి సంబంధించి న్యాయమూర్తి పోలీసులు, న్యాయవాదులతో శనివారం వేర్వేరుగా సమావేశాలను నిర్వహించారు.

ఘనంగా మాతృభాషా దినోత్సవం

గుంతకల్లు: వేషధారణలో విద్యార్థులు

గుంతకల్లు పట్టణం: పట్టణంలోని మాంటిస్సోరి హైస్కూల్‌లో శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ అనిల్‌కుమార్, వంశీకృష్ణ తెలుగు భాషా ఉపాధ్యాయుడు రమేశ్ పాల్గొన్నారు.

గుంతకల్లు, న్యూస్‌టుడే: పట్టణ సాహితీ సమితి ఆధ్వర్యంలో శనివారం శారదా విద్యామందిరంలో ప్రపంచ మాతృభాషా దినోత్సవం జరిగింది. రచయితలు పలుదామయ్య, గంగరాజు, అధ్యాపకులు పరమేశ్, తైలా, శంకరయ్య, జ్యోతి, చిత్రకారుడు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తిలోని పెన్షనర్లు శనివారం మాతృభాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బల్లయబాబు, రామ్మోహన్, వెంకటేశ్, దేవదాసు, నారాయణరెడ్డి, నరసింహులు, విజయ భాస్కరరెడ్డి పాల్గొన్నారు.

'దళితులపై దాడి తగదు'

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: దళితులపై దాడి చేయడం అమానుషమని రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు రామాంజనమ్మ పేర్కొన్నారు. మండలంలోని బేతాపల్లి గ్రామంలో ఈనెల 16న నాగరాజుపై కొందరు వ్యక్తులు తీవ్రంగా దాడి చేసి గాయపరిచారు. దీంతో పోలీసులు గ్రామంలో విచారణ చేపట్టారు. శనివారం రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు రామాంజనమ్మ గ్రామంలో పర్యటించి పలు విషయాలు సేకరించారు. ఆమె మాట్లాడుతూ దాడులు చేసిన వ్యక్తులపై చట్టపరంగా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంజన్ ప్రసాద్, బండల రామాంజనేయులు, సునీత తదితరులు పాల్గొన్నారు.

'కౌలురైతులకు అన్నదాత సుఖీభవ వర్తింపజేయాలి'

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: కౌలురైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింపజేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. పెద్దవడుగూరులో శనివారం కౌలురైతుల సంఘానికి సంబంధించిన గోడపత్రికలను సీపీఎం నాయకులు దస్తగిరి, ఈశ్వర్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, సూరి, మస్తాన్ తదితరులు ఆవిష్కరించారు. ఈనెల 23, 24 తేదీల్లో జరగనున్న 36 గంటల కౌలు రైతుల నిరసన దీక్షలు జయప్రదం చేయాలని గోడపత్రికలను ఆవిష్కరించారు.

పెట్రేగుతున్నారు.. పట్టించుకోకున్నారు

• రౌడీల ఆగడాలతో ఆందోళనలో ప్రజలు • కేసుల నమోదుకే పరిమితమైన పోలీసులు

గుత్తి పోలీసు స్టేషన్

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తిలో రౌడీయిజం పెచ్చుమీరుతోంది. దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతూ సామాన్యులను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. రోజురోజుకు రౌడీల ఆగడాలు హద్దు మీరడంతో గుత్తివాసులు ఆందోళన చెందుతున్నారు. రక్షించాల్సిన రక్షక భటులు మాత్రం కేసులు నమోదు చేస్తూ తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు.

ఇటీవల కొన్ని సంఘటనలు

ఇటీవల బేతాపల్లిలోని సౌర విద్యుత్తు ప్లాంట్ నిర్మాణకులపై అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు, అతని అనుచరులు దాడి చేశారు. తాము సరఫరా చేసే ఐరుకనే కొనుగోలు చేయాలని నిర్మాణకులకు హుకుం జారీ చేశారు. వారు బెదరకపోవడంతో దాడులకు తెగబడ్డారు. ఈ ఘటనపై పోలీసులు కేవలం కేసు పెట్టి చేతులు దులిపేసుకున్నారు. 20 రోజుల కిందట గుత్తి పట్టణంలో ఓ ఏఆర్ కానిస్టేబుల్ స్థలాన్ని కొని ఇంటిని నిర్మిస్తుండగా నిర్మాణాలను కొందరు జేసీబీతో తొలగించారు. అలాగే ఆయన ఇంటికి రాళ్లు, మారణాయుధాలతో వచ్చి దాడి చేశారు. పది రోజుల కిందట నేమితాబాదులో ఓ మహిళకు చెందిన రూ.2 కోట్ల ఆస్తిని రూ.10 లక్షలకు బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. బాధితురాలు ఎస్పీకి ఫిర్యాదు చేసినా స్పందన లేదు. తొండపాడులో ఓ ఇంటిపై కొందరు రౌడీలు దాడి చేసి విలువైన సామగ్రిని ధ్వంసం చేశారు. గత దాడి గుత్తిలోని మాజీ ఎంపీపీ కోనామురళీధర్ రెడ్డి ఇంటిపైకి సుమారు 30 మంది రౌడీలు రాళ్లతో దాడులు చేశారు. ఇటీవల యాడికిలో గుత్తిఆర్.ఎస్.కు చెందిన ఓ రౌడీ గంజాయి మత్తులో రహదారిలో తన కారును అడ్డుగా ఉంచి వాహనదారులను భయభ్రాంతులకు గురిచేశారు.

సామాన్యులపై ప్రతాపం

గుత్తిలో పోలీసులు తమ ప్రతాపాన్ని కేవలం సామాన్యులపైనే చూపుతున్నారు. దౌర్జన్యపరులు, రౌడీయిజం చేసే వారిని ఏమాత్రం పట్టించుకోవడం లేదు. చిన్నచిన్న ఘర్షణలకు పాల్పడిన సామాన్యులపై పోలీసులు అత్యుత్సాహం చూపుతున్నారు. కానుపోతే సివిల్ పంచాయతీలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. చెట్టిపల్లికి చెందిన ఓ వ్యక్తి బంధువులు ఫిర్యాదు చేస్తే 5 రోజుల పాటు నిర్భందించిన ఫిర్యాదు దారుల ముందే చావబాదారు. అలాగే 5 నెలల కిందట గుత్తికి చెందిన ఓ పాల వ్యాపారిని స్టేషన్‌కు పిలిపించి కొట్టారు.

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే:

సమస్య: గుంతకల్లులో 60 అడుగుల రోడ్డులో డివైడర్‌పై పెంచిన చెట్ల కొమ్మలు రోడ్డుపైకి వాలాయి. వాహనాల రాకపోకల సమయంలో చోదకులకు తగులుతున్నాయి. - **ముస్తాక్ అహ్మద్**

సమాధానం: పరిశీలించి కొమ్మలను కత్తిరిస్తాం. - **హరికృష్ణ, ఏఈ**

సమస్య: గుంతకల్లులోని అంజలి నగర్‌లో ప్రతిభా వికాస్ స్కూల్ దగ్గర చెత్తకుప్పలను తొలగించాలి. - **రాజు**

సమాధానం: చెత్తను తొలగిస్తాం. - **అనిల్, శానిటేషన్ కార్యదర్శి, 2వ సచివాలయం**

నేడు దక్షిణాంధ్ర సేవా విభాగ్ సమ్మేళనం

గుంతకల్లు: విశ్వహిందూ పరిషత్ సేవా విభాగ్ పట్టణంలోని విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో దక్షిణాంధ్రప్రాంత సమ్మేళనానికి చెందిన పత్రాలను వారు ఆవిష్కరించారు. ఆదివారం జరిగే సమ్మేళనానికి ఉదకొండ సూర్యసంపూర్ణానంద పీఠాధిపతి కరిబసవ రాజేంద్ర మహాస్వామి హాజరవుతారని తెలియజేశారు.

తాడిపత్రి మేజిస్ట్రేట్‌గా ప్రభావతి

అనంతపురం (మూడోరోడ్డు), న్యూస్‌టుడే: తాడిపత్రి స్పెషల్ జ్యుడీషియల్ రెండో తరగతి కోర్టు మేజిస్ట్రేట్‌గా పి. ప్రభావతిని నియమిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు ఆమె శనివారం జిల్లా కోర్టులో ఉత్తర్వులు స్వీకరించారు. సోమవారం నుంచి విధులకు హాజరవుతున్నట్లు తెలిపారు. చట్టాలను అనుసరిస్తూ నిబద్ధత, త్రికరణ శుద్ధితో విధులు నిర్వహిస్తానన్నారు.

కరవు బారిన పడకుండా ఆదుకోండి

దీక్షలు చేస్తున్న రైతులు

గుంతకల్లు, న్యూస్‌టుడే: సాగునీటి సమస్యతో తాము ప్రతి సంవత్సరం కరవును ఎదుర్కొంటూ ఇబ్బందులు పడుతున్నామని మండల రైతు సంఘం అధ్యక్షుడు జయన్న, కార్యదర్శి మందాలప్ప అన్నారు. రాగులపాడు గ్రామం వద్ద హంద్రీనీవా కాలువకు తూములు ఏర్పాటు చేసి మండలంలోని చెరువులు, కుంటలు, చెక్‌డ్యాంలకు నీటిని అందించాలని కోరుతూ పట్టణంలో రైతులు చేపట్టిన నిరాహార దీక్షలు శనివారంతో రెండో రోజుకు చేరాయి. దీక్షల్లో పులగుట్టపల్లి, పెద్దతండా, చిన్నతండాకు చెందిన రైతులు పాల్గొన్నారు. ప్రభుత్వం నిధులను మంజూరు చేసే వరకు దీక్షలను కొనసాగిస్తామని వారు ప్రకటించారు. సీపీఐ నాయకులు వీరభద్ర స్వామి, రాములరాయల్, గోపీనాథ్, రామాంజనేయులు, సురేశ్, మహేశ్, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ

గుంతకల్లు, న్యూస్‌టుడే: మండలంలోని నాగసముద్రం గ్రామంలో రూ.30 లక్షలతో నిర్మించే సిమెంటు రోడ్ల నిర్మాణానికి పట్టణ తెదేపా ఇన్‌ఛార్జి నారాయణస్వామి, సింగిల్‌విండో అధ్యక్షుడు మస్తాన్నా, జడ్పీటీసీ సభ్యుడు కదిరెప్ప శనివారం భూమిపూజ చేశారు. గ్రామానికి చెందిన తేజ కుమార్ అనారోగ్యంతో బాధపడుతుంటే ఎమ్మెల్యే తోడ్పాటుతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.72 వేల విలువచేసే చెక్కును నారాయణస్వామి అందజేశారు. ఎంపీడీఓ దేవదాస్, తెదేపా మండల అధ్యక్షుడు రామన్నచౌదరి తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న తెదేపా నాయకులు

గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం

ర్యాలీ నిర్వహిస్తున్న జడ్పీ సీఈవో తదితరులు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా పరిషత్ సీఈవో శివశంకర్ తెలిపారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆయన శనివారం బుక్కరాయసముద్రంలో నిర్వహించిన ర్యాలీలో జిల్లా పంచాయతీరాజ్ అధికారి నాగరాజ నాయుడితో కలసి పాల్గొన్నారు. అనంతరం చెత్త తరలించే స్వచ్ఛ రథాలను ప్రారంభించారు.

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో బాలాన్‌సాహెబ్ శనివారం స్వచ్ఛరథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ర్యాలీ చేపట్టారు. ఈవోపీఆర్డీ శ్రీదేవి, ఉప ఎంపీడీవో నాగిరెడ్డి, ఏఈ నెట్టికంటయ్య, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పెద్దపప్పూరు, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు స్వచ్ఛరథం వాహనాన్ని ఎంపీడీవో రత్నాబాయి శనివారం ప్రారంభించారు. ఉప ఎంపీడీవో సురేష్, పంచాయతీ కార్యదర్శి మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శింగనమల, న్యూస్‌టుడే: మండలానికి స్వచ్ఛ రథాన్ని ఎంపీడీవో భాస్కర్ శనివారం ప్రారంభించారు. ఎంఈవో నరసింహరాజు, మారుతి నాయుడు, మార్కెట్ యార్డు ఛైర్మన్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

పామిడి, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మండల ఎంపీడీవో తేజోత్స్న, డిప్యూటీ ఎంపీడీవో అశ్వర్థమ నాయుడు శనివారం స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు. అనంతరం 'జీరో వేస్ట్ లిట్టర్ ఫ్రీ గవర్నెన్స్' పై అవగాహన కల్పించారు.

ఆరుబయటకు వెళ్లాల్సిందే

మండల పరిధిలోని యర్రగుంట్ల ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం నిర్మిస్తున్న మరుగుదొడ్లు మధ్యలో వదిలేయడంతో అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. గత వైకాపా ప్రభుత్వ హయాంలో రెండో విడత నాడు-నేడు కింద అదనపు గదుల నిర్మాణంతో పాటు మరుగుదొడ్ల పనులు చేపట్టారు. ముగింపు దశలో ఉండగా పనులు ఆగిపోవడంతో విద్యార్థులు ఆరుబయటకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, గార్లదిన్నె గ్రామీణం

వ్యర్థం తొలగక.. అనర్థం

గుత్తి పట్టణంలోని కోటలో మురుగు కాలువలు అధ్వానంగా ఉన్నాయి. కాలువల్లో వ్యర్థాలు తొలగించకపోవడంతో మురుగు ముందుకు పోవడం లేదు. తపాలా కార్యాలయం వద్ద కొన్ని నెలల నుంచి కాలువలో వ్యర్థాలు చేరి దుర్వాసన వెదజల్లుతోంది. పారిశుద్ధ్య సిబ్బంది అటు వైపు వెళ్లడం లేదని కాలనీవాసులు చెబుతున్నారు. అధికారులు స్పందించి మురుగు కాలువల్లో వ్యర్థాలను తొలగించాలని వారు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, గుత్తి గ్రామీణం

దెబ్బతింది.. పట్టించుకోండి

గుంతకల్లు పట్టణంలోని ప్రశాంతి నగర్‌లో శివాలయానికి వెళ్లే దారిలో ములుపు వద్ద కల్వర్టు శిథిలావస్థకు చేరింది. దీంతో కల్వర్టుపై రంధ్రాలు పడి ప్రమాదకరంగా మారింది. చోదకులు గమనించకపోతే నేరుగా కాలువలోకి పడిపోవాల్సిందే. గతంలో ఇక్కడ కొందరు ప్రమాదాల బారిన పడిన సందర్భాలున్నాయి. కల్వర్టుకు మరమ్మతుల చేపట్టాలని స్థానికులు పురపాలిక ఇంజినీర్లను కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

దారి.. గుంతలమయంగా మారి

పెద్దపప్పూరు నుంచి అనంతపురం వెళ్లే రహదారి మండల కేంద్రంలో ప్రమాదకరంగా ఉంది. ప్రధాన మలుపులో రహదారి దెబ్బతింది. దీంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో రహదారి మొత్తం గుల్లగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు నిర్వహించి ప్రమాదాలు జరగకుండా నివారించాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పెద్దపప్పూరు**

తటాకం.. నిర్వహణ అస్తవ్యస్తం

గుత్తి మండలంలోని తటాకాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. దీంతో అవి అధ్వానంగా తయారయ్యాయి. పట్టణ సమీపంలోని గుత్తి చెరువు కట్టపై దాదాపు రెండు కిలోమీటర్ల దూరం వరకు ముళ్లపొదలు ఏపుగా పెరిగాయి. గత పదేళ్ల నుంచి చెరువుకు ఎలాంటి మరమ్మతులు చేయకపోవడంతో కట్ట బలహీనంగా ఉంది. చెరువు మొత్తం పూడికతో నిండిపోయింది. ప్రభుత్వం స్పందించి చెరువుకు మరమ్మతులు చేయించాలని రైతులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గుత్తి గ్రామీణం**

యువతి అదృశ్యంపై కేసు నమోదు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని రెండో పోలీస్‌స్టేషన్ పరిధిలో యువతి(19) అదృశ్యం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని ఓ కాలనీకి చెందిన యువతి శనివారం ఉదయం కళాశాలకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు రాత్రి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

చోరీ కేసులో నిందితురాలి అరెస్టు

గుత్తి, న్యూస్‌టుడే: ఓ ఇంట్లో పని మనిషిగా ఉంటూ యజమానికి తెలియకుండా రూ.27 లక్షలు విలువైన బంగారు నగలు చోరీ చేసిన ఘటన మూడురోజుల కిందట వెలుగులోకి రాగా పోలీసులు ప్రత్యేక చొరవతో చోరీని ఛేదించారు. శనివారం నిందితురాలు సంధ్యను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. వివరాల మేరకు గుత్తి పట్టణంలోని మారుతీ నగర్‌లో నివాసం ఉంటున్న బెస్త సంధ్య స్థానికంగా ఉంటున్న లింగాల రాధ ఇంటిలో ఏడాదిన్నర కిందట పనిమనిషిగా చేరారు. వృద్ధురాలు రాధ పట్టణంలో ఒంటరిగా ఉంటున్నారు. ఆమె తన వద్ద ఉన్న బంగారు నగలను ఇంటిలో భద్రపరచుకుంది. గమనించిన పనిమనిషి పథకం ప్రకారం 22 తులాల బంగారు నగలను కాజేసింది. విషయం తెలుసుకున్న వృద్ధురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ రామారావు, ఎస్సైలు సురేశ్‌బాబు, అమీర్‌ఖాన్ మూడు రోజుల్లోనే నిందితురాలి నుంచి బంగారాన్ని రికవరీ చేశారు.

మురుగు శుద్ధి ప్లాంటు నిర్మాణం వేగవంతం చేయండి

రికార్డులు పరిశీలిస్తున్న ఈఈ సూర్యనారాయణ

గుంతకల్లు: మురుగు శుద్ధిచేసే ప్లాంటు నిర్మాణం పనులను వేగవంతం చేయాలని ప్రజారోగ్య ఇంజినీరింగ్ విభాగం అనంతపురం జిల్లా ఈఈ సూర్యనారాయణ అన్నారు. పట్టణంలోని వన్‌వే ట్రాఫిక్ రోడ్డు సమీపంలో రూ. 26.71 కోట్లతో ప్లాంటును నిర్మిస్తున్నారు. ఆయన శనివారం ప్లాంటు నిర్మాణం పనులతో పాటు ఎస్ఎస్‌ట్యాంకు వద్ద రూ.18 కోట్లతో నిర్మించే నీటిశుద్ధి ప్లాంటు నిర్మించే ప్రదేశాన్ని పరిశీలించారు. మున్సిపల్ ఈఈ ఇంతియాజ్, ప్రజారోగ్య విభాగం డీఈ కేతన్‌కుమార్‌రెడ్డి, ఏఈ నగేశ్‌లతో చర్చించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను వేగవంతం చేయడానికి కృషిచేయాలని ఆయన ఇంజినీర్లతో అన్నారు. శుద్ధిచేసిన నీటిని దోనిముక్కల రహదారి పక్కనున్న కాలనీలకు ఉపరితల ట్యాంకులను నిర్మించి సరఫరా చేయనున్నట్లు ఆయన వివరించారు.

యాజమాన్య పద్ధతులతోనే అధిక దిగుబడులు

మాట్లాడుతున్న శాస్త్రవేత్త విజయ్‌శంకర్‌బాబు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: రైతులు యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా వ్యవసాయంలో అధిక దిగుబడులు పొందవచ్చని రేకులకుంట వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త విజయ్‌శంకర్‌బాబు తెలిపారు. శనివారం పరిశోధనా కేంద్రంలో రెడ్డిపల్లి, కళ్యాణదుర్గం కేవీకే శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అధికారులతో కలసి సమన్వయ సమావేశం నిర్వహించారు. శాస్త్రవేత్తలు పద్మలత, చంద్రాయుడు, మల్లీశ్వరి, నారాయణస్వామి, నటరాజ్ పాల్గొన్నారు.

చలో విజయవాడ విజయవంతానికి పిలుపు

కరపత్రాలు విడుదల చేస్తున్న ఎస్టీయూ నాయకులు

పామిడి, న్యూస్‌టుడే: ఈ నెల 25న విజయవాడలో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని ఎస్టీయూ మండల శాఖ నాయకులు శనివారం ఎద్దులపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం, సీపీఎస్ రద్దు తదితర డిమాండ్ల సాధన కోసం చలో విజయవాడ మహాధర్నాలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు సుధాకర్, మండల అధ్యక్షుడు రామాంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి ఆగూలూరప్ప, నాయకులు వీరాంజనేయులు, చంద్ర, సుహాసిని పాల్గొన్నారు.

ఉపాధి హామీలో సొమ్ము రికవరీ

గుత్తి గ్రామీణం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన వివిధ పనులకు అపరాధ రుసుము కింద రూ.58,472 వేల సొమ్ము చెల్లించాలని ఆదేశించారు. మరో రూ.1,42,350 అవినీతి జరిగినట్లు గుర్తించి అధికారులు విచారణకు ఆదేశించారు. డ్వామా పీడీ సలీంబాషా, అడిషనల్ పీడీ సుధాకర్‌రెడ్డి, జిల్లా విజిలెన్స్ అధికారి శ్రీనివాసులు, పరమేష్, ఎస్ఆర్పీ వెంకటేశ్, ఎంపీడీవో ప్రభాకర్ నాయక్, ఏపీవోలు రమేష్, మద్దిలేటి పాల్గొన్నారు.

ఉత్సాహంగా రాతిదూలం లాగు పోటీలు

రాతిదూలం లాగుతున్న ఎద్దులు

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: కల్లూరు గ్రామ సమీపంలో పెన్నానది ఒడ్డున వెలసిన శ్రీక్షేత్రపాద కొండపై వెలసిన శ్రీలక్ష్మీ చెన్నకేశవ, శింగరప్ప స్వాముల ఆలయ ప్రాంగణంలో శనివారం న్యూ కేటగిరి విభాగం ఎద్దుల రాతిదూలం లాగు పోటీలు ఉత్సాహంగా జరిగాయి. బాపట్ల జిల్లా, వెటపాలంకు చెందిన ఆర్‌కే బుల్స్ మొదటిస్థానంలో నిలిచి రూ.50వేలు, నంద్యాల జిల్లా, పిన్నపురానికి చెందిన వెంకటకృష్ణయ్య ఎద్దులు రెండో స్థానంలో నిలిచి రూ.40వేలు, నంద్యాల జిల్లా, కొత్తకోటకు చెందిన గురునాథ్ ఎద్దులు మూడోస్థానంలో నిలిచి రూ.30 వేలు, నాగసముద్రంకు చెందిన అనుసులమ్మ ఎద్దులు నాలుగో స్థానంలో నిలిచి రూ.20 వేల నగదు బహుమతులను అందుకున్నారు.

నెట్టికంటికి విశేష పూజలు

గుంతకల్లు పట్టణం: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామికి శనివారం విశేష పూజలు జరిగాయి. వేకువ జామున ఆలయంలో స్వామి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం నిర్వహించి అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. గర్భాలయం ప్రాకారాన్ని తొలగించే పనులు ప్రారంభం అవుతుండటంతో క్యూలైన్లను తొలగిస్తున్నారు. వెండి రథోత్సవం ప్రాకార సేవను రద్దు చేసినట్లు ఆలయ సిబ్బంది తెలిపారు.

నానాటికీ తీవ్రం.. చూపని పరిష్కారం

అంజలీనగర్‌లో పాఠశాల వద్ద మురుగు కాలువ

గుంతకల్లు, న్యూస్‌టుడే: పురపాలికలో పలు కాలనీల్లో మురుగు సమస్య నానాటికీ తీవ్రమవుతోంది. ఇళ్లలోని వ్యర్థపు నీరు బయటకు వెళ్లే అవకాశం లేకపోవడంతో కాలనీలు మురుగుమయంగా మారుతున్నాయి. ఫలితంగా పురపాలికలో దోమలు ఆవాసం ఏర్పరచుకొని స్థానికులను కలవరపెడుతున్నాయి. దోమలు విజృంభించడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. పురపాలిక అధికారులు మాత్రం మురుగు సమస్యను పరిష్కరించక చోద్యం చూస్తున్నారు.

● మురుగుతో కాలనీవాసుల ఇక్కట్లు

మున్సిపాలిటీలోని అంజలినగర్‌తో పాటు సిద్ధార్థనగర్, హౌసింగ్‌బోర్డు కాలనీ, పాత గుంతకల్లు తదితర కాలనీల్లో పరిస్థితి తీవ్రంగా ఉంది.

ఇబ్బందులు ఇక్కడే

● అంజలినగర్‌లో మురుగు కాలువల వ్యవస్థ అధ్వానంగా ఉంది. ప్రతిభా వికాస్ పాఠశాల ముందు కాలువను నిర్మించకపోవడంతో మురుగు నిలుస్తోంది. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ ఎక్కడ చూసినా మట్టిరోడ్లే దర్శనమిస్తున్నాయి. బాటలు గుంతలమయం కావడంతో చోదకులు ఇబ్బందులు పడుతున్నారు.

● కాలనీలోని కొన్ని రోడ్లకు ఇరువైపులా కంపచెట్లు పెరుగుతున్నాయి. ఇవి విషసర్పాలకు ఆవాసంగా మారుతున్నాయి. నీటికి సంబంధించి ఒక్క పథకాన్ని కూడా ఏర్పాటు చేయలేదు. కాలనీలో పార్కు కూడా లేదు. ఇక పారిశుద్ధ్యం గురించి ఎంత మాట్లాడుకున్నా తక్కువే. సమస్యలను పరిష్కరించి తమకు సౌకర్యాలు కల్పించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

వివరాలిలా..

కాలనీ	: అంజలినగర్
గృహాల సంఖ్య	: 2 వేలు
జనాభా	: 7000

ప్రణాళికలు రూపొందించాం

అంజలినగర్‌లో మురుగు కాలువలు, రోడ్లను నిర్మించాల్సి ఉంది. ఇందుకు సంబంధించి ప్రణాళికలను రూపొందించాం. నిధులు సమకూరిన వెంటనే పనులను చేపడతాం. కాలనీలోని ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తాం. **- హరికృష్ణ, ఏఈ**

నేడు పట్టణ బ్యాంకు సర్వసభ్య సమావేశం

గుత్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని వసుధ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం పట్టణ సహకార బ్యాంకు సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు బ్యాంకు అధ్యక్షుడు అబ్దుల్ జిలాన్ తెలిపారు. షేర్‌హోల్డర్లు, బ్యాంకు సభ్యులు సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు. సమావేశంలో బ్యాంకు ప్రగతికి తీసుకోవాల్సిన చర్యలు, నిర్ణయాలపై చర్చిస్తామని పేర్కొన్నారు.

కార్యాలయంపై దాడి దారుణం

గుంతకల్లు, న్యూస్‌టుడే: అనంతపురంలోని కాంగ్రెస్ కార్యాలయంపై భాజపా, యువమోర్చా నాయకులు దాడిచేయడం అన్యాయమని డీసీసీ కార్యదర్శి ఖాదర్‌వలి, మాజీ ఉపాధ్యక్షుడు ఆలంనవాజ్, నాయకులు అబ్దుల్ మాలిక్‌సాబ్ అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. నబిరసూల్, మహేంద్ర, గోపాల్, గోపీ పాల్గొన్నారు.

ఎన్‌సీసీ విద్యార్థినికి అభినందన

గుంతకల్లు పట్టణం: పట్టణంలోని శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో బీఎస్సీ తృతీయ సంవత్సరం చదువుతున్న ఎన్‌సీసీ విద్యార్థిని శాలిని అమరావతిలో జరిగిన రిపబ్లిక్‌డే పరేడ్‌లో ప్రతిభ చాటింది. కళాశాలలో శనివారం ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు విద్యార్థిని సత్కరించి ధ్రువపత్రాన్ని అందజేశారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ పరేడ్‌లో క్రమశిక్షణతో దేశభక్తితో ప్రదర్శన ఇచ్చారని అభినందించారు. ఎన్‌సీసీ ఆఫీసర్ మణెమ్మ, అధ్యాపకులు కృష్ణయ్య, రాకేశ్ పాల్గొన్నారు.

అ వీ.. ఇ వీ.. అ న్నీ..

ఆన్‌లైన్ పరీక్షలో విద్యార్థి ప్రతిభ

గుంతకల్లు, న్యూస్‌టుడే: పట్టణంలోని భాష్యం పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థి ప్రమోద్ సాయి ఆన్‌లైన్ పరీక్షలో ప్రతిభ చూపారు. హైదరాబాద్‌కు చెందిన నాసో (నేషనల్ ఆస్ట్రానమి అండ్ సైన్స్ ఒలంపియాడ్) సంస్థ గత నెలలో ఆన్‌లైన్‌లో నిర్వహించిన పరీక్షలో విద్యార్థి విజయం సాధించి బంగారు పతకాన్ని పొందారు. శనివారం మున్సిపల్ కమిషనర్ లక్ష్మిదేవి, భాష్యం పాఠశాలల జోనల్ అధికారి రవివర్మ చిన్నారిని అభినందించి సత్కరించారు.

సమాచారం ఇవ్వలేదని నిరసన

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ఆర్టీఐ కింద దరఖాస్తు చేస్తే అధికారులు సమాచారం ఇవ్వకుండా కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటున్నారని బాధితుడు పెద్దన్న కార్యాలయం ముందు నిరసన తెలిపారు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు తహసీల్దారు కార్యాలయంలో రికార్డుల కోసం ఆర్టీఐ కింద దరఖాస్తు చేసి నెల రోజులు గడిచినా పత్రాలు ఇవ్వకుండా బెదిరింపులకు గురిచేస్తున్నారన్నారని వాపోయారు.

వైకాపా కార్యదర్శి మృతికి సంతాపం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని పాతకొత్తచెరువు గ్రామానికి చెందిన వైకాపా మండల యువజన విభాగం కార్యదర్శి అనిల్‌కుమార్ రోడ్డు ప్రమాదంలో గాయపడి కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. శనివారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామానికి వెళ్లి మృత దేహానికి నివాళి అర్పించారు. వైకాపా నియోజకవర్గ అధ్యక్షుడు బాసిత్ సంతాపం తెలిపారు.

ఉచిత మెగా వైద్యశిబిరం

గుంతకల్లు, న్యూస్‌టుడే: పట్టణంలోని బీటీ పక్కీరప్ప కాలనీలో సాయికృష్ణ నర్సింగ్ హోం ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. పలు కాలనీలకు చెందిన వారు శిబిరంలో పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. సాయికృష్ణ నర్సింగ్ హోం అధినేత డాక్టర్ వెంకటేశ్ మాట్లాడుతూ ప్రతివార్డులో శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.. లోకేశ్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు ఆనంద్‌రెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు గుణశేఖర్, లోకేంద్ర పాల్గొన్నారు.

(c) eenadu

అనంతపురం

సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు భాష దోహదం

సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించేది భాష మాత్రమే నని తెలుగు భాష అధ్యాపకుడు అంకె శ్రీనివాసులు తెలిపారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో జరిగిన సదస్సులో ఆయన వైస్ ప్రిన్సిపల్ సహదేవుడుతో కలిసి పాల్గొన్నారు. వివిధ రాజుల కాలంలో జరిగిన భాషాభివృద్ధిని వివరించారు. భాష అంటే కేవలం అక్షరాలు, పదాలు కాదని, ఒక జీవన సంస్కృతిగా గుర్తుచేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు హేమమాలిని, యోగేశ్వరనాయుడు తదితరులు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, ఎస్కేయూ

సమస్యల పరిష్కారానికి 25న ఎస్టీయూ 'సమరశంఖం'

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి 25న విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద 'సమరశంఖం' పేరుతో చేపట్టనున్న పోరాటాన్ని జయప్రదం చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, రామాంజనేయులు పిలుపునిచ్చారు. శనివారం ఎస్టీయూ ఆధ్వర్యంలో పలు పాఠశాలల్లో సమరశంఖం గోడ ప్రతులు విడుదల చేశారు. కార్యక్రమంలో పలువురు మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, అనంతపురం విద్య

మేమున్నాం.. మీకు తోడుగా

అశోక్‌నగర్: 8008573011
రాంనగర్: 8008573001
కమలానగర్: 7032975446

సమస్య: అశోక్‌నగర్ ప్రధాన రోడ్డు నుంచి కలెక్టరేట్ వరకున్న మురుగు కాలువ నుంచి తీసిన మట్టిని పక్కన వేసి తొలగించకపోవడంతో దిబ్బల్లాగా పేరుకుపోయాయి. -ప్రసాద్, స్థానికుడు
సమాధానం: వెంటనే మట్టి దిబ్బలు తొలగింపునకు చర్యలు తీసుకుంటాం.
సమస్య: నీరుగంటి వీధిలోని వైద్య ఆసుపత్రి ఎదురుగా ఉన్న మురుగు కాలువను నెల రోజులుగా శుభ్రం చేయలేదు. భరించలేని దుర్వాసన వస్తోంది. -వెంకటేశులు, స్థానికుడు
సమాధానం: పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి మురుగు కాలువను శుభ్రం చేయిస్తాం.
(పై ప్రశ్నలకు నగరపాలక ఇన్‌ఛార్జి ప్రజారోగ్య అధికారి నరసింహ సమాధానాలు ఇచ్చారు.)
-న్యూస్‌టుడే, అశోక్‌నగర్

స్వామి సన్నిధిలో...

ఆర్ఎఫ్ రోడ్డు వేంకటేశ్వరాలయంలో.. ఉదయం 5.30 గంటలకు సుప్రభాత సేవ ● 6.30కు ప్రథమ అర్చన ● 8కు నివేదన, హారతి ● 10.30కు మధ్యాహ్న నివేదన, మహా మంగళహారతులు ● 11కు కవాటబంధనం ● సా. 5.30కు ఆరాధన ● 6కు సామూహిక విష్ణు పారాయణం ● 7.30కు నివేదన, మహామంగళ హారతులు ● 8.15కు ఊంజల్ సేవ ● 8.30కు ప్రసాద వితరణ ● 8.45కు పవళింపు సేవ

పాతూరు శివ, సీతారామాలయంలో.. ఉదయం 7 గంటలకు సుప్రభాతం ● 8నుంచి 9.15వరకు రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం ● 9.30కు అలంకరణ సేవ ● 10కు మహా మంగళ హారతులు ● 12కు మహా నివేదన ● 12.30కు తీర్థప్రసాద వితరణ ● సాయంత్రం 6కు రుద్రాభిషేకం ● మహా మంగళ హారతులు

ఉత్తరాది పీఠంలో.. ఉదయం 6 గంటలకు సుప్రభాతసేవ ● 7కు పంచామృతాభిషేకం ● 8.30కు అలంకరణ సేవ ● 8.30కు విష్ణు సహస్ర నామ పారాయణం, వాయుస్తుతి ● 9కు మహా మంగళ హారతులు ● 5.30కు పునర్దర్శనం ● 7నుంచి 8వరకు భజన సంకీర్తనలు ● 8కు మహా మంగళ హారతులు -న్యూస్‌టుడే, అనంత సాంస్కృతికం



దేవాంగ రామలింగ చౌడేశ్వరీదేవి ఆలయంలో.. ఉదయం 6 గంటలకు సర్వదర్శనం ప్రారంభం ● 7కు అలంకరణ సేవ ● 8కు అర్చన, సర్వదర్శనం ● 9.30కు మహా మంగళ హారతులు, ప్రసాద వితరణ ● 10.30 నుంచి 12 వరకు రాహుకేతు పూజలు ● సాయంత్రం 5 నుంచి రాత్రి 8 గంటల వరకు సర్వ దర్శనం ● 8.30కు మహా మంగళ హారతులు

పంపనూరు సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో.. ● ఉదయం 6 గంటలకు సర్వదర్శనం ● 7కు ప్రాతఃకాల పూజ, ● 8.30కు మంగళహారతి ● 9కు సర్పదోష, కాల సర్ప దోష, కుజ, రాహు, కేతు దోష నివారణ హోమం ప్రారంభం ● 9.30 నుంచి పంచామృతాభిషేకం ● 11.30కు మధ్యాహ్న పూజ, మహా నైవేద్యం ● 12.30కు మహా మంగళహారతి ● మధ్యాహ్నం ఒంటిగంటకు సర్వదర్శనం ● 4.30 నుంచి అర్చనలు ● సాయంత్రం 7.30కు సర్వదర్శనం నిలిపివేత. -న్యూస్‌టుడే, ఆత్మకూరు

తెరపై ఈనాడు

అనంతపురం(కమలానగర్), న్యూస్‌టుడే: గౌరి: బూకీ, గాయత్రి: నవాబ్ కేఫ్, గౌతమి: విత్ లవ్, నీలిమ: ఆల్ఫా, త్రివేణి: కపుల్ ఫ్రెండ్లీ, ఎస్వీ సినిమా: ఫంకీ, శాంతి: హే బల్వంత్, సుధ: మన శంకర వరప్రసాద్.

కాయగూరల ధరలు

(అనంతపురం పాతూరు మార్కెట్లో ధరలు కిలో రూ.లలో) టమాటా 20, బెండకాయ 10, ఉల్లిగడ్డలు 25, రెండో రకం 20, బంగాళా దుంపలు 25, మిరపకాయలు 50, బెండకాయ40, బెండకాయలు 25, వంకాయలు 25, ముల్లంగి 25, బీట్‌రూట్ 25, బీరకాయలు 25, కాకరకాయలు 30, చౌళకాయలు 25, క్యాప్సికమ్ 35, చిక్కుడు కాయలు 35, ఆనప కాయలు 40, క్యారెట్ 30, బీన్స్ 40, క్యాబేజీ 40, మునగకాయలు 150, నిమ్మ కాయలు (వంద)250, అల్లం 75.
- న్యూస్‌టుడే, అనంతపురం (అరవిందనగర్)

నగరంలో నేడు

నగరంలోని ఆఫీసర్స్ క్లబ్ ఆవరణలో ఆదివారం సాయంత్రం కళాతపస్వి కె.విశ్వనాథ్ జయంతి సందర్భంగా సంగీత స్వరాంజలి కార్యక్రమం జరుగుతుంది. విశ్వనాథ్ చిత్రాల్లోని మధుర గీతాలను గాయనీగాయకులు ఆలపిస్తారు.
-న్యూస్‌టుడే, అనంత సాంస్కృతికం

తాడిపత్రి మేజిస్ట్రేట్‌గా ప్రభావతి

అనంతపురం (మూడోరోడ్డు): తాడిపత్రి స్పెషల్ జ్యుడీషియల్ రెండో తరగతి కోర్టు మేజిస్ట్రేట్‌గా పి. ప్రభావతిని నియమిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు ఆమె శనివారం జిల్లా కోర్టులో ఉత్తర్వులు స్వీకరించారు. సోమవారం నుంచి విధులకు హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రభావతి 1998లో ఎస్కేయూ విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రం పట్టా తీసుకున్నారు.

పారిశుద్ధ్యంపై దృష్టి సారించండి

అనంత నగరపాలక: నగరంలో పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని శిక్షణ కలెక్టరు సచిన్ రహర్ నగర పాలక అధికారులను ఆదేశించారు. ఆయన శనివారం నగరంలోని పలు ప్రాంతాల్లో శుభ్రతను పరిశీలించారు. ఏరోజు చెత్తను అదే రోజు తీయించాలని స్పష్టం చేశారు. పాతూరు మార్కెట్, వేణుగోపాల్‌నగర్, గుత్తి రోడ్డు, రామచంద్రనగర్, రెండో రోడ్డు, బళ్లారి రోడ్డు, కళ్యాణదుర్గం రోడ్డులో పర్యటించారు. ఇకపై రోజూ పరిశీలిస్తానన్నారు. ఆయన వెంట ఇన్‌ఛార్జి ప్రజారోగ్య అధికారి నరసింహా, పారిశుద్ధ్యం విభాగం సిబ్బంది ఉన్నారు.

వ్యవసాయ ఏడీ కార్యాలయం మార్పు

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: అనంతపురం వ్యవసాయ సహాయ సంచాలకుల కార్యాలయాన్ని మార్చారు. ఈ కార్యాలయం శిథిలావస్థకు చేరడంతో అనంతపురం గ్రామీణ మండలం కక్కలపల్లి రైతు సేవా కేంద్రంలోకి మార్పు చేసినట్లు ఏడీ అల్తాఫ్ తెలిపారు. గార్లదిన్నె, కూడేరు, ఆత్మకూరు మండలాల వ్యవసాయ అధికారుల కార్యకలాపాలు ఈ కేంద్రంలోనే నిర్వహిస్తామని చెప్పారు. ఆయా మండలాల రైతులు ఈ విషయాన్ని గుర్తించాలని ఆయన కోరారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుదాం

జిల్లా సచివాలయం: స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం అనంత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత గదుల్లో, వరండాల్లో శుభ్రం చేశారు. ఆ తర్వాత ఆవరణలోనూ చెత్తాచెదారాన్ని తొలగించారు. ఆ తర్వాత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ తహసీల్దార్లు యుగేశ్వరిదేవి, అలెగ్జాండర్, వసంతలత, పీజీఆర్ఎస్ ఇన్‌ఛార్జి తహసీల్దారు జయశ్రీ, ఖజానా డీడీ రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

చెత్తబండ్ల కునుకు..ఊరంతా దుమ్ము

నగరపాలక అధికారుల నిర్లక్ష్యం

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: రాష్ట్రమంతా స్వచ్ఛాంధ్ర నినాదాలు హోరెత్తుతున్నా.. అనంత నగరంలో పారిశుద్ధ్య వాహనాలు నగరపాలిక షెడ్డులో కునుకు తీస్తున్నాయి. ఊడ్చి ఉద్యానాలు వాహనాలను నెలలుగా బయటకు తీయకపోవడంతో దుమ్మురేగుతోంది. దుమ్ముతో పట్టుకుపోతున్నాయి. అధికారులు తమకేం పట్టనట్లు ఏసీ గదుల్లో కాలక్షేపం చేస్తున్నారు. కనీసం వాటిని వినియోగంలోకి తెద్దామన్న ఆలోచన రాకపోవడం బాధాకరం. కొత్త యంత్రాలు, వాహనాల కొనుగోలుపై చూపే ఆసక్తి, వాటి వాడకంలో కనబరచడం లేదు. ఫలితంగా నగరంలోని సుభాష్ రోడ్డు, రాజు రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్, గడియారం స్తంభం నుంచి బళ్లారి బైపాస్, సప్తగిరి కూడలి నుంచి ప్రభుత్వ ఆసుపత్రి మీదుగా రాంనగర్, విద్యుత్తు కూడలి నుంచి హౌసింగ్ బోర్డు మీదుగా వెళ్లే ప్రాంతాలన్నీ దుమ్ము కొట్టుకుపోతున్నాయి. ఈ మార్గాల్లో వాహనాల తాకిడి ఎక్కువగా ఉంటుంది. నగరవాసుల కళ్లలోకి దుమ్ము పడుతుండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే నాథుడే లేరు. దుమ్ము దులుపుదామన్న ఆలోచన అధికారులకు రావడం లేదని ఆయా ప్రాంతవాసులు మండిపడుతున్నారు.

ఏడాది తిరక్కుండానే మూలకు

జాతీయ స్వచ్ఛ గాలి పథకం కింద గత సంవత్సరం రూ.47లక్షలు వెచ్చించి వాటర్ స్ప్రింక్లర్ యంత్ర వాహనం కొన్నారు. వేసవిలో రహదారులపై వేడిని తగ్గించడంతో పాటు దుమ్ము లేవకుండా ఉండటానికి ఈ యంత్రం సాయంతో నీటిని చిలకరిస్తారు. దీన్ని కనీసం నెల రోజులు వాడకుండానే మూలకు పెట్టారు.

ఐదు యంత్రాలు ఉపయోగిస్తేనే మేలు...

నగరంలోని పలు ప్రధాన రహదారులపై దుమ్ము తొలగించడానికి స్వర్ణాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్వీపింగ్ మిషన్లు తెచ్చారు. అప్పట్లో సుమారు రూ.కోటి వరకు వెచ్చించారు. కొన్ని రోజులు మాత్రమే ఉపయోగించారు. సాంకేతికత అందుబాటులోకి వచ్చినా, యంత్రాలు వాడాల్సిన ప్రాంతాల్లో కార్మికులతోనే శుభ్రం చేయిస్తున్నారు. నగరపాలక కార్యాలయంలోని ఖాళీ ప్రదేశంలో నాలుగు చిన్న, ఒక పెద్ద స్వీపింగ్ మిషన్లను మూలన పడేశారు. చెత్తను శుభ్రం చేసే వాహనాలు చెత్తతో నిండిపోయాయి.

కొల్హాపూర్ మహాలక్ష్మి దివ్యశ్రీ పాదాల గ్రామోత్సవం

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే: వేద మంత్రాలు, మేళతాళాలు, విద్యుద్దీప కాంతుల నడుమ అనంత పురవీధుల్లో శనివారం రాత్రి కొల్హాపూర్ మహాలక్ష్మి దివ్యశ్రీ పాదాల గ్రామోత్సవం, శాంతియాత్ర నేత్రానందం కలిగించింది. శివకోటి శ్రీపీఠం నిర్వహణలో పాదాలను

శాంతియాత్రలో పాల్గొన్న అప్పాస్వామి, భక్తులు

పల్లకీలో పాదాలు

వేర్పాటు చేసిన బంగారు రథంలో ప్రత్యేక పల్లకిలో కొలువుదీర్చారు. స్థానిక ఆర్ట్స్ కళాశాల ఆవరణ నుంచి పురవీధుల గుండా శివకోటి శ్రీపీఠం వరకు ఊరేగించారు. శ్రీపీఠం వ్యవస్థాపకుడు, సద్గురువు అప్పా స్వామి, ట్రస్టు కార్యదర్శి అమరనాథ్ శర్మ సారథ్యంలో శాంతియాత్ర సాగింది. తాడేపల్లిగూడెం దుర్గమ్మ కాళిక ట్రూపు సంస్థ కళాకారులు పౌరాణిక వేషాలతో యాత్ర ముందు నడియాడారు. కొల్హాపూర్ వాయిద్య బృందం, గురవయ్యలు, హరిహర ఆలయ మహిళలు చేసిన కోలాటం, ఇతర నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఆయా ప్రాంతాల్లో డీవీస్ శ్రీనివాసరావు, సీవి వెంకటేశ్వర్లు భక్తుల ఏర్పాట్లు చేశారు. ప్రధాన అర్చకుడు హరికృష్ణ, ట్రస్టు సభ్యుడు నరసింహం, సమన్వయకర్తలు అనిల్, యోగీశ్వర్, సోమలదొడ్డి ఆంజనేయస్వామి ఆలయానికి చెందిన ప్రమోద్ స్వామి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

బాల్యవివాహాల నిర్మూలన అందరి బాధ్యత

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: బాల్య వివాహాలను సమూలంగా నిర్మూలించాలంటే అందరూ బాధ్యత తీసుకోవాలని అనంతపురం ఆర్డీఓ జి. కేశవనాయుడు పిలుపునిచ్చారు. ఆయన శనివారం ఆర్డీఓ కార్యాలయంలో బాల్య వివాహ ముక్తభారత్ వందరోజుల చైతన్యయాత్ర రథాన్ని ప్రారంభించి మాట్లాడారు. బాలికలకు విద్య, ఆరోగ్యరక్షణ, హక్కులపై అవగాహన కల్పించి వారి సర్వతోముఖాభివృద్ధికి తల్లిదండ్రులు పాటుపడాలని కోరారు. ప్రభుత్వాలు అమలు చేసే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, మూఢనమ్మకాలను విడనాడాలని సూచించారు. బాల్య వివాహాలు నేరమనే విషయాన్ని ప్రతి ఇంటికి చేరవేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఉమ్మడి జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో ఈ అంశంపై అవగాహన కల్పించడానికి రెడ్స్ స్వచ్ఛంద సంస్థ బాధ్యత తీసుకోవడం ప్రశంసనీయమన్నారు. అనంతరం చైతన్యరథం వద్ద ఏర్పాటు చేసిన ప్యానెల్ బోర్డుపై ఆయన సంతకాలు చేశారు. కార్యక్రమంలో ఆ సంస్థ అధ్యక్షురాలు భానుజా, సూపరింటెండెంట్ ఆశారాణి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఈ-వ్యర్థాలు పర్యావరణానికి హానికరం

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: ఎలక్ట్రానిక్స్ వ్యర్థాలు పర్యావరణానికి ప్రమాదకరమని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఆయన శనివారం పాతూరులో జరిగిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. పారిశుద్ధ్య కార్మికులు, కార్యకర్తలతో కలిసి నగరాన్ని స్వచ్ఛంగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ-వేస్ట్ కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రజలు ఎలక్ట్రానిక్స్ వ్యర్థాలను నగరపాలక కార్యాలయం, పోస్టాఫీసు వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రాల్లో అందజేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ రాజశేఖర్, మెప్మా పీడీ విశ్వజ్యోతి, ఈఈ షాకీర్, ఇన్‌ఛార్జి ఎంహెచ్‌ఓ నరసింహా, కార్పొరేటర్లు బాలాంజినేయులు, బాబా తదితరులు పాల్గొన్నారు.

కొత్త వ్యాపార సముదాయాలు నిర్మిస్తాం: నగరపాలక వ్యాపార సముదాయాలు పలు ప్రాంతాల్లో శిథిలావస్థకు చేరాయని, వాటి స్థానంలో కొత్తవి నిర్మిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఆయన పాతూరు మార్కెట్ ముందు ఉన్న దుకాణాలు పరిశీలించి మాట్లాడారు. కొత్త వ్యాపార సముదాయం నిర్మించడానికి ప్రణాళిక రూపొందించామన్నారు. సాయినగర్ వద్ద కొత్తవి కడతామన్నారు. కార్యాచరణ సిద్ధం చేయాలని నగరపాలక అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా తోపుడుబండిపై అరటి పండ్లు విక్రయిస్తున్న మహిళను పలకరించి పండ్లు కొన్నారు.

ఉమ్మిడిశెట్టి అవార్డులకు ఇద్దరు రచయితుల ఎంపిక

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలో ఏటా ప్రకటించే ఉమ్మిడిశెట్టి అవార్డులకు

భుజంగరావు

చరణ్ పరిమి

శ్రీకాకుళం, ఒంగోలు రచయితలు ఇద్దరు ఎంపికైనట్లు కథకుడు, నవలా రచయిత డా.రాధేయ తెలిపారు. శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యాయుడు కంచరాన భుజంగరావు రచించిన 'గీసి చెరిపే బొమ్మ' కవిత్వం ఉమ్మిడిశెట్టి సత్యాదేవి సాహితీ అవార్డుకు ఎంపికైందన్నారు. ఒంగోలు యువ కథా రచయిత చరణ్ పరిమి ఉమ్మిడిశెట్టి సతీశ్‌కుమార్ జాతీయ యువ పురస్కారానికి ఎంపికైనట్లు వెల్లడించారు. త్వరలో నగరంలో జరగనున్న ఉమ్మిడిశెట్టి అవార్డుల ప్రదానోత్సవంలో వారిద్దరికీ అవార్డులు అందజేసి సత్కరించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

'పార్టీ కార్యాలయాలపై దాడి దారుణం'

ఆజాద్‌నగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంపై భాజపా, ఆర్ఎస్ఎస్, బీజేవైఎం కార్యకర్తల దాడిని ఖండిస్తూ, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఇండియా కూటమి నాయకులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద నుంచి జిల్లా పోలీస్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ముఖద్వారం ఎదుట బైఠాయించి ప్రధాని మోదీ, భాజపాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, సీపీఎం నగర కార్యదర్శి రామిరెడ్డి, కాంగ్రెస్ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు దాదా గాంధీ తదితరులు మాట్లాడారు. జాతి ప్రయోజనాలను మోదీ అగ్రరాజ్యానికి తాకట్టు పెడుతున్నాడని విమర్శించారు. రైతులు గిట్టుబాటు ధరలు కావాలంటూ ఆందోళన చేస్తుంటే పట్టించుకోని మోదీ, అమెరికా నుంచి ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకుంటున్నారని, వారికి విధించాల్సిన దిగుమతి సుంకాన్ని సున్నా చేశారని మండిపడ్డారు. ఇదేమని ప్రశ్నించిన వారిని దేశద్రోహులుగా ముద్ర వేస్తున్నారని ఆరోపించారు. దిల్లీలో జరిగిన ఏఐ సమ్మిట్‌లో మోదీ రాజీపడ్డారని యువజన కాంగ్రెస్ నాయకులు అంటే, దేశవ్యాప్తంగా పార్టీ కార్యాలయాలపై దాడి చేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీరాములు, పద్మావతి, లింగమయ్య, సంతోశ్, చిరంజీవి, కుళ్లాయిస్వామి, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయం వద్దకు ర్యాలీగా వెళుతున్న ఇండియా కూటమి నాయకులు

చీనీ కాయలపై కమీషన్ అరికట్టాల్సిందే

ఏఎంసీ పాలకవర్గ సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం(వ్యవసాయం), న్యూస్‌టుడే: నగరంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగే చీనీ సంతలో ఎక్కువ కమీషన్ తీసుకుంటున్నట్లు రైతుల నుంచి ఫిర్యాదులొచ్చాయని, దీన్ని అరికట్టాల్సిందేనని అర్బన్ ఎమ్మెల్యే, ఏఎంసీ గౌరవాధ్యక్షుడు దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు. శనివారం ఆయన యార్డు ఛైర్‌పర్సన్ బల్లా పల్లవి అధ్యక్షతన నిర్వహించిన తొలి పాలకవర్గం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సీజన్‌లో 1500 టన్నుల చీనీ కాయలు సంతకు వస్తాయన్నారు. నిబంధనల మేరకు వ్యాపారులు 4 శాతం కమీషన్ తీసుకోవాల్సి ఉండగా, 10 శాతం తీసుకుంటూ మోసాలకు పాల్పడుతుంటే ఏం చేస్తున్నారని ఏడీఎం, ఇన్‌ఛార్జి కార్యదర్శి రాఘవేంద్ర కుమార్‌ను ప్రశ్నించారు. మళ్లీ జరిగితే సహించేది లేదన్నారు. యార్డులో ఆగిపోయిన అభివృద్ధి పనులపై చర్చించారు. అజెండా కాపీ డైరెక్టర్లందరికీ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, చిత్రంలో పల్లవి, అర్షదుల్లా, రాఘవేంద్రకుమార్

పంచగా, పాలకవర్గ సమావేశం ఆలస్యంగా జరిగింది. కాపీ ముందుగానే తమకెందుకు ఇవ్వలేదని ఉపాధ్యక్షుడు అర్షదుల్లా ప్రశ్నించారు. మొత్తం పది పనులకు రూ.7.87 కోట్లతో అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేయగా, కమిటీ ఆమోదించడానికి కొందరు డైరెక్టర్లు ఒప్పుకోలేదు. ఇలాంటివి జరగనివ్వకుండా చూస్తామని ఎమ్మెల్యే చెప్పడంతో అక్కడితో వదిలేశారు. రైతులు, వ్యాపారులకు రాయితీ భోజనం పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రధాన డ్రైనేజీ వ్యవస్థ, కవరింగ్ షెడ్డు, తాగునీటి తదితర సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

ఖాళీ షాపులను గిరిజనులకు ఇవ్వండి

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: నగరంలోని పలు ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న నగరపాలక వ్యాపార సముదాయాలను గిరిజనులకు కేటాయించాలని గిరిజన సంఘాల నాయకులు కోరారు. ఈమేరకు శనివారం గిరిజన సంక్షేమ అధికారి శ్రీనివాసరావుకు విన్నవించారు. అనంతపురం నగరపాలక, జడ్పీ ఆవరణలో ఉన్న దుకాణాలను గిరిజనులకు రిజర్వేషన్ ప్రకారం ఇవ్వాలని విన్నవించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మల్లి కార్జునాయక్, శివకుమార్ పాల్గొన్నారు.

తపోవనం: ఎంపికైన అనంతలక్ష్మి విద్యార్థులు

రుద్రంపేట: బాలాజీ ఫార్మసీ కళాశాల విద్యార్థులతో అధ్యాపకులు

ప్రాంగణ నియామకాల్లో 236 మందికి ఉద్యోగాలు

తపోవనం (అనంత గ్రామీణం), రుద్రంపేట, న్యూస్‌టుడే: అనంతపురం నగరంలోని రెండు కళాశాలల్లో శనివారం జరిగిన ప్రాంగణ నియామకాల్లో 236 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. అనంతలక్ష్మి ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబీఏ, బీటెక్ చివరి ఏడాది విద్యార్థులు 400 మంది పోటీపడగా, వివిధ రకాల పరీక్షల్లో నెగ్గిన 150 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. టాటా ఎలక్ట్రానిక్స్, విస్ట్రన్, ఏథర్ ఎనర్జీ, ఫాక్స్‌కాన్ సంస్థల ప్రతినిధులు విద్యార్థులకు రకరకాల పరీక్షలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ కె.శ్రీనివాసులు తెలిపారు. వార్షిక వేతనం రూ.2.4 లక్షల నుంచి రూ.6లక్షలుగా నిర్ణయించినట్లు చెప్పారు. ఎంపికైన వారిని కళాశాల ఛైర్మన్ అనంతరాముడు, వైస్‌ఛైర్మన్ రమేష్‌నాయుడు, నైపుణ్యాభివృద్ధి సంస్థ డైరెక్టర్ ఎం.సురేంద్రనాయుడు, అధ్యాపకులు అభినందించారు.

● రుద్రంపేటలోని బాలాజీ ఫార్మసీ కళాశాలలో రెడ్డీస్ ల్యాబొరేటరీ, హెటెరో ల్యాబ్స్, టాటా ఎలక్ట్రానిక్స్, ఫాక్స్‌కాన్ సంస్థల ప్రతినిధులు నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో 86 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ప్రదీప్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ పల్లె కృష్ణకిశోర్‌రెడ్డి ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, ప్లేస్‌మెట్ ఇన్‌చార్జ్ రుద్ర, ప్రాంగణ నియామధికారి భానుకిరణ్ పాల్గొన్నారు.

ఆసుపత్రికి దళిత నాయకుడి తరలింపు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: పామిడిలోని అంబేడ్కర్ భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలంటూ 18 నుంచి అనంత కలెక్టరేట్ ముందు దీక్ష చేస్తున్న దళిత నాయకుడు వెంకటేసు ఆరోగ్యం క్షీణించడంతో బలవంతంగా ఆస్పత్రికి తరలించారు. శనివారం పోలీసుల సమక్షంలో పలు ప్రజా సంఘాల నాయకులు ఆయనను ఆస్పత్రిలో చేర్పించారు. పామిడిలో సర్వే నెంబరు 855బీలో తగిన స్థలం ఇవ్వాలంటూ ఐక్య మాదిగ సమాజ్ వ్యవస్థాపక అధ్యక్షుడు వంకరాజు కాలువ వెంకటేసు నాలుగు రోజులుగా నిరశన చేస్తున్న విషయం తెలిసిందే. వెంకటేసు తరపున కలెక్టర్ ఆనంద్‌కు సంఘాల నాయకులు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. తగిన చర్య తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు నాయకులు నెరమెట్ల ఎల్లన్న, రామాంజనేయులు, ఛార్లెస్ తదితరులు తెలిపారు.

వెంకటేసును ఆస్పత్రికి తీసుకెళుతున్న ప్రజా సంఘాల నాయకులు

'రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు జరగలేదు'

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ రాజ్యాంగ బద్ధంగా జరగలేదని, దేశంలో ఎన్నికల కమిషన్ ఉందా అని మాజీ మంత్రి, వైకాపా నాయకుడు శైలజానాథ్ ప్రశ్నించారు. ఆయన శనివారం వైకాపా జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో 2024, మే 13న ఎన్నికలు జరిగిన సమయంలో సాయంత్రం వరకున్న ఓటర్లతో పోలిస్తే, అర్ధరాత్రి సమయంలో ఎక్కువ ఓట్లు పడ్డాయని ఆరోపించారు.

ఆర్టీసీ ఉద్యోగుల డైనందిని ఆవిష్కరణ

అనంతపురం ఆర్టీసీ: ఆర్టీసీ సూపర్‌వైజర్ల సంఘం డైరీని జిల్లా ప్రజా రవాణా అధికారిణి శ్రీలక్ష్మి శనివారం ఆర్ఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించి మాట్లాడారు. ఉన్నతాధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది మధ్య వారధిగా సూపర్‌వైజర్లు పోషిస్తున్న పాత్ర అభినందనీయమన్నారు.

అప్రమత్తంగా లేకుంటే.. గుంతలోకే..

వాహనం ఏమాత్రం అదుపుతప్పినా మ్యాన్‌హోల్‌లోకి పడాల్సిందే. పాదచారులు తడబడినా అదే పరిస్థితి. నగరంలోని రహమత్‌నగర్ రైల్వే అండర్‌పాస్ వద్ద ఈ ప్రమాదం పొంచి ఉంది. రోడ్డు మధ్యలో మ్యాన్‌హోల్‌పై సిమెంటు పలక తొలగించారు. మురుగు కాలువలో నీరు వెళ్లకుండా ఏదైనా అడ్డం పడితే తొలగించడానికి దీన్ని ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు దానిపై సిమెంటు పలక మూయకుండా నగరపాలక పారిశుద్ధ్య సిబ్బంది నిర్లక్ష్యం చూపడంతో ఈ మార్గంలో వెళ్లేవారికి ఇబ్బందులు తప్పడంలేదు.
-న్యూస్‌టుడే, అశోక్‌నగర్

స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర వాహనాల పంపిణీ

రాప్తాడు, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర వాహనాలను ఎమ్మెల్యే పరిటాల సునీత పంపిణీ చేశారు. శనివారం ప్రాథమిక ఆసుపత్రిని ఆమె పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిని నుంచి వెలువడే మినీవేస్ట్‌ను ఎలా వేరు చేస్తున్నారన్నారు. అక్కడి పరిసరాలు పరిశీలించి చీపురు పట్టి ఆసుపత్రి ఆవరణ శుభ్రం చేశారు. స్వచ్ఛరథం, చెత్తసేకరణ ఆటోలు, ట్రాక్టర్‌ను ప్రారంభించారు. అక్కడి నుంచి ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి అధికారులతో సమావేశమై అభివృద్ధి పనులపై పలు సూచనలు చశారు. అనంతరం ఆరు మండలాలకు చెందిన 36మందికి రూ.36.60లక్షల విలువచేసే సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు, వైద్యసిబ్బంది, ఆరు మండలాల తెదేపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రిక్ ఆటోను నడుపుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

శాంతిభద్రతలకు కట్టుదిట్ట చర్యలు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడమే పోలీసుల ధ్యేయమని జిల్లా ఎస్పీ జగదీష్ తెలిపారు. ఆయన శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివాదాస్పద అంశాలను ముందుగానే గుర్తించి, సమన్వయ సమావేశాలతో వాటికి పరిష్కారం చూపాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజలకు దగ్గర కావాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు విధిగా హెల్మెట్లు, సీటు బెల్ట్‌లు ధరించేలా చూడాలన్నారు. సైబర్ నేరాలు, బాల్య వివాహాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాల డిస్పోజల్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. సిబ్బంది క్రమశిక్షణ, సమయపాలన, ప్రజలతో మర్యాదగా నడుచుకోవాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ గౌతమ్, సిబ్బంది పాల్గొన్నారు.

స్టేషన్‌లో వాహనాలను పరిశీలిస్తున్న ఎస్పీ జగదీష్

కొనసాగుతున్న సహకార ఉద్యోగుల సమ్మె

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులు సమ్మెలో భాగంగా శనివారం ఎన్టీఆర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. జిల్లా సొసైటీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పలువురు నిరసనలో పాల్గొన్నారు. వారం రోజులుగా తమ సమస్యలపై పోరాడుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. సహకార రంగానికి ఊపిరిపోసిన మాజీ సీఎం ఎన్టీఆర్ అయినా ప్రభుత్వం కళ్లు తెరిపిస్తారని ఆశిస్తూ విగ్రహానికి వినతిపత్రం సమర్పించినట్లు చెప్పారు. నిరసనలో జిల్లా సీఐటీయూ ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, సహకార ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆర్. శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు పి.హనుమంతరెడ్డి, వివిధ సొసైటీల ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

(c) eenadu

కవుల చిత్రపటాలతో జడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయులు

అమృత ధార.. అమ్మభాషేరా!

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: మాతృభాష మాధుర్యాన్ని మరవకూడదని.. అమృత ధార.. అమ్మ భాషేనని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ వనజ అన్నారు. శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా జిల్లావ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. తెలుగుభాష ఔన్నత్యాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు తెలుగు భాష కోసం కృషి చేసిన కవులు, రచయితల చిత్రపటాలను ఈ సందర్భంగా ప్రదర్శించారు.

ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్, ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, అధికారులు

స్వచ్ఛ సంకల్పం.. భవిత బంగారం

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: వ్యర్థాల నిర్వహణపై ప్రజలు సంకల్పంతో ముందుకు వెళ్లాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్ సూచించారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా కంపోస్టు యార్డులో ఎమ్మెల్యే షాజహాన్‌బాషాతో కలిసి మొక్కలు నాటారు. పురపాలికకు అదనంగా కార్మికులు, యంత్రాలను మంజూరు చేస్తామన్నారు. పుర కమిషనర్ ప్రమీల, డీఈఈ శ్రావణి, ఏఈఈ రవీంద్రనాయక్ సిబ్బంది, పాల్గొన్నారు.

కన్నీరు కాదు.. కన్నెర్ర చేద్దాం

ఈనాడు డిజిటల్ – తిరుపతి: అమ్మ కౌగిలిలో ఒదిగిపోయే వయసు.. నాన్న వేలు పట్టుకుని నడకలు నేర్చే ప్రాయం. కానీ, దుర్మార్గం ముసుగు వేసుకున్న మృగాళ్లు ఆ పసిమొగ్గలను చిదిమేస్తున్నారు. అన్నమయ్య జిల్లాలో వెలుగు చూసిన కలవర్ధన్ ఉదంతం సమాజాన్ని ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. ఒక చిన్నారిపై పైశాచికంగా దాడి చేసి, ఒక మృగాడు చెరువులో శవమై తేలాడు.. పాపం పండింది. కానీ, బాలల గుండెల్లో గూడుకట్టుకున్న భయం, బాధిత కుటుంబాలు దిగమింగుతున్న అవమానం ఏ నీటిలో కడిగితే పోతుంది?

స్పర్శ వెనుక మర్మం.. రక్షణ మంత్రం..!

స్పర్శకు రెండు అర్థాలుంటాయి. ఒకటి ప్రేమనిస్తే.. రెండోది ప్రాణాన్ని తోడేస్తుంది.

- పసిమనసుల్లో మృగాళ్ల భయం తొలగిద్దాం
- బాలల రక్షణకు మూడు అడుగుల వ్యూహం

రక్షణకు 'మూడడుగుల' వ్యూహం!

పిల్లలకు స్కూల్ బ్యాగులో పుస్తకాలతో పాటు ఈ ఆయుధాలను కూడా ఇచ్చి పంపండి.

వద్దు: ఎవరైనా తప్పుగా తాకితే గట్టిగా 'వద్దు' అని అరవడం నేర్పండి. ఆ గొంతులో వణుకు కాదు.. వజ్రాయుధం ఉండాలి.

వెళ్లు: వెంటనే ఆ చోటు వదిలి జనం ఉన్న చోటుకు పరుగెత్తాలి.

చెప్పు: జరిగింది జరిగినట్లు తల్లిదండ్రులకు చెప్పాలి.

ఒక్క ఫోన్ కాల్ ఒక పసి మొగ్గను రాలిపోకుండా కాపాడుతుంది.

- చైల్డ్ లైన్: 1098
- మహిళా హెల్ప్ లైన్: 181

గుడ్ టచ్..

- ఇది పిల్లల్లో భద్రతా భావాన్ని, ఆనందాన్ని నింపుతుంది.

- అమ్మ కౌగిలి, నాన్న ముద్దు, బంధువులు లేదా ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తూ వీపు తట్టడం లేదా చేతులు పట్టుకోవడం.
- ఈ స్పర్శ వల్ల పిల్లలు భయపడరు, సంకోచించరు. ముఖంలో చిరునవ్వు కనిపిస్తుంది.

బ్యాడ్ టచ్.. ఇది ప్రమాద హెచ్చరిక!

- ఎవరైనా పిల్లల అనుమతి లేకుండా, వారిని అసౌకర్యానికి గురిచేస్తూ తాకడం 'బ్యాడ్ టచ్'.
- రహస్య భాగాలు. లోదుస్తులు ధరించే ప్రాంతాల్లో ఎవరైనా తాకడం నేరం.

- వద్దంటున్నా బలవంతంగా తాకడం, ఎవరికీ చెప్పవద్దని బెదిరించడం లేదా చాక్లెట్లు ఇస్తామని ఆశ చూపడం.
- ఈ స్పర్శ వల్ల పిల్లలు బిగుసుకుపోతారు, భయపడతారు, లేదా వింతగా ప్రవర్తిస్తారు.

మన బాధ్యత.. వారి భద్రత!

ప్రభుత్వ 'కిశోరి వికాసం' వంటి కార్యక్రమాలు కేవలం దస్త్రాలకే పరిమితం కాకూడదు. పాఠశాల గోడలపై పోస్టర్లు మాత్రమే కాదు.. ప్రతి టీచర్, ప్రతి తల్లిదండ్రులు ఒక రక్షణ కవచంలా మారాలి. పసి మనసుపై మాయని మచ్చ పడకముందే.. సమాజం తన కళ్లను తెరవాలి.

నేటి నుంచే ఆనంద ఆదివారం

నగర, పట్టణ ప్రాంతాల్లో అమలుకు కూటమి సర్కారు శ్రీకారం

విద్యార్థులకు నిర్వహించిన పోటీలు

మదనపల్లె పట్టణం, బి.కొత్తకోట, న్యూస్‌టుడే: ఉదయం లేచినప్పటి నుంచి పడుకునే వరకు జీవితం యాంత్రికంగా మారింది. దీనికి తోడు ఒత్తిడితో సతమతమవుతున్నారు. ఈ నేపథ్యంలో చిరు ప్రాయంలో రక్తపోటు, మధుమేహం తదితర వ్యాధుల బారిన పడుతున్నారు. వీటి నుంచి ఉపశమనం పొందేందుకు కూటమి ప్రభుత్వం 'హ్యాపీ సండే' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

ఆరోగ్యం.. పర్యావరణం

'ఆనంద ఆదివారం'తో ప్రధానంగా ఆహ్లాదం, ఆనందం, ఆరోగ్యానికి చోటు కల్పించాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. యోగా, ధ్యానం, నడక, సైక్లింగ్ తదితర కార్యక్రమాలకు ప్రాధాన్యం. కథలు, ఆటలు, పాటలు, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహించి ప్రోత్సహిస్తారు. ప్రజల భాగస్వామ్యం, స్వచ్ఛంద సంస్థల వంటి వాటిని భాగస్వామ్యం చేసి వారితో మొక్కలు నాటించడం, వీధులను శుభ్రం చేయడం చేపడతారు.

జిల్లా పట్టణ ప్రాంతాల్లో జనాభా (లక్షల్లో)

పట్టణం	జనాభా
పుంగనూరు	0.60
మదనపల్లె	1.80
రాయచోటి	1.40
బి.కొత్తకోట	0.38

అటకెక్కించిన వైకాపా సర్కారు

2014-19లో తెదేపా హయాంలో 'హ్యాపీ సండే' కార్యక్రమం అమలు చేశారు. అప్పట్లో వార్డులోని ఓ ప్రాంతంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేవారు. గతంలో ప్రతి నెలా 2, 4 ఆదివారాల్లో హాస్టల్స్, పాఠశాలలు, వార్డులోని విద్యార్థులతో ఈ కార్యక్రమం నిర్వహించారు. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చాక ఈ కార్యక్రమానికి తిలోదకాలు ఇచ్చారు. స్థానికంగా ఉన్న సంఘాల సాయం తీసుకోవచ్చని ఆదేశాల్లో పేర్కొంది.

నిఘా నీడలో ఇంటర్ పరీక్షలు

'న్యూస్‌టుడే'తో ఇంటర్ విద్యాశాఖాధికారి రవి

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 23 నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు, 24 నుంచి రెండో సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి రవి తెలిపారు. పరీక్షలకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిఘా పెడుతున్నామన్నారు. శనివారం ఆయన 'న్యూస్‌టుడే'తో పలు అంశాలపై మాట్లాడారు. ఆయన మాటల్లోనే..

- ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. ఉదయం 8.30 గంటలకే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. పరీక్ష ప్రారంభ సమయానికి నిమిషం ఆలస్యమైనా పరీక్షలకు అనుమతించడం జరగదు.

మొదటి సంవత్సరం విద్యార్థులు	: 14,607
రెండో సంవత్సరం విద్యార్థులు	: 13,943
పరీక్షా కేంద్రాలు	: 50
ఇన్విజిలేటర్లు	: 700
డిపార్ట్‌మెంట్ అధికారులు	: 50
కస్టోడియన్లు	: 27
చీఫ్ సూపరింటెండెంట్లు	: 50
సిట్టింగ్ స్క్వాడ్‌లు	: 5
ఫ్లయింగ్ స్క్వాడ్‌లు	: 2

కంట్రోల్ రూం : 9866112750

- పరీక్షా కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ వస్తువులు, చరవాణి, స్మార్ట్‌వాచ్‌లు తీసుకెళ్లడం నిషేధం. పరీక్ష పూర్తయ్యే వరకు కేంద్రంలోనే ఉండాలి. విద్యార్థులతో పాటు ఇన్విజిలేటర్లు, ముఖ్య పర్యవేక్షకులు, డిపార్ట్‌మెంట్ అధికారులు చరవాణులు తీసుకురాకూడదు. సీఎస్‌లకు మాత్రమే చరవాణి అనుమతి ఉంటుంది.
- పరీక్ష పత్రాలను పోలీసు బందోబస్తు మధ్యనే స్టేషన్ నుంచి పరీక్షా కేంద్రానికి తరలిస్తాం. పరీక్షా కేంద్రం చుట్టూ జిరాక్స్ సెంటర్లు పరీక్ష జరుగుతున్న సమయంలో కచ్చితంగా మూసివేయాలి.
- ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పాత పద్ధతిలోనే పరీక్షలు జరుగుతాయి. వారికి 24 పేజీల బుక్‌లెట్ ఇవ్వడం జరుగుతుంది. మొదటి సంవత్సరం విద్యార్థులకు కొత్త విధానంలో పరీక్షలు జరుగుతాయి. తొలిసారి ఒక్క మార్కు ప్రశ్నలను ప్రవేశపెట్టారు. జవాబులు రాసేందుకు 32 పేజీల బుక్‌లెట్ ఇస్తాం.
- అన్ని పరీక్షా కేంద్రాల్లో బల్లలు, తాగునీటి సౌకర్యం, వెలుతురు బాగా ఉండేందుకు లైట్లు ఏర్పాటు చేశాం. ఇన్విజిలేటర్లకు శిక్షణ తరగతులు నిర్వహించి పరీక్షల నిర్వహణపై అవగాహన కల్పించాం. పోలీసు బందోబస్తుతో పాటు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నాం.
- పరీక్షలు పూర్తిగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతాయి. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలన్నింటిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. 50 పరీక్షా కేంద్రాల్లో 50 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, ప్రైవేటు కేంద్రాల్లో సహాయ చీఫ్ సూపరింటెండెంట్లు కూడా ఉంటారు. కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఇంటర్ బోర్డుతో అనుసంధానం చేసి పర్యవేక్షణ చేస్తున్నాం.
- హాల్ టికెట్లలో తప్పులకు జరిమానా చెల్లించి మార్పులు చేసుకోవచ్చు. గతంలో ఇచ్చిన చెక్ లిస్ట్ ప్రకారం సరిచూసుకోవాలని కళాశాలలకు చెప్పడం జరిగింది. కొందరు నిర్లక్ష్యం చేసినట్లు తెలుస్తోంది. ఆన్‌లైన్ ద్వారా రుసుము చెల్లించి హాల్ టికెట్‌లో మార్పులు చేసుకోవచ్చు. ఫొటో, సిగ్నేచర్, ల్యాంగ్వేజ్ మార్పుకు రూ.1,000, మాధ్యమం మార్పుకు రూ.600. చెల్లించి మార్చుకోవచ్చు. ఎలాంటి ఇబ్బందులున్నా కంట్రోల్ రూమ్‌కు సమాచారమివ్వాలని చెప్పారు.

రంజాన్ వేళలు	ఇఫ్తార్ ఆదివారం (సా)	సహర్ సోమవారం (ఉ)
మదనపల్లె	6.28	5.15
రాయచోటి	6.26	5.14

FREE EDUCATION @ GERMANY
Get Admission to Top Public Universities
STUDY MASTER'S PROGRAMS | FREE COUNSELING | SEPTEMBER 2026 IN TAKE OPEN
EXPLORE NEW HORIZONS
FRANCE CYPRUS ITALY SWEDEN
FINLAND HUNGARY IRELAND
KADAPA
Contact Us
9666 27 8888
950 590 2476
GLOBAL DEGREES
EDUCATION & MORE

WANTED
We are looking for Sales Officers & Field Assistants for Anantapur, Chittoor, Nellore & Kadapa Districts to promote and sell fertilizers.
LOCATIONS
Anantapur District : Hindupur, Kadiri
Chittoor District : Tirupati, Madanapalle, Nayudupeta
Kadapa District : Kadapa (District Headquarters), Proddatur
Nellore District : Guduru, Kavali
Eligibility: - Sales Officers: Minimum 3 years of experience in Fertilizer Sales
Field Assistants: Minimum 1 year of experience in Fertilizer Sales
FARMOVA CHEMICALS & FERTILIZERS PVT LTD
FARMOVA GLOBAL
Plot No.46, Anusha Avenue, Road Number. 71,
Jubilee Hills, Navanirman Nagar Colony, Hyderabad, 500033. TG.
E-mail:hr@farmova.com

ప్రకృతికి ప్రణామం.. నాణ్యతే ప్రమాణం!

\- న్యూస్‌టుడే, వాల్మీకిపురం

అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా మహిళలూ రాణిస్తున్నారు.. పొదుపు సంఘాలనే కాదు.. వ్యవసాయమూ చేసేస్తాం.. ఏ రంగమైనా సరే లాభాల బాటలో నడిపిస్తామంటున్నారు ప్రకృతి వ్యవసాయ సాగు చేస్తున్న మహిళా రైతులు. గతంలో బ్యాంకులకు వెళ్లాలన్నా.. వ్యవసాయం చేయాలన్నా.. మార్కెట్‌కు వెళ్లి పంట ఉత్పత్తులు విక్రయించాలన్నా పురుషులే వెళ్లేవారు.. ఇదంతా గతం.. ఇప్పుడు పొదుపు, బ్యాంకుల్లో లావాదేవీలు, వ్యవసాయం, మార్కెటింగ్ అన్నింటా మహిళలు సత్తా చాటుతున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ.. ప్రకృతి వ్యవసాయంలో ఆదర్శంగా నిలుస్తున్న అతివల ఉదంతం ఇది.

15 సంఘాలు సంఘటితం

అయ్యవారిపల్లె, చింతపర్తి, నగిరిమడుగు, బూడిదవేడు, చింతలవారిపల్లె తదితర గ్రామాలకు చెందిన 15 మహిళా సంఘాలకు చెందిన సభ్యులు సంఘంగా ఏర్పడి ప్రకృతి సాగు చేపట్టారు. వీరు సమష్టిగా తక్కువ విస్తీర్ణంలో ఏడెనిమిది రకాల కూరగాయలు, ఆకుకూరలు పండిస్తున్నారు. ప్రకృతి సాగు పద్ధతిలో తక్కువ పెట్టుబడులతో ఏడాదంతా దిగుబడి వచ్చేలా సాగు చేస్తారు.

ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో ప్రకృతి దిగుబడులు విక్రయిస్తూ...

- ఆరోగ్యకర రుచులను పరిచయం చేస్తున్నారు. చిరు ధాన్యాలు, కొర్ర పాయసం, సజ్జ మురుకులు, రాగి లడ్డూలు.. ఇలా నాణ్యమైన తినుబండారాలను తయారు చేసి విక్రయిస్తున్నారు. హెల్త్ న్యూట్రిషన్ సిబ్బంది సూచనలు అందిస్తున్నారు.
- ఇలా స్టాల్ ద్వారా రోజుకు రూ.14 వేల నుంచి రూ.20 వేలు ఆదాయం లభిస్తోంది. వచ్చిన నగదును మహిళా రైతులు పంచుకుంటారు.. ఏడాదికి ఒక్కో కుటుంబానికి రూ.లక్ష నుంచి రూ.రెండు లక్షల దాకా ఆదాయాన్ని ఆర్జిస్తున్నారు.
- వారానికో రోజు మాత్రమే విక్రయాలు ఉండటంతో వారంలో మిగిలిన ఆరురోజులు వ్యవసాయం, పాడిపరిశ్రమను చూసుకుంటూ అదనపు ఆదాయం పొందుతున్నారు.

ఆదాయం.. ఆశాజనకం

కేవలం రూ.10 మాత్రమే పెంచి వినియోగదారులకు ఇస్తుండటంతో విక్రయాలు ఆశాజనకంగా ఉన్నాయి. ఎలాంటి రసాయనాలు లేకుండా ప్రమాణాలకు అనుగుణంగా తయారైన రుచికరమైన పదార్థాలు కావడంతో డిమాండ్ కూడా పెరుగుతోంది. - స్వాతి, ప్రకృతి సాగు మహిళా రైతు, అయ్యవారిపల్లె

సమష్టిగా విక్రయాలు

సమష్టిగా ఉత్పత్తులు విక్రయిస్తుండటం వల్ల ఆదాయం బాగుంది. భవిష్యత్తులో ప్రకృతి సాగు పెంచి కోల్డ్ స్టోరేజీల ద్వారా విక్రయించాలన్న ఆలోచనలతో ముందుకెళ్తున్నాం. - కాంతమ్మ, చింతపర్తి మహిళా రైతు

JCR'S EDUVALLEY SCHOOL
(A Proposed CBSE School)
Bhakarapeta, Tirupati, A.P
WE ARE HIRING
CURRENT OPENINGS
- Lead Teachers (Grades I - V)
- Co - Educators (Grades I - V)
- Subject Specialist Teachers (Grades VI - IX)
- Hostel Wardens (Male & Female)
- Front Office Executive / Counsellor
WHY JOIN US ?
- Calm, Green & Focused Learning Environment.
- Strong academic vision with freedom to teach.
- Supportive leadership & collaborative culture.
- Growing institution with long - term opportunity.
Scan for Complete Role Details
Role Overview | Salary Details | Eligibility Criteria | Selection Procedure
SCAN HERE
APPLY ONLY after reading complete details.
Resumes sent without review will NOT BE considered.
Only shortlisted candidates will be contacted.
Send your resumes to:
+91 - 9997993118, +91 - 8008678434 admin@jcrschaitanyaschools.com
WE INVEST IN TEACHERS WHO INVEST IN CHILDREN

ధరలు భ్రాంతి.. దుక్కిలోకే బంతి

బంతి ధరలు మార్కెట్‌లో దోబూచులాట ఆడుతున్నాయి. శివరాత్రి పండగ నేపథ్యంలో కొంత పెరిగినా మళ్లీ యథాతథంగా రూ.10కి ధర పడిపోయింది. కోత కూలీలు కూడా గిట్టుబాటు కావని విసిగిన రైతులు దుక్కిలోకే ట్రాక్టర్‌తో తొక్కించేస్తున్నారు. ఎకరాలో పంట సాగుకు రూ.లక్ష వరకు ఖర్చు చేశారు. జిల్లాలో రామసముద్రం, మదనపల్లె, నిమ్మనపల్లె, పుంగనూరు, చౌడేపల్లె, కురబలకోట, వాల్మీకిపురం, పీలేరు మండలాల పరిధిలో ప్రస్తుతం 500 ఎకరాల్లో బంతి సాగు చేస్తున్నారు. ధరల పతనంతో రూ.5 కోట్లకు పైగానే కోల్పోయారు. రామసముద్రంలో తీసినదీ చిత్రం. - న్యూస్‌టుడే, రామసముద్రం

యూరియా.. ఏదయా

వాల్మీకిపురంలో బారులు తీరిన రైతులు

వాల్మీకిపురం రైతు సేవా కేంద్రం-1 వద్ద శనివారం ఉదయం యూరియా పంపిణీ చేస్తున్నారని తెలుసుకున్న రైతులు ఒక్కసారిగా వందలాదిగా తరలివచ్చారు. దీంతో ఒక్కసారిగా తోపులాట జరిగింది. అధికారులు, పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితి చక్కదిద్ది యూరియా పంపిణీ చేశారు. ప్రస్తుతం రబీలో చెరువుల్లో ఆశాజనకంగా నీరుండటంతో పంటలతో పాటు పశుగ్రాసం సాగు ఎక్కువగా ఉంది. దీంతో యూరియాకు డిమాండ్ పెరిగి ఈ పరిస్థితి తలెత్తిందని రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం తమకు సరిపడా యూరియా సరఫరా చేయాలని వారు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, వాల్మీకిపురం

హంస వాహనంపై వీరభద్రుడి విహారం

శ్రీభద్రకాళీ సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో శనివారం రాత్రి స్వామివారు హంస వాహనంపై పుర వీధుల్లో విహరించారు. భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ ఛైర్మన్ మనోజ్‌కుమార్, ఈవో వెంకటరమణారెడ్డి, సభ్యులు, కన్నడ భక్తులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, రాయచోటి

ఊళ్లన్నారు.. ఊడ్చేశారు

వెంటాడుతున్న వైకాపా పాపాలు

ఇక్కడున్నది పీలేరులోని ఏపీఐఐసీ లేఅవుట్-2. బండరాళ్ల మధ్య పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించారు. దీంతో బండలను చీల్చి అక్కడ నిర్మాణాలను చేపట్టే పరిస్థితి లేకపోవడంతో ఇప్పటికీ ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదు.

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: 'మనం కడుతున్నది కాలనీలు కాదు... ఊళ్లు కడుతున్నాం' అని గత వైకాపా హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాకా ఊదారు. ఈ క్రమంలోనే పేదలు పట్టణ ప్రాంతాల్లో సెంటు, గ్రామీణ ప్రాంతాల్లో ఒకటన్నర సెంట్లలో ఇళ్ల స్థలాలను కేటాయించారు. అప్పటి నుంచి లబ్ధిదారులకు కష్టాలు మొదలయ్యాయి. కాలనీలంటే వీధి దీపాలు, సరిపడా రోడ్లు, మురుగు నీటి పారుదల, తాగునీరు, తదితర మౌలిక వసతులు కల్పించాల్సి ఉంటుంది. నిర్మాణాలకు సరిపడా నీళ్లు అందుబాటులోకి తేవాల్సి ఉంటుంది. అవేం పట్టించుకోకుండా పట్టాలిచ్చి మమ అనిపించారు. ఇళ్లు కట్టుకోండి... లేదంటే రద్దు చేయిస్తామని అప్పటి వైకాపా నేతలు లబ్ధిదారులపై ఒత్తిడి తెచ్చారు. కొత్త ఇళ్లు కట్టుకోలేక, అద్దె ఇల్లను వదులుకోలేక లబ్ధిదారులు అప్పుల పాలయ్యారు. కొందరు కొండలు, గుట్టల్లో కాపురాలుండేదెలాగని అరకొర పనులు చేసి ఆపేశారు. ఇదే అదనుగా దళారులు రంగ ప్రవేశం చేసి అందిన కాడికి వాటిని దక్కించుకుని తమ స్వాధీనంలోకి తెచ్చుకుంటున్నారు.

వాగులు.. వంకల్లో ఇళ్లా: జిల్లాలో జగనన్న కాలనీలన్నీ వాగులు, వంకలు, చెరువు గట్లు, గుట్టలు, బండరాళ్లు, కొండ గుట్టలు, ఎత్తు పల్లాల్లో ఉండే స్థలాలను ఎంపిక చేసి లబ్ధిదారులకు అంటగట్టారు. కాస్త జరుగుబాటు ఉన్నవాళ్లు నిర్మాణాలు పూర్తి చేసుకోగా మరి కొందరు స్లాబ్ వరకు, పేదవారు అసలు నిర్మాణాలు చేపట్టలేదు. దీనికోసం రూ.లక్షలు అప్పులు చేశారు. జిల్లావ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. జిల్లావ్యాప్తంగా ఉన్న పీఎంఆర్ ఎన్‌టీఆర్ కాలనీల్లో లబ్ధిదారులను చైతన్యవంతం చేస్తూ లక్ష్యం దిశగా అడుగులు వేస్తున్నామని గృహ నిర్మాణశాఖ పీడీ రమేష్‌రెడ్డి న్యూస్‌టుడేకు తెలిపారు.

జిల్లాలో డివిజన్ల వారీగా పరిస్థితి ఇది

డివిజన్	మంజూరైనవి	పూర్తయినవి	అసంపూర్తి	చెల్లింపులు (రూ.కోట్లల్లో)
మదనపల	33,413	22,457	10,723	461.81
పీలేరు	15,175	10,121	5,053	200.07
రాయచోటి	17,055	9,382	7,672	218.32
	65,643	41,960	23,448	880.20

(c) eenadu

బి కొత్తకోట నగర పంచాయతీ

బహిరంగ వేలం ప్రకటన

ఆర్.ఓ.సి.3089/2023-ఎ1 తేది: 21-02-2026

బి కొత్తకోట నగర పంచాయతీ పరిధిలోని ఈ క్రింద జతపరచిన అంశములకు 2026 2027 ఆర్థిక సంవత్సరములో కిస్తులు వసూలు చేసుకొను హక్కులను లీజుకు ఇచ్చుటకు బహిరంగ వేలం నిర్వహించబడును. 27-02-2026వ తేదీ ఉదయం 11:00 గంటలకు మున్సిపల్ కార్యాలయములో బహిరంగ వేలము వేయబడును. వేలములో పాల్గొనదలచిన వారు సదరు అంశములకు ఎదురుగా సూచించిన ధరావతు మొత్తమును చెల్లించి, బి కొత్తకోట నగర పంచాయతీ గారికి గెజిట్ నోటిఫికేషన్ నెం. 27/2026లోని షరతులకు లోబడి, డిపాజిట్ మొత్తమును నగదుగా చెల్లించి సాల్వెన్సీ సర్టిఫికేట్‌తో పాటు వేలములో పాల్గొనవచ్చును. ఇతర వివరములకు కార్యాలయము పనివేళలలో రెవెన్యూ అధికారి వారిని సంప్రదించవచ్చును. ఏ కారణము తెలపకనే వేలము వాయిదా వేయుటకుగాను/రద్దు పరచుటకుగాను మున్సిపల్ కమీషనర్ వారికి పూర్తి అధికారములు కలిగియుండును.

లీజు కాల వ్యవధి తేది: 01-04-2026 నుండి 31-03-2027 వరకు

వ.స	లీజు వివరములు	వేలములో పాల్గొనుటకు ముందుగా చెల్లించవలసిన నగదు డిపాజిట్ డిపాజిట్ మొత్తం రూపాయలు	వేలములో పాల్గొనుటకు ముందుగా దాఖలు పరచవలసిన సాల్వెన్సీ సర్టిఫికేట్ విలువ మొత్తం రూపాయలు
1	వారపుసంతలో ఫీజు వసూలు చేసుకొనుటకు	రూ.4.00.000/-	రూ. 5.00.000/-
2	దినసరి కూరగాయల మార్కెట్టులో ఫీజు వసూలు చేసుకొనుట	రూ.2.00.000/-	రూ.2.50.000/-
3.	బస్టాండునకు వచ్చు ప్రవేటు వాహనముదారుల నుండి ఫీజు వసూలు చేసుకొనుట	రూ.3.00.000/-	రూ.3.50.000/-

షరతులు: 1) వేలంలో పాల్గొనదలచిన వారు వారికి సంబంధించిన 2026-2027 సంవత్సరమునకు చెందిన ఇంటి పన్నులు, నీటి చార్జీలు, D&OT లైసెన్స్ ఫీజులు మరియు ఇతర పన్నులు పూర్తిగా చెల్లించిన రశీదులు జతపరచవలయును. 2) వేలంలో పాల్గొనదలచిన వారు డిపాజిట్ మరియు సాల్వెన్సీ సర్టిఫికేట్లను తేది: 26-02-2026 సాయంత్రం 5-00 గంటలలోపు అర్జీతో పాటు మునిసిపల్ ఆఫీసులో దాఖలు పరచవలెను. 3) వేలం పాటను దక్కించుకొన్న హక్కు దారుడు 7. రోజులలోగా మూడు నెలల హెచ్చు పాటను అడ్వాన్స్ రూపములో చెల్లించవలెను. నెలసరి కిస్తులు, సక్రమంగా చెల్లించని యెడల డిపాజిట్టు మొత్తము పురపాలక సంఘ నిదులకు జమచేసుకొని గెజిట్ నిబంధనలకు లోబడి చర్యలు చేపట్టబడును. 4) లీజుదారుడు గెజిట్ రేట్ల మేరకు సుంకము వసూలు చేయవలెను. అట్లుగాక ఎక్కువ రేట్లు వసూలు చేసిన యెడల లీజును రద్దు పరచి తిరిగి వేలం నిర్వహించబడును. 5) లీజుదారులు ఉత్తర్వులు పొందిన 7 రోజులలోగా నిబంధనల మేరకు అగ్రిమెంటు రిజిస్ట్రేషన్ చేయించవలెను. ఆ విధముగా రిజిస్ట్రేషన్ చేయించని యెడల హెచ్చుపాటను రద్దు చేయు అధికారము మున్సిపల్ -కమీషనరును. బి.కొత్తకోట వారికి వేలం పాటకు అదనంగా పాటదారుడు 18% జి.యస్.టి చెల్లించవలెను.

సం/- కమిషనర్, బి.కొత్తకోట నగర పంచాయతీ

ఎంఈవోల కార్యవర్గం ఎన్నిక

రెడ్డిశేఖర్ మనోహర్

బి.కొత్తకోట, మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: అన్నమయ్య జిల్లా ఎంఈవోల సంఘం కార్యవర్గాన్ని శనివారం ఎంపిక చేశారు. అధ్యక్ష, కార్యదర్శులుగా ఆర్. రెడ్డిశేఖర్ (బి.కొత్తకోట), మనోహర్ (పెద్దమండ్యం) ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షుడిగా పి.సురేంద్రబాబు (గుర్రంకొండ), ఉపాధ్యక్షులు కె.ద్వారకనాథ్ (కురబలకోట), ఎం. చక్రినాయక్ (లక్కిరెడ్డిపల్లె), డివిజన్ కన్వీనర్లు ప్రభాకర్‌రెడ్డి (మదనపల్లె), మునీంద్రనాయక్ (కలకడ), ఎం. రామకృష్ణుడు (రాయచోటి), కోశాధికారి ఎన్.వెంకటరమణ (ములకలచెరువు), రాష్ట్ర కౌన్సిలర్లు ఎన్. నారాయణ (పీటీఎం), కె.కేశవరెడ్డి (గాలివీడు), మహిళా కన్వీనరుగా సి.హేమలత (రామసముద్రం)ను నియమించారు.

మట్టి తవ్వకాలపై నిఘా..

కొండలు, న్యూస్‌టుడే: కొండలు, గుట్టల్లో ఎర్రమట్టి తవ్వకాలు జరుగుతుంటే అధికారులు నిఘా ఏర్పాటు చేశారు. ఈ నెల 18న 'ఈనాడు'లో 'కన్నేస్తాం..' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై రెవెన్యూ శాఖ అధికారి రంగకుమార్ స్పందించారు. 19న సదరు కార్యాలయ సిబ్బంది గాలివీడు ప్రాంతంలోని గుర్రాలబిట్ట, గండిమడుగు క్షేత్రం కొండలు, తూముకుంట తెల్లకొండలో తవ్వకాలు పరిశీలించి తహసీల్దార్ భాగ్యలతతో చర్చించారు. రెవెన్యూ సిబ్బందితో నిఘా ఏర్పాటు చేయాలని కోరారు. ఎర్రమట్టి రవాణా నిలిపివేశారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

గౌడ/శెట్టి బలిజ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు గౌడ/శెట్టి బలిజ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగు వివాహ పరిచయాలకు అత్యంత వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', 'గౌడ/శెట్టి బలిజ' కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (22 ఫిబ్రవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్స్ ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099 91547 72006 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

• ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సాప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI పుంగనూరు శాఖ-40003, తూర్పు పేట, పుంగనూరు, అన్నమయ్య జిల్లా - 517247

అధీకృత అధికారి వివరములు : శ్రీమతి జి. భవాని, ఛీఫ్ మేనేజర్, మొబైల్ నెం.: 98853 87267

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత : మెస్సర్స్ శ్రీ రామచంద్ర & కంపెనీ, ప్రొప్రయిటర్: శ్రీ జి. క్రిష్ణయ్య, తండ్రి: లేటు వెంకట రమణప్ప, డోర్ నెం. 26-154-4, బ్లాక్ నెం.26, తాడిమాకులపాళెం రోడ్డు, పుంగనూరు, అన్నమయ్య జిల్లా.
హామీదారు: శ్రీమతి జి. శ్రీదేవి, భర్త: క్రిష్ణయ్య, డోర్ నెం. 26-154-4, బ్లాక్ నెం.26, తాడిమాకులపాళెం రోడ్డు, పుంగనూరు, అన్నమయ్య జిల్లా.
A/c. Nos. 64110369261 (Cash Credit) and 39488855736 (GECL)
డిమాండు నోటీసు తేది: తేది.28.02.2025, డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.28.02.2025 నాటికి రూ.1,04,23,297/- + తేది.28.02.2025 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు. (ఏమైనా జమలు ఉన్నచో మినహాయించుకుని)

స్థిరాస్తి వివరములు : చిత్తూరు జిల్లా, ప్రస్తుతం అన్నమయ్య జిల్లా, పుంగనూరు సబ్ జిల్లా, పుంగనూరు మండలం, కుమ్మరనాథం గ్రామ పంచాయతీ, బట్టందొడ్డి సర్వే గ్రూపు, కొల్లవారిపల్లె గ్రామం దాఖలా, సర్వే నెం. 12-2, డ్రై ఎకరా 2.56 సెంట్లు. అందు నిర్మించిన ప్రధాన ఫ్యాక్టరీ భవనం1: తూర్పు నుండి పడమర 30 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం144.6 అ॥లు, ప్రధాన ఫ్యాక్టరీ భవనం 2: తూర్పు నుండి పడమర 18 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం144.6 అ॥లు, ప్రధాన ఫ్యాక్టరీ భవనం 3: తూర్పు నుండి పడమర 16 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం144.6 అ॥లు, స్టోర్ రూమ్ (ఏ.సి. షీట్): తూర్పు నుండి పడమర 14 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 21 అ॥లు, వర్కర్స్ క్వార్టర్స్ (ఏ.సి. షీట్): తూర్పు నుండి పడమర 14 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 43 అ॥లు, స్టాఫ్ క్వార్టర్స్ (ఏ.సి. షీట్): తూర్పు నుండి పడమర 12 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 50 అ॥లు, ఆఫీస్ రూమ్ (ఆర్.సి.సి. రూఫ్): తూర్పు నుండి పడమర 15 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 15 అ॥లు, వరండా (ఆర్.సి.సి. రూఫ్): తూర్పు నుండి పడమర 15 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 15 అ॥లు, వేర్‌హౌస్ (ఆర్.సి.సి. రూఫ్): తూర్పు నుండి పడమర 129 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 92 అ॥లు
హద్దులు: తూర్పు: గూడూరు భాస్కర్ గారి భూమి, పడమర: గూడూరు లక్ష్మన్న గారి భూమి, ఉత్తరం: పెంచుపల్లికి వెళ్లే రహదారి, దక్షిణం: సిద్దయ్య గారి తిప్పన్న, నాగప్ప, సుబ్బన్న తదితరుల భూమి.
సైడ్ డాక్యుమెంట్ నెం. 4835/2012, తేది: 30-10-2012 మరియు 4834/2012, తేది: 30-10-2012తో ఉన్న స్థిరాస్తి శ్రీ జి.క్రిష్ణయ్య, తండ్రి: లేటు వెంకట రమణప్ప మరియు శ్రీమతి జి. శ్రీదేవి, భర్త: క్రిష్ణయ్య గారికి చెందినది.

రిజర్వు ధర : రూ.2,30,79,000/- ధరావతు : రూ.23,07,900/- బిడ్ పెంపుదల : రూ.25,000/-

ఇ-వేలం తేది : 09-03-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది.23-02-2026 నుండి 07-03-2026, (ముందస్తు అనుమతితో ఆఫీసు పని వేళల్లో)

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్‌సైట్ www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింక్ ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, EMD, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s.PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 82912 20220, Mail ID: support.baanknet@psballiance.com ను సంప్రదించవచ్చు.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్ మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.
గమనిక: ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ EMD (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ EMD మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్లో జమ అయిన సమాచారం వెబ్సైట్లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ EMDను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.
మరిన్ని వివరములకు 1) శ్రీ కె. పరమేశ్వర, బ్రాంచ్ మేనేజర్, మొబైల్ నెం.: 98850 40800, 2. శ్రీ పి.రవీంద్రారెడ్డి, రిజల్యూషన్ ఏజెంట్, మొబైల్ నెం. : 99482 26336

తేది : 16-02-2026, ప్రదేశం: పుంగనూరు సం/-అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

వరసిద్ధుడి దర్శనానికి నాలుగు గంటలు

కాణిపాకం: శ్రీవరసిద్ధి వినాయక స్వామి దర్శనానికి భక్తులు శనివారం పోటెత్తారు. భక్తులు క్యూలైన్లో బారులు తీరారు. దర్శనానికి సుమారు నాలుగు గంటల సమయం పట్టింది. భక్తులకు కావాల్సిన వసతులను ఆలయ అధికారులు పర్యవేక్షించారు.

'సీమకు న్యాయం చేసే వరకు పోరాటం'

మాట్లాడుతున్న శ్రీకాంత్‌రెడ్డి, వేదికపై అమరనాథరెడ్డి, ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి

రాయచోటి, న్యూస్‌టుడే: రాయలసీమకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. వైకాపా జిల్లా కార్యాలయంలో శనివారం జిల్లా అధ్యక్షుడు ఎ.అమరనాథరెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి, పార్లమెంట్ పరిశీలకుడు సురేష్‌బాబు, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్ రెడ్డి, మదనపల్లె ఇన్‌ఛార్జి నిస్సార్ అహ్మద్‌తో కలిసి మాట్లాడారు. సీమకు కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రతి గడపకూ వివరిస్తామని, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో చంద్రబాబు చేతులు కలిపి రాష్ట్రానికి, రాయలసీమకు మరణశాసనం రాశారని ఆరోపించారు. మార్చి 1న రాయలసీమకు జరుగుతున్న అన్యాయంపై కడపలో గ్రేటర్ రాయలసీమ స్థాయి సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు.

విజేతలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

జ్యోతి వెలిగించి పోటీలు ప్రారంభిస్తున్న శాప్ ఛైర్మన్ రవినాయుడు, చిత్రంలో శాప్ ఎండీ భరణి, పనబాక లక్ష్మి, డాక్టర్ హరిప్రసాద్, కమిషనర్ మౌర్య తదితరులు

తిరుపతి(క్రీడలు), న్యూస్‌టుడే: క్రీడాకారులను పతకాలు సాధించే విధంగా ప్రోత్సహించి విజేతలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని శాప్ ఛైర్మన్ రవినాయుడు తెలిపారు. తిరుపతిలో ఛాంపియన్‌షిప్ పోటీలను శనివారం ప్రారంభించారు. శాప్ ఎండీ భరణి, తితిదే పాలకమండలి సభ్యురాలు పనబాక లక్ష్మి, ఏపీ హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డా. హరిప్రసాద్, తిరుపతి నగరపాలక కమిషనర్ మౌర్య పాల్గొన్నారు. శాప్ లీగ్‌లో 31 క్రీడలను చేర్చి జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించేలా క్యాలెండర్‌కు రూపకల్పన చేశామన్నారు. తాతయ్యగుంట గంగమ్మ ఆలయ ఛైర్మన్ మహేష్ యాదవ్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వాసు, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted Investors in Tirupati for India's Fastest Growing Education Institutions. Contact: 9542513426.

EDUCATION

COACHING CENTRES

2 నెలల్లో 10th,ఇంటర్ (MPC, Bi.P.C, C.E.C) State Govt బోర్డ్ ద్వారా March 26, పరీక్షలు ఖచ్చితమైన Passతో All CETS Eligible, Exam Center TPT. ✆ 99851 92105, 94406 50496.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఎక్కడ ఉన్నా ఏసంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. 50లక్షలులోపు, అయోధ్య కోఆపరేటివ్ బ్యాంక్. ✆ 93969 99669.

REAL ESTATE

GENERAL

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్ రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడి కొండలోని ప్లాట్లు అమ్మదలచిన వారు సంప్ర: 9399955545.

పొలము కావలెను. చెన్నై RMK కాలేజీ నుండి గుమ్మిడిపూండి, ఆరంబాకం, తడ వరకు నేషనల్ హైవేకి ఇరువైపులా పొలములు అమ్మదలచిన. ✆ 97038 26786

నెల్లూరు వావిలేటి పాడులోని సత్యంజీ నగర్ మరియు సత్యంజీ A1 (Old) ప్లాట్లు అమ్మదలచిన వారు సంప్రదించండి. Cell: 83285 16019

FLAT FOR SALE

GENERAL

తిరుచానూరు రోడ్డులోని పద్మావతిపురం, గాలి ముద్దు కృష్ణమనాయుడు స్ట్రీట్‌లో టెంపుల్ వ్యూ రెసిడెన్సీలో ఫ్లాట్ No:102,1600 Sqft ఉత్తరముఖం, 3BHK అమ్మబడును. ధర: 60 లక్షలు. డా॥ నారాయణరాజు: 90521 60690, వాచ్‌మెన్: రాజమ్మ: 6309585533.

తిరుపతి గెస్ట్ లైన్ హోటల్ కి ఆనుకొని మాస్టర్ ప్లాన్ 80 feet రోడ్డుకు AB Aavas Phoenix Tower Smart Homesలో 2 BHK, 3 BHK Flats సేల్స్‌కు కలవు. RERA PROJECT ✆ 9505502346

NEW EAST 4TH FLOOR/ West 1st Floor 3BHK Flats 1450 Sft SALE at Hathiramji Colony, Near Annamaiah Circle, TPTY. 9885275099.

TIRUPATI 3BHK Flat for SALE. Spacious 2000 Sqft East Facing in Narayana Puram, Lift & Car Parking Available.9703358869.

HOUSE FOR SALE

GENERAL

తిరుపతి కాటన్‌మిల్, బస్టాండ్ ఎదురుగా రోడ్డు, 30/48, 40 అం॥ ఉత్తరం G+2 స్వంత కన్‌స్ట్రక్షన్ హోమ్‌స్టే & రెసిడెన్సియల్, కారుపార్కింగ్, బోర్ వాటర్. ✆ 6301663544, 93915 64124.

తిరుపతి ఆంధ్రాబ్యాంకు కాలనీ అవిలాల పంచాయితీలో G+1 ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకానికి కలదు. 94418 77128, 93901 45085.

LAND FOR SALE

GENERAL

సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా - 15 ఎకరాల కొబ్బరి తోట, 2 బోర్లు, డ్రిప్, NH-16 కి దగ్గరలో, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సంప్రదించవలసిన కాంటాక్ట్ నెంబర్: 9704322999, 7337228262.

పుత్తూరు నుండి కైలాస కోనకు వెళ్ళు రోడ్డుకు సుబ్బానాయుడు కండ్రిగ గ్రామం వద్ద చుట్టూ ఫెన్సింగ్ & బోరుతో ఎ 1.5 సెం. మామిడి తోట అమ్మబడును.98494 45835.

PLOT FOR SALE

GENERAL

TUDA APPROVED, 200 Ank'' @ 20,000/- East, West Two Side 40 Road with Compound Wall @ Bore Well,Near Taduku, Puttur.9849284874.

8 KMS From TAJ Hotel (Tirupati Town), Residential Plots for Immediate SALE. Contact: 09790348192.

తిరుపతి - తాజ్ హోటల్ మార్గంలో తనపల్లి తర్వాత తుడా అప్రూవల్ ప్లాట్ల సేల్ ప్రారంభం. ధర చాలా తక్కువ. గ్రోత్ ఎక్కువ. సంప్ర: 7013157825.

చంద్రగిరి వద్ద, బెంగుళూరు హైవేపై గల నారాయణ కాలేజీ సమీపంలో తుడా అప్రూవల్ కల్గిన 90 అం॥ల నార్త్-ఈస్ట్ కార్నర్ ప్లాటు అమ్మకం. ✆ 91548 41821.

రేణిగుంట, బుగ్గవీధి నుంచి ఇమామ్ వీధిలోకి వెళ్లే కార్నర్ ఇంటి డి.నెం12-296, వెనుకఉన్న, పడమరఫేసింగ్ కొ:29x40 ఉన్న ఖాళీజాగా అమ్మబడును NoBrokers ✆ 9491135998.

తిరుపతి రామచంద్రాపురం దగ్గర పోలీస్‌స్టేషన్ పక్కన నడవలూరు, మిట్టూరు రోడ్డునందు కొ: 52.4 x 65.7 = 95.63 అం: మొత్తం నార్త్ ఫేసింగ్ ✆ 93900 80854.

తిరుపతి IIT దగ్గర దుర్గిపేరి నందు 25x40 కొలతలతో పడమర ఫేసింగ్ ప్లాట్ కలదు. కేవలం 4,20,000/- మాత్రమే. ✆ 80997 85333.

విక్రుతమాల బృందావనం గార్డెన్స్ వెంచర్ ప్లాట్ నెం: 266, 36 X 60 = 60 అం॥ల పడమర ముఖం ప్లాట్ అమ్మబడును ✆ 95733 07533, 096772 25585.

యం.జి. బ్రదర్స్ వారి శాంతినగర్, మాచానీ గార్డెన్స్ స్వర్ణముఖి నగర్ మరియు నంది గార్డెన్స్ -1 (పెనుమల్లం) వెంచర్ల నందు ప్లాట్లు కలవు. సెల్: 98496 15768.

తిరుపతి ఎయిర్‌పోర్ట్ దగ్గర కుర్రకాల్వ నందు VVR వెంచర్ ప్లాట్ - 13, 30 x 40 = 33 1/2 అంకణములు స్థలము అమ్మబడును. Ph: 63023 99367.

LEASE/ RENT

GENERAL

LEASE/RENT

తిరుపతి -మదనపల్లె నేషనల్ హైవే సర్వీసు రోడ్డులో వాల్మీకిపురం శివాలయం దగ్గర రోడ్డుకు ఆనుకుని ఇరువైపులా 2 ఎకరముల భూమి హోటల్, డాబాలకు ఇతర వాణిజ్య సముదాయాల కు లీజుకు ఇవ్వబడును.
Contact 98486 26412

TO LET

TO-LET: 2BHK, East Facing 1st Floor available for rent at 4-35/A, Sri Krishna Nagar, MR Palli, Tirupati. ✆ 90527 93238.

తిరుపతి, అబ్బన్నకాలనీ, రోడ్డు నెం:2లో D.No:18-2-267లోని 2BHKని ఫ్యామిలీలకు, ఆఫీసు పర్పస్‌కు, ఏజెన్సీ పర్పస్‌కు గాని బాడుగకు ఇవ్వబడును.9014226257.

చంద్రగిరి కొత్తపేట, బజారువీధి dno 2/7, 2BHKహౌస్, 24hrs వాటర్ మరియు ఏసీతో కలిపి అద్దెకు ఇవ్వబడును ✆ 98858 01024, 94903 62354.

TOLET/ LEASE COMMERCIAL SPACE K.T.Road, TIRUPATI (Premium Location) 3 Floors with Parking Ideal for CORPORATE & REGIONAL OFFICES IT FIRMS BANKS SHOWROOMS etc. Cont: 9866858628, 9100679196

APARTMENTS

TIRUPATI POSTAL Colony 3 BHK New Construction East Facing 1st Floor NRR Enclave - Near Pradepty Residency ✆9440847355

JOBS

కపిల్ చిట్స్ (కోస్తా) ప్రై లిమిటెడ్ తిరుపతి లీగల్‌సెల్ సులూరుపేటలో పనిచేయుటకు కలెక్షన్ మేనేజర్స్, అసిస్టెంట్స్ కావలెను. ✆ 9885475473/ 9705909497.

ADMISSION PRO for Om Narayana E.M. High School. Q: Any Degree, S: 15 to 30K + Incentives, TPT. Anmh, NLR Dt. ✆ 81068 91985.

Wanted: Female Teachers for Primary Maths & Science, Higher Maths (upto 8th) & Hindi. Fluency in English is Must. Bhuvaneshwari Vidyani kethan, Tiruchanur. Cell: 99663 71716.

Wanted Super visors for Civil and Electrical Works. Contact: 90005 55035.

Advertising Agency's Marketing Executives. Exp: 2 Years, : Degree & MBA, Office Boy : Inter, Tirupathi ✆ 77992 16807.

Wanted Sales Executive: Job Location Kadapa & Chittoor (Dist.). Qualy: Dip/B.Tech/Degree. Exp: Fresher/2-3 yrs. Salary: 20-30K + TA & DA. Cont: 83286 75684 or mail:jkmedicalsystems@gmail.com

WANTED IMMEDIATELY PRO's & Higher Biology Teacher for a reputed School in Mangalam & Tirupati. Con: 81794 67247.

Job Openings for Telecallers Salary 10,000-25,000 per month work from office, Bairagipatteda, Tirupati ✆ 9789996435.

Wanted Female Hostel Incharges Qualification any Degree, Age limit: 25to45 Years. Salary upto: 15000/-. Working Location: Master Minds College, Tirupati. Contact: 89781 80843.

DATAENTRY Operator Excel Knowledge, Salary 20K. Photographer, Salary 20K. Editor, Salary 25K. JP Jewellery, Prakasam Road, Tirupati. Cont: 92469 99951.

తిరుపతిలోని శ్రీ సాయిపద్మ సూపర్ మార్కెట్‌లో పని చేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ గల కాషియర్ (M/F) Q: Deg/ Int & డెలివరీ బాయ్స్, అసిస్టెంట్స్ కావలెను. 97045 00005.

TELE CALLING కొరకు House Wifes మరియు Retired Persons కావలెను. Contact: 86867 78080.

తిరుపతిలోని ప్రముఖ ఫోటో స్టూడియోలో పనిచేయుటకు అమ్మాయి కావలెను. Qual: ఇంటర్ ఆపైన, Cont: 9701425835.

రేణిగుంట సబ్ రిజిస్టర్ ఆఫీస్ దగ్గర పనిచేయుటకు తెలుగు/ ఇంగ్లీషు టైప్ తెలిసిన వాళ్ళు కావలెను. 97004 58265/ 98482 57090.

Elica గ్యాస్ స్టవ్ చిమ్నీస్ షోరూం నందు పని చేయుటకు షోరూం సేల్స్ ఎగ్జిక్యూటివ్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. అనుభవమున్న వారికి ప్రాధాన్యత, తిరుపతి. Cont: 72888 88188

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/ నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

తిరుపతిలో ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్, ఎలక్ట్రీషియన్, HR మేనేజర్, బిల్లుబాయ్స్ కావలెను ✆ 93928 46185.

హోటల్ సునీల్‌కృష్ణ - తిరుపతి నందు పనిచేయుటకు ఫ్రంట్ ఆఫీస్ మేనేజర్, రూమ్ బాయ్స్ కావలెను. Cont: 80999 80999, 88866 02345.

తిరుపతి పరిసరప్రాంతాలలో పనిచేయుటకు బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 25000 + (పెట్రోలు అలెవెన్స్ + ఇన్సెంటివ్స్) కలదు. ✆ 99662 71155, 92467 88755.

తిరుపతిలో ప్రముఖ యాడ్ ఏజెన్సీలో బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేయుటకు డిగ్రీచదివి కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన 30 సం॥లోపు వారు కావలెను. ✆ 94914 94488

Team Leaders స్త్రీ/పు లను GHS Pvt., Ltd. కమీషన్ పద్ధతిలో నియామకం. వివరాలకు 8686848980

తిరుపతి తిరుచానూర్ రోడ్డులోని 3* హోటల్‌లో పనిచేయుటకు Exp. మేనేజర్, Front Office M/F, డ్రైవర్స్, వంట మనిషి, హౌస్ కీపింగ్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 92478 93939.

తిరుపతి, తిరుమలలో పని చేయుటకు B.Tech (సివిల్) or Diploma in సివిల్ & B.Com గ్రాడ్యుయేట్స్ కావలెను. సంప్ర: 62815 99722.

విజయవాడ అన్నదానంలో శాఖాహార వంటచేయుటకు అనుభవంగల వంటమేస్త్రీ కావలెను. హిందువులు మాత్రమే. వంటసమయం: 5AM to 7PM ✆9100427894

మెడికల్ షాప్‌లో రెండు సంవత్సరాల అనుభవం ఉన్న వ్యక్తి అవసరం. మంచి జీతం. Cont: 93467 77932.

తిరుపతిలోని మా సంస్థలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ (M/F) కావలెను. అర్హత: డిగ్రీ, జీతం; 15K, ఇంటర్వ్యూ: 23వ తేది,10am-4pm.9912561341.

హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే మొదటినెల 5వేలు కమీషన్. వర్కర్స్ జీ:15K, ఫ్రీవసతి,ఫుడ్. 8121541212

కడపజిల్లా వేంపల్లెలోని ప్రముఖ హైస్కూల్‌లో పని చేయుటకు టీచర్స్, ఆయమ్మ, సెక్యూరిటీ గార్డ్, ఫ్లోర్ ఇన్‌ఛార్జి, కేర్‌టేకర్లు కావలెను. భోజనం, వసతి కల్పించబడును. సం॥: 73968 79051, 95024 85242.

రేణిగుంట KLM సర్కిల్ ప్రముఖ కంపెనీలో సెక్యూరిటీస్ కావలెను. 12H, 15K, SSC, Age: 20-50y. ✆ 85209 77729.

MARKETING/ SALES

Wanted Sales Executives to Promote School Books. Any Graduate with 2 to 3Y. Exp. with 2-Wheeler. Salary 15-25K+ TA+ Incentives. Whatsup Resume 8886436978.

DRIVERS

TIRUPATI - DRIVER Required for Local Duties must Possess a Valid Driving Licence. Salary. 15000/- per month. ✆97033 58869.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768.

HEALTH & CARE ఆరోగ్యమే మహాభాగ్యం

HEALTH & CARE

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ యూరాలజీ & ఐవిఎఫ్ సెంటర్ 548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. 0877-2220244, 7659077770
కిడ్నీలో రాళ్ళు? ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్లు, కోత లేకుండా చికిత్స
కిడ్నీ, మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు
యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపీ, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్
Dr. K.HARSHA MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS CONSULTANT UROLOGIST & ANDROLOGIST

AYURVEDIC

శ్రీగురుదత్తా ఆయుర్వేదిక్ & పంచకర్మ క్లినిక్, డా॥కె. సుగుణ M.D.(Ayu) గారిచే వెన్నెముక అరిగిపోవడం, సయాటికా, దీర్ఘకాలికమైన మెడ, భుజము, నడుము మోకాలి, మడమ నొప్పులకు మా దగ్గర ఆపరేషన్ లేకుండా తగ్గించే ఆయుర్వేదిక్ న్యూరోథెరపీ చికిత్స ఇవ్వబడును. #151, సాయిరాం స్ట్రీట్ & 4-4-543, నెహ్రూనగర్, తిరుపతి. 6281603996, 9642806134.

DENTAL

మేఘన దంత వైద్యశాల 18-2-91/B, అశోక్‌నగర్, తిరుపతి. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో Dental Implants మరియు 10% రాయితీ ఇవ్వబడును. TTD, POSTAL, APSPDCL ఉద్యోగులకు రీయింబర్స్‌మెంట్ మరియు రాష్ట్ర ప్రభుత్వ, APSRTC, యూనివర్శిటీ ఉద్యోగులకు క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ డా॥ ఎం.హేమాద్రి, MDS 0877-2248330 7893327036

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్ సంతాన సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యం 0877-2222606 7337556382

PAEDIATRIC

శ్రీ విష్ణు చిల్డ్రన్స్ హాస్పిటల్ డా॥ కె.కీర్తన MD Pediatrics, SVMC, Ex-Senior Resident RUIA - Fellowship in Neonatology 24 గంటల అత్యవసర చికిత్స • NICU • PICU • వెంటిలేటర్ • CPAP, SURFACTANT 6303553359

CARDIOLOGY

వెంకటరమణ హార్ట్ & మెటర్నిటి హాస్పిటల్ డి.నెం. 10-3-206/ఎ3/ఎ, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. 0877-2258183, 9490109100
ప్రముఖ గుండె వైద్య నిపుణులు డా॥ సి.వెంకటరమణ ఎం.డి.,డి.ఎం.,(కార్డియాలజీ)
సంపూర్ణ గుండె చికిత్స; ఇసిజి, 2డి ఇకో & కలర్ డాప్లర్; పీడియాట్రిక్ (చిన్నపిల్లలు) గుండె స్కానింగు; టియం.టి, హోల్టర్; ఏంజియోగ్రామ్, ఏంజియోప్లాస్టి; పేస్‌మేకర్ ఇంప్లాంటేషన్; వెంటిలేటర్ సదుపాయం; 24 గం॥ ఐసియు
ప్రముఖ స్త్రీ వైద్య నిపుణులు డా॥ ఆర్.నిరుపమ ఎం.బి.బి.ఎస్., డిజిఓ
స్త్రీలకు & అడోలెసెంట్ కేర్ క్లినిక్; పిల్లలు లేనివారికి చికిత్స; నార్మల్ డెలివరీ & సిజేరియన్ ఆపరేషన్లు; అల్ట్రాసౌండ్ స్కానింగ్; ల్యాపరోస్కోపి & క్రయోథెరపి
EHS, WJHS, ALL TYPES OF INSURANCES AVAILABLE APSPDCL ప్రభుత్వ ఉద్యోగస్తులకు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు
24 గంటలు ఎమర్జెన్సీ, ICU Cathlab, CTOT, Advanced Surgical OT, Labour Room సౌకర్యం కలదు

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా॥ ఎన్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st రైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

సూర్య మల్టీ స్పెషాలిటీ & ఎమర్జెన్సీ హాస్పిటల్ చెస్ట్, అలెర్జీ & గైనకాలజీ ★ఊపిరితిత్తులు, ★ఆస్తమా ★నెమ్ము ★ఇ.ఎన్.టి., 24 గంటల అత్యవసర కేసులు చూడబడును
డా॥ ఎస్.సూర్యప్రకాష్ MBBS, DNB(Pulmonology), DTCD, FCCP
డా॥ జి.మాధవి MBBS, DGO, DNB (OBG & GYN.)
10-13-516, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. 0877-2229444, 9247779341

RHEUMATOLOGY

డా॥ దామోదరం, MD, DM (NIMS), సీనియర్ రుమటాలజిస్ట్, కీలవాతం నిపుణులు, శుభోదయ రుమటాలజీ హాస్పిటల్, Opp: Raj Tyres, రామానుజ సర్కిల్ దగ్గర, తిరుచానూరు రోడ్డు, తిరుపతి. సంప్ర: 77023 22499.

NEURO

సుధాకర్ న్యూరో క్యూర్
పక్షవాతం, మూర్ఛ వ్యాధి; తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి; నరములు, కండరముల జబ్బులు; మెదడు & వెన్నెముక ఇన్‌ఫెక్షన్; తల, కాళ్లు చేతులు వణుకుట; మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు
డా॥ యమ్. సుధాకర్ రావు MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS) CONSULTANT NEUROLOGIST మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు
10-3-206/ఎ2, వెంకటరమణ హార్ట్ మెటర్నటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి 0877-2250600 9246770603

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర॥ పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రాఘవేంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

డా॥ నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు ... ✆ 94944 03825.

రవి న్యూరో & ఎమర్జెన్సీ హాస్పిటల్ 24 గం॥ స్ట్రోక్ కేర్ సెంటర్ పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలకు సంప్రదించండి. డా॥ రవిశేఖర్‌రెడ్డి MD, DM (న్యూరో) 576, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 0877-2226668, 9394831151

డా॥ గండికోట ... 80999 37392, 80999 37393.

EENADU CLASSIFIEDS B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/- Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే ... 80085 13290 మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి B/W: రూ. 600 Colour: రూ. 800 ప్రకటనలపై 5% GST వర్తించును

HAIR CARE

హార్మ స్కిన్ & హేర్ క్లినిక్ 208, ... 96666 30626 ... Hair Loss, PRP, Skin Whitening, Pimple, Scar, Nail & Allergy Treatments.

PSYCHIATRIST

Dr. కె. ..., MD (Psy). మానసిక వైద్య నిపుణులు ... తిరుపతి. ✆ 95025 29719.

'తిరుమల పవిత్రతను దెబ్బతీస్తున్న వైకాపా'

ప్లకార్డులు ప్రదర్శిస్తున్న కూటమి నాయకులు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: దేవుడంటే భయం, భక్తి లేనివారికి వైకాపా పాలనలో పదవులు ఇచ్చి తిరుమల పవిత్రతను దెబ్బతీశారని కూటమి నాయకులు ధ్వజమెత్తారు. దేవతానగర్ పార్టీ కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి పఠాన్‌ఖాదర్‌ఖాన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు ప్రసాద్‌బాబు మాట్లాడుతూ.. వైకాపా నాయకులు వేంకటేశ్వర స్వామిని అడ్డంపెట్టుకుని మండలిలో రాజకీయాలు చేసేందుకు యత్నిస్తున్నారన్నారు. సీఎం హోదాలో జగన్‌మోహన్‌రెడ్డి మాడవీధుల్లో చెప్పులు వేసుకుని తిరగడం క్షమించరాని విషయమన్నారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మాట్లాడుతూ.. వైకాపా పాలనలో ఎవరు ప్రశాంతంగా జీవించలేదన్నారు. మండలిలో వైకాపా ఎమ్మెల్సీల ప్రవర్తన బాధాకరంగా ఉందని భాజపా పార్లమెంట్ అధ్యక్షుడు సాయిలోకేశ్ అన్నారు. జనసేన రాయలసీమ కోకన్వీనర్ జి.రాందాస్‌చౌదరి, కూటమి నాయకులు నరసింహారెడ్డి, శివరామ్, ప్రశాంత్, సురేంద్రయాదవ్, రామకృష్ణాచారి, ఎస్.ఎ. మస్తాన్, ఎస్.ఎం.రఫి, రాధ తదితరులు పాల్గొన్నారు.

ప్రియుడితో భార్య పరారీ..
భర్త ఆత్మహత్యాయత్నం

చౌడేపల్లె, న్యూస్‌టుడే: ప్రియుడితో భార్య పరారీ కావడంతో, ఆమె భర్త ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. చౌడేపల్లె మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళకు, భరత్ అనే యువకుడికి వివాహేతర సంబంధం కొనసాగుతోంది. ఆమె భర్త గమనించి పలుమార్లు మందలించాడు. ఇటీవల వారిద్దరూ తమిళనాడు వెళ్లిపోయారు. విషయం తెలుసుకున్న భర్త ఆమె వద్దకు వెళ్లి రావాలని కోరగా.. బెదిరించి పంపించేశారు. దీంతో బాధితుడు శనివారం చౌడేపల్లె సింగిల్ విండో కార్యాలయం సమీపంలో పెట్రోలు పోసుకుని నిప్పంటించుకునేందుకు యత్నించాడు. స్థానికులు గుర్తించి ఆపారు. తనకు, బిడ్డలకు ప్రాణహాని ఉందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

జువైనల్ హోమ్‌కు బాలుడు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడిని రిమాండ్‌కు పంపామని ఇన్‌ఛార్జి డీఎస్పీ కృష్ణమోహన్ శనివారం తెలిపారు. సంఘటన జరిగినప్పటి నుంచి బాలుడు పరారీలో ఉన్నాడని, అతడిని శనివారం మదనపల్లె మార్గంలో అరెస్ట్ చేశామన్నారు. ఆపై తిరుపతిలోని బాల నేరస్థుల కారాగారానికి తరలించామని చెప్పారు. ఈ కేసులో పురోగతి సాధించిన సీఐ యుగంధర్, ఎస్ఐ లోకేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

గొర్రెలు వస్తున్నాయని.. వృద్ధుడిపై హత్యాయత్నం

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: గొర్రెల విషయంలో తలెత్తిన వివాదంలో ఓ వృద్ధుడిపై దాడి చేసిన ఘటన బి.కొత్తకోట మండలంలో జరిగింది. రఘునాథపురానికి చెందిన కృష్ణప్ప, ఆయన భార్య కృష్ణమ్మ గొర్రెలు మేపుకొని జీవనం సాగిస్తున్నారు. గొర్రెలు వెళ్తుండగా అదే గ్రామానికి చెందిన తిమ్మిరెడ్డి, బాబురెడ్డి అడ్డుకున్నారు. తమ ఇంటి ముందు నుంచి తీసుకెళ్లొద్దని గొడవకు దిగారు. శుక్రవారం రాత్రి కృష్ణమ్మపై తిమ్మిరెడ్డి కుటుంబ సభ్యులు దాడి చేశారు. ఆమె బి.కొత్తకోట పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఉదయం విచారణ చేపడతామని వారు పంపిచేశారు. శనివారం ఉదయం కృష్ణప్పపై మళ్లీ దాడి చేశారు. తీవ్రగాయాలు కావడంతో ఆయన కోమాలోకి వెళ్లిపోయారు. మదనపల్లె ఆసుపత్రి నుంచి ఆయనను తిరుపతి ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు చెప్పారు.

23న డీఆర్‌డీఏ ఉద్యోగ మేళా

తిరుపతి : జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సీడాప్ ఆధ్వర్యంలో స్థానిక డీఆర్‌డీఏ కార్యాలయంలోని టీటీడీసీ ప్రాంగణంలో సోమవారం కోటక్ మహీంద్ర మైక్రో ఫైనాన్స్ సంస్థలో 'ట్రైనింగ్ సెంటర్ ఆఫీసర్' భర్తీకి ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు డీఆర్‌డీఏ పీడీ శోభన్‌బాబు శనివారం ప్రకటనలో తెలిపారు. వివిధ మండలాల్లో 49 వరకు ఖాళీలు భర్తీ చేస్తారని, 87124 95517ను సంప్రదించాలన్నారు.

(c) eenadu

ఆదర్శ పాఠశాలల్లో ప్రవేశాలకు 31 వరకు గడువు

రామాపురం, న్యూస్‌టుడే: మండలంలోని ఆదర్శ పాఠశాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆరో తరగతిలో ప్రవేశం కోసం ఈ నెల 23 నుంచి మార్చి 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ శ్యామలాదేవి శనివారం ఓ ప్రకటనలో కోరారు. దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా సమర్పించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలు రూ.125, బీసీలు రూ.200 ఫీజు ఆన్‌లైన్‌లో చెల్లించి దరఖాస్తు చేసుకుని ఆ పత్రాలను పాఠశాలల్లో అందజేయాలన్నారు.

బాధ్యతల స్వీకరణ

రామాంజనేయులు

చిన్నమండెం, న్యూస్‌టుడే: నూతన తహసీల్దారుగా ఎస్. రామాంజనేయులు శనివారం బాధ్యతలు చేపట్టారు. కలెక్టరేట్‌లో పనిచేస్తున్న ఆయన్ను డిప్యుటేషన్‌పై ఇక్కడ నియమించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, రైతుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు.

రాయచోటి

• రాయచోటి • పీలేరు

ఆలయ అభివృద్ధికి వితరణ

సంబేపల్లె, న్యూస్‌టుడే: దుద్యాల గ్రామంలో కొలువైన శ్రీ కొత్తపల్లమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి దాతలు రూ.1,00,116 నగదును శనివారం వితరణగా అందజేశారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. దుద్యాల గ్రామం పొట్టిరెడ్డిగారిపల్లెకు చెందిన బిల్లం భాస్కర్‌రెడ్డి, కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి పనులకు ఈ నగదు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను.. ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు.

విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేస్తున్న దాతలు

ప్రతిజ్ఞ చేయిస్తున్న పురపాలక కమిషనర్ రవి

స్వచ్ఛ రాయచోటికి సహకరించాలి

రాయచోటి పట్టణం: స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా చెత్త రహిత పాలన కోసం పురపాలక పరిధిలో శనివారం కమిషనర్ జి.రవి ఆధ్వర్యంలో.. అధికారులు పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు, సచివాలయ సిబ్బందితో కలిసి మున్సిపల్ కార్యాలయం నుంచి బస్టాండ్ సర్కిల్ వరకు అవగాహన ప్రదర్శన నిర్వహించారు. మెప్మా నాయకులు, స్వచ్ఛత కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. అనంతరం సిబ్బందితో కమిషనర్ ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛ రాయచోటికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన ఆకాంక్షించారు.

వీరభద్రాలయంలో ఘనంగా ధ్వజావరోహణ

రాయచోటి, న్యూస్‌టుడే: శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి ఆలయంలో ధ్వజావరోహణ జరిగింది. పాలక మండలి సభ్యులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహాపూర్ణాహుతి నిర్వహించి కంకణ విసర్జన చేశారు. స్వామి, అమ్మవారికి వసంతోత్సవాన్ని జరిపించారు. ఆలయ ఈవో వెంకటరమణారెడ్డి, కమిటీ ఛైర్మన్ మనోజ్‌కుమార్, సభ్యులు, స్థానిక, కన్నడ భక్తులు పాల్గొన్నారు.

మహాపూర్ణాహుతి నిర్వహిస్తున్న అర్చకులు, వేదపండితులు

ఆంజనేయ స్వామికి వెండి కవచాల వితరణ

అర్చకులకు వెండి కవచాలు అందజేస్తున్న శ్రీధర్ దంపతులు

సంబేపల్లె, న్యూస్‌టుడే: స్థానిక రామాలయంలో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామికి సంబేపల్లె వాస్తవ్యులైన సరస్వతి శ్రీధర్ సరిత దంపతులు వారి కుటుంబ సభ్యులు వెండి కవచాలు అందజేశారు. శనివారం వారు రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులకు వెండి హస్త ద్వయం, పాద యుగ్మం, గద, గంట, కిరీటం, వాలము కుచ్చు అందజేశారు. అర్చకులు వాటికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ఆలయంలో భద్రపరిచారు.

పోనీ.. ప్రజలేగా పోయేది..?

✦ మరమ్మతులకు గురై ఏళ్లు
✦ ప్రశ్నార్థకంగా జల వనరుల నిర్వహణ
✦ వెంటాడనున్న తాగునీటి కష్టాలు

గాలివీడు మార్గంలో చేతిపంపు దుస్థితి

వృథాగా పోతున్న తాగునీరు

న్యూస్‌టుడే, రాయచోటి, గ్రామీణ

రాయచోటి పట్టణంలో నీటి వనరులకి సరైన వ్యవస్థ లేదు.. పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు.. తరచూ పైపులైన్లు దెబ్బతింటున్నాయి.. దీంతో వారానికి సారి వచ్చే తాగునీరు పదిరోజులైనా రావడం లేదు.. ఫలితంగా ప్రజలు నీటి ట్యాంకర్లను ఆశ్రయించాల్సి వస్తోంది.. బిందెకు రూ.7 నుంచి రూ.10 చొప్పున నెలకు ఓ కుటుంబానికి కనీసం అదనంగా రూ.3 వేలు భారం పడనుంది.. మరోవైపు వేసవి కష్టాలు పట్టణ వాసులను వెంటాడనున్నాయి.. మరమ్మతుకు గురైన నీటి వనరులను వినియోగంలోకి తెచ్చే విషయంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు.

స్థానిక జల వనరులపై నిర్లక్ష్యం.. పట్టణంలో 154 నీటి బోర్లు, చేతి పంపులు ఉన్నాయనేది అధికారుల అంచనా. చాలా ఏళ్ల క్రితం వెలిగల్లు నీరు అందుబాటులో లేనప్పుడు అప్పటి ప్రభుత్వాలు పట్టణ వాసుల దాహార్తి తీర్చడానికి బోర్లు వేసి కొన్నిచోట్ల చేతి పంపులు, మరికొన్ని చోట్ల మోటార్లు బిగించి నీటి ట్యాంకులు ఏర్పాటు చేశారు. అయితే వెలిగల్లు నీరు పట్టణానికి సరఫరా మొదలవడంతో ఈ వనరులను అధికారులు పట్టించుకోలేదు. దీంతో అవి మరమ్మతుకు గురై ఏళ్లుగా నిరుపయోగంగా ఉన్నాయి. సుమారు 60 బోర్లు, చేతిపంపులు చెడిపోయాయి. ప్రస్తుతం వెలిగల్లు నీరు పట్టణంలో సరిపడా సరఫరా జరగడంలేదు. దెబ్బతిన్న బోర్లు, చేతిపంపులకు మరమ్మతులు చేయించి అందుబాటులోకి తెస్తే కొంతమేరైనా పట్టణ ప్రజల నీటి అవసరాలు తీర్చొచ్చు.

పురపాలికలో ఇలా..
పట్టణ జనాభా: 1.3 లక్షలు

✦ నివాసాలు: 34 వేలు
✦ ప్రధాన నీటి వనరు: వెలిగల్లు జలాశయం
✦ నిత్యం సరఫరా అవుతున్న నీరు: 90 లక్షల లీటర్లు
✦ నీటి సరఫరా పైపులైన్లు: 120 కి.మీ
✦ ఇంకా వేయాల్సినవి: 30 కి.మీ
✦ కుళాయి కనెక్షన్లు: 18 వేలు
✦ బోర్లు, చేతిపంపులు: 154
✦ నిరుపయోగంగా ఉన్నవి: 60

ఆగని వృథా.. అసలే పట్టణ అవసరాలకు సరిపడా నీటి సరఫరా జరగడం లేదు. ఒక.. సరఫరా చేస్తున్న దానిలో సుమారు 30 శాతం వృథాగా పోతోంది. ఫలితంగా నిత్యం 5 లక్షల లీటర్ల నీరు వృథా అవుతోంది. ముఖ్యంగా నాలుగు కుళాయిల వీధి, మాసాపేట, ఎస్‌ఎన్‌కాలనీ, రాజుల కాలనీ, రవి హాల్ పరిసర ప్రాంతాలు, కొత్తపల్లె, కె.రామాపురం, గాలివీడు రోడ్డు మార్గం, మదనపల్లె రోడ్డు, చిత్తూరు రోడ్డు పరిసర ప్రాంత ప్రజలు గుక్కెడు తాగునీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

మరమ్మతులు చేయిస్తాం..
పట్టణంలో స్థానికంగా ఉన్న నీటి వనరులను గుర్తించాం. దెబ్బతిన్న వాటికి మరమ్మతులు చేయిస్తున్నాం. పట్టణంలో నీటి సరఫరా మెరుగవడానికి చర్యలు చేపట్టాం. పైప్‌లైన్ల నుంచి నీరు వృథా అవకుండా చూస్తాం. దెబ్బతిన్న పైప్‌లైన్లు గుర్తించి మరమ్మతులు చేయిస్తాం. **- జి.రవి, కమిషనర్**

మేమున్నాం.. మీకు తోడుగా..
(10 AM TO 1 PM)
రాయచోటి : 9703622242
పీలేరు : 8008574958
చిన్నమండెం: 9440170752

న్యూస్‌టుడే, కంభంవారిపల్లి: సమస్య: గర్నిమిట్టలో కోళ్ల వ్యర్థాలు ఊరి పక్కనే వేస్తున్నారు.
-రాజశేఖర్, స్థానికుడు
సమాధానం: కోళ్ల వ్యర్థాలు దూరంగా వేసేలా చూస్తాం. **-సునీత, పంచాయతీ కార్యదర్శి**

మురుగునీటి కాలువ శుభ్రం

స్థానిక రాజావీధిలోని మురుగునీటి కాలువలో చెత్త, ప్లాస్టిక్ కవర్ల సమస్యపై పంచాయతీ కార్యదర్శి శైలజ స్పందించారు. కాలువ శుభ్రం చేయించి ప్రజలకు ఇబ్బంది లేకుండా అక్కడ బ్లీచింగ్ చల్లించారు.
-న్యూస్‌టుడే, కలకడ

కంప తొలగింపు

స్పందనకు వందనం

చిన్నమండెంలోని ఎస్టీకాలనీ నుంచి నాగిరెడ్డి కాలనీ మధ్య రోడ్డును కప్పేసిన కంపచెట్ల సమస్యపై డిప్యూటీ ఎంపీడీవో శ్రీధర్‌కుమార్‌రెడ్డి శనివారం స్పందించారు. సిబ్బందిచే వాటిని తొలగింపజేశారు.
- న్యూస్‌టుడే, చిన్నమండెం

చెత్త, వ్యర్థాలు శుభ్రం

'మా ఊళ్లో ఇంతే' శీర్షికన ప్రచురితమైన చిత్ర కథనంపై ఎంపీహెచ్ఈవో వేణుగోపాల్‌రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ రవిశంకర్ స్పందించి సిబ్బందిచే వాటిని తొలగింపజేసి బ్లీచింగ్ చల్లించారు. చేపల మార్కెట్‌కు వెళ్లి.. వ్యర్థాలు రోడ్డు సమీపంలో గానీ కాల్వల్లోగానీ వేయరాదని వ్యాపారులను హెచ్చరించారు.
- న్యూస్‌టుడే, రాయచోటి పట్టణం

బస్టాండుకు బస్సులొచ్చాయ్

ఆర్టీసీ బస్టాండులో నిర్దేశించిన పాయింట్‌లో మదనపల్లె-2 డిపో బస్సులు నిలుపుతున్నారు. 'ఈనాడు'లో శనివారం 'బస్సు.. వస్తే ఒట్టు' శీర్షికన చిత్ర కథనం ప్రచురితమైంది. ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సులు.. నిర్దేశిత బస్టాండులోకి వెళ్లాలని ఆదేశించారు. అవి బస్టాండులోకి రావడంతో ఇక్కట్లు తప్పాయని ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. **-న్యూస్‌టుడే, గాలివీడు**

'బీమా సంకల్ప్' లక్ష్యాన్ని సాధించాం

ఇన్‌స్పెక్టర్ రామ్మోహన్‌రెడ్డిని సత్కరిస్తున్న ఉద్యోగులు

పీలేరు, న్యూస్‌టుడే: తపాలాశాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న బీమా సంకల్ప్‌లో పీలేరు డివిజన్ లక్ష్యాలు సాధించిందని పీలేరు తపాలా ఇన్‌స్పెక్టర్ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక తపాలా కార్యాలయంలో లక్ష్యసాధన చేయడంలో కృషి చేసిన రామ్మోహన్‌రెడ్డిని సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ.. బీమా సంకల్ప్ 3.0 డ్రైవ్‌లో పీలేరు డివిజన్ రూ.40 లక్షల ప్రీమియం చెల్లించిందని, ఇందులో క్షేత్రస్థాయి ఉద్యోగుల కృషి ఉందన్నారు. పీలేరు సబ్‌డివిజన్ పరిధిలో 200 నుంచి 250 గృహాలకు బీమా రక్షణ కల్పించామని చెప్పారు. గ్రామీణ ప్రజలకు జీవిత బీమా, ఆర్థిక భద్రతను అందించడంలో ఇది ఒక ప్రధానమైన ముందడుగని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ తపాలా బీమా (ఆర్‌పీఎల్ఐ) కింద 250 గృహాలకు బీమా కల్పిస్తూ రూ.కోటి నూతన వ్యాపారం సాధించడం అభినందనీయమన్నారు. అత్యుత్తమ పనితీరు కనబరిచిన బీపీఎంలు, ఏబీపీఎంలు, ఎస్పీఎంలను ఆయన సత్కరించారు.

వైభవంగా పంచామృతాభిషేకం

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: స్థానిక కోనేటివీధిలోని అయ్యప్పస్వామి ఆలయంలో శనివారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. గురుస్వాముల మంత్రోచ్ఛరణల మధ్య అయ్యప్పస్వామి వారికి జలాభిషేకం, పంచామృతాభిషేకం, పడిపూజ తదితర కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు విచ్చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. గురుస్వాములు టమాటా రామచంద్ర, శీనాస్వామి, మల్లికార్జునస్వామి, నరేష్ పాల్గొన్నారు.

విశేషాలంకరణలో అయ్యప్పస్వామి

టెంకాయ కొట్టేదెప్పుడో..?

కలికిరి-2 గ్రామ సచివాలయ భవనాన్ని వైకాపా ప్రభుత్వ హయాంలో చేపట్టారు. నిధుల మంజూరులో జాప్యంతో పనులు ఆలస్యమయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనులు పూర్తయి నేడు ప్రారంభానికి సిద్ధమైంది. ప్రస్తుతం సచివాలయ సేవలు.. ఎంపీడీవో కార్యాలయ దుకాణ సముదాయం పైభాగంలో ఇరుకైన గది నుంచే నడుస్తున్నాయి. ఫలితంగా సిబ్బంది, సచివాలయ పరిధిలోని ప్రజలకు అసౌకర్యంగా మారింది. భవన ప్రారంభానికి అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, కలికిరి**

కలగా.. వంతెన నిర్మాణం..?

మేడికుర్తి క్రాస్ నుంచి సొరకాయలపేటకు వెళ్లే మార్గంలో హంద్రీ-నీవా కాలువపై వంతెన నిర్మాణం కలగా మిగిలి పోయింది. ఈ మార్గంలో అడవిపల్లె ప్రాజెక్టుకు అనుసంధానంగా హంద్రీ-నీవా కాలువ తవ్వారు. దీనిపై వంతెన నిర్మించకపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలువలోకి దిగి మళ్లీ పైకి వచ్చే క్రమంలో వాహన చోదకులు తీవ్ర అగచాట్లు పడుతున్నారు. అధికారులు స్పందించి కాలువపై వంతెన నిర్మించాలని కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, కలికిరి గ్రామీణ

రోడ్ల వెంబడి వ్యర్థాలు.. ప్రజల అవస్థలు

కొత్తగా నిర్మించే ఇళ్ల నుంచి వచ్చే వ్యర్థాలు, మట్టిని ఎక్కడ పడితే అక్కడ పారబోస్తుండటంతో పట్టణ పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. కాల్వల్లోని మట్టి, చెత్తను సైతం ఇక్కడే వేస్తుండటంతో తీవ్ర దుర్వాసనతో స్థానికులు అవస్థ పడుతున్నారు. పట్టణం చుట్టూ రింగ్‌రోడ్డుకు అనుకుని ట్రాక్టర్లు, టిప్పర్లతో మట్టిని కుప్పలు కుప్పలుగా వేస్తుండటం, మట్టి, రాళ్ల పక్కనున్న పొలాల్లోకి చేరి సమీప రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డంపింగ్ యార్డుల్లో వేయాల్సిన వ్యర్థాలు రహదారుల పక్కన ఉండటంతో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు.
- న్యూస్‌టుడే, రాయచోటి పట్టణం

సారీ.. ఈ సిగ్నల్ కనిపించదు

పట్టణంలోని ఠాణా సర్కిల్ వద్ద గాంధీబజార్‌కు వెళ్లే మార్గంలో ట్రాఫిక్ నియంత్రణ నిమిత్తం ఏర్పాటు చేసిన సిగ్నల్ సరిగా పనిచేయడం లేదు. వాహనాలు అక్కడకు రాగానే సిగ్నల్ గుర్తులు సరిగా కనపడక చోదకులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. అసలు ఎటు వెళ్లాలో అర్థం కాక సతమతమవుతున్నారు. దీనికితోడు సిగ్నల్ లైట్లలో కొన్ని పగిలిపోయి, దుమ్ముధూళి చేరి అధ్వానంగా మారాయి. వీటిని చూస్తే అసలు ఇవి సిగ్నల్ లైట్లేనా అనే అనుమానం కలుగుతుంది.
- న్యూస్‌టుడే, రాయచోటి

కంకర తేలి.. గుంతలు పడి

టి.పసలవాండ్లపల్లె పంచాయతీ పరిధిలోని తుమ్మల గొంది-కలిచెర్ల రహదారి గుంతలు పడి, కంకర తేలి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ రహదారి దుస్థితిని పట్టించుకునే వారే కరవయ్యారు. రహదారి పూర్తిగా దెబ్బతింది. అడుగు లోతు గుంతలు పడటంతో ఎప్పుడే ప్రమాదం జరుగుతుందోనని ద్విచక్ర వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఆరు కిలోమీటర్ల పొడవునా ఈ రహదారి ఇలానే ఉండటం గమనార్హం. ఫలితంగా ఆయా గ్రామాల ప్రజల బాధలు వర్ణనాతీతం.
-న్యూస్‌టుడే, గుర్రంకొండ

పాడిరైతుల సంక్షేమమే లక్ష్యం

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: పాడిరైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పశు సంవర్ధకశాఖ జేడీ డాక్టర్ గుణశేఖర్ పిళ్లై అన్నారు. శనివారం రాయచోటి పట్టణంలోని స్థానిక పశు సంవర్ధకశాఖ కార్యాలయంలో పశు మందుల పంపిణీ కార్యక్రమం జరిగింది. పశు వైద్యశాలలకు కేటాయించిన మందులను సిబ్బందికి జేడీ అందజేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా పశు మందుల కొరత లేదన్నారు. పశు సంవర్ధక శాఖలో అమలవుతున్న సంక్షేమ పథకాలను పాడి రైతులకు అందేలా సిబ్బంది కృషి చేయాలని సూచించారు. డీడీ మాలకొండయ్య, ఏడీలు, పశు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

కలకడ: కోన సీఆర్‌సీ కేంద్రంలో శనివారం ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. సీఆర్‌సీ ప్రధానోపాధ్యాయులు ఖలీల్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు వృత్తి ధర్మంలో ఉత్తమ ప్రతిభ కనబరిచారని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

కొనసాగిన విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు

చిన్నమండెం: స్థానికంగా నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయంలో జరుగుతున్న విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాల్లో భాగంగా శనివారం గణపతి పూజ, కలశస్థాపన, కలశారాధన, హోమాలు నిర్వహించారు. పూజల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఘనంగా పోలేరమ్మ జాతర

గాలివీడు, న్యూస్‌టుడే: శెట్టివారిపల్లి వద్ద పోలేరమ్మ జాతర ప్రత్యేక పూజలతో శనివారం ప్రారంభించారు. అమ్మవారికి పట్టువస్త్రాలు ధరింపజేసి పూలతో అలంకరించారు. రాత్రి ఉత్సవాలకు చాందినీ బండ్లను విద్యుత్తు దీపాలతో చక్కగా అలంకరించారు.


గాలివీడు: ఆకట్టుకున్న చాందినీ బండి

బాల్య వివాహాలపై అవగాహన అవసరం.. లక్కిరెడ్డిపల్లె న్యూస్‌టుడే: బాల్య వివాహాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్సై శోభ తెలిపారు. బాల్య వివాహ విముక్తి రథం లక్కిరెడ్డిపల్లెకు చేరుకున్న సందర్భంగా శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అంగన్‌వాడీ కార్యకర్తలతో ఆమె ప్రతిజ్ఞ చేయించారు.

పోలేరమ్మ ఆలయంలో పూజలు.. గుర్రంకొండ: తలారివాండ్లపల్లెలో నూతనంగా నిర్మించిన పోలేరమ్మ ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. హోమం, దీప స్తంభ ప్రతిష్ఠ, శిఖర కలశ ప్రతిష్ఠ, విగ్రహ ధాన్యాధివాసం, మంగళహారతి, తీర్థప్రసాదాలు, గణపతి హోమం తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. అగ్నిప్రతిష్ఠ ప్రత్యేకంగా నిర్వహించారు.

రూ.1.25 లక్షల రికవరీ.. కలికిరి: మండలంలోని 14 పంచాయతీల్లో 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద జరిగిన పనులకు సంబంధించి రూ.1.26 లక్షల రికవరీకి ఆదేశించినట్లు డ్వామా పీడీ వెంకటరత్నం తెలిపారు. శనివారం ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజావేదిక ఎంపీడీవో భానుమూర్తిరావు అధ్యక్షతన జరిగింది. మండలంలో రూ.9.65 కోట్లతో 1,466 పనులు చేపట్టగా.. ఇందులో రూ.1.15 లక్షల రికవరీ, రూ.8,500 జరిమానా విధించామన్నారు. ఏపీడీ శ్రీనివాసులు, ఏపీవోలు సుజాత, మంజుల, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

మాతృభాష మానవజాతికి మణిహారం

పీలేరు.. ప్రదర్శనలో విద్యార్థులు, అధ్యాపకులు

పీలేరు, న్యూస్‌టుడే: మాతృభాష మానవజాతికి మణిహారమని ఎంపీడీవో శివశంకర్, మదనపల్లె ఉప విద్యాధికారి లోకేశ్వరరెడ్డి అన్నారు. శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. తెలుగుభాషా సమితి అధ్యక్షులు మురళీధర్‌రాజు, ఎంఈవో పద్మావతి, ప్రధానోపాధ్యాయులు జైపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు నాగమణి, భాస్కర్, నరసింహులు, మనోహర్, శివకుమార్ సీఆర్పీ అశోక్ పాల్గొన్నారు. **కలకడ:** విద్యార్థుల్లో భాషా చైతన్యం రావాలని అవధాని, తెలుగు పండితులు లోకాజగన్నాథ శాస్త్రి, కవి, రచయిత విజయభాస్కర్‌రెడ్డి సూచించారు. బాటవారిపల్లె ఉన్నత పాఠశాలలో నన్నయ్య, ఎర్రన, తిక్కన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అతిథులు విజయభాస్కర్‌రెడ్డి, వీరవసంత రాయులను శాలువా, పూలమాలలతో సత్కరించారు.

మదనపల్లె వెళ్లాలా.. ఆటో ఎక్కాల్సిందే

✦ రూ.30 నుంచి రూ.50 ఇవ్వాలి ✦ రాత్రి తొమ్మిది దాటితే డబుల్ 'రేట్' ✦ పీలేరు ప్రజలకు తప్పని ఇబ్బందులు

న్యూస్‌టుడే, పీలేరు

పీలేరు ప్రజలు మదనపల్లె బస్సులు ఎక్కాలంటే తప్పకుండా రూ.30 నుంచి రూ.40 చెల్లించి ఆటోలో బస్టాండుకు వెళ్లాల్సి వస్తోంది. . పీలేరులో రెండేళ్లుగా మదనపల్లె, చిత్తూరు మార్గాల్లో రైల్వే వంతెనల పనులు జరుగుతున్న విషయం విదితమే.. ఆయా పనులు నేటికీ పూర్తికాకపోవడంతో వాహనదారులు, చోదకులు, ప్రయాణికులు, స్థానికులు పడుతున్న తిప్పలు చెప్పనలవికావు..

✦ మదనపల్లె మార్గంలో వంతెన నిర్మాణానికి ఎలాంటి అభ్యంతరం లేనందున పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ వంతెనపై అడ్డుగా.. గుత్తేదారుడు సిమెంటు గడ్డర్లు ఏర్పాటు చేస్తున్నాడు. ఎనిమిది నెలలుగా మదనపల్లె మార్గంలో పనులకు ఇబ్బందిగా ఉంటుందని నిలిపేశారు. తిరుపతికి వెళ్లే బస్సులు విధిగా మదనపల్లె మార్గంలో కడప మార్గం వరకు వచ్చి సర్వీసులో రోడ్డు దిగి పీలేరు బస్టాండుకు వెళ్తున్నాయి. ఇందువల్ల పీలేరు పట్టణ ప్రజలు బస్టాండుకు వచ్చి తిరుపతికి, మదనపల్లెకు వెళ్లాలంటే తప్పకుండా ఆటోలో రావాల్సిందే.

మదనపల్లె మార్గంలో వచ్చి కడప మార్గంలో బస్టాండుకు వెళ్తున్న పల్లెవెలుగు బస్సు

✦ మదనపల్లెకు వెళ్లే ప్రయాణికులు బస్టాండులో బస్సు బయలుదేరినప్పటి నుంచి రైల్వే స్టేషన్ వరకు స్టేజీల్లో ఎక్కి మదనపల్లెకు వెళ్లేవారు. పట్టణంలో ఆటో చోదకులు కనీసం రూ.30 నుంచి రూ.50 వరకు దూరాన్ని బట్టి వసూలు చేస్తున్నారు. రాత్రి ఎనిమిది దాటితే డబుల్ రేటు ఇవ్వాలి. లేకుంటే అర్ధరాత్రి అగచాట్లు తప్పవు.

✦ ప్రజలు బస్సు ఛార్జీతో పాటు ఆటో ఛార్జీలు సైతం భరించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో తిరుపతికి వెళ్లే ప్రయాణికులు పట్టణంలో కామాటంపల్లె నుంచి బస్టాండు వరకు ఎక్కడ ఎక్కినా తిరుపతి టిక్కెట్టు తీసుకుంటే అదనపు ఛార్జీ వసూలు చేయకుండా బస్సుల్లో అనుమతించేవారు. ప్రస్తుతం ఆటోలకు అదనంగా చెల్లించాలంటే ఇబ్బంది పడుతున్నారు. వంతెన పనులు పూర్తయ్యే వరకు ఇబ్బంది తప్పదని అధికారులు చెబుతున్నారు.

గ్రామాల పరిశుభ్రతే లక్ష్యం

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామాల పరిశుభ్రతే లక్ష్యంగా ప్రభుత్వం స్వచ్ఛ రథాలను ప్రవేశపెట్టిందని ఏపీఐఐసీ డైరెక్టర్ కొండా భాస్కర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. శనివారం కాటిమాయకుంట గ్రామంలో స్వచ్ఛ రథాన్ని మండల అధికారులు, తెదేపా నాయకులు సంయుక్తంగా ప్రారంభించారు. ఎంపీడీవో పరిపూర్ణ అరుంధతి, డిప్యూటీ ఎంపీడీవో సురేష్‌బాబు, తెదేపా నాయకులు పాల్గొన్నారు. **రామాపురం:** మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ రమేష్‌రెడ్డి.. స్వచ్ఛరథాన్ని ప్రారంభించారు. **గుర్రంకొండ:** ఎంపీడీవో పరమేశ్వర్‌రెడ్డి.. తెదేపా మండల అధ్యక్షుడు నాయిని జగదీష్‌కుమార్‌తో కలిసి స్వచ్ఛరథాన్ని ప్రారంభించారు. ఉప ఎంపీడీవో శ్రీహరి, కార్యదర్శి నిస్సార్, తెదేపా నేతలు రామయ్య, చలమారెడ్డి, మురళి, తారక, రంజిత్, శ్రీనివాసులు, వైఎస్. రెడ్డెప్పరెడ్డి, బాషా పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లె:** ఎంపీడీవో రెడ్డెన్న, తెదేపా మండల అధ్యక్షుడు మదన్‌మోహన్, ఏఎంసీ ఛైర్మన్ షఫీనాయక్.. అనంతపురం గంగమ్మ ఆలయ ప్రాంత పరిసరాలు శుభ్రం చేశారు. ఉత్సవ కమిటీ ఛైర్మన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. **వాల్మీకిపురం:** మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛరథాన్ని మార్కెట్ కమిటీ ఛైర్మన్ చంద్రమౌళి, మండల పార్టీ అధ్యక్షుడు దామురెడ్డి ప్రారంభించారు. ఎంపీడీవో మనోహర్‌రాజు, మాజీ సర్పంచి రాజేంద్రాచారి, నాయకులు నారాయణ, రమేష్, మురళి, బొక్కసం రామకృష్ణ, సయ్యద్ పాల్గొన్నారు. **సంబేపల్లె:** పాలఏకిరి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ నాగేశ్వరనాయుడు.. కార్యాలయం నుంచి జాతీయ రహదారిపై విద్యార్థులు, అధికారులతో కలిసి ర్యాలీ చేశారు. **కలికిరి:** జంగమ సంక్షేమ సంఘం ఛైర్మన్ చంద్రశేఖర్, డీఎల్‌పీవో రాధమ్మ, డీఎల్‌డీవో లక్ష్మీపతి.. ప్రసాద్ టాకీస్ నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఆపై అక్కడే మానవహారం ఏర్పాటు చేసి అందరిచే ప్రతిజ్ఞ చేశారు.

రాయచోటి గ్రామీణ: స్వచ్ఛ రథాన్ని ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION): TIRUPATI
OS.No. 326 of 2025
Dr. S. Narasimhulu ...Plaintiff
Vs
P. Sindhu and 2 others ...Defendant
TO: D-2
V.S. Pavani Gladis Daughter of Shai Suresh Benjamin, Residing at D.No. 2-1666, Mallela grounds, LBS road, Pileru Village Post and mandal,Annamaiah District.
Whereas the plaintiff has instituted a suit against you. You are here by summoned to appear in the court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some other person able to answer all such question on the date **02-03-2026** at 10-00 A.M in the forenoon answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of defence take summons that in default of you appearance on the day above mentioned the suit will be heard and determine in your absence.
Date of Hearing :02-03-2026.
G.TIRUMALA REDDY
ADVOCATE, TIRUPATI.9963918447

(c) eenadu

మదనపల్లె
• మదనపల్లె • తంబళ్లపల్లె • పుంగనూరు

ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

పుంగనూరులో బల్లలపై నంబర్లు వేస్తున్న అధ్యాపకులు

పుంగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నట్లు పరీక్షల ముఖ్య నిర్వాహకుడు గల్లా గంగాధర్‌నాయుడు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. పుంగనూరు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 332 మంది, బసవరాజ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 419 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు చెప్పారు. ఉదయం 8 గంటలకు పరీక్ష హాల్‌కు విద్యార్థులు చేరుకోవాలన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

సూచనలు చేస్తున్న డీఆర్‌డీఏ పీడీ నాగేశ్వరరావు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని డీఆర్‌డీఏ పీడీ నాగే శ్వరరావు సూచించారు. శనివారం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో జిల్లాలోని వెలుగు మహిళా సంఘాల సభ్యులకు పరిపాలన, నాయకత్వ మార్పులపై శిక్షణ ఇచ్చారు. సీఐఎఫ్ ప్రాథమిక విధులు, వీఎంఓఎస్‌పీ ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. సంస్థ ఏర్పాటు, నిర్వహణ, బలోపేతం, నాయకత్వ లక్షణాలు, సమావేశాల నిర్వహణ గురించి వివరించారు. ఏపీఎం విజయ్ కిషన్, సమన్వయకర్తలు రెడ్డెమ్మ, అనురాధ, పర్వీన్‌తాజ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మహేశ్, నాయకులు

సభ్యత్వ నమోదులో ముందుండాలి

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు లక్ష్యం పూర్తి చేసి, జిల్లాను ప్రథమస్థానంలో నిలపాలని ఆ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేశ్ అన్నారు. శనివారం గొల్లపల్లెలోని పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు పోస్టర్లు ఆవిష్కరించారు. జన సైనికులు సభ్యత్వ నమోదును యజ్ఞంలా చేపట్టాలన్నారు. నాయకులు రమ, జయరామ్, గోపీనాథ్, సుధాకర్, నరేశ్ తదితరులున్నారు. ● జనసేన సభ్యత్వ నమోదుపై కార్యకర్తలకు రాయలసీమ కోకన్వీనర్ జి.రాందాస్‌చౌదరి అవగాహన కల్పించారు.

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం.. మదనపల్లె వైద్యం: పట్టణంలోని జీఆర్‌టీ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు చిన్ని తెలిపారు. చెన్నై శంకర్ నేత్రాలయం, కుప్పం సాయి మాతా సేవాట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో పరీక్షలు చేస్తామన్నారు.

ఆహ్లాదం.. అందనంత దూరం

పుంగనూరు, మదనపల్లె పట్టణం, బి.కొత్తకోట, న్యూస్‌టుడే: పట్టణాల్లో సేద తీరుదామంటే నిలువ నీడ లేని పరిస్థితి. ప్రజల నుంచి పన్నులు వసూలు చేస్తున్న పురపాలక సంఘాలు మౌలిక సదుపాయాలు మాత్రం కల్పించలేకపోతున్నాయి. దీంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

చెరువు కట్ట దిక్కు..

జిల్లాలోని మదనపల్లె, పుంగనూరు, బి.కొత్తకోట పట్టణాల్లో చెప్పుకోదగిన పార్కు ఒక్కటీ లేదు. దీంతో సెలవు రోజు వచ్చినా ఆహ్లాదంగా గడిపే అవకాశం లేకుండా పోతోంది. పుంగనూరు పురపాలిక 16 చ.కి.మీ.

పుంగనూరు: గోకుల్‌వీధిలో అధ్వానంగా పార్కు

విస్తీర్ణంలో ఉంది. చాలా చోట్ల స్థలాలు ఖాళీగా, నిరుపయోగంగా ఉన్నాయి. మంగళం కాలనీ, ఎన్జీవో, భగత్‌సింగ్, మేలు పట్ల కాలనీల్లో విశాలమైన స్థలాలున్నాయి. వాటిలో కొన్ని ఆక్రమణకు గురవుతున్నాయి. పట్టణ ప్రజలు సేద తీరేందుకు బైపాస్‌రోడ్, పుంగమ్మ చెరువు కట్టలను ఆశ్రయిస్తున్నారు. గోకుల్ వీధిలో వ్యాయామ పరికరాలు అమర్చినా నిర్వహణ లోపించింది.

చర్యలు చేపడతాం..

పట్టణాల్లో ఉద్యానవనాలను అభివృద్ధి చేయాల్సి ఉంది. గతంలో ఖాళీ స్థలాలను పరిశీలించి పార్కుల ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాం. దానికి అనుగుణంగా చర్యలు చేపడతాం. ప్రస్తుతం ఉన్న వాటిని సక్రమంగా నిర్వహించేలా చూస్తాం. **- మధుసూదనరెడ్డి, ప్రమీల, పుర కమిషనర్లు, పుంగనూరు, మదనపల్లె**

రెండు చోట్లా అంతే..

మదనపల్లె పట్టణం 17.12 చ.కి.మీ. విస్తీర్ణంలో ఉంది. ఇక్కడ 1.80 లక్షల మంది జనాభా ఉన్నారు. ఉద్యోగులు, విద్య, వైద్య, వ్యాపార సంస్థలు అధికం. పురపాలిక శాఖ 13 స్థలాల్లో పార్కుల ఏర్పాటుకు చర్యలు తీసుకొంది. వాటిలో వసతుల కల్పన, అభివృద్ధిపై దృష్టి సారించకపోవడంతో ఎన్వీఆర్ లేఔట్‌లోని పార్కు మినహా ఎక్కడా పార్కులు వినియోగంలో లేవు. ● బి.కొత్తకోట నగర పంచాయతీగా మారినా పార్కుల ఊసే లేకుండా పోయింది. పోలీస్ క్వార్టర్స్ సమీపంలో పార్కు ఏర్పాటుకు ప్రయత్నించినా పోలీసు శాఖ అధికారులు అడ్డుకోవడంతో వాయిదా పడింది.

మంత్రి వస్తారని.. ఎదురుచూపులు

డివిజన్ కేంద్రంలోని విద్యుత్తు ఉపకేంద్రంలో సమస్యలతో తరచూ సరఫరాలో అంతరాయం ఏర్పడేది. దీన్ని గమనించి మూడు నెలల పాటు కేంద్రాన్ని ఆధునికీకరించారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఆ పనులు పరిశీలించారు. రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రితో ప్రారంభిస్తామని చెప్పి రెండు నెలలు అవుతోంది. కానీ ఆయన రాకపోవడంతో ప్రారంభించడం లేదు. మంత్రి కోసం ఎదురు చూస్తున్నట్లు ఎస్ఈ సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. **- న్యూస్‌టుడే, మదనపల్లె అర్బన్**

తాగునీరు వృథా

సోమల మండలంలోని ఇరికిపెంట పంచాయతీ రాశెట్టివారిపల్లె రామాలయం ముందు బోరు వేసి మోటారు అమర్చారు. ట్యాంకు ఏర్పాటు చేయకపోవడంతో తాగునీరు వృథాగా పోతోంది. శివారు ప్రాంతాల ప్రజలు నీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ట్యాంకు ఏర్పాటు చేసి, కుళాయి కనెక్షన్లు ఇవ్వాలని గ్రామస్థులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, సోమల**

రహదారిపై మురుగు

మదనపల్లె మండలంలోని నేతాజీకాలనీలో తిరుపతి రహదారిపై మురుగు పారుతోంది. తిరుపతి మార్గంలో కల్వర్టు లేకపోవడంతో పాటు వ్యర్థాలు పేరుకుపోవడంతో ఎగువ ప్రాంతం నుంచి వచ్చే మురుగు రోడ్డుపైకి చేరుతోంది. చుట్టుపక్కల ప్రైవేటు స్థలాల యజమానులు కాలువను పూడ్చేశారని పలువురు వాపోతున్నారు. రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నట్లు చెబుతున్నారు. **- న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణ**

వనగానిపల్లె.. వెళ్లలేం.. రాలేం..

రామసముద్రం మండలం కేసీపల్లె పంచాయతీ వనగానిపల్లె నుంచి మిట్టఎంబాడి వరకు రోడ్డు పనులు సగంలో ఆగిపోయాయి. మూడేళ్ల క్రితం ప్రారంభించి పిక్క రాయి వేశారు. తర్వాత తారు వేయకుండా వదిలేశారు. అనంతరం కురిసిన వర్షాలతో రోడ్డు అధ్వానంగా మారింది. రాళ్లు తేలిన రోడ్డుపై రాకపోకలు సాగించేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పీఆర్ డీఈఈ శివప్రసాద్ వద్ద ప్రస్తావించగా.. పనులు పూర్తి చేసేలా చూస్తామన్నారు. **- న్యూస్‌టుడే, రామసముద్రం**

ముఖ్య బహిరంగ ప్రకటన

మా క్లైంటులను ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ సిటీ, జూబ్లీహిల్స్ లో గల ప్లాట్ నెం. 31-బి, ... [illegible]

... [illegible]

షెడ్యూలు

(పై తెలిపిన నిమ్మనపల్లె మండలంలోని రెవెన్యూ గ్రామంలో గల వ్యవసాయపు భూముల వివరాలు, మరియు 14/10/1954 తేదీన గల రిజిస్టరు బాగపరిష్కార దస్తావేజు నెం. 1723/1954 SRO, VAYALPADU లో ... [illegible])

మదనపల్లి టౌన్
తేదీ: 21/02/2026

Sd/- శ్రీ సరస సుబ్రహ్మణ్యం,
శ్రీ బి. యస్. హర్ష వర్ధన్,
న్యాయవాదులు, సొసైటీ కాలనీ.

ఉపాధ్యాయుల హాజరు తప్పనిసరి

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: మండలంలోని చీకలబైలు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను శనివారం సమగ్రశిక్షా ఏపీసీ డాక్టర్ ఎన్.అనురాధ ఆకస్మిక తనిఖీ చేశారు. చీకలబైలులో క్లస్టరు సమావేశానికి 33 మంది ఉపాధ్యాయులకు 28 మంది వచ్చినట్లు గుర్తించారు. గైర్హాజరైన వారి నుంచి వివరణ తీసుకోవాలని హెచ్ఎం హరినాథ్‌రెడ్డిని ఆదేశించారు. వెనుకబడిన విద్యార్థులపై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం అసంపూర్తి నిర్మాణాలను పరిశీలించారు. సీఎంవో కరుణాకర్, ఎంఈవో రాజగోపాల్, సీఆర్ఎంటీ వెంకటరమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లేఅవుట్ మార్చాలని మంత్రికి వినతి

తంబళ్లపల్లె, న్యూస్‌టుడే: మండలంలో కోసువారిపల్లిలో గత వైకాపా ప్రభుత్వం పేదల కోసం కేటాయించిన లేఅవుట్ ఇళ్ల నిర్మాణానికి పనికి రాదని, వేరే చోట ఇవ్వాలని మంత్రి సత్యప్రసాద్‌కు తంబళ్లపల్లె తెదేపా నేత బి.శీన, పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి వినతిపత్రం ఇచ్చారు. శుక్రవారం అమరావతిలో కలిసి సమస్య చెప్పారు. కోసువారిపల్లిలో 2.23 ఎకరాల్లో 42 మందికి పట్టాలు ఇచ్చారని, ఊటనేల కావడంతో ఎవరూ పునాదులు కూడా వేయలేదన్నారు.

ఆహ్వాన ప్రతులు చూపుతున్న కమిషనర్, సిబ్బంది

మహిళా దినోత్సవానికి పిలుపు

మదనపల్లె విద్య, పట్టణం, న్యూస్‌టుడే: విజయవాడలో మార్చి 7న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం విజయవంతం చేయాలని సంఘాధ్యక్షుడు గురుప్రసాద్, కార్యదర్శి గంగయ్య గౌడ కోరారు. శనివారం మదనపల్లె పట్టణంలోని యూపీహెచ్‌సీల్లో కరపత్రాలు అందజేశారు. జిల్లా కోశాధికారి ఉమాశంకర్, సిబ్బంది గిరి, శిరీష, శ్రావణి, కృష్ణవేణి, పల్లవి, నాగరాణి, వాణి, స్వాతి పాల్గొన్నారు. ❖ మహిళా దినోత్సవం ఆహ్వాన ప్రతులను కమిషనర్ ప్రమీల, పురపాలక సిబ్బందికి ఉద్యోగ సంఘం నాయకులు అందజేశారు. ఉద్యోగులు తప్పకుండా రావాలని కోరారు.

ఫ్రూట్ కవర్లతో రైతులకు మేలు

ములకలచెరువు, బి.కొత్తకోట, న్యూస్‌టుడే: తంబళ్లపల్లె నియోజకవర్గంలోని మామిడి రైతులకు ఫ్రూట్ కవర్లు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఉద్యానాధికారి భీమేష్ తెలిపారు. శనివారం ములకలచెరువు రైతు సేవా కేంద్రంలో రైతులకు రాయితీపై కవర్లు అందజేశారు. ములకలచెరువు, కురబలకోట, తంబళ్లపల్లె, బి.కొత్తకోట, పీటీఎం, పెద్దమండ్యం మండలాల రైతుల కోసం 4 లక్షల కవర్లు అందుబాటులో ఉన్నాయన్నారు. హెక్టారుకు 15 వేల కవర్లు ఇస్తామన్నారు.

శుభ్రత పాటిద్దాం.. స్వర్ణాంధ్ర సాధిద్దాం

పుంగనూరు గ్రామీణం, తంబళ్లపల్లె, న్యూస్‌టుడే: గ్రామాలను స్వచ్ఛంగా మార్చేందుకు స్వచ్ఛ రథం ఉపయోగపడుతుందని ఎంపీపీ భాస్కర్‌రెడ్డి అన్నారు. పుంగనూరులో ఎంపీడీవో అప్పాజీ ఆధ్వర్యంలో రథం ప్రారంభించారు. ● తంబళ్లపల్లెలో జనసేన ఇన్‌ఛార్జి సాయినాథ్, ఎంపీడీవో హరినారాయణ, తెదేపా నాయకులు వెంకటస్వామి, రెడ్డెప్ప తదితరులు రథం ప్రారంభించారు. ● **రామసముద్రం:** ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్ సాధనకు అందరూ కృషి చేయాలని రామసముద్రంలో అధికారులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఎంపీడీవో లతీఫ్ ఖాన్, డిప్యూటీ ఎంపీడీవో గఫూర్, ఎంఈవో హేమలత, విద్యార్థులు ర్యాలీ చేపట్టారు. తెదేపా మండలాధ్యక్షుడు విజయ్‌కుమార్‌గౌడు, నాయకులు పాల్గొన్నారు. ● **మదనపల్లె విద్య:** పరిసరాల శుభ్రత అందరి బాధ్యతని బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి అన్నారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్రలో భాగంగా కళాశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. వైస్ ప్రిన్సిపల్ రాఘవరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు. ● **చౌడేపల్లె, బి.కొత్తకోట, సదుం:** చౌడేపల్లెలో ఎంపీడీవో లీలామాధవి, ఈవోపీఆర్డీ మహేశ్, బి.కొత్తకోటలో పౌరసరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్‌తాజ్, డీఎల్‌పీవో నాగరాజు, కమిషనరు రమాదేవి, తెదేపా నియోజకవర్గ కన్వీనరు శ్రీనివాసులు, ఎంపీడీవో అబ్దుల్ షకూర్, సదుంలో ఎంపీడీవో రాధారాణి, డిప్యూటీ ఎంపీడీవో నాగరాజ, తెదేపా మండలాధ్యక్షుడు ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛ కార్యక్రమాలు జరిగాయి. ● **పెద్దమండ్యం, పెద్దతిప్పసముద్రం:** పెద్దమండ్యంలో ఎంపీడీవో శ్రీధర్, తెదేపా మండల కన్వీనర్ వెంకటరమణ, పెద్దతిప్పసముద్రంలో ఎంపీడీవో ప్రతాప్‌రెడ్డి, తెదేపా నాయకులు జి.ఈశ్వరప్ప, సురేష్‌బాబు పాల్గొన్నారు.

బి.కొత్తకోటలో స్వర్ణరథం ప్రారంభిస్తున్న పర్వీన్‌తాజ్, నాయకులు

భాజపా బలోపేతానికి కృషి

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో భాజపా శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాలి పుష్పలత తెలిపారు. శనివారం మదనపల్లెలో తరగతులు నిర్వహించారు. పుష్పలత మాట్లాడుతూ.. బూత్‌స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. నాయకులు సాయిలోకేశ్, నరసింహారెడ్డి, ప్రశాంత్, నరేంద్రకుమార్‌రెడ్డి, ఆనంద్ ఉన్నారు.

సీఐ రఫీ బాధ్యతల స్వీకరణ



మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: మదనపల్లె రెండో పట్టణ సీఐగా మహమ్మద్ రఫీ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్నాళ్లు ఆయన ఒకటో పట్టణ సీఐగా ఉన్నారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. రెండో పట్టణ సీఐ రాజారెడ్డి ఒకటో పట్టణ ఠాణాకు బదిలీ అయ్యారు.

లయన్స్ సేవలు విస్తరిస్తాం

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: విద్య, వైద్య రంగాల్లో సేవలను విస్తరించడమే లక్ష్యమని లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ అశ్వర్థనారాయణస్వామి తెలిపారు. బి.కొత్తకోటలో శనివారం హార్సిలీహిల్స్ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు రూ.1.80 లక్షల విలువైన సేవా కార్యక్రమాలు చేశామన్నారు. వైద్య శిబిరాలు, ఉపకార వేతనాల పంపిణీతో పాటు అనేక కార్యక్రమాలు చేశామన్నారు. క్లబ్ జోనల్ ఛైర్‌పర్సన్ కె.మోహన్‌రెడ్డి, రీజనల్ ఛైర్‌పర్సన్ భాస్కర్, హార్సిలీహిల్స్ శాఖ అధ్యక్షుడు తనయశేఖర్‌రెడ్డి, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్థిక వనరుల అభివృద్ధిపై దృష్టి

పుంగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పంచాయతీల నుంచి వచ్చే ఆర్థిక వనరులను మెరుగుపర్చుకోవాలని శిక్షకులు నరసింహులు, సురేష్ తెలిపారు. పుంగనూరు ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు. స్వర్ణ పంచాయతీ ద్వారా పన్నులు వసూలు చేయడం, ఇంటి పన్నులు, చేపల చెరువులు, ఫలసాయం వేలం తదితరాలపై వివరించారు. కార్యదర్శులు వసుంధర, సురేంద్రబాబు, నందకుమార్, హరిహరబ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.

యూరియా పంపిణీ చేయాలని వినతి

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: పంటల సాగు కోసం సింగిల్ విండో కార్యాలయం ద్వారా యూరియా పంపిణీ చేయాలని ఛైర్మన్ వెంకటరమణను రైతులు కోరారు. శనివారం ఛైర్మన్‌ను కలిసి అవసరమైన యూరియా తెప్పించాలని అభ్యర్థించారు. పంటలు కళ్ల ముందే ఎండిపోతున్నాయన్నారు.

మాట్లాడుతున్న రెడ్డెప్పరెడ్డి యాదవ్

తెలుగు భాషపై పట్టు సాధించాలి

పుంగనూరు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ తెలుగు భాషపై పట్టు సాధించాలని తెలుగు భాష విజ్ఞాన-వికాస సమితి అధ్యక్షుడు రెడ్డెప్పరెడ్డి యాదవ్ కోరారు. శనివారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా కొత్తఇండ్లు పురపాలక ఉన్నత పాఠశాలలో కార్యక్రమం నిర్వహించారు. మధురమైన తెలుగు ఔన్నత్యాన్ని చాటి చెప్పాలన్నారు. భాషాభిమానులు భక్తవత్సలరాజు, వెంకటపతి, ఎర్రయ్య, గంగులమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

25న చలో విజయవాడ

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పింఛనర్లకు ఇచ్చిన హామీల అమలు కోరుతూ ఈనెల 25న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివారెడ్డి, మధుసూదన్ కోరారు. సంఘ రాష్ట్ర నాయకులు మురళి, మోహన్, వేణుగోపాల్‌రెడ్డి, రాజారెడ్డి, మోహన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్టీయూ నాయకులు

నేడు మండల సమావేశం.. రామసముద్రం: రామసముద్రం ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం ఉదయం 11 గంటలకు మండల సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహిస్తామని ఎంపీడీవో లతీఫ్‌ఖాన్ తెలిపారు. ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు తప్పకుండా హాజరుకావాలని కోరారు.

మైదానాల నిర్మాణాలకు స్థలాల పరిశీలన

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: మదనపల్లె ప్రాంత విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించడానికి ప్రధాన, ఇండోర్ మైదానాలు నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శనివారం కలెక్టర్ నిశాంత్‌కుమార్‌తో కలిసి బెంగళూరు రోడ్డులోని బీటీ కళాశాల మైదానాన్ని పరిశీలించారు. స్టేడియం నిర్మాణానికి రూ.4 కోట్లు రానున్నట్లు చెప్పారు. పురపాలక కమిషనర్ ప్రమీల, డీఈఈ శ్రావణి, అధికారులు పాల్గొన్నారు.

ఆరో తరగతిలో ప్రవేశాలకు ఆహ్వానం

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని రెడ్డివారిపల్లె ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఇందిరా ప్రియదర్శిని తెలిపారు. ఈనెల 23 నుంచి మార్చి 31 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓసీ, బీసీ, ఈబీసీలు రూ.200, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు రూ.125 రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఏప్రిల్ 12న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని చెప్పారు.

గంజాయి వినియోగంపై కఠిన చర్యలు అవసరం

మాట్లాడుతున్న దుర్గాభవాని, చిత్రంలో నాయకులు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: డ్రగ్స్, గంజాయి నివారణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాభవాని పేర్కొన్నారు. శనివారం సీపీఐ జిల్లా కార్యదర్శి మహేశ్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా గంజాయికి బానిసలుగా మారిన వారు అఘాయిత్యాలకు పాల్పడుతున్నారన్నారు. నీరుగట్టువారిపల్లెలో ఏడేళ్ల చిన్నారిపై జరిగిన ఘటనను గుర్తు చేశారు. పలు పార్టీలు, వివిధ సంఘాల నాయకులు రెడ్డిసాహెబ్, శివప్రసాద్, మీనాకుమారి, రమణారెడ్డి, స్వర్ణకుమారి, సుదర్శన్, ఈశ్వరమ్మ, కృష్ణప్ప, సుమిత్రమ్మ, సాంబశివ, మురళి తదితరులు పాల్గొన్నారు.

తెదేపా నేతపై కార్యదర్శుల ఫిర్యాదు

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: పంచాయతీ కార్యదర్శిని తెదేపా నేత మంజునాథ్ వేధించారని, ఆయనపై చర్యలు చేపట్టాలని కార్యదర్శుల సంఘం జిల్లా నాయకులు ఎంపీడీవో ప్రతాప్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. సంఘ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్, నాయకులు రాజశేఖర్, నరసింహులు, ఆజాద్, మనోహర్, సమరసింహారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సురేఖ, రంగారెడ్డి ఉన్నారు. ● నిధుల దుర్వినియోగంపై కార్యదర్శిని ప్రశ్నిస్తే, తనపై పోలీసు కేసు పెట్టారని తెదేపా నాయకుడు మంజునాథ్ ఆవేదన చెందారు. కార్యదర్శితో పాటు కంప్యూటర్ ఆపరేటర్ ఖాతాకు నిధులు వెళ్లాయన్నారు. పనులు చేయకుండా వైకాపా మహిళా సర్పంచి భర్త నిధులు డ్రా చేశారన్నారు. ఏ రోజూ మహిళలతో అసభ్యంగా ప్రవర్తించలేదన్నారు.

ఎంపీడీవో ప్రతాప్‌రెడ్డికి ఫిర్యాదుపత్రం ఇస్తున్న కార్యదర్శులు

బాలిక అదృశ్యంపై ఫిర్యాదు

ములకలచెరువు, న్యూస్‌టుడే: ములకలచెరువు మండలంలోని ఓ గ్రామానికి చెందిన 17 ఏళ్ల బాలిక ఈనెల 19న రాత్రి అదృశ్యమైంది. ఈ ఘటనపై ఆమె తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు చెప్పారు. జనసేన పార్టీకి చెందిన ఇద్దరు నాయకులపై అనుమానం ఉన్నట్లు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారని చెప్పారు.

(c) eenadu

ఉద్యాన హబ్‌లోకి వినుకొండ

- ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన
- కరతాళ ధ్వనులతో జనం హర్షం

ఈనాడు, నరసరావుపేట, న్యూస్‌టుడే, వినుకొండ బృందం: రాయలసీమ హార్టీకల్చర్ హబ్‌లోకి వినుకొండను చేరుస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. వినుకొండలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో మధ్యాహ్నం 12.45 గంటలకు వినుకొండ జూనియర్ కళాశాలలోని హెలిప్యాడ్‌కు సీఎం చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో నరసరావుపేట రోడ్డులోని ఎన్నెస్పీ మైదానంలో ఏర్పాటుచేసిన సభావేదికకు వచ్చారు. ముందుగా స్వచ్ఛ రథాల్ని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వరి పొట్టు, మొక్కజొన్న వ్యర్థాలతో తయారు చేసిన ప్లేట్లు, అలంకరణ వస్తువుల్ని చూసి వాటిని తయారు చేసిన వారిని మెచ్చుకున్నారు. ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌ను సందర్శించారు. బొల్లాపల్లి బొప్పాయి, మిర్చి, ఆయిల్‌పామ్ గెలలు.., వాటి నుంచి తయారు చేసే ఉత్పత్తులను జిల్లా ఉద్యాన శాఖ అధికారి వెంకట్రావు సీఎంకు వివరించారు. అనంతరం ప్రజావేదికకు చేరుకున్నారు. జిల్లాలో స్వచ్ఛతకు కృషి చేస్తున్న సేవకుల్ని సన్మానించారు. స్వచ్ఛ ప్రతిజ్ఞ అనంతరం కలెక్టర్ కృతికా శుక్లా, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగంలో కోటప్పకొండ ప్రభల ప్రస్తావన రాగానే సభికుల నుంచి విశేష స్పందన వచ్చింది. నెయ్యి కల్తీ వ్యవహారాన్ని ప్రస్తావించి.. కల్తీ జరిగిందని నమ్ముతున్నారా? అంటే అందరూ చేతులెత్తి నమ్ముతున్నామన్నారు. షెడ్యూల్ ప్రకారం కార్యక్రమం జరగడం విశేషం. రాయలసీమ హార్టీకల్చర్ హబ్‌లోకి వినుకొండనూ తీసుకొస్తామని ముఖ్యమంత్రి ప్రకటించగానే జనం కరతాళ ధ్వనులతో హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజలు భారీగా తరలివచ్చారు.

వరిపొట్టుతో తయారు చేసిన ప్లేటును పరిశీలిస్తూ..

స్వచ్ఛత ప్రతిజ్ఞ చేస్తున్న సీఎం చంద్రబాబునాయుడు, మంత్రులు నారాయణ, రవికుమార్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తదితరులు


ప్రజలకు అభివాదం చేస్తూ..

- ✦ మన ఇళ్లలోని చెత్తను ఊడ్చి రోడ్డుపై పడేయడం స్వచ్ఛ ఆంధ్ర కాదని.. రోడ్లు, గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. చెత్త నుంచి సంపద తయారీకి అందరూ ముందుకురావాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మార్చి నెలాఖరు నాటికి ఇంటింటా 100 శాతం చెత్త సేకరణ లక్ష్యాన్ని చేరుకుంటామన్నారు. ఇళ్ల ముందుకు స్వచ్ఛ రథం వచ్చినప్పుడు ఇంట్లోని చెత్తను ఇస్తే నిత్యావసర వస్తువులు ఇస్తారని.. అందరూ వినియోగించుకోవాలని సూచించారు.

ప్రతిజ్ఞ చేస్తున్న జనం

నియోజకవర్గానికి వరాల జల్లు

వినుకొండ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వినుకొండకు వరాల జల్లు కురిపించారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అభ్యర్థనలకు సీఎం సానుకూలంగా స్పందించారు. ఇప్పుడున్న ప్రభుత్వాసుపత్రిని వంద పడకలు చేసేందుకు, ట్రామాకేర్, డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు హామీ ఇచ్చారు. ప్రజలకు ఉపయోగపడేలా పీ-4 విధానంలో ఎన్నెస్పీ స్థలం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని మంత్రి నారాయణకు చెప్పానని సీఎం వెల్లడించారు. పశు, వ్యవసాయ కళాశాలల్లో ఏదో ఒకటి లేదా రెండు కలిపి ఏర్పాటుచేస్తామన్నారు. బస్టాండ్ అభివృద్ధితోపాటు పల్నాడు వాటర్‌గ్రిడ్ 'ఫేజ్-1'లో వినుకొండను చేరుస్తామన్నారు. వినుకొండకు ఇక మంచి రోజులేనని, అపూర్వ స్వాగతం పలికిన ప్రజలకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు.

హౌస్ బోటింగ్ పర్యాటకానికి ప్రోత్సాహం

బాలాజీకి స్వాగతం పలుకుతున్న ఆర్డీవో గ్లోరియా, తహసీల్దారు సలీమా

బాపట్ల: బాపట్లను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ అన్నారు. హైదర్‌పేట వద్ద హౌస్ బోట్ల నిర్మాణ పనులకు శనివారం ఆయన భూమిపూజ చేశారు. బాలాజీ మాట్లాడుతూ ఆదర్శనగర్ వద్ద పేరలి కాలువ నుంచి హౌస్‌బోట్లు ప్రారంభమై నల్లమడ వాగు, ఉప్పుటేరు, తూర్పు తుంగభద్ర కాలువలో నుంచి నిజాంపట్నం హార్బర్ వరకు సముద్ర వెనక జలాల్లో విహారం చేస్తాయన్నారు. హౌస్‌బోట్లలో విహారం పర్యాటకులకు సరికొత్త అనుభూతినిస్తుందన్నారు. సూర్యలంక, పాండురంగాపురంలో రూ.482 కోట్లతో ఐదు, మూడు నక్షత్రాల హోటళ్లు, రిసార్టుల నిర్మాణానికి ప్రముఖ హోటల్ గ్రూపులు ముందుకువచ్చి ఏపీటీడీసీతో ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. అతి త్వరలో నిర్మాణ పనులు ప్రారంభం కానున్నట్లు పేర్కొన్నారు. ఆర్డీవో గ్లోరియా, తహసీల్దారు సలీమా, పర్యాటక శాఖాధికారులు పాల్గొన్నారు.

FREE EDUCATION @ GERMANY
Get Admission to Top Public Universities
STUDY MASTER'S PROGRAMS | FREE COUNSELING | SEPTEMBER 2026 IN TAKE OPEN
EXPLORE NEW HORIZONS
FRANCE CYPRUS ITALY SWEDEN
FINLAND HUNGARY IRELAND
ONGOLE
Contact Us
9666 27 8888
950 590 2476
GLOBAL DEGREES EDUCATION & MORE

ప్రయాణ బాట.. ప్రాణాలతో ఆట

పెదనంది పాడు- బాపట్ల ఆర్‌అండ్‌బీ రోడ్డులో చెరువు గ్రామంలో బాపట్ల ఛానల్ వంతెన రక్షణ గోడ పూర్తిగా కూలిపోయింది. నిత్యం ఈ మార్గంలో వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు ఏ మాత్రం అదుపు తప్పినా కాలువలో పడి చోదకులు, ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉంది. ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి రక్షణ గోడ నిర్మించాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, బాపట్ల

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

ప్రతిజ్ఞ చేయిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్ భావన వశిష్ఠ

చీరాల: పరిసరాల పరిశుభ్రతతోనే మెరుగైన ఆరోగ్యం, అభివృద్ధి సాధ్యమని ఇన్‌ఛార్జి కలెక్టర్ భావన వశిష్ఠ అన్నారు. చీరాలలో శనివారం జరిగిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల మాదిరి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటివద్దనే తడిపొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని సూచించారు. పరిశుభ్రతతో కలిగే ప్రయోజనాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు మాట్లాడుతూ తగరం నిషేధం పట్టణ ప్రజలు అమలు చేయడానికి అందరూ సహకరించాలన్నారు. అంతకుముందు రైల్వేస్టేషన్ నుంచి ఎన్ఆర్‌పీఎం పాఠశాల మైదానం వరకు ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు ప్లకార్డులతో పాల్గొన్నారు. అనంతరం బడి వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. అందరితో ఇన్‌ఛార్జి కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. కమిషనర్ డానియేల్ జోసెఫ్, వైస్‌ఛైర్మన్ సుబ్బయ్య, సీవీవో షాలేమురాజు, నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ మాధవి, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జడ్పీ బడ్జెట్‌కు వైకాపా మోకాలడ్డు

అభివృద్ధి పనుల ప్రతిపాదనలపై అభ్యంతరం

గుంటూరు, న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లాపరిషత్తు 2026-27 అంచనా బడ్జెట్‌ను ఆమోదించకుండా వైకాపా జడ్పీటీసీ సభ్యులు మోకాలడ్డారు. నిధులు లేకుండా రూ.30 కోట్ల విలువైన పనులను ఎలా ప్రతిపాదిస్తారని రొంపిచర్ల వైకాపా జడ్పీటీసీ సభ్యుడు పిల్లి ఓబుల్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ క్రమంలో జడ్పీ ఛైర్‌పర్సన్ క్రిస్టినా, ఓబుల్‌రెడ్డి మధ్య వాగ్వాదం జరిగింది. శనివారం గుంటూరులోని జడ్పీ సమావేశ మందిరంలో జిల్లాపరిషత్తు సర్వసభ్య సమావేశం క్రిస్టినా అధ్యక్షతన జరిగింది.

వాదోపవాదాల మధ్య.. ఛైర్‌పర్సన్ క్రిస్టినా మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నుంచి మొదటి విడతలో రూ.8.50 కోట్లు విడుదలయ్యాయని.. రెండో విడతలో రూ.9 కోట్లు వస్తాయని తెలిపారు. స్టాంప్ డ్యూటీ కింద రూ.18 కోట్లకు రూ.కోటి విడుదలైనట్లు చెప్పారు. పదో తరగతి విద్యార్థులకు విద్యాజ్యోతి మెటీరియల్‌కు రూ.65 లక్షలు, పోషకాహారం కోసం రూ.91 లక్షలు విడుదల చేసినట్లు వివరించారు. రొంపిచర్ల జడ్పీటీసీ సభ్యుడు ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ రూ.37 కోట్ల పనులు ముందస్తుగా మంజూరు చేస్తే..రూ.17 కోట్లు మాత్రమే అందుబాటులో ఉన్నప్పుడు..కొత్తగా మరో రూ.30 కోట్ల పనులకు ఎలా అనుమతులు ఇచ్చారని ప్రశ్నించారు. ఆయనకు మద్దతుగా పిడుగురాళ్ల జడ్పీటీసీ సభ్యుడు జంగా వెంకటకోటయ్య, అమరావతి జడ్పీటీసీ సభ్యురాలు ఈడ్పుగంటి కరుణకుమారి, కో-ఆప్షన్ సభ్యుడు సర్దార్ హష్మి మాట్లాడుతూ జడ్పీటీసీ సభ్యుల ప్రతిపాదనలు చోటు లేకుండా ఇష్టానుసారంగా పనులు మంజూరు చేశారన్నారు. బడ్జెట్‌లో ప్రతిపాదించిన పనులను తాము తిరస్కరిస్తున్నామని ఓబుల్‌రెడ్డి స్పష్టం చేయడంతో ఛైర్‌పర్సన్ క్రిస్టినా ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడారు.

ఛైర్‌పర్సన్ క్రిస్టినాను ప్రశ్నించి బయటకు వెళుతున్న అమరావతి జడ్పీటీసీ సభ్యురాలు కరుణ మామ సాంబయ్య

జడ్పీ గణాంక అధికారి పి.శామ్యూల్‌పాల్ చదివి వినిపించిన బడ్జెట్ ప్రతిపాదనలు ఇవీ..

వివరాలు	2025-26 సవరణ బడ్జెట్ (రూ.లలో)	2026-27 అంచనా బడ్జెట్
ఆదాయం	53,85,75,000	54,10,05,000
వ్యయం	50,45,75,000	51,40,15,000
మిగులు బడ్జెట్	3,40,00,000	2,69,90,000

కోరం లేక వాయిదా .. ఉ.11.30 గంటలకు 32 మంది జడ్పీటీసీలు, ఇద్దరు ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సీ, కో-ఆప్షన్ సభ్యుడు ఒకరు చొప్పున మొత్తం 36 మంది హాజరు కాగా.. మ.2.15 గంటలకు 15 మంది జడ్పీటీసీ సభ్యులే ఉన్నారు. సభ్యులు 27 మంది ఉంటేనే కోరం సరిపోతుంది. కోరం లేక సమావేశాన్ని వాయిదా వేస్తున్నామని క్రిస్టినా ప్రకటించారు. ఎమ్మెల్యే ఆనందబాబు, కలెక్టరు అన్సారియా, బాపట్ల జిల్లా రెవెన్యూ అధికారి లవన్న తదితరులు పాల్గొన్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
punjab national bank
(భారత ప్రభుత్వరంగ సంస్థ)
అసెట్ రికవరీ మానిటరింగ్ బ్రాంచ్
డి నెం.9-13-45/2/9/1, 5వ అంతస్తు, ఎమ్‌విఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, విఐపి రోడ్డు విశాఖపట్నం-530020. ఫోన్ : 96409 33383, 98312 00669

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 9(1) తో చదువుకోవలసిన రూలు 8(6) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు బ్యాంక్/సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా/లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన దిగువ తెలిపిన పట్టికలోని తేదిలో విక్రయించబడునని ప్రజానీకానికి, ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, జమ చేయవలిసిన ధరావత్తు సొమ్ము వివరములు దిగువ పట్టికలోని సంబంధిత ఆస్తుల వద్ద తెలియజేయడమైనది.

బ్రాంచ్ పేరు : స్టేషన్ రోడ్డు బ్రాంచ్, గుంటూరు (019500)

ఇ-వేలం తేది & సమయం: 27.03.2026, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు
ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 27.03.2026, మ॥ 3.00 గం.ల వరకు

ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి గద్దం రాధిక (అకౌంట్ నెం.019500SA00000014),భర్త: జి బాలాజీ రావు, #188, NH 5 రోడ్డు దగ్గర, గణపవరం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522619. హామీదారులు : 1) శ్రీ జంపాల సత్యనారాయణ, తండ్రి: వెంకట సుబ్బయ్య, 9-388 చిన్నకోట వీధి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522616. 2) శ్రీ జంపాల వెంకటేశ్వర రావు, తండ్రి: జంపాల సత్యనారాయణ, ఫ్లాట్ నెం.4, కమలేష్ ఎస్టేట్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఎదురుగా, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. 3) శ్రీ గద్దం బాలాజీ రావు, తండ్రి: నాగేశ్వరరావు, డోర్ నెం.42-1-53, కమ్మపాలెం, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523001. డిమాండ్ నోటీసు తేది : 10.04.2025, మొత్తం బకాయి : తేది.31.03.2025 నాటికి బకాయి రూ.63,07,860.57/- (అక్షరాల అరవై మూడు లక్షల ఏడు వేల ఎనిమిది వందల అరవై రూపాయల యాభై ఏడు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలతో కలిపి డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఏమైనా చెల్లింపులు ఉన్నచో తీసివేసి చెల్లించవలెను.
స్వాధీనత నోటీసు తేది : 25.09.2025 స్వాధీనత యొక్క స్వభావం : లాంఛనాత్మక స్వాధీనత

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరాలు మరియు ఆస్తి యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు
ఆస్తి నెం. 1: శ్రీమతి గద్దం రాధిక (భర్త: గద్దం బాలాజీరావు) పేరుతో ఉన్న రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 4626 /2007 తేది: 23.08.2007, రిజిష్టర్డ్ ఎమ్ఒడి నెం. 1185/2014 తేది: 12.03.2014 ప్రకారం గల ఆస్తి :
నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరి పేట సబ్-జిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామం, డి.నెం.188, మొత్తం ఎ. 7.56 సెంట్లులో ఎ. 1.70 సెంట్లులో ఉమ్మడి ఎ. 0.96 సెంట్లుకు హద్దులు: తూర్పు: పోతూరి కోటేశ్వరరావు భూమి 195 లింకులు; దక్షిణం: ఉమ్మడి దారి 143 లింకులు; మరలా తూర్పు: ఉమ్మడి దారి 75 లింకులు; మరలా దక్షిణం: పెంటల సాంబశివరావు భూమి 590 లింకులు; పడమర: పెంటల సాంబశివరావు భూమి 243 లింకులు; మరలా దక్షిణం: పెంటల సాంబశివరావు భూమి 92 లింకులు; మరలా పడమర : పెంటల సాంబశివరావు భూమి 56 లింకులు; ఉత్తరం: గోరంట్ల కోటేశ్వరరావు భూమి 751 లింకులు.

రిజర్వు ధర : రూ.211.10 లక్షలు ధరావత్తు : రూ.21.11 లక్షలు బిడ్ పెంపుదల మొత్తం : రూ.0.50 లక్షలు
సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు : (1). సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును. (2). ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి. (3). అధీకృత అధికారి గారి పద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు. (4). అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://BAANKNET.COM ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది. 27.03.2026 న ఉదయం 11.00 గం॥ల నుండి సా 4.00 గం॥ల వరకు నిర్వహించబడును. (5) అమ్మకం యొక్క పూర్తి వివరములతో కూడిన నియమ నిబంధనలు మరియు షరతుల కొరకు దయచేసి https://BAANKNET.COM & www.pnbindia.in వెబ్ సైటులు చూడవలెను.

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన
తేది: 20.02.2026, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

స్థాయీ సంఘం సమావేశంలో

అభివృద్ధి పనులకు ఆమోదం

సమావేశంలో ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, ఎమ్మెల్యే ఆనందబాబు తదితరులు

గుంటూరు, న్యూస్‌టుడే: 15వ ఆర్థిక సంఘం నిధులతో పాటు జడ్పీ సాధారణ నిధి నుంచి చేపట్టనున్న ప్రతిపాదిత పనుల తీర్మానాన్ని జడ్పీ ఒకటో స్థాయీ సంఘం ఆమోదించింది. శనివారం ఉదయం 9.30 గంటలకు జిల్లాపరిషత్తు ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అధ్యక్షతన ఆమె ఛాంబర్లో ఒకటో కమిటీ సమావేశం జరిగింది. సభ్యులైన కర్లపాలెం, పిడుగురాళ్ల జడ్పీటీసీ సభ్యులు పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, జంగా వెంకటకోటయ్య, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు హాజరయ్యారు. వెంకటకోటయ్య హాజరు రిజిస్టర్‌లో సంతకం చేసి బయటకు వెళ్లారు. మిగిలిన సభ్యులు 10.20 వరకు రాకపోవడంతో ఛైర్‌పర్సన్ క్రిస్టినాతో కలిపి నలుగురి సభ్యులతో కోరం ఉన్నందున సమావేశం ప్రారంభించాలని ఎమ్మెల్యే ఆనందబాబు జడ్పీ సీఈవో జ్యోతిబసును కోరారు. అప్పటికే జడ్పీ పాత సమావేశ మందిరం వద్ద కమిటీలో సభ్యులుగా ఉన్న వైకాపా జడ్పీటీసీ సభ్యులతో పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షుడు జాన్‌సైదా చర్చలు జరిపారు. వారితో మాట్లాడి ఛైర్‌పర్సన్ ఛాంబర్ లోపలికి వచ్చి నేరుగా యాంటీ రూమ్‌కు తీసుకెళ్లారు. కొద్దిసేపు మాట్లాడుకున్న తర్వాత సభ్యులు కాట్రగడ్డ మస్తాన్‌రావు, తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి, పదముత్తం చిట్టిబాబు, జంగా వెంకటకోటయ్య, కందుల సిద్ధయ్య, ఈడ్పుగంటి కరుణకుమారి స్థాయీ సంఘం సమావేశంలో పాల్గొని అజెండా ఆమోదిస్తున్నట్లు తెలిపారు. నాదెండ్ల మండలం గణపవరంలోని జడ్పీ క్వారీ భూమిని ఏడాదికి రూ.1.75 లక్షల తక్కువ ధరకు లీజుకు ఇచ్చారని..దీనిని రద్దు చేసి జడ్పీలో వేలం నిర్వహించాలని నాదెండ్ల జడ్పీటీసీ సభ్యుడు కాట్రగడ్డ మస్తాన్‌రావు కోరడంతో లీజు రద్దుకు తీర్మానించారు.

నేడు గుంటూరుకు ముఖ్యమంత్రి

గుంటూరు: సీఎం చంద్రబాబు నాయుడు ఆదివారం గుంటూరు రానున్నారు. భారత్‌నెట్‌కు సంబంధించి కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో ఒప్పంద పత్రాలపై సంతకం చేయనున్నారు. ఇదే వేదికగా నిర్వహించే గ్రామీణ డాక్ సేవక్ సమ్మేళనంలో పాల్గొని ప్రసంగించనున్నారు. ఆదివారం మధ్యాహ్నం 3.15 గంటలకు తాడేపల్లిలోని నివాసం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి గుంటూరు నగర శివారు బొమ్మిడాలనగర్‌లోని శ్రీసత్యసాయి ఆధ్యాత్మిక సొసైటీ ప్రాంగణ సమీపంలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి బొమ్మిడాలనగర్‌కు చేరుకోనున్నారు. అనంతరం 5.30 గంటలకు హెలీకాప్టర్‌లో బయలుదేరి తాడేపల్లిలోని నివాసానికి వెళ్లనున్నారు.

ఆహ్వానము
తెలుగుదేశం పార్టీ కార్యాలయ భూమి పూజ మహోత్సవము,
తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం
సుముహూర్తము: 22-02-2026 ఆదివారం, ఉదయం గం. 10-41 ని.లకు
స్థలము: కొత్త కంకటపాలెం, డెఫ్ & డం స్కూల్ ప్రక్కన, జిబిసి రోడ్, బాపట్ల
ఈ మహోత్సవమునకు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయవలసినదిగా మనసారా ఆహ్వానిస్తున్నాము.
ఇట్లు: తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటరీ కమిటీ
శ్రీ సలగల రాజశేఖర్‌బాబు
అధ్యక్షులు

నిర్యాణము
ప్రముఖ పారిశ్రామికవేత్త,
కీ॥శే॥ భావన రామచంద్రరావు (రాము) గారు
ది: 09-02-2026న స్వర్గస్తులైనారు.
పెద్దకర్మ: ది: 23.02.2026 (రేపు) సోమవారం తెనాలి సుల్తానాబాద్‌లోని నవోదయ ఫంక్షన్ హాల్ నందు జరుగును.
కావున తెలియపరచటమైనది.
B.SRINIVASARAO
POWER CONSTRUCTIONS PVT.LTD.
Autonagar, TENALI

అమెరికా "అమ్మకు" అశ్రుతాంజలి
"I have fought the good fight, I have finished the race, I have kept the faith." - 2 Timothy 4:7

జననం 31-3-1935
మరణం 16-2-2026
Smt. DARLENE D LARGE (Late)
ఫౌండర్ ఆఫ్ - HOINA
ఖండాంతరాలు దాటి భారతదేశానికి వచ్చి HOINA సంస్థను స్థాపించి అనాథ పిల్లల మరియు నిరుపేదల సేవే పరమావధిగా భావించి ఎంతోమంది అనాథ పిల్లలను ఉన్నతులుగా తీర్చిదిద్దిన డార్లిన్ డి లార్జ్ గారు మా నుండి భౌతికంగా దూరమైననూ వారి మార్గనిర్దేశం, మధురస్మృతులు మా మదిలో పదిలం. బాధాతప్త హృదయాలతో...
HOINA CHILDREN, GRADUATES, STAFF FAMILY MEMBERS & TRUSTEES
HOMES OF THE INDIAN NATION
కొత్తసుంకరపాలెం, కొత్తవలస

(c) eenadu

విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోండి



సూచనలు చేస్తున్న జిల్లా వ్యవసాయాధికారిణి విజయనిర్మల

మార్టూరు: రైతులు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారిణి ఎం.విజయనిర్మల చెప్పారు. శనివారం మండల పరిధి కోనంకి, కోలలపూడి, బొల్లాపల్లి గ్రామాల్లో ఆమె పర్యటించి ఈ-పంట నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈనెల 25వ తేదీ వరకు ఈ-పంట నమోదును ప్రభుత్వం పొడిగించిందని, ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా విశిష్ట గుర్తింపు సంఖ్య పొందాలన్నారు. ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా శనగల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి, క్వింటా రూ.5875 ప్రభుత్వం కొనుగోలు చేస్తోందన్నారు. వెంట ఏడీఏ సుదర్శనరాజు, ఏఈవోలు రాధాకృష్ణ, మౌలాలీ తదితరులు ఉన్నారు.

రాష్ట్ర పురుషుల కబడ్డీ జట్టుకు చినగంజాం క్రీడాకారుల ఎంపిక

కోటా హరిప్రసాద్‌రెడ్డి

గాలి లక్ష్మణ్‌రెడ్డి

పిల్లేటి బ్రహ్మారెడ్డి

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాం మండలానికి చెందిన ముగ్గురు క్రీడాకారులు కోటా హరిప్రసాద్‌రెడ్డి (మూలగానివారిపాలెం), గాలి లక్ష్మణ్‌రెడ్డి (రాజుబంగారుపాలెం), పిల్లేటి బ్రహ్మారెడ్డి (కుక్కలవారిపాలెం)లు రాష్ట్ర కబడ్డీ జట్టుకు ఎంపికయ్యారని కబడ్డీ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నక్కల అర్జునరావు, మంతెన సుబ్బరాజు తెలిపారు. కర్నూలులో గత ఏడాది డిసెంబరు 26, 27, 28 తేదీల్లో 72వ అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలు జరగ్గా, జిల్లా జట్టు తృతీయ స్థానంలో నిలిచిందన్నారు. ఇక్కడ చూపిన ప్రతిభ ఆధారంగా జట్టులోని చినగంజాం మండలానికి చెందిన నలుగురు క్రీడాకారులు కోటా హరిప్రసాద్‌రెడ్డి (కెప్టెన్), గాలి లక్ష్మణ్‌రెడ్డి, పిల్లేటి బ్రహ్మారెడ్డి, కుంచాల శ్రీకాంత్‌రెడ్డిలు రాష్ట్ర ప్రాబబుల్స్‌కు ఎంపికయ్యారని చెప్పారు. మొత్తం రాష్ట్ర జట్టుకు 26 మంది ఎంపికవ్వగా పల్నాడు జిల్లా పిడుగురాళ్లలోని ఆక్స్‌ఫర్డ్ ఎడ్యుకేషనల్ సొసైటీలో ఈ నెల 2 నుంచి 20 వరకు ప్రాబబుల్స్‌కు శిక్షణ ఇచ్చారన్నారు. దీనిలో ప్రతిభ చూపిన పై ముగ్గురూ ఎంపికయ్యారని వెల్లడించారు. గుజరాత్‌లో రాష్ట్రంలో ఈ నెల 24, 25, 26, 27వ తేదీల్లో జరిగే 72వ జాతీయ కబడ్డీ పోటీల్లో ముగ్గురు క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ముగ్గుర్నీ స్థానిక పెద్దలు, పలు క్రీడా సంఘాల ప్రతినిధులు అభినందించారు.

దక్షిణ గోవాలో కలెక్టర్ బృందం పర్యటన

గోవా మహిళలకు దేవుని ప్రతిమ అందజేస్తున్న వినోద్‌కుమార్

బాపట్ల, న్యూస్‌టుడే: గోవా పర్యటనలో భాగంగా 3వ రోజు ఏపీ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం శనివారం దక్షిణ గోవాలో పర్యటించింది. కలెక్టర్ వినోద్‌కుమార్ నేతృత్వంలో తీర ప్రాంతాల్లో అమలవుతున్న పర్యాటక విధానాలను క్షుణ్ణంగా పరిశీలించారు. గోవా రాష్ట్ర పర్యాటక శాఖ ఏపీ అధికారుల బృందానికి అక్కడ పరిస్థితులు వివరించింది. సముద్ర వినోద క్రీడల్లో పాటిస్తున్న భద్రతా నియమాలు తెలుసుకుంది. పర్యాటకుల రక్షణకు తీసుకుంటున్న చర్యలను పరిశీలించింది. మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి, తహసీల్దారు కె.గోపీకృష్ణ, ఎంపీడీవో ఎం.రాజేష్‌బాబు, జిల్లా పర్యాటక అధికారి అలీ అస్గర్ పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted Investors in Guntur for India's Fastest Growing Education Institutions. Contact: 9542513426.

Solar Franchisee in Guntur District, agents also Welcome further Information Call: 9177721609.

మా దగ్గర లాటిన్ అమెరికా నుండి వచ్చిన మహాగాని శాంటామారియా మరియు గ్రెనాడిల్ రోజ్‌వుడ్ తరహా హార్డ్‌వుడ్ స్టాకు ఉన్నది. గుంటూరు. 90031 78337.

FOR SALE

80 bed capacity Hospital building for sale, in Old club road, Guntur, 5floors with cellar, 15000 sq.ft built in area. contact: 9394101911, 9346119595.

గుంటూరులో వున్న మా కోళ్ళ ఫారం నందు గల కోళ్ళ ఎరువు, గోతాలు అమ్మబడును. గుంటూరు-7. ఫోన్: 93462 27777.

BUILDING CONSTRUCTION

మీ సొంత స్థలంలో మీకు నచ్చిన విధంగా, చ॥అ॥ ప్రకారం పూర్తి కాంట్రాక్ట్ పద్ధతిలో కన్‌స్ట్రక్షన్స్ చేయబడును. శిష్టా శ్రీనివాసులు, బిల్డర్. ✆ 93907 05477.

AP Govt Municipal TDR Bonds కలిగియుండి అమ్మదలచిన వారు సంప్రదించండి. 99082 76856.

కోటి పాత బిల్డింగ్స్, పెంకుటిల్లు, రేకులషెడ్లు పగలకొట్టి నేలమట్టం చేయబడును. పాతదర్వాజాలు, కిటికీలు, కలప, ఐరన్ కొనబడును. సెల్లార్ తీయబడును. 9949760367.

WATER PROOFING

బాత్‌రూమ్ లీకేజీ గోడలపై చెమ్మ,శ్లాబ్‌లీక్, సంప్‌లీక్, శ్లాబ్‌క్రాక్స్, వాల్‌క్రాక్స్, ఏలీకేజీనైనా గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. 8096113137, 9642458892.

BOREWELLS

నాగార్జున బోర్‌వెల్స్: బోర్‌వెల్స్ వేయబడును. గ్రౌండ్ వాటర్ సర్వేచేయబడును. సంప్రదించండి. దేవినేని ప్రసాద్: గుంటూరు 94901 14326.

EDUCATION

HOME TUITIONS

1 to 10th / Inter / Degree Studentsకు Maths Home Tution మీ ఇంటి వద్దనే చెప్పబడును. Ph 99518 29308.

HOME NEEDS

PEST CONTROL

చెద పురుగుల నివారణ 10సంవత్సరాల గ్యారంటీ ISOసంస్థ యూనివర్సల్ పెస్ట్‌కంట్రోల్ ITC దగ్గర, గుంటూరు. ✆: 90305 09880, 7702127789.

INDUSTRY

రైస్‌మిల్ అమ్మకం
బాపట్ల జిల్లా కొల్లూరు మండలం దోనేపూడి గ్రామంలో మంచి రన్నింగ్‌లో ఉన్న శ్రీ లక్ష్మీ రైస్‌మిల్లు ఖాళీ స్థలముతో సహా అమ్మకమునకు కలదు.
✆ 94902 37537

PROFESSIONAL SERVICES

ASTROLOGY

తమిళనాడు వైదీశ్వరన్ కోయిల్ శ్రీ అగస్త్యనాడి జ్యోతిష్యాలయం మీ వేలిముద్రతో మీ భవిష్యత్తు పూర్తిగా చెప్పబడును. అన్నిసమస్యలకు పరిష్కారంచెప్పబడును. 8978215913.

REAL ESTATE

GENERAL

గుంటూరుసిటీ MG ఇన్నర్ రింగ్‌రోడ్డు ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-3 & జనచైతన్య ప్లాట్స్, గోరంట్ల, లాం నందు ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు అమ్మాలన్నా, కొనాలన్నా 89780 56257.

శ్రీ సాయి రియల్ ఎస్టేట్ & కన్సల్టెన్సీ. గుంటూరు రాజధాని ప్రాంతాల్లో ఇల్లు, స్థలాలు, పొలాలు, అపార్ట్‌మెంట్స్, కమర్షియల్ స్థలాలు, బిల్డింగ్స్ కొన॥ అమ్మ॥ & లోన్స్‌కు సంప్ర॥ చంద్రమౌళినగర్, 7/2 ఎన్టీఆర్ స్టేడియం, మెయిన్‌గేటు ఎదురురోడ్డు. 98490 38672, 81869 46260.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKCరోడ్డు, ఇన్నర్ రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 93999 55545.

గుంటూరు - భ్రమరాంబకాలనీ పెదకాకాని, వెనిగండ్ల, G.P.R. పెదకాకాని ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు అమ్మాలన్నా, కొనాలన్నా - 93466 47202, Retd టీచర్.

FLAT FOR SALE

TADEPALLI

తాడేపల్లి: CSR కళ్యాణ మండపం & ఆశ్రమం రోడ్డులో 2BHK (1233 S.Ft) ఫ్లాట్ అమ్మకం. 100% వాస్తు, Car పార్కింగ్. ✆ 90000 64949.

AMARAVATHI ROAD

EAST / WEST - 2BHK - 1210 sft @ Nakshath Enclave @ Himani Nagar, Amaravathi Road, Guntur. No Brokers. Cont:88853 69999.

BRODIPET

గుంటూరు, 6/18 బ్రాడీపేట, భవ్య ఓరియన్ అపార్టుమెంట్ నార్త్‌ఫేస్ 100% వాస్తు. ప్రతిఫ్లోర్ 2000sft ఫుల్లీ ఫర్నీచర్డ్ 1st & 5th ఫ్లోర్స్ అమ్మబడును. ✆ 93962 72999, 92487 13999.

INNER RING ROAD

గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్డు, రైల్వే ట్రాక్ వద్ద, దివ్యశ్రీ అపార్ట్మెంట్ 102 & 404 1B/R, 640S.Ft.,W/F, కార్ పార్కింగ్ ఫ్లాట్ అమ్మకం. 81212 31470, 79819 31422.

SATTENAPALLI

సత్తెనపల్లి, రఘురామనగర్‌లో శ్రీ కాశీబాబా రెసిడెన్సీలో 2BHK-4 ఫ్లాట్స్ అమ్మకము. 1277sft E/F & W/F & 1087sft - 2 N/F ✆ 94405 22721.

TADEPALLI

తాడేపల్లి/ AIIMS దగ్గర్లో APCRDA అప్రూవ్డ్ గృహ ప్రవేశానికి సిద్ధంగా తూర్పు ఫేస్, 5th ఫ్లోర్, న్యూ 3BHK ఫ్లాట్ (1615 S.Ft) సీలింగ్, కబోర్డ్స్, లిఫ్ట్, ROప్లాంట్, బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మబడును. Tejas Residency. ✆ 87901 84566.

VIDYANAGAR

గుంటూరు విద్యానగర్ 4th లైన్ ITC హోటల్ ప్రక్కన రాధాకృష్ణ టవర్స్ "D" బ్లాకు, Flat No: 503 అమ్మకానికి కలదు. 94942 88649.

రెయిన్‌బో గ్రాండ్ విద్యానగర్ 1/8 New 3BHK, 1820 Sft తూర్పు ఫేస్ Ready to Occupy For Sale. ✆ 75693 70663.

GENERAL

Guntur Symalanagar 4th lane Serene Park 3 B/R Luxury Flats For Sale Move in April, 2026. ✆ 96189 54269/ 98498 28996.

నెహ్రూ నగర్ 1st లైను మహాలక్ష్మమ్మ గుడి ప్రక్కన, యర్రంశెట్టి డైమండ్ హోమ్స్ 3BHK, 2140sft గల ఫుల్ ఫర్నిష్డ్ ఫ్లాట్స్ అమ్మకం కలవు. ✆ 96529 27952.

గుంటూరు లోని విద్యానగర్ 1 లైనులోని నిర్మలనివాస్ అపార్టుమెంట్ ఫ్లాట్‌నెం: 302, 1200 చ॥అ॥ గల పడమర ఫేస్ ఫ్లాట్ అమ్మకం. Ph: 83745 50999.

శ్యామలనగర్ 8వ లైన్, శృతి కళ్యం హోమ్స్, 2వ ఫ్లోర్, 3 BHK, 1500 S.Ft., E/F, 2 ACలు, కార్ పార్కింగ్, 55 చ॥గ॥ ప్లాట్ అమ్మకం. 95159 40259.

సాయిబాబా రోడ్, విష్ణునగర్ 3వలైను, శ్రీ శ్రీనివాసమ్ 3BHK, 2300Sft తూర్పు ఫేస్ శ్రీహరివాసమ్ 2BHK వెస్ట్‌ఫేస్ 1225 Sft ఫుల్లీ ఫర్నిషడ్ రెడీటు ఆక్యుపై ✆: 75693 70663.

1BK Flat For Sale, అమరావతి రోడ్, అన్నపూర్ణా నగర్, opp. వెంకటేశ్వర స్వామి టెంపుల్, 18 లక్షలు. Ph: 98481 04040.

HOUSE FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు సిటీ, గోరంట్ల కొత్తగా నిర్మించిన ఇండిపెండెంట్ గృహము 215 చ.గ. సిద్ధముగా ఉన్నది. వాటర్, బ్యాంక్‌లోన్, 2 కార్ల పార్కింగ్. ✆ 98495 10021.

గుంటూరు అమరావతి రోడ్, ద్వారకా నగర్ 6వలైన్, 200 చ॥గ॥ G+2, ఒక్కొక్కఫ్లోర్ 1600 చ॥అ॥ GF-1B/R, 1st & 2nd ఫ్లోర్ విశాలమైన 2B/R, లిఫ్ట్, సోలార్, కారుపార్కింగ్ గల హౌస్ అమ్మకం. 94414 23239.

A.T.AGRAHARAM

ఏటి అగ్రహారం 4వ లైను బోరింగ్ పంపు సెంటర్ దగ్గరలో 80 గజము స్థలములో 2పోర్షన్ల రేకుల ఇల్లు అమ్మకం. రేట్ 38లక్షలు. సం॥ అనిల్. 70131 88668.

CHUTTUGUNTA

A.T.అగ్రహారం 17వ లైన్ ఎదురు, శాంతినగర్ 1వలైన్ లారీఆఫీస్, సాయిగారి ఇల్లు శ్రీ పోలేరమ్మ గుడి ప్రక్క లైన్, చుట్టుగుంట 153 గజాలు దక్షిణం ఫేసింగ్ 28x50 REG ఇల్లు 2 స్టేర్స్, గ్రౌండ్ ఫ్లోర్ 2BHK ఇల్లు పైన 2 పోర్షన్లు 26 వేలు అద్దె వచ్చును. ✆ 9440715707, 8523822212.

DONKA ROAD

గుంటూరు, డొంక రోడ్డు, ఓంకారం గుడి ప్రక్కన, 230 చ॥గ॥ నెలకు 50,000/- అద్దెలు వచ్చే కమర్షియల్ బిల్డింగ్ (G+1 మెయిన్ రోడ్ ఫేస్) అమ్మబడును. గోడౌన్‌లకు అద్దెకు ఇవ్వబడును. 83743 09436.

NALLAPADU ROAD

గుంటూరు హౌసింగ్ బోర్డు కాలనీ నల్లపాడు రోడ్‌లో వెస్ట్ ఫేసింగ్ 217 sq.yd ఇల్లు అమ్మకానికి ఉంది. ✆ 63025 49602.

PATTABHIPURAM

గుంటూరు పట్టాభిపురం ఆర్మీ ECHS హాస్పిటల్ ఎదురు ఇండిపెండెంట్ 208 చ.గ. సౌత్‌ఫేస్ ఇల్లు అమ్మకమునకు కలదు. 95738 93789.

TENALI

Independent House. South facing 250 Sq. Yards, Near Muthabavi, Gandhi Nagar, Nandulapeta, TENALI. Contact: 87906 67557.

తెనాలి సెంటర్, నాజరుపేటలో 500 చ॥గ॥లో పడమర ఫేసింగ్ 2 అంతస్తుల డాబా యిల్లు అమ్మబడును. ✆: 79957 59851.

YETUKURU ROAD

గుంటూరు, సంగడిగుంట, లాంచెస్టర్ రోడ్డు 160 చ॥గ॥ నార్త్ వెస్ట్ కార్నర్, గ్రౌండ్ 2 పోర్షన్స్, 1st & 2nd ఫస్ట్ డూప్లెక్స్ ఇల్లు అమ్మకానికి కలదు. 98660 26326.

GENERAL

HURRY * Hurry 95 sq.y. House Sale. Only Rs.45Lakhs. (Negotiate) Middle of the Narasaraopet Town (Money Required) ✆ 99498 58727.

House For Sale చీరాల కొత్తపేట RTC కాలనీలో 9 సెంట్ల విస్తీర్ణములో 2 అంతస్తుల డాబా ఇల్లు సౌత్ (ఈస్ట్ రోడ్) అమ్మకానికి కలదు. ✆ 91776 44898, 70933 21399.

గుంటూరు, చుట్టుగుంట VIP రోడ్ చివర, భవానిపురంలో 120 చ॥గ॥ వెస్ట్ ఫేస్ ఇండివిడ్యువల్ హౌస్ రెడీ టు ఆక్యుపై. 67 లి॥ 98483 31042.

గుంటూరు గోరంట్ల, నెక్స్ట్‌జెన్ స్కూల్‌వెనుక, సాయిచరణ్ కాలనీలో నార్త్‌ఫేస్ (నార్త్/వెస్ట్ రోడ్స్) 100 చ.గ.లలో న్యూ 2BHK ఇండిపెండెంట్ హౌస్ అమ్మకమునకు కలదు. ✆ 91778 32679.

గుంటూరు నగరం వారాహి వెంచర్ దగ్గర GV పాలెంలో 347 గ॥ల్లో తూర్పుఫేస్ గల RCC డాబా అమ్మకమునకు కలదు. ✆ 99086 99742.

గుంటూరు, తాడికొండ మండలము, పొన్నెకల్లు గ్రామంలో 220 చ॥గ॥ల స్థలములో 3 అంతస్తుల ఇల్లు అమ్మకమునకు కలదు. 79896 11989.

LAND FOR SALE

OLD GUNTUR

Guntur Chowdavaram, Chelakaluripeta NH Road, Backside of SBI, Nr. RVR Engg. College, opp. 2.05 Acers W/F for Urgent Sale. ✆ 83094 94629, 98851 80930.

GENERAL

కంకటపాలెం మెయిన్ రోడ్ సైడ్ బాపట్ల, బిపిసిఎల్ పెట్రోల్ పంప్ దగ్గర 55 సెంట్లు, 35 సెంట్లు, భూమి అమ్మకానికి ఫోన్ నంబర్: 95533 22091, 95533 22081.

సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా - 15 ఎకరాల కొబ్బరి తోట, 2 బోర్లు, డ్రిప్, NH-16 కి దగ్గరలో, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సంప్రదించవలసిన కాంటాక్ట్ నెంబర్: 97043 22999, 73372 28262.

పేరేచర్ల అమీనాబాద్ గ్రామం, కొండవీడు రోడ్డు, మంచినీటి బోరు, ఫెన్సింగ్‌తో 2 ఎకరాలు అమ్మకం. 60అ" రోడ్డు (ప్రకృతి వనం దగ్గర). ✆ 73309 16499.

కృష్ణాజిల్లా మల్లవల్లి A.P. ఇండస్ట్రియల్ ఫుడ్‌పార్క్‌కు అనుకుని 6 ఎకరములు ఆదాయం వచ్చు మామిడితోట అమ్మకము. కాంటాక్ట్: 98483 16161.

ఫ్లాష్.... ఫ్లాష్....
వినుకొండ (పల్నాడు జిల్లా)
అవకాడో ప్లాంటేషన్‌లో
11 సెంట్లు 6 లక్షలు మాత్రమే
లిమిటెడ్ ఆఫర్ only
24 నెలల సులభ వాయిదాలు కలవు.
✆ 9133574455

స్టోన్ క్రషర్ స్థలం అమ్మకమునకు కలదు
పేరేచర్లకు సమీపంలో ఎ.7.66 సెంట్లు స్థలం స్టోన్‌క్రషర్‌కు అనువైనది అన్ని పర్మిషన్లు కలిగి ఉన్న స్థలం అమ్మకమునకు కలదు.
PH:8340004624

320 గజాల స్థలం, పొన్నూరు రోడ్, ఉర్దూ కాలేజీ ఎదురుగా, నారా చంద్రబాబు కాలనీలో అమ్మకానికి కలదు. గజం 32000/- ✆ 98481 04040.

బాపట్ల జిల్లా, బాపట్ల నుంచి 15 KM పంటలు పండే పొలాలు ఎకరం 15 లక్షల నుండి కలవు. రోడ్ ఫేసింగ్‌లో కూడా కలవు. 90320 63116.

NH-16 (బాపట్ల జిల్లా) కనగాల బైపాస్ దాటాక గూడవల్లి మొదట్లో 707 చ॥గ॥ (14.5 సెంట్లు) కమర్షియల్ ప్లాటు అమ్మకానికి కలదు. గజం రూ. 11,000/- మాత్రమే. సంప్ర: 70133 78115.

హైవే సర్వీస్ రోడ్‌కి 200 అడుగుల దూరం నడింపాలెం రోడ్ ఆనుకొని ఉన్న200 గజాల పంచాయతీ ప్లాట్ అమ్మకమునకు కలదు. ఫోన్: 70329 16689.

గుంటూరు మార్కెట్ నుండి 7 కిలోమీటర్ల దూరంలో పొత్తూరులో నేషనల్ హైవే దగ్గరలో 360 గజాలు, 7 1/2 సెంట్లు స్థలం అమ్మబడును. ✆ 95504 98827.

గుంటూరు నగరంలో గుజ్జనగుండ్ల ఏరియాలో ఉత్తరం ఫేసింగ్ 112 గ॥ స్థలం రెసిడెన్షియల్ ఏరియాలో ఉన్నది. సంప్ర: 96523 69676, 81259 06036.

గుంటూరు విజయవాడ హైవే కి 0.5 కి. మీ. దూరం లో 200 చ. గ. ఖాళీ ప్లాట్ అమ్మకానికి గలదు. కంతేరు - నంబూరు రోడ్ లో వెస్ట్ ఫేసింగ్. ఫోన్: 74160 47919.

ఫ్లాట్స్ అమ్మకానికి కలవు నల్లపాడులో చ.గ. 14,000/ కొప్పురావూరు రోడ్డులో 17000 డైరెక్ట్ పార్టీ. సంప్ర. ✆ 93478 15466.

మంగళగిరి NH-16కి, DGP ఆఫీసుకు AIMSకు మరియు Future Cityలో Open Plots కలవు. ✆ 99852 39383.

మధ్యతరగతి వారి కోసం 2 లక్షల 90 వేలకే సొంత ఇంటి స్థలం వినుకొండ మహాపట్టణానికి 5 ని॥లో 100 అ॥ బస్ రూట్ క్లీ-టైటిల్ 95507 63551.

AP CRDA పరిధిలో అమరావతి నుండి అనంతపురం ఎక్స్‌ప్రెస్ హైవే ఫేసింగ్‌తో ఓపెన్ ప్లాట్స్ అమ్మబడును. చదరపు గజం కేవలం 9000/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. 73962 46599, 91826 68447.

గుంటూరు 16వ డివిజన్లో వెంచర్. నారాకోడూరు వెళ్ళే రోడ్డుకి దగ్గర్లో 30॥అ. రోడ్డు ఫెన్సింగ్ ఎంట్రన్స్ గేట్లు చ॥గ॥ రూ.13,500/- మాత్రమే. స్పాట్ రి. ✆ 83175 28192.

తెనాలి-GNT రోడ్ రత్న కన్వెన్షన్ ఏరియా పినపాడురోడ్‌లో E/F గల 202 గ॥ రెడీ టు కన్‌స్ట్రక్షన్ ప్లాట్ గ॥ 17 వేలుకే సేల్ ✆99663 24977/ 95427 56666.

PLOT FOR SALE

GORANTLA

గుంటూరు, ఇన్నర్‌రింగ్‌రోడ్డు 3rd ఫేజ్‌లో భాష్యం నారాయణ మాదాల జయశ్రీ స్కూల్స్&కాలేజీలకు దగ్గరలో "సన్‌సిరి ప్రాజెక్ట్స్"వారి CRDA అప్రూవ్డ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్స్ బ్యాంకులోన్ సౌకర్యంతో కలవు. 91772 65959.

INNER RING ROAD

గుంటూరు, అగతవరప్పాడులో, 275చ॥గ॥ (పొ॥ 55 x వె॥ 45) సౌత్ ఫేస్ ఖాళీ స్థలం అమ్మబడును. గ॥ 15,000/-. రైల్వే ట్రాక్‌కి 2 KM దూరంలో. 93941 68072.

SHOP FOR SALE

GENERAL

నరసరావుపేట అరండల్‌పేటలోని వాజ్‌పేయి రహదారిలో గల 66 గజాల కమర్షియల్ షాపు అమ్మకానికి కలదు. సెల్ 94903 42266, 94949 52020.

LEASE

GENERAL

గుంటూరు విజయవాడ National హైవే పక్కన సర్వీస్ రోడ్‌లో కాకాని గుడి దగ్గర ఎండోమెంట్స్ office పక్కన అర ఎకరం కార్ show-rooms మరియు కంపెనీ గోడౌన్ కొరకు కలదు కాంటాక్ట్ నెంబర్: 98498 27022.

WANTED

GENERAL

లీజుకు కావలెను
గుంటూరు జిల్లా/బాపట్ల జిల్లా/ ప్రకాశం జిల్లా/పల్నాడు జిల్లా ప్రాంతాల్లో పాఠశాల నడుస్తున్న భవనాలు లేదా పాఠశాల నిర్వహణకు అనుకూలమైన భవనాలను లీజ్‌కు ఇవ్వదలచిన భవన యజమానులు దయచేసి 9985537617 నంబర్‌ను సంప్రదించగలరు.

పొలము కావలెను. ★విజయవాడనున్న వెస్ట్ బైపాస్‌ని ఆనుకొని మరియు బందరురోడ్డు, గొల్లపూడి, తాడేపల్లికి దగ్గరలో వెంచర్‌కు అనువైన 3ఎకరముల నుండి 5ఎకరముల పొలము కావలెను. సంప్ర ✆ 91339 79997.

TO LET

పాతపట్టాభిపురం 1వ లైనులోఉన్న కుందన అపార్ట్‌మెంట్స్ 2BHK అపార్ట్‌మెంట్ No: 402 అద్దెకు ఇవ్వబడును. AC, లిఫ్ట్, జనరేటర్, సం॥ 92484 94407.

గుంటూరు, శ్యామలనగర్ 3వ లైన్, బాలకుటీర్ స్కూల్ ప్రక్కన సందులో సింగిల్ బెడ్‌రూమ్ హౌస్ అద్దెకు ఇవ్వబడును. 92473 36433.

2BHK విత్ కబోర్డ్స్ గ్రౌండ్ ఫ్లోర్ ఇల్లు అద్దెకి ఇవ్వబడును. మనీ హోటల్ ఓల్డ్ గుంటూరు, గుంటూరు బస్టాండ్ గుంటూరు. 8639627343, 9963341162.

అమరావతి రోడ్డు ప్రక్క 4200 చ॥గ॥ల స్థలములో భవనము నిర్మించి అద్దెకు ఇవ్వబడును. ✆: 99498 27656, 91779 59529.

COMMERCIAL

GNT Gujjanagundla Opp: Current Office 1500 S.Ft. full Furnished IT-Office with Cubicles forRENT/ LEASE for Offices, 83093 14773.

గుంటూరు అరండల్‌పేట 10వ లైన్ స్వగృహ ఫుడ్స్ ప్రక్కన 1st ఫ్లోర్ 1400 sft ఆఫీసులకు అద్దెకు కలదు. ✆ 96665 57718, 79894 29984.

బ్రాడీపేట 4/18వ లైను 3 ఫ్లోర్స్ బిల్డింగ్ సెల్లార్ పార్కింగ్‌తో each ఫ్లోర్ 2300sft ఎడ్యుకేషన్, జిమ్, సూపర్ మార్కెట్, ఆఫీసులకు అనువైన బిల్డింగ్ అద్దెకు గలదు. Ph 87907 77111, 63003 66306.

సత్తెనపల్లి టౌన్ SBIమెయిన్ బ్రాంచ్ ప్రక్కన కొండారెడ్డి హాస్పిటల్ ఎదురు G+3 కొత్తబిల్డింగ్ బ్యాంకులకు, హాస్పిటల్స్‌కు, ఆఫీసులకు అద్దెకు కలదు. ✆ 99490 69611.

గుంటూరు, పలకలూరు రోడ్, విజ్ఞాన్ కాలేజీ దగ్గర 3 షాప్స్, మొత్తం 880 Sft విడివిడిగా/మొత్తంగా ఆఫీస్, గోడౌన్స్, హాస్పిటల్స్ అద్దెకు కలదు. 98482 24126.

3000 చ॥అ॥ల కమర్షియల్ స్పేస్ బ్యాంకులకు/ హాస్పిటల్స్‌కు అద్దెకు ఇవ్వబడును. రిషీ వాల్యూ హోమ్స్, జి.టి. రోడ్, ✆: 93941 01244, 93908 27957.

JOBS

Wanted Field Engineer for Power Plant Operations: B.Tech (Mech) with 3yrs. Exp. 2. Boiler Operator 2nd Class and DMPlant Lab Technician: B.Sc. (Chem) with 3yrs Exp. @ Work-Vizag. ✆98665 00432.

Wanted Accountant Q: Graduate/ CA or CMA Inter with experience of Accounts in Tally and Having MS Excel, word knowledge to work at Coldstorage & Chillies business at Guntur. ✆:93941 52990.

WANTED Experienced Accountant in a Company at Auto Nagar, Guntur. Salary Package follows Experience. Ph.90631 83834.

SARIPUDI Suzuki, Guntur - Hiring Managers, Cashier, CRM, CREs and Service Advisors. Both Freshers and experienced Candidates can apply. Attractive Salary + Incentives. Interview on 23-02-2026. ✆ 77999 60199, 149.

EXP. Designers with Security features in Printing for Parjanya paper production Guntur ✆ 96768 11066, 90594 05366.

Wanted 1st & 2nd Class Mother Teachers 3rd to 5Class English Teacher. Cont: Teja School, Old Guntur. 81428 31180, 89194 45895.

Wanted Diploma in Architecture/ Civil Engi./ any Degree with ComputerScience/ B.Tech. in Civil/BBM- BioData: srisaiarchitects@gmail.com. ✆: 70323 47844.

Wanted an employee with : Excel, Power Point, Video Editing Freshers & Exp with Good Salary, More Benefits ✆ 98499 89951.

Wanted B or D Pharmacy candidates to work in a pharmacy, n Guntur city, pci registration mandatory. Call: 63009 75241.

Wanted b.com or M.B.A candidates to work as an accountant in medical distribution firm in guntur city. ✆ : 63009 75241.

Wanted Incharge, PROs, with Good Communication at Surekha Educational Services, Lakshmipuram, Guntur. 93915 75078.

Wanted Teachers Qual: B.Sc, B.A, Hindi, B.Ed, D.Ed, Sal 10k to 15k NTR U.R Vidya Mission, Guntur. 99859 96591, 96423 94248.

Wanted E Publishing Analysts (Q: Inter, Typing speed 30 WPM with sound English knowledge). Attractive Salary. Interested candidates can walk-in written test & Interview on all weekdays at 10:30AM at Apex Solutions Ltd. ✆ 93927 57696.

Wanted Female MBA Graduate to work as Mktg Manager in a reputed real estate company for their site office in Lam, Guntur. Age below: 30 Yrs & exp. ✆ 95531 55743.

నిడమర్రు, మంగళగిరిటౌన్ ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు సీనియర్ మార్కెటింగ్ మేనేజర్స్ కావలెను. మంత్లీ మెయింటైన్స్ & కమీషన్. ✆ 99899 99057.

భారతదేశ అగ్రగామి సంస్థలో పార్ట్/ఫుల్‌టైం బిజినెస్ పార్టనర్‌గా చేరండి. అధిక కమీషన్ పొందండి. అ: 10th, వ: 30-65 సం॥ ✆ 79892 46788.

గుంటూరు లోకల్ హోల్‌సేల్ మెడికల్ షాప్ నందు పని చేయుటకు అనుభవం కలిగిన బాయ్స్ స్టాఫ్ 2వీలర్ తప్పనిసరి జీతం: 12500, టైమింగ్స్: 9:30 am to 8:30 pm, అర్హత: 10th గుంటూరు లోకల్ వారికి ప్రాధాన్యత. 99120 25295.

గుంటూరు, నగరాలులో Smaash బ్యాడ్మింటన్ అకాడమీ నందు అనుభవమున్న సూపర్ వైజర్ కావలెను. శాలరీ: 14K. లోకల్ బాయ్స్ మాత్రమే. అ:ఇంటర్. 98851 09440.

గుంటూరులో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు మేల్ రిసెప్షనిస్ట్, ఫార్మసిస్ట్ మరియు స్టాఫ్ కావలెను. సంప్ర॥ 88855 90905.

గుంటూరు మిర్చి యార్డులో దిగుమతి షాపు నందు పనిచేయుటకు గుమస్తా కావలెను. 77310 66066.

గుంటూరు, పాత బస్టాండ్ దగ్గర ఆయుర్వేదం షాప్ నందు పని చేయుటకు లేడీస్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్(M/F) కావలెను.వ: 18 సం॥ పైన. అ:10th. 8977522599.

నిరుద్యోగ యువతకి సువర్ణావకాశం. డా.రెడ్డీస్ ఫౌండేషన్ వారిచే కమ్యూనికేషన్ ఇంటర్వ్యూ, స్కిల్స్, కంప్యూటర్ కోర్స్‌లో 60రోజుల ఉచిత శిక్షణ, ఉద్యోగం కల్పించబడును. వ:18-28, 90638 17157.

కావలెను. గుంటూరు టౌన్‌లో మ్యారేజ్ బ్యూరోలో &రియల్‌ఎస్టేట్ ఆఫీసులో ఫిమేల్ టెలికాలర్స్ టైపింగ్ వచ్చినవారు కావలెను. జీతం: 12Kto15000. సెల్ 9393763666, 9052233399.

మంగళగిరిలో ప్రముఖ హాస్పిటల్ నందు పని చేయుటకు నర్సులు, OT టెక్నీషియన్లు, ఆయాలు, ICU స్టాఫ్, రిసెప్షనిస్టు కావలెను. ✆ 94418 38083.

గుంటూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్స్ సంస్థ నందు పనిచేయుటకు లేడీ టెలీ కాలర్స్, PRO's మరియు అనుభవం కలిగిన మార్కెటింగ్ సిబ్బంది వెంటనే కావలెను. 93473 09332.

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో పనిచేయుటకు 5 సం॥ల కనీస అనుభవంకల్గిన సైట్ సూపర్‌వైజర్ కావలెను. నగర పరిధిలో నివసించే వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ఫోన్: 91338 30555.

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 75691 03916.

జయలక్ష్మి హోండా టూవీలర్ షోరూం గుంటూరు నందు పనిచేయుటకు సేల్స్ బ్రాంచ్ మేనేజర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, Sr.అకౌంటెంట్స్, Jr.అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సర్వీస్ అడ్వయిజర్స్, PDI ఇంచార్జ్, PDI మెకానిక్స్, మెకానిక్స్ కావలెను. 96144 55555, 91526 55555.

పట్టాభిపురంలో శ్రీ గిరిజ శంకర్ సెలెక్షన్ షాపు నందు పని చేయుటకు M/F స్టాఫ్ కావలెను. Q: 10th క్లాస్. జీతం: 8-15K. @ 98481 13734.

ఆఫీస్ స్టాఫ్, నర్సెస్ (MPHW) కావలెను. కొత్తవారికి కూడా ప్రాధాన్యత. అహల్యా నర్సింగ్ హోమ్, శివాలయం వెనుక, కొత్తపేట, గుంటూరు. ✆ 92464 27459.

గుంటూరు ఓల్డ్‌క్లబ్ రోడ్, ఆపిల్ డెంటల్ కేర్‌లో పని చేయుటకు Male/Female అసిస్టెంట్స్ కావలెను. గుంటూరు లోకల్‌వారు మాత్రమే. ✆ 63022 43437.

గుంటూరు సిటీ RTC బస్టాండ్ దగ్గరలో ప్రముఖ బిర్యాని హోటల్ నందు పనిచేయుటకు సప్లయర్ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. ✆ 96668 41537.

MNY ఫామ్ ల్యాండ్స్ కోసం గుంటూరు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. ఆకర్షణీయమైన జీతం + Inc. ఇవ్వబడును. వయస్సుతో పనిలేదు. సంప్ర: 10am-6pm. ✆ 0863 - 4616071.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు స్టోర్ కీపర్‌గా పనిచేయుటకు డిగ్రీ వుండి కంప్యూటర్ నాలెడ్జ్ ఉన్న పురుషులు కావలెను. జీతం: 15000/-, పనిచేయు ప్లేస్: గుంటూరు, పెదపలకలూరు. ఫోన్: 89784 80429.

TATA AIA లైఫ్ ఇన్సూరెన్స్ నందు పనిచేయుటకు టీమ్ లీడర్స్, మార్కెటింగ్ మేనేజర్స్, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) రిటైర్డ్ వారు, గృహిణులు, స్టూడెంట్స్ కావలెను. 9705313661.

మెస్ ఇన్‌ఛార్జీలు కావలెను. కనీసం మూడు సంవత్సరాలు హోటల్ మరియు కాలేజి మెస్‌లో పనిచేసిన అనుభవం ఉండాలి. వంటకు ఉపయోగించే ఆధునిక పరికరాలు అయిన గ్యాస్‌స్టీమ్, తరిగే పరికరాలు, గ్రైండర్లు, చపాతి తయారీ యంత్రాలు వాడటం తెలిసి ఉండాలి. పనిచేయు ప్రదేశం: గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి, జీతం: 25000 వరకు ఇవ్వబడును. సంప్ర॥ ఫోన్ నెం: 89784 80435.

గుంటూరులోని ప్రముఖ హోమ్ ఫుడ్స్‌లో పనిచేయుటకు పిండి వంటల్లో అనుభవం గల వంట మాస్టర్లు, ప్యాకింగ్ హెల్పర్స్ (F), ఆఫీస్ వర్క్ కొరకు కంప్యూటర్ అనుభవం ఉన్న కంప్యూటర్ ఆపరేటర్, స్టోర్ సూపర్‌వైజర్ కావలెను. అర్హత: డిగ్రీ ఆకర్షణీయమైన జీతం కలదు. 93906 96514.

75 ఏళ్ళ ఆరోగ్యంగా ఉన్న ఒంటరి ఆంధ్ర బ్రాహ్మణ మగవారికి అక్కడే ఉండి వంట పని ఇంటి పనులు చూసుకొనుటకు ఆడ/మగవారు అయినా బ్రాహ్మణ మనిషి కావలెను. ✆ 98480 12369.

గుంటూరులో ప్రముఖ బార్ & రెస్టారెంట్‌లో పని చేయుటకు అనుభవజ్ఞులైన కెప్టెన్స్, వెయిటర్స్ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ✆ : 96400 86325, 75693 70663.

పెదకూరపాడు 6 ఎకరాలలో పాలేకర్ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండ్లతోట, కూరగాయలు పెంచి పండించవలెను. వసతి భార్య, భర్తలు. ✆ 98852 79349.

ప్రముఖ స్వీట్ షాప్ నందు పిండి వంటలు తయారు చేయుటలో అనుభవం గల స్త్రీలు కావలెను. Mangalagiri. ✆ 91776 63444.

గుంటూరు, హౌసింగ్ బోర్డు మామిడి కళ్యాణమండపం నందు గుమస్తా కావలెను. వయస్సు: 30 సం॥-40 సం॥లోపు. ఉ॥9గం॥ తరువాత సంప్ర॥ 94414 35555.

జ్యూయలరీ షోరూం నందు సేల్స్ గర్ల్స్ కావలెను. Q:10th, జీ: 15K, హాస్టల్ వసతి ఫొటో బయోడేటాతో వాట్సాప్ 9494794886. sravanagold5@gmail.com

తెనాలి శ్రీలలితా & కో బుక్ షాప్‌కు సేల్స్ హెల్పర్స్‌గా చేయుటకు యువతి, యువకులు కావలెను. జీతం: 15వేలు, 10వేలు. Q: 10th, డిగ్రీ. లోకల్ వారు మాత్రమే. ✆: 9848158854.

ప్రముఖ విద్యా సంస్థకు 1 నుండి 10 తరగతులకు బోధించుటకు టీచర్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆: 96038 65657/ 658, తెనాలి.

తెనాలిలో మా షాపులో పనిచేయుటకు "యువకులు" కావలెను. అర్హత: 10th to డిగ్రీ. జీతం: 10,000/-. సంప్ర॥ ✆: 98851 28384.

ప్రముఖ శాంసంగ్ కంపెనీ గుంటూరునందు ఉచితంగా ఎ.సి మరియు ఎలక్ట్రానిక్ రిపేర్ కొరకు శిక్షణఇవ్వబడును. ఐ.టి.ఎ డిప్లొమా అప్రెంటిస్ సర్టిఫికెట్ & ఏప్రదేశంలో అయినా ఉద్యోగం కలిపించబడును. భోజనం & వసతి కలదు. 97013 63586, 73823 43839.

గుంటూరు టౌన్‌లో కోడి గ్రుడ్ల షాపు నందు క్యాషియర్, కోళ్ళ ఫారం నందు ఎలక్ట్రీషియన్, వ్యాన్ డ్రైవర్, సూపర్ వైజర్స్ కావలెను. నెం: 38, NTR స్టేడియం, బృందావన్‌గార్డెన్స్, గుంటూరు -7. సం: 93462 27777.

విజయవాడ అన్నదానంలో శాఖాహార వంట చేయుటకు అనుభవంగల వంటమేస్త్రీ కావలెను. హిందువులు మాత్రమే. వంటసమయం: 5AM to 7PM ✆91004 27894.

తాడికొండ, అడ్డరోడ్ హోటల్ KK గ్రాండ్ రూమ్స్ & కన్వెన్షన్. కంప్యూటర్ నాలెడ్జి కలిగి హోటల్ నిర్వహణ చేయుటకు సూపర్‌వైజర్ కావలెను. 98492 14413.

వడ్లమూడి క్రాస్ రోడ్‌లోని ప్రముఖ సూపర్‌మార్కెట్‌కు లేడి వర్కర్స్, ఇంటర్/డిగ్రీ చదివిన కంప్యూటర్ నాలెడ్జి గల స్టాఫ్ (M/F) కావలెను. ✆ 83747 33422.

గుంటూరు పరిధిలోని ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీలో పని చేయుటకు 10th/inter చదివిన ఫుల్ టైం లేడీ వార్డెన్ కావలెను. Ph: 93944 47117, 92477 45046.

గుంటూరు శాఖాహార రెస్టారెంట్‌లో పనిచేయుటకు సీనియర్ ఫ్లోర్ మేనేజర్, కిచెన్ సూపర్ వైజర్, వెయిటర్స్, స్టాల్‌బాయ్స్, మోరి పనివారు మరియు ఆల్‌రౌండ్ మాస్టర్ కావలెను. ✆: 63050 54647.

గుంటూరు పట్టణంలో ఇంట్లో వంట చేయుటకు మరియు ఇంటిపని చేయుటకు పని మనిషి కావలెను. సం॥ 88972 73845.

గుంటూరు సిటీలో ప్రముఖ విద్యా సంస్థకు అనుభవం కలిగిన టెలికాలర్స్ కావలెను. హరిహర మహల్ ఎదురు, కొరిటెపాడు. ✆: 80962 06457.

గుంటూరు లక్ష్మీపురం మెయిన్ రోడ్‌లోని ప్రముఖ స్వీట్ షాప్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సేల్స్ వర్కర్స్ కావలెను. 98665 15695.

గుంటూరు మా కన్‌స్ట్రక్షన్ కంపెనీ నందు పనిచేయుటకు బీటెక్ సివిల్ చదివిన సైట్ ఇన్చార్జ్ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. 93932 21155.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్‌ని, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి, భోజ. 20K. ✆ 99120 11499, 99120 11899.

గుంటూరు కొత్తపేటలోని మా షాప్ నందు పనిచేయుటకు టెన్త్ లేదా ఇంటర్ చదివిన మహిళలు కావలెను శాలరీ 10000. ✆ 89199 79571, 83286 25605.

గుంటూరు బస్టాండ్ వద్ద ఇంటర్నెట్, జిరాక్స్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన Male/ Female వారు కావలెను. 99123 45688.

గుంటూరు - నారాకోడూరు ప్రముఖ కంపెనీ SO, సెక్యూరిటీ గార్డ్స్ 8H 14 వేలు - 10 వేలు 4 సెలవులు. ✆ 85209 77729, 85209 77759.

గుంటూరు, అమరావతి రోడ్డులోని బొటిక్‌లో లేడీస్ ఐటమ్స్ కట్ చేయడానికి జెంట్స్ కటింగ్ మాస్టర్, హెమ్మింగ్ వర్క్ చేసే లేడీస్ కావలెను. కాంటాక్ట్. ✆ 73370 64784.

WANTED
తాడేపల్లి, విజయవాడలో నూతనంగా ప్రారంభమవుతున్న 200 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కొరకు నర్సింగ్ స్టాఫ్, టెక్నీషియన్స్, ల్యాబ్, ఫార్మసీ అవసరమైన ఇతర డిపార్ట్‌మెంట్స్ కొరకు స్టాఫ్ కావలెను.
ఇంటర్వ్యూ: 25, 26, 27 ఫిబ్రవరి
✆ 9053 755 999

MARKETING/ SALES

Medical Equip Sales & Service rep, Any deg salary 15000+allowance field travel. Fresher and exp. Ph: 94443 43595.

ACCOUNTING

Learn GST, TDS, EPF, ESI returns in 9 sundays with live examples (online zoom classes). ✆ 92929 59527, 96400 54074.

SECURITY GUARDS

గుంటూరు జిల్లా దాచేపల్లి నందు సిమెంట్ ఫ్యాక్టరీకి సెక్యూరిటీ గార్డ్స్,సెక్యూ" వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ కా.జీ: 19-30K.ఉచిత రూం, క్యాంటీన్. 95738 84686, 98492 07174.

TOURS AND TRAVELS

మార్చి 5 అస్సాం, కామాఖ్య, నేపాల్, ముక్తినాథ్, కాశీ, అయోధ్య, గుజరాత్, షిరిడీ, రామేశ్వరం,11 జ్యోతిర్లింగాలు,13 శక్తి పీఠాలు, ఒకే ట్రిప్పులో స్లీపర్ బస్ 9848782131.

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

(c) eenadu

బాపట్ల

•బాపట్ల • రేపల్లె • వేమూరు

బోర్డు తొలగింపు

ఈనాడు కథనానికి స్పందన

ఉల్లిపాలెం (నగరం), న్యూస్‌టుడే: ఉల్లిపాలెం ఆరోగ్య కేంద్రం ముందు మాజీ సీఎం జగన్ చిత్రంతో ఏర్పాటు చేసిన బోర్డును తొలగించలేదని ఈనెల 16న ఈనాడులో 'ప్రభుత్వం మారినా.. అవే చిత్రాలా' అన్న శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. జగన్ చిత్రంతో ఉన్న బోర్డును తొలగించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

? చెరుకుపల్లి శ్మశానవాటిక రోడ్డుపై చెత్త గుట్టలు పేరుకుపోయి నడకకు ఇబ్బందిగా ఉంది. **-స్థానికులు, చెరుకుపల్లి**

✔ డంపింగ్ యార్డుకు చెత్త తరలిస్తున్న సమయంలో చెత్త పడి ఉంటుంది. వెంటనే తొలగించే ఏర్పాటు చేస్తాం. **-కేజేఏ శ్రీనివాసన్, డిప్యూటీ ఎంపీడీవో, చెరుకుపల్లి**

-న్యూస్‌టుడే, చెరుకుపల్లి

? కూరగాయల మార్కెట్ వెనుక జెండా చెట్టు వద్ద మురుగునీరు రోడ్డుపైకి చేరింది. వాహనాలు, నడిచి వెళ్లేవారికి ఇబ్బందిగా ఉంది. **- రఫీ, భట్టిప్రోలు** ✔ పారిశుద్ధ్య సిబ్బందితో ఆ ప్రాంతంలో డ్రైనేజీ పూడిక తీయించి రోడ్డుపైకి నీరు రాకుండా చూస్తాం. **- నాయక్, పంచాయతీ కార్యదర్శి, భట్టిప్రోలు**

-న్యూస్‌టుడే, భట్టిప్రోలు

మురుగు పూడిక తీత

స్పందనకు వందనం: భట్టిప్రోలు, న్యూస్‌టుడే: అద్దేపల్లి మసీదు వెనుక మద్దులవారివీధిలో మురుగు కాలువలో మురుగు స్తంభించిందని శుక్రవారం మేమున్నాం.. మీకు తోడుగా శీర్షికన ప్రచురితమైన కథనానికి శనివారం పంచాయతీ అధికారులు స్పందించారు. పారిశుద్ధ్య సిబ్బందితో మురుగు పూడిక తీయించి శుభ్రం చేయించారు.

తెదేపా కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన నేడు

బాపట్ల, న్యూస్‌టుడే: వెదుళ్లపల్లి బధిరుల పాఠశాల సమీపంలో తెదేపా కార్యాలయం భవన నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేయనున్నామని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ శనివారం తెలిపారు. శంకుస్థాపన అనంతరం పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం ఉంటుందన్నారు. కార్యక్రమానికి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరవుతారని ఆయన తెలిపారు. కార్యకర్తలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం భవన నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించారు. అతిథులకు ప్రణాళికబద్ధంగా ఏర్పాటు చేయాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే సూచించారు.

ఈ-పంట నమోదు చేయించుకోవాలి

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ఈ-క్రాప్ బుకింగ్ చేసుకున్న రైతులే పంట నష్ట పరిహారానికి అర్హులని రేపల్లె ఏవో మహేష్‌బాబు అన్నారు. రబీ సీజనులో పంట సాగు చేసిన రైతులు ఈనెల 25లోగా ఈ-పంట నమోదు చేయించుకోవాలన్నారు. ఈనెల 28తో గడువు ముగుస్తుందని ఇంకా పంట నమోదు, ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోని వారు రైతు సేవా కేంద్రాల గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని కోరారు.

ఆక్రమణలకు గురైన ప్రభుత్వ స్థలం స్వాధీనం

స్వాధీనం చేసుకున్న స్థలం వద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేయిస్తున్న తహసీల్దారు సలీమా

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణ శివారున మరుప్రోలువారిపాలెంలో ఆక్రమణలకు గురైన రూ.60 లక్షల విలువైన పన్నెండు సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తహసీల్దారు సలీమా తెలిపారు. ఆమె శనివారం మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని ఎవరైనా ఆక్రమిస్తే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ఈ మేరకు హెచ్చరిక చేస్తూ ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ స్థలాన్ని ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మించటానికి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారన్నారు.

దోస పంట.. తెగుళ్లతో తంటా

బాపట్ల టౌన్, కొల్లూరు, న్యూస్‌టుడే

తెగుళ్లు రావడంతో గొర్రెలకు వదిలేసిన దోస పంట

బాపట్ల, కొల్లూరు ప్రాంతాల్లో రబీలో ఎక్కువగా సాగుచేసే పంట దోసకాయల సాగు. బాపట్ల నియోజకవర్గంలో సముద్ర గ్రామాలైన తూర్పు, పడమర పిన్నిబోయినవారిపాలెం, పేరలి, సమ్మెలవారిపాలెం, హైదరపేట, బాపట్ల, మరుప్రోలువారిపాలెం, అడవి, ఆసోదివారిపాలెంలో దోస పంట సుమారు 300 ఎకరాల్లో సాగులో ఉంది. ఈ పంట కాలం 80 నుంచి 90 రోజులు ఉంటుంది. 50 రోజుల నుంచి పంట కోసుకోవచ్చు. వారానికి ఒకసారి పంట దిగుబడి వస్తుంది. పంటకు తెగుళ్లు సోకకుండా ఉంటే రైతుకు ఎకరాకు పెట్టుబడి రూ.30 వేలు పోగా రూ.2 లక్షల వరకు మిగులుతుంది. దోస కాయలు 50 కిలోల బస్తా ప్రస్తుతం రూ.700 ఉంది. ఎకరాకు పంటకాలంలో సుమారు 400 బస్తాలు దిగుబడి వస్తుంది. కానీ ప్రస్తుతం దోస పంటకు తెగుళ్ల బెడద ఇబ్బంది పెడుతోంది. దీంతో సాగుదారులు ఎన్ని మందులు వాడినా పంట చేతికి రావడం లేదని ఆందోళన చెందుతున్నారు. ఎక్కువగా కాయలు పగిలిపోవడం. చెట్లకు ఆకుమడత, వేర్లలో తెగుళ్లు రావటం, పండాకు తెగుళ్లతో రైతులు కుదేలవుతున్నారు. దోమ, నల్లి చెట్లకు పట్టి వాటి తీగలను పాకకుండా చేస్తాయి. వైరస్‌ల వల్ల హైదరపేట, పిన్నిబోయినవారిపాలెం, సమ్మెటవారిపాలెంలోని కొందరు రైతులు పెట్టుబడి రావడంలేదని వాపోతున్నారు. మరికొందరు దోస పాదులను మూగజీవాలకు వదిలేసున్నారు. కొందరు దోస పాదులను తొలగించి గోంగూర చల్లుతున్నారు.

ఎకరం సాగు వైరస్‌తో పోయింది

దోస సాగు ఏటా సాగు చేస్తాను. ఈ ఏడాది ఎకరంలో పాదులు పెట్టాను. పంట కాపునకు వచ్చే వరకు బాగానే ఉంది. తర్వాత చెట్లకు పండాకు తెగులు, కాయ పగిలి పోవడం, వేర్లు మురుగు పోవడం ఇలా అనేక రకాలైన తెగుళ్లు వచ్చి చెట్లు నాశనం అయ్యాయి. పెట్టిన పెట్టుబడి రూ.30 వేలు మాత్రం వచ్చాయి. ఏటా సుమారు రూ.2 లక్షలు లాభం వచ్చేది. ఎన్ని మందులు చల్లినా పంట నిలబడలేదు.

– గోపీకృష్ణ, రైతు పిన్నిబోయినవారిపాలెం

❖ ఈ విషయమై హార్టీకల్చర్ అధికారి పి.ఉషా మాట్లాడుతూ బోరాన్ లోపం వల్ల కాయలకు పగుళ్లు వస్తాయని తెలిపారు. దాని నివారణకు బోరాన్ మందును పిచికారీ చేసుకోవాలని తెలిపారు. రసం పీల్చే పురుగు, నల్లి, దోమల నివారణకు ఎసిఫెట్‌ను మొక్కలపై చల్లుకుంటే పంట కాపాడుకోవచ్చని వివరించారు.

ఆదాయ వనరుల పెంపుపై శిక్షణ

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: స్వర్ణ పంచాయతీ పోర్టల్ అనుసంధానం, పంచాయతీల ఆదాయం పెంపుపై శనివారం మండల పరిషత్తు కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో మహబూబ్ సుభానీ సూచనలిస్తూ ఇంటిపన్ను, కుళాయి ఫీజు, చేపల చెరువుల వేలం, లైసెన్సు ఫీజులు తదితర పన్నేతర ఆదాయ వనరులను స్వర్ణ పంచాయతీ వెబ్‌సైట్‌లో పొందుపర్చటం ద్వారా వసూళ్లలో పారదర్శకత, జవాబుదారీ తనం పెరుగుతుందని అన్నారు. శిక్షణలో సూచించిన విధంగా కార్యదర్శులు సాంకేతిక పరిజ్ఞానం పెంచుకొని గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. డిప్యూటీ ఎంపీడీవో కేజేఏ శ్రీనివాసన్, అబ్దుల్ రెహమాన్, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఏకీకృత సర్వేకు సహకరించండి

పూండ్ల (బాపట్లటౌన్) న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన సంక్షేమ పథకాలు అమలుకు ఏకీకృత కుటుంబ సర్వే కీలకంగా మారనుందని ఎంపీడీవో బి.బాబూరావు అన్నారు. మండలంలోని పూండ్ల గ్రామంలో శనివారం ఆయన ఏకీకృత సర్వేలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు సర్వేకు సహకారం అందించాలన్నారు. సర్వేలో కుటుంబ సమగ్ర సమాచారంతో పాటు సంబంధిత ధ్రువపత్రాలు అప్‌లోడ్ చేయాలని సిబ్బందికి తెలిపారు.

సమారాధన నిర్వహణపై కమిటీ సమావేశం

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: భ్రమరాంబ మల్లేశ్వరస్వామి కల్యాణ మహోత్సవంలో భాగంగా మార్చి 4న నిర్వహించే సమారాధనపై సంఘ అధ్యక్షుడు బట్టు మల్లికార్జునరావు, గౌరవ అధ్యక్షుడు కొతరపు పిచ్చియ్యశాస్త్రి ఆధ్వర్యంలో శనివారం అద్దేపల్లిలో సమావేశం నిర్వహించారు. కల్యాణ మహోత్సవానికి వచ్చే భక్తులకు సేవా కార్యక్రమాలు, సమారాధన నిర్వహణపై చర్చించారు.

తహసీల్దారు కార్యాలయంలో ఆర్డీవో తనిఖీలు

అర్జీలు పరిశీలిస్తున్న ఆర్డీవో గ్లోరియా

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: ప్రజాసమస్యలను సకాలంలో పరిష్కరించాలని ఆర్డీవో గ్లోరియా అన్నారు. పట్టణంలోని తహసీల్దారు కార్యాలయంలో శనివారం ఆమె ఆకస్మిక తనిఖీలు చేశారు. ఆమె మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఆర్.ఐ.లు, వీఆర్వోలు అందుబాటులో ఉండాలన్నారు. రికార్డులను సమగ్రంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. కంప్యూటర్ విభాగాన్ని సందర్శించి పట్టాదారు పాసు పుస్తకాలు, కుటుంబ సభ్యుల ధ్రువపత్రాల అర్జీల పరిశీలించారు. స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. తొలుత తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు.

క్షయ వ్యాధిపై అవగాహన

మోపర్రు, (అమృతలూరు), న్యూస్‌టుడే: క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా శనివారం మోపర్రు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేమూరు టీబీ యూనిట్ సహకారంతో జరిగిన సమావేశంలో వైద్యాధికారి ముజీర్ షరీఫ్ మాట్లాడుతూ వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్స విధానం, వ్యాధి సోకిన వారికి పోషకాహారం కోసం ప్రభుత్వం అందిస్తున్న సహకారం తదితర అంశాలను వివరించారు.

స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి కొంత సమయం కేటాయించాలి

మాట్లాడుతున్న ఆర్డీవో రామలక్ష్మి

రేపల్లె అర్బన్, నగరం, కర్లపాలెం, న్యూస్‌టుడే: గ్రామాలు, పట్టణాలను స్వచ్ఛతకు నిలయంగా తీర్చిదిద్దేందుకు అందరూ కృషి చేయాలని వక్తలు కోరారు. రేపల్లె పురపాలక సంఘం ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిషేధించి గన్నీ బ్యాగ్స్, పేపరు సంచులు వాడటం అలవర్చుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో, వీధుల్లో వ్యర్థాలు పడేయకూడదని ఇంటింటికి వచ్చే పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలన్నారు. పరిశుభ్రత, స్వచ్ఛత కార్యక్రమాలు, శ్రమదానం చేసేందుకు కొంత సమయం కేటాయిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. తెదేపా నాయకుడు అనగాని శివప్రసాద్, కొలసాని రాము, పంతాని సాయికుమార్, చైర్‌పర్సన్ కట్టా మంగ, ఆర్డీవో రామలక్ష్మి, కాకర్ల సాంబశివరావు, ఎస్సై వెంకటశ్రీరాజ్యలక్ష్మి, ఆర్ఐ రాంబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ మెప్మా సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. స్వచ్ఛ ఆంధ్రాతో ఆరోగ్య ఆంధ్రా సాధ్యమవుతుందని ఎంపీడీవో బొర్రా శ్రీనివాస్, ఎంఈవో వీరాంజనేయరావులు అన్నారు. స్వర్ణ ఆంధ్రా-స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా నగరం ప్రధాన కూడలిలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్రాతో ఆరోగ్య ఆంధ్రా సాధ్యమవుతుందని ఎంపీడీవో బొర్రా శ్రీనివాస్, ఎంఈవో వీరాంజనేయరావులు అన్నారు. నగరం ప్రధాన కూడలిలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి, అభివృద్ధికి తొలిమెట్టని ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు తెలిపారు. కర్లపాలెం మండలం ఎంవీరాజుపాలెంలో విద్యార్థులతో నిర్వహించిన ప్రదర్శనలో ఆయన మాట్లాడారు.

మెరుగైన వైద్యసేవలు అందించండి

రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు: ఆస్పత్రికి వచ్చే రోగులకు వైద్యులు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఎమ్మెల్యే ఆనందబాబు ఆదేశించారు. స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం వేమూరు సామాజిక వైద్యశాలను సందర్శించారు. అక్కడ పారిశుద్ధ్యంపై సిబ్బందితో మాట్లాడారు. అందుతున్న వైద్యసేవలపై రోగులను ఆరాతీశారు. అనంతరం స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించి, పారిశుద్ధ్యంపై ప్రదర్శన నిర్వహించారు.

ప్రజలను పాలించే అర్హత వైకాపా కోల్పోయింది : వేగేశన

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ

బాపట్ల, న్యూస్‌టుడే: వైకాపా నాయకులు ప్రజలను పాలించే అర్హత కోల్పోయారని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. పట్టణంలోని స్థానిక తెదేపా కార్యాలయంలో శనివారం ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. జగన్‌మోహన్ రెడ్డికి వైకాపా నాయకులకు దేవుడంటే భక్తి లేదని, హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్నారన్నారు. పరమ పవిత్రమైన దేవుడి ప్రసాదాన్ని జంతు కొవ్వు, ప్రమాదకర రసాయనాలతో కల్తీ చేశారన్నారు. చెప్పులు, బూట్లు ధరించి కలియుగ వైకుంఠం వేంకటేశ్వరస్వామి చిత్రాలు పట్టుకుని నినాదాలు చేస్తూ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. బాపట్ల చైర్మన్ ఎస్.రాజశేఖర్‌బాబు, జనసేన బాపట్ల సమన్వయకర్త ఎన్. శివన్నారాయణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఉపకారాగార సందర్శన

అవగాహన కల్పిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి వెన్నెల

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె మండల న్యాయసేవాధికార సంస్థ అధ్యక్షురాలు, సీనియర్ సివిల్ జడ్జి వెన్నెల శనివారం రేపల్లె ఉపకారాగారాన్ని సందర్శించారు. విచారణ ఖైదీలు బస చేసే బ్యారెక్స్, పరిసరాలు, ఆహార పదార్థాలు పరిశీలించారు. ఈ సందర్భంగా పలు న్యాయ చట్టాలు, వారికి అందే న్యాయ సేవల గురించి అవగాహన కల్పించారు. ఉపకారాగారం సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్వోబీ నిర్మించరూ..

కంకటపాలెం రైల్వే గేటు వద్ద నిలిచిన వాహనాలు

పట్టణ శివారున కంకటపాలెం, మండల పరిధిలోని బేతపూడి రైల్వే గేట్లు అరగంటకు పైగా మూసి ఉండటం వల్ల వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. బాపట్ల, చీరాల నుంచి మురుకొండపాడు, కంకటపాలెం, నరసాయపాలెం, పర్చూరుకు ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలు ఇదే మార్గంలో రాకపోకలు సాగిస్తాయి. విజయవాడ-చెన్నై ప్రధాన రైల్వే మార్గం కావటం, మూడు రైల్వే ట్రాక్‌లు ఉండటంతో ప్రతి ఏనిమిది నుంచి పది నిమిషాలకు రైళ్లు వెళ్తున్నాయి. ఒకసారి గేటు పడితే మూడు నుంచి నాలుగు రైళ్లు వెళ్లే వరకు తెరవటం లేదు. ఉదయం, సాయంత్రం పాఠశాలలు, కళాశాలల బస్సులు సైతం 30 నుంచి 40 నిమిషాలు గేటు వద్ద నిలిచిపోతున్నాయి. అధికారులు ఆర్వోబీలు నిర్మించి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, కంకటపాలెం, బేతపూడి (బాపట్ల)**

సేంద్రియ సాగు.. ఆరోగ్యం బాగు

కాయగూరలు పండిస్తున్న మహిళలు

రేపల్లె అర్బన్, బాపట్ల, న్యూస్‌టుడే: రేపల్లె పట్టణం, బాపట్లలో పలువురు మహిళలు ఇంటి పెరట్లో, మిద్దె, ఖాళీ స్థలంలో పూల మొక్కలు, కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల సాగుపై ఆసక్తి చూపుతున్నారు. పచ్చదనాన్ని పెంపొందిస్తూ పర్యావరణాన్ని పరిరక్షిస్తూ ఇంటిని ఆహ్లాదానికి నిలయంగా తీర్చిదిద్దుతున్నారు. మార్కెట్లో విక్రయిస్తున్న కూరగాయలు, ఆకుకూరలు తాజాగా కనిపించేందుకు అధికమోతాదులో క్రిమిసంహారక మందులు వినియోగించినవే ఉంటున్నాయి. వాటిని తినడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. సేంద్రీయ ఎరువులతో కాయగూరలను పండిస్తూ తమ కుటుంబం పూర్తి ఆరోగ్యంగా ఉండేలా గృహిణులు దృష్టి సారిస్తున్నారు. పూలు, పండ్ల మొక్కలు బంధుమిత్రులకు అందజేసి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు అయ్యేలా ప్రోత్సహిస్తున్నారు.

పచ్చదనంతో ఆనందం

పాత రేపల్లెకు చెందిన **బొలిశెట్టి దివ్యజ్యోతి** ఆరేళ్ల నుంచి పెరటి సాగు చేస్తున్నారు. వివిధ రకాల పూల మొక్కలు, టమాటా, వంగ, లాంగ్ బీన్స్, సొర, బీర, చిక్కుడు, కాకర, గుండు, బుల్లెట్ మిర్చి, కొత్తిమీర, పుదీనా, తోటకూర, గోంగూర, ద్రాక్ష, అంజీర, మల్బరీ పండ్లు పండిస్తున్నారు. కంపోస్టు ఎరువు తయారు చేసి వినియోగిస్తున్నారు. రోజూ ఉదయం, సాయంత్రం మొక్కల సంరక్షణకు సమయం కేటాయించి మానసిక ఉల్లాసాన్ని పొందుతున్నారు. స్థలం చిన్నదైనా ఒక తోటను ప్రారంభించి అది మనకు ఆహ్లాదం, కుటుంబానికి ఆరోగ్యాన్ని ఇస్తుందని చెబుతున్నారు.

ఆరోగ్య సంరక్షణ

సుగ్గుల లలిత అయిదేళ్ల నుంచి మిద్దెపై సాగు చేయడం అలవర్చుకున్నారు. ప్లాస్టిక్ టబ్బులు, తొట్టె, కుండీల్లో సన్నజాజి, విరజాజి, మందార, పారిజాతం పూల మొక్కలు, ఎర్ర తోటకూర, బచ్చలి, కొత్తిమీర, టమాటా, వంగ, బీర తదితర కూరగాయలు పండిస్తున్నారు. ఎండాకాలంలో మొక్కలు పాడవకుండా నీరు సమృద్ధిగా అందజేస్తూ చీడపీడలు ఆశించకుండా చర్యలు తీసుకుంటున్నారు. పచ్చదనం మధ్య కొంత సేపు నడిస్తే మనసు సంతోషంగా ఉంటుందని సేంద్రియ ఉత్పత్తులతో ఆరోగ్య సంరక్షణ సాధ్యమనే సత్యాన్ని అందరూ గ్రహించాలని కోరుతున్నారు.

డెక్క కమ్మేసింది.. నీరు కదలనంటోంది

ఏటా అధిక వర్షాలు కురిసి అద్దేపల్లి బాడవ పొలాలు నీట మునుగుతున్నాయి. దీనికి కారణం రెండు వేల ఎకరాల్లోని మురుగునీరు తీసుకెళ్లే అద్దేపల్లి మురుగు డ్రెయిన్ గుర్రపు డెక్కతో పాటు పూడికతో నిండిపోయింది. అధికారులు కేవలం తాత్కాలిక పనులు మాత్రమే చేపడుతున్నారు. ఏళ్లుగా రైతులు నష్టపోతున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరుతున్నారు. ఈ విషయంపై ఆ శాఖ ఏఈ కల్యాణ్ బాబు మాట్లాడుతూ మురుగు కాలువకు శాశ్వత పనులు చేపట్టేందుకు అంచనాలు వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపామని తెలిపారు. నిధులు మంజూరైతే పనులు ప్రారంభమవుతాయని అన్నారు. **-న్యూస్‌టుడే, భట్టిప్రోలు**

American Montessori School A/C
Unit of American Foundation
Arepalli Road, Aadisankara Valley, Cherukupalli
WANTED STAFF
Nursery to IX - All Subject Teachers
• Principal • Vice Principal
• Co-Ordinators • All Activity Teachers
• Reception / Front Office Executive / Councillor • AGM's, AO's, PRO's
• PET's • Marketing Executives
• Security Staff • Bus Drivers
• Computer Operator • Accountant
• Campus Incharge
• Associate Teachers • Tutors
Salary Negotiable
Interview Date :
23-02-2026, 24-02-2026 & 25-02-2026
(Monday, Tuesday & Wednesday) Time : 10AM to 5PM
Address
Arepalli Road, Adhisankara Valley, Cherukupalli, Phone : 7989521575.

'దేశాభివృద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్'

రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న భాజపా నేతలు

బాపట్ల, న్యూస్‌టుడే: ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశంగా వేగంగా అభివృద్ధి చెందుతుంటే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చూసి ఓర్వలేకపోతున్నారని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్రా వెంకట రామకృష్ణ విమర్శించారు. కొత్త దిల్లీలో జరుగుతున్న ఏఐ సమ్మిట్‌లో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు అర్ధనగ్న ప్రదర్శన చేయడాన్ని నిరసిస్తూ భాజపా నేతలు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను పట్టణంలోని 216ఏ ఎన్‌హెచ్‌పై శనివారం దహనం చేశారు. కాంగ్రెస్, రాహుల్‌గాంధీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఏళ్ల పాటు సాగించిన అరాచక పాలన వల్ల దేశం పేదరికంలో మగ్గిపోయి అభివృద్ధి చెందలేదన్నారు. నరేంద్రమోదీ పాలనలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందన్నారు. కాంగ్రెస్ చిల్లర రాజకీయాలు చేస్తూ దేశాభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తోందని మండిపడ్డారు. భాజపా నేతలు పాల్గొన్నారు.

బోడపాడు కవికి పురస్కారం

సత్కారం అందుకున్న సుబ్రహ్మణ్యం

అమృతలూరు, న్యూస్‌టుడే: మండలంని బోడపాడు గ్రామానికి చెందిన కవి సుబ్రహ్మణ్యం అంతర్జాతీయ మాతృభాష పురస్కారం అందుకున్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం జరిగిన ప్రపంచ తెలుగు కవుల మహాసభలో ఆయన పాల్గొని తెలుగు భాష గొప్పతనాన్ని 'లెస్స భాష విశ్వతార' అనే స్వీయ కవిత ద్వారా వినిపించారు. ఆంధ్రప్రదేశ్ జానపద సాహిత్య అకాడమి మాజీ ఛైర్మన్ పొట్లూరి హరికృష్ణ తదితరుల చేతుల మీదుగా సత్కారం, ప్రశంసాపత్రం అందుకున్నారు.

ఏళ్లు తర్వాత కలుసుకున్నారు

కొల్లూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1974-75 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 51వ సంవత్సరాలు తర్వాత అందరు కలుసుకొని ఆత్మీయంగా పలకరించుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు సన్మానించారు. మైనేని మురళీకృష్ణ, సుంకర రామమోహనబాబు కార్యక్రమ నిర్వహణకు చొరవ తీసుకొన్నారు.

గురువులతో పూర్వ విద్యార్థులు

మాతృభాష పరిరక్షణ అందరి బాధ్యత

తెలుగుతల్లి విగ్రహానికి పూలమాల వేస్తున్న పరిశుద్ధరావు

రేపల్లె అర్బన్, అమృతలూరు, న్యూస్‌టుడే: మాతృభాషను పరిరక్షించడం అందరి బాధ్యతని వక్తలు అన్నారు. రేపల్లె అనగాని భగవంతరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. ఆధునిక సమాజంలో తెలుగు భాషలో మాట్లాడటమే కొందరు చిన్నతనంగా భావించడం బాధాకరమని మాతృభాషలో ప్రావీణ్యం సాధిస్తే ఇతర భాషాల్లోనూ నైపుణ్యం సాధిస్తారన్నారు. తెలుగు భాషలోని మాధుర్యాన్ని భావితరాలకు వివరించేందుకు యువత కృషి చేయాలని కోరారు. ఒక్క నిమిషంపాటు తెలుగులో మాట్లాడిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అధ్యాపకులు భీమయ్య, నరసయ్య, దాసు, రవీంద్ర, సంపూర్ణరావు, బాలగురవయ్య పాల్గొన్నారు. తొలుత స్వచ్ఛ ఆంధ్రా.. స్వర్ణ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా కళాశాల పరిసరాల్లో వ్యర్థాలు సేకరించి తడి-పొడి చెత్తగా విభజించారు. పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు.

అమ్మ భాషను కాపాడుకుందాం

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: మాతృ భాషల పరిరక్షణతోనే జాతుల మనుగడ సాధ్యం అవుతుందని బాపట్ల ఉప ఖజానా అధికారి ఎ.పరిశుద్ధరావు, ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి పీసీ సాయిబాబు అన్నారు. అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవం సందర్భంగా శనివారం ఫోరం ఫర్ బెటర్ ఆధ్వర్యంలో తహసీల్దారు కార్యాలయ ప్రాంగణంలోని తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం సాయిబాబు మాట్లాడుతూ దేశంలో 19వేల భాషలకు గాను చాలా వరకు భాషలు అంతరించిపోయే దశలో ఉన్నట్లు ఆయన తెలిపారు. తెలుగు భాషకు ఆ దుస్థితి పట్టక ముందే తెలుగు వారు మేల్కోనాలని పిలుపునిచ్చారు.

రామకృష్ణ విద్యానిలయంలో

రేపల్లె రామకృష్ణ విద్యానిలయంలో మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. మాతృమూర్తిని, మాతృభాషను ఎప్పటికీ మరువరాదని వక్తలు కోరారు. దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయులు అన్నారని తెలిపారు. కోడె సరోజనీదేవి జ్ఞాపకార్థం కుమారుడు గౌరీశంకర్ రూ.5 వేలు విరాళం అందజేశారు. అమృతలూరు మండలంలోని అన్ని పాఠశాలల్లో వేడుకలు నిర్వహించారు.

మోదీ దిష్టిబొమ్మ దహనం

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని పటేల్ నగర్ మొదటి వీధిలో కాంగ్రెస్ యువ నాయకుల ఆధ్వర్యంలో శనివారం మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మోదీ డౌన్ డౌన్ అంటు నినాదాలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు టి.వెంకటేశ్వరరావు, దోనేపూడి దేవరాజు, డి.రవి, చింతాబాబు రావు, రేణుక పాల్గొన్నారు.

సమస్యలు వెంటనే పరిష్కరించాలి

ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న సహకార సంఘ ఉద్యోగులు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: సహకార సంఘ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర అధ్యక్షుడు మొవ్వ వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఏపీ వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేది (జేఏసీ) ఆధ్వర్యంలో శనివారం రేపల్లె జీడీసీసీ బ్యాంకు ఎదుట శనివారం నిరసన దీక్ష శిబిరం నిర్వహించారు. జీవో నంబరు 36 అమలు చేయాలన్నారు. 2019 నుంచి 2024 వరకు పెండింగ్‌లో ఉన్న వేతన సవరణతో పాటు అప్పటి వరకు మధ్యంతర భృతి ఇవ్వాలన్నారు. తొలుత పట్టణంలో ప్రదర్శన నిర్వహించి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహాలకు వినతి పత్రాలు అందజేసి నినాదాలు చేశారు. గుంటూరు, బాపట్ల జిల్లా అధ్యక్షులు కొండవీటి చిన్నారావు, చంద్రమౌళి, జగన్మోహన్, శ్రీనివాసరావు, రాజా తదితరులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SME బ్రాంచ్-63655, గ్రౌండ్ ఫ్లోర్, మధువాని అపార్ట్‌మెంట్, చిన్నరావూరు రోడ్డు, తెనాలి, గుంటూరు జిల్లా-522201.

(రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (చర / స్థిరాస్తి కొరకు)

NPA: EB-MSME-CC A/c No. 42774798051

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి తేది.02.12.2025 నాటికి రూ.83,45,662/- (అక్షరాల ఎనభై మూడు లక్షల నలభై ఐదు వేల ఆరు వందల అరవై రెండు రూపాయలు మాత్రమే) ప్లస్ తేది.02.12.2025 నుండి కాంట్రాక్టువల్ రేటు ప్రకారం వడ్డీతో ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లింపవలసినదిగా యూనిట్ [illegible] M/s లక్ష్మీ గణపతి ట్రేడర్స్, ప్రొప్రైటర్: శ్రీ బొందలపాటి పిచ్చయ్య, తండ్రి: కోటయ్య [illegible] డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 నందలి రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని తేది 17.02.2026 న లాంఛనాత్మకంగా స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీత & ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/తనఖాదారు/హామీదారు మరియు యావన్మంది సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనా తేది.02.12.2025 నాటికి రూ.83,45,662/- (అక్షరాల ఎనభై మూడు లక్షల నలభై ఐదు వేల ఆరు వందల అరవై రెండు రూపాయలు మాత్రమే) ప్లస్ తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME బ్రాంచ్, తెనాలి, గుంటూరు జిల్లా వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

చట్టం యొక్క సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారము ఋణగ్రహీత/హామీదారు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

చరాస్తి వివరములు

Hypothecation of Stocks and Receivables

స్థిరాస్తి వివరములు

శ్రీ బొందలపాటి పిచ్చయ్య, తండ్రి : బాల కోటయ్య గారి పేరున ఉన్న ఆస్తి రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 2113/1999, తేది.14-06-1999, ఎస్.ఆర్.ఓ రేపల్లె ప్రకారం : పాత గుంటూరు జిల్లా, ప్రస్తుత బాపట్ల జిల్లా, రేపల్లె సబ్ జిల్లా, చత్రగడ్డ గ్రామ పంచాయతీ డి. నెం. 1-72, సర్వే నెం. 101/30, 101/31 నందు విస్తీర్ణం 532 ½ చ॥గ॥లు స్థలంతో పాటు గ్రౌండ్ ఫ్లోర్ ఆర్.సి.సి. గోడౌన్ భవనం కలదు. హద్దులు: తూర్పు : బొందలపాటి రత్న కుటుంబం గారి స్థలం – 117 లింకులు, దక్షిణం : రోడ్డు ఆస్తి – 89 లింకులు, పడమర : కారంపూడి లింగమూర్తి మరియు ఇతరుల స్థలం – 124 లింకులు, ఉత్తరం : సుంకర శారదాంబ మరియు ఇతరుల స్థలం – 79 లింకులు.

పైన చెప్పబడిన హద్దుల యందు విస్తీర్ణం 532 ½ చ॥గ॥లు స్థలంతో పాటు గ్రౌండ్ ఫ్లోర్ ఆర్.సి.సి. గోడౌన్ భవనం మాత్రమే.

తేది : 17.02.2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : తెనాలి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

చీరాల

• చీరాల • పర్చూరు

స్వామివారికి కలశాభిషేకం చేస్తున్న అర్చకులు

కార్యక్రమానికి తరలివచ్చిన భక్తులు

భక్తిశ్రద్ధలతో సహస్ర కలశాభిషేకం

పేరాల, న్యూస్‌టుడే: చీరాల పట్టణం బోస్‌నగర్‌లోని శ్రీవీరాంజనేయ స్వామి దేవస్థానం పునఃప్రతిష్ఠ జరిగి 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గడిచిన మూడు రోజులుగా మహాకుంభాభిషేక మహోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. దీనిలో భాగంగా శనివారం స్వామివారికి భక్తిశ్రద్ధలతో సహస్ర కలశాభిషేకం నిర్వహించారు. కార్యక్రమానికి పెద్దఎత్తున భక్తులు తరలిరావడంతో ఆలయ పురవీధులన్నీ కిక్కిరిశాయి. కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

ఆదర్శ విద్యార్థుల అసెంబ్లీ సందర్శన

ఉప సభాపతి రఘురామకృష్ణరాజుతో విద్యార్థులు

ఇంకొల్లు, న్యూస్‌టుడే: ఇంకొల్లు ఆదర్శ ఉన్నత పాఠశాల విద్యార్థులు అసెంబ్లీని సందర్శించారు. శాసన సభ్యుడు సాంబశివరావు ఆధ్వర్యంలో మేడక సభాపతి అయ్యన్నపాత్రుడు అనుమతితో విద్యార్థులు శాసనసభ సమావేశాలు ప్రత్యక్షంగా వీక్షించారు. సభలో సభ్యుల ప్రసంగాలు, ప్రశ్నోత్తరాలు, సమాధానాలు వంటి అంశాలు తెలుసుకున్నారు. అనంతరం ఉప సభాపతి రఘురామకృష్ణరాజుతో కలిసి ఫొటోలు దిగారు.

మార్చురీ బాక్సు వితరణ

నాగులపాలెం, న్యూస్‌టుడే: ప్రకాశం జిల్లా తిమ్మసముద్రం గ్రామానికి చెందిన ప్రవాసాంధ్రులు ముప్పన హరిబాబు, రాణి దంపతులు రూ.లక్ష విలువైన మార్చురీ బాక్సును శనివారం నాగులపాలెం గంగ వద్ద రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్‌కు అందించారు. గతంలోనూ ముప్పన దంపతులు రోటరీక్లబ్ తరఫున పలు సేవా కార్యక్రమాలకు చేయూతనందించారని ఆ క్లబ్ అధ్యక్షుడు టి.కృష్ణమోహన్ తెలిపారు. దాతలను పలువురు రోటరీ క్లబ్ సభ్యులు అభినందించారు. కొల్లా సుభాష్‌బాబు, సభ్యులు పాల్గొన్నారు.

'వైకాపావి దిగజారుడు రాజకీయాలు'

వేటపాలెం, న్యూస్‌టుడే: కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ఆలయానికి కల్తీ నెయ్యి సరఫరా చేయడమే కాకుండా దాన్ని ప్రశ్నిస్తే వైకాపా నాయకులు ఎదురుదాడికి దిగడం సిగ్గుచేటని కూటమి నేతలు పేర్కొన్నారు. శాసనమండలిలో స్వామి చిత్రపటాలతో వారి ప్రవర్తనకు నిరసనగా స్థానిక రాజ్యలక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సాయంత్రం సంప్రోక్షణ నిర్వహించారు. ఏఎంసీ ఛైర్మన్ కౌతరపు జనార్దనరావు, తెదేపా మండల అధ్యక్షుడు గుత్తి రామాంజనేయులు, నాసిక వీరభద్రయ్య, నాగు, జనసేన మహిళా నాయకురాలు కారంపూడి పద్మిని, దేవన విజయలక్ష్మి, బుర్రా కవిత, అందె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చేనేత గర్జన విజయవంతం చేయాలి

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరిలో ఆదివారం నిర్వహించనున్న చేనేత గర్జనను విజయవంతం చేయాలని చేనేత సంఘ నాయకులు కోరారు. దీని కోసం ఈపూరుపాలెంలో బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్మికులు అందరూ ఐక్యంగా పోరాడి చేనేత రంగాన్ని రక్షించుకోవాలన్నారు.

క్రీడా వికాస కేంద్రానికి మహర్దశ

రూ.15 లక్షలతో మరమ్మతులు

వేటపాలెం, న్యూస్‌టుడే: పందిళ్లపల్లి క్రీడావికాస కేంద్రానికి మహర్దశ పట్టనుంది. దీని మరమ్మతుల నిమిత్తం రూ.15 లక్షలు మంజూరయ్యాయి. టెండర్లు పిలవగా త్వరలో పనులు చేపడతారు. ఇవి పూర్తయితే ఇన్నాళ్లుగా క్రీడాకారులు ఎదురుచూస్తున్న ఇండోర్ స్టేడియం అన్ని వసతులతో అందుబాటులోకి రానుంది. గ్రామీణ ప్రాంతాల్లో యువతను క్రీడల్లో నిష్ణాతులుగా తీర్చిదిద్దేందుకు 2017లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నియోజకవర్గానికి ఒక క్రీడా వికాస కేంద్రం మంజూరు చేశారు. నిర్మాణానికి రూ.2 కోట్లు కేటాయించారు. దీన్ని పందిళ్లపల్లిలోని ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో అదే ఏడాది మార్చి 23న పనుల కోసం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఎట్టకేలకు గత ప్రభుత్వ హయాంలో దీన్ని గుత్తేదారు పూర్తిచేశారు. ఇందులో ఉడెన్ కోర్టు, శిక్షకులు ఉండేందుకు ప్రత్యేక గదులతో పాటు అన్ని రకాల మౌలిక వసతులు ఉండేలా తీర్చిదిద్ది, రంగులు వేసి ప్రారంభానికి సిద్ధం చేశారు. కొన్నాళ్లుగా దీని గురించి ఎవరూ పట్టించుకున్న పాపానపోలేదు. ఫలితంగా కేంద్రానికి ఏర్పాటు చేసిన తలుపులు, కిటికీల అద్దాలను సైతం గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టారు. ఫంకాలు తస్కరించారు. మరుగుదొడ్లను ధ్వంసం చేశారు. దీనిపై పలుమార్లు 'ఈనాడు'లో వరుస కథనాలు వెలువడ్డాయి. రెండు నెలల క్రితం రాష్ట్ర క్రీడా అభివృద్ధి వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ భరణి స్వయంగా పరిశీలించారు. ఆ సమయంలో మరమ్మతుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించడంతో పైన పేర్కొన్న నిధులు మంజూరయ్యాయి. దీనికి సంబంధించిన టెండర్లు పిలిచినట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శ్రీనివాస్ చెప్పారు. అవి పూర్తయిన వెంటనే పనులు మొదలెడతామని వివరించారు.

ఇండోర్ స్టేడియం

విద్యాప్రమాణాలు పెంపొందించాలి

పర్చూరు, కారంచేడు, మార్టూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవోలు జి.శ్యాంసన్, ఎం.వెంకటేశ్వర్లు, ఎ.శివకోటేశ్వరరావు, పి.వెంకట్రామయ్య, వస్రామ్‌నాయక్‌లు తెలిపారు. శనివారం కారంచేడు మండలం కుంకలమర్రు, స్వర్ణ జడ్పీ ఉన్నత పాఠశాలల్లో, పర్చూరు మండలం చెరుకూరు, ఉప్పుటూరు, అన్నంబొట్లవారిపాలెం గ్రామాల్లోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో, మార్టూరు మండలం ద్రోణాదుల, వలపర్ల, కోలలపూడి జడ్పీ ఉన్నత పాఠశాలల్లో స్కూల్‌కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థలోని సంస్కరణలు, మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయుల బోధన చేయాలని సూచించారు.

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: పాఠశాలల్లో 75 రోజుల జీఎల్ఎఫ్ఎన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి తెలుగు, ఆంగ్లం, గణితాలపై ప్రాథమిక స్థాయి విద్యార్థుల్లో పట్టు ఏర్పడేలా కృషి చేయాలని విద్యాశాఖాధికారులు సూచించారు. చీరాల మండలంలోని ఎన్ఆర్‌పీఎం, పేరాల ఏఆర్, ఈపూరుపాలెం, వాడరేవు, జాండ్రపేట గ్రామాల్లో క్లస్టర్ సమావేశాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈవో1, 2 రమాదేవి, సుధారాణి పలు సూచనలు అందించారు. ఈసందర్భంగా ఎంఈవో1 రమాదేవి, ఎంఈవో 2 సుధారాణి పలు సూచనలు అందించారు. సీడీ విభాగాల్లో చేర్చిన విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యే అభ్యసన మెలకువలు చెప్పారు. క్లస్టర్ ఛైర్మన్లు ఏవీ సుబ్బారావు, రత్నకుమారి, సాల్మన్, కృష్ణమోహన్, పరిశీలకులు పాల్గొన్నారు.

రైలు కిందపడి ఒకరి ఆత్మహత్య

నెహ్రూసెంటర్, న్యూస్‌టుడే: రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మహబూబాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. జీఆర్పీ పోలీసుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాపట్ల జిల్లా చినగంజాం గ్రామానికి చెందిన కర్రి ఏడుకొండల్(52) అనే వ్యక్తి శుక్రవారం అర్ధరాత్రి మహబూబాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలో రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రిలో భద్రపరిచారు. ఆతడి వద్ద దొరికిన సెల్‌ఫోన్ సహాయంతో మృతుడిని గుర్తించి జీఆర్పీ అధికారులు చీరాలకు తెలియజేశారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఘటనపై కేసు నమోదు చేశారు.

పారిశుద్ధ్యంపై అవగాహన ర్యాలీ

రామకృష్ణాపురం(చీరాల గ్రామీణం), న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో భాగంగా శనివారం రామకృష్ణాపురంలో పారిశుద్ధ్యంపై అవగాహన పెంచుతూ.. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. గ్రామ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు మాట్లాడారు.

ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజారోగ్య దేవాలయాలు

చెత్త సేకరించే రిక్షాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

మార్టూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజా ఆరోగ్య దేవాలయాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో భాగంగా మార్టూరు ప్రభుత్వ వైద్యశాలను ఆయన సందర్శించి పరిశుభ్రత, బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణను పరిశీలించారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రత, వ్యర్థాల సేకరణను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.11 లక్షలతో వైద్యశాల భవనాల మరమ్మతులు చేపట్టామని, మరో రూ.10 లక్షలతో ప్రాంగణంలో సీసీ రోడ్డు నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. రూ.38 లక్షలతో మార్టూరు, రూ.29 లక్షలతో ఆయుర్వేద వైద్యశాల భవనాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. 100 పడకల ఆసుపత్రిగా చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. అనంతరం అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో ఎమ్మెల్యే మాట్లాడి, అందుతున్న సేవలు అడిగి తెలుసుకున్నారు. పంచాయతీలో చెత్త సేకరణ నిమిత్తం నూతన రిక్షాలను ఆయన పంపిణీ చేశారు.

శనగల మద్దతు ధర క్వింటాలుకు రూ.5875

ఇంకొల్లు, న్యూస్‌టుడే: రైతులు పండించిన శనగలను మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాలు రూ.5875 మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని వ్యవసాయాధికారిణి మేరమ్మ తెలిపారు. దుద్దుకూరు, కొణికి, గంగవరం గ్రామాల రైతులు గంగవరం సహకార సంఘ కార్యాలయంలో విక్రయించుకోవచ్చన్నారు. ఇంకొల్లు, భీమవరం, పావులూరు, వంకాయలపాడు, ఇడుపులపాడు, పూసపాడు ఇతర గ్రామాల రైతులు ఇంకొల్లు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రంలో విక్రయించుకునే వెసులుబాటు కల్పించినట్లు చెప్పారు.

పర్చూరు, న్యూస్‌టుడే: శనగలను రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని ఏడీఏ జీబీవీ ప్రవీణ శనివారం తెలిపారు. క్వింటా శనగలకు రూ.5,875 ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతు సేవా కేంద్రాల్లో రైతులు సంప్రదిస్తే వ్యవసాయ సహాయకులు ఈ-పంట నమోదుతో పాటు ఈకేవైసీ పూర్తిచేస్తారని ఆమె వివరించారు.

చినగంజాం: శనగ రైతులు గ్రామ వ్యవసాయ శాఖ సహాయకుల ద్వారా సివిల్ యాప్‌లో వివరాలు నమోదు చేస్తే పంట ఎప్పుడు కొనేది వారి చరవాణికి సందేశం వస్తుందని మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ తెలిపారు. తద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసే శనగ కొనుగోలు కేంద్రాల్లో గిట్టుబాటు ధరకు అమ్ముకోవచ్చని చెప్పారు.

క్రమశిక్షణతోనే ఉత్తమ ఫలితాలు

మార్టూరు, న్యూస్‌టుడే: క్రమశిక్షణతోనే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని డాన్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ ఎం.బాలలత చెప్పారు. శనివారం స్థానిక రాయల్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ నిర్వహించగా ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పట్టుదల, క్రమశిక్షణ విజయానికి తొలిమెట్టు అని వివరించారు. త్వరలో జరగనున్న పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కరస్పాండెంట్ పేరం రవీంద్రబాబు, టి.సాంబయ్య, హెచ్‌ఎం సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

మాతృభాషను గౌరవిద్దాం

చీరాల, న్యూస్‌టుడే: బతుకుదెరువు కోసం ఎన్నిభాషలు నేర్చుకున్నా అమ్మభాష తెలుగును మాత్రం మరవద్దని మున్సిపల్ ఛైర్మన్ ఎం.సాంబశివరావు పేర్కొన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా శనివారం తెలుగుతల్లి విగ్రహానికి వివిధ సంఘాల నాయకులు పూలమాలలు వేశారు. కమిషనర్ డానియేల్ జోసఫ్, సర్విశెట్టి సుబ్బరామయ్య, సురేష్ పాల్గొన్నారు.

❖ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, గురుప్రసాద్, వీరాంజనేయులు, నారాయణమూర్తి, రామబ్రహ్మం, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఇంకొల్లు, చినగంజాం, కారంచేడు, న్యూస్‌టుడే: ఇడుపులపాడు విద్యాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పి.పేరిరెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మాతృభాషలో విద్యాబోధన, సంభాషణ వ్యక్తి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందన్నారు. తెలుగు ఉపాధ్యాయుడు బండారు అనిల్ కుమార్ మాట్లాడారు. మాతృభాష గొప్పతనం వివరిస్తూ ఉపన్యాసాలు, నృత్య నాటికలు ప్రదర్శించారు.

❖ చినగంజాం మండలం రామచంద్రానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు షేక్ నాయబ్ రసూల్, ఉపాధ్యాయుడు సిద్ధం నాగమల్లేశ్వరరావుల ఆధ్వర్యంలో 'అ' అక్షరం ఆకృతితో విద్యార్థులు ఇచ్చిన ప్రదర్శన ఆకట్టుకుంది.

❖ కారంచేడు మండల పరిధి కొడవలివారిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగుతల్లి చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం విద్యార్థులకు తెలుగులో పద్యపఠనం, వ్యాఖ్యానం, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. హెచ్‌ఎం ఎ.ఉమామహేశ్వరరావు, ఉపాధ్యాయిని ఎస్.ఎస్.రామాంజనీదేవి పాల్గొన్నారు.

తెలుగుతల్లి విగ్రహం వద్ద వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

తెలుగుభాష ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిస్తున్న ఉపాధ్యాయులు

ధ్యానంతో బహుళ ప్రయోజనాలు

ఎంజీసీ కాలనీ(చీరాల గ్రామీణం), న్యూస్‌టుడే: ధ్యానంతో బహుళ ప్రయోజనాలు సిద్ధిస్తాయని ధ్యాన గురువు అచ్యుత శ్రీనివాసరావు పేర్కొన్నారు. చీరాల మండలం ఎంజీసీ కాలనీలో నాలుగు రోజుల నుంచి ధ్యానంపై చీరాల పిరమిడ్ ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన తరగతులు నిర్వహిస్తున్నారు. కాలనీకి చెందిన మహిళలు, వృద్ధులు, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు. అవగాహన తరగతులు ఈనెల 28 వరకు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

క్రమం తప్పని మందులతో టీబీ నివారణ

చీరాల అర్బన్: క్రమం తప్పకుండా మందులు తీసుకోవడంతో టీబీ వ్యాధి నివారించవచ్చని పలువురు వక్తలు పేర్కొన్నారు. దీంతో పాటు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. విపరీతమైన దగ్గుతో పాటు కళ్లె పడుతుంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. జాతీయ క్షయ వ్యాధి నివారణ వారోత్సవాల్లో భాగంగా శనివారం గౌతమీ జూనియర్ కళాశాల, కొత్తపేట ప్రియదర్శిని వృద్ధాశ్రమంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్‌టీఎల్ఎస్ నరేంద్రబాబు, ఎస్‌టీఎస్ వర్షధార, టీబీహెచ్‌యూ శ్రీలక్ష్మి, ఎంపీహెచ్‌వోలు రియాజ్, నీరజ పాల్గొన్నారు.

ఉపాధ్యాయిని నీలిమకు సత్కారం

వేటపాలెం: గతనెల హైదరాబాద్‌లో నిర్వహించిన సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌లో తాను రూపొందించిన 'ప్రకృతి వనరులతో సుస్థిర అభివృద్ధి' నమూనా ప్రాజెక్ట్‌కు స్పెషల్ ఇన్నోవేటివ్ బహుమతి సాధించడం ద్వారా బాలికోన్నత పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న బత్తుల నీలిమ జాతీయస్థాయిలో గుర్తింపు దక్కించుకున్నారు. శనివారం స్థానిక పాఠశాలలో జరిగిన క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశంలో ఆమెను ప్రాథమిక ఉపాధ్యాయులు సత్కరించారు. ఎంఈవో కె.శ్రీనివాసరావు, కాంప్లెక్స్ ఛైర్మన్ డి.సరోజిని, కార్యదర్శి నిర్మల పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి అవసరం

స్వర్ణలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, విద్యార్థులు

పర్చూరు, కారంచేడు, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పలువురు అధికారులు, నాయకులు పిలుపునిచ్చారు. శనివారం పర్చూరు, కారంచేడు మండలాల్లో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర నిర్వహించారు. కారంచేడు మండలం స్వర్ణ పీహెచ్‌సీలో తహసీల్దార్ జి.నాగరాజు, ఎంపీడీవో కె.నేతాజీలు ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించి, విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. పర్చూరు రెవెన్యూ కార్యాలయంలో సిబ్బంది కార్యాలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచి, పరిసరాల పరిశుభ్రత పాటించారు. నూతలపాడులో పీఏసీఎస్ అధ్యక్షుడు విన్నకోట సతీష్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయంలో ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

ప్రభుత్వ బ్యాంకుల్లో డిపాజిట్లు భద్రం

చినగంజాం: ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు అందిస్తున్న సేవలపై కళాజాతా బృంద సభ్యులు ప్రజలకు అవగాహన కల్పించారు. రామచంద్రానగర్‌లో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జీవన్‌జ్యోతి బీమా, సురక్ష బీమా, అటల్ పింఛన్ తదితర పథకాలపై అవగాహన కల్పించినట్లు బ్యాంకు మేనేజర్ కె.మధుసూదనరావు తెలిపారు. బ్యాంకు సిబ్బంది బి.పోతురాజు, శిరీష, నాగఫణీంద్ర, జాన్‌బేగం, మురళీమోహన్ సింగ్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

పేదల వైద్యుడు ఇకలేరు



డాక్టర్ నాగేశ్వరరావు

రావికమతం, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా రావికమతం పరిసర ప్రాంతాల్లో నాలుగు దశాబ్దాలుగా వైద్య సేవలందిస్తూ పేదల వైద్యుడిగా పేరొందిన డాక్టర్ ఎం.నాగేశ్వరరావు (65) శనివారం మృతి చెందారు. బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం పరిధిలోని నాగులపాలెంకు చెందిన డాక్టర్ ఎం.నాగేశ్వరరావు 40 ఏళ్ల కిందట ఇక్కడకు వచ్చి స్థిరపడ్డారు. అర్ధరాత్రి సమయంలో వచ్చినా రోగులు వైద్యం అందించే వారు. సేవా కార్యక్రమాలు, వైద్య సేవల ద్వారా పేరు ప్రఖ్యాతులు గడించారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు. భౌతికకాయాన్ని స్వగ్రామం నాగులపాలెంకు తరలించారు.

ఘనంగా పోలేరమ్మ ఆలయ వార్షికోత్సవం

యద్దనపూడి, న్యూస్‌టుడే: మండల పరిధి గన్నవరంలోని శ్రీ అంకమ్మతల్లి, పోలేరమ్మ దేవాలయాల 8వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుంచే అమ్మవార్లకు ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు చేశారు. ప్రత్యేకాలంకరణలో భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు పొంగళ్లు పొంగించి, అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు.

(c) eenadu

దరఖాస్తు చేశారా?

❖ సీఈఈఆర్ఐలో ప్రాజెక్ట్ స్టాఫ్ ఖాళీలు
చివరి తేదీ: 26-02-2026

❖ ముంబయి పోర్ట్ అథారిటీలో ఉద్యోగాలు
చివరి తేదీ: 25-02-2026

కరెంట్ అఫైర్స్ – మాదిరి ప్రశ్నలు

❖ ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా అధ్యక్షురాలు, వైస్ ఛైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
జ: దీనా పావెల్ మెక్ కార్మిక్ (ఈమె అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు గతంలో సీనియర్ సలహాదారుగా వ్యవహరించారు.)

❖ జపనీస్ సమురాయ్ మార్షల్ ఆర్ట్స్ సంప్రదాయమైన కెంజుట్సులో అధికారికంగా చేరిన మొదటి భారతీయుడిగా ఇటీవల ఎవరు వార్తల్లో నిలిచారు? (ఈ అరుదైన గుర్తింపు సాధారణంగా జపనీస్ అభ్యాసకులకు మాత్రమే కేటాయిస్తారు. జపనీయులు కానివారికి అసాధారణ సందర్భాల్లో మాత్రమే ఇస్తారు.)
జ: ప్రముఖ నటుడు, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

❖ అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో ఆటగాడిగా ఇటీవల ఎవరు ఘనత సాధించారు?
జ: విరాట్ కోహ్లీ (వడోదరలో న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో కోహ్లీ ఈ ఘనత సాధించారు. ఇప్పటి దాకా 28,016 పరుగులతో రెండో స్థానంలో ఉన్న కుమార సంగక్కరను కోహ్లీ అధిగమించాడు. సచిన్ తెందూల్కర్ 34,357 పరుగులతో అంతర్జాతీయ క్రికెట్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్నారు.)

❖ జస్టిస్ రేవతి మోహితే డేరే 2026, జనవరి 10న ఏ రాష్ట్ర హైకోర్టు మొదటి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు?
జ: మేఘాలయ

మరింత సమాచారం

ఈనాడు ప్రతిభ
https://pratibha.eenadu.net • https://eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

యుద్ధంతో మొదలై.. యుగంగా మారి!

జనరల్ స్టడీస్ – భారతదేశ చరిత్ర

మధ్య ఆసియాలోని ఫర్గానా లోయలో మొదలైన ఒక చిన్న కల, భారత ఉపఖండపు తలరాతను మారుస్తుందని ఎవరూ ఊహించి ఉండరు. తైమూర్, చెంగిజ్‌ఖాన్ లాంటి వీరుల రక్త వారసత్వంతో, పదునైన యుద్ధ తంత్రాలను పుణికిపుచ్చుకున్న జహీరుద్దీన్ మహమ్మద్ బాబర్, పదహారో శతాబ్దపు మూడో దశకంలో పానిపట్టు మైదానంలో వినిపించిన ఫిరంగుల మోతతో మొగల్ వంశ పాలనకు నాంది పలికాడు. అపార సంపదకు నిలయమైన భారతదేశంపై పట్టు సాధించే క్రమంలో బాబర్ ఎదుర్కొన్న సవాళ్లు ఒక ఎత్తయితే, అతడి కుమారుడు హుమాయూన్ పడిన కష్టాలు, కోల్పోయిన రాజ్యాన్ని తిరిగి దక్కించుకోవడానికి చేసిన పోరాటం మరో చరిత్ర. ఓటమి నుంచి గెలుపు వైపు, ప్రవాసం నుంచి సింహాసనం వైపు సాగిన ఈ తొలి మొగల్ చక్రవర్తుల ప్రస్థానం, భారత చరిత్రలో ఒక అద్భుత అధ్యాయం. ఈ నిరంతర పోరాటాలు, రాజ్య విస్తరణలు, కళాత్మక నిర్మాణాల కలయికతో కూడిన మొదటి తరం మొగల్ వంశ పాలకుల చరిత్రను పోటీ పరీక్షార్థులు సమగ్రంగా తెలుసుకోవాలి. ఒక యుద్ధంతో మొదలై, ఒక మొగల్ యుగాన్ని ఆవిష్కరించి భారతీయ సామాజిక, రాజకీయ ముఖచిత్రంపై చెరగని ముద్ర వేసిన తీరును అర్థం చేసుకోవాలి.

మొదటి పానిపట్టు యుద్ధం (ఊహాచిత్రం)

మొగల్ వంశ పాలన

మొగల్ రాజ్యస్థాపన: లోడీ వంశ చివరి పాలకుడు ఇబ్రహీం లోడీని మొదటి పానిపట్టు యుద్ధం(క్రీ.శ.1526)లో ఓడించి, వధించి బాబర్ భారతదేశంలో మొగల్ రాజ్య స్థాపన చేశాడు. అప్పటి నుంచి 1858 వరకు భారతదేశ చరిత్రలో ఈ వంశ పాలన కొనసాగింది.

ఘనులైన మొగల్ చక్రవర్తులు: బాబర్ (1526-30), హుమాయూన్ (1530-40, 1555-56), అక్బర్ (1556-1605), జహంగీర్ (1605-27), షాజహాన్ (1627-1658), ఔరంగజేబు (1658-1707) ఉన్నారు. వీరు భారతదేశంలో మొగల్ రాజ్యాన్ని స్థాపించి, దాన్ని సామ్రాజ్య స్థాయికి తీసుకెళ్లిన పాలకులు. ఔరంగజేబు మరణం తర్వాత సింహాసనం అధిష్ఠించిన పాలకులు బలహీనులు. సామ్రాజ్య విచ్ఛిన్నాన్ని అరికట్టలేకపోయారు.

జహీరుద్దీన్ మహమ్మద్ బాబర్

బాబర్ (1526-30) తండ్రి తైమూర్ (తైమూరిడ్ సామ్రాజ్య స్థాపకుడు) వంశానికి, తల్లి మంగోల్ పాలకుడు చెంగిజ్‌ఖాన్ వంశానికి చెందిన వారు. క్రీ.శ.1494లో తన తండ్రి మరణానంతరం, బాబర్ 11 సంవత్సరాల పిన్న వయసులోనే ట్రాన్సోక్సియానాలోని ఒక చిన్న సంస్థానమైన 'ఫర్గానా' సింహాసనాన్ని అధిష్ఠించాడు. బాబర్ ఉజ్బెక్‌ల చేతిలో ఫర్గానా, సమర్కండ్ రెండింటినీ కోల్పోయాడు. మధ్య ఆసియాలోని తన పూర్వీకుల ప్రాంతాల నుంచి తరిమివేయబడ్డాక, బాబర్ భారత్ వైపు రావాల్సి వచ్చింది. బాబర్ కూడా భారత్‌లోని అపార సంపదకు ఆకర్షితుడయ్యాడు. సికిందర్ లోడీ మరణానంతరం భారతదేశంలో నెలకొన్న రాజకీయ అస్థిరత అతడి ప్రవేశానికి మరింత సహాయపడింది. పంజాబ్ గవర్నర్ దౌలత్‌ఖాన్ లోడీ, ఇబ్రహీం బంధువు ఆలంఖాన్, మేవార్‌కు చెందిన రాణా సంగా ఇబ్రహీం లోడీపై యుద్ధానికి బాబర్‌ను ఆహ్వానించారు.

ఖన్వా యుద్ధం (1527): బాబర్ భారతదేశంలో ఉండాలనుకోవడంతో రాణా సంగా అంచనాలు, ప్రయోజనాలు తలకిందులయ్యాయి. దీంతో వారిద్దరి మధ్య యుద్ధం అనివార్యమైంది. ఖన్వా యుద్ధం భారతదేశ చరిత్రలో అత్యంత తీవ్రమైన పోరాటాల్లో ఒకటి. రాణా సంగా ఓడిపోవడంతో ఉత్తర భారతదేశంలో మొగల్ పాలన సుస్థిరమైంది. ఈ యుద్ధంలో బాబర్ తన విజయాన్ని 'జిహాద్'గా ప్రకటించి 'ఘాజీ' బిరుదు పొందాడు.

చందేరీ యుద్ధం (1528): బాబర్, మాళ్వా పాలకుడైన మేదినీ రాయ్ మధ్య జరిగింది. మేదినీ రాయ్ ఓడిపోవడంతో రాజపుత్రులకు గట్టి దెబ్బ తగిలింది.

ఘాగ్రా యుద్ధం (1529): బాబర్, మహమ్మద్ లోడీ (ఇబ్రహీం లోడీ సోదరుడు, అఫ్గాన్ నాయకుడు, బెంగాల్‌లోని నుస్రత్ షా మద్దతుతో) మధ్య జరిగింది.

మొదటి పానిపట్టు యుద్ధం (క్రీ.శ.1526)

భారతదేశ చరిత్రలో అత్యంత నిర్ణయాత్మకమైన యుద్ధాల్లో ఇదొకటి. ఈ యుద్ధంలో ఇబ్రహీం లోడీని బాబర్ ఓడించి, వధించి సుల్తానుల రాజ్యాన్ని చేజిక్కించుకున్నాడు. ఈ యుద్ధంలో రూమీ (ఒట్టొమన్) యుద్ధ పద్ధతిని బాబర్ సమర్థంగా అమలు చేశాడు. దీనినే తుల్గుమా యుద్ధ పద్ధతి అని కూడా అంటారు. మొదటిసారి నిపుణులైన ఉస్తాద్ అలీ, ముస్తాఫాల ఆధ్వర్యంలో తుపాకులు వాడటం ఈ యుద్ధ ప్రత్యేకత. బాబర్ తనను తాను 'హిందుస్థాన్ చక్రవర్తి'గా ప్రకటించుకున్నాడు. పానిపట్టు విజయం భారతదేశ చరిత్రను మలుపు తిప్పిన సంఘటన.

క్రీ.శ.1530లో కాబూల్‌కు వెళ్లే మార్గంలో ఆగ్రాలో బాబర్ మరణించాడు. మొదట ఆగ్రాలోని ఆరాంబాగ్‌లో ఖననం చేశారు, తర్వాత భౌతిక కాయాన్ని కాబూల్‌కు తరలించారు. తన జ్ఞాపకాలను టర్కీ భాషలో 'తుజుక్--బాబ్రీ/బాబర్ నామా' (దీనిని అబ్దుర్ రహీమ్ ఖాన్ పర్షియన్ భాషలోకి అనువదించాడు) పేరుతో రాశాడు.

నసీరుద్దీన్ మహమ్మద్ హుమాయూన్

హుమాయూన్ (1530-1540; 1555-56) అంటే 'అదృష్టవంతుడు' అని అర్థం. కానీ మొగల్ సామ్రాజ్య పాలకుల్లో అతడు అత్యంత దురదృష్టవంతుడని చరిత్రకారులు అంటారు. బాబర్ అకాల మరణంతో అతడి కోరిక ప్రకారం హుమాయూన్ మొగల్ సింహాసనాన్ని అధిష్ఠించాడు. అనేక సమస్యలు అతడిని చుట్టుముట్టాయి. తైమూరిడ్ సంప్రదాయం ప్రకారం, హుమాయూన్ తన సోదరులతో అధికారాన్ని పంచుకోవాల్సి వచ్చింది. ✦ కాబూల్, కాందహార్, పంజాబ్‌లకు కామ్రాన్; అల్వార్, మేవార్‌లకు హిందాల్; సంభాల్‌కు మీర్జా అస్కారి ప్రాంతీయ పాలకులు అయ్యారు. ఈ పరిస్థితి బహుళ అధికార కేంద్రాలను సృష్టించింది. బాబర్ పాలనాకాలం యుద్ధాలతోనే గడిచిపోవడంతో సరైన పాలనా వ్యవస్థను ఏర్పరచలేకపోయాడు. భారతదేశంలో అఫ్గాన్ జాతీయులైన పాలకులు, మొగల్‌ల పాలన పట్ల విముఖంగా ఉన్నారు. హుమాయూన్ చేసిన యుద్ధాల్లో నాలుగు ప్రధానమైనవి ఉన్నాయి.

1) దేవ్రా/దౌరా యుద్ధం (1532): మహమ్మద్ లోడీ నాయకత్వంలోని అఫ్గాన్ తిరుగుబాటుదారులను హుమాయూన్ ఓడించాడు. ఈ విజయం అతడి ప్రారంభ పాలనను సుస్థిరం చేసింది.

2) చౌసా యుద్ధం (జూన్ 26, 1539): మధ్యయుగ భారత చరిత్రలో మొగల్ చక్రవర్తి హుమాయూన్, అఫ్గాన్ నాయకుడు షేర్ షా సూరి (అప్పటి పేరు షేర్ ఖాన్) మధ్య జరిగిన కీలకమైన సైనిక సంఘర్షణ. ఈ యుద్ధంలో హుమాయూన్ ఓడిపోయి, యుద్ధ భూమి నుంచి అతి కష్టం మీద ప్రాణాలతో బయటపడ్డాడు. ఇది మొగల్ సామ్రాజ్య తాత్కాలిక పతనానికి, ఉత్తర భారతదేశంలో సూరి రాజవంశ స్థాపనకు దారితీసింది.

3) బిల్‌గ్రామ్ యుద్ధం/కన్నౌజ్ యుద్ధం (1540): కన్నౌజ్ యుద్ధం హోరాహోరీగా సాగింది. హుమాయూన్ మరోసారి షేర్ షా చేతిలో ఘోరంగా ఓడిపోయాడు. ఈ యుద్ధం షేర్ షా, మొగలుల మధ్య ఉన్న [illegible] ముగింపు పలికింది. హుమాయూన్ రాజ్యం వదిలి పారిపోవాల్సి వచ్చింది. సింధ, దాని పొరుగు ప్రాంతాల్లో 15 ఏళ్ల పాటు (1540-1555) ప్రవాస జీవితం గడిపాడు. హుమాయూన్ ప్రవాస జీవితంలో రాణా ప్రసాద్ అనే హిందూ రాజు పరిపాలించిన అమర్‌కోట్‌లో ఆశ్రయం పొందాడు. సూర్ సామ్రాజ్యం విచ్ఛిన్నమైన తర్వాత హుమాయూన్, పర్షియా రాజు సైనిక సహకారంతో, అఫ్గాన్‌లను సర్హింద్ యుద్ధం(1555)లో ఓడించి మొగల్ సింహాసనాన్ని తిరిగి పొందాడు. కానీ ఈ విజయాన్ని స్థిరపరచుకోకముందే కేవలం ఆరు నెలల తర్వాత, 1556లో దిల్లీలోని తన గ్రంథాలయ మెట్ల నుంచి పడి మరణించాడు. హుమాయూన్ జీవిత చరిత్రను 'హుమాయూన్-నామా' పేరుతో గుల్బదన్ బేగం రాసింది. హుమాయూన్ సమాధిని మొగల్ నిర్మాణ శైలిలో దిల్లీలో నిర్మించారు. ఇది తాజ్‌మహల్‌కు పూర్వ నమూనా అని కళా విమర్శకుల అభిప్రాయం.


హుమాయూన్ సమాధి

రచయిత: వి.వి.ఎస్.రామావతారం

JUNIOR INTER Chemistry – Thermodynamics

Final Exams-2026 IMPORTANT Q&A

1 Mark

1. The heat of combustion of Carbon is –393.5 kJ/mol. The enthalpy change in the formation of 35.2g of CO_2 from Carbon and Oxygen gas is **A: 1**
1) –315 kJ 2) + 315 kJ 3) –630 kJ 4) –3.15 kJ

2. For the reaction, $N_2 + 3H_2 \rightarrow 2NH_3$, ΔH = ? **A: 2**
1) $\Delta U + 2RT$ 2) $\Delta U - 2RT$ 3) $\Delta H = RT$ 4) $\Delta U - RT$

3. For the reaction, $2Cl_{(g)} \rightarrow Cl_{2(g)}$, the correct option is **A: 3**
1) $\Delta_r H > 0$ and $\Delta_r S < 0$ 2) $\Delta_r H > 0$ and $\Delta_r S > 0$ 3) $\Delta_r H < 0$ and $\Delta_r S < 0$ 4) $\Delta_r H < 0$ and $\Delta_r S > 0$

4. The correct thermodynamic conditions for the spontaneous reaction at all temperature is **A: 2**
1) $\Delta_r H > 0$ and $\Delta_r S < 0$ 2) $\Delta_r H < 0$ and $\Delta_r S > 0$ 3) $\Delta_r H < 0$ and $\Delta_r S < 0$ 4) $\Delta_r H > 0$ and $\Delta_r S > 0$

5. $q = W = -P_{ext}(V_f - V_i)$ is for irreversible .... change.
A: Isothermal

6. In .... system there is no exchange of matter and energy between the system and surroundings.
A: Isolated

7. For chemical reactions, ... is used to measure the value of heat change at constant volume.
A: Bomb calorimeter

8. What is the work done in the free expansion of an ideal gas in reversible and irreversible processes ?
A: In the free expansion of an ideal gas, whether reversible or irreversible, the work done is zero. This is because, the external pressure against which the gas expands is zero during a free expansion.

2 marks

1. State the first law of thermodynamics.
A: The law of conservation of energy is taken as the first law of thermodynamics. It can be stated as below.
✦ Energy can neither be created nor destroyed, although it can be transferred from one form to another. ✦ It is impossible to construct perpetual motion machine of first kind. ✦ The total energy of the system and surroundings is constant.

More Imp Q & A

Writer: Dr. P. Trinadha raja

పాఠ్యాంశాలపై పట్టు.. అత్యుత్తమ మార్కులకు మెట్టు

న్యూస్‌టుడే – గుంటూరు విద్య, ఏటీ అగ్రహారం

'ఈనాడు - జిల్లా విద్యాశాఖ' ఆధ్వర్యంలో ఫోన్ ఇన్‌కు విశేష స్పందన

విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసిన నిపుణులు

పదో తరగతి పరీక్షల సమయం సమీపిస్తోంది. విద్యాశాఖ వంద రోజుల ప్రణాళిక ద్వారా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తోంది. ఆయా సబ్జెక్టుల్లో అత్యధిక మార్కులు సాధించడమెలా? ఒత్తిడిని ఎలా అధిగమించాలి? మిగిలిన సమయాన్ని ప్రణాళికాబద్ధంగా ఎలా సద్వినియోగం చేసుకోవాలి? ఆయా సబ్జెక్టుల్లో సందేహాలను నివృత్తి చేసేందుకు 'ఈనాడు - జిల్లా విద్యాశాఖ' ఆధ్వర్యంలో శనివారం ఫోన్ ఇన్ కార్యక్రమం గుంటూరులోని పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ కార్యాలయం హాలులో నిర్వహించారు. **ఉమ్మడి గుంటూరు జిల్లాతోపాటు ప్రకాశం, విజయనగరం జిల్లాల విద్యార్థులు కూడా ఫోన్లు చేశారు. మొత్తం 178కిపైగా ఫోన్‌కాల్స్ వచ్చాయి.** పరీక్షల వేళ ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని జిల్లా విద్యాశాఖాధికారి సలీం బాషా చెప్పారు. ఆయన ఆదేశాల మేరకు డీసీఈబీ కార్యదర్శి తిరుమలేశ్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

విద్యార్థులు, తల్లిదండ్రుల ప్రశ్నలకు ఫోన్‌లో సమాధానాలు చెబుతున్న ఉపాధ్యాయులు, చిత్రంలో డీఈవో సలీం బాషా

తెలుగు – చక్కని దస్తూరి.. అత్యధిక మార్కులకు దారి

అక్షర దోషాల్లేకుండా స్పష్టంగా చక్కని దస్తూరితో సమాధానాలు రాయాలి. వ్యాసరూప ప్రశ్నలకు కనీసం పది లేక పన్నెండు వాక్యాల్లో జవాబు ఉండాలి. విషయాన్ని బట్టి చిన్నచిన్న పేరాలుగా విభజిస్తే మంచిది. లఘు సమాధాన ప్రశ్నలకు కనీసం నాలుగైదు వాక్యాల్లో జవాబు ఉండాలి. బహుళైచ్ఛిక ప్రశ్నలకు సమాధానాలు రాసేటప్పుడు అ, ఆ, ఇ, ఈ ఐచ్ఛికాలతోపాటు సంబంధిత పదాలు కూడా రాయాలి. పరిచిత పద్యాల్లో మొదటి రెండు పాఠాల్లోని (ప్రత్యక్ష దైవాలు, శతక మాధుర్యం) 11 పద్యాలు వాటి భావాలు క్షుణ్నంగా చదవండి. పద్యం కింద ఇచ్చిన ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానాలివ్వాలి. పరిచిత గద్యాలు, గద్యభాగ పాఠాల్లోని ముఖ్యమైన పేరాలిస్తారు. వాటికింద ఇచ్చిన నాలుగు ప్రశ్నలకు ఒక్కో వాక్యంలో సమాధానం రాయాలి. ఉపవాచకానికి సంబంధించి రామాయణంలోని ఆరు కాండల నుంచి ఏదైనా నాలుగు సంఘటనలు అడుగుతారు. అది ఏ కాండకు సంబంధించిందో వాక్యరూపంలో రాయాలి. లఘు సమాధాన ప్రశ్నల్లో పద్యభాగం నుంచి ఐదు పాఠాల కవి పరిచయాలు చదవాలి. వ్యాసం, కథానిక, నాటకంతోపాటు కన్యాశుల్కం పాఠ్యభాగ నేపథ్యం చదవాలి. ఉపవాచకం నుంచి ఇచ్చిన 16 పాత్రల స్వభావాల్లో ఏదైనా ఒకటి అడుగుతారు. .

- బి.ధర్మారెడ్డి, నారాకోడూరు జడ్పీహెచ్ఎస్, పి.శ్రీనివాసరావు జీఎంసీ ఉన్నత పాఠశాల, స్తంభాలగరవు తెలుగు ఉపాధ్యాయులు

ఆంగ్లం – ఛాయిస్ ప్రశ్నలను కూడా వదలొద్దు

కాంప్రహెన్సివ్ ప్యాసేజ్‌కు జవాబులు రాసేటప్పుడు పారాగ్రాఫ్ క్షుణ్నంగా చదివి అర్థం చేసుకుని సమాధానాలు రాయాలి. పారాగ్రాఫ్ కింద పాఠం పేరు ఇస్తారు. అది చూసి సారాంశం గుర్తు చేసుకుని పారాగ్రాఫ్/పద్యం చదివి రాస్తే మంచి మార్కులొస్తాయి. 16వ ప్రశ్న దయాగ్రం జాగ్రత్తగా పరిశీలించి సమాధానం గుర్తించాలి. సెక్షన్ 'బి'లో పాఠ్యపుస్తకం, వర్క్‌బుక్ నుంచి ప్రశ్నలుంటాయి. పాఠ్యాంశాల ఆఖరున ఇచ్చే ప్రశ్నలను తరవుగా చదవాలి. విద్యాజ్యోతి పుస్తకంలోని గ్రామర్, వొకాబులరీ అంశాలను సాధన చేయాలి.సమాధానాలు సూటిగా, స్పష్టంగా రాయాలి. గ్రామర్ తప్పులు లేకుండా చూడాలి. చాయిస్ ప్రశ్నలకు కూడా సమాధానాలు రాసేందుకు ప్రయత్నించాలి.

- చావా శ్రీనివాసరావు సీనియర్ అధ్యాపకులు, డైట్ బోయపాలెం; జీవీఎల్ నరసింహారావు, చినకోండ్రుపాడు జడ్పీహెచ్ఎస్ ఆంగ్లం ఉపాధ్యాయులు

జీవశాస్త్రం

ఒక మార్కు ప్రశ్నల్లో ఏటీపీ, సీఎఫ్‌సీ, డీఎన్ఏ వంటి అబ్రివేషన్లు సాధన చేయాలి. రెండు మార్కులకు ప్రశ్నలను అర్థం చేసుకుని పాయింట్లవారీగా రాయాలి. ప్రయోగాల వివరణలు సైడ్ హెడ్డింగ్స్‌తో ఉద్దేశ్యం, పరికరాలు, ప్రయోగ విధానం, పరిశీలన తదితర అంశాలన్నీ రాయాలి. పటాలు చక్కగా గీయాలి. పట్టికల కింద ఇచ్చిన ప్రశ్నలను అర్థం చేసుకుని రాయాలి. జీవక్రియలు, ప్రత్యుత్పత్తి నుంచే 24 ప్రశ్నలు వస్తాయి. బొమ్మలు, బొమ్మ ఆధారిత ప్రశ్నలు, ఫ్లోచార్టులు, ప్రయోగాలు, ప్రయోగ ఆధారిత ప్రశ్నలు, పట్టికలు, పట్టిక ఆధారిత ప్రశ్నల మీద ప్రత్యేక దృష్టి పెడితే మంచి మార్కులొస్తాయి.

- జి.శాంతిప్రియ, జడ్పీహెచ్ఎస్, అంకిరెడ్డిపాలెం; డి.శివశంకరరావు, జడ్పీఉన్నత పాఠశాల, కంతేరు

సాంఘిక శాస్త్రం – సమాచార నైపుణ్యంతో మార్కులు

4, 8 మార్కుల ప్రశ్నలకు సైడ్ హెడ్డింగ్స్‌తో సమాధానాలు రాయాలి. 8 మార్కుల ప్రశ్నలను అర్థం చేసుకుని పాయింట్లవారీగా పూర్తి వివరాలతో రాస్తే మంచి మార్కులొస్తాయి. భారతదేశం, ప్రపంచపటం మ్యాప్‌లపై పక్కాగా సాధన చేస్తే 15 మార్కులు సులువుగా వస్తాయి. గతంలోని మోడల్ ప్రశ్నపత్రాలను తరవుగా సాధన చేయాలి. చరిత్ర, భౌగోళికశాస్త్రం, పౌరశాస్త్రం, అర్థశాస్త్రాల్లోని ప్రాథమిక అంశాలపై పట్టు పెంచుకుంటే మార్కులు సులువుగా వస్తాయి. పాఠ్యపుస్తకం చదవడం వల్ల ఒక మార్కు ప్రశ్నల్లో 12 మార్కులు సాధించొచ్చు. గ్రాఫ్‌లు, పట్టికలు క్షుణ్నంగా నేర్చుకుంటే వాటికి సంబంధించిన ప్రశ్నలకు సులువుగా సమాధానాలు రాయొచ్చు.

- ఎన్.కేశవరెడ్డి, జడ్పీహెచ్ఎస్, అనంతవరం, తుళ్లూరు మండలం; ఎం.నరేంద్ర, జడ్పీహెచ్ఎస్, ముట్లూరు, వట్టిచెరుకూరు మండలం

హిందీ – ప్రశ్నలను అవగాహన చేసుకోండి

పరిచిత గద్యాంశం, పరిచిత పద్యాంశం, ఉపవాచకం, అపరిచిత గద్యాంశం, అనుసరిత పద్యాంశాల నుంచి ప్రశ్నలుంటాయి. కవి పరిచయాల్లో ఇచ్చిన సంకేత పదాలను జాగ్రత్తగా చదివి రాయాలి. 4 మార్కుల ప్రశ్నలకు నాలుగు లైన్లలో జవాబులు రాయాలి. ప్రశ్న ఏ పాఠం నుంచి అడిగారు? రచయిత ఎవరు? అనేది ప్రస్తావిస్తే బాగుంటుంది. నిబంధ్‌లేఖన్‌లో స్వచ్ఛ భారత్, రాష్ట్ర భాషా హిందీ, రాష్ట్రీయత్యోహార్ వంటివి సాధన చేయాలి. చేతిరాతలో తప్పుల్లేకుండా పదాలు, వాక్యాల మధ్య తగిన ఖాళీ ఇస్తూ దస్తూరి అందంగా ఉండేలా చూడాలి. సారాంశాల్లో లఘు ప్రశ్నల జవాబుల్లో ముఖ్యమైన బుల్లెట్ పాయింట్స్ అండర్‌లైన్ చేస్తే పూర్తి మార్కులు పొందే అవకాశం ఉంది. 16 నుంచి 30 ప్రశ్నలకు సరైన సమాధానం రాసేందుకు భాషాకీ బాత్ అభ్యాసాలను సాధన చేయాలి.

- షేక్ జిలానీ బాషా, కాసు శాయమ్మ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు

గణితం – సాధన.. పునశ్చరణ

త్రిభుజాలు, వృత్తాలు, ఉపరితల వైశాల్యాలు, త్రికోణమితి, త్రికోణమితి ఆవర్తనాల అధ్యాయాల్లోని సూత్రాలు, ముఖ్యాంశాలను జాగ్రత్తగా అధ్యయనం చేస్తే మంచి మార్కులు పొందొచ్చు. వాస్తవ సంఖ్యలు, పెయిర్ ఆఫ్ లీనియర్ ఈక్వేషన్స్, అర్థమెటిక్ ప్రోగ్రెషన్, కోఆర్డినేట్ జామెట్రీ, స్టాటిస్టిక్స్, ప్రాబబులిటీ అధ్యాయాలు సాధన చేస్తే 40 మార్కులు సాధించొచ్చు. వీటిని బాగాపునశ్చరణ చేయాలి. గ్రాఫ్లో లీనియర్ ఈక్వేషన్స్‌కు ఒక్కో లీనియర్ ఈక్వేషన్‌కు రెండు పాయింట్లు తయారు చేసి వాటిని గ్రాఫ్‌లో గీయాలి. స్కేలు కూడా నమోదు చేయాలి.

- తాతా సాంబశివరావు, గణితం ఉపాధ్యాయులు, జడ్పీహెచ్ఎస్ ఐనవోలు

భౌతిక శాస్త్రం – తికమక పడొద్దు

ఎస్‌సీఈఆర్టీ ఇచ్చిన బ్లూప్రింట్ ప్రకారం చదివితే మంచి మార్కులొస్తాయి. బొమ్మలకు సంబంధించి కాంతిలోని రేఖాచిత్రాలు, ఆమ్లాలు-క్షారాలు సాధన చేయాలి. ఎస్ఏ-1, గ్రాండ్ టెస్ట్‌లో ఇచ్చిన ప్రశ్నలన్నింటికీ సమాధానాలు నేర్చుకోవాలి. బాష్పభవనం, హ్రస్వదృష్టి, దీర్ఘదృష్టి లోపాల సవరణ, ఎండమావులు, ఇంద్రధనస్సు ఏర్పడే విధానం, ఏసీ, డీసీ జనరేటర్ పనిచేసే విధానం, క్వాంటం సంఖ్యలు, నూతన ఆవర్తన పట్టిక నిర్మాణం సాధన చేయాలి. ఆమ్లాలు- క్షారాలు, పరమాణు నిర్మాణం, లోహసంగ్రహణ శాస్త్రంపై పట్టు సాధించాలి.

- కెల్లంపల్లి నాగేశ్వరరావు, ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల, పాతబస్టాండ్

7423 మెట్రిక్ టన్నుల యూరియా సిద్ధం

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో రైతులకు యూరియా 7423 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని కలెక్టర్ వి.వినోద్‌కుమార్ శనివారం తెలిపారు. రైతులు ఆందోళన చెందనవసరం లేదని చెప్పారు. 45 కిలోల యూరియా బస్తా ధర రూ.266.50 ఉందన్నారు. ఎక్కువ ధరకు విక్రయించరాదని ఆయన ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ, రైతు సేవా కేంద్రాల్లో, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీల్లో, ప్రైవేటు రిటైల్ వ్యాపారుల వద్ద అందుబాటులో ఉందని ఆయన తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య లిమిటెడ్
డి.నెం. 56-2-11, 3వ ఫేజ్, APIIC కాలనీ రోడ్, జవహర్ ఆటో నగర్, విజయవాడ - 520 007.
E-mail: procurement.apmarkfed@gmail.com
Webpage: https://apmarkfed.ap.gov.in//
షార్ట్ టెండర్ ప్రకటన
ఆంధ్రప్రదేశ్‌లో వివిధ గోదాములలో ఉన్న HDBRG-TOBACCO ను e-Auction Platform ద్వారా విక్రయము చేయుటకు ప్రకటన
ఈ ఆక్షన్ 02.03.2026వ తేదీ నుండి మొదలగును RFP కొరకు https://apmarkfed.ap.gov.in// మరియు www.neml.in యొక్క వెబ్‌సైట్‌ల నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. వివరాల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెం.లు: 9866012690 / 9962059599.
సం/- మేనేజింగ్ డైరెక్టర్

TENALI MUNICIPALITY
E-Procurement Short Tender Notice
E-Procurement Recall & Short Tender Notice NIT No.7,8,12 & 21/2025-26/ General Funds Online Tenders are hereby invited from the contractors/ contracting Agencies for No.of Tender Works: 6 for Estimate amount of **Rs.37.39** Lakhs. The Tender Document is available for download from **21.02.2026 (03.00pm)** onwards and last Date for bid submission for Tender is on **27-02-2026 (4.30pm),** Further details can be seen at 'e'Procurement Market Place i.e., "www.approcurement.gov.in"
Sd/- COMMISSIONER
TENALI MUNICIPALITY

కాల్వలకు నీరు.. ఇక వారం రోజులే

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఉమ్మడి కృష్ణా జిల్లా పరిధిలోని పంట కాల్వలకు ఈ నెలాఖారు వరకే నీటిని విడుదల చేయనున్నారు. ఆ తర్వాత నీటి విడుదలను నిలిపివేయాలని జలవనరుల శాఖ అధికారులు నిర్ణయించారు. గుంటూరు, బాపట్ల తదితర జిల్లాలకు మాత్రం మార్చి 15 వరకు ఇవ్వనున్నారు. నగరంలోని ప్రకాశం బ్యారేజీ నుంచి శనివారం 2,656 క్యూసెక్కులు విడుదల చేశారు. వీటిలో కృష్ణా తూర్పు ప్రధాన కాల్వకు 502, కృష్ణా పశ్చిమ ప్రధాన కాల్వకు 200, గుంటూరు ఛానల్‌కు 144 క్యూసెక్కుల మేర ఇస్తున్నారు. కృష్ణా తూర్పు ప్రధాన కాల్వ నుంచి కేఈబీకి 302, బందరు కాల్వకు 200 క్యూసెక్కుల చొప్పున వదిలారు. ప్రకాశం బ్యారేజీ వద్ద నీటి మట్టం 12 అడుగులకు గాను.. 11.9 అడుగులు ఉంది. పులిచింతల ప్రాజెక్టు నుంచి విద్యుత్తు ఉత్పాదన ద్వారా దిగువకు సుమారు 2,000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. వాగులు, వంకల నుంచి వచ్చే నీటితో కలిపి ప్రకాశం బ్యారేజీకి సుమారు 2,650 క్యూసెక్కుల మేర వస్తోంది.

పర్యావరణ పరిరక్షణతోనే మనుగడ

బాపట్ల, న్యూస్‌టుడే: కాలుష్యాన్ని నివారించి పర్యావరణ పరిరక్షణతోనే జీవుల మనుగడ సాధ్యమని జిల్లా అటవీ శాఖాధికారి రవి శంకర్ అన్నారు. సూర్యలంక సమీపంలోని నగరవనంలో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని అటవీ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. అధికారులు, ఉద్యోగులు శ్రమదానం చేసి నగరవనంలో వ్యర్థాలు తొలగించి శుభ్రం చేశారు. ఆయన మాట్లాడుతూ అడవులు, చెట్లను కాపాడుకోవాలన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలు స్వచ్ఛంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామన్నారు. అటవీ భూముల్లో పర్యాటకులు ప్లాస్టిక్ వ్యర్థాలు పడేయరాదన్నారు. ఎఫ్ఆర్వో సురేంద్ర, డీఆర్వో బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నగరవనంలో వ్యర్థాలు తొలగిస్తున్న డీఎఫ్‌వో రవిశంకర్, ఎఫ్ఆర్వో సురేంద్ర, డీఆర్వో బాలకృష్ణ

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 115, రిటైల్ ధర - 142, చికెన్ విత్‌స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206 చికెన్ స్కిన్‌లెస్ - 234.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

91.9FM Vijayawada
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈస్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
# హ్యాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

అన్ని కులాల సాఫ్ట్‌వేర్ ఉద్యోగ వధూవరులకు సువర్ణావకాశం

నేడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగ వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, **అన్ని కులాల సాఫ్ట్‌వేర్ ఉద్యోగ** అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (22 ఫిబ్రవరి 2026) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **92475 20500 & 95501 28306** ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

చిరునామా: ఈనాడు లోకల్ ఆఫీస్, 9వ లైను, పోలీసుస్టేషన్ ఎదురుగా, అరండల్‌పేట, గుంటూరు

(c) eenadu

పదో తరగతి విద్యార్థులారా!

మీ సందేహాలు నివృత్తి చేసుకోండి..

- ఈనాడు- జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఫోన్ ఇన్
- నేడు మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల మధ్య

చిత్తూరు (విద్య), న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలు మార్చి 16 నుంచి ప్రారంభం కానున్నాయి. పరీక్షల సమయంలో ఎలా ఉండాలి? ఏయే పాఠ్యాంశాలపై పట్టు సాధించాలి? ప్రణాళికలు ఎలా సిద్ధం చేసుకోవాలి.. ఇలాంటి అనుమానాలు, సబ్జెక్టులపై సందేహాలు నివృత్తి చేసుకోవడానికి 'ఈనాడు-జిల్లా విద్యాశాఖ' సంయుక్త ఆధ్వర్యంలో నేడు (ఆదివారం) ఫోన్ ఇన్ కార్యక్రమం జరగనుంది. మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల మధ్య ఈ కింద ఇచ్చిన ఫోన్ నంబర్లలో ఆయా సబ్జెక్టుల్లో నిపుణులైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటారు. మీ సందేహాలను ఫోన్ ద్వారా తెలియజేస్తే సమాధానాలు ఇస్తారు. ఎలాంటి ఆహారం తీసుకోవాలి.. ఒత్తిడిని ఎలా జయించాలో చెప్పడానికి మానసిక, న్యూట్రిషియన్ సైతం అందుబాటులో ఉంటారు.

సబ్జెక్టు	ఉపాధ్యాయుడు	నంబరు
తెలుగు	పాపయ్య	9553706049
హిందీ	చిట్టి	7569515689
ఆంగ్లం	జయకుమార్	9440269084
గణితం	అరుణశివప్రసాద్	9059593071
భౌతికశాస్త్రం	షమ్‌షీర్‌ఖాన్	9985710683
జీవశాస్త్రం	శివలింగం	9441401727
సాంఘికశాస్త్రం	కృష్ణవేణి	7799087211

హేమలత, న్యూట్రిషియన్, మానసిక నిపుణురాలు: 94900 28939

కన్నీరు కాదు.. కన్నెర్ర చేద్దాం

- పసిమనసుల్లో మృగాళ్ల భయం తొలగిద్దాం
- బాలల రక్షణకు మూడు అడుగుల వ్యూహం

ఈనాడు డిజిటల్ - తిరుపతి: అమ్మ కౌగిలిలో ఒదిగిపోయే వయసు.. నాన్న వేలు పట్టుకుని నడకలు నేర్చే ప్రాయం. కానీ, దుర్మార్గం ముసుగు వేసుకున్న మృగాళ్లు ఆ పసిమొగ్గలను చిదిమేస్తున్నారు. అన్నమయ్య జిల్లాలో వెలుగు చూసిన కలవర్దన్ ఉదంతం సమాజాన్ని ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. ఒక చిన్నారిపై పైశాచికంగా దాడి చేసి, ఒక మృగాడు చెరువులో శవమై తేలాడు.. పాపం పండింది. కానీ, బాలల గుండెల్లో గూడుకట్టుకున్న భయం, బాధిత కుటుంబాలు దిగమింగుతున్న అవమానం ఏ నీటిలో కడిగితే పోతుంది?

స్పర్శ వెనుక మర్మం.. రక్షణ మంత్రం..!

స్పర్శకు రెండు అర్థాలుంటాయి. ఒకటి ప్రేమనిస్తే.. రెండోది ప్రాణాన్ని తోడేస్తుంది.

గుడ్ టచ్..

- ఇది పిల్లల్లో భద్రతా భావాన్ని, ఆనందాన్ని నింపుతుంది.
- అమ్మ కౌగిలి, నాన్న ముద్దు, బంధువులు లేదా ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తూ వీపు తట్టడం లేదా చేతులు పట్టుకోవడం.
- ఈ స్పర్శ వల్ల పిల్లలు భయపడరు, సంకోచించరు. ముఖంలో చిరునవ్వు కనిపిస్తుంది.

బ్యాడ్ టచ్.. ఇది ప్రమాద హెచ్చరిక!

- ఎవరైనా పిల్లల అనుమతి లేకుండా, వారిని అసౌకర్యానికి గురిచేస్తూ తాకడం 'బ్యాడ్ టచ్'.
- రహస్య భాగాలు. లోదుస్తులు ధరించే ప్రాంతాల్లో ఎవరైనా తాకడం నేరం.

- వద్దంటున్నా బలవంతంగా తాకడం, ఎవరికీ చెప్పవద్దని బెదిరించడం లేదా చాక్లెట్లు ఇస్తామని ఆశ చూపడం.
- ఈ స్పర్శ వల్ల పిల్లలు బిగుసుకుపోతారు, భయపడతారు, లేదా వింతగా ప్రవర్తిస్తారు.

రక్షణకు 'మూడడుగుల' వ్యూహం!

పిల్లలకు స్కూల్ బ్యాగులో పుస్తకాలతో పాటు ఈ ఆయుధాలను కూడా ఇచ్చి పంపండి.

➡ వద్దు: ఎవరైనా తప్పుగా తాకితే గట్టిగా 'వద్దు' అని అరవడం నేర్పండి. ఆ గొంతులో వణుకు కాదు.. వజ్రాయుధం ఉండాలి.

➡ వెళ్లు: వెంటనే ఆ చోటు వదిలి జనం ఉన్న చోటుకు పరుగెత్తాలి.

➡ చెప్పు: జరిగింది జరిగినట్లు తల్లిదండ్రులకు చెప్పాలి.

ఒక్క ఫోన్ కాల్ ఒక పసి మొగ్గను రాలిపోకుండా కాపాడుతుంది.

- చైల్డ్ లైన్: 1098
- మహిళా హెల్ప్ లైన్: 181

మన బాధ్యత.. వారి భద్రత!

ప్రభుత్వ 'కిశోరి వికాసం' వంటి కార్యక్రమాలు కేవలం దస్త్రాలకే పరిమితం కాకూడదు. పాఠశాల గోడలపై పోస్టర్లు మాత్రమే కాదు.. ప్రతి టీచర్, ప్రతి తల్లిదండ్రులు ఒక రక్షణ కవచంలా మారాలి. పసి మనసుపై మాయని మచ్చ పడకముందే.. సమాజం తన కళ్లను తెరవాలి.

నాసా.. పదనిస

అమెరికాలోని నాసా అంతరిక్ష కేంద్రంలో శాస్త్రవేత్తగా పనిచేస్తున్న భరతనాట్యం కళాకారిణి డా.కావ్య కె.మణ్యపు నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. ప్రముఖ వాగ్గేయకారులు రచించిన పలు కీర్తనలకు 'శ్రీనివాస శరణం' పేరుతో శనివారం సాయంత్రం స్థానిక నాదనీరాజనం వేదికపై నృత్యం చేసి అలరించారు. అనంతరం వారిని తితిదే అధికారులు సన్మానించి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. బృంద సభ్యులు డా.శ్రిష్టి బుదోరీ, సింధూజ రామచంద్రన్ పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, తిరుమల

వెనక్కి లాగుతున్న ముందస్తు చెల్లింపు

పీఎం సూర్యఘర్ పథకానికి నామమాత్రపు స్పందన

చంద్రగిరి మండలం నారావారిపల్లెలో ఇళ్లపై బిగించిన సౌర యూనిట్లు

ఈనాడు- చిత్తూరు, తిరుపతి: 'ప్రతి ఒక్కరూ సౌర విద్యుత్తు పలకాలు అమర్చుకోవడానికి ముందుకు రావాలి. ఇళ్లే విద్యుత్తు తయారీ కేంద్రం కావాలి. దాన్ని విక్రయించి వినియోగదారులు డబ్బులు ఆర్జించాలి' పీఎం సూర్యఘర్ పథకంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తరచూ చెబుతోన్న వ్యాఖ్యలు. సొంత నియోజకవర్గం కుప్పంతో పాటు జిల్లాల పర్యటనకు వచ్చినప్పుడల్లా ఆయన ఈ పథకంపై అధికార యంత్రాంగానికి దిశానిర్దేశం చేస్తున్నారు. సీఎం ఆలోచనలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో అడుగులు పడటంలేదు. ఎస్పీడీసీఎల్ అధికారులు సౌర విద్యుత్తుపై అవగాహన కల్పిస్తుండటంతో భారీగా దరఖాస్తులు వస్తున్నా సౌర ఫలకాలు బిగించుకునే వారి సంఖ్య తక్కువగానే ఉంది.

అదనపు రాయితీలు

ఇంటిపై కప్పుపై సౌర పలకాలు అమర్చుకుంటే కిలోవాట్‌కు రూ.30వేలు, రెండు కిలోవాట్లకు రూ.60వేలు, మూడు కిలోవాట్లకు రూ.78వేలు కేంద్ర ప్రభుత్వం నుంచి రాయితీ వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం అదనంగా బీసీలకు రూ.20వేలు, ఎస్సీ, ఎస్టీ కుటుంబాల్లో నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగం ఉన్నవారికి 2 కిలోవాట్ల వరకు ఉచితంగా సౌర యూనిట్లు ఏర్పాటు చేస్తుంది. ఇందుకోసం వినియోగదారులు ముందుగా జాతీయ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. నిర్ణీత ఫీజు చెల్లించి సంబంధిత డిస్కంకు దరఖాస్తు సమర్పించాలి. అనంతరం ఎంప్యానల్ చేసుకున్న సంస్థల నుంచి ఎంచుకున్న కిలోవాట్ల సామర్థ్యానికి అనుగుణంగా డబ్బులు చెల్లించాలి. ప్రాజెక్టు ఏర్పాటయ్యాక పోర్టల్‌లో ఫొటోలు అప్‌లోడ్ చేస్తే డిస్కం అధికారులు పరిశీలించి స్మార్ట్‌మీటర్ బిగిస్తారు. ఇది పూర్తయిన 15 రోజుల్లో కేంద్రం నుంచి వినియోగదారుల బ్యాంకు ఖాతాల్లో రాయితీ సొమ్ము జమ అవుతుంది.

జిల్లా	రిజిస్ట్రేషన్లు	బిగించినవి	కిలోవాట్లలో
తిరుపతి	46,778	3,508	11,106
చిత్తూరు	36,092	1,208	4,103
కుప్పం (రెస్కో)	26,041	98	190

అపోహలూ ఎక్కువే

మరోవైపు ప్రస్తుతం యూనిట్లు బిగించుకున్న వారు సమస్యలు ఎదురైతే త్వరగా పరిష్కారం లభించడంలేదని వాపోతున్నారు. ఈక్రమంలోనే తాజాగా ఎస్పీడీసీఎల్ 1912 టోల్‌ఫ్రీ నంబరును ప్రకటించింది.

చెల్లింపులతో వెనుకడుగు

- తిరుపతి జిల్లాలో 46,778 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా కేవలం 7.49 శాతం అంటే 3,508 మంది మాత్రమే యూనిట్లు బిగించుకున్నారు. ఒక్క నారావారిపల్లె క్లస్టర్ పరిధిలో 1,600 మంది ముందుకొచ్చారు.
- చిత్తూరు జిల్లాలో కుప్పం రెస్కోను మినహాయిస్తే ఇది మరింత తీసికట్టుగా ఉంది. 36,092 మంది రిజిస్ట్రేషన్‌కు ముందుకు రాగా 1,208 ఇళ్లపై మాత్రమే సౌర ఫలకాలు అమర్చుకున్నారు. కుప్పం రెస్కో పరిధిలో 98 గృహాలపై మాత్రమే బిగించుకున్నారు. అదీ సీఎం చంద్రబాబు పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన కుప్పం మండలం నడిమూరులో.
- ముందస్తు చెల్లింపుల కారణంగా చాలామంది ఆసక్తి చూపడం లేదని అధికారులు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అదనపు రాయితీ ఇస్తున్నా.. దీనిపై అవగాహన కొరవడింది.

వరసిద్ధుడి దర్శనానికి నాలుగు గంటలు

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయకస్వామి దర్శనానికి భక్తులు శనివారం పోటెత్తారు. ఉదయం నుంచి భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. దర్శనానికి సుమారు నాలుగు గంటల సమయం పట్టింది. భక్తులకు కావాల్సిన వసతులను ఆలయ అధికారులు పర్యవేక్షించారు.

సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: నేరుగా వచ్చే భక్తులకు 12 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. శుక్రవారం శ్రీవారిని 68,156 మంది భక్తులు దర్శించుకోగా రూ.3.46 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

FREE EDUCATION @ GERMANY
Get Admission to Top Public Universities
STUDY MASTER'S PROGRAMS
FREE COUNSELING
SEPTEMBER 2026 IN TAKE OPEN
EXPLORE NEW HORIZONS
FRANCE CYPRUS ITALY SWEDEN
FINLAND HUNGARY IRELAND
TIRUPATI
Contact Us
9666 27 8888
950 590 2476
GLOBAL DEGREES EDUCATION & MORE

రెండు పల్లకీల్లో ఊరేగుతున్న ఉత్సవమూర్తులు

సోమస్కందమూర్తి రాజసం

దర్పణంలో అమ్మవారి దివ్యస్వరూపం

జగత్తుకు ఆదిశక్తిగా పూజలందుకునే జ్ఞానాంబిక కోపగింపు.. వెనుక గంగాదేవితో కలసి సోమస్కందమూర్తి బుజ్జగింపుతో ప్రణయ కలహ పల్లకీ ఉత్సవం ఆద్యంతం రమణీయంగా సాగింది. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఈ విశేషోత్సవం నిర్వహించారు. వివాహ సమయంలో గంగాదేవి ప్రస్తావన రాకపోవడంపై ఆగ్రహానికి గురైన ఆదిశక్తి ముందు పల్లకీలో కోపంగా వెళ్లడం, ఆమెను బుజ్జగిస్తూ స్వామివారు వెంబడిస్తూ పురవీధుల్లో భక్తులకు దర్శనం ఇచ్చారు. అలిగిన ఆదిశక్తిని నేరుగా చూడటం కంటే ఆమె ఎదురుగా ఉంచిన దర్పణం గుండా భక్తులు ఆమెను దర్శించుకుని పరవశించిపోయారు. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

WANTED
We are looking for Sales Officers & Field Assistants for Anantapur, Chittoor, Nellore & Kadapa Districts to promote and sell fertilizers.
LOCATIONS
Anantapur District : Hindupur, Kadiri
Chittoor District : Tirupati, Madanapalle, Nayudupeta
Kadapa District : Kadapa (District Headquarters), Proddatur
Nellore District : Guduru, Kavali
Eligibility: - Sales Officers: Minimum 3 years of experience in Fertilizer Sales
Field Assistants: Minimum 1 year of experience in Fertilizer Sales
FARMOVA CHEMICALS & FERTILIZERS PVT LTD
Plot No.46, Anusha Avenue, Road Number. 71, Jubilee Hills, Navanirman Nagar Colony, Hyderabad. 500033. TG.
E-mail:hr@farmova.com

28న కాణిపాకం ఆలయ పాలకమండలి సమావేశం

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయ పాలకమండలి సమావేశం ఈ నెల 28వ తేదీన ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ పాలకమండలి ఛైర్మన్ వి.మణినాయుడు, ఈవో పెంచల కిశోర్ శనివారం తెలిపారు. సమావేశానికి సభ్యులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

పాతాళ వినాయకస్వామి ఆలయ పునరుద్ధరణ కమిటీ రద్దు

ఐరాల, న్యూస్‌టుడే: మండలంలోని పందిగుట్టూరు సమీపంలో వెలసిన పాతాళ వినాయకస్వామి ఆలయ పునరుద్ధరణ కమిటీని రద్దు చేస్తూ రాష్ట్ర దేవాదాయశాఖ ఎక్స్‌అఫీషియో కార్యదర్శి డాక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీ ఛైర్మన్‌గా ఉన్న ఎస్.నిరంజన్‌రెడ్డి ప్రస్తుతం ప్రభుత్వ సెకండరీ గ్రేడు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న నేపథ్యంలో ఛైర్మన్‌గా అతన్ని, కమిటీని పూర్తిగా రద్దు చేస్తున్నట్లు జీవో నెంబరు 292లో పేర్కొన్నారు. రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ తదుపరి చర్యలు తీసుకోవాలని జీవోలో తెలిపారు.

మేము నిర్మించేది కాలనీలు కాదు.. ఊళ్లు అంటూ వైకాపా పాలనలో నాయకులు ఊదరగొట్టారు. వారి మాటలకు చేతలకు ఈ చిత్రమే నిదర్శనం. పుత్తూరు పురపాలిక పరిధి చెర్లోపల్లి రెవెన్యూలో జగనన్న కాలనీ ఏర్పాటు చేశారు. అక్కడ సుమారు 160మందికి స్థలాలు చూపి గృహాలు మంజూరు చేశారు. రహదారి, ఇతర సదుపాయాలు కల్పించలేదు. దీంతో లబ్ధిదారులు పునాదులు వేసి వదిలేశారు. పట్టుమని 10 మంది ఇళ్లు కూడా అక్కడ కనిపించడం లేదు. - న్యూస్‌టుడే, పుత్తూరు

చిత్తూరు.. 20 తిరుపతి.. 16

- రాష్ట్రంలో జిల్లాల స్థానాలివి
- విద్యుత్తు సేవలపై ప్రజాభిప్రాయ సేకరణ

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: వినియోగదారులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్తు సరఫరానే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంస్కరణలకు నాంది పలికింది. ప్రస్తుతం అందుతున్న సేవలపై ప్రజల సంతృప్తి స్థాయిని తెలుసుకునేందుకు ఇటీవల అభిప్రాయాలు సేకరించింది.

మీకు నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా జరుగుతోందా..? నాణ్యమైన విద్యుత్తు ఇస్తున్నారా..? సిబ్బంది అందుబాటులో ఉన్నారా..? తదితర ప్రశ్నలకు సమాధానాలు రాబట్టారు. 77శాతం మంది సేవలపై సంతృప్తి వ్యక్తం చేయగా..23 శాతం అసంతృప్తి తెలియజేశారు. దీంతో రాష్ట్రంలో చిత్తూరు జిల్లా 20వ స్థానంలో ఉండగా..తిరుపతి జిల్లా 16వ స్థానం, అన్నమయ్య జిల్లా 23వ స్థానంలో ఉందని అధికారులు పేర్కొన్నారు.

కొన్ని ప్రాంతాల్లో ఇలా..

విద్యుత్తు సేవలపై చిత్తూరు రూరల్ ఆవలకొండ సెక్షన్‌లో 397 మందితో మాట్లాడగా 27.34 శాతం, పలమనేరు రూరల్‌లో 594 మందిని సంప్రదించగా 29.15శాతం, బంగారుపాళ్యంలో 790 మందితో మాట్లాడగా 30.38 శాతం, పెద్దపంజాణిలో 615 మందిని సంప్రదించగా 28.33 శాతం మంది సక్రమంగా లేదని స్పష్టం చేశారు.

- పలమనేరు రూరల్‌లో 31.16 శాతం, బైరెడ్డిపల్లె 32.14 శాతం, బంగారుపాళ్యం 31.32 శాతం మంది నాణ్యమైన విద్యుత్తు అందడం లేదని చెప్పారు.

సిబ్బంది అందుబాటులో లేరని

కార్వేటినగరం 30.65 శాతం, బైరెడ్డిపల్లె 31.94 శాతం, గంగాధరనెల్లూరు 29.41 శాతం, పుంగనూరు అర్బన్ 30.77 శాతం, నగరి ఆపరేషన్ 30.34 శాతం, పాలసముద్రం 37.78 శాతం, గంగవరం 34.45 శాతం, వి.కోట 30.48 శాతం, సదుం 33.77 శాతం, పలమనేరు రూరల్ 32.56 శాతం, బైరెడ్డిపల్లె 31.94 శాతం మంది విద్యుత్తు సిబ్బంది అందుబాటులో లేరని చెప్పారు.

JCR'S EDUVALLEY SCHOOL
(A Proposed CBSE School)
Bhakarapeta, Tirupati, A.P
WE ARE HIRING
CURRENT OPENINGS
- Lead Teachers (Grades I - V)
- Co - Educators (Grades I - V)
- Subject Specialist Teachers (Grades VI - IX)
- Hostel Wardens (Male & Female)
- Front Office Executive / Counsellor
WHY JOIN US ?
- Calm, Green & Focused Learning Environment.
- Strong academic vision with freedom to teach.
- Supportive leadership & collaborative culture.
- Growing institution with long - term opportunity.
Scan for Complete Role Details
Role Overview
Salary Details
Eligibility Criteria
Selection Procedure
SCAN HERE
APPLY ONLY after reading complete details. Resumes sent without review will NOT BE considered. Only shortlisted candidates will be contacted.
Send your resumes to:
+91 - 9997993118, +91 - 8008678434
admin@jcrschaitanyaschools.com
WE INVEST IN TEACHERS WHO INVEST IN CHILDREN

104FM Tirupati
104 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశి వాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - రా॥ 7
# హాష్‌టాగ్	రా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

ఆరులో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: జిల్లాలోని ఆదర్శ పాఠశాలల్లో ఆరో తరగతిలో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఐదో తరగతి స్థాయిలో తెలుగు/ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 2012 సెప్టెంబరు ఒకటోతేదీ నుంచి 2016 ఆగస్టు 31లోగా, ఓసీ, బీసీ కులాల విద్యార్థులు 2014 సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి 2016 ఆగస్టు 31లోగా జన్మించిన వారై ఉండాలి, పరీక్ష రుసుం ఓసీ, బీసీ కులాల వారికి రూ.200, ఎస్సీ, ఎస్టీలకు రూ.125 చెల్లించాలని చెప్పారు. ఆసక్తి కలిగిన వారు మార్చి 31లోగా పరీక్ష రుసుం చెల్లించాలని సూచించారు. ప్రవేశం పొందాలంటే ఓసీ, బీసీలకు 35 మార్కులు, ఎస్సీ, ఎస్టీలకు 30 మార్కులు రావాలన్నారు.

23న డీఆర్‌డీఏ ఉద్యోగ మేళా

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సీడాప్ ఆధ్వర్యంలో స్థానిక డీఆర్‌డీఏ కార్యాలయంలోని టీటీడీసీ ప్రాంగణంలో సోమవారం కోటక్ మహీంద్ర మైక్రో ఫైనాన్స్ సంస్థలో 'ట్రైనింగ్ సెంటర్ ఆఫీసర్' భర్తీకి ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు డీఆర్‌డీఏ పీడీ శోభన్‌బాబు శనివారం ప్రకటనలో తెలిపారు. చిత్తూరు, తిరుపతి జిల్లాల పరిధిలోని వివిధ మండలాల్లో 49 వరకు ఖాళీలు భర్తీ చేస్తారని, పది నుంచి పీజీ వరకు చదివి వయసు 21-25 సంవత్సరాల వయసు ఉన్న వారు అర్హులన్నారు. సమాచారం కోసం 8712495517లో సంప్రదించాలని తెలిపారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
లీగల్ ప్రకటనలు
ఈనాడు క్లాసిఫైడ్స్
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
పదవీ విరమణ శుభాకాంక్షలు
జన్మదిన శుభాకాంక్షలు
అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
జి.ఎస్.టి. 5% అదనం
ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

శ్రీవారి దర్శన సమయం మార్పుపై భక్తుడి విస్మయం

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి దర్శనార్థం వచ్చిన ఓ భక్తుడిని టికెట్‌లో ఉన్న సమయానికి అనుమతించకపోవడంపై సామాజిక మాధ్యమాల్లో వైరలైన ఘటన శనివారం వెలుగుచూసింది. సిఫార్సుపై శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనం రూ.300 టికెట్‌ను పొందగా అందులో తెల్లవారు జామున మూడు గంటలకు క్యూలైన్‌లోకి ప్రవేశించాలని పేర్కొన్నారు. అతను నిర్దేశిత సమయానికి కుటుంబ సభ్యులతో కలిసి ఏటీజీహెచ్ క్యూలైన్ వద్దకు చేరుకోగా అక్కడి సిబ్బంది ఉదయం పది గంటలకు రావాలని, సమయం తప్పుగా వచ్చిందని పేర్కొన్నారు. దీంతో అతడు సమాచార కేంద్రాన్ని, తితిదే సిబ్బందిని కలవగా అటూఇటూ తిప్పుతున్నారని ఆరోపిస్తూ సామాజిక మాధ్యమాల్లో వీడియో పోస్టు చేశారు. సాధారణంగా తితిదే వైకుంఠం కార్యాలయం సిఫార్సుపై కొందరు భక్తులకు తెల్లవారుజామున మూడు గంటలకు రావాలని, స్లాట్ కేటాయిస్తారు. ఇది శుక్రవారం మినహా మిగిలిన రోజుల్లో ఉంటుంది. అయితే శుక్రవారం సదరు సమయంతోనే టికెట్ జారీ చేయడంతో సమస్య ఎదురైనట్లు తితిదే అధికారులు గుర్తించారు.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం :: తిరుపతి
1వ అంతస్తు, పర్యావరణ భవన్, ఎన్.టి.రోడ్డు, తిరుపతి - 517502
LiFE Lifestyle for Environment

పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

కేంద్ర ప్రభుత్వ పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (MoEF&CC) ప్రకటన జారీ నెం.ఎస్.ఓ.1533, తేది: 14.09.2006 అనుసరించి M/s. శ్రీ వి.భాస్కర్‌నాయుడు వారిచే సర్వేనెం.821/1, 822/1, 818/3, పుత్రమద్ది గ్రామం, ఐరాల మండలం, చిత్తూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ పరిధిలో ప్రతిపాదించబడిన బ్లాక్ గ్రానైట్ మైను కొరకు ప్రతిపాదించినారు. లీజు ఏరియా 3.860 హెక్టార్లు (బ్లాక్ గ్రానైట్ – 4,000 m3/annum) చేసి వెలికి తీయుటకు పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ గురించి ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారిచే ఈ ప్రకటన జారీచేయబడినది. ప్రతిపాదిత కార్యకలాపాల యొక్క వివరములు ఈ క్రింద వివరించడమైనది.

1. కంపెనీ పేరు,చిరునామా మరియు టెలిఫోన్ నెం.	M/s. శ్రీ వి.భాస్కర్‌నాయుడు, పుత్రమద్ది (గ్రామం), ఐరాల మండలం చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ , ఫోన్: 09865162580 ఈమెయిల్:yaseenyf@gmail.com
2. కార్యకలాపాల నిర్వహణకు ప్రతిపాదించబడిన ప్రదేశము మరియు విస్తీర్ణం	బ్లాక్ గ్రానైట్ మైను, సర్వే నెం.821/1, 822/1, 818/3, పుత్రమద్ది గ్రామం ఐరాల మండలము, చిత్తూరు జిల్లా ఆంధ్రప్రదేశ్, పరిధిలో మొత్తం విస్తీర్ణం 3.860 ఎకరాలు
3. సంప్రదించవలసిన సంబంధిత కంపెనీ అధికారి పేరు, చిరునామా మరియు ఫోన్‌నెంబరు	శ్రీ వి.భాస్కర్ నాయుడు, పుత్రమద్ది గ్రామం, ఐరాల మండలం, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ ఫోన్: 098651 62580 ఈమెయిల్: yaseenyf@gmail.com
4. ప్రతిపాదిత కార్యకలాపాలకు కేటాయించిన పెట్టుబడి	రూ.67.80 లక్షలు
5. ప్రతిపాదిత కార్యకలాపాల వివరములు	బ్లాక్ గ్రానైట్ మైను (మైనింగ్ కార్యకలాపాలు) లీజు ఏరియా 3.860 హెక్టార్లు (బ్లాక్ గ్రానైట్ –4,000 m3/annum) చేసి వెలికి తీయుటకు
6. ప్రజాభిప్రాయ సేకరణ తేది, సమయం మరియు ప్రదేశం	తేది : 24.03.2026 సమయం : ఉ.10.00 గంIIలకు ప్రదేశం : గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, పుత్రమద్ది గ్రామం, ఐరాల మండలం చిత్తూరు జిల్లా ఆంధ్రప్రదేశ్

7. ప్రతిపాదనకు సంబంధించిన వివరములు సదరు ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ సమ్మరీ & REIA రిపోర్టులను ప్రజల సౌకర్యార్థం ఈ క్రింది కార్యాలయముల్లో లభ్యపరచడమైనది.
1. జిల్లా కలెక్టరు & మేజిస్ట్రేట్ వారి కార్యాలయము, చిత్తూరు, చిత్తూరు జిల్లా
2. చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి వారి కార్యాలయము, జిల్లా పరిషత్, చిత్తూరు జిల్లా
3. జనరల్ మేనేజర్ వారి కార్యాలయము, జిల్లా పరిశ్రమల కేంద్రం, చిత్తూరు, చిత్తూరు జిల్లా
4. రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వారి కార్యాలయము, చిత్తూరు, చిత్తూరు జిల్లా
5. తహశీల్దారు వారి కార్యాలయం, ఐరాల మండలం, చిత్తూరు జిల్లా
6. గ్రామ పంచాయతీ కార్యాలయం, పుత్రమద్ది గ్రామము, ఐరాల మండలం, చిత్తూరు జిల్లా
7. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయము, బోర్డు ఆఫీస్, పర్యావరణ భవన్, ఎపిఐఐసి కాలనీ రోడ్డు, గురునానక్ కాలనీ, ఆటోనగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్
8. స్టేట్ లెవెల్ ఎన్విరాన్మెంట్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ అథారిటీ (SEIAA), విజయవాడ, ఆంధ్రప్రదేశ్
9. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ కార్యాలయము,3వ అంతస్తు, పర్యావరణ భవన్, ఎన్.టి.రోడ్డు, తిరుపతి - 517502
10. జాయింట్ డైరెక్టర్ (ఎస్), MoEF&CC, ఇంటిగ్రేటెడ్ రీజినల్ ఆఫీస్, గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్‌రెడ్డి రోడ్డు, విజయవాడ
11. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, 1వ అంతస్తు, పర్యావరణ భవన్, ఎస్.టి.రోడ్డు, తిరుపతి - 517502

కేంద్ర పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ ప్రకటన జారీ ఎస్.ఓ.నెం.1533 తేది: 14.09.2006లో పేర్కొనబడిన (వరుస క్రమము 7III(ii) (ఎ) మరియు (బి)లలో) రీతిలో ఈ ప్రతిపాదన కార్యకలాపాల వలన నష్టపోవు ప్రజల నుండి మరియు పర్యావరణ సంబంధిత అంశముల వల్ల ప్రభావితపు ప్రజల నుండి వ్యాఖ్యలు, అభ్యంతరములు ఏవైనా వున్నట్లయితే వాటిని లిఖిత పూర్వకంగా ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 30 రోజులలోపు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ అధికారి, తిరుపతి వారికి తెలుపవచ్చును. అటువంటివారు, పైన పేర్కొనబడిన తేదీన ప్రజాభిప్రాయ సేకరణ సదస్సులో కూడా పాల్గొని తమ అభిప్రాయములు స్వయముగా తెలుపవచ్చును.

సం/–
ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, తిరుపతి
ప్రదేశం : తిరుపతి
తేది : 21.02.2026

పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ...విశ్వాసానికి మరోపేరు
CO- SAM (స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్) 9-35, కావూరి టవర్స్, కామయ్య తోపు, కానూరు, విజయవాడ, ఆం.ప్ర.-520007, మొబైల్ నెం.: 6362844637 ఈ-మెయిల్: cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) r/w 9(1) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన/ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంచనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని “ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై” దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు/సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు), హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

ఇ-వేలం తేది, సమయం : 17-03-2026 ఉII గంII 11.00 నుండి సాII గంII 4.00 వరకు

బయానా చెల్లింపునకు ఆఖరు తేది: 17.03.2026, సాయంత్రం 4 గంIIల లోపు
బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

1) ఋణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు: శ్రీ ఎం.పెరుమాల్, తండ్రి: లేటు ముత్తుగౌండర్, ఖాతా నంబర్: 753300NC00000126
ప్లాట్ నెం.76, సర్వే నెం.108/2, నెం.151, బెవనపల్లి, రాజీవ్ నగర్ కాలనీ, సాయినగర్ లేఅవుట్, చీలేపల్లి, కుప్పం, చిత్తూరు జిల్లా-517425
బ్రాంచ్ ఆఫీస్: కుప్పం, చిత్తూరు (753300)
డిమాండ్ నోటీసు తేది: 28-04-2021 స్వాధీనతా తేది: 18-08-2021
బకాయి మొత్తం: తేది.31-12-2025 నాటికి బకాయి రూ.7,19,211.50 పై. మరియు తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఇతర ఖర్చులు. స్వాధీనతా స్వభావం: లాంఛనాత్మకం
సెక్యూరిటీ / ఆస్తి వివరాలు: తనఖా చేసిన / యజమాని పేరు (తనఖాదారుల ఆస్థి(లు)): డాక్యుమెంట్ నెం.1215/2010, తేది.24-04-2010 ప్రకారం శ్రీ ఎం.పెరుమాల్ గారి పేరున గల ఆస్థి: చిత్తూరు జిల్లా, కుప్పం సబ్ డివిజన్, కుప్పం మండలం, చీలేపల్లె గ్రామపంచాయతి ఏరియా నెం.151, బెవనపల్లె రెవెన్యూ గ్రామములోని సర్వే నెం.108/2, రాజీవ్ నగర్ కాలనీ, సాయి నగర్ లేఅవుట్‌లో ఉన్న 990 చదరపు అడుగులు (సుమారు 110 చదరపు గజాలు) విస్తీర్ణం గల భూమి మరియు భవనం. హద్దులు: తూర్పు: 20 అడుగుల వెడల్పు రహదారి, పడమర: ఎస్.కె.దౌలత్ గారి భూమి, ఉత్తరం: ప్లాట్ నెం.76, దక్షిణం: టెల్లర్ వారి కాంపౌండ్ వాల్.
సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు తెలిసిన మేరకు ఋణభారముల వివరాలు : ఋణ భారములు ఏమి లేవు.
రిజర్వు ధర: రూ.15,75,000/- ధరావత్తు : రూ.1,57,500/-

ఇ-వేలం నియమ నిబంధనలు : 1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును. 2) ఆస్తులను ‘ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై” విక్రయించబడతాయి. 3) అధీకృత అధికారి గారి వద్దగల షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారు సమాధానం తెలుపవలసిన అవసరం లేదు. 4) అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://baanknet.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.17-03-2026, ఉదయం గం.11-00ల నుండి సాయంత్రం గం.4-00ల వరకు నిర్వహించెదరు. 5) అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి https://baanknet.com & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

సర్ఫేసి చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన
ప్రదేశం: విజయవాడ, తేది: 21-02-2026 సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో అపచారం

అంతరాలయం ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో అపచారం చోటుచేసుకుంది. సాధారణంగా స్వామివారి అంతరాలయానికి సంబంధించిన ఫొటోలు తీయకూడదు. ఆలయ సంప్రదాయానికి విరుద్ధం. అయితే ఇటీవల చోటుచేసుకున్న సంఘటన సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఈ నెల 18వ తేదీన రాత్రి జర్మనీ, రష్యా, ఇతర దేశాలకు చెందిన సుమారు 170 మంది విదేశీ బృందంతో జర్మనీకి చెందిన శ్రీపీఠనిలయ భక్తిమార్గ్ కేంద్రం నిర్వాహకుడు శ్రీపరమహంస విశ్వనాథ గురూజీ స్వామిని దర్శించుకున్నారు. ఆయన శిష్య బృందంలో గుర్తుతెలియన వ్యక్తి పీఠాధిపతి అంతరాలయంలో హారతి తీసుకుంటునప్పుడు, శ్రీవీరాంజనేయస్వామికి అర్చకుడు హారతి ఇస్తున్న సమయంలో ఫొటోలు తీశారు. వీటిని తమ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేశారు. ఇవి సామాజిక మాధ్యమాల్లో వైరలయ్యాయి. దీనిపై భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈవో పెంచల కిశోర్ మాట్లాడుతూ.. అంతరాలయం ఫొటో తీసిన వ్యక్తిని గుర్తించి, అతనిపై చర్యలు తీసుకుంటామన్నారు. భవిష్యత్తులో మరోసారి ఇలా జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

తెలియక తీశాం.. క్షమించండి

స్వాముల ఫొటోలను తెలియక తీశామని పరమహంస విశ్వనాథ గురూజీ అనుచరురాలు రిషికా అభిరామి శనివారం రాత్రి ఓ వీడియో విడుదల చేశారు. ఆలయంలో ఫొటోలు తీయకూడదని తమకు తెలియదని, క్షమించమని కోరారు. తమ సామాజిక మాధ్యమాల నుంచి వీడియోలను తొలగించినట్లు ఆమె పేర్కొన్నారు.

భక్తులకు రూ.2 లక్షలున్న బ్యాగు అప్పగింత

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: అలిపిరి తనిఖీ కేంద్రంలో రూ.2 లక్షలు ఉన్న బ్యాగును భక్తులు మరిచిపోగా తితిదే విజిలెన్స్ అధికారులు గుర్తించి తిరిగి అప్పగించారు. శనివారం ఉదయం హైదరాబాద్‌కు చెందిన అశ్వినీకుమార్ అగర్వాల్ అనే భక్తుడు కుటుంబ సభ్యులతో కలిసి ఇక్కడికి వచ్చారు. లగేజీ స్కాన్ చేశాక డబ్బులున్న బ్యాగును మరిచిపోయినవారు తిరుమలకు చేరుకున్నారు. ఆలోగా విజిలెన్స్ సిబ్బంది రమణ బ్యాగును గుర్తించి ఏవీఎస్వో రమేష్‌కృష్ణకు అందజేశారు. అశ్వినీకుమార్ తిరిగి వచ్చి రూ.500 నోట్ల కట్టలు నాలుగు బ్యాగులో ఉన్నట్లు చెప్పడంతో వారు నిర్ధారించుకుని తిరిగి అప్పగించారు.

భక్తుడికి నగదు అందజేస్తున్న అలిపిరి సెక్టార్ ఏవీఎస్వో రమేష్‌కృష్ణ

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..
వన్నె రెడ్డి కుల అవివాహితులకు సువర్ణావకాశం
నేడు వన్నె రెడ్డి కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ‘ఈనాడు పెళ్లిపందిరి’, “వన్నె రెడ్డి” కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (22 ఫిబ్రవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91547 72006 91543 66099 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

• ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫోటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

EENADU eClassifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted Investors in Tirupati for India's Fastest Growing Education Institutions. Contact: 9542513426.

EDUCATION

COACHING CENTRES

2 నెలల్లో 10th,ఇంటర్ (MPC, Bi.P.C, C.E.C) State Govt బోర్డ్ ద్వారా March 26, పరీక్షలు ఖచ్చితమైన Passతో All CETS Eligible, Exam Center TPT. ✆ 99851 92105, 94406 50496.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఎక్కడ ఉన్నా ఏసంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. 50లక్షలులోపు, అయోధ్య కోఆపరేటివ్ బ్యాంక్. ✆ 93969 99669.

REAL ESTATE

GENERAL

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్ రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడి కొండలోని ప్లాట్లు అమ్మదలచిన వారు సంప్ర: 9399955545.

పొలము కావలెను. చెన్నై RMK కాలేజీ నుండి గుమ్మిడిపూండి, ఆరంబాకం, తడ వరకు నేషనల్ హైవేకి ఇరువైపులా పొలములు అమ్మదలచిన. ✆ 97038 26786

నెల్లూరు వావిలేటి పాడులోని సత్యంజీ నగర్ మరియు సత్యంజీ A1 (Old) ప్లాట్లు అమ్మదలచిన వారు సంప్రదించండి. Cell: 83285 16019

FLAT FOR SALE

GENERAL

తిరుచానూరు రోడ్డులోని పద్మావతిపురం, గాలి ముద్దు కృష్ణమనాయుడు స్ట్రీట్‌లో టెంపుల్ వ్యూ రెసిడెన్సీలో ఫ్లాట్ No:102,1600 Sqft ఉత్తరముఖం, 3BHK అమ్మబడును. ధర: 60 లక్షలు. డాII నారాయణరాజు: 90521 60690, వాచ్‌మెన్: రాజమ్మ: 6309585533.

తిరుపతి గెస్ట్ లైన్ హోటల్ కి ఆనుకొని మాస్టర్ ప్లాన్ 80 feet రోడ్డుకు AB Aavas Phoenix Tower Smart Homesలో 2 BHK, 3 BHK Flats సేల్స్‌కు కలవు. RERA PROJECT ✆ 9505502346

NEW EAST 4TH FLOOR/ West 1st Floor 3BHK Flats 1450 Sft SALE at Hathiramji Colony, Near Annamaiah Circle, TPTY. 9885275099.

TIRUPATI 3BHK Flat for SALE. Spacious 2000 Sqft East Facing in Narayana Puram, Lift & Car Parking Available.9703358869.

HOUSE FOR SALE

GENERAL

తిరుపతి కాటన్‌మిల్, బస్టాండ్ ఎదురుగా రోడ్డు, 30/48, 40 అంII ఉత్తరం G+2 స్వంత కన్‌స్ట్రక్షన్ హోమ్‌స్టే & రెసిడెన్షియల్, కారుపార్కింగ్, బోర్ వాటర్. ✆ 6301663544, 93915 64124.

తిరుపతి ఆంధ్రాబ్యాంకు కాలనీ అవిలాల పంచాయితీలో G+1 ఇండిపెండెంట్ ఇల్లు అమ్మకానికి కలదు. 94418 77128, 93901 45085.

LAND FOR SALE

GENERAL

సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా - 15 ఎకరాల కొబ్బరి తోట, 2 బోర్లు, డ్రిప్, NH-16 కి దగ్గరలో, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సంప్రదించవలసిన కాంటాక్ట్ నెంబర్: 9704322999, 7337228262.

పుత్తూరు నుండి కైలాస కోనకు వెళ్ళు రోడ్డుకు సుబ్బానాయుడు కండ్రిగ గ్రామం వద్ద చుట్టూ ఫెన్సింగ్ & బోరుతో ఎ 1.5 సెం. మామిడి తోట అమ్మబడును.98494 45835.

PLOT FOR SALE

GENERAL

TUDA APPROVED, 200 Ank" @ 20,000/- East, West Two Side 40 Road with Compound Wall @ Bore Well,Near Taduku, Puttur.9849284874.

8 KMS From TAJ Hotel (Tirupati Town), Residential Plots for Immediate SALE. Contact: 09790348192.

తిరుపతి - తాజ్ హోటల్ మార్గంలో తనపల్లి తర్వాత తుడా అప్రూవల్ ప్లాట్ల సేల్ ప్రారంభం. ధర చాలా తక్కువ. గ్రోత్ ఎక్కువ. సంప్ర: 7013157825.

చంద్రగిరి వద్ద, బెంగుళూరు హైవేపై గల నారాయణ కాలేజీ సమీపంలో తుడా అప్రూవల్ కల్గిన 90 అంIIల నార్త్-ఈస్ట్ కార్నర్ ప్లాటు అమ్మకం. ✆ 91548 41821.

రేణిగుంట, బుగ్గవీధి నుంచి ఇమామ్ వీధిలోకి వెళ్లే కార్నర్ ఇంటి డి.నెం12-296, వెనుకఉన్న, పడమరఫేసింగ్ కొ:29x40 ఉన్న ఖాళీజాగా అమ్మబడును NoBrokers ✆ 9491135998.

తిరుపతి రామచంద్రాపురం దగ్గర పోలీస్‌స్టేషన్ పక్కన నడవలూరు, మిట్టూరు రోడ్డునందు కొ: 52.4 x 65.7 = 95.63 అం: మొత్తం నార్త్ ఫేసింగ్ ✆ 93900 80854.

తిరుపతి IIT దగ్గర దుర్గిపేరి నందు 25x40 కొలతలతో పడమర ఫేసింగ్ ఫ్లాట్ కలదు. కేవలం 4,20,000/- మాత్రమే. ✆ 80997 85333.

విశ్రుతమాల బృందావనం గార్డెన్స్ వెంచర్ ప్లాట్ నెం: 266, 36 X 60 = 60 అంIIల పడమర ముఖం ప్లాట్ అమ్మబడును ✆ 95733 07533, 096772 25585.

యం.జి. బ్రదర్స్ వారి శాంతినగర్, మాచాని గార్డెన్స్ స్వర్ణముఖి నగర్ మరియు నంది గార్డెన్స్ -1 (పెనుమల్లం) వెంచర్ల నందు ప్లాట్లు కలవు. సెల్: 98496 15768.

తిరుపతి ఎయిర్‌పోర్ట్ దగ్గర కుర్రకాల్వ నందు VVR వెంచర్ ప్లాట్ - 13, 30 x 40 = 33 1/2 అంకణములు స్థలము అమ్మబడును. Ph: 63023 99367.

LEASE/ RENT

GENERAL

LEASE/RENT
తిరుపతి -మదనపల్లె నేషనల్ హైవే సర్వీసు రోడ్డులో వాల్మీకిపురం శివాలయం దగ్గర రోడ్డుకు ఆనుకుని ఇరువైపులా 2 ఎకరముల భూమి హోటల్, డాబాలకు ఇతర వాణిజ్య సముదాయాలకు లీజుకు ఇవ్వబడును.
Contact 98486 26412

TO LET

TO-LET: 2BHK, East Facing 1st Floor available for rent at 4-35/A, Sri Krishna Nagar, MR Palli, Tirupati. ✆ 90527 93238.

తిరుపతి, అబ్బన్నకాలనీ, రోడ్డు నెం:2లో D.No:18-2-267లోని 2BHKని ఫ్యామిలీలకు, ఆఫీసు పర్పస్‌కు, ఏజెన్సీ పర్పస్‌కు గాని బాడుగకు ఇవ్వబడును.9014226257.

చంద్రగిరి కొత్తపేట, బజారువీధి dno 2/7, 2BHKహౌస్, 24hrs వాటర్ మరియు ఏసీతో కలిపి అద్దెకు ఇవ్వబడును ✆ 98858 01024, 94903 62354.

TOLET/ LEASE
COMMERCIAL SPACE
K.T.Road, TIRUPATI
(Premium Location)
3 Floors with Parking
Ideal for
CORPORATE & REGIONAL OFFICES
IT FIRMS | BANKS | SHOWROOMS etc.
Cont: 9866858628, 9100679196

APARTMENTS

TIRUPATI POSTAL Colony 3 BHK New Construction East Facing 1st Floor NRR Enclave - Near Pradepty Residency ✆9440847355

JOBS

కపిల్ చిట్స్ (కోస్తా) ప్రై లిమిటెడ్ తిరుపతి లీగల్‌సెల్ సులూరుపేటలో పనిచేయుటకు కలెక్షన్ మేనేజర్స్, అసిస్టెంట్స్ కావలెను. ✆ 9885475473/ 9705909497.

ADMISSION PRO for Om Narayana E.M. High School. Q: Any Degree, S: 15 to 30K + Incentives, TPT. Anmh, NLR Dt. ✆ 81068 91985.

Wanted: Female Teachers for Primary Maths & Science, Higher Maths (upto 8th) & Hindi. Fluency in English is Must. Bhuvaneshwari Vidyani kethan, Tiruchanur. Cell: 99663 71716.

Wanted Super visors for Civil and Electrical Works. Contact: 90005 55035.

Advertising Agency's Marketing Executives. Exp: 2 Years, : Degree & MBA, Office Boy : Inter, Tirupathi ✆ 77992 16807.

Wanted Sales Executive: Job Location Kadapa & Chittoor (Dist.). Qualy: Dip/B.Tech/Degree. Exp: Fresher/2-3 yrs. Salary: 20-30K + TA & DA. Cont: 83286 75684 or mail:jkmedicalsystems@gmail.com

WANTED IMMEDIATELY PRO's & Higher Biology Teacher for a reputed School in Mangalam & Tirupati. Con: 81794 67247.

Job Openings for Telecallers Salary 10,000-25,000 per month work from office, Bairagipatteda, Tirupati ✆ 9789996435.

Wanted Female Hostel Incharges Qualification any Degree, Age limit: 25to45 Years. Salary upto: 15000/-. Working Location: Master Minds College, Tirupati. Contact: 89781 80843.

DATAENTRY Operator Excel Knowledge, Salary 20K. Photographer, Salary 20K. Editor, Salary 25K. JP Jewellery, Prakasam Road, Tirupati. Cont: 92469 99951.

తిరుపతిలోని శ్రీ సాయిపద్మ సూపర్ మార్కెట్‌లో పని చేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ గల కాషియర్ (M/F) Q: Deg/ Int & డెలివరీ బాయ్స్, అసిస్టెంట్స్ కావలెను. 97045 00005.

TELE CALLING కొరకు House Wifes మరియు Retired Persons కావలెను. Contact: 86867 78080.

తిరుపతిలోని ప్రముఖ ఫోటో స్టూడియోలో పనిచేయుటకు అమ్మాయి కావలెను. Qual: ఇంటర్ ఆపైన, Cont: 9701425835.

రేణిగుంట సబ్ రిజిస్టర్ ఆఫీస్ దగ్గర పనిచేయుటకు తెలుగు/ ఇంగ్లీషు టైప్ తెలిసిన వాళ్ళు కావలెను. 97004 58265/ 98482 57090.

Elica గ్యాస్ స్టవ్ చిమ్నీస్ షోరూం నందు పని చేయుటకు షోరూం సేల్స్ ఎగ్జిక్యూటివ్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. అనుభవమున్న వారికి ప్రాధాన్యత, తిరుపతి. Cont: 72888 88188

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

తిరుపతిలో ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్, ఎలక్ట్రీషియన్, HR మేనేజర్, బిల్లుబాయ్స్ కావలెను ✆ 93928 46185.

హోటల్ సునీల్‌కృష్ణ - తిరుపతి నందు పనిచేయుటకు ఫ్రంట్ ఆఫీస్ మేనేజర్, రూమ్ బాయ్స్ కావలెను. Cont: 80999 80999, 88866 02345.

తిరుపతి పరిసరప్రాంతాలలో పనిచేయుటకు బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 25000 + (పెట్రోలు అలెవెన్స్ + ఇన్సెంటివ్స్) కలదు. ✆ 99662 71155, 92467 88755.

తిరుపతిలో ప్రముఖ యాడ్ ఏజన్సీలో బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేయుటకు డిగ్రీచదివి కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన 30 సంIIలోపు వారు కావలెను. ✆ 94914 94488

Team Leaders స్త్రీ/పులను GHS Pvt., Ltd. కమీషన్ పద్ధతిలో నియామకం. వివరాలకు 8686848980

తిరుపతి తిరుచానూర్ రోడ్డులోని 3* హోటల్‌లో పనిచేయుటకు Exp. మేనేజర్, Front Office M/F, డ్రైవర్స్, వంట మనిషి, హౌస్ కీపింగ్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 92478 93939.

తిరుపతి, తిరుమలలో పని చేయుటకు B.Tech (సివిల్) or Diploma in సివిల్ & B.Com గ్రాడ్యుయేట్స్ కావలెను. సంప్ర: 62815 99722.

విజయవాడ అన్నదానంలో శాఖాహార వంటచేయుటకు అనుభవంగల వంటమేస్త్రీ కావలెను. హిందువులు మాత్రమే. వంటసమయం: 5AM to 7PM ✆9100427894

మెడికల్ షాప్‌లో రెండు సంవత్సరాల అనుభవం ఉన్న వ్యక్తి అవసరం. మంచి జీతం. Cont: 93467 77932.

తిరుపతిలోని మా సంస్థలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ (M/F) కావలెను. అర్హత: డిగ్రీ, జీతం; 15K, ఇంటర్వ్యూ: 23వ తేది,10am-4pm.9912561341.

హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే మొదటినెల 5వేలు కమీషన్. వర్కర్స్ జీ:15K, శ్రీవసతి,ఫుడ్. 8121541212

కడపజిల్లా వేంపల్లెలోని ప్రముఖ హైస్కూల్‌లో పని చేయుటకు టీచర్స్, ఆయమ్మ, సెక్యూరిటీ గార్డ్, ఫ్లోర్ ఇన్‌ఛార్జి, కేర్‌టేకర్లు కావలెను. భోజనం, వసతి కల్పించబడును. సంII: 73968 79051, 95024 85242.

రేణిగుంట KLM సర్కిల్ ప్రముఖ కంపెనిలో సెక్యూరిటీస్ కావలెను. 12H, 15K, SSC, Age: 20-50y. ✆ 85209 77729.

MARKETING/ SALES

Wanted Sales Executives to Promote School Books. Any Graduate with 2 to 3Y. Exp. with 2-Wheeler. Salary 15-25K+ TA+ Incentives. Whatsup Resume 8886436978.

DRIVERS

TIRUPATI - DRIVER Required for Local Duties must Possess a Valid Driving Licence. Salary. 15000/- per month. ✆97033 58869.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768.

HEALTH & CARE — ఆరోగ్యమే మహాభాగ్యం

HEALTH & CARE

మనోహర్ యూరాలజీ & ఆండ్రాలజీ సెంటర్, 548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. 0877-2220244, 7659077770. కిడ్నీలో రాళ్ళు? ... Dr. K.HARSHA MBBS, MS, MCH(Urology), FEUL FMAS, DMAS CONSULTANT UROLOGIST & ANDROLOGIST

AYURVEDIC

శ్రీగురుదత్త ఆయుర్వేదిక్ & పంచకర్మ క్లినిక్, డా॥ సుధా M.D.(Ayu) గారిచే ... #151, సాయిరాం స్ట్రీట్ & 4-4-543, నెహ్రూనగర్, తిరుపతి. 6281603996, 9642806134.

DENTAL

మేఘన దంత వైద్యశాల 18-2-91/B, అశోక్‌నగర్, తిరుపతి. Dental Implants మరియు 10% రాయితీ. TTD, POSTAL, APSPDCL ఉద్యోగులకు రీయంబర్స్‌మెంట్ APSRTC, యూనివర్సిటీ ఉద్యోగులకు క్యాష్‌లెస్ వైద్యం. డా॥ ఎం.హేమాద్రి, MDS 0877-2248330 7893327036

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్ స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల. శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రకాశం రోడ్, తిరుపతి. డా॥ ఇందిర MBBS, MD(OBG) 0877-2222606 7337556382

PAEDIATRIC

శ్రీ విష్ణు చిల్డ్రన్స్ హాస్పిటల్ ... డా॥ కె.కిర్తన MD Pediatrics, SVMC, Ex-Senior Resident RUIA, Fellowship in Neonatology ... 24 గంటల అత్యవసర చికిత్స • NICU • PICU • వెంటిలేటర్ • CPAP, SURFACTANT 6303553359

CARDIOLOGY

వెంకటరమణ హార్ట్ & మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ 0877-2258183, 9490109100 ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు డా॥ సి.వెంకటరమణ ఎం.డి.,డి.ఎం.,(కార్డియాలజీ) ప్రముఖ స్త్రీ వ్యాధి నిపుణురాలు డా॥ ఆర్.నిరుపమ ... EHS, WJHS, ALL TYPES OF INSURANCES AVAILABLE APSPDCL ... 24 గంటలు ఎమర్జెన్సీ, ICU Cathlab, CTOT, Advanced Surgical OT, Labour Room

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా॥ ఎస్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st క్రైస్తవ, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

సూర్య చెస్ట్, అలర్జీ & గైనకాలజీ ... డా॥ ఎస్.సూర్యప్రకాష్ MBBS, DNB(Pulmonology), DTCD, FCCP డా॥ జి.మాధవి MBBS, DGO, DNB (OBG & GYN) 10-13-516, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. 0877-2280587, 2229444, 9247779341

ఈనాడు CLASSIFIEDS B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/- మాత్రమే Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే ... 80085 13290 మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి B/W: రూ. 600 Colour: రూ. 800 ప్రకటనలపై 5% GST వర్తించును

RHEUMATOLOGY

డా॥ దామోదరం, MD, DM (NIMS), సీనియర్ రుమటాలజిస్ట్, కీళ్లవాత నిపుణులు, శుభోదయ హాస్పిటల్, Opp: Raj Tyres, రామానుజ సర్కిల్ దగ్గర, తిరుచానూరు రోడ్డు తిరుపతి. సంప్ర: 77023 22499.

NEURO

సుధాకర్ న్యూరో కేర్ ... డా॥ యమ్. సుధాకర్ రావు MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS) CONSULTANT NEUROLOGIST 10-3-206/2, వెంకటరమణ హార్ట్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ దగ్గర, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి 0877-2250600 9246770603

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యు, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, నరాల సమస్యలకు APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగులకు రీయంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర॥ పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఎస్.వి.ఆర్. గార్డెన్ దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

డా॥ రఘురాం, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, ... DBR హాస్పిటల్ ... తిరుపతి. ✆ 94944 03825.

రవి న్యూరో & ఎమర్జెన్సీ హాస్పిటల్ 24 గంII స్ట్రోక్ కేర్ సెంటర్ పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలకు సంప్రదించండి. డా॥ రవిశేఖర్‌రెడ్డి, MD, DM (న్యూరో) 576, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 0877-2226668, 9394831151

HAIR CARE

సూర్య స్కిన్ & హెయిర్ హాస్పిటల్, 208, కొర్లగుంట రోడ్, తిరుపతి. ✆ 90666 90626, ... PRP, Skin Whitening, Pimple, Scar, Nail & Allergy Treatments.

PSYCHIATRIST

Dr. కె. రమేష్, MD (Psy), మానసిక వైద్య నిపుణులు, శ్రీ వెంకటేశ్వర న్యూరో సైకియాట్రి హాస్పిటల్ (1st Floor, శ్రీ వెంకటేశ్వర ENT హాస్పిటల్) బాలాజీ కాలని, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. ✆ 95025 29719.

పటిష్ఠంగా బాలల సంరక్షణ చట్టం అమలు

చిత్తూరు(న్యాయవిభాగం), న్యూస్‌టుడే: బాలల సంరక్షణ (జువెనైల్ యాక్ట్) చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని స్థానిక ఎనిమిదవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి శ్రీదేవి పేర్కొన్నారు. శనివారం స్థానిక జిల్లా కోర్టు సముదాయంలోని సమావేశ మందిరంలో బాలల సంరక్షణ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. శ్రీదేవి మాట్లాడుతూ తల్లిదండ్రుల పర్యవేక్షణ, పెంపకం లోపాల కారణంగా బాలలు చెడ్డదారి పడుతున్నట్టు బాలల నేర గణాంకాలు చెబుతున్నాయన్నారు. బాలల సంరక్షణ చట్టం, నిబంధనలు, బాలల సంక్షేమ కమిటీల పనితీరు తదితర అంశాలపై జువెనైల్ జస్టిస్ బోర్డు ప్రిన్సిపల్ మెజిస్ట్రేట్ సంధ్యారాణి వివరించారు. తొమ్మిదవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి శ్రీనివాసరావు, జిల్లా పోక్సో కోర్టు న్యాయమూర్తి శంకరరావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భారతి, న్యాయమూర్తులు పద్మజ, లత, ఉమాదేవి, శిరీష, బాబాజాన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శంకరనారాయణ, ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ఎస్‌ఐలు, ఏఎస్‌ఐలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎనిమిదవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి శ్రీదేవి

అగరబత్తీల ఉత్పత్తి మరింత పెంచాలి

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: అగరుబత్తీల ఉత్పత్తి సామర్థ్యాన్ని డిమాండుకు తగ్గట్టు మరింత పెంచాలని తితిదే జేఈవో డాక్టర్ శరత్ పేర్కొన్నారు. ఎల్ఎస్‌నగర్ వద్ద ఉన్న ఎస్వీ గోశాలను ఆయన శనివారం పరిశీలించారు. ముందుగా అగరుబత్తీల తయారీ కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. ప్రస్తుతం ఆరు రకాలు తయారు చేస్తుండగా అదనంగా సంపంగి, వెయ్యి వరహాలు, తులసి సుగంధాలతో మరో మూడు కొత్త రకాల ఉత్పత్తిని ప్రారంభిస్తామన్నారు. అనంతరం గోశాలలో పర్యటించారు. పశువులకు దాణా, తాగునీరు, వైద్య సదుపాయం, పరిశుభ్రత, ఎస్వీ గోశాల నుంచి పాలను తరలించే సమయాన్ని తెలియజేసేలా సూచిక బోర్డులు ఏర్పాటుచేయాలని సూచించారు.

అగరుబత్తీలను పరిశీలిస్తున్న జేఈవో డాక్టర్ శరత్

తిరుమలలో ఘరానా దొంగల అరెస్టు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలోని అతిథిగృహాలు, ఇతర రద్దీ ప్రదేశాల్లో చోరీలకు పాల్పడే ఇద్దరు ఘరానా దొంగలను తిరుమల టూటౌన్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. సీఐ శ్రీరాముడు తెలిపిన వివరాలమేరకు.. తమిళనాడులోని తిరుత్తణికి చెందిన ఇ.సూర్య, తిరుచానూరుకు చెందిన ఎస్.సురేష్ ముఠాగా ఏర్పడి తిరుమలలో చోరీలకు పాల్పడేవారు. గత సంవత్సరం అక్టోబరులో జీఎన్‌సీ కాటేజీలోని రూ.659-ఏ తాళం పగులగొట్టి అందులోని ఐదు సెల్‌ఫోన్‌లు, నగదు, బంగారు కమ్మలు చోరీ చేశారు. శుక్రవారం రాత్రి తిరుమల బస్టాండ్ సమీపంలో నిద్రిస్తున్న భక్తుల బ్యాగ్ నుంచి ఐదు సెల్‌ఫోన్‌లు, రూ.1500 నగదు చోరీచేశారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి స్థానిక రాంభగీచా కార్‌పార్కింగ్ ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వారిని అరెస్టు చేశారు. రూ.1500 నగదు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సూర్య చోరీ కేసులో జైలుకు వెళ్లివచ్చినట్లు గుర్తించారు.

చిత్తూరు

● చిత్తూరు ● పూతలపట్టు ● గంగాధరనెల్లూరు ● నగరి

పులిగుండుపై సినిమా చిత్రీకరణ

పెనుమూరు, న్యూస్‌టుడే: దివంగత సూపర్ స్టార్ కృష్ణ మనుమడు జయకృష్ణ హీరోగా 'శ్రీనివాసమంగాపురం' సినిమాను శనివారం పులిగుండుపై చిత్రీకరించారు. హీరోహీరోయిన్లకు సంబంధించిన సన్నివేశాలను చిత్రీకరించారు. దీంతో ఈ ప్రాంతంలో సందడి నెలకొంది.

స్వచ్ఛతపై అవగాహన

ర్యాలీ నిర్వహిస్తున్న నగరపాలక సిబ్బంది

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండు ప్రాంతంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపారులకు తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. నగరపాలక ఆరోగ్యాధికారి లోకేష్, ప్రజారోగ్య ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధనే ప్రభుత్వ లక్ష్యం

కార్వేటినగరం, న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధనే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే థామస్ అన్నారు. కార్వేటినగరంలో స్వచ్ఛ రథాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం పంచాయతీ కార్యాలయం వద్ద ప్రజా సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పొన్నా యుగంధర్, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు నాగేశ్వరరాజు, ఎంపీడీవో చంద్రమౌళి, తహసీల్దారు నాగరాజు, తెదేపా మండల అధ్యక్ష కార్యదర్శులు చెంగల్రాయులుయాదవ్, రాజా పాల్గొన్నారు. ● **గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే:** ఎంపీడీవో కార్యాలయంలో జడ్పీ సీఈవో రవికుమార్ స్వచ్ఛ రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఆర్డీవో శ్రీనివాసులు, డీపీవో సుధాకర్‌రావు, ఎంపీడీవో మనోహర్‌గౌడ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృష్ణమనాయుడు పాల్గొన్నారు. ● **గుడిపాల, న్యూస్‌టుడే:** నారగల్లు సచివాలయ ప్రాంగణంలో స్వచ్ఛ రథాన్ని ఎంపీపీ గోళ్ల హరిప్రసాద్ ప్రారంభించారు.

స్వచ్ఛరథాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే థామస్

మాతృభాష తల్లిపాల వంటిది

పుత్తూరు: విద్యార్థికి బహుమతి అందజేస్తున్న ప్రిన్సిపల్ చంద్రమౌళి

పుత్తూరు, న్యూస్‌టుడే: మాతృభాష తల్లిపాల వంటిదని కళాశాల ప్రిన్సిపల్ చంద్రమౌళి పేర్కొన్నారు. పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. వైస్ ప్రిన్సిపల్ కోటేశ్వరయ్య, వెంకటేశన్, మన్యం నరసింహులు, టి.నరసింహులు, వెంకటకృష్ణయ్య, విద్యార్థులు పాల్గొన్నారు. ● **నగరి, న్యూస్‌టుడే:** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాతృభాష దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ డా.వేణుగోపాల్, తెలుగు విభాగాధిపతి డా.చిన్నపాపమ్మ డా.ఎం.రేవతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

నగరంలో ఇంతే.. వెలగవంతే

● ఏళ్లుగా అలంకార ప్రాయంగా సిగ్నల్ లైట్లు

● జిల్లా కేంద్రంలోనే అధ్వాన పరిస్థితి

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: చిత్తూరు నగరంలో ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు మారుతున్నా.. ట్రాఫిక్ సిగ్నల్ లైట్ల వ్యవస్థలో మాత్రం మార్పు రావడం లేదు. కొన్నేళ్లుగా సిగ్నల్ లైట్ల స్తంభాలు అలంకార ప్రాయంగా ఉన్నాయి. నగరంలో 20 ఏళ్ల క్రితం సిగ్నల్ లైట్ వ్యవస్థ అవసరమని దాతలు ముందుకొచ్చి ఏర్పాటు చేశారు. ఆపై అవి పాడవడంతో నగరపాలక అధికారుల ఆధ్వర్యంలో కాంట్రాక్టర్ల ద్వారా సిగ్నల్ లైట్లను ఏర్పాటు చేశారు. కొన్ని రోజులకే వాటి పర్యవేక్షణను గాలికొదిలేశారు. అధికారులను ప్రశ్నించినా ప్రయోజనం లేకపోతోంది.

సరిగా వెలగని సిగ్నల్ లైట్లు

పొరుగు రాష్ట్రాల ప్రజల భయాందోళన

చిత్తూరు ఇటు తమిళనాడు, అటు కర్ణాటక రాష్ట్రాలకు సరిహద్దు కావడంతో.. అటువైపు నుంచి ప్రజలు పెద్దఎత్తున వచ్చి వెళ్తుంటారు. అలా పొరుగు వారొస్తే.. సిగ్నల్ లైట్ స్తంభాలను చూసి భయపడే పరిస్థితి ఏర్పడుతోంది. వాహనాల్లో ఎంత వేగంగా వచ్చినా.. సిగ్నల్ స్తంభాల వద్ద ఆగి, నెమ్మదిగా వెళుతున్నారు.

ఎవరూ పట్టించుకోక

నగరంలోని ఆర్టీసీ బస్టాండు, పీసీఆర్, గాంధీ విగ్రహం, ఎంఎస్ఆర్ కూడళ్లు, మరికొన్ని ప్రాంతాల్లో సిగ్నల్ లైట్ స్తంభాలున్నాయి. వాటికి మూడు రంగుల బల్బులున్నా.. ఏ రోజు కూడా పూర్తిస్థాయిలో వెలగలేదు. గతంలో నగరపాలక అధికారులు వాటి నిర్వహణ బాధ్యతలు తీసుకోగా.. కొంతకాలానికే కాంట్రాక్టర్లు తమ బాధ్యత కాదని తప్పుకొన్నారు. ఇక ట్రాఫిక్ పోలీసులు వాటిని వెలిగించడానికి కుస్తీ పట్టినా. . ఎవరి సహకారం అందకపోవడంతో వారూ మిన్నకుండిపోయారు.

అంతటా.. ట్రాఫిక్ తిప్పలే

నగరంలో సిగ్నల్ లైట్ వ్యవస్థ లేకపోవడంతో ట్రాఫిక్ తిప్పలు తప్పడం లేదు. వాటికి తోడు ట్రాఫిక్ విభాగంలో సిబ్బంది కొరత ఉండడం మరింత సమస్యగా మారుతోంది. అన్ని ప్రధాన కూడళ్లలో సిబ్బంది లేకపోవడం, ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ లేకపోవడంతో ట్రాఫిక్‌ను కట్టడి చేయలేక సిబ్బంది అవస్థలు పడుతున్నారు.

త్వరలోనే అమల్లోకి

ట్రాఫిక్ సమస్యలు తొలగేలా త్వరలోనే సిగ్నల్ వ్యవస్థ అమలులోకి రానుంది. ప్రస్తుతం ఉన్న సిగ్నల్ లైట్ల స్థానంలో అత్యాధునికమైన.. సాంకేతికంతో కూడిన సిగ్నల్ లైట్ల వ్యవస్థ అందుబాటులోకి రానుంది. వాటికి సంబంధించిన పనులు జరుగుతున్నాయి.

-నిత్యబాబు, చిత్తూరు ట్రాఫిక్ సీఐ

PUBLIC NOTICE

Under instructions from my client The Branch Manager M/s Shriram Finance Ltd., Chittoor Branch, issue the trade loan Sri Gandhamaneni Rajasekhar Naidu S/o Late Gandhamaneni Narasimhulu Naidu residing at D.No.3-19/A, Ksheera Samudram village and Post, S.R.Puram Mandal, Chittoor district By keeping of his property more fully described here under are security by way of Regd. Mortgage as such if anybody have any claims, charges, mortgages, sale agreements, Court attachments etc., Shall be informed to the address mentioned below in writing within 5 days from the date of this notice otherwise, later objections will not bind on my client in this regard.

SCHEDULE

Chittoor District Sri Balaji Registration District - Karvetinagaram Sub-District - Srirangarajapuram Mandal - Srirangarajapuram Revenue Village Accounts - S. No.38/3, full extent Ac.11.15 cents, in this land and purchased by the applicant, within the following boundaries:- East: Land belongs to Jayamma and others, West: 13 feet width road laid in Survey No.38/3 by the Jayamma and others (sellers) North: Land belongs to Jayamma and others. South: Property belongs to the applicant (sold by the sellers dt.10-03-2021) In this East to West on Northern side 27 feet or 8.229 meters, East to West on Southern side 27 feet or 8.229 meters, East to West (Eastern side)68 feet or 20.726 meters, North to South (Western side) 72 feet or 21.945 meters, North to South 70 feet, admeasuring 1890 sq. ft. or 210 sq. Yds. including right to movement to tractor and lorries and other vehicle from Chittoor - Puttur Civil road to Western side to the J. Madhavamma land and towards Eastern side to G. Mohan, in between East to West 10 feet width measuring North to South 40 feet length. And in Survey No.38/3, sellers laid 13 feet East to West and North to South 75 feet road and way to vehicles of tractors and lorries and other vehicles through seller's land.

K. PRAVEEN.,B.A.L., ADVOCATE
#10-115, Gandhi Road Ext.,
CHITTOOR-517 001, CELL: 95501 34756

సూర్యప్రభ వాహనంపై మొగిలీశ్వరస్వామి

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మొగిలీశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో శనివారం కామాక్షి సమేత మొగిలీశ్వరస్వామి సూర్యప్రభ వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయదారులుగా నల్లగాపల్లెకు చెందిన నరసింహులు నాయుడు కుటుంబసభ్యులు వ్యవహరించారు.

నేడు ఆలయ మహా కుంభాభిషేకం

తవణంపల్లె, న్యూస్‌టుడే: అపోలో (గ్రూప్స్) ఛైర్మన్ డాక్టర్ ప్రతాప్ సీ రెడ్డి స్వగ్రామమైన అరగొండలో అర్థగిరి ఎదురుగా పురాతనమైన స్వయంభువనేశ్వర కుమారస్వామి ఆలయం ఉంది. ప్రతాప్ సీ రెడ్డి సుమారు రూ.6.5 కోట్లు వెచ్చించి ఆలయ పునర్ నిర్మాణ పనులు చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. పనులు పూర్తవడంతో ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఉదయం మహా కుంభాభిషేక మహోత్సవం వైభవంగా జరగనుంది. ముఖ్య అతిథిగా అపోలో (గ్రూప్స్) ఛైర్మన్ డాక్టర్ ప్రతాప్ సీ రెడ్డి, సతీమణి సుచరిత రెడ్డి, కుటుంబ సభ్యులు విచ్చేసి పూజలు చేయనున్నారు.

రెడ్‌బుక్ దినోత్సవం

చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక సీపీఎం కార్యాలయంలో రెడ్‌బుక్ డేను శనివారం నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి గంగరాజు, నాయకులు గిరిధర్‌గుప్తా, సురేంద్ర, బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ● సీపీఐ కార్యాలయంలో కార్ల్ మార్క్స్ చిత్రపటానికి నివాళి అర్పించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి నాగరాజన్, నాయకులు పాల్గొన్నారు. ● **పుత్తూరు, న్యూస్‌టుడే:** సీపీఎం కార్యాలయంలో రెడ్‌బుక్ డే నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు సుబ్రహ్మణ్యం, పట్టణ కార్యదర్శి వెంకటేష్, నాయకులు పాల్గొన్నారు.

చెంగల్రాయమిట్టలో పూడికతీత పనులు చేస్తున్న కార్మికులు

స్పందనకు వందనం

వేదన.. పరిష్కారంతో సాంత్వన

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా 'ఈనాడు' -'మేమున్నాం మీకు తోడుగా'లో వచ్చిన పలు సమస్యలపై నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగం అధికారులు స్పందించారు. ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించారు. చెంగల్రాయమిట్ట, గిరింపేట రాగిమాను వీధి, మురుగానిపల్లి కృష్ణానగర్, దుర్గానగర్ కాలనీ, ప్రశాంత్‌నగర్, కొంగారెడ్డిపల్లి శేషపిల్ల ర్‌వీధి, గిరింపేట భజనగుడి కాలనీల్లోని కాలువల్లో పూడికతీత పనులు పూర్తి చేశారు. పారిశుద్ధ్య పనులు చేపట్టారు. మసీదుమిట్టలో శునకాలను బంధించి ఏఆర్‌వీ, కు.ని. శస్త్ర చికిత్సలు నిర్వహించారు.

ఇంటర్ వరకు తెలుగులో బోధించాలి

చిత్తూరు కలెక్టరేట్: ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు తెలుగు భాషను తప్పనిసరి చేసేలా తెలుగు రాష్ట్రాల పాలకులు చర్యలు చేపట్టాలని భారతీయ తెలుగు రచయితల సమాఖ్య జాతీయ గౌరవాధ్యక్షులు దేవేంద్రరావు డిమాండ్ చేశారు. మాతృభాషా దినోత్సవాన్ని శనివారం చిత్తూరులోని సమాఖ్య కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు గోవిందన్, కోటీశ్వర, మునీంద్ర, రోహిత్, అలీ, మునస్వామి, ఆనందనాయుడు పాల్గొన్నారు.

మాడవీధుల్లో ర్యాలీ నిర్వహిస్తున్న ఛైర్మన్ మణినాయుడు, ఈవో పెంచల కిశోర్, సిబ్బంది

అధిక ధరలు వసూలు చేస్తే చర్యలు

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయకస్వామి దర్శనార్థం వచ్చే భక్తుల నుంచి దుకాణదారులు అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆలయ పాలకమండలి ఛైర్మన్ మణినాయుడు, ఈవో పెంచల కిశోర్ తెలిపారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆలయ మాడవీధుల్లో భక్తులకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పిస్తూ శనివారం ర్యాలీ నిర్వహించారు. ఏఈవోలు ఎస్వీ కృష్ణారెడ్డి, ధనుంజయ, హరిమాధవరెడ్డి, సూపరింటెండెంట్ రంగస్వామి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతికతతో ఉపాధి అవకాశాలు

పూతలపట్టు, న్యూస్‌టుడే: బహుళ జాతీయ సంస్థల్లో ఉపాధి అవకాశాలు పొందాలంటే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు అవసరమని వేము ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ నవీన్ కిలారి తెలిపారు. పి.కొత్తకోటలోని వేము ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ (ఈసీఈ) విద్యార్థులకు కృత్రిమ మేధస్సు, రోబోటిక్స్‌పై నిర్వహించిన వర్క్‌షాప్ శనివారం ముగిసింది. ఏపీఎస్ఎస్‌డీసీ అధికారి రాహుల్, రిసోర్స్ పర్సన్స్ సతీష్‌కుమార్‌రెడ్డి, హర్షిణి, రాజ్‌కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under instructions from my client The Branch Manager M/s Shriram Finance Ltd., Chittoor Branch, issue the trade loan Sri Gandhamaneni Rajasekhar Naidu, S/o Late Gandhamaneni Narasimhulu Naidu residing at D.No.3-19/A, Ksheera Samudram Village and Post, Ksheera S.R.Puram Mandal, Chittoor district By keeping of his property more fully described here under are security by way of Regd. Mortgage as such if anybody have any claims, charges, mortgages, sale agreements, Court attachments etc., Shall be informed to the address mentioned below in writing within 5 days from the date of this notice otherwise, later objections will not bind on my client in this regard.

SCHEDULE: Chittoor District - Chittoor Registration District - Karvetinagaram Sub-District - Srirangarajapuram Mandal - No.57, Srirangarajapuram Revenue Village Accounts - (Pulluru cross Road (near) Extension) 1. S. No.38/1, full extent Ac.3.00 cents,2. S. No.38/2, full extent Ac.0.12 cents, in the above two survey numbers total extent Ac.3.12 cents, laid residential house sites in the name of **"Siva Nagar"** in that plots, **Item No.1: Plot No.34,** within the following boundaries: East: Land belongs to G. Jayamma West : 28 feet width roadNorth: Plot No.39,South: Plot No.33. In between East to West 35 feet or 10.668 meters, North to South 40 feet or 12.192 meters admeasuring 1400 sq. ft. or 155.55 sq. yds of vacant site. **Item No.2: Plot No.35,** within the following boundaries: -East: 28 feet width road West: Plot No.36 North: Plot No.38, South : Plot No:32. In between East to West 35 feet or 10.668 meters, North to South 40 feet or 12.192 meters admeasuring 1400 sq. ft. or 155.55 sq. yds of vacant site. **Item No.3:Plot No.36,** within the following boundaries: -East : Plot No.35 West:22 feet road leading to Pallerukayala Kona North: Plot No.37, South: Plot No.37. In between East to West 35 feet or 10.668 meters, North to South 40 feet or 12.192 meters admeasuring 1400 sq. ft. or 155.55 sq. yds of site. **Item No.4:Plot No.47,** within the following boundaries:- East: Land belongs to G. Jayamma West: 28 feet road, North : Plot No.52, South: Plot No.46. In between East to West 35 feet or 10.668 meters, North to South 40 feet or 12.192 meters Admeasuring 1400 sq. ft. or 155.55 sq. yds of site. **Item No.5:Plot No.48,** within the following boundaries:-East: 28 feet width road Land belongs to G. Jayamma , West: Plot No.49, North: Plot No.51, South Plot No.45. In between East to West 35 feet or 10.668 meters, North to South 40 feet or 12.192 meters Admeasuring 1400 sq. ft. or 155.55 sq. yds of site. **Item No.6:Plot No.49,** within the following boundaries:- East: Plot No.48, West : 22 feet width road leading to Pallerukayala Kona North: Plot No.50, South: Plot No.44. In between East to West 35 feet or 10.668 meters, North to South 40 feet or 12.192 meters Admeasuring 1400 sq. ft. or 155.55 sq. yds of site. **Item No.7:Plot No.55,** within the following boundaries: -East : Plot No.54,West : 22 feet road leading to Pallerukayala Kona North: Plot No. 56, South:Plot No.50. East to West 35 feet or 10.668 meters, North to South 40 feet or 12.192 meters admeasuring 1400 sq. ft. or 155.55 sq. yds. **Item No.8:Plot No.56,** within the following boundaries:- East: Plot No.57, West: 22 feet road leading to Pallerukayala Kona, North: 30 feet road, South: Plot No.55. In between East to West 35 feet or 10.668 meters. North to South 35 feet or 10.668 meters admeasuring 1225 sq. ft. or 136.11 sq. yds of site. **Item No.9 Plot No.59,** within the following boundaries: East: Land belongs to G. Jayamma, West: 28 feet road, North: Plot No 60, Plot No.58. In between East to West 35 feet or 10.668 meters, North to South 35 feet or 10.668 meters admeasuring 1225 sq. ft. or 136.11 sq. yds of site. **Item No.10:Plot No.66,** within the following boundaries: -East: Land belongs to G. Jayamma, West:28 feet road, North:Plot No.72 South: Plot No.65. In between East to West 37 feet or 11.277 meters, North to South 40 feet or 12.192 meters admeasuring 1480 sq. ft. or 164.44 sq. yds of site. **Item No.11:Plot No.68,** within the following boundaries: -East : Plot No.67, West: 22 feet width road leading to Pallerukayalala Kona, North: Plot No.69, South:Plot No.63. In between East to West 35 feet or 10.668 meters, North to South 40 feet or 12.192 meters admeasuring 1400 sq. ft. or 155.55 sq. yds of site. **Item No.12:Plot No.70 & 71,** within the following boundaries:- East 28 feet width road, West: Plot No.69, North 20 feet width road, South: Plot No.67. In between East to West 35 feet or 10.668 meters North to South 40 feet or 12.192 meters admeasuring 1400 sq. ft. or 155.55 sq. yds of site.

K. PRAVEEN., B.A.L.,
ADVOCATE, # 10-115, Gandhi Road Ext.
CHITTOOR- 517 001, CELL: 9550134756

మాట్లాడుతున్న అపోలో సంస్థల ఛైర్మన్ ప్రతాప్ సీ రెడ్డి

అపోలో విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం

చిత్తూరు(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: మురకంబట్టులోని అపోలో విశ్వవిద్యాలయంలో శనివారం ద్వితీయ స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. అపోలో సంస్థల స్థాపకులు, ఛైర్మన్, విశ్వవిద్యాలయ ఛాన్సలర్ ప్రతాప్ సీ రెడ్డి మాట్లాడుతూ అపోలో విశ్వవిద్యాలయంలో విద్యార్థులు సంపాదించిన జ్ఞానాన్ని సమాజ సేవ కోసం వినియోగించాలన్నారు. చిత్తూరులో అపోలో విశ్వవిద్యాలయం విశేష పురోగతిని సాధించి, కొత్త కోర్సులు ప్రారంభించి, జాతీయ స్థాయికి చేరిందని తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ అందించారు. సీఈవో శివరామకృష్ణన్ వెంకటేశ్వరన్, ప్రో ఛాన్సలర్ రవిరాజు, రిజిస్ట్రార్ పోతురాజు, డీన్లు తదితరులు పాల్గొన్నారు.

పర్యవేక్షణ లేక.. నాణ్యతా లోపం

పుత్తూరు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో పుత్తూరు వైద్యవిధాన పరిషత్తు ఆసుపత్రి ఆవరణలో హోమియో వైద్యశాల నిర్మాణానికి రూ.30 లక్షలు నిధులు మంజూరు చేసింది. ఈ నిధులతో మార్చి 31 లోపు భవన నిర్మాణాలు పూర్తి చేయాలని ఏపీ మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు పుత్తూరు వైద్య విధాన పరిషత్తు ఆసుపత్రిలో స్థలం కేటాయించగా.. ఆ స్థలంలో గతంలో మందులు స్టోర్ చేసిన గదులు ఉండడంతో వాటిని తొలగించారు. పనులు ప్రారంభించి పునాదులు వేశారు. అయితే ఆ పునాదులకు గ్రావెల్ మట్టి వేయాలి. కానీ గుత్తేదారుడు మాత్రం నిబంధనలు పక్కన పెట్టి పాత గదులు తొలగించగా వచ్చి వచ్చిన మట్టినే పునాదులకు వేసేశాడు. ఇదేమిటని ప్రశ్నిస్తే అధికారులు చెప్పారు.. తాము ఆ మట్టినే వేస్తాం అని చెప్పడం గమనార్హం. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా ఇలాంటివి జరుగుతున్నాయి. దీంతో నిర్మించిన మూణ్నాళ్లకే భవనాలు బీటలు వారుతున్నాయి.

తొలగించిన పాత మట్టినే పునాదులకు వేస్తున్న దృశ్యం

ఆ వైపు చూడని అధికారులు

పనులన్నీ గుత్తేదారులే దగ్గరుండి చేస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు కనీసం పునాదులు, గోడలు కట్టే సమయం, స్లాబ్, ప్లాస్టింగ్, ఫ్లోరింగ్ వేసే సమయాల్లో తనిఖీలు చేయాల్సి ఉంది. పనులు నాణ్యతగా జరిగే విధంగా చూడాల్సిన బాధ్యత ఉన్నా అధికారులు మాత్రం ఆ వైపు చూడడం లేదు. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టి పనులు నాణ్యతగా చేపట్టేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అనాథ మహిళ చేరదీత.. పెనుమూరు, న్యూస్‌టుడే: స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమీపంలో పది రోజులుగా అనాథలా ఉన్న మహిళను చిత్తూరుకు చెందిన వన్ స్టెప్ సంస్థ అక్కున చేర్చుకుంది. మహిళ విషయాన్ని ఎంపీడీవో నీలకంఠేశ్వర్‌రెడ్డి సంస్థ సభ్యుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన సభ్యులు శనివారం పెనుమూరు చేరుకుని మహిళను తరలించారు. అనంతరం అమ్మఒడి సంస్థ నిర్వాహకులు ఆమెను చిత్తూరుకు తీసుకెళ్లారు.

'హిందువుల మనోభావాలు దెబ్బతీస్తున్న వైకాపా'

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: వైకాపా నాయకులు హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్రకుమార్ ఆరోపించారు. శనివారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఆయన మాట్లాడారు. పాదరక్షలు వేసుకుని వెంకటేశ్వరస్వామి చిత్రపటాలతో ర్యాలీగా వైకాపా ఎమ్మెల్యేలు శాసనసభలోకి ప్రవేశించడం దుర్మార్గమన్నారు. వెంటనే మాజీ సీఎం జగన్‌తోపాటు వైకాపా ఎమ్మెల్యేలు, నాయకులు హిందువులకు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

PUBLIC NOTICE

Under instructions from my client The Branch Manager M/s Shriram Finance Ltd., Chittoor Branch, issue the trade loan Smt G.Maheswari w/o G.Rajasekhar Naidu residing at D.No.3-19/A, Ksheera Samudram village and Post, S.R.Puram Mandal, Chittoor district By keeping of his property more fully described here under are security by way of Regd. Mortgage as such if anybody have any claims, charges, mortgages, sale agreements, Court attachments etc., Shall be informed to the address mentioned below in writing within 5 days from the date of this notice otherwise, later objections will not bind on my client in this regard.

SCHEDULE

Chittoor District Chittoor Regi stration District - Karvetinagaram Sub-District Srirangarajapuram Mandal - No.57, Srirangarajapuram Revenue Village Accounts - (Pulluru cross Road (near)Extension)

1. S. No.38/1, full extent Ac.3.00 cents, 2. S. No.38/2, full extent Ac.0.12 cents,

in the above two survey numbers total extent Ac.3.12 cents, laid residential house sites in the name of **"Siva Nagar"** in that plots, Plot No.13, within the following boundaries:-

East: 28 feet width road, **West:** Plot No.12, **North:** Plot No.16, **South:** Plot No.10. In between East to West 35 feet or 10.668 meters, North to South 40 feet or 12.192 meters admeasuring 1400 sq. ft. or 155.55 sq. yds of vacant site.

K. PRAVEEN.,B.A.L., ADVOCATE
#10-115, Gandhi Road Ext.,
CHITTOOR-517 001, CELL: 95501 34756

యువతకు ఉపాధి కల్పన

ఈ-సైకిళ్లు పంపిణీ చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, నేతలు

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: యువతకు ఉపాధి కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక నాగయ్య కళాక్షేత్రంలో నిర్వహించిన జాబ్ మేళాలో పాల్గొని ప్రసంగించారు. ఈ-సైకిళ్లను రాయితీపై లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మేయర్ అముద, చుడా ఛైర్‌పర్సన్ హేమలత, మెప్మా పీడీ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. ● స్థానిక 4వ డివిజన్ పరిధిలోని లాయర్స్ కాలనీలో రూ.19.30లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువల్ని ఎంపీ, ఎమ్మెల్యే ప్రారంభించారు.

డిజిటల్ లాజిక్ డిజైన్ పుస్తకావిష్కరణ.. చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: ఎన్‌పీ సావిత్రమ్మ ప్రభుత్వ మహిళా (స్వయంప్రతిపత్తి) కళాశాలలో బీఎస్సీ (కంప్యూటర్ సైన్స్-సింగిల్ మేజర్స్) ప్రథమ సంవత్సరంలో రెండో సెమిస్టర్‌లో 'డిజిటల్ లాజిక్ డిజైన్' అనే కొత్త పాఠ్య పుస్తకాన్ని ప్రవేశపెట్టారు. పుస్తకాన్ని అదే కళాశాలకు చెందిన కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగాధిపతి జ్ఞాపిక సహ రచయితగా రాశారు. శనివారం కళాశాలలో ప్రిన్సిపల్ మనోహర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి.. పూతలపట్టు: యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా దూరంగా ఉండాలని సీఐ గోపి తెలిపారు. ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం 'ధైర్య-స్పర్శ'పై ఇంజినీరింగ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు.

సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ హేమలత

పెనుమూరు, న్యూస్‌టుడే: అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని ఎంపీపీ హేమలత అన్నారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం సమావేశపు మందిరంలో జరిగింది. ఆమె మాట్లాడుతూ వేసవి సమీపిస్తున్న తరుణంలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఉద్యానశాఖ అధికారి లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ మండలంలో సుమారు 3 వేల మంది రైతులకు రూ.5 కోట్ల నిధులు ఖాతాల్లో జమయ్యాయని అన్నారు. దీంతో ఎంపీపీ హేమలత, రామకృష్ణాపురం సర్పంచి వెంకటేష్ మాట్లాడుతూ తమకు ఇంకా నగదు జమ కాలేదన్నారు. ఎంపీడీవో నీలకంఠేశ్వర్‌రెడ్డి, తహసీల్దారు శ్రావణ్‌కుమార్, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

రంగంపేటలో చోరీ

పూతలపట్టు, న్యూస్‌టుడే: రంగంపేటలో రూ.1.50 లక్షల నగదు, రూ.50 లక్షలు విలువ చేసే టీవీ, హోం థియేటర్, ఇతర పరికరాలు చోరీ అయ్యాయని బాధితుడు నరేష్‌కుమార్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంపేటలో జాతీయ రహదారి పక్కన ఆయన ఆఫీస్ ఏర్పాటు చేసుకుని ఫైనాన్స్‌తో పాటు ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. శనివారం మధ్యాహ్నం ఆయన ఆఫీస్‌కు వెళ్లగా తలుపులు తెరచి ఉండడాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందజేశారు. సీఐ గోపి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉప మార్కెట్ యార్డు నిర్మాణం ఊసేది?

ఐరాల, న్యూస్‌టుడే: రైతులు పండించిన పంటలను ఎక్కడికక్కడే అమ్ముకొనే విధంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆచరణలో పెట్టడంలో పూర్తిగా విఫలమైంది. ప్రభుత్వాలు మారుతున్నా.. రైతుల తలరాతలు మారక కష్టాలు తప్పడం లేదు. బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ పరిధిలో ఐరాలలో ఉప మార్కెట్ యార్డును నిర్మించాలని స్థల సేకరణ చేశారు. ఇప్పటి వరకు దాని ఊసే లేకపోవడంతో స్థలం వృథాగా ఉంది.

యార్డు నిర్మాణానికి సేకరించిన స్థలం

2007లో పాలకమండలి నిర్ణయం

తవణంపల్లె, పూతలపట్టు, ఐరాల మండలాల్లోని రైతుల కోసం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉప మార్కెట్ యార్డు నిర్మించాలని 2007లో అప్పటి పాలకమండలి నిర్ణయం తీసుకున్నారు. వెంటనే యార్డు నిర్మాణానికి మార్కెట్ కమిటీ నిధులతో అవసరమైన స్థలాన్ని కొనుగోలు చేశారు. ఇంత వరకు అంతా బాగున్నా.. స్థలం కొనుగోలు చేసి ఏళ్లు గడుస్తున్నా ఇంత వరకు ఉప మార్కెట్ యార్డు నిర్మాణం రూపుదాల్చలేదు.

అందుబాటులోకి తెస్తాం

ఐరాల ఉప మార్కెట్ యార్డు నిర్మాణం విషయాన్ని ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ దృష్టికి తీసుకెళ్తాం. త్వరలో పనులు ప్రారంభించి రైతులకు మార్కెట్ యార్డును అందుబాటులోకి తీసుకొస్తాం. **- భాస్కర నాయుడు, ఛైర్మన్, బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ**

రైతులకు తప్పని తిప్పలు

ఉప మార్కెట్ యార్డు నిర్మాణంతో రైతుల కష్టాలు తొలగుతాయని ఆశించిన వారికి నిరాశ తప్పలేదు. పండించిన పంటలను దగ్గరలో ఉన్న యార్డులో విక్రయిస్తే మరిన్ని లాభాలు వస్తాయని ఆశపడ్డ రైతులకు నిరాశ తప్పడం లేదు. నియోజకవర్గంలో సుమారు 65 శాతం మంది రైతులు మామిడి పంటలను సాగు చేస్తున్నారు. పంటను మార్కెటింగ్ చేసుకోవాలంటే కిలోమీటర్ల దూరంలో ఉన్న దామలచెరువు, చిత్తూరు, బంగారుపాళ్యానికి వెళ్లాల్సి ఉంది. రైతులకు అదనపు భారం తప్పడం లేదు. దీంతో యార్డు నిర్మాణం చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఉప మార్కెట్ యార్డు పనులు ప్రారంభిస్తారని రైతులు ఎంతో ఆశగా ఎదురుచూసినా ఫలితం దక్కలేదు. కూటమి ప్రభుత్వంలో నూతనంగా ఏర్పడిన పాలకమండలి పనులు ప్రారంభించి ఈ ఏడాది నుంచి లావాదేవీలు జరిగేలా చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

విద్యుత్తు స్తంభాన్ని ఢీకొని కారు బోల్తా

పెనుమూరు, న్యూస్‌టుడే: పెనుమూరు-చిత్తూరు మార్గంలో మనియానంపల్లి వద్ద విద్యుత్తు స్తంభాన్ని ఢీకొని కారు బోల్తా పడిన ఘటన శనివారం జరిగింది. పులికల్లు గ్రామానికి చెందిన ఓ యువకుడు కారులో చిత్తూరు వైపు వెళుతున్న సమయంలో అదుపుతప్పి స్తంభాన్ని ఢీకొనడంతో కారు బోల్తా పడింది. స్తంభం విరిగి రోడ్డుపై పడింది. కొంత సమయం ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ సిబ్బంది మరమ్మతులు చేపట్టడంతో రాకపోకలు కొనసాగాయి. ఈ ప్రమాదంలో యువకుడికి ఎలాంటి గాయాలు కాలేదు.

ఐదుగురు జూదరుల అరెస్టు

గుడిపాల, న్యూస్‌టుడే: చలిచీమలపల్లె వద్ద జూదం ఆడుతున్న ఐదుగురు నిందితులను శనివారం అరెస్టు చేసినట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు. నిందితులు తమిళనాడు రాష్ట్రం వేలూరు, కాట్పాడికి చెందిన ఆర్.గణేష్, ఉలగనాథన్, ఎం.శక్తినాథన్, ఎస్.గణేష్, సేత్‌లుగా పేర్కొన్నారు. వారి నుంచి రూ.26,300, మూడు మోటార్‌సైకిళ్లు, ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై చెప్పారు.

నేరాలను అరికట్టేందుకే పల్లెనిద్ర.. పాలసముద్రం: గ్రామాల్లో నేరాలను అరికట్టేందుకే పల్లెనిద్ర కార్యక్రమం చేపడుతున్నట్లు ఎస్సై రాజశేఖర్ పేర్కొన్నారు. శనివారం రేణుకాపురంలో పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు.

(c) eenadu

వసుంధర

vasundhara@eenadu.in

సాంకేతిక రంగంలో మహిళల సంఖ్య పెరగడమే కాదు... ఉన్నత స్థానాల్లోనూ నిలబడి తమ సత్తా చాటుతున్నారు. తాజాగా గేమింగ్ రంగాన్నే శాసించే మైక్రోసాఫ్ట్ గేమింగ్ (ఎక్స్‌బాక్స్) విభాగానికి కొత్త సీఈఓగా భారత సంతతి మహిళ ఆశా శర్మ నియమితులయ్యారు. నాలుగు దశాబ్దాల పాటు మైక్రోసాఫ్ట్‌లో సేవలందించి రిటైర్ అవుతున్న దిగ్గజ నేత ఫిలిప్ స్పెన్సర్ స్థానంలో ఆమె ఈ బాధ్యతలు చేపట్టడం... ఇప్పుడు ఓ సంచలనం.

గేమింగ్ సామ్రాజ్యంలో 'ఆశా' కిరణం!

భారతీయ కుటుంబంలో, విలువలతో కూడిన వాతావరణంలో పెరిగారు ఆశ. చిన్నప్పటి నుంచీ చురుకైన అమ్మాయి. 'కష్టపడటం ఒక్కటే సరిపోదు, ఆ కష్టానికి స్పష్టమైన లక్ష్యమూ ఉండాలి' అని తల్లిదండ్రులు చెప్పిన మాటే మంత్రంగా ఆమె తన భవిష్యత్తు నిర్మించుకోవడం ఆరంభించారు. ఆశ బిజినెస్‌లో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ పట్టా పొందారు. 17 ఏళ్ల వయసులోనే ఎస్‌సీ జాన్సన్ అండ్ సన్‌లో మార్కెటింగ్ విభాగంలో పనిచేయడం ఆరంభించారు. ఈ అనుభవం ఆమె కెరియర్‌కు బలమైన పునాది వేసింది. ముఖ్యంగా కార్‌గిల్, డెలాయిట్, మైక్రోసాఫ్ట్ వంటి కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం తెచ్చిపెట్టింది. చదువయ్యాక ఆశ ఒక ఎన్జీవోను స్థాపించారు. మిలియన్ డాలర్లకంటే ఎక్కువగానే నిధులను సేవాకార్యక్రమాల కోసం సేకరించారట.

2011లో మైక్రోసాఫ్ట్‌లో చేరారామె. అయితే కొన్నాళ్లకే అంటే 2013లోనే ఆ సంస్థను వీడారు. ఆ తర్వాత పలు అంతర్జాతీయ టెక్ కంపెనీలలో పనిచేశారు. రెండేళ్ల క్రితం తిరిగి మైక్రోసాఫ్ట్‌లోని కోర్ ఏఐ విభాగంలో సీనియర్ అధికారి హోదాలో చేరారు. ప్లాట్‌ఫామ్‌ల నిర్మాణం, పార్టనర్‌షిప్‌లు, డిజిటల్ ఎకోసిస్టమ్స్‌లో ఆమెకు ఉన్న అపారమైన అనుభవం ఇప్పుడు ఆమెను గేమింగ్ విభాగానికి నాయకత్వం వహించేలా చేసింది.

దిగ్గజ సంస్థల్లో ముద్ర...

ఆశా శర్మ పేరు టెక్ లోకంలో మారుమోగడానికి కారణం ఆమె ఫేస్‌బుక్ మెటా, ఇన్‌స్టాకార్ట్ వంటి సంస్థల్లో పోషించిన కీలక పాత్రే. ముఖ్యంగా ఫేస్‌బుక్‌లో మెసెంజర్ విభాగానికి వైస్ ప్రెసిడెంట్‌గా ఆమె... కోట్లాది మంది ప్రజలకు చేరువయ్యారు. ఇన్‌స్టాకార్ట్‌లో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా క్లిష్ట సమయాల్లో కంపెనీని లాభాల బాట పట్టించడంలో ఆమె చేసిన వ్యూహాలు అద్భుతంగా పనిచేశాయి.

గత రెండు సంవత్సరాలుగా మైక్రోసాఫ్ట్‌లో పనిచేస్తూ సంస్థ అంతర్గత వ్యవస్థలు, గేమింగ్ వ్యాపార నిర్మాణం, స్టూడియోల సృజనాత్మక శక్తి.. వంటి విషయాలన్నీ లోతుగా అర్థం చేసుకున్నారు. అయితే, మైక్రోసాఫ్ట్ గేమింగ్ ఆదాయ వృద్ధి మందగించడం, గేమింగ్ కంటెంట్ కోసం ప్రపంచ మార్కెట్‌లో ఉన్న తీవ్రమైన పోటీని ఎదుర్కోవడం వంటివి ఆమె ముందున్న సవాళ్లు. ఏఐ సాంకేతికత కంటే, మనుషుల సృజనాత్మకతతో కూడిన ఆటలకే ప్రాధాన్యం అంటారామె.

వ్యక్తిగత జీవితం - కుటుంబం

ఆశ తన వ్యక్తిగత జీవితాన్ని చాలా గోప్యంగా ఉంచడానికి ఇష్టపడతారు. వందల కోట్ల డాలర్ల సామ్రాజ్యాన్ని శాసిస్తున్నా ఆమె కుటుంబానికీ ప్రాధాన్యం ఇస్తారు. తన విజయానికి కుటుంబం అందించిన నైతిక మద్దతే పునాది అని తరచుగా చెబుతుంటారామె. పాత పద్ధతులను ప్రశ్నించి, కొత్త దారిని వెతకడం. ఎంత ఎదిగినా తన మూలాలను, తన టీమ్ కష్టాన్ని మర్చిపోకపోవడం, టెక్నాలజీ మారుతున్నా, మానవీయ విలువలు తగ్గకూడదని నమ్మడం ఆమె బలాలు.

బంగారం - వెండి

21న ముగింపు

	బంగారం (24క్యా)	ఆర్నమెంట్ (22క్యా)	వెండి (కిలో)
హైదరాబాద్	1,62,500	1,46,400	2,61,444
విజయవాడ	1,57,625	1,46,000	2,74,000
ప్రొద్దుటూరు	1,55,800	1,43,340	2,68,000
రాజమహేంద్రవరం	1,59,280	1,46,000	2,90,000
విశాఖపట్నం	1,59,280	1,46,000	2,69,000
తమిళనాడు	-----	1,46,800	2,90,000

ప్రపంచంలో ఏ మూల ఉన్నా మనమంతా సోదరీమణులమే. ఒకరికొకరం సాయం చేసుకోవాలి. సమస్యల పట్ల అవగాహన పెంచుకుని, పరిష్కరించుకోవాలి. సాధికారత దిశగా అడుగులేయాలి.... అంటోంది 'వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ గర్ల్ గైడ్స్ అండ్ గర్ల్ స్కౌట్స్'. అందుకోసం ఏటా ఒక థీమ్‌తో 'వరల్డ్ థింకింగ్ డే'ను ఫిబ్రవరి 22న జరుపుతోంది. అలా ఈ ఏడాది 'మన స్నేహం' అన్నదాన్ని థీమ్‌గా ఎంపిక చేసుకుంది.

ఆలోచిద్దాం... స్నేహం చేద్దాం!

కాలక్రమంలో బుల్లెట్ రైలులా పోటీపడుతోంది. రెప్ప మూసి తెరిచేలోగా రోజులు కరిగిపోతున్నాయి. [illegible] పోతాం. ఇది సాంకేతికతకే కాదు. స్నేహబంధానికీ వర్తిస్తుంది. లేదంటే నేస్తాల్ని పోగొట్టుకుంటాం.

✦ మహిళ, మేధస్సు, ప్రాణ స్నేహితులు. చదువు, పెళ్లి, ఉద్యోగం, పిల్లలు... ఎవరి జీవితాల్లో వాళ్లు బిజీ. భౌతికంగా దూరంగా ఉన్నా ఆడపిల్లలకి ఏదైనా కలిసినప్పుడు అదే ఆప్యాయత. కానీ ఈమధ్య... ఏదో మార్పు. కలిసినప్పుడు ఎవరి ఆలోచనల వాళ్లవి. [illegible] ... ఇది సహజం... పరిణామ సూత్రం. సమయం, ప్రాధాన్యతలు, ఆసక్తులు, విలువలు వేరయినప్పుడు బంధాలూ వేరవుతాయి. ఒక దశకే పరిమితమై అక్క[illegible]డితో ఆగిపోతాయి. అలాగని కొత్త పరిచయాల్లైనా స్నేహంగా మలుచుకోగలుగుతున్నామా అన్నది... ఆలోచించాల్సిందే!

✦ ఈమధ్య స్నేహితులనేకాదు, అక్కచెల్లెళ్ల మధ్య ఏదో అడ్డగీత. కనిపించని కూస్తూ... స్పందన లోపించిన హృదయాలు, భావం లేని మాటలు... ఎందుకిలా ఏం కొన్నారు, ఎలా జీవిస్తున్నాం... వీటిని మించిన మాటల్లేవు. తీపి జ్ఞాపకాలెటు పోయాయి? ఒక్కసారి టైమ్ మెషినెక్కి వెనక్కెళితే ఎంత బాగుంటుందో... అని ఏ ఒక్కరికీ అనిపించడం లేదెందుకని? వీళ్లే కాదు, మిలీనియల్స్, జెన్ జీల్లోనూ ఇదే ధోరణి. హాయ్, హలో, వాట్సప్, వావ్‌లతోనే సరి.

'మనసు భారాన్ని పంచుకోవడానికి ఇద్దరు స్నేహితులైనా మిగిలున్నారా' అని ఎవరూ ఆలోచించడం లేదు. అందుకే థింక్ చేయండి. నెట్‌వర్క్ పెంచుకోండి. అందరితో స్నేహం చేయండి సంతోషంగా ఉండండి అంటున్నారు గర్ల్ గైడ్స్ అండ్ గర్ల్ స్కౌట్స్ సభ్యులు.

✦ 'ఫేస్‌బుక్‌లోనో ఇన్‌స్టాలోనో ఎంతమంది ఫాలో అవుతున్నారనేదీ కాదు. మనకటూ కష్టం వస్తే ఒక్క క్షణం వెనకాముందూ ఆలోచించకుండా పరుగెత్తుకొచ్చే ప్రాణ స్నేహితులు ఒక్కరైనా ఉండాలి' అని అనుకుంటాం కదా. మరి మనమూ అలాగే ఉంటున్నామా అన్నదీ ఆలోచించండి. అలాంటి స్నేహితులు మీకున్నా మీరూ అలాగే ఉన్నా నిశ్చింతగా ఉండొచ్చు. అలా లేరనుకుంటే జీవనశైలిని మార్చుకోవాల్సిందే. లేకపోతే ఏదోక దశలో ఒంటరితనం వెతుక్కుంటూ వస్తుంది. అందుకే, ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని థింక్ చేద్దాం! సరిహద్దులూ సంస్కృతులతో సంబంధం లేకుండా చేయీ చేయీ కలుపుదాం. స్నేహంగా ఉందాం... స్నేహాన్ని పంచుదాం... సమస్యలకీ స్పందిద్దాం!

ఎలా మొదలైంది?

ప్రపంచ దేశాలకు చెందిన గర్ల్ గైడ్స్ అండ్ గర్ల్ స్కౌట్స్ ప్రతినిధులు 1926 నాటి సమావేశంలో తమ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఒక రోజు ఉండాలనుకున్నారు. దానికే 'థింకింగ్ డే'గా పేరు పెట్టి అందుకు ఫిబ్రవరి 22ను ఎంపికచేశారు. అలా మొదలైన ఈ థింకింగ్ డేకి నేటికి వందేళ్లు. ఈ గైడ్స్ అండ్ స్కౌట్స్ సంస్థకు మొత్తం ప్రపంచవ్యాప్తంగా ఐదు కేంద్రాలు ఉండగా అందులో ఒకటి మనదేశంలో 'సంగం' పేరుతో పుణెలో ఉంది.

నుదుటి మీద గీతలు తగ్గవా?

నా వయసు 35. ఈ మధ్య నుదిటి మీద గీతల్లా వస్తున్నాయి. ఇది వృద్ధాప్య ఛాయల్ని సూచిస్తుందని ఎక్కడో చదివాను. నిజమేనా? యూత్‌ఫుల్‌గా మారాలంటే నేనేం చేయాలి? - శ్రీనిత, ప్రొద్దుటూరు

డియర్ వసుంధర

- సూరపనేని పద్మావతి, డెర్మటాలజిస్ట్

నుదిటి మీద గీతలు రావడానికి రెండు రకాల కారణాలు. ఒకటి చర్మంలో ఎలాస్టిసిటీ, కొలాజెన్ తగ్గడం వల్ల నుదురు, కళ్లు, మూతి చుట్టూ వచ్చే సన్నటి గీతలు. వీటినే స్టాటిక్ లైన్స్ అంటాం. రెండోది మనం ఆశ్చర్యంగా, కోపంగా చూసినప్పుడు, నవ్వినప్పుడు... ఏర్పడే ఎక్స్‌ప్రెషన్ లైన్స్. ఇవి హావభావాలు పలికించినప్పుడు అక్కడ ఉండే ఫ్రంటాలిస్ అనే కండరం మూమెంట్స్ వల్ల వస్తాయి. నుదిటి మీద అడ్డంగానే కాదు, కళ్ల చివర, రెండు కనుబొమల మధ్య కూడా ఏర్పడతాయి. ఇవి చాలా రోజుల నుంచి ఉన్నా, వయసు పెరుగుతున్నా చర్మం మీద శాశ్వతంగా ఉండిపోతాయి. దాంతో మీరు ముఖంలో భావాలు పలికించకపోయినా, ఐబ్రోస్ ఎత్తి ఆశ్చర్యంగా చూడకపోయినా అవి అలానే కనిపిస్తాయి. ఇవి క్రీముల వల్ల తగ్గవు. ఎక్స్‌ప్రెషన్స్ పలికించినప్పుడు అతిగా స్పందించే కండరాన్ని రిలాక్స్ చేయాలి. ఇందుకోసం బాటులినం టాక్సిన్ అనే ఇంజెక్షన్ ఆ ప్రదేశంలో ఇస్తాం. అప్పుడు శాశ్వతంగా గీతలు రాకుండా కొంత ఆపొచ్చు. దీనివల్ల ఆరునెలల వరకూ ఆ గీతలు కనిపించవు. ఇలా ఏడాదికి రెండుసార్లు చేయించుకోవాలి. ఈ కండరాలకు ఉపశమనం కల్పించినా స్టాటిక్ లైన్స్ కనిపిస్తుంటాయి ఈ గీతలు తగ్గడానికి కొలాజెన్ స్టిములేషన్ ట్రీట్మెంట్స్ అందించొచ్చు.

మీకు తెలుసా!

మనకు కితకితలు పెడితే వెంటనే నవ్వొచ్చేస్తుంది కదా! దీనికి కారణం మనపై దాడి జరుగుతుందని శరీరంలో స్పర్శను గుర్తించే నాడులు మెదడుకి వేగంగా సంకేతాలు పంపిస్తాయట. అందుకే ఆ సమయంలో ఉలిక్కిపడటం, నవ్వడం చేస్తామట. పురుషులతో పోలిస్తే మహిళలు, చిన్నారుల్లో ఈ నాడులు సున్నితంగా ఉండటం వల్ల ఎక్కువగా నవ్వుతారని అధ్యయనాలు చెబుతున్నాయి.

అమ్మకి కావాలి రెండేళ్లు..!

పిల్లల మధ్య ఏడాది వయసు తేడా ఉంటే ఒకరికొకరు తోడుంటారు, కలిసి పెరుగుతారు అంటూ పెద్దవాళ్లు చెబుతుంటారు. దీన్నే 'టూ అండర్ టూ' పద్ధతిగా పిలుస్తున్నారు నిపుణులు. చూడ్డానికీ, వినడానికీ ఇది బాగానే ఉన్నప్పటికీ తల్లికి మాత్రం మంచిది కాదంటున్నారు. మొదటికాన్పు తరవాత శారీరకంగా, మానసికంగా కోలుకోవడానికి రెండేళ్ల సమయం పడుతుందట. కటి భాగం కోలుకోవడానికీ, హార్మోన్లు సాధారణ స్థితికి రావడానికీ, నిద్రవేళలు గాడిలో పడటానికీ కొంతమందికి రెండు నుంచి ఐదేళ్లు కూడా పట్టొచ్చు అంటున్నాయి అధ్యయనాలు. అందుకే వెంటవెంటనే ఇద్దరు పిల్లలున్న అమ్మలు నిద్రలేమి, శారీరక శ్రమతో తొందరగా అలసిపోతున్నారట. రోగనిరోధక శక్తి తగ్గుతుంది. ఇలా తొలి శిశువు పుట్టిన పద్దెనిమిది నెలలలోపు మళ్లీ ప్రెగ్నెంట్ అయితే పుట్టబోయే బిడ్డ తక్కువ బరువుతో, నెలలు నిండకుండా పుట్టే అవకాశాలు ఉన్నాయని డబ్ల్యూహెచ్ఓ అంటోంది. అందుకే రెండో బిడ్డకి కనీసం రెండేళ్ల వ్యవధి పాటించమంటోంది.

మా లక్‌పతి దీదీలు మీరే!

హైదరాబాద్‌లోని స్టార్ హోటల్.. జాతీయ గ్రామీణ జీవనోపాధి పథకం 25వ జాతీయ స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరుగుతోంది. దానికి కేంద్ర జాతీయ గ్రామీణాభివృద్ధి, వ్యవసాయశాఖల మంత్రి శివరాజ్‌సింగ్ ముఖ్యఅతిథిగా హాజరవ్వగా... కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఐఏఎస్‌లు అధికారులతోపాటు 26 రాష్ట్రాల మహిళా స్వయం సహాయక సమాఖ్యల ప్రతినిధులూ పాల్గొన్నారు. ఆ వేదికపై ఇద్దరు సామాన్య మహిళలు వ్యాఖ్యాతలుగా చేశారు. ఉర్దూ, మరాఠీ, భోజ్‌పురి, బిహారీ, ఒరియా యాసల్లో మాట్లాడుతున్న వాళ్లని చూసి కేంద్రమంత్రి ఆరా తీశారు. ఇద్దరూ స్వయం సహాయక సంఘాల మహిళలని తెలిసి 'అద్భుతం... మా లక్‌పతి దీదీలంటే మీరే' అంటూ ప్రశంసించారు.

వాళ్లిద్దరిదీ వరంగల్ జిల్లానే. ఉప్పునూతుల శోభారాణిది వరంగల్ కాగా, సిరిమల్లె గీతది పెరికవేడు. మహిళా సంఘాల కార్యకలాపాల్లో చురుగ్గా వ్యవహరిస్తోన్న వీళ్లని 2007లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు ఇతర రాష్ట్రాలలోని మహిళా సంఘాలకు శిక్షణ ఇచ్చేందుకు ఎంపిక చేసింది. ఇందుకు హిందీ పరిజ్ఞానం అవసరమవ్వడంతో సెర్ప్ అధికారులు వీరిద్దరికీ ఓరుగల్లు జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏడాది శిక్షణ ఇప్పించారు. వీళ్లు పట్టుదలగా నేర్చుకుని, ఇతర రాష్ట్రాల్లోని మహిళా సంఘాలకు శిక్షణ ఇవ్వడం ఆరంభించారు. ప్రాంతమేదైనా వారి యాస, వాడుక పదాలను గమనించి మాట్లాడుతూ వారితో మమేకమవుతారు. ఆ మధ్య ముస్సోరీలో ఐఏఎస్‌లకూ ఎస్‌హెచ్‌జీల గురించి తరగతులు చెప్పారు. జీ20 సదస్సులోనూ వ్యాఖ్యాతలుగా మెప్పించారు. శోభ దూరవిద్యలో పీజీ చేసి, పీహెచ్‌డీ చేస్తున్నారు. గీత ఎంఏ చదివారు.

– ఆకారపు మల్లేశం, హైదరాబాద్

ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు కుమారుడి దోవతి వేడుక

హాజరైన కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఎంపీ శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎంపీ జయదేవ్ తదితరులు

పెనుమూరు, న్యూస్‌టుడే: నరసారావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కుమారుడి దోవతి వేడుక శనివారం చిత్తూరు జిల్లా లక్కలపూడివాండ్లఊరు సమీపంలోని వైకుంఠపురం వద్ద ఉన్న శ్రీమహావిష్ణువు ఆలయ కల్యాణ మండపంలో నిర్వహించారు. జిల్లాలో తమ బంధువుల సూచనల మేరకు ఎంపీ ఇక్కడ ఈ వేడుక నిర్వహించినట్లు సమాచారం. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు హాజరై ఎంపీ కుమారుడిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు మురళీమోహన్, బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎంపీలు గల్లా జయదేవ్, దుర్గా రామకృష్ణ, రాష్ట్ర ఏపీఎంఎస్ఈ డైరెక్టర్ చినబాబు, మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, సత్యవేడు వైకాపా బాధ్యుడు నూకతోటి రాజేష్, మాజీ ఎంపీపీ హరిబాబునాయుడు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

విజేతలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

జ్యోతి వెలిగిస్తున్న శాప్ ఛైర్మన్ రవినాయుడు, చిత్రంలో శాప్ ఎండీ భరణి తదితరులు

తిరుపతి(క్రీడలు), న్యూస్‌టుడే: క్రీడాకారులు పతకాలు సాధిస్తే చప్పట్లు కొట్టి వదిలేసే ప్రభుత్వం తమది కాదని, ప్రతిభగల క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజేతలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఛైర్మన్ రవినాయుడు స్పష్టం చేశారు. శాప్ లీగ్ పోటీల్లో భాగంగా తిరుపతిలోని శ్రీశ్రీనివాస క్రీడా సముదాయం వేదికగా రెండ్రోజులపాటు జరగనున్న రాష్ట్రస్థాయి చదరంగం ఛాంపియన్‌షిప్ శనివారం అట్టహాసంగా మొదలైంది. శాప్ ఎండీ భరణి, తితిదే పాలకమండలి సభ్యురాలు పనబాక లక్ష్మి, ఏపీ హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డా.హరిప్రసాద్, తిరుపతి నగరపాలిక కమిషనర్ మౌర్యతో కలిసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రవినాయుడు మాట్లాడుతూ శాప్ లీగ్‌లో 31 క్రీడలను చేర్చి జిల్లా, రాష్ట్ర పోటీలు నిర్వహించేలా క్యాలెండర్‌కు రూపకల్పన చేసినట్లు వివరించారు. శాప్ ఎండీ భరణి మాట్లాడుతూ లీగ్‌లో ప్రతి క్రీడకు సంబంధించి జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహించాక నిర్దేశించిన జిల్లాల్లో రాష్ట్రస్థాయి పోటీలు జరుగుతున్నట్లు చెప్పారు. తాతయ్యగుంట గంగమ్మ ఆలయ ఛైర్మన్ మహేష్ యాదవ్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వాసు, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్య, ఉపాధి కేంద్రంగా చిత్తూరు

సమాజ సేవకుడికి పురస్కారం అందిస్తున్న ఎంపీ ప్రసాదరావు, ఎమ్మెల్యే జగన్మోహన్

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: చిత్తూరులో యూనివర్సిటీ ఏర్పాటు కల త్వరలో నెరవేరి.. విద్య, ఉపాధి కేంద్రంగా చిత్తూరు నిలవనుందని ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పేర్కొన్నారు. చిత్తూరు స్మార్ట్‌సిటీ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక విజయం ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం మొదటి క్షేత్రస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. 'చిత్తూరు అభివృద్ధికి అనేక ప్రాజెక్టుల్ని తీసుకొచ్చాం. బుల్లెట్ ట్రైన్, తిరుపతి-చెన్నై-బెంగళూరు అనుసంధాన ప్రాజెక్టు, తిరుపతి-కాట్పాడి రైల్వే డబ్లింగ్ పనులు మంజూరయ్యాయి. ఈ ఏడాది కేంద్రీయ విద్యాలయంలో తరగతులు ప్రారంభమవుతాయి. పీవీకేఎన్ ప్రభుత్వ కళాశాలలో వ్యవసాయ వర్సిటీ ఏర్పాటు పనులు జరుగుతున్నాయ'ని చెప్పారు. సేవా కార్యక్రమాలు చేపడుతున్న పలువురికి పురస్కారాలు అందజేశారు. మేయర్ అముద, విజయం కళాశాల డైరెక్టర్ శైలజ, సొసైటీ అధ్యక్షుడు తాండవమూర్తి, పార్థసారథినాయుడు, గోపీనాయక్, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు చేరిన యూరియా

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: రబీ పంటల సాగు అవసరాల నిమిత్తం శనివారం జిల్లాకు 150 టన్నుల చేరినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి తెలిపారు. ప్రస్తుతం జిల్లాలోని గోదాములు, రైతుసేవాకేంద్రాలు, ప్రైవేటు డీలర్ల వద్ద సుమారు 4,150 టన్నుల యూరియా నిల్వ ఉందన్నారు.

నేటి నుంచే ఆనంద ఆదివారం

పుత్తూరులో గతంలో ఆనంద ఆదివారంలో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీ

పుత్తూరు, న్యూస్‌టుడే: ఉదయం లేచినప్పటి నుంచి పడుకునే వరకు జీవితం యాంత్రికంగా మారింది. దీనికి తోడు ఒత్తిడితో సతమతమవుతున్నారు. చిన్న చిన్న ఆనందాలకు దూరమవుతున్నారు. ఈ నేపథ్యంలో చిరు ప్రాయంలో రక్తపోటు, మధుమేహం తదితర వ్యాధుల బారిన పడుతున్నారు. వీటి నుంచి ఉపశమనం పొందేందుకు ఆదివారం సంతోషమయంగా ఉంచాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం 'హ్యాపీ సండే' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నగర, పట్టణ ప్రాంతాల్లోని ప్రజలకు ఆరోగ్యం, ఆహ్లాదం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 22వ తేదీ నుంచి ఈ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది.

ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణ

'ఆనంద ఆదివారం'తో ఆరోగ్యానికి ప్రాధాన్యం కల్పించనున్నారు. ప్రధానంగా ఆహ్లాదం, ఆనందం, ఆరోగ్యానికి చోటు కల్పించాలని ప్రభుత్వం స్పష్టంగా ఆదేశాలిచ్చింది. యోగా, ధ్యానం, నడక, సైక్లింగ్ తదితర కార్యక్రమాలకు ప్రాధాన్యం. కథలు, ఆటలు, పాటలు, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహించి ప్రోత్సహిస్తారు. ప్రజల భాగస్వామ్యం, స్వచ్ఛంద సంస్థల వంటి వాటిని భాగస్వామ్యం చేసి వారితో మొక్కలు నాటించడం, వీధులను శుభ్రం చేయడం, పర్యావరణ పరిరక్షణకు చర్యలు చేపడతారు. విద్యార్థులతో సంగీతం, నృత్యం, కళా ప్రదర్శనలు నిర్వహిస్తారు.

అటకెక్కించిన వైకాపా సర్కారు

2014-2019లో తెదేపా హయాంలో 'హ్యాపీ సండే' కార్యక్రమం అమలు చేశారు. అప్పట్లో ప్రతి ఆదివారం వార్డులోని ఓ ప్రాంతంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేవారు. గతంలో ప్రతి నెలా 2, 4 ఆదివారాల్లో హాస్టల్స్ పాఠశాలలు, వార్డులోని విద్యార్థులతో ఈ కార్యక్రమం నిర్వహించారు. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చాక ఈ కార్యక్రమానికి తిలోదకాలు ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరిగి కార్యక్రమాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ కార్యక్రమాలు ప్రధాన కూడళ్లు, కళావేదికలు, పార్కులు తదితర ప్రాంతాల్లో ఎంపిక చేసుకోవాలని సూచించింది. స్థానికంగా ఉన్న సామాజిక, సంక్షేమ సంఘాలు, వాలంటీర్ల సాయం తీసుకోవచ్చని ఆదేశాల్లో పేర్కొంది.

జిల్లా వార్తలు

కోనేరులో పడి వ్యక్తి మృతి

పాండు భార్యకు ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తూ కోనేరులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి వెలుగులోకి వచ్చింది. సీఐ శ్రీనివాసులు కథనం మేరకు.. మండలంలోని గౌరీనారాయణపురం గ్రామానికి చెందిన బాలాపురం పాండు(42) మొగిలిలోని మొగిలీశ్వరస్వామి ఉత్సవాలకు ఈనెల 15వ తేదీన వచ్చాడు. తర్వాత ఇంటి వెళ్లలేదు. ఈ క్రమంలో అతను మొగిలీశ్వరస్వామి ఆలయంలోని కోనేరులో శవమై కనిపించాడు. మూడు రోజుల క్రితం కోనేరులో పడి మృతి చెంది ఉండవచ్చని సీఐ పేర్కొన్నారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం బంగారుపాళ్యం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుని భార్య పార్వతి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

ధ్వజావరోహణం నిలిపివేత: పాండు కుటుంబానికి మొగిలీశ్వరస్వామి ఆలయం తరఫున రూ.10వేల ఆర్థికసాయం అందజేశామని తెదేపా నాయకుడు మంజునాథ్ తెలిపారు. తెదేపా అతని కుటుంబాన్ని ఆదుకుంటుందని పేర్కొన్నారు. కోనేరులో పడి వ్యక్తి మృతి చెందడంతో శనివారం రాత్రి జరగాల్సిన వసంతోత్సవం, త్రిశూల స్నానం, ధ్వజావరోహణం పూజలను నిలిపేస్తున్నామని ఆలయ అధికారులు, అర్చకులు దండపాని స్వామి తెలిపారు. ఈ ఉత్సవాలను ఆదివారం నిర్వహిస్తామని చెప్పారు.

కుటుంబ కలహాలతో భార్యాభర్తల బలవన్మరణం

- ☛ మామిడి తోటలో భార్య.. అడవిలో భర్త
- ☛ వేపూరులో విషాద ఛాయలు



మల్లమ్మ, రామప్ప (పాతచిత్రాలు)

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: అతడు కల్లు గీసే వృత్తిని ఉపాధిగా ఎంచుకున్నాడు. ఆ సమయంలో మద్యానికి బానిసయ్యాడు. భార్యకు వరుసగా ఆరుగురు ఆడబిడ్డలు పుట్టడం జీర్ణించుకోలేకపోయాడు. నిత్యం మద్యం తాగి గొడవపడేవాడు. ఆ భార్య పడుతున్న కష్టాన్ని దేవుడు అర్థం చేసుకొన్నాడేమోగానీ ఏడో సంతానంగా ఎట్టకేలకు మగబిడ్డ పుట్టాడు. అయినా.. ఆ భార్యాభర్తల మధ్య ఘర్షణలు ఆగలేదు. తీరా.. ఆ గొడవలతోనే భార్య మామిడి తోటలో ఉరేసుకుని మృతిచెందగా... విషయం తెలిసిన భర్త అడవిలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడి భార్యాభర్తలిద్దరూ ఒకే రోజు తనువు చాలించిన ఘటన కుప్పం మండలం వేపూరు గ్రామంలో శనివారం చోటుచేసుకుంది.

పోలీసులు.. స్థానికుల వివరాల మేరకు... కుప్పం మండలం వేపూరుకు చెందిన రామప్ప(60), మల్లమ్మ(55) దంపతులు గ్రామ సమీప పొలంలో ఇల్లు నిర్మించుకుని అక్కడే నివాసముంటున్నారు. వీరికి ఆరుగురు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నాడు. కాగా.. వీరిలో ఓ కుమార్తె అనారోగ్యంతో మృతి చెందారు. కొన్నేళ్లుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నా... ఇంట్లో పిల్లలు ఉండటంతో ఎలాంటి అనర్థాలు చోటు చేసుకోలేదు. ప్రస్తుతం ఐదుగురు ఆడ పిల్లలకు వివాహాలయ్యాయి. ఈ క్రమంలో రెండు రోజులుగా భార్యాభర్తల మధ్య గొడవలు తారస్థాయికి చేరుకున్నాయి. వాటిని ఆపేందుకు సమీప పొలంలో నివాసముంటున్న ఓ మహిళ యత్నించినా.. రామప్ప తిరగబడటంతో చేసేదిలేక ఆమె వెళ్లిపోయారు. దీంతో మల్లమ్మ ఇంటి సమీపంలోని మామిడితోటలో చెట్టుకు ఉరేసుకున్నారు. విషయం తెలుసుకున్న రామప్ప మనస్తాపంతో గ్రామ సమీప అడవిలోకి వెళ్లి ఓ చెట్టుకు ఉరేసుకుని మృతి చెందారు. ఆదివారం గ్రామంలో పశువుల పండగను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే వీరి మరణ వార్తతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. శనివారం రాత్రి అంత్యక్రియలు నిర్వహించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కుప్పం సీఐ శంకరయ్య తెలిపారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పుంగనూరు శాఖ-40003, తూర్పు పేట, పుంగనూరు, అన్నమయ్య జిల్లా - 517247

అధీకృత అధికారి వివరములు : శ్రీమతి జి. భవాని, చీఫ్ మేనేజర్, మొబైల్ నెం.: 98853 87267

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము) SARFAESI [illegible]

A/c. Nos. 64110369261 (Cash Credit) and 39488855736 (GECL)

డిమాండ్ నోటీసు తేదీ: 28.02.2025 ... రూ.1,04,23,297/- [illegible]

రిజర్వు ధర: రూ.2,30,79,000/- | ధరావతు: రూ.23,07,900/- | బిడ్ పెంపుదల: రూ.25,000/-

ఇ-వేలం తేదీ: 09-03-2026 | సమయం: ఉ 11.00 గం||ల నుండి సా 04.00 గం||ల వరకు

[illegible]

తేదీ : 16-02-2026, ప్రదేశం: పుంగనూరు | సం/-అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

పలమనేరు

•పలమనేరు • కుప్పం

దయచేసి వినండి.. సౌకర్యాల్లేవండి

గుడుపల్లె రైల్వేస్టేషన్‌లో రైలు ఎక్కుతున్న ప్రయాణికులు

కుప్పం పట్టణం (గుడుపల్లె), న్యూస్‌టుడే: బెంగళూరు-చెన్నై ప్రధాన రైల్వే మార్గంలోని గుడుపల్లె రైల్వేస్టేషన్‌లో పలు ప్యాసింజర్ రైళ్లు నిలుస్తాయి. దీని ద్వారా ఉపాధి నిమిత్తం గుడుపల్లె మండలానికి చెందిన దిన కూలీలు బతుకు తెరువు కోసం బెంగళూరు వెళ్తుంటారు. తెల్లవారుజామున గ్రామీణ ప్రాంతాల నుంచి గుడుపల్లె మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్‌కు చేరుకుంటారు. అయితే స్టేషన్‌లో కనీస వసతులు లేకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.

ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ..

రైళ్ల కోసం గంటల తరబడి వేచి ఉండేందుకు కనీసం షెల్టర్ లేకపోవడంతో ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఏళ్లుగా ఇదే పరిస్థితి నెలకొన్నా.. ఇటు నాయకులు సమస్యపై రైల్వే శాఖకు విన్నవించకపోవడం.. అటు రైల్వేశాఖ అధికారులు సైతం పట్టించుకోకపోవడంతో ప్రజలు అవస్థల నడుమ ప్రయాణం సాగిస్తున్నారు.

ఆరు రైళ్లు మినహా..

నియోజకవర్గం నుంచి వేలాది మంది కూలీలు బెంగళూరుకు వలస వెళ్తుంటారు. గుడుపల్లెలో నిలిచే ఆరు ప్యాసింజర్ రైళ్లు మినహా, ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలుపకపోవడంతో ఉన్న రైళ్లు కిక్కిరిసినా అవస్థల నడుమ ప్రయాణిస్తున్నారు. కుప్పం-మారికుప్పం రైల్వే ట్రాక్ పనులు పూర్తయితే సమస్య తీరుతుందని ఎదురు చూస్తున్నా, పనులు ఆలస్యమవుతుండడంతో సమస్యలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తరచూ దక్షిణ పశ్చిమ రైల్వే డివిజన్ అధికారులు ఇటుగా వస్తున్నా.. సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం లేదని వాపోతున్నారు. రైల్వే సమస్యలు ఎన్నటికి తీరేనోనని ప్రయాణికులు వేచి చూడటం మినహా ఏమీ చేయని పరిస్థితి నెలకొంది.

పురుగు నివారణకు సస్యరక్షణ

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మామిడి తోటల్లో తేనెమంచు పురుగు నివారణకు రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని స్థానిక ఉద్యానశాఖాధికారిణి మౌనిక తెలిపారు. పురుగు గుంపులుగా చేరి లేత ఆకులు, పూత, కాడ, లేత పిందెల నుంచి రసాన్ని పీల్చడంతో పిందెలు ఏర్పడకుండా పూత మాడిపోయే అవకాశం ఉందన్నారు. రైతులు మామిడి తోటల్లో కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలన్నారు. తేనెమంచు పురుగు నివారణకు తొలి దశలో మోనోక్రోటోఫాస్ 36 ఎస్ఎల్ 1.6 మి.లీ, లేక బుప్రోఫెజిన్ 25 ఎస్‌సీ 1.5 మి.లీ చొప్పున మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు.

ఆరోగ్యం బాగుంటే.. మార్కులు మీవెంటే!

పది, ఇంటర్ విద్యార్థులకు నిపుణుల సూచనలు

రామకుప్పం, న్యూస్‌టుడే: విద్యార్థి దశలో పది, ఇంటర్మీడియట్ విద్య చాలా కీలకం. ఉజ్వల భవిత బాటలు వేసుకునేందుకు ఇక్కడి నుంచే తొలి అడుగులు పడతాయి. రేపటి నుంచి ఇంటర్, మార్చి 16 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులు పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. ఇలాంటి కీలక సమయంలో ఎలాంటి ఒత్తిడి, ఆందోళనకు గురికాకుండా.. ఉన్న సమయాన్ని ప్రణాళికాబద్ధంగా సద్వినియోగం చేసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యంపైనా తగిన శ్రద్ధ వహించాలని సూచిస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రేపటి నుంచి సుమారు 3,500 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాయనున్నారు. అలాగే మార్చి 16 నుంచి సుమారు 4వేల మంది పది పరీక్షలు రాయనున్నట్లు విద్యాశాఖాధికారులు చెబుతున్నారు.

పరీక్షలకు సిద్ధమవుతున్న పదో తరగతి విద్యార్థులు

పాఠ్యాంశాన్ని అర్థం చేసుకోవాలి

అర్ధరాత్రి దాటే వరకు పుస్తకాలతో కుస్తీ పడటం కంటే.. ఓ ప్రణాళిక ప్రకారం ఆయా సబ్జెక్టుల వారీగా చదవాలి. బట్టీ పట్టడం కంటే పాఠ్యాంశాన్ని అర్థం చేసుకుంటూ ముందుకెళ్తే.. ప్రశ్నలు ఏ విధంగా ఇచ్చినా రాయవచ్చు, ఆత్మ విశ్వాసమూ పెరుగుతుంది. సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలి. చదువు, నిద్ర, తిండి విషయంలో సమయపాలన ముఖ్యం. **- భగవత్‌గీత, ప్రధానోపాధ్యాయిని, రామకుప్పం**

పునశ్చరణ తప్పనిసరి

విద్యార్థులు ఏకధాటిగా చదవకుండా మధ్యమధ్యలో విరామం ఇవ్వడం వల్ల చదివేది బాగా అర్థమవుతుంది. ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ. . సబ్జెక్టుల వారీగా పాఠ్యాంశాలను పునశ్చరణ చేయాలి. ముఖ్యమైన అంశాలను నోట్స్‌గా రాసుకోవాలి. చేతిరాతపైనా దృష్టిసారిస్తే మరిన్ని ఎక్కువ మార్కులు పొందవచ్చు. **- నారాయణ, మండల విద్యాధికారి-2**

భోజనం, నిద్ర ముఖ్యం

పరీక్షల సమయంలో విద్యార్థులు మానసికంగా ఒత్తిడికి గురవుతుంటారు. దీంతో తలనొప్పి, ఆకలి మందగించడం వంటి లక్షణాలతో పాటు చికాకుగా కనిపిస్తారు. ఈ విషయంలో తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి. పిల్లలు బాగా చదువుతున్నారా.. అని అడగడం కంటే.. సమయానికి భోజనం, తగినంత నిద్ర ఉండేలా చూడాలి. అన్నిటికీ మించి.. ఆత్మవిశ్వాసం పెరిగేలా మాట్లాడి.. పరీక్ష బాగా రాయగలమన్న నమ్మకాన్ని వారిలో కల్పించాలి.

- పూజిత, వైద్యాధికారిణి, విజిలాపురం పీహెచ్‌సీ

మానవ సంవేదనలకు ప్రతిరూపం సాహిత్యం

పలమనేరు, న్యూస్‌టుడే: మానవ సంవేదనలకు ప్రతిరూపం సాహిత్యమని రచయిత పలమనేరు బాలాజీ అన్నారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా శనివారం ప్రొద్దుటూరులో పుట్టపర్తి నారాయణాచార్యుల శాఖ గ్రంథాలయంలో చేపట్టిన సాహిత్య గోష్ఠి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సామాజిక పోకడలు రచయితల పాత్ర అనే అంశంపై ప్రసంగించారు. అనంతరం బాలాజీని రచయితలు సత్కరించారు.

నిర్మాణం.. అర్ధాంతరం

శాంతిపురం మండలం ఎంకేపురం పంచాయతీలో పాల సేకరణ లక్ష్యంగా గత ప్రభుత్వం ప్రచార్భాటంగా చేపట్టిన బీఎంసీ భవన నిర్మాణం అర్ధంతరంగా మారింది. నాలుగేళ్లుగా పూర్తికి నోచుకోలేని నిర్మాణం అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిందని స్థానికులు అంటున్నారు. అధికారులు స్పందించి నిర్మాణాన్ని పూర్తి చేయాల్సిందిగా కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, శాంతిపురం

కొళత్తూరు.. దారి తళతళ

మండలంలోని చెన్నారెడ్డిపల్లె-నగిరేపల్లె మార్గానికి మోక్షం కలిగింది. ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోక ఈ మార్గంలోని గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రోడ్డు పనులు చేయించేందుకు ఎమ్మెల్యే చొరవ తీసుకున్నారు. చెన్నారెడ్డిపల్లె నుంచి కొళత్తూరు మీదుగా నగిరేపల్లె వరకు తారురోడ్డు పనులు పూర్తవడంతో పరిసర గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, పెద్దపంజాణి

రోడ్డు దాటాలంటే తప్పని గుబులు

పురపాలిక పరిధిలోని తంబిగానిపల్లెలో మురుగునీటి కాలువల నిర్మాణాలు కొన్నిచోట్ల అసంపూర్తిగా ఉండటం. . పూర్తయినా వాటిపై బండలు వేయకపోవడంతో ప్రజలు రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నారు. రోడ్డు మధ్యలో ఉన్న కాలువపై బండలు లేకపోవడంతో వాహనదారులు రాత్రివేళల్లో ప్రమాదాలబారిన పడుతున్నారు. ఈ విషయమై కమిషనర్ శ్రీనివాసరావును వివరణ కోరగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, కుప్పం పట్టణం**

సూచిక ఇలా.. మలుపు తెలిసేదెలా..?

తీగలతో నిండి ఉన్న ఈ సూచిక బోర్డు మండలంలోని పలమనేరు-చౌడేపల్లె ప్రధాన మార్గంలో చెన్నారెడ్డిపల్లె చెరువు కట్టపై ఉంది. ఇక్కడ ప్రమాదకర మలుపు ఉండటంతో రహదారులు, భవనాలశాఖ అధికారులు వాహన చోదకులకు భద్రత కల్పించేందుకు సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. అయితే బోర్డుకు తీగలు అల్లుకుని ఏ మాత్రం కన్పించకుండా ఉంది. అధికారులు స్పందించి తీగలు తొలగించాలని చోదకులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పెద్దపంజాణి**

ర్యాలీలో పాల్గొన్న సిబ్బంది

పరిశుభ్రతపై అవగాహన అవసరం

పలమనేరు, న్యూస్‌టుడే: స్వచ్ఛతపై ప్రజల్లో సరైన అవగాహన ఉండాలని కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి తెలిపారు. శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు సహకరిస్తే వంద శాతం స్వచ్ఛతను సాధించడానికి వీలుంటుందన్నారు. మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు ప్రదర్శనలో పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో మెరుగైన అవకాశాలు

ఆచార్య శోభా బిందును సత్కరిస్తున్న సునీల్‌రాజ్ తదితరులు

కుప్పం పట్టణం: కృత్రిమ మేధస్సు సాధనాలను సమర్థవంతంగా ఉపయోగించుకొని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సక్రమంగా వినియోగిస్తే మెరుగైన అవకాశాలు లభిస్తాయని కేఈసీ వైస్ ఛైర్మన్ సునీల్‌రాజ్ అన్నారు. స్థానిక కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్(డేటా సైన్స్) విభాగం ఆధ్వర్యంలో శనివారం డేటా స్టార్మ్-2కే26 సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆచార్య శోభా బిందు మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఉత్తమ ఉద్యోగాలు సాధించాలంటే సాంకేతిక నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు టెక్నికల్, నాన్-టెక్నికల్ పోటీలు నిర్వహించగా.. ప్రతిభ చూపిన వారికి రూ.20 వేలు బహుమతి, ప్రశంసా పత్రాన్ని అందించారు. ప్రిన్సిపల్ సుధాకర్‌బాబు, డేటా సైన్స్ విభాగాధిపతి జ్ఞానమూర్తి పాల్గొన్నారు.

మాతృభాషను కాపాడుకుందాం

భువన విజయం నాటకంలో చిన్నారులు

పలమనేరు, న్యూస్‌టుడే: మాతృభాషను కాపాడుకుంటేనే మన అస్తిత్వం నిలబడుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పట్టణంలోని కళా మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాతృభాషతో పాటు ఇతర భాషలను కూడా నేర్చుకోవాలన్నారు. కీలపట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన భువన విజయం నాటకం అందరినీ ఆకర్షించింది. డి.చంద్రశేఖర్ రచించిన పరమవీరచక్ర పుస్తకాన్ని డీఈవో ఆవిష్కరించారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో ప్రతిభ చూపిన 60 మంది విద్యార్థులకు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష, కార్యదర్శులు తులసినాథంనాయుడు, పుష్ప బహుమతులు అందించారు. కార్యక్రమంలో పలమనేరు ఎంఈవోలు లీలారాణి, వేణుగోపాల్‌రెడ్డి, బాలసుందరం తదితరులు పాల్గొన్నారు.



తెలుగు ఆకారంలో కూర్చున్న విద్యార్థులు

రామకుప్పం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని రాజుపేట వద్ద ఉన్న ఓ ప్రైవేటు పాఠశాలలో శనివారం ఘనంగా మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు తెలుగు అక్షరం ఆకారంలో కూర్చుని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. **కుప్పం పట్టణం:** కుప్పం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఎంఈవో కుమారి, ప్రధానోపాధ్యాయుడు వెంకటాద్రి, ఉపాధ్యాయులు సురేష్, మహేష్, మనోహర్ నాయుడు పాల్గొన్నారు.

23 నుంచి నలగుండ్రాయస్వామి బ్రహ్మోత్సవాలు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: కడపనత్తంలో వెలసిన నలగుండ్రాయస్వామి ఆలయంలో ఈ నెల 23 నుంచి మార్చి 9 వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త మురళీస్వామి తెలిపారు.

ఓబులేశ్వరస్వామికి అభిషేకం

ప్రత్యేకాలంకరణలో స్వామివారు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మురారిపల్లెలో వెలసిన ఓబులేశ్వరస్వామి ఆలయంలో భక్తులు శనివారం స్వామివారికి అభిషేక పూజలు నిర్వహించారు. కడపనత్తం శ్రీనలగుండ్రాయస్వామి, బైరెడ్డిపల్లె శ్రీశేషాద్రిస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

శాంతిపురం, న్యూస్‌టుడే: మండల పరిధి వరదేపల్లెలో నెలకొన్న ప్రసన్న ఇరుగులమ్మ ఆలయంలో వార్షికోత్సవ పూజలను శనివారం వైభవంగా నిర్వహించారు. మహాగణపతి పూజ, యమునా పూజ, కలశ స్థాపన, మహా మంగళహారతి పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని.. అమ్మవారిని దర్శించుకున్నారు.

కమనీయం.. కల్యాణం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: నెల్లిపట్లలో వెలసిన వీరభద్రస్వామి ఆలయంలో ఉబ్బదేవరలో భాగంగా శనివారం కల్యాణోత్సవం జరిగింది. అర్చకులు స్వామివారికి పంచామృతాభిషేకం, పుష్పాలంకరణతో అర్చనలు చేశారు.

అలంకరణలో వీరభద్రస్వామి

పెద్దశేష వాహనంపై వేంకటేశ్వరుడు

కల్లూరు (మంగళంపేట), న్యూస్‌టుడే: మంగళంపేటలో ప్రసన్న వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ధ్వజారోహణంతో ప్రారంభమయ్యాయి. సాయంత్రం స్వామివారు పెద్దశేష వాహనంపై విహరించారు. మంగళంపేటకు చెందిన పొక్కల కుటుంబ సభ్యులు ఉభయదారులుగా వ్యవహరించారు.

బిల్లుల చెల్లింపులో జాప్యం.. సమావేశం బహిష్కరణ

ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న ఎంపీపీ వసుంధర తదితరులు

శాంతిపురం, న్యూస్‌టుడే: మండల ప్రజా పరిషత్తు సర్వసభ్య సమావేశాన్ని వైకాపా ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు బహిష్కరించారు. మండల సమావేశాన్ని శనివారం నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఎంపీపీ వసుంధర, వైస్ ఎంపీపీలు పట్టాభి, సరస్వతి, కో-ఆప్షన్ సభ్యుడు నిస్సార్‌తో పాటు వైకాపాకు చెందిన ఎంపీటీసీలు, సర్పంచులు మండల సచివాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంచాయతీలతో పాటు మండల పరిషత్తు నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపులో జాప్యం వల్ల ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ప్రధానంగా పంచాయతీల్లో చేపట్టిన పనులకు రూ. లక్షల్లో బిల్లుల బకాయిలు రావాల్సి ఉందన్నారు. బిల్లుల చెల్లింపులో అధికారుల నిర్లక్ష్యంపై నిరసనగా మండల సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ఎంపీడీవో ప్రేమరాజ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. సభ్యుల హాజరుకు సంబంధించి నిర్దేశిత కోరం లేనందున సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఎంపీడీవో తెలిపారు.

కుటుంబ సాధికార మిత్రల బాధ్యతలు కీలకం

సర్వే పుస్తకాలు అందజేస్తున్న ఉదయ్‌కుమార్

శాంతిపురం, న్యూస్‌టుడే: తెదేపాలో కుటుంబ సాధికార మిత్రల బాధ్యతలు కీలకమన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమంపై ప్రజాభిప్రాయ సేకరణలో సాధికార మిత్రలు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. గ్రామస్థాయిలో ప్రతి 40 కుటుంబాలకు ఒక్కో సాధికార మిత్ర ఇంటింటా ప్రజలను కలుసుకొంటూ.. ప్రభుత్వ కార్యక్రమాలపై అభిప్రాయాలను తెలుసుకోవాలన్నారు. సమావేశంలో మండల మాజీ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, కార్యదర్శి మంజునాథ్, పీఏసీఎస్ ఛైర్మన్ గోపాల్, క్లస్టర్ల ఇన్‌ఛార్జులు రాజేంద్ర, నాగరాజు, చంద్ర, మణి, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

రామకుప్పం, న్యూస్‌టుడే: స్థానిక ఆదర్శ పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి 6వ తరగతికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ కృష్ణమూర్తి శనివారం తెలిపారు. ఏప్రిల్ 12న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని ఫలితాలు ఏప్రిల్ 27న విడుదల చేయనున్నట్లు చెప్పారు. పూర్తి వివరాలకు పాఠశాలను సంప్రదించాలన్నారు.

నైపుణ్యాలతో ఉద్యోగావకాశాలు

కుప్పం గ్రామీణ: విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాలను పెంచుకోవడం ద్వారానే ఉద్యోగావకాశాలు సాధ్యమని వీసీ ఆచార్య దొరస్వామి పేర్కొన్నారు. కుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయంలో విద్యార్థి సంఘం, పీజీ అకడమిక్ వ్యవహారాల విభాగం సంయుక్త ఆధ్వర్యంలో పరిశ్రమల స్థాపన.. ఉద్యోగావకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు విద్యార్థులకు పలు సూచనలు, సలహాలను అందించారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ ఆచార్య శ్యామల, విద్యార్థి సంఘం అధ్యక్షుడు ఓబన్న, ప్రధాన కార్యదర్శి బిన్నీతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

లోవోల్టేజీ సమస్యకు పరిష్కారం

గంగవరం, న్యూస్‌టుడే: మండలంలోని సాయిగార్డెన్ సిటీలో లోవోల్టేజీ సమస్య పరిష్కారమైంది. కొంత కాలంగా సాయిగార్డెన్ సిటీలో ప్రజలు లోవోల్టేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. సమస్యను ఎమ్మెల్యే అమరనాథరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. స్పందించిన ఆయన అదనపు నియంత్రికను మంజూరు చేయించారు.

25న సామాజిక తనిఖీ సమావేశం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఈ నెల 25న ఉదయం 10 గంటలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఉపేంద్ర తెలిపారు. సమావేశానికి పంచాయతీరాజ్, అటవీశాఖ, గృహ నిర్మాణశాఖ, పశుసంవర్ధక శాఖ, ఉపాధి పథకం అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు తప్పక హాజరుకావాలని ఆయన కోరారు.

నేడు పెద్దూరులో ఉచిత వైద్య శిబిరం

శాంతిపురం, న్యూస్‌టుడే: మండల పరిధి 64-పెద్దూరు ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో పీఈఎస్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పీఆర్వోలు వెంకటేష్, చంద్ర తెలిపారు. వైద్య శిబిరాన్ని స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆదాయ వనరుల వినియోగంతో అభివృద్ధి

కల్లూరు(పులిచెర్ల): గ్రామాల్లో సొంత ఆదాయ వనరులను నిర్లక్ష్యం చేయకుండా వినియోగిస్తే పంచాయతీలను అభివృద్ధి చేసుకోవచ్చని డీఎల్‌డీవో రవికుమార్, ఎంపీడీవో రాజశేఖర్‌బాబు సూచించారు. శనివారం పులిచెర్లలో కార్యదర్శులు, డిజిటల్ ఆపరేటర్లకు ఆదాయ వనరుల వినియోగంపై శిక్షణ ఇచ్చారు. పంచాయతీల్లో పన్నులు, పన్నేతర మార్గాల ద్వారా ఆదాయం సమకూర్చుకోవాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవోలు హరికుమార్, సత్యంరెడ్డి పాల్గొన్నారు.

పిచ్చికుక్క స్వైర విహారం

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలో పిచ్చి కుక్క శనివారం 15 మందిపై దాడి చేసింది. విషయం తెలుసుకున్న మున్సిపల్ సిబ్బంది పిచ్చికుక్కను చంపేశారు. గాయపడిన వారు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని వెండుగంపల్లె చెరువులో మృతి చెందిన వృద్ధుడికి హిందూ సంప్రదాయం ప్రకారం శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడికి సంబంధించి ఎలాంటి ఆనవాళ్లు దొరకకపోవడం, బంధువులు రాకపోవడంతో తెదేపా నాయకుడు మణి ఆధ్వర్యంలో పురపాలిక పరిధిలోని దళవాయికొత్తపల్లె శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

కుప్పం పట్టణం: సమస్య: పురపాలిక పరిధిలోని దళవాయికొత్తపల్లెలోని సుజల ట్యాంకు వద్ద చెత్త పారబోస్తుండటంతో అపరిశుభ్రంగా మారింది. **- శంకర్, కుప్పం**

సమాధానం: రోడ్డుపై చెత్తవేయకుండా చర్యలు తీసుకుంటాం. **- శ్రీనివాసరావు, కమిషనర్**

స్వచ్ఛాంధ్రతో స్వర్ణాంధ్ర సాధ్యం

బొమ్మయ్యగారిపల్లెలో ప్రతిజ్ఞ చేస్తున్న రామచంద్రారెడ్డి, అధికారులు

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంతో అభివృద్ధి సాధ్యమని పుంగనూరు తెదేపా ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. బొమ్మయ్యగారిపల్లెలో స్వర్ణరథం ప్రారంభించారు. పరిసరాల శుభ్రతతో అంటు వ్యాధులకు దూరంగా ఉండొచ్చన్నారు. ప్రజలు ఇళ్లలోని వ్యర్థాలు, చెత్త అందజేసి నిత్యావసర సరకులు పొందాలని సూచించారు. ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి, నాయకులు రమణ, వెంకట్రమణారెడ్డి, అమరనాథరెడ్డి, ఇమ్రాన్ తదితరులున్నారు.

మాక్‌డ్రిల్ చేస్తున్న ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది

అటవీ సిబ్బందికి శిక్షణ తరగతులు

రామకుప్పం, న్యూస్‌టుడే: అటవీ, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో అటవీ ప్రాంతంలో మంటలు వ్యాపించకుండా నివారించవచ్చని సీసీఎఫ్ సెల్వం, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డిప్యూటీ కలెక్టర్ అనుపమ తెలిపారు. శనివారం మండల పరిధిలోని ననియాల ఏనుగుల సంరక్షణ కేంద్రం వద్ద అటవీ సిబ్బందికి.. ఎన్డీఆర్ఎఫ్ అధికారులు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వన్యప్రాణుల ప్రవర్తనపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అటవీ ప్రాంతంలో మంటలు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధికారులు పవన్‌యాదవ్, జయశంకర్ పాల్గొన్నారు.

నాసిరకంగా నిర్మించి.. నిధులు దోచేసి

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: గడపగడపకూ మన ప్రభుత్వం పేరుతో గత వైకాపా ప్రభుత్వం గ్రామాల్లో డ్రైనేజీ కాల్వల నిర్మాణం చేపట్టింది. ఈ కాలువల నిర్మాణం కోసం పంచాయతీలకు రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షలు వరకు అప్పటి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఈ నిధులను పారదర్శకంగా ఖర్చు చేయాల్సిన అప్పటి అధికార యంత్రాంగం మామూళ్ల మత్తులో కూరుకుపోయింది. ఫలితంగా.. వైకాపా కట్టడాలు మూడేళ్లకే కూలిపోవడంతో ప్రజాధనం వృథాగా మారుతోంది.

కుప్పం మండలం కృష్ణదాసనపల్లె పంచాయతీలో వైకాపా హయాంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మటార్లపల్లెలో డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టారు. ఈ కాలువల నిర్మాణ సమయంలో స్టీల్ వాడకాన్ని విస్మరించడంతో డ్రైనేజీ కాలువ గోడలు ఎక్కడికక్కడ కూలిపోయాయి. దీనిపై పూర్తి స్థాయిలో ఆరా తీస్తే.. వైకాపా హయాంలో ఏస్థాయిలో అవినీతి జరిగి ఉంటుందో అర్థమైపోతుంది.

మటార్లపల్లెలో కూలిపోయిన కాలువ గోడలు

పేరుకుపోతున్న మురుగు..

అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అప్పట్లో నిర్మించిన కాలువలు దుస్థితికి చేరాయి. కాలువల్లో మురుగు సాఫీగా సాగేందుకు వీలు లేకపోవడంతో ఎక్కడికక్కడ నిల్వ ఉంటోంది. దీంతో దుర్వాసన, దోమలు విజృంభిస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు.

(c) eenadu

ప్రతిభకు ప్రోత్సాహం



విజేతలతో డీఎస్ఈవో వాసుదేవరావు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు, 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం

'ఈనాడు ఈటీవీ' ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు శనివారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని ఎఫ్‌డీసీ సెమినార్ హాలులో నిర్వహించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పలు పాఠశాలలకు చెందిన 7 నుంచి 10వ తరగతి చదువుతున్న 76 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా డీఎస్ఈవో వాసుదేవరావు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు హాజరై విజేతలకు బహుమతులు అందించారు. **-న్యూస్‌టుడే, దేవీచౌక్, శ్యామలాసెంటర్**

సందడే సందడి

ఓడలరేవు బీవీసీ ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న యువగళ ముగింపు ఉత్సవాలకు శనివారం సినీ తార, నిర్మాత కొణిదెల నిహారిక, మ్యాడ్ సినిమా హీరో సంగీత్ శోభన్ హాజరయ్యారు. సినీ గాయకులతో సంగీత విభావరి నిర్వహించారు. **-న్యూస్‌టుడే, అల్లవరం**

ఆలోచనలు విరియాలి.. ఆవిష్కరణలు మెరవాలి..!

ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది. పాఠశాల స్థాయిలోనే సృజనాత్మకత వెలికితీసేందుకు **'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన'** నిర్వహిస్తోంది. వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా **పోలీసు కన్వెన్షన్ హాల్, రిజర్వ్‌పోలీస్ లైన్ (ఉమారామలింగేశ్వరస్వామి కల్యాణ మండపం వద్ద) జాంపేట, రాజమహేంద్రవరంలో ఫిబ్రవరి 26వ తేదీన మెగాసైన్స్ ఫెయిర్ నిర్వహిస్తోంది.**

SRI GOWTHAMI K-10 SCHOOL
Learning for Life
GANDHIPURAM | SRIRAMNAGAR
RAJAMAHENDRAVARAM
93486 55501 | 93486 55503

నిబంధనలు.. ● 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు మాత్రమే. ● ప్రాజెక్టును ముందుగా నమోదు చేసుకోవాలి. ● ఒక ప్రాజెక్టుకి ఇద్దరు విద్యార్థులకు అనుమతి. ● పాఠశాల/ బ్రాంచ్‌కి ఒక ప్రాజెక్టుకు మాత్రమే అనుమతి. ● మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ఉంటాయి. ● పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం. **రిజిస్ట్రేషన్ చివరి తేదీ : ఫిబ్రవరి 24**

నమోదుకు: 77027 79616
సమయం: ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గం॥ల వరకు..

'పుష్కరాల ప్రణాళిక సమర్పించండి

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: వారంలో రోజుల్లో పుష్కర కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలంటూ కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. శనివారం రాజమహేంద్రవరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంబంధిత అధికారులతో కీలక సమావేశం నిర్వహించారు. పార్కింగ్, పుష్కరనగర్‌కు అనువైన స్థలాలను గుర్తించి వారం రోజుల్లోగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలని సూచించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ● పుష్కర యాత్రికుల రాకపోకల దృష్ట్యా ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు, ఇతర వాహనాలకు తగిన పార్కింగ్ స్థలాలు క్షేత్రస్థాయిలో గుర్తించాలి. ● ఆయా ప్రదేశాల్లో ఎన్ని వాహనాలు నిలిపేందుకు అవకాశం ఉంటుందో కచ్చితంగా లెక్కించాలి. ● రాజమహేంద్రవరం, కొవ్వూరు పరిసర ప్రాంతాల జాతీయ రహదారుల టోల్‌ప్లాజా డేటా సేకరణ ద్వారా బస్సులు, కార్లు, ద్విచక్రవాహనాల సంఖ్య విశ్లేషణ చేయాలి.

ఆనంద ఆదివారం.. మళ్లీ వచ్చింది..!

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్, రామచంద్రపురం

నిత్యం పనులతో ఒత్తిడికి గురయ్యే వారికి కాస్త ఉపశమనం దక్కేది ఒక్క ఆదివారం మాత్రమే. ఆ రోజు సైతం ఏదో ఒక వ్యాపకంతో మునిగిపోవడం చాలా మందికి పరిపాటిగా మారుతోంది. ఈ నేపథ్యంలో 'ఆనంద ఆదివారం' నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 22 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించేందుకు పురపాలిక అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గతంలో తెదేపా అధికారంలో ఉన్నప్పుడు ఈ కార్యక్రమాన్ని నిర్వహించేవారు.

పట్టణ ప్రాంతాల్లోనే..

పట్టణాల్లోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. అమలాపురం, ముమ్మిడివరం, రామచంద్రపురం పట్టణ ప్రజలకు ఇది మంచి ఆటవిడుపు కానుంది. ప్రతి నెలా 2, 4 ఆదివారాల్లో ఈ కార్యక్రమం అమలు చేస్తారు.

పట్టణం	వార్డులు	జనాభా
అమలాపురం	30	70,000
రామచంద్రపురం	28	48,000
ముమ్మిడివరం	20	25,000

అందరి భాగస్వామ్యంతో..

ప్రజలకు ఆనంద ఆదివారం కార్యక్రమంలో పురపాలికలు అందరినీ భాగస్వామ్యం చేస్తాయి. సామాజిక, సంక్షేమ సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధుల సాయం తీసుకుంటారు. నిర్వహణకు అనువైన కూడళ్లు, కళావేదికలు, పార్కులు తదితర ప్రదేశాలను ఎంపిక చేసుకోవాలి. అందరికీ అనువుగా ఉండేలా ఉదయం 6 నుంచి 10 గంటల మధ్య నిర్వహించాలి.

యువత, మహిళలు, వృద్ధులు, చిన్నారులు, ఇలా ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేస్తూ వారికి అవగాహన కల్పిస్తారు.

ఆరోగ్యానికి పెద్దపీట..

సైక్లింగ్, నడక, జాగింగ్, యోగా, క్రీడలు, వ్యాయామాలు, ఆటలు, కథల పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యం, సంగీతం వంటి ఆనందాన్ని ఇచ్చే కార్యక్రమాలు నిర్వహిస్తారు.

వీధులను శుభ్రం చేయడం, పర్యావరణ పరిరక్షణ, మొక్కలు నాటడం వంటివి చేస్తారు. అమలాపురంలో

పర్యావరణ స్పృహ..

చంద్రబాబు ఉద్యానవనంలో ఉదయం 8 నుంచి నడక, జాగింగ్, సైక్లింగ్ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కమిషనర్ నిర్మల్ కుమార్ తెలిపారు. రామచంద్రపురం ఎస్ఐజీ పురపాలిక హైస్కూల్ ప్రాంగణంలో యోగా, ప్రాణాయామం, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ రాజు తెలిపారు.

మాతృభాషతోనూ ఉన్నత ఉద్యోగాలు

బొమ్మూరు: మాతృభాషలో చదివిన వారు ఉన్నతమైన ఉద్యోగాల్లో స్థిరపడ్డారని అంతర్యామి ప్రాజెక్టు వ్యవస్థాపకుడు వి.వి.ఎస్.ఎన్.మూర్తి పేర్కొన్నారు. బొమ్మూరులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా తెలుగు నుడి సభ నిర్వహించారు. దీనికి వీసీ డా. డి.మునిరత్నం నాయుడు అధ్యక్షత వహించారు.

FREE EDUCATION @ GERMANY
Get Admission to Top Public Universities
STUDY MASTER'S PROGRAMS | FREE COUNSELING | SEPTEMBER 2026 IN TAKE OPEN
EXPLORE NEW HORIZONS
FRANCE CYPRUS ITALY SWEDEN FINLAND HUNGARY IRELAND
RAJAHMUNDRY
Contact Us 9666 27 8888 950 590 2476
GLOBAL DEGREES EDUCATION & MORE

MARGADARSI CHIT FUND PVT LTD.
Chit Groups are available at our MANDAPET Branch.

Chit Group	Duration In Months	Monthly Installment	Chit Value
LT V	50	1,00,000	50,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
LT S	50	6,000	3,00,000
LT A	50	3,000	1,50,000
FT D	40	50,000	20,00,000
FT Z	40	25,000	10,00,000
FT N	40	12,500	5,00,000
FT B	40	5,000	2,00,000
TT V	30	1,00,000	30,00,000
TT T	30	10,000	3,00,000

Please Contact Branch Manager Mr.K.KRISHNA RAO , for further details.
Mobile Nos. 9618661333, Landline: 08855-235282

ఒత్తిడిని ఓడించు.. విజయమే తలవంచు

ఇంటర్ పరీక్షల వేళ జాగ్రత్తలు అవసరం

పామర్రు, న్యూస్‌టుడే: విద్యార్థుల భవితను మలుపు తిప్పే ఇంటర్ పరీక్షలు ఈ నెల 23 నుంచి ప్రారంభం కానున్నాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రథమ సంవత్సరం 57,582 మంది, ద్వితీయ సంవత్సరంలో 54,216 మంది పరీక్షలు రాయనున్నారు. 150 కేంద్రాలు ఏర్పాటుచేశారు. ఇప్పటికే పూర్తిచేసిన సిలబస్‌ను పునశ్చరణ చేస్తూ, పరీక్షలు విజయవంతంగా రాసేలా విద్యార్థులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అండగా నిలుస్తున్నారు. పరీక్షల ముందు ఆందోళనకు గురవకుండా.. ప్రశాంతంగా ఉండాలని సూచిస్తున్నారు.

పరీక్షలకు హాజరయ్యేవారు ఇలా..

జిల్లా	ప్రథమ	ద్వితీయ సంవత్సరం	పరీక్ష కేంద్రాలు
తూర్పుగోదావరి	22442	20596	52
కాకినాడ	22009	20864	58
కోనసీమ	13131	12756	40
పోలవరం	2619	2336	10

అరగంట ముందే చేరుకోవాలి

ఇంటర్ పరీక్షల్లో నిమిషం ఆలస్యమైనా అనుమతించరు. కేంద్రానికి అరగంట ముందే చేరుకునేలా విద్యార్థులు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలి.

అన్నింటికీ సిద్ధమై

పరీక్ష రాయడానికి అన్ని విధాలా సిద్ధం కావాలి. అన్ని వస్తువులను ముందుగానే అమర్చుకోవాలి. ఒక్కో పరీక్షకు ఒక్కో పరికరం అవసరం. హాల్‌టికెట్, పెన్నులు, పెన్సిళ్లు, ఐడీకార్డు తప్పనిసరిగా ఉండాలి.

పునశ్చరణ చేసుకోండి

ఇప్పటివరకు చదివిన అంశాలను పునశ్చరణ చేసుకోండి. పరీక్ష ముందు రోజు కొత్త ఛాప్టర్లు, చదవని సిలబస్ జోలికి వెళ్లకపోవడమే మంచిది. ఇవి గందరగోళాన్ని రేపుతాయి. ఏడాది పాటు చదివిన పాఠ్యాంశాలను ఓసారి నెమరువేసుకోవాలి.

నిద్ర కీలకమే

చాలా మంది పరీక్షల సమయంలో చేసే ముఖ్య పొరపాటు ఇదే. చదవాలని ఎక్కువ సేపు రాత్రిళ్లు మేల్కొని ఉంటారు. ఉదయం ఉరుకులు, పరుగులతో కేంద్రానికి చేరుకుంటారు. ముందు రోజు రాత్రి సరిగా నిద్ర లేకపోతే ఎంత సులభమైన ప్రశ్నకైనా జవాబు రాయలేక పోయే ప్రమాదం ఉంటుంది.

జంక్‌ఫుడ్ జోలికి వెళ్లొద్దు

ఎట్టిపరిస్థితుల్లోనూ జంక్‌ఫుడ్ తినొద్దు. కొన్నిసార్లు ఇది పొట్టను పాడుచేస్తుంది. ఈ కారణంగా పరీక్షలు సరిగా రాయలేరు. నూనెలు, మసాలా ఆహారానికి దూరంగా ఉండాలి.

భయం వదిలేయండి

భయపడితే ఏమీ సాధించలేరన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. భయం చిక్కుల్లో పడేస్తుంది. పట్టుదల, కార్యదీక్షతో పరీక్షలు రాసి నూరుశాతం ఫలితం వచ్చేలా ప్రయత్నించండి. ఒకవేళ సాధ్యపడకపోయినా అధైర్యం వద్దు. మార్కులు, ర్యాంకులే చదువుకు పూర్తి కొలమానం కాదు. మీపై మీరు నమ్మకాన్ని కోల్పోవద్దు. ఏ విషయానికీ ఒత్తిడికి గురికావద్దు. **- వానపల్లి వరప్రసాద్, సైకాలజిస్టు, కాకినాడ**

పుష్పశోభితం.. పురుషోత్తముడి రూపం

వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి శనివారం భక్తులు తరలివచ్చారు. ఏడువారాల ప్రదక్షిణాలు చేసే వారితో పరిసరాలు కిక్కిరిసిపోయాయి. వేకువజామున 3 గంటలకు సుప్రభాత సేవ, తొలి హారతి అనంతరం దర్శనాలు ప్రారంభించారు. 50 వేలమందికి పైగా భక్తులు దర్శించుకున్నట్లు అంచనా. ఆలయ కమిటీ ఛైర్మన్ వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ చక్రధరరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు. **- న్యూస్‌టుడే, ఆత్రేయపురం**

జాతీయ రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: అమలాపురం నుంచి రావులపాలెం వరకు నిర్మించ తలపెట్టిన నూతన జాతీయ రహదారి 216ఈ నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రహదారులు, భవనాల శాఖ ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో ప్రజాప్రతినిధులు, అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. కోనసీమ వాసుల అవసరాలకు అనుగుణంగా ఈ రహదారిని 27 మీటర్ల వెడల్పుతో నాలుగు లైన్లుగా నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. సర్వే చేసి అభ్యంతరాలను నమోదు చేయాలన్నారు. ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ కోనసీమ అభివృద్ధిలో ఈ రహదారి కీలకం కానుందన్నారు. ఎంపీ హరీష్ మాట్లాడుతూ ఈ నిర్మాణానికి ఆయా గ్రామాల ప్రజల సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జేసీ నిశాంతి, ఎమ్మెల్యేలు దాట్ల బుచ్చిబాబు, దేవ వరప్రసాద్, ఆర్డీవో కె.మాధవి అధికారులు హరికృష్ణ పాల్గొన్నారు.

సమీక్ష నిర్వహిస్తున్న ఆర్‌అండ్‌బీ శాఖ ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు

పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధం

న్యూస్‌టుడే - పి.గన్నవరం

ప్రస్తుత గ్రామ పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ఈ ఏడాది ఏప్రిల్‌తో ముగియనుండటంతో ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. ఓటర్ల జాబితాల తయారీలో పంచాయతీల కార్యదర్శులు, సిబ్బంది నిమగ్నమయ్యారు. ఇందుకోసం అసెంబ్లీ నియోజకవర్గ తాజా ఓటర్ల జాబితాలను కలెక్టరేట్ నుంచి ఈ నెల 20న మండలాలకు పంపారు. వీటి ఆధారంగా పంచాయతీ కార్యదర్శులు జాబితాల్లో పేర్లు, చేర్పులు, మార్పులు, సవరణలు తదితర అంశాలను పరిశీలించి కంప్యూటర్లలో నిక్షిప్తం చేయిస్తున్నారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా నుంచి మండపేట, కపిలేశ్వరపురం, రాయవరం మండలాలను ఇటీవల తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేశారు. ఇక 19 మండలాలు మిగిలాయి. వీటిలో 343 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.

ఓటర్ల జాబితా తయారీలో యంత్రాంగం నిమగ్నం

నమోదు చేస్తున్న వివరాలు..

గ్రామ పంచాయతీ, మండలం, రెవెన్యూ డివిజన్ పేర్లు, గ్రామ పంచాయతీ, మండలం, జిల్లా కోడ్‌లు, వార్డులు, అసెంబ్లీ నియోజకవర్గం ఓటర్ల జాబితా ప్రకారం పోలింగ్ కేంద్రం నంబరు, పంచాయతీలో ఆవాసప్రాంతాలు తదితర వివరాలను పరిగణనలోకి తీసుకుంటున్నారు. ఈ నెల 23 నాటికి ఈ ప్రక్రియ పూర్తి చేసే దిశగా సిబ్బంది పనిచేస్తున్నారు.

పి.గన్నవరం ఎంపీపీ కార్యాలయంలో ఓటరు జాబితాల పరిశీలన

మార్చి 9న పబ్లికేషన్

రానున్న పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాలు తయారు చేయిస్తున్నాం. మార్చి 9న పబ్లికేషన్ చేస్తాం. **- డి.శాంతలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారిణి, అంబేడ్కర్ కోనసీమ జిల్లా**

ప్రపంచ తెలుగు మహాసభల విజయవంతానికి పిలుపు

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: అమలాపురం కిమ్స్ వైద్య కళాశాల ప్రాంగణంలో నిర్వహించే ప్రపంచ తెలుగు మహాసభలను విజయవంతం చేయాలని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, కిమ్స్ విద్యా సంస్థల ఛైర్మన్ కేవీవీ సత్యనారాయణరాజు (చైతన్య రాజు) పిలుపునిచ్చారు. స్థానిక కిమ్స్ కళాశాలలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభల వివరాలను వెల్లడించారు. ఈ నెల 28, మార్చి ఒకటో తేదీన జరిగే మహాసభల వేదికకు నందమూరి తారకరామరావు పేరును ఖరారు చేసినట్లు తెలిపారు. ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబుతో పాటు తెలుగు రాష్ట్రాల గవర్నర్లు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, హైకోర్టు న్యాయమూర్తులు, ప్రజాప్రతినిధులు హాజరు కానున్నారని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ఇప్పటికే ఆహ్వానం అందించగా.. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను త్వరలోనే ఆహ్వానిస్తామన్నారు. తెలుగు మాధ్యమంలో చదువుతున్న వారికి 10 శాతం రిజర్వేషన్ కల్పించాలనే ప్రతిపాదనను ఈ సభలో చర్చించనున్నామని పేర్కొన్నారు. దివంగత లోక్‌సభ స్పీకర్ జి.ఎం.సి.బాలయోగి, మాజీ మంత్రి మెట్ల సత్యనారాయణరావు పేరిట ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మోకా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందరావు, కిమ్స్ ఛైర్మన్ చైతన్యరాజు

మొర వినరు.. మొగ తవ్వరు..

ఏటా నష్టపోతున్న రైతులు, మత్స్యకారులు

న్యూస్‌టుడే, కాట్రేనికోన

కూనవరం స్ట్రెయిట్‌కట్ డ్రెయిన్ మొగ వద్ద మేట వేయడంతో ఒక వైపు మత్స్యకారులు.. మరో వైపు రైతులు ఏళ్లతరబడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కూనవరం మేజర్ డ్రెయిన్‌లో ఓల్డ్ అయినాపురం.. మరికొన్ని డ్రెయిన్లు కలుస్తాయి. ఇవన్నీ కూనవరం స్ట్రెయిట్‌కట్ డ్రెయిన్‌గా గచ్చకాయలపోర సముద్ర తీరానికి చేరుతాయి. సుమారు 30వేల ఎకరాల్లోని ఆక్వాచెరువులు, పంటలను ఆనుకుని ఉన్న చిన్నచిన్న డ్రెయిన్ల నుంచి నీరంతా కూనవరం డ్రెయిన్‌లో కలిసి సముద్రంలోకి చేరాలి.

మత్స్యకారుల గగ్గోలు..

కొన్నేళ్లుగా ఈ డ్రెయిన్ సముద్రంలో కలిసే చోటు మొగ ఇసుకమేటలతో పూడికపోయింది. ఇక్కడి మొగ నుంచి సముద్రపు నీరు ఆటుపోట్లుకు పక్కనే సుమారు మూడువేల ఎకరాల్లో విస్తరించి ఉన్న సముద్రపు పర్రలోకి వస్తూ ఉంటే మత్స్యసంపద చేరుతుంది. దీంతో మత్స్య సంపద లేక 15 వేల మంది మత్స్యకారులకు జీవనోపాధి కోల్పోయారు. చాలామంది వలస వెళ్లిపోతున్నారు.

అన్నదాతల ఆవేదన

డ్రెయిన్‌లోని నీరు సముద్రంలోకి వెళ్లకపోవడంతో ఏటా వేల ఎకరాల్లో పంట ముంపునకు గురవుతోంది. చాలామంది ఖరీఫ్‌లో సాగు చేయడం లేదు. కూనవరం డ్రెయిన్ గట్లతోపాటు కాట్రేనికోనలో సముద్రపు పర్ర గట్లు సైతం ఎక్కడికక్కడ పాడయ్యాయి. కాట్రేనికోన నంబరు-2 డ్రెయిన్ పర్రలో కలిసే రేవువారిపేట వద్ద గతంలో తలుపులు ఉండేవి. అవి పాడవ్వడంతో సముద్రపు ఆటుపోట్లుకు ఉప్పు నీరంతా పంటబోదెలు, చేలల్లోకి చేరుతోంది. పంటలు, కొబ్బరిచెట్లు పాడవుతున్నాయి. గచ్చకాయలపోర నుంచి కొత్తపాలెం వరకు పర్ర గట్టుకు మరమ్మతులు చేయడంతో పాటు డ్రెయిన్లు, కాలువలకు లాకులు, తలుపుల వ్యవస్థను ఏర్పాటుచేయాలని రైతులు కోరుతున్నారు.

ఎండిపోయిన సముద్రపు పర్ర

వేల మందికి తీవ్ర నష్టం

సముద్రపు పర్ర, మొగను నమ్ముకుని చేపలవేటతో జీవనం సాగించే వేల మంది మత్స్యకారులు అయిదారేళ్లుగా తీవ్రంగా నష్టపోతున్నారు. చేపలు దొరకని పరిస్థితి ఏర్పడింది. మత్స్యకారులు వలస వెళ్తున్నారు. **-నాగిడి నాగేశ్వరరావు(కాట్రేనికోన), దండుప్రోలు సత్యం(పల్లం)**

త్వరలోనే పనులు చేపట్టేలా చర్యలు

కూనవరం డ్రెయిన్ రాఘవుల పేట నుంచి గచ్చకాయలపోర వరకు 2.2 కిలోమీటర్ల మేర డ్రెడ్జింగ్ పనులు చేయించాం. ఇంకా 400 మీటర్ల పనులు చేయించాల్సి ఉంది. రెండు మార్గాల్లో తవ్వేలా రూ.కోటి అంచనాతో ప్రతిపాదనలు పంపించాం. **-కిషోర్, డీఈ డ్రెయిన్స్ ముమ్మిడివరం**

అమృతమూర్తికి అశ్రుతాంజలి

కీ॥శే॥ శ్రీమతి నామాల లక్ష్మి గారు
W/o కీ॥శే॥ నామాల సుబ్బారావు, ఏడిద
మరణం: 20-02-2026
మా అందరికీ ప్రేమ, ఆప్యాయతను పంచి, మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మా ఇంటి దైవం కీ॥శే॥ శ్రీమతి నామాల లక్ష్మి గారి మరణంనకు చింతిస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కుటుంబసభ్యులు
పెద్దకార్యం: ది.02-03-2026 సోమవారం, మండపేట, విజయలక్ష్మినగర్ మొదటి వీధిలో రైస్‌మిల్లు అసోసియేషన్ వెనుక మా స్వగృహమునందు జరుగును.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

రాజమండ్రి అపెక్స్ హాస్పిటల్‌లో అధునాతన రోబోటిక్ సర్జరీలు
రోబోటిక్స్‌తో జరిగే ఆధునిక శస్త్రచికిత్సలు
జనరల్ సర్జరీ | గైనకాలజీ | యూరాలజీ | క్యాన్సర్ | థైరాయిడ్
APEX HOSPITALS ప్రకాష్ నగర్, రాజమండ్రి
Dr. Nitin Rimmalapudi, M.S. Robotic Surgeon
అపాయింటుమెంట్ కొరకు సంప్రదించండి 93 922 922 00 సోమవారం నుండి శనివారం

డెల్టా క్యాన్సర్ సెంటర్
A Unit of Rajamahendri Healthcare Private Limited
క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించండి. సురక్షితంగా జీవించండి.
నిష్ణాతులైన వైద్య నిపుణులు అత్యాధునికమైన సాంకేతికతతో

సర్జికల్ ఆంకాలజీ | మెడికల్ ఆంకాలజీ | రేడియేషన్ ఆంకాలజీ
వెంకటేశ్వర నగర్, రాజమండ్రి. 9 613 613 613

OAKWOOD THE RAJAHMUNDRY SCHOOL
DAY-CUM RESIDENTIAL Affiliated to CBSE, New Delhi. Affiliation No.130285
WALK - IN - INTERVIEW
We are looking for passionate, dedicated and enthusiastic teachers to join our dynamic educational team to teach in CBSE curriculum. If you have love to teach and inspire students, we would like to hear from you.

Category	Requisite Criteria	Pay Scale
Preparatory Stage (All Classes) (Nursery - II)	Montessori trained	18,000 – 20,000
Foundational Stage (III-V) (All Subjects)	Graduated with B.Ed / Experienced	25,000 – 30,000
Middle Stage (VI-VIII) (All Subjects)	Graduated with B.Ed / Experienced	30,000 – 35,000
Secondary Stage (IX & X) (All Subjects)	Graduate or Post Graduate with B.Ed / Experienced	40,000 – 50,000
Extra-Curricular Activities Skating, Karate, Yoga, Dance, Art & Craft	Certified and Trained	15,000
P.E.T / Coaches	Graduate with BPED	20,000 – 25,000
Librarian	Bachelor Degree in relevant field	20,000
Receptionist	With Good communication skills	20,000 – 25,000
DTP Operator	Ability to type Telugu, Hindi & English	20,000 – 25,000
Computer Faculty	Master degree in computers / MCA	25,000 – 30,000
Record Assistant	Any Graduate / Experienced	15,000 – 20,000

Interested Candidates with English Medium Background may walk-in-interview between 10 AM and 4 PM from 22.02.2026 to 28.02.2026 (Sunday to Saturday)
For details contact:
OAKWOOD THE RAJAHMUNDRY SCHOOL
Bijapuri Township, Diwancheruvu, Rajahmundry, East Godavari District.
Cell : 9347428883, 9347428884, 9393222888, 9705400089
Website : www.oakwoodrjy.co.in, e-mail : oaksrjy@yahoo.com

(c) eenadu

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

RJY, కంబాలచెరువు లలితా జ్యూలరీ ప్రక్కన రన్నింగ్ రెస్టారెంట్ టేక్ అవే. సిట్టింగ్ (స్విగ్గి, జొమోటో) సదుపాయాలతో పాటు ఫర్నిచర్, వంట సామాగ్రితో అమ్మకం. 9963289389.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

ARCHITECT & ENGINEERS

బిల్డింగులకు ప్లాన్సు-అప్రూవల్స్. కాంట్రాక్ట్ పద్ధతిపై బిల్డింగ్స్ కన్‌స్ట్రక్షన్ చేస్తాం. శ్రీవేంకటేశ్వర ఆర్కిటెక్చరర్స్, G.D.వాసు, Ex.ఇరిగేషన్ Dept, Rjy, రావులపాలెం, 9866913553

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఎక్కడ ఉన్నా ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. 50 లక్షలు లోపు, అయోధ్య కో ఆపరేటివ్ బ్యాంక్. ✆ 93969 99669.

అన్నిరకాల లోన్స్ ★No CIBIL, CIBIL కరెక్షన్ చేయబడును. ఇళ్ళు, స్థలాలు, పొలాలు, ఇతర ప్రోపర్టీలపై & రిటైర్డ్ పెన్షనర్లకు ప్రైవేట్ ఫైనాన్స్ ఇప్పిస్తాం. 7671885932

ఉద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులు, వ్యాపారస్థులకు కేవలం 1రూ వడ్డీతో 5 లక్షల వరకు ఋణాలు. నోట్: సిబిల్ స్కోర్ బాగా ఉండవలెను. Contact: 90002 54511.

INDUSTRY

రైసుమిల్లు అమ్మకం
కాకినాడ జిల్లా, కిర్లంపూడి దగ్గర రాజుపాలెం గ్రామంలో గల 4 ton Capacity రైసుమిల్లు అమ్మకమునకు కలదు.
99517 33334

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ఆన్‌లైన్ వాస్తు-జ్యోతిష్యం చెప్పబడును మరియు నేర్పించబడును. ట్యూషన్ క్లాసులు ప్రారంభం. శ్రీ వేంకటేశ్వర వాస్తు జ్యోతిషాలయం, Rjy, రావులపాలెం, ✆ 9866913553.

REAL ESTATE

GENERAL

కాకినాడ, మాధవపట్నం హైస్కూల్ రోడ్‌లో DTCP, వెస్ట్ ఫేసింగ్, 240 చ||గ||లు & సర్పవరం జంక్షన్‌లో 2 బెడ్‌రూమ్ ఫ్లాట్ అమ్మకము. Cell: 96181 45720.

పెద్దాపురం మండలం, దివిలి, మెయిన్‌రోడ్ ప్రక్కన 455 చదరపు గజాలలో గల G+1 షాపింగ్ కాంప్లెక్స్ మరియు 3BHK హౌస్ అమ్మబడును. ✆98660 22884

గుంటూరుసిటీలో, గోరంట్ల లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ఫ్లాట్లు అమ్మదలచిన వారు సంప్ర: 9399955545.

పెద్దాపురం గుర్రాల సెంటర్, నవోదయ స్కూల్ దాటిన తరువాత విల్లాస్ 35 లక్షలలో, కాకినాడ పల్లంరాజునగర్‌లో 450 గజాల స్థలం అమ్మకం. ✆ 9550058067

ఖండపల్లి గ్రామంలో కాముట్ల వీధిలో డబుల్ స్టేర్ బిల్డింగ్ క్రింద నివాసం, పైన షాపు అమ్మకము గానీ, అద్దెకు గానీ కలదు. Cell: 9392122526.

కాకినాడ కరణంగారి సెంటర్ W/F 430గ|| బిల్డింగ్ మరియు కాకినాడ తోట సుబ్బారావునగర్ రోడ్ No.2లో N/E కార్నర్ 375 చ||గ|| డిటిసిపి లేఅవుట్ స్థలం అమ్మకం. నో మీడియేటర్స్, 9959352789, 9951476589

FLAT FOR SALE

KAKINADA CITY

Kakinada, Sarpavaram, East & West Facing Luxury New Flats for Sale. Very Near to Main Road, Loan available. ✆ 97010 01555.

Kakinada Rayudupalem Jn. Opp: Pruthvi Toyota, Nr. Apsp Main Road 3BHK Flats 1319 & 1373 Sft, E&W Total 60Flats Handover by October. ✆ 7702484433.

Kakinada Opp: APSP 2Km from SRMT Mall, Brand New 2&3 BHK Flats, 5Acrs Gated Comm. Ready fr interiors starts from 48L. Loans Avl. Ph: 7702564433.

Premium Luxury Flats for Sale 2 BHK 42 Lakhs, 3 BHK 55 Lakhs Contatct: Cell: 98482 66054

ALPHA ENCLAVE

❖ Deluxe Flats For Sale
❖ 1472 SFT, 3BHK
❖ E/F, 100% Vaastu
❖ Park View
❖ RERA Registered
Ready to occupy
Price 66 lakhs
Durga Vidyut Nagar, Road No.2, Kakinada.
Cell: 91777 32888

స్మార్ట్ సిటీ కాకినాడ, గేటెడ్ కమ్యూనిటీ 2BHK 50L/ 3BHK 65L ఫ్లాట్ విత్ ఫర్నిచర్, మున్సిపల్ వాటర్, RO, ఫ్రీ రిజిస్ట్రేషన్, రెడీటు అక్యుపై. ✆ 9247612222

కాకినాడ, శశికాంత్‌నగర్ భాష్యం స్కూల్ దగ్గర ఈస్ట్ & వెస్ట్ 2 BHK, 1100Sft. ఫ్లాట్స్ రెడీ టు అక్యుపై Cont: 98664 71586, 99890 32029

రెడీ టు అక్యూపై. కాకినాడ, గాంధీనగర్, రెడ్‌క్రాస్ స్ట్రీట్‌లో 1800Sft. ఈస్ట్&సౌత్ ఫేసింగ్, సెమిడీలక్స్ న్యూఫ్లాట్స్ అమ్మకం. ✆ 9989032029, 9640329999

కాకినాడ, సత్యప్రసన్ననగర్‌లో దేవి మల్టీప్లెక్స్ వెనుక చిలుకూరి టవర్స్ 2nd ఫ్లోర్ F3 (3BHK), F2 (1BHK) ఫ్లాట్స్ కార్ పార్కింగ్‌తో అమ్మకం/అద్దెకు. ✆ 9885514323

RAJAMAHENDRAVARAM CITY

3 BHK (1600 Sft) N/S facing Deluxe flats for sale at Road No.7, Vidhyuth Colony, AVA Road, Rjy. ✆ 98481 98565.

★★★ రాజమండ్రిలో 83 గజాలు 2BHK హౌస్ 38 లక్షలకే ★ దివాన్‌చెరువులో గజం 7999/- ★ ఎయిర్‌పోర్ట్ దగ్గర 7499/-. ✆ 97044 25384

రాజమండ్రి మోరంపూడి గాదాలమ్మ టెంపుల్ దగ్గర కొత్త E/F & W/F, 1100Sft, 2BHK ఫ్లాట్లు లిఫ్ట్, కారు పార్కింగ్‌తో అమ్మకం. ✆ 96769 19992

RJY, E/F 1st ఫ్లోర్ 3 B/R కార్ పార్కింగ్, లిఫ్ట్ తో అమ్మకం. లలితానగర్, హరిపురం ఎదురుగా, కోరుకొండ రోడ్, మార్కెట్ యార్డ్ వద్ద. సెల్: 83338 79455.

RAJAMAHENDRAVARAM RURAL

READY TO OCCUPY FLATS IN DOWLESWARAM

2BHK - 1040 SFT
3BHK - 1240 SFT
for more details
93461 88997
62810 41205
95424 86687

GENERAL

రాజమండ్రి, పిడింగొయ్యి, Near వెంకటేశ్వర మార్కెట్, ఇందిర ప్రియ రెసిడెన్సీలో 2 BHK ఫ్లాట్ అమ్మబడును. కాంటాక్ట్ 94413 89499, 77025 90027.

2BHK గ్రౌండ్ ఫ్లోర్‌లో 850 sft తో పోర్షన్ అమ్మకము నకు కలదు సూర్య రెసిడెన్సీ G2, వివేకానంద నగర్, నియర్ అచ్యుతాపురం రైల్ గేటు, కాకినాడ. Phone No: 9849147417

HOUSE FOR SALE

KAKINADA CITY

కాకినాడ అశోక్‌నగర్ మల్లిపూడివారి వీధిలో GPT గేటును చేర్చి ఉన్న 273 గజాల్లో S/F 2 అంతస్తుల బిల్డింగ్ అమ్మకమునకు కలదు. Cont: 900027 6887

కాకినాడ, గంగనాపల్లి SKS మెగా టౌన్‌షిప్ రోడ్ నెం.1, ప్లాట్ నెం.10, E/F, 338 చ||గ||లో డూప్లెక్స్ బిల్డింగ్ అన్నివసతులతో అమ్మకం. నోబ్రోకర్స్, ✆ 9398963277

కాకినాడ, అశోక్‌నగర్, గోకులం ఏరియాలో గ్రూప్‌హౌసింగ్‌కు అనువుగా ఉండే D.No. 68-6-3/A అప్రూవ్డ్ లేఅవుట్, ప్రశాంత వాతావరణంలో 400 చ||గ||లలో ఇల్లు అమ్మకం. గజం 65K, Cont. Cell: 94948 36305.

KKD తూరంగి శుభకంటేటి దగ్గర హైవేకిచేర్చి కుడా అప్రూవ్డ్ లేఅవుట్లో 2BHK ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ ఓపెన్‌ప్లాట్స్ అమ్మకం. 80% బ్యాంక్ లోన్ 9676717778

కాకినాడ రాయుడుపాలెంలో ఇండివిడ్యువల్ హౌసెస్, విల్లాస్ గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్నవి 80% బ్యాంక్ లోన్ స్పాట్ రిజిస్ట్రేషన్ ✆ 96767 17778.

PITAPURAM

గొల్లప్రోలులో మాధురి విద్యాలయ స్కూల్ రోడ్, NH-216 దగ్గరలో 139 చదరపు గజాల్లో డాబా, పెంకుటిల్లు అమ్మకమునకు కలదు. Contact: 86866 67007.

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి శంభునగర్‌లో N/E కార్నర్ 345 చ||గ||లో గల బిల్డింగ్ అమ్మకమునకు కలదు. Contact Cell: 99482 98794.

రాజమండ్రి ఆల్‌బ్యాంక్‌కాలనీ, V.L.పురం 60 అ|| రోడ్ చేర్చి, ITC ఖాళీస్థలం ఎదురు S/F 280 గజాల్లో 2 అంతస్తుల బిల్డింగ్ అమ్మకము. Cont: 9391381336, 90002 76887

రాజమండ్రి కోర్లమ్మపేట, సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ దగ్గరలో D.No:21-7-1 సౌత్ ఫేసింగ్ 150 చ||గ|| ఇల్లు అమ్మకం. Contact Cell:94400 00214

RJY, HBకాలనీ, E/F 267Sqy, 1Sqy 40K, ది.చెరువు N/F 267Sqy 8K; సీతంపేట S/F 220Sqy. 90L, మల్లయ్యపేట W/Fహౌస్ 70L. 6303958668

రాజమండ్రి ఇస్కాన్ టెంపుల్ దగ్గరలో 35,000/- రెంట్ వచ్చే 6 పోర్షన్ల N/F బిల్డింగ్ 70 లక్షలకు అమ్మకమునకు కలదు. సంప్రదించండి: 77996 42333

RAJAMAHENDRAVARAM RURAL

RJY, హుకుంపేట శివాలయం వీధిలో 380 చ||గ|| లలో 3 BHK డూప్లెక్స్ విల్లా N/F అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆98492 45886.

RJY, రాజవోలులో 150 గ|| E/F కొత్త ఇల్లు, DTCP, 45 లక్షలు మాట్లాడుకోవచ్చు & W/F 166, 145 గ|| బిల్డింగ్స్ DTCP అమ్మకం. బొమ్మూరు, రాజవోలులో స్థలాలకొరకు ✆ 9515411588

రాజమహేంద్రవరం దివాన్ చెరువు ఫ్రూట్స్ మార్కెట్ దగ్గర గేటెడ్ కమ్యూనిటీ, ప్లాట్ 61, స్మార్ట్ సిటీ E/F ఇండివిడ్యువల్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 9848633433

GENERAL

KKD, కరణంగారిసెంటర్ దగ్గర 100 చ॥గ॥ E/F Duplex Building, పిఠాపురం హైవే దగ్గర W/F 360 చ॥గ॥స్థలం అమ్మకం. 9989801618

రామచంద్రపురం(కోనసీమ జిల్లా), బ్రాడీపేట వినాయకగుడి పక్కన పోతులవారి వీధిలో సత్యసాయి మందిరంఎదురుగా 208 చ||గ||లోగల 2 పోర్షన్ల డాబా ఇల్లు అమ్మకానికి కలదు. ✆ 94945 47793.

LAND FOR SALE

PEDDAPURAM

పెద్దాపురం మం. కట్టమూరు నందు సుమారు 11 ఎకరాలు ఏకప్రతిగల మెరక వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు. వివరములకు సంప్రదించండి: 7993399633

RAJAMAHENDRAVARAM RURAL

కడియం మండలం, మాధవ రాయుడుపాలెం పరిధిలో పేపరు మిల్లు వెనుక 3 1/2 ఎకరముల భూమి వ్యవసాయం మరియు పరిశ్రమలకు అనువైనది అమ్మకం. ✆7702691117

GENERAL

Kakinada Tilak Street Near Cinema Road, Commercial Land 656 Sqft Yards for Sale. Ph: 9840027567.

సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా - 15 ఎకరాల కొబ్బరి తోట, 2 బోర్లు, డ్రిప్, NH-16 కి దగ్గరలో, ఫ్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సంప్రదించవలసిన కాంటాక్ట్ నెంబర్: 97043 22999, 73372 28262.

కాకినాడకి దగ్గర కరకుదురులో రోడ్‌కు ఆనుకొని 1.50 ఎ|| పొలం అమ్మకం. ఇండ్ల స్థలాలు, కమర్షియల్‌కు అనువుగా ఉంటుంది. ✆ 9491800990, 9493804766

ప్రత్తిపాడు బస్‌స్టాండ్‌కి దగ్గరలో జగనన్న కాలనీకి చేర్చి 2.25 ఎకరముల పొలం అమ్మకమునకు కలదు. కాలేజీలకు/ స్కూల్సుకు అనువైనది. Cell: 9248836525

పొలము అమ్మబడును
నెల్లూరు జిల్లా, మనుబోలు మండలం, కాగితాలపూరు గ్రామములో 48 ఎకరముల ఒకటే బిట్టు పొలము అమ్మబడును. నెల్లూరు నుండి 30 కిలోమీటర్లు, గూడూరు నుంచి 10 కిలోమీటర్లు, కాగితాలపూరుకి 3 కిలోమీటర్ల దూరంలో పొలము ఉన్నది. రొయ్యల పెంపకమునకు, చేపల పెంపకమునకు, వరి పైరుకు అనువైనది. కనుపూరు చెరువు, మంచి నీటి సౌకర్యము కలదు. సముద్రపు బ్యాక్ వాటర్ సౌకర్యము కలదు. 20 అడుగుల లోతులో ఉప్పు నీళ్లు గల పొలము అమ్మబడును.
96030 83545
77803 43329

PLOT FOR SALE

KAKINADA CITY

308 Sq.yards West facing Commercial site for Sale/Lease at Karanamgari Junction, Kakinada. Cont: 94458 00581, 73933 40994.

కాకినాడ, శాంతినగర్ ఓల్డ్ పోస్టాఫీస్ వీధిలో 666.66 చ.గ. సౌత్‌ఫేసింగ్ Open Site అమ్మకము కలదు. అజ్జరపు హోమ్స్, ✆ 8885551614, 9989188488

కాకినాడ RTO ఆఫీస్ దగ్గరలో శశికాంత్‌నగర్‌లో E/F 230 గ|| స్థలం, 140 గ|| N/F స్థలం, మెయిన్‌రోడ్‌కి దగ్గరలో స్థలాలు అమ్మబడును. Cell:8074333848

KAKINADA RURAL

కాకినాడ అచ్చంపేట
6 లైన్లు జంక్షన్‌కు 4 KMలో
కేవలం చ॥గజం
6,999/- లు మాత్రమే.
స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి రిజిస్ట్రేషన్ ఫ్రీ
ఫ్రీ సైట్ విజిట్
6303052488

కాకినాడ, వాకలపూడి, రామకృష్ణానగర్ 4వ వీధిలో వెస్ట్ ఫేసింగ్ 300 చదరపు గజాల స్థలం అమ్మకమునకు కలదు. Cont: 88861 97111, (నో మీడియేటర్స్).

కాకినాడ-అచ్చంపేట 6-లైన్ల జంక్షన్‌కు 4 Kmలో కేవలం చ||గజం 6999/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి రిజిస్ట్రేషన్ ఫ్రీ. Cell: 7702566088

కాకినాడ రూరల్ గొంచాలమీదుగా సామర్లకోట వెళ్ళే రోడ్డు ప్రక్కన E/F ప్లాట్లు కలవు. వాకలపూడి శ్రీనివాసానగర్ నందు 300 గ॥లు W/F ✆ 9492123355.

కాకినాడ, గంగనాపల్లిలో వేదపాఠశాల ఎదురుగా తూర్పు ఫేసింగ్ 238 చ||గ|| (33x65) మరియు 200 చ||గ|| (30x60) స్థలములు అమ్మకం. సంప్ర: 9948664161

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి నారాయణపురంలో KSN ఇండోర్ స్టేడియం దగ్గర నార్త్ ఫేసింగ్ 500 చదరపు గజాలు అమ్మకమునకు కలదు. Cont: ఫోన్/వాట్సాప్: 80748 57055.

రాజమండ్రి కోరుకొండరోడ్ P&Tకాలనీ పెట్రోల్‌బంక్ ప్రక్కవీధిలో 626 చ||గ|| స్థలం & లక్ష్మీవరపుపేటలో 3BHK ఫ్లాట్ 1460Sft. అమ్మకము. ✆ 9494233889

రాజమండ్రి AVA రోడ్, J.N.రోడ్ మధ్యలో శ్రీనివాస్‌నగర్‌లో W/F, 234 చ||గ|| (35x60) స్థలం అమ్మకమునకు కలదు. నో మీడియేటర్స్ Cell: 91601 41627

రాజమండ్రి J.N. రోడ్, వెంకటేశ్వరనగర్‌లో DTCP అప్రూవ్డ్, W/F, 245 చ||గ||లు స్థలం అమ్మకం. ✆ 73308 71509, 98487 30306.

రాజమండ్రి, శ్యామలా నగర్, ఓంకారవీధిలో 200 చ||గ||ల స్థలము అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. ✆ 93706 00475.

రాజమండ్రి ఎయిర్పోర్ట్ రోడ్, స్థానిక కోలమూరు గ్రామం, మెయిన్‌రోడ్ చేరువలో 300 గజాల ఇండ్ల స్థలాలు అమ్మకమునకు కలవు. Contact: 63057 04648.

రాజమండ్రి V.L.పురం మోడల్ కాలనీ, NH-5కి అతిదగ్గరగా వెస్ట్ ఫేసింగ్ 520 చ||గ||ల స్థలం అమ్మకం. Contact: 98850 72992, 80991 91919.

రాజమండ్రి To వైజాగ్ వెళ్లే హైవేను ఆనుకొని దివాన్‌చెరువు పద్మ గైట్ కాలేజీకి ఎదురుగా బ్రిడ్జి కౌంటీని ఆనుకొని ఉన్నది, GSL కాలేజ్ దగ్గరలో E/F వెయ్యి గజాలు చొప్పున 3 ప్లాట్లు ఉన్నవి. చుట్టూ అపార్ట్మెంట్లు, హాస్టల్స్ గజం 1కి రూ.30 వేలు. 9848183683, 8686635567

RAJAMAHENDRAVARAM RURAL

RJY గాడాల ఎయిర్పోర్ట్ రోడ్‌కి దగ్గరలో DTCP అప్రూవ్డ్ లేఅవుట్‌నందు W/F 127.77 చ॥గ॥ స్థలం అమ్మకమునకు కలదు. బ్యాంక్‌లోన్ కలదు. 9515053171

RAJANAGARAM

ఓనర్ డైరెక్ట్‌గా అమ్మే రెసిడెన్షియల్ ప్లాట్లు రాజానగరం మండలఆఫీస్ వెనుక, డీటీసీపీ అప్రూవ్డ్ లేఅవుట్‌లో స్థలాలు అమ్మకం. 96668 94019, 93980 83034

TUNI

తుని, D.మార్ట్ ప్రక్కన మున్సిపల్ లే-అవుట్ 40x60 స్థలములు 265 చ||గ|| x 4. అమ్మకంనకు కలవు. నో బ్రోకర్స్. ✆ 98485 82586, 92474 69099.

తుని, D.మార్ట్‌కి ఎదురుగా NH.5కి ఆనుకొని 3500గజాలు (60x600) కమర్షియల్ స్థలము అమ్మకంనకు కలదు. నోబ్రోకర్స్. ✆ 98485 82586, 92474 690

GENERAL

Kakinada, Turangi Royal Homes, Layout Guda Appr. Plots. 10 Min from Jaganaikpur Bridge & Msn Charties 160 Yds, House Const. Owner. Ph: 8885553986.

రెస్టారెంట్స్, హాస్పిటల్స్, కళ్యాణమండపం, షోరూంలకు 4 లైన్లు రోడ్డు ఆనుకొని
COMMERCIAL PLOTS & RESIDENTIAL PLOTS
ఫ్రీ విజిట్‌కై
96031 94449

కాకినాడ డెయిరీఫారం సెంటర్, మెడికల్ ఎంప్లాయీస్ లేఔట్, సాయిబాబా గుడివద్ద రోడ్ ఫేసింగ్ 292 చ||గ|| స్థలం అమ్మకం. 9848231348, 9177660009

కాకినాడ, ఉండూరు DTCP లేఔట్, SVR నగర్ 249 చ॥గ॥ (నార్త్ వెస్ట్ రోడ్స్), 198 చ॥గ॥ (ఈస్ట్ రోడ్) Rs.9,000/- Per Sft. అమ్మకం. ✆ 9444051599

తూ.గో.జిల్లా, రావులపాలెం దగ్గర ఆత్రేయపురంలో తూర్పుఫేసింగ్ 638 చ||గ|| (33అ x 174 అ) స్థలం అమ్మబడును. ✆ 8019185145, 9393872125

GSL ఎదురుగా డబ్బులు అవసరం కలిగి 322 చ॥గ॥ E/F & కొంతమూరు 2 BHK 1220 Sft తక్కువ ధరకు ఇవ్వబడును. Cell: 8977617777

RJY, Rs.15/-వేలకే ఒక గజం, ని.మోరంపూడి-రాజానగరం షైవే ఫేస్ & కోలమూరు ఎయిర్‌పోర్ట్ దగ్గర బ్యాంక్‌లోన్‌తో, నెక్స్ మంత్ రేట్ పెరుగుతుంది. 7674833422

స్థలం అమ్మకం
ADB రోడ్డు, రంగంపేట మండలం, నాయకంపల్లి దగ్గర గల PMK DISTILLERYS ఎదురుగా ఉన్న 903 గజాల నార్త్ ఈస్ట్ కార్నర్ DTCP అప్రూవ్డ్ సైట్ అమ్మకం.
95815 15315

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

కాకినాడలో 30 సెంట్లు (1457 చ॥గ॥)లో 8000 చ॥అ॥ మొత్తం లేదా విడిగా నెలకు లక్షపైగా అద్దెలు వచ్చే కమర్షియల్ గొడౌన్ అమ్మకం. 9949343008

LEASE

GENERAL

స్థలము అద్దెకు
రాజమండ్రి - కాకినాడ ADB రోడ్డు కు ఆనుకొని వాలు తిమ్మాపురం - RB పట్నం జంక్షన్ల మధ్య 3500 చ.గ.లు ఏక మొత్తంగా కానీ, విడివిడిగా కానీ అద్దెకు ఇవ్వబడును.
✆ 9866 55 1347
9866 45 6985

WANTED

GENERAL

RJYకి 100K.M పరిధిలో పరిశ్రమకి ఎలక్ట్రిసిటి సబ్‌స్టేషన్ దగ్గరలో 20 నుండి 30 ఎ||ల మెరక భూమి తక్కువ రేట్లులో కావలెను. ✆ 9849598274.

PROPERTY FOR SALE

GENERAL

కాకినాడలో 2 BHK బిల్డింగ్ వెస్ట్ ఫేసింగ్ అమ్మక మునకు కలదు. వెంటనే సంప్రదించండి. ఫోన్ : 97437 22466.

TO LET

రాజమండ్రి, P&Tకాలనీ, ఇంద్ర అపార్ట్మెంట్ దగ్గర, కోరుకొండ రోడ్‌లో డబుల్ బెడ్‌రూమ్, ఫస్ట్ ఫ్లోర్, ఇండివిడ్యువల్ హౌస్ అద్దెకు కలదు. Cell: 99491 35943.

COMMERCIAL

Commercial Space for Rent. 1175 + 1175 (Total : 2350 Sft.), Main Road, Tanuku, Contact Cell: 98491 95699, 93925 85699.

కాకినాడ జిల్లా, జగ్గంపేట, Nr. కృష్ణవరం టోల్‌గేట్ NH-16 ఫేసింగ్ 3 ఎ|| స్థలంలో 4000 Sft. గొడౌన్ 75 HP పవర్, పార్కింగ్‌తో అద్దెకు. 99890 41637.

రాజమండ్రి, మెయిన్‌రోడ్, పెద్ద మసీదు పక్కన 400 sft గ్రౌండ్ ఫ్లోర్ షాపు (పాత సంగీత మొబైల్స్ ఉన్న షోరూం) అద్దెకు కలదు. ✆ 78424 28888.

రాజమండ్రి J.N.రోడ్, J.K.గార్డెన్స్ దగ్గర శ్రీరామ్ సూపర్ మార్కెట్ పైన 1st ఫ్లోర్ 700 Sft. కమర్షియల్/ ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. Cell: 96669 73573

COMMERCIAL TO-LET
2700 SFT Each Floor, Ground & 1st Available. Suitable for Showrooms.
98661 30203

రాజమండ్రి మెయిన్‌రోడ్, టౌన్‌హాల్ రోడ్‌లో కోడూరి ఫైట్స్ నందు 13Ft. x 22Ft. 276 అ||లు షాపులకు, ఏజెన్సీలకు, ఆఫీసులకు అద్దెకు. 7893917043, 7680962992

రాజమండ్రి, బొమ్మూరు GPR రోడ్డులో 3600 Sq.ft. (40x90 కొలతలతో) గొడౌన్ అద్దెకు కలదు. Contact Cell: 93940 79375.

రాజమండ్రి తిలక్‌రోడ్, SBI దగ్గర నార్త్, ఈస్ట్ కార్నర్ 1st ఫ్లోర్ 1700 sft, 2nd ఫ్లోర్ 1700sftతో ఆఫీసులకు, హాస్పిటల్స్‌కు అనుకూలమైనది అద్దెకు 99497 55669

అమలాపురం, పుల్లయ్య రామాలయం సెంటర్లో G+1 గల 2450 చదరపు గజముల కమర్షియల్ బిల్డింగ్ విశాలమైన పార్కింగ్‌తో అద్దెకు. 9676115339, 9391725999

రూరల్ బ్యాంకులకు, క్వార్టర్లకు, ఆఫీసులకు ఉపయోగపడే విధంగా ఉన్న ఇల్లు బొమ్మూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ వద్ద అద్దెకు కలదు. వివరాలకు సంప్ర||: 96184 87653.

పెద్దాపురం, జగ్గంపేట రోడ్‌లో ఎకరం స్థలంలో 105'x90' షెడ్ 75 HP కరెంట్‌తో మినపగుండు మిల్లు, వేపినపప్పు మిల్లు మెషినరీతోగాని, వేరే యూనిట్ రన్ చేసుకోవడానికి గాని, గొడౌన్‌లకు అద్దెకు ఇవ్వబడును. ✆ 8106941678

RJY, రాజా థియేటర్ వెనుక P&T కాలనీలో 3 ఫ్లోర్స్ ఒక్కొక్కటి 1150Sft. లిఫ్ట్ కార్ పార్కింగ్‌తో కమర్షియల్‌గా అద్దెకు. 9346435874, 9848337936

కాకినాడ, సర్పవరం జం|| మెయిన్‌రోడ్‌లో S/W కార్నర్ 3 ఫ్లోర్స్ కమర్షియల్ బిల్డింగ్ షోరూమ్, రెస్టారెంట్, షాప్స్, బ్యాంక్, ఆఫీస్, క్లినిక్‌లకు అద్దెకు. ✆ 99493 43008

కమర్షియల్
రాజమండ్రి దానవాయిపేటలో ఇన్సూరెన్స్, ఫైనాన్స్, బ్యాంక్స్, ఇన్‌స్టిట్యూట్స్, ఆఫీసులకు, స్కిన్ & డెంటల్ హాస్పిటల్స్‌కు అనుకూలమైన 1600 SFT, సెల్లార్ పార్కింగ్‌తో 1st ఫ్లోర్ నందు అద్దెకు కలదు.
Cell: 83673 36739

SECOND SALE

ఫ్యాన్సీ షాప్‌లోని సరుకు హోల్‌సేల్‌గా అమ్మబడును. Contact Cell: 94401 76652, 73375 93119.

JOBS

Wanted Marketing Executives in Rajahmundry, Kakinada Areas. Salary 18,000 to 20,000. Lakshmi Sanjani Garments. Send resume to whatsapp Cell: 95050 66887.

WANTED Telecallers & Admission Counsellor for reputed organisation. AVA Road, Rjy, MinimumQua: Any Graduation. 90636 44405

Immediate openings for Customer Service Executives and Branch Managers in Cherukuri Group. Job Location: Andhra Pradesh. Quali: Min. Degree. Salary: Attractive Salary+ Incentives, Call: 9885206666, E-mail ID: hr@cherukurigroup.org.

Wanted A/C Technicians, Assistants & Helpers. Qlf : ITI /10th/Inter. Exp & Freshers are preferable. ✆ 9494992999, 9392444199

Wanted Male Counselors and Admission Dept Staff Qualification any Degree, Age limit: 25to45 years having experience in Educational Oraganisations will be preferable. Salary upto: 18000/-. Working Location: Master Minds College, Rajahmundry. Contact: 92487 33370.

Job Openings-Lord Venky Pharma Pvt. Ltd., Yanam Hiring QA & QC Chemists (Fresher & Experienced), Qualificaton: B.Pharm or B.Sc(Chem), Competitive Salary and Growth. ✆ 7207248728

Job Profile: Sr. Executive (Internal Audit), Qualification: M.Com, MBA (Finance), CA Inter, CMA Inter Qualified. Experience: 1-3 Years, Location: Kakinada, Contact: 8978491188.

A reputed College in Kakinada requires Lecturers for Zoology (NEET), Botany (NEET) and Physics (JEE Mains) : ✆ 98588 95999.

Wanted sales executive 1 year experience required vennela food industries Contact Cell: 73821 02995, Amalapuram.

Wanted PRO's for Reputed Degree College in Pithapuram Attractive Salary for deserved Candidates. Cont: 97015 69236, 92906 23675.

EENADU for Advertisement Contact: 8008597607

సహకార ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆధీనంలోని సొసైటీల్లో పనిచేసే ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం దేవాలయం వీధిలోని డీసీసీ బ్యాంకు వద్ద సమ్మె చేస్తున్న సొసైటీల ఉద్యోగులకు సీఐటీయూ నాయకులు మద్దతు తెలియజేశారు. జిల్లా కోశాధికారి మలకా వెంకటరమణ, జిల్లా కమిటీ సభ్యుడు మేడిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నాలుగురోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. 2019 నుంచి ఉన్న సొసైటీ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు. జీవో 36ను తక్షణమే అమలు చేయాలని కోరారు. ఉద్యోగులు రాజు, రమణ, దేవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కమ్మ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కమ్మ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కమ్మ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (22 ఫిబ్రవరి 2026, ఆదివారం)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు **8008621414 & 9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.
● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

సాంకేతికతతో సమాజ సంక్షేమానికి కృషి

ఒప్పందపత్రాలు మార్చుకుంటున్న జేఎన్‌టీయూకే వీసీ ప్రసాద్, అధికారులు, సంస్థ ప్రతినిధులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆధునిక సాంకేతికతను సమాజ సంక్షేమానికి వినియోగించడమే జేఎన్‌టీయూకే లక్ష్యమని ఉపకులపతి సీఎస్ఆర్‌కే ప్రసాద్ అన్నారు. ఆరోగ్య రంగ ఆవిష్కరణల్లో ముందడుగు వేసేలా సిలికాన్ వ్యాలీ కేంద్రంగా పనిచేస్తున్న జూమ్ మై లైఫ్ స్టార్టప్ సంస్థతో జేఎన్‌టీయూకే అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. వీసీ ప్రసాద్, రెక్టార్ పి.సుబ్బారావు మాట్లాడుతూ ఆరోగ్య ఏఐ రంగంలో పరిశోధన, అభివృద్ధిని వేగవంతం చేయడం ఒప్పంద ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. దీని ద్వారా జేఎన్‌టీయూకే విద్యార్థులు, అధ్యాపకులకు అంతర్జాతీయ స్థాయి పరిశోధన అవకాశాలు లభిస్తాయన్నారు. జూమ్ మై లైఫ్ వ్యవస్థాపకుడు, సీఈవో శ్రీనివాస్ శ్రీపాద మాట్లాడుతూ అకడమిక్ పరిశోధన, పరిశ్రమ అనుభవం కలయిక ద్వారా గ్లోబల్ హెల్త్‌కేర్ రంగానికి ఉపయోగపడే నూతన పరిష్కారాలు అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ఆర్.శ్రీనివాసరావు మాట్లాడుతూ రెండు సంస్థల ప్రతినిధులతో కూడిన సంయుక్త కమిటీ ఈ ఒప్పందం అమలును పర్యవేక్షిస్తుందన్నారు. కార్పొరేట్, అలుమ్ని, ఇంటర్నేషనల్ రిలేషన్స్ డైరెక్టర్ స్వర్ణకుమారి, సీఎస్ఈ విభాగాధిపతి రామకృష్ణయ్య, విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

నరసన్న కల్యాణోత్సవాలకు ఏర్పాట్లు

కోరుకొండ: కోరుకొండ లక్ష్మీనరసింహస్వామివారి కల్యాణోత్సవాల్లో(తీర్థం) బందోబస్తు ఏర్పాట్లపై పోలీసు యంత్రాంగం రెవెన్యూ, పంచాయతీ అధికారులు శనివారం పరిశీలించారు. ఉత్తర మండల డీఎస్పీ వై.శ్రీకాంత్, సీఐ ఎస్వీవీఎస్ మూర్తి, ఎస్సై ఎస్.శ్రీనివాసు ఇక్కడకు వచ్చారు. రథోత్సవం జరిగే ప్రధాన రహదారి, మరమ్మతులు, కొండపైన, కింద ప్రాంతాల్లో చేయాల్సిన ఏర్పాట్లను డీఎస్పీ సమీక్షించారు. డీఎస్పీ మాట్లాడుతూ పోలీసు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామని, భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొండపైన, అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. డ్రోన్ సాయంతో ట్రాఫిక్ పర్యవేక్షిస్తామన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	18,000
పాతకాయ: గండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	18,000-21,000
కొత్త (పచ్చి) కాయ	16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారం రేటు	115-00
రిటైల్ లైవ్	142-00
డ్రెస్డ్	206-00
స్కిన్‌లెస్	234-00

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశివాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - సా॥ 7
హ్యాష్ ట్యాగ్	సా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

లూమిరైన్ కంపెనీకి అభ్యర్థులు కావలెను లైన్ సూపర్వైజర్ - Fresh/Exp., హెచ్‌ఆర్ మేనేజర్ - Exp. (MBA), అకౌంట్స్ అసిస్టెంట్ - 3 సం|| Exp., అడ్మిన్ అసిస్టెంట్, క్వాలిటీ విభాగం - బీటెక్/ డిప్లొమా(EEE, ECE), పర్చేజ్ అసిస్టెంట్ - Fresh/ Exp. బయోడేటాతో నేరుగా సంప్ర||. ✆ 70328 76262.

Kkd reputed banksలో Managersగా Salary, Incentives రిటైర్డ్ ఆఫీసర్స్, సీనియర్ సిటిజన్స్, హౌస్‌వైఫ్స్ కావలెను. 9848790024.

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

WANTED
జూనియర్ అకౌంటెంట్-1
టాలీ మరియు ఆటో మొబైల్ రంగంలో వారికి ప్రాధాన్యం.
రాజమండ్రి, రామచంద్రపురం పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు
కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్
కావలెను, బైక్ ఉండవలెను.
Cell 9676419666, 9000915775
రాజమండ్రి, ఆర్యాపురం శ్రీకృష్ణ గోశాల నందు పచ్చిపేడ, డ్రై పేడ మరియు పిడకలు లభించును.
Cell 6302586694, 8330965544

శ్రీలక్ష్మీవెంకటేశ్వర వెహికల్ ఫైనాన్స్ కొరకు ఆఫీస్ బోయ్, కలెక్షన్ బోయ్స్, 30-35 సం||గల హౌస్‌కీపింగ్ స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 96662 19999.

రాజమండ్రిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ ఆఫీసు నందు పనిచేయుటకు అనుభవం కలిగిన అకౌంటెంట్ (Male) కావలెను. Contact Cell: 80991 91919.

ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీ కాకినాడలో కొత్తశాఖ కోసం డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. వయస్సు: 35 సం||రాలు పైబడిన వారు. జీతం: 75,000/- వరకు+ ఆకర్షణీయమైన ఇన్సెంటివ్స్. సంప్రదించండి: 6361185310.

కాకినాడ ఫైడా కాలేజ్ నందు టెలీకాలర్స్(F) కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. కాల్: 73823 15999, 73820 15999

డిజైనింగ్ వచ్చిన DTP ఆపరేటర్స్ సీనియర్స్/ జూనియర్స్ కావలెను. (Page Maker, ఫొటోషాప్, Coreldraw, Illustrater etc.) Rjy, 9246657116

శాంతి ప్లాస్టిక్స్, కాకినాడలో పనిచేయుటకు సేల్స్ లో అనుభవం గల సేల్స్ గరల్స్ కావలెను. Contact Cell: 98481 62182.

కడియంలో ప్రముఖ నర్సరీలో పనిచేయుటకు అనుభవం గల అకౌంటెంట్ (Male/ Female) కావలెను. Contact Cell: 99488 36667.

డి.టి.పి. ఆపరేటర్: ఫొటోషాప్, పేజ్‌మేకర్‌లలో అనుభవం కలిగి నిడదవోలులో పనిచేయుటకు 30 సం||లలోపు వారు కావలెను. ✆ 94914 94488.

బిజినెస్ ఎగ్జిక్యూటివ్: నిడదవోలులో పనిచేయుటకు టూ వీలర్ కలిగిన 30 సం||లలోపు వారు కావలెను. Cell: 94914 94488.

అకౌంట్ అసిస్టెంట్ టాలీ, ఎక్సెల్, M.S. ఆఫీస్‌లలో నాలెడ్జ్ కలిగి తెలిసినవారు నిడదవోలులో అకౌంటెంట్‌గా పనిచేయుటకు కావలెను. ✆ 94914 94488

నిడదవోలులో ప్రముఖ టూవీలర్ షాపునందు ఎకౌంటెంట్‌గా పని చేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ కలిగి టూవీలర్‌లో అనుభవం కలిగినవారు కావలెను. ✆ 90803 24542.

ADB రోడ్డు రంగంపేట లేఅవుట్‌లో చేయుటకు అనుభవంకలిగిన సివిల్ డిప్లొమా సైట్ఇంజనీర్ & ఆఫీస్ అసిస్టెంట్ కావలెను. రాజానగరం-సామర్లకోట ప్రాంతం వారికి ప్రాధాన్యం. 63026 26576.

PAYTMలో చేయుటకు కొవ్వూరు, Rjy, కడియం, రాజానగరంలో Male స్టాఫ్ కావలెను. జీతం+ఇన్సెంటివ్‌తో 30,000 వరకు సంపాదించవచ్చు. Cell: 98660 11262.

కాకినాడలో ప్రముఖ నర్సింగ్ కాలేజ్ నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ & ఏ బాదరబందీ లేని లేడీ వార్డెన్స్ కావలెను. Contact: 92466 59903

RRR ప్రముఖ సంస్థలో పని చేయుటకు Q: డిగ్రీ లేడీస్ కంప్యూటర్, టెలికాలర్స్, రిసెప్షనిస్ట్ కావలెను. రాజమండ్రి. ✆99890 26667, 63017 16229.

రాజమండ్రిలో మా డ్రైవాష్ షోరూం నందు పనిచేయుటకు కనీసం 10వ తరగతి చదివిన యువతులు కావలెను. ✆ 9966430009, 9390278789

కాకినాడ జిల్లా, పొన్నాడ గ్రామంలో గల ప్రముఖ రొయ్యల పరిశ్రమలో పనిచేయుటకు 3 నుండి 5 సం॥ల అనుభవంగల కోల్డ్ స్టోర్ ఇంచార్జ్, మెషినరీ ఆపరేటర్లు, ప్యాకింగ్ మెటీరియల్ సూపర్‌వైజర్లు కావలెను. అర్హతగలవారు ఈ క్రింద వాట్సాప్ నంబర్‌కి బయోడేటా పంపవలెను. వాట్సాప్ నెం: 73821 42851.

గోదావరి అర్బన్ బ్యాంక్, అమలాపురం బ్రాంచ్‌లో చేయుటకు ABM, ఆఫీసర్స్, సేల్స్ ఆఫీసర్స్ M/F స్టాఫ్ కావలెను. అర్హత ఏదైనా డిగ్రీ, ఇంటర్వ్యూ 24th. ✆ 99855 98728.

విజయవాడ అన్నదానంలో శాఖాహార వంటచేయుటకు అనుభవంగల వంటమేస్త్రీ కావలెను. హిందువులు మాత్రమే. వంటసమయం: 5AM to 7PM ✆ 91004 27894.

క్రాంప్టన్ సర్వీస్ సెంటర్ నందు ఫ్యాన్స్, గ్రీజర్స్, కూలర్స్ రిపేర్ చేయడానికి ఎలక్ట్రీషియన్స్ కావలెను. 91829 37745. రాజమండ్రి కొత్తవారికి ట్రైనింగ్ ఇవ్వబడును.

హైదరాబాద్‌లో 24గ|| ఇంటిపట్టునే ఉంటు ఇంటిపని లేదా బేబీకేర్ చేయడానికి 50సం||లోపు మహిళ కావాలి. జీతం+భోజన వసతి డైరెక్ట్ జాబ్ ✆ 7989713892.

WANTED
SILVER VALLEY SCHOOL
Thamasoma Jyothirgamaya
Immediate Recruitment: Available positions include: Subject Teachers of all Grades Office Staff. Soft Skills Trainer, Music Teacher, PRO's, Telecallers
Teachers must have:
★ Indepth Subject Knowledge.
★ CBSE Board or ICSE Board schools experience.
★ Good communication skills.
★ D.Ed, B.Ed qualification.
Venue:
SAHASRA IIT and NEET Academy, Venkatnagar, KAKINADA
Contact: 98588 95999
98588 94999, 98588 96999

రాజమండ్రి దేవిచౌక్‌లో గల శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్ నందు పనిచేయుటకు డేటా ఎంట్రీ ఆపరేటర్స్ M/F కావలెను. Qul: డిగ్రీ, Contact: 99898 76799.

గాయత్రి చిట్‌ఫండ్ ఆఫీసునకు కంప్యూటర్ ఆపరేటర్స్, మేనేజర్, కలెక్షన్ బాయ్స్, డ్రైవర్ కావలెను. రాజమండ్రి, Contact Cell: 98481 88059.

రాజమండ్రి దానవాయిపేటలోని కిమ్స్ హాస్పిటల్ నందు పనిచేయుటకు ★ లేడీ రిసెప్షనిస్ట్ ★ ల్యాబ్ టెక్నీషియన్స్ (Male) కావలెను. Contact Cell: 83330 23456.

రాజమండ్రిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి అనుభవం కలిగిన సివిల్ ఇంజినీర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. Cell: 9666729925, 9848148777.

RJYలో బ్యాంకింగ్ సంస్థకు బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ పురుషులు కావలెను. వయస్సు 25-45 సం||, అనుభవం, బైక్ గలవారు సంప్ర||. 6305940679.

SBI బ్యాంక్‌లో CSE (కస్టమర్ సపోర్ట్ స్టాఫ్) కావాలి. (ఔట్ సోర్సింగ్ జాబ్) Qlf: డిగ్రీ, B.Tech, MBA. Age: 30 లోపు. M/F ✆ 8121847899.

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి Rjyలో చేయుటకు సివిల్ ఇంజనీర్స్-2 Nos. కావలెను. Qlf: B.Tech, 2-5 yrs రైల్వే Exp. మరియు స్టీల్‌బ్రిడ్జి ఫ్యాబ్రికేషన్ ఎరెక్షన్ ఇంజనీర్-1 కావలెను. 3-5 yrs Exp. Send: gsrccho@gmail.com

ఐస్‌క్రీం తయారు చేయడంలో 40 సంవత్సరాల అనుభవం గల సంస్థతో కలిసి పనిచేయడానికి ఉభయ గోదావరి, వైజాగ్, ప్రకాశం జిల్లాలలో డిస్ట్రిబ్యూటర్స్ & ఐస్‌క్రీమ్ పుష్‌కార్ట్ డిస్ట్రిబ్యూటర్స్ & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 98485 10168.

శ్రీదేవి ఫంక్షన్‌హాలు నందు పని చేయుటకు గార్డెనింగ్, సివిల్ & క్లీనింగ్ కొరకు వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, జీతం: యువకులకు 18,000/-, మధ్య వయస్కులకు 15,000/-, పెద్దవారికి 12,000/-. జి.మామిడాడ, Cell: 94909 98888

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి, భోజ. 20K. ✆ 99120 11499, 99120 11899.

కాకినాడ అశోక్‌నగర్‌లో ఫంక్షన్ హాలునందు పని చేయుటకు అనుభవం కల్గిన సూపర్‌వైజర్ మరియు వాచ్‌మన్ కావలెను. Cell: 96429 20999.

కాకినాడ రియల్‌ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు టెలికాలర్స్ & మార్కెటింగ్ ఏజెంట్స్ (స్త్రీ/పురుషులు) కావలెను. జీతం+ఇన్సెంటివ్స్ కలవు. సంప్రదించండి సెల్: 9603194449

కాకినాడ హోటల్-రెస్టారెంట్‌లో పని చేయుటకు బిర్యాని, సౌత్ ఇండియన్, చైనీస్, టిఫిన్స్ మాస్టర్స్, సప్లయర్స్, హెల్పర్స్ (బాయ్స్ & గర్ల్స్) కావలెను. Contact Cell: 99493 43008.

వాచ్‌మెన్ కావలెను. కాకినాడ టూటౌన్ నూకాలమ్మ టెంపుల్ వద్దగల అమృత మినీ ఫంక్షన్‌హాల్ నందు పనిచేయుటకు భార్యాభర్తలు కావలెను. రూమ్ సౌకర్యం కలదు. ✆ 8341979116, 9705618777.

DRIVERS

కారు డ్రైవర్ కావలెను. మలికిపురంలోని ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు డ్రైవింగ్ లైసెన్స్, అనుభవముగలవారు Cont: 98499 98529.

SECURITY GUARDS

Wanted Security Guard: Night Duty 8 pm to 6 am, Salary: Rs.12,000/- Per Month, Work is at Kakinada. Contact: 95020 97778.

కాకినాడ, పెద్దాపురం, ధవళేశ్వరంలలో పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్లు, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Contact Cell: 85004 98115, 98665 94189.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-90 పైౖ॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

వసుంధర

vasundhara@eenadu.in

సాంకేతిక రంగంలో మహిళల సంఖ్య పెరగడమే కాదు... ఉన్నత స్థానాల్లోనూ నిలబడి తమ సత్తా చాటుతున్నారు. తాజాగా గేమింగ్ రంగాన్నే శాసించే మైక్రోసాఫ్ట్ గేమింగ్ (ఎక్స్‌బాక్స్) విభాగానికి కొత్త సీఈఓగా భారత సంతతి మహిళ ఆశా శర్మ నియమితులయ్యారు. నాలుగు దశాబ్దాల పాటు మైక్రోసాఫ్ట్‌లో సేవలందించి రిటైర్ అవుతున్న దిగ్గజ నేత ఫిలిప్ స్పెన్సర్ స్థానంలో ఆమె ఈ బాధ్యతలు చేపట్టడం... ఇప్పుడు ఓ సంచలనం.

గేమింగ్ సామ్రాజ్యంలో 'ఆశా' కిరణం!

భారతీయ కుటుంబంలో, విలువలతో కూడిన వాతావరణంలో పెరిగారు ఆశ. చిన్నప్పటి నుంచీ చురుకైన అమ్మాయి. 'కష్టపడటం ఒక్కటే సరిపోదు, ఆ కష్టానికి స్పష్టమైన లక్ష్యమూ ఉండాలి' అని తల్లిదండ్రులు చెప్పిన మాటే మంత్రంగా ఆమె తన భవిష్యత్తు నిర్మించుకోవడం ఆరంభించారు. ఆశ బిజినెస్‌లో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ పట్టా పొందారు. 17 ఏళ్ల వయసులోనే ఎస్‌సీ జాన్సన్ అండ్ సన్‌లో మార్కెటింగ్ విభాగంలో పనిచేయడం ఆరంభించారు. ఈ అనుభవం ఆమె కెరియర్‌కు బలమైన పునాది వేసింది. ముఖ్యంగా కార్గిల్, డెలాయిట్, మైక్రోసాఫ్ట్ వంటి కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం తెచ్చిపెట్టింది. చదువయ్యాక ఆశ ఒక ఎన్జీవోను స్థాపించారు. మిలియన్ డాలర్లకంటే ఎక్కువగానే నిధులను సేవాకార్యక్రమాల కోసం సేకరించారట.

2011లో మైక్రోసాఫ్ట్‌లో చేరారామె. అయితే కొన్నాళ్లకే అంటే 2013లోనే ఆ సంస్థను వీడారు. ఆ తర్వాత పలు అంతర్జాతీయ టెక్ కంపెనీలలో పనిచేశారు. రెండేళ్ల క్రితం తిరిగి మైక్రోసాఫ్ట్‌లోని కోర్ ఏఐ విభాగంలో సీనియర్ అధికారి హోదాలో చేరారు. ప్లాట్‌ఫామ్‌ల నిర్మాణం, పార్టనర్‌షిప్‌లు, డిజిటల్ ఎకోసిస్టమ్స్‌లో ఆమెకు ఉన్న అపారమైన అనుభవం ఇప్పుడు ఆమెను గేమింగ్ విభాగానికి నాయకత్వం వహించేలా చేసింది.

దిగ్గజ సంస్థల్లో ముద్ర...

ఆశా శర్మ పేరు టెక్ లోకంలో మారుమోగడానికి కారణం ఆమె ఫేస్‌బుక్ మెటా, ఇన్‌స్టాకార్ట్ వంటి సంస్థల్లో పోషించిన కీలక పాత్రే. ముఖ్యంగా ఫేస్‌బుక్‌లో మెసెంజర్ విభాగానికి వైస్ ప్రెసిడెంట్‌గా ఆమె... కోట్లాది మంది ప్రజలకు చేరువయ్యారు. ఇన్‌స్టాకార్ట్‌లో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా క్లిష్ట సమయాల్లో కంపెనీని లాభాల బాట పట్టించడంలో ఆమె చేసిన వ్యూహాలు అద్భుతంగా పనిచేశాయి.

గత రెండు సంవత్సరాలుగా మైక్రోసాఫ్ట్‌లో పనిచేస్తూ సంస్థ అంతర్గత వ్యవస్థలు, గేమింగ్ వ్యాపార నిర్మాణం, స్టూడియోల సృజనాత్మక శక్తి.. వంటి విషయాలన్నీ లోతుగా అర్థం చేసుకున్నారు. అయితే, మైక్రోసాఫ్ట్ గేమింగ్ ఆదాయ వృద్ధి మందగించడం, గేమింగ్ కంటెంట్ కోసం ప్రపంచ మార్కెట్‌లో ఉన్న తీవ్రమైన పోటీని ఎదుర్కోవడం వంటివి ఆమె ముందున్న సవాళ్లు. ఏఐ సాంకేతికత కంటే, మనుషుల సృజనాత్మకతతో కూడిన ఆటలకే ప్రాధాన్యం అంటారామె.

వ్యక్తిగత జీవితం - కుటుంబం

ఆశ తన వ్యక్తిగత జీవితాన్ని చాలా గోప్యంగా ఉంచడానికి ఇష్టపడతారు. వందల కోట్ల డాలర్ల సామ్రాజ్యాన్ని శాసిస్తున్నా ఆమె కుటుంబానికీ ప్రాధాన్యం ఇస్తారు. తన విజయానికి కుటుంబం అందించిన నైతిక మద్దతే పునాది అని తరచుగా చెబుతుంటారామె. పాత పద్ధతులను ప్రశ్నించి, కొత్త దారిని వెతకడం. ఎంత ఎదిగినా తన మూలాలను, తన టీమ్ కష్టాన్ని మర్చిపోకపోవడం, టెక్నాలజీ మారుతున్నా, మానవీయ విలువలు తగ్గకూడదని నమ్మడం ఆమె బలాలు.

బంగారం - వెండి

21న ముగింపు

	బంగారం (24క్యా)	ఆర్నమెంట్ (22క్యా)	వెండి (కిలో)
హైదరాబాద్	1,62,500	1,46,400	2,61,444
విజయవాడ	1,57,625	1,46,000	2,74,000
ప్రొద్దుటూరు	1,55,800	1,43,340	2,68,000
రాజమహేంద్రవరం	1,59,280	1,46,000	2,90,000
విశాఖపట్నం	1,59,280	1,46,000	2,69,000
తమిళనాడు	-----	1,46,800	2,90,000

ప్రపంచంలో ఏ మూల ఉన్నా మనమంతా సోదరీమణులమే. ఒకరికొకరం సాయం చేసుకోవాలి. సమస్యల పట్ల అవగాహన పెంచుకుని, పరిష్కరించుకోవాలి. సాధికారత దిశగా అడుగులేయాలి.... అంటోంది 'వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ గర్ల్ గైడ్స్ అండ్ గర్ల్ స్కౌట్స్'. అందుకోసం ఏటా ఒక థీమ్‌తో 'వరల్డ్ థింకింగ్ డే'ను ఫిబ్రవరి 22న జరుపుతోంది. అలా ఈ ఏడాది 'మన స్నేహం' అన్నదాన్ని థీమ్‌గా ఎంపిక చేసుకుంది.

ఆలోచిద్దాం... స్నేహం చేద్దాం!

కాలచక్రం బుల్లెట్ రైలుతో పోటీపడుతోంది. రెప్పమూసి తెరిచేలోగా రోజులు కరిగిపోతున్నాయి. ఏఐ ప్రపంచం కదా. అప్‌డేట్ కాకపోతే వెనకబడిపోతాం. ఇది సాంకేతికతకే కాదు. స్నేహబంధానికీ వర్తిస్తుంది. లేదంటే నేస్తాల్ని పోగొట్టుకుంటాం.

✦ మేహన, మేఘన ప్రాణ స్నేహితులు. చదువు, పెళ్లి, ఉద్యోగం, పిల్లలు... ఎవరి జీవితాల్లో వాళ్లు బిజీ. భౌతికంగా దూరంగా ఉన్నా ఆరునెలలకో ఏడాదికో కలిసినప్పుడు అదే ఆప్యాయత. కానీ ఈమధ్యే... ఏదో మార్పు. కలిసినప్పుడూ ఎవరి ఆలోచనలు వాళ్లవి. మాట్లాడుకున్నా పెదాలపై పూతలే... స్నేహంలో ఎక్కడో అపశృతి. 'ఒక వీడ్కోలు... కొత్త హలోకి దారితీస్తుంద'ని 'ది అల్కెమిస్ట్' రచయిత పాలో కొయిలో అన్నట్లు పాత స్నేహం కీబోర్డు ఫోన్‌లా బోరుకొట్టి ఉండొచ్చు.. . కొత్త పరిచయాలు స్మార్ట్ ఫోన్‌లా ఆకర్షిస్తుండొచ్చు. అలాగని దీన్ని తప్పుపట్టలేం. ఎందుకంటే కొన్ని స్నేహాలు కాలంతోపాటు వెనక్కెళ్లిపోతాయి. ఇది సహజం... పరిణామ సూత్రం. సమయం, ప్రాధాన్యతలు, ఆసక్తులు, విలువలు వేరయినప్పుడు బంధాలూ వేరవుతాయి. ఒక దశకే పరిమితమై అక్కడితో ఆగిపోతాయి. అలాగని కొత్త పరిచయాలైనా స్నేహంగా మలుచుకోగలుగుతున్నామా అన్నది... ఆలోచించాల్సిందే!

✦ ఈమధ్య 'స్నేహితులతో నేకాదు, అప్పుడెప్పుడో మధ్య ఏదో అడ్డగీత. కనిపించని ఫూస్యం... స్పందన లోపించిన హృదయాలు, భావం లేని మాటలు... ఎందుకిలా? ఏం కొన్నారు, ఎలా జీవిస్తున్నాం... వీటిని మించిన మాటల్లేవా, తీపి జ్ఞాపకాలెటు పోయాయి? ఒక్కసారి టైమ్ మెషీనెక్కి వెనక్కెళితే ఎంత బాగుంటుందో... అని ఏ ఒక్కరికీ అనిపించడం లేదెందుకని? వీళ్లే కాదు, మిలీనియల్స్, జెన్ జీల్లోనూ ఇదే ధోరణి. హాయ్, హలో, వాట్సప్, వావ్‌లతోనే సరి.

'మనసు భారాన్ని పంచుకోవడానికి ఇద్దరు స్నేహితులైనా మిగిలున్నారా' అని ఎవరూ ఆలోచించడం లేదు. అందుకే థింక్ చేయండి. నెట్‌వర్క్ పెంచుకోండి. అందరితో స్నేహం చేయండి సంతోషంగా ఉండండి అంటున్నారు గర్ల్ గైడ్స్ అండ్ గర్ల్ స్కౌట్స్ సభ్యులు.

✦ 'ఫేస్‌బుక్‌లోనో ఇన్‌స్టాలోనో ఎంతమంది ఫాలో అవుతున్నారనేదీ కాదు. మనకంటూ కష్టం వస్తే ఒక్క క్షణం వెనకాముందూ ఆలోచించకుండా పరుగెత్తుకొచ్చే ప్రాణ స్నేహితులు ఒక్కరైనా ఉండాలి' అని అనుకుంటాం కదా. మరి మనమూ అలాగే ఉంటున్నామా అన్నదీ ఆలోచించండి. అలాంటి స్నేహితులు మీకున్నా మీరూ అలాగే ఉన్నా నిశ్చింతగా ఉండొచ్చు. అలా లేరనుకుంటే జీవనశైలిని మార్చుకోవాల్సిందే. లేకపోతే ఏదోక దశలో ఒంటరితనం వెతుక్కుంటూ వస్తుంది. అందుకే, ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని థింక్ చేద్దాం! సరిహద్దులూ సంస్కృతులతో సంబంధం లేకుండా చేయీ చేయీ కలుపుదాం. స్నేహంగా ఉందాం... స్నేహాన్ని పంచుదాం... సమస్యలకీ స్పందిద్దాం!

ఎలా మొదలైంది?

ప్రపంచ దేశాలకు చెందిన గర్ల్ గైడ్స్ అండ్ గర్ల్ స్కౌట్స్ ప్రతినిధులు 1926 నాటి సమావేశంలో తమ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఒక రోజు ఉండాలనుకున్నారు. దానికే 'థింకింగ్ డే'గా పేరు పెట్టి అందుకు ఫిబ్రవరి 22ను ఎంపికచేశారు. అలా మొదలైన ఈ థింకింగ్ డేకి నేటికి వందేళ్లు. ఈ గైడ్స్ అండ్ స్కౌట్స్ సంస్థకు మొత్తం ప్రపంచవ్యాప్తంగా ఐదు కేంద్రాలు ఉండగా అందులో ఒకటి మనదేశంలో 'సంగం' పేరుతో పుణెలో ఉంది.

నుదుటి మీద గీతలు తగ్గవా?

నా వయసు 35. ఈ మధ్య నుదిటి మీద గీతల్లా వస్తున్నాయి. ఇది వృద్ధాప్య ఛాయల్ని సూచిస్తుందని ఎక్కడో చదివాను. నిజమేనా? యూత్‌ఫుల్‌గా మారాలంటే నేనేం చేయాలి? - శ్రీనిత, ప్రొద్దుటూరు

డియర్ వసుంధర

- నూరపనేని పద్మావతి
డెర్మటాలజిస్ట్

నుదిటి మీద గీతలు రావడానికి రెండు రకాల కారణాలు. ఒకటి చర్మంలో ఎలాస్టిసిటీ, కొలాజెన్ తగ్గడం వల్ల నుదురు, కళ్లు, మూతి చుట్టూ వచ్చే సన్నటి గీతలు. వీటినే స్టాటిక్ లైన్స్ అంటాం. రెండోది మనం ఆశ్చర్యంగా, కోపంగా చూసినప్పుడు, నవ్వినప్పుడు... ఏర్పడే ఎక్స్‌ప్రెషన్ లైన్స్. ఇవి హావభావాలు పలికించినప్పుడు అక్కడ ఉండే ఫ్రంటాలిస్ అనే కండరం మూమెంట్స్ వల్ల వస్తాయి. నుదిటి మీద అడ్డంగానే కాదు, కళ్ల చివర, రెండు కనుబొమల మధ్య కూడా ఏర్పడతాయి. ఇవి చాలా రోజుల నుంచి ఉన్నా, వయసు పెరుగుతున్నా చర్మం మీద శాశ్వతంగా ఉండిపోతాయి. దాంతో మీరు ముఖంలో భావాలు పలికించకపోయినా, ఐబ్రోస్ ఎత్తి ఆశ్చర్యంగా చూడకపోయినా అవి అలానే కనిపిస్తాయి. ఇవి క్రీముల వల్ల తగ్గవు. ఎక్స్‌ప్రెషన్స్ పలికించినప్పుడు అతిగా స్పందించే కండరాన్ని రిలాక్స్ చేయాలి. ఇందుకోసం బొటులినం టాక్సిన్ అనే ఇంజెక్షన్ ఆ ప్రదేశంలో ఇస్తాం. అప్పుడు శాశ్వతంగా గీతలు రాకుండా కొంత ఆపొచ్చు. దీనివల్ల ఆరునెలల వరకూ ఆ గీతలు కనిపించవు. ఇలా ఏడాదికి రెండుసార్లు చేయించుకోవాలి. ఈ కండరాలకు ఉపశమనం కల్పించినా స్టాటిక్ లైన్స్ కనిపిస్తుంటాయి ఈ గీతలు తగ్గడానికి కొలాజెన్ స్టిములేషన్ ట్రీట్మెంట్స్ అందించొచ్చు.

మీకు తెలుసా!

మనకు కితకితలు పెడితే వెంటనే నవ్వొచ్చేస్తుంది కదా! దీనికి కారణం మనపై దాడి జరుగుతుందని శరీరంలో స్పర్శను గుర్తించే నాడులు మెదడుకి వేగంగా సంకేతాలు పంపిస్తాయట. అందుకే ఆ సమయంలో ఉలిక్కిపడటం, నవ్వడం చేస్తామట. పురుషులతో పోలిస్తే మహిళలు, చిన్నారుల్లో ఈ నాడులు సున్నితంగా ఉండటం వల్ల ఎక్కువగా నవ్వుతారని అధ్యయనాలు చెబుతున్నాయి.

అమ్మకి కావాలి రెండేళ్లు..!

పిల్లల మధ్య ఏడాది వయసు తేడా ఉంటే ఒకరికొకరు తోడుంటారు, కలిసి పెరుగుతారు అంటూ పెద్దవాళ్లు చెబుతుంటారు. దీన్నే 'టూ అండర్ టూ' పద్ధతిగా పిలుస్తున్నారు నిపుణులు. చూడ్డానికీ, వినడానికీ ఇది బాగానే ఉన్నప్పటికీ తల్లికి మాత్రం మంచిది కాదంటున్నారు. మొదటికాన్పు తరవాత శారీరకంగా, మానసికంగా కోలుకోవడానికి రెండేళ్ల సమయం పడుతుందట. కటి భాగం కోలుకోవడానికీ, హార్మోన్లు సాధారణ స్థితికి రావడానికీ, నిద్రవేళలు గాడిలో పడటానికీ కొంతమందికి రెండు నుంచి ఐదేళ్లు కూడా పట్టొచ్చు అంటున్నాయి అధ్యయనాలు. అందుకే వెంటవెంటనే ఇద్దరు పిల్లలున్న అమ్మలు నిద్రలేమి, శారీరక శ్రమతో తొందరగా అలసిపోతున్నారట. రోగనిరోధక శక్తి తగ్గుతుంది. ఇలా తొలి శిశువు పుట్టిన పద్దెనిమిది నెలలలోపు మళ్లీ ప్రెగ్నెంట్ అయితే పుట్టబోయే బిడ్డ తక్కువ బరువుతో, నెలలు నిండకుండా పుట్టే అవకాశాలు ఉన్నాయని డబ్ల్యూహెచ్ఓ అంటోంది. అందుకే రెండో బిడ్డకి కనీసం రెండేళ్ల వ్యవధి పాటించమంటోంది.

మా లక్‌పతి దీదీలు మీరే!

హైదరాబాద్‌లోని స్టార్ హోటల్.. జాతీయ గ్రామీణ జీవనోపాధి పథకం 25వ జాతీయ స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరుగుతోంది. దానికి కేంద్ర జాతీయ గ్రామీణాభివృద్ధి, వ్యవసాయశాఖల మంత్రి శివరాజ్‌సింగ్ ముఖ్యఅతిథిగా హాజరవ్వగా... కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఐఏఎస్‌లు అధికారులతోపాటు 26 రాష్ట్రాల మహిళా స్వయం సహాయక సమాఖ్యల ప్రతినిధులూ పాల్గొన్నారు. ఆ వేదికపై ఇద్దరు సామాన్య మహిళలు వ్యాఖ్యాతలుగా చేశారు. ఉర్దూ, మరాఠీ, భోజ్‌పురి, బిహారీ, ఒరియా యాసల్లో మాట్లాడుతున్న వాళ్లని చూసి కేంద్రమంత్రి ఆరా తీశారు. ఇద్దరూ స్వయం సహాయక సంఘాల మహిళలని తెలిసి 'అద్భుతం... మా లక్‌పతి దీదీలంటే మీరే' అంటూ ప్రశంసించారు.

వాళ్లిద్దరిదీ వరంగల్ జిల్లానే. ఉప్పునూతుల శోభారాణిది వరంగల్ కాగా, సిరిమల్లె గీతది పెరికవేడు. మహిళా సంఘాల కార్యకలాపాల్లో చురుగ్గా వ్యవహరిస్తోన్న వీళ్లని 2007లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు ఇతర రాష్ట్రాలలోని మహిళా సంఘాలకు శిక్షణ ఇచ్చేందుకు ఎంపిక చేసింది. ఇందుకు హిందీ పరిజ్ఞానం అవసరమవ్వడంతో సెర్ప్ అధికారులు వీరిద్దరికీ ఓరుగల్లు జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏడాది శిక్షణ ఇప్పించారు. వీళ్లు పట్టుదలగా నేర్చుకుని, ఇతర రాష్ట్రాల్లోని మహిళా సంఘాలకు శిక్షణ ఇవ్వడం ఆరంభించారు. ప్రాంతమేదైనా వారి యాస, వాడుక పదాలను గమనించి మాట్లాడుతూ వారితో మమేకమవుతారు. ఆ మధ్య ముస్సోరీలో ఐఏఎస్‌లకూ ఎస్‌హెచ్‌జీల గురించి తరగతులు చెప్పారు. జీ20 సదస్సులోనూ వ్యాఖ్యాతలుగా మెప్పించారు. శోభ దూరవిద్యలో పీజీ చేసి, పీహెచ్‌డీ చేస్తున్నారు. గీత ఎంఏ చదివారు.

– ఆకారపు మల్లేశం, హైదరాబాద్

దైవ దర్శనానికి వెళ్తూ.. కానరాని లోకాలకు

✦ బస్సు ఢీకొని ఒకరి మృతి.. ముగ్గురికి గాయాలు.

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: వాడపల్లి వెంకన్నను దర్శించుకోవాలని.. ఏడువారాల స్వామికి మొక్కులు తీర్చుకోవాలని కొండంత భక్తితో ఆయన వచ్చారు. అంతలో జరిగిన ప్రమాదంలో మృతిచెందారు. ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఒకరు మృతిచెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఆత్రేయపురం ఎస్సై రాము తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లూరు జిల్లా కావలి గ్రామానికి చెందిన చేబ్రోలు పురుషోత్తం(60).. ఆత్రేయపురం మండలం వాడపల్లిలోని వేంకటేశ్వరస్వామివారి దర్శనం కోసం శనివారం రాజమహేంద్రవరం వచ్చారు. అక్కడి నుంచి ఆలయానికి ఆటోలో బయలుదేరారు. మార్గమధ్యలో వద్దిపర్రు వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ముందు ఉన్న ఆటోను తప్పించబోయి వీరి వాహనాన్ని రాసుకుంటూ వెళ్లడంతో నలుగురికి గాయాలయ్యాయి. వీరిని వెంటనే రాజమహేంద్రవరంలోని ప్రైవేటు ఆసుపత్రులకు తరలించారు. పురుషోత్తం కాలికి తీవ్రగాయమవ్వడంతో పరిస్థితి విషమించి చికిత్స పొందుతూ ఆసుపత్రిలోనే మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మిగిలిన వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు.

ఇసుక ర్యాంపు వద్ద ఏడు ట్రాక్టర్ల స్వాధీనం

స్పందనకు వందనం

రాజోలు, మలికిపురం, న్యూస్‌టుడే: రాజోలు మండలం సోంపల్లి ఇసుక ర్యాంపు నిర్వాహకులపై గనులశాఖ అధికారులు కొరడా ఝళిపించారు. 'అక్రమార్కుల బరితెగింపు' శీర్షికన ఈ నెల 17న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఆ శాఖ ఏడీ అశోక్‌కుమార్ సిబ్బందితో శనివారం దాడి చేసి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఏడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇక్కడ ఇసుక తీసేందుకు ఎటువంటి అనుమతులు లేవని ఆయన తెలిపారు. గోదావరి నుంచి ఒడ్డుకు ఇసుక తరలిస్తున్న బోట్ల కోసం అన్వేషిస్తున్నామన్నారు. స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్ల యజమానులపై కేసులు నమోదు చేసి జరిమానా విధిస్తామన్నారు.

స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లు

నిరంతర ప్రయత్నమే విజయానికి పునాది

✦ 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు

మాట్లాడుతున్న డీఎస్ఈవో వాసుదేవరావు, వేదికపై ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు, 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం

దేవీచౌక్, శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: విజయం వరించే వరకు విద్యార్థులు తమ ప్రయత్నాన్ని ఆపొద్దని, నిరంతర ప్రయత్నమే విజయానికి బాటలు వేస్తాయని వక్తలు పేర్కొన్నారు. 'ఈనాడు ఈటీవీ' ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు శనివారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని ఎఫ్‌డీసీ సెమినార్ హాలులో నిర్వహించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ప్రతి పాఠశాల (ప్రభుత్వ,ప్రైవేటు) నుంచి నాలుగు విభాగాల్లో ముగ్గురు చొప్పున 7 నుంచి 10వ తరగతి చదువుతున్న 76 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా డీఎస్ఈవో కె.వాసుదేవరావు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు హాజరయ్యారు. డీఎస్ఈవో మాట్లాడుతూ రెండు దశలు దాటుకుని వచ్చిన విద్యార్థులు అపజయం ఎదురైనా నిరాశ చెందకూడదని సూచించారు. పోటీల్లో పాల్గొన్నవారందరూ 50 శాతం విజయం సాధించినట్లేనన్నారు. విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభా పాటవాలు వెలికితీసేందుకు 'ఈనాడు ఈటీవీ' కృషి అభినందనీయమన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామచంద్రరావు మాట్లాడుతూ గెలుపోటములను విద్యార్థులు సమానంగా తీసుకోవాలన్నారు. తమకు ఆసక్తి ఉన్న రంగాలను ఎంపిక చేసుకుని రాణించాలని సూచించారు. ఆ దిశగా తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలన్నారు. 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించేందుకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని 120 పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో డివిజన్ స్థాయి పోటీలు నిర్వహించామన్నారు. ఆయా పోటీలకు 25వేల మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. డివిజన్ స్థాయిలో విజేతలకు రాజమహేంద్రవరంలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించామన్నారు. బహుమతులు రాని విద్యార్థులు ఏ మాత్రం నిరాశచెందకుండా మళ్లీ ప్రయత్నం చేయాలని సూచించారు. అనంతరం విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

పోటీలకు హాజరైన విద్యార్థులు

విజేతలు వీరే..

వ్యాసరచన : ప్రథమ స్థానం: జి.మైథిలి, 9వ తరగతి, ప్రతిభ పాఠశాల, రాజమహేంద్రవరం. ద్వితీయ : పి.దుర్గా అక్షయ, 10వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వాడపల్లి. తృతీయ : ఆర్.అలేఖ్య, 10వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండపేట. చిత్రలేఖనం : ప్రథమ స్థానం : సీహెచ్ లక్ష్మిప్రసన్న, 9వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మద్దూరు. ద్వితీయ : ఎ.దీక్షితవల్లి, 9వ తరగతి, శ్రీ సత్యసాయి గురుకులం, రాజమహేంద్రవరం. తృతీయ : బి.రోష్ని, 7వ తరగతి, విద్యాంజలి పాఠశాల, కాకినాడ. ఉపన్యాసం: ప్రథమ స్థానం : కె.నవీన్ నవతేజ్, 8వ తరగతి, భాష్యం స్కూల్, కాకినాడ. ద్వితీయ : డి.సరయు, 9వ తరగతి, లాయల్ ఇంగ్లిష్ మీడియం స్కూల్, తుని. తృతీయ : బీటీవీ కృష్ణ, 10వ తరగతి, లాయల్ ఇంగ్లిష్ మీడియం స్కూల్, తుని. క్విజ్: ప్రథమ స్థానం : పి.షైనీ, 7వ తరగతి, ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్, రాజమహేంద్రవరం. ద్వితీయ : పి.సందీప్, 9వ తరగతి, లాయల్ ఇంగ్లిష్ మీడియం స్కూల్, తుని. తృతీయ : వి.శ్రీహరి సంజయ్, 10వ తరగతి, శ్రీప్రకాష్ విద్యానికేతన్, రాజమహేంద్రవరం.

శుభ్రతపై అవగాహన పెంచాలి

అమలాపురం పట్టణం: పరిశుభ్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం పెంచేందుకు అధికారులు కృషి చేయాలని ఆర్డీవో కొత్త మాధవి కోరారు. స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం అమలాపురం వెత్సావారి అగ్రహారంలోని మహాత్మాగాంధీ మున్సిపల్ పాఠశాలలో నిర్వహించారు. గ్రామాలు, పట్టణాలను శుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని కోరారు. మున్సిపల్ డీఈ సత్యనారాయణ, తహసీల్దార్ దివాకర్, కౌన్సిలర్లు పిండి అమరావతి, బొర్రా వెంకటేశ్వరరావు, యేడిద శ్రీను, రాజా, హెచ్ఎం ఘన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న ఆర్డీవో మాధవి, తహసీల్దార్ దివాకర్, కౌన్సిలర్లు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్ ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్,గిండి,చెన్నై-600032.
ఆఫీస్ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ డి.నెం.20-1-10/8, 2వ అంతస్తు, సూపర్ బజార్ కాంప్లెక్స్,మెయిన్‌రోడ్, కాకినాడ - 533 001 మరియు బ్రాంచ్ ఆఫీసు: రాజోలు వెబ్‌సైట్:http://www.shriramfinance.in./auction

ముత్యాల ఆదినారాయణ గారికి చెందిన స్థిరాస్తులకు సంబంధించి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలోని రూల్స్ 9(1) తో కలిపి చదవబడే, స్థిరాస్తుల విక్రయం కొరకు తేది 09.01.2026 నాటి ఇంటెండింగ్ సేల్ నోటీసు యొక్క 30 రోజుల గడువు ముగిసిన తరువాత ఇప్పుడు జారీ చేయబడిన ఈ-వేలం విక్రయ నోటీసు చట్టం 54/2002 లోని సెక్షన్ 13(8) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 లోని రూల్ 8(6) ప్రకారం నిర్దేశించిన విధంగా మీ విముక్తి హక్కును వినియోగించుకోవడంలో మీరందరూ విఫలమైనందున,ఈ-వేలం విక్రయ నోటీసు జారీచేయబడిందని ఋణగ్రహీతలుకు/హామీదారులుకు/తనఖాదారులకు/కో-ఆప్లికెంట్స్‌కు/ సహ ఋణగ్రహీతలుకు తెలియజేయడమైనది.
సాధారణ ప్రజలకు మరియు ముఖ్యముగా ఈ క్రింద పేర్కొన్న ఋణగ్రహీతలుకు/తనఖాదారులకు తెలియజేయునది ఏమనగా,సెక్యూర్డ్ క్రెడిటర్ (శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్) వద్ద తాకట్టు పెట్టబడిన ఈ క్రింది వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఉన్నది అక్కడ " "ఏస్థితిలో ఉంటే ఆ స్థితిలో మరియు ఏమి ఉంటే అది " ప్రాతిపదికన 31.03.2026 నాడు ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంట వరకు విక్రయించబడును. SAFAESI చట్టం లోని సెక్షన్ 13(2) క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్(సెక్యూర్డ్ క్రెడిటర్)వారు ఋణగ్రహీతలుకు/హామీదారులుకు జారీచేసిన 31.10.2022 తేది డిమాండ్ నోటీసు ప్రకారం 31.10.2022 నాటికి బాకీ ఉన్న రూ.72,44,836.00 మరియు 01.11.2022 నుండి తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు రాబట్టుకొనుట కొరకు ఈ వేలం నిర్వహించబడుతుంది.
అగ్రిమెంట్ నెం.RAZOLTF1602180001 & RAZOLTF1802280003
ఋణగ్రహీతలు/హామీదారు(లు) పేర్లు మరియు చిరునామాలు:
1)ముత్యాల ఆదినారాయణ, తండ్రి. సత్యనారాయణ, హిందు, వయస్సు.64 సం॥, కొబ్బరి వ్యాపారం, డి.నెం. 5-108, రామరాజులంక చెరువు గట్టు, మలికిపురం:533 253, రాజోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా.
2)ముత్యాల నాగలక్ష్మి , భర్త: ఆదినారాయణ, హిందు, వయస్సు.58 సం॥,గృహిణి, డి.నెం. 5-108, రామరాజులంక చెరువు గట్టు, మలికిపురం: 533 253, రాజోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా.
3. గుబ్బల వెంకట వేణు జయప్రకాష్, తండ్రి: దక్షిణ మూర్తి, హిందు, వయస్సు.36 సం॥, ఇంటి చిరునామా: డి.నెం. 1-409, ఎర్రన్నరెడ్డి నగర్, రంపచోడవరం:533 288, తూర్పుగోదావరి జిల్లా.

స్థిరాస్తి వివరములు
RAZOLTF1602180001 & RAZOLTF1802280003 మల్కిపురం సబ్ రిజిస్ట్రార్ దస్తావేజు నెంలు. 627/2016 & 760/2018 ప్రకారం ముత్యాల ఆదినారాయణ గారికి చెందిన స్థిరాస్తి వివరములు
తూర్పుగోదావరి జిల్లా, మలికిపురం సబ్-జిల్లా, రామరాజులంక పంచాయితీ మరియు గ్రామ ఖాతాలు అసెస్‌మెంట్ నెం.705, ఆర్.ఎస్. నెం.160/17లో మొత్తం స్థలం ఎ॥0.52 సెంట్లలలో ఎ॥0.12 సెంట్లు లేదా 580.8 చ॥గ॥ వీస్తీర్ణము గల స్థలములో 1043 చ॥అ॥ ప్లింత్ ఏరియా కలిగిన డి.నెం.5-152 గల గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి భవనమునకు సంబంధించిన యావదాస్తికి సరిహద్దులు: తూర్పు: ఎమ్ నాగేశ్వరరావు గారికి చెందిన భూమి, దక్షిణం: ఎమ్ కృష్ణ మూర్తి గారికి చెందిన భూమి, పడమర: గవర్నమెంట్ పుంత ఉత్తరం: ఎమ్ వెంకట నరసింహారావు గారికి చెందిన భూమి.
ఆస్తిపై ఉన్న రుణభారాలు ఏమి లేవు.

అగ్రిమెంట్ నెంలు.	ఆస్తి రిజర్వ్‌ధర	EMD మొత్తం:	బిడ్ పెంపుదల మొత్తం:	EMD చెల్లింపు విధానం	వేలం తేది	EMD చెల్లించడానికి చివరి తేది	ఆస్తి తనిఖీ తేది
RAZOLTF1602180001 & RAZOLTF1802280003	రూ.50,88,000/- (అక్షరాల యాభై లక్షల ఎనభై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే)	రూ.5,08,800/- (అక్షరాల ఐదు లక్షల ఎనిమిది వేల ఎనిమిది వందల రూపాయలు మాత్రమే)	రూ.25,000/-	డిడి రూపంలో శ్రీ రామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట తీయవలెను	31.03.2026	30.03.2026	28.03.2026

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ సృష్టించుకోవడం ,డేటా అప్‌లోడ్ చేయడం, బిడ్ సమర్పించడం,ఈ బిడ్డింగ్ ప్రక్రియ పై శిక్షణ మొదలైన వాటి కోసం మెస్సర్స్ శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్ , కాంటాక్ట్ పర్సన్: శ్రీ గౌరవ్ నంబూదిరి ఫోన్: 9833922941,ఈమెయిల్ : శ్రీ గౌరవ్ నంబూదిరి <gaurav.n@samil.in> వారిని సంప్రదించవచ్చు. ఆస్తికి సంబంధించిన సందేహాల కోసం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆథరైజ్డ్ ఆఫీసర్, ఓ.కృష్ణకుమార్,ఫోన్: 7416293294 నంబరులో ఆఫీసు వేళల్లో మరియు పని దినాలలో సంప్రదించవచ్చు. ఎటువంటి కారణం చూపకుండా ఏవైనా లేదా అన్ని బిడ్లను తిరస్కరించే హక్కు అధీకృత అధికారికి ఉంది. ఆన్‌లైన్ వేలం మా ఏజెన్సీ అయిన శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్ వారి వెబ్‌సైట్ :(https://eauctions.Samil.in/home) లో నిర్వహించబడుతుంది. టెండర్ సమర్పణ, బిడ్ ఫారం పొందడం మరియు పూర్తి నిబంధనలు కోసం https://eauctions.Samil.in/home మరియు విక్రయానికి సంబంధించిన సవివరమైన నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్ లోని https://www.shriramfinance.in/auction లింక్‌ను చూడగలరు.
గమనిక:NCLT చెన్నై వారి ఆదేశాల మేరకు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేయబడినది. అని దీని ద్వారా తెలియజేయడమైనది. తదుపరి పేరు మార్పుకు సంబంధించి 30-11-2022 నాడు జారీ అయిన సర్టిఫికేట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం 30.11.2022 తేది నుండి అమలులోకి వచ్చేలా మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది
ప్రదేశం: కాకినాడ, తేది.21.02.2026 సం/- అధీకృత అధికారి, శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్

ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ IDBI BANK

రాజోలు బ్రాంచ్, పాత పోస్ట్ ఆఫీస్ బిల్డింగ్, మెయిన్ రోడ్డు, రాజోలు, తూర్పు గోదావరి జిల్లా - 533242. ఆంధ్రప్రదేశ్. www.idbibank.in.

అమ్మకం ప్రకటన

ఇ-వేలం ద్వారా స్థిరాస్తి అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన
APPENDIX IV-A (నిబంధనలలోని రూల్ 9(1)తో చదువబడే రూల్ 8(6) చూడుము)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 9(1)తో చదువబడే 8(6) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తి అమ్మకానికి ఇ-వేలం ప్రకటన. ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తిని సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఐ.డి.బి.ఐ. బ్యాంక్ యొక్క అధీకృత అధికారి భౌతిక (16.10.2024న) స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే" అక్కడ ఏమున్నదో అదే" మరియు "రికోర్స్ లేకుండా" పద్ధతిపై మార్చి 11, 2026 తేదీన అమ్మబడుతుంది. ఐడిబిఐ బ్యాంక్ వారికి తేది.31.03.2022 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తములు రూ.17,64,829.22/- (అక్షరాల పదిహేడు లక్షల అరవై నాలుగు వేల ఎనిమిది వందల ఇరవై తొమ్మిది రూపాయల ఇరవై రెండు పైసలు మాత్రమే) మరియు తేది.01.04.2022 నాటి నుండి వర్తించు ఒప్పంద వడ్డీ రేట్ల ప్రకారం చెల్లించవలసిన చక్రవడ్డీతో పాటుగా ఖర్చులు, ఛార్జీలు మరియు తదుపరి ఏదేని వడ్డీ ఉన్నచో కలిపి చెల్లించవలసి ఉన్నది. ఋణగ్రహీత /తనఖాదారు(లు): 1. శ్రీ గాలిదేవర వెంకట గంగరాజు (ఋణగ్రహీత), తండ్రి : శ్రీ వి. వి. సత్యనారాయణ మూర్తి, ఇ.నెం.1-155, రామాలయం వీధి దగ్గర, మాకనపాలెం, రాజోలు, తూర్పు గోదావరి జిల్లా - 533247, ఆంధ్రప్రదేశ్. 2. శ్రీ గాలిదేవర వీర వెంకట సత్యనారాయణ మూర్తి (హామీదారు), ఇ.నెం.1-155, రామాలయం వీధి దగ్గర, మాకనపాలెం, రాజోలు, తూర్పు గోదావరి జిల్లా - 533247, ఆంధ్రప్రదేశ్. రిజర్వు ధర మరియు ధరావత్తు (ఇఎమ్‌డి) వివరములు దిగువ తెలుపబడినవి.

బిడ్స్ సమర్పించుటకు చివరి తేది	మార్చి 10, 2026	
ఇ-వేలం తేదీ మరియు సమయం	రిజర్వు ధర	ధరావత్తు
మార్చి 11, 2026న మ॥ 12.00 గం.ల నుండి మ॥ 1.00 గం॥ వరకు	రూ.19,43,000/-	రూ.1,94,000/-

తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు: తూర్పు గోదావరి జిల్లా, మామిడికుదురు మండలం, మామిడికుదురు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ పరిధిలో, మాకనపల్లి గ్రామం, మాకనపల్లి పంచాయితీ, గ్రామ కంఠం ఆర్.ఎస్.నెం.64 లోని ఎ.4.54 సెంట్లు విస్తీర్ణంలో ఎ.0.6.1/2 సెంట్లు లేదా 304 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం అందు డి.నెం.2-77తో గల ఆర్‌సిసి భవనం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : కసిరెడ్డి సుబ్బారావు గారి భూమి, పడమర: అనపర్తి పోలమాంబ గారి భూమి, ఉత్తరం : జిల్లా పరిషత్ రోడ్డు, దక్షిణం : శెట్టెం భీమారావు గారి భూమి. పైన తెలిపిన హద్దులలోని విస్తీర్ణం 304 చ॥గ॥ల స్థలం అందు గల ఆర్‌సిసి ఇంటి భవనం, కిటికీలు, డోర్స్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, అన్నీ యాక్ససరీస్ మరియు నిర్మాణాలు మరియు అన్నీ ఈజిమెంట్ హక్కులతో కలదు.

అమ్మకం యొక్క పూర్తి నియమ మరియు నిబంధనల కొరకు https://www.bankeauctions.com మరియు ఐడిబిఐ బ్యాంక్ యొక్క వెబ్‌సైట్ www.idbibank.in లను చూడవలెను. ఆసక్తి గల పార్టీలు ఏవేని వివరముల కొరకు శ్రీ కె. బాలాజీ, మేనేజర్, (సంప్రదించు నెం. 8985389627, e-mail: kharasavalasa.balajee@idbi.co.in), శ్రీ ఎమ్. శ్రీకాంత్ నాయుడు (సంప్రదించు నెం. 9182724306, E-mail: Mahipathi.srikanthnaidu@idbi.co.in) వారిని సంప్రదించవచ్చును. ఇ- వేలం సపోర్ట్ కొరకు కుమారి బి ఎమ్ సుస్మిత / శ్రీమతి పూజ M - 8951944383 / 9686196751, e-mail: sushmitha.b@antaressystems.com / pooja.m@antaressystems.com మరియు వెబ్‌సైట్ www.bankeauctionwizard.com సంప్రదించవచ్చును.

తేది : 21.02.2026, ప్రదేశం : రాజోలు సం/- అధీకృత అధికారి

రాజోలు
• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం


కిరీటాలు సమర్పిస్తున్న కాశి, మధు దంపతులు

సీతారామలక్ష్మణులకు వెండి కిరీటాల సమర్పణ

మామిడికుదురు, న్యూస్‌టుడే: స్థానిక శివాలయం వీధిలోని కోదండ రామాలయంలో కొలువైన సీతారామ లక్ష్మణులకు మామిడికుదురుకు చెందిన నయినాల కాశి, మధు దంపతులు రూ.2 లక్షల విలువైన మూడు వెండి కిరీటాలను శనివారం సమర్పించారు. సంప్రోక్షణ అనంతరం అర్చకులు వేద పఠనంతో వాటిని విగ్రహాలకు అమర్చారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

రావులపాలెం పట్టణం, ఆత్రేయపురం: జిల్లాలో గృహ నిర్మాణాలను వేగవంతం చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని గృహనిర్మాణ సంస్థ రాష్ట్ర చీఫ్ జనరల్ మేనేజర్, జిల్లా ప్రత్యేక అధికారి అన్నపూర్ణ సూచించారు. ఆత్రేయపురం మండలం ర్యాలిలోని లేఔట్‌ను శనివారం ఆమె పరిశీలించారు. గృహ నిర్మాణాల పురోగతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రావులపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద జిల్లా అధికారులు, లబ్ధిదారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఉగాది గృహప్రవేశాల లక్ష్యాలను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయలన్నారు. పీడీ ఎం.వి.నరసింహారావు, ఈఈ చంద్రశేఖర్, డీఈలు డి.శ్రీనివాస్, జేజిబాబు, సత్యనారాయణ, రఘురామ్‌కుమార్, శంకరరాంబాబు పాల్గొన్నారు.


పి.గన్నవరంలో సీఎం సహాయనిధి చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

సీఎం సహాయనిధి నుంచి రూ.42.23 లక్షల పంపిణీ

పి.గన్నవరం, న్యూస్‌టుడే: ఆపదలో ఉన్నవారిని ఆదుకునే విషయంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని లబ్ధిదారులకు ఆర్థికపరమైన ఆసరా అందిస్తోందని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. పి.గన్నవరంలోని క్యాంపు కార్యాలయంవద్ద శనివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గంలో 102 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వైద్య ఖర్చులకు మంజూరైన రూ.42,23,405 మొత్తాన్ని చెక్కుల రూపంలో అందజేశారు. ఇంతవరకు 926 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల కోసం రూ.6.45 కోట్లు అందించామన్నారు. పవన్‌అన్న ఆరోగ్య భరోసా కార్యక్రమంలో భాగంగా నాగుల్లంకకు చెందిన 50 మంది రోగులకు సొంత ఖర్చులతో ఆయన ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆశ కార్యకర్తలతో సమావేశమయ్యారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

గ్రామీణులకు అందుబాటులో మెరుగైన వైద్యసేవలు

పి.గన్నవరం, అయినవిల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు అన్ని వసతులను అందుబాటులోకి తీసుకొస్తోందని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. పి.గన్నవరం మండలం నరేంద్రపురం, అయినవిల్లి మండలం విలస గ్రామంలో రూ.36 లక్షలు చొప్పున అంచనా వ్యయంతో ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ భవనాల నిర్మాణాలకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ముంగండలో పవన్‌అన్న ఆరోగ్య భరోసా ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించారు.

అయిదేళ్లలో రూ.8 కోట్లతో అభివృద్ధి పనులు

మామిడికుదురు, న్యూస్‌టుడే: లూటుకుర్రు గ్రామ పంచాయతీ పరిధిలో అయిదేళ్ల కాలంలో అందరి సహకారంతో సుమారు రూ.8 కోట్ల మేర అభివృద్ధి పనులు సాకారమయ్యాయని సర్పంచి అడబాల తాతకాపు అన్నారు. పంచాయతీ ఎన్నికలు జరిగి అయిదేళ్లు పూర్తయిన సందర్భంగా స్థానిక కార్యాలయంలో ఆయన అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో వార్డు సభ్యులు, పంచాయతీ ఉద్యోగులకు జ్ఞాపికలు అందజేశారు. అనంతరం సర్పంచిని అంతా అభినందించారు. ఉప సర్పంచి కోట బ్రహ్మానందం, నగరం ఏఎంసీ ఛైర్మన్ పెనుమాల లక్ష్మి, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడు జాలెం శ్రీనివాసరాజా, ఎంపీటీసీ సభ్యుడు నామన వెంకటేశ్వరరావు, వార్డు సభ్యులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

స్కౌట్ విద్యార్థులకు సేవాపత్రాలు అందజేత

రాజోలు, న్యూస్‌టుడే: ఈ నెల 22న స్కౌట్ ఉద్యమ పితామహుడు బేడెన్ పవెల్ జయంతిని పురస్కరించుకుని శనివారం తాటిపాక జడ్పీ ఉన్నత పాఠశాలలో స్కౌట్ పతాకాన్ని ఎంఈవో నల్లి మనోహరం ఆవిష్కరించారు. చిత్రలేఖనం, వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. సొసైటీ అధ్యక్షుడు గుండాబత్తుల తాతాజీ, ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు, స్కౌట్ ఉపాధ్యాయుడు యెరుబండి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వైద్యులు ఉండరు.. సేవలు అందవు
రాజోలు సామాజిక ఆరోగ్య కేంద్రంలో పరిస్థితి ఇదీ..

న్యూస్‌టుడే - రాజోలు

రాజోలు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పలు సమస్యలు చాలాకాలంగా వెంటాడుతున్నాయి. నియోజకవర్గంలో నాలుగు మండలాల నుంచి పేద, మధ్య తరగతి ప్రజలు ఇక్కడ వైద్య సేవలు పొందేందుకు అధిక సంఖ్యలో వచ్చేవారు. ప్రస్తుతం వైద్యుల కొరతతో రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఓపీ గణనీయంగా తగ్గిపోయింది. వార్డుల్లో ఖాళీ పడకలు దర్శనమిస్తున్నాయి.

రాజోలు ప్రభుత్వ ఆసుపత్రిలోని ప్రసూతి విభాగంలో ఖాళీ పడకలు

గర్భిణుల ఇబ్బందులు..

గత రెండేళ్లుగా స్త్రీ వైద్య నిపుణులు లేకపోవడంతో గర్భిణులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహిళలు సాధారణ వైద్య సేవలకు మాత్రమే వస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో శస్త్రచికిత్స అవసరమైన గర్భిణులను అమలాపురం ప్రాంతీయ ఆసుపత్రికి రిఫర్ చేస్తున్నారు. సమయం, దూరం కావడం వల్ల కొంత మంది ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. కొత్తపేట, పి.గన్నవరం నుంచి వారానికి మూడు రోజులకు ఒకరు చొప్పున పొరుగు సేవలపై స్త్రీ వైద్య నిపుణులు వస్తున్నా పూర్తి స్థాయిలో సేవలు అందడంలేదు.

సాధారణ శస్త్రచికిత్సలకు వైద్యులేరీ..?

నియోజకవర్గంలో తరచూ సంభవించే ప్రమాదాల్లో క్షతగాత్రులకు శస్త్ర చికిత్సలు అవసరమైతే చేసేందుకు వైద్య నిపుణులు అందుబాటులో ఉండటం లేదు. వారంతా దూర ప్రాంతంలోని ఆసుపత్రులకు వెళ్లాల్సివస్తోంది.

ఎముకల విభాగంలో పరికరాల్లేక..

ఎముకల విభాగానికి చెందిన పరికరాలు లేకపోవడంతో ఆ సేవలు కూడా అంతంతమాత్రంగానే అందుతున్నాయి. చాలా కాలం నుంచి పరికరాల కోసం ఉన్నతాధికారులకు ఆసుపత్రివర్గాలు విన్నవిస్తున్నా ఫలితం లేకపోయింది.

రక్త నిల్వల కొరత..

ఆసుపత్రిలో 350 ప్యాకెట్ల రక్తాన్ని నిల్వ చేసేందుకు సదుపాయాలు ఉన్నా ఆ స్థాయిలో నిల్వలు ఉండటం లేదు. ప్రస్తుతం 10 ప్యాకెట్ల నిల్వ మాత్రమే అందుబాటులో ఉంది. రక్తం అత్యవసరం అయినప్పుడు ఇతర బ్లడ్‌బ్యాంక్‌లకు వెళ్లాల్సి వస్తోంది. ● డయాలసిస్ కేంద్రానికి జనరేటర్ లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. అత్యవసర సమయాల్లో ఆసుపత్రి సాధారణ విభాగానికి చెందిన జనరేటర్‌ను ఉపయోగించాల్సి వస్తోంది. ● ఆసుపత్రి ప్రాంగణం, సిబ్బంది నివాస గృహాలు పల్లంగా ఉండటంతో వర్షాల సమయంలో నీటమునిగి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగు కాలువ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో దోమల బెడద అధికంగా ఉంటోంది.

త్వరలో పోస్టుల భర్తీకి చర్యలు..

స్త్రీ వైద్య నిపుణురాలి నియామకం విషయంపై వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్‌కు లేఖ రాశాం. ఆయన సానుకూలంగా స్పందించారు. పూర్తి స్థాయి వైద్యురాలిని త్వరలో నియమిస్తామని భరోసా ఇచ్చారు. మిగిలిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. **- కార్తీక్‌రెడ్డి, డీసీహెచ్ఎస్**

వెంకన్నను దర్శించుకున్న రాజీవ్ కనకాల

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: కోనసీమ తిరుమలగా పేరొందిన వాడపల్లి వేంకటేశ్వరస్వామిని శనివారం సినీనటుడు రాజీవ్ కనకాల దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు.

యూరియా నిల్వల పరిశీలన

రావులపాలెం పట్టణం: యూరియా బస్తాల్లో గడ్డలుగా ఉండటంపై 'ఈనాడు'లో 21న 'యూరియా.. బూడిదా' శీర్షికన కథనం ప్రచురితంకాగా అధికారులు స్పందించారు. వ్యవసాయశాఖ ఏడీఏ రామారావు, రావులపాలెం మండల వ్యవసాయాధికారిణి లావణ్య రావులపాలెంలోని మహాలక్ష్మి ఎరువుల దుకాణంలో శనివారం తనిఖీ చేశారు. బస్తా కొన్న కొమరాజులంకకు చెందిన రైతు నక్కా వీరవరప్రసాద్‌ను దుకాణానికి పిలిపించి మాట్లాడారు. ఆ యూరియా బస్తాను తాడేపల్లిగూడెంలోని ల్యాబ్‌కు పంపిస్తామన్నారు. ఎరువుల దుకాణాల్లో రైతులకు సరైన సమాధానం చెప్పాలని, ఎరువులు అమ్మిన సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని, విక్రయించే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

సహకార ఉద్యోగులపై నిర్లక్ష్య వైఖరి విడనాడాలి

మలికిపురం, న్యూస్‌టుడే: సహకార ఉద్యోగులపై అధికారులు నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ కోశాధికారి పెంకే సత్యనారాయణ కోరారు. డిమాండ్లను పరిష్కరించాలని సహకార ఉద్యోగులు చేపట్టిన సమ్మె శనివారం ఆరో రోజుకు చేరింది. డీసీసీబీ మలికిపురం బ్రాంచి వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. సంఘం జిల్లా అధ్యక్షుడు యర్రంశెట్టి రామచంద్రరావు, ఉపాధ్యక్షుడు మేడిచర్ల రామలింగేశ్వరరావు, లీలా కృష్ణ, భాస్కరరావు, ఏసుబాబు, ముప్పర్తి వెంకటరమణి, దివ్వి నాయుడు తదితరులు పాల్గొన్నారు. ● సహకార శాఖలో జీవో నంబరు 36ను అమలు చేయాలని సహకార ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మలికిపురంలో ఎమ్మెల్యే దేవ వరప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు.

కారు దగ్ధం

ఆలమూరు: మడికి వద్ద 216ఏ జాతీయరహదారిపై జరిగిన ప్రమాదంలో ఓ కారు దగ్ధమైంది. రావులపాలెం నుంచి రాజమహేంద్రవరం వైపు వెళ్తున్న కొత్తపేటకు చెందిన వ్యక్తి చెందిన కారు ఇంజిన్‌లో సాంకేతిక లోపం రావడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లో కారు కాలిపోయింది. అందులోని వారు ముందే బయటకు వచ్చేయడంతో ప్రమాదం తప్పింది. హైవే అధికారులు, ఆలమూరు ఎస్సై నరేష్ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు.

'వైకాపా నాయకులు క్షమాపణ చెప్పాలి'

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: తిరుమల లడ్డూ వ్యవహారంలో వైకాపా తప్పుల మీద తప్పులు చేస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. వైకాపా నేతలు స్వామివారి చిత్రపటాన్ని తీసుకురావడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రావులపాలెంలో నిరసన తెలిపారు. స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్, వైకాపా నాయకులు ఒక తప్పు కప్పిపుచ్చుకోడానికి మరొక తప్పు చేస్తున్నారన్నారు. హిందూ సమాజానికి వారు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. వైకాపా తగిన మూల్యం చెల్లించుకుంటుందన్నారు.

రావులపాలెంలో ఎమ్మెల్యే బండారు, నాయకుల నిరసన

తీరంలో తాగునీటి సమస్య రానివ్వం

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: తీర ప్రాంత ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా కృషి చేస్తున్నామని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. శనివారం అమరజీవి జలధార వాటర్ గ్రిడ్ పథకంలో భాగంగా సఖినేటిపల్లి మండలం అంతర్వేదిపల్లిపాలెం, వీవీమెరకలో తాగునీటి ట్యాంకుల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. 2027 నాటికి పథకాన్ని పూర్తి చేసి ప్రతి ఇంటికి కుళాయిల ద్వారా నీరందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. అనంతరం లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాత కొపనాతి కృష్ణమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జేఈ శిరీష, కూటమి శ్రేణులు పాల్గొన్నారు. ● మౌలిక సదుపాయాల కల్పనే కూటమి ప్రభుత్వం లక్ష్యమని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. శనివారం సఖినేటిపల్లి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్తు, రోడ్లు, వైద్యం, విద్య తదితర వాటిపై వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో చర్చించారు. ఎంపీపీ మల్లిబాబు, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, బాబ్జినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో భక్తులకు గాయాలు

అంతర్వేది, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామివారి దర్శనానికి వస్తున్న బాపట్లకు చెందిన భక్తులు స్థానిక 16 స్తంభాల మండపం కూడలిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం బాపట్ల నుంచి ఆత్రేయపురం మండలం వాడపల్లి వెళ్లి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి పి.గన్నవరం వచ్చి ఆటోలో అంతర్వేది వస్తుండగా 16 స్తంభాల మండపం కూడలి వద్దకు వచ్చేసరికి అడ్డుగా వచ్చిన ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో పల్టీ కొట్టింది. ఆటోలో 8 మంది భక్తులు ఉండగా ముగ్గురికి కాళ్లు చేతులకు గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు స్పందించి 108కి సమాచారం అందించగా, వారు వచ్చి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. దీనిపై ఏవిధమైన ఫిర్యాదు అందలేదని ఎస్సై దుర్గాశ్రీనివాస్ తెలిపారు.

పరిశుభ్రతలో స్వచ్ఛ రథానిది కీలకపాత్ర

మలికిపురం, న్యూస్‌టుడే: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో స్వచ్ఛ రథానికి కీలకపాత్ర అని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. మలికిపురంలోని ముత్యాలనగర్‌లో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్వచ్ఛ రథాన్ని ఆయన ప్రారంభించారు. ఎంపీడీవో సీహెచ్ లక్ష్మీకల్యాణ మాట్లాడుతూ స్వచ్ఛ రథం వద్ద ప్లాస్టిక్, పాలిథిన్ తదితర వ్యర్థాలను ఇస్తే వాటికి బదులు బిస్కట్ ప్యాకెట్లు, పప్పులు తదితర నిత్యావసర సరకులు లేదా నగదు ఇస్తారని తెలిపారు. ఎంపీపీ మేడిచర్ల వెంకటసత్యవాణి, సర్పంచులు గెడ్డం రాజ్యలక్ష్మి, రాపాక ఆనందకుమార్ పాల్గొన్నారు.

రావులపాలెం పట్టణం: రావులపాలెంలోని కొత్తకాలనీలో స్వచ్ఛ రథాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు.

కొత్తపేట: ఎమ్మెల్యే సత్యానందరావు కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసి బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ పరిశీలించారు. సిబ్బందికి సూచనలు చేశారు.

అంబాజీపేట: మాచవరంలో ఉమ్మడి తూ.గో.జిల్లా సర్పంచుల సమాఖ్య అధ్యక్షురాలు నాగాబత్తుల శాంతకుమారి, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు పాల్గొని రహదారి వెంబడి వ్యర్థాలను తొలగించారు. పంచాయతీ కార్యదర్శి కె.వి.వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

మామిడికుదురు: నగరంలో పరిసరాలను పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది, ఆశ కార్యకర్తలు శుభ్రం చేశారు. సర్పంచి జాలెం రమణకుమారి, వైద్యాధికారిణి పావని తదితరులు పాల్గొన్నారు.

మలికిపురంలో స్వచ్ఛ రథాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దేవ

ఆలమూరు: బహుమతులందుకున్న విద్యార్థులు

మమకారం పెంచుకోవాలి..

ఆలమూరు: విద్యార్థి దశ నుంచే మాతృభాషపై మమకారం పెంచుకోవాలని ఎంఈవో-2 ఎన్.రాజు సూచించారు. తల్లిభాషలో చదువుకుంటే గ్రహణశక్తి, సృజనాత్మకత పెరుగుతాయని బాలమందిరం అధ్యక్షుడు కృష్ణశ్రీ తెలిపారు. బాలమందిరం ఆధ్వర్యంలో నర్సిపూడి జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో వేడుకలు చేశారు. ప్రతిభ చూపిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు రవి జనార్దన్, పి.వెంకటరమణ, మాధవీలత, జి.చలపతి, ఎం.వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

మాతృభాష పరిరక్షణ అందరి బాధ్యత

కొత్తపేట, న్యూస్‌టుడే: మాతృభాషా పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వీకేవీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా॥కె.పి.రాజు పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. శ్రీనివాస్, టి.రమాదేవి, కె.సుకృదవల్లి, హేమలత, ప్రసన్నజ్యోతి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేటలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ రాజు

మామిడికుదురు దీప్తి పాఠశాలలో విద్యార్థులు

తెలుగు వెలిగి.. అక్షరాలుగా ఒదిగి

మామిడికుదురు, న్యూస్‌టుడే: అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా మామిడికుదురులోని దీప్తి పాఠశాల విద్యార్థులు శనివారం 'తెలుగు' అక్షరాల్లో చక్కగా ఒదిగి ఆకట్టుకున్నారు. మాతృభాష పట్ల మమకారాన్ని చాటేలా నినాదాలు పలికారు. కరస్పాండెంట్ డీవీవీ సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

రావులపాలెం పట్టణం: రావులపాలెం మండలం రావులపాడులోని ప్రధాన పంట కాలువలో గుర్తుతెలియని ఒక వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ఎస్సై రమాణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడి వయసు 50 నుంచి 55 ఏళ్లు ఉంటాయన్నారు. ఎత్తు 5.6 అడుగులు ఉన్నారని, గెడ్డం, జుట్టు నెరిశాయన్నారు. పైప్రాంతాల నుంచి కొట్టుకొని వచ్చినట్లు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని కొత్తపేట ప్రభుత్వాసుపత్రికి తరలించామన్నారు. దీనిపై కేసు నమోదు చేశారు.

మంద కృష్ణమాదిగపై పోలీసులకు ఫిర్యాదు

మామిడికుదురు, పి.గన్నవరం, సఖినేటిపల్లి, రాజోలు, అయినవిల్లి, మలికిపురం, ఆత్రేయపురం : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండు చేస్తూ మాల మహానాడు సంఘ నాయకులు శనివారం రాజోలు, పి.గన్నవరం, కొత్తపేట నియోజకవర్గాల్లోని పోలీసు స్టేషన్లలో సీఐ, ఎస్ఐలకు ఫిర్యాదులు అందజేశారు. తహసీల్దార్లకు వినతిపత్రాలు ఇచ్చారు. రహదారులపై బైఠాయించి నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. మామిడికుదురు, పి.గన్నవరం, సఖినేటిపల్లి, రాజోలు, అయినవిల్లి, మలికిపురం, ఆత్రేయపురం మండలాల్లో పోలీసు స్టేషన్లలో మాలమహానాడు నాయకులు ఫిర్యాదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

మామిడికుదురులో మాలమహానాడు నాయకుల రాస్తారోకో

ఆత్రేయపురం పోలీసుస్టేషన్ వద్ద నాయకులు

అంబాజీపేటలో ఎస్సైకు ఫిర్యాదు..

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం
వాడపల్లి (V), ఆత్రేయపురం (M), కోనసీమ జిల్లా.

భూములు కౌలు హక్కు బహిరంగ వేలం ప్రకటన

కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము హక్కు భుక్తములైయున్న లొల్ల, వాడపల్లి, చొప్పెల్ల, మెర్లపాలెం గ్రామాలలో గల ఈ క్రింది సర్వే నెంబర్లలో గల య. 35.4 1/2 సెంట్లు పల్లం భూములకు ఈ క్రింది వివరించిన విధముగా కౌలు హక్కుల కొరకు 3 సంవత్సరముల కాలపరిమితికి 2026-27 నుండి 2028-29 వరకు గాను ది.13/03/2026న శుక్రవారం ఉదయం 10.00 గం.లకు వాడపల్లి, శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ కార్యాలయం నందు దేవదాయ శాఖ అధికారుల సమక్షమున ఆంధ్రప్రదేశ్ హిందూ దేవదాయ ధర్మదాయ చట్టంలోని సెక్షన్ 82(1) ప్రకారం G.O.Ms.No.379, Dt.11/03/2003 మరియు సవరించిన G.O.Ms.No.425, Dt. 09/11/2015లోని నిబంధనల మేరకు దేవదాయ శాఖ ఉన్నతాధికారుల ఉత్తర్వులు ఆమోదము మేరకు బహిరంగ వేలం నిర్వహించబడును.

వ. నెం	భూమి ఉన్న గ్రామం	రి.స. నెం	విస్తీర్ణం (య.)	పల్లం /మెరక	ధరావత్తు	సాల్వెన్సీ
1	లొల్ల	195	2.62 సెంట్లు	పల్లం	రూ.25,000/-	2,00,000/-
2	లొల	195	1.80 సెంట్లు	పల్లం	రూ.20,000/-	2,00,000/-
3	లొల్ల	196/3	2.30 సెంట్లు	పల్లం	రూ.25,000/-	2,00,000/-
4	లొల్ల	178/2	0.78 సెంట్లు	పల్లం	రూ.10,000/-	2,00,000/-
5	లొల్ల	164/8	0.71 సెంట్లు	పల్లం	రూ.10,000/-	2,00,000/-
6	లొల్ల	175/1A	0.41 సెంట్లు	పల్లం	రూ.5,000/-	2,00,000/-
7	లొల్ల	173/A	2.20 సెంట్లు	పల్లం	రూ.25,000/-	2,00,000/-
8	లొల్ల	173/1A	1.60 సెంట్లు	పల్లం	రూ.20.000/-	2,00,000/-
9	లొల్ల	173/A	0.84 సెంట్లు	పల్లం	రూ.10,000/-	2,00,000/-
10	లొల్ల	145/8A	1.44 సెంట్లు	పల్లం	రూ.15.000/-	2,00,000/-
11	లొల్ల	227/5	1.14 సెంట్లు	పల్లం	రూ.15.000-	2,00,000/-
12	లొల్ల	173/1	1.50 సెంట్లు	పల్లం	రూ.15,000/-	2,00,000/-
13	వాడపల్లి	1/2A	1.14 సెంట్లు	పల్లం	రూ.15,000/-	2,00,000/-
14	వాడపల్లి	40/3A	2.52 సెంట్లు	పల్లం	రూ.25,000/-	2,00,000/-
15	వాడపల్లి	32/A	2.90 సెంట్లు	పల్లం	రూ.30,000/-	2,00,000-
16	వాడపల్లి	40/6A	2.53 సెంట్లు	పల్లం	రూ.25,000/-	2,00,000/-
17	వాడపల్లి	44/B	2.12 1/2 సెంట్లు	పల్లం	రూ.25,000/-	2,00,000/-
18	చొప్పెల్ల	191/4	4.64 సెంట్లు	పల్లం	రూ.50,000/-	2,00,000/-
19	ఆత్రేయపురం	147/2	1.78 సెంట్లు	పల్లం	రూ.20,000/-	2,00,000/-
20	మెర్లపాలెం	98/2	0.44 సెంట్లు	పల్లం	రూ.5,000/-	2,00,000/-
			35.41 1/2			

షరతులు: 1) ఈ బహిరంగ వేలం దేవదాయ ధర్మదాయ శాఖ శ్రీయుత ఉన్నతాధికారుల ఉత్తర్వులకు లోబడి బహిరంగ వేలం నిర్వహించబడును. 2) సంస్థకు బకాయి ఉన్న వారు గాని, ఇతరత్రా లావాదేవీలు ఉన్న వారు గాని పాటలో పాల్గొనుటకు అనర్హులు. 3) పాటలో పాల్గొను వారు పై పట్టికలో తెలిపిన ప్రకారం ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవలెను. పాటలో పాల్గొనదలచిన వారు భూమి హెచ్చు తగ్గులను ముందుగా చూచుకొని హిందువులు మాత్రమే పాటలో పాల్గొనవలెను. 4) ఏకారణము చేతనైనా పాట నిలుపుదల చేయుటకు గాని, వాయిదా వేయుటకు గాని కార్యనిర్వహణాధికారి వారికి అధికారము కలదు. 5) హెచ్చు పాటదారుడు 3 ఖాళీ బ్యాంక్ చెక్కులు ఇవ్వవలెను. 6) మిగిలిన వివరములు, షరతులను దేవస్థానం కార్యాలయము పని చేయు వేళలలో తెలుసుకోవచ్చును.

స్థలం: వాడపల్లి
తేది: 21/02/2026

ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్)
ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి

నల్లం సూర్య చక్రధరరావు
డిప్యూటీ కమిషనరు & కార్యనిర్వహణాధికారి

ఒకే రూపం.. శైలి ప్రత్యేకం!

న్యూస్‌టుడే - కొత్తపేట

ఇంచుమించు ఒకే రూపంతో ఉండే కవలలు ఎక్కడున్నా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తారు. ఒకరి ఆలోచనలు మరొకరు అర్థం చేసుకునే సామర్థ్యం, సహజ సమన్వయం వారిని ప్రత్యేకంగా నిలబెడుతుంది. చిన్నప్పటి నుంచి ఒకే వాతావరణంలో పెరిగిన కవలలు ఒకరికి ఒకరు బలంగా నిలుస్తారు. కొన్ని సందర్భాల్లో తల్లిదండ్రులు సైతం కవలల్లో ఎవరెవరో పోల్చడానికి ఇబ్బంది పడుతుంటారు. ఫిబ్రవరి 22వ తేదీన అంతర్జాతీయ కవలల దినోత్సవం సందర్భంగా వీరి గురించి తల్లిదండ్రుల మాటల్లో..

వర్షిణి, వర్ధిని
కుడుపూడి శైలు, శ్రావ్య
విమల, ముద్ర

స్వభావంలో వ్యత్యాసం..

మా పిల్లలు జయమణివిమల, జయమణిముద్ర రూపంలో ఒకేలా ఉన్నా.. స్వభావంలో మాత్రం కొద్ది వ్యత్యాసం ఉంటుంది. ఇష్టాలు, చదువు, క్రీడల్లో కొంత వైవిధ్యంగా ఉంటారు. కవలలు పుట్టారని చెప్పగానే కాస్త భయం వేసింది. చిన్నప్పుడు ఇద్దరూ ఒకేసారి లేవడం, ఏడవడం, ఆరోగ్యపరంగా కాస్త ఇబ్బందులు పడేవాళ్లం. కానీ వారి నవ్వులతో ఆ భారం మొత్తం తీరిపోయేది. వారిద్దరినీ ఒకే విధంగా తయారుచేసి పాఠశాలకి పంపుతుంటే చాలా ఆనందంగా అనిపిస్తుంది. కొత్తపేట విద్యాబాలమందిర్ పాఠశాలలోనే ఎనిమిదో తరగతి చదువుతున్నారు.
- రామోజు నాగమణి, ఉపాధ్యాయిని, చంద్రశేఖర్, న్యాయవాది, కొత్తపేట

ప్రత్యేకతే వారి బలం..

మాకు 2002లో వివాహంకాగా 2008లో వర్ధిని, వర్షిని జన్మించినప్పుడు కలిగిన ఆనందం ఇప్పటికీ మర్చిపోలేం. ఇప్పుడు వారికి 17 సంవత్సరాలు. పదో తరగతిలో 550కుపైగా మార్కులు సాధించారు. ప్రస్తుతం కడియంలోని శిర్డిసాయి కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. తోడబుట్టిన వాళ్లు కలిసి అన్నీ పంచుకుని జీవించాలనే మాటకు మా పిల్లలే ఉదాహరణ. పాఠశాలలో ఫంక్షన్లు, సాంస్కృతిక కార్యక్రమాల్లో వీరు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తారు. చదువులో మంచి స్థాయికి చేరి గౌరవంగా జీవించాలని మా కోరిక. **- గుబ్బల మూర్తి, ఝాన్సీ, కొత్తపేట**

CHANGE OF NAME

I, KASHI LAVANYA (Old Name) D/o. NARAYUDU, 15-07-2002 (Old Date of birth), near Vantena, Vedireswaram, Ravulapalem mandal. I have Changed Name As **CHODAPANEEDI LAVANYA** (New Name) 15-07-1994 (New Date Of Birth) D. No. 155, Pedapeta Vadapalem, KOTHAPETA MANDAL, Dr. BR Ambedkar Konaseema District, -533223. Here after My name and address is known as **CHODAPANEEDI LAVANYA** (New Name) 15-07-1994 (New Date Of Birth) D.No.155, Pedapeta, Vadapalem, KOTHAPETA MANDAL, Dr. BR Ambedkar Konaseema District, 533223 (New Address).

इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD
ఇండియన్ బ్యాంక్
అమలాపురం బ్రాంచ్
అమలాపురం, తూర్పు గోదావరి జిల్లా

APPENDIX-IV {Rule - 8 (1)}
స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు - 2002 నిబంధన 8 మరియు 9 తో చదివే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను ఉపయోగించి ఇండియన్ బ్యాంక్, నిడదవోలు బ్రాంచ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు **ఋణగ్రహీతలు: 1) శ్రీ తాడి లక్ష్మణుడు, తండ్రి: తాడి నరసింహస్వామి,** డోర్ నెం. 4-255, గాంధీ నగర్, తూర్పుపాలెం, శివకోడు, మలికిపురం మండలం, **2) శ్రీ తాడి నాగరాజు, తండ్రి: తాడి లక్ష్మణుడు,** డోర్ నెం.4-255, గాంధీ నగర్, తూర్పుపాలెం, శివకోడు, మలికిపురం మండలం, **3) శ్రీమతి తాడి సుమలత, భర్త: తాడి నాగరాజు,** డోర్ నెం.4-255, గాంధీ నగర్, తూర్పుపాలెం, శివకోడు, మలికిపురం మండలం వారికి **తేదీ.30.09.2025న డిమాండ్ నోటీసు** జారీ చేసినారు. సదరు నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజులలోగా సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తం **రూ.11,93,644/- (అక్షరాలా పదకొండు లక్షల తొంభై మూడు వేల ఆరు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే)** తదుపరి వడ్డీతో సహా తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలకు తెలియజేయడమైనది.

ఋణగ్రహీతలు బకాయి మొత్తాన్ని చెల్లించుటలో విఫలమైనందు వలన పైన పేర్కొన్న చట్ట నిబంధనలలో నిబంధన 8 మరియు 9 తో చదివే సెక్షన్ 13(4) క్రింద అతనికి /ఆమెకి సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ క్రింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు **తేది.21-01-2026**న స్వాధీనం చేసుకున్నారు.

ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపరాదని, ఈ ఆస్తితో ఏ ఒప్పందాలైనా పైన పేర్కొన్నట్లుగా బకాయి మొత్తం **రూ.11,93,644/- (అక్షరాలా పదకొండు లక్షల తొంభై మూడు వేల ఆరు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే)** మరియు వడ్డీ దానిపై ఖర్చులకు గాను ఇండియన్ బ్యాంక్ వారికి లోబడి ఉండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

హామీగా పెట్టిన ఆస్తుల విమోచనకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి SARFAESI చట్టం లోని సెక్షన్ 13(8) నిబంధనను గమనించవలసినదిగా ఋణగ్రహీతలను కోరడమైనది.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్ ఆస్తి: శ్రీమతి తాడి లక్ష్మణుడు గారికి చెందిన ఆస్తి వివరాలు: తూర్పు గోదావరి జిల్లా, రాజోలు సబ్ రిజిస్ట్రీ పరిధి, కేశనపల్లి గ్రామంలోని ఆర్.ఎస్.నంబర్ 369/బి, ప్రస్తుత సబ్ డివిజన్ నంబర్ ఆర్.ఎస్.నంబర్ 369/బి1ఎ లో పడమర వైపున ఉన్న 629.2 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన అనగా ఎకరా 4.40 సెంట్ల మొత్తం విస్తీర్ణంలో ఉన్న ఎకరా 0.22 సెంట్ల భూమిలో ఎకరా 0.13 సెంట్లు ఇళ్ల స్థలం మరియు దానిపై నిర్మించిన డోర్ నంబర్ 4-255 కలిగిన ఆర్.సి.సి భవనం. **హద్దులు: తూర్పు:** నల్లి సుబ్బారావు గారి భూమి, **పడమర:** నల్లి సత్యనారాయణ గారి భూమి, **ఉత్తరం:** అడబాల వెంకట నరసయ్య గారి భూమి, **దక్షిణం:** ప్రభుత్వ భూమి (ప్రస్తుతం ఆర్ & బి రోడ్డు).

తేది : 21-01-2026
ప్రదేశం : అమలాపురం

సం/-అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం • రామచంద్రపురం

సమ్మె ఉధృతం చేస్తాం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: సమ్మెను తీవ్రతరం చేస్తామని కోనసీమ జిల్లా సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు యర్రంశెట్టి రామచంద్రరావు అన్నారు. శనివారం ముమ్మిడివరం లంకతల్లిమ్మ గుడివద్ద జరుగుతున్న నిరసన కార్యక్రమంలో విశ్రాంత డీసీసీబీ మేనేజర్లు గంటా సత్యానారాయణమూర్తి, పిల్లా శేషారావు, విశ్రాంత ఉద్యోగులు బడుగు వెంకటేశ్వరరావు, కడియం వెంకటేశ్వరరావు, కడలి నాగు తదితరులు మద్దతు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బుచ్చిబాబుకు వినతిపత్రం అందించారు. మాదాల కుమార్, కె.శ్రీనివాసరాజు, మంచెం బాబి, నాగులాపల్లి సతీష్, లక్ష్మీకళ, వాణి, పెంకే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలోకు)

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: టమాట - 16, వంకాయలు నలుపు - 24, తెలుపు - 20, బెండకాయలు - 35, పచ్చిమిర్చి - 48, కాకరకాయ - 40, బీరకాయలు - 35, కాలీఫ్లవర్ - 25, క్యాబేజీ - 20, క్యారెట్ - 36, దొండకాయలు - 38, బంగాళదుంపలు - 22, ఉల్లిపాయలు - 18, 25, గోరుచిక్కుళ్లు - 35, దోసకాయలు - 28, చిక్కుడుకాయలు - 32, చేమదుంపలు - 36, కంద - 54, బీట్‌రూట్ - 32, కీరదోసకాయలు -30, అల్లం - 75, క్యాప్సికం - 76, చిలకడదుంపలు - 40, 50, గుమ్మడి - 34, ఉసిరి - 80, ముల్లంగి - 40, కరివేపాకు - 90, నిమ్మకాయలు - 75, మామిడికాయ - 110. ● ఆనబకాయ - 18, పొట్లకాయ -20, అరటికాయ -6, మునగకాయ -15, ఆకుకూరలు కట్ట - 10, 15, కొత్తిమీర కట్ట - 8, కొబ్బరికాయ - 25.

వైభవంగా రాట ముహూర్తం

అమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో రాటను కడుతున్న ఎమ్మెల్యే ఆనందరావు, కూటమి నాయకులు

అమలాపురం పట్టణం న్యూస్‌టుడే: అమలాపురంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో మార్చి 28న కల్యాణ మహోత్సవాలు, 29న రథోత్సవం జరుగుతాయని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు తెలిపారు. ఆలయంలో పందిరి రాట ముహూర్తం, విఘ్నేశ్వరడికి బియ్యం కట్టుల కార్యక్రమం శనివారం ఎమ్మెల్యే ఆనందరావు, అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, భక్తులు నిర్వహించారు. దేవస్థానం ఛైర్మన్ కంచిపల్లి అబ్బులు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబు రాజు, కౌన్సిలర్ యేడిద శ్రీను, బోణం సత్యవరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వెంకన్నరథం తరలింపు

రథాన్ని తరలించే కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన అధికారులు, భక్తులు

యానాం, న్యూస్‌టుడే: భూసమేత వేంకటేశ్వరుని కల్యాణోత్సవాల సందర్భంగా స్వామివారి రథోత్సవం నిర్వహణ కోసం ప్రత్యేకంగా నిర్మించిన రథాన్ని శనివారం కె జంక్షన్‌కు తరలించారు. కొత్తబస్టాండ్‌లోని షెడ్డులో ఉన్న రథానికి అధికారులు, ఉత్సవదారులు పూజలు చేశారు. అనంతరం ట్రాక్టర్ల సహకారంతో తరలించారు. పరిపాలనాధికారి అంకిత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాఘవన్, ఆలయ కార్యనిర్వహణాధికారి ఆర్.జ్యోతివెంకటేశ్వరరావు, ఏఈ ముగ్గళ్ల వీరవెంకట సత్యనారాయణ, జ్యోతిరాజు, ఉత్సవదారులు యర్రా సుబ్రహ్మణ్యేశ్వరరావు, కసిరెడ్డి బాబు తదితరులు పాల్గొన్నారు.

మాతృభాషతోనే సంప్రదాయాల ఉనికి

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డా.సీహెచ్.రామకృష్ణ

రామచంద్రపురం, న్యూస్‌టుడే: మాతృభాషతోనే సంస్కృతి, సంప్రదాయాలు పరిఢవిల్లుతాయని ఉపాధ్యాయులు అరవ విశ్వేశ్వరరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.సిహెచ్.రామకృష్ణ పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ రామకృష్ణ అధ్యక్షతన శనివారం మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అరవ విస్సు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాతృభాష ఔన్నత్యం గురించి వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పద్మజ, డాక్టర్ ఎన్‌వీ రమణ, రవికుమార్, తెలుగు అధ్యాపకులు డాక్టర్ ఎస్.సుజాత, డాక్టర్ కె.శ్రీదేవి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణ పరీక్ష పెట్టొద్దు..!

న్యూస్‌టుడే, అల్లవరం

ఇటీవల అమలాపురం పట్టణంలో ఈదరపల్లి వంతెన వద్ద నిలిచిన వాహనాలు

ఎంతో కష్టపడి చదివిన విద్యార్థులకు పరీక్ష రోజుల్లో ప్రశాంత వాతావరణం ఉండాలి. చాలా చోట్ల పరీక్షా కేంద్రాలకు చేరుకునే మార్గాల్లో ట్రాఫిక్‌లో చిక్కుకుని పట్టపగలే చుక్కలు చూస్తున్నారు. పరీక్షల సమయంలో ప్రతి నిమిషం ఎంతో విలువైనది. విద్యార్థులు కేంద్రాలకు చేరుకునే రహదారుల్లో గంటల తరబడి వాహనాలు నిలిచి పోవడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ నెల 23 నుంచి ఇంటర్మీడియట్, తర్వాత పదోతరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఆలస్యం.. ఒత్తిడి

పరీక్షల సమయంలో విద్యార్థులు వారికి కేటాయించిన కేంద్రాలకు చేరుకునే క్రమంలో ట్రాఫిక్ వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఉదయం సమయంలో పాఠశాలు, కళాశాలల బస్సులు, కార్యాలయాలకు వెళ్లే వారు ఒకేసారి రహదారులపైకి చేరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రద్దీ ఏర్పడుతోంది. విద్యార్థులు సమయానికి కేంద్రానికి చేరుకోగలమా అనే ఆందోళనకు గురవుతున్నారు. ఆ ఒత్తిడిలో జవాబులు పూర్తి స్థాయిలో రాయలేక పోయే ప్రమాదం ఉంది.

పరిసర గ్రామాల నుంచి..

అమలాపురం, పి.గన్నవరం, ముమ్మిడివరం, రాజోలు నియోజకవర్గాల పరిధిలో అనేక గ్రామాల నుంచి వేల మంది విద్యార్థులు అమలాపురంలోని పరీక్షా కేంద్రాలకు వస్తున్నారు. వీరంతా ఈదరపల్లి, నల్లవంతెన, ఎర్రవంతెనల మీదుగా పట్టణంలోకి చేరుకోవాల్సి ఉంటుంది. నిత్యం ఈ మూడు చోట్ల తీవ్రమైన ట్రాఫిక్ సమస్య తలెత్తుంది.

ఈ మార్గాల్లో ఇక్కట్లు..

ఉప్పలగుప్తం, అమలాపురం గ్రామీణం, ముమ్మిడివరం, కాట్రేనికోన, ఐ.పోలవరం మండలాల విద్యార్థులు ఎర్రవంతెన మీదుగా అమలాపురంలోని పరీక్షా కేంద్రాలకు రావాల్సి ఉంది. మరో వైపు కాకినాడ నుంచి అమలాపురం వచ్చే వాహనాలు ఇదే మార్గంలో రావాల్సి ఉండటంతో ఇక్కడ నిత్యం భారీగా వాహనాలు నిలిచి పోవడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ● అయినవిల్లి, అమలాపురం, మండలాల విద్యార్థులు కేంద్రాలకు చేరుకునేందుకు నల్లవంతెన పైనుంచి పట్టణంలోకి చేరుకోవాలి. ఈ మార్గంలోనే కలెక్టరేట్ ఉండటంతో ఇక్కడికి నిత్యం వందల మంది వస్తుంటారు. పట్టణ పరిధిలోకి భారీ వాహనాలు రాకుండా బైపాస్ ద్వారా ఈదరపల్లి వంతెన వరకు మళ్లిస్తారు. ఈ వంతెనపై తరచూ ట్రాఫిక్ నిలిచిపోతోంది. ● పి.గన్నవరం, అంబాజీపేట, అమలాపురం మండలాల నుంచి విద్యార్థులు ఈదరపల్లి వంతెనపై నుంచి పట్టణంలోకి చేరుకోవాలి. ఇక్కడ కొద్దిపాటి రద్దీ ఉన్నా వాహనాలు నిలిచి పోతున్నాయి.

ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

పరీక్షల సమయంలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. ప్రధాన కూడళ్లు, వంతెనల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తాం. విద్యార్థులను కార్లలో కాకుండా ద్విచక్ర వాహనాలపై పరీక్షా కేంద్రాలకు తీసుకురావాలి. దీనివల్ల వాహనా రద్దీని తగ్గించవచ్చు. ఇంటి నుంచి ముందుగా బయలుదేరితే ట్రాఫిక్ సమస్య ఎదురైనా ఆందోళన ఉండదు.

-ప్రసాద్, డీఎస్పీ, అమలాపురం

గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న డాక్టర్ భరతలక్ష్మి

క్షయపై అవగాహన పెంచుకోవాలి

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: క్షయ వ్యాధిపట్ల అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా అధికారి డాక్టర్ భరతలక్ష్మి సూచించారు. కామనగరువు ఆదిత్య పాఠశాలలో క్షయవ్యాధి నివారణ వారోత్సవాల్లో భాగంగా శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు క్షయ వ్యాధి పట్ల శ్రద్ధ వహించాలని టీబీ రహిత భారత్‌కు సహకరించాలని సూచించారు. అనంతరం గోడపత్రికలను ఆవిష్కరించారు. ప్రిన్సిపల్ బి.రామప్రసాద్, సూపర్‌వైజర్లు జి.దుర్గాప్రసాద్, రాఘవేంద్రరావు, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

రైతు దీక్షల విజయవంతానికి పిలుపు

తాళ్లరేవు, న్యూస్‌టుడే: కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, నూతన చట్టం కోసం చేపడుతున్న దీక్షలను విజయవంతం చేసేందుకు కదలి రావాలని కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజుబాబు కోరారు. కాకినాడ కలెక్టరేట్ వద్ద ఈ నెల 23, 24 తేదీల్లో 30 గంటల పాటు జరిగే రైతు దీక్షల గోడ ప్రతులను పటవలలో సంఘం జిల్లా కార్యదర్శి, కౌలు రైతులు శనివారం ఆవిష్కరించారు. డేగల సత్యనారాయణ, కుప్పిరెడ్డి అప్పారావు, తిరగటికొండ శ్రీను, జాను తదితరులు పాల్గొన్నారు

విద్యార్థినుల నృత్య ప్రదర్శన

సామాజిక అంశాలపై అవగాహన అవసరం

అల్లవరం, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే సామాజిక అంశాలపై అవగాహన అవసరమని అమలాపురం డీఎస్పీ టీఎస్ఆర్‌కే ప్రసాద్ తెలిపారు. శనివారం కొమరగిరిపట్నం ఆర్యవిజ్ఞాన భారతి పాఠశాల వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి ఒక్కరూ స్మార్ట్ ఫోన్‌కు బానిసలుగా మారుతూ విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అల్లూరి వెంకటేశ్వరరావు, రవిరాం, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులకు ప్రాధాన్యం: బుచ్చిబాబు

జి.వేమవరంలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బుచ్చిబాబు

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ప్రభుత్వవిప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. ఐ.పోలవరం మండలం జి.వేమవరంలో రూ.88 లక్షలతో నిర్మించే సీసీ, మెటల్ రహదారుల పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాగు నీరు, విద్యుత్తు, వైద్యం, రోడ్లు వంటి మౌలిక వసుతులు కల్పించి ముమ్మిడివరాన్ని ఆదర్శనియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. సర్పంచి నల్లా సుదర్శన్, సహకార సంఘ అధ్యక్షుడు పెంటా రవి, కొండమూరి విజయబాబు, తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు సూరిబాబురాజు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

ఎల్జీ కైలాష్‌నాథన్‌కు వినతి పత్రం ఇస్తున్న మల్లాడి

యానాం, న్యూస్‌టుడే: ఉద్యోగుల వేతనాలు, నియామక సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కైలాష్‌నాథన్, సీఎం ఎన్.రంగసామి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ శరత్‌చౌహాన్‌లను కలిసి విన్నవించినట్లు ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు తెలిపారు. ఈ మేరకు పుదుచ్చేరి నుంచి శనివారం వీడియో సందేశం విడుదల చేశారు.

విజేతలతో కళాశాల యాజమాన్యం

సందడిగా శ్రీనోవ-2కే26 టెక్‌ఫెస్ట్

కాట్రేనికోన, న్యూస్‌టుడే : చెయ్యేరులోని శ్రీనివాస స్వయం ప్రతిపత్తి ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయస్థాయి సాంకేతిక ఉత్సవం శ్రీనోవ-2కే26 టెక్‌ఫెస్ట్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు. సెక్రెటరీ కరస్పాండెంట్ డీవీఎస్ఎస్ వర్మ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడమే ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. కె.సురేష్ బాబు, సందీప్, కేవీవీ బాపిరాజు, బి.అరుణ్‌కుమార్,ఎం.బాబ్జి, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతో ఆరోగ్యం

కలెక్టరేట్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఏవో విశ్వేశ్వరరావు

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: సమాజంలో ప్రతి ఒక్కరూ శుభ్రతను జీవితంలో భాగం చేసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని జిల్లా పంచాయతీ అధికారి శాంతలక్ష్మి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో మూడో శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ సిబ్బందితో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం సంకల్పంపై ప్రతిజ్ఞ చేయించారు. ఏవో విశ్వేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహనతోనే పర్యావరణ పరిరక్షణ

రామచంద్రపురం: ... షత్ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. కూటమి నాయకుడు వాసంశెట్టి సత్యం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాధంశెట్టి శ్రీదేవి స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయరాలు కె.ఎల్.కె.కుమారి ఉండవల్లి శివ, ఎస్‌కేపీపీ ట్రస్టు చైర్మన్ సలాది నాయుడు, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ ... పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల స్వచ్ఛాంధ్ర ర్యాలీ

అల్లవరం: రాష్ట్ర వ్యాప్తంగా చెత్త రహిత గ్రామాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే ఆనందరావు అన్నారు. ... ప్రభుత్వ నిర్ణయం ప్రకారం కిలో ఇనుప వస్తువులకు రూ.20, అల్యూమినియం వస్తువులకు రూ.120, స్టీలుకు రూ.40, అట్టపెట్టెలకు రూ.10 చొప్పున నగదు లేకుంటే నిత్యావసరాలు ఇస్తారన్నారు. అముడా ఛైర్మన్ అల్లాడి సోంబాబు, ఎంపీపీ ఇళ్ల శేషారావు, జడ్పీటీసీ సభ్యురాలు కొనుకు గౌతమి పాల్గొన్నారు.

సైనికుడికి అంత్యక్రియలు

నాగబాబు మృతదేహం వద్ద నివాళి అర్పిస్తున్న ఆర్మీ అధికారులు

అల్లవరం, న్యూస్‌టుడే: బోడసకుర్రు పంచాయతీ పరిధి గౌతమీనగర్‌కు చెందిన ఆర్మీ జవాన్ బదుగు నాగబాబు అమలాపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 19న మృతి చెందారు. పంజాబ్‌లో విధులు నిర్వహిస్తున్న ... జనవరిలో స్వగ్రామానికి వచ్చారు. అనారోగ్యానికి గురికావడంతో ఈ నెల 18న ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. అమలాపురం ప్రాంతీయ ఆసుపత్రిలో పంచనామా పూర్తి చేసి మృతదేహాన్ని ఊరేగింపుగా స్వగ్రామానికి తీసుకు వెళ్లారు. ఆర్మీ అధికారులు పుష్ప గుచ్ఛాలతో నివాళి అర్పించారు.

అధికారిక లాంఛనాలు లేకుండానే..

జవాను మృతి చెందితే అతని ర్యాంకు ఆధారంగా పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపి ప్రభుత్వ లాంఛనాల ప్రకారం అంత్యక్రియలు నిర్వహించాల్సి ఉంటుంది. నాగబాబు సర్వీసులోని పాత వివరాల ప్రకారం అంత్యక్రియల్లో పాల్గొనేందుకు వచ్చిన జవాన్లు కాకినాడ వెళ్లారు. అక్కడి నుంచి వారు గౌతమీనగర్ వచ్చే సరికి సమయం పట్టడంతో కుటుంబ సభ్యులు అంత్యక్రియలను పూర్తి చేశారు.

నేడు విద్యుత్తు బిల్లులు చెల్లించొచ్చు

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని విద్యుత్తు రెవెన్యూ కార్యాలయాల్లో ఆదివారం విద్యుత్తు బిల్లులు చెల్లించేందుకు అవకాశం ఉందని ఎస్‌ఈ బి.రాజేశ్వరి ఓ ప్రకటనలో తెలిపారు. ... సెక్షన్ కార్యాలయాల కేంద్రాలు, ఏటీపీ కేంద్రాల్లో బిల్లులు చెల్లించవచ్చని పేర్కొన్నారు.

సామాజిక మాధ్యమాల అడ్మిన్లకు అవగాహన

కాట్రేనికోన, న్యూస్‌టుడే: ఎవరైనా కుల, మత ప్రాంతాల వారీగా విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై అవినాష్ హెచ్చరించారు. సామాజిక మాధ్యమాలు, వాట్సాప్ గ్రూపుల అడ్మిన్లకు వివిధ అంశాలపై శనివారం అవగాహన సమావేశం నిర్వహించారు. అభ్యంతరకర పోస్టులు పెట్టి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే గ్రూపు అడ్మిన్లు బాధ్యులు అవుతారన్నారు.

46 మంది పోలీసు అధికారుల బదిలీ

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో 46 మంది పోలీసు అధికారులకు బదిలీలు చేస్తూ ప్రధాన కార్యాలయం సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఆర్.మోహన్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. యానాం కోస్టల్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా ఎం.కుమార్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా తిరునావక్కరుసు నియమితులుకాగా ట్రాఫిక్ ఎస్సై శేరు నూకరాజుకు మాహే కోస్టల్ స్టేషన్‌కు బదిలీ జరిగింది.

కొనసాగిన సహకార సంఘ ఉద్యోగుల సమ్మె

రామచంద్రపురం, న్యూస్‌టుడే: సహకార సంఘాల ఉద్యోగుల ఐకాస పిలుపుమేరకు నిర్వహిస్తున్న సమ్మె శనివారం 6వ రోజుకు చేరింది. ఏపీ అంగన్‌వాడి టీచర్స్, హెల్పర్స్ యూనియన్ సంఘాల నేతలు మద్దతుగా సమ్మెలో పాల్గొన్నారు. జిల్లా నాయకురాలు మేడిశెట్టి దుర్గమ్మ, రాష్ట్ర యూనియన్ నాయకులు పెంకే సత్యనారాయణ, జిల్లా కోశాధికారి బొబ్బా సుబ్రహ్మణ్యం చౌదరి, జిల్లా నాయకులు వి.రామకృష్ణ, పోలిశెట్టి ఈశ్వరుడు, జి.సూర్యనారాయణ చౌదరి, సురేంద్ర, దంగేటి ప్రసాద్, నాయకులు ఎం.బెనర్జీ, సూర్యప్రకాశ్, ఇళ్ల వీరబ్రహ్మం, కె.పద్మావతి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

అమలాపురంలో మాట్లాడుతున్న మాదిగ నాయకులు

మాదిగల బహిరంగ సభ రద్దు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎంఆర్‌పీఎస్) జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అమలాపురంలో ఈ నెల 25న పాల్గొనబోయే బహిరంగ సభ రద్దయినట్లు ఆ సంస్థ పొలిట్ బ్యూరో సభ్యుడు ముమ్మిడివరపు చినసుబ్బారావు తెలిపారు. అమలాపురం అశోక్‌నగర్ వేడుక మందిరంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు గంపల సత్యప్రసాద్ ఆధ్వర్యంలో మాదిగ నాయకుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చినసుబ్బారావు మాట్లాడుతూ కృష్ణ మాదిగ అన్ని గ్రామాల్లో జగ్జీవన్‌రామ్‌తో పాటు అంబేడ్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయాలని చెబితే ఆయనను కించపరిచేలా మాట్లాడుతున్నారని అన్నారు. మాలలు, మాదిగలు సోదరుల మాదిరి జీవించాలని, ఎవరైనా దాడులు చేస్తే ఉమ్మడిగా ఎదుర్కొంటామని అన్నారు. ఈ నెల 25న కడపలో మంద కృష్ణ మాదిగ నిర్వహించే మాదిగల మహా ప్రదర్శనకు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆశీర్వాదం, నేదునూరి నతానీయుల్, భైరవమూర్తి, రామారావు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముమ్మిడివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్.ప్రభాకర్ పేర్కొన్నారు. స్థానిక కళాశాలలో శనివారం స్వచ్ఛ ఆంధ్రా.. స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. జీరో వేస్ట్ మెనేజ్‌మెంట్‌పై కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించి మానవ హారం నిర్వహించారు. ఎన్.తులసీలక్ష్మి, కులకర్ణి, అధ్యాపక, సిబ్బంది పాల్గొన్నారు.

ఏఈఈకు ఉద్యోగోన్నతి

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరి విద్యుత్తుశాఖ గ్రామీణ ఉప దక్షిణ విభాగం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుగా విధులు నిర్వహిస్తున్న లంక కృష్ణారావుకు కేబుల్ అండ్ టీటీసీ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుగా ఉద్యోగోన్నతి లభించింది. ఈ మేరకు విద్యుత్తుశాఖ అండర్ సెక్రటరీ కందన్ శివకుమార్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. యానాం స్థానికుడైన లంక కృష్ణారావుకు ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుగా ఉద్యోగోన్నతి లభించడం పట్ల స్థానిక ఉద్యోగ సంఘాల నేతలు, అధికారులు అభినందనలు తెలిపారు.

సంస్కృతి, విలువలకు భాష మూలం

విద్యార్థినికి జ్ఞాపిక అందజేస్తున్న పరిపాలనాధికారి అంకిత్‌కుమార్

యానాం, న్యూస్‌టుడే: భారతీయ సంస్కృతి, విలువల పరిరక్షణకు మాతృభాష పునాది వంటిదని యానాం పరిపాలనాధికారి అంకిత్‌కుమార్ అన్నారు. రీజెన్సీ పబ్లిక్‌స్కూల్‌లో శనివారం జరిగిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం వేడుకలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కళైమామణి దాట్ల దేవదానంరాజు, పీఎంశ్రీ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ శరత్‌చంద్రకీర్తి మాతృభాషలో అభ్యాసం వల్ల ప్రయోజనాలు వివరించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రధానోపాధ్యాయుడు టీవీఎస్ఎస్‌వీ ప్రసాదరావు సభకు అధ్యక్షత వహించారు. జీటీపీ ప్రసాద్, సీహెచ్ వీరభద్రరావు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో భక్తులకు గాయాలు

అంతర్వేది: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామివారి దర్శనానికి వస్తున్న బాపట్లకు చెందిన భక్తులు స్థానిక 16 స్తంభాల మండపం కూడలిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం బాపట్ల నుంచి ఆత్రేయపురం మండలం వాడపల్లి వెళ్లి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి పి.గన్నవరం వచ్చి ఆటోలో అంతర్వేది వస్తుండగా 16 స్తంభాల మండపం కూడలి వద్దకు వచ్చేసరికి అడ్డుగా వచ్చిన ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో పల్టీ కొట్టింది. ఆటోలో 8 మంది భక్తులు ఉండగా ముగ్గురికి కాళ్లు చేతులకు గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు స్పందించి 108కి సమాచారం అందించగా, వారు వచ్చి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. దీనిపై ఏవిధమైన ఫిర్యాదు అందలేదని ఎస్సై దుర్గాశ్రీనివాస్ తెలిపారు.

ప్రేరణ ఉత్సవ్‌లో విద్యార్థుల వివరాల నమోదు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: ప్రేరణ ఉత్సవ్‌లో విద్యార్థుల వివరాలు నమోదు చేయించే బాధ్యతను ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తీసుకోవాలని సమగ్ర శిక్షా అకడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు పిలుపునిచ్చారు. పట్టణంలోని రత్నంపేట మున్సిపల్ హైస్కూల్లో సబ్జెక్ట్స్, ప్రైమరీ స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిదిగా మాట్లాడారు. ప్రధానోపాధ్యాయురాలు ఎన్.ఎస్.పద్మావతి అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశంలో కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంద కృష్ణమాదిగ అరెస్టుకు డిమాండ్

సీఐ కార్యాలయ సిబ్బందికి ఫిర్యాదును అందిస్తున్న దళిత సంఘాల నాయకులు

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంద కృష్ణ మాదిగపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. అమలాపురం గ్రామీణ సీఐ కార్యాలయం ఎదుట దళిత సంఘాల ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. అనంతరం సీఐ కార్యాలయ సిబ్బందికి ఫిర్యాదు అందజేశారు.

కాట్రేనికోన: మంద కృష్ణమాదిగపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల మాలమహానాడు నాయకులు శనివారం కాట్రేనికోనలో నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక పోలీసు స్టేషనులో ఫిర్యాదు అందజేశారు. కాశి హనుమంతరావు, ధనరాజు, వడ్డి శ్యామ్ ప్రసాద్, గెల్లా రాజేంద్ర, ఎ.శ్రీనుబాబు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం పట్టణం: మంద కృష్ణ మాదిగ అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఆయన క్షమాపణలు చెప్పాలని దళిత నాయకులు డిమాండ్ చేశారు. అమలాపురం గడియార స్తంభం కూడలిలో శనివారం దళిత నాయకుల సమావేశం నిర్వహించారు. అనంతరం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సీఐ వీరబాబుకు ఫిర్యాదు చేశారు. పెనుమాల చిట్టిబాబు, గూటం సాయి, కొంకి రాజామణి, డేవిడ్ అంబేడ్కర్, మాకే సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం: మందకృష్ణ మాదిగపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు డిమాండు చేశాయి. శనివారం ముమ్మిడివరం బుద్ధపార్కువద్ద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్డి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు ప్రజాసంఘాల నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. పెనుమాల సుధీర్, పెయ్యల పరశురాముడు, బాలరాజు, వెంకటరావు, కాశి లాజర్, దోనిపాటి ఆంజనేయులు, కాశీ సింహాద్రి, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

ద్రాక్షారామ: మంద కృష్ణమాదిగపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరుతూ జైభీమ్ దళిత సంక్షేమ సంఘం నేతలు శనివారం ద్రాక్షారామ ఎస్సైకి ఫిర్యాదుచేశారు. కార్యక్రమంలో పలువురు అంబేడ్కర్ వాదులు, అభిమానులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పడిపోయినది
డా॥ B.R. అంబేడ్కర్ కోనసీమజిల్లా, రామచంద్రపురం పట్టణంనకు చెందిన హసీనా సుల్తానా W/o బషీర్, D.No.17-1-17/1, జెండావీధి, రామచంద్రపురంకు సంబంధించిన ఒరిజినల్ పాస్‌పోర్టు నెంబరు E2078623 గలది మెయిన్‌రోడ్‌లో జిరాక్స్ కాపీలను తీసుకోవడానికి వెళ్లుతుండగా ది.10-08-2025 పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది ఫోన్ నెంబరుకు తెలియజేయగలరు.
సెల్: 76610 10993

(c) eenadu



ప్రతిభకు ప్రోత్సాహం

'ఈనాడు ఈటీవీ' ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు శనివారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని ఎఫ్‌డీసీ సెమినార్ హాలులో నిర్వహించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పలు పాఠశాలలకు చెందిన 7 నుంచి 10వ తరగతి చదువుతున్న 76 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా డీఎస్ఈవో వాసుదేవరావు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు హాజరై విజేతలకు బహుమతులు అందించారు.
–న్యూస్‌టుడే, దేవీచౌక్, శ్యామలా సెంటర్

విజేతలతో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు, డీఎస్ఈవో వాసుదేవరావు, 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం

ఆలోచనలు విరియాలి.. ఆవిష్కరణలు మెరవాలి..!

ఈనాడు

ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది. పాఠశాల స్థాయిలోనే సృజనాత్మకత వెలికితీసేందుకు **'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన'** నిర్వహిస్తోంది. వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా **పోలీసు కన్వెన్షన్ హాల్, రిజర్వ్‌పోలీస్ లైన్ (ఉమారామలింగేశ్వరస్వామి కల్యాణ మండపం వద్ద) జాంపేట, రాజమహేంద్రవరంలో ఫిబ్రవరి 26వ తేదీన మెగాసైన్స్ ఫెయిర్ నిర్వహిస్తోంది.**

K-10 SCHOOL
SRI GOWTHAMI
Learning for Life
GANDHIPURAM I SRIRAMNAGAR
RAJAMAHENDRAVARAM
93486 55501 | 93486 55503

నిబంధనలు.. ● 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు మాత్రమే. ● ప్రాజెక్టును ముందుగా నమోదు చేసుకోవాలి. ● ఒక ప్రాజెక్టుకి ఇద్దరు విద్యార్థులకు అనుమతి. ● పాఠశాల/ బ్రాంచ్‌కి ఒక ప్రాజెక్టుకు మాత్రమే అనుమతి. ● మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ఉంటాయి. ● పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం. **రిజిస్ట్రేషన్ చివరి తేదీ : ఫిబ్రవరి 24**

నమోదుకు: 77027 79616
సమయం: ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గం॥ల వరకు..

పన్ను బకాయిలు రూ.71.11 కోట్లు

కలెక్టరేట్(రాజమహేంద్రవరం): ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని గ్రామ పంచాయతీల పరిధిలో ఆస్తి పన్ను బకాయిలు రూ.71.11 కోట్లు ఉన్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. జిల్లాలోని 342 గ్రామ పంచాయతీల్లో ఆస్తిపన్నులు, పన్నేతర బకాయిలు మొత్తం రూ.125.11 కోట్లకు ఇప్పటివరకు రూ.54 కోట్లు మాత్రమే వసూలైందన్నారు. ప్రజలు కార్యాలయాల వరకు వెళ్లనవసరం లేకుండా ఇంటి నుంచే సులభంగా పన్నులు చెల్లించేందుకు అందుబాటులోకి తీసుకొచ్చిన స్వర్ణగ్రామపంచాయతీ పోర్టల్ ద్వారా చెల్లింపులు జరపవచ్చని తెలిపారు. నిర్ణీత గడువులోగా పన్నులు చెల్లించని పక్షంలో నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

24న సైక్లింగ్ పోటీలు

శ్యామలా సెంటర్: ఈ నెల 24న రాజమహేంద్రవరం ఎస్‌కేవీటీ కళాశాల క్రీడామైదానంలో సైక్లింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లాక్రీడాభివృద్ధి అధికారి డీఎంఎం శేషగిరి ఒక ప్రకటనలో తెలిపారు. అండర్-18 విభాగంలో నిర్వహించే ఈ పోటీల్లో ఆసక్తి ఉన్న వారు స్పోర్ట్స్ ఏపీ ప్రభుత్వ వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఇక్కడ గెలుపొందిన వారు 28 నుంచి మార్చి 1వరకు విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.

ఆయుష్‌కు కాసుల కళ

● నాలుగు చోట్ల కొత్త భవనాలు

న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం వైద్యం

ఆయుష్ పరిధిలోని ఆయుర్వేద, హోమియో వైద్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సర్కారు చర్యలు చేపడుతోంది. జిల్లాలోని పలు ఆసుపత్రుల ఆధునికీకరణ, నిర్మాణాలకు కసరత్తు ప్రారంభించింది. ఒక్కో ఆసుపత్రి నిర్మాణానికి రూ.30 లక్షలు కేటాయించింది. మార్చి నెలాఖరులోపు వీటిని పూర్తి చేసి అందుబాటులోకి తెచ్చేలా ఏపీఎంఐడీసీ ఆధ్వర్యంలో ప్రణాళికలు రూపొందించారు. జిల్లాలోని నాలుగు కేంద్రాల్లో పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇవి అందుబాటులోకి వస్తే మరింత మెరుగైన సేవలందే వీలుంటుంది.

ఇదీ పరిస్థితి..

దూబచర్లలో ఆయుర్వేద ఆసుపత్రి నిర్మాణ పనులు

● జిల్లాలో ఏడు చోట్ల ఆయుర్వేద ఆసుపత్రులున్నాయి. ● అయిదు ప్రాంతాల్లో హోమియో క్లినిక్‌లు అందుబాటులో ఉన్నాయి. ● గోకవరం మండలంలోని కామరాజుపేట ఆయుర్వేదిక్ వైద్యశాల ఆధునికీకరణ, భవన నిర్మాణ పనులు చేపడుతున్నారు. ● కొవ్వూరు ఆయుర్వేద ఆసుపత్రికి సీహెచ్‌సీలో స్థలం కేటాయించారు. నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ● నల్లజర్ల మండలంలోని దూబచర్ల ఆయుర్వేద ఆసుపత్రికి కేటాయించిన పంచాయతీ స్థలంలో ఏపీఎంఐడీసీ పనులు చేపడుతోంది. ● బిక్కవోలు మండలం ఊలపల్లి హోమియో వైద్యశాలకు కొత్త భవనం నిర్మిస్తున్నారు.

మార్చి నెలాఖరుకు పూర్తి

రాజమహేంద్రవరం జీజీహెచ్‌లోని ఆయుర్వేద ఆసుపత్రికి రూ.70 లక్షలు కేటాయించారు. స్థల సమస్య కారణంగా పనులు పట్టాలెక్కలేదు. మార్చి నెలాఖరులోపు నిర్మాణ పనులు పూర్తయ్యే అవకాశం ఉంది.
- డాక్టర్ కె.రమేష్, జిల్లా ఆయుష్‌శాఖ అధికారి

వైభవంగా బ్రహ్మోత్సవాలు

రాజమహేంద్రవరం గౌతమ ఘాట్‌లోని శ్రీరంగధామంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శనివారం వేంకటేశ్వర స్వామిని పట్టు వస్త్రాలు, వివిధ రకాల పూలతో అలంకరించి పూజలు చేశారు. స్వామివారికి తిరువీధి ఉత్సవం నిర్వహించారు.
- న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం సాంస్కృతికం

వెలుగుల కోరు'కొండ'

కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవాలు 26న శ్రీకారం చుట్టనున్నారు. 27 నుంచి అయిదు రోజుల ప్రధాన వైదిక కార్యక్రమాలు జరుగుతాయి. ఏర్పాట్లలో భాగంగా కొండ పైనుంచి కిందవరకు, మెట్ల మార్గం, ప్రధాన ఆలయం గోపురాలను విద్యుద్దీపాలతో అలంకరిస్తున్నారు. శనివారం రాత్రి ట్రయల్ రన్ వేయగా క్షేత్రం వెలిగిపోయింది.
- న్యూస్‌టుడే, కోరుకొండ

FREE EDUCATION @ GERMANY
Get Admission to Top Public Universities
STUDY MASTER'S PROGRAMS | FREE COUNSELING | SEPTEMBER 2026 IN TAKE OPEN
EXPLORE NEW HORIZONS
FRANCE CYPRUS ITALY SWEDEN FINLAND HUNGARY IRELAND
RAJAHMUNDRY
Contact Us 9666 27 8888 950 590 2476
GLOBAL DEGREES EDUCATION & MORE

పుర సమరం దిశగా అడుగులు..!

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: పురపాలిక ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. రాజమహేంద్రవరం, కొవ్వూరు, నిడదవోలు, మండపేట ఈ జాబితాలో ఉన్నాయి. రాజమహేంద్రవరం మినహా మిగిలిన పురపాలికల్లో మార్చి నెలతో పాలకవర్గం గడువు ముగుస్తుంది. మార్చి నెలాఖరు నాటికి ఓటర్ల నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. రాజమహేంద్రవరంలో గత పదేళ్లుగా పురపాలక ఎన్నికలు నిర్వహించలేదు. విలీన ప్రతిపాదిత పంచాయతీల సమస్య ఇప్పటికీ కొలిక్కి రాలేదు. పుష్కరాల కాలం సమీపిస్తుండటంతో ఎన్నికల నిర్వహణకు సర్కారు మొగ్గు చూపుతోంది. విలీన అంశాన్ని పక్కన పెడితే 50 డివిజన్లకు ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది.

పాలక వర్గం లేక.. రాజమహేంద్రవరంలో విలీన పంచాయతీ అంశానికి సంబంధించి కొంత మంది రాజకీయ నేతలు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ప్రస్తుతం 'విలీనం' పేరుతో ఆయా గ్రామ పంచాయతీల్లో మౌలిక వసతులు మెరుగుపడటం లేదు. ఎన్నికలు, పాలకవర్గం లేకపోవడంతో కేంద్రం నిధులు విడుదల చేయడం లేదు. దీంతో అభివృద్ధికి ఆటంకంగా మారుతోంది. తొర్రేడు, వెంకటనగరం, కాతేరు, హుకుంపేట , పిడింగొయ్యి, శాటిలైటు సిటీ, బొమ్మూరు, ధవళేశ్వరం, రాజవోలు, వేమగిరి తదితర గ్రామ పంచాయతీలను నగరంలో విలీనం చేయాలని ప్రతిపాదనలు చేశారు. ఈ అంశం కోర్టులో ఉంది. దీంతో నగరంలోని 50 డివిజన్లకు ఎన్నికలు నిర్వహించాలని భావిస్తున్నారు. ఆ తర్వాత ఆయా గ్రామపంచాయతీలను విలీనం చేయాలన్న ఆలోచన ఉన్నట్లు తెలుస్తోంది.

మొదలైన రాజకీయ ఎత్తుగడలు ఇప్పటికే పురపాలికల్లో రాజకీయ ఎత్తుగడలు ఆరంభమయ్యాయి. రానున్న పుష్కరాల నేపథ్యంలో రాజమహేంద్రవరంలో ఎన్నికల ప్రక్రియ కీలకంగా మారింది. వరుసగా మూడు సార్లు నగరపాలక సంస్థ కార్యాలయంపై తెదేపా విజయకేతనం ఎగుర వేసింది. ఈ సారి కూటమి కావడంతో గెలుపు మరింత సులభం కానుందని భావిస్తున్నారు. మేయర్ అభ్యర్థి ఎవరనే దానిపై కూడా ఉత్కంఠ నెలకొంది. కూటమిలో ఏ పార్టీకి అవకాశం కల్పిస్తారనేదానిపై ఊహాగానాలు మొదలయ్యాయి. వైకాపా హయాంలో విలీన ప్రతిపాదిత గ్రామ పంచాయతీలతో కలిసి రిజర్వేషన్లు నిర్ధారించిన సమయంలో ఓసీకి కేటాయించారు. మరి ఇప్పుడు ఎన్నికలు జరిగితే విలీన అంశం ప్రతిపాదనలు లేకపోతే అవే రిజర్వేషన్లు కొనసాగిస్తారా లేక మారుస్తారనేదానిపై సందిగ్ధం నెలకొంది. వీటి ఫలితాలు సార్వత్రిక ఎన్నికలపై ప్రభావం చూపనున్నడంతో వైకాపాలో అంతర్గత మథనం ఆరంభమైంది.

మాతృభాషతోనూ ఉన్నత ఉద్యోగాలు

బొమ్మూరు, న్యూస్‌టుడే: మాతృభాషలో చదివి ఎంతోమంది ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారని అంతర్యామి ప్రాజెక్టు వ్యవస్థాపకుడు వి.వి.ఎస్.ఎన్.మూర్తి పేర్కొన్నారు. బొమ్మూరులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో శనివారం 'తెలుగు నుడి' సభ నిర్వహించారు. వీసీ డా.డి.మునిరత్నం నాయుడు అధ్యక్షత వహించారు. మూర్తి మాట్లాడుతూ ఎల్‌కేజీ నుంచి డిగ్రీ, ఇంజినీరింగ్ వరకు ఆంగ్ల మాధ్యమంలో రూ.లక్షలు వెచ్చించి చదువుతున్నారన్నారు. తెలుగులో కంటెంట్ రైటింగ్, అనువాదం, తెలుగు లాంగ్వేజ్ ట్రైనర్ తదితర కొలువులతో రూ.లక్షల్లో జీతాలు తీసుకున్నవారు ఉంటున్నారన్నారు. వీసీ మాట్లాడుతూ మాతృభాషతో జ్ఞానం, విద్య, జీవన విలువలు తెలుస్తాయన్నారు. పోటీల్లో విజేతలకు బహుమతులు ఇచ్చారు.

వీసీ మునిరత్నం నాయుడుతో ప్రతినిధులు, విద్యార్థులు

రాజమండ్రి అపెక్స్ హాస్పిటల్‌లో అధునాతన రోబోటిక్ సర్జరీలు
రోబోటిక్స్‌తో జరిగే ఆధునిక శస్త్రచికిత్సలు
జనరల్ సర్జరీ | గైనకాలజీ | యూరాలజీ | క్యాన్సర్ | థైరాయిడ్
APEX HOSPITALS
ప్రకాష్ నగర్, రాజమండ్రి
Dr. Nitin Rimmalapudi, M.S. Robotic Surgeon
అపాయింట్‌మెంట్ కొరకు సంప్రదించండి
93 922 922 00
సోమవారం నుండి శనివారం

'పుష్కర' కార్యాచరణ ప్రణాళిక సమర్పించండి

● అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: వారం రోజుల్లో పుష్కర కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలని కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. శనివారం రాజమహేంద్రవరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించారు. పార్కింగ్, పుష్కరనగర్‌కు అనువైన స్థలాలను గుర్తించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలని సూచించారు. నగరపాలక సంస్థ, మున్సిపల్ కమిషనర్లు, రాజమహేంద్రవరం, కొవ్వూరు ఆర్డీవోలు ట్రాఫిక్ డీఎస్పీలు, ఆయా శాఖల అధికారులు ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలన్నారు. ఎస్పీ డి.నరసింహకిషోర్, జేసీ వై.మేఘాస్వరూప్, నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్న సమావేశంలో ఆమె పలు సూచనలు చేశారు. ● పుష్కర యాత్రికుల రాకపోకల దృష్ట్యా ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు, ఇతర వాహనాలకు తగిన పార్కింగ్ స్థలాలు క్షేత్రస్థాయిలో గుర్తించాలి. ● ఆయా ప్రదేశాల్లో ఎన్ని వాహనాలు నిలిపేందుకు అవకాశం ఉంటుందో కచ్చితంగా లెక్కించాలి. ● రాజమహేంద్రవరం, కొవ్వూరు పరిసర ప్రాంతాల జాతీయ రహదారుల టోల్‌ప్లాజా డేటా సేకరణ ద్వారా బస్సులు, కార్లు, ద్విచక్రవాహనాల సంఖ్య విశ్లేషణ చేయాలి. ● గూగుల్ మ్యాప్‌లో సూచించిన సమస్యాత్మక ప్రాంతాలపై దృష్టి సారించాలి.

సనాతన ధర్మంపై వైకాపా దాడి ఇది

● జగన్ దర్శకత్వం.. బొత్స నాయకత్వం వహిస్తున్నారు ● మంత్రి దుర్గేష్, కూటమి నేతల ధ్వజం

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దుర్గేష్, చిత్రంలో ఎమ్మెల్యేలు బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ముప్పిడి వెంకటేశ్వరరావు, మద్దిపాటి వెంకటరాజు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, తెదేపా జిల్లా అధ్యక్షుడు బీవీఆర్ చౌదరి

ఈనాడు, రాజమహేంద్రవరం: సనాతన ధర్మంపై వైకాపా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి దర్శకత్వంలో ఓ ప్రకాళిక ప్రకారం కొంతకాలంగా దాడులు చేస్తున్నారని, రాష్ట్రంలో మత సామరస్యాన్ని విధ్వంసం చేసేందుకు కుట్ర చేస్తున్నారని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ ధ్వజమెత్తారు. రాజమహేంద్రవరంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరస్వామికి మండలిలో జరిగిన అపచారాన్ని ప్రజలకు తెలియజేయడంతోపాటు, భవిష్యత్తులో మరే మతానికీ ఇలా జరగకుండా సరైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరముందన్నారు. హిందూ ధర్మంపై జగన్ దర్శకత్వంలో కొంతకాలంగా దాడి జరుగుతోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో 300కు పైగా దేవాలయాలపై దాడులు, రథాల కాల్చివేతపై చర్యలు లేవన్నారు. పరకామణిలో చోరీ, తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగం.. ఇప్పుడు ఏకంగా వేంకటేశ్వరస్వామినే రాజకీయాల్లోకి తీసుకొచ్చారన్నారు. మండలిలో దేవుడి చిత్రపటాన్ని గాలిలో ఊపుతూ.. తరువాత నిర్లక్ష్యంగా ఓ పక్కన విసిరేసిన ఘటన దారుణమని మండిపడ్డారు. మండలిలో తమ సభ్యులు చెప్పులు వేసుకుని వేంకటేశ్వరుని చిత్రపటం పట్టుకుంటే రాజీనామా చేస్తామని బొత్స అన్నారని.. ఇదిగో ఆధారాలంటూ కొన్ని చిత్రాలు చూపించారు.

నాటకీయ ఫక్కీలో సభకు వస్తున్నారు: సోము వీర్రాజు, ఎమ్మెల్సీ

శాసనమండలి నడవనీయకుండా వైకాపా నాయకులు రోజుకో విధంగా నాటకీయ ఫక్కీలో సభకు వస్తున్నారని ఎమ్మెల్సీ వీర్రాజు అన్నారు. కల్తీ నెయ్యి అంశంతో సంబంధంలేని హెరిటేజ్‌ను తెరమీదకు తేగా, న్యాయస్థానం అడ్డుచెప్పడంతో ఏకంగా వేంకటేశ్వరస్వామినే రాజకీయాల్లోకి తెచ్చి అపచారం చేశారన్నారు. ఆ పార్టీ నాయకులకు హిందుత్వంపై కనీస గౌరవం లేదని, శుక్రవారం స్వామి వారి చిత్రపటంతో వ్యవహరించిన విధానం చాలా బాధకరమన్నారు. 'పరకామణిలో 11 డాలర్లు చోరీ జరిగితే అది చిన్న నేరంగా జగన్ ప్రస్తావిస్తారా? భక్తులు భక్తితో ఇచ్చిన కాకనుకలంటే మీకంత చులకనా? ఎన్ని లక్షల డాలర్లు చోరీకి గురవ్వాలని కోరుకుంటున్నారు. ఆ కేసులో ఎంతకు రాజీ పడ్డారు' అంటూ ప్రశ్నించారు. సమావేశంలో శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ముప్పిడి వెంకటేశ్వరరావు, మద్దిపాటి వెంకటరాజు, బత్తుల బలరామకృష్ణ.. తూర్పుగోదావరి జిల్లా తెదేపా, భాజపా జిల్లా అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి, పిక్కి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

డెల్టా క్యాన్సర్ సెంటర్
A Unit of Rajamahendri Healthcare Private Limited
క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించండి. సురక్షితంగా జీవించండి.
నిష్ణాతులైన వైద్య నిపుణులు అత్యాధునికమైన సాంకేతికతతో
సర్జికల్ ఆంకాలజీ | మెడికల్ ఆంకాలజీ | రేడియేషన్ ఆంకాలజీ
వెంకటేశ్వర నగర్, రాజమండ్రి. 9 613 613 613

అమృతమూర్తికి అశ్రుతాంజలి
శ్రీ.శే. శ్రీమతి నామాల లక్ష్మి గారు
W/o శ్రీ.శే నామాల సుబ్బారావు, ఏడిద
మరణం: 20-02-2026
మా అందరికీ ప్రేమ, ఆప్యాయతను పంచి, మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మా ఇంటి దైవం శ్రీ.శే. శ్రీమతి నామాల లక్ష్మి గారి మరణానికి చింతిస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కుటుంబసభ్యులు
పెద్దకార్యం: ది.02-03-2026 సోమవారం, మండపేట, విజయలక్ష్మీనగర్ మెయిన్ వీధిలో రైస్‌మిల్లు అసోసియేషన్ వెనుక మా స్వగృహమునందు జరుగును.

అనంతభక్తి.. వేటు ప్రాప్తి

● సుబ్రహ్మణ్యం హత్య కేసు నీరుగార్చిన పోలీసులపై చర్యలు

ఈనాడు, కాకినాడ; రాజమహేంద్రవరం: కాకినాడకు చెందిన దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యంను కిరాతకంగా హత్యచేసిన నిందితుడికి వారు కొమ్ముకాశారు. వైకాపా ప్రభుత్వ పెద్దలు, అప్పటి ఉన్నతాధికారులు ఏంచెబితే అది తూచా తప్పకుండా పాటించారు. సాక్ష్యాల తారుమారుకూ వెనుకాడలేదు. బాధిత కుటుంబ సభ్యులు, సంఘాలు ఆందోళన చేస్తే తప్ప ఎఫ్ఐఆర్ కట్టేందుకూ చేతులు రాలేదు. నేతలతో అంటకాగితే అంతా 'సేఫ్' అనుకున్నారు.. చట్టం ముందు ఎవరైనా సమానులే అన్న అంశాన్ని విస్మరించారు. ఫలితంగా ఇప్పుడు సస్పెన్షన్ వేటు ఎదుర్కొన్నారు. 2022 మే 19న తన వద్ద డ్రైవర్‌గా పనిచేసిన వ్యక్తిని వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు హత్యచేసి, మృతదేహాన్ని కారులోనే డోర్‌డెలివరీ చేయడం దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది. అటువంటి కీలక కేసు దర్యాప్తు పకడ్బందీగా చేపట్టాల్సి ఉన్నా వారికి పట్టలేదు. దళిత యువకుడి కుటుంబానికి అన్యాయం చేశారన్న అపప్రదను అప్పటి ఎస్పీ రవీంద్రబాబుతోపాటు, దర్యాప్తు అధికారులు ఎదుర్కొన్నారు. ఎస్పీ ఏకంగా నిందితుడిని 'గారు', 'సారు' అంటూ సంబోధిస్తూ హత్య కేసు వివరాలు వెల్లడించడం తీవ్ర విమర్శలకు తావిచ్చింది. మొక్కుబడిగా ఛార్జిషీట్ దాఖలు చేసిన అప్పటి అధికారులపై శనివారం సస్పెన్షన్ వేటు పడింది. వారిలో అప్పటి డీఎస్పీలు వి.భీమారావు, పి.మురళీకృష్ణారెడ్డి, సీఐ ఆకుల మురళీకృష్ణ, ఎస్.ఐ ఎన్.సతీష్‌బాబు ఉన్నారు. భవిష్యత్తులో మరే విధమైన చర్యలుంటాయో వేచి చూడాలి. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత న్యాయస్థానం ఆదేశాల మేరకు ప్రత్యేక సిట్ ఏర్పాటుతో సుబ్రహ్మణ్యం హత్య కేసులో పాత్రధారులు, సూత్రధారులు బయటకు వస్తున్నారు. ఎమ్మెల్సీ భార్య లక్ష్మీదుర్గ అలియాస్ రోజా ఈ కేసులో ఏ2గా ఉన్నారు.

ఆధారాల సేకరణలో తీవ్ర నిర్లక్ష్యం..

డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యంపై ఒకరికి మించి దాడి చేశారని, సెల్ టవర్ లొకేషన్, అనంతబాబు మాట్లాడిన ఫోన్ల సమాచారం (సీడీఆర్).. అపార్ట్‌మెంట్ వద్ద, ఆ మార్గంలో సీసీ ఫుటేజీలు విశ్లేషించాలని ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు ఆది నుంచి డిమాండ్ చేస్తున్నారు. అయినా పోలీసులు పట్టించుకోలేదు. ఘటన జరిగినప్పుడు ఎమ్మెల్సీతో పాటు ఉండాల్సిన గన్‌మన్లు ఎక్కడున్నారు? వారికి తెలియకుండానే వెళ్లారా? ఆ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశారా? అనే అంశాలపైనా స్పష్టత ఇవ్వలేదు. వీటన్నింటిపై మరింత లోతైన దర్యాప్తు చేస్తే మరికొందరి పేర్లు బయటపడే అవకాశం ఉంది.

చాక్లెట్లు, బిస్కెట్లు ఆశ చూపి..

చిన్నారిపై వృద్ధుడు అత్యాచార యత్నం

దేవరపల్లి, గోపాలపురం, న్యూస్‌టుడే : ఏడు పదుల వయస్సులో ఉన్న ఓ వృద్ధుడు నాలుగేళ్ల చిన్నారిపై అత్యాచారయత్నానికి పాల్పడిన అమానుష ఘటన చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాలు. ...గోపాలపురం మండలం గోపవరానికి చెందిన నేకూరి ఏలేషు (70) దేవరపల్లి మండలంలోని ఓ గ్రామానికి చెందిన రైతు దగ్గర పొగాకు బ్యారన్ వద్ద క్యూరింగ్ చేసే డ్రైవర్‌గా పది రోజుల కిందట చేరాడు. ఈ గ్రామానికి సమీపంలోని ఓ బాలికకు చాక్లెట్, బిస్కట్లు ఇస్తున్నాడు. శనివారం రాత్రి బాలికపై అత్యాచారయత్నం చేశాడు. బాలిక నానమ్మ గమనించి అతడికి దేహశుద్ధి చేసేలోపు గ్రామస్థులు అక్కడికి చేరుకున్నారు. దేవరపల్లి పోలీసులు వృద్ధుడిని అదుపులోకి తీసుకుని గోపాలపురం స్టేషన్ తరలించారు. వృద్ధుడిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ బి.నాగేశ్వర్ నాయక్, ఎస్సై వి.సుబ్రహ్మణ్యం తెలిపారు.

సైకో ఆలోచనలతో .. నిందితుడు గతంలో అనేక సందర్భాల్లో బాలికలు, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించేవాడని గ్రామస్థులు చెబుతున్నారు. ఓ బాలికపై గతంలో అత్యాచారయత్నానికి పాల్పడిన ఘటనలో జైలుకి కూడా వెళ్లాడన్నారు. మరో రెండు సందర్భాల్లో అసభ్యకరంగా ప్రవర్తించడంతో దేహశుద్ధి చేశామన్నారు. ఇతడి భార్య పదేళ్ల కిందట మృతి చెందారు. ఇతనిపై అనుమానంతో గతంలో పోలీసులు కేసు నమోదు చేశారు.

నేకూరి ఏలేషు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

OAKWOOD THE RAJAHMUNDRY SCHOOL
DAY-CUM RESIDENTIAL Affiliated to CBSE, New Delhi. Affiliation No.130285
WALK - IN - INTERVIEW
We are looking for passionate, dedicated and enthusiastic teachers to join our dynamic educational team to teach in CBSE curriculum. If you have love to teach and inspire students, we would like to hear from you.

Category	Requisite Criteria	Pay Scale
Preparatory Stage (All Classes) (Nursery - II)	Montessori trained	18,000 – 20,000
Foundational Stage (III-V) (All Subjects)	Graduated with B.Ed / Experienced	25,000 – 30,000
Middle Stage (VI-VIII) (All Subjects)	Graduated with B.Ed / Experienced	30,000 – 35,000
Secondary Stage (IX & X) (All Subjects)	Graduate or Post Graduate with B.Ed / Experienced	40,000 – 50,000
Extra-Curricular Activities Skating, Karate, Yoga, Dance, Art & Craft	Certified and Trained	15,000
P.E.T / Coaches	Graduate with BPED	20,000 – 25,000
Librarian	Bachelor Degree in relevant field	20,000
Receptionist	With Good communication skills	20,000 – 25,000
DTP Operator	Ability to type Telugu, Hindi & English	20,000 – 25,000
Computer Faculty	Master degree in computers / MCA	25,000 – 30,000
Record Assistant	Any Graduate / Experienced	15,000 – 20,000

Interested Candidates with English Medium Background may walk-in-interview between 10 AM and 4 PM from 22.02.2026 to 28.02.2026 (Sunday to Saturday)
For details contact:
OAKWOOD THE RAJAHMUNDRY SCHOOL
Bijapuri Township, Diwancheruvu, Rajahmundry, East Godavari District.
Cell : 9347428883, 9347428884, 9393222888, 9705400089
Website : www.oakwoodrjy.co.in, e-mail : oaksrjy@yahoo.com

(c) eenadu

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

RJY, కంబాలచెరువు లలితా జ్యువెలర్ ప్రక్కన రన్నింగ్ రెస్టారెంట్ లీజ్ ఇవ్వబడును. 9963289389.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

ARCHITECT & ENGINEERS

FINANCIAL SERVICES

INDUSTRY

రైసుమిల్లు అమ్మకం
కాకినాడ జిల్లా, కిర్లంపూడి దగ్గర రామకృష్ణ (గ్రామంలో) గల 4 ton Capacity రైసుమిల్లు అమ్మకమునకు కలదు.
99517 33334

PROFESSIONAL SERVICES

ASTROLOGY

REAL ESTATE

GENERAL

FLAT FOR SALE

KAKINADA CITY

Kakinada, Sarpavaram, East & West Facing Luxury New Flats for Sale. Very Near to Main Road, Loan available. ✆ 97010 01555.

Kakinada Rayudupalem Jn. Opp: Pruthvi Toyota, Nr. Apsp Main Road 3BHK Flats 1319 & 1373 Sft, E&W Total 60Flats Handover by October. ✆ 7702484433.

Kakinada Opp: APSP 2Km from SRMT Mall, Brand New 2&3 BHK Flats, 5Acrs Gated Comm. Ready for interiors starts from 48L. Loans Avl. Ph: 7702564433.

Premium Luxury Flats for Sale 2 BHK 42 Lakhs, 3 BHK 55 Lakhs Contact Cell: 98482 66054

ALPHA ENCLAVE

- Deluxe Flats For Sale
- 1472 SFT, 3BHK
- E/F, 100% Vaastu
- Park View
- RERA Registered

Ready to occupy Price 66 lakhs
Durga Vidyut Nagar, Road No.2, Kakinada.
Cell: 91777 32888

RAJAMAHENDRAVARAM CITY

3 BHK (1600 Sft) N/S facing Deluxe flats for sale at Road No.7, Vidhyuth Colony, AVA Road, Rjy. ✆ 98481 98565.

RAJAMAHENDRAVARAM RURAL

READY TO OCCUPY FLATS IN DOWLESWARAM

2BHK - 1040 SFT
3BHK - 1240 SFT
for more details
93461 88997
62810 41205
95424 86687

GENERAL

HOUSE FOR SALE

KAKINADA CITY

PITAPURAM

RAJAMAHENDRAVARAM CITY

RAJAMAHENDRAVARAM RURAL

GENERAL

Kakinada Tilak Street Near Cinema Road, Commercial Land 656 Sqft Yards for Sale. Ph: 9840027567.

పొలము అమ్మబడును

96030 83545
77803 43329

PLOT FOR SALE

KAKINADA CITY

కాకినాడ, శాంతినగర్ ఓల్డ్ పోస్టాఫీస్ వీధిలో 666.66 చ.గ. సౌత్‌ఫేసింగ్ Open Site అమ్మకము కలదు. అజ్జరపు హోమ్స్, ✆ 8885551614, 9989188488

కాకినాడ RTO ఆఫీస్ దగ్గరలో శశికాంత్‌నగర్‌లో E/F 230 గ|| స్థలం, 140 గ|| N/F స్థలం, మెయిన్‌రోడ్‌కి దగ్గరలో స్థలాలు అమ్మబడును. Cell: 8074333848

KAKINADA RURAL

కాకినాడ అచ్చంపేట 6 లైన్ల జంక్షన్‌కు 4 KMలో
కేవలం చ||గజం 6,999/- లు మాత్రమే.
స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి రిజిస్ట్రేషన్ ఫ్రీ
ఫ్రీ సైట్ విజిట్
6303052488

కాకినాడ, వాకలపూడి, రామకృష్ణానగర్ 4వ వీధిలో వెస్ట్ ఫేసింగ్ 300 చదరపు గజాల స్థలం అమ్మకమునకు కలదు. Cont: 88861 97111, (నో మీడియేటర్స్).

కాకినాడ-అచ్చంపేట 6-లైన్ల జంక్షన్‌కు 4 Kmలో కేవలం చ||గజం 6999/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి రిజిస్ట్రేషన్ ఫ్రీ. Cell: 7702566088

కాకినాడ రూరల్ గొంచాలమీదుగా సామర్లకోట వెళ్ళే రోడ్డు ప్రక్కన E/F ప్లాట్లు కలవు. వాకలపూడి శ్రీనివాసానగర్ నందు 300 గ||లు W/F ✆ 9492123355.

కాకినాడ, గంగనాపల్లిలో వేదపాఠశాల ఎదురుగా తూర్పు ఫేసింగ్ 238 చ||గ|| (33x65) మరియు 200 చ||గ|| (30x60) స్థలములు అమ్మకం. సంప్ర: 9948664161

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి నారాయణపురంలో KSN ఇండోర్ స్టేడియం దగ్గర నార్త్ ఫేసింగ్ 500 చదరపు గజాలు అమ్మకమునకు కలదు. Cont: ఫోన్/వాట్సాప్: 80748 57055.

రాజమండ్రి కోరుకొండరోడ్ P&Tకాలనీ పెట్రోల్‌బంక్ ప్రక్కవీధిలో 626 చ||గ|| స్థలం & లక్ష్మివరపుపేటలో 3BHK ఫ్లాట్ 1460Sft. అమ్మకము. ✆ 9494233889

రాజమండ్రి AVA రోడ్, J.N.రోడ్ మధ్యలో శ్రీనివాస్‌నగర్‌లో W/F, 234 చ||గ|| (35x60) స్థలం అమ్మకమునకు కలదు. నో మీడియేటర్స్ Cell: 91601 41627

రాజమండ్రి J.N. రోడ్, వెంకటేశ్వరనగర్‌లో DTCP అప్రూవ్డ్, W/F, 245 చ||గ||లు స్థలం అమ్మకం. ✆ 73308 71509, 98487 30306.

రాజమండ్రి, శ్యామలా నగర్, ఓంకారవీధిలో 200 చ||గ||ల స్థలము అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. ✆ 93706 00475.

రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ రోడ్, స్థానిక కోలమూరు గ్రామం, మెయిన్‌రోడ్ చేరువలో 300 గజాల ఇండ్ల స్థలాలు అమ్మకమునకు కలవు. Contact: 63057 04648.

రాజమండ్రి V.L.పురం మోడల్ కాలనీ, NH-5కి అతిదగ్గరగా వెస్ట్ ఫేసింగ్ 520 చ||గ||ల స్థలం అమ్మకం. Contact: 98850 72992, 80991 91919.

రాజమండ్రి To వైజాగ్ వెళ్లే హైవేను ఆనుకొని దివాన్‌చెరువు వద్ద గైట్ కాలేజీకి ఎదురుగా బ్రిడ్జి కౌంటీని ఆనుకొని ఉన్నది, GSL కాలేజ్ దగ్గరలో E/F వెయ్యి గజాలు చొప్పున 3 ప్లాట్లు ఉన్నవి. చుట్టూ అపార్ట్మెంట్లు, హాస్టల్స్, గజం 1కి రూ.30 వేలు. 9848183683, 8686635567

RAJAMAHENDRAVARAM RURAL

RJY గాడాల ఎయిర్‌పోర్ట్ రోడ్‌కి దగ్గరలో DTCP అప్రూవ్డ్ లేఅవుట్‌నందు W/F 127.77 చ||గ|| స్థలం అమ్మకమునకు కలదు. బ్యాంక్‌లోన్ కలదు. 9515053171

RAJANAGARAM

ఓనర్ డైరెక్ట్‌గా అమ్మే రెసిడెన్షియల్ ప్లాట్లు రాజానగరం మండలఆఫీస్ వెనుక, డీటీసీపీ అప్రూవ్డ్ లేఅవుట్‌లో స్థలాలు అమ్మకం. 96668 94019, 93980 83034

TUNI

తుని, D.మార్ట్ ప్రక్కన మున్సిపల్ లే-అవుట్ 40x60 స్థలములు 265 చ||గ|| x 4. అమ్మకంనకు కలవు. నో బ్రోకర్స్. ✆ 98485 82586, 92474 69099.

తుని, D.మార్ట్‌కి ఎదురుగా NH.5కి ఆనుకొని 3500గజాలు (60x600) కమర్షియల్ స్థలము అమ్మకంనకు కలదు. నోబ్రోకర్స్. ✆ 98485 82586, 92474 690

GENERAL

Kakinada, Turangi Royal Homes, Layout Guda Appr. Plots. 10 Min from Jaganaikpur Bridge & Msn Charties 160 Yds, House Const. Owner. Ph: 8885553986.

రెస్టారెంట్స్, హాస్పిటల్స్, కళ్యాణమండపం, షోరూంలకు 4 లైన్ల రోడ్డు ఆనుకొని
COMMERCIAL PLOTS & RESIDENTIAL PLOTS
ఫ్రీ విజిట్‌కై
96031 94449

కాకినాడ డెయిరీఫారం సెంటర్, మెడికల్ ఎంప్లాయిస్ లేఔట్, సాయిబాబా గుడివద్ద రోడ్ ఫేసింగ్ 292 చ||గ|| స్థలం అమ్మకం. 9848231348, 9177660009

కాకినాడ, ఉండూరు DTCP లేఔట్, SVR నగర్ 249 చ||గ|| (నార్త్/వెస్ట్ రోడ్స్), 198 చ||గ|| (ఈస్ట్ రోడ్) Rs.9,000/- Per Sft. అమ్మకం. ✆ 9444051599

తూ.గో.జిల్లా, రావులపాలెం దగ్గర ఆత్రేయపురంలో తూర్పుఫేసింగ్ 638 చ||గ|| (33అ x 174 అ) స్థలం అమ్మబడును. ✆ 8019185145, 9393872125

GSL ఎదురుగా డబ్బులు అవసరం కలిగి 322 చ||గ|| E/F & కొంతమూరు 2 BHK 1220 Sft తక్కువ ధరకు ఇవ్వబడును. Cell: 8977617777

RJY, Rs.15/-వేలకే ఒక గజం, ని.మోరంపూడి-రాజానగరం హైవే ఫేస్ & కోలమూరు ఎయిర్‌పోర్ట్ దగ్గర బ్యాంక్‌లోన్‌తో, నెక్స్ట్ మంత్ రేట్ పెరుగుతుంది. 7674833422

స్థలం అమ్మకం
ADB రోడ్డు, రంగంపేట మండలం, నాయకంపల్లి దగ్గర గల PMK DISTILLERYS ఎదురుగా ఉన్న 903 గజాల నార్త్ ఈస్ట్ కార్నర్ DTCP అప్రూవ్డ్ సైట్ అమ్మకం.
95815 15315

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

కాకినాడలో 30 సెంట్లు (1457 చ||గ||)లో 8000 చ||అ|| మొత్తం లేదా విడిగా నెలకు లక్షపైగా అద్దెలు వచ్చే కమర్షియల్ గొడౌన్ అమ్మకం. 9949343008

LEASE

GENERAL

స్థలము అద్దెకు
రాజమండ్రి - కాకినాడ ADB రోడ్డు కు ఆనుకొని వాలు తిమ్మాపురం - RB పట్నం జంక్షన్ల మధ్య 3500 చ.గ.లు ఏక మొత్తంగా కానీ, విడివిడిగా కానీ అద్దెకు ఇవ్వబడును.
9866 55 1347
9866 45 6985

WANTED

GENERAL

RJYకి 100K.M పరిధిలో పరిశ్రమకి ఎలక్ట్రిసిటి సబ్‌స్టేషన్ దగ్గరలో 20 నుండి 30 ఎ||ల మెరక భూమి తక్కువ రేట్లులో కావలెను. ✆ 9849598274.

PROPERTY FOR SALE

GENERAL

కాకినాడలో 2 BHK బిల్డింగ్ వెస్ట్ ఫేసింగ్ అమ్మకమునకు కలదు. వెంటనే సంప్రదించండి. ఫోన్: 97437 22466.

TO LET

రాజమండ్రి, P&Tకాలనీ, ఇంద్ర అపార్ట్మెంట్ దగ్గర, కోరుకొండ రోడ్‌లో డబుల్ బెడ్‌రూమ్, ఫస్ట్ ఫ్లోర్, ఇండివిడ్యువల్ హౌస్ అద్దెకు కలదు. Cell: 99491 35943.

COMMERCIAL

Commercial Space for Rent. 1175 + 1175 (Total : 2350 Sft.), Main Road, Tanuku, Contact Cell: 98491 95699, 93925 85699.

కాకినాడ జిల్లా, జగ్గంపేట, Nr. కృష్ణవరం టోల్‌గేట్ NH-16 ఫేసింగ్ 3 ఎ|| స్థలంలో 4000 Sft. గొడౌన్ 75 HP పవర్, పార్కింగ్‌తో అద్దెకు. 99890 41637.

రాజమండ్రి, మెయిన్‌రోడ్, పెద్ద మసీదు పక్కన 400 sft గ్రౌండ్ ఫ్లోర్ షాపు (పాత సంగీత మొబైల్స్ ఉన్న షోరూం) అద్దెకు కలదు. ✆ 78424 28888.

రాజమండ్రి J.N.రోడ్, J.K.గార్డెన్స్ దగ్గర శ్రీరామ్ సూపర్ మార్కెట్ పైన 1st ఫ్లోర్ 700 Sft. కమర్షియల్/ ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. Cell: 96669 73573

COMMERCIAL TO-LET
2700 SFT Each Floor, Ground & 1st Available. Suitable for Showrooms.
98661 30203

రాజమండ్రి మెయిన్‌రోడ్, టౌన్‌హాల్ రోడ్‌లో కోడూరి షాప్స్ నందు 13Ft. x 22Ft. 276 అ||లు షాపులకు, ఏజెన్సీలకు, ఆఫీసులకు అద్దెకు. 7893917043, 7680962992

రాజమండ్రి, బొమ్మూరు GPR రోడ్డులో 3600 Sq.ft. (40x90 కొలతలతో) గొడౌన్ అద్దెకు కలదు. Contact Cell: 93940 79375.

రాజమండ్రి, తిలక్‌రోడ్, SBI దగ్గర నార్త్ ఈస్ట్ కార్నర్ 1st ఫ్లోర్ 1700 sft, 2nd ఫ్లోర్ 1700sftతో ఆఫీసులకు, హాస్పిటల్స్‌కు అనుకూలమైనది అద్దెకు 99497 55669

అమలాపురం, పుల్లయ్య రామాలయం సెంటర్లో G+1 గల 2450 చదరపు గజముల కమర్షియల్ బిల్డింగ్ విశాలమైన పార్కింగ్‌తో అద్దెకు. 9676115339, 9391725999

రూరల్ బ్యాంకులకు, క్వార్టర్లకు, ఆఫీసులకు ఉపయోగపడే విధంగా ఉన్న ఇల్లు బొమ్మూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ వద్ద అద్దెకు కలదు. వివరాలకు సంప్ర||: 96184 87653.

పెద్దాపురం, జగ్గంపేట రోడ్‌లో ఎకరం స్థలంలో 105'x90' షెడ్ 75 HP కరెంట్‌తో మినపగుండు మిల్లు, వేపినపప్పు మిల్లు మెషినరీతోగాని, వేరే యూనిట్ రన్ చేసుకోవడానికి గాని, గొడౌన్‌లకు అద్దెకు ఇవ్వబడును. ✆ 8106941678

RJY, రాజా థియేటర్ వెనుక P&T కాలనీలో 3 ఫ్లోర్స్ ఒక్కొక్కటి 1150Sft. లిఫ్ట్ కార్ పార్కింగ్‌తో కమర్షియల్‌గా అద్దెకు. 9346435874, 9848337936

కాకినాడ, సర్పవరం జం|| మెయిన్‌రోడ్‌లో S/W కార్నర్ 3 ఫ్లోర్స్ కమర్షియల్ బిల్డింగ్ షోరూమ్, రెస్టారెంట్, షాప్స్, బ్యాంక్, ఆఫీస్, క్లినిక్‌లకు అద్దెకు. ✆ 99493 43008

కమర్షియల్
రాజమండ్రి దానవాయిపేటలో ఇన్సూరెన్స్, ఫైనాన్స్, బ్యాంక్స్, ఇన్‌స్టిట్యూట్స్, ఆఫీసులకు, స్కిన్ & డెంటల్ హాస్పిటల్స్‌కు అనుకూలమైన 1600 SFT, సెల్లార్ పార్కింగ్‌తో 1st ఫ్లోర్ నందు అద్దెకు కలదు.
Cell: 83673 36739

SECOND SALE

ఫ్యాన్సీ షాప్‌లోని సరుకు హోల్‌సేల్‌గా అమ్మబడును. Contact Cell: 94401 76652, 73375 93119.

JOBS

Wanted Marketing Executives in Rajahmundry, Kakinada Areas. Salary 18,000 to 20,000. Lakshmi Sanjani Garments. Send resume to whatsapp Cell: 95050 66887.

WANTED Telecallers & Admission Counsellor for reputed organisation. AVA Road, Rjy, MinimumQua: Any Graduation. 90636 44405

Immediate openings for Customer Service Executives and Branch Managers in Cherukuri Group. Job Location: Andhra Pradesh. Quali: Min. Degree. Salary: Attractive Salary+ Incentives, Call: 9885206666, E-mail ID: hr@cherukurigroup.org.

Wanted A/C Technicians, Assistants & Helpers. Qlf : ITI /10th/Inter. Exp & Freshers are preferable. ✆ 9494992999, 9392444199

Wanted Male Counselors and Admission Dept Staff Qualification any Degree, Age limit: 25to45 years having experience in Educational Oraganisations will be preferable. Salary upto: 18000/-. Working Location: Master Minds College, Rajahmundry. Contact: 92487 33370.

Job Openings-Lord Venky Pharma Pvt. Ltd., Yanam Hiring QA & QC Chemists (Fresher & Experienced), Qualificaton: B.Pharm or B.Sc(Chem), Competitive Salary and Growth. ✆ 7207248728

Job Profile: Sr. Executive (Internal Audit), Qualification: M.Com, MBA (Finance), CA Inter, CMA Inter Qualified. Experience: 1-3 Years, Location: Kakinada, Contact: 8978491188.

A reputed College in Kakinada requires Lecturers for Zoology (NEET), Botany (NEET) and Physics (JEE Mains) : ✆ 98588 95999.

Wanted sales executive 1 year experience required vennela food industries Contact Cell: 73821 02995, Amalapuram.

Wanted PRO's for Reputed Degree College in Pithapuram Attractive Salary for deserved Candidates. Cont: 97015 69236, 92906 23675.

EENADU for Advertisement Contact: 8008597607

సహకార ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆధీనంలోని సొసైటీల్లో పనిచేసే ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం దేవాలయం వీధిలోని డీసీసీ బ్యాంకు వద్ద సమ్మె చేస్తున్న సొసైటీల ఉద్యోగులకు సీఐటీయూ నాయకులు మద్దతు తెలియజేశారు. జిల్లా కోశాధికారి మలకా వెంకటరమణ, జిల్లా కమిటీ సభ్యుడు మేడిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నాలుగురోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. 2019 నుంచి ఉన్న సొసైటీ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు. జీవో 36ను తక్షణమే అమలు చేయాలని కోరారు. ఉద్యోగులు రాజు, రమణ, దేవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కమ్మ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కమ్మ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కమ్మ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (22 ఫిబ్రవరి 2026, ఆదివారం)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

- మరిన్ని వివరాలకు **8008621414 & 9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.
- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

సాంకేతికతతో సమాజ సంక్షేమానికి కృషి

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆధునిక సాంకేతికతను సమాజ సంక్షేమానికి వినియోగించడమే జేఎన్‌టీయూకే లక్ష్యమని ఉప కులపతి సీఎస్ఆర్‌కే ప్రసాద్ అన్నారు. ఆరోగ్య రంగ ఆవిష్కరణల్లో ముందడుగు వేసేలా సిలికాన్ వ్యాలీ కేంద్రంగా పనిచేస్తున్న జూమ్ మై లైఫ్ స్టార్టప్ సంస్థతో జేఎన్‌టీయూకే అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. వీసీ ప్రసాద్, రెక్టార్ పి. సుబ్బారావు మాట్లాడుతూ ఆరోగ్య ఏఐ రంగంలో పరిశోధన, అభివృద్ధిని వేగవంతం చేయడం ఒప్పంద ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. దీని ద్వారా జేఎన్‌టీయూకే విద్యార్థులు, అధ్యాపకులకు అంతర్జాతీయ స్థాయి పరిశోధన అవకాశాలు లభిస్తాయన్నారు. జూమ్ మై లైఫ్ వ్యవస్థాపకుడు, సీఈవో శ్రీనివాస్ శ్రీపాద మాట్లాడుతూ అకడమిక్ పరిశోధన, పరిశ్రమ అనుభవం కలయిక ద్వారా గ్లోబల్ హెల్త్‌కేర్ రంగానికి ఉపయోగపడే నూతన పరిష్కారాలు అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ఆర్. శ్రీనివాసరావు మాట్లాడుతూ రెండు సంస్థల ప్రతినిధులతో కూడిన సంయుక్త కమిటీ ఈ ఒప్పందం అమలును పర్యవేక్షిస్తుందన్నారు. కార్పొరేట్, అలుమ్ని, ఇంటర్నేషనల్ రిలేషన్స్ డైరెక్టర్ స్వర్ణకుమారి, సీఎస్ఈ విభాగాధిపతి రామకృష్ణయ్య, విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

ఒప్పందపత్రాలు మార్చుకుంటున్న జేఎన్‌టీయూకే వీసీ ప్రసాద్, అధికారులు, సంస్థ ప్రతినిధులు

నరసన్న కల్యాణోత్సవాలకు ఏర్పాట్లు

కోరుకొండ: కోరుకొండ లక్ష్మీనరసింహస్వామివారి కల్యాణోత్సవాల్లో(తీర్థం) బందోబస్తు ఏర్పాట్లపై పోలీసు యంత్రాంగం రెవెన్యూ, పంచాయతీ అధికారులు ... డీఎస్పీ మాట్లాడుతూ పోలీసు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామని, భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొండపైన, అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. డ్రోన్ సాయంతో ట్రాఫిక్ పర్యవేక్షిస్తామన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ||లలో)
కొత్తకొబ్బరి	18,000
...	30,500
...	29,000
...	30,000
...	29,000
...	18,000-21,000
...	16,000-17,000
...	5,000
... కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ||లో

ఫారంరేటు	115-00
రిటైల్ లైవ్	142-00
డ్రెస్డ్	206-00
స్కిన్‌లెస్	234-00

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉపోదయం	ఉ|| 5 - ఉ|| 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ|| 7 - ఉ|| 9
రాశీవాసి	ఉ|| 9 - ఉ|| 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ|| 10 - మ|| 2
ఈవారం అతిథి	మ|| 2 - సా|| 5
టెస్ట్ డ్రైవ్	సా|| 5 - సా|| 7
హ్యాష్ ట్యాగ్	సా|| 7 - రా|| 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా|| 9 - ఉ|| 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

లూమిరైన్ కంపెనీకి అభ్యర్థులు కావలెను లైన్ సూపర్వైజర్ - Fresh/Exp., హెచ్ఆర్ మేనేజర్ - Exp. (MBA), అకౌంట్స్ అసిస్టెంట్ - 3 సం|| Exp., అడ్మిన్ అసిస్టెంట్, క్వాలిటీ విభాగం - బీటెక్/ డిప్లొమా(EEE, ECE), పర్చేజ్ అసిస్టెంట్ - Fresh/ Exp. బయోడేటాతో నేరుగా సంప్ర||. ✆ 70328 76262.

Kkd reputed banksలో Managersగా Salary, Incentives రిటైర్డ్ ఆఫీసర్స్, సీనియర్ సిటిజన్స్, హౌస్‌వైఫ్స్ కావలెను. 9848790024.

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

WANTED
జూనియర్ అకౌంటెంట్-1
టాలీ మరియు ఆటో మొబైల్ రంగంలో వారికి ప్రాధాన్యం.
రాజమండ్రి, రామచంద్రపురం పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు
కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్
కావలెను, బైక్ ఉండవలెను.
Cell 9676419666, 9000915775
రాజమండ్రి, ఆర్యాపురం శ్రీకృష్ణ గోశాల నందు పచ్చిపేడ, డ్రై పేడ మరియు పిడకలు లభించును.
Cell 6302586694, 8330965544

శ్రీలక్ష్మీవెంకటేశ్వర వెహికల్ ఫైనాన్స్ కొరకు ఆఫీస్ బోయ్, కలెక్షన్ బోయ్స్, 30-35 సం||గల హౌస్‌కీపింగ్ స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 96662 19999.

రాజమండ్రిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ ఆఫీసు నందు పనిచేయుటకు అనుభవం కలిగిన అకౌంటెంట్ (Male) కావలెను. Contact Cell: 80991 91919.

ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీ కాకినాడలో కొత్తశాఖ కోసం డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. వయస్సు: 35 సం||రాలు పైబడిన వారు. జీతం: 75,000/- వరకు+ ఆకర్షణీయమైన ఇన్సెంటివ్స్. సంప్రదించండి: 6361185310.

కాకినాడ ఫైడా కాలేజీ నందు టెలీకాలర్స్(F) కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. కాల్: 73823 15999, 73820 15999

డిజైనింగ్ వచ్చిన DTP ఆపరేటర్స్ సీనియర్స్/ జూనియర్స్ కావలెను. (Page Maker, ఫొటోషాప్, Coreldraw, Illustrater etc.) Rjy, 9246657116

శాంతి ప్లాస్టిక్స్, కాకినాడలో పనిచేయుటకు సేల్స్ లో అనుభవం గల సేల్స్ గరల్స్ కావలెను. Contact Cell: 98481 62182.

కడియంలో ప్రముఖ నర్సరీలో పనిచేయుటకు అనుభవం గల అకౌంటెంట్ (Male/ Female) కావలెను. Contact Cell: 99488 36667.

డి.టి.పి. ఆపరేటర్: ఫొటోషాప్, పేజ్‌మేకర్‌లలో అనుభవం కలిగి నిడదవోలులో పనిచేయుటకు 30 సం||లలోపు వారు కావలెను. ✆ 94914 94488.

బిజినెస్ ఎగ్జిక్యూటివ్: నిడదవోలులో పనిచేయుటకు టూ వీలర్ కలిగిన 30 సం||లలోపు వారు కావలెను. Cell: 94914 94488.

అకౌంట్ అసిస్టెంట్ టాలీ, ఎక్సెల్, M.S. ఆఫీస్‌లలో నాలెడ్జ్ కలిగి తెలిసినవారు నిడదవోలులో అకౌంటెంట్‌గా పనిచేయుటకు కావలెను. ✆ 94914 94488

నిడదవోలులో ప్రముఖ టూవీలర్ షోపునందు ఎకౌంటెంట్‌గా పని చేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ కలిగి టాలీలో అనుభవం కలిగినవారు కావలెను. ✆ 90803 24542.

ADB రోడ్డు రంగంపేట లేఅవుట్‌లో చేయుటకు అనుభవంకల్గిన సివిల్ డిప్లమో సైట్ఇంజినీర్ & ఆఫీస్ అసిస్టెంట్ కావలెను. రాజానగరం-సామర్లకోట ప్రాంతం వారికి ప్రాధాన్యం. 63026 26576.

PAYTMలో చేయుటకు కొవ్వూరు, Rjy, కడియం, రాజానగరంలో Male స్టాఫ్ కావలెను. జీతం+ఇన్సెంటివ్‌తో 30,000 వరకు సంపాదించవచ్చు. Cell: 98660 11262.

కాకినాడలో ప్రముఖ నర్సింగ్ కాలేజీ నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ & ఏ బాదరబందీ లేని లేడీ వార్డెన్స్ కావలెను. Contact: 92466 59903

RRR ప్రముఖ సంస్థలో పని చేయుటకు Q: డిగ్రీ లేడీస్ కంప్యూటర్, టెలికాలర్స్, రిసెప్షనిస్ట్ కావలెను. రాజమండ్రి. ✆ 99890 26667, 63017 16229.

రాజమండ్రిలో మా డ్రైవాష్ షోరూం నందు పనిచేయుటకు కనీసం 10వ తరగతి చదివిన యువతులు కావలెను. ✆ 9966430009, 9390278789

కాకినాడ జిల్లా, పొన్నాడ గ్రామంలో గల ప్రముఖ రొయ్యల పరిశ్రమలో పనిచేయుటకు 3 నుండి 5 సం||ల అనుభవంగల కోల్డ్ స్టోర్ ఇంఛార్జ్, మెషినరీ ఆపరేటర్లు, ప్యాకింగ్ మెటీరియల్ సూపర్‌వైజర్లు కావలెను. అర్హతగలవారు ఈ క్రింద వాట్సాప్ నంబర్‌కి బయోడేటా పంపవలెను. వాట్సాప్ నెం: 73821 42851.

గోదావరి అర్బన్ బ్యాంక్, అమలాపురం బ్రాంచ్‌లో చేయుటకు ABM, ఆఫీసర్స్, సేల్స్ ఆఫీసర్స్ M/F స్టాఫ్ కావలెను. అర్హత ఏదైనా డిగ్రీ, ఇంటర్వ్యూ 24th. ✆ 99855 98728.

విజయవాడ అన్నదానంలో శాకాహార వంటచేయుటకు అనుభవంగల వంటమేస్త్రీ కావలెను. హిందువులు మాత్రమే. వంటసమయం: 5AM to 7PM ✆ 91004 27894.

క్రాంప్టన్ సర్వీస్ సెంటర్ నందు ఫ్యాన్స్, గ్రీజర్స్, కూలర్స్ రిపేర్ చేయడానికి ఎలక్ట్రీషియన్స్ కావలెను. 91829 37745. రాజమండ్రి కొత్తవారికి ట్రైనింగ్ ఇవ్వబడును.

హైద్రాబాద్‌లో 24గ|| ఇంటివద్దనే ఉంటు ఇంటిపని లేదా బేబికేర్ చేయడానికి 50సం||లోపు మహిళ కావాలి. జీతం+భోజన వసతి డైరెక్టు జాబ్ ✆ 7989713892.

WANTED
SILVER VALLEY SCHOOL
Thamasoma Jyothirgamaya
Immediate Recruitment: Available positions include: Subject Teachers of all Grades Office Staff, Soft Skills Trainer, Music Teacher, PRO's, Telecallers
Teachers must have:
★ Indepth Subject Knowledge.
★ CBSE Board or ICSE Board schools experience.
★ Good communication skills.
★ D.Ed, B.Ed qualification.
Venue:
SAHASRA IIT and NEET Academy, Venkatnagar, KAKINADA
Contact: 98588 95999
98588 94999, 98588 96999

రాజమండ్రి దేవిచౌక్‌లో గల శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్ నందు పనిచేయుటకు డేటా ఎంట్రీ ఆపరేటర్స్ M/F కావలెను. Qul: డిగ్రీ, Contact: 99898 76799.

గాయత్రి చిట్‌ఫండ్ ఆఫీసునకు కంప్యూటర్ ఆపరేటర్స్, మేనేజర్, కలెక్షన్ బాయ్స్, డ్రైవర్ కావలెను. రాజమండ్రి, Contact Cell: 98481 88059.

రాజమండ్రి దానవాయిపేటలోని కిఫి హాస్పిటల్ నందు పనిచేయుటకు ★ లేడీ రిసెప్షనిస్ట్ ★ ల్యాబ్ టెక్నీషియన్స్ (Male) కావలెను. Contact Cell: 83330 23456.

రాజమండ్రిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి అనుభవం కలిగిన సివిల్ ఇంజినీర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. Cell: 9666729925, 9848148777.

RJYలో బ్యాంకింగ్ సంస్థకు బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ పురుషులు కావలెను. వయస్సు 25-45 సం||, అనుభవం, బైక్ గలవారు సంప్ర||. 6305940679.

SBI బ్యాంక్‌లో CSE (కస్టమర్ సపోర్ట్ స్టాఫ్) కావాలి. (ఔట్ సోర్సింగ్ జాబ్) Qlf: డిగ్రీ, B.Tech, MBA. Age: 30 లోపు. M/F ✆ 8121847899.

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి Rjyలో చేయుటకు సివిల్ ఇంజినీర్స్-2 Nos. కావలెను. Qlf: B.Tech. 2-5 yrs రైల్వే Exp. మరియు స్టీల్‌బ్రిడ్జి ఫ్యాబ్రికేషన్ ఎరెక్షన్ ఇంజినీర్-1 కావలెను. 3-5 yrs Exp. Send: gsrccho@gmail.com

ఐస్‌క్రీం తయారు చేయడంలో 40 సంవత్సరాల అనుభవం గల సంస్థతో కలిసి పనిచేయడానికి ఉభయ గోదావరి, వైజాగ్, ప్రకాశం జిల్లాలలో డిస్ట్రిబ్యూటర్స్ & ఐస్‌క్రీమ్ పుష్‌కార్ట్స్ డిస్ట్రిబ్యూటర్స్ & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 98485 10168.

శ్రీదేవి ఫంక్షన్‌హాలు నందు పని చేయుటకు గార్డెనింగ్, సివిల్ & క్లీనింగ్ కొరకు వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, జీతం: యువకులకు 18,000/-, మధ్య వయస్కులకు 15,000/-, పెద్దవారికి 12,000/-. జి.మామిడాడ, Cell: 94909 98888

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి, భో.జీ. 20K. ✆ 99120 11499, 99120 11899.

కాకినాడ అశోక్‌నగర్‌లో ఫంక్షన్ హాలునందు పని చేయుటకు అనుభవం కల్గిన సూపర్‌వైజర్ మరియు వాచ్‌మన్ కావలెను. Cell: 96429 20999.

కాకినాడ రియల్‌ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు టెలికాలర్స్ & మార్కెటింగ్ ఏజెంట్స్ (స్త్రీ/పురుషులు) కావలెను. జీతం+ఇన్సెంటివ్స్ కలవు. సంప్రదించండి సెల్: 9603194449

కాకినాడ హోటల్-రెస్టారెంట్‌లో పని చేయుటకు బిర్యాని, సౌత్ ఇండియన్, చైనీస్, టిఫిన్స్ మాస్టర్స్, సప్లయర్స్, హెల్పర్స్ (బాయ్స్ & గర్ల్స్) కావలెను. Contact Cell: 99493 43008.

వాచ్‌మెన్ కావలెను. కాకినాడ టూటౌన్ నూకాలమ్మ టెంపుల్ వద్దగల అమృత మినీ ఫంక్షన్‌హాల్ నందు పనిచేయుటకు భార్యాభర్తలు కావలెను. రూమ్ సౌకర్యం కలదు. ✆ 8341979116, 9705618777.

DRIVERS

కారు డ్రైవర్ కావలెను. మలికిపురంలోని ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు డ్రైవింగ్ లైసెన్స్, అనుభవముగలవారు Cont: 98499 98529.

SECURITY GUARDS

Wanted Security Guard: Night Duty 8 pm to 6 am, Salary: Rs.12,000/- Per Month. Work is at Kakinada. Contact: 95020 97778.

కాకినాడ, పెద్దాపురం, ధవళేశ్వరంలలో పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్లు, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Contact Cell: 85004 98115, 98665 94189.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **4-90** పైౖ||
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

వసుంధర

vasundhara@eenadu.in

సాంకేతిక రంగంలో మహిళల సంఖ్య పెరగడమే కాదు... ఉన్నత స్థానాల్లోనూ నిలబడి తమ సత్తా చాటుతున్నారు. తాజాగా గేమింగ్ రంగాన్నే శాసించే మైక్రోసాఫ్ట్ గేమింగ్ (ఎక్స్‌బాక్స్) విభాగానికి కొత్త సీఈఓగా భారత సంతతి మహిళ ఆశా శర్మ నియమితులయ్యారు. నాలుగు దశాబ్దాల పాటు మైక్రోసాఫ్ట్‌లో సేవలందించి రిటైర్ అవుతున్న దిగ్గజ నేత ఫిలిప్ స్పెన్సర్ స్థానంలో ఆమె ఈ బాధ్యతలు చేపట్టడం... ఇప్పుడు ఓ సంచలనం.

గేమింగ్ సామ్రాజ్యంలో 'ఆశా' కిరణం!

భారతీయ కుటుంబంలో, విలువలతో కూడిన వాతావరణంలో పెరిగారు ఆశ. చిన్నప్పటి నుంచీ చురుకైన అమ్మాయి. 'కష్టపడటం ఒక్కటే సరిపోదు, ఆ కష్టానికి స్పష్టమైన లక్ష్యమూ ఉండాలి' అని తల్లిదండ్రులు చెప్పిన మాటే మంత్రంగా ఆమె తన భవిష్యత్తు నిర్మించుకోవడం ఆరంభించారు. ఆశ బిజినెస్‌లో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ పట్టా పొందారు. 17 ఏళ్ల వయసులోనే ఎస్‌సీ జాన్సన్ అండ్ సన్‌లో మార్కెటింగ్ విభాగంలో పనిచేయడం ఆరంభించారు. ఈ అనుభవం ఆమె కెరియర్‌కు బలమైన పునాది వేసింది. ముఖ్యంగా కార్గిల్, డెలాయిట్, మైక్రోసాఫ్ట్ వంటి కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం తెచ్చిపెట్టింది. చదువయ్యాక ఆశ ఒక ఎన్జీవోను స్థాపించారు. మిలియన్ డాలర్లకంటే ఎక్కువగానే నిధులను సేవాకార్యక్రమాల కోసం సేకరించారట.

2011లో మైక్రోసాఫ్ట్‌లో చేరారామె. అయితే కొన్నాళ్లకే అంటే 2013లోనే ఆ సంస్థను వీడారు. ఆ తర్వాత పలు అంతర్జాతీయ టెక్ కంపెనీలలో పనిచేశారు. రెండేళ్ల క్రితం తిరిగి మైక్రోసాఫ్ట్‌లోని కోర్ ఏఐ విభాగంలో సీనియర్ అధికారి హోదాలో చేరారు. ప్లాట్‌ఫామ్‌ల నిర్మాణం, పార్ట్‌నర్‌షిప్‌లు, డిజిటల్ ఎకోసిస్టమ్స్‌లో ఆమెకు ఉన్న అపారమైన అనుభవం ఇప్పుడు ఆమెను గేమింగ్ విభాగానికి నాయకత్వం వహించేలా చేసింది.

దిగ్గజ సంస్థల్లో ముద్ర...

ఆశా శర్మ పేరు టెక్ లోకంలో మారుమోగడానికి కారణం ఆమె ఫేస్‌బుక్ మెటా, ఇన్‌స్టాకార్ట్ వంటి సంస్థల్లో పోషించిన కీలక పాత్రే. ముఖ్యంగా ఫేస్‌బుక్‌లో మెసెంజర్ విభాగానికి వైస్ ప్రెసిడెంట్‌గా ఆమె... కోట్లాది మంది ప్రజలకు చేరువయ్యారు. ఇన్‌స్టాకార్ట్‌లో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా క్లిష్ట సమయాల్లో కంపెనీని లాభాల బాట పట్టించడంలో ఆమె చేసిన వ్యూహాలు అద్భుతంగా పనిచేశాయి.

గత రెండు సంవత్సరాలుగా మైక్రోసాఫ్ట్‌లో పనిచేస్తూ సంస్థ అంతర్గత వ్యవస్థలు, గేమింగ్ వ్యాపార నిర్మాణం, స్టూడియోల సృజనాత్మక శక్తి.. వంటి విషయాలన్నీ లోతుగా అర్థం చేసుకున్నారు. అయితే, మైక్రోసాఫ్ట్ గేమింగ్ ఆదాయ వృద్ధి మందగించడం, గేమింగ్ కంటెంట్ కోసం ప్రపంచ మార్కెట్‌లో ఉన్న తీవ్రమైన పోటీని ఎదుర్కోవడం వంటివి ఆమె ముందున్న సవాళ్లు. ఏఐ సాంకేతికత కంటే, మనుషుల సృజనాత్మకతతో కూడిన ఆటలకే ప్రాధాన్యం అంటారామె.

వ్యక్తిగత జీవితం - కుటుంబం

ఆశ తన వ్యక్తిగత జీవితాన్ని చాలా గోప్యంగా ఉంచడానికి ఇష్టపడతారు. వందల కోట్ల డాలర్ల సామ్రాజ్యాన్ని శాసిస్తున్నా ఆమె కుటుంబానికీ ప్రాధాన్యం ఇస్తారు. తన విజయానికి కుటుంబం అందించిన నైతిక మద్దతే పునాది అని తరచుగా చెబుతుంటారామె. పాత పద్ధతులను ప్రశ్నించి, కొత్త దారిని వెతకడం. ఎంత ఎదిగినా తన మూలాలను, తన టీమ్ కష్టాన్ని మర్చిపోకపోవడం, టెక్నాలజీ మారుతున్నా, మానవీయ విలువలు తగ్గకూడదని నమ్మడం ఆమె బలాలు.

బంగారం - వెండి

21న ముగింపు

	బంగారం (24క్యా)	ఆర్నమెంట్ (22క్యా)	వెండి (కిలో)
హైదరాబాద్	1,62,500	1,46,400	2,61,444
విజయవాడ	1,57,625	1,46,000	2,74,000
ప్రొద్దుటూరు	1,55,800	1,43,340	2,68,000
రాజమహేంద్రవరం	1,59,280	1,46,000	2,90,000
విశాఖపట్నం	1,59,280	1,46,000	2,69,000
తమిళనాడు	-----	1,46,800	2,90,000

ఆలోచిద్దాం... స్నేహం చేద్దాం!

ప్రపంచంలో ఏ మూల ఉన్నా మనమంతా సోదరీమణులమే. ఒకరికొకరం సాయం చేసుకోవాలి. సమస్యల పట్ల అవగాహన పెంచుకుని, పరిష్కరించుకోవాలి. సాధికారత దిశగా అడుగులేయాలి.... అంటోంది 'వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ గర్ల్ గైడ్స్ అండ్ గర్ల్ స్కౌట్స్'. అందుకోసం ఏటా ఒక థీమ్‌తో 'వరల్డ్ థింకింగ్ డే'ను ఫిబ్రవరి 22న జరుపుతోంది. అలా ఈ ఏడాది 'మన స్నేహం' అన్నదాన్ని థీమ్‌గా ఎంపిక చేసుకుంది.

కాలచక్రం బుల్లెట్ రైలుతో పోటీపడుతోంది. రెప్ప మూసి తెరిచేలోగా రోజులు కరిగిపోతున్నాయి. ఏ ప్రపంచం కథ. అడిగేది కాదేమో వెనకబడి పోతాం. ఇది సాంకేతికతకే కాదు. స్నేహబంధానికీ వర్తిస్తుంది. లేదంటే నేస్తాల్ని పోగొట్టుకుంటాం.

✦ మేమూ, మేమూ ప్రాణ స్నేహితులం. చదువు, పెళ్లి, ఉద్యోగం, పిల్లలు... ఎవరి జీవితాల్లో వాళ్లు బిజీ. జీవితాలు మారినా మా స్నేహం ఆగలేదు. ఏడాదికి కలిసినప్పుడు అదే ఆప్యాయత. కానీ ఈమధ్యే... ఏదో మార్పు. కలిసినప్పుడు ఎవరి ఆలోచనలు వాళ్లవి. మాట్లాడుకున్నా మెసేజ్‌లపై పూతలే... 'స్నేహంలో ఎక్కడో అపశ్రుతి. 'ఒక వీడ్కోలు... కొత్త బంధం మొదలైనట్లే' అని 'ది అల్కెమిస్ట్' రచయిత పాలో కొయిలో అన్నట్లు పాత స్నేహం కేవలం జ్ఞాపకంలా మిగిలిపోతోంది. ... కొత్త పరిచయాలు స్మార్ట్ ఫోన్‌లా అలవాటైపోయాయి. అలాగని దీన్ని తప్పుగా భావించలేం. ఎందుకంటే కొన్ని స్నేహాలు కాలంతోపాటు వెనక్కెళ్లిపోతాయి. ఇది సహజం... పరిణామ సూత్రం. సమయం, ప్రాధాన్యతలు, ఆసక్తులు, విలువలు వేరయినప్పుడు బంధాలూ వేరవుతాయి. ఒక దశకే పరిమితమై అక్కడితో ఆగిపోతాయి. అలాగని కొత్త పరిచయాల్లైనా స్నేహంగా మలుచుకోగలుగుతున్నామా అన్నది... ఆలోచించాల్సిందే!

✦ ఈమధ్య స్నేహితులనేకాదు, అక్కచెల్లెళ్ల మధ్యా ఏదో అడ్డగీత. కనిపించని దూరం... స్పందన లోపించిన హృదయాలు, భావం లేని మాటలు... ఎందుకిలా? ఏం కొన్నారు, ఎలా జీవిస్తున్నారు... వీటిని మించిన మాటల్లేవు. తీపి జ్ఞాపకాలెటు పోయాయో! ఒక్కసారి టైమ్ మెషీన్ ఎక్కి వెనక్కివెళితే ఎంత బాగుంటుందో... అని ఏ ఒక్కరికీ అనిపించడం లేదెందుకని? మీకే కాదు, మిలీనియల్స్, జెన్ జీల్లోనూ ఇదే ధోరణి. హాయ్, హలో, వాట్సప్, వావ్‌లతోనే సరి.

'మనసు భారాన్ని పంచుకోవడానికి ఇద్దరు స్నేహితులైనా మిగిలున్నారా' అని ఎవరూ ఆలోచించడం లేదు. అందుకే థింక్ చేయండి. నేస్తాలను పెంచుకోండి. అందరితో స్నేహం చేయండి సంతోషంగా ఉండండి అంటున్నారు గర్ల్ గైడ్స్ అండ్ గర్ల్ స్కౌట్స్ సభ్యులు.

✦ 'ఫేస్‌బుక్‌లో ఇన్‌స్టాలో ఎంతమంది ఫాలో అవుతున్నారనేదీ కాదు. మనకోసం కష్టం వస్తే ఒక్క క్షణం వెనకాముందూ ఆలోచించకుండా పరుగెత్తుకొచ్చే ప్రాణ స్నేహితులు ఉండాలి' అని అనుకుంటాం కదా. మరి మనమూ అలాగే ఉంటున్నామా అన్నదీ ఆలోచించండి. అలాంటి స్నేహితులు మీకున్నా మీరూ అలాగే ఉన్నా నిశ్చింతగా ఉండొచ్చు. అలా లేకపోతే జీవితాన్ని మార్చుకోవాల్సిందే. లేదంటే ఏదోక దశలో ఒంటరితనం వెతుక్కుంటూ వస్తుంది. అందుకే, ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని థింక్ చేద్దాం! సరిహద్దులూ సంస్కృతులతో సంబంధం లేకుండా చేయీ చేయీ కలుపుదాం. స్నేహంగా ఉందాం... స్నేహాన్ని పంచుదాం... సమస్యలకీ స్పందిద్దాం!

ఎలా మొదలైంది?

ప్రపంచ దేశాలకు చెందిన గర్ల్ గైడ్స్ అండ్ గర్ల్ స్కౌట్స్ ప్రతినిధులు 1926 నాటి సమావేశంలో తమ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఒక రోజు ఉండాలనుకున్నారు. దానికే 'థింకింగ్ డే'గా పేరు పెట్టి అందుకు ఫిబ్రవరి 22ను ఎంపికచేశారు. అలా మొదలైన ఈ థింకింగ్ డేకి నేటికి వందేళ్లు. ఈ గైడ్స్ అండ్ స్కౌట్స్ సంస్థకు మొత్తం ప్రపంచవ్యాప్తంగా ఐదు కేంద్రాలు ఉండగా అందులో ఒకటి మనదేశంలో 'సంగం' పేరుతో పుణెలో ఉంది.

నుదుటి మీద గీతలు తగ్గవా?

నా వయసు 35. ఈ మధ్య నుదిటి మీద గీతల్లా వస్తున్నాయి. ఇది వృద్ధాప్య ఛాయల్ని సూచిస్తుందని ఎక్కడో చదివాను. నిజమేనా? యూత్‌ఫుల్‌గా మారాలంటే నేనేం చేయాలి? - శ్రీనిత, ప్రొద్దుటూరు

డియర్ వసుంధర

- సూరపనేని పద్మావతి
డెర్మటాలజిస్ట్

నుదిటి మీద గీతలు రావడానికి రెండు రకాల కారణాలు. ఒకటి చర్మంలో ఎలాస్టిసిటీ, కొలాజెన్ తగ్గడం వల్ల నుదురు, కళ్లు, మూతి చుట్టూ వచ్చే సన్నటి గీతలు. వీటినే స్టాటిక్ లైన్స్ అంటాం. రెండోది మనం ఆశ్చర్యంగా, కోపంగా చూసినప్పుడు, నవ్వినప్పుడు... ఏర్పడే ఎక్స్‌ప్రెషన్ లైన్స్. ఇవి హావభావాలు పలికించినప్పుడు అక్కడ ఉండే ఫ్రంటాలిస్ అనే కండరం మూమెంట్స్ వల్ల వస్తాయి. నుదిటి మీద అడ్డంగానే కాదు, కళ్ల చివర, రెండు కనుబొమల మధ్య కూడా ఏర్పడతాయి. ఇవి చాలా రోజుల నుంచి ఉన్నా, వయసు పెరుగుతున్నా చర్మం మీద శాశ్వతంగా ఉండిపోతాయి. దాంతో మీరు ముఖంలో భావాలు పలికించకపోయినా, ఐబ్రోస్ ఎత్తి ఆశ్చర్యంగా చూడకపోయినా అవి అలానే కనిపిస్తాయి. ఇవి క్రీముల వల్ల తగ్గవు. ఎక్స్‌ప్రెషన్స్ పలికించినప్పుడు అతిగా స్పందించే కండరాన్ని రిలాక్స్ చేయాలి. ఇందుకోసం బాటులినం టాక్సిన్ అనే ఇంజెక్షన్ ఆ ప్రదేశంలో ఇస్తాం. అప్పుడు శాశ్వతంగా గీతలు రాకుండా కొంత ఆపొచ్చు. దీనివల్ల ఆరునెలల వరకూ ఆ గీతలు కనిపించవు. ఇలా ఏడాదికి రెండుసార్లు చేయించుకోవాలి. ఈ కండరాలకు ఉపశమనం కల్పించినా స్టాటిక్ లైన్స్ కనిపిస్తుంటాయి ఈ గీతలు తగ్గడానికి కొలాజెన్ స్టిమ్యులేషన్ ట్రీట్మెంట్స్ అందించొచ్చు.

మీకు తెలుసా!

మనకు కితకితలు పెడితే వెంటనే నవ్వొచ్చేస్తుంది కదా! దీనికి కారణం మనపై దాడి జరుగుతుందని శరీరంలో స్పర్శను గుర్తించే నాడులు మెదడుకి వేగంగా సంకేతాలు పంపిస్తాయట. అందుకే ఆ సమయంలో ఉలిక్కిపడటం, నవ్వడం చేస్తామట. పురుషులతో పోలిస్తే మహిళలు, చిన్నారుల్లో ఈ నాడులు సున్నితంగా ఉండటం వల్ల ఎక్కువగా నవ్వుతారని అధ్యయనాలు చెబుతున్నాయి.

అమ్మకి కావాలి రెండేళ్లు..!

పిల్లల మధ్య ఏడాది వయసు తేడా ఉంటే ఒకరికొకరు తోడుంటారు, కలిసి పెరుగుతారు అంటూ పెద్దవాళ్లు చెబుతుంటారు. దీన్నే 'టూ అండర్ టూ' పద్ధతిగా పిలుస్తున్నారు నిపుణులు. చూడ్డానికీ, వినడానికీ ఇది బాగానే ఉన్నప్పటికీ తల్లికి మాత్రం మంచిది కాదంటున్నారు. మొదటికాన్పు తరవాత శారీరకంగా, మానసికంగా కోలుకోవడానికి రెండేళ్ల సమయం పడుతుందట. కటి భాగం కోలుకోవడానికీ, హార్మోన్లు సాధారణ స్థితికి రావడానికీ, నిద్రవేళలు గాడిలో పడటానికీ కొంతమందికి రెండు నుంచి ఐదేళ్లు కూడా పట్టొచ్చు అంటున్నాయి అధ్యయనాలు. అందుకే వెంటవెంటనే ఇద్దరు పిల్లలున్న అమ్మలు నిద్రలేమి, శారీరక శ్రమతో తొందరగా అలసిపోతున్నారట. రోగనిరోధక శక్తి తగ్గుతుంది. ఇలా తొలి శిశువు పుట్టిన పద్దెనిమిది నెలలలోపు మళ్లీ ప్రెగ్నెంట్ అయితే పుట్టబోయే బిడ్డ తక్కువ బరువుతో, నెలలు నిండకుండా పుట్టే అవకాశాలు ఉన్నాయని డబ్ల్యూహెచ్ఓ అంటోంది. అందుకే రెండో బిడ్డకి కనీసం రెండేళ్ల వ్యవధి పాటించమంటోంది.

మా లక్‌పతి దీదీలు మీరే!

హైదరాబాద్‌లోని స్టార్ హోటల్.. జాతీయ గ్రామీణ జీవనోపాధి పథకం 25వ జాతీయ స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరుగుతోంది. దానికి కేంద్ర జాతీయ గ్రామీణాభివృద్ధి, వ్యవసాయశాఖల మంత్రి శివరాజ్‌సింగ్ ముఖ్యఅతిథిగా హాజరవ్వగా... కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఐఏఎస్‌లు అధికారులతోపాటు 26 రాష్ట్రాల మహిళా స్వయం సహాయక సమాఖ్యల ప్రతినిధులూ పాల్గొన్నారు. ఆ వేదికపై ఇద్దరు సామాన్య మహిళలు వ్యాఖ్యాతలుగా చేశారు. ఉర్దూ, మరాఠీ, భోజ్‌పురి, బిహారీ, ఒరియా యాసల్లో మాట్లాడుతున్న వాళ్లని చూసి కేంద్రమంత్రి ఆరా తీశారు. ఇద్దరూ స్వయం సహాయక సంఘాల మహిళలని తెలిసి 'అద్భుతం... మా లక్‌పతి దీదీలంటే మీరే' అంటూ ప్రశంసించారు.

వాళ్లిద్దరిదీ వరంగల్ జిల్లానే. ఉప్పునూతుల శోభారాణిది వరంగల్ కాగా, సిరిమల్లె గీతది పెరికవేడు. మహిళా సంఘాల కార్యకలాపాల్లో చురుగ్గా వ్యవహరిస్తోన్న వీళ్లని 2007లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు ఇతర రాష్ట్రాలలోని మహిళా సంఘాలకు శిక్షణ ఇచ్చేందుకు ఎంపిక చేసింది. ఇందుకు హిందీ పరిజ్ఞానం అవసరమవ్వడంతో సెర్ప్ అధికారులు వీరిద్దరికీ ఓరుగల్లు జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏడాది శిక్షణ ఇప్పించారు. వీళ్లు పట్టుదలగా నేర్చుకుని, ఇతర రాష్ట్రాల్లోని మహిళా సంఘాలకు శిక్షణ ఇవ్వడం ఆరంభించారు. ప్రాంతమేదైనా వారి యాస, వాడుక పదాలను గమనించి మాట్లాడుతూ వారితో మమేకమవుతారు. ఆ మధ్య ముస్సోరీలో ఐఏఎస్‌లకూ ఎస్‌హెచ్‌జీల గురించి తరగతులు చెప్పారు. జీ20 సదస్సులోనూ వ్యాఖ్యాతలుగా మెప్పించారు. శోభ దూరవిద్యలో పీజీ చేసి, పీహెచ్‌డీ చేస్తున్నారు. గీత ఎంఏ చదివారు.

– ఆకారపు మల్లేశం, హైదరాబాద్

---

75 రోజుల ప్రణాళిక అమలు చేయండి : ఆర్‌జేడీ

శ్యామలాసెంటర్: ఉపాధ్యాయులు బోధనా పద్ధతుల్లో ఆధునిక సాంకేతికత జోడించి ఆసక్తికరమైన తరగతి గదిని రూపొందించాలని ప్రాంతీయ విద్యాసంచాలకులు (ఆర్‌జేడీ) జి.నాగమణి అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రాథమిక పాఠశాల క్లస్టర్ స్కూలు కాంప్లెక్స్ సమావేశాలను శనివారం పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో అమలవుతున్న జీఎఫ్ఎల్ఎన్ 75 రోజుల ప్రణాళిక అమలు తీరును ఉపాధ్యాయులతో చర్చించారు. ప్రతి ఉపాధ్యాయుడు జీఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని ప్రణాళికా బద్ధంగా నిర్వహించాలన్నారు. చున్నీలాల్ జాజూ పాఠశాలను పరిశీలించారు. డీఎస్ఈవో కె. వాసుదేవరావు, డీఐ బి.దిలీప్‌కుమార్, ప్రధానోపాధ్యాయిని టి.సరస్వతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పని భారాన్ని తగ్గించాలంటూ ఆందోళన

కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న సచివాలయ ఉద్యోగులు, సంఘ నాయకులు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులపై పనిభారాన్ని తగ్గించాలని జిల్లా సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 2024 నుంచి ఇప్పటి వరకు మృతి చెందిన 84 మంది సచివాలయ ఉద్యోగులకు నివాళి అర్పిస్తూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం రాత్రి కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీని నిర్వహించారు. ఏపీజీఈఏ జిల్లా అధ్యక్షుడు గిరిప్రసాద్‌వర్మ నాయకత్వంలో నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల క్రీడామైదానం నుంచి ప్రారంభమైన ర్యాలీ వై.జంక్షన్, కంబాలచెరువు, దేవీచౌక్ మీదుగా గోకవరం బస్టాండ్ వరకు సాగింది. ఉద్యోగుల ఐక్యవేదిక రాష్ట్ర కో ఛైర్మన్ విప్పర్తి నిఖిల్‌కృష్ణ, సంఘ జిల్లా ఛైర్మన్ వి.రామదాసు, కన్వీనర్ కె.సుభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
... విశ్వాసానికి మరో పేరు !

అస్సెట్ రికవరీ మోనిటరింగ్ బ్రాంచ్
డి.నెం. 9-13-45/2/9/1, 5వ అంతస్తు, ఎమ్‌విఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం - 530003.
మొబైల్ : 98312 00669, 96409 33383

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 9(1)తో చదువుకోవలసిన రూలు 8(6) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

బ్రాంచ్ ఆఫీస్: పంజాబ్ నేషనల్ బ్యాంక్, రాజమండ్రి (083500) : ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: శ్రీమతి సుభాషిణి కోటంరెడ్డి మరియు శ్రీ కండ్లకూటి వేణు గోపాల్ రెడ్డి, (ఖాతా నెం.083500NC00421886, 083500NC00421895) చిరునామా: ఇ.నెం.78-01-03/43, ఫ్లాట్ నెం.321, వైనతేయ-2, శ్యామల నగర్, రాజమండ్రి - 533101. వేరొక చిరునామా: డి.నెం.6-16-6, ఫ్లాట్ నెం.403, ధార్వాడ అపార్ట్‌మెంట్, టి నగర్, ఇన్నిస్‌పేట, రాజమండ్రి - 533101. డిమాండ్ నోటీసు తేదీ.03-05-2025, బకాయి మొత్తం: తేదీ.03-05-2025 నాటికి రూ.33,85,687.25/- మరియు తేదీ.04.05.2025 నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). లాంఛనాత్మక స్వాధీనత తేది : 06-12-2025

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 27-03-2026, మధ్యాహ్నం 3 గం॥ల వరకు | బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-

ఇ -వేలం తేది మరియు సమయం : 27-03-2026 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
శ్రీమతి సుభాషిణి కోటంరెడ్డి & శ్రీ కండ్లకూటి వేణు గోపాల్ రెడ్డి వారు హౌసింగ్ లోన్ 083500NC00421886 కొరకు తనఖా పెట్టిన సెక్యూరిటీ : డాక్యుమెంట్ నెం.1959/2019 ప్రకారం శ్రీమతి సుభాషిణి కోటంరెడ్డి గారి పేరున గల ఆస్తి: రాజమండ్రి, ధార్వాడ వీధి, టి. నగర్, ఇన్నిస్‌పేట, ఎలక్షన్ వార్డు నెం.20, బ్లాక్ నెం.6, వార్డు నెం.3, టి.ఎస్.నెం.193 వద్ద 1230 చ॥గ॥ల విస్తీర్ణంలో దక్షిణం వైపున మొత్తం 932 (885 + 47) చ॥గ॥ల ఏరియా విస్తీర్ణంలో 26.6 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా భూమి విస్తీర్ణంతో అసెస్మెంట్ నెం.1064026171, డి.నెం. 6-16-6/26తో గల ధార్వాడ అపార్ట్‌మెంట్ నాల్గవ అంతస్తు నందు 720 చ॥అ॥లు (కామన్ ఏరియా, బాల్కానీలు మరియు పార్కింగ్‌తో సహా) విస్తీర్ణంతో గల నివాస ఫ్లాట్ నెం.403. హద్దులు: తూర్పు: లిఫ్ట్ మరియు ఫ్లాట్ నెం.402, పడమర : ఫ్లాట్ నెం.404, దక్షిణం : ఓపెన్ టు స్కై, ఉత్తరం : కామన్ కారిడార్.	రూ. 24.50 లక్షలు	రూ. 2.45 లక్షలు
శ్రీమతి సుభాషిణి కోటంరెడ్డి & శ్రీ కండ్లకూటి వేణు గోపాల్ రెడ్డి వారు హౌసింగ్ లోన్ 083500NC00421895 కొరకు తనఖా పెట్టిన సెక్యూరిటీ : డాక్యుమెంట్ నెం.2241/2019 ప్రకారం శ్రీమతి సుభాషిణి కోటంరెడ్డి గారి పేరున గల ఆస్తి: రాజమండ్రి, శ్యామల నగర్, రాజమండ్రి సబ్ రిజిస్ట్రార్, మున్సిపల్ కార్పొరేషన్, ఆర్.ఎస్.నెం.278/1 వద్ద 2844 చ॥గ॥ల విస్తీర్ణంలో 44.44 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా భూమి విస్తీర్ణంతో, అసెస్మెంట్ నెం.1064038170, డి.నెం.78-1-3/39తో గల వైనతేయ అపార్ట్‌మెంట్ -2 లోని మూడవ అంతస్తు నందు 782 చ॥అ॥లు విస్తీర్ణంతో గల నివాస ఫ్లాట్ నెం.321. హద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.322, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ప్రవేశం మరియు కామన్ కారిడార్,	రూ. 31.00 లక్షలు	రూ. 3.10 లక్షలు

సెక్యూర్డ్ క్రెడిటర్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు

నియమ నిబంధనలు:
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://BAANKNET.COM ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.27.03.2026న ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయజేసి https://BAANKNET.COM & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది : 17-02-2026
ప్రదేశం : విశాఖపట్నం

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

జీబీఆర్ విద్యా సంస్థల ఆక్రమణలు తొలగింపు

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: అనపర్తిలోని జీబీఆర్ విద్యా సంస్థలకు సంబంధించిన ఆక్రమణలను శనివారం రెవెన్యూ అధికారులు తొలగించారు. ఆర్‌అండ్‌బీ రోడ్డుపై ఆక్రమణలు తొలగించాలని ఇప్పటికే నోటీసులు జారీచేసినా యాజమాన్యం నుంచి స్పందన లేకపోవడంతో పోలీసులు, అగ్నిమాపక, పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో కలిసి రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది కార్యాచరణకు దిగారు. తహసీల్దారు అనిల్ కుమార్ మాట్లాడుతూ.. జీబీఆర్ కళాశాల యాజమాన్యం ఆర్‌అండ్‌బీకి చెందిన స్థలాన్ని ఆక్రమించిందని అందిన ఫిర్యాదులతో సర్వే చేపట్టి ఆక్రమణలను గుర్తించామని వివరించారు. గత ఏడాది ఆగస్టులో ఆంధ్రప్రదేశ్ భూఆక్రమణల చట్టం ప్రకారం రెండు నోటీసులు ఇచ్చామన్నారు. విద్యా సంస్థల కరస్పాండెంట్ అనారోగ్య కారణాల నిమిత్తం కొంత గడువు ఇవ్వాలని కోరగా గడువు ఇచ్చామన్నారు. అనంతరం నవంబర్, డిసెంబర్ నెలల్లో కూడా నోటీసులు జారీచేసినా స్పందన లేకపోవడంతో ఆక్రమణలు తొలగించాలనే ఆర్డీవో ఆదేశాలతో కూల్చివేశామన్నారు. వివిధ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో కొన్ని కట్టడాలు, చెట్లను కూలదోశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణారెడ్డి, సీఐ సుమంత్, ఎస్సై శ్రీనునాయక్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పొక్లెయిన్ సాయంతో కూల్చివేస్తున్న ఆక్రమణలు

నిరంతర ప్రయత్నమే విజయానికి పునాది

✦ 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు

మాట్లాడుతున్న డీఎస్ఈవో వాసుదేవరావు, వేదికపై ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు, 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం

దేవీచౌక్, శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: విజయం వరించే వరకు విద్యార్థులు తమ ప్రయత్నాన్ని ఆపొద్దని, నిరంతర ప్రయత్నమే విజయానికి బాటలు వేస్తాయని వక్తలు పేర్కొన్నారు. 'ఈనాడు ఈటీవీ' ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు శనివారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని ఎఫ్‌డీసీ సెమినార్ హాలులో నిర్వహించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ప్రతి పాఠశాల (ప్రభుత్వ/ప్రైవేటు) నుంచి నాలుగు విభాగాల్లో ముగ్గురు చొప్పున 7 నుంచి 10వ తరగతి చదువుతున్న 76 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా డీఎస్ఈవో కె.వాసుదేవరావు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు హాజరయ్యారు. డీఎస్ఈవో మాట్లాడుతూ రెండు దశలు దాటుకుని వచ్చిన విద్యార్థులు అపజయం ఎదురైనా నిరాశ చెందకూడదని సూచించారు. పోటీల్లో పాల్గొన్నవారందరూ 50 శాతం విజయం సాధించినట్లేనన్నారు. విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభా పాటవాలు వెలికితీసేందుకు 'ఈనాడు ఈటీవీ' కృషి అభినందనీయమన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామచంద్రరావు మాట్లాడుతూ గెలుపోటములను విద్యార్థులు సమానంగా తీసుకోవాలన్నారు. తమకు ఆసక్తి ఉన్న రంగాలను ఎంపిక చేసుకుని రాణించాలని సూచించారు. ఆ దిశగా తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలన్నారు. 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించేందుకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని 120 పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో డివిజన్ స్థాయి పోటీలు నిర్వహించామన్నారు. ఆయా పోటీలకు 25వేల మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. డివిజన్ స్థాయిలో విజేతలకు రాజమహేంద్రవరంలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించామన్నారు. బహుమతులు రాని విద్యార్థులు ఏ మాత్రం నిరాశచెందకుండా మళ్లీ ప్రయత్నం చేయాలని సూచించారు. అనంతరం విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

పోటీలకు హాజరైన విద్యార్థులు

విజేతలు వీరే..

వ్యాసరచన : ప్రథమ స్థానం: జి.మైథిలి, 9వ తరగతి, ప్రతిభ పాఠశాల, రాజమహేంద్రవరం. ద్వితీయ : పి.దుర్గా అక్షయ, 10వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వాడపల్లి. తృతీయ : ఆర్.అలేఖ్య, 10వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండపేట. చిత్రలేఖనం : ప్రథమ స్థానం : సీహెచ్ లక్ష్మీప్రసన్న, 9వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మద్దూరు. ద్వితీయ : ఎ.దీక్షితవల్లి, 9వ తరగతి, శ్రీ సత్యసాయి గురుకులం, రాజమహేంద్రవరం. తృతీయ : బి.రోష్ని, 7వ తరగతి, విద్యాంజలి పాఠశాల, కాకినాడ. ఉపన్యాసం: ప్రథమ స్థానం : కె.నవీన్ నవతేజ్, 8వ తరగతి, భాష్యం స్కూల్, కాకినాడ. ద్వితీయ : డి.సరయు, 9వ తరగతి, లోయల్ ఇంగ్లిష్ మీడియం స్కూల్, తుని. తృతీయ : బీటీవీ కృష్ణ, 10వ తరగతి, లోయల్ ఇంగ్లిష్ మీడియం స్కూల్, తుని. క్విజ్: ప్రథమ స్థానం : పి.షైనీ, 7వ తరగతి, ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్, రాజమహేంద్రవరం. ద్వితీయ : పి.సందీప్, 9వ తరగతి, లోయల్ ఇంగ్లిష్ మీడియం స్కూల్, తుని. తృతీయ : వి.శ్రీహరి సంజయ్, 10వ తరగతి, శ్రీప్రకాష్ విద్యానికేతన్, రాజమహేంద్రవరం.

దేవుడితో రాజకీయం.. కల్తీ నెయ్యితో అపచారం

వైకాపా తీరుపై కూటమి నాయకుల ఆగ్రహం

ఈనాడు, రాజమహేంద్రవరం: వైకాపా అధికారంలో ఉన్న అయిదేళ్లూ హిందూ ధర్మంపై దాడులకు పాల్పడిందని.. ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసినా ఆ పార్టీ అధినేతకు బుద్ధిరాలేదని మంత్రి కందుల దుర్గేష్, కూటమి ఎమ్మెల్యేలు మండిపడ్డారు. రాజమహేంద్రవరంలో మంత్రి ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు బీవీఆర్ చౌదరి మాట్లాడుతూ.. హిందూ ధర్మంపై జగన్‌కు నమ్మకం లేకపోతే లేకపోవచ్చని.. ఆ పార్టీలో హైందవాన్ని నమ్ముతున్న ఇతర నాయకులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ.. వైకాపా నాయకులు ప్రజా సమస్యలు గాలికొదిలేసి, చట్టసభలో చెప్పులు ధరించి వేంకటేశ్వరస్వామి చిత్రపటాలతో రాజకీయాలు చేశారన్నారు.

జగన్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి..

పులివెందుల ఎమ్మెల్యే దర్శకత్వంలో, బొత్స నాయకత్వంలో కలియుగ దైవం వేంకటేశ్వర స్వామికి అపచారం జరిగింది. దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించాం. పార్లమెంటరీ వ్యవస్థలో దేవుడితో రాజకీయాలు చేసిన దాఖలాలు ఎన్నడూ లేవు. అరాచకాన్ని మాత్రమే నమ్ముకున్న జగన్.. అధికారంలో ఉన్నపుడు, ఇప్పుడూ అదే పంథా కొనసాగిస్తూ ప్రజల మనోభావాలు దెబ్బతీస్తున్నారు. భేషరతుగా ఆయన ప్రజలకు క్షమాపణ చెప్పాలి.

- నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్యే, అనపర్తి

అరాచకం మాత్రమే తెలిసిన వ్యక్తి జగన్

తిరుపతి లడ్డూ విషయంలో చేసిన తప్పును అంగీకరించాల్సిందిపోయి.. దానిని కప్పిపుచ్చుకునేందుకు ఇప్పుడు వైకాపా నాయకులు నానా యాగీ చేస్తున్నారు. శాసనమండలిలో అపచారం చేశారు. జగన్‌కు, ఆ పార్టీ నాయకులకు రాజ్యాంగం, చట్టం, ప్రజలంటే గౌరవం లేదు. ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్‌ను చంపి డోర్‌డెలివరీ చేస్తే నోరెత్తని నాయకులు.. ఇప్పుడు శాంతిభద్రతల గురించి మాట్లాడుతున్నారు.

-ముప్పిడి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే, కొవ్వూరు

అవమానించడమే ఆయన అజెండా

అయిదేళ్లపాటు రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన జగన్.. హైందవ సంప్రదాయాలను, సనాతన ధర్మాన్ని అవమానించడమే అజెండాగా చేసుకున్నారు. ఇతర దేశాలు మన సంప్రదాయాలను గౌరవిస్తుంటే అందుకు భిన్నంగా ఇక్కడ వ్యవహరిస్తున్నారు. అధికారంలో ఉన్నపుడు తిరుమల మాడవీధుల్లో చెప్పులతో తిరిగారు. పరమతాన్ని గౌరవించాలనే కనీస జ్ఞానం లేని జగన్‌ను, వైకాపా నాయకులను తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

-బత్తుల బలరామకృష్ణ, ఎమ్మెల్యే, రాజానగరం

మతసామరస్యాన్ని దెబ్బతీసే కుట్ర

రాష్ట్రంలో 2019లో జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత మత సామరస్యాన్ని దెబ్బతీసే ప్రక్రియ ప్రారంభమైంది. అది నేటికీ కొనసాగుతోంది. ప్రసాదం కల్తీని పక్కదారి పట్టించేందుకు ఇప్పుడు భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా మండలిలో వ్యవహరించారు. దీనిని అన్ని మతాల వారు ఖండించాలి. కల్తీ నెయ్యి వ్యవహారం ద్వారా తిరుమలకూ పాకినట్లు తెలుస్తోంది. విచారణ పూర్తయితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి.

-మద్దిపాటి వెంకటరాజు, ఎమ్మెల్యే గోపాలపురం

రాజమహేంద్రవరం

ఉద్యోగుల సంక్షేమానికి కృషి: డీఆర్

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: జిల్లాలో రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తానని, సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని జిల్లా రిజిస్ట్రార్ (డీఆర్) జగన్మోహనరావు అన్నారు. డీఆర్‌గా కొత్తగా ఇక్కడ బాధ్యతలు స్వీకరించిన ఆయనను శనివారం ఏపీ ఎన్జీజీవో జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

జీజీహెచ్‌లో ఆకస్మిక తనిఖీ

రాజమహేంద్రవరం వైద్యం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం జీజీహెచ్‌ను శనివారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బందితో మాట్లాడి సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో అమలవుతున్న బయోమెడికల్ వ్యర్థాల ట్రాకింగ్‌నకు సంబంధించి బార్‌కోడ్ ఆధారిత వ్యవస్థ పరిశీలించారు. సూపరింటెండెంట్ పీవీవీ సత్యనారాయణ, ఇతర వైద్యులు, సిబ్బంది, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

కొలువులు ఇచ్చే స్థాయికి ఎదుగుతాం..!

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే

చదువు పూర్తికాగానే ఉద్యోగం కోసం ఎదురు చూడటం .. పోటీ పరీక్షలకు కుస్తీ పడటం.. ఉపాధికి ఏళ్లపాటు నిరీక్షించడం... ఇవన్నీ పరిపాటిగా మారాయి. ముఖ్యంగా తమ చిన్నారులు బాగా చదువుకుని ఉన్నత ఉద్యోగంలో స్థిరపడాలని తల్లిదండ్రులు కలలు కంటారు. అయితే ప్రస్తుత కాలంలో దీనికి భిన్నంగా తమ పిల్లలు వ్యాపారవేత్తలు కావాలని ఎక్కువ మంది కోరుకుంటున్నారు. కళాశాలల్లో ప్రత్యేకించి వ్యాపార అంశాల్లో సదస్సులు నిర్వహించి నిపుణులతో తమ అనుభవాలు చెప్పిస్తున్నారు. రాజమహేంద్రవరం ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'యువతలో నూతన ఆవిష్కరణలు, వ్యవస్థాపక నైపుణ్యాలు, అవకాశాలు' అంశంపై అంతర్జాతీయ సదస్సు నిర్వహించారు. వివిధ కళాశాలల నుంచి హాజరైన విద్యార్థులు సదస్సులో తాము నేర్చుకున్న అంశాలు వివరించారు.

వివిధ కళాశాలల నుంచి సదస్సుకు హాజరైన విద్యార్థులు

లాభనష్టాలు సహజం

వ్యాపారంలో లాభనష్టాలు సహజం. అయితే వాటిని ఏవిధంగా ఎదుర్కోవాలి ? ఎలాంటి వ్యాపారం చేయాలి ? తీసుకోవలసిన జాగ్రత్తలు ? తదితర అంశాలపై నిపుణుల సూచనలు ఉపయుక్తంగా ఉన్నాయి. చదువు పూర్తి చేశాక వ్యాపారంలో స్థిరపడాలని భావిస్తున్నా. ఉద్యోగం అయితే ఒకరి దగ్గర మనం పనిచేయాలి. వ్యాపారం ప్రారంభిస్తే కొందరికి ఉద్యోగాలు ఇవ్వగలుగుతాను. - బొడ్డు తరుణ, బీకామ్ ద్వితీయ, ఏబీఎన్ కళాశాల

చాలా నేర్చుకున్నా..

కళాశాలలో నిర్వహించిన సదస్సులో చాలా అంశాలు నేర్చుకున్నా. విభిన్నంగా ఆలోచించడం తెలిసింది. వ్యాపారంలో వచ్చే లాభనష్టాలపై చర్చించారు. భవిష్యత్తులో ప్రారంభించాల్సిన వ్యాపారానికి సంబంధించి ఎలాంటి సవాళ్లు ఉంటాయి ? వాటిని ఎలా అధిగమించాలి ? వంటి అంశాలు అర్థమయ్యాయి. సదస్సులో ప్రసంగించిన వ్యాపారవేత్తలు ప్రారంభంలో ఎదుర్కొన్న ఇబ్బందులు వివరించి మార్గదర్శకం చేశారు. - ఎం.రాజనందిని, ఆర్ట్స్ కళాశాల

నిపుణుల సూచనలు విలువైనవి

సదస్సుకు హాజరైన నిపుణుల విలువైన సూచనలు ప్రభావితం చేశాయి. ఇంతవరకు చదువు పూర్తయ్యాక ఉద్యోగం చేయాలనే లక్ష్యంతో ఉన్నా. ఇక్కడకు వచ్చిన వ్యాపారదిగ్గజాలు వారి అనుభవాలు వివరించిన తర్వాత సొంతంగా వ్యాపారం ప్రారంభించి విజయం సాధించాలనే తపన మొదలైంది. పది మందికి నేనే ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి చేరుకోవాలనే ఆశయంతో ముందుకు సాగాలని భావిస్తున్నా. - మచ్చ వేణు, ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాల

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ తిరుపణ్యం

ఎస్‌కేవీటీలో ముగిసిన సదస్సు

యువతలో ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహిస్తూ ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ దాతలుగా ఎదగాలని ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి.వి.తిరుపణ్యం కోరారు. రాజమహేంద్రవరం ఎస్‌కేవీటీ కళాశాలలో రెండురోజుల పారిశ్రామిక నైపుణ్య శిక్షణ అంశాలపై శనివారం నిర్వహించిన ముగింపు సభలో ఆయన మాట్లాడారు. దేశ ఆర్థిక ప్రగతికి పారిశ్రామిక నైపుణ్యాలు కీలకమన్నారు. పరిశ్రమల కేంద్రం ఇండస్ట్రియల్ ప్రమోషన్ అధికారి టి.వి.సూర్యప్రకాష్ మాట్లాడుతూ వ్యాపార రంగంలో ఎగుమతి ప్రోత్సాహంపై అవగాహన కల్పించారు. కోయిర్ క్లస్టర్ అధ్యక్షులు నందూరి వి.వి.ఫణికుమార్ మాట్లాడుతూ పరిశ్రమను ఎలా ప్రారంభించాలి ? అవసరమైన ప్రణాళిక వంటి అంశాలు వివరించారు. డాక్టర్ టి.సుజిత్, లావణ్య కుమారపు తదితరులు మాట్లాడారు.

నేడు విద్యుత్తు బిల్లులు చెల్లించవచ్చు

దేవీచౌక్,టి.నగర్, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని విద్యుత్తు రెవెన్యూ కార్యాలయాల్లోని విద్యుత్తు బిల్లుల వసూలు కేంద్రాలు ఈ నెల 22వ తేదీ ఆదివారం సెలవుదినం కూడా పనిచేస్తాయని ఎస్ఈ కె.తిలక్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్తు వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సకాలంలో బిల్లులు చెల్లించి సంస్థకు సహకరించాలని కోరారు.

ఆస్తి పన్నులు ..: 2025-26 ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో సకాలంలో పన్నులు చెల్లించాలని శనివారం మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా ఓ ప్రకటనలో కోరారు. ఆదివారం కూడా పన్నులు చెల్లించేందుకు నగరపాలక సంస్థ ట్రెజరీ విభాగం పని చేస్తుందన్నారు.

ఇంటర్ పరీక్షలకు పటిష్ఠ బందోబస్తు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పరీక్షలు ఈ నెల 23 నుంచి నిర్వహించనున్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ఠ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్పీ డి.నరసింహకిషోర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా కేంద్రాల వద్ద డ్రోన్, సోలార్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. విద్యార్థులు, సిబ్బంది నిర్దేశించిన సమయంలోపు కేంద్రానికి చేరుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల చుట్టుపక్కన ఉండే జిరాక్స్ దుకాణాలను మూసివేయాలన్నారు. మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్‌కు ఎవరైనా పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవన్నారు.

CHANGE OF NAME
I, KAMBALA SRI RAGHAVA Wife of VENKATA KRISHNA RAO Residing at D.No. 59-8-1, P&T Colony, Rajamahendravaram, East Godavari District, Andhra Pradesh, Pin - 533105. I have changed my name from KAMBALA SRI RAGHAVAM (Old Name) to KAMBALA SRI RAGHAVA (New Name) Hence I am being called KAMBALA SRI RAGHAVA As per Affidavit dated 21.02.2026. for all Purposes R.RAMA MURTHY, Advocate -Notary, Rajamahendravaram.

భావవ్యక్తీకరణకు భాష దోహదం

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: భావవ్యక్తీకరణకు భాష ఎంతగానో దోహదపడుతుందని ప్రొగ్రెస్సివ్ సైకాలజిస్ట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షురాలు, డాక్టర్ హిప్నోకమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ డైరెక్టర్ హిప్నో పద్మాకమలాకర్ అన్నారు. మాతృభాషా దినోత్సవం సందర్భంగా శనివారం రాజమహేంద్రవరం కోటిపల్లి బస్టాండ్ వద్ద ఉన్న సమీకృత(ఇంటిగ్రేటెడ్) బీసీ సంక్షేమ బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు మాతృభాష ప్రాముఖ్యతపై అవగాహన, ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. పద్మాకమలాకర్ మాట్లాడుతూ భాష అనేది కేవలం మాటల సమాహారం మాత్రమే కాదని అది మన సంస్కృతి, భావాల గుర్తింపు అన్నారు. మాతృభాషలో నేర్చుకున్న విద్య జీవితాంతం నిలిచే బలమైన పునాది అవుతుందని పేర్కొన్నారు. డాక్టర్ ఎం.హరివిజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ భాషలను నేర్చుకోవడం అవసరమే కానీ మాతృభాషను విస్మరించడం ప్రమాదకరమన్నారు. మైదవోలు పద్మజా రాణి, సైకాలజిస్టు పి.రమేష్‌కుమార్ తదితరులు మాట్లాడారు. వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. బీసీ సహాయ సంక్షేమాధికారి ముత్యాల సుబ్బారావు, వసతిగృహ సంక్షేమాధికారిణి ఎ.సూర్యకుమారి, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

విజేతలతో హిప్నో పద్మా కమలాకర్, అధికారులు

రాజమహేంద్రవరం సాంస్కృతికం: మాతృభాషను గౌరవించాలని ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి.వి.తిరుపణ్యం అన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఎస్‌కేవీటీ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు అందుకున్నారు. శనివారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ తిరుపణ్యం విద్యార్థులను అభినందించారు.

దేవీచౌక్: ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి డాక్టర్ పోలిమాటి అన్నవరం సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు.

ఈ-విటారా కారు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్, ఎస్బీ మోటార్స్ ఎండీ రామ్‌కుమార్ తదితరులు

మార్కెట్‌లోకి మారుతీ ఈ-విటారా కారు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: మారుతీ సంస్థకు చెందిన మొదటి విద్యుత్తు కారు ఈ-విటారా మార్కెట్‌లోకి విడుదలైంది. రాజమహేంద్రవరంలోని నెక్సా ఆథరైజ్డ్ డీలర్ ఎస్బీ మోటార్స్‌లో శనివారం నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మారుతీ ఈ-విటారా కారు మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఎస్బీ మోటార్స్ ఎండీ మట్టపల్లి రామ్‌కుమార్ మాట్లాడుతూ ఈ కారు ఒకసారి ఛార్జింగ్‌తో 543 కిలోమీటర్లు ప్రయాణించవచ్చన్నారు. ఇంటి వద్ద ఛార్జింగ్ కోసం 7.4 కిలో వాట్ ఏసీ వాల్‌బాక్స్ హైఛార్జింగ్‌తోపాటు సుమారు రూ.50 వేల విలువైన ఇన్‌స్టలేషన్ ఉచితమన్నారు. కారుకు 61 కిలోవాట్ సామర్థ్యం గల బ్యాటరీ ఉండటంతో మంచి పికప్, రన్నింగ్ సామర్థ్యం బాగుంటుందన్నారు. ఈ-విటారా మూడు వేరియంట్లలో అయిదు రంగుల్లో లభ్యమవుతుందన్నారు. ఎస్బీ గ్రూపు ఎండీలు ఎం.రంగప్రసాద్, ఎం.సురేష్‌కుమార్, నెక్సా, ఎస్బీ మోటార్స్ సేల్స్ జీఎం పి.దేవీవరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంసీసీ ప్రాంగణంలో ఉద్యోగ మేళా రేపు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం తాడితోట వద్ద ఉన్న మోడల్ కెరీర్ సెంటర్(ఎంసీసీ) ప్రాంగణంలో ఈ నెల 23న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె.హరీష్‌చంద్రప్రసాద్ తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి జరిగే మేళాలో సెంటర్ ఫర్ స్కిల్స్ డెవలప్‌మెంట్, సిద్ధి డిగ్రీ కళాశాల, టీంలీజ్, పద్మావతి ట్రేడర్స్, ఎంసీవీ మోటార్స్ సంస్థల్లో పలు పోస్టుల భర్తీకి అభ్యర్థుల ఎంపిక జరుగుతుందన్నారు. పదోతరగతి, ఐటీఐ, డిప్లొమో, డిగ్రీ విద్యార్హతలు కలిగి 19 నుంచి 35 ఏళ్లలోపు అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తి ఉన్నవారు ముందుగా employment.ap.gov.in లింక్ ద్వారా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ కావాలన్నారు. ఆధార్ కార్డు, విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో ఉద్యోగమేళాకు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 95332 21189 ఫోన్ నంబరులో సంప్రదించవచ్చు ఆయన తెలిపారు.

WANTED TEACHERS
☛ Pre-Primary Teachers
☛ Primary Teachers
☛ High School Teachers
All Subjects ● Attractive Salary
ALN Blossoms E.M. School
Bommuru, Rajahmundry
Cell: 79974 44445, 79974 44435

Lord, you have been our dwelling place in all generations - Psalm 90:1
In loving Memory of
EASTHER PREMADARSHINI GANDI
(1961-2025)
Your Presence we miss,
Your Memory we treasure,
Loving you always,
forgetting you never.

G.Easther Prema Darshini MA., B.Ed.,
Z.P. Teacher (Retd)
Born: 02-04-1961 Died: 22-02-2025
G.Jyothi Raju (Husband)
G.Rosy Deepika (Daughter)
K.Jonathan Manohar (Son-in-Law)
K.Jessie Ronika (Grand Daughter)
G.Royal Babu (Son)
M.Mary Pears (Daughter-in-Law)
G.Shirina Prasastha (Grand Daughter)

ప్రతిభకు పట్టం.. భవితకు భరోసా..!

● 'ఈనాడు ఈటీవీ' ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రతిభా పోటీలు

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే:

'ఈనాడు ఈటీవీ' ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు శనివారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని ఎఫ్‌డీసీ సెమినార్ హాలులో నిర్వహించారు. 76 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు న్యూస్‌టుడేతో మాట్లాడారు.

ప్రథమ స్థానంలో నిలిచా

క్విజ్ పోటీల్లో పాఠశాల స్థాయిలో ద్వితీయస్థానం పొందినా.. రీజనల్, జిల్లాస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచాను. రాష్ట్రస్థాయిలోనూ ప్రథమస్థానంలో నిలిచేందుకు కృషి చేస్తాను. - పి.ప్రైనీ. ఎస్.ఆర్.ప్రైమ్ స్కూల్, రాజమహేంద్రవరం

పోటీతత్వం అలవడుతుంది

విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు 'ఈనాడు' ఈటీవీ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించటం అభినందనీయం. దీని వల్ల విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతుంది. విషయ పరిజ్ఞానం పెంపొందించేందుకు ఇవి దోహదపడతాయి. - బీటీవీ కృష్ణ, లాయల్ స్కూలు, తుని

ఆత్మవిశ్వాసం పెరిగింది

ఇప్పటివరకు పాఠశాలస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొన్నా. రీజనల్, జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొనటం వల్ల ఆత్మవిశ్వాసం పెరిగింది. ఎటువంటి పోటీల్లోనైనా ధైర్యంగా పాల్గొనే ఆత్మవిశ్వాసం వచ్చింది. ఇలాంటి పోటీలు నిర్వహిస్తున్న ఈనాడు ఈటీవీకు కృతజ్ఞతలు. - ఆర్.అలేఖ్య వీరమణి, జడ్పీ స్కూల్, మండపేట

పరిశోధనకు దోహదం

ప్రసంగించటం అంటే చాలా ఇష్టం. ఏదైనా తెలిసిన అంశంలో అనర్గళంగా మాట్లాడతాను. ఆ ఇష్టమే ఈ పోటీల్లో పాల్గొనేలా చేసింది. దీనివల్ల ఒక అంశంపై లోతైన పరిశోధన చేసేందుకు దోహదపడింది. అయితే న్యూరో సర్జన్ డాక్టర్ అవ్వాలన్నది నా లక్ష్యం. - కె.నవీన్ నవతేజ్. 8వ తరగతి, భాష్యం స్కూల్, కాకినాడ

ఆర్ట్స్ కళాశాలలో 'స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర'

దేవీచౌక్: రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరపాలక సంస్థ ఆరోగ్య అధికారి డాక్టర్ ఎ.వినూత్న, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కే మాట్లాడారు.

పోలీసు స్టేషన్లలో..: కంబాలచెరువు (రాజమహేంద్రవరం): రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు శనివారం జిల్లాలోని అన్ని పోలీసుస్టేషన్లలో కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహించారు. స్టేషన్ పరిసరాలను శుభ్రం చేసి పిచ్చిమొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించారు.

భాజపా నిరసన

దేవీచౌక్: ప్రధాని నరేంద్ర మోదీని కాంగ్రెస్ నాయకులు అవమానపరచడాన్ని నిరసిస్తూ స్థానిక నందం గనిరాజు జంక్షన్ వద్ద శనివారం రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మతో భాజపా నాయకులు ఆందోళన చేశారు. భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బేతిరెడ్డి ఆదిత్య మాట్లాడారు. కాంగ్రెస్ యువజన విభాగానికి చెందినవారు ఏఐ సమిట్‌లో అర్ధనగ్న ప్రదర్శన చేసి దేశ గౌరవాన్ని కించపరిచే విధంగా వ్యవహరించారని విమర్శించారు.

బాలిక అదృశ్యంపై కేసు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): నగరంలోని కొత్తపేటలో బాలిక అదృశ్యంపై ఒకటో పట్టణ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. హైదరాబాద్‌కు చెందిన బాలిక ఈ నెల 17న నగరంలోని కొత్తపేటలో ఉంటున్న మేనమామ ఇంటికి వచ్చింది. శనివారం సాయంత్రం నుంచి కనిపించకపోవడంతో తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

దేవుళ్లను రాజకీయాల్లోకి లాగడం దారుణం: ఎమ్మెల్యే ఆదిరెడ్డి

టి.నగర్: దేవుళ్లను రాజకీయాల్లోకి లాగడం దారుణమని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. జేఎన్ రోడ్డులో వి కన్వెన్షన్ హాల్‌లో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ డిక్లరేషన్ ఇచ్చి తిరుమల దర్శనానికి వెళ్లాలనే నిబంధన ఉన్నప్పటికీ వైసీపీ నేతలు పాటించకపోవడం గతంలో చూశామన్నారు. పెద్దల సభగా పిలిచే శాసనమండలిలో చెప్పులు వేసుకొని దేవుని చిత్రపటాలు తీసుకెళ్లిన వైసీపీ నాయకులను చూసి రాష్ట్ర ప్రజలు ఆశ్చర్యపోతున్నారన్నారు. అనంతరం 36 మందికి రూ 21.44 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.



ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పొందిన వారితో ఆదిరెడ్డి శ్రీనివాస్

నీచ రాజకీయాలు మానుకోవాలి : గోరంట్ల

టి.నగర్: వైసీపీ నీచ రాజకీయాలు మానుకోవాలని గ్రామీణం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి శనివారం ప్రకటనలో కోరారు. చెప్పులు వేసుకుని, వెంకటేశ్వర స్వామి ఫొటోలతో నినాదాలు చేస్తూ రాజకీయం చేసే స్థితికి దిగజారారని విమర్శించారు. జగన్‌కు , వైసీపీ నేతలకు దేవుడంటే భక్తి లేదన్నారు. హిందువుల మనోభావాలు అంటే లెక్కలేదన్నారు.

సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న ఆచార్య విజయనిర్మల, ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర, ఇతర అధ్యాపకులు

పర్యావరణ అనుకూల విధానాలతో ఆక్వా రంగం అభివృద్ధి

దేవీచౌక్: పర్యావరణ అనుకూల విధానాల ద్వారా ఆక్వా రంగాన్ని అభివృద్ధి చేయవచ్చని వక్తలు పేర్కొన్నారు. శనివారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఆక్వాకల్చర్‌పై వాతావరణ మార్పు, దాని ప్రభావం అంశంపై అంతర్జాతీయ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సముద్ర వనరుల సుస్థిర వినియోగం ద్వారా ఆర్థికాభివృద్ధి సాధ్యమన్నారు. పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.శామ్యూల్ డేవిడ్‌రాజ్, నన్నయ విశ్వవిద్యాలయం సైన్స్ విభాగం ప్రిన్సిపల్ ఆచార్య పి.విజయనిర్మల, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కే పాల్గొన్నారు.

చిత్రలేఖనం, చదరంగం పోటీల్లో పాల్గొన్న వయోవృద్ధులు

వృద్ధులకు మానసిక ఉల్లాసం

వయోవృద్ధులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ సహాయ సంచాలకుడు శ్రీనివాస్ తెలిపారు. శనివారం గేదెల నూకరాజు కల్యాణమండపంలో వయోవృద్ధులకు వైద్యశిబిరం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, వివిధ పోటీలు నిర్వహించారు. - న్యూస్‌టుడే, వీఎల్‌పురం

శ్రద్ధాంజలి
మంచికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచి, మా అందరికీ ప్రేమానురాగాలు పంచి, మా అందరినీ చిరునవ్వుతో ఆప్యాయంగా పలుకరించే మహోన్నత వ్యక్తి శ్రీ మాశిన బాలాజీరావు గారి మరణానికి చింతిస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కీ॥శే॥ మాశిన బాలాజీరావు గారు
మరణం: 08-02-2026, రాజమహేంద్రవరం
భార్య: లక్ష్మీ కళ్యాణి
కుమారుడు - కోడలు: మాశిన శ్రీధర్ - సరోజినీ
కుమార్తె - అల్లుడు: చాపరాల దేవి సుజాత - మురళీకృష్ణ
తమ్ముళ్లు - మరదళ్లు: మాశిన వీర్రాజు (లేటు) - లక్ష్మి, మాశిన రంగారావు - శారద
చెల్లెలు - బావగారు: చాపరాల సరస్వతి, శ్రీరామచంద్రరావు (లేటు)
మనుమలు, మనుమరాండ్రు, మునిమనుమలు
మాశిన వారి కుటుంబసభ్యులు & చాపరాల వారి కుటుంబసభ్యులు
పెద్దకార్యం: ది. 23-02-2026 సోమవారం, రాజమండ్రి, A.V.A.రోడ్, వైట్‌హౌస్ ప్రక్కన సందులో మా స్వగృహం నందు జరుగును. సెల్: 98568 99999

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం

వైకాపా నీచ రాజకీయాలు మానుకోవాలి : గోరంట్ల

టీ.నగర్, రాజానగరం: వైకాపా నీచ రాజకీయాలు మానుకోవాలని గ్రామీణం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి శనివారం ఓ ప్రకటనలో కోరారు. శాసనమండలిలోకి చెప్పులు వేసుకుని, వేంకటేశ్వరస్వామి చిత్రపటాలతో నినాదాలు చేస్తూ రాజకీయం చేసే స్థితికి దిగజారారని విమర్శించారు. జగన్‌కు, వైకాపా నేతలకు దేవుడంటే భక్తి లేదని, హిందువుల మనోభావాలు అంటే లెక్కలేదన్నారు. ● సనాతన ధర్మం, హిందూధర్మంపై జరుగుతున్న దాడిని ప్రజలంతా తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. రాజానగరంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.

ఎంసీసీ ప్రాంగణంలో ఉద్యోగ మేళా రేపు

వి.ఎల్.పురం: రాజమహేంద్రవరం తాడితోట వద్ద మోడల్ కెరీర్ సెంటర్(ఎంసీసీ) ప్రాంగణంలో 23న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె.హరీష్‌చంద్రప్రసాద్ తెలిపారు. సోమవారం ఉదయం 10 నుంచి జరిగే మేళాలో సెంటర్ ఫర్ స్కిల్స్ డెవలప్‌మెంట్, సిద్ధి డిగ్రీ కళాశాల, టీంలీజ్, పద్మావతి ట్రేడర్స్, ఎంసీవీ మోటార్స్ సంస్థల్లో పలు పోస్టుల భర్తీకి అభ్యర్థుల ఎంపిక జరుగుతుందన్నారు. పదోతరగతి, ఐటీఐ, డిప్లొమో, డిగ్రీ విద్యార్హతలు కలిగి 19 నుంచి 35 ఏళ్లలోపు అభ్యర్థులు అర్హులన్నారు. మరిన్ని వివరాలకు 95332 21189 ఫోన్ నంబరులో సంప్రదించవచ్చని తెలిపారు.

ప్రధానితో మాటామంతి.. మరో అవకాశం

రాజానగరం, న్యూస్‌టుడే: కేంద్రబడ్జెట్‌పై నిర్వహించే క్విజ్ పోటీలో పాల్గొని.. ప్రధాని నరేంద్రమోదీతో నేరుగా మాట్లాడే అవకాశాన్ని కేంద్రం కల్పించింది. బడ్జెట్-2026పై ప్రాథమిక అవగాహన, వివిధ రంగాలకు కేటాయింపులు, వికసిత్ భారత్-2047కు సంబంధించి ప్రజాభిప్రాయాలను తెలుసుకునేందుకు మేరా యువ భారత్ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించనుంది. పాల్గొనేందుకు ఈనెల 17తో గడువు ముగిసింది. ఎక్కువ మందిని ప్రోత్సహించడానికి 22 వరకు గడువు పొడిగించారు.

ప్రవేశ రుసుం లేదు: మై భారత్ బడ్జెట్ క్వెస్ట్ (క్విజ్)-2026 పోటీలో పాల్గొనేందుకు ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేదు. 15 నుంచి 29 ఏళ్ల మధ్య వయసు వారు పాల్గొనవచ్చు. ప్రతిభ కనబరచిన వారు ప్రధానితో వర్చువల్‌గా మాట్లాడే అవకాశం కల్పిస్తారు.

ఇలా పాల్గొనాలి: మై భారత్ వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలు ఉంటాయి. పాల్గొనేందుకు https:///mybharat.gov.in సైట్‌లోకి వెళ్లాలి. ఇదివరకే మైభారత్ పోర్టల్‌లో నమోదైన వారికి వ్యక్తిగత డ్యాష్‌బోర్డులో వివరాలు ఉంటాయి. ఆదివారం లోగా ఇందులో పాల్గొనాలి. ● క్విజ్‌లో బహుళైచ్ఛిక ప్రశ్నలుంటాయి. 30 ప్రశ్నలకు 30 మార్కులు. 15 నిమిషాల గడువు. 10లోపు మార్కులు వస్తే ఉత్తీర్ణులైనట్లు పరిగణిస్తారు. పాల్గొన్న అందరికీ ప్రశంసాపత్రాలు ఇస్తారు.

తెలుగు నుడి.. ఆనందాల ఒడి

భాషపై ఎన్నెన్నో పరిశోధనలు..

తెలుగు భాష తల్లిలాంటిది. 1999 ఫిబ్రవరిలో యునెస్కో సంస్థ మాతృభాష దినోత్సవాన్ని ప్రకటించింది. తెలుగు భాషపై వేల మంది కవులు, సాహితీవేత్తలు పరిశోధనలు చేశారు. ఇప్పటికీ కొనసాగుతున్నాయి. దాని ఫలాలు ప్రపంచవ్యాప్తంగా విస్తరించాయి. నిత్యం తెలుగులోనే మాట్లాడటం ద్వారా ఆంగ్లానికి దూరంగా ఉండొచ్చు. తర్వాతి తరాలకు చక్కని భాషను అందించొచ్చు.

- బళ్ల మహేశ్వరి, బీబీఏ ద్వితీయ సంవత్సరం

బొమ్మూరు, హుకుంపేట, న్యూస్‌టుడే: అందమైన జీవితానికి అమ్మభాష ఆయువుపట్టు లాంటిదని వీసీ మునిరత్నం నాయుడు పేర్కొన్నారు. బొమ్మూరులోని తెలుగు విశ్వవిద్యాలయంలో మాతృభాష దినోత్సవం నిర్వహించారు. ఆచార్య రెంటాల వేంకటేశ్వరరావు మాట్లాడుతూ పసిప్రాయంలో నేర్చుకునేదే మాతృభాష అవుతుందన్నారు. ఈ సందర్భంగా వివిధ కళాశాలల విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. అందులో విజేతలుగా నిలిచిన వారికి ప్రశంసాపత్రాలు, పుస్తకాలు అందజేశారు.

అనుభూతులకు అక్షర రూపం..

రాజమహేంద్రవరం దగ్గరలో తెలుగు యూనివర్సిటీ ఉండటం గర్వకారణం. ఇక్కడ ఎంతోమంది గొప్ప గొప్ప వ్యక్తులు చదువుకున్నారని తెలిసి చాలా ఆశ్చర్యమేసింది. ఇక్కడ చాలా కొత్త విషయాలు తెలుసుకున్నా. భాషంటే కేవలం మనం మాట్లాడేది మాత్రమే కాదు. గొప్ప అనుభూతులకు, వీరుల కథలకు, జాతుల చరిత్రలకు, సంప్రదాయాలకు అక్షర రూపం.

- ఎస్.శ్రీను, బీసీఏ ద్వితీయ సంవత్సరం

ఇలాంటి పోటీలతో..

రోజూ పద్యాలు, పుస్తకాలు చదివితే విలువైన జ్ఞానం మన సొంతమవుతుంది. నేటి యువత అచ్చమైన తెలుగుకు దూరమవుతున్నారు. ఆంగ్లానికే పరిమితమైతే క్రమంగా అందమైన తెలుగు నుడికారం దూరమయ్యే అవకాశం ఉంది. పాఠశాలలు, కళాశాలల్లో ఇలాంటి పోటీలు నిర్వహించాలి. ఆరోగ్యకరమైన పోటీలతో భాషపై పట్టు సాధించొచ్చు.

- కుంచె సునీత, బీబీఏ ద్వితీయ సంవత్సరం

నడిరోడ్డుపై కారు దగ్ధం

ఆలమూరు: మడికి వద్ద 216ఏ జాతీయరహదారిపై జరిగిన ప్రమాదంలో ఓ కారు దగ్ధమైంది. కొత్తపేటకు చెందిన ఒకరు రావులపాలెం నుంచి రాజమహేంద్రవరం వైపు వెళ్తున్నారు. అంతలో ఇంజిన్‌లో సాంకేతిక లోపం రావడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లో కారు కాలిపోయింది. అందులోని వారు ముందే బయటకు వచ్చేయడంతో ప్రమాదం తప్పింది. హైవే అధికారులు, ఆలమూరు ఎస్సై నరేష్ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

సూచనలు చేస్తున్న విశ్రాంత శాస్త్రవేత్త విజయ ప్రసాద్

కోరుకొండ: ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మామిడిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఉద్యానశాఖ విశ్రాంత శాస్త్రవేత్త ఈ.విజయ ప్రసాద్ సూచించారు. మండలంలోని నరసాపురం, గాదరాడ గ్రామాల్లో శనివారం ఉద్యాన శాఖాధికారిణి పి.రిని ఆధ్వర్యంలో జరిగిన రైతు శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని సూచనలు చేశారు. పూత సమయంలో అదే పనిగా మందులు కొట్టడం మంచిది కాదన్నారు. ప్రస్తుతం మామిడి తోటలు మొగ్గ దశలో ఉండటంతో తేనె మంచు పురుగులు, పక్షికన్ను, బూడిద తెగులు వస్తున్నాయన్నారు. నివారణ చర్యలు వివరించారు. సొసైటీ ఛైర్మన్ బత్తుల గోపాలకృష్ణ, బలిరెడ్డి రాజు, స్రవంతి, సతీష్, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

స్థల వివాదంపై రెండు గ్రామాల ఆందోళన

కడియం: మండలంలోని మాధవరాయుడుపాలెం చైతన్యనగర్ పరిధిలోని ఓ స్థల వివాదం తారస్థాయికి చేరింది. సుమారు 5.58 ఎకరాల స్థలం తమదంటే తమదని రెండు గ్రామాల ప్రజలు శనివారం ఆందోళన బాటపట్టారు. తొలుత జేగురుపాడుకు చెందిన దళితులంతా సర్పంచి యదల సతీశ్‌చంద్ర స్టాలిన్ నేతృత్వంలో భారీ ర్యాలీగా కడియం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చారు. రహదారిపై బైఠాయించి నినాదాలు చేశారు. ధవళేశ్వరం, కడియం పోలీసులు రంగప్రవేశం చేశారు. సీఐలు వెంకటేశ్వరరావు, గణేశ్ ఆందోళనకారులతో మాట్లాడారు. సర్పంచి స్టాలిన్ మాట్లాడుతూ 1977 నుంచి స్థలం మత్స్యకారుల ఆధ్వర్యంలో ఉందన్నారు. దీనిని కబ్జా చేసేందుకు యత్నాలు జరుగుతున్నాయన్నారు. అధికారులు ఏకపక్ష నిర్ణయం తీసుకుంటే ప్రతిఘటన తప్పదన్నారు. వివాదాన్ని పరిష్కరించాలని తహసీల్దార్ సునీల్‌కుమార్‌కు వినతి ఇచ్చారు.

సర్వమత స్మశాన నిర్మాణం చేపట్టాలి

చైతన్యనగర్ కాలనీవాసులు సాయంత్రం తహసీల్దారు కార్యాలయానికి వందలాదిగా తరలివచ్చి రహదారిపై బైఠాయించి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్మశాన వాటిక నిర్మాణానికి 2019లోనే ఇక్కడ స్థలాన్ని మంజూరు చేశారన్నారు. ఆ తర్వాత సర్వే కూడా జరిగిందన్నారు. కడియం సీఐ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ సునీల్‌కుమార్‌తో చర్చించారు. తమకు న్యాయం చేయాలని వినతిపత్రాలు ఇచ్చారు. ● ఆర్డీవో కృష్ణానాయక్ ఇరు వర్గాలతో ఈనెల 25న చర్చిస్తారని, ఆపై నిర్ణయం తీసుకుంటారని తహసీల్దార్ తెలిపారు.

నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు కార్యాచరణ

రాజానగరం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తెలిపారు. రాజానగరంలోని పార్టీ కార్యాలయంలో శనివారం వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. గ్రామాల వారీగా కొత్తగా స్తంభాలు, తీగలు, నియంత్రికలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సమస్యలను పరిష్కరించాలన్నారు.

విద్యుత్తుశాఖ అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే బత్తుల

పథకాల అమల్లో నిర్లక్ష్యం వద్దు..

పథకాల అమలు, విధి నిర్వహణలో అలక్ష్యాన్ని సహించేది లేదని ఎమ్మెల్యే బత్తుల పేర్కొన్నారు. డీఆర్‌డీఏ-సెర్ప్ అమలు చేస్తున్న పథకాల అమలుపై మాట్లాడారు. క్షేత్రస్థాయి సిబ్బందిపై తరచూ ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ● వందశాతం పన్నులు వసూలు చేసి, అభివృద్ధి, సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఉత్తమ ప్రగతి చూపిన సర్పంచులు, కార్యదర్శులకు ప్రోత్సాహక బహుమతులు ఇస్తామన్నారు. పెండింగ్ లేకుండా ఉపాధి హామీ పనులు పూర్తి చేయాలన్నారు.

మార్కెట్‌లోకి మారుతీ ఈ-విటారా కారు

కంబాలచెరువు: మారుతీ సంస్థకు చెందిన మొదటి విద్యుత్తు కారు ఈ-విటారా మార్కెట్‌లోకి విడుదలైంది. రాజమహేంద్రవరంలోని నెక్సా ఆథరైజ్డ్ డీలర్ ఎస్బీ మోటార్స్‌లో శనివారం నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఎస్బీ మోటార్స్ ఎండీ మట్టపల్లి రామ్‌కుమార్ మాట్లాడుతూ ఈ కారు ఒకసారి ఛార్జింగ్‌తో 543 కిలోమీటర్లు ప్రయాణించవచ్చన్నారు. ఇంటి వద్ద ఛార్జింగ్ కోసం 7.4 కిలో వాట్ ఏసీ వాల్‌బాక్స్ హైఛార్జింగ్‌తో పాటు సుమారు రూ.50 వేల విలువైన ఇన్‌స్టలేషన్ ఉచితమన్నారు. కారుకు 61 కిలోవాట్ సామర్థ్యం గల బ్యాటరీ ఉండటంతో పికప్, రన్నింగ్ సామర్థ్యం బాగుంటాయన్నారు. ఈ-విటారా మూడు వేరియంట్లలో అయిదు రంగుల్లో లభ్యమవుతుందన్నారు. ఎస్బీ గ్రూపు ఎండీలు ఎం.రంగప్రసాద్, ఎం.సురేష్‌కుమార్, నెక్సా, ఎస్బీ మోటార్స్ సేల్స్ జీఎం పి.దేవీవరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఈ-విటారా కారు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్, ఎస్బీ మోటార్స్ ఎండీ రామ్‌కుమార్ తదితరులు

భాషతోనే జాతి వికాసం: వీసీ ప్రసన్నశ్రీ

రాజానగరం: భాషతోనే జాతి వికాసం సాధ్యమని నన్నయ విశ్వవిద్యాలయం వీసీ ఎస్.ప్రసన్నశ్రీ పేర్కొన్నారు. యూనివర్సిటీలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. మన సంస్కృతి, సంప్రదాయాలను, విలువలతో అనుసంధానించే శక్తి మాతృభాషకే ఉందన్నారు. ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ డి.జ్యోతిర్మయి మాట్లాడుతూ మాతృభాషను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తెలుగు అధ్యాపకులు కె.వి.ఎన్.డి.వరప్రసాద్ మాట్లాడుతూ అంతరించిపోతున్న 19 గిరిజన భాషలకు లిపిని కనుగొని నన్నయ వీసీ ప్రసన్నశ్రీ భాషా పరిరక్షణ చేశారన్నారు. తెలుగు విభాగ సమన్వయకర్త తలారి వాసు కార్యక్రమాన్ని నిర్వహించారు.

కమనీయం.. శ్రీనివాసుని కల్యాణం

రాజానగరం: పాలచర్ల పరిధిలోని చాగల్నాడు తిరుమల క్షేత్రం వేంకటేశ్వరస్వామి ఆలయంలో కల్యాణం నిర్వహించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండోరోజైన శనివారం స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. పంచామృతాభిషేకాల అనంతరం సాయంత్రం కల్యాణ క్రతువు జరిగింది. ఆలయ వ్యవస్థాపకులు బుద్దాల వెంకన్నబాబు, అమ్మిరాజు దంపతులు, అర్చకుడు గణేషాచార్యులు కార్యక్రమాలు నిర్వహించారు.

నరసన్న హుండీ ఆదాయం రూ.4.98 లక్షలు

కోరుకొండ, న్యూస్‌టుడే: కోరుకొండ లక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం హుండీలను శనివారం లెక్కించారు. గత ఏడాది ఉత్సవాలు జరిగిన తరువాత హుండీ ఆదాయం లెక్కించగా, ఆ తరువాత మళ్లీ గత మార్చి 16 నుంచి ఇప్పటి వరకు హుండీలను లెక్కించారు. రూ.4,98,035 ఆదాయం వచ్చిందని సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ తెలిపారు.

సమాచార హక్కు చట్టం సభ్యుల నియామకం

రాజానగరం: మండలంలోని కొండగుంటూరుకు చెందిన పెంటగట్ల మణికుమార్ సమాచారహక్కు చట్టం జిల్లా కోఆర్డినేట్ కమిటీ (డీఎల్‌సీసీ) సభ్యుడిగా నియమితులయ్యారు. కలెక్టర్ జారీ చేసిన నియామకపత్రాలు శనివారం అందాయి. ఈ సందర్భంగా మణికుమార్ మాట్లాడుతూ చట్టం, విధివిధానాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ● కానవరానికి చెందిన కోడి తాతారావు కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు.

WANTED

Required Teachers for Primary School Telugu, Hindi, Maths & Science.
ELIGIBILITY: D.Ed. & Compulsory English - Medium Educational background with the ability to communicate fluently in English
WALK-IN INTERVIEW: 24-02-2026
@ CHERUKURI VIDYALAYAM Premises Korukonda.
Contact: 8838401353 0883-2496356

ప్రజా ప్రయోజనార్థం ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

కాకినాడ జిల్లా, పెద్దాపురం పోలీస్ స్టేషన్‌లో Cr. No. 294/2025 u/s 318(4), 351(2) BNS మరియు Cr. No. 383/2025 u/s 318(4), 351(3) r/w 3(5) BNS ప్రకారం పెద్దాపురంనకు చెందిన శ్రీ కడలి వరుణ్ ప్రకాష్, వరుణ్ మోటార్స్, దుర్గమ్మ తల్లి గుడి ప్రక్కన, పాశీల వీధి, దర్గా సెంటర్, పెద్దాపురం, పై కేసు నమోదు చేయబడినది.

ఫిర్యాదు వివరముల ప్రకారం, సదరు వ్యక్తి "మీ పద్మసాయి ఫైనాన్స్ కాకినాడ" సంస్థకు సంబంధించిన బైక్ ఫైనాన్స్‌ల ద్వారా నగదు వసూలు మరియు డిఫాల్టర్‌ల నుండి సీజ్ చేసిన మోటార్ సైకిళ్ల సంస్థకు అప్పగించకుండా స్వప్రయోజనానికి వినియోగించి, మోసానికి పాల్పడినట్లు ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులపై పై రెండు కేసులు నమోదు చేసి ప్రస్తుతం దర్యాప్తులో ఉన్నవి.

అదేవిదంగా, సదరు వ్యక్తి చేత ఇదే తరహాలో మోసపోయిన లేదా ఆర్థికంగా నష్టపోయిన వారు ఎవరైనా, తక్షణమే పెద్దాపురం పోలీస్ స్టేషన్ ను లేదా తమ సమీప పోలీస్ స్టేషన్ ను సంప్రదించి, తగిన ఆధారాలతో ఫిర్యాదు నమోదు చేయవలసిందిగా కోరడమైనది. బాధితులందరూ ముందుకు వచ్చి దర్యాప్తుకు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేయడమైనది.

ఈ ప్రకటన ప్రజా ప్రయోజనార్థం జారీ చేయబడుచున్నది.

ఇట్లు,
సబ్ - ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్
పెద్దాపురం పోలీస్‌స్టేషన్, కాకినాడ జిల్లా Ph .94409 04846

WANTED TEACHERS
☛ Pre-Primary Teachers
☛ Primary Teachers
☛ High School Teachers
All Subjects ● Attractive Salary
ALN Blossoms E.M. School
Bommuru, Rajahmundry
Cell: 79974 44445, 79974 44435



కొవ్వూరు

• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి

రంగా విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి దుర్గేష్

నిడదవోలు, న్యూస్‌టుడే: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఆధునిక రాబిన్ హుడ్ వంగవీటి మోహనరంగా అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. నిడదవోలు మండలం పెండ్యాలలో ఏర్పాటు చేసిన రంగా విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణతో కలసి శనివారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. దుర్గేష్ మాట్లాడుతూ మూడున్నరేళ్లు ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ 50 ఏళ్లు పదవిలో ఉన్నవారు కూడా సాధించలేని ప్రజాభిమానాన్ని సొంతం చేసుకున్నారన్నారు. రాధాకృష్ణ కూడా తన తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ నిస్వార్థంగా ప్రజాసేవ చేయడం ఆదర్శనీయమన్నారు.

అత్యవసర వైద్య సేవలకు తోడ్పాటు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : అత్యవసర వైద్య సేవలకు కూటమి ప్రభుత్వం ఆర్థికంగా తోడ్పడుతుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మద్దూరులంకకు చెందిన ఆకుల రాజకుమారి రాజమహేంద్రవరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తక్షణ వైద్య ఖర్చులకు సీఎం సహాయనిధికి దరఖాస్తు చేయగా రూ.5లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు మంజూరు పత్రాన్ని శనివారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే అందించారు. కార్యక్రమంలో జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంఠమణి రామకృష్ణ, సూరపనేని చిన్ని, మద్దిపట్ల శివరామకృష్ణ, దాయన రామకృష్ణ, అర్జెల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మంజూరు పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే ముప్పిడి

మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

మాట్లాడుతున్న ఎంపీపీ కాకర్ల సత్యనారాయణ

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : అభివృద్ధి కార్యాచరణతో కొవ్వూరు మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఎంపీపీ కాకర్ల సత్యనారాయణ పేర్కొన్నారు. కొవ్వూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఆయన అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమీక్షించి చర్చించారు. చాగల్లు నుంచి వేములూరు.. రాజమహేంద్రవరం, కాపవరం, తాళ్లపూడి మీదుగా జంగారెడ్డిగూడెం... కొవ్వూరు నుంచి పోలవరం ఏటిగట్టు మీదుగా బస్సు సర్వీసుల సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రజాప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. గతంలో ఈ సర్వీసులు ఉండేవని.. వీటిని మళ్లీ పునరుద్ధరించాల్సి ఉందన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రత్యేక తీర్మానం చేసి ఆర్టీసీ ఉన్నతాధికారులకు పంపించి సమస్య పరిష్కారానికి శ్రద్ధ చూపుతామని తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పన, మంజూరు కావలసిన నిధుల అంశాలను ప్రజాప్రతినిధులు లేవనెత్తడంతో.. మండల పరిషత్తు కార్యాలయాన్ని రూ.25 లక్షలతో, ప్రాంగణాన్ని మెరక చేయించి, సమావేశ మందిరాన్ని ఆధునికీకరిస్తున్నామని ఎంపీపీ తెలిపారు. మార్చి 10న ప్రజాప్రతినిధులు, అధికారులు భవనాన్ని ప్రారంభించేలా పనులు చేయిస్తున్నామన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు బొంతా వెంకటలక్ష్మి, పరిషత్తు ఉపాధ్యక్షులు వీరమల్ల నారాయుడు, నూతంగి రేఖ, ఎంపీడీవో టీబీవీ రమణ, ఆయా శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమస్య: వేగేశ్వరపురం ప్రధాన రహదారి నుంచి సబ్ రిజిస్ట్రార్, పోస్టాఫీస్ కార్యాలయానికి వెళ్లే మార్గంలో మురుగు కాలువలో పూడిక పేరుకుపోవడంతో మురుగు రహదారిపై ప్రవహిస్తోంది. - కె.రాము

సమాధానం: చర్యలు తీసుకుంటాం. - రామలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, తాళ్లపూడి

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
కొవ్వూరు: 80085 74497
నిడదవోలు: 80085 74501, గోపాలపురం: 91212 29084

కాలువ గట్టు శుభ్రం

స్పందనకు వందనం

పెరవలి నుంచి కాపవరం వెళ్లే గరప కాలువ గట్టు తుప్పలతో నిండిపోయింది. సాగునీటికి ఇబ్బంది పడుతున్నామని స్థానిక 'ఈనాడు మీమున్నాం - మీకుతోడుగా' దృష్టికి తీసుకువచ్చారు. విషయాన్ని ఉపాధిహామీ టీఏ వెంకన్నబాబు దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకువెళ్లడంతో ఉపాధి కూలీలతో కాలువ గట్టు శుభ్రం చేయించారు. – న్యూస్‌టుడే, పెరవలి

వెంకన్న ఆలయ అభివృద్ధికి విరాళం

దేవరపల్లి, న్యూస్‌టుడే: దేవరపల్లిలోని శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి చాగల్లు మండలం చిక్కాల గ్రామానికి చెందిన ఉండవల్లి సతీష్-భువనేశ్వరి దంపతులు రూ.10,116 విరాళం ఇచ్చారు. ఈ మేరకు శనివారం ఆలయం వద్ద ఎంపీపీ కేవీకే దుర్గారావుకు నగదును అందజేశారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి దాతలకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

కొవ్వూరులో హ్యాపీ సండే నేడు

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : ప్రభుత్వ నిర్ణయం మేరకు కొవ్వూరు పట్టణంలోని పీఎం ఎంఎం ఉన్నత పాఠశాలలో ఆనంద ఆదివారం (హ్యాపీ సండే) కార్యక్రమాన్ని ఈ నెల 22న నిర్వహిస్తున్నట్లు పురపాలిక కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. ఉదయం 8 నుంచి 10 గంటల వరకు జరగనున్న కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది హాజరు కావాలని కోరారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

నల్లజర్ల, న్యూస్‌టుడే: ఆర్‌డీఎస్ లైన్ల మరమ్మతుల కారణంగా అనంతపల్లి విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని చోడవరం గ్రామంలో సోమవారం నుంచి బుధవారం వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఈఈ నారాయణ అప్పారావు శనివారం తెలిపారు.

దిగుమతి సొమ్ము చెల్లించాలి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: పౌర సరఫరాల సంస్థ తక్షణమే దిగుమతి సొమ్ములు చెల్లించాలని పలువురు కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం ఆందోళన చేపట్టారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.సుందరబాబు మాట్లాడుతూ డిసెంబరు, జనవరి, ఫిబ్రవరి నెలల్లో సరకులు దిగుమతి చేసిన కార్మికులకు బకాయిలు చెల్లించకపోవడం అన్యాయమన్నారు. విషయాన్ని జిల్లా అధికారులకు తెలియజేసినా సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. కార్మికులకు ఇవ్వాల్సిన కూలీ డబ్బులు ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నారన్నారు. గుత్తేదారుడికి కమిషన్ ఇస్తేనే బిల్లులు క్లియర్ చేస్తానంటున్నాడని ఆరోపించారు. కార్యక్రమంలో కార్మికులు కె.కనకారావు, ఎం.వీరబాబు, ఈశ్వరరావు, వీరబాబు, పైడయ్య, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

వసూలుకాక.. అభివృద్ధికి జరగక

• పన్ను చెల్లించక పల్లెలో తలెత్తుతున్న ఆర్థిక సమస్యలు

కొవ్వూరు పట్టణం, గోపాలపురం, న్యూస్‌టుడే : పల్లెల్లో మౌలిక వసతుల కల్పనకు పన్నులే ప్రధాన ఆదాయ వనరు. అయితే పన్ను బకాయిలతో ఆయా పంచాయతీలకు ఏటా ఆర్థిక సమస్యలు తలెత్తుతున్నాయి. వసూళ్ల ప్రక్రియ లక్ష్యానికి దూరంగా ఉండటంతో అభివృద్ధి ఫలాలు ఆశాజనకంగా కనిపించడం లేదు. ఆస్తి, నీటి, ఖాళీ స్థలాల ద్వారా వచ్చే ఆదాయానికి తోడు ప్రభుత్వ శాఖల నుంచి రావాల్సిన బకాయిలు ఆగిపోయాయి. కొవ్వూరు డివిజన్ పరిధిలోని అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతోంది. 2025-26 ఏడాదికి సంబంధించి కట్టాల్సిన పన్నుల మొత్తాన్ని నిర్ణీత సమయంలోనే చెల్లించాలని అధికారులు, సిబ్బంది విజ్ఞప్తి చేస్తున్నా క్షేత్ర స్థాయిలో ప్రగతి మాత్రం అంతంతగానే ఉంది. కొవ్వూరు, నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గాల పరిధిలో సుమారు రూ.19 కోట్లు లక్ష్యం కాగా ఈ నెల 16వ తేదీ నాటికి 57 శాతం సొమ్ము వసూలైంది.

మండలం	అసెస్‌మెంట్లు	ఏడాదిలో వసూళ్లు (రూ.కోట్లలో) లక్ష్యం	చేస్తింది	శాతం
కొవ్వూరు	17294	2.04	1.42	59.04
తాళ్లపూడి	13196	1.71	1.06	60.01
చాగల్లు	16167	2.12	1.33	58.2
నిడదవోలు	17401	1.25	72.06 లక్షలు	57.05
ఉండ్రాజవరం	18801	2.42	1.72	69.7
పెరవలి	18049	1.63	1.06	63.7
గోపాలపురం	15220	1.60	99.58 లక్షలు	49.9
దేవరపల్లి	19808	2.88	1.49	42.3
నల్లజర	21305	3.29	1.96	56.9

పాత బకాయిలు ఇలా..

● డివిజన్‌లోని అన్ని ప్రాంతాల్లో పాత బకాయిలు రూ.3.02 కోట్లు వసూలు కావాల్సి ఉండగా.. రూ.96.62 లక్షలు మాత్రమే వసూలై.. 31.9 శాతం పూర్తయ్యింది.

● ప్రభుత్వ కార్యాలయాల బకాయిలు ఎక్కువగా ఉండగా కొన్ని ప్రాంతాల్లో క్వారీల నుంచి అధికంగా సొమ్ములు రావాల్సి ఉంది.

● మేజరు పంచాయతీలైన పంగిడి, గోపాలపురం, దేవరపల్లి, యర్నగూడెం, చాగల్లు, గౌరీపట్నాల నుంచి సుమారు రూ.2.10 కోట్ల వరకు వసూలు చేయాలి.

వసూలు ప్రక్రియను పరిశీలిస్తున్న డీడీవో స్లీవారెడ్డి

ప్రత్యేక కార్యాచరణతో..

అభివృద్ధికి కీలకమైన పన్ను వసూళ్ల ప్రక్రియకు ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నాం. ఫిబ్రవరి నెలాఖరుకు లక్ష్యాన్ని సాధించేలా కృషి చేస్తాం. పాత బకాయిలు రాబట్టేందుకు యంత్రాంగం శ్రద్ధ చూపుతోంది. – ఎ.స్లీవారెడ్డి, డివిజన్ అభివృద్ధి అధికారి, కొవ్వూరు

చెత్తనందించండి.. నిత్యావసరాలు పొందండి

నల్లజర్లలోని కృష్ణమ్మగూడెంలో రథాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెంకటరాజు

స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో చెత్త సేకరించేందుకు కూటమి ప్రభుత్వం స్వచ్ఛ రథాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. [illegible] ప్లాస్టిక్, లోహపు, నిరుపయోగ వస్తువులను స్వచ్ఛ రథాలకు అందిస్తే బదులుగా [illegible] నిత్యావసరాలు అందిస్తారు.

నిడదవోలు, ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: చెత్తను అందించి నిత్యావసరాలు తీసుకోవాలని మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. నిడదవోలు మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని నియోజకవర్గంలోని మూడు మండలాలకు సంబంధించి మూడు స్వచ్ఛ రథాలను ప్రారంభించారు. ఎంపీపీ తిరుమళ్ల భాగ్యలక్ష్మి, జడ్పీటీసీ కె.సూరిబాబు, ఎంపీడీవో సత్యనారాయణ పాల్గొన్నారు. ● నిడదవోలు పురపాలక సంఘం ఛైర్మన్ భూపతి ఆదినారాయణ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయం వద్ద సిబ్బంది స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. ● ఉండ్రాజరం ఎంపీడీవో మడిపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కాల్దరి, వేలివెన్ను, తాడిపర్రు, ఉండ్రాజవరం, మోర్త, వడూరు, వెలగదుర్రు, కె.సావరం, పాలంగి తదితర గ్రామాల్లో [illegible]

నల్లజర్ల, దేవరపల్లి, గోపాలపురం, న్యూస్‌టుడే: [illegible] ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు తెలిపారు. మండలంలోని కృష్ణమ్మగూడెంలో స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు. [illegible] ● దేవరపల్లి మండలం దేవరపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద [illegible]

నిడదవోలు పురపాలిక కార్యాలయం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న సంఘ ఛైర్మన్ ఆదినారాయణ, తదితరులు

గోపాలపురం పంచాయతీ కార్యాలయం వద్ద

తెదేపా నాయకులు స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు. ● గోపాలపురం పంచాయతీ కార్యాలయం వద్ద [illegible]

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: [illegible] ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. [illegible] ఆధ్వర్యంలో పురపాలక, సచివాలయ, మెప్మా సిబ్బంది ప్రదర్శనగా ఆసుపత్రికి చేరుకున్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు సూరపనేని చిన్ని, జనసేన ఇన్‌ఛార్జి టీవీ రామారావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజేంద్రప్రసాద్, ఎక్సైజ్ సీఐ డి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు నగదు అందజేత

నల్లజర్ల, న్యూస్‌టుడే: చీపురుగూడెం గ్రామం చెత్త సేకరణలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానం సాధించడంతో గ్రామ పారిశుద్ధ్య కార్మికులు జాలాది వెంకట్రావు, పండులను శనివారం గ్రామ తెదేపా అధ్యక్షుడు చెల్లు పెదరామన్న, మండల తెదేపా ఉపాధ్యక్షుడు కూసంపూడి వెంకటేశ్వరరావు సత్కరించి ఒక్కొక్కరికి రూ.5 వేలు నగదును అందజేశారు. కార్యక్రమంలో తలంశెట్టి చిన్న, వెంకట్రావు, దానరావు, ప్రత్తిపాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘ ఉద్యోగుల వంటావార్పు

వంట చేస్తూ నిరసన తెలుపుతున్న సొసైటీల సీఈవోలు, సిబ్బంది

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే : సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక (జేఏసీ) ఆధ్వర్యంలో శనివారం కొవ్వూరులోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆవరణలో ఉద్యోగులు వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టి సమ్మె కొనసాగించారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆయా సంఘాల సీఈవోలు మాట్లాడుతూ గ్రాట్యుటీ చట్టం అమలు, వేతన సవరణ, జీవో నెం.36ను అమలు చేయాలన్నారు. ఆరికిరేవుల, దొమ్మేరు, కాపవరం, మలకపల్లి, పశివేదల సొసైటీల సీఈవోలు, సిబ్బంది పాల్గొన్నారు.

మాతృభాషను మరువరాదు

బహుమతులు అందుకున్న విద్యార్థులతో అధ్యాపకులు

నిడదవోలు, న్యూస్‌టుడే: మాతృ భాషను మరవరాదని రాజమహేంద్రవరం ప్రభుత్వ కళాశాల తెలుగు అధ్యాపకురాలు షేక్ జరీనాబేగం అన్నారు నిడదవోలు వెలగపూడి దుర్గాంబ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ డి.రుద్ర అధ్యక్షతన తెలుగు శాఖ అధ్యక్షురాలు పి.ఉషారాణి ఆధ్వర్యంలో శనివారం కళాశాలలో నిర్వహించిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలుగు భాషలోని మాధుర్యం ఉందన్నారు. విద్యార్థులకు వివిధ పోటీలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కంబయ్య, అధ్యాపకులు డాక్టర్ డి.లావణ్య, కె.సుమలత, డాక్టర్ జానకీదేవి, తారాకుమారి, డాక్టర్ లలిత, శ్రీలక్ష్మిభ్రమరాంబ, శోభారాణి, సోని, ఇందిర, కె.చంద్రశేఖర్, మునుద్దీన్, జ్యోత్స్న పాల్గొన్నారు.

తాళ్లపూడి, న్యూస్‌టుడే: పైడిమెట్ట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దుర్గారావు ఆధ్వర్యంలో పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు తెలుగు అక్షరాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు తెలుగు గొప్పదనాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రాము, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగు అక్షరాలతో ..

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: ఫాల్గుణ మాసం పురస్కరించుకుని తాడిపర్రులోని అలివేలు మంగ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. గుర్రం రామారావు, నాగమణి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. తీపర్రు, తాడిపర్రు తదితర ప్రాంతాల నుంచి విచ్చేసిన మహిళా భజన బృందాల ఆధ్వర్యంలో భజనలు, ఏకాహం చేశారు. ఉండ్రాజవరంలో నూతనంగా ప్రతిష్ఠించిన కొండాలమ్మను ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు దర్శించుకున్నారు.

కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

WANTED TEACHERS
☛ Pre-Primary Teachers
☛ Primary Teachers
☛ High School Teachers
All Subjects ● Attractive Salary
Dr. S.R.K. NEXT GEN SCHOOL
Kovvur, 79974 44445

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

నల్లజర్ల, న్యూస్‌టుడే: విద్యార్థులు సరికొత్త సాంకేతికతను అందిపుచ్చుకొని లక్ష్యాలు చేరుకోవాలని తాడేపల్లిగూడెం నిట్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ వి.సందీప్ అన్నారు. ప్రకాశరావుపాలెం వైజ్ ఇంజినీరింగ్ కళాశాల్లో వీడ్కోలు వేడుకలు ప్రిన్సిపల్ ఎం.అరవిందకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. సందీప్ మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం స్వీయ అధ్యయనంతో ముందుకెళ్లాలన్నారు. జూనియర్స్, సీనియర్స్ మధ్య సత్సంబంధాలు పెంచేందుకు ఈ వేడుకలు వేదికగా నిలుస్తాయన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థులకు జ్ఞాపికలు అందచేశారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ఆకుల త్రిమూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థినికి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం

SAI AKSHAYAPATRA GARDENS
Nandamuru Road, Kovvur
AP RERA రిజిస్టర్డ్ లేఅవుట్
EAST FACING BUILDINGS FOR SALE
❖ DTCP Approved Layout
❖ CC Roads
❖ Bank Loan available
❖ Municipal Drinking Water Facility
Contact: 79974 44445

జైల్లో పరిచయం.. నిలువునా మోసం

● దొంగనోట్ల చలామణి కేసులో ముగ్గురి అరెస్టు

చాగల్లు, న్యూస్‌టుడే: దొంగనోట్లు చలామణి చేసే ముఠాను శనివారం రాత్రి కొవ్వూరు గ్రామీణం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై కె.శ్రీహరి తెలిపిన వివరాల ప్రకారం.. గోపాలపురం మండలం కరకపాడుకు చెందిన జక్కు శివాజీ కొన్నేళ్ల క్రితం జైలుకు వెళ్లాడు. అక్కడే ఏలేటి చంద్రశేఖర్, లాగు శ్రీను, బి.తేజలు పరిచయం అయ్యారు. రూ.వందకు.. రూ.700 విలువైన దొంగనోట్లు ఇస్తామని శివాజీని వారు నమ్మించారు. కొవ్వూరు మండలం కాపవరం శివారులో శనివారం వారికి రూ.1.50 లక్షలను ఇచ్చాడు. బదులుగా రూ.15లక్షల విలువైన దొంగనోట్లను ఆ ముగ్గురి నుంచి తీసుకున్నాడు. వారు వెళ్లిపోయిన తర్వాత చూడగా వాటిపై ఛైల్డ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అని ఉండడంతో మోసపోయినట్లు గ్రహించి, కొవ్వూరు గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కొవ్వూరు పట్టణ శివారులో గాలించి చంద్రశేఖర్, శ్రీను, తేజలను అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి రూ.1,45,500 విలువైన దొంగనోట్లను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశారు.

ఆటో ఢీకొని యువకుడు మృతి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆటో ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన దొమ్మేరు శివారు ప్రాంతంలో శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల వివరాల మేరకు.. దేవరపల్లి మండలం దుద్దుకూరుకు చెందిన మడతల భాస్కరరావు (19) దొమ్మేరు నుంచి దేవరపల్లి వైపు నడిచి వెళ్తుండా.. కొవ్వూరు నుంచి కాపవరం వైపు మంచినీళ్ల డబ్బాలతో వెళ్తున్న ఆటో ఢీకొనడంతో భాస్కరరావు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పట్టణ పోలీసులు కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి బంధువులకు సమాచారం ఇచ్చారు. భాస్కరరావు తండ్రి కృష్ణ చనిపోగా తల్లి ధనలక్ష్మి, ఇద్దరు సోదరులు అర్జున్, రవి ఉన్నారు. వెన్నెల అనే అమ్మాయిని పెంచుకుంటున్నారు. పెద్దవాడైన అర్జున్ కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. షార్టు, టీషర్టు ధరించి ఉన్న భాస్కరరావు మానసిక స్థితి సరిగా ఉండదని తెలుస్తుండగా ఎవరైనా అతనిని తీసుకెళ్లారా..? దారి తప్పి వెళ్లాడా..? ఆటో ఎలా ఢీకొందో అన్న అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. బంధువుల నుంచి పట్టణ ఎస్సై వంశీ అలెగ్జాండర్ వివరాలను సేకరిస్తున్నారు.

మడతల భాస్కరరావు (పాత చిత్రం)

Union Bank of India యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
యుయమ్ఎఫ్‌బి బ్రాంచ్-తణుకు
యన్.యస్.సి.బోస్ రోడ్, తణుకు-534211, ప.గో.జిల్లా, ఆం.ప్ర., మొబైల్ నెం.: 96536 08842
అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ 30 రోజుల ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)
[illegible]
తేది : 31.01.2026 ప్రదేశం : భీమవరం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Union Bank of India యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఐ.పంగిడి బ్రాంచ్ (35450)
మెయిన్ రోడ్, ఐ.పంగిడి, కొవ్వూరు మండలం, తూర్పు గోదావరి జిల్లా-534342. ఫోన్: 98857 75631
స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన
E-Auction Sale Notice for Sale of Immovable Assets under the Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 read with proviso to Rule 8(6)/ Rule 9(1) of the Security Interest (Enforcement) Rules, 2002
[illegible]
ఇ-వేలం తేది & సమయం : 13-03-2026, మ. 12.00 గం. నుండి సా. 05.00 గం. వరకు
బిడ్లు సమర్పించుటకు చివరి తేది : 12-03-2026
[illegible]
తేది : 21.02.2026, ప్రదేశం : ఐ.పంగిడి
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

మండపేట

•మండపేట •అనపర్తి

హిందువుల మనోభావాలపై వైకాపా దాడి: లీలాకృష్ణ

అంగర, న్యూస్‌టుడే: శాసనమండలిలో జరిగిన మత సామరస్యం నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ వేగుళ్ల లీలాకృష్ణ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ శాసనమండలిలోకి వైకాపా ఎమ్మెల్సీలు పాదరక్షలతో శ్రీవారి చిత్రపటాలను తీసుకువెళ్లడమే కాకుండా వాటిని ప్రకార్డుల మాదిరిగా ఉపయోగించి అనంతరం విసిరేయడం సరికాదని మండిపడ్డారు. హిందువుల ఆరాధ్య దైవం వెంకటేశ్వరస్వామిని అవమానించడం కోట్లాది మంది హిందువుల మనోభావాలను దెబ్బతీయడమేనని పేర్కొన్నారు. హిందూ సమాజానికి జగన్ తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

అర్తమూరులో హోమియో వైద్య శిబిరం

ద్వారపూడి: మండపేట మండలం అర్తమూరు గ్రామంలో ఎస్‌బీఎస్‌సీఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సత్తి బులిస్వామిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. రాజమహేంద్రవరంలోని డా.గురురాజు ప్రభుత్వ హోమియో ఆసుపత్రి వైద్యులు విచ్చేసి 230 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ఉద్దగిరి ఆంజనేయులు, వెలగల శివారెడ్డి, తాడి కేదారరామారెడ్డి, తాడి సుబ్బిరెడ్డి, రామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శిబిరంలో మందు అందిస్తున్న వైద్యులు

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు
మండపేట: 80085 74183 ద్వారపూడి: 98490 93850
అనపర్తి: 95333 66637 అంగర: 97044 16418
రాయవరం: 80085 74185

దుర్వాసనతో ఇబ్బందులు

సకురు: మండపేట మండలం వెలగతోడు గ్రామం రామాలయంవీధి రహదారి పక్కన వ్యర్థాలు పోస్తున్నారు. దీంతో దుర్వాసన వెద జల్లుతోంది. - కె.సూర్యచంద్ర, వెలగతోడు

పరిష్కారం: రహదారి పక్కన వ్యర్థాల సమస్యను పంచాయతీ కార్యదర్శి కె.సూరిబాబు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించారు. సిబ్బందిని పంపించి వ్యర్థాలు తొలగించే పనులు చేయించారు. - న్యూస్‌టుడే, ద్వారపూడి

వ్యర్థాలు తొలగించారు

మండపేట (గ్రామీణం): ద్వారపూడి బంగారమ్మకాలనీ నుంచి అనపర్తి వెళ్లే మార్గంలోని జువ్విబంద చెరువుగట్టు పక్కన పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను శనివారం తొలగించారు. చెత్త వ్యర్థాలతో దుర్వాసన వ్యాప్తిస్తోందని స్థానికుల ఫిర్యాదుతో 'తొలగని వ్యర్థాలు.. ఇబ్బందులు..' శీర్షిక ఇటీవల కథనం ప్రచురించడంతో డిప్యూటీ ఎంపీడీవో దాసరి శ్రీనివాస్ స్పందించారు. పంచాయతీ కార్యదర్శి ఆమల రమణతో కలిసి వ్యర్థాలను తొలగించే పనులు చేయించారు.

స్పందనకు వందనం

ఇక క్రీడా వికాసం..

ఇండోర్ స్టేడియం నిర్మాణానికి నిధులు

మండపేట, న్యూస్‌టుడే: మండపేట పట్టణంలో దశాబ్దాలుగా అసంపూర్తిగా మిగిలిన గ్రామీణ క్రీడా వికాస కేంద్రం నిర్మాణానికి ఎట్టకేలకు నిధులు మంజూరయ్యాయి. ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడుతూ నియోజకవర్గంలో మండపేటతో పాటు రాయవరం, కపిలేశ్వరపురం మండలాల్లో క్రీడాకారుల శిక్షణకు స్టేడియంలు లేవని వివరించారు. ఈ విషయమై స్పందించిన ప్రభుత్వం వెంటనే మండపేటలో వేగుళ్ల సూర్యారావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో అసంపూర్తిగా నిలిచిన క్రీడా వికాస కేంద్రం పనులు పూర్తిచేసేందుకు రూ.1.41 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

క్రీడాకారులను ప్రోత్సహించేందుకు..

గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 2013లో రాష్ట్రవ్యాప్తంగా ఎంపికచేసిన ప్రాంతాల్లో గ్రామీణ స్టేడియంలు నిర్మించాలని నిర్ణయం తీసుకుంది. రూ.2 కోట్లతో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి స్థానిక వేగుళ్ల సూర్యారావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానాన్ని ఎంపికచేశారు. పనులు ప్రారంభించకపోవడంతో ఆ తరవాత వచ్చిన తెదేపా ప్రభుత్వంలో ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రాలుగా మార్చుచేసి 2018లో సార్వత్రిక ఎన్నికలకు ముందు పనులు ప్రారంభించారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం 60 శాతం వరకు పనులు పూర్తిచేయగా గుత్తేదారుకు బిల్లులు చెల్లించకపోవడంతో మిగిలిన పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. అప్పటికే అందులో ఉన్న 200 సిమెంట్ బస్తాలు గడ్డకట్టుకుపోయాయి. స్లాబులో ఇనుప ఊచలు సైతం తుప్పట్టాయి.

పనులు ప్రారంభం కానున్న ఇండోర్ స్టేడియం

కారులుగా తీర్చిదిద్దవచ్చు. జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఔట్‌డోర్ స్టేడియం కంటే ఇండోర్ స్టేడియంలో రాత్రి సమయాల్లో ఎక్కువ సమయం సాధన చేసేందుకు అవకాశం ఉంటుంది.

నిర్మాణం పూర్తయితే..

మండపేట నుంచి ఇప్పటికే టెన్నికాయిట్‌లో అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని దేశానికి స్వర్ణ పతకాలు సాధించిన క్రీడాకారులు ఉన్నారు. క్రీడా ప్రాంగణ నిర్మాణం పూర్తయితే అథ్లెటిక్స్, టేబుల్ టెన్నిస్, బాల్ బ్యాడ్మింటన్, షటిల్, టెన్నికాయిట్ తదితర క్రీడల్లో శిక్షణ ఇచ్చి వారిని జాతీయస్థాయి క్రీడా

త్వరలో పనులు..

మండపేటలోని వేగుళ్ల సూర్యారావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో అసంపూర్తిగా నిలిచిన క్రీడా వికాస కేంద్రాన్ని పూర్తిచేసేందుకు ఇప్పటికే ప్రభుత్వం రూ.1.41 కోట్లతో టెండర్లు పిలిచింది. వాటిని ఖరారుచేసి త్వరలోనే పనులు ప్రారంభిస్తాం.

- వేగుళ్ల జోగేశ్వరరావు, ఎమ్మెల్యే, మండపేట

మండపేటకు ప్రథమస్థానంపై ఎమ్మెల్యే హర్షం

మండపేట: రాష్ట్రస్థాయిలో పారిశుద్ధ్య పనుల నిర్వహణపై నిర్వహించిన ఐవీఆర్ఎస్ సర్వేలో మండపేట ప్రథమస్థానం లభించడంపై ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు హర్షం వ్యక్తంచేశారు. గత సంవత్సరంలో కూడా మండపేట ఇదే స్థానం దక్కించుకుందని గుర్తుచేశారు. నిరంతరం పారిశుద్ధ్య పనుల నిర్వహణపై పర్యవేక్షణ కొనసాగించడం ద్వారా ఈ ఘనత సాధించగలిగామన్నారు. మున్సిపల్ కమిషనర్ టి.వి.రంగారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.సత్తిరాజు, ఆవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న మెప్మా సీఎంఎం సుజాత, ఆర్పీలు, పారిశుద్ధ్య సిబ్బందిని ఆయన అభినందించారు.

ఎమ్మెల్యే నల్లమిల్లికి సత్కారం

పెదపూడి: గొల్లలమామిడాడ సూర్యనారాయణస్వామి ఆలయ కమిటీ సభ్యులు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని శుక్రవారం రామవరంలోని ఆయన నివాసంలో సత్కరించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త కొవ్వూరి శ్రీనివాస బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆలయ నిర్వహణకు బసివిరెడ్డి సేవలను శాసనసభలో ఎమ్మెల్యే ప్రస్తావించడ సేవడంతో కృతజ్ఞతలు తెలుపుతూ సన్మానించామన్నారు.

శనగల కొనుగోలుకు చర్యలు

రంగంపేట: రంగంపేట సొసైటీ కార్యాలయంలో శనగల కొనుగోలు చేయనున్నట్లు వ్యవసాయాధికారి కె.శ్రీనివాసరావు తెలిపారు. రంగంపేట, పెదరాయవరం, చండ్రేడు, వడిశలేరులోని 1,110 ఎకరాల్లో శనగ సాగు చేశారని, మద్దతు ధరకు కొనుగోళ్లు చేపట్టినట్లు రైతు సేవా కేంద్రాల్లో రైతులు వివరాలు నమోదు చేసుకోవాలని ఏవో సూచించారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

అనపర్తి గ్రామీణం: ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సీఎం చంద్రబాబు పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆన పర్తి కూటమి కార్యాలయంలో 22 మందికి రూ.17,78,000 విలువైన చెక్కులను శనివారం ఆయన పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేదలను ఆదుకోవాలనే ఉద్దేశంతో సీఎం సహాయనిధి నుంచి ఆర్థికసాయం అందిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

● అనపర్తి జడ్పీటీసీ మాజీ సభ్యులు కర్రి శేషారత్నం నివాసం వద్ద ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి శనివారం ప్రారంభించారు. శిబిరంలో ఉచితంగా సంతాన సాఫల్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు. ● అనపర్తి మండలం రామవరంలో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని కొవ్వూరి బసివిరెడ్డి కుటుంబ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. బసివిరెడ్డి సేవల గురించి శాసనసభలో ప్రస్తావించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆకట్టుకున్న మాతృభాషా దినోత్సవం

కపిలేశ్వరపురం, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురం మండలం వల్లూరు మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిట్టూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగుతల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. విద్యార్థుల గీతాలు, మాటలు ఉపయోగించి తెలుగు వ్యవహారం తీర్చిదిద్దే అబ్బురపరిచారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్ మాట్లాడారు. పాఠశాల విద్యార్థిని తెలుగుతల్లి వేషధారణతో ఆకట్టుకుంది. ఉపాధ్యాయులు రామలక్ష్మి, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు. మండపేట: ప్రతి ఒక్కరికీ మాతృభాషపై మమకారం ఉండాలని, ఏ దేశం వెళ్లినా మాతృభాషను మర్చిపోకూడదని పిల్లలకు నేర్పించాలని డీఈ ఈవో పి.రామలక్ష్మణమూర్తి, ఎంఈవో నాయుడు రామచంద్రరావు, సోమిరెడ్డి కోరారు. మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పాలడుగు సత్యవతి చంద్రమౌళి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన శ్రీకృష్ణదేవరాయలు, భువన విజయం నాటిక ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ముంగర వెంకటరావు, తెలుగు ఉపాధ్యాయులు శిరీష, సుందరి, లలిత పాల్గొన్నారు.

తెలుగుతల్లి వేషధారణలో విద్యార్థిని



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులు మంచి నడవడికతో మెలగాలి

అంగర, న్యూస్‌టుడే: విద్యార్థులంతా క్రమశిక్షణతో కూడిన మంచి నడవడికతో మెలగాలని అంగర ఎస్సై హరీష్‌కుమార్ అన్నారు. శనివారం ఆయన కపిలేశ్వరపురం మండలం అంగర శ్రీవిద్యా నికేతన్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళల సంరక్షణ, సైబర్ నేరాలు, పోక్సో చట్టం గురించి విద్యార్థులకు వివరించారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో జీఎంఎస్‌కే, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

టిడ్కో నివాసాలు అధ్వానం

● కౌన్సిల్ సమావేశంలో అధికారుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం

మండపేట, న్యూస్‌టుడే: టిడ్కో గృహాలు అధ్వానంగా తయారయ్యాయని, డ్రైనేజ్ మద్య వ్యర్థాలు, ముదురుదిరిగి నిలిచి దుర్గంధం వ్యాపిస్తున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూకదుర్గారాణి పట్టణంలో అందుబాటులో లేదేపేవరకూ సమాచార సభ్యులు వేగుళ్ల నారాయణరావు చౌదరి అధ్యక్షతన శనివారం నిర్వహించిన కౌన్సిల్ అత్యవసర సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఐదేళ్ల పురపాలక శాఖ మంత్రి నారాయణ రెండో విడత గృహాలు పంపిణీ ప్రారంభించినా లబ్ధిదారులకు అప్పగించిందని అధికారులు అలసత్వం వహిస్తున్నారని పేర్కొన్నారు. గృహ సముదాయం పరిశీలనకు వెళితే తీవ్ర దుర్గంధం వస్తోందని స్థానికులు ఫిర్యాదులు చేస్తున్నారని చెప్పారు. అధికారుల సమన్వయ లోపంతో ప్రజలకు ఆరోగ్యకర వాతావరణం కల్పించలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్క ప్రాంతాన్ని 48 క్లస్టర్లుగా విభజించి సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బందికి విధులు కేటాయించాలని, ఎవరికైనా సమస్యలు పరిష్కరించేలా బాధ్యత తీసుకోవాలని సూచించారు.

నారాయణరావును సత్కరిస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల, కౌన్సిలర్లు

ఇవీ సమస్యలు..

● వేగుళ్ల వీర్రాజు కూరగాయల మార్కెట్ వద్ద నిర్మాణంలో ఉన్న పింక్ టాయిలెట్‌లో పురుషులకు కూడా మరుగుదొడ్లు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని తెదేపా కౌన్సిలర్ గంగరాజు కోరారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణలో రాష్ట్రంలో ప్రథమస్థానం వచ్చినా పట్టణంలో దోమల బెడద పోలేదని 6వ వార్డు కౌన్సిలర్ కాశిన కాశీవిశ్వనాథం చెప్పారు. అధ్యక్షత వహించిన వేగుళ్ల నారాయణరావు మాట్లాడుతూ 1995లో తాను మున్సిపల్ వైస్ ఛైర్మన్‌గా పనిచేసిన కాలంలో ఛైర్మన్ స్థానంలో సభ నిర్వహించినట్లు గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆయనను ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, తెదేపా, వైకాపా కౌన్సిలర్లు సత్కరించారు. అజెండాలోని పలు అంశాలను కౌన్సిల్‌లో ఆమోదించారు. కోఆప్షన్ సభ్యుడు రెడ్డి రాధాకృష్ణ, పలువురు కౌన్సిలర్లు మాట్లాడారు.

23 నుంచి పీఎంశ్రీ పాఠశాలల్లో కేంద్ర బృందం తనిఖీ

రాయవరం, న్యూస్‌టుడే: డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని పీఎంశ్రీ పాఠశాలలను కేంద్ర బృందం తనిఖీ చేయనుందని సమగ్రశిక్ష ఏపీఎం పి.రాంబాబు తెలిపారు. శనివారం రాయవరంలోని శ్రీరామయ్య జడ్పీ ఉన్నత పాఠశాల (పీఎంశ్రీ)లో పథకం అమలు తీరు, సంబంధిత దస్త్రాలను ఆయన తనిఖీచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 23 నుంచి 25 తేదీల్లో కేంద్ర బృందం జిల్లాలో పర్యటిస్తుందన్నారు. సైన్స్ ల్యాబ్స్, గ్రంథాలయం, కిచెన్ గార్డెన్, పాల్ ల్యాబ్, ప్లే ఫీల్డ్స్ తదితర కార్యక్రమాల అమలును కేంద్ర బృందం పరిశీస్తుందన్నారు. ఆ బృందం పరిశీలనకు అన్ని దస్త్రాలు సిద్ధం చేసుకోవాలని హెచ్‌ఎం, ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. ఎంఈవో-2 యరమాటి సూర్యనారాయణ, హెచ్‌ఎం వి.శాంతిసునీత ఉన్నారు.

దస్త్రాలను తనిఖీచేస్తున్న ఏఎంవో రాంబాబు

పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

పెదపూడి, న్యూస్‌టుడే: పెదపూడి మండలం కరకుదురు జడ్పీ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామగ్రిని పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు తెలిపారు. స్థానిక కూటమి నాయకుల ఆధ్వర్యంలో పాఠశాల వైస్ ఛైర్మన్ నురుకుర్తి బాబులు, విప్పర్తి సుధీర్ బృందం సహకారంతో విద్యా సామగ్రిని అందించినట్లు వివరించారు. కార్యక్రమంలో నాయకులు నాసా శ్రీనివాసరావు, సింగినీడి నాగతి రుపతిరావు (దత్తుడు), ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందిస్తున్న కూటమి నాయకులు

ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శన

మండపేట, న్యూస్‌టుడే: స్థానిక ఆలమూరు రోడ్డులోని విజ్ఞాన్ పాఠశాలలో వార్షికోత్సవం సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థుల్లో నైపుణ్యం మెరుగుపడుతుందని విజ్ఞాన్ విద్యాసంస్థల డైరెక్టర్ గణేష్ చౌదరి అన్నారు. అనంతరం ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బాబి, ఇన్‌ఛార్జి నూని శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల నృత్యం

ప్రజల భాషే పాలనలో ఉండాలి

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజల భాషే పాలనలో ఉండాలని అప్పుడే ప్రభుత్వ నిర్ణయాలు ప్రజలకు అర్థమవుతాయని పులగుర్త జడ్పీ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు గొల్లపల్లి సత్యనారాయణ అన్నారు. అనపర్తి మండలం పులగుర్త జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు కవుల చిత్రపటాలు పట్టుకుని విద్యార్థులు వారి జీవిత చరిత్రలను వివరించారు. అనంతరం పలు పోటీల్లో ప్రతిభచాటిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు సీతామహాలక్ష్మి బహుమతులను అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగు కవుల చిత్రపటాలతో విద్యార్థులు

సైబర్ నేరాలపై పింఛనుదారులకు అవగాహన

బిక్కవోలు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ పింఛన్‌దారులకు శనివారం అనపర్తిలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. పెన్షనర్స్ అసోసియేషన్ అనపర్తి యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ నిపుణులు, రెసిలియంట్ షీల్డ్ సైబర్ సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు షణ్ముఖసాయి కుమార్‌రెడ్డి పలు అంశాలను వివరించారు. నేరాలు ఎలా జరుగుతాయో చెప్పారు. చరవాణి హ్యాకింగ్, ఓటీపీ మోసాల్లో బాధితులు ఎక్కువగా వృద్ధులే ఉంటున్నారని చెప్పారు. సైబర్ నేరం జరిగితే హెల్ప్‌లైన్ నంబరు 1930కి ఫోన్‌చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. జడ్పీ ఉన్నత (బాలుర) పాఠశాల హెచ్‌ఎం పులగం వెంకటరెడ్డి, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పీవీఎస్ సూర్యనారాయణ, కార్యదర్శి గొలుగూరి రామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం సభ్యుల నియామకం

రాజానగరం: మండలంలోని కొండగుంటూరుకు చెందిన పెంటగట్ల మణికుమార్ సమాచారహక్కు చట్టం జిల్లా కోఆర్డినేట్ కమిటీ (డీఎల్‌సీసీ) సభ్యుడిగా నియమితులయ్యారు. కలెక్టర్ జారీ చేసిన నియామకపత్రాలు శనివారం అందాయి. ఈ సందర్భంగా మణికుమార్ మాట్లాడుతూ చట్టం, విధివిధానాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ● కానవరానికి చెందిన కోడి తాతారావు కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు.

పోలీస్‌స్టేషన్ ముందు బాలిక బంధువుల ఆందోళన

బిక్కవోలు, న్యూస్‌టుడే: రంగాపురంలో బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడిన ఘటనలో బాధితులపై బిక్కవోలు ఎస్సై రవిచంద్రకుమార్ అనుచితంగా ప్రవర్తించారని మాజీ ఎమ్మెల్యే డా.సత్తి సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో బాలిక బంధువులు శనివారం పోలీసుస్టేషన్ ముందు ఆందోళనకు దిగారు. బాధిత కుటుంబ సభ్యులపై కేసు నమోదుచేసి రిమాండ్ విధించారని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యేతో పాటు ఆందోళనకారులు బైఠాయించారు. ఎస్సైని బదిలీ చేయాలని, నిందితుడిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సీఐ సుమంత్ వారిని శాంతింపజేయడానికి ప్రయత్నించి, ఫిర్యాదు చేస్తే విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఆందోళనకారులతో మాట్లాడుతున్న సీఐ సుమంత్

ప్రజలకు ఉపయోగపడే పనులే చేపట్టాలి

అంగర, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో ప్రజలకు ఉపయోగపడే పనులే చేపట్టాలని డ్వామా పీడీ ఎస్.మధుసూదన్‌రావు సూచించారు. శనివారం కపిలేశ్వరపురం మండల పరిషత్తు కార్యాలయంలో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మండలంలో 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు నిర్వహించిన పనులపై సామాజిక తనిఖీ నివేదికను సమావేశంలో చదివినిపించారు. తనిఖీ నివేదికల్లో భాగంగా అదనపు నగదు చెల్లింపులు, హాజరు, మస్తర్లలో దిద్దుబాట్లు, కొలతల్లో వ్యత్యాసాలు, మొక్కల్లో తేడాలు, తదితర అంశాల్లో జరిగిన లోపాలను డీఆర్పీలు రంజిత్, పద్మావతి, శ్రీనివాసరావు వివరించారు. ఆయా అంశాలకు సంబంధించి రికవరీ చేస్తామని పీడీ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ జుత్తుగ వెంకటలక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు పుట్టపూడి అబ్బు, ఎంపీడీవో భానోజీ, ఎస్ఆర్పీ సింహాద్రి, డీవీవో సత్యనారాయణ, అంబుడ్స్‌పర్సన్ వెంకట శ్రీనివాస్, ఏపీవో రవికిరణ్, క్షేత్ర సహాయకులు, ఉపాధి శ్రామికులు, మేట్లు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ సభలో పీడీ మధుసూదన్‌రావు తదితరులు

స్వర్ణరథంతో చెత్త రహిత గ్రామాలు

బిక్కవోలు, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందించిన స్వర్ణరథం వినియోగంతో చెత్త రహిత గ్రామాలుగా మార్చవచ్చని అనపర్తి ఏఎంసీ ఛైర్‌పర్సన్ జుత్తుక సూర్యకుమారి చెప్పారు. బిక్కవోలు మండలానికి వచ్చిన స్వర్ణరథాన్ని శనివారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. త్వరలోనే ఏ గ్రామంలో ఏ రోజు రథం తిరుగుతుందో వివరాలు ప్రకటిస్తామని చెప్పారు. చెత్తను ఇస్తే దానికి ఖరీదు కట్టి బదులుగా వాషింగ్ పౌడర్, షాంపూ, ఉల్లిపాయలు ఇలా వస్తువులు ఇస్తారని తెలిపారు. కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ శ్రీదేవి, ఇన్‌ఛార్జి ఎంపీడీవో యార్లగడ్డ మునేశ్వరరావు, కాకినాడ ఏఎంసీ ఛైర్మన్ రేవాడ నాగు, కూటమి నేతలు కర్రి సత్యగౌరి, బేరా వేణమ్మ తదితరులు పాల్గొన్నారు.

చెత్త కొనుగోలుపై వివరిస్తున్న సూర్యకుమారి

బాలికోన్నత పాఠశాలలో బాలురను చేర్చుకోవద్దు

మండపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని పాలడుగు సత్యవతి చంద్రమౌళి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గత వైకాపా ప్రభుత్వం బాలురకు ప్రవేశాలు కల్పించిందని, దీనివల్ల బాలికలు చదువుకు దూరమవుతున్నారని పాఠశాల భవన నిర్మాణదారు డాక్టర్ పాలడుగు చంద్రమౌళి చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి బాలురను చేర్చుకోవద్దని, వేరే పాఠశాలలకు తరలించాలని ఐకాస నాయకులు కోన సత్యనారాయణ, దూలి జయరాజు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావుకు శనివారం వినతిపత్రం అందించారు. అనంతరం డీవైఈవో పి.రామలక్ష్మణమూర్తికి వినతిపత్రం అందజేశారు.

WANTED AGENTS
Requires Franchisee Agent in Mandapeta, East Godavari District.
Experienced in Courier/ Logistics with ZEAL for Business may apply or Walk-in at Below Locations
The Professional Couriers
Vijayawada
Ph: 92464 73683
Mail ID: tpcvja@gmail.com

హోంగార్డుల వాణి వినిపించండి

బిక్కవోలు, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని 16 వేల మంది హోంగార్డుల వాణిని అసెంబ్లీలో తెలపాలని కోరుతూ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి శనివారం హోంగార్డులు వినతిపత్రం ఇచ్చారు. బిక్కవోలు వచ్చిన ఆయన్ని పలువురు హోంగార్డులు కలిసి తమ సమస్యలతో కూడిన విజ్ఞాపన పత్రం అందించారు. ప్రభుత్వం చెల్లిస్తున్న రోజువారీ వేతనం రూ.710 చాలడం లేదని, వేతనాల పెంపు 2019 సంవత్సరం నుంచి చేపట్టకపోవటంతో కుటుంబ పోషణ, పిల్లల చదువులకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.

విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలు

బిక్కవోలు, న్యూస్‌టుడే: బిక్కవోలు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలపై శనివారం అవగాహన కల్పించారు. డా.కృష్ణకిషోర్ విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఎలాంటి నియమాలు పాటిస్తే ఆరోగ్యం బావుంటుందనే అంశాలు వివరించారు. విద్యార్థి దశలో ఎలా ఉండాలి, ఎలా చదవాలి, ఎలాంటి ఆహారం తీసుకోవాలో చెప్పారు.

పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ

కపిలేశ్వరపురం: కపిలేశ్వరపురం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు శనివారం మండల పరిషత్తు కార్యాలయంలో ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా ఇంటి పన్ను చెల్లింపులు, అసెస్‌మెంటు నంబర్లు, యజమాని పేరు, డోర్ నంబరు ఆధారంగా పన్ను వివరాలు అన్వేషించడం, బకాయిలు, చెల్లింపుల వివరాలు, రసీదు డౌన్‌లోడ్ ప్రక్రియపై ఎంపీడీవో భానోజీరావు అవగాహన కల్పించారు. డిప్యూటీ ఎంపీడీవోలు శ్రీరామమూర్తి, వరప్రసాద్, పరిపాలనాధికారి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

అవీ ఇవీ అన్నీ

అర్తమూరులో బ్రహ్మోత్సవాలు

మండపేట గ్రామీణం: అర్తమూరు గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం నాలుగో రోజు కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. యజ్ఞాచార్యులు కొండూరి వెంకటరమణాచార్యులు ఆధ్వర్యంలో వరాహ హోమం, నిత్యపూజలు జరిపించారు. అనంతరం గ్రామంలో స్వామివారి శోభాయాత్ర అత్యంత వైభవంగా సాగింది. కార్యక్రమంలో సత్తి బులిస్వామిరెడ్డి, కర్రి బాపిరెడ్డి, ఆంజనేయులు, శివారెడ్డి, కమిటీ సభ్యులు, స్వామి మాలధారులు పాల్గొన్నారు.

పట్టణ పరిశుభ్రతే ధ్యేయం కావాలి

మండపేట, న్యూస్‌టుడే: పట్టణంలో పరిశుభ్రతే అందరి ధ్యేయం కావాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూకదుర్గారాణి చెప్పారు. స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఆమె మాట్లాడారు. ఐవీఆర్ఎస్ సర్వేలో మండపేటకు ప్రథమస్థానం రావడంపై అందుకు కారకులైన అందరిని ఆమె అభినందించారు. మున్సిపల్ వైస్‌ఛైర్మన్, భాజపా నాయకుడు కోన సత్యనారాయణ, డీఈ శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.సత్తిరాజు, మెప్మా సుజాత పాల్గొన్నారు.

ప్రింటర్ బహూకరణ

బిక్కవోలు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ అనపర్తి యూనిట్‌కు శనివారం జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు చాగంటి సుబ్రహ్మణ్యం ప్రింటర్ అందించారు. అవసమైన ఉత్తర్వుల ప్రింట్లు తీసుకోవటానికి ఇది ఎంతో ఉపయుక్తమని సభ్యులు వివరించారు. యూనిట్ కార్యదర్శి రామారెడ్డి తదితరులు సుబ్రహ్మణ్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు లో
E.P. 31/2023 in O.S. 12/2018

Between:
సుంకర సత్యనారాయణ మూర్తి, S/o భైరవ స్వామి, age 38 years, కోరుమిల్లి, కపిలేశ్వరపురం మండలము ... Dhr
And
సంసాని దుర్గా వెంకట రామ నారాయణ స్వామి, S/o త్రినాథ వెంకటేశ్వరరావు, Age 28, శ్రీరామపురం, మాచర శివారు, ఆలమూరు J.C.J.C. ... Jdr

పై గ్రంధములో డిక్రీ బాకీ వసూలు నిమిత్తము Dhr షెడ్యూల్ ఆస్తిని వేలం వేయించుటకు పై పిటిషన్ దాఖలు చేయగా, కోర్టు వారు షెడ్యూల్ ఆస్తిని వేలం వేయించుటకు ఉత్తర్వులు ఇచ్చి వున్నారు. షెడ్యూల్ ఆస్తి వేలం పై కోర్టు లో దివి. 12-3-2026 తేదీన ఉదయము 10.30 ని.లు లగాయతు జరుగును. ఆసక్తి గలవారు పై వేలంలో పాల్గొనవచ్చును. వేలం షరతులకు ఇతర వివరములకు కోర్టు నజారత్ వారిని కానీ, క్రింది అడ్రస్ వారిని కానీ సంప్రదించవచ్చును.

వేలం ఆస్తి షెడ్యూలు :
Dr. BRA Konaseem District (East Godavari district) Draksharama S.R.O., Kapileswarapuram Mandal, Machara village, the western ac. 0-30 cents out of the full extent of ac. 1-00 cents in R.S.No. 334/1 is bounded by: East: The land of Bokka Kanka Durga; West: Irrigation canal; North: The land of Appari Ananda Rao; South: Irrigation bodi
Within the above boundaries ac. 0-30 cents of land with all easementary rights.
Dhr value : Rs. 2,40,000/- S.R.O. Value: Rs. 3,60,000/-
Amina value : Rs.7,50,000/- Jdr value: Not given

By order of the court
ఆలమూరు, 20-2-2026. S.V.V. S.N. MURTHY, B.Com., B.L. Advocate for Dhr Alamuru

(c) eenadu

పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకం

మాట్లాడుతున్న శ్రీహరి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: క్షేత్రస్థాయి పాలన పటిష్ఠం, గ్రామ పంచాయతీల్లో సేవల మెరుగు, దస్త్రాల నిర్వహణ, పంచాయతీ ఆస్తుల పరిరక్షణ తదితరాల్లో పంచాయతీ అధికారుల పాత్ర కీలకమని జడ్పీ సీఈవో ఎం.శ్రీహరి తెలిపారు. స్థానిక సామాజిక సేవల శిక్షణ కేంద్రంలో గ్రేడ్- 4, 5 పంచాయతీ అధికారుల శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ.. పంచాయతీల్లో సొంత ఆదాయ వనరుల పెంపు, వంద శాతం పన్నులు, పన్నుయేతర వసూళ్ల లక్ష్య సాధనపై దృష్టి సారించాలని సూచించారు.

సామాజిక బాధ్యతగా స్వచ్ఛత: కలెక్టర్

ప్రతిజ్ఞ చేయిస్తున్న వెట్రిసెల్వి, చిత్రంలో ఎమ్మెల్యే చంటి, మేయర్ నూర్జహాన్ తదితరులు

ఏలూరు కలెక్టరేట్, గ్రామీణ, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛతను ప్రజలు సామాజిక బాధ్యతగా భావించాలని కలెక్టర్ వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్థానిక ఎస్‌ఎంఆర్ గోడౌను ఆవరణలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. తొలుత కలెక్టర్ వెట్రిసెల్వి ఏటి గట్టు ప్రాంతాన్ని పరిశీలించి క్లీన్ మిత్రలతో మాట్లాడారు. గట్టున వ్యర్థాలు పేరుకుపోవడానికి కారణాలు ఏమిటని ప్రశ్నించారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని నగర కమిషనరు భానుప్రతాప్‌ను ఆదేశించారు. అనంతరం సభలో ఆమె మాట్లాడుతూ.. ఈ-వ్యర్థాల సేకరణను అన్ని మండలాలు, పట్టణాల్లో చేపట్టామన్నారు. తంగెళ్లమూడి ఏటి గట్టున చెత్త వేయకుండా తనిఖీ కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. ఎమ్మెల్యే బడేటి చంటి, మేయర్ నూర్జహాన్ మాట్లాడుతూ.. ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని మానుకోవాలని కోరారు. అనంతరం ప్రజలతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. పారిశుద్ధ్య నిర్వహణపై ముద్రించిన గోడపత్రాలు, పుస్తకాలు విడుదల చేశారు. డీఆర్వో విశ్వేశ్వరరావు, ఇడా ఛైర్మన్ శివప్రసాద్, ఆర్టీసీ విజయవాడ ప్రాంతీయ ఛైర్మన్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మందులోళ్లు.. మాయలోళ్లు..

వ్యాపారులతో అంటకాగుతున్న 'ఔషధ' అధికారులు ● నాలుగు మాసాలుగా తనిఖీలకు సెలవు

ఈనాడు-ఏలూరు: మందుల వ్యాపారుల అక్రమాలను కట్టడి చేయాల్సిన ఔషధ నియంత్రణ శాఖ అధికారులు వారితోనే అంటకాగుతున్నారు. ఒకవైపు జిల్లాలో పెద్దఎత్తున గర్భస్రావాలు నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంటే ఏ ఒక్క మందుల దుకాణంతో తనిఖీలు చేయకపోవడం ఔషధ నియంత్రణ శాఖ తీరుకు అద్దంపడుతోంది. తాజాగా జంగారెడ్డిగూడెం డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కంపా సురేశ్‌కుమార్ అనిశాకు పట్టుబడిన ఉదంతంతో వారు ఎలా అంటకాగారో వెలుగులోకి వచ్చింది. తనకు లంచాలు వసూలు చేసి ముట్టజెప్పడానికి ఏకంగా మెడికల్ అసోసియేషన్ నాయకుడినే దళారిగా పెట్టుకోవడం వారి అవనీతికి పరాకాష్ఠగా మారిందని ప్రజాసంఘాలు విమర్శిస్తున్నాయి.

వర్క్ ఆర్డర్‌పై వచ్చి.. అనిశాకు చిక్కిన సురేశ్ వర్క్ ఆర్డర్‌పై జంగారెడ్డిగూడెంలో పనిచేస్తున్నారు. అంతకు ముందు నందిగామలో పని చేస్తూ పరిపాలనాపరమైన కారణాలతో ప్రధాన కార్యాలయానికి అటాచ్ అయ్యారు. ఆయనకే కీలకమైన జంగారెడ్డిగూడెం ఎఫ్‌ఏసీ బాధ్యతలు అప్పగించడం వెనక పెద్ద లాబీయింగ్ నడిచిందనే ఆరోపణలు ఉన్నాయి. ప్రధాన కార్యాలయానికి వెళ్లినా జాగ్రత్త పడలేదు.

జంగారెడ్డిగూడెం, బుట్టాయిగూడెం, కొయ్యలగూడెం, జీలుగుమిల్లి, పోలవరం, ద్వారకాతిరుమల మండలాల్లోని పలు మందుల దుకాణాల్లో అబార్షన్ కిట్లు, గర్భవిచ్ఛిత్తి మందుల్ని అనధికారికంగా పెద్దఎత్తున విక్రయిస్తున్నారు. ఆరేడు మాసాల కిందట ఈ విషయం తెలిసిన ఔషధ అధికారులు ప్రత్యేక బృందాలుగా వెళ్లి దాడులు చేశారు. ఈ క్రమంలో ఏడు షాపుల లైసెన్సులు రద్దు చేశారు. ఆ తర్వాత తనిఖీలే లేకపోవడం గమనార్హం.

ఏడీ అనుమతించినా.. జంగారెడ్డిగూడెంలో మందుల దుకాణ లైసెన్స్ కోసం వెంకట దుర్గా సాయి అనే వ్యక్తి ఈ నెల 6న దరఖాస్తు చేసుకోగా పత్రాలన్నీ సవ్యంగా ఉన్నాయని ధ్రువీకరించుకుని 17న ఏడీ లైసెన్స్ మంజూరు చేస్తూ దరఖాస్తుదారుడికి మెయిల్ సమాచారమిచ్చారు. దీంతో డ్రగ్‌ఇన్‌స్పెక్టర్ సురేశ్‌ను కలిసి అనుమతిపత్రాలు డౌన్‌లోడ్ చేసి ఇవ్వాలని దరఖాస్తుదారు కోరగా స్థానిక మెడికల్ అసోసియేషన్ కోశాధికారి తడికమళ్ల శివరామకృష్ణను కలవాలని సూచించారు. రామకృష్ణను సంప్రదించగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు రూ.20 వేలు లంచం ఇవ్వాలని చెప్పగా విసిగిపోయిన బాధితుడు అనిశా అధికారులను ఆశ్రయించి, పట్టించిన సంగతి తెలిసిందే.

'17వ తేదీన లైసెన్స్‌కు అప్రూవల్ ఇచ్చాం. ఆ రోజు వరకు ఏ ఒక్క దరఖాస్తు నా లాగిన్‌లో పెండింగ్ లేదు. ఈ నాలుగు మాసాల్లో జంగారెడ్డిగూడెం పరిధిలోని ఔషధ దుకాణాల్లో ఎలాంటి తనిఖీలు జరగలేదు. అక్రమాలు గుర్తించలేదు.' అని ఏడీ చక్రవర్తి వెల్లడించారు.

కాపు/తెలగ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కాపు/తెలగ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కాపు/తెలగ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (22 ఫిబ్రవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 92475 28829 & 92475 20500 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

చిరునామా: ఈనాడు లోకల్ ఆఫీస్, హోటల్ గ్రాండ్ ఆర్య & మార్గదర్శి రోడ్డు, నరసింహారావు పేట, ఏలూరు

మాట్లాడుతున్న పార్థసారథి

హిందువుల మనోభావాలంటే లెక్కలేని జగన్

మంత్రి కొలుసు ఆగ్రహం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: మాజీ సీఎం జగన్‌కు హిందువుల మనోభావాలంటే లెక్కలేదని మంత్రి కొలుసు పార్థసారథి ధ్వజమెత్తారు. స్థానిక తెదేపా జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. హిందూ మత విశ్వాసాలు, తితిదే సంప్రదాయాలు, సంస్కృతిపై జగన్‌కు మొదట్నుంచీ చిన్న చూపన్నారు. శాసనమండలిలో వైకాపా ఎమ్మెల్సీలు ఇటీవల ప్రవర్తించిన తీరే ఇందుకు నిదర్శనమన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో వేంకటేశ్వరస్వామి ప్రసాదంలో జంతు కొవ్వు, ప్రమాదకర రసాయనాలు కలిశాయని సిట్ నివేదిక ఇచ్చిందని, దీనికి విరుద్ధంగా వైకాపా నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మండలిలో శ్రీవారి చిత్రాలు ప్రదర్శిస్తూ.. పాదరక్షలు చూపుతూ దిగజారుడు రాజకీయాలు చేశారన్నారు. జగన్ జమానాలో తితిదే నిధులను దారి మళ్లించి రూ.కోట్లు దోచుకున్నారని విమర్శించారు. బ్రహ్మోత్సవాల సమయంలో సతీసమేతంగా శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించకుండా జగన్ ఒక్కరే వెళ్లి హిందూ సంప్రదాయాలను కాలరాశారని దుయ్యబట్టారు. పోలవరం, చింతలపూడి ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, రోషన్‌కుమార్, ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు, భాజపా జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిశోర్, నాయకులు పెదబాబు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సర్వం సన్నద్ధం!

● రేపట్నుంచి ఇంటర్ పరీక్షలు
● అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 23 నుంచి మార్చి 24 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. విద్యార్థులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందుల్లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించారు. విద్యుత్తు, తాగునీరు తదితర సదుపాయాలతోపాటు ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు నిర్ణీత సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసీ బస్సులు నడిపేలా చర్యలు చేపట్టారు.

ప్రహరీల్లేని కేంద్రాలు.. వేలేరుపాడు, కుక్కునూరు, జీలుగుమిల్లి, కలిదిండి ప్రభుత్వ, భీమడోలు శ్రీవేంకటేశ్వర, ధర్మాజీగూడెం శ్రీప్రతిభ బాలికల జూనియర్ కళాశాలల కేంద్రాలకు ప్రహరీల్లేవు. ఇక్కడ మరింత కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని ఆర్ఐవో కె.యోహాన్ తెలిపారు.

వంద మీటర్ల పరిధి.. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ సెక్షన్ అమల్లో ఉంటుంది. దీని ప్రకారం వంద మీటర్ల పరిధిలో ఎక్కువ మంది జనం గుమిగూడి ఉండకూడదు. జిరాక్సు దుకాణాలు తెరవకూడదు.

కంట్రోలు రూము సిద్ధం.. విద్యార్థుల సమస్యల పరిష్కారం, వసతుల కల్పనకు ఏలూరు ఆర్ఐవో కార్యాలయంలో కంట్రోల్ రూము ఏర్పాటు చేశారు. ఏమైనా ఇబ్బందులుంటే 08812-230197 నంబరుకు ఫోన్ చేయొచ్చు.

విద్యార్థులకు సూచనలు

● హాల్ టికెట్లు వెంట తెచ్చుకోవాలి. ● అరగంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి. ● నిమిషం ఆలస్యమైనా లోపలికి అనుమతించరు. ● ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు వెంట తెచ్చుకోకూడదు.

పరీక్షార్థుల వివరాలిలా..

మొదటి ఏడాది:	17,556
ద్వితీయ	17,059
కేంద్రాలు:	56
విద్యార్థులు:	34,615
ఫ్లయింగ్ స్క్వాడ్:	3
సిట్టింగ్:	2
సమయం:	ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు
ముఖ్య పర్యవేక్షకులు:	56
విభాగాధికారులు:	56
ఇన్విజిలేటర్లు:	700

శక్తి స్వరూపిణి పెద్దింట్లమ్మ

కైకలూరు, న్యూస్‌టుడే: కొల్లేటి తీరాన కొలువుదీరిన ఆదిశక్తి స్వరూపిణి పెద్దింట్లమ్మా శరణు.. శరణు.. అంటూ భక్తిశ్రద్ధలతో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి జాతర శనివారం 4వ రోజు కొనసాగింది. దేవస్థాన ప్రధాన అర్చకుడు పరమేశ్వర శర్మ ఆధ్వర్యంలో జలదుర్గా సమేత పెద్దింట్లమ్మకు పంచామృతాభిషేకం, ద్రవ్య పూజ, చతుర్థావరణ కలశార్చన, పుష్పాలంకరణ, బాల భోగం, ధూప సేవ పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు పాల పొంగళ్లు వండి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. మండలంలోని వరహాపట్నానికి చెందిన భక్త బృందం మురళీ కోలాట ప్రదర్శన నిర్వహించారు. దేవస్థాన ఛైర్మన్ జల్లూరి వెంకన్నబాబు, ఈవో కె.శ్రీనివాస్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

హైవే రెండో దశ ప్రాజెక్టుకు సహకరించండి

ఉండి, న్యూస్‌టుడే: దిగమర్రు-పామర్రు 165 జాతీయ రహదారి రెండో దశ నిర్మాణంతో వాణిజ్య, వ్యవసాయ రంగాలు బలోపేతమవుతాయని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు తెలిపారు. రహదారి అలైన్‌మెంట్‌లో ఉన్న ఆకివీడు మండలం అజ్జమూరు, ఉండి మండలం పెదపుల్లేరు, చినపుల్లేరు, వాంద్రం తదితర గ్రామాల్లో జేసీ టి.రాహుల్‌కుమార్‌రెడ్డితో కలిసి శనివారం పర్యటించారు. రూట్ మ్యాప్ ప్రకారం ఉన్న పాయింట్లను పరిశీలించి స్థానిక రైతులు, ప్రజలతో ఆయన మాట్లాడారు. స్థానిక ఇబ్బందులు, భూసేకరణ సమస్యలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ముందుకొచ్చి ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఆర్డీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, తహసీల్దార్ నాగార్జున, ఆర్అండ్‌బీ భీమవరం డీఈఈ రామరాజు, ఏఈ శ్రీహరిరాజు పాల్గొన్నారు.

పెదపుల్లేరులో రైతులతో మాట్లాడుతున్న కృష్ణబాబు

కవరు కడితే.. అధరహో..

చింతలపూడి మండలం యర్రంపల్లి, మంకొల్లు మామిడితోటల్లోని కాయలకు రైతులు కవర్లు తొడుగుతున్నారు. ఈ విధానంలో మామిడి కాయ 50-100గ్రాములు ఉన్నప్పుడు కవర్లు తొడిగితే పండు ఈగ, మసితెగులు, బ్యాక్టీరియా మచ్చతెగులు, పక్షికన్ను తెగుళ్ల బెడద తప్పుతుంది. పురుగుమందులు కొట్టాల్సిన అవసరం లేకపోవడంతో పండ్లలో హానికర పురుగుమందుల అవశేషాలు ఉండవు. ఉడుతలు, పక్షుల నుంచి నష్టం ఉండదు. అధిక ఉష్ణోగ్రతలు, అకాల వర్షాల నుంచి ముప్పు ఉండదు. మచ్చలు లేకుండా మంచి రంగు రావడంతో ఆకర్షణీయంగా ఉంటాయి. అధిక బరువు పెరిగి త్వరగా పక్వానికి వస్తుంది. కాయలు కోసిన తర్వాత ఎక్కువ రోజులు నిల్వ ఉండటంతో ఎగుమతులకు అనుకూలంగా ఉంటాయని నూజివీడులోని మామిడి పరిశోధనా స్థానం ఉద్యాన విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాధారాణి తెలిపారు. దీనిపై నూజివీడు ఉద్యానశాఖ అధికారి ఆర్.హేమ మాట్లాడుతూ కవర్లకు హెక్టారుకు రూ.15వేలు చొప్పున అయిదెకరాలకు రూ.30 వేలు రాయితీ ఇస్తున్నామన్నారు. రైతుల దుకాణాల్లో రూ.2 చొప్పున కవర్లు కొనుగోలు చేసి సంబంధిత బిల్లులను, తోట ధ్రువపత్రాలను సమీపంలోని రైతు సేవా కేంద్రాల్లో అందించాలని తెలిపారు. **- ఈనాడు, చింతలపూడి.**

నాడు లేక.. నేడు పూర్తికాక..!

పరిశీలన

☛ నిడమర్రు మండలం బువ్వనపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో 1-9వ తరగతి వరకు 169 మంది చదువుతుండగా ఎనిమిది గదులు ఉన్నాయి. ఇక్కడ మంజూరైన రెండు గదుల నిర్మాణం అర్ధంతరంగా నిలిచిపోయింది.

☛ టి.నరసాపురం మండలం వీరభద్రవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో తరగతి గదుల నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయింది. వచ్చే ఏడాది పదో తరగతి ప్రారంభం కానున్న నేపథ్యంలో గదులు చాలక విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. బండివారిగూడెం, తిరుమలదేవిపేట పాఠశాలల్లోనూ ఇదే పరిస్థితి.

అరకొర వసతులతో విద్యార్థుల అవస్థలు

☛ పొంగుటూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో తరగతి గదుల నిర్మాణం పూర్తి కాలేదు. గ్రౌండ్‌ఫ్లోర్‌లో నాలుగు గదులు కట్టారు. ఫ్లోరింగ్, తదితర పనులు మిగిలే ఉన్నాయి. గదులు చాలక 30 మంది విద్యార్థులు కలిగిన ఆరో తరగతిని ఒకటో అంతస్తులోని ఓపెన్‌స్లాబ్ నిర్మాణంలోనే నిర్వహిస్తున్నారు.

కొయ్యలగూడెం గ్రామీణ, టి.నరసాపురం, పోలవరం, ఉంగుటూరు, నిడమర్రు, న్యూస్‌టుడే: సంస్కరణల పేరుతో వైకాపా ప్రభుత్వం పాఠశాల విద్యను అతలాకుతలం చేసింది. నాడు-నేడు కార్యక్రమం కింద ఆర్భాటంగా చేపట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణాలు నిధుల విడుదలలో జాప్యంతో చాలాచోట్ల అర్ధంతరంగా నిలిచిపోయాయి. ఆ గదులు పూర్తి కాక, ఉన్న గదులు చాలక విద్యార్థులు, ఉపాధ్యాయులు సతమతం అవుతున్నారు.

నాడు-నేడు కార్యక్రమంలో జిల్లాలో 433 పాఠశాలల్లో రెండు విడతలుగా మొత్తం 862 అదనపు తరగతి గదులు నిర్మాణం చేపట్టగా వాటిలో కనీసం సగం కూడా పూర్తవలేదు. చాలాచోట్ల పునాదులు, స్తంభాల దశ, మరికొన్ని శ్లాబ్ దశల్లో ఆగిపోయాయి. మరికొన్ని 70శాతం పైగా పూర్తయిన నిర్మాణాలు ఉన్నాయి. వచ్చే విద్యా సంవత్సరానికి కనీసం వాటినైనా పూర్తి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

నాడు - నేడులో మంజూరైన అదనపు తరగతి గదులు (ఫ్లోర్)

దశ	పాఠశాలలు	గ్రౌండ్	ఫస్ట్	సెకండ్	మొత్తం
ఫేజ్-1	218	285	118	40	443
ఫేజ్-2	215	177	203	39	419

'తరగతి గదుల నిర్మాణంలో జాప్యంపై ప్రభుత్వానికి నివేదించాం. చివరి దశలో ఆగిన నిర్మాణాలను పూర్తి చేయడానికి ఉన్న అవకాశాలపై ప్రభుత్వం చర్చిస్తోంది.' అని సమగ్ర శిక్షా ఏలూరు ఏపీసీ పంకజ్‌కుమార్ చెప్పారు.

డ్రోన్‌తో చకచకా!

ప్రయోగాత్మకంగా విద్యుత్తు లైన్ల పనులు

తీగలను టవర్‌పైకి చేరుస్తూ..

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణ పరిధిలో డ్రోన్‌తో ప్రయోగాత్మకంగా విద్యుత్తు లైన్ల ఏర్పాటు పనులను ఈఈ కె.మధుకుమార్ శనివారం ప్రారంభించారు. ఈ పనుల్లో తొలిసారిగా డ్రోన్‌ను వినియోగించారు. పట్టణం నుంచి యలమంచిలి మండలం కాజ వరకు సుమారు రూ.75 లక్షలతో 15 కిలోమీటర్ల మేర 33 కేవీ లైన్ల ఇంటర్ లింకింగ్ పనులను ఇటీవల చేపట్టారు. కార్మికులు 7 గంటల్లో 300 మీటర్ల మేర ఒక తీగను అమర్చగలిగారు. తాజాగా డ్రోన్‌ను అద్దె ప్రాతిపదికన తీసుకువచ్చి ఈ పనుల్లో వినియోగించగా అదే సమయంలో కిలోమీటరు మేర మూడు తీగలు అమర్చినట్లు ఈఈ తెలిపారు. టవర్‌పై ఉన్న కార్మికులకు డ్రోన్ సాయంతో విద్యుత్తు తీగలు అందించారు. దీంతో పనులు వేగంగా జరిగాయని ఈఈ తెలిపారు. మరో మూడు పర్యాయాల్లో వచ్చే నెల 5వ తేదీ నాటికి ఈ పనులు పూర్తిచేసి నూతన ఫీడర్‌ను వినియోగంలోకి తెస్తామని ఆయన పేర్కొన్నారు.

అడగనిదే.. ఇవ్వరు..!

బ్యాంకు ఖాతాల్లో మూలుగుతున్న డబ్బు

చింతలపూడి, న్యూస్‌టుడే: మనుగడలో లేని వాటితోపాటు కొన్ని వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో భారీగా నగదు నిల్వలు ఉన్నా.. ఖాతాదారులు వాటిని తీసుకునేందుకు ఆసక్తి చూపడం లేదు. అవగాహన లేమి, బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తుందేమోనన్న అపోహతో చాలా మంది అటువైపు వెళ్లడం లేదు. జిల్లాలో ఐదు శాతం మంది కూడా వారి ఖాతాల్లోని డబ్బు తీసుకోకపోవడం గమనార్హం.

కేవలం రూ.3.47 కోట్లు.. జిల్లాలో 6 లక్షలకు పైగా అన్‌క్లెయిమ్డ్ బ్యాంకు ఖాతాలు ఉండగా..వీటిలో రూ.106 కోట్లు ఉన్నాయి. ఇప్పటివరకు 792 ఖాతాలకు సంబంధించిన రూ.3.47 కోట్లు మాత్రమే ఖాతాదారులు క్లెయిమ్ చేసుకున్నారు. గత పదేళ్లుగా లావాదేవీలు నిర్వహించని ఖాతాలను అన్‌క్లెయిమ్డ్‌గా గుర్తించారు. ఈ అంశంపై దృష్టి పెట్టాలని ఇటీవల సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. అయితే ప్రభుత్వ ఖాతాల్లో ఉన్న నగదును పక్కన పెడితే.. వ్యక్తిగత ఖాతాల్లో ఉన్న నగదును క్లెయిమ్ చేసుకునేందుకు ప్రజలు ముందుకు రాకపోవడం గమనార్హం. వీటిలో 2015-16లో తెరిచిన జన్‌ధన్ ఖాతాలు ఎక్కువగా ఉన్నాయి. నగదు తీసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని బ్యాంకులకు చెబుతున్నా.. అనుకున్న స్థాయిలో ఈ ప్రక్రియ ముందుకు సాగడం లేదు.

ప్రక్రియ ఇలా.. ● అన్ క్లెయిమ్డ్ ఖాతాల వివరాలు తెలుసుకోవడానికి యూడీజీఏఎం(ఉద్గమ్) వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలి. ● ఫోన్ నంబర్, ఆధార్, పాన్ కార్డు నంబర్లు నమోదు చేసి అన్‌క్లెయిమ్డ్ వివరాలు తెలుసుకోవచ్చు. ● సంబంధిత పత్రాలు జతచేసి...బ్యాంకులో కొత్తగా కేవైసీ చేసుకుని సొమ్మును పొందవచ్చు. ● చరవాణి నంబరు, చిరునామా మార్చుకుని ఉంటే..బ్యాంకులో కేవైసీ తప్పనిసరి. ● ఆ తర్వాతే ఆర్‌బీఐ నుంచి సొమ్ము తిరిగి తీసుకునే అవకాశం ఉంది.

ఏలూరు జిల్లాలో బ్యాంకులు.. ప్రభుత్వ -247 ప్రైవేటు-64
ఖాతాలు- 26 లక్షలు

సద్వినియోగం చేసుకోవాలి.. 'ఖాతాదారులు బ్యాంకుకు వెళ్లి అన్‌క్లెయిమ్డ్ ఖాతాల వివరాలు తెలుసుకోవచ్చు. ఒకవేళ ఖాతాలో నగదు ఉంటే బ్యాంకు సిబ్బంది ఖాతాదారునికి ఇచ్చేస్తారు. ఈ అవకాశాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలి' అని లీడ్ బ్యాంక్ మేనేజర్ నీలాద్రి తెలిపారు.

ఉత్తమ సేవలందించిన సిబ్బందితో ప్రతాప్ శివకిశోర్

వినియోగదారులకు మెరుగైన సేవలు: ఎస్పీ

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లా పోలీసు వెల్ఫేర్ పెట్రోల్ బంకుల్లో ఇంధనం నింపుకొనే వినియోగదారులకు మెరుగైన సేవలందించాలని ఎస్పీ ప్రతాప్ శివకిశోర్ సూచించారు. స్థానిక జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో పెట్రోల్ బంకుల్లో ఉత్తమ సేవలందిస్తున్న సిబ్బంది రమణ, దుర్గారావు, చిరంజీవి, ఎన్.సునీల్, సుల్తానాబేగం, ఎస్.ఫణికి శనివారం నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ.. వాహనదారులతో మర్యాదగా నడుచుకోవాలని, స్నేహపూర్వకంగా విధులు నిర్వర్తించాలని కోరారు. ఆర్ఐ పవన్ కుమార్, ఏఆర్ ఎస్సై రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో భక్తుల రద్దీ

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. రాష్ట్ర నలు మూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. దీంతో ఆలయ పరిసరాలు, దర్శన క్యూలు, ప్రసాదాల కౌంటర్లు, అన్నదానం క్యూలు, కేశఖండనశాల భక్తులతో కిటకిటలాడాయి. సామాన్య భక్తులు స్వామిని దర్శించుకోవడానికి సుమారు 3 గంటల సమయం పట్టింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సొసైటీలకు సూపర్‌వైజర్లు

జిల్లాలో 90 మందికి బాధ్యతలు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: సహకార సంఘాల లావాదేవీలకు ఇబ్బందులు లేకుండా ఆ శాఖ ఉన్నతాధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. తమ డిమాండ్ల సాధనకు కొన్నాళ్లుగా సహకార సంఘాల ఉద్యోగులు ఆందోళన చేస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా రాష్ట్ర ఐకాస పిలుపు మేరకు డిసెంబరు నుంచి వివిధ దశల్లో ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఉమ్మడి జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పరిధిలోని 258 పీఏసీఎస్‌ల్లో సుమారు 1,100 మంది ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారు. ఉద్యోగుల ఆందోళన కారణంగా సహకార సంఘాల్లో లావాదేవీలు, ఇతర కార్యకలాపాలకు ఇబ్బందులు తలెత్తకుండా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. జిల్లాలో 90 సూపర్‌వైజర్లను ఏర్పాటు చేశారు. ఒక్కో సూపర్‌వైజర్‌కు రెండు నుంచి మూడు సొసైటీలను అప్పగించనున్నారు. వీరంతా అక్కడి కార్యకలాపాలు, ఇతర వ్యవహారాలను పర్యవేక్షించనున్నారు.

సహకారం లేక.. వదిలేశారా..

నిరుపయోగంగా జీసీసీ కారం మిల్లు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: మన్యం గ్రామాల్లోని గిరిజన రైతుల నుంచి ఎండుమిర్చి కొనుగోలు చేసి కారం తయారు చేసి విక్రయించడం ద్వారా ఆదాయంతోపాటు.. పలువురు గిరిజనులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో గిరిజన సహకార సంస్థ (జీసీసీ) బుట్టాయగూడెంలో ఏర్పాటు చేసిన కారం మిల్లు నిరుపయోగంగా ఉంది. యూనిట్‌ను నిర్వహణలోకి తీసుకొచ్చేందుకు అధికారులు ఎవరూ పట్టించుకోక ఈ పరిస్థితి నెలకొంది.

పరీక్షకే పరిమితం.. కారం మిల్లు యూనిట్ ఏర్పాటు పనులు ఏడాదిన్నర కిందట చేపట్టారు. స్థానిక వారపుసంతలో జీసీసీకి చెందిన స్థలంలోని పాత భవనంలో మిల్లు నిర్వహణకు సంకల్పించారు. ఇందులోసం ఆ భవనానికి అవసరమైన మరమ్మతులు చేసి, చుట్టూ ప్రహరీ, ఆవరణలో ప్లాట్‌ఫాం నిర్మించారు. ఎండుమిర్చి కటింగ్, పొడి చేసే, జల్లించే యంత్రాలు అమర్చారు. ప్రత్యేకించి విద్యుత్తు పరివర్తకాన్ని ఏర్పాటు చేశారు. ఆ పనులకు సుమారు రూ.25 లక్షలకు పైగా వెచ్చించారు. 1, 2 సార్లు మిల్లు ఆడించి యంత్రాల పనితీరు పరీక్షించారు.

బుట్టాయగూడెంలో ఏర్పాటు చేసిన మిల్లు

తర్వాత గిడ్డంగి సౌకర్యం, ప్యాకింగ్ యంత్రం లేదంటూ మిల్లింగ్ ఆపేశారు. గిడ్డంగి నిర్మాణం, ప్యాకింగ్ యంత్రం కొనుగోలుకు మరో రూ.25 లక్షలు అవసరమవుతాయని చెబుతున్నారు. మిల్లు వినియోగంలోకి వస్తే ఇక్కడ తయారు చేసిన కారం ప్యాకెట్లను ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలకు కూడా సరఫరా చేయవచ్చు. ప్రస్తుతం జీసీసీ ద్వారా ఎండుమిర్చిని కొనుగోలు చేసి, అవసరమైన సామగ్రిని ఇచ్చి బయట మిల్లుల్లో కారం ఆడించి ప్యాకింగ్ చేసి జీసీసీ బ్రాండ్‌తో విక్రయిస్తూ వ్యాపారాన్ని సాగిస్తున్నారు. మిల్లును వినియోగంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని జీసీసీ కేఆర్‌పురం శాఖ ఇన్‌ఛార్జి మేనేజర్ వెంకట రాజయోగి తెలిపారు.

(c) eenadu

EENADU Classifieds

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

WATER PROOFING

తరుణ్ స్లాబ్ లీకేజీ వర్క్స్ ★25 సం॥ల అనుభవం ★5 సం॥ల గ్యారంటీతో వర్క్స్ ★బాత్‌రూమ్ లీకేజీకి గ్రౌటింగ్ ఎపాక్స్. ✆ 9494002285, 9951607504.

FINANCIAL SERVICES

ఉద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులు, వ్యాపారస్థులకు కేవలం 1రూ వడ్డీతో 5 లక్షల వరకు రుణాలు. నోట్: సిబిల్ స్కోర్ బాగా ఉండవలెను. Contact: 90002 54511.

HOME NEEDS

PEST CONTROL

తరుణ్ పెస్ట్ ★25సం॥ అనుభవం, 5సం॥ గ్యారంటీ ★వాసనలేని, మరకలుపడని బేయర్‌కెమికల్స్ ★ చెదలు, బొద్దింకల నివారణ. 9494002285, 9951607504

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్లబాలాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 9399955545.

FLAT FOR SALE

ఏలూరు అశోక్‌నగర్ మహాలక్ష్మీ డివైన్‌లో వెస్ట్‌ఫేస్‌గల 2BHK ఫ్లాట్ అన్ని వసతులతో అమ్మకమునకు కలదు. ✆ 97045 20535.

ఏలూరు శ్రీరామ్‌నగర్ 9 వ రోడ్ భారత్ రెసిడెన్సీ శ్రీశ్రీ అపార్ట్‌మెంట్స్ 1400 SFT వెస్ట్‌ఫేస్ 3BHK అన్ని వసతులతో అమ్మకము. ✆ 94908 32541.

ఏలూరు తంగెళ్ళమూడి వంతెన దగ్గర నిర్మాణంలో ఉన్న తూర్పు ఫేస్ 2BHK, 1BHK ఫ్లాట్స్ బుకింగ్ జరుగుచున్నవి. 80% లోన్ సౌకర్యం. ✆ 93934 33333.

ఏలూరు ఆశ్రమం దగ్గర పిచ్చుకల నాగేశ్వరరావు వెంచర్ మహీ మెన్షన్‌లో 2BHK 1300 sft ఫ్లాట్ అమ్మకం. ✆ 94401 88188, 95539 66666.

ఏలూరు ఆశ్రమం దగ్గర పిచ్చుకల నాగేశ్వరరావు వెంచర్‌లో సూర్యరెసిడెన్సీ 3BHK 2040 SFT అపార్ట్‌మెంట్స్ అమ్మకం. 94401 88188-95539 66666

భీమవరం ASRనగర్‌లో కళ్యాణ్ రెసిడెన్సీ, 4th ఫ్లోర్, 2BHK, 1175sft, కార్ పార్కింగ్ Flat తో అమ్మబడును. శ్రీనివాస్: 9849179618

T.P.గూడెం సుబ్బారావుపేట, వెంకట్రామ & కో టవర్స్ నందు 2 బెడ్‌రూమ్ పుల్లీ ఫర్నిచర్ గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లాట్ (విత్) కార్ పార్కింగ్ అమ్మకము. ✆ 93464 74893.

ఏలూరు- శాంతినగర్ మెయిన్‌రోడ్, ఆంజనేయస్వామి గుడి వద్ద 3 BHK 1400 Sft, E F ఫ్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 82476 32961.

HOUSE FOR SALE

ఏలూరు సత్రంపాడు MRC కాలనీకు ఆనుకొని వెంకటకృష్ణ నగర్‌లో ఈస్ట్, వెస్ట్, నార్త్ ఫేస్‌గల ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ అమ్మకమునకు కలవు. ✆ 90598 45535, 90595 24018.

తాడేపల్లిగూడెం సుబ్బారావుపేట, D.S. చెర్వు దగ్గర 1000 చ॥గ॥ స్థలంతో కూడిన ఇల్లు అమ్మబడును. ఉత్తరం, పడమర, తూర్పు రోడ్ కలదు. ✆ 97010 37775, 73966 22137.

భీమవరం- విస్సాకోడేరు బస్‌స్టాప్ ప్రక్కన 240 చ.గ. తూర్పు ఫేసింగ్ 3 ఫ్లోర్ బిల్డింగ్ అన్ని వసతులతో అమ్మబడును. కాంటాక్ట్: 83176 66850.

భీమవరం శ్రీనివాస్ సెంటర్ దగ్గరలో బండారు మల్లికార్జునరావు గారి వీధిలో 72 గజములలో G+2 బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 98499 98018.

భీమవరం వర్మ హాస్పటల్‌కు అతి దగ్గరలో 203 చ॥గ॥ నివాస వసతి గల పెంకుటిల్లు అమ్మకమునకు కలదు. Cell No: 98499 98018.

ప॥గో॥ జిల్లా తణుకు లక్ష్మీగణేష్ నగర్ రోడ్ నెం॥ 15B లో 168 చ॥గ॥లో 2BHK బిల్డింగ్ అమ్మకానికి కలదు. Cont: 95504 56565.

LAND FOR SALE

సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా - 15 ఎకరాల కొబ్బరి తోట, 2 బోర్లు, డ్రిప్, NH-16 కి దగ్గరలో, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సంప్రదించవలసిన కాంటాక్ట్ నెంబర్: 9704322999, 7337228262.

కృష్ణాజిల్లా మల్లవల్లి A.P. ఇండస్ట్రియల్ ఫుడ్‌పార్క్‌కు ఆనుకుని 6 ఎకరములు ఆదాయం వచ్చు మామిడితోట అమ్మకము. కాంటాక్ట్: 98483 16161.

ఏలూరు దుగ్గిరాల NH ఫేసింగ్ 2 1/2 ఎ॥ కమర్షియల్ ల్యాండ్ & అశోక్‌నగర్ ఆయుష్ హాస్పిటల్ దగ్గర N/S రోడ్స్‌తో 2400 చ॥గ॥లు అమ్మకం. ✆ 92969 57239.

బొమ్మిడి గ్రామం, ఉంగుటూరు మండలం, బాదంపూడి సమీపాన 4.5 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకం. Cont: 97010 37775, 73966 22137.

తాడేపల్లిగూడెం దగ్గరలో 10 ఎకరాల పామాయిల్ తోట (పొలము) అమ్మకం మరియు తాడేపల్లిగూడెంలో 300 చ॥గ॥ దక్షిణ ఫేసింగ్ స్థలము అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర: ✆ 97042 01159, 95153 24369.

PLOT FOR SALE

ఏలూరు అమీనాపేట NGO's కాలనీ 1 వ రోడ్డులో సౌత్‌ఫేస్ గల 630 చ॥గ॥ స్థలము అమ్మబడును. ✆ 97045 20535.

ఏలూరు RRపేట, మాగంటివారి వీధిలో 600 చ॥గ॥ల తూర్పు ఫేస్ స్థలము (కొలతలు 60x90) అమ్మబడును. ✆ 99082 44621, 87904 61025.

ఏలూరు, పడమర వీధి, అంబికా థియేటర్ సెంటర్ నుండి వెంకటేశ్వర స్వామి గుడివైపు 114 గ॥ తూర్పుఫేస్ కమర్షియల్ స్థలము అమ్మకం. 78339 97777.

ఏలూరు- కొత్తపేట దాసరివారి వీధిలో 158 చ॥గ॥ స్థలం తూర్పుఫేసింగ్ గలది అమ్మకమునకు కలదు. సెల్: 63093 70495, 77939 74822.

ఏలూరు నిమ్మకాయల యార్డ్ SMR ఇంటి దగ్గర ప్లాట్‌నెం. 183 240 చ॥గ॥ ఇంటి నిర్మాణమునకు అనువైన స్థలము అమ్మకము. ✆ 93810 31966.

భీమవరం మున్సిపాలిటీ పరిధిలో మారుతినగర్ layout నందు EF 33 అడుగుల రోడ్డులో 300 గజాల P.No.13,14 లను అమ్మబడును. 94922 93754

తాడేపల్లిగూడెం టీచర్స్ కాలనీలో పడమర ఫేసింగ్ గల 310 చ॥గ॥ ఖాళీ స్థలము అమ్మకమునకు కలదు. సంప్ర: 70135 64949.

కె.సావరం రోడ్డులో భారతీ కాన్వెంట్ ఎదురుగా 262 చ.గ., 500 చ.గ. స్థలాలు అమ్మబడును. వివరాలకు 92472 27391 సంప్రదించండి.

తణుకు- వేల్పూరు రోడ్ కరెంటు ఆఫీసు ఎదుట రామాలయం వీధిలో ద॥ ఫే॥ 230 చ॥గ॥ స్థలం బిల్డింగ్‌తో సహా అమ్మకం. కాంటాక్ట్ సెల్: 92466 56666.

తాడేపల్లిగూడెంలో 515 చదరపు గజముల స్థలము N/F అమ్మకమునకు కలదు. కావలసినవారు సంప్రదించండి. 9491625970 నాగేశ్వర్‌రావు.

నూజివీడు, గాంధీనగర్, రొట్టెల కంపెనీ ఎదురుగా సౌత్/వెస్ట్ కార్నర్ 500చ॥గ॥ కాంపౌండ్ వాల్ కట్టిన స్థలం అమ్మబడును. ✆ 79895 82124, 89190 50128.

ఏలూరు తంగెళ్ళమూడి లూనాని నగర్‌లో 225 చ॥గ॥ ఈస్ట్‌ఫేసింగ్ మరియు 266 చ॥గ॥ వెస్ట్‌ఫేసింగ్ DTCP లేఅవుట్ గల స్థలములు అమ్మబడును. ✆ 96182 66166, 99856 49535.

ఏలూరు జంగారెడ్డిగూడెం రోడ్డులో భీష్మపురి కాలనీలో నార్త్, వెస్ట్ కార్నర్ బిట్టు ప్లాటు నెం- C5 350 చ॥గ॥ స్థలము అమ్మకము. ✆ 91827 96629.

ఏలూరు ఇంద్రకీలాడెం సెంటర్ శుభం పంక్షన్‌హాలు ఎదురు మెయిన్ రోడ్డుకి 2వ బిట్టు 160, 160 (320) చ॥గ॥ స్థలము అమ్మకము. ✆ 98485 33799.

ఏలూరు శ్రీరామ్‌నగర్ 4వ రోడ్డు మెయిన్ రోడ్డుకి 3వ బిట్టు 200 చ॥గ॥ (30X60) వెస్ట్‌ఫేస్ స్థలము అమ్మబడును. కాంటాక్ట్: ✆ 94413 89459.

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం గ్రామం అశ్వారావుపేట రోడ్డు వినాయక గుడి సమీపాన 252 గ॥ ఖాళీ స్థలము అమ్మకము. ✆ 8341566298, 9441149911

తూ.గో.జిల్లా రావులపాలెం దగ్గర ఆత్రేయపురంలో తూర్పుఫేసింగ్ 638 చ॥గ॥ (33అ x 174 అ) స్థలం అమ్మబడును. ✆ 8019185145, 9393872125

ఏలూరు పవరుపేట నార్ని వీరేశలింగం వీదిలో గుడి దగ్గర (74 x 12) సు. 100 గ॥ పడమర ఫేస్ స్థలం అమ్మకమునకు కలదు. ✆ 92462 17749.

భీమవరం PP రోడ్, భారతీయ విద్యాభవన్ స్కూల్ దగ్గరలో 200 చ॥గ॥ స్థలం ఫెన్సింగ్‌తో ఉన్నది. అమ్మకమునకు కలదు. సెల్: 9392122526.

ఏలూరు N.R.పేట స్థలము అమ్మకము
జాన్ వీధి, సిరి హాస్పటల్ ప్రక్కన కార్నర్ బిట్టు 500 చ॥గ॥ స్థలము (క్లియర్ టైటిల్)తో అమ్మకము
✆ 94906 11223

COMMERCIAL SPACE FOR SALE

కమర్షియల్ పొలము అమ్మకము
ఏలూరు- దొండపాడు దత్తాశ్రమము ఇన్ గేట్ ఎదురు రోడ్డులో టేకు తోట గల 1 ఎకరము కమర్షియల్ పొలము అమ్మకము.
✆ 94906 11223

LEASE

ఏలూరు శనివారపుపేట రోడ్ దత్తాశ్రమం దగ్గర కోళ్ళ ఫారములు, గేదెల ఫారములు అన్ని వసతులు గలవి లీజుకు ఇవ్వబడును. సంప్రదించండి: ✆ 99498 65108

WANTED

పొలము కావలెను. ★విజయవాడ నున్న వెస్ట్ బైపాస్‌ని ఆనుకొని మరియు బందరురోడ్డు, గొల్లపూడి, తాడేపల్లికి దగ్గరలో వెంచర్స్‌కు అనువైన 3ఎకరములు నుండి 5ఎకరముల పొలము కావలెను. సంప్ర ✆ 91339 79997

AGRICULTURE LANDS

వెస్ట్ గోదావరి జిల్లాలోని పెదవేగంలో 2.22 ఎకరాల పొలం అమ్మబడును. ఎకరం రూ.55 లక్షలు. ఫోన్ : 9502484814

TO LET

ఏలూరు- సత్రంపాడు సెంటర్‌లో 3 బెడ్‌రూములు అపార్ట్‌మెంట్ ఫ్లాటు అన్ని వసతులతో అద్దెకు ఇవ్వబడును. కాంటాక్ట్: 81066 42274.

COMMERCIAL

Commercial Space for Rent. 1175 + 1175 (Total : 2350 Sft.), Main Road, Tanuku, Contact Cell: 98491 95699, 93925 85699.

ఏలూరు శనివారపుపేట సొసైటీ బ్యాంక్ ప్రక్కన మెయిన్‌రోడ్‌కు ఆనుకుని G+1 కమర్షియల్ బిల్డింగ్ వ్యాపార సంస్థలకు అద్దెకు. ✆ 99700 00901.

భీమవరంలో రన్నింగ్‌లో ఉన్న అన్ని వసతులు కలిగి మెయిన్ రోడ్‌లో ఉన్న లాడ్జి అద్దెకు ఇవ్వబడును. ✆ 89853 11167.

భీమవరం బైపాస్ రోడ్‌లో SR కాలేజ్ ఎదురుగా ఉన్న బెంగళూరు బేకరి షాపు, గొడౌన్ మరియు ప్రక్క షాపు అద్దెకు కలవు. కాంటాక్ట్: 98495 34774.

JOBS

Wanted A/C Technicians, Assistants & Helpers. Qlf : ITI /10th/Inter. Exp & Freshers are preferable. ✆ 9494992999, 9392444199

Required Accountant Cum Computer Operator with Tally Knowledge for Reputed NGO Rides to work in Nuzvid, Eluru Dist. ✆ 96037 44555, Mail: noblenagesh@gmail.com

ప్రతి గ్రామంలో డెలివరి కొరియర్ పిక్ అప్ పాయింట్ ఏజెంట్ I.D. & ATM ఫ్రాంచైజీలు ఇవ్వబడును. ✆ 63022 77336 (10 AM to 6 PM).

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

అబిడ్స్ నందు గల హోటల్ గీతాంజలి కొరకు రూమ్ బాయ్స్ మరియు హౌసెకీపింగ్ లేడీస్ కావలెను. సంప్రదించండి: 9908137666.

భీమవరంలోని శ్రీరాంపురం ఏరియాలో ఇంస్టామార్ట్‌లో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ కావలెను. శాలరీ 18000+EPFO+ESI. ✆9885295999, 9885287999.

పౌల్ట్రీ ఫారమ్స్‌లో పనిచేయుటకు షెడ్ సూపర్‌వైజర్లు కావలెను. (అర్హత: 10thపాస్). వివరాలకు: 94910 37194 చిరునామా: లీలానగర్‌గ్రామం, నూజివీడు-విస్సన్నపేట రోడ్డు

విజయవాడ అన్నదానంలో శాఖాహార వంటచేయుటకు అనుభవంగల వంటమేస్త్రీ కావలెను. హిందువులు మాత్రమే. వంటసమయం: 5AM to 7PM ✆9100427894

హైదరాబాద్‌లో 24గ॥ ఇంటివద్దనే ఉంటు ఇంటిపని లేదా బేబీకేర్ చేయడానికి 50సం॥లోపు మహిళ కావాలి. జీతం+భోజన వసతి డైరెక్ట్ జాబ్ ✆ 7989713892

తాడేపల్లిగూడెంలో శ్రీ బాలాజీ ఏజన్సీస్ నందు కంప్యూటర్ డేటా ఎంట్రీ ఆపరేటర్, ఆఫీస్ స్టాఫ్ (క్లర్క్) M/F కావలెను. ✆ 93464 74893.

SBI బ్యాంక్‌లో CSE (కస్టమర్ సపోర్ట్ స్టాఫ్) కావాలి. (బౌట్ సోర్సింగ్ జాబ్) Qlf: డిగ్రీ B.Tech, MBA. Age: 30 లోపు. M/F ✆ 8121847899.

ఐస్‌క్రీం తయారు చేయడంలో 40 సంవత్సరాల అనుభవం గల సంస్థతో కలిసి పనిచేయడానికి ఉభయ గోదావరి, వైజాగ్, ప్రకాశం జిల్లాలలో డిస్ట్రిబ్యూటర్స్ & ఐస్‌క్రీమ్ పుష్‌కార్టు డిస్ట్రిబ్యూటర్స్ & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 98485 10168.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి, భో.జీ. 20K. ✆ 99120 11499, 99120 11899

FACULTY/ TEACHERS

Wanted faculty Urgently Required Maths Faculty for IPE & JEE Mains. Contact: 86390 45758.

SECURITY GUARDS

ఏలూరు సత్రంపాడు, వట్లూరు, తాడేపల్లిగూడెంలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. లోకల్ వారికి మాత్రమే. ✆ 93927 11998, 08812-235528.

భీమవరంలోని AVR బజాజ్ ఆటో షోరూం నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Contact: 9701495202, 8886631234

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమర్‌నాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 4.90 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS

ప్రగతి ప్రదాత శివవర్మ

రూ.3 కోట్ల విలువైన పనులు ప్రారంభం

శిలాఫలకం ఆవిష్కరించిన ఉప సభాపతి రఘురామ, ఏపీఐఐసీ ఛైర్మన్ రామరాజు, కలెక్టర్ నాగరాణి, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మ, దాత శివవర్మ, మాజీ ఎమ్మెల్యే అనంతవర్మ

ప్రాతళ్లమెరక (కాళ్ల), న్యూస్‌టుడే: ప్రగతి ప్రదాత శివవర్మ అని ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు అన్నారు. కాళ్ల మండలం ప్రాతళ్లమెరకలో విజయలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ 30వ వార్షికోత్సవం సందర్భంగా రూ.3 కోట్లతో పూర్తి చేసిన పలు అభివృద్ధి పనులను కలెక్టర్ నాగరాణి, బాపట్ల ఎమ్మెల్యే వేగేశ్న నరేంద్రవర్మ, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, బాపట్ల మాజీ ఎమ్మెల్యే మంతెన అనంతవర్మలతో కలిసి శనివారం ప్రారంభించారు. రఘురామ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి వెనుక ట్రస్ట్ అధ్యక్షుడు వేగిరాజు శివవర్మ కృషి ఎంతో ఉందన్నారు. శివవర్మను ఆదర్శంగా తీసుకుని అన్ని గ్రామాల్లో దాతలు ముందుకు రావాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు. ఇక్కడ ప్రగతి చూసి తన గ్రామానికి కూడా సేవ చేయాలనే ఆలోచన వచ్చిందని బాపట్ల ఎమ్మెల్యే వేగేశ్న నరేంద్రవర్మ అన్నారు. ముందుగా రూ.కోటి వ్యయంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల వ్యవస్థ, మంచినీటి పైపులైను, మైక్రోఫిల్టర్, రూ.1.25 కోట్లతో మురుగునీటి పారుదల, రూ.50 లక్షలతో చినపేట మంచినీటి చెరువు సంరక్షణ గోడ, వాకింగ్ ట్రాక్, సీసీ రహదారులు, రూ.25 లక్షలతో వత్సవాయి రాధామణి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, వత్సవాయి సూర్యనారాయణరాజు ప్రజా వైద్యశాల పునఃప్రారంభం, అంబులెన్స్‌ను సంయుక్తంగా ప్రారంభించారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న వేగిరాజు శివవర్మ, సుజాత దంపతులను అభినందించారు. రాత్రి గ్రామస్థులకు భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచి కంతేటి ఉషశ్రీనివాసరాజు, కంతేటి వెంకటరాజు, మంతెన పెద నర్సింహమూర్తిరాజు పాల్గొన్నారు.

పారా బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు రేపు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: స్థానిక ఇండోర్ స్టేడియంలో ఈ నెల 23న పారా బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పారా క్రీడా సంఘ అధ్యక్షుడు జాకబ్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 25, 26 తేదీల్లో విజయనగరంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. మరిన్ని వివరాలకు 91821 38499 నంబరును సంప్రదించాలని పేర్కొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)
వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206 చికెన్ స్కిన్‌లెస్ - 234.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశివాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - సా॥ 7
హ్యాష్ ట్యాగ్	సా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

హ్యాండ్‌బాల్ జట్టుకు ఎంపిక

విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న కళాశాల ప్రతినిధులు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక సీఆర్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో శుక్ర, శనివారాల్లో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధి లోని కళాశాలల క్రీడాకారులకు అంతర్ జిల్లాల హ్యాండ్‌బాల్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహించారు. సీఆర్ఆర్ విద్యా సంస్థల కార్యదర్శి ఎంబీఎస్‌వీ ప్రసాద్ పోటీలు ప్రారంభించారు. మొత్తం 12 జట్లు పాల్గొన్నాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను అంతర కళాశాలల జట్టుకు ఎంపిక చేశారు. విజేతలను కరస్పాండెంట్ విష్ణుమోహన్, ప్రధానాచార్యుడు రామరాజు, నన్నయ విశ్వవిద్యాలయం క్రీడల విభాగం సహాయ కార్యదర్శి మూర్తి తదితరులు అభినందించారు.

విచారణలో జాప్యం వద్దు : ఏఎస్పీ

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: వివిధ కేసుల్లో సాక్షులను త్వరితం న్యాయస్థానంలో హాజరుపరచి.. విచారణలో జాప్యం జరగకుండా చూడాల్సిన బాధ్యత కోర్టు మానిటరింగ్ సెల్ సభ్యుల దేనని ఏఎస్పీ నక్కా సూర్యచంద్రరావు అన్నారు. స్థానిక జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయ సమావేశ మందిరంలో కోర్టు మానిటరింగ్ సభ్యులతో శనివారం ఆయన సమావేశమయ్యారు. మానిటరింగ్ సిబ్బంది పని తీరుపై ఆరా తీశారు. ఏఎస్పీ మాట్లాడుతూ.. నేరస్థులు శిక్ష నుంచి తప్పించుకోకుండా, బాధితులకు న్యాయం జరిగేలా సమర్థంగా విధులు నిర్వర్తించాలన్నారు. న్యాయ విచారణలోని కేసుల వివరాలను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. కోర్టు మానిటరింగ్ సీఐ ఎం. సుబ్బారావు, సెల్ సభ్యులు పాల్గొన్నారు.

24న సైక్లింగ్ పోటీలు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: స్థానిక ఇండోర్ మైదానంలో ఈ నెల 24న శాప్ ఆధ్వర్యాన సైక్లింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు డీఎస్‌డీవో ఎస్.ఎ. అజీజ్ తెలిపారు. పద్దెనిమిదేళ్లలోపు బాలబాలికలు అర్హులని.. httpps:///sports.ap.gov.in లో పేరు, వయసు తదితర వివరాలు నమోదు చేయాలన్నారు. ఇక్కడ ఎంపికయ్యే క్రీడాకారులు ఈ నెల 28 నుంచి మార్చి 1 వరకు విజయవాడ వేదికగా నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారన్నారు. మరిన్ని వివరాలకు 94927 01324 నంబరును సంప్రదించాలని ఆయన శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పద్మశ్రీకి వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు

ఖాళీ పోస్టుల భర్తీకి వినతి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: జడ్పీ ఉన్నత పాఠశాలల్లో పాలనా సౌలభ్యం నిమిత్తం జూనియర్, రికార్డ్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక ప్రతినిధులు విజ్ఞప్తి చేస్తున్నారు. స్థానిక కార్యాలయంలో జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. పాఠశాలల్లో జూనియర్, రికార్డ్ అసిస్టెంట్లు లేకపోవడంతో.. జీతాల బిల్లులు, సర్వీస్ రిజిస్టర్లు, స్కాలర్‌షిప్‌లు, ప్రవేశపత్రాల జారీ, ఆన్‌లైన్ నమోదు, మధ్యాహ్న భోజనం వివరాలు, సమావేశాలు, పాఠ్యపుస్తకాల పంపిణీ వంటి పనులన్నీ ఉపాధ్యాయులే నిర్వహించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇంటింటికీ చెత్త సేకరణ వాహనాలు

లింగపాలెం(చింతలపూడి), న్యూస్‌టుడే: పంచాయతీల్లో రోజూ చెత్త సేకరణ వాహనాలు ఇంటింటికీ వెళ్లేలా చూడాలని జడ్పీ సీఈవో శ్రీహరి అన్నారు. లింగపాలెం మండలం తోలేరు గ్రామ డంపింగ్ యార్డులో సంపద తయారీ కేంద్రాన్ని ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపద కేంద్రం ద్వారా నాణ్యమైన ఎరువును తయారు చేసి రైతులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి నిత్యం చెత్త సేకరణ వాహనాలు పనిచేస్తున్నాయా లేదా అని ఆరా తీశారు.

ఆటో బోల్తా.. చోదకుడి మృతి

చింతలపూడి, న్యూస్‌టుడే: ఆటో బోల్తా పడి వ్యక్తి మృతిచెందిన ఘటన లింగపాలెం మండలం ములగలంపాడులో శనివారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై వెంకన్న కథనం మేరకు.. లింగపాలెం మండలం ఆశన్నగూడెం గ్రామానికి చెందిన ఎన్. సోంబాబు(50) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం రాత్రి కూలీలను ములగలంపాడులో దింపి ఇంటికి తిరిగి వస్తుండగా ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో సోంబాబుకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. ఎస్సై వెంకన్న ఘటనా స్థలానికి వచ్చి వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు.

కారు ఢీకొని వృద్ధుడు..

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం మండలం సందాపురంలో శనివారం రాత్రి ఒక కారు ఢీకొని గ్రామానికి చెందిన పాపాల సుబ్బారావు(60) దుర్మరణం పాలయ్యారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుబ్బారావు ఇంటి నుంచి ఒక దుకాణానికి వెళుతుండగా ..కన్నాపురం వైపు నుంచి బుట్టాయగూడెం వైపు వెళుతున్న కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో సుబ్బారావు సుమారు 25 అడుగుల దూరం ఎగిరి పడ్డారు. తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతిచెందారు. కారు డ్రైవర్ కారుతో సహా పరారయ్యారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

బాలికపై మారు తండ్రి లైంగిక దాడి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: బాలికపై లైంగిక దాడికి పాల్పడిన మారు తండ్రిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. నగరంలోని ఓ ప్రాంతానికి చెందిన సందక జగదీశ్ కుమార్ భర్త చనిపోయి ఇద్దరు పిల్లలున్న మహిళను కులాంతర వివాహం చేసుకున్నాడు. ఆమె కుమార్తెపై జగదీశ్‌కుమార్ లైంగిక దాడికి పాల్పడటంతో.. బాధితురాలి తల్లి మహిళా పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దాంతో నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేశారు.

మునగ.. కాసింది విరగ

పెదవేగి మండలం భోగాపురంలోని ఓ ఇంటి ఆవరణలో మునగచెట్టు నిండా కాయలతో కనువిందు చేస్తోంది. కొమ్మకొమ్మకు పైగా కాయలు ఉన్నాయని యజమాని తెలిపారు. కాలువపక్కనున్న ఈ చెట్టుకు ఎటువంటి సస్యరక్షణ చర్యలు చేపట్టలేదన్నారు. - ఈనాడు, పెదవేగి

కెనరా బ్యాంక్ Canara Bank
సిండికేట్ Syndicate
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీస్, డి.నెం.54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మీ అవెన్యూ, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 8331011695, ఇ-మెయిల్ : armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, విజయవాడ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన క్రింద పేర్కొన్న బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్‌ల అధీకృత అధికారిచే లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది.25.03.2026న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం : తేది.25.03.2026, మ॥ 2.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు (అమ్మకం ముగిసే వరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది : 25.03.2026, మ॥ 12.00 గం॥ల లోపు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/ NEFT ద్వారా తేది: 25.03.2026, మ॥ 12.00 గం.లలోగా పొందుపరచి జమ చేయాలి.

ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్నీ ఖాతాలు ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, విజయవాడకు బదిలీ చేయడమైనవి)	ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లలో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ ఋణగ్రహీత: శ్రీ తానంకి శివ వెంకట దుర్గా ప్రసాద్ (మరణించినారు), తండ్రి : టి. సుబ్బారావు, ఋణగ్రహీత లీగల్ వారసులు: శ్రీమతి తానంకి లీలా హారిక (భర్త: లేటు శ్రీ శివ వెంకట దుర్గా ప్రసాద్ తానంకి), శ్రీమతి తానంకి లీలా హారిక (మైనర్ పిల్లలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు) కేరాఫ్ : వద్దీ కాసులు (తండ్రి: పి. రాజు) బకాయి మొత్తం : తేది.17.02.2026 నాటికి రూ.44,63,349.28 పై + వడ్డీ + ఇతర ఖర్చులు	రిజిస్టర్డు గిఫ్ట్ డీడ్ నెం.1968/2019 ప్రకారం లేటు శ్రీ తానంకి శివ వెంకట దుర్గా ప్రసాద్ గారి పేరున కలదు: ఏలూరు జిల్లా, ఏలూరు సబ్ రిజిస్ట్రీ, ఏలూరు మండలం, వెంకటాపురం గ్రామ పంచాయితీ, ఏలూరు బ్లాక్-1, కొత్తూరు వైపు పోవు రోడ్డు, శివ నగర్ వద్ద ఆర్.ఎస్.నెం.282, డి.నెం.13-11/1 లోని 194 చ॥గ॥లు విస్తీర్ణంతో గల ఆర్‌సిసి రూఫ్‌డ్ నివాస భవనం యావత్తు ఆస్తి. హద్దులు: డీడ్ ప్రకారం. పైన తెలిపిన ఆస్తి యొక్క CERSAI Id : 400095545551	రూ. 37.00 లక్షలు	రూ. 3.70 లక్షలు

ఆస్తి తనిఖీ తేది & సమయం : తేది.23.03.2026, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com)లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్ : 8331011695.

బ్యాంకుకు తెలిసిన / తెలియని బకాయిలు / ట్యాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతో పాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల నుండి 50 లక్షల వరకు ఉన్నట్లయితే రూ.25,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసే లోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనలు కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి : మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ (baanknet). వెబ్‌పోర్టల్ : "https://baanknet.com/eauction-psb" , హెల్ప్ డెస్క్ : 7046612345/6354910172/8291220220/ 9892219848/8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది : 17-02-2026, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజినల్ ఆఫీస్, ఆర్.ఆర్.పేట, ఏలూరు, ఏలూరు జిల్లా, ఫోన్ నెం.08812-230938/233227

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన
E-Auction Sale Notice for Sale of Immovable Assets under the Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 read with proviso to Rule 8(6) / Rule 9(1) of the Security Interest (Enforcement) Rules, 2002

సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు / కో -ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన **బకాయి మొత్తము** కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజినల్ ఆఫీస్, ఆర్.ఆర్. పేట, ఏలూరు** వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా ది.13-03-2026న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది.

మెగా ఇ-వేలం తేది & సమయం : 13-03-2026, మ. 12.00 గం. నుండి సా. 05.00 గం. వరకు
బిడ్లు సమర్పించుటకు చివరి తేది : 12-03-2026

కామయ్యపాలెం బ్రాంచి (06451), ఫోన్ నెం.99890 01196

1 ఋణగ్రహీత(లు), కో-అప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) శ్రీమతి మందపాటి కోమలి కోటేశ్వరి @ మందపాటి కోటేశ్వరి, భర్త: మందపాటి పార్థసారథి, అక్కంపేట గ్రామం, జంగారెడ్డిగూడెం మండలం, ఏలూరు జిల్లా. 2) శ్రీమతి మందపాటి పార్థసారథి, తండ్రి: లేటు రామచంద్రరావు, అక్కంపేట గ్రామం, జంగారెడ్డి గూడెం మండలం. ఏలూరు జిల్లా.
బకాయి మొత్తం: తేది.03-04-2021 నాటికి రూ. 41,29,512/- (అక్షరాల నలభై ఒక్క లక్షల ఇరవై తొమ్మిది వేల ఐదు వందల పన్నెండు రూపాయలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఖర్చులు.
స్థిరాస్తి వివరములు : ఆస్తి నెం.ఎ : పశ్చిమ గోదావరి జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం, జంగారెడ్డిగూడెం గ్రామ సమీప డోర్ నెం.24-68 (20-6-15), ఆర్.యస్.నెం.283/1 లోని 331.50 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ రెసిడెన్షియల్ స్థలము శ్రీ మందపాటి కోమలి కోటేశ్వరి @ మందపాటి కోటేశ్వరి గారికి చెందిన ఆస్తినకు హద్దులు : తూర్పు : లంకా లలితాదేవి గారి స్థలము - 57 అడుగులు, దక్షిణం : వీరంకి రాజు గారి 45.6 అడుగులు స్థలము, పడమర : 4 గజములు వెడల్పు 60 అడుగులు రోడ్డు, ఉత్తరం : 6 గజములు వెడల్పు 56.6 అడుగులు రోడ్డు.
ఆస్తి నెం.బి : పశ్చిమ గోదావరి జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం, జంగారెడ్డిగూడెం గ్రామ సమీప డోర్ నెం.24-68 (20-6-16), ఆర్.యస్.నెం.283/1 లోని 125.00 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ రెసిడెన్షియల్ స్థలము శ్రీ మందపాటి కోమలి కోటేశ్వరి @ మందపాటి కోటేశ్వరి గారికి చెందిన ఆస్తినకు హద్దులు : తూర్పు : సొంత స్థలము-51 అడుగులు, దక్షిణం : నున్న కృష్ణారావు గారి ఇల్లు - 21.1 అడుగులు, పడమర : మందపాటి కోమలి కోటేశ్వరి గారి 51 అడుగులు స్థలము, ఉత్తరం : 6 గజములు వెడల్పు మార్గము-22.1 అడుగులు.
ఆస్తి నెం.సి : పశ్చిమ గోదావరి జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం, జంగారెడ్డిగూడెం గ్రామ సమీప డోర్ నెం.24-68 (20-6-17), ఆర్.యస్.నెం.283/1 లోని 96.00 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ రెసిడెన్షియల్ స్థలము శ్రీ మందపాటి కోమలి కోటేశ్వరి @ మందపాటి కోటేశ్వరి గారికి చెందిన ఆస్తినకు హద్దులు : తూర్పు : కొంచాడ చాముండేశ్వరి గారి స్థలము-51 అడుగులు, దక్షిణం : నున్న కృష్ణారావు గారి ఇల్లు - 21.1 అడుగులు, పడమర : సొంత స్థలము- 51 అడుగులు, ఉత్తరం : 6 గజములు వెడల్పు మార్గము - 14 అడుగులు.
(గమనిక : ఆస్తి నెం.1 యొక్క మొత్తం విస్తీర్ణం : 552.50 చ.గ.లు)
రిజర్వు ధర : రూ.63,50,000/- ధరావత్తు (10%) : రూ.6,35,000/- బిడ్ పెంపుదల : రూ.65,000/-

ఆస్తి నెం.2 : పశ్చిమ గోదావరి జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం, జంగారెడ్డిగూడెం గ్రామ సమీప డోర్ నెం.24-21 (20-6-18), ఆర్.యస్.నెం.133 లోని 54.00 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ రెసిడెన్షియల్ స్థలము శ్రీ మందపాటి కోమలి కోటేశ్వరి @ మందపాటి కోటేశ్వరి గారికి చెందిన ఆస్తినకు హద్దులు : తూర్పు : కురెళ్ళ వరలక్ష్మి మరియు రాంబాబు గార్ల స్థలము మరియు ఇల్లు - 16 అడుగులు, దక్షిణం : బండారు గంగరాజు గారి స్థలము-35.6 అడుగులు, పడమర : బుట్టాయిగూడెం రోడ్డు - 12 అడుగులు, ఉత్తరం : కురెళ్ళ వరలక్ష్మి మరియు రాంబాబు గారి స్థలము మరియు షాపులు - 34 అడుగులు.
(గమనిక : సదరు ఆస్తి బ్యాంకు వారి లాంఛనాత్మక స్వాధీనంలో ఉన్నది)
రిజర్వు ధర : రూ.14,90,000/- ధరావత్తు (10%) : రూ.1,49,000/- బిడ్ పెంపుదల : రూ.15,000/-

2 ఋణగ్రహీతలు /కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1) శ్రీ మందపాటి పార్థసారథి, తండ్రి : లేటు రామచంద్రరావు, అక్కంపేట గ్రామం, జంగారెడ్డిగూడెం మండలం, ఏలూరు జిల్లా, ఆం.ప్ర.-534447. 2) శ్రీమతి మందపాటి కోమలి కోటేశ్వరి @ మందపాటి కోటేశ్వరి, భర్త: మందపాటి పార్థసారథి, అక్కంపేట గ్రామం, జంగారెడ్డి గూడెం మండలం. ఏలూరు జిల్లా, ఆం.ప్ర. -534447
బకాయి మొత్తం: తేది.03-04-2021 నాటికి రూ.45,51,390/- (అక్షరాల నలభై ఐదు లక్షల యాభై ఒక్క వేల మూడు వందల తొంభై రూపాయలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఖర్చులు
ఆస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం, జంగారెడ్డిగూడెం గ్రామ సమీప డోర్ నెం.16-1-3, ఆర్.యస్.నెం.133 లోని 390 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ రెసిడెన్షియల్ స్థలము ఋణగ్రహీత శ్రీ మందపాటి పార్థసారధి గారికి చెందిన ఆస్తినకు హద్దులు : తూర్పు : కురెళ్ళ వరలక్ష్మి మొదలగు వారి 65 అడుగులు స్థలము, దక్షిణం : పంచాయితీ రోడ్డు-53 అడుగులు, పడమర : బండారు గంగరాజు, ఎమ్.కోమలి కోటేశ్వరి మొదలగు వారి 65 అడుగులు స్థలము మరియు ఇల్లు, ఉత్తరం : తటవర్తి చలమయ్య గారి ప్రహారీ గోడ - 55 అడుగులు.
(గమనిక : సదరు ఆస్తి బ్యాంకు వారి లాంఛనాత్మక స్వాధీనంలో ఉన్నది)
రిజర్వు ధర : రూ.59,90,000/- ధరావత్తు (10%) : రూ.5,99,000/- బిడ్ పెంపుదల : రూ.60,000/-

తంగెళ్ళమూడి బ్రాంచ్ (21731) ఫోన్ నెం. : 80088 03311

3 ఋణగ్రహీతలు /కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1) మారిశెట్టి రాంబాబు, తండ్రి : మారిశెట్టి సత్యనారాయణ, ఇంటి నెం.3-124/1, రామసింగవరం, పెదవేగి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534450. 2) శ్రీమతి మారిశెట్టి గీతా వెంకట లక్ష్మి, భర్త : మారిశెట్టి రాంబాబు, ఇంటి నెం.3-124/1, రామసింగవరం, పెదవేగి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా- 534450.
బకాయి మొత్తం: తేది.20-02-2026 నాటికి రూ.14,68,559.70 పై. (అక్షరాల పద్నాలుగు లక్షల అరవై ఎనిమిది వేల ఐదు వందల యాభై తొమ్మిది రూపాయల డెబ్బై పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఖర్చులు
ఆస్తి వివరములు: పెదవేగి మండలం, రామసింగవరం, ఇంటి నెం.3-124/1, ఆర్.యస్.నెం.159 లోని 484.00 చ.గ.లు విస్తీర్ణం గల భూమిలోని రెసిడెన్షియల్ ఇల్లు శ్రీ మారిశెట్టి రాంబాబు, తండ్రి : మారిశెట్టి సత్యనారాయణ, ఏలూరు జిల్లా-534450 వారి పేరున కలదు.
ఆస్తినకు హద్దులు : ఉత్తరం : పుజారి శ్రీనివాస రావు గారి స్థలము, దక్షిణం : ఈ సర్వే నెంబరులోని మారిశెట్టి సత్యనారాయణ గారి మిగిలిన స్థలము, తూర్పు : వెన్నవల్లి రాఘవరావు గారి స్థలము, పడమర : పంచాయితీ రోడ్డు.
(గమనిక : సదరు ఆస్తి బ్యాంకు వారి భౌతిక స్వాధీనంలో ఉన్నది)
రిజర్వు ధర : రూ.17,50,000/- ధరావత్తు (10%) : రూ.1,75,000/- బిడ్ పెంపుదల : రూ.20,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://baanknet.com** మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ : **www.unionbankofindia.co.in** నందు చూడగలరు. అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం అయా బ్రాంచ్ ల నందు సంప్రదించవచ్చు.

తేది : 21.02.2026 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం : ఏలూరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి విరాళం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం సమకూరింది. గుండుగొలనుకు చెందిన పూడి శ్రీరామ్ ఈ విరాళాన్ని ఆలయ కార్యాలయంలో శనివారం జమ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఏఈవో దుర్గారావు దాతను ప్రత్యేకంగా అభినందించి స్వామివారి ప్రసాదాలు, నిత్యాన్నదాన పత్రాన్ని అందజేశారు.

దాతకు పత్రం ఇస్తున్న ఏఈవో దుర్గారావు

అమరావతి శిబిరానికి విద్యార్థిని ఎంపిక

గణపవరం, న్యూస్‌టుడే: రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, ఏపీ ఉన్నత విద్యా శాఖ కమిషనరేట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యమ దారిత్య అభివృద్ధి శిబిరానికి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని మరియమ్మ ఎంపికయ్యారు. కళాశాలలో బీఏ రెండో సంవత్సరం చదువుతున్నారు. గుంటూరు సమీప ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈ నెల 23 నుంచి 27 వరకు జరుగనున్న శిబిరంలో పాల్గొననున్నారు. విద్యార్థినిని ప్రధానాచార్యులు నిర్మలకుమార్, అధ్యాపకులు శనివారం అభినందించారు.

మరియమ్మను అభినందిస్తున్న అధ్యాపకులు

శిథిలమై.. నిరుపయోగమై

నిడమర్రులోని పశువుల ఆసుపత్రి భవనం శిథిలావస్థకు చేరింది. పైకప్పు బీటలువారి పెచ్చులూడుతోంది. చిన్నపాటి వర్షానికే ఉరుస్తోంది. సిబ్బంది, రైతులు ఇబ్బంది పడుతున్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పశు వైద్యాధికారి సందీప్ తెలిపారు. **- న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం**

నెర్రెలిచ్చి.. ప్రమాదం పెంచి

నిడమర్రు మండలం క్రొవ్విడి పేదల కాలనీలో సిమెంటు రహదారి నెర్రెలిచ్చింది. నిర్మాణ సమయంలో గుత్తేదారు నిబంధనలు పాటించకపోవడంతో.. మూణ్నాళ్లకే దెబ్బతింది. రాత్రివేళ ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. **- న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం**

చెత్త నిండి.. రోగాలు దండి

ఏలూరు నగరం అగ్గిమాపక కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహం వెనుక రోడ్డులో చెత్తాచెదారం పేరుకుపోతోంది. పారిశుద్ధ్య సిబ్బంది రోజుల తరబడి వ్యర్థాలు తొలగించడం లేదు. దీంతో దుర్వాసన వస్తుండటంతో.. స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. **- న్యూస్‌టుడే, పవరుపేట(ఏలూరు అర్బన్)**

బాగు చేయక.. శుద్ధి కాక!

నిడమర్రు మండలం పెదనిండ్రకొలనులో రూ.30 లక్షలతో నిర్మించిన మైక్రోఫిల్టర్లు మరమ్మతులకు గురయ్యాయి. వాటిని బాగు చేయకపోవడంతో.. పెదనిండ్రకొలనుతో పాటు మరో అయిదు గ్రామాల ప్రజలు కలుషిత నీరు తాగాల్సి వస్తోంది. **- న్యూస్‌టుడే, నిడమర్రు**

మురుగు పారదు.. దుర్గంధం వీడదు

పెదవేగి మండలం లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాల వద్ద ఉన్న డ్రెయిన్‌లో చెత్తాచెదారం పేరుకుపోయింది. కాలువను నెలలుగా శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వస్తోంది. దోమలు స్వైరవిహారం చేస్తుండటంతో కంటి మీద కునుకు కరవైందని స్థానికులు వాపోతున్నారు. **- న్యూస్‌టుడే, లక్ష్మీపురం(పెదవేగి)**

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ? వెంకటాపురం శివారు పోణంగి రోడ్డులో వీధి దీపాల సౌకర్యం కల్పించలేదు. రాత్రుళ్లు చీకట్లో రాకపోకలు సాగించలేకున్నాం. **- రామనారాయణ**

✔ సమస్యను నగర కమిషనర్ దృష్టికి తీసుకెళ్తాం. ఆయన ఆదేశాలనుసారం వీధి దీపాల సౌకర్యం కల్పిస్తాం. **- పవన్, విద్యుత్తు ఏఈ**

దెందులూరు, న్యూస్‌టుడే: ? దెందులూరు కాలనీలో అంతర్గత రోడ్లు అధ్వానంగా మారాయి. గుంతలు పడిన దారుల్లో రాకపోకలు సాగించలేక పోతున్నాం. **- కృష్ణారావు**

✔ పంచాయతీలో నిధుల లభ్యత మేరకు సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. **- గాయత్రి, పంచాయతీ కార్యదర్శి**

నియంత్రిక ఎత్తు పెంపు

ఈనాడు కథనానికి స్పందన

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: పెదవేగి మండలం రాట్నాలకుంట అంగన్‌వాడీ కేంద్రం సమీప ప్రధాన రహదారి పక్కనున్న విద్యుత్తు నియంత్రిక ఎత్తు ఎట్టకేలకు పెంచారు. 'చేతికందే ఎత్తులో ముప్పు.. కలగాలి కనువిప్పు' శీర్షికన శనివారం 'ఈనాడు'లో కథనం ప్రచురితమైన చిత్ర కథనానికి విద్యుత్తు శాఖాధికారులు స్పందించారు. పరివర్తనంతోపాటు ఫ్యూజు పెట్టెను ఎత్తులో అమర్చారు.

సకాలంలో రేషన్ పంపిణీ: డీఎస్‌వో

దెందులూరు, న్యూస్‌టుడే: కార్డుదారులతో మర్యాదగా మెలుగుతూ.. సకాలంలో రేషన్ పంపిణీ చేయాల్సిన బాధ్యత డీలర్లదేనని డీఎస్‌వో విలియమ్స్ సూచించారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం రేషన్ డీలర్లతో ఆయన సమావేశమై మాట్లాడారు. సమయాల నిర్వహణ, పీడీఎస్ పంపిణీ, నాణ్యత, క్యూఆర్ కోడ్‌తో అభిప్రాయ సేకరణ తదితరాలపై అవగాహన కల్పించారు. 65 ఏళ్లు పైబడిన వృద్ధుల ఇంటికెళ్లి నిత్యావసర సరకులు అందజేయాలని స్పష్టం చేశారు.

నాడు కళకళ.. నేడు వెలవెల!

మూతపడిన ఎస్సీ బాలికల వసతి గృహం

పెదపాడు, న్యూస్‌టుడే: ఒకప్పుడు విద్యార్థినులతో కళకళలాడిన పెదపాడు ఉన్నత పాఠశాల ఆవరణలోని ఎస్సీ బాలికల వసతి గృహం ప్రస్తుతం వెలవెలబోతోంది. గత విద్యా సంవత్సరం 34 మంది విద్యార్థినులుండగా.. ఈ ఏడాది ఒక్కరూ లేరు. ఫలితంగా వసతి గృహానికి మూత వేసేశారు. ఉన్నత పాఠశాల ఆవరణలో 2004లో వసతి గృహాన్ని ప్రారంభించారు. ఇక్కడ వందలాది మంది బస చేస్తూ. . విద్యాభ్యాసం చేసేవారు. క్రమేపీ భవనం శిథిలావస్థకు చేరడంతో.. మూడేళ్ల కిందట ఉన్నత పాఠశాల ఆడిటోరియంలో వసతి కల్పించారు. భారీ హాలులో విద్యార్థినులంతా ఉమ్మడిగా ఉంటూ చదువు కొనసాగించేవారు.

అసభ్య ప్రవర్తనతో..

గతేడాది వసతి గృహం సంరక్షకురాలి కారు డ్రైవర్ విద్యార్థినులపై అసభ్యంగా ప్రవర్తించడం కలకలం రేపింది. కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలను విద్యా సంవత్సరం ముగియగానే ఇళ్లకు తీసుకెళ్లిపోయారు. ఈ ఏడాది ఒక్క విద్యార్థిని వసతి గృహంలో చేరకపోవడంతో ఆడిటోరియం ఖాళీగా దర్శనమిస్తోంది. వసతి గృహం సంరక్షకురాలితోపాటు ఇద్దరు సిబ్బంది రోజూ వచ్చి హాజరు వేసుకొని వెళ్తున్నారు. 'శిథిల భవనాన్ని తొలగించి కొత్తది నిర్మించేందుకు రూ.3 కోట్లు మంజూరయ్యాయి. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఎస్సీ బాలికల వసతి గృహం సంరక్షకురాలు విజయలక్ష్మి తెలిపారు.

ఖాళీగా దర్శనమిస్తున్న ఆడిటోరియం

స్వచ్ఛ గ్రామాల సాధనకు కృషి

ఉంగుటూరు, న్యూస్‌టుడే: స్వచ్ఛ గ్రామాల సాధనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. స్థానిక విడిది కార్యాలయంలో భీమడోలు, నిడమర్రు, గణపవరం మండలాలకు కేటాయించిన స్వచ్ఛ రథాలను శనివారం ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఇళ్లలోని వ్యర్థాలను మురుగు కాలువలు, రహదారుల వెంబడి వేయొద్దని సూచించారు. వాటిని స్వచ్ఛ రథాలొచ్చినప్పుడు ఇస్తే నిత్యావసర అందజేస్తామని పేర్కొన్నారు.

జెండా ఊపి రథాలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మరాజు

26 నుంచి సభ్యత్వ నమోదు.. ఉంగుటూరు: నియోజకవర్గంలో ఈ నెల 26 నుంచి జనసేన అయిదో విడత సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే ధర్మరాజు తెలిపారు. స్థానిక విడిది కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పార్టీ నాయకులు, జన సైనికులు, వీర మహిళలు విధిగా సభ్యత్వం తీసుకోవాలని సూచించారు.

భీమడోలు: స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు శనివారం సందర్శించారు. అక్కడి బయో మెడికల్ వ్యర్థాల తొలగింపు ప్రక్రియను పరిశీలించారు. సీహెచ్‌సీలో స్వచ్ఛత ఎలా ఉందని వైద్యాధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న సేవలపై బంధువులను ఆరా తీశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ సునీత, అభివృద్ధి కమిటీ సభ్యులు సుబ్రహ్మణ్యం, శ్రీనివాసు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న వీరాంజనేయులు

ప్రజలకు మెరుగైన పాలనే లక్ష్యం

భీమడోలు, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ప్రజలకు మెరుగైన పాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన 'ప్రజా దర్బార్'లో గన్ని పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వివిధ శాఖల అధికారులతో అప్పటికప్పుడే ఫోన్‌లో మాట్లాడి.. ఆయా సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరం వీరాంజనేయులు మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వ సమ ప్రాధాన్యమిస్తోందని పేర్కొన్నారు.

పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి కంట్రోలు రూము

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: నగరంలో పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్‌లో కంట్రోలు రూము ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు. నగరంలో చెత్త పేరుకుపోవడం, మురుగు కాలువలు పూడిపోవడం, వీధుల్లో అపరిశుభ్రత తదితర సమస్యలను 94910 41419 నంబరుకు ఫోను చేసి చెప్పొచ్చన్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని శనివారం ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయండి: ఏఎస్పీ

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పది విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని ఏఎస్పీ సూర్యచంద్రరావు అన్నారు. స్థానిక అమీనాపేటలోని సురేశ్ చంద్ర బహుగుణ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శనివారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఏఆర్ ఏఎస్పీ మునిరాజు మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో విద్యాభ్యాసం చేసి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని, మంచి మార్కులతో తల్లిదండ్రులకు పేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు. ఆర్ఎస్సై నరేంద్ర, ప్రధానోపాధ్యాయిని స్రవంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సూర్యచంద్రరావు

వేంకన్నతో పెట్టుకోవద్దు: పత్సమట్ల

ఉంగుటూరు, న్యూస్‌టుడే: కాళ్లకు చెప్పులు, బూట్లు వేసుకొని శాసనమండలిలో వైకాపా సభ్యులు శ్రీవారి ఫొటోలు ప్రదర్శించి మహాపచారానికి ఒడిగట్టారని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు ధ్వజమెత్తారు. స్థానిక విడిది కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలిలో వైకాపా సభ్యుల తీరును ఎండగట్టారు. అధికారంలో ఉన్నప్పుడు చట్ట సభలను బూతులు, వెలికి వేషాల కేంద్రాలుగా మార్చారని మండిపడ్డారు. కలియుగ దైవం వేంకన్నతో పెట్టుకుంటే పుట్టగతులుండవని హెచ్చరించారు. హిందూ సమాజం భావోద్వేగాలను రెచ్చగొట్టేందుకు వైకాపా సభ్యులు ప్రయత్నించడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని భాజపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి శరణాల మాలతీరాణి దుయ్యబట్టారు.

కార్మికులకు పీఎఫ్ సౌకర్యం కల్పించండి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: కార్మిక సంక్షేమ బోర్డు నిధుల నుంచి కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ తదితర సౌకర్యాలు కల్పించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లింగమల్లు శ్రీనివాసరావు, బొజ్జా రామకృష్ణ డిమాండ్ చేశారు. స్థానిక సంఘ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ వర్కర్స్ వెల్ఫేర్ యూనియన్ సమావేశం శనివారం నిర్వహించారు. సహాయ కార్యదర్శి బత్తిన శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ.. బీసీసీ బోర్డులోని కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు అందజేయాలన్నారు. అపరిష్కృత క్లెయిమ్‌లు త్వరితం చెల్లించి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.

ఏలూరు సినిమాలు

అంబిక డీలక్స్	కపుల్ ఫ్రెండ్లీ
అంబిక మినీ	హే బల్‌వంత్
సాయి బాలాజీ	ఆల్ఫా
బాలాజీ	అమరావతికి ఆహ్వానం
సత్యనారాయణ 1	సీతా పయనం
సత్యనారాయణ 2	బూకి
సత్యనారాయణ 3	నవాబ్ కేఫ్
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	మన శంకర వరప్రసాద్ గారు
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	లవ్ స్టోరీ
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	సీతా పయనం
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	ఫంకీ
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	మన శంకర వరప్రసాద్ గారు
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	అనగనగా ఒక రాజు

పెదపాడు: చోదకులకు సూచనలిస్తున్న శ్రీను

శిరస్త్రాణంతో ప్రాణాలకు రక్ష

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించడం ద్వారా ప్రమాద సమయంలో ప్రాణాలకు రక్షగా ఉంటుందని చేబ్రోలు ఎస్సై మామిడాల సూర్యభగవాన్ అన్నారు. స్థానిక టోల్‌గేటు వద్ద శిరస్త్రాణం ధరించని ద్విచక్ర వాహనదారులకు శనివారం కౌన్సెలింగ్ ఇచ్చారు. జరిమానా విధించకుండా శిరస్త్రాణాలు కొనుగోలు చేయించారు.

కలపర్రు(పెదపాడు): రహదారి నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని ఎస్సై ఆర్.శ్రీను కోరారు. కలపర్రు టోల్‌ప్లాజా వద్ద శనివారం వాహన తనిఖీలు చేపట్టారు. శిరస్త్రాణం ధరించకుండా వాహనాలు నడుపుతున్న వారితో హెల్మెట్లు కొనుగోలు చేయించారు.

ఏలూరు గ్రామీణ: వట్లూరు సీఆర్ఆర్ కళాశాల సమీపంలో శనివారం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. శిరస్త్రాణం ధరించని ద్విచక్ర వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మూడో పట్టణ సీఐ కోటేశ్వరరావు, ఎస్సై రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: భీమడోలు మండలం పూళ్లకు చెందిన యువకుడు బొల్లారపు రాజ్‌కుమార్ టీవీ కొనుగోలు చేసేందుకు ఏలూరు సత్రంపాడులోని ఓ బ్యాంకు నుంచి రుణం తీసుకున్నారు. రుణ వాయిదాలు సక్రమంగా చెల్లించకపోవడంతో బ్రాంచి మేనేజర్ వంశీ, రుణ రికవరీ ఎగ్జిక్యూటివ్ హరీష్ పరుష పదజాలంతో రాజ్‌కుమార్‌ను దూషించారు. మనస్తాపానికి గురైన అతడు.. మద్యంలో పురుగు మందు కలుపుకొని తాగాడు. అస్వస్థతకు గురైన అతడిని కుటుంబ సభ్యులు ఏలూరు సర్వజన ఆసుపత్రికి తరలించారు. బాధిత కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆనవాళ్లు కోల్పోయి.. అధ్వానంగా మారిపోయి!

హేలాపురి వాసులకు కరవైన ఆహ్లాదం

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఎత్తైన బుద్ధుడి విగ్రహం.. దాని చుట్టూ నీరు.. ఆహ్లాదకర పరిసరాలు. . ఈ మాట వినగానే.. ఏలూరు నగర వాసులకు ఒకటో పట్టణం గజవెల్లి చెరువులోని బుద్ధా పార్కు గుర్తొస్తుంది. దీనికో ప్రత్యేకత ఉంది. హైదరాబాద్ హుస్సేన్ సాగర్‌తో పోలిస్తే.. ఇక్కడి బుద్ధుడి విగ్రహం ఎత్తు ఎక్కువ. సెలవు రోజులు, వారాంతాల్లో ఇక్కడి నగరవాసులొచ్చి కాసేపు సేదదీరుతుంటారు. ప్రస్తుతం బుద్ధ పార్కు ఉనికి కోల్పోతోంది. విగ్రహం రంగు వెలిసి కళ తప్పుతోంది. ఒకప్పుడు ఛాయాచిత్రాలతో బుద్ధ చరిత్ర, ఇతర విశేషాలతో కళకళలాడిన స్ఫూర్తి గది.. ప్రస్తుతం చెత్త నిండిపోయి కనిపిస్తోంది.

శిథిలమైన మరుగుదొడ్లు

కళావిహీనంగా పరిసరాలు

బుద్ధ పార్కు చుట్టూ నడక దారి అధ్వానంగా మారింది. కట్టడాలపై పిచ్చి మొక్కలు మొలిచి కనిపిస్తున్నాయి. స్వాగత స్తూపం ఒరిగిపోయింది. ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి, ప్లాస్టిక్, ఖాళీ మద్యం సీసాలు దర్శనమిస్తున్నాయి.

నడక దారిలో పోగైన వ్యర్థాలు, ప్లాస్టిక్ సీసాలు

ప్రజలు సేదదీరేందుకు ఏర్పాటు చేసిన బల్లలు దెబ్బతిన్నాయి. మరుగుదొడ్లు ఉనికి కోల్పోయాయి. చిన్నారుల ఆట వస్తువులు పనికిరాకుండా పోయాయి. హేలాపురి ప్రాభవానికి మచ్చుతునకగా విరాజిల్లాల్సిన బుద్ధా పార్కు. . కళావిహీనంగా మారడంపై నగరవాసులు పెదవి విరుస్తున్నారు. ఇకనైనా నగరపాలక సంస్థ అధికారులు స్పందించి పునర్వైభవం తీసుకురావాలని కోరుతున్నారు.

కాంగ్రెస్ కార్యాలయం ముట్టడి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి నరేంద్రమోదీని కాంగ్రెస్ పార్టీ నాయకులు అవమానించడాన్ని వ్యతిరేకిస్తూ.. భాజపా యువమోర్చా జిల్లా అధ్యక్షుడు అదపాక నాగసురేశ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు శనివారం కాంగ్రెస్ జిల్లా కార్యాలయాన్ని ముట్టడించారు. ఆ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. భాజపా జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిశోర్, నాయకులు సుధాకర్ కృష్ణ, కట్నేని కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరి రైతులను ఆదుకోండి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కొబ్బరి కాయల ధరలు పడిపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని ఏపీ కొబ్బరి రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కె.శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. స్థానిక అన్నే భవన్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. . ఏళ్లుగా కొబ్బరి పరిశ్రమ సంక్షోభంలో ఉందని.. తెగుళ్లు, ఇతరత్రా కారణాలతో దిగుబడులు తగ్గిపోయి రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొబ్బరి కాయలకు కనీస ధర, మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరల స్థిరీకరణ నిధి పథకం వర్తింపజేసి.. నాఫెడ్ ద్వారా కొబ్బరి కాయలు కొనుగోలు చేయాలని ఆయన కోరారు.

సామ్రాజ్యవాదంతో దేశానికి ముప్పు: సీపీఎం

భీమడోలు, న్యూస్‌టుడే: సామ్రాజ్యవాదంతో దేశానికి ముప్పు ఏర్పడుతోందని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్.లింగరాజు అన్నారు. భీమడోలులో శనివారం పార్టీ సమావేశం నిర్వహించారు. లింగరాజు మాట్లాడుతూ.. కమ్యూనిస్టు మేనిఫెస్టో విడుదలైన ఫిబ్రవరి 21వ తేదీని రెడ్ బుక్ డేగా జరుపుకొంటున్నట్లు చెప్పారు. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తోందని ధ్వజమెత్తారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమించనున్నట్లు చెప్పారు. నాయకులు రమణారావు, వెంకటకృష్ణారావు, భాస్కరరావు, వెంకటేశ్వరరావు, నాగరాజు, రాంబాబు, వీర్రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కార్యవర్గ సభ్యుడు లింగరాజు

ఏలూరు వన్‌టౌన్: స్థానిక ఆర్ఆర్ పేటలోని స్ఫూర్తి భవన్‌లో శనివారం రెడ్ బుక్ డే సదస్సు నిర్వహించారు. సీపీఐ నగర కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్ అధ్యక్షత వహించారు. నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు డేగా ప్రభాకర్ మాట్లాడుతూ.. దేశంలో అసమానతలు రూపుమాపడానికి, వివక్ష నుంచి విముక్తి పొందడానికి పోరాటాలే శరణ్యమన్నారు. నాయకులు వెంకటేశ్వరరావు, లక్ష్మీఇందిరా, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

అభ్యసన సామర్థ్యాలు పెంచుదాం

ఉంగుటూరు, న్యూస్‌టుడే: జీఎల్ఎఫ్ఎన్ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించి విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంచాలని ఏలూరు డీవైఈవో నిమ్మగడ్డ రవీంద్ర భారతి సూచించారు. బాదంపూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం సముదాయాల సమావేశం నిర్వహించారు. ఎంఈవో-2 సాయిబాబు అధ్యక్షత వహించారు. సముదాయాల ఛైర్‌పర్సన్ పద్మావతి, కార్యదర్శి రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిడమర్రు: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చొరవ చూపాలని ఎంఈవో-2 శేషగిరిరావు అన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన సముదాయ సమావేశంలో ఆయన వంద రోజుల ప్రణాళికపై సమీక్షించారు.

పెదవేగి: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో సముదాయ సమావేశం నిర్వహించారు. తాళ్లూరి వెంకట సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

మధురమైనది మాతృభాష!

వాడవాడలా కార్యక్రమాలు

ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు మండలాల్లో శనివారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏలూరు వైఎంహెచ్ఏ హాల్లో హిందూ యువజన సంఘం ఆధ్వర్యాన తెలుగుతల్లి విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాతృభాష ప్రాముఖ్యంపై సీడీపీసీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, లంకా వెంకటేశ్వర్లు ఉపన్యాసమిచ్చారు. పెదపాడు మండలం అప్పనవీడులో 100 మంది ప్రాచీన, ఆధునిక తెలుగు కవుల చిత్రపటాలను ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రదర్శించారు. గణపవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. భీమడోలు మానస పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. **- న్యూస్‌టుడే బృందం**



ఏలూరు: తెలుగుతల్లి విగ్రహానికి నివాళులర్పిస్తున్న కమిటీ సభ్యులు



దాతకు జ్ఞాపిక అందజేస్తున్న ఉపాధ్యాయులు

పూర్వ విద్యార్థుల తోడ్పాటు అభినందనీయం

భీమడోలు, న్యూస్‌టుడే: చదువుకున్న పాఠశాల సమగ్రాభివృద్ధికి పూర్వ విద్యార్థులు ఆర్థిక తోడ్పాటునివ్వడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు భువనేశ్వరరావు అన్నారు. పూళ్ల ఉన్నత పాఠశాలలో సైకిల్ షెడ్డు ఏర్పాటుకు పూర్వ విద్యార్థి, చెన్నైలో జీఎస్టీ కమిషనర్‌గా పని చేస్తున్న పైడి రామ్‌ప్రసాద్ రూ.2.5 లక్షలు విరాళమిచ్చారు. క్రీడా మైదానంలో మెరక పనులు, నడక దారి అభివృద్ధికి జీఆర్టీ జ్యువెలరీస్ ప్రతినిధి రవికిశోర్ మరో రూ. 5.9 లక్షలు అందజేశారు. దాతలను ఉపాధ్యాయులు సత్కరించి జ్ఞాపిక ప్రదానం చేశారు. పూర్వ విద్యార్థులు శ్రీనివాసరావు, గంగాధరరావు, వెంకన్న, రాము, పీడీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, PUNNAMARAJU VEERA VENKATA SATYANARAYANA S/o Venkata Ramana Rao. However, the name was mentioned as VENKATA SATYANARAYANA P in records of some of my investments. To set right records and consequential actions, this is to confirm PUNNAMARAJU VEERA VENKATA SATYANARAYANA and VENKATA SATYANARAYANA P is one and the same person.

CHANGE OF NAME

I, VENKATA RAMANA SURYA KUMARI PUNNAMARAJU W/O PUNNAMARAJU VEERA VENKATA SATYANARAYANA. However, the name was mentioned as SURYA KUMARI PUNNAMARAJU in records of some of my investments. To set right records and consequential actions, this is to confirm VENKATA RAMANA SURYA KUMARI PUNNAMARAJU and SURYA KUMARI PUNNAMARAJU is one and the same person.

KVB Karur Vysya Bank Smart way to bank

ది కరూర్ వైశ్యాబ్యాంకు లిమిటెడ్

తాడేపల్లిగూడెం బ్రాంచ్, ఇంటి నెం.3-1-5/1, ఇన్‌కంమ్ ట్యాక్స్ ఆఫీస్ ఎదురుగా, కె.యన్.రోడ్, తాడేపల్లిగూడెం, ఆం.ప్ర.-534101. ఫోన్: 08818-222037

ముందస్తు అమ్మకపు నోటీసు

దిగువ వారికి,

(01) శ్రీమతి పత్సమట్ల పద్మావతి, భర్త: శ్రీ పత్సమట్ల శివరామరాజు, ఇంటి నెం.3-74, రాజవీధి, చిననిండ్రకొలను గ్రామం, నిడమర్రు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534406. ...ఋణగ్రహీత కమ్ టైటిల్ హోల్డర్

(02) శ్రీ పత్సమట్ల శివరామరాజు, తండ్రి: శ్రీ పత్సమట్ల నారాయణ రాజు, ఇంటి నెం.3-74, రాజవీధి, చిననిండ్రకొలను గ్రామం, నిడమర్రు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534406 ...హామీదారు

డియర్ సార్ / మేడం,

విషయం : మా చే తేది.04-02-2026న శ్రీమతి పత్సమట్ల పద్మావతి (ఖాతా నెం.1424272000000232) వారి సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనం చేసుకోబడిన సదరు స్థిరాస్తుల అమ్మకం ప్రకటన

క్రింది సంతకందారుడు ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, తాడేపల్లిగూడెం బ్రాంచ్‌కు అధీకృత అధికారిగా దిగువ తెలిపిన విధంగా మీకు నోటీసు ఇవ్వడమైనది.

క్రింది సంతకందారుడు ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, తాడేపల్లిగూడెం బ్రాంచ్‌కు అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం)లోని సెక్షన్ 13 (12) క్రింద లభించిన అధికారాలు వినియోగించుకొని **తేది.13-10-2025న** ఋణగ్రహీతలకు ఒక డిమాండ్ నోటీసు జారీచేయడమైనది మరియు **తేది.25-10-2025న ఈనాడు మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్** ప్రచురించడమైనది. మీరు తీసుకున్న ఋణ బకాయిలు నిమిత్తం నోటీసులో వివరించిన బకాయి మొత్తం **తేది.30.04.2025 నాటికి రూ.1,75,63,255.68 పై. (అక్షరాల ఒక కోటి డెబ్భై ఐదు లక్షల అరవై మూడు వేల రెండు వందల యాభై ఐదు రూపాయల అరవై ఎనిమిది పైసలు మాత్రమే)** క్రెడిట్ సౌకర్యం విషయంలో చెల్లించాల్సిన బకాయిలను, వాటిపై వర్తించే వడ్డీ, యాదృచ్ఛిక ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులను ఆ నోటీసు తేదీ నుండి 60 రోజుల్లోపు చెల్లించాలి. మీరు పైన పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, చట్టంలోని 13(4) నిబంధనల ప్రకారం నిబంధనలలోని 8(1) నిబంధనలతో చదవబడిన అధికారాలను వినియోగించుకుని, సర్ఫేసి చట్టం క్రింద, 2002 కింద షెడ్యూల్ ఆస్తులను **తేది.04.02.2026న స్వాధీనం** చేసుకుని, **ఈనాడు మరియు ది న్యూ ఇండియా ఎక్స్‌ప్రెస్ లలో తేది.06.02.2026న** ప్రచురించారు. నిబంధనలలోని 8(1) మరియు నియమం 8(2)లకు అనుగుణంగా కింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీన నోటీసు జారీ చేశారు.

స్థిరాధారిత ఆస్తిని స్వాధీనం చేసుకునేందుకు అనుగుణంగా, కింద సంతకం చేసిన వ్యక్తి వాటిని విక్రయించాలని ప్రతిపాదిస్తున్నారు. దీని ప్రకారం, నిబంధనలలోని 8(6) నిబంధనల ప్రకారం, పైన పేర్కొన్న స్థిరాస్తిని ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల తర్వాత నిబంధనలలోని 8(5) నిబంధనలో పేర్కొన్న కింది పద్ధతుల్లో దేనినైనా అనుసరించడం ద్వారా విక్రయించాలని మీకు నోటీసు ఇవ్వబడింది: సెక్యూర్డ్ ఆస్తులతో వ్యవహరించే లేదా అటువంటి ఆస్తులను కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్న పార్టీల నుండి కొటేషన్లు పొందడం ద్వారాటీ లేదా

(ఏ) ప్రజల నుండి టెండర్లను ఆహ్వానించడం ద్వారాటీ లేదా

(బి) బహిరంగ వేలం/ఇ-వేలం నిర్వహించడం ద్వారాటీ లేదా

(సి) ప్రైవేట్ ఒప్పందం ద్వారా.

అయితే, మీరు క్రింద పేర్కొన్న విధంగా మొత్తం బకాయిలను చెల్లించవచ్చు:

సౌకర్యం స్వభావం	ఖాతా నెం.	దిగువ తెలిపిన తేది నాటికి బకాయి (రూ.లలో)
Green Card	1424272000000232	తేది.30.04.2025 నాటికి రూ.1,75,63,255.68 పై.

పైన పేర్కొన్న ఋణసౌకర్యానికి సంబంధించి చెల్లించాల్సిన బకాయిలకు సంబంధించి **మొత్తం అక్షరాల ఒక కోటి డెబ్భై ఐదు లక్షల అరవై మూడు వేల రెండు వందల యాభై ఐదు రూపాయల అరవై ఎనిమిది పైసలు మాత్రమే** మరియు వర్తించే వడ్డీ, తదుపరి చర్యలను నిలిపివేయడానికి యాదృచ్ఛిక ఖర్చులు, ఖర్చులు మరియు దానిపై ఛార్జీలు. నోటీసు తేదీ నుండి 30 రోజులలోపు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించడంలో మీరు విఫలమైతే, సంబంధిత వారందరికీ ఉత్తమ ప్రయోజనాల కోసం అవసరమైన పైన పేర్కొన్న పద్ధతుల్లో దేనినైనా అనుసరించడం ద్వారా స్థిరాస్తుల అమ్మకాన్ని కొనసాగించడానికి దిగువ సంతకందారు స్వేచ్ఛగా ఉంటారు.

SARFAESI చట్టం 2002 యొక్క నియమాలు 8(6) ప్రకారం ఈ నోటీసు మీకు జారీ చేయబడిందని దయచేసి గమనించండి.

స్థిరాస్తి వివరములు

షెడ్యూలు-ఎ: (శ్రీమతి పత్సమట్ల పద్మావతి గారి పేరున గల తనఖాచేయబడిన ఆస్తి): ఆంధ్రప్రదేశ్, ఏలూరు జిల్లా (ప్రస్తుతం), పశ్చిమ గోదావరి జిల్లా (మునుపటి), ఉంగుటూరు మండలం, ఉంగుటూరు గ్రామం మరియు పంచాయతీ, వెటర్నరీ హాస్పిటల్ పక్కన, ఆర్.యస్.నెం.1167/1, 1167/2 మరియు 1167/4 ల వద్ద, ఇంటి నెం.1-94 సమీపంలో, 1452 చదరపు గజాల విస్తీర్ణం గల రెసిడెన్షియల్ ఖాళీ భూమి. **హద్దులు : తూర్పు:** పత్సమట్ల సత్య వెంకట శ్రీ హరివర్మ మరియు వెటర్నరీ హాస్పిటల్, **పడమర:** పత్సమట్ల శివ రామరాజు స్థలం, **ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** ప్రభుత్వ స్థలం

షెడ్యూల్-బి: (శ్రీమతి పత్సమట్ల పద్మావతి గారి పేరున గల తనఖాచేయబడిన ఆస్తి) : ఆంధ్రప్రదేశ్, ఏలూరు జిల్లా (ప్రస్తుతం), పశ్చిమ గోదావరి జిల్లా (మునుపటి), ఉంగుటూరు మండలం, ఉంగుటూరు గ్రామం మరియు పంచాయతీ, డా.సుంకవల్లి స్మారక విజ్ఞాన భారతి హై స్కూల్ ప్రక్కన ప్రక్కన, సమీప ఇంటి నెం.1-80, ఆర్.యస్.నెం.1167/4 వద్ద 1288 చదరపు గజాల విస్తీర్ణం గల రెసిడెన్షియల్ ఖాళీ భూమి. **హద్దులు: తూర్పు:** బొమ్మదేవర అనంత పద్మనాభం, **పడమర :** పత్సమట్ల శివ రామరాజు, **ఉత్తరం:** సుంకవల్లి రామ కృష్ణ చౌదరి, **దక్షిణం:** యన్‌హెచ్ రోడ్. ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు వేలం తేదీ మొదలగు పూర్తి వివరాలతో కూడిన ప్రత్యేక వేలం/అమ్మకపు నోటీసు పంపబడుతుంది.

ప్రదేశం : తాడేపల్లిగూడెం
తేది : 21.02.2026

సం/- అధీకృత అధికారి,
ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

(c) eenadu

చింతలపూడి

•చింతలపూడి • పోలవరం

చీకట్లు పోయి.. వెలుగులొచ్చె..!

చింతలపూడి ప్రధాన రహదారి విభాగిని మధ్యలో ఉన్న విద్యుద్దీపాలు పనిచేయకపోవడంతో ఏళ్ల తరబడి ప్రజలు అవస్థలు పడేవారు. కూటమి ప్రభుత్వం చొరవతో రూ.30 లక్షలతో రెండు కిలోమీటర్ల మేర 80 స్తంభాలకు కొత్తగా విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేశామని నగరపంచాయతీ కమిషనర్ రాంబాబు తెలిపారు. దీంతో చీకట్లు తొలగిపోయి విద్యుద్దీపకాంతులతో చింతలపూడి దగదగలాడుతోంది. - ఈనాడు, ఏలూరు, న్యూస్‌టుడే, చింతలపూడి

పంచాయతీ నిధులతో కల్వర్టుల నిర్మాణం

పోలవరంలో నెక్లెస్ బండ్ మార్గంలో..

పోలవరం, న్యూస్‌టుడే: గతంలో పోలవరంలో రూ.16 లక్షలతో కల్వర్టులు, సీసీ డ్రెయిన్ల నిర్మాణం ప్రారంభించినట్లు పంచాయతీ కార్యదర్శి జి.లక్ష్మీనారాయణ చెప్పారు. నాలుగు చోట్ల కల్వర్టుల నిర్మాణం కోసం తీర్మానం చేశారన్నారు. గ్రామంలో నెక్లెస్ బండ్ ఆనుకుని కొన్నిచోట్ల కల్వర్టుల నిర్మాణం చేపట్టారు. వర్షాకాలంలో మట్టి జారి నేరుగా కల్వర్టులపైకి వచ్చే పరిస్థితి నెలకొనడంతో బండ్ ఎక్కి దిగేందుకు ఇబ్బందులు పడతామని స్థానికులు తెలిపారు. ఇంజినీరింగ్ అధికారులు పునరాలోచించాలని కోరుతున్నారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గోపీమూర్తి

వేలేరుపాడు(జీలుగుమిల్లి), న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్సీ గోపీమూర్తి సూచించారు. శనివారం ఆయన మండలంలోని అలిశెట్టిగూడెం, బర్రింకలపాడు, కామయ్యపాలెంలోని గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి అల్లాడి రాజు, ఉపాధ్యక్షుడు ఎస్.సోమేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

శిథిల డబ్బాలు.. కదలని ఆటోలు

డబ్బాకు రంధ్రం పడటంతో పక్కనే పడేస్తున్న చెత్త

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణంలో చెత్తను నిల్వ చేసే డబ్బాలు(కాంపాక్టర్ బిన్స్) శిథిలావస్థకు చేరుతున్నాయి. ఇళ్ల నుంచి చెత్తను పారిశుద్ధ్య కార్మికులు రిక్షాల్లో తీసుకొచ్చి ఆయా ప్రాంతాల్లో ఉంచిన డబ్బాల్లో వేస్తారు. అనంతరం కాంపాక్టర్ వాహనం సహాయంతో దానిలోని చెత్తను పట్టణ శివారులోని డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. ఇందుకుగాను పట్టణంలోని రాజులకాలనీ, చింతలబజార్, పాతబస్టాండ్, పేరంపేట రోడ్డు, సబ్బంపేట, సారిపేట, సుబ్బారెడ్డికాలనీతో పాటు తదితర ప్రాంతాల్లో 46 డబ్బాలను పురపాలక అధికారులు గతంలో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వీటిలో 26కు పైగా తుప్పు పట్టడంతో చెత్త వేసేందుకు వీలులేకుండా ఉన్నాయి. దీంతో వాటి పక్కనే పారిశుద్ధ్య కార్మికులు వ్యర్థాలను పడవేస్తున్నారు.

సాంకేతిక సమస్యలతో.. వ్యర్థాల్లో కుక్కలు, పందులు చేరి వాటిని రోడ్లపైకి, ఆవాసాల మధ్యకు తీసుకువస్తున్నాయని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఇంటింటి చెత్త సేకరణ గత వైకాపా హయాంలో 'క్లాప్' కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘానికి అందించిన 9 ఈ-ఆటోలు సైతం ప్రస్తుతం మూలకు చేరాయి. ప్రారంభం నుంచి వీటిలో సాంకేతిక సమస్యలు రావడంతో సరిగా పనిచేసిన దాఖలాలు లేవు. దీంతో చెత్త సేకరణ సైతం కష్టంగా మారింది.

త్వరలో ఏర్పాటు చేస్తాం 'కాంపాక్టర్ బిన్స్ పాడైన వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తాం. ఇందుకు 30 కొత్తవాటికి టెండరు ప్రక్రియ పూర్తయింది. సంబంధిత గుత్తేదారు వాటిని సరఫరా చేయాల్సి ఉంది. ఈ-ఆటోలను బాగుచేయించి వినియోగంలోకి తీసుకొస్తాం' అని కమిషనర్ కేవీ రమణ తెలిపారు.

విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరి

మాట్లాడుతున్న హబీబ్ బాషా

కామవరపుకోట, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలు పొందాలంటే రైతులు తప్పనిసరిగా విశిష్ట సంఖ్య నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి హబీబ్ బాషా సూచించారు. కామవరపుకోట వ్యవసాయ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. మండలంలో మొత్తం 15,096 సర్వే నంబర్లకు విశిష్ట సంఖ్య నమోదు కావాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకు 9,863 మాత్రమే బుకింగ్ చేశారు. మిగిలిన 5,233 సర్వే నంబర్లకు ఫిబ్రవరి 25 లోపు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకుడు సుబ్బారావు, ఏవో ముత్యాలరావు, సిబ్బంది పాల్గొన్నారు.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ? చింతలపూడి పట్టణం వెలమపేట కాలనీ శివారు ప్రాంతాల్లో వీధి దీపాలు లేవు. -స్వాతి
✔ మరమ్మతులు చేస్తాం. -రాంబాబు, నగర పంచాయతీ కమిషనర్
? వెలమపేట కాలనీలో మురుగునీరు ప్రవహించడం లేదు. -తాతారావు
✔ మురుగు నీరు సక్రమంగా సాగేలా చర్యలు తీసుకుంటాం. -రాంబాబు, నగర పంచాయతీ కమిషనర్

టి.నరసాపురం, న్యూస్‌టుడే: ? మా గ్రామం నుంచి టి.నరసాపురం వెళ్లే ఆర్‌అండ్‌బీ రహదారి పూర్తిగా పాడయ్యింది. వాహన రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. - కె.శ్రీనివాసరావు, మక్కినవారిగూడెం
✔ బందంచర్ల నుంచి మక్కినవారిగూడెం సుమారు 11 కి.మీ. పొడవుగల రహదారి నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. - సుందర్రావు, ఆర్‌అండ్‌బీ ఏఈ, టి.నరసాపురం

కొయ్యలగూడెం (గ్రామీణ), న్యూస్‌టుడే: ? బాబూజగ్జీవన్‌రామ్ నగర్‌లో శివారు బ్యారన్ సమీపంలో వీధి దీపాలు మూడు రోజులుగా వెలగడం లేదు. - రమేష్, కన్నాపురం
✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - చెంచమ్మ, పంచాయతీ కార్యదర్శి, కన్నాపురం

ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: మండలంలోని గుణ్ణంపల్లి జిల్లా పరిషత్ సంస్కృతోన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ప్రధానోపాధ్యాయుడు డి. వర ప్రకాశం అధ్యక్షతన ఘనంగా జరిగాయి. మాతృభాష తెలుగును పరిరక్షించుకొని, అందులోని సాహిత్య సంపదను రేపటి తరానికి అందించే బాధ్యత అందరిపైనా ఉందన్నారు.

కామవరపుకోట, న్యూస్‌టుడే: మాతృ భాషను, సంస్కృతిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని కామవరపుకోట ప్రభుత్వ కళాశాల తెలుగు ఉపాధ్యాయులు శ్రీనివాసరావు తెలిపారు. శనివారం మాతృ భాషా దినోత్సవంలో భాగంగా కవితా పఠనం, పోస్టర్ ప్రజంటేషన్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

వేలేరుపాడు(జీలుగుమిల్లి), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ తెలుగు భాషపై మరింత పట్టు సాధించాలని వాల్మీకి విజ్ఞాన కేంద్రం ఉపాధ్యాయుడు వేదుల జనార్దనరావు పేర్కొన్నారు. మండలంలోని వంకవారిగూడెం వాల్మీకి విజ్ఞాన కేంద్రంలో పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సామెతలు, పద్యాలు, నీతి కథలను వివరించారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం వేగవరం 33కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని రామచర్లగూడెం ఫీడర్‌లో పనుల నిమిత్తం ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తామని ఈఈ పీర్ అహ్మద్‌ఖాన్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

స్వచ్ఛ పంచాయతీలుగా తీర్చిదిద్దుదాం: ఎమ్మెల్యే

చింతలపూడి, బుట్టాయగూడెం, జంగారెడ్డిగూడెం పట్టణం, ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని అన్ని పంచాయతీలను స్వచ్ఛ పంచాయతీలుగా తీర్చిదిద్దుదామని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. నగర పంచాయతీలోని ఏరియా ఆసుపత్రిలో 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిని స్వచ్ఛ ఆసుపత్రిగా మారుస్తామని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మల్లాయిగూడెంలో స్వచ్ఛ రథాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ● కేఆర్‌పురం ఐటీడీఏ వద్ద స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పీవో రాములు నాయక్ ఆధ్వర్యంలో పరిసరాల్లో చెత్త తొలగించి పరిశుభ్రం చేశారు. పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపై ప్రతిజ్ఞ చేయించారు. ● జంగారెడ్డిగూడెం సీఎస్ఎస్‌ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ ఎస్.ప్రసాద్‌బాబు విద్యార్థులతో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వహించారు. ● ద్వారకాతిరుమల ఆలయంలో దేవస్థానం సిబ్బంది పరిసరాలను శుభ్రం చేశారు. ముందుగా ఆలయ ఈవో శ్రీవారి ఆలయంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. దేవస్థానం వైదికులు ఆగమ పాఠశాలలో వేద విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

మల్లాయిగూడెంలో స్వచ్ఛ రథం ప్రారంభిస్తున్న రోషన్ కుమార్

చెత్త సేకరణ వాహనాన్ని నడుపుతున్న ఎమ్మెల్యే బాలరాజు

పరిసరాల పరిశుభ్రత పాటించాలని.. **వేలేరుపాడు(జీలుగుమిల్లి), న్యూస్‌టుడే:** ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సూచించారు. స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా శనివారం మండలంలోని తాటియాకులగూడెంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చెత్త సేకరణ వాహనాలను ప్రారంభించి మాట్లాడారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా సచివాలయాల ద్వారా నిర్వహించే సేకరణ విధానానికి సహకరించాలన్నారు. **టి.నరసాపురం, న్యూస్‌టుడే:** స్వచ్ఛ రథాన్ని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని ఎంపీడీవో జె.మణికుమార్ అన్నారు. టి.నరసాపురంలో స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు. **బుట్టాయగూడెం, న్యూస్‌టుడే:** బుట్టాయగూడెంలో స్వచ్ఛ రథం ద్వారా చెత్త సేకరణ చేసి, నిత్యావసరాలు అందజేసే కార్యక్రమాన్ని శనివారం జనసేన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయిచంద్రమోహన్ ప్రారంభించారు. ఎంపీపీ వైస్ ఛైర్మన్ కొండేపాటి రామకృష్ణ, ఎంపీపీ తెల్లం రమణ పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం మసీదులో ముస్లిం సోదరులకు మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు శనివారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. కమిటీ అధ్యక్షుడు షేక్ ఇమాం, కార్యదర్శి ఎస్‌ఏఏ బాజీ, ఎంపీపీ తెల్లం రమణ, వైస్ ఎంపీపీ గుగ్గిలోతు మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

30 పడకల ఆసుపత్రి మంజూరుకు కృషి: చిర్రి

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా పీహెచ్‌సీలో అమలవుతున్న కార్యక్రమాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. ఆసుపత్రిలో నుంచి వెలువడే వ్యర్థాలను మూడు రంగుల చెత్త డబ్బాల్లో వేర్వేరుగా వేయాలని సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న శాసన సభ బడ్జెట్ సమావేశాల్లోనే 30 పడకల ఆసుపత్రికి అనుమతులు మంజూరయ్యేలా ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు తస్లీమ్, ఉమాశంకర్, పలువురు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పారిజాతగిరిలో భక్తుల రద్దీ

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణంలోని గోకుల తిరుమల పారిజాతగిరి వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రధానార్చకులు నల్లూరి రవికుమారాచార్యులు, రిషి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు ఆలయ గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు అనంతరం దర్శించుకున్నారు. శనివారం ఒక్కరోజే వివిధ సేవల రూపేణా రూ.69 వేల ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో కలగర శ్రీనివాస్ తెలిపారు.

హనుమకు పంచామృతాభిషేకాలు

స్వామికి అభిషేకం

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం పంచామృతాభిషేకాలు వైభవంగా నిర్వహించారు. అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శనివారం ఒక్కరోజే వివిధ సేవల రూపేణా ఆలయానికి రూ.1,52,908 ఆదాయం సమకూరినట్లు ఈవో ఆర్వీ చందన తెలిపారు.

25 నుంచి అమ్మవార్ల జాతర

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: కామవరం సమీపాన ఉన్న దుర్గమ్మ, గుబ్బలమంగమ్మ, నాగదుర్గాదేవి, గద్దె రాజుల ఆలయం వద్ద ఈ నెల 25 నుంచి జాతర నిర్వహించనున్నట్లు ఆలయ పీఠాధిపతి వర్స పుల్లారావు తెలిపారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ జాతరను పురస్కరించుకుని అమ్మవార్లకు గిరిజనుల సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహిస్తామని తెలిపారు.

గొలుసు చోరీపై కేసు

పోలవరం, న్యూస్‌టుడే: ఒకరి మెడలో బంగారు గొలుసు తెంపి పారిపోయిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారి కథనం మేరకు.. మండలంలోని గూటాల గ్రామానికి చెందిన డి.జగదీశ్‌కు ఈనెల 19న అదే గ్రామంలోని కోండ్రువీధి చికెన్ దుకాణానికి సంబంధించిన వ్యక్తి అర్జంటుగా రమ్మని ఫోన్ చేశారు. దీంతో ద్విచక్ర వాహనంపై అక్కడికి వెళ్లగా.. మంకీ క్యాప్, మాస్క్ ధరించిన వ్యక్తి దగ్గరకు వచ్చి బలంగా మెడలో బంగారపు గొలుసు లాక్కునే ప్రయత్నం చేశాడు. పెనుగులాట చోటు చేసుకోవడంతో గొలుసు తెగిపోయింది. దీంతో ఆ వ్యక్తి ఒక భాగం పట్టుకుని సమీపంలోని పొలాల్లోకి పారిపోయినట్లు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై ఎస్సై పవన్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న టేకు కలప పట్టివేత

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: రాజవరంలో అక్రమంగా నిల్వ చేసిన టేకు కలపను స్వాధీనం చేసుకుని రేంజ్ కార్యాలయానికి తరలించినట్లు అటవీశాఖ కన్నాపురం రేంజ్ అధికారి భానుప్రకాశ్ శనివారం తెలిపారు. శుక్రవారం రాత్రి నిర్వహించిన తనిఖీల్లో గ్రామంలో ఓ వ్యక్తి వద్ద మూడు చెట్ల నుంచి సేకరించిన కలపను గుర్తించి స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టుబడిన కలప విలువ సుమారు రూ.45 వేల వరకు ఉండవచ్చని చెప్పారు. అటవీ సెక్షన్ అధికారిణి మణికుమారి, సిబ్బంది తనిఖీల్లో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం ఎత్తిపోతల పథకం సమీపంలో శనివారం ద్విచక్రవాహనం అదుపు తప్పి పడిపోవడంతో భార్యాభర్తలు గాయపడ్డారు. స్థానికులు గమనించి ఆటోలో పోలవరం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. కొయ్యలగూడెం మండలం గవరవరం గ్రామానికి చెందిన పి.వినోద్‌కుమార్, పి.కమల పోలవరం వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. అక్కడ వైద్యులు ప్రథమ చికిత్స చేశారు. భార్య కుడి కాలు విరగడంతో మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం ఆసుపత్రికి తరలించారు.

శిరస్త్రాణంతో ప్రమాదాల నివారణ

జీలుగుమిల్లి, న్యూస్‌టుడే: వాహన చోదకులు విధిగా శిరస్త్రాణం ధరించాలని పోలవరం డీఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు సూచించారు. శనివారం జీలుగుమిల్లిలో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఐ బాల సురేశ్‌బాబు, ఎస్సై క్రాంతికుమార్ పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సతీశ్‌కుమార్ హెచ్చరించారు. చింతలపూడిలో వాహన, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. మద్యం తాగి వాహనం నడుపుతున్న వ్యక్తికి రూ.15 వేల జరిమానా విధించారు.

గ్రామాల్లో అభివృద్ధి గుభాళింపు

మండలంలో రూ.20.13 కోట్లతో పనులు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించింది. దీంతో మండలంలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. రూ.20.13 కోట్లతో 139 పనులు ప్రారంభించారు. ఇందులో సుమారు 50 పూర్తయ్యాయి. మార్చి 15లోపు మిగతావి పూర్తి చేసే దిశగా అధికారులు ముందుకు సాగుతున్నారు.

ఉపాధి హామీ పథకం కింద.. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో పలు అభివృద్ధి పనుల నిమిత్తం రూ.17.53 కోట్లు మంజూరయ్యాయి. ఇందులో రూ.4.90 కోట్లతో జాతీయ రహదారి నుంచి బుట్టాయగూడెం, పి.కన్నాపురం నుంచి సత్తాల, పంగిడిగూడెం నుంచి హనుమాలగూడెం వెళ్లే రహదారులను బీటీ రోడ్లుగా అభివృద్ధి చేస్తున్నారు. రూ.40 లక్షలతో రామన్నగూడెం వద్ద గుర్రాల వాగు కల్వర్టు నిర్మించారు. మిగతా రూ.12.23 కోట్లతో పలు గ్రామాల్లో సీసీ రోడ్లు రోడ్ల నిర్మాణం పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి.

నారాయణపురంలో సీసీ రోడ్డు నిర్మాణం

తాగు నీటి బోర్లు ఏర్పాటు.. గ్రామాల్లో తాగు నీటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వెంకటకృష్ణాపురం, దొరసానిపాడు, ద్వారకాతిరుమల, సీహెచ్ పోతేపల్లి, రాళ్లకుంట, కొమ్మర, హెచ్ లింగరాలెం గ్రామాల్లో తాగునీటి బోర్ల ఏర్పాటుకు జిల్లా పరిషత్తు నిధులు రూ.60 లక్షలు మంజూరయ్యాయి. వెంకటకృష్ణాపురంలో తప్ప అన్ని గ్రామాల్లో తాగునీటి బోర్లు పూర్తి చేశారు.

రూ.2 కోట్లతో డ్రెయినేజీలు.. మండలంలోని పది గ్రామాల్లో డ్రెయినేజీల నిర్మాణానికి పీఎంజీపై పథకం కింద రూ.2 కోట్లు మంజూరయ్యాయి. సీహెచ్.పోతేపల్లి, జాజులకుంట, వెంకటకృష్ణాపురం, కొమ్మర సౌత్, కొమ్మర నార్త్, సత్తాల, రాళ్లకుంట గ్రామాల్లో పనులు పూర్తయ్యాయి. కోడిగూడెం, శరభాపురం, జి.కొత్తపల్లి గ్రామాల్లో జరుగుతున్నాయి.

మార్చి 15 లోపు.. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కృషితో మండలంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా పనిచేస్తున్నాం. అన్ని పనులను మార్చి 15 లోపు పూర్తి చేస్తాం. - ప్రకాశ్, ఎంపీడీవో, ద్వారకాతిరుమల

పచ్చి మిర్చి.. లాభాలు తెచ్చి

ధర్మాజీగూడెంలో సాగు చేపడుతున్న రైతులు

ధర్మాజీగూడెం (చింతలపూడి), న్యూస్‌టుడే: పచ్చి మిర్చి పంట రైతులకు లాభాలు అందిస్తోంది. దిగుబడులు బాగుండి ఎగుమతులు పెరిగి మంచి ధర లభిస్తుండటంతో తొలికాపులోనే రైతులు పెట్టుబడి ఖర్చులు అందుకుంటున్నారు. లింగపాలెం మండలం ధర్మాజీగూడెం పచ్చిమిర్చి సాగుకు ప్రసిద్ధి. ఈ ప్రాంతం నుంచి గతంలో ఇతర రాష్ట్రాలకు మిర్చి ఎగుమతి జరిగేది. కొన్నాళ్లుగా సరైన ధర లభించక పోవడంతో సాగు విస్తీర్ణం సగానికి తగ్గింది. ప్రస్తుతం ఇక్కడ సుమారు 80 ఎకరాల్లో రైతులు మిర్చి పంట సాగు చేస్తున్నారు. ఈ ఏడాది కాపు బాగుండటంతో పాటు మంచి ధర లభిస్తోందని హర్షం వ్యక్తం చేస్తున్నారు. 50 కిలోల బస్తా రూ.1500 నుంచి రూ.1800 ధర పలుకుతుండటంతో మొదటి రెండు కాపులతోనే లాభాల బాట పట్టవచ్చని రైతులు భావిస్తున్నారు. ఈ ఏడాది పచ్చిమిర్చి పంటకు మంచి ధర లభిస్తుందని, రైతులు లాభాల బాట పడతారని ఏవో ప్రదీప్‌కుమార్ తెలిపారు.

మొదలైన నవదిన ప్రార్థనలు

కామవరపుకోట, న్యూస్‌టుడే: తడికలపూడి పోలీసు గట్టుపై ఉన్న లూర్థుమాత దేవాలయం వద్ద శనివారం నవదిన ప్రార్థనలు ప్రారంభించినట్లు విచారణ కర్త మరియా ఏరియాస్ తెలిపారు. ఉపవాస స్వస్థత ప్రార్థనలు, పతాక ఆవిష్కరణ, జపమాల దివ్య బలి పూజ నిర్వహించారు. మార్చి 01, 02 03 తేదీల్లో లూర్థుమాత మహోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

పసిబిడ్డ వైద్యానికి సహకరించిన మద్దిపాటి

బాధితుడికి ఎల్వోసీ అందజేస్తున్న వెంకటేశ్వరరావు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న పసిబిడ్డ వైద్యానికి గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సహాయం అందించారు. ద్వారకాతిరుమల మండలం సీహెచ్ పోతేపల్లికి చెందిన యర్రంశెట్టి ఏసు, ఝాన్సీ రాణి దంపతులకు 10 రోజుల క్రితం బాబు పుట్టాడు. ఊపిరితిత్తుల పెరుగుదల లేక ప్రాణాపాయ స్థితిలో ఉండటంతో వైద్యం కోసం రాజమహేంద్రవరం రెయిన్‌బో ఆసుపత్రిలో చేర్చారు. వైద్యానికి రూ.7 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న బాబు తల్లిదండ్రులు ఎమ్మెల్యేను సంప్రదించారు. దీంతో ఆయన సానుకూలంగా స్పందించి రూ.3.02 లక్షల సీఎంఆర్‌ఎఫ్ ఎల్వోసీ మంజూరు చేయించి బాధితులకు అందజేశారు. దీంతో వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత.. టి.నరసాపురం, న్యూస్‌టుడే: రాజుపోతేపల్లిలో ఇటీవల పొడేటి భాస్కరరావు అనారోగ్యానికి గురై శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఎంపీ పుట్టా మహేశ్‌కుమార్ సహకారంతో అతనికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.29,700 మంజూరయ్యాయి. ఆ చెక్కును తెదేపా రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు శనివారం బాధితుడికి అందజేశారు.

చందాలు వేసుకుని.. తాగునీటి సమస్య పరిష్కరించుకుని

మోటారు బిగించిన ప్రాంతాన్ని చూపుతున్న నిర్వాసితులు

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం చల్లవారిగూడెం పునరావాస కాలనీలో తలెత్తిన నీటి కష్టాలను చివరకు నిర్వాసితులే పరిష్కరించుకున్నారు.. 'పునరావాస కాలనీలో తాగునీటి ఇక్కట్లు' శీర్షికన శనివారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి సంబంధిత గుత్తేదారు సంస్థతో మంచినీటి ట్యాంకుల ద్వారా నీటిని నిర్వాసిత కుటుంబాలకు శనివారం ఉదయం నుంచి సరఫరా చేశారు. అప్పటికే నిర్వాసితులు తమ సొంత నిధులు రూ.8 వేలతో మోటారు మరమ్మతులు చేయించి శనివారం సాయంత్రం వారే స్వయంగా బిగించుకున్నారు. దీంతో కాలనీలో తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది.

స్కౌట్స్ అండ్ గైడ్స్‌తో సేవాగుణం

కామవరపుకోట, న్యూస్‌టుడే: విద్యార్థులు స్కౌట్స్ అండ్ గైడ్స్ ద్వారా దేశభక్తి, నాయకత్వం, సేవాగుణం అలవర్చుకోవచ్చని తడికలపూడి జడ్పీ స్కూలు హెచ్ఎం అంగలూరి సర్వేశ్వరరావు తెలిపారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుడు బాడెన్ పావెల్ జన్మదినం పురస్కరించుకుని శనివారం గ్రామంలో విద్యార్థులు సమాజసేవపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్కౌట్స్ ఉపాధ్యాయుడు రవిరాజు విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.

వైద్య శిబిరానికి స్పందన

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: మంగపతిదేవిపేటలో ఉచిత నేత్ర వైద్యశిబిరం శనివారం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి నేత్రవైద్యుడు సీహెచ్.చక్రవర్తి వైద్య సేవలందించారు.

సహకార సంఘ ఉద్యోగుల ఆందోళన

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని వివిధ సహకార సంఘాల ఉద్యోగులు కొయ్యలగూడెం కేంద్ర సహకార బ్యాంకు శాఖ కార్యాలయం వద్ద శనివారం ధర్నా చేశారు. జిల్లాలో కొన్ని రోజులుగా జరుగుతున్న సమ్మెలో భాగంగా ఆందోళన చేపట్టినట్లు ఉద్యోగులు తెలిపారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శుక్లబోయిన రాంబాబు మాట్లాడుతూ సహకార ఉద్యోగుల ఆందోళనపై కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు స్పందించాలని డిమాండ్ చేశారు.

అభ్యుదయ రచయితలు అవసరం

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: నేటి సమాజానికి అభ్యుదయ రచయితలు అవసరమని అరసం జిల్లా అధ్యక్షులు బీఎన్ సాగర్ అన్నారు. చింతలపూడిలో అభ్యుదయ రచయితల సంఘం మహాసభ శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై కవులు రచనలు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కవులు, రచయితలు పాండురంగారావు, సూర్యకుమార్, రామసూరి, ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.

WANTED
మా WHEELS ZONE కంపెనీ కొయ్యలగూడెం బ్రాంచిలో
సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ -03 (MALE)
పని చేయుటకు కావలెను
జీతం: Rs: 15k, విద్యార్హత: ఇంటర్
ONLINE ఇంటర్వ్యూ
Opp:SBI, నల్లజర్ల రోడ్డు.
77990 28444

వారపు సంత.. దారి వదిలేదుండా

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: వారపు సంత జరిగే శనివారం ప్రధాన రహదారికి ఇరుపక్కలా దుకాణాల నిర్వహణ, కొనుగోలుదారులతో నిండి రద్దీగా మారడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. కనీసం ఎదురుగా వచ్చే వాహనాన్ని తప్పించే వీలు ఉండటం లేదని పలువురు వాపోతున్నారు. వారపు సంత నిర్వహణకు ప్రత్యేక ప్రదేశం ఉన్నా రహదారి పక్కనే దుకాణాలు నిర్వహిస్తున్నారన్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

జాతీయ సమైక్యతా శిబిరానికి ఎంపిక

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) కార్యక్రమాల్లో భాగంగా కర్ణాటకలోని రాయచూర్‌లో నిర్వహించనున్న జాతీయ సమైక్యతా శిబిరానికి కొయ్యలగూడెం ప్రకాశం డిగ్రీ కళాశాల విద్యార్థి గెల్లా చంద్రశేఖర్ ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంటు వి.జనార్దన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

గొయ్యి ఇలా.. రాకపోకలు ఎలా?

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణంలోని పేరంపేట రోడ్డు ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట మంచినీటి పైపు లైను నిర్మాణం కోసం తవ్విన గొయ్యి ప్రమాద భరితంగా మారింది. గతంలో మంచినీటి పైపు పక్కనే మురుగు కాలువ ఉండటంతో నీరు అపరిశుభ్రంగా వస్తున్నాయని ప్రజలు చెప్పడంతో గొయ్యి తవ్వి నూతన పైపు లైను నిర్మించారు. అయితే పనులు పూర్తయి రోజులు గడుస్తున్నా గొయ్యి పూడ్చకపోవడంతో అటుగా రాకపోకలు సాగించేవారు ప్రమాదాల బారిన పడుతున్నారు. గొయ్యి పూడ్చి సమస్యను పరిష్కరిస్తామని పురపాలక కమిషనర్ కేవీ రమణ తెలిపారు.

జీవనోపాధి కల్పనకు ప్రోత్సాహం

వెదురుతో తయారు చేసిన గృహోపకరణాలను పరిశీలిస్తున్న విజయలక్ష్మి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: మన్యం గ్రామాల్లోని స్వయం సహాయక సంఘాల మహిళలు జీవనోపాధులను మెరుగుపరుచుకునేందుకు మరింత ప్రోత్సాహం అందిస్తున్నట్లు డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ టీవీ విజయలక్ష్మి తెలిపారు. కేఆర్‌పురం ఐటీడీఏను శనివారం ఆమె సందర్శించి ఇక్కడ గిరిజన మహిళలు నిర్వహిస్తున్న చిరుధాన్యాల మొలకల పిండితో పోషకాహార ఉత్పత్తులు, నారతో అందమైన సంచులు, తాటాకులతో పూల బొకేల తయారీ కేంద్రాలను పరిశీలించారు. పీవో రాములు నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి డ్వాక్రా సంఘాల గిరిజన మహిళల స్వయం ఉపాధికి తోడ్పడాల్సిన అంశాలపై చర్చించారు. పులిరాముడుగూడెంలో గిరిజన మహిళలు నిర్వహిస్తున్న వెదురుతో గృహోపకరణాల తయారీ కేంద్రాన్ని సందర్శించారు.

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా జీవనోపాధుల కల్పనకు ప్రభుత్వం అందిస్తోన్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకునేలా మహిళలను ప్రోత్సహించాలని డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మి వెలుగు ఉద్యోగులకు సూచించారు. కొయ్యలగూడెం మండల సమాఖ్య కార్యాలయాన్ని శనివారం ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు పలు సూచనలు చేశారు.

నూజివీడు

• నూజివీడు • కైకలూరు

చెరువులోకి నీళ్లొచ్చాయి!

కలిదిండి, న్యూస్‌టుడే: కలిదిండి మంచినీటి చెరువులోకి తాగునీరొచ్చింది. 'వేసవి రాక ముందే చెరువు అడుగంటింది' శీర్షికతో ఈ నెల 19న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఎమ్మెల్యే కామినేని స్పందించారు. ఆర్‌డబ్ల్యూఎస్, జల వనరుల శాఖ అధికారులతో శుక్రవారం మాట్లాడారు. నియోజక వర్గంలో ఏ గ్రామంలోనూ ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీంతో అధికారులు క్యాంప్‌బెల్ కాలువకు నీరు వదిలారు. సర్పంచి మారుతీ ప్రసన్న ఆధ్వర్యంలో శనివారం ఉదయం నుంచి పైపుల ద్వారా చెరువులోకి తాగునీరు పెడుతున్నారు. సమస్య తీరడంతో గ్రామస్థులు ఊపిరి పీల్చుకుంటున్నారు.

పంచాయతీ కార్యాలయ నిర్మాణ పనుల పరిశీలన

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ రాకతో గ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయి. శనివారం పంచాయతీ కార్యాలయ పనులను డీఈ కమల్ కిశోర్, ఏఈ విజయగోపాల్, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు ముసునూరు రాజా పరిశీలించారు. పంచాయతీ కార్యాలయానికి రూ. 35లక్షలు కేటాయించినట్లు ఏఈ తెలిపారు. పనులను నాణ్యతతో చేపట్టేలా గుత్తేదారులకు సూచించామన్నారు. ఇది కాకుండా గ్రామంలో సీసీ రహదారి, మురుగు కాలువల పనులు రూ. 42.5 లక్షలతో నిర్మించనట్టు చెప్పారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 2.5 లక్షలతో ఎస్సీ, బీసీ ఏరియాల్లో కాలువల పూడిక తీత పనులు చేసినట్లు చెప్పారు.

వేంకటేశ్వరుడి ఆలయంలో భక్తుల రద్దీ

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం వలసపల్లి వేంకటేశ్వరుడి ఆలయానికి శనివారం భక్తుల రద్దీ నెలకొంది. స్వామిని అనంత సాయి, సాయిబాబు ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాలతో అభిషేకాలు, ఆకు పూజ, ప్రత్యేక అర్చనలు, హారతులు ఇచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందుల్లేకుండా ఆలయ కమిటీ సభ్యులు, ఈవో ఏర్పాట్లు చేశారు. దాతల సహకారంతో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

ఎక్కడున్నారో.. ఎప్పుడొస్తారో!

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడులోని వార్డు సచివాలయాలు సమయానికి తెరుచుకోవటం లేదు. ఇక్కడ పని చేస్తున్న ఉద్యోగులు ఎప్పుడు విధుల్లో ఉంటారో.. ఎప్పుడు వస్తారో తెలియక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ఈ పరిస్థితి ఉత్పన్నమవుతోంది. వివిధ సర్వేల పేరు చెబుతూ మరి కొందరు ఉద్యోగులు కార్యాలయం వైపు కన్నెత్తి చూడని పరిస్థితి. రిజిస్టర్‌లో సంతకాలు సైతం వారి ఇష్టం వచ్చినప్పుడు చేసి పోతున్నారు.

కానరాని మూమెంట్ రిజిస్టర్

నూజివీడులో మొత్తం 16 సచివాలయాలున్నాయి. వీటన్నింటిని మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షించాల్సి ఉంది. ఇంటి పన్ను, ఇళ్ల మ్యాపింగ్, సర్వేలు తదితర కార్యక్రమాలు నడుస్తున్నాయి. శనివారం గాంధీనగర్‌లోని సచివాలయం 11.30 గంటల వరకు తెరుచుకోలేదు. కనీసం సచివాలయం వద్ద ఇది సచివాలయం అంటూ తెలిపే బోర్డును ఏర్పాటు చేయలేదు. మూమెంట్ రిజిస్టర్ నిర్వహించడం లేదు. ఇదే పరిస్థితి మిగిలిన సచివాలయాల్లోనూ నెలకొంది. వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు మధ్యాహ్నం వరకు వేచి చూస్తూ వెనుదిరుగుతున్నారు. దీనిపై జనసేన నాయకుడు ముత్యాల కామేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదలకు సేవలు చేరువ చేసేందుకు ఏర్పాటు చేసిన సచివాలయాల్లో కొందరు ఉద్యోగుల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి సచివాలయ ఉద్యోగులు అందుబాటులో ఉండటంతో పాటు సమయ పాలన పాటించేలా చూడాలని కోరారు.

గాంధీనగర్‌లో ఉదయం 11.30 గంటల వరకు తెరవని సచివాలయం తలుపులు

★ మున్సిపల్ కమిషనర్ కొల్లాపాటి వీరయ్యను వివరణ కోరగా వెంటనే బయలుదేరి వెళ్లి సచివాలయాన్ని పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఆ సమయంలో ఉన్నవారు కాకుండా మిగిలిన సిబ్బంది ఎక్కడ ఉన్నారని ఆరా తీశారు. సచివాలయాల్లో లేని వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

నూజివీడు: 80085 74698	ఆగిరిపల్లి: 9121229090
ముసునూరు: 93983 81268	చాట్రాయి: 8008574700
కైకలూరు: 73060 88555	మండవల్లి: 8106099008
కలిదిండి: 90594 84862	ముదినేపల్లి: 8008574693

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు 2వ వార్డు పశువుల ఆసుపత్రి వెనుక వీధిలో చెత్త సేకరణ సక్రమంగా లేకపోవడంతో వ్యర్థాలు రోడ్డుపై చేరి తీవ్ర దుర్వాసన వస్తున్నాయి. దీనిపై స్థానికుడు మోహన్ 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ ఈవో జాన్ రాజకుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆమె చెత్త తొలగింపజేసి పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు.

కైకలూరు, న్యూస్‌టుడే: మండలంలోని రామవరం క్రీస్తు ప్రార్థనా మందిరానికి వెళ్లే మార్గంలో సిమెంటు రోడ్డుపై మురుగు నీరు నిలిచి రాకపోకలకు స్థానికులు ఇక్కట్లు పడుతున్నారు. దీనిపై స్థానికుడు బెనర్జీ 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ ఈవో జీవన్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన సైడు బోదెలు ఏర్పాటు చేయించి మురుగు నీరు మళ్లించి సమస్య పరిష్కరించారు.

వైభవంగా సీతారాముల గ్రామోత్సవం

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి పల్లప బజారులోని కోదండ రామాలయం ప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సీతా సమేత శ్రీరామచంద్రమూర్తి, లక్ష్మణ, హనుమాన్ నూతన విగ్రహాలతో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చి పలు పూజా కార్యక్రమాలు నిర్వహించి దర్శించుకున్నారు. సాయంత్రం విఘ్నేశ్వరుడి పూజ, పుణ్యాహవచనం, యాగశాల ప్రవేశం, గోపూజ నిర్వహించి క్షీర, గంగా జలంతో అభిషేకాలు నిర్వహించారు. ఆదివారం ఉదయం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

మహిళా మోర్చా జిల్లా కార్యదర్శిగా నాగలక్ష్మి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: భాజపా మహిళా మోర్చా జిల్లా కార్యదర్శిగా ముదినేపల్లి మండలం పెయ్యేరుకు చెందిన రెడ్డి నాగలక్ష్మి శనివారం నియమితులయ్యారు. రెండుసార్లు మహిళా మోర్చా మండల అధ్యక్షురాలిగా ఆమె పనిచేశారు. ఆ పార్టీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మువ్వా పణీంద్ర, మండల అధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి అభినందించారు.

కమ్యూనిటీ హాల్‌కు రూ.25 లక్షలు మంజూరు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పల్లెర్లమూడిలోని కొల్లూరు వెంకమ్మపేటలో రజకుల రేవు వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మంత్రి కొలుసు పార్థసారథి రూ.25 లక్షలు మంజూరు చేశారు. ఆదివారం శంకుస్థాపన కార్యక్రమాన్ని మంత్రి చేతుల మీదుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. స్థలం చదును చేయించడం తదితర పనులను మంత్రి ఓఎస్డీ ప్రకాశరావు, కమిషనర్ కె.పీరయ్య, రజక కమ్యూనిటీ పెద్దలు పాల్గొని పర్యవేక్షించారు.

ఆట పాటలతో బోధించాలి: సబ్ కలెక్టర్

అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలతో వినూత్న

చాట్రాయి, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆట పాటలతో శిక్షణ ఇస్తూ వారి ప్రాథమిక విద్యపై అవగాహన పెంపొందించాలని నూజివీడు సబ్ కలెక్టర్ వినూత్న సూచించారు. చనుబండలో అంగన్‌వాడీ కేంద్రంలో వ్యర్థ వస్తువులతో తయారు చేసిన పరికరాలను ఆమె పరిశీలించారు. చిన్నారులకు కేంద్రాల్లో ఇచ్చే శిక్షణపై కార్యకర్తలతో మాట్లాడారు. ఆటలతో పాటు వారికి పూర్వ ప్రాథమిక విద్యపై ఆసక్తి పెంచేలా చూడాలని కోరారు. ఎంపీడీవో రాజు, సీడీపీవో విజయకుమారి, సర్పంచి విస్సంపల్లి జ్యోతి, సూపర్‌వైజర్ గాయత్రి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆహ్లాదకర వాతావరణంలో..

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆట, పాటలతో ఆహ్లాదకర వాతావరణంలో విద్య బోధన చేయడం ద్వారా చిన్నారులు మానసికంగా, శారీరకంగా ఉల్లాసంగా ఉంటారని సబ్ కలెక్టర్ బి. వినూత్న తెలిపారు. ఆగిరిపల్లి మండలంలోని నుగొండపల్లి, ఈదర, వడ్లమాను అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా పనికిరాని ప్లాస్టిక్, చెక్క లాంటి వ్యర్థ పదార్థాలు, తక్కువ ఖర్చుతో కూడిన వస్తువులతో అంగన్‌వాడీ కార్యకర్తలు తయారు చేసిన ఆట వస్తువులను ఆమె పరిశీలించారు. చిన్నారులతో ఆటలు ఆడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిన్నారులకు ఆహ్లాదకర వాతావరణంలో విద్యా బోధన చేయడమే అంగన్‌వాడీ 'ఫౌండేషన్' ఛాలెంజ్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని సబ్ కలెక్టర్ వినూత్న తెలిపారు. బాల్యానికి భరోసా ఇవ్వడంతో పాటు చిన్నారులు మానసికంగా, శారీరకంగా ఆరోగ్యకర రీతిలో ఎదిగేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వ్యర్థాలతో ఆట వస్తువులు తయారు చేసిన అంగన్‌వాడీ కార్యకర్తలను ఆమె అభినందించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో విజయకుమారి, తహసీల్దారు పీఎస్వీ ప్రసాద్, ఎంపీడీవో బి. భార్గవి, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

సత్ఫలితాలిస్తున్న కిచెన్ గార్డెన్

పండ్లు, కూరగాయలు పండిస్తున్న పెయ్యేరు పాఠశాల విద్యార్థులు

కాసిన మామిడి కాయలను చూపుతున్న ఉపాధ్యాయులు

పైనాపిల్‌తో రాజేంద్రప్రసాద్

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నాణ్యతను పెంచేందుకు, విద్యార్థులకు పోషకాహారం అందించేందుకు పాఠశాల ఆవరణలోనే కిచెన్ గార్డెన్ (పోషణ్ వాటిక)ను ఏర్పాటు చేస్తున్నారు. ఈ గార్డెన్ ద్వారా విద్యార్థులకు తాజా కూరగాయలు లభించడమే కాకుండా ప్రకృతితో మమేకమయ్యే అవకాశం కలుగుతుంది. అందులో భాగంగా పెయ్యేరు పాఠశాల ఉపాధ్యాయులు చొరవతో కిచెన్ గార్డెన్‌ను ఏర్పాటు చేశారు. విద్యార్థులు అందులో భాగస్వాములు కావడంతో సత్ఫలితాలిస్తోంది. పాఠశాల ఆవరణలోని గత ఏడాది స్వర్ణగా మొక్కలు నాటి పెంచుతున్నారు. ఇప్పటి వరకు పైనాపిల్, సీతాఫలం, జామ కాయ, వాక్కాయ, మామిడి కాయలు కాశాయి. అంతేకాకుండా బెండకాయ, దోస కాయ, పొలకాల, తోటకూర వంటి ఆకుకూరలు, కనకాంబరాలు, వివిధ పూల మొక్కలు పెంచుతున్నారు. పాఠశాల హెచ్ఎం బేతాళ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులను ప్రకృతితో మమేకం చేయడంలో కిచెన్ గార్డెన్ దోహదపడుతుందన్నారు. విద్యార్థులకు మొక్కల పెంపకం ఆవశ్యకత తెలియజేసి, వాటిని పాడు చేయకుండా ప్రత్యేక శ్రద్ధతో పెంచుతున్నారన్నారు.

సమస్యలు పరిష్కరించాలని నిరసన

ముదినేపల్లి, న్యూస్‌టుడే: పంచాయతీల్లో ఎప్పటి నుంచో అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి చిన్నం మాధవ ఆధ్వర్యంలో శనివారం ఒక రోజు నిరసన దీక్ష నిర్వహించారు. ఇందులో వ్యకాస జిల్లా నాయకుడు ఎస్. మహంకాళీ రావు మాట్లాడుతూ గ్రామ సమస్యల పరిష్కారం కోసం ఎంతో కాలంగా ముందుకువచ్చి పోరాడుతూ అధికారులకు విన్నవించామన్నారు. తాము అడిగిన నిధిని సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం చేస్తామన్నారు. మైక్రో ఫిల్టరును ఏర్పాటు చేసి రోజూ శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయాలని, మట్టి రోడ్లను సీసీ రోడ్లుగా అభివృద్ధి చేయాలని, డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరచాలని ప్లకార్డులతో నినాదాలు చేశారు.

ఇంటర్ పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు

పరిశీలిస్తున్న ఆర్ఐవో యోహాను

ముదినేపల్లి, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఈ నెల 23 నుంచి ప్రారంభమవుతున్న ఇంటర్ పరీక్షల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, చూచిరాతలకు అవకాశం లేకుండా పక్కా ఏర్పాట్లు చేశామని ఇంటర్మీడియట్ విద్యామండలి ప్రాంతీయ తనిఖీ అధికారి కె.యోహాను తెలిపారు. ముదినేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేస్తున్న పరీక్షల ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ఏకంగా నెల రోజుల పరీక్షలు కొనసాగనుండగా, అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేశామన్నారు. ఇన్విజిలేటర్లుగా బోధన చేసే సబ్జెక్టు ఉపాధ్యాయులను కాకుండా పీడీ, పీఈటీలు, క్రాఫ్ట్ ఉపాధ్యాయులను నియమించామని చెప్పారు. ప్రతి కేంద్రంలోను సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు. పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. డీఈసీ సభ్యుడు బీవీ శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ ఓఎస్ఎన్ మూర్తి, అధ్యాపకులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయంతోనే ప్రగతి

మాట్లాడుతున్న న్యాయమూర్తి లక్ష్మి

కైకలూరు, న్యూస్‌టుడే: సామాజిక న్యాయంతోనే సమాజం ప్రగతి బాట పడుతుందని.. ఐక్యతతోనే ఇది సాధ్యమవుతోందని కైకలూరు సివిల్ కోర్టు సీనియర్ న్యాయమూర్తి వీఎస్‌వీ లక్ష్మి అన్నారు. మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సామాజిక న్యాయ దినోత్సవంలో భాగంగా శనివారం మండలంలోని దొడ్డిపట్ల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు న్యాయ సంబంధ చట్టాలను వివరిస్తూ వాటిపై అవగాహన కల్పించారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన మనదేశంలో ప్రతి ఒక్కరిని గౌరవంగా చూడాలన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యావంతులై సమాజంలో మార్పునకు వారధులుగా మారాలని సూచించారు. అనంతరం బాల్య వివాహాలతో వచ్చే అనర్థాలను వివరించి ఇటువంటి వివాహాలను ప్రోత్సహిస్తే చట్టం విధించే శిక్షలు, పోక్సో చట్టాలను వివరించారు. ఏజీపీ పవన్‌కాంత్, న్యాయవాదులు సత్యనారాయణ, శంకర శాస్త్రి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు బలరామరాజు, హెచ్ఎం సమత, ఉప సర్పంచి సురేశ్, ఉపాధ్యాయులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు బాలికల గురుకుల పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి 5, 6, 7, 8 తరగతుల్లో ఖాళీల భర్తీకి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కోఆర్డినేటర్, ప్రిన్సిపల్ కె.లక్ష్మీకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీఆర్ఎస్, ఏపీసీఎఫ్ఎస్ఎస్ వెబ్‌సైట్‌లో దరఖాస్తులు సమర్పించాలన్నారు. అర్హత గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి మార్చి 31 చివరి తేదీ అని చెప్పారు. ఏప్రిల్ 24న రాత పరీక్ష ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 87126 25032 నంబర్‌ను సంప్రదించాలని ఆమె కోరారు.

మూడేళ్లకే ముక్కలు

చినతాడినాడ - సున్నంపూడి రహదారి

కలిదిండి, న్యూస్‌టుడే : ఉప్పుటేరు తీర వాసులకు రోడ్డు కష్టాలు మళ్లీ మొదలవబోతున్నాయి. కొత్తగా రోడ్డు వేశారన్న సంతృప్తి ముచ్చటగా మూడేళ్లైనా నిలవలేదు. చినతాడినాడ నుంచి దుంపలకోడు దిబ్బ, సున్నంపూడి మీదుగా మద్వానిగూడెం ఉప్పుటేరు వంతెన వరకు 2022లో 4 కి.మీ. రోడ్డు రూ.4.35 కోట్లతో నిర్మించారు. నాణ్యత లోపించడంతో ఈ రోడ్డు మూడు ముక్కలుగా చీలి పోతోంది. ఎన్నో ఏళ్ల ఎదురు చూపుల తరవాత నిర్మించిన ఈ రహదారికి ఇలాంటి దుస్థితి రావడంపై లంక గ్రామాల ప్రజలు ఆవేదన చెందుతున్నారు. దీనిపై పంచాయతీ రాజ్ శాఖ ప్రాజెక్టు విభాగం ఏఈఈ పృథ్వీరాజ్ మాట్లాడుతూ 2027 వరకు ఈ రోడ్డు ఎలాంటి మరమ్మతులకు గురైనా బాగు చేయాల్సిన బాధ్యత గుత్తేదారుకు ఉందని చెప్పారు.

శిథిలమవుతూ.. ప్రమాదకరంగా మారుతూ..

విరిగిన వంతెన రెయిలింగ్

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నుంచి కలిదిండి మండలానికి వెళ్లే ప్రధాన మార్గంలో పంట కాలువపై వంతెన శిథిలావస్థకు చేరింది. ఇప్పటికే వంతెన ఇరువైపులా సిమెంటు రెయిలింగ్‌లు విరిగి పడుతున్నాయి. కోరుకొల్లు, కలిదిండి వంటి సుమారు 20 గ్రామాల ప్రజానీకం ఏలూరు, గుడివాడ చేరుకునేందుకు ఇటుగా రాకపోకలు సాగిస్తుంటారు. గత వైకాపా ప్రభుత్వం హయాం నుంచి వంతెన దుస్థితి ఇలానే ఉన్నా పట్టించుకున్న నాథుడు లేరు. ఆర్‌అండ్‌బీ డీఈ అనిల్ కుమార్‌ను సంప్రదించగా నూతన వంతెన ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామని, అనుమతులు రావాల్సి ఉందన్నారు.

నత్తనడకన జల్‌జీవన్ మిషన్ పనులు

లోపూడిలో రోడ్డు పక్కన పైపులు

ముసునూరు, న్యూస్‌టుడే: ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా చేపట్టిన జల్‌జీవన్ మిషన్ పనులు నత్త నకడన సాగుతున్నాయి. ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చి స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టింది. ముసునూరు మండలం లోపూడిలో జల్‌జీవన్ మిషన్ పనులకు రూ. 40.80 లక్షలు మంజూరు చేశారు. పైపులైన్‌కోసం గొట్టాలు తీసుకువచ్చి రోడ్డు పక్కన పడేశారు. నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభించలేదు. దీనిపై ఇన్‌ఛార్జి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సురేశ్‌ను వివరణ కోరగా త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

దారంతా వ్యర్థాలే..!

నూజివీడు బైపాస్ రోడ్డుకు ఇరువైపులా వ్యర్థాలు గుట్టల్లా పేరుకుపోయాయి. నూజివీడు పరిసర ప్రాంతాల నుంచి చెత్త తెచ్చి కుప్పలుగా పోస్తున్నాయి. వాటినుంచి వెలువడుతున్న దుర్గంధంతో 216 హెచ్ జాతీయ రహదారిపై వెళ్తున్న వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. పురపాలక సంస్థ అధికారులు స్పందించి పొక్లెయిన్ సాయంతో వీటిని తొలగించి ట్రాక్టర్‌తో డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. - **ఈనాడు, నూజివీడు**

పాఠశాలకు గైర్హాజరు కానీయొద్దు

మాట్లాడుతున్న ఉపాధ్యాయుడు, వేదికపై ఎంఈవోలు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పట్టణ మండల పరిధిలో గైర్హాజరు అవుతున్న విద్యార్థులపై ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని నూజివీడు ఎంఈవో 1 మందాదేవ వర ప్రసాదరావు తెలిపారు. శనివారం గొల్లపల్లి క్లస్టర్‌లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల హెచ్ఎంలు, ఎస్‌జీటీలతో సమావేశం నిర్వహించారు. ఎంఈవో 2 జమలయ్య మాట్లాడుతూ సి, డి గ్రేడ్‌లు సాధించిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఉపాధ్యాయుల హ్యాండ్ బుక్ నిర్వహణ, 75 రోజుల కార్యాచరణ ప్రణాళిక తదితరాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాతృభాషను గౌరవించాలి

కైకలూరు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు తమ మాతృభాషను గౌరవించుకోవాల్సిన అవసరం ఉందని వైవీఎన్నార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వై.శ్రీలత అన్నారు. శనివారం ప్రపంచ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల తెలుగు విభాగాధిపతి అడపా కేదారి ఆధ్వర్యంలో విద్యార్థులకు మాతృభాషపై అవగాహన సదస్సు నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రపంచంలో ఎన్ని భాషలున్నా తెలుగు భాష గొప్పతనం.. తెలుగువారి సంస్కృతి, సంప్రదాయాలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. అధ్యాపకులు రవికుమార్, జ్ఞాన ప్రసూనాంబ, సంధ్య, వేదాంతం, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

తెలుగుతల్లి చిత్రపటం వద్ద ప్రిన్సిపల్, అధ్యాపకులు

చాట్రాయి, న్యూస్‌టుడే: మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరిపై ఉందని ఎంఈవో-2 మాసగిరి శ్రీనివాస్ తెలిపారు. చాట్రాయి ఉన్నత పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం నిర్వహించి దరావతు నీల, ధనలక్ష్మిని సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు కృష్ణయ్య, ఉపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి, అమరయ్య, రామారావు విద్యార్థులు పాల్గొన్నారు.

సర్పంచులకు సన్మానాలు.. వేతనాల కోసం నిరసనలు

ప్లకార్డులతో ఎంపీటీసీ సభ్యులు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం శనివారం మధ్యాహ్నం ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. సర్పంచుల పదవీకాలం ముగియనుండటంతో వారిని సత్కరించారు. నిధులు ఇచ్చిన గ్రామాలు అభివృద్ధికి సహకరించిన ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, ఎంపీడీవో యద్దనపూడి రామకృష్ణను సర్పంచులు సత్కరించారు. ఇటీవల మృతి చెందిన జూనియర్ అసిస్టెంటు ఎంవీ సుబ్బారావు, ఉపాధి హామీ పథకం సాంకేతిక సహాయకుడు లక్ష్మీనారాయణకు నివాళి అర్పించారు. అంతకుముందు ఎంపీటీసీ సభ్యులు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ప్లకార్డులతో నిరసన తెలియజేశారు. డిప్యూటీ ఎంపీడీవో అశోక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కోళ్లు, గొర్రెల ప్రాణాలు తీస్తున్న కుక్కలు

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి మండలం భైరవపట్నంలో వీధి కుక్కలు, పిచ్చి కుక్కలతో మూగజీవాల పెంపకందారులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళల్లో వీధి కుక్కలు ఇష్టారాజ్యంగా దాడులకు తెగబడి విలువైన పశువులను చంపేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం వారం రోజుల పరిధిలో రూ.80 వేలు విలువ చేసే గొర్రెలను, రూ.40 వేలు విలువ చేసే కోళ్లను చంపి రక్తాన్ని మాత్రమే తాగుతున్నాయని వాపోయారు. పంచాయతీ అధికారులను ఫిర్యాదు చేసినా పిచ్చి కుక్కల నుంచి విముక్తి కలిగించడం లేదని వాపోతున్నారు. మరింత నష్టం జరిగే వరకు స్పందించరా అని ప్రశ్నిస్తున్నారు. దీనిపై ఈవోపీఆర్‌డీ నారాయణను వివరణ కోరగా పిచ్చి కుక్కలపై చర్యలు తీసుకునే విధంగా పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని చెప్పారు.

బంగారం, వెండి చోరీ

కలిదిండి, న్యూస్‌టుడే : భాస్కరరావుపేట పంచాయతీ పరిధిలోని ఫౌలుపేటలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో బంగారం, వెండి చోరీకి గురైనట్లు ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. . చింతా రేణుకాదేవి మూలలంక పీహెచ్‌సీలో స్టాఫ్ నర్సుగా పని చేస్తున్నారు. జిల్లా ఆసుపత్రిలో ప్రత్యేక శిక్షణ నిమిత్తం ఆమె భర్త మురళీకృష్ణతో కలిసి ఈ నెల 19వ తేదీ సాయంత్రం ఏలూరు వెళ్లారు. 21న ఉదయం 11 గంటలకు తిరిగి ఫౌలుపేటలోని ఇంటికి తిరిగి రాగా, ఇంటి తాళం పగులగొట్టి ఉంది. లోపలికి వెళ్లి చూడగా బీరువా తలుపులు తెరచి ఉన్నాయి. అందులో పెట్టుకున్న 5 కాసుల బంగారు వస్తువులు, వెండి పూజా సామగ్రిని గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు గుర్తించారు. దీనిపై బాధితురాలు రేణుకా దేవి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

జూద శిబిరంపై దాడి.. **నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** మండలంలోని సిద్ధార్థనగర్‌లో నిర్వహిస్తున్న జూద శిబిరంపై నూజివీడు రూరల్ పోలీసులు శనివారం దాడి నిర్వహించారు. 8 మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ. 17,800 స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్ఐ జ్యోతిబాసు తెలిపారు.

సహకార ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న నాయకులు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: సహకార సంఘ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీపీఐ, సీపీఎం, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఏపీ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు.. సహకార సంఘాల నిరవధిక సమ్మెలో భాగంగా నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు, చాట్రాయి బ్రాంచిలకు చెందిన ఉద్యోగులు శనివారం ఆగిరిపల్లి కేడీసీసీ బ్యాంకు దగ్గర నిరసన తెలిపారు. డా.బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జీవో నంబర్ 36 సవరణ చేసి అమలు చేయాలని, పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని, 2019, 2024 పీఆర్సీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజు, పాతూరి రవి, సీపీఐ నాయకుడు నరసింహారావు, యూనియన్ రాష్ట్ర నాయకులు అక్కినేని ఆంజనేయ ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి నీలం సంజీవరావు పాల్గొన్నారు.

'మహాత్మా మా సమస్యలు కనుమా'.. **ముదినేపల్లి, న్యూస్‌టుడే:** వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేలా చూడాలంటూ ముదినేపల్లి మండలంలోని సహకార ఉద్యోగులు శనివారం స్థానిక గాంధీ విగ్రహానికి పూలమాలలు వినతి పత్రం అందించారు. జీవో నంబరు 36ను వెంటనే అమలు చేయాలని కోరారు. తమ న్యాయపరమైన డిమాండ్లను తీర్చాలన్నారు. ఇందులో పళ్లెం శ్రీనివాసరావు, అల్లాడ దుర్గారావు, పాలంకి శ్రీనివాసరావు, సీహెచ్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అవి ఇవి అన్నీ

అందరూ వీక్షించేలా ప్రత్యేక శ్రద్ధ.. **ముదినేపల్లి, న్యూస్‌టుడే:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని విద్యార్థులందరూ వీక్షించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కార్యక్రమం జిల్లా కన్వీనర్ కోటప్రోలు కృష్ణ కోరారు. ముదినేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల, గౌతమ్, పలు పాఠశాలల్లో శనివారం విద్యార్థులందరూ కార్యక్రమాన్ని వీక్షించేలా చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. అనంతరం మనసులో మాట గోడ పత్రికలను ఆవిష్కరించారు. హెచ్ఎం విజయ్‌కుమార్, వత్తుమిల్లి ప్రసాద్, నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఒత్తిడిని అధిగమించడం తెలుసుకోండి.. **నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** విద్యా విషయాల్లో ఏకాగ్రతను పెంపొందించుకోవడం, ఒత్తిడి అధిగమించడం వంటి అంశాలపై యువత పట్టు సాధిస్తే అనుకున్న లక్ష్యం సాధించడం ఏమంత కష్టం కాదని మైక్రోసాఫ్ట్ టెక్ లీడ్ మోహన్ సూరి తెలిపారు. శనివారం నూజివీడు ట్రిపుల్ ఐటీలో మైండ్ పవర్ అండ్ మేనేజ్‌మెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ సూరి మాట్లాడుతూ చదువు, వ్యక్తిగత జీవితంలో సమతుల్యత సాధించాలన్నారు. క్యాంపస్ డైరెక్టర్ అమరేంద్రకుమార్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.

శిరస్త్రాణం వినియోగించాల్సిందే.. **నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్లు వినియోగించాల్సిందేనని నూజివీడు పట్టణ ఎస్.ఐ. నాగేశ్వరరావు తెలిపారు. శనివారం పట్టణంలోని కొన్నకుంట రహదారిలో ద్విచక్ర వాహనదారులను తనిఖీ చేశారు. హెల్మెట్లు లేని వారిని గుర్తించి అక్కడికక్కడే కొనుగోలు చేయించి వారితో ధరింప చేయించారు.

హెల్మెట్ కొనుగోలు చేయించి పెట్టిస్తున్న ఎస్ఐ నాగేశ్వరరావు

జనసేన సభ్యత్వాల నమోదు వేగవంతం.. **కలిదిండి, న్యూస్‌టుడే :** జనసేన సభ్యత్వాల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ వెంకన్నబాబు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బట్టు లీలా కనక దుర్గ శ్రేణులకు సూచించారు. మూలలంకలో శనివారం జనసేన నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పార్టీ నేతలతో చరవాణిలో మాట్లాడి పలు సూచనలు చేశారు.

భావిభారత పౌరులను తీర్చిదిద్దడం అభినందనీయం.. **ముదినేపల్లి, న్యూస్‌టుడే:** ఉపాధ్యాయ వృత్తి కత్తిమీద సామని, అటువంటి వృత్తిలో రాణించి ఎంతో మంది భావి భారత పౌరులను తీర్చిదిద్దడం అభినందనీయమని ఎంఈవో-1 డి. రామారావు అన్నారు. అల్లూరు జడ్పీ పాఠశాలలో ఉద్యోగ విరమణ చేస్తున్న కోమర్రు పాఠశాల ఉపాధ్యాయుడు రెడ్డి శ్రీనివాసరావుకు సత్కార కార్యక్రమం నిర్వహించారు.

అనుమతుల్లేకుండా మట్టి తవ్వితే చర్యలు.. **ముసునూరు, న్యూస్‌టుడే:** అనుమతుల్లేకుండా మట్టి తవ్వకాలు జరిపితే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ప్రశాంతి హెచ్చరించారు. శుక్రవారం రాత్రి ముసునూరు మండలం చెక్కపల్లిలో అనుమతుల్లేకుండా మట్టి తవ్వుతున్నారని స్థానికులు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి వెళ్లి ట్రాక్టర్‌ను, జేసీబీని అదుపులోకి తీసుకొని తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. శనివారం ట్రాక్టర్‌కు రూ.5 వేలు, పొక్లెయిన్‌కు రూ.5 వేలు జరిమానా విధించినట్లు తహసీల్దార్ తెలిపారు.

అవగాహన కల్పిస్తున్న హెచ్ఎం శ్రీనివాస్

స్వచ్ఛాంధ్రను స్వర్ణాంధ్రగా మార్చుదాం.. **మండవల్లి, న్యూస్‌టుడే:** వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ స్వచ్ఛాంధ్రను స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దుకుందామని మండవల్లి హెచ్.ఎం. శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక పాఠశాలలో శుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం స్కౌట్స్ అండ్ గైడ్స్ పితామహుడు రాబర్ట్ బాడెన్ పావెల్ పుట్టిన రోజును పురస్కరించుకుని నివాళి అర్పించారు. పెద్దఎత్తున ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ముసునూరు, న్యూస్‌టుడే: పరిసరాలను శుభ్రపరచడంతో పాటు ప్రజలను చైతన్యవంతులను చేయడం ద్వారా స్వచ్ఛాంధ్ర లక్ష్యాలను చేరుకోగలుగుతామని డీఎల్పీవో సుందరి, ఎంపీడీవో ఏసుబాబు అన్నారు. శనివారం ముసునూరు మండలం వలసపల్లిలో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా తెదేపా.. **ఆగిరిపల్లి, న్యూస్‌టుడే:** కార్యకర్తల కుటుంబాలకు తెదేపా అన్ని విధాల అండగా ఉంటుందని తెదేపా మండల అధ్యక్షుడు నక్కనబోయిన వేణు భరోసా కల్పించారు. అమ్మవారిగూడేనికి చెందిన తెదేపా నాయకుడు గజ్జల రాంబాబు ఇటీవల గుండెపోటుతో మరణించారు. ఆయన కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించి రూ.15 వేల ఆర్థిక సాయం అందజేశారు.

(c) eenadu

అనంతభక్తి.. వేటు ప్రాప్తి

సుబ్రహ్మణ్యం హత్య కేసు నీరుగార్చిన పోలీసులపై చర్యలు

ఈనాడు, కాకినాడ; రాజమహేంద్రవరం: కాకినాడకు చెందిన దళిత యువకుడు వీధి సుబ్రహ్మణ్యంను కిరాతకంగా హత్యచేసిన నిందితుడికి వారు కొమ్ముకాశారు. వైకాపా ప్రభుత్వ పెద్దలు, అప్పటి ఉన్నతాధికారులు పంచిపెట్టిన అదే తీరును తప్పకుండా పాటించారు. సాక్ష్యాల తారుమారుకూ వెనుకాడలేదు. బాధిత కుటుంబ సభ్యులు, సంఘాలు ఆందోళన చేస్తే తప్ప ఎఫ్ఐఆర్ కట్టలేదు. నేతలతో అంటకాగి అంతా 'సేఫ్' అనుకున్నారు. చట్టం ముందు ఎవరైనా సమానులే అన్న అంశాన్ని విస్మరించారు. పలితంగా ఇప్పుడు సస్పెన్షన్ వేటు ఎదుర్కొన్నారు. 2022 మే 19న తన వద్ద డ్రైవర్‌గా పనిచేసిన వ్యక్తిని వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు హత్యచేసి, మృతదేహాన్ని కారులోనే డోర్‌డెలివరీ చేయడం దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది. అటువంటి కీలక కేసు దర్యాప్తు పక్కదారిన పట్టించారు. దళిత యువకుడి కుటుంబానికి అన్యాయం చేశారన్న అపవాదును అప్పటి ఎస్పీ రవీంద్రబాబుతోపాటు, దర్యాప్తు అధికారులు ఎదుర్కొన్నారు. ఎస్పీ ఏకంగా నిందితుడిని 'గారు', 'సారు' అంటూ సంబోధిస్తూ హత్య కేసు వివరాలు వెల్లడించడం తీవ్ర విమర్శలకు తావిచ్చింది. మొక్కుబడిగా ఛార్జిషీట్ దాఖలు చేసిన అప్పటి అధికారులపై శనివారం సస్పెన్షన్ వేటు పడింది. వారిలో అప్పటి డీఎస్పీలు వి.భీమారావు, పి.మురళీకృష్ణారెడ్డి, సీఐ ఆకుల మురళీకృష్ణ, ఎస్.ఐ ఎస్.సతీష్‌బాబు ఉన్నారు. భవిష్యత్తులో మరే విధమైన చర్యలుంటాయో వేచి చూడాలి. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత న్యాయస్థానం ఆదేశం మేరకు ప్రత్యేక సిట్ ఏర్పాటుతో సుబ్రహ్మణ్యం హత్య కేసులో పాత్రధారులు, సూత్రధారులు బయటకు వస్తున్నారు. ఎమ్మెల్సీ భార్య లక్ష్మీదుర్గ అలియాస్ రోజా ఈ కేసులో ఏ2గా ఉన్నారు.

ఆధారాల సేకరణలో తీవ్ర నిర్లక్ష్యం..

డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యంపై ఒకరికి మించి దాడి చేశారని, సెల్ టవర్ లొకేషన్, అనంతబాబు మాట్లాడిన ఫోన్ల సమాచారం (సీడీఆర్).. అపార్ట్‌మెంట్ వద్ద, ఆ మార్గంలో సీసీ ఫుటేజీలు విశ్లేషించాలని ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు ఆది నుంచి డిమాండ్ చేస్తున్నారు. అయినా పోలీసులు పట్టించుకోలేదు. మరణ జరిగిన పుడు ఎమ్మెల్సీతో పాటు ఉంటున్న గన్‌మెన్లు ఎక్కడున్నారో? వారికి తెలియకుండానే వెళ్లారా? ఆ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశారా అనే అంశాలపైనా స్పష్టత ఇవ్వలేదు. వీటన్నింటిపై మరింత లోతైన దర్యాప్తు చేస్తే మరికొందరి పేర్లు బయటపడే అవకాశం ఉంది.

ఈనాడు కాకినాడ

WANTED TEACHERS
for Pre-Primary, Primary, High School & IIT (for ALL SUBJECTS)
Coaches: PET's, Martial Arts, Yoga
Required Marketing executives
SALARY ON PAR WITH EXCELLENCE
ADMISSIONS OPEN
Call:77290 55999
DURGA PRASAD SCHOOL
Affiliated to CBSE
Lorry Union Office Road, Gandhi Nagar, SAMALKOT
Pre-Primary to Grade X, IIT - JEE - NEET

ప్రతిభకు ప్రోత్సాహం

'ఈనాడు ఈటీవీ' ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు శనివారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని ఎవీఈస్ సెమినార్ హాలులో నిర్వహించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పలు పాఠశాలలకు చెందిన 7 నుంచి 10వ తరగతి చదువుతున్న 76 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా డీఎస్ ఈవో వాసుదేవరావు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు హాజరై విజేతలకు బహుమతులు అందించారు. -న్యూస్‌టుడే, దేవీచౌక్, శ్యామలాసెంటర్

విజేతలతో డీఎస్ఈవో వాసుదేవరావు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు, 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం

ఆలోచనలు విరియాలి.. ఆవిష్కరణలు మెరవాలి..!

ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది. పాఠశాల స్థాయిలోనే సృజనాత్మకత వెలికితీసేందుకు 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నిర్వహిస్తోంది. విద్యార్థుల ఆలోచనలకు ప్రయోగాలుగా మలచేలా ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా పోలీసు కన్వెన్షన్ హాల్, రిజర్వ్‌పోలీస్ లైన్ (ఉమామార్కండేయస్వామి కల్యాణ మండపం వద్ద) జాంపేట, రాజమహేంద్రవరంలో ఫిబ్రవరి 26న 'టేడిన్ మెగాసైన్స్ ఫెయిర్ నిర్వహిస్తోంది.

నిబంధనలు: 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు మాత్రమే. ప్రాజెక్టును ముందుగా నమోదు చేసుకోవాలి. ఒక ప్రాజెక్టుకు ఇద్దరు విద్యార్థులకు అనుమతి. పాఠశాల/ బ్రాంచ్‌కు ఒక ప్రాజెక్టుకు మాత్రమే అనుమతి. మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ఉంటాయి. పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రదానం. రిజిస్ట్రేషన్ చివరి తేదీ: ఫిబ్రవరి 24

నమోదుకు: 77027 79616
సమయం: ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు..

SRI GOWTHAMI SCHOOL
Learning for Life
GANDHIPURAM | SRIRAMNAGAR
RAJAMAHENDRAVARAM
93486 55501 | 93486 55503

అమృతమూర్తికి అశ్రుతాంజలి
కీ॥శే॥ శ్రీమతి నామాల లక్ష్మి గారు
W/o కీ॥శే॥ నామాల సుబ్బారావు, ఏడిద
మరణం: 20-02-2026
మా అందరికీ ప్రేమ, ఆప్యాయతను పంచి, మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మా ఇంటి దైవం
కీ॥శే॥ శ్రీమతి నామాల లక్ష్మి గారి మరణంనకు చింతిస్తూ,
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కుటుంబసభ్యులు
పెద్దకార్యం: ది.02-03-2026 సోమవారం, మండపేట, విజయలక్ష్మినగర్ మొదటి వీధిలో రైస్‌మిల్లు అసోసియేషన్ వెనుక మా స్వగృహమునందు జరుగును.

इंडियन बैंक ఇండియన్ బ్యాంక్
ఇండియన్ బ్యాంక్
భాస్కర్ నగర్ బ్రాంచ్, 2-43-45, భాస్కర్ నగర్, 50 బిల్డింగ్స్ సెంటర్, కాకినాడ
"APPENDIX - IV-A" [See proviso to rule 8 (6)]
స్థిర/చరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిర/చరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.
1. మెస్సర్స్ కెసిపి కోయిర్ ఇండస్ట్రీ, (ప్రొప్రయిటర్ : శ్రీమతి కరుణ శివాజీ షిండే, భర్త : శ్రీ బాలం ప్రసాద్, ప్లాట్ నెం.5-ఎ1, ఎపిఐఐసి, ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఫేజ్-1, పెద్దాపురం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533437. 2. శ్రీ కరుణ శివాజీ షిండే, కేరాఫ్ : శ్రీ బాలం ప్రసాద్ రావు, ప్లాట్ నెం.5-ఎ1, ఐడిఎ ఫేజ్-1, దేవి సీ ఫుడ్స్ దగ్గర, ఎడిబి రోడ్డు, పెద్దాపురం, కాకినాడ జిల్లా - 533437. వేరొక చిరునామా: డి.నెం.7-340, ఎఎ స్కూల్, తాటిపాక, రాజోలు మండలం, డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా - 533249. 3. శ్రీ బాలం ప్రసాద రావు, తండ్రి : శ్రీ బాలం నాగ భూషణరావు, డి.నెం.7-340, ఎఎ స్కూల్, తాటిపాక, రాజోలు మండలం, డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా - 533249 వారి చేత ఇండియన్ బ్యాంక్, భాస్కర్ నగర్ బ్రాంచ్‌కు తనఖా/ ఛార్జ్‌గా వుంచిన దిగువ పేర్కొన్న స్థిరాస్తులను బకాయి సొమ్ము తేది.17.02.2026 నాటికి రూ.51,08,946/- (అక్షరాల యాభై ఒక్క లక్షల ఎనిమిది వేల తొమ్మిది వందల నలభై ఆరు రూపాయలు మాత్రమే) వసూలు నిమిత్తం ఇండియన్ బ్యాంక్ (సెక్యూర్డ్ క్రెడిటార్) కాకినాడ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి దిగువ పేర్కొన్న ఆస్తిని భౌతికముగా/ నిర్మాణాత్మకంగా/ లాంఛనముగా (ఏది వర్తిస్తే అది) స్వాధీనం చేసుకున్నారు మరియు సదరు ఆస్తులను "ఎక్కడ ఉన్నది అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అది" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" పద్ధతిపై సెక్యూర్డ్ క్రెడిటార్‌చే తేది.25.03.2026 తేదీన విక్రయించబడునని ఋణగ్రహీత(లు)కు మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.
ఇ-వేలం విధానం ద్వారా విక్రయించదానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి.
స్థిరాస్తి వివరములు:
తూర్పుగోదావరి జిల్లా, పెద్దాపురం సబ్ రిజిస్ట్రార్, పెద్దాపురం గ్రామం & మండలం, పెద్దాపురం మున్సిపాలిటీ, ఇండస్ట్రియల్ పార్క్-ఫేజ్ నెం.1, ఎపిఐఐసి - ఐఎల్ఎ, సర్వే నెం.890(పి), ప్లాట్ నెం.5-ఎ1 లోని 1046.50 చ॥గ॥లు లేదా 875.00 చ॥మీ॥ల విస్తీర్ణం గల భూమి స్థలం మరియు అందు సూపర్ నిర్మాణాలతో గల ఫ్యాక్టరీ షెడ్ యావత్తు ఆస్తి. కొలతలు మరియు హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.5-ఎ2, పడమర : ప్రస్తుతమున్న 18.00 మీ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం.4-ఎ15, ఉత్తరం : ప్రస్తుతమున్న 15.00 మీ॥ల వెడల్పు రోడ్డు.

ఆస్తిపై ఎన్‌కంబరెన్స్	ఏవి లేవు
రిజర్వు ధర	రూ.73,00,000/-
బయానా మొత్తం	రూ.7,30,000/-
బిడ్ పెంపుదల మొత్తం	రూ.1,00,000/-
ఇ-వేలం తేది మరియు సమయం	తేది.25.03.2026, ఉ॥10.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు
ఆస్తి ఐడి నెం.	IDIB006613798238

చరాస్తి వివరములు:

వ.నెం.	ఐటమ్ వివరములు	పరిమాణం
1	Lathe Machine-12'	1
2	Lathe Machine-9'	1
3	Welding Machine	1
4	SS Tank	1
5	Coir Rope Making Machines-5 No.s with one Auto Feeder.	1 Set
6	Miscellaneous/Machinery	1 Set

వ.నెం.1 - వ.నెం.6 కలిపి ఒకే లాట్‌గా అమ్మకానికి కలదు.

ఆస్తిపై ఎన్‌కంబరెన్స్	ఏవి లేవు
రిజర్వు ధర	రూ.13,50,000/-
బయానా మొత్తం	రూ.1,35,000/-
బిడ్ పెంపుదల మొత్తం	రూ.50,000/-
ఇ-వేలం తేది మరియు సమయం	తేది.25.03.2026, ఉ॥10.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు
ఆస్తి ఐడి నెం.	IDIB06613798238A

మెస్సర్స్ కెసిపి కోయిర్ ఇండస్ట్రీ యొక్క QR Codes
బ్యాంక్ వెబ్‌సైట్ www.indianbank.in | ఇ-వేలం వెబ్‌సైట్ | ఆస్తి లొకేషన్
ఆస్తి యొక్క వీడియో | ఆస్తి యొక్క ఫోటోలు
సంప్రదించవలసిన వ్యక్తులు: 1) కె. శంకరరావు - 9705021291 , 2) కెపిఎస్ కుమార్ - 8121002161
బిడ్డర్లు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ M/s PSB Alliance ప్రైవేట్ లిమిటెడ్ వారి వెబ్‌సైట్ (https://www.baanknet.com) ను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి హెల్ప్‌డెస్క్ నెంబర్ 8291220220 కు కాల్ చేయండి. రిజిస్ట్రేషన్ స్థితి కోసం మరియు EMD స్థితి కోసం దయచేసి support.ebkray@psballiance.com ను సంప్రదించండి.
ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి (https://www.baanknet.com) ను సందర్శించండి. ఈ పోర్టల్‌కు సంబంధించిన స్పష్టీకరణల కోసం, దయచేసి హెల్ప్‌లైన్ నెం.8291220220ను సంప్రదించండి. (https://www.baanknet.com) వెబ్‌సైట్‌లో ఆస్తికోసం పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు శోధించవలసినదిగా సలహా ఇవ్వడమైనది.
తేది : 18-02-2026, ప్రదేశం : కాకినాడ సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

ఆనందించేలా.. ఆస్వాదించేలా!

వారాంతాల్లో వినోద, విహార కార్యక్రమాలపై ప్రజల ఆసక్తి

ఆదివారం ప్రత్యేకం

పాఠశాల విద్యార్థుల నుంచి ఉద్యోగుల వరకు ఆదివారం అంటే ఒక ఆటవిడుపు. వారమంతా గజిబిజి గడిపినా ఆ ఒక్క రోజు సంతోషం కోసం ఎదురుచూస్తుంటారు. ఎంతైనా ఖర్చుచేస్తుంటారు. అందుకే ఆదివారం దూరాల నుంచి హోటళ్లు, సినిమాహాళ్లు, పార్కులు, పర్యాటక ప్రాంతాలన్నీ రద్దీగా కనిపిస్తుంటాయి. కుటుంబమంతా ఆనందంగా ఆ రోజు కార్యక్రమాలను పక్కాగా ప్లాన్ చేసుకుంటారు. ఇలాంటి వారి కోసమే ఇప్పుడు కొత్తగా అడ్వెంచర్ పార్కులు అందుబాటులోకి తీసుకొస్తున్నారు. సరికొత్త థీమ్‌లతో హోటళ్లు ఏర్పాటు చేస్తున్నారు. - ఈనాడు, కాకినాడ

బీచ్ పర్యటకం కొత్తపుంతలు.. కాకినాడ, ఉప్పాడ తీరాల్లో ఆదివారం బీచ్‌కు వచ్చే సందర్శకులు పెరుగుతున్నారు. వేసవిలో వీరి సంఖ్య మరింత పెరగనుంది. ఇప్పుడు సాగరతీరంలో అలలకు సమీపాన గుడారాలు ఏర్పాటు చేసి పర్యాటకులకు కొత్త అనుభూతిని కల్పించేలా కొన్ని ఏజెన్సీలు పనిచేస్తున్నాయి. జిల్లాల కాకినాడ తీరంలో ఈ తరహా ఏర్పాట్లు చేస్తుండడంతో పర్యాటకులు ఆసక్తి కనబరుస్తున్నారు.

సాహస క్రీడలపై మక్కువ.. కాకినాడ నగరాలుసుల్లో సాహస క్రీడల పట్ల ఆసక్తి కనిపిస్తుంది. ట్రెక్కింగ్, బంగీ జంప్, రాక్ క్లైంబింగ్, అడ్వెంచర్ రైడ్స్‌ను ఇష్టపడుతున్నారు. ఇలాంటి వారికి అటు టెక్ వసతులున్న నగర శివార్లలో జలవిల అడ్వెంచర్ పార్క్ ఒకటి ఏర్పాటైంది. ఆదివారం ఇక్కడ ఎక్కువ సందడి కనిపిస్తుంది. పిల్లలు నుంచి పెద్దలు వరకు సందడి చేస్తున్నారు.

కాకినాడ బీచ్‌లో టెంట్ టూరిజం ఏర్పాట్లు ఇలా..

హెలికాప్టర్ రైడ్ ప్రారంభం

సర్పవరం: సముద్ర తీరంలో ఏ స్కై రోల్ గో ఫ్లింగ్ ప్రాంగణంలో శనివారం పర్యాటకులకోసం హెలికాప్టర్ రైడ్‌ను ఎమ్మెల్యే వంతల నానాజీ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ తీరంలో పర్యాటకులను ఆకర్షించేలా అన్నిరకాల చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ నెల 27 వరకు కాకినాడలో, 28 నుంచి మార్చి 6వ తేదీ వరకు రాజమహేంద్రవరంలో, తిరిగి మార్చి 7 నుంచి 14 వరకు కాకినాడలో, మార్చి 15 నుంచి 22వ తేదీ వరకు రాజమహేంద్రవరంలో ఈ రైడ్ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఒక్కొక్కరికి రూ.3999 ప్రయాణ ఛార్జీ ఉంటుందన్నారు.

స్నాండ్ కామెడీలు ఇదివరకు మెట్రో సిటీల్లోనే మ్యూజిక్, స్టాండప్ కామెడీ షోలు నిర్వహించేవారు. ఇప్పుడు కాకినాడ, రాజమహేంద్రవరం లాంటి నగరాల్లో కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. కాకినాడలో ఓటేల ప్రముఖ స్టాండప్ కమెడియన్లతో షోలు నిర్వహిస్తున్నారు. యువత ఎక్కువగా వస్తుండడంతో నెలలో రెండు ఆదివారాల్లో ఈ షోలు ఉండేలా చూస్తున్నారు. గాయకులతో కలిసి ఆలపించేలా మ్యూజిక్ షోలు ఏర్పాటు చేస్తున్నారు.

పార్కులు, దుకాణాల్లో సందడి.. కాకినాడలో పార్కులన్నీ ఆదివారం సందడిగా కనిపిస్తుంటాయి. కొంతమంది కుటుంబసభ్యులతో కలిసి వెలుతున్నారు. కొందరు కాస్త ముఖ్యంగా పెద్దవారు అక్కడ కాలక్షేపం చేస్తుంటారు. సీనియర్ సిటిజన్లు కష్టసుఖాలు పంచుకుంటున్నారు. మెయిన్ రోడ్డులో ఆదివారం అంగడిలో దొరికే వస్తువులు కొనడానికి ఇక్కడ అన్నివర్గాల వారు ఆసక్తి చూపుతున్నారు.

FREE EDUCATION @ GERMANY
Get Admission to Top Public Universities
STUDY MASTER'S PROGRAMS | FREE COUNSELING | SEPTEMBER 2026 INTAKE OPEN
EXPLORE NEW HORIZONS
FRANCE CYPRUS ITALY SWEDEN FINLAND HUNGARY IRELAND
RAJAHMUNDRY
Contact Us 9666 27 8888 950 590 2476
GLOBAL DEGREES EDUCATION & MORE

ADARSH COLLEGE OF ENGINEERING
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUK, Kakinada)
NH-216, CHEBROLU-533449, GOLLAPROLU MANDAL, KAKINADA, Kakinada Dist, A.P.
WANTED Applications are invited for the following posts:
Asst. Prof / Assoc. Prof for Civil, CSE, (AI&ML), CSE (AI&DS), ECE, EEE, & ENGLISH
Lecturers for Diploma: AIML,CME,ECE
Programmers/Technicians for CSE,ECE & MECH
Marketing Field Officers, Tele Callers, Retired Army / Retired Police Officers
Clerks
Qualification, Experience as per AICTE Norms and Attractive Salary for deserved candidates, Mail your CV to : careers.adarsh@gmail.com on / before : 28.02.2026
Cell : 97042 21666, 9603737378

రాజమండ్రి అపెక్స్ హాస్పిటల్‌లో అధునాతన రోబోటిక్ సర్జరీలు
రోబోటిక్స్‌తో జరిగే ఆధునిక శస్త్రచికిత్సలు
జనరల్ సర్జరీ | గైనకాలజీ | యూరాలజీ | క్యాన్సర్ | థైరాయిడ్
APEX HOSPITALS
Dr. Nitin Rimmalapudi, M.S. Robotic Surgeon
అపాయింట్‌మెంట్ కొరకు సంప్రదించండి 93 922 922 00 సోమవారం నుండి శనివారం
ప్రకాష్ నగర్, రాజమండ్రి

ఆదాయం అంటే అంత చేదా?

బీపీఎస్ అమలుపై కాకినాడ కార్పొరేషన్ అధికారుల అలక్ష్యం

న్యూస్‌టుడే, కాకినాడ నగరం

నిబంధనలు అతిక్రమించి, అనుమతులు లేకుండా నిర్మించిన కట్టడాలను క్రమబద్ధీకరించుకునేందుకు ఉద్దేశించిన బీపీఎస్ (బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్) పథకం ఆశించిన స్థాయిలో అమలు కావడం లేదు. ఇది అమల్లోకి వచ్చి మూడు నెలలు దాటినా కాకినాడ నగరపాలక సంస్థకు ఆదాయం అంతంతమాత్రంగానే వచ్చింది. ఈ పథకం కింద రూ.10 కోట్ల వరకు వస్తుందని భావించగా, ఇప్పటికి రూ.కోటి మాత్రమే లభించడం అధికారుల తీరుకు నిదర్శనంగా నిలుస్తోంది.

575 దరఖాస్తులకు 40 మాత్రమే పరిష్కారం

బీపీఎస్ పథకాన్ని ప్రభుత్వం గతేడాది నవంబరు 12న ప్రకటించింది. ఈ ఏడాది మార్చి 11 వరకు గడువు విధించింది. ఈ 120 రోజుల గడువు నగర పాలక సంస్థ యంత్రాంగానికి సరిపోలేదు. గతేడాది ఆగస్టు 31 నాటికి నగర పరిధిలో 599 మేజర్ అతిక్రమణ కట్టడాలను అధికారులు గుర్తించారు. ఇప్పటివరకు 575 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో కేవలం 40 మాత్రమే పరిష్కరించారు. వీటి ద్వారా రూ.కోటి వరకు ఆదాయం లభించింది. గడువు ముగియడానికి 20 రోజులు మాత్రమే మిగిలి ఉంది. ఈ లోపు 500కు పైగా దరఖాస్తులను పరిష్కరించడం.. రూ.9 కోట్ల మేర ఆదాయాన్ని రాబట్టటం సాధ్యమేనా అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది.

క్షేత్ర స్థాయిలోనే లోపాలు..

గత ఏడాది డిసెంబరులో నగరంలో ప్రత్యేక సర్వే జరిపి అనధికార, అతిక్రమణ కట్టడాలను గుర్తించారు. తర్వాత వాటిని క్రమబద్ధీకరించుకునేందుకు దరఖాస్తులు చేయించడం, యజమానులతో రుసుం కట్టించడంలో సిబ్బంది శ్రద్ధ చూపలేదు. బీపీఎస్‌తో కలిగే ప్రయోజనాలపై సరైన ప్రచారం నిర్వహించిన జాడ లేదు. దీని పురోగతిపై కీలక అధికారులు సమీక్షలూ లేవు.

అన్నీ వైకాపా హయాంలోనే

2019లో అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలో బీపీఎస్‌ను అమలు చేశారు. ఆ ఏడాది ఆగస్టు 31 వరకు ఉన్న అనధికార కట్టడాలకు సంబంధించి 1200 దరఖాస్తులు రాగా, కార్పొరేషన్‌కు రూ.19 కోట్ల ఆదాయం సమకూరింది. తదుపరి వైకాపా హయాంలో బీపీఎస్‌ను అమలు చేయలేదు. సరికదా అనధికార కట్టడాలను విపరీతంగా ప్రోత్సహించారు. సెట్‌బ్యాక్‌లు వదలకపోవడం, సెల్లార్లు లేకపోవడం, అనుమతి లేకుండా అంతస్తులు వేయడం వంటి అతిక్రమణలకు పాల్పడ్డారు. ఇందుకు అప్పట్లో కొందరు పట్టణ ప్రణాళిక సిబ్బంది సైతం చేతివాటం ప్రదర్శించి సహకరించారనే ఆరోపణలున్నాయి. దీంతో ఇప్పుడు వారిని క్రమబద్ధీకరించుకోమని చెప్పలేకపోతున్నారు.

వేగవంతం చేస్తాం..

బీపీఎస్ పథకాన్ని వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటాం. పరిశీలన పూర్తయి, దస్త్రాలు సక్రమంగా ఉన్న దరఖాస్తుదారులతో రుసుములు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటాం. ఇందుకోసం టౌన్ ప్లానింగ్ సిబ్బంది, ప్లానింగ్ కార్యదర్శులను క్షేత్ర స్థాయికి పంపిస్తాం.

- కృష్ణారావు, ఇన్‌ఛార్జి డీసీపీ, నగరపాలక సంస్థ, కాకినాడ

డెల్టా క్యాన్సర్ సెంటర్
A Unit of Rajamahendri Healthcare Private Limited
క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించండి. సురక్షితంగా జీవించండి.
నిష్ణాతులైన వైద్య నిపుణులు అత్యాధునికమైన సాంకేతికతతో
సర్జికల్ ఆంకాలజీ | మెడికల్ ఆంకాలజీ | రేడియేషన్ ఆంకాలజీ
వెంకటేశ్వర నగర్, రాజమండ్రి. ✆ 9 613 613 613

ఒత్తిడిని ఓడించు.. విజయమే వరించు

ఇంటర్ పరీక్షల వేళ జాగ్రత్తలు అవసరం

పామర్రు, న్యూస్‌టుడే: విద్యార్థుల భవితను మలుపు తిప్పే ఇంటర్ పరీక్షలు ఈనెల 23 నుంచి ప్రారంభం కానున్నాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రథమ సంవత్సరం 57,582 మంది, ద్వితీయ సంవత్సరంలో 54,216 మంది పరీక్షలు రాయనున్నారు. మొత్తం 150 కేంద్రాలు ఏర్పాటుచేశారు. ఇప్పటికే పూర్తిచేసిన సిలబస్‌ను పునశ్చరణ చేస్తూ, చదివింది గుర్తుపెట్టుకుని పరీక్షలు విజయవంతంగా రాసేలా విద్యార్థులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అండగా నిలుస్తున్నారు. పరీక్షల ముందు ఆందోళనకు గురవకుండా, ప్రశాంతంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

అరగంట ముందే చేరుకోవాలి: ఇంటర్ పరీక్షల్లో నిమిషం ఆలస్యమైనా అనుమతించరు. కేంద్రానికి అరగంట ముందే చేరుకునేలా విద్యార్థులు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలి.

అన్నింటికీ సిద్ధమై: పరీక్ష రాయడానికి అన్ని విధాలా సిద్ధం కావాలి. అన్ని వస్తువులను ముందుగానే అమర్చుకోవాలి. ఒక్కో పరీక్షకు ఒక్కో పరికరం అవసరం. హాల్‌టికెట్, పెన్నులు, పెన్సిళ్లు, ఐడీకార్డు తప్పనిసరిగా ఉండాలి.

పునశ్చరణ చేసుకోండి: ఇప్పటివరకు చదివిన అంశాలను పునశ్చరణ చేసుకోండి. పరీక్ష ముందు రోజు కొత్త ఛాప్టర్లు, చదవని సిలబస్ జోలికి వెళ్లకపోవడమే మంచిది. ఇవి గందరగోళాన్ని రేపుతాయి. ఏడాది పాటు చదివిన పాఠ్యాంశాలను ఓసారి నెమరువేసుకోవాలి.

జిల్లా	ప్రథమ	ద్వితీయ సంవత్సరం	పరీక్ష కేంద్రాలు
తూర్పుగోదావరి	22442	20596	52
కాకినాడ	22009	20864	58
కోనసీమ	13131	12756	40
పోలవరం	2619	2336	10

వరప్రసాద్, సైకాలజిస్టు

నిద్ర కీలకమే: చాలా మంది విద్యార్థులు పరీక్షల సమయంలో చేసే ముఖ్య పొరపాటు ఇదే. చదవాలని ఎక్కువ సేపు రాత్రిళ్లు మేల్కొని ఉంటారు. ఉదయం ఉరుకులు, పరుగులతో పరీక్ష కేంద్రానికి చేరుకుంటారు. ఇది ఏ మాత్రం మంచిది కాదు. ముందు రోజు రాత్రి సరిగా నిద్రలేకపోతే ఎంత సులభమైన ప్రశ్నకైనా జవాబు రాయలేకపోయే ప్రమాదం ఉంటుంది.

జంక్‌ఫుడ్ జోలికి వెళ్లొద్దు..

ఎట్టిపరిస్థితుల్లోనూ జంక్‌ఫుడ్ తినొద్దు. కొన్నిసార్లు ఇది పొట్టను పాడుచేస్తుంది. ఈ కారణంగా పరీక్షలు సరిగా రాయలేరు. నూనెలు, మసాలా ఆహారానికి దూరంగా ఉండాలి.

భయం వదిలేయండి

భయపడితే ఏమీ సాధించలేరన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. భయం చిక్కుల్లో పడేస్తుంది. పట్టుదల, కార్యదీక్షతో పరీక్షలు రాసి నూరుశాతం ఫలితం వచ్చేలా ప్రయత్నించండి. ఒకవేళ సాధ్యపడకపోయినా అధైర్యం వద్దు. మార్కులు, ర్యాంకులే చదువుకు పూర్తి కొలమానం కాదు. మీపై మీరు నమ్మకాన్ని కోల్పోవద్దు. ఏ విషయానికీ ఒత్తిడికి గురికావద్దు.

- వానపల్లి వరప్రసాద్, సైకాలజిస్టు, కాకినాడ

ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న డీఆర్వో తిప్పేనాయక్

స్వచ్ఛాంధ్ర సాధిద్దాం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఆర్వో టి.తిప్పేనాయక్, విభాధిపతులు వ్యర్థాలను సేకరించారు. మానవహారం నిర్వహించారు. పరిశుభ్రతను కొనసాగిస్తామని ఉద్యోగులతో డీఆర్వో ప్రతిజ్ఞ చేయించారు. పరిపాలనాధికారి సాధనాల రామ్మోహన్, వికాస పీడీ కె.లచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

సందడే సందడి

ఓడలరేవు బీవీసీ ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న యువగళ ముగింపు ఉత్సవాలకు శనివారం సినీ తార, నిర్మాత కొణిదెల నిహారిక, హీరో సంగీత్ శోభన్ హాజరయ్యారు. సినీ గాయకులతో సంగీత విభావరి నిర్వహించారు.

-న్యూస్‌టుడే, అల్లవరం

OAKWOOD THE RAJAHMUNDRY SCHOOL
DAY-CUM RESIDENTIAL Affiliated to CBSE, New Delhi. Affiliation No.130285
WALK - IN - INTERVIEW
We are looking for passionate, dedicated and enthusiastic teachers to join our dynamic educational team to teach in CBSE curriculum. If you have love to teach and inspire students, we would like to hear from you.

Category	Requisite Criteria	Pay Scale
Preparatory Stage (All Classes) (Nursery - II)	Montessori trained	18,000 – 20,000
Foundational Stage (III-V) (All Subjects)	Graduated with B.Ed / Experienced	25,000 – 30,000
Middle Stage (VI-VIII) (All Subjects)	Graduated with B.Ed / Experienced	30,000 – 35,000
Secondary Stage (IX & X) (All Subjects)	Graduate or Post Graduate with B.Ed / Experienced	40,000 – 50,000
Extra-Curricular Activities Skating, Karate, Yoga, Dance, Art & Craft	Certified and Trained	15,000
P.E.T / Coaches	Graduate with BPED	20,000 – 25,000
Librarian	Bachelor Degree in relevant field	20,000
Receptionist	With Good communication skills	20,000 – 25,000
DTP Operator	Ability to type Telugu, Hindi & English	20,000 – 25,000
Computer Faculty	Master degree in computers / MCA	25,000 – 30,000
Record Assistant	Any Graduate / Experienced	15,000 – 20,000

Interested Candidates with English Medium Background may walk-in-interview between 10 AM and 4 PM from 22.02.2026 to 28.02.2026 (Sunday to Saturday)
For details contact:
OAKWOOD THE RAJAHMUNDRY SCHOOL
Bijapuri Township, Diwancheruvu, Rajahmundry, East Godavari District.
Cell : 9347428883, 9347428884, 9393222888, 9705400089
Website : www.oakwoodrjy.co.in, e-mail : oaksrjy@yahoo.com

(c) eenadu

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

RJY, కంబాలచెరువు లలితా జ్యూయలరీ ప్రక్కన రన్నింగ్ రెస్టారెంట్ టేక్ అవే. సిట్టింగ్ (స్విగ్గి, జొమోటో) సదుపాయాలతో పాటు ఫర్నిచర్, వంట సామాగ్రితో అమ్మకం. 9963289389.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

ARCHITECT & ENGINEERS

బిల్డింగులకు ప్లాన్లు-అప్రూవల్స్ కాంట్రాక్ట్ పద్ధతిపై బిల్డింగ్స్ కన్‌స్ట్రక్షన్ చేస్తాం. శ్రీవేంకటేశ్వర ఆర్కిటెక్చరర్స్, G.D.వాసు, Ex.ఇరిగేషన్ Dept, Rjy, రావులపాలెం, 9866913553

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఎక్కడ ఉన్నా ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. 50 లక్షలు లోపు. అయోధ్య కో ఆపరేటివ్ బ్యాంక్. ✆ 93969 99669.

అన్నిరకాల లోన్స్ ★No CIBIL, CIBIL కరెక్షన్ చేయబడును. ఇళ్ళు, స్థలాలు, పొలాలు, ఇతర ప్రోపర్టీలపై & రిటైర్డ్ పెన్షనర్లకు ప్రైవేట్ ఫైనాన్స్ ఇప్పిస్తాం. 7671885932

ఉద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులు, వ్యాపారస్థులకు కేవలం 1రూ వడ్డీతో 5 లక్షల వరకు రుణాలు. నోట్: సిబిల్ స్కోర్ బాగా ఉండవలెను. Contact: 90002 54511.

INDUSTRY

రైసుమిల్లు అమ్మకం
కాకినాడ జిల్లా, కిర్లంపూడి దగ్గర రాజుపాలెం గ్రామంలో గల 4 ton Capacity రైసుమిల్లు అమ్మకమునకు కలదు.
99517 33334

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ఆన్‌లైన్ వాస్తు-జ్యోతిష్యం చెప్పబడును మరియు నేర్పించబడును. ట్యూషన్ క్లాసులు ప్రారంభం. శ్రీ వేంకటేశ్వర వాస్తు జ్యోతిషాలయం, Rjy, రావులపాలెం, ✆ 9866913553.

REAL ESTATE

GENERAL

కాకినాడ, మాధవపట్నం హైస్కూల్ రోడ్‌లో DTCP, వెస్ట్ ఫేసింగ్, 240 చ||గ||లు & సర్పవరం జంక్షన్‌లో 2 బెడ్‌రూమ్ ఫ్లాట్ అమ్మకము. Cell: 96181 45720.

పెద్దాపురం మండలం, దివిలి, మెయిన్‌రోడ్ ప్రక్కన 455 చదరపు గజాలలో గల G+1 షాపింగ్ కాంప్లెక్స్ మరియు 3BHK హౌస్ అమ్మబడును. ✆98660 22884

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచిన వారు సంప్ర: 9399955545.

పెద్దాపురం గుర్రాల సెంటర్, నవోదయ స్కూల్ దాటిన తరువాత విల్లాస్ 35 లక్షలలో, కాకినాడ పల్లంరాజునగర్‌లో 450 గజాల స్థలం అమ్మకం. ✆ 9550058067

ఖండపల్లి గ్రామంలో కామమ్మ వీధిలో డబుల్ స్టేర్ బిల్డింగ్ క్రింద నివాసం, పైన షాపు అమ్మకము గానీ, అద్దెకు గానీ కలదు. Cell: 9392122526.

కాకినాడ కరణంగారి సెంటర్ W/F 430గ|| బిల్డింగ్ మరియు కాకినాడ తోట సుబ్బారావునగర్ రోడ్ No.2లో N/E కార్నర్ 375 చ||గ|| డిటిసిపి లేఅవుట్ స్థలం అమ్మకం. నో మీడియేటర్స్, 9959352789, 9951476589

FLAT FOR SALE

KAKINADA CITY

Kakinada, Sarpavaram, East & West Facing Luxury New Flats for Sale. Very Near to Main Road, Loan available. ✆ 97010 01555.

Kakinada Rayudupalem Jn. Opp: Pruthvi Toyota, Nr. Apsp Main Road 3BHK Flats 1319 & 1373 Sft, E&W Total 60Flats Handover by October. ✆ 7702484433.

Kakinada Opp: APSP 2Km from SRMT Mall, Brand New 2&3 BHK Flats, 5Acrs Gated-Comm. Ready fr interiors starts from 48L. Loans Avl. Ph: 7702564433.

Premium Luxury Flats for Sale 2 BHK 42 Lakhs, 3 BHK 55 Lakhs Contatct: Cell: 98482 66054

ALPHA ENCLAVE

- Deluxe Flats For Sale
- 1472 SFT, 3BHK
- E/F, 100% Vaastu
- Park View
- RERA Registered

Ready to occupy
Price 66 lakhs
Durga Vidyut Nagar, Road No.2, Kakinada.
Cell: 91777 32888

స్మార్ట్ సిటీ కాకినాడ, గేటెడ్ కమ్యూనిటీ 2BHK 50L/ 3BHK 65L ఫ్లాట్ విత్ ఫర్నిచర్, మున్సిపల్ వాటర్, RO, ఫ్రీ రిజిస్ట్రేషన్, రెడీటు అక్యూపై. ✆ 9247612222

కాకినాడ, శశికాంత్‌నగర్ భాష్యం స్కూల్ దగ్గర ఈస్ట్ & వెస్ట్ 2 BHK, 1100Sft. ఫ్లాట్స్ రెడీ టు అక్యూపై Cont: 98664 71586, 99890 32029

రెడీ టు అక్యూపై. కాకినాడ, గాంధీనగర్, రెడ్‌క్రాస్ స్ట్రీట్‌లో 1800Sft. ఈస్ట్&సౌత్ ఫేసింగ్, సెమిడీలక్స్ న్యూఫ్లాట్స్ అమ్మకం. ✆ 9989032029, 9640329999

కాకినాడ, సత్యప్రసన్ననగర్‌లో దేవి మల్టీప్లెక్స్ వెనుక చిలుకూరి టవర్స్ 2nd ఫ్లోర్ F3 (3BHK), F2 (1BHK) ఫ్లాట్స్ కార్ పార్కింగ్‌తో అమ్మకం/అద్దెకు. ✆ 9885514323

RAJAMAHENDRAVARAM CITY

3 BHK (1600 Sft) N/S facing Deluxe flats for sale at Road No.7, Vidhyuth Colony, AVA Road, Rjy. ✆ 98481 98565.

★★★ **రాజమండ్రిలో 83 గజాలు** 2BHK హౌస్ 38 లక్షలకే ★ దివాన్‌చెరువులో గజం 7999/- ★ ఎయిర్‌పోర్ట్ దగ్గర 7499/-. ✆ 97044 25384

రాజమండ్రి మోరంపూడి గాదాలమ్మ టెంపుల్ దగ్గర కొత్త E/F & W/F, 1100Sft, 2BHK ఫ్లాట్లు లిఫ్ట్, కారు పార్కింగ్‌తో అమ్మకం. ✆ 96769 19992

RJY, E/F 1st ఫ్లోర్ 3 B/R కార్ పార్కింగ్, లిఫ్ట్ తో అమ్మకం. లలితానగర్, హరిపురం ఎదురుగా, కోరుకొండ రోడ్, మార్కెట్ యార్డ్ వద్ద. సెల్: 83338 79455.

RAJAMAHENDRAVARAM RURAL

READY TO OCCUPY FLATS IN DOWLESWARAM

2BHK - 1040 SFT
3BHK - 1240 SFT
for more details
93461 88997
62810 41205
95424 86687

GENERAL

రాజమండ్రి, పిడింగొయ్యి, Near వెంకటేశ్వర మార్కెట్, ఇందిర ప్రియ రెసిడెన్సీలో 2 BHK ఫ్లాట్ అమ్మబడును. కాంటాక్ట్ 94413 89499, 77025 90027.

2BHK గ్రౌండ్ ఫ్లోర్‌లో 850 sft తో పోర్షన్ అమ్మకము నకు కలదు సూర్య రెసిడెన్సీ G2, వివేకానంద నగర్, నియర్ అచ్యుతాపురం రైల్ గేటు, కాకినాడ. Phone No: 9849147417

HOUSE FOR SALE

KAKINADA CITY

కాకినాడ అశోక్‌నగర్ మల్లిపూడివారి వీధిలో GPT గేటును చేర్చి ఉన్న 273 గజాల్లో S/F 2 అంతస్థుల బిల్డింగ్ అమ్మకమునకు కలదు. Cont: 900027 6887

కాకినాడ, గంగనాపల్లి SKS మెగా టౌన్‌షిప్ రోడ్ నెం.1, ప్లాట్ నెం.10, E/F, 338 చ||గ||లో డూప్లెక్స్ బిల్డింగ్ అన్నివసతులతో అమ్మకం. నోబ్రోకర్స్, ✆ 9398963277

కాకినాడ, అశోక్‌నగర్, గోకులం ఏరియాలో గ్రూప్‌హౌసింగ్‌కు అనువుగా ఉండే D.No. 68-6-3/A అప్రూవ్డ్ లేఅవుట్, ప్రశాంత వాతావరణంలో 400 చ||గ||లలో ఇల్లు అమ్మకం. గజం 65K, Cont. Cell: 94948 36305.

KKD తూరంగి శుభకొంటే దగ్గర హైవేకిచేర్చి కుడా అప్రూవ్డ్ లేఅవుట్లో 2BHK ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ ఓపెన్‌ప్లాట్స్ అమ్మకం. 80 % బ్యాంక్ లోన్ 9676717778

కాకినాడ రాయుడుపాలెంలో ఇండివిడ్యువల్ హౌసెస్, విల్లాస్ గృహప్రవేశమునకు సిద్ధంగా ఉన్నవి 80% బ్యాంక్ లోన్ స్పాట్ రిజిస్ట్రేషన్ ✆ 96767 17778.

PITAPURAM

గొల్లప్రోలులో మాధురి విద్యాలయ స్కూల్ రోడ్, NH-216 దగ్గరలో 139 చదరపు గజాల్లో డాబా, పెంకుటిల్లు అమ్మకమునకు కలదు. Contact: 86866 67007.

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి శంభునగర్‌లో N/E కార్నర్ 345 చ||గ||లో గల బిల్డింగ్ అమ్మకమునకు కలదు. Contact Cell: 99482 98794.

రాజమండ్రి ఆల్‌బ్యాంక్‌కాలనీ, V.L.పురం 60 అ|| రోడ్ చేర్చి, ITC ఖాళీస్థలం ఎదురు S/F 280 గజాల్లో 2 అంతస్తుల బిల్డింగ్ అమ్మకము. Cont: 9391381336, 90002 76887

రాజమండ్రి కోర్లమ్మపేట, సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ దగ్గరలో D.No:21-7-1 సౌత్ ఫేసింగ్ 150 చ||గ|| ఇల్లు అమ్మకం. Contact Cell:94400 00214

RJY, HBకాలనీ, E/F 267Sqy, 1Sqy 40K, ది.చెరువు N/F 267Sqy 8K; సీతంపేట S/F 220Sqy. 90L, మల్లయ్యపేట W/Fహౌస్ 70L. 6303958668

రాజమండ్రి ఇస్కాన్ టెంపుల్ దగ్గరలో 35,000/- రెంట్ వచ్చే 6 పోర్షన్ల N/F బిల్డింగ్ 70 లక్షలకు అమ్మకమునకు కలదు. సంప్రదించండి: 77996 42333

RAJAMAHENDRAVARAM RURAL

RJY, హుకుంపేట శివాలయం వీధిలో 380 చ||గ|| లలో 3 BHK డూప్లెక్స్ విల్లా N/F అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆98492 45886.

RJY, రాజవోలులో 150 గ|| E/F కొత్త ఇల్లు, DTCP, 45 లక్షలు మాట్లాడుకోవచ్చు & W/F 166, 145 గ|| బిల్డింగ్స్ DTCP అమ్మకం. బొమ్మూరు, రాజవోలులో స్థలాలకొరకు ✆ 9515411588

రాజమహేంద్రవరం దివాన్ చెరువు ఫ్రూట్స్ మార్కెట్ దగ్గర గేటెడ్ కమ్యూనిటీ, ప్లాట్ 61, స్మార్ట్ సిటీ E/F ఇండివిడ్యువల్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 9848633433

GENERAL

KKD, కరణంగారిసెంటర్ దగ్గర 100 చ॥గ॥ E/F Duplex Building, పిఠాపురం హైవే దగ్గర W/F 360 చ॥గ॥స్థలం అమ్మకం. 9989801618

రామచంద్రపురం(కోనసీమ జిల్లా), బ్రాడీపేట వినాయకగుడి పక్కన పోతులవారి వీధిలో సత్యసాయి మందిరంఎదురుగా 208 చ||గ||లోగల 2 పోర్షన్ల డాబా ఇల్లు అమ్మకానికి కలదు. ✆ 94945 47793.

LAND FOR SALE

PEDDAPURAM

పెద్దాపురం మం. కట్టమూరు నందు సుమారు 11 ఎకరాలు ఏకప్రతిగల మెరక వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు. వివరములకు సంప్రదించండి: 7993399633

RAJAMAHENDRAVARAM RURAL

కడియం మండలం, మాధవ రాయుడుపాలెం పరిధిలో పేపరు మిల్లు వెనుక 3 1/2 ఎకరముల భూమి వ్యవసాయం మరియు పరిశ్రమలకు అనువైనది అమ్మకం. ✆7702691117

GENERAL

Kakinada Tilak Street Near Cinema Road, Commercial Land 656 Sqft Yards for Sale. Ph: 9840027567.

సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా - 15 ఎకరాల కొబ్బరి తోట, 2 బోర్లు, డ్రిప్, NH-16 కి దగ్గరలో, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సంప్రదించవలసిన కాంటాక్ట్ నెంబర్: 97043 22999, 73372 28262.

కాకినాడకి దగ్గర కరకుదురులో రోడ్‌కు ఆనుకొని 1.50 ఎ|| పొలం అమ్మకం. ఇండ్ల స్థలాలు, కమర్షియల్‌కు అనువుగా ఉంటుంది. ✆ 9491800990, 9493804766

ప్రత్తిపాడు బస్‌స్టాండ్‌కి దగ్గరలో జగనన్న కాలనీకి చేర్చి 2.25 ఎకరముల పొలం అమ్మకమునకు కలదు. కాలేజీలకు/ స్కూల్సుకు అనువైనది. Cell: 9248836525

పొలము అమ్మబడును
నెల్లూరు జిల్లా, మనుబోలు మండలం, కాగితాలపూరు గ్రామములో 48 ఎకరములు ఒకటే బిట్టు పొలము అమ్మబడును. నెల్లూరు నుండి 30 కిలోమీటర్లు, గూడూరు నుంచి 10 కిలోమీటర్లు, కాగితాలపూరుకి 3 కిలోమీటర్ల దూరంలో పొలాము ఉన్నది. రొయ్యల పెంపకమునకు, చేపల పెంపకమునకు, వరి పైరుకు అనువైనది. కనుపూరు చెరువు, మంచి నీటి సౌకర్యము కలదు. సముద్రపు బ్యాక్ వాటర్ సౌకర్యము కలదు. 20 అడుగుల లోతులో ఉప్పు నీళ్లు గల పొలాము అమ్మబడును.
96030 83545
77803 43329

PLOT FOR SALE

KAKINADA CITY

308 Sq.yards West facing Commercial site for Sale/Lease at Karanamgari Junction, Kakinada. Cont: 94458 00581, 73933 40994.

కాకినాడ, శాంతినగర్ ఓల్డ్ పోస్టాఫీస్ వీధిలో 666.66 చ.గ. సౌతఫేసింగ్ Open Site అమ్మకము కలదు. అజ్జరపు హోమ్స్, ✆ 8885551614, 9989188488

కాకినాడ RTO ఆఫీస్ దగ్గరలో శశికాంత్‌నగర్‌లో E/F 230 గ|| స్థలం, 140 గ|| N/F స్థలం, మెయిన్‌రోడ్‌కి దగ్గరలో స్థలాలు అమ్మబడును. Cell:8074333848

KAKINADA RURAL

కాకినాడ అచ్చంపేట 6 లైన్ల జంక్షన్‌కు 4 KMలో
కేవలం చ॥గజం 6,999/- లు మాత్రమే.
స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి రిజిస్ట్రేషన్ ఫ్రీ
ఫ్రీ సైట్ విజిట్
6303052488

కాకినాడ, వాకలపూడి, రామకృష్ణానగర్ 4వ వీధిలో వెస్ట్ ఫేసింగ్ 300 చదరపు గజాల స్థలం అమ్మకమునకు కలదు. Cont: 88861 97111, (నో మీడియేటర్స్).

కాకినాడ-అచ్చంపేట 6-లైన్ల జంక్షన్‌కు 4 Kmలో కేవలం చ||గజం 6999/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి రిజిస్ట్రేషన్ ఫ్రీ. Cell: 7702566088

కాకినాడ రూరల్ గొంచాలమీదుగా సామర్లకోట వెళ్ళే రోడ్డు ప్రక్కన E/F ప్లాట్లు కలవు. వాకలపూడి శ్రీనివాసానగర్ నందు 300 గ॥లు W/F ✆ 9492123355.

కాకినాడ, గంగనాపల్లిలో వేదపాఠశాల ఎదురుగా తూర్పు ఫేసింగ్ 238 చ||గ|| (33x65) మరియు 200 చ||గ|| (30x60) స్థలములు అమ్మకం. సంప్ర: 9948664161

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి నారాయణపురంలో KSN ఇండోర్ స్టేడియం దగ్గర నార్త్ ఫేసింగ్ 500 చదరపు గజాలు అమ్మకమునకు కలదు. Cont: ఫోన్/వాట్సాప్: 80748 57055.

రాజమండ్రి కోరుకొండరోడ్ P&Tకాలనీ పెట్రోల్‌బంక్ ప్రక్కవీధిలో 626 చ||గ|| స్థలం & లక్ష్మీవరపుపేటలో 3BHK ఫ్లాట్ 1460Sft. అమ్మకము. ✆ 9494233889

రాజమండ్రి AVA రోడ్, J.N.రోడ్ మధ్యలో శ్రీనివాస్‌నగర్‌లో W/F, 234 చ||గ|| (35x60) స్థలం అమ్మకమునకు కలదు. నో మీడియేటర్స్ Cell: 91601 41627

రాజమండ్రి J.N. రోడ్, వెంకటేశ్వరనగర్‌లో DTCP అప్రూవ్డ్, W/F, 245 చ||గ||లు స్థలం అమ్మకం. ✆ 73308 71509, 98487 30306.

రాజమండ్రి, శ్యామలా నగర్, ఓంకారవీధిలో 200 చ||గ||ల స్థలము అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. ✆ 93706 00475.

రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ రోడ్, స్థానిక కోలమూరు గ్రామం, మెయిన్‌రోడ్ చేరువలో 300 గజాల ఇండ్ల స్థలాలు అమ్మకమునకు కలవు. Contact: 63057 04648.

రాజమండ్రి V.L.పురం మోడల్ కాలనీ, NH-5కి అతిదగ్గరగా వెస్ట్ ఫేసింగ్ 520 చ||గ||ల స్థలం అమ్మకం. Contact: 98850 72992, 80991 91919.

రాజమండ్రి To వైజాగ్ వెళ్లే హైవేను ఆనుకొని దివాన్‌చెరువు వద్ద గైట్ కాలేజీకి ఎదురుగా బ్రిడ్జి కొంటినీ ఆనుకొని ఉన్నది, GSL కాలేజ్ దగ్గరలో E/F వెయ్యి గజాలు చొప్పున 3 ప్లాట్లు ఉన్నవి. చుట్టూ అపార్ట్మెంట్లు, హాస్టల్స్, గజం 1కి రూ.30 వేలు. 9848183683, 8686635567

RAJAMAHENDRAVARAM RURAL

RJY గాడాల ఎయిర్‌పోర్ట్ రోడ్‌కి దగ్గరలో DTCP అప్రూవ్డ్ లేఅవుట్‌నందు W/F 127.77 చ॥గ॥ స్థలం అమ్మకమునకు కలదు. బ్యాంక్‌లోన్ కలదు. 9515053171

RAJANAGARAM

ఓనర్ డైరెక్ట్‌గా అమ్మే రెసిడెన్షియల్ ప్లాట్లు రాజానగరం మండలఆఫీస్ వెనుక, డీటీసీపీ అప్రూవ్డ్ లేఅవుట్‌లో స్థలాలు అమ్మకం. 96668 94019, 93980 83034

TUNI

తుని, D.మార్ట్ ప్రక్కన మున్సిపల్ లే-అవుట్ 40x60 స్థలములు 265 చ||గ|| x 4. అమ్మకంనకు కలవు. నో బ్రోకర్స్. ✆ 98485 82586, 92474 69099.

తుని, D.మార్ట్‌కి ఎదురుగా NH.5కి ఆనుకొని 3500గజాలు (60x600) కమర్షియల్ స్థలము అమ్మకంనకు కలదు. నోబ్రోకర్స్. ✆ 98485 82586, 92474 690

GENERAL

Kakinada, Turangi Royal Homes, Layout Guda Appr. Plots. 10 Min from Jaganaikpur Bridge & Msn Charties 160 Yds, House Const. Owner. Ph: 8885553986.

రెస్టారెంట్స్, హాస్పిటల్స్, కళ్యాణమండపం, షోరూంలకు 4 లైన్ల రోడ్డు ఆనుకొని
COMMERCIAL PLOTS & RESIDENTIAL PLOTS
ఫ్రీ విజిట్‌కై
96031 94449

కాకినాడ డెయిరీఫారం సెంటర్, మెడికల్ ఎంప్లాయీస్ లేఔట్, సాయిబాబా గుడివద్ద రోడ్ ఫేసింగ్ 292 చ||గ|| స్థలం అమ్మకం. 9848231348, 9177660009

కాకినాడ, ఉండూరు DTCP లేఔట్, SVR నగర్ 249 చ॥గ॥ (నార్త్/ వెస్ట్ రోడ్స్), 198 చ॥గ॥ (ఈస్ట్ రోడ్) Rs.9,000/- Per Sft. అమ్మకం. ✆ 9444051599

తూ.గో.జిల్లా, రావులపాలెం దగ్గర ఆత్రేయపురంలో తూర్పుఫేసింగ్ 638 చ||గ|| (33అ x 174 అ) స్థలం అమ్మబడును. ✆ 8019185145, 9393872125

GSL ఎదురుగా డబ్బులు అవసరం కలిగి 322 చ॥గ॥ E/F & కొంతమూరు 2 BHK 1220 Sft తక్కువ ధరకు ఇవ్వబడును.Cell: 8977617777

RJY, Rs.15/-వేలకే ఒక గజం, ని.మోరంపూడి-రాజానగరం ఫైవే ఫేస్ & కోలమూరు ఎయిర్‌పోర్ట్ దగ్గర బ్యాంక్‌లోన్‌తో, నెక్స్ మంత్ రేట్ పెరుగుతుంది. 7674833422

స్థలం అమ్మకం
ADB రోడ్డు, రంగంపేట మండలం, నాయకంపల్లి దగ్గర గల PMK DISTILLERYS ఎదురుగా ఉన్న 903 గజాల నార్త్ ఈస్ట్ కార్నర్ DTCP అప్రూవ్డ్ సైట్ అమ్మకం.
95815 15315

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

కాకినాడలో 30 సెంట్లు (1457 చ॥గ॥)లో 8000 చ॥అ॥ మొత్తం లేదా విడిగా నెలకు లక్షపైగా అద్దెలు వచ్చే కమర్షియల్ గొడౌన్ అమ్మకం. 9949343008

LEASE

GENERAL

స్థలము అద్దెకు
రాజమండ్రి - కాకినాడ ADB రోడ్డు కు ఆనుకొని వాలు తిమ్మాపురం - RB పట్నంజంక్షన్ల మధ్య 3500 చ.గ.లు ఏక మొత్తంగా కానీ, విడివిడిగా కానీ అద్దెకు ఇవ్వబడును.
✆ 9866 55 1347
9866 45 6985

WANTED

GENERAL

RJYకి 100K.M పరిధిలో పరిశ్రమకి ఎలక్ట్రిసిటి సబ్‌స్టేషన్ దగ్గరలో 20 నుండి 30 ఎ||ల మెరక భూమి తక్కువ రేట్లులో కావలెను. ✆ 9849598274.

PROPERTY FOR SALE

GENERAL

కాకినాడలో 2 BHK బిల్డింగ్ వెస్ట్ ఫేసింగ్ అమ్మకమునకు కలదు. వెంటనే సంప్రదించండి. ఫోన్ : 97437 22466.

TO LET

రాజమండ్రి, P&Tకాలనీ, ఇంద్ర అపార్ట్మెంట్ దగ్గర, కోరుకొండ రోడ్‌లో డబుల్ బెడ్‌రూమ్, ఫస్ట్ ఫ్లోర్, ఇండివిడ్యువల్ హౌస్ అద్దెకు కలదు. Cell: 99491 35943.

COMMERCIAL

Commercial Space for Rent. 1175 + 1175 (Total : 2350 Sft.), Main Road, Tanuku, Contact Cell: 98491 95699, 93925 85699.

కాకినాడ జిల్లా, జగ్గంపేట, Nr. కృష్ణవరం టోల్గేట్ NH-16 ఫేసింగ్ 3 ఎ|| స్థలంలో 4000 Sft. గొడౌన్ 75 HP పవర్, పార్కింగ్‌తో అద్దెకు. 99890 41637.

రాజమండ్రి మెయిన్‌రోడ్, పెద్ద మసీదు పక్కన 400 sft గ్రౌండ్ ఫ్లోర్ షాపు (పాత సంగీత మొబైల్స్ ఉన్న షోరూం) అద్దెకు కలదు. ✆ 78424 28888.

రాజమండ్రి J.N.రోడ్, J.K.గార్డెన్స్ దగ్గర శ్రీరామ్ సూపర్ మార్కెట్ పైన 1st ఫ్లోర్ 700 Sft. కమర్షియల్/ ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. Cell: 96669 73573

COMMERCIAL TO-LET
2700 SFT Each Floor, Ground & 1st Available. Suitable for Showrooms.
98661 30203

రాజమండ్రి మెయిన్‌రోడ్, టౌన్‌హాల్ రోడ్‌లో కోడూరి హైట్స్ నందు 13Ft. x 22Ft. 276 అ||లు షాపులకు, ఏజెన్సీలకు, ఆఫీసులకు అద్దెకు. 7893917043, 7680962992

రాజమండ్రి బొమ్మూరు GPR రోడ్డులో 3600 Sq.ft. (40x90 కొలతలతో) గొడౌన్ అద్దెకు కలదు. Contact Cell: 93940 79375.

రాజమండ్రి తిలక్‌రోడ్, SBI దగ్గర నార్త్, ఈస్ట్ కార్నర్ 1st ఫ్లోర్ 1700 sft, 2nd ఫ్లోర్ 1700sftతో ఆఫీసులకు, హాస్పిటల్స్‌కు అనుకూలమైనది అద్దెకు 99497 55669

అమలాపురం, పుల్లయ్య రామాలయం సెంటర్లో G+1 గల 2450 చదరపు గజముల కమర్షియల్ బిల్డింగ్ విశాలమైన పార్కింగ్‌తో అద్దెకు. 9676115339, 9391725999

రూరల్ బ్యాంకులకు, క్వార్టర్లకు, ఆఫీసులకు ఉపయోగపడే విధంగా ఉన్న ఇల్లు బొమ్మూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ వద్ద అద్దెకు కలదు. వివరాలకు సంప్ర||: 96184 87653.

పెద్దాపురం, జగ్గంపేట రోడ్‌లో ఎకరం స్థలంలో 105'x90' షెడ్ 75 HP కరెంట్‌తో మినపగుండు మిల్లు, వేపినపప్పు మిల్లు మెషినరీతోగాని, వేరే యూనిట్ రన్ చేసుకోవడానికి గాని, గొడౌన్‌లకు అద్దెకు ఇవ్వబడును. ✆ 8106941678

RJY, రాజా థియేటర్ వెనుక P&T కాలనీలో 3 ఫ్లోర్స్ ఒక్కొక్కటి 1150Sft. లిఫ్ట్ కార్ పార్కింగ్లతో కమర్షియల్‌గా అద్దెకు. 9346435874, 9848337936

కాకినాడ, సర్పవరం జం॥ మెయిన్‌రోడ్‌లో S/W కార్నర్ 3 ఫ్లోర్స్ కమర్షియల్ బిల్డింగ్ షోరూమ్, రెస్టారెంట్, షాప్స్, బ్యాంక్, ఆఫీస్, క్లినిక్‌లకు అద్దెకు. ✆ 99493 43008

కమర్షియల్
రాజమండ్రి దానవాయిపేటలో ఇన్సూరెన్స్, ఫైనాన్స్, బ్యాంక్స్, ఇన్‌స్టిట్యూట్స్, ఆఫీసులకు, స్కిన్ & డెంటల్ హాస్పిటల్స్‌కు అనుకూలమైన 1600 SFT, సెల్లార్ పార్కింగ్‌తో 1st ఫ్లోర్ నందు అద్దెకు కలదు.
Cell: 83673 36739

SECOND SALE

ఫ్యాన్సీ షాప్‌లోని సరుకు హోల్‌సేల్‌గా అమ్మబడును. Contact Cell: 94401 76652, 73375 93119.

JOBS

Wanted Marketing Executives in Rajahmundry, Kakinada Areas. Salary 18,000 to 20,000. Lakshmi Sanjani Garments. Send resume to whatsapp Cell: 95050 66887.

WANTED Telecallers & Admission Counsellor for reputed organisation. AVA Road, Rjy, MinimumQua: Any Graduation. 90638 44405

Immediate openings for Customer Service Executives and Branch Managers in Cherukuri Group. Job Location: Andhra Pradesh. Quali: Min. Degree. Salary: Attractive Salary+ Incentives, Call: 9885206666, E-mail ID: hr@cherukurigroup.org.

Wanted A/C Technicians, Assistants & Helpers. Qlf : ITI /10th/Inter. Exp & Freshers are preferable. ✆ 9494992999, 9392444199

Wanted Male Counselors and Admission Dept Staff Qualification any Degree, Age limit: 25to45 years having experience in Educational Oraganisations will be preferable. Salary upto: 18000/-. Working Location: Master Minds College, Rajahmundry. Contact: 92487 33370.

Job Openings-Lord Venky Pharma Pvt. Ltd., Yanam Hiring QA & QC Chemists (Fresher & Experienced), Qualificaton: B.Pharm or B.Sc(Chem), Competitive Salary and Growth. ✆ 7207248728

Job Profile: Sr. Executive (Internal Audit), Qualification: M.Com, MBA (Finance), CA Inter, CMA Inter Qualified. Experience: 1-3 Years, Location: Kakinada, Contact: 8978491188.

A reputed College in Kakinada requires Lecturers for Zoology (NEET), Botany (NEET) and Physics (JEE Mains) : ✆ 98588 95999.

Wanted sales executive 1 year experience required vennela food industries Contact Cell: 73821 02995, Amalapuram.

Wanted PRO's for Reputed Degree College in Pithapuram Attractive Salary for deserved Candidates. Cont: 97015 69236, 92906 23675.

EENADU for Advertisement Contact: 8008597607

సహకార ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆవరణలోని సొసైటీల్లో పనిచేసే ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం దేవాలయం వీధిలోని డీసీసీ బ్యాంకు వద్ద రాష్ట్ర సమ్మె చేస్తున్న సొసైటీల ఉద్యోగులకు సీఐటీయూ నాయకులు మద్దతు తెలిపారు. జిల్లా కోశాధికారి మలకా వెంకటరమణ, జిల్లా కమిటీ సభ్యుడు మేడిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నాలుగురోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. 2019 నుంచి ఉన్న సొసైటీ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు. జీవో 36ను తక్షణమే అమలు చేయాలని కోరారు. ఉద్యోగులు రాజు, రమణ, దేవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కమ్మ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కమ్మ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కమ్మ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (22 ఫిబ్రవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

- మరిన్ని వివరాలకు 8008621414 & 9154918858 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.
- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

సాంకేతికతతో సమాజ సంక్షేమానికి కృషి

ఒప్పందపత్రాలు మార్చుకుంటున్న జేఎన్‌టీయూకే వీసీ ప్రసాద్, అధికారులు, సంస్థ ప్రతినిధులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆధునిక సాంకేతికతను సమాజ సంక్షేమానికి వినియోగించడమే జేఎన్‌టీయూకే లక్ష్యమని ఉప కులపతి సీఎస్ఆర్‌కే ప్రసాద్ అన్నారు. ... అభివృద్ధిని వేగవంతం చేయడం ఒప్పంద ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. దీని ద్వారా జేఎన్‌టీయూకే విద్యార్థులు, అధ్యాపకులకు అంతర్జాతీయ స్థాయి పరిశోధన అవకాశాలు లభిస్తాయన్నారు. జూమ్ మై లైఫ్ వ్యవస్థాపకుడు, సీఈవో శ్రీనివాస్ శ్రీపాద మాట్లాడుతూ అకడమిక్ పరిశోధన, పరిశ్రమ అనుభవం కలయిక ద్వారా గ్లోబల్ హెల్త్‌కేర్ రంగానికి ఉపయోగపడే నూతన పరిష్కారాలు అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ఆర్.శ్రీనివాసరావు మాట్లాడుతూ రెండు సంస్థల ప్రతినిధులతో కూడిన సంయుక్త కమిటీ ఈ ఒప్పందం అమలును పర్యవేక్షిస్తుందన్నారు. కార్పొరేట్, అలుమ్ని, ఇంటర్నేషనల్ రిలేషన్స్ డైరెక్టర్ స్వర్ణకుమారి, సీఎస్‌ఈ విభాగాధిపతి రామకృష్ణయ్య, విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

నరసన్న కల్యాణోత్సవాలకు ఏర్పాట్లు

కోరుకొండ: కోరుకొండ లక్ష్మీనరసింహస్వామివారి కల్యాణోత్సవాల్లో(తీర్థం) బందోబస్తు ఏర్పాట్లపై పోలీసు యంత్రాంగం రెవెన్యూ, పంచాయతీ అధికారులు శనివారం పరిశీలించారు. ఉత్తర మండల డీఎస్పీ వై.శ్రీకాంత్, సీఐ ఎస్వీవీఎస్ మూర్తి, ఎస్సై ఎస్.శ్రీనివాసు ఇక్కడకు వచ్చారు. రథోత్సవం జరిగే ప్రధాన రహదారి, మరమ్మతులు, కొండపైన, కింద ప్రాంతాల్లో చేయాల్సిన ఏర్పాట్లను డీఎస్పీ సమీక్షించారు. డీఎస్పీ మాట్లాడుతూ పోలీసు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామని, భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొండపైన, అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. డ్రోన్ సాయంతో ట్రాఫిక్ పర్యవేక్షిస్తామన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	18,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	18,000-21,000
కొత్త (పచ్చి) కాయ	16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	115-00
రిటైల్ లైవ్	142-00
డ్రెస్డ్	206-00
స్కిన్‌లెస్	234-00

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశివాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - సా॥ 7
హ్యాష్ ట్యాగ్	సా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

లూమిరైన్ కంపెనీకి అభ్యర్థులు కావలెను లైన్ సూపర్వైజర్ - Fresh/Exp., హెచ్ఆర్ మేనేజర్ - Exp. (MBA), అకౌంట్స్ అసిస్టెంట్ - 3 సం|| Exp., అడ్మిన్ అసిస్టెంట్, క్వాలిటీ విభాగం - బీటెక్/ డిప్లొమా(EEE, ECE), పర్చేజ్ అసిస్టెంట్ - Fresh/ Exp. బయోడేటాతో నేరుగా సంప్ర||. ✆ 70328 76262.

Kkd reputed banksలో Managersగా Salary, Incentives రిటైర్డ్ ఆఫీసర్స్, సీనియర్ సిటిజన్స్, హౌస్‌వైఫ్స్ కావలెను. 9848790024.

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

WANTED
జూనియర్ అకౌంటెంట్-1
టాలీ మరియు ఆటో మొబైల్ రంగంలో వారికి ప్రాధాన్యం.
రాజమండ్రి రామచంద్రపురం పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు
కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను, బైక్ ఉండవలెను.
Cell 9676419666, 9000915775
రాజమండ్రి, ఆర్యాపురం శ్రీకృష్ణ గోశాల నందు పచ్చిపేడ, డ్రై పేడ మరియు పిడకలు లభించును.
Cell 6302586694, 8330965544

శ్రీలక్ష్మీవెంకటేశ్వర వెహికల్ ఫైనాన్స్ కొరకు ఆఫీస్ బోయ్, కలెక్షన్ బోయ్స్, 30-35 సం||గల హౌస్‌కీపింగ్ స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 96662 19999.

రాజమండ్రిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ ఆఫీసు నందు పనిచేయుటకు అనుభవం కలిగిన అకౌంటెంట్ (Male) కావలెను. Contact Cell: 80991 91919.

ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీ కాకినాడలో కొత్తశాఖ కోసం డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. వయస్సు: 35 సం||రాలు పైబడిన వారు. జీతం: 75,000/- వరకు+ ఆకర్షణీయమైన ఇన్సెంటివ్స్. సంప్రదించండి: 6361185310.

కాకినాడ ఫైడా కాలేజీ నందు టెలీకాలర్స్(F) కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. కాల్: 73823 15999, 73820 15999

డిజైనింగ్ వచ్చిన DTP ఆపరేటర్స్ సీనియర్స్/ జూనియర్స్ కావలెను. (Page Maker, ఫొటోషాప్, Coreldraw, Illustrater etc.) Rjy, 9246657116

శాంతి ప్లాస్టిక్స్, కాకినాడలో పనిచేయుటకు సేల్స్ లో అనుభవం గల సేల్స్ గరల్స్ కావలెను. Contact Cell: 98481 62182.

కడియంలో ప్రముఖ నర్సరీలో పనిచేయుటకు అనుభవం గల అకౌంటెంట్ (Male/ Female) కావలెను. Contact Cell: 99488 36667.

డి.టి.పి. ఆపరేటర్: పొటోషాప్, పేజ్‌మేకర్‌లలో అనుభవం కలిగి నిడదవోలులో పనిచేయుటకు 30 సం||లలోపు వారు కావలెను. ✆ 94914 94488.

బిజినెస్ ఎగ్జిక్యూటివ్: నిడదవోలులో పనిచేయుటకు టూ వీలర్ కలిగిన 30 సం||లలోపు వారు కావలెను. Cell: 94914 94488.

అకౌంట్ అసిస్టెంట్ టాలీ, ఎక్సెల్, M.S. ఆఫీస్‌లలో నాలెడ్జ్ కలిగి తెలిసినవారు నిడదవోలులో అకౌంటెంట్‌గా పనిచేయుటకు కావలెను. ✆ 94914 94488

నిడదవోలులో ప్రముఖ టూవీలర్ షాపునందు ఎకౌంటెంట్‌గా పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ కలిగి టాలీలో అనుభవం కలిగినవారు కావలెను. ✆ 90803 24542.

ADB రోడ్డు రంగంపేట లేఅవుట్‌లో చేయుటకు అనుభవంకల్గిన సివిల్ డిప్లొమా సైట్‌ఇంజినీర్ & ఆఫీస్ అసిస్టెంట్ కావలెను. రాజానగరం-సామర్లకోట ప్రాంతం వారికి ప్రాధాన్యం. 63026 26576.

PAYTMలో చేయుటకు కొవ్వూరు, Rjy, కడియం, రాజానగరంలో Male స్టాఫ్ కావలెను. జీతం+ఇన్సెంటివ్‌తో 30,000 వరకు సంపాదించవచ్చు. Cell: 98660 11262.

కాకినాడలో ప్రముఖ నర్సింగ్ కాలేజీ నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ & ఏ బాదరబందీ లేని లేడీ వార్డెన్స్ కావలెను. Contact: 92466 59903

RRR ప్రముఖ సంస్థలో పని చేయుటకు Q: డిగ్రీ లేడీస్ కంప్యూటర్, టెలికాలర్స్, రిసెప్షనిస్ట్ కావలెను. రాజమండ్రి. ✆99890 26667, 63017 16229.

రాజమండ్రిలో మా డ్రైవాష్ షోరూం నందు పనిచేయుటకు కనీసం 10వ తరగతి చదివిన యువతులు కావలెను. ✆ 9966430009, 9390278789

కాకినాడ జిల్లా, పొన్నాడ గ్రామంలో గల ప్రముఖ రొయ్యల పరిశ్రమలో పనిచేయుటకు 3 నుండి 5 సం॥ల అనుభవంగల కోల్డ్ స్టోర్ ఇంఛార్జ్, మెషినరీ ఆపరేటర్లు, ప్యాకింగ్ మెటీరియల్ సూపర్‌వైజర్లు కావలెను. అర్హతగలవారు ఈ క్రింద వాట్సాప్ నంబర్‌కి బయోడేటా పంపవలెను. వాట్సాప్ నెం: 73821 42851.

గోదావరి అర్బన్ బ్యాంక్, అమలాపురం బ్రాంచ్‌లో చేయుటకు ABM, ఆఫీసర్స్, సేల్స్ ఆఫీసర్స్ M/F స్టాఫ్ కావలెను. అర్హత ఏదైనా డిగ్రీ, ఇంటర్వ్యూ 24th. ✆ 99855 98728.

విజయవాడ అన్నదానంలో శాఖాహార వంటచేయుటకు అనుభవంగల వంటమేస్త్రీ కావలెను. హిందువులు మాత్రమే. వంటసమయం: 5AM to 7PM ✆ 91004 27894.

క్రాంప్టన్ సర్వీస్ సెంటర్ నందు ఫ్యాన్స్, గ్రీజర్స్, కూలర్స్ రిపేర్ చేయడానికి ఎలక్ట్రీషియన్స్ కావలెను. 91829 37745. రాజమండ్రి కొత్తవారికి ట్రైనింగ్ ఇవ్వబడును.

హైదరాబాద్‌లో 24గ|| ఇంటిపట్టునే ఉంటు ఇంటిపని లేదా బేబీకేర్ చేయడానికి 50సం||లోపు మహిళ కావాలి. జీతం+భోజన వసతి డైరెక్టు జాబ్ ✆ 7989713892.

WANTED
SILVER VALLEY SCHOOL
Thamasoma Jyothirgamaya
Immediate Recruitment: Available positions include: Subject Teachers of all Grades Office Staff, Soft Skills Trainer, Music Teacher, PRO's, Telecallers
Teachers must have:
★ Indepth Subject Knowledge.
★ CBSE Board or ICSE Board schools experience.
★ Good communication skills.
★ D.Ed, B.Ed qualification.
Venue:
SAHASRA IIT and NEET Academy, Venkatnagar, KAKINADA
Contact: 98588 95999
98588 94999, 98588 96999

రాజమండ్రి దేవిచౌక్‌లో గల శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్ నందు పనిచేయుటకు డేటా ఎంట్రీ ఆపరేటర్స్ M/F కావలెను. Qul: డిగ్రీ, Contact: 99898 76799.

గాయత్రి చిట్‌ఫండ్ ఆఫీసునకు కంప్యూటర్ ఆపరేటర్స్, మేనేజర్, కలెక్షన్ బాయ్స్, డ్రైవర్ కావలెను. రాజమండ్రి, Contact Cell: 98481 88059.

రాజమండ్రి దానవాయిపేటలోని కిపి హాస్పిటల్ నందు పనిచేయుటకు ★ లేడీ రిసెప్షనిస్ట్ ★ ల్యాబ్ టెక్నీషియన్స్ (Male) కావలెను. Contact Cell: 83330 23456.

రాజమండ్రిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి అనుభవం కలిగిన సివిల్ ఇంజినీర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. Cell: 9666729925, 9848148777.

RJYలో బ్యాంకింగ్ సంస్థకు బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ పురుషులు కావలెను. వయస్సు 25-45 సం||, అనుభవం, బైక్ గలవారు సంప్ర||. 6305940679.

SBI బ్యాంక్‌లో CSE (కస్టమర్ సపోర్ట్ స్టాఫ్) కావాలి. (ఔట్ సోర్సింగ్ జాబ్) Qlf: డిగ్రీ, B.Tech, MBA. Age: 30 లోపు. M/F ✆ 8121847899.

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి Rjyలో చేయుటకు సివిల్ ఇంజినీర్స్-2 Nos. కావలెను. Qlf: B.Tech, 2-5 yrs రైల్వే Exp. మరియు స్టీల్‌బ్రిడ్జి ఫ్యాబ్రికేషన్ ఎరెక్షన్ ఇంజినీర్-1 కావలెను. 3-5 yrs Exp. Send: gsrccho@gmail.com

ఐస్‌క్రీం తయారు చేయడంలో 40 సంవత్సరాల అనుభవం గల సంస్థతో కలిసి పనిచేయడానికి ఉభయ గోదావరి, వైజాగ్, ప్రకాశం జిల్లాలలో డిస్ట్రిబ్యూటర్స్ & ఐస్‌క్రీమ్ పుష్‌కార్టు డిస్ట్రిబ్యూటర్స్ & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 98485 10168.

శ్రీదేవి ఫంక్షన్‌హాలు నందు పని చేయుటకు గార్డెనింగ్, సివిల్ & క్లీనింగ్ కొరకు వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, జీతం: యువకులకు 18,000/-, మధ్య వయస్కులకు 15,000/-, పెద్దవారికి 12,000/-. జి.మామిడాడ, Cell: 94909 93888

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి, భోజి. 20K. ✆ 99120 11499, 99120 11899.

కాకినాడ అశోక్‌నగర్‌లో ఫంక్షన్ హాలునందు పని చేయుటకు అనుభవం కల్గిన సూపర్‌వైజర్ మరియు వాచ్‌మన్ కావలెను. Cell: 96429 20999.

కాకినాడ రియల్‌ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు టెలికాలర్స్ & మార్కెటింగ్ ఏజెంట్స్ (స్త్రీ/పురుషులు) కావలెను. జీతం+ఇన్సెంటివ్స్ కలవు. సంప్రదించండి సెల్: 9603194449

కాకినాడ హోటల్-రెస్టారెంట్‌లో పని చేయుటకు బిర్యాని, సౌత్ ఇండియన్, చైనీస్, టిఫిన్స్ మాస్టర్స్, సప్లయర్స్, హెల్పర్స్ (బాయ్స్ & గర్ల్స్) కావలెను. Contact Cell: 99493 43008.

వాచ్‌మెన్ కావలెను. కాకినాడ టూటౌన్ నూకాలమ్మ టెంపుల్ వద్దగల అమృత మినీ ఫంక్షన్‌హాల్ నందు పనిచేయుటకు భార్యాభర్తలు కావలెను. రూమ్ సౌకర్యం కలదు. ✆ 8341979116, 9705618777.

DRIVERS

కారు డ్రైవర్ కావలెను. మలికిపురంలోని ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు డ్రైవింగ్ లైసెన్స్, అనుభవముగలవారు Cont: 98499 98529.

SECURITY GUARDS

Wanted Security Guard: Night Duty 8 pm to 6 am, Salary: Rs.12,000/- Per Month, Work is at Kakinada. Contact: 95020 97778.

కాకినాడ, పెద్దాపురం, ధవళేశ్వరంలలో పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్లు, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Contact Cell: 85004 98115, 98665 94189.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-90 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

వసుంధర

vasundhara@eenadu.in

సాంకేతిక రంగంలో మహిళల సంఖ్య పెరగడమే కాదు... ఉన్నత స్థానాల్లోనూ నిలబడి తమ సత్తా చాటుతున్నారు. తాజాగా గేమింగ్ రంగాన్నే శాసించే మైక్రోసాఫ్ట్ గేమింగ్ (ఎక్స్‌బాక్స్) విభాగానికి కొత్త సీఈఓగా భారత సంతతి మహిళ **ఆశా శర్మ** నియమితులయ్యారు. నాలుగు దశాబ్దాల పాటు మైక్రోసాఫ్ట్‌లో సేవలందించి రిటైర్ అవుతున్న దిగ్గజ నేత ఫిలిప్ స్పెన్సర్ స్థానంలో ఆమె ఈ బాధ్యతలు చేపట్టడం... ఇప్పుడు ఓ సంచలనం.

గేమింగ్ సామ్రాజ్యంలో 'ఆశా' కిరణం!

భారతీయ కుటుంబంలో, విలువలతో కూడిన వాతావరణంలో పెరిగారు ఆశ. చిన్నప్పటి నుంచీ చురుకైన అమ్మాయి. 'కష్టపడటం ఒక్కటే సరిపోదు, ఆ కష్టానికి స్పష్టమైన లక్ష్యమూ ఉండాలి' అని తల్లిదండ్రులు చెప్పిన మాటే మంత్రంగా ఆమె తన భవిష్యత్తు నిర్మించుకోవడం ఆరంభించారు. ఆశ బిజినెస్‌లో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ పట్టా పొందారు. 17 ఏళ్ల వయసులోనే ఎస్‌సీ జాన్సన్ అండ్ సన్‌లో మార్కెటింగ్ విభాగంలో పనిచేయడం ఆరంభించారు. ఈ అనుభవం ఆమె కెరియర్‌కు బలమైన పునాది వేసింది. ముఖ్యంగా కార్గిల్, డెలాయిట్, మైక్రోసాఫ్ట్ వంటి కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం తెచ్చిపెట్టింది. చదువయ్యాక ఆశ ఒక ఎన్జీవోను స్థాపించారు. మిలియన్ డాలర్లకంటే ఎక్కువగానే నిధులను సేవాకార్యక్రమాల కోసం సేకరించారట.

2011లో మైక్రోసాఫ్ట్‌లో చేరారామె. అయితే కొన్నాళ్లకే అంటే 2013లోనే ఆ సంస్థను వీడారు. ఆ తర్వాత పలు అంతర్జాతీయ టెక్ కంపెనీలలో పనిచేశారు. రెండేళ్ల క్రితం తిరిగి మైక్రోసాఫ్ట్‌లోని కోర్ ఏఐ విభాగంలో సీనియర్ అధికారి హోదాలో చేరారు. ప్లాట్‌ఫామ్‌ల నిర్మాణం, పార్టనర్‌షిప్‌లు, డిజిటల్ ఎకోసిస్టమ్స్‌లో ఆమెకు ఉన్న అపారమైన అనుభవం ఇప్పుడు ఆమెను గేమింగ్ విభాగానికి నాయకత్వం వహించేలా చేసింది.

దిగ్గజ సంస్థల్లో ముద్ర...

ఆశా శర్మ పేరు టెక్ లోకంలో మారుమోగడానికి కారణం ఆమె ఫేస్‌బుక్ మెటా, ఇన్‌స్టాకార్ట్ వంటి సంస్థల్లో పోషించిన కీలక పాత్రే. ముఖ్యంగా ఫేస్‌బుక్‌లో మెసెంజర్ విభాగానికి వైస్ ప్రెసిడెంట్‌గా ఆమె... కోట్లాది మంది ప్రజలకు చేరువయ్యారు. ఇన్‌స్టాకార్ట్‌లో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా క్లిష్ట సమయాల్లో కంపెనీని లాభాల బాట పట్టించడంలో ఆమె చేసిన వ్యూహాలు అద్భుతంగా పనిచేశాయి.

గత రెండు సంవత్సరాలుగా మైక్రోసాఫ్ట్‌లో పనిచేస్తూ సంస్థ అంతర్గత వ్యవస్థలు, గేమింగ్ వ్యాపార నిర్మాణం, స్టూడియోల సృజనాత్మక శక్తి.. వంటి విషయాలన్నీ లోతుగా అర్థం చేసుకున్నారు. అయితే, మైక్రోసాఫ్ట్ గేమింగ్ ఆదాయ వృద్ధి మందగించడం, గేమింగ్ కంటెంట్ కోసం ప్రపంచ మార్కెట్‌లో ఉన్న తీవ్రమైన పోటీని ఎదుర్కోవడం వంటివి ఆమె ముందున్న సవాళ్లు. ఏఐ సాంకేతికత కంటే, మనుషుల సృజనాత్మకతతో కూడిన ఆటలకే ప్రాధాన్యం అంటారామె.

వ్యక్తిగత జీవితం - కుటుంబం

ఆశ తన వ్యక్తిగత జీవితాన్ని చాలా గోప్యంగా ఉంచడానికి ఇష్టపడతారు. వందల కోట్ల డాలర్ల సామ్రాజ్యాన్ని శాసిస్తున్నా ఆమె కుటుంబానికీ ప్రాధాన్యం ఇస్తారు. తన విజయానికి కుటుంబం అందించిన నైతిక మద్దతే పునాది అని తరచుగా చెబుతుంటారామె. పాత పద్ధతులను ప్రశ్నించి, కొత్త దారిని వెతకడం. ఎంత ఎదిగినా తన మూలాలను, తన టీమ్ కష్టాన్ని మర్చిపోకపోవడం, టెక్నాలజీ మారుతున్నా, మానవీయ విలువల తగ్గకూడదని నమ్మడం ఆమె బలాలు.

బంగారం - వెండి

21న ముగింపు

	బంగారం (24క్యా)	ఆర్నమెంట్ (22క్యా)	వెండి (కిలో)
హైదరాబాద్	1,62,500	1,46,400	2,61,444
విజయవాడ	1,57,625	1,46,000	2,74,000
ప్రొద్దుటూరు	1,55,800	1,43,340	2,68,000
రాజమహేంద్రవరం	1,59,280	1,46,000	2,90,000
విశాఖపట్నం	1,59,280	1,46,000	2,69,000
తమిళనాడు	-----	1,46,800	2,90,000

ప్రపంచంలో ఏ మూల ఉన్నా మనమంతా సోదరీమణులమే. ఒకరికొకరం సాయం చేసుకోవాలి. సమస్యల పట్ల అవగాహన పెంచుకుని, పరిష్కరించుకోవాలి. సాధికారత దిశగా అడుగులేయాలి.... అంటోంది 'వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ గర్ల్ గైడ్స్ అండ్ గర్ల్ స్కౌట్స్'. అందుకోసం ఏటా ఒక థీమ్‌తో 'వరల్డ్ థింకింగ్ డే'ను ఫిబ్రవరి 22న జరుపుతోంది. అలా ఈ ఏడాది 'మన స్నేహం' అన్నదాన్ని థీమ్‌గా ఎంపిక చేసుకుంది.

ఆలోచిద్దాం... స్నేహం చేద్దాం!

కాలచక్రం బుల్లెట్ రైలుతో పోటీపడుతోంది. రెప్ప మూసి తెరిచేలోగా రోజులు కరిగిపోతున్నాయి. ఏఐ ప్రపంచం కదా. అప్‌డేట్ కాకపోతే వెనకబడిపోతాం. ఇది సాంకేతికతకే కాదు. స్నేహబంధానికీ వర్తిస్తుంది. లేదంటే నేస్తాల్ని పోగొట్టుకుంటాం.

✦ మేహన, మేఘన ప్రాణ స్నేహితులు. చదువు, పెళ్లి, ఉద్యోగం, పిల్లలు... ఎవరి జీవితాల్లో వాళ్లు బిజీ. భౌతికంగా దూరంగా ఉన్నా ఆరునెలలకో ఏడాదికో కలిసినప్పుడు అదే ఆప్యాయత. కానీ ఈమధ్యే... ఏదో మార్పు. కలిసినప్పుడూ ఎవరి ఆలోచనలు వాళ్లవి. మాట్లాడుకున్నా పెదాలపై పూతలే... స్నేహంలో ఎక్కడో అపశృతి. 'ఒక వీడ్కోలు... కొత్త హలోకి దారితీస్తుంద'ని 'ది అల్కెమిస్ట్' రచయిత పాలో కొయిలో అన్నట్లు పాత స్నేహం కీబోర్డు ఫోన్‌లా బోరుకొట్టి ఉండొచ్చు.. . కొత్త పరిచయాలు స్మార్ట్ ఫోన్‌లా ఆకర్షిస్తుండొచ్చు. అలాగని దీన్ని తప్పుపట్టలేం. ఎందుకంటే కొన్ని స్నేహాలు కాలంతోపాటు వెనక్కెళ్లిపోతాయి. ఇది సహజం... పరిణామ సూత్రం. సమయం, ప్రాధాన్యతలు, ఆసక్తులు, విలువలు వేరయినప్పుడు బంధాలూ వేరవుతాయి. ఒక దశకే పరిమితమై అక్కడితో ఆగిపోతాయి. అలాగని కొత్త పరిచయాల్నైనా స్నేహంగా మలచుకోగలుగుతున్నామా అన్నది.. ఆలోచించాల్సిందే!

✦ ఈమధ్య స్నేహితులనేకాదు, అక్కచెల్లెళ్ల మధ్యా ఏదో అడ్డగీత. కనిపించని శూన్యం... స్పందన లోపించిన హృదయాలు, భావం లేని మాటలు... ఎందుకిలా? ఏం కొన్నారు, ఎలా జీవిస్తున్నాం... వీటిని మించిన మాటల్లేవా, తీపి జ్ఞాపకాలెటుపోయాయి? ఒక్కసారి టైమ్ మెషీనెక్కి వెనక్కెళితే ఎంత బాగుంటుందో... అని ఏ ఒక్కరికీ అనిపించడం లేదెందుకని? వీళ్లే కాదు, మిలీనియల్స్, జెన్ జీల్లోనూ ఇదే ధోరణి. హాయ్, హలో, వాట్సప్, వావ్‌లతోనే సరి.

'మనసు భారాన్ని పంచుకోవడానికి ఇద్దరు స్నేహితులైనా మిగిలున్నారా' అని ఎవరూ ఆలోచించడం లేదు. అందుకే థింక్ చేయండి. నెట్‌వర్క్ పెంచుకోండి. అందరితో స్నేహం చేయండి సంతోషంగా ఉండండి అంటున్నారు గర్ల్ గైడ్స్ అండ్ గర్ల్ స్కౌట్స్ సభ్యులు.

✦ 'ఫేస్‌బుక్‌లోనో ఇన్‌స్టాలోనో ఎంతమంది ఫాలో అవుతున్నారనేదీ కాదు. మనకంటూ కష్టం వస్తే ఒక్క క్షణం వెనకాముందూ ఆలోచించకుండా పరుగెత్తుకొచ్చే ప్రాణ స్నేహితులు ఒక్కరైనా ఉండాలి' అని అనుకుంటాం కదా. మరి మనమూ అలాగే ఉంటున్నామా అన్నదీ ఆలోచించండి. అలాంటి స్నేహితులు మీకున్నా మీరూ అలాగే ఉన్నా నిశ్చింతగా ఉండొచ్చు. అలా లేరనుకుంటే జీవనశైలిని మార్చుకోవాల్సిందే. లేకపోతే ఏదోక దశలో ఒంటరితనం వెతుక్కుంటూ వస్తుంది. అందుకే, ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని థింక్ చేద్దాం! సరిహద్దులూ సంస్కృతులతో సంబంధం లేకుండా చేయీ చేయీ కలుపుదాం. స్నేహంగా ఉందాం... స్నేహాన్ని పంచుదాం... సమస్యలకీ స్పందిద్దాం!

ఎలా మొదలైంది?

ప్రపంచ దేశాలకు చెందిన గర్ల్ గైడ్స్ అండ్ గర్ల్ స్కౌట్స్ ప్రతినిధులు 1926 నాటి సమావేశంలో తమ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఒక రోజు ఉండాలనుకున్నారు. దానికే 'థింకింగ్ డే'గా పేరు పెట్టి అందుకు ఫిబ్రవరి 22ను ఎంపికచేశారు. అలా మొదలైన ఈ థింకింగ్ డేకి నేటికి వందేళ్లు. ఈ గైడ్స్ అండ్ స్కౌట్స్ సంస్థకు మొత్తం ప్రపంచవ్యాప్తంగా ఐదు కేంద్రాలు ఉండగా అందులో ఒకటి మనదేశంలో 'సంగం' పేరుతో పుణెలో ఉంది.

నుదుటి మీద గీతలు తగ్గవా?

నా వయసు 35. ఈ మధ్య నుదిటి మీద గీతల్లా వస్తున్నాయి. ఇది వృద్ధాప్య ఛాయల్ని సూచిస్తుందని ఎక్కడో చదివాను. నిజమేనా? యూత్‌ఫుల్‌గా మారాలంటే నేనేం చేయాలి? - శ్రీనిత, ప్రొద్దుటూరు

డియర్ వసుంధర

\- సూరపనేని పద్మావతి
డెర్మటాలజిస్ట్

నుదిటి మీద గీతలు రావడానికి రెండు రకాల కారణాలు. ఒకటి చర్మంలో ఎలాస్టిసిటీ, కొలాజెన్ తగ్గడం వల్ల నుదురు, కళ్లు, మూతి చుట్టూ వచ్చే సన్నటి గీతలు. వీటినే స్టాటిక్ లైన్స్ అంటాం. రెండోది మనం ఆశ్చర్యంగా, కోపంగా చూసినపుడు, నవ్వినప్పుడు... ఏర్పడే ఎక్స్‌ప్రెషన్ లైన్స్. ఇవి హావభావాలు పలికించినప్పుడు అక్కడ ఉండే ఫ్రంటాలిస్ అనే కండరం మూమెంట్స్ వల్ల వస్తాయి. నుదిటి మీద అడ్డంగానే కాదు, కళ్ల చివర, రెండు కనుబొమల మధ్య కూడా ఏర్పడతాయి. ఇవి చాలా రోజుల నుంచి ఉన్నా, వయసు పెరుగుతున్నా చర్మం మీద శాశ్వతంగా ఉండిపోతాయి. దాంతో మీరు ముఖంలో భావాలు పలికించకపోయినా, ఐబ్రోస్ ఎత్తి ఆశ్చర్యంగా చూడకపోయినా అవి అలానే కనిపిస్తాయి. ఇవి క్రీముల వల్ల తగ్గవు. ఎక్స్‌ప్రెషన్స్ పలికించినప్పుడు అతిగా స్పందించే కండరాన్ని రిలాక్స్ చేయాలి. ఇందుకోసం బాటులినం టాక్సిన్ అనే ఇంజెక్షన్ ఆ ప్రదేశంలో ఇస్తాం. అప్పుడు శాశ్వతంగా గీతలు రాకుండా కొంత ఆపొచ్చు. దీనివల్ల ఆరునెలల వరకూ ఆ గీతలు కనిపించవు. ఇలా ఏడాదికి రెండుసార్లు చేయించుకోవాలి. ఈ కండరాలకు ఉపశమనం కల్పించినా స్టాటిక్ లైన్స్ కనిపిస్తుంటాయి ఈ గీతలు తగ్గడానికి కొలాజెన్ స్టిములేషన్ ట్రీట్మెంట్స్ అందించొచ్చు.

మీకు తెలుసా!

మనకు కితకితలు పెడితే వెంటనే నవ్వొచ్చేస్తుంది కదా! దీనికి కారణం మనపై దాడి జరుగుతుందని శరీరంలో స్పర్శను గుర్తించే నాడులు మెదడుకి వేగంగా సంకేతాలు పంపిస్తాయట. అందుకే ఆ సమయంలో ఉలిక్కిపడటం, నవ్వడం చేస్తామట. పురుషులతో పోలిస్తే మహిళలు, చిన్నారుల్లో ఈ నాడులు సున్నితంగా ఉండటం వల్ల ఎక్కువగా నవ్వుతారని అధ్యయనాలు చెబుతున్నాయి.

అమ్మకి కావాలి రెండేళ్లు..!

పిల్లల మధ్య ఏడాది వయసు తేడా ఉంటే ఒకరికొకరు తోడుంటారు, కలిసి పెరుగుతారు అంటూ పెద్దవాళ్లు చెబుతుంటారు. దీన్నే 'టూ అండర్ టూ' పద్ధతిగా పిలుస్తున్నారు నిపుణులు. చూడ్డానికీ, వినడానికీ ఇది బాగానే ఉన్నప్పటికీ తల్లికి మాత్రం మంచిది కాదంటున్నారు. మొదటికాన్పు తరవాత శారీరకంగా, మానసికంగా కోలుకోవడానికి రెండేళ్ల సమయం పడుతుందట. కటి భాగం కోలుకోవడానికీ, హార్మోన్లు సాధారణ స్థితికి రావడానికీ, నిద్రవేళలు గాడిలో పడటానికీ కొంతమందికి రెండు నుంచి ఐదేళ్లు కూడా పట్టొచ్చు అంటున్నాయి అధ్యయనాలు. అందుకే వెంటవెంటనే ఇద్దరు పిల్లలున్న అమ్మలు నిద్రలేమి, శారీరక శ్రమతో తొందరగా అలసిపోతున్నారట. రోగనిరోధక శక్తి తగ్గుతుంది. ఇలా తొలి శిశువు పుట్టిన పద్దెనిమిది నెలలలోపు మళ్లీ ప్రెగ్నెంట్ అయితే పుట్టబోయే బిడ్డ తక్కువ బరువుతో, నెలలు నిండకుండా పుట్టే అవకాశాలు ఉన్నాయని డబ్ల్యూహెచ్‌ఓ అంటోంది. అందుకే రెండో బిడ్డకి కనీసం రెండేళ్ల వ్యవధి పాటించమంటోంది.

మా లక్‌పతి దీదీలు మీరే!

హైదరాబాద్‌లోని స్టార్ హోటల్.. జాతీయ గ్రామీణ జీవనోపాధి పథకం 25వ జాతీయ స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరుగుతోంది. దానికి కేంద్ర జాతీయ గ్రామీణాభివృద్ధి, వ్యవసాయశాఖల మంత్రి శివరాజ్‌సింగ్ ముఖ్యఅతిథిగా హాజరవ్వగా... కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఐఏఎస్‌లు అధికారులతోపాటు 26 రాష్ట్రాల మహిళా స్వయం సహాయక సమాఖ్యల ప్రతినిధులూ పాల్గొన్నారు. ఆ వేదికపై ఇద్దరు సామాన్య మహిళలు వ్యాఖ్యాతలుగా చేశారు. ఉర్దూ, మరాఠీ, భోజ్‌పురి, బిహారీ, ఒరియా యాసల్లో మాట్లాడుతున్న వాళ్లని చూసి కేంద్రమంత్రి ఆరా తీశారు. ఇద్దరూ స్వయం సహాయక సంఘాల మహిళలని తెలిసి 'అద్భుతం... మా లక్‌పతి దీదీలంటే మీరే' అంటూ ప్రశంసించారు.

వాళ్లిద్దరిదీ వరంగల్ జిల్లానే. ఉప్పునూతుల శోభారాణిది వరంగల్ కాగా, సిరిమల్లె గీతది పెరికవేడు. మహిళా సంఘాల కార్యకలాపాల్లో చురుగ్గా వ్యవహరిస్తోన్న వీళ్లని 2007లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు ఇతర రాష్ట్రాలలోని మహిళా సంఘాలకు శిక్షణ ఇచ్చేందుకు ఎంపిక చేసింది. ఇందుకు హిందీ పరిజ్ఞానం అవసరమవ్వడంతో సెర్ప్ అధికారులు వీరిద్దరికీ ఓరుగల్లు జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏడాది శిక్షణ ఇప్పించారు. వీళ్లు పట్టుదలగా నేర్చుకుని, ఇతర రాష్ట్రాల్లోని మహిళా సంఘాలకు శిక్షణ ఇవ్వడం ఆరంభించారు. ప్రాంతమేదైనా వారి యాస, వాడుక పదాలను గమనించి మాట్లాడుతూ వారితో మమేకమవుతారు. ఆ మధ్య ముస్సోరీలో ఐఏఎస్‌లకూ ఎస్‌హెచ్‌జీల గురించి తరగతులు చెప్పారు. జీ20 సదస్సులోనూ వ్యాఖ్యాతలుగా మెప్పించారు. శోభ దూరవిద్యలో పీజీ చేసి, పీహెచ్‌డీ చేస్తున్నారు. గీత ఎంఏ చదివారు.

\- ఆకారపు మల్లేశం, హైదరాబాద్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

వైకాపా నేతల ప్రవర్తన సిగ్గుచేటు

గండేపల్లి, న్యూస్‌టుడే: శాసనమండలిలో కలియుగ వేంకటేశ్వర స్వామివారి చిత్రపటాలు అడ్డుపెట్టుకుని వైకాపా నాయకులు వ్యవహరించిన తీరు సరైనది కాదని తితిదే బోర్డు డైరెక్టర్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గండేపల్లి మండలం తాళ్లూరు మఠంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం పత్రికా సమావేశం నిర్వహించి మాట్లాడారు. స్వామివారి ప్రసాదం ఇస్తేనే పాదరక్షలు తీసేసి స్వీకరిస్తామని అలాంటి స్వామివారి చిత్రపటాలు పట్టుకుని పాదరక్షలతో శాసనమండలిలో ప్రదక్షణలు చేయడం సిగ్గుచేటన్నారు. అపవిత్రమైన కార్యక్రమం చేసి మళ్లీ సమర్థించుకుంటున్నారన్నారు. శాసనమండలి, శాసనసభకు ఆదర్శంగా ఉండాల్సింది పోయి.. వైకాపా సీనియర్ నాయకుడైన బొత్స సత్యనారాయణ సమక్షంలో అపవిత్రత చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర కమ్మకార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, నాయకులు కందుల చిట్టిబాబు, దాపర్తి సీతారామయ్య, జాస్తి వసంత్, జీను మణిబాబు, ఎస్‌వీఎస్ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింట్లు అయిన పాత మంజేరు కాపురస్తులు లేటు పుణ్యమంతుల నాగేశ్వరరావు గారి భార్య **సీతారత్నం** గారు మరియు ఆమె కుమార్లు **సుబ్బారాయుడు** గారు మరియు **సింహాద్రిరావు** గార్లు కలిసి ఇచ్చిన బోగట్టాపై జనులు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా,

నా క్లయింట్లలో 1టప వారి భర్త నాగేశ్వరరావు గారు వారి సోదర్లు కలిసి ది.13-03-1975 సం॥రం తేదీన ద.నెం.1753/1975 రీత్యా తాళ్ళరేవు మండలం, పటవల గ్రామం తాలూకు వ్యవసాయ భూమి య.1.00ట్లు ను క్రియంపొంది స్వాధీనం కలిగియుండి అనుభవిసుండగా సదరు భూమిపై O.S. [illegible]

నక్కా వెంకట నరసింహారావు
[illegible]

నిరంతర ప్రయత్నమే విజయానికి పునాది

✦ 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు

మాట్లాడుతున్న డీఎస్ఈవో వాసుదేవరావు, వేదికపై ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు, 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం

దేవీచౌక్, శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: విజయం వరించే వరకు విద్యార్థులు తమ ప్రయత్నాన్ని ఆపొద్దని, నిరంతర ప్రయత్నమే విజయానికి బాటలు వేస్తాయని వక్తలు పేర్కొన్నారు. 'ఈనాడు ఈటీవీ' ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు శనివారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని ఎఫ్‌డీసీ సెమినార్ హాలులో నిర్వహించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ప్రతి పాఠశాల (ప్రభుత్వ/ప్రైవేటు) నుంచి నాలుగు విభాగాల్లో ముగ్గురు చొప్పున 7 నుంచి 10వ తరగతి చదువుతున్న 76 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా డీఎస్‌ఈవో కె.వాసుదేవరావు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు హాజరయ్యారు. డీఎస్‌ఈవో మాట్లాడుతూ రెండు దశలు దాటుకుని వచ్చిన విద్యార్థులు అపజయం ఎదురైనా నిరాశ చెందకూడదని సూచించారు. పోటీల్లో పాల్గొన్నవారందరూ 50 శాతం విజయం సాధించినట్లేనన్నారు. విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభా పాటవాలు వెలికితీసేందుకు 'ఈనాడు ఈటీవీ' కృషి అభినందనీయమన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామచంద్రరావు మాట్లాడుతూ గెలుపోటములను విద్యార్థులు సమానంగా తీసుకోవాలన్నారు. తమకు ఆసక్తి ఉన్న రంగాలను ఎంపిక చేసుకుని రాణించాలని సూచించారు. ఆ దిశగా తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలన్నారు. 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించేందుకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని 120 పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో డివిజన్ స్థాయి పోటీలు నిర్వహించామన్నారు. ఆయా పోటీలకు 25వేల మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. డివిజన్ స్థాయిలో విజేతలకు రాజమహేంద్రవరంలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించామన్నారు. బహుమతులు రాని విద్యార్థులు ఏ మాత్రం నిరాశచెందకుండా మళ్లీ ప్రయత్నం చేయాలని సూచించారు. అనంతరం విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

పోటీలకు హాజరైన విద్యార్థులు

విజేతలు వీరే..

వ్యాసరచన : ప్రథమ స్థానం: జి.మైథిలి, 9వ తరగతి, ప్రతిభ పాఠశాల, రాజమహేంద్రవరం. ద్వితీయ : పి.దుర్గా అక్షయ, 10వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వాడపల్లి. తృతీయ : ఆర్.అలేఖ్య, 10వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండపేట. చిత్రలేఖనం : ప్రథమ స్థానం : సీహెచ్ లక్ష్మిప్రసన్న, 9వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మద్దూరు. ద్వితీయ : ఎ.దీక్షితవల్లి, 9వ తరగతి, శ్రీ సత్యసాయి గురుకులం, రాజమహేంద్రవరం. తృతీయ : బి.రోష్ని, 7వ తరగతి, విద్యాంజలి పాఠశాల, కాకినాడ. ఉపన్యాసం: ప్రథమ స్థానం : కె.నవీన్ నవతేజ్, 8వ తరగతి, భాష్యం స్కూల్, కాకినాడ. ద్వితీయ : డి.సరయు, 9వ తరగతి, లోయల్ ఇంగ్లిష్ మీడియం స్కూల్, తుని. తృతీయ : బీటీవీ కృష్ణ, 10వ తరగతి, లోయల్ ఇంగ్లిష్ మీడియం స్కూల్, తుని. క్విజ్: ప్రథమ స్థానం : పి.షైనీ, 7వ తరగతి, ఎస్ఆర్ ప్రైమ్ స్కూల్, రాజమహేంద్రవరం. ద్వితీయ : పి.సందీప్, 9వ తరగతి, లోయల్ ఇంగ్లిష్ మీడియం స్కూల్, తుని. తృతీయ : వి.శ్రీహరి సంజయ్, 10వ తరగతి, శ్రీప్రకాష్ విద్యానికేతన్, రాజమహేంద్రవరం.

శాసనమండలిలో వైకాపా నాయకులు చెప్పులు వేసుకొని వేంకటేశ్వరస్వామి చిత్రాలను ప్రదర్శించారని చూపుతున్న ఎమ్మెల్యే కొండబాబు, చిత్రంలో తెదేపా జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, రూరల్ ఎమ్మెల్యే నానాజీ, కూటమి నాయకులు

జగన్ కుటుంబానికి తిరుమల దర్శనాన్ని నిషేధించాలి

కూటమి నాయకుల డిమాండ్

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: తిరుమల ప్రతిష్ఠను, వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలను దెబ్బతీసిన జగన్, ఆయన కుటుంబ సభ్యులు, వైకాపా నాయకులను తిరుమల దర్శనానికి రాకుండా నిషేధించాలని కాకినాడ కూటమి నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక జిల్లా తెదేపా కార్యాలయంలో శనివారం జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో కూటమి ఎమ్మెల్యేలు, తెదేపా, జనసేన, భాజపా నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాకినాడ రూరల్, నగర ఎమ్మెల్యేలు నానాజీ, కొండబాబు మాట్లాడుతూ వైకాపా నాయకుల తీరు దొంగే దొంగ అన్నట్లుందన్నారు. స్వార్థం, స్వలాభం కోసమే వారు ఉద్దేశపూర్వకంగానే తిరుమల లడ్డూలను కల్తీ చేశారని ధ్వజమెత్తారు. దీనిపై రాజకీయం చేసేందుకు గురువారం మండలిలో వైకాపా ఎమ్మెల్సీలను జగన్ ప్రోత్సహించి భక్తుల మనోభావాలను దెబ్బతీశారన్నారు. జగన్ ఏనాడూ సీఎం హోదాలో సతీసమేతంగా స్వామివారిని దర్శించుకోలేదని ఆరోపించారు. లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగినట్లు తితిదే మాజీ ఛైర్మన్ సుబ్బారెడ్డి సైతం అంగీకరించారని చెప్పారు. తిరుమల విషయంలో తప్పు చేసినట్లు అంగీకరిస్తూ ఇటీవల అంతర్గతంగా వైకాపా నాయకులు జోగి, రోజాలు మాట్లాడుకుంటున్న వీడియో బయటకు వచ్చిందని గుర్తుచేశారు. తప్పులను కప్పిపుచ్చుకోవడానికే వారు హెరిటేజ్‌పై బురదజల్లుతున్నారని విమర్శించారు. తెదేపా, జనసేన, భాజపాల జిల్లా అధ్యక్షులు నవీన్‌కుమార్, తుమ్మల రామస్వామి, బిక్కిన విశ్వేశ్వరరావు మాట్లాడుతూ వైకాపా హయాంలో మైన్, వైన్, ల్యాండ్ మాఫియాలతో రూ.లక్షల కోట్లు కొల్లగొట్టిన జగన్ అండ్ కో... వెంకటేశ్వరస్వామినీ వదల్లేదని మండిపడ్డారు. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ తోట సుధీర్, కూటమి నాయకులు పెంకే శ్రీనివాసబాబా, కుండల సాయికుమార్, నులుకుర్తి వెంకటేశ్వరరావు, మల్లిపూడి వీరు, గదుల సాయిబాబు, మేకా లక్ష్మణమూర్తి, తుమ్మల రమేష్, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

దేశ ఆర్థికాభివృద్ధిలో సీఏల పాత్ర కీలకం

గాంధీనగర్, న్యూస్‌టుడే: దేశ ఆర్థికాభివృద్ధిలో చార్టర్డ్ ఎకౌంటెంట్లు కీలకపాత్ర పోషిస్తున్నారని ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) అధ్యక్షుడు డి.ప్రసన్నకుమార్ అన్నారు. ఎన్ఎఫ్‌సీఎల్ రోడ్డులోని ఐసీఏఐ, కాకినాడ బ్రాంచిని ఆయన సందర్శించారు. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ జీఎస్టీ వసూళ్లలో సీఏలు ముఖ్య భూమిక పోషిస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా 5.28 లక్షల మంది చార్టర్డ్ అకౌంటెంట్లు ఉంటే వారిలో 1.35 లక్షల మంది ప్రాక్టీస్ చేస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా పది లక్షల మంది సీఏ కోర్సు అభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత కాకినాడ బ్రాంచి ఛైర్మన్ తాళ్లూరి శ్రీనివాసరాజు నుంచి ఎలెక్ట్ ఛైర్మన్ పవన్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. కార్యదర్శి ఎం.వి.రమణ, వైస్ ఛైర్మన్ పీఎస్ఎన్ మూర్తి, ఎస్ఐఆర్‌సి ఛైర్మన్ ముప్పాల సుబ్బారావు, భాను నారాయణరావు, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐసీఏఐ అధ్యక్షుడు ప్రసన్నకుమార్

పరిశ్రమకు భూమిలిచ్చేది లేదు..

పీజీఆర్‌ఎస్‌లో కలెక్టర్‌కు విన్నవించాలని నిర్ణయం

కొత్తపల్లి, న్యూస్‌టుడే: కొమరగిరి శివారులో గ్రీన్ అల్యూమినియం పరిశ్రమకోసం తమ భూమిలిచ్చేది లేదని రైతులు నినదించారు. శనివారం కొమరగిరిలో ఆరు గ్రామాల రైతులు సమావేశమయ్యారు. గతంలో ఎస్పీజీఎల్ పరిశ్రమకు ఒకసారి, సాగరమాల రహదారికి మరోసారి భూమిలిచ్చి ఇబ్బందులు పడ్డామన్నారు. మార్కెట్ ధర ఎకరాకు రూ.లక్షలు పైబడి ఉన్నా కేవలం ప్రభుత్వ ధరకు రెట్టింపు చెల్లించారని, దీనివల్ల రైతులం చాలా నష్టపోయామన్నారు. ఇప్పుడు మరోసారి పరిశ్రమ పేరుతో ఉన్న కొన్ని భూములనూ తీసుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తాము భూములు ఇచ్చేందుకు సిద్ధంగా లేమన్నారు. పరిశ్రమ ఏర్పాటుకు గతంలో సెజ్ పేరుతో వేల ఎకరాలు సేకరించారని, ప్రస్తుతం ఆ భూములన్నీ నిరుపయోగంగా ఉన్నాయన్నారు. పరిశ్రమలు అలాంటి వాటిలో ఏర్పాటు చేసుకోవాలని కోరారు. దీనిపై సోమవారం పీజీఆర్‌ఎస్‌లో కలెక్టర్‌ను కలిసి విన్నవిస్తామని తెలిపారు.

కొమరగిరిలో సమావేశమైన రైతులు

పిఠాపురం శాశ్వత ఎమ్మెల్యేగా పవన్ కల్యాణ్

జనసేన ఫైవ్‌మెన్ కమిటీ సభ్యులు

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురం నియోజకవర్గ శాశ్వత శాసనసభ్యుడిగా జనసేన అధినేత పవన్‌కల్యాణ్ నిలుస్తారని ఆ పార్టీ నియోజకవర్గ ఫైవ్‌మెన్ కమిటీ సభ్యులు తుమ్మల రామస్వామి, పెండెం దొరబాబు, ఓదూరి కిషోర్ అన్నారు. శనివారం పిఠాపురం పట్టణ పార్టీ కార్యాలయంలో నాయకుల సమావేశం జరిగింది. వారు మాట్లాడుతూ ఈ ఏడాది పార్టీ క్రియాశీల సభ్యత్వాలు లక్ష నమోదు చేసేలా కార్యకర్తలు, నాయకులు పని చేయాలన్నారు. పవన్‌కల్యాణ్ ఇప్పటికే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, రాష్ట్రంలో ఆదర్శంగా నిలుపుతున్నారన్నారు. డా.వరలక్ష్మి, సూర్యప్రకాష్, లాజర్ బాబు, భవానీశంకర్, కె.బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

హిందువుల మనోభావాలను వైకాపా దెబ్బతీస్తోంది..

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం, న్యూస్‌టుడే: హిందువుల మనోభావాలను వైకాపా దెబ్బతీస్తోందని మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ మండిపడ్డారు. శనివారం పిఠాపురంలో ఆయన మాట్లాడుతూ వైకాపా ఎమ్మెల్సీలు కాళ్లకు చెప్పులు, బూట్లు ధరించి వేంకటేశ్వరస్వామి చిత్రపటాలతో శాసన మండలిలో ప్రదర్శన చేసి, అపవిత్రం చేశారన్నారు. లడ్డూ కల్తీ చేయడమే కాకుండా, బురద జల్లే ప్రయత్నాలు మానుకోలేదన్నారు. హెరిటేజ్ ఫుడ్స్‌పై దురుద్దేశంతో అసత్యప్రచారాలు చేస్తుంటే దిల్లీ కోర్టు కూడా బుద్ధి చెప్పిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు వైకాపాను మళ్లీ ఛీకొడతారని పేర్కొన్నారు. వర్మ వెంట నాయకులు సతీష్, సూర్యప్రకాష్, గంగాధర్, ప్రసాద్, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్యుని హుండీ ఆదాయం రూ.8.87 లక్షలు

పెదపూడి, న్యూస్‌టుడే: పెదపూడి మండలం జి.మామిడాడలోని సూర్యనారాయణస్వామి ఆలయ వార్షిక ఆదాయం రూ.8,87,480 లభించిందని కార్యనిర్వహణాధికారి పాటి సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో వంశపారంపర్య ధర్మకర్త కొవ్వూరి శ్రీనివాస బాలకృష్ణ పర్యవేక్షణలో హుండీ ఆదాయం లెక్కించామన్నారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది ఆదాయం రూ.1,20,480 పెరిగిందని వివరించారు. కార్యక్రమంలో అర్చకులు రేజేటి వెంకట నరసింహాచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

(c) eenadu

కాకినాడ

రైతుబజార్‌లో కూరగాయల ధరలు(కిలోకు)

గాంధీనగర్, న్యూస్‌టుడే: టమాట- 8, 10, వంకాయలు- 26, 30, బెండకాయలు- 36, పచ్చిమిర్చి- 50, 56, 68, కాకరకాయ- 40, బీర- 25, 30, క్యాలీఫ్లవర్- 15, 20, క్యాబేజీ- 18, క్యారెట్- 30, దొండకాయలు- 36, బంగాళాదుంపలు- 16, 20, ఉల్లి- 18, 24, దోసకాయలు- 32, చిక్కుడు- 20, చేమదుంపలు- 30, బీట్‌రూట్- 26, కీరదోస- 40, బీన్స్‌కాయలు- 80, అల్లం- 70, క్యాప్సికం- 64, బొబ్బర్లు- 20, చిలకడదుంపలు- 36, ఒకటి చొప్పున అనపకాయ- 15, 20, పొట్లకాయ- 20, 25, అరటికాయ- 6, 8, మునగకాడ- 10, 15, మామిడికాయ- 15, 20, నిమ్మకాయలు(డజన్) - 30, 42.

నగరంలో సినిమాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆనంద్ సినిమాస్ 4స్క్రీన్స్- బూకీ, నవాబ్ కేఫ్, కపుల్ ఫ్రెండ్లీ, మన శంకరవరప్రసాద్ గారు, దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్స్- నవాబ్ కేఫ్, బూకీ, కపుల్ ఫ్రెండ్లీ, విత్ లవ్, లక్ష్మి- సీతాపయనం, సత్యగౌరి - కపుల్ ఫ్రెండ్లీ, తిరుమల- మన శంకరవరప్రసాద్ గారు, సీఅండ్‌సీ 1- ఫంకీ, సీఅండ్‌సీ 2- నారీ నారీ నడుమ మురారి, శ్రీప్రియ - హే బలవంత్, పద్మప్రియ- ఫంకీ, సూర్య1(వాకలపూడి) - ఫంకీ, సూర్య 2.- ఆల్ఫా మెన్ లవ్ వెన్‌జీయన్స్.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ఉ. 10 - మ. 1
కాకినాడ నగరం: 80085 74157
సాంబమూర్తినగర్: 91548 46719, మసీదుసెంటర్: 91541 18210
గాంధీనగర్: 80085 74159, బాలాజీచెరువు: 80085 74154

వీధిదీపాలు వెలిగాయి..

స్పందనకు వందనం

మసీదుసెంటర్: కాకినాడ వెంకటేశ్వర్‌నగర్ ప్రధాన రహదారిపై పలు వీధి దీపాలు వెలగకపోవడంతో చీకట్లు అలుముకున్నాయి. దీనిపై ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్రకథనానికి సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించారు.

కాలువలో గడ్డి తొలగింపు

మసీదుసెంటర్: కాకినాడ వెంకట్‌నగర్ ప్రధాన రహదారి పక్కన కాలువలో గడ్డి మొలిచి అధ్వానంగా మారింది. మురుగు పారడం లేదని ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి సంబంధిత అధికారులు స్పందించి గడ్డిని తొలగించారు.

రక్షణ చర్యలు చేపట్టారు..

మసీదుసెంటర్: కాకినాడ రామారావు పేట రహదారి పక్కన విద్యుత్తు స్తంభానికి విద్యుత్తు పెట్టె మూతలు లేకుండా ప్రమాదకరంగా ఉందని ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మూత ఏర్పాటు చేశారు.

కాలువ శుభ్రం చేయడం లేదు..

సాంబమూర్తినగర్: రామారావు పేట మున్సిపల్ ప్రైమరీ స్కూల్ వద్ద మురుగు కాలువను శుభ్రం చేయడం లేదు. దుర్వాసనతోపాటు దోమలతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. నగరపాలక అధికారులు స్పందించి శుభ్రతా చర్యలు తీసుకోవాలని స్థానికుడైన కామేశ్వరరావు కోరుతున్నారు.

మట్టి గుట్టను తొలగించరూ..

భానుగుడిసెంటర్: మూడో డివిజన్ పరిధిలోని గొడారిగుంట మూడుగుళ్ల సమీపంలో సురేష్‌నగర్ బైపాస్ రహదారిలో పనుల నిమిత్తం తవ్విన మట్టిని రోడ్డుపై వేసి వదిలేశారు. నెల రోజులు దాటినా తొలగించకపోవడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మట్టి గుట్టను తొలగించాలని స్థానికులు విజ్ఞప్తిచేస్తున్నారు.

ద్విచక్రవాహనం చోరీపై కేసు

మసీదు సెంటర్, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనం చోరీపై కాకినాడ మూడో పట్టణ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. కాకినాడ సూర్యనారాయణపురం, దుళ్లవారివీధికి చెందిన పి.సత్యనారాయణ ఈనెల 11న రాత్రి ఇంటి బయట ద్విచక్రవాహనం పార్కు చేశారు. మరుసటి రోజు ఉదయం లేచి బయటకు వచ్చి చూసేసరికి లేదు. గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

హలీం.. రుచి చూద్దామా!

కాకినాడలో ప్రత్యేక స్టాళ్ల ఏర్పాటు

న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)



రంజాన్ మాసం అనగానే గుర్తుకొచ్చేది హలీం.. ఈ నెల రోజులపాటు ఈ ప్రత్యేక వంటకం అమ్మకాలు కొనసాగుతాయి. ఈ హలీం రుచులను కేవలం ముస్లింలే కాకుండా అన్నివర్గాల వారు ఆస్వాదిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేక దుకాణాలను ఏర్పాటుచేస్తున్నారు. కాకినాడ నగరంలో గత ఏడాది 20 వరకు స్టాల్స్ ఏర్పాటు చేయగా.. ఈ సారి 30కు పైగా దుకాణాలు వెలిశాయి.

ప్రత్యేక ఆఫర్లతో..

హలీం హైదరాబాద్‌కు పెట్టింది పేరు. అక్కడ సాధారణ రోజుల్లోనూ అమ్మకాలు సాగుతుంటాయి. కాకినాడ వంటి నగరంలో కూడా ఈ రుచులు అందుబాటులోకి వచ్చాయి. అందరికీ అనువైన ధరల్లోనూ, ఫ్యామిలీ ప్యాక్ పేరుతోనూ, ప్రత్యేక పాత్రల్లో, ఆఫర్లతో నగరవాసులను హలీం తయారీదారులు ఆకట్టుకుంటున్నారు. నగరంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు తినడానికి కాకినాడకు తరలివస్తున్నారు.

ప్రత్యేకంగా తయారీ..

హలీం తయారుచేయడానికి కనీసం 8 నుంచి 9 గంటల సమయం పడుతుంది. వీటిని ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన బట్టీలలో వేసి ఉడికిస్తారు. కింద కట్టెలు పెట్టి వండిన హలీంకు ఉన్న రుచి అమోఘమని ఆహారప్రియులు చెబుతుంటారు. దీని తయారీలో పరిశుభ్రమైన కోడి, మేక మాంసంతో పాటు ప్రత్యేక పోషక విలువలు ఉండే పప్పు ధాన్యాలు వాడతారు. రవి కోసం గోధుమలు, బాదం, డ్రైఫ్రూట్స్, మసాలాలు, రవ్వ, స్వచ్ఛమైన నెయ్యిలను ఉపయోగించడంతో పాటు సుగంధ ద్రవ్యాలను కలపడంతో మంచి రుచి వస్తుందని చెఫ్‌లు పేర్కొన్నారు. ఉపవాస దీక్షలో ఉన్నవారికి ఈ వంటకం తింటే శరీరానికి కావాల్సిన శక్తి అందుతుందన్నారు.

అందరూ ఇష్టపడుతున్నారు..

రంజాన్‌మాసంలో కాకినాడ వాసులు హలీం తినడానికి ఎంతో ఆసక్తి చూపుతున్నారు. దీంతో హైదరాబాదు నుంచి నిపుణులైన వంటవారిని తీసుకొచ్చి తయారు చేయిస్తున్నాం. అన్నివర్గాల వారు హలీం రుచి చూడడానికి ఇష్టపడుతున్నారు.

-అబ్దుల్ రెహ్మాన్, దుకాణ యజమాని

కష్టంతో కూడుకున్నది...



రంజాన్ నెలకు మూడు రోజుల ముందే కాకినాడకు వచ్చాము. హలీం తయారీ కోసం సరిపడా బట్టీలను సిద్ధం చేశాం. దీనిని తయారు చేయాలంటే కనీసం 8 గంటలు పడుతుంది. కష్టంతో కూడుకున్న పని. ఎంత ఉడికితే హలీమ్ అంత రుచిగా ఉంటుంది. ఈ సీజన్‌లో కాకినాడ రావడం ద్వారా మంచి ఆదాయం లభిస్తుంది.

-మొహమ్మద్ ఖాజా, హలీమ్ నిపుణుడు, హైదరాబాద్

ఐవోటీ, ఏఐలతో విప్లవాత్మక మార్పులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూకే ఆధ్వర్యంలో 'ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అండ్ ఎడ్జ్ ఏఐ' పేరిట రెండు వారాల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం ప్రారంభించారు. మార్చి ఒకటో తేదీ వరకూ రోజూ సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8గంటల వరకూ ఆన్‌లైన్ విధానంలో కార్యక్రమం నిర్వహిస్తారు. సమన్వయకర్తగా ఈసీఈ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ రజిని వ్యవహరిస్తుండగా, వివిధ ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన 400 మంది అధ్యాపకులు ఇందుకోసం నమోదు చేసుకున్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన జేఎన్‌టీయూకే వీసీ సీఎస్‌ఆర్‌కే ప్రసాద్ మాట్లాడుతూ ఐవోటీ, ఏఐ.. భవిష్యత్తు సాంకేతిక పరిణామాలకు కేంద్రబిందువులన్నారు. ఇవి పరిశ్రమలు, ఆరోగ్యం, వ్యవసాయం, స్మార్ట్ సిటీస్ వంటి అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తాయని పేర్కొన్నారు. అధ్యాపకులు ఈ అంశాల్లో లోతైన అవగాహన పెంచుకుని విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న వివిధ ఇంజినీరింగ్ కళాశాలల అధ్యాపకులు, ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్లు అధిక ధరకు విక్రయిస్తే చర్యలు

సూచనలిస్తున్న జేసీ అపూర్వభరత్, చిత్రంలో డీఎస్‌వో, ఎల్‌డీఎం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో గ్యాస్ ఏజెన్సీల ద్వారా ప్రజలకు పంపిణీ చేస్తున్న ఎల్‌పీజీ సిలిండర్లను ప్రభుత్వం నిర్దేశించిన ధరకు మించి వసూళ్లు చేస్తే కఠిన చర్యలు తప్పవని సంయుక్త కలెక్టర్ అపూర్వభరత్ హెచ్చరించారు. శనివారం ఆయన కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ మందిరంలో పౌరసరఫరాల శాఖ, లీడ్ బ్యాంకు అధికారులు, గ్యాస్ ఏజెన్సీల డీలర్లు, బాయ్స్‌తో సమావేశం నిర్వహించారు. వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీపై ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐవీఆర్‌ఎస్ సర్వేలో వినియోగదారుల సంతృప్తిస్థాయి తక్కువ ఉంటుందని, సేవలు ద్వారా మెరుగుపర్చాలని ఆయన సూచించారు. సిలిండర్లను ఇంటికే చేర్చే క్రమంలో అధిక ధరలు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని, ఎక్కడైనా గుర్తిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. 15 కి.మీ పరిధిలో వినియోగదారుల నుంచి ఏవిధమైన అదనపు ఛార్జీలను వసూలు చేయకూడదని ఆదేశించారు. దీపం-2 పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. రాయితీ సొమ్ము జమకాని 481 మంది లబ్ధిదారులకు త్వరగా చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. డీఎస్‌వో ఆర్‌ఎస్‌ఎస్ సత్యనారాయణరాజు, ఎల్‌డీఎం సీహెచ్‌ఎస్‌వీ ప్రసాద్, సహాయ సరఫరా అధికారిణి తుమ్మల ప్రసన్నలక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

పుత్ర గణపతి వ్రత హోమం

గాంధీనగర్, న్యూస్‌టుడే: నగరంలోని సూర్యారావుపేట దూసర్లపూడి వారి వీధిలో స్వయంభూ భోగి గణపతి పీఠంలో శనివారం పుత్ర గణపతి వ్రత పూజ, అష్టగణపతి హోమాలను నిర్వహించారు. పీఠం ఉపాసకులు దూసర్లపూడి రమణరాజు, శ్రీవారి సేవా సమాఖ్య సభ్యులు పారాయణలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

హోమం నిర్వహిస్తున్న భక్తులు

మాతృభాష.. జాతి ఉనికికి మూలం

పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేసిన డాక్టర్ మానికిరెడ్డి

గాంధీనగర్, న్యూస్‌టుడే: మాతృభాష జాతి ఉనికికి నిదర్శనమని మానికిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ మానికిరెడ్డి సత్యనారాయణ అన్నారు. శనివారం లక్ష్మీనారాయణనగర్‌లోని ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. తెలుగు సాహితీ వైభవంపై అవగాహన కార్యక్రమం జరిగింది. డాక్టర్ మానికిరెడ్డి మాట్లాడుతూ ఎన్ని భాషలు నేర్చుకున్నా మాతృభాషలోనే మన మనసులో భావాలు అర్థవంతంగా చెప్పగలమన్నారు. శిశువుకు తల్లిపాలు ఎంత అవసరమో, విద్యార్థికి మాతృభాషలో బోధన కూడా అంతే అవసరమన్నారు. తెలుగు శాఖాధిపతి టి.తేజేశ్వరరావు మాట్లాడుతూ మాతృభాష తియ్యదనాన్ని పుస్తక పఠనం ద్వారా ఆస్వాదించాలన్నారు. ఈసందర్భంగా గ్రామ నామాల విశిష్టతపై ప్రాజెక్టులు తయారుచేసిన ఉత్తమ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

మసీదుసెంటర్: నూతన విద్యావిధానంలో మాతృభాష పరిరక్షణకు తగు సూచనలు చేశారని, ఉన్నత విద్యారంగంలో వాటి అమలుకు కృషిచేయాలని జంగారెడ్డిగూడెం ప్రభుత్వ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షుడు డా.జి.వెంకటలాల్ అన్నారు. శనివారం పీఆర్ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని ప్రిన్సిపల్ కందుల ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటలాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఆయా రంగాల్లో రాణించాలంటే మాతృభాషలో పరిజ్ఞానం ఉండాలన్నారు. వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. వైస్‌ప్రిన్సిపల్ సంజీవకుమార్, అధ్యాపకులు డా.ఆశీర్వాదం, డా.జాన్ సామ్యూల్, హరిరాంప్రసాద్, రాజమాణిక్యం, అరుణ, భవాని, శ్రీదేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సాంబమూర్తినగర్(కాకినాడ): శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు ఎన్ని భాషలు నేర్చుకున్నా, మన మాతృభాష, సంస్కృతులను మరవకూడదని అన్నవరం సత్యవతీదేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.వి.అనంతలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా తెలుగు శాఖ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ డా.ఎం.సువర్చల మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రాథమిక విద్య మాతృ భాషలోనే జరగాలని సూచించిందన్నారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ వి.వసంతలక్ష్మి, తెలుగు శాఖ అధ్యక్షుడు డా.డి.కృష్ణగాయత్రి, అధ్యాపకులు డా.సూర్యనారాయణ దేవర, డా.కె.శ్యామలాదేవి, డా.పి.నాగమల్లిక, డా.ఆర్.అరుణాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలతో అగచాట్లు

కాకినాడ డీమార్ట్ సమీపంలో నాలుగో డివిజన్‌లోని శ్రీవిద్యాకాలనీ నగరపాలకసంస్థ ఉద్యానం మెయిన్‌గేటు వద్ద ఆక్రమణలు తొలగించాలని ఆ ప్రాంతవాసులు, ఉద్యానం కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఇక్కడ బడ్డీకొట్లు ఏర్పాటుతో సందర్శకులు ద్విచక్రవాహనాల పార్కింగ్ చేసుకునేందుకు వీలులేకుండా ఉందని పేర్కొన్నారు. దీనిపై పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం అందజేసినా ఎవరూ పట్టించుకోలేదని, ఉన్నతాధికారులు స్పందించి పార్కు వద్ద ఆక్రమణలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. – న్యూస్‌టుడే, మసీదుసెంటర్

రాకపోకలకు ఆటంకం

కాకినాడ డెయిరీఫారం శివారు పర్లోపేట రాజీవ్ గృహకల్ప సముదాయాల వద్ద మూడు రోడ్ల కూడలి వద్ద పనుల నిమిత్తం తవ్వకాలు చేపట్టారు. పూర్తయిన తరువాత మరమ్మతులు చేపట్టకుండా అస్తవ్యస్తంగా వదిలేశారు. రాళ్లంతా ఎగుడు దిగుడుగా ఉండడంతో రాత్రి సమయంలో వాహన చోదకులు, పాదచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్లాస్టిరింగ్ చేయించాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, భానుగుడి సెంటర్

వ్యర్థాలను తొలగించరూ..

కాకినాడ కొండయ్యపాలెం ప్రధాన రహదారి పక్కన కాలువలో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు పేరుకుపోవడంతో అధ్వానంగా దర్శనమిస్తోంది. మురుగు పారే వీలు లేకపోవడంతో దుర్వాసన వెదజల్లుతూ, దోమల వ్యాప్తి చెందుతున్నాయని స్థానికులు, వాహనదారులు వాపోతున్నారు. వ్యాధుల బారిన పడుతున్నామని చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మసీదుసెంటర్

గుంతలు పూడ్చండయ్యా..!

నగరంలోని 41వ డివిజన్ మల్లయ్యఅగ్రహారం ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. పాదచారులు, వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. ఎన్నో ఏళ్లుగా దీనికి మరమ్మతులు చేపట్టలేదు. గుంతలు తేలి నరకప్రాయంగా మారింది. వాటిని పూడ్చి ఆదుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. – న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

పెట్రో కారిడార్ అభివృద్ధికి బృహత్తర ప్రణాళిక

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: విశాఖపట్నం-కాకినాడ పెట్రో కెమికల్, పెట్రోలియం పెట్టుబడి ప్రాంతీయ పట్టణాభివృద్ధి సంస్థ(వీకేవీసీపీఐఆర్) బృహత్తర ప్రణాళికను ఆగస్టులోగా పూర్తి చేయాలని వీఎంఆర్‌డీఏ కమిషనర్ తేజ్‌భరత్ తెలిపారు. అనకాపల్లిలో శనివారం బృహత్తర ప్రణాళికపై అభిప్రాయాల సేకరణకు కార్యశాల నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మెట్రో కారిడార్ విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లోని 10 మండలాలు, 97 గ్రామాల్లో విస్తరించిందన్నారు. బృహత్తర ప్రణాళికలో భాగంగా సంబంధిత ప్రాంతాల్లో సమస్యలు తెలియజేయాలని కోరారు. పరిశ్రమలు, రోడ్లు, రేవులను కలుపుతూ అభివృద్ధిపై సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్‌తో అనకాపల్లి, కాకినాడ, విశాఖపట్నం జిల్లాల్లో ప్రైవేటు సంస్థలు ఎంవోయూలతో వస్తున్నాయన్నారు. కాకినాడ గేట్ వే పోర్టు, నక్కపల్లి యాంకరేజీ పోర్టు వంటి కొత్త ఓడరేవుల సామర్థ్యాన్ని గణనీయంగా పెంచడంతోపాటు ప్రపంచ వాణిజ్య సంబంధాలను మెరుగుపరుస్తాయన్నారు.

నోరి బలరామకృష్ణను సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు

బోధనలో కొత్తదనం ఉండాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే: విద్యార్థుల భవిష్యత్తు ఉన్నత స్థాయిలో ఉండాలన్న దృక్పథంతో ఉపాధ్యాయులు నిరంతరం ఆలోచన చేస్తారని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, బాలవేదిక కన్వీనర్ నోరి బలరామకృష్ణ అన్నారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సమావేశంలో క్లబ్ ఉపాధ్యక్షుడు మాజేటి పవన్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన నోరి బలరామకృష్ణ క్రియేటివ్ టీచింగ్ అంశంపై ప్రసంగించారు. కేవలం పాఠ్యాంశాల బోధనకే ఉపాధ్యాయులు పరిమితం కాకుండా విద్యార్థులకు అవగాహన చేసుకునే రీతిలో కొత్తదనంతో ఆలోచింపజేసేలా బోధన చేసినప్పుడే, అనుకున్న లక్ష్యాలను సాధించగలమన్నారు. క్లబ్ కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్, క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ అప్పసాని కృష్ణకుమారి, కోశాధికారి ఉదయ్ చక్రవర్తి, మాచారెడ్డి, బదిరెడ్డి వెంకన్న, చిరంజీవిరెడ్డి, పరశురాం, సాయిబాబు, గొడవర్తి సత్యమూర్తి తదితరుల పాల్గొన్నారు.

కాంగ్రెస్ తీరుపై భాజపా నిరసన

దిష్టిబొమ్మను దహనం చేస్తున్న భాజపా శ్రేణులు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: న్యూఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఎక్స్‌పోలో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రధాని మోదీని అవమానించారని ఆరోపిస్తూ శనివారం భారతీయ జనతా పార్టీ యువమోర్చా జిల్లాశాఖ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. కాకినాడలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం వద్ద భాజపా నిరసన తలపెట్టగా, పోలీసులు ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా ఆంక్షలు విధించారు. దీంతో కాంగ్రెస్ కార్యాలయానికి సమీపంలో భాజపా శ్రేణులు నిరసన తెలిపాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. భారత ఖ్యాతిని ప్రపంచ దేశాల ముందు తగ్గించాలనే ఉద్దేశంతో విదేశీ భావజాలానికి అలవాటు పడిన కాంగ్రెస్ ఈ రాద్ధాంతం చేసిందని ఆరోపించారు. రాహుల్ గాంధీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భాజపా జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు, భాజపా యువమోర్చా జిల్లా అధ్యక్షుడు మొనగాల సాయిగోపి, చోడిశెట్టి రమేశ్‌బాబు, కుండల సాయికుమార్, తుమ్మల పద్మజ, గోడి సత్యవతి, చెక్కా రమేశ్, గోడి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

డీఎంహెచ్‌వో కార్యాలయం వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు

మసీదు సెంటర్, న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలోని మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగ ప్రాంగణంలో శనివారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్పీ బిందుమాధవ్ మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సిబ్బంది, అధికారులతో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. పోలీసు గ్రౌండ్స్, క్వార్టర్స్ ప్రాంగణంలోని ప్లాస్టిక్‌వ్యర్థాలు, ఎండుటాకులను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. అనంతరం పోలీసు క్యాంటీన్‌ను తనిఖీ చేశారు. ఏఆర్ ఏఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బీ డీఎస్పీ సత్యనారాయణ, ఏఆర్ డీఎస్పీ శ్రీహరిరావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యాలయంలో భాగంగా శనివారం సిబ్బందితో ఇన్‌ఛార్జి డీఎంహెచ్‌వో డా.చలమయ్య ప్రతిజ్ఞ చేయించారు. జిల్లాల్లో ప్రతి ఆరోగ్య ఉప కేంద్రాల్లో పారిశుద్ధ్యం సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఫ్రైడే.. డ్రైడే కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా అమలు చేయాలని సూచించారు. కార్యాలయ ప్రాంగణాన్ని అధికారులు, సిబ్బంది కలిసి శుభ్రపరిచారు. డీఐవో డా.సుబ్బరాజు, డీఎంవో డా.ప్రభాకర్, డా.రవి, డా.ప్రశాంతి, డా.మౌనిక, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో శుభ్రం చేస్తున్న ఎస్పీ బిందుమాధవ్ తదితరులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ పాల్గొనాలని అప్పుడే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరక్టర్ బీఈవీఎల్ నాయుడు అన్నారు. లక్ష్మీనారాయణ నగర్‌లోని పార్కులో కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పచ్చదనం పరిశుభ్రత స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు బృందాలుగా ఏర్పడి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి తరలించారు. వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, అశ్విని, వాలంటీర్లు పాల్గొన్నారు.

స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దుదాం

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: కాకినాడను స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం అవసరమని నగరపాలకసంస్థ అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ పేర్కొన్నారు. శనివారం ఆయన నగరంలోని బోటుక్లబ్, మెయిన్‌రోడ్డు ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. రహదారుల శుభ్రత, చెత్త సేకరణ విధానం, కాలువల పరిశుభ్రత పనులను ఆయన స్వయంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వివేకానంద పార్కు, రమణయ్యపేట మార్కెట్ వద్ద అన్న క్యాంటీన్లను సందర్శించి ఆహార నాణ్యతను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

అన్న క్యాంటీన్ల నిర్వహణ మెరుగ్గా ఉండాలి

మసీదుసెంటర్, కాకినాడ నగరం: నగరంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న అయిదు అన్న క్యాంటీన్లలో సేవలు మరింత మెరుగుపరచాలని అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ అన్నారు. శనివారం కాకినాడ నగరపాలకసంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భోజన నాణ్యత, పరిశుభ్రత, సమయపాలన, వినియోగదారులతో సానుకూల వ్యవహారం వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. డిప్యూటీ కమిషనర్ కె.శ్రీనివాస్, ఈఈ కనకారావు, డీఈ ప్రవీణ్, డి.లక్ష్మీనారాయణ, కార్పొరేషన్ మేనేజర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

శిశుమరణాల నివారణే లక్ష్యం

సమీక్షిస్తున్న జిల్లా సబ్ కమిటీ సభ్యులు

మసీదుసెంటర్: జిల్లాలో శిశుమరణాల నివారణే లక్ష్యంగా సిబ్బంది కృషి చేయాలని డీఐవో డా.సుబ్బరాజు పేర్కొన్నారు. వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా సబ్ కమిటీ సమీక్షా సమావేశాన్ని శనివారం నిర్వహించారు. జనవరిలో చోటుచేసుకున్న 18 శిశు మరణాలకు గల కారణాలను విశ్లేషించారు. డీఐవో సుబ్బరాజు మాట్లాడుతూ జనన సమయంలో ఊపిరి ఆడకపోవడం, బిడ్డకు తల్లి పాలు ఇచ్చే ప్రక్రియ సరిగా లేకపోవడంతో ఊపిరితిత్తుల్లోకి వెళ్లి శ్వాస ఆడక బిడ్డ మరణించడం, నెలలు నిండకకుండానే జననం తదితర కారణాలను గుర్తించామన్నారు. ఇకపై మరింత బాధ్యత వహించి ప్రతి కేంద్రం పరిధిలో శిశు మరణాలు జరగకుండా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. కమిటీ సభ్యులు డా.రాంబాబు, డా.కరుణకుమారి, డా.గోపీచంద్, డా.స్వాతి, డా.సౌమ్య, నీలవేణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

మసీదు సెంటర్, న్యూస్‌టుడే: వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన శనివారం జరిగింది. పశ్చిమబెంగాల్‌కు చెందిన ఎన్.ముండా(51) స్థానిక ఆటోనగర్ వెనుక జరుగుతున్న రోడ్డు పనులకు కూలీగా వచ్చాడు. మధ్యాహ్నం భోజనం చేసి పడుకున్నాడు. అనంతరం మళ్లీ పనిచేసేందుకు అక్కడ ఉన్నవారు అతన్ని పిలవగా స్పందన లేదు. వెంటనే కారులో కాకినాడ జీజీహెచ్‌కు తీసుకెళ్లగా, వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. దీనిపై సర్పవరం పోలీసులు కేసు నమోదు చేశారు.

మహిళ మెడలో బంగారు గొలుసు అపహరణ

మసీదు సెంటర్, న్యూస్‌టుడే: నడిచి వెళ్తున్న మహిళ మెడలో నుంచి బంగారు గొలుసును ఇద్దరు వ్యక్తులు లాక్కుని వెళ్లిన ఘటనపై కాకినాడ రెండో పట్టణ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. కాకినాడ నరసన్ననగర్‌కి చెందిన ఎస్.వెంకటయమ్మ ఈనెల 20న రాత్రి 8 గంటలకు గుడికి వెళ్లి తిరిగి వస్తున్నారు. ఆ సమయంలో ద్విచక్రవాహనంపై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని దుండగులు ఆమె మెడలో ఉన్న 40 గ్రాములు బంగారు గొలుసును అపహరించుకుని పరారయ్యారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జీజీహెచ్‌లో మొరాయించిన లిఫ్ట్

మసీదు సెంటర్, న్యూస్‌టుడే: కాకినాడ జీజీహెచ్ మెడికల్‌వార్డులో శనివారం సాయంత్రం పలువురు రోగులు, వారి సహాయకులు లిఫ్ట్‌లో వెళ్తుండగా అకస్మాత్తుగా ఆగిపోయింది. వారంతా భయాందోళనకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన ఆసుపత్రి సిబ్బంది తలుపులు తెరిచి లోపల ఉన్న వారిని బయటకు తీసుకురావడంతో ప్రమాదం తప్పింది. గతంలో అనేక సార్లు లిఫ్ట్ ఆగిపోవడంతో సుమారు ఏడాది కిందట కొత్తది ఏర్పాటు చేశారు. దీనిలో కూడా సాంకేతిక సమస్య తలెత్తడంతో రోగులు, వారి సహాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు

ఆటో, ద్విచక్రవాహనాలను ఢీకొట్టిన బస్సు

మసీదు సెంటర్, న్యూస్‌టుడే: ఆగి ఉన్న ఆటో, ద్విచక్రవాహనాలను ఓ ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో ఒకరికి తీవ్రగాయాలైన ఘటన కాకినాడలో శనివారం రాత్రి జరిగింది. కోటనందూరు నుంచి కాకినాడ వస్తున్న ఆర్టీసీ బస్సు, శ్రీనగర్ ఆదిత్య కళాశాల వద్దకు వచ్చేసరికి కూడలి పక్కన ఆగి ఉన్న ఆటో, ద్విచక్రవాహనాలను ఢీకొట్టింది. ఒక్కసారిగా పెద్దశబ్దం రావడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. ద్విచక్రవాహనంపై ఉన్న శాంతినగర్‌కి చెందిన ఈశ్వరరావు, అతని భార్య కింద పడిపోయారు. ఈశ్వరరావుకు తల, కంటి కింద తీవ్రగాయాలయ్యాయి. ఆయనను చికిత్సనిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఘటనలో ఆటో, ద్విచక్రవాహనం ధ్వంసమయ్యాయి.

(c) eenadu

శాంతిభద్రతలకు సహకరించండి

గొల్లప్రోలు: శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని సీఐ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పోలీస్ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువచేసే కార్యక్రమంలో భాగంగా తాటిపర్తిలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పర్యటించి ప్రజలతో మాట్లాడారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. గ్రామస్థులు అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం అందించాలన్నారు.

ఆదాయ వనరులతో ప్రగతి

గొల్లప్రోలు: గ్రామ పంచాయతీల సొంత ఆదాయ వనరుల పెంపుదలతో అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీడీవో సలాదిరాజు అన్నారు. గొల్లప్రోలు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సచివాలయ సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీవోలు కుమార్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

కనకదుర్గమ్మకు భక్తుల పూజలు

తాళ్లరేవు, న్యూస్‌టుడే: కోరింగ పంచాయతీ చినబొడ్డువెంకటాయపాలెం గోదావరి తీరాన వెలసిన బాల విజయ కనకదుర్గమ్మ ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకుల సమక్షంలో బాల విజయ కనకదుర్గమ్మను పూల మాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. అంతా సుభిక్షంగా ఉండాలని కోరుతూ హోమం చేశారు. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అన్నదానం చేశారు.

ఆలయ ఆవరణలో హోమం నిర్వహిస్తున్న అర్చకుడు, పాల్గొన్న మహిళలు

అభివృద్ధి పనులకు ప్రాధాన్యం

కరప: ప్రజా సేవకు ఇబ్బంది లేకుండా అభివృద్ధి పనులకు ప్రాధాన్యం కల్పిస్తున్నామని ఎంపీపీ శ్రీలక్ష్మి, ఎంపీడీవో శ్రీనివాస్ పేర్కొన్నారు. కరప మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం విశ్వేశ్వరుడి ప్రతిమను ప్రతిష్ఠించి పూజలు చేశారు. మండల పరిషత్తు కార్యాలయంలో సౌకర్యాలను రూ.40 లక్షలతో కల్పించామన్నారు. ఏవో నరసింహం, సుబ్రహ్మణ్యం, సత్తిబాబు, దుర్గారావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధిద్దాం

గొల్లప్రోలు: గొల్లప్రోలు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులకు జరిగిన పాఠశాల సముదాయ సమావేశాన్ని ఎస్ఎస్ఏ ఏఎంవో జగన్‌మోహన్ తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళిక సమగ్రంగా పూర్తిచేసి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఎంఈవో-2 శివప్రసాద్, స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మన్ రాజ్యలక్ష్మి, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

క్షేత్ర విద్యతో మరింత విజ్ఞానం

పిఠాపురం: పిఠాపురం జగ్గయ్యచెరువులోని గురుకుల పాఠశాల విద్యార్థినులను పీఎంశ్రీ కార్యాచరణలో భాగంగా ప్రిన్సిపల్ సుజాత ఆధ్వర్యంలో శనివారం క్షేత్ర పర్యటనకు తీసుకువెళ్లారు. విరవలో బెల్లం, ఇటుకల తయారీ, కూరగాయల సాగు, సోలార్ ప్యానల్ పనితీరుపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయినిలు పల్లవి, అనంతలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజలకు తాగునీటి సౌకర్యం

పెద్దాపురం: వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా అధికారులు చూడాలని ఎంపీపీ సత్యవతి కోరారు. శనివారం పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండి నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇన్‌ఛార్జి ఎంపీడీవో శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ వెంకటలక్ష్మి, స్వర్ణగ్రామ అధికారి శ్రీహరి పాల్గొన్నారు.

పరీక్షల కాలం ఆసన్నమాయె..!

– న్యూస్‌టుడే, పిఠాపురం

పిఠాపురం, పెద్దాపురం, కాకినాడ గ్రామీణ నియోజకవర్గాల్లో సోమవారం నుంచి ఇంటర్ పరీక్షల హడావుడి మొదలుకానుంది. ఇంటర్, పది, డిగ్రీ, ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు, 9 తరగతి వరకు విద్యార్థులు వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో మానసిక ఆందోళన, శారీరక ఒత్తిడితో బాధపడుతూ, భయంతో అవస్థలు పడుతుంటారు. ఇలాంటి నేపథ్యంలో వారిలో మనోధైర్యం నింపేందుకు యోగాసనాలు చేయించడం మంచిదని రాష్ట్ర స్థాయి యోగా గురువు వనం సత్యప్రియ చెబుతున్నారు. ఆమె మాటల ప్రకారం... పరీక్షల సమయం దగ్గర పడుతున్నప్పుడు విద్యార్థుల్లో భయం, ఒత్తిడి, మానసిక ఆందోళన సహజం. వీటి నియంత్రణకు ప్రతిరోజూ కొద్దిసేపు యోగా సాధన చేస్తే మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరిగి మంచి ఫలితాలు సాధించవచ్చు. రోజుకు 15 నుంచి 20 నిమిషాలు యోగాకు సమయం కేటాయించాలి. పిల్లలకు తల్లిదండ్రుల సహకారం అవసరం.

ఇంటర్ పరీక్షల వివరాలు

మండలం	విద్యార్థులు
పిఠాపురం	2382
పెద్దాపురం	1912
సామర్లకోట	2096
కాకినాడ గ్రామీణం	3200

ఇలా చేయాలి

తాడాసనం: ఉదయం ఈ ఆసనం చేయడం ద్వారా శరీరం చురుకుదనం పొందుతుంది. మెదడు వెంటనే స్పందించి చదువుపై దృష్టి కేంద్రీకరణ పెరుగుతుంది.

వజ్రాసనం: భోజనం తరువాత 5 నిమిషాలు ఈ ఆసనం చేస్తే జీర్ణక్రియ మెరుగై చదువుకు అవసరమైన శక్తి లభిస్తుంది.

పద్మాసనం: ధ్యానం కోసం ఇది ఉత్తమ ఆసనం. ప్రతిరోజూ 5 నుంచి 10 నిమిషాలు కూర్చుంటే జ్ఞాపకశక్తి పెరిగి భయాందోళన తగ్గుతుంది.

భుజంగాసనం: ఎక్కువసేపు కూర్చుని చదివే విద్యార్థులకు వెన్ను నొప్పి తగ్గించడంలో ఈ ఆసనం సహాయపడుతుంది.

పశ్చిమోత్తానాసనం: మనసును ప్రశాంతంగా ఉంచి ఏకాగ్రత పెంచుతుంది.

పదో తరగతి వివరాలు..

మండలం	పాఠశాలలు	విద్యార్థులు
పిఠాపురం	16	1190
గొల్లప్రోలు	08	696
కొత్తపల్లి	11	885
పెద్దాపురం	15	933
సామర్లకోట	16	1091
కరప	13	923
కాకినాడ గ్రామీణం	14	1151

విద్యార్థులతో యోగాసనాలు చేయిస్తున్న సత్యప్రియ

అనాథ పిల్లలకు అండగా ఉందాం

పిఠాపురం: మాధవపురంలో తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ పిల్లలకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని డా. రాజేష్, డా. పద్మశ్రీ దంపతులు అన్నారు. శనివారం అనాథలైన పిల్లలను పరామర్శించారు. అనంతరం రూ.10 వేలు అందజేశారు. వైద్యపరమైన సాయం అందిస్తామన్నారు. రెడ్డెం భాస్కరరావు, జనసేన నేతలు పాల్గొన్నారు.

భరద్వాజను సన్మానిస్తున్న ఎంఈవో

ఎవరెస్ట్ బేస్ క్యాంపు శిక్షణకు ఎంపిక

సర్పవరం, న్యూస్‌టుడే: ఎవరెస్ట్ అధిరోహణకు సంబంధించి బేస్ క్యాంపు శిక్షణకు వలసపాకల భవిత కేంద్రం తరఫున ఎంపికైన తిమ్మాపురం జడ్పీ ఉన్నత పాఠశాల 9వ తరగతి ప్రత్యేకావసరాల విద్యార్థి రెడ్డి భరద్వాజను అధికారులు, ఉపాధ్యాయులు శనివారం అభినందించారు. రమణయ్యపేట ఏపీఎస్పీ జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సత్యవోలు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంఈవో శ్రీనివాసకుమార్ సన్మానించారు. ఐఆర్‌టీలు లక్ష్మి, వీరగణేష్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

పెదపూడి: కరకుదురు జడ్పీ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామగ్రిని పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు తెలిపారు. స్థానిక కూటమి నాయకుల ఆధ్వర్యంలో పాఠశాల వైస్ ఛైర్మన్ నురుకుర్తి బాబులు, విప్పర్తి సుధీర్ బృందం సహకారంతో విద్యా సామగ్రిని శనివారం అందించినట్లు వివరించారు. కార్యక్రమంలో నాయకులు నాసా శ్రీనివాసరావు, సింగినీడి నాగతిరుపతి రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

పిఠాపురం: పిఠాపురం పాదగయ క్షేత్రాన్ని అనంతపురం జిల్లా రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు కుటుంబ సమేతంగా సందర్శించారు. శనివారం వారికి సూపరింటెండెంట్ వీరభద్రరావు, తెదేపా నేతలు స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం కుక్కుటేశ్వరస్వామి, రాజరాజేశ్వరి, పురుహూతిక అమ్మవార్లు, దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మాజీ ఛైర్మన్ కొండేపూడి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. ● సామర్లకోట: భీమేశ్వరస్వామిని రాష్ట్ర పర్యాటకశాఖ డైరెక్టర్ స్వరూపాదేవి దర్శించుకున్నారు. ఆలయ సూపరింటెండెంట్ ఈశ్వరరావు స్వామి, అమ్మవార్ల చిత్రపటం, ప్రసాదం అందజేశారు.

ఎమ్మెల్యే శ్రీనివాసులుకు చిత్రపటం అందిస్తున్న వీరభద్రరావు

స్వరూపాదేవికి తీర్థప్రసాదాలు ఇస్తున్న సూపరింటెండెంట్

'సీఎం సహాయనిధి' పంపిణీ

సర్పవరం: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఎమ్మెల్యే నానాజీ తెలిపారు. కాకినాడలో శనివారం పలువురికి సీఎం సహాయనిధి చెక్కులు అందించారు. పండూరు పీహెచ్‌సీని పరిశీలించారు. రమణయ్యపేట, వలసపాకలలో వెల్‌నెస్ సెంటర్లు ప్రారంభించారు. ఎంపీపీ అనంతలక్ష్మి పాల్గొన్నారు.



నేడు మెగా వైద్య శిబిరం

సామర్లకోట: సామర్లకోట భీమేశ్వర లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని క్లబ్ అధ్యక్షుడు అమలకంటి శ్రీనివాసరావు తెలిపారు. పెద్దాపురం భార్గవ్ ఆసుపత్రి వైద్యుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని పట్టణ ప్రజలను కోకారు.

సభ్యత్వాల్లో ఆదర్శంగా నిలుద్దాం

గొల్లప్రోలు: జనసేన సభ్యత్వాల నమోదులో పిఠాపురం నియోజకవర్గం రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాలకు ఆదర్శం కావాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి అన్నారు. గొల్లప్రోలులో శనివారం రాత్రి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. రామస్వామి మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వం ఉన్న ప్రతి కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుందన్నారు. సభ్యత్వం పొందినవారికి రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. దొరబాబు, కిషోర్, దివ్యరాజ్, సూరిబాబు, తమ్మయ్యనాయుడు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతపై శ్రద్ధ పెట్టాలి

సర్పవరం, న్యూస్‌టుడే: అధికారులు, ప్రజలు గ్రామాల్లో పరిసరాల శుభ్రతపై ఎక్కువ శ్రద్ధ పెట్టాలని జేసీ అపూర్వభరత్ పిలుపునిచ్చారు. వాకలపూడిలో శనివారం పంచాయతీ కార్యదర్శి పాండురంగరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ససా కార్యక్రమంలో జేసీ పాల్గొన్నారు. వీధులు పరిశుభ్రం చేసి, మురుగు కాలువల్లో పూడిక తీశారు. డీడీవో వాసుదేవరావు, ఎంపీడీవో సతీష్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీరామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కరప, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ వినియోగంతో భవిష్యత్తు తరాలు ఇబ్బందులు పడాల్సివస్తుందని, ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రజలందరూ కృషి చేయాలని డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు కోరారు. కరపలో శనివారం ఆయన స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా రోడ్డుపై సిబ్బందితో మానవహారం నిర్వహించి ప్రజలను చైతన్యం చేశారు. కార్యదర్శి శివరామకృష్ణ, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో జేసీ అపూర్వభరత్, ఇతర అధికారులు

భయపెడుతున్నాయి శునకాలు

కాకినాడ గ్రామీణం చీడిగలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. ప్రజలు రహదారులపై రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారని దుర్గాప్రసాద్ అనే పాఠకుడు 'ఈనాడు-మేమున్నాం మీ తోడుగా' దృష్టికి తీసుకువచ్చారు. దీని గురించి అడగ్గా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని ఈవో వరలక్ష్మి తెలిపారు. – న్యూస్‌టుడే, సర్పవరం

కళింగలతో రైతుల ఇక్కట్లు

చేబ్రోలులోని చెరువులు, పంట కాలువల కళింగలాలు శిథిలమై రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కోటలంకవారి చెరువులో మట్టి తవ్వకాలు చేయడంతో గర్భం లోతై కళింగల నుంచి పొలాలకు సాగునీరు సరిగా సరఫరా కావడం లేదు. సాగునీరు సక్రమంగా అందేలా చర్యలు చేపట్టాలని రైతులు, నీటి సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

గేటు మూస్తే ఆగేను రాకపోకలు

పిఠాపురంలోని ఉప్పాడ రైల్వే గేటు మూతపడిన ప్రతిసారి ప్రయాణికులకు నిరీక్షణ తప్పడం లేదు. నిత్యం 40 నుంచి 50 రైళ్లు ఈ గేటు మీదుగా రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ నేపథ్యంలో అనేక సార్లు గేటు మూయాల్సి ఉంటుంది. దాంతో వాహనాలు నిలపుదల చేయడంతో ట్రాఫిక్ సమస్య నెలకొంటుంది. ఏఈ లోవరాజు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పిఠాపురం

సేవలు అందుకునేదెలా రైతులు

కరప మండలం వాకాడలోని రైతుసేవా కేంద్రం అలంకారప్రాయంగా ఉండటంపై గ్రామస్థులు విమర్శిస్తున్నారు. రూ.లక్షలు వెచ్చించి నిర్మాణ పనులు పూర్తి చేసి నెలలు గడుస్తున్నా.. ప్రారంభించకపోవడంతో రైతులు ఇక్కట్లు పడుతున్నారు. దీనిపై ఏవో సత్య దృష్టికి తీసుకెళ్లగా నూతన భవనంలో సేవలందించేలా చర్యలు చేపడతామని తెలిపారు. – న్యూస్‌టుడే, కరప

తెరిచిన కల్వర్టుతో ఇబ్బందులు

కాకినాడ గ్రామీణం ఇంద్రపాలెంలోని శివాజీ అపార్ట్‌మెంట్ దగ్గర మురుగు కాలువ శుభ్రం చేయడానికి కల్వర్టు సగం తెరిచి తిరిగి స్లాబ్ రాళ్లతో మూసివేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కిరణ్ అనే పాఠకుడు 'ఈనాడు-మేమున్నాం మీకు తోడుగా' దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే పరిశీలించి ప్రజల ఇబ్బందులు తొలగిస్తామని ఈవో జగ్జీవన్‌బాబు తెలిపారు. – న్యూస్‌టుడే, సర్పవరం

భాష గొప్పతనం తెలుసుకుందాం

సామర్లకోట: విద్యార్థులు మాతృభాష గొప్పతనాన్ని తెలుసుకోవాలని యార్లగడ్డ అక్కిరాజు పురపాలిక ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీదేవి అన్నారు. శనివారం పాఠశాలలో మాతృభాషా దినోత్సవం సందర్భంగా తెలుగు ఉపాధ్యాయురాలు శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు పద్యపఠన, కథాకథన విశ్లేషణ, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. దేవి, కుమారి, సూర్యనారాయణ పాల్గొన్నారు. ● సర్పవరం: రమణయ్యపేటలోని అడబాల ట్రస్టు అధ్యక్షుడు రత్నప్రసాదరావు ఆధ్వర్యంలో శనివారం మాతృభాష దినోత్సవం నిర్వహించారు. సాహితీవేత్తలు గొట్టుముక్కల వెంకటసత్య నరసింహశాస్త్రి, డా. వేదుల శ్రీరామశర్మలను సన్మానించి జ్ఞాపికలు అందించారు. ప్రతినిధులు యనమల రామం, రెడ్నం రాజా, వెంకటేశ్వరరావు, ప్రసాద్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు. ● పెద్దాపురం: తెలుగు భాష ఔన్నత్యం ఎంతో విశిష్టమైందని పెన్షనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వీరభద్రరావు అన్నారు. శనివారం స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ భవనంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం జరిగింది. దాస్, గోవిందరావు, శంకరం, కృష్ణారావు, సుధాకర్, జిలానీ, సూర్యారావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రమణయ్యపేటలో సాహితీవేత్తలకు సన్మానం

సామర్లకోటలో సమావేశం

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ గ్రామీణం: 80085 74325
పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

సమస్య: కుతుకుడుమిల్లి గ్రామం ముత్యాలమ్మచెరువు వెంట చెత్త పేరుకుపోయి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. - స్థానికులు

పరిష్కారం: డిప్యూటీ ఎంపీడీవో గోవిందరాజు పారిశుద్ధ్య సిబ్బందికి చెప్పి చెత్తను తొలగింపజేశారు. - న్యూస్‌టుడే, కొత్తపల్లి

సమస్య: గొల్లప్రోలు రైల్వేస్టేషన్ సమీపంలో రోడ్డుపక్కన చెత్త పేరుకుపోయి ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. - స్థానికులు

పరిష్కారం: పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ సిబ్బందితో చెత్తను తొలగింపజేశారు. - న్యూస్‌టుడే, గొల్లప్రోలు

సమస్య: పిఠాపురంలోని మాధవపురం రోడ్డులో పలు చోట్ల మురుగు కాలువలు చెత్త నిండి ఉన్నాయి. - రాంబాబు

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్ కార్మికులతో కాలువల్లో చెత్త తీసే పనులు చేయించారు. - న్యూస్‌టుడే, పిఠాపురం

సమస్య: కరప తహసీల్దార్ కార్యాలయం నుంచి సీతమ్మపేటకు వెళ్లే దారి వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. - ప్రసాదరావు

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి శివరామకృష్ణకు చెప్పగా సిబ్బందితో వ్యర్థాలు తొలగింపజేశారు. - న్యూస్‌టుడే, కరప

సమస్య: శంకరయ్యపేటలో రహదారిపై చెత్తపోగులున్నాయి. - రాజు

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు తెలుపగా కార్మికులను పంపి శుభ్రం చేయించారు. - న్యూస్‌టుడే, పెద్దాపురం

సమస్య: కాకినాడ గ్రామీణం గంగనాపల్లి చైతన్యనగర్‌లో మురుగు కాలువల్లో పూడిక తీయడం లేదు. - సుబ్రహ్మణ్యం

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్‌చౌదరికి చెప్పగా శుభ్రం చేయించారు. - న్యూస్‌టుడే, సర్పవరం

వేసవిలో తాగునీటి ఎద్దడి రానీయొద్దు

పిఠాపురం: గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో వేసవిలో తాగునీటి ఎద్దడి రానీయొద్దని పాడా పీడీ శ్రీనివాసరావు సూచించారు. శనివారం పిఠాపురం పాడా కార్యాలయంలో ఆయన వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. మంచినీటి సమస్యలు ఎక్కడైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. పొలాలకు సాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని, వంతులవారీ విధానంలో నీరు సరఫరా చేస్తున్నందున అడ్డుకట్టలు వేయకుండా రైతులను హెచ్చరించాలన్నారు.

కార్మికుడి మృతిపై కేసు

సర్పవరం: సర్పవరం ఆటోనగర్ ప్రాంతంలో జాతీయ రహదారి 216 బైపాస్ నిర్మాణంలో పనుల నిమిత్తం ఇక్కడికి వచ్చిన కోల్‌కతాకు చెందిన నాబా ముండా(51) శనివారం మధ్యాహ్నం భోజనానంతరం నిద్రలోనే మృతి చెందాడని సర్పవరం ఎస్సై శ్రీనివాసకుమార్ తెలిపారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

ఎమ్మెల్యేకు సత్కారం

పెదపూడి, న్యూస్‌టుడే: పెదపూడి మండలం సూర్యరాయణస్వామి ఆలయ కమిటీ సభ్యులు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని శుక్రవారం రామవరంలోని ఆయన నివాసంలో సత్కరించారు. బాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు నీరందిస్తాం

తాళ్లరేవు: ప్రతి ఎకరాకు నీరందించి పంటలను కాపాడాలనే లక్ష్యంతోనే ఉన్నామని జలవనరుల శాఖ ఈఈ రామకృష్ణ పేర్కొన్నారు. గ్రాంటు, పి.మల్లవరం, పత్తిగొంది, పోలేకుర్రు, కోరింగ పంట కాలువలను ఏఈ అనూష, పోలేకుర్రు నీటి సంఘం అధ్యక్షుడు అల్లూరి రామకృష్ణంరాజుతో కలిసి శనివారం పరిశీలించారు.

మన్‌కీ బాత్‌పై అవగాహన

కాజులూరు: ప్రధాని మన్‌కీ బాత్ కార్యక్రమంపై విద్యార్థుల్లో అవగాహన కల్పించడానికి పల్లిపాలెంలో మండల భాజపా అధ్యక్షుడు శివాజీ అధ్వర్యంలో శనివారం పోస్టర్లు ఆవిష్కరించారు. వీరబాబు, శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరావు, పట్టాభి పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు తగవు

కాజులూరు: మంద కృష్ణమాదిగ అంబేడ్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికావని, అతనిపై కేసు నమోదుచేసి చర్యలు తీసుకోవాలనే డిమాండ్‌తో వినతిపత్రాన్ని ఎస్సై మోహన్‌కుమార్‌కు పలువురు నాయకులు అందించారు. రంజిత్‌కుమార్, బ్రహ్మాజీ, బాబూరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు. ● తాళ్లరేవు: మంద కృష్ణమాదిగపై చర్యలు తీసుకోవాలని తాళ్లరేవు మండల దళిత యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కన్నీడి వెంకటరమణ, కుసుమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు రెవెన్యూ కార్యాలయం వద్ద శనివారం నిరసన తెలిపారు. కోరంగి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

IN THE COURT OF THE PRL.SENIOR CIVIL JUDGE, KAKINADA
E.P.30/2023 in O.S.136/2010
Between:
Kotteti Krupa Babu ...DHR
And
Mikkilineni Ester Rani(Died) and Another ...JDRs
వేలం ప్రకటన
పై నెంబరు EP గ్రంథములో JDR తాలూకు ఈ దిగువ EP షెడ్యూలు దాఖలా ఆస్తిని DHR డిక్రీ బాకీ వసూలు నిమిత్తం పై కోర్టునందు పై కోర్టు వారు ది.02-03-2026న ఇస్తిహారు షరతులకు లోబడి ఉదయం 10-30 గంటలకు లాగైతూ పైకోర్టు వారిచే వేలం వేయబడును. ఆసక్తి గలవారు వేలం పాటలో పాల్గొని పాడుకొనవచ్చును. మిగతా వివరములకు కోర్టు వారి ఆఫీసునందు సంప్రదించవచ్చును.
EP SCHEDULE: Erstwhile East Godavari Dist, Now Kakinada District, Samalkot Sub-Registrar, Samalkot Mandal, Samalkot Municipality, Samalkot Village, 3rd Ward, Vacant House Site adjacent to D.No. 3-7-13 bounded by East: 40 Feet- Raja Veedhi, South: 45 Feet- Neelam Satyanarayana Site, West: 40 Feet- Site of Bandili Varaprasadrao, North: 45 Feet- Side Kalva. with all easementary rights with corporeal and incorporeal attached there to
DHR Value: Rs.13,00,000/-,
Amina Value: Rs.23,12,000/-,
JDR Value: Not Given
(కోర్టు వారి ఉత్తర్వుల ననుసరించి)
కాకినాడ
Dt: 22-02-2026
Adapa Bhaskar, Adapa Suresh, P. Suguna
DHR తరుపు అడ్వకేట్స్, Cell : 90599 65803

అచ్చంగా.. అపు 'రూపం'

– న్యూస్‌టుడే, కరప

ఒకేసారి జన్మిస్తారు. ఒకేలా ఉంటారు. ఒకరే అన్నట్లు పెరుగుతారు. తల్లిదండ్రులు ముచ్చటగా ఒకేలాంటి దుస్తులు వారికి ధరింపజేసి సంతోషిస్తుంటారు. ఇక్కడే అసలు సమస్య. రంగు, రూపు ఒకేలా ఉండే వీరిలో ఎవరెవరనేది గుర్తించడం మాత్రం చదువు చెప్పే గురువులకు, ఇతర వ్యక్తులకు కష్టమే. నేడు కవలల దినోత్సవం పురస్కరించుకుని కథనం.

మమ్మల్ని గుర్తించలేరు..

ఒకే రూపంలో ఉండటంతో మేం ప్రత్యేకంగా భావిస్తాం. పాఠశాలతోపాటు ఇంటి దగ్గర స్నేహితులతో ఆడుకోవడానికి వెళ్లినప్పుడు మమ్మల్ని సరిగా గుర్తించలేరు. ఒక్కోసారి పేర్లు మార్చి పిలుస్తుండటంతో చాలా సరదాగా ఉంటుంది. ఒకే రంగుతో ఉన్న దుస్తులు, ఇతర వస్తువులు కోరుకుంటాం.
– పి.దీక్షితరమ్య, దీపక్ లవ్లీ, 5వ తరగతి

అభిరుచులు కూడా ఒకేలా..

కవలలుగా పుట్టడం వల్ల పాఠశాలలో ప్రతిరోజు చూస్తున్నా కూడా తోటి స్నేహితులు, బంధువులు సైతం మీలో పెద్ద ఎవరు, చిన్న ఎవరని తరచూ అడుగుతుంటారు. వారికి సమాధానం చెప్పేటప్పుడు చాలా సంతోషంగా ఉంటుంది. కవలలమైన మా ఇద్దరి అభిరుచులు కూడా ఒకేలా ఉంటాయి. – పి.జే.సహస్ర, సాహిత్య, కరప

చాలా సంతోషంగా ఉంది

మేమిద్దరం ఒకేలా ఉండటం చాలా సంతోషంగా అనిపిస్తుంది. ఇంటికి వచ్చిన బంధువుల మమ్మల్ని సరిగా గుర్తించలేరు. చిన్నప్పటి నుంచి ఒకే రంగుతో ఉన్న దుస్తులే ధరిస్తున్నాం. ఉన్నత చదువులతో మంచి స్థానాలకు చేరేందుకు బాగా చదువుతున్నాం.
– గొల్లపల్లి జోహిత, జోషిత, పెద్దాపురప్పాడు

తికమక పెడుతుంటాం..

ఒక్కోసారి అమ్మానాన్నలు కూడా మమ్మల్ని గుర్తుపట్టేందుకు కాస్త ఇబ్బందిపడుతుంటారు. పాఠశాలలకు వెళ్లిన సమయంలో ఎవరి పేర్లు ఏమిటో గుర్తు పట్టలేరు. వారికి మేమెవరో సమాధానం చెప్తుంటే ఆశ్చర్యం వ్యక్తం చేస్తుంటారు. – పులపకూర ఇషితాప్రియ, ఇన్వితాప్రియ కవలలు, పాతర్లగడ్డ

ప్రజా ప్రయోజనార్థం ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

కాకినాడ జిల్లా, పెద్దాపురం పోలీస్ స్టేషన్‌లో Cr. No. 294/2025 u/s 318(4), 351(2) BNS మరియు Cr. No. 383/2025 u/s 318(4), 351(3) r/w 3(5) BNS ప్రకారం పెద్దాపురంనకు చెందిన శ్రీ కడలి వరుణ్ ప్రకాష్, వరుణ్ మోటార్స్, దుర్గమ్మ తల్లి గుడి ప్రక్కన, పాశీల వీధి, దర్గా సెంటర్, పెద్దాపురం, పై కేసు నమోదు చేయబడినది.

ఫిర్యాదు వివరముల ప్రకారం, సదరు వ్యక్తి "మీ పద్మసాయి ఫైనాన్స్, కాకినాడ" సంస్థకు సంబంధించిన బైక్ ఫైనాన్స్‌ల ద్వారా నగదు వసూలు మరియు డిపాల్టర్ల నుండి సీజ్ చేసిన మోటార్ సైకిళ్లు సంస్థకు అప్పగించకుండా స్వప్రయోజనానికి వినియోగించి, మోసానికి పాల్పడినట్లు ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులపై పై రెండు కేసులు నమోదు చేసి ప్రస్తుతం దర్యాప్తులో ఉన్నవి.

అదేవిధంగా, సదరు వ్యక్తి చేత ఇదే తరహాలో మోసపోయిన లేదా ఆర్థికంగా నష్టపోయిన వారు ఎవరైనా, తక్షణమే పెద్దాపురం పోలీస్ స్టేషన్ ను లేదా తమ సమీప పోలీస్ స్టేషన్ ను సంప్రదించి, తగిన ఆధారాలతో ఫిర్యాదు నమోదు చేయవలసిందిగా కోరడమైనది. బాధితులందరూ ముందుకు వచ్చి దర్యాప్తుకు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేయడమైనది.

ఈ ప్రకటన ప్రజా ప్రయోజనార్థం జారీ చేయబడుచున్నది.

ఇట్లు,
సబ్ - ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్
పెద్దాపురం పోలీస్‌స్టేషన్, కాకినాడ జిల్లా Ph .94409 04846

(c) eenadu

తుని

•తుని •ప్రత్తిపాడు •జగ్గంపేట

సహకార సంఘ సభ్యుల ప్రమాణ స్వీకారం

తొండంగి, న్యూస్‌టుడే: తొండంగి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ నూతన పాలకవర్గం శనివారం కొలువుదీరింది. మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యే దివ్య సిఫార్సుల మేరకు త్రిసభ్య కమిటీ అధ్యక్షుడిగా కొయ్యా సూరిబాబు, సభ్యులుగా బూర్తి కృష్ణ, మురాలశెట్టి సుబ్బారావు నియమితులయ్యారు. నాయకులు యనమల రాజేష్, సీతంశెట్టి వెల్లంకి ఏసుబాబు, కొయ్యా కేశవ, దూలం మురళీ ప్రమాణస్వీకార మహోత్సవంలో పాల్గొన్నారు.

ఆలయ సూపరింటెండెంట్ అంతర్గత బదిలీ

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం ఆలయ సూపరింటెండెంట్ యనమల అప్పారావును ఆకస్మికంగా రవాణా, రిసెప్షన్, డోనార్ సెల్ విభాగాలకు మార్పుతూ ఈవో త్రినాథరావు శనివారం ఆదేశాలిచ్చారు. ఆకస్మికంగా అంతర్గత బదిలీ చేయడం చర్చనీయాంశమైంది. అప్పారావు ఆలయం, అకౌంట్స్, ఆడిట్, ఆర్టీసీ, పీజీఆర్ఎస్ విభాగాలను పర్యవేక్షించేవారు. ఆయన ఎంతో కాలంగా ఇదే విభాగాల్లో కొనసాగుతున్నారు. జనవరిలో జరిగిన అంతర్గత బదిలీల్లో ఆయన్ను మళ్లీ అదేవిభాగాల్లో కొనసాగించడంపై అప్పట్లో చర్చకు దారితీసింది. తాజాగా పలు ఫిర్యాదులు, వ్యవహారశైలి, ఇతర అంశాలతో ఆయన్ను హుటాహుటిన అంతర్గత బదిలీ చేశారని తెలిసింది. ప్రస్తుతం రవాణా, పీఆర్వో, రిసెప్షన్, డోనార్ సెల్ పర్యవేక్షించే పప్పుల వెంకటరమణను ఆలయం, అకౌంట్స్, ఆడిట్, ఆర్టీసీ, పీజీఆర్ఎస్ విభాగాలకు నియమించారు.

రికార్డులు పరిశీలిస్తున్న ఈవో త్రినాథరావు

ప్రసాదం విభాగంలో ఈవో తనిఖీలు

అన్నవరం, న్యూస్‌టుడే : అన్నవరం దేవస్థానంలో ప్రసాదం తయారీ విభాగాన్ని ఈవో వి.త్రినాథరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తయారీ, నాణ్యత పరిశీలించారు. తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. రికార్డులు తనిఖీ చేశారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుదాం: ఎమ్మెల్యే

తుని: ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే దివ్య

తుని పట్టణం, న్యూస్‌టుడే: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుందని ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. 'స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో పారిశుద్ధ్య విధానం పరిశీలించారు. తడి, పొడి చెత్తతోపాటు మెడివేస్ట్‌ను ప్రత్యేక డబ్బాల్లో సేకరించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు. కోరిన వెంటనే థైరాయిడ్ మిషన్ మంజూరు చేసినందుకు ఆమె ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పురపాలక ఛైర్‌పర్సన్ నార్ల భువన సుందరి, ఆసుపత్రి సూపరింటెండెంట్ అన్నపూర్ణ, పురపాలక కమిషనర్ ఎ.వెంకటరావు, యినుగంటి సత్యనారాయణ, మళ్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధికి మార్గం.. ఆర్థిక స్వావలంబనకు ఊతం

డ్వాక్రా సభ్యులకు రాయితీపై రుణాలు

న్యూస్‌టుడే, తుని గ్రామీణం

మహిళలను ఆర్థిక ప్రగతిలో భాగస్వామ్యం చేయాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం దృష్టిసారించింది. డ్వాక్రా సంఘాల్లోని మహిళలకు చిరు, మధ్య తరహా వ్యాపారాల నిర్వహణ చేసేందుకు రాయితీపై రుణాలు మంజూరు చేయనుంది. డ్వాక్రా సంఘ సభ్యులకు బ్యాంకు రుణంతో పాటు అదనంగా రాయితీ రుణాలు మంజూరు చేసి వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దనున్నారు. సిబ్బంది ఈ దిశగా సంబంధిత మహిళలను గుర్తించే కార్యక్రమంలో నిమగ్నమయ్యారు.

ఎస్‌ఎస్ నగరంలో కిరాణా దుకాణాన్ని నిర్వహిస్తున్న మహిళ

రూ.లక్షకు రూ.35 వేలు రాయితీ

ప్రభుత్వం చేపట్టిన పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ పథకాల్లో డ్వాక్రా మహిళలకు ష్యూరిటీ లేకుండా రూ.5 లక్షల నుంచి 10 లక్షల వరకు వ్యాపార నిమిత్తం రుణాలు మంజూరు చేసేందుకు అవకాశం ఉంది. ఆపై రుణం కోరేవారు ష్యూరిటీ ఇవ్వాలి. తీసుకున్న రుణంపై ప్రభుత్వం లక్షకు రూ.35 వేల వరకు రాయితీ కల్పించనుంది. ఆసక్తి ఉన్న మహిళలు సంబంధిత డ్వాక్రా సంఘ ఏపీఎంలను సంప్రదించాలి. రానున్న ఆర్థిక సంవత్సరంలో మండలానికి సుమారు 1000 మంది చొప్పున వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి.

4 వేల మందికి అవకాశం

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మండలానికి 200 మంది చొప్పున గుర్తించి వారికి మార్చి 31లోగా రుణ సదుపాయం కల్పించనున్నారు. ఇప్పటివరకు సుమారు 3,195 లబ్ధిదారులను గుర్తించారు. వారికి సుమారు రూ.49.4 కోట్ల రుణసదుపాయం కల్పించి వారితో వ్యాపారాలు ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టనున్నారు. తుని మండల పరిధిలోనే సుమారు 160 మందిని గుర్తించి వారికి రూ.2.30 కోట్లు రుణాలుగా అందించేందుకు చర్యలు చేపట్టినట్లు ఏపీఎం సత్తిబాబు తెలిపారు.

ప్లాస్టిక్‌రహితమే స్వచ్ఛాంధ్ర లక్ష్యం

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్ర సాధనలో మొదటి లక్ష్యం ప్లాస్టిక్ రహిత గ్రామాలను తీర్చిదిద్దడమేనని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. తేటగుంట పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం నియోజకవర్గానికి మంజూరైన మూడు స్వచ్ఛ రథాలను ఆమె ప్రారంభించారు. ఇళ్ల నుంచి ప్లాస్టిక్ వ్యర్థాలను తీసుకొని వివిధ రకాల సరకులు అందిస్తారని ఆమె తెలిపారు. ఎంపీడీవో సాయినవీన్, పార్టీ నాయకులు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి, చిటికల శ్రీనివాస్, తమరాన వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో వ్యర్థాల నిర్వహణ పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ

ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించాలి: ఎమ్మెల్యే సత్యప్రభ

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ వైద్య సిబ్బందికి సూచించారు. ప్రత్తిపాడు సీహెచ్‌సీలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం సందర్శించారు. ఆసుపత్రిలో రోగుల యోగక్షేమాలు, వైద్యం అందే తీరుపై ఆరాతీశారు. శుభ్రత ప్రమాణాలను నిరంతరం పాటించాలన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని సీహెచ్‌సీని మిగత వైద్యశాలలకు ఆదర్శంగా నిలపాలని ఎమ్మెల్యే సూచించారు. రాష్ట్ర ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు డైరెక్టర్ కొమ్ముల కన్నబాబు, సర్పంచులు మంతిన శ్రీను, అమరాది వెంకట్రావు, పార్టీ బీసీసెల్ అధికార ప్రతినిధి వెంకన్నదొర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సత్యదేవుని ప్రాకారసేవ

అన్నవరం: అన్నవరం సత్యదేవుని ప్రాకారసేవ శనివారం ఘనంగా జరిగింది. స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను చేసి వేదమంత్రోచ్చారణ, మంగళవాయిద్యాలతో ఆలయ ప్రాకారం చుట్టూ మూడు సార్లు ఊరేగించారు. స్వామి సేవలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సత్యదేవుని దర్శించుకున్న వంగవీటి రాధాకృష్ణ

అన్నవరం సత్యనారాయణ స్వామిని తెదేపా నేత వంగవీటి రాధాకృష్ణ శనివారం దర్శించుకున్నారు. ఆయన కుమార్తె అన్నప్రాసన కార్యక్రమాన్ని ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. కుటుంబసభ్యులతో కలిసి వచ్చిన ఆయన వ్రతమాచరించి, స్వామిని దర్శించుకున్నారు. వేదపండితులు ఆశీర్వచనం గావించి స్వామి ప్రసాదం అందించారు.

● ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు సత్యదేవుని దర్శించుకుని పూజలాచరించారు.

'ఉపాధి' లోపాలను కనిపెట్టేందుకే సామాజిక తనిఖీలు

మాట్లాడుతున్న ఎంపీపీ బొప్పన రాము

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో లోపాలను గుర్తించి వాటిని నివారించేందుకే ప్రభుత్వం సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ బొప్పన రాము తెలిపారు. మండల పరిధిలో గత 2024-25లో చేపట్టిన సుమారు రూ.15.30 కోట్ల విలువైన పనులపై సోమవారం నుంచి గ్రామ స్థాయిలో సామాజిక తనిఖీలు చేపట్టేందుకు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. శనివారం మండల పరిషత్తు కార్యాలయంలో సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సామాజిక తనిఖీలు చేపట్టే సిబ్బందికి గ్రామ స్థాయి క్షేత్ర సహాయకులు సహకరించాలని ఎంపీడీవో సాయినవీన్ సూచించారు. ఉపాధి సిబ్బందితో ఇబ్బందులు పడుతున్న శ్రామికులు సమస్యను తెలియజేయజేస్తే సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఏపీవో నారాయణ రావు, సామాజిక తనిఖీ డీఆర్పీలు, క్షేత్ర సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

గుండాలమ్మ జాతర

అలంకరణలో అమ్మవారు

గండేపల్లి: గండేపల్లి, ఎన్టీ.రాజపురం, మల్లేపల్లి మూడు గ్రామాల సరిహద్దు దేవత గుండాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆరో తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు

శంఖవరం: శంఖవరంలోని ఏపీ ఆదర్శ పాఠశాలలో ఆరోతరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ వీర్రాజు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. వచ్చే విద్యాసంవత్సరానికి గానూ ఈ నెల 25వ తేదీ నుంచి 31వరకు ఆన్‌లైన్లో నమోదు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 12వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ. 10 - మ. 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

పూడిక తియ్యాలి..

సమస్య: శృంగవరంలోని తాగునీటి ట్యాంకు వద్ద పూడిక తీయక మురుగు కదలడం లేదు. – అప్పారావు, స్థానికుడు

సమాధానం: సిబ్బందిని పంపించి సమస్యను పరిష్కరిస్తాం. – రమణ, పంచాయతీ కార్యదర్శి

– న్యూస్‌టుడే, శంఖవరం

పంచాయతీల ఆదాయాలను పెంచాలి

గండేపల్లి, న్యూస్‌టుడే: పంచాయతీల ఆదాయాన్ని పెంచితేనే గ్రామాలు అభివృద్ధి సాధిస్తాయని ఎంపీడీవో హరికృష్ణసత్యరెడ్డి అన్నారు. గండేపల్లిలో శనివారం పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వోన్ సోర్స్ రెవెన్యూ పేరిట ఆదాయ మార్గాలు ఏవిధంగా సృష్టించాలో వివరించారు. డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్, కార్యదర్శులు పాల్గొన్నారు.

లింగంపర్తిలో ర్యాలీ పాల్గొన్న పంచాయతీ సిబ్బంది

గ్రామాల్లో స్వచ్ఛ ర్యాలీలు

ఏలేశ్వరం, ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: గ్రామాల్లో స్వచ్ఛ ర్యాలీలు శనివారం జరిగాయి. వీధులు శుభ్రం చేయించి కాలువలు శుభ్రం చేశారు. లింగంపర్తిలో జరిగిన స్వచ్ఛ ర్యాలీలో గ్రామ నాయకులు చిక్కాల లక్ష్మణరావు, సుబ్బరాజు, ఈశ్వరుడు, శ్రీధర్ పంచాయతీ సిబ్బంది ఏఎస్ఎన్ మూర్తి , ఎ.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ప్రత్తిపాడు, ఉత్తరకంచి తదితర గ్రామాల్లోనూ ర్యాలీలు జరిగాయి.

తపోవనాన్ని సందర్శించిన శారదాపీఠాధిపతి

ఆశ్రమ నిర్వాహకులతో మాట్లాడుతున్న స్వరూపానందేంద్ర స్వామి

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: కుమ్మరిలోవ కాశీతపోవనం ఆశ్రమ పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతి స్వామీజీ శివైక్యం పొందిన విషయం విదితమే. విశాఖపట్నానికి చెందిన శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర స్వామి, ఉత్తరాధికారి స్వాత్మానందేంద్రస్వామి వారి భక్తులతో తరలివచ్చి స్వామీజీ సమాధి వద్ద ప్రత్యేక పూజలు చేసి నివాళులర్పించారు. ఆశ్రమ నిర్వాహకులతో ఆయన మాట్లాడుతూ.. సచ్చిదానంద సరస్వతి ఉన్నత ఆశయాలతో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఆశ్రమాలు ఏర్పాటు చేయడంతోపాటు సనాతన హిందుధర్మ పరిరక్షణకు ఆయన చేసిన కృషి రానున్నవారు కొనసాగించాలని కోరారు. స్వామీజీ సమాధి వద్ద బృందావనాన్ని ఏర్పాటు చేసేందుకు తనవంతు పూర్తి సహకారం అందిస్తామన్నారు. గాయకుడు గజల్ శ్రీనివాస్ ఆశ్రమాన్ని సందర్శించి స్వామీజీకి నివాళులు అర్పించారు.

కల్వర్టు నిర్మించారు.. సామగ్రి వదిలేశారు

తుని పట్టణంలోని నూకాలమ్మ గుడి రోడ్డులో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పురపాలక ఇంజినీరింగ్ అధికారులు కొన్ని నెలల కిందట ఇక్కడ కల్వర్టు నిర్మించారు. అయితే ఇరువైపులా తొలగించిన శిథిలాలు, మట్టితోపాటు నిర్మాణ సామగ్రి కూడా వదిలేశారు. దీంతో అటు ఇసకలపేట, గవరపేట, ఇటు రామకృష్ణాకాలనీ వైపునకు రాకపోకలు ఇబ్బందిగా మారాయి. తక్షణం అధికారులు వీటిని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తుని

కూలేవరకు పట్టించుకోరా..!

జగ్గంపేట గ్రామీణం మండలంలోని గుర్రంపాలెంలో విద్యుత్తు స్తంభం నేలవాలుతూ ప్రమాదకరంగా ఉంది. గ్రామం నుంచి చెంబుడి చెరువు వైపు వెళ్లే మార్గంలో పొలాల్లోకి వాలి ఉండడంతో ఎప్పుడు కూలుతుందోనని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఉన్నతాధికారులు దృష్టిసారించి స్తంభాన్ని సరిచేయాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, జగ్గంపేట

పొంచి ఉన్న ప్రమాదం

జగ్గంపేట గ్రామీణం మండలంలోని రామవరం వద్ద ఎన్‌హెచ్ రహదారి దగ్గర ఉన్న కాలువ ప్రమాదాన్ని తలపిస్తోంది. రాజమహేంద్రవరం నుంచి విశాఖపట్నం వైపు వెళ్లే మార్గంలో ఉన్న కాలువ వంతెనపై రక్షణ గోడలు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయాల్లో వేగంగా వచ్చే వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని చోదకులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం

నిరుపయోగంగా గ్రంథాలయం

జగ్గంపేట గ్రామీణం కాట్రావులపల్లిలో మెయిన్‌స్కూల్ సమీపంలో ఉన్న గ్రంథాలయం నిరుపయోగంగా ఉంది. గతంలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు, యువకులకు అవసరమైన పుస్తకాలు, పత్రికలు చదువుతూ ఉండేవారు. గత వైకాపా పాలనలో గ్రంథాలయం నిర్వహణ పట్టించుకోకపోవడంతో నిరుపయోగంగా దర్శనమిస్తోంది. దీనిని అందుబాటులోకి తెస్తే పోటీపరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగులకు ఉపయోగపడుతుందని యువకులు చెబుతున్నారు. –న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం

రూ.లక్షల ఖర్చుల వృథా..!

గండేపల్లి మండలం సూరంపాలెం పంచాయతీలో రూ.లక్షలు ఖర్చు పెట్టి కొనుగోలు చేసిన చెత్త సేకరించే రిక్షాలు నిరుపయోగంగానే దర్శనమిస్తున్నాయి. వినియోగంలోనికి తీసుకురావాలని జిల్లా పంచాయతీ అధికారుల చెబుతున్నా కొంతమంది అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన రిక్షాలను ఉపయోగానికి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గండేపల్లి

పిచ్చికుక్క స్వైరవిహారం.. పదిమందికి గాయాలు

బాధితులకు వైద్యం అందిస్తున్న వైద్యుడు

గండేపల్లి, న్యూస్‌టుడే: జగ్గంపేటలో పిచ్చికుక్క స్వైర విహారం చేయడంతో పది మందికి గాయాలయ్యాయి. బాధితుల వివరాల ప్రకారం జగ్గంపేట కాంప్లెక్స్ సెంటర్ నుంచి నగరం మీదుగా, కాట్రావులపల్లి వరకు పిచ్చికుక్క పదిమందిపై దాడి చేసింది. వీరందరు గండేపల్లి మండలం జడ్.రాగంపేట సీహెచ్‌సీకి చేరుకోవడంతో యాంటీ రాబీస్ వ్యాక్సిన్ వేసినట్లు వైద్యాధికారి ప్రణీత్ తెలిపారు. గాయాలైన వారిలో జగ్గంపేట, రాజమహేంద్రవరం, రాజవొమ్మంగి ప్రాంతాలకు చెందిన ప్రయాణికులు ఉన్నారన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

కస్తూర్బాగాంధీ పాఠశాలలో కవుల వేషధారణలో విద్యార్థులు

తుని గ్రామీణం, తొండంగి, రౌతులపూడి, కోటనందూరు: వి.కొత్తూరు కస్తూర్బాగాంధీ పాఠశాలలో శనివారం మాతృభాషాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారులు అష్టదిగ్గజ కవుల వేషధారణలో అలరించారు. ● కేపీ పురం జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ● రౌతులపూడి శ్రీహర్ష ఆంగ్ల మాధ్యమ పాఠశాల, శ్రీసూర్య డిగ్రీ కళాశాల, జడ్పీ ఉన్నత పాఠశాలలో వేడుకలు నిర్వహించారు.● అల్లిపూడిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రిన్సిపల్ రాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు.

పాఠశాలల సముదాయ సమావేశం

కోటనందూరు, రౌతులపూడి: కోటనందూరు, కొట్టాం క్లస్టర్లలో ఎంఈవోలు శ్రీనివాస్, శేఖర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు శనివారం సముదాయ సమావేశం నిర్వహించారు. రాబోయే విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యార్థులకు నూతనంగా ప్రవేశపెట్టే బ్రిడ్జి కోర్స్ గురించి పలు అంశాలు సూచించారు. ● రౌతులపూడి మండలంలోని రౌతులపూడి, ములగపూడి, ఎస్ అగ్రహారం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఎంఈవోలు సతీష్ బాబు, కొండబాబుల ఆధ్వర్యంలో సముదాయ సమావేశం నిర్వహించారు.

డిమాండ్లు నెరవేర్చాలని నిరసన

తుని, న్యూస్‌టుడే: న్యాయమైన డిమాండ్లు, సమస్యలు పరిష్కరించాలని సహకార సంఘ ఉద్యోగులు మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. తుని పట్టణంలోని డీసీసీబీ బ్రాంచి వద్ద శనివారం ఉద్యోగులు ఆందోళన చేశారు. జీవో 36 అమలు చేయాలని, ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని, ఆరోగ్యబీమా ఇతర సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు.

సమ్మెచేస్తున్న డీసీసీబీ సిబ్బంది

8 గంటల్లోనే బాలిక ఆచూకీ లభ్యం

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: అదృశ్యమైన బాలిక ఆచూకీని ప్రత్తిపాడు పోలీసులు.. ఫిర్యాదు అందిన 8 గంటల వ్యవధిలోనే గుర్తించారు. ఎస్సై లక్ష్మీకాంతం తెలిపిన వివరాల ప్రకారం ప్రత్తిపాడుకు చెందిన 17 ఏళ్ల బాలిక ఇంటి నుంచి వెళ్లిపోయిందని తల్లిదండ్రులు శుక్రవారం రాత్రి ఫిర్యాదు చేశారన్నారు. సీఐ సూర్యఅప్పారావు పర్యవేక్షణలో ప్రత్యేక బృందం సాంకేతిక వనరులను వినియోగించి బాలిక ఆచూకీని గుర్తించిందన్నారు. ఆమెను శనివారం ఉదయం తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

డి.పోలవరంలో వంగవీటి రంగా విగ్రహావిష్కరణ

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని డి.పోలవరం గ్రామంలో కాపు యువత ఏర్పాటు చేసిన వంగవీటి మోహన్‌రంగా విగ్రహాన్ని ఆయన తనయుడు రాధాకృష్ణ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. కేవలం మూడేళ్లపాటు ఎమ్మెల్యేగా ఉంటూ పేదల కోసం పోరాడి ప్రాణాలర్పించిన ఆయన్ని నేటికి ప్రజలు తమ గుండెల్లో పెట్టుకోవడం ఆయన మంచితనానికి నిదర్శనమన్నారు. దాడిశెట్టి రాజా, జక్కంపూడి గణేష్‌పై ఆదరణ చూపించాలని ఆయన కోరారు. దాడిశెట్టి శ్రీనివాస్, గ్రామ కాపుయువత సభ్యులు పాల్గొన్నారు.

వంగవీటి మోహన్‌రంగా విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న రాధ

సైకిళ్లకు షెడ్డు ఏర్పాటు

తుని గ్రామీణం: హంసవరం ఆదర్శ పాఠశాల విద్యార్థుల సైకిళ్లకు నీడ కరవైందని ప్రచురితమైన వార్తకు ఎంపీడీవో సాయినవీన్ స్పందించారు. మండల పరిషత్తు నిధులతో తాత్కాలికంగా సైకిళ్లకు నీడ సౌకర్యం కల్పించారు. నిధుల లభ్యత ఆధారంగా పక్కాగా సైకిల్ షెడ్డు నిర్మాణ పనులు చేపడతామన్నారు.

పంచాయతీల్లో ఇక అభివృద్ధి పరుగు

15వ ఆర్థిక సంఘం నిధులు పూర్తిస్థాయి వినియోగానికి అనుమతిస్తూ ఉత్తర్వులు

గండేపల్లి న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ సర్పంచులకు తీపికబురు చెప్పింది. 15వ ఆర్థిక సంఘ నిధుల్ని వినియోగించుకునేందుకు అనుమతి ఇచ్చింది. దీంతో తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట నియోజకవర్గ పంచాయతీల్లో పెండింగ్ బిల్లులు చెల్లింపులు మరింత వేగవంతం కానున్నాయి. ఇప్పటి వరకు పారిశుద్ధ్యం, విద్యుత్తు నిర్వహణ వంటి వాటికే వినియోగించుకోవడానికి అవకాశముండేది. తాజా ఉత్తర్వుల ప్రకారం ఇతర పనులకూ అవకాశం కలగడంతో ఆయా పంచాయతీల్లోని అభివృద్ధి పనులు శరవేగంగా జరగనున్నాయి. కాగా గండేపల్లి, జగ్గంపేట, కిర్లంపూడి తదితర మండలాల్లో పూర్తిస్థాయి సీసీ రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులు లేక గ్రామస్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవకాశం దక్కుతుందని వారంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తొలగనున్న ఇబ్బందులు..

జనవరిలో స్వచ్ఛ సంక్రాంతి పేరిట రూ.లక్షలు వెచ్చించి గ్రామాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు, వివిధ అభివృద్ధి పనులను సర్పంచులు, కార్యదర్శులు చేపట్టారు. వాటికి బిల్లులు చేసుకునే అవకాశం పంచాయతీరాజ్‌శాఖ కల్పించకపోవడంతో తీర్మానాలు చేసి ఎంబుక్‌లో నమోదు చేశారు. ప్రస్తుతం వచ్చిన ఉత్తర్వుల ప్రకారం వీటికు వెసులుబాటు కలగడంతో సర్పంచులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మండలం	పంచాయతీలు
గండేపలి	18
జగ్గంపేట	16
కిర్లంపూడి	19
రౌతులపూడి	20
ఏలేశ్వరం	12
తొండంగి	22
తుని	23
ప్రత్తిపాడు	23

రోడ్లు, కాలువ నిర్మాణానికీ..ఉపయోగించవచ్చు

ఇప్పటి వరకు గ్రామంలో కొన్ని పనుల నిర్వహణకే 15వ ఆర్థిక సంఘం నిధులు వినియోగించే అవకాశం సర్పంచులకు ఉంది. ఇప్పుడు రోడ్లు, కాలువలు, కల్వర్టులు తదితర నిర్మాణాలకు ఈ నిధులు వినియోగించవచ్చు. ప్రస్తుతం వచ్చిన ఉత్తర్వుల ప్రకారం ఆయా సర్పంచులు ఎంబుక్‌లో నమోదు చేసిన నిధులు తీసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది.

– శ్రీనివాస్ డిప్యూటీ ఎంపీడీవో గండేపల్లి

ప్రజా ప్రయోజన ప్రకటన

BUDS ACT-2019 అంటే ఏమిటి?

BUDS ACT చాలా శక్తివంతమైనది. భారత ప్రభుత్వ "CERSAI - BUDS REGISTRY" ద్వారా అనుమతి పొందిన ఆర్థిక సంస్థలలో ఉన్న డిపాజిటర్ల ప్రయోజనాలను పరిరక్షిస్తుంది. నియంత్రణా అనుమతి లేకుండా పనిచేసే మోసపూరిత డిపాజిట్ పథకాల నుండి పెట్టుబడిదారులను రక్షించడం BUDS చట్టం లక్ష్యం. ఈ చట్టం అటువంటి పథకాల ప్రచారం, నిర్వహణ మరియు అభ్యర్థించడాన్ని ఖచ్చితంగా నిషేధిస్తుంది. మరియు ఉల్లంఘించిన వారిపై కఠినమైన జరిమానాలు విధిస్తుంది. BUDS REGISTRY నుంచి DEPOSIT TAKER ID అనుమతి పొందిన ఆర్థిక సంస్థలలో డిపాజిట్లు సురక్షితమైనవి.

ది అమరావతి మల్టీపర్పస్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్ తమ డిపాజిటర్లకు సెక్యూరిటీ ఇవ్వడంలో ఎప్పుడూ ముందంజలో ఉంటుంది.

భారత ప్రభుత్వ CERSAI (Central Registry of Securitisation Asset Reconstruction and Security Interest of India) BUDS Registry నుంచి తేది.18-నవంబర్-2025న

BUDS DEPOSIT TAKER ID: DT1759902287520

అనుమతి పొందినది.

సదరు అనుమతి వివరములు భారత ప్రభుత్వం వెబ్‌సైట్: https://www.niyamitnivesh.in/deposite-taker-search-formనందు లభించును.

GSTIN:37AAGAT6958D1Z3 BUDS DEPOSIT TAKER ID: DT1759902287520 LEI : 9845004B4E547A91U343

Amaravathi MMA Co-Operative Society Limited (Quasi Bank)

Regn.No.AMC/DCO/EGDT/2017/12, Dated : 18-08-2017

Regd. Office : Shanta-Devi Nilayam, Velama Kothuru (Vill/PO), Tuni Mandal, Kakinada Dist, Andhara Pradesh Pin.533 401

Website : www.amaravathimmacs.com E-mail : customercareamaravathimmacs@gmail.com

Velama Kothuru Colony Cell: 9494866565 | Tuni Cell: 898 521 1234 | K.Perumallapuram Cell: 78427 05503 | Kotananduru Cell: 9347341023 | Vizianagaram Cell: 7386122321 | Visakhapatnam Cell: 9966886363

(c) eenadu

నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులతో సిద్ధరామయ్య, దినేశ్‌గుండూరావు తదితరులు

నిరుద్యోగులకు ‘అభయహస్తం’

ఉపాధి మార్గం చూపిన సర్కారు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : సమాజంలో అవినీతి పెరిగి, పైరవీలు పెచ్చుమీరి, దళారులు పెట్రేగుతున్నారని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతి తాండవిస్తున్నట్లు వ్యాఖ్యానించారు. ఆయన శనివారం ఇక్కడ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ భవన్‌లో ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన ‘అభయహస్త’ కార్యక్రమంలో వెయ్యి మంది అభ్యర్థులకు నియామకపత్రాలను ఆయన అందజేశారు. అవినీతి నియంత్రించేందుకు ప్రభుత్వం నియామకాలు, బదిలీల వేళ కౌన్సెలింగ్ వ్యవస్థను అమలులోకి తెచ్చినట్లు గుర్తు చేశారు. ఆరోగ్య శాఖలో వైద్యులు, ఇతరులతో పాటు వివిధ 5,700 ఉద్యోగుల బదిలీలను కౌన్సెలింగ్ ద్వారా చేపట్టామని గుర్తు చేశారు. ఈ ప్రక్రియల్లో అవినీతికి తావులేకుండా చర్యలకు ఉపక్రమించామని వెల్లడించారు. బదిలీలు చేయిస్తామనే ఏజెంట్ల మాటలు నమ్మరాదని ఉద్యోగులను హెచ్చరించారు. ‘నేను 40 సంవత్సరాలు శాసనసభ్యుడిగా, మంత్రిగా, ముఖ్యమంత్రిగా పని చేశా. తొలినాళ్లలో అవినీతి ఉండేది కాదు. ఇపుడు దాని ఎల్లలు ఊహించలేనంతగా పెరిగిపోయాయి’ అని ఆందోళన వ్యక్తం చేశారు. వైద్యులు మానవత్వంతో సేవ చేయాలని, రోగులను దయతో చూడాలని సూచించారు. ఉద్యోగ నియామక పత్రాలు పొందిన అభ్యర్థులందరూ నిజాయతీగా పని చేయాలని హితవు పలికారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీ ఉద్యోగాలను దశలవారీ భర్తీ చేస్తామన్నారు. విద్య, ఆరోగ్యం, పోలీసు శాఖల్లో నియామకాలు చేపడతామని అభయమిచ్చారు. ఎస్సీ కులాల వర్గీకరణ జాప్యం కావడంతో రెండున్నర లక్షల ఉద్యోగ ఖాళీలు భర్తీ కాలేదన్నారు. వాటి విషయంలో కీలక నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్‌గుండూరావు, ఎమ్మెల్యే రిజ్వాన్‌హర్షద్, ముఖ్యమంత్రి రాజకీయ కార్యదర్శి నజీర్ అహ్మద్ తదితరులు హాజరయ్యారు.

దీపం వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సిద్ధరామయ్య తదితరులు

హుబ్బళ్లిలో విచారణ ఖైదీల రాజ్యం!

ఉప కారాగారంలో రాచమర్యాదలు

హుబ్బళ్లి, న్యూస్‌టుడే : హుబ్బళ్లి ఉప కారాగారంలో విచారణ ఖైదీలకు రిసార్టు తరహాలో వైభోగాన్ని కల్పించిన ఆరోపణలు గుప్పుమన్నాయి. క్యారంబోర్డు ఆడుతూ, మద్యం, మాదక ద్రవ్యాలు తీసుకుంటూ పర్యటనకు వచ్చినట్లు ఖైదీలు సంతోషంగా ఉన్న వీడియోలు బయటకు వచ్చాయి. ఒక వైపు కారాగారాల్లోకి మద్యం, మాదక ద్రవ్యాలు, చరవాణులు, నగదు రాకుండా కారాగార శాఖ డీజీ అలోక్ కుమార్ అన్ని చోట్లా ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు. గతంలో బెంగళూరు, బెళగావి, శివమొగ్గ కారాగారాల్లోనూ ఇదే తరహా ఆరోపణలు రావడంతో అక్కడ నిఘా పెంచారు. పలువురు సిబ్బందికి బదిలీ ఆదేశాలను ఇచ్చారు. కొందరు అధికారులను విధుల నుంచి తప్పించారు. హుబ్బళ్లి సబ్ జైలులో హత్య, ఇతర నేరాలు చేసి విచారణ ఖైదీలుగా ఉన్న వారు బ్యారక్‌లలో టీవీ చూస్తూ, మద్యం, మాదక ద్రవ్యాలు తీసుకుంటూ, కులాశాగా ఉన్నట్లు వీడియోలు బయటకు వచ్చాయి. దీనిపై దర్యాప్తునకు ఆదేశించామని అలోక్‌కుమార్ తెలిపారు.

కమల - దళపతుల మిత్రభేదం

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : గత విధానసభ ఎన్నికల ముందు భాజపా- జనతాదళ్ మధ్య కుదిరిన పొత్తు రెండేళ్ల అనంతరం టీకప్పులో తుపాను తరహాలో వివాదాలు ప్రారంభమయ్యాయి. వాటికి ఆదిలోనే అంతం పలకాలని ఇరు పార్టీల పెద్దలు నడుంకట్టేందుకు సిద్ధమయ్యారు. బెంగళూరు జీబీఏ, ఇతర స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుకు సంబంధించి విధాన పరిషత్తులో విపక్ష నేత చలువాది నారాయణ చేసిన చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి నిర్వేదాన్ని వ్యక్తం చేశారు. పొత్తు ధర్మానికి కట్టుబడి తాను మౌనంగా ఉన్నానని, అదే లేకపోతే ముఖ్యమంత్రిని అవుతానా లేదా అనేది ప్రజలు, దేవుడే నిర్ణయిస్తాడని అన్నారు. ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రిని కావాలని కోరుకుంటున్నానని కుమార చేసిన వ్యాఖ్యలకు చలువాది విమర్శలు గుప్పించారు. మరో రెండేళ్ల వ్యవధి ఉన్నప్పుడే ఇలా మాట్లాడడం సరికాదని అభ్యంతరం తెలిపారు. పొత్తు ధర్మం మరచి అందరూ విమర్శలు చేస్తున్నారని యువ జనతాదళ్ అధ్యక్షుడు నిఖిల్ కుమారస్వామి వ్యాఖ్యానించారు. ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు దళం పెద్దలు కుమారస్వామి, దేవేగౌడ, రేవణ్ణలతో త్వరలో సమావేశం అవుతామని విపక్ష నేత అశోక్, భాజపా అధ్యక్షుడు విజయేంద్ర వివరణ ఇచ్చారు. దళపతులు- కమలనాథుల మధ్య వివాదాలను తమకు అనువుగా మార్చుకునేందుకు కాంగ్రెస్ ఇప్పటికే తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది.

‘అధికారం దక్కుతుందని పగటి కలలు కంటూ.. ముఖ్యమంత్రిని అవుతానని కుమారస్వామి ఇప్పటికే కోటు కుట్టించుకున్నారు’ అని వ్యవసాయ శాఖ మంత్రి చెలువరాయస్వామి వ్యాఖ్యానించారు. గ్యారంటీ పథకాలను అమలు చేస్తూ ప్రజాదరణ పొందుతున్న ప్రభుత్వాన్ని విమర్శించడం తోనే కుమారస్వామి, భాజపా నేతలు కాలం వెళ్లబుచ్చుతున్నారని దుయ్యబట్టారు. కేంద్ర బడ్జెట్‌లో కర్ణాటకకు నిధులు కేటాయించక పోయినా, కేంద్ర మంత్రులు, భాజపా, దళ్ ఎంపీలు నోరెత్తి ప్రశ్నించలేక పోయారని నిప్పులు చెరిగారు. మేకెదాటుకు సంబంధించి పంపించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికకు కూడా కేంద్రం నుంచి సమాధానం రాలేదని గుర్తు చేశారు. భాజపా ఒక్కసారి కూడా 113 ఎమ్మెల్యే సీట్ల మ్యాజిక్ నంబరును దాటలేదని, గత ఎన్నికల తరహాలో దళ్‌కు 19 సీట్లు వస్తే ఆ పార్టీ నాయకులకు ముఖ్యమంత్రిగా భాజపా ఎలా అవకాశం ఇస్తుందని ప్రశ్నించారు. పార్టీ కార్యకర్తలు నిరాశకు గురికాకుండా మార్చి 8న బెంగళూరులో భారీ ర్యాలీ, బహిరంగ సభను నిర్వహించాలని దళపతులు యోచిస్తున్నారు. దళ్ నుంచి గెలిచిన జీటీ దేవేగౌడకు ఈసారి టికెట్ ఇవ్వడం అనుమానమే. మండ్య జిల్లా కేఆర్ పేట మాజీ ఎమ్మెల్యే నారాయణగౌడ, హాసన భాజపా మాజీ ఎమ్మెల్యే ప్రీతంగౌడలకు కూడా టికెట్లు ఇవ్వకూడదని దళపతులు కొత్త డిమాండ్‌ను తెరపైకి తీసుకువచ్చారు. ఈ అంశాలు కూడా భాజపా, దళ్ నేతల మధ్య అగ్గిరాజుకునేలా చేసింది. పొత్తు ఉన్నా, లేకపోయినా దళ్ కనీసం 37 స్థానాలు దక్కించుకునే లక్ష్యంతో నిఖిల్ కుమారస్వామి రాష్ట్ర పర్యటనను ప్రారంభించారు. ఇప్పటికే 52 నియోజకవర్గాల్లో కార్యకర్తలు, నాయకులతో కలిసి ఆయన వరుస పర్యటనలు చేశారు. మరోవైపు భాజపా నుంచి సస్పెండైన బసనగౌడ పాటిల్ యత్నాళ్‌తో కుమారస్వామి ప్రత్యేకంగా 20 నిమిషాలు సమావేశం కావడం రాజకీయ వలయంలో చర్చనీయాంశమైంది.

కుమారస్వామి

నారాయణస్వామి



దేవేగౌడ కొనసాగుతారా?

మరోవైపు రాజ్యసభకు ఎన్నికైన దళపతి దేవేగౌడ అవధి ఈ ఏడాది జూన్‌తో ముగియనుంది. ఇప్పటికే 92 ఏళ్లకు చేరుకున్న దేవేగౌడను ఎన్నుకునేందుకు దళ్‌కు సంఖ్యాబలం సరిపోదు. ఆయనను మరోసారి ఎన్నుకునేందుకు భాజపా మద్దతు అవసరం. తాను బతికి ఉన్నంత వరకు రాజకీయాల్లో కొనసాగుతూ ప్రజా సేవ చేస్తానని దేవేగౌడ ఇప్పటికే చెప్పారు. తుమకూరు నుంచి 2019 లోక్‌సభకు పోటీ చేసిన ఓడిపోయిన దేవేగౌడకు సోనియా సూచనతో కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఓటు వేసి ఆయనను 2020లో రాజ్యసభకు పంపించడం ఇక్కడ ప్రస్తావనార్హం.

India's No.1
BEST FILTER COFFEE PARTNER
TRUSTED SINCE 1987
IS:612
JYOTHI
SUPER DELUX
CHICORY
Call : 98660 12915

తెలుగుతల్లి చిత్రపటం వద్ద సమితి ప్రతినిధులు

మాతృభాషతోనే బంధాలు బలోపేతం

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : మాతృభాషతోనే బంధాలు బలోపేతం అవుతాయని తెలుగు విజ్ఞాన సమితి అధ్యక్షుడు ఎ.రాధాకృష్ణరాజు పేర్కొన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని సమితి ప్రాంగణంలోని శ్రీకృష్ణదేవరాయ కళామందిరంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో తెలుగుతల్లి చిత్రపటానికి నీరాజనాలు అర్పించి మాట్లాడారు. మాతృభాషలో విద్యాభ్యాసం చేస్తే ఉద్యోగ అవకాశాలు రావన్నది కేవలం అపోహ మాత్రమే అన్నారు. మాతృభాషలో చదువుకుంటే, జ్ఞానం పరిపూర్ణంగా వికసిస్తుందని పేర్కొన్నారు. ఎక్కడ ఉన్నా, ఏ స్థాయిలో ఉన్నా, అందరినీ కలిపే శక్తి మాతృభాషకే ఉందన్నారు. ప్రవాసాంధ్రులు తమ ఇళ్లలో తెలుగులో మాట్లాడుతూ, పిల్లలకూ భాషపట్ల అభిమానం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. తెలుగు నేర్చుకోవాలని కోరుకునే ప్రవాసాంధ్రులకు ఆన్‌లైన్‌లో తెలుగు బోధనా తరగతులను ప్రారంభించే ఆలోచన ఉందని, త్వరలోనే దాన్ని కార్యాచరణలోకి తీసుకువస్తామని ఇదే సందర్భంలో ప్రకటించారు. సమితి ప్రతినిధులు సీఏ వరదరాజు, గణేశ్ శంకర్, పి కృష్ణయ్య నాయుడు, కేవీస్ వెంకటేశ్వర్లు, శేఖర్ రాజు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో ఊపిరొదిలిన శ్రమజీవులు

కూలీకి వచ్చి నలుగురి మృతి

అదుపుతప్పి.. బోల్తా పడిన ట్రాక్టరు ఇదే

బాగలకోటె, న్యూస్‌టుడే : జమఖండి తాలూకా కటెకెరె సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి తరువాత సంభవించిన రోడ్డు ప్రమాదంలో ఒక చిన్నారితో సహా నలుగురు మరణించారు. మనీశ్ పాండే (23), లక్ష్మి చిరమడి (27), రేఖా భూకె (28), హలకి పాండే (2) అనే వారిని మృతులుగా గుర్తించారు. మహారాష్ట్రలోని యువత్మాళ్ జిల్లా గుపవాడి గ్రామానికి చెందిన వీరు చెరకు నరికేందుకు ఇతర కార్మికులతో కలిసి జమఖండికి వచ్చారు. వేకువజామున వీరు వెళుతున్న ట్రాక్టరు ట్రాలీ బోల్తా కొట్టడంతో దాని కింద నలిగి మరణించారు. బాగల్‌కోటె ఎస్పీ సిద్ధార్థ గోయల్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. జమఖండి ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

స్నేహమయి విచారణ.. విడుదల

మైసూరు, న్యూస్‌టుడే : తనను సీసీబీ సైబర్ క్రైమ్ ఠాణా పోలీసులు అరెస్టు చేయలేదని, విచారణకు మాత్రమే అదుపులోకి తీసుకున్నారని సహ కార్యకర్త స్నేహమయి కృష్ణ స్పష్టం చేశారు. సుమారు 20 గంటల విచారణ అనంతరం పోలీసులు అతన్ని శనివారం విడుదల చేశారు. తాను విడుదల చేసిన ఆడియోలో ఉన్న ధ్వనికి సంబంధించి- చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నానని చెప్పారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిపై చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని గుర్తించానని చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో ఆడియో దస్త్రాన్ని అప్‌లోడ్ చేసిన మైసూరు నివాసి వినోద్‌ను పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారని తెలిపారు. పోలీసులు పిలిచినప్పుడు తాను విచారణకు హాజరవుతానని, తప్పు చేసి ఉంటే అంగీకరించేందుకు సిద్ధమని పేర్కొన్నారు.

భైరతి బసవరాజ్‌కు న్యాయనిర్బంధం

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : రాజధాని నగరానికి చెందిన రౌడీషీటరు బిక్లు శివ హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కేఆర్ పుర ఎమ్మెల్యే భైరతి బసవరాజ్‌ను ఫిబ్రవరి 26 వరకు న్యాయనిర్బంధానికి పంపిస్తూ న్యాయమూర్తి సంతోశ్ గజానన హెగ్డే ఆదేశించారు. సీఐడీ పోలీసుల ఏడు రోజుల కస్టడీ ముగియడంతో బసవరాజ్‌ను న్యాయస్థానం ముందు శనివారం హాజరు పరిచారు. హృద్రోగ సమస్యను దృష్టిలో ఉంచుకుని జయదేవ ఆసుపత్రిలో చేర్పించి, చికిత్స అందించాలని ఎమ్మెల్యే తరపు న్యాయవాది అశోక్ నాయక్ వాదనలు వినిపించారు. ఇప్పటికే యాంజియోగ్రామ్ చేయించామని, ఆసుపత్రిలో ఉంటూనే చికిత్స పొందవచ్చని పోలీసుల తరపు న్యాయవాది చేసిన వాదనలను న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది.

నగ్న చిత్రాలు చూపి.. అధికారిణికి బెదిరింపులు

బెళగావి, న్యూస్‌టుడే : ఒక మహిళా అధికారి నివాసంలో రహస్య కెమెరాలు ఏర్పాటు చేసి, రికార్డయిన నగ్న చిత్రాలు, వీడియోలతో బెదిరింపులకు పాల్పడి దొరికిపోయిన నకిలీ విలేకరులు సమీర్ షేక్, అబ్దుల్ రషీద్ మకాందార్, మహ్మద్ బాళేకుంద్రిల వద్ద వందలాది వీడియోలు ఉన్నాయని దర్యాప్తు అధికారులు గుర్తించారు. మహిళా అధికారిణి వద్ద వీరు పలుసార్లు నగదును బలవంతంగా వసూలు చేశారు. రూ.50 లక్షలు ఇవ్వాలని తాజాగా బెదిరించడంతో ఆమె పోలీస్ ఠాణా మెట్లెక్కారు. రంగంలోకి దిగిన పోలీసులు ఆ నిందితులను అరెస్టు చేశారు. వారి చరవాణుల్లో పలువురి మహిళల నగ్న వీడియోలు ఉండడంతో పోలీసులు కంగుతిన్నారు. వీరి నుంచి మరిన్ని వివరాలు రాబట్టేందుకు విచారణను తీవ్రం చేశారు.

మహిళపై హత్యాచారం?

బెళగావి, న్యూస్‌టుడే : ముండగోడు తాలూకా కోళగి అటవీ విభాగంలో పడి ఉన్న ఒక మహిళ (36) మృతదేహాన్ని పోలీసులు శనివారం స్వాధీనపరుచుకున్నారు. ఆమెపై అత్యాచారానికి పాల్పడి, నిందితులు హత్య చేశారని అనుమానిస్తున్నారు. మరణోత్తర పరీక్షల నిమిత్తం మృతదేహాన్ని బెళగావి బిమ్స్‌కు తరలించారు. ముండగోడు గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ప్రేమికుడి ఇంటికి నిప్పు

మండ్య, న్యూస్‌టుడే : తన కుమార్తెను ప్రేమించి వివాహం చేసుకున్నాడని వినోద్ అనే వ్యక్తి ఇంటికి అతని మామ చెన్నేగౌడ నిప్పు పెట్టాడు. మద్దూరు తాలూకా చుంచగహళ్లి గ్రామానికి చెందిన ఇరుగుపొరుగు నివాసులు కావ్య, వినోద్ ఇద్దరూ ప్రేమించుకున్నారు. వారి ప్రేమకు కావ్య తండ్రి చెన్నేగౌడ అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. గురువారం వీరిద్దరూ వివాహం చేసుకుని ఇంటికి వచ్చారు. ఇదే కోపంతో వినోద్ ఇంటికి శుక్రవారం రాత్రి తన అనుచరులతో కలిసి నిప్పు పెట్టాడు. ఘటన సమయంలో ఎవరూ ఇంట్లో లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. నిప్పు పెడుతున్న సమయంలో చెన్నేగౌడ ఒళ్లు కాలింది.

రోహిణి సింధూరికి చుక్కెదురు

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : ఐపీఎస్ అధికారిణి రూపా డి.మౌద్గిల్ తనపై వేసిన పరువునష్టం కేసును రద్దు చేయాలని ఐఏఎస్ అధికారిణి దాసరి రోహిణి సింధూరి వేసుకున్న అర్జీని ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. రోహిణిపై 2023 మార్చి 3న రూపా మౌద్గిల్ ప్రైవేటు కేసును దాఖలు చేశారు. సామాజిక మాధ్యమాల్లో తనను లక్ష్యంగా చేసుకుని ఆమె అనుచిత పోస్టులు పెట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ పోస్టును 1.8 లక్షల మంది వీక్షించారు. ఈ కేసు విచారణ దిగువ న్యాయస్థానంలో కొనసాగుతోంది. ఉన్నత న్యాయస్థానం రోహిణి అర్జీని తోసిపుచ్చడంతో దిగువ కోర్టులో ఆమె విచారణను ఎదుర్కొనవలసి ఉంటుంది.

విశ్వవిద్యకు పెద్దపీట

ప్రభుత్వానికి గవర్నర్ ప్రతిపాదన

సిద్ధు, గహ్లోత్‌ల కరచాలనం

గవర్నర్ సమక్షంలో మాట్లాడుతున్న డీకే శివకుమార్

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : విధానసభలో మార్చి ఆరున ప్రవేశపెట్టే పద్దులో విశ్వ విద్యాలయాలకు పెద్ద పీట వేయాలని గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ ప్రభుత్వానికి సూచించారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, ఉన్నత విద్యాశాఖ మంత్రి డాక్టర్ సుధాకర్, ఆయా విశ్వవిద్యాలయాల ఉపకులపతులు, రిజిస్ట్రార్లు, ఆచార్యులతో శనివారం ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. విశ్వవిద్యాలయాలకు ప్రత్యేకంగా నిధులు మంజూరు కాకపోవడంతో వాటి నిర్వహణ కష్టంగా మారుతోందని చెప్పారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడం, వారిని ప్రోత్సహించడం, హాజరు, ఉత్తీర్ణతను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందన్నారు. పరీక్షలను సకాలంలో నిర్వహించి, ఫలితాలను త్వరగా ప్రకటించాలని గవర్నర్ గుర్తు చేశారు. సంగీత విశ్వవిద్యాలయం, సంస్కృత విశ్వ విద్యాలయం, హంపీ విశ్వవిద్యాలయం, డాక్టర్ అంబేడ్కర్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో ఖాళీలను భర్తీ చేసేందుకు అనుమతులను మంజూరు చేయాలన్నారు. పలు సంస్థల్లో ఉపకులపతులు, రిజిస్ట్రార్ల మధ్య సమన్వయం కొరవడిందని అసహనం వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయాల నిధుల కమిషన్ సిఫార్సులను అమలు చేసేందుకు పర్యవేక్షణ అవసరమని స్పష్టం చేశారు. స్నాతకోత్సవాల్లో ఏకరూప సమవస్త్రాలను ధరించేందుకు పెద్ద పీట వేయవలసిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోని అన్ని విద్యాలయాలూ నిధుల కొరత ఎదుర్కొంటున్నట్లు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అంగీకరించారు. పించను సమస్యను పరిష్కరించేందుకు ఉన్నత విద్యాశాఖ మంత్రి నేతృత్వంలో ప్రత్యేక సమితిని ఏర్పాటు చేశామన్నారు. విద్యతో పాటు సమాజంలో ఉత్తమ పౌరునిగా విద్యార్థులను తీర్చిదిద్దే ప్రక్రియ విశ్వవిద్యాలయాలు చేయాల్సిన అవసరాన్ని సభలో వివరించారు.

మల్లికార్జున రాజీనామా యోచన?

దావణగెరె, న్యూస్‌టుడే : ఉద్యానవన శాఖ మంత్రిగా ఉన్న తనను తప్పించాలని మంత్రి ఎస్ఎస్ మల్లికార్జున ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కోరారని సమాచారం. తండ్రి శామనూరు శివశంకరప్ప మరణించిన అనంతరం నియోజవకర్గంపై దృష్టి సారించేందుకు, కుటుంబ వ్యాపారాలు, విద్యాసంస్థల నిర్వహణకు పెద్దపీట వేసేందుకు మంత్రి పదవి అడ్డుగా ఉందని ఆయన తన సన్నిహితుల వద్ద పేర్కొన్నట్లు సమాచారం. శామనూరు శివశంకరప్ప మృతితో ఖాళీ అయిన ఎమ్మెల్యే స్థానాన్ని ఓ అల్పసంఖ్యాక ముస్లిం అభ్యర్థికి కేటాయించాలని స్థానిక కాంగ్రెస్ నేతలు యోచిస్తున్నారు. ఆ స్థానాన్ని తన కుమారుడు సమర్థ్‌కు ఇవ్వాలన్న వినతిని సిద్ధరామయ్య ముందు మల్లికార్జున ఉంచారు. మల్లికార్జున భార్య ఇప్పటికే లోక్‌సభ సభ్యురాలు. ప్రస్తుతం తాను ఎటువంటి హామీ ఇవ్వలేనని సిద్ధరామయ్య ఆయనకు చెప్పారని సమాచారం.

ప్రమాదంలో ప్రియుడు.. కనికరించని ప్రేయసి

హావేరి, న్యూస్‌టుడే : తాను ప్రేమించిన యువతిని వివాహం చేసుకునేందుకు హావేరి నుంచి బెంగళూరుకు వస్తున్న సమయంలో వారి కారు అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ఘటనలో వరుడు ఇర్ఫాన్, అతని స్నేహితులు చంద్రు, గురురాజ్ గాయపడ్డారు. బాధితులను చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించగా, వారికి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. వధువు వారిని అక్కడే వదిలి బెంగళూరుకు పరారైందని గుర్తించారు. ఆ యువతి బెంగళూరులోని ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగి. కొద్ది నెలలుగా ఇర్ఫాన్- ఆ యువతి ప్రేమించుకుంటున్నారు. హిరేకెరూరులో జాతరకు వచ్చినప్పుడు వివాహం చేసుకుందామని నిర్ణయించుకున్నారు. తమను ఆ యువతి కుటుంబ సభ్యులు వెంటాడతారన్న భయంతో కారులో వేగంగా వస్తున్న సమయంలో చెన్నహళ్లి తాండా వద్ద వాహనం అదుపుతప్పి బోల్తా కొట్టి, రహదారి పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది. బాధితులను హిరేకెరూరు ఠాణా పోలీసులు విచారణ చేసినప్పుడు ఈ విషయం వెలుగులోకి వచ్చింది.

కేసరిదండు ఉగ్రరూపం

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : దిల్లీలో జరుగుతున్న ఏఐ సదస్సుకు అప్రతిష్ఠ తీసుకువచ్చేలా లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ వ్యవహరిస్తున్నారని భాజపా ఆరోపించింది. దేశానికి, ప్రజలకు వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కాంగ్రెస్ నేత రాహుల్‌కు వ్యతిరేకంగా బెంగళూరు స్వాతంత్ర్య ఉద్యానవనంలో పార్టీ నాయకులు శనివారం ధర్నాకు దిగారు. ఆందోళనకు నాయకులు సీకే రామ్మూర్తి, హరీశ్, సప్తగిరి గౌడ, ఉమేశ్ శెట్టి నేతృత్వం వహించారు. ఉద్యానవనం నుంచి విధానసౌధను ముట్టడించేందుకు వెళుతున్న ఆందోళనకారులను అరెస్టు చేసి, బస్సుల్లో హైగ్రౌండ్స్ ఠాణాకు తరలించారు. కొంత సమయం అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై వారిని విడిచి పెట్టారు.

నినాదాలు చేస్తున్న భాజపా నాయకులు

ఆందోళనకారులను అరెస్టు చేసేందుకు తీసుకువచ్చిన బస్సు వద్ద నినాదాలు

చంద్రు లమాణిపై గుర్రు

బెంగళూరు (మల్లేశ్వరం) : గుత్తేదారు నుంచి లంచం తీసుకుంటూ దొరికిపోయిన శిరహట్టి ఎమ్మెల్యే డాక్టర్ చంద్రు లమాణిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని భాజపా అధిష్ఠానం యోచిస్తోంది. అధికార పార్టీ లంచాలు తీసుకుంటోందని ఆరోపిస్తూ వస్తున్న భాజపాకు సొంత పార్టీ ఎమ్మెల్యే లంచం తీసుకుంటూ దొరికిపోవడం పంటికింద రాయిలా మారింది. ఈ ఘటనకు సంబంధించిన సమగ్ర నివేదికను ఇవ్వాలని భాజపా రాష్ట్ర నాయకులకు అధిష్ఠానం ఆదేశాలు జారీ చేసింది. చంద్రు ఘటనపై వ్యాఖ్యానించేందుకు పార్టీ అధ్యక్షుడు బీవై విజయేంద్ర నిరాకరించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల కోసం వేచి చూస్తున్నానని చెప్పారు. గదగ జిల్లా లక్ష్మేశ్వర పట్టణంలో చంద్రు అరెస్టును ఖండిస్తూ ఆయన మద్దతుదారులు, పార్టీ కార్యకర్తలు ధర్నాకు దిగారు. కాంగ్రెస్ నేతల కుట్రతోనే తమ నాయకుడ్ని అరెస్టు చేశారని ఆందోళనకారులు ఆరోపించారు.

చిత్రమందిర నిర్వాహకులు, ప్రతినిధులతో మహేశ్‌బాబు

మహేశ్‌బాబు సందడి!

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే : ఒకప్పుడు బెంగళూరు నగరంలోనే అతి పెద్ద సినిమా థియేటర్ కపాలి. సుమారు 50 ఏళ్ల పాటు సినీ అభిమానులను అలరించిన ఈ థియేటర్ స్థానంలో నటుడు మహేశ్‌బాబు ఏఎంబీ సినిమాస్ పేరిట మల్టీప్లెక్స్‌ను నిర్మించారు. కొద్ది రోజుల కిందటే ఈ మల్టీప్లెక్స్‌లో సినిమాల ప్రదర్శన ప్రారంభమైంది. మొత్తం 9 థియేటర్లు, డాల్బీ విజన్ విత్ సౌండ్, బార్కో లేజర్ ప్రొజెక్షన్ తదితర అత్యాధునిక సదుపాయాలు ఉన్న మల్టీప్లెక్స్‌ను మహేశ్‌బాబు శనివారం సందర్శించారు. ఆయన అక్కడకు వస్తున్నట్లు తెలుసుకున్న అభిమానులు పెద్ద సంఖ్యలో మల్టీప్లెక్ వద్దకు చేరుకున్నారు. థియేటర్ ఆవరణలో మేనేజరు, ఇతర సిబ్బందితో కలిసి ఆయన గంటకు పైగా మాట్లాడారు. అభిమానులను నవ్వుతూ పలకరించారు. మల్టీప్లెక్స్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి వెళ్లిపోయారు. బెంగళూరులోని ప్రజలు, అభిమానులను కలుసుకోవడం తనకు చక్కని అనుభవమని మహేశ్‌బాబు పేర్కొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

నైపుణ్యాభివృద్ధి కేంద్రం ప్రారంభించే యోచన

జ్యోతి వెలిగించి ఉద్యోగ మేళాను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గవియప్ప, జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి

హొసపేటె, న్యూస్‌టుడే: ఉన్నత విద్యనభ్యసించిన అభ్యర్థులు కూడా నేడు భావవ్యక్తీకరణ నైపుణ్యం లేకపోవడంతో మంచి ఉద్యోగాలు పొందలేకపోతున్నారు. అలాంటి వారికి శిక్షణ ఇవ్వటానికి స్థానికంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం ప్రారంభించే ఆలోచన ఉందని స్థానిక ఎమ్మెల్యే హెచ్.ఆర్.గవియప్ప పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం, జిల్లా వాణిజ్య, పారిశ్రామిక మండలి, రైట్‌వే సొల్యూషన్స్ సంస్థలు సంయుక్తంగా శనివారం విజయనగర కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన భారీ ఉద్యోగ మేళాలో ఆయన మాట్లాడారు. నిరుడు 3500 మంది ఉద్యోగార్థులు వచ్చారు. ప్రస్తుతం 7500 మంది రావడం విశేషమన్నారు. వారికి ఉద్యోగావకాశం కల్పించటానికి సుమారు 75 కంపెనీలు ముందుకు వచ్చాయని హర్షం వ్యక్తం చేశారు. విజయనగర క్షేత్రాన్ని పారిశ్రామికంగా, పర్యాటకంగా అభివృద్ధి చేయటానికి పలు అవకాశాలు ఉన్నాయి. హంపీ కేంద్రంగా పర్యాటక హబ్, మరియమ్మనహళ్లి కేంద్రంగా పారిశ్రామిక హబ్ చేయటానికి ప్రయత్నాలు చేపట్టామని తెలిపారు. ఉభయ జిల్లాల్లో సుమారు 45 పరిశ్రమలు ఉన్నాయి. వాటి సంఖ్య పెరిగితే ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్యలు ఉండవన్నారు. హొసపేటెలో పరిశ్రమలను ఏర్పాటు చేసే వారికి తగిన సౌకర్యాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. జిల్లా పాలనాధికారి కవితా మన్నికేరి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సంస్థల సహకారంతో ఇలాంటి ఉద్యోగ మేళాను తరచు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో మహ్మదాలి అక్రం షా, హుడా అధ్యక్షుడు మహ్మద్ ఇమామ్ నియాజి, నగరసభ అధ్యక్షుడు ఎన్.రూపేశ్‌కుమార్, జిల్లా వాణిజ్య, పారిశ్రామిక మండలి అధ్యక్షుడు అశ్విన్ కొత్తంబరి, విజయనగర కళాశాల అధ్యక్షుడు మెట్రి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

హాజరైన ఉద్యోగార్థులు, పలు కంపెనీల ప్రతినిధులు

కడబనకట్టెలో నిర్వహించిన వేడుకలో పాల్గొన్న రఘుమూర్తి

రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: చెళ్లకెర ఎమ్మెల్యే రఘుమూర్తి సొంతూరు కడబనకట్టెలో నిర్వహించిన ఆంజనేయస్వామి రథోత్సవంలో కుటుంబ సభ్యులతో పాటు ఆయన పాల్గొని మొక్కులు తీర్చుకొన్నారు. శనివారం ఉదయం నిర్వహించిన బ్రహ్మ రథోత్సవం, ప్రాకారోత్సవం తదితర వేడుకల్లో పాల్గొన్నారు. గ్రామ ప్రజలతో పాటు ఇరుగుపొరుగు గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తిరునాళ్లకు విచ్చేసి రథాన్ని లాగి భక్తిని చాటుకొన్నారు.

ఐఐటీ బృందం..అవగాహన శిబిరం

విద్యార్థులకు విషయ పరిజ్ఞానం అందజేస్తున్న ఐఐటీ మద్రాసు బృందం

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు ఈజే.హొసళ్లిక్యాంపులోని డాఫడిల్స్ కాన్సెప్ట్ స్కూలును శనివారం ఐఐటీ మద్రాసు బృందం సందర్శించింది. వనరుల లభ్యత, పునరుత్పాదక శక్తి తదితరాలపై పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించేందుకు స్కూల్ ఆఫ్ సస్టైనబిలిటీ విభాగానికి చెందిన ఐఐటీ ప్రొఫెసర్లు డాలీ స్వీట్లిన్, విశాఖ శంకర్ విచ్చేశారు. సుమారు అయిదు గంటలపాటు ఉపాధ్యాయులు, హైస్కూలు విద్యార్థులతో విడివిడిగా మాట్లాడి వారిలో విషయ పరిజ్ఞానాన్ని కల్పించారు. వనరుల సామర్థ్యం, పునర్వినియోగం, ప్రకృతి సమతౌల్యత చెడకుండా భావితరాలకు ఉపయోగపడే విధంగా వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు విషయాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకుని ఆ తర్వాత విద్యార్థులకు నేర్పించాలని సూచించారు. వారి వెంట డాఫడిల్స్ సంస్థ కార్యదర్శి నందిగం లక్ష్మీనారాయణ ఉన్నారు.

పరీక్ష కేంద్రాల చుట్టూ నిషేధాజ్ఞలు

జిల్లా పాలనాధికారి నాగేంద్ర ప్రసాద్

బళ్లారి, న్యూస్‌టుడే: కల్యాణ కర్ణాటకలో ఖాళీగా ఉన్న వివిధ ఉద్యోగాల నియామకాలకు ఆదివారం పరీక్ష నిర్వహిస్తున్నారు. కర్ణాటక పరీక్ష ప్రాధికార ఆధ్వర్యంలో నగరంలోని 11 పరీక్ష కేంద్రాల్లో ఆదివారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.30వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు ఈ పరీక్ష జరుగుతుంది. పరీక్ష కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో నిషేధాజ్ఞలు విధించినట్లు జిల్లా పాలనాధికారి కె. నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. 200 మీటర్ల సమీపంలోని కంప్యూటర్, జిరాక్స్ కేంద్రాల్ని మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కష్టపడితేనే ఉత్తమ భవిత

కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న న్యాయమూర్తి రాజేష్ ఎన్.హొసమని, అధికారులు

బళ్లారి, న్యూస్‌టుడే: నేటి పోటీ ప్రపంచంలో 99శాతం విజయం కష్టపడి పనిచేయడం ద్వారానే లభిస్తుంది. కేవలం 1శాతం అదృష్టం కలిసి వస్తుందని జిల్లా న్యాయ సేవా ప్రాధికార అథారిటీ సభ్య కార్యదర్శి, న్యాయమూర్తి రాజేష్ ఎన్.హొసమని తెలిపారు. జిల్లా యంత్రాంగం, జిల్లా పంచాయతీ, వెనుకబడిన వర్గాల సంక్షేమశాఖ సంయుక్తంగా శనివారం బళ్లారి తాలూకాలోని వెనుకబడిన వర్గాల సంక్షేమ ప్రీ-మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ వసతిగృహాల విద్యార్థుల కోసం నిర్వహించిన పోటీ పరీక్షలు, భవిష్యత్తు మార్గదర్శకత్వంపై శిక్షణ శిబిరాన్ని న్యాయమూర్తి ప్రారంభించి మాట్లాడారు. పోటీ ప్రపంచంలో శారీరంగా, మానసికంగా దృఢంగా ఉంటూ ధైర్యంగా పోటీ పరీక్షలను ఎదుర్కోవాలన్నారు. ప్రభుత్వ పోస్టుల నిర్దిష్ట సిలబస్ పాఠ్యాంశాలతో పాటు అధ్యయనం చేయాలని, బృంద చర్చలు, ఇతర అధ్యయనాలను నిర్వహించాలని సూచించారు. జిల్లా పంచాయతీ ఉప కార్యదర్శి శశికాంత్ శివపురే మాట్లాడుతూ జీవితమే ఒక పోటీ అన్నారు. శ్రీమేధా డిగ్రీ కళాశాల బీసీఏ విభాగం ఆచార్యులు మంజునాథ అధికారి భీమరావ్, శేఖరప్ప, డాక్టర్ జగదీష్ బసాపుర, వినోద్ జలాలప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఆమెను చంపి.. అతను ఉరేసుకున్నాడు

జిల్లా పోలీస్ అధికారి సుమన్ పెన్నేకర్

బళ్లారి, న్యూస్‌టుడే: స్థానిక ఎం. కె. నగర్‌లో చోటుచేసుకొన్న జంట మరణాలకు సంబంధించి పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చాయని జిల్లా పోలీస్ అధికారి డాక్టర్ డి.సుమర్ పెన్నేకర్ తెలిపారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శేఖర్(30) అనే యువకుడు స్నేహితురాలు సుహాసిని(29)ని హత్య చేసి...ఆ తర్వాత ఆత్మహత్య చేసుకున్నట్లు స్పష్టమైందన్నారు. ఫిర్యాదు ఆధారంగా మొదటి రోజు అనుమానాస్పద స్థితిలో మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసినట్లు ఎస్పీ తెలిపారు. శేఖర్ మంగళాముఖి(హిజ్రా)అయిన స్నేహితురాల్ని హత్య చేసి, తర్వాత అతను ఉరివేసుకున్నట్లు ఆధారాల ద్వారా స్పష్టంగా తెలుస్తున్నట్లు వివరించారు. సుహాసిని శవపరీక్ష నివేదిక కోసం ఎదురుచూస్తున్నామన్నారు. ఈ కేసును హత్య కేసుగా నమోదు చేసినట్లు తెలిపారు. బళ్లారి తాలూకా చాగనూరు గ్రామానికి చెందిన మంగళాముఖి సుహాసిని, విజయనగర జిల్లా హొసపేటె తాలూకా మలపనగుడికి చెందిన ఆటో చోదకుడు శేఖర్ ఇద్దరు నాలుగు సంవత్సరాలుగా స్నేహితులుగా ఉంటున్నారు. ఈ ఘటనలకు కచ్చితమైన కారణాలు తెలియరాలేదన్నారు. వారి ఇద్దరు చరవాణులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ చెప్పారు. వాటిని పరిశీలించిన తర్వాత ఘటనకు గల కీలక సమాచారం తెలుసుకోవచ్చన్నారు.

ఈత కొట్టేందుకు వెళ్లి యువకుడి గల్లంతు

చెరువులో గాలిస్తున్న అగ్నిమాపక దళం సిబ్బంది

లింగసుగూరు, (మాన్వి) : స్నేహితులతో కలిసి చెరువులో ఈతకొట్టేందుకు వెళ్లిన యువకుడు గల్లంతైన ఘటన ఇది. తాలూకాలోని కైరవాడగి గ్రామానికి చెందిన పరశురామ (27) అనే యువకుడు మిత్రులతో కలిసి గ్రామ సమీపంలోని చెరువుకు వెళ్లారు. చెరువులో ఈతకొట్టేందుకు దిగారు. ఈతకొడుతూ పరశురామ్ నీట మునిగిపోయాడు. ఎంతసేపటికీ పైకి రాకపోవటంతో భయాందోళనకు గురైన స్నేహితులు ముగ్దల్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు, అగ్నిమాపక దళం అధికారులు చెరువులో గాలింపు చర్యలు చేపట్టారు.

రూ.3 కోట్లతో ప్రగతి పనులకు శ్రీకారం

భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

చెళ్లకెర,న్యూస్‌టుడే: తాలూకాలో ప్రముఖ వాణిజ్య కేంద్రమైన పరశురాంపురంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కనీస సదుపాయాల అభివృద్ధి నిధుల కింద మంజూరైన రూ.3 కోట్ల అంచనా వ్యయంతో కొల్లాపురమ్మ దేవాలయం జీర్ణోద్ధారణ, కమ్యూనిటీ హాలు నిర్మాణం చేపడుతున్నట్లు స్థానిక ఎమ్మెల్యే టి.రఘుమూర్తి పేర్కొన్నారు. శనివారం పరశురాంపురంలో దేవాలయం అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగానూ అభివృద్ధి చెందటానికి సహాయం కాగలదన్నారు. కార్యక్రమంలో తాలూకా పంచాయతీ నామినేటెడ్ సభ్యులు బసవరాజ్, గ్రామపంచాయతీ అధ్యక్షుడు రుద్రేశ్ తదితరులు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

సింధనూరు న్యూస్‌టుడే: సింధనూరులోని గంగావతి ప్రధాన రహదారిలో శనివారం మధ్యాహ్నం దూసుకొచ్చిన ఆర్టీసీ బస్సు ముందు ప్రయాణిస్తున్న కారును బలంగా ఢీ కొట్టింది. దీంతో కారు వెనుకభాగం అంతా ధ్వంసమైంది. బస్సు ముందుభాగం కూడా పాక్షికంగా దెబ్బతింది. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలుకాలేదు. ఈ కారును ఓ యువకుడు నడుపుతూ ఒంటరిగా ప్రయాణిస్తున్నాడు. ప్రమాదానికి కారణమైన బస్సులో నిండుగా ప్రయాణికులున్నారు. హావేరీ డిపోకు చెందిన ఈ బస్సు యాదగిరి నుంచి సింధనూరు మీదుగా రాణిబెన్నూరు వెళ్తోంది. ప్రమాద సమాచారం అందుకొన్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

పిల్లలకు మౌలికాంశాలు నేర్పాలి

'సాధన పాఠం' పుస్తకాన్ని విడుదల చేస్తున్న ప్రధానాచార్యుడు తిప్పేస్వామి తదితరులు

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: పిల్లలకు ప్రాథమికాంశాలు నేర్పాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ డయట్ కళాశాల ప్రధానాచార్యులు తిప్పేస్వామి పేర్కొన్నారు. శనివారం రాజీవ్ గాంధీనగర్‌లోని ప్రభుత్వ పాఠశాల్లో ఏర్పాటు చేసిన కలికా హబ్బ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం 18 అంశాలను కలికా హబ్బలో చేర్పించిందన్నారు. ప్రధానోపాధ్యాయిని సుగుణ రచించిన సాధన పాఠం, దాససాహిత్య శ్రేష్ఠులు తదితర పుస్తకాలను విడుదల చేశారు. అనంతరం ఆమెను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ కేంద్రం ఉపన్యాసకులు గంగాధర్, ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు నింగప్ప, విరుపాక్షప్ప, ఈరమ్మ, సి.ఆర్.పి.లు, ఉపాధ్యాయులు, పలు ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు, విశ్రాంత ఉపాధ్యాయులు రామకృష్ణారావు, రాఘవ, భీమరావు, విజయలక్ష్మీ, ఆనంద్, జ్యోతి, అనంతాచార్ తదితరులు పాల్గొన్నారు.

'తుంగభద్ర' గేట్లను గడువులోపు పూర్తి చేయించండి

తుంగభద్ర మండలి కార్యదర్శి ఓఆర్‌కే రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం అధ్యక్షుడు

బళ్లారి, న్యూస్‌టుడే: తుంగభద్ర జలాశయం క్రస్ట్ గేట్ల అమరికను నిర్దిష్ట సమయంలోపు పూర్తి చేయించాలని తుంగభద్ర రైతు సంఘం ప్రముఖులు అధికారులను కోరారు. సంఘం అధ్యక్షుడు పురుషోత్తమ నేతృత్వంలో శనివారం తుంగభద్ర మండలి కార్యదర్శి ఓ. ఆర్. కె. రెడ్డి, ముఖ్య పర్యవేక్షక ఇంజినీర్ నారాయణనాయక్‌ను కలుసుకొన్నారు. ఈ ఏడాది తుంగభద్ర జలాశయానికి నీరు వచ్చే లోపు గేట్ల అమరికను పూర్తి చేస్తారా? లేదా? అనే గందరగోళంలో రైతులు ఉన్నారు. క్రస్ట్ గేట్లును నిర్దిష్ట సమయంలోపు పూర్తి చేసి ఈ ఏడాది ఖరీఫ్‌కు సక్రమంగా సాగునీటిని విడుదల చేయాలని కోరారు.

వైద్యులపై రగిలిపోయిన జనం

సింధనూరు ప్రసూతి కేంద్రం వద్ద గుమిగూడిన ఆందోళనకారులు

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు ప్రభుత్వ అసుపత్రిలో శివువుల మరణాల సమస్య వీడలేదు. కొన్ని నెలల కిందట మూడు శిశువుల మరణం సంచలనం సృష్టించగా శనివారం ఉదయం తిడిగోళ గ్రామానికి చెందిన ఓ గర్భిణి మృత శిశువుకు జన్మనివ్వడంతో ఆమె బంధువులు ఆగ్రహంతో ఊగిపోతూ..ఆసుపత్రిని చుట్టుముట్టారు. బాధితుల సమాచారం ప్రకారం తిడిగోళ గ్రామ నివాసులు చంద్రకళ, అమరేశ్‌లకు వివాహం జరిగి అయిదేళ్ల అనంతరం భార్య గర్భం దాల్చిన విషయం ఆనందాన్ని ఇచ్చింది. తొమ్మిది నెలల పూర్తై నిండు చూలాలుగా ఉన్న తన భార్యకు పురటినొప్పులు ఎక్కువ కావడంతో శుక్రవారం రాత్రి సింధనూరు పీడబ్ల్యూడీక్యాంపులోని ప్రభుత్వ ప్రసూతి కేంద్రంలో చేర్చారు. రాత్రి డ్యూటీలో ఉన్న వైద్యుడు సాధారణ డెలివరీకి అవకాశం ఉందని చెప్పడంతో నొప్పులకు ఓర్చుకున్నారు. రాత్రంతా గడిచినా డెలివరీ కాలేదు. ఉదయం పగటిపూట వైద్యురాలు విధులకు రావడం ఆలస్యమైంది. వచ్చినా నొప్పులతో ఉన్న ఈమెను వెంటనే పర్యవేక్షించక పోవడంతో నర్సులే కాన్పు చేశారు. తీరా మృత మగ శిశువును ప్రసవించింది. నొప్పులు ఎక్కువగా ఉన్నందున రాత్రే సర్జరీ చేసి కాన్పు చేయాల్సింది. లేదా ఉదయం డ్యూటీ వైద్యురాలు వెంటనే పర్యవేక్షణ జరపాల్సింది. ఈ దారుణానికి కారణం వైద్యులే అంటూ బాధితులు తీవ్ర ఆవేదనతో ఆగ్రహావేశాలతో రెచ్చిపోయారు. స్థానిక నాయకులు, పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని చక్కబరిచారు. వైద్యశాఖ ఉన్నతాధికారులు ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు కోరారు.

వైభవంగా సహకార సప్తాహ రజత మహోత్సవం

జాతా నిర్వహిస్తున్న ప్రతినిధులు, సభ్యులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: సహకార సప్తాహ రజత మహోత్సవాలను వైభవంగా నిర్వహించారు. సహకార సప్తాహ చట్టం అమలులోకి వచ్చి 25 ఏళ్లయిన సందర్భంగా పట్టణంలో శనివారం ఉదయం జాతాను విద్యుత్తుశాఖ కార్యాలయం వద్ద రాష్ట్ర నిర్దేశకుడు హనుమంతయ్య జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. సహకార సప్తాహ కార్యక్రమాలపై మరింతగా అవగాహన కల్పించి, సహకార రంగం బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు. వివిధ సహకార సమాఖ్య సంఘల అధ్యక్షులు వజ్రగిరి నటరాజ్, జి.బి.చౌదరి, గాదిలింగనగౌడ, మంజునాథ యాడ్కి తదితరులు పాల్గొన్నారు. సభ్యులు, ఖాతాదార్లకు వివిధ క్రీడా పోటీలను, నిర్వహించారు.

చిన్నస్వామి.. పెద్ద భూమిక!

● క్రికెటర్లకు స్వర్గధామం ● అర్ధశతాబ్ద చరిత సొంతం

క్రికెట్ బంతి గిర్రున తిరిగిందంటే.. 'చిన్నస్వామి' ప్రాంగణం కిక్కిరిసి పోవాల్సిందే (పాతచిత్రం)

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: ప్రపంచస్థాయి అత్యుత్తమ క్రికెట్ పోటీలకు వేదికగా పేరొందిన బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం.. 50 సంవత్సరాల వైభవానికి దర్పణం! ఇక్కడ తొలి అంతర్జాతీయ టెస్ట్ పందెం నేపథ్యాన్ని తీసుకుని వేడుకలకు కర్ణాటక క్రికెట్ సంఘం నూతన అధ్యక్షుడు వెంకటేశ్‌ప్రసాద్ ఇటీవలే శ్రీకారం చుట్టడం తెలిసిందే. బెంగళూరు కబ్బన్ ఉద్యానవన మార్గంలో విరాజిల్లుతోన్న ఈ మైదానం అద్భుత నిర్మాణానికి దర్పణం. టెస్ట్, వన్డే, టీ-20, ఫస్ట్‌గ్రేడ్ పోటీలెన్నో ఇక్కడ నిర్వహించారు. అంతర్జాతీయ క్రికెటర్లు లెక్కలేనన్ని రికార్డులు నెలకొల్పడానికి 'చిన్నస్వామి' ఆలంబనగా నిలిచింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టుకు ఇది పుట్టినిల్లు!

● ఈ మైదాన నిర్మాణానికి 1969లో పునాది వేయగా 1970లో నిర్మాణానికి నోచుకొంది. 1972-73లో తొలిసారి ఫస్ట్ గ్రేడ్ క్రికెట్ పోటీకు వినియోగించారు. మండ్య న్యాయవాది, మైసూరు క్రికెట్ సంఘం వ్యవస్థాపకుడు ఎం.చిన్నస్వామి పేరే ఈ మైదానానికి పెట్టారు. 1977-1980 మధ్య ఆయన భారత క్రికెట్ నియంత్రణ మండలి అధ్యక్షుడిగా పనిచేయడం ప్రస్తావనార్హం.

● 1974 నవంబరు 22న తొలి టెస్ట్ పోటీకి 'చిన్నస్వామి' వేదికగా మారింది. భారత్- వెస్టిండీస్ తలపడ్డాయి. నాటి భారత జట్టు సారథి. మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ. విండీస్ బ్యాట్స్‌మెన్ వివియన్ రిచర్డ్స్, గార్డెన్ గ్రీనిడ్జ్‌కు తొలి టెస్ట్ ఇదే. భారత్ ఓటమి చవిచూసినా. . జట్టు సభ్యులుగా కన్నడిగులు జి.ఆర్. విశ్వనాథ్, బ్రిజేష్‌పటేల్, బీఏఎస్ ప్రసన్న, బి.ఎస్.చంద్రశేఖర్ పాల్గొన్నారు. 1982లో భారత- శ్రీలంక జట్ల మధ్య తొలి ఒకరోజు అంతర్జాతీయ పోటీలో ఆతిథ్య జట్టు భారీ విజయం దక్కించుకోవడం ఓ అద్భుతం!

● పేరొందిన భారత్ ఆటగాళ్లు సునీల్ గావస్కర్, జి.ఆర్.విశ్వనాథ్, బీఏఎస్ ప్రసన్న, బి.ఎస్.చంద్రశేఖర్, బ్రిజేష్‌పటేల్, జావగల్ శ్రీనాథ్, అనిల్‌కుంబ్లే, రాహుల్ ద్రావిడ్, వెంకటేశ్‌ప్రసాద్, దొడ్డ గణేశ్ తదితరుల ఆటకు మెరుగులు పెట్టింది చిన్నస్వామి వేదికే. తొలి టెస్ట్ పోటీలో విదేశీ ఆటగాళ్లు రాయ్ ఫ్రెడ్రిక్స్, ఆండీ రాబర్ట్స్, ల్యాన్స్ గిబ్స్ వంటి స్టార్ ఆటగాళ్లు ఆడింది ఇక్కడే. 2004లో ఆస్ట్రేలియా ఆటగాడు మైఖెల్ క్లార్క్ 151 పరుగులు సాధించి శతక వీరుడిగా రికార్డు సాధించడం ఓ ఘనత.

ఇంకా.. ఎన్నెన్నో!

● దీప కాంతులు: 1996లో వీల్స్ ప్రపంచకప్ పోటీల నేపథ్యంలో చిన్నస్వామి మైదానంలో తొలి సారిగా దీప కాంతుల ఏర్పాట్లు చేశారు. ఈ వాతావరణంలోనే ప్రపంచకప్ పోటీల్లో భాగంగా క్వార్టర్ ఫైనల్స్‌లో భారత జట్టు.. పాక్‌పై 39 పరుగుల తేడాతో గెలుపొందింది. 2007 భారత-పాక్ మధ్య మూడో టెస్ట్‌లో సౌరభ్‌గంగూలీ, యువరాజ్‌సింగ్ భాగస్వామ్యంలో 300 పరుగుల రికార్డు నమోదైంది.

● అకాడమీ స్థాపన : 2000లో బీసీసీఐ బెంగళూరులో జాతీయ క్రికెట్ అకాడమీకి కేంద్రంగా ఎంచుకొంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ పోటీల నిర్వహణకు చిన్నస్వామి మైదానం ఆర్‌సీబీ జట్టుకు హోం గ్రౌండ్ కావడంతో ఈ మైదానమంతా ఎరుపు, పసుపు రంగలతో ముస్తాబు చేశారు. 1996లో భారతలో జరిగిన తొలి మిస్ వరల్డ్ పోటీలకు ఈ మైదానమే వేదిక!

● నీరొస్తే ఉఫ్ : ప్రత్యేక సాంకేతిక ఏర్పాట్ల కారణంగా ఈ మైదానంలో వానొచ్చినా పిచ్ తడవదు. వర్షం వచ్చిన వెంటనే క్షణాల్లో మూడు లక్షల లీటర్ల వాననీటిని తొలగించేలా గొట్టాలు, పంఖాలు అమర్చారు.

● చేదు ఘటన : ఐపీఎల్ క్రికెట్ పోటీలో విజేతగా నిల్చిన ఆర్‌సీబీ జట్టు విజయోత్సవాల సందర్భంలో ఈ స్టేడియం ముంగిట తొక్కిసలాటలో 11 ముంది మృతి చెందారు. ఈ కారణంగా ఐసీసీ మహిళల ప్రపంచకప్ పోటీలు ముంబయిలో నిర్వహించారు. ఏడాదిగా ఇక్కడ అంతర్జాతీయ పోటీలు నిర్వహించలేదు. కొత్త కార్యవర్గ కృషితో త్వరలోనే పూర్వవైభవం వస్తుందని క్రికెట్ అభిమానులు ఎదురు చూస్తున్నారు.



చిన్నస్వామి వేదికగా సీనియర్ క్రికెటర్లు అనిల్‌కుంబ్లే, శాంతరంగస్వామి, రాహుల్‌ద్రావిడ్‌లకు సత్కారం (పాతచిత్రం)

ఉద్యోగమేళాకు విశేష స్పందన

ఉద్యోగమేళాలో పేర్లు నమోదు చేసుకుంటున్న అభ్యర్థులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎస్.ఇ.ఎస్ పాలిటెక్నిక్ కళాశాల్లో నిర్వహించిన ఉద్యోగమేళాకు విద్యార్థులు, నిరుద్యోగుల నుంచి మంచి స్పందన లభించిందని బెంగళూరు గ్రామ వికాస సొసైటీ అధికారి పాండురంగ రెడ్డి పేర్కొన్నారు. బెంగళూరు గ్రామ వికాస సొసైటీ, ఎస్.ఇ.ఎస్ పాలిటెక్నిక్ కళాశాల సంయుక్తంగా శనివారం నిర్వహించిన మేళాకు పది, పీయూసీ, డిగ్రీ, ఐటీఐ, పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ విద్యార్థులు తరలిరావడంతో మేళా విజయవంతం అయింది. ఆయా కంపెనీలు పరిశీలన తర్వాత అర్హత సాధించిన నిరుద్యోగులకు త్వరలో నియామకపత్రాలు అందిస్తాయని ఆయన పేర్కొన్నారు.

గుండా అటవీ ప్రాంతానికి నిప్పు

నిప్పంటుకోవడంతో రాజుకున్న పొగ

హొసపేటె, న్యూస్‌టుడే: పట్టణ శివారు బెంగళూరు మార్గంలో ఉన్న గుండా అటవీప్రాంతానికి శనివారం మధ్యాహ్నం ఆకతాయిలు నిప్పంటించారు. 50వ జాతీయ రహదారిలోని సొరంగ మార్గం నుంచి మరియమ్మనహళ్లి వరకు గుండా అటవీప్రాంతం విస్తరించింది. సొరంగ మార్గం సమీపంలో నిప్పుపెట్టారు. ఇటీవల కాస్తున్న ఎండలకు ఆ ప్రాంతంలో చెట్లు సగం ఎండుముఖం పట్టాయి. దీంతో నిప్పు వెంటనే రాజుకుంది. ఈ అటవీప్రాంతంలో పలు రకాల పండ్ల చెట్లు ఉన్నాయి. నెమళ్లు, కుందేళ్లు, పక్షులు జీవిస్తున్నాయి. విషయం తెలిసిన వెంటనే హొసపేటె అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయి, వాటిని నియంత్రించాలని స్థానికులు కోరుతున్నారు.

రూ.50 లక్షలతో తరగతి గదుల నిర్మాణం

భూమి పూజ చేసిన ఎమ్మెల్యే చంద్రప్ప

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: హొళల్కెర తాలూకా హెచ్‌డి పుర గ్రామంలో నెలకొల్పిన పీఎంశ్రీ పాఠశాల్లో విద్యార్థుల సదుపాయం కోసం రూ. 50 లక్షల అంచనా వ్యయంతో నూతన తరగతి గదుల నిర్మాణాన్ని చేపట్టినట్లు ఎమ్మెల్యే ఎం. చంద్రప్ప పేర్కొన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలో చదువుకోవడానికి మొత్తం 13 కర్ణాటక పబ్లిక్ పాఠశాలల్ని మంజూరు చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర సఫాయి కర్మచారి కమిషన్ అధ్యక్షుడు పి.రఘు, పాఠశాల అభివృద్ధి మండలి అధ్యక్షుడు హనుమంతు, గ్రామపంచాయతీ అధ్యక్షుడు అజ్జప్ప, ఉపాధ్యక్షురాలు హేమావతి తదితరులు పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

Vedhiamruth ... 9515706838

REAL ESTATE

... JKC ...

LAND FOR SALE

... NH-16 ... 9704322999, 7337228262.

JOBS

... 5AM to 7PM ✆ 9100427894

SECURITY GUARDS

Gunman (Ex. Servicemen) Urgently Wanted for Jewellery Mall at Ballari City. Gun & Gun Licence, PVC also, must 12 hours Duty. Rs. 43,000/-+PF+ESI. Age below 55 Years. Ph.: 7893197794, 8297910885.

TOURS AND TRAVELS

... ✆ 94901 19768

గమనిక

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగళూరు : 9121167527

బళ్ళారి
● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

26 నుంచి వాహన సంచార సర్వే

బళ్లారి, న్యూస్‌టుడే: ప్రజాపనుల శాఖ పరిధిలోని రాష్ట్ర రహదారులు, జిల్లా ప్రధాన రహదారులపై వాహన సంచార సర్వే నిర్వహిస్తామని చోదకులు తమ వాహనాలతో నెమ్మదిగా ప్రయాణించాలని ప్రజా పనుల శాఖ ముఖ్య ఇంజినీర్ హేమరాజ్ కోరారు. 2026 రోడ్డు ట్రాఫిక్ సర్వే 26వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 28వ తేదీ ఉదయం 6 గంటల వరకు వరుసగా మూడు రోజులు పాటు జరుగుతుంది. దీని కోసం రోడ్లపై కెమెరాలతో కూడిన సర్వే స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటి ద్వారా రద్దీ తీవ్రతను నిర్ణయించడం, రహదార్ల విస్తరణ ఆవశ్యకత, రోడ్ల నవీకరణ అంశాలపై ప్రభుత్వం ఒక అంచనాకు వస్తుంది. సర్వే విజయవంతానికి ప్రజలు, వాహనదారులు, అధికారులతో సహకరించాలని కోరారు.

ఉచిత ఆరోగ్య శిబిరం

ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

కంప్లి, న్యూస్‌టుడే: తాలూకాలోని రామసాగర, సణాపుర ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రులు శనివారం కంప్లిలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించాయి. వైద్యులు రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. వ్యవసాయం, ఉద్యానవన, మత్స్య, పశు సంవర్ధక శాఖల సమాచార కేంద్రాలు, మహిళా స్వయంసహాయ సంఘాల ఉత్పత్తుల విక్రయ స్టాళ్లు ఏర్పాటు చేశారు. వైద్యాధికారి ప్రహ్లాద్ ఆర్.ఐలి, వైద్యులు శంషద్ బేగం, బసవరాజ్ అంగడి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జ్యోతి వెలిగించి గోశాలను ప్రారంభిస్తున్న స్వామీజీలు

గోవుల సంరక్షణ మనందరి విధి

కంప్లి, న్యూస్‌టుడే: గోవు జాతీయ సంపద. గోవుల సంరక్షణ మనందరి బాధ్యత అని బుక్కసాగర కరిసిద్ధేశ్వర మఠ విశ్వారాధ్య స్వామీజీ తెలిపారు. కంప్లి తాలూకా దేవసముద్ర క్రాస్ సమీపంలో కల్యాణ చౌకిమఠ ఏర్పాటు చేసిన కామధేను గోశాల, కృషి ఆశ్రమ, గురుకుల శిక్షణ కేంద్రాలను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కంప్లి ప్రాంతంలో గోశాల ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. హెబ్బాళ నాగభూషణ స్వామీజీ మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతో పాటు గోవుల పెంపకం చేపట్టాలని కోరారు. కల్యాణ చౌకిమఠ బసవరాజ శాస్త్రి మాట్లాడారు. సంగీత కార్యక్రమాలు జరిగాయి. హరగిణడోణి అభినవ సిద్ధలింగ స్వామీజీ, ఎం.ఎస్. శశిధర శాస్త్రి, కారటగి మరుళ సిద్ధయ్య స్వామి, అరవి బసవన గౌడ, వాలి కొట్రప్ప, వివిధ మఠాధీశులు, ప్రజలు పాల్గొన్నారు.

పేరు మాసిపోతున్న పర్యాటక ప్రాంతం

◆ జోళదరాశి కొండపై ఆకతాయిల ఆగడాలు ◆ ధ్యానకేంద్రానికి తీవ్ర నష్టం

సండూరు మార్గంలో ఉన్న అందాల కొండ

హొసపేటె, న్యూస్‌టుడే: పర్యాటక ప్రాంతంగా భాసిల్లుతున్న పట్టణ శివారు సండూరు మార్గంలో ఉన్న పురాతన జోళదరాశి కొండ, నేడు ఆకతాయిల ఆగడాలతో పేరుమాసిపోతోంది. కొండపైన నిర్మించిన ధ్యానకేంద్రానికి తీవ్ర నష్టం వాటిల్లుతున్నా, పట్టించుకునే నాథుడే కనిపించడంలేదు. ధ్యానకేంద్రం కిటికీ అద్దాలను బద్దలు కొట్టారు. ఇటీవల తలుపులను కూడా విరిచేశారు. పొద్దుపోయాక కొందరు పోకిరీలు కొండపైన విందు చేసుకోవటానికి వెళ్తున్నారు. తాగి తందనాలాడే క్రమంలో ఇలాంటి అకృత్యాలకు పాల్పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

ఆదరణ కరవు

జొన్నలు రాశులుగా పోసినట్లు కనిపిస్తుండటంతో ఈ కొండకు జోళదరాశి (జొన్నలరాశి) కొండ అని పేరు వచ్చింది. ఈ కొండను పర్యాటకంగా అభివృద్ధి పరచాలని భాజపా ప్రభుత్వంలో పర్యాటక మంత్రిగా ఉన్న స్థానిక ఎమ్మెల్యే ఆనంద్‌సింగ్ రూ.24కోట్లతో ప్రణాళిక సిద్ధం చేశారు. రూ.14కోట్లతో కొండ పైన మౌలిక సౌకర్యాలు, రూ.10కోట్లతో శ్రీకృష్ణదేవరాయల కాంస్య ప్రతిమను ఏర్పాటు చేయాలనుకున్నారు. మొదటి విడతలో కొండ మీద చేరుకోవటానికి సిమెంట్ రహదారి నిర్మించి, రెండూ వైపులా విద్యుద్దీపాలను ఏర్పాటు చేశారు. కొండ అంచున ఓ ధ్యాన కేంద్రాన్ని కూడా నిర్మించారు. అంతలో రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో పనులు వాయిదాపడ్డాయి. రెండున్నరేళ్ల నుంచి కొండను పట్టించుకునేవారు కరువయ్యారు. ఉదయం పూట ఆసక్తి కొద్దీ కొండెక్కి, కొంతసేపు ధ్యానం చేయటానికని వెళ్లినా ప్రయోజనం లేదు. నిర్మించిన ధ్యాన కేంద్రం నిర్వహణ లేక పాడుబడింది. కొందరు రాత్రిపూట కొండకు నిప్పుకూడా పెడుతున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులను పర్యవేక్షణ, గస్తీ ఏర్పాటు చేయాలని ప్రకృతి ప్రేమికులు, స్థానికులు కోరుతున్నారు.

పగిలిపోయిన కిటికీల అద్దాలు

దుండగులు విరగ్గొట్టిన ధ్యానకేంద్రం తలుపులు

నేడు బళ్లారిలో కళా వైభవం

సాధు రాయప్పకు సుభద్రమ్మ మన్సూరు పురస్కారం

సమావేశంలో మాట్లాడుతున్న సంఘం అధ్యక్షుడు యల్లనగౌడ శంకరబండ

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లా కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బళ్లారిలో కళా వైభవం-2026 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు యల్లనగౌడ శంకరబండ తెలిపారు. శనివారం ఉదయం స్థానిక కన్నడభవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు స్థానిక హెచ్.ఆర్.గవియప్ప కూడలి నుంచి వసంత వైభవం ప్రారంభమౌతుందన్నారు. తాషారం డోలు, కహళి వాదన, జోగతి నృత్యం, గొరవయ్యల నృత్యం, హక్కిపిక్కి కుణిత, డొల్లు కుణిత, కోలాటం, బయలాట ప్రదర్శన, నంది ధ్వజం తదితర కళాకారుల ప్రదర్శనలతో డాక్టర్ జోళదరాశి దొడ్డనగౌడ రంగమందిరానికి చేరుకొనున్నట్లు తెలిపారు. వసంత వైభవం ప్రదర్శనను ఎమ్మెల్సీ ఏచరెడ్డి సతీష్, గుత్తేదారుల సంఘం సిద్ధరామనగౌడ, మేయర్ పూజారి గాదెప్ప, బళ్లారి రామవ స్మారక సంఘం గౌరవ అధ్యక్షుడు కె.చెన్నప్ప పాల్గొని ప్రారంభిస్తారన్నారు. ఉదయం 11గంటలకు జోళదరాశి దొడ్డనగౌడ మందిరంలో వేదిక కార్యక్రమం ప్రారంభమవుతున్నట్లు వివరించారు. వేదిక కార్యక్రమాన్ని లోక్‌సభ సభ్యుడు ఇ.తుకారామ్, ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి తదితరులు ప్రారంభిస్తారన్నారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం ప్రముఖ జానపద కళాకారుడు సాధు రాయప్పకు 'నాడోజ సుభద్రమ్మ మన్సూరు' పురస్కారం అందజేస్తున్నట్లు చెప్పారు. సాయంత్రం ముగింపు కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే నారా సూర్యనారాయణరెడ్డి పాల్గొని ప్రారంభిస్తారు. రాత్రికి శివశంకర్ రచించిన 'దనకాయువద దొడ్డట' అనే హాస్య నాటకం ప్రదర్శిస్తున్నట్లు వివరించారు. సమావేశంలో సంఘం కార్యదర్శి శేష్ప స్వామి, సభ్యులు మంజునాథ గోవిందవాడ, వీరేశ్ దళ్యాయి, రమణప్ప, సుబ్బణ్ణ, అమరేష్, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న విశ్రాంత ఆచార్య డాక్టర్ రాజప్ప దళవాయి

మాతృభాషా పరిరక్షణ పెను సవాలే

హొసపేటె, న్యూస్‌టుడే: ఇతర భాషల ప్రభావం ఎక్కువగా ఉన్న ఈ తరుణంలో మాతృభాషా పరిరక్షణ పెను సవాలేనని బెంగళూరు వర్సిటీ విశ్రాంత ఆచార్య డాక్టర్ రాజప్ప దళవాయి పేర్కొన్నారు. హంపీ కన్నడ విశ్వవిద్యాలయంలో ప్రపంచ మాతృభాషా దినోత్సవం సందర్భంగా 'కన్నడ భాషా పరిరక్షణ-సవాళ్లు' అనే అంశంపై శనివారం ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతీ భాషకు తనదైన ఉనికి, గౌరవం ఉంటుంది. దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత సంబంధిత రాష్ట్ర ప్రజలపైనే ఉంటుంది. ప్రభుత్వాలు కూడా మాతృభాషా పరిరక్షణ ప్రత్యేక విధానాలు రూపొందించాలని సూచించారు. ఏడాదికేడాది కన్నడ పాఠశాలలు మూతబడుతున్నా, ప్రభుత్వాలు చీమకుట్టినంత నొప్పి కూడా కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయ, వర్సిటీల అభివృద్ధికి ప్రభుత్వం తొలుత ప్రాధాన్యమివ్వాలని, కావాల్సినంత నిధులు విడుదల చేయాలన్నారు. కన్నడ భాషకు ఐదుమిలియన్ల సమానంగా 19 భాషలు ఉన్నాయి, వాటిపైన పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు. కులసచివుడు డాక్టర్ విజయ్‌పూర్ పూజారహళ్లి మాట్లాడుతూ.. కన్నడ దేశ సంపత్తులను పురాతన బాష, దానిపై పెద్ద ఎత్తున పరిశోధనలు జరగాలని పిలుపునిచ్చారు. విజయనగర ప్రజలు కన్నడతోపాటు తెలుగు భాషకు కూడా ప్రాధాన్యమిస్తారు, ఈ ప్రాంతంలో నేటికీ రెండు భాషల నడుమ ఎంతో సామీప్యం ఉందని గుర్తుచేశారు. కార్యక్రమంలో భాషాధ్యయన విభాగం ప్రాధ్యాపకుడు డాక్టర్ ఆశోక్‌కుమార్ రంజేరే, ప్రచురణ శాఖ సంచాలకుడు డాక్టర్ పి.మహదేవయ్య తదితరులు పాల్గొన్నారు.

జయదేవ హృదయ ఆసుపత్రి బ్రాంచి ప్రారంభించాలి

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశులు

బళ్లారి, న్యూస్‌టుడే: నగరంలో హృదయ సంబంధ ప్రభుత్వ ఆసుపత్రి లేకపోవడంతో జిల్లాలో హృద్రోగంతో మృతి చెందే వారి సంఖ్య ఎక్కువవుతుంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మార్చి 6న ప్రవేశపెట్టే బడ్జెట్‌లో బళ్లారిలో జయదేవ హృదయ సంబంధ బ్రాంచి ఆసుపత్రి నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కర్ణాటక రాష్ట్ర సమితి పార్టీ (కె.ఆర్.ఎస్) జిల్లా ఎస్సీ, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు దాసరి వెంకటేశులు, సభ్యులు డిమాండ్ చేశారు. శనివారం ఉదయం పత్రికాభవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హృద్రోగ బాధితులు ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్తే ఇష్టారాజ్యంగా డబ్బులు వసులు చేస్తున్నారన్నారు. జయదేవ హృదయ సంబంధిత బ్రాంచ్‌ను ఏర్పాటు చేస్తే రోగులకు అనుకూలంగా ఉంటుందని చెప్పారు. పలు సందర్భాల్లో రోగులను సకాలంలో ఆసుపత్రికి తరలించ లేకపోవడంతో మృత్యువాత పడుతున్నారన్నారు. మార్చి 15న కౌల్‌బజార్‌లో కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు వివరించారు. సమావేశంలో సభ్యులు శ్రీనివాసరెడ్డి, నాగరాజు, జాన్ జనార్దన్, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఉపకారానికి గడువు పొడిగింపు

బళ్లారి: మెట్రిక్ అనంతరం కోర్సుల్లో చదువుతున్న అర్హులైన వెనుకబడిన వర్గాల విద్యార్థులు, కేటగిరీ-1 అలెమారి/అరె అలెమారి విద్యార్థులు రుసుం వాపసు కోసం ఆన్‌లైన్‌లో సమర్పించే దరఖాస్తుల గడువు పొడిగించారు. 2025-26 సంవత్సరానికి వెనుకబడిన వర్గాల సంక్షేమశాఖ అందించే ఈ పథకం లబ్ధిని పొందగోరుతున్న తల్లిదండ్రులు, విద్యార్థులు, విద్యా సంస్థల అభ్యర్థన మేరకు మార్చి 5 వరకు గడువు పొడిగించినట్లు వెనుకబడిన వర్గాల సంక్షేమశాఖాధికారి జలాలప్ప ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ధర తగ్గిన టమాటా

అదే దారిలో ఇతర కూరగాయలు

ధరలు పడిపోయినా సరకు మిగిలిపోతోందిలా

బళ్లారి, న్యూస్‌టుడే: ఏటా వేసవిలో కూరగాయలు దిగుబడి తగ్గి... ధరలు చుక్కలు చూపించేవి. ఈసారి అందుకు భిన్నంగా విపణికి కూరగాయలు భారీగా తరలివస్తున్నాయి. ధరలు కూడా పూర్తిగా తగ్గుముఖం పట్టడంతో రైతులకు పెట్టుబడి ఖర్చులు కాదు..రవాణా ఖర్చులు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పచ్చి మిరపకు ధర ఉంది. టమాటా ధర తోపుడు బండ్లపై కిలో రూ.10కి విక్రయిస్తున్నారు. మార్కెట్‌లో రూ.20కి మూడు కిలోల చొప్పున విక్రయిస్తున్నారు. నాణ్యమైన టమాటా 24 కిలోల బాక్స్(పెట్టె) రూ.100 నుంచి రూ.130లకు ధర పలుకుతోంది. మిగిలిన టమాటా బాక్స్ రూ.50కి కొనుగోలు చేస్తున్నారు.

ఆంధ్రా నుంచే ఎక్కువ దిగుమతి

స్థానిక ఏపీఎంసీలో కూరగాయల మార్కెట్‌కు కల్యాణదుర్గం, రాయదుర్గం, ఉరవకొండ, ఆదోని, ఆలూరు ప్రాంతాల నుంచి కూరగాయలు వస్తున్నాయి. కల్యాణదుర్గం నుంచి టమాటా బాక్స్‌లు రవాణాకు ఒక బాక్స్‌పై రూ.35 నుంచి రూ.40లు ఛార్జీ చెల్లించాలి. హమాలీ కూలీ 1బాక్స్ రూ.5, మార్కెట్లో విక్రయించే వ్యాపారులకు 10శాతం కమీషన్ ఉంటుంది. ఈ విధంగా చూస్తే రైతుకు రవాణా ఖర్చులు రావడం కష్టమైంది. సాగు చేయడానికి పెట్టుబడి ఖర్చు, కోతలు, ఇతర ఖర్చులకు కూడా నష్టం వస్తోందని రైతులు వాపోయారు. కిలో బెండకాయలు బయట రూ.20లు, వంకాయలు రూ.20, క్యాబేజీ రూ.25 నుంచి 30, బీర రూ.20, కాకరకాయలు రూ.25, దోస రూ.25లు, చిక్కుడుకాయ రూ.20లు, బీన్స్ రూ.20, ముల్లంగి రూ.15 నుంచి రూ.20లు, కొత్తిమీర, మెంతాకు, ఆకుకూర, తోటకూర, పాల కూర, పుదీనా ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి. పచ్చి మిరప మాత్రమే రూ.50 నుంచి రూ.60 ధర పలుకుతోంది. టోకుగా విక్రయించే వారికి..చిన్న వ్యాపారులకు కిలోపై రూ.5 నుంచి రూ.10 వ్యత్యాసం ఉంటుంది. కొంత మంది రైతులు టమాటాకు ధరలేక పోవడంతో మార్కెట్లో నిల్వ చేశారు. రెండో పంటలో టమాటా నాణ్యత లేక నిల్వ చేస్తే చెడిపోతాయని పశువులకు వేస్తున్న దృశ్యాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఓ వైపు రైతులు, మరోపక్క వ్యాపారులు నష్టాలు చవిచూస్తున్నారు.

రూ.29.33 లక్షలతో విపణి నిర్మాణం

మార్కెట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, మేయర్ పూజారి గాదెప్ప తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: నగర పాలికె పార్వతీనగర ప్రధాన రహదారి, కేంద్ర కారాగారం ప్రహరీ సమీపంలో నూతనంగా నిర్మించిన కూరగాయల మార్కెట్‌ను ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి, మేయర్ పూజారి గాదెప్ప, కార్పొరేటర్లు కలిసి శనివారం ప్రారంభించారు. నగర పాలికె 1వ వార్డులోని పార్వతినగర్ ప్రధాన రహదారి పక్కన ఫుట్‌పాత్‌పై కూరగాయలు, పూలు, పండ్లను విక్రయించే వారు. దీంతో పాదచారులకు ఇబ్బంది ఉండేది. దీన్ని గుర్తించిన ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి రూ. 29.33 లక్షలతో ప్రభుత్వ ఖాళీ స్థలంలో వీధుల్లో కూరగాయలు, పండ్లు, పూలు విక్రయించే వారి కోసం ప్రత్యేక మార్కెట్‌ను నిర్మించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్(భాజపా) గుడిగంటి హనుమంతు, స్థాయి సమితి అధ్యక్షుడు పేరం వివేక్, కార్పొరేటర్ రాజేశ్వరి, కమిషనర్ మంజునాథ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

బళ్లారి నగర పాలికెలో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి భూమిపూజ చేశారు. 23వ వార్డులోని మహానందికొట్టంలోని రూ.1.32 కోట్లతో నిర్మిస్తున్న ప్రభుత్వ పాఠశాల పనులకు భూమిపూజ చేశారు. ఈ నిధులతో ఐదు తరగతి గదులు, వంట గది, సామూహిక మరుగు దొడ్లు, కాంపౌండ్, తదితర పనులు చేస్తున్నట్లు అధికారులు ఎమ్మెల్యేలకు వివరించారు. 35వ వార్డు రాజేశ్వరీనగర్‌లో రూ.20లక్షలతో మేదర సముదాయ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. స్థానిక కార్పొరేటర్ మించి శ్రీనివాసులు పాల్గొన్నారు. 34వ వార్డులోని భత్రిలో రూ.20లక్షలతో అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణానికి భూమిపూజ చేశారు. మేయర్ పూజారి గాదెప్ప, స్థాయి సమితి అధ్యక్షుడు పేరం వివేక్, కమిషనర్ మంజునాథ, కార్పొరేటర్లు రాజేశ్వరి, పార్టీ సీనియర్ నేత ఎల్.మారెణ్ణ తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ కార్యకర్తల ప్రవర్తనపై ఆగ్రహం

రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న యువమోర్చా కార్యకర్తలు

బళ్లారి, న్యూస్‌టుడే: రాజధాని కొత్త దిల్లీలో 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్' జరుగుతుండగా కాంగ్రెస్ యువ కార్యకర్తలు దేశ ప్రతిష్ఠకు భంగం కల్గించే రీతిలో ప్రవర్తించారు. అనుచితరీతిలో నిరసన వ్యక్తం చేశారని ఆరోపిస్తూ బళ్లారి భాజపా యువ మోర్చా నేతృత్వంలో ఆందోళనకు దిగారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రం డీసీ కార్యాలయంలో అందజేశారు. నగర భాజపా అధ్యక్షుడు గుర్రం వెంకటరమణ నేతృత్వంలో అడవిస్వామి, రామచంద్రయ్య తదితరులు గడిగి చెన్నప్ప కూడలికి చేరుకుని నిరసన తెలియజేసి రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు వైఖరిని ఖండిస్తూ నినాదాలు చేశారు. అంతర్జాతీయ సమావేశాల వేళ ఇలాంటి ప్రదర్శన చేయడం సిగ్గుచేటన్నారు. రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ దేశ గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి కర్తవ్యమన్నారు. దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

భవన నిర్మాణాలకు స్థలం కొరత

శంకుస్థాపన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మాన్వి, న్యూస్‌టుడే : స్థలాల సమస్య కారణంగా ప్రభుత్వ భవనాల నిర్మాణాలు ఆలస్యమవుతున్నాయని మంత్రి ఎన్.ఎస్. బోసురాజు పేర్కొన్నారు. స్థానిక జనతా కాలనీ వద్ద స్కౌట్స్ అండ్ గైడ్స్ భవన నిర్మాణానికి మంత్రి..ఎంపీ కుమార్‌నాయక్, ఎమ్మెల్యే హంపయ్యనాయక్, స్థలదాత వి.రవిబాబుతో కలిసి భూమిపూజ చేశారు. ప్రభుత్వ స్థలాలు పట్టణ కేంద్రానికి దూరంగా ఉండటంతో అనివార్య పరిస్థితుల్లో నిర్మించాల్సి వస్తోందన్నారు. ఉదారస్వభావంతో రవిబాబు పట్టణ నడిబొడ్డున స్థలాన్ని విరాళంగా ఇవ్వటం అభినందనీయమన్నారు. పంచగ్యారంటీ సమితి అధ్యక్షుడు బి.కె.అమరేశప్ప, క్షేత్ర శిక్షణాధికారి చంద్రశేఖర్ దొడ్డమని, తాలూకా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సురేశ్ కురిడి, స్కౌట్స్ అండ్ గైడ్స్ అధికారులు పాల్గొన్నారు.

కంప్లిలో 'సెల్యూట్ ది సైలెంట్ స్టార్స్'

మొక్కకు నీరు పోసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథులు

కంప్లి. న్యూస్‌టుడే: జేసీఐ కంప్లి సోనా కమ్మవారి సంఘం విజయనగర పాఠశాల్లో శనివారం 'సెల్యూట్ ది సైలెంట్ స్టార్స్' అన్న కార్యక్రమం నిర్వహించింది. జేసీఐ కంప్లి సోనా అధ్యక్షుడు భరత్ పద్మశాలి మాట్లాడుతూ రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందులు వాడకుండా సేంద్రియ సాగు చేస్తున్న రైతులకు ప్రోత్సాహం అందించాలన్న తలంపుతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. సేంద్రియ సాగు చేస్తున్న రైతులు చిక్కజాయిగనూరు అమరేగౌడ, బళ్లాపుర ఎం.ఎం.బసయ్య స్వాములను సత్కరించారు. కమ్మ వారి సంఘం కార్యదర్శి రామచంద్రరావు, జేసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రసాద్ గడాద, కె.ఎం.హేమయ్య స్వామి, బి.రసూల్, గురు శాంత, ప్రధానోపాధ్యాయుడు విష్ణు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంజనేయ ఆలయంలో పూజలు

ఆలయ ఆవరణలో నిర్వహిస్తున్న హోమం

కోటయ్య క్యాంపు (శ్రీరామనగర్), న్యూస్‌టుడే: గంగావతి తాలూకా కోటయ్య క్యాంపు అభయఆంజనేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య వాస్తు పూజ, కలశ స్థాపన, పంచ సూక్త హోమాలు తదితర కార్యక్రమాలు జరిగాయి. మధ్యాహ్నం ప్రసాద వితరణ జరిగింది. అభయ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని క్యాంపు వీధుల్లో ఊరేగించారు. క్యాంపు పెద్దలు, నాయకులు, రైతులు, యువకులు, మహిళలు, చుట్టుపక్కల గ్రామాలు, క్యాంపుల ప్రజలు పాల్గొన్నారు.

మర్లానహళ్లిలో సాహిత్య సమ్మేళనం షురూ!

మంగళహారతులు, కలశాలతో ఊరేగింపులో పాల్గొన్న మహిళలు

చిన్నారుల చేతుల మీదుగా కన్నడ బావుటా రెపరెపలు

కారటగి, న్యూస్‌టుడే: మూడో కన్నడ సాహిత్య సమ్మేళనం శనివారం మర్లానహళ్లిలో ఘనంగా ప్రారంభమైంది. గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద సమ్మేళన అధ్యక్షుడు డాక్టర్ చెన్నబసప్ప చిలకరాగిని సత్కరించారు. కన్నడ మాత భువనేశ్వరి దేవి చిత్రపటం, సమ్మేళన అధ్యక్షుడ్ని అక్కడి నుంచి ఊరేగించారు. డొళ్లు, వీర గాసె, లంబాడీ నృత్యం, వివిధ కళా బృందాలు, మహిళలు మంగళహారతులు, నిండు కలశాలతో వెంట రాగా ప్రధాన మార్గం గుండా ఊరేగింపు సాయిబాబా గుడి వరకు చేరుకుని అక్కడి నుంచి లక్ష్మీ వేంకటేశ్వర కల్యాణ మంటపంలోని తిరుమల వేదిక వద్దకు చేరుకుంది. అక్కడ సమ్మేళనం ప్రారంభమైంది. కన్నడ సాహిత్య పరిషత్ పదాధికారులు, సాహితీవేత్తలు, అభిమానులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు ఆస్తులను కాపాడదాం

సమావేశంలో మాట్లాడుతున్న వక్ఫ్‌బోర్డు మాజీ అధ్యక్షుడు హుమాయూన్ ఖాన్

బళ్లారి, న్యూస్‌టుడే: స్థానిక ఈద్గామైదానం సమీపంలోని శ్మశాన వాటికకు సంబంధించిన 11.50 ఎకరాల స్థలాన్ని కొంత మంది కబ్జా చేయడానికి ప్రయత్నాలు చేశారు. అధికారులు గుర్తించి రద్దు చేయడంతో పాటు నకిలీ పత్రాలు సృష్టించడానికి సహకరించిన నగర పాలికె అధికారులు, సిబ్బందిని సస్పెండ్ చేశారు దీన్ని స్వాగతిస్తామని వక్ఫ్‌బోర్డు మాజీ అధ్యక్షుడు హుమాయూన్ ఖాన్ తెలిపారు. శనివారం పత్రికాభవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సముదాయం నేతలతో కలిసి మాట్లాడారు. ఇలాంటి ఆస్తులను కాపాడటానికి తమతో సహకరించాలని ఖాన్ కోరారు. దీన్ని భాజపా నేతలు రాజకీయం చేయడం సరికాదన్నారు. భాజపాలో గుర్తింపు పొందిన రిజ్వాన్ తమపై ఆరోపించడం సరికాదన్నారు. నగరంలో షాదీ మహల్ సముదాయం నిర్మాణానికి రాజ్యసభ సభ్యుడు డాక్టర్ సయ్యద్ నాసీర్ హుసేన్ రూ.2 కోట్లు కేటాయించారు. ఈద్గా మైదానం చుట్టూ ప్రహరీని నిర్మించాం. మొక్కలు నాటి అభివృద్ధి పనులు చేసి చూపించామని గుర్తు చేశారు. విలేకరుల సమావేశంలో దాదా సాబ్ తదితర ముస్లిం ప్రముఖులు పాల్గొన్నారు.

బాలికలకు 100 సైకిళ్ల వితరణ

విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లను అందజేసిన జిల్లా బాధ్యమంత్రి సుధాకర్

చెళ్లకెర(చిత్రదుర్గ),న్యూస్‌టుడే: ఉన్నత పాఠశాల విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లను అందించడం వల్ల మధ్యలో బడి మానేసే విద్యార్థినుల సంఖ్య తగ్గగలదని జిల్లా బాధ్యమంత్రి డి.సుధాకర్ పేర్కొన్నారు. శనివారం ఇక్కడ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల్లో సీఎస్ఆర్ నిధుల కింద ఎస్‌బీఐ సమకూర్చిన 100 సైకిళ్లను 8వ తరగతి చదువుతున్న బాలికలకు అందజేసిన అనంతరం మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో పలుచోట్ల ఉన్నత పాఠశాలల విద్యార్థులు కనీసం ఐదారు కి.మీ దూరం నడిచిపోవాల్సి వస్తోందని అలాంటి వారికి సైకిళ్లు ఎంతో ఉపయోగపడగలవన్నారు. వారిలో చదువు పట్ల ఆసక్తిని పెంచొచ్చన్నారు. కార్యక్రమంలో అదనపు జిల్లా పాలనాధికారి కుమారస్వామి, నగరాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు తాజ్‌పీర్, బ్యాంకు అధికారి అలోక్ చంద్ర, జిల్లా విద్యాశాఖ అధికారి మంజునాథ్, కళాశాల ప్రిన్సిపల్ సణ్ణపాలయ్య తదితరులు పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

21-02-2026 (ఉ. 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1601.91	1610.28
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	000	000
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	424	8,527
నీటి నిల్వ (టి.ఎం.సి)	24.088	38.126

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

గౌరవిస్తే.. పరువు తీశాడు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : తనను గౌరవిస్తున్న గృహిణి పైనే అత్యాచారానికి పాల్పడి బెదిరింపులకు దిగిన మహ్మద్ జహంగీర్ అనే మౌల్విని గోవిందపుర ఠాణా పోలీసులు శనివారం అరెస్టు చేశారు. బిహారు నుంచి నగరానికి వచ్చి టైలరింగ్ పనులు చేసుకుంటున్న దంపతులకు మౌల్వి పరిచయం అయ్యాడు. గృహిణి భర్త ఆ మౌల్విని అన్న అని పిలిచేవాడు. మౌల్వికి అవసరం అయినప్పుడు సేవలు చేయాలని భర్త సూచించాడు. దాన్ని అదునుగా తీసుకుని 2023లో ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ అకృత్యాన్ని చరవాణిలో రికార్డు చేసుకుని బెదిరింపులకు పాల్పడ్డాడు. వేధింపులు భరించ లేక భర్తతో కలిసి ఆమె బిహారుకు వెళ్లిపోయింది. కొద్ది రోజుల కిందట మళ్లీ వారిద్దరూ బెంగళూరుకు తిరిగి వచ్చారు. ఈ విషయం తెలుసుకుని జహంగీర్ వీరి ఇంటికి రావడం మొదలుపెట్టాడు. తన లైంగిక వాంఛలు తీర్చాలని గృహిణిని వేధిస్తూ వచ్చాడు. కొద్ది రోజులుగా రూ.5 లక్షల నగదు ఇవ్వాలని డిమాండ్ చేస్తుండటంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కార్యాచరణ చేపట్టి మౌల్విని అరెస్టు చేసి విచారణ చేపట్టారు.

అనుమానిత ఉగ్రవాది అరెస్టు

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : జైలు నిబంధనలు ఉల్లంఘించి తప్పించుకు తిరుగుతున్న అనుమానిత ఉగ్రవాది మహ్మద్ అర్షద్ ఖాన్‌ను జాతీయ దర్యాప్తు దళం అరెస్టు చేసింది. ఒక హత్య కేసులో 2017లో అరెస్టయిన సమయంలో అతని నివాసంలో ఒక గ్రెనేడ్ లభించింది. పరారీలో ఉన్న ఉగ్రవాది జునైద్‌తో కలిసి దేశంలో పలు ప్రాంతాల్లో పేలుళ్లకు కుట్ర పన్నాడని విచారణలో గుర్తించారు. హత్య, హత్యాయత్నం, దోపిడీ తదితర 17 కేసులు అతనిపై ఉన్నాయి. కారాగారం నుంచి బెయిలు తీసుకుని మళ్లీ విచారణకు హాజరు కాకుండా తప్పించుకుని తిరుగుతున్నాడు. బెయిలు రద్దు కావడంతో ఎన్ఐఏ అధికారులు కార్యాచరణ చేపట్టి అతణ్ని అరెస్టు చేసి, పరప్పన అగ్రహార కారాగారానికి తరలించారు.

'కామెడీ కిలాడిగలు'పై వ్యాజ్యం

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : ఒక చానల్‌లో ప్రసారమవుతున్న 'కామెడీ కిలాడిగలు' అనే కార్యక్రమంలో మహాభారతంలోని పాత్రలు, హిందూ దేవతలను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని ఆ కార్యక్రమం దర్శకుడు కె.అనిల్ కుమార్, ప్రతినిధి దీపక్ శ్రీరాములు, న్యాయ నిర్ణేతలకు జస్టిస్ ఎం.నాగప్రసన్న తాఖీదులు జారీ చేశారు. తమపై సుబ్రహ్మణ్యపుర ఠాణాలో నమోదైన కేసును రద్దు చేయాలని కోరుతూ, దర్శకుడు, సంస్థ ప్రతినిధులు వేసుకున్న అర్జీని విచారణకు స్వీకరించారు. తదుపరి విచారణను ఫిబ్రవరి 27కు వాయిదా వేసి, అప్పటి వరకు వారిపై బలవంతపు చర్యలు తీసుకోవద్దని న్యాయమూర్తి పోలీసులను ఆదేశించారు.

పరీక్ష కేంద్రాల చుట్టూ నిషేధాజ్ఞలు

బళ్లారి, న్యూస్‌టుడే: వివిధ ఉద్యోగాల నియామకాలకు బళ్లారిలో ఆదివారం పరీక్ష నిర్వహిస్తున్నారు. కర్ణాటక పరీక్ష ప్రాధికార ఆధ్వర్యంలో నగరంలోని 11 పరీక్ష కేంద్రాల్లో ఆదివారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.30వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు ఈ పరీక్ష జరుగుతుంది. పరీక్ష కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో నిషేధాజ్ఞలు విధించినట్లు జిల్లా పాలనాధికారి కె.నాగేంద్ర ప్రసాద్ తెలిపారు.

చిన్నస్వామి.. పెద్ద భూమిక!

● క్రికెటర్లకు స్వర్గధామం ● అర్ధశతాబ్ద చరిత సొంతం

క్రికెట్ బంతి గిర్రున తిరిగిందంటే.. 'చిన్నస్వామి' ప్రాంగణం కిక్కిరిసి పోవాల్సిందే (పాతచిత్రం)

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : ప్రపంచస్థాయి అత్యుత్తమ క్రికెట్ పోటీలకు వేదికగా పేరొందిన బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం.. 50 సంవత్సరాల వైభవానికి దర్పణం! ఇక్కడ తొలి అంతర్జాతీయ టెస్ట్ పందెం నేపథ్యాన్ని తీసుకుని వేడుకలకు కర్ణాటక క్రికెట్ సంఘం నూతన అధ్యక్షుడు వెంకటేశ్‌ప్రసాద్ ఇటీవలే శ్రీకారం చుట్టడం తెలిసిందే. బెంగళూరు కబ్బన్ ఉద్యానవన మార్గంలో విరాజిల్లుతోన్న ఈ మైదానం అద్భుత నిర్మాణానికి దర్పణం. టెస్ట్, వన్డే, టీ-20, ఫస్ట్‌గ్రేడ్ పోటీలెన్నో ఇక్కడ నిర్వహించారు. అంతర్జాతీయ క్రికెటర్లు లెక్కలేనన్ని రికార్డులు నెలకొల్పడానికి 'చిన్నస్వామి' ఆలంబనగా నిలిచింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టుకు ఇది పుట్టినిల్లు!

● ఈ మైదాన నిర్మాణానికి 1969లో పునాది వేయగా 1970లో నిర్మాణానికి నోచుకొంది. 1972-73లో తొలిసారి ఫస్ట్‌గ్రేడ్ క్రికెట్ పోటీకు వినియోగించారు. మండ్య న్యాయవాది, మైసూరు క్రికెట్ సంఘం వ్యవస్థాపకుడు ఎం.చిన్నస్వామి పేరే ఈ మైదానానికి పెట్టారు. 1977-1980 మధ్య ఆయన భారత క్రికెట్ నియంత్రణ మండలి అధ్యక్షుడిగా పనిచేయడం ప్రస్తావనార్హం.

● 1974 నవంబరు 22న తొలి టెస్ట్ పోటీకి 'చిన్నస్వామి' వేదికగా మారింది. భారత్- వెస్టిండీస్ తలపడ్డాయి. నాటి భారత్ జట్టు సారథి. మన్సూర్ అలీఖాన్ పటౌడీ. విండీస్ బ్యాట్స్‌మెన్ వివియన్ రిచర్డ్స్, గార్డెన్ గ్రీనిడ్జ్‌కు తొలి టెస్ట్ ఇదే. భారత్ ఓటమి చవిచూసినా.. జట్టు సభ్యులుగా కన్నడిగులు జి.ఆర్.విశ్వనాథ్, బ్రిజేష్‌పటేల్, బీఎస్ ప్రసన్న, బి.ఎస్.చంద్రశేఖర్ పాల్గొన్నారు. 1982లో భారత- శ్రీలంక జట్ల మధ్య తొలి ఒక రోజు అంతర్జాతీయ పోటీలో ఆతిథ్య జట్టు భారీ విజయం దక్కించుకోవడం ఓ అద్భుతం!

● పేరొందిన భారత్ ఆటగాళ్లు సునీల్ గావాస్కర్, జి.ఆర్.విశ్వనాథ్, బీఎస్ ప్రసన్న, బి.ఎస్.చంద్రశేఖర్, బ్రిజేష్‌పటేల్, జావగల్ శ్రీనాథ్, అనిల్‌కుంబ్లే, రాహుల్ ద్రావిడ్, వెంకటేశ్‌ప్రసాద్, దొడ్డ గణేశ్ తదితరుల ఆటకు మెరుగులు పెట్టింది చిన్నస్వామి వేదికే. తొలి టెస్ట్ పోటీలో విదేశీ ఆటగాళ్లు రాయ్ ఫ్రెడ్రిక్స్, ఆండీ రాబర్ట్స్, ల్యాన్స్ గిబ్స్ వంటి స్టార్ ఆటగాళ్లు ఆడింది ఇక్కడే. 2004లో ఆస్ట్రేలియా ఆటగాడు మైఖేల్ క్లార్క్ 151 పరుగులు సాధించి శతకవీరుడిగా రికార్డు సాధించడం ఓ ఘనత.

ఇంకా.. ఎన్నెన్నో!

● దీప కాంతులు: 1996లో విల్స్ ప్రపంచకప్ పోటీల నేపథ్యంలో చిన్నస్వామి మైదానంలో తొలిసారిగా దీపకాంతుల ఏర్పాట్లు చేశారు. ఈ వాతావరణంలోనే ప్రపంచకప్ పోటీల్లో భాగంగా క్వార్టర్ ఫైనల్స్‌లో భారత జట్టు.. పాక్‌పై 39 పరుగుల తేడాతో గెలుపొందింది. 2007 భారత-పాక్ మధ్య మూడో టెస్ట్‌లో సౌరవ్‌గంగూలీ, యువరాజ్‌సింగ్ భాగస్వామ్యంలో 300 పరుగుల రికార్డు నమోదైంది.

● అకాడమీ స్థాపన : 2000లో బీసీసీఐ బెంగళూరులో జాతీయ క్రికెట్ అకాడమీకి కేంద్రంగా ఎంచుకొంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ పోటీల నిర్వహణకు చిన్నస్వామి మైదానం ఆర్‌సీబీ జట్టుకు హోం గ్రౌండ్ కావడంతో ఈ మైదానమంతా ఎరుపు, పసుపు రంగులతో ముస్తాబు చేశారు. 1996లో భారతలో జరిగిన తొలి మిస్ వరల్డ్ పోటీలకు ఈ మైదానమే వేదిక!

● నీరొస్తే ఉఫ్ : ప్రత్యేక సాంకేతిక ఏర్పాట్ల కారణంగా ఈ మైదానంలో వానొచ్చినా పిచ్ తడవదు. వర్షం వచ్చిన వెంటనే క్షణాల్లో మూడు లక్షల లీటర్ల వాననీటిని తొలగించేలా గొట్టాలు, పంఖాలు అమర్చారు.

● చేదు ఘటన : ఐపీఎల్ క్రికెట్ పోటీలో విజేతగా నిల్చిన ఆర్‌సీబీ జట్టు విజయోత్సవాల సందర్భంగా ఈ స్టేడియం ముంగిట తొక్కిసలాటలో 11 మంది మృతి చెందారు. ఈ కారణంగా ఐసీసీ మహిళల ప్రపంచకప్ పోటీలు ముంబయిలో నిర్వహించారు. ఏడాదిగా ఇక్కడ అంతర్జాతీయ పోటీలు నిర్వహించలేదు. కొత్త కార్యవర్గ కృషితో త్వరలోనే పూర్వవైభవం వస్తుందని క్రికెట్ అభిమానులు ఎదురు చూస్తున్నారు.

చిన్నస్వామి వేదికగా సీనియర్ క్రికెటర్లు అనిల్‌కుంబ్లే, శాంతరంగస్వామి, రాహుల్‌ద్రావిడ్‌లకు సత్కారం (పాతచిత్రం)

బీజేవైఎం కార్యకర్తల అరెస్టు

శివమొగ్గ, న్యూస్‌టుడే : జిల్లా కాంగ్రెస్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించిన భాజపా యువ మోర్చా కార్యకర్తలను శివమొగ్గ నగర పోలీసులు అరెస్టు చేశారు. లోక్‌సభలో విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇటీవల ఓ అంతర్జాతీయ వేదికపై భారతదేశం పరువు, ప్రతిష్ఠలను వేలం వేస్తున్నారని ఆరోపిస్తూ టి.శీనప్ప శెట్టి కూడలిలో కార్యకర్తలు ధర్నా చేశారు. అక్కడి నుంచి బాలరాజ అరసు మార్గం నుంచి పార్కు లేఅవుట్‌లోని కాంగ్రెస్ కార్యాలయం సమీపానికి చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన బ్యారికేడ్లను తొలగించి ముందుకు వస్తున్న కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. ఠాణాకు తీసుకువెళ్లి కొంత సమయం అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై వారిని విడిచి పెట్టారు.

'నిందితులకు సీఐ మద్దతు'

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : న్యాయ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థి రేవంత్‌ను 2024లో హత్య చేసిన కేసులో నిందితులను వర్తూరు సీఐ రక్షిస్తున్నాడని మృతుని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ కేసులో ఇప్పటి వరకు అభియోగపత్రాన్ని దాఖలు చేయకపోవడంతో నిందితులు అందరూ బెయిలుపై బయటకు వచ్చారని రేవంత్ కుటుంబ సభ్యులు ఆక్రోశించారు. తమ కుటుంబానికి, సాక్షులకు భద్రత కల్పించే విషయంలోనూ సీఐ యోగానంద్ నిర్లక్ష్యంగా వ్యవహరించారని తెలిపారు. దీనిపై కొత్వాలుకు ఫిర్యాదు చేసి, న్యాయపోరాటం కొనసాగిస్తామని చెప్పారు.

డీకే అభినందన

అంతర్జాతీయ నాజూకు నీటి నిర్వహణ ఐదో వినిమయ సలహా సమితి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు భారతదేశం నుంచి ఎంపికైన ఏకైక ప్రతినిధి- బెంగళూరు జలమండలి అధ్యక్షుడు డాక్టర్ రామ్‌ప్రసాత్ మనోహర్ శనివారం సదాశివనగరలో ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన సాధనలను డీకే మెచ్చుకున్నారు. స్మార్ట్ వాటర్ నెట్‌వర్క్ ఫోరం పనితీరును తెలుసుకుని.. డీకే అభినందనలు తెలిపారు.

- న్యూస్‌టుడే, యశ్వంతపుర

అసహనం.. కట్టలు తెగుతోంది

నిత్యం కిక్కిరిసిపోయే రహదారులపై పెరిగిపోతున్న ప్రజల అసహనం

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : ఒక ఏడాది సమయంలో నగరంలో రోడ్ రేజ్ కేసులు మూడురెట్లు పెరిగాయి. గత 45 రోజుల్లో బెంగళూరు తూర్పు, వైట్‌ఫీల్డ్, దక్షిణ, ఆగ్నేయం, ఈశాన్య విభాగాల్లో 11 రోడ్ రేజ్ కేసులు నమోదయ్యాయి. రోజుకు సగటున పాతిక ఘటనలు జరుగుతుండగా, వాటిలో కొందరు మాత్రమే కొట్టుకుని పోలీసు ఠాణాల వరకు వెళుతున్నారు. వాహన రద్దీలో సమయానికి కార్యాలయానికి, విధులకు హాజరు కావాలన్న ఆత్రుతతో ప్రమాదాలు, దూషణలకు పాల్పడుతున్నారని ఆయా ఘటనలు తేటతెల్లం చేశాయి. కొన్ని సందర్భాల్లో తమ కార్లను బైకులపై నడిపి హత్యకు పాల్పడడం, వారిపై దాడికి దిగడం, గాయపరచడం పోలీసు ఠాణాలో ఫిర్యాదులు, కోర్టు మెట్లెక్కుతున్న ఘటనలు నానాటికీ తీవ్రం కావడం ఆందోళన కలిగించే అంశమే.

ఉర్రూతలూగించిన సంగీత కచేరి

సంగీత కచేరీలో బేగం పర్వీన్ సుల్తాన్

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : ఉద్యాన నగర వాసులను హిందుస్తానీ సంగీత కళాకారిణి బేగం పర్వీన్ సుల్తాన్ విశేషంగా ఆకట్టుకున్నారు. శుక్రవారం రాత్రి నగరంలోని ఉడుప ప్రతిష్ఠాన్ ఆధ్వర్యంలో వయ్యాలికావల్ చౌడయ్యా స్మారక కళామందిరంలో ఆమె సంగీత విభావరి ప్రారంభించారు. కిక్కిరిసిన కళాహృదయులను సంగీతాలాపన మైమరచేలా చేసింది. పండిట్ డాక్టర్ రవీంద్ర కాటోట (హార్మోనియం), ఓజస్ ఆద్య (తబలా) పక్కవాద్య సహకారం గానకచేరీకి మరింత ఊపునిచ్చింది. ఇదే వేదికపై పుర్బయన్ ఛటర్జీ సితార్ వాదనకు ఓజస్ ఆద్య తబలా సహకారం అందించారు. కార్యక్రమంలో కళారంగ ప్రముఖులు గిరిధర ఉడుప, సంధ్యా ఉడుప, సుకన్యా రామ్ గోపాల్, విద్వాన్ మైసూరు నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

Vedhiamruth మీ ఇంటి వద్ద నుండి పార్ట్/ ఫుల్‌టైం చేస్తూ అధిక ఆదాయం అందరూ అర్హులే వీక్లీ 5వేలు - 10 వేలు సంపాదించు అవకాశం ✆ 9515706838

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మబడలదినూరు సంప్ర: 9999955545.

LAND FOR SALE

సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా - 15 ఎకరాల కొబ్బరి తోట, 2 బోర్లు, డ్రిప్, NH-16 కి దగ్గరలో, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సంప్రదించవలసిన కాంటాక్ట్ నెంబర్: 9704322999, 7337228262.

JOBS

విజయవాడ అన్నదానంలో శాకాహార వంటచేయుటకు అనుభవంగల వంటమేస్త్రీ కావలెను. హిందువులు మాత్రమే. వంటసమయం: 5AM to 7PM ✆ 9100427894

SECURITY GUARDS

Gunman (Ex. Servicemen) Urgently Wanted for Jewellery Mall at Ballari City. Gun & Gun Licence, PVC also. must 12 hours Duty. Rs. 43,000/-+PF+ESI. Age below 55 Years. Ph.: 7893197794, 8297910885.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమర్‌నాథ్, జూన్‌లో కైలాష్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా వారిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

యువకుడి బలవన్మరణం

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : మాజీ ముఖ్యమంత్రి, గదగ లోక్‌సభ సభ్యుడు బసవరాజ బొమ్మై వద్ద వ్యక్తిగత కార్యదర్శిగా సేవలు అందిస్తున్న చంద్రు అనే ఉద్యోగి కుమారుడు హేమంత్ (20) ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆర్ఎంవీ రెండో స్టేజ్‌లోని నివాసంలో తన గదిలో ఫ్యానుకు ఉరి వేసుకున్నాడని శనివారం వేకువ జామున గుర్తించారు. ఆత్మహత్యకు కారణాలను గుర్తిస్తామని అధికారులు వెల్లడించారు.

శిక్షను మార్చిన హైకోర్టు

ధార్వాడ, న్యూస్‌టుడే : ఏటీఎం కార్డును దొంగిలించి, దానిపై రాసిన పిన్ నంబరు ఆధారంగా నగదు దొంగిలించిన ఇద్దరు నిందితులకు శిక్షను, జరిమానా మొత్తాన్ని మార్చుతూ జస్టిస్ వి.శ్రీశానంద ఆదేశాలు జారీ చేశారు. బిహారుకు చెందిన సహదేవ ప్రసాద్, జయభద్రకుమార్‌లకు తలా మూడేళ్ల కారాగార శిక్ష, రూ.30 వేల జరిమానా విధిస్తూ దిగువ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకు 41 రోజులు వారిద్దరూ కారాగారంలో ఉండడంతో, మిగిలిన కాలానికి శిక్షను రద్దు చేశారు. జరిమానా మొత్తాన్ని మాత్రం రూ.2 లక్షలకు పెంచారు. దిగువ న్యాయస్థానం ముందు జరిమానా మొత్తాన్ని డిపాజిట్ చేసిన అనంతరం శిక్ష రద్దవుతుందని న్యాయమూర్తి ప్రకటించారు.

పోలీసులకు 'న్యాయ' తాఖీదులు

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : నాలుగేళ్ల నుంచి కారాగారంలో ఉన్న నిందితుడ్ని న్యాయస్థానం ముందు హాజరు పరచని అధికారులు, హెచ్ఏఎల్ ఠాణా పోలీసుల తీరుపై ఉన్నత న్యాయస్థానం అసంతృప్తి వ్యక్తం చేసింది. నగరానికి చెందిన ఇమ్రాన్ అలియాస్ కుళ్ల వేసుకున్న అర్జీని జస్టిస్ ఎం.నాగప్రసన్న విచారణ చేపట్టారు. తనను మూడేళ్లలో ఒక్కసారి కూడా వీడియో కాన్ఫరెన్సు లేదా న్యాయస్థానం ముందు హాజరు పరచలేదని అతను అర్జీలో వాపోయాడు. నాలుగేళ్లలో కారాగారంలో ఉండగా, రెండుార్లు మాత్రమే కోర్టుకు తీసుకువచ్చారని బాధితుడు అర్జీలో పేర్కొన్నాడు. శనివారం అతన్ని కోర్టు ముందు హాజరు పరచాలని, కారాగారం అధికారులు, వైట్‌ఫీల్డ్ విభాగం డీసీపీ, ఇతర అధికారులు తన ముందు హాజరు కావాలని న్యాయమూర్తి ఆదేశించారు.

సఫారీకి రైతుల అడ్డు

చామరాజనగర, న్యూస్‌టుడే : గుండ్లుపేట తాలూకా బండీపుర మేలుకామనహళ్లి కేంద్రం వద్ద ధర్నాకు దిగిన రైతులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బండీపురలో తిరిగి పులుల సఫారీని ప్రారంభించకూడదన్న డిమాండ్‌తో కార్యాలయాన్ని చుట్టుముట్టిన రైతులను బేగూరు, తెరకణాంబి ఠాణాలకు తరలించారు. కొంత సమయం అనంతరం ఠాణా బెయిలుపై వారిని విడిచి పెట్టారు. సఫారీ ప్రారంభిస్తే వన్యప్రాణులు గ్రామాల్లోకి వస్తాయని రైతు నాయకులు హొన్నూరు ప్రకాశ్, రవి కిరణ్ ఆరోపించారు.

పులికి ఉచ్చు..

బిళిగిరి రంగనాథ స్వామి పులుల సంరక్షణ ప్రదేశం పరిధి కొళ్లేగాల వన్యజీవి వలయం గుండాల్ జలాలయం వద్ద అనుమానాస్పదంగా మరణించిన పులి కేసులో సంబంధించి కుమార్ అనే వ్యక్తిని పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. కొళ్లేగాల తాలూకా కొంగరహళ్లికి చెందిన కుమార్ వేసిన ఉచ్చు నుంచి తప్పించుకునే ప్రయత్నంలో జలాశయంలో పడి ఐదేళ్ల మగ పులి మరణించింది. దర్యాప్తు పూర్తి చేసి నిందితుడ్ని అరెస్టు చేశామని పోలీసులు తెలిపారు.

తప్పు చేస్తే సభ్యత్వం రద్దు

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : తమ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని ప్రశ్నిస్తూ గదగ-బేటగేరి మునిసిపాలిటీ సభ్యులు ఉషా మహేశ్ దాసర, అనిల్‌ఎం అబ్బిగేరి, గుళ్లప్ప ముషిగేరి ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ప్రజల భూమిని కబ్జా చేయడం, పుర కమిషనర్ సంతకాన్ని నకలు చేసి తప్పుడు నిర్ణయాలకు సంబంధించిన పత్రాలను సృష్టించిన ఆరోపణలు వారిపై ఉన్నాయి. ఈ నేపథ్యంలో వారి సభ్యత్వాన్ని రద్దు చేయడంలో ఎటువంటి తప్పు లేదని పేర్కొన్న న్యాయస్థానం, వారు వేసుకున్న అర్జీలను తోసిపుచ్చింది.

ఎమ్మెల్యే మంజునాథ్ ఆక్రోశం

కోలారు, న్యూస్‌టుడే : ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశంలో మొదటి మినీ హెలికాప్టర్ నిర్మాణ కేంద్రాన్ని ఫిబ్రవరి 17న ప్రారంభించారు. దానికి విద్యుత్తు సరఫరాను నిలిపివేయాలని ఎమ్మెల్యే కొత్తూరు మంజునాథ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేమగల్ పట్టణ పంచాయతీ సభలో ఆయన శనివారం మాట్లాడుతూ, ప్రారంభోత్సవానికి స్థానికులు, చట్టసభ ప్రతినిధులను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. వేమగల్ పట్టణ పంచాయతీ అధ్యక్షుడినీ ఆ కార్యక్రమానికి ఆహ్వానించలేదన్నారు. స్థానిక పారిశ్రామికవాడకు ప్రత్యేకంగా విద్యుత్తు ఫీడర్ వ్యవస్థను చేయకుండా, వేమగల్ నుంచి ఆ పరిశ్రమకు విద్యుత్తును ఎందుకు సరఫరా చేయాలని ప్రశ్నించారు.

ఉగ్ర ఆచూకీ దొరికేనా?

జాతీయ దర్యాప్తు సంస్థ విడుదల చేసిన పోస్టరు

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : లష్కరే తోయిబా గ్రూపుతో పాటు, ఇప్పటికే దొరికిపోయి కారాగారంలో ఉన్న అనుమానిత తీవ్రవాదులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందిస్తూ, పరారీలో ఉన్న మాస్టర్ మైండ్ జునైద్ అహ్మద్ (33) వివరాలు చెప్పిన వారికి రూ.5 లక్షల నగదు బహుమతి ఇస్తామని జాతీయ దర్యాప్తు సంస్థ ప్రకటించింది. జునైద్ అహ్మద్ తల్లి అనీస్ ఫాతిమా, ఏఎస్సై చాంద్ పాషా, పరప్పన అగ్రహార కారాగారంలో వైద్యుడు డాక్టర్ నాగరాజ్‌ను ఎన్ఐఏ అధికారులు అరెస్టు చేసి, విచారణ పూర్తి చేసి ఇప్పటికే న్యాయస్థానంలో అభియోగ పత్రాన్ని దాఖలు చేశారు. బెంగళూరులో పేలుళ్లకు 2023లో అనుమానిత తీవ్రవాదులు పన్నిన కుట్రను పోలీసులు ఛేదించారు. ఆ సమయంలో కొందరిని అరెస్టు చేయగా, జునైద్ పోలీసులకు దొరక్కుండా తప్పించుకున్నాడు. బెంగళూరులో 2008లో జరిగిన వరుస పేలుళ్ల ఘటనకు సూత్రధారి టి.నసీర్‌ను కారాగారం నుంచి కోర్టుకు తీసుకువచ్చే మార్గంలో తప్పించేందుకు కూడా జునైద్ విఫలయత్నం చేశాడని ఎన్ఐఏ అధికారులు తెలిపారు. అతని జాడ తెలిపిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎన్ఐఏ అధికారులు హామీ ఇచ్చారు.

కృత్రిమ మేధతో ఉపయోగాలెన్నో

సదస్సు ప్రారంభ కార్యక్రమంలో నిర్మలానందనాథ స్వామితో న్యాయవాదులు, జస్టిస్ గోపాలగౌడ, డాక్టర్ సీఎన్ మంజునాథ్ తదితరులు

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే: న్యాయ విభాగంలో కృత్రిమ మేధస్సును అలవర్చుకోవడం ద్వారా కేసులను వేగంగా విశ్లేషించుకుని, వాదనలు వినిపించేందుకు, త్వరగా న్యాయం ఇప్పించేందుకు అవకాశం ఉంటుందని జస్టిస్ గోపాలగౌడ పేర్కొన్నారు. ఓమిలోస్ ఏఐ సొల్యూషన్స్ ఫర్ యూ సంస్థ కృత్రిమ మేధస్సుతో పని చేసే మూడు కొత్త మొబైల్ యాప్‌లను, ఆదిచుంచనగిరి మఠాధిపతి నిర్మలానందనాథ స్వామి, న్యాయవాదుల సంఘం ప్రతినిధులతో కలిసి శనివారం విడుదల చేసి మాట్లాడారు. వకీల్స్ ఏఐ, లీగల్ స్నాప్ డాట్ ఇన్ఫో, అడ్వకేట్ ఎక్స్.ఐఓ యాప్‌లతో ప్రయోజనాలను ముందుగా విశ్లేషించుకోవాలని సూచించారు. కృత్రిమ మేధస్సు, కృత్రిమమైనదే అయినప్పటికీ, దాని నుంచి కావలసినంత మేర, అవసరమైన చోట సహకారాన్ని పొందడంలో తప్పేమీ లేదన్నారు. చట్టాలలో మానవీయత, పేదలకు త్వరితగతిన న్యాయం అందించేందుకు సమాజ వ్యవస్థలలో మార్పు అవసరం ఉందన్నారు. లంచాలు తీసుకుని తీర్పులు ఇవ్వడంతో పాటు, శ్రీమంతులకు, పేదలకు, కులాలకు ఆధారంగా తీర్పులు ఇవ్వడం కూడా అవినీతేనని పేర్కొన్నారు. కుటుంబ వారసత్వాలు రాజకీయాలకే కాకుండా న్యాయరంగానికి కూడా విస్తరించినట్లు చెప్పారు. ఆదిచుంచనగిరి మఠాధిపతి నిర్మలానందనాథ స్వామి, బెంగళూరు గ్రామీణ లోక్‌సభ సభ్యుడు డాక్టర్ సీఎన్ మంజునాథ్, ఓమిలోస్ సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు సురేశ్ జయరామ్, వందే భారతం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బిజ్జవార లోకేశ్, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు వివేక్ సుబ్బారెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

యతీంద్రపై ప్రతాప్ నిప్పులు

మైసూరు, న్యూస్‌టుడే : మీ నాన్న ముఖ్యమంత్రి కాకపోతే, నువ్వు ఎవరని ప్రపంచానికి తెలిసి ఉండేది కాదని ఎమ్మెల్సీ యతీంద్రను ఉద్దేశించి మాజీ ఎంపీ ప్రతాపసింహ వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీగా ఉంటూ మ్యాట్రిక్ ల్యాబ్ పేరిట నగదు దోచుకుంటున్నావని, బదిలీలు చేయించేందుకు పెద్ద మొత్తంలో నగదు వసూళ్లకు పాల్పడుతున్నావని ఆరోపించారు. మీ నాన్న కూడా గతంలో ఎన్నికల్లో ఓడిపోయారని గుర్తు చేశారు. నేను కూడా ఈసారి మైసూరు నుంచి అసెంబ్లీకి పోటీ చేసి గెలిచి వచ్చి మాట్లాడతానంటూ యతీంద్రను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. సిద్ధరామయ్యకు సత్తా ఉంటే.. మైసూరులో పోటీ చేస్తారా? అని సవాల్ విసిరారు.

మాదప్ప కొండదారిలో చిరుత

కెమెరాకు చిక్కిన చిరుత

చామరాజనగర, న్యూస్‌టుడే : మలె మహదేశ్వర కొండపైకి వెళ్లే మార్గంలోని అడ్డుగోడపై ఒక చిరుత తిరుగుతున్నట్లు అక్కడ ఏర్పాటు చేసిన కెమెరాలో రికార్డయింది. తాళబెట్ట నుంచి మహదేశ్వర బెట్టపైకి కారులో వెళుతున్న భక్తులు ఈ చిరుతను గుర్తించి, తమ చరవాణి కెమెరాతో చిత్రీకరించారు. గత పదిహేను రోజుల్లో తాళబెట్ట పరిధిలో ఇద్దరిపై చిరుత దాడి చేసి తీవ్రంగా గాయపరచింది. దాన్ని పట్టుకునేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు. మరో వైపు గుండ్లుపేట సమీపంలోని మనగళ్లి గ్రామంలోని పొలంలో ఉంచిన బోనులో మూడేళ్ల చిరుత పడింది. ఇటీవల రెండు దూడలు, పెంపుడు కుక్కలపై చిరుత దాడి చేసి చంపిన నేపథ్యంలో బోనులను ఏర్పాటు చేశారు. దాన్ని త్వరలో గుండ్లుపేట విభాగం పులుల సంరక్షణ విభాగంలో విడిచి పెడతామని డీఆర్ఎఫ్ఓ శివకుమార్ తెలిపారు.

చిత్తాపురలో ఘర్షణలు

కలబురగి, న్యూస్‌టుడే : శివాజీ మహారాజు జయంతి వేడుకల సమయంలో బాగలకోటెలో జరిగిన ఘర్షణలు చల్లారకుండానే చిత్తాపుర తాలేకా రావూరు గ్రామంలోనూ గొడవలు ప్రారంభమయ్యాయి. రావూరు గ్రామం గోకుల నగరలో శివాజీమహారాజు ఫొటో పెట్టుకుని జయంతిని ఆచరిస్తూ, డీజేతో డ్యాన్స్ చేస్తున్న యువకులపై స్థానిక యువకులు కొందరు రాళ్లతో దాడి చేశారు. దాడిలో నలుగురు యువకులు గాయపడ్డారు. స్థానిక పెద్దలు ఇరు వర్గాలకు చెందిన యువతతో మాట్లాడి గొడవ పెద్దది కాకుండా అడ్డుకున్నారు. వాడి ఠాణా పోలీసులు స్వయం ప్రేరితంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఉచితంపై అనుచిత వ్యాఖ్యలు

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే: 'శక్తి' పథకం అమలులోకి వచ్చినప్పటి నుంచి ఆధార్ కార్డు చూపించి బస్సులు ఎక్కే మహిళలు, యువతుల సంఖ్య ఎక్కువైంది. చెన్నపట్టణ నుంచి బెంగళూరుకు వస్తున్న బీఎంటీసీ బస్సు ఒకటి మహిళలతో కిక్కిరిసిపోయింది. ఈ సమయంలో 'బస్సులో ప్రయాణం ఉచితమని వస్తున్నారా? ఊళ్లు తిరగడమే మీ పనా? ఇంట్లో వారికి ఎవరు వండిపెడతారు? ఈ ప్రభుత్వానికి పని లేదనుకుంటే.. మీకూ పని లేకుండా పోయిందా' అని కండెక్టరు మహిళా ప్రయాణికులను దూషించాడు. దీన్ని ప్రశ్నించిన కొందరు మహిళలను కెంగేరి వద్ద బలవంతంగా కిందకు దించి వెళ్లిపోయాడు. ఆ మహిళల ఫిర్యాదుతో కెంగేరి ఠాణా పోలీసులు ఆ కండెక్టరుపై కేసు నమోదు చేసుకున్నారు.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	65
క్యారెట్-	55
బీరకాయలు-	55
క్యాబేజీ-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	55
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	115
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	35
టమాటా(సాధారణ)-	25
గుమ్మడి-	30
ఆలుగడ్డ-	35
ఉల్లి(మేలురకం)-	35
ఉల్లి(సాధారణ)-	25
వెల్లుల్లి-	160
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	55
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	210

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	395
సిమ్లా ఆపిల్-	285
గ్రీన్ ఆపిల్-	345
అరటి కాయలు-	35
సపోటా-	45
పైనాపిల్-	65
బొప్పాయి-	35
ఆరంజి-	95
బత్తాయి-	55

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

విధానసౌధ, కబ్బన్ ఉద్యానాల పరిధిలో పూసిన పూలు

విరబూసిన పసుపు పూలు

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : కబ్బన్ ఉద్యానవనం, విధానసౌధ చుట్టుపక్కల ఉన్న పసుపు రంగు పుష్పాల టాబేబియా అర్జెంటియా చెట్లు విరగబూశాయి. ఈ ప్రాంతంలో ఇప్పటి వరకు పింక్ ట్రంపెట్ పుష్పాలు కొత్త శోభను ఇవ్వగా, ఇప్పుడు పసుపు రంగు పూలు పూశాయి. ఉగాది అనంతరం ఎర్రతురాయి పూలు వికసించనున్నాయి. కబ్బన్ ఉద్యానం, విధానసౌధ వద్దకు వస్తున్న పర్యాటకులు ఈ చెట్ల వద్ద స్వీయచిత్రాలు, ఫొటోలు తీసుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.

శనీశ్వరుని ఆలయంలో వార్షికోత్సవాలు

శనీశ్వరుని మూలవిగ్రహం

బెంగళూరు (శివాజీనగర), : ఆడుగోడి మెయిన్‌రోడ్డులోని శ్రీగురు శనైశ్వరస్వామి ఆలయంలో వార్షికోత్సవం, సంపూర్ణ కల్యాణోత్సవాన్ని మంగళవారం నిర్వహిస్తామని ఆలయ నిర్వహణ సమితి ప్రతినిధులు తెలిపారు. సోమవారం నుంచి ప్రారంభించే ఉత్సవాలకు మంగళవారం రాత్రి తెరపడనుంది. రెండు రోజుల్లో గణపతిపూజ, సుబ్రహ్మణ్యస్వామి పూజ, ఆదిత్యాది నవగ్రహ పూజలు, ఆంజనేయ, రంగనాథస్వామి పూజలు, అష్టావధాన సేవలు, మహా మంగళహారతి, తీర్థ ప్రసాదాల వినియోగం, అన్నసంతర్పణ ఉంటాయి. మంగళవారం సాయంత్రం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు జేష్ఠాదేవి, నీలాదేవీ సమేత శనైశ్వరునికి తిరుకల్యాణం ఉంటుందని సమితి పాలక మండలి ప్రతినిధులు తెలిపారు.

హోసూరు కబుర్లు

దక్షిణ పినాకిని తీరంలో రవిశంకర్ గురూజీ

ఉపన్యసిస్తున్న రవిశంకర్

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరు-కృష్ణగిరి జాతీయ రహదారి కామనదొడ్డి శివారు దక్షిణ పినాకిని నదీతీరంలో వెలసిన ప్రసన్న వెంకటరమణ స్వామి ఆలయ రథవీధిలో ఏర్పాటు చేసిన హిందు ధర్మ చైతన్య మహాసభకు రవిశంకర్ గురూజీ హాజరయ్యారు. ఆలయంలో స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. నిర్వాహకులు గురూజీకి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గురూజీ ప్రవచనాన్ని వినిపించారు. ఆధ్యాత్మికప్రియులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. మంగళ వాయిద్యాలు, కచేరీలు, కోలాటం, విష్ణు సహస్రనామ పారాయణ, ఆర్.ఎస్.ఎస్. ప్రచారక్ శక్తివేల్ ప్రవచనాన్ని వినిపించారు. భరతనాట్యం సభికులను అలరించింది. హోసూరు ఎమ్మెల్యే వై.ప్రకాశ్, ఆలయ కమిటీ ప్రతినిధి నారాయణస్వామి, నిర్వాహకులు పాల్గొన్నారు.

రైతులకు పరిహారం చెల్లించాలని వినతి

వినతిపత్రం అందజేస్తున్న శ్రీరామరెడ్డి, తదితరులు

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరు ప్రాంతంలో రైతు కుటుంబాల జీవనాధార వ్యవసాయ భూముల్ని రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం దారుణమని తమిళనాడు వ్యవసాయ సంఘం అధ్యక్షుడు పి.శ్రీరామరెడ్డి విమర్శించారు. ఈ మేరకు శనివారం హోసూరు సబ్‌కలెక్టర్ ఆక్రితి సేతును సంఘం సభ్యులతో కలిసి వినతిపత్రం అందజేశారు. కర్ణాటక ప్రభుత్వం ఇస్తున్న విధంగా ఇక్కడ స్వాధీనం చేసుకున్న భూములకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఘనంగా మనోహరన్ జన్మదిన వేడుకలు

మనోహరన్‌కు శుభాకాంక్షలు చెపుతున్న అభిమానులు

హోసూరు, న్యూస్‌టుడే : మాజీ ఎమ్మెల్యే, ఐ.ఎన్.టి.యు.సి. కార్మిక సంఘం జాతీయ నాయకుడు కె.ఎ. మనోహరన్ జన్మదినోత్సవాన్ని శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. కామరాజకాలనీలోని ఆయన నివాసం అభిమానులతో నిండిపోయింది. పార్టీ మాజీ అధ్యక్షుడు ఎస్.ఎ.మురళీధరన్, ప్రస్తుత అధ్యక్షుడు హరీశ్ సంపెంగి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ గురుస్వామి, వివిధ పరిశ్రమల అధికారులు, కాంగ్రెస్ మహిళా విభాగం ప్రతినిధులు సరోజ, లలిత, విడుదలై చిరుతైగళ్ జిల్లా అధ్యక్షుడు ఎం.రామచంద్రన్, మునిరత్న తదితరులు పాల్గొన్నారు. ఐ.ఎన్.టి.యు.సి. జిల్లా అధ్యక్షుడు మునిరాజ్, మిత్రబృందం విందు భోజనం ఏర్పాటు చేశారు.

బాగలూరు సీఐగా సుబ్రమణియన్



బాగలూరు, (బేరికె), న్యూస్‌టుడే : బాగలూరుకు నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా సుబ్రమణియన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన స్వస్థలం కారిమంగలం. గతంలో సేలం, తారమంగలం, ధర్మపురి, డెంకణీకోట తదితర ప్రాంతాల్లో పనిచేశారు. ఎస్సై కోటీశ్వరన్, పోలీసులు నూతన సీఐకి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో హత్యకేసులు, దోపిడీ కేసులు, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సుబ్రమణియన్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై దృష్టిసారిస్తామని, ఫిర్యాదుల ఆధారంగా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. సంఘ వ్యతిరేక శక్తులను అణచివేస్తామని, ప్రజలు సురక్షితంగా ప్రశాంతంగా ఉండేటట్లు మార్పు తెస్తామన్నారు.

నేడు కాకతీయ కమ్మ సేవాసమితి ఆత్మీయ సమావేశం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : కాకతీయ కమ్మ సేవా సమితి ఆత్మీయ సమావేశం ఆదివారం ఇక్కడ బెళ్లందూరులోని న్యూహారిజన్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు సమితి వ్యవస్థాపకుడు రామారావు గంగవరపు తెలిపారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తామని, రాష్ట్ర ఏడీజీపీ మువ్వా చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ మహిళ కమిషన్ అధ్యక్షురాలు రాయపాటి శైలజ, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, కోమటి జయరాం, సాధు దిలీప్, యలమంచిలి వాసుదేవరావు, మాజీ జిల్లాధికారి రామాంజనేయ తదితరులు హాజరవుతారని వివరించారు.

ఎండిపోతున్న మొక్కలకు నీరు

వేసవి ప్రారంభం కావడంతో ఎండిపోతున్న మొక్కలకు ట్యాంకర్ల ద్వారా నీరు పోసే కార్యక్రమాన్ని గ్రేటర్ బెంగళూరు ప్రాధికార చేపట్టింది. రహదారి డివైడర్ల మధ్యలో మొక్కలు ఉన్నాయి. ఎండలు తీవ్రమవుతుండటంతో మొక్కలు ఎండిపోతున్నాయి. ఎండిపోతున్న మొక్కలను గుర్తించిన అధికారులు ఆయా ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తున్నారు. ఎస్‌టీపీ కేంద్రాల నుంచి శుద్ధీకరించిన నీటిని మొక్కలకు సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు.

- న్యూస్‌టుడే, బెంగళూరు (బాణసవాడి)

తాగునీటి ప్రాజెక్టులు పరిశీలించిన జిల్లాధికారి

పనులను పరిశీలిస్తున్న జిల్లాధికారి శుభాకల్యాణ్, అధికారులు

పావగడ, న్యూస్‌టుడే : తుమకూరు జిల్లాధికారి శుభాకల్యాణ్ శనివారం పావగడలో పర్యటించారు. పట్టణంలో తాగునీటి పథకాల పనులను పర్యవేక్షించారు. తుంగభద్ర జలాశయం నుంచి సరఫరా అవుతున్న నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టణంలోని పంప్‌హౌస్‌ను ఆమె పరిశీలించారు. తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. పలు పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు. అధికారులు శివప్ప, రవి, మధుసూధన్, రేణుకమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రాచీన ఆభరణాల ప్రదర్శన ప్రారంభం

ఆభరణాలను ప్రదర్శిస్తున్న రూపదర్శిని

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : భూరామల్ రాజమల్ సురాన ప్రాచీన ఆభరణాల ప్రదర్శన శనివారం నగరంలోని రేస్‌రోడ్డులోని తాజ్‌వెస్ట్‌ఎండ్‌లో ప్రారంభమైంది. రాజస్థాన్ సంప్రదాయాలకు చెందిన కుందన్, మీనకరి, పోల్కియ ప్రాచీన బంగారు నగలు నమూనాలను ప్రదర్శనలో ఉంచారు. నాణ్యత, వివిధ నమూనాలు ప్రాచీనకాలంలో ఖ్యాతి పొందిన నమునాలను బెంగళూరు నగరవాసులకు పరిచయం చేసేందుకు ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు రాజమల్ సురాన తెలిపారు. అన్ని రకాల బంగారు ఆభరణాలను ప్రదర్శనలో ఉంచామని ప్రదర్శన ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8గంటల వరకు ఈనెల 22 వరకు కొనసాగుతుందని వివరించారు.

పాదచారిమార్గాల ఆక్రమణల తొలగింపు

వ్యాపార వస్తువులను తరలిస్తున్న సిబ్బంది

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : నగరంలోని వివిధ ప్రాంతాల్లో పాదచారిమార్గాల ఆక్రమణలు, వాననీటి కాలువల్లో పూడిక తొలగింపు పనులను గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) కొనసాగిస్తోంది. శనివారం నగరంలోని శాంతినగర, దొమ్మలూరు, సోమేశ్వరలేఔట్, వివేకానగర, నీలసంద్ర, కోరమంగల తదితర ప్రాంతాల్లో పనులు మొదలయ్యాయి. ప్రజలు స్వేచ్ఛగా సంచరించే విధంగా పాదచారిమార్గాలపై ఉన్న బంకులు, తోపుడుబండ్లు తదితర వ్యాపార వస్తువులను తొలగించారు. తొలగించిన వాటిని ట్రాక్టర్ల ద్వారా పాలకె కార్యాలయాలకు తరలించారు. అనంతరం వాననీటి కాలువ పూడిక తొలగించే పనులు చేపట్టారు. తొలగించిన పూడికను ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డులకు తరలించారు. ఒకేసారి రెండు పనులను చేపట్టి పూర్తి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రతి శనివారం కొన్ని ప్రదేశాలను ఎంపిక చేసుకుని శుభ్రతతో పాటు ఆక్రమణలు తొలగిస్తున్నట్లు వెల్లడించారు. పాదచారిమార్గాల ఆక్రమణలు ఎక్కువ కావడంతో వాటిపై దృష్టి సారించినట్లు చెప్పారు. ముందుగా వ్యాపారులకు నోటీసులు ఇచ్చిన తరువాతే తొలగిస్తున్నామని, రద్దీగా ఉండే ప్రదేశాల్లో ఆక్రమణల తొలగింపు పనులు ముమ్మరం చేస్తున్నట్లు అధికారులు వివరించారు.

మౌలిక సౌకర్యాలకు ప్రాధాన్యం

ఉన్నతాధికారులతో సమావేశమైన చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) పరిధిలోని ఐదు నగర పాలికెల వ్యాప్తిలో మౌలిక సౌకర్యాలను గుర్తించి అమలు చేసేందుకు పథకాలను సిద్ధం చేయాలని చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు అధికారులకు సూచించారు. శనివారం ఇక్కడ జీబీఏ కార్యాలయంలో ఆయన నగర పాలికె ఉన్నతాధికారులతో సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. వేసవిలో తాగునీటి సమస్య తెరపైకి వస్తుందని, నీటి ఎద్దడి ఉండే ప్రదేశాలను గుర్తించి జలమండలితో కలిసి నెలకొన్న సమస్యను పరిష్కరించేందుకు శ్రమించాలని సూచించారు. వాతావరణంలో వచ్చే మార్పులకు అంటువ్యాధులు వ్యాపించే అవకాశాలు ఉన్నాయని, వ్యాధులు వ్యాప్తిచెందకుండా నియంత్రించే చర్యలు చేపట్టాలని తెలిపారు. వర్షాకాలానికి రహదారులకు తారు వేయడం, కాలువల్లో పూడిక తొలగించాలని, ముంపు ప్రదేశాల్లో నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. వానాకాలంలో ముంపులకు గురికాకుండా ఇప్పటి నుంచి ముందస్తు చర్యలు చేపట్టి అమలు చేయాలని తెలిపారు. ఆస్తిపన్ను వసూళ్లలో వెనకబడి ఉన్నారని, వసూలు లక్ష్యాన్ని ఆర్థిక సంవత్సరం ప్రారంభంలోగా చేరుకోవాలన్నారు.

పోటీల్లో పాల్గొంటున్న ప్రముఖులు

సీఎం కప్ బ్యాడ్మింటన్ పోటీల ప్రారంభం

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : కర్ణాటక బ్యాడ్మింటన్ సంఘం ప్రాంగణంలో శనివారం సీఎం కప్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభమయ్యాయి. 9 డ్రీమ్స్ సంస్థ నేతృత్వంలో జరుగుతున్న ఈ పోటీల్లో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, వైద్యులు, సినీనటులు, పాత్రికేయులు పాల్గొంటున్నారు. టోర్నమెంట్‌లో ఎనిమిది జట్లు రంగంలో దిగుతున్నాయి. వీటిని రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూపు-ఏలో ఇన్‌స్పైర్ ఛాలెంజర్స్, దిఎలైట్ బ్యాడ్మింటన్ క్లబ్, ఎస్టేటిక్ అటాకర్స్, టీం కెఫే దివ్యం, గ్రూపు-బీలో కేజీఎఫ్ స్మాషర్స్, టెలికాం స్పైక్ స్ట్రైకర్స్, ఏటీఎస్ అటాకర్స్, పొర్వన్ ప్యాంథర్స్ జట్లు పాల్గొంటున్నాయి. రెండు రోజులు జరిగే ఈ పోటీల్లో 120 మంది పాల్గొంటున్నారు. తొలి పోటీలో గెలుపొందిన టెలికాం జట్టు నాయకుడు జి.జగదీశ్ మాట్లాడుతూ గాయాల కారణంగా మూడేళ్ల తర్వాత సీఎం కప్ పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. డీసీపీ జి.కె.మిథున్‌కుమార్ మాట్లాడుతూ జగదీశ్‌తో కలిసి డబుల్స్‌లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. కొద్దిసేపు దైహిక కార్యక్రమాల్లో పాల్గొంటే ఆరోగ్యానికి మంచిదని ఆయన సూచించారు.

‘మాతృభాషను నిర్లక్ష్యం చేయరాదు’

ప్రసంగిస్తున్న బసవరాజ్ కల్గుడి, తదితరులు

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : మాతృభాషా దినోత్సవ సందర్భంగా శనివారం నగరంలోని కేంద్ర సాహిత్య అకాడమీలో కన్నడ, తమిళ, మళయాళం భాషల రచయితలతో ఉపన్యాస కార్యక్రమాలను నిర్వహించారు. మహేష్ కుమార్ (కన్నడ), సుధాకరన్ (మళయాళం), రామమూర్తి (తమిళ) భాషలలో మాతృభాష యొక్క వైశిష్ట్యాన్ని వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ బసవరాజ్ మాట్లాడుతూ అన్నిభాషలను గౌరవించటం మన ధర్మమని, మాతృభాషను నిర్లక్ష్యం చేయరాదన్నారు. ప్రాథమిక విద్య మాతృభాషలోనే జరగటం శ్రేయస్కరంగా వక్కాణించారు. అతిథులను నిర్వాహక ప్రతినిధి చంద్రశేఖరరాజు స్వాగతించారు. సాహితీవేత్త మనుబళిగార అధ్యక్షత వహించారు.

జేడీఎస్‌కు కార్యకర్తలే కీలకం

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న నిఖిల్‌కుమారస్వామి, నాయకులు

తుమకూరు : అధికారం లేకున్నా పార్టీ బలోపేతానికి పాటుపడుతున్న కార్యకర్తలే పార్టీకి మూలస్తంభాలని జేడీఎస్ యువ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నిఖిల్ కుమారస్వామి స్పష్టం చేశారు. కార్యకర్తలకు రాజకీయంగా అండగా ఉంటూ వారి అభ్యున్నతికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తుమకూరు తాలూకాలోని నాగవల్లి గ్రామంలో శనివారం తుమకూరు రూరల్ నియోజకవర్గం సమావేశంలో ఆయన మాట్లాడారు. జేడీఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలను గుర్తుంచుకోవాల్సి ఉందన్నారు. పార్టీ విజయానికి కార్యకర్తలే కీలకమన్నారు. గడ్డు పరిస్థితిలోను కార్యకర్తలు పార్టీని వదలక మద్దతు తెలిపారని, వచ్చే రోజుల్లో రాష్ట్రంలో జేడీఎస్ పార్టీని అధికారంలోకి రావాలని, ఇప్పటి నుంచే పార్టీని సంఘటితం చేయాల్సి ఉందన్నారు. గతంలో తుమకూరు జిల్లాలో 11 స్థానాల్లో 9 జేడీఎస్ గెలుపొందిందని, ఇదే సాధనను 2028 ఎన్నికల్లో చూపించాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు, రాష్ట్ర వ్యాప్తంగా సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామని నిఖిల్ వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నింగప్ప, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప, చౌడారెడ్డి, మాజీ అధ్యక్షుడు అంజినప్ప, నాయకులు రామణ్ణ, ఉగ్రేస్, నాగరాజయ్య, వెంకటేశ్, యోగానందకుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన భక్తి సంగీత కచేరీ

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : తిరుమల తిరుపతి దేవస్థానం కాళికాంబ దేవస్థానంలో కళాకారిణి గీతా భత్తద్ తన శిష్య బృందంతో నిర్వహించిన భక్తి సంగీత కచేరి ఆహూతులను భక్తి పారవశ్యులను చేసింది. కళాకారిణి వాసుకి పరిమళ (వయోలిన్), విద్వాన్ నటరాజ్ (మృదంగం) వాద్య సహకారాన్ని అందించారు. సంస్థ సంచాలకుడు పి.భుజంగరావు కళాకారులను సత్కరించారు.

కోటి మొక్కలు నాటే ప్రణాళిక

సమావేశంలో పాల్గొన్న సంజయ్ బెనవాల్ తదితరులు

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : బెలవాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోటి మొక్కలు నాటేందుకు ప్రణాళిక వేసుకున్నట్లు ఫౌండేషన్ సంస్థాపకుడు సంజయ్‌బెనవాల్, ప్రగతి ఫౌండేషన్ సంస్థాపకురాలు కల్యాణమ్మ తెలిపారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి ఆరోగ్యకరమైన జీవనం, పరిశుద్ధమైనగాలి, పరిసర సంరక్షణకు కృషి చేయాలన్నారు. వృక్షాలు లేని భూమిపై జీవించేందుకు సాధ్యంకాదని, పెరుగుతున్న ఉష్ణోగ్రత, కాలుష్యంతో కూడిన గాలి, ఎండుతున్న నదులు మారుతున్న వాతావరణం ప్రకృతి వైపరీత్యాలకు సూచనలన్నారు. వచ్చే తరాల కోసం కుటుంబ సభ్యులు, స్నేహితులు, గొప్ప వ్యక్తుల పేర్లతో జన్మదినోత్సవం, వివాహ వార్షికోత్సవం, వివాహం వంటి కార్యక్రమాల్లో ఒక మొక్కను నాటాలని సూచించారు. సమావేశంలో సంస్థాన్ తత్వ సంస్థ సంస్థాపకుడు బృజాచతుర్వేది, సురక్ష ఎన్విరో సెల్యూషన్స్ ముఖ్యుడు బాల గంగాధర్, నారాయణ్‌కుడ్వ, నమ్మహళ్లి రేడియో సంస్థ సీఈవో గిరీశ్, హరితోత్సవ్ ఫోరం డైరెక్టర్ ఆరతి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సింహాశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగాల్లో వికలాంగులకు ప్రాధాన్యం

పావురాలను వదిలి పోటీలను ప్రారంభిస్తున్న మంత్రి హెబ్బాళ్కర్

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : ప్రభుత్వం భర్తీ చేసే ఉద్యోగాల్లో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నట్లు స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి లక్ష్మీహెబ్బాళ్కర్ తెలిపారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా శనివారం బెళగావిలో జరిగిన జిల్లా స్థాయి క్రీడా సాంస్కృతిక పోటీలను మంత్రి ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ శాఖల్లో ఐదుశాతం నిధులు, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఉన్నాయని, కొన్ని శాఖల్లో అమలు చేయలేదని గుర్తించామన్నారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నేతృత్వంలో సమావేశం నిర్వహించి తప్పనిసరిగా అమలు చేసేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. 7.5 కోట్ల రాష్ట్ర జనాభాలో 13 లక్షల మంది వికలాంగులు ఉన్నారన్నారు. వికలాంగులు స్వావలంబన దిశగా జీవించాలన్నదే తన ఆశయమన్నారు. ఈసారి బడ్జెట్‌లో వికలాంగుల కోసం అనేక పథకాలను అమలు చేయనున్నామని తెలిపారు. దివ్యాంగుల బాలలకు శిక్షణ నిచ్చే వారి సేవలు అపారమన్నారు. వికలాంగులు వివిధ పోటీల్లో పాల్గొన్నారు. క్రీడాశాఖ ఉప డైరెక్టర్ బి.శ్రీనివాస్, స్త్రీ, శిశు సంక్షేమ అభివృద్ధిశాఖ జిల్లా ఉప డైరెక్టర్ చేతన్‌కుమార్, జిలా అధికారులు నామదేవ్‌బిల్కర్, యోజనాధికారి సుమిత్ర అణ్ణప్పహెగ్గడే, ఏపీహెచ్ సంస్థ అధ్యక్షుడు వామనకట్టి, సంఘ సంస్థల ముఖ్యులు, వికలాంగుల పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్మశానాల రక్షణకు ప్రహరీల నిర్మాణం

పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మునిరాజు, తదితరులు

బెంగళూరు (పీణ్యాదాసరహళ్లి), న్యూస్‌టుడే : దాసరహళ్లి నియోజకవర్గం పరిధిలోని శ్మశానాల రక్షణకు ప్రహరీలను నిర్మిస్తామని దాసరహళ్లి ఎమ్మెల్యే ఎస్.మునిరాజు తెలిపారు. చొక్కసంద్ర వార్డులోని శ్మశానానికి ప్రహరీ నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. కొన్ని వార్డుల్లో ఇవి ఆక్రమణకు గురవుతున్నాయని, వాటిని కాపాడుకోవాలన్నారు. చేపట్టిన పనుల్లో నాణ్యతాప్రమాణాలు ఉండేలా చూడాలని ఇంజినీర్లను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, మంజునాథ్, హరీష్, మంజు తదితరులు పాల్గొన్నారు.

28 క్లినిక్‌లపై కేసులు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : కేపీఎంఈ చట్టాన్ని ఉల్లంఘించిన ప్రైవేట్ వైద్య సంస్థలకు వ్యతిరేకంగా బెంగళూరు నగర జిల్లాధికారులు కఠిన చర్యలు చేపట్టారు. చట్టాన్ని ఉల్లంఘించిన వైద్య క్లినిక్‌లను గుర్తించి 28 క్లినిక్‌లపై కేసులు నమోదు చేసి రూ.9.35 లక్షల జరిమానా వసూలు చేసినట్లు జిల్లాధికారి జగదీశ్ తెలిపారు. కొన్ని క్లినిక్‌లకు రూ.25వేలు, మరికొన్నింటికి రూ.50వేలు జరిమానా విధించి వసూలు చేసినట్లు తెలిపారు.

‘జాతీయ సమగ్రతను సంరక్షించాలి’

పచ్చజెండా ఊపుతున్న చేతన్, రమేశ్ తదితరులు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రగతిలో యువశక్తి పాత్ర చాలా ముఖ్యమని, జ్ఞానం, కౌశల్యంతో పాటు సమాజసేవ మనోభావం రూపొందించుకోవాలని మన్మోహన్‌సింగ్ బెంగళూరు నగర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బి.రమేశ్ తెలిపారు. విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సమైక్యత శిబిరానికి ఉపకులపతి, యువ సబలీకరణ, క్రీడాశాఖ కమిషనర్ ఆర్.చేతన్ పచ్చజెండా ఊపారు. ప్రారంభ వేడుకల్లో డొళ్లుకుణిత కళాకారులు, జానపద కళకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ అనేక జాతులు, ధర్మాలు, భాషలు, సంస్కృతుల సమ్మిళితమైన భారతదేశంలో జాతీయ సమగ్రతను సంరక్షించే బాధ్యత యువతపై ఉందన్నారు. రాష్ట్ర ఎన్.ఎస్.ఎస్ అధికారి డాక్టర్ ప్రతాప్‌లింగయ్య మాట్లాడుతూ నలభై వేలతో ప్రారంభమైన ఎన్.ఎస్.ఎస్ నేడు 45 లక్షల మంది స్వయం సేవకుల కార్యకర్తలుగా అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్లు ఎ.నవీన్‌జోసెఫ్, బి.రమేశ్‌కుడేనట్టి, ఆర్థికాధికారిణి ఎం.వి.విజయలక్ష్మి, సిండికేట్ సభ్యులు బి.ఆర్.సుప్రీత్, కె.పి.పాటీల్, ఫాదర్‌ఫ్రాన్సిస్, సంచాలకుడు హెచ్.జి.గోవిందేగౌడ పాల్గొన్నారు.

డొళ్లుకుణిత కళాకారుల ప్రదర్శన

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

కంప్యూటర్ గదిని ప్రారంభిస్తున్న గోవిందకారజోళ, తదితరులు

చిత్రదుర్గ, న్యూస్‌టుడే : కోర్టు వ్యవహారాల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వినియోగిస్తున్నారని, మారిన పరిస్థితులకు అనుగుణంగా ముందుకుసాగాలని ఎంపీ గోవిందకారజోళ పేర్కొన్నారు. శనివారం జిల్లా కోర్టులో నూతన కంప్యూటర్ గదిని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా కోర్టులు కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయని, న్యాయవాదులు అందులో పరిణితి చెందాల్సి ఉందన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి రోణ్ వాసుదేవ్ మాట్లాడుతూ త్వరలో ముందస్తు జామీను, జామీనుల కోసం ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాల్సి ఉండడంతో న్యాయవాదులు కంప్యూటర్ విద్యను అభ్యసించాలని కోరారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు సోమశేఖర్, గంగాధర్, జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు మహేశ్వరప్ప, ఉపాధ్యక్షురాలు సావిత్రమ్మ, కార్యదర్శి జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

కేసు పెట్టిందని హత్య చేశాడు

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : కుందాణ గ్రామానికి చెందిన రంజిత్ ఒక యువతి (18)ని ప్రేమించాడు. అతని ప్రేమకు యువతి తల్లి రేణుక (38) అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. అతను తీరు మార్చుకోకపోవడంతో అతనిపై కేసు పెట్టి, కారాగారానికి పంపించింది. బెయిలుపై బయటకు వచ్చిన రంజిత్, కుందాణకు తిరిగి వచ్చి రేణుకపై దాడి చేసి హత్య చేశాడు. రంజిత్‌పై ఇప్పటికే రౌడీషీటు ఉంది. పలుసార్లు కారాగారానికి వెళ్లి వచ్చాడు. ఇదే కారణంతో అతనికి తన కుమార్తెను ఇచ్చేందుకు ఆమె నిరాకరించింది. పరారీలో ఉన్న నిందితుని కోసం విశ్వనాథపురం ఠాణా పోలీసులు గాలింపు తీవ్రం చేశారు.

మరో కేసు నమోదు

కార్వార, న్యూస్‌టుడే : శివమొగ్గకు చెందిన వసంత నాయక్ అనే వ్యక్తి హత్య కేసులో కారాగారం చేరిన జ్యోతిష్యుడు కమలాకర్ భట్‌పై మరో కేసు నమోదైంది. తుంగానగరకు చెందిన ఒక బాలికపై లైంగిక దౌర్జన్యానికి పాల్పడ్డాడని సిద్ధాపుర ఠాణాలో కేసు నమోదైంది. బెయిలు కోసం భట్ ప్రయత్నాలు చేస్తుండగా, పోక్సో చట్టం కింద నమోదైన కొత్త కేసు విచారణ దానికి అడ్డంకిగా మారింది.

నిందితునికి పదేళ్ల కారాగార శిక్ష

బెళగావి, న్యూస్‌టుడే : న్యాయస్థానం ఆవరణలోనే భార్యను హత్య చేసేందుకు ప్రయత్నించిన శివప్ప నింగప్ప అడకి అనే నిందితుడిని 9వ అదనపు జిల్లా న్యాయస్థానం పదేళ్ల కఠిన కారాగార శిక్షను, రూ.25 వేల జరిమానాను విధించింది. భార్య జయమాలపై బైలహొంగల కోర్టులో 2021 అక్టోబరు 29న నిందితుడు దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన బాధితురాలిని సకాలంలో ఆసుపత్రిలో చేర్పించడంతో ప్రాణాపాయం తప్పింది. నేరం రుజువు కావడంతో నిందితునికి శిక్ష, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు.

కొద్ది గంటల్లోనే దొరికిపోయారు

ఉడుపి, న్యూస్‌టుడే : కాపు తాలూకా శంకరపుర కుర్కాలు వద్ద నడుచుకు వెళుతున్న హెలెన్ డిసౌజా అనే వృద్ధురాలి మెడ నుంచి గొలుసు తెంపుకుని పరారవుతున్న ముగ్గురు నిందితులను కొద్ది గంటల్లోనే పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.3.5 లక్షల విలువైన గొలుసు, ఒక బైకును జప్తు చేసుకున్నామని ఎస్పీ హరిరాం శంకర్ తెలిపారు. సీసీ కెమెరా ఫుటేజ్‌లను పరిశీలించి, నాకాబందీ ఏర్పాటు చేసి నిందితులను అరెస్టు చేశామని చెప్పారు.

భార్యను హత్య చేసిన భర్త

రామనగర, న్యూస్‌టుడే : భార్య ప్రవర్తనను అనుమానించి హత్య చేసిన రేణుకయ్య (25) అనే వ్యక్తిని కగ్గలిపుర ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. కుళ్లెగౌడన పాళ్యకు చెందిన రేణుకయ్య, సించన (21) భార్యాభర్తలు. శుక్రవారం రాత్రి మద్యం తాగి ఇంటికి వచ్చిన నిందితుడు, వరండాలో పడుకున్న ఆమెపై దాడి చేశాడు. కిందపడిన సించన తలపై బండరాయి వేసి హత్య చేశాడు. కొద్ది రోజులుగా ఆమె శీలాన్ని శంకిస్తూ నిందితుడు గొడవ పడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

హోంస్టే యజమానిపై కేసు

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : చిక్కమగళూరు సమీపంలోని ఒక హోంస్టేలో గీజరు నుంచి గ్యాసు లీకై రంజిత (26) అనే టెకీ మరణించింది. బెంగళూరులోని ఒక కంపెనీలో పని చేస్తున్న ఆమె తన స్నేహితురాలి ఎంగేజ్‌మెంట్‌కు 2025 అక్టోబరు 25న హోంస్టేకు వచ్చారు. స్నానాలగదిలో అపస్మారక స్థితిలో పడి ఉన్న ఆమెను చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించారు. ఈ కేసులో నాలుగు నెలల అనంతరం అల్దూరు ఠాణా పోలీసులు హోంస్టే యజమాని సుధాకర్‌పై కేసు నమోదు చేసుకున్నారు. గీజర్ నుంచి కార్బన్ మోనాక్సైడ్ ఎక్కువగా విడుదల కావడం, సరైన వెంటిలేషన్ లేకపోవడంతో ఆమె మరణించిందని వైద్యులు, నిపుణుల నివేదిక ఆధారంగా కేసు నమోదు చేసుకున్నారు.

ముగ్గురు అధికారుల అరెస్టు

మంగళూరు, న్యూస్‌టుడే : బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఉంచిన రూ.70 లక్షల విలువైన కాపర్ కేబుళ్లను దొంగిలించిన ఆరోపణలపై మంగళూరు దక్షిణ ఠాణా పోలీసులు ముగ్గురిని అరెస్టు చేశారు. సంస్థ అధికారులు, ఉద్యోగులు తన్వీర్ పాషా (50), కెకె చామి (59), డి మంజునాథ్‌లను నిందితులుగా గుర్తించారు. వీరి నుంచి రూ.2.5 లక్షల విలువైన తీగలు, రూ.10 లక్షల నగదును జప్తు చేసుకున్నారు. మిగిలిన రాగి తీగలను కొనుగోలు చేసుకున్న వారి కోసం పోలీసులు గాలింపు తీవ్రం చేశారు.

నిందితుడి అరెస్టు

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : శ్మశాన వాటిక వద్ద మాదక ద్రవ్యాలను విక్రయిస్తున్న ఆరోపణలపై సల్మాన్ అలియాస్ బండె సల్మాన్‌ను విద్యారణ్యపుర ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి రూ.3.8 లక్షల విలువైన మాదక ద్రవ్యాలు, ఒక కారు, చరవాణిని జప్తు చేసుకున్నారు. అతని నుంచి మరిన్ని వివరాలు రాబట్టేందుకు విచారణను తీవ్రం చేశారు.

వివాహం చేసుకుంటానని వంచన

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : ఒక యువతిని వివాహం చేసుకుంటానని నమ్మించి, శారీరక అవసరాలు తీర్చుకుని వంచనకు పాల్పడిన ఆరోపణలపై మునేగౌడ అనే వ్యక్తిని టీఎస్‌హళ్లి ఠాణా పోలీసులు అరెస్టు చేశాడు. నడువత్తి గ్రామానికి చెందిన యువతితో గత కొద్ది నెలలుగా నిందితుడు సహజీవనం చేశాడు. ఇప్పుడు పెళ్లి చేసుకోకుండా మొహం చాటేస్తుండడంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది.

(c) eenadu

బళ్లారి

• బళ్లారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

ఊరేగింపులో సముదాయం ప్రముఖులు

ఘనంగా శ్రీకృష్ణదేవరాయ జయంత్యుత్సవం

రాయచూరు, (మాన్వి) : స్థానిక మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయల జయంత్యుత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక వీరాంజనేయ కల్యాణ మంటపంలో మంత్రి బోసురాజు ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే ఎ.పాపిరెడ్డి మాట్లాడారు. డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి దంపతులను ఘనంగా సత్కరించారు. శ్రీకృష్ణదేవరాయలు చిత్ర పటాన్ని పట్టణంలోని వివిధ కూడళ్ల మీదుగా ఊరేగించారు. సముదాయం ప్రముఖులు, యువకులు పాల్గొన్నారు.

రైతులు పేర్లు నమోదు చేసుకోవాలి

రాయచూరు, (మాన్వి) : రైతులు సాగుచేసిన శనగ ఉత్పత్తులను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని, రైతులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని రాయచూరు టీఏపీసీఎంఎస్ సంస్కరణల సంఘం అధ్యక్షుడు జయంతరావు పతంగె సూచించారు. శుక్రవారం నుంచి రైతులు పేర్లను నమోదు చేసుకునే ప్రక్రియను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి రైతు నుంచి గరిష్ఠంగా 40 క్వింటాళ్ల శనగలను కొనుగోలు చేస్తారన్నారు. క్వింటాల్‌కు రూ.5875 ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు తప్పకుండా పేర్లను రిజిస్టర్ చేసుకోవాలని, రైతుల ఆధార్‌కార్డు, పహణి పత్రం, బ్యాంకు పాస్‌పుస్తకం, చరవాణి సంఖ్య, వేలిముద్ర సేకరణ తప్పనిసరి చేసినట్లు చెప్పారు.

అధికారుల తీరుపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం

సమావేశంలో పాల్గొన్న మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే, అధికారులు

రాయచూరు, (మాన్వి) : జిల్లా అధికారుల నిర్లక్ష్యం, వ్యవహార తీరుపై మంత్రి ఎన్.ఎస్.బోసురాజు, ఎంపీ కుమార్‌నాయక్, ఎమ్మెల్యేలు దద్దల్ బసనగౌడ, జి.కరెమ్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జిల్లా అభివృద్ధి సమన్వయ బాధ్య సమితి (దిశ) సమావేశం జరిగింది. రాయచూరు రింగ్ రోడ్డు, రైల్వే, జెజెఎం, జలధార, వ్యవసాయం, శౌచాలయాల నిర్మాణాలపై కనీస అవగాహన లేకుండా సమాధానాలు చెప్పిన అధికారులను మందలించారు. అధికారులు ఏ పని చేపట్టినా వచ్చే 50 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళికలు, ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, ఎప్పుడో 30 ఏళ్ల క్రితం చేసిన విధంగా ఇప్పుడు పనులు చేస్తే ఉపయోగం లేదన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, రైల్వే బైపాస్, అనేక రాష్ట్రాలకు ఎగుమతులు దిగుమతులు చేసేందుకు రాయచూరు మధ్య కేంద్రంగా ఉందని, దీనికి తగ్గట్టుగా పనులు జరగాలని కుమార్‌నాయక్ సూచించారు. ఏడాది క్రితం ప్రారంభించాల్సిన జేజేఎంను మరో మూడు నెలల్లో పూర్తి చేస్తామంటే ఎలా విశ్వసించాలని ఆయన నిలదీశారు. ఓడీఓపీలో వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖలు ఘోరంగా విఫలం చెందాయని, మండ్య, కోలారు, హాసన్ జిల్లాల మాదిరిగా ఇక్కడ ఎందుకు పాల ఉత్పత్తి చేయలేకపోతున్నామని ప్రశ్నించారు. వనరులు అందుబాటులో ఉన్నప్పటికీ ఎందుకు విఫలం చెందుతున్నామని మండిపడ్డారు. రైల్వే పనులకు సంబంధించి మరోసారి ప్రత్యేకంగా సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి సమగ్రంగా నివేదిక సిద్ధం చేసి కేంద్రానికి పంపాలని మంత్రి ఎన్.ఎస్.బోసురాజు సూచించారు. రాయచూరు గ్రామీణ క్షేత్ర పరిధిలో భారత్‌మాలా రహదారి వెళుతుందని, ఎక్కడా సర్వీసు రోడ్డు వేయలేదని, రైతులు పొలాలకు ఎలా వెళ్లాలని ఎమ్మెల్యే దద్దల్ బసనగౌడ ప్రశ్నించారు. సర్వీసు రోడ్డు వేయాల్సిందేనని లేకుండా నియోజకవర్గం ప్రజలతో ధర్నా చేస్తామని ఆయన హెచ్చరించారు. నీటి వనరులను గుర్తించకుండా, ట్యాంకులు నిర్మించకుండా పైపులైన్లు వేయటం వలన ఎవరికి ప్రయోజనమని ఎమ్మెల్యే ప్రశ్నించారు. నీటి ఎద్దడి ఎదురైతే జిల్లా పంచాయతీ కార్యాలయం ఎదుటే తానే స్వయంగా ఆందోళనకు దిగుతానన్నారు. తన క్షేత్రంలో పనులకు సంబంధించిన అంశాలను తన దృష్టికి అధికారులు తీసుకురాలేదన్నారు. ఈ విషయాన్ని అసెంబ్లీలో కూడా ప్రస్తావించానని దేవదుర్గ ఎమ్మెల్యే జి.కరెమ్మ తన గోడు వెళ్లగక్కారు. అధికారులు చెబుతున్నట్లు నియోజకవర్గంలో ఒక్క మరుగుదొడ్డి కూడా పూర్తి చేయలేదని, సమావేశంలో సమాచారం ఇస్తున్నారని ఆమె ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాలకు భిన్నంగా రాయచూరు రోడ్లపై బహిర్దశకు వెళ్లటం సిగ్గుచేటని, కొన్ని వార్డుల్లో తిరగలేని పరిస్థితి ఉందని ఎంపీ అన్నారు. వ్యక్తిగత, సామూహిక మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు సకాలంలో నిధులు ఇవ్వకపోవటం, నీటి వ్యవస్థను కల్పించకపోవటంతో ఈ పరిస్థితి వస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల కొరత, వైద్యుల కొరత, లీడ్ బ్యాంకు మేనేజర్ వ్యవహార తీరుపై వాడీవేడిగా చర్చ జరిగింది. పనులపై జిల్లా పంచాయతీ ముఖ్య కార్యనిర్వహణాధికారి పర్యవేక్షణ చేయాలని, ప్రభుత్వ స్థాయిలో సంప్రదింపులు నిర్వహించాలని, చేపట్టిన పనులు నిర్ణీత వ్యవధిలో పూర్తి అయ్యే విధంగా చూడాలని నాయకులు సూచించారు. జిల్లా పాలనాధికారి నితీశ్, జడ్పీ సీఈఓ ఈశ్వరకుమార్ కాందూ, ఎస్పీ అరుణాంగ్షుగిరి, దిశా సభ్యులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

భవన నిర్మాణాలకు స్థలం కొరత

శంకుస్థాపన చేస్తున్న మంత్రి బోసురాజు, నాయకులు

మాన్వి, న్యూస్‌టుడే : స్థలాల సమస్య కారణంగా ప్రభుత్వ భవనాల నిర్మాణాలు ఆలస్యమవుతున్నాయని మంత్రి ఎన్.ఎస్.బోసురాజు పేర్కొన్నారు. స్థానిక జనతా కాలనీ వద్ద స్కౌట్స్ అండ్ గైడ్స్ భవన నిర్మాణానికి మంత్రి, ఎంపీ కుమార్‌నాయక్, ఎమ్మెల్యే హంపయ్యనాయక్, స్థలదాత వి.రవిబాబుతో కలిసి భూమిపూజ చేశారు. ప్రభుత్వ స్థలాలు పట్టణ కేంద్రానికి దూరంగా ఉండటం వలన అనివార్య పరిస్థితుల్లో నిర్మించాల్సి వస్తోందన్నారు. ఉదారస్వభావంతో రవిబాబు పట్టణ నడిబొడ్డున స్థలాన్ని విరాళంగా ఇవ్వటం అభినందనీయమన్నారు. పంచ గ్యారంటీ సమితి అధ్యక్షుడు బి.కె.అమరేశప్ప, క్షేత్ర శిక్షణాధికారి చంద్రశేఖర్ దొడ్డమని, తాలూకా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సురేశ్ కురిడి, స్కౌట్స్ అండ్ గైడ్స్ అధికారులు పాల్గొన్నారు.

మహిళపై హత్యాచారం?

బెళగావి, న్యూస్‌టుడే : ముండగోడు తాలూకా కోళగి అటవీ విభాగంలో పడి ఉన్న ఒక మహిళ (36) మృతదేహాన్ని పోలీసులు శనివారం స్వాధీనపరుచుకున్నారు. ఆమెపై అత్యాచారానికి పాల్పడి, నిందితులు హత్య చేశారని అనుమానిస్తున్నారు. మరణోత్తర పరీక్షల నిమిత్తం మృతదేహాన్ని బెళగావి బిమ్స్‌కు తరలించారు. ముండగోడు గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బసనగౌడ దద్దల్

రాయచూరు, (మాన్వి) : రాయచూరు గ్రామీణ అసెంబ్లీ నియోజకవర్గం అభివృద్ధే తమ ధ్యేయమని, ఇందుకోసం శాయశక్తులా కృషి చేస్తున్నామని గ్రామీణ ఎమ్మెల్యే బసనగౌడ దద్దల్ పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గంలోని దిన్ని, గారలదిన్ని తదితర గ్రామాల్లో చేపట్టిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వామీజీలు, స్థానిక ప్రముఖులతో కలిసి ఈశ్వర దేవస్థానం గురుడ స్తంభ స్థాపన, లక్ష్మీవెంకటేశ్వర దేవస్థానం శిఖర ప్రారంభోత్సవం, ఉచిత సామూహిక వివాహాలకు హాజరయ్యారు. భక్తుల అభీష్టం మేరకు ఆలయాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. వైవాహిక జీవితంలోకి అడుగిడుతున్న కొత్త దంపతులు ఆదర్శ జీవనాన్ని సాగించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శివానందమఠం మౌనేశ్వర మహాస్వామీజీ, రాయచూరు కిల్లేమఠం రేణుకాశాంతమల్ల శివాచార్యస్వామీజీ, స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీది గూండా సంస్కృతి

నిరసన తెలుపుతున్న భాజపా నాయకులు, కార్యకర్తలు

రాయచూరు, (మాన్వి) : కాంగ్రెస్ పార్టీ గూండా సంస్కృతిని ప్రోత్సాహిస్తోందని రాయచూరు ఎమ్మెల్యే డాక్టర్ శివరాజ్ పాటిల్ ఆరోపించారు. ప్రపంచ సమ్మిట్‌లో కాంగ్రెస్ పార్టీ అనుసరించిన తీరు భారత దేశ పరువు ప్రతిష్ఠలను మంటగలిపిందని ఆరోపిస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి దేశగౌరవ మర్యాదల విషయం పట్టదనటానికి విశ్వసదస్సులో చేసుకున్న సంఘటనే నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీకి, రాహుల్‌గాంధీకి వ్యతిరేకంగా భాజపా కార్యకర్తలు నినాదాలు చేశారు.

రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యాలయంలోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించిన భాజపా నాయకులు, కార్యకర్తలను పోలీసులు నిలువరించారు. పోలీసులు, కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. యువ మోర్చా అధ్యక్షుడు వినాయక్‌రావ్, ప్రముఖులు సంతోష్ రాజ్‌గురు, రవీంద్ర జల్దార్, సిద్దనగౌడ నెలహాళ్, రాఘవేంద్ర, పి.యల్లప్ప, నాగవేణి, సులోచనా, ఆంజనేయ కడగోలు, నాగరాజ్, నరసరెడ్డి, భీమరెడ్డి, కార్తీక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యాపార ఒప్పందాల్లో ప్రధాని మోదీ రాజీ

టిప్పుకూడలి వద్ద ధర్నా చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

రాయచూరు, (మాన్వి) : దిల్లీలో జరిగిన ఏఐ సమ్మిట్ భారత్, అమెరికా వ్యాపార లావాదేవీల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాజీ పడ్డారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. శనివారం పార్టీ కార్యకర్తలు పార్టీ జాతీయ కార్యదర్శి శ్రీనివాస్ రాథోడ్ ఆధ్వర్యంలో స్థానిక టిప్పుసుల్తాన్ కూడలి వద్ద నిరసన, ధర్నా చేశారు. యువ కాంగ్రెస్ కార్యకర్తలను కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా బంధించిందని ఆరోపించారు. భాజపాకు, నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్లకార్డులు ప్రదర్శించారు. జిల్లా యువ కాంగ్రెస్ అధ్యక్షుడు మరిస్వామి గట్టు, ప్రముఖులు మహ్మద్‌షబాజ్, ఫైసల్‌ఖాన్, ఇస్మాయిల్, నిర్మల బెణ్ణె, ప్రతిభారెడ్డి, బి.మధుకుమార్, రఘు, కిశోర్, అబ్దుల్ గౌస్, రఫీ, ప్రతాప్‌రెడ్డి, సాగర్, సూరి తదితరులు పాల్గొన్నారు.

కృత్రిమ మేధతో ఉపయోగాలెన్నో

సదస్సు ప్రారంభ కార్యక్రమంలో నిర్మలానందనాథ స్వామితో న్యాయవాదులు, జస్టిస్ గోపాలగౌడ, డాక్టర్ సీఎన్ మంజునాథ్ తదితరులు

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే: న్యాయ విభాగంలో కృత్రిమ మేధస్సును అలవర్చుకోవడం ద్వారా కేసులను వేగంగా విశ్లేషించుకుని, వాదనలు వినిపించేందుకు, త్వరగా న్యాయం ఇప్పించేందుకు అవకాశం ఉంటుందని జస్టిస్ గోపాలగౌడ పేర్కొన్నారు. ఓమిలోస్ ఏఐ సొల్యూషన్స్ పర్ యూ సంస్థ కృత్రిమ మేధస్సుతో పని చేసే మూడు కొత్త మొబైల్ యాప్‌లను, ఆదిచుంచనగిరి మఠాధిపతి నిర్మలానందనాథ స్వామి, న్యాయవాదుల సంఘం ప్రతినిధులతో కలిసి శనివారం విడుదల చేసి మాట్లాడారు. వకీల్స్.ఏఐ, లీగల్ స్నాప్ డాట్ ఇన్ఫో, అడ్వకేట్ఎక్స్.ఐఓ యాప్‌లతో ప్రయోజనాలను ముందుగా విశ్లేషించుకోవాలని సూచించారు. కృత్రిమ మేధస్సు, కృత్రిమమైనదే అయినప్పటికీ, దాని నుంచి కావలసినంత మేర, అవసరమైన చోట సహకారాన్ని పొందడంలో తప్పేమీ లేదన్నారు. చట్టాల్లో మానవీయత, పేదలకు త్వరితగతిన న్యాయం అందించేందుకు సమాజ వ్యవస్థలో మార్పు అవసరం ఉందన్నారు. లంచాలు తీసుకుని తీర్పులు ఇవ్వడంతో పాటు, శ్రీమంతులకు, పేదలకు, కులాలకు ఆధారంగా తీర్పులు ఇవ్వడం కూడా అవినీతేనని పేర్కొన్నారు. కుటుంబ వారసత్వాలు రాజకీయాలకే కాకుండా న్యాయరంగానికి కూడా విస్తరించినట్లు చెప్పారు. ఆదిచుంచనగిరి మఠాధిపతి నిర్మలానందనాథ స్వామి, బెంగళూరు గ్రామీణ లోక్‌సభ సభ్యుడు డాక్టర్ సీఎన్ మంజునాథ్, ఓమిలోస్ సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు సురేశ్ జయరామ్, వందే భారతం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బిజ్జవార లోకేశ్, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు వివేక్ సుబ్బారెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

భాజపా బాటలో.. కాంగ్రెస్ నడుస్తోంది

విలేకర్లతో మాట్లాడుతున్న మహేంద్రకుమార్ మిత్ర

రాయచూరు, (మాన్వి) : రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ సమస్యను పరిష్కరించకుండా రాష్ట్ర పౌరసరఫరాల సేవలను భర్తీ చేసిన ఉద్యోగాలు అందకుండా చేస్తోందని అంబేడ్కర్ పీపుల్స్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మహేంద్రకుమార్ మిత్ర ఆరోపించారు. స్థానిక పత్రికాభవనంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. 2024 ఎన్నికల ప్రణాళికలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగా అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ నియామకాలను భర్తీ చేస్తామని చెప్పి.. ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఉద్యోగుల వయోపరిమితిని మూడేళ్లకు కుదించడం పెద్ద కుట్ర అన్నారు. భాజపా చేసిన తప్పిదాన్నే కాంగ్రెస్ పార్టీ కూడా చేస్తోందని దుయ్యబట్టారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం వేచిచూస్తున్న నిరుద్యోగులకు భత్యాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు మారుతి రావ్ పాల్గొన్నారు.

మాదప్ప కొండదారిలో చిరుత

కెమెరాకు చిక్కిన చిరుత

చామరాజనగర, న్యూస్‌టుడే : మలెమహదేశ్వర కొండపైకి వెళ్లే మార్గంలోని అడ్డ గోడపై ఒక చిరుత తిరుగుతున్నట్లు అక్కడ ఏర్పాటు చేసిన కెమెరాలో రికార్డయింది. తాళబెట్ట నుంచి మహదేశ్వర బెట్టపైకి కాలినడకన వెళుతున్న భక్తులు ఈ చిరుతను గుర్తించి, తమ చరవాణి కెమెరాతో చిత్రీకరించారు. గత పదిహేను రోజుల్లో తాళబెట్ట పరిధిలో ఇద్దరిపై చిరుత దాడి చేసి తీవ్రంగా గాయపరచింది. దాన్ని పట్టుకునేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు. మరోవైపు గుండ్లుపేట సమీపంలోని మనగళ్లి గ్రామంలోని పొలంలో ఉంచిన బోనులో మూడేళ్ల చిరుత పడింది. ఇటీవల రెండు దూడలు, పెంపుడు కుక్కలపై చిరుత దాడి చేసి చంపిన నేపథ్యంలో బోనులను ఏర్పాటు చేశారు. దాన్ని త్వరలో గుండ్లుపేట విభాగం పులుల సంరక్షణ విభాగంలో విడిచి పెడతామని డీఆర్ఎఫ్ఓ శివకుమార్ తెలిపారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న నిర్వాహకులు

24, 25 తేదీల్లో సోమనాథ్ జ్యోతిర్లింగ యాత్ర

రాయచూరు, (మాన్వి) : రాష్ట్రంలో నిర్వహిస్తున్న సోమనాథ జ్యోతిర్లింగ యాత్రలో భాగంగా ఈ నెల 24, 25 తేదీల్లో రెండు రోజుల పాటు గంజ్ కల్యాణ మంటపంలో ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా సంచాలకురాలు రూపా రాజశేఖర్ వెల్లడించారు. స్థానిక పత్రికాభవనంలో ఆమె సభ్యులతో కలిసి మాట్లాడారు. ప్రదర్శన సందర్భంగా రుద్రపూజలో భక్తులు పాల్గొనవచ్చన్నారు. వేయి సంవత్సరాల క్రితం జరిగి దాడుల్లో దెబ్బతిన్న జ్యోతిర్లింగ అవశేషాలను సంరక్షించే బాధ్యతను కంచికామకోటి పీఠం తీసుకుందన్నారు. జిల్లా ప్రజలు మొదటిసారిగా దీన్ని చూసే అవకాశాన్ని కల్పించినట్లు తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. సంగీత జోశి, అన్నపూర్ణ, గోవిందరాజ్, కిశోర్, రమేశ్ పాల్గొన్నారు.

బాగలకోటెలో మళ్లీ లాఠీ ఛార్జి

బాగలకోటె : బాగలకోటెలో శివాజీ మహారాజు జయంతిలో గురువారం రాత్రి జరిగిన ఘటనను ఖండిస్తూ హిందూ సంఘాల నాయకులు, కార్యకర్తలు శనివారం బంద్‌ను ప్రకటించారు. నిషేధాజ్ఞలు ఉన్నప్పటికీ ఆందోళనకారులు దుకాణాలను బలవంతంగా మూయించేందుకు ప్రయత్నించారు. పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు లాఠీలకు పని చెప్పి ఆందోళనకారులను తరిమి కొట్టారు. మంగళవారం వరకు నిషేధాజ్ఞలు కొనసాగుతాయని ఎస్పీ సిద్ధార్థ స్పష్టం చేశారు.

పరీక్షలు పారదర్శకంగా జరగాలి

మాట్లాడుతున్న అదనపు జిల్లాపాలనాధికారి శివానంద

రాయచూరు, (మాన్వి) : ద్వితీయ పీయూసీ వార్షిక పరీక్షలను పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగే విధంగా శిక్షణశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు పాలనాధికారి శివానంద సూచించారు. స్థానిక జిల్లాధికారి కార్యాలయం సభాప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 28 నుంచి మార్చి 17వరకు పరీక్షలు జరగనున్న క్రమంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీ కెమెరాలను అమర్చాలని సూచించారు. విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చూడాలన్నారు. 22442 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని, జిల్లాలో 43 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాయచూరులో 13, లింగసుగూరులో 7, దేవదుర్గలో 5, సింధనూరులో 9, మాన్విలో 5, మస్కి, సిరవారల్లో రెండేసి కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో తహసీల్దార్లు, క్షేత్ర శిక్షణాధికారులు, కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

నగ్న చిత్రాలు చూపి.. అధికారిణికి బెదిరింపులు

బెళగావి, న్యూస్‌టుడే : ఒక మహిళా అధికారి నివాసంలో రహస్య కెమెరాలు ఏర్పాటు చేసి, రికార్డయిన నగ్న చిత్రాలు, వీడియోలతో బెదిరింపులకు పాల్పడి దొరికిపోయిన నకిలీ విలేకరులు సమీర్ షేక్, అబ్దుల్ రషీద్ మకాందార్, మహ్మద్ బాళేకుంద్రిల వద్ద వందలాది వీడియోలు ఉన్నాయని దర్యాప్తు అధికారులు గుర్తించారు. మహిళా అధికారిణి వద్ద వీరు పలుసార్లు నగదును బలవంతంగా వసూలు చేశారు. రూ.50 లక్షలు ఇవ్వాలని తాజాగా బెదిరించడంతో ఆమె పోలీస్ ఠాణా మెట్లెక్కారు. రంగంలోకి దిగిన పోలీసులు ఆ నిందితులను అరెస్టు చేశారు. వారి చరవాణుల్లో పలువురి మహిళల నగ్న వీడియోలు ఉండడంతో పోలీసులు కంగుతిన్నారు.

కేసరిదండు ఉగ్రరూపం

నినాదాలు చేస్తున్న భాజపా నాయకులు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : దిల్లీలో జరుగుతున్న ఏఐ సదస్సుకు అప్రతిష్ఠ తీసుకువచ్చేలా లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీ వ్యవహరిస్తున్నారని భాజపా ఆరోపించింది. దేశానికి, ప్రజలకు వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కాంగ్రెస్ నేత రాహుల్‌కు వ్యతిరేకంగా బెంగళూరు స్వాతంత్ర్య ఉద్యానవనంలో పార్టీ నాయకులు శనివారం ధర్నాకు దిగారు. ఆందోళనకు నాయకులు సీకే రామ్మూర్తి, హరీశ్, సప్తగిరి గౌడ, ఉమేశ్ శెట్టి నేతృత్వం వహించారు. విధానసౌధను ముట్టడించేందుకు వెళుతున్న ఆందోళనకారులను అరెస్టు చేసి, బస్సుల్లో హైగ్రౌండ్స్ ఠాణాకు తరలించారు. కొంత సమయం అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై వారిని విడిచి పెట్టారు.

చిత్తాపురలో ఘర్షణలు

కలబురగి, న్యూస్‌టుడే : శివాజీమహారాజు జయంతి వేడుకల సమయంలో బాగలకోటెలో జరిగిన ఘర్షణలు చల్లారకుండానే చిత్తాపుర తాలేకా రావూరు గ్రామంలోనూ గొడవలు ప్రారంభమయ్యాయి. రావూరు గ్రామం గోకుల నగరలో శివాజీమహారాజు ఫొటో పెట్టుకుని జయంతిని ఆచరిస్తూ, డీజేతో డ్యాన్స్ చేస్తున్న యువకులపై స్థానిక యువకులు కొందరు రాళ్లతో దాడి చేశారు. దాడిలో నలుగురు యువకులు గాయపడ్డారు. వాడి ఠాణా పోలీసులు స్వయం ప్రేరితంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

గౌరవిస్తే.. పరువు తీశాడు

బెంగళూరు (సదాశివనగర) న్యూస్‌టుడే : తనను గౌరవిస్తున్న గృహిణిపైనే అత్యాచారానికి పాల్పడి బెదిరింపులకు దిగిన మహ్మద్ జహంగీర్ అనే మౌల్వీని గోవిందపుర ఠాణా పోలీసులు శనివారం అరెస్టు చేశారు. బిహారు నుంచి నగరానికి వచ్చి టైలరింగ్ పనులు చేసుకుంటున్న దంపతులకు మౌల్వీ పరిచయం అయ్యాడు. గృహిణి భర్త ఆ మౌల్వీని అన్న అని పిలిచేవాడు. మౌల్వికి అవసరం అయినప్పుడు సేవలు చేయాలని భర్త సూచించాడు. దాన్ని అడ్డుపెట్టుకుని 2023లో ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ అకృత్యాన్ని చరవాణిలో రికార్డు చేసుకుని బెదిరింపులకు పాల్పడ్డాడు. వేధింపులు భరించలేక భర్తతో కలిసి ఆమె బిహారుకు వెళ్లిపోయింది. కొద్ది రోజుల కిందట మళ్లీ వారిద్దరూ బెంగళూరుకు తిరిగి వచ్చారు. ఈ విషయం తెలుసుకుని జహంగీర్ వీరి ఇంటికి రావడం మొదలుపెట్టారు. కొద్ది రోజులుగా రూ.5 లక్షలు నగదు ఇవ్వాలని డిమాండ్ చేస్తుండడంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కార్యాచరణ చేపట్టి మౌల్వీని అరెస్టు చేసి విచారణ చేపట్టారు.

యువకుడి బలవన్మరణం

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : మాజీ ముఖ్యమంత్రి, గదగ లోక్‌సభ సభ్యుడు బసవరాజ బొమ్మై వద్ద వ్యక్తిగత కార్యదర్శిగా సేవలు అందిస్తున్న చంద్రు అనే ఉద్యోగి కుమారుడు హేమంత్ (20) ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆర్ఎంవీ రెండో స్టేజ్‌లోని నివాసంలో తన గదిలో ఫ్యానుకు ఉరి వేసుకున్నాడని శనివారం వేకువ జామున గుర్తించారు.

అక్రమ రవాణాపై చర్యలకు డిమాండ్

వినతిపత్రం అందిస్తున్న సామాజిక కార్యకర్తలు

మాన్వి, న్యూస్‌టుడే : తాలూకాలోని బెట్టదూరు గ్రామం వద్ద కొండల్లో అక్రమంగా మైనింగ్ చేస్తున్న సంస్థపై చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త గురురాజ్‌నాగలాపూర్ డిమాండ్ చేశారు. శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి ఆర్ఐకి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వానికి రావల్సిన కోట్లాది రూపాయలు రాకుండా పోయిందని, అక్రమ మైనింగ్ కారణంగా స్థానికంగా నివసించే వారి ఇళ్లకు పాక్షికంగా నష్టం వాటిల్లినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆర్ఐ చరణ్‌సింగ్ మాట్లాడుతూ ఇప్పటికే సదురు సంస్థకు అధికారులు నోటీసులు జారీ చేశారని, రూ.73 లక్షల జరిమానా విధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రతినిధులు సంగనబసవ, కిరణ్ ఉద్బాళ, శివకుమార్, హొళెయప్ప, హుసేనప్ప, శివపుత్ర, ఈరణ్ణనాయక్, బెట్టదూరు, నీర్‌మాన్వి గ్రామస్థులు పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో ఊపిరొదిలిన శ్రమజీవులు

బాగలకోటె : జమఖండి తాలూకా కటెకెరె సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి తరువాత సంభవించిన రోడ్డు ప్రమాదంలో ఒక చిన్నారితో సహా నలుగురు మరణించారు. మనీశ్ పాండే (23), లక్ష్మి చిరమడి (27), రేఖా భూకె (28), హలకి పాండే (2) అనే వారిని మృతులుగా గుర్తించారు. మహారాష్ట్రలోని యువత్మాళ్ జిల్లా గుపవాడి గ్రామానికి చెందిన వీరు చెరకు నరికేందుకు ఇతర కార్మికులతో కలిసి జమఖండికి వచ్చారు. వేకువ జామున వీరు వెళుతున్న ట్రాక్టరు ట్రాలీ బోల్తా కొట్టడంతో దాని కింద నలిగి మరణించారు. జమఖండి ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఈత కొట్టేందుకు వెళ్లి యువకుడి గల్లంతు

చెరువులో గాలిస్తున్న అగ్నిమాపక దళం సిబ్బంది

లింగసుగూరు, (మాన్వి) : స్నేహితులతో కలిసి చెరువులో ఈతకొట్టేందుకు వెళ్లిన యువకుడు గల్లంతైన ఘటన ఇది. తాలూకాలోని కైరవాడగి గ్రామానికి చెందిన పరశురామ (27) అనే యువకుడు మిత్రులతో కలిసి గ్రామ సమీపంలోని చెరువుకు వెళ్లారు. చెరువులో ఈతకొట్టేందుకు దిగారు. ఈతకొడుతూ పరశురామ్ నీట మునిగిపోయాడు. ఎంతసేపటికీ పైకి రాకపోవటంతో భయాందోళనకు గురైన స్నేహితులు ముగ్దల్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు, అగ్నిమాపక దళం అధికారులు చెరువులో గాలింపు చేపట్టారు.

ఘనంగా పుత్రగణపతి పూజ

మాన్వి, న్యూస్‌టుడే : తాలూకాలోని రామనాథ్‌క్యాంపులోని సీతారామాలయంలో పుత్రగణపతి వ్రత పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయంలోని గణపతి విగ్రహం, ఇతర దేవతా విగ్రహాలకు ప్రత్యేక అలంకరణలు, అభిషేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు కృష్ణమాచార్యుల సాన్నిధ్యంలో వ్రత పూజలు ఘనంగా జరిగాయి. భక్తులకు సేవా సమితి ఆధ్వర్యంలో తీర్థప్రసాదాల వితరణ చేశారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

సింధనూరు న్యూస్‌టుడే: సింధనూరులోని గంగావతి ప్రధాన రహదారిలో శనివారం మధ్యాహ్నం దూసుకొచ్చిన ఆర్టీసీ బస్సు ముందు ప్రయాణిస్తున్న కారును బలంగా ఢీకొట్టింది. దీంతో కారు వెనుకభాగం అంతా ధ్వంసమైంది. బస్సు ముందుభాగం కూడా పాక్షికంగా దెబ్బతింది. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలుకాలేదు. ఈ కారును ఓ యువకుడు నడుపుతూ ఒంటరిగా ప్రయాణిస్తున్నాడు. ప్రమాదానికి కారణమైన బస్సులో నిండుగా ప్రయాణికులున్నారు. హావేరీ డిపోకు చెందిన ఈ బస్సు యాదగిరి నుంచి సింధనూరు మీదుగా రాణీబెన్నూరు వెళ్తోంది. ప్రమాద సమాచారం అందుకొన్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

మూడు రోజుల్లో గృహలక్ష్మీ నిధుల జమ

రాయచూరు, (మాన్వి) : రాయచూరు జిల్లాకు సంబంధించి గృహలక్ష్మీ నిధులు విడుదలయ్యాయని జిల్లా గ్యారంటీ సమితి అధ్యక్షుడు పామయ్య మురారీ తెలిపారు. జిల్లాకు రూ.87.53 కోట్లు విడుదలైనట్లు చెప్పారు. 4,37,601 మంది లబ్ధిదారుల ఖాతాలకు శిశు అభివృద్ధి యోజనాధికారి కార్యాలయం ద్వారా మూడు రోజుల్లో జమ అవుతాయని వెల్లడించారు.

(c) eenadu

గద్దె దిగేలోగా.. సర్దేద్దాం

● త్వరలో ముగియనున్న నగర పాలకవర్గం గడువు
● ఆలోపే పనులకు చక్రం తిప్పుతున్న ఓ నేత

కర్నూలు నగరపాలక సంస్థ పాలకవర్గం గడువు మార్చి 17వ తేదీతో ముగియనుంది. మిగిలింది మరో మూడు వారాలు మాత్రమే. సమయం తక్కువగా ఉండటంతో ఓ ప్రజాప్రతినిధి.. తన ఆదాయానికి.. అధికారానికి అడ్డంకుల్లేకుండా చూసుకునేందుకు ఎత్తులు వేస్తున్నారు. ఎన్నికలు జరిగే మరో పార్టీ వారు అధికారంలోకి వచ్చినా సరే.. తన పనులు యథావిధిగా జరిగిపోయేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. నగరపాలక సంస్థలోని కీలక విభాగాల్లో తన మనుషులు ఉద్యోగులుగా ఉండేలా పావులు కదుపుతున్నారు. ఇందులో భాగంగా తమ వారికి ఉద్యోగాలు ఇవ్వాలని.. తాను చెప్పిన పనులు చేయాలని నగరపాలక అధికారిపై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. ఆయనకు పలువురు అధికారులు సైతం సహకరిస్తున్నట్లు తెలుస్తోంది.

– న్యూస్‌టుడే, కర్నూలు నగరపాలక సంస్థ

అధికారం లేకున్నా.. ఆధిపత్యం చెలాయించేలా..

- తమ పాలకవర్గం గడువు ముగిసినా నగరపాలక నుంచి ఆదాయం పొందేలా.. అధికారులతో సేవలు చేయించుకునేలా పరిస్థితిని చక్కబెట్టుకుంటున్నారు. ఇందుకు గాను సదరు ప్రజాప్రతినిధికి నగరపాలకకు చెందిన ఓ అధికారి సలహాలు, సూచనలు ఇస్తూ కీలకంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం.
- సదరు ప్రజాప్రతినిధి ఆయన తన వర్గీయులను నలుగురిని ఆప్కాస్ ఉద్యోగులుగా నియమించాలని అధికారులపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నట్లు చర్చ సాగుతోంది. ఆప్కాస్ ఉద్యోగులుగా చేర్చడం కష్టమని, ఈ పని తాము చేయలేమని కీలక అధికారి స్పష్టం చేసినట్లు తెలిసింది. ఇటీవల నిబంధనలకు విరుద్ధంగా ఓ డీసిల్ట్ వర్కర్‌ను డ్రైవర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు సైతం జారీ చేశారని ఉద్యోగులు చెబుతున్నారు.
- బిర్లాగేటులోని చిరువ్యాపారుల సముదాయంలో తమ వారికి ఇద్దరు, ముగ్గురికి స్థలాలు కేటాయించుకున్నారని తెలిసింది. ఆర్ఎస్ రోడ్డు కూడలిలో ఓ ప్రకటనల హోర్డింగ్‌కు పన్ను చెల్లించకపోగా.. ఆ పన్ను అధికారులే కట్టాలని ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం.

కార్యాలయాన్నీ ఖాళీ చేశారు

- ప్రజాప్రతినిధి కావడంతో ప్రత్యేకంగా నగరపాలక నిధులు వెచ్చించి ఫర్నీచర్, కంప్యూటర్లు ఇతర సామగ్రిని ఆయన కార్యాలయానికి ఇచ్చారు. ప్రస్తుతం వాటిలో సగం మాయమైనట్లు తెలిసింది. వీటి విలువ రూ.50 లక్షలకు పైగానే ఉంటుందని సమాచారం. ఆ సామగ్రిని మళ్లీ నగరపాలక స్వాధీనం చేసుకుంటుందా లేదా అన్నది తెలియాల్సి ఉంది.
- ఆ ప్రజాప్రతినిధి కొన్నేళ్ల కిందట ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వేరే ప్రాంతానికి వెళ్లారు. ఓ అధికారి పేరుపై రూ.50 వేల నగరపాలక నిధులు డ్రా చేసి ఆ డబ్బుతోనే వెళ్లినట్లు సమాచారం. ఇంత వరకు ఆ డబ్బు నగరపాలక ఖాతాలోకి జమ కాలేదని తెలిసింది. అధికారులు సైతం ఇటువంటి పనులకు సహకరిస్తుండటం గమనార్హం.
- నగరపాలక వ్యాపార సముదాయంలో దుకాణాలకు ఇటీవల నిర్వహించిన వేలం పాటలో ఆ ప్రజాప్రతినిధి కుటుంబ సభ్యులు ఓ దుకాణాన్ని దక్కించుకున్నారు. ఇందుకు సంబంధించి గుడ్‌విల్ మొత్తం కొంత మాత్రమే చెల్లించినట్లు తెలుస్తోంది. గుడ్‌విల్ పూర్తిగా చెల్లించకపోయినా అధికారులు దుకాణాన్ని అప్పగించడం గమనార్హం. ఇందుకోసం ఆ గదిలో సేవలు అందిస్తున్న నగరపాలక సిబ్బందిని ఖాళీ చేయించినట్లు చర్చ జరుగుతోంది. వేలంలో వారు దక్కించుకున్న దుకాణాన్ని కాకుండా మరో దాన్ని తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.

బ్రహ్మాండనాయకుని బ్రహ్మోత్సవం

● ఎగువ అహోబిలంలో వేడుకలు ఆరంభం

ప్రత్యేక అలంకరణలో విష్వక్సేనుడు

ఎగువ అహోబిలంలో బ్రహ్మోత్సవాలు ఆరంభమయ్యాయి. పది రోజుల పాటు వైభవంగా జరిగే ఈ ఉత్సవాలకు శనివారం అంకురార్పణ శాస్త్రోక్తంగా జరిపారు. బ్రహ్మోత్సవాలకు పర్యవేక్షకుడిగా వ్యవహరించే విష్వక్సేనుడికి తలపాగా, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం పల్లకిలో కొలువుంచి ఆలయం బయటకు తీసుకువచ్చి ఉత్సవాలు సజావుగా సాగాలని వేడుకుని ఆరాధించారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

మురుగున శుద్ధి.. వ్యాధుల వృద్ధి

● వృథాగా ఎస్టీపీ.. నేరుగా కాలువలోకి విడుదల

● సర్వజన వైద్యశాలలో తీవ్రస్థాయిలో పారిశుద్ధ్య లోపం

నగరంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మురుగునీటిని శాస్త్రీయంగా శుద్ధిచేసి తిరిగి వినియోగించే ప్రక్రియను అటకెక్కించారు. గత తెదేపా ప్రభుత్వంలో ఇక్కడ రూ.3.50 కోట్లతో అధునాతన మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్టీపీ) నిర్మాణం ప్రారంభించారు. రోజుకు 1.5 ఎంఎల్డీ మురుగునీటిని శుద్ధి చేసే సామర్థ్యంతో నిర్మించిన ఎస్టీపీ 2021 నుంచి అందుబాటులోకి వచ్చింది. జీజీహెచ్‌లోని అన్ని విభాగాల నుంచి మురుగునీరు ఎస్టీపీకి చేరేలా భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేశారు. ఇందులోకి చేరుతున్న మురుగును శుద్ధి చేయకుండానే నేరుగా డ్రైనేజీలోకి వదిలేస్తుండటంతో రూ.కోట్ల వ్యయంతో నిర్మించిన శుద్ధికేంద్రం అక్కరకు రాకుండాపోతోంది.

– ఈనాడు, కర్నూలు, న్యూస్‌టుడే, కర్నూలు వైద్యాలయం



ఎస్టీపీ ట్యాంకులో ఆకుపచ్చగా పేరుకున్న పాచి

ఎస్టీపీలో మురుగు నీటిని శుద్ధి చేయకుండానే కాలువలోకి వదులుతున్నారిలా..

ఎటుచూసినా అపరిశుభ్రతే..

- ఆసుపత్రిలో పలు విభాగాల్లో మురుగునీరు పైపుల్లోంచి లీకవుతుండటంతో ఆయా ప్రాంతాల్లో తీవ్రమైన దుర్గంధం వ్యాపిస్తోంది.
- డ్రైనేజీలు చాలాచోట్ల చెత్తతో పూడిపోయాయి. వీటిని శుభ్రం చేయించకపోవడంతో ఆసుపత్రికి వచ్చే రోగులు కొత్త వ్యాధుల బారినపడే ప్రమాదం నెలకొంది.
- జీజీహెచ్ ఎస్టీపీ కేంద్రం నిర్వహిస్తున్న గుత్తేదారు రెండేళ్లుగా తనకు జీతం చెల్లించడం లేదని ఆ సంస్థ ఉద్యోగి గతంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఎస్టీపీ దుస్థితిపై జీజీహెచ్ సూపరింటెండెంట్ వివరణ కోసం 'ఈనాడు' ప్రతినిధి ఫోన్లో సంప్రదించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

ముప్పని తెలిసీ నిర్లక్ష్యం

ఆసుపత్రుల్లోని వార్డుల నుంచి వచ్చే మురుగునీరు అత్యంత ప్రమాదకరమైంది. ఇందులో రోగులు వినియోగించిన నీరు, వారి మూత్రం, వార్డులు, ఆపరేషన్ థియేటర్లను శుభ్రం చేసిన నీరు కలిసి ఉంటుంది. ఈ మురుగులో ప్రమాదకర బ్యాక్టీరియా, హానికారక క్రిములు ఉండే ఆస్కారం ఉంది. దీనిని శుద్ధి చేయకుండా సాధారణ డ్రైనేజీల్లోకి వదిలితే ఇతరులు అనారోగ్యాల బారినపడే ముప్పు పొంచి ఉంటుంది. భూగర్భ జలాలు కూడా కలుషితమయ్యే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు.

డ్రైనేజీలోకి నేరుగా వదిలేస్తున్నారు

తీవ్రమైన కాలుష్యకారకాలు, ప్రమాదకర బ్యాక్టీరియాలుండే నీటిలో దశలవారీగా పాలీ ఎలక్ట్రోలైట్ పౌడర్, హైడ్రోజన్ పెరాక్సైడ్ తదితరాలు కలిపి ఫిల్టర్ చేస్తారు. ఫలితంగా అందులోని బ్యాక్టీరియాలు, హానికారక క్రిములు చనిపోతాయి. ఘన వ్యర్థం అడుగుకు చేరి తేట నీరు పైకి చేరుతుంది. ఆ నీటిని మళ్లీ శుద్ధిచేసి మొక్కల పెంపకానికి, నేలను తడిపేందుకు ఉపయోగించాల్సి ఉంది. ఇక్కడ మాత్రం ఇది అమలు చేయడం లేదు. ఎస్టీపీకి చేరుతున్న నీటిని మోటార్లతో నేరుగా కాల్వలోకి పంపింగ్ చేస్తున్నారు. వారానికి రెండు రోజులు మొక్కుబడిగా శుద్ధిచేసి మిగతా రోజుల్లో నేరుగా వదిలేస్తున్నారు.

తేనెటీగల పెంపకంపై బనవాసిలో శిక్షణ

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: తేనెటీగల పెంపకంపై బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 25 నుంచి శిక్షణ ఇస్తున్నట్లు కేవీకే సమన్వయకర్త డాక్టర్ రాఘవేంద్రచౌదరి శనివారం తెలిపారు. శాస్త్రీయ తేనెటీగల పెంపకం, తేనె సేకరణ, నిల్వ విధానాలు వంటి అంశాలపై వారం రోజుల పాటు శిక్షణ ఇస్తామన్నారు. ఆసక్తి ఉన్న గ్రామీణ యువకులు, డిప్లొమా, బీఎస్సీ విద్యార్థులు కృషి విజ్ఞాన కేంద్రంలో సంప్రదించాలన్నారు. శిక్షణ సమయంలో వసతి, భోజన సౌకర్యం కల్పిస్తామన్నారు. వివరాలకు 7702366115 నంబరుకు సంప్రదించాలన్నారు.

డ్రస్ సర్కిల్ షాపింగ్ మాల్ ఆంధ్రప్రదేశ్ | కర్ణాటక
WANTED
* Store Manager (Salary upto 40,000/-) (Min 5yrs Exp. Req.in Retail Store Operations)
* Security Incharge cum Driver
* Senior Accountant (M/F) (Tally Compulsory)
* Electrician cum Plumber * Receivers (F)
* Cashiers (M) * Helpers (M)
* Wash Room Cleaner * Security Guards (M)
ఆసక్తి గల అభ్యర్థులు 23.02.2026 (సోమవారం) ఉదయం 11.00 గంటలకు "డ్రస్ సర్కిల్" షాపింగ్ మాల్ అబ్దుల్లా ఖాన్ ఎస్టేట్, కర్నూలు నందు సంప్రదించగలరు.

పర్వతారోహణకు దివ్యాంగులు

● శిక్షణకు పలువురు విద్యార్థుల ఎంపిక

దివ్యాంగులకు భరోసా కల్పించాలి.. ప్రోత్సహిస్తే సకలాంగులతో సమానంగా రాణిస్తారు.. వారిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని 'కూటమి' ప్రభుత్వం నిర్ణయించింది. ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించేందుకు 18 ఏళ్ల లోపు వయస్సు కలిగి సత్తా ఉన్న దివ్యాంగులను గుర్తించి సమగ్ర శిక్షా ప్రత్యేక శిక్షణ ఇవ్వనుంది.

- ఎవరెస్ట్ శిఖరాన్ని ఎక్కాలంటే విద్యార్థులు శారీరకంగా దృఢంగా ఉండాలి. ఇందుకోసం జోనల్ స్థాయిలో అడ్వెంచర్స్ స్పోర్ట్స్ పోటీలు నిర్వహించారు. రన్నింగ్, లాంగ్ జంప్, షాట్‌పుట్ పోటీలు నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా 60 మందిని ఎంపిక చేశారు. వీరందరికి వైఎస్సార్ కడప జిల్లా గండికోటలో నెలరోజులపాటు ట్రెక్కింగ్‌పై శిక్షణ ఇచ్చారు.
- ప్రతిభ చాటిన 25 మంది విద్యార్థులను గుర్తించి హిమాలయ ప్రాంతమైన లద్దాఖ్‌లో జాతీయ స్థాయి శిక్షణకు ఎంపిక చేశారు. ఈ నెల 23 నుంచి మార్చి 6 వరకు నిర్వహించే శిక్షణలో మంచు ప్రాంతాల్లో వాతావరణానికి తట్టుకునేలా, ట్రెక్కింగ్‌పై శిక్షణ ఇస్తారు. చివరగా శిక్షణలో తట్టుకొని నిలబడగలిగిన వారిని ఎవరెస్ట్ శిఖరం ఎక్కేందుకు ఎంపిక చేస్తారు.

● మధుమనోజ్ (ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కోవెలకుంట్ల), మౌలాలి (జడ్పీహెచ్ఎస్, గడివేముల), దేవేంద్ర (జడ్పీహెచ్ఎస్, గోస్పాడు), అబిదా యస్మీన్ (జడ్పీహెచ్ఎస్, దొర్నిపాడు), కీర్తన (జడ్పీహెచ్ఎస్, చాగలమర్రి), మధు తనూజ (జడ్పీహెచ్ఎస్, ఆర్ఎస్ రంగాపురం), స్వాతి (ప్రభుత్వ జూనియర్ కళాశాల, వెలుగోడు), రెహనా (జడ్పీహెచ్ఎస్, ఎమ్మిగనూరు) తదితర విద్యార్థులు జాతీయ స్థాయి శిక్షణకు ఎంపికయ్యారు.

– న్యూస్‌టుడే, కోవెలకుంట్ల, ఎమ్మిగనూరు, చాగలమర్రి

రంజాన్ వేళలు

పట్టణం	ఇఫ్తార్ (ఆది)	సహేరీ (సోమ)
కర్నూలు	6:28	5:17
నంద్యాల	6:25	5:18
ఆదోని	6:26	5:17
ఆళ్లగడ్డ	6:25	5:21
బనగానపల్లి	6:27	5:14

హిందుత్వాన్ని దెబ్బతీసేలా వైకాపా ధోరణి

● మంత్రి టీజీ భరత్

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : కల్తీ నెయ్యి విషయంలో వైకాపా నాయకుల ధోరణి చూస్తుంటే హిందుత్వాన్ని దెబ్బతీయాలనే ఉద్దేశం ఉందేమోనన్న సందేహం కలుగుతోందని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. కర్నూలు నగరంలోని తెదేపా జిల్లా కార్యాలయంలో కూటమి నేతలతో కలిసి శనివారం ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. వైకాపా అధ్యక్షుడు జగన్ తిరుమలకు వెళ్లి లడ్డూ తయారీకి వినియోగించిన నెయ్యిలో కల్తీ జరిగిందని స్వామివారి దగ్గర ఒప్పుకొని క్షమాపణలు చెప్పాలన్నారు. 2039 వరకు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటుందని సీనియర్ ఐఏఎస్‌లు తనతో చెప్పారని మంత్రి వ్యాఖ్యానించారు. దీన్నిబట్టి కూటమి పాలన ఎంత బాగుందో తెలుస్తోందన్నారు.

● అంతకుముందు కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ తెదేపా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు నగరంలోని సంకల్‌బాగ్‌లో ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని శనివారం నీటితో శుద్ధి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ ఛైర్మన్ విక్రమ్‌సింగ్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు మన్సూర్ అలీఖాన్, కర్నూలు పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షుడు సోమిశెట్టి శ్రీకాంత్, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు సోమిశెట్టి నవీన్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి జూటూరు రవికుమార్, కర్నూలు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మారుతీశర్మ తదితరులు ఉన్నారు.

సంకల్‌బాగ్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని శుద్ధి చేస్తున్న మంత్రి టీజీ భరత్, గుడిసె కృష్ణమ్మ తదితరులు

పొలం దాటని గుర్తింపు

రైతులకు అందని విశిష్ట సంఖ్య ● ఈ నెల 28 వరకే అవకాశం

అన్నదాతల గుర్తింపు ప్రక్రియ (ఫార్మర్ రిజిస్ట్రేషన్) పొలం దాటడం లేదు. సాగు భూములున్న ప్రతి ఒక్కరికి విశిష్ట సంఖ్య ఇవ్వాలని కేంద్రం నిర్ణయించింది. వ్యవసాయశాఖ అధికారుల నిర్లక్ష్యంతో ముందుకు కదలడం లేదు. ఇటీవల ఓ మండల వ్యవసాయాధికారిపై వేటు పడిందంటే అలసత్వం ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ ఘటనతో అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. గడువు సమీపిస్తుండటంతో హడావుడి చేస్తున్నారు. అన్నదాతలకు ఫోన్ చేసి రైతు సేవా కేంద్రాలకు రావాలంటూ సూచిస్తున్నారు. లేకుంటే సర్వే నంబరు, ఖాతా నంబరు, ఆధార్ నంబరు చెబితే వెంటనే రిజిస్ట్రేషన్ చేస్తామంటున్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు వ్యవసాయం

గడువు లోపు కష్టమే

● విశిష్ట సంఖ్య ఉన్న రైతులకే పీఎం కిసాన్, పంటల బీమా, కిసాన్ క్రెడిట్ కార్డు, నష్టపరిహారం, సూక్ష్మ పోషకాల పంపిణీ వంటి పథకాలు లబ్ధి పొందేందుకు అవకాశం ఉంటుంది. గతేడాది రబీ సీజన్ నుంచి ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నెల 28 వరకు గడువు ఉంది.

● కర్నూలు జిల్లాలో 55,199, నంద్యాలలో 44,715 మంది రైతుల వివరాలు పెండింగ్‌లో ఉన్నాయి. కర్నూలు జిల్లాలో 408 రైతు సేవా కేంద్రాలు (ఆర్ఎస్‌కే) ఉన్నాయి. ఒక్కో కేంద్రంలో నిత్యం 19 మంది రైతుల వివరాలు నమోదు చేయాలి. ఈలెక్కన జిల్లా వ్యాప్తంగా 7,924 మంది వివరాలు రిజిస్ట్రేషన్ చేస్తే వారం రోజుల్లో నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవచ్చు.

● ప్రస్తుతం కర్నూలు జిల్లాలో నిత్యం 1,692 మంది, నంద్యాలలో 1,189 మంది రైతుల వివరాలు నమోదు చేస్తున్నారు. వ్యవసాయాధికారులకు రోజువారీగా నిర్దేశించిన లక్ష్యంలో 25 శాతం కూడా నమోదు జరగడం లేదు. ఇలాగైతే వారం రోజుల్లో 12 వేల మందికి కూడా రిజిస్ట్రేషన్ చేయలేని పరిస్థితి.

ఆమోదం ఎప్పుడో..

● వ్యవసాయ సిబ్బంది ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయగా.. ఆ వివరాలు వీఆర్వో లాగిన్‌కు.. అక్కడి నుంచి తహసీల్దారు లాగిన్‌కు వెళ్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో 85,418 మంది రైతుల వివరాలు వీఆర్వోల లాగిన్‌లో, 11,493 మంది రైతుల వివరాలు తహసీల్దార్ల లాగిన్‌లో పెండింగ్‌లో ఉన్నాయి. ఓవైపు రైతు సేవా కేంద్రాల సిబ్బంది జాప్యం చేస్తుండగా.. మరోవైపు ఆయా రిజిస్ట్రేషన్లను వీఆర్వోలు, తహసీల్దార్లు త్వరగా ఆమోదించడం లేదు.

ఇలా కూడా పొందొచ్చు

- వెబ్‌సైట్ apfr.agristak. gov.in లోకి వెళ్లి ఫార్మర్ ఆప్షన్ ఎంపిక చేసుకోవాలి. తొలుత పేరు, ఆధార్ నంబరు, ఆధార్ అనుసంధానిత చరవాణి నంబరు నమోదు చేయాలి.
- చరవాణి నంబరుకు వచ్చిన ఓటీపీ నమోదు చేసి రైతు వివరాలు రిజిస్టర్ చేసుకుని పాస్‌వర్డ్ నమోదు చేసుకోవాలి.
- యూజర్ ఐడీగా చరవాణి నంబరు నమోదు రిజిస్టర్ చేసి అంతకు ముందు నమోదు చేసిన పాస్‌వర్డ్‌తో లాగిన్ కావాలి. అనంతరం ఓటీపీ వచ్చాక ఈకేవైసీ పూర్తి చేసుకోవాలి.
- రైతులకు వారి భూవివరాలు కనిపిస్తాయి. అవి సరిగా ఉన్నాయో లేదో చూసుకుని చరవాణికి వచ్చే ఓటీపీ ద్వారా ధ్రువీకరించాలి. ఆధార్, అడంగల్‌లో ఉన్న పేరు సరిపోతే రైతు విశిష్ట సంఖ్య సంబంధిత రైతుకు వస్తుంది.

పాల ఉత్పత్తిదారులకు గిట్టుబాటు ధర పెంపు

నంద్యాల వ్యవసాయం, నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: పాల ఉత్పత్తిదారులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు, పాల ఉత్పత్తి తగ్గకుండా ఉండటానికి వారికి అందించే ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు విజయ డెయిరీ ఎండీ ప్రదీప్ శనివారం తెలిపారు. పాల ఉత్పత్తిదారులకు ఆవు పాల ధర కిలో ఘన పదార్థాలకు రూ.300 నుంచి రూ.310, గేదె పాల ధర కిలో వెన్న శాతానికి రూ.740 నుంచి రూ.760 వరకు పెంచామన్నారు. ఆవు పాల ధర లీటర్‌కు ఘన పదార్థాలకు రూ.310 నుంచి రూ.318, కమీషన్ లీటరు ఘన పదార్థాలకు రూ.1 నుంచి రూ.1.50కు పెంచామని తెలిపారు. పెంచిన ధరలు ఈనెల 16వ తేదీ నుంచి చెల్లించాలని బోర్డు నిర్ణయించిందన్నారు. దీని వల్ల కర్నూలు యూనియన్ పరిధిలోని 50 వేల పాడి రైతులకు మేలు జరిగి సంస్థకు రోజుకు రూ.1,57,000 అదనపు భారం పడుతుందన్నారు. పాడి రైతుల శ్రేయస్సు కోసం ఈనెల 20వ తేదీన జరిగిన 154వ బోర్డు సమావేశంలో పాలకవర్గ సభ్యులు, ఛైర్మన్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయించి ఆమోదించినట్లు పేర్కొన్నారు.

యువతకు బెట్టింగ్ ఉచ్చు

● ఆదోని పట్టణంలో అధికం

టి-20 వరల్డ్ కప్ క్రికెట్ పోటీలు హోరాహోరీగా తలపడుతున్నాయి. కప్పు కైవసం చేసుకునేందుకు ఆయా జట్లు పోరాడుతున్నాయి. ఈ పోటీలను కొందరు బెట్టింగ్ నిర్వాహకులు తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు. ఆదోని పట్టణానికి చెందిన పది మంది.. క్రికెట్ బెట్టింగ్‌ను గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్నారు. ప్రతి పోటీకి రూ.లక్షల్లో నగదు లావాదేవీలు నిర్వహిస్తూ జేబులు నింపుకొంటున్నారు.

– న్యూస్‌టుడే, ఆదోని నేరవార్తలు

చివరి బంతి వరకు..

క్రికెట్ పోటీలకు సంబంధించిన బెట్టింగ్ నిర్వహణ లావాదేవీలన్నీ చరవాణుల్లో సాగుతున్నాయి. పోటీలో టాస్ మొదలుకొని.. చివరి బంతి వరకు వివిధ రూపాల్లో బెట్టింగ్ సాగుతోంది. ఇటీవల జరిగిన భారత్-పాకిస్తాన్ పోటీ ప్రారంభంలో 1:1 నిష్పత్తి కొనసాగింది. రెండో ఇన్నింగ్స్ మొదలైన తర్వాత మూడు వికెట్లు పడిపోగానే ఈ నిష్పత్తి 1:10 వరకు కొనసాగిందంటే ఏ రీతిలో బెట్టింగ్ సాగుతోందో అర్థం చేసుకోవచ్చు. ఆదోని పరిధిలోనే ఒక్క భారత్-పాకిస్తాన్ పోటీకి రూ.కోటికి పైగానే లావాదేవీలు జరిగినట్లు సమాచారం.

కొన్ని ఘటనలు

- ఆదోని పట్టణానికి చెందిన ఓ యువకుడు మార్కెట్ యార్డులో ఓ వ్యాపారి వద్ద గుమస్తాగా పని చేసేవాడు. రెండేళ్ల కిందట క్రికెట్ బెట్టింగ్ ఊబిలో చిక్కుకున్నాడు. బాగా డబ్బులు వస్తాయన్న ఆశతో అప్పులు చేసి మరీ రూ.లక్షల్లో బెట్టింగ్ ఆడాడు. చివరికి మొత్తం పోగొట్టుకున్నాడు. ఓవైపు అప్పులోళ్ల ఒత్తిళ్లు.. మరోవైపు కుటుంబ పోషణ భారమవడంతో చెరువులో దూకి బలవన్మరణానికి పాల్పడ్డాడు.
- ఆదోని పట్టణానికి చెందిన ఓ నిర్వాహకుడు ప్రధాన ఏజెంట్లను నియమించుకొని బెట్టింగ్ సాగిస్తుండగా పోలీసులు దాడులు జరిపారు. ఏకంగా రూ.90 లక్షల నగదు, రెండు వాహనాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. అప్పట్లో ఇది రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది.

లావాదేవీలన్నీ చరవాణుల్లోనే..

- క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులు సాధ్యమైనంతవరకు చరవాణుల్లోనే లావాదేవీలు సాగిస్తున్నారు. బెట్టింగ్ ఆడేవారి నుంచి ముందుగానే ఫోన్ ద్వారా చెల్లింపులు చేయించుకుంటున్నారు. పోటీ ముగిసిన తర్వాత ఫలితాన్ని బట్టి చెల్లిస్తారు. చిన్న మొత్తమైతే ఫోన్ ద్వారా.. పెద్ద మొత్తంలో చెల్లించాల్సి వస్తే తమ ఏజెంట్ల ద్వారా బెట్టింగ్ గెలిచిన వ్యక్తుల వద్దకు పంపి అందిస్తున్నారు. బెట్టింగ్‌లో ప్రతి లావాదేవీకి 8 నుంచి 10 శాతం వరకు కమీషన్ తీసుకుంటున్నట్లు సమాచారం.
- ఆదోని పట్టణంలోని మరాఠిగేరి, హనుమాన్ నగర్, మసీదుపుర, మట్కార్‌గేరి, హెచ్ఐజీ, ఎంఐజీ కాలనీలు, బార్‌పేట తదితర ప్రాంతాలకు చెందిన నిర్వాహకులు బెట్టింగ్ నిర్వహణను గుట్టుచప్పుడు కాకుండా సాగిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.
- క్రికెట్ బెట్టింగ్ ఆడేవారిలో యువకులే అధికంగా ఉంటున్నారు. 18 ఏళ్ల నుంచి 35 ఏళ్ల వయస్సు ఉన్నవారే అధికంగా ఆడుతున్నారు. ఈ ఉచ్చులో విద్యార్థులు సైతం పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. బెట్టింగ్‌లో ఓడిపోయినవారు తమ ఆస్తులు అమ్మి చెల్లిస్తున్నారు. మరికొందరు ఊర్లను వదిలేసి వెళ్లిపోతున్నారు.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

కమ్మ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కమ్మ అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' కమ్మ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్‌లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, ఫిబ్రవరి 22న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099 & 91547 72006

సంతాన వరదుడు.. శ్రీరంగనాథుడు

○ నేటి నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే : పత్తికొండ మండల పరిధిలోని పులికొండలో వెలసిన శ్రీరంగనాథస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభంకానున్నాయి. సంతాన వరదుడిగా పేరుగాంచిన స్వామివారికి విశేష కార్యక్రమాలు జరపనున్నారు. నాలుగు రోజులపాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా ఆదివారం కలశ స్థాపనతో శ్రీకారం చుట్టనున్నట్లు ఆలయ ఈవో వీరయ్య తెలిపారు. స్వామివారికి సోమవారం అభిషేకం, పల్లకీసేవ కార్యక్రమాలు జరుగుతాయి. మంగళవారం ఉదయం కల్యాణోత్సవం.. సాయంత్రం రథోత్సవం నిర్వహించనున్నారు. బుధవారం వసంతోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయని వివరించారు. మరోవైపు ఉత్సవాలకు మన రాష్ట్రం నుంచేకాక తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి సైతం భక్తులు పెద్దఎత్తున రానుండటంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టారు.

ఆలయంలో కొలువైన రంగనాథస్వామి

పిల్లలకు స్వామివారి పేర్లే..

పత్తికొండ నియోజకవర్గ కేంద్రానికి 18 కి.మీ. దూరంలో.. పులికొండ గ్రామంలో వెలసిన శ్రీరంగనాథుడు సంతాన వరదుడిగా పేరుగాంచారు. సుమారు 351 ఏళ్ల కిందట స్వామివారి ఆలయాన్ని నిర్మించారని గ్రామ పెద్దలు చెబుతున్నారు. సంతాన లేమితో బాధ పడుతున్న మహిళలు స్వామివారిని ప్రార్థించి గ్రామంలో ఇచ్చే ఆకుపసరు మందు తీసుకుంటే సంతానం కలుగుతుందని భక్తుల విశ్వాసం. స్వామి వారి కృపతో జన్మించినవారికి ఆయన పేరు వచ్చేలా తమ పిల్లలకు పేర్లు పెట్టడం ఆనవాయితీగా వస్తోంది. మరోవైపు సంతానం కలిగిన దంపతులు ఆలయానికి ఊయలలు బహూకరిస్తుండటం విశేషం. పుట్టిన పిల్లలకు అక్కడే తలనీలాలు సమర్పించడం.. అన్నదానం తదితరాలు చేస్తుంటారు.

ప్రత్యేక బస్సుల ఏర్పాటు

స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలిరానుండటంతో వారికి ఇబ్బందులు లేకుండా పత్తికొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సు సర్వీసులు నడపనున్నారు. భక్తుల రాకపోకలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయనున్నారు. మరోవైపు ఇప్పటికే ఆలయ ధర్మకర్తల మండలి, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.

'వెంకటేశ్వరస్వామిని రాజకీయాలకు వాడుతున్నారు'

ఎమ్మిగనూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: కలియుగ దైవం వెంకటేశ్వరస్వామిని వైకాపా రాజకీయానికి వాడుతోందని.. వారు చేస్తున్న పాపాలను ప్రజలు గమనిస్తున్నారని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి మండిపడ్డారు. పాలు లేకుండా నెయ్యి సృష్టించిన ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. ఆ పార్టీ చేస్తున్న పాపాలను దేవుడు గమనిస్తున్నాడన్నాడు. విష ప్రచారానికి శిక్ష తప్పదన్నారు. ఎమ్మిగనూరు ఆసుపత్రిలో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.

గాదిలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు

అలంకరణలో గాదిలింగేశ్వరస్వామి

హాలహర్వి, న్యూస్‌టుడే : హాలహర్వి మండలంలోని గూళ్యం గాదిలింగేశ్వరస్వామి జాతర సందర్భంగా మొదటి రోజు శనివారం ప్రభోత్సవంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. స్వామికి ఉదయాన్నే జలాభిషేకం, ఆకుపూజ, మహా మంగళహారతి తదితరాలు నిర్వహించారు. సాయంత్రం 7 గంటలకు స్వామికి ఉచ్చాయం జరిపారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

నేడు జోడు రథోత్సవం

ముస్తాబైన రథాలు

హాలహర్వి, న్యూస్‌టుడే: హాలహర్వి మండలం గూళ్యం గ్రామంలో గురుశిష్యుల జోడు రథోత్సవం ఆదివారం జరగనుంది. ఈ నేపథ్యంలో దేవాదాయ శాఖ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు భారీగా తరలిరానున్న నేపథ్యంలో ఆలయం వెలుపల భక్తులకు ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టారు. మొక్కులు తీర్చుకొనే వారికి ప్రత్యేక స్థలం కేటాయించినట్లు ఈవో రాధాకృష్ణ తెలిపారు. భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై ఈశ్వరరావు తెలిపారు. ఆరుగురు సీఐలు, 12 మంది ఎస్సైలతో కలిపి 150 మంది సిబ్బంది బందోబస్తు విధుల్లో ఉంటారని చెప్పారు.

శిక్షణ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి, అదనపు జిల్లా జడ్జి, ఈ-కోర్టు శిక్షకులు భూపాల్‌రెడ్డి, అదనపు సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి పి.దివాకర్, బనగానపల్లి జూనియర్ సివిల్ జడ్జి ప్రతిమ

ఈ-కోర్టుల విధానంపై న్యాయమూర్తులకు శిక్షణ

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : ఈ-కోర్టు విధానంపై నగరంలోని జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి ఆధ్వర్యంలో శనివారం న్యాయమూర్తులకు శిక్షణ నిర్వహించారు. విజయవాడ నుంచి వచ్చిన అదనపు జిల్లా జడ్జి, ఈ-కోర్టు శిక్షకులు భూపాల్‌రెడ్డి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి పి.దివాకర్, బనగానపల్లి జూనియర్ సివిల్ జడ్జి ప్రతిమలు శిక్షణ ఇచ్చారు. ఈ-కోర్టుకు సంబంధించి కంప్యూటర్ నైపుణ్యం పెంపు, రోజువారీ కేసుల నమోదు, సమాచార భద్రత, వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ ద్వారా వాదనలు వినడం తదితరాలపై శిక్షణ ఇచ్చారు.

మంత్రాలయంలో ప్రముఖులకు పురస్కారాలు

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయంలో రాఘవేంద్ర స్వామి గురువైభవోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా నాలుగో రోజైన శనివారం మంత్రాలయం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు చేతులమీదుగా పలువురు ప్రముఖులకు పురస్కారాలు అందజేశారు. పురస్కారాలు అందుకున్న వారిలో డాక్టర్ బి.కె.సుందర్ (బళ్లారి), డాక్టర్ గౌడప్పగౌడ (ఎమ్మిగనూరు), దాతలు వి.జి.రామకృష్ణ (మస్కట్), అశ్వత్థ నారాయణ ఉన్నారు.

పీఠాధిపతి చేతులమీదుగా పురస్కారం అందుకుంటున్న డా.గౌడప్పగౌడ

క్వాంటమ్ సాంకేతికతపై పట్టు సాధించాలి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : యువత చదువుతో పాటు క్వాంటమ్ సాంకేతికతపై పట్టు సాధించాలని వీసీ వెంకటబసవరావు సూచించారు. రాయలసీమ విశ్వవిద్యాలయంలో క్వాంటమ్ టెక్నాలజీపై ఈనెల 16వ తేదీ నుంచి నిర్వహించిన శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్వాంటమ్ టెక్నాలజీలో దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు కావడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు కృష్ణారెడ్డి, భరత్‌కుమార్, రిజిస్ట్రార్ విజయ్‌కుమార్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యా సమాచారం

పరీక్షల సమయంలో దుకాణాలు మూసివేయండి

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్, ఇంటర్నెట్ కేంద్రాలను మూసివేయాలని కర్నూలు జిల్లా కార్మికశాఖ ఉప కమిషనర్ వెంకటేశ్వర్లు శనివారం కోరారు. ఈనెల 23 నుంచి మార్చి 24వ తేదీ వరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్షల సమయంలో కేంద్రాల సమీపంలోని జిరాక్స్, ఇంటర్నెట్ కేంద్రాలను తెరిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

డిగ్రీ పరీక్షల్లో 18 మంది డిబార్

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : రాయలసీమ విశ్వవిద్యాలయం పరిధిలో జరుగుతున్న డిగ్రీ 1వ సెమిస్టర్ పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడిన 18 మంది విద్యార్థులను శనివారం డిబార్ చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. 10,263 మందికి గాను 9,387 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు వెల్లడించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయం

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ తెదేపా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ పిలుపునిచ్చారు. నగరంలోని తెదేపా జిల్లా కార్యాలయంలో శనివారం పార్టీ మండల, నగర, పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ముందుగా కార్యాలయ ఆవరణలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో.. పార్టీ అధ్యక్షురాలు, నాయకులు మాట్లాడుతూ.. నియోజకవర్గ శాసనసభ్యులు, ఇన్‌ఛార్జుల సహకారంతో గ్రామ, వార్డు, బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్‌ఛార్జులు తమ పరిధిలో పార్టీ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించాలని చెప్పారు. వైకాపా వారి తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు. సమావేశంలో కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, డీసీఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్, రాష్ట్ర కురువ కార్పొరేషన్ ఛైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ పి.కప్పట్రాళ్ల బొజ్జమ్మ, నాయకులు చంద్రశేఖర్ రాజు, అమర్నాథ్ గౌడ్, దామోదర్, వెంకటేష్, కాశింవలి, మహేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న గుడిసె కృష్ణమ్మ, తెదేపా నేతలు

ఆదోనిలో మాకు అన్యాయం జరుగుతోంది

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : ఆదోని నియోజకవర్గంలో గత ఎన్నికల్లో భాజపా ఎమ్మెల్యే అభ్యర్థి డా.పార్థసారథి గెలుపు కోసం తెదేపా నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా కృషి చేశారని.. ప్రస్తుతం తమకు ఏ విషయంలోనూ న్యాయం జరగడంలేదని తెదేపా పట్టణ అధ్యక్షుడు తిమ్మప్ప వాపోయారు. పార్టీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ అధ్యక్షతన కర్నూలు నగరంలో శనివారం జరిగిన తెదేపా కమిటీ సమావేశంలో తిమ్మప్ప తన ఆవేదనను వ్యక్తం చేశారు. తెదేపా నాయకులు, కార్యకర్తలకు ఆదోని ఎమ్మెల్యే డా.పార్థసారథి ఏమాత్రం న్యాయం చేయడం లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం ఆదోనిలోని తెదేపాలో ఐదారు గ్రూపులు ఉన్నాయని.. దీనిపై ప్రత్యేక దృష్టి సారించి ఏకం చేయాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు.

వీసీ డా.చంద్రశేఖర్‌ను ఆహ్వానిస్తున్న డా.శ్రీనివాసులు

వైద్య రంగంలో నిరంతరం పరిశోధనలు తప్పనిసరి

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : వైద్య రంగంలో నిరంతర పరిశోధనలు తప్పనిసరని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.పి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. కర్నూలు వైద్య కళాశాలలో ఆర్థోపెడిక్ సర్జన్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి వైద్య సదస్సుకు రెండో శనివారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. వైద్యులు వైద్యశాస్త్రంలో నూతన ఆవిష్కరణల గురించి ఎప్పటికప్పుడు తెలుసుకుంటేనే రోగులకు మెరుగైన, కచ్చితమైన చికిత్సలు అందించవచ్చని వివరించారు. కార్యక్రమంలో కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.చిట్టినర్సమ్మ, సర్వజన ఆసుపత్రి పర్యవేక్షకుడు డా.వెంకటేశ్వర్లు, సదస్సు ఛైర్మన్ డా.శ్రీనివాసులు, కన్వీనర్ డా.అశోక్‌కుమార్, డా.విజయకృష్ణారెడ్డి, డా.ఇలియాస్‌బాషా, కోఛైర్మన్ డా.రమణ, సైంటిఫిక్ కమిటీ సభ్యులు డా.రాజయ్య, డా.అచ్యుతరావు, డా.రాజేష్, ఏపీఎంసీ పరిశీలకులు డా.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించేతత్వం అవసరం

ఆదోని పాత పట్టణం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని వీహెచ్‌పీ హాలులో మానవ హక్కుల రక్షణపై శనివారం కార్యశాల నిర్వహించారు. దేశాయి చంద్రన్న అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి తెలంగాణ మానవ హక్కులు, వినియోగదారుల రక్షణ విభాగం ట్రస్టు రాష్ట్ర అధ్యక్షుడు ఠాకూర్ రాజ్‌కుమార్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు బసవన్నగౌడ్, రెండో వార్డు కౌన్సిలరు సురేష్, రవిశంకర్, చెన్నబసప్ప, విజయ్‌కృష్ణ, రమాకాంత్, మహదేవ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై భాజపా దాడి

దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : నగరంలోని కొండారెడ్డి బురుజు వద్ద ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద శనివారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. భాజపా కార్యకర్తలు కార్యాలయంపై టమాటాలు, కోడి గుడ్లతో దాడి చేయడంతో పాటు అక్కడున్న ఫ్లెక్సీలను చించివేశారు. కార్యాలయం ప్రధాన గేట్‌ను ధ్వంసం చేశారు. ఏఐసీసీ సభ్యుడు, కర్నూలు కాంగ్రెస్ ఇన్‌ఛార్జి లక్ష్మీనరసింహ యాదవ్ దిల్లీలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీతో కలిసి ధర్నా చేసినట్లు సామాజిక మాధ్యమాల్లో వార్తలు రావడంతో ఆగ్రహానికి గురైన భాజపా కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై దాడి చేసినట్లు తెలుస్తోంది. రెండో పట్టణ పోలీసులు పరిస్థితిని చక్కబెట్టారు. పార్టీ కార్యాలయంపై దాడి ఘటన గురించి డీసీసీ అధ్యక్షుడు క్రాంతినాయుడు ఎక్కడా మాట్లాడకపోవడం గమనార్హం.

తప్పుడు ప్రచారం మానుకోవాలి : రాహుల్‌గాంధీకి లభిస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక భాజపా నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కర్నూలు ఇన్‌ఛార్జి లక్ష్మీనరసింహ యాదవ్ అన్నారు. తాను కర్నూలులో ఉంటే దిల్లీలో ధర్నా చేస్తున్నట్లు భాజపా నాయకులకు చెందిన సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేయడాన్ని ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

25న ఉపాధ్యాయుల మహాధర్నా

మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు జనార్దన్

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విజయవాడలో ఈనెల 25వ తేదీన నిర్వహిస్తున్న సమర శంఖం మహాధర్నాను జయప్రదం చేద్దామని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు జనార్దన్ పిలుపునిచ్చారు. నగరంలోని ఎస్టీయూ భవనంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఆర్థిక కార్యదర్శి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

తాళం చెవి మింగిన బాలుడు

☛ చికిత్స చేసి బయటకు తీసిన వైద్యులు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : కర్నూలు జిల్లా ఆదోని పట్టణానికి చెందిన ఫరూక్ (9) అనే బాలుడు రెండు రోజుల కిందట ప్రమాదవశాత్తు తాళం చెవి మింగేశాడు. దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతుండగా.. కుటుంబ సభ్యులు వెంటనే పట్టణంలోని తమ ఆస్పత్రిలో చేర్పించారని మధు ఆస్పతి వైద్యుడు మనోజ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కర్నూలు ఆర్కా ఆస్పత్రి గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు డా.ఆర్.సాయిప్రశాంత్ పరిశీలించి ఎలాంటి శస్త్రచికిత్స చేయకుండా ఎండోస్కోపి ద్వారా తాళం చెవిని బయటకు తీశారన్నారు. బాలుడి ఆరోగ్యం బాగుండటంతో డిశ్చార్జి చేసినట్లు డా.మనోజ్‌కుమార్‌రెడ్డి శనివారం తెలిపారు.

ఎక్స్‌రేలో కనపడుతున్న తాళం చెవి

బయటకు తీసిన వైద్యులు

పనికి వచ్చి.. మృత్యుఒడికి

☛ న్యాయం చేయాలంటూ బంధువుల ఆందోళన

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : కర్ణాటక రాష్ట్రానికి చెందిన బసవరాజు (34) అనే వ్యక్తి దిగువ కాలువ (ఎల్లెల్సీ)లో లైనింగ్ పనులు చేస్తూ విద్యుదాఘాతానికి గురై మృత్యుఒడికి చేరిన ఘటన ఆదోని మండలం బసాపురం గ్రామంలో చోటుచేసుకుంది. కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా లింగసూగూరు తాలూకా పూలవాయి గ్రామానికి చెందిన బసవరాజుతోపాటు మరో 14 మంది కలిసి బసాపురం గ్రామ సమీపంలోని ఎల్లెల్సీలో లైనింగ్ పనులు చేసేందుకు పదిహేను రోజుల కిందట వచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో పనులు చేస్తుండగా యంత్రానికి విద్యుత్తు సరఫరా కావడం.. దానిని బసవరాజు పట్టుకోవడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందారు. కాగా తమకు న్యాయం జరిగేదాకా మృతదేహాన్ని తరలించమంటూ మృతుడి బంధువులు, గ్రామస్థులు, కూలీలు ఆందోళన చేశారు. గుత్తేదారుడి నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగిందని వాపోయారు. విషయం తెలుసుకున్న ఇస్వీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని నచ్చజెప్పినా ప్రయోజనం లేకపోయింది. బాధితుడి కుటుంబ సభ్యులు, గ్రామస్థులతో గుత్తేదారుడు, పోలీసులు మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో మృతదేహాన్ని శనివారం మధ్యాహ్నం ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అతని కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు నిర్వాహకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇస్వీ ఎస్సై మహేశ్‌కుమార్ తెలిపారు.

బసవరాజు (పాత చిత్రం)

WANTED

అకౌంటెంట్ (Tally) కావలయును.

➠ అనుభవం 4 నుంచి 7 సంవత్సరాలు
➠ వయస్సు 30 సం॥ నుంచి 40 సం॥రాలు వుండవలయును.

మరియు **ఆఫీస్ స్టాఫ్ కావలెను.**

Cell: 80743 99570

సైట్ ఇంజినీర్ కావలయును.

➠ అనుభవం 5 నుంచి 9 సంవత్సరాలు
➠ వయస్సు 30 సం॥ నుంచి 40 సం॥రాలు వుండవలయును.

Cell: 99896 74437

MSS రియల్ ప్రాజెక్ట్స్

శిల్పా బిర్లా కాంపౌండ్, రెండవ అంతస్థు, బాలాజి కాంప్లెక్స్, కర్నూలు.

MSS Real Estates MARK OF QUALITY

నీటి తొట్టెలో పడి చిన్నారి మృతి

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: నీటి తొట్టెలో పడి బాలిక మృతి చెందిన ఘటన పట్టణ శివారులో గల ఎస్ఎస్‌వీ కళాశాల వెనుక వైపు ఉన్న కొట్టాల కాలనీలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానికంగా నివాసముంటున్న బోయరేవుల గోపాల్, శ్రీదేవి దంపతులకు విజయలక్ష్మి(5), గోపిచంద్(7) సంతానం ఉన్నారు. తల్లిదండ్రులిద్దరూ బతుకుదెరువు కోసం గుంటూరుకు వలసవెళ్లారు. కుమార్తెను తాత పాపన్న వద్దే ఉంచి వారు వెళ్లారు. తాత, అవ్వ మనవరాలి ఆలనాపాలన చూసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. శనివారం వారి పనుల్లో నిమగ్నం కావడంతో చిన్నారి విజయలక్ష్మి ఆడుకుంటూ కాలనీ సమీపంలో ఉన్న నీటి తొట్టిలో ప్రమాదవశాత్తు పడిపోయింది. మనవరాలు కనిపించకపోవడంతో తాత పాపన్న వెతకగా నీటి తొట్టిలో విగతజీవిగా కనిపించింది. దీంతో ఆయన కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ ఘటనతో కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి.

గుప్త నిధుల పేరిట మోసం

○ నిందితులకు రిమాండ్

కొత్తకోట గ్రామీణం, న్యూస్‌టుడే: గుప్త నిధులున్నాయని, వాటిని బయటకు తీస్తామని నమ్మించి మోసం చేసిన నిందితులను శనివారం పోలీసులు రిమాండ్‌కు పంపించారు. తెలంగాణ రాష్ట్రం వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు కొత్తకోట పోలీసు స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పెబ్బేరుకు చెందిన కుమ్మరి వెంకటేశ్ భార్య పద్మకు నాలుగేళ్ల క్రితం అనారోగ్యానికి గురైతే జోగులాంబ గద్వాల జిల్లా శాంతినగర్‌కు చెందిన బావమరిది నగేశ్‌కు చెప్పారు. ఆయన కర్నూలు జిల్లా ఆదోని మండలం బైచిగేరి గ్రామానికి చెందిన జావలగిరి దుర్గా సింగ్ వద్దకు తీసుకెళ్లారు. పొలంలో లేదా ఇంట్లో గుప్త నిధులున్నాయని అందుకే పద్మ అనారోగ్యానికి గురవుతోందని, వాటిని బయటకు తీయకపోతే ఆమె ప్రాణాలకు ప్రమాదమని భయభ్రాంతులకు గురిచేశాడు. భయపడిన వెంకటేశ్ వాటిని తీసేందుకు ఒప్పుకొన్నారు. ఉండవల్లిలోని పొలంలో దుర్గాసింగ్, విశాఖపట్నంకు చెందిన రవిశంకర్, హైదరాబాద్‌కు చెందిన ప్రవీణ్ కుమార్, అనూష, విజయవాడకు చెందిన సాయిమాస్టర్‌తో కలిసి తవ్వకాలు జరిపారు. అక్కడ ఏమీ లభించకపోవడంతో పెబ్బేరులోని ఇంట్లో పూజలు చేసి తవ్వకాలు జరిపారు. ఆ సమయంలో యజమానిని బయటకు పంపించి, ఇది వరకే హైదరాబాద్‌లో కొనుగోలు చేసిన లక్ష్మీదేవి విగ్రహాన్ని భూమిలో పాతి పెట్టారు. కొద్ది సేపటికి వెంకటేశ్, పద్మను పిలిచి వారి సమక్షంలో మళ్లీ గుంత తవ్వి లక్ష్మీదేవి విగ్రహాన్ని బయటకు తీశారు. బహిరంగ మార్కెట్లో విలువ రూ.150 కోట్ల నుంచి రూ.180 కోట్ల వరకు ఉంటుందని, దీన్ని విక్రయించాలంటే దిల్లీకి వెళ్లాలని, అక్కడ హైదరాబాద్‌కు చెందిన ముకుందం కుమార్, సాయిమాస్టర్ విక్రయిస్తారని దుర్గాసింగ్ నమ్మించాడు. అక్కడికి వెళ్లడానికి పలు విడతల్లో రూ.40 లక్షలు వసూలు చేశాడు. విగ్రహం అమ్మకం కాకపోవడంతో మోసపోయామని గుర్తించి బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు శనివారం దుర్గాసింగ్, ముకుందం కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. మిగతా వారు పరారీలో ఉన్నారని డీఎస్పీ వివరించారు. కేసును ఛేదించిన సీఐ రాంబాబు, పెబ్బేరు ఎస్సై యుగంధర్‌రెడ్డిలకు రివార్డులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. నిందితుల నుంచి రూ.12 లక్షలు విలువ చేసే కారు, చరవాణిలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెని 73821 14647.

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్ల,లాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర:9399955545.

HOUSE FOR SALE

కర్నూలు సిటిలో పెద్దమార్కెట్ దగ్గర ఖండేరి వీధిలో ఇల్లు అమ్మకానికి గలదు సంప్ర: 70138 30072, 99667 91677.

కర్నూలు- జొహరాపురం హౌసింగ్ బోర్డునందు 2.75 సెంట్లు గల ఇల్లు అమ్మకమునకు కలదు. సంప్రదించు ఫోన్ నెంబర్: 91770 17495.

LAND FOR SALE

Farm Land 3.2 Acres, 180 Feet NH Road facing, Near Panyam for Sale. Suitable for Commercial Purposes. Cont: 90141 82888.

సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా - 15 ఎకరాల కొబ్బరి తోట, 2 బోర్లు, డ్రిప్, NH-16 కి దగ్గరలో, ప్లాట్స్/రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సంప్రదించవలసిన కాంటాక్ట్ నెంబర్: 97043 22999, 73372 28262.

జూపాడుబంగ్లా మండలము పారుమంచాల గ్రామంలో 3 ఎకరాల నల్లరేగడి పొలము అమ్మకమునకు కలదు. కొనదలచిన వారు సంప్ర: 89191 71764, 81068 38747.

కోడుమూరు దగ్గరలో 5 1/2 ఎకరాలు పొలం అమ్మబడును సంప్రదించండి. Cell No: 99859 99731.

PLOT FOR SALE

133 Sq.yds కేవలం 1,00,000/- మాత్రమే. వినుకొండ పల్నాడు జిల్లా లిమిటెడ్ ఆఫర్. ఫోన్: 99127 54545.

SHOP FOR SALE

కర్నూలు కొత్త బస్టాండ్ సమీపమున త్రిగుణ క్లాక్స్ ఇన్ హోటల్ ప్రక్కన BV రీజెండ్ ప్లాజా అపార్ట్‌మెంటులో గ్రౌండ్‌ఫ్లోర్ షాపులు 1646 Sft అమ్మకానికి కలవు. ప్రస్తుతం 65వేలు బాడుగ వస్తుంది సంప్ర: 95818 27461, 99080 71153.

LEASE/ RENT

నంద్యాల గాంధీచౌక్ దగ్గరలో (ఓల్డ్ నెరవాటి హాస్పిటల్) 9000 Sft గల G+2 కమర్షియల్ స్పేస్ & పార్కింగ్ సౌకర్యంతో లీజ్‌కు కలదు. ✆ 98660 26821.

TO LET

COMMERCIAL

Shop Available for Rent, Opp. New Busstand, Nr. Ganesh Temple Kurnool, Brokers are not allowed. Contact: 94900 81533.

JOBS

WE ARE HIRING
- WAREHOUSE MANAGER -1 5 years experience
- MARKETING MANAGER -1 5 years experience
- DATA OPERATOR -1 1 to 2 years experience
- SALES EXECUTIVE -1 3 to 5 years experience

Candidates Experience in Tyres Sales

NAVATA AUTOMOTIVES
NH-7, Near Venkanna Baavi, Dinnedevarapadu Village, Kurnool.
✆ 9246494959

Wanted Staff Nurses, Experienced Cathlab Scrub Nurses, Marketing Executives, Pharmacists, Sri Vijaya Durga Cardiac Centre, Gayathri Estates, Kurnool. ✆ 95029 23838, 86986 05193.

ప్రొద్దుటూరు శ్రీ వాసవి పారామెడికల్ కాలేజి నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. Qua: డిగ్రీ సెల్: 83410 41767, 98858 37730.

సిమెంట్ కంపెనీల యందు సెక్యూరిటీ గార్డ్సుగా పనిచేయుటకు వ్యక్తులు కావలెను జీతం 18వేలు, 22వేలు, 25వేలు, 28వేలు మాజీ సైనికులకు 30వేలు ✆ 90521 24024, 94943 64596.

విజయవాడ అన్నదానంలో శాఖాహార వంటచేయుటకు అనుభవంగల వంటమేస్త్రీ కావలెను. హిందువులు మాత్రమే. వంటసమయం: 5AM to 7PM ✆91004 27894

కర్నూలులో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. జీతం & ఇన్సెంటీవ్స్ అనుభవం అవసరం లేదు ✆70937 58799.

ప్రముఖ కొరియర్ సంస్థ DTDC కర్నూలు బ్రాంచిలలో పనిచేయుటకు ఇంటర్/ డిగ్రీ చదివి కంప్యూటర్ నాలెడ్జి ఉన్న స్త్రీలు కావలెను. పూర్తి బయోడేటాతో సంప్ర: గౌరిగోపాల్ హాస్పిటల్, 99890 19919, 80088 25428.

కర్నూలు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. జీతం: 25000+ (పెట్రోలు అలెవెన్స్ +ఇన్సెంటీవ్స్) కలదు. ✆ 99662 71155, 92467 88755.

హైదరాబాదులోని మాహోటల్ అవుట్‌లెట్స్‌లో కౌంటర్‌కం క్యాషియర్గా పనిచేయుటకు నమ్మకం గల అమ్మాయిలు, అబ్బాయిలు కావలెను. QI. ssc, వయస్సు 25 సం|| లోపు భోజనం మరియు వసతి కల్పించబడును. జీతం 10,000 సంప్ర: 98850 60236.

హైదరాబాద్ యూనిట్ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే మొదటినెల 5వేలు కమీషన్. వర్కర్స్ జీ: 15k, ప్రీవసతి, ఫుడ్. 81215 41212.

కడపజిల్లా వేంపల్లె లోని ప్రముఖ హైస్కూల్‌లో పనిచేయుటకు టీచర్స్, ఆయమ్మ, సెక్యూరిటీ గార్డ్, ఫ్లోర్ ఇన్‌ఛార్జి, కేర్‌టేకర్లు కావలెను. భోజనం, వసతి కల్పించబడును. సం॥: 73968 79051, 95024 85242.

MARKETING/ SALES

Medical Equip Sales & Service rep, Any deg salary 15000 allowance field travel. Fresher and exp. Ph: 94443 43595.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాద్, నేపాల్ 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాద్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

ఆరోగ్యమే మహాభాగ్యం

HEALTH & CARE

GYNAECOLOGY

డా॥ కె.అరవింద, MBBS, DNB, OBG గర్భిణి మరియు స్త్రీ వ్యాధి నిపుణురాలు. 2PM to 5PM & 5PM-9PM. శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. ✆ 88970 87874.

PHYSICIAN

డా॥G.కుషల్‌ప్రసాద్, M.D., Gen., ఫిజీషియన్ & డయాబెటాలజిస్ట్, సత్యనారాయణ స్వామి గుడి వెనుక, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ✆99669 25324.

డా॥కె.చంద్రమౌళిరెడ్డి, Gen. Med., IDCCM, జనరల్ ఫిజీషియన్, ఫెలో ఇన్ క్రిటికల్‌కేర్ యూనిట్, శ్రీసాయిచంద్ర క్లినిక్, విజయదుర్గ కార్డియాక్‌లైన్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. ✆88970 87874.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.

కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.

ప్రకటనలపై 5% GST వర్తించును.

వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

కరపత్రాలు విడుదల చేస్తున్న ఎస్టీయూ నేతలు

25న చలో విజయవాడ

ఆదోని విద్య, న్యూస్‌టుడే : ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం 25వ తేదీన ఎస్టీయూ ఆధ్వర్యంలో చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఎస్టీయూ రాష్ట్ర మాజీ పురపాలక కన్వీనరు వీరచంద్రయాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి గంగానాయక్ పిలుపునిచ్చారు. కరపత్రాలను శనివారం విడుదల చేశారు. నాయకులు రవి, శ్రీనివాసులు, జయరాం, సురేశ్, కవిత, భారతి తదితరులు పాల్గొన్నారు.

నేడూ విద్యుత్తు బిల్లులు చెల్లించొచ్చు

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: ఆదోని సబ్ డివిజన్ పరిధిలో ఆదివారం రోజు సైతం విద్యుత్తు బిల్లుల చెల్లింపు సేవలు అందుబాటులో ఉంటాయని ఆ శాఖ ఏడీఈ పురుషోత్తం శనివారం తెలిపారు. విద్యుత్తు వినియోగదారులు సకాలంలో బిల్లులు చెల్లించి సహకరించాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) ఆదోని: 77996 66004 ఆలూరు: 80085 62277 పత్తికొండ: 80085 73822

?: ఆదోని పట్టణ శివారులోని తిరుమలనగర్‌లో తరచూ విద్యుత్తు కోతలతో ఇబ్బందులు పడుతున్నాం. సమస్యను పరిష్కరించాలి. – **చాలన్న, ఆదోని**

✔: నిర్వహణలో భాగంగా కోతలు ఉంటాయి. పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – **పురుషోత్తం, ఏడీఈ**

- న్యూస్‌టుడే, ఆదోని పురపాలకం

?: మద్దికెరలోని చౌడేశ్వరి ఆలయం వెళ్లే రహదారిపై మురుగు నీరు నిలుస్తోంది. – **సత్తార్** ✔: పరిశీలించి ఇబ్బందులు లేకుండా చూస్తాం. – **సుధాకర్, పంచాయతీ కార్యదర్శి** - **న్యూస్‌టుడే, మద్దికెర**

?: హొళగుందలోని శాలి కాలనీలో వీధి దీపం వెలగకపోవడంతో మరమ్మతుల పేరుతో తీసుకెళ్లారు. ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదు. – **ఇస్మాయిల్**

?: మూడు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తాం – **రాజశేఖర్ గౌడ, పంచాయతీ అభివృద్ధి అధికారి, హొళగుంద** - **న్యూస్‌టుడే, హొళగుంద**

విద్యార్థినుల సంరక్షణ.. పోలీసుల బాధ్యత

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : విద్యార్థినుల సంరక్షణ పోలీసుల బాధ్యత అని.. ఎవరైనా ఆపదలో ఉంటే పోలీసులను సంప్రదిస్తే వెంటనే ఆదుకుంటారని ఆదోని డీఎస్పీ మర్రిపాటి హేమలత అన్నారు. అరేకలు గ్రామంలోని ఎస్సీ గురుకుల బాలికల వసతి గృహంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థినులను ఎవరైనా ఈవ్‌టీజింగ్ చేసినా.. వేధింపులకు గురిచేసినా వెంటనే 112కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. బాల్య వివాహాలు చేసేందుకు ప్రయత్నిస్తే భయపడకుండా పోలీసులకు సమాచారం అందిస్తే జరగకుండా చూస్తామన్నారు. ప్రిన్సిపల్ మంజుల, తాలూకా ఎస్సై రామాంజనేయులు, శక్తి బృందం సభ్యులు రాజేశ్వరి, మల్లప్ప, బాలభాస్కర్, నాగరాజు, తాలూకా సిబ్బంది వెంకటేశులు, భువనచంద్ర, కాశీలింగ తదితరులు పాల్గొన్నారు.

సూచనలు ఇస్తున్న డీఎస్పీ హేమలత

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు లింగన్న

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే : సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు లింగన్న, మండల కార్యదర్శి రామాంజనేయులు కోరారు. ఆదోనిలోని డీసీసీబీ వద్ద సమ్మె చేస్తున్న ఉద్యోగులను శనివారం కలిసి మద్దతు ప్రకటించి మాట్లాడారు. రైతులకు సహకార సంఘాలు విశేష సేవలు అందిస్తున్నాయని చెప్పారు.

నిర్లక్ష్యమే శాపమై.. ఉరిమే ప్రమాదమై

☛ అస్తవ్యస్తంగా కేబుల్ తీగలు ☛ జనం ప్రాణాలకు ముప్పు

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే : పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో కేబుల్ నెట్‌వర్క్ విస్తరిస్తోంది. ఎక్కడ చూసినా తీగలే కనపడుతున్నాయి. వీటి నిర్వహణను మాత్రం గాలికొది లేస్తున్నారు. ఫలితంగా జనం ఇబ్బందులు పడుతున్నారు. ఆదోని డివిజన్ పరిధిలోని చాలా ప్రాంతాల్లో కేబుల్ తీగలు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. వీటిని తగులుకుని పలువురు గాయపడిన ఘటనలు సైతం ఉన్నాయి. అయినప్పటికీ నిర్వాహకులు పట్టించుకోవడం లేదు.

ఆదోని డివిజన్‌లో కేబుల్ తీగలు కట్టిన విద్యుత్తు స్తంభాల వివరాలు	
ప్రాంతం	స్తంభాలు
ఆదోని పట్టణం	1,942
ఆదోని మండలం	1,536
ఆలూరు నియోజకవర్గం	2,653
పత్తికొండ నియోజకవర్గం	2,441

చేతికందే ఎత్తులో..

ఆదోని డివిజన్ పరిధిలో వేల కిలోమీటర్ల మేర కేబుల్ తీగలు విస్తరించి ఉన్నాయి. నేటి పోటీ ప్రపంచంలో ప్రైవేటు నెట్‌వర్క్ సర్వీసుల సంఖ్య పెరుగుతోంది. ఈ నేపథ్యంలో చాలామంది విద్యుత్తు స్తంభాల ఆధారంగా తీగలు అమరుస్తున్నారు. ఒకే విద్యుత్తు స్తంభానికి సర్వీసు వైర్లతోపాటు కేబుల్ తీగలు ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో కేబుల్ తీగలను కిందకు కడుతుండటం.. చెయ్యి ఎత్తితే అందే ఎత్తులో ఉంటుండటంతో సమస్యలు ఎదురవుతున్నాయి. ఆదోని పట్టణ ప్రాంతంలోని ప్రధాన మార్గాల్లో బస్సులు, లారీలు తదితర వాహనాలు రాకపోకలు సాగించిన సమయంలో తెగి రోడ్లపై పడిపోతున్నాయి.



సీతారామనగర్‌లో ప్రమాదకరంగా వేలాడుతున్న కేబుల్ తీగలు

ఆదాయం లభిస్తుండటంతో..

● విద్యుత్తు స్తంభాలకు కేబుల్ తీగలు కట్టడం ద్వారా విద్యుత్తు శాఖకు ఆదాయం లభిస్తోంది. పట్టణ ప్రాంతంలో ఒక్కో స్తంభానికి రూ.20, గ్రామీణ ప్రాంతంలో రూ.15 చొప్పున ఆయా నెట్‌వర్క్ నిర్వాహకులు అద్దె కింద చెల్లిస్తున్నారు. గతంలో ఆ మొత్తం కట్టేవారు కాదు.. గత రెండేళ్లుగా చెల్లింపులు సక్రమంగా జరుగుతున్నాయి. అద్దె రూపంలో భారీగా ఆదాయం సమకూరుతుండటంతో విద్యుత్తు శాఖ అధికారులు సైతం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. వారందరి నిర్లక్ష్యం.. జనాలకు ముప్పుగా పరిణమించింది.

● ఈనెల 10న బాపట్ల జిల్లాలో రహదారిపై వేలాడుతున్న కేబుల్ తీగ ఓ ఉద్యోగి గొంతుకు చుట్టుకోవడంతో ప్రాణాలు కోల్పోయారు.

● ఆదోని పట్టణంలోని ఎస్కేడీ కాలనీలో రెండు వారాల కిందట కేబుల్ తీగలు తెగి రహదారిపై పడ్డాయి. స్థానికులు వెంటనే స్పందించి వాటిని పక్కకు లాగేశారు. లేకుంటే ప్రమాదాలు జరిగి ఎందరో గాయపడేవారు.

దాడులతో భయపెట్టలేరు

దేవనకొండ, న్యూస్‌టుడే : దేశంలో నిరుద్యోగం పెరిగిపోవడం.. దేశ ప్రయోజనాలు దెబ్బతీసే వాణిజ్య ఒప్పందాలను నిరసిస్తూ దిల్లీలో ఆందోళన చేసిన కాంగ్రెస్ నాయకులపై దాడులు చేయడం భాజపా నిరంకుశ పాలనకు నిదర్శనమని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహేంద్రనాయుడు విమర్శించారు. ఆయన శనివారం దేవనకొండలో మాట్లాడారు. ఇలాంటి దాడులతో భయపెట్టలేరన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, కాశీం, శంకరయ్య, పాండు, పరమేశ్, రమేశ్, నవాజ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహేంద్రనాయుడు

మురుగు కదలకుంట

చిప్పగిరి బస్టాండ్ ఆవరణలోని కుంట వద్ద పెద్దఎత్తున మురుగు నీరు చేరి దుర్వాసన వస్తోంది. ఫలితంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని వివిధ కాలనీల నుంచి మురుగు చేరి ముందుకు కదలడం లేదు. దీనికితోడు దుకాణాల నుంచి వ్యర్థాలను కుంటలోకే వేస్తుండటంతో దుర్వాసన వస్తోంది. మురుగు నిలవకుండా తగిన చర్యలు తీసుకోవాలని జనం విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, చిప్పగిరి

నిర్మించారు.. మరుగున పడేశారు

మద్దికెరలో తహసీల్దారు, ఎంపీడీవో వెలుగు, ఉపాధిహామీ, గృహనిర్మాణ తదితర కార్యాలయాలన్నీ ఒకేచోట ఉన్నాయి. వివిధ పనుల నిమిత్తం జనం ఆయా కార్యాలయాలకు తరలిస్తుంటారు. ఈ నేపథ్యంలో వారికి ఇబ్బందులు లేకుండా ఉండాలన్న ఉద్దేశంతో మూడేళ్ల కిందట ఉపాధి హామీ నిధులు రూ.2 లక్షలు వెచ్చించి మరుగుదొడ్డి నిర్మించారు. దీనిని ఇప్పటివరకు వినియోగంలోకి తీసుకురాలేదు. వెంటనే అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, మద్దికెర

నాటకుండా ఎండగట్టారు

మండలంలోని కలుగొట్ల విద్యుత్తు ఉప కేంద్రం సమీపంలో ప్రధాన రహదారికి ఇరువైపులా నాటేందుకు సుమారు వంద మొక్కలు తీసుకొచ్చారు. వాటిని అలానే వదిలేయడం.. కనీసం నీళ్లు కూడా పోయకపోవడంతో చివరికి ఎండిపోయాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని పలువురు పేర్కొంటున్నారు. – న్యూస్‌టుడే, వెల్దుర్తి

అదుపు తప్పి.. దూసుకెళ్లి

ఆదోని నుంచి హొళగుంద మండలానికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు అదుపు తప్పి మురుగు కాలువలోకి దూసుకెళ్లింది. ఆదోని డిపోకు చెందిన బస్సు హొళగుందకు వెళ్తుండగా నాగనథనహళ్లి గ్రామం వద్ద అదుపు తప్పింది. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. రహదారులు ఇరుగ్గా ఉండటంతో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని జనం పేర్కొంటున్నారు. – న్యూస్‌టుడే, హాలహర్వి, ఆదోని నేరవిభాగం

పనులు జోరు.. కష్టాలు తీరు

హొళగుంద జడ్పీ ఉన్నత పాఠశాలలో సుమారు 1,835 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రూ.2.50 లక్షలతో నీటి శుద్ధి కేంద్రం నుంచి ప్రత్యేక పైపులైను ఏర్పాటు చర్యలు తీసుకున్నామని పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ ద్వారకానాథ్ తదితరులు తెలిపారు. మరోవైపు పైపులైను పనులు జోరుగా సాగుతున్నాయి. – న్యూస్‌టుడే, హొళగుంద

సంక్షిప్త సమాచారం

మద్దికెర, న్యూస్‌టుడే: మద్దికెర ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో చేరేందుకు అర్హులైన విద్యార్థులు ఈనెల 24 నుంచి దరఖాస్తు చేసుకోవచ్చని ప్రిన్సిపల్ నాగరాజు శనివారం కోరారు.

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆదోనిలో ఎమ్మెల్సీ బీటీ నాయుడును కమిషనర్ నయీమ్ అహ్మద్ కలిశారు. బీటీ నాయుడు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

హొళగుంద, న్యూస్‌టుడే: ప్రతిఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని ఎంపీడీవో విజయలలిత, ఈవోఆర్డీ చక్రవర్తి, కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ అన్నారు. హొళగుందలో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. తెదేపా నేతలు తిప్పయ్య, శేషగిరి స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు.

దేవనకొండ, న్యూస్‌టుడే: స్వచ్ఛ రథాన్ని గ్రామాల్లో సద్వినియోగం చేసుకోవాలని ఆలూరు మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ రంగడు, ఎంపీపీ లక్ష్మీదేవి, సహకార సంఘం ఛైర్మన్ రాజశేఖర్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శనివారం స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు.

వెల్దుర్తి, న్యూస్‌టుడే: స్థానిక ఎర్ర చెరువులోని మట్టిని రైతుల పొలాలకు తరలిస్తున్నట్లు తెదేపా మండల అధ్యక్షుడు బలరాంగౌడ్ అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం తరలింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాయకులు చిన్నగోపాల్, రామచంద్రనాయుడు, రామకృష్ణఆచారి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: నారాయణపురం, చాగి గ్రామాల మధ్యలో వెలసిన పిరాన్‌పీర్ మాబు సుభాని బాబా ఉరుసు ఉత్సవాలు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా జియారత్ నిర్వహించారు.

హాలహర్వి, న్యూస్‌టుడే: హాలహర్విలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు మానవ హారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఎంపీడీవో వరలక్ష్మి మాట్లాడారు.

హాలహర్వి, న్యూస్‌టుడే: గూళ్యం గాదిలింగేశ్వరస్వామి జాతరను పురస్కరించుకొని ఆదోని డిపోతోపాటు కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి, శిరుగుప్ప డిపోల నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు అధికారులు చెప్పారు.

హాలహర్వి, న్యూస్‌టుడే: హాలహర్వి శివారులోని ఛత్రగుడి ఆంజనేయస్వామికి శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయాన్నే స్వామికి జలాభిషేకం, ఆకుపూజ, కుంకుమార్చన నిర్వహించారు.

చిప్పగిరి, న్యూస్‌టుడే: అపరిచిత వ్యక్తులు చేసే ఫోన్ కాల్స్, మెసేజ్‌లను నమ్మొద్దని ఎస్సై నరసింహులు అన్నారు. చిప్పగిరి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెచ్‌ఎం లతీఫ్, ఉపాధ్యాయులు, పోలీసులు పాల్గొన్నారు.

దిబ్బనకల్ (ఆదోని గ్రామీణం), న్యూస్‌టుడే: దిబ్బనకల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. హెచ్‌ఎం కాశీ విశ్వనాథ్, తెలుగు ఉపాధ్యాయులు బసప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే : ఆదోని జిల్లా సాధన కోసం ఐకాస ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 98వ రోజుకు చేరాయి. ఈ దీక్షల్లో ఐకాస నేతలు బూదెప్ప, సుభాష్ చంద్రబోస్, పి.కుమార్ తదితరులు కూర్చున్నారు.

కనీస వేతనం అందించాలి

వెల్దుర్తి, న్యూస్‌టుడే : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 23 నుంచి 27వ తేదీ వరకు రిలే దీక్షలు చేపడుతున్నట్లు అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి లలితమ్మ, జిల్లా అధ్యక్షురాలు చాందిని తెలిపారు. ఈమేరకు అంగన్‌వాడీ పర్యవేక్షకురాలు పద్మావతికి శనివారం వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ సిబ్బందికి కనీస వేతనం రూ.26 వేలు అందించాలన్నారు. ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు మాధవస్వామి, అంగన్‌వాడీ సిబ్బంది ఈదమ్మ, విజయకుమారి, సుమలత, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

మాతృభాషను విస్మరించొద్దు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే : ఏ దేశంలో నివసించినా.. ఉన్నత స్థాయిలో ఉన్నా తెలుగువారు అమ్మభాషను మరిచిపోకూడదని పత్తికొండ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని కాటం శ్రీదేవి అన్నారు. మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. తెలుగుభాష ఔన్నత్యం చాటుతూ విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన అలరించింది.

విద్యార్థినులు ప్రదర్శిస్తున్న నృత్య రూపకం

విద్యుత్తు ఇబ్బందులు తొలగిస్తాం

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వెల్దుర్తిలో విద్యుత్తు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని విద్యుత్తు శాఖ ఏఈ వెంకటేశ్వర్లు అన్నారు. పాత బస్టాండు సమీపంలో విద్యుత్తు నియంత్రికలు ప్రమాదకరంగా ఉండటంతో వాటిని దిమ్మెలపై ఏర్పాటుచేసి స్థానికుల ఇబ్బందులు తొలగించారు. విద్యుత్తు తీగలు కిందకు వేలాడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైన్‌మెన్ ఈరయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతకు కృషి చేద్దాం

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణ స్వచ్ఛతకు అందరూ కృషి చేయాలని కమిషనర్ నయీమ్ అహ్మద్ తెలిపారు. పురపాలక ప్రజారోగ్యాధికారి డా.సందీప్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంలో పట్టణంలోని అంబేడ్కర్ కూడలి నుంచి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి విగ్రహ కూడలి వరకు శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మేస్త్రీలు, మెప్మా విభాగాధికారులు, సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న పురపాలక అధికారులు, సిబ్బంది

వేరుసెనగ క్వింటా గరిష్ఠ ధర రూ.10,036

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం వేరుసెనగ కాయలు క్వింటా కనిష్ఠ దర రూ.4649, గరిష్ఠంగా రూ.10,036 పలికింది. పత్తి కనిష్ఠం రూ.4,369, గరిష్ఠం రూ.8,070. ఆముదాలు రూ.5,252-రూ.6,092, పూలవిత్తనాలు రూ.6,175-రూ.6,175కు వ్యాపారులు కొనుగోలు చేశారు.

తాగునీటి సమస్య రానీయొద్దు

దేవనకొండ, న్యూస్‌టుడే: వేసవి సమీపిస్తుండటంతో తాగునీటి సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో జ్యోతి ఆదేశించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు.

సర్పంచులను సన్మానించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ మురళీ, సింగిల్ విండో ఛైర్మన్ రాజశేఖర్, జడ్పీటీసీ సభ్యుడు రామకృష్ణ, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

● సర్పంచులకు చివరి మండల సభ కావడంతో సర్పంచులను సన్మానించారు.

తెదేపా నేతకు తప్పిన ప్రమాదం

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : తెలంగాణ రాష్ట్రం జడ్చర్ల సమీపంలో శనివారం ఉదయం జరిగిన రహదారి ప్రమాదంలో ఆదోని పట్టణానికి చెందిన తెదేపా ముస్లిం మైనార్టీ నేత ఉమ్మి సలీంతోపాటు మరో ఇద్దరు సురక్షితంగా బయటపడ్డారు. కారులో ఓ పని నిమిత్తం ఉమ్మి సలీం హైదరాబాద్ వెళుతుండగా మరో కారు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది.

23న భారీ నిరసన ప్రదర్శన

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే : ఆదోని జిల్లా సాధన కోసం ఆదోని పట్టణంలో రిలే నిరాహారదీక్షలు చేపట్టి వంద రోజులు పూర్తవుతున్న సందర్భంగా 23వ తేదీన పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఐకాస నేతలు రఘురామయ్య, కృష్ణమూర్తిగౌడు, దస్తగిరినాయుడు, అశోకానందరెడ్డి, వీరేశ్ తెలిపారు. ఆదోనిలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. 23వ తేదీన వంద మంది సీపీఐ నాయకులతో నిరాహార దీక్షలు, నిరసన ర్యాలీ, బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మధ్యాహ్నం ప్రధాన రహదారిపై వంటా వార్పు ఉంటుందని వివరించారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

చిప్పగిరి, న్యూస్‌టుడే : చిప్పగిరిలోని గుండమాంబ దేవాలయం వద్ద రహదారి సమస్యను కాలనీవాసులు తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి దృష్టికి తీసుకురాగా సీసీ రోడ్డుకు రూ.10 లక్షలు మంజూరు చేయించారు. ఈ నేపథ్యంలో సర్పంచి గోవిందరాజులు, తెదేపా నేతలు రామాంజనేయులు, పురుషోత్తం ఆధ్వర్యంలో శనివారం పూజ చేసి పనులను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. కాయపెద్దన్న, జనార్దన్‌స్వామి, జయన్న, ఓబయ్య పాల్గొన్నారు.

పనులను ప్రారంభిస్తున్న సర్పంచి గోవిందరాజులు, తెదేపా నేతలు రామాంజనేయులు, పురుషోత్తం

వాహనం ఇరుక్కుని.. ట్రాఫిక్ స్తంభించి..

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : ఆదోని మండలం నాగనాథనహళ్లి గ్రామంలో ప్రధాన రహదారి పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో శనివారం ఓ భారీ వాహనం అక్కడికి వచ్చి మధ్యలోనే ఆగిపోయింది. ఫలితంగా గ్రామం మీదుగా రాకపోకలు సాగించే వాహనాలు ఎటూ వెళ్లలేక ఆగిపోయాయి. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 గంటల వరకు వాహన చోదకులు ఇబ్బందులు పడ్డారు. ఆ తర్వాత ఇరుక్కుపోయిన భారీ వాహనాన్ని పక్కకు కదిలించడంతో వాహనాల రాకపోకలు ప్రారంభమయ్యాయి.

పరిసరాల శుభ్రత.. అందరి బాధ్యత

ఆలూరు, న్యూస్‌టుడే : పరిసరాలను శుభ్రంగా ఉంచుకునే బాధ్యత అందరిపై ఉందని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి అన్నారు. ఆలూరు మండలానికి సమకూరిన స్వచ్ఛ రథాన్ని శనివారం జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్రాన్ని స్వచ్ఛంగా తీర్చిదిద్దే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని చెప్పారు.

ఆలూరు : స్వచ్ఛ రథాన్ని ప్రారంభిస్తున్న వైకుంఠం జ్యోతి

తుగ్గలి, న్యూస్‌టుడే: తుగ్గలి మండల కార్యాలయం వద్ద స్వచ్ఛ రథాన్ని గిరిజన సలహా మండలి సభ్యుడు వెంకటపతి, ఎంపీడీవో విశ్వమోహన్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి శనివారం ప్రారంభించారు.

యువకుడి మృతదేహం అప్పగింత

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే : ఫేస్‌బుక్ పరిచయాన్ని అడ్డు పెట్టుకొని ఓ మహిళ వ్యామోహంలో పడి.. చివరికి ఇంట్లో ఉరేసుకుని మృతి చెందిన నెల్లూరుకు చెందిన అశోక్ (26)ది ఆత్మహత్యగా పోలీసులు తేల్చారు. బాధితుడి కుటుంబ సభ్యులు శుక్రవారం అర్ధరాత్రి పత్తికొండ చేరుకున్నారు. కుమారుడి మృతదేహాన్ని చూసి తల్లి వెంకటలక్ష్మి, సోదరుడు ప్రవీణ్, బంధువులు విలపించారు.

బరువులెత్తి.. పతకాలతో మెరిసి

☛ వెయిట్‌లిఫ్టింగ్‌లో అఫ్రిద్ రాణింపు

పత్తికొండ, న్యూస్‌టుడే : పత్తికొండకు చెందిన అఫ్రిద్.. కర్నూలులోని విద్యావికాస్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. అతనికి మొదటి నుంచి క్రీడలంటే ఆసక్తి. ముఖ్యంగా వెయిట్‌లిఫ్టింగ్‌పై దృష్టి సారించాడు. దీనిని గమనించిన తల్లిదండ్రులు నిరంతరం ప్రోత్సహించారు. మరోవైపు శిక్షకుడు యూసుఫ్‌బాషా మెలకువలు నేర్పించడం ప్రారంభించారు. ఈ క్రమంలో అఫ్రిద్ ప్రతిరోజూ ఉదయం గంట, సాయంత్రం గంటపాటు సాధన చేయడం ప్రారంభించాడు. అలా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పలు పతకాలు కైవసం చేసుకుంటున్నాడు.



జాతీయస్థాయి పోటీలకు సన్నద్ధమవుతున్న అఫ్రిద్

సాధించిన విజయాలివే..

● గతేడాది సెప్టెంబరులో గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-14 వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో సత్తా చాటాడు. మొదటి ప్రయత్నంలోనే బంగారు పతకం అందుకోవడం విశేషం.

● గతేడాది అక్టోబరు 23 నుంచి 26వ తేదీ వరకు గుంటూరులో అండర్-17 విభాగంలో జరిగిన పోటీల్లో మరోసారి ప్రతిభ చాటి పసిడి పతకం కైవసం చేసుకున్నాడు. అదే ఏడాది నవంబరులో అరుణాచల్‌ప్రదేశ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లోనూ రాణించి 3వ స్థానంలో నిలిచాడు. ఈ ఏడాది త్వరలో జరిగే పోటీలకు అతను సన్నద్ధమవుతున్నాడు.

ఈ సందర్భంగా అఫ్రిద్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నాడు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఆస్పరి, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఆస్పరి సీఐ గంగాధర్ తెలిపారు. ఆస్పరి నుంచి ఆదోని వెళ్లే రహదారిలో శుక్రవారం రాత్రి ఓ వ్యక్తి నడుచుకుంటూ వెళుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. కర్నూలుకు తీసుకెళ్తుండగా మృతి చెందినట్లు సీఐ చెప్పారు.

చికిత్స పొందుతూ..

క్రైం కార్నర్

హొళగుంద, న్యూస్‌టుడే: కర్ణాటక రాష్ట్రం బీరల్లి గ్రామానికి చెందిన వెంకటలక్ష్మి, చంద్రశేఖర్‌లు తమ కుమార్తె సరస్వతితో కలిసి మండల పరిధిలోని ఎల్లార్తికి దైవ దర్శనం నిమిత్తం వచ్చారు. బాలికకు శనివారం కడుపునొప్పి తీవ్రంగా రావడంతో హొళగుంద ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. అక్కడ స్టాఫ్ నర్స్ ప్రథమ చికిత్స చేశారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్‌లో బళ్లారి ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బాలిక మృతి చెందింది.

వివాహిత ఆత్మహత్యాయత్నం

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : ఆదోని పట్టణంలోని రైల్వేస్టేషన్‌లో శిరీష అనే వివాహిత శనివారం సాయంత్రం రైలు కిందపడి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. స్థానిక బండిమెట్ట ప్రాంతానికి చెందిన శిరీష రైల్వేస్టేషన్‌కు వచ్చి తన చేతిని కోసుకొని రైలు కిందపడి ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతుండగా గుర్తించిన స్థానికులు, రైల్వే పోలీసులు ఆమెను కాపాడి ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

విద్యార్థిపై లైంగిక దాడి

ఆలూరు, న్యూస్‌టుడే : ఓ విద్యార్థిపై. . ముగ్గురు విద్యార్థులు లైంగిక దాడికి పాల్పడ్డ ఘటన ఆలూరు మండల పరిధిలోని ఓ పాఠశాలలో చోటుచేసుకుంది. ఓ విద్యార్థి తన గదిలో నిద్రిస్తుండగా ముగ్గురు విద్యార్థులు శుక్రవారం అర్ధరాత్రి సమయంలో లైంగిక దాడికి పాల్పడ్డారు. దీంతో బాధితుడు శనివారం ఉదయం తన తండ్రికి ఫోన్ చేసి చెప్పగా ఆయన వెంటనే వెళ్లి ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానని చెప్పారు.

యంత్రంలో నలిగిన యువకుడి చేయి

ఆలూరు, న్యూస్‌టుడే : ఆలూరు మండలం కురవళ్లి గ్రామానికి చెందిన హరికృష్ణ అనే యువకుడు ప్రమాదవశాత్తు జొన్నసొప్ప పొడి చేసే యంత్రంలో చేయి పెట్టడంతో మణికట్టు వరకు తెగిపోయిన ఘటన శనివారం చోటుచేసుకుంది. మొలగవల్లి గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో జొన్నసొప్ప పొడి చేసేందుకు యంత్రాన్ని తీసుకెళ్లారు. సొప్ప పొడి చేస్తున్న సమయంలో హరికృష్ణ కుడి చేయి యంత్రంలో ఇరుక్కుపోయింది. చేయి కొంతభాగం తెగిపోయి తీవ్ర రక్తస్రావమవడంతో ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. అతనికి ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం ఆదోని తరలించారు.

ఆలయంలో చోరీ

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే : పత్తికొండ పట్టణం.. రెడ్డిబావి సమీపంలోని నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి సమయంలో దొంగలు పడ్డారు. హుండీని పగులగొట్టి అందులోని నగదును ఎత్తుకెళ్లినట్లు ఆలయ సంఘం అధ్యక్షుడు కాశీం తెలిపారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శనివారం ఉదయం పూజ చేసేందుకు వెళ్లిన సమయంలో ఆలయ తలుపులు పగులగొట్టి ఉండడాన్ని గమనించి లోనికి వెళ్లి చూడగా హుండీ కనపడలేదని చెప్పారు. దీనిపై విచారణ జరుపుతున్నట్లు సీఐ జయన్న తెలిపారు.

(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

వసతిగృహ నిర్మాణం వేగవంతం చేయాలి

నిర్మాణ పనులను పరిశీలిస్తున్న అధికారులు

గూడూరు గ్రామీణం: బాలికల వసతిగృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర విద్య, సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పన సంస్థ డైరెక్టర్ జి.నాగముని సూచించారు. మండలంలో రూ.3 కోట్ల నిధులతో నిర్మిస్తున్న బాలికల వసతిగృహ నిర్మాణ పనులను శనివారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు దాదాపు రూ.50 లక్షల వరకు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. బాలికలకు అన్నిరకాల వసతులతో వసతిగృహం నిర్మిస్తున్నట్లు చెప్పారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు పూర్ణచంద్రరావు, ఏఈ మహేష్ కుమార్, మేనేజర్ షేక్ సుబాని సాహెబ్ పాల్గొన్నారు.

స్వచ్ఛత విప్లవానికి ప్రభుత్వం శ్రీకారం

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: స్వచ్ఛత విప్లవానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంచాల సొసైటీ ఛైర్మన్ రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. తెదేపా నియోజకవర్గ బాధ్యుడు రాఘవేంద్ర రెడ్డి తనయుడు రాకేష్ రెడ్డి, రాజారెడ్డిలతో కలిసి మంత్రాలయం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద స్వచ్ఛరథాలను శనివారం ప్రారంభించారు.

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో తెదేపా మండల అధ్యక్షుడు జె.సురేష్ స్వచ్ఛరథాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణమోహన శర్మ ఈవోఆర్డీ మధులత, సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రాలయం: స్వచ్ఛరథాన్ని ప్రారంభిస్తున్న మంచాల సొసైటీ ఛైర్మన్ రామకృష్ణారెడ్డి

మాతృభాషను కాపాడుకుందాం

సి.బెళగల్, న్యూస్‌టుడే: సి.బెళగల్‌లోని శనివారం కస్తూర్బా పాఠశాలలో ప్రత్యేకాధికారి జ్యోతి ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులంతా 10వ తరగతి వరకు మాతృభాషలోనే చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. తెలుగుభాష మాధుర్యం గురించి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సి.బెళగల్: కార్యక్రమంలో పాల్గొన్న బాలికలు

కోసిగి, న్యూస్‌టుడే: మండలంలోని పల్లెపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో మాతృ భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన నాటిక అందరిని ఆకటుకుంది. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

మూడేళ్లుగా నిధులు మూలుగుతున్నాయ్

- వనరులున్నా అభివృద్ధిపై కానరాని దృష్టి
- ఖాళీగా రూ.కోట్లు విలువజేసే స్థలాలు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పురపాలికలో నిధులు నిండుగా ఉన్నా.. అభివృద్ధిలో వెనుకబడుతోంది. మూడేళ్లుగా బడ్జెట్‌లో ప్రారంభ నిల్వలు చూపిస్తున్నా.. నిర్మాణాల్లో జాప్యం సాగుతోంది. అధికారులు ఆదాయ వనరులపై దృష్టి సారించకుండా స్థలాలు వృథాగా వదిలేశారు. కొన్ని స్థలాల్లో ప్రైవేటు వ్యక్తులు బంకులు వేసుకునేందుకు అవకాశమిచ్చి మామూళ్లు దండుకుంటున్నారు.

పెద్దబావి వద్ద ఉన్న మున్సిపల్ స్థలం

తొలగించారు.. వదిలేశారు

పట్టణంలో పెద్ద ఆసుపత్రి సమీపంలో దాదాపు 20 మంది చిన్న వ్యాపారులు జీవనం సాగిస్తున్నారు. వైకాపా హయాంలో వాణిజ్య దుకాణాల పేరుతో వారి దుకాణాలను తొలగించారు. ఇక్కడ 22 షాపులతో వాణిజ్య దుకాణాలు నిర్మిస్తామని రూ.2.25 కోట్లకు ఆమోదించారు. అజెండాలో ఆమోదం తప్ప మూడేళ్లు కావస్తున్నా పనులు ముందుకు కదలడం లేదు.

- పెద్దబావి వద్ద సర్వే నంబర్ 328లో రూ.కోటి పైగానే ఖర్చు చేసి దాదాపు 8 దుకాణాల నిర్మాణానికి ప్రతిపాదించినా ఎలాంటి పురోగతి లేదు.
- ఎన్టీఆర్ కూరగాయల మార్కెట్‌లో రూ.2 కోట్లు పైన వ్యయంతో దుకాణాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు పెట్టి నేటికి పనులు చేపట్టలేదు.
- శివన్ననగర్ కాలనీలో 20 సెంట్లు ఖాళీ స్థలం వృథాగా ఉంది. సోమేశ్వర సర్కిల్, ఎన్టీఆర్, మైనారిటీ, మిలటరి కాలనీలు, వెంకటసాయి గుడి సమీపంలో ఉన్న ఖాళీ స్థలాలు ఉన్నా అభివృద్ధి జరగలేదు.

ఈ ఏడాది ప్రారంభ నిల్వ రూ.51 కోట్లు

ఎమ్మిగనూరు పురపాలికలో 2026-27 బడ్జెట్‌ను గతేడాది డిసెంబర్ 31న రూ.133.47 కోట్లతో ఆమోదించారు. అయితే 2025-26కు బడ్జెట్‌కు సంబంధించి అభివృద్ధి పనులకు ఎక్కువగా ఖర్చు చేయకపోవడంతో నిధులు భారీగా మిగిలాయి. ఆ మేరకు ఈ బడ్జెట్‌లో ప్రారంభ నిల్వ రూ.51 కోట్లు చూపించారు. నిధులున్నా సరైన రీతిలో ఖర్చు చేయకపోవడంతో అభివృద్ధి పడకేసింది. ప్రధానంగా రోడ్లు, కూరగాయల మార్కెట్, వాణిజ్య దుకాణాలు నిర్మించేందుకు అవసరమైన స్థలాలు ఉన్నా వీటిపై దృష్టి సారించలేదు.

త్వరలోనే పనులు చేపడతాం

- గంగిరెడ్డి, పురపాలక కమిషనర్, ఎమ్మిగనూరు

పురపాలిక ఆదాయం పెంచేందుకు కొన్ని స్థలాల్లో దుకాణాలను నిర్మించేందుకు ప్రతిపాదనలు పెట్టి మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం తీసుకున్నాం. ఈ ఏడాది కనీసం మూడు చోట్ల వాణిజ్య దుకాణాలు, కూరగాయల మార్కెట్‌ను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాం.

పరీక్ష కేంద్రానికి వెళ్లే రహదారి మార్పు

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: సోమవారం నుంచి జరగనున్న ఇంటర్ పరీక్షలకు వచ్చే విద్యార్థులు చనుగొండ్ల రహదారి నుంచి ఆదర్శ పాఠశాలకు చేరుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఆశాజ్యోతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదర్శ పాఠశాలకు రహదారి నిర్మాణ పనులు జరుగుతుండున విద్యార్థులు గమనించి పరీక్ష కేంద్రాలకు సరైన సమయానికి చేరుకోవాలని సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు 8008573824
కోడుమూరు 9885988357
కౌతాళం 8008574913

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ?: సంజీవ్‌నగర్ కాలనీలో మురుగు కాల్వలను శుభ్రం చేయడం లేదు. - **సోమేష్, కాలనీవాసి** ✔: సిబ్బందిని పంపించి శుభ్రం చేయిస్తాం. - **శ్రీనివాసులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

?: గాంధీనగర్ కాలనీ ఒకటో రహదారిలో భూగర్భ మురుగు కాల్వ తవ్విన రోడ్డు గుంతలతో ప్రమాదకరంగా ఉంది. - **బజారప్ప, కాలనీవాసి** ✔: తవ్విన రోడ్డుకు మరమ్మతులు చేయిస్తాం. - **గంగిరెడ్డి, పురపాలక కమిషనర్**

?: మునెప్పనగర్ కాలనీ మూడోవీధి చివర్లో వీధి దీపాలు లేక చీకట్లో ఉంటున్నాం. - **కృష్ణ, స్థానికుడు** ?: పరిశీలించి కొత్త వీధి దీపాలు అమర్చుతాం. - **నీరజా, డీఈ**

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: మండలంలోని నాగులాపురంలో చాలా రోజుల నుంచి కాల్వలు శుభ్రం చేయడం లేదు. దీంతో అపరిశుభ్రత నెలకొని దుర్గంధం వెదజల్లుతోంది. - **నరసింహులు, స్థానికుడు**

✔: గ్రామంలో నెలకొన్న అపరిశుభ్రత గురించి గ్రామ కార్యదర్శి, సర్పంచి దృష్టికి తీసుకెళ్లి పారిశుద్ధ్య పనులు చేపట్టేలా చూస్తాం. -**ప్రభావతిదేవి, ఎంపీడీవో, పెద్దకడబూరు**

వైభవంగా మహాలింగేశ్వరస్వామి రథోత్సవం

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఎర్రకోటలో శనివారం మహాలింగేశ్వరస్వామి రథోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉత్సవమూర్తిని రథంపై ఉంచి భక్తుల జయ జయ ధ్వనుల మధ్య రథోత్సవం చేపట్టారు. అంతకు ముందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు.

ఉద్యమాన్ని బలోపేతం చేద్దాం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేసేందుకు ఉద్యమాన్ని మరింత బలోపేతం చేద్దామని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదోని డివిజన్ సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ, సీపీఐ ఎంఎల్ చంద్ర పుల్లారెడ్డి వర్గం నాయకుల సమావేశాన్ని ఎమ్మిగనూరులో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. మన రెండు వర్గాల కలయికతో రాష్ట్రంలో ప్రజాసమస్యలపై పోరాటాలు చేసేందుకు మరింత బలం చేకురుతుందన్నారు. పేదలకు భూమి, నీరు, ఇళ్ల లక్ష్యంగా పని చేద్దామన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజు, ప్రసాద్, వెంకప్ప, పాల్గొన్నారు. రెండు పార్టీలు కలిపి ఒకటిగా అవతరించినట్లు నాయకులు ప్రకటించారు.

పచ్చదనం హరించుకుపోయి..

పచ్చదనం పెంచాలనే లక్ష్యంతో మున్సిపల్ అధికారులు డివైడర్లలో మొక్కలు నాటారు. ఏడాది క్రితం రూ.లక్షలాది వెచ్చించి పట్టణంలో విభాగినులపై పూల మొక్కలు వేశారు. శివసర్కిల్ నుంచి కర్నూలు రోడ్డు వరకు ఈత చెట్లను పొలాల నుంచి తీసుకొచ్చి మరి నాటగా అవన్నీ ఎండిపోయాయి. నిధులు కరిగినా పచ్చదనం కనిపించడం లేదు. అధికారులు పచ్చదనంపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. – న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

ఇరుకుదారి.. ఎదురుపడి

పట్టణంలో తరచూ ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. అసలే ఇరుకు దారులు ఆపై ఒకేసారి భారీవాహనాలు, బస్సులు ఎదురు పడుతుండటంతో సమస్య తలెత్తుతోంది. కర్నూలు- ఎమ్మిగనూరు రహదారిలో రైస్ మిల్లు మలుపు వద్ద నిత్యం ఇదే పరిస్థితి. దీనికి తోడు మార్గానికి ఇరువైపులా వాహనాలు నిలుపుతున్నారు. సంబంధిత అధికారులు సమస్యపై దృష్టి సారించాల్సిన అవసరముంది. – న్యూస్‌టుడే, గూడూరు గ్రామీణం

అసంపూర్తి దారి.. అవస్థలే మరి

పట్టణంలో ఎద్దుల మార్కెట్ నుంచి అంబేడ్కర్ సర్కిల్ వరకు తారు రోడ్డు వేసేందుకు రూ.కోటితో టెండర్లు పిలిచారు. రెండేళ్లు గడిచిన పనుల్లో పురోగతి లేదు. నిత్యం ఈ దారిలో ఐదు వేల నుంచి 10 వేల దాకా వాహనాలు తిరుగుతుంటాయి. అధికారులు ఇప్పటికైనా గుత్తేదారులపై ఒత్తిడి పెంచి రహదారిని నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

నడ్డిరోడ్డులో మొరాయించిన ఆర్టీసీ బస్సు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరు- కర్నూలు ఆర్డీనరీ బస్సు కర్నూలులో బళ్లారి చౌరస్తా వద్ద మొరాయించింది. బస్సు కండిషన్‌లో లేకపోవడంతో శనివారం ఉదయం పది గంటలకు బళ్లారి చౌరస్తా వద్ద నిలిచిపోవడంతో ప్రయాణికులు దిగి పక్కకు నెట్టారు. బస్సులో స్టార్టర్, ఇంజిన్ సమస్యతో బస్సు నిలిచిపోయింది. దీంతో ప్రయాణికులను వేరే బస్సుల్లో వారి గమ్యస్థానాలకు చేర్చారు. ఆ ప్రాంతంలో ట్రాఫిక్ నిలవడంతో పోలీసులు అక్కడకు చేరుకుని క్లియర్ చేశారు. బస్సులను కండిషన్‌లో ఉంచాలని ప్రయాణికులు కోరుతున్నారు.

కార్మికులను విస్మరిస్తున్న ప్రభుత్వాలు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని ఏపీ మున్సిపల్ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అధ్యక్షుడు నాగరాజు పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా సమావేశాన్ని శనివారం నిర్వహించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న బడ్జెట్‌లలో కార్మికులను ఎలాంటి నిధులు కేటాయించడం లేదన్నారు.

నిర్లక్ష్యం.. తెరుచుకోని అంగన్‌వాడీ కేంద్రం

కొండాపురం (సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని కొండాపురం ఎస్సీ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రం ఉదయం 10 గంటలకు కూడా తెరుచుకోలేదు. అంగన్‌వాడీ కార్యకర్త, ఆయా సమయపాలన పాటించడం లేదనడానికి ఈ ఘటన ఉదాహరణగా నిలుస్తోంది. సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అని చిన్నారుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

తాళం వేసి ఉన్న అంగన్‌వాడీ కేంద్రం

అందరి సహకారంతోనే స్వచ్ఛాంధ్ర

ఎమ్మిగనూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి సూచించారు. ఆసుపత్రిలో శనివారం స్వర్ణాంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆసుపత్రిలోని వార్డులు, చెత్త నిర్వహణ గది ప్రాంగణాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో కొత్తగా ఏర్పాటు చేసిన ఆపరేషన్ థియేటర్లను ప్రారంభించారు. నిర్మాణంలో ఉన్న ఆయుర్వేద భవనాన్ని పరిశీలించారు. వైద్యులు, పారిశుద్ధ్య సిబ్బందితో సమావేశమై వ్యర్థాల నిర్వహణ, బయో వ్యర్థాలను వేరుచేయడం వంటి అంశాలపై సమీక్షించారు. ఆసుపత్రి అభివృద్ధిపై వైద్యులతో చర్చించారు. కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ మల్లయ్య, ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆదినాగేష్, కమిషనర్ గంగిరెడ్డి, వైద్యులు, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు: పురపాలక సంఘం కార్యాలయం సిబ్బంది, విద్యార్థుల ఆధ్వర్యంలో పురపాలక కమిషనర్ గంగిరెడ్డి శనివారం ర్యాలీ చేపట్టారు. స్వచ్ఛ ఎమ్మిగనూరుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీఈ నీరజ, రాజునాయక్, ఆర్వో అస్లాంబాషా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: చెత్తరహిత గ్రామంగా మారుద్దామని ఎంపీడీవో రాముడు పిలుపునిచ్చారు. వర్కూరులో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ర్యాలీని నిర్వహించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు.

వైద్యులు, సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే బీవీ

ర్యాలీని ప్రారంభిస్తున్న పురపాలక కమిషనర్ గంగిరెడ్డి

ఘనంగా తెదేపా నేత జన్మదిన వేడుకలు

బాలింతకు బ్రెడ్లు పంపిణీ చేస్తున్న తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు ముత్తురెడ్డి

కోసిగి, న్యూస్‌టుడే: తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాఘవేంద్ర రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం కోసిగిలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. రేణుకా యల్లమ్మ ఆలయ ఆవరణలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్తురెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ నర్సారెడ్డి, ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షుడు అయ్యన్న, పార్టీ మండల మాజీ అధ్యక్షులు జ్ఞానేష్‌ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులు, బాలింతలు, రోగులకు పాలు, బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఆయన ఇంకా ఎన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

రాఘవేంద్రుని దర్శించుకున్న కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం రాఘవేంద్ర స్వామిని శనివారం కర్ణాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఇంద్రేష్ దర్శించుకున్నారు. ఆయనకు మఠం అధికారులు స్వాగతం పలికారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను, అనంతరం రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. వారికి శ్రీమఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు స్వామి వారి శేషవస్త్రం, ఫలమంత్ర అక్షింతలు ఇచ్చి ఆశీర్వదించారు.

అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు

మాట్లాడుతున్న అనంతపురం ఎంపీ అంబికా జి.లక్ష్మీనారాయణ

కోసిగి, న్యూస్‌టుడే: అందరి అభివృద్ధి కోరే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని అనంతపురం ఎంపీ అంబికా జి.లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం కోసిగి రేణుకా యల్లమ్మ అవ్వను ఆయన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆయన వెంట మార్కెట్ యార్డ్ ఛైర్మన్ నర్సారెడ్డి, నాయకులు సతీష్ నాయుడు, ఎ.వీరేష్, కోసిగయ్యలు ఉన్నారు.

త్వరగా మరమ్మతులు చేయించాలి

సి.బెళగల్, న్యూస్‌టుడే: సి.బెళగల్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో పై అంతస్తులో శిథిలమైన భవనాలను శనివారం ఏపీఈఐడీసీ ఛైర్మన్ నాగముని, డీఈఈ పూర్ణచంద్రరావులు పరిశీలించారు. ఇంతవరకు మరమ్మతులు చేపట్టకపోవంపై ప్రశ్నించారు. వేసవి సెలవుల్లో మరమ్మతులు చేయించాలని ప్రిన్సిపల్ చింతయ్యలను ఆదేశించారు.

ఉరుసుకు ప్రత్యేక పోలీసు బందోబస్తు

పోలీసులకు సూచనలిస్తున్న సీఐ చంద్రబాబు

గోనెగండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని గంజహళ్లిలో ఆదివారం నుంచి ప్రారంభమవుతున్న మహాత్మ బడేసాహెబ్‌స్వామి ఉరుసులో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకుండా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు గోనెగండ్ల సీఐ జి.చంద్రబాబు తెలిపారు. శనివారం గ్రామంలో దర్గా, బస్టాండు పరిసరాలను పరిశీలించారు. ఉరుసు నేపథ్యంలో ముందస్తుగా 22 సీసీ, డ్రోన్ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా ఉంచినట్లు పేర్కొన్నారు. భక్తులకు దర్శనం, ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడకుండా తగినంత పోలీసు సిబ్బందిని నియమించినట్లు వెల్లడించారు. అలాగే గంజహళ్లి మీదుగా బైలుప్పల గ్రామానికి నుంచి వెళ్లే వాహనాలను అగ్రహారం, కడివెళ్ల, కందనాతి, గుడికల్, ఎమ్మిగనూరు మీదుగా మళ్లించినట్లు తెలిపారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది కుమారస్వామి, దశరథ్, వీరేశ్‌గౌడు, రాజు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

చలో విజయవాడ విజయవంతం చేయండి

మాట్లాడుతున్న ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అడివన్న

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఉద్యోగులకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం విస్మరించిందని ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు అడివన్న ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎస్టీయూ సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. మేనిఫెస్టోలో చేర్చిన సీపీఎస్ రద్దు, 12వ పీఆర్సీ కమిటీ ఏర్పాటు, 4 డీఏల మంజూరు, పెండింగ్ బకాయిలు చెల్లింపులు అమలు చేయాలనారు. ఈ నెల 25న చేపట్టే చలో విజయవాడ విజయవంతం చేయాలని కోరారు. ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్లు బసవరాజు, ఎర్రిస్వామి, రామచంద్ర, ప్రసన్నరాజు, భాగ్యరాజు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలతో దుకాణాల దగ్ధం

ఎమ్మిగనూరు: ప్రమాదంలో కాలిపోయిన దుకాణం

ఎమ్మిగనూరు నేరవార్తలు: పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో శనివారం తెల్లవారుజామున విద్యుదాఘాతంతో ఐదు దుకాణాలు దగ్ధమయ్యాయి. అగ్నిమాపక కేంద్రం అధికారి రామాంజనేయులు సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పేశారు. ప్రమాదంలో చిన్ననర్సోజి, రంగమ్మ, ఈశ్వరమ్మ, సుగుణప్ప, సావిత్రమ్మలకు చెందిన దుకాణాలు కాలి బూడిదయ్యాయి. దుకాణాల్లో ఉన్న టార్పాలిన్లు, కుట్టు మిషన్లు, ఇతర వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. ప్రమాదంలో రూ.3 లక్షల ఆస్తినష్టం జరిగిందని. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు విన్నవించారు.

కోడుమూరు: పట్టణంలోని స్థానిక రాముల దేవాలయం వెనుక వైపు ఉన్న ఓ గుజురు దుకాణంలో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించింది. దుకాణంలో కొనుగోలు చేసిన నిల్వ ఉన్న వస్తువుల నుంచి మంటలు చెలరేగడంలో వస్తువులన్నీ కాలిపోయి బూడిదయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేయడంతో ప్రమాదం తప్పింది. ప్రమాదం రాత్రి 12 గంటల తర్వాత జరిగి ఉండవచ్చని, అగ్ని ప్రమాదంలో రూ.లక్ష వరకు ఆస్తినష్టం వాటిల్లినట్లు దుకాణ యజమాని రామకృష్ణ తెలిపారు.

సంక్షిప్త సమాచారం

కొత్తకోట (సి.బెళగల్): మండలంలోని కొత్తకోటలో సి.బెళగల్ ఎస్సై వేణుగోపాల్‌రాజ్ శనివారం నేరాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు.

ఎమ్మిగనూరు నేరవార్తలు: పట్టణ సమీపంలోని అగ్నిమాపక కేంద్రం వద్ద శనివారం జాతీయ రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఘటనలో పురుషోత్తం, రాంతుల్లా అనే వ్యక్తులకు గాయాలవగా ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలించారు.

కోడుమూరు పట్టణం: వృత్తి విద్యలో భాగంగా అందించే కోర్సులు విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతో ఉపయోగకరమని జీవీఆర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె.రామచంద్రుడు అన్నారు. క్షేత్ర సందర్శనలో భాగంగా శనివారం పాఠశాల 10వ తరగతి విద్యార్థులు పట్టణంలోని ఒక శుద్ధజల కేంద్రాన్ని సందర్శించారు.

కృష్ణదొడ్డి (సి.బెళగల్): కృష్ణదొడ్డిలో కొండపై వెలసియున్న కోన వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సి.బెళగల్: మండలంలోని సి.బెళగల్, పోలకల్, గుండ్రేవుల, కంబదహల్, మారందొడ్డి ఉన్నత పాఠశాలల్లో ఆయా ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన పాఠశాలల సముదాయ సమావేశాలు నిర్వహించారు.

సి.బెళగల్: మండలంలోని కొండాపురం, పల్దొడ్డి, ముడుమాల గ్రామాల్లో శనివారం ఎంఈఓ జ్యోతి పర్యటించి పలు పాఠశాలలను తనిఖీ చేశారు.

సి.బెళగల్: సిబెళగల్‌లో అధికారులు శనివారం స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు.

ఎమ్మిగనూరు: మార్చి 28, 29, 30 తేదీల్లో జరిగే జిల్లా మహాసభల పోస్టర్లను ఏఐటీయూసీ నాయకులు విడుదల చేశారు.

ఆస్తి విషయంలో పరస్పరం దాడులు

కోసిగి: ఆస్తుల విషయంలో కుటుంబ సభ్యులు రెండు వర్గాలుగా ఏర్పడి కొడవలి, కర్రలతో ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్న ఘటన మండలంలోని ఐరన్‌గల్‌లో శనివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన హనుమంతురెడ్డి.. అతని కుమారుడైన ఓబులేష్‌ను తన స్థలంలో ఇల్లు కట్టుకోవడానికి అంగీకరించలేదు. కొన్ని రోజుల నుంచి తండ్రి, కుమారుల మధ్య గొడవ జరుగుతోంది. శనివారం రాత్రి ఆ గొడవ పెద్దదైంది. తండ్రీ కుమారులు వాగ్వాదానికి దిగగా.. మరో కుమారుడు నల్లారెడ్డి, అల్లుడు హనుమంతు కలిసి ఓబులేష్‌పై కొడవలి, కర్రలతో దాడి చేశారు. దీంతో తలకు రక్త గాయమైంది. ఓబులేష్ కూడా కర్ర, కొడవలితో వారిపై ప్రతిదాడి చేశాడు. పోలీసులు రెండు వర్గాలను చెదరగొట్టారు. గాయపడిన వారిని కోసిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఓబులేష్ పరిస్థితి విషమంగా ఉండటంతో ఆదోని ఆసుపత్రికి తరలించారు. ఓబులేష్ భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నల్లారెడ్డి, హనుమంతు, మరికొంత మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్‌రెడ్డి తెలిపారు.

శివారు.. సమస్యలతో బేజారు

✦ మౌలిక వసతులు లేక ప్రజల ఇక్కట్లు

గూడూరు, న్యూస్‌టుడే: గూడూరు మేజర్ పంచాయతీ నుంచి నగర పంచాయతీగా మార్పు చెందటంతో వాణిజ్యం పెరిగింది. దీంతో వ్యాపారులు, ఉద్యోగులు నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. పడమర బీసీ, తూర్పు బీసీ, న్యూ ఎస్సీ కాలనీలు విస్తరించాయి. అయినా మౌలిక వసతులకు నోచుకోవడం లేదు. దీంతో ఏళ్ల తరబడి అసౌకర్యాలతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. పలుమార్లు అధికారులు, పాలకులకు ఫిర్యాదు చేసినా పరిష్కారం కావడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు పట్టించుకోక..

పట్టణంలో పాతికేళ్లనాడు నిర్మించిన సీసీ దారులు గుంతలమయంగా మారాయి. వర్షం కురిసినప్పుడల్లా వాటిలో నీళ్లు నిలిచి అవస్థలు తప్పడం లేదు. పడమర బీసీ కాలనీలో స్థానికులే మట్టితో గుంతలు పూడ్చుకున్నారు. ఏబీఎం పాలెం వీధిలో పైపులైన్ల కోసం తవ్విన గుంతలను గుత్తేదారు పూడ్చకపోవడంతో స్థానికులే చదును చేసుకున్నారు. తెలుగు వీధిలో విద్యుత్తు తీగలు కిందకు వేలాడుతున్నాయి. దీంతో స్థానికులు గోడలకు ఇనుప చువ్వలు ఏర్పాటు చేసి తీగలను కట్టుకున్నారు. తూర్పు బీసీ కాలనీలో దారులకు అనుసంధానం లేకపోవడంతో కాలువలపై నాపరాయి బండలు వేసుకుని రాకపోకలు సాగిస్తున్నారు.

దెబ్బతిన్న సీసీ దారి

రూపు కోల్పోయిన కాలువలు

శివారు కాలనీల్లో మురుగు కాలువల అంచుల్లో ముళ్లపొదలు పెరిగి కాలువలు రూపు కోల్పోయాయి. పారిశుద్ధ్య కార్మికులకు శుభ్రం చేయడం కూడా సాధ్యపడటం లేదు. దీంతో వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. దోమ కాటు, దుర్వాసన భరించలేక కొన్ని ప్రాంతాల్లో స్థానికులే కంపను తొలగించుకుంటున్నారు. మరి కొన్నిచోట్ల కాలువలు లేక మట్టి దారులపైకి మురుగు వస్తోంది. కొందరు గుంతలు తవ్వుకుని మురుగు నీటిని అందులోకి మళ్లించుకుంటున్నారు.

సీసీ రోడ్లు లేవు - చాంద్‌బీ, గూడూరు

పట్టణంలో చాలా చోట్ల సీసీ రోడ్లు లేవు. ఉన్నవి దెబ్బతిన్నాయి. రాకపోకల సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఈ విషయం అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు.

పనులు చేయిస్తాం - రమేష్‌బాబు, కమిషనర్

సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు అవసరం. కార్మికులకు సూచించి కంప చెట్లు తొలగించి మురుగు కాలువలు శుభ్రం చేయిస్తాం. ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేయిస్తాం.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠంలో జరుగుతున్న గురువైభవోత్సవాల్లో భాగంగా శనివారం యోగీంద్ర సభా మండపంలో చేపట్టిన హరిదాసవాణి, భరతనాట్యం వంటి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. బెంగళూరుకు చెందిన విధూషి అరణ్య, నరైన్, డాక్టర్ విద్యాభూషణ్, మేధ విద్యాభూషణ్ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

భరతనాట్యం చేస్తున్న కళాకారులు

శ్రీమఠంలో అనంతపురం ఎంపీ

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం రాఘవేంద్ర స్వామిని శనివారం అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ సతీసమేతంగా దర్శించుకున్నారు. వారికి శ్రీమఠం అధికారులు స్వాగతం పలికారు. ముందుగా గ్రామదేవత మంచాలమ్మను, అనంతరం రాఘవేంద్ర స్వామి మూలబృందావనాన్ని దర్శించుకున్నారు. అనంతరం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు వారికి శేషవస్త్రం, ఫల మంత్ర అక్షింతలు ఇచ్చి ఆశీర్వదించారు.

(c) eenadu

కర్నూలు
•కర్నూలు •పాణ్యం

నదులు, కాలువలను సంరక్షించుకోవాలి

పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతున్న కలెక్టర్ డా.సిరి

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నదులు, కాలువలను కలుషితం కాకుండా సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని కలెక్టర్ డా.ఎ.సిరి పేర్కొన్నారు. వినాయక ఘాట్ సమీపంలోని కేసీ కాలువ వద్ద జరుగుతున్న శుభ్రత పనులను శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేసీ కాలువ రక్షణ కోసం తక్షణమే పునరుద్ధరించాలని చెప్పారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్, డీపీవో భాస్కర్, నగరపాలక కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్యాధికారి డా.నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వేరుసెనగకాయల గరిష్ఠ ధర రూ.10,502

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో శనివారం వేరుసెనగ కాయలు క్వింటా రూ.10,502 గరిష్ఠ ధర పలికాయి. ఆముదాలు రూ.6,069, మొక్కజొన్న రూ.1,659, కందులు రూ.7,979, కందుల పప్పు రూ.4,121, శనగలు రూ.5,239, ఉల్లి రూ.1,419, మిర్చి సూపర్-10 రకం రూ.20,609, సోయాచిక్కుడు రూ.8,042, సజ్జలు రూ.2,226 గరిష్ఠ ధరలతో వ్యాపారులు కొనుగోలు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
కర్నూలు: 80085 52632, కర్నూలు గ్రామీణం: 85010 05408, పత్తికొండ: 63004 66875

కర్నూలు నగరపాలక సంస్థ: ?: కల్లూరు, శరీన్‌నగర్‌లో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. పాదచారులు, చిన్నారులపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. - స్థానికులు. ?: అరోరానగర్, మహాలక్ష్మినగర్‌లో మురుగు కాలువలు వ్యర్థాలతో పూడిపోయాయి. - సుధీర్ ✓: సమస్యను పరిశీలించి పరిష్కరిస్తాం. - నగరపాలక అధికారులు

శబ్ద కాలుష్యానికి పాల్పడితే చర్యలు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : చట్ట విరుద్ధంగా వాహనాలతో శబ్ద కాలుష్యానికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ విక్రాంత్‌పాటిల్ హెచ్చరించారు. కర్నూలు ట్రాఫిక్ పోలీసుస్టేషన్ సిబ్బంది స్పెషల్‌డ్రైవ్ నిర్వహించి తొలగించిన అధిక శబ్దం చేసే బైక్ సైలెన్సర్లు, ఆటో హారన్లను స్థానిక కొండారెడ్డి బురుజు వద్ద శనివారం ఎస్పీ సమక్షంలో రోడ్డురోలర్‌తో తొక్కించి ధ్వంసం చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాత్రి సమయాల్లో వాహనాలతో తీవ్ర శబ్దాలు చేస్తున్నట్లు ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వాహనచోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఈసందర్భంగా డిజిటల్ ఎల్‌ఈడీ డిస్‌ప్లే బోర్డు, 66 సోలార్ రెడ్ బ్లింకింగ్ స్టడ్స్, నాలుగు కలర్ బారికేడ్లను ఎస్పీ ప్రారంభించి వాటిని అందజేసిన దాతలను అభినందించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ హుస్సేన్‌పీరా, ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణమోహన్, కర్నూలు డీఎస్పీ బాబుప్రసాద్, సీఐ మధుసూదనరావు, మన్సూరుద్దీన్, ఆర్‌ఐలు, ఆర్ఎస్సైలు, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

జెండా ఊపి రోడ్డు రోలర్‌తో సైలెన్సర్లు, హారన్లు తొక్కిస్తున్న ఎస్పీ విక్రాంత్‌పాటిల్

షెడ్డులో వ్యాపారులు.. రోడ్డున రైతన్నలు

◆ కర్నూలు మార్కెట్‌యార్డులో అన్నదాతలకు అన్యాయం
◆ దిగుబడులను మట్టిలోనే విక్రయించాల్సిన దుస్థితి

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో విక్రయించేందుకు పంట ఉత్పత్తులను తీసుకొచ్చే రైతుల సౌకర్యార్థం.. ఇక్కడ భారీ షెడ్డు నిర్మించారు. కర్షకులు తమ పంట దిగుబడులను అక్కడ పెట్టుకునేందుకు.. అమ్మకం కోసం కుప్పలుపోసేందుకు షెడ్డులో చోటు కల్పించాలి. మార్కెట్ కమిటీ అధికారుల తీరుతో.. ఆయా షెడ్లలో వ్యాపారులు తిష్ట వేశారు. వారు కొనుగోలు చేసిన దిగుబడులను నెలల తరబడి నిల్వ చేస్తున్నారు. దీంతో షెడ్డులో చోటులేక రైతన్నలు తమ దిగుబడులను మార్కెట్‌లోని రోడ్లపైనే, మురుగు కాలువల పక్కన రాసులు పోసి విక్రయించాల్సిన దుస్థితి నెలకొంది.

అమ్మకానికి తెచ్చిన వాము దిగుబడులను నడిచేందుకు కూడా చోటు లేనంతగా దారిలో కుప్పలు పోసిన రైతులు

వేలమందికి అవస్థలు

కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో 26 పంట ఉత్పత్తుల క్రయ విక్రయాలు జరుగుతున్నాయి. సీజన్‌లో రోజుకు 1500- 2 వేల లాట్ల వరకు వివిధ పంట దిగుబడులు వస్తున్నాయి. 1000- 1500 మంది రైతులు వస్తుంటారు. దిగుబడులు భారీగా వచ్చిన సందర్భాల్లో మార్కెట్ యార్డులో చోటు ఉండటం లేదు. రోడ్లపై ఆరబెట్టేందుకు కూడా చోటులేకుండా దిగుబడులను కుప్పలుపోసి అమ్మకానికి ఉంచుతున్నారు. ఆరుగాలం పండించిన పంటను మురుగు కాలువల చెంతన, మట్టిలోనే పోయాల్సి వస్తోందని కర్షకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

స్పందించని అధికారులు

వ్యాపారులు సరకును కొనుగోలు చేసిన రోజు రాత్రి లేదా మరుసటి రోజు తెల్లవారుజామునలోగా బయటకు పంపించాల్సిన బాధ్యత మార్కెట్ కమిటీ అధికారులపై ఉంది. వారు వారాల తరబడి షెడ్లలో భారీ మొత్తంలో సరకు నిల్వ చేసినా బయటకు పంపించేందుకు అధికారులు సాహసించడం లేదు. ప్రస్తుతం పంట ఉత్పత్తులు భారీగా వస్తున్నాయి. ఈ సమయంలోనైనా వ్యాపారుల సరకును బయటకు తరలించేలా అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదు. వ్యాపారులు ఇచ్చే ముడుపులకు ఆశపడే అధికారులు వారికి కొమ్ముకాస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. పేరుకే రైతు మార్కెట్ అని.. మార్కెట్ కమిటీ అధికారులు తమ పట్ల వివక్ష చూపుతున్నారని కర్షకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో రైతులకు జరుగుతున్న అన్యాయంపై కలెక్టర్, జేసీ స్పందించి వ్యాపారుల సరకును బయటకు తరలించేలా ఆదేశాలు ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు.

స్వచ్ఛాంధ్ర సాకారానికి కృషిచేద్దాం

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : స్వచ్ఛాంధ్ర సాకారం కోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలని వక్తలు పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక వ్యవసాయ మార్కెట్‌లోని కందుల షెడ్లలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు శేషగిరిశెట్టి, పాలకవర్గ సభ్యులు మాధవస్వామి, కల్యాణి, మారుతీశర్మ, సువర్ణమ్మ, కార్యాలయ సిబ్బంది, పొరుగు సేవల సిబ్బంది ఆధ్వర్యంలో షెడ్డును శుభ్రం చేశారు. మార్కెట్‌యార్డును పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.

ప్రతిజ్ఞ చేస్తున్న మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు

● పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ కార్యాలయంలో శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యాలయ పరిసరాలను శుభ్రం చేశారు. పౌర సరఫరాల సంస్థ డీఎం వెంకటరాముడు, ఏఎం షర్మిల, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తవ్వేశారు.. తమాషా చూస్తున్నారు

నగరంలోని బిర్లా కూడలి సమీపంలో కృష్ణానగర్ వెళ్లే రహదారి పొడవునా సీసీ రోడ్డు ధ్వంసం చేసి గుంత తవ్వారు. నెలలు గడుస్తున్నా గుంతలను మరమ్మతులు చేయలేదు. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ద్విచక్ర వాహనచోదకులు అదుపుతప్పి పడిపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. – కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే

తొలగని చెత్త.. తీరని వ్యథ

స్థానిక మాసూంబాషా దర్గా నుంచి మండి బజారుకు వెళ్లే మార్గంలో ఇరుకైన రహదారి పక్కనే పెద్దఎత్తున చెత్త పేరుకుపోయింది. కొన్ని రోజులుగా పారిశుద్ధ్య సక్రమంగా వ్యర్థాలు తరలించడం లేదని స్థానికులు చెబుతున్నారు. పవిత్ర రంజాన్ మాసంలో మసీదులకు వెళ్లే వారు అపరిశుభ్రత కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. నగరపాలక అధికారులు శుభ్రం చేయించాలని స్థానికులు కోరుతున్నారు.– న్యూస్‌టుడే, కర్నూలు మార్కెట్

అడుగు పెట్టలేరు.. ఆడుకోలేరు

బి.క్యాంపులోని పోస్టాఫీసు సమీపంలో ఉన్న నగరపాలక పార్కు అధ్వానంగా మారింది. ఇందులోని ఆట పరికరాలన్నీ దెబ్బతిన్నాయి. పార్కు గేటు మాయమైంది. నగరపాలక సంస్థ బోర్డు సైతం కనుమరుగైంది. అధికారులు పార్కు అభివృద్ధి చేయాలని స్థానికులు విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, కర్నూలు బి.క్యాంపు

దారి కాసిన ప్రమాదం

కల్లూరు వీకర్‌సెక్షన్ కాలనీకి వెళ్లే రహదారి కూడలిలో కాంక్రీటు దిమ్మెలు ప్రమాదకరంగా ఉన్నాయి. ఇటీవల పైపులైను పనుల కోసం సీసీరోడ్డును తవ్వారు. కాంక్రీటు వ్యర్థాల ఇలా రహదారి పక్కనే వదిలేశారు. వీటివల్ల వాహనదారులకు ప్రమాదాలు పొంచి ఉన్నాయి. రాత్రిళ్లు ద్విచక్ర వాహనదారులు వీటిని ఢీకొని పడిపోతున్నారు. నగరపాలక అధికారులు వీటిని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. – ఈనాడు, కర్నూలు

ఎట్టకేలకు గుంత పూడ్చివేత

స్పందనకు వందనం

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : నగరంలోని కొత్తబస్టాండు నుంచి పాత ఈద్గా వెళ్లే దారిలో మెడికవర్ ఆసుపత్రి ఎదురుగా ప్రధాన రహదారిపై పైపులైన్ల మరమ్మతుల కోసం జనవరి మొదటివారంలో గుంత తవ్వారు. పనులు పూర్తయ్యాక గుంతను మట్టితో కప్పేశారు. నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారి మధ్యలో భారీ గుంత కారణంగా నెల రోజులకుపైగా వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితిపై 'గుంత తవ్వి నెల.. మరమ్మతుల కల' శీర్షికన ఈనెల 13న 'ఈనాడు'లో చిత్రవార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు ఎట్టకేలకు శుక్రవారం ఈ గుంతను పూర్తిగా పూడ్చివేసి రోడ్డుకు తారుమిశ్రమంతో మరమ్మతులు చేయించారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. ఓర్వకల్లు సీహెచ్‌సీలో శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే హాజరై ఆరోగ్య కేంద్రంలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగిరెడ్డి, నాయకులు గోవిందరెడ్డి, సుధాకర రెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఓర్వకల్లు సీహెచ్‌సీలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

క్రీడా ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల చేయండి

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కర్నూలు కేంద్రంలో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల చేయాలని క్రీడా సంఘాల జేఏసీ నాయకులు, హ్యాండ్‌బాల్, తైక్వాండో క్రీడాకారులు డిమాండ్ చేశారు. రీజినల్ కేంద్రం నిర్వాహకులు నోటిఫికేషన్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపిస్తూ క్రీడా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం డీఎస్‌ఏ స్టేడియం ముందు ఆందోళన చేపట్టారు. 2026- 27 క్రీడా సంవత్సరానికి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కర్నూలు కేంద్రంలోని తైక్వాండో, హ్యాండ్‌బాల్ క్రీడలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. జేఏసీ నాయకులు నాగరత్నమయ్య, సునీల్ కుమార్, జిల్లా ప్రైవేటు పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు చిన్న సుంకన్న, తైక్వాండో సంఘం కార్యదర్శి సతీష్‌కుమార్, బాక్సింగ్ సంఘం అధ్యక్షుడు సురేష్‌గౌడ్, క్రీడాకారులు చరణ్, రాజు, విజయ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న క్రీడా సంఘాల నాయకులు, క్రీడాకారులు

కోమల.. క్రీడల్లో భళా

◆ క్రికెట్, అథ్లెటిక్స్, ఖోఖోలో రాణిస్తున్న ఆర్‌యూ విద్యార్థిని

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : రాయలసీమ విశ్వవిద్యాలయంలో బీటెక్ సీఎస్‌ఈ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కోమల క్రికెట్, అథ్లెటిక్స్‌తో పాటు ఖోఖో క్రీడలో అద్భుత ప్రతిభ చూపుతోంది. ఆసక్తితో వివిధ క్రీడలు నేర్చుకుని పోటీల్లో రాణిస్తోంది. కళాశాల స్థాయిలో జరిగిన పోటీల్లో రాణించి పలు పతకాలు అందుకుంది. ఆర్‌యూ అనుబంధ కళాశాలల మహిళా అథ్లెటిక్స్, ఖోఖో పోటీల్లో సత్తాచాటి ఆదర్శంగా నిలుస్తోంది.

● 2018 సెప్టెంబరులో ఆస్పరి మండలంలో జరిగిన జోనల్ ఖోఖో పోటీల్లో తమ జట్టుకు రన్నర్స్ ట్రోఫీ అందించింది. ● 2022 ఆగస్టులో కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో 200 మీటర్ల పరుగులో కాంస్యం అందుకుంది. ● 2024 అక్టోబరులో కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన ఎస్‌జీఎఫ్ అండర్-19 అంతర్ కళాశాలల క్రికెట్ పోటీల్లో బౌలింగ్‌లో ప్రతిభ చూపి తమ జట్టును విజేతగా నిలిపి ట్రోఫీ అందించింది. ● 2025 డిసెంబరులో కర్నూలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన ఆర్‌యూ అనుబంధ కళాశాలల అథ్లెటిక్స్ మీట్‌లో 100 మీటర్ల పరుగులో కాంస్యం, 4100 రిలే పరుగులో రజత పతకాలు సాధించింది. ● ఈనెల 14వ తేదీన నగరంలోని సుంకేసుల రోడ్డులో ఉన్న సెయింట్ జోసఫ్ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన ఆర్‌యూ అనుబంధ కళాశాలల ఖోఖో పోటీల్లో ఆర్‌యూ జట్టును విజేతగా ట్రోఫీ కైవసం చేసుకోవడంలో కీలకపాత్ర పోషించింది.

పోలీసు అధికారి దాడి చేశారని న్యాయవాది ఆరోపణ

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలుకు చెందిన న్యాయవాది పవన్‌కుమార్ ఉదంతం వివాదాస్పదంగా మారింది. తన క్లయింట్‌కు సంబంధించిన కేసు విషయంలో కర్నూలులోని ఓ పోలీసుస్టేషన్‌కు వెళ్లిన తనపై శనివారం పోలీసు అధికారి అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడిచేసి విచక్షణా రహితంగా కొట్టారని ఆరోపిస్తూ పవన్‌కుమార్ జిల్లా పోలీసు ఉన్నతాధికారికి, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి లేఖలు పంపారు. ఇది న్యాయవాదులందరిపై జరిగిన దాడి అంటూ రాత్రి ఆయన పలువురికి పంపిన సెల్ఫీ వీడియో వైరల్‌గా మారింది.

ట్రాఫిక్ నిబంధనల అమలుకే ఈ-చలానాలు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : ట్రాఫిక్ నిబంధనలను పటిష్ఠంగా అమలు చేసేందుకే ఈ-చలానా ద్వారా జరిమానా విధిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్, ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలోని సీఐలు, ఎస్సైలు రహదారి భద్రతలపై శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నిబంధనలు పాటించని వాహన చోదకులకు అవగాహన కల్పించడంతో పాటు ఈ-చలానా విధానంలో జరిమానా విధించారు. అవగాహన సదస్సులు నిర్వహించి రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.

క్రమశిక్షణతో ఉజ్వల భవిష్యత్తు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : క్రమశిక్షణతో భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని కరస్పాండెంట్ అజ్రా జావెద్ పేర్కొన్నారు. పాతబస్తీలోని ఉస్మానియా కళాశాలలో కాలేజీ వ్యవస్థాపకులు డాక్టర్ అబ్దుల్‌హక్ జయంతి ఉత్సవాలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ రంగంలోనైనా పోటీతత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. ఫలితంగా జ్ఞాపకశక్తి పెరగడంతో పాటు సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం ఖురాన్ పఠనం, నాత్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సయ్యద్ సమీవుద్దీన్ ముజమ్మిల్, అధ్యాపకులు హఫీజ్ అబ్దుల్ వహాబ్, తదితరులు పాల్గొన్నారు.

బహుమతి అందజేస్తున్న కరస్పాండెంట్ అజ్రా జావెద్

న్యాయస్థానం ఆదేశాలు అమలు చేయండి

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఉమ్మడి జిల్లాలోని 35 మంది గ్రామ వ్యవసాయ సహాయకులకు రీకౌన్సెలింగ్ నిర్వహించి న్యాయం చేయాలని వీఏఏలు తిరుమలేశు, మనోజ్‌కుమార్, అరవింద్, సులోచన తదితరులు డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్ ఆవరణలో శనివారం వారంతా నిరసన చేపట్టారు. సీనియారిటీ జాబితాలో అవకతవకల కారణంగా మెరుగైన ర్యాంకు ఉన్నా తమకు అన్యాయం జరిగిందని వాపోయారు. తమకు జరిగిన అన్యాయంపై రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించగా.. ఈ ఏడాది జనవరి 31న తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని చెప్పారు. హైకోర్టు ఆదేశాలను అమలు చేసి తదుపరి బదిలీలు నిర్వహించే వరకు తాము గతంలో పనిచేస్తున్న చోటే కొనసాగేలా చూడాలని కలెక్టర్‌కు విన్నవించారు.

నిరసన తెలుపుతున్న గ్రామ వ్యవసాయ సహాయకులు

వ్యవసాయ రంగానికి నిధులు కేటాయించాలి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ అనుబంధ రంగాలకు పదిశాతం నిధులు కేటాయించాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు ఏపీ రైతు సంఘం కర్నూలు జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ సమీపంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ధర్నా చేశారు. కార్యక్రమానికి కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి దంభోళం శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈనెల 14న ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్నదాతలు, కౌలు రైతులను తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బి.రాముడు, పుల్లన్న, రవి, ప్రసాద్, ఇబ్రహీం, నాగరాజు, మాణిక్యం, మునెమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న రైతు సంఘం నాయకులు

రైతులకు పరిహారం చెల్లించాలని ధర్నా

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : ఉమ్మడి జిల్లాలో కావేరి జాదు రకం విత్తనాలు వేసి నష్టపోయిన రైతుల ఖాతాల్లో వెంటనే పరిహారం జమ చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి జిల్లా అధికారులను డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ప్రధాన గేట్ ముందు శనివారం ధర్నా చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎకరాలకు రూ.23,107 చొప్పున పరిహారం అందించాలని అప్పటి కలెక్టర్ కంపెనీకి ఆదేశించినా ఇంతవరకు ఇవ్వలేదని వాపోయారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శివారెడ్డి, పెద్దారెడ్డి, నగేష్, కృష్ణారెడ్డి, మాణిక్యాలరెడ్డి, వెంకటరాముడు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న రైతు సంఘం నాయకులు, బాధిత రైతులు

శివశివాని జూనియర్ కళాశాల
శాంతినగర్, జోగుళాంబ గద్వాల
Wanted Lecturers who are highly passionate and dedicated towards teaching profession with excellent communication skills for the following posts.
IIT Maths - 01
IIT Physics - 01
IIT Chemistry - 01
NEET Biology - 01
Salary: 30,000 to 50,000/- Per Month
Send your CV
Gmail: gsshyamsundar99@gmail.com
Whatsapp: 90107 02406.

కల్లూరు.. అభివృద్ధిలో శివారు

◆ వేధిస్తున్న మౌలిక వసతుల కొరత ◆ రెండు దశాబ్దాలుగా పట్టించుకోని నగరపాలక

గుత్తిరోడ్డు సమీపంలోని శ్రీరామకాలనీతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లోని పలు వీధుల్లో మట్టి రోడ్లే ఉన్నాయి. గుంతలమయమైన దారుల్లో వాహనాలపై రాకపోకలు సాగించడం కష్టంగా మారిందని.. రాత్రివేళ తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.

ఈ రోడ్డు చెన్నమ్మకూడలి సమీపంలోని పంచరత్నకాలనీలోనిది. నిత్యం రద్దీగా ఉండే ఈ దారిలో సీసీరోడ్డు నిర్మించాలని కొన్నేళ్లుగా కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : కల్లూరు కాలనీల్లో మౌలిక వసతులు కరవయ్యాయి. ఈ ప్రాంతాన్ని నగరపాలక సంస్థలో విలీనం చేసి 20 ఏళ్లు దాటినా అభివృద్ధి కలగానే మిగిలింది. నగర జనాభాలో సుమారు సగం మంది ఈ ప్రాంతంలోనే నివసిస్తున్నారు. నగరపాలకకు ఏటా రూ.కోట్లలో పన్నులు చెల్లిస్తున్నారు. అయినాసరే తమ కాలనీల అభివృద్ధిపై పాలకవర్గం, అధికారులు దృష్టిపెట్టడం లేదని ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సీసీ రోడ్లు, మురుగు కాలువలను నిర్మించాలని కోరుతున్నారు.

పన్నులు చెల్లిస్తున్నా పాట్లే

కల్లూరు పట్టణ పరిధిలో 16 వార్డులున్నాయి. 3 లక్షల మందికిపైగా ప్రజలు నివసిస్తున్నారు. రోజురోజుకు కల్లూరు పరిధిలో కాలనీలు విస్తరిస్తున్నాయి. జనాభా పెరుగుతోంది. ఈ ప్రాంతం నుంచి నగరపాలక సంస్థకు వివిధ రకాల పన్నుల రూపంలో ఏటా రూ.45 కోట్ల వరకు ఆదాయం సమకూరుతోంది. అయినాసరే ఇక్కడి కాలనీల్లో కనీస సౌకర్యాలు కూడా కల్పించలేదు. చాలా కాలనీల్లో మట్టిరోడ్లే ఉన్నాయి. అవి కూడా గుంతలమయంగా మారాయి. నడిచేందుకు కూడా వీలుకావడం లేదు. వర్షం కురిస్తే రోడ్లన్నీ బురదమయమై రాకపోకలు సాగించలేని పరిస్థితులు తలెత్తుతున్నాయి.

ఈ కాలనీలవైపు కన్నెత్తయినా చూడరు

వీకర్‌సెక్షన్ కాలనీ, పెద్దపాడు రస్తా, గుత్తిరోడ్డు సమీప కాలనీలు, నంద్యాల చెక్‌పోస్టు సమీపంలోని కాలనీలు, విలీన గ్రామాలైన పందిపాడు, లక్ష్మీపురం, పెద్దపాడులో సీసీ రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగు కాలువలు, వీధిదీపాలు సైతం పూర్తిస్థాయిలో లేవు. పంచాయతీ పాలనలో ఏర్పాటు చేసిన కాలువలే నేటికీ దిక్కయ్యాయి. చాలా చోట్ల అవి దెబ్బతిని పూడిపోయాయి. నగరపాలక పారిశుద్ధ్య సిబ్బంది నెలలో ఒకట్రెండు సార్లు కూడా తమ గ్రామాలకు రావడం లేదని విలీన గ్రామాల ప్రజలు వాపోతున్నారు. దీంతో తీవ్ర పారిశుద్ధ్య లోపంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సంక్షిప్త సమాచారం

ఓర్వకల్లు, న్యూస్‌టుడే: ఓర్వకల్లులో హజరత్ సయ్యద్ మహమూద్‌షా ఖాద్రి ఉరుసు సందర్భంగా శనివారం జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. వైకాపా నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి పోటీలను ప్రారంభించారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ : నగర శివారులోని సుంకేసుల రహదారిలో ఉన్న దళిత క్రైస్తవుల సమాధులను కూల్చి రస్తాగా మార్చిన వారిపై చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఆనంద్‌బాబు డిమాండ్ చేశారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ : గొర్రెల, మేకల పెంపకందారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మార్చి 4న విజయవాడలో నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సంఘం జిల్లా కన్వీనర్ గురుశేఖర్, అధ్యక్ష, కార్యదర్శులు రాముడు, ఆంజనేయులు పిలుపునిచ్చారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ : ఎల్‌బీజీనగర్‌లో విద్యుత్తు తీగలు ఇళ్ల మీదుగా తక్కువ ఎత్తులో వెళ్తున్నాయని, ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి, రమణ, ఫాతిమా, విజయ్ డిమాండ్ చేశారు.

ఉలిందకొండ (కల్లూరు గ్రామీణ), న్యూస్‌టుడే: కల్లూరు మండల పరిధి ఉలిందకొండ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమయపాలన పాటించడం లేదని.. శనివారం మధ్యాహ్నం మూడు గంటలకే ఆసుపత్రిని మూసివేశారని సీపీఎం మండల నాయకుడు మధు ఆరోపించారు.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

గమండ్లా, గవండ్లా/ఈడిగ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు గమండ్లా, గవండ్లా/ఈడిగ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' గమండ్ల, గవండ్ల/ఈడిగ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతోపాటు సంబంధిత కుటుంబీకులు నేడు (22 ఫిబ్రవరి 2026 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైలును ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
9154772006,
9154366099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు సంబంధించిన వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన నంబర్లకు వాట్సాప్‌లో పంపవచ్చు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

ఈనాడు మార్కాపురం

ఆదివారం 22 ఫిబ్రవరి 2026

కనుల పండువగా వేంకటేశుని కల్యాణం

మార్కాపురం పట్టణంలో అమలక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం శ్రీలక్ష్మీ పద్మావతి సమేత కల్యాణ వెంకటేశ్వరుని కల్యాణం వేదపండితుల సమక్షంలో కనుల పండువగా నిర్వహించారు. కల్యాణోత్సవంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, మార్కాపురం గ్రామీణం

ఇంటర్ పరీక్షలకు పటిష్ఠ బందోబస్తు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఈ నెల 23వ తేదీ నుంచి మార్చి 24వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వి. హర్షవర్ధన్‌రాజు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ప్రశ్నాపత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూంల వద్ద ఆర్మ్‌డ్ గార్డులతో భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాలను పరీక్ష కేంద్రాలకు తీసుకెళ్లేటప్పుడు, సమాధాన పత్రాలు తిరిగి స్ట్రాంగ్‌రూంలకు తీసుకెళ్లే సమయంలోనూ పటిష్ఠ భద్రత ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద బయట వ్యక్తుల సంచారం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, అన్ని జెరాక్స్ సెంటర్లను మూసివేస్తామని తెలిపారు. అన్ని కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో నిఘా పెడుతున్నట్లు వివరించారు. మొత్తం 79 కేంద్రాల్లో పరీక్షలు జరుగుతున్నాయని, ఎక్కడా మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటున్నామని, ప్రత్యేక మొబైల్ పెట్రోలింగ్ బృందాలను సైతం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షల సమయంలో ఎక్కడా ఎటువంటి ట్రాఫిక్ అంతరాయాల్లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, 9 గంటల అనంతరం ఎవరిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు. విద్యార్థులతో పాటు అక్కడ విధులు నిర్వహించే సిబ్బందికి సైతం ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదన్నారు. కేంద్రాల వద్ద ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే డయల్-1112, పోలీసు వాట్సాప్ నంబరు 9121102266కు సమాచారమివ్వాలని ఎస్పీ సూచించారు.

వెలిగొండకు చంద్ర కాంతులు

- జిల్లాలో ఈ నెల 25న సీఎం చంద్రబాబు పర్యటన
- గంటావానిపల్లిలో బహిరంగ సభ

వెలిగొండ ప్రాజెక్టుకు ఈ నెల 25వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సందర్శించనున్నారు. పర్యటనలో భాగంగా ఫీడరు కాలువ నిర్మాణానికి శంకుస్థాపన అనంతరం గంటావానిపల్లిలో బహిరంగ సభ నిర్వహణకు పరిశీలిస్తున్నారు. భారీగా జన సమీకరణ చేపడుతున్నామని మార్కాపురం నాయకులు చెబుతుండగా, భారీ సభలకు కూటమి ప్రభుత్వం అనుకూలంగా లేకపోవడంతో ఎంతమందితో నిర్వహిస్తారన్నది కొలిక్కిరాలేదు. -ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, పెద్దదోర్నాల

హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న జేసీ శ్రీనివాసులు, తెదేపా వైపాలెం నియోజకవర్గ బాధ్యుడు ఎరిక్షన్‌బాబు తదితరులు

జేసీకి బాధ్యతల అప్పగింత: సీఎం చంద్రబాబు పర్యటనకు ఇన్‌ఛార్జ్ పర్యవేక్షకులుగా మార్కాపురం జేసీ శ్రీనివాసులును నియమించారు. ఇప్పటికే ప్రభుత్వ సంబంధించిన ఒక్కో విభాగానికి ఒక్కో బాధ్యతను ఆయా అధికారులకు అప్పగిస్తూ కలెక్టర్ రాజాబాబు ఆదేశాలు జారీచేశారు. సొరంగం, ఫీడర్ కాలువ వద్ద ఏర్పాట్లు చాలావరకు పూర్తయ్యాయని వెలిగొండ ప్రాజెక్టు ఎస్ఈ అబూతాలిం పేర్కొన్నారు. ఇప్పటికే రెండు హెలిప్యాడ్లు నిర్మించామని, ఇతరత్రా పనులు పూర్తి చేస్తున్నట్లు వివరించారు.

ఏర్పాట్లు పరిశీలన

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనకు అవసరమైన ఏర్పాట్లను త్వరితగతిన చేయాలని జేసీ పి.శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. గంటావానిపల్లె సమీపంలో జరుగుతున్న ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు. గ్రామానికి అడ్డుగా ఉన్న ఈగ లేరు వాగుపై చప్టాను విస్తరించాలని అధికారులకు సూచించారు. గ్రామంలో నుంచి ఫీడర్ కాలువ వరకు వెళ్లేందుకు బీటీ రహదారి నిర్మించాలని ఆర్ అండ్‌బీ అధికారులను ఆదేశించారు. సభాప్రాంగణం, వాహనాలు నిలుపు స్థలాలను చదును చేయాలని ఆదేశించారు. ఆయన వెంట తెదేపా నియోజకవర్గ బాధ్యుడు ఎరిక్షన్ బాబు, ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టర్ శివ రామిరెడ్డి తదితరులున్నారు.

- ముఖ్యమంత్రి చంద్రబాబు సొరంగాల పరిశీలన, కాలువ శంకుస్థాపన చేసేచోట దిగేవిధంగా హెలీప్యాడ్‌ల నిర్మాణం ఇప్పటికే రెండుచోట్లా పూర్తిచేశారు. పెద్దదోర్నాల మండలం గంటావానిపల్లిలో నుంచే కాలువకు చేరుకోవాల్సి ఉన్నందున ఇరుకుగా ఉన్న రహదారిని విస్తరిస్తున్నారు. గ్రామం నుంచి కాలువ వద్దకు తారు రహదారిని నిర్మిస్తున్నారు. ముఖ్యమంత్రి పర్యటనతో తమ గ్రామానికి సౌకర్యాలు సమకూరుతున్నందుకు స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తొలుత బహిరంగ సభ నిర్వహణ అనంతరం కార్యకర్తలతో సీఎం ముఖాముఖీ నిర్వహించనున్నారు. వెలిగొండ ప్రాజెక్టు పనులకు సంబంధించి ఛాయ చిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేయనున్నారు. బహిరంగ సభ నిర్వహణపై జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు 50 వేల మందితో భారీగా సభ నిర్వహించాలని పట్టుబడుతున్నారు. ఈ తరహా బహిరంగ సభలు నిర్వహించడం లేనందున సాధ్యం కాకపోవచ్చునని, సాధ్యమైనంత తక్కువ మందితోనే సభ జరుగుతుందని సీనియర్ నాయకులు చెబుతున్నారు.

ఒకరోజు ముందుగానే రాక

సీఎం ఈ నెల 24న రాయలసీమ జిల్లాలో పర్యటన ముగించుకుని అదే రోజు రాత్రి వెలిగొండకు చేరుకుంటారని సమాచారం. ఆ రోజు రాత్రి ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలతో సమావేశాలు, ఉదయమే సొరంగాల పరిశీలన చేపడతారని తెలుస్తోంది. దీనిపై అధికారులు, ప్రజాప్రతినిధులు స్పష్టత ఇవ్వడం లేదు. ఆదివారం సాయంత్రానికి ప్రకటన వస్తుందని చెబుతున్నారు. సీఎం పర్యటనలో శంకుస్థాపనతో పాటు బహిరంగ సభ, కార్యకర్తలతో సమావేశం మాత్రం తప్పనిసరిగా ఉంటుందని ప్రకటించారు. మార్కాపురం జిల్లా ఆవిర్భావం అనంతరం సీఎం వస్తున్నందున ఘనంగా నిర్వహిస్తామని మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు.

రంజాన్ వేళలు

ఇఫ్తార్
ఆదివారం సా.6-22

సహరీ
సోమవారం ఉ.5-11

పేద పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఆర్టీఈ 12(1)సి చట్టం ప్రకారం ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అర్హులైన పేద విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలు కల్పించనున్నట్లు సమగ్రశిక్ష ఏపీసీ దారం అనిల్‌కుమార్ పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు మార్చి 10వ తేదీలోగా గ్రామ సచివాలయం లేదా మండల విద్యావనరుల కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వెబ్‌సైట్ ద్వారా కూడా విద్యార్థి ఆధార్ నంబరు, ప్రాథమిక వివరాలు పొందుపరిచి దరఖాస్తు చేయవచ్చన్నారు. 2026-27 విద్యాసంవత్సరంలో గుర్తింపు గల పాఠశాలల్లో 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు ఉచితంగా ఇస్తారని, ఆ ఖర్చు ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. ఆసక్తిగల విద్యార్థులు సమీపంలో గల పాఠశాలలను ఎంపిక చేసుకోవచ్చునని పేర్కొన్నారు. వివరాలకు టోల్‌ఫ్రీ నంబరు 18004258599కు సంప్రదించాలన్నారు. మార్చి 25న మొదటి విడత లాటరీ విధానంలో ప్రభుత్వం సీట్లు కేటాయిస్తుందని వివరించారు.

విద్యార్థులూ.. హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోండిలా

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో మార్చి 2వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయి. జిల్లాలో 2,900 మంది పరీక్షలు రాయనున్నారు. వీరిలో కొందరు గతంలో ఫెయిలైన వారు మళ్లీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. మార్చి 13వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయి. రెగ్యులర్ ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగే కేంద్రాల్లోనే వీరికి ప్రత్యేకంగా గదులు కేటాయించారు. ఇన్విజిలేటర్లు, సిబ్బంది నియామకాలు రాష్ట్ర కార్యాలయం నుంచి జరుగుతున్నాయి. వీరికి సంబంధించిన హాల్ టికెట్లు శుక్రవారం నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులోకి వచ్చాయి. దీనిపై డీఈవో రేణుక మాట్లాడుతూ అభ్యర్థులు వారు చదివిన స్టడీ సెంటర్లలో పొందవచ్చు లేదా మన మిత్ర యాప్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చునన్నారు. 'వాట్సాప్ ద్వారా 9552300009కి హాయ్ అని సందేశం పంపాలి. చూజ్ సర్వీస్ లేదా సేవను ఎంచుకోండి అని వస్తుంది. దానిపై క్లిక్ చేయాలి. ఎడ్యుకేషన్ సర్వీసెస్ లేదా విద్యాసేవలు ఎంచుకోవాలి. అనంతరం ఏపీ ఓపెన్ స్కూలు ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామ్స్ మార్చి, 2026 హాల్‌టిక్కెట్‌ను ఎంచుకోవాలి. విద్యార్థి అడ్మిషన్ నంబరు, పుట్టినతేదీ నమోదు చేసి హాల్ టిక్కెట్ స్వీకరణకు కన్ఫామ్‌పై క్లిక్ చేయాలి.' అని సూచించారు.

వైభవంగా నిర్మమహేశ్వరుని తెప్పోత్సవం

పొదిలిలోని శ్రీపార్వతీ సమేత నిర్మమహేశ్వరస్వామి తెప్పోత్సవం శనివారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది. ముందుగా పార్వతీ పరమేశ్వరులను ప్రత్యేకంగా అలంకరించి దేవాలయం నుంచి కోనేరు వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం వేదపండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి తెప్పోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, పొదిలి

అక్రమాలు... ఆపై ఆక్రమణలు

- తర్లుపాడులో పుట్టగొడుగుల్లా అనధికార లేఅవుట్లు

జిల్లా కేంద్రం మార్కాపురం పట్టణ సమీపంలోని తర్లుపాడు మండలం తర్లుపాడు, సీతానాగులవరం, గోరుగుంతలపాడు, కలుజువ్వలపాడు గ్రామాల్లో విచ్చలవిడిగా అనధికార లేఅవుట్లు వెలుస్తున్నాయి. కొందరు స్థిరాస్తి వ్యాపారులు విచ్చలవిడిగా అనధికార లేఅవుట్లు వేస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు. తర్లుపాడులోని ఎస్సీ కాలనీ నుంచి తాడివారిపల్లికి వెళ్లే రహదారి వెంబడి మార్కాపురానికి చెందిన కొందరు వైకాపా నాయకులు నిబంధనలకు విరుద్ధంగా లేఅవుట్లు వేస్తున్నారు. అందులో తాడివారిపల్లికి వెళ్లే తారు రహదారిపైకి ప్లాట్లు వేసి ఆర్అండ్‌బీ స్థలాన్ని సైతం ఆక్రమించుకున్నారు. అందులోనూ గ్రామం నుంచి బయటకు వెళ్లే మురుగు కాలువను ఆక్రమించారు. ప్లాట్లు వేసి డ్రైనేజీని అడ్డుకోవడంతో ఎస్సీ కాలనీలోకి మురుగనీరు చొరబడుతోందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. మురుగునీటి నిల్వలతో ఇళ్లల్లో ఉండలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. -న్యూస్‌టుడే, తర్లుపాడు

తర్లుపాడు ఎస్సీ కాలనీ వెంబడి అనధికార లేఅవుట్

ఎయిడెడ్ పాఠశాలల్లో బోగస్ పేర్ల తొలగింపు

న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 42 ఎయిడెడ్ పాఠశాలల్లో బోగస్ విద్యార్థులున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ గుర్తించింది. ఈ మేరకు అన్ని ఎయిడెడ్ పాఠశాలలను తనిఖీ చేసి నివేదిక ఇవ్వాలని త్రిసభ్య కమిటీని నియమించింది. జిల్లా వ్యాప్తంగా 42 ఎయిడెడ్ పాఠశాలల్లో యూడైస్ లెక్కల ప్రకారం 4,620 మంది ఉండగా, క్షేత్రస్థాయిలో 2,700 మంది హాజరవుతున్నట్లు గుర్తించి జిల్లా విద్యాశాఖకు కమిటీ నివేదించింది. గిద్దలూరు మండలంలోని 19 ఎయిడెడ్ పాఠశాలల్లో బోగస్ విద్యార్థులు భారీగానే ఉన్నప్పటికీ మండల విద్యాశాఖ అధికారులు ప్రస్తుతానికి 116 మంది విద్యార్థులను ఆయా పాఠశాలల యూడైస్ నుంచి తొలగించి డ్రాప్‌బాక్స్‌లో ఉంచారు. రాచర్ల మండలంలోని 2 ఎయిడెడ్ పాఠశాలల్లో 18 మంది విద్యార్థులను యూడైస్ నుంచి తొలగించారు. యూడైస్‌లో తొలగించిన విద్యార్థుల్లో అత్యధిక మంది ఆయా మండలాల్లోని ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్నవారే కావడం గమనార్హం. యూడైస్‌లో తొలగించినవారిని డ్రాప్‌బాక్స్‌లో ఉంచినప్పటికీ వారిని మరో పాఠశాలలో నమోదు చేసుకునేందుకు అవకాశం ఇవ్వలేదు. యూడైస్‌లో తొలగించిన విద్యార్థులకు హాజరు నమోదు కాకపోవడంతో ఈ ఏడాది తల్లికి వందనం కోల్పోయే అవకాశం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. మండల విద్యాశాఖ అధికారులు మాత్రం యూడైస్‌లో తొలగించిన విద్యార్థులను ఇతర పాఠశాలల్లో ప్రవేశం కల్పించేందుకు అవకాశం లేదని, తల్లిదండ్రుల సమస్యను ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెబుతున్నారు.

FREE EDUCATION @ GERMANY
Get Admission to Top Public Universities
STUDY MASTER'S PROGRAMS
FREE COUNSELING
SEPTEMBER 2026 IN TAKE OPEN
EXPLORE NEW HORIZONS
FRANCE CYPRUS ITALY SWEDEN
FINLAND HUNGARY IRELAND
ONGOLE
Contact Us
9666 27 8888
950 590 2476
GLOBAL DEGREES
EDUCATION & MORE

ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆవరణలో ఆయుష్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

ఆయుష్షు పోస్తున్నారు!

- ఉమ్మడి ప్రకాశంలో 8 ఆసుపత్రి భవనాల నిర్మాణం

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం, గిద్దలూరు పట్టణం

దీర్ఘకాలంగా నిరాదరణకు గురైన ఆయుష్ ఆసుపత్రులకు కూటమి ప్రభుత్వంలో జవసత్వాలొచ్చాయి. ఇప్పటివరకు సరైన వసతుల్లేకుండా చిన్న గదుల్లో నిర్వహిస్తున్న ఆసుపత్రులకు కొత్త భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో కొన్ని ఆసుపత్రుల నిర్మాణం చేపట్టగా, వాటిల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 8 ఆసుపత్రులకు నిధులు మంజూరయ్యాయి. ఒంగోలు నగరంలోని పాత రిమ్స్‌లో నడుస్తున్న మూడు విభాగాలను ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రూ. 50 లక్షలతో నిర్మించే నూతన భవనంలోకి మార్చనున్నారు. దీనికి శనివారం ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ శంకుస్థాపన చేశారు. ఇందులో ఆయుర్వేదం, హోమియో, యునాని సేవలు అందుబాటులో రానున్నాయి. త్వరలో ఆర్‌డీడీ కార్యాలయానికి సైతం నిధులు విడుదల చేస్తారని సమాచారం. స్థల సేకరణ జరిపి సిద్ధంగా ఉండాలని ఆయుష్‌శాఖ ఉన్నతాధికారులు సూచించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలోని కంభం మండలం తురిమెళ్ల, సింగరాయకొండ, సంతనూతలపాడు, దర్శి మండలం చందలూరు, మార్టూరు, యద్దనపూడి మండలం పూనూరు, కందుకూరులోని ఆసుపత్రులకు నూతన భవనాల నిర్మాణానికి రూ.30 లక్షల చొప్పున కేటాయించారు. పీహెచ్‌సీ, సీహెచ్‌సీల్లో కొనసాగుతున్న ఆసుపత్రుల భవనాల ఆధునికీకరణకు రూ.20 లక్షల చొప్పున నిధులిచ్చారు. ఆరు నెలల్లో పనులు పూర్తిచేయాలని గుత్తేదారులకు ఆదేశాలిచ్చారు.

గిద్దలూరులో 50 పడకలతో...

గిద్దలూరులో రూ.15 కోట్లతో 50 పడకల సమీకృత ఆయుష్ వైద్యశాల ఏర్పాటుకు రాష్ట్ర ఆయుష్ డైరెక్టర్ దినేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.2 కోట్లు విడుదల చేశారు. వైద్యశాల భవన నిర్మాణ పనులకు ఏపీఎంఎస్ఐడీసీ అధికారులు జాతీయ ఆయుష్ మిషన్ నిబంధనలకు అనుగుణంగా ఖర్చు చేయాలని సూచించారు. వైద్యశాల నిర్మాణానికి రెవెన్యూశాఖాధికారులు ఆయుష్ శాఖకు స్థలం అప్పగించిన అనంతరం పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. వైద్యశాల నిర్మాణానికి అనుమతి మంజూరు చేయడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్, రాష్ట్ర ఆయుష్‌శాఖ డైరెక్టర్‌కు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

స్వామిత్వతో సాంత్వన!

- ప్రజల ఆస్తులకు హక్కు పత్రాల మంజూరు
- 218 గ్రామాల్లో 3వ విడత సర్వేకు శ్రీకారం

న్యూస్‌టుడే, ఒంగోలు కలెక్టరేట్

గ్రామీణ ప్రజలు తమ వ్యక్తిగత లేదా గృహ నిర్మాణ తదితర అవసరాలకు బ్యాంకులను ఆశ్రయిస్తే అందుకు సరైన పత్రాల్లేని కారణంగా రుణాలు మంజూరు కాని పరిస్థితి నెలకొంది. గ్రామాల్లోని స్థలాలకు పూర్వీకుల నుంచి వారసత్వంగా వస్తుండడంతో ఇంటిపన్ను మినహా ఎలాంటి హక్కు పత్రాలుండవు. ఇలాంటి ఇబ్బందులు అధిగమించే క్రమంలో పల్లెల్లో ఆస్తుల విలువలను ధ్రువీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం 2021లో స్వామిత్వ సర్వేకు శ్రీకారం చుట్టింది. ఇది పూర్తయితే గ్రామాల్లోని ప్రజానీకానికి తమ ఆస్తులు, భవనాలకు సంబంధించిన సంపూర్ణ సమాచారం చేతిలో ఉండనుంది. మరోపక్క క్రయ, విక్రయాలతో రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. గ్రామీణ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని 2024లో కూటమి ప్రభుత్వం ఉమ్మడి ప్రకాశం జిల్లాలో తొలి విడత కింద 35, రెండో విడత కింద 300, తాజాగా మూడో విడత కింద 218 గ్రామాలను స్వామిత్వ సర్వేకు ఎంపిక చేసింది. ప్రస్తుతం రెండో విడత గ్రామాల్లో సర్వే చివరి దశకు చేరుకుంది. మూడో విడత గ్రామాల్లో గత వారం రోజులుగా సర్వే జరుగుతోంది. ముందుగా ఆయా పంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.

రాయవరంలో సర్వే చేస్తున్న సచివాలయ ఉద్యోగులు

జిల్లా	రెవెన్యూ గ్రామాలు	సర్వే చేస్తోంది	పూర్తి చేసినవి	3వ విడతకు ఎంపికైనవి
ప్రకాశం	519	333	16	79
మార్కాపురం	510	332	17	139

ఏం చేస్తారంటే..

గతంలో ఇళ్ల స్థలాలన్నీ చాలావరకు గ్రామకంఠంగా నమోదు చేశారు. దీంతో గృహాలు నిర్మించుకున్నా దస్త్రాల్లో మాత్రం అవే వివరాలుండేవి. దీంతో క్రయవిక్రయాలకు సాంకేతిక సమస్యలు ఎదురయ్యేవి. వీటికి చెక్ పెట్టేందుకు నాలుగేళ్ల కిందట కేంద్రం స్వామిత్వ సర్వేకు శ్రీకారం చుట్టింది. తొలుత రెవెన్యూశాఖ సర్వే యంత్రాంగం ఆయా గ్రామాలకు హద్దులు గుర్తిస్తుంది. అనంతరం చెరువులు, పాఠశాలలు, రహదారులు, పార్కులు, దేవాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు సర్వే చేస్తారు. తద్వారా ప్రభుత్వ ఆస్తులపైనా పూర్తి స్పష్టత వస్తుంది. ఇవి పూర్తయ్యాక పంచాయతీరాజ్ సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి ఇంటి యజమాని పేరు, డోర్ నంబరు, ఎప్పుడు ఇళ్లు నిర్మించుకున్నారో తదితర వివరాలు సేకరిస్తారు. సచివాలయాల్లోని ఇంజినీరింగ్ సహాయకులు ఇల్లు/భవనం విస్తీర్ణం ఎంత? ఖాళీ స్థలమెంత? నమోదు చేస్తారు. ఆ తర్వాత ప్రజల స్థిరాస్తులకు హద్దులు గుర్తించి హక్కు పత్రాలు జారీ చేస్తారు.

సమాజ శ్రేయస్సే వ్యక్తి శ్రేయస్సు
విద్య లక్ష్యము విజ్ఞానము - విద్య వ్యాపారవస్తువుకారాదు
బి.వి.సుబ్బయ్య హైస్కూల్
స్థాపితం: 1963 పేర్నమిట్ట, ఒంగోలు.

S.S.C. లో 100% ఫలితాలు సాధిస్తున్న విద్యాసంస్థ
మా లక్ష్యము : ప్రతి విద్యార్థిని సమర్థునిగా, ఉత్తమపౌరునిగా, తోటిమానవుని గౌరవించే వానిగా తయారుచేయుట.
ఈ రోజు అనగా 22-02-2026, ఆదివారం
కీ॥శే॥ బి.వి. సుబ్బయ్య మాస్టారు గారి
103వ జయంతి
ఇప్పటి మరియు మా పూర్వ విద్యార్థులందరికీ శుభాశీస్సులు.
తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులకు శుభాభినందనలు.
హెడ్ మాస్టర్ వై. వేణుగోపాల్‌రెడ్డి B.A, B.Ed., B.L.
సెక్రటరీ & కరస్పాండెంట్: బి. కోట్లింగము B.E.

తాగునీరు... తాగలేరు!

- ఏళ్లుగా ఫ్లోరైడ్‌కు బలవుతున్న కనిగిరి ప్రజలు
- బొగ్గులగొంది, కాశిరెడ్డినగర్ వాసుల ఆందోళన

ఫ్లోరైడ్ నీటిని పట్టుకుంటున్న ప్రజలు

అక్కడ నీటిలో ఫ్లోరైడ్ శాతం ఎక్కువ. ఎంత ఎక్కువంటే ఉమ్మడి ప్రకాశం జిల్లాలోనే అత్యధికం.. పైగా పక్కనే సాగర్‌తోపాటు రామతీర్థం పైపులైన్ వెళుతున్నా ప్రజలకు మాత్రం శుద్ధజలం అందదు. గత వైకాపా అయిదేళ్ల పాలనలో అదిగో శుద్ధజలం... ఇదితో పైపులైన్ ద్వారా రామతీర్థం నీటిని సరఫరా చేసి పూర్తి స్థాయిలో ఫ్లోరైడ్‌కు అరికడతామన్నారు గానీ ఇంతవరకు శుద్ధజలం అందలేదు. ఇదీ కనిగిరి పురపాలక సంఘం పరిధిలోని బొగ్గులగొంది కాలనీ, కాశిరెడ్డినగర్‌లోని దయనీయ పరిస్థితి. -న్యూస్‌టుడే, కనిగిరి

- రెండు కాలనీల్లో సుమారు 700 కుటుంబాలు నివాసముంటున్నాయి. ఇక్కడ 11 శాతం పీపీఎం వరకు ఫ్లోరైడ్ ఉంది. గత వైకాపా ప్రభుత్వంలో రెండు కాలనీలను గిరిజన సంక్షేమశాఖ డైరెక్టర్ పర్యటించి శుద్ధజలాలు సరఫరా చేస్తామని ప్రకటించినా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇక్కడ గతంలో నిర్మించిన రక్షిత తాగునీటి పథకం మూలకు చేరింది. గత పదేళ్లలో ఫ్లోరైడ్ బారిన పడి 10 మంది మృతిచెందినట్లు కాలనీల వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



కాళ్లు వంకర్లు పోయి మంచానికి పరిమితమైన గురవయ్య

- కాలనీల్లోని బోరు నీటిని తాగుతూ ఫ్లోరైడ్, మూత్రపిండాల వ్యాధి బారిన పడి కొందరు చనిపోగా, మరికొందరు మంచాన పడ్డారు. పేద కుటుంబాలు కావడంతో బోర్లు, డీప్ బోర్లలో దొరికే ఫ్లోరైడ్ నీటిని తాగుతున్నారు. ఇక్కడ ఏ చిన్నారి దంతాలు చూసినా గారపట్టి కనిపిస్తుంటాయి. తక్షణమే అధికారులు స్పందించి శుద్ధజలం సరఫరా చేసి తమ ప్రాణాలు కాపాడాలని ఆయా కాలనీల ప్రజలు వేడుకుంటున్నారు. ఈ విషయమై కమిషనర్ శ్రీధర్ మాట్లాడుతూ త్వరలోనే ఇంటింటికి కుళాయి పథకం ద్వారా కాలనీలకు శుద్ధజలాలు అందిస్తామన్నారు.

(c) eenadu

నాణ్యత, గ్రేడింగ్ ముఖ్యం.. అప్పుడే లాభం

● పొగాకు రైతులకు అధికారుల సూచనలు

క్యూరింగ్ చేసిన పొగాకును పరిశీలిస్తున్న అధికారులు

న్యూస్‌టుడే, పొదిలి

పొగాకు పంటలో ప్రధానమైనది రంగు. మేలిమి రకమైన గ్రేడ్ (నాణ్యత). వీటికోసం రైతులు మొక్కలు వేసే దగ్గరి నుంచి పంట మార్కెట్‌లో అమ్మేంతవరకు ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే అధికారులు వేలం కేంద్రాల పరిధిలోని రైతులకు అవగాహన, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

క్యూరింగ్, గ్రేడింగ్‌లో జాగ్రత్తలు తీసుకోవాలి

పొదిలి పొగాకు వేలం కేంద్రం పరిధిలో 4,500 మంది రైతులు 2,500 బ్యారన్లు ఉన్నాయి. పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి, దొనకొండ, మార్కాపురం, తర్లుపాడు మండలాల్లో ఎక్కువగా పొగాకు రైతులు ఉన్నారు. క్యూరింగ్ చేసే సమయంలో బ్యారన్‌లో పరిమితికి మించి కర్రలు పెట్టకూడదు. తప్పనిసరిగా క్యూరోమీటర్ ఏర్పాటు చేసుకోవడం వల్ల ఉష్ణోగ్రతలను ఎప్పటికప్పుడు గమనించుకోవచ్చు. పొయ్యి వద్ద ఇనుప జల్లెడను అమర్చుకోవాలి.

ఇతర పదార్థాలు కలవకుండా చూడాలి

పొగాకులో అన్య, వ్యర్థ పదార్థాలుంటే అందులో ఉండే ప్లాస్టిక్ కవర్లు, కాగితాలు, గడ్డి, గుట్కా, ప్యాకెట్లు, పురికొసలు మొదలైన వాటిని అన్య పదార్థాలుగా పరిగణిస్తారు. పొగాకు గ్రేడింగ్ చేసేటప్పుడు ఆకు అల్లేటప్పుడు, పొగాకు బేళ్లు కట్టుకునేటప్పుడు కూలీల వల్ల ఇవి కలుస్తుంటాయి. ఇటువంటివి పొగాకులో కలవడం వల్ల క్యాన్సర్, ఇతరత్రా ప్రాణాంతకమైన వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. పొగాకు గ్రేడింగ్ చేయడానికి, నిల్వ చేయడానికి పశువుల పాకలు, ధాన్యం నిల్వ చేసే ప్రదేశాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వాడరాదు. పొగాకు గ్రేడింగ్ చేసే పరిసరాల్లో పెంపుడు జంతువులు, కోళ్లు కూడా రాకుండా చూసుకోవాలి. గ్రేడింగ్‌లో వచ్చే అన్యపదార్థాలను మళ్లీ గ్రేడ్ చేసిన పొగాకులో కలవకుండా బుట్టలో వేసుకొని తర్వాత బయట పడవేయాలి. గ్రేడ్లవారిగా పొగాకును మండెలు వేసుకోవాలి. అమ్మకాల సమయంలో ఏగ్రేడ్‌కు ఆ గ్రేడ్‌బేళ్లను కట్టుకోవడం వల్ల రైతులకు మంచి ధరలు వచ్చే అవకాశం ఉంది.

ఆకులను జాగ్రత్తగా నిల్వచేయండి

పొగాకు రైతులు నాణ్యమైన దిగుబడి, మంచి గ్రేడింగ్ చేసుకోవాలని పొదిలి వేలం కేంద్రం నిర్వహణాధికారి గిరిరాజ్‌కుమార్ తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ముమ్మరంగా క్యూరింగ్ జరుగుతున్నందున ఆకును జాగ్రత్తగా నిల్వ చేసుకోవాలని ఆయన సూచించారు.

జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిగా కంచిబాబు

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మార్కాపురం జిల్లా నూతన నైపుణ్యాభివృద్ధి అధికారిగా ఎం.కంచిబాబు శనివారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన జేసీ శ్రీనివాసులును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇంతకుముందు ఆయన అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లా, పార్వతీపురంలో అసిస్టెంట్ స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా పనిచేశారు. బదిలీపై ఇక్కడకు వచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని నిరుద్యోగ యువతకు మార్కెట్ అవసరాలకు తగ్గట్లు నైపుణ్యాల మెరుగుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించటం ప్రధాన లక్ష్యమన్నారు.

ఏకేయూకు అనుబంధంగా ఫార్మసీ కళాశాల

● పేర్నమిట్ట కొండపై జపాన్ సాంకేతిక సహకారంతో వనం

● స్టాండింగ్ కమిటీ సమావేశంలో తీర్మానాలు

మాట్లాడుతున్న ఏకేయూ ఉపకులపతి డా.డీవీఆర్ మూర్తి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయానికి అనుబంధంగా వచ్చే విద్యా సంవత్సరం ఫార్మసీ కళాశాల ప్రారంభించాలని నిర్ణయించారు. అదే విధంగా పేర్నమిట్ట కొండమీదగల యూనివర్సిటీ స్థలంలో జపాన్ సాంకేతిక సహకారంతో వనం అభివృద్ధి చేయాలని తీర్మానించారు. శనివారం ఏకేయూ స్టాండింగ్ కమిటీ సమావేశం ఉపకులపతి డాక్టర్ డీవీఆర్ మూర్తి అధ్యక్షతన జరిగింది. 2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన పీజీ, వృత్తివిద్య కోర్సులు, యూజీ కోర్సుల సిలబస్‌లు, ఎస్‌జీపీఏ, సీజీపీఏలతో కూడిన గ్రేడింగ్ సిస్టం, ఎంవోయూలపై ప్రధానంగా చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థులకు అధునాతన సాంకేతిక, నైపుణ్యాల పెంపుదల కోసం కొన్ని సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకోవాలని నిర్ణయించారు. నెల్లూరులోని లోటస్ సి ఫోరమ్స్, దక్షిణ కొరియాలోని హెచ్‌డబ్ల్యూపీఎల్, విజయవాడలోని సోలేట్, హైదరాబాద్‌కు చెందిన స్కిల్ డిజైర్ సంస్థలతో ఎంవోయూకు కమిటీ ఆమోదం తెలిపింది. దీనితోపాటు జిల్లా మినరల్ ఫౌండేషన్ నేతృత్వంలో పొల్యూషన్ కంట్రోల్‌లో భాగంగా పేర్నమిట్ట కొండమీద జపాన్ టెక్నాలజీతో 5 ఎకరాల్లో వనం అభివృద్ధి చేస్తారు. ఈ భూమిని పచ్చదనం కోసం కేటాయించేందుకు ఆమోదించారు. వచ్చే విద్యాసంవత్సరంలో ఫార్మసీ కళాశాల ప్రారంభిస్తారు. సమావేశంలో రిజిస్ట్రార్ బి.హరిబాబు, కన్వీనర్ జి.రాజమోహన్, ప్రిన్సిపల్ నిర్మలామణి, వైస్ ప్రిన్సిపల్ జి.సోమశేఖర, ఎ.భారతి, బి.పద్మజ, ఇందిరా ప్రియదర్శిని లా కాలేజీ ప్రిన్సిపల్ నటరాజ్, వేద ఫార్మసీ కరస్పాండెంట్ అశోక్‌చక్రవర్తి పాల్గొన్నారు.

ఉమ్మిడిశెట్టి అవార్డులకు ఎంపిక

భుజంగరావు

చరణ్

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే: అనంతపురం జిల్లా కేంద్రంలో ఏటా ప్రకటించే ఉమ్మిడి శెట్టి అవార్డులకు శ్రీకాకుళం, ఒంగోలు రచయితలు ఇద్దరు ఎంపికైనట్లు కథకుడు, నవలా రచయిత డా.రాధేయ తెలిపారు. శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యాయుడు కంచరాన భుజంగరావు రచించిన 'గీసి చెరిపే బొమ్మ' కవిత్వం ఉమ్మిడిశెట్టి సత్యాదేవి సాహితీ అవార్డుకు ఎంపికైందన్నారు. ఒంగోలు యువ కథా రచయిత చరణ్ పరిమి ఉమ్మిడిశెట్టి సతీశ్‌కుమార్ జాతీయ యువ పురస్కారానికి ఎంపికైనట్లు వెల్లడించారు. త్వరలో అనంతపురం నగరంలో జరగనున్న ఉమ్మిడిశెట్టి అవార్డుల ప్రదానోత్సవంలో వారిద్దరికీ అవార్డులు అందజేసి సత్కరించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

ఎల్‌ఈడీ దీపాలు తొలగించేందుకు అధికారుల చర్యలు

తర్లుపాడు, న్యూస్‌టుడే: వాహనాలకు అనధికార ఎల్‌ఈడీ లైట్లు పెట్టి రోడ్డుపైకి వస్తూ ఎదుటి వారి ప్రమాదాలకు కారణమవుతున్న బాధ్యులపై రవాణా అధికారులు చర్యలకు దిగారు. మార్కాపురం జిల్లాకు ఇన్‌ఛార్జి ప్రాంతీయ రవాణా అధికారిగా బాధ్యతలు స్వీకరించిన నాగలక్ష్మి రెండు రోజుల నుంచి తర్లుపాడు, మార్కాపురం రోడ్లపై తిరుగుతున్న వాహనాలను తనిఖీ చేస్తూ ఎల్‌ఈడీ లైట్లు తొలగించే ప్రత్యేక కార్యక్రమాన్ని శుక్రవారం, శనివారాల్లో చేపట్టారు. ఈ సందర్భంగా ప్రాంతీయ అధికారి నాగలక్ష్మి మాట్లాడుతూ కంపెనీల నుంచి వచ్చిన లైట్లు కాకుండా ప్రత్యేకించి వాహనదారులు ఎల్‌ఈడీ బల్బులు అమర్చడం చట్టరీత్యా నేరంగా పరిగణిస్తామన్నారు. ఈ నెల 'ఈనాడు' పత్రికలో వచ్చిన 'నిబంధనలకు నీళ్లు..వాహనాలకు ఎల్‌ఈడీ బల్బులు' అనే కథనాన్ని కూడా పరిగణలోకి తీసుకుని చర్యలు ప్రారంభించినట్లు అధికారి తెలిపారు.

పరిశుభ్రతే లక్ష్యంగా అధికారులు పనిచేయాలి

ప్రతిజ్ఞ చేస్తున్న జేసీ శ్రీనివాసులు, ఎమ్మెల్యే నారాయణరెడ్డి, అధికారులు

మార్కాపురం, న్యూస్‌టుడే: పరిశుభ్రతే లక్ష్యంగా ప్రతి అధికారి పట్టణాలు, గ్రామాల్లో పనిచేయాలని ఆ దిశగా అమలుకు చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మార్కాపురం- కళాశాల రహదారిలోని స్థలంలో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ఉన్నతమైన లక్ష్యంతో కార్యక్రమాన్ని అమలు చేస్తుందని, దాన్ని ప్రజల సహకారంతో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ చేపట్టి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చెప్పారు. మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రానికి తీసుకువచ్చి ఇవ్వాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. అందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలన్నారు. అనంతరం అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, భాజపా రాష్ట్ర మీడియా ప్రతినిధి ఏలూరి రామచంద్రారెడ్డి, తెదేపా నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

'వెలిగొండ నిర్వాసితులను నల్లమల సాగరంలో ముంచొద్దు'

ధర్నా చేస్తున్న నిర్వాసితులు, ప్రజా సంఘాల నాయకులు

మార్కాపురం, న్యూస్‌టుడే: వెలిగొండ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని ప్రజా సంఘాల నాయకులు, నిర్వాసితులు అందరూ కలిసి శనివారం మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. వెలిగొండ నిర్వాసితుల సంఘం, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక కోర్టు కూడలి నుంచి ర్యాలీగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ధర్నా నిర్వహించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం జరిగిన నిరసన కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దగ్గుపాటి సోమయ్య మాట్లాడుతూ ప్రాజెక్టు కింద మునిగిపోతున్న 11 గ్రామాల నిర్వాసితులను ఏమి చేయదలుచుకుందన్నారు. వారిని నల్లమల సాగరంలో ముంచుతుందా అని ప్రశ్నించారు. అనంతరం నిర్వాసితుల సంఘం కన్వీనర్ గాలి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా నేటికీ నిర్వాసితులు అరకొర వసతులతో గ్రామాల్లో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు సుబ్బరామిరెడ్డి, రాజేశ్వరరెడ్డి, రుషికేశవ, రామకృష్ణారెడ్డి, రామకృష్ణ, వెంకట సుబ్బయ్య, సహదేవుడు, నాగిరెడ్డి, సుమన్, రామయ్య, ఏనుగుల సురేష్‌కుమార్, జబ్బార్, జవ్వాజి రాజు తదితరులు పాల్గొన్నారు. ● **జేసీ వాహనం అడ్డగింత** : సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి జేసీ వెంకట శివరామిరెడ్డి తన వాహనంలో బయటకు వెళ్తున్న క్రమంలో నిర్వాసితులు అడ్డగించారు. దీంతో కారు దిగిన జేసీ వారి సమస్యలను దరఖాస్తు రూపంలో స్వీకరించారు.

ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఉమ్మడి జిల్లా డీఎస్సీ అభ్యర్థులు

అధిక డీఎస్సీల నిర్వహణ ఘనత చంద్రబాబుదే

కనిగిరి, న్యూస్‌టుడే: దేశంలోనే అధిక డీఎస్సీలు నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని ఎమ్మెల్యే, తెదేపా ఒంగోలు పార్లమెంటరీ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. త్వరలో ప్రకటించనున్న డీఎస్సీలో ఉమ్మడి జిల్లాకు ఎక్కువ పోస్టులు వచ్చేలా చూడాలని డీఎస్సీ అభ్యర్థులు కనిగిరి అమరావతి మైదానంలో శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రుల దృష్టికి విషయం తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. గత వైకాపా ప్రభుత్వం మెగా డీఎస్సీ పేరిట అభ్యర్థులను మోసం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వేలాది పోస్టులు భర్తీ చేసిందన్నారు.

క్షయ నిర్మూలనకు ముందడుగు వేద్దాం

అవగాహన కల్పిస్తున్న జిల్లా క్షయ నివారణాధికారి డాక్టర్ రాహుల్, పాల్గొన్న ఇంజినీరింగ్ విద్యార్థులు

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: అప్రమత్తతతో మందులు వాడితే క్షయ (టి.బి) 6 నెలల్లో పూర్తిగా నయమవుతుందని మార్కాపురం జిల్లా క్షయ, లెప్రసీ, ఎయిడ్స్ అధికారి డాక్టర్ కె.రాహుల్ అన్నారు. టీబీ వారోత్సవాల్లో భాగంగా శనివారం పట్టణ శివారులోని జార్జి ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, సాయంత్రం పూట జ్వరం, బరువు తగ్గిపోవడం వంటి లక్షణాలు ఎవరికైనా ఉంటే వెంటనే సమీప వైద్యశాలకు వెళ్లి టి.బి. నిర్ధారణ పరీక్షలు చేయించుకొనేట్లు ప్రోత్సహించాలన్నారు. క్షయ నిర్ధారణ అయితే నిక్షయ పోషణ పథకం ద్వారా ఉచిత మందులతో పాటు ఖర్చులకు నెలకు రూ.1000 చొప్పున 6 నెలలు వారి అకౌంట్లో ప్రభుత్వం జమచేస్తుందని చెప్పారు. ప్రతి విద్యార్థి తమ ప్రాంతంలోని వారికి సేవాభావంతో అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజబాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సురేష్‌కుమార్, వైద్య విస్తరణాధికారి శ్రీకాంత్, టి.బి. సూపర్‌వైజర్ గోవిందరాజులు, తదితరులు పాల్గొన్నారు.

నైతిక విలువలతో ప్రజలకు సేవ చేయండి

మార్కాపురం, న్యూస్‌టుడే: గ్రూప్-1 సాధించిన అభ్యర్థులు నిబద్ధతతో పాటు నైతిక విలువలతో సమర్థంగా పని చేయాలని మార్కాపురం జేసీ శ్రీనివాసులు అన్నారు. శనివారం మార్కాపురం ప్రెస్‌క్లబ్‌లో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో గ్రూప్-1 విజేతలైన మార్కాపురం పట్టణానికి చెందిన ఒద్దుల సుజిత్‌రెడ్డి, ఒంగోలుకు చెందిన పి.వెంకట నవీనా, విజయవాడకు చెందిన సూర్యతేజలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జేసీ మాట్లాడుతూ ప్రతి విజయం వెనుక కఠోర శ్రమ, త్యాగాలు ఉంటాయన్నారు. అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు కార్యక్రమాలు చేయడం యువతకు ఆదర్శమన్నారు. అనంతరం గ్రూప్-1 విజేతలను శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి.సుబ్బారావు, జిల్లా అధ్యక్షుడు ఎస్.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

విజేతలను సన్మానిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ప్రకాశం జిల్లాలో బాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 115, రిటైల్ లైవ్ - 142, చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్- 234

రైలు ఎక్కుతూ జారిపడి పాత్రికేయుడి మృతి

కనిగిరి, రెజిమెంటల్‌బజార్ - న్యూస్‌టుడే: రైలు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు జారిపడి ఓ పాత్రికేయుడు మరణించారు. సికింద్రాబాద్ స్టేషన్‌లో శుక్రవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కనిగిరి పట్టణానికి చెందిన నూకతోటి నాగరాజు (44) ఓ పత్రికలో పాత్రికేయుడిగా పని చేస్తున్నారు. హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన సమావేశానికి హాజరై... తిరిగి వెళ్లేందుకు శుక్రవారం రాత్రి సికింద్రాబాద్ స్టేషన్‌కు వచ్చారు. 11.50 గంటలకు ప్లాట్‌ఫాం పైకి వస్తున్న దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ ఎక్కుతూ ప్రమాదవశాత్తు జారిపడి దుర్మరణం పాలయ్యారు. గుర్తింపు కార్డు ఆధారంగా జీఆర్పీ పోలీసులు కుటుంబీకులకు సమాచారమిచ్చారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని అప్పగించారు. ఆయనకు భార్య లక్ష్మి, ముగ్గురు పిల్లలు ఉన్నారు. పాత్రికేయుల సంఘం ప్రతినిధులు సంతాపం తెలిపారు.

జాతీయస్థాయి చదరంగం పోటీలకు ప్రాతినిధ్యం

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: కదిరి బాబూరావు వ్యవసాయ కళాశాలలో బీఎస్సీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఎన్. లహరి... విశాఖపట్నంలోని గీతం విశ్వవిద్యాలయంలో శనివారం ప్రారంభమైన జాతీయ చెస్ పోటీలకు హాజరయ్యారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చాటి... జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. 23 వరకు టోర్నీ కొనసాగనుంది. ఈ సందర్భంగా ఆమెను కళాశాల డైరెక్టర్ కె.ప్రకాశరావు, సెక్రటరీ, కరస్పాండెంట్ కె.పార్థసారథి, డీన్ పి.వీరన్న గౌడ్, అధ్యాపకులు అభినందించారు.

KANIGIRI MUNICIPALITY

E-Procurement Tender Notice

Roc.No. 164/2024/APUFIDC/E1, Dt. 20-02-2026

(1) NIT No. 95/2025-26 to 121/2025-26 - 27 Works (APUFIDC) : Rs. 300.00 Lakhs

(2) NIT No. 122/2025-26 - 1 Work (BPS-2019 & LSR-2020) : Rs. 26.00 Lakhs

Total :: 28 works (Rs.326.00 Lakhs)

Further details can be seen at 'e' procurement Market place in www.apeprocurement.gov.in officer inviting bids Commissioner, Kanigiri Municipality, Kanigiri, Andhra Pradesh.

Ph : 9030103437 & 9052012759

Sd/- Commissioner

Kanigiri Municipality

EENADU Classifieds

AGRI BUSINESS

ఒంగోలు సమీపంలో పడమట తక్కెళ్ళపాడు గ్రామం నందు 6 ఎకరాల పొలం చుట్టూ లింక్ ఫెన్సింగ్ గేటు షెడ్ 3బోర్లు సోలార్, డ్రిప్ వసతులతో లీజుకు కలదు. 99854 98994.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted Investors in Ongole for India's Fastest Growing Education Institutions. Contact: 9542513426.

FOR SALE

80 bed capacity Hospital building for sale, in Old club road, Guntur, 5floors with cellar, 15000 sq.ft built in area. contact: 9394101911, 9346119595.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటనకర్త ను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

BUILDING CONSTRUCTION

WATER PROOFING

బాత్‌రూమ్ లీకేజీ గోడలపై చెమ్మ,శ్లాబ్‌లీక్, సంప్‌లీక్, శ్లాబ్‌క్రాక్స్, వాల్‌క్రాక్స్, ఏలీకేజీనైనా గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. 8096113137, 9642458892.

EDUCATION

DISTANCE EDUCATION

ఆచార్యనాగార్జున యూనివర్సిటీ దూరవిద్యాకేంద్రం నిర్వహిస్తున్న M.Sc (అన్నికోర్సులు), M.A (అన్నికోర్సులు) MBA, MCA, M.Com, MLiSc కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. గీతం డిగ్రీకాలేజి, ఒంగోలు. సెల్: 9849124970, 9030568558.

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/W 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే

వివరాలకు..

97011 12824

ఒంగోలు 80087 09902

మార్కాపురం 80081 11050

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.

B&W : రూ. 500

Colour : రూ. 700

ప్రకటనలపై 5% GST వర్తించును

HEALTH & CARE

AYURVEDIC

గుండె నాళాల్లో పూడికలు (Blocks), పక్షవాతం, షుగర్ లెవెల్స్, కిడ్నీ (రాళ్లు) సమస్యలు, యూరిన్ ఇన్ఫెక్షన్, మోకాళ్ళ నొప్పులు తమిళ సిద్ధా కేరళ ఆయుర్వేద చికిత్సలు చేయబడును. కమలానంద హెర్బల్స్, 9491839529.

INDUSTRY

రైస్‌మిల్ అమ్మకం

బాపట్ల జిల్లా కొల్లూరు మండలం దోనేపూడి గ్రామంలో మంచి రన్నింగ్‌లో ఉన్న శ్రీ లక్ష్మీ రైస్‌మిల్లు ఖాళీ స్థలముతో సహా అమ్మకమునకు కలదు. ✆ 94902 37537

PROFESSIONAL SERVICES

ASTROLOGY

తమిళనాడు వైదీశ్వరన్ కోయిల్ శ్రీఅగస్త్యనాడి జ్యోతిష్యాలయం మీచేతిబొటనవేలుముద్రతో మీభవిష్యత్తు పూర్తిగాచెప్పబడును. అన్నిసమస్యలకు పరిష్కారంచెప్పబడును. 8978215913.

REAL ESTATE

శ్రీ సాయి రియల్‌ఎస్టేట్&కన్సల్టెన్సీ. గుంటూరు రాజధాని ప్రాంతాల్లో ఇల్లు, స్థలాలు, పొలాలు, అపార్ట్మెంట్స్, కమర్షియల్‌స్థలాలు, బిల్డింగ్స్ కొన|| అమ్మ||&లోన్స్‌కు సంప్ర|| చంద్రమౌళినగర్, 7/2 ఎన్టీఆర్‌స్టేడియం, మెయిన్‌గేటు ఎదురురోడ్డు, 9849038672, 8186946260.

గుంటూరుసిటీలో, గోరంట్లలాం, JKCరోడ్డు,ఇన్నర్‌రింగ్‌రోడ్,వెనిగండ్ల, పెదకాకాని,నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మ దలచినవారు సంప్ర: 9399955545.

మధ్యతరగతి వారికి మహత్తర అవకాశం. ఎర్రచందనం ఫామ్‌ల్యాండ్స్‌తో శ్రీమంతులుకండి. దీనికి అనుకూలమైననేలలు ప్రకాశం జిల్లాలో వున్నందున, గుంటూరు కంపెనీ అక్కడే అద్భుతంగా డెవలప్‌చేస్తుంది. ఇప్పటికే కొన్ని వేలమంది ఈ ఫామ్ ల్యాండ్స్ కొనియున్నారు. మరి మీరుకూడా ఆలోచించండి. 9908822077.

FLAT FOR SALE

Guntur Symalanagar 4th lane Serene Park 3 B/R Luxury Flats For Sale Move in April, 2026. ✆ 9618954269/ 9849828996

ఒంగోలు శ్రీరామచంద్రమిషన్ ఆశ్రమములవద్ద ఒక్కొక్క ఫ్లోర్ 2400SFT 3BHK ఇండిపెండెంట్ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. రెడీటుఆక్యుపై ✆ 91827 83079.

ఒంగోలు లాయరుపేట కొత్తగా నిర్మించిన శ్రీనివాసం అపార్ట్‌మెంట్‌లో Ready to move 2BHK ఫ్లాట్ (1225sqft) అమ్మకానికి కలదు. Ph: 9908859060

1BK Flat For Sale, అమరావతి రోడ్, అన్నపూర్ణానగర్, opp. వెంకటేశ్వర స్వామి టెంపుల్, 18 లక్షలు. Ph: 9848104040

FLAT FOR SALE

2 BHK, East Facing 4th Floor, Car Parking, SANTHAPET, ONGOLE beside Veterinary Hospital, (Agrigold Fortune Sivani Apartment) Price:36 lakhs

Ph:789 3339 129

HOUSE FOR SALE

House For Sale చీరాల కొత్తపేట RTC కాలనీలో 9 సెంట్ల విస్తీర్ణములో 2 అంతస్థుల డాబా ఇల్లు సౌత్ (ఈస్ట్ రోడ్) అమ్మకానికి కలదు. ✆ 9177644898, 7093321399.

LAND FOR SALE

Guntur Chowdavaram, Chelakaluripeta NH Road, Backside of SBI, Nr. RVR Engg. College, opp. 2.05 Acers W/F for Urgent Sale. ✆8309494629, 9885180930.

కంకటపాలెం మెయిన్ రోడ్ సైడ్ బాపట్ల, బీపీసీఎల్ పెట్రోల్ పంప్ దగ్గర 55 సెంట్లు, 35 సెంట్లు, భూమి అమ్మకానికి ఫోన్ నంబర్: 9553322091, 9553322081

సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా - 15 ఎకరాల కొబ్బరి తోట, 2 బోర్లు, డ్రిప్, NH-16 కి దగ్గరలో, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సంప్రదించవలసిన కాంటాక్ట్ నెంబర్: 9704322999, 7337228262.

320 గజాల స్థలం, పొన్నూరు రోడ్, ఉర్దూ కాలేజీ ఎదురుగా, నారా చంద్రబాబు కాలనీలో అమ్మకానికి కలదు. గజం 32000/- ✆ 9848104040

బాపట్ల జిల్లా, బాపట్ల నుంచి 15 KM పంటలు పండే పొలాలు ఎకరం 15 లక్షల నుండి కలవు. రోడ్ ఫేసింగ్‌లో కూడా కలవు. 9032063116.

Land For Sale టంగుటూరు - కామేపల్లి రోడ్డులో జరుగుమల్లి మండలము రామచంద్రాపురం గ్రామంలో రోడ్డుకు ఆనుకొని ఇండ్ల స్థలాలకు అనుకూలమైన 76 సెంట్లు వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు.సెల్: 9542209665, 6304567326

PLOT FOR SALE

ఒంగోలు టౌన్‌లో మంగమూరు రోడ్ నుండి సమతానగర్ రోడ్‌లో గల 33 గదుల ఇంటి ప్లాటు అమ్మబడును. ✆ 9494320480, 8639015861.

ఒంగోలు, మంగమూరురోడ్డు SKY బాక్స్ క్రికెట్ గ్రౌండ్ దగ్గర 20 గదుల ప్లాట్స్ అమ్మకమునకు కలవు. Cell: 99891 89598.

రిజిస్ట్రేషన్ ఫ్రీ. రాజధాని ORR కు దగ్గరలో Gnt-Hyd. హైవే ఫేసింగ్ మేడికొండూరులో గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ నందు CRDA & RERA అప్రూవ్డ్ రెసిడెన్షియల్ ప్లాట్లు గజం 11 వేలకే. 8885556620.

WANTED

లీజుకు కావలెను

గుంటూరు జిల్లా/బాపట్ల జిల్లా/ ప్రకాశం జిల్లా/పల్నాడు జిల్లా ప్రాంతాల్లో పాఠశాల నడుస్తున్న భవనాలు లేదా పాఠశాల నిర్వహణకు అనుకూలమైన భవనాలను లీజ్‌కు ఇవ్వదలచిన భవన యజమానులు దయచేసి 9985537617 నంబర్‌ను సంప్రదించగలరు.

ప్రకాశం జిల్లాలో బీడు లేదా వ్యవసాయ భూమి, క్లియర్ టైటిల్ మరియు రోడ్డు సౌకర్యం కలిగినటువంటి 100ఎకరాలు కావలెను. ✆ 93922 16369.

TO LET

ఒంగోలు సంతపేట నాటుబాబురావు పార్కు ఎదురు శ్రీదేవి అపార్ట్‌మెంటులో ప్లాట్‌నెం: G-3(2BHK) అద్దెకు బ్రాహ్మణులు, వైశ్యాన్‌కు ఇవ్వబడును. ✆91823 47505.

ఒంగోలు కొండయ్యబంకులైను యూనివర్శల్‌బ్యాగ్ షాపుఎదురు గ్రౌండ్‌ఫ్లోరు-1BHK, 2ndఫ్లోర్-2BHK, ఇల్లులు అద్దెకుఇవ్వబడును. (బ్రాహ్మణులు, వైశ్యులుకు) లిఫ్ట్ సౌకర్యం కలదు. Cell: 91823 47505

JOBS

TELECALLERS(F) Qualification: Any Degree Age:- 18to30yrs Salary:-10kto15k+Incentive Address:- CHANDU EDUCATION CONSULTANCY, Lawyerpet, Ongole. Contact:- 7729873052, 9133996028

SITUATION VACANT 1. STAFF NURSE (MALE&FEMALE) with Experience in OP/WARD/ICU/OT/NIGHT Duties. 2. Receptionist: Degree with Exp. 3. Security Staff/Watch Man. Cont: 94916 66047, 94409 42757.

VEEDOL ENGINE OIL కంపెనీకి ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్స్ ఆఫీసు నందు ఒంగోలులో పనిచేయుటకు ERP TALLYలో అనుభవంకల అకౌంటెంట్ కావలెను. ✆93346 69999

శ్రీ జాహ్నవి ఆక్వా ఎంటర్‌ప్రైజెస్ ఆఫీసు సంతపేట సాయిబాబా గుడి దగ్గర ఒంగోలులో పనిచేయుటకు ERP,GST ట్యాలీలోఅనుభవం కల అకౌంటెంట్,హెల్పర్స్, కీపర్స్ కావలెను. 8886687399

ఒంగోలు LUCKY షాపింగ్ మాల్ ఎదురు గల JOCKEY షోరూమ్ నందు పనిచేయుటకు అనుభవంగల సేల్స్ బాయ్స్ కావలెను. సంప్ర: 99898 48485.

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/ నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

ఒంగోలు పరిసరప్రాంతాలలో పనిచేయుటకు బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 25000+(పెట్రోలు అలెవెన్స్+ ఇన్సెంటివ్స్) కలదు. 99662 71155, 92467 88755.

ఒంగోలులో షాపింగ్‌మాల్ నందు పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ (యువతి/యువకులు) హౌస్‌కీపింగ్ లేడీస్ కావలెను.జీతం: 12to15వేలు, డ్యూటీ:12గం|| ✆ 8179695848

ఒంగోలులోని అంజయ్యరోడ్డులో ఇన్‌స్టామార్ట్‌లో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ కావలెను. శాలరీ 18000+EPFO+ESI. ✆9885295999, 7658961999.

విద్యార్థులకు వారి కెరీర్ విద్యా ప్రవేశాల గురించి సలహాలు సూచనలు చేయడానికి టీచర్స్, రిటైర్డ్ టీచర్స్, ప్రిన్సిపల్స్‌ను ఖాళీ సమయంలో ఫ్రీలాన్స్ పద్ధతిన చేయడానికి ఆహ్వానం ట్రైనింగ్ ఇవ్వబడును. ఒంగోలు, ✆94402 42412, 72077 70916.

శుభమస్తు షాపింగ్‌మాల్ (ఒంగోలు) నందు పనిచేయుటకు అనుభవం కలిగిన మేనేజర్స్ కావలెను. అనుభవం కలిగిన వారికి ఆసక్తికరమైన జీతం కలదు. (H.R)7207216523. (Cluster మేనేజర్) 9248701409, (మేనేజర్)6301959311

ప్రముఖ బ్యాంకులో స్కానింగ్ కోసం అభ్యర్థులు అవసరం. అర్హత: ఇంటర్/ ఏదైనా డిగ్రీ, ఒంగోలు. ఫోన్ నంబర్: 9710545017.

జ్యూయలరీ షోరూం నందు సేల్స్‌గర్ల్స్ కావలెను. Q:10th, జీ:15K, హాస్టల్ వసతి ఫొటో బయోడేటాతో వాట్సాప్ 9494794886. sravanagold5@gmail.com

విజయవాడ అన్నదానంలో శాఖాహార వంటచేయుటకు అనుభవంగల వంటమేస్త్రీ కావలెను. హిందువులు మాత్రమే. వంటసమయం: 5AM to 7PM ✆9100427894

సాయి గ్రానైట్స్ చీమకుర్తిలో పనిచేయుటకు క్వారీ నందు పనిచేసిన అకౌంటెంట్స్ కావలెను. మరియు పర్మిట్స్ తీసే అనుభవం కలిగిన వారు కావలెను. 99599 50995.

ఐస్‌క్రీం తయారు చేయడంలో 40 సంవత్సరాల అనుభవం గల సంస్థతో కలిసి పనిచేయడానికి ఉభయ గోదావరి, వైజాగ్, ప్రకాశం జిల్లాలలో డిస్ట్రిబ్యూటర్స్ & ఐస్‌క్రీమ్ పుష్‌కార్టు డిస్ట్రిబ్యూటర్స్ & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 98485 10168.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. శ్రీ వసతి, భోజి. 20K. ✆ 99120 11499, 99120 11899

FACULTY/ TEACHERS

నలంద CBSE స్కూల్ కావలి, గాయత్రి నగర్ నందు పనిచేయుటకు I to V తెలుగు టీచర్, PROs & వాచ్‌మెన్, ఆయాలు కావలెను. మంచి జీతం + ఉచిత భోజనం, వసతి(నాన్ లోకల్స్) కల్పించబడును. ✆ 6265397498, 9121024992

ACCOUNTING

Learn GST, TDS, EPF, ESI returns in 9 sundays with live examples (online zoom classes). ✆ 9292959527, 9640054074

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

(c) eenadu

కనిగిరి

• కనిగిరి • గిద్దలూరు

రంగనాయకస్వామికి విశేష పూజలు

రాచర్ల, న్యూస్‌టుడే: జేపీ చెరువు సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలో కొలువుదీరిన నెమలిగుండ్ల రంగనాయకస్వామి వారికి శనివారం విశేష పూజలు నిర్వహించారు. ముందుగా అభిషేకాలు జరిపి వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో [illegible] కిక్కిరిసింది. లక్ష్మమ్మ వనం సమీపంలో అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఆయా సామాజికవర్గాల సత్రాల్లో భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఆలయ ఛైర్మన్ సిద్ధం నరసింహులు, ఈవో నాగయ్య ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కూటమి ప్రభుత్వంలో రహదారులకు మహర్దశ

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం రహదారులను గాలికొదిలేస్తే... కూటమి ప్రభుత్వం వాటికి మహర్దశ కల్పిస్తోందని ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. వేములపాడులో బస్టాండ్ కూడలి నుంచి హైస్కూల్ వరకు రూ.54 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను శనివారం పరిశీలించారు. వీరరాంపురం నుంచి నందనవనం రోడ్డు వరకు రూ.1.54 కోట్లతో నిర్మిస్తున్న రహదారితో దశాబ్దాలుగా ఉన్న సమస్య తీరుతోందన్నారు. హెచ్‌ఎంపాడులో పూర్తయిన సీసీ రోడ్డును పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. మారుమూల పల్లెల్లోనూ అంతర్గత మార్గాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తెదేపా మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, కార్యదర్శి మురహరి నరసయ్య, నాయకులు గంటా శ్రీనివాసరెడ్డి, వీరనారాయణరెడ్డి, ఆదినారాయణరెడ్డి, హరి తదితరులు పాల్గొన్నారు.

రాచర్ల మండలం పలుగుంటిపల్లెలో టీఎల్ఎం ప్రదర్శన

అమ్మ భాషతోనే ప్రగతి

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అమ్మ భాష గొప్పతనాన్ని ఉపాధ్యాయులు వివరించారు. సమాజ ప్రగతి, మన సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు ఇదే మూలమని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పలు విద్యాలయాల్లో పిల్లలతో పద్య పఠనం చేయించారు.
– న్యూస్‌టుడే, రాచర్ల, వెలిగండ్ల

వెలిగండ్ల మండలం పాపాయిపల్లెలో...

వక్తృత్వంలో రాచర్ల బాలిక ప్రతిభ

రాచర్ల, న్యూస్‌టుడే: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఒంగోలులో శనివారం నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో... రాచర్లలోని స్పందన ఉన్నత పాఠశాల విద్యార్థిని లలితా లహరి ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

పట్టణ గొంతులు ఎండనివ్వం

❖ 'న్యూస్‌టుడే'తో కనిగిరి, గిద్దలూరు మున్సిపల్ కమిషనర్లు

రమణబాబు, కమిషనర్, గిద్దలూరు

శ్రీధర్, కమిషనర్, కనిగిరి

కాలంతో సంబంధం లేకుండా నీటి ఎద్దడి ఉండే పట్టణాలు... కనిగిరి, గిద్దలూరు. ఫ్లోరైడ్ సమస్యా వేధిస్తోంది. ఈ ఏడాది వరుణుడు కరుణించడంతో పరిస్థితి కొంత ఫర్వాలేకున్నా... శివారు ప్రాంతాలు, పైపులైన్లు విస్తరించని కాలనీల్లో ఇక్కట్లు కొనసాగుతున్నాయి. వేసవి ఆరంభమైన నేపథ్యంలో ఆయా పురపాలికల కమిషనర్లు పర్వతనేని శ్రీధర్, ఎ.వి.రమణబాబును 'న్యూస్‌టుడే' సంప్రదించగా... వేసవి ఎద్దడి నివారణకు తీసుకుంటున్న చర్యలను ఇలా వివరించారు.
– న్యూస్‌టుడే, కనిగిరి, గిద్దలూరు పట్టణం

వేసవి ఎద్దడి నివారణకు తీసుకుంటున్న చర్యలు...?

❖ గిద్దలూరు పట్టణంలో ప్రస్తుతం 160 డీప్‌బోర్ల ద్వారా నీరందిస్తున్నాం. ఇటీవల కొత్తగా మరో 18 వేశాం. త్వరలో వీటిని అందుబాటులోకి తీసుకురానున్నాం. గుండ్లమోటు వద్ద ఆరు బోర్ల ద్వారా సరఫరా చేస్తున్నాం. అక్కడున్న మిగతా వాటిని వినియోగంలోకి తెచ్చేందుకు అదనపు పరివర్తకం ఏర్పాటు చేయనున్నాం. ముండ్లపాడు రహదారిలోని ఓఎస్‌సీ వద్ద అదనంగా రెండు బోర్లను వినియోగంలోకి తీసుకురానున్నాం.

❖ ఈ ఏడాది బాగానే వర్షాలు కురవడం, కనిగిరి పట్టణానికి నీరందించే వనరుల్లోనూ అరవై శాతానికి పైగా జలాలు ఉన్నందున నీటి ఎద్దడి మరీ తీవ్రంగా ఉండకపోవచ్చు. ప్రస్తుతం పైపులైన్లు లేని ప్రాంతాలు, శివారు కాలనీలకు రోజుకు 140 ట్యాంకర్ల నీటిని తోలుతున్నాం. వచ్చే నెల నుంచి ఈ సంఖ్యను 170కి పెంచనున్నాం. అవసరం, తీవ్రతను బట్టి ఆయా ప్రాంతాలకు అదనంగా సరఫరా చేపడతాం.

పట్టణంలో పైపులైన్ల లీకేజీల సంగతి...?

❖ పురపాలకంలోని పలు వీధుల్లో లీకేజీలను గుర్తించి ఎప్పటికప్పుడు మరమ్మతులు చేపడుతున్నాం. పాత పైపులైను తొలగించి కొత్తది ఏర్పాటు, నూతన మోటార్ల కొనుగోలుకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.40 లక్షలతో టెండర్లు పూర్తి చేశాం. వేసవిలో మోటార్లలో సమస్య తలెత్తినా ఇబ్బంది లేకుండా స్టాండ్‌బైలు అందుబాటులో ఉంచాం.

❖ వేసవిలో ట్యాంకర్ల ద్వారా తాగు నీటి సరఫరాకు రూ.2 కోట్లు అవసరమని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పురపాలకశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లగా... ముందుగా రూ.కోటి నిధులు ఇచ్చేందుకు హామీ ఇచ్చారు.

❖ పట్టణంలోని పైపులైన్లు దశాబ్దాల క్రితం వేసినవి కావడంతో కొన్నిచోట్ల తుప్పు పట్టి లీకవుతున్నాయి. వీటికి మరమ్మతులు చేయిస్తాం. ఉన్న డీప్‌బోర్లు బాగానే పని చేస్తున్నాయి. నీటి మట్టం తగ్గిన చోట అదనపు పైపులు వేసి వినియోగంలోకి తెస్తాం. చేతి పంపులకు ఇప్పటికే మరమ్మతులు పూర్తి చేశాం.

❖ ఇంటింటి కుళాయి పథకం పనుల టెండరు మెగా సంస్థ దక్కించుకుంది. త్వరలో ఆ పనులు ప్రారంభం కానున్నాయి. అనధికారిక కుళాయిలపైనా ప్రత్యేకంగా దృష్టి సారించి.. వాటి తొలగింపునకు చర్యలు తీసుకుంటున్నాం.

ట్యాంకుల శుభ్రత, క్లోరినేషన్ పరిస్థితి...?

❖ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గత నెలలోనే ట్యాంకుల వద్ద శుభ్రత పనులు చేపట్టాం. గుండ్లమోటులోని రక్షిత పథకం ట్యాంకు వద్ద ప్రత్యేకంగా క్లోరినేషన్ మిషన్ ఏర్పాటు చేసి శుద్ధి జలాలు సరఫరా చేస్తున్నాం.

❖ కనిగిరి పట్టణ పరిధిలో మొత్తం ఆరు రక్షిత మంచి నీటి పథకాలున్నాయి. వారానికి రెండు ట్యాంకులు చొప్పున శుభ్రం చేయిస్తున్నాం. అదే సమయంలో క్లోరినేషన్ చేపడుతున్నాం. శుద్ధి జలాలే సరఫరా చేస్తున్నాం.

గుర్తించిన సమస్యాత్మక ప్రాంతాలు...?

గిద్దలూరు హోసన్నామందిరం వీధిలో ట్యాంకరు నీటి కోసం ఇంటి ముందు ఉంచిన డ్రమ్ములు

❖ రాచర్ల రహదారిలోని హోసన్నా మందిరం, వెంకటేశ్వర కాలనీ, రాంభూపాల్‌రెడ్డి కాలనీల్లో నీటి సమస్య ఉంది. ప్రస్తుతానికి పురపాలక ట్యాంకరు ద్వారా అందిస్తున్నాం. వివేకానంద కాలనీ, అర్బన్‌కాలనీ, శ్రీనివాసనగర్ తదితర ప్రాంతాల్లో ఎద్దడికి అవకాశం ఉంది. ఎక్కడ సమస్య తలెత్తినా వెంటనే అదనపు ట్యాంకర్లు ఏర్పాటు చేస్తాం.

❖ బొగ్గుల గొందికాలనీ, చింతలపాలెం, ఎన్జీవోకాలనీ, కొత్తపేట, రజకపాలెం, ఇందిరాకాలనీ, నక్కలతిప్ప తదితర ప్రాంతాల్లో తాగు నీటి సమస్య ఉంది. ఇప్పటికే వీటిపై ప్రత్యేక దృష్టి సారించాం. ఎండలు పెరిగితే మరికొన్ని చోట్ల సమస్య తలెత్తే అవకాశం ఉంది. అవసరాన్ని బట్టి అదనపు ట్యాంకర్లు ఏర్పాటు చేసి ఇబ్బంది లేకుండా చూస్తాం.

కనిగిరిలోని పెద్ద మసీదు ప్రాంతంలో లీకవుతున్న పైపులైను

ఇంజినీరింగ్ సిబ్బంది కొరత ఉందా...?

❖ సిబ్బంది కొరత ఉన్నప్పటికీ ఉన్న వారితో ప్రణాళికాబద్ధంగా పనులు చేయిస్తూ ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నాం.

❖ అన్ని విభాగాల్లో 69 మంది సిబ్బంది ఉన్నారు. మరో 30 మంది అవసరం. ఉన్న వారినే ఆయా పనులకు సర్దుబాటు చేస్తున్నాం.

పట్టలు కప్పక ప్రమాదం

అనంతపురం - అమరావతి జాతీయ రహదారిలో ఎడవల్లి క్రాస్ సమీపంలోని ఇసుక డంపింగ్ యార్డు నుంచి గ్రామాలకు ఇసుక రవాణా చేసే ట్రాక్టరు యజమానులు ట్రాలీపైన పట్ట కప్పడం లేదు. దీంతో గాలికి ఇసుక రేణువులు ఎగిరి వెనుక వచ్చే ద్విచక్ర వాహనాదారుల కళ్లలో పడుతుండడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రవాణశాఖ అధికారులు స్పందించి పట్టలు కప్పి రవాణా సాగించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.
– న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

రహదారే కాలువలా...!

కందులాపురం పంచాయతీ అగ్నిమాపక కేంద్రం సమీపంలో పరిస్థితి ఇది. రహదారిపైనే మురుగు పారుతుండడంతో అటుగా రాకపోకలు సాగించే పూసలపాడు వాసులు, స్థానికులు నానా అవస్థలు పడుతున్నారు. దుర్వాసనతో పాటు దోమల సమస్య పెరిగింది. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని పరిసర నివాసితులు వాపోతున్నారు. డిప్యూటీ ఎంపీడీవో విజయలక్ష్మి స్పందిస్తూ పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.చీ
– న్యూస్‌టుడే, కంభం

రిక్షాల పంపిణీ ఎప్పుడో?

గ్రామల్లో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుకు ఇరవై రోజుల క్రితం చెత్త సేకరణ రిక్షాలు, డబ్బాలు వచ్చాయి. మండల పరిషత్తు కార్యాలయం ఆవరణలో వాటిని ఉంచారు. ఇంతవరకు వాటిని పంచాయతీలకు అందజేయకపోవడంతో ఆరుబయట ఎండకు ఎండి దెబ్బతింటున్నాయి. ఈ విషయమై ఎంపీడీవో వీరభద్రాచారిని సంప్రదించగా త్వరలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.
– న్యూస్‌టుడే, కంభం

చిల్లచెట్లలో పశువుల తొట్టె

బేస్తవారపేటలో నేకునాంబాద్ రహదారి పక్కన ఏర్పాటు చేసిన పశువుల నీటి తొట్టె ఇది. కనీస నిర్వహణ లేక చిల్లచెట్లు పెరిగి నిరుపయోగంగా మారింది. ఉపాధి హామీ, పంచాయతీ అధికారులు కాస్త దృష్టి సారించి బాగు చేస్తే పశుపోషకులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. ఇప్పటికైనా ఆ దిశగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.– న్యూస్‌టుడే, బేస్తవారపేట

రోడ్డు ఇలా.. రాకపోకలెలా?

నాగులవరం నుంచి అర్ధవీడు వెళ్లే ప్రధాన రహదారి దుస్థితి ఇది. అంచులు పూర్తిగా దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. సుమారు ఇరవై కిలోమీటర్ల మేర ఇదే పరిస్థితి. ఎదురెదురు వాహనాలు తప్పుకొనే క్రమంలో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రాత్రి వేళ పరిస్థితి మరీ ఇబ్బందికరంగా ఉంటోంది. సంబంధిత అధికారులు స్పందించి కనీసం గ్రావెల్‌తోనైనా చదును చేయించాలని వాహనదారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, అర్ధవీడు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కనిగిరి : 8008574114
గిద్దలూరు పట్టణం : 8008574135

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: **అర్ధవీడు:** అయ్యవారిపల్లి చిలకనగర్ కాలనీలో తాగునీటి ట్యాంకు శిథిలావస్థకు చేరి లీకవుతుంది. చుట్టూ పాచిపట్టి పరిసరాలు అధ్వానంగా మారాయి.– పెద్దిరాజు
✓: పరిశీలించి... అవసరమైన చర్యలు తీసకుంటాం.– అనూహ్య, పంచాయతీ కార్యదర్శి

?: **అర్ధవీడు:** దొనకొండ సచివాలయం సమీపంలో ప్రధాన రహదారిపై మోకాలి లోతున గుంత ఏర్పడి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.– రంగారావు
✓: గుంత పూడ్చి సమస్య లేకుండా చూస్తాం.
– నరసింహులు, ఆర్అండ్‌బీ డీఈ

?: **కనిగిరి:** చిన ఇర్లపాడులో చేతిపంపు పని చేయక నీటి కోసం ఇబ్బంది పడుతున్నాం.
– గ్రామస్థులు
✓:సిబ్బందిని పంపి మరమ్మతులు చేయిస్తాం.
– విశ్వనాథరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ

?: **కనిగిరి:** గార్లపేట రోడ్డులోని కాలువ వ్యర్థాలతో పూడిపోయి సమస్య నెలకొంది.
– నారాయణరెడ్డి
✓:కాలువ బాగుకు చర్యలు తీసుకుంటాం.
– నాయబ్‌రసూల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: **హనుమంతునిపాడు:** హాజీపురం మెగా ట్యాంకు పైపు శనివారం పగిలి నీరంతా వృథాగా పోతోంది. ఎగువ గ్రామాలకు సరఫరా నిలిచిపోయింది.– రామగిరి బ్రహ్మాచారి
✓: వెంటనే మరమ్మతులు చేపడతాం.
– శ్రీకాంత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

స్వర్ణ గ్రామంగా మార్పు

కొమరోలు గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామ, వార్డు సచివాలయాలను స్వర్ణ గ్రామాలుగా మార్చుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ఆ మేరకు పేర్లు మారుతున్నాయి. అందులో భాగంగా కొమరోలు మండలం దద్దవాడ సచివాలయం పేరును స్వర్ణ గ్రామంగా మార్చుతూ కార్యదర్శి రమణ ఆధ్వర్యంలో కొత్త బోర్డు ఏర్పాటు చేశారు. మిగతా సచివాలయాల పేర్లనూ త్వరలోనే మార్చనున్నట్లు ఎంపీడీవో చెన్నారావు తెలిపారు.

ఆర్డీవో కార్యాలయం ఆవరణలో నాయకులతో కలిసి శుభ్రత పనులు చేస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

గిద్దలూరు మున్సిపల్ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, అధికారులు

అందరి భాగస్వామ్యంతోనే స్వచ్ఛత సాకారం

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: స్వచ్ఛత కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మాట్లాడారు. రహదారులు, కాలువల్లో చెత్త పారబోయకుండా... ఇళ్ల వద్దకు వచ్చే పారిశుద్ధ్య సిబ్బందికి మాత్రమే అందజేయాలని కోరారు. అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఛైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, కౌన్సిలర్లు రమేష్, బాస్కర్‌రెడ్డి, కమిషనర్ రమణబాబు, సచివాలయ సిబ్బంది, తెదేపా నాయకులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

కనిగిరి: మున్సిపల్, ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించిన శుభ్రత కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పాల్గొన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ఉన్నతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. మహాత్ముడి విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేశారు. ముందుగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఆర్డీవో జి.కేశవర్ధన్ రెడ్డి, కమిషనర్ పి.శ్రీధర్, నాయకులు ఫిరోజ్, షరీఫ్, శ్రీనివాసరెడ్డి, సురేష్, వెంకటరెడ్డి, రెహ్మాన్, లక్ష్మయ్య, నజీముద్దీన్, గౌడ్, బాలిరెడ్డి, జక్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కంభం: పోలీసు స్టేషన్, కందులాపురం పంచాయతీల్లో ఎంపీడీవో వీరభద్రాచారి; బేస్తవారపేట: సచివాలయం-1లో ఎంపీడీవో రంగనాయకులు, తహసీల్దార్ జితేంద్ర; పామూరు: వగ్గంపల్లిలో ఎంపీడీవో నారాయణ గుప్తా ఆధ్వర్యంలో ర్యాలీలు, ప్రతిజ్ఞ, శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. పి.సి.పల్లి: పెద అలవలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఎంపీడీవో కృష్ణారావు, ఎంఈవోలు సంజీవ్, శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయిని పార్వతి మాట్లాడారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం అందరూ కృషి చేయాలన్నారు.

పాఠశాలల ప్రతినిధులతో మాట్లాడుతున్న డిప్యూటీ డీఈవో శ్రీనివాసులరెడ్డి

బోగస్ హాజరు నమోదు చేస్తే చర్యలు

కనిగిరి, న్యూస్‌టుడే: ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలల్లో బోగస్ రోల్ నమోదు చేస్తే కఠిన చర్యలు తప్పవని డిప్యూటీ డీఈవో ఎం.శ్రీనివాసులరెడ్డి హెచ్చరించారు. మండలంలోని ఎయిడెడ్, ప్రయివేటు పాఠశాలల కరస్పాండెంట్లతో కనిగిరి విద్యావనరుల కేంద్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. విలువలతో కూడిన గుణాత్మక విద్యను విద్యార్థులకు అందించాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులను మాత్రమే వసూలు చేయాలన్నారు. విద్యను వ్యాపారంలా కాకుండా సేవగా భావించాలన్నారు. ఎంఈవో యు.నారాయణరెడ్డి పాల్గొన్నారు.

బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పామూరు, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న బీమా పథకాలు అత్యవసర సమయంలో పేద కుటుంబాలకు అండగా నిలుస్తాయని పామూరు యూనియన్ బ్యాంక్ మేనేజర్ మాటూరి వెంకటరావు తెలిపారు. పామూరుకు చెందిన ఖాతాదారు రామనబోయిన లక్ష్మీనరసింహులు మృతి చెందడంతో... ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద రూ.2 లక్షల పరిహారం మంజూరైంది. సదరు చెక్కును ఆయన భార్య లక్ష్మీగురుదేవికి శనివారం అందజేశారు. సామాజిక భద్రతా పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేవలం రూ.20 ప్రీమియం చెల్లిస్తే సరిపోతుందన్నారు. బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

కారు ఢీకొని యువకుడికి గాయాలు

బేస్తవారపేట, న్యూస్‌టుడే: కారు ఢీకొని ఓ యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. గిద్దలూరు మండలం వెంగళరెడ్డిపల్లికి చెందిన డేరంగుల ప్రసాద్... ద్విచక్ర వాహనంపై కంభం నుంచి గిద్దలూరు వైపు వెళ్తున్నారు. బేస్తవారపేట గీతా మందిరం వద్ద ఎదురుగా వచ్చిన కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఆయనను 108 వాహనంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

భవనం పైనుంచి జారి పడిన విద్యార్థిని!

కనిగిరి, న్యూస్‌టుడే: కనిగిరి పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని... ప్రమాదవశాత్తూ రెండో అంతస్తు పైనుంచి జారి పడిపోయింది. తీవ్ర గాయాలు కావడంతో ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. శుక్రవారం రాత్రి స్టడీ అవర్ ముగించుకుని తిరిగి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ విషయమై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

విజ్ఞాన యాత్రలతో పిల్లలకు మేలు

కంప్యూటర్ ల్యాబ్‌లో విద్యార్థులు

కనిగిరి: కంచర్లవారిపల్లి పీఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 6, 7, 8 తరగతుల విద్యార్థులు విజ్ఞాన యాత్రలో భాగంగా కనిగిరి ఏబీఆర్ ఇంజినీరింగ్ కళాశాలను శనివారం సందర్శించారు. ప్రాజెక్టులు, కంప్యూటర్ ల్యాబ్ తదితరాలను పరిశీలించారు. సాంకేతిక విద్యపై సిబ్బంది అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి యాత్రలతో విద్యార్థులకు మేలు కలుగుతుందన్నారు.

పొదుపు రుణం... స్వావలంబన మార్గం

❖ యూనిట్ల ఏర్పాటు... విజయవంతంగా పయనం

రుణాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికస్వావలంబన దిశగా అడుగులు వేస్తున్నారు పలువురు పొదుపు సంఘాల మహిళలు. సొంతంగా వ్యాపారాలు ప్రారంభించడంతో పాటు ఉన్న వాటిని విస్తరిస్తూ ప్రగతి పథంలో నడుస్తున్నారు. కుటుంబాలకు ఆసరాగా నిలవడంతో పాటు మరికొందరికి పని కల్పిస్తున్నారు. గిద్దలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 6,569 పొదుపు సంఘాలు ఉండగా... వీటిలోని కొన్ని సంఘాల సభ్యులు ఈ ఏడాది సుమారు రూ.230 కోట్ల మేర రుణాలు పొందడం విశేషం. – న్యూస్‌టుడే, కంభం

అప్పులన్నీ తీర్చేశాం...

కంభం మండలం కందులాపురానికి చెందిన **పిట్టల ప్రసన్న** స్థానిక కూడలిలో చికెన్ పకోడీ దుకాణం నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు అయిదు సార్లు బ్యాంకు రుణం తీసుకున్నారు. రెండుసార్లు స్త్రీనిధి లోను పొందారు. మొత్తంగా రూ.5 లక్షల మేర రుణం తీసుకుని తమ వ్యాపారాన్ని అంచెలంచలుగా విస్తరించారు. గతంలో ఈమె భర్త ప్రైవేటు ఉద్యోగం చేసేవారు. అరకొర ఆదాయంతో ఇబ్బందులు పడేవారు. దుకాణం ఏర్పాటు చేశాక... రోజుకు రూ.1,500 నుంచి రూ.2 వేల మేర ఆదాయం లభిస్తోంది. 'చేసిన అప్పులు తీర్చడంతో పాటు... బ్యాంకు రుణం సక్రమంగా తిరిగి చెల్లిస్తుండడంతో పరపతీ పెరిగింద'ని ఆమె తెలిపారు. ఇద్దరు కుమార్తెలను బాగా చదివిస్తున్నారు.

సద్వినియోగంతో ప్రయోజనం

గోపిశెట్టి రాధారాణి... లక్ష్మీగణపతి పొదుపు సంఘం సభ్యురాలు. బ్యాంకు నుంచి రూ.1.50 లక్షల రుణం తీసుకుని కంభంలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేశారు. భర్త రంగస్వామితో కలిసి నిర్వహణ చేస్తున్నారు. అన్ని ఖర్చులు పోనూ నెలకు రూ.20 వేల మేర ఆదాయం సాధిస్తున్నారు. మరో ఇద్దరికి ఉపాధి కల్పిస్తున్నారు. బ్యాంకు రుణం క్రమం తప్పకుండా చెల్లిస్తున్నారు. ఇప్పటికే ఇద్దరు కుమార్తెలకు వివాహాలు చేశారు. మరో అమ్మాయిని ఎంబీఏ చదివిస్తున్నారు. 'పొదుపు సంఘం ద్వారా వచ్చిన రుణాన్ని సద్వినియోగం చేసుకుంటూ కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగు పరుచుకుంటున్న'ట్లు ఆమె తెలిపారు.

అమెరికా విధానాలతో ఆర్థిక వ్యవస్థకు నష్టం

పామూరు, న్యూస్‌టుడే: సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరు కొనసాగించాలని సీపీఎం జిల్లా నాయకుడు సయ్యద్ హనీఫ్ పేర్కొన్నారు. పామూరులోని పప్పు వెంకోబ్‌రావు సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన పార్టీ సమావేశంలో మాట్లాడారు. రెడ్‌బుక్ డే సందర్భంగా లెనిన్ రచనపై అవగాహన కల్పించారు. సామ్రాజ్యవాద దేశాలు యుద్ధాలను ప్రేరేపిస్తున్నాయని విమర్శించారు. అమెరికా అనుసరిస్తున్న విధానాలతో మన ఆర్థికవ్యవస్థకు నష్టం జరుగుతోందన్నారు. మాల్యాద్రి, రామయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పాఠశాలకు నాపరాళ్ల వితరణ

కనిగిరి, న్యూస్‌టుడే: కనిగిరి పట్టణంలోని మాచవరం జడ్పీ ఉన్నత పాఠశాలకు సూరసాని రమణారెడ్డి, రమణమ్మ దంపతులు... రూ.1.30 లక్షల విలువైన నాపరాళ్లు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో వారిని ఘనంగా సత్కరించారు. ప్రధానోపాధ్యాయుడు షేక్ సంధానీ బాషా మాట్లాడుతూ నాపరాళ్లు కావాలని అడిగిన వెంటనే వారి కుమారుడు, వ్యాపారవేత్త అయిన శ్రీనివాసరెడ్డితో మాట్లాడి రాళ్లు కొనుగోలు చేయించి అందజేశారని తెలిపారు. వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దాతలు రమణారెడ్డి, రమణమ్మ దంపతులను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

(c) eenadu

మార్కాపురం

• మార్కాపురం • యర్రగొండపాలెం

చెత్త రహిత స్వర్ణ గ్రామాలే లక్ష్యం

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో మెరుగైన స్వచ్ఛతా ప్రమాణాలు పాటించడమే ప్రభుత్వ ఉద్దేశమని డివిజనల్ అభివృద్ధి అధికారి బాలునాయక్ అన్నారు. 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా శనివారం మార్కాపురం మండలం వేములకోట గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య నిర్వహణపై స్థానిక పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కార్యక్రమం చేపట్టారు. గ్రామ కూడలిలో మానవహారంగా ఏర్పడి స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఐవీఆర్ఎస్ ఫోన్‌కాల్స్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలచెన్నయ్య, డిప్యూటీ ఎంపీడీవో గరీబ్ కాజా, పంచాయతీ అధికారి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా ప్రతిజ్ఞలో పాల్గొన్న డీఎల్‌డీవో బాలునాయక్, ప్రజలు

పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ: యర్రగొండపాలెం పట్టణం: పుల్లల చెరువు మండలం చేపలమడుగు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుపై శనివారం సాయంత్రం మార్కాపురం డీఎల్‌పీవో బాలునాయక్ విచారణ చేపట్టారు. చేపలమడుగు పంచాయతీలో స్థానిక నాయకులతో కలిసి కార్యదర్శి పనులు చేయకుండానే బిల్లులు మార్చినట్లు ఆ గ్రామానికి చెందిన తెదేపా పుల్లలచెరువు సొసైటీ అధ్యక్షుడు రామిరెడ్డి అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ పంచాయతీలో పనులు చేయకుండా రూ.12లక్షలు దుర్వినియోగం చేసినట్లు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు డీఎల్‌పీవో బాలునాయక్ స్థానిక పంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. రికార్డులు పరిశీలించారు. ముందుగా ఆయన వై.పాలెం పంచాయతీలో సాధారణ తనిఖీ చేశారు. ఆయన వెంట పుల్లలచెరువు ఎంపీడీవో మరియదాస్, సిబ్బంది ఉన్నారు.

సహకార ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

మార్కాపురం, న్యూస్‌టుడే: సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం తక్షణమే జీవో నంబరు 36ను అమలు చేయాలని సీఐటీయూ, ఏఐటీయూసీ జిల్లా నాయకులు డి.కె.ఎం.రఫీ, అందె నాసరయ్యలు డిమాండ్ చేశారు. శనివారం సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న నిరవధిక సమ్మె రెండో రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం అయిందన్నారు. సంఘాలకు లాభనష్టాలతో సంబంధం లేకుండా వేతనం ఇవ్వాలని చెప్పారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి షేక్ కాశిం, సహకార ఉద్యోగుల సంఘం నాయకులు రంగయ్య, ఎర్రారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, చాంద్‌బాషా, శేషిరెడ్డి, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న సహకార సంఘాల ఉద్యోగులు

ఈ-పంట నమోదు తప్పనిసరి

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: కటకానిపల్లెలో శనివారం జరిగిన ఈ-పంట నమోదును మండల వ్యవసాయాధికారి జవహర్‌లాల్ నాయక్ పరిశీలించారు. ప్రతి రైతు తప్పనిసరిగా రబీ పంటను 24లోపు నమోదు చేసుకోవాలని సూచించారు. విశిష్ట సంఖ్యను నమోదు చేసుకున్న రైతులకు పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం నగదు జమ అవుతుందన్నారు. కార్యక్రమంలో వీఏఏ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు చేస్తున్న ఏవో జవహర్‌లాల్‌నాయక్

నల్లమల అడవి బిడ్డలకు ఉచిత వైద్య శిబిరం

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని నల్లమల అటవీ ప్రాంతాల గిరిజనులకు శనివారం వెంకటాద్రిపాలెం ప్రభుత్వ వైద్యుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గర్భిణులు, చిన్నారులకు టీకాలు వేశారు. రక్త హీనతతో బాధపడుతున్న వారికి ఐరన్ టానిక్‌లు అందజేశారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు చర్మవ్యాధులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ శాంతకుమారి, ఎంపీహెచ్ఏ ఆవులయ్య, ఏఎన్ఎంలు ఖాదర్‌బీ, కుమారి, ఆశా వర్కర్ లక్ష్మీదేవి, వెంకట్రామయ్యలు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో వైద్య బృందం

సెలవు రోజుల్లోనూ బిల్లులు చెల్లించవచ్చు

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి నగర పంచాయతీ కార్యాలయంలో ప్రజలు సెలవు రోజుల్లోనూ నీటి, ఇంటి, ఖాళీస్థలాల పన్నులు చెల్లించవచ్చని నగర పంచాయతీ ఇన్‌ఛార్జి కమిషనర్ షేక్ షేక్షావలి చెప్పారు. ఆదివారం ప్రత్యేక కేంద్రం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు తెరిచి ఉంటుందన్నారు. గృహ యజమానులు తమ చరవాణిల్లోను ఫోన్‌పే ద్వారా ఆన్‌లైన్‌లో పన్నులు చెల్లించవచ్చునని పేర్కొన్నారు. ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి అభివృద్ధికి తోడ్పాటునందించాలని ఆయన కోరారు.

పక్కా బోధన.. నిరంతర సాధన

● పదిలో నూరు శాతం ఫలితాలే ప్రభుత్వ లక్ష్యం

న్యూస్‌టుడే, మార్కాపురం: ప్రభుత్వం పదో తరగతిలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యం ముందుకు వెళ్తోంది. ఇందులో భాగంగా జనవరి నుంచే 100 రోజుల ప్రణాళిక అమలుచేస్తోంది. పరీక్షలకు సమయం సమీపిస్తుండటంతో మరింత దృష్టి పెడుతోంది.

జిల్లా కేంద్రంలో ఎంపిక చేసిన వారికి

పదో తరగతిలో 30 నుంచి 40 మార్కులు (సి- గ్రేడ్) వచ్చే విద్యార్థులను గుర్తించి వారికి ప్రభుత్వం ప్రత్యేకంగా శిక్షణ తరగతులను ఏర్పాటు చేసింది. మార్కాపురం జిల్లా కేంద్రంలో మార్కాపురం- తర్లుపాడు రహదారిలో ఉన్న బీసీ బాలుర ఉన్నత పాఠశాలలో మార్కాపురం, యర్రగొండపాలెం నియోజకవర్గాల్లో ఉన్న పాఠశాలల్లోని ఎంపిక చేసిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. దీనికింద ఉదయం 5:30 గంటల నుంచి స్టడీ అవర్స్ ప్రారంభించిన అనంతరం 7 గంటలకు అల్పాహారం పంపిణీ చేస్తున్నారు. తర్వాత 8 గంటలకు మార్కాపురం పట్టణంలోని ఎస్సీ, బీసీకాలనీలో ఉన్న మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులకు హాజరు అవుతున్నారు. సాయంత్రం పాఠశాల నుంచి వచ్చిన తర్వాత 6 గంటలకు స్టడీ అవర్ ప్రారంభిస్తారు. రాత్రి 7:30 గంటలకు భోజనం అనంతరం 9:30 గంటల వరకు ప్రత్యేక స్టడీ అవర్స్ ఉంటున్నాయి

సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయుల కేటాయింపు

జిల్లా కేంద్రం బీసీ బాలుర సంక్షేమ వసతి గృహంలో దోర్నాల, బొమ్మలాపురం, త్రిపురాంతకం, కలుజువ్వలపాడు, పెద్దారవీడు మండలాల్లో ఉన్న జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లోని సీ గ్రేడ్ విభాగానికి చెందిన 30 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. వీరందరికీ వసతి గృహంలో సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులను కేటాయించారు. వారు ప్రతి గంటకు వచ్చి వారి సబ్జెక్టుపై సాధన చేయించి వెళ్తున్నారు.

● మార్కాపురం మండల విద్యాశాఖాధికారి బి.రాందాసునాయక్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చక్కగా వసతి గృహంలో ఉంటూ చదువుకుని ఉత్తీర్ణత సాధించి ఇంటికి వెళ్లాలనేది ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ఆ దిశగా ఉపాధ్యాయులు కూడా ప్రత్యేకంగా కృషి చేస్తున్నారన్నారు.

విద్యార్థులకు సూచనలు చేస్తున్న బీసీ వసతి గృహ సంక్షేమ అధికారి పిచ్చికొండలు

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం: 8008631313
యర్రగొండపాలెం: 8008552658

కొనకనమిట్ల, న్యూస్‌టుడే:

?: ఎదురాళ్లపాడు గ్రామంలో జాతీయ రహదారిపై వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోంది. సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. - దేవయ్య, స్థానికుడు

✓: వ్యర్థాలు పంచాయతీ సిబ్బందితో వెంటనే తొలగిస్తాం. - లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే:

?: వై.పాలెం పట్టణంలో దోమలు అధికంగా ఉన్నాయి. వీటి నివారణలో పంచాయతీ శ్రద్ధ వహించాలి. దోమల నివారణకు ఫాగింగ్ యంత్రాన్ని వినియోగించాలని తెలిపారు. - అచ్చయ్య, స్థానికుడు

✓: త్వరలో ఫాగింగ్ యంత్రం ద్వారా దోమల నివారణకు చర్యలు చేపడతాం. మురుగు కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తాం. - రామసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి.

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే:

?: పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ఎదురు వీధిలో పలుచోట్ల వీధిదీపాలు పనిచేయడం లేదు. రాత్రివేళ రోగులు, వారితో వచ్చే వారు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే బాగు చేయించాలి. - నాగేశ్వరరావు, స్థానికుడు

✓: సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయిస్తాం. కొత్తవి వేయించి రాత్రివేళ ఇబ్బంది లేకుండా చూస్తాం. - రామసుబ్బయ్య, పీఎస్

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే:

?: పట్టణంలోని ఉస్మాన్‌వారి వీధిలో కొన్నిచోట్ల వీధిదీపాలు పనిచేయడంలేదు. రాత్రివేళ చీకటి కారణంగా వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే మరమ్మతులు చేయాలి. - ఉస్మాన్, స్థానికుడు

✓: సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయిస్తాం. - రామసుబ్బయ్య, పీఎస్

సగంలో ఆపేశారు.. ఇక్కట్లు తెచ్చారు

'నాడు - నేడు' కింద గత వైకాపా ప్రభుత్వం పాఠశాలల్లో పనులు చేపట్టి అసంపూర్తిగా వదిలేసింది. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పొదిలి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సుమారు 400 మంది విద్యార్థులు ఉన్నారు. గతంలో అదనపు గదుల కోసం పై అంతస్తులో కొన్ని పనులు ప్రారంభించారు. శ్లాబువేసి గోడలు కట్టి వదిలేశారు. ప్లాస్టరింగ్, ఫ్లోరింగ్ చేయడంతోపాటు, తలుపులు బిగించాల్సి ఉందని ప్రధానోపాధ్యాయురాలు రోజారాణి తెలిపారు. పార్వతీపురం ప్రాథమిక పాఠశాల, జడ్పీ ఉన్నత పాఠశాల, మరికొన్ని పాఠశాలల్లోను అదనపు గదుల పనులు అసంపూర్తిగా ఉన్నాయి. ఇటీవల కొన్నిచోట్ల కిటికీలు అమర్చారు. దీనివల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పూర్తిస్థాయిలో గదుల నిర్మాణం పూర్తిచేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పొదిలి

ఎస్సీ వర్గీకరణతో ఉద్యోగావకాశాలు

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎంఆర్‌పీఎస్ క్యాలెండర్‌ను శనివారం త్రిపురాంతకంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఎఫ్. నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అనంతరం మాదిగ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. దీంతో యువత కష్టపడి చదువుకొని ఉద్యోగాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్. ఉద్యోగ సంఘం నాయకులు నాగభూషణం, బీరెళ్ల శ్యామ్, కోటేశ్వరరావు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్‌పీఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈఎఫ్.నాయకులు

పొదిలిలో కట్టడి.. ముట్టడి

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలిలోని చిన్నచెరువు ప్రాంతంలో శనివారం పోలీసులు కట్టడి.. ముట్టడి (కార్డన్ సెర్చ్) నిర్వహించారు. ఆ ప్రాంతంలో ప్రతి ఇంటిని, ఆ పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పదంగా ఉన్న వాహనాలు, ప్రజలను తనిఖీ చేశారు. కాగితాలు లేని మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు పొదిలి సీఐ ఎం.రాజేష్‌కుమార్ తెలిపారు. కనిగిరి డీఎస్పీ ఆదేశాల మేరకు పొదిలిలో సిబ్బందితో సెర్చ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ తనిఖీల్లో పొదిలి ఎస్సై ఎస్.రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.


అనుమానాస్పదంగా ఉన్న రేకుల షెడ్డును పరిశీలిస్తున్న పోలీసులు

విద్యుత్తు స్తంభాల ఏర్పాటు

స్పందనకు వందనం

యర్రగొండపాలెం: వై.పాలెం పట్టణంలోని రువ్వల వీధిలో పాత స్తంభాల స్థానంలో కొత్తవి వేసేందుకు మూడు వారాల క్రితం పనులు మొదలు పెట్టారు. స్తంభాలు రోడ్డుమీద పడేసిన గుత్తేదారుడు పనులు చేయకపోవడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ విషయాన్ని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడు'గా సహాయంతో విద్యుత్తు ఏఈ కిషోర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన స్తంభాలు పాతించి సమస్య తీర్చారు.

కొత్తగా వేసిన విద్యుత్తు స్తంభాలు

తెగిన విద్యుత్తు తీగ.. స్పందించిన యంత్రాంగం

పొదిలి కొత్తూరు కూడలిలో ఉదయం విద్యుత్తు తీగ తెగిపడింది. ఒంగోలు - కర్నూలు ప్రధాన రహదారి మీదుగా వెళ్లే ఈ తీగ ఒక్కసారిగా తెగి ఆర్టీసీ బస్సుపై పడింది. డ్రైవర్ గమనించకుండా బస్సును ముందుకు పోనిచ్చాడు. వెంటనే విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. మరో రెండు నిమిషాల్లో ఆ తీగలకు విద్యుత్తు సరఫరా జరిగి మంటలు వ్యాపించాయి. తీగ సైతం పూర్తిగా దెబ్బతింది. దీంతో ఆ ప్రాంత ప్రజలు భయాందోళనకు గురయ్యారు. అదృష్టవశాత్తు ఎవ్వరూ తీగలకు దగ్గరగా లేకపోవడంతో పెద్దప్రమాదం తప్పింది. విద్యుత్తు అధికారులు స్పందించి కొత్తూరు ప్రాంతం అంతా విద్యుత్తు సరఫరా నిలిపివేశారు. కొత్త తీగను అమర్చి సరఫరాను పునరుద్ధరించారు. - న్యూస్‌టుడే, పొదిలి

బోరు వేశారు... మోటారు మరిచారు

కొనకనమిట్ల మండలంలోని గొట్లగట్టు విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో తాగునీటి అవసరాలకు రెండేళ్ల కిందట బోరు తవ్వించారు. మోటారు ఏర్పాటు చేయకపోవడంతో బోరు నిరుపయోగంగా మారింది. మోటారు ఏర్పాటు చేస్తే ఇక్కడ అవసరమైన తాగునీరు, ఇతర పనులకు వినియోగించుకునేందుకు వీలుంది. ప్రభుత్వం నిధులు వృథా కాకుండా బోరుకు మోటారు ఏర్పాటు చేయాలని సిబ్బంది కోరుతున్నారు. -న్యూస్‌టుడే, కొనకనమిట్ల

రక్షణ గోడ నిర్మించరూ..

కొనకనమిట్ల మండలంలోని కాట్రకుంట - వెంగళపల్లె రహదారి పక్కనే ఉన్న బావికి రక్షణ గోడ లేదు. దీంతో వాహన రాకపోకల సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. ద్విచక్ర వాహనదారులు ఎదుటి వాహనాన్ని తప్పించబోయి అదుపు తప్పి పడుతున్నారు. పలుమార్లు పంచాయతీ అధికారులకు విషయం తెలిపినా పట్టించుకోవడం లేదని కొందరు స్థానికులు తెలిపారు. ఈ సమస్య పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో ఈశ్వరమ్మ ఈ సందర్భంగా తెలిపారు. - న్యూస్‌టుడే, కొనకనమిట్ల:

నాణ్యత డొల్ల.. రోడ్డు గుల్ల

కచ్చా రోడ్ల స్థానంలో వేస్తున్న పక్కా రోడ్లలో నాణ్యత ప్రశ్నార్థకంగా మారుతోంది. నాలుగేళ్ల క్రితం వేసిన పట్టణంలోని ఎంఎస్ రోడ్డు నుంచి కొండారెడ్డి కాలనీ మీదుగా ఆర్‌అండ్‌బీ బంగ్లా దాకా వేసిన తారు రోడ్డు దుస్థితి ఇలాగే ఉంది. ఉపాధి నిధులతో ఐటీడీఏ ఇంజినీరింగ్ విభాగం చేపట్టిన ఈ రోడ్డు ఇప్పుడు గుంతల మయంగా మారుతోంది. కొప్పుకొండ సమీపంలో కొండవాలు ప్రాంతంలో సరైన పటిష్ఠ చర్యలు చేపట్టకపోవడంతో తారు లేచిపోయి గుంతలు పడుతున్నాయి. ఏళ్లు తిరక్కముందే ఇలా శిథిలావస్థకు చేరుతుండడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గుంతలు పడినచోట కనీస మరమ్మతులూ చేయడంలేదు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, యర్రగొండపాలెం

వేలం కేంద్రాల వారీగా రైతులతో సమావేశాలు

ఒంగోలు గ్రామీణం: ప్రస్తుత పరిస్థితుల్లో మార్చి చివరి వారంలో పొగాకు కొనుగోళ్లు ప్రారంభించాలని రైతు నాయకులు బోర్డు కార్యదర్శి దివి వేణుగోపాల్, ఆర్.ఎం.రామారావులను కోరారు. వేలం కేంద్రాల ప్రారంభ తేదీలపై స్థానిక దక్షిణ బైపాస్‌లోని బోర్డు ప్రాంతీయ కార్యాలయంలో శనివారం జిల్లాలోని వేలం కేంద్రాల వారీగా రైతు నాయకుల అభిప్రాయాలను సేకరించారు. ఈ ఏడాది సాగు ఖర్చులు, దిగుబడుల గురించి అధికారులకు వివరించారు. అనంతరం బోర్డు కార్యదర్శి వేణుగోపాల్ మాట్లాడుతూ, వేలం కేంద్రాల వారీగా అందరు రైతులతో త్వరలో సమావేశాలు నిర్వహించి, అభిప్రాయాలను బోర్డు ప్రధాన కార్యాలయానికి తెలియజేయాలని అధికారులకు సూచించారు. శీతల గిడ్డంగుల్లో పొగాకు బేళ్ల నిల్వ నిమిత్తం తరలించే ముందుగా స్థానిక వేలం కేంద్రాల క్షేత్ర సిబ్బంది నుంచి అనుమతి పత్రాలు తీసుకెళ్లాలని సూచించారు. దళారుల మాటలకు ఆశపడి రైతులెవరూ బయట అనధికారికంగా అమ్మకాలు చేయొద్దన్నారు. బయట అమ్మకాలు జరిపిన రైతులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మాట్లాడుతున్న బోర్డు కార్యదర్శి వేణుగోపాల్

జవహర్‌నగర్‌లో హోమంలో పాల్గొన్న భక్తులు, ప్రత్యేక పుష్పాలంకరణలో శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి

చెన్నకేశవస్వామి కల్యాణ శోభ

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మార్కాపురం ఇలవేల్పు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో శనివారం శోభాయమానంగా కల్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉభయ దారుల సమక్షంలో కనులపండువగా నిర్వహించారు. వేద మంత్రాల నడుమ ఆలయ ప్రధానార్చకులు శ్రీపతి అప్పనాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణం జరిగినట్లు దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు.

వెంకయ్యస్వామి గుడిలో అన్నదానం

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలిలోని శ్రీవెంకయ్యస్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు, ధునిపూజ, భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఆవరణలోని ఆంజనేయస్వామి, నవగ్రహాలు, శివుని విగ్రహాలను పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కొనకనమిట్ల, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వెలిగొండ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండపైన కొలువుదీరిన లక్ష్మమ్మ ఆలయంలో పూజాదికాలు నిర్వహించారు. ఆలయ ఈవో చెన్నకేశవరెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వెలిగొండ వేంకటేశ్వరుడు

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని జవహర్‌నగర్ కాలనీలో గల శ్రీదేవీ భూదేవీ సమేత అమలక లక్ష్మీనారాయణస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం అగ్నిప్రతిష్ఠ (హోమం), ధ్వజారోహణం నిర్వహించినట్లు దేవస్థాన కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం సంతానంలేని స్త్రీలకు గరుడ ప్రసాదాన్ని వేదపండితులు అందించారు. మాజీ శాసనసభ్యుడు జంకె వెంకటరెడ్డి దంపతులతో పాటు దాదాపు 20 జంటలు శనివారం వేంకటేశ్వరుని కల్యాణంలో పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జడ్పీ బాయ్స్ హైస్కూల్ ఎన్సీసీ విద్యార్థులు భద్రతా చర్యల్లో పాల్గొని సేవ చేసినట్లు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గోళ్ళ వరలక్ష్మి, వెంకటరెడ్డి తెలిపారు.

విద్యార్థులు సేవాభావంతో మెలగాలి

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: వై.పాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్కౌట్స్ గైడ్స్ విద్యార్థులు శనివారం ర్యాలీ నిర్వహించారు. స్కౌట్స్ గైడ్స్ సేవా సంస్థ రూపకర్త బైడెన్ పావెల్ జయంతిని పురస్కరించుకుని సేవా ర్యాలీని చేపట్టారు. ఈ ర్యాలీని ప్రధానోపాధ్యాయుడు ఎస్కే.ఖాసీం జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే సేవా భావంతో మెలగడానికి స్కౌట్స్ గైడ్స్ చక్కని మార్గమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్థానిక ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి రోగులకు అందించే చికిత్సా విధానాన్ని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ విభాగానికి తర్ఫీదు ఇచ్చిన ఉపాధ్యాయుడు త్రినాథ్, తెలుగు భాషా ఉపాధ్యాయిని రజని తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ ప్రారంభిస్తున్న హెచ్ఎం ఖాసీం

తోపుడు బండిని ఢీకొట్టిన ఆటో

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం- తర్లుపాడు రహదారిలో ఓ కూరగాయల తోపుడు బండిని ఆటో ఢీ కొట్టిన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. మార్కాపురం పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని ఎస్సీ, బీసీకాలనీకి చెందిన మాటూరి వరలక్ష్మి తోపుడు బండిపై కూరగాయలు విక్రయం చేసుకుని జీవిస్తోంది. శుక్రవారం రాత్రి మార్కాపురం- తర్లుపాడు రహదారి పక్కన తన బండి వద్ద నిలబడి కూరగాయలు విక్రయం చేసుకుంటూ ఉండగా ఎదురుగా వచ్చిన ఆటో ఢీ కొట్టినట్లు పోలీసులు తెలిపారు. తీవ్రంగా గాయపడిన ఆమెను స్థానిక సర్వజన వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలించినట్లు తెలిపారు. శనివారం బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు మార్కాపురం పట్టణ ఎస్సై ఎం.సైదుబాబు తెలిపారు.

మరో ఘటనలో..: మార్కాపురం అర్బన్, న్యూస్‌టుడే: వ్యతిరేక దిశలో వేగంగా వచ్చిన కారు ఓ ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఘటన మార్కాపురం పట్టణంలో శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పూల సుబ్బయ్య కాలనీ నుంచి బడేసాహెబ్ అనే యువకుడు ద్విచక్ర వాహనంపై పట్టణంలోకి వస్తున్నాడు. ఈ క్రమంలో ఓ కారు వ్యతిరేక దిశలో వేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో బడేసాహెబ్‌కు రెండు కాళ్లు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడిని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు.

స్కేటింగ్ చేస్తూ జ్యోతిర్లింగాల యాత్ర

సంతమాగులూరు, న్యూస్‌టుడే: భారతదేశ సంస్కృతి సంప్రదాయాలపై మక్కువ పెంచుకున్న ఆ యువకుడు జ్యోతిర్లింగాల దర్శనానికి బయలుదేరాడు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన కన్హయ్య స్కేటింగ్ చేస్తూ పవిత్రక్షేత్రాలు సందర్శిస్తున్నాడు. దారిలో యువతకు దేశభక్తి, దేశ ఔన్నత్యాన్ని తెలియజేస్తున్నాడు. గతేడాది అక్టోబర్ 30న ఉత్తరప్రదేశ్ నుంచి యాత్ర ప్రారంభించానని 2,266 కి.మీ ప్రయాణించాలన్నది తన లక్ష్యమని ఆయన చెప్పాడు. 12 జ్యోతిర్లింగాల సందర్శనలో భాగంగా దక్షిణ భారతదేశంలో పర్యటిస్తున్నానన్నారు. శనివారం జాతీయ జెండా చేతబూని సంతమాగులూరు రాగా, స్థానికులు ఆ యువకుడిని అభినందించారు.

అతివకు రుణం.. అభివృద్ధికి సోపానం

న్యూస్‌టుడే, పొదిలి: రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు వివిధ రకాలుగా ప్రోత్సహిస్తోంది. స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులకు బ్యాంకు లింకేజి, స్త్రీనిధి రుణాలు మంజూరు చేయిస్తోంది. రుణాలను సద్వినియోగం చేసుకునేందుకు వారికి వెలుగు ఏపీఎం, సీసీ, ఇతర నిపుణుల చేత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. పొదిలి మండలంలోని పలువురు స్వయం సహాయక సంఘాల సభ్యులు రుణాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారు.

- పొదిలి పరిధిలో స్వయం సహాయక సంఘాల గ్రూపులు 1496
- సభ్యులు : 14,793
- బ్యాంకు రుణాలు పొందిన గ్రూపులు: 239
- ఈ ఏడాది మంజూరు చేసిన రుణాలు: రూ.34.12 కోట్లు
- స్త్రీనిధి రుణాలు తీసుకున్న గ్రూపులు : 309
- మంజూరు చేసిన రుణాలు : రూ.8.11 కోట్లు

పిండిమర నిర్వహణతో ఉపాధి

స్వయం సహాయక సంఘంలో ఉండటం వల్ల మాకు రూ.2 లక్షల రుణం మంజూరైంది. దీంతో పిండిమర మిషన్ ఏర్పాటు చేసుకున్నాం. ఇంటివద్దనే ఉంటూ మిషన్ నడపడం వల్ల ఆదాయం పొందుతున్నాం. - **పి.విజయ, హనుమాన్ గ్రూప్, మాదాలవారిపాలెం**

ఆన్‌లైన్ సేవా కేంద్రం ఏర్పాటు

ప్రభుత్వం బ్యాంకు రుణం రూ.2 లక్షలు ఇచ్చింది. వాటితో ఆర్టీసి రిజర్వేషన్, ఆన్‌లైన్ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేసుకున్నాం. ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నాం. ప్రస్తుతం వాటి నిర్వహణతో ఉపాధి పొందుతున్నాం. - **జి.అరుణకుమారి, విశ్వనాథపురం, పొదిలి.**

❑ బ్యాంకుల తోడ్పాటుతో రాణింపు

పిల్లల చదువులకు ఉపయోగం

స్వయం సహాయక సంఘంలో సభ్యురాలుగా ఉన్న నాకు ఈ ఏడాది రూ.2 లక్షల బ్యాంకు రుణం వచ్చింది. వీటితో పాడిగేదెలు కొనుగోలు చేశాం. ఇంటి వద్దనే ఉంటూ పాలు అమ్ముకోవడం ద్వారా ఆదాయం లభిస్తోంది. ప్రతి నెలా కొంత రుణం చెల్లించి మిగిలిన నగదు పిల్లల చదువులకు ఉపయోగిస్తున్నాం. - **ఇండ్ల చిన్న మరియమ్మ, టి.సల్లూరు గ్రామం, పొదిలి.**

IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL JUDICIAL MAGISTRATE-CUM-IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR.
O.S.No. 124 OF 2026
Between:
Sri Mettu Srinivas Reddy and 2 others ... Plaintiffs
AND
1. The Tahsildhar, Balapur Mandal, Ranga Reddy District: Telangana- 500005.
2. The Tahsildhar, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District: Telangana State- 501301
3. The Tahsildhar, Peddaraveedu Mandal, Prakasam Dist., Andhra Pradesh- 523320
4. All Concerned ... Defendants
To,
ALL CONCERNED
Whereas the above named Plaintiffs have filed the above suit seeking the declaration as legal heirs of late Smt. Mettu Krishna Veni, who died on 13-02-2024. Thereafter, all concerned are hereby requested to appear before the Hon'ble court at 10:30 A.M. on 13-03-2026, either in person or through Counsel duly instructed if you have any objection. Otherwise the matter will be heard and decided exparte in your absence.
SUIT SCHEDULE "C" PROPERTY
All that open Plot No.51, admeasuring 237.5 sq.yards or 199.5 sq.mtrs, in Survey No.114, situated at Devarajugattu Village Pedaraveedu Mandal, Prakasam District, Andhra Pradesh State and bounded by: NORTH : Open Plot No.50, SOUTH : 25' Wide Road, EAST : Open Plot No.52, WEST : 18' Wide Road.
(BY ORDER OF THE COURT)
S.VENKATESHWARLU, N.VENKATA KRISHNA, S.V.MURALI KRISHNA, S.BHANU CHANDER, ADVOCATES.
Off: 2-3-512/B/111, 2nd Floor, Chenna Reddy Nagar, Amberpet, Hyderabad – 500013. Ph: 9849369366

(c) eenadu

బ్రహ్మాండనాయకుని బ్రహ్మోత్సవం

ఎగువ అహోబిలంలో వైభవంగా ఆరంభం

ప్రత్యేక అలంకరణలో విష్వక్సేనుడు

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ఎగువ అహోబిలంలో బ్రహ్మోత్సవాలు ఆరంభమయ్యాయి. పది రోజుల పాటు వైభవంగా జరిగే ఈ ఉత్సవాలను శనివారం అంకురార్పణ శాస్త్రోక్తంగా జరిపారు. బ్రహ్మోత్సవాలకు పర్యవేక్షకుడిగా వ్యవహరించే విష్వక్సేనుడికి తిరుమంజనం, పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం పల్లకిలో కొలువుంచి ఆలయం బయటకు తీసుకువచ్చి ఉత్సవాలు సజావుగా సాగాలని వేడుకొని ఆరాధించారు. ఆలయానికి ఈశాన్యం వైపు పుట్టమన్ను తవ్వి అంకుర హోమం జరిపారు. అంకురాలలో సోమమండల(చంద్రుడు) ఆవాహనం చేశారు. దిగువ అహోబిలంలో సెల్వర్ కుత్తు ఉత్సవం నిర్వహించారు. పీఠాధిపతి రంగనాథ యతీంద్ర మహాదేశికన్, ప్రధానార్చకుడు కిడాంబి వేణుగోపాలన్ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

పాల ఉత్పత్తిదారులకు గిట్టుబాటు ధర పెంపు

నంద్యాల వ్యవసాయం, నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: పాల ఉత్పత్తిదారులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు, పాల ఉత్పత్తి తగ్గకుండా ఉండటానికి వారికి అందించే ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు విజయ డెయిరీ ఎండీ ప్రదీప్ శనివారం తెలిపారు. పాల ఉత్పత్తిదారులకు ఆవు పాల ధర కిలో ఘన పదార్థాలకు రూ.300 నుంచి రూ.310, గేదె పాల ధర కిలో వెన్న శాతానికి రూ.740 నుంచి రూ.760 వరకు పెంచామన్నారు. ఆవు పాల ధర లీటరు ఘన పదార్థాలకు రూ.310 నుంచి రూ.318, కమీషన్ లీటరు ఘన పదార్థాలకు రూ.1 నుంచి రూ.1.50కు పెంచామని తెలిపారు. పెంచిన ధరలు ఈనెల 16వ తేదీ నుంచి చెల్లించాలని బోర్డు నిర్ణయించిందన్నారు. దీని వల్ల కర్నూలు యూనియన్ పరిధిలోని 50 వేల పాడి రైతులకు మేలు జరిగి సంస్థకు రోజుకు రూ.1,57,000 అదనపు భారం పడుతుందన్నారు. పాడి రైతుల శ్రేయస్సు కోసం ఈనెల 20వ తేదీన జరిగిన 154వ బోర్డు సమావేశంలో పాలకవర్గ సభ్యులు, ఛైర్మన్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయించి ఆమోదించినట్లు పేర్కొన్నారు.

విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న మంత్రి

ప్లాస్టిక్ రహిత రాష్ట్రమే లక్ష్యం

మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్‌ను ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌లు కృషి చేస్తున్నారని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. కోవెలకుంట్ల పట్టణంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి హాజరయ్యారు. ఆర్టీసీ బస్టాండ్ నుంచి గ్రామ పంచాయతీ కూడలి వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీగా వచ్చి మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. అంతకుముందు చౌడేశ్వరీదేవి ఆలయం దగ్గర రూ.9 లక్షలతో నూతనంగా నిర్మించిన ఉచిత శుద్ధజల కేంద్రాన్ని పూజలు చేసి మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు బీవీ ప్రసాదరెడ్డి, గడ్డం రామకృష్ణారెడ్డి, గువ్వల సుబ్బారెడ్డి, గడ్డం అమర్‌నాథరెడ్డి, శేఖర్, మురళీ, గడ్డం నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

కన్నేసి.. కోర్టులో కేసేసి

■ ఆక్రమణల్లో ప్రభుత్వ భూములు ■ న్యాయ సమస్యలపై దృష్టి సారించని అధికారులు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల జిల్లా కేంద్రంగా మారడంతో వివిధ కార్యాలయాల ఏర్పాటుతోపాటు పారిశ్రామిక అవసరాలకు ప్రభుత్వ స్థలాలు అవసరమయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వీటిపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ప్రభుత్వ సంస్థల ఏర్పాటు కోసం స్థలాలు ఎక్కడున్నాయో పరిశీలించాలని ఆదేశించింది. మండల కేంద్రాలకు 5 కి.మీ. దూరంలో ఉన్న వాటిని సైతం గుర్తించాలని సూచించింది. జిల్లాలో ఈ ప్రక్రియ చేపట్టగా ఆళ్లగడ్డ, నందికొట్కూరు, డోన్, శ్రీశైలం నియోజకవర్గాల్లో సరైన భూములు లేవని నివేదిక ఇచ్చారు.

ఆక్రమించేందుకు ఎత్తులు

నంద్యాల జిల్లా కేంద్రం కావడంతో శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ నేపథ్యంలో విలువైన ప్రభుత్వ భూములపై కొందరు కన్నేశారు. అవి తమవంటూ న్యాయస్థానాల్లో కేసులు వేస్తున్నారు. ఇక్కడ సరిపడా ప్రభుత్వ భూములున్నప్పటికీ అవి వివాదాల్లో ఉన్నాయి. కొందరు పనిగట్టుకుని కోర్టులను ఆశ్రయించి వివాదాల్లోకి నెట్టారు. వీటిని స్వాధీనం చేసుకొనేందుకు అవకాశాలు ఉన్నప్పటికీ అధికారుల చర్యలు నామమాత్రంగా ఉన్నాయి. ఇది కొన్నిచోట్ల అక్రమార్కులకు వరంగా మారింది. మొత్తంమీద జిల్లాలో 5 వేల ఎకరాలకుపైగా వివాదాల్లో ఉన్నట్లు గుర్తించారు.

దాఖలు చేసి.. చేతులు దులిపేసుకొని

- నంద్యాల పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న 60.3 ఎకరాలకు సంబంధించి 15 కేసులు కోర్టులో నడుస్తున్నాయి. వీటి కోసం అధికారులు కేవలం కౌంటర్లు దాఖలు చేసి ఊరుకున్నారు.
- నంద్యాల మూలసాగరం సర్వే నంబరు 504లో 9 ఎకరాల భూమికి సంబంధించి కొందరు న్యాయస్థానానికి వెళ్లారు. అధికారులు కౌంటరు దాఖలు చేసి మిన్నుకుండిపోయారు.
- బనగానపల్లి నియోజకవర్గంలోని కొలిమిగుండ్ల మండలం గొర్విమానిపల్లె గ్రామంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమిపై కొందరు న్యాయస్థానంలో వాజ్యాలు వేశారు. ప్రస్తుతం ఈ మండలం పారిశ్రామికంగా శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. ఈ భూమిని వివాదంలో నుంచి తప్పిస్తే పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలంగా ఉంటుంది.

విలువైన స్థలం తమదంటూ..

- నంద్యాల నూనెపల్లె టెక్కె మార్కెట్‌యార్డులో 387, 386 సర్వే నంబర్లలో 11 ఎకరాలు ఉంది. ఈ భూమిలో 6.50 ఎకరాలు తమదని కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. పశువులు, వ్యవసాయ అవసరాల నిమిత్తం.. ధాన్యం నిల్వల కోసం దశాబ్దాల తరబడి ఉపయోగిస్తున్న ఈ భూమి విషయమై మూడేళ్ల కిందట ఓ నాయకుడి బంధువులు కోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో జడ్జీల క్వార్టర్లు నిర్మించాలని అధికారులు ప్రతిపాదించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది.
- నంద్యాల ఎన్జీవో కాలనీలో పురపాలక సంఘానికి సంబంధించి కొంత భూమి తమదని పలువురు కోర్టుకు వెళ్లారు. ఇప్పటికే ఈ భూమిలో కొన్ని ఆక్రమణ నిర్మాణాలు జరిగాయి.

తేనెటీగల పెంపకంపై బనవాసిలో శిక్షణ

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: తేనెటీగల పెంపకంపై బనవాసి కృషి విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 25 నుంచి శిక్షణ ఇస్తున్నట్లు కేవీకే సమన్వయకర్త డాక్టర్ రాఘవేంద్రచౌదరి శనివారం తెలిపారు. శాస్త్రీయ తేనెటీగల పెంపకం, తేనె సేకరణ, నిల్వ విధానాలు వంటి అంశాలపై వారం రోజుల పాటు శిక్షణ ఇస్తామన్నారు. ఆసక్తి ఉన్న గ్రామీణ యువకులు, డిప్లొమా, బీఎస్సీ విద్యార్థులు కృషి విజ్ఞాన కేంద్రంలో సంప్రదించాలన్నారు. శిక్షణ సమయంలో వసతి, భోజన సౌకర్యం కల్పిస్తామన్నారు. వివరాలకు 7702366115 నంబరును సంప్రదించాలన్నారు.

జలమందలపాడు

■ ఎత్తిపోతల నిర్మాణానికి అడుగులు

■ నెరవేరనున్న ముఖ్యమంత్రి హామీ

నందికొట్కూరు, మిడుతూరు, న్యూస్‌టుడే: "నీటిని ఎత్తిపోసి మిడుతూరు పొలాలకు సాగునీరు అందిస్తామని" మల్యాల జలహారతికి వచ్చిన సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువ గళం పాదయాత్ర సమయంలో మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా కలమందలపాడు ఎత్తిపోతల పథకం నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి. నిర్మాణం పూర్తయితే మిడుతూరు మండలంలోని 18 గ్రామాల పరిధిలో భూగర్భజలాలు వృద్ధి చెందుతాయి.. మిడుతూరు, జూపాడుబంగ్లా మండలాల్లోని కుందూ, కాకిలేరు వాగులో నీటి నిల్వలు పెరిగి ఆరు తడి పంటల సాగు పెరగనుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

చెక్‌డ్యాం నిర్మిస్తే

కుందూనది, కాకిలేరు వాగుల్లో మధ్యన చెక్ డ్యామ్‌ల నిర్మాణాలు చేపడితే మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఎక్కడి నీరు అక్కడే నిలిచి భూగర్భ జలాలు మరింత పెరగడానికి అవకాశం ఉంటుంది. కుందూ నదిలో ఆరు ప్రాంతాల్లో, కాకిలేరు వాగులో 10 చోట్ల చెక్ డ్యామ్‌ల నిర్మాణం చేపడితే సమీప రైతులు పొలాలకు నీటిని తరలించుకునేందుకు వీలుంటుంది.. ఆ దిశగా అధికారులు ఆలోచన చేయాలని రైతులు విన్నవిస్తున్నారు.

ఎక్కడి నుంచి ఎక్కడికి

- గార్గేయపురం సమీపాన హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ప్రధాన కాల్వ 19 కి.మీ వద్ద మోటార్లను ఏర్పాటు చేస్తారు. అక్కడి నుంచి పంపుల ద్వారా 5.5 కి.మీ దూరంలో ఉన్న కలమందలపాడు చెరువుకు నీటిని తీసుకొస్తారు.
- చెరువు నిండిన తర్వాత అలుగు ద్వారా కుందూ నది గుండా నీటిని తరలించి సుమారు 10 కి.మీ అనంతరం నీరు మద్దిగుండం చెరువుకు చేరుతుంది.
- కలమందలపాడు చెరువుకు వచ్చే ప్రధాన పైపులైన్ సమీపాన డైవర్షన్ పైపు ఏర్పాటు చేసి కాకిలేరు వాగుకు అనుసంధానం చేస్తారు. ఇక్కడి నుంచి 15 కి.మీ నీరు ప్రవహించి పారుమంచాల చెరువుకు చేరుతుంది.
- మూడు చెరువులను నింపేందుకు చేపట్టాల్సిన పనులకు సుమారు రూ.60 కోట్లు ఖర్చు అవుతాయని అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు.

కలమందలపాడు చెరువు 80 ఎకరాల విస్తీర్ణంలో ఉంది.. దీని కింద 200 ఎకరాల ఆయకట్టు ఉంది. మద్దిగుండం చెరువు సుమారు 250 ఎకరాల్లో విస్తరించి 2,800 ఆయకట్టు ఉంది. పారుమంచాల చెరువు 120 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా 1200 ఎకరాలకు సాగు నీరు అందుతుంది. కలమందలపాడు ఎత్తిపోతల పథకం వల్ల సాగు విస్తీర్ణం ఐదింతల పెరగనుంది. కాల్వ వెంట మోటార్లు వేసుకుని, భూగర్భజలాలు పెరగడం వల్ల సుమారు 10 నుంచి 15 వేల ఎకరాల్లో పంట సాగు చేసుకునే అవకాశం ఉంటుంది.

నిరంతరం జలధారలు

- మిడుతూరు మండలంలో 36 వేల హెక్టార్ల సాగు భూమి ఉంది. మండలంలో ఎస్సార్బీసీ ప్రధాన కాల్వ, అలగనూరు రిజర్వాయర్ ఉన్నా.. చుక్క నీటిని వినియోగించుకోవడానికి అవకాశం లేదు. వర్షాధారంగానే పంటలు సాగు చేస్తున్నారు. వర్షాకాలంలో కుందూ నది, కాకిలేరు వాగులు ఉప్పొంగినా ఒక్క రోజులోనే నీరు దిగువకు వెళ్లిపోతోంది.
- కుందూ, కాకిలేరు వాగు మిడుతూరు మండలంలోని కలమందలపాడు, మాసపేట, ఉప్పలదడియా, చౌట్కూరు, 49 బన్నూరు, కడుమూరు, పీరుసాహెబ్‌పేట, దేవనూరు, చింతలపల్లి, మిడుతూరు, సుంకేసుల, చెరుకుచెర్ల, బైరాపురం, తిమ్మాపురం ప్రాంతాల మీదుగా ప్రవహిస్తుంది. జూపాడుబంగ్లా పారుమంచాల చెరువుకు నీరు చేరుతుంది.
- కలమందలపాడు ఎత్తిపోతల పథకం ద్వారా మూడు చెరువులు, కుందూ, కాకిలేరు వాగులో నీటి ప్రవాహం వల్ల భూగర్భజలాలు అమాంతం పెరిగే అవకాశం ఉంది.

రంజాన్ వేళలు

పట్టణం	ఇఫ్తార్ (ఆది)	సహెరీ (సో)
కర్నూలు	6:28	5:17
నంద్యాల	6:25	5:18
ఆదోని	6:26	5:17
ఆళ్లగడ్డ	6:25	5:21
బనగానపల్లి	6:27	5:14

– న్యూస్‌టుడే, కర్నూలు పాతబస్తీ

ఈ-కోర్టుల విధానంపై న్యాయమూర్తులకు శిక్షణ

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : ఈ-కోర్టు విధానంపై నగరంలోని జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి ఆధ్వర్యంలో శనివారం న్యాయమూర్తులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

పొలం దాటని గుర్తింపు

■ రైతులకు అందని విశిష్ట సంఖ్య

■ ఈనెల 28 వరకే అవకాశం

కర్నూలు వ్యవసాయం, న్యూస్‌టుడే: అన్నదాతల గుర్తింపు ప్రక్రియ (ఫార్మర్ రిజిస్ట్రేషన్) పొలం దాటడం లేదు. సాగు భూములున్న ప్రతి ఒక్కరికి విశిష్ట సంఖ్య ఇవ్వాలని కేంద్రం నిర్ణయించింది. వ్యవసాయశాఖ అధికారుల నిర్లక్ష్యంతో ముందుకు కదలడం లేదు. ఇటీవల ఓ మండల వ్యవసాయాధికారిపై వేటు పడిందంటే అలసత్వం ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ ఘటనతో అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. గడువు సమీపిస్తుండటంతో హడావుడి చేస్తున్నారు. అన్నదాతలకు ఫోన్ చేసి రైతు సేవా కేంద్రాలకు రావాలంటూ సూచిస్తున్నారు. లేకుంటే సర్వే నంబరు, ఖాతా నంబరు, ఆధార్ నంబరు చెబితే వెంటనే రిజిస్ట్రేషన్ చేస్తామంటున్నారు.

ఇలా కూడా పొందొచ్చు

- వెబ్‌సైట్ apfr.agristak.gov.in లోకి వెళ్లి ఫార్మర్ ఆప్షన్ ఎంపిక చేసుకోవాలి. తొలుత పేరు, ఆధార్ నంబరు, ఆధార్ అనుసంధానిత చరవాణి నంబరు నమోదు చేయాలి.
- చరవాణి నంబరుకు వచ్చిన ఓటీపీ నమోదు చేసి రైతు వివరాలు రిజిస్టర్ చేసుకుని పాస్‌వర్డ్ నమోదు చేసుకోవాలి.
- యూజర్ ఐడీగా చరవాణి నంబరు నమోదు రిజిస్టర్ చేసి అంతకుముందు నమోదు చేసిన పాస్‌వర్డ్‌తో లాగిన్ కావాలి. అనంతరం ఓటీపీ వచ్చాక ఈకేవైసీ పూర్తి చేసుకోవాలి.
- రైతులకు వారి భూవివరాలు కనిపిస్తాయి. అవి సరిగా ఉన్నాయో లేదో చూసుకుని చరవాణికి వచ్చే ఓటీపీ ద్వారా ధ్రువీకరించాలి. ఆధార్, అడంగల్‌లో ఉన్న పేరు సరిపోతే రైతు విశిష్ట సంఖ్య సంబంధిత రైతుకు వస్తుంది.

పూర్తవడం కష్టమే

- విశిష్ట సంఖ్య ఉన్న రైతులకే పీఎం కిసాన్, పంటల బీమా, కిసాన్ క్రెడిట్ కార్డు, నష్టపరిహారం, సూక్ష్మపోషకాల పంపిణీ వంటి పథకాలు లబ్ధి పొందేందుకు అవకాశం ఉంటుంది. గతేడాది రబీ సీజన్ నుంచి ప్రక్రియ ప్రారంభమైంది. ఈనెల 28 వరకు గడువు ఉంది.
- కర్నూలు జిల్లాలో 55,199, నంద్యాలలో 44,715 మంది రైతుల వివరాలు పెండింగ్‌లో ఉన్నాయి. కర్నూలు జిల్లాలో 408 రైతుసేవా కేంద్రాలు (ఆర్‌ఎస్‌కే) ఉన్నాయి. ఒక్కో కేంద్రంలో నిత్యం 19 మంది రైతుల వివరాలు నమోదు చేయాలి. ఈలెక్కన జిల్లా వ్యాప్తంగా 7.924 మంది వివరాలు రిజిస్ట్రేషన్ చేస్తే వారం రోజుల్లో నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవచ్చు.
- ప్రస్తుతం కర్నూలు జిల్లాలో నిత్యం 1,692 మంది, నంద్యాలలో 1,189 మంది రైతుల వివరాలు నమోదు చేస్తున్నారు. వ్యవసాయాధికారులకు రోజువారీగా నిర్దేశించిన లక్ష్యంలో 25 శాతం కూడా నమోదు జరగడం లేదు. ఇలాగైతే వారం రోజుల్లో 12 వేల మందికి కూడా రిజిస్ట్రేషన్ చేయలేని పరిస్థితి.

ఆమోదం ఎప్పుడో..

వ్యవసాయ సిబ్బంది ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయగా.. ఆ వివరాలు వీఆర్వో లాగిన్‌కు.. అక్కడినుంచి తహసీల్దారు లాగిన్‌కు వెళ్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో 85,418 మంది రైతుల వివరాలు వీఆర్వోల లాగిన్‌లో, 11,493 మంది రైతుల వివరాలు తహసీల్దార్ల లాగిన్‌లో పెండింగ్‌లో ఉన్నాయి. ఓవైపు రైతు సేవా కేంద్రాల సిబ్బంది జాప్యం చేస్తుండగా.. మరోవైపు ఆయా రిజిస్ట్రేషన్లను వీఆర్వోలు, తహసీల్దార్లు త్వరగా ఆమోదించడం లేదు.

పర్వతారోహణకు దివ్యాంగులు

■ శిక్షణకు పలువురు విద్యార్థుల ఎంపిక

కోవెలకుంట్ల, ఎమ్మిగనూరు, చాగలమర్రి, న్యూస్‌టుడే: దివ్యాంగులకు భరోసా కల్పించాలి.. ప్రోత్సహిస్తే సకలాంగులతో సమానంగా రాణిస్తారు.. వారిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని 'కూటమి' ప్రభుత్వం నిర్ణయించింది. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించేందుకు 18 ఏళ్ల లోపు వయస్సు కలిగి సత్తా ఉన్న దివ్యాంగులను గుర్తించి సమగ్ర శిక్షా ప్రత్యేక శిక్షణ ఇవ్వనుంది.

- ఎవరెస్ట్ శిఖరాన్ని ఎక్కాలంటే విద్యార్థులు శారీరకంగా ధృడంగా ఉండాలి. ఇందుకోసం జోనల్ స్థాయిలో అడ్వెంచర్స్ స్పోర్ట్స్ పోటీలు నిర్వహించారు. రన్నింగ్, లాంగ్‌జంప్, షాట్‌పుట్ పోటీలు నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా 60 మందిని ఎంపిక చేశారు. వీరందరికి వైఎస్సార్ కడప జిల్లా గండికోటలో నెలరోజులపాటు ట్రెక్కింగ్‌పై శిక్షణ ఇచ్చారు.
- ప్రతిభ చాటిన 25 మంది విద్యార్థులను గుర్తించి హిమాలయ ప్రాంతమైన లద్దాఖ్‌లో జాతీయ స్థాయి శిక్షణకు ఎంపిక చేశారు. ఈ నెల 23 నుంచి మార్చి 6 వరకు నిర్వహించే శిక్షణలో మంచు ప్రాంతాల్లో వాతావరణానికి తట్టుకునేలా, ట్రెక్కింగ్‌పై శిక్షణ ఇస్తారు. చివరగా శిక్షణలో తట్టుకొని నిలబడగలిగిన వారిని ఎవరెస్ట్ శిఖరం ఎక్కేందుకు ఎంపిక చేస్తారు.
- మధుమనోజ్(ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కోవెలకుంట్ల), మౌలాలి (జడ్పీహెచ్‌ఎస్, గడివేముల), దేవేంద్ర (జడ్పీహెచ్‌ఎస్, గోస్పాడు), అబిదా యస్విన్ (జడ్పీహెచ్‌ఎస్, దొర్నిపాడు), కీర్తన (జడ్పీహెచ్‌ఎస్, చాగలమర్రి), మధుతనూజ (జడ్పీహెచ్‌ఎస్, ఆర్‌ఎస్ రంగాపురం), స్వాతి (ప్రభుత్వ జూనియర్ కళాశాల, వెలుగోడు), రెహానా (జడ్పీహెచ్‌ఎస్, ఎమ్మిగనూరు) తదితర విద్యార్థులు జాతీయ స్థాయి శిక్షణకు ఎంపికయ్యారు.

బక్కచిక్కిన బాల్యం

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: "చిన్నారులకు ఆరేళ్ల వయస్సు వచ్చే నాటికి 20-22 కిలోల బరువు ఉంటే ఆరోగ్యంగా ఉన్నట్లు లెక్క. కానీ ప్రస్తుత బాల'భారతం' బక్కచిక్కిపోతోంది. నంద్యాల ప్రాజెక్టు పరిధిలో 5 ఏళ్లలోపు పిల్లలు 19,832 మంది ఉండగా వీరిలో 19,817 మందికి బరువు, ఎత్తు తీశారు. వయస్సుకు తగిన బరువు లేని వారు 1223, ఎత్తుకు తగిన బరువులేని వారు 616 మంది, వయస్సుకు తగిన ఎత్తులేని పిల్లలు 2,316 మంది ఉన్నట్లు గుర్తించారు."

- ప్రతి ప్రాజెక్టు పరిధిలో ఇలాంటి విద్యార్థుల సంఖ్య నెలనెలా పెరగడం కలవరపెడుతోంది. బాల్యం బలహీనపడితే పిల్లల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం ఉంటుందని, ఇబ్బందులు తప్పవని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

చాంద్‌బాడా అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల బరువు చూస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

కొరవడిన పర్యవేక్షణ

- ఉమ్మడి కర్నూలు జిల్లాలో 3,558 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఆయా కేంద్రాల పరిధిలో 6 నెలల నుంచి మూడేళ్ల వయసున్న చిన్నారులు 2,82,990 మందికి పైగా నమోదై ఉన్నారు. వారికి ప్రతినెలా బాలామృతాన్ని నెలకు రెండున్నర కిలోల ప్యాకెట్‌గా అందిస్తున్నారు. ఇందుకు ప్రతి నెలా ప్రభుత్వం రూ.కోట్లు వెచ్చిస్తోంది.
- అప్పుడే జన్మించిన శిశువు దగ్గర నుంచి ఆరేళ్లలోపు పిల్లలందరికీ ఎత్తు, బరువు తీసి పోషణ్ ట్రాకర్ యాప్‌లో పూర్తి వివరాలను కార్యకర్తలు నమోదు చేయాలి. పక్కా వివరాలు సేకరించి పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించాలి. వారికి పోషకాహారం అందించడానికి అధికారులు ప్రణాళికలు రూపొందించాలి ప్రతి వారం వారి పెరుగుదలను గమనిస్తూ ఆరోగ్యపరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలి. ఇవేవీ క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు కావడం లేదు.

ఇలా చేస్తేనే..

- పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లల పోషణ స్థాయిని మెరుగుపరిచేందుకు ప్రత్యేక ఆహార పంపిణీ, నిరంతరం పర్యవేక్షణ, బలహీనంగా ఉన్న పిల్లల గురించి వారి తల్లులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి.
- బలహీనంగా ఉన్న పిల్లలకు అదనంగా గుడ్లు, పాలు, న్యూట్రిమిక్స్ వంటి అధిక పోషకాలు ఉన్న ఆహార పదార్థాలను అందించాలి. 7 నెలల నుంచి 5 ఏళ్ల లోపు బలహీన పిల్లలకు న్యూట్రి స్నాక్స్, బాలామృతం వంటివి పక్కాగా ఇవ్వాలి.
- పిల్లల్లో తీవ్ర పోషణ లోపం, పోషణ లోపం, సాధారణం ఇలా మూడు విభాగాలుగా విభజించి అవసరమైన వారిని అంగన్‌వాడీ కేంద్రాల నుంచి న్యూట్రిషియన్ రిహాబిలిటేషన్ కేంద్రానికి తరలించి పోషకాహారాన్ని అందించాలి.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

కమ్మ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కమ్మ అవివాహిత వధూవరులకు ఈనాడు 'పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' కమ్మ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్‌లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, ఫిబ్రవరి 22న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099 & 91547 72006**

పోలూరు.. పోలేరు

నంద్యాల మండలంలోని పోలూరు నుంచి మునగాలకు వెళ్లే రహదారి గుంతల మయం కావడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఇటీవల (?) గుత్తేదారు పనులు ప్రారంభించారు. పోలూరు నుంచి ఒక కి.మీ.దూరం పాత రోడ్డును తొలగించి రోడ్డును చదును చేశారు. దీంతో కంకర పైకి లేచి రోడ్డు మీద వాహనాలు వెళ్లేందుకు వీలు లేకుండా పోయింది. 12 రోజులు అయినా అలాగే వదిలి వేయడంతో రెండు గ్రామాల రైతులు రోడ్డు మీద వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. రెండు రోజుల క్రితం పోలూరు గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు కిందపడి గాయపడ్డారు. - న్యూస్‌టుడే, నంద్యాల గ్రామీణం, బొమ్మలసత్రం

ఎండలో భావితరం

ఆళ్లగడ్డ మండలంలోని పేరాయపల్లె మెట్ట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు బస్సు షెల్టర్ లేకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. సర్వీస్ రహదారిలో బస్సులు రాకపోవడంతో హైవేపైకి అతి కష్టం మీద ఎక్కి నిల్చుంటున్నారు. వానలు, ఎండలకు తాళలేక ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్నం వరకు మాత్రమే పాఠశాల ఉండటంతో బస్సుల కోసం నిరీక్షిస్తున్నారు. శనివారం నల్లగట్ల, బత్తలూరు గ్రామాలకు చెందిన 90 మంది విద్యార్థులు మండుటెండలో నిల్చున్నారు. బస్సులు సమయానికి వచ్చినా ఆపడం లేదని దీంతో గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని విద్యార్థులు వాపోయారు. అధికారులు స్పందించి షెల్టర్ నిర్మించి సర్వీస్ రోడ్డులో బస్సులు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

అన్నదాతల అభ్యున్నతే ధ్యేయం

శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

బనగానపల్లి, న్యూస్‌టుడే: అన్నదాతల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వ కృషి చేస్తోందని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. శనివారం బనగానపల్లి మార్కెట్ యార్డు ఆవరణలో శనగల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ మాట్లాడుతూ రైతులు పండించిన శనగకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటా రూ.5,875తో కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా మొత్తంలో శనగ పంట 1,52,742 ఎకరాల్లో సాగు చేయగా ఒక్క బనగానపల్లి నియోజకవర్గంలో 78వేల ఎకరాల్లో పంట పండించినట్లు స్పష్టం చేశారు. జిల్లాలో ప్రతి రైతు నుంచి పంటను కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా మొత్తం మీద 14,348 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసేందుకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. శనగ రైతులు బనగానపల్లి, కోవెలకుంట్ల మార్కెట్ యార్డుల్లో అమ్ముకునే అవకాశం కల్పించామన్నారు. ఒక్కో ఎకరాకు పది క్వింటాళ్ల ప్రకారం కొనుగోలు చేస్తారని వెల్లడించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జున్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు భూషన్న పాల్గొన్నారు.

ఈ నిర్లక్ష్యాన్ని ఏమందురో



నంద్యాల రైల్వేస్టేషన్ ఆవరణలో ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి కేంద్రాన్ని గతేడాది ఏర్పాటు చేశారు. ప్రజలకు, రైల్వే ప్రయాణికులకు అత్యవసర సమయాల్లో తక్కువ ధరకు మందులు అందించడమే లక్ష్యంగా దీనిని ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు దీనిని ప్రారంభించకపోవడంతో నిరుపయోగంగా మారింది. త్వరితగతిన వినియోగంలోకి తీసుకొస్తే ప్రయోజనం ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు. - న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగస్వాములవుదాం

కలెక్టరేట్ ఆవరణను శుభ్రం చేస్తున్న కలెక్టర్ రాజకుమారి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కలెక్టరేట్‌లో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి స్వయంగా పాల్గొనడంతో పాటు పరిశుభ్రతా కార్యక్రమాలు పర్యవేక్షించారు. పీజీఆర్‌ఎస్ హాల్ పరిసరాల్లో ప్రత్యేక పరిశుభ్రత చర్యలు చేపట్టారు. చెత్త, వ్యర్థ పదార్థాలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం కలెక్టర్ సమక్షంలో అధికారులు, సిబ్బంది 'స్వచ్ఛ ఆంధ్ర' ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రమైన కార్యాలయం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని అన్నారు. పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. డీఆర్వో రామునాయక్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అటవీ భూముల పరిశీలన

కొల్లాపూర్, కొల్లాపూర్ పట్టణం, న్యూస్‌టుడే: తెలుగు రాష్ట్రాలకు అనుసంధానమైన కృష్ణానదిపై తీగలవంతెన నిర్మాణంలో కోల్పోతున్న అటవీ భూములను, 167కే జాతీయ రహదారి నిర్మాణాన్ని శనివారం అటవీశాఖ ఐజీఎఫ్ త్రినాథ్‌కుమార్, పర్యావరణ మంత్రిత్వశాఖ ఏసీ శివగామి సెల్వి, నాగర్‌కర్నూల్ జిల్లా డీఎఫ్‌వో రేవంత్ చంద్ర పరిశీలించారు. సోమశిలకు చేరుకొని జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా కోల్పోతున్న అటవీ భూములను చూశారు. కృష్ణానదిలో మరపడవపై వెళ్లి తెలుగు రాష్ట్రాల పరిధిలోని సోమశిల, సిద్దేశ్వరం గుట్టలనడుమ చేపట్టే తీగల వంతెన ప్రాంతాన్ని పరిశీలించారు. సోమశిల క్రాస్‌రోడ్డు నుంచి మల్లేశ్వరం వైపు వెళ్లే లోలెవల్ బ్రిడ్జి, రహదారి నిర్మాణానికి ఏర్పరిచిన హద్దుల భూములను చూశారు.

కళారాధన

శ్రీశైలం, నంది సర్కిల్, న్యూస్‌టుడే: ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీశైల మహాక్షేత్రంలో దేవస్థానం భక్తుల కోసం నిర్వహిస్తున్న కళారాధనలో భాగంగా శనివారం జరిగిన సంప్రదాయ నృత్యాలు భక్తులను అలరించాయి. సికింద్రాబాద్‌కు చెందిన వైష్ణవి ఆర్ట్స్ అకాడమీ బృందం వారిచే పలు ఆధ్యాత్మిక గీతాలకు సంప్రదాయ నృత్యాలు చేశారు. కళాకారులను దేవస్థానం అధికారులు శ్రీ స్వామి అమ్మవార్ల ప్రసాదంతో పాటు ప్రశంసాపత్రాలతో సత్కరించారు.

సమాజ సేవకు సిద్ధమవ్వాలి

మాట్లాడుతున్న నిత్యానందరాజు

ముత్యాలపాడు(చాగలమర్రి), న్యూస్‌టుడే: విద్యార్థులు ఎలాంటి సేవ చేయడానికైనా సిద్ధంగా ఉండేలా తీర్చిదిద్దడమే స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ లక్ష్యమని నంద్యాల జిల్లా సమగ్ర శిక్షా అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ నిత్యానందరాజు, అకాడమిక్ మానిటరింగ్ అధికారి మాధవీలత తెలిపారు. మండలంలోని ముత్యాలపాడు బర్డ్స్ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన 250 మంది విద్యార్థులకు జరుగుతున్న స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణా కార్యక్రమాన్ని శనివారం పరిశీలించారు. వారు మాట్లాడుతూ ఎటువంటి సేవకైనా సంసిద్ధంగా ఉండాలనే ప్రధాన ఉద్దేశంతో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. బర్డ్స్ సంస్థల అధినేత పాల్‌రాజారావు, హెచ్‌ఎం సింధూర పాల్గొన్నారు.

సంతాన వరదుడు.. శ్రీరంగనాథుడు

☛ నేటి నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు

ఆలయంలో కొలువైన రంగనాథస్వామి

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పత్తికొండ మండల పరిధిలోని పులికొండలో వెలసిన శ్రీరంగనాథస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభంకానున్నాయి. సంతాన వరదుడిగా పేరుగాంచిన స్వామివారికి విశేష కార్యక్రమాలు జరుపనున్నారు. నాలుగు రోజులపాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా ఆదివారం కలశ స్థాపనతో శ్రీకారం చుట్టనున్నట్లు ఆలయ ఈవో విజయ్ తెలిపారు. సోమవారం అభిషేకం, పల్లకిసేవ కార్యక్రమాలు జరుగుతాయి. మంగళవారం ఉదయం కల్యాణోత్సవం.. సాయంత్రం రథోత్సవం నిర్వహించనున్నారు. బుధవారం వసంతోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయి. మరోవైపు ఉత్సవాలకు మన రాష్ట్రం నుంచేకాక తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి సైతం భక్తులు పెద్దఎత్తున రానుండటంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టారు.

పిల్లలకు స్వామివారి పేర్లే..

పత్తికొండ నియోజకవర్గ కేంద్రానికి 18 కి.మీ. దూరంలో పులికొండ గ్రామంలో వెలసిన శ్రీరంగనాథుడు సంతాన వరదుడిగా పేరుగాంచారు. సుమారు 351 ఏళ్ల కిందట స్వామివారి ఆలయాన్ని నిర్మించారని గ్రామ పెద్దలు చెబుతున్నారు. సంతాన లేమితో బాధపడుతున్న మహిళలు స్వామివారిని ప్రార్థించి గ్రామంలో ఇచ్చే ఆకుపసరు తీసుకుంటే సంతానం కలుగుతుందని భక్తుల విశ్వాసం. స్వామివారి కృపతో జన్మించినవారికి ఆయన పేరు వచ్చేలా తమ పిల్లలకు పేర్లు పెట్టడం ఆనవాయితీగా వస్తోంది. మరోవైపు సంతానం కలిగిన దంపతులు ఆలయానికి ఊయల బహూకరిస్తుండటం విశేషం. పుట్టిన పిల్లలకు అక్కడే తలనీలాలు సమర్పిస్తారు.. అన్నదాన కార్యక్రమాలు తదితరాలు చేపడతారు.

ప్రత్యేక బస్సుల ఏర్పాటు

స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలిరానుండటంతో వారికి ఇబ్బందులు లేకుండా పత్తికొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సు సర్వీసులు నడపనున్నారు. భక్తుల రాకపోకలకు అనుగుణంగా చర్యలు తీసుకోనున్నారు. మరోవైపు ఆలయ ధర్మకర్తల మండలి, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

రాంపల్లె(చాగలమర్రి), న్యూస్‌టుడే: మండలంలోని రాంపల్లె మెట్ట వద్ద శనివారం తెల్లవారుజామున తమిళనాడుకు చెందిన మురుగన్‌ధన్‌పాల్(64) అనే వ్యక్తి జాతీయ రహదారి దాటుతుండగా కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడని ఎస్సై రాజారెడ్డి తెలిపారు. ఆయన వివరాల మేరకు తమిళనాడు రాష్ట్రం చెంగల్‌పట్టు జిల్లా నేరుంబార్ గ్రామానికి చెందిన మురుగన్‌ధన్‌పాల్‌తోపాటు మరో 40 మంది భక్తులు బస్సులో అహోబిలానికి బయల్దేరారు. చాగలమర్రి మండలంలోని రాంపల్లె మెట్ట వద్ద మురుగన్‌ధన్‌పాల్ మరుగుదొడ్డికి వెళ్లేందుకు బస్సు దిగి రహదారి దాటుతుండగా ఎదురుగా కారు వేగంగా ఢీకొని మృతి చెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే: కృష్ణగిరి మండలం ఆలంకొండ గ్రామానికి చెందిన మునిరంగడు(32) పని నిమిత్తం ద్విచక్రవాహనంపై డోన్ పట్టణానికి వచ్చారు. పని ముగించుకుని తిరిగి గ్రామానికి వెళ్లే క్రమంలో పెట్రోల్ బంకు వద్ద ట్రాక్టర్ ఢీకొట్టింది. ప్రమాదంలో మునిరంగడు తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య

నాగ విజయ్ కుమార్‌రెడ్డి (పాత చిత్రం)

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణ శివార్లలోని పొన్నాపురం సమీపంలో రైలు కిందపడి నాగ విజయకుమార్‌రెడ్డి (21) అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. బేతంచర్లకు చెందిన విజయకుమార్ కర్నూలు సమీపంలోని దూపాడులోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ తృతీయ సంవత్సరం చదువుతున్నట్లు శనివారం వెల్లడించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. Website:https://www.shriramfinance.in./auction
జోనల్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం: 50-760-114ఎ, 3వ అంతస్తు, శాంసంగ్ ప్లాజా పైన, గాయత్రి ఎస్టేట్, గుత్తి రోడ్డు, కర్నూలు జిల్లా - 518002.
బ్రాంచ్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం: 50-760-114ఎ, 2వ అంతస్తు, శాంసంగ్ స్మార్ట్ ప్లాజా పైన, గాయత్రి ఎస్టేట్, గుత్తి రోడ్, కర్నూలు - 518002.

బి. మధు గారికి చెందిన స్థిరాస్తుల వేలం అమ్మకపు నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ లోని రూల్ 9(1) ప్రకారం జారీ చేయబడినది. గతంలో **20.01.2026** తేదీన జారీ చేసిన 30 రోజుల విక్రయ ఉద్దేశిత నోటీసు గడువు ముగిసిన తర్వాత జారీ చేయబడినది. చట్టం 54/2002 లోని ఆర్/డబ్ల్యూ 8(6) లోని సెక్షన్ 13(8) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం మీరు మీ రుణ విముక్తి హక్కు వినియోగించుకోవడంలో విఫలమైనందున, ఈ-వేలం విక్రయ నోటీసు జారీ చేయబడింది. దీని ద్వారా ఋణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారులు/సహ-దరఖాస్తుదారులు/సహ-ఋణగ్రహీతలకు సమాచారం అందించడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/హామీదారు మరియు తనఖాదారులకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటర్ వద్ద తాకట్టు/ఛార్జ్ చేయబడిన ఈ క్రింద వివరించిన స్థిరాస్తులు, 'ఎక్కడ ఏది ఎలా ఉన్నది అది', "ఎలా ఉన్నది అలానే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో ఆ ప్రాతిపదికన" అనే పద్ధతిలో **ది. 27.03.2026** తేదీన **ఉదయం 11.00 నుండి మధ్యాహ్నం 01.00 గంటల** వరకు విక్రయించబడతాయి. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క మిగతా బకాయిని రాబట్టుకొనుటకు **ది. 18.12.2023** నాటికి **రూ. 56,03,591/-** మరియు **ది. 19.12.2023** నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర రుసుముల వసూలు కోసం ఈ విక్రయం జరుగుతోంది. దీనికి సంబంధించి **SARFAESI** చట్టంలోని సెక్షన్ 13(2) కింద **ది. 22.08.2022** తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయబడినది. క్రింద పేర్కొన్న ఋణగ్రహీత/హామీదారులు

అగ్రిమెంట్ నెం. **KURN4TF2106260006**

ఋణగ్రహీత/హామీదారు(ల) పేర్లు మరియు చిరునామా: 1. పద్మావతి బోయా, భర్త పేరు: మధు బోయా, హెచ్. నెం: 9-146-3, కొత్తపేట, డోన్, కర్నూలు జిల్లా, పిన్ కోడ్: 518222. **2. మధు బోయా,** తండ్రి: బి. శ్రీరాములు, హెచ్.నెం: 9-146-3, కొత్తపేట, డోన్, కర్నూలు జిల్లా, పిన్ కోడ్: 518222. **3. సి. మధు సుధనరావు,** తండ్రి: సి. చంద్రశేఖర్, హెచ్.నెం: 6-821-27, టీచర్స్ కాలనీ, డోన్, కర్నూలు జిల్లా, పిన్ కోడ్: 518222.

స్థిరాస్తి వివరణ: (బి. మధు గారికి చెందిన ఆస్తి): కర్నూలు జిల్లా, డోన్ సబ్ జిల్లా, డోన్ మండలం, డోన్ టౌన్ మరియు మున్సిపాలిటీ, డోన్ (గ్రామ ఖాతాలు, సర్కార్ డ్రై, సర్వే నెం. 240/1, కొత్తపేట రాఘవేంద్రస్వామిగుడి వీధి, ఇంటి డోర్ నెం: 9-146/3, అసెస్‌మెంట్ నెం. 1125007373 మరియు ఇంటి డోర్ నెం: 9-146/4, అసెస్‌మెంట్ నెం. 1125007379. **హద్దులు: తూర్పు:** శ్రీరాములు గారి ఇల్లు, **పడమర:** శ్రీరాములు గారి ఇల్లు, **ఉత్తరం:** రాస్తా (రోడ్డు), **దక్షిణం:** సోమన్న గౌడ్ మరియు రంగడు గారి ఇళ్ళు. ఈ స్థలం ఉత్తర వైపు తూర్పు-పడమర 9 1/2 గజాలు, దక్షిణ వైపు తూర్పు-పడమర 9 గజాలు, ఉత్తరం-దక్షిణం రెండు వైపులా 14 గజాలు కొలతలతో, మొత్తం విస్తీర్ణం 129.5 చదరపు గజాలు. ఈ స్థలంలో నిర్మించిన ఆర్‌సిసి భవనం, ఉత్తర వైపు తూర్పు-పడమర 28 1/2 అడుగులు, దక్షిణ వైపు తూర్పు-పడమర 27 అడుగులు, ఉత్తరం-దక్షిణం రెండు వైపులా 42 అడుగులు కొలతలతో, మొత్తం విస్తీర్ణం 1165.5 చదరపు అడుగులు. ఇందులో ఉన్న అన్ని అమరికలు మరియు స్థలానికి అనుబంధమైన అన్ని హక్కులు కూడా ఉన్నాయి. (ఈ ఆస్తి డోన్ ఎస్.ఆర్.ఓ యొక్క డాక్యుమెంట్ నెం.4451/2021కి అనుగుణంగా ఉంది). **తెలిసిన ఇతర భారములు: ఏమీ లేవు.**

అగ్రిమెంట్ నెం.	ఆస్తి యొక్క రిజర్వు ధర	ఇ.ఎం.డి మొత్తం	ఇ.ఎం.డి చెల్లించు విధానం	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేది	ఇ.ఎం.డి చెల్లించు తేది	ఆస్తి తనఖీ చేయు తేది
KURN4TF2106260006	రూ. 24,61,600/- (అక్షరాలా ఇరవై నాలుగు లక్షల అరవై ఒక్క వేల ఆరు వందల రూపాయలు మాత్రమే)	రూ. 2,46,160/- (అక్షరాలా రెండు లక్షల నలభై ఆరు వేల నూట అరవై రూపాయలు మాత్రమే)	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట డిడి రూపంలో చెల్లించగలరు.	రూ. 10,000/-	27.03.2026	26.03.2026	25.03.2026

ఆసక్తిగల బిడ్డర్‌లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఈ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి. **మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి శ్రీ గౌరవ్ నంబూదిరి, మొబైల్ నెం. 9833922941, శ్రీ గౌరవ్ నంబూదిరి <gaurav.n@samil.in>** మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, శ్రీ జి. రఘునాథ్ రెడ్డి, సెల్: 7995070891,** నందు సంప్రదించగలరు. మరే ఇతర ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ **"శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్"** యొక్క వెబ్‌సైట్ **https://eauctions.Samil.in/home** పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ **(https://eauctions.Samil.in/home)** ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింక్ **https://www.shriramfinance.in/auction** ను చూడండి.

గమనిక : "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి, చెన్నై వారి ఉత్తర్వుల ప్రకారం 'శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పుననుసరించి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.

ప్రదేశం : కర్నూలు, తేది: 21.02.2026. సం/- (అధీకృత అధికారి)

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. Website:https://www.shriramfinance.in./auction
జోనల్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం: 50-760-114ఎ, 3వ అంతస్తు, శాంసంగ్ ప్లాజా పైన, గాయత్రి ఎస్టేట్, గుత్తి రోడ్డు, కర్నూలు జిల్లా - 518002.
బ్రాంచ్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం: 40-384, ఫ్లాట్ నెం. 28 టూ 36, 2వ అంతస్తు, యుకాన్ ప్లాజా, పార్క్ రోడ్డు, కర్నూలు-518001.

బి. సుగుణమ్మ గారికి చెందిన స్థిరాస్తుల వేలం అమ్మకపు నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ లోని రూల్ 9(1) ప్రకారం జారీ చేయబడినది. గతంలో **20.01.2026** తేదీన జారీ చేసిన 30 రోజుల విక్రయ ఉద్దేశిత నోటీసు గడువు ముగిసిన తర్వాత జారీ చేయబడినది. చట్టం 54/2002 లోని ఆర్/డబ్ల్యూ 8(6) లోని సెక్షన్ 13(8) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం మీరు మీ రుణ విముక్తి హక్కు వినియోగించుకోవడంలో విఫలమైనందున, ఈ-వేలం విక్రయ నోటీసు జారీ చేయబడింది. దీని ద్వారా ఋణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారులు/సహ-దరఖాస్తుదారులు/సహ-ఋణగ్రహీతలకు సమాచారం అందించడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీత/హామీదారు మరియు తనఖాదారులకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటర్ వద్ద తాకట్టు/ఛార్జ్ చేయబడిన ఈ క్రింద వివరించిన స్థిరాస్తులు, 'ఎక్కడ ఏది ఎలా ఉన్నది అది', "ఎలా ఉన్నది అలానే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో ఆ ప్రాతిపదికన" అనే పద్ధతిలో **ది. 27.03.2026** తేదీన **ఉదయం 11.00 నుండి మధ్యాహ్నం 01.00 గంటల** వరకు విక్రయించబడతాయి. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క మిగతా బకాయిని రాబట్టుకొనుటకు **ది. 21.05.2024** నాటికి **రూ. 52,47,613/-** మరియు **ది. 22.05.2024** నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర రుసుముల వసూలు కోసం ఈ విక్రయం జరుగుతోంది. దీనికి సంబంధించి **SARFAESI** చట్టంలోని సెక్షన్ 13(2) కింద **ది. 22.08.2022** తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయబడినది. క్రింద పేర్కొన్న ఋణగ్రహీత/హామీదారులు

అగ్రిమెంట్ నెం. **KURN2TF2209260011**

ఋణగ్రహీత/హామీదారు(ల) పేర్లు మరియు చిరునామా: 1. ఎన్.ఎ. సురేశ్, తండ్రి: నల్లమల అబ్రహాం, హెచ్. నెం: 26-541ఎ, విశ్వాసపురం, నంద్యాల, పిన్ కోడ్: 518501. **2. బైళ్ల సుగుణమ్మ,** భర్త: ఎన్.ఎ. సురేశ్, హెచ్ నెం: 26-541ఎ, విశ్వాసపురం, నంద్యాల, పిన్ కోడ్: 518501. **3. ఎం. రవి,** తండ్రి: ఎం. సాంసన్, హెచ్.నెం: 30-163ఎ, గోపాల్ నగర్, నంద్యాల, పిన్ కోడ్: 518501.

స్థిరాస్తి వివరణ: (బి. సుగుణమ్మ గారికి చెందిన ఆస్తి): నంద్యాల జిల్లా (పూర్వం కర్నూలు జిల్లా), నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల సబ్ జిల్లా, నంద్యాల మున్సిపాలిటీ, వీధి నెం. 26, సర్వే నెం. 643/2 లో మొత్తం విస్తీర్ణం 246.622 చదరపు గజాల స్థలంలో ఉన్న ఇల్లు, డోర్ నెం. 26/541, అసెస్‌మెంట్ నెం. 1017013004, గ్రామం: మూలసాగరం ఏరియా, విబిడబ్ల్యూ అను పురము. **హద్దులు: తూర్పు:** రోడ్డు, **పడమర:** ఎం. ఏ. కర్ణిలమ్మ గారి ఇల్లు, **ఉత్తరం:** రూతమ్మ గారి ఇల్లు, **దక్షిణం:** ఎస్. సమేలు గారి ఇల్లు. ఈ స్థలం తూర్పు నుండి పడమర 71.6 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం 31 అడుగులు, మొత్తం విస్తీర్ణం 246.622 చదరపు గజాలు. ఇందులోని ఇల్లు, తూర్పు నుండి పడమర 22 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం 23 అడుగులు, మొత్తం 506 చదరపు అడుగుల విస్తీర్ణంతో ఉంది. ఇంటి డోర్ నెం. 26/541 తో కలిపి, అన్ని డోర్, డోర్ ఫ్రేమ్స్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్ మరియు అమరికలు మొదలగునవి. (ఈ ఆస్తి నంద్యాల ఎస్.ఆర్.ఓ యొక్క డాక్యుమెంట్ నెం.18175/2022కి అనుగుణంగా ఉంది). **తెలిసిన ఇతర భారములు: ఏమీ లేవు.**

అగ్రిమెంట్ నెం.	ఆస్తి యొక్క రిజర్వు ధర	ఇ.ఎం.డి మొత్తం	ఇ.ఎం.డి చెల్లించు విధానం	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేది	ఇ.ఎం.డి చెల్లించు తేది	ఆస్తి తనఖీ చేయు తేది
KURN2TF2209260011	రూ. 29,60,000/- (అక్షరాలా ఇరవై తొమ్మిది లక్షల అరవై వేల రూపాయలు మాత్రమే)	రూ. 2,96,000/- (అక్షరాలా రెండు లక్షల తొంభై ఆరు వేల రూపాయలు మాత్రమే)	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట డిడి రూపంలో చెల్లించగలరు.	రూ. 10,000/-	27.03.2026	26.03.2026	25.03.2026

ఆసక్తిగల బిడ్డర్‌లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఈ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి. **మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి శ్రీ గౌరవ్ నంబూదిరి, మొబైల్ నెం. 9833922941, శ్రీ గౌరవ్ నంబూదిరి <gaurav.n@samil.in>** మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, శ్రీ జి. రఘునాథ్ రెడ్డి, సెల్: 7995070891,** నందు సంప్రదించగలరు. మరే ఇతర ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ **"శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్"** యొక్క వెబ్‌సైట్ **https://eauctions.Samil.in/home** పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ **(https://eauctions.Samil.in/home)** ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింక్ **https://www.shriramfinance.in/auction** ను చూడండి.

గమనిక : "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి, చెన్నై వారి ఉత్తర్వుల ప్రకారం 'శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పుననుసరించి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.

ప్రదేశం : కర్నూలు, తేది: 21.02.2026. సం/- (అధీకృత అధికారి)

EENADU Classifieds

కడపజిల్లా వేంపల్లె లోని ప్రముఖ హైస్కూల్‌లో పనిచేయుటకు టీచర్స్, ఆయమ్మ, సెక్యూరిటీ గార్డ్, ఫ్లోర్ ఇన్‌ఛార్జి, కేర్‌టేకర్లు కావలెను. భోజనం, వసతి కల్పించబడును. సం॥: 73968 79051, 95024 85242.

BUSINESS SERVICES

BUSINESS OFFER

బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెని 73821 14647.

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్లలాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర:9399955545.

HOUSE FOR SALE

కర్నూలు సిటిలో పెద్దమార్కెట్ దగ్గర ఖండేరి వీధిలో ఇల్లు అమ్మకానికి గలదు సంప్ర: 70138 30072, 99667 91677.

కర్నూలు- జొహరాపురం హౌసింగ్ బోర్డునందు 2.75 సెంట్లు గల ఇల్లు అమ్మకమునకు కలదు. సంప్రదించు ఫోన్ నెంబర్: 91770 17495.

LAND FOR SALE

Farm Land 3.2 Acres, 180 Feet NH Road facing, Near Panyam for Sale. Suitable for Commercial Purposes. Cont: 90141 82888.

సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా - 15 ఎకరాల కొబ్బరి తోట, 2 బోర్లు, డ్రిప్, NH-16 కి దగ్గరలో, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సంప్రదించవలసిన కాంటాక్ట్ నెంబర్: 97043 22999, 73372 28262.

జూపాడుబంగ్లా మండలము పారుమంచాల గ్రామంలో 3 ఎకరాల నల్లరేగడి పొలము అమ్మకమునకు కలదు. కొనదలచిన వారు సంప్ర: 89191 71764, 81068 38747.

కోడుమూరు దగ్గరలో 5 1/2 ఎకరాలు పొలం అమ్మబడును సంప్రదించండి. Cell No: 99859 99731.

PLOT FOR SALE

133 Sq.yds కేవలం 1,00,000/- మాత్రమే. వినుకొండ పల్నాడు జిల్లా లిమిటెడ్ ఆఫర్. ఫోన్: 99127 54545.

SHOP FOR SALE

కర్నూలు కొత్త బస్టాండ్ సమీపమున త్రిగుణ క్లాక్స్ ఇన్ హోటల్ ప్రక్కన BV రీజెండ్ ప్లాజా అపార్ట్‌మెంటులో గ్రౌండ్‌ఫ్లోర్ షాపులు 1646 Sft అమ్మకానికి కలవు. ప్రస్తుతం 65వేలు బాడుగ వస్తుంది సంప్ర: 95818 27461, 99080 71153.

LEASE/ RENT

నంద్యాల గాంధీచౌక్ దగ్గరలో (ఓల్డ్ నెరవాటి హాస్పిటల్) 9000 Sft గల G+2 కమర్షియల్ స్పేస్ & పార్కింగ్ సౌకర్యంతో లీజుకు కలదు. ✆ 98660 26821.

TO LET

COMMERCIAL

Shop Available for Rent, Opp. New Busstand, Nr. Ganesh Temple Kurnool, Brokers are not allowed. Contact: 94900 81533.

JOBS

WE ARE HIRING
- WAREHOUSE MANAGER -1 — 5 years experience
- MARKETING MANAGER -1 — 5 years experience
- DATA OPERATOR -1 — 1 to 2 years experience
- SALES EXECUTIVE -1 — 3 to 5 years experience

Candidates Experience in Tyres Sales

NAVATA AUTOMOTIVES
NH-7, Near Venkanna Baavi, Dinnedevarapadu Village, Kurnool.
✆ 9246494959

Wanted Staff Nurses, Experienced Cathlab Scrub Nurses, Marketing Executives, Pharmacists, Sri Vijaya Durga Cardiac Centre, Gayathri Estates, Kurnool. ✆ 95029 23838, 86986 05193.

ప్రొద్దుటూరు శ్రీ వాసవి పారామెడికల్ కాలేజి నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Qua: డిగ్రీ సెల్: 83410 41767, 98858 37730.

సిమెంట్ కంపెనీల యందు సెక్యూరిటీ గార్డుగా పనిచేయుటకు వ్యక్తులు కావలెను జీతం 18వేలు, 22వేలు, 25వేలు, 28వేలు మాజీ సైనికులకు 30వేలు ✆ 90521 24024, 94943 64596.

విజయవాడ అన్నదానంలో శాకాహార వంటచేయుటకు అనుభవంగల వంటమేస్త్రీ కావలెను. హిందువులు మాత్రమే. వంటసమయం: 5AM to 7PM ✆91004 27894

కర్నూలులో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం & ఇన్సెంటివ్స్ అనుభవం అవసరం లేదు ✆70937 58799.

ప్రముఖ కొరియర్ సంస్థ DTDC కర్నూలు బ్రాంచిలలో పనిచేయుటకు ఇంటర్/ డిగ్రీ చదివి కంప్యూటర్ నాలెడ్జి ఉన్న స్త్రీలు కావలెను. పూర్తి బయోడేటాతో సంప్ర: గౌరిగోపాల్ హాస్పిటల్ 99890 19919, 80088 25428.

కర్నూలు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 25000+ (పెట్రోలు అలెవెన్స్ +ఇన్సెంటివ్స్) కలదు. ✆ 99662 71155, 92467 88755.

హైదరాబాదులోని మాహోటల్ అవుట్‌లెట్స్‌లో కౌంటర్‌కం క్యాషియర్గా పనిచేయుటకు నమ్మకం గల అమ్మాయిలు, అబ్బాయిలు కావలెను. Ql. SSC, వయస్సు 25 సం॥ లోపు భోజనం మరియు వసతి కల్పించబడును. జీతం 10,000 సంప్ర: 98850 60236.

హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే మొదటినెల 5వేలు కమీషన్. వర్కర్స్ జీ: 15K, ఫ్రీవసతి, ఫుడ్. 81215 41212.

MARKETING/ SALES

Medical Equip Sales & Service rep, Any deg salary 15000+ allowance field travel. Fresher and exp. Ph: 94443 43595.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/ 3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

ఆరోగ్యమే మహాభాగ్యం

HEALTH & CARE

GYNAECOLOGY

డా॥ కె.అరవింద, MBBS, DNB, OBG గర్భిణి మరియు స్త్రీ వ్యాధి నిపుణురాలు, 2PM to 5PM & 5PM-9PM, శ్రీ సాయిచంద్ర క్లినిక్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. ✆ 88970 87874.

PHYSICIAN

డా॥G.కుశల్‌ప్రసాద్, M.D., Gen., ఫిజీషియన్ & డయాబెటాలజిస్ట్, సత్యనారాయణ స్వామి గుడి వెనుక, గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. ✆99669 25324.

డా॥కె.చంద్రమౌళిరెడ్డి, Gen. Med., IDCCM, జనరల్ ఫిజీషియన్, ఫెలో ఇన్ క్రిటికల్‌కేర్ యూనిట్, శ్రీసాయిచంద్ర క్లినిక్, విజయదుర్గ కార్డియాక్‌లైన్, గాయత్రి ఎస్టేట్, కర్నూలు. ✆88970 87874.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నంద్యాల

• నంద్యాల • నందికొట్కూరు • శ్రీశైలం • పాణ్యం

లింగ నిర్ధారణ చేస్తే చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో విశ్వనాథ్

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: లింగ నిర్ధారణ చట్ట ప్రకారం అర్హులైన వైద్యులు మాత్రమే స్కానింగ్ కేంద్రాలను నిర్వహించాలని నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ పేర్కొన్నారు. సమాజానికి ఆరోగ్యకరమైన బిడ్డ అవసరమన్నారు. మగ, ఆడ బిడ్డ అని స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు చెబితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆర్డీవో కార్యాలయంలో శనివారం పీసీ, పీఎన్‌డీటీ చట్టంపై సమావేశం నిర్వహించారు. డివిజన్ పరిధిలోని అన్ని స్కానింగ్ సెంటర్లపై స్టింగ్ ఆపరేషన్లు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో డా.సుదర్శన్‌బాబు, మెంటర్లు డా.లలితకుమారి, డా.అనూష, డా.జ్ఞానేశ్వరి, పామన్న, విజయభాను, ఎస్ఐ నాగేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పురపాలక సంఘం అభివృద్ధికి కృషి

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆత్మకూరు పురపాలక సంఘం అభివృద్ధికి నిధులు కేటాయించినట్లు పనులు చేపడుతున్నట్లు ఛైర్‌పర్సన్ డాక్టర్ మారూఫ్ ఆసియా స్పష్టం చేశారు. శనివారం ఛైర్‌పర్సన్ అధ్యక్షతన కమిషనరు అవుకు ఓబులేసు నిర్వహించారు. కౌన్సిల్ సమావేశంలో 14 అంశాలను ప్రవేశపెట్టగా సభ్యులు అన్నింటిని ఆమోదించారు.

సమావేశంలో పాల్గొన్న ఛైర్‌పర్సన్ మారూఫ్ ఆసియా

వీధి దీపాల మరమ్మతులు, ఆక్రమణలు, పురపాలక వేలం పాటలకు సంబంధించిన అంశాలను ఆమోదించారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ ఆసియా మాట్లాడుతూ వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కౌన్సిల్‌లో ఆమోదించిన నిధులను సకాలంలో వినియోగించి ప్రజలకు వసతులు కల్పించాలని కోరారు. గత నెలలో కౌన్సిల్ సమావేశం ఎందుకు నిర్వహించలేదంటూ కౌన్సిలరు సుల్తాన్ అధికారులను ప్రశ్నించారు. ఈ సమావేశంలో కోఆప్షన్ సభ్యులు ఎం.ఎ.రషీదు, వైస్ ఛైర్మన్ రాజగోపాల్, కౌన్సిలర్లు గౌస్‌ఆజం, విజయ్‌చౌదరి, లక్ష్మమ్మ, హరి, ఏఈ షాహీర్‌బాష పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై స్వచ్ఛ పోటీ

◆ ఆత్మకూరు పురపాలికలో ప్రత్యేక చర్యలు

సేంద్రియ ఎరువు తయారు చేస్తున్న సిబ్బంది

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణాలు, పురపాలక సంఘాల్లో పారిశుద్ధ్యం మెరుగుపర్చడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. నిర్దేశించిన అంశాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పురపాలక సంఘాలకు ర్యాంకులు ప్రకటిస్తారు. ర్యాంకుల ఆధారంగా అభివృద్ధి నిధులను కేటాయించి మౌలిక వసతులు కల్పించనున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే జనవరి నుంచి ప్రారంభించారు. పారిశుద్ధ్యం, పట్టణ సుందరీకరణ, ఇంటింటి చెత్త సేకరణ, తడి పొడి చెత్తను వేరు చేయటం, వ్యర్థాల నుంచి ఎరువు తయారు చేసే అంశాలను పరిశీలిస్తున్నారు.

అంశాల మార్కులు

విజిబుల్ క్లీనింగ్	1500
తడిపొడి చెత్త సేకరణ	1500
ఇంటింటి చెత్త సేకరణ, తరలింపు	1000
సిటిజన్ ఫీడ్ బ్యాక్	1000

సర్వే తీరిలా:

విజిబుల్ క్లీనింగ్: పట్టణంలోని ప్రధాన రహదారులు చూడటానికి పరిశుభ్రంగా ఉంచాలి. వ్యర్థాలు, చెత్తాచెదారం రహదారులపై వేయకుండా హోటళ్లు, దుకాణాలు, పూల అంగళ్లు, బేకరీలు, వ్యాపార సముదాయాలకు నోటీసులు అందజేస్తున్నారు.

ఇంటింటి చెత్త సేకరణ: పురపాలక సంఘంలో 32 తోపుడు బండ్ల ద్వారా ఇంటింటి చెత్త సేకరిస్తున్నారు. సేకరించిన చెత్తను ఖాళీ ప్రదేశాల్లో వేయకుండా నూతనంగా తీసుకవచ్చిన నాలుగు ట్రాక్టర్ల ద్వారా డంపు యార్డుకు తరలిస్తూ పరిశుభ్రంగా ఉండేలా చూస్తున్నారు. చెత్త డిబ్బాలు స్వచ్ఛ సర్వేక్షణ్ నిబంధనల ప్రకారం 24 గంటల్లోగా డంపుయార్డుకు తరలిస్తున్నారు.

తడిపొడి చెత్త సేకరణ: ఇళ్లల్లో నుంచి వెలువడే తడి, పొడి చెత్తను వేరు చేయటానికి మూడు రంగుల డబ్బాలను పంపిణీ చేశారు. ఈ వ్యర్థాలను తోపుడుబండిలో ఉంచిన మూడు రకాల డబ్బాల్లో నిల్వ చేసుకుని కార్మికులు తరలిస్తున్నారు.

ఘన వ్యర్థాల నిర్వహణ: పట్టణంలో రోజూ వెలువడుతున్న తడి వ్యర్థాలను విద్యుత్తుశాఖ కార్యాలయం పక్కన ఉన్న ఖాళీ స్థలంలో నిల్వ చేస్తున్నారు. ఈ వ్యర్థాల నుంచి ఎరువు తయారు చేస్తున్నారు. ఈ విధానంలో తడి చెత్త ఎక్కడపడితే అక్కడ వేయకుండా పురపాలికలో సేకరిస్తున్నారు.

ప్లాస్టిక్ నిషేధం: పురపాలక సంఘంలో ప్లాస్టిక్ కవర్ల వినియోగం, విక్రయం నిషేధం. ప్లాస్టిక్ విక్రయ దుకాణాలు, హోటళ్లు, పూల అంగళ్లలో తనిఖీలు చేసి 20 మైక్రాన్ల కంటే తక్కువ ఉన్న కవర్లు వినియోగించకుండా నిషేధించారు.

పూర్తిస్థాయిలో సిద్ధం

- అవుకు ఓబులేసు, కమిషనరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ సర్వేక్షణ్‌లో సూచించిన విధివిధానాలు అమలు చేస్తున్నాం. ఇంటింటి చెత్త సేకరణ, తరలింపు, తడిపొడి చెత్తను వేరు చేయటం, వ్యర్థాల నుంచి ఎరువు తయారు చేస్తున్నాం. హోటళ్లు, దుకాణాలు, వ్యాపార సముదాయాల నుంచి వెలువడే చెత్త, వ్యర్థాలు రోడ్డుపై వేస్తే జరిమానా విధిస్తున్నాం. స్వచ్ఛ సర్వేక్షణ్ అంశాలకు అన్నిరకాలుగా సిద్ధమవుతున్నాం.

సస్య రక్షణపై అవగాహన అవసరం

పాణ్యం గ్రామీణం, గడివేముల, న్యూస్‌టుడే: మామిడిలో యాజమాన్య పద్ధతులపై రైతులు అవగాహన పెంచుకుని వాటిని పాటించాలని మహానంది వ్యవసాయ కళాశాల ప్రిన్సిపల్ శ్యామ్‌సుందర్ నాయక్ అన్నారు. శనివారం గని, పాణ్యంలోని మామిడి తోటలను పరిశీలించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మామిడి కాయలకు రక్షణ కవర్లు తొడగాలని, ఉద్యానవన శాఖ రాయితీపై కవర్లు అందిస్తున్నట్లు చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) నందికొట్కూరు : 94403 61729, ఆత్మకూరు : 90143 09024, నంద్యాల : 98853 28120

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: పాత బస్టాండు నుంచి దుద్యాల వెళ్లే మార్గంలో పైపులైను మరమ్మతుల కోసం గుంత తవ్వారు. గుంత రహదారి పక్కనే ఉండటంతో ప్రమాదం జరిగే అవకాశం ఉంది. **-సతీష్, స్థానికుడు.** ✓: లీకేజీ గుంతను పూడ్చివేయిస్తాం.

?: ఇస్లాంపేటలో పెద్ద కమేళా వీధి వెళ్లే మార్గంలో పైపులైను ఉండి వృథాగా పోతుంది. **-షాహీర్‌బాషా, పురపాలక ఏఈ.** ?: కాల్వలో వ్యర్థాలు పేరుకుపోయాయి. **-ఖాజా, స్థానికుడు.** ✓: కాల్వలో వ్యర్థాలు, పూడిక తొలగిస్తాం. **-జీవన్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టరు.**

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని బైర్మల్ వీధిలో దోమల బెడద అధికంగా ఉంది. **-శేఖర్ స్థానికుడు.** ?: పట్టణంలోని చాంద్‌బాడలో కుక్కల బెడద ఎక్కువైంది. **-జమాల్, స్థానికుడు.** ?: నంద్యాల పట్టణంలోని షిర్డీ నగర్‌లో, రంగారాజు వీధిలో వీధి కుక్కల బెడద అధికమైంది. **-కిరణ్, లక్ష్మి, స్థానికులు** ✓: సిబ్బందిని పంపి కుక్కలు శుభ్రం చేయిస్తాం. స్ప్రేయింగ్, ఫాగింగ్ చేయిస్తాం. కుక్కలను పట్టించి సమస్య పరిష్కరిస్తాం. **-లక్ష్మీనారాయణ శర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్.**

ర్యాలీలో పాల్గొన్న అధికారులు, పాఠశాల విద్యార్థులు

పరిశుభ్రత మనందరి బాధ్యత

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణ పరిశుభ్రత మనందరి బాధ్యత అని పురపాలక కమిషనర్ బండి శేషన్న, మెప్మా పీడీ వెంకటదాస్ పేర్కొన్నారు. పట్టణంలోని లలితానగర్, ఎన్జీవోస్ కాలనీలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జీరో వేస్ట్ లిట్టర్ గవర్నెన్స్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డీఈలు నాగభూషణరెడ్డి,పవన్‌కుమార్,రసూల్,శానిటరీ అధికారులు మురళీధర్, లక్ష్మీనారాయణ శర్మ, శివప్రసాద్‌రెడ్డి, సీఎంఎం విజయభాస్కర్‌రెడ్డి, బాబావలి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డా.పి.హుసేన్‌బాషా అన్నారు. కళాశాలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ డా.యం.బుచ్చయ్య, డా.వై.కిరణ్‌కుమార్, ఇందిరా ప్రియదర్శిని, షాహిదా, మీనాక్షి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని డిప్యూటీ ఎంపీడీవో పురుషోత్తం అన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని జీసీపాలెం గ్రామంలో కార్యక్రమం నిర్వహించారు.

ఆదమరిస్తే వాగులోకే..

మండలంలోని కొత్తపల్లె నుంచి భీమవరం వెళ్లే రహదారిలోని మద్దిలేరు వాగుపై నిర్మించిన వంతెనకు ఇరువైపులా రక్షణ గోడలు లేక వచ్చి పోయే వాహనాల చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. వంతెనపై వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు చోదకులు అప్రమత్తం లేకుంటే వాగులో పడిపోయే ప్రమాదం ఉంది. రైతులు, ప్రజలతో ఈ రహదారి రద్దీగా ఉంటుంది. వాహనం అదుపు తప్పి కిందపడితే ప్రాణాలు పోతాయని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. **-న్యూస్‌టుడే, నంద్యాల గ్రామీణం**

పడితే ప్రమాదమే..

నంద్యాల మండలంలోని మునగాల గ్రామం నుంచి పొలూరు గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలో ఇనుప విద్యుత్తు స్తంభం రోడ్డు పైకి ఒరిగి ప్రమాదకరంగా మారింది. గత కొన్ని రోజుల క్రితం వాహనం ఢీకొనడంతో రోడ్డుపైకి వాలింది. రాత్రి సమయంలో భారీ వాహనాలు స్తంభానికి తగులుకొని ప్రమాదాలు జరుగుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్తు స్తంభాన్ని తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

-న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

ఇలా ఉంటే రాకపోకలు ఎలా...

నందికొట్కూరు పురపాలక పరిధిలోని ఆత్మకూరు ప్రధాన రహదారిలో పడిన గోతిని కంపతో కప్పేశారు. రహదారిపై కంప వేయడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ రహదారిపై వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. గోతిని పూడ్చి చదును చేయాల్సిన ఇంజినీరింగ్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా నెల రోజులుగా అలాగే ఉందని స్థానికులు చెబుతున్నారు.

-న్యూస్‌టుడే, నందికొట్కూరు

అదుపు తప్పితే ఆపదే..

నంద్యాల నుంచి కర్నూల్‌కు వెళ్లే జాతీయ రహదారిపై నిత్యం వేగంగా వాహనాలు వెళ్తుంటాయి. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే రహదారిలో బలపనూరు మెట్ల సమీపంలో రోడ్డుకు రక్షణ గోడలు లేవు. ముందు వెళ్తున్న వాహనాలను అధిగమించే సమయంలో ఏమాత్రం వాహనాలు అదుపు తప్పినా.. ప్రాణాలకే ప్రమాదం. ఇలాంటి చోట రక్షణ గోడలు ఏర్పాటు చేయాలి.

-న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని మండల ప్రత్యేక అధికారి రాజు, ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు.

మిడుతూరు: గ్రామాలను స్వచ్ఛంగా ఉంచినప్పుడే స్వచ్ఛాంధ్ర కళ సాకారమవుతుందని మండల తెదేపా అధ్యక్షుడు కాతా రమేశ్ రెడ్డి, ఎంపీడీవో దశరథరామయ్య అన్నారు.

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని అల్లూరు జడ్పీ పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించారు.

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: దేవస్థానాల్లో లడ్డూ ప్రసాదాల తయారీకి ప్రైవేటు కంపెనీల ద్వారా నెయ్యి కొనుగోలు చేసే విధంగా ఉత్తర్వులు జారీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని నరేంద్రమోదీ విచార్ మంచ్ సౌత్ ఇండియా అధ్యక్షుడు ఎ.అరవింద్‌రెడ్డి డిమాండ్ చేశారు.

సంక్షిప్త సమాచారం

పాణ్యం గ్రామీణం: ఎస్ కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో దేవదాయశాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ పూజలు చేసినట్లు ఈవో రామకృష్ణ తెలిపారు.

ఆత్మకూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సీఐ మహేశ్వరరెడ్డి అన్నారు. తైక్వాండో పోటీల్లో బహుమతులు సాధించిన క్రీడాకారులను అభినందించారు.

వెలుగోడు, న్యూస్‌టుడే: చెస్ క్రీడ మేధాశక్తితో కూడుకున్నదని లిటిల్ ఏంజిల్స్ పాఠశాల కరస్పాండెంట్ ఇమ్మానియేల్ అన్నారు. వెలుగోడు పట్టణంలో చెస్ పోటీలు నిర్వహించారు.

గోస్పాడు: ఉన్నత పాఠశాల విద్యార్థులకు నంద్యాలకు చెందిన ఇన్నర్ వీల్ క్లబ్ సౌజన్యంతో అధ్యక్షురాలు మల్లేశ్వరి ఆధ్వర్యంలో తైక్వాండో పోటీలను రవితేజ నిర్వహించారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు వివేకానందరెడ్డి, కానిస్టేబుల్ అశోక్ పాల్గొని యూనిఫాం పంపిణీ చేశారు.

జూలేపల్లె(గోస్పాడు),న్యూస్‌టుడే: మండలంలోని జూలేపల్లెలో తితిదే హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సాయిబాబా దేవస్థానంలో కార్యక్రమాలు ఘనంగా ముగిశాయి.

పాడి పరిశ్రమకు ప్రోత్సాహం

నందికొట్కూరు, న్యూస్‌టుడే: పాడి పరిశ్రమను ప్రోత్సహించి అభివృద్ధి చేసే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం గోకులం షెడ్ల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తుందని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. జూపాడుబంగ్లా మండలం 80బన్నూరు

మినీ గోకులాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

గ్రామంలో పల్లెపండుగ 2.0 కింద రూ.2లక్షల వ్యయంతో నిర్మాణం చేసిన మినీ గోకులాన్ని ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. పాడి పరిశ్రమ వల్ల గ్రామాభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సాగునీటి సంగం ఛైర్మన్ పరమేశ్వరరెడ్డి, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పగిడ్యాల, న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్రకు అందరూ సహకరించాలని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. పగిడ్యాలలో శనివారం స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రభుత్వం మండలానికో స్వచ్ఛ రథం కేటాయించిందని తెలిపారు.

చెత్త సేకరించి సరకులు పంపిణీ

గడివేముల, న్యూస్‌టుడే: చెత్త సేకరించి వాటికి విలువైన నిత్యావసర సరకులు అందిస్తామని డిప్యూటీ ఎంపీడీవో మహిధర్‌రెడ్డి తెలిపారు. గడివేముల శనివారం స్వచ్ఛరథం వాహనాన్ని గ్రామసర్పంచి రమణమ్మ, సహకారసంఘం అధ్యక్షుడు దేశం సత్యనారాయణరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్వచ్ఛరథం గ్రామాల్లోని ఇంటింటికి వెళ్లి ఇనుము, అల్యూమినియమ్, ప్లాస్టిక్, పేపర్లు, కార్డుబోర్డులు సేకరిస్తుందని చెప్పారు. వాటికి విలువ గట్టి నిత్యావసర సరకులు అందిస్తామని పేర్కొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: శ్రీశైలం మండలంలోని ప్రైవేటు పాఠశాలలో ఒక్కటో తరగతిలో ఉచిత ప్రవేశాలకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు శ్రీశైలం మండల విద్యాశాఖ అధికారి కె.కలీముల్లా శనివారం తెలిపారు. మార్చి 10 వరకు మీ సేవలో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

మహానందీశునికి నిత్యకల్యాణసేవ

మహానంది, న్యూస్‌టుడే: మహానంది పుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యాన గంగా కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివార్లకు పండితులు నాగేశ్వరశర్మ వేదోక్తంగా నిత్యకల్యాణ సేవా పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శనివారం గణపతిపూజ, పుణ్యాహవాచనం, కంకణధారణ, కార్యక్రమాలను విశేషంగా జరిపారు.

నిత్య కల్యాణ సేవలో పండితులు

తాగునీటి సమస్య తీర్చండి

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: సున్నిపెంటలోని పలు ప్రాంతాల్లో పైపులైన్లు వేసి కనెక్షన్లు ఇవ్వలేదని తహసీల్దార్ కార్యాలయం ఎదుట పలు ప్రాంతాల మహిళలు శనివారం నిరసన తెలిపారు. వెస్ట్రన్ కాలనీలోని పాలిటెక్నికల్ కళాశాల, పాత సున్నిపెంట, మసీద్ సమీపంలో,

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మహిళలు

వాల్మీకి కాలనీ, తదితర ప్రాంతాల్లో పైపులు వేశారని వాటికి కనెక్షన్లు ఇవ్వడం లేదని ఆరోపించారు. తహసీల్దార్ శ్రీనివాసులు చొరవ తీసుకొని సమస్య పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. మహిళలు అంజలి, సౌభాగ్య, సులోచన, దేవి, మల్లేశ్వరి, రాజేశ్వరి, సుధా, ఆదిలక్ష్మి, రాధ తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతతో అద్భుత ఫలితాలు

మహానందిఫారం, (మహానంది), న్యూస్‌టుడే: రైతన్న చేపట్టే సాగుకు సాంకేతికత తోడైతే అద్భుత ఫలితాలు సాధ్యమని సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ దీప్తి పేర్కొన్నారు. మండలం మహానంది ఫారంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన పరిశోధనా స్థానం ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కడప జిల్లా అనంతరాజ్‌పేట ఉద్యాన కళాశాలకు చెందిన రావేప్ విద్యార్థులు వచ్చారు. రైతులతో కలిసి ఎలా సాగు చేయాలో వారికి మార్గదర్శనం చేశారు.

శ్రీశైలంలో గిరిజన సంక్షేమశాఖ మంత్రి

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామివార్ల దర్శనార్థం శనివారం రాత్రి గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి శ్రీశైలం చేరుకున్నారు.

మంత్రి సంధ్యారాణికి స్వాగతం పలుకుతున్న దేవస్థానం పర్యవేక్షకుడు శ్రీనివాసులు

భ్రమరాంబ అతిథిగృహం వద్ద ఆమెకు ఐటీడీఏ పీవో కె.వెంకట శివప్రసాద్, తహసీల్దార్ కె.వి. శ్రీనివాసులు, దేవస్థానం పర్యవేక్షకులు బి.శ్రీనివాసులు సాదర స్వాగతం పలికారు. మంత్రి ఆదివారం వేకువజామున మహామంగళ హారతి సేవలో పాల్గొని శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోనున్నారు.

స్వశక్తి.. మహిళా స్ఫూర్తి

☛ స్వయం ఉపాధితో రాణిస్తున్న యువతి

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: పేదరికం నుంచి బయటపడాలి.. సమాజంలో గౌరవంగా జీవించాలని నిర్ణయించుకున్న ఓ మహిళ పొదుపు బాట పట్టి, స్వయం సహాయ సంఘంలో చేరింది. క్రమం తప్పకుండా పొదుపు చేస్తూ భర్తకి, కుటుంబానికి చేదోడుగా నిలుస్తోంది మానస.

నంద్యాల పట్టణం బైరమల్ వీధికి చెందిన మానస పదో తరగతి వరకు చదువుకున్నారు. పదేళ్ల క్రితం కుట్టుపని నేర్చుకుని సొంతంగా కుట్టుమిషన్‌లను ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందుతున్నారు. గత ఏడేళ్లుగా పొదుపు సంఘంలో చేరి చిన్న, చిన్న రుణాలను తీసుకుంటూ భర్త శ్రీకాంత్ సహకారంతో ఫ్యాన్సీ దుకాణాన్ని నిర్వహిస్తున్నారు. వచ్చిన ఆదాయంతోనే పిల్లలను చదివిస్తున్నారు. ప్రస్తుతం రూ.2 లక్ష వరకు రుణాన్ని తీసుకొని వ్యాపారాన్ని విస్తరించారు. పండగ, పెళ్లిళ్ల సమయాల్లో కుట్టుపని ద్వారా వచ్చిన డబ్బుతో రుణాలను తీర్చుకుంటూ ఆదాయాన్ని పెంచుకుంటున్నారు.

కుటుంబానికి చేదోడుగా ఉంటూ: మానస

ప్రస్తుతం మహిళలు స్వశక్తితో ముందుకు సాగుతున్నారు. ఇంట్లో ఖాళీగా ఉండటం ఇష్టంలేక స్వయం ఉపాధి ద్వారా భర్తకి చేదోడుగా నిలవాలని, వివిధ పనులు చేస్తూ వచ్చే ఆదాయంతో కుటుంబాలను పోషిస్తున్న మహిళల గురించి తెలుసుకున్నాను. పట్టుదలతో కుట్టుపని నేర్చుకున్నాను. పొదుపులో రుణాలు తీసుకొని చిన్నపాటి దుకాణాన్ని నిర్వహిస్తున్నాను. ప్రతి ఒక్క మహిళ తమ స్వశక్తితో అభివృద్ధి చెందాలి. ప్రభుత్వ సహకారం అందిస్తే పది మందికి కుట్టుపని నేర్పించి ఉపాధి అందించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నాం.

ఘనంగా మాతృభాషా దినోత్సవం

నంద్యాల పట్టణం, నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: నంద్యాలలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. రోటరీ స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఏపీ గెజిటెడ్ అధికారుల జేఏసీ అధ్యక్షులు కేవీ. కృష్ణయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భాష అంటే కేవలం మాటలు కాదని అది ఒక జాతి అస్తిత్వం అన్నారు. కార్యక్రమంలో మాతృభాషా పరిరక్షణ సమితి కార్యదర్శి అన్నెం శ్రీనివాసరెడ్డి, రోటరీ విద్యా సంస్థల ఛైర్మన్ డీవీ.సుబ్బయ్య, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధి డా.చింతల మోహన్‌రావు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. రామకృష్ణ డిగ్రీ కళాశాలలో రామకృష్ణ విద్యా సంస్థల అధినేత డా.జి.రామకృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సాహితి స్రవంతి జిల్లా అధ్యక్షులు ఎం.శ్రీనివాసమూర్తి, ప్రిన్సిపల్ సుబ్బయ్య, డైరెక్టర్ ప్రగతి, తెలుగు విభాగం అధ్యాపకురాలు డా.లలితా సరస్వతి, మోహన్‌రావు, సత్యనారాయణ, మస్తాన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు

రైతు కేసీ చూడండి

◆ కాల్వలో నీరు నిలిచిపోవడంతో ఎండుతున్న పంటలు

నందికొట్కూరు, న్యూస్‌టుడే: నందికొట్కూరు నియోజకవర్గంలో వరప్రదాయిని అయిన కేసీ కాల్వ ఆయకట్టు అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. కాల్వ కింద మొక్కజొన్న, వేరుసెనగ, మినుము, కంది పంటలను సాగు చేసుకున్నారు. తుంగభద్ర డ్యామ్‌లో నీరు లేకపోవడంతో ప్రత్యామ్నాయంగా నియోజకవర్గంలోని మల్యాల హెచ్ఎన్ఎస్ఎస్, ముచ్చుమర్రి కేసీ ఎత్తిపోతల పథకాల నుంచి కర్నూలు-కడప కాల్వకు 1400 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఈనెల 13వ తేదీన నీటి విడుదలను నిలిపి వేయడంతో సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయి.

◆ నందికొట్కూరు నియోజకవర్గంలోని నందికొట్కూరు, పగిడ్యాల, జూపాడుబంగ్లా, పాములపాడు నాలుగు మండలాల్లో 90వేల హెక్టార్ల ఆయకట్టు భూమి ఉంది. వర్షాకాలంలో వరి, మొక్కజొన్న పంటలను సాగు చేసుకుని నూర్పిడి అనంతరం మొక్కజొన్న, వేరుసెనగ, మినుము, కంది రెండో పంటను సాగు చేసుకున్నారు. మొక్కజొన్న పంట పాలకంకి దశలో ఉంది. ఈ సమయంలో తడి ఉంటేనే గింజ పట్టి ఆవుటం వస్తుంది. ఈ పంటకు మరో రెండు తడుల నీరు అవసరం అవుతుంది. వేరుసెనగ, కంది, మినుము పంటలకు ఒక్క తడినీరు అవసరం అవుతుంది. నీరు అందక నోటికి వచ్చిన పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన పడుతున్నారు.

◆ మొక్కజొన్న పంట చివరి దశలో ఉండటం వల్ల ఎకరానికి రూ.20వేలు నుంచి రూ.30 వేలు వరకు వ్యయం చేశారు. కంది, మినుము, వేరుసెనగ పంటలకు రూ.15వేలు నుంచి రూ.20వేలు వరకు వ్యయం చేశారు. సకాలంలో నీరు ఇవ్వకపోతే సాగుకు అయ్యే వ్యయం అంతా వృథా అయి నష్టపోవాల్సి వస్తుందంటున్నారు. కంది పంట ప్రస్తుతం పూత, సట్ట పడుతుంది. ఈ సమయంలో నీరు ఇవ్వకపోతే అన్నదాతలకు ఇబ్బందులు తప్పవు.

ముచ్చుమర్రి గ్రామ సమీపాన కేసీ కాల్వలో అడుగంటిన నీరు

పది ఎకరాల్లో మొక్కజొన్న సాగు

- షరీఫ్, మల్యాల రైతు

పది ఎకరాల్లో మొక్కజొన్న పంటను కేసీ ఆయకట్టు కింద సాగు చేశాను. ప్రస్తుతం పాలకంకితో పంట పచ్చగా, ఏపుగా ఉంది. తొమ్మిది రోజులుగా కేసీకి నీటిని నిలిపివేశారు. ప్రస్తుతం ఎండలు అధికంగా ఉండటంతో పంట ఎండు బారుతోంది. భూమి నెర్రలిస్తుంది. ఈ సమయంలో పంటకు నీరు అవసరం. ఈ నీరు అందించకపోతే పంటలు ఎండుతాయి. ఎకరానికి రూ.25వేలు చొప్పున మొత్తం రూ.2.50లక్షలు పెట్టుబడి అయ్యింది. పంట చేతికి వస్తేనే పెట్టుబడికి చేసిన అప్పులు తీరుతాయి. కాల్వకు నీటిని విడుదల చేసి అన్నదాతలను ఆదుకోవాలి.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ భూములు, స్థలాలను ఆక్రమించి అక్రమంగా నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకొంటామని గ్రామీణ తహసీల్దారు శ్రీవాణి, గ్రామీణ సీఐ ఈశ్వరయ్యలు హెచ్చరించారు. మండలంలోని చాబోలు గ్రామ శివారులోని కేసీ కాలువకు చెందిన భూమిలో గ్రామానికి చెందిన కొంతమంది ఓ ప్రార్థనాలయాన్ని తాత్కాలికంగా నిర్మించారు. దీంతో చాబోలు గ్రామ రెవెన్యూ అధికారి వెంకట్రాముడు గ్రామీణ తహసీల్దారు శ్రీవాణికి ఫిర్యాదు చేశారు. ఆమె శుక్రవారం సర్వేయరుతో కొలతలు వేయించారు. ప్రభుత్వ భూమిలో ప్రార్థనాలయం కొంత భాగం ఉందని సర్వేయరు తేల్చడంతో దాన్ని తొలగించాలని నిర్వాహకులకు తహసీల్దారు సూచించారు. తొలగించకపోవడంతో ఆమె శనివారం గ్రామీణ పోలీసులకు సమాచారమిచ్చారు. సీఐ ఈశ్వరయ్య సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి వెళ్లి నిర్వాహకులతో చర్చించారు. తమకు కొద్ది రోజుల సమయం ఇస్తే తొలగిస్తామని.. ఇది తాత్కాలికమని పక్కనే ఓ ప్రైవేటు స్థలంలో శాశ్వతంగా నిర్మించుకుంటామని వారు తెలిపారు. ప్రభుత్వ భూమిని కబ్జాకు గురి కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని తొలగించాల్సిందేనని అధికారులు స్పష్టం చేశారు. దీంతో కొందరు స్థానికులు అడ్డం తిరిగారు. 'గ్రామంలో ప్రభుత్వ భూములను ఆక్రమించి అమ్ముకుంటున్నారు. వాటిపై చర్యలు తీసుకోండి. వాటిల్లో కూడా అక్రమ కట్టడాలు ఉన్నాయి. వాటిని కూల్చిన తరువాతనే మేము తొలగిస్తాం' అంటూ అధికారులతో కొందరు వాదనకు దిగారు. ప్రార్థనాలయ నిర్మాణంపై వివాదం జరుగుతుందని తెలిసి చాబోలు గ్రామానికి చెందిన వారితో పాటు వివిధ గ్రామాలకు చెందిన వారు ఎక్కువ సంఖ్యలో చేరుకోవడంతో ఏమి జరుగుతుందోనని కొద్దిగంటలపాటు ఉత్కంఠ పరిస్థితి నెలకొంది. ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని సూచించి అధికారులు వెళ్లిపోవడంతో వివాదం సద్దుమణిగింది.

శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించాలి

ధ్రువపత్రాలు అందుకుంటున్న విద్యార్థులు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాణించాలని ప్రభుత్వ బాలురోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవానంద్ అన్నారు. పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్ ఆధ్వర్యంలో మూడు రోజుల వర్క్‌షాప్ నిర్వహించారు. శిక్షణా శిబిరానికి 50 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. ప్రాజెక్ట్ ఇంఛార్జ్ శివప్రసాద్, స్టాఫ్ సెక్రటరీ మురళీకృష్ణ, మెంటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్యాటరీ దొంగల అరెస్టు

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆత్మకూరుతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో లారీలు, వాహనాలకు సంబంధించిన బ్యాటరీలు, విద్యుత్తు మోటార్ల తీగలు చోరీ చేసి విక్రయిస్తున్న దొంగలను శనివారం పోలీసులు అరెస్టు చేశారు. ఆత్మకూరు అర్బన్ సీఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆత్మకూరుకు చెందిన గణేష్, సంజమ్మ, నరసమ్మతో పాటు మరో మైనర్ బాలుడు ప్లాస్టిక్ కవర్లు, పాత సామాన్లు సేకరిస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆదాయం సరిపోక పోవటంతో లారీలు, జీపులు, భారీ వాహనాల బ్యాటరీలు దొంగతనం చేస్తున్నారు. ఆటోలో మార్కాపురం తీసుకుని వెళుతుండగా వెంబడించి అరెస్టు చేశామన్నారు. దొంగల నుంచి ఆటో, 8 బ్యాటరీలు, సీసీటీవీ, ఆరు లారీ కట్టలు, కాపర్ తీగలు స్వాధీనం చేసుకుని రిమాండుకు తరలించారు.

(c) eenadu

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తా

కోవెలకుంట్ల, బనగానపల్లి, న్యూస్‌టుడే: ఆసుపత్రిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. కోవెలకుంట్లలోని ప్రభుత్వ ఆసుపత్రిని మంత్రి శనివారం సందర్శించారు. ఆసుపత్రిలోని నూతన ఆపరేషన్ థియేటర్,

ఆపరేషన్ థియేటర్‌ను పరిశీలిస్తున్న మంత్రి బీసీ

క్యాజువాలిటీ వార్డును ప్రారంభించారు. రోగుల ఓపీ వివరాలు, ఆసుపత్రి పరిశుభ్రత, పారిశుద్ధ్య సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి పలు సమస్యలపై చర్చించారు. ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలు, వైద్య పరికరాల కొరత పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. బనగానపల్లి కొండపేటలో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణం పనులను మంత్రి బీసీ పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో చెత్తసేకరణకు ఉపయోగించే ఆరు ఈ-ఆటోలను ఆయన ప్రారంభించారు. ఇప్పటికే పట్టణంలో మొదటి దశలో భాగంగా రూ.30 కోట్లు వెచ్చించి భూగర్భ డ్రైనేజీ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో సతీష్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ ఎల్లమ్మ, అధికారులు పాల్గొన్నారు.

హోరాహోరీగా బండలాగుడు పోటీలు

వెంకటాంపల్లె (ప్యాపిలి), న్యూస్‌టుడే: బండలాగుడు పోటీలు గ్రామీణ సంస్కృతికి, ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి పేర్కొన్నారు. వెంకటాంపల్లె గ్రామంలో నిర్వహించిన బండలాగు పోటీలను ఆయన శనివారం ప్రారంభించారు. కర్నూలు, అనంతపురం జిల్లాల నుంచి 10 జతల ఎద్లు పాల్గొన్నాయని నిర్వాహకులు తెలిపారు. అనంతరం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండును పరిశీలించి పార్కింగ్, భద్రతా ఏర్పాట్లపై డిపో మేనేజర్‌తో చర్చించారు. ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు. అలాగే రాచర్ల గ్రామంలోని కంబగిరి స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మీనారాయణయాదవ్, టి.శ్రీనివాసులు, ఖాజాపీర్, మెట్టుపల్లె సుదర్శన్, నాగేంద్ర, రామ్మోహన్ యాదవ్, ప్రిన్సిపల్ మధు తదితరులు పాల్గొన్నారు.

బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కోట్ల

ఓటరు జాబితా తయారీపై కసరత్తు

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రి పట్టణంలోని తహసీల్దారు కార్యాలయంలో ఓటరు జాబితా తయారీపై శనివారం మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు విజయ్‌కుమార్, ఎంపీడీవో తాహీర్‌హుసేన్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి మండల స్థాయిలో ఓటరు జాబితాలను సులువుగా తయారు చేసేందుకు వీలుగా ఎలక్టోరల్ రోల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను (ఈఆర్ఎంఎస్) వినియోగించనున్నారన్నారు. ప్రక్రియ పూర్తైన తర్వాతే పంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంటుందన్నారు.

మంత్రి చొరవతో మౌలిక వసతులు

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి చొరవతో కోవెలకుంట్ల మేజర్ గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తున్నామని ఇన్‌ఛార్జి ఈవో (డిప్యూటీ ఎంపీడీవో) ప్రకాశ్‌నాయుడు అన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో వాక్ విత్ ఈవో కార్యక్రమం నిర్వహించారు. సరస్వతి ఆలయం వీధి, సత్యనారాయణస్వామి ఆలయం వీధి, గాంధీ నగర్ కాలనీల్లో ఈవో పర్యటించి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు.

?: సరస్వతి ఆలయం వీధిలో ఇళ్ల మధ్య ఖాళీ స్థలాలు ఇబ్బందిగా మారాయి. ముళ్లు నిండి, పిచ్చిమొక్కలు పెరిగి దోమల ఉద్ధృతి పెరిగింది. – లక్ష్మీదేవి, స్థానికురాలు.

?: గాంధీనగర్‌లోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు వద్ద విద్యుత్తు స్తంభాలు ఒరిగిపోయి కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. – సుబ్బరాయుడు, గాంధీనగర్.

స్థానికులతో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి ఈవో ప్రకాశ్‌నాయుడు

?: సత్యనారాయణస్వామి ఆలయం వీధిలో అపరిశుభ్రత కారణంగా రాత్రివేళ దోమల బెడద ఎక్కువై ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. – కిరణ్, కాలనీవాసి.

?: సత్యనారాయణస్వామి ఆలయం వీధి, సరస్వతీదేవి ఆలయం వీధి మధ్య ఉన్న వీధిలో మురుగు కాల్వలు రోడ్డుకు రెండువైపులా నిర్మించాలి. – సురేష్, స్థానికుడు.

?: ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రాంతంలో సీసీ రోడ్డు దెబ్బతిని గుంతలమయంగా మారింది. – నాగేంద్ర, గాంధీనగర్.

అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు
–ప్రకాశ్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఈవో

కోవెలకుంట్ల మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధిపై మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం. ఇప్పటికే పలు కాలనీల్లో అభివృద్ధి పనులు చేపట్టాం. ఇందిరమ్మ కాలనీలో రూ.40 లక్షలతో మురుగు కాల్వ, సీసీ రోడ్ల నిర్మాణ పనులు, ఇందిరా నగర్, ఎన్జీఓ కాలనీ, సంతపేట కాలనీలో రూ.60 లక్షల అంచనాతో మురుగు కాల్వ, సీసీ రోడ్డు పనులు, వెలగటూరు రోడ్డులో రూ.30 లక్షలతో మురుగు కాల్వ పనులు పూర్తిచేశాం. సత్యనారాయణస్వామి ఆలయం వీధి, సరస్వతి ఆలయం వీధిలో సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. గాంధీ నగర్ కాలనీలో మురుగు కాల్వలు, సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.కోటి నిధులు మంజూరు చర్యలు తీసుకున్నారు. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. ప్రతి సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం. దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తాం.

ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తే చర్యలు

గోవిందపల్లె (శిరివెళ్ల), న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తే సంబంధిత దుకాణ యజమానులపై చర్యలు తీసుకుంటామని డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసశర్మ శనివారం పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయన్నారు. అందులో భాగంగా ప్లాస్టిక్ విక్రయాలను నిలుపుదలకు చర్యలు తీసుకుంటున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఆళ్లగడ్డ: 8008 574916 డోన్ పట్టణం: 94408 57790 బనగానపల్లె: 80085 73763

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ?: కొత్త ఇందిరానగర్‌లోని పలు వీధుల్లో కాల్వల్లో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు సరిగా ప్రవహించడం లేదు. - శంకర్‌గౌడ్, కొత్త ఇందిరానగర్. ✓: వ్యర్థాలను తొలగించి పరిశుభ్రం చేస్తాం. - రంగన్న, ఇన్‌ఛార్జి శానిటరీ అధికారి.

?: సాయిబాబా వీధిలో సీసీ రహదారిపై గుంతలు ఏర్పడ్డాయి. వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. - లక్ష్మణ్, రైల్వే క్వార్టర్స్ ఏరియా. ✓: మరమ్మతులు చేయించేందుకు కృషి చేస్తాం. - సురేష్, మున్సిపల్ ఏఈ.

బనగానపల్లి (గ్రామీణం), న్యూస్‌టుడే: ?: నందివర్గం గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో దోమల ఉద్ధృతి ఎక్కువైంది. - రాజు, నందివర్గం. ✓: గ్రామంలో ఫాగింగ్ పనులు చేయిస్తాం. - నాగరాజు, ఎంపీడీవో, బనగానపల్లి.

కోవెలకుంట్ల (గ్రామీణం), న్యూస్‌టుడే: ?: బనగానపల్లి దారిలో చరణ్ హోటల్ సమీపంలో రహదారిపై మురుగు ప్రవహిస్తోంది. - గణేశ్, స్థానికుడు. ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - ప్రకాశ్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఈవో.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: గుంప్రమానుదిన్నెలో ఓవర్ హెడ్ ట్యాంకు శిథిలావస్థకు చేరింది. - జనార్దన్, స్థానికుడు. ✓: నూతన ట్యాంకు నిర్మాణానికి ఇప్పటికే ప్రతిపాదనలు పంపించాం. - రవిశంకర్, పంచాయతీ కార్యదర్శి.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

సర్వే నమోదు ప్రక్రియలో పాల్గొన్న కోటారాణి

డోన్ పట్టణం, డోన్, న్యూస్‌టుడే: ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం అందించే వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందాలని సహాయ కార్మికశాఖ అధికారిణి బి. కోటారాణి కార్మికులకు సూచించారు. పట్టణంలో భవన నిర్మాణ పనులు జరిగే ప్రదేశాలకు ఆమె వెళ్లి తాపీ పని కార్మికుల వివరాలను సేకరించేందుకు శనివారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికుల వద్ద నుంచి వారి ఫోన్, ఆధార్ వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని భవన నిర్మాణ రంగ కార్మికులు కార్మికశాఖ కార్యాలయానికి వచ్చి తమ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు.

చివరి దశలో అన్న క్యాంటీన్ పనులు

బనగానపల్లిలో త్వరలోనే అన్న క్యాంటీన్ అందుబాటులోకి రానుంది. ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో భవనం చివరి దశలో నిర్మాణంలో ఉంది. దాదాపు 90 శాతం పనులు పూర్తయ్యాయి. మరో నెల రోజుల్లో భవనం వినియోగంలోకి రానుంది. ఇది అందుబాటులోకి వస్తే పేదలకు రూ.5కే భోజనం అందుతుంది. పట్టణానికి వచ్చే ప్రజలకు, ఆసుపత్రికి వచ్చే రోగులకు, వారి సహాయకులకు క్యాంటీన్ ఆకలి తీర్చనుంది. – న్యూస్‌టుడే, బనగానపల్లి

నిర్వహణ లేక.. వినియోగించలేక

బేతంచెర్ల మున్సిపాలిటీలో పలు రకాల యంత్రాలు నిరుపయోగంగా మారాయి. మూడేళ్ల క్రితం సెప్టిక్ ట్యాంకు సుమారు రూ.20 లక్షలతో కొనుగోలు చేశారు. ఈ యంత్రాన్ని ప్రజా శౌచాలయాలు శుభ్రం చేసేందుకు వినియోగిస్తారు. బ్యాటరీ పనిచేయక పోవడం, నిర్వహణ కోసం డ్రైవరును ఏర్పాటు చేయకపోవడంతో నిరుపయోగంగా ఉంది. దీనికితోడు ఇంజిన్ మొరాయిస్తోంది. మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని నగర పంచాయతీ సిబ్బంది కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బేతంచెర్ల

అత్యవసరానికి నిత్యం అవస్థలు

డోన్ పట్టణంలోని కేవీఎస్ కాలనీలో ఉన్న ఎంపీపీ ప్రాథమిక పాఠశాలలో 80 మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారు. విద్యార్థుల సౌకర్యార్థం రూ.లక్షలు వెచ్చించి మరుగుదొడ్డి బ్లాక్‌ను నిర్మించారు. నిధులు పూర్తిస్థాయిలో మంజూరుకాక నిర్మాణం నిలిచి పోయింది. బండ పరుపు, బేసిన్లు ఇతర పనులు చేయాల్సి ఉంది. తలుపులు బిగించాల్సి ఉంది. దీంతో విద్యార్థులు అత్యవసరానికి అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి పనులు పూర్తి చేయాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, డోన్ పట్టణం

చురుగ్గా వంతెన నిర్మాణం

సంజామల మండలంలోని పేరుసోములలో పాతబస్టాండు నుంచి కొత్తబస్టాండుకు వెళ్లే మార్గమధ్యలో ఉన్న వాగులో వంతెన నిర్మాణం పనులు చురుగ్గా సాగుతున్నాయి. గతంలో వాగుకు వరదలు వచ్చినప్పుడు కొత్తబస్టాండుకు చేరుకునేందుకు విద్యార్థులతో పాటు గ్రామస్థులు ఇబ్బందులు పడ్డారు. విషయం మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి దృష్టికి వెళ్లడంతో ఆయన స్పందించి వంతెన నిర్మాణానికి రూ.18 లక్షలు, సిమెంట్ రహదారి నిర్మాణానికి రూ.16 లక్షలు మంజూరు చేయించారు. –న్యూస్‌టుడే, సంజామల

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

బేతంచెర్ల: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎస్టీయూ నాయకులు

డోన్ పట్టణం, డోన్, బేతంచెర్ల, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని ఎస్టీయూ మండలశాఖ అధ్యక్షుడు రామమోహన్, సీనియర్ నాయకులు శ్రీనివాసులు, శ్రీనివాసకుమార్ తదితరులు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. శనివారం డోన్, బేతంచెర్ల, మల్లెంపల్లెలో ఈ నెల 25న చేపట్టే చలో విజయవాడ సమరభేరిని జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ప్రభుత్వం వెంటనే మధ్యంతర భృతిని ప్రకటించి పీఆర్సీ కమిషన్‌ను నియమించాలన్నారు.

పొలాల్లో విద్యుత్తు తీగల చోరీ

నేలంపాడు(చాగలమర్రి), న్యూస్‌టుడే: మండలంలోని నేలంపాడు గ్రామంలో పొలాల్లోని విద్యుత్తు తీగలను గుర్తు తెలియని దుండగులు చోరీ చేశారు. గ్రామానికి చెందిన 20 మంది రైతులకు చెందిన విద్యుత్తు తీగలను దుండగులు ఎత్తుకెళ్లారు. వీటి విలువ దాదాపు రూ.60 వేల దాకా విలువ ఉంటుందని రైతులు తెలిపారు.

సంజామల, న్యూస్‌టుడే: నొస్సం గ్రామంలో ఈ నెల 20వ తేదీ అర్ధరాత్రి తర్వాత పలు ఆలయాలతో పాటు దుకాణాల్లో గుర్తుతెలియని దుండగులు చోరీలకు పాల్పడుతున్నారు. సంజామల ఎస్సై రమణయ్య శనివారం గ్రామానికి చేరుకుని ఘటనపై విచారణ చేపట్టారు.

నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: అహోబిలంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, నేరాలకు పాల్పడితే వదిలే ప్రసక్తే లేదని డీఎస్పీ ప్రమోద్ హెచ్చరించారు. అహోబిలంలో శనివారం 50 మంది పోలీసులు ఇంటింటి సోదాలు చేపట్టారు. తనిఖీల్లో 284 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని 8 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. అక్రమ మద్యం, గంజాయి, నాటుసారా స్థావరాలపై నిఘా ఉంచి తనిఖీలు చేశామన్నారు.

ఆసుపత్రి ఉద్యోగి హల్‌చల్

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్లలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న ఓ ఉద్యోగి మద్యం తాగి విధులకు హాజరవుతూ తరచూ సిబ్బందిపై గొడవ పడుతూ ఇబ్బంది కలిగిస్తున్నాడు. మూడురోజుల కిందట మద్యం తాగి వచ్చి విధుల్లో ఉన్న ఓ నర్సుపై అసభ్యపదజాలంతో తిడుతూ హల్‌చల్ చేశాడు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యం

నల్లగట్ల(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించి వ్యాధుల బారినపడకుండా ఆరోగ్యకరంగా ఉండాలని యర్రగుంట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి మహమ్మద్‌ఫిరోజ్ సూచించారు. ఆళ్లగడ్డ మండలంలోని నల్లగట్ల గ్రామంలో జడ్పీ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి ఫిరోజ్

వైద్యాధికారి అవగాహన కల్పించారు. చిరుతిళ్లకు దూరంగా ఉండాలని తెలిపారు. జ్వరం బారిన పడితే తప్పనిసరిగా పీహెచ్‌సీల్లో వైద్యం చేయించుకోవాలన్నారు. శిబిరంలో 145 మంది విద్యార్థులు హాజరు కాగా, అవసరమైన వారికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఐజయ్య, సీహెచ్‌వో మమత, ఆశావర్కర్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు

అహోబిలంలో భద్రాచలం దీక్షాపరులు

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: అహోబిలం లక్ష్మీనృసింహ స్వామి ఆలయానికి తెలంగాణ రాష్ట్రం భద్రాచలం నుంచి భక్తులు తరలివచ్చారు. భద్రాచలంలోని అహోబిలం మఠం అర్చకుడు కృష్ణచైతన్య ఆధ్వర్యంలో 200 మంది నృసింహస్వామి దీక్షాపరులు, భక్తులు అహోబిలం చేరుకున్నారు. నవనృసింహ స్వామి క్షేత్రాలను దర్శించుకుని పీఠాధిపతి రంగనాథ యతీంద్ర మహాదేశికన్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.

ఆలయ ఆవరణలో భద్రాచలం నుంచి వచ్చిన భక్తులు

బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: అహోబిలం లక్ష్మీనృసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆహ్వానించారు. అమరావతిలోని డీజీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. నవనృసింహ క్షేత్రాలు కొలువైన అహోబిలంలో బ్రహ్మోత్సవాల విశిష్టతను వివరించి హాజరుకావాలని ఆహ్వానించారు.

డీజీపీ హరీష్‌కుమార్‌గుప్తాకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఎమ్మెల్యే అఖిలప్రియ

స్వచ్ఛతతోనే సమాజాభివృద్ధి

స్వచ్ఛతతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. శనివారం 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా పట్టణాలు, గ్రామాల్లో పలు కార్యక్రమాలు చేపట్టారు. పర్యావరణానికి హాని కలిగిస్తున్న ప్లాస్టిక్‌ను సంపూర్ణంగా నిలువరించాలని అవగాహన కల్పించారు. ఎక్కడ పడితే అక్కడ వేయకుండా పారిశుద్ధ్య సిబ్బందికి ఇచ్చి సహకరించాలని కోరారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ, ఆళ్లగడ్డ గ్రామీణం, డోన్, బేతంచెర్ల, కోవెలకుంట్ల, శిరివెళ్ల, కొలిమిగుండ్ల, సంజామల, బనగానపల్లి, బనగానిపల్లి గ్రామీణం, అవుకు.

ఆళ్లగడ్డ: కార్యక్రమంలో కమిషనర్, తహసీల్దారు తదితరులు

డోన్: ప్రాంతీయ ఆసుపత్రి ఆవరణలో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే కోట్ల

రాళ్లలోడు.. తగిలితే గోడు

■ యథేచ్ఛగా వ్యర్థాల తరలింపు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: అక్రమ రవాణాను అరికట్టడంలో అధికారులు విఫలమవుతున్నారు. దీంతో వాహన చోదకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. హెచ్‌కొట్టాల గ్రామ శివారులో విస్తారంగా రంగురాళ్లు ప్రకృతి సిద్ధంగా లభిస్తున్నాయి. తెల్లబండలను తీసే క్రమంలో వచ్చిన వృథా రాళ్లను పక్కన పడేస్తారు. వీటిని కంకర పరిశ్రమలకు తరలిస్తుంటారు. ఈ క్రమంలో అధిక లోడుతో వెళ్తున్న వాహనాలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాళ్లు ఎప్పుడు మీద పడతాయోనని భయాందోళనకు గురవుతున్నారు.

బేతంచెర్ల శివారులో అధిక లోడుతో వెళ్తున్న రాళ్ల ట్రాక్టరు

వాహనదారుల అవస్థలు

☛ హెచ్‌కొట్టాల, ఆర్ఎస్ రంగాపురం, అంబాపురం గ్రామ సమీపంలో ఉన్న కొండల్లోని రాళ్లను ఆర్ఎస్ రంగాపురం, చిన్నమల్కాపురం, డోన్ తదితర ప్రాంతాల్లో ఉన్న కంకర పరిశ్రమలకు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మార్గంలో తరలిస్తున్నారు. రోజుకు 30 పెద్ద పెద్ద టిప్పర్లు, ట్రాక్టర్లకు పైగా ఎలాంటి వేబిల్లులు లేకుండా అధిక లోడుతో వెళ్తున్నా పట్టించుకునే నాథుడే కరవయ్యారు.

☛ సాధారణంగా ట్రాక్టరుకు 4 టన్నులు మించి వేసుకోకూడదు. టిప్పరుకు 20 నుంచి 22 టన్నుల మేర వేసుకొని తరలించాల్సి ఉన్నా అధిక లోడుతో వెళ్తుండటంతో రాళ్లు రోడ్లపైన పడుతుండటంతో వాహనచోదకులకు ప్రమాదకరంగా మారింది. బేతంచెర్ల-డోన్ రహదారిపై రాళ్లు పడుతుండటంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.

పట్టించుకోని యంత్రాంగం

ఆర్ఎస్ రంగాపురం, డోన్, చిన్నమల్కాపురం గ్రామాల్లో కంకర పరిశ్రమలు అధికంగా ఉన్నాయి. ఆయా పరిశ్రమలకు రంగాపురం, అంబాపురం, హెచ్‌కొట్టాల తదితర క్వారీల నుంచి ఎలాంటి బిల్లులు లేకుండా అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. వాహనాల రాకపోకల సమయంలో రాళ్లు రోడ్లపైన పడటంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అధికారులు చర్యలు తీసుకోవాలని పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు.

అధికారులు స్పందించాలి – మహేష్, బేతంచెర్ల

డోన్ రహదారిలో నిరంతరం వాహన రాకపోకలు జరుగుతుంటాయి. కంకర పరిశ్రమలకు రాళ్లను అధికలోడుతో వెళ్తుంటాయి. ఈ క్రమంలో రాళ్లు రోడ్డుపై పడటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. రాయల్టీ అధికారులు, పోలీసులు, రెవెన్యూ అధికారులు స్పందించి అధికలోడుతో వెళ్తున్న వాహనాలను నియంత్రించాలి.

మధురమైంది మాతృభాష

మాతృభాష ఎంతో మధురమైనదని, దీన్ని ఆదరించాలని పలువురు విద్యావేత్తలు, సాహితీవేత్తలు, ఉపాధ్యాయులు పేర్కొన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాతృభాష ఎంతో మధురమైనదని, దీన్ని ఆదరించాలని ఈ సందర్భంగా పలువురు కోరారు. –న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ, ఆళ్లగడ్డ గ్రామీణం, డోన్ పట్టణం, బేతంచెర్ల, కోవెలకుంట్ల, శిరివెళ్ల, కొలిమిగుండ్ల, సంజామల, బనగానిపల్లి, బనగానపల్లి గ్రామీణం, అవుకు.

ఆళ్లగడ్డ: మాట్లాడుతున్న సీఐ యుగంధర్

డోన్ పట్టణంలో ఉపాధ్యాయులకు సన్మానం

ఉత్సవాల్లో మెరుగైన వైద్య సేవలందించాలి

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులకు మెరుగైన వైద్య సేవలందించాలని నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఆర్.వెంకటరమణ ఆదేశించారు. అహోబిలం పీహెచ్‌సీని ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేస్తున్న వైద్యశిబిరాలు, మందుల నిల్వల గురించి వైద్యాధికారి డా.లిఖిత్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అత్యవసర మందులు 24గంటలు సిద్ధంగా ఉంచుకోవాలని, వైద్య సిబ్బంది విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో పలువురికి గాయాలు

నల్లగట్ల(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ మండలంలోని నల్లగట్ల గ్రామ సమీపంలో కారు బోల్తా పడటంతో ఆరుగురికి గాయాలయ్యాయి. బి.నాగిరెడ్డి పల్లె నుంచి ఆళ్లగడ్డ వైపు వెళ్తుండగా మార్గ మధ్యలో నల్లగట్ల వద్ద కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నరసింహారావుతో పాటు మరో ఐదు మందికి స్వల్పగాయాలయ్యాయి.

బత్తలూరు(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ మండలంలోని బత్తలూరు గ్రామ సమీపంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొట్టడంతో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. మహానంది మండలం గోపవరం గ్రామానికి చెందిన మహేశ్, నిరంజన్‌లు ఆళ్లగడ్డ నుంచి నంద్యాలకు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా బత్తలూరు గ్రామం వద్ద అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టారు. వీరిని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సంక్షిప్త సమాచారం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: శనగ, కందుల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని వైకాపా రాష్ట్ర కార్యదర్శి భూమా కిశోర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్లలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని సహకార సంఘం ఉద్యోగులు శనివారం కలిసి వినతి పత్రం అందించారు. ఉద్యోగ సంబంధ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని మంత్రిని కోరారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: పెద్దబోదనం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఈవో శేషశయనారెడ్డి అధ్యక్షతన శనివారం క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాన్ని శనివారం నిర్వహించారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద తహసీల్దారు ఆదేశాలతో 144 సెక్షన్ అమల్లోకి ఉంటుందని సీఐ యుగంధర్ తెలిపారు. కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామన్నారు.

అవుకు, శిరివెళ్ల, న్యూస్‌టుడే: స్థానిక ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశానికి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ హెమీమా తెలిపారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి అర్హులకు ప్రభుత్వ అదనపు సాయం అందించనున్నట్లు ఎంపీడీవో అధికారి శివమల్లేశ్వరప్ప శనివారం పేర్కొన్నారు.

డోన్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం ఈనెల 23వ తేదీ నుంచి 27వ తేదీ వరకు రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు సీఐటీయూ, అంగన్‌వాడీ అసోసియేషన్ నాయకులు తెలిపారు.

ఇండియన్ బ్యాంక్ Indian Bank ALLAHABAD
ఇండియన్ బ్యాంక్
కడప బ్రాంచ్, కో-ఆపరేటివ్ కాలనీ, నెహ్రూ పార్క్ దగ్గర, కడప. ఫోన్ నెం. : 08562-241816

స్థిరాస్తులు విక్రయమునకు అమ్మకం ప్రకటన "అపెండిక్స్-IV-A" (నిబంధన 8(6) అంశాలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)"లకు ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / ఛార్జీ చేసిన దిగువ తెలిపిన స్థిరాస్తులను ఇండియన్ బ్యాంక్, కడప బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న సదరు స్థిరాస్తులను బ్యాంకు వారికి రావలసిన బకాయిలు రాబట్టుకునేందుకు "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏముున్నదో అది" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా తేది.13.03.2026 న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది.

1. M/s MDH Wheels Private Limited (ఋణగ్రహీత), రిజిస్టర్డ్ ఆఫీస్ చిరునామా: 8/164, అల్మాస్‌పేట్ కడప-516001.
2. కుమారి షేక్ నవైలా మహీన్ (ఋణగ్రహీత) (M/s MDH Wheels Private Limited కు డైరెక్టర్), తండ్రి: శ్రీ షేక్ మహమ్మద్ నవీద్, 8/188-1, అల్మాస్‌పేట్, కడప-516001.
3. కుమారి షేక్ నవైలా మెహక్ (ఋణగ్రహీత) (M/s MDH Wheels Private Limited కు డైరెక్టర్), తండ్రి: శ్రీ షేక్ మహమ్మద్ నవీద్, 8/188-1, అల్మాస్‌పేట్, కడప-516001.
4. షేక్ మహమ్మద్ నవీద్ (M/s MDH Wheels Private Limited కు హామీదారు & తనఖాదారు), తండ్రి: శ్రీ షేక్ అబ్దుల్ సత్తార్, 8/188-1, అల్మాస్‌పేట్, కడప-516001.
5. శ్రీ పిట్టర్ సైఫుద్దీన్ (మెసర్స్ MDH వీల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు హామీదారు), తండ్రి: పిట్టర్ మహబూబ్ పీరా, 2-17-1, కరీంబాగ్, బనగానపల్లె, కర్నూలు జిల్లా-518124.
6. శ్రీమతి ఫరీనా బేగం (M/s MDH Wheels Private Limited కు హామీదారు), భర్త: పిట్టర్ సైఫుద్దీన్, 2-17-1, కరీంబాగ్, బనగానపల్లె, కర్నూలు జిల్లా-518124.
7. M/s MDH TVS (మహమ్మద్ నవీద్ షేక్ మేనేజింగ్ పార్ట్‌నర్ గా ప్రాతినిధ్యం వహిస్తున్నారు), (M/s MDH వీల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు హామీదారు & తనఖాదారు), 8/195, అల్మాస్‌పేట్, కడప-516001.

బకాయి మొత్తం: తేది. 19-02-2026 నాటికి: రూ.6,66,13,350/- + మరియు తేది.20-02-2026 నుండి వడ్డీ, వ్యయాలు, ఇతర ఛార్జీలు మరియు ఖర్చులతో సహా.

స్థిరాస్తి వివరములు: వైఎస్సార్ కడప జిల్లా, రాజంపేట సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు మునిసిపాలిటీ, రాజంపేట రెవెన్యూ గ్రామ పొలం, సర్వే నెం.1081/2ఎ విస్తీర్ణం 943.8 చ॥గ॥ల తనఖా పెట్టిన ఖాళీ కమర్షియల్ స్థలం మెస్సర్స్ MDH TVS కు ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ నవీద్ మొహమ్మద్ (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.2373/2017) గారికి చెందినది.

హద్దులు: తూర్పు: డ్రైనేజీ కెనాల్, పడమర: రోడ్డు, ఉత్తరం: డ్రైనేజీ కెనాల్, దక్షిణం: కామిశెట్టి రామాంజనేయులు గారికి చెందిన భూమి.

రిజర్వు ధర: రూ.2,51,10,000/- ధరావతు: రూ.25,11,000/- బిడ్ పెంపుదల మొత్తం రూ.1,00,000/- ఆస్తి ఐడి నెం.: IDIB7517130921A

బ్యాంకుకు తెలిసిన ఆస్తి పై ఏవైనా ఋణభారాలు : లేవు

ఇ-వేలం తేది & సమయం : 13-03-2026 ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం గం.04.00

ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి బిడ్డర్లు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌సైట్ (https://baanknet.com) ను సందర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ హెల్ప్‌డెస్క్ నంబర్ 8291220220, ఇమెయిల్ ID : - support.BAANKNET@psballiance.com మరియు సర్వీస్ ప్రొవైడర్ల హెల్ప్ డెస్క్‌లో అందుబాటులో ఉన్న ఇతర హెల్ప్ లైన్ నంబర్‌లకు కాల్ చెయ్యగలరు. PSB అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో రిజిస్ట్రేషన్ స్థితి మరియు EMD స్థితి కోసం, దయచేసి support.BAANKNET@psballiance.com ని సంప్రదించండి. ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://baanknet.com సందర్శించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం, దయచేసి హెల్ప్‌డెస్క్ నెం.8291220220 ని సంప్రదించండి. బిడ్డర్లు https://baanknet.com వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ID నంబర్‌ను ఉపయోగించాలని సూచించడమైనది.

సంప్రదించండి : 1) అధీకృత అధికారి, శ్రీ మనీష్‌కుమార్, ఫోన్ నెం.: 9490 690276, బ్రాంచ్ మేనేజర్ : శ్రీ ఆయుష్ కుమార్, ఫోన్ నెం.: 94906 90257

తేది: 20.02.2026, ప్రదేశం: కడప సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

(c) eenadu

నాలుగేళ్లలో 97 కిలోల బ్రౌన్‌షుగర్ స్వాధీనం

పృథ్వీరాజ్ హరిచందన్

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో గడచిన నాలుగేళ్లలో 97 కిలోలకు పైగా బ్రౌన్‌షుగర్‌ను స్వాధీనం చేసుకున్నారు. శాసనసభలో సాలీపూర్ ఎమ్మెల్యే ప్రశాంత్ బెహెరా అడిగిన ప్రశ్నకు అబ్కారీశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ లిఖితపూర్వకంగా సమాధానమిస్తూ ఈ వివరాలను వెల్లడించారు. 2022 నుంచి ఇప్పటివరకు 97.804 కిలోల బ్రౌన్‌షుగర్‌ను స్వాధీనం చేసుకొని, 1,234 మందిని అరెస్టు చేశారు. రాష్ట్రంలో బ్రౌన్‌షుగర్ విక్రయాన్ని పూర్తిగా రూపుమాపేందుకు తరచూ దాడులు నిర్వహిస్తున్నట్లు హరిచందన్ పేర్కొన్నారు. ఆయా సంవత్సరంలో స్వాధీనం చేసుకున్న సరకు, అరెస్టయిన నిందితుల వివరాలను ఓ సారి పరిశీలిస్తే...

సంవత్సరం	బ్రౌన్‌షుగర్ (కిలోల్లో)	నిందితులు
2022-23	28.593	278
2023-24	21.190	331
2024-25	19.869	274
2025-26 (ఫిబ్రవరి 12 వరకు)	28.152	351

19 వేలకుపైగా కేంద్రాలకు సొంత భవనాలు కరవు

సభలో మాట్లాడుతున్న ప్రభాతి

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో 19 వేలకు పైగా అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేక కొట్టుమిట్టాడుతున్నాయి. శాసనసభలో ఎమ్మెల్యే బిభూతి భూషణ్ బలబంతరాయ్ అడిగిన ప్రశ్నకు ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిడా బదులిస్తూ ఈ వివరాలను వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తం 74,224 అంగన్వాడీ కేంద్రాలు ఉండగా, వాటిలో 19,145 కేంద్రాలకు సొంత భవనాలు లేవు. జిల్లాల వారీగా చూస్తే బాలేశ్వర్‌లో అధికంగా 1,701 కేంద్రాలకు సొంత భవనాలు లేకపోగా, కటక్-1310, మయూర్‌భంజ్-1202 కేంద్రాలతో తరువాత స్థానాల్లో ఉన్నాయి. సొంత భవనాలు లేని చోట్ల స్థల సేకరణకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, అవసరమగు నిధులు మంజూరు చేసి కేంద్రాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని పరిడా పేర్కొన్నారు. ఇందుకోసం రెవిన్యూ, పంచాయతీరాజ్, జలవనరుల శాఖలతో సమన్వయం చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు.

బాలికపై ఉపాధ్యాయుల అత్యాచారం?

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కేంద్రపడ జిల్లా రాజ్‌కనికా ప్రాంతానికి చెందిన ఒక ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న బాలికపై అయిదుగురు ఉపాధ్యాయులు అత్యాచారానికి పాల్పడినట్లు బాధితురాలి తల్లి శుక్రవారం సామాజిక సంక్షేమ అధికారిణి స్వాగతికా పాత్రకు ఫిర్యాదు చేశారు. ఈ వైనం పోలీసుల దృష్టికి రావడంతో దర్యాప్తు ప్రారంభించినట్లు కేంద్రపడ ఎస్పీ సిద్ధార్థ కటారియా శనివారం విలేకర్లకు చెప్పారు. నిందితులను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. ఈ నేపథ్యంలో సామాజిక సంక్షేమశాఖ అధికారిణి స్వాగతికా పాఠశాలకు వెళ్లి వివరాలు సేకరించారు.

చేతులు జోడించిన సభాపతి...
ప్రతిపక్షాలది అదే రీతి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: శాసనసభలో సభాపతి సురమాపాడి విపక్షాల (బిజద, కాంగ్రెస్) సభ్యులందరికీ చేతులు జోడించి సభా కార్యక్రమాలకు సహకరించాలని విన్నవించారు. అయినా ఆమె మాట ఎవరూ వినలేదు. శనివారం అసెంబ్లీలో ఈ దృశ్యం అందర్నీ కదిలించింది. దీనిపై రాష్ట్రంలో చర్చ సాగుతోంది.

పోడియం వద్ద విపక్ష సభ్యులు

సురమాపాఢి ప్రయత్నాలు వృథా: సభ వాయిదా

పల్లవి మారలేదు

సభాపతి శనివారం ఉదయం కార్యక్రమాలు ప్రారంభించి ప్రశ్నోత్తరాలు చేపట్టారు. ఇంతలో బిజద, కాంగ్రెస్ సభ్యులు ప్లకార్డులు, బ్యానర్లతో పోడియం వద్దకొచ్చి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నల్ల బ్యాడ్జీలనూ ధరించారు. అన్నదాతలకు అన్యాయం చేస్తున్నారని, వారి గొంతులు నులిమేస్తున్నారని నినాదాలు చేశారు. పాత పల్లవినే మళ్లీ ఆలపించారు. దీంతో ప్రశ్నోత్తరాలు, శూన్యగంట తదితర కార్యక్రమాలు జరగలేదు. సభ సాయంత్రం వరకు వాయిదా పడింది.

అఖిలపక్ష సమావేశం వృథా

శుక్రవారం సాయంత్రం సీఎం మోహన్‌చరణ్ మాఝి సభలో బడ్జెట్ పద్దులు ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. దీనికి ముందుగా సభాపతి అఖిలపక్ష సమావేశం చేపట్టారు. కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా సభా వ్యవహారాల శాఖ మంత్రి ముఖేష్ మహాలింగ మాట్లాడుతూ విపక్షాలు కోరుతున్న అన్నదాతల అంశంపై సమాధానాలు చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, నిబంధనల ప్రకారం ప్రశ్నోత్తరాలు, శూన్యగంట తర్వాత అవకాశం కల్పిస్తామన్నారు. దీనికి అంగీకరించని విపక్షాలు సభారంభంలో సీఎం దీనిపై పూర్తి వివరణ ఇవ్వాలని, వ్యవసాయశాఖ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న ఉపముఖ్యమంత్రి కనకవర్ధన్ సింగ్‌దేవ్ రైతులకు క్షమాపణ చెప్పాలన్నారు. దీనిపై ఏకాభిప్రాయం కుదరలేదు. తర్వాత సీఎం బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలో సభకు రాబోమని, సభ వెలుపలే ఉండిపోయారు. వారికి బుజ్జగించడానికి సభాపతి అన్ని ప్రయత్నాలు చేసిన తర్వాత లోపలికొచ్చారు. దీంతో బడ్జెట్ ఆలస్యమైంది. శనివారం సభలో కథ మళ్లీ మొదటికొచ్చింది.

సభ సోమవారానికి వాయిదా

శాసనసభలో సాయంత్రం కూడా ఉద్రిక్తత కొనసాగింది. విపక్షాలు పోడియం వద్ద ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు. కార్యక్రమాలకు అంతరాయం కలిగింది. సభాపతి సురమాపాడి సభను సోమవారం వరకు వాయిదా వేశారు.

సభ నడిపించడం వారి బాధ్యత

బిజద అగ్రనేత అరుణ్‌కుమార్ సాహు సభ వెలుపల విలేకర్లతో మాట్లాడుతూ సభా కార్యక్రమాలు అంతరాయం లేకుండా నడిపించే బాధ్యత పాలకపక్షానిదని, వారికి చేతకావడం లేదని ఎద్దేవా చేశారు. విపక్షాలు లేవనెత్తే అంశాలపై సమాధానాలు చెప్పలేని స్థితిలో నేతలు ఉన్నారన్నారు. మరోవైపు కాంగ్రెస్ సభా పక్షం నేత రామచంద్ర కదం మాట్లాడుతూ అధికారంలో ఉన్న భాజపాకు అన్నదాతల ఇబ్బందుల పరిష్కారంపై చిత్తశుద్ధి లేదని, వారికి ఎన్నికలను ఎలా ఎదుర్కోవడం, ప్రజలను ఎలా మాయచేయడం అన్న అంశాలపైనే దృష్టి ఉంటోందన్నారు. సీఎం మోహన్ ప్రవేశపెట్టిన స్థానిక సంస్థల ఎన్నికల బడ్జెట్ దీనికి నిలువుటద్దమన్నారు. భాజపా చీఫ్‌విప్ సరోజ్‌ప్రధాన్ మాట్లాడుతూ ఉద్దేశపూర్వకంగా విపక్షాలు సభా కార్యక్రమాలకు అడ్డంకులు సృష్టిస్తున్నాయని, స్వీయ ప్రతిష్ఠ, లబ్ధికోసం దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారన్నారు.

చీపుర్లతో ఆదాయం పోగు చేస్తున్నారు

చీపుర్ల తయారీలో నిమగ్నమైన మహిళలు

జయపురం, న్యూస్‌టుడే: ఒడిశా-ఆంధ్ర రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన కొరియా ప్రాంతానికి చెందిన ఓ మహిళ శక్తి నేడు 50 మంది మహిళలు స్వయం సమృద్ధి సాధించేలా చేసింది. గిరిజన సమాజానికి చెందిన సాధారణ మహిళ కాంచన తాడింగి 8వ తరగతి వరకు చదివింది. పర్వతాలు, అడవుల మధ్య నివసించే నిరక్షరాస్యులైన మహిళలకు ఆశాకిరణంగా మారింది. ఆమె కృషి, అంకితభావంతో మహిళలకు సొంత ఆదాయం ఉండాలని మహిళల్లో చైతన్యం కల్పించి వారికి చీపుర్ల తయారీ నేర్పించింది.

తయారీపై శిక్షణ

మహిళలు స్వావలంబన చేసుకునే దిశగా ఒక కొత్త అధ్యాయం సృష్టించింది. గతంలో సర్పంచిగా ప్రజలకు సేవలు అందించటం ప్రారంభించింది. దాదాపు 8 ఏళ్లుగా ఆమె పోరాటం చేస్తూ నేడు విజయం సాధించింది. ఇక్కడ చీపుర్లకు ప్రత్యేకమైన ఆదరణ, డిమాండ్ ఉండడంతో రాష్ట్రం వెలుపల ప్రాంతాలకు విక్రయాలు జరుగుతున్నాయి. మూడు స్వయం సహాయక బృందాలు ఏర్పాటు చేసి నాయకురాలిగా 50 మంది మహిళలకు ముందుకు నడిపింది. ఆమె బృందంలో కొంతమంది మహిళలను రాయగడకు పంపించి, అక్కడ చీపుర్ల తయారీలో అధునాతన నైపుణ్యాన్ని నేర్చుకున్నారు. చీపుర్లు సరిగా కట్టడం, వాటిని ఒకే పరిమాణంలో కత్తిరించి ప్లాస్టిక్ కవర్లలో ప్యాక్ చేసి బరువు ప్రకారం విక్రయిస్తారు.

పొరుగు రాష్ట్రాలకు ఎగుమతి

ప్రస్తుతం చీపుర్లు రాష్ట్రంలో భువనేశ్వర్‌తోపాటు నాగపూర్, జగదల్‌పూర్, ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం, విశాఖపట్నం మార్కెట్లలో విక్రయిస్తున్నామని, వచ్చిన ఆదాయం గ్రూపు సభ్యులకు సమానంగా పంపిణీ చేస్తున్నామని కాంచన తెలిపారు.

తయారీ చేసిన చీపుర్లు చూపిస్తున్న మహిళలు

స్వర్ణయుగానికి బాటలు వేస్తున్నాం

సీఎం మోహన్ మాఝి

విలేకర్లతో మాట్లాడుతున్న సీఎం మోహన్. పక్కన ఉపముఖ్యమంత్రి ప్రభాతి, ప్రధాన కార్యదర్శి అనూగార్గ్ తదితరులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: తమ ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరానికి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను ఆదాయ, వ్యయ పద్దులుగా పరిగణించరాదని, స్వర్ణయుగానికి బాటలు వేస్తుందని ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి చెప్పారు. శుక్రవారం రాత్రి శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత సీఎం విలేకర్ల సమావేశం చేపట్టారు. స్వతంత్ర ఒడిశా 2036 నాటికి శతాబ్ది వేడుకలు జరుపుకోనుండగా, రానున్న కాలం కీలకమైందిగా అభివర్ణించారు. ఈ వ్యవధిలోగా రాష్ట్రం అన్ని రంగాల్లో సమృద్ధి సాధించాలన్నది ప్రభుత్వ ఉద్దేశమన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ రూపకల్పన జరిగిందని, సరికొత్త కార్యక్రమాలకు ప్రాధాన్యమిచ్చామన్నారు. అన్నదాతలు, మహిళలు, యువత భవితకు అద్దంపట్టేలా కేటాయింపులు జరిగాయన్నారు. ప్రతిరూపాయి సద్వినియోగమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. సమృద్ధ ఒడిశా అవసరాలను దృష్టిలో పెట్టుకుని రహదారులు, ఓడరేవులు, విమానాశ్రయాలు, రైల్వే, నూతన అసెంబ్లీ భవన నిర్మాణాలకు కేటాయింపులు చేశామన్నారు. వికసిత్ ఒడిశా కోసం రేయింబవళ్లు శ్రమిస్తామని, జగన్నాథుని కటాక్ష వీక్షణాలు, ప్రజల సహకారంతో లక్ష్యానికి చేరువవుతామన్న ఆశాభావంతో ఉన్నామని మోహన్ చెప్పారు. సమావేశంలో ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిడ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనూగార్గ్, ఆర్థికశాఖ ఉన్నతాధికారులు, భాజపా చీఫ్ విప్ సరోజ్ ప్రధాన్ పాల్గొన్నారు.

విద్యుత్తు ఛార్జీలు పెంచొద్దు

నిరసన ప్రదర్శనలో మాట్లాడుతున్న జుధిష్ఠర బెహర. చిత్రంలో సీపీఎం నేతలు, కార్యకర్తలు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో రానున్న ఏప్రిల్ నుంచి విద్యుత్తు ఛార్జీలు పెంచాలంటూ సరఫరా బాధ్యతలో ఉన్న టాటా సంస్థ ఓఈఆర్‌సీ వద్ద డిమాండు చేసిందని, దీనిపై రాష్ట్రంలో ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతోందని, ఛార్జీలు పెంచొద్దని సీపీఎం డిమాండు పేర్కొంది. ఆ పార్టీ గంజాం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఛత్రపురంలోని ఓఈఆర్‌సీ కార్యాలయం బయట నిరసన ప్రదర్శన నిర్వహించింది. ఒడిశా విద్యుత్తు మిగులు రాష్ట్రమని, ఈ ఏడాది అయిదు వేల మెగా యూనిట్ల విద్యుత్తు విక్రయాలు జరుగుతాయన్న అంచనా ఉందని ప్రదర్శనలో పాల్గొన్న సీపీఎం జిల్లా కార్యదర్శి జుధిష్ఠర బెహర అన్నారు. పంజాబ్, దిల్లీ, బిహారు, ఝార్ఖండ్ వంటి రాష్ట్రాలు విద్యుత్తు కొనుగోలు చేసి లబ్ధిదారులకు 300 యూనిట్ల వరకూ ఉచితంగా ఇస్తోందని ఆయన గుర్తు చేశారు. విద్యుత్తు సరఫరా సంస్థ వినియోగదారుల నుంచి అదనపు సెక్యూరిటీ డిపాజిట్ వసూళ్లు, స్మార్ట్ మీటర్ల అమరిక చేయొద్దని బెహర డిమాండు చేశారు. వినియోగదారులకు ఉత్తమ విద్యుత్తు సేవలు అందించడంలో విఫలమైన టాటా కంపెనీని సరఫరా బాధ్యతల నుంచి తప్పించాలని, ప్రభుత్వమే విద్యుత్తు సరఫరా బాధ్యతలు చేపట్టాలని ఆయన డిమాండు చేశారు. ఈ ప్రదర్శనలో సీపీఎం నాయకులు రామచంద్ర నాయక్, హరికృష్ణ రెడ్డి, దిలీప్ ఛొట్రాయ్, బిద్యాధర జెనా, అజయ గౌడ, శిబ ప్రసాద్ మహాపాత్ర్, ప్రతాప్ చౌధురి, బాబులా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అరుణాచల్‌ప్రదేశ్, మిజోరం రాష్ట్రాల ప్రతినిధులతో హరిబాబు

భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక భారత్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భాషలు వేరైనా భావమొక్కటే, మనమంతా భారతీయులం, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ఉన్నామని ప్రపంచ దేశాలకు చాటుకుంటున్న ఘన చరిత మన దేనని గవర్నరు కంభంపాటి హరిబాబు అన్నారు. శుక్రవారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌భవన్‌లోని అభిషేక్ హాల్లో అరుణాచల్‌ప్రదేశ్, మిజోరం రాష్ట్రాల ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న హరిబాబు మాట్లాడుతూ ప్రకృతి అందాలకు నెలవైన అరుణాచల్‌ప్రదేశ్ ప్రజలు శాంతిప్రియులన్నారు. 'ఏక్‌భారత్', శ్రేష్ఠ్ భారత్' పేరిట ప్రధాని నరేంద్రమోదీ చేపడుతున్న కార్యక్రమాలకు సహకరిస్తున్నారన్నారు. కొండకోనలకు నిలయమైన మిజోరం సమైక్యభారత్ ప్రతిభకు నిలువుటద్దమని, అక్కడి ప్రజలు దేశ ప్రగతిలో భాగస్వాములుగా నిలుస్తూ ప్రత్యేకత చాటుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా అరుణాచల్‌ప్రదేశ్ లెఫ్టినెంట్ గవర్నరు కైవల్య త్రివిక్రం పట్నాయక్, మిజోరం లెఫ్టినెంట్ గవర్నరు విజయ్‌కుమార్‌సింగ్ ఆడియో, వీడియో సందేశాలు వినిపించారు. కార్యక్రమంలో గవర్నరు ప్రిన్సిపల్ కార్యదర్శి రూపారోషణ్ సాహు, ఇతర అధికారులు, అరుణాచల్, మిజోరం రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

మిజోరం పౌరుల జాతీయ సమైక్యతా నృత్యం

రబీ సీజన్‌లో ఆవాల సాగు లాభదాయకం

బరగఢ్, న్యూస్‌టుడే: ఒడిశాకు 'అన్నపానీయాల గుండె'గా పేరుగాంచిన బరగఢ్ జిల్లాలోని వర్షాధారిత బ్లాక్ అయిన అంబాభన రబీ సీజన్లో ఆవాల సాగుకు ప్రసిద్ధి చెందింది. ఒకవైపు బరపాహాడ్ పర్వత శ్రేణి, మరోవైపు మహానది, హిరాకుడ్ జలాశయం ఉన్నప్పటికీ ఈ ప్రాంతంలో తరచుగా ఎండల ప్రభావం కనిపిస్తోంది. రబీ కాలంలో పార్వతీగిరి మెగా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించడంతో భారీగా తెల్ల రకం పంటలు సాగు అవుతున్నాయి. ఈ సంవత్సరం జిల్లాలో మొత్తం 3,254 హెక్టార్లలో ఆవాలు సాగు జరిగితే, అంబాభన బ్లాక్‌లో మాత్రమే 1,710 హెక్టార్లలో సాగు జరిగినట్లు వ్యవసాయ శాఖ నివేదిక తెలిపింది. అనుకూల వాతావరణం వల్ల ఈ ఏడాది పంట దిగుబడి చాలా మంచిగా ఉందని రైతులు తెలిపారు. ఒక ఎకరానికి రూ. 10,000 వరకు లాభం పొందుతున్నారు.

ప్రభుత్వ సహకారం అవసరం

కంటిపాలి, ముచమల్లా, తెలిపాలి, చిచలి, రుచిదా, ఉత్తమ, లక్ష్మణ్‌పూర్, అంబాభన తదితర గ్రామాల్లో ఈ పంటను విస్తృతంగా సాగు చేస్తున్నారు. తక్కువ నీరు, తక్కువ కూలీలు, తక్కువ ఖర్చుతో సాగు చేయవచ్చని రైతులు ఆసక్తి చూపుతున్నారు. అయితే ప్రభుత్వ సహాయం పరిమితంగా ఉండటంతో కొన్నిసార్లు నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, సాగునీరు, మండీ సదుపాయం, పంట నష్టం జరిగినప్పుడు ఇన్‌పుట్ సహాయం మరియు బీమా సౌకర్యాలు అందిస్తే తమకు మరింత ఉత్సాహం కలుగుతుందని రైతు నాయకుడు రమేష్ మహాపాత్ర ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆవాల సాగు

శైలబాల విద్యార్థినుల ఆందోళన

కళాశాల వద్ద విద్యార్థినుల ఆందోళన

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కటక్ శైలబాల మహిళా కళాశాల విద్యార్థినులు శనివారం విద్యాసంస్థ ఎదుట ఆందోళన చేశారు. ఈ కళాశాలకు విశ్వవిద్యాలయం హోదా కల్పించాలని దీర్ఘకాలంగా విద్యార్థులు కోరుతున్నారు. శుక్రవారం బడ్జెట్ ప్రతిపాదనలు చేసిన ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి నాలుగు కొత్త వర్సిటీల ఏర్పాటు గురించి ప్రకటించారు. శైలబాలను విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేసిన విద్యార్థినులంతా ఆందోళనకు దిగారు. ప్రభుత్వం దిగొచ్చే వరకు ఉద్యమిస్తామని ప్రకటించారు. ఈ ఆందోళన నేపథ్యంలో కళాశాలలో తరగతులు రద్దయ్యాయి.

ఆదరణ మనకే ఉంది: నవీన్ పట్నాయక్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ప్రజాదరణ బిజదకే ఉందని, డబుల్ ఇంజిన్ పాలనా వైఫల్యాలు అందరికీ తెలిశాయని, రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం మన ధ్యేయమని, కలిసికట్టుగా పనులు చేద్దామని మాజీ ముఖ్యమంత్రి, బిజద అధినేత నవీన్ పట్నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి భువనేశ్వర్‌లోని శంఖభవన్ (పార్టీ కార్యాలయం)లో బిజద మహిళా శాఖ ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో అన్ని జిల్లాల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరగనుండగా నిబద్ధతతో పార్టీ కోసం పనిచేయాలని కోరారు.

బిజద మహిళా ప్రతినిధులతో నవీన్‌పట్నాయక్

సీహెచ్‌సీ సూపరింటెండెంట్‌కు శ్రీముఖం

కు.ని. శస్త్రచికిత్స అనంతరం మహిళలకు నేలపైనే పడకపై చర్యలు

ఆసుపత్రిలో నేలపై పడుకుని ఉన్న మహిళలు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: జగత్సింగ్‌పూర్ జిల్లా నువాగావ్ సీహెచ్‌సీ సూపరింటెండెంట్‌కు శుక్రవారం శ్రీముఖాలు (షోకాజ్ నోటీసు) జారీ అయ్యాయి. కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స చేయించుకున్న 17 మంది మహిళలను నేలపైన పడుకోబెట్టిన నేపథ్యంలో ఈమేరకు చర్యలు తీసుకున్నారు. జిల్లా ఆరోగ్యశాఖ వర్గాల సమాచారం మేరకు నువాగావ్ సీహెచ్‌సీలో బుధవారం 17 మంది మహిళలకు కు.ని. శస్త్రచికిత్స చేశారు. అనంతరం వారికి పరుపులు, దిండులు వంటివి ఇవ్వకుండా నేలపైన ఉంచడాన్ని జిల్లా వైద్యాధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. దీనిపై వివరణ ఇవ్వాలని కోరుతూ జిల్లా ముఖ్య వైద్యాధికారి సరోజ్‌కుమార్ జెనా, సీహెచ్‌సీ సూపరింటెండెంట్ చిదభూషణ్ పండాకు శ్రీముఖాలు జారీ చేశారు. ఆసుపత్రిలో మొత్తం 12 పడకలు ఉండగా, నాలుగింటిని సీరియస్ రోగులకు కేటాయించినట్లు సమాచారం. మిగతా ఎనిమిది పడకలు ఉన్నప్పటికీ మహిళలను నేలపైనే పడుకోబెట్టడం విమర్శలకు తావిస్తోంది.

కేంద్రాల్లో అవస్థలకు
ఇకనైనా కాలం చెల్లేనా!

రూ.600 కోట్లతో సమృద్ధ అంగన్‌వాడీ యోజన ప్రకటన

రాయగడ జిల్లాలో శిథిలావస్థలో ఉన్న ఓ అంగన్‌వాడీ కేంద్రం

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో సొంత భవనాలు లేని, శిథిలావస్థలో కొట్టుమిట్టాడుతున్న అంగన్వాడీ కేంద్రాలతో చిన్నారులకు అవస్థలు తప్పడం లేదు. పౌష్టికాహారం మాట అటుంచితే ఇలాంటి కేంద్రాల వల్ల ఎప్పుడు ఏం ప్రమాదం ముంచుకొస్తుందోనన్న భయాందోళనలు ఎక్కువవుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించిన సమృద్ధ అంగన్‌వాడీ యోజన అనే కొత్త పథకం ఆశలు రేపుతోంది. ఆర్థికశాఖ పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి శాసనసభలో ఈ పథకం కింద 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ. 600 కోట్ల ప్రతిపాదిత బడ్జెట్ కేటాయించారు. దీనికింద గిరిజన ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణానికి రూ. 20 లక్షలు, గిరిజనేతర ప్రాంతాలకు రూ. 15 లక్షల చొప్పున వెచ్చించనున్నారు. ఈ నేపథ్యంలో దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేంద్రాల నిర్మాణంతోపాటు కొత్తగా మంజూరు కానున్న కేంద్రాలు పూర్తితో సమస్యలకు చెక్ పడనుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

రాయగడ జిల్లాలో శిథిలావసలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల వివరాలిలా ఉన్నాయి.

సమితి	కేంద్రాలు
రాయగడ	3
మునిగుడ	3
పద్మపూర్	5
కె.సింగ్‌పూర్	5
గుడారి	6
కొల్నార	8
గుణుపురం	19

రాయగడలో ఇదే పరిస్థితి

జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయ దస్త్రాల్లోని వివరాల ప్రకారం... జిల్లాలో మొత్తం 2,082 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వాటిలో 1,513 కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలు ఉండగా, మిగతావి అద్దె భవనాలు, పలు ఇతరత్రా వనరుల్లో కొనసాగుతున్నాయి. దీనికితోడు 714 కేంద్రాలకు మాత్రమే మరుగుదొడ్లు, 1,375 కేంద్రాలకు వంటశాల సదుపాయాలు ఉండడం గమనార్హం. జిల్లాలోని ఏడు సమితుల్లో 49 కేంద్రాలు శిథిలావస్థలో కొట్టుమిట్టాడుతుండడం చిన్నారుల భద్రత ప్రశ్నార్థకంగా మారుతోంది. ప్రభుత్వం ప్రకటించిన కొత్త పథకం పుణ్యమా అని ఇకనైనా వీటి తలరాత మారితే చాలన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

ఏప్రిల్ 1 నుంచి రాష్ట్రంలో ఎస్ఐఆర్

ఆర్.ఎస్.గోపాలన్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఏప్రిల్ 1 నుంచి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రారంభం కానుందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (ఎస్ఈసీ) ఆర్.ఎస్.గోపాలన్ శనివారం భువనేశ్వర్‌లో విలేకర్లకు చెప్పారు. రాష్ట్రంలో చివరిసారిగా 2002లో ఎస్ఐఆర్ జరిగిందన్నారు. నాటి వివరాలు మ్యాపింగ్ చేస్తామని, అర్హులను జాబితాలో చేర్చి, మృతులు, అనర్హుల తొలగింపు జరుగుతుందని, ఈ ప్రక్రియ కోసం సిబ్బంది నియమితులయ్యారని చెప్పారు.

ఒడిశా దివ్యాంగ క్రికెటర్‌కు జాతీయ జట్టులో చోటు

క్రికెట్ సాధనలో అలీ

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రానికి చెందిన దివ్యాంగ క్రికెటర్ మహ్మద్ సర్వార్ అలీకి జాతీయ జట్టులో చోటు లభించింది. సంబల్‌పూర్‌లో మోతీఝురన్ ప్రాంతానికి చెందిన అలీ జాతీయ వీల్‌ఛైర్ క్రికెట్ ఛాంపియన్‌షిప్‌నకు ఎంపికయ్యారు. ఏపీలోని గొల్లపల్లిలో ఫిబ్రవరి 23 నుంచి మొదలుకానున్న 5వ జాతీయ వీల్‌ఛైర్ క్రికెట్‌లో ఆయన చోటు దక్కించుకున్నారు. సంబల్‌పూర్ జిల్లా నుంచి జాతీయ జట్టుకు ఎంపికైన తొలి దివ్యాంగ క్రికెటర్‌గా అలీ రికార్డులో నిలిచారు. దీంతో జిల్లాకు చెందిన క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

శ్రీక్షేత్రానికి మరిన్ని హంగులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పూరీ శ్రీక్షేత్రాభివృద్ధి, జగన్నాథ సంస్కృతి పరిరక్షణకు 2026-27 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో రూ. 1,000 కోట్లు కేటాయింపు రావడం హర్షణీయమని సాంస్కృతిక శాఖ మంత్రి **సూర్యవంశీ సూరజ్** పేర్కొన్నారు. శనివారం భువనేశ్వర్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ ఏడాదిలో శ్రీ జగన్నాథ వ్యాఖ్యాన కేంద్రం, మ్యూజియం, గుండిచా ఆలయానికి మరిన్ని సొబగులు కల్పిస్తామన్నారు. పూరీలో జీర్ణావస్థలో ఉన్న గ్రంథాలయాలన్నింటికి వైభవం కల్పిస్తామన్నారు.

కేసీసీ బ్యాంకులో అవినీతి వ్యవహారంపై దర్యాప్తు

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ సెంట్రల్ కో-ఆపరేటివ్ (కేసీసీ) బ్యాంకులో జరిగిన అవినీతి, ఆర్థిక అవకతవకలకు సంబంధించిన ఆరోపణలను విజిలెన్స్ దర్యాప్తు చేయనుంది. బ్యాంకులో జరిగిన అవినీతికి సంబంధించిన బ్యాంకు రిటైర్డ్ ఉమాకాంత్ రథ్ ఇటీవల విజిలెన్స్‌కు ఫిర్యాదు చేశారు. ఇందులో మల్కాన్‌గిరి జిల్లాలోని మథిలి బ్రాంచ్ నుంచి రూ. 8 కోట్లు కలిమెలకు అక్రమంగా బదిలీ అయ్యాయని, కలిమెల బ్రాంచ్‌లో రైతుల పేరు మీద రుణాలు మంజూరు చూపించి రూ. 4 కోట్లు స్వాహా చేశారన్న ఆరోపణలపై దర్యాప్తు చేయాలని రథ్ కోరారు.

(c) eenadu

ఏప్రిల్ నుంచి బ్యాడ్మింటన్ అకాడమీ పునఃప్రారంభం

అధికారులు, దాల్మియా ప్రతినిధులతో అనుగార్గ్ చర్చలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్ర బ్యాడ్మింటన్ అకాడమీ ఏప్రిల్ 1 నుంచి కార్యరూపం దాల్చనుంది. భువనేశ్వర్ కళింగ స్టేడియంలోని దాల్మియా భారత్ పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ హై పెర్ఫార్మెన్స్ సెంటర్‌లో రాష్ట్ర బ్యాడ్మింటన్ అకాడమీని పునఃప్రారంభిస్తారు. శుక్రవారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) అనుగార్గ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈమేరకు నిర్ణయమైంది. అకాడమీలో యువతీ యువకులకు శిక్షణ ఇస్తారు. ఇందుకోసం గోపీచంద్ అనుభవజ్ఞులైన కోచ్‌లను నియమించనున్నారు. 2024 డిసెంబరు 12న కళింగ స్టేడియంలో బ్యాడ్మింటన్ హై పెర్ఫార్మెన్స్ కేంద్రాన్ని ముఖ్యమంత్రులు మోహన్‌చరణ్ మాఝి (ఒడిశా), హిమంత బిశ్వశర్మ (అసోం), గోపీచంద్‌లు సంయుక్తంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇక్కడ శిక్షణ పొందేవారి కోసం అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ఈ నేపథ్యంలో శిక్షణ కార్యక్రమాలకు ఏర్పాట్లు చేయాలని సీఎస్ ఆదేశించారు. సమావేశంలో పుల్లెల గోపీచంద్, క్రీడలశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి భూపేంద్రసింగ్ పూనియా, సంచాలకుడు యేదుల విజయ్, డాల్మియా సిమెంట్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఏడీసీఏ టీ20 క్రికెట్ టోర్నీలో నేపాల్‌పై శ్రీలంక గెలుపు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: కటక్ బారాబటి స్టేడియంలో జరుగుతున్న ఏడీసీఏ టీ20 ఉమెన్స్ కప్ క్రికెట్ పోటీల్లో శ్రీలంక ఆరు వికెట్ల తేడాతో నేపాల్‌పై గెలుపొందింది. శనివారం నిర్వహించిన మ్యాచులో తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న నేపాల్ జట్టు 19.3 ఓవర్లలో 61 పరుగులు చేసి ఆలౌటైంది. తర్వాత బరిలోకి దిగిన శ్రీలంక జట్టు 10.3 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 64 పరుగులు చేసి విజయం సాధించింది. మ్యాచులో శ్రీలంక క్రీడాకారుడు గిహాన్ లసిత్ డిసిల్వా 4 ఓవర్లు బౌలింగ్ చేసి 9 పరుగులిచ్చి 4 వికెట్లు తీసుకోవడంతో ఆయన ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచు బహుమతిని అందుకున్నారు.

మ్యాచులో దృశ్యం

ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచు బహుమతి అందుకుంటున్న గిహాన్ లసిడ్ డిసిల్వా

భువనేశ్వర్‌లో వచ్చే నెల జాతీయ ఇండోర్ అథ్లెటిక్స్ పోటీలు

ఇండోర్ అథ్లెటిక్స్ స్టేడియం

భువనేశ్వర్ క్రీడలు, న్యూస్‌టుడే: అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఏఎఫ్ఐ), రాష్ట్ర క్రీడా శాఖ ఆధ్వర్యంలో మార్చి 23, 24 తేదీల్లో జాతీయ ఇండోర్ అథ్లెటిక్స్ పోటీలు-2026కు భువనేశ్వర్ వేదిక కానుంది. ఇండోర్ అథ్లెటిక్స్ స్టేడియంలో నిర్వహించనున్న ఇందులో పోటీ పడేందుకు వివిధ రాష్ట్రాల క్రీడాకారులు సన్నద్ధమవుతున్నారు. ఈ మేరకు ఏఎఫ్ఐ పోటీల అంశాల జాబితాను శుక్రవారం విడుదల చేసింది. రెండు రోజుల జరగనున్న పోటీల్లో పురుషులు, మహిళలు, అండర్-20 కేటగిరీలో క్రీడాకారులు పాల్గొంటారు. వీటిలో 60, 400, 800, 1500, 3000 మీటర్ల పరుగు, 60 మీటర్ల హర్డిల్స్, లాంగ్‌జంప్, హైజంప్, ట్రిపుల్ జంప్, పోల్‌వాల్ట్, షాట్‌పుట్ తదితర అంశాలు చేపడతారు. రాష్ట్ర అథ్లెటిక్స్ సంఘానికి చెందిన ప్రమోద్ శనివారం సాయంత్రం 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా నిర్మించిన ఇండోర్ అథ్లెటిక్స్ స్టేడియంలో తొలిసారిగా ఈ తరహా పోటీలు నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

అనాథలను ఆదుకుంటున్నాం

సభలో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిడ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: తల్లిదండ్రుల్ని కోల్పోయిన అనాథలను పీఎం కేర్, ఇతర కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం ఆదుకుంటున్నట్లు మహిళా, శిశు సంక్షేమశాఖ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిడ చెప్పారు. శనివారం శాసనసభలో విపక్షాల నినాదాల మధ్య ఎమ్మెల్యే సనాతన్ బిజిలి అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు. కొవిడ్ సమయంలో, ఇటీవల కాలంలో జరిగిన ప్రమాదాల్లో పలువురు చిన్నారులు అనాథలయ్యారని, వారికి పునరావాస కేంద్రాల్లో వసతి కల్పించి, చదువుకోనేందుకు ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు.

విరిగిన వంతెన

జయపురం, కొరాపుట్ న్యూస్‌టుడే: జయపురం సమితి గొడపొదర్ పంచాయతీ వద్ద కొలాబ్ కాలువపై ఉన్న అతి పురాతన వంతెన శనివారం విరిగిపోయింది. దాంతో వంతెనకు ఇరువైపుల ఉన్న నువాగుడ, పటరగూడ గ్రామాలతో సహా మరో 8 గ్రామాలకు పట్టణానికి రాకపోకలు నిలిచిపోయాయి. బాహ్య ప్రపంచంతో సంబంధాలు నిలిచిపోయాయని యంత్రాంగం త్వరగా చర్యలు తీసుకోవాని కోరుతున్నారు.

సీఎంకు రూపేష్ కృతజ్ఞతలు

ముఖ్యమంత్రి మోహన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే రూపేష్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: గజపతి జిల్లాకు 2026-27 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో ఆయుర్వేద కళాశాల ఏర్పాటు చేస్తామని శాసనసభలో ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి ప్రకటించిన నేపథ్యంలో పర్లాఖెముండి ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రాహి శుక్రవారం రాత్రి లోక్‌సేవా భవన్‌లో సీఎంను కలిశారు, కృతజ్ఞతలు తెలిపారు.

రైలు ప్రయాణికులూ తస్మాత్ జాగ్రత్త

బరగఢ్, న్యూస్‌టుడే: రైలు ప్రయాణికుల భద్రతే తమ లక్ష్యంగా ఝార్సుగుడ డివిజన్ ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా విజిలెన్స్ వీక్‌లో భాగంగా రైలు ప్రయాణికులను అప్రమత్తంచేసే వీధి నాటికలు ప్రదర్శించింది. రైల్వే ప్రయాణికులు రైలు పట్టాలు దాటుతుండటం, పై ఓవర్ వంతెనలను ఉపయోగించుకోవాలని, రైలు ప్రయాణంలో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ పోస్టర్లను విడుదల చేసింది.

చర్యలు తీసుకుంటున్నాం: హరిచందన్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పూరీ శ్రీక్షేత్రంపై 2024 జూన్ నుంచి ఇంతవరకు 10 సార్లు డ్రోన్లు ఎగిరాయని, రెండు మఠాలపై కేసులు నమోదు కాగా మరో 8 కేసులు పరిశీలనలో ఉన్నాయని న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ శనివారం శాసనసభలో లిఖిత సమాధానమిచ్చారు. ఈ వ్యవధిలో 700 మంది భక్తులు మొబైల్ ఫోన్లు ఆలయం లోపలికి తీసుకెళ్లగా వారిపై రూ. 6.93 లక్షల జరిమానాలు వసూలు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం రెండు కేసులు పరిశీలనలో ఉన్నాయన్నారు.

టెట్రా ప్యాకింగుల్లో మద్యం

ఆబ్కారీ శాఖ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న హరిచందన్ సభలో మరో ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానమిస్తూ పర్యావరణ హితాన్ని దృష్టిలో ఉంచుకుని మద్యం టెట్రా ప్యాకింగ్‌ల్లో విక్రయించాలని నిర్ణయించుకున్నాం. దీనిపై అన్ని మద్యం తయారీ కంపెనీలకు తెలియపరచనున్నట్లు చెప్పారు. బాటిళ్ల జాడ ఉండవని తెలిపారు.

పెరిగిన జగన్నాథుని హుండీ ఆదాయం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పూరీ జగన్నాథుని హుండీ ఆదాయం పెరిగింది. శ్రీక్షేత్రానికి వస్తున్న భక్తులు స్వామి దర్శనం తర్వాత కానుకలు సమర్పించుకుంటున్నారు. శాసనసభలో శనివారం న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ తెలిపిన వివరాల ప్రకారం... 1981 నుంచి 2025 వరకు స్వామికి భక్తులు 58 కిలోల 317 గ్రాముల పసిడి, 158 కిలోల వెండి, రూ. 304.57 కోట్ల నగదు సమర్పించుకున్నారు. ఈ సంపద బ్యాంకుల్లో భద్రంగా ఉన్నట్లు తెలిపారు.

రోడ్డు భద్రతపై చైతన్యం

ద్విచక్ర వాహన చోదకునికి గులాబీ పువ్వు ఇస్తున్న పోలీసులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: సహారాతాళి అంచొలొ మిళిత క్రియానుష్ఠాన్ కమిటీ, నిమ్మఖండి పోలీసు స్టేషన్, కుమారి కామక్ష్య పెట్రోలు బంకు సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం శక్తినగర్ కూడలి సమీపంలోని పెట్రోలు బంకు వద్ద రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై చైతన్య కార్యక్రమం జరిగింది. ఇందులో కమిటీ అధ్యక్షుడు సంజీబ్ పట్నాయక్, నిమ్మఖండి, ట్రాఫిక్ పోలీసు స్టేషన్ల అధికారులు కృష్ణచంద్ర సాహు, పద్మచరణ భట్ తదితరులు పాల్గొన్నారు. వారు రోడ్డు భద్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం రాత్రి కూడలిలో నిబంధనలు పాటించిన వాహన చోదకులకు గులాబీ పూలు ఇచ్చి అభినందించారు.

నిరుపేదలం : ఆదుకోండి

బరగఢ్, న్యూస్‌టుడే: బరగఢ్ మున్సిపల్ పరిధిలో ఉన్న 14, 15వ వార్డుల ప్రజలు ప్రస్తుతం తీవ్ర భయాందోళనలో ఉన్నారు. రహీదాస్ పదా(చమ్మ పదా) నుంచి గోవిందపాలి వంతెన వరకు రోడ్డుకు ఇరువైపులా నివసిస్తున్న వందలాది కుటుంబాల ఇళ్లపై అధికారులు ఎరుపు రంగు మార్కులు వేయడమే దీనికి కారణం. ఇక్కడ నివసిస్తున్న ప్రజలు గత మూడు నాలుగు దశాబ్దాలుగా ఇక్కడే ఉంటున్నామని, తాము నిరుపేదలమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై బరగఢ్ కలెక్టర్ కార్యాలయం ఎదురుగా శనివారం ఆందోళన నిర్వహించి కలెక్టర్ ఆదిత్య గోయల్‌కు వినతిపత్రం అందించారు.

వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్థులు

బంగ్లార్ యువసాథి పథకానికి విశేష ఆదరణ

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పట్టణ వార్డు 18(కొత్తకోళి) తృణమూల్ కాంగ్రెస్ కార్యాలయంలో వార్డు కౌన్సిలర్ పూజా నాయుడు నేతృత్వంలో పార్టీ నాయకుడు ఎస్.సూర్యప్రకాశరావు హాజరులో నిరుద్యోగులకు బంగ్లార్ యువ సాథి (నిరుద్యోగ భృతి) దరఖాస్తులు అందజేశారు. ఈ పథకానికి మంచి ఆదరణ లభిస్తోంది.

వైభవంగా శ్రీవారి కల్యాణం

కల్యాణోత్సవం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పట్టణ ఛత్తీస్‌పాడా, బాపున గర్ శ్రీ ప్రసన్న కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం జరిగింది.

బాల్య వివాహాలు వద్దు

సమావేశంలో పాల్గొన్న అధికారులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ పాలనాధికారి డా. మహేశ్వర్ స్వయిన్ అధ్యక్షతన స్థానిక మిషన్‌శక్తి భవనంలో బాల్య వివాహాలు, మహిళలు, గర్భవతుల ఆరోగ్యం, వారికి అందించే పోషకాహారంపై శనివారం సమీక్షా సమావేశం జరిగింది. బాల్య వివాహాలు, చిన్న వయసులో గర్భధారణను నివారించడంపై ప్రత్యేక దృష్టిసారించాలని ఆదేశించారు.

కళాశాలలో ఆంగ్ల విభాగ సెమినార్

వేదికపై మాట్లాడుతున్న అతిథులు

బరగఢ్, న్యూస్‌టుడే: బరగఢ్ జిల్లా పద్మపూర్‌లోని అంచలిక కళాశాలలో ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో శనివారం ఆంగ్ల సెమినార్ జరిగింది. కళాశాల వార్షికోత్సవాల ఏర్పాట్లలో భాగంగా వివిధ సెమినార్లలో విద్యార్థులు తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించారు. ఇంగ్లిష్ సాహిత్యంలో నాటకాల ఆవశ్యకతపై తదితర ప్రదర్శనలు జరిగాయి.

అనిల్ కుమార్‌ను కలిసిన ఛండిపద, అనుగుల్ ఎమ్మెల్యేలు

ఛండిపద ఎమ్మెల్యే అగస్తి బెహర, అనుగుల్ ఎమ్మెల్యే ప్రతాప్‌చంద్ర ప్రధాన్‌లు శనివారం బ్రహ్మపుర వచ్చారు. వారు స్థానిక గాంధీనగర్‌లోని బ్రహ్మపుర ఎంపీ, ఎమ్మెల్యే కార్యాలయంలో బ్రహ్మపుర ఎమ్మెల్యే కె.అనిల్ కుమార్‌తో మర్యాద పూర్వకంగా కలిశారు. -న్యూస్‌టుడే, బ్రహ్మపుర నగరం

బ్రహ్మపుర ఎమ్మెల్యే అనిల్ కుమార్ (మధ్యలో), ఇరువైపులా ఛండిపద, అనుగుల్ ఎమ్మెల్యేలు

అభివృద్ధి పనుల పరిశీలన

పనులను పరిశీలిస్తున్న అధికారులు

బరగఢ్, న్యూస్‌టుడే: సంబల్‌పూర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించేందుకు శనివారం సంబల్‌పూర్ కలెక్టర్, ఎస్ఎంసీ కమిషనర్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు వివిధ వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణ పనులు, ఈవీ ఛార్జింగ్ స్టేషన్లు, పార్కుల అభివృద్ధి, నీటి వనరుల అభివృద్ధి పనులను పరిశీలించారు.

నిరుద్యోగుల కోసం.. ఉద్యోగమేళా

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: ఒడిశా నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా యంత్రాంగం సంయుక్తంగా రాయగడ సమితిలోని మినీ స్టేడియంలో జిల్లాస్థాయి ఉద్యోగ మేళా నిర్వహించారు. అదనపు కలెక్టర్ పాల్గుణ మాఝి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీ అధ్యక్షుడు గవర తిరుపతిరావు, సమితి అధ్యక్షురాలు పూర్ణబాసి నాయక్, ఉపాధ్యక్షులు జ్యోతిప్రసాద్ పాణి తదితరులు పాల్గొన్నారు.

మేళాలో పాల్గొన్న ఉద్యోగులు

మాతృభాషలో బోధించడం ప్రయోజనకరం

విజేతకు బహుమతి అందిస్తున్న నాయక్, తదితరులు

రాయగడ, న్యూస్‌టుడే: విద్యను మాతృభాషలో బోధించడం ద్వారా విద్యార్థుల్లో ఆలోచనాశక్తి, భావ వ్యక్తీకరణ, సృజనాత్మకత పెరుగుతాయని జిల్లా విద్యాశాఖ సీఆర్సీ (క్లస్టర్ రిసోర్స్ సెంటర్) అధికారి సదానంద నాయక్ అన్నారు. శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఇందిరానగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.

మైనింగ్‌కు వ్యతిరేకంగా ఆందోళన

జయపురం, కొరాపుట్ న్యూస్‌టుడే: బలడ నాగేశ్వరి కొండలపై మైనింగ్ నిలిపివేయాలని ఐదు గ్రామాల ప్రజలు శనివారం నందపూర్ సమితి కార్యాలయాన్ని చుట్టుముట్టారు. మైనింగ్ కోసం నిర్వహించిన గ్రామసభల్లో గ్రామస్థులను మోసగించి కంపెనీలు తమకు అనుకూలంగా సంతకాలు చేశారని ఆరోపించారు. ఆ గ్రామ సభలను రద్దు చేయాలని, మైనింగ్‌కు తాము అంగీకరించబోమని బీడీవోకు వినతిపత్రాన్ని అందజేశారు.

సమితి కార్యాలయాన్ని చుట్టుముట్టిన గ్రామస్థులు

అమ్మ భాషను మరవొద్దు

తెలుగుతల్లి చిత్రపటానికి పూలమాల

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: స్థానిక కొత్తకోళి ఆంధ్రా ఉన్నత మాధ్యమిక పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం శనివారం నిర్వహించారు. వక్తలు తమ ప్రసంగంలో అమ్మను, అమ్మ భాషను మరువరాదని కోరారు. తెలుగు భాష తియ్యనైనదని, అతి ప్రాచీనమైన భాషని తెలుగు విశిష్టతను తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రసంగాలు, నృత్యాలు, గానాలతో అలరించారు.

మాస్టర్ ప్లాన్ వేగం పెంచండి

నీటిపారుదల శాఖ అధికారిని కలిసిన ప్రతినిధుల బృందం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఘటాల్ మాస్టర్ ప్లాన్ ప్రాజెక్టు పనుల వేగం పెంచాలని పశ్చిమ బెంగాల్ నీటిపారుదల శాఖ అధికారికి నారాయణ చంద్‌నాయక్ తదితరుల బృందం శనివారం విన్నవించింది. ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభానికి ఇటీవలే ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రూ.500 కోట్లు మంజూరు చేసిన సంగతి తెలిసిందే.

రాష్ట్రంలో ఎరువుల కొరత... రైతుల అసంతృప్తి

బరగఢ్, న్యూస్‌టుడే: జిల్లాలో ఎరువుల నిల్వలు తీవ్రంగా తగ్గిపోయాయి. ముఖ్యంగా యూరియా, డీఏపీ వంటి ప్రధాన ఎరువులకు మార్కెట్లో కొరత ఏర్పడింది. ప్రభుత్వ గోదాములు ఖాళీ కావడంతో రైతులు ప్రైవేట్ డీలర్ల వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొన్నిచోట్ల ఎక్కువ ధరలకు ఎరువులు విక్రయిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితిపై వ్యవసాయ శాఖ అధికారులు స్పందిస్తూ త్వరలో కొత్త ఎరువుల స్టాక్‌ను జిల్లాకు తరలిస్తామని తెలిపారు.

ఏడు రోజుల్లో సమస్యలు పరిష్కరించాలి

ఏబీవీపీ కార్యదర్శి దివ్యజ్యోతి నంద

కొరాపుట్, న్యూస్‌టుడే: కేంద్రీయ విశ్వవిద్యాలయం రాష్ట్రంలో చోటుచేసుకున్న దురదృష్టకర సంఘటన అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు, ఏబీవీపీ కొరాపుట్ కార్యదర్శి దివ్యజ్యోతి నందలు విశ్వవిద్యాలయ యాజమాన్యంతో చర్చించారు. విద్యార్థి సంఘ 11 డిమాండ్లపై ఏడు రోజుల్లో సమాధాన పరుస్తామని మాట ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఏడు రోజుల్లో పరిష్కరించకపోతే ఆందోళన తప్పదని హెచ్చరించారు.

బుద్ధిమాంద్య వికాస శిక్షణ లక్ష్యం

కొరాపుట్, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా దశమంత్‌పూర్ సమితి కేంద్రంలో ఏక్తా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించారు. జిల్లాలో బుద్ధిమాంద్య విద్యార్థుల మనోవికాస శిక్షణ, స్వయం ఉపాధి శిక్షణ వంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని 30మంది అభ్యర్థులకు శిక్షణ అందజేశారు.

శిక్షణ పూర్తిచేసుకున్న అభ్యర్థులు

నేడు క్రికెట్ తుదిపోరు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పట్టణ సుభాష్‌పల్లి బి.ఎన్.ఆర్.మైదానంలో గ్రీన్ అకాడమీ క్రికెట్ పోటీల ఫైనల్స్ ఆదివారం రాత్రి నిర్వహించనున్నారు. 35 వార్డుల క్రికెట్ జట్లు ఈ పోటీలో పాల్గొంటున్నాయి. విజేత జట్టుకు రూ. 50,000 నగదు, జ్ఞాపిక అందజేస్తామని, వీటితో పాటు 35 వ్యక్తిగత బహుమతులు ఉంటాయని గ్రీన్ అకాడమీ అధ్యక్షుడు ప్రదీప్ సర్కార్ ప్రకటించారు.

గోపబంధుకు స్మారక వర్ధంతి

పుస్తకాలు ప్రారంభించిన అతిథులు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లాకు చెందిన ప్రముఖ జర్నలిస్ట్ గోపబంధు బిశోయి(87) 14వ వర్ధంతి సందర్భంగా స్మారక పుస్తకాన్ని ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాబుగావ్ ఎమ్మెల్యే మనోహర్ రంధారి మాట్లాడుతూ గోపబంధు ఒక సామాజిక కార్యకర్త, జర్నలిస్ట్, రాజకీయ నాయకుడుగా ప్రజల మనస్సు గెలుచుకున్నారు. ఆయన చేసిన సేవలు గురించి చర్చించారు.

గోమాంసం విక్రయాలకు వ్యతిరేకంగా ఆందోళన

రాయగడ గ్రామీణం, మునిగుడ, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా బిసంకటక్ పోలీసుస్టేషన్ దుర్గి గ్రామంలో గోమాంసం విక్రయాలకు వ్యతిరేకంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. పరిషత్ కార్యకర్తలు పోలీసు స్టేషన్ వద్ద బైఠాయించి తమ నిరసన తెలిపారు.

కాంట్రాక్టర్ల నిరసన

ఆందోళనలో పాల్గొన్న కాంట్రాక్టర్లు

నవరంగపూర్, న్యూస్‌టుడే: వివిధ డిమాండ్లతో జిల్లాలోని కాంట్రాక్టర్లు శనివారం ఆందోళన చేశారు. నిర్మాణ పనుల టెండర్ ప్రక్రియలో 14.99 శాతం కంటే తక్కువ ఇవ్వాలని వారు కోరారు. ఈ నిరసనలో 60 మంది కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి దుర్మరణం

- మృతుల్లో ఒకరు బిజద విద్యార్థి విభాగ నాయకుడు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: అనుగుల్ జిల్లాలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందగా, మృతుల్లో బిజద విద్యార్థి విభాగ నాయకుడు ఉన్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తాల్చేరు ప్రాంతానికి చెందిన అమిత్‌సాహు, భీష్మదాస్ వివాహ విందులో పాల్గొని కారులో తిరిగొస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. జరపద పోలీసుస్టేషన్ పరిధి మరాటియా సమీపంలో ఎన్‌హెచ్-55పై వీరు ప్రయాణిస్తున్న కారు ఓ ట్రక్కును వెనుక నుంచి ఢీకొట్టింది. తీవ్ర గాయాలైన క్షతగాత్రులను అనుగుల్ జిల్లా కేంద్రాసుపత్రికి తరలించగా వారు అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

వాహనాలు ఢీకొని ఒకరి మృతి

ప్రమాదానికి గురైన స్కూటీ

జయపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఉమురి ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, ముగ్గురు గాయపడ్డారు. జీపు రెండు స్కూటర్లను అతివేగంగా వచ్చి ఢీకొన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. మృతులు, క్షతగాత్రుల వివరాలు తెలియరాలేదు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

మెడికల్ రిప్రజెంటేటివ్ హత్య

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రవుర్కెలా నగరంలో ఒక మెడికల్ రిప్రజెంటేటివ్‌ను ఆయన ఇద్దరు సహచరులు శనివారం హత్య చేశారు. హత్యకు గురైన వ్యక్తి జగత్సింగ్‌పూర్ జిల్లా ఎరసమా ప్రాంతానికి చెందిన భాగరథి స్వయిన్. ఆయన మృతదేహాన్ని పరీక్షల కోసం తరలించినట్లు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

క్షతగాత్రుడ్ని, ఆసుపత్రికి తరలిస్తున్న స్థానికులు

రాయగడ గ్రామీణం, మునిగుడ, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా మునిగుడ వనదుర్గ ఆలయ సమీపంలో శనివారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు చోదకులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు క్షతగాత్రులను మునిగుడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. వీరిలో ఉమాశంకర్ అనే వ్యక్తి పరిస్థితి విషమంగా ఉండటంతో ఆయనను భవానిపట్న జిల్లా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు.

వృద్ధురాలికి గాయాలు

రాయగడ గ్రామీణం, మునిగుడ, న్యూస్‌టుడే: బస్సు దిగుతున్న సమయంలో పక్క నుంచి వస్తున్న వేరే బస్సు ఢీకొనడంతో ఓ వృద్ధురాలికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన రాయగడ జిల్లా మునిగుడ పోలీసుస్టేషన్ పరిధి సిరిపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. .మునిగుడకు చెందిన మాలతి బెహర (70) అనే వృద్ధురాలు ఓ ప్రైవేటు బస్సులో సిరిపూర్‌కు వెళ్తున్న సమయంలో గ్రామానికి చేరుకొని బస్సు దిగింది. అదే సమయంలో పక్క నుంచి ఓ బస్సు వచ్చి ఆమెను ఢీకొంది. ఈ ఘటనలో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు బాధితురాలిని బిసంకటక్ క్రిష్టియన్ ఆసుపత్రికి తరలించారు. నిందితుడ్ని అదుపులోకి తీసుకుని పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

విప్పపువ్వు స్వాధీనం - ఒకరి అరెస్టు

అధికారుల స్వాధీనంలో నిందితుడు, విప్పపువ్వు

జయపురం, న్యూస్‌టుడే: అక్రమంగా విప్పపువ్వు రవాణా చేస్తుండగా కొరాపుట్ జిల్లా బొరిగుమ్మ ఆబ్కారీ అధికారులు దాన్ని స్వాధీనం చేసుకొని ఒకరిని అరెస్టు చేశారు. నిందితుడు నవరంగపూర్ జిల్లా పడాలగూడ గ్రామానికి చెందిన రింకు పూజారి(39)గా గుర్తించారు. ఏఎస్సై సానుసెఠియా తెలిపిన వివరాల ప్రకారం.. నవరంగపూర్‌కు అక్రమంగా రవాణా చేస్తుండగా అధికారులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు దగ్గర నుంచి కారు, 2,100 కిలోల విప్పపువ్వు స్వాధీనం చేసుకున్నారు.

విశ్రాంతి గృహంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపుర సదర్ పోలీసు స్టేషన్ పరిధిలో రఘునాథపూర్ గ్రామ సమీపంలోని ప్రయాణికుల విశ్రాంతి గృహంలో శనివారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం వెలుగు చూసింది. పోలీసులు మృతదేహాన్ని పరీక్షా కేంద్రానికి తరలించి, మృతుడి వివరాల కోసం దర్యాప్తు చేపట్టారు.

అగ్ని ప్రమాదంపై ఠాణాలో ఫిర్యాదు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపుర శివారున అంబపువాలోని ఆబ్కారీ నిఘా విభాగం కార్యాలయం సమీపంలో శుక్రవారం సాయంత్రం జరిగిన అగ్ని ప్రమాదంలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న 22 కార్లు, మినీ సరకు వాహనాలు తదితరాలు దగ్ధమైన సంగతి తెలిసిందే. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియలేదని, ఈ ఘటనపై గోపాలపూర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని ఆ విభాగం ఉప సూపరింటెండెంటు శ్రుతికాంత్ శనివారం మధ్యాహ్నం 'న్యూస్‌టుడే'కు చెప్పారు.

వేర్వేరు ఘటనల్లో యువకులకు గాయాలు

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా కళ్యాణసింగుపూర్‌లో శివరాత్రి సందర్భంగా జరుగుతున్న జాతరను తిలకించేందుకు వేరే గ్రామాల నుంచి వచ్చిన కొందరు యువకులు వేర్వేరు ద్విచక్ర వాహన ప్రమాదాలకు గురై గాయాల పాలయ్యారు. కెసింగుపూర్ స్టేషన్ పరిదిలో మూడు వాహన ప్రమాదాలు జరిగాయి. ఈ ఘటనల్లో ఆరుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను కెసింగుపూర్ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

బ్రౌన్‌షుగర్ స్వాధీనం

- ముగ్గురి అరెస్టు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్ ప్రాంతాల్లో స్పెషల్ క్రైం యూనిట్ అధికారులు 317 గ్రాముల బ్రౌన్‌షుగర్ స్వాధీనం చేసుకుని ముగ్గురు నిందితుల్ని అరెస్టు చేసినట్లు కమిషనర్ సురేష్ దేవదత్త సింగ్ శనివారం భువనేశ్వర్‌లో విలేకర్లకు చెప్పారు. పట్టుబడినవారు బాలేశ్వర్ జిల్లా జలేశ్వర్ వాసులుగా తెలిపారు. స్వాధీనమైన మత్తు పదార్థం విలువ రూ. 37 లక్షలుగా చెప్పారు.

చోరీ కేసులో మరొకరి అరెస్టు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపుర టౌన్ ఠాణా పరిధిలో గాంధీనగర్ కూడలిలోని ఓ దుకాణంలో జరిగిన చోరీ ఘటనలో పరారీలో ఉన్న మూడో నిందితుడ్ని పోలీసులు అరెస్టు చేసి శుక్రవారం న్యాయస్థానానికి తరలించారు. ఈ కేసులో ఇంతకుముందు ఇద్దరు నిందితుల్ని నిరుడు నవంబరులో అరెస్టు చేశామని బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ ఎం. రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. నిందితుల నుంచి చోరీ సొత్తు, 89 సిగరెట్ ప్యాకెట్లు, బిస్కెట్ ప్యాకెట్లు, శీతల పానీయం సీసాలు, రూ. 1,450 నగదు, ఓ ద్విచక్ర వాహనం తదితరాలు స్వాధీనం చేసుకున్నామని ఆయన పేర్కొన్నారు.

భువనేశ్వర్‌లో వీసా కేంద్రం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లో ఏప్రిల్ 1 నుంచి వీఎఫ్ఎస్ గ్లోబల్ వీసా అప్లికేషన్ కేంద్రం ప్రారంభం కానుంది. దీనికి సంబంధించి కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తమకు లేఖ రాసినట్లు గ్లోబల్ కేంద్రం పీఈఓ జుబిన్ కర్కరియా తెలిపారు.

EENADU Classifieds

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్లలాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు,కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సం:9399955545.

LAND FOR SALE

సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా - 15 ఎకరాల కొబ్బరి తోట, 2 బోర్లు, డ్రిప్, NH-16 కి దగ్గరలో, ప్లాట్స్ / రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సంప్రదించవలసిన కాంటాక్ట్ నెంబర్: 9704322999, 7337228262.

JOBS

విజయవాడ అన్నదానంలో శాఖాహార వంటచేయుటకు అనుభవంగల వంటమేస్త్రీ కావలెను. హిందువులు మాత్రమే. పంటసమయం: 5AM to 7PM ✆9100427894

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌దామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315/- (GST 5% అదనం)
మాత్రమే సంప్రదించండి: 8008597609

పట్టించుకోరు.. పనులు చేయరు

వజ్రపుకొత్తూరు మండలం పూడిజగన్నాథపురం ప్రాథమికోన్నత పాఠశాలలో అదనపు భవనాలు అసంపూర్తిగా వదిలేశారు. వైకాపా ప్రభుత్వం నాడు-నేడు కింద పాఠశాలల అభివృద్ధికి పాటుపడుతున్నామని గొప్పలు చెప్పి మధ్యలోనే చేతులెత్తేశారు. దీంతో విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు. సత్వరమే పనులు పూర్తి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రుల కోరుతున్నారు. ఈ విషయమై ఎంఈవో దశరథ్ వద్ద ప్రస్తావించగా నివేదిక పంపించాం, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

మట్టితో ముప్పు

వజ్రపుకొత్తూరు మండలం డెప్పూరు నుంచి మెట్టూరు వరకు ఉన్న రోడ్డుకు ఇరువైపులా మట్టి వేస్తుండటంతో అధ్వానంగా తయారైంది. బెర్మ్‌ల అభివృద్ధికి కంకర వేయాల్సి ఉండగా.. మట్టిని వినియోగిస్తుండటంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడితే మట్టి రోడ్డుపైకి వచ్చి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు వాపోతున్నారు. ఈ సమస్యపై ర.భ.శాఖ జేఈ జగదీశ్‌ను వివరణ కోరగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

మరమ్మతులకు గురికావాల్సిందే

కంచిలి మండల పరిధి ఎంఎస్‌పల్లి ఆదర్శపాఠశాలకు దూర ప్రాంతాల నుంచి వందమందికి పైగా విద్యార్థులు సైకిళ్లపై వస్తుంటారు. పాఠశాల ఆవరణలో సైకిల్ షెడ్ లేక ఎండలకు తరచూ తమ వాహనాలు మరమ్మతులకు గురవతున్నాయని వారు వాపోతున్నారు. ఈ విషయం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివప్రసాద్ వద్ద ప్రస్తావించగా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానన్నారు.– న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

కాలువలు లేక అవస్థలు

వజ్రపుకొత్తూరు మండలం మంచినీళ్లపేటలో మురుగు కాలువ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. దీంతో గ్రామస్థులు అవస్థలు పడుతున్నారు. వీధులతో పాటు పాత పంచాయతీ కార్యాలయం సమీపంలో ప్రధాన రహదారిపై మురుగు నీరు పారుతోంది. దుర్వాసన, దోమల బెడద ఎక్కువైందని స్థానికులు వాపోతున్నారు. సీసీ కాలువలు నిర్మించాలని వారు కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి ఎర్రయ్యను వివరణ కోరగా చర్యలు చేపడతామని తెలిపారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

పలకరిస్తున్న ప్రమాదం

ఇచ్ఛాపురం మండలం పరిధి అరకభద్ర గ్రామంలో ఓ వీధిలోని కాలువపై పలకలు శిథిలమయ్యాయి. దీంతో నిత్యం ప్రమాదాల బారినపడుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలా రోజులుగా ఇదే పరిస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొత్త పలకలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరావును వివరణ కోరగా త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

అటకెక్కిన సౌరభం!

న్యూస్‌టుడే, సీతంపేట, పాచిపెంట, కురుపాం గ్రామీణం, గుమ్మలక్ష్మీపురం, వీరఘట్టం

మారుమూల ప్రాంతాల్లోని గిరిజనుల నీటి కష్టాలు తీర్చడానికి ఏర్పాటుచేసిన సౌరఫలకాలు నిర్వహణలోపంతో అటకెక్కాయి. వీటి స్థానంలో ఏర్పాటుచేసిన మోటార్లు విద్యుత్తు కనెక్షన్లు పనిచేయక వారి కష్టాలు మళ్లీ మొదటికొచ్చాయి. తాగునీటికి అవస్థలు తప్పడంలేదు.

మరమ్మతులకు గురవుతున్న సోలార్ పలకలు

పట్టించుకోని నిర్వాహకులు.. గిరిజనులకు అవస్థలు

కురుపాం మండలం చింతమానుగూడలో విద్యుత్తు మోటార్ అమర్చి నీరందేలా చేసిన పథకం

తీసుకెళ్తారు.. మరి రారు

సౌర ఫలకలు ఎక్కడైనా మరమ్మతులకు గురైతే మోటార్లు, ప్యానెళ్లు ఇతర పరికరాలను సంబంధిత సంస్థ ప్రతినిధులు వచ్చి బాగు చేస్తామని తీసుకెళ్తున్నారు. తర్వాత వాటిని తెచ్చి అమర్చడంలేదు. ఆయా చోట్ల విద్యుత్తు కనెక్షన్లు, మోటార్లు ఏర్పాటు చేసి నీరందించేలా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం 60 శాతానికి పైగా ఇలాగే పని చేస్తున్నాయన్నారు. కానీ అయిదేళ్ల తర్వాత లయబులిటీ పీరియడ్ గడువు ముగుస్తుండడంతో నిర్వహణ బాధ్యత అధికార యంత్రాంగం, పంచాయతీలపైనే పెరుగుతోంది.

ఇదీ పరిస్థితి..

★ సీతంపేట మండలంలో 166 చోట్ల సౌరశక్తి ఆధారిత మంచినీటి పథకాలు ఏర్పాటుచేశారు. వీటిలో చాలా వరకు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. అలాంటి చోట్ల విద్యుత్తు కనెక్షన్, మోటార్లు ఏర్పాటు చేసి ప్రజలకు నీరందిస్తున్నారు. సమస్యను జేఈ సత్యం వద్ద ప్రస్తావించగా ఎక్కడైనా మరమ్మతు జరిగితే వెంటనే సరి చేస్తున్నామన్నారు. సోలార్ పని చేయని చోట విద్యుత్తు ఆధారిత మోటార్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

★ గుమ్మలక్ష్మీపురం మండలంలో 47 చోట్ల ఏర్పాటు చేశారు. అన్నీ పాడవడంతో విద్యుత్తు కనెక్షన్లు ఏర్పాటు చేసి నీరందిస్తున్నారు.

★ పాచిపెంట మండలంలో ఐదు చోట్ల ఉన్నాయి. కొన్ని ప్రాంతాలలో సక్రమంగా పని చేయడంలేదు. మాలమామిడి గ్రామంలో ఏర్పాటు చేసిన సౌరఫలకలు ఈదురుగాలులకు ఎగిరిపోయి, ఇనుప ఊచలే మిగిలాయి. జేఈ రామాంజనేయులు మాట్లాడుతూ మరమ్మత్తులకు టెక్నీషియన్లు దొరక్కపోవడంతో పనులు చేపట్టలేకపోతున్నామన్నారు.

కురుపాం మండలంలో చింతమానుగూడ, నాగర తదితర గ్రామాల్లో పని చేయడంలేదు. విద్యుత్తు మోటార్లు ద్వారా అందిస్తున్నారు. ఇవి కూడా తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. పరిశీలించి చర్యలు చేపడతామని జేఈ ఆర్.వేణు అన్నారు.

వీరఘట్టం మండలం కాగితాడలో ఏర్పాటు చేసిన పథకం మోటార్ దెబ్బతింది. పంచాయతీ నిధులు వెచ్చించి విద్యుత్తు మోటార్ ఏర్పాటుచేశారు.

అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

10 ద్విచక్రవాహనాలు స్వాధీనం

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనాలు, బంగారు ఆభరణాల చోరీలకు పాల్పడుతున్న ఒడిశాకు చెందిన అంతర్రాష్ట్ర దొంగను ఏపీలోని శ్రీకాకుళం జిల్లా టెక్కలి పోలీసులు అరెస్టు చేశారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ డి.లక్ష్మణరావు, సీఐ విజయ్‌కుమార్‌తో కలసి వివరాలు వెల్లడించారు. ఒడిశా రాష్ట్రం, గంజాం జిల్లా, అస్కా బ్లాక్, కలసందపూర్ గ్రామానికి చెందిన మేకల గణేష్ జగతిమెట్ట కూడలిలో వాహన తనిఖీలు చేస్తుండగా పట్టుబడినట్లు చెప్పారు. నిందితుడి నుంచి 10 ద్విచక్రవాహనాలు, ఎనిమిది గ్రాముల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఒడిశా రాష్ట్రం బుంజునగర్‌కు చెందిన మరో నిందితుడైన రావుల వినోద్‌తో కలసి ఇతడు ఆంధ్ర, ఒడిశా రాష్ట్రాల్లో పలు చోరీలకు పాల్పడినట్లు చెప్పారు. టెక్కలిలో మూడు, కోటబొమ్మాళిలో ఐదు, మందస, నందిగాంలో చెరో ద్విచక్రవాహనం తస్కరించారని, నందిగాంలో గతేడాది బంగారు గొలుసు దొంగతనం కేసులో సైతం నిందితులుగా తేలినట్లు పేర్కొన్నారు. ఏ2 రావుల వినోద్ ఇప్పటికే ఓ నేరంలో ఎచ్చెర్ల పోలీసులకు పట్టుబడి రిమాండ్‌లో ఉన్నట్లు చెప్పారు. చోరీ చేసిన ద్విచక్రవాహనాలను నిందితులు టెక్కలి మండలం లచ్చన్నపేట సమీపంలో డంపింగ్‌యార్డు వద్ద దాచిపెట్టారని తెలిపారు. కేసుల ఛేదనలో కీలకంగా వ్యవహరించిన సిబ్బంది ఉమామహేశ్వరరావు, గోపాల్, లోకనాథం, చందులను డీఎస్పీ అభినందించారు

పోలీసులు అదుపులో నిందితుడు. చిత్రంలో స్వాధీనం చేసుకున్న ద్విచక్రవాహనాలు

6 కిలోల గంజాయితో వ్యక్తి అరెస్టు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఒడిశా నుంచి 6 కిలోల గంజాయిని ద్విచక్రవాహనంపై తరలిస్తుండగా ఇచ్ఛాపురం ఎక్సైజ్ పోలీసులు నిఘావేసి పట్టుకున్నారు. సీఐ పీడీ ప్రసాద్ తెలిపిన వివరాల మేరకు.. గంజాయి రవాణాపై సమాచారంతో శనివారం ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్ రోడ్డులో గస్తీ నిర్వహించారు. ఒడిశాలోని గంజాం జిల్లాకు చెందిన విక్రాంత్ ఉధాన్ సింగ్ అనే యువకుడు సంచుల్లో గంజాయిని రైలులో తిరుచునాపల్లికి తరలించడానికి వెళ్తూ పట్టుబడ్డాడు. నిందితుడిని అరెస్టు చేసి, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై ఎన్.కృష్ణారావు, బి.అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్తు స్తంభాలే వారధి!

గరుగుబిల్లి మండలం రావుపల్లి గ్రామం నుంచి అజ్జాడ గ్రామానికి వెళ్లే మార్గంలో దేసూరిగెడ్డ ఉంది. దీనికి అవతలి వైపు గ్రామాల రైతులు తమ పొలాలకు వెళ్లాలంటే ఈ గెడ్డ దాటాల్సిందే. వారధి లేక పాత విద్యుత్తు స్తంభాలను వేసి రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి. విషయాన్ని సర్పంచి బి.మహేష్ వద్ద ప్రస్తావించగా వంతెన నిర్మాణానికి కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చామని, నిధుల సమీకరణకు కృషి చేస్తున్నామన్నారు. – న్యూస్‌టుడే, గరుగుబిల్లి

బాలలూ మీతోనే భోజనం..

జిల్లా సంయుక్త కలెక్టర్, పార్వతీపురం ఐటీడీఏ పీవో యశ్వంత్ కుమార్ రెడ్డి పెదఖేర్జిల, యండభద్ర గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెదఖేర్జిలలో విద్యార్థులతోపాటు కూర్చొని భోజనం చేశారు. వారితో కలిసి భోజనం చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు ప్రబలకుండా ఉంటాయన్నారు. అనంతరం పాఠ్యాంశాల బోధనపై ఆరా తీశారు. పదిలో శతశాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. – న్యూస్‌టుడే, కొమరాడ

గోల్ కొడితే.. పతకం పట్టాల్సిందే

ఫుట్‌బాల్లో రాణిస్తున్న క్రీడాకారులు

ఫుట్‌బాల్ ఆడుతున్న క్రీడాకారులు

వారంతా నగరానికి చెందిన క్రీడాకారులు.. ఫుట్‌బాల్ క్రీడే ఆశ, శ్వాసగా ఆడుతున్నారు.. పట్టుదల, నిత్య సాధనతో ఆటలో రాణిస్తున్నారు. జిల్లా ఫుట్‌బాల్ సంఘం, టౌన్ స్పోర్ట్స్ క్లబ్ ప్రోత్సాహంతో రాజీవ్ క్రీడా మైదానంలో శిక్షణ తీసుకుంటూ.. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో అద్భుత ప్రతిభతో పతకాలు సాధిస్తున్నారు. జాతీయ స్థాయి పోటీల్లో సత్తా చాటిన క్రీడాకారులపై ప్రత్యేక కథనం. –న్యూస్‌టుడే బాబామెట్ట

నాన్న సహకారంతో..

నా పేరు గణేష్. మాది విజయనగరం. కీడలపై ఉన్న ఆసక్తితో వ్యాయామ విద్యను (బీపీఈడీ) పూర్తిచేశాను. చిన్నతనం నుంచే తల్లిదండ్రులు నా ఆసక్తి చూసి శిక్షణ ఇప్పించారు. హిమాచల్‌ప్రదేశ్, చెన్నై, కేరళ, రాష్ట్రంలో జరిగిన జాతీయ, అంతర విశ్వవిద్యాలయాల స్థాయి పోటీల్లో గుర్తింపు వచ్చింది. ఇటీవల నగరంలో జరిగిన ఉత్తరాంధ్ర స్థాయి పోటీల్లో జిల్లా జట్టు విజయం సాధించడంలో కీలకపాత్ర పోషించాను. క్రీడా కోటాలో ఉద్యోగం సాధించాలనేదే కోరిక.

స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగమే లక్ష్యం

నా పేరు శివప్రసాద్. మాది విజయనగరంలోని బుంగవీధి. చిన్నతనం నుంచి ఫుట్‌బాల్ క్రీడ అంటే ఆసక్తి. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాఠశాల స్థాయి నుంచే రాజీవ్ క్రీడా మైదానంలో రాజీవ్ కోచ్ వద్ద శిక్షణ పొందుతున్నాను. ఓ వైపు చదువుతూ, మరోవైపు సాధన చేశాను. రాష్ట్రస్థాయి పోటీల్లో 8 సార్లు, జాతీయ స్థాయి పోటీల్లో నాలుగు సార్లు పాల్గొని పతకాలు సాధించాను. భువనేశ్వర్‌లో జరిగిన గ్రామీణ జాతీయ పోటీలు, హైదరాబాద్, జమ్మూకశ్మీర్‌లో జరిగిన అండర్-19 జాతీయపోటీల్లో పాల్గొన్నాను. సంతోష్‌ట్రోఫీ సీనియర్స్ విభాగంలో చెన్నైలో జరిగిన పోటీల్లో పాల్గొన్నాను. డిగ్రీ పూర్తిచేశాను. క్రీడా కోటాలో ప్రభుత్వ ఉద్యోగ సాధనే లక్ష్యం.

జాతీయస్థాయి పోటీలో పాల్గొనడమే ధ్యేయం

నా పేరు నవీన్. మాది లంకాపట్నం. నాన్న ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. నాకు ఆసక్తి ఉన్న ఫుట్‌బాల్ క్రీడలో ప్రోత్సహించారు. రెండేళ్లలో రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో పతకాలు సాధించాను. ఇటీవల విజయనగరం, విశాఖలో జరిగిన ఫుట్‌బాల్ పోటీల్లో విజేతగా నిలిపేందుకు జిల్లా జట్టులో కృషి చేశాను. కేరళలో జరిగిన ఆల్ ఇండియా అంతర విశ్వవిద్యాలయ పోటీల్లో ఏయూ తరఫున, ఛత్తీస్‌గఢ్‌లో అండర్-20 జాతీయ పోటీల్లో, విజయవాడలో ఏపీ సూపర్‌కప్ పోటీల్లో టాప్ స్కోరర్‌గా(5 గోల్స్) నిలిచాను. ప్రస్తుతం సత్యా కళాశాలలో డిగ్రీ చదువుతున్నాను. జాతీయ స్థాయిలో రాణించాలన్నదే లక్ష్యం.

మహిళల అక్షరాస్యతతో ఆర్థిక ప్రగతి

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: మహిళల అక్షరాస్యతతో ఆర్థిక ప్రగతి సాధ్యమని ఎంపీడీవో రమేష్‌నాయుడు పేర్కొన్నారు. మండలంలోని సంజీవపురంలో ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా తెలుగు అక్షరాస్యత నిర్వహిస్తున్న అక్షరాస్యత కేంద్రాన్ని శుక్రవారం ఏపీఎం ప్రసాదరావుతో కలిసి ఎంపీడీవో సందర్శించారు. ఈ సందర్భంగా పుస్తకాలను ఆవిష్కరించారు. పంచాయతీ కార్యదర్శి ఉషారాణి, సీసీలు పాల్గొన్నారు.

ప్రయాణ ప్రాంగణాలు ఉన్నా.. లేనట్లే!

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

పల్లె బస్టాండ్ల గోడు ఎవరికీ పట్టడం లేదు. ప్రయాణికుల సౌలభ్యం కాంక్షిస్తూ ప్రభుత్వం, దాతలు నిర్మించిన బస్‌షెల్టర్లు పూర్తిగా శిథిలమై నేడు కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. విద్య, వైద్యం, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల వంటి మౌలిక వసతులే కాకుండా ఊరి మొదట్లో దర్శనమిచ్చే బస్‌షెడ్‌ల అభివృద్ధిలో భాగమేనన్న వాస్తవాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు పూర్తిగా విస్మరిస్తున్నారు. దీంతో అధ్వానంగా మారిన విశ్రాంతి భవనాల్లో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ప్రయాణికులు భయాందోళనలకు గురవుతున్నారు.

కొజ్జిరియా వద్ద అధ్వానంగా బస్‌షెల్టర్

ఇదీ పరిస్థితి..

నియోజకవర్గంలో ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, సోంపేట మండలాల్లో సుమారు 30 వరకు బస్‌షెల్టర్లు మరమ్మతులకు గురయ్యాయి. కొన్ని కూలిపోగా. మరికొన్ని నేడా రేపా అన్న పరిస్థితిలో ఉన్నాయి. వీటికి మరమ్మతులు చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలని ప్రయాణికులు కోరుతున్నారు.

✤ సొంత వాహనాలు లేని వారంతా ఆర్టీసీ, ప్రైవేటు వాహనాల్లోనే రాకపోకలు సాగిస్తుంటారు. విశ్రాంతి భవనంలో వేచి ఉంటారు. అవి అధ్వానంగా ఉండటంతో చెట్ల కింద ఉండాల్సి దుస్థితి. ఏ అధికారికి చెబితే తమ సమస్య పరిష్కారమవుతోందో తెలియడం లేదని పలువురు వాపోతున్నారు.

చర్యలు తీసుకుంటాం...

శిథిలావస్థకు చేరిన బస్‌షెల్టర్లను గుర్తిస్తున్నాం. సంబంధిత గ్రామ సర్పంచి, కార్యదర్శుల ద్వారా వివరాలు సేకరిస్తున్నాం, పంచాయతీ నిధులతో పనులు ప్రారంభించి ప్రయాణికులు కష్టాలు తొలగించడానికి కృషి చేస్తాం.

– ఎల్.త్రినాథ్, కె.రామారావు (ఇన్‌ఛార్జి), ఎంపీడీవోలు కవిటి, ఇచ్ఛాపురం మండలాలు

సందడిగా పునఃప్రారంభోత్సవం

గంగువాడ సమీపంలో ఉమాసహిత నీలకంఠేశ్వర ఆలయ పునఃప్రారంభోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పీకే శ్రీను తల్లి కమలమ్మ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజల సహకారంతో ఆలయ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. – న్యూస్‌టుడే, పలాస, గ్రామీణం

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

కంచిలి మండలం బూరగాంలో కొలువైన శిర్డీ సాయి బాబా ఆలయ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సాయి విగ్రహానికి అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించడంతోపాటు అన్నసమారాధన, కోలాటం, దోస్తి తదితర ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో గ్రామస్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి

సంతోషిమాతకు కుంకుమ పూజలు

కంచిలి మండలం అర్జునాపురంలో శుక్రవారం సాయంత్రం సంతోషిమాత ఉద్యాపన కార్యక్రమాన్ని స్థానిక మహిళలు వైభవంగా నిర్వహించారు. 16 శుక్రవారాలు ఉపవాసం ఉండి చివరి వారం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. సంతోషి మాత చిత్రపటానికి పసుపు, కుంకుమలతో పూజలు చేశారు. అనంతరం కథ చెప్పుకొని, ప్రసాదాన్ని పంపిణీ చేశారు. గ్రామంలో అమ్మవారి ఘటాలను ఊరేగించారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

క్విజ్ విజేత మంచినీళ్లపేట

ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా కవిటి మండలం లండారిపుట్టుగలో నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో వజ్రపుకొత్తూరు మండలం మంచినీళ్లపేట ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. కవిటి మండలం కుసుంపురం, ఆమదాలవలస మండలం పీఎన్‌టీ వాడ, ప్రాథమిక పాఠశాలలు తర్వాత స్థానాల్లో నిలిచాయి. తహసీల్దార్ ఎం.కృష్ణమూర్తి, ఎంఈవో ధనంజయ మజ్జి విజేతలకు జ్ఞాపికలతోపాటు నగదు బహుమతులు అందజేశారు. యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

నీటి తొట్టె తీర్చెను దాహార్తి!

రాష్ట్ర ప్రభుత్వం మూగజీవాలు దాహార్తిని తీర్చేందుకు నీటి తొట్టెలు ఏర్పాటు చేసింది. వేసవి దృష్ట్యా అన్ని చోట్ల నీటి తొట్టెలను సద్వినియోగం చేసుకునేలా సంబంధితాధికారులు చర్యలు చేపట్టారు. వజ్రపుకొత్తూరు మండలం చినవంక పంచాయతీ గుల్లలపాడు సమీప రహదారి పక్కన నిర్మించిన నీటితొట్టెలో శుక్రవారం నీటిని నింపడంతో పదుల సంఖ్యలో పశువులు దాహార్తిని తీర్చుకున్నాయి. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

అంతరాయం లేకుండా అవసరానికి సరిపడేలా..!

వేసవిలో నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు చర్యలు

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం అర్బన్

పగటి ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. వేసవి తీవ్రతకు అనుగుణంగా విద్యుత్తు అవసరాలూ పెరిగే అవకాశం ఉంది. గృహావసరాలు, పారిశ్రామిక, వ్యవసాయ ఆధారిత రంగాల్లో వినియోగం ఇప్పటికే ఎక్కువైంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని మార్చి, ఏప్రిల్, మే నెలల్లో అంతరాయం లేకుండా.. నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు తూర్పు ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ(ఈపీడీసీఎల్) సన్నద్ధమవుతోంది. క్షేత్రస్థాయిలో ఇప్పటికే సిబ్బంది చర్యలు చేపడుతున్నారు.

అరసవల్లి రహదారిలో విద్యుత్తు తీగలు మారుస్తున్న సిబ్బంది

జిల్లా కోటా డిస్కం నుంచి ప్రస్తుతం నెలకు 8 - 9 మిలియన్ యూనిట్లు ఇస్తున్నారు. వేసవిలో 13 మిలియన్ యూనిట్ల వరకు అవసరమవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆ మేరకు సరఫరా చేసేందుకు పీఎం సూర్యఘర్ పథకం ద్వారా లభ్యమవుతున్న విద్యుత్తును గ్రిడ్ ద్వారా తిరిగి జిల్లా అవసరాలకు వినియోగించుకునేలా చర్యలు చేపడుతున్నారు.

★ టెక్కలి, సంచాంలో 220/132 కేవీ, అంపోలు, చిలకపాలెం, పైడిభీమవరం, పాతపట్నం, ఇచ్ఛాపురం, నరసన్నపేట, పలాసలో 132/33 కేవీ ఉప కేంద్రాలున్నాయి.

★ వాటికి అనుసంధానంగా 33/11 కేవీ సబ్ స్టేషన్లు 96, 55 మార్గాల్లో 33 కేవీ ఫీడర్ లైన్లు, 390 మార్గాల్లో 11కేవీ ఫీడరు లైన్లు, 25,499 నియంత్రికలు పని చేస్తున్నాయి.

★ రణస్థలం మండలం బంటుపల్లి, పలాస మండలం బొడ్డపాడు టిడ్కో గృహాల వద్ద రెండు ఉప కేంద్రాలను ప్రారంభించారు. పలాసలో ఇండోర్ సబ్ స్టేషన్, కోటబొమ్మాళి మండలం నర్సింగపల్లి, శ్రీకాకుళం 33 కేవీ ఉప కేంద్రాలకు అనుమతి లభించింది. మరో 8 ప్రతిపాదనల దశలో ఉన్నాయి.

ముందస్తు ప్రణాళిక

గతేడాది వేసవిలో ఎదురైన విద్యుత్తు సమస్యలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. అధిక లోడ్ ప్రభావం ఉన్న నియంత్రికలను మార్చడం, తీగలను సరి చేయడం, ఉప కేంద్రాల నిర్వహణ పనులు చేపడుతున్నారు. అదనపు లోడ్‌ను తట్టుకునేలా సుమారు 100కు పైగా నియంత్రికలను మార్చనున్నారు. మార్చి నెలాఖరుకు పనులన్నీ పూర్తి చేస్తామని ఈపీడీసీఎల్ శ్రీకాకుళం సర్కిల్ ఎస్ఈ ఎన్.కృష్ణమూర్తి తెలిపారు.

జిల్లాలో విద్యుత్తు కనెక్షన్ల వివరాలిలా.. ● వ్యవసాయ: 30,845 ● ఆక్వా: 322 ● గృహ, ఇతర: 7,99,129

జాతీయ జిమ్నాస్టిక్స్ శిక్షణ శిబిరంలో యువత సాధన

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: భారత జిమ్నాస్టిక్స్ సంఘం సహకారంతో రాష్ట్ర క్రీడా శాఖ సౌజన్యంతో జూనియర్, సీనియర్ జాతీయ జిమ్నాస్టిక్స్ శిక్షణ శిబిరం ప్రారంభమైంది. భువనేశ్వర్‌లోని ఒడిశా ఏఎంఎన్ఎస్ ఇండియా జిమ్నాస్టిక్స్ హెచ్‌పీసీ కేంద్రంలో నిర్వహిస్తున్న ఇందులో వివిధ రాష్ట్రాలకు చెందిన 49 మంది యువతీయువకులు శిక్షణ పొందుతూ ముమ్మర సాధన చేస్తున్నారు. రాష్ట్రానికి చెందిన జూనియర్, సీనియర్ జిమ్నాస్ట్‌లు ప్రణతి నాయక్, తనూ, తాపేశ్వరనాథ్ దాస్, బిరుచంద్రరావు జాతీయ పోటీలకు ఎంపికై శిబిరంలో శిక్షణ పొందుతున్నారు. జాతీయ ముఖ్య శిక్షకుడు అశోక్ మిశ్ర పర్యవేక్షణలో ఇది కొనసాగుతోంది.



సీనియర్ క్రీడాకారుడి ప్రాక్టీస్

పతకం గెలుచుకోవాలనే లక్ష్యంతో సాధన

జూనియర్ క్రీడాకారిణికి శిక్షణ ఇస్తున్న సీనియర్

(c) eenadu

ఈనాడు పల్నాడు
ఆదివారం ఫిబ్రవరి 22, 2026

ఉద్యాన హబ్‌లోకి వినుకొండ

* ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన
* కరతాళ ధ్వనులతో జనం హర్షం

ఈనాడు, నరసరావుపేట, న్యూస్‌టుడే, వినుకొండ బృందం: రాయలసీమ హార్టికల్చర్ హబ్‌లోకి వినుకొండను చేరుస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. వినుకొండలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో మధ్యాహ్నం 12.45 గంటలకు వినుకొండ జూనియర్ కళాశాలలోని హెలిప్యాడ్‌కు సీఎం చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో నరసరావుపేట రోడ్డులోని ఎన్నెస్పీ మైదానంలో ఏర్పాటుచేసిన సభా వేదికకు వచ్చారు. ముందుగా స్వచ్ఛ రథాల్ని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వరి పొట్టు, మొక్కజొన్న వ్యర్థాలతో తయారు చేసిన ప్లేట్లు, అలంకరణ వస్తువుల్ని చూసి వాటిని తయారు చేసిన వారిని మెచ్చుకున్నారు. [illegible]

వరిపొట్టుతో తయారు చేసిన ప్లేటును పరిశీలిస్తూ..


ప్రజలకు అభివాదం చేస్తూ..

నియోజకవర్గానికి వరాల జల్లు

వినుకొండ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వినుకొండకు వరాల జల్లు కురిపించారు. [illegible]

స్వచ్ఛత ప్రతిజ్ఞ చేస్తున్న సీఎం చంద్రబాబునాయుడు, మంత్రులు నారాయణ, రవికుమార్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, హాజరైన జనం

ఎక్కువ మంది రోగులొస్తే ఏమి చేస్తారు?

వినుకొండ గ్రామీణ, న్యూస్‌టుడే: [illegible] ఉంటుంది. ఎలా నమోదు చేస్తారు. ఎక్కువ మంది ఒకేసారి వస్తే ఏం చేస్తారని వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ చక్రధర్‌బాబును ఆరా తీశారు. ఆయన తన చరవాణిలో స్కాన్ చేసి [illegible] కలియ తిరిగి పరిశీలించారు. సీఎం వెంట కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, జాయింట్ డైరెక్టర్ రమేష్‌నాథ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రీజినల్ అధికారి నజీరా బేగం, డీసీహెచ్‌ఎస్ ప్రసూన, సూపరింటెండెంట్ దయానిధి తదితరులు పాల్గొన్నారు.

ఓపీ గురించి వివరిస్తున్న డైరెక్టర్ చక్రధర్‌బాబు

రంజాన్ వేళలు



ఇఫ్తార్: (ఆదివారం)
సాయంత్రం: 6.20
సహరి: (సోమవారం)
ఉదయం: 5.14

పాఠ్యాంశాలపై పట్టు.. అత్యుత్తమ మార్కులకు మెట్టు 8లో

నాగార్జునసాగర్‌కు లోహ విహంగం!

నరసరావుపేట, కారంపూడి, విజయపురి సౌత్, న్యూస్‌టుడే: మానవ నిర్మిత మహాసాగరానికి కూతవేటు దూరంలో విమానం రానున్న రోజుల్లో ఎగరనుంది. నాగార్జునసాగర్‌లో ఎయిర్‌పోర్టు నిర్మించాలనే ఆలోచన ఎప్పటినుంచో ఉంది. కూటమి ప్రభుత్వం విమానాశ్రయం నిర్మాణ కలను సాకారం చేసేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఆర్‌సీహెచ్ సహకారంతో ఎయిర్‌పోర్టు నిర్మించనుంది. త్వరలో జరిగే రాష్ట్ర కేబినెట్

విమానాశ్రయ నిర్మాణానికి అడుగులు

సమావేశంలో భూసేకరణ ప్రక్రియకు ఆమోద ముద్ర వేయాలని ఇటీవల సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో నిర్ణయించారు. ఈ నేపథ్యంలో భూసేకరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో వేగవంతం చేశారు. డీపీఆర్ కార్యరూపం దాల్చి ఆమోదం లభించిన వెంటనే పనులు చేపడతారు.

ఎయిర్‌పోర్టు నిర్మించే ప్రాంతంలో రన్‌వే ఇలా..

➡ సాగర్ పరిధిలో 1670.61 ఎకరాల్లో విమానాశ్రయం నిర్మించాలనే ఆలోచన ఉంది. 103 ఎకరాల ప్రభుత్వ భూమిని సేకరించారు. సైట్ క్లియరెన్స్‌కు ఎంవోసీఏ వేచిచూస్తోంది. రూ.390 కోట్లతో ఎయిర్‌పోర్టు నిర్మించనున్నారు.

భూసేకరణ ప్రక్రియ వేగవంతం.. ఎయిర్‌పోర్టు కోసం మాచర్ల మండలం విజయపురిసౌత్, నాగులవరం, పశువేముల పంచాయతీ పరిధిలోని భూముల్ని సేకరిస్తున్నారు. ఎయిర్‌పోర్టు డెవలప్‌మెంట్ అథారిటీ సభ్యులు, రెవెన్యూ అధికారులు గ్రామాల్లో పరిశీలించి భూములను పరిశీలించారు. త్వరితగతిన భూ సేకరణ ప్రక్రియ చేపట్టనున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. విమానాశ్రయానికి ప్రతిపాదిస్తున్న ప్రాంతంలో రన్‌వే నిర్మాణం ఉండటంతో గతంలో పలు సినిమాల్ని చిత్రీకరించారు. ఎయిర్‌పోర్టు నిర్మిస్తే ప్రపంచ బౌద్ధ పర్యాటకం మరింత విలసిల్లే అవకాశం ఉంది.

పొదుపు మహిళలకు ఆర్థిక చేయూత

నరసరావుపేట, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంత పొదుపు మహిళలకు ఆర్థికంగా అండగా నిలిచే విద్యాలక్ష్మి, కల్యాణలక్ష్మి పథకాలు వచ్చేస్తున్నాయి. మార్చి 8న మహిళా దినోత్సవం సందర్భంగా స్త్రీనిధి, కో-ఆపరేటివ్ సంస్థ ద్వారా ఎన్టీఆర్ విద్యాలక్ష్మి, కల్యాణలక్ష్మి పథకాలు అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం సన్నాహాలుచేస్తోంది. మరోవైపు సెర్ప్‌ను డిజిటల్ బాట పట్టించనుంది. ఉద్యోగులు, యానిమేటర్లకు ఎలక్ట్రానిక్ పరికరాలు అందించనున్నారు.

మార్చి 8 నుంచి విద్యాలక్ష్మి, కల్యాణలక్ష్మి పథకాలు అమలు!

❖ కల్యాణలక్ష్మి ద్వారా పొదుపు మహిళల కుటుంబాల్లోని ఆడబిడ్డల పెళ్లికి రూ.లక్ష వరకు రుణం ఇవ్వనున్నారు. నాలుగు శాతం మాత్రమే వడ్డీ ఉంటుంది. తీసుకున్న రుణం 48 నెలల్లో చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తు చేసుకున్నప్పుడు పెళ్లి శుభలేఖ, ఖర్చు అంచనా వ్యయం తదితర వివరాలు ఇవ్వాల్సి ఉంటుంది. సొమ్ము నేరుగా డ్వాక్రా మహిళ బ్యాంకు ఖాతాలో జమచేస్తారు. బీమా సౌకర్యం వర్తింపజేయనున్నారు.

పావలా వడ్డీకే రుణాలు.. స్త్రీనిధి ద్వారా స్వయం సహాయక సంఘాల్లోని సభ్యుల పిల్లల చదువులకు విద్యాలక్ష్మి పథకం కింద రుణాలు అందించనున్నారు. ఒక సభ్యురాలికి చెందిన ఇద్దరు పిల్లలకు లబ్ధి వర్తిస్తుంది. బడిలో చేరిన ప్రవేశ పత్రం, ఫీజు కట్టిన రశీదు సమర్పించాల్సి ఉంటుంది. పావలా వడ్డీకి రూ.10 వేల నుంచి రూ.1 లక్ష వరకు రుణం అందజేస్తారు.

సెర్ప్ డిజిటల్ బాట.. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్)ను డిజిటల్ బాట పట్టించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. జిల్లాలోని ఏపీఎంలకు ల్యాప్‌టాప్‌లు.. సీసీలు, యానిమేటర్ల(వీవోఏ)కు చరవాణులు అందించనుంది. ఇకనుంచి డ్వాక్రా సంఘాల కార్యకలాపాలన్నీ డిజిటల్‌గానే జరగనున్నాయి. గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలో ఎలక్ట్రానిక్ పరికరాల్ని అందజేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలు అందించేందుకు చర్యలు తీసుకున్నారు.

మరో డీఎస్సీకి రంగం సిద్ధం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం పొందాలని కలలు కంటున్న నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం తీపికబురు చెప్పింది. సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీతో ఉమ్మడి గుంటూరు జిల్లాలో 1,143 పోస్టుల్ని భర్తీ చేసింది. ఇందులో పల్నాడు జిల్లాలో 997 పోస్టులు భర్తీ చేశారు. మరో డీఎస్సీ ప్రకటన ఉగాదికి వెలువడుతుందనే సంకేతాల నేపథ్యంలో జిల్లాల వారీగా ఖాళీల వివరాల్ని అధికారులు సేకరిస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాతిపదికన 57 మండలాల్లో ఖాళీల వివరాలు సేకరించి రాష్ట్ర కార్యాలయానికి నివేదించనున్నారు.

ఉపాధ్యాయ ఖాళీలపై కసరత్తు

❖ ఉపాధ్యాయ ఖాళీలను 70:30 నిష్పత్తిలో విభజిస్తారు. 70 శాతం ఉద్యోగోన్నతుల ద్వారా, 30 శాతం నేరుగా నియామకాల విధానంలో భర్తీ చేస్తారు. ఉపాధ్యాయ ఖాళీల ఆమోదం తర్వాత పాఠశాలల వారీగా విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తిని అనుసరించి హేతుబద్ధీకరణ ప్రక్రియ చేపట్టనున్నారు. అనంతరం ఖాళీల్ని పాఠ్యాంశాల వారీగా ప్రకటిస్తారు. ❖ ఇప్పటివరకు సేకరించిన వివరాల ప్రకారం ఉమ్మడి గుంటూరు జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ ఖాళీలు 145 ఉండగా.. ఎస్జీటీలు లేవు. ఈ నెలాఖరులోపు కసరత్తు పూర్తిచేసి రాష్ట్ర కార్యాలయానికి నివేదిక పంపించనున్నారు.

❖ ఉగాదికి వచ్చే నూతన డీఎస్సీ సిలబస్‌లో మార్పులేమీ ఉండవు. గత ఏడాది సిలబస్ మార్గదర్శకాలనే అమలు చేయనున్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ వస్తుందనే ఆశతో నిరుద్యోగులు చాలామంది పరీక్షకు సన్నద్ధమవుతున్నారు.

స్థాయీ సంఘం సమావేశంలో అభివృద్ధి పనులకు ఆమోదం

ఫలించిన పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షుడి చర్చలు

గుంటూరు, న్యూస్‌టుడే: 15వ ఆర్థిక సంఘం నిధులతోపాటు జడ్పీ సాధారణ నిధి నుంచి చేపట్టనున్న ప్రతిపాదిత పనులకు సంబంధించిన తీర్మానాన్ని జడ్పీ ఒకటో స్థాయీ సంఘం ఆమోదించింది. శనివారం ఉదయం 9.30 గంటలకు జిల్లా పరిషత్తు ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అధ్యక్షతన ఆమె ఛాంబర్లో ఒకటో కమిటీ సమావేశం జరిగింది. కమిటీ సభ్యులైన కర్లపాలెం, పిడుగురాళ్ల జడ్పీటీసీ సభ్యులు పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, జంగా వెంకటకోటయ్య, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు హాజరయ్యారు. వెంకటకోటయ్య హాజరు రిజిస్టర్లో సంతకం చేసి బయటికి వెళ్లారు. మిగిలిన సభ్యులు 10.20 గంటల వరకు రాకపోవడంతో ఛైర్‌పర్సన్ క్రిస్టినాతో కలిపి నలుగురి సభ్యులతో కోరం ఉన్నందున సమావేశం ప్రారంభించాలని ఎమ్మెల్యే ఆనందబాబు జడ్పీ సీఈవో జ్యోతిబసును కోరారు. అప్పటికే జడ్పీ పాత సమావేశ మందిరం వద్ద కమిటీ సభ్యులుగా ఉన్న వైకాపా జడ్పీటీసీ సభ్యులతో పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షుడు షేక్ జాన్‌సైదా చర్చలు జరిపారు. వారిని తీసుకుని ఛైర్‌పర్సన్ ఛాంబర్ లోపలికి వచ్చి నేరుగా యాంటీ రూమ్‌కు తీసుకెళ్లారు. కొద్దిసేపు మాట్లాడుకున్న తర్వాత సభ్యులు కాట్రగడ్డ మస్తాన్‌రావు, తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి, చిట్టిబాబు, వెంకటకోటయ్య, కందుల సిద్ధయ్య, ఈడ్పుగంటి కరుణకుమారి స్థాయీ సంఘం సమావేశంలో పాల్గొని అజెండా ఆమోదిస్తున్నట్లు తెలిపారు. నాదెండ్ల మండలం గణపవరంలోని జడ్పీ క్వారీ భూమిని ఏడాదికి రూ.1.75 లక్షలకు తక్కువ ధరకు ఇచ్చారని.. దీనిని రద్దు చేసి జడ్పీలో వేలం నిర్వహించాలని నాదెండ్ల జడ్పీటీసీ సభ్యుడు కాట్రగడ్డ మస్తాన్‌రావు కోరడంతో లీజును రద్దు చేసేందుకు తీర్మానించారు. రెండు సార్లు డిసెంట్ నోటీసు ఇచ్చిన వైకాపా జడ్పీటీసీ సభ్యులు పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షుడి జోక్యంతో స్థాయీ సంఘం అజెండాను ఆమోదించడం గమనార్హం.

జడ్పీ బడ్జెట్‌కు వైకాపా మోకాలడ్డు

గుంటూరు, న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లాపరిషత్తు 2026-27 అంచనా బడ్జెట్‌ను ఆమోదించకుండా వైకాపా జడ్పీటీసీ సభ్యులు మోకాలడ్డారు. నిధులు లేకుండా రూ.30 కోట్ల విలువైన పనులను ఎలా ప్రతిపాదిస్తారని రొంపిచర్ల వైకాపా జడ్పీటీసీ సభ్యుడు పిల్లి ఓబుల్‌రెడ్డి ప్రశ్నించి వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ క్రమంలో జడ్పీ ఛైర్‌పర్సన్ క్రిస్టినా, ఓబుల్‌రెడ్డి మధ్య వాగ్వాదం జరిగింది. శనివారం గుంటూరులోని జడ్పీ సమావేశ మందిరంలో జిల్లాపరిషత్తు సర్వసభ్య సమావేశం క్రిస్టినా అధ్యక్షతన జరిగింది.

వాదోపవాదాల మధ్య.. ఛైర్‌పర్సన్ క్రిస్టినా మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నుంచి మొదటి విడతలో రూ.8.50 కోట్లు విడుదలయ్యాయని.. రెండో విడతలో రూ.9 కోట్లు విడుదలవుతాయని తెలిపారు. స్టాంప్ డ్యూటీ కింద రూ.18 కోట్లకు రూ.కోటి విడుదలైనట్లు చెప్పారు. పదో తరగతి విద్యార్థులకు విద్యాజ్యోతి మెటీరియల్‌కు రూ.65 లక్షలు, పోషకాహారం కోసం రూ.91 లక్షలు విడుదల చేసినట్లు వివరించారు. రొంపిచర్ల జడ్పీటీసీ సభ్యుడు ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ రూ.37 కోట్ల పనులు ముందస్తుగా మంజూరు చేస్తే.. రూ.17 కోట్లు మాత్రమే అందుబాటులో ఉన్నప్పుడు.. కొత్తగా మరో రూ.30 కోట్ల విలువైన పనులకు ఎలా ముందస్తు అనుమతులు ఇచ్చారని ప్రశ్నించారు. ఆయనకు మద్దతుగా పిడుగురాళ్ల జడ్పీటీసీ సభ్యుడు జంగా వెంకటకోటయ్య, అమరావతి జడ్పీటీసీ సభ్యురాలు ఈడ్పుగంటి కరుణకుమారి, కో-ఆప్షన్ సభ్యుడు సర్దార్ హష్మి మాట్లాడుతూ జడ్పీటీసీ సభ్యుల ప్రతిపాదనలు చోటులేకుండా ఇష్టానుసారంగా పనులు మంజూరు చేశారన్నారు. బడ్జెట్‌లో ప్రతిపాదించిన పనులను తాము తిరస్కరిస్తున్నామని ఓబుల్‌రెడ్డి స్పష్టం చేయడంతో ఛైర్‌పర్సన్ క్రిస్టినా ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య వాదోపవాదాలు జరిగాయి. అనంతరం ఓబుల్‌రెడ్డి తాము బడ్జెట్‌ను తిరస్కరిస్తున్నామని చెప్పి కొందరు జడ్పీటీసీ సభ్యులను తీసుకుని సమావేశ మందిరం నుంచి బయటకు వెళ్లారు.

మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ క్రిస్టినా

జడ్పీ గణాంక అధికారి శామ్యూల్‌పాల్ చదివి వినిపించిన బడ్జెట్ ప్రతిపాదనలు (రూ.) ఇలా..

వివరాలు	2025-26 సవరణ బడ్జెట్	2026-27 అంచనా బడ్జెట్
ఆదాయం	53,85,75,000	54,10,05,000
వ్యయం	50,45,75,000	51,40,15,000
మిగులు	3,40,00,000	2,69,90,000

కోరం లేక వాయిదా.. ఉదయం 11.30 గంటలకు 32 మంది జడ్పీటీసీలు, ఇద్దరు ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సీ, కో-ఆప్షన్ సభ్యుడు ఒకరు చొప్పున మొత్తం 36 మంది హాజరు కాగా.. మధ్యాహ్నం 2.15 గంటలకు 15 మంది జడ్పీటీసీ సభ్యులే ఉన్నారు. సభ్యులు 27 మంది ఉంటేనే కోరం సరిపోతుంది. కోరం లేకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నామని క్రిస్టినా ప్రకటించారు. సమావేశంలో వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు, గుంటూరు జిల్లా కలెక్టరు ఎ.తమీమ్ అన్సారియా, బాపట్ల జిల్లా రెవెన్యూ అధికారి లవన్న, జడ్పీ ఉపాధ్యక్షురాలు బత్తుల అనురాధ, డీసీఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ భీమినేని వందనాదేవి పాల్గొన్నారు.

షాడోలు కూర్చున్నా పట్టించుకోరే..? అమరావతి జడ్పీటీసీ సభ్యురాలు ఈడ్పుగంటి కరుణకుమారి మామ చిలకా సాంబయ్య, పెదనందిపాడు జడ్పీటీసీ సభ్యురాలు కల్లూరి అన్నపూర్ణ భర్త కల్లూరి నాగేశ్వరరావు సమావేశంలో సభ్యులతో కలిసి కూర్చున్నా సిబ్బంది ఎవరూ పట్టించుకోలేదు. నిధుల కేటాయింపుల గురించి వేదిక వద్దకు వెళ్లి ఛైర్‌పర్సన్ క్రిస్టినాని చిలకా సాంబయ్య ప్రశ్నించడం గమనార్హం. నాగేశ్వరరావు సభ్యులతో కలిసి వెళ్లారు.

మిర్చియార్డును శుభ్రంగా ఉంచకపోతే చర్యలు: కుర్రా

మిర్చియార్డు, న్యూస్‌టుడే: మిర్చియార్డును శుభ్రంగా ఉంచకపోతే చర్యలు తప్పవని ఛైర్మన్ కుర్రా అప్పారావు హెచ్చరించారు. శనివారం ఆయన మిర్చియార్డులో పర్యటించారు. పలు ప్రాంతాల్లో మిర్చి వ్యర్థాలు కుప్పలుతెప్పలుగా ఉండటం గమనించారు. పారిశుద్ధ్యం కాంట్రాక్టర్‌ను పిలిపించి మందలించారు. ఎప్పటికప్పుడు వ్యర్థాలను ఎందుకు తొలగించడం లేదని ప్రశ్నించారు. వారం రోజుల్లో పారిశుద్ధ్యం మెరుగుపడకపోతే కాంట్రాక్టు రద్దు చేస్తామని స్పష్టం చేశారు. ప్రతి వారం రోడ్లను శుభ్రం చేసి రైతులు, వ్యాపారులు, హమాలీలు కోరు బారిన పడకుండా చూడాలన్నారు. తొడాలు తీసి రహదారులకు ఇరువైపులా వేసి నిప్పు పెట్టడం సరి కాదన్నారు. వాటిని రీసైక్లింగ్ చేసే అంశాలను పరిశీలించాలన్నారు. వీలైనంత త్వరగా రైతులకు అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే టెండర్లు ఖరారైన నేపథ్యంలో ఎవరైతే తక్కువకు టెండర్ వేశారో ఆ గుత్తేదారుతో ఒప్పందం కుదుర్చుకోవాలని, ఎప్పుడు నాణ్యత లోపిస్తే అప్పుడే కాంట్రాక్టు రద్దు చేసేలా అగ్రిమెంట్ చేయాలన్నారు. రైతు విశ్రాంతి భవనంలో, డైనింగ్ హాలులో వసతులు మెరుగుపర్చాలని సూచించారు. మిర్చియార్డు కార్యదర్శి చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

జగన్ చిత్రాలు తొలగించండి.. యార్డు కార్యాలయంలో రికార్డులు భద్రపరిచిన బీరువాలపై మార్కెటింగ్ యూనియన్ నేతలు వైకాపా పాలనలో ప్రచురించిన క్యాలెండర్లు, స్టిక్కర్లను అంటించారు. వాటిని గమనించిన యార్డు ఛైర్మన్ అప్పారావు ఇప్పటికీ జగన్ చిత్రాలు ఉండటం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే వాటిని తొలగించాలని ఆదేశించారు.

ఆటల పండుగ వచ్చేసింది!

శాప్ ఆధ్వర్యంలో ప్రతినెలా పోటీలు

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: క్రీడాకారులకు పండగొచ్చింది. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఆధ్వర్యంలో ప్రతినెలా క్రీడా పోటీలు నిర్వహించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఈ నెల 17వ తేదీన పోటీల్ని ప్రారంభించింది. పోటీలు డిసెంబరు 28 వరకు నిర్వహించేలా ప్రణాళిక విడుదల చేసింది. జిల్లా క్రీడాభివృద్ధి మండలి ఉన్న జిల్లాల్లో ప్రతి నెలా జిల్లాస్థాయిలో రెండు క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహించాలని నిర్ణయించారు. నెలలో ప్రతి మంగళవారం పోటీలు నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. అండర్- 13, 15, 17, 19 విభాగాల్లో.. జిల్లా స్థాయి పోటీల్లో భాగంగా పల్నాడులో ప్రథమంగా ఈ నెల 17న అండర్- 13, 15, 17, 19 విభాగాల్లో చదరంగం పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ చూపిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ నెల 24న సైక్లింగ్ పోటీలు నిర్వహించనున్నారు.

కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

క్రీడాంశాలు.. చదరంగం, సైక్లింగ్, బాక్సింగ్, వాటర్ స్పోర్ట్స్, అథ్లెటిక్స్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, బీచ్ వాలీబాల్, హ్యాండ్‌బాల్, వెయిట్ లిఫ్టింగ్, బీచ్ హ్యాండ్‌బాల్, స్విమ్మింగ్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, బీచ్ ఫుట్‌బాల్, లాన్ టెన్నిస్, సాఫ్ట్ టెన్నిస్, ఆర్చరీ, జూడో, జిమ్నాస్టిక్స్, హాకీ, బీచ్ కబడ్డీ, రైఫిల్ షూటింగ్, బీచ్ సెపక్‌తక్రా, పారా స్పోర్ట్స్‌లో అథ్లెటిక్స్ స్విమ్మింగ్, రైఫిల్ విభాగాల్లో విడతల వారీగా పోటీలు నిర్వహించనున్నారు.

ఆసక్తి ఉన్నవారు ఏం చేయాలి.. శాప్ లీగ్ పోటీల్లో పాల్గొనదలిచిన క్రీడాకారులు ముందుగా శాప్ వెబ్‌సైట్‌లోని క్రీడా యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. పోటీల్లో గెలుపొందిన వారికి యాప్ ద్వారానే ధ్రువపత్రాలు అందజేస్తారు. సందేహాలున్న వారు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.స్పోర్ట్స్‌శాప్.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్ చూడొచ్చు.

క్రీడా నైపుణ్యాలు వెలికి తీయొచ్చు.. శాప్ ఆధ్వర్యంలో నిర్వహించే పోటీలు క్రీడాకారుల్లో నైపుణ్యాలను వెలికి తీయడానికి దోహదపడతాయి. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులకు శాప్ క్రీడా శిక్షకులతో తర్ఫీదు ఇప్పించి వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించడమే శాప్ లీగ్స్ ముఖ్య ఉద్దేశమని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పి.నరసింహారెడ్డి తెలిపారు.

ఖాళీ స్థలం.. పన్ను సగం

పుర ప్రజలకు ఊరట

సత్తెనపల్లి, శివాలయం ఏరియా (పిడుగురాళ్ల) న్యూస్‌టుడే: పట్టణాలు, నగర పంచాయతీల్లో ఖాళీ స్థలాలపై పన్ను భారాన్ని తగ్గిస్తూ.. నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. నిర్మాణ సమయంలో వీఎల్‌టీ (వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్) 50 శాతానికి తగ్గించాలనే ఆలోచన గతంలోనే తెదేపా ప్రభుత్వం చేసి 2019లో జీవో విడుదల చేసింది. సాంకేతిక అంశాల అవరోధంతోపాటు వైకాపా ప్రభుత్వానికి పన్నుల భారం తగ్గించడం ఇష్టం లేక ఆ ఉత్తర్వును పక్కన పడేసింది. తాజాగా కూటమి ప్రభుత్వం వీఎల్‌టీ తగ్గించడంపై మున్సిపల్ చట్ట సవరణ చేసింది. తద్వారా పుర ప్రజలకు ఊరట లభించబోతుంది.

ఖాళీ స్థలాలకు సంబంధించి అనుమతులు తీసుకున్న నాటి నుంచి నిర్మాణం పూర్తిచేసే లోపు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో విలువ ఆధారంగా స్థలం విలువపై పురపాలక సంఘాల్లో 0.2 శాతం చొప్పున వీఎల్‌టీ వసూలుచేస్తున్నారు. ఖాళీస్థలాల పన్ను వసూలు అంతంతమాత్రంగా ఉండగా.. 50 శాతం తగ్గించడంతో వసూలు పెరిగే అవకాశం ఉందని ఉద్యోగులంటున్నారు. ❖ అనుమతులు తీసుకున్న తర్వాత ఐదు అంతస్తుల్లోపు భవనాల నిర్మాణం మూడేళ్లలో, ఐదు కంటే మించిన అంతస్తుల భవనాలు ఆరేళ్లలోపు పూర్తిచేస్తేనే వీఎల్‌టీ తగ్గింపు వర్తించనుంది. నిర్మాణాలకు అనుమతులిచ్చే సమయంలోనే వీఎల్‌టీ తగ్గింపు వర్తించేలా మున్సిపల్ సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేస్తున్నారు.

సత్తెనపల్లిలో జనావాసాల మధ్య ఖాళీ స్థలం

పట్టణం	అసెస్‌మెంట్లు	డిమాండ్ (రూ.లక్షల్లో)
చిలకలూరిపేట	1,808	126.26
నరసరావుపేట	867	95.59
వినుకొండ	823	45.82
సత్తెనపల్లి	1,041	59.31
మాచర్ల	745	44.34
పిడుగురాళ్ల	680	41.18
దాచేపల్లి	278	9.50
గురజాల	165	6.76

➡ జిల్లావ్యాప్తంగా 6,407 అసెస్‌మెంట్ల నుంచి రూ.4.28 కోట్లు వసూలు చేయాల్సి ఉండగా ఈ నెల 20వ తేదీ వరకు రూ.1.47 కోట్లు (34.29 శాతం) వసూలైంది. వీఎల్‌టీ 50 శాతం తగ్గించడంతో పన్ను పరిధిలోకి వచ్చే ఖాళీ స్థలాలు పెరగడంతోపాటు వసూళ్లు మెరుగయ్యే అవకాశం ఉందని మున్సిపల్ కమిషనర్లు తెలిపారు.

నిర్యాణము

ప్రముఖ పారిశ్రామికవేత్త,
కీ॥శే॥ భావన
రామచంద్రరావు (రాము) గారు
ది: 09-02-2026న స్వర్గస్తులైనారు.
పెద్దకర్మ: ది: 23.02.2026 (రేపు)
సోమవారం తెనాలి సుల్తానాబాద్‌లోని
నవోదయ ఫంక్షన్ హాల్ నందు జరుగును.
కావున తెలియపరచటమైనది.
B.SRINIVASARAO
POWER CONSTRUCTIONS PVT.LTD.
Autonagar, TENALI

(c) eenadu

సెపక్ తక్రా ఏఎన్‌యూ జట్టు ఎంపిక

జట్టు సభ్యులు వీరే..

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం (ఏఎన్‌యూ) సెపక్ తక్రా జట్టును పట్టణంలోని విద్యాకేంద్రం డిగ్రీ కళాశాలలో ఎంపిక చేశారు. అంతర్ కళాశాలల పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు విశ్వవిద్యాలయ జట్టుకు ఎంపికయ్యారు. కొండ రాజు, క్రీస్తుదాసు (ఏఎన్‌యూ వ్యాయామ కళాశాల), మస్తాన్ షరీఫ్, బాజాపీర్ (వాసవి డిగ్రీ కళాశాల, నరసరావుపేట), వాసు (బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల), విజయ్ (ప్రగతి డిగ్రీ కళాశాల, సత్తెనపల్లి), స్టాండ్లీజాన్ బాజీ (ఏఎన్‌యూ వ్యాయామ కళాశాల), రోఫ్ (వాసవి డిగ్రీ కళాశాల), హనుమ (విద్యాకేంద్రం డిగ్రీ కళాశాల, సత్తెనపల్లి) ఎంపికయ్యారు. మార్చి 11 నుంచి 14 వరకు అస్సాం విశ్వవిద్యాలయంలో జరిగే ఆల్ ఇండియా సెపక్ తక్రా పోటీల్లో ఈ జట్టు పాల్గొంటుందని విద్యాకేంద్రం డిగ్రీ కళాశాల డైరెక్టర్ జానీబాషా తెలిపారు. సెలక్షన్ కమిటీ బాధ్యులు పాల్‌కుమార్, వెంకట్రావు, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

త్రికోటేశ్వరుని సేవలో మంత్రి సుభాష్

హారతి అందుకుంటున్న మంత్రి వాసంశెట్టి సుభాష్

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వరస్వామి ఆలయాన్ని రాష్ట్రకార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శనివారం సందర్శించారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో స్వామిని దర్శించుకుని మంత్రి పూజలు చేశారు. అర్చకులు ఆలయచరిత్ర, విశిష్టతను మంత్రికి వివరించారు. ఆశీస్సులు అందించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఆలయాల్లో అక్రమాలు జరిగాయన్నారు. తిరుమల లడ్డూను కల్తీ చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని సరిచేశారన్నారు. మహాశివరాత్రి తిరునాళ్ల సందర్భంగా లక్షలాది మంది త్రికోటేశ్వరస్వామిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే అరవిందబాబు పార్టీనేతలు ఉన్నారు.

విద్యుత్తు చౌర్యం.. రూ.4.03 లక్షల జరిమానా

సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న అధికారులు

గుంటూరు, పెదకూరపాడు, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లాలోని పలు ప్రాంతాల్లో విద్యుత్తు అక్రమ వినియోగంపై కేసులు నమోదు చేసి రూ.4.03 లక్షల అపరాధ రుసుం విధించామని విద్యుత్తుశాఖ విజిలెన్స్ అధికారులు తెలిపారు. విద్యుత్తు భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. సీఆర్డీఏ సర్కిల్ పర్యవేక్షక ఇంజినీరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 40 మంది అధికారులు 125 మంది సిబ్బంది 40 బృందాలుగా ఏర్పడి 2,189 సర్వీసులు తనిఖీ చేశారు. పెదకూరపాడు, కాశిపాడు, బుచ్చాయపాలెం, గారపాడు, హుస్సేన్‌నగర్, లగడపాడు, పరస, పాటిబండ్ల, పొడపాడు, రామాపురం గ్రామాల్లో తనిఖీలు కొనసాగాయి. మీటర్ ఉన్నా.. విద్యుత్తు చౌర్యానికి పాల్పడిన ముగ్గురు, అనుమతించిన లోడ కంటే అదనంగా వాడుతున్న 58 మందిపై కేసులు నమోదు చేశారు. రవికుమార్, మల్లికార్జునప్రసాదు, కోటేశ్వరరావు, శివశంకర్, సతీష్‌కుమార్, రవికిరణ్ తదితరులు తనిఖీల్లో పాల్గొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted Investors in Guntur for India's Fastest Growing Education Institutions. Contact: 9542513426.

Solar Franchisee in Guntur District, agents also Welcome further Information Call: 9177721609.

మా దగ్గర లాటిన్ అమెరికా నుండి వచ్చిన మహాగని కాలాబాషియా మరియు గ్రానైట్ బోస్టిక్ తయారీ హార్డ్‌వేర్ స్టోర్ ఉన్నది. గుంటూరు. 90031 78337.

FOR SALE

80 bed capacity Hospital building for sale, in Old club road, Guntur, 5floors with cellar, 15000 sq.ft built in area. contact: 9394101911, 9346119595.

గుంటూరులో వున్న మా కోళ్ళ ఫారం నందు గల కోళ్ళ ఎరువు, గోతాలు అమ్మబడును. గుంటూరు-7. ఫోన్: 93462 27777.

BUILDING CONSTRUCTION

మీ సొంత స్థలంలో మీకు నచ్చిన విధంగా, చదరపు అడుగు కాంట్రాక్ట్ పద్ధతిలో కన్‌స్ట్రక్షన్ చేయబడును. ✆ 93907 05477.

AP Govt Municipal TDR Bonds కలిగి యుండి అమ్మదలచిన వారు సంప్రదించండి. 99082 76856.

కోటి పాత బిల్డింగ్స్, పెంకుటిల్లు, రేకులిల్లు పడగొట్టి కొనబడును. 9949780357.

WATER PROOFING

బాత్‌రూమ్ లీకేజీ, టెర్రస్ లీకేజీలకు గ్యారంటీతో రిపేర్ చేయబడును. 8096113137, 9642458892.

BOREWELLS

నాగార్జున బోర్‌వెల్స్: బోర్‌వెల్స్ వేయబడును. గ్రౌండ్ వాటర్ సర్వే చేయబడును. సంప్రదించండి. దేవర ప్రసాద్. గుంటూరు 94901 14326.

EDUCATION

HOME TUITIONS

1 to 10th / Inter / Degree Students Maths Home Tution కు ఇంటి వద్దకు చెప్పబడును. Ph 99518 29308.

HOME NEEDS

PEST CONTROL

చెద పురుగుల నివారణ 10సంవత్సరాల గ్యారంటీ ISOసర్టిఫైడ్ యూనివర్సల్ పెస్టికంట్రోల్ ITC దగ్గర, గుంటూరు. ✆: 90305 09680, 7702127783.

INDUSTRY

రైస్‌మిల్ అమ్మకం
బాపట్ల జిల్లా కొల్లూరు మండలం దోనేపూడి గ్రామంలో మంచి రన్నింగ్‌లో ఉన్న శ్రీ లక్ష్మి రైస్‌మిల్లు అమ్మకమునకు కలదు.
✆ 94902 37537

PROFESSIONAL SERVICES

ASTROLOGY

తమిళనాడు వైష్ణవాలు జ్యోతిష్యాలయం మీ సమస్యలకు పరిష్కారం. 8978215913.

REAL ESTATE

GENERAL

గుంటూరునందలి MG ఇన్నర్ రింగ్‌రోడ్డు ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-3 & ఐనవోలు ప్లాట్స్, గోడౌన్లు, లాండ్ అమ్మకము. 89780 56257.

శ్రీ సాయి రియల్ ఎస్టేట్ & కన్సల్టెన్సీ: గుంటూరు రాజధాని ప్రాంతాల్లో ఇళ్లు, ప్లాట్లు, పొలాలు, అపార్ట్‌మెంట్స్, కమర్షియల్ ప్లేసులు, బిల్డింగ్స్ కొను/అమ్ము/ & లోన్లకు సంప్రదించండి. 98490 38672, 81869 46280.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, పెదకాకాని, నంబూరు, మంగళగిరి, తాడికొండలో ఇళ్లు, స్థలాలు అమ్మబడును. సంప్ర: 99999 55545.

గుంటూరు - ప్రముఖకాలనీలో పెదకాకాని, వెనిగండ్ల, G.P.R. ఇల్లు, స్థలాలు అమ్మకమునకు కలదు. సంప్ర: 93466 47202, Retd జీవర్.

HOUSE FOR SALE

AMARAVATHI ROAD

గుంటూరు సిటీ, గోరంట్ల కొత్తగా నిర్మించిన ఇండిపెండెంట్ గృహము 215 చ.గ. సిద్ధముగా ఉన్నది. వాటర్, బ్యాంకులోన్స్, 2 కార్ల పార్కింగ్. ✆ 98495 10021.

గుంటూరు అమరావతి రోడ్, ద్వారకా నగర్ 6వ లైన్, 200 చ.గ., G+2, ఒక్కొక్క ఫ్లోర్ 1600 అ||లు GF-1B/R, 1st & 2nd ఫ్లోర్ విశాలమైన 2బి/ఆ, కిచెన్, పోర్టికో, కారుపార్కింగ్ గల హౌస్ అమ్మకం. 94414 23239.

A.T.AGRAHARAM

ఏటి అగ్రహారం 4వ లైను బోరింగ్ పంపు సెంటర్ దగ్గరలో 80 గజము స్థలములో జీప్లస్ ఒకటి ఇల్లు అమ్మకం. సం|| అనిల్. 70131 88668.

CHUTTUGUNTA

A.T.అగ్రహారం 17వ లైన్ ఎదురు, శాంతినగర్ 1వలైన్ 158 గజాలు, దక్షిణం ఫేసింగ్ 28x50 REG ఇల్లు 2 స్టోర్డ్, గ్రౌండ్ ఫ్లోర్ 2BHK ఇల్లు పైన 2 పోర్షన్లు 26 లక్షలు అద్దెవస్తుంది. ✆ 9440715707, 8523822212.

DONKA ROAD

గుంటూరు, డొంక రోడ్డు, ఓంకారం గుడి ప్రక్కన, 230 చ||గ|| నెలకు 50,000/- అద్దెలు వచ్చు కమర్షియల్ బిల్డింగ్ (G+1 మెయిన్ రోడ్ ఫేస్) అమ్మబడును. గోడౌన్‌కు అనుకూలం. 83743 09436.

NALLAPADU ROAD

గుంటూరు హౌసింగ్‌బోర్డు కాలనీ నల్లపాడు రోడ్‌లో వెస్ట్ ఫేసింగ్ 217 sq.yd ఇల్లు అమ్మకానికి ఉంది. ✆ 63025 49602.

PATTABHIPURAM

గుంటూరు పట్టాభిపురం ఆర్మీ ECHS హాస్పిటల్ ఎదురు ఇండిపెండెంట్ 208 చ.గ. సౌత్‌ఫేస్ ఇల్లు అమ్మకమునకు కలదు. 95738 93789.

TENALI

Independent House, South facing 250 Sq. Yards, Near Muthabavi, Gandhi Nagar, Nandulapeta, TENALI. Contact: 87906 67557.

తెనాలి సెంటర్, నాజరుపేటలో 500 చ||గ|| పడమర ఫేసింగ్ 2 అంతస్తుల డాబా ఇల్లు అమ్మబడును. ✆: 79957 59851.

YETUKURU ROAD

గుంటూరు, నందివెలుగు, లాంచెస్టర్ రోడ్డు 160 చ||గ|| కార్నర్, G+1, 2 పోర్షన్స్, 1st & 2nd ఫ్లోర్ డూప్లెక్స్ ఇల్లు అమ్మకానికి కలదు. 98860 26326.

GENERAL

HURRY * Hurry 95 sq.y. House Sale. Only Rs45Lakhs (Negotiate) Middle of the Narasaraopet Town (Money Required) ✆ 99498 58727.

House For Sale చీరాల కొత్తపేట RTC కాలనీలో 9 సెంట్లు 2 అంతస్తుల డాబా ఇల్లు సౌత్ (ఉత్తర రోడ్) అమ్మకానికి కలదు. ✆ 91776 44898, 70933 21399.

గుంటూరు, ఉద్యమనగర్ VIP రోడ్ ఇండిపెండెంట్ హౌస్ రెడీ టు ఆక్యుపై. 67 అ|| 98483 31042.

గుంటూరు గోరంట్ల సూర్యటౌన్‌షిప్ 2BHK ఇండిపెండెంట్ హౌస్ అమ్మకం. ✆ 91778 32679.

సాయిబాబా రోడ్, విద్యానగర్ 3వ లైను, శ్రీ శ్రీనివాస 3BHK, 2300Sft తూర్పు ఫేస్ శ్రీవామర్ 2BHK వెస్ట్ ఫేస్ 1225 Sft ఫుల్లీ ఫర్నిష్డ్ రెడీటు ఆక్యుపై. ✆: 75693 70663.

1BK Flat For Sale, అమరావతి రోడ్, అన్నపూర్ణా నగర్, opp. వెంకటేశ్వర స్వామి టెంపుల్, 18 లక్షలు. Ph: 98481 04040.

FLAT FOR SALE

TADEPALLI

తాడేపల్లి: CSR కళ్యాణ మండపం & ఉత్తమం రోడ్డులో 2BHK (1233 S.Ft) ఫ్లాట్ అమ్మకం. 100% వాస్తు, Car పార్కింగ్. ✆ 90000 64949.

AMARAVATHI ROAD

EAST / WEST - 2BHK - 1210 sft @ Nakshath Enclave @ Himani Nagar, Amaravathi Road, Guntur. No Brokers. Cont:88853 69999.

BRODIPET

గుంటూరు, 6/18 బ్రాడీపేట, 100% వాస్తు, ప్రతిఫ్లోర్ 2000sft ఫుల్లీ ఫర్నిష్డ్ 1st & 5th ఫ్లోర్స్ అమ్మబడును. ✆ 93962 72999, 92487 13999.

INNER RING ROAD

గుంటూరు ఇన్నర్‌రింగ్‌రోడ్డు బైపాస్ ట్రాక్ వద్ద, అపార్ట్‌మెంట్‌లో 102 & 404 1B/R, 640S.Ft.,W/F, కార్ పార్కింగ్ ఫ్లాట్ అమ్మకం. 81212 31470, 79819 31422.

SATTENAPALLI

సత్తెనపల్లి, రఘురామనగర్‌లో శ్రీ రెసిడెన్సీలో 2BHK-4 ఫ్లాట్లు అమ్మకం. 1277sft E/F & W/F & 1087sft - 2 N/F ✆ 94405 22721.

TADEPALLI

తాడేపల్లి/ AIIMS దగ్గర్లో APCRDA అప్రూవ్డ్ గృహ ప్రవేశానికి సిద్ధంగా తూర్పు ఫేస్, 5th ఫ్లోర్, 3BHK ఫ్లాట్ (1615 s.ft) సీలింగ్, కబోర్డ్స్, లిఫ్ట్, రిజర్వ్ పార్కింగ్ అమ్మకం. Tejas Residency. ✆ 87901 84566.

VIDYANAGAR

గుంటూరు విద్యానగర్ 4th లైన్ ITC "D" Flat No: 503 అమ్మకానికి కలదు. 94942 88649.

రెయిన్‌బో గ్రాండ్ విద్యానగర్ 1/8 New 3BHK, 1820 Sft తూర్పు ఫేస్ Ready to Occupy For Sale. ✆ 75693 70663.

GENERAL

Guntur Symalanagar 4th lane Serene Park 3 B/R Luxury Flats For Sale Move in April, 2026. ✆ 96189 54269/ 98498 28996.

నెహ్రూ నగర్ 1st లైను 3BHK, 2140sft ఫ్లాట్ అమ్మకం. ✆ 96529 27952.

గుంటూరు లోని విద్యానగర్ 1 లైనులో 302, 1200 ఫ్లాట్ అమ్మకం. Ph: 83745 50999.

శ్యామలనగర్ 8వ లైన్, 3 BHK, 1500 S.Ft., R/F, 2 ACలు, కార్ పార్కింగ్, 55 అమ్మకం. 95159 40259.

గుంటూరు నగరం వారాహి వెంచర్ దగ్గర GV పాలెంలో 347 గ||ల్లో తూర్పుఫేస్ గల RCC డాబా అమ్మకమునకు కలదు. ✆ 99086 99742.

గుంటూరు, తాడికొండ మండలము, పొన్నెకల్లు గ్రామంలో 220 చ||గ||ల స్థలములో 3 అంతస్తుల ఇల్లు అమ్మకమునకు కలదు. 79896 11989.

LAND FOR SALE

OLD GUNTUR

Guntur Chowdavaram, Chelakaluripeta NH Road, Backside of SBI, Nr. RVR Engg. College, opp. 2.05 Acers W/F for Urgent Sale. ✆ 83094 94629, 98851 80930.

GENERAL

కంకటపాలెం మెయిన్ రోడ్ సైడ్ బాపట్ల, బిపిసిఎల్ పెట్రోల్ పంప్ దగ్గర 55 సెంట్లు, 35 సెంట్లు, భూమి అమ్మకానికి ఫోన్ నంబర్: 95533 22091, 95533 22081.

సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా - 15 ఎకరాల కొబ్బరి తోట, 2 బోర్లు, డ్రిప్, NH-16 కి దగ్గరలో, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సంప్రదించవలసిన కాంటాక్ట్ నెంబర్: 97043 22999, 73372 28262.

పేరేచర్ల అమీనాబాద్ గ్రామం, కొండవీడు రోడ్డు, మంచినీటి బోరు, ఫెన్సింగ్‌తో 2 ఎకరాలు అమ్మకం. 60అ" రోడ్డు (ప్రకృతి వనం దగ్గర). ✆ 73309 16499.

కృష్ణాజిల్లా మల్లవల్లి A.P. ఇండస్ట్రియల్ ఫుడ్‌పార్క్‌కు ఆనుకుని 6 ఎకరములు ఆదాయం వచ్చు మామిడితోట అమ్మకము. కాంటాక్ట్: 98483 16161.

ఫ్లాష్.... ఫ్లాష్....
వినుకొండ (పల్నాడు జిల్లా)
అవకాడో ప్లాంటేషన్‌లో
11 సెంట్లు
6 లక్షలు మాత్రమే
లిమిటెడ్ ఆఫర్ only
24 నెలల సులభ వాయిదాలు కలవు.
✆ 9133574455

స్టోన్ క్రషర్ స్థలం అమ్మకమునకు కలదు
పేరేచర్లకు సమీపంలో
ఎ.7.66 సెంట్లు స్థలం
స్టోన్‌క్రషర్‌కు
అనువైనది అన్ని పర్మిషన్లు
కలిగి ఉన్న స్థలం
అమ్మకమునకు కలదు.
PH:8340004624

320 గజాల స్థలం, పొన్నూరు రోడ్, ఉర్దూ కాలేజీ ఎదురుగా, నారా చంద్రబాబు కాలనీలో అమ్మకానికి కలదు. గజం 32000/- ✆ 98481 04040.

బాపట్ల జిల్లా, బాపట్ల నుంచి 15 KM పంటలు పండే పొలాలు ఎకరం 15 లక్షల నుండి కలవు. రోడ్ ఫేసింగ్‌లో కూడా కలవు. 90320 63116.

PLOT FOR SALE

GORANTLA

గుంటూరు, ఇన్నర్‌రింగ్‌రోడ్డు 3rd ఫేజ్‌లో భాష్యం నారాయణ మాదాల జయశ్రీ స్కూల్స్&కాలేజీలకు దగ్గరలో "సన్‌సిరి ప్రాజెక్ట్స్"వారి CRDA అప్రూవ్డ్ వెంచర్‌లో ఓపెన్ ప్లాట్స్ బ్యాంకులోన్ సౌకర్యంతో కలవు. 91772 65959.

INNER RING ROAD

గుంటూరు, అగతవరప్పాడులో, 275చ||గ|| (పొ|| 55 xవె|| 45) సౌత్ ఫేస్ ఖాళీ స్థలం అమ్మబడును. గ|| 15,000/-. రైల్వే ట్రాక్‌కి 2 KM దూరంలో. 93941 68072.

GENERAL

NH-16 (బాపట్ల జిల్లా) కసగాల బైపాస్ దాటాక గూడపల్లి మొదట్లో 707 చ||గ|| (14.5 సెంట్లు) కమర్షియల్ ప్లాటు అమ్మకానికి కలదు. గజం రూ. 11,000/- మాత్రమే. సంప్ర: 70133 78115.

హైవే సర్వీస్ రోడ్‌కి 200 అడుగుల దూరం నడింపాలెం రోడ్ ఆనుకొని ఉన్న200 గజాల పంచాయతీ ప్లాట్ అమ్మకమునకు కలదు. ఫోన్: 70329 16689.

గుంటూరు మార్కెట్ నుండి 7 కిలోమీటర్ల దూరంలో పొత్తూరులో నేషనల్ హైవే దగ్గరలో 360 గజాలు, 7 1/2 సెంట్లు స్థలం అమ్మబడును. ✆ 95504 98827.

గుంటూరు నగరంలో గుజ్జనగుండ్ల ఏరియాలో ఉత్తరం ఫేసింగ్ 112 గ|| స్థలం రెసిడెన్షియల్ ఏరియాలో ఉన్నది. సంప్ర: 96523 69676, 81259 06036.

గుంటూరు విజయవాడ హైవే కి 0.5 కి. మీ. దూరం లో 200 చ. గ. ఖాళీ ప్లాట్ అమ్మకానికి గలదు. కంతేరు - నంబూరు రోడ్ లో వెస్ట్ ఫేసింగ్. ఫోన్: 74160 47919.

ప్లాట్స్ అమ్మకానికి కలవు నల్లపాడులో చ.గ. 14,000/ కొప్పురావూరు రోడ్డులో 17000 డైరెక్ట్ పార్టీ. సంప్ర. ✆ 93478 15466.

మంగళగిరి NH-16కి, DGP ఆఫీసుకు AIMSకు మరియు Future Cityలో Open Plots కలవు. ✆ 99852 39383.

మధ్యతరగతి వారి కోసం 2 లక్షల 90 వేలకే సొంత ఇంటి స్థలం వినుకొండ మహపట్టణానికి 5 ని||లో 100 అ|| బస్ రూట్ క్లి-టైటిల్ 95507 63551.

AP CRDA పరిధిలో అమరావతి నుండి అనంతపురం ఎక్స్‌ప్రెస్ హైవే ఫేసింగ్‌తో ఓపెన్ ప్లాట్స్ అమ్మబడును. చదరపు గజం కేవలం 9000/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. 73962 46599, 91826 68447.

గుంటూరు 16వ డివిజన్లో వెంచర్. నారాకోడూరు వెళ్ళే రోడ్డుకి దగ్గర్లో 30||అ. రోడ్లు ఫెన్సింగ్ ఎంట్రన్స్ గేట్లు చ||గ|| రూ.13,500/- మాత్రమే. స్పాట్ రి. ✆ 83175 28192.

తెనాలి-GNT రోడ్ రత్న కన్వెన్షన్ ఏరియా పినపాజరోడ్‌లో E/F గల 202 గ|| రెడీ టు కన్‌స్ట్రక్షన్ ప్లాట్ గ|| 17 వేలుకే సేల్ ✆99663 24977/ 95427 56666.

SHOP FOR SALE

GENERAL

నరసరావుపేట అరండల్‌పేటలోని వాజ్‌పేయి రహదారిలో గల 66 గజాల కమర్షియల్ షాపు అమ్మకానికి కలదు. సెల్ 94903 42266, 94949 52020.

LEASE

GENERAL

గుంటూరు విజయవాడ National హైవే పక్కన సర్వీస్ రోడ్‌లో కాకాని గుడి దగ్గర ఎండోమెంట్స్ office పక్కన అర ఎకరం కార్ show-rooms మరియు కంపెనీ గోడౌన్ కొరకు కలదు కాంటాక్ట్ నెంబర్: 98498 27022.

WANTED

GENERAL

లీజుకు కావలెను
గుంటూరు జిల్లా/బాపట్ల జిల్లా/ ప్రకాశం జిల్లా/పల్నాడు జిల్లా ప్రాంతాల్లో పాఠశాల నడుస్తున్న భవనాలు లేదా పాఠశాల నిర్వహణకు అనుకూలమైన భవనాలను లీజ్‌కు ఇవ్వదలచిన భవన యజమానులు దయచేసి
9985537617
నంబర్‌ను సంప్రదించగలరు.

పొలము కావలెను. ★విజయవాడ నున్న వెస్ట్ బైపాస్‌ని ఆనుకొని మరియు బందరురోడ్డు, గొల్లపూడి, తాడేపల్లికి దగ్గరలో వెంచర్స్‌కు అనువైన 3ఎకరముల నుండి 5ఎకరముల పొలము కావలెను. సంప్ర ✆ 91339 79997.

TO LET

పాతపట్టాభిపురం 1వ లైనులోఉన్న కుందన అపార్ట్‌మెంట్స్ 2BHK అపార్ట్‌మెంట్ No: 402 అద్దెకు ఇవ్వబడును. AC, లిఫ్ట్, జనరేటర్, సం|| 92484 94407.

గుంటూరు, శ్యామలనగర్ 3వ లైన్, బాలకుటీర్ స్కూల్ ప్రక్కన సందులో సింగల్ బెడ్‌రూమ్ హౌస్ అద్దెకు ఇవ్వబడును. 92473 36433.

2BHK విత్ కబోర్డ్స్ గ్రౌండ్ ఫ్లోర్ ఇల్లు అద్దెకి ఇవ్వబడును. మనీ హోటల్ ఓల్డ్ గుంటూరు, గుంటూరు బస్టాండ్ గుంటూరు. 8639627343, 9963341162.

అమరావతి రోడ్డు ప్రక్క 4200 చ||గ||ల స్థలములో భవనము నిర్మించి అద్దెకు ఇవ్వబడును. ✆: 99498 27656, 91779 59529.

COMMERCIAL

GNT Gujjanagundla Opp: Current Office 1500 S.Ft. full Furnished IT-Office with Cubicles forRENT/ LEASE for Offices, 83093 14773.

గుంటూరు అరండల్‌పేట 10వ లైన్ స్వగృహ ఫుడ్స్ ప్రక్కన 1st ఫ్లోర్ 1400 sft ఆఫీసులకు అద్దెకు కలదు. ✆ 96665 57718, 79894 29984.

బ్రాడీపేట 4/18వ లైను 3 ఫ్లోర్స్ బిల్డింగ్ సెల్లార్ పార్కింగ్‌తో each ఫ్లోర్ 2300sft ఎడ్యుకేషన్, జిమ్, సూపర్ మార్కెట్, ఆఫీసులకు అనువైన బిల్డింగ్ అద్దెకు గలదు. Ph 87907 77111, 63003 66306.

సత్తెనపల్లి టౌన్ SBIమెయిన్ బ్రాంచ్ ప్రక్కన కొండారెడ్డి హాస్పిటల్ ఎదురు G+3 కొత్తబిల్డింగ్ బ్యాంకులకు, హాస్పిటల్స్‌కు, ఆఫీసులకు అద్దెకు కలదు. ✆ 99490 69611.

గుంటూరు, పలకలూరు రోడ్, విజ్ఞాన్ కాలేజీ దగ్గర 3 షాప్స్, మొత్తం 880 Sft విడివిడిగా/మొత్తంగా ఆఫీస్, గోడౌన్స్, హాస్పిటల్స్ అద్దెకు కలదు. 98482 24126.

3000 చ||అ||ల కమర్షియల్ స్పేస్ బ్యాంకులకు/ హాస్పిటల్స్‌కు అద్దెకు ఇవ్వబడును. రిషీ వాల్యు హోమ్స్, జి.టి. రోడ్, ✆: 93941 01244, 93908 27957.

JOBS

Wanted Field Engineer for Power Plant Operations: B.Tech (Mech) with 3yrs. Exp. 2. Boiler Operator 2nd Class and DMPlant Lab Technician: B.Sc. (Chem) with 3yrs Exp. @ Work-Vizag. ✆98665 00432.

Wanted Accountant Q: Graduate/ CA or CMA Inter with experience of Accounts in Tally and Having MS Excel, word knowledge to work at Coldstorage & Chillies business at Guntur. ✆:93941 52990.

WANTED Experienced Accountant in a Company at Auto Nagar, Guntur. Salary Package follows Experience. Ph.90631 83834.

SARIPUDI Suzuki, Guntur - Hiring Managers, Cashier, CRM, CREs and Service Advisors. Both Freshers and experienced Candidates can apply. Attractive Salary + Incentives. Interview on 23-02-2026. ✆ 77999 60199, 149.

EXP. Designers with Security features in Printing for Parjanya paper production Guntur ✆ 96768 11066, 90594 05366.

Wanted 1st & 2nd Class Mother Teachers 3rd to 5Class English Teacher. Cont: Teja School, Old Guntur. 81428 31180, 89194 45895.

Wanted Diploma in Architecture/ Civil Engi./ any Degree with ComputerScience/ B.Tech. in Civil/BBM- BioData: srisaiarchitects@gmail.com. ✆: 70323 47844.

Wanted an employee with : Excel, Power Point, Video Editing Freshers & Exp with Good Salary, More Benefits ✆ 98499 89951.

Wanted B or D Pharmacy candidates to work in a pharmacy, n Guntur city, pci registration mandatory. Call: 63009 75241.

Wanted b.com or M.B.A candidates to work as an accountant in medical distribution firm in guntur city. ✆ : 63009 75241.

Wanted Incharge, PROs, with Good Communication at Surekha Educational Services, Lakshmipuram, Guntur. 93915 75078.

Wanted Teachers Qual: B.Sc, B.A, Hindi, B.Ed, D.Ed, Sal 10k to 15k NTR U.R Vidya Mission, Guntur. 99859 96591, 96423 94248.

Wanted E Publishing Analysts (Q: Inter, Typing speed 30 WPM with sound English knowledge). Attractive Salary. Interested candidates can walk-in written test & Interview on all weekdays at 10:30AM at Apex Solutions Ltd. ✆ 93927 57696.

Wanted Female MBA Graduate to work as Mktg Manager in a reputed real estate company for their site office in Lam, Guntur. Age below: 30 Yrs & exp. ✆ 95531 55743.

నిడమర్రు, మంగళగిరిటౌన్ ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు సీనియర్ మార్కెటింగ్ మేనేజర్స్ కావలెను. మంత్లీ మెయింటైన్స్ & కమీషన్. ✆ 99899 99057.

భారతదేశ అగ్రగామి సంస్థలో పార్ట్/ఫుల్‌టైం బిజినెస్ పార్టనర్‌గా చేరండి. అధిక కమీషన్ పొందండి. అః 10th, వ: 30-65 సం|| ✆ 79892 46788.

గుంటూరు లోకల్ హోల్‌సేల్ మెడికల్ షాప్ నందు పని చేయుటకు అనుభవం కలిగిన బాయ్స్ స్టాఫ్ 2వీలర్ తప్పనిసరి జీతం: 12500, టైమింగ్స్: 9:30 am to 8:30 pm, అర్హత: 10th గుంటూరు లోకల్ వారికి ప్రాధాన్యత. 99120 25295.

గుంటూరు, నగరాలులో Smaash బ్యాడ్మింటన్ అకాడమీ నందు అనుభవమున్న సూపర్ వైజర్ కావలెను. శాలరీ: 14K. లోకల్ బాయ్స్ మాత్రమే. అ:ఇంటర్. 98851 09440.

గుంటూరులో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు మేల్ రిసెప్షనిస్ట్, ఫార్మాసిస్ట్ మరియు స్టాఫ్ కావలెను. సంప్ర॥ 88855 90905.

గుంటూరు మిర్చి యార్డులో దిగుమతి షాపు నందు పనిచేయుటకు గుమస్తా కావలెను. 77310 66066.

గుంటూరు, పాత బస్టాండ్ దగ్గర ఆయుర్వేదం షాప్ నందు పని చేయుటకు లేడీస్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్(M/F) కావలెను.వ: 18 సం|| పైన. అ:10th. 8977522599.

నిరుద్యోగ యువతకి సువర్ణావకాశం. డా.రెడ్డీస్ ఫౌండేషన్ వారిచే కమ్యూనికేషన్ ఇంటర్వ్యూ, స్కిల్స్, కంప్యూటర్ కోర్స్‌లో 60రోజుల ఉచిత శిక్షణ, ఉద్యోగం కల్పించబడును. వ:18-28, 90638 17157.

కావలెను. గుంటూరు టౌన్‌లో మ్యారేజ్ బ్యూరోలో &రియల్‌ఎస్టేట్ ఆఫీసులో ఫిమేల్ టెలికాలర్స్ టైపింగ్ వచ్చినవారు కావలెను. జీతం: 12Kto15000. సెల్ 9393763666, 9052233399.

మంగళగిరిలో ప్రముఖ హాస్పిటల్ నందు పని చేయుటకు నర్సులు, OT టెక్నీషియన్లు, ఆయాలు, ICU స్టాఫ్, రిసెప్షనిస్టు కావలెను. ✆ 94418 38083.

గుంటూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్స్ సంస్థ నందు పనిచేయుటకు లేడీ టెలీ కాలర్స్, PRO's మరియు అనుభవం కలిగిన మార్కెటింగ్ సిబ్బంది వెంటనే కావలెను. 93473 09332.

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో పనిచేయుటకు 5 సం||ల కనీస అనుభవంకల్గిన సైట్ సూపర్ వైజర్ కావలెను. నగర పరిధిలో నివసించే వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ఫోన్: 91338 30555.

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 75691 03916.

జయలక్ష్మి హోండా టూవీలర్ షోరూం గుంటూరు నందు పనిచేయుటకు సేల్స్ బ్రాంచ్ మేనేజర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, Sr.అకౌంటెంట్స్, Jr.అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సర్వీస్ అడ్వయిజర్స్, PDI ఇంచార్జ్, PDI మెకానిక్స్, మెకానిక్స్ కావలెను. 96144 55555, 91526 55555.

పట్టాభిపురంలో శ్రీ గిరిజ శంకర్ సెలెక్షన్ షాపు నందు పని చేయుటకు M/F స్టాఫ్ కావలెను. Q: 10th క్లాస్. జీతం: 8-15K. @ 98481 13734.

ఆఫీస్ స్టాఫ్, నర్సెస్ (MPHW) కావలెను. కొత్తవారికి కూడా ప్రాధాన్యత. అహల్యా నర్సింగ్ హోమ్, శివాలయం వెనుక, కొత్తపేట, గుంటూరు. ✆ 92464 27459.

గుంటూరు ఓల్డ్‌క్లబ్ రోడ్, ఆపిల్ డెంటల్ కేర్‌లో పని చేయుటకు Male/Female అసిస్టెంట్స్ కావలెను. గుంటూరు లోకల్‌వారు మాత్రమే. ✆ 63022 43437.

గుంటూరు సిటి RTC బస్టాండ్ దగ్గరలో ప్రముఖ బిర్యానీ హోటల్ నందు పనిచేయుటకు సప్లయిర్ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. ✆ 96668 41537.

MNY ఫామ్ ల్యాండ్స్ కోసం గుంటూరు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. ఆకర్షణీయమైన జీతం + Inc. ఇవ్వబడును. వయస్సుతో పనిలేదు. సంప్ర: 10am-6pm. ✆ 0863 - 4616071.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు స్టోర్ కీపర్‌గా పనిచేయుటకు డిగ్రీ వుండి కంప్యూటర్ నాలెడ్జ్ ఉన్న పురుషులు కావలెను. జీతంః 15000/-, వర్కుచేయు ప్లేస్: గుంటూరు, పెదపలకలూరు. ఫోన్: 89784 80429.

TATA AIA లైఫ్ ఇన్సూరెన్స్ నందు పనిచేయుటకు టీమ్ లీడర్స్, మార్కెటింగ్ మేనేజర్స్, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) రిటైర్డ్ వారు, గృహిణులు, స్టూడెంట్స్ కావలెను. 9705313661.

మెస్ ఇన్‌ఛార్జీలు కావలెను. కనీసం మూడు సంవత్సరాలు హోటల్ మరియు కాలేజి మెస్‌లో పనిచేసిన అనుభవం ఉండాలి. వంటకు ఉపయోగించే ఆధునిక పరికరాలు అయిన గ్యాస్‌స్టీమ్, తరిగే పరికరాలు, గ్రైండర్లు, చపాతి తయారీ యంత్రాలు వాడటం తెలిసి ఉండాలి. పనిచేయు ప్రదేశంః గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి, జీతంః 25000 వరకు ఇవ్వబడును. సంప్ర|| ఫోన్ నెం: 89784 80435.

గుంటూరులోని ప్రముఖ హోమ్ ఫుడ్స్‌లో పనిచేయుటకు పిండి వంటల్లో అనుభవం గల వంట మాస్టర్లు, ప్యాకింగ్ హెల్పర్స్ (F), ఆఫీస్ వర్క్ కొరకు కంప్యూటర్ అనుభవం ఉన్న కంప్యూటర్ ఆపరేటర్, స్టోర్ సూపర్‌వైజర్ కావలెను. అర్హత: డిగ్రీ ఆకర్షణీయమైన జీతం కలదు. 93906 96514.

75 ఏళ్ళ ఆరోగ్యంగా ఉన్న ఒంటరి ఆంధ్ర బ్రాహ్మణ మగవారికి అక్కడే ఉండి వంట పని ఇంటి పనులు చూసుకొనుటకు ఆడ/మగవారు అయినా బ్రాహ్మణ మనిషి కావలెను. ✆ 98480 12369.

గుంటూరులో ప్రముఖ బార్ & రెస్టారెంట్‌లో పని చేయుటకు అనుభవజ్ఞులైన కెప్టెన్స్, వెయిటర్స్ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ✆ : 96400 86325, 75693 70663.

పెదకూరపాడు 6 ఎకరాలలో పాలేకర్ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండ్లతోట, కూరగాయలు పెంచి పండించవలెను. వసతి భార్య, భర్తలు. ✆ 98852 79349.

ప్రముఖ స్వీట్ షాప్ నందు పిండి వంటలు తయారు చేయుటలో అనుభవం గల స్త్రీలు కావలెను. Mangalagiri. ✆ 91776 63444.

గుంటూరు, హౌసింగ్ బోర్డు మామిడి కళ్యాణమండపం నందు గుమస్తా కావలెను. వయస్సుః 30 సం||-40 సం||లోపు. ఉ||9గం|| తరువాత సంప్ర|| 94414 35555.

జ్యూయలరీ షోరూం నందు సేల్స్ గర్ల్స్ కావలెను. Q:10th, జీ: 15K, హాస్టల్ వసతి ఫోటో బయోడేటాతో వాట్సాప్ 9494794886. sravanagold5@gmail.com

తెనాలి శ్రీలలితా & కో బుక్ షాప్‌కు సేల్స్ హెల్పర్స్‌గా చేయుటకు యువతి, యువకులు కావలెను. జీతం: 15వేలు, 10వేలు. Q: 10th, డిగ్రీ. లోకల్ వారు మాత్రమే. ✆: 9848158854.

ప్రముఖ విద్యా సంస్థకు 1 నుండి 10 తరగతులకు బోధించుటకు టీచర్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆: 96038 65657/ 658, తెనాలి.

తెనాలిలో మా షాపులో పనిచేయుటకు "యువకులు" కావలెను. అర్హతః 10th to డిగ్రీ. జీతం: 10,000/-. సంప్ర|| ✆: 98851 28384.

ప్రముఖ శాంసంగ్ కంపెనీ గుంటూరునందు ఉచితంగా ఎ.సి మరియు ఎలక్ట్రానిక్ రిపేర్ కొరకు శిక్షణఇవ్వబడును. ఐ.టి.ఐ డిప్లొమా అప్రెంటిస్ సర్టిఫికెట్ & ఏప్రదేశంలో అయినా ఉద్యోగం కలిపించబడును. భోజనం & వసతి కలదు. 97013 63586, 73823 43839.

గుంటూరు టౌన్‌లో కోడి గ్రుడ్ల షాపు నందు క్యాషియర్, కోళ్ళ ఫారం నందు ఎలక్ట్రీషియన్, వ్యాన్ డ్రైవర్, సూపర్ వైజర్స్ కావలెను. నెంః 38, NTR స్టేడియం, బృందావన్‌గార్డెన్స్, గుంటూరు -7. సం: 93462 27777.

విజయవాడ అన్నదానంలో శాఖాహార వంట చేయుటకు అనుభవంగల వంటమేస్త్రీ కావలెను. హిందువులు మాత్రమే. పంటసమయం: 5AM to 7PM ✆91004 27894.

తాడికొండ, అడ్డరోడ్ హోటల్ KK గ్రాండ్ రూమ్స్ & కన్వెన్షన్. కంప్యూటర్ నాలెడ్జి కలిగి హోటల్ నిర్వహణ చేయుటకు సూపర్‌వైజర్ కావలెను. 98492 14413.

వడ్లమూడి క్రాస్ రోడ్‌లోని ప్రముఖ సూపర్‌మార్కెట్‌కు లేడి వర్కర్స్, ఇంటర్/ డిగ్రీ చదివిన కంప్యూటర్ నాలెడ్జి గల స్టాఫ్ (M/F) కావలెను. ✆ 83747 33422.

గుంటూరు పరిధిలోని ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీలో పని చేయుటకు 10th/inter చదివిన పుల్ టైం లేడీ వార్డెన్ కావలెను. Ph: 93944 47117, 92477 45046.

గుంటూరు శాఖాహార రెస్టారెంట్‌లో పనిచేయుటకు సీనియర్ ఫ్లోర్ మేనేజర్, కిచెన్ సూపర్ వైజర్, వెయిటర్స్, స్టాల్‌బాయ్స్, మోరి పనివారు మరియు ఆల్‌రౌండ్ మాస్టర్ కావలెను. ✆: 63050 54647.

గుంటూరు పట్టణంలో ఇంట్లో వంట చేయుటకు మరియు ఇంటిపని చేయుటకు పని మనిషి కావలెను. సం॥ 88972 73845.

గుంటూరు సిటీలో ప్రముఖ విద్యా సంస్థకు అనుభవం కలిగిన టెలీకాలర్స్ కావలెను. హరిహర మహల్ ఎదురు, కొరిటెపాడు. ✆: 80962 06457.

గుంటూరు లక్ష్మీపురం మెయిన్ రోడ్‌లోని ప్రముఖ స్వీట్ షాప్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సేల్స్ వర్కర్స్ కావలెను. 98665 15695.

గుంటూరు మా కన్‌స్ట్రక్షన్ కంపెనీ నందు పనిచేయుటకు బీటెక్ సివిల్ చదివిన సైట్ ఇన్చార్జ్ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. 93932 21155.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్లు, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి, భోజి. 20K. ✆ 99120 11499, 99120 11899.

గుంటూరు కొత్తపేటలోని మా షాప్ నందు పనిచేయుటకు టెన్త్ లేదా ఇంటర్ చదివిన మహిళలు కావలెను శాలరీ 10000. ✆ 89199 79571, 83286 25605.

గుంటూరు బస్టాండ్ వద్ద ఇంటర్నెట్, జిరాక్స్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన Male/ Female వారు కావలెను. 99123 45688.

గుంటూరు - నారాకోడూరు ప్రముఖ కంపెనీ SO, సెక్యూరిటీ గార్డ్స్ 8H 14 వేలు - 10 వేలు 4 శెలవులు. ✆ 85209 77729, 85209 77759.

గుంటూరు, అమరావతి రోడ్డులోని బొటిక్‌లో లేడీస్ ఐటమ్స్ కట్ చేయడానికి జంట్స్ కటింగ్ మాస్టర్, హెమింగ్ వర్క్ చేసే లేడీస్ కావలెను. కాంటాక్ట్. ✆ 73370 64784.

WANTED
తాడేపల్లి, విజయవాడలో నూతనంగా ప్రారంభమవుతున్న 200 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కొరకు నర్సింగ్ స్టాఫ్, టెక్నీషియన్స్, ల్యాబ్, ఫార్మసీ అవసరమైన ఇతర డిపార్ట్‌మెంట్స్ కొరకు స్టాఫ్ కావలెను.
ఇంటర్వ్యూ: 25, 26, 27 ఫిబ్రవరి
✆ 9053 755 999

MARKETING/ SALES

Medical Equip Sales & Service rep, Any deg salary 15000+allowance field travel. Fresher and exp. Ph: 94443 43595.

ACCOUNTING

Learn GST, TDS, EPF, ESI returns in 9 sundays with live examples (online zoom classes). ✆ 92929 59527, 96400 54074.

SECURITY GUARDS

గుంటూరు జిల్లా దాచేపల్లి నందు సిమెంట్ ఫ్యాక్టరీకై సెక్యూరిటీ గార్డ్స్,సె॥ సూ" వైజర్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ కా.జీ: 19-30K.ఉచిత రూం, క్యాంటీన్. 95738 84686, 98492 07174.

TOURS AND TRAVELS

మార్చి 5 అస్సాం, కామాఖ్య, నేపాల్, ముక్తినాథ్, కాశీ, అయోధ్య, గుజరాత్, షిరిడీ, రామేశ్వరం,11 జ్యోతిర్లింగాలు,13 శక్తి పీఠాలు, ఒకే ట్రిప్పులో స్లీపర్ బస్ 9848782131.

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాధ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమర్‌నాధ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

(c) eenadu

క్రమశిక్షణ, దేశభక్తితో మెలగండి

బహుమతులు అందుకున్న విద్యార్థులతో సేవా సమితి సభ్యులు

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు విద్యలోపాటు నైతిక, ఆధ్యాత్మిక విలువలు పెంపొందించుకోవాలని రామ సేవా సమితి నిర్వాహకుడు మెట్టు గోవిందరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని కిడ్స్ స్కూల్‌లో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, దేశభక్తితో మెలగాలని సూచించారు. ప్రిన్సిపల్ రామకృష్ణశాస్త్రి, ఉపాధ్యాయులు శివప్రసాద్, పాపిరెడ్డి పాల్గొన్నారు.

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

సామాజిక తనిఖీలపై సమీక్ష

రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

అచ్చంపేట: జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీలపై సమీక్షించారు. మండలంలో 2024-25 ఆర్థిక సంవత్సరం జరిగిన పనులపై శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. తనిఖీలు చేపట్టాల్సిన అంశాలపై చర్చించారు. అన్ని గ్రామ పంచాయతీల రికార్డులను తనిఖీ చేశారు. పెదకూరపాడు డివిజన్ పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ డీఈఈ వాణినాథ్, అచ్చంపేట పంచాయతీరాజ్ ఏఈ శివయ్య, ఎస్సార్పీలు తులసి నాయక్, ఆవులయ్య, ఏపీవోలు నాగ శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, జేఈ రమణమూర్తి పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? పట్టణంలోని ప్రధాన రహదారి సెంట్రల్ డివైడర్ వెంట ఉన్న వీధి దీపాలు షాదీఖానా నుంచి చెక్‌పోస్టు వరకు వెలగట్లేదు. రంజాన్ ఉపవాస దీక్షలు పాటిస్తూ తెల్లవారుజామున పెదమసీదుకు ప్రార్థనలకు వస్తున్న ముస్లింలతోపాటు వాహన చోదకులు ఇబ్బందిపడుతున్నారు. - **స్థానికులు, పిడుగురాళ్ల రోడ్డు**

✔ వీధి దీపాల మరమ్మతులు చేయించి, వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - **మధుసూదనరావు, డీఈ** – న్యూస్‌టుడే, సత్తెనపల్లి

మనసంతా అమరావతిపైనే!

రాజధాని అభివృద్ధికి సహకారం ★ సీఆర్డీఏకి భూముల అప్పగింత

★ నరసరావుపేటలో వైద్య సేవలు అందిస్తున్న ఓ వ్యక్తికి కర్లపూడిలో 15 ఎకరాల భూమి ఉంది. గతంలో భూమి కొనుగోలు చేశారు. రాజధాని కోసం రెండో విడత భూసమీకరణ చేపట్టడంతో ఆయన 15 ఎకరాలను సీఆర్డీఏకి అప్పగించారు.

★ హైదరాబాద్‌లో నివాసం ఉండే ఒకరు యండ్రాయిలో 20 ఎకరాలు కుటుంబ సభ్యుల పేరుతో కొనుగోలు చేశారు. చంద్రబాబుపై నమ్మకంతో రాజధానికి ఇచ్చేందుకు ముందుకు వచ్చారు.

★ గుంటూరులో నివాసం ఉంటున్న ఓ వ్యక్తి 14 ఎకరాలు సీఆర్డీఏకి అప్పగించారు. రాజధాని ప్రాంత అభివృద్ధిలో తాను భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని తెలిపారు.



సీఆర్డీఏకి భూములు అప్పగిస్తున్న లక్కిరెడ్డి శంకరరెడ్డి

అమరావతి, న్యూస్‌టుడే: రాజధాని అమరావతి మహానగర విస్తరణకు చేపట్టిన రెండో దశ భూసమీకరణకు రైతులు మద్దతుగా నిలుస్తున్నారు. స్థానికంగా ఉన్న రైతులే కాకుండా ఆ గ్రామాల్లో భూములు ఉండి, బయట ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారు సైతం తరలివస్తున్నారు. అమరావతి మండలం పెదమద్దూరు, యండ్రాయి, కర్లపూడి, వైకుంఠపురం గ్రామాల్లో 9,617 ఎకరాలు సమీకరించడానికి జనవరి 7న ప్రక్రియ ప్రారంభించారు. అప్పట్నుంచి రైతుల అనుమానాలు తొలగించి భూ సమీకరణ వేగవంతం చేసేందుకు మంత్రి నారాయణ, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పలుమార్లు సమావేశాలు నిర్వహించారు. ఆయా గ్రామాల పరిధిలో గతంలో భూములు కొనుగోలు చేసిన వారు, ఇక్కడ భూములు ఉండి బయట ప్రాంతాల్లో నివాసం ఉన్న వారు సమావేశాలకు హాజరు కాలేకపోయారు. వారికి కూడా అవగాహన కల్పించేలా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చొరవ చూపారు. బయట ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారి జాబితా సిద్ధం చేసి, ఎమ్మెల్యే కార్యాలయం నుంచి మాట్లాడారు. మరోవైపు సీఆర్డీఏ అధికారులు కూడా వారికి అవగాహన కల్పిస్తున్నారు.

బయట ప్రాంతాల్లో నివసిస్తున్న వారి భూముల వివరాలు

గ్రామం	రైతులు	ఎకరాలు
యండ్రాయి	477	490
కర్లపూడి	447	588
లేమల్లె	288	387

మేము సైతం అంటూ..: హైదరాబాద్, బెంగళూరు, గుంటూరు, విజయవాడ తదితర ప్రాంతాల్లో నివసిస్తూ.. ఇక్కడ భూములున్న వారంతా అమరావతి అభివృద్ధికి మేము సైతం అంటూ ముందుకొస్తున్నారు. సీఆర్డీఏకి తమ భూములు అప్పగిస్తున్నారు. చంద్రబాబుపై పూర్తి విశ్వాసం ఉందని, రాజధానిలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని చెబుతున్నారు.

వైభవంగా నేతి వేంకన్న తిరునాళ్ల

పూజలందుకున్న స్వామి

దేవరంపాడుగుడి (రాజుపాలెం), న్యూస్‌టుడే: పల్నాటి తిరుమలగా పేరొందిన దేవరంపాడు నేతి వేంకన్న మొదటివారం తిరునాళ్ల శనివారం వైభవంగా జరిగింది. ఆలయ వంశపారంపర్య పూజారి లక్ష్మణాచార్యులు మూలవిరాట్టును, ప్రతిష్ఠామూర్తిని ప్రత్యేకంగా అలంకరించి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పొంగళ్లు చేసి మొక్కులు చెల్లించారు. కొందరు ఆలయంలోని జువ్వి చెట్టుకు ముడుపులు కట్టారు. ఆలయ ఈవో గణపతి సురేష్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. గ్రామీణ సీఐ కిరణ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు.

వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: పులిపాడులోని అలివేలు మంగ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామికి హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం ప్రత్యేక అలంకరణచేసి భక్తులకు దర్శనమిచ్చారు.

నేడు అంకమ్మ ఆలయంలో..

రాజుపాలెం, న్యూస్‌టుడే: రాజుపాలెంలో అంకమ్మతల్లి తిరునాళ్ల ఆదివారం జరగనుంది. ఈ మేరకు ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఏటా ఫిబ్రవరి మాసం చివరి ఆదివారం జంట గ్రామాలైన రాజుపాలెం-గంగిరెడ్డిపాలెం వాసులు అమ్మవారికి జాతర నిర్వహించడం ఆనవాయితీ. శనివారం రాత్రి కారంపూడి నుంచి దైవాలను తీసుకొచ్చారు. తిరునాళ్ల సందర్భంగా కోలాటాలు, భజనలు, సంగీత విభావరి వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

భూమిపూజ చేస్తున్న మున్సిపల్ ఛైర్మన్ మదార్ సాహెబ్

ఆసుపత్రుల అభివృద్ధికి కృషి

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఆసుపత్రుల అభివృద్ధికి కృషి చేస్తోందని మున్సిపల్ ఛైర్మన్ మదార్ సాహెబ్ తెలిపారు. శనివారం పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రూ.33 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు విశ్రాంతి గది, ప్రసూతి గదితోపాటు కంటి శస్త్రచికిత్సల థియేటర్, బ్లడ్ బ్యాంకుకు మరమ్మతులు, డ్రైనేజీ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ కేపీ చారి, పట్టణ తెదేపా అధ్యక్షుడు దుర్గారావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీకాంత్, వాసు పాల్గొన్నారు.

వేసవిలో నీటి సమస్య రానీయొద్దు

మాట్లాడుతున్న ఎంపీడీవో ఫణికుమార్

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: రానున్న వేసవిలో మండలంలో తాగునీటి సమస్య లేకుండా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపీడీవో ఫణికుమార్ నాయక్ అధికారులకు సూచించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం ఇన్‌ఛార్జి ఎంపీపీ మనీష అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. మార్చి 15లోపు అభివృద్ధి పనులు పూర్తి చేయాలని సూచించారు. సీజనల్ వ్యాధులపై ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

పిడుగురాళ్లను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉంచాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చెప్పారు. శనివారం పట్టణంలోని భవానీనగర్‌లో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యేతోపాటు అధికారులు, నాయకులు చీపుర్లతో రోడ్డును శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి, అధికారులు కూడా పారిశుద్ధ్యం మెరుగు పరచాలని సూచించారు. గత ప్రభుత్వం చెత్తను ఎక్కడికక్కడే ఉంచిందని, చెత్తపైనా పన్ను వేసిందని విమర్శించారు. పిడుగురాళ్ల మున్సిపాలిటీని నంబర్‌వన్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. తాగునీరు, పార్కుల అభివృద్ధి, రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు చెప్పారు. అనంతరం అక్కడికి వచ్చిన వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, మార్కెట్‌యార్డు ఛైర్మన్ తురకా వీరస్వామి, కమిషనర్ శ్రీనివాసులు, తహసీల్దారు మధుబాబు, షేక్ బాబావలి, సయ్యద్ అమీర్‌అలీ, వడ్డవల్లి సర్వేశ్వరరావు, పిల్లి చెన్నారావు, దేవళ్ల రాంబాబు, కనిగిరి శ్రీనివాసరావు, గొంట్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళ కార్యకర్తకు నివాళి.. పట్టణంలోని ప్రజాశక్తినగర్ చెందిన తెదేపా కార్యకర్త శారద అనారోగ్య కారణాలతో శనివారం మృతి చెందారు. ఎమ్మెల్యే యరపతినేని ఆమె ఇంటికి వెళ్లి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయొద్దు

సత్తెనపల్లిలో స్వచ్ఛతకు పాటుపడతామని ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

మాచర్ల: కార్యాలయ ప్రాంగణాన్ని శుభ్రం చేస్తున్న అధికారులు, సిబ్బంది

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా పురపాలక సంఘం ఏర్పాటు చేసిన చెత్త బుట్టలను వినియోగించాలని మున్సిపల్ కమిషనర్ ఆనంద్‌కుమార్ ప్రజల్ని కోరారు. పట్టణంలో శనివారం స్వచ్ఛాంధ్ర.. స్వర్ణాంధ్ర ర్యాలీ, మానవహారం, పారిశుద్ధ్య నిర్వహణపై చైతన్య కార్యక్రమం నిర్వహించారు. రోడ్లపై చెత్త వేసి పరిసరాలను అపరిశుభ్రం చేస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. డీఈ మధుసూదనరావు, కార్యాలయ మేనేజర్ అప్పారావు, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు, నాయకులు మస్తాన్‌వలి, జానీ బాబు తదితరులు పాల్గొన్నారు.

మాచర్ల పట్టణం: పట్టణ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ ఛైర్మన్ మదార్ సాహెబ్ అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. పురపాలక సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ చేపట్టారు. బస్టాండ్ సెంటర్‌లో మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు చెత్తను రహదారులపై వేయవద్దన్నారు. తడి పొడి చెత్త వేరు చేసి పురపాలక సిబ్బందికి అందించాలని కోరారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ చాంద్ బాషా, ఏఈ గౌతమి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి సూచనలు ఇవ్వండి

సమావేశంలో మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యేలు

నరసరావుపేట అర్బన్: జిల్లా అభివృద్ధికి సూచనలు ఇవ్వాలని ఎమ్మెల్యేలను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ కోరారు. కలెక్టరేట్‌లో ఎమ్మెల్యేలతో శనివారం సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు భాష్యం ప్రవీణ్, ప్రత్తిపాటి పుల్లారావు, జూలకంటి బ్రహ్మారెడ్డి, చదలవాడ అరవిందబాబు, కలెక్టర్ కృతికాశుక్లా, ఎస్పీ కృష్ణారావు, జేసీ సంజనాసింహ హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ తక్కువ వ్యయంతో విధానాపరమైన చర్యలు తీసుకోవడం ద్వారా ఎక్కువ ప్రభావం చూపే సూచనలు ఇవ్వాలన్నారు. నాగార్జునసాగర్‌లో మెగా టూరిజం హబ్, కొండవీడు కోట అభివృద్ధి, పల్నాడు జిల్లాను పూర్వోదయ పథకం పరిధిలో తీసుకురావడం, లింగంగుంట్ల భూముల సమస్య పరిష్కారం వంటి అంశాలను ఎమ్మెల్యేలు మంత్రి దృష్టికి తెచ్చారు.

అక్రమ తవ్వకాలపై ఆరా

అమరావతి, న్యూస్‌టుడే: వైకుంఠపురంలో వేంకటేశ్వరస్వామి కొలువై ఉన్న కొండ తవ్వకాలపై అధికారులు ఆరా తీశారు. అక్రమంగా తవ్వి గ్రావెల్ తరలించడంపై 'కొండ కరుగుతున్నా పట్టదా?' అనే శీర్షికన 'ఈనాడు'లో ఈనెల 21న వచ్చిన కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. వీఆర్వో కోటేశ్వరరావు శనివారం తవ్వకాలు జరిగిన ప్రదేశాలను పరిశీలించారు. తవ్వకాలపై నివేదిక తయారు చేయనున్నట్లు తెలిపారు. వీఆర్వో ఇచ్చిన నివేదికను ఉన్నతాధికారులకు పంపించి, వారి ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ డానియేలు తెలిపారు.

422 మందికి వైద్య సేవలు

దేవరంపాడుగుడి (రాజుపాలెం): దేవరంపాడు నేతి వేంకన్న తిరునాళ్ల పురస్కరించుకుని రాజుపాలెం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆయుర్వేద మందులపై అవగాహన కల్పించడంతో పాటు 422 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వైద్యాధికారులు శ్రీనివాస్, స్వర్ణలత, సిబ్బంది పాల్గొన్నారు.

పనికి తగ్గ వేతనం ఇవ్వాలి

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: మెడికల్ శానిటరి వర్కర్స్‌కి పనికి తగ్గ వేతనం ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో శనివారం శానిటరి వర్కర్లకు సంఘ గుర్తింపు కార్డులను అందజేసి మాట్లాడారు. సీపీఐ పట్టణ కార్యదర్శి లక్ష్మీచెన్న కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల విజ్ఞాన యాత్ర

క్రోసూరు (అచ్చంపేట), న్యూస్‌టుడే: క్రోసూరు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు గుంటూరులోని వైద్య కళాశాలలో ఎగ్జిబిషన్‌ను శనివారం సందర్శించారు. నమూనాల గురించి జూనియర్ డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. శస్త్ర చికిత్సలు, రోగనివారణ పద్ధతులు, ఆహార నియమాలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు వెంకయ్య, ఉపాధ్యాయులు జ్యోతి, విజయలక్ష్మి, విద్యా కమిటీ ఛైర్మన్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నియామకం

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా పట్టణానికి చెందిన కొక్కెర కొండలను నియమించారు. మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు నారాయణరావు యాదవ్ నియామక పత్రాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా కొండలు మాట్లాడుతూ యాదవుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

పతకాలు అందుకున్న విద్యార్థులు

ఒలింపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ

వి.పి.సౌత్: రాష్ట్రస్థాయి గణిత ఒలింపియాడ్‌లో ఏపీఆర్‌జేసీ విద్యార్థులు ప్రతిభ చూపారు. శనివారం గుంటూరు జిల్లా చౌడవరంలోని ఆర్‌వీఆర్ జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు పతకాలు, బహుమతులు అందజేశారు. విద్యార్థులు సోమేశ్వరకుమార్ స్వర్ణం, టి.రాహుల్ దేవిప్రసాద్ రజతం, జి.నగేష్ కాంస్య పతకాలు అందుకున్నారు. మరో విభాగంలో ప్రతిభ చాటిన వెంకట యశ్వంత్‌కు ధ్రువపత్రాన్ని అందజేశారు. వారిని ఏపీఆర్‌జేసీ ప్రిన్సిపల్ సరోజిని, కళాశాల అధ్యాపకులు అభినందించారు.

ఎరువుల విక్రయాలపై అవగాహన

దుర్గి: వృత్తి విద్య కోర్సుపై శనివారం స్థానిక జడ్పీ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. 9, 10 తరగతి విద్యార్థులను మన గ్రోమోర్ కేంద్రానికి తీసుకెళ్లారు. అక్కడ ఎరువులు, పురుగు మందుల విక్రయాలపై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు హనుమంతరావు, ఉపాధ్యాయులు అనంతరామయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న అధికారి

ఆహారం అందిస్తున్న వెంకట సుబ్బారావు తదితరులు

విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

పెదకూరపాడు: పెదకూరపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం 1981-86 పూర్వ విద్యార్థులు పంపిణీ ప్రారంభించారు. పూర్వ విద్యార్థి, రాష్ట్ర ఆడిట్ డిపార్ట్‌మెంట్ డిప్యూటీ డైరెక్టర్ కొర్లకుంట వెంకట సుబ్బారావు, స్థానిక జనచైతన్య సమితి నిర్వాహకుడు విజయ్‌బెన్నిబాబుతో కలిసి ఆహారం అందజేశారు. పరీక్షలు పూర్తయ్యే వరకు అల్పాహారం అందిస్తామని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదివి ఉత్తీర్ణులవ్వాలని వారు పిలుపునిచ్చారు. సమితి ప్రతినిధులు సాంబశివరావు, శ్రీధర్, బాజి పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ ఢీకొని మహిళ మృతి

అమరావతి, న్యూస్‌టుడే: అడ్డు అదుపులేని ఇసుక ట్రాక్టర్ల అతి వేగానికి ఓ మహిళ మృతి చెందగా, మరో ఇద్దరు గాయపడిన ఘటన అత్తలూరులో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన యోగేంద్ర, కిరణ్‌కుమార్, మహాలక్ష్మి రాజధానిలో మట్టి పనుల కోసం ద్విచక్ర వాహనాలపై బయలుదేరారు. ఆ సమయంలో వేగంగా వచ్చిన ఇసుక ట్రాక్టర్ వారి ద్విచక్రవాహనాలను ఢీకొట్టింది. దీంతో మహాలక్ష్మి(40) తీవ్రంగా గాయపడగా సమీపంలోని పీహెచ్‌సీకి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మిగతా ఇద్దరు గాయపడగా చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు ఆరా తీశారు.

కార్మికుడి మృతదేహం గుర్తింపు

దాచేపల్లి, న్యూస్‌టుడే: ముత్యాలంపాడు గ్రామ సమీపంలోని 28వ నంబరు కాలువ కల్వర్టు వద్ద శనివారం ఓ మృతదేహాన్ని గుర్తించారు. గుర్తుపట్టలేని స్థితిలో ఉంది. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై ఖాసింవలి అక్కడికి చేరుకుని విచారించారు. మృతుడు దాచేపల్లికి చెందిన కార్మికుడు చిలకా నరసయ్య(63)గా గుర్తించారు. అతడికి మతిస్థిమితం సరిగా లేక పోవడంతో నాలుగు రోజుల కిందట ఇంటి నుంచి వెళ్లి కనిపించకుండా పోయాడు. కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ దొరకలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. అతడికి ఐదుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

యువకుడికి గాయాలు

బెల్లంకొండ, న్యూస్‌టుడే: బెల్లంకొండ - పాపాయపాలెం మధ్య శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి గాయపడ్డాడు. కిషోర్ అనే వ్యక్తి పాపాయపాలెం నుంచి బెల్లంకొండ వస్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొంది. దీంతో గాయపడిన అతడిని 108లో సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలించారు.

జెట్టిపాలెంలో చోరీ

రెంటచింతల, న్యూస్‌టుడే: తాళం వేసిన ఇంట్లో చోరీ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసుల వివరాల ప్రకారం.. జెట్టిపాలెం ఆదర్శ పాఠశాల సమీపంలో నాగరాజు కుటుంబం నివాసం ఉంటోంది. గురువారం చిలకలూరిపేటలో బంధువుల ఇంట్లో జరిగే వేడుకకు కుటుంబ సభ్యులంతా వెళ్లారు. శనివారం 11.30 గంటల సమయంలో తిరిగి వచ్చారు. ఇంటి తాళం పగలగొట్టి ఉండటంతో ఇంట్లోకి వెళ్లి పరిశీలించారు. బీరువాలోని దుస్తులు చిందరవందరగా పడేసి, అందులోని 94 గ్రాముల బంగారు వస్తువులు, 24 తులాల వెండి నగలు, రూ.50 వేలు చోరీకి గురైనట్లు గుర్తించారు. వెంటనే బాధితులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడికి చేరుకుని పాఠశాల వద్ద సీసీ కెమెరాలు పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

ఇసుక మేటతో ప్రమాదాలు

అమరావతి - గుంటూరు రహదారిలో యండ్రాయి, నరుకుళ్లపాడు వాగులపై ఉన్న వంతెనలకు ఇరువైపులా ఇసుక మేటలు ఏర్పడి వాహనదారులకు ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయి. ఈ మార్గంలో ఇసుక లారీలు, ట్రాక్టర్లు ఎక్కువగా తిరుగుతుండటంతో మేటలు ఏర్పడుతున్నాయి. ద్విచక్ర వాహనాలు ఇసుకలో కూరుకుపోయి అదుపుతప్పి కింద పడుతున్నాయి. రాత్రి సమయంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి ఇసుక మేటలు తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, అమరావతి**

పాత కక్షలా.. వివాహేతర సంబంధమా?

జంట హత్యలపై కలకలం

గురజాల, న్యూస్‌టుడే: గురజాల మండలానికి చెందిన ఇద్దరి హత్య ఘటన కలకలం రేపుతోంది. కాకుమాను భావనరుషి, భువనగిరి శ్రీనివాసరావు ఈనెల 9వ తేదీ నుంచి కనిపించకుండా పోయారు. 14వ తేదీ ఈపూరు వద్ద నాగార్జునసాగర్ ప్రధాన కాలువలో శ్రీనివాసరావు, 20న దర్శి వద్ద అదే కాలువలో భావనరుషి మృతదేహాలు లభ్యమయ్యాయి. తన భర్త భావనరుషితోపాటు, శ్రీనివాసరావు కనిపించడం లేదంటూ 13వ తేదీన ఆయన భార్య అమరమ్మ గురజాల పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. చర్లగుడిపాడు గ్రామానికి చెందిన నలుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్న నేపథ్యంలో తొలుత శ్రీనివాసరావు మృతదేహం కనిపించడంతో హత్య కేసు నమోదు చేశారు. నిందితులను విచారించిన అనంతరం ఈ నెల 18న కోర్టుకు హాజరుపరిచారు. మేజిస్ట్రేట్ 15 రోజుల రిమాండ్ విధిస్తూ గురజాల సబ్‌జైలుకు తరలించారు. భావనరుషి మృతదేహానికి శనివారం మాచర్ల ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం చేసి బంధువులకు అప్పగించారు.

అసలేం జరిగింది..

పోలీసుల కథనం ప్రకారం.. చర్లగుడిపాడుకు చెందిన ఉన్నం మల్లికార్జునరావు, గోళ్ల వెంకటకృష్ణ, ఓబూరి రామారావు, వేముల శ్రీనివాసరావు కలిసి టైలరింగ్ వృత్తి చేస్తున్న భావనరుషిని ఈ నెల 9న మద్యం తాగేందుకు రావాలని పిలిచారు. అందరు మద్యం తాగిన అనంతరం అడిగొప్పల అమ్మవారి ఆలయం వద్ద ఫంక్షన్ ఉందని చెప్పి ఆటో మాట్లాడారు. భావనరుషి మిత్రుడు, జంగమహేశ్వరపురానికి చెందిన శ్రీనివాసరావును ఆటోలో ఎక్కించుకుని అడిగొప్పల వద్దకు చేరుకున్నారు. అక్కడి కాలువలో స్నానం చేసేందుకు దిగి, ఆటోను పంపించేశారు. అనంతరం నలుగురు కలిసి బీరు సీసాలతో భావనరుషి, భువనగిరి శ్రీనివాసరావుపై దాడి చేసి హత్య చేశారు. అనంతరం వారిద్దరినీ కాలువలో పడేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే నిందితులు మల్లికార్జునరావు, వెంకటకృష్ణ, రామారావు, శ్రీనివాసరావులను అరెస్టు చేసి, రిమాండుకు తరలించారు. అయితే ఈ కేసు విచారణ, అరెస్టు విషయం పోలీసులు గోప్యంగా ఉంచడం విశేషం. హత్యలకు పాతకక్షలా లేక వివాహేతర సంబంధం ఏమైనా ఉందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

సాయం పెంచి.. ఇంటి కల నెరవేర్చి!

➺ పక్కా గృహానికి రూ.2.39 లక్షలు
➺ డ్వాక్రా మహిళలకు అదనంగా రుణం

సత్తెనపల్లి, అడిగొప్పల, నెహ్రూనగర్, న్యూస్‌టుడే: పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను కూటమి ప్రభుత్వం సాకారం చేస్తోంది. ఇప్పటివరకు ఇస్తున్న సాయాన్ని అమాంతం పెంచింది. వైకాపా ప్రభుత్వంలో జగనన్న లేఔట్లలోనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు. ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలే అందించారు. ఆ సొమ్ము ఏమూలకు సరిపోదని చాలామంది నిర్మాణాలు చేపట్టలేదు. సొంత స్థలాలు, లేఔట్లలో పట్టాలు పొంది ఇళ్లు నిర్మించుకోవాలనే గ్రామీణ పేదలకు చేయూత అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ❖ పీఎంఏవై- ఆవాస్ ప్లస్ యాప్ ద్వారా పక్కాఇళ్ల నిర్మాణానికి ఆసక్తి ఉన్న వారిని ఇటీవలే గుర్తించారు. పీఎంఏవై-జీ 2.0 పథకం కింద ఇళ్లు నిర్మించుకునే వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సహాయం అందించనున్నాయి.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు

ఇంటి నిర్మాణానికి రూ.2.39 లక్షల సాయం అందించనున్నారు. ఇందులో రూ.95,400 కేంద్ర ప్రభుత్వ వాటా. రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.63,600, స్వచ్ఛ భారత్ మిషన్ కింద రూ.12 వేలు, జీరామ్‌జీ పథకం(ఉపాధి హామీ) కింద రూ.27 వేలు అందజేస్తారు. డ్వాక్రా సంఘాల్లోని సభ్యుల కుటుంబాలు ఇళ్లు నిర్మిస్తుంటే వారికి అదనంగా మరికొంత బ్యాంకుల నుంచి రుణం అందించనున్నారు.

అర్హుల గుర్తింపు.. పెంచిన సాయంతో పక్కా ఇళ్లు నిర్మించుకునేందుకు అర్హులైన కుటుంబాలను గృహనిర్మాణ సంస్థ గుర్తించింది. జిల్లా వ్యాప్తంగా 44,911 కుటుంబాలుంటే అందులో సత్తెనపల్లి, పెదకూరపాడు, గురజాల, మాచర్ల నియోజకవర్గాల పరిధిలోనే ఎక్కువమంది ఉన్నారు. అచ్చంపేట మండలం 969, అమరావతి 957, బెల్లంకొండ 1100, క్రోసూరు 984, ముప్పాళ్ల 840, నకరికల్లు 6,637, పెదకూరపాడు 308, రాజుపాలెం 1511, సత్తెనపల్లి 1528, గురజాల 1019, మాచర్ల 2,292, దాచేపల్లి 1053, దుర్గి 1320, కారంపూడి 1102, మాచవరం 1050, పిడుగురాళ్ల 1216, రెంటచింతల 842, వెల్దుర్తి మండలంలో 2011 కుటుంబాలకు సాయం అందనుంది. సాయం పెంచిన నేపథ్యంలో సొంతింటి కల సాకారం చేసుకునేందుకు పేదలు, మధ్యతరగతి కుటుంబాలు ఉత్సాహంగా ముందుకొచ్చే పరిస్థితులు ఉన్నాయని గృహనిర్మాణ సంస్థ ఈఈ ప్రసాద్ తెలిపారు.

కరపత్రాలు విడుదల చేసి, నినాదాలు చేస్తున్న ఎస్టీయూ నాయకులు

25న చలో విజయవాడ

రెంటచింతల, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఫిబ్రవరి 25న తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎస్టీయూ మండలాధ్యక్షుడు శ్రీనునాయక్ కోరారు. శనివారం పాలువాయి జడ్పీ పాఠశాలలో కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. పీఆర్సీ కమిటీ ఏర్పాటు, మధ్యంతర భృతి, పెండింగ్ డీఏలు మంజూరు, సీపీఎస్ రద్దు-ఓపీఎస్ అమలు, పదవీ విరమణ రోజే పింఛను సౌలభ్యాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, లింగమ్మ, అమలబాబు, మంగ్లానాయక్, అహమ్మద్, సాయి భాస్కర్, ఆంజనేయులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

నరసరావుపేట
• నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

లక్ష్మీనృసింహస్వామి ఆలయ నిర్మాణానికి విరాళం

ఆలయ కమిటీ సభ్యుల నుంచి రసీదు తీసుకుంటున్న దాతలు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: పులుపులవారి వీధిలోని శ్రీవీరాంజనేయ సహిత యోగానంద లక్ష్మీ నృసింహస్వామి ఆలయ జీర్ణోద్ధరణకు భక్తులు విరాళాలు సమర్పిస్తున్నారు. పట్టణానికి చెందిన కొప్పురావూరి వెంకట సత్యరామాంజనేయులు, శివలలిత దంపతులు ముఖమండపంలో 21వ స్తంభం నిర్మాణానికి రూ.లక్ష నగదు ఆలయ కమిటీ సభ్యులకు శనివారం అందజేశారు. ఆలయ కమిటీ నేతలు వనమా సాంబశివరావు, వనమా కృష్ణ, కోవూరి శివశ్రీనుబాబు, తదితరులు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పూర్వ విద్యార్థులతో కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: నరసరావుపేట మండలంలోని పెట్లూరివారిపాలెంలోని ఏఎంరెడ్డి సార్మక ఫార్మసీ కళాశాలలో శనివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల కార్యదర్శి డాక్టర్ అట్లూరి శాంతి శ్రీనివాస్‌రెడ్డి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రిన్సిపల్ పి.భార్గవ్‌భూషణ్, కళాశాల అకాడమిక్ డీన్ డాక్టర్ పావని, వి.గీతారాణి, నర్సుకుమారి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మల్లమ్మసెంటర్ (నరసరావుపేట) : 6300021363
చిలకలూరిపేట గ్రామీణ : 8008883217 శావల్యాపురం : 8008573165

? పట్టణంలో జాలయ్యకాలనీ నుంచి రూత్‌డైకెమెన్ కాలనీకి వెళ్లే రహదారిలో ముళ్ల చెట్లు పెరిగి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. - సుబ్బారావు ✔ పరిశీలించి రహదారి పక్కన ఉన్న ముళ్ల చెట్లను తొలగించి శుభ్రం చేయిస్తాం. - వెంకటేశ్వరరావు, పారిశుద్ధ్య అధికారి – న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

? చిలకలూరిపేట పట్టణం అడ్డరోడ్డు నుంచి కోటప్పకొండకు వెళ్లే దారిలో దుకాణాల ముందు రహదారిపై వాహనాలు నిలుపుతుండటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. - రమేష్

✔ రోడ్డుపై వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకుంటాం. రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూస్తాం. - చెన్నకేశవులు, ఎస్సై - న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

? రాముడుపాలెంలో వినుకొండ- దర్శి ఆర్‌అండ్‌బీ రోడ్డుపైన మురుగు నీరు పారుతోంది. వాహనదారులు, పాదచారులు నిత్యం మురుగునీటిలో నుంచి వెళ్లాల్సి వస్తోంది. - సీతారామయ్య, రాముడుపాలెం

✔ మురుగునీరు రోడ్డుపైకి రాకుండా చర్యలు తీసుకుంటాం. సైడు కాలువ ఏర్పాటు చేస్తాం. - చిట్టిబాబు, పంచాయతీ కార్యదర్శి. ? ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని మార్కెట్‌యార్డు వద్ద కుక్కల బెడద ఎక్కువగా ఉంది. మార్కెట్‌యార్డులోకి వెళ్లాలంటే కుక్కలు దాడి చేస్తున్నాయి. -కోటేశ్వరరావు

✔ మార్కెట్‌యార్డు సమీపంలో కుక్కలను పట్టి చికిత్సకు పంపుతాం. ఆ ప్రాంతంలో కుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకుంటాం. -ఏఈ జ్యోతి -న్యూస్‌టుడే, నూజండ్ల

చెత్త రహిత రాష్ట్రమే లక్ష్యం

☛ వినుకొండకు ఇక మంచిరోజులే ☛ స్వచ్ఛాంధ్ర సభలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

ముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న కలెక్టర్ కృతికా శుక్లా, మంత్రి గొట్టిపాటి రవికుమార్

పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడుతూ..

వినుకొండ, ఈపూరు, వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: వినుకొండ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును పలువురు ప్రముఖులు కలిశారు. మధ్యాహ్నం 12.50గంటలకు చంద్రబాబు వినుకొండ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన హెలిపాడ్‌లో దిగారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, ఆయన సతీమణి లీలావతి, కలెక్టరు కృతికా శుక్లా, ఎస్పీ రామకృష్ణారావు, జిల్లా సంయుక్త కలెక్టరు సంజనాసిన్హా, జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, తెదేపా జిల్లా అధ్యక్షుడు జానీసైదా స్వాగతం పలికారు. టీటీడీ బోర్డు సభ్యుడు జంగా కృష్ణమూర్తి, రాష్ట్ర వెటర్నరీ కౌన్సిల్ ఛైర్మన్ పారా లక్ష్మయ్య, తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లపాటి రాము, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, కోడెల శివరామకృష్ణ, జనసేన పార్టీ నరసరావుపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి జిలాని తదితరులు హెలిపాడ్ వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. అక్కడి నుంచి స్వచ్ఛాంధ్ర సభావేదిక వద్దకు చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సీఎం పరిశీలించారు. స్టాల్స్ పరిశీలించి నేరుగా ప్రజావేదికలోకి వెళ్లిపోయారు. ప్రసంగం అనంతరం వేదిక దిగి వెళ్తున్న చంద్రబాబును కలవడానికి వచ్చిన దివ్యాంగురాలు కన్నీటితో సమస్యను వివరించగా వెంటనే పరిష్కరించాలని కలెక్టర్‌కు సూచించారు. ఆయన వెంట మంత్రులు గొట్టిపాటి రవికుమార్, నారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో పట్టణంలో సందడి నెలకొంది. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. 21విఎన్‌కె14 చంద్రబాబుకు సమస్య వివరిస్తున్న దివ్యాంగురాలు

ఆసుపత్రిలో శిశువును ఎత్తుకుని ముద్దుచేస్తూ..

స్వాగతం పలుకుతున్న తెదేపా జిల్లా అధ్యక్షుడు జానీసైదా

ఉద్యాన శాఖ స్టాల్‌ను పరిశీలిస్తున్న సీఎం

సీఎంను సన్మానిస్తున్న ఎమ్మెల్యే దంపతులు

సభలో విజయ సంకేతం చూపుతున్న మహిళలు

జీవనం కష్టంగా ఉంది ఆదుకోండి

దివ్యాంగురాలి సమస్య వింటూ..

వినుకొండ రూరల్: తల్లిదండ్రులు లేరు.. ఇల్లు లేదు.. కాళ్లు, చేతులు లేక, ఉండటానికి ఇల్లు లేదు.. జీవనం కష్టంగా ఉంది అని చిలకలూరిపేటకు చెందిన దివ్యాంగురాలు ముఖ్యమంత్రి చంద్రబాబును వేడుకున్నారు. ప్రజావేదిక నుంచి కిందకు వస్తుండగా బాధితురాలిని చూసిన సీఎం ఏమి కావాలని అడిగారు. రూ.6 వేలు పింఛన్ రూ.15 వేలకు పెంచాలని కోరారు. పక్కనే ఉన్న కలెక్టర్ కృతికాశుక్లాను సీఎం పిలిచి బాధితురాలి సమస్య పరిష్కరించాలని సూచించారు.

జిల్లా అభివృద్ధికి సూచనలు ఇవ్వండి

సమావేశంలో మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యేలు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా అభివృద్ధికి సూచనలు ఇవ్వాలని ఎమ్మెల్యేలను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ కోరారు. కలెక్టరేట్‌లో ఎమ్మెల్యేలతో శనివారం సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు భాష్యం ప్రవీణ్, ప్రత్తిపాటి పుల్లారావు, జూలకంటి బ్రహ్మారెడ్డి, చదలవాడ అరవిందబాబు, కలెక్టర్ కృతికాశుక్లా, ఎస్పీ కృష్ణారావు, జేసీ సంజనాసింహ హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ తక్కువ వ్యయంతో విధానాపరమైన చర్యలు తీసుకోవడం ద్వారా ఎక్కువ ప్రభావం చూపే సూచనలు ఇవ్వాలన్నారు. నాగార్జునసాగర్‌లో మెగా టూరిజం హబ్, కొండవీడు కోట అభివృద్ధి, పల్నాడు జిల్లాను పూర్వోదయ పథకం పరిధిలో తీసుకురావడం, లింగంగుంట్ల భూముల సమస్య పరిష్కారం వంటి అంశాలను ఎమ్మెల్యేలు మంత్రి దృష్టికి తెచ్చారు.

బస్టాండ్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

వినుకొండ, న్యూస్‌టుడే: బస్టాండ్, బస్సు గ్యారేజీలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా ప్రజారవాణాధికారి అజితకుమారి అన్నారు. స్వచ్ఛ బస్టాండ్ కార్యక్రమంలో శనివారం ఆమె పాల్గొన్నారు. పరిసరాలను ఆమె పరిశీలించారు. మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు నీళ్లతో కడిగించాలని నిర్వాహకులకు సూచించారు. బస్సుల సామర్థ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. పరికరాల కొరతపై ఆరా తీశారు. ఆమె వెంట డిపో మేనేజర్ జె.నాగేశ్వరరావు ఉన్నారు.

స్వచ్ఛాంధ్ర సాధనకు కృషి చేయాలి

ర్యాలీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేటసెంట్రల్, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు తమ ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛాంధ్ర సాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యే అరవిందబాబు అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాలుష్యాన్ని తగ్గించడానికి, ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి ప్రతిపౌరుడు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఇ-వేస్ట్ సేకరణపై ప్రత్యేక దృష్టిసారించి ఇళ్లలో, దుకాణాల్లో పాత ఎలక్ట్రానిక్ వస్తువులను నిల్వ చేయకుండా ఇ-వేస్ట్ సేకరణ కేంద్రాలకు అందించేందుకు ముందుకు రావాలన్నారు. ఒకసారి వినియోగించి పడేసే ప్లాస్టిక్‌ను నిర్మూలించాలన్నారు. ఇన్‌ఛార్జి కమిషనర్ రవికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తడి, పొడి చెత్తను వేరు చేసి తడి చెత్తను ఇంటి వద్దే ఎరువుగా మార్చే విధానాన్ని అవలంబించాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త పడేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో శానిటరి ఇన్‌స్పెక్టర్ రామకోటయ్య, పర్యావరణ కార్యదర్శులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్తీ నెయ్యిపై చర్చ జరగకూడదనే వైకాపా కుట్ర

వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుద్ధి, సంప్రోక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు

చిలకలూరిపేట గ్రామీణ, పట్టణం, న్యూస్‌టుడే: కలియుగదైవం వేంకటేశ్వరస్వామిని వైకాపా రాజకీయాలకు వాడుకోవాలనుకోవడం మహాపాపమని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు దుయ్యబట్టారు. శనివారం మండలంలో వైకాపా సభ్యులు చేసిన మహాపచారానికి ప్రాయశ్చిత్తంగా పట్టణంలోని కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో చేపట్టిన శుద్ధి, సంప్రోక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి తోట రాజారమేష్, తెదేపా సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, యార్డు ఛైర్మన్ షేక్ కరీముల్లా, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, తెదేపా నాయకులు చేవూరి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆటల్లోనూ రాణించాలి

విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చిలకలూరిపేట పట్టణ జడ్పీ ఉన్నత పాఠశాలలో రూ.50లక్షలతో అభివృద్ధి చేసిన క్రీడా మైదానాన్ని శనివారం ప్రారంభించి మాట్లాడారు. పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులతో పాటు ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే పురపాలక ఛైర్మన్ ఎస్‌కే రఫాని, కమిషనర్ శ్రీహరిబాబు, అధికారులు, కూటమి నాయకులతో కలిసి పురపాలక కార్యాలయంలో సమీక్షించారు.

నేడు బొగ్గరం తిరుణాళ్ల

ఈపూరు: కోరిన కోర్కెలు తీర్చేదేవుడు.. భక్తులు కొంగుబంగారంగా భావించే స్వయంభు ఈపూరు మండలం బొగ్గరం ప్రసన్నాంజనేయ స్వామి తిరుణాళ్ల ఆదివారం ఘనంగా జరగనుంది. తిరుణాళ్ల సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. పంచామృత అభిషేకం, విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, అభిషేకం, ఆకుపూజ, పొంగళ్లు తదితర పూజా కార్యక్రమాలు జరుగనున్నాయి. పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు పక్కాగా చేశారు.

విద్యుత్తు పనులు ప్రారంభం

రొంపిచర్ల: మండలంలోని ఆరేపల్లిలో శనివారం ఆర్డీఎస్ఎస్ (రీవ్యాప్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం) కింద త్రీఫేజ్ విద్యుత్తు సరఫరాకు నూతన స్తంభాలు, విద్యుత్తు లైన్ల ఏర్పాటుకు పనులను మండల తెలుగుయువత అధ్యక్షుడు బాలమురళీకృష్ణ, బత్తుల శ్రీను, పార్టీనేతలు, గ్రామపెద్దలు ప్రారంభించారు.

సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలి

మాట్లాడుతున్న ఎంపీపీ ఝాన్సీసాగర్

యడ్లపాడు, న్యూస్‌టుడే: అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చేయటంతో పాటు గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలని ఎంపీపీ ఝాన్సీసాగర్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీపీ అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పలు శాఖల అధికారులు అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. వ్యవసాయం, విద్య, వైద్యం, మహిళా, శిశు సంక్షేమ శాఖలకు సంబంధించి అందిస్తున్న సేవలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందటానికి అవసరమైన విధి విధానాలను తెలియజేశారు. యడ్లపాడు ఎంపీటీసీ సభ్యుడు కీర్తి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి కూలీలకు పనులు లేకుండా చేశారని విమర్శించారు. ఆర్థిక సంవత్సరం పూర్తి కావస్తున్నా..70 రకాల ఉపాధి పనులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. డిప్యూటీ ఎంపీడీవో జాకీర్ హుస్సేన్, పీఆర్ ఏఈ బాలకుమార్, ఏవో హరిప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

నూజండ్ల చెరువుకట్టపై నడక బాట

నూజండ్ల, న్యూస్‌టుడే: నూజండ్ల చెరువుకట్టపై నడక ట్రాక్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎంపీడీవో ఉమాదేవి ఆదేశించారు. చెరువుకట్టను ఆమె శనివారం పరిశీలించి నడక ట్రాక్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. కిలో మీటరు పొడవున్న చెరువు కట్టపై ఆహ్లాదకరమైన వాతావరణం కోసం చెట్లు, పూల మొక్కలు పెంచడం వంటి కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు. కూర్చోవడానికి బల్లలు ఏర్పాటు చేస్తామన్నారు. సర్పంచి వెంకటస్వామి, సూరిబాబు, కార్యదర్శి లాలు, గురవారావు సిబ్బంది ఉన్నారు.

నాదెండ్ల (చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : నాదెండ్ల మండలంలోని గ్రామ పంచాయతీలలో ఆదాయం పెంచుకునే మార్గాలపై కార్యదర్శులు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్‌లకు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నాదెండ్ల ఎంపీడీవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

సెపక్‌తక్రా పోటీల్లో సత్తా

నరసరావుపేటక్రీడలు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల సెపక్ తక్రా పోటీల్లో పట్టణానికి చెందిన వాసవి డిగ్రీ కళాశాల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచిందని కళాశాల డైరెక్టర్ వి.శ్యామ్‌కుమార్, ప్రిన్సిపల్ పి.చంద్రశేఖర్ శనివారం తెలిపారు. సత్తెనపల్లిలోని విద్యాకేంద్రం డిగ్రీ కళాశాలలో నిర్వహించిన పోటీల్లో సత్తా చాటిన షేక్ నాగషరీఫ్, సయ్యద్ ఖాజాపీర్ ఏఎన్‌యూ విశ్వవిద్యాలయం జట్టుకు ఎంపికయ్యారన్నారు. అస్సాంలో మార్చి 11 నుంచి 14 వరకు జరిగే పోటీల్లో ఏఎన్‌యూ జట్టు తరుపు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. పీడీ డాక్టర్.బి. నాగేశ్వరరావు, కళాశాల పాలకవర్గం సభ్యులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది క్రీడాకారులను అభినందించారు.

ఎంపీ కుమారుడి దోవతి వేడుక

పెనుమూరు, న్యూస్‌టుడే: నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కుమారుడి దోవతి వేడుక శనివారం చిత్తూరు జిల్లా లక్కల పూడివాండ్లఊరు సమీపంలోని వైకుంఠపురం వద్ద ఉన్న శ్రీమహావిష్ణువు ఆలయ కల్యాణ మండపంలో నిర్వహించారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు హాజరై ఎంపీ కుమారుడిని ఆశీర్వదించారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు మురళీమోహన్, బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎంపీలు గల్లా జయదేవ్, దుర్గా రామకృష్ణ, రాష్ట్ర ఏపీఎంఎస్ఈ డైరెక్టర్ చినబాబు, మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, సత్యవేడు వైకాపా బాధ్యుడు నూకతోటి రాజేష్, మాజీ ఎంపీపీ హరిబాబునాయుడు ఇతర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా కాలువ నిర్మాణం

సీసీ రోడ్డు పగులగొట్టి ఎగువ కాలువను దిగువ కాలువకు కలుపుతూ నిర్మించిన కల్వర్టు

నరసరావుపేట సెంట్రల్: పట్టణంలోని ప్రకాష్‌నగర్ నుంచి ఆంజనేయస్వామి దేవాలయం వైపు వెళ్లే మార్గంలో మున్సిపల్ అధికారులు చేపట్టిన మురుగు కాలువల నిర్మాణం నిబంధనలకు విరుద్ధంగా చేపట్టారని, వర్షాలు పడినప్పుడు ఇబ్బందులు పడే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. మురుగు కాలువలకు ఒక వైపు ర్యాంపులు పగులగొట్టి నిర్మాణం చేశారని, మరో వైపు ధనికుల ఇళ్లవైపు ర్యాంపులు పగులగొట్టకుండా పై నుంచి వచ్చే కాలువను సీసీ రోడ్డు పగులగొట్టి తాము నివశించే వైపునకు మళ్లించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలా నిర్మించడం వల్ల ఎగువ నుంచి వచ్చే మురుగు నీరు తమ ఇళ్ల ముందు పారుతోందన్నారు. ఈ విషయాన్ని మున్సిపల్ డీఈ రఫీ దృష్టికి తీసుకెళ్లగా మురుగు కాలువల నిర్మాణం చేపట్టేందుకు అందరి ఇళ్ల ముందు ర్యాంపులు తొలగించాలని చెప్పామన్నారు. ఒక వైపు వారు అంగీకరించక పోవడంతో సీసీ రోడ్డు పగులగొట్టి మురుగు నీరు ప్రవహించేలా కాలువలు నిర్మించామన్నారు.

ఆక్రమణలు.. వాహనదారులకు ఇక్కట్లు

గాంధీపేట, కళామందిర్ సెంటర్(చిలకలూరిపేట పట్టణం) చిలకలూరిపేట ప్రధాన కూడళ్లలో రహదారి మలుపుల వద్ద ఆక్రమణలు ఉండటంతో తరచూ ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. రూరల్ పోలీస్‌స్టేషన్ నుంచి మారెళ్లవారి వీధికి వెళ్లే దారిలో కొందరు దుకాణదారులు రోడ్డును ఆక్రమించారు. కళామందిర్ కూడలి, మార్కెట్‌కు వెళ్లేదారి, శారదా స్కూలు, చీరాల వెళ్లే మార్గం, శివాలయం రహదారి వైపు తోపుడుబండ్ల వద్ద వాహనాలు రహదారి మీద నిలుపుతున్నారు. దీంతోపాటు గడియారస్తంభం నుంచి మార్కెట్, మెయిన్ బజారుకు వెళ్లాలంటే వాహనదారులకు నరకం కనపడుతోంది. వ్యాపారులు పోటీపడి ముందుముందుకు జరుగుతూ రోడ్డు మీదకు వస్తున్నారు. చౌత్రాసెంటర్ సెంటర్, చలివేంద్రం బజారు, స్టీల్‌కోట్ల, మెయిన్ బజార్, పొట్టి శ్రీరాముల వీధి, గ్రంథాలయం బజారు, పద్మశాలిపేటలలో ఇదే పరిస్థితి. పట్టణంలోని ఉదయం, సాయంత్రం వేళల్లో పాఠశాల, కళాశాల బస్సులు తిరుగుతుంటాయి. తోపుడు బండ్లు, వాహనాలు రోడ్డుపై నిలపకుండా చర్యలు తీసుకుని పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చూస్తామని ఎస్సై చెన్నకేశవులు తెలిపారు.

ఇష్టంగా చదివితేనే ఉన్నత శిఖరాలు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: శ్రీసుబ్బరాయ అండ్ నారాయణ కళాశాల 75వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే అరవిందబాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చన్నారు. కళాశాల 75వ వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవటం ఆనందంగా ఉందన్నారు. అనంతరం పలు పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా, కళాశాల కమిటీ అధ్యక్షుడు కపలవాయి విజయ్‌కుమార్, కళాశాల గౌరవాధ్యక్షుడు ఎంవీ రామకృష్ణకొండలరావు, ప్రిన్సిపల్ సుధీర్, వెంకట అప్పారావు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

నూజండ్ల, న్యూస్‌టుడే: ప్రశాంతతతోనే విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ఉంటేనే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తారని మానసిక వైద్యులు పవిత్ర అన్నారు. నూజండ్ల కస్తుర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో బాలికలకు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, మిషన్ డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో శనివారం మానసిక ఆరోగ్యంపై జిల్లా మెంటల్ హెల్త్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పరీక్షల భయం, జ్ఞాపకశక్తి సమస్యలు, ఒత్తిడి, ఆందోళన, కుంగుబాటు, వ్యసనాలకు బానిసలు కావడం, ఓటమి భయం, ఒంటరితనంపై అవగాహన కల్పించారు.

అవీ ఇవీ

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠ

కార్యక్రమంలో పాల్గొన్న పాండురంగారావు తదితరులు

వినుకొండ, న్యూస్‌టుడే: పట్టణంలోని దక్షిణం బజారులో నూతనంగా నిర్మించిన శ్రీరామసమేత సత్యనారాయణస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కోదండరామాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం 10.30 గంటల సమయంలో విగ్రహప్రతిష్ఠాపన పూర్తి చేశారు. ఆలయ నిర్మాణ ధర్మకర్త జొన్నలగడ్డ పాండురంగారావు, వెంకటచంద్రరమాదేవి దంపతులతో పాటు వాసవి దేవస్థానం అభివృద్ధి కమిటి పెద్దలు బాబ్జీ, వెంకటసత్యనారాయణ, అమర్నాథ్, రెడ్డి నగేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఏఎంరెడ్డిలో ముగిసిన హ్యాక్‌థాన్

నరసరావుపేటవ్యవసాయం,న్యూస్‌టుడే: ఎంరెడ్డి ఇన్నోవేషన్, రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ఆధ్వర్యంలో స్థానిక ఏఎంరెడ్డి విద్యాసంస్థలో నిర్వహిస్తున్న ఏఎంఆర్ హ్యాక్‌థాన్- ది హీలింగ్ కోడ్-2026 కార్యక్రమం శనివారం ముగిసింది. విద్యార్థి జి.హరిణి టీమ్ ప్రథమ బహుమతి, బి.వాగ్దేవి టీం 2వ బహుమతిని గెలుచుకున్నారు. వారికి కళాశాల కార్యదర్శి డాక్టర్ అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి, అతిథులు రూ.10వేలు చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జి.కృష్ణన్ మాట్లాడుతూ విద్యార్థులు తమ సృజనాత్మక ఆలోచనలను స్టార్టప్‌లుగా మార్చుకునే దిశగా కృషి చేయాలన్నారు.

ఆటోనగర్ ఏర్పాటుకు అనుమతివ్వండి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: నరసరావుపేట నియోజకవర్గంలో ఆటోనగర్ ఆవశ్యకత ఉందని, ప్రతిపాదనలకు అనుమతివ్వాలని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు ఎమ్మెల్యే అరవిందబాబు శనివారం వినతిపత్రం అందజేశారు. ఇక్కడ నైపుణ్యమున్న కార్మికులు ఉన్నారని, వారంతా ఒక చోట ఉంటే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తెచ్చారు. ఉప్పలపాడు వద్ద 60 ఎకరాలు స్థలంలో ఆటోనగర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు.

పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సాయం

కనపర్రు (చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే: జిల్లాలో 2025 సంవత్సరంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న నాదెండ్ల మండలం కనపర్రు ఎంపీపీఎస్(బీసీఆర్) పాఠశాలకు చెందిన ఉపాధ్యాయిని వై.రాజ్యలక్ష్మి పాఠశాల అభివృద్ధికు ఆర్థిక సాయం అందజేశారు. శనివారం ఎండుగుంపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన సముదాయ సమావేశంలో ఆమె తనకు ప్రభుత్వమిచ్చిన రూ.20 వేల నగదును హెచ్ఎం జవహర్‌లాల్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో కృష్ణారెడ్డి, మండలంలోని అన్ని పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మిని అభినందించారు.

నిధులు కేటాయించలేదని నిరసన

వినుకొండ రూరల్: బడ్జెట్‌లో వరికెపూడిశెల ప్రాజెక్టుకు నిధులు ఎందుకు కేటాయించలేదని రైతు సంఘాల నేతలు బ్యానర్లు పట్టుకుని నిరసన తెలిపారు. ముఖ్యమంత్రి హెలిప్యాడ్ నుంచి ప్రజావేదికకు వెళ్లే మార్గంలో సీపీఐ పార్టీ కార్యాలయం వద్ద సీఎం వచ్చే సమయానికి రోడ్డు మీదకు రావడానికి ప్రయత్నించారు. పోలీసులకు రైతు సంఘాల నేతల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సీఎం కాన్వాయి వెళ్లే వరకు తాళ్లు కట్టి ముందుకు రాకుండా పోలీసులు అడ్డుకున్నారు.

పీహెచ్‌సీకి వైద్య పరికరాలు అందజేత

రొంపిచర్ల, న్యూస్‌టుడే: సమాజ అభివృద్ధి కోసం ఎస్‌బీఐ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని, అందులో భాగంగా వైద్య పరికరాలు అందజేశామని బ్యాంకు మేనేజర్ పేర్ల మల్లికార్జునరావు అన్నారు. పాన్ ఇండియా సీఎస్ఆర్ యాక్టివిటీస్-2025-26 సంవత్సరానికి మండలంలోని వి.రెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన వైద్య పరికరాలను శనివారం ఆయన బ్యాంకు సిబ్బందితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ రేవతిబాయి ఎస్‌బీఐ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. బ్యాంకు సిబ్బంది అందించిన వైద్య పరికరాలతో మెరుగైన వైద్య సేవలు అందించటానికి వెసులుబాటు ఉంటుందన్నారు.

పాఠశాలలో మాతృ భాషా దినోత్సవం

యడ్లపాడు: కారుచోల జడ్పీ ఉన్నత పాఠశాలలో నరేంద్ర సువర్ణకుమారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం నిర్వహించారు. మాతృభాష ప్రాధాన్యతను వక్తలు వివరించారు. కార్యక్రమంలో నరేంద్ర సువర్ణకుమారి ఫౌండేషన్ సువర్ణకుమారి, ఉపాధ్యక్షుడు వై.ప్రసాదరావు, ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

యోగా సాధనతో జీవితంలో సంతోషం

యోగా సాధకులతో నిర్వాహకులు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: బాధను దూరం చేసి సంతోషం నింపేది యోగమని శ్రీవెంకటేశ్వర యోగా సేవా కేంద్రం వ్యవస్థాపకులు ఆతుకూరి వెంకటేశ్వర గురూజీ అన్నారు. పట్టాభిరామస్వామి ఆలయంలోని వెంకటేశ్వర కల్యాణ మండపంలో 191వ ఉచిత యోగా శిబిరం ముగింపు సందర్భంగా ఆనంద మహోత్సవంలో మాట్లాడారు. మన సంతోషానికి, బాధకు కారణం మనమే అన్నారు. మారిన పరిస్థితుల్లో ప్రతి ఒక్కరికి యోగా అవసరమన్నారు. రోజూ 30 నిమిషాలు యోగా సాధన చేయాలన్నారు. 28 రోజుల పాటు యోగా శిక్షణకు హాజరైన సాధకులకు నరసరావుపేటశాఖ నిర్వాహకులు కూనిశెట్టి వెంకట జనార్దనరావు జ్ఞాపికలు అందజేశారు. కన్వీనర్ అనురాధ, సహాయ గురువులు అడ్డగిరి రమేష్, లక్ష్మి, మల్లీశ్వరి, పోలిమేర వెంకటరెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కావలెను
చిలకలూరిపేట మండలం, యడవల్లి గ్రామంలో ఉన్న పేపర్ మిల్ నందు పనిచేయుటకు ఈ క్రింది పోస్టులకు అభ్యర్థులు కావలెను.
1. ఫ్యాక్టరీ మేనేజర్ (మెయింటెనెన్స్) (ఇంగ్లీషు/హిందీ తప్పనిసరి), 2. లోడింగ్ సూపర్‌వైజర్లు
3. ట్రాక్టర్ డ్రయివర్లు (బుల్), 4. డైలీ లేబర్, 5. అకౌంటెంట్
ఆకర్షణీయమైన జీతము ఇవ్వబడును. ఆసక్తికల అభ్యర్థులు 23-02-2026 సోమవారం పూర్తి బయోడేటాతో ఇంటర్వ్యూకు హాజరుకాగలరు.
పేపర్ మిల్ - యడవల్లి
చిలకలూరిపేట మండలం, సెల్: 90105 25588, 94928 86553

17వ వర్ధంతి
ఆప్యాయతానురాగాలు మాకు పంచి కుటుంబ శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమించిన మీరు మా నుండి దూరమై 17 సం॥రాలు గడిచినా మీ జ్ఞాపకాలను మరువలేము. మీ పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ... అశ్రునయనాలతో...
కీ॥శే॥ తూబాటి వీరమ్మ గారు
జననం: 23.11.1940 మరణం: 02.03.2009
గణపవరం, నాదెండ్ల మండలం
భర్త: తూబాటి వెంకట సుబ్బయ్య Rtd Head Master
కుమారులు - కోడళ్ళు : తూబాటి శేషగిరిరావు - శివకుమారి; తూబాటి రామారావు - జనని; తూబాటి శ్రీహరిరావు - నాగమల్లేశ్వరి టీచర్
కుమార్తె - అల్లుడు : నాగభైరు నిర్మల - శ్రీనివాసరావు
మనుమలు - మనుమరాండ్రు : సుమంత్ కుమార్ - విజేత, UK; డా॥కె.యశోద - వినయ్, Australia; సాంబశివరావు - కల్పన Australia; పి.సుప్రియ MCA - నాగరాజు Textiles; జగదీష్ కుమార్ Australia - డా॥ మేఘన BDS; రవీంద్రబాబు-జ్యోతి, టి.కోమలి - కృష్ణప్రసాద్; యశ్వంతి B.Tech
మునిమనుమలు మునిమనుమరాండ్రు: ఆరాధ్య, శ్రీనిత్య, సాత్విక్, మనస్వీ, మురళీధర్, మీనాక్షి (లలిత), ఆశ్రితశ్రీ, వరుణ్‌తేజ, వైష్ణవి, వెంకటసాయి, షణ్ముఖ రామ్

(c) eenadu

పాఠ్యాంశాలపై పట్టు.. అత్యుత్తమ మార్కులకు మెట్టు

న్యూస్‌టుడే – గుంటూరు విద్య, ఏటీ అగ్రహారం

'ఈనాడు – జిల్లా విద్యాశాఖ' ఆధ్వర్యంలో ఫోన్ ఇన్‌కు విశేష స్పందన

విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసిన నిపుణులు

పదో తరగతి పరీక్షల సమయం సమీపిస్తోంది. విద్యాశాఖ వంద రోజుల ప్రణాళిక ద్వారా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తోంది. ఆయా సబ్జెక్టుల్లో అత్యధిక మార్కులు సాధించడమెలా? ఒత్తిడిని ఎలా అధిగమించాలి? మిగిలిన సమయాన్ని ప్రణాళికాబద్ధంగా ఎలా సద్వినియోగం చేసుకోవాలి? ఆయా సబ్జెక్టుల్లో సందేహాలను నివృత్తి చేసేందుకు 'ఈనాడు – జిల్లా విద్యాశాఖ' ఆధ్వర్యంలో శనివారం ఫోన్ ఇన్ కార్యక్రమం గుంటూరులోని పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ కార్యాలయం హాలులో నిర్వహించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాతోపాటు ప్రకాశం, విజయనగరం జిల్లాల విద్యార్థులు కూడా ఫోన్లు చేశారు. మొత్తం 178కిపైగా ఫోన్‌కాల్స్ వచ్చాయి. పరీక్షల వేళ ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని జిల్లా విద్యాశాఖాధికారి సలీం బాషా చెప్పారు. ఆయన ఆదేశం మేరకు డీసీఈబీ కార్యదర్శి తిరుమలేశ్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

విద్యార్థులు, తల్లిదండ్రుల ప్రశ్నలకు ఫోన్‌లో సమాధానాలు చెబుతున్న ఉపాధ్యాయులు, చిత్రంలో డీఈవో సలీం బాషా

తెలుగు: చక్కని దస్తూరి.. అత్యధిక మార్కులకు దారి

అక్షరం దొర్లకుండా స్పష్టంగా చక్కని దస్తూరితో సమాధానాలు రాయాలి. వ్యాస రూప ప్రశ్నలకు కనీసం పది లేక పన్నెండు వాక్యాల్లో జవాబు ఉండాలి. విషయాన్ని బట్టి చిన్నచిన్న పేరాలుగా విభజిస్తే మంచిది. లఘు సమాధాన ప్రశ్నలకు కనీసం నాలుగైదు వాక్యాల్లో జవాబు ఉండాలి. బహుళైచ్ఛిక ప్రశ్నలకు సమాధానాలు రాసేటప్పుడు అ, ఆ, ఇ, ఈ బహుళైచ్ఛికాలతోపాటు సంబంధిత పదాలు కూడా రాయాలి. పరిచిత పద్యాల్లో మొదటి రెండు పాదాల్లోని [illegible] 11 పద్యాలు [illegible] క్షుణ్ణంగా చదవాలి. [illegible]

- బి.ధర్మారెడ్డి, నారాకోడూరు జడ్పీహెచ్ఎస్, పి.శ్రీనివాసరావు జీఎంసీ ఉన్నత పాఠశాల, స్తంభాలగరువు తెలుగు ఉపాధ్యాయులు

ఆంగ్లం: ఛాయిస్ ప్రశ్నలను కూడా వదలొద్దు

కాంప్రహెన్షన్ ప్యాసేజీకు జవాబులు రాసేటప్పుడు పారాగ్రాఫ్ క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకుని సమాధానాలు రాయాలి. పారాగ్రాఫ్ కింద పాఠం పేరు ఇస్తారు. అది చూసి పాఠాంశం గుర్తు చేసుకుని పారాగ్రాఫ్/పద్యం చదివి రాస్తే మంచి మార్కులొస్తాయి. 16వ ప్రశ్న దయగ్రాం జాగ్రత్తగా పరిశీలించి సమాధానం గుర్తించాలి. సెక్షన్ 'బి'లో పాఠ్యపుస్తకం, వర్క్‌బుక్ నుంచి ప్రశ్నలుంటాయి. పాఠ్యాంశాల ఆఖరున ఇచ్చే ప్రశ్నలను తరచుగా చదవాలి. విద్యార్థులు పుస్తకంలోని గ్రామర్, వొకాబులరీ అంశాలను సాధన చేయాలి. సమాధానాలు సూటిగా, స్పష్టంగా రాయాలి. గ్రామర్ తప్పులు లేకుండా చూడాలి. ఛాయిస్ ప్రశ్నలకు కూడా సమాధానాలు రాసేందుకు ప్రయత్నించాలి.

- చావా శ్రీనివాసరావు సీనియర్ అధ్యాపకులు, డైట్ బోయపాలెం; జీవీఎల్ నరసింహారావు, చినకోండ్రుపాడు జడ్పీహెచ్ఎస్ ఆంగ్లం ఉపాధ్యాయులు

జీవశాస్త్రం

ఒక మార్కు ప్రశ్నల్లో ఏటీపీ, సీఏఎస్, డీఎన్ఏ వంటి అబ్రివేషన్లను సాధన చేయాలి. రెండు మార్కుల ప్రశ్నలను అర్థం చేసుకుని పాయింట్లవారీగా రాయాలి. ప్రయోగాల వివరణలు సైడ్ హెడ్డింగ్‌తో ఉద్దేశం, పరికరాలు, ప్రయోగ విధానం, పరిశీలన తదితర అంశాలను రాయాలి. పటాలు చక్కగా గీయాలి. పట్టిక కింద ఇచ్చిన ప్రశ్నలను అర్థం చేసుకుని రాయాలి. జీవక్రియల నుంచి 24 ప్రశ్నలు వస్తాయి. బొమ్మలు, బొమ్మ ఆధారిత ప్రశ్నలు, ఫ్లోచార్టులు, ప్రయోగాలు, ప్రయోగ ఆధారిత ప్రశ్నలు, పట్టికలు, పట్టిక ఆధారిత ప్రశ్నల మీద ప్రత్యేక దృష్టి పెడితే మంచి మార్కులొస్తాయి.

- జి.శాంతిప్రియ, జడ్పీహెచ్ఎస్, అంకిరెడ్డిపాలెం; డి.శివశంకరరావు, జడ్పీ ఉన్నత పాఠశాల, కంతేరు

సాంఘిక శాస్త్రం: సమాచార నైపుణ్యంతో మార్కులు

4, 8 మార్కుల ప్రశ్నలకు సైడ్ హెడ్డింగ్‌తో సమాధానాలు రాయాలి. 8 మార్కుల ప్రశ్నలను అర్థం చేసుకుని పాయింట్లవారీగా పూర్తి వివరాలతో రాస్తే మంచి మార్కులొస్తాయి. భారతదేశం, ప్రపంచపటం మ్యాప్‌లపై పట్టు సాధన చేస్తే 15 మార్కులు సులువుగా వస్తాయి. గతంలోని మోడల్ ప్రశ్నపత్రాలను తరచుగా సాధన చేయాలి. చరిత్ర, భౌగోళికశాస్త్రం, పౌరశాస్త్రం, అర్థశాస్త్రాల్లోని ప్రాథమిక అంశాలపై పట్టు పెంచుకుంటే మార్కులు సులువుగా వస్తాయి. పాఠ్యపుస్తకం చదవడం వల్ల ఒక మార్కు ప్రశ్నల్లో 12 మార్కులు సాధించొచ్చు. గ్రాఫ్‌లు, పట్టికలు క్షుణ్ణంగా నేర్చుకుంటే సంబంధించిన ప్రశ్నలకు సులువుగా సమాధానాలు రాయొచ్చు.

- ఎస్.కేశవరెడ్డి, జడ్పీహెచ్ఎస్, అనంతవరం, తుళ్లూరు మండలం; ఎం.నరేంద్ర, జడ్పీహెచ్ఎస్, ముట్లూరు, వట్టిచెరుకూరు మండలం

హిందీ: ప్రశ్నలను అవగాహన చేసుకోండి

పరిచిత గద్యాంశం, పరిచిత పద్యాంశం, ఉపవాచకం, అపరిచిత గద్యాంశం, అనుసరిత పద్యాంశాల నుంచి ప్రశ్నలుంటాయి. కవి పరిచయాల్లో ఇచ్చిన సంకేత పదాలను జాగ్రత్తగా చదవాలి. 4 మార్కుల ప్రశ్నలకు నాలుగు లైన్లలో జవాబులు రాయాలి. ప్రశ్న ఏ పాఠం నుంచి అడిగారు? రచయిత ఎవరు? అనేది ప్రస్తావిస్తే బాగుంటుంది. నిబంధ్ లేఖన్‌లో స్వచ్ఛ భారత్, రాష్ట్ర భాషా హిందీ, రాష్ట్రీయ త్యోహార్ వంటివి సాధన చేయాలి. చేతిరాతలో తప్పుల్లేకుండా పదాలు, వాక్యాల మధ్య తగిన ఖాళీ ఇస్తూ దస్తూరి అందంగా ఉండేలా చూడాలి. సారాంశంతో లఘు ప్రశ్నల జవాబుల్లో ముఖ్యమైన బుల్లెట్ పాయింట్స్ అండర్‌లైన్ చేస్తే పూర్తి మార్కులు పొందే అవకాశం ఉంది. 16 నుంచి 30 ప్రశ్నలకు సరైన సమాధానం రాసేందుకు భాషా కీ బాత్ అభ్యాసాలను సాధన చేయాలి.

- షేక్ జిలానీ బాషా, కాను శాయమ్మ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు

గణితం: సాధన.. పునశ్చరణ

త్రిభుజాలు, వృత్తాలు, ఉపరితల వైశాల్యాలు, త్రికోణమితి, త్రికోణమితి అనువర్తన అధ్యాయాల్లోని సూత్రాలు, ముఖ్యాంశాలను జ్ఞాపకం ఉంచుకుని అభ్యాసం చేస్తే మంచి మార్కులు పొందొచ్చు. వాస్తవ సంఖ్యలు, పెయిర్ ఆఫ్ లీనియర్ ఈక్వేషన్స్, అర్థమెటిక్ ప్రోగ్రెషన్, కోఆర్డినేట్ జామెట్రీ, స్టాటిస్టిక్స్, ప్రాబబులిటీ అధ్యాయాలను సాధన చేస్తే 40 మార్కులు సాధించొచ్చు. వీటిని బాగా అభ్యసన చేయాలి. గ్రాఫ్ లీనియర్ ఈక్వేషన్స్‌కు ఒక్కో లీనియర్ ఈక్వేషన్‌కు రెండు పాయింట్లు తయారు చేసి వాటిని గ్రాఫ్‌లో గీయాలి. స్కేలు కూడా నమోదు చేయాలి.

- తాతా సాంబశివరావు, గణిత ఉపాధ్యాయులు, జడ్పీహెచ్ఎస్ వినుకొండ

భౌతిక శాస్త్రం: తికమక పడొద్దు

ఎస్సీఈఆర్టీ ఇచ్చిన బ్లూప్రింట్ ప్రకారం చదివితే మంచి మార్కులొస్తాయి. బొమ్మలకు సంబంధించి కాంతిలోని రేఖా చిత్రాలు, విద్యుత్-అయస్కాంతాల బొమ్మలను సాధన చేయాలి. ఎస్.ఏ-1, గ్రాండ్ టెస్ట్‌లో ఇచ్చిన ప్రశ్నలను టీకే సమాధానాలు నేర్చుకోవాలి. [illegible]

- కెల్లంపల్లి నాగేశ్వరరావు, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, పాతబస్తీ

TENALI MUNICIPALITY
E-Procurement Short Tender Notice

E-Procurement Recall & Short Tender Notice NIT No.7,8,12 & 21/2025-26/ General Funds Online Tenders are hereby invited from the contractors/ contracting Agencies for No.of Tender Works: 6 for Estimate amount of **Rs.37.39** Lakhs. The Tender Document is available for download from **21.02.2026 (03.00pm)** onwards and last Date for bid submission for Tender is on **27-02-2026 (4.30pm)**, Further details can be seen at 'e'Procurement Market Place i.e., **"www.approcurement.gov.in"**

Sd/- **COMMISSIONER**
TENALI MUNICIPALITY

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య లిమిటెడ్
డి.నెం. 56-2-11, 3వ ఫేజ్, APIIC కాలనీ రోడ్, జవహర్ ఆటో నగర్, విజయవాడ - 520 007.
E-mail: procurement.apmarkfed@gmail.com
Webpage: https://apmarkfed.ap.gov.in//

షార్ట్ టెండర్ ప్రకటన

ఆంధ్రప్రదేశ్‌లో వివిధ గోదాములలో ఉన్న HDBRG-TOBACCO ను e-Auction Platform ద్వారా విక్రయము చేయుటకు ప్రకటన

ఈ ఆక్షన్ 02.03.2026వ తేదీ నుండి మొదలగును RFP కొరకు **https://apmarkfed.ap.gov.in//** మరియు **www.neml.in** యొక్క వెబ్‌సైట్‌ల నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. వివరాల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెం.లు:
9866012690 / 9962059599.

సం/- మేనేజింగ్ డైరెక్టర్

పంజాబ్ నేషనల్ బ్యాంక్
punjab national bank
(భారత ప్రభుత్వరంగ సంస్థ)

అసెట్ రికవరీ మానిటరింగ్ బ్రాంచ్
డి నెం.9-13-45/2/9/1, 5వ అంతస్తు, ఎమ్‌వీఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, విఐపి రోడ్డు విశాఖపట్నం-530020. ఫోన్ : 96409 33383, 98312 00669

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 9(1) తో చదువుకోవలసిన రూలు 8(6) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు బ్యాంక్/సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా/లాంఛనాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జ్ చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన దిగువ తెలిపిన పట్టికలోని తేదీలో విక్రయించబడునని ప్రజానీకానికి, ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, జమ చేయవలసిన ధరావత్తు సొమ్ము వివరములు దిగువ పట్టికలోని సంబంధిత ఆస్తుల వద్ద తెలియజేయడమైనది.

బ్రాంచ్ పేరు : స్టేషన్ రోడ్డు బ్రాంచ్, గుంటూరు (019500)

ఇ-వేలం తేది & సమయం: 27.03.2026, ఉ|| 11.00 గం.ల నుండి సా|| 4.00 గం.ల వరకు
ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 27.03.2026, మ|| 3.00 గం.ల వరకు

ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీమతి గద్దం రాధిక (అకౌంట్ నెం.019500SA00000014),భర్త: జి బాలాజీ రావు, #188, NH 5 రోడ్డు దగ్గర, గణపవరం, నాదెండ్ల మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్–522619. హామీదారులు : 1) శ్రీ జంపాల సత్యనారాయణ, తండ్రి: వెంకట సుబ్బయ్య, 9–388 చిన్నకోట వీధి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్–522616. 2) శ్రీ జంపాల వెంకటేశ్వర రావు, తండ్రి: జంపాల సత్యనారాయణ, ఫ్లాట్ నెం.4, కమలేష్ ఎస్టేట్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఎదురుగా, గుంటూరు, ఆంధ్రప్రదేశ్–522006. 3) శ్రీ గద్దం బాలాజీ రావు, తండ్రి: నాగేశ్వరరావు, డోర్ నెం.42–1–53, కమ్మపాలెం, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్–523001. డిమాండ్ నోటీసు తేది : 10.04.2025, మొత్తం బకాయి : తేది.31.03.2025 నాటికి బకాయి రూ.63,07,860.57/- (అక్షరాల అరవై మూడు లక్షల ఏడు వేల ఎనిమిది వందల అరవై రూపాయల యాభై ఏడు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలతో కలిపి డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఏమైనా చెల్లింపులు ఉన్నచో తీసివేసి చెల్లించవలెను.
స్వాధీనత నోటీసు తేది : 25.09.2025 స్వాధీనత యొక్క స్వభావం : లాంఛనాత్మక స్వాధీనత

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరాలు మరియు ఆస్తి యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు

ఆస్తి నెం. 1: శ్రీమతి గద్దం రాధిక (భర్త: గద్దం బాలాజీరావు) పేరుతో ఉన్న రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 4626 /2007 తేది: 23.08.2007, రిజిస్టర్డ్ ఎమ్ఒడి నెం. 1185/2014 తేది: 12.03.2014 ప్రకారం గల ఆస్తి :
నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, చిలకలూరి పేట సబ్–జిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామం, డి.నెం.188, మొత్తం ఎ. 7.56 సెంట్లులో ఎ. 1.70 సెంట్లులో ఉమ్మడి ఎ. 0.96 సెంట్లుకు హద్దులు: తూర్పు: పోతూరి కోటేశ్వరరావు భూమి 195 లింకులు; దక్షిణం: ఉమ్మడి దారి 143 లింకులు; మరలా తూర్పు: ఉమ్మడి దారి 75 లింకులు; మరలా దక్షిణం: పెంటల సాంబశివరావు భూమి 590 లింకులు; పడమర: పెంటల సాంబశివరావు భూమి 243 లింకులు; మరలా దక్షిణం: పెంటల సాంబశివరావు భూమి 92 లింకులు; మరలా పడమర : పెంటల సాంబశివరావు భూమి 56 లింకులు; ఉత్తరం: గోరంట్ల కోటేశ్వరరావు భూమి 751 లింకులు.

రిజర్వు ధర : రూ.211.10 లక్షలు ధరావత్తు : రూ.21.11 లక్షలు బిడ్ పెంపుదల మొత్తం : రూ.0.50 లక్షలు

సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు : (1). సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును. (2). ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి. (3). అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు. (4). అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://BAANKNET.COM ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది. 27.03.2026 న ఉదయం 11.00 గం||ల నుండి సా 4.00 గం||ల వరకు నిర్వహించబడును. (5) అమ్మకం యొక్క పూర్తి వివరములతో కూడిన నియమ నిబంధనలు మరియు షరతుల కొరకు దయజేసి https://BAANKNET.COM & www.pnbindia.in వెబ్ సైటులు చూడవలెను.

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది: 20.02.2026, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

గెలిచామన్న అహం వీడి ప్రజల్లో ఉండండి

వినుకొండ, న్యూస్‌టుడే: గెలిచామన్న అహంభావం వీడి ప్రజలతో కలిసి పని చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. శనివారం ఎన్నెస్పీ కాలనీలో ఏర్పాటు చేసిన తెదేపా కార్యకర్తల సమావేశంలో సీఎం మాట్లాడారు. పింఛను పంపిణీ సమయంలో ఇళ్లకు వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు కోరిన పనులే పదవులు ఇస్తున్నాని, ఇష్టానుసారం ప్రవర్తిస్తే ఎంతటి నాయకుడినైనా పక్కన పెడతానని హెచ్చరించారు. [illegible] ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు గురించి తనతో ముందున్న అది ఎక్కువ పరిశీలనను విషయం గుర్తుంచుకోవాలన్నారు. 30వేల మెజార్టీతో సంతృప్తి పడకుండా 60వేల కోసం ప్రయత్నించాలని సూచించారు. ప్రజలకు మరింత అందుబాటులో ఉండాలని రాష్ట్రస్థాయిలో ర్యాంకింగ్ ఇస్తున్నాం. అనంతరం కార్యకర్తలతో సీఎం ఫొటోలు దిగారు. సమావేశంలో తెదేపా జిల్లా అధ్యక్షుడు జూనేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లపాటి రాము, మక్కెన మల్లికార్జున రావు, గాదె వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



డ్వాక్రా సంఘాలకు రుణ చెక్కు అందజేస్తున్న సీఎం చంద్రబాబు

సాయం చేస్తున్న దారా ప్రతాప్ రావులను సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులతో కలిసి సీఎం 2025-26 స్వచ్ఛ సర్వేక్షణ్ బ్రోచర్ విడుదల చేశారు.

రూ. 50 కోట్లు కేటాయించాలి

వినుకొండలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ప్రసంగిస్తూ జాతీయ రహదారి పక్కన రూ.500 కోట్ల విలువైన స్థలం ఉందని, అందులో పార్క్, స్టేడియం, స్విమ్మింగ్ పూల్ తదితర వాటి నిర్మాణం కోసం రూ.50కోట్లు నిధులు కేటాయించాలన్నారు. అది విన్న సీఎం చంద్రబాబు చిరునవ్వులు చిందించారు. ఆ తర్వాత పొరపాటును గ్రహించి రూ.50 వేల కోట్లు కాదు రూ.50కోట్లు ఇవ్వాలని జీవీ అనడంతో సభలో నవ్వులు విరిశాయి.

స్వచ్ఛ సేవకులకు సన్మానం

స్వచ్ఛతకు కృషి చేస్తున్న పలువుర్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సన్మానించారు. స్వచ్ఛరథం ద్వారా ఊరూరా తిరిగి రోజుకు సగటున 210 కిలోల వ్యర్థాలను సేకరించిన దాచేపల్లి మండలానికి చెందిన ఎ.దుర్గారావు, ఇంట్లోని వ్యర్థాలతో ఎరువు తయారు చేసి సంపద సృష్టించిన వినుకొండ [illegible] చెందిన ఎం.లక్ష్మీగోవిందమ్మ, పాఠశాలలు, గ్రామాల్లో ఉచితంగా మరుగుదొడ్లు నిర్మించి సేవలందిస్తున్న అసిస్ట్ డైరెక్టర్ జాష్తి కృష్ణహరీష్, బిందు సేద్యంతో ఫలితాలు సాధించిన మేడిశెట్టి శ్రీనివాసరావు, ప్రకృతి వ్యవ

వంద శాతం ఇంటి వద్దే చెత్త సేకరణ: కలెక్టర్

జిల్లావ్యాప్తంగా నూరు శాతం ఇంటి వద్దే చెత్త సేకరణను అమలు చేస్తున్నామని కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. జిల్లాలో అమలవుతున్న స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ఆమె వివరించారు. అన్ని పట్టణాల్లో ఒక్కసారి వాడి పడేసే ప్లాస్టిక్‌ను నిషేధించినట్లు చెప్పారు.

490 చెత్త డబ్బాల పంపిణీ

వినుకొండ గ్రామీణ: ఆంధ్రప్రదేశ్‌ను చెత్త రహిత రాష్ట్రంగా తయారు చేయడమే లక్ష్యం అధికారుల సిబ్బంది పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా వినుకొండ వచ్చిన సీఎం తొలుత సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛ రథాలను జెండా ఊపి ప్రారంభించారు. వాహనాల గురించి కలెక్టర్ కృతికాశుక్లా, స్వర్ణాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన 48 స్వచ్ఛ రథాలు, వినుకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన 43 పుష్ కార్ట్స్, 53 చెత్త తరలింపు రిక్షాలు, 490 చెత్త డబ్బాలు పంపిణీ చేశారు. శివశక్తి ఫౌండేషన్ తరఫున ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు దివ్యాంగులకు సమకూర్చిన బ్యాటరీ రిక్షాలను ఆయన చేతుల మీదుగా అందజేశారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌లను పరిశీలించారు. [illegible] ప్లేట్లు, గ్లాసులు, గిన్నెలు, చెంచాలను ఆసక్తిగా చూశారు. అక్కడే ఉన్న పీడీ ఝాన్సీరాణి వాటి గురించి వివరించారు. స్టాల్స్ వద్దనే 561 స్వయం సహాయక సంఘాలకు రూ.వంద కోట్ల రూపాయల చెక్కు అందజేశారు.

28,986 టన్నుల ధాన్యం సేకరణ

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: జిల్లాలో 28,986 మెట్రిక్ టన్నుల ఖరీఫ్ ధాన్యం కొనుగోలు చేశామని పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు నారదముని శనివారం తెలిపారు. రూ.68.71 కోట్ల విలువైన ధాన్యాన్ని 4,062 మంది రైతుల నుంచి కొనుగోలు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 100 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 83 చోట్ల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. రైతులు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ధాన్యం విక్రయించడంలో ఏమైనా ఇబ్బందులుంటే జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబరు 8897798430లో సంప్రదించాలని సూచించారు.

అన్ని కులాల సాఫ్ట్‌వేర్ ఉద్యోగ వధూవరులకు సువర్ణావకాశం

నేడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగ వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, అన్ని కులాల సాఫ్ట్‌వేర్ ఉద్యోగ వధూవరుల కోసం ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్, వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (22 ఫిబ్రవరి 2026) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 92475 20500 & 95501 28306 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

చిరునామా: ఈనాడు లోకల్ ఆఫీస్, 9వ లైను, పోలీసుస్టేషన్ ఎదురుగా, అరండల్‌పేట, గుంటూరు

అభివృద్ధికి అండగా నిలవాలి: జీవీ

వినుకొండ, న్యూస్‌టుడే: జన్మభూమి స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చానని, మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించి ఎవరికీ దక్కని గౌరవం ప్రజలు ఇచ్చారని, వారి రుణం తీర్చుకునేందుకు నియోజకవర్గ అభివృద్ధికి అండగా నిలవాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కోరారు. శనివారం ఎన్నెస్పీ కాలనీ మైదానంలో జరిగిన ప్రజావేదికలో ముందుగా ఆంజనేయులు మాట్లాడారు. జలవనరుల శాఖ ఆధీనంలో ఉన్న సుమారు 22 ఎకరాలను పురపాలక సంఘానికి బదలాయించి ఎంతో సాయం చేశారని, జాతీయ రహదారి పక్కన రూ.కోట్ల విలువైన ఆ భూమిలో ప్రజోపయోగ కార్యక్రమాలు చేపట్టేందుకు రూ.50 కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఫ్లోరిన్ నీటితో గ్రామీణ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సురక్షిత నీరందించేందుకు పల్నాడ్ వాటర్ గ్రిడ్ ఫేజ్-1లో మాచర్ల, గురజాలతో పాటు వినుకొండను చేర్చాలని కోరారు. జీవాల పెంపకం, పాడి పరిశ్రమ ప్రధాన జీవనాధారంగా ఉన్న ఈ ప్రాంతానికి పశువైద్య లేదా వ్యవసాయ కళాశాలను మంజూరు చేయాలని కోరారు. వినుకొండ పట్టణ తాగునీటి పథకం అభివృద్ధికి రూ.239.57 కోట్లు కేటాయించినందుకు సీఎంతో పాటు సహకరించిన మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవికుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పదో తరగతిలో ఉత్తీర్ణత పెంపే లక్ష్యం

శావల్యాపురం, న్యూస్‌టుడే : మార్చి 16వ తేదీ నుంచి నిర్వహించే పదో తరగతి వార్షిక ఫలితాల్లో జిల్లాలోని 280 జడ్పీపాఠశాల్లోని 22 వేల మంది విద్యార్థులు నూటికి నూరుశాతం ఉత్తీర్ణులు అయ్యే విధంగా అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా విద్యాశాఖాధికారి పీవీజే రామారావు తెలిపారు. శనివారం శావల్యాపురం జడ్పీపాఠశాల్లో నిర్వహిస్తున్న పాఠశాల సముదాయ సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. ఈ ఏడాది 107 పరీక్ష కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు నిర్వహించడానికి చర్యలు చేపట్టామన్నారు. ఇప్పటికే పరీక్ష కేంద్రాలకు సంబంధించిన సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్, పరీక్ష కేంద్రం చీఫ్ అధికారి, డిపార్ట్‌మెంట్ అధికారుల నియామకం పూర్తయిందన్నారు. దీర్ఘకాలికంగా పాఠశాలకు రాని విద్యార్థులు, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక వసతి గృహాలు ఏర్పాటు చేసి తర్ఫీదు ఇస్తున్నామన్నారు. జిల్లాల్లో 16 సి- కేంద్రాలుగా గుర్తించామని, వాటిలో 7 చోట్ల నిఘా నేత్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఎంఈవో సాంబశివరావు, ప్రధానోపాధ్యాయిని విజయలక్ష్మి, రాజారమేష్, రవికుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance

ప్రధాన కార్యాలయం : లెవెల్ - 3, ఓక్‌హార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబాయి - 400051. ఫోన్ : 022-42410400, 022-40603100, వెబ్‌సైట్ : http://www.shriramfinance.in./auction

జోనల్ కార్యాలయ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034 మరియు బ్రాంచ్ ఆఫీస్ : వినుకొండ

అనుబంధం - IV-A (రూల్ 8(6) r/w 9(1) యొక్క నిబంధనను చూడండి) స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) r/w 9(1) సందలి నిబంధనతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు తెలియజేయునది ఏమనగా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తనఖా పెట్టబడిన / ఛార్జ్ చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ "(గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది) యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనపర్చుకోబడినవి మరియు పట్టికలో ఇవ్వబడిన విధంగా సదరు రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క మిగతా బకాయిని రాబట్టుకొనుటకు తేది.28-03-2026న ఉ|| 11.00 గం. నుండి మ.1.00 గం. మధ్య ఇ-వేలంలో "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే" ప్రాతిపదికన విక్రయించబడును. రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల వివరాలు, బకాయి సొమ్ము, స్థిరాస్తి సంక్షిప్త వివరం మరియు తెలిసిన ఎన్‌కంబరెన్స్‌లు, స్వాధీనత రకం, రిజర్వు ధర మరియు ధరావతు మరియు పెంపుదల దిగువనీయబడినవి :

ఋణగ్రస్తులు/సహ ఋణగ్రస్తులు / గ్యారంటీదారులు / మార్టిగేజిదారుల పేరు	తేది & మొత్తం 13(2) డిమాండ్ నోటీసు	డిమాండ్ నోటీసు తేది	ఆస్తి వివరాలు (చితిరాల లోకేశ్వరరావు గారికి చెందినది)	ఎర్నెస్టు మనీ డిపాజిట్ వివరాలు (ఇఎండి) వివరాలు	వేలం జరిగే తేది & సమయం	సంప్రదించబడాల్సిన వ్యక్తి మరియు తనిఖీ తేది
1. చితిరాల లోకేశ్వరరావు, తండ్రి : సుబ్రహ్మణ్యం, డి.నెం. 6/45, సతీష్ ఆటోమొబైల్స్, మెయిన్ బజారు, వివేకానంద స్కూల్, వినుకొండ పోస్ట్ & మండలం, పల్నాడు జిల్లా – 522647. 2. పందుల పుల్లయ్య, తండ్రి : అబ్రహాం, డి.నెం. 19–139, పాత క్రిస్టియన్ పాలెం, వినుకొండ పోస్ట్ & మండలం, పల్నాడు జిల్లా – 522647.	చెల్లించాల్సిన మొత్తం రూ.1,00,69,278/- (అక్షరాల ఒక కోటి అరవై తొమ్మిది వేల రెండు వందల డెభ్బై ఎనిమిది రూపాయలు మాత్రమే) తో పాటు రుణ ఒప్పందం నెం. VNKN3TF1203300001 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడిన తదుపరి వడ్డీ ప్లస్ చార్జీలు	08-08-2022 ఏవైనా ఎన్‌కంబరెన్స్‌లు: లేవు	పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, వినుకొండ సబ్ డిస్ట్రిక్ట్, వినుకొండ పంచాయితీ ఏరియా, వినుకొండ గ్రామం, డి.నెం.407/5 లోని ఎ.1.15 సెంట్లు లోని ఎ.0.30 సెంట్లు లేదా 0.121 హెక్టార్లు విస్తీర్ణం గల భూమి. హద్దులు: తూర్పు: రైల్వే ట్రాక్, పడమర : పట్టి నరసింహారావు మొ|| వారి భూమి, ఉత్తరం : సుంకర కృష్ణ మొ|| వారి భూమి, దక్షిణం : 10 అ||ల వెడల్పు బజారు. పైన తెలిపిన విస్తీర్ణం ఎ.0.30 సెంట్లు లేదా 0.121 హెక్టార్లు విస్తీర్ణం గల భూమి అన్నీ ఈజిమెంటరీ మరియు దారి హక్కులతో మాత్రమే కలదు. (ఈ ఆస్తి వినుకొండ ఎస్ఆర్ఓ, డాక్యుమెంట్ నెం.698/2002 మరియు 1643/2012 ప్రకారం కలదు). రిజర్వు ధర మొత్తం : రూ.39,20,400/-, ఇఎండి మొత్తం : రూ.3,92,040/- బిడ్ పెంపుదల : రూ.10,000/- మరియు అలాంటి గుణిజాల్లో గల పెంపుదల. ఇఎండి సమర్పించుటకు చివరి తేది : 27-03-2026, సమయం : ఉ|| 10.00 గం||ల నుంచి సా|| 5.00 గం||ల వరకు	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు అనుకూలంగా డిడి	28 మార్చి, 2026 సమయం : ఉ|| 11.00 గం||ల నుంచి మ|| 1.00 గం|| వరకు	అధీకృత అధికారి ఎమ్. కాశీ వీరాంజనేయులు 9885888929 బాషా 90598 19351 కస్టమర్ కేర్ : 022 -40081572 ఆస్తి తనిఖీ చేయు తేది : 26-03-2026, సమయం : ఉ|| 11.00 గం||ల నుండి సా|| 5.00 గం||ల వరకు

ఇ-వేలం తేది అనగా ఇ-వేలం ప్రక్రియ ప్రారంభమైనప్పుడు లేదా ముందు తేది.28-03-2026లోగా పైన తెలిపిన మొత్తముతోపాటు చెల్లింపు తేదీనాటికి వడ్డీ మరియు అనుబంధ ఖర్చులను చెల్లించవల్సిందిగా లేని యెడల సదరు ఆస్తి వేలం వేయబడునని / విక్రయించబడునని తెలియజేస్తున్నాము.

ఆసక్తి గల బిడ్డర్‌లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ|| వాటి కొరకు సంప్రదించండి మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి శ్రీ గౌరవ్ నంబూదిరి, మొబైల్ నెం.9833922941, Mr. GAURAV NAMBOODIRI <gaurav.n@samil.in> మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, శ్రీ ఎమ్. కాశీ వీరాంజనేయులు, మొబైల్ నెం.9885888929 నందు సంప్రదించగలరు.

బకాయి శేషం ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ "శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్" యొక్క వెబ్‌సైట్ (https:// eauctions.Samil.in/home) పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ https://eauctions.Samil.in/home ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింకు https://www.shriramfinance.in/auction ను చూడండి.

గమనిక : "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పునను సరించి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.

ప్రదేశం : గుంటూరు, తేది : 20-02-2026 అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నాణ్యత పరిశీలించాకే శనగ కొనుగోలు

మాట్లాడుతున్న మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ రమేష్

యడ్లపాడు, న్యూస్‌టుడే: శనగ రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం క్వింటాకు రూ.5,875 కనీస మద్దతు ధర కల్పించినట్లు మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ రమేష్ అన్నారు. యడ్లపాడులోని రైతు సేవా కేంద్రాన్ని శనివారం ఆయన సందర్శించారు. శనగ పంట కొనుగోళ్లకు సంబంధించి విధివిధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఇళ్ల వద్దే పంటను శుభ్రం చేసుకుని తీసుకురావాలని, తేమ శాతం 14 లోపు ఉండేలా చూసుకోవాలని అన్నారు. నాణ్యత పరిశీలించిన తర్వాతే కొనుగోలు ప్రక్రియను చేపడతామన్నారు. కొనుగోళ్ల ప్రక్రియలో పారదర్శకత కోసం ఆధార్ ఆధారిత కొనుగోళ్లు చేస్తున్నామన్నారు. రోజుకు ఒక్కో రైతు నుంచి 40 క్వింటాళ్ల చొప్పున సేకరిస్తామని, విక్రయించిన రోజే నేరుగా రైతు ఖాతాల్లో నగదు జమ అవుతుందన్నారు. పీఏసీఎస్ కార్యదర్శి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో యంత్రం ద్వారా పంట నాణ్యతను ఎలా పరిశీలించాలో రైతులకు ప్రత్యక్షంగా చేసి చూపించారు. కార్యక్రమంలో ఏవో హరిప్రసాద్, వీఏఏ బిలాల్, రైతులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు
(కిలో 1కి రూ.లలో)



వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 115, రిటైల్ ధర - 142, చికెన్ విత్‌స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206 చికెన్ స్కిన్‌లెస్ - 234.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ. 7 - ఉ. 9
రాశి వాసి	ఉ. 9 - ఉ. 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ. 10 - మ. 2
ఈవారం అతిథి	మ. 2 - సా. 5
టెస్ట్ డ్రైవ్	సా. 5 - రా. 7
#హాష్‌టాగ్	రా. 7 - రా. 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 9 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

ప్రకృతి వ్యవసాయానికి ప్రోత్సాహం

గుంటూరు, న్యూస్‌టుడే: రసాయన వ్యవసాయంతో వాతావరణంలో అనేక మార్పులు జరుగుతున్నాయని, వాటిని అధిగమించాలంటే ప్రకృతి వ్యవసాయమే మార్గమని రైతు సాధికార సంస్థ కార్యనిర్వహణాధికారి రామారావు అన్నారు. ఏపీ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంలో భాగంగా కొనుగోలుదారులు, విక్రేతలకు అవగాహన కార్యక్రమం ఏపీ ఎన్జీఓ కల్యాణ మండపంలో జరిగింది. సదస్సుకు డీపీఎం రాజకుమారి అధ్యక్షత వహించారు. రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే 12 లక్షల మంది రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాయని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా
శిష్టకరణం (పట్నాయక్) అవివాహితులకు సువర్ణావకాశం
నేడు అవివాహితులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, శిష్టకరణం (పట్నాయక్) అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (22 ఫిబ్రవరి 2026 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ మరిన్ని వివరాలకు 91549 18858, 80086 21414 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు. ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ చేయదలచిన అవివాహితుల బయోడేటా, ఫొటోలు పైన తెలియచేసిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

బాధ్యతల స్వీకరణ

జిల్లా రిజిస్ట్రార్‌గా ఎం.పార్వతి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె ఇటీవల జిల్లా రిజిస్ట్రార్, ఆడిట్ పరిశీలకురాలిగా పనిచేస్తూ ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈమెకు సబ్ రిజిస్ట్రార్ రవిచంద్ర, సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి, స్వాగతం పలికారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

ఈనాడు
పార్వతీపురం మన్యం

ఆదివారం ఫిబ్రవరి 22, 2026

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రభాకరరెడ్డి

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

పాచిపెంట, న్యూస్‌టుడే: బాలికలు చదువులతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని కలెక్టర్ ప్రభాకరరెడ్డి అన్నారు. పాచిపెంట మండలం పి.కోనవలస గిరిజన బాలికల గురుకుల కళాశాలలో జిల్లా బాలికల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో శనివారం జరిగిన సదస్సులో మాట్లాడారు. పోక్సో చట్టం, బాల్యవివాహాల వల్ల కలిగే నష్టం, వన్ స్టాప్ కేంద్రాల సేవలపై వివరించారు. మస్తిష్క ఆరోగ్యం, వ్యాయామంతో శారీరక దృఢత్వం సిద్ధిస్తాయన్నారు. వచ్చే ఏడాది నుంచి బాలికలను ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్‌లో చేర్పించాలని అధ్యాపకులకు ఆదేశించారు. అనంతరం విద్యార్థినుల థింసా నృత్యం తిలకించారు. సీడీపీవో అనంత లక్ష్మి, బాలికల సంరక్షణ విభాగం జిల్లా అధికారి ఎంఎ నాయుడు, ప్రిన్సిపల్ ద్రాక్షాయిని, తహసీల్దారు రవి, ఇన్‌ఛార్జి ఎంపీడీవో మల్లేశ్వరరావు, సీఐ రామకృష్ణ, ఎస్సై అర్జున్ పాల్గొన్నారు.

అడ్డదారుల్లో దాటేస్తే నిఘా కళ్లతో చుట్టేస్తాం

ఈనాడు, పార్వతీపురం మన్యం

గంజాయి అక్రమ సాగు, రవాణా, అమ్మకాలు, వినియోగాన్ని అరికట్టేందుకు కూటమి ప్రభుత్వం పటిష్ఠ చర్యలు చేపట్టింది. పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. మత్తు వద్దు బ్రో అంటూ యువతకు పిలుపునిస్తోంది. గ్రామాల్లో, విద్యా సంస్థల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఉమ్మడి జిల్లాల పోలీసు అధికారులు, ఈగల్ బృంద సభ్యులు ప్రత్యేక నిఘాతో అక్రమార్కులకు ముకుతాడు వేస్తున్నారు.

యువకులే ఎక్కువ..

★ జల్సాలకు, సులువుగా సంపాదనకు అలవాటు పడిన కొందరు అక్రమార్కులు గంజాయి రవాణా, అమ్మకాలకు పాల్పడుతున్నారు. వీరిలో ఎక్కువగా యువకులు కావడం గమనార్హం.

★ మన్యం జిల్లా నుంచి ఇద్దరి కింగ్ పిన్లపై చర్యలకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. అనుమతి రాగానే ఎన్‌డీపీఎస్ చట్టం కింద చర్యలు తీసుకుంటారు. ఇటీవల పాత కేసుల్లోని 12 మందిని అరెస్టు చేశారు.

★ విజయనగరం జిల్లాలో ఇప్పటి వరకు ఎనిమిది మంది కింగ్ పిన్‌లను గుర్తించారు. వారిలో ఏడుగురిని అరెస్టు చేయగా, ఒకడు పరారీలో ఉన్నాడు. వీరితో పాటు మరో ఇద్దరిని పీడీ యాక్ట్ కింద జైలుకు పంపించారు.

గత రెండేళ్లలో నమోదైన కేసులు...

జిల్లా	2024	2025
మన్యం	39	19
విజయనగరం	83	87

చెక్ పోస్టుల పెంపు..

గతంలో రెండు జిల్లాల్లో మూడు చెక్‌పోస్టులుండేవి. ఇప్పుడు బొడ్డవర, గ్రీన్‌ఫీల్డ్ హైవే, మెంటాడ, రామభద్రపురం, గంట్యాడ, పి.కోనవలస, కొమరాడ, ఎల్విన్‌పేట, బత్తిలిలో ఏర్పాటు చేశారు. ఒడిశా పోలీసులతో సంయుక్త దాడులు, క్లూస్, డాగ్ స్క్వాడ్, రైళ్లలో తనిఖీలు, హాట్ స్పాట్స్ చెకింగ్, డ్రోన్లతో నిఘా పెంచారు.



గంజాయి తరలిస్తున్నది ఈ మార్గాల్లోనే..

నాడు విచ్చలవిడి.. నేడు కట్టడి..

గత ప్రభుత్వ హయాంలో అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో గంజాయి సాగు చేసి, ఉమ్మడి జిల్లా మీదుగా దేశంలోని వివిధ ప్రాంతాలకు అక్రమంగా రవాణా చేసేవారు. ఒడిశా నుంచి కూడా వచ్చేది. విజయనగరం, పార్వతీపురం, బొబ్బిలి, గజపతినగరం, సాలూరు, రామభద్రపురం, గరివిడి, రాజాం, పాలకొండ పట్టణాలకు సులువుగా చేరేది. ప్రస్తుతం కొంతమేర కట్టడి చేశారు. డ్రోన్ల సాయంతో గుర్తించి పంట ధ్వంసం చేశారు. మన్యం ఎస్పీ మాధవరెడ్డి ఒడిశా పోలీసులతో మాట్లాడి కట్టడికి చర్యలు తీసుకుంటున్నారు.

గంజాయి అక్రమార్కులకు ముకుతాడు

నిర్మూలనకు పోలీసుల ప్రత్యేక చర్యలు

కఠినంగా శిక్షిస్తాం..

గంజాయి అమ్మకాలు, వినియోగం వీడకపోతే చట్ట ప్రకారం కఠినంగా శిక్షిస్తాం. మూడంచెల విధానంలో ప్రత్యేక నిఘా పెట్టాం. రైళ్లలోనూ తరలించకుండా దాడులు చేస్తున్నాం. పూర్తిస్థాయిలో రవాణా, విక్రయాలకు అడ్డుకట్ట వేస్తాం.
– ఎస్.మాధవరెడ్డి, ఎస్పీ, పార్వతీపురం మన్యం

రచయిత భీమేశ్వరరావును సత్కరిస్తున్న డీఈవో బ్రహ్మాజీరావు

మాతృభాషలోనే ప్రాథమిక విద్య

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మాతృభాషలో ప్రాథమిక విద్య అభ్యసిస్తే విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని డీఈవో బ్రహ్మాజీరావు అన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా శనివారం నర్సిపురం ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాతృభాష గొప్పదనాన్ని వివరించారు. అనంతరం కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, ప్రముఖ రచయిత బెలగాం భీమేశ్వరరావును సత్కరించారు. ఎంఈవో విమల కుమారి, ప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

● కలెక్టర్ ప్రభాకరరెడ్డి

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 33 కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ ప్రభాకరరెడ్డి వెల్లడించారు. శనివారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షా కేంద్రానికి అభ్యర్థులు 9 గంటల కంటే ముందుగానే చేరుకోవాలని సూచించారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, చరవాణులు తీసుకురావద్దన్నారు. ప్రతి కేంద్రం వద్ద సీసీ కెమెరాలతో నిఘా వ్యవస్థ, 144 సెక్షన్ విధించినట్లు చెప్పారు. ఎలాంటి లోపాలు లేకుండా ఆకస్మిక తనిఖీలకు ఫ్లయింగ్ స్క్వాడ్లను, నిరంతర పర్యవేక్షణకు సిట్టింగ్ స్క్వాడ్లను నియమించామన్నారు.

సౌకర్యాల కల్పన..

పరీక్షా కేంద్రాల్లో తాగునీరు అందుబాటులో ఉంచాలని యంత్రాంగాన్ని ఆదేశించినట్లు చెప్పారు. ఎవరైనా డీహైడ్రేషన్‌కు గురైతే సత్వర చికిత్స కోసం ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లు ఉంచుతున్నామన్నారు. విద్యార్థులు కేంద్రాలకు సకాలంలో చేరేందుకు 14 అదనపు బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించామన్నారు.

అగ్రికల్చరల్ ల్యాండ్ లీజు కొరకు కావలెను
రైతులకు ఫిక్స్‌డ్ ఆదాయ అవకాశం
వ్యవసాయ భూమి 15 సంవత్సరాల లీజు కొరకు కావలెను.
విస్తీర్ణం : 1000 ఎకరాలు
ఏరియా : విజయనగరం జిల్లా & పరిసర ప్రాంతాలు
మండలాలు : గజపతినగరం, బొండపల్లి, గంట్యాడ, దత్తి రాజేరు, మెరకముడిదాం, పాచిపెంట, మక్కువ, సీతానగరం, బలిజిపేట, రామభద్రపురం, మానాపురం, బాడంగి, తెర్లాం, సాలూరు, పార్వతీపురం.
1. గజపతినగరానికి 30 కి.మీ సమీపంలో
2. లోడ్ మోసే ట్రక్కులకు రోడ్డు యాక్సెస్ అవసరం
3. ఆసక్తిగల రైతులు, రియల్ ఎస్టేట్ ఏజెంట్లు మరిన్ని వివరాల కొరకు సంప్రదించగలరు.
63091 25656
72079 04289

అ అంటే.. అంబా!

పాలకొండ మండలం ఎం.సింగుపురం ప్రాథమిక పాఠశాలకు రక్షణగోడ కరవైంది. రహదారిని ఆనుకుని పాఠశాల భవనం ఉంది. గ్రామస్థులు కొందరు పాఠశాల ఎదురుగా ఉన్న రోడ్డుపై మూగజీవాలను కడుతున్నారు. దీన్ని వల్ల దుర్వాసనతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయుల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. ఈ విషయాన్ని మండల పరిషత్తు పాలకవర్గ సమావేశంలోనూ ప్రస్తావనకు వచ్చింది. సమస్యను ఎంపీపీ బి.భానుతో పాటు గ్రామ యువత తమ దృష్టికి తీసుకు వచ్చారని పరిశీలించి, చర్యలు తీసుకుంటామని ఎంఈవో కె.సోంబాబు తెలిపారు.
– న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

మహిళలను వేధిస్తే చర్యలు తప్పవు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: చిన్నారులను బడికి పట్టికెళ్లి, తీసుకొచ్చేటప్పుడు జాగ్రత్తలు వహించాలని ఆటో చోదకులకు ఏఎస్పీ మనీషా రెడ్డి సూచించారు. శనివారం డివిజనల్ పోలీసు కార్యాలయం వద్ద అవగాహన కల్పించారు. మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాలికలతో అసభ్యంగా ప్రవర్తిస్తే పోక్సో కేసు నమోదు చేస్తామన్నారు. మద్యం తాగి వాహనం నడపొద్దన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. బ్లూ కోల్ట్ సిబ్బంది సేవలను పునరుద్ధరించారు. అత్యవసర సేవలు అందిస్తారన్నారు. సీఐ వెంకటరావు, ఎస్సై గోవింద్, ట్రాఫిక్ ఎస్సై పాపారావు పాల్గొన్నారు.

ఆటో చోదకులతో మాట్లాడుతున్న ఏఎస్పీ మనీషా రెడ్డి, సీఐ వెంకటరావు

ఆదర్శ పాఠశాల.. విద్యార్థులకు వరం

● ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం
● మార్చి 31 వరకు అవకాశం

పార్వతీపురం పట్టణం, భామిని, న్యూస్‌టుడే: పేద విద్యార్థులకు ఆదర్శ పాఠశాలలు ఓ వరం. మంచి విద్యా ప్రమాణాలు, బోధనతో పాటు ఉచిత భోజనం, పుస్తకాలు, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ఆరో తరగతిలో ప్రవేశానికి పరీక్ష నిర్వహించి ప్రతిభ చూపిన వారికి అవకాశం కల్పిస్తారు. ఆ పాఠశాలల్లో ప్రవేశాలకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈనెల 23 నుంచి మార్చి 31వ తేదీ వరకు జిల్లాలోని సాలూరు, మక్కువ, కురుపాం, భామిని మండలాల పరిధిలో దరఖాస్తులు తీసుకుంటామని డీఈవో బ్రహ్మాజీరావు ప్రకటన విడుదల చేశారు.

★ వయసు: ఓసీ, బీసీ విద్యార్థులు 1.9.2014 నుంచి 31.8.2016 మధ్య, ఎస్సీ, ఎస్టీలకు 1.09.2012నుంచి 31.08.2016 మధ్య జన్మించి ఉండాలి. గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నిరవధికంగా 2024-25, 2025-26 లో చదివి, అయిదో తరగతిలో ప్రమోషన్ అర్హత పొంది ఉండాలన్నారు. సమాచార పత్రాన్ని వెబ్‌సైట్‌లో తీసుకోవాలి. వివరాలకు ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, డీఈవో, ఎంఈవోలను సంప్రదించాలి.

● **రుసుము:** ఓసీ, బీసీలకు రూ.200, ఎస్సీ, ఎస్టీలకు రూ.125. ● **పరీక్ష తేదీ:** ఏప్రిల్ 12న ఉదయం 10 నుంచి 12గంటల వరకు.
● ఆరోతరగతి ప్రవేశానికి నిర్వహించే పరీక్షలో ఓసీ, బీసీ విద్యార్థులు 35, ఎస్సీ, ఎస్టీలు 30 మార్కులు సాధించాలి.

వస్తోంది.. యువ భారత్

● ప్రతిభ వెలికితీసేలా.. గ్రామీణుల సేవలో తరించేలా.. ● పంచాయతీకో యూత్ క్లబ్ ఏర్పాటు

న్యూస్‌టుడే, విజయనగరం మయూరి కూడలి

గ్రామీణ యువతలో నైపుణ్యం, ప్రతిభ గుర్తించడం. యూత్ క్లబ్‌లు, సభ్యులను ఎంపిక చేసి, వారి ద్వారా పథకాలు, కార్యక్రమాలపై అవగాహన, మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా 'మేరా యువ భారత్' కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది ప్రభుత్వం. యూత్ పార్లమెంటు, క్విజ్ పోటీలు నిర్వహించేందుకు ప్రణాళికలు వేస్తోంది. గతంలో ఏటా యువత నైపుణ్యాలు గుర్తించేందుకు నెహ్రూ యువ కేంద్రం ద్వారా కార్యక్రమాలు నిర్వహించేవారు. ఇప్పుడు ఆ పేరును 'మేరా యువ భారత్' గా మార్చారు.

వృద్ధుల ఆశ్రమంలో చిన్నారులతో ప్రదర్శన చేయిస్తున్న సభ్యులు

వలంటీర్ల సేవలు..

ప్రభుత్వ పథకాలపై అవగాహన, రక్తదాన శిబిరాల నిర్వహణ, స్వచ్ఛత కార్యక్రమాలు, వ్యాధులపై అవగాహన, చదువు, క్రీడలు, ట్రాఫిక్ సమస్యలు, సైబర్ నేరాలు ఇలా ప్రతి అంశంపై యువతకు అవగాహన కల్పించడానికి మేరా యువ భారత్‌లో వలంటరీ వ్యవస్థను తీసుకొచ్చింది. 18-29 ఏళ్ల వయసు ఉన్న వారికి వలంటీర్లుగా అవకాశం కల్పిస్తారు. వీరు రెండేళ్ల పాటు సేవలందిస్తారు. గౌరవ వేతనం నెలకు రూ.5,000 ఇస్తారు. దరఖాస్తు చేసుకున్న వారికి త్వరలో మౌఖిక పరీక్షలు ఉంటాయి.

ప్రధానితో మాటామంతి..

ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన బడ్జెట్‌పై యువతకు అవగాహన కలిగించేందుకు ఆన్‌లైన్‌లో https://mybharat.gov.in/quiz అనే లింక్ ద్వారా క్విజ్ నిర్వహిస్తోంది. ఇందులో 30 మార్కులకు బడ్జెట్‌పై ప్రశ్నలు ఉంటాయి. ఇందులో జవాబులు బాగా చేసిన వారిని రాష్ట్రస్థాయిలో ఎంపిక చేసి, వారిని బడ్జెట్‌పై నేరుగా ప్రధానితో మాటామంతి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పిస్తారు.

పోటీలు ఇలా..

క్రీడల్లో యువతను ప్రోత్సహించేందుకు ఖోఖో, వాలీబాల్, 100, 200 మీటర్ల పరుగు, షటిల్, షాట్‌పుట్ పోటీలు నిర్వహిస్తుంది. నాలుగు బ్లాక్ స్థాయిల్లో ఇప్పటికే నిర్వహించిన వివిధ పోటీల్లో సుమారు 112 మంది క్రీడాకారులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.

యూత్ పార్లమెంటు..

వివిధ కళాశాలల్లో చదువుతున్న యువతతో యూత్ పార్లమెంటు కార్యక్రమం జేఎన్టీయూలో నిర్వహించడానికి ప్రణాళికలు వేశారు.

గ్రామీణులకు మేలు చేసేలా..

గ్రామీణులకు పథకాలపై అవగాహన కల్పించేందుకు ప్రతి పంచాయతీలో ఓ యూత్ క్లబ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో 20 క్లబ్‌లు ఉన్నాయి. ఒక్కోదానిలో 15 మంది ఉంటారు. మొత్తం 350 మంది సేవలు అందిస్తున్నారు. ఇకపై పంచాయతీకి ఓ క్లబ్ ఏర్పాటు కానుంది. త్వరలో యూత్ పార్లమెంటు నిర్వహిస్తాం.
– ప్రేమభరత్ కుమార్, జిల్లా యూత్ అధికారి, మేరా యువ భారత్, ఉమ్మడి జిల్లా



ప్రేమానురాగాలకు మారుపేరుగా నిరంతరం మా శ్రేయస్సు కోసం కృషి చేసిన మీరు మా నుండి భౌతికంగా దూరమైనందుకు చింతిస్తూ మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ...
భార్య: బొర్రా పార్వతి
కీ॥శే॥ శ్రీ బొర్రా సత్యనారాయణ గారు
(డ్రాయింగ్ మాస్టర్) B.A., B.Ed
Rtd. స్కూల్ అసిస్టెంట్ (సోషల్), సాలూరు
జననం: 15-12-1940, మరణం: 10-02-2026
కుమార్తె: కళ్లేపల్లి రాణి
అల్లుడు: కళ్లేపల్లి కృష్ణారావు (లేటు)
కుమారులు: రవిచంద్, మధుసూధన్
కోడళ్లు: వసుంధర, శిరీష
మనుమలు, మనుమరాండ్రు: అజయ్, సాయిదినేష్, సాయినివేదిత, షాలిని, సాయిజ్ఞానేష్, సాయిప్రణతి
పెద్దకర్మ: తే: 23-02-2026 ది సోమవారం సాలూరులో మా స్వగృహమునందు జరుపబడును.

బాలికా.. భళా

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని రామానంద్‌నగర్‌కు చెందిన లక్కోజు షాలిని శాస్త్రీయ నృత్యంలో రాణిస్తూ.. ప్రశంసలు, పురస్కారాలు అందుకుంటోంది. నృత్య శిక్షకురాలు శ్రావణి వద్ద రెండేళ్లుగా సాధన చేస్తున్న ఈ బాలిక ఇటీవల హైదరాబాద్‌లో పంచమ వేద నృత్య అకాడమీ ఆధ్వర్యంలో 108 పాటలతో జరిగిన నిత్య నీరాజనం కార్యక్రమంలో ప్రదర్శన ఇచ్చి ప్రశంసలు అందుకుంది. చిన్న వయసులోనే జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్సు, డైమండ్ వరల్డ్ రికార్డ్సు, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్సు, గోల్డ్ స్టార్ వరల్డ్ రికార్డ్సు, జై ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సుకు ఎక్కి గుర్తింపు పొందింది. గతంలో పార్వతీపురం, బొబ్బిలి, సాలూరు, కురుపాం ప్రాంతాల్లో ప్రత్యేక ప్రదర్శనలతో ఆకట్టుకుంది.

మళ్లీ వచ్చేశాయి..

జియ్యమ్మవలస: కొన్ని రోజులుగా కొమరాడ మండలంలో సంచరించిన ఏనుగుల గుంపు జియ్యమ్మవలస పరిధిలోకి శనివారం ప్రవేశించాయి. దీంతో పంటలు నాశనం చేస్తాయని బాసంగి, వెంకటరాజపురం, గవరమ్మపేట, పెదమేరంగి కూడలి నుంచి సుభద్రమ్మవలస, బట్లభద్ర రైతులు ఆందోళన చెందుతున్నారు.

కొత్త జంట కోరుకునే పెళ్లికానుక
వివాహ ప్రకటనలపై ప్రత్యేక రాయితీ
● శుభాకాంక్షలు
● ధన్యవాదాలు
● వివాహ ఆహ్వానాలు
ఈనాడులో వివాహ ప్రకటన ఇవ్వటంద్వారా మీ ప్రతిష్ఠను పెంచుకోండి. నవీన రీతిలో ఆహ్వానించి బంధుమిత్రులను అలరించండి. అదీ అతి తక్కువ ఖర్చుతో
వివరాలకు: ఈ క్రింది ఈనాడు కార్యాలయాన్ని, లేదా మీ సమీపంలోని ఈనాడు ఏజెంటును సంప్రదించండి.
Contact:
9000866020
8008597609
ప్రకటనలపై జీఎస్టీ 5 % అదనం

శ్రీముఖాలపై గురువుల పోరాటం

న్యూస్‌టుడే, పార్వతీపురం

నేడు ఐటీడీఏ వద్ద యూటీఎఫ్ నిరసన

పార్వతీపురం ఐటీడీఏలో శ్రీముఖాల పర్వం కొనసాగుతోంది. గతంలో పాలకొండలో ఉదయం విద్యార్థులతో యోగాభ్యాసనకు సంబంధించిన ఫొటోలు వాట్సప్‌లో పోస్టు చేయని కారణంగా వ్యాయామ శిక్షకులకు శ్రీముఖాలు జారీ చేసిన విషయం విదితమే.. యూటీఎఫ్ అభ్యంతరంతో సద్దుమణిగింది. ఇటీవల కురుపాం మండలం నీలకంఠాపురంలో వీడ్కోలు ఉత్సవంలో చోటు చేసుకున్న పరిణామాలతో ఉపాధ్యాయుల హాజరు, పిల్లల చదువులను పర్యవేక్షించేందుకు పీవో యశ్వంత్‌కుమార్‌రెడ్డి చర్యలు చేపట్టారు. రోజూ ఉదయం, సాయంత్రం పాఠశాల ముగిసిన సమయంలో ఉపాధ్యాయుల ముఖహాజరు, సామూహికచిత్రాన్ని తీసి వాట్సప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు.

21 పాఠశాలల్లో ఆలస్యంగా..

శుక్రవారం ఐటీడీఏ పరిధిలోని 21 పాఠశాల (దొరజమ్ము, జి.శివడ, కె.డి.కాలనీ, లంకాజోడు, డిఎల్‌పురం, ఎన్‌కేపురం, తోణాం, సరాయివలస, గొరడ, వైఎస్‌వలస, పెదకేర్జిల, డోకిశిల, రేగిడి, రావికోన, పి.టి.మండ, పార్వతీపురం, టొంపలపాడు, వనజ, బీరుపాడు, పాడి)ల్లో హాజరుకు సంబంధించిన ఫొటోలు ఆలస్యంగా అప్‌లోడ్ చేసినట్లు అధికారులు గుర్తించారు. దీనిపై ఆ ప్రధానోపాధ్యాయులకు శ్రీముఖాలు జారీ చేస్తూ గిరిజన సంక్షేమ ఉపసంచాలకుడు ఉత్తర్వులు జారీ చేశారు. మూడురోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించారు. గిరిశిఖర గ్రామాల్లో పాఠశాలల్లో అంతర్జాల సిగ్నల్స్ అందక ఆలస్యమైనా ఇలా పరిగణించడంపై ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహన్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణారావు, భాస్కరరావు పేర్కొన్నారు. ఈ చర్యలను ఖండిస్తూ ఆదివారం ఐటీడీఏ కార్యాలయం ఎదుట నిరసన తెలపనున్నట్లు వెల్లడించారు.

ఆదేశాలు అమలు చేయనందుకే

ఉపాధ్యాయులు హాజరు, విద్యార్థుల చదువులకు సంబంధించిన విషయాల్లో పీవో కొన్ని ఆదేశాలిచ్చారు. వాటిని అన్ని పాఠశాలల్లో అమలుచేయాలని ప్రధానోపాధ్యాయులకు ఆదేశించాం. ఇది పాలనలో భాగం, ఇందులో వేరే ఉద్దేశమేదీ లేదు.
– ఎ.విజయశాంతి, ఉపసంచాలకులు, గి.సం.పార్వతీపురం.

అమెరికా "అమ్మకు" అశ్రుతాంజలి

"I have fought the good fight, I have finished the race, I have kept the faith." - 2 Timothy 4:7

జననం 31-3-1935
మరణం 16-2-2026

Smt. DARLENE D LARGE (Late)
ఫౌండర్ ఆఫ్ - HOINA

ఖండాంతరాలు దాటి భారతదేశానికి వచ్చి, HOINA సంస్థను స్థాపించి అనాథ పిల్లల మరియు నిరుపేదల సేవే పరమావధిగా భావించి ఎంతోమంది అనాథ పిల్లలను ఉన్నతులుగా తీర్చిదిద్దిన డార్లీన్ డి లార్జ్ గారు మా నుండి భౌతికంగా దూరమైనను వారి మార్గనిర్దేశం, మధురస్మృతులు మా మదిలో పదిలం. బాధాతప్త హృదయాలతో...

HOINA CHILDREN, GRADUATES, STAFF FAMILY MEMBERS & TRUSTEES
HOMES OF THE INDIAN NATION
కొత్తసుంకరపాలెం, కొత్తవలస

(c) eenadu

'ప్రజల మనోభావాలు దెబ్బతీయడమే వైకాపా లక్ష్యం'

క్లిప్పింగులు చూపుతున్న ఎమ్మెల్యే, కూటమి నాయకులు

పార్వతీపురం గ్రామీణం/పట్టణం, న్యూస్‌టుడే: ప్రజల మనోభావాలు దెబ్బతీయడమే వైకాపా నాయకుల లక్ష్యమని ఎమ్మెల్యే బి.విజయచంద్ర విమర్శించారు. శనివారం పార్వతీపురంలోని తెదేపా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శాసన మండలిలో ఆ పార్టీ ఎమ్మెల్సీల తీరును రాష్ట్రమంతా ఛీత్కరిస్తోందన్నారు. హిందూమతాన్ని కించపరిస్తే సహించబోమన్నారు. కల్తీ నెయ్యి వివాదం నుంచి తప్పించుకునేందుకు కొత్త నాటకానికి తెరతీశారని ఆరోపించారు. ప్రజలు నమ్మకంతో అధికారమిస్తే.. దోచుకోవడానికే సరిపోయిందని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో తెదేపా అరకు పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తేజోవతి, భాజపా జిల్లా అధ్యక్షుడు డి.శ్రీనివాసరావు, జనసేన నాయకుడు మణి, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టరు జీవీ.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామీణాభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నర్సిపురం పంచాయతీ టీచర్స్ కాలనీలో రహదారి, కాలువ పనులను ప్రారంభించారు. ఏఎంసీ ఛైర్‌పర్సన్ గౌరి, ఎంపీటీసీ-2 తవిటినాయుడు, నాయకులు తెదేపా జీవీ.రమణ, చంటి, చంద్రమౌళి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యేను గిరిజనులు సత్కరించారు.

దిల్లీలో మన విద్యార్థినుల ప్రతిభ

స్టాల్‌ను సందర్శించిన ప్రతినిధులు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ సంయుక్తంగా దిల్లీలోని భారత్ మండపంలో 16 నుంచి 20 వరకు నిర్వహించిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో చీపురుపల్లి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థినులు హర్షిత, ప్రణవి రూపొందించిన ఏఐ ప్రాజెక్టును ప్రదర్శించారు. పాఠశాలలోని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రయోగశాలలో వీరు తయారుచేసిన ఈ-సీటిజన్ కార్డు ప్రాజెక్టు 'ఇండియా ఏఐ టింకర్‌ప్రెన్యూర్' కార్యక్రమంలో పారిశుద్ధ్యంపై వీరు ప్రదర్శించిన ప్రాజెక్టు ఉత్తమంగా నిలిచి, ఇండియా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఇంపాక్ట్ ఫెస్టివల్‌లో ఈ నెల 20న ప్రాజెక్టును ప్రదర్శించారు. వివిధ కంపెనీల ప్రతినిధులు సందర్శించి బాలికలను అభినందించారని ఎస్కాట్ టీచర్‌గా వెళ్లిన భౌతికశాస్త్రం ఉపాధ్యాయిని అనురాధ తెలిపారు.

పెళ్లింట విషాదం

● చెట్టును ఢీకొన్న కారు ● వరుడి సోదరి మృతి

లావణ్య(పాతచిత్రం)

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: పెళ్లి వేడుక ముగిసి కొద్దిసేపైనా గడవకముందే ఆ ఇంట తీవ్ర విషాదం అలుముకుంది. అప్పటివరకు పెళ్లిబాజాలు మోగిన పచ్చని పందిట్లో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల రోదనలు మిన్నంటాయి. వధూవరులు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో వరుడి సోదరి మృతి చెందగా నవదంపతులు తీవ్రంగా గాయపడ్డారు. బుచ్చెయ్యపేట మండలం విజయరామరాజుపేటకు చెందిన ముత్యాల జగన్నాథరావుకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. చిన్న కుమారుడు మోహన్‌కుమార్ మాడుగుల మండలం ఎం.కోటపాడు సచివాలయంలో సర్వేయరుగా పనిచేస్తున్నారు. శ్రీకాకుళం పట్టణానికి చెందిన సునందతో శుక్రవారం రాత్రి వివాహమైంది. పెళ్లి వేడుక ముగిసిన తర్వాత శనివారం ఉదయం కారులో శ్రీకాకుళం బయలుదేరారు. కారులో వధూవరులతోపాటు పెళ్లికొడుకు సోదరి లావణ్య, హరీష్, ప్రదీప్ ప్రయాణిస్తున్నారు. కె.కోటపాడు సమీపంలో బత్తినపాలెం పెట్రోల్ బంకు వద్ద కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. లావణ్య తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందింది. మోహన్‌కుమార్, సునంద, మృతురాలి భర్తకు తీవ్ర గాయాలయ్యాయి.

తొమ్మిది నెలల కిందటే వివాహం

వరుడి సోదరి లావణ్యకు గతేడాది జూన్‌లో విజయనగరం జిల్లా రాచకిండాం గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహమైంది. అన్నయ్య పెళ్లి కోసం భర్తతో విజయరామరాజుపేట గ్రామానికి వచ్చిందామె. పెళ్లి వేడుకలో ఉదయం నుంచి అందరితో సరదాగా డాన్సు వేస్తూ సందడి చేసింది. రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. లావణ్య తల్లి గుండెలవిసేలా ఏడుస్తూ సొమ్మసిల్లి పడిపోయారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భవనం పైనుంచి పడి వ్యక్తి దుర్మరణం

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: కాలుజారి భవనం పైనుంచి పడడంతో ఓ వ్యక్తి దుర్మరణం చెందిన ఘటన విజయనగరంలో జరిగింది. రెండో పట్టణ ఎస్సై వెంకటరావు వివరాల ప్రకారం.. నగరానికి చెందిన **లక్ష్మణ ఆనంద భార్గవ**(29) నాయీబ్రాహ్మణ వృత్తి చేసుకుని జీవించేవారు. అంబటిసత్రం సమీపంలోని కాబదవీధిలో భార్య, మూడేళ్ల చిన్నారితో కలిసి ఉంటున్నారు. శనివారం తన ఇంటిపైనున్న నీళ్ల ట్యాంకును శుభ్రం చేస్తుండగా కాలు జారి కింద పడిపోయారు. తీవ్రగాయాలు కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే మహారాజా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృత్యువాత పడినట్లు వైద్యులు నిర్ధారించారు. భార్గవకు నాలుగేళ్ల కిందట ప్రేమ వివాహమైంది. అన్యోన్యంగా సాగుతున్న తమ జీవితాన్ని మృత్యువు వెంటాడిందని భార్య లక్ష్మి బోరుమన్నారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	130	230	240

15 వేల లీటర్ల సారా స్వాధీనం

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: మన్యం జిల్లాలో గతేడాది 365 కేసులు నమోదు చేసి 15,434 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఏఈఎస్ ఎ.సంతోష్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 19 ఫిబ్రవరి 2025 నుంచి ఇప్పటి వరకు చేపట్టిన దాడులు, అరెస్టులను వివరించారు. ఆంధ్ర, ఒడిశా పరిధిలో నిర్వహించిన దాడుల్లో 51,290 లీటర్ల పులిసిన బెల్లం ఊటను ధ్వంసం చేసి, 3,662 కిలోల బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. అక్రమ రవాణాకు వినియోగించిన 70 వాహనాలను సీజ్ చేసి, 920 మందిపై బైండోవర్ కేసులు పెట్టామన్నారు. మరో 52 మందితో రూ.7.75 లక్షలు జరిమానా కట్టించామన్నారు. ఒడిశా ఎక్సైజ్ సిబ్బందితో కలిసి 20 అంతర్రాష్ట్ర దాడులు చేపట్టి.. 5,830 లీటర్ల సారా, 1.78 లక్షల లీటర్ల పులిసిన బెల్లం మిశ్రమం, 2,600 కిలోల బెల్లం, 3,955 కిలోల అమ్మోనియాను ధ్వంసం చేశామన్నారు.

అమ్మాయిలపై వేధింపుల ఘటనలో ఇద్దరిపై కేసు

అధికార పార్టీ నాయకుడి కుమారుడ్ని తప్పించడంపై విమర్శలు

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి మండలం కోమటపల్లి సమీపంలో ఈనెల 18న కళాశాలకు వెళ్తున్న అమ్మాయిలను ఇబ్బంది పెట్టిన యువకులపై శనివారం కేసు నమోదు చేసినట్లు సీఐ నారాయణరావు తెలిపారు. అదే గ్రామానికి చెందిన ఆవాల మోహనరావు, పెంట వినయ్ అసభ్యకరంగా ప్రవర్తించి, కించపర్చే విధంగా మాట్లాడినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని సీఐ పేర్కొన్నారు. ఆకతాయిలకు మద్దతుగా వచ్చిన ఇద్దరు యువకుల ప్రమేయం ఇందులో లేకపోవడంతో కౌన్సెలింగ్‌తో సరిపెట్టినట్లు పోలీసులు చెబుతున్నారు. కేసు నమోదైన ఇద్దరిలో ఒకరు అధికార పార్టీ నాయకుడి అన్న కుమారుడు. సదరు అధికార పార్టీ నాయకుడి కుమారుడ్ని కేసు నుంచి తప్పించడం విమర్శలకు తావిస్తోంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న మోహనరావు రైల్వేశాఖలో గుత్త పద్ధతిలో ఉద్యోగిగా పనిచేస్తున్నట్లు సమాచారం.

S.K. DEGREE COLLEGE
AYYANNAPETA, VIZIANAGARAM
STAFF REQUIRED
✦ Computer Faculty (Minimum 2 years exp)
✦ Lady Warden/Care Taker (Experienced candidates preferred)
✦ Public Relation Officers
CONTACT: 9182647502

WANTED STAFF
మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు వర్క్ చేయుటకు

1. MBBS డాక్టర్స్ (APMC రిజిస్ట్రేషన్ ఉండాలి)	-	12
2. అకౌంటెంట్	-	01
3. నర్సస్ - B.Sc, ANM, GNM (Freshers can also apply)	-	18
4. రిసెప్షనిస్ట్స్	-	04
5. సెక్యూరిటీ గార్డ్స్	-	05
6. వార్డ్ బాయ్స్	-	10
7. ఆయాస్	-	05
8. స్వీపర్స్ (ఫ్రీ భోజనం వసతి కలదు)	-	10
9. ల్యాబ్ టెక్నీషియన్స్	-	03

ఇంటర్వ్యూ : తే 25-02-2026 ది బుధవారం ఉ॥ 10.00 నుండి మ॥ 2.00 గం॥
సంప్రదించండి : 9966963656
శ్రీ గురుదేవ హాస్పిటల్ NABH
మంగళపాలెం, కొత్తవలస మండలం, విజయనగరం జిల్లా
NTR వైద్య సేవలు (ఆరోగ్యశ్రీ) You may send Resume on : hospitalposts@gmail.com

డీసీసీ కార్యాలయం వద్ద భాజపా ఆందోళన

విజయనగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఫ్లెక్సీలను దహనం చేస్తున్న భాజపా నాయకులు

మయూరి కూడలి, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులను వెంటనే అరెస్టు చేయాలని భాజపా జిల్లా అధ్యక్షుడు రాజేష్‌వర్మ, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రమణ డిమాండు చేశారు. దేశ ప్రతిష్ఠను దిగజార్చేలా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ శనివారం విజయనగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను, ఫ్లెక్సీలను దహనం చేశారు. దిగజారుడు రాజకీయాలను మానుకోవాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పతివాడ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నాయకులపై చర్యలు తీసుకోవాలి..

తమ పార్టీ కార్యాలయం వద్దకు వచ్చి ఫ్లెక్సీలు, జెండాలను తగలబెట్టడం దారుణమని, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై దాడులు చేయడం తగదని డీసీసీ అధ్యక్షుడు మరిపి విద్యాసాగర్ ఆవేదన చెందారు. పోలీసులు స్పందించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ★ కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు మేరకు భాజపా, బీజేవైఎం నాయకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.

ఆశలు అడియాశలు.. బీమాకు ఎదురుచూపులు

వీరఘట్టం, న్యూస్‌టుడే: పశుపోషణే జీవనాధారంగా బతుకుతున్న పాడి రైతులను కష్ట సమయాల్లో ఆదుకునేందుకు ప్రభుత్వం పశు బీమా పథకం అమలు చేస్తోంది. సక్రమంగా నిధులు విడుదల కాక నిరాశే మిగులుతోంది. సాధారణంగా ఒకసారి ఈనిన 2-10 సంవత్సరాల వయసున్న ఆవులు, 3-12 సంవత్సరాల గేదెలు 10 వరకు ఒక కుటుంబం, రేషన్ కార్డుకు బీమా వర్తిస్తుంది. కాల వ్యవధి 6.4 శాతం ప్రీమియంతో మూడేళ్లు ఉంటుంది. గొర్రెలు, మేకలు, పందులకు అయితే 6 నెలలు.. ఆపై వయసున్న 100 జీవాల వరకు ఏడాదికి వర్తిస్తుంది. బీమా చెల్లించేందుకు ప్రభుత్వ వాటా కింద జిల్లాకు సుమారు రూ.25లక్షల వరకు ప్రీమియం అవసరం. ఇప్పటివరకు రూ.5లక్షలు మాత్రమే మంజూరైంది. అది చెల్లించేశారు. మిగతా వారికి ఎదురు చూపులు తప్పడం లేదు.

పశువులకు ఇలా..

మేలు రకమైతే 30 వేల బీమా ఉంటుంది. రూ.1920 ప్రీమియం కట్టాలి. ఇందులో ప్రభుత్వం రాయితీ కింద రూ.1632 అందిస్తుంది. మిగిలిన సొమ్మును లబ్ధిదారుడు భరించాలి. నాటు పశువైతే రూ.15 వేల బీమాగా నిర్ధారించారు. ప్రీమియం రూ.960 కాగా.. పాడిరైతు రూ.144 చెల్లించాలి. మిగిలిన సొమ్ము సబ్సిడీ కింద వస్తుంది. అవసరమైన నిధులు విడుదలైతే ప్రీమియం చెల్లిస్తామని, ఇప్పటికే ఉన్నతాధికారులకు నివేదించామని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి మన్మథరావు తెలిపారు.

జిల్లాలో పశు సంపద వివరాలు

మేలుజాతి పశువులు (ఆవులు) : 1.60 లక్షలు
నాటుజాతి పశువులు (గేదెలు) : 46017
గొర్రెలు: 2,07,451 మేకలు: 1,73,110 పందులు: 5089

FORT CITY SCHOOL
STATE & CBSE
100 Feet Ring Road, Near Varun Motors, Vizianagaram-535002
Ph: 9110541171, 8008363616
WE ARE HIRING !
WALK-IN-INTERVIEW
Candidates for the following posts are invited.
❖ ENGLISH (Primary, Middle & High School)
❖ MATHS (Primary, Middle & High School)
❖ PHYSICS (High School)
❖ BIOLOGY (High School)
❖ Mother Teachers (Primary)
❖ DANCE
❖ HINDI (High School)
Qualification: Post Graduation or Graduation along with B.Ed/D.Ed is mandatory.
✧ Attractive Salary for Passionate Candidates. Join us in Shaping the Future!
Date: Sunday, February 22, 2026
Time: 09:30 am to 12:30 pm
VENUE: Fort City School, Vizianagaram, Andhra Pradesh
NOTE: Attend the Walk-in-interview along with your original documents.
For any queries: Call: 91105 41171 | email: principal.fortcity@gmail.com
Send your resume/CV to the above mail if you aren't able to attend on the day of interview.

EENADU eClassifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

ఫెన్సింగ్ వేయబడును. మీ రియల్ ఎస్టేట్‌లో, మీ పొలంలో గానీ వేయబడును. అన్ని రకాల మొక్కలు 3 Years Warrantyతో వేయబడును. C: 8074323184.

BUILDING CONSTRUCTION

VZM & VSPలలో 30 సం॥ ఎక్స్‌పీరియన్స్‌తో ఎన్నో ప్రాజెక్టులు చేసిన ఇంజినీర్స్ టీమ్‌తో, మీరుకోరిన క్వాలిటీతో, 100% వాస్తుతో మీ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్‌ చేసి ఇవ్వగలము ✆ 8897745999, 9440932509.

FINANCIAL SERVICES

ఇళ్లు, స్థలాలు, పొలాలు, ఫ్యాక్టరీలు, స్థిరాస్తులు, కాలేజీలపై తక్కువ వడ్డీతో మార్టిగేజ్/ టేకోవర్ లోన్స్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ బ్యాంకు లోన్స్‌లో ఉన్నా ఇవ్వబడును. * నో సిబిల్/ నో బ్రోకర్స్. *MSR గ్రూప్, వైజాగ్. Ph: 9121314141

HEALTH & CARE

NEURO

నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్
మెదడు, నరములు & వెన్నెముక వ్యాధి నిపుణులు
Dr.Nirmala Vangapandu M.D.(Gen.Med) DM (Neuro) JIPMER Specialist in Brain & Nerve Problems & General Physician
R.T.C.కాంప్లెక్స్ ఎదురుగా, INOX మల్టీప్లెక్స్ వెనుక వైపు, VZM
FOR APPOINTMENT : 63054 71147

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

MARRIAGE SERVICES

FUNCTION HALLS

శ్రీసాయి వాసవి తిరుమల కళ్యాణమండపం, మీ వివాహాది శుభకార్యములకు A/C ఫంక్షన్‌హాల్ సరికొత్త హంగులతో లభించును. వడమ రోడ్, పాలకొండ ప్రో॥ H.V. సూర్యారావు ✆ 9440414683.

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్లలాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర:9399955545.

FLAT FOR SALE

Premium 2 BHK & 3BHK (East & North) Flats with cupboards & Ceiling at Balaga Near to Highway Bumper Offer First 2 Flats ✆ 9040832295, 8639417748.

Duplex Flat Ground 2BHK & 1st Floor 2 BHK N/F Each 960 Sft. Zidduvari Street, Suvarna Towers, Vizianagaram ✆ 9440250938

3 BHK Flat 1540 Sft. E/F 1st floor at Thotapalem, Naidu Colony, (opp.) Subham Function Hall, Global Towers ✆ 9440250938

Flats for sale 3BHK, 1575Sft South Facing Housing Board Colony, Srikakulam. Ph: 9110585057, 9703631656

VZM టౌన్ ఉడా కాలనీ సాయిబాబా గుడి దగ్గర గోపాల్ ఎన్‌క్లేవ్ గ్రూప్ హౌస్‌లో 1200 Sft 2BHK ఫ్లాట్ అన్ని సౌకర్యాలతో ఫర్ సేల్. ✆ 9985648460.

HOUSE FOR SALE

VZM JNTU Jn. towards RK township Nr. Orissa Daba, E/F, 222 Sq.Y. (33.3x60) 3B/R Individual House for sale. Full residential area & vastu ✆: 9703116256.

ఉడా ఇండిపెండెంట్ హౌసెస్ ఫర్ సేల్. పాత రేట్లకే ఈ ఒక్క ఆదివారం మాత్రమే. 1.5KM ఫ్రమ్ గంటస్తంభం, VZM. Con : 9652265417.

VZM, బాబామెట్టలో 123 చ॥గజాల 2BHK ఇండివిడ్యువల్ ఇల్లు (S/F, LIG 171) అమ్మకంనకు కలదు. Con : 9885244771.

167 Sq. Yds East Facing Independent House LIG-150, Babametta, VUDA Layout Ready for immediate Possession in Vizianagaram ✆ 8125120285, 9948353901.

Ind House 300Sq.yds N/F Sale Official Colony Githanjali School Beside Srikakulam Direct Parties. Ph: 9702019779

VUDA- అయ్యప్పనగర్- పూల్‌బాగ్- 3 BHK హోమ్ థియేటర్‌తో కూడిన విల్లా - West Facing. ✆ 8374852662

LAND FOR SALE

సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా - 15 ఎకరాల కొబ్బరి తోట, 2 బోర్లు, డ్రిప్, NH-16 కి దగ్గరలో, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సంప్రదించవలసిన కాంటాక్ట్ నెంబర్: 9704322999, 7337228262.

Land for Sale 50 Cents Two Road Corner Mango Garden Site Suitable for Farm House Near Bobbili ✆ 9885204366.

మామిడితోట మరియు జీడితోట మొత్తం ల్యాండ్ 18 ఎకరాలు దత్తివిలేజ్‌కి 1km దూరంలో ఉంది దత్తిరాజేరు మండలం, విజయనగరం జిల్లా ✆ 8877464748

PLOT FOR SALE

CMR Layout 267 Sq.y (40x60) S/F Site for sale Near to Vizag Road. Vizianagaram C: 8074031348, 9705563456

DTCP Approved Vishnu Sree Township Pydi Bhimavaram, 60 ft. Road, W/F, 40x60= 266.6 Sq. Front side 6 Line Highway, Back Sagarmala 6 Line Coastal Road. Contact: 8008344009, 7901481189.

167 SQ.Y Residential Plot, Municipal Approval N/F, S/F, W/F Near R&B Junction, VZM Con: 9347695354.

Plots for Sale KVR Sakthidhar Phase-4లో Plots 24, 42 అమ్మకానికి కలవు. సం॥ప్ర 7396291456.

భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఫ్లైఓవర్ హైవే నుంచి 1/2KM దగ్గరలో S/F 1210 చ॥గ॥ తార్‌రోడ్ ఫేసింగ్ స్థలం అమ్మకానికి కలదు. ఓన్లీడైరెక్ట్ పార్టీస్. 9391889698, 9492746527

167 Sq West, VMRDA Diamond City, Backside of Raghu Engg. College @ Fortune Hills VUDA Layout 5KM to Airport ✆ 8522814321

Site for Sale 183 Sq. Yd Highway N/F Layout at Bobbili Town limit & 72 Sq.Yd Lanka St., North old House ✆ 9885204366.

VMRDA Approved S/F plots for sale LEGEND KANAK Phase-2, plot No.81 (274.55 Sq.Yards) and Plot No.82 (367.25 Sq.Yrds) at Sontyam. C: 9985234775, 9381538129.

Nathavalasa Tollplaza Highway Facing Layout Nr. Bhogapuram, 207 Sq.yds. W/F (56.6x33) LP No. 54/2008 for Sale. ✆ 9703110207.

అర్జెంట్ సేల్
విజయనగరం గంట్యాడ నేషనల్ హైవేకి ఒక కిలోమీటర్ దూరంలో ఉన్న VMRDA లే అవుట్‌లో పడమర ఫేసింగ్ ఆఖరి ఎనిమిది ప్లాట్లు అతి తక్కువ ధరకు ఇవ్వబడును
8977 339 289

కలిదిండి గ్రూప్
అందిస్తున్న అద్భుతమైన రిసార్ట్ ప్లాట్లు విజయనగరం మరియు అనకాపల్లి సమీపంలో
✦ కాపుకాస్తున్న మామిడి చెట్లతో కూడిన ప్లాట్లు
✦ 33 అడుగుల అంతర్గత రోడ్లు
✦ రిసార్ట్ సదుపాయాలతో
✦ 200, 500, 1000 చ॥గ॥లలో
✦ చ॥గ॥ 3999/- (అనకాపల్లిలో)
✦ 4999/- (విజయనగరంలో)
మరిన్ని వివరాలకు
కలిదిండి గ్రూప్
88860 88852
88860 88853

గొట్లాం గ్రామములో మెయిన్‌రోడ్‌ను ఆనుకొని ఉన్న సూర్యనగర్ లేఅవుట్‌నందు 170 చ॥ల N/F స్థలము అమ్మబడును. వివరాలకు ✆ 9440932509.

విజయనగరం సిటీ లిమిట్స్ భోగాపురం రోడ్ ఆనుకొని లోన్ సదుపాయంతో ఉడా ప్లాట్స్ కలవు. సంప్రదించండి: 7799334841

ఆనందపురం దగ్గరలో 600 గజాలు గజం॥ 13,000. అయినాడ 5KM 1800 గజాలు గజం॥ 4500. రఘు ఇంజనీరింగ్ కాలేజ్ 6KM 600 గజాలు. E/F 50' రోడ్. గజం॥ 9500. 9912104143.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

భోగాపురం, సవరవిల్లి జంక్షన్‌లో ఎయిర్‌పోర్టుకి 4KM దూరంలో 1800 గజాలు వుడా కమర్షియల్ సైట్ అమ్మకంనకు కలదు. ఫోన్ : 9866052773.

శ్రీకాకుళం దగ్గరలో సింగుపురం గ్రామాన్ని ఆనుకొని హైవేను ఆనుకొని, సర్వీస్ రోడ్ నందు మూడు సెంట్లు బిట్లు మూడు కలవు, 20 ఫీట్ రోడ్డుతో ఇల్లు కట్టుకోడానికి అనుకూలం. సెంటు 6.5 లక్షలు. కాల్ 9179897989

శ్రీకాకుళం దగ్గర సింగుపురం గ్రామాన్ని ఆనుకొని హైవే ఫేసింగ్, సర్వీస్ రోడ్ నందు, షాపులు కట్టుకొనుటకు అనుకూలమైన మూడు సెంట్లు బిట్లు 2 కలవు. సెంటు ధర 9 లక్షలు. కాల్ 9179897989

విజయనగరం, గరివిడి దగ్గర, పామ్ ల్యాండ్స్‌లో మనీబ్యాక్/ వడ్డీలేని సులభ వాయిదాల పద్ధతిలో స్థలాలు అమ్మకం. ✆ 8801045999, 8897751115, 9490333331.

విజయనగరం టౌన్ రామనారాయణం గుడి పక్క కేటీఆర్ లే-అవుట్‌లో ఈస్ట్ రోడ్డు పోటు Plots 80 గజాలు 9L 114 గజాలు 12L ✆ 9493707594.

PLOT FOR SALE
VUDA Approved 167 Sq.Yards 2 Plots for Sale Near Ramanarayanam Temple. Layout Facing to Chelluru-Gotlam Bypass Road Near to KVR Estate. Bank Loan Available.
✆ 9966044755/66

PROPERTY FOR SALE

2 BHK Premium Flat For Sale, 1150 SFT, New Construction with all amenities at Phoolbagh Colony Vizianagaram. Ph: 7075737797.

CONSULTANCY

We are construct ur independent, duplex & group house. quality material work in time. cost per sft 1725/- ✆ 9849155577

REPAIRS

TV REPAIR

భాస్కర్ ఎలక్ట్రానిక్ 32" LEDTV రూ.8,999/- 2సం॥లు వారంటితో S.కోట నుండి 30కి॥మీ॥లోపు LEDTV ఇంటికి వచ్చి బాగు చేయబడును. C:8500188608.

TO LET

COMMERCIAL

VZM, పద్మావతినగర్ 2వ రోడ్డులో 3 BHK ఇల్లు ఆఫీసుకు / ప్లే స్కూలుకు / సర్వీసింగ్ సెంటర్ మొ॥ అద్దెకు ఇవ్వబడును ✆ : 9441070368.

2200 Sft. 1st floor for Rent Opp. అశోక్‌బంగ్లా, Vespa Showroomపైన, VZM C:8497961518.

VZM Town Siddarthanagar GST Office Opposite, Ground floor 2100 Sft suitable Banks, Office near RTC Complex road ✆ 9701129889, 9100994599.

JOBS

Youngsters Required for Office Boy / CC Helper in an Engineering firm Qf: 10 - Pass C: 8897955558, 9246613599.

Computer Hardware, Networking CCTV Technicians Freshers and Experienced Can Apply ITI, Diploma or and Degree Location Visakhapatnam. Contact Whatsapp 8333868686 email: info@serviceat365.com Date 23 02 2026 10:00 Am to 5:00 Pm.

Haier Exclusive Service Centerలో M.S.ఆఫీస్ సాఫ్ట్ స్కిల్స్ అనుభవజ్ఞులైన Female కావలెను. VZM ✆ 9381973800.

వైజాగ్ VZM SKL జిల్లాలో ఔట్‌సోర్సింగ్ & కాంట్రాక్ట్‌లో పనిచేయుటకు MRI X-Ray CT Lab (Tech) స్టాఫ్‌నర్స్ ANM GNM 2-4Yrs (Exp) సూపర్‌వైజర్స్ కమర్షియల్ & బుకింగ్ క్లర్క్స్ జూ॥& సి.అసిస్టెంట్స్ DEO's PO's అటెండర్స్ GTE ట్రైనీ Eng 10th Inter, ITI ఆల్ డిప్లొమా, బి.టెక్, డిగ్రీ MBA MCA జీ:19-50K Age:18 42 ఇంటర్వ్యూ: 2,3,4 10-4PM ✆ 9030022830.

వర్కర్స్ కావలెను: విశాఖపట్నంకి దగ్గర్లోఉన్న వ్యవసాయక్షేత్రం దానికి అనుబంధంగా ఉన్న గోశాలలో పనిచేయుటకు వర్కర్స్ కావలెను, ఎవరైనా కుటుంబంతో సహావచ్చి పనిచేసుకునే అవకాశంకలదు. ఈ గోశాలలో పనిచేయడానికి భార్యాభర్తలిద్దరికీ వేరువేరుగా తగినజీతం, ఫ్రీ వసతి, ఫ్రీ భోజనం ఏర్పాటుచేయబడును. అర్హత గలవారు వెంటనే సంప్ర॥ 7399663399.

గోశాల అసిస్టెంట్ కావలెను: విశాఖపట్నంకి 30 కిలోమీటర్ల దూరంలోఉన్న గోశాలలో పనిచేయుటకు అసిస్టెంట్ కావలెను. గోవులకి కావలసిన పీడ్, మేత వేయుటకు, గోమాతల ఎడల శ్రద్ధశక్తులు, భక్తిభావంఉన్న అసిస్టెంట్ కావలెను. గోవులకు సంబంధించిన అన్నిపనులు చేయగలిగినవారై ఉండవలెను, అర్హత గలవారికి తగినజీతం, ఫ్రీ భోజనం, ఫ్రీ వసతి ఏర్పాటు చేయబడును. 7680883967.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ SUBHAGRUHA ఉద్యోగావకాశాలు SALARY + INCENTIVES 8106863499 9010988707

Wanted A/C Technicians, Assistants & Helpers. Qlf : ITI /10th/Inter. Exp & Freshers are preferable. ✆ 9494992999, 9392444199

Wanted Staff for a Real Estate Company, Ring Road Vizianagaram Telecallers, Accountant, Executives & Receptionists. 8186858232, 9888789369

విజయవాడ ప్లాస్టిక్ పరిశ్రమ నందు పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. అర్హత: 10th, ఇంటర్, ITI, డిప్లొమా. Email: infoampp2016@gmail.com ✆ 62810 45178. అడ్రస్: అమరావతి పాలీప్యాక్, D.No: 25-38, 4వ క్రాస్ రోడ్, కబేళా, VJA-12

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

VZM ప్రముఖ హనెస్ట్ హోమ్స్ కంపెనీ నందు పనిచేయుటకు కస్టమర్ కేర్ Tele (5) F, ప్రాజెక్టు ప్రమోటర్స్ (10) M/F, కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజర్ (5) M/F, ప్రాజెక్టు మేనేజర్ (3) M, బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ MBA(2) వంటమనిషి, హెల్పర్, అకౌంటెంట్ M, డ్రైవర్ M, ఉత్సాహవంతులైన M/F కావలెను. ట్రైనింగ్ & సపోర్ట్ ఇవ్వబడును. ✆8688796746.

HDFC ఫైనాన్సియల్ కన్సల్టెంట్స్ కావలెను. 10 to డిగ్రీ, జీతం 15-30k, Age:25-55y, విజయనగరం జిల్లా అంతటా పని చేయాలి ✆: 8919867018.

శ్రీతిరుమల ఆటోఫైనాన్స్ (3 వీలర్) నందు పనిచేయుటకు బిజినెస్ & కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతం॥ 18K+2K పెట్రోల్ & ఇన్సెంటివ్ లొకేషన్ విజయనగరం, S. కోట. 9100960677.

వైజాగ్ హాస్టల్ లో పనిచేయుటకు క్లీనింగ్ స్టాఫ్ మగ పనివారు కావలెను, ఉచిత భోజనం, వసతి కల్పించబడును. ✆ 6300442703, 7670855466

సీతమ్మధార బాలయ్య శాస్త్రి లేవుట్ లో ఇంటిలో ఇంటిపని, వంటపని, చేసుకొని ఇంటిలో ఉండిపోవుటకు ఆడ పనిమనిషి కావలెను. Ph: 8106499542

VZM, కోట జంక్షన్, DTDC కొరియర్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (F) కావలెను. 3.00 to 9.30, జీ: 8,500/- Con: 9885980790.

విజయవాడ అన్నదానంలో శాఖాహార వంటచేయుటకు అనుభవంగల వంటమేస్త్రీ కావలెను. హిందువులు మాత్రమే. వంటసమయం: 5AM to 7PM ✆9100427894

SBI బ్యాంకులో CSE (కస్టమర్ సపోర్ట్ స్టాఫ్) కావలెను. (ఔట్ సోర్సింగ్ జాబ్) Qlf: డిగ్రీ, B.Tech, MBA. Age: 30లోపు M/F. ✆ 8179805919.

విజయనగరం జిల్లాలో గల శ్రీరామ్ గ్రూప్ రాజాం పరిధిలోగల రూరల్ & అర్బన్ ప్రాంతాల్లో Incharges & BDE's కావలెను. Any డిగ్రీ or డిప్లొమా కలిగి ఉండాలి. మంచి Salary, PF, ESI, Yearly బోనస్ 28,000/- కలవు. అర్బన్ బ్రాంచెస్‌లో Executive Trainee (MBA or PG) (20,000) అందరికీ వయసు 36 సం.రాలు లోపు కలిగి ఉండి, మంచి అనుభవం ఉన్నవారికి మంచి శాలరీ, ప్రాధాన్యత కలదు. Products, కలెక్షన్స్, డిపాజిట్స్, చిట్స్, లైఫ్ ఇన్సూరెన్స్ ✆ 9849824071.

ఏదైనా ఉద్యోగం & మార్కెటింగ్ రంగంలో అనుభవం ఉన్నవారు డిప్యూటీ డైరెక్టర్‌గా, టీమ్ మేనేజర్స్, మహిళా సూపర్‌వైజర్‌గా వయస్సు: 35+ కల్గి ఫుల్/ పార్ట్‌టైమ్ చేయుటకు కావలెను. జీతం: 15K + ఇన్సెంటివ్. 9912411477

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

హైదరాబాద్ యూనిట్ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే మొదటినెల 5వేలు కమీషన్. వర్కర్స్ జీ:15K, ఫ్రీవసతి,ఫుడ్. 8121541212

SOLAR JOBS @ N Solutions
1. Electrical Helpers - 4 No's
2. Civil Works Helpers - 4 No's
3. Panels Cleaning Helpers - 6 No's
4. Solar Technicians - 4 No's
5. Marketing Executives - 2 No's
Contact: 9492731212 9494703452

WANTED
Sales Girl Required - Saree Showroom (Pradeep Nagar, Vizianagaram)
Looking for a sales girl with minimum 1 year experience in Saree / Showroom Sales.
Good communication skills and customer handling required.
Immediate joining preferred.
Location: D.N. Kumar Pradeep Nagar, Vizianagaram.
Call: 8247482361

WANTED
● టెలీకాలర్స్ (Internet Experience) (8K to 10K)
● ఆఫీస్ బాయ్-01 (6K to 8K)
● ఆఫీస్ అసిస్టెంట్-01 (8K to 12K)
● ఆయా - (పార్ట్‌టైమ్)
పూర్తి బయోడేటాతో ఈ క్రింది అడ్రసుకు హాజరుకాగలరు.
ఇంటర్వ్యూ తేది: 23-02-2026 (4PM to 7PM)
FIRE CHESS SCHOOL Town Central Layout, Ring Rd. VZM
Ph:7416666567 (Only Whatsapp Message)

MARKETING/ SALES

విజయనగరంలో పని చేసేందుకు లేడీ స్టాఫ్ కావలెను. జీతం: 15000/ రియల్ ఎస్టేట్ వారికి ప్రాధాన్యత. స్వర్ణ: 9908224693

FACULTY/ TEACHERS

గాజువాక విశాఖడిఫెన్స్ అకాడమీలో హాస్టల్లో ఉండి పనిచేయుటకు Physical Education Teacher కావలెను. జీ:10K+ ఫుడ్& అకామిడేషన్. 9848577745, 9666694545

TOURS AND TRAVELS

శ్రీలంక 4/9న, 4/14న ముక్తినాధ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

నిర్మించారు.. వదిలేశారు

వీరఘట్టం మండలం ఎస్.నర్సిపురం పాఠశాల ఆవరణలో అదనపు తరగతి భవన నిర్మాణం సగంలోనే ఆగిపోయింది. దీన్ని పూర్తి చేసేందుకు మళ్లీ చర్యలు చేపట్టలేదు. ఏళ్లుగా వదిలేయడంతో భవనంలో ఇలా మొక్కలు పెరిగి అధ్వానంగా తయారైంది. ఇలానే వదిలేసే పూర్తి కాకుండా పాడయ్యే పరిస్థితి కనిపిస్తోంది. వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఎంఈవో ఆర్.ఆనందరావు మాట్లాడుతూ.. సమస్యను ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు.

– న్యూస్‌టుడే, వీరఘట్టం

ప్రహరీ పూర్తయ్యేదెప్పుడో?

గరుగుబిల్లి మండలం తోటపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద నాలుగేళ్ల కిందట ప్రారంభించిన ప్రహరీ నిర్మాణం పిల్లర్ల దశలోనే నిలిచిపోయింది. దీనివల్ల మూగ జీవాలు పాఠశాల ఆవరణలోకి ప్రవేశిస్తున్నాయి. విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. ప్రహరీ నిర్మాణం పూర్తిచేయాలని స్థానికులు కోరుతున్నారు. విషయంపై హెచ్‌ఎం ప్రపూర్ణ వద్ద ప్రస్తావించగా ఉన్నతాధికారులకు నివేదించామని, నిధులు రాగానే పనులు చేపడతామన్నారు.

– న్యూస్‌టుడే, గరుగుబిల్లి

దెబ్బతిన్న అక్విడక్ట్ రక్షణగోడ

వీరఘట్టం మండలం కంబరవలస వద్ద నాగావళి మొదటి బ్రాంచి చానల్ అక్విడెక్ట్, ఇరువైపులా నిర్మించిన రక్షణ గోడలు దెబ్బతిన్నాయి. వీటి నిర్మాణాల వద్ద ఏర్పాటు చేసి రాళ్లు జారి పడుతున్నాయి. దశాబ్దాల కాలంగా నిర్వహణకు నోచుకోకపోవడంతో శిథిలమయ్యాయి. రక్షణ గోడల నుంచి కాలువ నీరు లీకవుతోంది. శివారుకు సాగునీటి ప్రవాహం ప్రశ్నార్థకంగా మారుతోంది. దీనిపై జలవనరులశాఖ ఏఈ రమణమూర్తి మాట్లాడుతూ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు.

– న్యూస్‌టుడే, వీరఘట్టం

బోరు... నీరందించని తీరు!

పాలకొండ పట్టణంలోని దేవరపేట శివారున రక్షిత కుళాయి పాడవడంతో గ్రామస్థుల అవసరాల దృష్ట్యా బోరు ఏర్పాటు చేశారు. అదీ మరమ్మతులకు గురైంది. ఇప్పటికీ బాగు చేయకపోవడంతో సమీప వాసులకు తాగునీటి కష్టాలు తప్పడం లేదు. రానున్న వేసవికాలాన్ని దృష్టిలో

పెట్టుకుని, అధికారులు బోరును బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై నగర నగర పంచాయతీ కమిషనర్ రత్నరాజ్‌ను వివరణ కోరగా పరిశీలించి మరమ్మతులు చేస్తామని తెలిపారు.

–న్యూస్‌టుడే, పాలకొండ

కాలువ ఉంది.. ఆనవాళ్లే లేవు



మక్కువ మండలం కోన గ్రామ సమీపంలో వెంగళరాయ సాగర్ జలాశయం పరిధిలో 12ఎల్ కాలువ ఇది. కొన్నేళ్లుగా మరమ్మతులు చేయకపోవడంతో ఇలా తయారైంది. దీనిద్వారా పంట భూములకు సాగునీరు అందడం లేదు. తూములు చెత్తతో నిండిపోయి అధ్వానంగా మారింది. నీరు ఇళ్లలోకి చేరుతోంది. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని ప్రాజెక్ట్ ఛైర్మన్ గోదావరి తెలిపారు.

– న్యూస్‌టుడే, మక్కువ

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

?: సుమిత్రాపురం మంచినీటి కోనేరు పూడికతో నిండిపోయింది. - రామారావు ● పూడికలు తొలగిస్తాం. - బాలకృష్ణ, ఏపీవో - న్యూస్‌టుడే, సీతానగరం

?: ఉదయపురంలో సంపద కేంద్రం చుట్టూ పనికిరాని మొక్కలు పెరిగాయి. వెళ్లేందుకు వీల్లేక రోడ్డుపై చెత్త పారేస్తున్నారు. - తిరుపతిరావు ● తుప్పలు తొలగిస్తాం. - రమేష్‌బాబు, ఈవోపీఆర్డీ - న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

?: మక్కువ మండలం కోన గ్రామంలో కుళాయిల ద్వారా నీరు సరఫరా కావడం లేదు. - స్థానికులు ● తాగునీరు అందేలా ఏర్పాట్లు చేస్తాం. - జోగారావునాయుడు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ - న్యూస్‌టుడే, మక్కువ

?: పాలకొండ మండలం పెదకోటిపల్లి రహదారి గోతులమయంగా మారింది. - ఎన్.యశోవర్ధన్, వ్యాపారి ● నిధులు మంజూరయ్యాయి. టెండర్లు పూర్తయితే పనులు చేస్తాం. - రవి, ఈఈ - న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

?: పొడి, బొడ్డమానుగూడలో పశువుల నీటితొట్లు నిరుపయోగంగా మారాయి. - స్థానికుడు ● ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. - నారాయణమూర్తి, ఇన్‌ఛార్జి ఏపీవో - న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

పాకల్లో పాఠాలు.. ఇంకెన్నాళ్లీ పాట్లు

సొంత భవనాలు లేక ఇబ్బందులు

సాలూరు మండలం నిమ్మలపాడు పాఠశాల పరిస్థితి

న్యూస్‌టుడే, మక్కువ, పాచిపెంట, సాలూరు గ్రామీణం

ఆహ్లాదకరమైన వాతావరణంలో సాగాల్సిన విద్యాబోధన అవస్థల నడుమ సాగుతోంది. మన్యం జిల్లాలోని పలు పాఠశాలలకు సొంత భవనాలు లేక అద్దిళ్లు, రేకుల షెడ్లు పూరి పాకల్లో నడుస్తున్నాయి. అరకొర వసతులతో విద్యార్థులు ఎండావానకు ఇబ్బందులు పడుతున్నారు. గత వైకాపా ప్రభుత్వం నాడు-నేడు పేరిట కొన్ని మంజూరు చేసినా.. మధ్యలో నిలిచిపోయాయి.

మధ్యలో నిలిచాయి..

మక్కువ మండలంలోని 64 ప్రాథమిక పాఠశాలలు, 16 జీపీఎస్‌లు ఉన్నాయి. దబ్బగడ్డ, చిలకమెండంగి, నగుళ్లు, గొడేయవలస గ్రామాల్లో భవనాలు లేవు. కోదుపెద్దవలసలో ఏడేళ్లుగా పూరి గుడిసెల్లోనే నిర్వహిస్తున్నారు. గతంలో భవనం శిథిలం కావడంతో మొదట రేకుల షెడ్ ఏర్పాటు చేశారు. విద్యార్థులు 50 మంది వరకు ఉండడంతో పాక ఏర్పాటు చేశారు. నాడు-నేడు కింద చేపట్టిన పనులు పునాదులతో ఆగిపోయాయి. చిలకమెండంగిలో సామాజిక భవనంలో పాఠాలు బోధిస్తున్నారు. చప్పుబుచ్చింపేట పంచాయతీ మోసూరువలసలో ప్రాథమిక పాఠశాలలో 30మంది చదువుతుండగా, భవనం లేకపోవడంతో నాడు-నేడు కింద రూ.23లక్షలు వచ్చాయి. స్లాబు వరకు మాత్రమే జరిగాయి. మొండి గోడల్లోనే నడుస్తోంది.

వరండాల్లో తరగతులు..

పాచిపెంట మండలంలో 48 జీపీఎస్ పాఠశాల ఉండగా, 13 చోట్ల భవనాలు లేవు. గ్రామస్థుల సాయంతో ఏర్పాటు చేసిన పాకల్లోనే బోధన సాగుతోంది. కటారికోట, వై.గొట్టూరు, బొర్రామామిడిలో అసంపూర్తి భవనాల్లో తరగతులు నిర్వహిస్తున్నారు. తుమరావల్లి, మోదుగ పంచాయతీ మెట్టవలసలో రేకుల షెడ్డే గతి. ★ సాలూరు మండలం నిమ్మలపాడు, బొర్రామామిడివలసలో రేకుల షెడ్లలోనే పాఠశాలల నిర్వహణ. శిఖరాగ్ర గ్రామాల్లో దాదాపు అన్ని చోట్ల అద్దె భవనాలే దిక్కు. కొన్నిచోట్ల వరండాల్లో చేపడుతున్నారు. గంగన్నదొరవలస గ్రామంలో నాలుగేళ్ల క్రితం పాఠశాల భవన నిర్మాణానికి పునాదులు వేసి, వదిలేశారు. ★ సీతంపేట మండలంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఇక్కడ 150 వరకు పాఠశాలలు ఉండగా, 9 వరకు సొంత భవనాలు లేవు. అద్దె ఇళ్లు, పాకల్లోనే నడుస్తున్నాయి. మక్కువ ఎంఈవో శ్యాంసుందర్ మాట్లాడుతూ సొంత భవనాల్లేని పాఠశాలల గురించి ఉన్నతాధికారులకు వివరించామని, నిధులొస్తే పనులు చేస్తామన్నారు.

పదిలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

ఉపాధ్యాయులకు సూచనలిస్తున్న డీఈవో

కొమరాడ, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులకు మెలకువలతో కూడిన బోధన అందించి, పరీక్షలకు సన్నద్ధం చేయాలని డీఈవో బ్రహ్మాజీ ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం కొమరాడ మండలంలోని కోటిపాం, విక్రాంపురం జడ్పీ పాఠశాలలను ఆయన సందర్శించారు. పదిలో శతశాతం ఉత్తీర్ణత సాధించేలా మరింత తర్ఫీదును ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో ఎంఈవో నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారం అందించాలి

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రాథమిక దశ నుంచే విద్యార్థులకు పోషకాహారం అందించాలని డీఆర్డీఏ పీడీ

వంటలు పరిశీలిస్తున్న డీఆర్డీఏ పీడీ సుధారాణి

ఎం.సుధారాణి అన్నారు. శనివారం పుట్టూరు ప్రాథమికోన్నత పాఠశాల, ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు. విద్యార్థుల కోసం వండిన ఆహార పదార్థాలు పరిశీలించారు. అనంతరం ఆరోగ్య కేంద్రం వద్ద మొక్క నాటారు. ఎంపీడీవో సత్యం, ఉప ఎంపీడీవో శర్మ పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

జియ్యమ్మవలస: నిర్వహణ పనుల నిమిత్తం ఆదివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ శంకరరావు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రావాడ రామభద్రపురం ఫీడర్ పరిధిలో సరఫరా నిలిపి వేస్తామన్నారు.

అప్రమత్తత అవసరం

జియ్యమ్మవలస: సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పి.అనీష్ అన్నారు. చినమేరంగిలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు.

స్పందించారు గోడలు కట్టారు

స్పందనకు వందనం

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సాలూరు మండలం దేవుబుచ్చంపేట సమీపంలోని మినీ వంతెన రెయిలింగ్ విరిగిపోవడంపై 'ఈనాడు'లో నవంబరులో 'వాహనాలు గడగడ గుండెల్లో దడదడ' శీర్షికతో వార్త ప్రచురితమైంది. దీనిపై ర.భ. శాఖ అధికారులు స్పందించి, రెయిలింగ్ విరిగిన చోట గోడలు కట్టారు. రహదారి నిర్మాణంలో భాగంగా వంతెనలకు కూడా మరమ్మతులు చేసినట్టు ఆ శాఖ ఏఈ విజయ్‌కుమార్ తెలిపారు.

ప్రాంతీయాసుపత్రి సమస్యల పరిష్కారంపై దృష్టి

సీతంపేట, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంత ప్రజలకు ఎంతో అవసరమైన సీతంపేట ప్రాంతీయాసుపత్రిలో ఖాళీ వైద్య పోస్టులు, సిబ్బంది భర్తీ, ఇతర సమస్యలను మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా కృషి చేస్తానని తెదేపా నియోజకవర్గం ఇన్‌ఛార్జి పడాల భూదేవి అన్నారు. ప్రాంతీయాసుపత్రిని శనివారం ఆమె సందర్శించి, రోగులతో మాట్లాడారు. బార్‌కోడ్ సిస్టం విధానంలో బయోమెడికల్ వ్యర్థాలు సేకరించే తీరును పర్యవేక్షకుడు బి.శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. నాయకులు బి.జయలక్ష్మి, ఎస్.మంగయ్య, ఎం.మోహనరావు, ఎస్.భాస్కరరావు, మనోహర్ పాల్గొన్నారు.

ఆసుపత్రిలో రోగులతో మాట్లాడుతున్న భూదేవి

సాహిత్యంతో సామాజిక చైతన్యం

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: సాహిత్యం సామాజిక చైతన్యం కావాలని, గమనం సమసమాజ నిర్మాణం కావాలని ప్రముఖ కవి గంటేడ గౌరునాయుడు అన్నారు. ప్రభుత్వ డిగ్రీకళాశాలలో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంలో మాట్లాడారు. కళింగాంధ్ర సాహిత్యాన్ని విద్యార్థులకు వివరించేందుకు 'ఎరిక కళింగ సాహిత్య పాఠశాల' కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ప్రముఖ కథకులు ఎం.జగదీష్, ప్రిన్సిపల్ శ్రీవరం, వైస్ ప్రిన్సిపల్ రామయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు. ★ కురుపాం గ్రామీణం: కురుపాంలో హెచ్‌ఎం టి.శంకరరావు ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ★ పాలకొండ గ్రామీణం: ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వోన్నత పాఠశాలలో నిర్వహించారు. హెచ్‌ఎం శ్యాంబాబ్, తెలుగు ఉపాధ్యాయులు డి.నాగభూషణరావు, బి.శంకరరావు పాల్గొన్నారు.

కళింగ సాహిత్య పాఠశాల ప్రచురణలు విడుదల చేస్తున్న కవులు

ఇద్దరికి జైలు.. ఏడుగురికి జరిమానా

సీతంపేట, న్యూస్‌టుడే: డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 9 మందిని పాలకొండ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్లు ఎస్సై అమ్మనరావు తెలిపారు. ఒకరికి అయిదు రోజులు, మరొకరికి ఏడు రోజులు జైలు శిక్ష విధించారు. మరో ఇద్దరికి రూ.10 వేలు చొప్పున, మిగతా అయిదుగురికి ఒక్కొక్కరికి రూ.2,500 చొప్పున జరిమానా విధించారన్నారు. పాలకొండ, గ్రామీణం: మద్యం తాగి వాహనాలు నడిపిన ఇద్దరికి మూడు రోజులు జైలు శిక్ష, మరో 11 మందికి రూ.2500 చొప్పున జరిమానా విధించినట్లు ఎస్సై అప్పన్న తెలిపారు.

కడివెడు నీటికి గంపెడు కష్టాలు

వేసవి ప్రారంభంలోనే పాచిపెంట మండలంలో గిరిశిఖర గ్రామస్థులు తాగునీటికి అవస్థలు ఎదుర్కొంటున్నారు. గుక్కెడు నీటి కోసం మైళ్ల దూరం నడిచి వాగులు, ఊట బావులను ఆశ్రయిస్తున్నారు. పద్మాపురం, ఆజూరు, మూటకూడు, బొర్రామామిడి, గొట్టూరు, తుమరావల్లి, కేరంగి, మెలయకంచూరు, మూటకూడు, తంగలాం పంచాయతీల పరిధిలోని 19 గిరిజన గ్రామాల్లో నీటి ఎద్దడి నెలకొంది. కొండవాగుల నీరు తాగుతుండడంతో రోగాల బారిన పడుతున్నామని వాపోతున్నారు. తాగునీటి కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ రామాంజనేయులు మాట్లాడుతూ ఊట బావులు శుద్ధి చేసి తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామన్నారు.

– న్యూస్‌టుడే, పాచిపెంట

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి ... కలెక్టరేట్ ప్రాంగణం: విజ్ఞానం వికసించాల్సిన విశ్వవిద్యాలయాల్లో మతం పేరుతో విద్వేషాలు సృష్టించడం సరికాదని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సింహాచలం అన్నారు. ఏయూలో ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడిని వ్యతిరేకిస్తూ పార్వతీపురంలో నిరసన చేపట్టారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యదర్శి అనిల్ పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్ర సాధనకు సమష్టి కృషి

ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే విజయ చంద్ర, డీసీహెచ్ఎస్ నాగభూషణరావు తదితరులు

పార్వతీపురం, పట్టణం, న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్ర లక్ష్యం చేరేందుకు అంతా సమష్టిగా కృషి చేయాలని జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. కార్యాలయ పరిపాలనాధికారి చిన్నారావు, విభాగాల పర్యవేక్షకులు శ్రీరామ్మూర్తి, జయలక్ష్మి పాల్గొన్నారు. పంచాయతీ రాజ్ ఇంజినీరింగు కార్యాలయం వద్ద డీఈఈలు సన్యాసిరావు, తవిటిరాజు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. ★ జిల్లా ఆసుపత్రి వద్ద ఎమ్మెల్యే విజయ చంద్ర సూపరింటెండెంట్ నాగశివజ్యోతి, డీసీహెచ్ఎస్ నాగభూషణరావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మణరావు, కమిషనర్ పావనితో కలిసి స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ★ **సాలూరు:** పట్టణంలో కమిషనర్ రత్నకుమార్ అవగాహన కల్పించారు. కార్మికులు ర్యాలీ, మానవహారం చేపట్టారు. **కొమరాడ, జియ్యమ్మవలస:** కొమరాడలో డీఎంహెచ్‌వో భాస్కరరావు, వైద్యాధికారిణి శిరీషా, జియ్యమ్మవలసలో ఎంపీడీవో కె.ధర్మారావు పాల్గొన్నారు.

సాలూరు ప్రధాన రహదారిలో పారిశుద్ధ్య కార్మికుల మానవహారం

60 లీటర్ల సారాతో ఒకరి అరెస్టు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పార్వతీపురం సర్కిల్ పరిధిలో నిర్వహించిన దాడుల్లో 60 లీటర్ల సారాతో ఒకరిని అరెస్టు చేసినట్లు ఏఈఎస్ సంతోష్ తెలిపారు. నిందితుడ్ని రిమాండుకు తరలించామని పేర్కొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మల్లేశ్వరరావు

కొమరాడ, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లోని విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కద్రక మల్లేశ్వరరావు అన్నారు. మండలంలోని గిరిజన బాలుర గురుకుల పాఠశాలను సందర్శించి, తాగునీరు, మరుగుదొడ్లు పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పదో తరగతి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలన్నారు. ఏఎంసీ ఉపాధ్యక్షుడు జి.గౌరీ శంకరరావు, ఎంపీటీసీ సభ్యులు వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

చక్రాల కుర్చీల వితరణ

పార్వతీపురం పట్టణం: జిల్లా ఆసుపత్రిలో చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణుడు కోటేశ్వరరావు తన తల్లి మహాలక్ష్మమ్మ జ్ఞాపకార్థం రూ.30 వేల విలువైన 6 వీల్‌ఛైర్‌లు వితరణ చేశారు. శనివారం ఎమ్మెల్యే విజయ చంద్ర, డీసీహెచ్ఎస్ నాగభూషణరావు, ఆసుపత్రి పర్యవేక్షకులు నాగశివజ్యోతి ఆధ్వర్యంలో వాటిని అందజేశారు.

శక్తి యాప్‌పై అవగాహన

పాలకొండ: శక్తియాప్‌పై విద్యార్థులకు శక్తి టీం ఏఎస్సై యూన్సీబాయ్ అవగాహన కల్పించారు. శనివారం మండలంలోని అంపిలి, అన్నవరం గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు యాప్ గురించి వివరించారు. ఇందులో ఉన్న 11 ఫీచర్ల వినియోగాన్ని తెలిపారు. టోల్ ఫ్రీ నంబర్ 112, సైబర్‌క్రైం జరిగితే 1930, డ్రగ్స్ 1972 నంబర్లకు సమాచారం అందించాలన్నారు.

నిత్యావసరాల పంపిణీ

పాలకొండ గ్రామీణం: పాలకొండ పట్టణంలోని సత్యసాయి సేవాసమితి భక్తులు రూ.12,500 విలువైన నిత్యావసర సరకులను 20 మంది నిరాశ్రయులకు పంపిణీ చేశారు.

ఉచిత నేత్ర వైద్యశిబిరం

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: లఖనాపురంలో సర్పంచి డి.తిరుపతిరావు, మాజీ సర్పంచి విజయాంకుశం ఆధ్వర్యంలో శనివారం ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించారు. 98 మందికి పరీక్షలు చేసి, 25 మందికి కంటి శుక్లాలు ఉన్నట్లు గుర్తించినట్లు వైద్యులు భీమశంకరం తెలిపారు.

వైకాపాది మహాపచారం

సాలూరు: శాసనమండలిలో శ్రీవారి చిత్రపటాన్ని వైకాపా నేతలు చెప్పులేసుకుని తీసుకొచ్చి మహాపచారానికి పాల్పడ్డారని తెదేపా పట్టణ అధ్యక్షుడు ఎన్.చిట్టి అన్నారు. దీన్ని ఖండిస్తూ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు. జనసేన అధ్యక్షుడు శివకృష్ణ, తాతాజీ, శ్రీను, కృష్ణ పాల్గొన్నారు.

ఏసీడీపీవోగా పదోన్నతి

సీతంపేట: సీతంపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు ఏసీడీపీవోగా లింగాల శాంతికుమారి శనివారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. మారేడుమిల్లి సీడీపీవోగా చేస్తున్న ఆమె బదిలీపై ఇక్కడికి వచ్చారు.

కార్మికులు ఐక్యంగా పోరాడాలి

కలెక్టరేట్ ప్రాంగణం: కార్మికులు ఐక్యంగా పోరాడాలని సీపీఎం జిల్లా నాయకులు రమణ, వెంకటరమణ అన్నారు. రెడ్‌బుక్ డే సందర్భంగా సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం వాణిజ్య ఒప్పందాలపై పార్లమెంట్‌లో చెప్పకపోవడం అన్యాయమన్నారు.

ప్రధానోపాధ్యాయుడికి సత్కారం

సీతానగరం: గాదెలవలస ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎం.శంకరరావును ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ప్రతినిధులు సత్కరించారు. ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ చేస్తున్న ఆయన సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులు ప్రసాదరావు, శ్రీనివాసరావు, ఈశ్వరరావు, రామారావు పాల్గొన్నారు.

డిమాండ్లు పరిష్కరించాలి

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: వ్యవసాయరంగ అభివృద్ధి కోసం నిరంతరం సేవలందిస్తున్న పీఏసీఎస్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కుమార్ అన్నారు. ఉద్యోగుల చేపడుతున్న నిరాహార దీక్షకు మద్దతు తెలిపారు. జీవో నంబరు 36 అమలు, పెండింగ్‌లో ఉన్న మధ్యంతర భృతి ఇవ్వాలని కోరారు.

సులువుగా కేసుల పరిష్కారం

మాట్లాడుతున్న న్యాయసేవా కమిటీ సభ్యులు

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: న్యాయసేవా కమిటీల ద్వారా సులువుగా కేసులు పరిష్కారం చేసుకోవచ్చని లోక్ అదాలత్ సభ్యులు, సీనియర్ న్యాయవాది టి.జోగారావు అన్నారు. గరుగుబిల్లిలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. భూతగాదాలు సమాజంలోని శాంతి భద్రతలపై ప్రభావం చూపుతాయని, చట్టపరమైన రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని తెలిపారు. తహసీల్దారు పి.బాల, ఎంపీడీవో జి.పైడితల్లి, న్యాయవాదులు పి.మోహన్ మురళీ కుమార్, వెంకటరావు, పరసయ్య, రమణ, లక్ష్మీ పాల్గొన్నారు.

ఎస్ఆర్పీగా దుర్గారావు

సీతంపేట, న్యూస్‌టుడే: స్టేట్ రిసోర్సు పర్సన్(ఎస్ఆర్పీ)గా ఎంపికైన ఉపాధ్యాయుడు ఎ.దుర్గారావును శనివారం సీతంపేట ఐటీడీఏ సీఎంవో సీహెచ్ చిరంజీవులు, ఉద్యోగులు సత్కరించారు. ఫిన్‌ల్యాండ్, సింగపూర్, లండన్, స్విట్జర్లాండ్, జపాన్ పర్యటనకు గాను విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, కమిషనర్ విజయరామరాజు ఆయన్ను ఎంపిక చేశారన్నారు. వచ్చే నెల 18 నుంచి జూన్ 5 వరకు విదేశాల పర్యటనకు వెళ్తారన్నారు. క్లస్టర్ కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయుడు సుకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చూస్తాం

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: రానున్న వేసవిలో డివిజన్ పరిధిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నామని డివిజనల్ పంచాయతీ అభివృద్ధి అధికారి రమేష్‌రామన్ తెలిపారు. శనివారం ఎంపీడీవో సత్యంతో కలిసి గోచెక్క పంచాయతీలో తాగునీటి వనరులను పరిశీలించారు. క్రాస్ ప్రోగ్రాంలో భాగంగా పాడైన చేతి పంపులు బాగు చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు మండలంలో 21 పంచాయతీల్లో 90 చేతిపంపులు బాగు చేశామన్నారు. మెకానిక్‌లు శ్రీను, బాబ్జి, రాజేష్‌ను అభినందించారు. ఉప ఎంపీడీవో శర్మ తదితరులు పాల్గొన్నారు.

గోచెక్కలో చేతిపంపు పనులు పరిశీలిస్తున్న డీఎల్‌డీవో రమేష్‌రామన్

త్వరితగతిన పనుల పూర్తి

సీతంపేట, పాలకొండ, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో భాగంగా మెటీరియల్ కాంపొనెంట్ కింద మంజూరైన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని డ్వామా పీడీ రామచంద్రరావు అన్నారు. సీతంపేటలో శనివారం సాయంత్రం వివిధ శాఖల ఇంజినీరింగ్ అధికారులు, ఉపాధి, సచివాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. అందరూ సమన్వయంతో ముందుకు సాగి శతశాతం పూర్తికి పాటుపడాలన్నారు. ఏపీడీ శ్రీహరిరావు, ఏపీవో సాగర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డ్వామా పీడీ రామచంద్రరావు

విద్యుత్తు స్తంభాల ఏర్పాటుకు చేయూలి

గరుగుబిల్లి, న్యూస్‌టుడే: మండలంలో శిథిలావస్థకు చేరుకున్న విద్యుత్తు స్తంభాలను తొలగించి, కొత్తవి ఏర్పాటు చేయాలని ఎంపీపీ రామారావు అన్నారు. శనివారం మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. నాగూరు ఉప కేంద్రం పరిధిలో లో-ఓల్టేజ్ సమస్యపై సర్పంచి కె.రవీంద్ర, వల్లరిగుడబలో తాగునీటి ఇబ్బందిపై సర్పంచి గోవిందనాయుడు వివరించారు. ఈ ఏడాది బ్యాంకు లింకేజీ రుణాలు రూ.38కోట్లు మహిళా సంఘాలకు అందజేశామని వెలుగు ఏపీఎం పి.అప్పలనాయుడు అన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.50కోట్లు లక్ష్యం పెట్టుకున్నట్లు చెప్పారు. ఎంపీడీవో పైడితల్లి, ఉప ఎంపీపీ లక్ష్మి, ఈవోపీఆర్‌డీ గోపాలరావు ఉన్నారు.

అక్రమ రవాణాకు అడ్డుకట్ట.. సాలూరు: మత్తు పదార్థాల అక్రమ రవాణాపై పోలీసు శాఖతో పాటు ఆర్టీసీ ఉద్యోగులు నిరంతర నిఘాతో అడ్డుకోవాలని సీఐ అప్పలనాయుడు అన్నారు. ఆర్టీసీ చోదకులు, కండక్టర్లు, ప్రయాణికులకు అవగాహన కల్పించారు.

వేసవిలో పటిష్ఠ చర్యలు

పాలకొండ గ్రామీణం, పాలకొండ, న్యూస్‌టుడే: వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఎంపీపీ బొమ్మాళి భాను పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం నిర్వహించారు. నీటి ఎద్దడి లేకుండా చేతి పంపులు వినియోగంలోనికి తీసుకురావాలన్నారు. వైద్య సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. వాటపాగు గ్రామాన్ని ముస్తాబు కార్యక్రమానికి ఎంపిక చేశామన్నారు. ఉపాధ్యక్షులు సూర్యప్రకాశ్, అనిల్, ప్రత్యేక ఆహ్వానితులు కె.అప్పలనాయుడు, శ్రీధర్, ఎంపీడీవో రంగారావు, తహసీల్దారు రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ భాను



(c) eenadu

అనుమతులు వచ్చేవరకు కొండమొదలు వెళ్లొద్దు

పెద్దపులి సంచారం నేపథ్యంలో అప్రమత్తమైన అధికారులు

దేవీపట్నం, న్యూస్‌టుడే: తూర్పుగోదావరి జిల్లాలో పట్టుబడిన పెద్దపులిని ఇటీవల కొండమొదలు అటవీ ప్రాంతంలో (పాపికొండలు అభయారణ్యం) విడిచిపెట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాలైన కొండమొదలు పంచాయతీ పరిధిలోని తాడివాడ, పెద్దగూడెం, మెట్టగూడెం, కొక్కిరగూడెం గిరిజన నిర్వాసితులు ఖాళీ చేసిన పాత గ్రామాలకు జీడిమామిడి పిక్కల కోసం వెళ్లొద్దని రెవెన్యూ అధికారులు సూచించారు. శనివారం కొండమొదలు ఆర్‌అండ్‌ఆర్ పునరావాస కాలనీలో ఆర్ఐ భూలక్ష్మి, వీఆర్వో విగ్నేశ్ ఆధ్వర్యంలో నిర్వాసిత రైతులకు అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు.

కింటుకూరులో బేస్‌క్యాంప్ ఏర్పాటు..

రెవెన్యూ అధికారులతో పాటు అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ఇప్పటికే పాపికొండల అభయారణ్యంలోకి ఎవరూ వెళ్లకుండా అటవీశాఖ అధికారులు కింటుకూరు వద్ద బేస్ క్యాంప్ సైతం ఏర్పాటుచేశారు. నిత్యం ఆ ప్రాంతంలో అటవీశాఖ అధికారులు బృందాలుగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. పెద్దపులి కదలికలను గమనించేందుకు రేడియా కాలర్ ఏర్పాటు చేశారు. దీనిపై దేవీపట్నం తహసీల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ పెద్దపులిని విడిచిపెట్టిన ప్రాంతంలో సంచరించే రైతులు పై అధికారుల నుంచి అనుమతులు వచ్చే వరకూ ఎవరూ అటువైపు వెళ్లరాదని సూచించారు.

ప్రతిభకు ప్రోత్సాహం

'ఈనాడు ఈటీవీ' ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు శనివారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని ఎఫ్‌డీసీ సెమినార్ హాలులో నిర్వహించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పలు పాఠశాలలకు చెందిన 7 నుంచి 10వ తరగతి చదువుతున్న 76 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా డీఎస్ఈవో వాసుదేవరావు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు హాజరై విజేతలకు బహుమతులు అందించారు.
– న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం

విజేతలతో డీఎస్ఈవో వాసుదేవరావు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు, 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం

దారి వేద్దాం.. మట్టి తరలించేద్దాం

దేవీపట్నం, న్యూస్‌టుడే: మన్యంలోని మట్టి రవాణాకు దళారులు అంతా సిద్ధం చేస్తున్నారు. దేవీపట్నం మండలం చిన భీంపల్లి సమీపంలో ఎర్రమట్టిని బయటకు తరలించడానికి గ్రావెల్‌తో రోడ్డును వేశారు. అంతేకాదు ఏకంగా ముసురుమిల్లి ప్రాజెక్టు కాలువపై మట్టిని వేసి

ఎర్ర మట్టి రవాణాకు వేసిన రోడ్డు

రవాణా చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ముసురుమిల్లి ప్రాజెక్టు నుంచి పంట భూములకు సాగు నీరు వెళ్లే కాలువలపై ఇలా చేయడంతో సాగునీటి రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే దేవీపట్నం మండలంలోని ఎర్రమట్టి భూములు మైదాన ప్రాంతాలకు దగ్గరగా ఉండటంతో మైదాన ప్రాంతాల్లో ఎర్రమట్టిని తరలించే దళారుల కన్ను మన్యంపై పడింది. దీంతో ఎర్రమట్టి రవాణా బయటకు రావడంతో రెవెన్యూ అధికారుల దృష్టికి వెళ్లింది. అధికారులు దృష్టిసారించడంతో ప్రస్తుతం ఆ పనులు నిలిచాయి.

48 గంటల్లో జాబ్‌కార్డు

మీ కోసం

రాజవొమ్మంగి: కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఉపాధి హామీ పథకంలో పలు మార్పులు, చేర్పులు చేసింది. పథకం పేరును వికసిత్ భారత్-గ్యారెంటీ ఫర్ గ్రామీణ్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (వీబీ-జీ-రామ్-జీ)గా మారుస్తూ పని దినాలను 125 రోజులకు పెంచింది. ఇకపై సమయానికి వేతన చెల్లింపులు చేసేలా, ఆలస్యానికి పరిహారం అందించేలా భరోసానిస్తూ పథకాన్ని రూపొందించింది. కొత్తగా జాబ్ కార్డు కావాలనుకునే వారికి జారీ సులభతరం చేసింది. దరఖాస్తు చేసిన 48 గంటల్లోనే జారీ చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. మరో వైపు అక్రమాలను అడ్డుకట్ట వేసేందుకు ఈకేవైసీని అమల్లోకి తెచ్చింది. ★ రెండు మూడు చోట్ల పేర్లు నమోదు చేసుకోవడం, ఒకరికి బదులు మరొకరు పనులు చేయడం, పనులకు రాని వారి పేర్లపై మస్తర్లు వేయడం వంటి అక్రమాలకు సాంకేతిక పరిజ్ఞానంతో అడ్డుకట్ట వేసేలా చర్యలు తీసుకోనున్నారు. ★ ఆధార్ కార్డుతో నేరుగా ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడిని సంప్రదిస్తే ఈ-కేవైసీ పూర్తి చేసి దరఖాస్తు చేస్తారు. ఉన్నతాధికారులు పరిశీలించి కార్డును జారీ చేస్తారు.

వేసవిలో అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండండి

రంపచోడవరం, న్యూస్‌టుడే: ప్రస్తుత వేసవిలో అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రాంతీయ అగ్నిమాపక అధికారి డి.నిరంజన్‌రెడ్డి సిబ్బందిని ఆదేశించారు. శనివారం రంపచోడవరం అగ్నిమాపక కేంద్రాన్ని ఆయన సందర్శించారు. అనంతరం రంపచోడవరం, చింతూరు కేంద్రాల్లో నూతనంగా నిర్మిస్తున్న అగ్నిమాపక కేంద్రాలను పరిశీలించి.. గుత్తేదారులకు పలు సూచనలు చేశారు. నిర్మాణంలో ఉన్న స్టేషన్ల వద్ద నీటి సదుపాయం ఉండేందుకు మోటార్లు, పంపులను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా విపత్తు స్పందన మరియు అగ్నిమాపక అధికారి బి.లక్ష్మణస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

రంపచోడవరంలో నిర్మాణ పనులను పరిశీలిస్తున్న నిరంజన్‌రెడ్డి

మాతృభాషతోనూ ఉన్నత ఉద్యోగాలు

బొమ్మూరు: మాతృభాషలో చదివినవారూ ఉన్నతమైన ఉద్యోగాల్లో స్థిరపడతారని అంతర్యామి ప్రాజెక్టు వ్యవస్థాపకుడు వి.వి.ఎస్.ఎన్.మూర్తి పేర్కొన్నారు. బొమ్మూరులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా తెలుగు నుడి సభ నిర్వహించారు. దీనికి వీసీ డి.మునిరత్నం నాయుడు అధ్యక్షత వహించారు. మూర్తి మాట్లాడుతూ ఎల్‌కేజీ నుంచి డిగ్రీ, ఇంజినీరింగ్ వరకు రూ.లక్షలు వెచ్చించి చదువుతున్నారన్నారు. తెలుగులో కంటెంట్ రైటింగ్, అనువాదం, తెలుగు లాంగ్వేజ్ ట్రైనర్ తదితర కోర్సులతో రూ.25 వేలు నుంచి రూ.లక్షల్లో జీతాలు తీసుకున్నవారు ఉన్నారన్నారు. వీసీ మాట్లాడుతూ మాతృభాషతో జ్ఞానం, విద్య, జీవన విలువలు తెలుస్తాయన్నారు. రానున్న రోజుల్లో యూనివర్సిటీలో 56 కోర్సులు, 32 విభాగాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు.

సెలవులో ఐటీడీఏ జేసీ స్మరణ్‌రాజ్

రంపచోడవరం, న్యూస్‌టుడే: రంపచోడవరం ఐటీడీఏ పీవో, జాయింట్ కలెక్టర్ స్మరణ్‌రాజ్ వివాహం నిమిత్తం మార్చి 9వరకు సెలవు పెట్టారు. దీంతో సబ్‌కలెక్టర్ శుభం నొక్వాల్‌కు ఇన్‌ఛార్జ్ పీవోతో పాటు ఇన్‌ఛార్జ్ జేసీగా బాధ్యతలను అప్పగించారు. ఈయన శనివారం విధుల్లో చేరారు.

తగ్గిన జాఫ్రా ధరలు.. ఆందోళనలో రైతులు

రంపచోడవరం: అంతర్జాతీయ వాణిజ్య పరిణామాల ప్రభావంతో జాఫ్రా విత్తనాల గింజల ధరలు గణనీయంగా తగ్గాయి. దిగుమతి, ఎగుమతి విధానాలలో వచ్చిన మార్పులు, సరఫరా పెరుగుదలతో పాటు డిమాండ్ తగ్గడంతో ధరలు తగ్గాయని వ్యాపారులు తెలిపారు. మారేడుమిల్లి మండలంలో గత కొన్నేళ్లగా జాఫ్రా సాగును గిరిజనులు అధికంగా సాగు చేస్తున్నారు. అయితే మార్కెట్లో జాఫ్రా గింజలకు గత కొన్ని నెలలుగా ఉన్న ధరలు ఇటీవల ఒక్కసారిగా తగ్గిపోయాయి. ఇటీవల మార్కెట్‌లో జాఫ్రా గింజల ధర కిలో రూ.310ల నుంచి రూ.280లకు తగ్గిపోవడంతో గిరిజన రైతులు ఆందోళన చెందుతున్నారు. జాఫ్రా గింజలను ఎక్కువగా ఆహార పదార్థాలు, సహజ రంగుల తయారీ పరిశ్రమలలో వినియోగిస్తుంటారు. ప్రస్తుతం వీటి వినియోగం తగ్గడంతో ధరలు పడిపోయాయి.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

తునికాకు టెండర్లకు కుదరని ముహూర్తం

చింతూరు, న్యూస్‌టుడే: అనాదిగా మన్యంలో గిరిజనులకు రెండో పంటగా, ఆర్థికవృద్ధికి ఊతమిస్తున్న తునికాకు టెండర్ల ప్రక్రియకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయకపోవడంతో సమయం మించిపోతున్నా సేకరణ పనులు ప్రారంభం కాలేదు. దీంతో గిరిజనులకు ఆదాయం చేకూరడమే కాకుండా, ప్రభుత్వానికి రాయల్టీ రూపంలో రూ.కోట్లు సమకూరుతుంది. ప్రస్తుతం ఈరెండింటికి గండి పడింది. ఈ ప్రక్రియపై ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోకపోవడంతో తునికాకు పండించిన రైతులు నష్టపోతున్నారు. ఏటా నవంబర్ నెలలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసుకుని, ఫిబ్రవరిలో తునికాకు సేకరణకు ముందు నిర్వహించాల్సిన ప్రూనింగ్ పనులకు నేటికి ముహూర్తం కుదరలేదు.

మంచి డిమాండ్..

చింతూరు డివిజన్‌లో తునికాకు మంచి డిమాండ్ ఉంది. ఎందుకంటే ఇక్కడి తునికాకు బీడీల తయారీలో నాణ్యతగా ఉండటమే కారణం. ప్రధానంగా వీటికి తెలంగాణాలోని గుత్తేదారులు టెండర్లు వేస్తారు. తునికాకు సేకరణ నిర్వహించి, ఇక్కడ సేకరించిన దానిని బీడీ తయారీ కేంద్రాలకు సరఫరా చేస్తారు. ఉమ్మడి ఏపీలో భద్రాచలం సౌత్ డివిజన్‌లో ఉన్నప్పుడు ఈ టెండర్లకు గుత్తేదారులు అధిక సంఖ్యలో పాల్గొని స్టాండర్డు బ్యాగ్ కోసం ప్రభుత్వానికి అధికంగా రాయల్టీ లభించేది. ఈ టెండర్ల ద్వారా ప్రభుత్వానికి దాదాపుగా రూ.నాలుగైదు కోట్లు ఆదాయం సమకూరుతుంది.

మన్యంలో తునికాకు సేకరిస్తున్న గిరిజనులు

చింతూరు డివిజన్‌లో ఇలా..

చింతూరు అటవీ డివిజన్‌లోని తొమ్మిది యూనిట్లలో ప్రతి ఏటా దాదాపుగా 12,500 స్టాండర్డు బ్యాగుల తునికాకు సేకరణ లక్ష్యం

యూనిట్	స్టాండర్డు బ్యాగుల లక్ష్యం	గత ఏడాది సేకరించిన బ్యాగులు
నెల్లిపాక	1200	488.156
మాధవరావుపేట	1500	1141.815
ఏడుగురాళ్ళపల్లి	3500	2478.262
కూనవరం	1400	833.787
మురుమూరు	500	952.726
వరరామచంద్రపురం	700	534.013
చింతూరు	1500	1640.572
కుందులూరు	1000	645.900
లక్కవరం	1200	837.847

కాగా గత ఏడాది 9553 స్టాండర్డు బ్యాగులు సేకరించింది. దీంతో గిరిజనులకు ఒక్కో కుటుంబానికి రూ.వేలల్లో ఆదాయం చేకూరింది.

మహిళల ఆర్థికాభివృద్ధికి సహకారం

రంపచోడవరం: పోలవరం జిల్లాలోని మహిళలు పాడి పరిశ్రమల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు సబ్సిడీపై పాడి గేదెలు పంపిణీ చేస్తామని రంపచోడవరం ఇన్‌ఛార్జ్ ఐటీడీఏ పీవో, జేసీ శుభం నొక్వాల్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక ఐటీడీఏలో మాట్లాడుతూ జిల్లాలోని గంగవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాల్లో 180 మంది మహిళలకు రూ.3.60 కోట్ల వ్యయంతో ఒక్కొక్క మహిళ లబ్ధిదారునికి రెండు పాడి గేదెలు చొప్పున 90శాతం సబ్సిడీపై నిధులు మంజూరు చేస్తామన్నారు. మూడు నెలల పాటు గేదెలకు పశుగ్రాసం ఏర్పాటు చేస్తామన్నారు. ఒక్కో గోకులం షెడ్డుకు రూ.22లక్షలు ఖర్చుచేస్తామన్నారు. గంగవరం మండలంలో ఏడు, అడ్డతీగలలో ఐదు, రాజవొమ్మంగిలో ఆరు షెడ్ల చొప్పున మొత్తం 18గోకులం షెడ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో నిర్మిస్తామన్నారు. తీసుకొన్న గేదెలకు బీమా, మూడు నెలల పాటు పశుగ్రాసం, షెడ్లలో ఏవిధంగా పెంచుతున్నదీ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఐటీడీఏ ఏపీవో డీఎన్‌వీ రమణ, వెటర్నరీ డీడీ షరీఫ్‌లను ఆదేశించారు.

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జ్ జేసీ శుభం నొక్వాల్

మెనూ ప్రకారం భోజనం పెట్టకపోతే చర్యలు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం పెట్టాలని లేనిచో చర్యలు తప్పవని రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి హెచ్చరించారు. శనివారం గుర్తేడు మండలంలో విస్తృత పర్యటన చేశారు. ముందుగా అల్లూరి జిల్లా సరిహద్దు ప్రాంతమైన గూడెంకొత్తవీధి మండలం దారకొండలో దారాలమ్మతల్లి ఆలయాన్ని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం గుర్తేడు, ఇర్లవాడ, బొడ్లంక గ్రామాల్లో ఉన్న ఆశ్రమ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు వండిన ఆహారపదార్థాలను పరిశీలించారు. ఇర్లవాడలో డైనింగ్ హాలు, నీటికొళాయిలు, డ్రెయినేజీ, బాత్‌రూమ్‌లు శిథిలమవడాన్ని పరిశీలించి వెంటనే వీటిపై చర్యలు తీసుకోవాలని బొజ్జిరెడ్డి ఆదేశించారు. గుర్తేడులో పీహెచ్‌సీని సందర్శించి రోగులు, గర్భిణులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. గుమ్మిరేవులలో సచివాలయాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకొన్నారు. గుర్తేడు తెదేపా యూనిట్ ఇన్‌ఛార్జి శివశంకర్‌రెడ్డి, జనసేన పార్టీ అధ్యక్షుడు చిరంజీవి, భాజపా అధ్యక్షుడు విజయకుమార్, మండల జేఏసీ అధ్యక్షుడు రమణారెడ్డి, శుభకృష్ణ పాల్గొన్నారు.

ఆహారపదార్థాలను పరిశీలిస్తున్న ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డి

గంజాయి రవాణా చేసే వారిపై నిఘా పెంచాలి

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: గంజాయి వినియోగం, రవాణా చేసే వారిపై నిఘా పెంచాలని రంపచోడవరం డీఎస్పీ జీ.ఎస్.ప్రశాంత్ సిబ్బందిని ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా స్థానిక పోలీస్‌స్టేషన్‌ను శనివారం సందర్శించి దస్త్రాలను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. మహిళా ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని, వారికి రక్షణగా నిలవాలన్నారు. మహిళా పోలీసులను ఆదేశించారు. హైవేపై వాహనచోదకులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. నిబంధనలు పాటించకపోవడంతో రంపచోడవరం నుంచి రాజవొమ్మంగి మండలం వరకు 516-ఈ జాతీయ రహదారి నిర్మాణం చేపట్టిన తర్వాత రోడ్డు ప్రమాదాలు పెరిగాయన్నారు. ప్రమాదాల నివారణకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు తీసుకుంటామన్నారు. సోమవారం నుంచి జరిగే ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద మాస్‌కాపీయింగ్ జరగకుండా తగు చర్యలు చేపట్టామన్నారు. సీఐ గౌరీ శంకర్, ఎస్సై శివకుమార్, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

మహిళా పోలీసులకు సూచనలు చేస్తున్న డీఎస్పీ జీ.ఎస్.ప్రశాంత్

పుష్పశోభితం.. పురుషోత్తముడి రూపం

కోనసీమ జిల్లాలోని వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయానికి శనివారం భక్తులు తరలివచ్చారు. ఏడువారాల ప్రదక్షిణాలు చేసేవారితో పరిసరాలు కిక్కిరిసిపోయాయి. వేకువజామున 3 గంటలకు సుప్రభాత సేవ, తొలిహారతి అనంతరం దర్శనాలు ప్రారంభించారు. 50 వేలమందికి పైగా భక్తులు దర్శించుకున్నట్లు అంచనా. ఆలయ కమిటీ ఛైర్మన్ వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ చక్రధరరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు. – న్యూస్‌టుడే, ఆత్రేయపురం

ఒత్తిడిని ఓడించు.. విజయమే తలవంచు

ఇంటర్ పరీక్షల వేళ జాగ్రత్తలు అవసరం

పామర్రు, న్యూస్‌టుడే: విద్యార్థుల భవితను మలుపు తిప్పే ఇంటర్ పరీక్షలు ఈ నెల 23 నుంచి ప్రారంభం కానున్నాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రథమ సంవత్సరం 57,582 మంది, ద్వితీయ సంవత్సరంలో 54,216 మంది పరీక్షలు రాయనున్నారు. 150 కేంద్రాలు ఏర్పాటుచేశారు. ఇప్పటికే పూర్తిచేసిన సిలబస్‌ను పునశ్చరణ చేస్తూ, పరీక్షలు విజయవంతంగా రాసేలా విద్యార్థులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అండగా నిలుస్తున్నారు. పరీక్షల ముందు ఆందోళనకు గురవకుండా.. ప్రశాంతంగా ఉండాలని సూచిస్తున్నారు.

పరీక్షలకు హాజరయ్యేవారు ఇలా..

జిల్లా	ప్రథమ	ద్వితీయ సంవత్సరం	పరీక్ష కేంద్రాలు
తూర్పుగోదావరి	22442	20596	52
కాకినాడ	22009	20864	58
కోనసీమ	13131	12756	40
పోలవరం	2619	2336	10

అరగంట ముందే చేరుకోవాలి

ఇంటర్ పరీక్షల్లో నిమిషం ఆలస్యమైనా అనుమతించరు. కేంద్రానికి అరగంట ముందే చేరుకునేలా విద్యార్థులు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలి.

అన్నింటికీ సిద్ధమై

పరీక్ష రాయడానికి అన్ని విధాలా సిద్ధం కావాలి. అన్ని వస్తువులను ముందుగానే అమర్చుకోవాలి. ఒక్కో పరీక్షకు ఒక్కో పరికరం అవసరం. హాల్‌టికెట్, పెన్నులు, పెన్సిళ్లు, ఐడీకార్డు తప్పనిసరిగా ఉండాలి.

పునశ్చరణ చేసుకోండి

ఇప్పటివరకు చదివిన అంశాలను పునశ్చరణ చేసుకోండి. పరీక్ష ముందు రోజు కొత్త చాప్టర్లు, చదవని సిలబస్ జోలికి వెళ్లకపోవడమే మంచిది. ఇవి గందరగోళాన్ని రేపుతాయి. ఏడాది పాటు చదివిన పాఠ్యాంశాలను ఓసారి నెమరువేసుకోవాలి.

నిద్ర కీలకమే

చాలా మంది పరీక్షల సమయంలో చేసే ముఖ్య పొరపాటు ఇదే. చదవాలని ఎక్కువ సేపు రాత్రిళ్లు మేల్కొని ఉంటారు. ఉదయం ఉరుకులు, పరుగులతో కేంద్రానికి చేరుకుంటారు. ముందు రోజు రాత్రి సరిగా నిద్ర లేకపోతే ఎంత సులభమైన ప్రశ్నకైనా జవాబు రాయలేకపోయే ప్రమాదం ఉంటుంది.

జంక్‌ఫుడ్ జోలికి వెళ్లొద్దు

ఎట్టిపరిస్థితుల్లోనూ జంక్‌ఫుడ్ తినొద్దు. కొన్నిసార్లు ఇది పొట్టను పాడుచేస్తుంది. ఈ కారణంగా పరీక్షలు సరిగా రాయలేరు. నూనెలు, మసాలా ఆహారానికి దూరంగా ఉండాలి.

భయం వదిలేయండి

భయపడితే ఏమీ సాధించలేరన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. భయం చిక్కుల్లో పడేస్తుంది. పట్టుదల, కార్యదీక్షతో పరీక్షలు రాసి నూరుశాతం ఫలితం వచ్చేలా ప్రయత్నించండి. ఒకవేళ సాధ్యపడకపోయినా అధైర్యం వద్దు. మార్కులు, ర్యాంకులే చదువుకు పూర్తి కొలమానం కాదు. మీపై మీరు నమ్మకాన్ని కోల్పోవద్దు. ఏ విషయానికి ఒత్తిడికి గురికావద్దు. - **వానపల్లి వరప్రసాద్, సైకాలజిస్టు, కాకినాడ**

సందడే సందడి

కోనసీమ జిల్లాలోని ఓడలరేవు బీవీసీ ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న యువత గళ ముగింపు ఉత్సవాలకు శనివారం సినీ తార, నిర్మాత కొణిదెల నిహారిక, మ్యాడ్ సినిమా హీరో సంగీత్ శోభన్ హాజరయ్యారు. సినీ గాయకులతో సంగీత విభావరి నిర్వహించారు.
-న్యూస్‌టుడే, అల్లవరం

పుష్కర కార్యాచరణ ప్రణాళిక సమర్పించండి

అధికారులకు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ఆదేశాలు

కలెక్టరేట్(రాజమహేంద్రవరం): వారం రోజుల్లో పుష్కర కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలంటూ కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. శనివారం రాజమహేంద్రవరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంబంధిత అధికారులతో కీలక సమావేశం నిర్వహించారు. పార్కింగ్, పుష్కరనగర్‌కు అనువైన స్థలాలను గుర్తించి వారం రోజుల్లోగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రూపంలో కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలని సూచించారు. నగరపాలక సంస్థ, మున్సిపల్ కమిషనర్లు, రాజమహేంద్రవరం, కొవ్వూరు ఆర్డీవోలు ట్రాఫిక్ డీఎస్పీలు, ఆయా శాఖల అధికారులు ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలన్నారు. ఎస్పీ డి.నరసింహకిషోర్, జేసీ వై.మేఘాస్వరూప్, నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్‌మీనా వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్న సమావేశంలో ఆమె సూచనలు చేశారు. అవి ఏంటంటే.. ● పుష్కర యాత్రికుల రాకపోకల దృష్ట్యా ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు, ఇతర వాహనాలకు తగిన పార్కింగ్ స్థలాలు క్షేత్రస్థాయిలో గుర్తించాలి. ● ఆయా ప్రదేశాల్లో ఎన్ని వాహనాలు నిలిపేందుకు అవకాశం ఉంటుందో కచ్చితంగా లెక్కించాలి. ● రాజమహేంద్రవరం, కొవ్వూరు పరిసర ప్రాంతాల జాతీయ రహదారుల టోల్‌ప్లాజా డేటా సేకరణ ద్వారా బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాల సంఖ్య విశ్లేషణ చేయాలి. ● గూగుల్ మ్యాప్‌లో సూచించిన సమస్యాత్మక ప్రాంతాలపై దృష్టి సారించాలి. ● గత పుష్కరాల అనుభవాలను విశ్లేషిస్తూ భద్రత, రవాణా, రద్దీ నియంత్రణపై సమగ్ర వ్యూహరచన చేయాలి.

మాట్లాడుతున్న కలెక్టర్ కీర్తి చేకూరి

పాడి పరిశ్రమాభివృద్ధి.. ఏదీ గిరిజన రైతులకు లబ్ధి?

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: గిరిజనులకు వివిధ రంగాల్లో ప్రోత్సాహాన్ని అందించడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నప్పటికీ, సంబంధిత ప్రభుత్వ శాఖల ఉదాసీన వైఖరితో ఆయా పథకాలు ముందుకు సాగడం లేదు. పథకాల అమలులో క్షేత్రస్థాయిలో సరైన పర్యవేక్షణ లేకపోవడంతో పాటు, పనులను పూర్తి చేసినప్పటికీ, సకాలంలో బిల్లులు చెల్లించక పోవడంతో గిరిజన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

23 యూనిట్లకు మూడింటికే నిధులు..

మారేడుమిల్లి మండలంలో గిరిజన రైతులకు పాడి పరిశ్రమ, కోళ్లు, మేకల పెంపకానికి అవసరమైన షెడ్డుల కోసం ఆయా గ్రామాల్లో మినిగోకులాలు నిర్మాణాలను చేపట్టారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలో సుమారు 23 యూనిట్లు మంజూరు చేశారు. వాటిలో 15 మినీ గోశాలలు పూర్తికాగా, ఐదు పౌల్ట్రీ ఫారమ్‌లు, మూడు మేకల షెడ్డులు నిర్మాణంలో ఉన్నాయి. కాని ఇందులో ఇప్పటివరకు మూడు యూనిట్లకు మాత్రమే నిధులు మంజూరయ్యాయని.. మిగిలిన వాటికి నిధులు రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ నాయకుల ప్రలోభాలు, వారితో సంబంధాలు ఉన్నవారికే నిధులు విడుదల చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

సంవత్సరం నుంచి ఎదురుచూపులే..

గత సంవత్సరం ఫిబ్రవరిలోనే వీటిని మంజూరు చేశారు. వీటిలో గోశాలల కోసం కొన్ని యూనిట్లకు రూ.2,30,000, 1,85,000, 1,15,000లు చొప్పున మంజూరు చేశారు. పౌల్ట్రీ ఫారమ్ షెడ్డుల నిర్మాణం కోసం రూ.87,000లు, మేకల షెడ్డుల నిర్మాణం కోసం రూ.1,30,000లు చొప్పున మంజూరు చేశారు. ఈ క్రమంలో ఆయా లబ్ధిదారులు పనులను ప్రారంభించి, చాలా మంది షెడ్డుల నిర్మాణాలను పూర్తి చేశారు. ఆయా లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో మాత్రం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీనిపై ఉపాధిహామీ పథకం ఏపీవో మణికుమారి మాట్లాడుతూ అన్నింటికి బిల్లులు పంపించడం జరిగిందని, త్వరలోనే మంజూరు అవుతాయని వెల్లడించారు.

జీఎంవలసలో నిర్మాణం పూర్తయినా బిల్లులు కాని గోశాల

చర్యలు చేపడతాం

మారేడుమిల్లి మండలంలో ఉపాధిహామీ పథకంలో భాగంగా మంజూరు చేసిన గోశాలల బిల్లుల సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, గిరిజన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూస్తాం. – శ్రీనివాసవిశ్వనాథ్, ఏపీడీ, డ్వామా, రంపచోడవరం

(c) eenadu

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

RJY, కంబాలచెరువు లలితా జ్యువెలర్స్ ప్రక్కన రన్నింగ్ రెస్టారెంట్ లీజ్ ఉంది, సిట్టింగ్ సదుపాయంతో అమ్మకం. 9963289389.

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA BONDS BUY & SALE
KAMESH
92 92 15 15 15

ARCHITECT & ENGINEERS

బిల్డింగులకు ప్లాన్లు-ఎస్టిమేట్లు ... G.D.ఎస్. Ex.ఎం... Dept. Rjy, రాజమండ్రి. 9866913553

FINANCIAL SERVICES

ప్రైవేట్లకు ఆంధ్రప్రదేశ్ ... లోన్స్ ... 93989 99669.

ఆన్‌లైన్ లోన్స్ No CIBIL, CIBIL ... 7671885932

ఉద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులు ... Contact: 90002 54511.

INDUSTRY

రైసుమిల్లు అమ్మకం
కాకినాడ జిల్లా, కిర్లంపూడి దగ్గర రాజుపాలెం గ్రామంలో గల 4 ton Capacity రైసుమిల్లు అమ్మకమునకు కలదు.
99517 33334

PROFESSIONAL SERVICES

ASTROLOGY

... 9866913553.

REAL ESTATE

GENERAL

కాకినాడ, మాధవపట్నం ... DTCP ... 240 ... Cell: 96181 45720.

పెద్దాపురం మండలం, ... G+1 ... 3BHK ... 98660 22884

గుండూరుపేటలో, గోరంట్ల ... 8389955545.

పెద్దాపురం ... 450 ... 9550058067

... 9392122526.

కాకినాడ రూరల్ సెంటర్ W/F 480గ॥ ... N/E కార్నర్ 375 ... 9959352789, 9951476599

FLAT FOR SALE

KAKINADA CITY

Kakinada, Sarpavaram, East & West Facing Luxury New Flats for Sale. Very Near to Main Road, Loan available. 97010 01555.

Kakinada Rayudupalem Jn. Opp: Pruthvi Toyota, Nr. Apsp Main Road 3BHK Flats 1319 & 1373 Sft. E&W Total 60Flats Handover by October. 7702484433.

Kakinada Opp: APSP 2Km from SRMT Mall, Brand New 2&3 BHK Flats, 5Acrs Gated Comm. Ready for interiors starts from 48L. Loans Avl. Ph: 7702564433.

Premium Luxury Flats for Sale 2 BHK 42 Lakhs, 3 BHK 55 Lakhs Contact Cell: 98482 66054

ALPHA ENCLAVE

- Deluxe Flats For Sale
- 1472 SFT, 3BHK
- E/F, 100% Vaastu
- Park View
- RERA Registered

Ready to occupy Price 66 lakhs
Durga Vidyut Nagar, Road No.2, Kakinada.
Cell: 91777 32888

స్మార్ట్ సిటీ కాకినాడ, ... 2BHK 501/ 3BHK 651 ... 9247612222

కాకినాడ, శశికాంత్‌నగర్ ... 3BHK, 1100Sft ... Cont: 98664 71586, 99890 32029

... 9989032029, 9640329999

కాకినాడ, ... 2nd ఫ్లోర్ F3 (3BHK), F2 (1BHK) ... 9885514323

RAJAMAHENDRAVARAM CITY

3 BHK (1600 Sft) N/S facing Deluxe flats for sale at Road No.7, Vidhyuth Colony, AVA Road, Rjy. 98481 98565.

★★★ రాజమండ్రిలో 83 గజాలు 2BHK ... 7999/- ... 7499/-. 97044 25384

రాజమండ్రి మోరంపూడి ... W/F, 1100Sft, 2BHK ... 96769 19992

RJY, E/F 1st ఫ్లోర్ 3 B/R ... 83338 79455.

RAJAMAHENDRAVARAM RURAL

READY TO OCCUPY FLATS IN DOWLESWARAM

2BHK - 1040 SFT
3BHK - 1240 SFT
for more details
93461 88997
62810 41205
95424 86687

GENERAL

రాజమండ్రి, పిడింగొయ్య, Near ... 94413 89499, 77025 90027.

2BHK గ్రౌండ్ ఫ్లోర్‌లో 860 sft ... Phone No: 9849147417

HOUSE FOR SALE

KAKINADA CITY

కాకినాడ అశోక్‌నగర్ ... GPT ... 273 ... Cont: 900027 6887

కాకినాడ, అశోక్‌నగర్ ... D.No. 68-6-3/A ... Cont. Cell: 94948 36305.

KKD తూరంగి ... 2BHK ... 9676717778

కాకినాడ రాయుడుపాలెంలో ... 96767 17778.

PITAPURAM

గొల్లప్రోలులో ... NH-216 ... 139 ... Contact: 86866 67007.

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి శంభునగర్‌లో N/E కార్నర్ 345 చ॥గ॥ ... Contact Cell: 99482 98794.

రాజమండ్రి ఆల్కాట్‌గార్డెన్స్, V.L.పురం 80 అ॥ రోడ్ ... ITC ... 280 గజాలలో 2 అంతస్తుల బిల్డింగ్ అమ్మకం. Cont: 9391381336, 90002 76887

రాజమండ్రి ... 1Sqy 40K ... 6303958668

రాజమండ్రి ... 35,000/- ... 77996 42333

RAJAMAHENDRAVARAM RURAL

RJY, ... 380 ... 98492 45886.

RJY, ... 150 ... 9515411588

రామహేంద్రవరం ... 9848633433

GENERAL

KKD, కలెక్టరేట్‌సెంటర్ ... E/F Duplex Building ... 9989801618

రామచంద్రపురం(కోనసీమ జిల్లా), ... 94945 47793.

LAND FOR SALE

PEDDAPURAM

పెద్దాపురం ... 7993399633

RAJAMAHENDRAVARAM RURAL

కడియం మండలం, ... 7702691117

GENERAL

Kakinada Tilak Street Near Cinema Road, Commercial Land 656 Sqft Yards for Sale. Ph: 9840027567.

సూర్యారావుపేట, ... NH-16 ... 97043 22999, 73372 28262.

కాకినాడ దగ్గర ... 9491800990, 9493804768

ప్రత్తిపాడు ... 9248836525

పొలము అమ్మబడును
నెల్లూరు జిల్లా, మనుబోలు మండలం, కాగితాలపూరు గ్రామములో 48 ఎకరాలు ఒకటే బిట్టు పొలము అమ్మబడును. నెల్లూరు నుండి 30 కిలోమీటర్లు, గూడూరు నుంచి 10 కిలోమీటర్లు, కాగితాలపూరు 3 కిలోమీటర్లు దూరంలో పొలము ఉన్నది. ...
96030 83545
77803 43329

PLOT FOR SALE

KAKINADA CITY

308 Sq.yards West facing Commercial site for Sale/Lease at Karanamgari Junction, Kakinada. Cont: 94458 00581, 73933 40994.

కాకినాడ, శాంతినగర్ ఓల్డ్ పోస్టాఫీస్ వీధిలో 666.66 చ.గ. సౌత్‌ఫేసింగ్ Open Site అమ్మకము కలదు. అజ్జరపు హోమ్స్, ✆ 8885551614, 9989188488

కాకినాడ RTO ఆఫీస్ దగ్గరలో శశికాంత్‌నగర్‌లో E/F 230 గ॥ స్థలం, 140 గ॥ N/F స్థలం, మెయిన్‌రోడ్‌కి దగ్గరలో స్థలాలు అమ్మబడును. Cell:8074333848

KAKINADA RURAL

కాకినాడ అచ్చంపేట
6 లైన్ల జంక్షన్‌కు 4 KMలో
కేవలం చ॥గజం
6,999/- లు మాత్రమే.
స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి రిజిస్ట్రేషన్ ఫ్రీ
ఫ్రీ సైట్ విజిట్
6303052488

కాకినాడ, వాకలపూడి, రామకృష్ణానగర్ 4వ వీధిలో వెస్ట్ ఫేసింగ్ 300 చదరపు గజాల స్థలం అమ్మకమునకు కలదు. Cont: 88861 97111, (నో మీడియేటర్స్).

కాకినాడ-అచ్చంపేట 6-లైన్ల జంక్షన్‌కు 4 Kmలో కేవలం చ॥గజం 6999/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి రిజిస్ట్రేషన్ ఫ్రీ. Cell: 7702566088

కాకినాడ రూరల్ గొంచాలమీదుగా సామర్లకోట వెళ్ళే రోడ్డు ప్రక్కన E/F ప్లాట్లు కలవు. వాకలపూడి శ్రీనివాసానగర్ నందు 300 గ॥లు W/F ✆ 9492123355.

కాకినాడ, గంగనాపల్లిలో వేదపాఠశాల ఎదురుగా తూర్పు ఫేసింగ్ 238 చ॥గ॥ (33x65) మరియు 200 చ॥గ॥ (30x60) స్థలములు అమ్మకం. సంప్ర: 9948664161

RAJAMAHENDRAVARAM CITY

రాజమండ్రి నారాయణపురంలో KSN ఇండోర్ స్టేడియం దగ్గర నార్త్ ఫేసింగ్ 500 చదరపు గజాలు అమ్మకమునకు కలదు. Cont: ఫోన్/వాట్సాప్: 80748 57055.

రాజమండ్రి కోరుకొండరోడ్ P&Tకాలనీ పెట్రోల్‌బంక్ ప్రక్కవీధిలో 626 చ॥గ॥ స్థలం & లక్ష్మీవరపుపేటలో 3BHK ఫ్లాట్ 1460Sft. అమ్మకము. ✆ 9494233889

రాజమండ్రి AVA రోడ్, J.N.రోడ్ మధ్యలో శ్రీనివాస్‌నగర్‌లో W/F, 234 చ॥గ॥ (35x60) స్థలం అమ్మకమునకు కలదు. నో మీడియేటర్స్ Cell: 91601 41627

రాజమండ్రి J.N. రోడ్, వెంకటేశ్వరనగర్‌లో DTCP అప్రూవ్డ్, W/F, 245 చ॥గ॥లు స్థలం అమ్మకం. ✆ 73308 71509, 98487 30306.

రాజమండ్రి శ్యామలా నగర్, ఓంకారవీధిలో 200 చ॥గ॥ల స్థలము అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. ✆ 93706 00475.

రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ రోడ్, స్థానిక కోలమూరు గ్రామం, మెయిన్‌రోడ్ చేరువలో 300 గజాల ఇండ్ల స్థలాలు అమ్మకమునకు కలవు. Contact: 63057 04648.

రాజమండ్రి V.L.పురం మోడల్ కాలనీ, NH-5కి అతిదగ్గరగా వెస్ట్ ఫేసింగ్ 520 చ॥గ॥ల స్థలం అమ్మకం. Contact: 98850 72992, 80991 91919.

రాజమండ్రి To వైజాగ్ వెళ్లే హైవేను ఆనుకొని దివాన్‌చెరువు వద్ద గైట్ కాలేజీకి ఎదురుగా బ్రిడ్జి కౌంటీని ఆనుకొని ఉన్నది, GSL కాలేజ్ దగ్గరలో E/F వెయ్యి గజాలు చొప్పున 3 ప్లాట్లు ఉన్నవి. చుట్టూ అపార్ట్మెంట్లు, హాస్టల్స్, గజం 1కి రూ.30 వేలు. 9848183683, 8686635567

RAJAMAHENDRAVARAM RURAL

RJY గాడాల ఎయిర్‌పోర్ట్ రోడ్‌కి దగ్గరలో DTCP అప్రూవ్డ్ లేఅవుట్‌నందు W/F 127.77 చ॥గ॥ స్థలం అమ్మకమునకు కలదు. బ్యాంక్‌లోన్ కలదు. 9515053171

RAJANAGARAM

ఓనర్ డైరెక్ట్‌గా అమ్మే రెసిడెన్షియల్ ప్లాట్లు రాజానగరం మండలఆఫీస్ వెనుక, డీటీసీపీ అప్రూవ్డ్ లేఅవుట్‌లో స్థలాలు అమ్మకం. 96668 94019, 93980 83034

TUNI

తుని, D.మార్ట్ ప్రక్కన మున్సిపల్ లే-అవుట్ 40x60 స్థలములు 265 చ॥గ॥ x 4. అమ్మకంనకు కలవు. నో బ్రోకర్స్. ✆ 98485 82586, 92474 69099.

తుని, D.మార్ట్‌కి ఎదురుగా NH.5కి ఆనుకొని 3500గజాలు (60x600) కమర్షియల్ స్థలము అమ్మకంనకు కలదు. నోబ్రోకర్స్. ✆ 98485 82586, 92474 690

GENERAL

Kakinada, Turangi Royal Homes, Layout Guda Appr. Plots. 10 Min from Jaganaikpur Bridge & Msn Charties 160 Yds, House Const. Owner. Ph: 8885553986.

రెస్టారెంట్స్, హాస్పిటల్స్, కళ్యాణమండపం, షోరూంలకు 4 లైన్ల రోడ్డు ఆనుకొని
COMMERCIAL PLOTS & RESIDENTIAL PLOTS
ఫ్రీ విజిట్‌కై
96031 94449

కాకినాడ డెయిరీఫారం సెంటర్, మెడికల్ ఎంప్లాయీస్ లేఔట్, సాయిబాబా గుడివద్ద రోడ్ ఫేసింగ్ 292 చ॥గ॥ స్థలం అమ్మకం. 9848231348, 9177660009

కాకినాడ, ఉండూరు DTCP లేఔట్, SVR నగర్ 249 చ॥గ॥ (నార్త్/వెస్ట్ రోడ్స్), 198 చ॥గ॥ (ఈస్ట్ రోడ్) Rs.9,000/- Per Sft. అమ్మకం. ✆ 9444051599

తూ.గో.జిల్లా, రావులపాలెం దగ్గర ఆత్రేయపురంలో తూర్పుఫేసింగ్ 638 చ॥గ॥ (33అ x 174 అ) స్థలం అమ్మబడును. ✆ 8019185145, 9393872125

GSL ఎదురుగా డబ్బులు అవసరం కలిగి 322 చ॥గ॥ E/F & కొంతమూరు 2 BHK 1220 Sft తక్కువ ధరకు ఇవ్వబడును. Cell: 8977617777

RJY, Rs.15/-వేలకే ఒక గజం, ని.మోరంపూడి-రాజానగరం హైవే ఫేస్ & కోలమూరు ఎయిర్‌పోర్ట్ దగ్గర బ్యాంక్‌లోన్‌తో, నెక్స్ట్ మంత్ రేట్ పెరుగుతుంది. 7674833422

స్థలం అమ్మకం
ADB రోడ్డు, రంగంపేట మండలం, నాయకంపల్లి దగ్గర గల PMK DISTILLERYS ఎదురుగా ఉన్న 903 గజాల నార్త్ ఈస్ట్ కార్నర్ DTCP అప్రూవ్డ్ సైట్ అమ్మకం.
95815 15315

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

కాకినాడలో 30 సెంట్లు (1457 చ॥గ॥)లో 8000 చ॥అ॥ మొత్తం లేదా విడిగా నెలకు లక్షపైగా అద్దెలు వచ్చే కమర్షియల్ గొడౌన్ అమ్మకం. 9949343008

LEASE

GENERAL

స్థలము అద్దెకు
రాజమండ్రి - కాకినాడ ADB రోడ్డు కు ఆనుకొని
వాలు తిమ్మాపురం - RB పట్నంజంక్షన్ల మధ్య
3500 చ.గ.లు
ఏక మొత్తంగా కానీ, విడివిడిగా కానీ
అద్దెకు ఇవ్వబడును.
✆ 9866 55 1347
9866 45 6985

WANTED

GENERAL

RJYకి 100K.M పరిధిలో పరిశ్రమకి ఎలక్ట్రిసిటి సబ్‌స్టేషన్ దగ్గరలో 20 నుండి 30 ఎ॥ల మెరక భూమి తక్కువ రేట్లులో కావలెను. ✆ 9849598274.

PROPERTY FOR SALE

GENERAL

కాకినాడలో 2 BHK బిల్డింగ్ వెస్ట్ ఫేసింగ్ అమ్మకమునకు కలదు. వెంటనే సంప్రదించండి. ఫోన్ : 97437 22466.

TO LET

రాజమండ్రి P&Tకాలనీ, ఇంద్ర అపార్ట్మెంట్ దగ్గర, కోరుకొండ రోడ్‌లో డబుల్ బెడ్‌రూమ్, ఫస్ట్ ఫ్లోర్, ఇండివిడ్యువల్ హౌస్ అద్దెకు కలదు. Cell: 99491 35943.

COMMERCIAL

Commercial Space for Rent. 1175 + 1175 (Total : 2350 Sft.), Main Road, Tanuku, Contact Cell: 98491 95699, 93925 85699.

కాకినాడ జిల్లా, జగ్గంపేట, Nr. కృష్ణవరం టోల్గేట్ NH-16 ఫేసింగ్ 3 ఎ॥ స్థలంలో 4000 Sft. గొడౌన్ 75 HP పవర్, పార్కింగ్‌తో అద్దెకు. 99890 41637.

రాజమండ్రి మెయిన్‌రోడ్, పెద్ద మసీదు పక్కన 400 sft గ్రౌండ్ ఫ్లోర్ షాపు (పాత సంగీత మొబైల్స్ ఉన్న షోరూం) అద్దెకు కలదు. ✆ 78424 28888.

రాజమండ్రి J.N.రోడ్, J.K.గార్డెన్స్ దగ్గర శ్రీరామ్ సూపర్ మార్కెట్ పైన 1st ఫ్లోర్ 700 Sft. కమర్షియల్/ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. Cell: 96669 73573

COMMERCIAL TO-LET
2700 SFT Each Floor, Ground & 1st Available. Suitable for Showrooms.
98661 30203

రాజమండ్రి మెయిన్‌రోడ్, టౌన్‌హాల్ రోడ్‌లో కోడూరి హైట్స్ నందు 13Ft. x 22Ft. 276 అ॥లు షాపులకు, ఏజెన్సీలకు, ఆఫీసులకు అద్దెకు. 7893917043, 7680962992

రాజమండ్రి, బొమ్మూరు GPR రోడ్డులో 3600 Sq.ft. (40x90 కొలతలతో) గొడౌన్ అద్దెకు కలదు. Contact Cell: 93940 79375.

రాజమండ్రి తిలక్‌రోడ్, SBI దగ్గర నార్త్, ఈస్ట్ కార్నర్ 1st ఫ్లోర్ 1700 sft, 2nd ఫ్లోర్ 1700sftతో ఆఫీసులకు, హాస్పిటల్స్‌కు అనుకూలమైనది అద్దెకు 99497 55669

అమలాపురం, పుల్లయ్య రామాలయం సెంటర్లో G+1 గల 2450 చదరపు గజముల కమర్షియల్ బిల్డింగ్ విశాలమైన పార్కింగ్‌తో అద్దెకు. 9676115339, 9391725999

రూరల్ బ్యాంకులకు, క్వార్టర్లకు, ఆఫీసులకు ఉపయోగపడే విధంగా ఉన్న ఇల్లు బొమ్మూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ వద్ద అద్దెకు కలదు. వివరాలకు సంప్ర॥: 96184 87653.

పెద్దాపురం, జగ్గంపేట రోడ్‌లో ఎకరం స్థలంలో 105'x90' షెడ్ 75 HP కరెంట్‌తో మినపగుండు మిల్లు, వేపినపప్పు మిల్లు మెషినరీతోగాని, వేరే యూనిట్ రన్ చేసుకోవడానికి గాని, గొడౌన్‌లకు అద్దెకు ఇవ్వబడును. ✆ 8106941678

RJY, రాజా థియేటర్ వెనుక P&T కాలనీలో 3 ఫ్లోర్స్ ఒక్కొక్కటి 1150Sft. లిఫ్ట్ కార్ పార్కింగ్‌తో కమర్షియల్‌గా అద్దెకు. 9346435874, 9848337936

కాకినాడ, సర్పవరం జం॥ మెయిన్‌రోడ్‌లో S/W కార్నర్ 3 ఫ్లోర్స్ కమర్షియల్ బిల్డింగ్ షోరూమ్, రెస్టారెంట్, షాప్స్, బ్యాంక్, ఆఫీస్, క్లినిక్‌లకు అద్దెకు. ✆ 99493 43008

కమర్షియల్
రాజమండ్రి దానవాయిపేటలో ఇన్సూరెన్స్, ఫైనాన్స్, బ్యాంక్స్, ఇన్‌స్టిట్యూట్స్, ఆఫీసులకు, స్కిన్ & డెంటల్ హాస్పిటల్స్‌కు అనుకూలమైన 1600 SFT, సెల్లార్ పార్కింగ్‌తో 1st ఫ్లోర్ నందు అద్దెకు కలదు.
Cell: 83673 36739

SECOND SALE

ఫ్యాన్సీ షాప్‌లోని సరుకు హోల్‌సేల్‌గా అమ్మబడును. Contact Cell: 94401 76652, 73375 93119.

JOBS

Wanted Marketing Executives in Rajahmundry, Kakinada Areas. Salary 18,000 to 20,000. Lakshmi Sanjani Garments. Send resume to whatsapp Cell: 95050 66887.

WANTED Telecallers & Admission Counsellor for reputed organisation. AVA Road, Rjy, MinimumQua: Any Graduation. 90636 44405

Immediate openings for Customer Service Executives and Branch Managers in Cherukuri Group. Job Location: Andhra Pradesh. Quali: Min. Degree. Salary: Attractive Salary+ Incentives, Call: 9885206666, E-mail ID: hr@cherukurigroup.org.

Wanted A/C Technicians, Assistants & Helpers. Qlf : ITI /10th/Inter. Exp & Freshers are preferable. ✆ 9494992999, 9392444199

Wanted Male Counselors and Admission Dept Staff Qualification any Degree, Age limit: 25to45 years having experience in Educational Oraganisations will be preferable. Salary upto: 18000/-. Working Location: Master Minds College, Rajahmundry. Contact: 92487 33370.

Job Openings-Lord Venky Pharma Pvt. Ltd., Yanam Hiring QA & QC Chemists (Fresher & Experienced), Qualificaton: B.Pharm or B.Sc(Chem), Competitive Salary and Growth. ✆ 7207248728

Job Profile: Sr. Executive (Internal Audit), Qualification: M.Com, MBA (Finance), CA Inter, CMA Inter Qualified. Experience: 1-3 Years, Location: Kakinada, Contact: 8978491188.

A reputed College in Kakinada requires Lecturers for Zoology (NEET), Botany (NEET) and Physics (JEE Mains) : ✆ 98588 95999.

Wanted sales executive 1 year experience required vennela food industries Contact Cell: 73821 02995, Amalapuram.

Wanted PRO's for Reputed Degree College in Pithapuram Attractive Salary for deserved Candidates. Cont: 97015 69236, 92906 23675.

EENADU
for Advertisement Contact:
8008597607

సహకార ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

గాంధీనగర్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆధీనంలోని సొసైటీల్లో పనిచేసే ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం దేవాలయం వీధిలోని డీసీసీ బ్యాంకు వద్ద సమ్మె చేస్తున్న సొసైటీల ఉద్యోగులకు సీఐటీయూ నాయకులు మద్దతు తెలియజేశారు. జిల్లా కోశాధికారి మలకా వెంకటరమణ, జిల్లా కమిటీ సభ్యుడు మేడిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నాలుగురోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. 2019 నుంచి ఉన్న సొసైటీ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు. జీవో 36ను తక్షణమే అమలు చేయాలని కోరారు. ఉద్యోగులు రాజు, రమణ, దేవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కమ్మ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కమ్మ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కమ్మ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (22 ఫిబ్రవరి 2026, ఆదివారం)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

- మరిన్ని వివరాలకు **8008621414 & 9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.
- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

సాంకేతికతతో సమాజ సంక్షేమానికి కృషి

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆధునిక సాంకేతికతను సమాజ సంక్షేమానికి వినియోగించడమే జేఎన్‌టీయూకే లక్ష్యమని ఉపకులపతి సీఎస్ఆర్‌కే ప్రసాద్ అన్నారు. ఆరోగ్య రంగ ఆవిష్కరణల్లో ముందడుగు వేసేలా సిలికాన్ వ్యాలీ కేంద్రంగా పనిచేస్తున్న జూమ్ మై లైఫ్ స్టార్టప్ సంస్థతో జేఎన్‌టీయూకే అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. వీసీ ప్రసాద్, రెక్టార్ పి.సుబ్బారావు మాట్లాడుతూ ఆరోగ్య ఏఐ రంగంలో పరిశోధన, అభివృద్ధిని వేగవంతం చేయడం ఒప్పంద ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. దీని ద్వారా జేఎన్‌టీయూకే విద్యార్థులు, అధ్యాపకులకు అంతర్జాతీయ స్థాయి పరిశోధన అవకాశాలు లభిస్తాయన్నారు. జూమ్ మై లైఫ్ వ్యవస్థాపకుడు, సీఈవో శ్రీనివాస్ శ్రీపాద మాట్లాడుతూ అకడమిక్ పరిశోధన, పరిశ్రమ అనుభవం కలయిక ద్వారా గ్లోబల్ హెల్త్‌కేర్ రంగానికి ఉపయోగపడే నూతన పరిష్కారాలు అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ఆర్.శ్రీనివాసరావు మాట్లాడుతూ రెండు సంస్థల ప్రతినిధులతో కూడిన సంయుక్త కమిటీ ఈ ఒప్పందం అమలును పర్యవేక్షిస్తుందన్నారు. కార్పొరేట్, అలుమ్ని, ఇంటర్నేషనల్ రిలేషన్స్ డైరెక్టర్ స్వర్ణకుమారి, సీఎస్ఈ విభాగాధిపతి రామకృష్ణయ్య, విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

ఒప్పందపత్రాలు మార్చుకుంటున్న జేఎన్‌టీయూకే వీసీ ప్రసాద్, అధికారులు, సంస్థ ప్రతినిధులు

నరసన్న కల్యాణోత్సవాలకు ఏర్పాట్లు

కోరుకొండ: కోరుకొండ లక్ష్మీనరసింహస్వామివారి కల్యాణోత్సవాల్లో(తీర్థం) బందోబస్తు ఏర్పాట్లపై పోలీసు యంత్రాంగం రెవెన్యూ, పంచాయతీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఉత్తర మండల డీఎస్పీ శ్రీకాంత్, సీఐ ఎస్వీవీఎస్ మూర్తి, ఎస్సై ఎస్.శ్రీనివాస్ ఇక్కడ పర్యటించారు. రథోత్సవం జరిగే ప్రధాన రహదారి, మెట్లమార్గం, కొండపైన, కింద ప్రాంతాల్లో చేయాల్సిన ఏర్పాట్లను డీఎస్పీ సమీక్షించారు. డీఎస్పీ మాట్లాడుతూ పోలీసు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామని, భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొండపైన, అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. డ్రోన్ సాయంతో ట్రాఫిక్ పర్యవేక్షిస్తామన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	18,000
కురిడీ (వెయ్యింటికి): పాతకాయ గండేరం	30,500
గటగట	29,000
కొత్తకాయ గండేరం	30,000
గటగట	29,000
కొబ్బరి (పచ్చి) కాయ	18,000-21,000
కొత్త (పచ్చి) కాయ	16,000-17,000
కొబ్బరినూనె 15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లలో

ఫారంరేటు	115-00
రిటైల్ లైవ్	142-00
డ్రెస్డ్	206-00
స్కిన్‌లెస్	234-00

92.7 FM Rajamahendravaram — ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉపోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశివాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - సా॥ 7
హ్యాష్ ట్యాగ్	సా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

లూమిరైన్ కంపెనీకి అభ్యర్థులు కావలెను లైన్ సూపర్వైజర్ - Fresh/Exp., హెచ్ఆర్ మేనేజర్ - Exp. (MBA), అకౌంట్స్ అసిస్టెంట్ - 3 సం॥ Exp., అడ్మిన్ అసిస్టెంట్, క్వాలిటీ విభాగం - బీటెక్/ డిప్లొమా(EEE, ECE), పర్చేజ్ అసిస్టెంట్ - Fresh/ Exp. బయోడేటాతో నేరుగా సంప్ర॥. ✆ 70328 76262.

Kkd reputed banksలో Managersగా Salary, Incentives రిటైర్డ్ ఆఫీసర్స్, సీనియర్ సిటిజన్స్, హౌస్‌వైఫ్స్ కావలెను. 9848790024.

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

WANTED
జూనియర్ అకౌంటెంట్-1
టాలీ మరియు ఆటో మొబైల్ రంగంలో వారికి ప్రాధాన్యం.
రాజమండ్రి, రామచంద్రపురం పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు
కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్
కావలెను, బైక్ ఉండవలెను.
Cell 9676419666, 9000915775
రాజమండ్రి, ఆర్యాపురం శ్రీకృష్ణ గోశాల నందు పచ్చిపేడ, డ్రై పేడ మరియు పిడకలు లభించును.
Cell 6302586694, 8330965544

శ్రీలక్ష్మీవెంకటేశ్వర వెహికల్ ఫైనాన్స్ కొరకు ఆఫీస్ బోయ్, కలెక్షన్ బోయ్స్, 30-35 సం॥గల హౌస్‌కీపింగ్ స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 96662 19999.

రాజమండ్రిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ ఆఫీసు నందు పనిచేయుటకు అనుభవం కలిగిన అకౌంటెంట్ (Male) కావలెను. Contact Cell: 80991 91919.

ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీ కాకినాడలో కొత్తశాఖ కోసం డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. వయస్సు: 35 సం॥రాలు పైబడిన వారు. జీతం: 75,000/- వరకు+ ఆకర్షణీయమైన ఇన్సెంటివ్స్. సంప్రదించండి: 6361185310.

కాకినాడ ఫైడా కాలేజీ నందు టెలీకాలర్స్(F) కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. కాల్: 73823 15999, 73820 15999

డిజైనింగ్ వచ్చిన DTP ఆపరేటర్స్ సీనియర్స్/ జూనియర్స్ కావలెను. (Page Maker, ఫొటోషాప్, Coreldraw, Illustrater etc.) Rjy, 9246657116

శాంతి ప్లాస్టిక్స్, కాకినాడలో పనిచేయుటకు సేల్స్ లో అనుభవం గల సేల్స్ గరల్స్ కావలెను. Contact Cell: 98481 62182.

కడియంలో ప్రముఖ నర్సరీలో పనిచేయుటకు అనుభవం గల అకౌంటెంట్ (Male/ Female) కావలెను. Contact Cell: 99488 36667.

డి.టి.పి. ఆపరేటర్: ఫొటోషాప్, పేజిమేకర్‌లలో అనుభవం కలిగి నిడదవోలులో పనిచేయుటకు 30 సం॥లలోపు వారు కావలెను. ✆ 94914 94488.

బిజినెస్ ఎగ్జిక్యూటివ్: నిడదవోలులో పనిచేయుటకు టూ వీలర్ కలిగిన 30 సం॥లలోపు వారు కావలెను. Cell: 94914 94488.

అకౌంట్ అసిస్టెంట్ టాలీ, ఎక్సెల్, M.S. ఆఫీస్‌లలో నాలెడ్జ్ కలిగి తెలిసినవారు నిడదవోలులో అకౌంటెంట్‌గా పనిచేయుటకు కావలెను. ✆ 94914 94488

నిడదవోలులో ప్రముఖ టూవీలర్ షాపునందు ఎకౌంటెంట్‌గా పని చేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ కలిగి టాలీలో అనుభవం కలిగినవారు కావలెను. ✆ 90803 24542.

ADB రోడ్డు రంగంపేట లేఅవుట్‌లో చేయుటకు అనుభవంకల్గిన సివిల్ డిప్లమో సైట్‌ఇంజినీర్ & ఆఫీస్ అసిస్టెంట్ కావలెను. రాజానగరం-సామర్లకోట ప్రాంతం వారికి ప్రాధాన్యం. 63026 26576.

PAYTMలో చేయుటకు కొవ్వూరు, Rjy, కడియం, రాజానగరంలో Male స్టాఫ్ కావలెను. జీతం+ఇన్సెంటివ్‌తో 30,000 వరకు సంపాదించవచ్చు. Cell: 98660 11262.

కాకినాడలో ప్రముఖ నర్సింగ్ కాలేజీ నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ & ఏ బాదరబందీ లేని లేడీ వార్డెన్స్ కావలెను. Contact: 92466 59903

RRR ప్రముఖ సంస్థలో పని చేయుటకు Q: డిగ్రీ లేడీస్ కంప్యూటర్, టెలికాలర్స్, రిసెప్షనిస్ట్ కావలెను. రాజమండ్రి. ✆ 99890 26667, 63017 16229.

రాజమండ్రిలో మా డ్రైవాష్ షోరూం నందు పనిచేయుటకు కనీసం 10వ తరగతి చదివిన యువతులు కావలెను. ✆ 9966430009, 9390278789

కాకినాడ జిల్లా, పొన్నాడ గ్రామంలో గల ప్రముఖ రొయ్యల పరిశ్రమలో పనిచేయుటకు 3 నుండి 5 సం॥ల అనుభవంగల కోల్డ్ స్టోర్ ఇంచార్జ్, మెషినరీ ఆపరేటర్లు, ప్యాకింగ్ మెటీరియల్ సూపర్‌వైజర్లు కావలెను. అర్హతగలవారు ఈ క్రింద వాట్సాప్ నంబర్‌కి బయోడేటా పంపవలెను. వాట్సాప్ నెం: 73821 42851.

గోదావరి అర్బన్ బ్యాంక్, అమలాపురం బ్రాంచ్‌లో చేయుటకు ABM, ఆఫీసర్స్, సేల్స్ ఆఫీసర్స్ M/F స్టాఫ్ కావలెను. అర్హత ఏదైనా డిగ్రీ, ఇంటర్వ్యూ 24th. ✆ 99855 98728.

విజయవాడ అన్నదానంలో శాఖాహార వంటచేయుటకు అనుభవంగల వంటమేస్త్రీ కావలెను. హిందువులు మాత్రమే. వంటసమయం: 5AM to 7PM ✆ 91004 27894.

క్రాంప్టన్ సర్వీస్ సెంటర్ నందు ఫ్యాన్స్, గ్రీజర్స్, కూలర్స్ రిపేర్ చేయడానికి ఎలక్ట్రీషియన్స్ కావలెను. 91829 37745. రాజమండ్రి కొత్తవారికి ట్రైనింగ్ ఇవ్వబడును.

హైద్రాబాద్‌లో 24గ॥ ఇంటివద్దనే ఉంటు ఇంటిపని లేదా బేబీకేర్ చేయడానికి 50సం॥లోపు మహిళ కావాలి. జీతం+భోజన వసతి డైరెక్టు జాబ్ ✆ 7989713892.

WANTED
SILVER VALLEY SCHOOL
Thamasoma Jyothirgamaya
Immediate Recruitment: Available positions include: Subject Teachers of all Grades Office Staff, Soft Skills Trainer, Music Teacher, PRO's, Telecallers
Teachers must have:
★ Indepth Subject Knowledge.
★ CBSE Board or ICSE Board schools experience.
★ Good communication skills.
★ D.Ed, B.Ed qualification.
Venue:
SAHASRA IIT and NEET Academy,
Venkatnagar, KAKINADA
Contact: 98588 95999
98588 94999, 98588 96999

రాజమండ్రి దేవిచౌక్‌లో గల శ్రీ వెంకటేశ్వర ఫైనాన్స్ నందు పనిచేయుటకు డేటా ఎంట్రీ ఆపరేటర్స్ M/F కావలెను. Qul: డిగ్రీ, Contact: 99898 76799.

గాయత్రి చిట్‌ఫండ్ ఆఫీసునకు కంప్యూటర్ ఆపరేటర్స్, మేనేజర్, కలెక్షన్ బాయ్స్, డ్రైవర్ కావలెను. రాజమండ్రి, Contact Cell: 98481 88059.

రాజమండ్రి దానవాయిపేటలోని కిఫి హాస్పిటల్ నందు పనిచేయుటకు ★ లేడీ రిసెప్షనిస్ట్స్ ★ ల్యాబ్ టెక్నీషియన్స్ (Male) కావలెను. Contact Cell: 83330 23456.

రాజమండ్రిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి అనుభవం కలిగిన సివిల్ ఇంజినీర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. Cell: 9666729925, 9848148777.

RJYలో బ్యాంకింగ్ సంస్థకు బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ పురుషులు కావలెను. వయస్సు 25-45 సం॥, అనుభవం, బైక్ గలవారు సంప్ర॥. 6305940679.

SBI బ్యాంక్‌లో CSE (కస్టమర్ సపోర్ట్ స్టాఫ్) కావాలి. (ఔట్ సోర్సింగ్ జాబ్) Qlf: డిగ్రీ, B.Tech, MBA. Age: 30 లోపు. M/F ✆ 8121847899.

ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి Rjyలో చేయుటకు సివిల్ ఇంజినీర్స్-2 Nos. కావలెను. Qlf: B.Tech, 2-5 yrs రైల్వే Exp. మరియు స్టీల్‌బ్రిడ్జి ఫ్యాబ్రికేషన్ ఎరెక్షన్ ఇంజినీర్-1 కావలెను. 3-5 yrs Exp. Send: gsrccho@gmail.com

ఐస్‌క్రీం తయారు చేయడంలో 40 సంవత్సరాల అనుభవం గల సంస్థతో కలిసి పనిచేయడానికి ఉభయ గోదావరి, వైజాగ్, ప్రకాశం జిల్లాలలో డిస్ట్రిబ్యూటర్స్ & ఐస్‌క్రీమ్ పుష్‌కార్టు డిస్ట్రిబ్యూటర్స్ & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 98485 10168.

శ్రీదేవి ఫంక్షన్‌హాలు నందు పని చేయుటకు గార్డెనింగ్, సివిల్ & క్లీనింగ్ కొరకు వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, జీతం: యువకులకు 18,000/-, మధ్య వయస్కులకు 15,000/-, పెద్దవారికి 12,000/-. జి.మామిడాడ, Cell: 94909 98888

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి, భో.జీ. 20K. ✆ 99120 11499, 99120 11899.

కాకినాడ అశోక్‌నగర్‌లో ఫంక్షన్ హాలునందు పని చేయుటకు అనుభవం కల్గిన సూపర్‌వైజర్ మరియు వాచ్‌మన్ కావలెను. Cell: 96429 20999.

కాకినాడ రియల్‌ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు టెలికాలర్స్ & మార్కెటింగ్ ఏజెంట్స్ (స్త్రీ/పురుషులు) కావలెను. జీతం+ఇన్సెంటివ్స్ కలవు. సంప్రదించండి సెల్: 9603194449

కాకినాడ హోటల్-రెస్టారెంట్‌లో పని చేయుటకు బిర్యాని, సౌత్ ఇండియన్, చైనీస్, టిఫిన్స్ మాస్టర్స్, సప్లయర్స్, హెల్పర్స్ (బాయ్స్ & గర్ల్స్) కావలెను. Contact Cell: 99493 43008.

వాచ్‌మెన్ కావలెను. కాకినాడ టూటౌన్ నూకాలమ్మ టెంపుల్ వద్దగల అమృత మినీ ఫంక్షన్‌హాల్ నందు పనిచేయుటకు భార్యాభర్తలు కావలెను. రూమ్ సౌకర్యం కలదు. ✆ 8341979116, 9705618777.

DRIVERS

కారు డ్రైవర్ కావలెను. మలికిపురంలోని ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు డ్రైవింగ్ లైసెన్స్, అనుభవముగలవారు Cont: 98499 98529.

SECURITY GUARDS

Wanted Security Guard: Night Duty 8 pm to 6 am, Salary: Rs.12,000/- Per Month, Work is at Kakinada. Contact: 95020 97778.

కాకినాడ, పెద్దాపురం, ధవళేశ్వరంలలో పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్లు, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Contact Cell: 85004 98115, 98665 94189.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **4-90** పైు
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

డ్రెయినేజీకి మోక్షం

పనులను పరిశీలిస్తున్న సర్పంచి జాకబ్

ఈనాడు కథనానికి స్పందన

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లిలోని సీహెచ్‌సీ చర్చి వీధి నుంచి వాగుకు వెళ్లే దారి వద్ద ఉన్న డ్రెయినేజీ శిథిలస్థితికి చేరడంతో మురుగు పారక స్థానికులు అవస్థలు పడేవారు. దీనిపై గతంలో 'ఈనాడు'లో పలు కథనాలతో పాటు, ఫిబ్రవరి 18న 'మేమున్నాం మీకు తోడుగా..'లో ప్రచురించిన చిత్ర కథనానికి అధికారులు స్పందించారు. గ్రామ పంచాయతీ నిధులతో నూతన డ్రెయినేజీని నిర్మించారు. దీంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

మాతృభాష మధురమైనది

సమావేశంలో మాట్లాడుతున్న సునీత

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: మధురమైన మన మాతృభాషను కాపాడుకుందామని సోమలగూడెం గిరిజన బాలిక ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత సూచించారు. శనివారం పాఠశాలలో మాతృభాషా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మనకు తరాలుగా తెలుగుభాషను అందించారంటే, దాని ప్రాముఖ్యతను పిల్లలకు విద్యార్థి దశ నుంచే వివరించాలన్నారు. కారం గోపాలరావు, నాగేశ్వరరావు, సత్యనారాయణ, కల్యాణ్, జగదీశ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైకాపాను దేవుడే శిక్షిస్తాడు : శీతంశెట్టి

పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు, నాయకులు

రంపచోడవరం, న్యూస్‌టుడే: హిందూ వ్యతిరేక పార్టీ అయిన వైకాపాను దేవుడే శిక్షిస్తాడని మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు అన్నారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడకంపై శనివారం స్థానిక నారాయణగిరిపై వేంచేసిన వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు. వైకాపా ఎమ్మెల్యేలు శాసనసభలో చెప్పులు, బూట్లు వేసుకొని వెంకటేశ్వరుని చిత్రాలను చేతపట్టుకుని నిరసన తెలపడం అపచారమన్నారు. అరకు పార్లమెంట్ తెదేపా ఉపాధ్యక్షుడు అడబాల బాపిరాజు, నాయకులు పతివాడ వెంకటరమణ, గల్లా సత్తిబాబు పాల్గొన్నారు.

స్వచ్ఛరథం ప్రారంభం

స్వచ్ఛరథం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీపీ, అధికారులు

ఎటపాక, న్యూస్‌టుడే: ఎటపాక మండలం కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద స్వచ్ఛరథాన్ని ఎంపీపీ కాక కామేశ్వరి చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ స్వచ్ఛరథం మండలంలోని ప్రతి పంచాయతీకి ఒక్కొక్క రోజు చొప్పున వస్తుందని, ఆ సమయంలో తమ ఇళ్లలోని పొడి చెత్తను కిలోల వారీగా వేరు చేసి అందించాలన్నారు. బదులుగా అవసరమైన నిత్యావసర వస్తువులు ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపీడీవో, అడ్మినిస్ట్రేటివ్ అధికారి నాగమణి, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు, భీమసింగ్, పంచాయతీ కార్యదర్శులు, వెలుగు ఏపీఎం బీఆర్‌కె, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

రంపచోడవరం 9490877172 | అడ్డతీగల 9491575045
దేవీపట్నం 7673936638 | గంగవరం 9493541083
ఉ. 10 - మ. 1

సమస్య: మారేడుమిల్లి మండలం చావడికోట పంచాయతీ ఆకుమామిడికోటలో ఉన్న గ్రామ సచివాలయ భవన నిర్మాణం అసంపూర్తిగానే నిలిచిపోయింది. దీంతో సిబ్బంది చిన్న రేకుల షెడ్డులో విధులు నిర్వర్తించాల్సి వస్తోంది. - శంభురెడ్డి, ఆకుమామిడికోట

పరిష్కారం: సచివాలయ భవన నిర్మాణాన్ని పూర్తి చేసేలా చర్యలు చేపడతాం. - చైతన్య, డీఈఈ, గి.సం.ఇంజినీరింగు విభాగం

- న్యూస్‌టుడే, మారేడుమిల్లి



సమస్య: చింతూరు మండలం చిడుమూరులో చేతి పంపు మరమ్మతులకు గురైంది. దీంతో మాకు తాగునీటి ఇబ్బందులు పడుతున్నాం. - గ్రామస్థులు, చిడుమూరు గ్రామం

సమాధానం: చేతి పంపుకు మరమ్మతులు చేయిస్తాం. - కోటేశ్వరరావు, జిల్లా పంచాయతీ అధికారి, రంపచోడవరం

- న్యూస్‌టుడే, రంపచోడవరం

శిథిలస్థితిలో క్వార్టర్లు.. నివాసాలకు అవస్థలు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగులు పనిచేసే ప్రదేశంలోనే స్థిర నివాసం ఉండాలనేది ప్రభుత్వ నిబంధన. ఇందుకు అవసరమైన సదుపాయాలను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉంది. మారేడుమిల్లి మండలంలో నివాస సౌకర్యాలు అందుబాటులో లేకపోవడంతో ప్రభుత్వ శాఖల్లో పనిచేసే సిబ్బంది ఇతర ప్రాంతాల నుంచి వచ్చి వెళ్లడం పరిపాటిగా మారింది.

గిరిజన గ్రామాలకు మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం ఐటీడీఏ పరిధిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు) ఏర్పాటు చేశారు.

శ్లాబులు నీరు కారి..

అయితే వాటిలో పనిచేసే సిబ్బంది నివాసాలు మాత్రం సరైన వసతులు లేక అవస్థలు పడుతున్నారు. మారేడుమిల్లిలోని పీహెచ్‌సీలో పనిచేసే సిబ్బంది కోసం దాదాపు నాలుగు దశాబ్దాల క్రితమే అవసరమైన క్వార్టర్లు నిర్మించారు. వాటి కాలపరిమాణం పూర్తి కావడంతో పాటు, నిర్మాణంలో సరైన నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో అవి పూర్తిగా శిథిలస్థితికి చేరాయి. శ్లాబులు పూర్తిగా నీరు కారిపోతుండడంతో నివాసాలకు అనుకూలంగా లేకుండా పోయాయి.

మారేడుమిల్లిలో శిథిలస్థితికి చేరిన వైద్యశాఖ క్వార్టర్లు

అద్దె ఇళ్లే ఆధారం..

దీనితో సిబ్బంది గత్యంతరం లేని పరిస్థితుల్లో ఇతర ప్రాంతాల నుంచి రాకపోకలు, బయట ఇళ్లు అద్దెకు తీసుకుని ఉంటున్నారు. ఆ భవనాలు పూర్తిగా శిథిలస్థితికి చేరడంతో పాటు, పైభాగం వృక్షాలు ఆక్రమణలకు గురవుతున్నా సంబంధిత ప్రభుత్వ శాఖలు మాత్రం పట్టించుకోవడం లేదు.

మరమ్మతులు చేపట్టాలి..

నిత్యం బయట ప్రాంతాల నుంచి రావడానికి ఇబ్బందిగా ఉంటోంది. సమీపంలో సరైన వసతులు ఉన్న అద్దె ఇళ్లు కూడా ఉండడం లేదు. ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ క్వార్టర్లకు అవసరమైన మరమ్మతులు చేపట్టి, నివాసాలకు యోగ్యంగా మార్చాలని పీహెచ్‌సీ వైద్య సిబ్బంది కోరుతున్నారు.

భక్తిశ్రద్ధలతో వసంతోత్సవం

వరరామచంద్రాపురం: వడ్డిగూడెం శివాలయంలో శ్రీసోమేశ్వర వసంతోత్సవం కార్యక్రమం శనివారం నిర్వహించారు. స్వామిని ప్రత్యేక పల్లకిలో గ్రామంలో ఊరేగించారు. భక్తులు దూపదీప నైవేద్యాలు, నీరాజనాలు పట్టారు. కార్యక్రమంలో శివమాలధారణ స్వాములు పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా అమ్మాజీ

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లి తహసీల్దార్‌గా ఎన్.అమ్మాజీ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఆమె మాట్లాడుతూ రెవెన్యూ పరంగా మెరుగైన సేవలందిస్తామన్నారు. అమ్మాజీ కాకినాడ అర్బన్ మండలంలో డీటీగా పనిచేసి పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. ఇదివరకు పనిచేసిన తహసీల్దార్ బాలాజీ ప్రస్తుతం రంపచోడవరానికి బదిలీ అయ్యారు.

ఐసీడీఎస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంతో పాటు బకాయి ఉన్న వేతనాలను ప్రకటించేందుకు చర్యలు తీసుకోవాలని ఏపీ ఎంప్లాయీస్ అండ్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీకాంతరాజు, ప్రకాశ్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం రంపచోడవరంలో సంఘ సమావేశం జరిగింది. దీర్ఘకాలికంగా ఐసీడీఎస్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు యాప్‌ల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలన్నారు. నూతనంగా ఏర్పడిన జిల్లాలకు సూపరింటెండెంట్ పోస్టులతో పాటు సిబ్బందిని నియమించాలని కోరారు. దుర్గామణి, సింహాచలం, కుసుమ, రాముడు, అమ్మాజీ, వెంకటలక్ష్మి, గౌతమి, అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

చలో విజయవాడను విజయవంతం చేయండి

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై ఈ నెల 25న 'ఎస్టీయూ సమర శంఖం' పేరుతో విజయవాడలో మహాధర్నా నిర్వహిస్తున్నారు. జిల్లా నుంచి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్లు లండా వేణుగోపాల్, బోడారపు కృష్ణ, జి.నాగభూషణం శనివారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పింఛనుదారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వానికి గుర్తు చేసేందుకు ధర్నా నిర్వహిస్తున్నామన్నారు.

సచివాలయాల్లో మెరుగైన సేవలందించాలి

గంగవరం, న్యూస్‌టుడే: సచివాలయాల్లో ప్రజలకు మెరుగైన సేవలందించాలని గంగవరం ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి సిబ్బందికి సూచించారు. శనివారం గంగవరం సచివాలయాన్ని ఆయన అకస్మికంగా సందర్శించి ప్రజలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, వీధిదీపాల సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీనివాసుకు సూచించారు.

బాపనమ్మ, వెంకటేశ్వరుని ఆలయాల సందర్శన

బాపనమ్మతల్లి ఆలయాన్ని సందర్శించిన త్రిదండి అష్టాక్షరి బృందావన రామానుజ జీయర్‌స్వామి

రంపచోడవరం, న్యూస్‌టుడే: మండలంలోని సీతపల్లి బాపనమ్మ తల్లి, ఆ.పోలవరం గోవిందగిరిపై వేంచేసిన వేంకటేశ్వరుని ఆలయాలను శనివారం త్రిదండి అష్టాక్షరి బృందావన రామానుజ జీయర్ స్వామి దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ అర్చకులు బత్తిన రామకోటేశ్వరరావు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ధార్మిక సంస్థల కార్యవర్గ సభ్యులు రాట్నాల సూర్య, డీవీడీ ప్రసాద్, నాగమణి, గుడ్ల శ్రీనివాసరెడ్డి, బుల్లికొండలు దొర, నల్లమిల్లి వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిత్యం రామనామ స్మరణ చేయాలి..

గంగవరం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ నిత్యం రామనామ స్మరణ చేయాలని త్రిదండి అష్టాక్షరి బృందావన రామానుజ జీయర్ స్వామి పిలుపునిచ్చారు. పోలవరం జిల్లాలో పర్యటించిన ఆయన శనివారం గంగవరం వైజంక్షన్‌లోని ఆభయాంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించారు. భక్తులతో మాట్లాడారు. రాట్నాల సూర్య, డీవీడీ ప్రసాద్, జి.అంగకశ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు భద్రత.. సైబర్ నేరాలపై అవగాహన

గంగవరంలో రహదారి భద్రత నియమాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై వెంకయ్య

గంగవరం: గంగవరం వారపు సంతలో శనివారం గంగవరం ఎస్సై ఎస్.వెంకయ్య గంజాయి, డ్రగ్స్, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలు, అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రతి ఒక్కరూ విధిగా శిరస్త్రాణం ధరించి రహదారి భద్రత నియమాలు పాటించాలని సూచించారు. సిబ్బంది కొండబాబు, స్థానిక యువత, దుకాణదారులు తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: యువత అతివేగంగా వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని మారేడుమిల్లి సీఐ నరేంద్రప్రసాద్, ఎస్సై శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఎస్పీ అమిత్‌బర్దర్ ఆదేశాల మేరకు డీఎస్పీ సాయిప్రశాంత్ ఆధ్వర్యంలో శనివారం కుట్రవాడ గ్రామంలో రోడ్డు భద్రత.. సైబర్ నేరాలు, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

చింతూరులో భూముల రీసర్వే

చింతూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే కార్యక్రమాన్ని శనివారం మండలంలోని బలిమెలలో ప్రారంభించారు. తహసీల్దార్ హుసెన్ మాట్లాడుతూ పోలవరం ముంపునకు గురికాని గ్రామాల్లో భూముల రీసర్వే పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మే చివరి నాటికి మండలంలోని భూముల హక్కుదారులను గుర్తించి పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తామన్నారు. సర్వేలు రోవర్ సహాయంతో జరుగుతున్నాయని, ప్రస్తుతం భూమి హక్కు కలిగిన యజమానులు తమ పత్రాలను వీఆర్వో, సర్వేయర్లకు అందజేయాలని తెలిపారు.

రెవెన్యూ గ్రామసభలు

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: పోలవరం ముంపులేని గ్రామాల్లో భూముల రీసర్వేపై గ్రామ సభలు పెడుతున్నామని తహసీల్దార్ సరస్వతి శనివారం తెలిపారు. కుందులూరు, ములకనపల్లి, పెద్దమట్టపల్లి, జడీగుప్ప పంచాయతీల్లోని ముంపునకు గురికాని మొత్తం 13 గ్రామాల్లో ఈనెల 20 నుంచి వచ్చే నెల 9 వరకు గ్రామ సభలు జరుగుతాయన్నారు. ప్రతి రైతు తమ ధ్రువపత్రాలు తీసుకురావాలని, పట్టా పుస్తకాల్లో పేరుమార్పిడికి అవసరమైన ఎఫ్ఎంసీ, మరణధ్రువపత్రం అవసరమన్నారు.

మహిళా పోలీస్‌కు సీమంతం

మహిళా పోలీస్ గిరిజకు చీర, గాజులు అందజేస్తున్న ఎస్సై, సిబ్బంది

రాజవొమ్మంగి: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శివకుమార్ ఆధ్వర్యంలో శనివారం తంటికొండ సచివాలయం మహిళా పోలీస్ గిరిజకు సీమంతం నిర్వహించారు. గిరిజకు నూతన వస్త్రాలు, గాజులు, పుష్పాలు అందజేసి దీవించారు. గర్భిణిగా ఉంటూ తన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్న ఆమెపై ఉన్న గౌరవంతో సిబ్బంది ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పోలీస్ శాఖలో పనిచేసే సిబ్బంది నిరంతరం ఒత్తిడిలో ఉంటారని, ఇలాంటి ఆత్మీయ వేడుకలు వారిలో మానసిక స్థైర్యాన్ని, సంతోషాన్ని నింపుతాయన్నారు.

ఆదమరిస్తే... అంతే సంగతులు

కూనవరం నుంచి భద్రాచలం వెళ్లే ప్రధాన రహదారిలో గొమ్ముగూడెం సమీపంలో ప్రధాన రహదారి పక్కన పెద్ద గుంత ఏర్పడింది. ఇది సుమారు అడుగు లోతు, ఆరడుగుల వరకు ఉండడంతో వాహనదారులకు ప్రమాదాలు పొంచి ఉన్నాయి. పల్లూరు చెరువు మలుపు దాటిన వెంటనే ఈ గుంత ఉండడంతో వాహనాలు అదుపు తప్పే ప్రమాదం ఉంది. అధికారులు వెంటనే స్పందించి ఈ గుంతను పూడ్చివేయాలని పలువురు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కూనవరం

అయిదేళ్లుగా నిర్మాణ దశలోనే..

గత వైకాపా ప్రభుత్వం హయాంలో మండలంలో పది సచివాలయాలకుగాను తొమ్మిది నిర్మాణాలను చేపట్టారు. వీటిలో అయిదు మినహా అన్నీ అసంపూర్తిగానే మిగిలిపోయాయి. అప్పటి ప్రభుత్వం గుత్తేదారులకు బిల్లులు చెల్లించకపోవడంతో కట్టడాలు మధ్యలోనే ఆగిపోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత కొన్నింటిని పూర్తి చేసింది. చూచిరేవులగూడెంలో మాత్రం ఇప్పటికీ సచివాలయ నిర్మాణం అలంకారప్రాయంగానే కనిపిస్తుంది. నిర్మాణాలను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆయా పంచాయతీల ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కూనవరం

ప్రమాదకరంగా బండిగడ్డ రోడ్డు

వై.రామవరం-బండిగడ్డ తారు రోడ్డు రాళ్లు తేలి, గుంతలు ఏర్పడి అధ్వానంగా ఉంది. రహదారికి ఇరువైపులా తుప్పలు పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. సమస్యను ఎంపీడీవో బాపన్నదొర దృష్టికి తీసుకెళ్లగా తుప్పలను తొలగించి, రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. - న్యూస్‌టుడే, వై.రామవరం

వంతెన నిర్మించండి సారూ..!

వై.రామవరం మండల కేంద్రానికి 6 కి.లో మీటర్ల దూరంలో ఉన్న కప్పలబంద, రాములకొండ గ్రామాలకు వెళ్లే రోడ్డులో కొండకాలువ నిత్యం ప్రవహిస్తూ ఉంటుంది. వర్షాకాలం వచ్చిందంటే ఆ కాలువ ఉద్ధృతంగా ప్రవహిస్తూ రాకపోకలకు ఆటంకంగా మారుతుంది. అత్యవసర సమయాల్లో గ్రామస్థులు ఎటూ వెళ్లలేని పరిస్థితి నెలకొంటుంది. దీనిపై గతంలో అధికారులకు వినతులు ఇచ్చినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడైనా కాలువపై వంతెన నిర్మించి రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, వై.రామవరం

కూనవరం కింగ్స్ తొలి గెలుపు

మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అందుకుంటున్న ఉమా

కూనవరం, న్యూస్‌టుడే: గ్రామంలో పోలీస్ మైదానంలో యువత నిర్వహిస్తున్న కూనవరం ప్రీమియర్ లీగ్ పోటీల్లో శనివారం కూనవరం కింగ్స్ తొలి గెలుపును నమోదు చేసింది. స్పిరిట్ లెవన్ చొప్పల్లితో జరిగిన పోరులో ఈ జట్టు ముందుగా బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 93 పరుగులకు ఆలౌట్ అయింది. బదులుగా కూనవరం కింగ్స్ 12.1 ఓవర్లలోనే అయిదు వికెట్లు కోల్పోయి 96 చేసి విజయం సాధించింది. బౌలింగ్, బ్యాటింగ్‌లో రాణించిన ఉమాకు సీనియర్ క్రికెటర్ రామకృష్ణ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అందించారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి..

అడ్డతీగల : పదో తరగతి విద్యార్థులు రానున్న పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో పి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. అడ్డతీగలలో శనివారం జరిగిన క్లస్టర్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎఫ్ఏ, ఎస్ఏ పరీక్షల్లో వచ్చిన మార్కుల ఆధారంగా వెనుకబడిన సీ, డీ గ్రేడ్ విద్యార్థులకు ప్రత్యేక బోధన ఇవ్వాలని సూచించారు.

ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

రంపచోడవరం, న్యూస్‌టుడే: కుటుంబ సమస్యల నేపథ్యంలో వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన రంపచోడవరం మండలంలోని యర్రంరెడ్డినగరంలో శనివారం చోటుచేసుకుంది. సీఐ సన్యాసినాయుడు వివరాల ప్రకారం. . దేవీపట్నం మండలం నాగులపల్లి గ్రామానికి చెందిన అన్నిక ఆశాజ్యోతి (28)కి అదే మండలంలోని ఫజుల్లాబాద్‌కి చెందిన పాతర శివకుమార్‌కి గతంలో వివాహం జరిగింది. ఆభార్యాభర్తలిద్దరూ రంపచోడవరంలోని ఏరియా ఆసుపత్రి ఆవరణలో ఓ హోటల్ నిర్వహిస్తున్నారు. ఇద్దరు పిల్లలతో కలిసి యర్రంరెడ్డినగరంలో అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నారు. శనివారం కుటుంబంలో సమస్యలు తలెత్తి ఇద్దరూ గొడవపడ్డారు. దీంతో మనస్థాపానికి గురైన ఆశాజ్యోతి రాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

వరరామచంద్రాపురం : వీఆర్‌పురంలో పాత తపాలాశాఖ దగ్గర శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరి గాయాలైయ్యాయి. చొక్కనపల్లికి చెందిన సోడే రామకృష్ణ, కిరణ్ ఇద్దరు కలిసి ఓ ద్విచక్ర వాహనంపైన వీఆర్ పురం వచ్చారు. గ్రామం చివరకు వచ్చేసరికి వాహనం అదుపు తప్పి రహదారి పక్కన ఉన్న పాకను బలంగా ఢీకొట్టి పడిపోయారు. వెంటనే కోతులగుట్ట వైద్యశాలకు తరలించారు. రామకృష్ణ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఆసుపత్రికి తరలించారు.

పల్లెల్లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర

రేఖపల్లిలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఇంటి పరిసరాలను చెత్తచెదారాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచితే వ్యాధులకు దూరంగా ఉంటామని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రవికుమార్ పిలుపునిచ్చారు. శనివారం కళాశాల ఆధ్వర్యంలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని నిర్వహించి ర్యాలీ చేసి మానవహారం చేపట్టారు. కన్వీనరు డాక్టరు జి.మాణిక్యాలరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కేజి వెంకటేశ్, ఎస్ఆర్‌బీ చక్రవర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

వరరామచంద్రాపురం: రేఖపల్లి ఎంపీడీవో కార్యాలయం ఎదుట స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో ఇమ్మానుయాల్, ఎంపీపీ కారంలక్ష్మి, ఏపీవో రెడ్డిబాబు, ఇతరశాఖ అధికారులు ప్రతిజ్ఞ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా పరిసరాల పరిశుభ్రతపై బాధ్యతగా నడుకుందామంటూ నినాదాలు చేశారు. అనంతరం పరిసరాలు శుభ్రం చేసి, ప్రజలకు అవగాహన కల్పించారు.

మోతుగూడెం: గ్రామాల్లో ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవిస్తారని సీలేరు కాంప్లెక్స్ ముఖ్య ఇంజినీర్ కేవీ రాజారావు తెలిపారు. సీఈ కార్యాలయం, డొంకరాయి జలవిద్యుత్కేంద్రం వద్ద స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. సీలేరు కాంప్లెక్స్ ఓఅండ్ఎం సూపరింటెండింగ్ ఇంజినీర్ చిన కామేశ్వరరావు, డొంకరాయి ప్రధాన ఆనకట్ట జలాశయ ఏడీఈ కాళ్ల శివశంకర్‌లు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు బాలకృష్ణ, వరప్రసాద్ పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని ఎంపీడీవో యాదగిరీశ్వరరావు అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా వ్యర్థాల నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ చేశారు. ప్రజలు ఇళ్ల వద్దే తడి, పొడి చెత్తను వేరు చేసి సిబ్బందికి సహకరించాలని ఎంపీడీవో కోరారు.

మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

విద్యుత్తు, తాగునీటి సమస్యలు రాకుండా చూడాలి

అంగన్‌వాడీ కార్యకర్త లక్ష్మిని సత్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: వేసవి దృష్టిలో ఉంచుకుని విద్యుత్తు, తాగునీటి సమస్యలు రాకుండా అధికారులు పని చేయాలని ఎంపీడీవో ఇమ్మానుయాల్ సూచించారు. రేఖపల్లిలోని కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకంతో మండలంలో 743 మంది రైతులు లబ్ధిపొందారని, మొత్తం రూ.54 లక్షలు వచ్చాయన్నారు. ఏవో వర్మ మాట్లాడుతూ లక్ష్యాలను అధిగమించి ధాన్యం విక్రయాలు చేశామని, రాయితీ విత్తనాలు అందించామని చెప్పారు. తహసీల్దార్ సరస్వతి మాట్లాడుతూ రేషన్ సరకులు తీసుకునే లబ్ధిదారులు వేలిముద్ర తప్పనిసరని వివరించారు. వెలుగు ద్వారా 148 సంఘాల సభ్యులు, స్త్రీనిధితో మరికొందరు పేద మహిళలు బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుని, ప్రత్యేక వ్యాపారాలు, ఇతర జీవనోపాధి మార్గాల్లో ముందుకు సాగుతున్నారని సీసీ నాయుడు చెప్పారు. ఈ ఏడాది ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త పథకంతో మొదటి ప్రసవానికి రూ.5వేలు, రెండో ప్రసవంలో ఆడబిడ్డ పుడితే రూ.6వేలు ఐసీడీఎస్ ద్వారా అందిస్తున్నామని, కూనవరం, వీఆర్‌పురం మండలాల్లో ఇప్పటికే 97 మందిని దీనిలో చేర్చామని ఐసీడీఎస్ పీవో తెలిపారు. అనంతరం ఇటీవల జాతీయస్థాయిలో ఉత్తమసేవా పురస్కారం పొందిన వడ్డిగూడెం అంగన్‌వాడీ కార్యకర్త లక్ష్మిని ప్రజాప్రతినిధులు, అధికారులు సత్కరించారు. ఎంఈవో-2 బాబూరావు, ఎంపీపీ కారం లక్ష్మి, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆ గ్రామానికి ఏమైంది ?

- ఉర్లాకులపాడులో వ్యాధులతో అల్లాడుతున్న గిరిజనం
- రెండో రోజూ కొనసాగిన వైద్య శిబిరం

ఉర్లాకులపాడులో సర్వే చేస్తున్న వైద్య బృందం

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రాజవొమ్మంగి మండలం మారేడుబాక పంచాయతీ ఉర్లాకులపాడులో వ్యాధులతో గిరిజనులు అల్లాడుతున్నారు. దాదాపు ఏడాది వ్యవధిలోనే సుమారు ఆరుగురు మరణించినట్లు గ్రామస్థులు తెలిపారు. మరణించిన వారు కిడ్నీ సంబంధిత సమస్యతో బాధపడ్డారని, డయాలసిస్ చేయించుకొన్నారని తెలిపారు. అయితే గ్రామంలో ఏమైందో తెలియక, అనారోగ్యం, కిడ్నీ సంబంధిత సమస్యలు తమకు ఎందుకు వస్తున్నాయో అర్థం కాక వారు ఆందోళన చెందుతున్నారు. అధికారులు వచ్చి చూస్తున్నారే తప్ప పరిష్కారం మాత్రం లభించడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉర్లాకులపాడులో శుక్ర, శని వారాల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు.

ఇళ్లకు వెళ్లి ఆరోగ్యంపై ఆరా..

రంపచోడవరం నుంచి వచ్చిన వైద్యాధికారి డేవిడ్, ఆర్‌బీఎస్‌కె, ఎన్‌సీడీసీడీ కార్యక్రమం అధికారి డాక్టర్ నాగార్జున, జడ్డంగి పీహెచ్‌సీ వైద్యాధికారులు నాగార్జున, పావని శనివారం గ్రామస్థుల ఇళ్లకు వెళ్లి వారి ఆరోగ్యంపై ఆరా తీసి వివరాలు నమోదు చేశారు. శుక్రవారం 43 మందికి రక్త నమూనాలు సేకరించగా ఆరుగురికి అనుమానాస్పద ఫలితాలు వచ్చాయన్నారు. వీరిని తదుపరి పరీక్షల కోసం సోమవారం ప్రత్యేక వాహనంలో కాకినాడ జీజీహెచ్‌కు తరలిస్తున్నామన్నారు. శనివారం మరో 66 మందికి రక్త నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపామన్నారు. గ్రామంలో ఉన్న మూడు ఓవర్ హెడ్ ట్యాంకులు, చేతి పంపుల నీళ్ల ల్యాబ్‌కు పంపామన్నారు. వారం రోజుల పాటు వైద్య శిబిరాలు నిర్వహిస్తామని, అందులో భాగంగా సోమవారం కోసూరివారి వీధి, జి.శరభవరం గ్రామాల్లో శిబిరాలు నిర్వహిస్తామన్నారు.

చాలా ఇబ్బంది పడుతున్నాం

గ్రామంలో ఏమైందో అర్థం కావడం లేదు. భర్తకు డయాలసిస్ నిమిత్తం వారానికి మూడు సార్లు కాకినాడ తీసుకుని వెళ్తున్నాను. ప్రతి వారానికి సుమారు రెండు వేలకు పైగా ఖర్చవుతుంది. సంవత్సరం నుంచి బాధపడుతున్నాం.

- కోసూరి భద్ర, స్థానికురాలు

వికసిత్ భారత్ సాధ్యం

కరపత్రాలు విడుదల చేస్తున్న అధ్యాపకులు

చింతూరు, న్యూస్‌టుడే: డిజిటల్ యుగంలో అన్ని రంగాల్లో స్వయం సమృద్ధి సాధించడం ద్వారా 2047 నాటికి వికసిత్ భారత్ సాధ్యమవుతుందని కాకినాడ పీఆర్ అటానమస్ కళాశాల వాణిజ్య శాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్ పాండు రంగారావు పేర్కొన్నారు. శనివారం డిగ్రీ కళాశాలలో డిజిటల్ యుగంలో శ్రేష్ఠ భారత్ నుంచి వికసిత్ భారత్ 2047 అంశంపై జాతీయ సదస్సును నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు అందరూ అర్థం చేసుకుని అందిపుచ్చుకుంటే సమ్మిళిత అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. అనంతరం వికసిత్ భారత్ కరపత్రాలు ఆవిష్కరించారు. విశాఖపట్నం, సీతానగరం, భద్రాచలం డిగ్రీ కళాశాలల ప్రొఫెసర్లు కిరణ్‌కుమార్, నాగేశ్వరరావు, అవిలాహ్, స్థానిక అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

(c) eenadu

వసుంధర

vasundhara@eenadu.in

సాంకేతిక రంగంలో మహిళల సంఖ్య పెరగడమే కాదు... ఉన్నత స్థానాల్లోనూ నిలబడి తమ సత్తా చాటుతున్నారు. తాజాగా గేమింగ్ రంగాన్నే శాసించే మైక్రోసాఫ్ట్ గేమింగ్ (ఎక్స్‌బాక్స్) విభాగానికి కొత్త సీఈఓగా భారత సంతతి మహిళ ఆశా శర్మ నియమితులయ్యారు. నాలుగు దశాబ్దాల పాటు మైక్రోసాఫ్ట్‌లో సేవలందించి రిటైర్ అవుతున్న దిగ్గజ నేత ఫిలిప్ స్పెన్సర్ స్థానంలో ఆమె ఈ బాధ్యతలు చేపట్టడం... ఇప్పుడు ఓ సంచలనం.

గేమింగ్ సామ్రాజ్యంలో 'ఆశా' కిరణం!

భారతీయ కుటుంబంలో, విలువలతో కూడిన వాతావరణంలో పెరిగారు ఆశ. చిన్నప్పటి నుంచీ చురుకైన అమ్మాయి. 'కష్టపడటం ఒక్కటే సరిపోదు, ఆ కష్టానికి స్పష్టమైన లక్ష్యమూ ఉండాలి' అని తల్లిదండ్రులు చెప్పిన మాటే మంత్రంగా ఆమె తన భవిష్యత్తు నిర్మించుకోవడం ఆరంభించారు. ఆశ బిజినెస్‌లో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ పట్టా పొందారు. 17 ఏళ్ల వయసులోనే ఎస్‌సీ జాన్సన్ అండ్ సన్‌లో మార్కెటింగ్ విభాగంలో పనిచేయడం ఆరంభించారు. ఈ అనుభవం ఆమె కెరియర్‌కు బలమైన పునాది వేసింది. ముఖ్యంగా కార్గిల్, డెలాయిట్, మైక్రోసాఫ్ట్ వంటి కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం తెచ్చిపెట్టింది. చదువయ్యాక ఆశ ఒక ఎన్జీవోను స్థాపించారు. మిలియన్ డాలర్లకంటే ఎక్కువగానే నిధులను సేవాకార్యక్రమాల కోసం సేకరించారట.

2011లో మైక్రోసాఫ్ట్‌లో చేరారామె. అయితే కొన్నాళ్లకే అంటే 2013లోనే ఆ సంస్థను వీడారు. ఆ తర్వాత పలు అంతర్జాతీయ టెక్ కంపెనీలలో పనిచేశారు. రెండేళ్ల క్రితం తిరిగి మైక్రోసాఫ్ట్‌లోని కోర్ ఏఐ విభాగంలో సీనియర్ అధికారి హోదాలో చేరారు. ప్లాట్‌ఫామ్‌ల నిర్మాణం, పార్ట్‌నర్‌షిప్‌లు, డిజిటల్ ఎకోసిస్టమ్స్‌లో ఆమెకు ఉన్న అపారమైన అనుభవం ఇప్పుడు ఆమెను గేమింగ్ విభాగానికి నాయకత్వం వహించేలా చేసింది.

దిగ్గజ సంస్థల్లో ముద్ర...

ఆశ శర్మ పేరు టెక్ లోకంలో మారుమోగడానికి కారణం ఆమె 'ఫేస్‌బుక్ మెటా, ఇన్‌స్టాకార్ట్ వంటి సంస్థల్లో పోషించిన కీలక పాత్రే. ముఖ్యంగా ఫేస్‌బుక్‌లో మెసెంజర్ విభాగానికి వైస్ ప్రెసిడెంట్‌గా ఆమె... కోట్లాది మంది ప్రజలకు చేరువయ్యారు. ఇన్‌స్టాకార్ట్‌లో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా క్లిష్ట సమయాల్లో కంపెనీని లాభాల బాట పట్టించడంలో ఆమె చేసిన వ్యూహాలు అద్భుతంగా పనిచేశాయి.

గత రెండు సంవత్సరాలుగా మైక్రోసాఫ్ట్‌లో పనిచేస్తూ సంస్థ అంతర్గత వ్యవస్థలు, గేమింగ్ వ్యాపార నిర్మాణం, స్టూడియోల సృజనాత్మక శక్తి.. వంటి విషయాలన్నీ లోతుగా అర్థం చేసుకున్నారు. అయితే, మైక్రోసాఫ్ట్ గేమింగ్ ఆదాయ వృద్ధి మందగించడం, గేమింగ్ కంటెంట్ కోసం ప్రపంచ మార్కెట్‌లో ఉన్న తీవ్రమైన పోటీని ఎదుర్కోవడం వంటివి ఆమె ముందున్న సవాళ్లు. ఏఐ సాంకేతికత కంటే, మనుషుల సృజనాత్మకతతో కూడిన ఆటలకే ప్రాధాన్యం అంటారామె.

వ్యక్తిగత జీవితం - కుటుంబం

ఆశ తన వ్యక్తిగత జీవితాన్ని చాలా గోప్యంగా ఉంచడానికి ఇష్టపడతారు. వందల కోట్ల డాలర్ల సామ్రాజ్యాన్ని శాసిస్తున్నా ఆమె కుటుంబానికే ప్రాధాన్యం ఇస్తారు. తన విజయానికి కుటుంబం అందించిన నైతిక మద్దతే పునాది అని తరచుగా చెబుతుంటారామె. పాత పద్ధతులను ప్రశ్నించి, కొత్త దారిని వెతకడం. ఎంత ఎదిగినా తన మూలాలను, తన టీమ్ కష్టాన్ని మర్చిపోకపోవడం, టెక్నాలజీ మారుతున్నా, మానవీయ విలువలు తగ్గకూడదని నమ్మడం ఆమె బలాలు.

బంగారం - వెండి

21న ముగింపు

	బంగారం (24క్యా)	ఆర్నమెంట్ (22క్యా)	వెండి (కిలో)
హైదరాబాద్	1,62,500	1,46,400	2,61,444
విజయవాడ	1,57,625	1,46,000	2,74,000
ప్రొద్దుటూరు	1,55,800	1,43,340	2,68,000
రాజమహేంద్రవరం	1,59,280	1,46,000	2,90,000
విశాఖపట్నం	1,59,280	1,46,000	2,69,000
తమిళనాడు	-----	1,46,800	2,90,000

ఆలోచిద్దాం... స్నేహం చేద్దాం!

ప్రపంచంలో ఏ మూల ఉన్నా మనమంతా సోదరీమణులమే. ఒకరికొకరం సాయం చేసుకోవాలి. సమస్యల పట్ల అవగాహన పెంచుకుని, పరిష్కరించుకోవాలి. సాధికారత దిశగా అడుగులేయాలి.... అంటోంది 'వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ గర్ల్ గైడ్స్ అండ్ గర్ల్ స్కౌట్స్'. అందుకోసం ఏటా ఒక థీమ్‌తో 'వరల్డ్ థింకింగ్ డే'ను ఫిబ్రవరి 22న జరుపుతోంది. అలా ఈ ఏడాది 'మన స్నేహం' అన్నదాన్ని థీమ్‌గా ఎంపిక చేసుకుంది.

కాలచక్రం బుల్లెట్ రైలుతో పోటీపడుతోంది. రెప్పమూసి తెరిచేలోగా రోజులు కరిగిపోతున్నాయి. ఏఐ ప్రపంచం కదా. అప్‌డేట్ కాకపోతే వెనకబడిపోతాం. ఇది సాంకేతికతకే కాదు. స్నేహబంధానికీ వర్తిస్తుంది. లేదంటే నేస్తాల్ని పోగొట్టుకుంటాం.

✦ మేహన, మేఘన ప్రాణ స్నేహితులు. చదువు, పెళ్లి, ఉద్యోగం, పిల్లలు... ఎవరి జీవితాల్లో వాళ్లు బిజీ. భౌతికంగా దూరంగా ఉన్నా ఆరునెలలకో ఏడాదికో కలిసినప్పుడు అదే ఆప్యాయత. కానీ ఈమధ్యే... ఏదో మార్పు. కలిసినప్పుడూ ఎవరి ఆలోచనలు వాళ్లవి. మాట్లాడుకున్నా పెదాలపై పూతలే... స్నేహంలో ఎక్కడో అపశృతి. 'ఒక వీడ్కోలు... కొత్త హలోకి దారితీస్తుంద'ని 'ద అల్కెమిస్ట్' రచయిత పాలో కొయిలో అన్నట్లు పాత స్నేహం కీబోర్డు ఫోన్‌లా బోరుకొట్టి ఉండొచ్చు.. కొత్త పరిచయాలు స్మార్ట్ ఫోన్‌లా ఆకర్షిస్తుండొచ్చు. అలాగని దీన్ని తప్పుపట్టలేం. ఎందుకంటే కొన్ని స్నేహాలు కాలంతోపాటు వెనక్కెళ్లిపోతాయి. ఇది సహజం... పరిణామ సూత్రం. సమయం, ప్రాధాన్యతలు, ఆసక్తులు, విలువలు వేరయినప్పుడు బంధాలూ వేరవుతాయి. ఒక దశకే పరిమితమై అక్కడితో ఆగిపోతాయి. అలాగని కొత్త పరిచయాల్నైనా స్నేహంగా మలచుకోగలుగుతున్నామా అన్నది.. ఆలోచించాల్సిందే!

✦ ఈమధ్య స్నేహితులనేకాదు, అక్కచెల్లెళ్ల మధ్యా ఏదో అడ్డగీత. కనిపించని శూన్యం... స్పందన లోపించిన హృదయాలు, భావం లేని మాటలు... ఎందుకిలా? ఏం కొన్నారు, ఎలా జీవిస్తున్నాం... వీటిని మించిన మాటల్లేవా, తీపి జ్ఞాపకాలెటు పోయాయి? ఒక్కసారి టైమ్ మెషీనెక్కి వెనక్కెళితే ఎంత బాగుంటుందో... అని ఏ ఒక్కరికీ అనిపించడం లేదెందుకని? వీళ్లే కాదు, మిలీనియల్స్, జెన్ జీల్లోనూ ఇదే ధోరణి. హాయ్, హలో, వాట్సప్, వావ్‌లతోనే సరి.

'మనసు భారాన్ని పంచుకోవడానికి ఇద్దరు స్నేహితులైనా మిగిలున్నారా' అని ఎవరూ ఆలోచించడం లేదు. అందుకే థింక్ చేయండి. నెట్‌వర్క్ పెంచుకోండి. అందరితో స్నేహం చేయండి సంతోషంగా ఉండండి అంటున్నారు గర్ల్ గైడ్స్ అండ్ గర్ల్ స్కౌట్స్ సభ్యులు.

✦ 'ఫేస్‌బుక్‌లోనో ఇన్‌స్టాలోనో ఎంతమంది ఫాలో అవుతున్నారనేదీ కాదు. మనకంటూ కష్టం వస్తే ఒక్క క్షణం వెనకాముందూ ఆలోచించకుండా పరుగెత్తుకొచ్చే ప్రాణ స్నేహితులు ఒక్కరైనా ఉండాలి' అని అనుకుంటాం కదా. మరి మనమూ అలాగే ఉంటున్నామా అన్నదీ ఆలోచించండి. అలాంటి స్నేహితులు మీకున్నా మీరూ అలాగే ఉన్నా నిశ్చింతగా ఉండొచ్చు. అలా లేరనుకుంటే జీవనశైలిని మార్చుకోవాల్సిందే. లేకపోతే ఏదోక దశలో ఒంటరితనం వెతుక్కుంటూ వస్తుంది. అందుకే, ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని థింక్ చేద్దాం! సరిహద్దులూ సంస్కృతులతో సంబంధం లేకుండా చేయీ చేయీ కలుపుదాం. స్నేహంగా ఉందాం... స్నేహాన్ని పంచుదాం... సమస్యలకీ స్పందిద్దాం!

ఎలా మొదలైంది?

ప్రపంచ దేశాలకు చెందిన గర్ల్ గైడ్స్ అండ్ గర్ల్ స్కౌట్స్ ప్రతినిధులు 1926 నాటి సమావేశంలో తమ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఒక రోజు ఉండాలనుకున్నారు. దానికే 'థింకింగ్ డే'గా పేరు పెట్టి అందుకు ఫిబ్రవరి 22ను ఎంపికచేశారు. అలా మొదలైన ఈ థింకింగ్ డేకి నేటికి వందేళ్లు. ఈ గైడ్స్ అండ్ స్కౌట్స్ సంస్థకు మొత్తం ప్రపంచవ్యాప్తంగా ఐదు కేంద్రాలు ఉండగా అందులో ఒకటి మనదేశంలో 'సంగం' పేరుతో పుణెలో ఉంది.

నుదుటి మీద గీతలు తగ్గవా?

నా వయసు 35. ఈ మధ్య నుదిటి మీద గీతల్లా వస్తున్నాయి. ఇది వృద్ధాప్య ఛాయల్ని సూచిస్తుందని ఎక్కడో చదివాను. నిజమేనా? యూత్‌ఫుల్‌గా మారాలంటే నేనేం చేయాలి? - శ్రీనిత, ప్రొద్దుటూరు

డియర్ వసుంధర

- సూరపనేని పద్మావతి డెర్మటాలజిస్ట్

నుదిటి మీద గీతలు రావడానికి రెండు రకాల కారణాలు. ఒకటి చర్మంలో ఎలాస్టిసిటీ, కొలాజెన్ తగ్గడం వల్ల నుదురు, కళ్లు, మూతి చుట్టూ వచ్చే సన్నటి గీతలు. వీటినే స్టాటిక్ లైన్స్ అంటాం. రెండోది మనం ఆశ్చర్యంగా, కోపంగా చూసినప్పుడు, నవ్వినప్పుడు... ఏర్పడే ఎక్స్‌ప్రెషన్ లైన్స్. ఇవి హావభావాలు పలికించినప్పుడు అక్కడ ఉండే ఫ్రంటాలిస్ అనే కండరం మూమెంట్స్ వల్ల వస్తాయి. నుదిటి మీద అడ్డంగానే కాదు, కళ్ల చివర, రెండు కనుబొమల మధ్య కూడా ఏర్పడతాయి. ఇవి చాలా రోజుల నుంచి ఉన్నా, వయసు పెరుగుతున్నా చర్మం మీద శాశ్వతంగా ఉండిపోతాయి. దాంతో మీరు ముఖంలో భావాలు పలికించకపోయినా, ఐబ్రోస్ ఎత్తి ఆశ్చర్యంగా చూడకపోయినా అవి అలానే కనిపిస్తాయి. ఇవి క్రీముల వల్ల తగ్గవు. ఎక్స్‌ప్రెషన్స్ పలికించినప్పుడు అతిగా స్పందించే కండరాన్ని రిలాక్స్ చేయాలి. ఇందుకోసం బాటులినం టాక్సిన్ అనే ఇంజెక్షన్ ఆ ప్రదేశంలో ఇస్తాం. అప్పుడు శాశ్వతంగా గీతలు రాకుండా కొంత ఆపొచ్చు. దీనివల్ల ఆరునెలల వరకూ ఆ గీతలు కనిపించవు. ఇలా ఏడాదికి రెండుసార్లు చేయించుకోవాలి. ఈ కండరాలకు ఉపశమనం కల్పించినా స్టాటిక్ లైన్స్ కనిపిస్తుంటాయి ఈ గీతలు తగ్గడానికి కొలాజెన్ స్టిములేషన్ ట్రీట్మెంట్స్ అందించొచ్చు.

మీకు తెలుసా!

మనకు కితకితలు పెడితే వెంటనే నవ్వొచ్చేస్తుంది కదా! దీనికి కారణం మనపై దాడి జరుగుతుందని శరీరంలో స్పర్శను గుర్తించే నాడులు మెదడుకి వేగంగా సంకేతాలు పంపిస్తాయట. అందుకే ఆ సమయంలో ఉలిక్కిపడటం, నవ్వడం చేస్తామట. పురుషులతో పోలిస్తే మహిళలు, చిన్నారుల్లో ఈ నాడులు సున్నితంగా ఉండటం వల్ల ఎక్కువగా నవ్వుతారని అధ్యయనాలు చెబుతున్నాయి.

అమ్మకి కావాలి రెండేళ్లు..!

పిల్లల మధ్య ఏడాది వయసు తేడా ఉంటే ఒకరికొకరు తోడుంటారు, కలిసి పెరుగుతారు అంటూ పెద్దవాళ్లు చెబుతుంటారు. దీన్నే 'టూ అండర్ టూ' పద్ధతిగా పిలుస్తున్నారు నిపుణులు. చూడ్డానికీ, వినడానికీ ఇది బాగానే ఉన్నప్పటికీ తల్లికి మాత్రం మంచిది కాదంటున్నారు. మొదటికాన్పు తరవాత శారీరకంగా, మానసికంగా కోలుకోవడానికి రెండేళ్ల సమయం పడుతుందట. కటి భాగం కోలుకోవడానికి, హార్మోన్లు సాధారణ స్థితికి రావడానికి, నిద్రలేమి గాడిలో పడడానికి కొంతమందికి రెండు నుంచి ఐదేళ్ల దాకా పట్టొచ్చు అంటున్నాయి అధ్యయనాలు. అందుకే వెంటవెంటనే ఇద్దరు పిల్లలున్న అమ్మలు నిద్రలేమి, శారీరక శ్రమతో తొందరగా అలసిపోతున్నారట. రోగనిరోధక శక్తి తగ్గుతుంది. ఇలా తొలి శిశువు పుట్టిన పద్దెనిమిది నెలలలోపు మళ్లీ ప్రెగ్నెంట్ అయితే పుట్టబోయే బిడ్డ తక్కువ బరువుతో, నెలలు నిండకుండా పుట్టే అవకాశాలు ఉన్నాయని డబ్ల్యూహెచ్‌ఓ అంటోంది. అందుకే రెండో బిడ్డకి కనీసం రెండేళ్ల వ్యవధి పాటించమంటోంది.

మా లక్‌పతి దీదీలు మీరే!

హైదరాబాద్‌లోని స్టార్ హోటల్.. జాతీయ గ్రామీణ జీవనోపాధి పథకం 25వ జాతీయ స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరుగుతోంది. దానికి కేంద్ర జాతీయ గ్రామీణాభివృద్ధి, వ్యవసాయశాఖల మంత్రి శివరాజ్‌సింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.. కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఐఏఎస్ అధికారులతోపాటు 26 రాష్ట్రాల మహిళా స్వయం సహాయక సమాఖ్య ప్రతినిధులూ పాల్గొన్నారు. ఆ వేదికపై ఇద్దరు సామాన్య మహిళల వ్యాఖ్యలతో చేశారు. ఉర్దూ, మరాఠీ, భోజ్‌పురి, బిహారీ, ఒరియా యాసల్లో మాట్లాడుతున్న వాళ్లని చూసి కేంద్రమంత్రి ఆశ్చర్యపోయారు. ఇద్దరూ స్వయం సహాయక సంఘాల మహిళలని తెలిసి 'అద్భుతం... మా లక్‌పతి దీదీలంటే మీరే' అంటూ ప్రశంసించారు.

వాళ్లిద్దరిదీ వరంగల్ జిల్లానే. ఉప్పునూతుల శోభారాణిది వరంగల్ కాగా, సిరిమల్లె గీతది పెరకవేడు. మహిళా సంఘాల కార్యకలాపాల్లో చురుగ్గా వ్యవహరిస్తోన్న వీళ్లని 2007లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు ఇతర రాష్ట్రాల్లోని మహిళా సంఘాలకు శిక్షణ ఇచ్చేందుకు ఎంపిక చేసింది. ఇందుకు హిందీ పరిజ్ఞానం అవసరమవ్వడంతో సెర్ప్ అధికారులు వీరిద్దరికీ ఓరుగల్లు జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏడాది శిక్షణ ఇప్పించారు. వీళ్లు పట్టుదలగా నేర్చుకుని, ఇతర రాష్ట్రాల్లోని మహిళా సంఘాలకు శిక్షణ ఇవ్వడం ఆరంభించారు. ప్రాంతమేదైనా వారి యాస, వాడుక పదాలను గమనించి మాట్లాడుతూ వారితో మమేకమవుతారు. ఆ మధ్య ముస్సోరీలో ఐఏఎస్‌లకూ ఎస్‌హెచ్‌జీల గురించి తరగతులు చెప్పారు. జీ20 సదస్సులోనూ వ్యాఖ్యాతలుగా మెప్పించారు. శోభ దూరవిద్యలో పీజీ చేసి, పీహెచ్‌డీ చేస్తున్నారు. గీత ఎంఏ చదివారు.

– ఆకారపు మల్లేశం, హైదరాబాద్

దైవ దర్శనానికి వెళ్తూ.. కానరాని లోకాలకు

✦ బస్సు ఢీకొని ఒకరి మృతి.. ముగ్గురికి గాయాలు.

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: వాడపల్లి వెంకన్నను దర్శించుకోవాలని.. ఏడువారాల స్వామికి మొక్కులు తీర్చుకోవాలని కొండంత భక్తితో ఆయన వచ్చారు. అంతలో జరిగిన ప్రమాదంలో మృతిచెందారు. ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఒకరు మృతిచెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఆత్రేయపురం ఎస్సై రాము తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లూరు జిల్లా కావలి గ్రామానికి చెందిన చేబ్రోలు పురుషోత్తం(60).. ఆత్రేయపురం మండలం వాడపల్లిలోని వేంకటేశ్వరస్వామివారి దర్శనం కోసం శనివారం రాజమహేంద్రవరం వచ్చారు. అక్కడి నుంచి ఆలయానికి ఆటోలో బయలుదేరారు. మార్గమధ్యలో వద్దిపర్రు వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ముందు ఉన్న ఆటోను తప్పించబోయి వీరి వాహనాన్ని రాసుకుంటూ వెళ్లడంతో నలుగురికి గాయాలయ్యాయి. వీరిని వెంటనే రాజమహేంద్రవరంలోని ప్రైవేటు ఆసుపత్రులకు తరలించారు. పురుషోత్తం కాలికి తీవ్రగాయమవ్వడంతో పరిస్థితి విషమించి చికిత్స పొందుతూ ఆసుపత్రిలోనే మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మిగిలిన వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు.

75 రోజుల ప్రణాళిక అమలు చేయండి : ఆర్‌జేడీ

పిల్లలతో మాట్లాడుతున్న ఆర్‌జేడీ నాగమణి

శ్యామలాసెంటర్: ఉపాధ్యాయులు బోధనా పద్ధతుల్లో ఆధునిక సాంకేతికత జోడించి ఆసక్తికరమైన తరగతి గదిని రూపొందించాలని ప్రాంతీయ విద్యాసంచాలకులు (ఆర్‌జేడీ) జి.నాగమణి అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రాథమిక పాఠశాల క్లస్టర్ స్కూలు కాంప్లెక్స్ సమావేశాలను శనివారం పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో అమలవుతున్న జీఎఫ్‌ఎల్‌ఎన్ 75 రోజుల ప్రణాళిక అమలు తీరును ఉపాధ్యాయులతో చర్చించారు. ప్రతి ఉపాధ్యాయుడు జీఎఫ్‌ఎల్‌ఎన్ కార్యక్రమాన్ని ప్రణాళికా బద్ధంగా నిర్వహించాలన్నారు. చున్నీలాల్ జాజూ పాఠశాలను పరిశీలించారు. డీఎస్ఈవో కె.వాసుదేవరావు, డీఐ బి.దిలీప్‌కుమార్, ప్రధానోపాధ్యాయిని టి.సరస్వతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్ ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
ఆఫీస్ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ డి.నెం.20-1-10/8, 2వ అంతస్తు, సూపర్ బజార్ కాంప్లెక్స్, మెయిన్‌రోడ్, కాకినాడ - 533 001 మరియు బ్రాంచ్ ఆఫీసు: రాజోలు వెబ్‌సైట్:http://www.shriramfinance.in./auction

ముత్యాల ఆదినారాయణ గారికి చెందిన స్థిరాస్తులకు సంబంధించి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్స్ 9(1) తో కలిపి చదవబడే, స్థిరాస్తుల విక్రయం కొరకు **తేది 09.01.2026 నాటి ఇంటెండింగ్ సేల్ నోటీసు** యొక్క 30 రోజుల గడువు ముగిసిన తరువాత ఇప్పుడు జారీ చేయబడిన ఈ-వేలం విక్రయ నోటీసు చట్టం 54/2002 లోని సెక్షన్ 13(8) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 లోని రూల్ 8(6) ప్రకారం నిర్దేశించిన విధంగా మీ విముక్తి హక్కును వినియోగించుకోవడంలో మీరందరూ విఫలమైనందున, ఈ-వేలం విక్రయ నోటీసు జారీచేయబడిందని ఋణగ్రహీతలుకు/హామీదారులుకు/తనఖాదారులకు/కో-అప్లికెంట్స్‌కు/ సహ ఋణగ్రహీతలుకు తెలియజేయడమైనది.

సాధారణ ప్రజలకు మరియు ముఖ్యముగా ఈ క్రింద పేర్కొన్న ఋణగ్రహీతలుకు/తనఖాదారులకు తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటర్ (శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్) వద్ద తాకట్టు పెట్టబడిన ఈ క్రింది వివరించిన స్థిరాస్తులను **"ఎక్కడ ఉన్నది అక్కడ " "ఏస్థితిలో ఉంటే ఆ స్థితిలో మరియు ఏమి ఉంటే అది "** ప్రాతిపదికన **31.03.2026 నాడు ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంట వరకు విక్రయించబడును.** SAFAESI చట్టం లోని సెక్షన్ 13(2) క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్(సెక్యూర్డ్ క్రెడిటర్)వారు ఋణగ్రహీతలుకు/హామీదారులుకు జారీచేసిన **31.10.2022** తేది డిమాండ్ నోటీసు ప్రకారం **31.10.2022** నాటికి బాకీ ఉన్న **రూ.72,44,836.00** మరియు **01.11.2022** నుండి తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు రాబట్టుకొనుట కొరకు ఈ వేలం నిర్వహించబడుతుంది.

అగ్రిమెంట్ నెం. **RAZOLTF1602180001 & RAZOLTF1802280003**

ఋణగ్రహీతలు/హామీదారు(లు) పేర్లు మరియు చిరునామాలు:

1)ముత్యాల ఆదినారాయణ, తండ్రి. సత్యనారాయణ, హిందు, వయస్సు.64 సం॥, కొబ్బరి వ్యాపారం, డి.నెం. 5-108, రామరాజులంక చెరువు గట్టు, మలికిపురం:533 253, రాజోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా.

2)ముత్యాల నాగలక్ష్మి , భర్త: ఆదినారాయణ, హిందు, వయస్సు.58 సం॥, గృహిణి, డి.నెం. 5-108, రామరాజులంక చెరువు గట్టు, మలికిపురం: 533 253, రాజోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా.

3. గుబ్బల వెంకట వేణు జయప్రకాష్, తండ్రి: దక్షిణ మూర్తి, హిందు, వయస్సు.36 సం॥, ఇంటి చిరునామా: డి.నెం. 1-409, ఎర్రన్నరెడ్డి నగర్, రంపచోడవరం:533 288, తూర్పుగోదావరి జిల్లా.

స్థిరాస్తి వివరములు

RAZOLTF1602180001 & RAZOLTF1802280003 మల్కిపురం సబ్ రిజిస్ట్రార్ దస్తావేజు నెంలు. **627/2016 & 760/2018** ప్రకారం ముత్యాల ఆదినారాయణ గారికి చెందిన స్థిరాస్తి వివరములు

తూర్పుగోదావరి జిల్లా, మలికిపురం సబ్-జిల్లా, రామరాజులంక పంచాయితీ మరియు గ్రామ ఖాతాలు అసెస్‌మెంట్ నెం.705, ఆర్.ఎస్. నెం.160/17లో మొత్తం స్థలం ఎ॥0.52 సెంట్లలలో ఎ॥0.12 సెంట్లు లేదా 580.8 చ॥గ॥ విస్తీర్ణము గల స్థలములో 1043 చ॥అ॥ ప్లింత్ ఏరియా కలిగిన డి.నెం.5-152 గల గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి భవనమునకు సంబందించిన యావదాస్తికి సరిహద్దులు: **తూర్పు:** ఎమ్ నాగేశ్వరరావు గారికి చెందిన భూమి, **దక్షిణం:** ఎమ్ కృష్ణ మూర్తి గారికి చెందిన భూమి, **పడమర:** గవర్నమెంట్ పుంత **ఉత్తరం:** ఎమ్ వెంకట నరసింహరావు గారికి చెందిన భూమి.

ఆస్తిపై ఉన్న రుణభారాలు ఏమి లేవు.

అగ్రిమెంట్ నెంలు.	ఆస్తి రిజర్వ్‌ధర	EMD మొత్తం:	బిడ్ పెంపుదల మొత్తం:	EMD చెల్లింపు విధానం	వేలం తేది	EMD చెల్లించడానికి చివరి తేది	ఆస్తి తనిఖీ తేది
RAZOLTF1602180001 & RAZOLTF1802280003	రూ.50,88,000/- (అక్షరాల యాభై లక్షల ఎనభై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే)	రూ.5,08,800/- (అక్షరాల ఐదు లక్షల ఎనిమిది వేల ఎనిమిది వందల రూపాయలు మాత్రమే)	రూ.25,000/-	డిడి రూపంలో శ్రీ రామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట తీయవలెను	31.03.2026	30.03.2026	28.03.2026

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ సృష్టించుకోవడం ,డేటా అప్‌లోడ్ చేయడం, బిడ్ సమర్పించడం, ఈ బిడ్డింగ్ ప్రక్రియ పై శిక్షణ మొదలైన వాటి కోసం **మెస్సర్స్ శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్** , కాంటాక్ట్ పర్సన్: **శ్రీ గౌరవ్ నంబూదిరి ఫోన్: 9833922941**, ఈమెయిల్ : శ్రీ గౌరవ్ నంబూదిరి <gaurav.n@samil.in> వారిని సంప్రదించవచ్చు. ఆస్తికి సంబంధించిన సందేహాల కోసం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆథరైజ్డ్ ఆఫీసర్, **ఓ.కృష్ణకుమార్, ఫోన్: 7416293294** నంబరులో ఆఫీసు వేళల్లో మరియు పని దినాలలో సంప్రదించవచ్చు. ఎటువంటి కారణం చూపకుండా ఏవైనా లేదా అన్ని బిడ్లను తిరస్కరించే హక్కు అధీకృత అధికారికి ఉంది. ఆన్‌లైన్ వేలం మా ఏజెన్సీ అయిన శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్ వారి వెబ్‌సైట్ :(https://eauctions.Samil.in/home) లో నిర్వహించబడుతుంది. టెండర్ సమర్పణ, బిడ్ ఫారం పొందడం మరియు పూర్తి నిబంధనలు కోసం **https://eauctions.Samil.in/home** మరియు విక్రయానికి సంబంధించిన సవివరమైన నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్ లోని https://www.shriramfinance.in/auction లింక్‌ను చూడగలరు.

గమనిక:**NCLT** చెన్నై వారి ఆదేశాల మేరకు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేయబడినది. అని దీని ద్వారా తెలియజేయడమైనది. తదుపరి పేరు మార్పుకు సంబంధించి 30-11-2022 నాడు జారీ అయిన సర్టిఫికేట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం 30.11.2022 తేది నుండి అమలులోకి వచ్చేలా మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది

ప్రదేశం: కాకినాడ, తేది.21.02.2026 సం/- అధీకృత అధికారి, శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్

నిరంతర ప్రయత్నమే విజయానికి పునాది

✦ 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు

మాట్లాడుతున్న డీఎస్ఈవో వాసుదేవరావు, వేదికపై ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు, 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం

దేవీచౌక్, శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: విజయం వరించే వరకు విద్యార్థులు తమ ప్రయత్నాన్ని ఆపొద్దని, నిరంతర ప్రయత్నమే విజయానికి బాటలు వేస్తాయని వక్తలు పేర్కొన్నారు. 'ఈనాడు ఈటీవీ' ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు శనివారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని ఎఫ్‌డీసీ సెమినార్ హాలులో నిర్వహించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ప్రతి పాఠశాల (ప్రభుత్వ/ప్రైవేటు) నుంచి నాలుగు విభాగాల్లో ముగ్గురు చొప్పున 7 నుంచి 10వ తరగతి చదువుతున్న 76 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా డీఎస్ఈవో కె.వాసుదేవరావు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు హాజరయ్యారు. డీఎస్ఈవో మాట్లాడుతూ రెండు దశలు దాటుకుని వచ్చిన విద్యార్థులు అపజయం ఎదురైనా నిరాశ చెందకూడదని సూచించారు. పోటీల్లో పాల్గొన్నవారందరూ 50 శాతం విజయం సాధించినట్లేనన్నారు. విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభా పాటవాలు వెలికితీసేందుకు 'ఈనాడు ఈటీవీ' కృషి అభినందనీయమన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామచంద్రరావు మాట్లాడుతూ గెలుపోటములను విద్యార్థులు సమానంగా తీసుకోవాలన్నారు. తమకు ఆసక్తి ఉన్న రంగాలను ఎంపిక చేసుకుని రాణించాలని సూచించారు. ఆ దిశగా తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలన్నారు. 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించేందుకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని 120 పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో డివిజన్ స్థాయి పోటీలు నిర్వహించామన్నారు. ఆయా పోటీలకు 25వేల మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. డివిజన్ స్థాయిలో విజేతలకు రాజమహేంద్రవరంలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించామన్నారు. బహుమతులు రాని విద్యార్థులు ఏ మాత్రం నిరాశచెందకుండా మళ్లీ ప్రయత్నం చేయాలని సూచించారు. అనంతరం విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

పోటీలకు హాజరైన విద్యార్థులు

విజేతలు వీరే..

వ్యాసరచన : ప్రథమ స్థానం: జి.మైథిలి, 9వ తరగతి, ప్రతిభ పాఠశాల, రాజమహేంద్రవరం. ద్వితీయ : పి.దుర్గా అక్షయ, 10వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వాడపల్లి. తృతీయ : ఆర్.అలేఖ్య, 10వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండపేట. **చిత్రలేఖనం :** ప్రథమ స్థానం : సీహెచ్ లక్ష్మీప్రసన్న, 9వ తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మద్దూరు. ద్వితీయ : ఎ.దీక్షితవల్లి, 9వ తరగతి, శ్రీ సత్యసాయి గురుకులం, రాజమహేంద్రవరం. తృతీయ : బి.రోష్ని, 7వ తరగతి, విద్యాంజలి పాఠశాల, కాకినాడ. **ఉపన్యాసం:** ప్రథమ స్థానం : కె.నవీన్ నవతేజ్, 8వ తరగతి, భాష్యం స్కూల్, కాకినాడ. ద్వితీయ : డి.సరయు, 9వ తరగతి, లోయల్ ఇంగ్లిష్ మీడియం స్కూల్, తుని. తృతీయ : బీటీవీ కృష్ణ, 10వ తరగతి, లోయల్ ఇంగ్లిష్ మీడియం స్కూల్, తుని. **క్విజ్:** ప్రథమ స్థానం : పి.షైనీ, 7వ తరగతి, ఎస్‌ఆర్ ప్రైమ్ స్కూల్, రాజమహేంద్రవరం. ద్వితీయ : పి.సందీప్, 9వ తరగతి, లోయల్ ఇంగ్లిష్ మీడియం స్కూల్, తుని. తృతీయ : వి.శ్రీహరి సంజయ్, 10వ తరగతి, శ్రీప్రకాష్ విద్యానికేతన్, రాజమహేంద్రవరం.

దేవుడితో రాజకీయం.. కల్తీ నెయ్యితో అపచారం

వైకాపా తీరుపై కూటమి నాయకుల ఆగ్రహం

ఈనాడు, రాజమహేంద్రవరం: వైకాపా అధికారంలో ఉన్న అయిదేళ్లు హిందూ ధర్మంపై దాడులకు పాల్పడిందని.. ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసినా ఆ పార్టీ అధినేతకు బుద్ధిరాలేదని మంత్రి కందుల దుర్గేష్, కూటమి ఎమ్మెల్యేలు మండిపడ్డారు. రాజమహేంద్రవరంలో మంత్రి ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు బీవీఆర్ చౌదరి మాట్లాడుతూ.. హిందూ ధర్మంపై జగన్‌కు నమ్మకం లేకపోతే లేకపోవచ్చని.. ఆ పార్టీలో హైందవాన్ని నమ్ముతున్న ఇతర నాయకులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ.. వైకాపా నాయకులు ప్రజా సమస్యలు గాలికొదిలేసి, చట్టసభలో చెప్పులు ధరించి వేంకటేశ్వరస్వామి చిత్రపటాలతో రాజకీయాలు చేశారన్నారు.

జగన్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి..

పులివెందుల ఎమ్మెల్యే దర్శకత్వంలో, బొత్స నాయకత్వంలో కలియుగ దైవం వేంకటేశ్వర స్వామికి అపచారం జరిగింది. దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించాం. పార్లమెంటరీ వ్యవస్థలో దేవుడితో రాజకీయాలు చేసిన దాఖలాలు ఎన్నడూ లేవు. అరాచకాన్ని మాత్రమే నమ్ముకున్న జగన్.. అధికారంలో ఉన్నపుడు, ఇప్పుడూ అదే పంథా కొనసాగిస్తూ ప్రజల మనోభావాలు దెబ్బతీస్తున్నారు. భేషరతుగా ఆయన ప్రజలకు క్షమాపణ చెప్పాలి.

- నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్యే, అనపర్తి

అరాచకం మాత్రమే తెలిసిన వ్యక్తి జగన్

తిరుపతి లడ్డూ విషయంలో చేసిన తప్పును అంగీకరించాల్సిందిపోయి.. దానిని కప్పిపుచ్చుకునేందుకు ఇప్పుడు వైకాపా నాయకులు నానా యాగీ చేస్తున్నారు. శాసనమండలిలో అపచారం చేశారు. జగన్‌కు, ఆ పార్టీ నాయకులకు రాజ్యాంగం, చట్టం, ప్రజలంటే గౌరవం లేదు. ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్‌ను చంపి డోర్‌డెలివరీ చేస్తే నోరెత్తని నాయకులు.. ఇప్పుడు శాంతిభద్రతల గురించి మాట్లాడుతున్నారు.

-ముప్పిడి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే, కొవ్వూరు

అవమానించడమే ఆయన అజెండా

అయిదేళ్లపాటు రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన జగన్.. హైందవ సంప్రదాయాలను, సనాతన ధర్మాన్ని అవమానించడమే అజెండాగా చేసుకున్నారు. ఇతర దేశాలు మన సంప్రదాయాలను గౌరవిస్తుంటే అందుకు భిన్నంగా ఇక్కడ వ్యవహరిస్తున్నారు. అధికారంలో ఉన్నపుడు తిరుమల మాఢవీధుల్లో చెప్పులతో తిరిగారు. పరమతాన్ని గౌరవించాలనే కనీస జ్ఞానం లేని జగన్‌ను, వైకాపా నాయకులను తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

-బత్తుల బలరామకృష్ణ, ఎమ్మెల్యే, రాజానగరం

మతసామరస్యాన్ని దెబ్బతీసే కుట్ర

రాష్ట్రంలో 2019లో జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత మత సామరస్యాన్ని దెబ్బతీసే ప్రక్రియ ప్రారంభమైంది. అది నేటికీ కొనసాగుతోంది. ప్రసాదం కల్తీని పక్కదారి పట్టించేందుకు ఇప్పుడు భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా మండలిలో వ్యవహరించారు. దీనిని అన్ని మతాల వారు ఖండించాలి. కల్తీ నెయ్యి వ్యవహారం ద్వారకా తిరుమలకూ పాకినట్లు తెలుస్తోంది. విచారణ పూర్తయితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి.

-మద్దిపాటి వెంకటరాజు, ఎమ్మెల్యే గోపాలపురం

ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆవరణలో ఆయుష్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

ఆయుష్షు పోస్తున్నారు!

◗ ఉమ్మడి ప్రకాశంలో 8 ఆసుపత్రి భవనాల నిర్మాణం

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

దీర్ఘకాలంగా నిరాదరణకు గురైన ఆయుష్ ఆసుపత్రులకు కూటమి ప్రభుత్వంలో జవసత్వాలొచ్చాయి. ఇప్పటివరకు సరైన వసతుల్లేకుండా చిన్న గదుల్లో నిర్వహిస్తున్న ఆసుపత్రులకు కొత్త భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా తొలి దశలో కొన్ని ఆసుపత్రుల నిర్మాణం చేపట్టగా, వాటిల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 8 ఆసుపత్రులకు నిధులు మంజూరయ్యాయి. ఒంగోలు నగరంలోని పాత రిమ్స్‌లో నడుస్తున్న మూడు విభాగాలను ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రూ.50 లక్షలతో నిర్మించే నూతన భవనంలోకి మార్చనున్నారు. దీనికి శనివారం ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ శంకుస్థాపన చేశారు. ఇందులో ఆయుర్వేదం, హోమియో, యునాని సేవలు అందుబాటులో రానున్నాయి. త్వరలో ఆర్‌డీడీ కార్యాలయానికి సైతం నిధులు విడుదల చేస్తారని సమాచారం. స్థల సేకరణ జరిపి సిద్ధంగా ఉండాలని ఆయుష్‌శాఖ ఉన్నతాధికారులు సూచించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలోని కంభం మండలం తురిమెళ్ల, సింగరాయకొండ, సంతనూతలపాడు, దర్శి మండలం చందలూరు, మార్టూరు, యద్దనపూడి మండలం పూనూరు, కందుకూరులోని ఆసుపత్రులకు నూతన భవనాల నిర్మాణానికి రూ.30 లక్షల చొప్పున కేటాయించారు. పీహెచ్‌సీ, సీహెచ్‌సీల్లో కొనసాగుతున్న ఆసుపత్రుల భవనాల ఆధునికీకరణకు రూ.20 లక్షల చొప్పున నిధులిచ్చారు. ఆరు నెలల్లో పనులు పూర్తిచేయాలని గుత్తేదారులకు ఆదేశాలిచ్చారు.

గిద్దలూరులో 50 పడకలతో...: గిద్దలూరులో రూ.15 కోట్లతో 50 పడకల సమీకృత ఆయుష్ వైద్యశాల ఏర్పాటుకు రాష్ట్ర ఆయుష్ డైరెక్టర్ దినేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.2 కోట్లు విడుదల చేశారు. వైద్యశాల భవన నిర్మాణ పనులకు ఏపీఎంఎస్ఐడీసీ అధికారులు జాతీయ ఆయుష్ మిషన్ నిబంధనలకు అనుగుణంగా ఖర్చు చేయాలని సూచించారు. వైద్యశాల నిర్మాణానికి రెవెన్యూశాఖాధికారులు ఆయుష్ శాఖకు స్థలం అప్పగించిన అనంతరం పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. వైద్యశాల నిర్మాణానికి అనుమతి మంజూరు చేయడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్, రాష్ట్ర ఆయుష్‌శాఖ డైరెక్టర్‌కు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

గమండ్లా, గవండ్లా/ఈడీగా కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు గమండ్లా, గవండ్లా/ఈడీగా కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' గమండ్లా, గవండ్లా/ఈడీగా కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతోపాటు సంబంధిత కుటుంబీకులు నేడు (22 ఫిబ్రవరి 2026 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
9154772006,
9154366099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

✪ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు సంబంధించిన వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన నంబర్లకు వాట్సాప్‌లో పంపవచ్చు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

ఎన్నాళ్లీ అగచాట్లు?

◗ ఒంగోలు రైల్వేస్టేషన్‌లో గుంతలమయంగా ప్లాట్‌ఫాంలు
◗ ఏడాదిగా పూర్తికాని పాదచారుల వంతెన నిర్మాణ పనులు

ఒంగోలు రైల్వేస్టేషన్‌లో రాత్రి పూట రైలు ఎక్కాలన్నా, దిగాలన్నా సమస్యే. చుట్టూ చీకటి.. పక్కన ఉన్న గుంతలో ఎక్కడ జారిపడిపోతామోనని అడుగులో అడుగు వేసుకుంటూ రావాల్సిన పరిస్థితి. రోజుకు ఒకరిద్దరు ప్రయాణికులు పడిపోతూ గాయాలపాలవుతున్నారు. ఏడాదిగా సమస్య ఉన్నా, రైల్వే అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.. చేస్తాం.. అన్న ధోరణితో వ్యవహరిస్తున్నారు. -ఈనాడు, ఒంగోలు

ఒంగోలు రైల్వేస్టేషన్‌లోని ఒకటో నంబరు ప్లాట్‌ఫాంలో నిలిచిపోయిన పాదచారుల వంతెన నిర్మాణ పనులు

ఒకటో నంబరు ప్లాట్‌ఫాం నుంచి రెండు, మూడు అక్కడ నుంచి అవతలి గైడు ప్లాట్‌ఫాంలకు వెళ్లేందుకు పాదచారుల వంతెన నిర్మాణానికి ఏడాది కిందట పనులు మొదలు పెట్టారు. గుంతలు తవ్వేసి చుట్టూ రేకులు అడ్డుగా పెట్టారు. రైళ్లు ఎక్కువగా వచ్చే ఒకటి, మూడో నంబరు ప్లాట్‌ఫాంలోనే పెద్ద గుంతలు తవ్వేసి వదిలేయడంతో కేవలం మూడు అడుగుల స్థలం మాత్రమే ఉంది. రైలు దిగిన తరువాత లగేజీలు తీసుకుని రావాలంటే పాట్లు తప్పడం లేదు. రాత్రి సమయంలో పిల్లలతో వచ్చేవారు, వృద్ధులు నరకయాతన అనుభవిస్తున్నారు. అక్కడ ఎలాంటి దీపాలు లేవు. చీకట్లో ఎక్కడ అడుగు వేయాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. ఒంగోలులో రైలు ఎక్కాలన్నా, దిగాలన్నా భయంతో వణికిపోతున్నారు.

కురవని అమృతం...

ఒంగోలు రైల్వేస్టేషన్‌లో అమృత్ భారత్ పథకం కింద రూ. 29 కోట్లతో అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించారు. స్టేషన్‌లో సౌకర్యాల కల్పన చేపట్టాల్సి ఉంది. ఇప్పటికే రైల్వేస్టేషన్ ఏసీ వెయిటింగ్ హాలు అందుబాటులో లేకుండా పోయింది. స్టేషన్ ఆటో స్టాండ్ వద్ద రహదారి సక్రమంగా లేదు. వర్షం కురిస్తే నీళ్లు నిలిచిపోయి ఇబ్బందులు తప్పడం లేదు. పార్కింగ్ సమస్య ఉంది. స్టేషన్‌లో ఏటీఎం మెషిన్ పెట్టాలని ఎప్పటి నుంచో డిమాండు చేస్తున్నా ఏర్పాటు చేయలేదు. అమృత్ పథకం కింద అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయి.

రెండోవైపు కౌంటర్ల ఏర్పాటు ఎప్పుడు?

ప్రస్తుతం పశ్చిమ భాగాన టికెట్ కౌంటర్లు ఉండగా, అటు తూర్పు వైపు కూడా కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఎప్పటి నుంచో ప్రయాణికులు కోరుతున్నారు. ఇక్కడ కౌంటర్లు ఏర్పాటైతే కొత్తపట్నం మండలం నుంచి వచ్చేవారితో పాటు ఇటు అగ్రహారం నుంచి వచ్చేవారు చుట్టూ తిరిగి రావాల్సిన అవసరం లేకుండా సులభంగా స్టేషన్‌కు చేరుకోవచ్చు. ఇప్పుడున్న ప్రవేశ మార్గం ఒకటే కావడంతో రద్దీని నియంత్రించలేకపోవచ్చు. తక్షణం రైల్వే అధికారులు రెండో వైపు కౌంటర్లు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి కృషి

ఒంగోలు రైల్వేస్టేషన్‌లో సమస్యలపై రెండు రోజుల కిందట విజయవాడలో రైల్వే అధికారులను కలిశాను. వారు ఇక్కడ పనుల్లో జాప్యంపై గుత్తేదారులతో సమావేశం నిర్వహించాలని చెప్పాను. ప్రయాణికులకు ఇబ్బందులు తొలగించేందుకు తక్షణం దృష్టిసారించాలన్నాను. రెండో వైపు బుకింగ్ కౌంటర్లు కూడా ఏర్పాటుకు రైల్వే అధికారులు సముఖత వ్యక్తం చేశారు.

-మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎంపీ, ఒంగోలు

ఇంటర్ పరీక్షలకు పటిష్ఠ బందోబస్తు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఈ నెల 23వ తేదీ నుంచి మార్చి 24వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. ప్రశ్నాపత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూంల వద్ద ఆర్మ్‌డ్ గార్డులతో భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాలను పరీక్ష కేంద్రాలకు తీసుకెళ్లేటప్పుడు, సమాధాన పత్రాలు తిరిగి స్ట్రాంగ్‌రూంలకు తీసుకెళ్లే సమయంలోనూ పటిష్ఠ భద్రత ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద బయట వ్యక్తుల సంచారం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేస్తామని తెలిపారు. అన్ని కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో నిఘా పెడుతున్నట్లు వివరించారు. మొత్తం 79 కేంద్రాల్లో పరీక్షలు జరుగుతున్నాయని, ఎక్కడా మాల్ ప్రాక్టీసుకు అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటున్నామని, ప్రత్యేక మొబైల్ పెట్రోలింగ్ బృందాలను సైతం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షల సమయంలో ఎక్కడా ఎటువంటి ట్రాఫిక్ అంతరాయాలేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, 9 గంటల అనంతరం ఎవరిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు. విద్యార్థులతో పాటు అక్కడ విధులు నిర్వహించే సిబ్బందిని సైతం ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదన్నారు. కేంద్రాల వద్ద ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే డయల్-1112, పోలీసు వాట్సాప్ నంబరు 9121102266కు సమాచారమివ్వాలని ఎస్పీ సూచించారు.

ఎయిడెడ్ పాఠశాలల్లో బోగస్ పేర్ల తొలగింపు

న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

ఉమ్మడి ప్రకాశంలోని 42 ఎయిడెడ్ పాఠశాలల్లో బోగస్ విద్యార్థులున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ గుర్తించింది. ఈ మేరకు అన్ని ఎయిడెడ్ పాఠశాలలను తనిఖీ చేసి నివేదిక ఇవ్వాలని త్రిసభ్య కమిటీని నియమించింది. జిల్లా వ్యాప్తంగా 42 ఎయిడెడ్ పాఠశాలల్లో యూడైస్ లెక్కల ప్రకారం 4,620 మంది ఉండగా, క్షేత్రస్థాయిలో 2,700 మంది హాజరవుతున్నట్లు గుర్తించి జిల్లా విద్యాశాఖకు కమిటీ నివేదించింది. గిద్దలూరు మండలంలోని 19 ఎయిడెడ్ పాఠశాలల్లో బోగస్ విద్యార్థులు భారీగానే ఉన్నప్పటికీ మండల విద్యాశాఖ అధికారులు ప్రస్తుతానికి 116 మంది విద్యార్థులను ఆయా పాఠశాలల యూడైస్ నుంచి తొలగించి డ్రాప్‌బాక్స్‌లో ఉంచారు. రాచర్ల మండలంలోని 2 ఎయిడెడ్ పాఠశాలల్లో 18 మంది విద్యార్థులను యూడైస్ నుంచి తొలగించారు. యూడైస్‌లో తొలగించిన విద్యార్థుల్లో అత్యధిక మంది ఆయా మండలాల్లోని ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్నవారే కావడం గమనార్హం. యూడైస్‌లో తొలగించినవారిని డ్రాప్‌బాక్స్‌లో ఉంచినప్పటికీ వారిని మరో పాఠశాలలో నమోదు చేసుకునేందుకు అవకాశం ఇవ్వలేదు. యూడైస్‌లో తొలగించిన విద్యార్థులకు హాజరు నమోదు కాకపోవడంతో ఈ ఏడాది తల్లికి వందనం కోల్పోయే అవకాశం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

వెలిగొండకు చంద్ర కాంతులు

◗ మార్కాపురం జిల్లాలో ఈ నెల 25న సీఎం చంద్రబాబు పర్యటన ◗ గంటావానిపల్లిలో బహిరంగ సభ

వెలిగొండ ప్రాజెక్టును ఈ నెల 25వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సందర్శించనున్నారు. పర్యటనలో భాగంగా ఫీడరు కాలువ నిర్మాణానికి శంకుస్థాపన అనంతరం గంటావానిపల్లిలో బహిరంగ సభ నిర్వహణకు పరిశీలిస్తున్నారు. భారీఎత్తున జన సమీకరణ చేపడతామని మార్కాపురం నాయకులు చెబుతుండగా, భారీ సభలకు కూటమి ప్రభుత్వం అనుకూలంగా లేకపోవడంతో ఎంతమందితో నిర్వహిస్తారన్నది కొలిక్కిరాలేదు.

-ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, పెద్దదోర్నాల

హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న జేసీ శ్రీనివాసులు, తెదేపా వైపాలెం నియోజకవర్గ బాధ్యుడు ఎరిక్షన్‌బాబు తదితరులు

◗ **జేసీకి బాధ్యతల అప్పగింత:** సీఎం చంద్రబాబు పర్యటనకు ఇన్‌ఛార్జి పర్యవేక్షకులుగా మార్కాపురం జేసీ శ్రీనివాసులను నియమించారు. ఇక్కడ ఏర్పాట్లకు సంబంధించి ఒక్కో విభాగానికి ఒక్కో బాధ్యతను ఆయా అధికారులకు అప్పగిస్తూ కలెక్టర్ రాజాబాబు ఆదేశాలు జారీచేశారు. సొరంగం, ఫీడర్ కాలువ వద్ద ఏర్పాట్లు చాలావరకు పూర్తయ్యాయని వెలిగొండ ప్రాజెక్టు ఎస్ఈ అబూతాలీం పేర్కొన్నారు. ఇప్పటికే రెండు హెలిప్యాడ్‌లు నిర్మించామని, ఇతరేతర పనులు పూర్తి చేస్తున్నట్లు వివరించారు

◗ ముఖ్యమంత్రి చంద్రబాబు సొరంగాల పరిశీలన, కాలువ శంకుస్థాపన చేసేచోట దిగేవిధంగా హెలిప్యాడ్‌ల నిర్మాణం ఇప్పటికే రెండుచోట్ల పూర్తిచేశారు. పెద్దదోర్నాల మండలం గంటావానిపల్లిలో నుంచే కాలువకు చేరుకోవాల్సి ఉన్నందున ఇరుకుగా ఉన్న రహదారిని విస్తరిస్తున్నారు. గ్రామం నుంచి కాలువ వద్దకు తారు రహదారిని నిర్మిస్తున్నారు. ముఖ్యమంత్రి పర్యటనతో తమ గ్రామానికి సౌకర్యాలు సమకూరుతున్నందుకు స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తొలుత బహిరంగ సభ నిర్వహణ అనంతరం కార్యకర్తలతో సీఎం ముఖాముఖీ నిర్వహించనున్నారు. వెలిగొండ ప్రాజెక్టు పనులకు సంబంధించి ఛాయ చిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేయనున్నారు. బహిరంగ సభ నిర్వహణపై జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు 50 వేల మందితో భారీగా సభ నిర్వహించాలని పట్టుబడుతున్నారు. ఈ తరహా బహిరంగ సభలు నిర్వహించడం లేనందున సాధ్యం కాకపోవచ్చునని, సాధ్యమైనంత తక్కువ మందితోనే సభ జరుగుతుందని సీనియర్ నాయకులు చెబుతున్నారు.

ఒకరోజు ముందుగానే రాక

సీఎం ఈ నెల 24న రాయలసీమ జిల్లాలో పర్యటన ముగించుకుని అదే రోజు రాత్రి వెలిగొండకు చేరుకుంటారని సమాచారం. ఆ రోజు రాత్రి ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలతో సమావేశాలు, ఉదయమే సొరంగాల పరిశీలన చేపడతారని తెలుస్తోంది. దీనిపై అధికారులు, ప్రజాప్రతినిధులు స్పష్టతనివ్వడం లేదు. ఆదివారం సాయంత్రానికి ప్రకటన వస్తుందని చెబుతున్నారు. సీఎం పర్యటనలో శంకు స్థాపనతో పాటు బహిరంగ సభ, కార్యకర్తలతో సమావేశం మాత్రం తప్పనిసరిగా ఉంటుందని ప్రకటించారు. మార్కాపురం జిల్లా ఆవిర్భావం అనంతరం సీఎం వస్తున్నందున ఘనంగా నిర్వహిస్తామని మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు.

ఏర్పాట్లు పరిశీలన

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనకు అవసరమైన ఏర్పాట్లను త్వరితగతిన చేయాలని జేసీ పి.శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. గంటావానిపల్లె సమీపంలో జరుగుతున్న ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు. గ్రామానికి అడ్డుగా ఉన్న తీగ లేరు వాగుపై చప్టాను విస్తరించాలని అధికారులకు సూచించారు. గ్రామంలో నుంచి ఫీడర్ కాలువ వరకు వెళ్లేందుకు బీటీ రహదారి నిర్మించాలని ఆర్ అండ్‌బీ అధికారులను ఆదేశించారు. సభాప్రాంగణం, వాహనాలు నిలుపు స్థలాలను చదును చేయాలని ఆదేశించారు. ఆయన వెంట తెదేపా నియోజకవర్గ బాధ్యుడు ఎరిక్షన్ బాబు, ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టర్ శివరామిరెడ్డి తదితరులున్నారు.

FREE EDUCATION @ GERMANY
Get Admission to Top Public Universities
STUDY MASTER'S PROGRAMS
FREE COUNSELING
SEPTEMBER 2026 IN TAKE OPEN
EXPLORE NEW HORIZONS
FRANCE CYPRUS ITALY SWEDEN
FINLAND HUNGARY IRELAND
ONGOLE
Contact Us
9666 27 8888
950 590 2476
GLOBAL DEGREES
EDUCATION & MORE

రంజాన్ వేళలు

ఇఫ్తార్
ఆదివారం సా.6-22

సహరీ
సోమవారం ఉ.5-11

విద్యార్థులూ.. హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోండిలా

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో మార్చి 2వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయి. జిల్లాలో 2,900 మంది పరీక్షలు రాయనున్నారు. వీరిలో కొందరు గతంలో ఫెయిలైన వారు మళ్లీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. మార్చి 13వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయి. రెగ్యులర్ ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగే కేంద్రాల్లోనే వీరికి ప్రత్యేకంగా గదులు కేటాయించారు. ఇన్విజిలేటర్లు, సిబ్బంది నియామకాలు రాష్ట్ర కార్యాలయం నుంచి జరుగుతున్నాయి. వీరికి సంబంధించిన హాల్ టికెట్లు శుక్రవారం నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులోకి వచ్చాయి. దీనిపై డీఈవో రేణుక మాట్లాడుతూ అభ్యర్థులు వారు చదివిన స్టడీ సెంటర్లలో పొందవచ్చు లేదా మనమిత్ర యాప్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చునన్నారు. 'వాట్సాప్ ద్వారా 9552300009కి హాయ్ అని సందేశం పంపాలి. చూజ్ సర్వీస్ లేదా సేవను ఎంచుకోండి అని వస్తుంది. దానిపై క్లిక్ చేయాలి. ఎడ్యుకేషన్ సర్వీసెస్ లేదా విద్యాసేవలు ఎంచుకోవాలి. అనంతరం ఏపీ ఓపెన్ స్కూలు ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామ్స్ మార్చి, 2026 హాల్‌టిక్కెట్‌ను ఎంచుకోవాలి. విద్యార్థి అడ్మిషన్ నంబరు, పుట్టినతేదీ నమోదు చేసి హాల్ టిక్కెట్ స్వీకరణకు కన్ఫామ్‌పై క్లిక్ చేయాలి.' అని సూచించారు.

పేద పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఆర్‌టీఈ 12(1)సి చట్టం ప్రకారం ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అర్హులైన పేద విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలు కల్పించనున్నట్లు సమగ్రశిక్ష ఏపీసీ దాసరి అనిల్‌కుమార్ పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు మార్చి 10వ తేదీలోగా గ్రామ సచివాలయం లేదా మండల విద్యావనరుల కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వెబ్‌సైట్ ద్వారా కూడా విద్యార్థి ఆధార్ నంబరు, ప్రాథమిక వివరాలు పొందుపరిచి దరఖాస్తు చేయవచ్చునన్నారు. 2026-27 విద్యాసంవత్సరంలో గుర్తింపు గల పాఠశాలల్లో 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు ఉచితంగా ఇస్తారని, ఆ ఖర్చు ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. ఆసక్తిగల విద్యార్థులు సమీపంలో గల పాఠశాలలను ఎంపిక చేసుకోవచ్చునని పేర్కొన్నారు. వివరాలకు టోల్‌ఫ్రీ నంబరు 18004258599కు సంప్రదించాలన్నారు. మార్చి 25న మొదటి విడత లాటరీ విధానంలో ప్రభుత్వం సీట్లు కేటాయిస్తుందని వివరించారు.

పరిధి తేలదు.. ఆక్రమణ ఆగదు!

◗ కుచించుకుపోతున్న రూ.కోట్ల విలువైన కుంటలు, చెరువులు

న్యూస్‌టుడే, కందుకూరు గ్రామీణం, కందుకూరు పట్టణం

కందుకూరు మండలం పలుకూరు పంచాయతీలో 49.40 ఎకరాల్లోని నల్లచెరువుకుంట ఆక్రమణలతో ప్రస్తుతం నిండా నాలుగెకరాలు కూడా లేదు. గ్రామంలో మరో ఏడు కుంటలు సైతం కనుమరుగయ్యాయి. సర్వే నంబరు 818లో 12.34 ఎకరాల్లో కుంట ఉండగా, ప్రస్తుతం ఎకరా కూడా కనిపించడంలేదు. శ్రీరంగరాజపురంలో శ్మశానం, దాని పక్కనే ఉన్న వాగు పూడ్చినా సర్వే చేసి వదిలేశారే తప్ప చర్యలు శూన్యం.

◗ కందుకూరు పట్టణంలోని గుండం కట్ట కుంటను అధికారులు 2015లో సర్వే చేసి ఆరెకరాలు ఆక్రమణకు గురైనట్లు గుర్తించారు. అనంతరం వాటిని నియంత్రించకపోవడంతో ఆక్రమణలు పెరిగిపోయి కుచించుకుపోతోంది. ◗ గుడ్లూరు మండలంలోని మంగళికుంట అయిదెకరాలకు ప్రస్తుతం రెండెకరాలు కూడా లేదు. ◗ పొట్లూరులోని రాజమ్మకుంట, పూరేటిపల్లి చెరువులను ఆక్రమించినా చర్యల్లేవు. ◗ ఉలవపాడు మండలం కరేడులో పోలాయకుంట, దురాయికుంట, పెద్దచెరువు, చాకిచర్ల చెరువుల్లో ఎగువభాగాన ఆక్రమించి జామాయిల్ తోటలు సాగు చేశారు. ఫలితంగా చెరువులో నీరు పూర్తిస్థాయిలో చేరడం లేదు.

◗ కందుకూరు నియోజకవర్గంలోని గ్రామాల్లో పురాతన కాలం నుంచి ఉన్న కుంటలు, చెరువులు కుచించుకుపోతున్నాయి. గత వైకాపా ప్రభుత్వ హయాంలో వాటి ఆక్రమణలు యథేచ్ఛగా సాగడమే ప్రధాన కారణం. గతంలో ఇక్కడ కుంట ఉండేదని చెప్పుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. దీనిపై స్పందించాల్సిన పంచాయతీ రాజ్, రెవెన్యూ శాఖల అధికారులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ మిన్నకుండిపోతున్నారు. దీంతో రూ.కోట్ల విలువైన కుంటల భూముల్లో అక్రమార్కులు పాగా వేసి సాగు చేసుకుంటున్నారు. మరికొందరు ఒకడుగు ముందుకేసి వాటిని విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు.

పలుకూరులో 49.40 ఎకరాల నల్లచెరువులో మిగిలింది ఇదే..

చర్యలు తీసుకుంటాం

గ్రామ పంచాయతీల్లోని కుంటల నిర్వహణ ఏఏ శాఖలు చూడాలో ప్రభుత్వం నుంచి నిర్దిష్టమైన ఆదేశాలున్నాయి. జీవో 188ను పూర్తిస్థాయిలో అమలు చేస్తే ఆక్రమణలపై చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుంది. రెవెన్యూ అధికారుల ఆదేశాలు లేకుండా తొలగించే అధికారం గ్రామ పంచాయతీ సిబ్బందికి లేదు. దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకుంటాం.

– రత్నజ్యోతి, ఎంపీడీవో, కందుకూరు

సమాజ శ్రేయస్సే వ్యక్తి శ్రేయస్సు
విద్య లక్ష్యము విజ్ఞానము - విద్య వ్యాపారవస్తువుకారాదు
బి.వి.సుబ్బయ్య హైస్కూల్
స్థాపితం: 1963 పేర్నమిట్ట, ఒంగోలు.
S.S.C. లో 100% ఫలితాలు సాధిస్తున్న విద్యాసంస్థ
మా లక్ష్యము : ప్రతి విద్యార్థిని సమర్థునిగా, ఉత్తమపౌరునిగా, తోటిమానవుని గౌరవించే వానిగా తయారుచేయుట.
ఈ రోజు అనగా 22-02-2026, ఆదివారం
కీ॥శే॥ బి.వి. సుబ్బయ్య మాస్టారు గారి
103వ జయంతి
ఇప్పటి మరియు మా పూర్వ విద్యార్థులందరికీ శుభాశీస్సులు.
తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులకు శుభాభినందనలు.
హెడ్ మాస్టర్ వై. వేణుగోపాల్‌రెడ్డి B.A, B.Ed., B.L.
సెక్రటరీ & కరస్పాండెంట్: బి. కోట్లింగము B.E.

స్వామిత్వతో సాంత్వన!

◗ ప్రజల ఆస్తులకు హక్కు పత్రాల మంజూరు
◗ 218 గ్రామాల్లో 3వ విడత సర్వేకు శ్రీకారం

న్యూస్‌టుడే, ఒంగోలు కలెక్టరేట్

గ్రామీణ ప్రజలు తమ వ్యక్తిగత లేదా గృహ నిర్మాణ తదితర అవసరాలకు బ్యాంకులను ఆశ్రయిస్తే అందుకు సరైన పత్రాల్లేని కారణంగా రుణాలు మంజూరు కాని పరిస్థితి నెలకొంది. గ్రామాల్లోని స్థలాలకు పూర్వీకుల నుంచి వారసత్వంగా వస్తుండడంతో ఇంటిపన్ను మినహా ఎలాంటి హక్కు పత్రాలుండవు. ఇలాంటి ఇబ్బందులు అధిగమించే క్రమంలో పల్లెల్లో ఆస్తుల విలువలను ధ్రువీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం 2021లో స్వామిత్వ సర్వేకు శ్రీకారం చుట్టింది. ఇది పూర్తయితే గ్రామాల్లోని ప్రజానీకానికి తమ ఆస్తులు, భవనాలకు సంబంధించిన సంపూర్ణ సమాచారం చేతిలో ఉండనుంది. మరోపక్క క్రయ, విక్రయాలతో రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. గ్రామీణ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని 2024లో కూటమి ప్రభుత్వం ఉమ్మడి ప్రకాశం జిల్లాలో తొలి విడత కింద 35, రెండో విడత కింద 300, తాజాగా మూడో విడత కింద 218 గ్రామాలను స్వామిత్వ సర్వేకు ఎంపిక చేసింది. ప్రస్తుతం రెండో విడత గ్రామాల్లో సర్వే చివరి దశకు చేరుకుంది. మూడో విడత గ్రామాల్లో గత వారం రోజులుగా సర్వే జరుగుతోంది. ముందుగా ఆయా పంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.

రాయవరంలో సర్వే చేస్తున్న సచివాలయ ఉద్యోగులు

జిల్లా	రెవెన్యూ గ్రామాలు	సర్వే చేస్తోంది	పూర్తి చేసినవి	3వ విడతకు ఎంపికైనవి
ప్రకాశం	519	333	16	79
మార్కాపురం	510	332	17	139

ఏం చేస్తారంటే..

గతంలో ఇళ్ల స్థలాలన్నీ చాలావరకు గ్రామకంఠంగా నమోదు చేశారు. దీంతో గృహాలు నిర్మించుకున్నా దస్త్రాల్లో మాత్రం అవే వివరాలుండేవి. దీంతో క్రయవిక్రయాలకు సాంకేతిక సమస్యలు ఎదురయ్యేవి. వీటికి చెక్ పెట్టేందుకు నాలుగేళ్ల కిందట కేంద్రం స్వామిత్వ సర్వేకు శ్రీకారం చుట్టింది. తొలుత రెవెన్యూశాఖ సర్వే యంత్రాంగం ఆయా గ్రామాలకు హద్దులు గుర్తిస్తుంది. అనంతరం చెరువులు, పాఠశాలలు, రహదారులు, పార్కులు, దేవాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు సర్వే చేస్తారు. తద్వారా ప్రభుత్వ ఆస్తులపైనా పూర్తి స్పష్టత వస్తుంది. ఇవి పూర్తయ్యాక పంచాయతీరాజ్ సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి ఇంటి యజమాని పేరు, డోర్ నంబరు, ఎప్పుడు ఇళ్లు నిర్మించుకున్నారో తదితర వివరాలు సేకరిస్తారు. సచివాలయాల్లోని ఇంజినీరింగ్ సహాయకులు ఇల్లు/భవనం విస్తీర్ణం ఎంత? ఖాళీ స్థలమెంత? నమోదు చేస్తారు. ఆ తర్వాత ప్రజల స్థిరాస్తులకు హద్దులు గుర్తించి హక్కు పత్రాలు జారీ చేస్తారు.

ఆహ్వానము
తెలుగుదేశం పార్టీ కార్యాలయ భూమి పూజా మహోత్సవము,
తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం
సుముహూర్తము: 22-02-2026 ఆదివారం, ఉదయం గం. 10-41 ని.లకు
స్థలము: కొత్త కంకటపాలెం, డెఫ్ & డం స్కూల్ ప్రక్కన, జిబిసి రోడ్, బాపట్ల
ఈ మహోత్సవమునకు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయవలసినదిగా మనసారా ఆహ్వానిస్తున్నాము.
ఇట్లు: తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటరీ కమిటీ
శ్రీ సలగల రాజశేఖర్‌బాబు అధ్యక్షులు

(c) eenadu

మాట్లాడుతున్న బోర్డు కార్యదర్శి వేణుగోపాల్

మార్చి చివరి వారంలో పొగాకు కొనుగోళ్లు ప్రారంభించాలి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రస్తుత పరిస్థితుల్లో మార్చి చివరి వారంలో పొగాకు కొనుగోళ్లు ప్రారంభించాలని రైతు నాయకులు బోర్డు కార్యదర్శి దివి వేణుగోపాల్, ఆర్.ఎం.రామారావులను కోరారు. వేలం కేంద్రాల ప్రారంభ తేదీలపై స్థానిక దక్షిణ బైపాస్‌లోని బోర్డు ప్రాంతీయ కార్యాలయంలో శనివారం జిల్లాలోని వేలం కేంద్రాల వారీగా రైతు నాయకుల అభిప్రాయాలను సేకరించారు. ఈ ఏడాది సాగు ఖర్చులు, దిగుబడుల గురించి అధికారులకు వివరించారు. అనంతరం బోర్డు కార్యదర్శి వేణుగోపాల్ మాట్లాడుతూ, వేలం కేంద్రాల వారీగా అందరు రైతులతో త్వరలో సమావేశాలు నిర్వహించి, అభిప్రాయాలను బోర్డు ప్రధాన కార్యాలయానికి తెలియజేయాలని అధికారులకు సూచించారు. శీతల గిడ్డంగుల్లో పొగాకు బేళ్ల నిల్వ నిమిత్తం తరలించే ముందుగా స్థానిక వేలం కేంద్రాల క్షేత్ర సిబ్బంది నుంచి అనుమతి పత్రాలు తీసుకెళ్లాలని సూచించారు. దళారుల మాటలకు ఆశపడి రైతులెవరూ బయట అనధికారికంగా అమ్మకాలు చేయొద్దన్నారు. బయట అమ్మకాలు జరిపిన రైతులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎగసిపడుతున్న మంటలు

అగ్నికీలల్లో రైస్ మిల్లు

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి పట్టణంలోని చినగానుకపాలెంలోని రైస్ మిల్లులో శనివారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. అగ్నిమాపక అధికారి వెంకట్రావు అందించిన సమాచారం మేరకు.. చినగానుకపాలెంలోని నారాయణ రైస్ మిల్లులోకి నిప్పురవ్వలు ఎగసిపడ్డాయి. అందులో గోనె సంచులుండటంతో మంటలు మొత్తం మిల్లు వ్యాపించి అందులోని సామగ్రి అగ్నికి ఆహుతైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన వచ్చి మంటలను అదుపు చేశారు. రూ.1.90 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు అధికారులు తెలిపారు. మిల్లు సమీపంలో కొందరు వ్యక్తులు పైపులను దహనం చేశారని, అక్కడి నిప్పురవ్వలు పక్కనే ఉన్న మిల్లులోకి ఎగసిపడి ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు.

నేటి తెదేపా సమావేశం వాయిదా

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: అమరావతిలో ఆదివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరగాల్సిన ఉమ్మడి ప్రకాశం జిల్లా తెదేపా ఎమ్మెల్యేలు, పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, ప్రజాప్రతినిధుల సమావేశం వాయిదా పడింది. ఈ మేరకు జిల్లాలోని ప్రజాప్రతినిధులకు సమాచారమిచ్చారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 115, రిటైల్ లైవ్ - 142, చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్- 234

స్కేటింగ్‌తో జ్యోతిర్లింగాల యాత్ర

సంతమాగులూరు, న్యూస్‌టుడే: భారతదేశ సంస్కృతి సంప్రదాయాలపై మక్కువ పెంచుకున్న ఆ యువకుడు జ్యోతిర్లింగాల దర్శనానికి బయలుదేరాడు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన కన్హయ్య స్కేటింగ్ చేస్తూ పవిత్ర క్షేత్రాలు సందర్శిస్తున్నాడు. దారిలో యువతకు దేశభక్తి, దేశ ఔన్నత్యాన్ని తెలియజేస్తున్నాడు. గతేడాది అక్టోబర్ 30న ఉత్తరప్రదేశ్ నుంచి యాత్ర ప్రారంభించానని 2,266 కి.మీ ప్రయాణించాలన్నది తన లక్ష్యమని ఆయన చెప్పాడు. 12 జ్యోతిర్లింగాల సందర్శనలో భాగంగా దక్షిణ భారతదేశంలో పర్యటిస్తున్నానన్నారు. శనివారం జాతీయ జెండా చేతబూని సంతమాగులూరు రాగా, స్థానికులు ఆ యువకుడిని అభినందించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య లిమిటెడ్
డి.నెం. 56-2-11, 3వ ఫేజ్, APIIC కాలనీ రోడ్, జవహర్ ఆటో నగర్, విజయవాడ - 520 007.
E-mail: procurement.apmarkfed@gmail.com
Webpage: https://apmarkfed.ap.gov.in//
షార్ట్ టెండర్ ప్రకటన
ఆంధ్రప్రదేశ్‌లో వివిధ గోదాములలో ఉన్న HDBRG-TOBACCO ను e-Auction Platform ద్వారా విక్రయము చేయుటకు ప్రకటన
ఈ ఆక్షన్ 02.03.2026వ తేదీ నుండి మొదలగును RFP కొరకు https://apmarkfed.ap.gov.in// మరియు www.neml.in యొక్క వెబ్‌సైట్‌ల నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. వివరాల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెం.లు: 9866012690 / 9962059599.
సం/- మేనేజింగ్ డైరెక్టర్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు, ఆంజనేయ కాంప్లెక్స్, భాగ్యనగర్, 2వ లేన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001.
సవరణ
తేదీ.08.02.2026 న ఈనాడు ప్రకాశం జిల్లాలో ప్రచురించబడిన NKRM బ్రాంచ్ నందు M/s. ఆర్ ఫిట్‌నెస్ సెంటర్ ఇ-వేలం అమ్మకం నోటీసు ప్రకటనలో ఆస్తి నందు లాటిట్యూడ్, లాంగిట్యూడ్ తప్పుగా ప్రచురించబడినది. కావున లాటిట్యూడ్, లాంగిట్యూడ్ 15.5538980°N, 80.056030°E కి బదులుగా 15.538980°N, 80.056030°E గా చదువుకోగలరు. మిగిలిన వివరములలో ఎటువంటి మార్పు లేదు.
తేది : 21.02.2026 ప్రదేశం : ఒంగోలు
సం/- అధీకృత అధికారి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కేఫిసి మేడపీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922
సవరణ
తేదీ.21.02.2026న ఈ దినపత్రిక యందు ప్రచురించబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన(ఋణగ్రహీత : శ్రీమతి స్వర్ణ అనూరాధ, భర్త: రంగారావు) లో డిమాండ్ నోటీసు తేదీ.11.05.2022 అని ప్రచురించబడినది. దయచేసి డిమాండ్ నోటీసు తేదీ.17.05.2022 అని చదువుకోగలరు. ఇతర వివరములలో ఏ మార్పులేదు.
సం/- అధీకృత అధికారి

ROC.No.3535/2025/G1

పత్రికా ప్రకటన
ఒంగోలు నగర పాలక సంస్థ
నోటిఫికేషన్

ఒంగోలు నగర పాలక సంస్థ ప్రజలకు తెలియజేయడం ఏమనగా, ఈ క్రింది కనబరచిన వివరముల మేరకు ట్రంకు రోడ్డు విస్తరణకు సంబంధించి J.M.B. చర్చి సెంటర్ నుండి ఓల్డ్ మార్కెట్ వరకు 80 అడుగులకు గాను రహదారి అభివృద్ధి ప్రణాళిక (రోడ్డు డెవలప్‌మెంట్ ప్లాను)ను ఆమోదించి విస్తరణ చేయు క్రమములో పాక్షికముగా లేదా పూర్తిగా భవనములు మరియు స్థలాలు కోల్పోతున్నందున, సదరు ప్రభావిత యజమానులకు పరిహారముగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం నగదు రూపములో భవన నష్ట పరిహారము మరియు TDR బాండ్లు 4 రెట్లు (1:4) జారీ చేయుటకు కమిషనర్, ఒంగోలు నగర సంస్థ వారికి అంగీకారం తెలపుతూ లేఖలు సమర్పించియున్నారు.

క్రమ సంఖ్య	యజమాని పేరు	షాప్/ భవనం పేరు	ప్రభావిత నిర్మాణ డోర్ నంబర్	వార్డు నం. బ్లాక్ నం.& టి.ఎస్.నం.	ప్రభావిత స్థల విస్తీర్ణం (చ.మీ)
1.	సాతులూరి విజయలక్ష్మి అల కిషోర్ కుమార్	టిఫిన్ షాప్ మరియు నివాసం	37-1-130	వార్డు-5, బ్లాక్-7 టి.ఎస్.నం.-445	2.38
2.	వెల్లంపల్లి కసి విశ్వనాథం తండ్రి లక్ష్మినరసింహరావు	గాంధీ టిఫిన్ సెంటర్	37-1-124	వార్డు-5, బ్లాక్-7 టి.ఎస్.నం-487	21.24
3.	పువ్వాడ వరలక్ష్మి, పువ్వాడ రాజేష్‌కుమార్, పువ్వాడ హరివంశీఅనిల్ కుమార్	ఉడిపి హోటల్	37-1-117	వార్డు-5, బ్లాక్-7 టి.ఎస్.నం.494	23.26
4.	కంచర్ల శంకరరావు తండ్రి రామానుజయ్య	న్యూపాపులర్ షూ కంపెనీ	37-1-111	వార్డు-5, బ్లాక్-7 టి.ఎస్.నం.-501	28.07
5.	దేవాసి సుజారామ్ & దేవాసి కేవరం, తండ్రి భూరారామ్	శ్రీనాథ్ మెన్స్‌వేర్	37-1-103	వార్డు-5, బ్లాక్-7 టి.ఎస్.నం. 526	26.44
6.	తాడికొండ సుశీల & దేవతు బద్రిఆనంద్	కె.వి. కేటరింగ్ & హోటల్	37-1-102/ A	వార్డు-5, బ్లాక్-7 టి.ఎస్.నం-527	18.24
7.	చెరెడ్డి కృష్ణారెడ్డి	ప్రజ్వల ప్రదీప్ 99 బజార్	37-7-99/1	వార్డు-5, బ్లాక్-8 టి.ఎస్.నం-532	13.28
8.	నల్లమల్లి అనిల్‌కుమార్	ఎమ్మిగనూరు చేనేత సహకార సంఘం	37-1-96	వార్డు-5, బ్లాక్-8 టి.ఎస్.నెం.-536	11.14
9.	నల్లమల్లి అనిల్‌కుమార్ & ప్రసన్నలక్ష్మీనారాయణ	సతీష్ సెల్ షాపీ	37-1-96	వార్డు-5, బ్లాక్-7 టి.ఎస్.నెం.-535	17.41
10.	అంజాద్ బాషా, తండ్రి: మొహమ్మద్ ఇషాక్	మదీనా వాచ్ & ఎలక్ట్రానిక్స్	37-1-94/4	వార్డు-5, బ్లాక్-7 టి.ఎస్.నెం.-536	20.12
11.	తుమ్మపూడి వెంకట సత్యనారాయణ & టి.విజయకుమార్	బాంబే క్లాత్ స్టోర్స్	47-1-61	వార్డు-5, బ్లాక్-7 టి.ఎస్.నెం.-543	26.09
12.	గుర్రం ధనలక్ష్మి భర్త: జి.సుబ్రహ్మణ్యం	ట్రైమీ ఫ్యాషన్స్	37-1-90	వార్డు-5, బ్లాక్-7 టి.ఎస్.నెం.-538	10.52
13.	నల్లమల్లి చంద్రకళ భర్త:ఎన్.సూర్యనారాయణ	బండారు నెయ్యి స్వీట్స్	37-1-88	వార్డు-5, బ్లాక్-7 టి.ఎస్.నెం.-540	9.13
14.	నల్లమల్లి వెంకటకేశవరావు & రాఘవేంద్రరావు	అప్సర బాదం మిల్క్	37-1-84	వార్డు-5, బ్లాక్-8 టి.ఎస్.నెం.-573	7.80
15.	సొల్లేటి అల్లూరయ్య & సొల్లేటి కొండయ్య	అల్లూరయ్య స్వీట్స్	37-1-83	వార్డు-5, బ్లాక్-8 టి.ఎస్.నెం-574	7.80
16.	అమర పద్మజ భర్త:అమర శ్రీనివాసరావు	వెంకట మణికంఠ గోల్డ్‌కవరింగ్ షోరూమ్	37-1-79	వార్డు-5, బ్లాక్-8 టి.ఎస్.నెం.577	8.11
17.	బియ్యపు రమేష్	బి.వి.ఎస్. గిఫ్ట్ సెంటర్	37-1-75	వార్డు-5, బ్లాక్-8 టి.ఎస్.నెం.581	13.89
18.	కొప్పరపు చుంచు వెంకట శేషకుమారి	మూసివేసిన దుకాణం	37-1-74	వార్డు-5-బ్లాక్-9 టి.ఎస్.నెం.582	6.35
19.	వేమూరి తిరువెంకట రామానుజ పేరుమాళ్ళు	శ్రీసత్యసాయి బనియర్ సెంటర్	37-1-73	వార్డు-5-బ్లాక్-8 టి.ఎస్.నెం. 583	7.54
20.	నల్లమల్లి సూర్య పవన్‌కుమార్	కీర్తి డ్రెసెస్ & గీతాశ్రీ గోల్డ్ కవరింగ్	37-1-72	వార్డు-5, బ్లాక్-8 టి.ఎస్.నెం.582	38.20
21.	కొడూరి రామకృష్ణమూర్తి	స్వరాజ్ ఖాదీ భండార్	37-1-52	వార్డు-6, బ్లాక్-2 టి.ఎస్.నెం. -60	15.48
22.	ఇందిరా చెన్నారెడ్డి, భర్త: భాస్కరరావు	స్పార్కిల్‌బ్యూటీ పార్లర్, పి.ఓబుల్ రెడ్డి & సన్స్ (గోద్రేజ్)	-	వార్డు-6,బ్లాక్-4 టి.ఎస్.నెం.-268	14.11
23.	ఇనాలా శ్రావన్ కుమార్	డామైో (అర్థభాగం) + యాక్సిస్ బ్యాంక్ (గ్రౌండ్‌ఫ్లోర్) పూర్తి 3వ అంతస్తు	37-1-348(1) 348, 349, 349(3)/ 401(a)	వార్డు-6, బ్లాక్-4 టి.ఎస్.నెం.268	34.84
24.	కంది రవిశంకర్ తండ్రి: మోహన్‌రావు	ఐ ప్లానెట్ (పాత టీవీఎస్ షోరూమ్)	37-1-347	వార్డు-6, బ్లాక్-4, టి.ఎస్.నెం.260	29.75
25.	తాత మాధవి భర్త తాత వెంకట చెంచయ్య గుప్త	జయశ్రీ మెడికల్స్	37-1-344(2)	వార్డు-6, బ్లాక్-3 టి.ఎస్.నెం. 246	14.13
26.	తాత వెంకట చెంచయ్య గుప్త తండ్రి:కృష్ణమూర్తి	శ్రీనివాస్ క్లినిక్ గుడ్‌విల్	37-1-345	వార్డు-6, బ్లాక్-3 టి.ఎస్.నెం.246	6.51
27.	నుసుమ్ కృష్ణారెడ్డి & సుజాత	టిప్‌టాప్ చైనా బిజ్ బజార్	37-1-344, 344(1)	వార్డు-6, బ్లాక్-3 టి.ఎస్.నెం.246	16.91
28.	పోకూరి శ్రీరాములు, తండ్రి: వెంకటేశ్వరరావు (లేట్)	సుధా మొబైల్స్	37-1-139	వార్డు-6, బ్లాక్-3 టి.ఎస్.నెం.245	7.27
29.	చిన్నం అయ్యావార్లు తండ్రి: పరశురాములు	మరుతి బుక్స్ (ప్రస్తుతం అద్దెకు)	37-1-335	వార్డు-6, బ్లాక్-3 టి.ఎస్.నెం. 244	7.64
30.	ఇంటూరి దీప్తి తండ్రి: జయరాం	లక్ష్మీ వాచ్‌షాప్ (అద్దెకు)	37-1-332	వార్డు-6, బ్లాక్-3 టి.ఎస్.నెం.187	12.25
31.	సిద్దా వెంకట సూర్యప్రకాశరావు	కావ్య బేబీకేర్ షాప్	37-1-325	వార్డు-6, బ్లాక్-3 టి.ఎస్.నెం.184	34.60
32	సిద్దా పాండు రంగరావు	కళ్యాణ్ ఎలక్ట్రికల్ వర్క్స్, జ్యోతి కృష్ణ ఆప్టికల్స్, ఆదిత్య ఫర్నిచర్, శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద వెడికల్స్	37-1-324	వార్డు-6, బ్లాక్-3 టి.ఎస్.నెం.182	39.83
33.	కంది రవిశంకర్	టాయ్ మాల్ (వీఆర్ కాంప్లెక్స్ -గ్రౌండ్ ఫ్లోర్)	37-1-314(2)	వార్డు-6, బ్లాక్-1 టి.ఎస్.నెం.41	35.48
34.	పిన్నక రాఘవస్వామి	వీఆర్ కాంప్లెక్స్ మొదటి అంతస్తు (L1)	37-1-314 (18)	వార్డు-6, బ్లాక్-1, టి.ఎస్.నెం.41	35.48
35.	టీవీఎస్ మధుసూదన్ రావు & టీ ప్రభుసాయి కిరణ్	శ్రీ వాసవి ఫ్యాషన్స్ అండ్ ఫ్యాక్టరీ సేల్	37-1-308	వార్డు-6, బ్లాక్-1 టి.ఎస్.నెం.36	3.41
36.	మొహమ్మద్ అజీమున్నిసా బేగం	తిరుపేణి టీ షాప్	23-1-112	వార్డు-6, బ్లాక్-1 టి.ఎస్.నెం.16	11.28
37.	దేశు అరుణ కుమారి	భార్గవి బ్యాగ్ హౌస్	37-1-282	వార్డు-5, బ్లాక్-6 టి.ఎస్.నెం.423	9.36
38.	శ్రీరాజా రాజేశ్వర స్వామి టెంపుల్	పాపులర్ ఫుట్‌వేర్ (గ్రౌండ్) బొమ్మరిల్లు టాయ్స్& గిఫ్ట్స్ (ఫస్ట్ ఫ్లోర్)	37-1-264	వార్డు-5, బ్లాక్-6, టి.ఎస్.నెం.423	1.50
39.	శ్రీ రాజారాజేశ్వర స్వామి టెంపుల్	రాజరాజేశ్వరి ఫ్యాషన్స్ షాప్ షూ ల్యాండ్ షాప్	37-1-264	వార్డు-5, బ్లాక్-6 టి.ఎస్.నెం.423	2.48
40.	వేమూరి వెంకట మణికుమార్	హసీనా డ్రెస్సెస్	37-1-273	వార్డు-5, బ్లాక్-6 టి.ఎస్.నెం. 417	11.34
41.	బొమ్మిసెట్టి రవికుమార్	బాలాజీ సెల్ సర్వీసింగ్ & పాపులర్ షూ మార్ట్	15-023 M 20	వార్డు-5, బ్లాక్-6 టి.ఎస్.నెం.387	44.64
42.	బొమ్మిసెట్టి సంధ్యారాణి	ఏపోకో హ్యాండ్ లూమ్‌హౌస్	37-1-260	వార్డు-5, బ్లాక్-6 టి.ఎస్.నెం.387	14.02
43.	బొమ్మిసెట్టి పద్మజ	ఏపోకో హ్యాండ్ లూమ్ హౌస్	37-1-260	వార్డు-5, బ్లాక్-6 టి.ఎస్.నెం.387	14.02
44.	బొమ్మిసెట్టి సుధాకర్‌రావు	లక్ష్మీ మొబైల్స్ (అద్దెకు)	37-1-260(1)	వార్డు-5, బ్లాక్-6 టి.ఎస్.నెం.387	15.13

కావున పైన పేర్కొన్న స్థల యాజమాన్యం/ హక్కులకు అంశమునకు సంబంధించి ఒంగోలు నగర పాలక సంస్థ ప్రజలకు ఏమైనా అభ్యంతరములు ఉన్నచో, ఈ కార్యాలయమునకు 7 రోజుల లోపు నగర పాలక సంస్థ కార్యాలయ పనివేళలలో స్వయముగా వచ్చి సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరడమైనది. ఎటువంటి అభ్యంతరములు రాని యెడల పై వాటిపై ఎటువంటి అభ్యంతరం లేదు అని భావించి సదరు యజమానులకు ఒంగోలు నగర పాలక సంస్థ ద్వారా ప్రభుత్వ నిబంధనల ప్రకారం నగదు రూపములో భవన నష్ట పరిహారము మరియు TDR బాండ్లు 4(1:4) రెట్లు జారీ చేయబడునని తెలియజేయడమైనది.

సం/- **కమిషనర్, ఒంగోలు నగర పాలక సంస్థ**

KANIGIRI MUNICIPALITY
E-Procurement Tender Notice
Roc.No. 164/2024/APUFIDC/E1, Dt. 20-02-2026
(1) NIT No. 95/2025-26 to 121/2025-26 - 27 Works (APUFIDC) : Rs. 300.00 Lakhs
(2) NIT No. 122/2025-26 - 1 Work (BPS-2019 & LSR-2020) : Rs. 26.00 Lakhs
Total : 28 works (Rs.326.00 Lakhs)
Further details can be seen at 'e' procurement Market place in www.apeprocurement.gov.in officer inviting bids Commissioner, Kanigiri Municipality, Kanigiri, Andhra Pradesh.
Ph : 9030103437 & 9052012759
Sd/- Commissioner
Kanigiri Municipality

EENADU Classifieds

AGRI BUSINESS

ఒంగోలు సమీపంలో పడమట తక్కెళ్ళపాడు గ్రామం నందు 6 ఎకరాల పొలం చుట్టూ లింక్ ఫెన్సింగ్ గేటు షెడ్ 3బోర్లు సోలార్, డ్రిప్ వసతులతో లీజుకు కలదు. 99854 98994.

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted Investors in Ongole for India's Fastest Growing Education Institutions. Contact: 9542513426.

FOR SALE

80 bed capacity Hospital building for sale, in Old club road, Guntur, 5floors with cellar, 15000 sq.ft built in area. contact: 9394101911, 9346119595.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటనకర్త ను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

BUILDING CONSTRUCTION

WATER PROOFING

బాత్‌రూమ్ లీకేజీ గోడలపై చెమ్మ,శ్లాబ్‌లీక్, సంప్‌లీక్, శ్లాబ్‌క్రాక్స్, వాల్‌క్రాక్స్. ఏలీకేజీనైనా గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. 8096113137, 9642458892.

EDUCATION

DISTANCE EDUCATION

ఆచార్యనాగార్జున యూనివర్సిటీ దూరవిద్యాకేంద్రం నిర్వహిస్తున్న M.Sc (అన్నికోర్సులు), M.A (అన్నికోర్సులు) MBA, MCA, M.Com, MLiSc కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. గీతం డిగ్రీకాలేజి, ఒంగోలు. సెల్: 9849124970, 9030568558.

ఈ THE WAY CLASSIFIEDS
అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...
B/W 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే
వివరాలకు..
97011 12824
ఒంగోలు
80087 09902
మార్కాపురం
80081 11050
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 500
Colour : రూ. 700
ప్రకటనలపై 5% GST వర్తించును

HEALTH & CARE

AYURVEDIC

గుండె నాళాల్లో పూడికలు (Blocks), పక్షవాతం, హైషుగర్ లెవెల్స్, కిడ్నీ (రాళ్లు) సమస్యలు, యూరిన్ ఇన్ఫెక్షన్, మోకాళ్ల నొప్పులు తమిళ సిద్ధ కేరళ ఆయుర్వేద చికిత్సలు చేయబడును. కమలానంద హెర్బల్స్. 9491839529.

INDUSTRY

రైస్‌మిల్ అమ్మకం
బాపట్ల జిల్లా కొల్లూరు మండలం దోనేపూడి గ్రామంలో మంచి రన్నింగ్‌లో ఉన్న శ్రీ లక్ష్మీ రైస్‌మిల్లు ఖాళీ స్థలముతో సహా అమ్మకమునకు కలదు.
✆ 94902 37537

PROFESSIONAL SERVICES

ASTROLOGY

తమిళనాడు వైదీశ్వరన్ కోయిల్ శ్రీఅగస్త్యనాడి జ్యోతిష్యాలయం మీచేతిబొటనవేలుముద్రతో మీభవిష్యత్తు పూర్తిగాచెప్పబడును. అన్నిసమస్యలకు పరిష్కారంచెప్పబడును. 8978215913.

REAL ESTATE

శ్రీ సాయి రియల్‌ఎస్టేట్&కన్సల్టెన్సీ. గుంటూరు రాజధాని ప్రాంతాల్లో ఇల్లు, స్థలాలు, పొలాలు, అపార్ట్‌మెంట్స్, కమర్షియల్‌స్థలాలు, బిల్డింగ్స్ కొన॥ అమ్మ॥&లోన్స్‌కు సంప్ర॥ చంద్రమౌళినగర్, 7/2 ఎన్టీఆర్‌స్టేడియం, మెయిన్‌గేటు ఎదురురోడ్డు, 9849038672, 8186946260.

గుంటూరుసిటీలో, గోరంట్ల,లాం, JKCరోడ్డు,ఇన్నర్‌రింగ్‌రోడ్,వెనిగండ్ల, పెదకాకాని,నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 9399955545.

మధ్యతరగతి వారికి మహత్తర అవకాశం. ఎర్రచందనం పామ్‌ల్యాండ్స్‌తో శ్రీమంతులుకండి. దీనికి అనుకూలమైననేలలు ప్రకాశం జిల్లాలో వున్నందున, గుంటూరు కంపెనీ అక్కడే అద్భుతంగా డెవలప్‌చేస్తుంది. ఇప్పటికే కొన్ని వేలమంది ఈ ఫామ్ ల్యాండ్స్ కొనియున్నారు. మరి మీరుకూడా ఆలోచించండి. 9908822077.

FLAT FOR SALE

Guntur Symalanagar 4th lane Serene Park 3 B/R Luxury Flats For Sale Move in April, 2026. ✆ 9618954269/ 9849828996

ఒంగోలు శ్రీరామచంద్రమిషన్ ఆశ్రమములవద్ద ఒక్కొక్క ఫ్లోర్ 2400SFT 3BHK ఇండిపెండెంట్ ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. రెడీటుఆక్యుపై ✆ 91827 83079.

ఒంగోలు లాయరుపేట కొత్తగా నిర్మించిన శ్రీనివాసం అపార్ట్‌మెంట్‌లో Ready to move 2BHK ఫ్లాట్ (1225sqft) అమ్మకానికి కలదు. Ph: 9908859060

1BK Flat For Sale, అమరావతి రోడ్, అన్నపూర్ణానగర్, opp. వెంకటేశ్వర స్వామి టెంపుల్, 18 లక్షలు. Ph: 9848104040

FLAT FOR SALE
2 BHK, East Facing
4th Floor, Car Parking,
SANTHAPET, ONGOLE
beside Veterinary Hospital,
(Agrigold Fortune Sivani Apartment)
Price:36 lakhs
Ph:789 3339 129

HOUSE FOR SALE

House For Sale చీరాల కొత్తపేట RTC కాలనీలో 9 సెంట్ల విస్తీర్ణములో 2 అంతస్థుల డాబా ఇల్లు సౌత్ (ఈస్ట్ రోడ్) అమ్మకానికి కలదు. ✆ 9177644898, 7093321399.

LAND FOR SALE

Guntur Chowdavaram, Chelakaluripeta NH Road, Backside of SBI, Nr. RVR Engg. College, opp. 2.05 Acers W/F for Urgent Sale. ✆8309494629, 9885180930.

కంకటపాలెం మెయిన్ రోడ్ సైడ్ బాపట్ల, బిపిసిఎల్ పెట్రోల్ పంప్ దగ్గర 55 సెంట్లు, 35 సెంట్లు, భూమి అమ్మకానికి ఫోన్ నంబర్: 9553322091, 9553322081

సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా - 15 ఎకరాల కొబ్బరి తోట, 2 బోర్లు, డ్రిప్, NH-16 కి దగ్గరలో, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సంప్రదించవలసిన కాంటాక్ట్ నెంబర్: 9704322999, 7337228262.

320 గజాల స్థలం, పొన్నూరు రోడ్, ఉర్దూ కాలేజీ ఎదురుగా, నారా చంద్రబాబు కాలనీలో అమ్మకానికి కలదు. గజం 32000/- ✆ 9848104040

బాపట్ల జిల్లా, బాపట్ల నుంచి 15 KM పంటలు పండే పొలాలు ఎకరం 15 లక్షల నుండి కలవు. రోడ్ ఫేసింగ్‌లో కూడా కలవు. 9032063116.

Land For Sale టంగుటూరు - కామేపల్లి రోడ్డులో జరుగుమల్లి మండలము రామచంద్రాపురం గ్రామంలో రోడ్డుకు ఆనుకొని ఇండ్ల స్థలాలకు అనుకూలమైన 76 సెంట్లు వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు. సెల్: 9542209665, 6304567326

PLOT FOR SALE

ఒంగోలు టౌన్‌లో మంగమూరు రోడ్ నుండి సమతానగర్ రోడ్‌లో గల 33 గదుల ఇంటి ప్లాటు అమ్మబడును. ✆ 9494320480, 8639015861.

ఒంగోలు, మంగమూరురోడ్డు SKY బాక్స్ క్రికెట్ గ్రౌండ్ దగ్గర 20 గదుల ప్లాట్స్ అమ్మకమునకు కలవు. Cell: 99891 89598.

రిజిస్ట్రేషన్ ఫ్రీ. రాజధాని ORR కు దగ్గరలో Gnt-Hyd. హైవే ఫేసింగ్ మేడికొండూరులో గేటెడ్ కమ్యూనిటీ వెంచర్ నందు CRDA & RERA అప్రూవ్డ్ రెసిడెన్షియల్ ప్లాట్లు గజం 11 వేలకే. 8885556620.

WANTED

లీజుకు కావలెను
గుంటూరు జిల్లా/బాపట్ల జిల్లా/ ప్రకాశం జిల్లా/పల్నాడు జిల్లా ప్రాంతాల్లో పాఠశాల నడుస్తున్న భవనాలు లేదా పాఠశాల నిర్వహణకు అనుకూలమైన భవనాలను లీజ్‌కు ఇవ్వదలచిన భవన యజమానులు దయచేసి 9985537617 నంబర్‌ను సంప్రదించగలరు.

ప్రకాశం జిల్లాలో బీడు లేదా వ్యవసాయ భూమి, క్లియర్ టైటిల్ మరియు రోడ్డు సౌకర్యం కలిగినటువంటి 100ఎకరాలు కావలెను. ✆ 93922 16369.

TO LET

ఒంగోలు సంతపేట నాటుబాబురావు పార్కు ఎదురు శ్రీదేవి అపార్ట్‌మెంటులో ప్లాట్‌నెం: G-3(2BHK) అద్దెకు బ్రాహ్మణులు, వైశ్యాస్‌కు ఇవ్వబడును. ✆91823 47505.

ఒంగోలు కొండయ్యబంకులైను యూనివర్శల్‌బ్యాగ్ షాపుఎదురు గ్రౌండ్‌ఫ్లోరు-1BHK, 2ndఫ్లోర్-2BHK, ఇల్లులు అద్దెకుఇవ్వబడును. (బ్రాహ్మణులు, వైశ్యులకు) లిఫ్ట్ సౌకర్యం కలదు. Cell: 91823 47505

JOBS

TELECALLERS(F) Qualification: Any Degree Age:- 18to30yrs Salary:-10kto15k+Incentive Address:- CHANDU EDUCATION CONSULTANCY, Lawyerpet, Ongole. Contact:- 7729873052, 9133996028

SITUATION VACANT 1. STAFF NURSE (MALE&FEMALE) with Experience in OP/WARD/ICU/OT/NIGHT Duties. 2. Receptionist: Degree with Exp. 3. Security Staff/Watch Man. Cont: 94916 66047, 94409 42757.

VEEDOL ENGINE OIL కంపెనీకి ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్స్ ఆఫీసు నందు ఒంగోలులో పనిచేయుటకు ERP TALLYలో అనుభవంకల ఆకౌంటెంట్ కావలెను. ✆93346 69999

శ్రీ జాహ్నవి ఆక్వా ఎంటర్‌ప్రైజెస్ ఆఫీసు సంతపేట సాయిబాబా గుడి దగ్గర ఒంగోలులో పనిచేయుటకు ERP,GST ట్యాలీలోఅనుభవం కల అకౌంటెంట్,హెల్పర్స్, కీపర్స్ కావలెను. 8886687399

ఒంగోలు LUCKY షాపింగ్ మాల్ ఎదురు గల JOCKEY షోరూమ్ నందు పనిచేయుటకు అనుభవంగల సేల్స్ బాయ్స్ కావలెను. సంప్ర: 99898 48485.

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

ఒంగోలు పరిసరప్రాంతాలలో పనిచేయుటకు బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 25000+(పెట్రోలు అలెవెన్స్+ ఇన్సెంటివ్స్) కలదు. 99662 71155, 92467 88755.

ఒంగోలులో షాపింగ్‌మాల్ నందు పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ (యువతీ/యువకులు) హౌస్‌కీపింగ్ లేడీస్ కావలెను.జీతం: 12to15వేలు, డ్యూటీ:12గం॥ ✆ 8179695848

ఒంగోలులోని అంజయ్యరోడ్డులో ఇన్‌స్టామార్ట్‌లో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ కావలెను. శాలరీ 18000+EPFO+ESI. ✆9885295999, 7658961999.

విద్యార్థులకు వారి కెరీర్ విద్యా ప్రవేశాల గురించి సలహాలు సూచనలు చేయడానికి టీచర్స్, రిటైర్డ్ టీచర్స్, ప్రిన్సిపల్స్‌ను ఖాళీ సమయంలో ఫ్రీలాన్స్ పద్ధతిన చేయడానికి ఆహ్వానం ట్రైనింగ్ ఇవ్వబడును. ఒంగోలు, ✆94402 42412, 72077 70916.

శుభమస్తు షాపింగ్‌మాల్ (ఒంగోలు) నందు పనిచేయుటకు అనుభవం కలిగిన మేనేజర్స్ కావలెను. అనుభవం కలిగిన వారికి ఆసక్తికరమైన జీతం కలదు. (H.R)7207216523. (Cluster మేనేజర్) 9248701409, (మేనేజర్)6301959311

ప్రముఖ బ్యాంకులో స్కానింగ్ కోసం అభ్యర్థులు అవసరం. అర్హత: ఇంటర్/ ఏదైనా డిగ్రీ, ఒంగోలు. ఫోన్ నంబర్: 9710545017.

జ్యూయలరీ షోరూం నందు సేల్స్‌గర్ల్స్ కావలెను. Q:10th, జీ:15K, హాస్టల్ వసతి ఫోటో బయోడేటాతో వాట్సాప్ 9494794886. sravanagold5@gmail.com

విజయవాడ అన్నదానంలో శాకాహార వంటచేయుటకు అనుభవంగల వంటమేస్త్రీ కావలెను. హిందువులు మాత్రమే. వంటసమయం: 5AM to 7PM ✆9100427894

సాయి గ్రానైట్స్ చీమకుర్తిలో పనిచేయుటకు క్వారీ నందు పనిచేసిన అకౌంటెంట్స్ కావలెను. మరియు పర్మిట్స్ తీసే అనుభవం కలిగిన వారు కావలెను. 99599 50995.

ఐస్‌క్రీం తయారు చేయడంలో 40 సంవత్సరాల అనుభవం గల సంస్థతో కలిసి పనిచేయడానికి ఉభయ గోదావరి, వైజాగ్, ప్రకాశం జిల్లాలలో డిస్ట్రిబ్యూటర్స్ & ఐస్‌క్రీమ్ పుష్‌కార్ట్ డిస్ట్రిబ్యూటర్స్ & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 98485 10168.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి, భో,జీ. 20K. ✆ 99120 11499, 99120 11899

FACULTY/ TEACHERS

నలంద CBSE స్కూల్ కావలి, గాయత్రి నగర్ నందు పనిచేయుటకు I to V తెలుగు టీచర్, PROs & వాచ్‌మెన్, ఆయాలు కావలెను. మంచి జీతం + ఉచిత భోజనం, వసతి(నాన్ లోకల్స్) కల్పించబడును. ✆ 6265397498, 9121024992

ACCOUNTING

Learn GST, TDS, EPF, ESI returns in 9 sundays with live examples (online zoom classes). ✆ 9292959527, 9640054074

TOURS AND TRAVELS

శ్రీలంక 4/9న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

లబ్ధిదారుకు చెక్కు అందజేస్తున్న రీజినల్ మేనేజర్ రవికుమార్, సిబ్బంది

సురక్ష పథకాలు సద్వినియోగం చేసుకోండి

ఒంగోలు కర్నూలు రోడ్డు, న్యూస్‌టుడే: కంభకు చెందిన సుగుణాల నాగేశ్వరరావు అనే వ్యక్తి ఇటీవల కారు ప్రమాదంలో మరణించారు. ఆయన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో మణిపాల్ సిగ్నా ఆరోగ్య బీమా తీసుకున్నారు. ఆయన ప్రమాదంలో మృతి చెందడంతో బీమా నగదును శనివారం ఒంగోలు నగరంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో జనరల్ రీజినల్ మేనేజర్ రవికుమార్ చేతుల మీదుగా భార్య పద్మావతికి రూ.60 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ రవికుమార్ మాట్లాడుతూ.. ప్రజలు సురక్ష పథకాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఆయా పథకాల ద్వారా కలిగే ఆర్థిక ప్రయోజనాలు వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ హెచ్ శ్రీనివాసరావు, విజయకుమార్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బోరుమంటున్నాయి!

● 'క్రాష్' కార్యక్రమం కింద మరమ్మతులకు శ్రీకారం

ఒంగోలు మండలం సర్వేరెడ్డిపాలెంలో బోరుకు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

వేసని వచ్చేసింది.. పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఇప్పటికే పలుచోట్ల తాగునీటి బోర్లు ఎండిపోయాయి. మరో నెల రోజులు గడిస్తే వాడుక అవసరాలతోపాటు పశువులకు తాగునీటి సమస్య మరింత తీవ్రం కానుంది. గతేడాది అక్టోబరులో 'మొంథా' తుపాను దృష్ట్యా అత్యధిక వర్షపాతం నమోదు కావడంతో సముద్ర తీర ప్రాంత మండలాల్లో రెండు నెలలగా తాగునీటి సమస్య ప్రభావం పెద్దగా కనిపించలేదు. వారం రోజులుగా అత్యధిక ఉష్ణోగ్రతల కారణంగా ఇప్పుడిప్పుడే నీటి వినియోగం పెరుగుతోంది. తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసరానికి చేతిపంపులపై ఆధారపడనున్నారు. వేసవి దృష్ట్యా 'క్రాష్' కార్యక్రమం కింద మార్చి 15వ తేదీ వరకు ఫిర్యాదులు అందిన ప్రతి బోరు మరమ్మతులు చేసేందుకు ప్రణాళిక చేశారు. .

కాగితాలపై పనిచేయనివి తక్కువే

ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాల్లోని అత్యధిక గ్రామాలకు చెందిన రక్షిత మంచినీటి పథకాలు ఎన్నెస్పీ, గుండ్లకమ్మ నీటి విడుదలపై ఆధారపడినవే. ఇప్పటికే అత్యధిక గ్రామాల్లో తాగునీటి బోర్లు, బావుల్లో భూగర్భజలాలు పాతాళానికి చేరాయి. నీటి వనరుల లభ్యత లేక కొన్ని ఆవాస ప్రాంతాలకు వేసవి సీజన్‌లో రక్షిత మంచినీటి పథకాల నుంచి మూడు, నాలుగు రోజులకొకసారి విడుదల చేయాల్సిన పరిస్థితి. ఆయా గ్రామాల్లో వాడుక నీటితోపాటు పశువుల అవసరాలకు ఏటా వేసవిలో స్థానికులు చేతి పంపులపై ఆధారపడుతున్నారు. తద్వారా నీటి సమస్య కొంత మేర తగ్గుతోంది.

పాడైన తాగునీటి బోర్లు

ప్రతి ఊర్లో ఉన్నా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు మాత్రం 200 బోర్లే చూపించడం గమనార్హం. గతంలో బోర్ల మరమ్మతులకు మండల పరిషత్తు కార్యాలయాల్లో కాల్ సెంటర్ నిర్వహణ, ఫిర్యాదుల నమోదు పుస్తకం అందుబాటులో ఉంచడంతోపాటు కార్యాలయం నుంచి నిధులు కేటాయించేవారు. గత ఏడేళ్లగా దాని నిర్వహణ ఊసే లేదు. ఆరు మండలాల్లో మొత్తం 2,739 తాగునీటి బోర్లు ఉన్నాయి. వేసవిలో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఏటా బోర్ల మరమ్మతులు చేపట్టేందుకు గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు ప్రణాళిక చేస్తారు. వేసవి సీజన్‌కు ముందస్తుగా నెల రోజులపాటు క్రాష్ కార్యక్రమం అమలవుతోంది. వర్షాభావ పరిస్థితులతోపాటు పెరుగుతున్న జనాభా అనుగుణంగా పల్లెల్లో కొత్త బోర్లు వేయాల్సిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు అందుబాటులో ఉన్న బోర్ల మరమ్మతులకే నిధుల్లేక కొత్త వాటికి ప్రతిపాదనలు విరమించుకోవడం గమనార్హం.

ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాల పరిధిలోని మండలాల్లో చేతి పంపుల వివరాలు

మండలం	ఆవాస ప్రాంతాలు	చేతి పంపులు
ఒంగోలు	17	243
కొత్తపట్నం	38	300
చీమకుర్తి	43	1,016
మద్దిపాడు	32	294
ఎన్‌జీపాడు	40	401
ఎస్ఎన్‌పాడు	29	485

విద్యార్థుల మెనూ విషయంలో రాజీ పడొద్దు

ఉద్యోగులను అభినందిస్తున్న రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు వసతి గృహాల సంక్షేమాధికారులు వారధులుగా నిలవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి సూచించారు. ఉమ్మడి జిల్లా సాంఘిక సంక్షేమశాఖలో గ్రేడ్-2 సంక్షేమాధికారులుగా పదోన్నతి పొందిన 8 మందికి గ్రేడ్-1 అధికారులుగా ఉద్యోగోన్నతి కల్పించారు. ఈ మేరకు తూర్పునాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం సదరు ఉద్యోగులకు రాష్ట్ర మంత్రి బాల వీరాంజనేయస్వామి చేతుల మీదుగా ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మీ పని తీరు ద్వారా శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. వసతిగృహాల్లో ఉండే విద్యార్థులకు మీరే తల్లిదండ్రులు, చదువు, ఆరోగ్యం, మెనూ విషయంలో ఎక్కడా రాజీ పడవద్దన్నారు. వారి వ్యక్తిత్వ, వికాసం కోసం మీరు నిరంతరం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి ఎన్.లక్ష్మానాయక్, సిబ్బంది లింగయ్య, అంకబాబు తదితరులు పాల్గొన్నారు.

కోతల్లేని విద్యుత్తు సరఫరాకు చర్యలు

సమీక్ష నిర్వహిస్తున్న ఏపీసీపీడీసీఎల్ డైరెక్టర్ మురళీకృష్ణ

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: వేసవి దృష్ట్యా వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయాలి. ఈ విషయంలో అలసత్వం వహిస్తే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏపీసీపీడీసీఎల్ డైరెక్టర్ మురళీకృష్ణ హెచ్చరించారు. స్థానిక రామనగర్‌లోని జిల్లా విద్యుత్తుశాఖ కార్యాలయంలో శనివారం జిల్లాలోని ఈఈ, డీఈ, ఏఈలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఆర్డీఎస్ఎస్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ల మంజూరులో నిర్లక్ష్యం తగదన్నారు. ఎక్కడైనా పరివర్తకులు, ఇతరత్రా పరికరాలు పాడైతే వెంటనే మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పీఎం సూర్యఘర్ పథకం కింద వినియోగదారులకు సౌర విద్యుత్తు సరఫరా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పీఎం కుసుమ్ పథకం కింద అవసరమైన భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్తు బకాయిల వసూళ్ల కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. సమావేశంలో డైరెక్టర్లు టీవీఎస్ఎన్.మూర్తి, వెంకటేశ్వర్లు, విద్యుత్తుశాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వికసిత్ భారత్‌కు ఎంఎస్ఎంఈలు కీలకం

వెల్త్ హబ్‌ను ప్రారంభించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నెట్ వర్క్ జనరల్ మేనేజర్ శైలేష్ కుమార్

కొత్తపట్నం, ఒంగోలు కర్నూలు రోడ్డు, న్యూస్‌టుడే: వికసిత్ భారత్ లక్ష్యసాధనలో చిన్న మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు) ఎంతో కీలకమని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నెట్ వర్క్ జనరల్ మేనేజర్ శైలేష్ కుమార్ అన్నారు. దేశ నిర్మాణంలోనూ ఉపాధి కల్పనలోనూ ముందు వరుసలో నిలిచే ఎంఎస్ఎంఈలకు ఎస్‌బీఐ అండగా నిలుస్తోందన్నారు. నగరంలో రీజినల్ పరిధిలో శనివారం ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఒంగోలులోని మెయిన్ బ్రాంచిలో వెల్త్ హబ్‌ను ప్రారంభించారు. ఒంగోలు రీజినల్ పరిధిలోని చీఫ్ మేనేజర్లతో ప్రత్యక్షంగా దృశ్య మాధ్యమం ద్వారా మాట్లాడారు. శైలేష్ కుమార్ మాట్లాడుతూ.. ఎస్‌బీఐ ప్రారంభించిన డిజిటల్ రుణాల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ కార్యక్రమాల్లో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీరామ్, హెచ్‌ఆర్ మేనేజర్ నళినీకాంత్, ఎంపెస్ ఎంఈ చీఫ్ మేనేజర్ సాయి ప్రభాకర్, ఒంగోలు మెయిన్ బ్రాంచి చీఫ్ మేనేజర్ దంతేశ్వరరావు, వెల్త్ హబ్ మేనేజర్ తిరుపతిరావు, క్రెడాయి సభ్యులు, బిల్డర్లు రఘురామయ్య, రాజేంద్ర పాల్గొన్నాం

గ్రామీణ ఆరోగ్య కేంద్రాలకు మహర్దశ

చీమకుర్తి మండలం మంచికలపాడులో జరుగుతున్న పనులు

చీమకుర్తి, న్యూస్‌టుడే: సంతనూతలపాడు నియోజకవర్గంలో పలు గ్రామాల్లో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (గ్రామ ఆరోగ్య కేంద్రం) నూతన భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయి. నియోజకవర్గంలోని 13 గ్రామాల్లో ఆరోగ్య కేంద్రాల భవన నిర్మాణాల కోసం కేంద్ర ప్రభుత్వం రూ.36 లక్షల చొప్పున నిధులు మంజూరు చేయగా, ఇప్పటికే పలు గ్రామాల్లో పనులు కూడా ప్రారంభమయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో గ్రామ ఆరోగ్య కేంద్రం భవనాల నిర్మాణానికి నిధులు మంజూరైనా కొన్ని గ్రామాల్లో పనులు జరగలేదు. అప్పట్లో ఒక్కో భవన నిర్మాణానికి రూ.21.7 లక్షల చొప్పున నిధులు మంజూరు చేశారు. స్థలం లభ్యత కాకపోవడం తదితర కారణాలతో సంతనూతలపాడు నియోజకవర్గంలోని 13 చోట్ల ఆరోగ్య మందిర్ భవన నిర్మాణాలు జరగలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వీటి నిర్మాణం దృష్టి సారించింది. ఒక్కో భవనం నిర్మాణానికి రూ.36 లక్షల నిధులు మంజూరు చేసింది. ఆ మేరకు నియోజకవర్గంలో చీమకుర్తిలో నాలుగు, సంతనూతలపాడు, మద్దిపాడులో ఒక్కొక్కటి, నాగులుప్పలపాడులో 7 గ్రామాలకు ప్రస్తుతం మంజూరు చేశారు. చీమకుర్తి మండలం మంచికలపాడు, పులికొండ, చినరావిపాడు, బూదవాడలకు ఆరోగ్య కేంద్ర భవనాలు మంజూరయ్యాయి. మంచికలపాడులో ఇప్పటికే పనులు ప్రారంభమై ముమ్మరంగా జరుగుతున్నాయి. మిగిలిన గ్రామాల్లో ఎంపిక చేసిన స్థలాలను శుభ్రం చేయించే పనులు జరుగుతున్నారు. మరో వారం రోజుల్లో అన్ని గ్రామాల్లో భవనాల నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని ఇంజినీరింగ్ అధికారులు చెబుతున్నారు.

పనికి తగ్గ వేతనం చెల్లించాలని కార్మికుల ఆందోళన

ధర్నా చేస్తున్న కార్పొరేషన్ పారిశుద్ధ్య కార్మికులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: కడప కార్పొరేషన్ పరిధిలో అక్రమంగా సస్పెండ్ చేసిన ఏడుగురు పారిశుద్ధ్య కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మద్దతుగా ఇక్కడి పారిశుద్ధ్య కార్మికులు ధర్నా చేశారు. శనివారం మస్టర్ కేంద్రం వద్ద జరిగిన కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కడపలో 24 రోజులుగా శాంతియుతంగా నిరాహార దీక్ష చేస్తున్నారన్నారు. ఆందోళనలో పాల్గొన్న ఏడుగురిని అధికారులు సస్పెండ్ చేయడం దారుణమన్నారు. వారిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. చనిపోయిన కార్మికుల కుటుంబాల్లో వారికి ఉద్యోగాలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు నరసింహం, విజయమ్మ, లక్ష్మీకాంతం, కోటేశ్వర తదితరులు పాల్గొన్నారు.

అధ్యయనం చేద్దాం.. సమాజాన్ని మారుద్దాం

సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు సామాజిక అవగాహన పెంపొందించుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్షుడు కంకణాల ఆంజనేయులు సూచించారు. రెడ్ బుక్స్ డేను పురస్కరించుకుని స్థానిక ఎల్బీజీ భవన్‌లో శనివారం 'అధ్యయనం చేద్దాం-సమాజాన్ని మారుద్దాం' అంశంపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు, సమాజంపై బాధ్యత కలిగి ఉండాలన్నారు. ప్రస్తుత సామాజిక, ఆర్థిక పరిస్థితులపై విద్యార్థి ఉద్యమాల పాత్ర గురించి పలు సూచనలు చేశారు. సామ్రాజ్యవాదం, స్వరూపం, పెట్టుబడిదారీ వ్యవస్థ, ప్రపంచ ఆర్థిక రాజకీయ పరిణామాలపై వివరించారు. సమావేశంలో పలు సంఘాల నాయకులు సీహెచ్.వినోద్, వీరాస్వామి, బి.రఘురామ్, కె.విజయకుమార్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు తల్లి చిత్రపటానికి పూలమాల వేసి ప్రతిజ్ఞ చేస్తున్న సాహితీ సంస్థల ప్రతినిధులు

అమ్మ భాషను కాపాడుకుందాం

సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సీవీఎన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో తొలుత తెలుగు తల్లి చిత్రపటానికి పలువురు కవులు, సాహితీవేత్తలు పులమాలలు వేసి తెలుగు భాషను పరిరక్షించుకుందామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ మాట్లాడుతూ.. ప్రాథమిక స్థాయిలోనే చిన్నారులు తెలుగు భాషలో పట్టు సాధించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ప్రకాశం జిల్లా రచయితల సమాఖ్య ప్రధాన కార్యదర్శి కుర్రా ప్రసాద్ బాబు మాట్లాడుతూ ఉగ్గుపాలతో వచ్చే మాతృభాషను కాపాడుకునేందుకు మనందరం కంకణ బద్ధులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మిడసల మల్లిఖార్జునరావు, పలు సాహితీ సంస్థల ప్రతినిధులు పాల్గొని ప్రసంగించారు.

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: ఉప్పుగుండూరు ఉన్నత పాఠశాలలో ఒంగోలు జన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో ఇన్‌ఛార్జి హెచ్ఎం కృష్ణవేణి సారథ్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తెలుగులో మాట్లాడుదాం తెలుగులో పాడుకుందాం అన్ని భాషల కన్నా తెలుగు మధురమైన భాష అని పలువురు వక్తలు కొనియాడారు. తెలుగులో పలకరించుకోవాలని నామ పలకాలు తెలుగులోనే ఉండాలని సంతకం తెలుగులోనే చేయాలని కోరారు. వంద మంది కవులు మేధావులు తెలుగు భాష కోసం కృషి చేసిన వారి చిత్రపటాలతో 'అ' అనే అక్షరాన్ని రుపొందించి ప్రదర్శించారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పెన్‌లు, అట్టలు పంచి పెట్టారు. కార్యక్రమంలో జన శిక్షణ సంస్థ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, సామాజిక సేవా కార్యకర్త శామ్యూల్, హరికృష్ణం రాజు,కృష్ణ, శ్యామ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

● ఒంగోలు అంజయ్యరోడ్డు, న్యూస్‌టుడే: ప్రకాశం జిల్లా రచయితల

● ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ పి.కుసుమకుమారి, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

● నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: అమ్మ భాష అయిన తెలుగు భాషకు పట్టం కడదామని నవ్యాంధ్ర రచయిత్రల సంఘం జిల్లా కోశాధికారి హెచ్ఎం కనమర్లపూడి సావిత్రి అన్నారు. విద్యార్థులకు పద్య పఠన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుచరిత, ముత్యాలయ్య తదితరులు పాల్గొన్నారు.

డీఈవో రేణుకకు వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

పాఠశాలపై సమగ్ర విచారణ చేయాలి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: సింగరాయకొండ చైతన్య పాఠశాల సంఘటనపై సమగ్ర విచారణ జరపాలని కోరుతూ విద్యార్థి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డీఈవో సీవీ.రేణుకకు శనివారం వినతిపత్రం అందజేశారు. మృతి చెందిన విద్యార్థి రెండేళ్ల నుంచి చైతన్య నవోదయ పాఠశాలలో చదువుతున్నాడు, కానీ అధికారికంగా కనిగిరిలోని ప్రగతి పాఠశాలలో పేరు నమోదు చేయడంతోపాటు, హాజరు కూడా అక్కడే వేస్తున్నట్లు ఆమె దృష్టికి తీసుకొచ్చారు. పలు సంఘాల జిల్లా నాయకులు వినోద్, వీరాస్వామి, జగదీష్, కె.రమాదేవి తదితరులు డీఈవోను కలిశారు.

మహిళలతో మాట్లాడుతున్న వెలుగు ఏపీఎం బాబూరావు

సకాలంలో రుణాలు చెల్లించాలి

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: స్త్రీ నిధి రుణాలు సకాలంలో చెల్లించాలని వెలుగు ఏపీఎం బాబూరావు పేర్కొన్నారు. శనివారం మండలంలోని పి.గుడిపాడు, చిలకపాడు, తక్కెళ్లపాడులో రుణాల వసూళ్లపై డ్వాక్రా మహిళలకు కౌన్సెలింగ్ నిర్వహించారు. తీసుకున్న రుణాలను ఎప్పటికప్పుడు చెల్లించాలన్నారు. సక్రమంగా చెల్లించిన వారికి కల్యాణ లక్ష్మి, ఎన్టీఆర్ విద్యానిధి కింద రూ.0.30 పైసలు వడ్డీకి రుణాలను అందజేస్తున్నట్లు తెలిపారు. నారీ సభ్యులు జీవనోపాధుల సర్వేను సక్రమంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్త్రీ నిధి మేనేజర్లు శ్రీనివాసరావు, పద్మావతి, వెలుగు సీసీలు శ్రీనివాసులు, రామాంజనేయులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

మద్దిపాడు, న్యూస్‌టుడే:

?: మద్దిపాడు మండలం పెదకొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బెజవాడవారి పాలెం ఎస్సీ కాలనీలో రహదారికి ఇరువైపులా చిల్ల చెట్లు పెరిగాయి. సమస్యను పరిష్కరించగలరు. **- సురేష్ కుమార్, బెజవాడవారిపాలెం గ్రామ నివాసి.**

✓: రహదారికి ఇరువైపులా చిల్లచెట్లు తొలగించుటకు చర్యలు తీసుకుంటాం.

- డేవిడ్, పంచాయతీ కార్యదర్శి.

?: మద్దిపాడు మండలం గుండ్లాపల్లి పారిశ్రామికవాడ నుంచి నాగులుప్పలపాడు వెళ్లే రహదారిలో వ్యర్థాలు వేస్తున్నారు. పరిసర ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. **- వల్లెపు సుబ్బయ్య , బూరేపల్లి గ్రామ నివాసి.**

✓: రహదారి మీద వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకుంటాం.

- చంద్రశేఖర్, ఇంఛార్జి కార్యదర్శి.



ఉపవాసం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

క్రమశిక్షణకు ప్రతీక రంజాన్ మాసం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: క్రమశిక్షణ, దానగుణం, భక్తికి ప్రతీక రంజాన్ మాసమని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముద్రించిన ఉపవాసం క్యాలెండర్‌ను శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లిం సోదరులందరూ ఈ పవిత్ర మాసంలో ఉపవాస దీక్షలను భక్తిశ్రద్ధలతో పాటించాలన్నారు. సర్వమత సామరస్యం వెల్లివిరియడంతోపాటు, ప్రతి ఇంటా రంజాన్ శుభ వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు, నగర అధ్యక్షుడు బండారు మదన్, పార్టీ నాయకులు పఠాన్ హనీఫ్‌ఖాన్, షేక్ సిలార్, మహమ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కిక్కిరిసిన శింగరకొండ

దేవస్థానంలో విద్యార్థుల సందడి

అద్దంకి, న్యూస్‌టుడే: శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో భక్తులు, విద్యార్థులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం నుంచి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అద్దంకి పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాల విద్యార్థులు పెద్దఎత్తున శింగరకొండకు తరలివచ్చారు. అనంతరం వారు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.

సామ్రాజ్యవాదం ప్రమాదకరం

మాట్లాడుతున్న వెంకట్రావు

చీమకుర్తి, న్యూస్‌టుడే: దేశభక్తి, జాతీయత ముసుగులో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు సామ్రాజ్య వాద శక్తుల ముందు సాగిలపడుతున్నాయని సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు పమిడి వెంకట్రావు మండిపడ్డారు. చీమకుర్తి పంగులూరి క్రిష్ణయ్య భవనంలో శనివారం జరిగిన మండల సీపీఎం పార్టీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పరిస్థితుల నేపథ్యంలో సామ్రాజ్యవాదం ప్రమాదకరమని హెచ్చరించారు. లెనిన్ రచించిన ' 'సామ్రాజ్యవాదం-పెట్టుబడిదారి విధానం అత్యున్నత దశ' అనే పుస్తకాన్ని అందరూ చదవాల్సి ఉందన్నారు. పార్టీ కార్యదర్శి ఆంజనేయులు, నాయకులు ఆదినారాయణ, ఓబులేసు, శ్రీనివాసరెడ్డి, .వెంకటేశ్వర్లు నాగయ్య, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయం వద్ద బీజేవైఎం నిరసన

రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహన యత్నాన్ని అడ్డుకుంటున్న పోలీసులు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించిన అంతర్జాతీయ సమ్మిట్‌లో అంతర్జాతీయ ప్రతినిధుల ఎదుట యువజన కాంగ్రెస్ కార్యకర్తలు అర్ధనగ్న ప్రదర్శన చేసి దేశ ప్రతిష్ఠను దిగజార్చారని ఆరోపిస్తూ భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) కార్యకర్తలు ఒంగోలులోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఎదుట శనివారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. వారి ప్రదర్శనను నిరసిస్తూ నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యూఐ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలచంద్రుడు నాయక్ ఆధ్వర్యంలో వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. దీంతో పోలీసులు ఇరువర్గాలను నియంత్రించేందుకు ప్రయత్నించటం స్వల్ప ఉద్రిక్తతకు దారితీసింది. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సింగోతు రాజేష్‌వర్మ ఆధ్వర్యంలో పలువురు కార్యకర్తలు, భాజపా నాయకులు కాంగ్రెస్ కార్యాలయం వద్దకు చేరుకోగా అప్పటికే అక్కడ మోహరించి ఉన్న తాలూకా సీఐ విజయ్‌కృష్ణ ఆధ్వర్యంలోని స్పెషల్‌పార్టీ పోలీసులు వారిని అడ్డుకున్నారు. బీజేవైఎం కార్యకర్తలు రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నం చేశారు.

వర్గ పోరాటంతోనే దోపిడీకి అడ్డుకట్ట

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి మాబు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: వర్గ పోరాటం ద్వారానే సామ్రాజ్యవాద దోపిడీ విధానాలను సమర్థంగా ఎదుర్కొనగలమని సీపీఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు అన్నారు. 'రెడ్ బుక్స్ డే'ను పురస్కరించుకుని స్థానిక సుందరయ్య భవన్‌లో శనివారం 'సామ్రాజ్యవాదం' అంశంపై స్టడీ సర్కిల్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామ్రాజ్యవాద విధానాలు మరింతగా విస్తరిస్తున్న తరుణంలో వాటికి వ్యతిరేకంగా పోరాటాన్ని కింద స్థాయికి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. పార్టీ సీనియర్ నాయకులు వై.సిద్దయ్య మాట్లాడుతూ, సామ్రాజ్యవాద ఆర్థిక విధానాలే ప్రపంచ పురోగమనానికి అడ్డంకని అన్నారు. సమ సమాజ స్థాపన దిశగా సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాన్ని బలపర్చాలని కోరారు. సమావేశంలో పార్టీ నాయకులు జీవీ.కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మైనంపాటి సాయికుమార్‌కు ఘన సత్కారం

సాయికుమార్‌ను సన్మానిస్తున్న నిర్వాహకులు

ఒంగోలు సాంస్కృతికం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా శనివారం విజయవాడ తమ్మలిపల్లి కళాక్షేత్రంలో ప్రపంచ తెలుగు కవుల మహాసభలు ఘనంగా జరిగాయి. ఆంధ్రప్రదేశ్ జానపద కళల అకాడమీ మాజీ ఛైర్మన్ పొట్లూరి హరికృష్ణ సారథ్యంలో జరిగిన ఈ సభలకు ముఖ్యఅతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఒంగోలుకు చెందిన ఎర్ర సాహిత్య పరిషత్ అధ్యక్షుడు మైనంపాటి సాయికుమార్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ అధ్యక్షుడు గుమ్మడి గోపాలకృష్ణ, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక సంఘం అధ్యక్షురాలు పొడపాటి తేజస్విని పాల్గొన్నారు.

కందుకూరు

•కందుకూరు •కొండపి

మాతృభాషను విస్మరించొద్దు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆంగ్లం మోజులో యువత మాతృభాషను విస్మరించొద్దని తెలుగు ఉపాధ్యాయుడు ఇనకొల్లు మస్తానయ్య అన్నారు. పట్టణంలోని కందుకూరు పబ్లిక్ పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాషను కాపాడుకోవడంతో పాటు దాని గొప్పతనాన్ని భావితరాలకు వివరించాలన్నారు. ఈ సందర్భంగా తెలుగులో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల అకడమిక్ డీన్ టి.పద్మావతి, కరస్పాండెంట్ డి.బాలబ్రహ్మం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు కోటరాజు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సభ్యులు రాకపోవడంతో మధ్యాహ్నం వరకు ప్రారంభించలేదు. దీంతో అధికారులు ఎంపీటీసీ సభ్యులకు ఫోన్ చేసి పిలిపించి సంతకాలు చేయించారు. అనంతరం అన్ని శాఖల అధికారులు వేదిక వద్దకు వచ్చి గ్రామాల్లో చేపట్టిన పనులను ఒకరి తరువాత ఒకరు వివరించి ముగించారు. సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు నేతివారిపాలెం వెంకటరమణమ్మ, పెట్లూరు కోటి రత్నం, పెద్దకండ్లగుంట సుబ్బారావు పాల్గొన్నారు.

'దేవుళ్లంటే వైకాపా వారికి భయభక్తులు లేవు'

వైకాపా నాయకుల ఫొటోలు చూపుతున్న ఎమ్మెల్యే నాగేశ్వరరావు

కందుకూరు పట్టణం: వైకాపా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి, ఆ పార్టీ నాయకులకు దేవుడంటే భయభక్తులు లేవని, వారంతా గత అయిదేళ్లలో హిందూ మతం, సంస్కృతిపై విషం కక్కారని, 300కు పైగా ఆలయాలపై దాడులు జరిగాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆరోపించారు. స్థానిక తెదేపా కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అత్యంత పవిత్రమైన తిరుమలను రాజకీయాలకు వాడుకున్న వ్యక్తి జగన్ అని, మాడ వీధుల్లో చెప్పులేసుకొని తిరిగారని విమర్శించారు. కల్తీ నెయ్యితో లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేయడం పరమ దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా జగన్ తిరుమల వెళ్లి క్షమాపణ కోరాలని హితవు పలికారు. కూటమిది స్నేహ పూర్వక ప్రభుత్వమని, చంద్రబాబు సారథ్యంలో అభివృద్ధిలో దూసుకుపోతోందని చెప్పారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో వైకాపా నాయకులు చెప్పులేసుకుని దేవుడి ఫొటోలు పట్టుకున్న చిత్రాలను ప్రదర్శించారు. సమావేశంలో నాయకులు ఉన్నం వీరాస్వామి, దామా మల్లేశ్వరరావు, కృష్ణారెడ్డి, రఫి, చిలకపాటి మధు, బెజవాడ ప్రసాద్, చదలవాడ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

నిండా నీరు.. మారని సరఫరా తీరు!

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే

25వ వార్డులో నీటిని పట్టుకునేందుకు అవస్థలు ఇలా..

దాదాపు ఏడాదిగా రామతీర్థం నీరు రావడం లేదు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా.. సమస్య పరిష్కారం కాలేదు. పైగా కుళాయి పన్ను కట్టాలని సచివాలయ సిబ్బంది అడుగుతున్నారు. –ఇది పట్టణంలోని ఐఎస్‌రావునగర్ చివరి వీధిలో స్థానికుల ఆవేదన

◗ పట్టణంలోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నిండా నీరున్నా.. కొన్ని కాలనీలకు మాత్రం సరిగా అందడం లేదు. దీంతో ప్రజలు ఇబ్బదులు పడుతున్నారు. ముఖ్యంగా ఐఎస్‌రావునగర్ 6, 7 వీధుల్లో అరకొరగా సరఫరా అవుతోంది. చివరి వీధిలో ఒక్క చుక్క కూడా రావడం లేదని స్థానికులు చెబుతున్నారు. దాదాపు పదేళ్ల నుంచి సమస్య ఉంది. కందుకూరులో అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ఈ కాలనీ ప్రధానమైంది. తాగునీటి సమస్యపై కాలనీ వాసులు గత వైకాపా ప్రభుత్వ హయాంలో అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి అనేకసార్లు తీసుకెళ్లారు. ఓహెచ్‌ఎస్‌ఆర్ నిర్మిస్తామని చెప్పారే తప్ప.. అడుగు ముందుకు పడలేదు. ◗ ముదిరాజ్‌పాలెం, గుర్రంవారిపాలెం, డంపింగ్ యార్డు రోడ్డు ప్రాంతాల్లోనూ తాగునీటి సమస్య నెలకొంది. కుళాయిల వద్ద గుంతలు తీసుకుంటే తప్ప నీరందని పరిస్థితి నెలకొంది. ◗ చాకలిపాలెం ప్రధాన కూడలి ప్రాంతంలో పైపులైన్ పగిలి నెలల తరబడి నీరు వృథాగా పోతోంది. ఈ విషయమై స్థానికులు అనేకసార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా. పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజూ సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు నీరు సరఫరా అవుతోంది. ఆ సమయంలో వృథాగా పోతోంది.

మోటార్లకు అడ్డుకట్టేది?

పట్టణంలో దాదాపు 13 వేల కుళాయి కనెక్షన్లు ఉన్నాయి. వాటిలో 70 శాతానికి ఉదయం 6 నుంచి 7 గంటల వరకు నీటి సరఫరా జరుగుతోంది. మిగిలిన వాటికి 7 నుంచి 10 లోపు ఇస్తున్నారు. ఉదయం 6-7 మధ్యలో ఎక్కువ మందికి సరఫరా అవుతున్నందున ఆ సమయంలో నీటి చౌర్యం జరగకుండా విద్యుత్తు సరఫరా నిలిపేస్తున్నారు. 7-10 మధ్యలో సరఫరా జరిగే ప్రాంతాల్లో ఆపకపోవడంతో పలువురు మోటార్లు వినియోగించి నీటి దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో తాగునీటి సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థుల నృత్య ప్రదర్శన

పరీక్షల సమయంలో ఒత్తిడి తగదు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పరీక్షల సమయంలో విద్యార్థులపై ఒత్తిడి తగదని మానసిక నిపుణురాలు సీహెచ్ స్వర్ణకుమారి తెలిపారు. పట్టణంలోని పామూరు రోడ్డులో బీఆర్ ఆక్స్‌ఫర్డ్ పాఠశాల వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న స్వర్ణకుమారి మాట్లాడుతూ విద్యార్థులతో వారి తల్లిదండ్రులు స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. పిల్లల ఆసక్తిని గమనించి, వారి నైపుణ్యాలకు అనుగుణంగా కెరీర్‌ను ఎంచుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ ఉన్నం భాస్కర్, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు బాలభాస్కర్, బి.నరేంద్ర పాల్గొన్నారు.

కదలని మురుగు.. దోమల దరువు

మండల కేంద్రం సింగరాయకొండ భైరాగిమాన్యంలో ఏడాది కిందట మురుగు కాలువ నిర్మించారు. కొంత కాలంగా శుభ్రం చేయకపోవడంతో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త పేరుకుపోయాయి. దీంతో నీటిపారుదల నిలిచిపోయింది. ఈ కారణంగా దుర్వాసనతో పాటు దోమలు వ్యాప్తి చెంది అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆ ప్రాంత వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 200 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. దోమల కారణంగా రాత్రి వేళ కంటిమీద కునుకు ఉండటం లేదని వారంతా వాపోతున్నారు. ఆరుబయట కూర్చోవాలంటేనే ఇబ్బందిపడే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను అధికారులకు అనేక సార్లు విన్నవించినా.. పట్టించుకోవడం లేదంటున్నారు. – న్యూస్‌టుడే,సింగరాయకొండ గ్రామీణం

దూరంగా నిర్మించి.. నిరుపయోగంగా మార్చి

మండలంలోని చినలాటరపి పంచాయతీ పరిధిలో పెదలాటరపి, జానికంపేట, ఆర్సీ అగ్రహారం, చినలాటరపి గ్రామాలున్నాయి. జానికంపేట సమీపంలో రూ.6 లక్షలతో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం నిర్మించారు. అయితే అది మిగిలిన గ్రామాలకు మూడు కిలోమీటర్ల దూరంలో ఉండటంతో గత పదేళ్లుగా అక్కడికి వ్యర్థాలు తరలించడం లేదు. దీంతో నిరుపయోగంగా మారింది. కొందరు ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు వినియోగించుకుంటున్నారు. భవిష్యత్తులో కూడా దాని వల్ల ఉపయోగం ఉండబోదని ఆయా గ్రామాల ప్రజలు చెబుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సంపద తయారీ కేంద్రం విషయంలో సరైన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గుడ్లూరు

ఇద్దరు కూర్చుంటే.. ముగ్గురు నిలుచోవాల్సిందే

మండలంలోని విప్పగుంట పంచాయతీ కార్యాలయం ఇరుకుగా మారింది. ఈ కారణంగా అధికారులు, సిబ్బంది రోజువారీ కార్యకలాపాలు నిర్వహించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సామగ్రి, దస్త్రాలు ఉంచేందుకు కూడా స్థలం లేకుండా పోయింది. దీంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలకు కనీసం నిలుచునేందుకు కూడా చోటు ఉండటం లేదు. పన్నుల వసూలు, ధ్రువపత్రాల జారీ, వినతుల స్వీకరణ వంటివి ఒకే గదిలో నిర్వహించాల్సి వస్తోంది. సమావేశాల నిర్వహణ కూడా కష్టసాధ్యంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని వివిధ కారణాలతో వినియోగంలోకి తీసుకురాలేని పరిస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు సమస్యపై దృష్టి సారించి, పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు – న్యూస్‌టుడే, పొన్నలూరు

పనులు వంకర... తేలిన కంకర

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: నిత్యం వాహనాల రద్దీ ఉండే కొండికందుకూరు-పలుకూరు రహదారి రాళ్లు లేచి అధ్వానంగా తయారైంది. సుమారు అయిదు కిలోమీటర్ల మేర తారులేచిపోయింది. గోతులు సైతం ఏర్పడ్డాయి. అటుగా కందుకూరు పట్టణానికి కూడా వెళుతుంటారు. దీంతో ప్రజలు సైతం రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కందుకూరు: 70939 81624

కొండపి: 96424 56296

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

టంగుటూరు, న్యూస్‌టుడే

?:టంగుటూరులో ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో వీధి దీపాలు వెలగడం లేదు. గతంలో ఏర్పాటు చేసినవి దెబ్బతిన్నాయి. రాత్రి వేళ విష పురుగులు కార్యాలయాల్లోకి వస్తున్నాయి. –ఉపాధి హామీ సిబ్బంది

✓: పాతవాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయించి సమస్య పరిష్కరిస్తాం. –ఏఈ రామకృష్ణ, విద్యుత్తు శాఖ

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే

?:కాకుటూరు పంచాయతీ పరిధి బొంతవారిపాలెంలో వారం రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయింది. –వెంకటరావు, స్థానికుడు

✓: సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. –వై.శంకరరావు, ఎంపీడీవో

కందుకూరుపట్టణం, న్యూస్‌టుడే

?:పట్టణంలోని కనిగిరిరోడ్డు ఎల్ఐసీ కార్యాలయం ఎదుట పెద్ద కాలువలో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. –జి.సాయిబాబు, స్థానికుడు

✓:పారిశుద్ధ్య సిబ్బందిని పంపి సమస్య పరిష్కరిస్తాం. –కె.అనూష, మున్సిపల్ కమిషనర్

పొన్నలూరు, న్యూస్‌టుడే

?: పొన్నలూరు మండలం రావులకొల్లులో పాలేరు వాగులో వ్యర్థాలు వేస్తున్నారు. దుర్వాసన వస్తోంది. –రమణయ్య, స్థానికుడు

✓: సిబ్బందిని పంపి వ్యర్థాలు తొలగిస్తాం. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. –శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి

మర్రిపూడి, న్యూస్‌టుడే

?:మండలంలోని కెల్లంపలి పంచాయతీ బీసీ కాలనీలో బోరు మరమ్మతులకు గురైంది. దీంతో నీటికి ఇబ్బందులు పడుతున్నాం. –వెంకటరావు, స్థానికుడు

✓:మోకానిక్‌ను పంపి వెంటనే బాగు చేయిస్తాం. నాగుర్‌వలీ, ఎంపీడీవో

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే:

?:సింగరాయకొండ పరిధిలోని హనుమాన్‌నగర్‌లో నెల రోజులుగా కాలువలు శుభ్రం చేయకపోవడంతో మురుగు నిలిచి దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. –నారాయణ, స్థానికుడు

✓:కార్మికులతో శుభ్రం చేయించి మురుగు పారేలా చర్యలు తీసుకుంటాం. –రమేష్‌బాబు, ఈవోపీఆర్డీ

?: మూలగుంటపాడు బాలుర ప్రభుత్వ పాఠశాల సమీపంలో కనుమళ్ల రోడ్డు వద్ద వీధి దీపాలు వెలగడం లేదు. –సంధానీబాషా, గ్రామస్థుడు

✓:మరమ్మతులు చేయించి వెలిగేలా చూస్తాం. –హనుమంతరావు, పంచాయతీ కార్యదర్శి

గుడ్లూరు, న్యూస్‌టుడే

?: నరసాపురంలో సాగునీటి చెరువుకు వెళ్లే మార్గంలో సిమెంట్ రహదారికి ఇరువైపులా చిల్లచెట్లు పెరగడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. –కమలాకర్, స్థానికుడు

✓: పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. –రమేశ్, పంచాయతీ కార్యదర్శి

ఆరో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు

వలేటివారిపాలెం: మండలంలోని చుండి మోడల్ పాఠశాలలో 2026-27లో ఆరో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ పడమటి శ్రీవెంకటేశ్వర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అయిదో తరగతి చదివిన వారు ఈ నెల 24 నుంచి మార్చి 31లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 12న ప్రవేశ పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు.

బాలిక చికిత్సకు నగదు అందజేత

గుడ్లూరు, న్యూస్‌టుడే: గత శనివారం జరిగిన రహదారి ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న స్వర్ణాజీపురానికి చెందిన బాలిక అవంతికకు పలువురు దాతలు నగదు సాయం అందజేశారు. గుడ్లూరు తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది సమకూర్చిన రూ.30000.. బాలిక కుటుంబ సభ్యులకు తహసీల్దారు బాలకిశోర్ చేతుల మీదుగా శనివారం అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ అశోక్‌రెడ్డి, వీఆర్వోలు ప్రసాద్, తెదేపా నాయకులు కాకు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే ప్రజారోగ్యం: మంత్రి

జరుగుమల్లిలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి స్వామి

జరుగుమల్లి, న్యూస్‌టుడే: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీబాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు. శనివారం జరుగుమల్లిలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు. ఇంటింటికి తిరిగి ఆ వాహనం గురించి ప్రజలకు వివరించారు. అనంతరం మాట్లాడుతూ.. పరిశుభ్రతకు పెద్దపీట వేస్తూ ప్రతి నెలా మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఉచిత బస్సు సౌకర్యం వంటి పథకాలు అమలు చేస్తోందన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా గ్రామీణ రోడ్ల నిర్మాణానికి, సంగమేశ్వరం ప్రాజెక్టుకు రూ.కోట్ల నిధులు కేటాయించినట్లు చెప్పారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన హరిత రాయబారులను సన్మానించారు.

❖ స్థానిక జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలను మంత్రి శ్రీబాలవీరాంజనేయస్వామి సందర్శించారు. నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పరీక్షలకు సన్నద్ధం కావాలని పదో తరగతి విద్యార్థులకు సూచించారు. ఆ మేరకు ఉపాధ్యాయులు కూడా కృషి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీపీవో ఎం.వెంకటేశ్వరరావు, ఆర్డీవో లక్ష్మీప్రసన్న, జడ్పీ సీఈవో బి.చిరంజీవి, డీఎల్పీవో ఆర్.పద్మ, తెదేపా మండల అధ్యక్షుడు పోకూరి రవీంద్ర, కామేపల్లి పోలేరమ్మ ఆలయ ఛైర్మన్ పోటు పెదబాబు, ఎంపీపీ బెల్లం నిర్మల, పేముల విజయనిర్మల, దగ్గుమాటి సుబ్బారెడ్డి, నరాల సోమయ్య, కొండూరి శివారెడ్డి పాల్గొన్నారు.

స్వచ్ఛత జీవనశైలిలో భాగం కావాలి

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పరిశుభ్రత అనేది ప్రతి ఒక్కరి జీవనశైలిలో భాగం కావాలని మున్సిపల్ కమిషనర్ కె.అనూష తెలిపారు. స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని ఆరో వార్డులో ఇంటింటికి తిరిగి స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో కలిగే అనర్థాలను వివరించారు. కాలువల్లో చెత్తాచెదారం వేయరాదని సూచించారు. ❖ పట్టణంలోని టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ రవి కుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.

లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం మాలకొండ జ్వాలా లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకునేందుకు పలు ప్రాంతాల నుంచి భక్తులు శనివారం తరలివచ్చారు. అర్చకులు స్వామి, లక్ష్మీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, అలంకరించారు. ఆలయాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సందర్శించారు. అన్న సంతర్పణ, ప్రసాదాల విక్రయశాల, క్యూలైన్ తదితర ప్రదేశాలను పరిశీలించి భక్తులతో మాట్లాడారు. ఒక్క రోజు వివిధ సేవల రూపేణా రూ.8,79,578 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో చంద్రశేఖర్ తెలిపారు.

సీసీ కెమెరాల బహూకరణ

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: సింగరాయకొండ మండలం కనుమళ్ల గ్రామ పరిధిలోని రన్‌వే వద్ద రోడ్డు ప్రమాదాల నివారణకు దాతల సహకారం మరువలేనిదని ఎస్సై మహేంద్ర అన్నారు. స్థానిక పోలీసు స్టేషన్ వద్ద కనుమళ్ల గ్రామస్థులు సుమారు రూ.50 వేలు విలువ కలిగిన నిఘా నేత్రాలు, మైకులు, యంత్ర సామగ్రిని శనివారం రాత్రి వితరణగా అందజేశారు.

విద్యార్థి మృతిపై సమగ్ర విచారణకు డిమాండు

డీటీ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: సింగరాయకొండ మండలం మూలగుంటపాడులో ఓ ప్రైవేటు పాఠశాల శిక్షణ కేంద్రంలో వారం రోజుల క్రితం మృతిచెందిన తౌషిక్ అనే విద్యార్థి మరణంపై సమగ్ర విచారణ చేపట్టాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్ డిమాండ్ చేశారు. ఆ మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని ప్రైవేటు పాఠశాలల విధివిధానాలపై ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా విద్యార్థులను వేధిస్తున్నారని ఆరోపించారు. తౌషిక్ మృతిపై తల్లిదండ్రులకు పలు అనుమానాలు ఉన్నాయని, కారకులను కఠినంగా శిక్షించాలని కోరారు. అనంతరం డీటీ ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిసింద్రీబాబు, కోటి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో నిరసన

ఉలవపాడు: బీపీసీఎల్ పైపులైన్ పనుల కారణంగా కరేడు పంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురానికి తాగునీరు అందించే పైపు దెబ్బతిందని, ఈ కారణంగా వారం రోజులుగా సరఫరా నిలిచిపోయిందని ఆరోపిస్తూ బీపీసీఎల్ భవనం వద్ద బీసీ కులాల రాష్ట్ర ఛైర్మన్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహిళలు ఖాళీ బిందెలతో శనివారం నిరసన తెలిపారు. సమస్యను పంచాయతీ అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదని వాపోయారు. అధికారులు స్పందించి పైపులకు మరమ్మతులు చేయించి తాగునీటిని అందించాలని కోరారు.



విద్యార్థికి నగదు బహుమతి అందజేస్తున్న ఎంఈవో గోవర్ధన్

ప్రతిభా పరీక్షలతో పోటీతత్వం

గుడ్లూరు, న్యూస్‌టుడే: ప్రతిభా పరీక్షలతో విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతుందని ఎంఈవో-2 గోవర్ధన్ అన్నారు. శనివారం చేవూరు పాఠశాల సముదాయ పరిధిలోని అయిదో తరగతి విద్యార్థులకు ప్రతిభా పరీక్ష నిర్వహించారు. శాంతినగర్ ఎంపీపీఎస్‌కు చెందిన సీహెచ్.అభిషేక్(ప్రథమ), కర్లపాలెం, శాంతినగర్ పాఠశాలలకు చెందిన క్రెగియా, సోమశేఖర్(ద్వితీయ), తెట్టు, కర్లపాలెం పాఠశాలలకు చెందిన ఎస్.హర్షియా, షణ్ముఖ శ్రీనివాస్(తృతీయ)స్థానాలు సాధించారు. వీరికి ఎంఈవోలు హరేరామ్, గోవర్ధన్‌లు నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, మీరావలి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైబర్ క్రైం బాధితుడికి నగదు అప్పగింత

నగదును మాధవరావుకు అందజేస్తున్న ఎస్బీఐ మేనేజరు శరత్

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: తెలియని ఫైల్స్ తెరవడం ద్వారా పోగొట్టుకున్న నగదును తిరిగి బాధితుడికి అందజేసినట్లు కొండపి ఎస్బీఐ మేనేజరు శరత్ తెలిపారు. ఆయన కథనం మేరకు.. మండలంలోని ముప్పవరానికి చెందిన ఎం.మాధవరావు అనే ఎస్బీఐ ఖాతాదారుడు గతేడాది జులై 31న గుర్తు తెలియని వ్యక్తులు పంపిన ఏపీకే ఫైల్స్ తెరిచి.. అతడి ఖాతాలోని రూ.50 వేలు పోగొట్టుకున్నాడు. ఈ విషయాన్ని బ్యాంకు అధికారులకు తెలియజేయగా.. వెంటనే సిబ్బంది అప్రమత్తమై మాధవరావు ఖాతాను తాత్కాలికంగా నిలిపివేశారు. అనంతరం ఎస్బీఐ, సైబర్ క్రైం టోల్ ఫ్రీ నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. ఈ నెల 19న సదరు నగదును రికవరీ చేశారు. ఆ మొత్తాన్ని శనివారం బాధితుడికి అందజేసినట్లు మేనేజరు శరత్ తెలిపారు.

ఫుడ్ బాస్కెట్ కమిటీల సభ్యులకు శిక్షణ

టంగుటూరు, న్యూస్‌టుడే: స్థానిక వెలుగు కార్యాలయంలో శనివారం ప్రకృతి వ్యవసాయ ఫుడ్ బాస్కెట్ కమిటీ సభ్యులకు రైతు సాధికార సంస్థ, సెర్ప్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెలుగు డీపీఎం సుభాషిణి హాజరై మాట్లాడారు. మహిళా సంఘాల సభ్యులంతా ఇంటికి సరిపడా వివిధ రకాల పప్పు దినుసులు, ఆకు, కూరగాయలను ప్రకృతి పద్ధతుల్లో పండించుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా న్యూట్రీ, కిచెన్ గార్డెన్‌ల ప్రాధాన్యం గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ఏపీఎం సుబ్బారావు, వెలుగు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధితో పేదలకు అండ

టంగుటూరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలా మారిందని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో 55 మంది లబ్ధిదారులకు రూ.31.53 లక్షల విలువైన చెక్కులను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. రూ.25 లక్షలతో ప్రతి ఒక్కరికీ బీమా చేయించనున్నట్లు తెలిపారు.

వాతావరణ మార్పులతో పొగాకు రైతుల ఆందోళన

టంగుటూరు, న్యూస్‌టుడే:

కాకుటూరిపాలెం సమీపంలో రెండు అడుగులు మాత్రమే ఎదిగిన పొగ తోట

మారిన వాతావరణ పరిస్థితులతో పొగాకు రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కొండపి, టంగుటూరు వేలం కేంద్రాల పరిధిలో ఏటా 20 వేల హెక్టార్లలో పొగాకు సాగుచేస్తారు. 2025-26 పంట కాలంలో టంగుటూరు పరిధిలో 8,035, కొండపిలో 10,639 హెక్టార్లలో సాగైంది. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో 60 రోజుల తోటలున్నాయి. అడుగు నుంచి మూడు అడుగుల ఎత్తులో మాత్రమే మొక్కలు ఉన్నాయి. భూమిలో తేమ లోపించడం, తెగుళ్ల బెడద, చలిగాలులు, ఎండ తీవ్రత పెరగడం వంటి కారణాలతో ఎదుగుదల లోపించిందంటున్నారు. తద్వారా ఆకులు పొలంలోనే పండిపోతున్నాయి.

దిగుబడులపై ప్రభావం

సాధారణంగా నల్లరేగడి భూముల్లో ఎకరాకు 12 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది. ఈ ఏడాది సాగు అదను తప్పడం, ఉన్న పళంగా వచ్చిన వాతావరణ మార్పులతో 6, 7 క్వింటాళ్ల మధ్య వచ్చే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. టంగుటూరు వేలం కేంద్రం పరిధిలో గతేడాది 11.80 మిలియన్ కేజీల పంటకు అనుమతి ఇవ్వగా.. 15.80 మిలియన్ కేజీల వరకు విక్రయాలు జరిగాయి. ఈ ఏడాది విస్తీర్ణం తగ్గడంతో 10 మిలియన్ కేజీలకు మాత్రమే అనుమతులు లభించాయి. ఈ నేపథ్యంలో దిగుబడులు తగ్గితే పెట్టిన పెట్టుబడి కూడా వస్తుందో లేదోనని కర్షకులు ఆందోళన చెందుతున్నారు.

అదుపు తప్పిన కారు.. తప్పిన ప్రమాదం

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: జాతీయ రహదారి 167బీపై చెర్లోపాలెం బస్టాండ్ వద్ద ఓ కారు అదుపు తప్పి.. అంచులోని ఫుడ్‌కోర్టులోకి దూసుకెళ్లింది. నెల్లూరుకు చెందిన దంపతులు కారులో పీసీపల్లి మండలం పెద ఇర్లపాడులో బంధువుల వద్దకు వెళ్లి.. తిరిగి వస్తుండగా.. ప్రమాదం జరిగింది. దంపతులు ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. ఆ సమయంలో అటుగా వెళుతున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వారిని పరామర్శించి 108 వాహనంలో ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

❖ పోకూరు సమీపంలోని మలుపులో రెండు ద్విచక్ర వాహనాలు ప్రమాదవశాత్తు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో నేకునాంపురానికి చెందిన యువకుడికి స్వల్ప గాయాలైనట్లు స్థానికులు చెప్పారు.

'నైపుణ్యాలతోనే నెగ్గుకురాగలరు'

ధ్రువపత్రాలు అందజేస్తున్న కరస్పాండెంట్ రామకృష్ణారావు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు నైపుణ్యాలు ముఖ్యమని శ్రీగాయత్రి విద్యా పరిషత్తు డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సీహెచ్ రామకృష్ణారావు అన్నారు. కళాశాలలో మూడో సంవత్సరం విద్యార్థులకు ప్రాంగణ ఎంపికల శిక్షణ ముగింపు కార్యక్రమం శనివారం నిర్వహించారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థులకు భావవ్యక్తీకరణ నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం ముఖ్యమన్నారు. భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకుని అందుకు అనుగుణంగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ గీతా శ్రీనివాసరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

(c) eenadu

అద్దంకి
•అద్దంకి •దర్శి

దేవస్థానంలో విద్యార్థుల సందడి

భక్తులతో కిక్కిరిసిన శింగరకొండ

అద్దంకి, న్యూస్‌టుడే: శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో భక్తులు, విద్యార్థులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం నుంచి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అద్దంకి పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాల విద్యార్థులు పెద్దఎత్తున శింగరకొండకు తరలివచ్చారు. అనంతరం వారు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.

పది పరీక్షలకు సన్నద్ధం కావాలి

తాళ్లూరు, న్యూస్‌టుడే : త్వరలో జరగనున్న పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలని, వంద రోజుల యాక్షన్ ప్లాన్ అమలు పరిశీలనాధికారి, మండల వ్యవసాయాధికారి బి.ప్రసాదరావు కోరారు. స్థానిక వీకే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజనంలో నాణ్యత పరిశీలించారు. హెచ్ఎం ఆరోన్‌మిల్టన్, జీవశాస్త్ర ఉపాధ్యాయుడు సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యడ్లపాడు ఎస్సైకు పరామర్శ

బల్లికురవ, న్యూస్‌టుడే: యడ్లపాడు ఎస్సై తాళ్లూరి శివరామకృష్ణ తండ్రి హనుమంతరావు శుక్రవారం మృతి చెందారు. శనివారం ఆయన భౌతిక కాయానికి స్వగ్రామం బల్లికురవలో పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిలకలూరిపేట సీఐ సుబ్బారాయుడు, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, మాల్యాద్రి, ఏఎస్ఐ అనిల్‌కుమార్ పరామర్శించారు.

చట్టసభల్లో చర్చలు భళా..

☛ స్వయంగా వీక్షించిన విద్యార్థులు

విద్యార్థులతో స్పీకర్, డిప్యూటీ స్పీకర్

న్యూస్‌టుడే, మేదరమెట్ల :

రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను వారు ప్రత్యక్షంగా వీక్షించారు. చట్టసభల పనితీరుపై అవగాహన పొందారు. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రత్యేక అనుమతితో వారు సభా కార్యకలాపాలను సందర్శకుల గ్యాలరీ నుంచి పరిశీలించారు. ఈ నెల 13న కొరిశపాడు మండలం తమ్మవరం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 44 మంది విద్యార్థులు, నలుగురు ఉపాధ్యాయులు అక్కడికి వెళ్లి వీక్షించడంతో పాటు విరామ సమయంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణ రాజు, మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను కలుసుకున్నారు. వారు ప్రజాస్వామ్యం గొప్పదనాన్ని వారికి వివరించారని, ఇది పసి హృదయాల్లో ఎంతో చైతన్యం నింపిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ నాగేశ్వరరావు చెప్పారు.

సభా ప్రక్రియ తెలిసింది

కుంచాల సాయి చరణ్, 9వ తరగతి

అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్షంగా చూసే అవకాశం కల్పించిన స్పీకర్‌కు ధన్యవాదాలు. చిన్న వయసులోనే నాకు ఈ అవకాశం లభించింది. సభ్యుల ప్రశ్నలకు మంత్రులు చాలా ప్రశాంతంగా సమాధానాలు చెప్పారు. సభా ప్రక్రియ గురించి తెలుసుకున్నాను.

ఉద్యోగానికి లోనయ్యాం

బలే శ్రీలేఖ, 8వ తరగతి

నేను పాఠశాలలో శాసన నిర్మాణం గురించి చదువుకున్నా. కళ్లారా చూడటం ఆనందం కలిగించింది. మా ఎమ్మెల్యే, మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను సభలో నేరుగా చూసి మేమంతా ఎంతో ఉద్వేగానికి లోనయ్యాం.

మహిళా ఎమ్మెల్యేల ప్రశ్నలతో ప్రేరణ

– పొనెం లక్ష్మి, 8వ తరగతి

మహిళా ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలోని సమస్యలను గట్టిగా నివేదించారు. ఇది మాలో ఎంతో ప్రేరణ కలిగించింది. స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, మంత్రి గొట్టిపాటి ప్రజాస్వామ్యం గురించి వివరించారు. ప్రజాప్రతినిధుల చర్చలు, బిల్లుల ఆమోదం వంటి కీలక అంశాలు ప్రత్యక్షంగా చూశారు.

బస్సుల ఫిట్‌నెస్ కాపాడాలి

బస్సును పరిశీలిస్తున్న ఉప సీఎంఈ శ్రీనివాసరెడ్డి

అద్దంకి, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సుల ఫిట్‌నెస్ కాపాడాలని నెల్లూరు రీజియన్ ఉప సీఎంఈ శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం అద్దంకి ఆర్టీసీ గ్యారేజీని ఆయన పరిశీలించి బస్సుల సామర్థ్యాన్ని అంచనా వేశారు. ఈ సందర్భంగా గ్యారేజీ కార్మికులతో మాట్లాడారు. ప్రతి బస్సు బయలుదేరే ముందుగా అన్ని రకాల సామర్థ్యాలు పరిశీలించిన తరువాతే పంపాలని వెల్లడించారు.

● దుకాణాల తనిఖీ..

ఆర్టీసీ బస్టాండ్‌కి అనుసంధానంగా ఉన్న దుకాణాల్లో నిర్దేశించిన వ్యాపారం మాత్రమే చేయాలని ఆర్టీసీ విజిలెన్స్ అధికారులకు సూచించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా ఆర్టీసీ ప్రాంగణంలోని దుకాణాలను పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి విక్రయదారు తప్పనిసరిగా ఎమ్మార్పీ రేట్లకే అమ్మాలని ఆదేశించారు. సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్ ధర్మతేజ ఆధ్వర్యంలో ఇవి కొనసాగాయి.

సందర్శనకు వెళుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

విద్యార్థుల పారిశ్రామిక సందర్శన

దర్శి(తాళ్లూరు), న్యూస్‌టుడే : దర్శి మండలం పోతకమూరు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు శనివారం పారిశ్రామిక సందర్శనలో భాగంగా దర్శికి తరలివెళ్లారు. ప్రధానోపాధ్యాయులు జి.చంద్రమోహన్ సారథ్యంలో ఉపాధ్యాయులు; తొమ్మిది, పదో తరగతులకు చెందిన విద్యార్థులు దర్శి పట్టణంలోని 1.5 మెగావాట్ల హైడల్ పవర్ ప్లాంట్, 33/11 కేవీ ఉపకేంద్రాన్ని పరిశీలించారు. విద్యుదుత్పత్తి, నిల్వ, ప్రవాహం గురించి విలువైన సమాచారాన్ని తెలుసుకున్నారు. ఒకేషనల్ ట్రైనరు ఎం.గోవర్ధన్, ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

అసలే క్వారీ..ఆపై రాళ్లు జారి..

క్వారీ నిర్వాహకుల నిర్లక్ష్యానికి వాహనచోదకులు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. కొరిశపాడు మండలం మేదరమెట్ల కొండ సమీపంలో క్వారీ నుంచి నిత్యం కంకర తరలుతోంది. టిప్పర్లు వేగంగా దూసుకెళుతుండటంతో కంకర రాళ్లు అనమనమూరు వెళ్లే మలుపులో పడిపోతున్నాయి. దీంతో ఆ మార్గంలో వెళుతున్న ఇద్దరు ద్విచక్ర వాహన చోదకులు ప్రమాదానికి గురయ్యారు. అధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మేదరమెట్ల

ట్రాఫిక్ ఇక్కట్లు తలెత్తకుండా..

వినుకొండలో శనివారం జరిగిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు విచ్చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. పుట్టావారిపాలెం కూడలి నుంచి వినుకొండ వెళ్లే ప్రైవేటు వాహనాలను రహదారి అంచుల్లో నిలిపేలా చర్యలు చేపట్టారు. సీఐ వెంకట్రావు ఆధ్వర్యంలో పోలీసులు ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు. సభ ముగిసిన అనంతరం ఆ వాహనాలు వినుకొండ వైపు వెళ్లేందుకు అనుమతిచ్చారు.
– న్యూస్‌టుడే, సంతమాగులూరు,

ట్యాంకర్ల నీటితో మిరపకు ఊపిరి

ఏటా మిరప రైతులకు సాగు కష్టాలు తప్పడం లేదు. ఈ ఏడాది క్వింటా ధర రూ.18 వేలు ఉండటంతో లాభాలు వస్తాయన్న ఆశతో పంటను కాపాడుకొనేందుకు శ్రమిస్తున్నారు. దొనకొండ మండలంలో 645 హెక్టార్లు మిరప సాగుచేశారు. మొదటి కోత పూర్తవగా, రెండో కోత పది రోజుల్లో మొదలు పెట్టనున్నారు. ఈ తరుణంలో బోర్లు ఎండిపోవడంతో ఎకరాకు 45 ట్యాంకర్ల నీటిని అందించేందుకు రైతులు సిద్ధపడుతున్నారు. ఒక్కో ట్యాంకరుకు రూ.500 చెల్లించి ఇలా పంటకు నీరందిస్తున్నారు. – న్యూస్‌టుడే, దొనకొండ

నేత్రాలపై శ్రద్ధ అవసరం

జె.పంగులూరు, న్యూస్‌టుడే: నేత్రాలపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని అద్దంకి నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు, రోటరీ డిస్ట్రిక్ట్ ఛైర్మన్ గరిమిడి జగన్మోహనరావు అన్నారు. ముప్పవరం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయం వద్ద గత నెల 18న ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. అప్పట్లో నేత్ర చికిత్సలు చేయించుకున్న 55 మందికి శనివారం కాకాని నేత్రాలయం వైద్యులు డాక్టర్ ప్రవణ్‌తో కలిసి ఆయన కళ్లజోళ్లు అందించారు.

పశు పోషకులకు ప్రోత్సాహకాలు

జె.పంగులూరు, న్యూస్‌టుడే: పశుపోషకులకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ అధికారి డాక్టర్ మురళీకృష్ణ అన్నారు. అలవలపాడు రాష్ట్రీయ గోకుల మిషన్‌లో భాగంగా పశువులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చందలూరు వైద్యాధికారిణి డాక్టర్ అనూష అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఎన్.వి. భార్గవ్, డాక్టర్ రాంబాబు, అలవపాడు సర్పంచి షేక్ నజీరున్ తదితరులు పాల్గొన్నారు.

తీరిన విద్యుత్తు కష్టాలు

స్పందనకు వందనం

అద్దంకి, న్యూస్‌టుడే: మండలంలోని కుంకుపాడు సమీపంలోని విద్యుత్తు పరివర్తకం చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగి విద్యుత్తు సరఫరా నిలిచి ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై 'ఈనాడు'లో 'ఇదీ పరివర్తకం సొగసు' శీర్షికన శనివారం కథనం ప్రచురితమైంది. స్పందించిన విద్యుత్తు ఏఈ శివప్రసాద్ సిబ్బందిని పంపి చిల్లచెట్లను తొలగింపజేశారు. సమస్యకు పరిష్కారం లభించడంతో స్థానికులు హర్షం వ్యక్తంచేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

అద్దంకి: 94409 15704,
దర్శి: 9848 671678
మేదరమెట్ల: 79933 00506

అద్దంకి, న్యూస్‌టుడే:

?: కలవకూరు రోడ్డు వెంబడి భవనాల వ్యర్థాలు కుప్పలుగా పడేశారు. దీంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. – రవి, అద్దంకి

✓: వెంటనే భవనాల వ్యర్థాలు తొలగించి స్థానికులకు ఇబ్బంది లేకుండా చూస్తాం.
– లోకేశ్, ఏఈ, అద్దంకి మున్సిపాలిటీ

తాళ్లూరు, న్యూస్‌టుడే :

?: మండలంలోని బొద్దికూరపాడు పోలేరమ్మ ఆలయం వద్ద బోరింగు పాడైంది. దీంతో మంచినీటి కోసం ఆలయానికి వస్తున్న భక్తులతోపాటు ఆప్రాంతంలో నివాసముంటున్న పేదలు ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు తక్షణం చర్యలు చేపట్టి మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరించాలి. – వెంకటేశ్వర్లు, స్థానికుడు.

✓: రెండు, మూడ్రోజుల్లోపు చేతిపంపునకు మరమ్మతులు చేయించి మంచినీటి సమస్య పరిష్కరిస్తాం. –శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో, తాళ్లూరు.

కురిచేడు, న్యూస్‌టుడే:

?: మండలంలోని అలవలపాడు పంచాయతీలోని ఎస్సీ కాలనీలో అన్నీ వీధుల్లో సిమెంటు రహదారులు నిర్మించి, డ్రైనేజీలు నిర్మించలేదు. దీంతో నివాసాల నుంచి వచ్చే మురుగునీరు రహదారి పక్కన చేరి ఇబ్బందులు పడుతున్నాం. కాలువలు నిర్మించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాం. – సునీల్, స్థానికుడు

✓: కాలువలు నిర్మించాలని ప్రతిపాదనలు చేశాం. అనుమతులు రాగానే వాటిని నిర్మిస్తాం.– వెంకటరావు, పంచాయతీ కార్యదర్శి

పేదలకు నాణ్యమైన వైద్యం

పేదలకు నాణ్యమైన వైద్యం అందించడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఏల్చూరులోని అతిథి గృహంలో శనివారం 85 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు పత్రాలను అందించారు. చట్ట సభల్లో దేవుని చిత్రపటంతో రాజకీయ నినాదాలు చేయడం దేశంలో ఇంత వరకు ఎక్కడా జరగలేదన్నారు. కార్యక్రమంలో స్థానిక ఏఎంసీ ఛైర్మన్ తేలప్రోలు రమేష్, తెదేపా నాయకులు దూపాటి ఏసోబు, కోటేశ్వరరావు, వాసురెడ్డి, అట్లా పెదవెంకటరెడ్డి, సన్నెబోయిన గురుయాదవ్, మాజీ ఎంపీపీ సన్నెబోయిన ఏడుకొండలు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, సంతమాగులూరు,

మంజూరు పత్రాలందిస్తున్న మంత్రి రవికుమార్

ఈ-పంట నమోదుపై సూచనలు

ముండ్లమూరు, న్యూస్‌టుడే: ప్రతి రైతు తప్పనిసరిగా విశిష్ట సంఖ్య పొందాలని దర్శి వ్యవసాయ సహాయ సంచాలకులు బాలాజీనాయక్ అన్నారు. బసవాపురంలో ఈ-పంట నమోదు కార్యక్రమాన్ని శనివారం పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ఐడీ ఉంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందుతాయని అన్నారు. రైతుల చరవాణిల్లో ప్రభుత్వ వ్యవసాయ యాప్‌ను డౌన్‌లోడు చేయించాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో తిరుమలరావు, వీవోఏ నిర్మల రైతులు పాల్గొన్నారు.

చిన్నారికి చేయూతనివ్వరూ

దర్శి(తాళ్లూరు), న్యూస్‌టుడే : కర్నూలులో నిరుపేద కుటుంబానికి చెందిన తొమ్మిది నెలల చిన్నారి పాప పునర్వికను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని దర్శి తహసీల్దారు ఎం.శ్రావణ్‌కుమార్ కోరారు. ఆ చిన్నారి కోసం పట్టణంలో విరాళాల సేకరణకు ఆయన శ్రీకారం చుట్టారు. కొందరు వ్యాపారులు, ప్రజలను కలిసి విరాళాలు సేకరించారు. పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

దర్శి పట్టణంలో విరాళాల సేకరణలో అధికారులు

దోపిడీ రహిత సమాజావిష్కరణే లక్ష్యం

దర్శి(తాళ్లూరు), న్యూస్‌టుడే : దోపిడీ రహిత సమాజావిష్కరణే లక్ష్యమని జిల్లా సీపీఎం కార్యవర్గ సభ్యుడు కంకణాల ఆంజనేయులు అన్నారు. దర్శిలోని సుందరయ్య భవన్‌లో శనివారం రెడ్‌బుక్ డే సందర్భంగా సామ్రాజ్యవాదంపై చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో పారిశ్రామిక విప్లవంతో ఆదాయాలు గడించిన సామ్రాజ్యవాద దేశాలు ఆయుధ, ఆర్థిక బలంతో మిగతా దేశాలను తమ గుప్పెట్లో పెట్టుకునేందుకు ప్రయత్నించాయన్నారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు తాండవ రంగారావు మాట్లాడుతూ సోషలిస్టు వ్యవస్థ బలంగా ఉన్నంతకాలం సామ్రాజ్యవాద దేశాలు ప్రజలకు సంక్షేమ పథకాలు, కార్మిక చట్టాలు అమలు చేశాయన్నారు. ఆ వ్యవస్థ బలహీనమైన తర్వాత మళ్లీ అడ్డగోలు దోపిడీ మొదలైందన్నారు. సీపీఎం సీనియర్ నాయకులు బోడపాటి హనుమంతరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పలువురు సీపీఎం నాయకులు పిచ్చయ్య, వెంకయ్య, ఏడుకొండలు, అంజయ్య, నారాయణ, లక్ష్మి, యలమందారెడ్డి, జాన్, అనిల్, తిరుపతమ్మ, సుశీల, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కంకణాల ఆంజనేయులు

మాతృభాషలో బోధనతో మేలు

తాళ్లూరు, న్యూస్‌టుడే : మాతృభాషలో బోధనతో విద్యార్థులకు మేలు చేకూరుతుందని హెచ్ఎం సుబ్బారెడ్డి సూచించారు. వెలుగువారిపాలెంలోని ప్రాథమిక పాఠశాలలో (ఏఏ) శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయుడు పరకాల మస్తాన్ పాల్గొన్నాడు.

ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీడీవో వరూధిని, సిబ్బంది

సమైక్య కృషితోనే స్వర్ణాంధ్ర సాధ్యం

మేదరమెట్ల, అద్దంకి, న్యూస్‌టుడే: సమైక్యంగా కృషిచేస్తే స్వర్ణాంధ్రంగా రాష్ట్రం అవతరిస్తుందని ఎంపీడీవో వరూధిని అన్నారు. అద్దంకి మండలం శింగరకొండపాలెంలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. వ్యర్థాలను వేరు చేసి ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలను గ్రామస్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులతో స్వచ్ఛంద్రా ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంజీవో సునీత, ఎంఈవో శ్రీనివాసరావు, పీడీవో చెన్నయ్య, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

◗ కొరిశపాడు మండలంలో ఎంపీడీవో రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. చెత్త సంపద తయారీ కేంద్రాల ప్రాముఖ్యను వివరిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈ-వ్యర్థాలపై ప్రజలకు అవగాహన

అద్దంకి: ఈ-వ్యర్థాల వల్ల కలిగే దుష్ఫలితాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని స్వచ్ఛంద్రా కార్పొరేషన్ డైరక్టర్ చిన్ని శ్రీనివాస్ అన్నారు. అద్దంకి పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. ప్రతి రోజు ఈ-వ్యర్థాలను సేకరించి ప్రాసెసింగ్ యూనిట్‌కు అప్పగించాలని తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తాళ్లూరు : వెలుగువారిపాలెం ప్రాథమిక పాఠశాల చిన్నారులు శనివారం, చెత్తా, చెదారం తొలగించి దహనం చేశారు. ఉపాధ్యాయులు, చిన్నారులు కలిసి పాఠశాల పరిసరాల్లోని వ్యర్థాలను సేకరించారు. హెచ్ఎం పోలంరెడ్డి సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు పరకాల మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd., Ongole- II Branch, Prakasam District issue the following notice to the general public.

My client intends to grant loan to the applicant Thummala Seshaiah, S/o. Kondaiah, D.No. 1A/141, Venkateswara Nagar, Ongole, Prakasam District, Andhra Pradesh submitted the documents to create the same as security for the Trade Finance. On careful scrutiny of the documents. I have submitted my legal opinion as follows for the property as security by way of registered mortgage. As such if anyone have any claims, charges, mortgages, sale agreements, court attachments, court disputes, etc., shall be informed to the below address within 5 days from the date of this notice. Otherwise later objection will not bind my client in this regard.

SCHEDULE OF IMMOVABLE PROPERTIES

Prakasam District, Ongole Sub-Registration, Maddipadu Mandal, Doddavarappadu Grama Panchayat and Village in Sy.No. 91 (L.P.M. No.742) out of an extent of Ac.7-04 cents, as per Doddavarappadu Panchayat approved layout L.P. No.1/2009, in it Plot No.91 an extent of 2196 Sq.feet or 244 Sq.yards or 204.96 Sq.meters or 30 gadis 36 sq.feets of vacant site bounded by:-
East:30 feet wide Road -36 feet
South : Site in Plot No.92 & Site in Plot No.99 belongs to Nidadavolu Kasirao
West : 30 feet wide Road - 36 feet
North : Site in Plot No.90-62 feet

Sd/- M.S.S.PRASAD
Advocate & Legal Advisor, AP.3706/2023

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram Finance Ltd , Darsi, Prakasam District, issue the following notice to the general public

My client intends to grant loan to the applicant **Sri Kondramutla Anil Kumar, S/o.Lakshminarayana, R/o. D.No.2-22, Sanduvaripalem, Darsi village and Mandal, Prakasam District** submitted that the following documents to create the same as security for the Trade Finance. On careful scrutiny of the documents I have submitted that my legal opinion as follows for the property as security by of registered mortgage. As such if anyone has any claims. charges, mortgages, sale agreements, court attachments, court disputes, etc., shall be informed to the address 7 days from the date of this notice Otherwise later objections will not bind my client in this regard.

SCHEDULE: Prakasam District - Ongole Registration District-Darsi Sub-Registration District - Darsi Mandal -Darsi Grama Panchayath - Darsi revenue village -5th Ward, Putta Bazar Residential Area -Plot No 2 :- Sy No 181/1, Extent Ac 0-02 cents or 96.8 Squire Yards vacant site bounded by- **East:**18 feet width Raka Pokala Bata, **South:** The site of Plot No 3, **West:** The site of Abbu Papa Rao, **North :** The site of Vetapalem Anjaneyulu, East - West: 49 Feet, North-South 18.1/2 Feet

Darsi
Date: 21-02-2026
Sd/- G. SREENIVASULA REDDY
ADVOCATE NOTARY, DARSI, Prakasam Dt.
Appointed By Govt. of A.P.India

కారు ఢీకొని మహిళకు గాయాలు

బొడ్డువానిపాలెం (మేదరమెట్ల), న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొని మహిళకు గాయాలయ్యాయి. ఈ సంఘటన కొరిశపాడు మండలం బొడ్డువానిపాలెం సమీపంలోని నామ్ రహదారిపై శనివారం రాత్రి చోటుచేసుకుంది. మేదరమెట్ల ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపిన వివరాల ప్రకారం..కొరిశపాడుకు చెందిన దంపతులు ద్విచక్ర వాహనంపై అద్దంకి నుంచి మేదరమెట్ల వైపు వస్తున్నారు. అదే మార్గంలో వేగంగా దూసుకొచ్చిన కారు బొడ్డువానిపాలెం వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీకొని బోల్తా పడింది. ప్రమాదంలో బైక్‌పై ఉన్న కొమ్మాలపాటి శ్రీలక్ష్మికు గాయాలయ్యాయి. క్షతగాత్రురాలిని 108లో ఒంగోలులోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బోల్తా పడిన కారు

బంగారు ఆభరణాల చోరీ

మిన్నెకల్లు (సంతమాగులూరు), న్యూస్‌టుడే: దుండగులు మిన్నెకల్లులోని ఓ ఇంట్లోని బంగారు ఆభరణాలు చోరీ చేశారు. ఈ మేరకు బాధితురాలు గాడిపర్తి మల్లేశ్వరి ఇచ్చిన ఫిర్యాదుపై శనివారం కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై శ్రీనివాసరావు తెలిపారు. మిన్నెకల్లుకు చెందిన మల్లేశ్వరి కుటుంబ సభ్యులు వ్యక్తిగత పని మీద కర్ణాటకకు వెళ్లి శుక్రవారం స్వగ్రామానికి వచ్చారు. ఇంట్లోని రెండు సవర్ల బంగారు ఆభరణాలు, ఎల్ఈడీ టీవీ చోరీకి గురవ్వడంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించారు. ఘటనా స్థలాన్ని క్లూస్ టీం పరిశీలించి ఆధారాలు సేకరించింది.

పేరుకే పట్టణం.. నీడలేక సతమతం

దర్శిలోని పొదిలి రహదారిలో రోడ్డుపై నిలిచివున్న ప్రయాణికులు, చిన్నారులు

● దర్శిలో కానరాని బస్ షెల్టర్లు

పరిశీలన

న్యూస్‌టుడే, దర్శి (తాళ్లూరు) :

దర్శి నగర పంచాయతీయే కాక నియోజకవర్గ కేంద్రం కూడా ! నిత్యం ప్రకాశం, మార్కాపురం, పల్నాడు జిల్లాల్లోని వివిధ ప్రాంతాల నుంచి ప్రయాణికులు దర్శివైపు రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో పట్టణం రద్దీగా ఉంటుంది. దీనికితోడు ఉదయం, సాయంత్రం వేళల్లో కళాశాలలు, పాఠశాలలు, కార్యాలయాలకు పలువురు వస్తుంటారు. అయితే వీరు వేచి ఉండేందుకు కనీసం బస్ షెల్టర్లు కూడా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. దర్శి పట్టణంలోని గడియార స్తంభానికి దగ్గర్లో పొదిలి వైపు ప్రధాన రహదారి ఉంది. నిత్యం ఉదయం నుంచి రాత్రి వరకూ భారీ సంఖ్యలో ప్రయాణికులు అటుగా రాకపోకలు సాగిస్తుంటారు. విద్యార్థులు కూడా ఎక్కువ సంఖ్యలో అక్కడికి వస్తుంటారు. అయితే అక్కడ వేచి ఉండేందుకు కనీసం బస్‌షెల్టరు కూడా లేదు. దీంతో ఎండకు ఎండి..వానకు తడుస్తూ బస్సుల కోసం పడిగాపులు కాయాల్సి వస్తోంది. వృద్ధులు, చిన్నారుల పరిస్థితి అయితే దయనీయం. నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, దాతల సహకారంతో కురిచేడు రహదారి, అద్దంకి రూట్లలో రెండు బస్ షెల్టర్లను నిర్మింపజేయడంతో కొంత ఇబ్బంది తీరింది. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు
ఆంజనేయ కాంప్లెక్స్, 2వ లైన్, భాగ్యనగర్, ఒంగోలు - 523001

1200-1320 చ॥అ॥ల బిల్డింగ్ అద్దెకు కావలెను

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి "చందవరం" గ్రామం, దొనకొండ మండలం లో తమ నూతన శాఖ కొరకు పటిష్ట నిర్మాణముతో గ్రౌండ్ ఫ్లోర్‌లో 1200-1320 చ॥అ॥లు కార్పెట్ ఏరియాతో రెడీగా ఉన్న / నిర్మాణములో ఉన్న భవనము తగిన పార్కింగ్ స్థలముతో అద్దెకు / లీజుకు కావలెను.

ఆసక్తి గల భవన యజమానులు లేక యజమాని తరపున సర్వహక్కులతో లావాదేవీలు జరుపువారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీస్, ఒంగోలు** నందు ఆఫీసు పనివేళలలో తేది **23.02.2026** నుండి **05.03.2026** లోగా (లేక) **www.unionbankofindia.com** & **http://govtenders.nic.in** వెబ్‌సైట్ నుండి టెక్నికల్ బిడ్ / ప్రైస్ బిడ్ ఫార్మాట్‌లను డౌన్‌లోడ్ చేసుకుని పొందవచ్చును. పూర్తి చేసిన టెక్నికల్ బిడ్ మరియు ప్రైస్‌బిడ్‌లను విడివిడిగా కవర్లలో పెట్టి టెక్నికల్ బిడ్ కవరుపై టెక్నికల్ బిడ్ అని, ప్రైస్‌బిడ్ కవరుపై ప్రైస్‌బిడ్ అని వ్రాసి ఆ రెండు కవర్లను ఒక సీల్డు కవరులో పెట్టి **తేది.05.03.2026 మ॥ 3.00 గం॥ల** లోగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి పై అడ్రసులో అందజేయగలరు. **తేది. 05.03.2026 మధ్యాహ్నం గం॥ 03.30 లకు** పైన పేర్కొన్న అడ్రస్ నందు టెక్నికల్ బిడ్‌లను తెరువబడును. దళారులకు / మధ్యవర్తులకు ఎటువంటి స్థానము లేదు. ప్రభుత్వరంగ అండర్ టేకింగ్లు లేక ప్రభుత్వ / సెమీ ప్రభుత్వ విభాగాల అధీనములో ఆస్తుల సమ్మతికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఏ కారణము చూపకనే ఆఫర్లను అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంకు వారికి సర్వాధికారములు కలిగియున్నది.

సం/- అసిస్టెంట్ జనరల్ మేనేజర్,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు •సంతనూతలపాడు

నేడు విద్యుత్తు బిల్లులు చెల్లించవచ్చు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారుల కోసం ఆదివారం సెలవు దినమైనా జిల్లాలోని అన్ని విద్యుత్తు కేంద్రాల్లో బిల్లు కౌంటర్లు తెరచే ఉంటాయని విద్యుత్తుశాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. బ్రాంచ్ ఆఫీస్: డోర్ నెం.37-1-41, ... ట్రంక్ రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001.

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 (6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

[illegible]

సూచిక: ఋణ అగ్రిమెంట్ నెంబరు: ONGL2TF1903190004. Loan Amount: 50,00,000/-

[illegible]

నిరర్థక ఆస్తి యొక్క వివరాలు ... సంతమాగులూరు సబ్ రిజిస్ట్రారు నందు వ్రాసి రిజిస్టరు చేయబడిన డాక్యుమెంట్ నెం. 806/2019

[illegible]

తేదీ: 16-02-2026 అధీకృత అధికారి

ప్రదేశం: ఒంగోలు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. బ్రాంచ్ ఆఫీస్: డోర్ నెం.37-1-41, ... ట్రంక్ రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001.

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 (6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

[illegible]

సూచిక: ఋణ అగ్రిమెంట్ నెంబరు: ONGL2TF1708280001. Loan Amount: 20,00,000/-

[illegible]

తేదీ: 16-02-2026 అధీకృత అధికారి

ప్రదేశం: ఒంగోలు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణను శుభ్రం చేస్తున్న ఎమ్మెల్యే దామచర్ల, సంయుక్త కలెక్టర్ కల్పనాకుమారి, మేయర్ సుజాత తదితరులు

స్వచ్ఛాంధ్ర వైపు అడుగులేద్దాం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ప్రతినెలా మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. స్థానిక పీవీఆర్ బాలుర ఉన్నతపాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి, మేయర్ గంగాడ సుజాత తదితరులు పాల్గొన్నారు. చీపుర్లు పట్టి పాఠశాల ఆవరణలో వ్యర్థాలను శుభ్రపరిచారు. ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం జీరో రహిత కార్పొరేషన్‌గా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే అన్నారు. సొంతింటితోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో తేదేపా నాయకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా జీజీహెచ్‌లో ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ డాక్టర్ నామినేని కిరణ్ ఆధ్వర్యంలో పరిసరాలను శుభ్రం చేశారు. వైద్యకళాశాల ప్రిన్సిపల్ ఏసుపాదం, వైద్యులు పాల్గొన్నారు. ప్రభుత్వ మాతా శిశు వైద్యశాలలో సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట్రావు ఆధ్వర్యంలో సిబ్బందితో స్వచ్ఛప్రతిజ్ఞ చేయించి, అనంతరం ఆవరణలో మొక్కలు నాటారు.

● సంతనూతలపాడు: స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొనేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక జడ్పీహెచ్ఎస్‌లో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటి పరిసరాలతో పాటు చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమాల్లో ఎంపీపీ విజయ, తెదేపా మండలాధ్యక్షుడు హరిబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సురేష్‌బాబు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, మాజీ సర్పంచి అంకారావు, శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయురాలు ఎం.ప్రమోద, ఎంపీడీవో సురేష్‌బాబు, ఎంఈవో వెంకారెడ్డి, వైద్యాధికారిణి సుధామణి, ఆలయ ఛైర్మన్ ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

● నాగులుప్పలపాడు: స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపడుతుందని ఎంపీడీవో తేళ్ల రవి కుమార్ అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా చేకూరపాడు, ఈదుమూడి తదితర గ్రామాల్లో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సర్పంచి రమేష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

● ఒంగోలు కలెక్టరేట్: స్వచ్ఛతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని డీఆర్వో ఓబులేసు సూచించారు. 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రకాశం భవన్‌లో శనివారం జిల్లా అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్‌డీసీ శ్రీధర్‌రెడ్డి, డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏవో రవి తదితరులు పాల్గొన్నారు.

● చీమకుర్తి: పెద్ద ఎత్తున మొక్కలు నాటి పచ్చదనం పెంపొందింప చేసి వాతావరణ కాలుష్య నియంత్రణకు పరిశ్రమల వారు కృషి చేయాలని కాలుష్య నియంత్రణ మండలి సహాయ ఇంజినీరు సునీల్‌కుమార్ కోరారు.

ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్, తెదేపా నాయకులు, అధికారులు

ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం

మద్దిపాడు: మండల పరిధిలోని వెల్లంపల్లి జాతీయ రహదారిలో ట్రాఫిక్ సమస్యను శనివారం ఎస్సై వెంకట సూర్య పరిష్కరించారు. జాతీయ రహదారి మీద జామకాయల బుట్టలు పెట్టి అమ్మకాలు కొనసాగిస్తున్నారు. కాయలు కొనుగోలుకు వాహనాలు అక్కడ నిలుపుదల చేయడం వలన ట్రాఫిక్ సమస్యలు ఎక్కువవుతున్నాయి. ఈ సమస్యను పరిష్కారం చేశారు. ఆయన వెంటస్టేషన్ సిబ్బంది ఉన్నారు.

హిందూపురం సమన్వయకర్తగా రియాజ్

ఒంగోలు నగరం: జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టారు. దీని కోసం సీనియర్ నాయకులను నియోజకవర్గ సమన్వయకర్తలుగా నియమించారు. దానిలో భాగంగా ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్, జిల్లా పార్టీ అధ్యక్షుడు షేక్ రియాజ్‌ను హిందూపురం సమన్వయకర్తగా నియమించారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్స్ అయిన 1) పల్లపు వెంకటరమణ @ రమణయ్య, S/o. చిన్న కోటయ్య, 2) పల్లపు సుబ్బయ్య, S/o. తిరుపతయ్య, 3). పల్లపు కృష్ణయ్య, S/o. సుబ్బయ్య, 4) పల్లపు సుబ్బయ్య, S/o. కృష్ణయ్య అను పై తెలిపిన వారి తరపున ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, అమరావతిలో పెండింగ్‌లో వున్న AS No. 92/2022 అను కేసులో పై తెలిపిన నా క్లయింట్లు అయిన నలుగురిని రెస్పాండెంట్‌లుగా (ప్రతివాదులు) గా Respondents Nos.6 to 9 గా చేర్చుతూ, నేను IASR NO.14654/2026 అను పిటిషన్ ను తేదీ.19-2-2026 న దాఖలు చేసియున్నాను.

పైన తెలిపిన AS No. 92/2022 ను ఒంగోలు వెంకటకృష్ణ మాణిక్యాలరావు మరియు ఇతరులు నా క్లయింట్స్ దాయాదులు అయిన శ్రీమతి పల్లపు లక్ష్మమ్మ మరియు ఇతర దాయాదులు పైన ఒంగోలు 7వ అదనపు జిల్లా జడ్జి గారు ఇచ్చిన తీర్పు in OS. No. 133/2011 ను కొట్టివేయవలసినదిగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో దాఖలు చేసియున్నారు.

నా క్లయింట్స్ దాయాదులు అయిన పల్లపు లక్ష్మమ్మ మరియు ఇతర ప్రతివాదులు నా క్లయింట్స్ ఉమ్మడి కుటుంబం యొక్క హక్కులకు భంగం కలిగే విధముగా దావాలోని షెడ్యూలు ప్రాపర్టీతో, ఒంగోలు వెంకటకృష్ణ మాణిక్యాలరావు వగైరాల కుటుంబంతో రాజీ కుదుర్చుకొని షెడ్యూలు దాఖలా ఆస్తిని ఇతరులకు నా క్లయింట్స్‌కు తెలియకుండా అమ్మకము జరుపుటకు ప్రయత్నములు చేయుచున్నారని తెలియవచ్చినది. కావున ఇందుమూలముగా షెడ్యూలు దాఖలా ఆస్తికి ఎవరు కూడా నా క్లయింట్స్ యొక్క ఉమ్మడి కుటుంబ సభ్యుల అనుమతి లేకుండా క్రయ, విక్రయములు జరుపరాదు. అట్టు క్రయ, విక్రయములు ఎవరైన ఈ క్రింది షెడ్యూలు ఆస్తితో జరిపిన యెడల, నా క్లయింట్స్ తీసుకొను చట్టపరమైన సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరు.

షెడ్యూలు:

ప్రకాశం జిల్లా - ఒంగోలు రిజిస్ట్రేషన్ - ఒంగోలు స.రి, ఒంగోలు సర్వే నెం.264 లో, య.3.81 సెంట్లు - దిగువ తెలిపిన హద్దులతో **తూర్పు:** గంటా సుబ్బారావు మరియు కోటయ్యల భూమి, **దక్షిణం:** సర్వేనెం.265 లో గల ఇంటి ప్లాట్స్ మరియు రోడ్డు, **పడమర:** గంటా కోటయ్యా గారి భార్య అయిన పమిడమ్మ మరియు పోకల సుబ్బారావు గారి భార్య అయిన ఆదిలక్ష్మమ్మ మరియు యలమంద గారి భూమి, **ఉత్తరం:** లింగంశెట్టి గోవిందయ్య, కృష్ణయ్య, ఉదయలక్ష్మి గార్ల స్థలము.

ALAPATI VIVEKANANDA, Advocate
HIGH COURT OF A.P., Cell: 9390410747

ఆలయంలో మందుబాబుల ఆగడాలు

ఒంగోలు అంజయ్యరోడ్డు, న్యూస్‌టుడే: స్థానిక సీతారామపురం కొండ మీద ఉన్న కోదండరామస్వామి ఆలయం నిర్వహణ సరిగాలేక పరిసరాలు అసాంఘిక కలాపాలకు ఆవాసాలుగా మారాయి. సుమారు 150 సంవత్సరాల విశిష్ట చరిత్ర కలిగిన దేవస్థానం ప్రస్తుతం దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్నా నిర్వహణ లోపంతో అక్కడ అన్నీ సమస్యలే దర్శనమిస్తున్నాయి. రాత్రి అయితే చాలు కొందరు వ్యక్తులు గుడి ఎదురుగా ఉన్న మెట్ల మార్గంలోనే మందు తాగుతూ అక్కడ ఉన్న చెట్ల కొమ్మలతో మంటలు వేసి తిరుగుతూ అక్కడ ఉండే వాచ్‌మెన్‌లకు భయాందోళనకు గురిచేస్తున్నారు. గతంలో ఆలయానికి కరెంట్ బిల్లు చెల్లించకపోవడంతో విద్యుత్తు సిబ్బంది కరెంట్ కట్ చేసిన సందర్భాలు ఉన్నాయి. ఇక ఆలయానికి సంబంధించిన సత్రంలో కొందరు నెలలు తరబడి అద్దె చెల్లించకుండానే అనధికారికంగా నివాసముంటున్నారు. దేవాదాయ ఉన్నతాధికారులు స్పందించి ఆలయ సంరక్షణకు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

గుడి మెట్ల మీద తాగి పడేసిన మద్యం సీసాలు

సీడీపీవోలతో సమీక్ష నిర్వహిస్తున్న జేసీ కల్పనాకుమారి

పారదర్శకంగా పోషకాహారం పంపిణీ

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రభుత్వం అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని పారదర్శకంగా పంపిణీ చేయాలని సంయుక్త కలెక్టర్ కల్పనాకుమారి ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల పురోగతిపై స్థానిక ప్రకాశం భవన్‌లోని ఛాంబర్‌లో శనివారం జిల్లాలోని సీడీపీవోలు, సీడబ్ల్యూసీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు సకాలంలో సంక్షేమ పథకాలను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలు బరువు, ఎత్తు, ఆరోగ్యంగా ఉండేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచడం, పిల్లలకు ఆటపాటలతో విద్యను అందించాలన్నారు. సమావేశంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమశాఖ అధికారిణి మాధురి, డీసీపీవో దినేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని రవీంద్రభారతి పబ్లిక్ స్కూలు విద్యార్థులు నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. కరస్పాండెంట్ సాత్విక్‌రాజ్, ప్రిన్సిపల్ లక్ష్మీరాజ్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీవోభవన్‌లో ప్రదర్శన ఏర్పాటు చేశారు. డాక్టర్లు శరత్, సాయిస్నేహ కార్యక్రమాన్ని ప్రారంభించి, విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రాజెక్టులను తిలకించారు. సాత్విక్‌రాజ్ మాట్లాడుతూ సమాజానికి సైన్స్ ఎంతో అవసరమని, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు సోలార్ సిస్టం, ఏజ్ క్యాలిక్యులేటర్, ఏఐ మోడల్, హైడ్రాలిక్ బ్రిడ్జి, బ్లడ్ గ్రూపింగ్, ఫ్లవర్ బేబీస్ తదితర ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.



తయారు చేసిన ప్రాజెక్టులతో విద్యార్థులు

వైద్య విద్యార్థుల రక్తదానం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ వైద్యకళాశాల 2025 బ్యాచ్ ఎంబీబీఎస్ విద్యార్థులు రక్తదానం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏసుపాదం నేతృత్వంలో 50 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. బ్లడ్‌బ్యాంకులో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో ఆసుపత్రిలో చికిత్స పొందే రోగులకు ఈ రక్తం ప్రాణదాతగా మారుతుందన్నారు. తోటి విద్యార్థులు రక్తదానం చేసినవారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పెథాలజీ విభాగం హెచ్‌వోడీ డాక్టర్ సుధాకర్, జీజీహెచ్ ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ ఎన్.కిరణ్‌కుమార్, మెడికల్ ఆఫీసర్ వినీలా, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. రక్తదాతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

నేడు తెదేపా బాపట్ల పార్లమెంటరీ నూతన కమిటీ ప్రమాణస్వీకారం

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: తెదేపా బాపట్ల పార్లమెంటరీ నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవానికి తెదేపా నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని జడ్పీటీసీ మాజీ సభ్యుడు, పార్టీ అధికార ప్రతినిధి తన్నీరు శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 10.41 నిమిషాలకు బాపట్లలోని కొత్త కంకటపాలెంలో జరిగే ప్రమాణ స్వీకార మహోత్సవానికి అందరూ రావాలని కోరారు. మరో వైపు తెదేపా కార్యాలయం భూమి పూజ కార్యక్రమం సైతం జరుగుతున్నట్లు ఆయన తెలిపారు.

కోడిపందేల శిబిరంపై పోలీసుల దాడి

ఒంగోలు నేరవిభాగం, చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి మండలం గోనుగుంట్ల శివారులో నిర్వహిస్తున్న కోడిపందేల శిబిరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం దాడి చేశారు. స్థానికంగా కోడిపందేలు నిర్వహిస్తున్నారనే సమాచారంతో టాస్క్‌ఫోర్స్ సీఐ యు.సుధాకర్ ఆధ్వర్యంలో ఎస్సై సుదర్శన్, ఏఎస్సై మహబూబ్ బాషా తమ సిబ్బందితో దాడి చేశారు. అక్కడ పందేలు నిర్వహిస్తున్న ఎనిమిది మంది వ్యక్తులను, ఐదు కోళ్లు, రూ.29,500 నగదుతో పాటు ఆరు ద్విచక్ర వాహనాలు, తొమ్మిది సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో అసాంఘిక చర్యలకు పాల్పడేవారిపై చట్టరీత్యా కఠినచర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా జూదక్రీడలు నిర్వహిస్తే డయల్-112, పోలీసు వాట్సాప్ నంబర్: 9121102266 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చినవారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. Website:https://www.shriramfinance.in./auction
అధికృత అధికారి: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం: 37-1-41. మొదటి అంతస్తు, వరప్రసాద్ కాంప్లెక్స్, ట్రంక్ రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001. బ్రాంచి ఆఫీస్: ఒంగోలు.

శ్రీ లింగా శ్రీనివాసులు, తండ్రి: ఆదినారాయణ గారికి చెందిన స్థిరాస్తుల వేలం అమ్మకపు నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 9(1) & 8(6) నందలి నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ, ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా హామీదారు మరియు తనఖాదారులకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటర్ వద్ద తాకట్టు/ఛార్జ్ చేయబడిన ఈ క్రింద వివరించిన స్థిరాస్తులు, 'ఎక్కడ ఏది ఎలా ఉన్నది అది", "ఎలా ఉన్నది అలానే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో ఆ ప్రాతిపదికన" అనే పద్ధతిలో ది. 30.03.2026 తేదీన ఉదయం 11.00 నుండి మధ్యాహ్నం 01.00 గంటల వరకు విక్రయించబడతాయి. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క మిగతా బకాయిని రాబట్టుకొనుటకు ది. 14.02.2023 నాటికి రూ. 69,67,514/- మరియు ది. 21.03.2024 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర రుసుముల వసూలు కోసం ఈ విక్రయం జరుగుతోంది. దీనికి సంబంధించి SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) కింద ది. 21.03.2024 తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయబడినది. క్రింద పేర్కొన్న ఋణగ్రహీత/హామీదారులు.

అగ్రిమెంట్ నెం. ONGL3TF1710300001

ఋణగ్రహీత/హామీదారు(ల) పేర్లు మరియు చిరునామా: 1. లింగా శ్రీనివాసులు, తండ్రి: ఆదినారాయణ, డోర్ నెం:ఎ/ఎ, రాచవారిపాలెం ఎక్స్ రోడ్, గుండ్లపల్లి గ్రామం మరియు పోస్ట్, మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా. 2. లింగా లావణ్య, భర్త: శ్రీనివాసులు, డోర్ నెం:ఎ/ఎ, రాచవారిపాలెం ఎక్స్ రోడ్, గుండ్లపల్లి గ్రామం మరియు పోస్ట్, మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా. 3. బోయపాటి సురేంద్ర బాబు, తండ్రి: బోయపాటి శ్రీనివాసరావు, డోర్ నెం: 2-68, మల్లవరం గ్రామం, మద్దిపాడు మండలం, ప్రకాశం జిల్లా.

స్థిరాస్తి వివరణ: (శ్రీ లింగ శ్రీనివాసులు, తండ్రి: ఆదినారాయణ గారికి చెందిన ఆస్తి వివరములు) (శ్రీ లింగ శ్రీనివాసులు, తండ్రి: ఆదినారాయణ గారికి చెందిన డాక్యుమెంట్ నెం. 4871/2017 ద్వారా రిజిస్టర్ చేయబడిన ఆస్తి). ప్రకాశం జిల్లా, అద్దంకి సబ్ జిల్లా, మద్దిపాడు మండలం, గుండ్లపల్లి గ్రామ పంచాయతీ మరియు గ్రామ అకౌంట్స్ పరిధిలోని సర్వే నెం. 57/2 మరియు సబ్ డివిజన్ తర్వాత సర్వే నెం. 57/ఎ సందు గల ఎకరం 1.56 సెంట్ల విస్తీర్ణంలో 0.28 సెంట్లు, మరియు మరొక సర్వే నెం. 57/2 మరియు సబ్ డివిజన్ తర్వాత సర్వే నెం. 57/2ఎ సందు గల ఎకరం 1.56 సెంట్ల విస్తీర్ణంలో 0.28 సెంట్లు ఈ రెండు ఐటమ్‌లు కలిపి ఒకే ఆవరణలో ఉన్న మొత్తం ఎకరా 0.56 సెంట్ల విస్తీర్ణం మరియు అందులో అసెస్‌మెంట్ నెం. 644 కలిగిన ఆర్‌సిసి భవనం. **హద్దులు: తూర్పు:** దక్షిణ వైపున ఉన్న గుండ్లపల్లి డొంకను చేరుకోవడానికి తాళగుడి శ్రీనివాస మురళీ బాబు వదిలిపెట్టిన 30 లింకుల వెడల్పు గల రోడ్డు, **పడమర:** దక్షిణ వైపున ఉన్న గుండ్లపల్లి డొంకను చేరుకోవడానికి తాళగుడి శ్రీనివాస మురళీ బాబు వదిలిపెట్టిన 30 లింకుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం:** తుమ్మల శ్రీరామయ్య గారి భూమి, **దక్షిణం:** గుండ్లపల్లికి వెళ్లే డొంక. ఈ హద్దుల మధ్య గల ఎకరా 0.56 సెంట్లు లేదా 2710 4/9 చదరపు గజాల స్థలం మరియు అందులో నిర్మించిన 1344 చదరపు అడుగుల విస్తీర్ణం గల గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి భవనం, 4576 చదరపు అడుగుల విస్తీర్ణం గల ఏసిసి షీట్ రూఫ్ కలిగిన గ్రౌండ్ ఫ్లోర్ ఇల్లు మరియు 1344 చదరపు అడుగుల విస్తీర్ణం గల మొదటి అంతస్తు ఆర్‌సిసి నిర్మాణం, వాటికి సంబంధించిన సమస్త ఫిక్చర్లు మరియు అనుబంధిత స్థలంతో కలిపి. **తెలిసిన ఇతర భారములు:** ఏమీ లేవు.

అగ్రిమెంట్ నెం.	ఆస్తి యొక్క రిజర్వు ధర	ఇ.ఎం.డి మొత్తం	ఇ.ఎం.డి చెల్లించు విధానం	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేది	ఇ.ఎం.డి చెల్లించు తేది	ఆస్తి తనిఖీ చేయు తేది
ONGL3TF1710300001	రూ. 70,80,000/- (అక్షరాలా డెబ్బై లక్షల ఎనభై వేల రూపాయలు మాత్రమే)	రూ. 7,08,000/- (అక్షరాలా ఏడు లక్షల ఎనిమిది వేల రూపాయలు మాత్రమే)	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట డిడి రూపంలో చెల్లించగలరు.	రూ. 25,000/-	30.03.2026	28.03.2026	27.03.2026

ఆసక్తిగల బిడ్డర్‌లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఈ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి. మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి శ్రీ గౌరవ్ నంబూదిరి, మొబైల్ నెం. 9833922941, శ్రీ గౌరవ్ నంబూదిరి <gaurav.n@samil.in> మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, శ్రీ పఠాన్ శ్రీను బాషా, సెల్: 9866509584, సందు సంప్రదించగలరు. మరే ఇతర ఏదేని ఉన్నదో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ "శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్" యొక్క వెబ్‌సైట్ https://eauctions.Samil.in/home పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ (https://eauctions.Samil.in/home) ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింక్ https://www.shriramfinance.in/auction ను చూడండి.

గమనిక : "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి, చెన్నై వారి ఉత్తర్వుల ప్రకారం 'శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పునను సరించి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.

ప్రదేశం : ఒంగోలు, తేది: 21.02.2026. సం/- (అధీకృత అధికారి)

నీరెంత? తీరెంత?

నీటిమట్టం నమోదు చేసే సెన్సార్

జిల్లాలో సంగం, నెల్లూరు బ్యారేజీలు, నెల్లూరు చెరువు వద్ద నీటిమట్టం, నిల్వ తదితరాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు వీలుగా జలవనరులశాఖ గేజింగ్ విభాగం ఆధ్వర్యంలో ఆటోమేటిక్ వాటర్ లెవల్ రికార్డర్లను ఏర్పాటు చేశారు. బ్యారేజీ లోపలి వైపునకు సెన్సార్లు అమర్చారు. వీటి ద్వారా లభించే వివరాలు సమీప కేంద్రం ద్వారా శాటిలైట్ సాయంతో గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లోని ప్రధాన సర్వర్‌కు చేరుతాయి. అక్కడి నుంచి రాష్ట్రంలోని జల, భూగర్భజల వనరుల విభాగాలతో పాటు ప్రభుత్వంలోని పలు శాఖలకు అందుతాయి. ప్రతి గంటకు ఒకసారి నీటి నిల్వ, ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో తదితరాలనుతెలుసుకోవచ్చుని, భారీ వర్షాలు, వరదల సమయంలో రియల్ టైం గవర్నెన్స్ ద్వారా సమీక్షించి.. సత్వర నిర్ణయాలు తీసుకునేందుకు వీలవుతుందని గేజింగ్ సెక్షన్ అధికారి అనంతలక్ష్మి వివరించారు. – న్యూస్‌టుడే, సంగం

కమనీయం.. కల్యాణోత్సవం

స్వామి కల్యాణంలో దాతలు, ప్రజాప్రతినిధులు

బిట్రగుంట, న్యూస్‌టుడే: బిలకూట క్షేత్రం కొండబిట్రగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానం ప్రాంగణంలో అమర ట్రస్టు సుమారు రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మించిన 'లక్ష్మీ కృష్ణా' కల్యాణ మండపాన్ని శనివారం ట్రస్టీలు బచ్చు కృష్ణకుమార్, సంధ్య దంపతులు, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రారంభించారు. దేవాదాయ శాఖ నిధులతో చేపట్టిన రథశాలను ప్రారంభించారు. అంతకుముందు స్వామివారి కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈవో రాధాకృష్ణ, ఛైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

చేతిపంపు.. హవ్వా.. నవ్విపోరూ!

నవ్విపోతారన్న భయం లేదు. నీరెలా పట్టుకుంటారన్న ధ్యాస లేదు. రోడ్డు వేశామా? బిల్లు పెట్టుకున్నామా? అంతే.. ఏమైతే ఏంటి? ఎవరు ఇబ్బంది పడితే మాకేంటి? అన్నట్లు కొందరు గుత్తేదారుల తీరు.. దానికి అధికారుల నిర్లక్ష్యమూ తోడవుతోంది. అందుకు నిదర్శనమే.. ఈ చిత్రం. సింగనపల్లి సమీపంలో.. 565 జాతీయ రహదారి పక్కనున్న అభయాంజనేయస్వామి గుడి వద్ద భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చేతి పంపును ఎత్తు లేపకుండానే.. అలాగే సీసీ రోడ్డు వేశారు. దాంతో నీరు పట్టుకునేందుకు వెళ్లేవారు.. అక్కడి పరిస్థితి చూసి విస్తుపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, మర్రిపాడు

పరీక్ష ఫీజుల పేరుతో వసూళ్లు!

23న వైద్య కళాశాలలో విచారణ

నెల్లూరు(జీజీహెచ్), న్యూస్‌టుడే: ఎక్స్‌టర్నల్ పరీక్షల పేరుతో వైద్య విద్యార్థుల నుంచి వసూళ్లకు పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం నెల్లూరు ప్రభుత్వ వైద్య కళాశాలలో విచారణకు ఆదేశించింది. అదనపు వసూళ్లపై విద్యార్థుల తల్లిదండ్రులు వైద్య విశ్వవిద్యాలయానికి ఫిర్యాదు చేయడంతో.. ఈ నిర్ణయం తీసుకుంది. ఆ మేరకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజేశ్వరికి ఆదేశాలిచ్చారు. విచారణాధికారులుగా పెథాలజిస్టు డాక్టర్ సాయి కుమార్, జనరల్ మెడిసిన్ హెచ్‌వోడీ డాక్టర్ బెన్‌హర్, ఫార్మకాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మునీర్, అకౌంటెంట్ శ్రీనివాసరావును నియమించారు. వీరు ఈ నెల 23న విచారణ నిర్వహించనున్నారు.

అసలేం జరిగిందంటే..

ప్రభుత్వ వైద్య కళాశాలల్లో అదనంగా ఎలాంటి ఫీజులు వసూలు చేయకూడదు. ప్రభుత్వం నిర్దేశించిన రుసుములు నేరుగా విశ్వవిద్యాలయానికి చెల్లించే వెసులుబాటు ఉంటుంది. సంవత్సరానికి కొంత మొత్తం చొప్పున విద్యార్థులు చెల్లించాలి. కానీ, గత ఏడాది ఎక్స్‌టర్నల్ పరీక్షల సందర్భంగా భోజనాలు, హోటళ్లకు తృతీయ సంవత్సరం చదువుతున్న ఒక్కో విద్యార్థి నుంచి రూ.2వేల చొప్పున వసూలు చేశారు. ఒక్కో బ్యాచ్‌లో 175 మంది ఉంటారు. రూ.2వేల వంతున రూ.3.50లక్షలు వసూలు చేసినట్లు విమర్శలు వచ్చాయి. విషయం ఉన్నతాధికారుల వద్దకు వెళ్లడంతో విచారణకు ఆదేశించారు.

ఇంటర్మీడియట్ పరీక్షలకు పటిష్ఠ బందోబస్తు

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పరీక్షలకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ అజిత వేజెండ్ల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లావ్యాప్తంగా 82 కేంద్రాల్లో పరీక్షలు జరగనున్నాయని, అక్కడ బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవకతవకలు జరగకుండా చూసుకోవాలని ఆయా ప్రాంత పోలీసు అధికారులను ఆదేశించారు. 144 సెక్షన్ అమలులో ఉంటుందనీ, సమీపంలోని అన్ని జెరాక్స్ సెంటర్లను మూసివేయాలని తెలిపారు. కేంద్రాలు సీసీ, డ్రోన్ కెమెరాల నిఘాలో ఉంటాయని ఎవరైనా అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూస్తామన్నారు. ఏవైనా ఘటనలు జరిగితే వెంటనే పోలీసు కంట్రోల్ రూమ్ వాట్సప్ నంబరు 93929 03413, డయల్ 112కు సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

శుద్ధి.. అంతా ఉత్తుత్తి!

బయో వ్యర్థాలతో ప్రజారోగ్యానికి ముప్పు

'ద్రవ రూప జీవ వైద్య వ్యర్థాల సురక్షిత నిర్వహణకు మురుగునీటి శుద్ధి యంత్రాలు(ఎస్‌టీపీ)లేవు. 100 కంటే ఎక్కువ పడకలు ఉన్న అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వీటిని ఏర్పాటు చేయాల్సి ఉండగా- ఎక్కడా కనిపించడం లేదు. నెల్లూరులోని జీజీహెచ్‌లో ఉన్నా.. పనిచేయడం లేదు. మిగిలిన ఆసుపత్రుల్లోనూ ఇదే పరిస్థితి. దీంతో ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతోంది.

- 'ఆంధ్రప్రదేశ్‌లో ప్రజారోగ్య మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సేవల నిర్వహణ'పై 2017-18 నుంచి 2021-22 మధ్య చేసిన తనిఖీల్లో వెల్లడైన లోటుపాట్లపై 2024 కాగ్ నివేదిక వెల్లడించిన అంశాలివి.

ఈనాడు, నెల్లూరు

నెల్లూరు నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రితోపాటు.. ఆత్మకూరు జిల్లా ఆసుపత్రిలో మురుగునీటి వ్యర్థాల శుద్ధి కేంద్రాలు లేవు. వీటి ఏర్పాటు ప్రణాళికలోనూ కదలిక కనిపించడం లేదు. ఇప్పటికే ప్రధాన ఆసుపత్రుల్లో జీవ వ్యర్థాల నిర్వహణ భారమవుతోంది. మురుగు, రసాయన వ్యర్థాలు ఎలాంటి శుద్ధి లేకుండానే. . నేరుగా కాలువల్లో కలుస్తోంది. దాంతో ప్రజారోగ్యానికి ముప్పు పొంచి ఉన్నట్లేనని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

హెచ్చరిస్తున్నా...

కరోనా సమయంలో సీసీఎంబీ చేసిన పరిశోధనల్లో మురుగునీటిలో మృత కరోనా వైరస్ కనిపించడం ఇందుకు నిదర్శనం. కలరా, అతిసారంతో బాధపడే వారి వ్యర్థాలు తాగునీటిలో కలిస్తే.. మరి కొందరికి ఆ వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉంది. ల్యాబ్‌లు, ఆపరేషన్ థియేటర్ల నుంచి వచ్చే రసాయన వ్యర్థాలు భూగర్భంలోకి చేరితే.. తాగునీరు కలుషితమవుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

నెల్లూరు - బుచ్చి మార్గంలో పారబోసిన ఆసుపత్రి వ్యర్థాలు

సాధారణ మురుగును శుద్ధి చేయాలంటే ఒక్కో మిలియన్ గ్యాలన్ ప్లాంట్ నిర్మాణానికి రూ. 1.5 కోట్లు ఖర్చవుతుంది. అదే రసాయన వ్యర్థాలకు రూ. 3 కోట్ల వరకు వెచ్చించాలి. ఈ శుద్ధి కేంద్రాలు తప్పనిసరి అని నిపుణులు చెబుతున్నా.. పాలకులకు పట్టడం లేదు.

మురుగునీటి శుద్ధి ప్లాంటులో నిరుపయోగంగా ఉన్న యంత్రాలు

- దీనిపై జీజీహెచ్ సూపరింటెండెంట్ కె.మాధవి మాట్లాడుతూ... ఎస్టీపీ పనిచేయని విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

జీజీహెచ్‌లో... పడకలు: 750 | ఓపీ: 850-1100 | నిత్యం ఇన్‌పేషంట్లు: 500-600 మంది | నెలకు జరిగే శస్త్రచికిత్సలు: సుమారు 300

రంజాన్ వేళలు

ఇఫ్తార్ (ఆదివారం) సాయంత్రం: 6.17
సహరి : (సోమవారం) ఉదయం : 5.11

23న వీఎస్‌యూకు నిపుణుల బృందం

వెంకటాచలం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ ప్రమాణాల ధ్రువీకరణ ప్రక్రియలో భాగంగా ఈనెల 23, 24న వీఎస్‌యూలో నిపుణుల బృందం పర్యటించనున్నట్లు అధికారులు తెలిపారు. హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్స్ సంస్థ ప్రతినిధులు వచ్చి... విద్య, పరిపాలన విభాగాల్లో 'ఐఎస్ఓ సర్వైలెన్స్ రెన్యూవల్ ఆడిట్' నిర్వహించనున్నారు. విద్యా నాణ్యత, నిర్వహణ ప్రమాణాలు, పర్యావరణ పరిరక్షణ, అకడమిక్ తీరు, భద్రత తదితర అంశాలను పరిశీలిస్తారన్నారు.

నేలమ్మ.. పైరమ్మ.. కన్నీరు

పంట నష్టపోకుండా దారిపొడవునా గ్రీన్ మ్యాట్ కట్టుకున్న రైతులు

గ్రావెల్ అక్రమ తవ్వకాలతో తన గర్భాన్ని యథేచ్ఛగా కొల్లగొడుతుంటే.. నేలతల్లి కన్నీరు పెడుతోంది. గ్రావెల్ తరలింపు టిప్పర్ల రాకపోకలతో రోడ్లన్నీ రూపు కోల్పోయి.. ప్రయాణం ప్రమాదకరంగా మారింది. ఇది చాలదా అన్నట్లు పచ్చని పంటలన్నీ ఎర్రటి దుమ్ముతో నిండిపోతుండగా.. అన్నదాతలు విలవిలలాడిపోతున్నారు. కోట మండలం రాఘవాపురం వద్ద అక్రమ తవ్వకాలు జరుగుతున్న ప్రాంతం నుంచి.. చిల్లకూరు మండలం తొణుకుమాల-చెడిమాల గ్రామాల్లోని పొలాలన్నిటా ఇదే పరిస్థితి. – ఈనాడు, నెల్లూరు

దుమ్ము కొట్టుకుపోయిన మామిడి చెట్లు

జిల్లాలో 1,171 ఉపాధ్యాయ ఖాళీలు

పాఠశాల విద్యాశాఖకు నివేదించిన అధికారులు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: ఏటా డీఎస్సీ అన్న హామీ ప్రకారం..2026లోనూ ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్.. ఇటీవల అసెంబ్లీలో ఆ దిశగా చేసిన ప్రకటన ఉపాధ్యాయ అభ్యర్థులు, నిరుద్యోగుల్లో ఆనందం నింపింది. గత వైకాపా ప్రభుత్వంలో ఒక్క డీఎస్సీ కూడా వేయలేదు. ఎన్నికల ముందు 6వేల పోస్టులతో ప్రకటించినా.. అది కార్యరూపం దాల్చలేదు. నిరుద్యోగులు పలుమార్లు రోడ్డెక్కి ధర్నాలు, నిరసనలు చేసిన దాఖలాలు ఉన్నాయి. కూటమి నాయకులు ఎన్నికల ముందు మెగా డీఎస్సీ ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి రాగానే.. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 16వేల పోస్టులతో ప్రకటన ఇచ్చారు. ఆ క్రమంలో జిల్లాలో 638 పోస్టులు భర్తీకాగా.. తాజాగా మంత్రి ప్రకటనతో ఉగాదికి కొత్త డీఎస్సీ నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది.

మున్సిపల్ పాఠశాలల్లో 120..

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ ఖాళీలను జిల్లా విద్యాశాఖ తేల్చింది. ఏటా డీఎస్సీ హామీ నేపథ్యంలో అధికారులు ముందస్తుగా ఏయే సబ్జెక్టుల్లో ఖాళీలు ఉన్నాయి? ఈ విద్యా సంవత్సరం ఎంత మంది ఉద్యోగ విరమణ చేయనున్నారు? ఎవరెవరు ఉద్యోగోన్నతి పొందనున్నారు అనే విషయాల ఆధారంగా ఖాళీలను అంచనా వేశారు. 2026-27, 28 విద్యా సంవత్సరానికి ఎన్ని ఖాళీలు ఏర్పడతాయని పాఠశాల విద్యాశాఖ అడగ్గా.. దాదాపు 1,171 తేల్చారు. 54 ఎస్ఏ తెలుగు, 22 ఉర్దూ, 35 హిందీ, 64 సోషల్, 27 పీఈటీ, 3 సంస్కృతం, 60 స్పెషల్ ఎడ్యుకేషన్, 786 ఎస్జీటీలు, మున్సిపల్ పాఠశాలల్లో 120 ఖాళీలు ఉన్నట్లు నివేదించారు. ఈ విద్యా సంవత్సరం, రానున్న విద్యా సంవత్సరం ఏర్పడనున్న ఖాళీల వివరాలను అడిగిన విధంగా అందించామని డీఈవో ఆర్. బాలాజీరావు తెలిపారు.

ఆ తొందరపాటు.. ప్రాణం ఖరీదు!

- రైలు వస్తుండటంతో.. నెల్లూరులోని వేదాయపాళెం రైల్వే గేటును సిబ్బంది మూసివేశారు. అయినప్పటికీ 50 నుంచి 55 ఏళ్ల వయసున్న ఓ మహిళ గేటు దాటుతూ.. రైలు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు. శనివారం ఈ దుర్ఘటన చోటు చేసుకోగా.. రైల్వే ఎస్సై హరిచందన మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రికి తరలించారు.
- బిట్రగుంట- అల్లూరు రోడ్డు రైల్వే స్టేషన్ల పరిధిలోని మూడో లైన్ మధ్యలో సుమారు 50-55 ఏళ్ల వయసున్న గుర్తు తెలియని వ్యక్తి గూడ్స్ రైలు కింద పడి దుర్మరణం చెందారు. మృతుడు చామన ఛాయతో బూడిద రంగు చొక్కా, నలుపు రంగు ప్యాంటు ధరించినట్లు శనివారం కావలి జీఆర్పీ పోలీసులు వెల్లడించారు.

రైలు పట్టాలపై మరణాలు

సంవత్సరం	మృతులు
2022	180
2023	167
2024	198
2025	206

నెల్లూరు(వేదాయపాళెం), బిట్రగుంట, న్యూస్‌టుడే

నిర్లక్ష్యం.. చిన్న ఏమరపాటు.. నిండు ప్రాణాలను బలి తీసుకుంటోంది. గేటు వేసినా.. రైలు రావడం లేదులే అనుకుంటూ.. పట్టాలు దాటుతూ.. ప్రాణాలు కోల్పోతుండటం కలచివేస్తోంది. తెట్టు నుంచి సూళ్లూరుపేట వరకు 160 కి.మీ. రైలు మార్గంలో కలచివేసే దుర్ఘటనలెన్నో చోటు చేసుకుంటుండగా- వివరాలు తెలిసిన వారి సమాచారాన్ని బాధిత కుటుంబ సభ్యులకు తెలిపి.. మృతదేహాలను అప్పగిస్తున్నారు. నాలుగు రోజుల వ్యవధిలో మృతుడి కుటుంబ సభ్యులో, తెలిసిన వారో రాకుంటే.. స్థానిక మున్సిపల్ సిబ్బందితో ఖననం చేయిస్తున్నారు. అన్నింటికంటే ప్రాణం ముఖ్యమని, అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

చదువు కళ.. వేడుకకిలా!

విద్యాలక్ష్మి, కల్యాణ లక్ష్మి ద్వారా ఏటా 25వేల మందికి లబ్ధి

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8 నుంచి స్త్రీనిధి కోఆపరేటివ్ సంస్థ ద్వారా ఎన్టీఆర్ విద్యాలక్ష్మి, కల్యాణ లక్ష్మి పథకాలను తీసుకురావాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. విధివిధానాలనూ ఇటీవల విడుదల చేసింది. ఈ పథకాల ద్వారా పిల్లల చదువు (కేజీ నుంచి పీజీ), వివాహాది శుభకార్యాలకు తక్కువ వడ్డీకే రుణాలు ఇవ్వనుండగా.. జిల్లాలో ఏటా 20-25 వేల మంది మహిళలకు లబ్ధి చేకూరనుంది.

- డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి మాట్లాడుతూ... ప్రభుత్వం మహిళా దినోత్సవం రోజున ఎన్టీఆర్ విద్యాలక్ష్మి, కల్యాణ లక్ష్మి పథకాలను ప్రభుత్వం ప్రారంభించనుంది. ఆ మేరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

జిల్లాలో సంఘాలు: 37,935
సభ్యులు: 3,75,697

నాలుగు శాతం వడ్డీకే..

ఎన్టీఆర్ విద్యాలక్ష్మి పథకం సభ్యురాలికి చెందిన ఇద్దరు పిల్లల వరకు వర్తిస్తుంది. పాఠశాల ప్రవేశపత్రం, ఫీజు కట్టిన రసీదు తీసుకురావాల్సి ఉంటుంది. నాలుగు శాతం వడ్డీతో రూ. పదివేల నుంచి రూ. లక్ష వరకు రుణం వస్తుంది. దానికి అనుగుణంగా వాయిదాలు ఉంటాయి. గరిష్ఠంగా 48 వాయిదాల్లో చెల్లించాల్సి ఉంటుంది.

48 నెలల్లో చెల్లించేలా..

కల్యాణ లక్ష్మి ద్వారా ఆడ బిడ్డ పెళ్లికి రూ. లక్ష వరకు రుణం ఇస్తారు. దీనికి నాలుగు శాతమే వడ్డీ.. తీసుకున్న మొత్తం.. 48 నెలల్లో చెల్లించాల్సి ఉంటుంది. దరఖాస్తుతో పాటు లగ్నపత్రిక, శుభకార్యం నిర్వహణకు సంబంధించిన పత్రం, పెళ్లి ఖర్చు అంచనా వ్యయం తదితరాలు ఇవ్వాల్సి ఉంటుంది. సొమ్ము నేరుగా లబ్ధిదారు ఖాతాలోనే జమ అవుతుంది. బీమా సౌకర్యం ఉంటుంది. సభ్యురాలు ప్రమాదవశాత్తు చనిపోతే.. రుణం చెల్లించాల్సిన అవసరం లేదు.

ఎన్నాళ్లకెన్నాళ్లకు ఏ గ్రేడ్

'బి'లో 31.. సీలో 19 పీహెచ్‌సీలు

న్యూస్‌టుడే, నెల్లూరు(స్టోన్ హౌస్‌పేట): జిల్లాలోని రెండు పీహెచ్‌సీలు ఎట్టకేలకు ఏ గ్రేడ్ సాధించాయి. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించే లక్ష్యంతో ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల(పీహెచ్‌సీ)ను ఏర్పాటు చేసింది. వీటి ద్వారా సుమారు 60 రకాల ఉచిత వైద్య పరీక్షలతో పాటు ప్రాథమిక, మాతా శిశు సంరక్షణ, టీకాలు ఉచితంగా 170 రకాల మందులు, వివిధ వైద్య సేవలు అందిస్తుంటారు. ప్రభుత్వాలు సైతం అదే రీతిలో నిధులు కేటాయిస్తుంటాయి.

సేవలు.. పనితీరు ఆధారంగా..

పీహెచ్‌సీకి రోజువారీ వచ్చే రోగుల సంఖ్య, చికిత్స నిమిత్తం చేరే వారి సంఖ్య, ఆసుపత్రుల్లో జరిగే కాన్పులు, ల్యాబ్ పరీక్షలు, ఐయూసీడీ ఆధారంగా మార్కులు వేసి.. నెలవారీ గ్రేడ్లు కేటాయిస్తారు. లోపాలు సరిదిద్దుకుంటూ.. మెరుగైన వైద్య సేవలందేలా చూడటమే ఈ ప్రక్రియ లక్ష్యం.

అనంతసాగరం పీహెచ్‌సీలో సేవలందిస్తున్న వైద్యులు

52 పీహెచ్‌సీలు ఉండగా..

జిల్లా వ్యాప్తంగా 52 పీహెచ్‌సీలు ఉండగా.. ఈ ఏడాది జనవరి నెలకు సంబంధించిన గ్రేడ్‌లను ప్రభుత్వం విడుదల చేసింది. ఇందులో జొన్నవాడ, అనంతసాగరం ఏ గ్రేడ్‌లో నిలిచాయి. 31 బీగ్రేడ్, 19 సీ గ్రేడ్‌లో నిలిచాయి. రాష్ట్ర వ్యాప్త ర్యాంకుల్లో జొన్నవాడ పీహెచ్‌సీ 53, అనంతసాగరం 69వ స్థానం సాధించాయి. సంగం పీహెచ్‌సీ జిల్లాలో చివరగా.. రాష్ట్రంలో 1001లో నిలిచింది. పీహెచ్‌సీల్లో ప్రసవాల సంఖ్య చాలా తక్కువగానే ఉంది. ప్రతి పీహెచ్‌సీలో 10 ప్రసవాలు జరగాలన్నది లక్ష్యం కాగా.. 40 మాత్రమే అయ్యాయి. గర్భధారణను నిరోధించే ఐయూసీడీల సంఖ్య 76 మాత్రమే జరిగాయి. దీంతో మెరుగైన సేవలతో పాటు లక్ష్యం మేరకు పనిచేయాలని ఉన్నతాధికారులు ఉద్బోధించారు.

FREE EDUCATION @ GERMANY
Get Admission to Top Public Universities
STUDY MASTER'S PROGRAMS | FREE COUNSELING | SEPTEMBER 2026 IN TAKE OPEN
EXPLORE NEW HORIZONS
FRANCE CYPRUS ITALY SWEDEN FINLAND HUNGARY IRELAND
NELLORE
Contact Us 9666 27 8888 950 590 2476
GLOBAL DEGREES EDUCATION & MORE

WANTED
We are looking for Sales Officers & Field Assistants for Anantapur, Chittoor, Nellore & Kadapa Districts to promote and sell fertilizers.
LOCATIONS
Anantapur District : Hindupur, Kadiri
Chittoor District : Tirupati, Madanapalle, Nayudupeta
Kadapa District : Kadapa (District Headquarters), Proddatur
Nellore District : Gudur, Kavali
Eligibility: Sales Officers: Minimum 3 years of experience in Fertilizer Sales
Field Assistants: Minimum 1 year of experience in Fertilizer Sales
FARMOVA CHEMICALS & FERTILIZERS PVT LTD
Plot No 46, Anusha Avenue, Road Number 71, Jubilee Hills, Navanirman Nagar Colony, Hyderabad, 500033. TG.
E-mail:hr@farmova.com

HK GLOBAL EDUCATIONAL CONSULTANCY
P. HARI KIRAN Director
2nd Floor, 25-2-448, beside Divis dental hospital, vedayapalem, Nellore-524004, Cell: 9030389515
Ms in Europe, UK, USA, Australia, newzealand, Japan, Singapore, Malaysia, Russia, Ireland
MBBS in Georgia, Armenia, Russia, Philippines, Uzbekistan, Kyrgyzstan, Timor leste, Vietnam
I am Likitha Reddy Duvvuru, sincerely thank HK Global Education Consultancy for their outstanding support and guidance throughout my abroad education journey. Their constant support, clear communication, and genuine care made the entire process smooth and stress-free. The guidance provided was transparent, honest, and highly reliable at every step. They offer expert counseling and complete assistance for MS and MBBS admissions abroad. I strongly recommend HK Global Education Consultancy to every student who dreams of studying overseas. Truly a trusted and professional team.
LIKITHA REDDY DUVVURU

కౌలుకి వ్యవసాయ భూమి కావాలి
నెల్లూరు జిల్లా చుట్టుప్రక్కల 40 కి.మీ. దూరంలో కౌలుకి వ్యవసాయ భూమి కావాలి. కనీసం 40 ఎకరాలు లేదా అంతకు పైగా దీర్ఘకాల కౌలు అవసరం. తక్షణం ఒప్పందం చేసుకునేందుకు సిద్ధం.
Cont : 99482 60866

ఉగాది - రంజాన్ సంబరాలు
డ్రస్ సర్కిల్ షాపింగ్ మాల్ Since 1994
ఆంధ్రప్రదేశ్ | కర్ణాటక
నర్తకి సెంటర్, నెల్లూరు
ఆఫర్ల ఛాలెంజ్
ఫిబ్రవరి 21 నుండి మార్చి 20 వరకు
తగ్గింపు లో.. తగ్గేదేలే..!
T-SHIRT ₹69 | T-SHIRT ₹139 | CO-ORD SET ₹295 | JEANS ₹649 | T-SHIRT ₹145 | TOWEL ₹77 | COTTON SHORT ₹175 | LUNGI ₹88
₹199 | ₹444 | ₹249 | ₹729 | ₹549 | ₹129 | ₹1499 | ₹279

పేదలకు అండగా సీఎం సహాయనిధి

నెల్లూరు(టౌన్), విడవలూరు: రాష్ట్రానికి చంద్రబాబునాయుడు వంటి మానవతావాది ముఖ్యమంత్రిగా ఉండటం ప్రజలు చేసుకున్న అదృష్టమని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తెలిపారు. శనివారం నెల్లూరులోని నివాసంలో నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని 19 మందికి రూ.17.53 లక్షల సీఎం సహాయనిధి చెక్కులను అందించారు. వారు మాట్లాడుతూ 20 నెలల స్వల్ప కాలంలో కోవూరు నియోజకవర్గంలో 687 మంది అనారోగ్య బాధితులకు రూ.7.27 కోట్ల ఆర్థిక సాయం అందజేశామన్నారు. ఇదే నియోజకవర్గంలో 24వ విడతగా 35 మందికి రూ.55.24 లక్షలు అందించినట్లు వెల్లడించారు. పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, వీరేంద్రనాయుడు, చెంచు కిషోర్‌యాదవ్ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందిస్తున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజినల్ ఆఫీసు, నెల్లూరు,
2వ అంతస్తు, ఇంపీరియల్ టవర్స్, మాగుంట లేఅవుట్, నెల్లూరు-524003

ఆర్కిటెక్టులు/కన్సల్టెంట్లు/కాంట్రాక్టర్లు ఎంపానెల్‌మెంట్ కొరకు టెండర్లు కోరబడుతున్నవి.

ప్రముఖ జాతీయ బ్యాంక్ అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎంపానెల్ చేయాలని భావిస్తున్నది:

(1) ఆర్కిటెక్టులు/కన్సల్టెంట్ ఇంజనీర్లు-సివిల్ రిపేర్లు, ఇంటీరియర్ డెకరేషన్, ఎలక్ట్రికల్, ఎయిర్-కండిషనింగ్, ఫైర్ సప్రెషన్ మరియు డిటెక్షన్ సిస్టమ్, స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ మరియు డిజైనింగ్ పనులు సహా భవనపు మరమ్మతులు మరియు పునరావాసం పనులు.

(2) నెల్లూరు రీజియన్‌లోని తన బ్రాంచిలు/ఆఫీసుల కొరకు సివిల్ పనులు, ఫర్నిచర్/ఫర్నిషింగ్ మరియు ఎలక్ట్రికల్ పనులకు 3 సం.ల వ్యవధికి కాంట్రాక్టర్లు. ఆసక్తి గల వ్యక్తులు/కంపెనీలు రూ.500/-లను (యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేరిట నెల్లూరులో చెల్లుబాటగునట్లుగా తీయబడిన తిరిగి ఇవ్వబడని పే ఆర్డరు/డిమాండు డ్రాఫ్ట్ ద్వారా) చెల్లించుట ద్వారా, ఆపరేషన్స్ డిపార్ట్‌మెంట్, రీజినల్ ఆఫీసు, 2వ అంతస్తు, జి.కె.ఇంపీరియల్ టవర్స్, మాగుంట లేఅవుట్, నెల్లూరు-524003 వద్ద 23.02.2026 నుంచి 16.03.2026 మధ్య కార్యాలయ పనివేళలలో (ఉ.10.00గం నుంచి సా.4.00గం) దరఖాస్తు పత్రాన్ని పొందవచ్చును.

దరఖాస్తు పత్రం పైన తెలిపిన వ్యవధిలో బ్యాంక్ వెబ్‌సైట్ www.unionbankofindia.co.in మరియు సిపిపి పోర్టల్ www.eprocure.gov.in లో కూడా అందుబాటులో ఉంటుంది. కానీ వెబ్‌సైట్‌లనుంచి డౌన్‌లోడ్ చేసుకొన్న దరఖాస్తు పత్రాలకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పేరిట నెల్లూరులో చెల్లుబాటగునట్లుగా తీయబడిన రూ.500/- (తిరిగి ఇవ్వబడదు)ల పే ఆర్డరు/డిమాండు డ్రాఫ్ట్‌ను జతపరచబడి ఉండాలి.

"ఆర్కిటెక్ట్/కన్సల్టెంట్/కాంట్రాక్టరుల ఎంపానెల్‌మెంట్‌కు దరఖాస్తు" అని విధిగా పైన వ్రాయబడిన, సీలువేసిన కవరులలో ఉంచి 16.03.2026 సా.4.00గ.లోగా దరఖాస్తులను సమర్పించాలి. ఏ కారణం లేకుండా అందుకోబడిన ఏదైనా లేదా అన్ని దరఖాస్తులను తిరస్కరించు హక్కులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కలిగి ఉంది.

రీజినల్ హెడ్, రీజినల్ ఆఫీసు, నెల్లూరు.

మెరుగైన విద్యా బోధనే లక్ష్యం: కలెక్టర్

కలిగిరి, న్యూస్‌టుడే: విద్యార్థులకు అవసరమైన అన్నిరకాల మౌలిక వసతులు కల్పించి, మెరుగైన విద్యాబోధన అందించడమే లక్ష్యంగా పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. శనివారం స్థానిక పీఎంశ్రీ ఆదర్శపాఠశాలను ఆయన పరిశీలించారు. విద్యాలయంలోని గదులు, ల్యాబ్‌లు, మరుగుదొడ్లు, ఇతరత్రా వసతులన్నింటినీ పరిశీలించారు. సూచనలు, సలహాలిచ్చారు. కార్యక్రమంలో డీఈవో బాలాజీరావు, ఏపీసీ వెంకటసుబ్బయ్య, డిప్యూటీ డీఈవో వరప్రసాద్, ఎంపీపీ శిరీష, సర్పంచి చినవెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

దస్త్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్

టిప్పర్‌ను ఢీకొని ఇద్దరు యువకుల దుర్మరణం

సైదాపురం: సైదాపురం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చాగణం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు. పోలీసుల వివరాల మేరకు.. మండల పరిధిలోని చాగణం గ్రామానిని చెందిన శశి(22), సంతోష్ (22) కూలీపనులు చేసుకొని జీవిస్తున్నారు. శనివారం రాత్రి సైదాపురం వైపు స్కూటీపై వెళుతూ టిప్పర్‌ను ఢీకొనడంతో తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 ద్వారా గూడూరు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఘటనా స్థలాన్ని సీఐ సత్యనారాయణ, ఎస్సై కాంతికుమార్ పరిశీలించి, కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

శశి, సంతోష్ (పాతచిత్రాలు)

వ్యవసాయ పనులకెళ్తూ మహిళా కూలీ మృతి

గూడూరు పట్టణం: గూడూరు- వెంకటగిరి ప్రధాన రహదారిపై మండలంలోని తిరువెంగళాయపల్లి గ్రామ సమీపంలో ఆటో బోల్తా పడి మహిళా కూలీ మృతిచెందగా, మరో నలుగురికి గాయాలైన ఘటన శనివారం జరిగింది. గ్రామీణ ఎస్సై తిరుపతయ్య వివరాల మేరకు చెంబడిపాలేనికి చెందిన కృష్ణమ్మ(34), గ్రామస్థులతో కలిసి గొల్లపల్లి సమీపంలో వ్యవసాయ పనులకెళ్లి తిరిగి ఆటోలో బయల్దేరారు. తిరువెంగళాయపల్లి వద్ద ఆటో అదుపుతప్పి బోల్తాపడగా కృష్ణమ్మకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను ప్రాంతీయ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ కృష్ణమ్మ ప్రాణాలు కోల్పోయారు. గ్రామీణ పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అప్పటి వరకు అందరితో కలిసి ఉంటూ మృతి చెందడంతో సహచర కూలీలు కన్నీరుమున్నీరుగా విలపించారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

ఏయూలో మేకపాటి గౌతమ్‌రెడ్డి ధ్యాన కేంద్రం ప్రారంభం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో రూ.4కోట్ల వ్యయంతో నిర్మితమైన మహాబోధి మేకపాటి గౌతమ్‌రెడ్డి ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ మెడిటేషన్-దమ్మ కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి, మణిమంజిరి దంపతులు ఈ కేంద్రాన్ని నిర్మించి మహాబోధి సొసైటీ, ఏయూకు బహూకరించారు. తమ కుమారుడు, మాజీ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి జ్ఞాపకార్థం ఈ కేంద్రాన్ని నిర్మించామన్నారు. సమాజంలో శాంతి, సంతోషాలను పెంచడానికి ఇది వేదికగా నిలవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయాలలో ధ్యాన కేంద్రం ఏర్పాటు చేయడం ఇదే తొలిసారన్నారు. దాదాపు 15వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో దమ్మ(ధ్యాన) హాల్‌ను, మొదటి అంతస్తులో విపాసన మెడిటేషన్ హాల్, బౌద్ధ భిక్షువులు ఉండటానికి 5గదులు, విపాసన మెడిటేషన్‌కు వచ్చే స్త్రీ పురుషులకు వేర్వేరుగా రెండు డార్మెటరీలు, లిఫ్ట్ సదుపాయం కల్పించారు. త్రిపిటిక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. మహాబోధి సొసైటీ అధ్యక్షులు గురు బంటె కస్సప్ మహాతీర బంటీ జీ, కార్యదర్శి ఆనంద ధీర బంటీజీ, ఇన్‌ఛార్జి బక్కుధర్మ దత్త బంటెలు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. కార్యక్రమంలో దివంగత మేకపాటి గౌతమ్‌రెడ్డి సతీమణి కీర్తిరెడ్డి, కుమార్తె అనన్య రెడ్డి, కుమారుడు కృష్ణార్జున రెడ్డి, సోదరులు విక్రమ్‌రెడ్డి, పృథ్వీరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రాంగణంలో మేకపాటి గౌతమ్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళి అర్పించారు.

గౌతమ్‌రెడ్డి విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, కుటుంబ సభ్యులు

ఆట.. గెలుపు బాట

మర్రిపాడు, ఆత్మకూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు ఓ వైపు విద్యకు ప్రాధాన్యమిస్తూనే.. మరో వైపు క్రీడల్లో రాణిస్తున్నారు. ఉపాధ్యాయినుల ప్రోత్సాహంతో ప్రతిభ చూపుతున్నారు. ఆట ఏదైనా... గెలుపే లక్ష్యంగా సాగుతున్నారు.

జాతీయస్థాయిలో పతకం సాధిస్తా : సీహెచ్ రాణి

నా పేరు సీహెచ్.రాణి. మాది ఆత్మకూరు మండలం బట్టేపాడు. నాన్న ప్రకాష్, అమ్మ వెంకటమ్మ. ఇద్దరు వ్యవసాయ కూలీలు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నా. కుస్తీ(రెజ్లింగ్,), కబడ్డీ ఆటలంటే ఇష్టం. క్రమం తప్పకుండా శిక్షణ తీసుకుంటున్నా. ఇటీవల కుస్తీ పోటీల్లో జిల్లా స్థాయిలో రాణించడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యా. ఈ నెలలో చిత్తూరులో అమెచ్యూర్ రెజ్లింగ్ అసోషియేషన్ నిర్వహించిన కుస్తీ పోటీల్లో అండర్ 14విభాగం.. 49కిలోల కేటగిరిలో బంగారుపతకం సాధించా. జాతీయస్థాయి పోటీలకు ఎంపికకావడం ఆనందంగా ఉంది. అక్కడ పతకం సాధిస్తా.

నిత్యం సాధన చేస్తున్నా

వెంకట నందిని

నా పేరు వెంకట నందిని మర్రిపాడు కేజీబీవీ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నా. మాది వ్యవసాయ కుటుంబం. ఇటీవల స్కూల్ గేమ్స్ నిర్వహించిన 400 మీటర్ల పరుగు పోటీల్లో నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచాను. జిల్లాస్థాయి పరుగు పందెం పోటీల్లో పాల్గొని తృతీయ స్థానంలో నిలిచా. మరిన్ని పతకాలు గెలుచుకునేలా నిత్యం సాధన చేస్తున్నా.

యోగాతో రాణిస్తా

వెంకట స్వాతి

మర్రిపాడు కస్తూర్బా విద్యాలయంలో తొమ్మిదో తరగతి చదువుతున్నా. ఆరోగ్యానికి యోగా ఎంతో అవసరం. మూడేళ్లుగా సాధన చేస్తున్నా. పోటీల్లో పాల్గొంటున్నా. ఇటీవల జరిగిన పోటీల్లో మండల, నియోజకవర్గస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచా. జిల్లా పోటీలకు ఎంపికై పతకం సాధించా. జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలన్నదే లక్ష్యం.

మంచి క్రీడాకారిణిగా గుర్తింపు తెచ్చుకుంటా

శైలజ

చిన్నతనం నుంచే క్రీడలంటే ఎంతో ఇష్టం. మర్రిపాడు కేజీబీవీలో ఎనిమిదో తరగతి చదువుతున్నా. అథ్లెటిక్స్‌లో మెలకువలు తెలుసుకుని, ఉపాధ్యాయినుల ప్రోత్సాహంతో జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యా. 600 మీటర్ల పరుగు పోటీలో మండల, నియోజకవర్గస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచి జిల్లా పోటీలకు ఎంపికయ్యా. ప్రతిభ చూపి పతకం సాధించా. రాష్ట్ర పోటీలకు ఎంపికై మరింత గుర్తింపు తెచ్చుకుంటా.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్ గూడూరు మెయిన్ బ్రాంచ్ -00843 గూడూరు, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా

అధీకృత అధికారి : పల్లా సుందర రాజు మొబైల్: 94400 72599, బ్రాంచ్ ఈ-మెయిల్ ఐడి: sbi.00843@sbi.co.in

స్వాధీనం చేసుకున్న వాహనములు (బస్సులు) యొక్క ఇ-వేలం బహిరంగ ప్రకటన

ఈ దిగువ ఉదహరించిన ఖాతాదారు మా బ్యాంక్ నుండి బస్సులు కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యంను పొంది వున్నారు. బ్యాంకునకు చెల్లించవలసిన వాయిదాలను సక్రమముగా చెల్లించనందున బ్యాంకు వారు బస్సులు స్వాధీనము చేసుకొని "యథాతథ స్థితిలో" ఈ వేలం ద్వారా తేది. 28.02.2026 న అమ్ముటకు నిర్ణయించినారు. బస్సులు లోను బకాయి అసలు బకాయి సొమ్ము మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనుటకై [illegible]

రుణగ్రహీత పేరు / చిరునామా & ఖాతా నం.	వాహనం నెం. రిజిస్ట్రేషన్ / మోడల్	రిజర్వు ధర / ధరావతు / బిడ్ పెంపుదల	ఈ-వేలం తేదీ & సమయం
శ్రీమతి గుంజల రాజేశ్వరి, [illegible] లోన్ ఖాతా నెం: 41356452833,41490393006	1) TATA Motors Ltd LPO 1618/57 5L AP 39 UK 2777 / 2022 2) VE Commercial Vehicles Ltd., Eicher6016N CWC AP 37UK9996/2022	రూ.11,70,450/- + 18% GST ధరావతు రూ.1,17,000/- బిడ్ పెంపుదల రూ.10,000/- రూ.11,70,450/- + 18% GST ధరావతు రూ.1,17,000/- బిడ్ పెంపుదల రూ.10,000/-	28.02.2026 ఉ.12.00 నుండి మ.1.00 గంటల వరకు

నియమ నిబంధనలు: [illegible] https://baanknet.com [illegible] URL: https://ebkray.in/ baanknet.com/eauction-psb/x-login [illegible] "Buyer / Guide for Login & Registration" విభాగంలో [illegible] URL: https://ebkray.in లేదా baanknet.com [illegible] 94400 72599.

తేది: 21.02.2026, ప్రదేశం: గూడూరు సం/- అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

గమండ్లా, గవండ్లా/ఈడీగా కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు గమండ్లా, గవండ్లా/ఈడీగా కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', గమండ్లా, గవండ్లా/ ఈడీగా కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహంకోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేటి (ఫిబ్రవరి 22, ఆదివారం) ఉ. 9 గం. నుంచి సా. 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు

ముత్యాలమ్మ జాతరకు ఏర్పాట్లు

చిల్లకూరు: తూర్పుకనుపూరులో మార్చి 10 నుంచి నిర్వహించే ముత్యాలమ్మ జాతరకు విస్తృత ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ సూచించారు. గ్రామంలో శనివారం ఎమ్మెల్యే అధ్యక్షతన అధికారులతో సమావేశం జరిగింది. గతేడాది ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అవి పునరావృతం కాకుండా చూడాలని సూచించారు. ఇన్‌ఛార్జి ఆర్డీవో అనూష, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ దశరథరామిరెడ్డి, ఈవో నవీన్‌కుమార్, ట్రస్టీలు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

సకాలంలో వైద్యం అందించండి

వరికుంటపాడు, న్యూస్‌టుడే: వైద్యశాలకు వచ్చే రోగులకు సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్‌వో సుజాత తెలిపారు. శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. మందులు తనిఖీ చేశారు. జాతీయ రహదారి అయినందున రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటాయని తప్పనిసరిగా వైద్యశాలలో ఉండి వైద్య సేవలు చేయాలన్నారు. వైద్యాధికారిణి ఆయేషా సిబ్బంది పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి చిత్రపటాలు ప్రదర్శించడం తగదు

నెల్లూరు(పద్మావతిసెంటర్), న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి జగన్ ఐదు సంవత్సరాల పాలనలో తిరుమలలో హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించారని కూటమి నాయకులు మండిపడ్డారు. నగరంలోని భాజపా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ తిరుమల సంప్రదాయాలపై గౌరవం లేని వ్యక్తిలా జగన్ వ్యవహరించారని ఆరోపించారు. వేంకటేశ్వర స్వామి చిత్రపటాలను వైకాపా సభ్యులు శాసన మండలికి తీసుకురావడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. తలనీలాలు చైనాకు అక్రమంగా తరలిస్తుంటే అస్సోం ప్రభుత్వ సంస్థ అడ్డుకోవడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తిరుమలలో జగన్ కుటుంబ సభ్యులు, సన్నిహితులు చేసిన అపచారాలు ఎన్నో ఉన్నాయని తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్యేలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, శాసన మండలి సభ్యులు బీద రవిచంద్ర, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నగర ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్ యాదవ్, భాజపా జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి, కర్నాటి ఆంజనేయ రెడ్డి, జనసేన పార్టీ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కూటమి నేతలు

ధాన్యం సేకరణకు సన్నాహాలు

సంగం, న్యూస్‌టుడే: జిల్లాలో వరి ధాన్యం సేకరణకు ముహూర్తం ఖరారైంది. బుచ్చిరెడ్డిపాళెం, జలదంకి మండలాల్లో పంట కోత దశలో ఉండటంతో ముందుగా అక్కడ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వచ్చే వారం నుంచి ధాన్యం కొనుగోలు చేసేలా అధికారులు సన్నాహాలు చేపట్టారు.

ఆఖరి దశలో..

జిల్లాలో వెబ్ ల్యాండ్ మేరకు 5,34,629 ల్యాండ్ పార్శిళ్లున్నాయి. అధికారికంగా 3.5లక్షల ఎకరాల్లో, అనధికారికంగా (పట్టా యేతర భూములు)మరో 50వేల ఎకరాల్లో వరి సాగవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. 421 రైతు సేవా కేంద్రాల పరిధిలో ఈ పంట నమోదు ముమ్మరంగా జరుగుతుండగా 3.9లక్షల ఎకరాల్లో ఈ పంట నమోదు పూర్తయింది. దాదాపుగా 1.34 లక్షల మంది రైతుల వివరాలు పొందుపరిచారు. సోమవారానికి ఈ పంట నమోదు పూర్తవుతుందని భావిస్తున్నారు. దాంతో ధాన్యం సేకరణకు వీలు కలుగుతుంది.

కెఎన్ఎం రకం అధికం

సాగు చేస్తున్న వరి పంటలో 50 శాతానికి పైగా కెఎన్ఎం 1638 రకం ఉందని, ఆ తర్వాత షుగర్‌లెస్, బీపీటీ రకాలు చెరో 25 శాతం ఉంటుందని లెక్క కట్టారు. అన్ని ఏ గ్రేడు రకాలు కావడంతో రైతులకు ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం పుట్టి ఒక్కింటికి రూ.20,306.5 వంతున లభించనుంది. వీటిని సహకారశాఖ ద్వారా సేకరించాలని అధికారులు నిర్ణయించారు. ధాన్యం విక్రయించిన రైతులకు వేగంగా చెల్లింపులు చేసేందుకు అవసరమైన ప్రక్రియ చేపట్టారు. ప్రస్తుతం రూ.25 కోట్ల మేర మిల్లర్ల వద్ద నుంచి బ్యాంకు గ్యారంటీలు ఉండటంతో చెల్లింపులకు ఢోకా ఉండదని రైతులకు భరోసా ఉంటుందన్నారు.

● వ్యవసాయ శాఖ జిల్లా అధికారిణి సత్యవాణితో మాట్లాడగా బుచ్చిరెడ్డిపాళెం,జలదంకి మండలాల్లో పంట కోతకు వచ్చిందని, అక్కడ సేకరించాలని నిర్ణయించామన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

FOR SALE

హోటల్ సామాగ్రి అమ్మబడును. టిఫిన్ సెక్షన్, వెజ్ & నాన్‌వెజ్‌కు సంబంధించిన పూర్తి సామగ్రి +ఫ్రిజ్‌లు, టేబుల్స్, కుర్చీలు అమ్మబడును. కావలి. సంప్ర. 7842016046

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

House Constructions:10 సం|| వారంటీతో మీ ఇంటిని కట్టించి ఇవ్వబడును. ప్రారంభ ధర అం|| 99 వేలు. 98499 99280, 97009 21539

BEAUTY & PERSONAL CARE

BEAUTY PARLOUR

బుజ్జీస్ బ్యూటీపార్లర్ Opp: సండే మార్కెట్, పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ స్టైల్ మా ప్రత్యేకత ✆ 2347011

EDUCATION

HOME TUITIONS

TIMES ACADEMY 1-10, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, బిటెక్, NEET, EAMCET రెగ్యులర్ & సప్లిమెంటరీ హోమ్ & ఆన్ లైన్ ట్యూషన్స్ Ph: 76589 58595

DISTANCE EDUCATION

Ph.D, B.Tech, M.Tech, Diploma, MBA, MCA, M.Sc, B.Sc, BCA, BBA, Pharmacy, LLB, 10th, Inter ✆ 9030030125

FINANCIAL SERVICES

పర్సనల్, వ్యవసాయ భూములకు, రైతులకు, ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు, ఇండస్ట్రియల్‌కు ఫైనాన్స్ ఇవ్వబడును. Contact Cell: 90632 90864.

HEALTH & CARE

RHEUMATOLOGY

డా|| దామోదరం, MD, DM (NIMS), సీనియర్ రుమటాలజిస్ట్, కీలవాతం నిపుణులు, శుభోదయ రుమటాలజీ హాస్పిటల్, Opp: Raj Tyres, రామానుజ సర్కిల్ దగ్గర, తిరుచానూరు రోడ్డు, తిరుపతి. సంప్ర: 77023 22499.

PEOPLE CARE

OLD AGE HOME

వీర వృద్ధుల ఆశ్రమం, వృద్ధులకు, మంచానున్న వారికి, కోమస్థితి, నాజల్ ఫీడింగ్, పక్షవాతంతో ఉన్నవారికి సేవలందించగల ఆశ్రమం. నెల్లూరు ✆ 9542445666

REAL ESTATE

నుడా అప్రూవ్డ్ ప్లాట్స్ కేవలం 8 లక్షలు మాత్రమే. నెల్లూరు దగ్గరలో కలవు. సంప్రదించండి. Contact : 9963001803

గుంటూరుసిటీలో, గోరంట్లలాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల పెదకాకాని, నంబూరు, కాజా,మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 9399955545.

నెల్లూరు వావిలేటిపాడులోని సత్యంజీ నగర్ మరియు సత్యంజీ A1 (Old) ప్లాట్లు అమ్మదలచిన వారు సంప్రదించండి. ✆ 94900 77974

పొలము కావలెను. చెన్నై RMK కాలేజీ నుండి గుమ్మిడిపూండి, ఆరంబాకం, తడ వరకు నేషనల్ హైవేకి ఇరువైపులా పొలములు అమ్మదలచిన. ✆ 97038 26786

FLAT FOR SALE

అల్లీపురం పెద్దచెరుకూరు, సిరిగార్డెన్స్ A బ్లాక్‌లోని 2 BHK అపార్ట్‌మెంట్ అమ్మబడును. Contact: 80740 98354, 63046 06678

రామలింగాపురం నారాయణ కాన్సెప్ట్, సాయి విద్యానికేతన్ స్కూల్స్ దగ్గర KAC Celestial అపార్ట్‌మెంట్‌లో 3BHK ఫ్లాట్1850 Sft.Sale.9848995798

HOUSE FOR SALE

రాంజీనగర్ 4వ వీధిలో 25 అంకణముల స్థలంలో 80 అంకణముల కట్టుబడితో 3 ఫ్లోర్స్ ఇల్లు అమ్మబడును. ✆ 9160820740

★ కావలి పోలువారి వీధిలో 12.17 అంకణముల స్థలంలో గ్రౌండ్ + ఫస్ట్ ఫ్లోర్ గల బిల్డింగ్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి. సెల్: 94935 79903

నెల్లూరు రంగనాయకులపేట ఉమ్మడిశెట్టి వారి వీధిలో 27 అం|| స్థలంలో 35 అం|| కట్టబడిన ఇల్లు అమ్మబడును. Conat: 94929 80299, 96037 08640

సుబేదారుపేట విజయపాలడైరి ప్రక్క వీధిలో గణేష్ మెస్ దగ్గర ఈస్ట్‌ఫేస్ 39 అం|| స్థలంలో కట్టబడిన 4 అంతస్తుల బిల్డింగ్ అమ్మబడును. Contact ✆ 93464 68298

★ పెద్దపడుగుపాడు ఊరు మధ్యలో 25 అడుగుల రోడ్ ఆనుకుని తూర్పు వాకిలి 28 అం|| స్థలంలో 8 అం|| రేకుల ఇల్లుతో పాటు స్థలం అమ్మబడును. (రోడ్‌కు 3 అడుగుల ఎత్తు). 7981950174

నెల్లూరు VRC సెంటర్ టౌన్‌హాలు ఎదురు రోడ్డుకు 2వ ఇల్లు తూర్పు 16 అం|| (21x60) 8 స్టూడెంట్ రూమ్స్, షాపు, 28 వేలు అద్దె, 95L సేల్. ✆ 98491 44470

LAND FOR SALE

సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా - 15 ఎకరాల కొబ్బరి తోట, 2 బోర్లు, డ్రిప్, NH-16 కి దగ్గరలో, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సంప్రదించవలసిన కాంటాక్ట్ నెంబర్: 9704322999, 7337228262.

ఆత్మకూరులో 4 లైన్, సెంట్రల్ లైటింగ్ గల బైపాస్ రోడ్డునందు రోడ్డుఫేస్ మరియు తూర్పు ఫేస్ గల 30 సెం. భూమి అమ్మబడును. ✆ 78934 55418

కావలిలో 6 ఎకరముల మామిడి తోట రోడ్డు ఫేసింగ్‌కు ఉన్న పొలం అమ్మకమునకు కలదు. 30 సం||ల. పాతది. R C పాలెం, పెద్ద పవని రోడ్, కావలి, నెల్లూరు జిల్లా. ఫోన్: 9908211935

పొలము అమ్మబడును
నెల్లూరు జిల్లా, మనుబోలు మండలం, కాగితాలపూరు గ్రామములో 48 ఎకరముల ఒకటే బిట్టు పొలము అమ్మబడును. నెల్లూరు నుండి 30 కిలోమీటర్లు, గూడూరు నుంచి 10 కిలోమీటర్లు, కాగితాలపూరుకి 3 కిలోమీటర్ల దూరంలో పొలము ఉన్నది. రొయ్యల పెంపకమునకు, చేపల పెంపకమునకు, వరి పైరుకు అనువైనది. కనుపూరు చెరువు, మంచి నీటి సౌకర్యము కలదు. సముద్రపు బ్యాక్ వాటర్ సౌకర్యము కలదు. 20 అడుగుల లోతులో ఉప్పు నీళ్లు గల పొలము అమ్మబడును.
96030 83545
77803 43329

PLOT FOR SALE

నెల్లూరు రెవెన్యూ కాలనీలో 2 ప్లాట్లు కలవు. ఈస్ట్ ఫేసింగ్ 31.5 అం|| వెస్ట్ ఫేసింగ్ 22.5 అం|| ప్లాట్లు అమ్మబడును. Cont: 8122690702

ప్లాట్లు అమ్మబడును
కమర్షియల్ ప్లాట్స్ ఫర్ సేల్
నెల్లూరు టౌన్ దగ్గరగా బోంబే హైవే, చెన్నై వైపు సమీపంలో నుడా & తుడా అప్రూవ్డ్ ప్లాట్స్ తక్కువ ధరకే అమ్మబడును.
బ్యాంకు లోన్ సౌకర్యం కలదు
93469 48665, 93817 79202

నెల్లూరు నారాయణ ఇంజినీరింగ్ కాలేజికి 1 km దూరంలో NUDA, 40 ft. సిమెంట్ రోడ్స్, కరెంట్, లోన్ సౌకర్యంతో తూర్పు ప్లాట్స్ అమ్మ|| 9117929394

150 అంకణములు బుజబుజ నెల్లూరు ఆర్చి, నెల్లూరు బైపాస్ దగ్గర హైవే ఫేసింగ్ స్థలం అమ్మకమునకు కలదు. Contact 8977789111

ఆత్మకూరు బస్టాండ్ కొత్త కాలువ సెంటర్, గూడూరు, చెన్నూరు, మనుబోలు హైవేకి, స్పాట్ రిజి||. బ్యాంక్ లోన్, గోల్డ్ కాయిన్ గిఫ్ట్. ✆ 9121459131, 7661963007

LEASE/ RENT

నవాబుపేట మెయిన్ రోడ్డులో 21x131 వాణిజ్య స్థలం, షాపులు, ఆఫీసులకు, బ్యాంకులకు, క్లినిక్‌లకు అనువైనది లీజు/అద్దెకు. ✆ 8309572039,9043385090

LEASE/ SALE

నెల్లూరు, పొగతోటలో అన్ని వసతులు గల 120 అంకణములు, బిల్డింగ్ అమ్మకమునకు / లీజుకు కలదు. ఆసక్తి కలవారు సం|| 97011 13335, 70934 85547

TO LET

రామ్మూర్తి నగర్‌లో సృజన రెసిడెన్సీ నందు 3వ ఫ్లోర్, 4వ ఫ్లోర్‌లలో 2BHK ఫ్లాట్స్, ఫ్యామిలీలకు మాత్రమే అద్దెకు ఇవ్వబడును. ✆ 83339 35979

నెల్లూరు పొగతోట డా|| ఆండాళ్‌హాస్పిటల్ ఎదురుగా దక్షిణ వైపుగల ఇల్లు బాడుగకు కలదు. డాక్టర్స్ క్లినిక్స్, మెడికల్ ఏజెన్సీ, స్కాన్ సెంటర్స్‌కు ప్రాధాన్యత.9885592837

నెల్లూరు కనకమహల్ సెంటర్ రాజపుట్ వీధిలో 600 Sft. స్పేస్ గల కమర్షియల్ షాపు అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి. ✆ 93471 01054

నెల్లూరు మాగుంట లేఅవుట్‌లో 2 BHK ఫ్లాట్, 1st Floor with Car Parking అద్దెకు ఉంది. అపార్ట్ మెంట్‌కు ఎదురుగా పెద్ద ఆధునిక పార్క్ ఉంది. ఇది డి-మార్ట్, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, ప్రసిద్ధ షో రూమ్‌లు, రెస్టారెంట్లు, పాఠశాలలు & ఆసుపత్రులకు సమీపంలో ఉంది. సంప్రదించండి; 8374375708, 85007 29149

COMMERCIAL

నెల్లూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో 7100Sft ఏరియాలో 3200Sft ఓపెన్‌షెడ్, 300Sft RCC రూమ్, 1st Floor 300Sft రూమ్ అటాచ్డ్ బాత్రూమ్ గల స్పేస్ బాడుగకు. 98668 06699, 93989 94949

నెల్లూరు బృందావనం ఆదర్శ్ లాడ్జి క్రింద 1200 sftతో హాస్పిటల్స్, కార్పొరేట్ ఆఫీసులకు అనువైన ఇంటీరియర్ గల స్పేస్ మరియు 160 Sft గల షాపు రూమ్ బాడుగకు కలవు. సంప్ర|| 9848452636

JOBS

Wanted Marketing Manager. Salary+TA. Global Degrees abroad education consultancy. Nellore. Contact : 7207770918

Wanted MBA, B.Com, B.Sc, Graduates for Marketing and Office Work and Drivers. ✆ 95027 38983

Trainers Required Asst. Electrician / Ref A/C, Courses. Qualf: Dip/B.Tech (Elect.) Contact: 96037 71414

కపిల్ చిట్స్ (కోస్తా) ప్రై లిమిటెడ్ నెల్లూరు లీగల్ సెల్ నెల్లూరులో పనిచేయుటకు లీగల్ ఆఫీసర్స్ లీగల్ అసిస్టెంట్స్ కావలెను & గూడురు, కావలిలలో కలెక్షన్ మేనేజర్స్, అసిస్టెంట్స్ కావలెను. ✆ 97059 09497 / 98486 36878

పొగతోటలోని నర్సింగ్‌హోమ్ నందు పనిచేయుటకు డే / నైట్ సిస్టర్, ఫార్మసిస్ట్ 1 year exp. కావలెను. 9736090211, Whatsup 9247756977

మా డిస్ట్రిబ్యూషన్ ఆఫీసులో పనిచేయుటకు డెలివరి బాయ్స్, సేల్స్‌మెన్స్, డ్రైవర్లు కావలెను. మంచి జీతం: 91609 16046, 90000 63614

Sri Vishnu Ready Mix Concrete
Sri Vishnu Ready Mix concrete is Leading Suppliers of Ready Mix Concrete Products to the Constructions. We are Seeking a Professionally Qualified and Experience.
SALES EXECUTIVES
Applicants should have relevant sales experience gained with in the Ready Mix Concrete industry attractive benefits as well excellent development opportunities with in the Company Interested applicant Should forward their full CV to mail srivishnurmc@gmail.com
Opp: Cherukuramma Temple Pedha Cherukuru, Nellore Rural.
Ph.No.9676532001, 89777 16852

GVK. హోండా షోరూం కావలిలో పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్, జాబ్ కార్డ్ అడ్వైజర్స్, మెకానిక్స్ కావలెను. క్వాలిఫికేషన్: ఐటిఐ, డిగ్రీ. ✆ 99850 53087

సేల్స్ బాయ్స్ జూనియర్స్ / సీనియర్స్ కావలెను. నెల్లూరు టౌన్ RTC బస్టాండ్ దగ్గర మెడికల్ షాపులో పనిచేయుటకు సంప్రదించండి. ✆ 7569897700

కర్నాటక సంగీతం నేర్పించగలిగే Vocal Teacher కావలెను. ✆ 9490155196

మల్టీనేషనల్ కంపెనీలో Good Opportunity యువతీ, యువకులకు, గృహిణులకు, నిరుద్యోగులకు, రిటైర్డ్ పర్సన్స్‌కు. పార్ట్ , ఫుల్ టైం. ✆ 9347116279

నెల్లూరులో ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు క్రింది డిపార్ట్‌మెంట్‌లకు 40 సం||లోపు స్టాఫ్ కావలెను. అడ్మినిస్ట్రేషన్, ఫొటోషాప్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, స్టాఫ్ అసిస్టెంట్స్, డ్రైవర్లు. 8555993478

Team Leaders స్త్రీ/పు లను GHS Pvt., Ltd. కమీషన్ పద్ధతిలో నియామకం. వివరాలకు 6301433033

లేడీ టెలికాలర్స్ కావలెను. Future First Edu cational Service Kavali నందు లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం: 8000-10,000+ Incentives. అర్హత: ఇంటర్ మరియు డిగ్రీ, సంప్రదించండి.7530008646

సూపర్‌వైజర్స్, సేల్స్‌గర్ల్స్, వాచ్‌మెన్స్, టైలర్స్ రెడిమేడ్ షాపు నందు పనిచేయుటకు కావలెను. Cont: 93986 44232, 93926 95940

నెల్లూరులోని గ్యాస్ ఏజెన్సీకి 10th ఆపైన విద్యార్హత కలిగి మంచి వాక్చాతుర్యం కలిగిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. శాలరీ 10k. ✆ 6304501373

విజయవాడ అన్నదానంలో శాఖాహార వంటచేయుటకు అనుభవంగల వంటమేస్త్రీ కావలెను. హిందువులు మాత్రమే. వంటసమయం: 5AM to 7PM ✆ 9100427894

ఓపి, రిసెప్షన్‌కి లేడీ స్టాఫ్ కావలెను. (10.30 AM to 9 PM) కస్తూరిబా హాస్పిటల్, సండేమార్కెట్ దగ్గర, పొగతోట, నెల్లూరు. సంప్ర|| 94919 22489

మా ఆఫీస్‌లో రోజూ 5 గంటలు పని చేయటానికి చిరు / నిరుద్యోగులు, వ్యాపారస్తులు, గృహిణులు, విద్యార్థులు కావలెను. Ph: 7032874569.

హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే మొదటినెల 5వేలు కమీషన్. వర్కర్స్ జీ:15K, ఫ్రీవసతి,ఫుడ్. 8121541212

కడపజిల్లా వేంపల్లె లోని ప్రముఖ హైస్కూల్‌లో పనిచేయుటకు టీచర్స్, ఆయమ్మ, సెక్యూరిటీగార్డ్, ఫ్లోర్ ఇన్‌ఛార్జి, కేర్‌టేకర్లు కావలెను. భోజనం, వసతి కల్పించబడును. సం|| 73968 79051, 95024 85242.

PROలు కావలెను. PartTime / Full Time కాలేజీస్‌లో PRO వర్క్ చేస్తున్నవారు కూడా అప్లై చేయవచ్చు, జీతం: 50 వేల వరకు. ✆ 8985583309

మా కంపెనీ కొరకు YouTube, Instagram, Social Media Promotions చేయుటకు అనుభవము గలవారు కావలెను. ✆ 8332848484

అమృత చెస్ట్ సెంటర్ హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన లేడీ అకౌంటెంట్ కావలెను. మినిస్ట్రైపాస్ రోడ్డు, నెల్లూరు. ✆ 90108 68509

FACULTY/ TEACHERS

Teachers to Teach 3rd to 7th English, Maths, Science & Admin Staff (Office Incharges) Good Salaries. Himalaya Schools. ✆ 89855 83309

HOSPITALITY

నగరం లోని ప్రముఖ హాస్పిటల్ నందు పని చేయుటకు ఆయాలు కావలెను సంప్రదించ వలసిన ఫోన్ నెంబర్ : 9849048429

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గ టూర్స్. ✆ 94901 19768

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...
B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
వివరాలకు..
నెల్లూరు
80080 01790
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 600
Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయ రాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కావలి

• కావలి • ఉదయగిరి • ఆత్మకూరు

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

ఉదయగిరి, న్యూస్‌టుడే: స్థానిక ఏఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం నుంచి ప్రారంభమయ్యే ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరీక్షలకు సంబంధించి ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు చీఫ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, డిపార్టుమెంట్ అధికారి చంద్రశేఖర్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌కు చేరిన సెట్-3 ప్రశ్నాపత్రాలను భద్రపరిచి సీల్ వేశారు. 727 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు జరుగుతాయన్నారు. విద్యార్థులు ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలన్నారు. **వేజర్ల:** వేజర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ముఖ్య నిర్వాహణాధికారి టి.శ్రీధర్ తెలిపారు. జూనియర్ ఇంటర్ నుంచి 63 మంది, సీనియర్ ఇంటర్ నుంచి 85 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన వివరించారు.

మౌఖిక పరీక్షలు వాయిదా

వేజర్ల, న్యూస్‌టుడే: జిల్లాలోని కేంద్రీయ విద్యాలయాల్లో ఉద్యోగుల ఎంపిక కోసం ఈ నెల 23, 24 తేదీల్లో నిర్వహించాల్సిన మౌఖిక పరీక్షలు వచ్చే నెలకు వాయిదా వేసినట్లు ప్రిన్సిపల్ ఇ.ధొరసావమ్మ శనివారం తెలిపారు. మార్చి 23, 24వ తేదీల్లో తిరిగి ఎంపిక ప్రక్రియ జరుగుతుందని ఆమె వివరించారు. దరఖాస్తు విధానం, అర్హతలు, ప్యానెల్ ఏర్పాటు వంటి అంశాల్లో ఎలాంటి మార్పులు లేవని స్పష్టం చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)

కావలి : 80080 51666, 91548 46698
ఉదయగిరి : 80085 73944 ఆత్మకూరు: 8008573949

సమస్య: సంగం మండలం గాంధీజనసంఘం లోని ప్రాథమిక పాఠశాల వద్దనున్న శిథిల భవనాలు పడిపోయేలా ఉన్నాయి వాటిని తొలగించాలి -రమేష్, గాంధీజనసంఘం

సమాధానం: తొలగించేలా చర్యలు తీసుకుంటాం.-వి.మల్లయ్య, ఎంఈవో సంగం

? మండల కేంద్రమైన మర్రిపాడులో బస్ స్టాండ్ వద్ద నిర్మించిన మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి. - బాషా, స్థానికుడు

✓ అందుబాటులోకి తీసుకు వచ్చేలా చర్యలు తీసుకుంటాం. - నాగేశ్వర ప్రసాద్, ఎంపీడీవో

? అనంతసాగరం మండలం లింగంగుంట గ్రామంలోని ప్రధాన రహదారి వద్ద చెత్తా చెదారాలు వేస్తున్నారు. -రాజేష్, గ్రామస్థుడు

✓ పర్యవేక్షించి తొలగిస్తాం.-రమణారావు, కార్యదర్శి

? కావలి మండలం రాజువారిచింతలపాలెం గ్రామంలో పొలాల్లోని వ్యవసాయ మోటార్లను ఛ్రులు అపహరిస్తున్నారు. - మునిరి వెంకయ్య

✓ బాధిత రైతులు న్యాయం జరిగేలాచూస్తాం. - గుడి రాజేశ్వరరావు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్

వక్తృత్వ పోటీల్లో ప్రతిభ

సీతారామపురం: సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థినులు

ఉదయగిరి, ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు ప్రగతి అగ్రహారమ్మల పాఠశాలలో తెలుగుభారతి సేవాసమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషాదినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు పద్యపఠనం, వక్తృత్వం, క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. సంస్థ అధ్యక్షుడు సోమవరపు సుబ్బరాయుడు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఉదయగిరి మండలంలోని పుల్లాయపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు డాక్టర్ మల్లెం కొండయ్య విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. మాతృభాషా ప్రాముఖ్యాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం విజేతలకు పతకాలు అందజేశారు.

సీతారామపురం: విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాల్లోను రాణించాలని ఎంఈవో మస్తాన్‌వలి, వైద్యాధికారి సాయినిఖిల్, ప్రిన్సిపల్ సమీరారెడ్డి సూచించారు. సీతారామపురంలోని ఏపీ ఆదర్శ పాఠశాల వార్షికోత్సవాన్ని శనివారం నిర్వహించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకుని మంచిపేరు తీసుకురావాలన్నారు.

రోగులకు మెరుగైన సేవలు అందించాలి

కలిగిరి, న్యూస్‌టుడే: పీహెచ్‌సీకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, ప్రజారోగ్యంపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ శిరీష వైద్య సిబ్బందికి సూచించారు. స్థానిక పీహెచ్‌సీలో శనివారం ఆమె అధ్యక్షతన జరిగిన హెచ్‌డీఎస్ కమిటీ సమావేశంలో మాట్లాడారు. హాస్పిటల్‌లో ఆక్సిజన్ సిలిండర్ ఏర్పాటు, పర్నిచర్, విటమిన్-కె, ఇతరత్రా మందుల కొనుగోలు, గేట్లు, కిటికీలకు మెస్‌లు ఏర్పాటు వంటి తదితర వాటికి సంబంధించి 20 అంశాలకు నిధులు ఖర్చు చేయాలని తీర్మానాలు ఆమోదించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీలకు చెత్త రిక్షాలను అందజేశారు.

ఉపాధిహామీ పథకం అమలు తీరు క్షేత్రస్థాయిలో లోపభూయిష్టంగా ఉంది. గ్రామాల్లో చేపడుతున్న ఆయా పనులను క్షేత్రస్థాయి పరిస్థితులను అధికారులు పర్యవేక్షించడం లేదు. నిర్ణీత కాలం సమీపిస్తున్న నేపథ్యంలో కూలీలకు సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవడం లేదు.

ఉపాధి పనులపై తనిఖీ ఏదీ?

కార్యాలయాలకే పరిమితమవుతున్న అధికారులు

న్యూస్‌టుడే, దుత్తలూరు

ఉదయగిరి నియోజకవర్గంలో మొత్తం ఎనిమిది మండలాలుండగా 143 గ్రామ పంచాయతీలున్నాయి. దాదాపుగా అన్నీ పంచాయతీల్లో పనులు జరుగుతున్నాయి. నియోజకవర్గంలో మొత్తం 64,176 జాబ్‌కార్డులుండగా 83,247 మంది కూలీలు నమోదై ఉన్నారు. ప్రతి మండలం నుంచి రోజుకు రెండు వేల మందికి తక్కువ కాకుండా పనులకు వెళుతున్నారు. నిత్యం పని ప్రదేశాలను కాని ఆయా మండలాలకు చెందిన మండల అభివృద్ధి అధికారులు, ద్వామా అధికారులు, ఏపీవోలు, సాంకేతిక సహాయకులు పర్యవేక్షించాలి. కాని ఎక్కడ కూడా తనిఖీలు చేస్తున్న దాఖలాలు లేవు. కార్యాలయాలకే పరిమితం అవుతున్నారు. దీంతో ఉపాధి పనులు ఇష్టారాజ్యంగా జరుగుతున్నాయి. నిధులు పక్కదారి పడుతున్నాయి. కూలీలు చేసిన పనుల్లో నాణ్యత లోపం కూడా కనిపిస్తోంది.

దుత్తలూరులో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

లేని, ఇతర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారి పేర్ల మీద నకిలీ మస్టర్లు వేసి నిధులు స్వాహా చేశారని ఐవీలో జరిగిన బహిరంగ ప్రజావేదికలో వెల్లడైంది. ప్రస్తుతం కూడా అక్రమాలే జరుగుతున్నాయని బహిరంగంగానే విమర్శలు వినిపిస్తున్నాయి.

అక్రమాల పుట్టగా..

గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ పథకం అక్రమాల పుట్టగా మారింది. క్షేత్రసహాయకులు ఇష్టారాజ్యంగా గ్రామాల్లో

పర్యవేక్షణ జరిగేలా చర్యలు

ఉపాధిహామీ పనుల విషయమై పథకంలో భాగమైన అన్ని శాఖల అధికారులు నిత్యం పర్యవేక్షణ చేయాలి. అలాగే ద్వామా సిబ్బందితోపాటు ఆయా మండలాల ఏపీవోలు, సాంకేతిక సహాయకులు పర్యవేక్షించేలా చూస్తాం. ఎక్కడైనా బినామీ మస్టర్లు వేసినట్లు ఫిర్యాదులొస్తే క్షేత్ర సహాయకులపై కఠిన చర్యలు తీసుకుంటాం.

- గంగాభవాని, ద్వామా పీడీ

దుకాణం ధ్వంసంపై ఫిర్యాదు

దగదర్తి: తన దుకాణాన్ని కొందరు ధ్వంసం చేశారంటూ ఓ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఉలవపాళ్లలో జాతీయ రహదారి పక్కనే రఫీ అనే వ్యక్తికి సరకుల దుకాణం ఉంది. దాటా వివాదం నేపథ్యంలో తెదేపా నాయకుడు శీనయ్య, కొండయ్య, మధు, గోపాల్ జేసీబీతో దుకాణాన్ని ధ్వంసం చేశారని రూ.10 లక్షల నష్టం వాటిల్లిందంటూ దగదర్తి ఠాణా పోలీసులకు ఫిర్యాదు చేశారు.

చెత్త సేకరణ రిక్షాలకు మరమ్మతులు

దుత్తలూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో చెత్త సేకరణ కోసం గత తెదేపా ప్రభుత్వ హయాంలో పంచాయతీలకు అందజేసిన రిక్షాలు మరమ్మతులకు గురై మూలకు చేరాయి. ఈ సమస్యపై ఈనెల 19న 'ఈనాడు'లో 'మూలకు చేర్చారు... మరమ్మతులు మరిచారు' అనే శీర్షిక కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన ఈఓపీఆర్‌డీ, డిప్యూటీ ఎంపీడీవో మల్లికార్జున మరమ్మతులకు గురైన రిక్షాలను బాగుచేయిస్తున్నారు.

వందశాతం పన్ను వసూలు చేయాలి

దుత్తలూరు, న్యూస్‌టుడే : పంచాయతీల్లో ఇంటి పన్నులు వంద శాతం పూర్తి చేయాలని ఎంపీడీవో వెంకయ్య తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం వంద శాతం ఇంటి పన్నుల వసూలు చేసిన ఐదు మంది పంచాయతీ కార్యదర్శులను అభినందించి మెమెంటోలు అందజేశారు. మిగిలిన పంచాయతీలు కూడా లక్ష్యం చేరుకోవాలన్నారు.

రాష్ట్రస్థాయిలో విద్యార్థుల రాణింపు

విద్యార్థులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయులు పి.బుజ్జయ్య

సంగం, న్యూస్‌టుడే: సంగంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు షూటింగ్ బాల్ రాష్ట్రస్థాయి పోటీల్లో సబ్‌జూనియర్ విభాగంలో సత్తాచాటారు. ఈనెల 15 నుంచి 17 వరకు పల్నాడు జిల్లా నరసారావుపేటలో జరిగిన పోటీల్లో జిల్లా జట్టు తరఫున పాల్గొన్నారు. బాలుర జట్టు ప్రథమ, బాలికల జట్టు తృతీయస్థానం సాధించాయి. దీంతో సంగం విద్యార్థులు అర్చన, గౌతమ్, సుమంత్, అభయ్ సౌత్‌జోన్ పోటీలకు ఎంపికయ్యారు.

సమస్యల పరిష్కారానికి పోరాటం

సీడీపీవోకు నోటీసు అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

ఉదయగిరి, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారమయ్యే వరకు పోరాటం సాగిస్తామని అంగన్‌వాడీ సిబ్బంది అన్నారు. ఈనెల 23 నుంచి 27వ తేదీ వరకు చేపట్టనున్న రిలే నిరాహార దీక్షలు చేస్తున్న నేపథ్యంలో శనివారం ముందస్తు నోటీసును సీడీపీవో పుణ్యవతికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించటంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. సీఐటీయూ, యూనియన్ నాయకులు షేక్ నాయబ్, ప్రమీల, విజయకుమారి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

మూడు కి.మీ నడక.. విద్యార్థినులకు అవస్థ

వరికుంటపాడు, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి కనియంపాడుకు సుమారు 3 కి.మీలు ఎర్రటి ఎండలో విద్యార్థినులు నడిచిపోతున్న దృశ్యమిది. శనివారం పాఠశాలను మధ్యాహ్నం వరకే నిర్వహించి వదిలివేయడం, బస్సు సౌకర్యం లేకపోవడంతో వారికి నడక తప్పడంలేదు. ప్రతినెల మూడో శనివారం కాంప్లెక్స్ సమావేశం జరుగుతున్న నేపథ్యంలో పాఠశాలలు మధ్యాహ్నం వరకే జరుగుతాయని ఎంఈవో గుత్తి కొండయ్య తెలిపారు.

ఆదమరిస్తే అపాయమే

గాంధీజనసంఘం గ్రామానికి తాగునీటి తరలింపు గొట్టం మరమ్మతుల కోసం నీటి సరఫరా విభాగం అధ్వర్యంలో పదమూడేళ్లపాటు రహదారి లో గోతిని తవ్వారు. అనంతరం దాన్ని పూడ్చడటం విస్మరించడంతో ఈ మార్గంలో రాకపోకలకు ప్రమాదకరంగా ఉంది. వెంటనే పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, సంగం

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

ఉదయగిరి, సంగం, న్యూస్‌టుడే: ఆర్టీసీ డిపో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొనేందుకు ఉద్యోగులు, సిబ్బంది సహకరించాలని డిపో మేనేజర్ రమేష్‌కుమార్ అన్నారు. డిపో ఆవరణలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. పిచ్చి మొక్కలు, చెత్తా చెదారాన్ని తొలగించి శుభ్రం చేయించారు. సంగంలో ఎంపీడీవో షాలెట్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో జాగ్రత్త

కావలి: ఎలక్ట్రానిక్ వ్యర్థాలు సరైన పద్ధతిలో వదలక ఎక్కడబడితే అక్కడ వేస్తే భూకాలుష్యం పెరుగుతుందని కావలి పురపాలక పారిశుద్ధ్యఇన్‌స్పెక్టర్ బషీర్, కావలి ఒకటోపట్టణ, గ్రామీణస్టేషన్ల సీఐలు ఫిరోజ్, రాజేశ్వరరావులు అన్నారు. శనివారం కావలి పట్టణం అళహరివారివీధి నుంచి తుమ్మలపెంట బస్టాండ్‌కు వచ్చే మార్గంలో ప్రత్యేకంగా స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. సేకరించిన ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, పాత టీవీలు, చరవాణులు, కంప్యూటర్లు వంటివి ప్రదర్శించారు.

పాత టీవీలు, చరవాణుల ప్రదర్శన

అడుగుకో గుంత.. వెళ్లాలంటే చింత

మండల కేంద్రమైన దుత్తలూరు కూడలిలో జాతీయ రహదారి తరచూ మరమ్మతులకు గురవుతుండటంతో వాహనచోదకులతోపాటు స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికితోడు చిన్నపాటి చిరుజల్లులు కురిసినా రహదారిపై వెళ్లలేని దుస్థితి నెలకొంది. అలాగే రాత్రి వేళల్లో ఆ దారి వెంట వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోయారు.

- న్యూస్‌టుడే, దుత్తలూరు

కాంగ్రెస్‌పార్టీ తీరు దారుణం

కావలి, న్యూస్‌టుడే: అంతర్జాతీయ ఏఐ సమిట్ వేదికపై కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దౌర్జన్యాలు దారుణమని భాజపా కావలి పట్టణ కమిటీ అధ్యక్షులు మందా కిరణ్ వాపోయారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచదేశాల టెక్ దిగ్గజాలు, పెట్టుబడిదారులు చూస్తుండగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు చొక్కాలు విప్పి చేసిన రచ్చ శోచనీయమన్నారు. ప్రపంచం అంతా భారత్‌ను టెక్ హబ్‌గా గుర్తిస్తూ ఇక్కడకు వస్తుంటే, దేశంలోని ప్రతిపక్షం మాత్రం అప్రజాస్వామికంగా వ్యవహరిస్తుందన్నారు.

ఆర్డీవో ఆకస్మిక తనిఖీ

బాలింతలతో మాట్లాడుతున్న ఆర్డీవో

ఆత్మకూరు,న్యూస్‌టుడే: ఆత్మకూరు జిల్లా వైద్యశాలను ఆర్డీవో పావని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాన్పుల విభాగంలో ఉన్న బాలింతలతో మాట్లాడి వారికి అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఇతర వార్డుల్లో రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం పారిశుద్ధ్య సిబ్బందికి పరిశుభ్రతపై సూచనలు చేశారు.

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

బంగ్లాకూడలిలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ర్యాలీ

వింజమూరు, న్యూస్‌టుడే: మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్ మాలకొండయ్య అన్నారు. బంగ్లా కూడలి నుంచి ప్రధాన రహదారిలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకం ప్లకార్డులు ప్రదర్శించి వాటి అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌కు సహకరించాలి

బిట్రగుంట, న్యూస్‌టుడే: బోగోలు, దగదర్తి మండలాలకు మంజూరైన 34 స్వచ్ఛ రథాలను కావలి ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి శనివారం కొండబిట్రగుంటలో పంపిణీ చేశారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌కు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, తెదేపా మండల అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు, నాగులవరం సింగిల్‌విండో అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కావలి: మాదక ద్రవ్యాలతో సమాజం పతనమవుతోందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. జేవీవీ సైన్స్ వారోత్సవాల్లో భాగంగా రెండో రోజు మత్తు పదార్థాలు- సమాజంపై ప్రభావం, క్లీన్, గ్రీన్ నిర్మాణం తదితర అంశాలపై విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. జేవీవీ పట్టణాధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు సభ్యులు పాల్గొన్నారు.

దివంగత గౌతమ్‌రెడ్డికి ఘన నివాళి


గౌతమ్‌రెడ్డికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఆత్మకూరు, మర్రిపాడు, సంగం, ఉదయగిరి, న్యూస్‌టుడే: మాజీ మంత్రి దివంగత మేకపాటి గౌతమ్ రెడ్డి వర్ధంతిని ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లో శనివారం వైకాపా నాయకులు నిర్వహించారు. ఆత్మకూరు పురపాలక బస్టాండ్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ ఆదిశేషయ్య, నాయకులు అల్లారెడ్డి ఆనందరెడ్డి, కొండా వెంకటేశ్వర్లు, నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. ఆత్మకూరు ఏడోవార్డు కౌన్సిలర్ నౌషాద్‌బేగం ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు విద్యాసామగ్రి అందజేశారు. మర్రిపాడు వైకాపా మండల కన్వీనర్ వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో గౌతమ్‌రెడ్డి వర్ధంతి నిర్వహించారు. సంగం బ్యారేజీ వద్ద గౌతమ్ రెడ్డి విగ్రహానికి వైకాపా మండల సమన్వయకర్త పి.శంకరరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు రఘునాథరెడ్డి,బాలచంద్రారెడ్డి, జహంగీర్, శివకుమార్, చిన కొండయ్య తదితరులు హాజరయ్యారు. ఉదయగిరి వైకాపా కార్యాలయంలో వైకాపా నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు.

మర్రిపాడులో..

దైవ దర్శనానికి వెళ్తూ.. కానరాని లోకాలకు

బస్సు ఢీకొని ఒకరి మృతి.. ముగ్గురికి గాయాలు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: వాడపల్లి వెంకన్నను దర్శించుకోవాలని.. ఏడువారాల స్వామికి మొక్కులు తీర్చుకోవాలని కొండంత భక్తితో వచ్చారు. అంతలో జరిగిన ప్రమాదంలో అసువులుబాశారు. ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఒకరు మృతిచెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఆత్రేయపురం ఎస్సై రాము తెలిపిన వివరాల ప్రకారం.. కావలికి చెందిన చేబ్రోలు **పురుషోత్తం(60)**.. డా.బీఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లిలోని వేంకటేశ్వరస్వామివారి దర్శనం కోసం శనివారం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం వచ్చారు. అక్కడి నుంచి ఆలయానికి ఆటోలో బయలుదేరారు. మార్గమధ్యలో వద్దిపర్రు వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ముందు ఉన్న ఆటోను తప్పించబోయి వీరు వాహనాన్ని రాసుకుంటూ వెళ్లడంతో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని వెంటనే రాజమహేంద్రవరంలోని ప్రైవేటు ఆసుపత్రులకు తరలించారు. పురుషోత్తం చికిత్స పొందుతూ ఆసుపత్రిలోనే మృతిచెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

సంగం, న్యూస్‌టుడే: నెల్లూరు ముంబయి జాతీయరహదారిపై దువ్వూరు శివారులో ఆర్టీసీ బస్సు, ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో కొడవలూరుకు చెందిన వై.హరికృష్ణ గాయపడ్డారు. దువ్వూరు నుంచి గ్రామానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రుడ్ని 108 వాహనం ద్వారా బుచ్చిరెడ్డిపాళెం ప్రభుత్వవైద్యశాలకు తరలించారు.

జాతీయరహదారిపై డ్రమ్ములను ఢీకొని..

సీతారామపురం: జాతీయరహదారికిపై ఉంచిన డ్రమ్ములను ద్విచక్రవాహనం ఢీకొనడంతో ఒకరు తీవ్రగాయాలపాలైన సంఘటన శనివారం రాత్రి పోలంగారిపల్లి కూడలిలో చోటుచేసుకుంది. మార్కాపురం జిల్లా సీఎస్‌పురం మండలం అంబవరం గ్రామానికి చెందిన నాగరాజు ఉదయగిరికి ద్విచక్రవాహనంపై వెళుతున్నారు. పోలంగారిపల్లి కూడలిలో ఉంచిన డ్రమ్ములను ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. స్థానికులు ఉదయగిరికి 108 వాహనంలో తరలించారు.

సోమశిలకు 908 క్యూసెక్కుల వరద

అనంతసాగరం, న్యూస్‌టుడే: సోమశిల జలాశయంలో శనివారానికి ఎగువ ప్రాంతాల నుంచి 908 క్యూసెక్కులు వరద నీరు వస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జలాశయంలో 77.988కి 67.226 టీఎంసీల నీరు నిల్వ ఉండగా 325.144 అడుగుల మేర నీటిమట్టం నమోదైంది. -17, -18 రివర్స్ స్లూయిస్ ద్వారా 50, పవర్ టన్నల్ ద్వారా 1,800, 12వ క్రస్ట్‌గేట్ ద్వారా 1,600 క్యూసెక్కులు డెల్టాకు విడుదల చేస్తున్నారు. నాన్‌డెల్టాలైన కండలేరు వరద కాలువకు 150, దక్షిణ కాలువకు 200, ఉత్తర కాలువకు 700 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. రోజుకు సగటున 262 క్యూసెక్కులు ఆవిరవుతున్నట్లు ప్రాజెక్టు అధికారులు వివరించారు.

ప్రభుత్వాసుపత్రిలో వసతుల కల్పనకు చర్యలు

వైద్యులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని వసతులు కల్పించి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి తెలిపారు. శనివారం ఆసుపత్రిలోని పలు విభాగాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలపై అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం పలువురిపై ఆసుపత్రి డైరెక్టర్ వివాదాస్పదంగా వ్యవహరించడంపై ఆరా తీశారు. అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు.

దారి ఆక్రమించారంటూ ఆందోళన

ఆందోళన చేస్తున్న గిరిజనులు

జలదంకి: పొలాలకు రాకపోకలు సాగించే దారిని సైతం ఆక్రమించి జామాయల్ నాట్లు వేస్తున్నారంటూ రామవరప్పాడు గ్రామానికి చెందిన గిరిజనులు ఆందోళన చేశారు. శనివారం ఆక్రమణలు తొలగించాలంటూ తహసీల్దార్ ఎస్.సీతామహాలక్ష్మికి వినతి పత్రం ఇచ్చారు. ఏళ్ల క్రితం గ్రామానికి చెందిన 20 మంది యానాదులకు ఒక్కొకరికి ప్రభుత్వం 60, 70 సెంట్లు వంతున భూమి పంపిణీ చేసిందన్నారు. సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిలో గుండా దారి ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఇటీవల గ్రామానికి చెందిన మారినేని వెంకటేశ్వర్లు దారిని ఆక్రమించి జామాయల్ చెట్లు నాటడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ.15,038
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ.1,20,304
వెండి గ్రాము :	రూ.279.00

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	137
లేయర్	90
బ్రాయిలర్స్	244
బ్రాయిలర్ స్కిన్‌లెస్	270
లేయర్ మాంసం	153

సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి

సమావేశంలో అళహరి సుధాకర్ తదితరులు

కావలి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి పరిపాలనకు తమ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఓ వెన్నెముకలా నిలుస్తున్నారని జనసేన కావలి నియోజకవర్గ బాధ్యుడు అళహరి సుధాకర్ అన్నారు. శనివారం కావలిలోని పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈనెల 28వ తేదీ నుంచి ప్రారంభించనున్న పార్టీ సభ్యత్వాల నమోదు ప్రక్రియను అందరూ విజయవంతం చేయాలని సూచించారు.

బాలికలు సృజనశీలురు..

కాగితాలతో కళాకృతులు

న్యూస్‌టుడే, సంగం

బాలికలు తయారుచేసినవి

బాలికల్లో సృజనాత్మకతను పెంచేందుకు సంగంలోని డా.బీ.ఆర్.అంబేడ్కర్ గురుకులంలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. కాగితంతో కళాకృతులు సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ప్రతి సోమవారం సాయంత్రం విద్యార్థులకు ఫైన్‌ఆర్ట్స్ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నారు. రంగుల కాగితాలు, విద్యార్థినులు తరగతి గదిలో వినియోగించే చార్ట్‌లు, ప్లాస్టిక్, గాజు సీసాలతో కళాకృతులు తయారు చేయడంలో మెలకువలు నేర్పిస్తున్నారు. తొలుత విద్యార్థుల ఊహలకు అనుగుణంగా శిక్షకులు వారితో చేయిస్తారు. ఆ తర్వాత వాటిని మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు అవసరమైన సూచనలు తెలియజేస్తుండటంతో బాలికలు తమ ప్రావీణ్యం చూపుతున్నారు.

పలు రకాలుగా..

కాగితాలతో గ్రీటింగ్‌లు, పుష్పగుచ్ఛాలు, ఫ్లవర్‌వాజ్‌లు, గోడలను సుందరంగా మార్చే అలంకార సామగ్రిని తయారు చేస్తున్నారు. వివిధ సందర్భాల్లో ఉపాధ్యాయులు, పాఠశాలలకు వచ్చే అతిథులకు శుభాకాంక్షలు తెలిపేందుకు అవసరమైన గ్రీటింగు కార్డులు, పుష్పగుచ్ఛాలను తయారుచేసి బహుకరిస్తుండటం విశేషం.

ఓర్పు, నేర్పు అలవరుతుంది: ఎం.మేఘన వెంకటసాయి

మాది మాచర్లవారిపాళెం. ప్రస్తుతం పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నా. శిక్షకులు ఇచ్చిన సూచనలతో కాగితాలను పుష్పాలుగా సుందరంగా తీర్చిదిద్దుతున్నా. ఈ విధంగా చేస్తుంటే చాలా సృజనాత్మకమైన ఆలోచనలు వస్తున్నాయి. మానసిక ప్రశాంతత కలుగుతోంది. ఓపిక, నేర్పు అలవరుతుంది.

బృంద స్ఫూర్తితో: యు.కౌసల్య

సంగం మండలం ఉడ్‌హవుస్‌పేట మాది. ఎనిమిదోతరగతి చదువుతున్నా. వివిధ రకాల చార్టులు, కాగితాలతో గోడలకు అలంకారం సామగ్రి చేయడం అంటే ఎంతో ఇష్టం. ఉపాధ్యాయులు, తోటి విద్యార్థినుల సలహాలు, సూచనలు తీసుకుంటున్నా. తద్వారా బృంద స్ఫూర్తి అలవరుతుంది.



ఏకాగ్రతతో: ఏ.భవ్యశ్రీ

మాది కోవూరు మండలం లేగుంటపాడు. ప్రస్తుతం ఏడోతరగతి చదువుతున్నా. రంగుల కాగితాలు, అట్టలనుపయోగించి వివిధ రకాల వర్ణాలతో గ్రీటింగు కార్డులు తయారు చేయడమంటే ఎంతో ఇష్టం. తెలిపారు. కాగితాలను వేగంగా పలు రూపాల్లో కత్తిరిస్తూ కార్డులు రూపొందిస్తున్నా. సృజనను జోడించే ఇలాంటివి తయారు చేసే క్రమంలో ఏకాగ్రత సాధిస్తున్నా. విద్య నభ్యసించే క్రమంలో బాగా ఉపయోగపడుతుంది.

జామాయిల్ తోట నరికిన వారిపై చర్యలు తీసుకోండి

మర్రిపాడు, న్యూస్‌టుడే: నాగినేనిగుంటలో సర్వే నం.288-1బిలో మూడు ఎకరాలకు ప్రభుత్వం పట్టా మంజూరు చేసిందని, దాంట్లో జామాయిల్ సాగు చేసుకుంటుంటే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అక్రమంగా తోటను నరికి వేశారని, బాధితులపై చర్యలు తీసుకోవాలని కామేపల్లి రామయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొన్ని రోజులుగా పొలం మీదకు రాకుండా భయభ్రాంత్రులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. ఈ విషయమై ఇన్‌ఛార్జి తహసీల్దారు అనిల్‌కుమార్‌ను వివరణ కోరగా భూమికి సంబంధించి పట్టా సబ్ డివిజన్ చేయలేదని, ఎవరూ సాగుచేయడానికి వీల్లేదని గతంలో హెచ్చరిక బోర్డు కూడా ఏర్పాటు చేశామన్నారు. బోర్డు పీకేసి జామాయిల్ మొక్కలు నాటడంతో ఇరువురి మధ్య వివాదం నెలకొందన్నారు.

నరికిన జామాయిల్ తోట

(c) eenadu

గూడూరు

•గూడూరు •కోవూరు •సర్వేపల్లి

వైభవంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ

ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: మండల కేంద్రం ఇందుకూరుపేటలో వెలసిన ఇందుకూరమ్మ అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం శనివారం వైభవంగా జరిగింది. గ్రామ దేవతకు నిర్వహించిన కుంభాభిషేకంలో కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక క్లస్టర్ ఆసుపత్రిలో జరిగిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజలకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, వీరేంద్ర నాయుడు, పీఎల్ రావు తదితరులు పాల్గొన్నారు.

బుచ్చిరెడ్డిపాళెం : బుచ్చిరెడ్డిపాళెం పట్టణ పరిధిలోని శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం చక్రస్నానం నిర్వహించారు. వివిధ ప్రాంతాల భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని తిలకించారు.

కసుమూరు దర్గా వద్ద భోజనం వేళల మార్పు

వెంకటాచలం, న్యూస్‌టుడే: రంజాన్ మాసం సందర్భంగా వెంకటాచలం మండలం కసుమూరు మస్తాన్‌వలీ దర్గా వద్ద భక్తుల కోసం నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనంలో మార్పు చేసినట్లు దర్గా ఈవో షరీఫ్ శనివారం తెలిపారు. రంజాన్ సందర్భంగా భక్తులు, యాత్రికుల ఉపవాసం దృష్ట్యా ఆదివారం నుంచి భక్తుల సౌకర్యార్థం సాయంత్రం సమయంలో భోజనం పెడతామన్నారు. రంజాన్ మాసం ముగిసే వరకు ఈవిధానం కొనసాగిస్తామని, భక్తులు గమనించాలని ఆయన పేర్కొన్నారు.

వైద్యసేవల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు

ఆసుపత్రిలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: పేదలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని, ఆసుపత్రిలో పరిసరాలు శుభ్రంగా ఉంచేలా కృషి చేయాలని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ తెలిపారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా గూడూరు ప్రాంతీయ వైద్యశాలను పరిశీలించి, పారిశుద్ధ్యం, రోగులకు అందుతున్న సేవలపై శనివారం రోగులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో తెదేపా ప్రభుత్వంలో ఆసుపత్రిలో డయాలసిస్, సిటీస్కాన్ ఏర్పాటు చేశామని, ఇప్పుడు ఎంఆర్ఐ స్కాన్, మౌలిక వసతులు కల్పించేలా కృషి చేస్తున్నామని చెప్పారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా, ఆర్ఎంవో డాక్టర్ ప్రసూన్న, నాయకులు పులిమి శ్రీనివాసులు, కొండూరు వెంకటేశ్వర్లురాజు తదితరులు పాల్గొన్నారు.

పనబాక కృష్ణయ్య పరామర్శ

గూడూరు పట్టణం : గూడూరు పట్టణానికి చెందిన పాత్రికేయులు ఉడతా శరత్, శశియాదవ్‌ల సోదరుడు చెంచలరావు మృతి చెందడంతో కుటుంబ సభ్యులను తెదేపా సీనియర్ నాయకులు పనబాక కృష్ణయ్య శనివారం పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని చెప్పారు. తిరుపతి పార్లమెంట్ జిల్లా తెదేపా అధ్యక్షురాలు పనబాక లక్ష్మీ ఫోన్ ద్వారా పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

అక్రమాలు దండి... అధికారులకు పట్టదండి..!

'ఉపాధి' నిధులు కాజేసినా కొరవడిన చర్యలు

న్యూస్‌టుడే, సైదాపురం

మర్లపూడి గ్రామసభలో పాల్గొన్న అధికారులు

పేదలకు పనులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధిహామీ పథకం అక్రమార్కులకు కాసులు కురిపిస్తోంది.. ప్రతి మండలంలో కోట్ల రూపాయలతో ఉపాధి హామీ పనులు చేస్తున్నారు.. పనులు చేయకుండా.. కూలీలతో పనిచేయించకుండా దొంగ మస్టర్లు వేసి నిధులు కాజేస్తున్నారు. గూడూరు, సర్వేపల్లి, కోవూరు, వెంకటగిరి నియోజకవర్గాల పరిధిలో జరిగిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీ వేదికలు జరిగాయి. పలు చోట్ల అక్రమాలు రూ.కోట్లలో ఉంటే జరిమానా, రికవరీ వేలల్లో ఉంటోంది. క్షేత్ర, సాంకేతిక, మండల స్థాయి అధికారుల ఖాతాలకు దర్జాగా మళ్లించుకుంటున్నారు. ● 2025-26 సంవత్సరంలో సైదాపురంలో రూ.9.77 కోట్ల రూపాయలతో వివిధ రకాల పనులు చేపట్టారు. గ్రామాల్లో నీటినిల్వల కోసం సేద్యపు కుంటల నిర్మాణం, ఉద్యాన పంటలు, వాగులు, చెరువుల్లో పనులకు సంబంధించి దాదాపు రూ.6.92 కోట్ల రూపాయలతో 962 పనులు చేసినట్లు దస్త్రాల్లో నమోదు చేశారు. పంచాయతీ రాజ్ విభాగం ద్వారా రోడ్ల నిర్మాణాలకు రూ.2.39 కోట్లతో 62 పనులు చేశామని, రూ.45 లక్షల రూపాయలతో అటవీ ప్రాంతాల్లో చెట్లు నాటామని లెక్కల్లో చూపారు. క్షేత్రస్థాయిలో అవి ఎక్కడ చేశారో అన్నది అధికారులకే తెలియాలి. పది రోజులు గ్రామసభలు నిర్వహించారు. మస్టర్ల మాయాజాలం, చేసిన పనులే మళ్లీ నమోదు చేయడం, కూలీలు పనులకు వెళ్లకుండానే నిధులు పక్కదారి పట్టించారని పలువురు అభ్యంతరాలు తెలిపారు. ఇటీవల వెంకటాచలం, చిల్లకూరు, కోవూరు, విడవలూరు, తోటపల్లిగూడూరులో జరిగిన పనుల తీరుపై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.

● సైదాపురం మండలంలో 2023-24 సంవత్సరంలో జరిగిన పనుల్లో రూ.59 లక్షలు పక్కదారి పట్టాయని అధికారులు గుర్తించారు. చీకవోలు పంచాయతీలో రూ.14 లక్షలు, రాగనరామాపురం పంచాయతీలో రూ.పది లక్షలు కాజేశారని గుర్తించారు. వాటికి సంబంధించి బాధ్యుల నుంచి రికవరీ చేయడంలో అధికారులు నత్తతో పోటీపడుతున్నారు. రాపూరు, కలువాయి మండలాల్లో భారీస్థాయిలో వెలుగులోకి వచ్చినా చర్యలు నామమాత్రంగా ఉన్నాయి.

● ఏపీడీ గాయత్రీదేవి మాట్లాడుతూ... సైదాపురం, రాపూరు మండలాల్లో గత రెండేళ్లలో జరిగిన ఉపాధి హామీ పనులు సామాజిక తనిఖీల్లో వెలుగులోకి వచ్చిన అంశాలపై విచారణలు జరుగుతున్నాయన్నారు. సైదాపురం మండలంలో ఈ ఏడాది జరిగిన పనులపై ప్రజావేదికలో గుర్తించి బాధ్యులపై చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

బయోమెట్రిక్ బేఖాతరు.. సమయపాలన పాటించేదెవరు..!

న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

గత వైకాపా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ నేటికీ గాడిన పడలేదు. కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ఎక్కడ పనిచేస్తున్నారు.. సమయానికి విధులకు హాజరవుతున్నారా..? లేదా..? అనేది ప్రశ్నార్థకంగా మారింది. కొంత మంది వ్యవహారశైలితో సేవలందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అందుతున్నాయి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణలో సైతం 20 శాతం మంది పైగా సిబ్బంది పనితీరుపై వ్యతిరేకత వెలుగు చూసింది.

హాజరు నమోదులో జాప్యం

కోవూరు, గూడూరు, సర్వేపల్లి, వెంకటగిరి నియోజకవర్గాల్లో 297 గ్రామ సచివాలయాలున్నాయి. వీటి పరిధిలో రెండు వేలకు పైగా సిబ్బంది పనిచేస్తున్నారు. కొందరు సర్వేలను సాకుగా చూపి బయోమెట్రిక్ వేయడం లేదు. దీనిని గుర్తించిన ఉన్నతాధికారులు పలువురికి మెమోలు సైతం జారీ చేశారు. అయినప్పటికీ సిబ్బంది పనితీరులో మార్పు రావడం లేదు.

అధికారుల పర్యవేక్షణ లోపం..

స్వర్ణ గ్రామ సచివాలయాల్లో పనిచేసే సిబ్బంది ఉదయం 11 లోపు, సాయంత్రం 5 తర్వాత బయోమెట్రిక్ హాజరు సరిగా వేయాలి. లేకపోతే ఆ రోజు విధులకు హాజరు కానట్లు భావించాలి. జిల్లా స్థాయి పీజీఆర్ఎస్, మండల స్థాయి స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేసేవారి ఏకీకృత సర్వీస్ ఉత్తర్వు, రిజిస్టర్ల ఫలితాల్లో నిమగ్నమవుతున్నారు. స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది ఎక్కడైతే అక్కడే బయోమెట్రిక్ వేయాలని అధికారులు గతంలో ఆదేశించారు.

● ఎంపీడీవో నరసింహారావు మాట్లాడుతూ.. సచివాలయ సిబ్బంది ప్రభుత్వం ప్రవేశపెట్టిన బయోమెట్రిక్ హాజరును ప్రతి రోజూ నమోదు చేసేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యం వహించే ఉద్యోగులపై చర్యలు తప్పవని పేర్కొన్నారు.

రూ.12 కోట్లతో జల్‌జీవన్ పనులు

మనుబోలు, న్యూస్‌టుడే: మండలంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి వసతి కల్పించేందుకు జల్‌జీవన్ మిషన్ ద్వారా సుమారు రూ.12 కోట్లతో ట్యాంకులను నిర్మిస్తున్నామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కుసునాయక్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ వజ్రమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు పొన్నూరు రామకృష్ణయ్య మాట్లాడుతూ గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాలు చేపట్టకుండా గిరిజనులను మోసం చేసిన గుత్తేదారులపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పలు శాఖల అధికారులు వివిధ అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో జలజాక్షి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

కోనలో తిరుచ్చి ఉత్సవం

కల్యాణానికి హాజరైన భక్తులు

రాపూరు : మండల పరిధిలోని పెంచలకోనలో శనివారం స్వామివారికి తిరుచ్చి ఉత్సవం ఘనంగా జరిగింది. చెంచులక్ష్మి ఆదిలక్ష్మి సమేత పెంచలస్వామి కల్యాణంతో పాటు రాత్రి సహస్రదీపాలంకార సేవను భక్తుల గోవిందనామస్మరణ మధ్య నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లను ఆలయ అధికారులు పర్యవేక్షించారు.

గొలగమూడిలో యానాదుల సమారాధన

వెంకటాచలం : మండలంలోని గొలగమూడిలో 'వెంకయ్యస్వామి యానాదుల సమారాధన' కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఉదయం స్వామి వారి ముడుపుల చెల్లింపుల కార్యక్రమాలు చేపట్టగా... రాత్రి నిర్వహించిన శ్రీనివాసుని కల్యాణం కనుల విందుగా నిర్వహించారు. కార్యక్రమానికి నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితోపాటు, పలువురు అధికారులు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి గిరిజనులు హాజరయ్యారు. రాత్రి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు

రాపూరు, న్యూస్‌టుడే: రాపూరు ఆర్టీసీ ప్రాంగణంలో ఉన్న స్థలాలను 15 ఏళ్ల సరిపడ లీజు పద్ధతిన వ్యాపారులకు కేటాయిస్తామని ఆర్ఎం షమీమ్ అన్నారు. శనివారం ఆమె రాపూరు డిపోలోని విభాగాలను పరిశీలించారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డీఎంను ఆదేశించారు.

పరిహారం ఇవ్వకుండా అన్యాయం

రాపూరు, న్యూస్‌టుడే: పరిహారం చెల్లించడంలో తమకు అన్యాయం జరిగిందని గుండవోలుకు చెందిన కండలేరు ముంపువాసులు ఒక ప్రకటనలో తెలిపారు. సీజేఎఫ్ఎస్ భూములున్నాయని, ఇటీవల కొందరికి మాత్రమే ఇచ్చారని, దీనిపై కలెక్టర్‌ను కలిసి వివరించామని బాధితులు పేర్కొన్నారు.

పరిసరాల శుభ్రత పాటిద్దాం

బుచ్చి: పరిసరాల శుభ్రత పాటిద్దామని ఛైర్‌పర్సన్ సుప్రజ తెలిపారు. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్రతో అభివృద్ధి జరుగుతుందని బుచ్చిలో శనివారం ర్యాలీ జరిగింది. ఆమె మాట్లాడుతూ పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తడిచెత్త, పొడిచెత్తను విడివిడిగా వేయాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) గూడూరు: 85002 02046
కోవూరు :79950 67034, సర్వేపల్లి :80085 73980

సమస్య: పొదలకూరు మండల పరిధిలోని అంకుపల్లి సమీపంలో మలుపుల వద్ద రహదారి ప్రమాదకరంగా మారింది. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి. ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. - చంద్రయ్య, స్థానికుడు

సమాధానం : హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తాం. - సుధాకర్, పీఆర్, ఏఈ

? పొదలకూరు రూరల్ పరిధిలోని అయ్యగారిపాలెం - అమ్మవారిపాలెం మధ్య మలుపుల వద్ద సూచికలు లేక ప్రమాదాలు జరుగుతున్నాయి. - పెంచలకృష్ణ, స్థానికుడు

✓ సమస్య పరిశీలించి సిబ్బందితో ఏర్పాటు చేస్తాం. - శ్రీనివాసులు, ర.భ ఏఈ

? కోట చల్లకాలువ వంతెనకు ఇరువైపులా లైటింగ్ లేక రాత్రి సమయాల్లో అంధకారంగా ఉండడంతో రద్దీగా వెళుతున్న వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. - సురేంద్రబాబు, వాహనచోదకుడు

✓ సమస్య పరిశీలించి పరిష్కరిస్తాం. - రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి

? తోటపల్లిగూడూరు మండలం మండపం పంచాయతీ చంద్రశేఖరపురం రోడ్డు అధ్వానంగా ఉంది. రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రోడ్డు మరమ్మతులకు చర్యలు తీసుకోవాలి - హరికృష్ణ, స్థానికుడు

✓ సమస్య పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - రమేష్, పీఆర్ ఏఈ

? తోటపల్లిగూడూరు మండలం తోటపల్లి పంచాయతీలో మురుగు కాలువలు అధ్వానంగా ఉన్నాయి. దీంతో దోమలు వ్యాపిస్తున్నాయి. పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి. - కృష్ణయ్య

✓ పరిశీలించి కాలువలు శుభ్రం చేయిస్తాం. - నరసయ్య, డిప్యూటీ ఎంపీడీవో

? గూడూరు పురపాలక పరిధిలోని ఇందిరా నగర్ ప్రాంతంలో మురుగు కాలువ పూడిపోవడంతో మురుగునీరు నిల్వ చేరింది. ప్రజలు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. పురపాలక అధికారులు స్పందించి, సిబ్బంది ద్వారా డ్రైనేజీ కాలువలను శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలి. - కుమార్, గూడూరు

✓ సిబ్బందితో మురుగు కాలువలు శుభ్రం చేస్తాం.-వెంకటేశ్వర్లు, పురపాలక కమిషనర్

? బుచ్చిలోని ఎనిమిదో వార్డులో పలు వీధిదీపాలు సక్రమంగా వెలగడం లేదు. - రాజేష్

✓ మరమ్మతులు చేసి వెలిగేలా చూస్తాం. - బాలకృష్ణ, పురపాలక కమిషనర్

ప్రభుత్వ స్థలం ఆక్రమించారని ఆందోళన

కోవూరు, న్యూస్‌టుడే: కోవూరు మండలం గుమ్మళ్లదిబ్బలో సుమారు వంద అంకణాల ప్రభుత్వ స్థలం కొందరు ఆక్రమించారంటూ స్థానికులు శనివారం విలేకరుల సమావేశంలో వాపోయారు. ఆక్రమణపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. వెంటనే అధికారులు స్పందించి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, చిన్న పిల్లలు ఆడుకునేలా పార్కు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

వేసవి సమీపిస్తున్నా పట్టదా..!

గూడూరు మండలం కుందకూరులో ఏర్పాటు చేసిన బోరు కొన్ని నెలల క్రితం మరమ్మతులకు గురైనా అధికారులు పట్టించుకోవడం లేదు. వచ్చే వేసవికాలంలో పైపులైన్ ద్వారా నీరు రాకుంటే బోరు ఉపయోగపడుతుందని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు స్పందించి బోరు మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు.- న్యూస్‌టుడే, గూడూరు పట్టణం

రక్షణ గోడ ధ్వంసం.. ప్రమాదాలకు ఆస్కారం

ముంబయి జాతీయ రహదారిపై సాలుచింతల సమీపంలో కోవూరు కెళ్లే మార్గంలో వేగూరు కాలువపై వంతెన ప్రమాదకరంగా ఉంది. ఒక వైపు రక్షణ గోడ ధ్వంసమవడంతో వాహనదారులు అదుపుతప్పి పడిపోతున్నారు. నిత్యం ఈ మార్గంలో అధికారులు, ప్రజాప్రతినిధులు వెళుతున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రక్షణ గోడను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.- న్యూస్‌టుడే, కోవూరు

కూలేందుకు సిద్ధం

దుగ్గుంటలో మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం శిథిలావస్థకు చేరింది. భవనం లోపలి భాగం మొత్తం పెచ్చులూడి పడుతుండటంతో ఎప్పుడు కూలుతుందోనని చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. భవనానికి ప్రహరీ లేకపోవడంతో కుక్కలు, కోతులు సంచరిస్తుండటంతో భయాందోళనకు గురవుతున్నారు. కూటమి ప్రభుత్వం స్పందించి నూతన భవనాన్ని నిర్మించాలని విన్నవిస్తున్నారు.- న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

వైకుంఠధామం దుస్థితి

కోవూరు మండల పరిధిలోని వైకుంఠధాములు పిచ్చిమొక్కలు పెరిగి అధ్వానంగా ఉన్నాయి. మోడేగుంట పంచాయతీ అరుంధతీవాడ శ్మశాన వాటిక చుట్టూ పరిసరాలు అధ్వానంగా ఉన్నాయి. గ్రామంలో ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలు నిర్వహించాలంటే ఇబ్బందిగా ఉందని కనీసం దారి మార్గం కూడా సరిగా లేదని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి శుభ్రం చేయాలని విన్నవిస్తున్నారు.- న్యూస్‌టుడే, కోవూరు

కనికరించండి.. రోడ్డు వేయండి

విడవలూరు మండలం ముదివర్తిలో రహదారిపై దుమ్ము కళ్లలో పడుతోందని వాహనదారులు వాపోతున్నారు. ఇనమడుగు నుంచి ముదివర్తి, ఊటుకూరు రోడ్డు వరకు ఆరు నెలల కితం గుత్తేదారు మరమ్మతులు చేసేందుకు గులక రాళ్లు పరచి వదిలేశారు. ఇంతవరకు పనులు చేయలేదు. కనీసం నీళ్లు చల్లడం లేదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పరిశీలించి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.- న్యూస్‌టుడే, విడవలూరు

ఆదూరుపల్లి హత్య కేసులో నిందితుల అరెస్ట

మృతదేహాన్ని బండరాళ్లతో కట్టి వాగులో పడేసిన హంతకులు

సైదాపురం, న్యూస్‌టుడే: ఆదూరుపల్లి సమీపంలోని తోటల్లో ఈనెల 18న అనుమానాస్పద మృతిగా గుర్తించిన పోలీసులు కేసు నమోదు చేసి విచారించగా హత్యగా నిర్ధారించి నిందితులను అరెస్టు చేశామని రాపూరు సీఐ సత్యనారాయణ తెలిపారు. సైదాపురం పోలీసుస్టేషన్‌లో శనివారం కేసు వివరాలను వెల్లడించారు.. ఆయన తెలిపిన వివరాల మేరకు.. నాయుడుపేట సమీపంలో యాకసిరికి చెందిన సుబ్రహ్మణ్యంకు గిద్దలూరుకు చెందిన లక్ష్మమ్మతో రెండేళ్ల క్రితం వివాహమైంది. స్థానికంగా సవక తోటల్లో కాపలాదారుగా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో సుబ్రహ్మణ్యం భార్యతో మిట్టాత్మకూరుకు చెదిన మస్తానయ్య సన్నిహితంగా ఉంటోంది. ఈనెల 8న అనుమానంతో భర్త, మస్తానయ్యను ప్రశ్నించగా మధ్య వివాదం జరిగింది. ఒక్కసారిగా కర్రతో బలంగా కొట్టగా సుబ్రహ్మణ్యం అక్కడికక్కడే మృతిచెందారు. జరిగిన విషయాన్ని తోట లీజు యజమాని శ్రీనివాసులుకు చెప్పారు. వారంతా అక్కడికి చేరుకొని 9న మృతదేహాన్ని భార్య లక్ష్మమ్మ, మిట్టాత్మకూరు మస్తానయ్య, బాణాల మస్తానయ్య, శ్రీనివాసులు నలుగురు కలిసి బండ రాళ్లు కట్టి వాగులో పడేశారు. గిద్దలూరులో ఉంటున్న మృతుడి సోదరి మౌనిక ఈనెల 18న సుబ్రహ్మణ్యం ఇంటికి రాగా భార్య పొంతనలేని సమాధానం చెప్పడంతో సమీపంలోని తోటల్లో గాలించింది. దుర్వాసన వస్తుండడంతో పోలీసులను ఆశ్రయించింది. ఘటనా స్థలానికి చేరుకున్న సీఐ, ఎస్సై వాగులో ఉన్న మృతదేహాన్ని గుర్తించి బయటకు తీశారు. భార్యతో పాటు అక్కడ ఉంటున్న వారిని పోలీసులు తమదైన శైలిలో విచారించగా తామే హత్య చేసినట్లు అంగీకరించడంతో అరెస్టు చేసినట్లు తెలిపారు. సమావేశంలో ఎస్సై కాంతికుమార్, పోలీసులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలు వినియోగిస్తే కఠిన చర్యలు

కోట, న్యూస్‌టుడే: మాదకద్రవ్యాలు వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని దుగరాజపట్నం మెరైన్ సీఐ వెంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు. కోటలోని ప్రగతి కళాశాలలో శనివారం మాదకద్రవ్యాల వినియోగం నివారణకుగాను అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అవగాహనతో గ్రామీణ ప్రాంతాల్లో వాటి బారిన పడకుండా చూడాల్సిన కీలక బాధ్యత ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్సై శివ సౌమ్య, కిషోర్, అధ్యాపకులు, విద్యార్థులు, మెరైన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెరువులో పడి యువకుడి దుర్మరణం

ముత్తుకూరు, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతిచెందిన ఘటన మండల పరిధిలోని వల్లూరులో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు టీపీ గూడూరు మండలం సౌత్ ఆములూరు గ్రామానికి చెందిన ఉప్పు మస్తాన్(30), వల్లూరుకు చెందిన ఒక వ్యక్తి వద్ద బాతులను మేపే పనిలో చేరాడు. మద్యం తాగిన మస్తాన్ చెరువులో ఉన్న బాతులను బయటకు తోలేందుకు నీటిలోకి దిగగా.. ప్రమాదవశాత్తు అదుపుతప్పి నీటిలో మునిగి మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలి

వెంకటేశ్వరస్వామి ఆలయంలో టెంకాయలు కొడుతున్న తెదేపా నాయకులు

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: శాసన మండలిలో వైకాపా సభ్యులు వెంకటేశ్వరస్వామి చిత్రపటంతో వ్యవహరించిన తీరును దేవుడు కూడా క్షమించడని తెదేపా రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర అన్నారు. మండలంలోని కోవెరపాలెం వెంకటేశ్వరస్వామి ఆలయంలో తెదేపా ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి టెంకాయలు కొట్టి నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ శాసనమండలిలో వైకాపా సభ్యులు క్షమించరాని తప్పు చేశారని పేర్కొన్నారు. హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నెయ్యి కల్తీ వ్యవహారాన్ని పక్కదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. తెదేపా మండల అధ్యక్షులు కొణతం రఘుబాబు, జితేంద్ర, బాబునాయుడు, కృష్ణ, సుధీర్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వసతుల కల్పనకు కృషి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని ఎంపీడీవో మధుసూదన్‌రావు తెలిపారు. గూడూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తాగునీరు, పారిశుద్ధ్యం, మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని చెప్పారు. వేసవికాలం దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవో మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛ రథం ప్రారంభం

కలువాయి, న్యూస్‌టుడే: కలువాయిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం ఎంపీడీవో శైలజా ఆధ్వర్యంలో స్వచ్ఛరథం ప్రారంభించారు. ఎంపీడీవో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెదేపా నాయకులు రఘురామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ. 15,038
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 1,20,304
వెండి గ్రాము :	రూ. 279.00

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	137
లేయర్	90
బ్రాయిలర్స్	244
బ్రాయిలర్ స్కిన్‌లెస్	270
లేయర్ మాంసం	153

వివాహితపై అత్యాచారయత్నం

విడవలూరు, న్యూస్‌టుడే: వివాహితపై యువకుడు అత్యాచారయత్నానికి పాల్పడిన ఘటన విడవలూరు మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు పార్లపల్లికి చెందిన కైతపల్లి అనీల్ అనే యువకుడు సెంట్రింగ్ పనులు చేస్తున్నారు. శుక్రవారం వివాహిత ఇంట్లో ఎవరూ లేని సమయంలో గమనించి ఇంట్లోకి చొరబడి చేయిపట్టుకొని అత్యాచారయత్నానికి పాల్పడగా కేకలు వేసింది. బంధువులు అక్కడికి చేరుకోవడంతో యువకుడు పరారయ్యాడు. దీనిపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా శనివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

చిల్లకూరు, న్యూస్‌టుడే : మండలంలోని ఉడతావారిపాలెం గ్రామానికి చెందిన అంజమ్మ(70) అనే వృద్ధురాలు నెల్లూరులోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఆమె మానసిక పరిస్థితి సరిగా లేకపోవడంతో శుక్రవారం ఇంట్లో ఉన్న గడ్డి నివారణ మందును తాగి అస్వస్థతకు గురయ్యారు. కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించగా అక్కడ మృతి చెందారు.

పన్ను బకాయిల భారం.. ప్రగతికి విఘాతం..!

జిల్లాలో చివరి స్థానంలో పొదలకూరు

న్యూస్‌టుడే, పొదలకూరు

పన్ను చెల్లించమని రోజా పువ్వుతో కలిపి డిమాండు నోటీసు ఇస్తున్న అధికారులు

ఈ ఏడాది పన్నులు సకాలంలో శతశాతం వసూలు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు.. అందరూ ఆన్‌లైన్‌లో చెల్లించేలా ప్రజలకు చైతన్యవంతం చేయాలని ఆదేశించినా క్షేత్రస్థాయిలో భిన్న పరిస్థితులు నెలకొన్నాయి. పేరుకుపోయిన బకాయిల్లో పొదలకూరు మండలం జిల్లాలో చివరి స్థానంలో నిలిచిందని డీఎల్‌పీవో ప్రకటించారు.. సిబ్బంది సకాలంలో వసూలు చేయకపోవడమే కారణమని అధికారులు గుర్తించారు. ● పొదలకూరు మేజరు పంచాయతీలోనే అధికంగా బకాయిలున్నాయి. మిగతా గ్రామాలైన తాటిపర్తి రూ.4,42 లక్షలు, విరువూరు రూ.2,84, మహ్మదాపురం రూ.2.59, మరుపూరు రూ.1.46, చెన్నారెడ్డిపల్లి రూ.1.12, ఇనుకుర్తి రూ.1.89, బిరదవోలు రూ.2.26, మొగుళ్లూరు రూ.1.21 లక్షల బకాయిలున్నాయి. స్వామిత్వ సర్వేలో మరికొన్ని కొత్త గృహాలు నమోదు చేస్తే ఆదాయం పెరిగే అవకాశముంది. 2010 నుంచి సుమారు రూ.1.60 కోట్ల వరకు బకాయిలున్నాయి. మేజరు పంచాయతీల్లో రెగ్యులర్ కార్యదర్శులు లేకపోవడంతో వసూళ్లలో జాప్యం జరిగిందని అధికారులు చెబుతున్నారు. ఈవోపీఆర్డీని నియమించినా ఆయన దీర్ఘకాలిక సెలవులో వెళ్లారు. పంచాయతీరాజ్ కమిషనర్ నిర్వహిస్తున్న సమీక్షా సమావేశంలో పొదలకూరును ప్రస్తావించడంతో డీఎల్‌పీవో రమణయ్య శుక్రవారం స్వయంగా ఇంటిపన్ను వసూళ్లను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. తమ సిబ్బంది ఇంటి పన్ను కోసం వచ్చినప్పుడు ఇబ్బంది పెట్టకుండా చెల్లించాలని సూచించారు.

మండలం : పొదలకూరు	
పంచాయతీలు:30	అసెస్‌మెంట్స్:15456
ఈ ఏడాది పన్ను డిమాండ్:	2.32 కోట్లు
వసూలు చేసింది :	రూ.58 లక్షలు
పాత బకాయిలు :	రూ.1.73 కోట్లు

మేజరు పంచాయతీ : పొదలకూరు	
వార్డులు :18	అసెస్‌మెంట్స్:3140
పన్ను డిమాండ్ :	రూ.47 లక్షలు
వసూలు చేసింది :	రూ.25 లక్షలు
పాత బకాయిలు :	రూ.1.67 కోట్లు

● ఈవోపీఆర్డీ యశ్వంత్ సింగ్ మాట్లాడుతూ... బకాయిలు మార్చి నాటికి శతశాతం వసూలు చేస్తామన్నారు. అందుకు సంబంధించి పంచాయతీలోని సచివాలయ సిబ్బంది సహకారంతో ఇప్పటికే అందరికి డిమాండు నోటీసులిచ్చామన్నారు. భారీగా బకాయిలున్న వారిపై చర్యలు తప్పవని పేర్కొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుకు సహకరించాలి

ముత్తుకూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అదాని ఫౌండేషన్ సీఎస్సార్ బృంద సభ్యులు కోరారు. ముత్తుకూరు పంచాయతీ చలివేంద్రం గ్రామంలో శనివారం పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో పోర్టు ప్రతినిధులతో పాటు, స్థానిక పంచాయతీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

దొరువులపాళెంలో వైద్య శిబిరం

ముత్తుకూరు, న్యూస్‌టుడే: మండలంలోని దొరువుల పాళెం పంచాయతీలో అదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జగదీశ్ పటేల్ ఆధ్వర్యంలో, ఏకేపీఎల్ సీఎస్సార్‌లో భాగంగా నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు.

మహారాజశ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No: 8 of 2025
O.S.No: 206 of 2024

Paruchuru Anil Kumar ... DHR
Vs.
1. Nagasuru Indravathamma
2. Nagasuru Sudhakar Rao
3. Nagasuru Gopal Rao ... JDRs

వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా పై నెంబరులోని DHR తన డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు గాను JDRs తాలూకు ఈ క్రింద కనపర్చిన స్థిరాస్తిని పై కోర్టులో తేది: 07-04-2026న ఉదయం 10.30 గంIIలకు వేలం వేయబడును.

SCHEDULE

Tirupathi District, Gudur Sub - Registration, Gudur Mandal, Gudur Municipality, West Gudur, Ward No.2, SRA Talkies Road, S.No. 583/A, Old Door No. 261, New Door No. 261-1, Assessment No. 1029010288, 40 ankanams of site and 2160 Sq.feet RCC Godown therein situated within the following boundaries:- East: Yalapalli Prasad fire wood shop; South: Main Road, West: 15 feet width lane for ingress and aggress; North: House of Jadapalli Chandraiah.

DHR విలువ రూ. 20,00,000-00
అమీన విలువ రూ. 40,00,000-00
Market Value Rs. 70,88,000-00

ఇట్లు: టి. రఘురామిరెడ్డి, DHR తరపున న్యాయవాది, గూడూరు.

(c) eenadu

నెల్లూరు

•నెల్లూరు • నెల్లూరు గ్రామీణం

అమ్మవారితో కలిసి ఊరేగుతున్న మూలస్థానేశ్వరుడు

కనులపండువగా దవనోత్సవం

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరు మూలాపేట మూలస్థానేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం దవనోత్సవం కనులపండువగా సాగింది. అర్చకులు వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను సుందరంగా అలంకరించి మూలాపేట పురవీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఉజ్వకుమార్‌రెడ్డి, ఈవో వెంకట శ్రీనివాసులురెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి మహిళ వ్యాపారవేత్తగా రాణించాలి

మాట్లాడుతున్న పీడీ నాగరాజకుమారి

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: పొదుపు సంఘాల్లోని ప్రతి మహిళ వ్యాపారవేత్తగా ఎదగాలని డీఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి తెలిపారు. శనివారం కలెక్టరేట్ ఆవరణలోని డీఆర్‌డీఏ కార్యాలయ సమావేశమందిరంలో టాటా ఇన్నోవేటివ్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఆర్‌డీఏ, మెప్మా సంఘాల్లోని మహిళా వ్యాపారవేత్తలు, ఔత్సాహిక మహిళలకు వ్యాపార వృద్ధి, చట్టపరమైన అనుమతులు, ప్యాకింగ్, బ్రాండింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు వ్యాపారాలు ప్రారంభించేందుకు ముందుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో టాటా ఇన్నోవేటివ్ హబ్ ప్రతినిధి సెల్వి పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: పార్టీలో చేరిన వారంతా పదిమందికి మేలు చేసేలా పని చేయాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. శనివారం నెల్లూరురూరల్‌లోని పార్టీ కార్యాలయంలో తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి సమక్షంలో 21వ డివిజన్ ఎన్టీవో కాలనీకి చెందిన కొదురు రవి, ఖాదర్‌బాషా, ప్రవీణ్ వారి మిత్రబృందంతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు.. కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేయాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు సాయిబాబా, ఖాదర్‌బాషా, చాన్‌బాషా, యానాది రెడ్డి, కోటిరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్తు సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నంబరు

నెల్లూరు(విద్యుత్తు), న్యూస్‌టుడే: జిల్లాలోని సోలార్ విద్యుత్తు వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు 1912 టోల్ ఫ్రీ నంబరును ఏర్పాటు చేశామని ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శివకుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని వినియోగదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

అడిగేదెవరు.. ఇష్టమైనచోట ఆపుతాం!

ప్రైవేటు బస్సులతో ట్రాఫిక్‌కు అంతరాయం

ఆత్మకూరు బస్టాండు వద్ద వరుసగా పార్కింగ్ చేసిన బస్సులు

● ఆత్మకూరు బస్టాండు నుంచి సుబేదారుపేటకు వెళ్లే దారిలో బస్టాండును ఆనుకొని నిత్యం మూడు, నాలుగు ప్రైవేటు బస్సులు ఆగి ఉంటాయి. బస్టాండు లోపల వెళ్లేందుకు ఇవి అడ్డుగా ఉండటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది.

● ఇటీవల వీఆర్సీ సెంటరు వద్ద రెండు నగర బస్సుల డ్రైవర్లు పోటీ పడుతూ అతి వేగంతో దూసుకెళుతూ ప్రయాణికులను భయభ్రాంతులకు గురిచేశారు.

● ఇంత జరుగుతున్నా.. అడిగేవారు లేరు. అందుకే ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. -న్యూస్‌టుడే, నెల్లూరు(నేర విభాగం)

నగరంలోని ట్రాఫిక్ సమస్యకు ఆటోలు ఒక కారణమైతే.. మరొకటి ప్రైవేటు బస్సులు. వెంకటేశ్వరపురం నుంచి అయ్యప్పగుడి వరకు, బుజబుజ నెల్లూరు, కనుపర్తిపాడు, హౌసింగ్‌బోర్డు కాలనీ, నగరం నుంచి కోవూరు, యల్లాయపాలెం తదితర ప్రాంతాలకు, నెల్లూరు నగరం, గ్రామీణ ప్రాంతాల్లో సిటీ బస్సులు తిరుగుతుంటాయి. నగరంలో ఆత్మకూరు బస్టాండు, బోసుబొమ్మ, సుబేదారుపేట, కనకమహల్ సెంటరు, గాంధీబొమ్మ, వీఆర్సీ సెంటరు, మద్రాసు బస్టాండు, ఆర్టీసీ బస్టాండు, కొండాయపాలెం గేటు, వేదాయపాలెం, అయ్యప్పగుడి ప్రాంతాల్లోనే బస్టాండ్లు ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతాల్లోనే నగర బస్సులు ఆపాలి. ఎక్కడ పడితే అక్కడ ఆపుతూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నారు.

అవగాహన కల్పిస్తాం..

– వెంకట్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్

బస్సులను ఎక్కడబడితే అక్కడ ఆపకుండా కేటాయించిన ప్రాంతాల్లోనే నిలపాలి. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్‌లో మాట్లాడకూడదు. వీటన్నింటిపై నగర బస్సు డ్రైవర్లకు అవగాహన కల్పిస్తాం. నిబంధనలను పాటించకపోతే కేసులు నమోదు చేస్తాం.

నిబంధనలు తెలియవు.. నగర బస్సులకు చెందిన డ్రైవర్లలో కొందరికి లైసెన్సులు లేవు. అయినా వాహనాలు నడుపుతున్నారు. 18 నుంచి 23 సంవత్సరాల మధ్య యువకులే ఉండటం విశేషం. వారికి నిబంధనలు తెలియవు. వాహన చట్టాలపై కనీస అవగాహన లేదు. కేవలం డ్రైవింగ్ వస్తే చాలు. నెల వారి జీతాలతో బస్సులు నడుపుతున్నారు. మైనర్లు సైతం నడుపుతున్నారు. బస్సులు పోటాపోటీగా ఓవర్ టేక్ చేస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. కాగా కొన్ని బస్సులు పర్మిట్లు ఒకచోట, తిరిగేది మరోచోట జరుగుతోంది. ఇటీవల కాలంలో ఆర్టీవో అధికారుల తనిఖీల్లో వెలుగులోకి వచ్చింది. కొన్ని బస్సులు పాతవి కావడంతో వాటి పొగతో కాలుష్య సమస్య ఏర్పడుతోంది. ఇలాంటి వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: నెల్లూరు నగరంలోని స్టోన్‌హౌస్‌పేట ఉడ్‌హౌస్ సంఘంలో కుక్కలు విపరీతంగా ఉన్నాయి. రాత్రి 9 గంటల తర్వాత వీధుల్లోకి రాలేకపోతున్నాం. – రామకృష్ణ, స్థానికుడు

సమాధానం: సిబ్బందిని పంపి కుక్కలను పట్టించేందుకు వెంటనే చర్యలు చేపడతాం. – డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి

? కుక్కలగుంటలో కాలువలు శుభ్రం చేయడం లేదు. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. ఇళ్లలో ఉండలేకున్నాం. – మాధవి

✓ కాలువలను శుభ్రం చేయిస్తాం.
– డాక్టర్ దినేష్, నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి
–న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

నీరు-చెట్టు పనుల బిల్లులు చెల్లించండి

సమావేశమైన జలవనరులశాఖ అధికారులు, నీటి సంఘాల అధ్యక్షులు

నెల్లూరు(పద్మావతిసెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరు నగరం రామలింగాపురంలోని పెన్నాడెల్టా ఆయకట్టు ఛైర్మన్ కార్యాలయంలో జలవనరులశాఖ అధికారులు, నీటి సంఘాల అధ్యక్షులతో శనివారం సమావేశం జరిగింది. గత ఏడాది నవంబరు 15వ తేదీ నుంచి ఇప్పటి వరకు ఎన్ని టీఎంసీల నీరు రైతులకు ఇచ్చారో ఛైర్మన్ గోపిరెడ్డి అధికారులను అడిగి తెలుసుకున్నారు. 2019 సంవత్సరంలో నీరు-చెట్టు పనులు చేసి బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్న వారిపై అధికారులు ప్రత్యేక దృష్టి చూపాలన్నారు. రైతుల నుంచి నీటి తీరువా వసూళ్లు వేగవంతం చేయాలని అధికారులను సూచించారు. సమావేశంలో జలవనరుల శాఖ ఎస్ఈ దేశ నాయక్, బుచ్చి సబ్‌డివిజన్ డీఈ పెంచలయ్య, నెల్లూరు సబ్‌డివిజన్ డీఈ అనిల్‌కుమార్ రెడ్డి, పెన్నాడెల్టా ఆయకట్టు వైస్ ఛైర్మన్ బీద గిరి, పలువురు నీటి సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట సంజీవని అని, పేదల ప్రాణరక్షణకు అండగా నిలుస్తోందని తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. శనివారం నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 21 మందికి రూ.17లక్షల చెక్కులను అందించారు. ఆయన మాట్లాడుతూ నెల్లూరురూరల్ నియోజకవర్గంలో ఇప్పటివరకు 441 మందికి రూ.4.20కోట్ల చెక్కులు అందించినట్లు తెలిపారు. పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

పరిశుభ్రత.. అందరి బాధ్యత

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: జిల్లా పోలీసు కార్యాలయంలో మూడో శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగింది. ఎస్బీ డీఎస్పీ శ్రీనివాస రావు ప్రతిజ్ఞ చేయించి, ర్యాలీతో పాటు మానవహారం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్లలో స్వచ్ఛత, శుభ్రత కార్యక్రమాలు చేపట్టి, స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. **నెల్లూరు(మార్కెట్ సెంటర్):** పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యతని జడ్పీ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ అన్నారు. జడ్పీ కార్యాలయంలో ర్యాలీ నిర్వహించారు. జడ్పీ సీఈవో శ్రీధర్‌రెడ్డి, డిప్యూటీ సీఈవో మోహన్‌రావు, ఉద్యోగ సంఘాల నాయకులు పెంచలయ్య, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. **నెల్లూరు (క్రీడా విభాగం):** వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా మైదానం శుభ్రం చేశారు.

నెల్లూరు (జీజీహెచ్): ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ రాజేశ్వరి, నోడల్ అధికారి పి.శ్రీనివాస రెడ్డి, విభాగాధిపతులు సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించారు. ఆసుపత్రిలో ర్యాలీ చేపట్టారు. **నెల్లూరు(టౌన్):** డీఆర్వో విజయకుమార్ కలెక్టరేట్ ఆవరణంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

విద్యార్థుల మానవహారం.. వైద్య కళాశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యులు, విద్యార్థులు..

బీసీ సంక్షేమ శాఖలో ఉద్యోగోన్నతులు

నెల్లూరు(మార్కెట్ సెంటర్): బీసీ సంక్షేమ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరికి ఉద్యోగోన్నతి లభించింది. నాలుగో తరగతి ఉద్యోగులు చంద్రశేఖర్, మహేష్‌లకు సంక్షేమ ఆఫీసర్ గ్రేడ్-2గా ఉద్యోగోన్నతి కల్పించారు. క్యాంపు కార్యాలయంలో శనివారం కలెక్టర్ హిమాన్షు శుక్లా వీరికి ఉత్తర్వులు అందించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి వెంకటలక్ష్మి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలపై శిక్షణ

నెల్లూరు(మార్కెట్ సెంటర్): వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి సూచించారు. నెల్లూరులోని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ పరిశోధనా స్థానంలో శనివారం శిక్షణ, సందర్శన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ శారద, ఏఆర్ఎస్ ప్రిన్సిపల్ శాస్త్రవేత్త వెంకటేశ్వర్లు, కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ప్రసన్న రాజేష్, సబ్ డివిజన్ల సహాయ వ్యవసాయ సంచాలకులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

కొమ్మే సూచిక.. ప్రమాదానికి వేదిక

నగరంలోని హరనాథపురం ఐదో వీధిలో గుంత పడింది. దాన్ని పూడ్చకుండా అలాగే వదిలివేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతుండంతో స్థానికులు అందులో ఎండుకొమ్మను ఏర్పాటు చేశారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, నెల్లూరు(పద్మావతి సెంటర్)

పగిలిన పైపులు.. వృథాగా తాగునీరు

నగరంలోని గాంధీబొమ్మ సమీపంలోని ట్రంకురోడ్డులో కాలువ మరమ్మతు పనుల కారణంగా పైపులైన్ పగిలి తాగునీరు లీకవుతోంది. ఇక్కడ పనులు చేస్తున్న గుత్తేదారు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపించారు. నిరంతరం నీరు వృథా అవుతోందని.. రోడ్డుమీద చేరడంతో వాహనదారులు, పాదచారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు.

–న్యూస్‌టుడే, నెల్లూరు (ఏసీ నగర్)

పార్కింగ్ కేంద్రంగా క్రీడా మైదానం

క్రీడలకు నిలయంగా ఉన్న వీఆర్సీ క్రీడా మైదానం ప్రైవేట్ వాహనాలకు పార్కింగ్ స్థలంగా మారింది. ఇక్కడ విద్యార్థులు, క్రీడాకారులు నిత్యం పలు క్రీడల్లో శిక్షణ పొందుతుంటారు. ఉదయం, సాయంత్రం నగర ప్రజలు వాకింగ్ చేస్తుంటారు. గత కొన్ని నెలలుగా మైదానంలో ప్రైవేట్ వాహనాలు పార్కింగ్ చేస్తూ క్రీడాకారులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు.
– న్యూస్‌టుడే, నెల్లూరు(ఏసీ నగర్)

పేరుకుపోయిన మురుగు.. దోమల దరువు

నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్ ప్రాంతంలో కాలువలు అధ్వానంగా ఉన్నాయి. అన్నమయ్య సర్కిల్ దగ్గరున్న కాలువలో మురుగు పేరుకుపోయి దోమలకు ఉత్పత్తి కేంద్రంగా మారింది. చెత్తాచెదారాలు, పిచ్చిమొక్కలతో దుర్గంధం వెదజల్లుతోంది. అధికారులు స్పందించి పూడిక తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు (మార్కెట్ సెంటర్)

వేర్వేరుగా తడి, పొడి చెత్త సేకరణ

అవగాహన కల్పిస్తున్న కమిషనర్ నందన్

నెల్లూరు(నగరపాలకసంస్థ): తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడం ద్వారా వాటిని కంపోస్టు చేయగలమని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ తెలిపారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం వీఆర్ మున్సిపల్ హైస్కూలు ప్రాంగణంలో నిర్వహించారు. కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. ఆయన మాట్లాడుతూ చెత్త సేకరణ వాహనాలకు వ్యర్థాలను అందించేటప్పుడు ప్రతి ఒక్కరూ తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలన్నారు.

ఆరో రోజుకు సహకార ఉద్యోగుల సమ్మె

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: సహకార సంఘాల ఉద్యోగుల దీర్ఘకాల సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగ సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులు చేస్తున్న సమ్మె శనివారం 6వ రోజుకు చేరింది. నగరంలోని డీసీసీబీ కార్యాలయం ఎదుట ఉద్యోగుల దీక్షా శిబిరం వద్ద పలువురు జేఏసీ నాయకులు మాట్లాడారు..

యువకుడి మృతదేహం అప్పగింత

పత్తికొండ గ్రామీణం: ఫేస్‌బుక్ పరిచయాన్ని అడ్డుపెట్టుకొని ఓ మహిళ వ్యామోహంలోపడి.. చివరికిఇంట్లో ఉరేసుకుని మృతి చెందిన నెల్లూరుకు చెందిన కంచుపాటి అశోక్ (26)ది ఆత్మహత్యగా పోలీసులు తేల్చారు. అతను గురువారం అర్ధరాత్రి చనిపోగా పోలీసులు ఇచ్చిన సమాచారంతో బాధితుడి కుటుంబ సభ్యులు శుక్రవారం అర్ధరాత్రి పత్తికొండ చేరుకున్నారు. శవపరీక్ష గదిలో ఉంచిన కుమారుడి మృతదేహాన్ని చూసి తల్లి వెంకటలక్ష్మి, సోదరుడు ప్రవీణ్, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. సీఐ జయన్న వారిని ఘటనా స్థలానికి తీసుకెళ్లి వారి అనుమానాలను నివృత్తి చేశారు. శవపంచనామా అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు శనివారం అప్పగించారు. తల్లి వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాల ఉచ్చులో పడి తమ కుమారుడు అర్ధాంతరంగా తనువు చాలించాడని.. ఇలాంటివి ఎవరికీ రాకూడదని చెప్పారు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన విశ్రాంత ఉద్యోగి మృతి

నెల్లూరు(వేదాయపాలెం): నగరంలోని బాలాజీనగర్‌కు చెందిన విశ్రాంత ఉద్యోగి జి.వెంకటరామ ఫణిబాబు(71) శుక్రవారం ఉదయం వాకింగ్ చేస్తూ సీపీఎం కార్యాలయానికి వెళ్లే దారిలోని సర్వేపల్లి కాలువ బ్రిడ్జిపైకి చేరుకోగా.. గుర్తుతెలియని వ్యక్తి బైక్‌పై వేగంగా వచ్చి ఢీకొట్టి వెళ్లిపోయాడు. స్థానికులు అతని భార్య పద్మకు సమాచారం ఇచ్చారు. ఆమె సంఘటనా స్థలానికి చేరుకుని భర్తను ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందారు. మృతుని భార్య నార్త్ ట్రాఫిక్ పోలీసులకు ఫిర్యాదు చేయగా. . ఎస్సై అబ్దుల్ రహీమ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ యువకుడు..

నెల్లూరు (వేదాయపాలెం), న్యూస్‌టుడే: కోవూరు మండలం పోతిరెడ్డిపాలేనికి చెందిన నిఖిల్ (24) ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నారు. ఈ నెల 2వ తేదీ రాత్రి నెల్లూరుగ్రామీణ మండలంలోని గ్రీన్ సిటీలో మద్యంలో విష ద్రవాన్ని కలుపుకొని తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. దాదాపు 19 రోజుల పాటు చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. కుటుంబసభ్యులు నెల్లూరుగ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదు.

ఎం.I సినిమాస్: స్క్రీన్.1. నవాబ్ కేఫ్(తెలుగు), బూకీ(తెలుగు) స్క్రీన్. 2. హే బల్వాన్త్(తెలుగు) స్క్రీన్.3. కపుల్ ఫ్రెండ్లీ(తెలుగు), ఫంకీ (తెలుగు) **స్పైస్.సినిమాస్:** స్క్రీన్.1. కపుల్ ఫ్రెండ్లీ(తెలుగు) స్క్రీన్.2. గోట్ 3డి(ఇంగ్లిష్) స్క్రీన్.3 ఫంకీ(తెలుగు) స్క్రీన్.4. నవాబ్ కేఫ్(తెలుగు), బూకీ(తెలుగు) స్క్రీన్.5. హే బల్వాన్త్(తెలుగు) **రెయిన్ సినిమా:** స్క్రీన్.1. హే బల్వాన్త్(తెలుగు) స్క్రీన్.2. కపుల్ ఫ్రెండ్లీ(తెలుగు) స్క్రీన్.3. నవాబ్ కేఫ్(తెలుగు) స్క్రీన్.4. అల్ఫా మెన్ లవ్ వెంజంస్(తెలుగు), బూకీ(తెలుగు)

పేదల ప్రాంతం.. సమస్యలు ఆసాంతం

న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

నెల్లూరు నగరం మన్సూర్‌నగర్‌లో నివసించే వారంతా నిరుపేదలు, మధ్య తరగతి వారు. రోజువారీ పనులు చేసుకుని జీవనం సాగిస్తుంటారు. ఈ ప్రాంతం ఏర్పడి మూడు దశాబ్దాలు కావస్తోంది. అయినా సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి. అధికారులు, పాలకుల నిర్లక్ష్యంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు.

వీధులు ఛిద్రం: భూగర్భ డ్రైనేజీ, తాగునీటి పథకం పనుల్లో భాగంగా రోడ్లను ధ్వంసం చేశారు. వాటిని నాసిరకంగా మరమ్మతులు చేపట్టడంతో రాళ్లు తేలిపోయాయి. గుంతలుమిట్టలుగా తయారయ్యాయి. రాత్రిపూట గుంతలు కన్పించక ద్విచక్ర వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు, పాలకులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

మన్సూర్‌నగర్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయిన కాలువ

పూడికతో కాలువలు

నగరంలోని వాకర్స్‌రోడ్డులో ఉన్న మన్సూర్‌నగర్‌లోని ప్రతి వీధిలో సమస్యలు తాండవిస్తున్నాయి. కాలువలు పూడికతీతకు నోచుకోకపోవడంతో దుర్గంధభరితంగా తయారయ్యాయి. దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. పగలు కూడా ఇళ్లలో ఉండలేకపోతున్నామని స్థానికులు వాపోతున్నారు. కుక్కల బెడద ఎక్కువగా ఉంది. ప్రతి వీధిలో గుంపులుగా తిరుగుతుండటంతో ఒంటరిగా పిల్లలను బయటకు పంపాలంటే హడలిపోతున్నారు.

దోమలతో అవస్థలు – ఖలీద్

వీధులు గుంతలుగా ఉండటంతో ద్విచక్రవాహనదారులు తరచూ గాయపడుతున్నారు. కాలువ వ్యర్థాలతో నిండిపోయింది. దోమలు ఎక్కువగా ఉన్నాయి. గుంతలను పూడ్చేవారు కరవయ్యారు.

సహకార శాఖ సిబ్బందికి శిక్షణ

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పర్యవేక్షణపై నగరంలోని డీసీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా సహకారశాఖాధికారి బి.గురప్ప ఆన్‌లైన్ ద్వారా సహకార, డీసీసీ బ్యాంకుల సిబ్బందికి శనివారం శిక్షణ ఇచ్చారు. ఏపీసీఎస్ సంఘాల్లో బైలా, సహకార చట్టాల ప్రకారం సంఘ నిర్వహణ, అప్పులు, రుణాల పరిశీలన తదితర అంశాలను డీసీవో వివరించారు. సహకార శిక్షణ కేంద్రం ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ వి.శ్రీనివాసు, స్పెషల్ కేడర్ డిప్యూటీ రిజిస్ట్రారు డాక్టర్ శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాభవన్ ఎదుట భాజపా నిరసన

నెల్లూరు(మార్కెట్ సెంటర్): ప్రధాని మోదీపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలను ఖండిస్తూ శనివారం నెల్లూరు ఇందిరాభవన్ ఎదుట భాజపా యువమోర్చా ఆందోళన చేపట్టింది. ఇందిరాభవన్ వద్ద బైఠాయించిన యువమోర్చా నాయకులు రాహుల్‌గాంధీకి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో ఉద్రిక్తత నెలకొంది. అనంతరం ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ● ఇందిరా భవన్‌పై రాళ్లు రువ్వి అద్దాలు పగలగొట్టి, వాచ్‌మెన్‌పై దౌర్జన్యానికి దిగిన భాజపా నాయకులు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సంజయ్‌కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. భాజపా చర్యను ఖండిస్తూ కాంగ్రెస్ నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన చేపట్టారు.

భారీగా అద్దె బకాయిలు

నెల్లూరు(నగరపాలకసంస్థ): నెల్లూరు నగరపాలకసంస్థకు చెందిన షాపింగ్ కాంప్లెక్స్‌లలోని దుకాణాల యజమానులు అద్దె బకాయిలను చెల్లించాలని కమిషనర్ వైవో నందన్ ఆదేశించారు. శనివారం ప్రకాశం పంతులు, ఏసీ బొమ్మ షాపింగ్ కాంప్లెక్స్‌లలో అద్దె బకాయిలున్న మూడు దుకాణాలను మూసి వేశారు. ప్రకాశం పంతులు షాపింగ్ కాంప్లెక్స్‌లో షాప్ నంబరు 8 రూ.24,55,112లు ఏసీబొమ్మ షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాపు నంబరు 9 రూ. 33,66,764, 10వ షాపు రూ.33,66,764లు అద్దె బకాయిలు ఉండటంతో సీజ్ చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సీవీఎస్ కిరణ్, సచివాలయం అడ్మిన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై చలో విజయవాడ

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలంటూ ఈ నెల 25న రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎస్టీయూ జిల్లా జిల్లా అధ్యక్షుడు ఎం.సుదర్శనం పేర్కొన్నారు. శనివారం నగరంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో కరపత్రాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ 12వ పీఆర్‌సీ కమిటీ వేయాలని 30 శాతం ఐఆర్ మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె.నరసింహం, ఆర్థిక కార్యదర్శి సుమన్, గౌరవాధ్యక్షుడు రాజమనోహర్ తదితరులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాలకు అండగా బీసీవై

నెల్లూరు (నవాబుపేట): బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచే పార్టీ బీసీవై అని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బుధవరపు బాలాజీ అన్నారు. నగరంలోని శోధన్‌నగర్ మన ఆసుపత్రి ప్రాంగణంలో శనివారం ఆ పార్టీ కార్యవర్గ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ.. ఆదివారం గుంటూరు సమీపంలో నాగార్జున వర్సిటీ క్యాంపస్ ఎదురు జరిగే బీసీ సింహగర్జన మహాసభకు ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బీపీఎస్‌కు దరఖాస్తు చేసుకునేలా అవగాహన

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: బీపీఎస్‌పై అర్హులందరికీ అవగాహన కల్పించి తప్పనిసరిగా దరఖాస్తు చేసుకునేలా ప్రతి ఒక్క ప్లానింగ్ కార్యదర్శి చర్యలు తీసుకోవాలని నగర పాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ సూచించారు. శనివారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో పట్టణ ప్రణాళిక విభాగంతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎల్‌ఆర్‌ఎస్‌పై అనధికార లేఅవుట్ల యజమానులు, ప్లాట్లు కలిగిన వారికి అవగాహన కల్పించి తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఏసీపీలు వేణు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ. 15,038
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 1,20,304
వెండి గ్రాము :	రూ. 279.00

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	137
లేయర్	90
బ్రాయిలర్స్	244
బ్రాయిలర్ స్కిన్‌లెస్	270
లేయర్ మాంసం	153

రోడ్లు అధ్వానం.. దోమలతో సహవాసం

నగరంలో ఒకవైపు అభివృద్ధి పనులు జరుగుతున్నా... మరోవైపు పలు ప్రాంతాల ప్రజలు వివిధ సమస్యలు ఎదుర్కొంటున్నారు. తాగునీరు, రోడ్లు, కాలువలు, దోమలు, కుక్కల సమస్యలతో బాధపడుతున్నారు. ముఖ్యంగా తాగునీరు రోజుమార్చి రోజు ఇవ్వడంతో నీటికి అవస్థలు పడుతున్నారు.
– న్యూస్‌టుడే, నెల్లూరు(పద్మావతి సెంటర్)

హరనాథపురం రెండో వీధిలో రోడ్డు దుస్థితి

నగరంలోని హరనాథపురం రెండో వీధిలో తాగునీటి పైపు లైను మరమ్మతుల కోసం రోడ్డును పగులగొట్టారు. మళ్లీ సక్రమంగా పూడ్చడం మరిచిపోయారు. దీంతో దారిలో వెళ్లే వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. కాలువల్లో పూడికలు సక్రమంగా తీయక భరించలేని వాసనతో అల్లాడుతున్నామని అక్కడి స్థానికులు చెబుతున్నారు. నగరపాలక సంస్థ వారు విడుదల చేస్తున్న తాగునీరు ప్రతిరోజూ రావడంలేదని, రోజు మార్చి రోజు వస్తుండటంతో నీటి కోసం కష్టాలు పడుతున్నారు.

రోజు మార్చి రోజు తాగునీటి సరఫరా: నగరంలోని ఆనం వెంకురెడ్డి నగర్‌లో కూడా ప్రజలు పలు సమస్యలతో అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా నగర పాలక సంస్థ వారు విడుదల చేస్తున్న తాగునీరు రోజు మార్చి రోజు రావడంతో కుటుంబ అవసరాలకు సరిపోక ఇబ్బందులు పడుతున్నారు. సొంతగా బోర్లు వేసుకున్న వారికి నీటి ఇబ్బందులు లేవు. నగర పాలక సంస్థ సరఫరా చేసే నీటిపై ఆధారపడిన వారికి నీటి కష్టాలు తప్పడంలేదు. కాలువలు లేక మురుగునీరు సక్రమంగా పారడం లేదు. కాలువలు ఉన్నచోట సరిగా పూడికలు తీయకపోవడంతో దుర్వాసనతో అల్లాడుతున్నామని స్థానికులు వాపోయారు. దీనికితోడు రాత్రి సమయంలో దోమలతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని, ఆరు మాసాల నుంచి దోమల మందు పిచికారీ చేయడం లేదని తెలిపారు. కుక్కల బెడదతో రాత్రి సమయంలో రోడ్డుపైకి రావాలంటే భయపడుతున్నారు. పలుచోట్ల అంధకారం నెలకొంది. ఇకనైనా నగరపాలక అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

హెచ్చరిక నోటీసు

నా క్లయింట్స్ అయిన సిరి సేతుదీప్ చంద్రమౌళి, తండ్రి సుమిత్రప్ప, సిరి బెనుదీప్ చంద్రమౌళి, తండ్రి సుమిత్రప్ప నెల్లూరు సిటి అనువారలు ఇచ్చిన వివరముల మేరకు ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా: నా క్లయింట్స్ క్రింది వివరించిన ఆస్తికి సంబంధించి ఋణపరిష్కార ట్రిబ్యునల్ (DRT) విశాఖపట్నంలో **I.A.No. 31064 / 2025, I.A.No. 3705/2024 in S.A.No. 624/2024** అను కేసులు **Canara Bank, ARM Branch,** తిరుపతి వారిపై దాఖలు చేసియున్నారు. సదరు **DRT,** విశాఖపట్నంలో కేసులు విచారణలో వున్నవి. కావున క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎటువంటి కొనుగోలు, విక్రయం, ఒప్పందం లేదా ఇతర లావాదేవీలు జరిపిన పక్షంలో అవి చట్టపరంగా చెల్లుబాటు కానివిగా పరిగణించబడును. అలాంటి లావాదేవీలకు సంబంధించి జరిగే నష్టాలకు సంబంధిత వ్యక్తులే పూర్తిగా బాధ్యులు అవుతారని ఇందుమూలంగా యావత్ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

ఆస్తి షెడ్యూలు

నెల్లూరు రి.డి. యిలాకా ఇందుకూరుపేట స.రి.లో చేరిన నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, గుడిపల్లిపాడు గ్రామంలోని సర్వే నెం. 70 రులో విస్తీర్ణం 62.5 అంకణములు లేక 418.06 లేక 500 చదరపు గజములు స్థలమునకు **హద్దులు : తూర్పు :** స్వర్ణ సుప్రవీణ తాలూకు స్థలం, **దక్షిణం :** రోడ్డు, **పడమర:** నేతాజీనగర్ కాలనీకి వెళ్ళే రోడ్డు, **ఉత్తరం :** స్వర్ణ సుప్రవీణ తాలూకు స్థలం.

పి.మనోహర్, M.B.A., LLB.,
అడ్వకేట్, నెల్లూరు. సెల్ : 9966455333

(c) eenadu

పోటీ పడ్డారు.. ప్రతిభ చాటారు

ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు శనివారం జరిగాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పాఠశాల స్థాయి, ప్రాంతీయ స్థాయి పోటీల్లో నెగ్గిన విద్యార్థులు పోటీపడ్డారు. వివిధ విభాగాల్లో సత్తా చాటి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అనంతపురం జిల్లా విద్యాశాఖాధికారి ప్రసాద్ బాబు, విద్యాశాఖ ఏడీ మునీర్‌ఖాన్, ఈనాడు అనంతపురం యూనిట్ మేనేజర్ చంద్రశేఖర ప్రసాద్, పీవీకేకే ప్రిన్సిపల్ చంద్రశేఖరరెడ్డి... బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు.

వివరాలు 6లో..

పకడ్బందీగా పదోతరగతి పరీక్షలు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లాలో పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామసుబ్బయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో అధికారులతో పదోతరగతి పరీక్షల నిర్వహణపై సమీక్షించారు. పరీక్షలు మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు ఉదయం 9.30 నుంచి 12.45 గంటల వరకు 107 కేంద్రాల్లో నిర్వహిస్తామన్నారు. 22,303 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. దూరవిద్య పరీక్షలు 9.30 నుంచి 12.30 గంటల వరకు 5 కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందని, 446 మంది విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని ఆదేశించారు. పరీక్ష పత్రాలను ఎస్కార్ట్ పోలీసు బందోబస్తు నడుమ కేంద్రాలకు తీసుకువెళ్లాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలల్లో ఎక్కడా మాస్ కాపీయింగ్‌కు తావులేకుండా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో డీఈవో క్రిష్టప్ప, ఇంటర్మీడియట్ అధికారి చెన్నకేశవప్రసాద్, జిల్లా కోఆర్డినేటర్ లాజర్ తదితరులు పాల్గొన్నారు.

రోహిత్.. స్పిన్ హిట్

అండర్- 14 (బి-టీమ్) జాతీయ పోటీలకు ఎంపిక

హిందూపురం, న్యూస్‌టుడే: ఆటలంటే ఆ కుటుంబానికి శ్వాసతో సమానం. జీవనాధారం వ్యవసాయమైనా ఆ కుటుంబంలోని వారు ఏదో ఒక క్రీడలో ప్రావీణ్యం చాటిన వారే.. అలాంటి కుటుంబం నుంచి వచ్చినవాడే క్రికెట్ స్పిన్ (లెఫ్ట్ హ్యాండ్ బౌలర్) **కె.రోహిత్.**

ఆసక్తితో.. హిందూపురం పట్టణం నారాయణ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న రోహిత్‌కు చిన్నప్పటి నుంచి క్రికెట్ అంటే ఎంతో ఇష్టం. ఈ ఆసక్తి జాతీయ స్థాయి అండర్- 14 (బి-టీమ్) క్రికెట్ పోటీలకు ఎంపికయ్యేలా చేసింది. ఈ పోటీలకు ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి ఎంపికైన ఏకైక క్రీడాకారుడిగా ఘనత సొంతం చేసుకున్నాడు.

ఆర్డీటీ సహకారం తొమ్మిదో సంవత్సరంలో బాల్ చేతపట్టిన ఇతడికి ఆర్డీటీ, గ్రామస్థుల సహకారం దొరికింది. ఉదయం గ్రామంలో, సాయంత్రం పట్టణంలోని ఎంజీఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో, ఆర్డీటీ ఏర్పాటు చేసిన నెట్‌లో సాధన చేస్తాడు..

ముంబయి జట్టుతో.. తమిళనాడు చెన్నైలో ఈ నెల 13 నుంచి 23 వరకు జాతీయ అండర్- 14 (బి-టీమ్) స్థాయి క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. ఇప్పటికే రాష్ట్రానికి చెందిన రోహిత్ సారథ్యంలో టీం ఫైనల్ పోటీలకు ఎంపికైంది. ఆదివారం ముంబయి జట్టుతో తలపడనుంది. మరింత శిక్షణ తీసుకొని క్రికెట్‌లో రాణించి ఇండియా జట్టులో ఆడటమే తన లక్ష్యమని రోహిత్ తెలిపారు.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (సా॥)	సహర్ (ఉ॥)
హిందూపురం	6.30	5.25
కదిరి	6.27	5.21
ధర్మవరం	6.32	5.21

ఒక్క క్లిక్.. అరచేతిలో సమాచారం

- రైతులకు అందుబాటులో ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్
- వ్యవసాయం.. డిజిటల్ బాట

ధర్మవరం గ్రామీణం, న్యూస్‌టుడే: వ్యవసాయం డిజిటల్ దారిపట్టింది. ఒక్క క్లిక్‌తో పంట నుంచి పథకం వరకు అన్నీ స్మార్ట్‌ఫోన్‌లోనే చేయవచ్చు. రైతులకు సాంకేతిక సేవలను చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సమాచార నిర్వహణ వ్యవస్థ (ఏపీఏఐఎంఎస్ 2.0) పేరుతో కొత్త మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. ఇప్పటి వరకు పంట నమోదు, వివరాల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఇప్పుడు యాప్‌లోనే నూతన సేవలు తీసుకురావడంతో ఈ-క్రాప్ నమోదు సులభమైంది. సమయం, ఖర్చు ఆదా కావడంతోపాటూ నష్ట పరిహారం, పథకాల లబ్ధి త్వరగా అందే అవకాశముంది. శ్రీసత్యసాయిజిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 13 వేల మంది యాప్ డౌన్‌లోడ్ చేసుకుని పొలం నుంచే పంట నమోదు చేశారు. లక్ష మంది రైతులకు ఈ సేవలు అందించడమే లక్ష్యమని జిల్లా వ్యవసాయాధికారి క్రిష్ణయ్య తెలిపారు.

డౌన్‌లోడ్ ఇలా.. ప్లేస్టోర్ నుంచి యాప్ డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత సమీప రైతు సేవా కేంద్రాలను సంప్రదించి ఐడీ, పాస్‌వర్డ్ పొందాలి. లాగిన్ అయ్యాక పేరు, పొలం విస్తీర్ణం, ఎన్ని రకాల పంటలు వేశారు, ఏ పంటలో నమోదు చేయాలని యాప్ విధివిధానాల గురించి రైతుసేవా కేంద్రాల్లో రైతులకు వ్యవసాయశాఖ సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. దీంతో నేరుగా రైతుల పొలంలో ఈ-క్రాప్ బుకింగ్ చేసుకునే వీలుంది. తర్వాత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి లాగిన్‌లో అప్‌లోడ్ చేస్తారు. యాప్ ఓపెన్ చేస్తే పొలం మొత్తం చేతిలో కనిపిస్తుంది.

కొండగట్టుపల్లిలో ఈ-పంట నమోదును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి క్రిష్ణయ్య

సాంకేతికతతో తెలివైన సాగు

యాప్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఏఐ అసిస్టెంట్ ద్వారా రైతు సలహాదారుగా మొబైల్ మారింది. రైతులకు సందేహాలుంటే ఏఐ అసిస్టెంట్‌ను ప్రశ్నలు అడిగి సమాధానాలు పొందే అవకాశం కల్పించారు. సమాచారం ముందే తెలుసుకోవడం ద్వారా తెగుళ్లను నివారించి, సరైన మద్దతు ధరకు విక్రయించవచ్చు. దీంతో నష్టాలు తగ్గి లాభాలు పెరిగే అవకాశం ఉంది.

★ సాగు పద్ధతులు, ఏ పంట.. ఏ సమయానికి వేయాలో సమాచారం, అధికారులు అందజేసే సూచనలు యాప్‌లో అందుబాటులో ఉంటాయి. చీడలను తొలగించే మార్గాలు, యంత్ర పరికరాల వినియోగం, గ్రామం నుంచి జిల్లాస్థాయి అధికారుల వరకు మొబైల్ నంబర్లు, వ్యవసాయ, ఉద్యాన పంటలకు చెందిన పలు శిక్షణ వీడియోలు చూడవచ్చు. పంట మద్దతు ధరలు, ప్రభుత్వం రైతులకు అందించే పథకాలు, వ్యవసాయానికి సంబంధించిన తాజా వార్తలు, స్థానిక వాతావరణ సమాచారం అందుబాటులో ఉంటాయి.

అడగరులే తవ్వుకో.. అడ్డగోలుగా దోచుకో

పుట్టపర్తి సమీపంలోని గుట్టలో మట్టి తవ్వకాలు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పరిసర ప్రాంతాల్లో అక్రమార్కులు కొందరు యంత్రాలతో రాత్రి, పగలు మట్టిని తవ్వి, తరలిస్తున్నారు. సెలవు రోజుల్లో అధికారులు లేని సమయంలో మరింతగా రెచ్చిపోతున్నారు. పర్యావరణానికి రక్షణగా నిలిచే కొండలు, గుట్టలను కొల్లగొడుతున్నారు. పొక్లెయిన్లతో మట్టిని తవ్వేసి, టిప్పర్లలో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. అధికార పార్టీ నాయకులు, అధికారుల అండదండలతోనే అక్రమ దందా యథేచ్ఛగా సాగుతుందనే విమర్శలు ఉన్నాయి. పుట్టపర్తి, నల్లమాడ, కొత్తచెరువు, బుక్కపట్నం సమీపంలోని కొండలను తవ్వేస్తుండటంతో వాటి రూపురేఖలు మారిపోతున్నాయి. టిప్పర్ మట్టిని రూ.3 వేల నుంచి రూ.4 వేలకు విక్రయిస్తున్నారు. నిత్యం రూ.లక్షల్లో వెనకేసుకుంటున్నారు. అక్రమ మట్టి రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచాం. యంత్రాలను సీజ్ చేసి జరిమానా విధిస్తాం. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని మైన్స్ ఏడీ ఓబులేసు తెలిపారు.

ఖాద్రీశుని బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిద్దాం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను దశదిశలా చెప్పుకొనేలా వైభవంగా నిర్వహిద్దామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. కదిరి ఆలయంలో శనివారం బ్రహ్మోత్సవాలపై అధికారులు, పురప్రముఖులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తిరునాళ్ల ప్రతి ఇంటా పండగలా చేసుకుందామన్నారు. ఉత్సవాల ప్రారంభం నుంచి పార్కింగ్‌పై దృష్టి పెట్టాలన్నారు. తిరునాళ్లలో పెట్టుకునే దుకాణాలకు రుసుం వసూలు చేయొద్దన్నారు. వీధుల్లో భక్తుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలని సూచించారు. భక్తులకు చిన్న లడ్డులు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ భక్తులకు మరుగుదొడ్లను 30 కంటే ఎక్కువ ఏర్పాటు చేస్తామన్నారు. కోనేరులో కుళాయిలు, మహిళలు దుస్తులు మార్చుకోవటం, తాగునీటి కొరత లేకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు. రూ.8 లక్షలతో కొత్త మోకు వస్తోందన్నారు. ఆయా శాఖల అధికారులు మాట్లాడుతూ తేరుకు మొద్దులు, తెడ్లకు చింతచెట్ల సమస్య ఉందన్నారు. దేవాదాయ స్థలంలో చింతవనం పెంచాల్సి ఉందన్నారు. ఉత్సవాలకు 50-70 అదనపు బస్సులతో భక్తులకు ప్రయాణ సదుపాయం కల్పిస్తామన్నారు. ఆర్డీవో వీవీఎస్‌శర్మ, డీఎస్పీ శివనారాయణస్వామి, మాజీ ఎమ్మెల్యే ఎం.ఎస్.పార్థసారథి, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ రాజశేఖర్‌చారి, ఆలయ ప్రధాన అర్చకులు నరసింహాచార్యులు, పార్థసారథిచార్యులు, నాయకులు సుబ్బరాజుగుప్తా, నాగేంద్రప్రసాద్, గంగాధర్ పాల్గొన్నారు.

గోడపత్రాలు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట, అధికారులు

సంతోషానికి చేరువగా..

అనంతపురం (అశోక్‌నగర్), న్యూస్‌టుడే: ఉరుకులు పరుగుల జీవితంలో కుటుంబంతో గడిపే రోజులు నానాటికీ తగ్గిపోతున్నాయి. ఒత్తిడితో పలు అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. పది మందితో కలిసి మాట్లాడుకోవడం, కష్టనష్టాలు పంచుకుంటే సగం సమస్యలు దూరం అవుతాయి. నగర, పట్టణ ప్రజల్లో సంతోషాన్ని నింపడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ఆనంద అదివారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఇంజినీరింగ్ అధికారులు

ఉత్తర్వులు: అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలోని 12 పురపాలికల్లో కమిషనర్లు ఆధ్వర్యంలో నిర్వహించే విధంగా ఉత్తర్వులు జారీ చేశారు.

నిర్వహణ : నెలలో రెండు, నాలుగో ఆదివారాలు రెండు నుంచి 3 గంటలపాటు కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవచ్చు. విశాల రోడ్లు ఉన్న వీధుల్లో, కూడళ్లు, కళావేదికలు, ఉద్యానాలు, ప్రజలు ఎక్కువగా గుమిగూడే ప్రాంతాల్లో నిర్వహించుకోవచ్చు.

నేపథ్యం: గతంలో తెదేపా హయాంలోనే ఈ కార్యక్రమం అమలు కాగా అప్పట్లో బాగా విజయవంతం అయింది. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత ఇలాంటి కార్యక్రమాలు చేయలేదు.

ఎప్పుడు? అనంతపురంలో రాజీవ్ చిల్డ్రన్స్ చిన్న పిల్లల ఉద్యానం వద్ద ఆరు బయట ఆనంద ఆదివారం (నేడు) నిర్వహిస్తారు. ఉదయం 7 గంటలకు ప్రారంభం కానుంది.

ఏఏ కార్యక్రమాలు.. : మహిళలు, బాలికలు, బాలురు, యువత, సీనియర్ సిటిజన్స్‌కు.. మ్యూజిక్, డ్యాన్స్, లోకల్ టాలెంట్, నైపుణ్యాలు పరస్పర మార్పిడి, ఆహ్లాదం, ఆరోగ్యం, ఆనందం, పర్యావరణహితంగా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు. చిన్నారుల కోసం ఆటలు, కథల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు, రోడ్ల శుభ్రత, మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహిస్తారు.

అమ్మాయిలు.. ఆటల్లో మెరుపులు

- రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో సత్తా

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: పట్టుదల.. కృషితో క్రీడల్లో సత్తాచాటి అరుదైన రికార్డు సృష్టిస్తున్నారు ముదిగుబ్బ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు. గత ఐదేళ్లలో ఒక్క పాఠశాల నుంచే ఐదుగురు జాతీయస్థాయి పోటీలకు ఎంపికై పతకాలు సాధించగా, 45 మంది రాష్ట్రస్థాయిలో అద్భుత ప్రతిభ కనబరచడం విశేషం. పాఠశాలలో సాధారణ సౌకర్యాలున్నా.. అసాధారణ విజయాలు సాధించి కష్టపడితే ప్రతిభకు అడ్డంకులు ఉండవని నిరూపించారు. బాలికల విజయగాథపై కథనం.

● గ్రామీణ నేపథ్యమున్న విద్యార్థులైనా లక్ష్యం మాత్రం జాతీయ స్థాయికి తీసుకెళ్లింది. షూటింగ్‌బాల్, బేస్‌బాల్, ఫ్లోర్‌బాల్, జూడో, వాలీబాల్, ఆర్చరీ, కబడ్డీలో విద్యార్థినులు రాణిస్తున్నారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాల్లో జాతీయస్థాయిలో జరిగిన పోటీల్లో పాల్గొని ఒకరు బంగారు పతకం, ఇద్దరు రజత పతకాలు గెలుచుకుని మండలానికే గర్వకారణంగా నిలిచారు. హెచ్‌ఎం రమాదేవి, పీడీలు రేఖ, చామంతి ప్రతిరోజూ సాధనకు ప్రత్యేక సమయం కేటాయించడం, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో రాష్ట్ర, జాతీయస్థాయిలో పతకాల వరద కురిపిస్తున్నారు.

ఆత్మవిశ్వాసం పెరిగింది



- పూజ, నాగలగుబ్బల, పదోతరగతి

పోటీ సమయంలో ఒత్తిడిని ఎదుర్కొనేలా మానసిక ధైర్యం, ఆత్మవిశ్వాసం పెంచేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించారు. చదువు, క్రీడలు రెండూ సమతౌల్యంగా ఉండేలా ప్రత్యేక టైమ్‌టేబుల్ రూపొందించి శిక్షణ ఇవ్వడంతోనే క్రీడల్లో సత్తా చాటుతున్నాం. మొదట్లో అలసట అనిపించినా కఠోర సాధన చేసి జట్టు గెలిచినప్పుడు మా కష్టం ఫలించింది. ఇటీవల కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో పాల్గొని ప్లస్ 70 కిలోల విభాగంలో కాంస్య పతకం సాధించాను. ఉపాధ్యాయినులు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే ఇది సాధ్యమైంది.

క్రమశిక్షణ అలవాటైంది

- మహిత, యర్రగుంటపల్లి, పదోతరగతి

క్రీడల్లో మెలకువలు నేర్పించి వ్యాయామాలు చేయించడంతో క్రమశిక్షణ అలవాటైంది. పీడీలు నిత్యం సాధన చేయించడంతోపాటు పోటీల్లో ప్రత్యక్షంగా మార్గనిర్దేశం చేస్తూ ధైర్యం నింపారు. గత డిసెంబర్‌లో పాడేరులో జరిగిన అండర్-17 ఆర్చరీలో పాల్గొని రెండో స్థానంలో నిలిచాను. మా విజయాలను ఉపాధ్యాయులు పాఠశాలలో ఘనంగా సన్మానించి మరింత ప్రోత్సాహం అందిస్తున్నారు. దీంతో జాతీయ స్థాయిలో ఆడాలనే నమ్మకం వచ్చింది.

'వైకాపా నాయకులు అసత్య ప్రచారాలు ఆపాలి'

హిందూపురం, న్యూస్‌టుడే: తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో వైకాపా నాయకులు తప్పు అంగీకరించకపోగా అసత్య ప్రచారాలకు దిగుతున్నారని కూటమి ప్రభుత్వ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. వైకాపా ఎమ్మెల్సీలు శుక్రవారం శాసనమండలిలో పాదరక్షలు వేసుకొని వెంకటేశ్వరస్వామి చిత్రపటాలు ప్రదర్శించి అగౌరవ పరిచారని, దీనికి నిరసనగా శనివారం స్థానిక పేటవెంకటరమణస్వామి ఆలయంలో కూటమి ప్రభుత్వ నాయకులు పూజలు చేశారు. తెదేపా జిల్లా మాజీ అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప, పార్టీ పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్ మాట్లాడుతూ వైకాపా రాష్ట్ర అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డికి దేవుడు అంటే నమ్మకం లేదన్నారు. అలాంటి వ్యక్తి తన పార్టీకి చెందిన ఎమ్మెల్సీలతో అసత్య ప్రచారాలు చేయిస్తున్నారని ధ్వజమెత్తారు. చేసిన తప్పులకు చెంపలు వేసుకొని వెంకటేశ్వరస్వామికి క్షమాపణ కోరాలని లేని ఎడల ఆయన విధించే శిక్షకు సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రాఘవేంద్ర, లేపాక్షి మండల పార్టీ అధ్యక్షుడు అభిషేక్, తెదేపా నాయకులు అమర్‌నాథ్, బాలాజీ, వెంకటలక్ష్మి, జనసేన నాయకులు ఎ.ఉమేశ్, ఎన్.రాము, చక్రి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి సమరశంఖం

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ ఈ నెల 25న ఎస్టీయూ సమరశంఖం పేరుతో విజయవాడలో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. మండల వనరుల కేంద్రంలో సమరశంఖం పోస్టర్లను ఎస్టీయూ నాయకులు విడుదల చేశారు. 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు.

WANTED

We are looking for **Sales Officers & Field Assistants** for **Anantapur, Chittoor, Nellore & Kadapa Districts** to promote and sell fertilizers.

LOCATIONS
- Anantapur District : Hindupur, Kadiri
- Chittoor District : Tirupati, Madanapalle, Nayudupeta
- Kadapa District : Kadapa (District Headquarters), Proddatur
- Nellore District : Guduru, Kavali

Eligibility: - Sales Officers: Minimum 3 years of experience in Fertilizer Sales
- Field Assistants: Minimum 1 year of experience in Fertilizer Sales

FARMOVA CHEMICALS & FERTILIZERS PVT LTD FARMOVA GLOBAL
Plot No.46, Anusha Avenue, Road Number. 71,
Jubilee Hills, Navanirman Nagar Colony, Hyderabad, 500033. TG.
E-mail:hr@farmova.com

ఉచిత న్యాయ సహాయంపై సందేహాలున్నాయా?

అనంతపురం(మూడోరోడ్డు),న్యూస్‌టుడే: ఉచిత న్యాయ సహాయం పొందటంపై ఏవైనా సందేహాలున్నాయా? తగిన సలహాలు, సూచనలు ఆశిస్తున్నారా? నివృత్తికి 'ఈనాడు' అవకాశం కల్పిస్తోంది. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) అందించే సేవలకు పాఠకులకు తెలియజెప్పే కార్యక్రమాన్ని రూపొందించింది. ఉచిత న్యాయ సహాయంపై సందేహాలకు డీఎల్ఎస్ఏ కార్యదర్శి, న్యాయమూర్తి ఎన్.రాజశేఖర్ సమాధానాలు ఇస్తారు. పాఠకులు తమ సందేహాలను ఫోన్ చేసి తెలుసుకోవచ్చు. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, సంవత్సర వార్షిక ఆదాయం రూ.3 లక్షల్లోపు ఉన్న వారికి డీఎల్ఎస్ఏ ఉచిత న్యాయ సహాయం అందిస్తుంది. జాతీయ విపత్తుల బాధితులు, ఇతర పీడిత వర్గాల వర్గాల ప్రజలు తమకు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.

ఈనాడు మీ తోడు

- **తేది:** 23-02-2026 (సోమవారం)
- **సమయం:** ఉదయం 11 నుంచి 12 గంటలలోపు

ఫోన్ చేయాల్సిన నంబరు: **94409 01044**

పిల్లలను ప్రోత్సహించడం సామాజిక బాధ్యత

కొత్తచెరువు, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాల పిల్లలను ప్రోత్సహిస్తూ వారిలో ఆత్మస్థైర్యం నింపడం సామాజిక బాధ్యత అని డీఈవో క్రిష్టప్ప పేర్కొన్నారు. కొత్తచెరువులో మైనారిటీ షాదీఖానాలో జిల్లా సహిత విద్య విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ పుల్లన్న ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జిల్లాస్థాయి ఆర్ట్స్, కల్చరల్ పోటీలకు 32 మండలాల నుంచి ప్రత్యేక అవసరాల పిల్లలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల పిల్లలు వారి స్థాయిలో వివిధ అంశాల్లో ప్రతిభను కనబరచడం అభినందనీయమన్నారు. డ్యాన్స్, పాటలు, డ్రాయింగ్, పెయింటింగ్, క్రాఫ్ట్ పోటీలు వారిలో ఆత్మస్థైర్యం నింపుతాయన్నారు.

మంజూరు ఇంకెప్పుడు?

మెడికల్ రీయింబర్స్‌మెంట్‌పై ఎన్‌జీవో సంఘం మొర

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు, విశ్రాంత ఉద్యోగులకు సంబంధించిన మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు 7 నెలలుగా మంజూరు చేయటం లేదని.. వారంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల ఏపీఎన్‌జీవో సంఘం జిల్లా అధ్యక్షులు మాదవ్, రామ్మోహన్, ఉపాధ్యక్షుడు శ్రీధర్ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం అనంతపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరిని వారు కలిసి ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. ● ఉమ్మడి అనంతపురం జిల్లాలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు దస్త్రాలన్నీ సర్వజన వైద్యశాలకు వస్తాయని తెలిపారు. కొంత మంది ఉద్యోగులు కావాలనే బిల్లులను మంజూరు చేయటం లేదని ఆరోపించారు. బిల్లులు మంజూరయ్యాయా.. లేదా? అని తెలుసుకునేందుకు వ్యయ, ప్రయాసలకోర్చి సుదూర ప్రాంతాల నుంచి సర్వజన వైద్యశాలకు వస్తున్నారని వివరించారు.

డాక్టర్ మల్లీశ్వరికి సమస్యలను వివరిస్తున్న ఏపీఎన్‌జీవో సంఘం నేతలు

విద్యుత్తు నియంత్రికలకు రైతులే మరమ్మతులు!

పెద్దజలాపురంలో నియంత్రికకు మరమ్మతులు చేస్తున్న రైతు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: శింగనమల మండల పరిధిలోని జూల కాలవ, పెద్దజలాపురం గ్రామాల్లో పంట పొలాల్లో ఏర్పాటు చేసుకున్న విద్యుత్తు నియంత్రికలు రైతులే మరమ్మతులు చేసుకుంటున్నారు. తరచూ నియంత్రికలు మరమ్మతులకు గురవుతున్నా విద్యుత్తుశాఖ సిబ్బంది స్పందించడం లేదని అన్నదాతలు వాపోయారు. దీంతో నియంత్రికలపై ఎక్కి 11 కేవీ తీగలకు మరమ్మతులు చేస్తున్నట్లు వారు తెలిపారు. మండల విద్యుత్తుశాఖ అధికారి సుదర్శన్‌రెడ్డిని వివరణ కోరగా రైతులు సమాచారం ఇస్తే మరమ్మతులు చేస్తామన్నారు.

కష్టపడే తత్త్వం విజయానికి సోపానం

● ఈనాడు-ఈటీవీ జిల్లాస్థాయి ప్రతిభాపాటవ పోటీల్లో వక్తలు

మాట్లాడుతున్న డీఈవో ప్రసాద్‌బాబు, చిత్రంలో విద్యాశాఖ ఏడీ మునీర్‌ఖాన్, ఈనాడు యూనిట్ మేనేజర్ చంద్రశేఖర ప్రసాద్, పీవీకేకే ప్రిన్సిపల్ చంద్రశేఖరరెడ్డి

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: పట్టుదలకు తోడు కష్టపడే తత్త్వం ఉన్నప్పుడు కచ్చితంగా విజయం దక్కుతుందని జిల్లా విద్యాశాఖాధికారి ప్రసాద్‌బాబు తెలిపారు. ఈనాడు, ఈటీవీ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని పీవీకేకే డిగ్రీ, పీజీ కళాశాలల్లో జిల్లాస్థాయి ప్రతిభాపాటవ పోటీలు జరిగాయి. ఈనాడు అనంతపురం యూనిట్ మేనేజరు చంద్రశేఖర్ ప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డీఈఓ మాట్లాడుతూ విద్యలో రాణిస్తే ఏరంగంలోనైనా గెలుపు సాధించవచ్చన్నారు. పోటీ పరీక్షల్లో రాణించాలంటే విద్యా అనుబంధ రంగాల్లోనూ నైపుణ్యాలు పెంచుకోవాలన్నారు. త్వరలో పదో తరగతి పరీక్షలు మొదలవుతాయని, మంచి మార్కులు తెచ్చుకోవాలంటే ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాల, ప్రాంతీయ స్థాయి పోటీల్లో నెగ్గి జిల్లా స్థాయికి రావడం ప్రశంసనీయమన్నారు. ఈనాడు యూనిట్ మేనేజర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఈ పోటీలు నిర్వహించామన్నారు. దాదాపు ఆరు లక్షల మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నట్లు చెప్పారు. చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగాల కోసం మౌఖిక పరీక్షకు హాజరైనప్పుడు ఇతర అంశాల్లో ప్రావీణ్యం ఉందో లేదో గమనిస్తారన్నారు. ఈనాడు, ఈటీవీల్లో తాజా వార్తలు అందించడంతో పాటు అన్ని వర్గాలకు చేరువగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బాలాజీ బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్‌రెడ్డి, విద్యాశాఖ సహాయ సంచాలకులు మునీర్‌ఖాన్ మాట్లాడారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు నాగేంద్రకుమార్, విశ్రాంత ఉపాధ్యాయుడు రమేష్‌బాబు, చిత్రలేఖన ఉపాధ్యాయుడు సాజిద్‌బాష పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

విజేతలు వీరే....

✦ వ్యాసరచన: జోయనాజ్, ప్రథమ (మాంటిస్సోరి పాఠశాల, అనంతపురం), హాసిని రెడ్డి, ద్వితీయ (విశ్వభారతి, అనంతపురం), తనుశ్రీ, తృతీయ (నారాయణ పాఠశాల, హిందూపురం).

✦ చిత్రలేఖనం: లిఖిత, ప్రథమ (జడ్పీ హెచ్‌ఎస్, కదిరి), మాపుతేజ, ద్వితీయ (జేబీ పాఠశాల, కళ్యాణదుర్గం), హప్స, తృతీయ (వాల్మీకి పాఠశాల, కదిరి).

✦ వక్తృత్వం (ఉపన్యాసం): గగనప్రియ, ప్రథమ (ఎల్ ఆర్‌జీ పాఠశాల, హిందూపురం), పావని, ద్వితీయ (ఎస్ వీవీఎన్, రాయదుర్గం), జానయ, తృతీయ (జడ్పీజీ హెచ్‌ఎస్, హిందూపురం).

✦ క్విజ్: జస్వంత్‌కుమార్‌రెడ్డి, ప్రథమ (శ్రీసాయి విద్యానికేతన్, అనంతపురం), మహమ్మద్ అల్తాఫ్, ద్వితీయ (కేసీ జీహెచ్, కళ్యాణదుర్గం), నరసింహ, తృతీయ (డాక్టర్ ఆర్కే ఎమ్ఎహెచ్ఎస్, రాయదుర్గం)

నాలుగు విభాగాల్లో పోటీలు

'ఆధునిక విజ్ఞానం-లాభాలు-నష్టాలు' అంశంపై వ్యాసరచన, 'పర్యావరణ కాలుష్యం-పరిష్కార మార్గాలు'పై చిత్రలేఖనం, 'యువతపై సామాజిక మాధ్యమాల ప్రభావం' అంశంపై వక్తృత్వం, వర్తమాన అంశాలు, జనరల్ నాలెడ్జిపై క్విజ్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఒక్కో అంశంలో ప్రాంతీయ స్థాయిలో విజేతలుగా నిలిచిన ముగ్గురు చొప్పున తలపడ్డారు. వీరిలో అనంతపురం, తాడిపత్రి, గుంతకల్లు, కళ్యాణదుర్గం, రాయదుర్గం, హిందూపురం, ధర్మవరం, కదిరి, మడకశిర కేంద్రాల నుంచి వచ్చిన వివిధ పాఠశాలల విద్యార్థులున్నారు. అనంతరం విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు.

హాజరైన విద్యార్థులు, ఉపాధ్యాయులు

సృజనాత్మకతకు దోహదం

ఈనాడు ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి చిత్రలేఖన పోటీల్లో ప్రథమ బహుమతి దక్కింది. ఇలాంటి ప్రతిభా పాటవ పోటీలు మాలో దాగిన సృజనాత్మకతను బయటపెట్టేందుకు దోహదపడతాయి. అంతేగాకుండా పోటీ తత్త్వం అలవడుతుంది. - లిఖిత, కదిరి

చాలా సంతోషంగా ఉంది



ప్రతిభాపాటవ పోటీలు చాలా బాగున్నాయి. నాకు వ్యాస రచనలో ప్రథమ బహుమతి దక్కడం సంతోషంగా ఉంది. విద్యార్థులకు ఇలాంటి పోటీలు అవసరం. వీటిల్లో పాల్గొనడం ద్వారా మన ఆలోచనలు పదునెక్కుతాయి. ఇలాంటివి మరిన్ని నిర్వహించాలి.
-జోయనాజ్, అనంతపురం

పత్రికలు చదవడం అలవాటైంది

ఈనాడు ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో ప్రథమ బహుమతి పొందా. నాలుగు నెలలుగా పాఠశాలల్లో ఈ పోటీలు జరిగాయి. బహుమతి సాధించాలన్న లక్ష్యంతోనే ఈనాడు పత్రిక చదవడం అలవాటు చేసుకున్నా. దీనివల్ల విజ్ఞానం పెరుగుతుంది. ఇలాంటి పోటీలు మరిన్ని పెట్టాలి. - జశ్వంత్‌కుమార్‌రెడ్డి, అనంతపురం

స్టేజీ భయం పోయింది

ఉపన్యాస పోటీల్లో జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి దక్కడం చాలా ఆనందంగా ఉంది. ప్రతిభాపాటవ పోటీల్లో తలపడటం ద్వారా స్టేజీ అంటే ఉన్న భయం పోయింది. అంతకుముందు వేదిక పైకెక్కాలంటే వణికిపోయేదాన్ని. ఇప్పుడు ధైర్యంగా, చక్కగా ఉపన్యసించడం వచ్చింది.
-గగనప్రియ, హిందూపురం

గంగాజలాన్ని ఊరేగింపుగా తెస్తున్న అర్చకులు, అధికారులు

గవిమఠం బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ఉరవకొండ: ఉరవకొండ కరిబసవస్వామి గవిమఠం చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం రాత్రి ప్రారంభం అయ్యాయి. ఇందులో భాగంగా పీఠాధిపతి చెన్నబసవ రాజేంద్రస్వామి ఆదేశాలతో ఆలయ ప్రాంగణంలోని ట్యాంకుల వద్ద గంగపూజను నిర్వహించారు. పూజించిన జలాలను ఊరేగింపుగా తీసుకువచ్చి, కంకణ మండపంలో పెట్టారు. ఉత్సవాలు ముగిసేంత వరకు పూజలు చేయనున్నారు. కార్యక్రమంలో మఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి, దేవదాయ సహాయ కమిషనరు మల్లికార్జునప్రసాద్, అర్చకుడు విరూపాక్షి, మఠం సిబ్బంది గోపి, నారాయణస్వామి, మధు, వీరశైవ లింగాయత్ సంఘం ప్రతినిధులు నాగన్నగౌడ్, నిరంజన్‌గౌడ్, జయరామిరెడ్డి, చంద్రమౌళి పాల్గొన్నారు.

కదిరి ఆలయ సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి దర్శనం నేటి (సోమవారం) ఉదయం ఆరు నుంచి 6.30 గంటల వరకు ఉంటుంది. ఖాద్రీశునికి 6.45 గంటల నుంచి 9 గంటల మధ్య అభిషేక, స్వర్ణ కవచ సేవలు. తర్వాత 9 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు తిరిగి సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు భక్తులకు స్వామివారి సర్వదర్శనం ఉంటుంది. భక్తుల రద్దీని బట్టి దర్శన సమయాన్ని మరింత పొడిగిస్తారు.

ఏఐ ఆధారిత వ్యవసాయ సలహా సేవలు

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న డీడీహెచ్ ఉమాదేవి, ఏడీహెచ్ దేవానంద, తదితరులు

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: చిన్న తరహా రైతులకు ఆదాయం పెంచడంతోపాటు ఏఐ ఆధారిత, వ్యవసాయ సలహా సేవలను విస్తరించేందుకు సిస్కో ప్రాజెక్టు ఉపయోగపడుతోందని ఉద్యానశాఖ ఉపసంచాలకులు ఉమాదేవి పేర్కొన్నారు. శనివారం ప్రాంతీయ ఉద్యాన శిక్షణా కేంద్రంలో సిస్కో ప్రాజెక్టుకు సంబంధించిన గోడపత్రాలను ఆవిష్కరించారు.

" సిస్కో ఇండియా సహకారంతో ఉద్యానశాఖ భాగస్వామ్యంతో చిన్న, సన్నకారు రైతులకు సాంకేతిక, డేటా ద్వారా సాధికారత కల్పించే డిజిటల్ గ్రీన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చాం.. యాప్ ద్వారా ఏఐ ఆధారిత సలహాలు, సూచనలు అందజేస్తాం. ఉద్యాన పంటల సాగు, ఆశించే తెగుళ్ల, పథకాలు రాయితీలు, తదితర వాటిని యాప్‌లో చూసుకోవచ్చు.. ఎక్కువ మంది రైతులను యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునేలా గ్రామ ఉద్యాన సహాయకులంతా సహకరించాలి" - డీడీహెచ్

వైద్య కళాశాలకు కొత్తగా నాలుగు పీజీ సీట్లు

అనంతపురం (వైద్యం), న్యూస్‌టుడే: అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల పరిధి సూపర్ స్పెషాల్టీ వైద్యశాలలో ఉన్న పీడియాట్రిక్ సర్జరీ విభాగానికి కొత్తగా నాలుగు పీజీ సీట్లను నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్‌ఎంసీ) మంజూరు చేసింది. 2025-26 ఏడాదికి సంబంధించి కొత్త సీట్లు రావడంతో శనివారం వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయశ్రీ, సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరిని ఆ విభాగం అధిపతి డాక్టర్ చలపతి, వైద్యులు మృదుల, స్వాతి, ఎన్‌ఎంసీ కమిటీ సభ్యుడు డాక్టర్ మధుసూదన్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన పీజీ సీట్ల కేటాయింపుతో చిన్నపిల్లలకు మెరుగైన వైద్యచికిత్సలు అందుబాటులోకి వస్తాయన్నారు.

ఐదుగురు విద్యార్థుల డిబార్

ఎస్కేయూ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో మొదటి సెమిస్టర్ పరీక్షల్లో మాస్‌కాపీయింగ్‌కు పాల్పడుతున్న 5 మంది విద్యార్థులను డిబార్ చేసినట్లు పరీక్షల విభాగం సంచాలకులు ఆచార్య జీవీ రమణ తెలిపారు. అనంతపురం శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో ముగ్గురు, గుత్తి ఎంఎస్ డిగ్రీ కళాశాలలో ఒకరు, హిందూపురం బాలాజీ విద్యామందిర్‌లో ఒకరిని డిబార్ చేశామన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

బెస్త/ గంగపుత్ర అవివాహితులకు సువర్ణావకాశం

నేడు బెస్త/గంగపుత్ర అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లి పందిరి', బెస్త/గంగపుత్ర అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (ఆదివారం, ఫిబ్రవరి 22న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099, 91547 72006 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

అలరించిన బాలోత్సవం

ఆజాద్‌నగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: పిల్లల పండగ 'బాలోత్సవం-2026' నగరంలోని ఎస్ఎస్‌బీఎన్ కళాశాలలో శనివారం సందడిగా మొదలైంది. జిల్లా సంయుక్త కలెక్టర్ విష్ణుచరణ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. చదువులో తలమునకలయ్యే విద్యార్థులకు ఆటవిడుపు ఉండాలన్నారు. బాలోత్సవం పిల్లలకు మానసికానందాన్ని పంచడంతో పాటు వారిలోని అంతర్గత ప్రతిభకు వేదికగా నిలుస్తుందన్నారు. గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని, తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని కోరారు. డీఈవో ప్రసాద్‌బాబు మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకతకు పిల్లల పండగ దోహదపడుతుందన్నారు. బాలోత్సవ కమిటీల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పోటీలు నిర్వహిస్తున్నట్లు గుర్తుచేశారు. బాలోత్సం కమిటీ అధ్యక్షురాలు షమీమ్ మాట్లాడుతూ పుస్తకాలతో కుస్తీపట్టే చిన్నారుల్లో ఉత్సాహం నింపేందుకు ఈ కార్యక్రమం జరుపుతున్నట్లు చెప్పారు.

సభలో ప్రసంగిస్తున్న జేసీ విష్ణుచరణ్, పక్కన డీఈవో ప్రసాద్‌బాబు తదితరులు

ఆకట్టుకున్న విద్యార్థినుల నృత్యం

ఆకట్టుకున్న నృత్యాలు, నాటికలు: ఉత్సవంలో పిల్లలు ప్రదర్శించిన లఘు నాటికలు, జానపద, ఇతర నృత్యాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు గ్రామీణ వేషధారణలో తళుక్కుమన్నారు. గిరిజన జీవితాలను స్ఫురింపజేసే జానపద గీతాలకు చక్కగా నృత్యం చేశారు. కార్యక్రమాలను సాంస్కృతిక, అకడమిక్ విభాగాలు విభజించారు. దేశభక్తి గీతాల ఆలాపన, ఏకపాత్రాభినయాలు, కర్రసాము, క్లాసికల్ డ్యాన్స్ విచిత్ర వేషధారణ, కోలాటం తదితర పోటీల్లో పిల్లలు సత్తాచాటారు. ఆదివారమూ కొనసాగే ఈ ఉత్సవంలో సుమారు 150 పాఠశాలల నుంచి ఎనిమిది వేల మంది విద్యార్థులు భాగమవుతారు.

నిందితుల ప్రవర్తనలో మార్పులు రావాలి

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్

హిందూపురం, న్యూస్‌టుడే: క్షణికావేశంలో చేసిన తప్పులకు జైలు జీవితం అనుభవించి కారాగారం నుంచి బయటకు వెళ్లిన తర్వాత ప్రవర్తనలో మార్పు రావాలని సీనియర్ సివిల్ న్యాయమూర్తి వెంకటేశ్వర్లు నాయక్ అన్నారు. శనివారం జడ్జి ఉపకారాగారాన్ని తనిఖీ చేశారు. రిమాండ్‌లో ఉన్న నిందితుల వివరాలు అడిగి తెలుసుకొని న్యాయవాదులను ఏర్పాటు చేసుకోలేనివారు దరఖాస్తు చేసుకుంటే ఏర్పాటు చేస్తామన్నారు. కారాగారంలో సౌకర్యాలు, నాణ్యమైన భోజనం, వైద్యసదుపాయాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏపీపీ గోపాలకృష్ణ, ఉపకారాగారం అధికారి హనుమప్ప, లోక్ అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

'రప్పా..రప్పా అంటే ప్రజలు ఎప్పటికీ నమ్మరు'

తాడిపత్రి: వైకాపా నాయకులు ఇంకా రప్పా రప్పా అంటూ పాత కాలంలోనే ఉన్నారని, ఇలా ఉంటే ఎప్పటికీ ప్రజలు నమ్మే ప్రసక్తే లేదని మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. పురపాలికకు ఆదాయం తెచ్చేందుకు సోలార్ పవర్‌ప్లాంట్, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వంటివి వాటిపై ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి వ్యాఖ్యలను కొందరు వక్రీకరిస్తున్నారని అన్నారు. తాడిపత్రిలో సుమారు రూ. 50 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించామని తెలిపారు. ఏప్రిల్ నెలాఖరికి సోలార్‌ను పూర్తి చేసి పురపాలికకు ప్రతినెలా రూ. 30 లక్షలు ఆదాయం వచ్చేలా చూస్తామని చెప్పారు.

శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్‌తో ట్రోఫీలు అందుకుంటున్న హిందూపురం బాలికలు, తాడిపత్రి బాలుర జట్లు

క్రికెట్ ఛాంపియన్లుగా తాడిపత్రి, హిందూపురం జట్లు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లాస్థాయి బాలబాలికల అండర్-16 విభాగం లీగ్ క్రికెట్ ఛాంపియన్లుగా తాడిపత్రి, హిందూపురం జట్లు అవతరించాయి. లీగ్‌లో అత్యధిక పాయింట్లు సాధించిన ఈ జట్లను విజేతలుగా ప్రకటించారు. మూడు రోజులుగా జరిగిన పోటీలు శనివారంతో ముగిశాయి. బాలుర విభాగంలో తాడిపత్రి జట్టు విన్నర్‌గా నిలవగా, ఏఎస్‌వీ రాప్తాడు జట్టు రన్నరప్‌తో సంతృప్తి చెందింది. బాలికల విభాగంలో ఛాంపియన్‌గా హిందూపురం, రన్నరప్‌గా ధర్మవరం నిలిచాయి. బాలురలో ఉత్తమ బ్యాటరుగా బురానుద్దీన్, బౌలరుగా శ్రీశాంత్ (తాడిపత్రి) వ్యక్తిగత బహుమతులు అందుకున్నారు. బాలికల నుంచి ఉత్తమ బ్యాటరుగా కార్తిక (హిందూపురం), బౌలరుగా తనుజా (ధర్మవరం), ఫీల్డర్‌గా బృందా (ధర్మవరం) వ్యక్తిగత జ్ఞాపికలు అందుకున్నారు. అనంత క్రీడా గ్రామంలో చివరి రోజు జరిగిన బాలుర విభాగం పోటీలో తాడిపత్రి జట్టు ఏఎస్‌వీ రాప్తాడుపై 75 పరుగుల తేడాతో అలవోకగా నెగ్గింది. తొలుత బ్యాటింగ్ చేసిన తాడిపత్రి 40 ఓవర్లలో 183 పరుగులు చేయగా, రాప్తాడు 108 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది. బాలికల పోటీలో ఏఎస్‌వీ రాప్తాడు జట్టు ధర్మవరంపై 32 పరుగుల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన రాప్తాడు జట్టు 30 ఓవర్లలో 2 వికెట్లకు 195 పరుగులు చేసింది. ఎ.తరుణిక (106) సెంచరీ చేయగా, ఎం.లక్ష్మ మోహన్ (60) రాణించింది. ఛేదనలో ధర్మవరం జట్టు పోరాడినా 177 పరుగులకే పరిమితమై ఓడింది. ముగింపు కార్యక్రమానికి శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్, జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి యుగంధర్‌రెడ్డి, శిక్షకులు ఆర్.ప్రవీణ్, ఆర్. కుమార్, జయభార్గవ్, రాజశేఖర్ హాజరయ్యారు. విజేతలకు ట్రోఫీలు, వ్యక్తిగత బహుమతులు అందజేశారు.

కల్తీ పాపం వైకాపా నేతలదే..

● తితిదే పాలకమండలి సభ్యుడు ఎం.ఎస్.రాజు

మాట్లాడుతున్న తెదేపా జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, భాజపా జిల్లా అధ్యక్షుడు మోహన్ శేఖర్

మడకశిర, న్యూస్‌టుడే : అక్రమ సంపాదన కోసం వెంకటేశ్వరస్వామి భక్తుల నమ్మకాన్ని దెబ్బతీసే విధంగా లడ్డుతో పాటు అన్న ప్రసాదాల్లోనూ కల్తీ చేసిన పాపం నాటి వైకాపా ప్రభుత్వానిదే అని తితిదే పాలకమండలి సభ్యుడు, ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు మండిపడ్డారు. శనివారం మడకశిరలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తిరుమల మాడవీధుల్లో నడిచే సమయంలో ప్రధాని సైతం అచార వ్యవహారాలను గౌరవించి చెప్పులు లేకుండా నడుస్తారు. అయితే జగన్ చెప్పులు వేసుకుని నడిచి వెంకటేశ్వరుడి శాపానికి గురై 11 సీట్లకే పరిమితం అయ్యారని ఆరోపించారు. హిందూ మతం, వెంకటేశ్వరుడిపై నమ్మకం లేని కరుణాకర్‌రెడ్డిని ఛైర్మన్‌గా చేసి అక్రమ సంపాదనకు మార్గం చేసుకుని తిరుమల పవిత్రతను భ్రష్టు పట్టించారని అన్నారు. ఎమ్మెల్సీ మాదవరావు మా సభ్యులు చెప్పులు వేసుకుని ఉంటే రాజీనామా చేస్తామని సవాల్ విసిరారని, ప్రస్తుతం శాసనమండలిలో వైకాపా సభ్యులు చెప్పులు వేసుకుని వెంకటేశ్వరుడి చిత్రపటాలను ప్రదర్శించిన వీడియో బయటకు వచ్చిందని వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. భాజపా జిల్లా అధ్యక్షుడు మోహన్‌శేఖర్, జనసేన నాయకుడు ఆనంద్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై ప్రమాదం.. యువకుడి మృత్యువాత

ఘటనా స్థలంలో ప్రమాదానికి గురైన కారు

పెనుకొండ, న్యూస్‌టుడే: మండలంలోని గుట్టూరు శివారులోని 44వ జాతీయ రహదారిపై శనివారం జరిగిన ప్రమాదంలో ద్విచక్రవాహనదారుడు తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. కొత్తచెరువు మండలం కనిశెట్టిపల్లి గ్రామానికి చెందిన సాయికుమార్(30) పెనుకొండ మండలంలోని అమ్మవారిపల్లిలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో రన్నర్‌బాయ్‌గా పనిచేస్తున్నాడు. శనివారం మధ్యాహ్నం గుట్టూరు శివారులోని 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న ఓ హోటల్‌లో భోజనం చేసి ద్విచక్రవాహనం తీస్తుండగా బెంగళూరు వైపు నుంచి అతి వేగంగా వచ్చిన కారు ఆగి ఉన్న టాటాఏస్‌ను ఢీకొట్టింది. అది వచ్చి ద్విచక్రవాహనదారుడిని ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని పెనుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించగా కోలుకోలేక మృతి చెందాడు. మృతుడి సోదరుడు ప్రణిత్‌కుమార్ ఫిర్యాదు మేరకు కియా ఇండస్ట్రియల్ ఏరియా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇద్దరు పాత నేరస్థుల అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు, పోలీసు అధికారులు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: జల్సాలకు అలవాటుపడి ఖర్చుల కోసం దొంగతనాలను ఎంచుకున్న ఇద్దరు నిందితులు అనంతపురం, కడప నగరాల్లో జరిగిన పలు చోరీ కేసుల్లో పట్టుబడి కటకటాల పాలయ్యారు. నగర డీఎస్పీ శ్రీనివాసరావు శనివారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. తొలుత నిందితులు బాషా అలియాస్ కురుబ రామాంజనేయులు (నవోదయ కాలనీ, అనంతపురం), వల్లెపు ప్రసాద్ (శ్రీరామ్‌నగర్, కడప)ను మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. నిందితుల్లో ఒకడైన బాషా బేల్దారి పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. కూలి డబ్బులు జల్సాలకు సరిపోక సులువుగా డబ్బు సంపాదనకు చోరీలను ఎంచుకున్నాడు. గుంతకల్లు, అనంతపురం వన్‌టౌన్, త్రీటౌన్, ఫోర్త్ టౌన్ పరిధిలో దొంగతనాలు చేసి జైలుశిక్ష అనుభవించాడు. ఇతడిపై పామిడి పోలీస్‌స్టేషన్‌లో పోక్సో కేసు ఉంది. ఈ కేసులో కడప జైలుకు పంపగా, అక్కడ వల్లెపు ప్రసాద్‌తో పరిచయమైంది. జైలు నుంచి విడుదలయ్యాక ఇద్దరూ కలిసి మళ్లీ చోరీల బాట పట్టారు. ఈక్రమంలో కడప పట్టణంలో రెండు ద్విచక్ర వాహనాలు, గుత్తి, బుక్కరాయసముద్రం, అనంతపురం వన్‌టౌన్, త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో తాళం వేసిన ఇళ్లకు కన్నాలేసి బంగారు, వెండి నగలు దొంగలించారు. చోరీ సొత్తును బాషా ఇంట్లో దాచి పెట్టారు. వాటిని అమ్మేందుకు శనివారం అనంతపురం నగరంలోకి ద్విచక్ర వాహనంపై వస్తూ పోలీసులకు చిక్కారు. నిందితుల నుంచి సుమారు రూ. 25 లక్షలు విలువచేసే నెక్లెస్‌లు, గొలుసులు, ఉంగరాలు, కమ్మలు, కాళ్లపట్టీలు, కడియాలు, రెండు బైకులు స్వాధీనం చేసుకున్నారు. సమావేశంలో సీఐలు రాజేంద్రనాథ్‌యాదవ్, జయపాల్‌రెడ్డి, శేషగిరి, రాగిరి రామయ్య, ఎస్సైలు రాజశేఖర్‌రెడ్డి, తులశన్న, శరత్‌చంద్ర పాల్గొన్నారు.

EENADU e Classifieds

AGRI BUSINESS

అనంతపురం నగరంలోని రుద్రంపేట, ఆలమూరు సమీపంలో అన్ని సదుపాయాలతో కూడిన 55x125 సైజుగల విశాలమైన గొర్రెల ఫారం లీజుకు ఇవ్వబడును. ఆసక్తిగలవారు సంప్ర॥ 9133399861

BUSINESS SERVICES

BUSINESS OFFER

బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెని 7382114647.

Vedhiamruth మీఇంటివద్ద నుండి పార్ట్/ఫుల్‌టైం చేస్తూ అధిక ఆదాయం అందరూ అర్హులే వీక్లీ 5వేలు - 10వేలు సంపాదించు అవకాశం ✆ 9515706838

BUILDING CONSTRUCTION

TDR AP & TELANGANA BONDS BUY & SALE KAMESH 92 92 15 15 15

EDUCATION

COACHING CENTRES

ఉచిత శిక్షణ & ఉద్యోగావకాశం 10th పాస్/ ఇంటర్/ డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ అయినా విద్యార్థి విద్యార్థినులకు In-store Demonstrator/ MS-Office/ Soft Skills కోర్సుల నందు ఉచిత హాస్టల్ & భోజనం సదుపాయాలతో కూడిన ఉచిత శిక్షణకై సంప్రః Sun Skills ట్రైనింగ్ సెంటర్, 2nd ఫ్లోర్, Agisam Complex, డ్రస్ సర్కిల్ ఎదురుగ, కమలానగర్, అనంతపురం. ✆ 6304081005.

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్ రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 9399955545.

హిందూపురం రైల్వేస్టేషన్‌కి 3kmలో అద్భుతంగా డెవలప్ చేసిన ప్రాజెక్ట్‌లో ప్లాట్లు & 38 లక్షలకే డబుల్ బెడ్‌రూమ్ హౌసెస్ కలవు. సం: 6281824204

HOUSE FOR SALE

House Sale: in Sy.No: 212/2, Plot No: 34, Door No: 3-484, Side of Star Steels, Somanath Nagar, Anantapur. ✆ 9441228059.

LAND FOR SALE

సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా - 15 ఎకరాల కొబ్బరి తోట, 2 బోర్లు, డ్రిప్, NH-16 కి దగ్గరలో, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సంప్రదించవలసిన కాంటాక్ట్ నెంబర్: 9704322999, 7337228262.

PLOT FOR SALE

అనంతపురంటౌన్, సూర్యనగర్ నందు LNS గార్మెంట్స్ వెనుక LP No: 149/90, ప్లాట్ నంబర్ 10 తూర్పుఫేస్ 2.92 సెంట్లు (15x85) ప్లాట్ అమ్మబడును. ✆ 9440285259

ఏటీపీ To చెన్నైరోడ్, అనంతలక్ష్మీ ఇంజనీరింగ్ కాలేజ్ ఎదురుగా ఇటుకలపల్లి దగ్గర కమర్షియల్‌కు అనుకూలంగా ఉన్న 12 సెంట్లు ప్రైవేటిట్ అమ్మబడును. (డైరెక్ట్) 9440285259

అరవకూరు దగ్గర, బళ్లారి హైవేకి మొదటి బిట్టు, కార్గో హబ్- ఎయిర్పోర్ట్ దగ్గరలో 50 సెంట్స్ ప్లాటు అమ్మకానికి కలదు. సంప్ర: 9908469828.

SHOP FOR SALE

కర్నూలు కొత్త బస్టాండ్ సమీపమున త్రిగుణ క్లార్క్స్ ఇన్ హోటల్ ప్రక్కన BV రీజెండ్ ప్లాజా అపార్ట్‌మెంటులో గ్రౌండ్‌ఫ్లోర్ షాపులు 1646 Sft అమ్మకానికి కలవు. ప్రస్తుతం 65 వేలు బాడుగ వస్తుంది సంప్ర: 95818 27461, 99080 71153.

TO LET

COMMERCIAL

ATP సాయినగర్ 0 క్రాస్ నందు తూర్పు/ దక్షిణం కార్నర్ Bank ATM, మెడికల్ ల్యాబ్స్, జనరల్ స్టోర్స్, కమర్షియల్ బిజినెస్ కోసం షాపు బాడుగకు కలదు. 9440011481.

JOBS

ప్రొద్దుటూరు శ్రీ వాసవి పారామెడికల్ కాలేజి నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Qua: డిగ్రీ సెల్: 8341041767, 9885837730.

అనంతపురం టౌన్ గుత్తిరోడ్‌లో మాంటిస్సోరి స్కూల్ పక్కన గల JK Enterprises నందు పనిచేయుటకు Tally Billing ఆపరేటర్ కావలెను. ✆ 8008803109

విజయవాడ అన్నదానంలో శాఖాహార వంటచేయుటకు అనుభవంగల వంటమేస్త్రీ కావలెను. హిందువులు మాత్రమే. వంట సమయం: 5AM to 7PM ✆ 9100427894

స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ మరియు కంప్యూటర్ పరిజ్ఞానము కలిగిన యువతి/ యువకుడు కావలెను. శ్రీ గౌరమ్మ ట్రేడ్ & ఇన్వెస్ట్‌మెంట్, ATP. ✆ 9491415111.

హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే మొదటినెల 5వేలు కమీషన్. వర్కర్స్ జీ: 15K, ఫ్రీ వసతి, ఫుడ్. 8121541212

కడపజిల్లా వేంపల్లె లోని ప్రముఖ హైస్కూల్‌లో పనిచేయుటకు టీచర్స్, ఆయమ్మ, సెక్యూరిటీగార్డ్, ఫ్లోర్ ఇన్‌చార్జి, కేర్‌టేకర్లు కావలెను. భోజనం, వసతి కల్పించబడును. సం॥: 7396879051, 9502485242.

MARKETING/ SALES

అనంతపురంలో ప్రముఖ హాస్పిటల్‌కి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్-2 కావలెను. జీతం: 12,000 + ఇన్సెంటివ్స్+ DA, అర్హత: డిగ్రీ, 2-3 సం॥ల అనుభవం. సెల్: 9441323469.

TOURS AND TRAVELS

మార్చి 5 అస్సాం, కామాఖ్య, నేపాల్, ముక్తినాథ్, కాశీ, అయోధ్య, గుజరాత్, షిరిడీ, రామేశ్వరం, 11 జ్యోతిర్లింగాలు, 13 శక్తి పీఠాలు, ఒకే ట్రిప్పులో స్లీపర్ బస్ 9848782131

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. 94901 19768

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు: 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

హిందూపురం

• హిందూపురం • పెనుకొండ • మడకశిర

భక్తిశ్రద్ధలతో అంజన్న శిఖర స్థాపన

ప్రతిష్ఠించిన ధ్వజస్తంభం

హిందూపురం సాంస్కృతికం: పట్టణంలోని సడ్లపల్లిలో నిర్మించిన అభయాంజనేయస్వామి ప్రతిష్ఠాపనోత్సవాన్ని పురస్కరించుకుని రెండో రోజు శనివారం ప్రత్యేక పూజలు చేపట్టారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ నవగ్రహ, ఆంజనేయ, మృత్యుంజయ, రామతారక హోమాలు నిర్వహించిన అనంతరం ధ్వజ స్తంభం ప్రతిష్ఠించారు. ఆలయగోపురంపై ఐదు శిఖరాలను ప్రతిష్ఠించి శ్లోక్తంగా భక్తుల సహా స్వామిని ఊరేగించారు. సుమారు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులందరికీ భోజన వసతి కల్పించారు. ఆలయ నిర్మాణానికి స్థానిక వ్యాపారవేత్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి రూ.1,11,116 విరాళాన్ని అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కొల్హాపుర మహాలక్ష్మికి కలశ పూజ

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పట్టణంలోని కన్యకాపరమేశ్వరి వీధిలో ఉన్న కొల్హాపుర మహాలక్ష్మి ఆలయ కుంభాభిషేక మహోత్సవంలో భాగంగా శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికలో కలశస్థాపన చేపట్టారు. అనంతరం గణపతి పూజ, రక్షాబంధన, వాస్తుహోమం నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడు శ్రీనివాసప్రసాద్, కార్యదర్శి రవీంద్రనాథ్, భక్తులు పాల్గొన్నారు.

అమ్మవారికి పూజ చేస్తున్న అర్చకుడు

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం: 91548 46650
పెనుకొండ: 91000 20922
మడకశిర: 76759 19016

సమస్య: బీటీపల్లి ఇందిరమ్మ కాలనీలో వీధి దీపాలు లేక అంధకారం నెలకొంది. - తిప్పేస్వామి
సమాధానం: రెండు రోజుల్లో ఏర్పాటు చేస్తాం. - రంగస్వామి, సర్పంచి, తాళికెర
సమస్య: ఎస్.రాయపురం ఎస్సీ కాలనీలో మురుగునీరు ప్రవహిస్తోంది. - గోవిందప్ప
సమాధానం: హరితరాయబారుల ద్వారా తొలగిస్తాం. - రాధమ్మ, సర్పంచి, ఎస్.రాయపురం
సమస్య: నింకంపల్లి గ్రామంలో కాలువలు శుభ్రం చేయాలి. - రమేశ్‌బాబు
సమాధానం: మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయిస్తాం. - శంకర్, పారిశుద్ధ్య విభాగాధికారి
సమస్య: కిరికెరలోని వీవర్స్‌కాలనీ శివారులో వీధి దీపాలు వెలగడం లేదు. - గంగాధరప్ప
సమాధానం: వెంటనే కొత్త దీపాలను ఏర్పాటు చేస్తాం. - భాగ్యమ్మ, సర్పంచి
- న్యూస్‌టుడే, గుడిబండ, హిందూపురం గ్రామీణం
సమస్య: బంద్రేపల్లి పాఠశాల ప్రాంతంలో కుళాయికి బిరడా అమర్చండి. - నన్నరంగప్ప
సమాధానం: పరిశీలించి బిరడా బిగిస్తాం. - నరసింహప్ప, సర్పంచి, ఎం.రాయాపురం
సమస్య: బి.జి.హళ్లిలో మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తుంది. - రాజన్న
సమాధానం: కాలువలు ఏర్పాటుకు ఉన్నతాధికారులకు నివేదిస్తాం. - సుధాకర్, ఉప ఎంపీడీవో
సమస్య: గొడకుంట ఇందిరమ్మ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. - నాగరాజు
సమాధానం: రెండు రోజుల్లో దీపాలు ఏర్పాటు చేయిస్తాం. - గిరిజమ్మ, సర్పంచి, తమ్మదేపల్లి
సమస్య: బంగారుపాళ్యంలో మురుగు కాలువలు లేక నీరు రోడ్డుపై ప్రవహిస్తుంది. - తిప్పేస్వామి
సమాధానం: కాలువల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాం. - రామారావు ఎంపీడీవో
- న్యూస్‌టుడే, రొళ్ల, అమరాపురం

సమస్య పరిష్కరించారు

హిందూపురం గ్రామీణం: 'ఈనాడు'లో ప్రచురితమయ్యే 'మేమున్నాం..' మీకుతోడుగా దృష్టికి వచ్చిన సమస్యలో నెలకొన్న డ్రైనేజీల మురుగు నిల్వ సమస్యను ఈనెల 19న ప్రజలు తీసుకొచ్చారు. ఎంపీడీవో దాసో దరమ్మ స్పందించి పంచాయతీ సిబ్బంది చేత తొలగించేలా చర్యలు చేపట్టారు.

విద్యార్థుల అప్పగింత

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: బుళ్లసముద్రం సూర్యదిగ్విజయనికేతన్ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు కె.రంజిత్‌కుమార్, ఇ.రవికుమార్‌లు వసతి గృహంలో ఉంటూ చదువుకుంటున్నారు. శుక్రవారం ఉదయం 9.30 గంటల సమయంలో బయటకు వెళ్లిపోయారు. అనంతరం పాఠశాల, హాస్టల్ విద్యార్థుల కోసం పడపోవడంతో యాజమాన్యం వారి తల్లిదండ్రులకు తెలియజేసి, మడకశిర పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఎస్సై లావణ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. 24 గంటలల్లోపే హైదరాబాద్‌లోని కాచిగూడలో విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకొని ఇక్కడికి తెచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు.

పదిపై పట్టు.. వంద శాతం కొట్టు

ప్రత్యేక బోధనతో డీ గ్రేడ్ విద్యార్థులకు వసతిగృహ శిక్షణ

పులకుంట పాఠశాలలో చదివిస్తున్న ఉపాధ్యాయులు

హిందూపురం గ్రామీణం, చిలమత్తూరు, లేపాక్షి, న్యూస్‌టుడే: ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలు, గురుకుల, పురపాలక ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి చదివే విద్యార్థులు మార్చి 16నుంచి ప్రారంభమయ్యే పబ్లిక్ పరీక్షలు రాయడానికి విద్యాశాఖ పండర్ధిరోజుల ప్రత్యేక బోధన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ శిక్షణ ఇప్పటికి 75 రోజులు జరిగింది. హిందూపురం పట్టణ, గ్రామీణం, లేపాక్షి, చిలమత్తూరు మండలాల్లో 40 ఉన్నత పాఠశాలల్లో 2649 మంది విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులను ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించి పరీక్షకు సిద్ధం చేస్తున్నారు. బోధన తర్వాత వారి సామర్థ్యాన్ని గుర్తించడానికి పరిమిత మార్కులు కేటాయించి పరీక్ష రాయించి గ్రేడ్‌లను నిర్ణయించి, ఏ, బి, సి గ్రేడ్ సాధించిన విద్యార్థులు మంచి మార్కులు సాధించారు. వీరంతా ఉత్తీర్ణులవుతారు. మిగతా 25శాతంలో కష్టపడి ప్రణాళిక బద్ధంగా చదివితే ప్రతి సబ్జెక్టులో వంద మార్కులు సాధించే అవకాశం ఉంటుందని ప్రధానోపాధ్యాయులు భావిస్తున్నారు. అయితే డీ గ్రేడ్‌లో ఉన్న 393 మంది విద్యార్థులు వెనుకబడి ఉన్నారు.

మండలం	పాఠశాలలు	పది విద్యార్థులు	డీ గ్రేడ్
హిందూపురం	20	1389	245
లేపాక్షి	11	802	76
చిలమత్తూరు	9	456	72

వేసవి 15నుంచి 20మంది విద్యార్థులే ఉత్తీర్ణత చేరారు. చాలా మంది చేరేందుకు ఆసక్తి చూపడం లేదు. వారి తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రోత్సహించడం లేదు. వీరు కూడా తప్పనిసరిగా పాస్ కావాలని లేపాక్షి దగ్గర ఉన్న ప్రభుత్వ బీసీ బాలుర వసతిగృహంలో చేరి అనుభవం ఉన్న ఉపాధ్యాయులతో ప్రత్యేక బోధన చేయిస్తున్నారు.

ఆసక్తి చూపని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు

మండలాల బోధన ప్రక్రియలో అన్ని విభాగాల్లోనూ వెనుకబడిలో ఉన్న విద్యార్థులు తప్పనిసరిగా పాస్ కావాలని లేపాక్షి దగ్గర ఉన్న ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహంలో చేరి అనుభవం ఉన్న ఉపాధ్యాయులతో ప్రత్యేక బోధన సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించింది. అయితే

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- గంగప్ప, నాగరాజునాయక్, హనుమంతరెడ్డి, మండల విద్యాశాఖాధికారులు

డీ గ్రేడ్ విద్యార్థులకు లేపాక్షిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతుల బోధన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఎలా చదవాలి, పరీక్ష ఎలా రాయాలి, ప్రణాళిక ప్రకారం ఎలా సమయం కేటాయించి పరీక్ష జాగ్రత్తగా రాయాలి అనే అంశాలపై అవగాహన, చైతన్యం కల్పించి భయపోగొట్టి ఉత్తీర్ణులు కావాలని సెర్బుతారు.

అతివేగం ప్రాణాలకే ప్రమాదం

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న సీఐ జనార్దన్

లేపాక్షి: అతి వేగం ప్రాణాలకే ప్రమాదమని హిందూపురం గ్రామీణ మండల సీఐ జనార్దన్ సూచించారు. మండలంలోని చోళసముద్రం టోల్‌ప్లాజా వద్ద శనివారం వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. శిరస్త్రాణం ధరించకుండా వాహనాలను నడుపుతున్న వారికి అపరాధ రుసుం విధించకుండా వారిని కౌన్సిలింగ్ చేసేలా చైతన్యం కల్పించారు. ఎస్సై నరేంద్ర, పోలీసులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపో మేనేజర్‌కు సత్కారం

డీఎం శ్రీకాంత్, ఆయన సతీమణికి సత్కారం

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురం ఆర్టీసీ డిపో మేనేజర్‌గా పని చేస్తూ అనంతపురం బదిలీ అయిన శ్రీకాంత్‌ను శనివారం ఆర్టీసీ గ్యారేజీలో ఏర్పాటు చేసిన సమావేశంలో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన డిపో అభివృద్ధికి తీసుకొన్న చర్యలను కొనియాడారు. కార్యాలయ సూపరింటెండెంట్ షౌకత్‌అలీ, జేఎస్ రావ్, తిరుమలేశ్, నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ సంఘం నాయకులు రాజారెడ్డి, రంగనాథ్, వెంకటేశ్, రాంప్రసాద్ పాల్గొన్నారు. హిందూపురం ఆర్టీసీ డిపో నూతన మేనేజర్‌గా నియమితులైన మునిరామయ్యకు సంఘం నాయకులు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ ఎన్నిక

హిందూపురం, న్యూస్‌టుడే: స్థానిక ఆర్అండ్‌బీ కార్యాలయం ఆవరణంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ సమావేశం జరిగింది. సమావేశంలో డిపో అధ్యక్షుడిగా ఎస్.జిలాన్, కార్యదర్శిగా మల్లికార్జునలను ఎన్నుకొని పాత కమిటీ సభ్యులను యథాతథంగా కొనసాగించారు. సమావేశంలో సంఘం జోనల్ నాయకులు బాబయ్య, రీజినల్ ప్రెసిడెంట్ జీవైపీ రావు, కార్యదర్శి శ్రీనివాసులు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు పాల్గొన్నారు.

చిన్నపిల్లలకు ఉచిత వైద్య శిబిరం

హిందూపురం గ్రామీణం: ఆస్మా, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడే చిన్నారులకు పట్టణానికి చెందిన వైద్యుడు వెంకటరమణ పర్యవేక్షణలో స్థానిక ప్రణయ్ చిన్నపిల్లల ఆస్పత్రిలో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. కర్ణాటకలోని బెంగళూరుకు చెందిన వైద్యనిపుణురాలు శ్రుతి పాల్గొని పిల్లలకు వైద్య పరీక్షలు చేశారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

చిలమత్తూరు : 33కేవీ అత్యవసర మరమ్మతులు కారణంగా నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ నారాయణస్వామి తెలిపారు. ఆదివారం మొరంపల్లి ఫీడర్‌కు సంబంధించి మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఉంటుందని తెలిపారు. కొడికొండ చెక్‌పోస్టు, అంజితాండ, దిగువపల్లితండా, కొడికొండ, మొరంపల్లి, బలిజపల్లి, దళవాయిపల్లి, మొరసనపల్లి, మొరసవాండ్లపల్లి, రొద్దంవారిపల్లి తదితర గ్రామాల్లో అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

అందరి సహకారంతో ఉత్సవాలు విజయవంతం

లేపాక్షి : లేపాక్షిలో మహాశివరాత్రి సందర్భంగా ఐదు రోజుల పాటు నిర్వహించిన ఉత్సవాలు అధికారులందరి సహకారంతో విజయవంతం అయ్యాయని ఆలయ కమిటీ ఛైర్మన్ రమానందన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఆలయంలో ఛైర్మన్ శాఖల వారీగా అధికారులను సత్కరించారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నేతృత్వంలో భవిష్యత్తులో ఆలయంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఛైర్మన్ వివరించారు. హిందూపురం డీఎస్పీ మహేష్, సీఐలు జనార్దన్, రాజగోపాల్‌నాయుడు, ఆంజినేయులు, అబ్దుల్‌కరీం, తహసీల్దార్ సౌజన్యలక్ష్మి, ఎంపీడీవో నరసింహులు, వైద్యాధికారి రాజ్‌కుమార్, విద్యుత్ ఏఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని మహిళ ఆత్మహత్య

మడకశిర గ్రామీణం: మండలంలోని పత్తికుంట గ్రామానికి చెందిన నాగరత్నమ్మ(62) శుక్రవారం అర్ధరాత్రి ఊరు పక్కనే ఉన్న చింతచెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు అందించిన వివరాల మేరకు.. మృతురాలు మూడు నెలల క్రితం పావగడ ఆసుపత్రిలో కంటి ఆపరేషన్ చేయించుకుంది. కంటి నొప్పి అధికంగా ఉండటంతోపాటు రెండు నెలల నుంచి కడుపునొప్పి రావడంతో చికిత్స చేయించుకుంది. అయినా తగ్గకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. భర్త హనుమంతరాయప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు హెడ్‌కానిస్టేబుల్ సత్యరాజ్ తెలిపారు.

శ్రీ బాలాజీ విద్యావిహార్, గోరంట్ల

ప్రకటన

శ్రీ బాలాజీ విద్యావిహార్, గోరంట్లలోని ఇంగ్లీషు ప్రాథమిక పాఠశాల (1 నుండి 5 త॥) 2019-20 విద్యా సంవత్సరము నుండి మూసివేయబడినది. దీనికి సంబంధించి ఏవైన అభ్యంతరాలు ఉన్నయెడల ఒక వారము లోపల 9441665845 ఫోన్ నంబరుకు సంప్రదించగలరు.

కరస్పాండెంట్: పి.రామక్రిష్ణ, B.Sc., B.Ed., గోరంట్ల

లోక్ అదాలత్‌తో రాజీ మార్గంలో కేసుల పరిష్కారం

బ్యాంకు అధికారులు, న్యాయవాదులతో మాట్లాడుతున్న ఏడీజే కంపల్లె శైలజ

హిందూపురం, న్యూస్‌టుడే: బ్యాంకు, ఇతర అన్ని సమస్యలను రాజీ మార్గంలో లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని జిల్లా అదనపు న్యాయమూర్తి కంపల్లె శైలజ అన్నారు. స్థానిక జిల్లా అదనపు న్యాయస్థానంలో శనివారం ఏడీజే బ్యాంకు అధికారులు, న్యాయవాదులతో లోక్ అదాలత్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. మార్చి 14వ తేదీన జరిగే లోక్ అదాలత్‌లో రాజీ కేసులు అన్ని పరిష్కరించుకోవచ్చన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బకాయిలకు సంబంధించి నోటీసులు జారీ చేసి రాజీ మార్గాన్ని సూచించాలన్నారు. లోక్ అదాలత్‌లో భరణం, ప్రమాదబీమా, బీఎస్ఎన్ఎల్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థలు తమ కేసులను పరిష్కరించుకోవచ్చని న్యాయమూర్తి అన్నారు. సమావేశంలో ఏపీపీ గోపాలకృష్ణ, ఏజీపీ రామచంద్రప్ప, న్యాయవాదులు సుదర్శన్, రాజశేఖర్, సిద్దు, శ్రీనివాస్‌రెడ్డి, కోదండరామారావు పాల్గొన్నారు.

మడకశిర: మడకశిర కోర్టులో మార్చి 14న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక కేసుల పరిష్కారం యే లా పోలీసులు, న్యాయవాదులు చొరవ చూపాలని జడ్జి ఆర్.అశోక్‌కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక కోర్టులో పోలీసు అధికారులతో సమావేశమై కేసుల పరిష్కారం పట్ల గ్రామాల్లో కక్షిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. సీఐలు రాజ్‌కుమార్, సుబ్రహ్మణ్యం, ఎస్సైలు, న్యాయవాదులు పాల్గొన్నారు.

మడకశిర: పోలీసు అధికారులతో మాట్లాడుతున్న జడ్జి ఆర్.అశోక్‌కుమార్

విద్యార్థులు క్రీడలపై ఆసక్తి కనబర్చాలి

క్రీడలను ప్రారంభిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ తదితరులు

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడలపై ఆసక్తి కనబర్చాలని మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేష్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని చైతన్య పాఠశాలలో స్ప్రింగ్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఛైర్మన్ క్రీడాపోటీలను ప్రారంభించారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఏఓ ప్రభాకర్‌రెడ్డి, డీఏన్ నాగరాజు, శ్వేత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాలువలు లేక కష్టాలు

సోమందేపల్లిలో కాలువలు లేక వృథా నీరు రోడ్డుపై ప్రవహించి మురుగుగా మారుతోంది. స్థిప్రాంతాల వారు దుస్తులు, పాత్రలు తోమడానికి ఉపయోగించిన నీరు రోడ్డుపై చేరుతోంది. పాదచారులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనాథ్‌ను వివరణ కోరగా కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామని, నిధులు రాగానే పనులు చేపడతామన్నారు. - న్యూస్‌టుడే, రొళ్ల

పరిగిలోని షుగర్ ఫ్యాక్టరీ రెండవ గేట్ సమీపంలో గ్రామ ప్రజలకు తాగునీటిని అందిస్తున్న పైప్‌లైన్ దెబ్బతిని నీరంతా వృథా అవుతోంది. ఈ ప్రాంతంలో తరచూ పైప్‌లైన్ మరమ్మతులకు గురవుతుండటంతో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. ఎన్నిసార్లు పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి అరుణ దృష్టికి తీసుకెళ్లినా మరమ్మతులు చేయిస్తామని తెలిపారు. - న్యూస్‌టుడే, పరిగి

పైప్‌లైన్ లీకేజీని అరికట్టాలి

సచివాలయ భవనం.. అసంపూర్తి నిర్మాణం

సోమందేపల్లి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో చేపట్టిన మూడో గ్రామ సచివాలయ భవనం ఇంకా పూర్తి పనులతో నిరుపయోగంగా మారింది. మూడేళ్లయినా పూర్తికాలేదు. మండల అధికారుల వీక్షణ సమావేశం కోసం తెదేపా హయాంలో నిర్మించిన భవనాన్ని సిబ్బంది, ప్రజలు ఉపయోగించుకొంటున్నారు. ఈ విషయంపై మండల ఇంజినీర్ రవికుమార్ మాట్లాడుతూ జిల్లా అధికారుల దృష్టికి తీసికెళ్లి పూర్తి చేయిస్తామన్నారు. - న్యూస్‌టుడే, సోమందేపల్లి.

చెత్త రహిత గ్రామాలే స్వచ్ఛ రథం లక్ష్యం

సబ్బును తీసుకొంటున్న మహిళ, పక్కన ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ, తెదేపా నాయకులు

సోమందేపల్లి, పరిగి, అగళి, న్యూస్‌టుడే: చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడం కోసమే స్వచ్ఛ రథం వాహనాన్ని ప్రభుత్వం మండలానికి ఒకటి కేటాయించినట్లు ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ, ఉప ఎంపీడీవోలు ప్రేమ్‌కుమార్, రాజశేఖర్ తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం సోమందేపల్లి, పరిగి, అగళి మండల కేంద్రాల్లో అధికారులు, తెదేపా నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో తెదేపా కన్వీనర్ వెంకటేశ్, నాయకులు చంద్రశేఖర్, సిద్ధలింగప్ప, రామకృష్ణ, సురేశ్ తదితరులతో కలసి ఎంపీడీవో పూజలు నిర్వహించి ప్రారంభించారు. పరిగిలో హిందూపురం పార్లమెంటరీ కార్యదర్శి వి.హనుమప్ప, నాయకులు బాలాజీ, సోమప్ప, గంగాధర్, ఎంపీడీవో పూలరెడ్డప్ప, డిప్యూటీ ఎంపీడీవో విజయభాస్కర్, స్వర్ణ పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి అరుణ, సచివాలయ ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు. అగళిలోనూ ఎంపీడీవో గంగాధర్, ఎంపీపీ రేణుక, జడ్పీటీసీ సభ్యుడు ఉమేశ్, గుండుమల చంద్రప్ప, కుంచటీగా కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, కన్వీనర్ తిప్పేస్వామి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

25న చలో విజయవాడ

లేపాక్షి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఈ నెల 25వ తేదీన రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని ఆ సంఘం ప్రతినిధులు జయకృష్ణ, ముద్దుకృష్ణ, హిదాయతుల్లా, విజయ్, నరసింహమూర్తి, నరేష్ తదితరులు పిలుపునిచ్చారు.

భూముల రీ సర్వేపై ర్యాలీ

గుడిబండ, న్యూస్‌టుడే: మండలంలోని కరికెరలో శనివారం భూముల రీ సర్వేపై ర్యాలీ నిర్వహించారు. రీ సర్వే ఉపతహసీల్దార్ రాంభూపాల్ రెడ్డి, మండల సర్వేయర్ ఫణికిశోర్, గ్రామ సర్వేయర్ నాగభూషణ, వీఆర్ఓ త్యాగరాజు, రాధామణి, గ్రామ వైద్యాధికారి హేమ, సర్పంచి గౌరమ్మలు ర్యాలీలో పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు

'దేవదేవుడితో ఆటలు వద్దు'

చిలమత్తూరు, న్యూస్‌టుడే: తిరుమల లడ్డూ కల్తీపై వైకాపా చేస్తున్న అవాస్తవాలు, అబద్ధ ప్రచారాలను దేవుడు చూస్తున్నాడని, దేవదేవుడితో ఆటలొద్దని కూటమి నాయకులు అన్నారు. శుక్రవారం శాసన మండలిలో వైకాపా ఎమ్మెల్సీలు చెప్పులేసుకుని వెంకటేశ్వరస్వామి చిత్ర పటాలను పట్టుకొని శాసనమండలిలో ప్రవేశించడాన్ని నిరసిస్తూ, ప్రతిపక్షానికి మంచి బుద్ధిని ప్రసాదించమని శనివారం భూనీళ సమేతుడైన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ విషయంలో వైకాపా ప్రభుత్వం చేసిన పాపాలకు నాయకులు ప్రాయశ్చిత్తం చేసుకోవాలని సూచించారు. తెదేపా కన్వీనర్ శ్రీనివాసులు, జనసేన కన్వీనర్ చిన్నప్రవీణ్, మండల కూటమి నాయకులు లక్ష్మీనారాయణయాదవ్, అశ్వర్థప్ప, రమణ, శ్రీదేవి, ముద్దన్న, గంగప్ప తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు ఆపన్నహస్తం

చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

మడకశిర : ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్న హస్తం అందిస్తుందని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నియోజకవర్గంలోని 104మంది లబ్ధిదారులకు రూ.75.72లక్షలు విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. వివిధ రోగాలతో బాధపడుతూ ఆర్థికస్థోమత లేక వైద్యం కోసం ఇబ్బందులు పడే వారికి సీఎం సహాయ నిధి ఎంతో ప్రయోజకరంగా మారిందన్నారు. జడ్పీటీసీ సభ్యుడు ఉమేష్, మండల కన్వీనర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల చొరవతో కంపచెట్ల తొలగింపు

రొద్దం, న్యూస్‌టుడే: మండలంలోని చెరుకూరు వద్ద నుంచి రొద్దంకి వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా పెరిగిన కంపచెట్లను పోలీసులు తొలగించడానికి చర్యలు చేపట్టారు. ఎస్సై వీరాంజనేయులు, పోలీసులు గ్రామానికి చేరుకుని స్థానికులతో చర్చించి పొక్లెయిన్ సాయంతో కంపచెట్లను తొలగింపజేశారు. అక్కడక్కడా ఏర్పడిన గుంతలకు మట్టి వేయించి చదును చేయించారు. అదేవిధంగా పెనుకొండ - మడకశిర వెళ్లే ప్రధాన రహదారిలోనూ కంపచెట్లను తొలగింపజేశారు.

ప్రధాన రహదారిలో కంపచెట్లను తొలగిస్తున్న పొక్లెయిన్

ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు.. అపరిశుభ్రం

చుట్టుపక్కల ఇళ్ల వారికి ఇబ్బందులు

పాంచజన్య స్కూలు పక్కన ఖాళీ స్థలంలో ఇలా..

హిందూపురం గ్రామీణం, సాంస్కృతికం, న్యూస్‌టుడే: పురపాలక సంఘం పరిధిలోని చాలా కాలనీల్లో ఖాళీగా ఉన్న ఇంటిస్థలాల్లో పిచ్చిమొక్కలు, ఇతరత్రా కంపచెట్లు పెరగడం, చెత్తాచెదారం పడేయడం, పందులు స్వైరవిహారం చేయడంతో సమీపంలో నివసించే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు, పాలక వర్గం సభ్యులు చూసీచూడనట్లు వ్యవహరించడంతోనే యజమానులు ఖాళీ స్థలాల్లో ఉన్న అపరిశుభ్రతను తొలగించుకోవడంలేదని ప్రజల్లో విమర్శలు ఉన్నాయి. అక్కడ మురుగు సైతం నిలిచి దుర్వాసన వస్తోందని, అనారోగ్యాలకు గురవుతున్నామని వాపోతున్నారు. దోమల ప్రభావం ఎక్కువై రాత్రివేళల్లో నిద్రించాలంటే ఇబ్బందిగా ఉందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఏయేప్రాంతాల్లో ఉందంటే..

స్థానిక ఆరుబంగ్లాల సమీపంలో ఉన్న పాంచజన్య స్కూలు, టీచర్స్‌కాలనీలో పార్కు వద్ద, పాండురంగనగర్‌లో మైన్‌రోడ్డు, బైపాస్ రోడ్డులో నాలుగైదు చోట్ల, హౌసింగ్ బోర్డు కాలనీలో, సదాశివనగర్, ముద్దిరెడ్డిపల్లిలోని అరవిందనగర్, గడ్డమీద ఏరియా, నింకంపల్లి రోడ్డులో, డీబీకాలనీ, డిఆర్‌కాలనీలలో..

పరిశీలించి చర్యలు చేపడతాం

- రమేశ్‌కుమార్, మున్సిపల్ ఛైర్మన్

అపరిశుభ్రంగా ఉన్న కాలనీలను అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లచే పరిశీలింపజేసి వాస్తవ పరిస్థితులను తెలుసుకుంటాం. ఇంటి స్థలాల యజమానులతో సమావేశమై శుభ్రంగా ఉంచి భద్రత కల్పించుకోవాలని నోటీసులు పంపుతాం. నిర్లక్ష్యంచేస్తే చట్టపరమైన చర్యలు చేపడతాం.

నగర వనం పనుల పరిశీలన

పెనుకొండ, న్యూస్‌టుడే: పట్టణ శివారులోని పాత చెక్‌పోస్టు వద్ద 44వ జాతీయ రహదారి పక్కన, పెనుకొండ కొండ మీద నిర్మాణంలో ఉన్న నగరవనాలను శనివారం అటవీశాఖ కన్జర్వేటర్ యశోదబాయి సందర్శించారు. ఈ సందర్భంగా కొండ మీద చేపడుతున్న, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఆరా తీశారు. అనంతరం అటవీశాఖ సిబ్బందితో చెత్తలేని పాలన(జీరోలిట్టర్ గవర్నెన్స్)పై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీఎఫ్‌వో చక్రపాణి, ఎఫ్‌ఆర్వో శ్రీనివాసులురెడ్డి, డీఆర్వో చాంప్లానాయక్ సిబ్బంది పాల్గొన్నారు.

పెనుకొండ కొండ పై నగర వనం పరిశీలిస్తున్న ఫారెస్ట్ కన్జర్వేటర్ యశోదబాయి, డీఎఫ్‌వో చక్రపాణి తదితరులు

బ్యాంక్ ఆఫ్ బరోడా (బైంక్ ఆఫ్ బడౌదా / Bank of Baroda)

హిందూపురం బ్రాంచ్, ఎమ్‌ఎఫ్‌రోడ్, హిందూపురం

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి/ల కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువుకునే అనుబంధం 4 ప్రకారం)

ఇందుమూలముగా, బ్యాంక్ ఆఫ్ బరోడా, హిందూపురం బ్రాంచ్ అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 యొక్క 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని రూల్ 9తో చదివే సదరు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ నోటీసులో పేర్కొన్న బకాయి **తేది.09-12-2025 నాటికి రూ.37,31,729.88 పై. (అక్షరాల ముప్పై ఏడు లక్షల ముప్పై ఒక్క వేల ఏడు వందల ఇరవై తొమ్మిది రూపాయల ఎనభై ఎనిమిది పైసలు మాత్రమే)** కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ ప్లస్ కాస్ట్స్, చార్జీలు మరియు ఖర్చులతో సహా నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా

ఋణగ్రహీతలు : శ్రీమతి నిశ్చిత.కె, భర్త: శ్రీ హెచ్.వి. కిరణ్ కుమార్ (దరఖాస్తు దారు), శ్రీ హెచ్.వి.కిరణ్ కుమార్, తండ్రి: లేట్ బి.కె.వెంకటేష్ (సహ-దరఖాస్తు దారు)
చిరునామా: డి.నెం.7-3-152, మెయిన్ బజార్, హిందూపురం, శ్రీ సత్యసాయి జిల్లా-515201.

వార్లను కోరుతూ **తేది.10-12-2025న డిమాండ్ నోటీసు** జారీచేసినారు.

ఋణగ్రహీత/ హామీదారు/ తనఖాదారు సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ముఖ్యంగా ఋణగ్రహీత/ హామీదారు/ తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని చట్టము సందలి రూల్ 9 తో చదివే సదరు సెక్షన్ 13 సబ్-సెక్షన్ (4) & (12) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **తేది.18-02-2026** న స్వాధీనం చేసుకున్నారు.

ముఖ్యంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైననూ **రూ.37,31,729.88 పై. (అక్షరాల ముప్పై ఏడు లక్షల ముప్పై ఒక్క వేల ఏడు వందల ఇరవై తొమ్మిది రూపాయల ఎనభై ఎనిమిది పైసలు మాత్రమే)** మరియు తిరిగి చెల్లించే వరకు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం **తేది.09-12-2025 నుండి** వడ్డీ ప్లస్ కాస్ట్స్, చార్జీలు మరియు ఖర్చులతో సహా **బ్యాంక్ ఆఫ్ బరోడా, హిందూపురం** బ్రాంచ్ వారి చార్జీకి లోబడి ఉంటాయి.

స్థిరాస్తి వివరములు

19-01-2023 నాటి రిజిష్టర్ సేల్ డీడ్ నెం. 483/2023 ప్రకారం.
శ్రీ సత్యసాయి జిల్లా, హిందూపూర్ టౌన్ మరియు మున్సిపల్ ప్రాంతం, హిందూపూర్ పార్ట్-II, పాండురంగ నగర్, వార్డు నెం.9, ఎల్.పి.నెం. 3/88, మరియు డైరెక్టర్ ఆఫ్ టౌన్ & కంట్రీ ప్లానింగ్ హైదరాబాద్ వారిచే ఆమోదించబడిన లేఅవుట్, సర్వే నెం. 74-2బి, ప్లాట్ నెం. 23, దగ్గర డి.నెం.9-1-57 వద్ద ఉన్న ఆర్.సి.సి.రూఫ్డ్ రెసిడెన్షియల్ భవనం మొత్తం విస్తీర్ణం 90.22 చ॥గ॥లు, దానిలో క్రింది అంతస్తుబిల్ట్‌అప్ ఏరియా 812.00చ॥అ॥లు.
స్థలం కొలతలు: తూర్పు నుండి పడమర: 58అ॥లు లేదా 17.690మీ॥, ఉత్తరం నుండి దక్షిణం: 14అ॥లు లేదా 4.267మీ॥, మొత్తం విస్తీర్ణం: 90.22చ॥గ॥ల ప్లాట్ మరియు ఇల్లు.
హద్దులు: **తూర్పు:** 33 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.24లో గల ఓపెన్ సైట్, **ఉత్తరం:** అదే ప్లాట్ నెం.23లో గల హె.కె.నిశ్చిత గారి ఇల్లు, **దక్షిణం:** ఈడిగ ప్రభాకర్ గారి ఓపెన్ ప్రైవేట్ స్థలం. ఈ ఆస్తి శ్రీ హెచ్.వి.కిరణ్ కుమార్ గారి పేరున కలదు.

తేది : 18.02.2026, ప్రదేశం: హిందూపురం — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

(c) eenadu

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, పల్లె రఘునాథరెడ్డి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ఆపదలో ఉన్న కుటుంబానికి పెద్ద కొడుకుగా ముఖ్యమంత్రి చంద్రబాబు అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. శనివారం అనంతపురంలోని స్వగృహంలో 12 మందికి రూ.6.42 లక్షల చెక్కులను అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 243 మందికి రూ.2.44 కోట్లు ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు.

వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠాపన

తాడిమర్రి, న్యూస్‌టుడే: నిడిగల్లు గ్రామంలో లక్ష్మీనరసింహస్వామి, పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని శనివారం గ్రామ పెద్దలు వైభవంగా నిర్వహించారు. మూడు రోజులపాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. మూలవిరాట్టులను ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు చేశారు. భక్తులు స్వామి వారిని, అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ పెద్దలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రత్యేక అలంకరణలో లక్ష్మీనరసింహస్వామి

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి: 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: చెన్నేకొత్తపల్లి మండలం ప్రసన్నాయపల్లె గ్రామంలోని ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడటంతో వాహనదారులు, స్థానికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దారిని బాగు చేయాలి. **- హనుమంతరెడ్డి**

సమాధానం: పొక్లెయిన్‌తో గుంతలను చదును చేసి మట్టి తోలి బాగు చేయిస్తాం. **- గణేష్, పంచాయతీ కార్యదర్శి**

సమస్య: చెన్నేకొత్తపల్లి మండలం ఒంటికొండ గ్రామంలో పలు వీధుల్లో విద్యుత్తు స్తంభాలకు ఏర్పాటు చేసిన తీగలు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. సరిచేయాలి. **- రామకృష్ణ, స్థానికుడు**

సమాధానం: సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. **- రామాంజనేయులు, మండల విద్యుత్తుశాఖ అధికారి**

- న్యూస్‌టుడే, చెన్నేకొత్తపల్లి

గ్రంథాలయానికి సొంత భవనం కరవు

ప్రభుత్వ స్థలం కేటాయింపునకు హామీలతోనే సరి

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: లక్షకుపైగా జనాభా ఉన్న కదిరి పట్టణంలో ప్రభుత్వ గ్రంథాలయానికి సొంత స్థలం కేటాయించాలన్న వినతులను అధికారులు హామీలతోనే సరిపెడుతున్నారు. పాలకులతో పాటు గ్రంథాలయశాఖ అధికారులు భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులను కోరుతున్నా సంబంధిత యంత్రాంగం పట్టించుకోలేదు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గ్రంథాలయానికి వచ్చే పాఠకుల సంఖ్య వందలోనే ఉంటోంది. కావాల్సినన్ని పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. సొంత భవనం లేనందున పుస్తకాలను పాఠకులకు అందుబాటులో ఉంచకుండా పెట్టెల్లో భద్రపరిచారు.

అద్దె భవనంలో నిర్వహిస్తున్న కదిరి గ్రంథాలయం

అద్దె భవనంలో నిర్వహణ

కదిరిశాఖ గ్రంథాలయాన్ని కోర్టు రోడ్డులోని ఓ అద్దె భవనంలో పైఅంతస్తులో నిర్వహిస్తున్నారు. విశ్రాంత ఉద్యోగులు, వృద్ధులు పైఅంతస్తులోకి వెళ్లలేక పోతున్నారు. ఈ సమస్యను పాఠకులు గ్రంథాలయ అధికారులు, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. పదిహేనేళ్ల కిందట రెండు ప్రదేశాల్లో స్థలం కేటాయిస్తామని అధికారులు పేర్కొంటున్నప్పటికీ కార్యరూపం దాల్చలేదు. గత ఏడాది 25న గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి స్థలం కేటాయించాలని కోరుతూ ఆర్డీఓకు వినతిపత్రం పంపారు. ఆ తరువాత దృష్టిసారించకపోవడంతో స్థలం కేటాయింపు అంశం వినతికే పరిమితం అయింది. తాజాగా గ్రంథాలయ సంస్థ అధికారులు మరోసారి కదిరి ఆర్డీఓ, వీవీఎస్‌శర్మ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించారు. స్థల కేటాయింపు ప్రక్రియను చేపట్టాలని కదిరి తహసీల్దార్‌కు సూచిస్తున్నారు.

త్వరలోనే స్థలం అప్పగిస్తాం

కదిరి ప్రభుత్వ గ్రంథాలయానికి ఆశాఖ అధికారులు కోరిన విధంగా ఐదు సెంట్ల స్థలాన్ని కేటాయించాలని తహసీల్దార్‌కు ఆదేశించాం. గ్రంథాలయ, మున్సిపల్ అధికారులతో చర్చించి పాఠకులకు అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేయాలని సూచించాం. త్వరలోనే స్థలాన్ని కేటాయించి వారికి అప్పగిస్తాం. **- వీవీఎస్‌శర్మ, కదిరి ఆర్డీఓ**

ప్రజాదర్బార్‌లో వినతుల వెల్లువ

తలుపుల, న్యూస్‌టుడే: ప్రజా దర్బార్‌లో వచ్చిన వినతులను పరిశీలించి అర్హులందరికీ న్యాయం చేస్తామని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ఈదులకుంటపల్లి పంచాయతీ మంగాపురంపల్లి ఆర్డీటీ కమ్యూనిటీ భవనంలో శనివారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వ్యక్తిగత సమస్యలపై ఎక్కువగా వినతులు వచ్చినట్లు తెలిపారు. ఓ మహిళ విద్యుత్తు స్తంభం కావాలని కోరడంతో విద్యుత్తు శాఖ ఏఈ శివశేఖర పిలిచి తక్షణం స్తంభాన్ని ఏర్పాటు చేయాలన్నారు. అంతకు ముందు తలుపులలో స్వచ్ఛ వాహనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. సర్పంచి కుమారి బాయి, తహసీల్దార్ రవిప్రసాద్, ఎంపీడీవో నసీమా, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తెదేపా మండల కన్వీనర్ మేడా శంకర, కోకన్వీనర్ శ్రీరామిరెడ్డి, నాయకులు దేవేంద్రనాయక్, శ్రీరామిరెడ్డి, జయంద్ర పాల్గొన్నారు.

బాధితురాలి సమస్య తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కందికుంట

శుభ్రతతోనే ఆరోగ్య భద్రత

కదిరి: శుభ్రతతోనే ఆరోగ్య భద్రత అని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. శనివారం రాత్రి కదిరి ప్రాంతీయ ఆసుపత్రిని ఆయన సందర్శించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. బార్‌కోడ్ సిస్టమ్ విధానంలో బయోమెడికల్ వ్యర్థాలను సేకరించే విధానం పరిశీలించారు. మాజీ ఎమ్మెల్యే ఎం.ఎస్.పార్థసారథి పాల్గొన్నారు.

భర్త, అతడి స్నేహితుడిపై భార్య ఫిర్యాదు

ధర్మవరం, న్యూస్‌టుడే: తన భర్త స్నేహితుడితో అసహజ రీతిలో సహజీవనం చేస్తున్నాడని, ఆ విషయం పసిగట్టి ప్రశ్నించిన తనను ఇద్దరూ కలిసి హత్య చేసేందుకు యత్నిస్తున్నారని ధర్మవరం పట్టణంలోని రామ్‌నగర్‌కు చెందిన తులసి టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం వద్ద శనివారం ఆమె తన తండ్రి శ్రీనివాసులుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. విద్యుత్తుశాఖలో లైన్‌మెన్‌గా పని చేస్తున్న గణేష్‌దరణితో 13 ఏళ్ల కిందట తనకు వివాహమైందని, అప్పటి నుంచి భర్త వేధిస్తున్నాడని ఆమె పేర్కొంది. లైన్‌మెన్ మున్నూర్‌తో తన భర్తకు అసహజ సంబంధం ఏర్పడిందని, తరచూ తమ ఇంటికి వచ్చి వెళ్లేవాడని తెలిపారు. శుక్రవారం పని నిమిత్తం పట్టణంలోకి వచ్చి ఇంటికి వెళ్తుండగా మార్గంలో చంపుతామని బెదిరించారన్నారు. వారి నుంచి రక్షణ కల్పించాలని పోలీసులను కోరారు. తులసి తండ్రి శ్రీనివాసులు ఫిర్యాదు మేరకు గణేష్ దరణి, అతడి స్నేహితుడు మున్నూర్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ రెడ్డెప్ప తెలిపారు.

ఉత్తమ ఉత్తీర్ణతే లక్ష్యంగా చదవాలి

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: ప్రతీ విద్యార్థి పదోతరగతిలో ఉత్తమ మార్కులు సాధించేలా చదవాలని జిల్లా [illegible] సూచించారు. శనివారం పుట్టపర్తిలోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో పదోతరగతి విద్యార్థులకు ప్రేరణ, శిక్షణ తరగతులను నిర్వహించారు. ముఖ్య అతిథిగా రెడ్డి బాలాజీ హాజరై మాట్లాడుతూ పరీక్షలంటే భయం వదలాలన్నారు. నిష్ణాతులైన అధ్యాపకులు, మనస్తత్వ నిపుణుల ద్వారా సూచనలు, సలహాలను విద్యార్థులకు ఇప్పించారు. కార్యక్రమంలో హిందూపురం, పుట్టపర్తి ఏఎస్‌డబ్ల్యూఓలు నరసింహారావు, వేణుగోపాల్, వార్డెన్లు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

బత్తలపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని శనివారం హెచ్‌ఎం జయంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు బొమ్మలు గీశారు. అందులో పదోతరగతి విద్యార్థిని బాస్రిత వేసిన తెలుగు తల్లి బొమ్మ అందరిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, నిర్మల, జబీరశిరీన్, కల్పన, సావిత్రి దేవి, చంద్రకళ, విజయలక్ష్మి, సుమలత, సాహిన, శరణ్య, షమీంతాజ్, గౌసియా, లక్ష్మీప్రసన్న, మేమన, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగు తల్లి బొమ్మను గీస్తున్న బాస్రిత

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పదో తరగతి వరకు మాతృభాష మాధ్యమంగా ఉండాలని, ఆయా భాషలు వారి గొప్పతనాన్ని గుర్తించాలని లయన్స్ క్లబ్ ఛైర్మన్ వేణుగోపాలాచార్యులు తెలిపారు. శనివారం పట్టణంలో మాతృభాషా దినోత్సవాన్ని ఆ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణంలో కంటి చికిత్స శిబిరాన్ని ఉచితంగా నిర్వహిస్తున్నామని ఆ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు మారుతికుమారి, సుమలతమ్మ, కర్ణాటక తెలుగు పండితులు నరసింహాచార్యులు పాల్గొన్నారు.

స్వచ్ఛ రథాలు ప్రారంభం

గాండ్లపెంట, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం వద్ద స్వచ్ఛ రథాన్ని సర్పంచి రహమత్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పర్వీన్‌బాను, ఎంపీడీవో రామకృష్ణ, తహసీల్దార్ బాబురావు, కూటమి నాయకులు శనివారం ప్రారంభించారు. స్వచ్ఛ రథం గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి వ్యర్థ పదార్థాలను సేకరించి అందుకు తగిన సరకులు అందిస్తుందన్నారు. ప్రజలు వ్యర్థాలను స్వచ్ఛ రథం సిబ్బందికి అందజేసి పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ వెంకటప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో సునీత, నాయకులు అక్రంబాషా, బాబా, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట: జెండా ఊపి స్వచ్ఛరథాన్ని ప్రారంభిస్తున్న సర్పంచి రహమత్, అధికారులు

బత్తలపల్లి: స్వచ్ఛరథాన్ని శనివారం ఎంపీడీఓ నరసింహనాయుడు, కూటమి నాయకుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి నారాయణస్వామి, ముత్యాలనాయుడు, నాయకులు నారాయణరెడ్డి, వీరనాయు తదితరులు పాల్గొన్నారు.

నంబులపూలకుంట: మండల పరిషత్తు కార్యాలయం వద్ద శనివారం స్వచ్ఛరథాన్ని ఎంపీడీఓ పార్థసారథి ప్రారంభించారు. కార్యక్రమంలో గూటిబైలు సర్పంచి విష్ణుమూర్తి, డిప్యూటీ ఎంపీడీఓలు మాధవరెడ్డి, ఏపీఓ శ్రీధర్‌రెడ్డి, క్షేత్రసహాయకులు పాల్గొన్నారు.

'ఓటు హక్కు కల్పించండి'

ధర్మవరం న్యూస్‌టుడే: ధర్మవరంలో నూతనంగా ఏర్పాటైన పోతులనాగేపల్లి, కుణుతూరు కాలనీవాసులను ఓటరు జాబితాలో నమోదు చేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఆర్డీవో మహేష్‌ను కోరారు. శనివారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. పట్టణంలో నివాసం ఉన్న పేదలకు పోతులనాగేపల్లి, కుణుతూరులో ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో అక్కడ ఇళ్లు నిర్మించుకున్నారు. వారి ఓట్లు నమోదు చేసుకొని పట్టణ పరిధిలోకి చేర్చాలని ఆర్డీవోను కోరారు. ఎన్నికల డిప్యూటీ తహసీల్దారు ఈశ్వరయ్య, సీనియర్ అసిస్టెంట్ రాఘవరెడ్డి, తెదేపా నాయకుడు రామకృష్ణ, భాజపా నాగభూషణ, వైకాపా సాయికుమార్, నారాయణరెడ్డి, సీపీఎం ఆదినారాయణ, నవతరం పార్టీ నాయకుడు అయూబ్ పాల్గొన్నారు.

ఆర్డీవోతో మాట్లాడుతున్న రాజకీయ పార్టీల నాయకులు

అడుగడుగునా గుంతలు.. ప్రయాణానికి అగచాట్లు

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: మండలంలోని 42వ జాతీయ రహదారి నుంచి కమ్మవారిపల్లి, సంకేపల్లి గ్రామాలకు వెళ్లే రోడ్డు అధ్వానంగా మారింది. అడుగడుగునా గుంతలు ఏర్పడి రాకపోకలకు ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారు. 2014లో రూ.68.75 లక్షలతో నిర్మించిన తారు రోడ్డు ప్రస్తుతం రూపు కోల్పోయి ఎక్కడికక్కడ కంకర తేలింది. మహాశివరాత్రి సందర్భంగా సంకేపల్లి దగ్గర జరిగే వీరనారాయణ స్వామి పరస ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్నారు. ఈ మార్గంగుండా వెళ్లాలంటే భక్తులకు అగచాట్లు తప్పడం లేదు. అధికారులు పరిశీలించి, రోడ్డుకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కంకర తేలిన కమ్మవారిపల్లి గ్రామానికి వెళ్లే రహదారి

హోరాహోరీగా ఎడ్లబండ్ల పోటీలు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని పెద్దకమ్మవారిపల్లి చింతతోపులో పోతలప్ప, చెన్నకేశవస్వామి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఎడ్లబండ్ల పోటీలు హోరాహోరీగా జరిగాయి. పోటీల్లో దాదాపు 35 ఎడ్ల బండ్లు పాల్గొన్నాయి. గెలుపు కోసం పోటాపోటీగా ఎద్దులను పరుగులు తీయించారు. ప్రథమ బహుమతి పుట్టపర్తికి చెందిన భార్గవ్ రూ.20 వేలు, ద్వితీయ కొత్తచెరువుకు చెందిన గోపాల్‌కు రూ.15 వేలు, తృతీయ బుక్కపట్నంకు చెందిన రాకీ రూ.10 వేలు, నాల్గో బహుమతి నిడిమామిడికి చెందిన ఈశ్వరయ్యకు రూ.5 వేలు చొప్పున నిర్వాహకులు నారాయణప్ప, కుటుంబసభ్యులు ప్రదానం చేశారు. ఆదివారం పోతలప్ప, చెన్నకేశవ స్వామి ఉత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. ఉదయం ఎలువగంప, ఎడ్లబండ్ల ఊరేగింపులతో పాటు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. సీఐ బాలసుబ్రహ్మణ్యంరెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

పోటీలను ప్రారంభిస్తున్న నిర్వాహకులు

స్పందించారు.. సమస్యలు పరిష్కరించారు

స్పందనకు వందనం

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే : పట్టణంలోని మారుతినగర్‌లో డ్రైనేజీపై ఏర్పాటు చేసిన సిమెంట్ దిమ్మెలు ధ్వంసమై కడ్డీలు బయటకు చొచ్చుకు రావడంతో ఈనాడులో 'ఆదమరిస్తే గుచ్చుకోవడమే' శీర్షికతో వార్త ప్రచురితమైంది. మున్సిపాలిటీ అధికారులు శనివారం ధ్వంసమైన దిమ్మెలను తొలగించి కొత్తవి ఏర్పాటు చేశారు.

● పోతుకుంట గ్రామంలో పశువుల దాహార్తి తీర్చేందుకు నిర్మించిన నీటి తొట్టె చుట్టు పిచ్చిమొక్కలు పెరిగి అధ్వాన్నంగా మారింది. దీనిపై ఈనాడులో శనివారం 'తొట్టి ఇలా.. పశువుల దాహం తీరేదేలా' శీర్షికతో వార్త ప్రచురితమైంది. గ్రామ సచివాలయ అధికారులు తొట్టెను శుభ్రం చేయించారు. తొట్టెలోకి నీటిని సరఫరా చేస్తామని ఎంపీడీఓ సాయిమనోహర్ తెలిపారు.

బుక్కపట్నం: మండలంలోని చెంద్రాయునిపల్లి ఎస్సీ కాలనీలో విద్యుత్తు నియంత్రిక స్తంభం సగం వరకు విరిగి ప్రమాదం పొంచి ఉండేది. శనివారం 'ఈనాడు'లో 'కూలేదాకా పట్టించుకోరా' శీర్షికన కథనం ప్రచురితమైంది. విద్యుత్తు సిబ్బంది కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేసి ప్రమాదాన్ని నివారించారు.

నల్లచెరువు: మండలంలోని నల్లగుట్ట కాలనీలో తాగునీరు ట్యాంకుకు రంధ్రం పడడంతో 'ఈనాడు'లో శనివారం 'తాగునీటి వృథా పట్టదా' శీర్షికతో వార్త ప్రచురితమైంది. సర్పంచి పంచరత్నమ్మ, పంచాయతీ కార్యదర్శి నరేశ్‌కుమార్ కొత్త ట్యాంకును ఏర్పాటు చేయించారు.

కేసుల పరిష్కారంపై బ్యాంకర్లతో సమావేశం

ధర్మవరం న్యూస్‌టుడే: ధర్మవరం కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు, జూనియర్ సివిల్ జడ్జి నందిని జాతీయ లోక్‌అదాలత్‌పై పట్టణంలోని బ్యాంకర్లతో శనివారం సమావేశం నిర్వహించారు. వచ్చే నెల 14న నిర్వహిస్తున్న జాతీయ లోక్‌అదాలత్‌లో రాజీకాదగిన కేసులను పరిష్కరిస్తున్నామన్నారు. బ్యాంకు అధికారులు రుణాలకు సంబంధించిన కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. కేసుల పరిష్కారానికి లోక్‌అదాలత్ సరైన వేదికని జడ్జిలు పేర్కొన్నారు. న్యాయవాది కృష్ణారెడ్డి, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు

పేరు మారలేదప్పా..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామ, వార్డు, రైతుభరోసా కేంద్రాలకు స్వర్ణ గ్రామ కార్యాలయంగా, రైతు సేవా కేంద్రంగా నామకరణం చేసి ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి అనుగుణంగా గ్రామాల్లోని కార్యాలయాలకు పేర్లు మారుస్తున్నారు. మండలంలోని గౌకనపల్లి, మర్రికొమ్మదిన్నెలో రైతుభరోసా కేంద్రంగా పేరు అలాగే ఉంచారు. విషయాన్ని మండల వ్యవసాయశాఖ అధికారి లోకేశ్వరరెడ్డి వివరణ కోరగా రెండు రోజుల్లో పాత పేరును తొలగించి రైతు సేవా కేంద్రంగా మార్పు చేస్తామని తెలిపారు. **- న్యూస్‌టుడే, నంబులపూలకుంట**

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని రామ్‌నగర్ 132-11 కేవీ విద్యుత్తు ఉపకేంద్రంలో అత్యవసర మరమ్మతులను చేపడుతున్నట్లు ఏడీ లక్ష్మీనరసింహారెడ్డి శనివారం తెలిపారు. దాంతో ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని, ప్రజల సహకరించాలని కోరారు.

అ వీ.. ఇ వీ.. అ న్నీ..

పోగొట్టుకున్న నగదు అందజేత

తాడిమర్రి, న్యూస్‌టుడే: పిన్నదరి గ్రామానికి చెందిన యువకుడు మనోజ్‌కుమార్ శనివారం గ్రామం నుంచి అనంతపురానికి ద్విచక్ర వాహనంలో వెళ్తున్నాడు. ప్రయాణంలో యువకుడి జేబులోంచి ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, ఏటీఎంతో పాటు రూ.11 వేలు నగదు జారిపోయింది. ఆ సమయంలో అదే దారిలో వెళ్తున్న యువకుడు జ్ఞాన్‌దీప్‌కు దొరికాయి. వాటిని తీసుకుని యువకుడి తండ్రి ఓబుళపతికి ఇచ్చాడు. నిజాయతీని చాటుకున్న అతడిని వారు అభినందించారు.

సెల్‌టవర్ ఏర్పాటుపై ఫిర్యాదు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: కొత్తచెరువులో ప్రభుత్వ ఆసుపత్రి, పాఠశాల, నివాసాల మధ్యలో సెల్‌టవర్ ఏర్పాటుపై అభ్యంతరం తెలుపుతూ తహసీల్దార్ బాలాంజనేయులకు స్థానికులు వినతి పత్రం అందించారు. సెల్ టవర్ నుంచి వెలువడే రేడియేషన్ ప్రభావంతో పరిసరాల్లోని ప్రజలు ఇబ్బంది పడతారని పుట్టపర్తి రోడ్డులోని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా చేపట్టిన సెల్ టవర్ నిర్మాణం జరగకుండా చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.

కంటి అద్దాలు అందజేత

నల్లచెరువు, న్యూస్‌టుడే : దేవిరెడ్డిపల్లి సమీపంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు. శనివారం కంటి వైద్యనిపుణులు అనురాధ విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. కంటి సమస్యలు ఉన్న 37 మంది విద్యార్థులకు అద్దాలు అందజేశారు. సూపర్ వైజర్లు సుధాకర, ఆప్తాల్మిక్, హెల్త్ అసిస్టెంట్ గణేష్, ఎంఎల్‌హెచ్‌పీ హనంత, ఏఎన్‌ఎం నరసమ్మ, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బీమా పథకాలు సద్వినియోగం చేసుకోండి

తాడిమర్రి, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సురక్షయోజన, జీవనజ్యోతి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని దాడితోట ఏపీజీబీ శాఖ మేనేజర్ మస్తాన్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని చిల్లకొండాయపల్లి గ్రామంలో ఏపీజీబీ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్థులకు, ఖాతాదారులకు బీమా పథకాలపై అవగాహన కల్పించారు. సీఎఫ్‌ఎల్ కౌన్సిలర్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: సభ్యత్వ నమోదులో పుట్టపర్తిని అగ్రస్థానంలో నిలపాలని జనసేన నియోజకవర్గ సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం పుట్టపర్తిలోని జనసేన కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 26 నుంచి మార్చి 10 వరకూ జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు. రూ.400 చెల్లించి సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు రూ.5లక్షల ప్రమాద బీమా ఉంటుందన్నారు. ఐటీ విభాగం ఇన్‌ఛార్జి విష్ణువర్ధన్, కొత్తచెరువు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పూల శివప్రసాద్, బుక్కపట్నం కన్వీనర్ అల్లాడి జయరాం, ఈశ్వర్ పాల్గొన్నారు.

స్థానిక వనరులతో గ్రామాభివృద్ధి

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: పంచాయతీల్లో స్థానిక వనరులు సమకూర్చుకుంటే గ్రామాభివృద్ధి సాధ్యమని డిప్యూటీ ఎంపీడీఓలు మాధవరెడ్డి, దేవదర్శనరెడ్డి పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలు సొంత ఆదాయ వనరులు సమకూర్చుకునే అంశంపై కార్యదర్శులకు శనివారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో వందశాతం పన్నులు వసూలు చేయాలని, ఇంటింటి సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

కోడి ఎత్తుకెళ్లాడని గొడవ.. కేసు నమోదు

ముదిగుబ్బ: సిద్దన్నగారిపల్లిలో కోడి ఎత్తుకెళ్లడంతో ఇద్దరి మధ్య ఘర్షణ జరిగిందని, వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ శివరాముడు తెలిపారు. గ్రామానికి చెందిన నారాయణస్వామి కోళ్లు పెంచుకుంటుండగా ఇంటి పక్కన నివాసమున్న చిన్నగంగులు గురువారం కోడి దొంగలించాడు. శుక్రవారం కూడా కోడి ఎత్తుకెళ్లడంతో ప్రశ్నించినందుకు బాధితుడితో గొడవకు దిగాడు. స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వస్తుండగా నారాయణస్వామితోపాటు హరీష్‌ను అడ్డగించి దాడి చేశారు. హరీష్ తలకు తీవ్ర గాయాలు కావడంతో అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు చిన్నగంగులు, గణేష్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కారు బోల్తా..ముగ్గురికి గాయాలు

బత్తలపల్లి న్యూస్‌టుడే: డ్రైవర్‌కి మూర్ఛ రావడంతో అదుపుతప్పి బోల్తాపడగా.. ముగ్గురు గాయపడ్డారు. స్థానికుల వివరాల మేరకు. . శనివారం బెంగళూరు నుంచి ఓ కుటుంబం కదిరిలోని లక్ష్మీనరసింహస్వామి దైవ దర్శనానికి కారులో వెళ్లి తిరుగు ప్రయాణంలో జ్వాలాపురం రాగానే డ్రైవర్‌కి మూర్ఛ రావడంతో అదుపు తప్పి జాతీయ రహదారిపై బోల్తా పడింది. అతడికి తీవ్ర గాయాలు కాగా, భార్య, కుమార్తెకు స్వల్పగాయాలయ్యాయి. వెంటనే స్థానికులు బత్తలపల్లి ఆర్డీటీ ఆసుపత్రికి తీసుకెళ్లగా.. మెరుగైన వైద్యం కోసం అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

వివాహిత ఆత్మహత్య

తనకల్లు, న్యూస్‌టుడే: మండలంలోని ఎనుగుండుతండాకు చెందిన ఓనికమ్మ (40) ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమెకు భర్త, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఈ విషయంపై ఎస్సై దిలీప్‌కుమార్‌ను అడుగగా బాధితుల నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

చెత్త రహిత సమాజాన్ని నిర్మిద్దాం

కదిరి: ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు, అధికారులు

కదిరి, నల్లచెరువు, గాండ్లపెంట, బత్తలపల్లి, న్యూస్‌టుడే: పరిసరాల శుభ్రత పాటిస్తూ చెత్తరహిత సమాజ నిర్మాణానికి కృషి చేద్దామని మున్సిపల్ వైస్ ఛైర్మన్ రాజశేఖరాచారి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టరు పర్వీన్‌భాను తెలిపారు. శనివారం శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ పరిసరాల్లో శుభ్రతా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు, ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. అందరూ చెత్తను వీధుల్లో వేయకుండా శుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకుడు బహువుద్దీన్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● నల్లచెరువులో జడ్పీ ఉన్నత పాఠశాలలో తహసీల్దార్ రవికుమార్ నాయక్, ఎంపీడీవో అశోక్‌కుమార్ రెడ్డి, సర్పంచు పంచరత్నమ్మ, తెదేపా కన్వీనర్ రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్రపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నంబులపూలకుంటలో ఎంపీడీఓ పార్థసారథి, డిప్యూటీ ఎంపీడీఓ మాధవరెడ్డి, హెచ్ఎంలు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. గాండ్లపెంటలో ఎంపీడీవో రామకృష్ణ, తహసీల్దార్ బాబురావు, ఎంఈవో శ్రీనివాసులు, సర్పంచులు రహమత్, సుధాకర్, తెదేపా మండల కన్వీనర్ వెంకటప్రసాద్, అధికారులు, ఉపాధ్యాయులు, కూటమి నాయకులు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

గాండ్లపెంటలో స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ

బత్తలపల్లి ఎస్సీ కాలనీలో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, అధికారులు

ఉపాధ్యాయుడికి ఆత్మీయ సన్మానం

గాండ్లపెంట, న్యూస్‌టుడే: స్థానిక ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న ముంతాజ్‌అలి ఈ ఏడాది వేసవి సెలవుల్లో పదవీ విరమణ పొందనున్నారు. శనివారం నిర్వహించిన పాఠశాల సముదాయ సమావేశం చివరిది కావడంతో ఉపాధ్యాయుడిని గాండ్లపెంట, ఎన్పీకుంట విద్యాధికారులు శ్రీనివాసులు, గోపాల్‌నాయక్, ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఎస్‌ఏ దుర్గ, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ రెడ్డి, మురాద్‌షావలి, సూర్యశేఖర్‌నాయుడు, శ్రీనివాసులు, తాహిర్‌అలి, చిన్నప్పయ్య, హరిప్రసాద్, లక్ష్మీదేవి, సుభాన్, చంద్రశేఖర్, హలీమా తదితరులు సత్కరించారు. ఆయన సేవలను కొనియాడారు.

ముంతాజ్‌అలిని సత్కరిస్తున్న ఎంఈవోలు, ఉపాధ్యాయులు

మహిళా సహకార బ్యాంకు ప్రారంభం

కొత్తచెరువు, న్యూస్‌టుడే: గ్రామీణ మహిళలే సహకార బ్యాంకు యజమానులు, ఖాతాదారులుగా ఉంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆర్డీటీ డైరెక్టర్ విశాల ఫెర్రర్ పేర్కొన్నారు. కొత్తచెరువు, పుట్టపర్తి మండలాలకు చెందిన మహిళలే సభ్యులుగా లక్ష్మీసౌభాగ్య మహిళా సహకార బ్యాంకును విశాల ఫెర్రర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే వారి కుటుంబాలు అభివృద్ధి చెందుతాయన్నారు. నిరంతరం కుటుంబ ప్రగతి కోసం శ్రమించే మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఆలోచించి కొంత మంది మహిళా మిత్ర బృందంతో పైలెట్ ప్రాజెక్టుగా సహకార బ్యాంకును లాభసాటిగా నిర్వహించామన్నారు. ఉమ్మడి జిల్లాలో 23 సహకార బ్యాంకులను మహిళలే నడుపుతున్నారన్నారు. కొత్తచెరువు, పుట్టపర్తి మండలాల్లో 482 మంది మహిళా సభ్యులు రూ.31.62 లక్షల వాటా ధనం పెట్టుబడిగా పెట్టారన్నారు. బోర్డు డైరెక్టర్లుగా 15 మంది, ఉద్యోగులుగా ముగ్గురు మహిళలను నియమించుకున్నారన్నారు. సభ్యులే వారి అవసరాలకు రూ.1.50 వడ్డీ మేరకు రుణాలు తీసుకుని అవసరాలు తీర్చుకుంటూ సక్రమంగా చెల్లిస్తూ ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్‌వైడీటీ ఛైర్మన్ సాగర్‌మూర్తి, ఆర్డీటీ రీజినల్ డైరెక్టర్లు హనుమంతప్ప, శాంతమ్మ, ఏటీఎల్ సంజీవరెడ్డి, రెండు మండలాల నుంచి 700 మంది మహిళలు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న ఆర్డీటీ డైరెక్టర్ విశాల ఫెర్రర్

(c) eenadu

ఈనాడు శ్రీకాకుళం

పదో తరగతి విద్యార్థులారా... సందేహాలున్నాయా సంప్రదించండి

న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

నేడే 'ఈనాడు-జిల్లా విద్యాశాఖ' ఆధ్వర్యంలో ఫోన్ ఇన్

విద్యార్థి జీవితంలో పదో తరగతి అత్యంత కీలకమైంది. మరికొన్ని రోజుల్లో వార్షిక పరీక్షలు జరగనున్నాయి. ఎలాంటి ప్రశ్నలు వస్తాయో.. మంచి మార్కులు తెచ్చుకోగలమో లేదో అని విద్యార్థుల్లో కొంచెం ఆందోళన ఉంటుంది. తల్లిదండ్రుల్లోనూ అనేక సందేహాలుంటాయి. ఏ సబ్జెక్టుకు ఎంత సమయం కేటాయించాలి. ప్రశ్నల సరళి ఎలా ఉంటుంది? సిలబస్ బయట నుంచి ఏమైనా ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంటుందా? ఏ యూనిట్ నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంటుంది.. అధిక మార్కులు పొందడం ఎలా.. వంటి సందేహాలను నివృత్తి చేయడానికి 'ఈనాడు' సబ్జెక్టు నిపుణులను ఒకే వేదికపైకి తీసుకొస్తోంది. సందేహాలున్నవారు నిపుణుల ఫోన్ నంబర్లకు కాల్ చేసి వాటిని నివృత్తి చేసుకోవచ్చు.

ఉపాధ్యాయుడు	సబ్జెక్టు	ఫోన్ నంబరు
పి.మోహనరావు	తెలుగు	94404 40600
ఐ.సంతోష్‌కుమార్	హిందీ	80740 81951
పి.కాశీవిశ్వనాథరావు	ఇంగ్లిషు	70131 43938
జి.వి.ఎస్ శాస్త్రి	గణితం	99517 14135
ఆర్.రవికుమార్	భౌతికశాస్త్రం	79897 99306
కె.నాగరాజు	జీవశాస్త్రం	99630 63720
కె.రాజేశ్వరరావు	సాంఘికశాస్త్రం	93908 99377

తేదీ: 22.02.26 (ఆదివారం)
సమయం: ఉదయం 10-12 గంటల వరకు

ఆసుపత్రికి వెళ్తున్నారా.. స్ట్రెచర్లతో జాగ్రత్త..!

శ్రీకాకుళం సర్వజనాసుపత్రిలో రోగుల కోసం ఇటీవల ఓ ప్రైవేటు ఏజెన్సీ నుంచి 45 స్ట్రెచర్లు కొనుగోలు చేశారు. వాటి నాణ్యతను చూడకుండానే అధికారులు బిల్లులు సైతం చెల్లించేశారు. తీరా చూస్తే అవి అప్పుడే విరిగిపోతున్నాయి. కొన్ని ప్రమాణాలకు అనుగుణంగా లేకపోవడంతో ఎత్తు సరి చేశారు. ఒక్కోసారి పట్టుకుంటేనే విరిగిపోతున్నాయి. ఇలా అయితే రోగిని తీసుకెళ్లే సమయంలో ఏమైనా జరిగితే పరిస్థితి ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ లుకలాపు ప్రసన్నకుమార్‌ను వివరణ కోరగా వాటిని వెనక్కి పంపిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

డిగ్రీ ఐదో సెమిస్టర్ పరీక్ష ఫలితాలు విడుదల

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్‌విశ్వవిద్యాలయం అనుబంధ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఐదో సెమిస్టర్ పరీక్ష ఫలితాలు వర్సిటీ యూజీ పరీక్షల నిర్వహణ విభాగం డీన్ ఎం.అనురాధ శనివారం విడుదల చేశారు. గతేడాది నవంబర్‌లో జరిగిన బీఏ, బీకాం, బీఎస్సీ, బీసీఏ, బీబీఏ కోర్సులకు సంబంధించిన ఫలితాలను వర్సిటీ వెబ్‌సైట్‌లో విద్యార్థులకు అందుబాటులో ఉంచామన్నారు. పరీక్ష ఫలితాలపై ఎలాంటి సందేహాలు ఉన్నా 15 రోజుల్లోగా పునర్‌మూల్యాంకనానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

శిష్టకరణం (పట్నాయక్) అవివాహితులకు సువర్ణావకాశం

నేడు అవివాహితులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరంపరలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, శిష్టకరణం (పట్నాయక్) అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (22 ఫిబ్రవరి 2026 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ మరిన్ని వివరాలకు 91549 18858, 80086 21414 నంబర్లను సంప్రదించవచ్చు. ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా చేయదలచిన అవివాహితులు బయోడేటా, ఫొటోలు వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

పనులు చకచకా.. చిక్కులు ఉండవిక..!

కాశీబుగ్గలో రైల్వే పై వంతెన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ నెల 17న పలాసలో పర్యటించిన కేంద్ర మంత్రి కె. రామ్మోహన్‌నాయుడు ఏప్రిల్ నాటికి నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడంతో పనులు ఊపందుకున్నాయి. సుమారు రెండు దశాబ్దాల కిందట అప్పటి టెక్కలి ఎమ్మెల్యే హెచ్. అప్పయ్యదొర చొరవతో రైల్వే వంతెన మంజూరైంది. ఆర్‌అండ్‌బీ, రైల్వే శాఖలు సంయుక్తంగా రూ.36 కోట్ల అంచనా వ్యయంతో పనులు ప్రారంభించినా పూర్తి కాలేదు. దీంతో గేటు వేసిన సమయంలో రాకపోకలకు స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. అధికారంలోకి రాగానే వంతెనను అందుబాటులోకి తీసుకొస్తామని కేంద్ర మంత్రి, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష హామీ ఇచ్చారు. ఆ మేరకు రైల్వేశాఖ మంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లి.. రూ.46 కోట్లు మంజూరు చేయించారు. దీంతో పనులు పట్టాలెక్కాయి. ప్రస్తుతం రైల్వే ట్రాక్‌కు రెండువైపులా పనులు జరుగుతున్నాయి. – న్యూస్‌టుడే, కాశీబుగ్గ

చూస్తున్నావా స్వామీ అక్రమాల పర్వం..!

మందస వాసుదేవాలయానికి పలాస మండలం సుమ్మాదేవి వద్ద 750 ఎకరాలు ఉంది. జాతీయ రహదారిని ఆనుకుని ఉండటంతో ఇక్కడ ఎకరా రూ.కోటిపైగానే పలుకుతోంది. వీటిని కొందరు ఆక్రమించి పెద్దసంఖ్యలో చేతులు మార్చేస్తున్నారు.

ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం, న్యూస్‌టుడే, మందస

జిల్లాలో దేవాదాయశాఖ భూములకు రక్షణ లేకుండా పోయింది. పెరుగుతోన్న భూమి ధరలతో అక్రమార్కుల కన్ను వీటిపై పడుతోంది. ముఖ్యంగా టెక్కలి, పలాస రెవెన్యూ డివిజన్‌లోని పరిధిలో ఎక్కువగా జరుగుతున్నాయి. రూ.కోట్లు విలువైన భూములు పదుల సంఖ్యలో చేతులు మారిపోతున్నాయి. పత్రాలు సృష్టించి మరీ అమ్మేస్తున్నారు. జిల్లాలో 12,090.68 ఎకరాల్లో 3,014.68 ఎకరాల మేర కబ్జాదారుల చేతుల్లో ఉందని అధికారులే లెక్కలు తేల్చారు. ఇదంతా తెలిసినా ఏమీ చేయలేకపోతున్నారు.

ఆ ప్రాంతంలోనే అత్యధికం..

దేవాదాయ భూములను ఆక్రమ విక్రయాలు ఎక్కువగా టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో జరుగుతున్నాయి. 16వ నంబరు జాతీయ రహదారి ఉండటం, మూలపేట పోర్టు నిర్మాణం, పోర్టు ఆధారిత క్లస్టర్ ప్రకటన, పలాసలో కార్గో విమానాశ్రయం వంటివి రావడంతో భూమి ధరలు ఆకాశాన్నంటాయి.

పప్పుబెల్లాల్లా దేవాదాయశాఖ భూముల విక్రయాలు

పత్రాలు సృష్టించి

దేవాదాయశాఖ భూములు ఆక్రమించడమే నేరమైతే ఏకంగా అధికారిక పత్రాలు సృష్టించేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దీనికి స్థానిక రెవెన్యూ, దేవాదాయ అధికారుల సహాయ సహకారాలు తీసుకుంటూ వారి చేతులు తడుపుతూ దస్త్రాలు తయారు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వీటిని చూపించి ఆక్రమణదారులు విక్రయించి చేతులు దులుపుకొంటున్నారు.

అన్నీ తెలిసినా చర్యలేవీ..?

భూములు దేవాదాయశాఖవని తెలుసు.. వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత ఆయా స్థానిక రెవెన్యూ నుంచి సంబంధిత శాఖ అధికారులకు ఉంటుంది. రూ.కోట్ల విలువజేసే భూముల ఆక్రమణలు కళ్ల ముందు కనిపిస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదు. కేవలం నోటీసులు జారీ చేసి గాలికొదిలేస్తున్నారు. కొన్నింటిపై ఫిర్యాదులు అందినప్పటికీ ఎలాంటి స్పందన ఉండటం లేదు. మరికొందరు కోర్టుల్లో కేసులు వేసి కాలయాపన చేస్తూ ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్నారు.

ప్రత్యేక కమిటీతో దర్యాప్తు..

దేవాదాయశాఖ భూములు ఆక్రమించడం నేరం. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం. కేసులు నమోదు చేస్తాం. ఎవరినీ ఉపేక్షించేది లేదు. భూముల పరిరక్షణకు ప్రత్యేక కమిటీ వేసి దర్యాప్తు చేస్తాం.
– ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జేసీ

● జిల్లాలో దేవాదాయశాఖ భూములు: 12,090.68 (ఎకరాలు)
● లీజులో ఉన్నవి: 6,267.87
● వ్యవసాయేతర భూములు: 846.27
● అర్చకులు, ఇతర సేవకుల ఆధీనంలో ఉన్నవి: 1961.79
● ఆక్రమణకు గురైనవి: 3,014.75

నిర్లక్ష్యం వీడరు.. నీరు పారదు..!

కవిటి మండలంలోని గొనామారి గెడ్డ పరిస్థితి ఇది. బీల పొలాలకు సాగునీరు అందించే గెడ్డలో చొపగడ్డి ఇలా దట్టంగా పెరిగిపోవడంతో పొలాలకు సాగునీరందడం లేదు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ఫలితం ఉండట్లేదని, ఏటా పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై జలవనరులశాఖ ఏఈ మధుసూదన పాణిగ్రహిని మాట్లాడుతూ ఉపాధి పథకం వేతనదారులతో గెడ్డ తొలగింపజేయిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

అప్పుడో.. ఇప్పుడో.. ఎప్పుడో..!

● బీసీ కార్పొరేషన్ రుణాలకు ఎదురు చూపులు

న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

బీసీ కార్పొరేషన్ ద్వారా యువతకు స్వయం ఉపాధి రుణాల మంజూరు ప్రక్రియ కొలిక్కి రాలేదు. గతేడాది మార్చిలో లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అర్హులను గుర్తించేందుకు ఏప్రిల్‌లో ముఖాముఖిలు సైతం నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా 30 మండలాలతో పాటు 4 పట్టణాల పరిధిలో వెనకబడిన సామాజిక వర్గాలకు చెందిన అర్హులకు బీసీ కార్పొరేషన్ కింద రుణాలివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2,824 స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటుకు రూ.58.11 కోట్లు కేటాయించింది. మొత్తం సొమ్ములో రూ.28.05 కోట్లు రాయితీగా ఇవ్వాలని భావించింది.

21,649 దరఖాస్తులు..

నియోజకవర్గం	యూనిట్ల సంఖ్య	దరఖాస్తులు
ఇచ్ఛాపురం	369	2,355
పలాస	294	2,121
టెక్కలి	412	4,561
శ్రీకాకుళం	330	3,261
పాతపట్నం	281	2,155
నరసన్నపేట	353	2,146
ఆమదాలవలస	329	2,214
ఎచ్చెర్ల	356	2,836

● నర్సరీలు, పుట్టగొడుగుల పెంపకం, కొబ్బరి వ్యాపారం, ఫిషింగ్ బోట్లు, ఆటోమొబైల్ విడిభాగాలు, నీటి ఇంజిన్లు, ట్రాక్టర్ వంటివి 100కుపైగా యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు లబ్ధిదారులకు అవకాశమిచ్చారు.

● ఒక్కో లబ్ధిదారుడికి రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు రుణం పొందొచ్చని అధికారులు చెప్పారు. యూనిటు ధరకు రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు రాయితీ కల్పిస్తామన్నారు.

● జిల్లా వ్యాప్తంగా అప్పట్లో 21,649 మంది దరఖాస్తులు చేసుకున్నారు. వారంతా ఇప్పుడు రుణం కోసం ఎదురుచూస్తున్నారు.

● 'ముఖాముఖిలు నిర్వహించి లబ్ధిదారుల జాబితాను ప్రభుత్వానికి నివేదించాం. ఉత్తర్వులు వచ్చిన తర్వాత రుణాలు మంజూరవుతాయి' అని బీసీ కార్పొరేషన్ ఈడీ ఆర్.గడ్డెమ్మ తెలిపారు.

ఇంటి నుంచే అర్జీ పెట్టుకోవచ్చు

● పీజీఆర్ఎస్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ప్రజలు తమ సమస్యలను విన్నవించేందుకు నేరుగా అధికారుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఇంటి వద్ద నుంచే ఆన్‌లైన్‌లో అర్జీ సమర్పించే వెసులుబాటును కూటమి ప్రభుత్వం కల్పించింది. సాధారణంగా ఎక్కువ మంది ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో జరిగే ప్రజాసమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)కు వెళ్లి అధికారులకు నేరుగా కలిసేందుకు వస్తారు. అక్కడ ముందుగా ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసి.. క్యూలైన్‌లో చాలా సేపు నిలబడి వినతి పత్రాలు సమర్పిస్తారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు, ఇంటి నుంచి బయటకు రాలేని వారు అంత రద్దీలో నిరీక్షించేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

నమోదు ప్రక్రియ ఇదీ..

అర్జీదారులు http://pgrs.ap.gov.in,meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లోకి వెళ్లాక ముందు లాగిన్ అవ్వాలి. సిటిజన్ ఆప్షన్‌ను ఎంపిక చేసుకుని ఆధార్ నంబర్ నమోదు చేయగానే చరవాణికి ఓటీపీ వస్తుంది. దాని ద్వారా లాగిన్ అయిన తర్వాత ఫిర్యాదు వ్యక్తిగతమా...లేదా సమాజానికి సంబంధించినదో తెలియజేయాలి. నేరాలు, వివాదాలు వంటి వాటికి సంబంధించినవైతే ఆయా పోలీసు స్టేషన్‌కు ఫిర్యాదు వెళ్తుంది. 1100 టోల్ ఫ్రీ నంబరు ద్వారా కూడా సమస్యలు తెలియజేయొచ్చు. ఫిర్యాదు స్థితిని కూడా తెలుసుకోవచ్చు.

ప్రమాద సమయంలో తొలి గంటే కీలకం

రణస్థలం, న్యూస్‌టుడే: పరిశ్రమల్లో ప్రమాదాలు సంభవించిన సమయంలో తొలి గంట(గోల్డెన్ అవర్) కీలకమని పరిశ్రమల సంయుక్త తనిఖీ అధికారి శివ శంకర్ ప్రసాద్, ఉప ముఖ్య తనిఖీ అధికారి బి. రాంబాబు పేర్కొన్నారు. విపత్తు నిర్వహణ బృందాలు వచ్చేలోపే ప్రజలను, పరిశ్రమల్లో సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. శనివారం శ్రేయాస్ పరిశ్రమ ఆధ్వర్యంలో సరగడపేట వద్ద ఆఫ్ సైట్ మాక్‌డ్రిల్ నిర్వహించారు. ముందస్తు అప్రమత్తతతో భారీ ప్రాణనష్టాన్ని నివారించగలమన్నారు. క్లోరిన్ వంటి విషవాయువులు పరిశ్రమ నుంచి తరలించే వాహనాలు ప్రమాదానికి గురైనప్పుడు ఎలా వ్యవహరించాలో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు చూపించాయి. ఎపిటోరియా, డాక్టర్ రెడ్డీస్, అపర్ణ, సరాకా పరిశ్రమల కార్యక్రమంలో తమవంతు సహకారాన్ని అందించాయి.

మాక్‌డ్రిల్‌లో క్షతగాత్రులను తరలిస్తున్న ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది

కాంగ్రెస్ నాయకులు క్షమాపణ చెప్పాల్సిందే

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం ఇందిరా విజ్ఞానభవన్ ఎదుట జిల్లా బీజేవైఎం విభాగం ఆధ్వర్యంలో శనివారం ఆందోళన నిర్వహించారు. దిల్లీలో ఏఐ సదస్సులో కాంగ్రెస్ యువజన విభాగం సభ్యుల తీరుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. సోనియా, రాహుల్ చిత్రపటాలను దహనం చేసి కాంగ్రెస్‌కు వ్యతిరేక నినాదాలు చేశారు. విదేశీ ప్రతినిధుల ముందు దేశ గౌరవం దెబ్బతీసేలా ప్రవర్తించారని పలువురు నాయకులు మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు క్షమాపణ చెప్పాల్సిందేనని, లేకుంటే తగిన గుణపాఠం చెబుతామన్నారు. భాజపా జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ధన్నాన మదన్, రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు, వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న జిల్లా భాజపా నాయకులు

కలెక్టర్ మాటలు.. నీటి మీద రాతలేనా..?

టెక్కలి మండలం ముఖలింగాపురం పంచాయతీలో గతేడాది ఏప్రిల్ 10న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పర్యటించారు. జిల్లాలో నీటి సంరక్షణకు చెక్ డ్యాంలు నిర్మిస్తామని, అందుకు పైలట్ ప్రాజెక్టుగా ఆ పంచాయతీని గుర్తించినట్లు ప్రకటించారు. భూగర్భ జలాలను పెంపొందించి.. నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకుంటామని, ఇక్కడి నుంచే నీటి సంరక్షణ విప్లవం ప్రారంభమవుతుందని చెప్పారు. ఆ మాటలు ఇంతవరకు ఆచరణకు నోచుకోలేదు. ప్రతిపాదనలు పంపి నెలలు గడిచిపోతున్నా మంజూరు కాలేదు.

– న్యూస్‌టుడే, టెక్కలి, టెక్కలి పట్టణం

జిల్లాలో నీటి సంరక్షణ విధానం అమలుకు ముఖలింగాపురాన్ని నమూనా పంచాయతీగా గుర్తించారు. అక్కడ ఉపాధి హామీ పథకం ద్వారా కాంటూరు కాంక్రీట్, జిగ్‌జాగ్ షేప్ ట్రెంచర్లు, రాతి కట్టడాలు, కాంక్రీట్ గోడలు, చెక్ డ్యాంల పనులు చేపట్టాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. ఆ మేరకు జిల్లా నీటి యాజమాన్య సంస్థ, నీటి వనరుల విభాగం, పశుసంవర్ధకశాఖ సిబ్బంది గ్రామాల్లో పర్యటించి పనులను గుర్తించారు.

3 గ్రామాలు.. 27 పనులు..

కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా మూడు పంచాయతీల్లో 27 పనులను గుర్తించారు. ముఖలింగాపురం పంచాయతీలో జోగిబంద, కనపలబంద, రాళ్లగెడ్డ, బొడ్డుబంద, రావిచెరువు, పెద్దరాయిచెరువులపై రూ.17.50 లక్షలతో 7 చెక్‌డ్యాంలు, నర్సింగపల్లి పంచాయతీలో దుర్గగెడ్డపై ఆరు చోట్ల, కారిచెరువు, రామలపూనులపై పనులు చేపట్టాలని భావించారు.

● లింగాలవలస పరిధి సన్యాశిపేట కాలనీ, మూలపాడు సమీపంలో రూ.10 లక్షల చొప్పున వెచ్చించి.. రెండు చెరువులు, వేర్వేరు ప్రాంతాల్లో మరో 11 చెక్‌డ్యాంల నిర్మాణం అవసరమని ప్రతిపాదనలు పంపారు.

● ఇంతవరకు పనులు మంజూరుకాకపోవడంతో వాటర్‌షెడ్ ద్వారా నీటిని సంరక్షించాలనుకున్న లక్ష్యం అమలుకు నోచుకోవట్లేదు. పనులు మంజూరైన వెంటనే ప్రారంభిస్తామని టెక్కలి ఏపీవో బగాది ప్రసాదరావు తెలిపారు.

● మంజూరుకు నోచుకోని వాటర్‌షెడ్ పనులు

పంచాయతీ	గుర్తించిన పనులు	విలువ (రూ.లక్షల్లో..)
ముఖలింగాపురం	7	17.50
నర్సింగపల్లి	8	20
లింగాలవలస	12	47

పాతపట్నంలో ఫుడ్ బాస్కెట్..!

● ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించేందుకు అడుగులు

న్యూస్‌టుడే, పాతపట్నం

సేంద్రియ ఉత్పత్తుల వినియోగం పెంచాలనే సంకల్పంతో ప్రభుత్వం 'ఫుడ్ బాస్కెట్' పేరుతో నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జిల్లాలో పాతపట్నాన్ని నమూనా మండలంగా ఎంపిక చేశారు. రైతు సాధికార సంస్థ, వెలుగు సంయుక్తంగా దీన్ని అమలు చేయనున్నాయి. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే దిశగా అడుగులు వేస్తున్నాయి.

వీవోఏలకు కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న ఏపీఎం రవిరాజ్

● మండలంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న కన్నయ్యపేట, బి.గోపాలపురం, గంగువాడ, హరిద్వారం, బొమ్మిక, మెట్టుపేట గ్రామాలను అధికారులు ప్రాథమికంగా ఎంపిక చేశారు. ఆరు చోట్ల మూడు గ్రామైక్య సంఘాలను ఏర్పాటు చేసి.. అధికారులను నియమించారు. వారితో పాటు ఒక్కో గ్రామంలో ఒక్కో సభ్యురాలిని ఎంపిక చేసి.. ఆరు గ్రామాల్లో ఉన్న 734 కుటుంబాలకు ప్రకృతి సేద్యంపై అవగాహన కల్పించేలా కార్యాచరణ రూపొందించారు.

● వెలుగు ద్వారా ఒక్కో గ్రామానికి రూ.లక్ష ఆర్థిక ప్రోత్సాహం అందిస్తారు. ఆ మొత్తాన్ని ప్రకృతి సేద్యానికి వినియోగించాలి. ప్రస్తుతం కూరగాయలు మాత్రమే పండిస్తున్నారు.

● వాటితో పాటు సేంద్రియ విధానంలో పండించిన కందిపప్పు, బెల్లం, వేరుశనగ, పసుపు, కొర్రలు, రాగులు, జొన్నలు వంటి ఇతర నిత్యావసర సరకులను వేర్వేరు ప్రాంతాల నుంచి తెప్పించి.. ప్రతి ఇంటికి అందిస్తారు.

● 'తీసుకున్న సరకులకు సంబంధించిన నగదును నెల రోజుల్లోగా సంఘాలకు చెల్లించాల్సి ఉంటుంది. కార్యక్రమానికి సంబంధించి ఇప్పటికే సభ్యులకు శిక్షణ ఇచ్చాం. విజయవంతం అయ్యాక దశలవారీగా ఇతర ప్రాంతాల్లోనూ అమలు చేస్తాం' అని ఏపీఎం ఎస్.రవిరాజ్ తెలిపారు.

మగ్గం వర్క్, టైలరింగ్ కోర్సులో ప్రవేశాలకు ఆహ్వానం

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఎచ్చెర్ల మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో ఈ నెల 27 నుంచి మగ్గం వర్క్, టైలరింగ్ కోర్సుల్లో ప్రవేశాలు జరుగుతున్నాయని శిక్షణ కేంద్రం డైరెక్టర్ రామ్‌జీ శనివారం తెలిపారు. ఉచితంగా వసతి, భోజన సౌకర్యంతో 31 రోజులపాటు నిర్వహించే శిక్షణకు గ్రామీణ ప్రాంతానికి చెందిన 19 నుంచి 45 ఏళ్ల వయసు మహిళలు అర్హులన్నారు. వివరాలకు 95534 10809 నంబరును సంప్రదించాలన్నారు.

జాతీయ స్థాయి నాటిక పోటీలు ప్రారంభం

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా సుమిత్ర కళాసమితి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగే జాతీయస్థాయి ఆహ్వాన నాటిక పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. జిల్లా కేంద్రంలోని బాపూజీ కళామందిరంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాకుళం పట్టణాభివృద్ధి సంస్థ(సుడా) ఈఈ సుగుణాకరరావు హాజరై మాట్లాడారు. నాటకరంగం, కళలు విశిష్టతను వివరించారు. డా.సోమేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో డా.పైడి సింధూర, సుమిత్ర కళాసమితి అధ్యక్షుడు ఇప్పిలి శంకరశర్మ, ఇతర సభ్యులు పాల్గొన్నారు. అనంతరం కేకేఎల్ స్వామి రచన, దర్శకత్వంలో మాయజాలం నాటిక ప్రదర్శించారు. గుంటూరు కరణం సురేష్ మెమోరియల్ థియేటర్స్ వారి 'తరమెల్లి పోతున్నదో' నాటిక ఆకట్టుకుంది.

మాయజాలం నాటికలో ఓ సన్నివేశం

పది పరీక్షలకు అంతా పైనుంచే..!

● పకడ్బందీగా నిర్వహణకు ప్రభుత్వం చర్యలు

న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

పది పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా విద్యాశాఖలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్‌మెంటల్ అధికారులను డిజిటల్ విధానంలో నియమించనున్నారు. గతేడాది వరకు జిల్లా స్థాయిలోనే ఈ ప్రక్రియ కొనసాగేది. ఈ ఏడాది రాష్ట్ర విద్యాశాఖ అధికారులు టీచర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్(టీఐఎస్)లో నమోదు చేసిన ఉపాధ్యాయుల వివరాల ప్రకారం ఇన్విజిలేషన్ విధులు కేటాయించనున్నారు.

జిల్లాలో ప్రస్తుత పరిస్థితి...

- పదోతరగతి విద్యార్థులు: 28,586
- బాలురు: 14,663, బాలికలు: 13,923
- పరీక్షా కేంద్రాలు: 145
- ఇన్విజిలేటర్లు: 1450
- చీఫ్ సూపరింటెండెంట్‌లు: 145
- డిపార్ట్‌మెంటల్ అధికారులు: 145
- అదనపు డిపార్ట్‌మెంటల్ అధికారులు: 13, కస్టోడియన్లు: 38
- ఫ్లయింగ్ స్క్వాడ్‌లు: 7

ప్రైవేటు ఉపాధ్యాయులకు అవకాశం..

పదో తరగతి పరీక్షల ఇన్విజిలేషన్‌కు తొలిసారిగా గుర్తింపు పొందిన పాఠశాలల నుంచి ప్రైవేటు ఉపాధ్యాయులకు అవకాశం కల్పించనున్నారు. ప్రభుత్వ యాజమాన్యాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు 80 శాతం, ప్రైవేటు బడుల్లోని వారు 20 శాతం మందిని వినియోగించేందుకు కార్యాచరణ సిద్ధం చేశారు. లీప్ యాప్ ద్వారా నేరుగా నియామక ఉత్తర్వులు అందించనున్నారు. గతంలో జిల్లా స్థాయిలోనే ఈ నియామకాలు కూడా జరిగేవి. పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

కొందరికి మినహాయింపు..

● ఇన్విజిలేషన్‌కు సంబంధించి 21 కేటగిరీల్లో ఉన్నవారికి మినహాయింపు ఇచ్చారు. 60 ఏళ్లు నిండిన ఉపాధ్యాయులు, గర్భిణులు, బాలింతలు, గుండె, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారికి విధులు కేటాయించట్లేదు.

● గతంలో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడినవారు, సస్పెన్షన్‌లో ఉన్నవారిని విధుల నుంచి దూరంగా ఉంచనున్నారు. సబ్జెక్టులవారీగా ఇన్విజిలేషన్ విధులు కేటాయిస్తారు.

● భాష పరీక్షల సమయంలో గ్రూప్ బోధించే వారికి, గ్రూప్ సబ్జెక్టులకు సంబంధించి పరీక్షలు జరుగుతున్న రోజుల్లో భాషోపాధ్యాయులను నియమించేలా చర్యలు చేపడుతున్నారు.

● స్కూల్ అసిస్టెంట్లు మాత్రమే విధుల్లో ఉంటారని, ఎస్జీటీలను ఈసారి వినియోగించట్లేదని జిల్లా పరీక్షల విభాగం సహాయ కమిషనర్ జి.చంద్రభూషణరావు తెలిపారు.

(c) eenadu

అమెరికా భక్తుల హరినామ సంకీర్తన

ఎల్ఎన్‌పేటలో గీతాలు ఆలపిస్తూ వెళుతున్న భక్తులు

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: ఎల్ఎన్‌పేట మండలంలో శనివారం ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం కూర్మ గ్రామ ఆశ్రమం ఆధ్వర్యంలో హరి నామ సంకీర్తన ఘనంగా జరిగింది. మొదుగువలస (చిన్నకొల్లివలస) పునరావాస కాలనీ రామాలయం వద్ద అమెరికా భక్తులతో ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. కాలనీ నుంచి ఎల్ఎన్‌పేట కూడలి వరకు ప్రదర్శన చేపట్టారు. అనంతరం పునరావాస కాలనీలో సంధ్యా హారతి, భగవద్గీత ప్రసంగం నిర్వహించారు. అమెరికా భక్తులు కీర్తనలు ఆలపిస్తూ నృత్యాలు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పెద్ద ఎత్తున హరేరామ హరే కృష్ణ భక్తులు పాల్గొన్నారు.

ఆదిత్యుని సేవలో జస్టిస్ హరినాథ్

అరసవల్లి: జస్టిస్ హరినాథ్ దంపతులకు స్వామివారి చిత్రపటాన్ని అందిస్తున్న ఆలయ ఈవో ప్రసాద్

శ్రీకాకుళం నగరం, గార, న్యూస్‌టుడే: అరసవల్లి సూర్యనారాయణస్వామిని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరినాథ్ దంపతులు శనివారం దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు, సిబ్బంది స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం ఆలయ అనివెట్టి మండపంలో ప్రధాన అర్చకుడు ఇప్పిలి శంకరశర్మ వేద ఆశీర్వచనాలు, స్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ఈవో కె.ఎన్.వి.డి.వి.ప్రసాద్ చిత్రపటాన్ని బహూకరించారు. ★ శ్రీకూర్మంలోని కూర్మనాథుడిని జస్టిస్ హరినాథ్ దర్శించుకున్నారు. పూజలు అనంతరం ఆలయ విశిష్టతను అర్చకులు వివరించారు. డీఎల్ఎస్ కార్యదర్శి హరిబాబు, ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి అనురాగ్ పాల్గొన్నారు.

సీఎం హామీ నెరవేర్చారు..

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజల అవసరాలను గుర్తించి సీఎం చంద్రబాబు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని, కూటమి ప్రభుత్వం ఆ దిశగా పనిచేస్తోందని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త దాసరి రాజు పేర్కొన్నారు. ఈదుపురం గ్రామానికి చెందిన బలిజెపల్లి జానకికి సీఎం చంద్రబాబు గతంలో ఇచ్చిన హామీతో నిర్మించిన ఇంటిని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ ఛైర్మన్ కొండా శంకర్ రెడ్డి, గృహనిర్మాణ పీడీ డి.రమాకాంత్, ఈఈ వి.నరసింగరావు, తెదేపా నాయకులు బోర ప్రసాద్, దక్కత ఢిల్లీరావు, డి.కామేశ్వరరావు, సాడి సహదేవురెడ్డి, మేరుగు సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఇంటిని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ అశోక్, చిత్రంలో దాసరి రాజు తదితరులు

సమస్యలకు పరిష్కారం చూపే గ్రంథమే కమ్యూనిస్టు ప్రణాళిక

లెనిన్ రాసిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి గోవిందరావు తదితరులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ప్రపంచ మానవాళి సమస్యలన్నింటికీ పరిష్కారం చూపే మహాగ్రంథమే కమ్యూనిస్టు ప్రణాళిక అని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, కార్యదర్శివర్గ సభ్యులు పి.తేజేశ్వరరావు పేర్కొన్నారు. పార్టీ కార్యాలయంలో రెడ్ బుక్ డే సందర్భంగా లెనిన్ రాసిన 'పెట్టుబడిదారి వ్యవస్థ అత్యున్నత దశ సామ్రాజ్యవాదం" అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. సమావేశంలో సీపీఎం, ప్రజాసంఘాల నాయకులు కె.శ్రీనివాస్, పి.ప్రసాదరావు, కె.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ కార్యాలయంలో..

సామ్రాజ్యవాదం ప్రపంచవ్యాప్తంగా ఏ విధంగా దోపిడీ చేస్తోందో అధ్యయనం చేయడానికి లెనిన్ రాసిన పెట్టుబడిదారి వ్యవస్థ అత్యున్నత దశ సామ్రాజ్యవాదం అనే పుస్తకం ఉపయోగపడుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ పేర్కొన్నారు. పార్టీ కార్యాలయంలో శనివారం రెడ్‌బుక్ డే సందర్భంగా లెనిన్ రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ప్రతిఘటన సాగుతుందన్నారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.శ్రీనివాస్, ఏఐవైఎఫ్ అధ్యక్షులు సంతోష్, వేణు, రవి పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	150	255	275

– న్యూస్‌టుడే, పాతబస్టాండ్

అంగన్‌వాడీల్లో ఆరోగ్యసిద్ధి..!

జిల్లాలో ప్రాజెక్టులు -16 అంగన్‌వాడీ కేంద్రాలు: 3,385

కూటమి సర్కారు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి పలు సంస్కరణలు తీసుకొస్తోంది. గత వైకాపాలో వీటిపై నిర్లక్ష్యధోరణి ప్రదర్శించి కనీస సౌకర్యాల కల్పనలో విఫలమైంది. తాజాగా కూటమి విద్యా విధానంలో మార్పులు, గ్రాట్యూటీ పెంపు, మినీలను మెయిన్ కేంద్రాలుగా మార్చడం వంటి చర్యలు చేపట్టింది. మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఆరోగ్య సంరక్షణకు ఔషధాలు (కిట్లు) అందిస్తోంది. చిన్నారులు, గర్భిణులకు సంబంధించి కాలానుగుణ వ్యాధులకు తగ్గ మందులు, ప్రథమ చికిత్సకు అవసరమైనవి ఈ కిట్‌లో ఉన్నాయి. గత ఏడాది జనవరిలో మందుల కిట్‌లను ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికీ అందించింది. ఈ నెలలో మరోమారు 11 ఔషధాలతో కూడిన కిట్లు జిల్లా వ్యాప్తంగా ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి అందిస్తున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 5 ప్రాజెక్టులకు ఇవి చేరగా మిగిలినవి రెండు రోజుల్లో పంపిణీ చేస్తారు.

ఔషధాల కిట్లను పరిశీలిస్తున్న పీడీ జయదేవి

కాలానుగుణంగా చిన్నారులకు చిన్నపాటి అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. మారుతున్న వాతావరణ పరిస్థితులతో చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చి ఇబ్బందులు పడుతుంటారు. ప్రత్యేకించి వీరి కోసం 11 రకాల ఔషధాలు అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం అందించింది. ఇవి ఎలా వినియోగించాలో కార్యకర్తలకు అవగాహన కల్పించనున్నారు. జిల్లాలో అన్ని కేంద్రాల్లో ఈ కిట్లు సరఫరా చేయనున్నారు.

ఈ మందులే.. పోవిడోన్ అయోడిన్, సిల్వర్ సల్ఫాడైజిన్, రోలర్ బ్యాండేజ్, సానిటైజర్, బెంజైల్ బెంజోయేట్ ద్రావణం, క్లోరోఫినరమైన్ మేలియేట్, ఫ్యూరజోలిడోన్, పారాసిటమాల్ సిరప్, దూది, నియోమైసిన్ అయింట్‌మెంట్ ఉన్నాయి. గాయాలకు, నీళ్ల విరేచనాలు, జ్వరం, దగ్గు, జలుబు, చెవిపోటు, కళ్లు ఎర్రబడటం వంటి చిన్నపాటి అనారోగ్య సమస్యలకు ఈ మందులు పనిచేస్తాయి.

అందుబాటులో ఉన్నాయి.. కిట్‌లు దశలవారీగా సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుంచి జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలకు చేరనున్నాయి. ఏ సమయంలో ఏ మందులను ఎలా వినియోగించాలనేది తెలియజేస్తున్నారు. ప్రీ స్కూల్ చిన్నారులకు విద్యతో పాటు సురక్షితమైన మందులు అందనున్నాయి.
– జి.జయదేవి, ఇన్‌ఛార్జి పీడీ

బయో వ్యర్థాల నిర్వహణ ఇలాగేనా..?

బయో వ్యర్థాలను తొలగిస్తున్న ఎమ్మెల్యే గొండు శంకర్

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ప్రమాదకరమైన బయో వ్యర్థాలు ఇలానే సేకరిస్తారా అంటూ ఎమ్మెల్యే గొండు శంకర్ శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అధికారులు, సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన ఆసుపత్రిలో వార్డులు, మరుగుదొడ్ల నిర్వహణ, బయో వ్యర్థాల సేకరణ తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నా కొందరు అధికారులు సెలవుపై వెళ్లడం, గైర్హాజరు కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య సేవలు, మందులు, వసతులపై రోగులను అడిగి తెలుసుకున్నారు. వార్డుల్లో మరుగుదొడ్ల నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. బయోమెడికల్ సేకరణ కేంద్రం పరిశీలించి వ్యర్థాలు ఎప్పటికప్పుడు తరలించడం లేదని సంబంధిత ఏజెన్సీపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్, ప్రసూతి విభాగాధిపతి డి.పార్వతి, డిప్యూటీ ఆర్ఎంవో సీపీ శ్రీదేవి, నర్సింగ్ సూపరింటెండెంట్ సంధ్యారాణి, సూక్ష్మపరిశ్రమల శాఖ రాష్ట్ర డైరెక్టర్ ప్రధాన విజయరాం, తెదేపా నగర అధ్యక్షుడు పాండ్రంకి శంకర్ పాల్గొన్నారు.

విజయకుమారికి ఎంపీపీ బాధ్యతలు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి కొన్ని రోజుల నుంచి అందుబాటులో లేకపోవడంతో మండల పరిషత్తు కార్యకలాపాలు సజావుగా నిర్వహించేందుకు ఉప ఎంపీపీ-2 జరుగుళ్ల విజయకుమారికి ఎంపీపీ బాధ్యతలు నిర్వహించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఉత్తర్వులు జారీచేశారు. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం నిర్ణయం తీసుకొని ఆదేశాలు ఇచ్చారు. చిరంజీవిపై శ్రీకాకుళం గ్రామీణ పోలీసు స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైంది. ఆయన అందుబాటులో లేకపోవడంతో విజయకుమారికి బాధ్యతలు అప్పగించారు. గతంలో చిరంజీవి పీడీ యాక్ట్‌పై అరెస్టు కావడంతో ఆ సయమంలో ఈమె కొద్ది రోజుల ఎంపీపీ బాధ్యతలు నిర్వర్తించిన విషయం తెలిసిందే.

5న చలో విజయవాడ

మాట్లాడుతున్న సంఘ జిల్లా గౌరవాధ్యక్షురాలు నాగమణి

కలెక్టరేట్, బలగ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఆశా కార్యకర్తల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ మార్చి 5న నిర్వహించే 'చలో విజయవాడ'ను విజయవంతం చేయాలని ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు కె.నాగమణి, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డి.ధనలక్ష్మి, జి.అమరావతి పిలుపునిచ్చారు. సీఐటీయూ కార్యాలయంలో శనివారం సంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీసవేతనాలు అమలు చేయాలని, అన్ని రకాల సెలవులు వర్తింపజేయాలని, మట్టి ఖర్చులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. శిక్షణ పొందిన ఏఎన్ఎం, జీఎన్ఎంలకు పర్మినెంట్ పోస్టుల భర్తీలో ఆశా కార్యకర్తలకు ప్రాధాన్యం కల్పించాలని కోరారు. సంఘ నేతలు జి.పార్వతి, టి.దమయంతి, లావణ్య పాల్గొన్నారు.

Authorised Dealer apollo TYRES
7th Anniversary
గత 7 సం॥లుగా మమ్మల్ని ఆదరించి అభిమానిస్తున్న కస్టమర్ దేవుళ్లకు, డ్రైవర్స్‌కు, సిబ్బందికి, బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు, జిల్లా ప్రజానీకానికి అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు.
SVTZ
శ్రీ వేంకటేశ్వర టైర్ జోన్
కారు, బస్సు మరియు లారీల వీల్ ఎలైన్‌మెంట్ సెంటర్
ప్రొఫెషనల్ ట్రక్కు మరియు బస్సు సర్వీసు కోసం మీ ఒన్-స్టాప్ కేంద్రం
టైర్స్ | ఎలైన్‌మెంట్ | బేలన్సింగ్ | టైర్ రొటేషన్ | టైర్ చేంజింగ్ | నైట్రోజన్
రఘురామ్ ఆగ్రోవర్క్స్ ఎదురుగా, పెద్దపాడు రోడ్, శ్రీకాకుళం Cell: 9704606777
కొల్లి సత్యనారాయణ

అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

- 10 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

పోలీసుల అదుపులో నిందితుడు, చిత్రంలో స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనాలు, బంగారు ఆభరణాల చోరీలకు పాల్పడుతున్న ఒడిశాకు చెందిన అంతర్రాష్ట్ర దొంగను టెక్కలి పోలీసులు అరెస్టు చేశారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ డి.లక్ష్మణరావు, సీఐ విజయ్‌కుమార్‌తో కలసి వివరాలు వెల్లడించారు. ఒడిశా రాష్ట్రం, గంజాం జిల్లా, అస్కా బ్లాక్, కలసందపూర్ గ్రామానికి చెందిన మేకల గణేష్ జగతిమెట్ట కూడలిలో వాహన తనిఖీలు చేస్తుండగా పట్టుబడినట్లు చెప్పారు. నిందితుడి నుంచి 10 ద్విచక్రవాహనాలు, ఎనిమిది గ్రాముల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఒడిశా రాష్ట్రం బుంజునగర్‌కు చెందిన మరో నిందితుడైన రావుల వినోద్‌తో కలసి ఇతడు ఆంధ్ర, ఒడిశా రాష్ట్రాల్లో పలు చోరీలకు పాల్పడినట్లు చెప్పారు. టెక్కలిలో మూడు, కోటబొమ్మాళిలో ఐదు, మందస, నందిగాంలో చెరో ద్విచక్రవాహనం తస్కరించారని, నందిగాంలో గతేడాది బంగారు గొలుసు దొంగతనం కేసులో సైతం నిందితులుగా తేలినట్లు పేర్కొన్నారు. ఏ2 రావుల వినోద్ ఇప్పటికే ఓ నేరంలో ఎచ్చెర్ల పోలీసులకు పట్టుబడి రిమాండ్‌లో ఉన్నాడు. చోరీ చేసిన ద్విచక్ర వాహనాలను నిందితులు టెక్కలి మండలం లచ్చన్నపేట సమీపంలో డంపింగ్ యార్డు వద్ద దాచిపెట్టారని తెలిపారు. కేసుల ఛేదనలో కీలకంగా వ్యవహరించిన సిబ్బంది ఉమామహేశ్వరరావు, గోపాల్, లోకనాథం, చందులను డీఎస్పీ అభినందించారు.

మనస్తాపంతో మహిళ ఆత్మహత్య

విజయ (పాతచిత్రం)

కంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: భర్త విదేశాల్లో వలస కూలిగా పని చేయడం ఇష్టం లేని ఓ మహిళ బలవన్మరణానికి పాల్పడిన ఘటన కంచిలి మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. సిర్తలి గ్రామానికి చెందిన బొనికల విజయ(30) భర్త వెంకటేశ్ దుబాయ్‌లో వలస కూలీగా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ నెల 20న దుబాయ్ నుంచి స్వగ్రామానికి తిరిగి వచ్చాడు. వచ్చే వారం తిరిగి వెళ్లడానికి ఏర్పాట్లు చేసుకున్నాడు. ఆయన వెళ్లడం ఇష్టం లేని విజయ భర్తతో వాగ్వాదానికి దిగింది. మనస్తాపంతో శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. వారికి పిల్లలు భార్గవ్(10), హనీ(7) ఉన్నారు. ఆమె తండ్రి కప్ప శాంతయ్య ఫిర్యాదు మేరకు ఎస్సై పారినాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బస్సులోనే ప్రాణాలొదిలారు..

గణేశ్వరరావు

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరం నుంచి పాలకొండ వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సులో శనివారం విషాద ఘటన చోటుచేసుకుంది. శ్రీకాకుళం కంపోస్టు కాలనీకి చెందిన దూడల గణేశ్వరరావు(56) బస్సులో ప్రయాణిస్తుండగా, శ్రీకాకుళం గ్రామీణ మండలం చింతాడ వద్దకు చేరుకునే సరికి ఒక్కసారిగా గుండెపోటుకు గురై కుప్పకూలాడు. విషయం తెలుసుకున్న గ్రామీణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. గణేశ్వరరావు వృత్తిరీత్యా దర్జీగా చేస్తున్నారు.

ఆరు కిలోల గంజాయి పట్టివేత

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే : ఒడిశా నుంచి 6 కిలోల గంజాయిని ద్విచక్రవాహనంపై తరలిస్తుండగా ఇచ్ఛాపురం ఎక్సైజ్ పోలీసులు నిఘావేసి పట్టుకున్నారు. సీఐ పీడీ ప్రసాద్ తెలిపిన వివరాల మేరకు.. గంజాయి రవాణాపై సమాచారంతో శనివారం ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్ రోడ్డులో గస్తీ నిర్వహించారు. ఒడిశాలోని గంజాం జిల్లాకు చెందిన విక్రాంత్ ఉథాన్ సింగ్ అనే యువకుడు సంచుల్లో గంజాయిని రైలులో తిరుచునాపల్లికి తరలిస్తుండగా పట్టుబడ్డాడు. నిందితుడిని అరెస్టు చేసి, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై ఎన్.కృష్ణారావు, బి.అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.

పెళ్లింట విషాదం

- చెట్టును ఢీకొన్న కారు
- వధూవరులకు తీవ్ర గాయాలు
- వరుడి సోదరి మృతి

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: పెళ్లి వేడుక ముగిసి కొద్దిసేపైనా గడవక ముందే ఆ ఇంట విషాదం అలుముకుంది. అప్పటివరకు పెళ్లిబాజాలు మోగిన పచ్చని పందిట్లో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల రోదనలు మిన్నంటాయి. వధూవరులు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో వరుడి సోదరి మృతి చెందగా నవ దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. అనకాపల్లి జిల్లా బుచ్చెయ్యపేట మండలం విజయరామరాజుపేటకు చెందిన ముత్యాల జగన్నాథరావుకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. చిన్న కుమారుడు మోహనకుమార్‌కు శ్రీకాకుళం నగరానికి చెందిన సునందతో శుక్రవారం రాత్రి వివాహమైంది. పెళ్లి వేడుక ముగిసిన తర్వాత శనివారం ఉదయం కారులో శ్రీకాకుళం బయలుదేరారు. కారులో వధూవరులతోపాటు పెళ్లికొడుకు సోదరి లావణ్య, హరీష్, ప్రదీప్ ప్రయాణిస్తున్నారు. కె.కోటపాడు సమీపంలో బత్తినపాలెం పెట్రోల్ బంకు వద్ద కారు అదుపు తప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లావణ్య(24) తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందింది. వధూవరులు మోహనకుమార్, సునంద, మృతురాలి భర్తకు తీవ్ర గాయాలయ్యాయి. వరుడి సోదరి లావణ్యకు గతేడాది జూన్‌లో విజయనగరం జిల్లా బొండపల్లి మండలం రాచకండం గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహమైంది.

EENADU Classifieds

EDUCATION

SCHOOLS & COLLEGES

AP EAPCET, APRJC POLYCET, IPE, JEE MAINS NEET
Short & Long Term Materials
Online 50 Exams,
IIT NEET Foundation Books,
School Study Materials
Foundations Books
Note Books
మీ బ్రాండ్‌పై ఇవ్వబడును, చేయబడును.
81069 31424
NTS BOOK MART, VZM
All kinds of study materials
Notebooks other Stationery
Shoes Tie Belts etc.

FINANCIAL SERVICES

We do personal loans all govt Emp, Non Eligibility cases & Cibil Defaulters ✆ 7770009730.

ఇళ్లు, స్థలాలు, పొలాలు, ఫ్యాక్టరీలు, స్థిరాస్తులు, కాలేజీలపై తక్కువ వడ్డీతో మార్టగేజ్/ టేకోవర్ లోన్స్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ బ్యాంకు లోన్స్‌లో ఉన్నా ఇవ్వబడును. * నో సిబిల్/ నో బ్రోకర్స్. *MSR గ్రూప్, వైజగ్. Ph: 9121314141

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్లలాం, JKరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లుఅమ్మదలచినవారు సంప్ర:9399955545.

శ్రీకాకుళం నగరంలో New 3BHK Flat 1300 Sq.ft to 2000 Sq.ft (East Facing) కావలెను. సంప్రదించండి: 7013447345.

FLAT FOR SALE

Premium 2 BHK & 3BHK (East & North) Flats with cupboards & Ceiling at Balaga Near to Highway Bumper Offer First 2 Flats ✆ 9040832295, 8639417748.

Flats for sale 3BHK, 1575Sft South Facing Housing Board Colony, Srikakulam. Ph: 9110585057, 9703631656

HOUSE FOR SALE

Ind House 300Sq.yds N/F Sale Official Colony Githanjali School Beside Srikakulam Direct Parties. Ph: 9702019779

శ్రీకాకుళం టౌన్ గర్ల్స్ హైస్కూల్ వెనుక శ్రీలక్ష్మీనగర్ 3వలైన్‌లో 2BHK గ్రూప్ హౌస్ అమ్మకంనకు కలదు. సంప్రదించండి: 9440710617, 9293455889.

LAND FOR SALE

సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా - 15 ఎకరాల కొబ్బరి తోట, 2 బోర్లు, డ్రిప్, NH-16 కి దగ్గరలో, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సంప్రదించవలసిన కాంటాక్ట్ నెంబర్: 9704322999, 7337228262.

కొప్పెర్ల, పూసపాటిరేగ 80 సెం॥ ఆనందపురంలో 378గ॥ సబ్బవరంలో 400 గ॥ల సందు ప్లాట్స్ కలవు. డైరెక్ట్ పార్టీస్/ ఏజెంట్స్ కాల్ చేయండి. ✆ 9849243910, 9603077960.

PLOT FOR SALE

DTCP Approved Vishnu Sree Township Pydi Bhimavaram, 60 ft. Road, W/F, 40x60= 266.6 Sq. Front side 6 Line Highway, Back Sagarmala 6 Line Coastal Road. Contact: 8008344009, 7901481189.

శ్రీకాకుళం చౌక్‌బజార్ రోడ్‌లో సిటీషాపింగ్‌మాల్‌ని ఆనుకొని 173.47 Sq. Yards గల ఖాళీస్థలం అమ్మకమునకు కలదు. సంప్ర॥ ✆ 9032456048

భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఫ్లైఓవర్ హైవే నుంచి 1/2KM దగ్గరలో S/F 1210 చ॥గ॥ తార్‌రోడ్ ఫేసింగ్ స్థలం అమ్మకానికి కలదు. ఓన్లీడైరెక్ట్ పార్టీస్. 9391889698, 9492746527

167 Sq West, VMRDA Diamond City, Backside of Raghu Engg. College @ Fortune Hills VUDA Layout 5KM to Airport ✆ 8522814321

200 Sq.Yds. VUDA Appr. N/W Corner Bit at Pisini Road, 6 Lines Highway (Walkable), Ranasthalam, Nr. Paidibhimavaram. 7981626763.

శ్రీకాకుళం to ఆమదాలవలస, దూసిరోడ్డు, మెయిన్ రోడ్డు 500 మీటర్ల పరిధిలో, తూర్పు ఫేసింగ్, 4 సెంట్లు స్థలం అమ్మకం. No బ్రోకర్స్. ✆ 99080 91288

భోగాపురం, సవరవిల్లి జంక్షన్‌లో ఎయిర్‌పోర్టుకి 4KM దూరంలో 1800 గ॥లు వుడా కమర్షియల్ సైట్ అమ్మకంనకు కలదు. ఫోన్ : 9866052773.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

శ్రీకాకుళం నుండి భోగాపురం వెళ్ళు జాతీయ రహదారిని ఆనుకొని VMRDA మరియు SUDA అనుమతులు కలిగిన స్థలాలు అమ్మకంకు కలవు. 9666745855.

శ్రీకాకుళం దగ్గరలో సింగుపురం గ్రామాన్ని ఆనుకొని హైవేను ఆనుకొని, సర్వీస్ రోడ్ నందు మూడు సెంట్లు బిట్లు మూడు కలవు, 20 ఫీట్ రోడ్డుతో ఇల్లు కట్టుకోడానికి అనుకూలం. సెంటు 6.5 లక్షలు. కాల్ 9179897989

శ్రీకాకుళం దగ్గర సింగుపురం గ్రామాన్ని ఆనుకొని హైవే ఫేసింగ్, సర్వీస్ రోడ్ నందు, షాపులు కట్టుకొనుటకు అనుకూలమైన మూడు సెంట్లు బిట్లు 2 కలవు. సెంటు ధర 9 లక్షలు. కాల్ 9179897989

విజయనగరం, గరివిడి దగ్గర, పామ్ ల్యాండ్స్‌లో మనీబ్యాక్/ వడ్డీలేని సులభ వాయిదాల పద్ధతిలో స్థలాలు అమ్మకం. ✆ 8801045999, 8897751115, 9490333331.

PLOT FOR SALE
VUDA Approved 167 Sq.Yards 2 Plots for Sale Near Ramanarayanam Temple. Layout Facing to Chelluru-Gotlam Bypass Road Near to KVR Estate. Bank Loan Available.
✆ 9966044755/66

COMMERCIAL SPACE FOR SALE

శ్రీకాకుళం చౌక్‌రోడ్‌లో 156.09 Sq.Yards గల 2 ఫ్లోర్స్ కమర్షియల్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 6300574277, 9440176862.

CONSULTANCY

We are construct ur independent, duplex & group house. quality material work in time. cost per sft 1725/- ✆ 9849155577

AGRICULTURE LANDS

శ్రీకాకుళం జిల్లాలో అగ్రికల్చర్ బల్క్ ల్యాండ్ కోసం మీరు ఎదురుచూస్తున్నారా? అయితే మీరు ఈ నెంబరుకి కాంటాక్ట్ చేయండి Cell: 9542426999.

వ్యవసాయ సాగు కొరకు పండిన భూమి 2-5 ఎకరాలు కావలెను. కౌలుకు ఇయర్లీ అగ్రిమెంట్. Cont: 7093152795.

TO LET

COMMERCIAL

SKLM Kotharoad Jn., ANR Complex, Near PEB Shed, Hight 25 ft. Size 48.5x75=3637 Size 100X10= 1000 Total Sft. 4637 TOLET Cont: 9989074249, 9959006981.

JOBS

Wanted Business Associate Leaders Tata AIA Life Insurance Company Age:25Y above Qly: 10th to Degree Con: 9441813850.

వైజాగ్ VZM SKL జిల్లాలో ఔట్‌సోర్సింగ్ & కాంట్రాక్ట్‌లో పనిచేయుటకు MRI X-Ray CT Lab (Tech) స్టాఫ్‌నర్స్ ANM GNM 2-4Yrs (Exp) సూపర్‌వైజర్స్ కమర్షియల్ & బుకింగ్ క్లర్క్స్ జూ॥& ఔ.అసిస్టెంట్స్ DEO's PO's అటెండర్స్ GTE ట్రైనీ Eng 10th Inter, ITI ఆల్ డిప్లొమా, బి.టెక్, డిగ్రీ MBA MCA జీ:19-50K Age:18-42 ఇంటర్వ్యూ: 2,3,4 10-4PM ✆ 9030022830.

వర్కర్స్ కావలెను: విశాఖపట్నంకి దగ్గర్లోఉన్న వ్యవసాయక్షేత్రం దానికి అనుబంధంగా ఉన్న గోశాలలో పనిచేయుటకు వర్కర్స్ కావలెను, ఎవరైనా కుటుంబంతో సహావచ్చి పనిచేసుకునే అవకాశంకలదు. ఈ గోశాలలో పనిచేయడానికి భార్యాభర్తలిద్దరికీ వేరువేరుగా తగినజీతం, ఫ్రీ వసతి, ఫ్రీ భోజనం ఏర్పాటుచేయబడును. అర్హత గలవారు వెంటనే సంప్ర॥ 7399663399.

గోశాల అసిస్టెంట్ కావలెను: విశాఖపట్నంకి 30 కిలోమీటర్ల దూరంలోఉన్న గోశాలలో పనిచేయుటకు అసిస్టెంట్ కావలెను. గోవులకి కావలసిన ఫీడ్, మేత వేయుటకు, గోమాతల ఎడల శ్రద్ధశక్తులు, భక్తిభావంఉన్న అసిస్టెంట్ కావలెను, గోవులకు సంబంధించిన అన్నిపనులు చేయగలిగినవారై ఉండవలెను, అర్హత గలవారికి తగినజీతం, ఫ్రీ భోజనం, ఫ్రీ వసతి ఏర్పాటు చేయబడును. 7680883967.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ SUBHAGRUHA ఉద్యోగావకాశాలు SALARY + INCENTIVES 8106863499 9010988707

Chandana Marine Consultancy, Female Computer Operator with Degree age 20to35 Yrs Salary:7 to8K ✆ 9949940511, Srikakulam.

Wanted A/C Technicians, Assistants & Helpers. Qlf : ITI /10th/Inter. Exp & Freshers are preferable. ✆ 9494992999, 9392444199

విజయవాడ ప్లాస్టిక్ పరిశ్రమ నందు పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. అర్హత: 10th, ఇంటర్, ITI, డిప్లొమా. Email: infoampp2016@gmail.com ✆ 62810 45178. అడ్రస్: అమరావతి పాలీప్యాక్, D.No: 25-38, 4వ క్రాస్ రోడ్, కబేళా, VJA-12

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

డెస్టినేషన్ హాలిడే ఇన్, న్యూ బ్రిడ్జి రోడ్, శ్రీకాకుళంలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M/F), టెలి కాలర్స్(F) 30సం॥లులోపు వారు కావలెను. ఫోన్: 8977211596.

శ్రీతిరుమల ఆటోఫైనాన్స్ (3 వీలర్) నందు పనిచేయుటకు బిజినెస్ & కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతం: 18K+2K పెట్రోల్ & ఇన్సెంటివ్ లొకేషన్ శ్రీకాకుళం. Ph.: 9100960677.

సీతమ్మధార బాలయ్య శాస్త్రి లేవుట్‌లో ఇంటిలో ఇంటిపని, వంటపని, చేసుకొని ఇంటిలో ఉండిపోవుటకు ఆడ పనిమనిషి కావలెను. Ph: 8106499542

విజయవాడ అన్నదానంలో శాఖాహార వంటచేయుటకు అనుభవంగల వంటమేస్త్రీ కావలెను. హిందువులు మాత్రమే. వంటసమయం: 5AM to 7PM ✆9100427894

SBI బ్యాంకులో CSE (కస్టమర్ సపోర్ట్ స్టాఫ్) కావలెను. (ఔట్ సోర్సింగ్ జాబ్) Qlf: డిగ్రీ, B.Tech, MBA. Age: 30లోపు M/F. ✆ 8179805919.

శ్రీకాకుళం జిల్లాలో గల శ్రీకాకుళం టౌన్ రణస్థలం, ఆమదాలవలస, టెక్కలి, పలాస టౌన్ & రూరల్ ప్రాంతాలలో BM's, Outlet Incharges, BDE's, కలెక్షన్ టీం, స్త్రీ, పురుషులు ఏదైనా డిగ్రీ చదివి 42 సం॥లోపు కలిగి, మార్కెటింగ్ రంగంలో మంచి అనుభవం ఉండి, ఇతర చిట్‌ఫండ్స్, LIC, ఇతర లైఫ్ ఇన్సూరెన్స్‌లలో ఏజెంట్‌గా అనుభవం ఉన్నవారు, ఇంటర్వ్యూ పాసైనప్పటికీ ప్రాతిపదికపై వారికి కూడా పర్మినెంట్ ఆన్‌రోల్ జాబ్ ఇవ్వడం జరుగుతుంది. మంచి జీతం, భవిష్యత్తు కొరకు ✆ 9849824071.

ఏదైనా ఉద్యోగం & మార్కెటింగ్ రంగంలో అనుభవం ఉన్నవారు డిప్యూటీ డైరెక్టర్‌గా, టీమ్ మేనేజర్స్, మహిళా సూపర్‌వైజర్‌గా వయస్సు: 35+ కల్గి ఫుల్/ పార్ట్‌టైమ్ చేయుటకు కావలెను. జీతం: 15K + ఇన్సెంటివ్. 9912411477

హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే మొదటినెల 5వేలు కమీషన్. వర్కర్స్ జీ:15K, ఫ్రీవసతి,ఫుడ్. 8121541212

FACULTY/ TEACHERS

Wanted teachers for primary and high school Maths, Physics and English qualification B.Sc., B.Ed., B.Tech and B.A, B.Ed., ✆9441707763, 7702490940.

గాజువాక విశాఖడిఫెన్స్ అకాడమీలో హాస్టల్లో ఉండి పనిచేయుటకు Physical Education Teacher కావలెను. జీ:10K+ ఫుడ్& అకామిడేషన్. 9848577745, 9666694545

6th to 10th క్లాస్ వరకు తెలుగు ఇంగ్లీష్ మ్యాథ్స్ సబ్జెక్ట్స్ EMలో బోధించుటకు అనుభవజ్ఞులైన టీచర్స్ కావలెను. ఇన్‌చార్జిగా వ్యవహరించుటకు అన్ని సబ్జెక్టుల మీద పట్టు ఉన్న M/F కావలెను. ఆకర్షణీయమైన జీతం, వసతి కలదు. ✆ 9491106436, 7661068279 గీతాంజలి స్కూల్ తిమడాం, జలుమూరు మండలం.

ACCOUNTING

Reqd. Acct. working in the front Office MS Office, Tally must know Sal. negotiable working Nimmada Jn. Narasannapeta ✆ 9440334818 mail your cv to raju645143@gmail.com

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

మట్టి రోడ్డుకు మోక్షమెప్పుడో..

ఇచ్ఛాపురం మండలం అరకభద్ర గ్రామానికి వెళ్లే మట్టి రోడ్డు రాళ్లు తేలి అధ్వానంగా ఉండటంతో రాకపోకలకు ఇబ్బందులు తప్పడంలేదు. ఈ మార్గంలో ఇచ్ఛాపురం, టి.బరంపురం, జగన్నాథపురం, శాసనంతోపాటు తదితర గ్రామాల ప్రజలు ప్రయాణిస్తుంటారు. సమస్యను పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఈ విషయమై ఏఈ ధనంజయ వద్ద ప్రస్తావించగా త్వరలోనే రోడ్డు పనులు ప్రారంభిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

ఘనంగా మాతృభాషా దినోత్సవం

కవిటి, కవిటి గ్రామీణం, ఇచ్ఛాపురం గ్రామీణం, కంచిలి, న్యూస్‌టుడే : అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇచ్ఛాపురం నియోజకవర్గ వ్యాప్తంగా వేడుకలు నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి పంతులు విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులందజేశారు. ఆయాచోట్ల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కంచిలి: బూరగాంలో హరిత పత్రాలపై తెలుగు అక్షరమాలను చూపుతున్న విద్యార్థులు

రూ.43 కోట్లతో పలాస-కాశీబుగ్గ పుర బడ్జెట్

మాట్లాడుతున్న ఛైర్మన్ గిరిబాబు

పలాస, న్యూస్‌టుడే: జంట పట్టణాల్లో బావితరాల భవిష్యత్తుకు అభివృద్ధి ఫలాలు కనిపించేలా పాలకవర్గం ఉండాలని పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం ఛైర్మన్ బళ్ల గిరిబాబు అన్నారు. పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం బడ్జెట్ 2026-27, అత్యవసర సమావేశాలు ఛైర్మన్ అధ్యక్షతన వేర్వేరుగా శనివారం నిర్వహించారు. రూ.43.12 కోట్లతో పురపాలక బడ్జెట్‌ను ప్రతిపాదిస్తున్నట్లు ఛైర్మన్ పేర్కొన్నారు. పురపాలక సంఘం వైస్‌ఛైర్మన్ ఎం.సురేష్‌బాబు మాట్లాడుతూ బడ్జెట్‌లో కేటాయించిన ఎస్సీ, ఎస్టీ నిధులను మురికివాడల్లో ఖర్చు చేసేలా చూడాలని కోరారు. అనంతరం బడ్జెట్, అత్యవసర సమావేశాలకు ఆమోదం తెలుపుతూ తీర్మానించారు. జంటపట్టణాలకు రూ.122 కోట్ల నిధులు తెచ్చి తాగునీటి ఎద్దడిలేకుండా చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే గౌతు శిరీషకు కౌన్సిల్ తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నామని కౌన్సిలర్ జి.సూర్యనారాయణ తెలిపారు. సమావేశంలో కమిషనర్ ఇ.శ్రీనివాసులు, అకౌంటెంట్ మోనిషా, ఏఈలు కిరణ్‌కుమార్, శ్రీకర్, సీఎంఎం పి.మోహన్, వైస్‌ఛైర్మన్ ఎం.సురేష్‌బాబు, కౌన్సిలర్లు డి.శ్రీకాంత్, జి.సూర్యనారాయణ, టి.ఆశారాణి తదితరులు పాల్గొన్నారు.

వైకాపా సభ్యుల వాకౌట్

పలాస-కాశీబుగ్గ పురపాలక బడ్జెట్ సమావేశం ప్రారంభంలోనే వైకాపా కౌన్సిలర్లు వాకౌట్ చేశారు. ఛైర్మన్ బళ్ల గిరిబాబు, సీనియర్ అకౌంటెంట్ మోనిషా బడ్జెట్‌లో అంశాలు చదివేందుకు సిద్ధమవ్వగా తెదేపా, వైకాపా సభ్యుల మధ్య చిన్నపాటి వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం వైకాపా సభ్యులు సభ నుంచి బయటకు వెళ్లిపోయారు.

చెత్త తొలగింపు... పలాస మండలం కిష్టుపురం ప్రధాన వీధిలో రోడ్డు పక్కనే చెత్త పారబోస్తుండటంపై ఈనెల 16న 'ఈనాడు'లో వచ్చిన వార్తకు (స్పందనకు వందనం) పంచాయతీ అభివృద్ధి అధికారి సాయి స్పందించారు. చెత్తను, కాలువలోని ప్లాస్టిక్‌ను సిబ్బందితో తొలగించారు. – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

ఎత్తిపోతల పథకాలు

మరమ్మతులతో సాగు నీరందక రైతుల ఇక్కట్లు

– న్యూస్‌టుడే, కంచిలి, ఇచ్ఛాపురం గ్రామీణం

ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి సోంపేట మండలాలకు సంబంధించి ఐదు ఎత్తిపోతల పథకాలున్నాయి. వీటి ద్వారా సుమారు 2 వేల ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉంది. అన్నీ మరమ్మతులకు గురవడంతో పథకాల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది.

✤ బాహుదా నదిపై 18 ఏళ్ల కిందట ఈదుపురం వద్ద నిర్మించిన ఎత్తిపోతల పథకం మరమ్మతులకు గురై శిథిలావస్థకు చేరింది. దీంతో సమీప పంటపొలాలు బాహుదానదిపై ఆధారపడాల్సిన దుస్థితి. 2017లో ఈ విషయమై ఎమ్మెల్యే బెందాళం అశోక్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన రూ.30 లక్షలు మంజూరు చేయించి దీనిని పునరుద్ధరించారు. రెండేళ్లు పనిచేసి మళ్లీ మూలకు చేరింది. బీల నుంచి ఎత్తిపోతల పథకం వరకు కాలువ పూడికతో పేరుకుపోయింది.

✤ సోంపేట మండలంలోని పొత్తంగి, రుషికుద్ద, బెంకిలి వద్ద మరో మూడు ఎత్తిపోతల పథకాలు ఉండగా అందులో ఒకటి అరకొరగా పనిచేస్తుంది. మిగిలిన రెండు 7 ఏళ్లగా పనిచేయకపోవడంతో ఆ ప్రాంతంలో ఉన్న 700 వందల ఎకరాలకు నీరు అందక అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

✤ కంచిలి మండలంలోని కుత్తుమ వద్ద ఆయకట్టుకు సంబంధించి 250 ఎకరాలకు నీరందిచాల్సిన పథకం 6 ఏళ్లగా మరమ్మతులకు చేరింది. మహేంద్రతనయ నదిపై జగతికేశుపురం వద్ద నిర్మించిన పథకం కూడా ఐదేళ్లగా పనిచేయం లేదు. దీనిపై ప్రత్యేక్షంగా 900, పరోక్షంగా 400 వందల ఎకరాలు ఆధారపడి ఉన్నాయి.

ఈదుపురం వద్ద మూలకు చేరిన ఎత్తిపోతల పథకం

అధికారులు పట్టించుకోవడం లేదు..

ఏళ్లగా ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు లేకపోవడంతో సాగు నీటికి ఇబ్బందులు పడుతున్నాం. కనీసం ఖరీఫ్‌లోనైనా నీరందేలా చర్యలు తీసుకోవాలి. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదు.
– ప్రసాద్((రైతు), కుత్తుమ

ప్రతిపాదనలు పంపించాం..

ఎత్తిపోత పథకాలు మరమ్మతులకు గురైన విషయాన్ని గుర్తించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. రూ.10 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించాం. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తాం. – జి.మధుసూదన్, ఏఈ, ఇచ్ఛాపురం నియోజకవర్గం

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 8008574279 9063144707

మీ ప్రాంతంలో ఏ ప్రజాసమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

సమస్య : ఉప్పాడవీధి వద్ద రోడ్డు అధ్వానంగా ఉంది. అవస్థలు పడుతున్నాం. **-వి.పుణ్యవతి, ఇచ్ఛాపురం** **సమాధానం :** అనుసంధాన రోడ్డు అభివృద్ధి చేసి, సమస్యను పరిష్కరిస్తాం. **- ఎన్.రమేష్, కమిషనర్, ఇచ్ఛాపురం** – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

? కంచిలి మండలం జాడుపూడి కాలనీ నుంచి గొల్లపుట్టుగ వెళ్లే రోడ్డు నిర్మాణం సగంలో నిలిచింది. **- బి.జగన్, గొల్లపుట్టుగ**

★ ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే రహదారి నిర్మాణం చేపడతాం. **- ప్రవీణ్, పీఆర్ ఏఈ, కంచిలి** – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

? పలాస మండలం సున్నాడలోని కొండి వీధిలో డ్రైనేజీలు లేక ఇబ్బంది పడుతున్నాం. **- స్థానికులు** ★ త్వరలోనే సమస్యను పరిష్కరిస్తాం. **మెట్ట వైకుంఠరావు, డిప్యూటీ ఎంపీడీవో, పలాస** – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

నిధులు రాక నిలిచిపోయింది..

కంచిలి మండలం మకరాంపురంలో వైకాపా ప్రభుత్వ హయాంలో రూ.20.08 లక్షలతో ప్రారంభించిన విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణ పనులు నిధుల లేమితో మధ్యలో నిలిచిపోయాయి. దీంతో పంచాయతీ పరిధిలోని వైద్య సేవలు అందక స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. పనులు పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. ఈ విషయం పీఆర్ఏఈ ప్రవీణ్ వద్ద ప్రస్తావించగా ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తామన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

కల్వర్టు ధ్వంసం

ఇచ్ఛాపురం పుర పాలకసంఘ పరిధి బెల్లుపడ కాలనీలో చిన్నవీధి మధ్యలో ఉన్న కల్వర్టు శిథిలమైంది. దీంతో రాకపోకలు సాగించడానికి ఇబ్బంది పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. దానికి మరమ్మతులు చేసి కొత్త సిమెంటు పలకలు అమర్చాలని కోరుతున్నారు. ఈ సమస్యను పుర కమిషనర్ నల్లి రమేష్ వద్ద ప్రస్తావించగా ఇంజినీరింగ్ అధికారులతో పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కూలకముందే మేల్కోండి..

దుగానపుట్టుగ పంచాయతీ మున్నిపుట్టుగ గ్రామంలో దశాబ్దాల కిందట నిర్మించిన తాగునీటి ట్యాంక్ ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. దీని ద్వారా సరఫరా జరిగే మంచినీటిపై గ్రామంలో 300 కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. ఏ క్షణంలో కూలిపోతుందో తెలియడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. కొత్త ట్యాంకు నిర్మించాలని కోరుతున్నారు. ఈ విషయంపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వంశీని వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

చెక్క బల్లలే ఆధారం

సోంపేట మేజర్ పంచాయతీ తెలగవీధి పరిధిలో ప్రధాన డ్రైనేజీ నిర్మాణం లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎగువభాగం నుంచి వచ్చే మురుగు నీరు వెళ్లేందుకు అవకాశం లేకపోవడంతో ఇళ్ల ముందు నిలిచిపోతోంది. దోమలు, దుర్వాసనతో అవస్థలు ఎదుర్కొంటున్నామని చెబుతున్నారు. ఇంటి నుంచి రాకపోకలు సాగించేందుకు చెక్క బల్లలతో ఏర్పాట్లు చేసుకుంటున్నామన్నారు. సమస్యను పంచాయతీ ఈవో ఎం.శాంతికుమారి వద్ద ప్రస్తావించగా త్వరలో పనులు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, సోంపేట

వేగ నియంత్రికలేవీ?

వజ్రపుకొత్తూరు మండలం అమలపాడు నుంచి యూఆర్‌కేపురం, తామాడపేట, ఎన్‌పీరోడ్డు తదితర గ్రామాలకు వెళ్లే రహదారులు అడుగడుగునా మలుపులతో ప్రమాదకరంగా మారాయి. కనీసం హెచ్చరిక బోర్డులు, వేగ నియంత్రికలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాల బారిన పడుతున్నామని వాహనదారులు పేర్కొంటున్నారు. దీనిపై ఆర్అండ్‌బీ జేఈ జగదీశ్‌ను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

బాధితుడికి ఆర్థిక సాయం

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఈదుపురం గ్రామానికి చెందిన శరత్ బెహరా ఇటీవల ప్రమాదానికి గురయ్యారు. దీంతో పలు చోట్ల ఎముకలు విరిగాయి. నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చుల నిమిత్తం అదే గ్రామానికి చెందిన హంగారి బెహరా రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. ప్రస్తుతం ఆయన బ్రహ్మపురలో చికిత్స పొందుతున్నారు.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

కవిటి, న్యూస్‌టుడే: కవిటి మండలం పాత కొజ్జిరియా గ్రామంలో యువత ఆధ్వర్యంలో ఎలివేటెడ్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. శనివారం ఉదయం జరిగిన పోటీల్లో జట్లు తలపడగా విజయం సాధించింది. సాయంత్రం చీకటిబలరాంపురంపై కె.కొజ్జిరియా జట్టు గెలుపొందినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అనవసర విమర్శలు తగవు

పలాస, న్యూస్‌టుడే: పలాస నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే గౌతు శిరీష కృషి చేస్తుంటే పలువురు వైకాపా నాయకులు అనవసర విమర్శలు చేస్తున్నారని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు మండిపడ్డారు. కాశీబుగ్గలో శనివారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో ఎమ్మెల్యే గళం వినిపిస్తున్నారన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం తగదన్నారు. కౌన్సిలర్ జి.సూర్యనారాయణ, మాజీ కౌన్సిలర్ సవర రాంబాబు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం

వజ్రపుకొత్తూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఏ ఉద్యోగమైనా తన ఉద్యోగ కాలంలో చేసిన సేవలే చిరస్థాయిగా నిలుస్తాయని గోవిందపురం పాఠశాల సముదాయ ఛైర్మన్ హరిబాబు పేర్కొన్నారు. మండలంలోని పీఎంపురం ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న కప్పిలి వాసుదేవ్, మరో ఉపాధ్యాయుడు బీమారావు ఈ నెల 28న ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ సందర్భంగా వారిని పాఠశాల సముదాయంలో తోటి సిబ్బంది సత్కరించారు.

స్వచ్ఛతతోనే ఆరోగ్యం

స్వచ్ఛమైన పరిసరాలతో ఆరోగ్యకరమైన సమాజం ఆవిష్కృతమవుతుందని పలువురు వక్తలు అన్నారు. పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల వ్యాప్తంగా శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం జరిగింది. ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిజ్ఞ చేశారు. పరిసరాలను శుభ్రపరిచారు. ఇంకుడు గుంతలు తవ్వారు. మొక్కలు నాటారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం, కవిటి, పలాస పట్టణం

పలాసలో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వెంకటలక్ష్మి అధ్యాపకులు, విద్యార్థులు

ఇచ్ఛాపురం: ఆకట్టుకున్న రవీంద్రభారతి విద్యార్థుల ప్రదర్శన

విద్యార్థులకు అభినందన

ఈ విద్యా సంవత్సరంలో జూన్ నుంచి ఫిబ్రవరి వరకు వివిధ క్విజ్ పోటీల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో ప్రతిభ చూపిన కొండిపుట్టుగ, లండారిపుట్టుగ, ఇంటెనుకపుట్టుగ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులను పలువురు అభినందించారు. కవిటిలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఛైర్మన్ కె.ఈశ్వరాచారి, సెక్రటరీ కె.రామారావు ఆధ్వర్యంలో శనివారం జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం రంజీత్ గౌడ్, ఉపాధ్యాయులు ఎన్.సోమేశ్వరరావు, ధర్మారావు, మీనాక్షి, శ్రీను, పాపారావు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కవిటి

ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే : రైతులు ప్రభుత్వ పథకాలు పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరని ఏవో పి.శ్రీదేవి అన్నారు. విశిష్ట గుర్తింపు సంఖ్య ఉన్న వారికి మాత్రమే అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ ఇతర పథకాలు అందుతాయన్నారు. శనివారం కవిటి మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ కడియాల పద్మ అధ్యక్షతన మండల పరిషత్ సమావేశం నిర్వహించారు. ఏఎంసీ పరిధిలో మంజూరైన రైతు బజారుకు ఇచ్ఛాపురంలో స్థలం కేటాయిస్తామని రెడ్డిక కార్పొరేషన్ ఛైర్మన్ కొండ శంకర్ రెడ్డి తెలిపారు. అనంతరం వివిధ సమస్యలపై సభ్యులు ప్రశ్నలు లేవనెత్తారు. సమావేశంలో కొన్ని శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. ఎంపీడీవో ఎల్.ప్రసాద్, తహసీల్దార్ ఎం.కృష్ణమూర్తి, ఎస్సై రవివర్మ, కోఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

ఏవోను ప్రశ్నిస్తున్న ఎంపీటీసీ సభ్యుడు సతీష్

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

ఇచ్ఛాపురం గ్రామీణం, పలాస గ్రామీణం, న్యూస్‌టుడే : ఇచ్ఛాపురం మండలం ఈదుపురం గ్రామంలో శనివారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో ఉప్పాడ భారతమ్మ ఇంట్లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఆమె తెలిపిన వివరాల మేరకు.. ఆకస్మాత్తుగా మంటలు చెలరేగి వస్తువులు, ఉపకరణాలతోపాటు బీరువాలో ఉన్న రూ.లక్ష నగదుతోపాటు ఒకటిన్నర తులాల బంగారం కాలిపోయాయి. ఇరువైపులా ఉన్న బర్ల ధర్మరాజు, ఉప్పాడ తారకేసు ఇళ్లకు ప్రమాదం వాటిల్లింది. అగ్నిమాపక సిబ్బంది వెంటనే చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. సుమారు 5 లక్షలు నగదు కాలిపోవడంతో బాధితురాలు లబోదిబోమంటోంది. పేద కుటుంబం కావడంతో ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సున్నాడలో... పలాస మండలం సున్నాడలోని కుమ్మరి జమ్మాలు ఇంట్లో షార్ట్ సర్క్యూట్ సంభవించింది. ఈ ఘటనలో ఫ్రిజ్, టీవీ, ఫ్యానుతోపాటు సామగ్రి కాలిపోయాయి. సుమారు రూ.లక్ష వరకు నష్టం వాటిల్లిందని బాధితులు చెబుతున్నారు. ఇంటికి తాళం వేసి అందరూ పని మీద బయటకి వెళ్లారు. కొంతసేపటికి ఇంట్లో నుంచి పొగలు రావడంతో తలుపులు పగలకొట్టి లోపలికి వెళ్లి గ్యాస్ సిలిండర్ బయటకి తెచ్చారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపుచేయడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

భాజపా బలోపేతానికి కృషి.. టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: భాజపా బలోపేతానికి శ్రేణులు కృషిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైడి వేణుగోపాలరావు పిలుపునిచ్చారు. శనివారం టెక్కలిలోని భాజపా కార్యాలయంలో మండల అధ్యక్షుడు జర్జాన రాంజీ అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు నాయకులు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు M/s శ్రీరామ్ ఫైనాన్స్ Ltd., [illegible] ... సదరాస్తిపై గాని, దానిపై జరుపబోవు లావాదేవిపై గాని ఎవరికీ ఎట్టి అభ్యంతరములు లేవని భావింపబడునని యిందుమూలంగా యావన్మందికీ తెలియజేయడమైనది.

షెడ్యూలు: శ్రీకాకుళం జిల్లా, ఇచ్ఛాపురం మున్సిపాలిటీ, ఇచ్ఛాపురం ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్ పరిధిలో గల వార్డు నెం. 13, ప్లాటు నెం. 9, D. No. 8-1-100 వీధిలో వార్డు నెం. 8వ నెంబరు 1వ బ్లాకు నెం. 226/1 గల తూ.ప.లకు 60 అడుగులు, ఉ॥ ద॥లకు 21 అడుగులు మొత్తం 145.37 చ॥గ॥లు గల హద్దులు.

తూర్పునకు: ప్లాటు నెం. 10, ఆశి పురుషోత్తం రెడ్డి గారి ఖాళీ స్థలం, దక్షిణానికి: క్రిష్ణవేణి గారి ప్లాటులు, పశ్చిమానికి: రాజ మార్గం, ఉత్తరానికి: ప్లాటు నెం. 8 జన్ను పండా గారి ఖాళీ స్థలం

YAVVARI HEMAKUMAR
Advocate, Palasa, Cell: 94405 92204

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు M/s శ్రీరామ్ ఫైనాన్స్ Ltd., ఇ.టి.రోడ్, పలాస బ్రాంచి వారి భోగట్టాపై ఇస్తున్న పబ్లిక్ నోటీసు.

శ్రీకాకుళం జిల్లా, కంచిలి మండలం, శాసనాం గ్రామం, పూర్ణశాసనాం వీధి కాపురస్థుడైన Sibo Prasad Mahanthi, Siva Prasad Mahanthi S/o Narsingo Mahanthi నా క్లయింటు సంస్థ నుండి తీసుకొనబోవు రుణమునకు హామీగా అతని Subhashna Mahanthi D/o Jaganath Mahapatro, W/o Siva Prasad Mahanthi స్వాధీన, హక్కు అనుభవములోనున్న ఈ దిగువ షెడ్యూలులో వివరించిన ఆస్తిని తాకట్టుగా పెట్టుటకు ప్రతిపాదించియున్నారు. కావున సదరాస్తిపై పరేష్వరికయినా ఎట్టి హక్కుగాని, ఆసక్తిగాని ఉన్న యెడల ఐదు దినములలోగా వారి యొక్క ఆక్షేపణలను నాకు గాని నా క్లయింటుకు గాని తెలియపరచవలెను. లేని యెడల సదరాస్తిపై గాని, దానిపై జరుపబోవు తాకట్టుపై గాని ఎవరికీ ఎట్టి అభ్యంతరములు లేవని భావింపబడునని యిందుమూలంగా యావన్మందికీ తెలియజేయడమైనది.

షెడ్యూలు: శ్రీకాకుళం జిల్లా, కంచిలి మండలం, శాసనాం పంచాయితీ పరిధిలో గల పూర్ణశాసనాం వీధిలో గల వార్డు నెం. D. No. 1-12రు నెం. 214/1 గల తూ.ప.లకు 10½ అడుగులు, ఉ॥ ద॥లకు 50 అడుగులు మొత్తం 58.33 చ॥గ॥లు గల హద్దులు.

తూర్పు-పడమర: 10½ అడుగులు, ఉత్తర- దక్షిణాలకు 18 అడుగులు అనగా 189 చదరపు అడుగులుగా గల నిర్మితమైన రేకు ఇల్లు మరియు వెనుకభాగంలో తూర్పు-పడమర్లకు 10½ అడుగులు, ఉత్తర- దక్షిణాలకు 23 అడుగులు అనగా 241.5 చదరపు అడుగులు గల నిర్మితమైన డాబా ఇల్లు, తూర్పు: పొందల దొళాయి గారి ఇల్లు, దక్షిణ: వీధి రాజమార్గం, పడమర: భగవాన్ మహంతి గారి ఇల్లు, ఉత్తర: గోపీకృష్ణ మహంతి, నరసింగ మహంతి గార్ల భూములు.

YAVVARI HEMAKUMAR
Advocate, Palasa, Cell: 94405 92204

తనిఖీలతో అక్రమాలకు అడ్డుకట్ట

పురుషోత్తపురం వద్ద దస్త్రాలు పరిశీలిస్తున్న డీసీ శ్రీకాంత్‌రెడ్డి

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: మద్యం, సారా, గంజాయి తదితర నిషిద్ధ వస్తువుల రవాణాను అడ్డుకునేలా నిరంతరం తనిఖీలు చేపట్టాలని జిల్లా ఎక్సైజ్ ఉప కమిషనర్ డి.శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సాధారణ తనిఖీల్లో భాగంగా శనివారం ఇచ్ఛాపురం వచ్చిన ఆయన పురుషోత్తపురం వద్ద కేంద్రాన్ని పరిశీలించారు. దస్త్రాలు చూసి అనంతరం ఎక్సైజ్ కార్యాలయాన్ని సందర్శించారు. కేసులను త్వరగా పూర్తిచేసి, ఛార్జిషీట్‌లను న్యాయస్థానంలో ప్రవేశపెట్టాలన్నారు. సీఐ పి.దుర్గాప్రసాద్, ఎస్సై ఎన్.కృష్ణారావు, శ్రీకాకుళం ఎస్సై బి.అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు పనులకు భూమి పూజ

కంచిలి, కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే : కూటమితోనే పల్లెలు అభివృద్ధి చెందుతాయని పలువురు నాయకులు పేర్కొన్నారు. కంచిలి మండలం జె.శాసనం హనుమాన్ వీధిలో రూ.2.20 లక్షల ఉపాధి నిధులతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శనివారం భూమి పూజ చేశారు.

★ కవిటి మండలం కర్రివానిపాలెంకు బ్రిడ్జికు రూ.56 లక్షలు, బల్లిపుట్టుగలో రెండు రోడ్లకు రూ.3.50 కోట్లు మంజూరైనట్లు తెదేపా మండల అధ్యక్షుడు పొందల కృష్ణారావు, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చినబాబు తెలిపారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమమే

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేకుంటే ఈ నెల 23 నుంచి 27వ తేదీ వరకు వివిధ స్థాయిల్లో రిలే నిరాహార దీక్షలు, వచ్చే నెల 2న విజయవాడలో మహాధర్నా చేస్తామని ఏపీ అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల సంఘం (సీఐటీయూ అనుబంధం) అధ్యక్షురాలు బి.హైమావతి అన్నారు. ఈ మేరకు ఇచ్ఛాపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సీడీపీవో రాజేశ్వరికి వినతి పత్రాన్ని అందించారు. అంగన్‌వాడీ కార్యకర్తల వేతనం రూ.26 వేలు, మినీలను ప్రధాన కేంద్రాలుగా మార్పు, వేతనంతో కూడిన వైద్య సెలవులు తదితర డిమాండ్లతో వినతి పత్రాన్ని సీడీపీవోకు అందజేశారు.

పలాస మండలం రామకృష్ణాపురం పరిధిలోని రెండెకరాల భూమిని శనివారం సహాయ కలెక్టర్ పృథ్వీరాజ్ పరిశీలించారు. వైకాపా హయాంలో డీ పట్టా భూమిని ప్రభుత్వం సేకరించింది.

ఫిర్యాదుపై పరిశీలన

అయితే తనకు సమాచారం తెలియకుండా భూమి సేకరించారని కలెక్టర్ గ్రీవెన్స్(పీజీఆర్ఎస్)లో రామకృష్ణ మహాపాత్ర్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వమిచ్చే పరిహారం వద్దని, భూమే కావాలంటూ పేర్కొనడంతో తహసీల్దార్ కల్యాణ చక్రవర్తితో కలిసి సహాయ కలెక్టర్ వచ్చి ఆ ప్రాంతాన్ని సందర్శించారు. కార్యక్రమంలో ఆర్ఐ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

దాతల చేయూత..

సర్కారు బడులు అభివృద్ధి బాట

పూర్వ విద్యార్థుల కృషితో పనులు

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

వారంతా ఆ బడుల్లో చదువుకున్న పూర్వ విద్యార్థులే. చదువుతోపాటు మంచి నడవడికను నేర్పిన బడిని మరచిపోలేదు. ఏదో ఒక మంచి చేయాలనుకున్నారు. అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టి రుణం తీర్చుకోవాలనుకున్నారు. వివిధ బ్యాచ్‌లకు చెందిన పూర్వ విద్యార్థులు, మరికొంత మంది దాతలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ప్రభుత్వ బడుల ప్రగతిలో మేము సైతమంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు. వజ్రపుకొత్తూరు మండలంలోని పాతటెక్కలి, గోవిందపురం ఉన్నత పాఠశాలల అభివృద్ధికి వారు శ్రీకారం చుట్టారు.

★ పూండికి చెందిన కొంచాడ గోవిందరావు తన తల్లిదండ్రులు సత్యనారాయణమూర్తి, కనకరత్నం జ్ఞాపకార్థం గోవిందపురం ఉన్నత పాఠశాలలో రూ.20 లక్షలకు పైగా ఖర్చు చేసి విశాలమైన భోజనశాల నిర్మించారు. త్వరలో ప్రారంభోత్సవం చేపట్టనున్నారు.

★ ఇదే పాఠశాలలో విశ్రాంత ఉపాధ్యాయుడు లకినాన డిల్లేశ్వరరావు తన భార్య హేమలత జ్ఞాపకార్థం రూ.2 లక్షలతో నిర్మించిన స్టడీ అవర్ గ్రౌండ్ ఫ్లోరింగ్‌ను గత నెల 25న ప్రారంభించారు. దీంతో విద్యార్థులకు ఉపయుక్తంగా ఉంది.

గోవిందపురం ఉన్నత పాఠశాలలో దాత నిర్మించిన భోజనశాల

★ 2005-2026 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు పాఠశాల గదులకు ముందు భాగంలో రూ.75 వేల ఖర్చుచేసి గ్రిల్స్ ఏర్పాటు చేశారు.

★ ఇక్కడి విద్యార్థులు చెట్ల నీడల్లో మధ్యాహ్న భోజనం చేస్తూ ఎదుర్కొంటున్న అవస్థలను బిగ్‌హెల్ప్ ఫౌండేషన్ సభ్యులు, పూర్వ విద్యార్థులు గుర్తించారు. 1992-93, 1985-86 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థులు చెరో రూ.50 వేలు, బిగ్‌హెల్ప్ సంస్థ రూ.1 లక్ష కలిపి మొత్తం రూ.2 లక్షల వ్యయంతో పాఠశాలలో భోజనశాల (డైనింగ్ హాల్) వసతి కల్పించారు.

★ పాతటెక్కలి ఉన్నత పాఠశాలలో ఇప్పటికే పూర్వ విద్యార్థులు రూ.లక్షకు పైగా వెచ్చించి కళావేదిక, గ్రంథాలయ భవనం, వాటర్‌ప్లాంట్ వసతులు కల్పించారు.

★ 1990-91 బ్యాచ్ పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఇక్కడ విద్యార్థుల సైకిళ్లు, ఉపాధ్యాయుల మోటారు సైకిల్‌లు ఆరుబయట ఎండావానలకు మరమ్మతులకు గురికాకుండా రూ.2.50 లక్షలతో రక్షణ షెడ్డును ఏర్పాటు చేశారు. గత ఐదు నెలల కిందట అందుబాటులోకి తెచ్చారు.

అభినందనీయం

సర్కారు బడుల్లో అభివృద్ధి పనులకు దాతలు స్పందించి ముందుకు రావడం అభినందనీయం. స్థానిక దాత గోవిందరావు పెద్ద మొత్తంలో ఖర్చుచేసి పాఠశాలలో భోజన గది నిర్మించడం మరచిపోలేనిది. త్వరలో భవనం ప్రారంభిస్తాం.
– హరిబాబు, ప్రధానోపాధ్యాయుడు, గోవిందపురం

నలుగురిపై కేసుల నమోదు

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడుపుతున్న నలుగురిపై కేసులు నమోదు చేసినట్లు కాశీబుగ్గ సీఐ వై.రామకృష్ణ పేర్కొన్నారు పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల్లో శనివారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించి మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకున్నామన్నారు.

పశువుల పట్టివేత

కంచిలి, న్యూస్‌టుడే : జాతీయ రహదారి మీదుగా పలాస నుంచి ఇచ్ఛాపురం వైపునకు కంటైనర్‌లో తరలిస్తున్న పశువులను పట్టుకున్నట్లు ఎస్సై పారినాయుడు తెలిపారు. శుక్రవారం రాత్రి కంచిలి పైవంతెన వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో కంటైనర్ పరిశీలించగా తెలంగాణ రాష్ట్రం నుంచి వచ్చిన వాహనంలో 23 పశువులను గుర్తించామన్నారు. వాటిని స్వాధీనం చేసుకుని మందస గోశాలకు తరలించినట్లు పేర్కొన్నారు.

ఆదర్శమూర్తికి అశ్రునివాళి

మంచితనం, మంచి వ్యక్తిత్వం కలిగి, సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించి, ఎందరో విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్ది, మా ఉన్నతికై అహర్నిశలు శ్రమించిన మీరు మా నుంచి భౌతికంగా దూరమైనను మీ మధుర స్మృతులు మేము మరువలేకున్నాం. దేవుని సన్నిధికి చేరిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ సంపతిరావు లక్ష్మీనారాయణ గారు
(ఎస్.ఎల్.నారాయణ)
రిటైర్డ్ టీచర్, పూండిగల్లి, వజ్రపుకొత్తూరు మండలం
జననం: 25-03-1940 మరణం: 11-02-2026

భార్య: సంపతిరావు పార్వతమ్మ

కుమారులు - కోడళ్లు - మనుమలు/మనుమరాండ్రు
ఎస్.మధుమోహనరావు - ఝాన్సీరాణి - అఖిల్, మనీష్
ఎస్.విజయరామారావు - శ్రీదేవి - రవిరాజ్, హరీష్
ఎస్. రామకృష్ణ - దమయంతి - షణ్ముఖసాయిరాజ్, యశ్వంత్
కుమార్తె: కరుకోల కరుణశ్రీ W/o సుధాకర్ (లేటు)
మనుమరాళ్లు: దళాయి ఉషామాధురి - వసంతకుమార్, బగాతి గౌతమి - చలపతిరావు
మునిమనుమరాండ్రు: విహాన్, మోక్ష
మరియు ఇతర కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు

పెద్దకర్మ/అన్నసమారాధన: తేది. 22-02-2026 ఆదివారం మ॥ 12 గం॥ల నుంచి పూండిగల్లిలో మా స్వగృహానందు జరుగును. సెల్: 8790008290, 6304862126

(c) eenadu

ఆదర్శ పాఠశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన

పాతపట్నం ఆదర్శ పాఠశాల విద్యార్థులు శనివారం క్షేత్ర పర్యటనకు వెళ్లారు. 9వ తరగతి విద్యార్థులు వృక్ష శాస్త్ర ఉపాధ్యాయుడు అప్పలరాజు ఆధ్వర్యంలో కోదూరులో పంట పొలాలను సందర్శించారు. వివిధ రకాల పంటలు, దిగుబడి, ఉత్పత్తుల నిర్వహణ గురించి ఆయన వివరించారు. – న్యూస్‌టుడే, పాతపట్నం

నరసన్నపేట జూనియర్ కళాశాల మైదానంలో మానవహారంగా ఏర్పడిన విద్యార్థులు

మెళియాపుట్టిలో స్వచ్ఛరథాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

స్వచ్ఛ సంకల్పం అందరి బాధ్యత

బూరగాం ఉన్నత పాఠశాలలో ర్యాలీ

నరసన్నపేట, జలుమూరు, పాతపట్నం, మెళియాపుట్టి, టెక్కలి, న్యూస్‌టుడే: టెక్కలి, పాతపట్నం, నరసన్నపేట నియోజక వర్గాల వ్యాప్తంగా స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం శనివారం సందడిగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్వచ్ఛ రథాలను ప్రారంభించారు. పారిశుద్ధ్య పనులు చేపట్టారు. అధికారులు, ఉపాధ్యాయులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రూ. 40 లక్షల నిధుల మంజూరుపై హర్షం

కొత్తూరు, న్యూస్‌టుడే: మండలంలోని ప్రధాన సాగునీటి వనరైన హడ్డుబంగి గెడ్డ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమవడంతో కొత్తూరు మండలంలోని సుమారు వెయ్యి ఎకరాలకు సాగునీరందడం ప్రశ్నార్థకంగా మారింది. రైతులు ఇబ్బందులను ఉప ఎంపీపీ తులసీవరప్రసాద్ ఎమ్మెల్యే మామిడి గోవిందరావు దృష్టికి తీసుకెళ్లారు. కొత్తూరు, కర్లెమ్మ, మహర్తాపురం, సిరుసువాడ గ్రామాల్లోని రైతుల సమస్యలపై ఎమ్మెల్యే ఉన్నతాధికారులతో మాట్లాడి, రూ.40 లక్షలు నిధులు మంజూరు చేయించారు. ఈమేరకు రైతులంతా శనివారం పాతపట్నంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

ఒక్కరితో బోధన.. సామర్థ్యాల మెరుగు కలేనా..?

– న్యూస్‌టుడే, నందిగాం

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఇటీవల గణనీయంగా పెరుగుతోంది. ఇది శుభ పరిణామమే అయినా చాలా బడుల్లో ఒకే ఉపాధ్యాయుడు ఉండటంతో బోధనకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఉన్న ఒక్కరూ సెలవు పెడితే అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నా ఆశించిన మేర ఫలితాలు ఉండటం లేదు. ఇప్పటికైనా పాలకులు స్పందించాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

యాప్‌లతో అవస్థలు..

టెక్కలి నియోజక వర్గం వ్యాప్తంగా ఏకోపాధ్యాయ పాఠశాలలు 120 ఉన్నాయి. వీటిలో ఉపాధ్యాయులు పాఠశాలకు సమయానికి హాజరు కానీ సందర్భంలో బోధించేవారు లేకుండా పోతున్నారు. దీంతో విద్యార్థుల భవిష్యత్తుపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్‌లతో ఏకోపాధ్యాయుడికి ఓ పూట సమయం పడుతోంది. బడికి వచ్చినట్లు ముందుగా ఉపాధ్యాయుడు ముఖ గుర్తింపు హాజరు వేసుకోవాలి.

కొటియాకొండపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బోధిస్తున్న ఏకోపాధ్యాయుడు

అనంతరం పిల్లల హాజరు, మరుగుదొడ్లు, టీఎంఎఫ్, రాగి జావ, మధ్యాహ్న భోజనం, డైస్‌కోడ్, రాగిపిండి, బియ్యం, చిక్కీలు పంపిణీ తదితర వివరాలు నమోదు చేయాలి. మిగిలిన ఒక్క పూటలో 5 తరగతుల విద్యార్థులకు సబ్జెక్టు వారీగా బోధన చేయడం కష్టంగా మారుతుందని గురువులు గగ్గోలు పెడుతున్నారు. విద్యార్థుల సంఖ్య 10 కన్నా తక్కువ ఉంటే ఆ పాఠశాలలో ఒక్కరే ఉపాధ్యాయుడు ఉండాలన్న నిబంధన సడలించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

టెక్కలి నియోజకవర్గంలో పరిస్థితి

మండలం	ప్రాథమిక బడులు	ఏకోపాధ్యాయ పాఠశాలలు
టెక్కలి	73	40
కోటబొమ్మాళి	80	41
సంతబొమ్మాళి	108	04
నందిగాం	80	35

ఇద్దరు ఉండేలా చూడాలి

ప్రతి పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా ప్రభుత్వం చూడాలి. విద్యార్థుల సంఖ్యను ముడిపెట్టి ఉపాధ్యాయులను నియమించడం లేదు. మా బడిని సమీప ఉన్నత పాఠశాలలో విలీనం చేయడంతో 1, 2 తరగతులు మాత్రమే ఉన్నాయి. వారికి తెలుగు, గణితం, ఆంగ్లం చెప్పాలి. యాప్‌లలో వివరాల నమోదుకే సమయం సరిపోతోంది.

- బి.లోహిత్‌కుమార్, ఏకోపాధ్యాయుడు, నర్సిపురం

వేరొకరిని పంపిస్తున్నాం

ఏకోపాధ్యాయుడు వ్యక్తిగత సెలవు పెడితే ఆ పాఠశాలకు మరొక ఉపాధ్యాయుడిని పంపించి తరగతులు నిర్వహిస్తున్నాం. ఈ విషయంపై అన్ని మండలాల ఎంఈవోలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాం.

- విలియమ్స్, డిప్యూటీ డీఈవో, టెక్కలి

నేడు అలుదులో కంటి వైద్య శిబిరం

సారవకోట, న్యూస్‌టుడే: అలుదు ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం మెగా కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు స్థానిక విజయాంబికా యువజన సంఘం వ్యవస్థాపకుడు చల్ల ఆనందరావు తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రి వైద్యులు పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అదనపు సమాచారం కోసం 97047 15741ను సంప్రదించాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9441426248 8374620852

?: కోటబొమ్మాళిలో సీసాలతో విడిగా విక్రయిస్తున్న పెట్రోల్‌ను కల్తీ చేస్తున్నారు. సంబంధిత అధికారులు తనిఖీలు చేపట్టి, చర్యలు తీసుకోవాలి. - **విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి, కోటబొమ్మాళి** ● మేం బంకుల్లో తనిఖీలు నిర్వహిస్తాం. వీటిపై విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయాలి. - **బలరామకృష్ణ, ఇన్‌ఛార్జి ఇన్‌స్పెక్టర్, తూనికలు కొలతలు శాఖ, పలాస** – న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

?: నందిగాం మండలం కల్లాడ పంచాయతీ భర్తుపురం గ్రామంలో 18 వీధి దీపాలకు 7 వెలగడం లేదు. దీంతో రాత్రి వేళల్లో రాకపోకలకు ఇక్కట్లు ఎదుర్కొంటున్నాం.

- **లక్ష్మీనారాయణ, స్థానికుడు**

● క్షేత్రస్థాయిలో పరిశీలించి, అన్ని వీధి దీపాలు వెలిగేలా చూస్తాం. - **దిలీప్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి, కల్లాడ**

– న్యూస్‌టుడే, నందిగాం

చికిత్స పొందుతూ మహిళ మృతి

పాతపట్నం, న్యూస్‌టుడే: కొరసవాడ గ్రామానికి చెందిన కె.నాగమణి(40) శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఆత్మహత్యకు యత్నించిన ఈమెను ముందుగా పాతపట్నం సామాజిక ఆసుపత్రిలో చేర్పించి వైద్య సేవలందించారు. మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించారు. పరిస్థితి విషమించడంతో కన్ను మూసినట్లు వైద్యులు తెలిపారని ఎస్సై మధుసూదనరావు చెప్పారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

తరచూ ప్రమాదాలు.. తెరవరా కళ్లు

కొత్తూరు మండలం మెట్టూరు నుంచి వసప వెళ్లే ఆర్‌అండ్‌బీ మార్గంలో వెంకటాపురం కూడలి వద్ద మలుపు ప్రమాదకరంగా ఉంది. ఇక్కడ ఓ వైపు చెరువు, మరోవైపు రహదారికి దిగువన పొలాలుండటంతో ప్రయాణికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, తక్షణమే మలుపులను సూచించే బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఈ సమస్యపై ఆర్‌అండ్‌బీ ఏఈ గోపాలరావు మాట్లాడుతూ చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

అధికారుల పాపం.. ప్రజలకు శాపం

సారవకోట మండలం పద్మాపురం గిరిజన కాలనీలో తాగునీటి ఎద్దడి నెలకొంది. ఈ ప్రాంతం ఎత్తు ప్రదేశంలో ఉండటంతో రక్షిత నీటి పథకం కుళాయిల నుంచి నీరందడం లేదని స్థానికులు వాపోతున్నారు. దీంతో కాలనీకి దిగువన ఉన్న కుళాయిలకు వెళ్లి తెచ్చుకోవాల్సి వస్తోందని వాపోతున్నారు. అధికారులు అనాలోచితంగా పనులు చేపట్టడమే ఈ పరిస్థితికి కారణమని విమర్శలు వినిపిస్తున్నాయి. సమస్యను పరిష్కరిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మధుబాబు చెప్పారు. – న్యూస్‌టుడే, సారవకోట

బోరు.. రావడం లేదు నీరు..!

నందిగాం పంచాయతీ వేణుగోపాలపురం గ్రామం అంగన్వాడీ కేంద్రం వద్ద మంచినీటి బోరు మరమ్మతులకు గురైంది. ఏడాదిన్నరగా పరిస్థితి ఇలాగే ఉన్నా పట్టించుకునే వారే లేకుండా పోయారని, దీంతో తాగడానికి నీరు లేక ఇక్కట్లు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి బోరు బాగు చేయిస్తామని పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, నందిగాం

దారంతా మాది.. ఇక్కట్లు మీవి

ఒడిశా నుంచి కొత్తూరు మీదుగా గ్రానైట్ లోడ్‌తో భారీ వాహనాలు నిత్యం తిరుగుతున్నాయి. పరిమితికి మించిన బరువుతో రాకపోకలు చేస్తుండటంతో రోడ్లు, వంతెనలు ధ్వంసమవుతున్నాయని ప్రయాణికులు పెదవి విరుస్తున్నారు. తరచూ ట్రాఫిక్ స్తంభిస్తుండటంతో ఇక్కట్లు పడుతున్నామని, ఇప్పటికైనా అధికారులు స్పందించి, అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని ఆర్‌అండ్‌బీ డీఈఈ సాగర్ దృష్టికి తీసుకెళ్లగా.. లారీలు అధిక బరువుతో వెళ్లకుండా చూస్తామన్నారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

పగటి వెలుగుల నియంత్రణ

నరసన్నపేట గ్రామీణం, న్యూస్‌టుడే: నరసన్నపేట మండలం ముసిడిగట్టులో విద్యుద్దీపాలు నిరంతరం వెలుగుతుండేవి. సమస్యపై ఈనెల 20న 'కాలే వరకు కాంతులే' శీర్షికతో వార్త ప్రచురితమైంది. దీంతో పంచాయతీ కార్యదర్శి సింధూరి స్పందించి, పగటి వెలుగులు నియంత్రించారు.

ఎట్టకేలకు పేర్లు మార్చారు

స్పందన

హిరమండలం, న్యూస్‌టుడే: దుగ్గ గ్రామ సచివాలయం, రైతుసేవా కేంద్రాల పేర్లు ఎట్టకేలకు మార్చారు. ఈనెల 18న 'అదే పేరు.. మారని తీరు' శీర్షికతో వచ్చిన వార్తకు అధికారులు స్పందించారు. ఎంపీడీవో ఆర్.శాస్త్రిప్రసాదరావు, ఏవో బి.సంధ్య ఆదేశాల మేరకు చర్యలు తీసుకున్నారు.

తాగునీటి ఇబ్బందులు తీరాయి

హిరమండలం, న్యూస్‌టుడే: పెద్దగూడలో రక్షిత నీటి పథకం మోటారు బాగు చేశారు. ఈనెల 13న 'దయ చూపండి.. దప్పిక తీర్చండి' శీర్షికతో వచ్చిన వార్తకు పంచాయతీ కార్యదర్శి శంకరరావు స్పందించారు. సర్పంచి ఎస్.నందినితో మాట్లాడి తాగునీటి ఇబ్బందులు తీర్చారు.

ముందే గొంతెండుతోంది..!

– న్యూస్‌టుడే, పాతపట్నం

మహేంద్రతనయ నదిలో అరకొరగా నీటి నిల్వలు

పాతపట్నం మేజరు పంచాయతీ ప్రజలకు ఈ ఏడాది వేసవికి ముందే తాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కొన్ని రోజులుగా వర్షాలు కురవక పోవడంతో పాటు మహేంద్రతనయ నదిలో నీటి నిల్వలు అరకొరగా ఉండటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పాతపట్నం ప్రధాన తాగునీటి వనరైన రక్షిత నీటి పథకంపై సుమారు 70 వీధుల ప్రజలు ఆధార పడుతుంటారు. పైప్‌లైన్ మరమ్మతుల కారణంగా మెగా తాగునీటి పథకం అక్కరకు రాకుండా పోయింది. జల్‌జీవన్ మిషన్ పనుల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది.

అడ్డుకట్టతో ఇబ్బందులు

మహేంద్రతనయలో నీటి నిల్వలు తగ్గడంతో పాటు సమీప పర్లాకిమిడి నుంచి నీరు రాకుండా ఒడిశా అధికారులు అడ్డుకట్ట వేశారు. దీంతో అరకొరగా నీటి సరఫరా అవుతోంది. మరికొద్ది రోజుల్లో అది కష్టమేనని స్థానికులు భావిస్తున్నారు. ఇదే విషయాన్ని పంచాయతీ కార్యదర్శి వి.రామచంద్రరావు వద్ద ప్రస్తావించగా.. ప్రస్తుతం తాగునీటి అవసరాలకు నదికి అడ్డుకట్ట వేసి, పంపింగ్ చేస్తున్నామని చెప్పారు.

చోరీపై కేసు నమోదు

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం యశోదనగర్‌లో గతంలో జరిగిన చోరీపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.మధుసూదనరావు పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కె.జానకి అనే మహిళ యశోదనగర్‌లో కుటుంబంతో కలిసి ఉంటున్నారు. 2024 డిసెంబర్‌లో విజయవాడలో ఉన్న కుమార్తెను చూసేందుకు వెళ్లారు. కొన్ని రోజుల తరువాత తిరిగి వచ్చి చూడగా ఇంట్లో సామగ్రి బయట వేసి, తాళం వేసి ఉంది. రూ.9.15 లక్షల నగదు, 192 గ్రాముల బంగారంతో పాటు విలువైన వస్తువులు గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సామాజిక మాధ్యమాలతో జాగ్రత్త

నరసన్నపేట, న్యూస్‌టుడే: సమాజంలో జరుగుతున్న నేరాల్లో పై మహిళలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై బి.గణేష్ సూచించారు. స్థానిక పద్మావతి జూనియర్ కళాశాలలో శనివారం నారీశక్తిపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సామాజిక మాధ్యమాల వినియోగంపై జాగ్రత్తగా ఉండాలన్నారు. కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

మాతృభాషతోనే మనోవికాసం

టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ గోవిందమ్మ ఆధ్వర్యంలో..

చిన్నకొరాడ పాఠశాలలో అ అక్షరం ఆకృతిలో విద్యార్థులు

టెక్కలి పట్టణం, నరసన్నపేట, ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: మాతృభాషలో విద్యాభ్యాసం ద్వారా మనోవికాసం పెంపొందుతుందని వక్తలు పేర్కొన్నారు. శనివారం టెక్కలి, పాతపట్నం, నరసన్నపేట నియోజకవర్గాల వ్యాప్తంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. తెలుగుతల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి నమస్కరించారు. ఇతర భాషలకు ప్రాధాన్యమిస్తున్నా మాతృభాషను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

సమావేశంలో పాల్గొన్న తెదేపా నాయకులు

వైకాపా నాయకుల వ్యాఖ్యలు హాస్యాస్పదం

నరసన్నపేట, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో పాలకులు రంగులు వేసి సొమ్ము చేసుకున్నారని తెదేపా నాయకులు విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. నాడు తప్పు చేసిన వైకాపా నాయకులే నేడు విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. కాళింగ కార్పొరేషన్ అధ్యక్షుడు కృష్ణంనాయుడు, చంద్రశేఖర్, వెంకటరావు, చిట్టిబాబు, కేవీఎల్ ప్రసాద్, బలగ ప్రకాష్ పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షలకు సర్వం సిద్ధం

సోమవారం నుంచి జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు చీఫ్ సూపరింటెండెంట్ జామి సాంబ తెలిపారు. జలుమూరు జూనియర్ కళాశాలలో ఏర్పాట్లను శనివారం ఆమె పరిశీలించారు. ఈ కళాశాల విద్యార్థులతో పాటు కరవంజ ఆదర్శ, కేజీబీవీ, విజ్ఞానభారతి జూనియర్ కళాశాల విద్యార్థులు హాజరవుతున్నారు. మొదటి సంవత్సరానికి సంబంధించి 302, ద్వితీయ ఏడాది వారు 298 మంది పరీక్షలు రాస్తారని చెప్పారు. సీసీ కెమెరాల నిఘా ఉంటుందని, ఒక్క నిమిషం ఆలస్యమైనా లోపలికి అనుమతించబోమని స్పష్టం చేశారు. డిపార్ట్‌మెంటల్ అధికారి ఆర్.విజయలక్ష్మి ఉన్నారు. – న్యూస్‌టుడే, జలుమూరు

పైపులైన్ పనులకు భూమిపూజ.. కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెదేపా మండలాధ్యక్షుడు బోయిన రమేష్ పేర్కొన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ గౌతమి, మేజర్ ఈవో సన్యాసితో పనులపై చర్చించారు. ప్రకాశ్‌నగర్‌కాలనీలో శివారు ప్రాంతాల పైపులైన్ల నిర్మాణ పనులకు శనివారం భూమిపూజ చేశారు. కొత్తమ్మతల్లి ధర్మకర్తలి మండలి ఛైర్మన్ చిన్నగోవిందరావు, పార్టీ పట్టణాధ్యక్షుడు గోవింద, మద్ది కృష్ణారావు, మంగి సుభద్ర, నాగరాజు ఉన్నారు.

హామీలు అమలు చేయాలి

పోలాకి, న్యూస్‌టుడే: గుప్పిడిపేట జి.ప. ఉన్నత పాఠశాల ప్రాంగణంలో యూటీఎఫ్ మండల స్థాయి సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు జి.రాజశేఖర్, కార్యవర్గ సభ్యులు సమర శంఖారావం కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి గురువు శ్రీనివాసరావు మాట్లాడుతూ.. చలో విజయవాడ కార్యక్రమానికి ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు

కనకరాజు నేత్రాలు సజీవం

నరసన్నపేట, న్యూస్‌టుడే: తామరాపల్లి గ్రామానికి చెందిన పూల వ్యాపారి కళ్లపల్లి కనకరాజు శనివారం గుండెపోటుతో విశాఖలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో కుటుంబసభ్యులు ఆయన నేత్రాలను దానం చేశారు. కేజీహెచ్‌లో కార్నియాలను వైద్యులు సేకరించారు.

శ్మశానవాటికలో అభివృద్ధి పనులు

పాతపట్నం: కొరసవాడ శ్మశాన వాటిక అభివృద్ధికి ఎల్.జయమ్మ జ్ఞాపకార్థం భర్త లచ్చన్న ముందుకొచ్చారు. మహేంద్రతనయ నది ఒడ్డున ఇది వరకే మెట్లు నిర్మించారు. ప్లాట్‌ఫాం నిర్మాణ పనులు ప్రారంభించారు.

విద్యార్థి దశ నుంచే చైతన్యం కావాలి

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే ప్రతీ ఒక్కరూ చైతన్యం కావాలని కరజాడ జి.ప. ఉన్నత పాఠశాల హెచ్‌ఎం టీవీ రమణమూర్తి తెలిపారు. పాఠశాల ప్రాంగణంలో వస్తు, సేవలకు సంబంధించి నాణ్యతా ప్రమాణాలు గుర్తించే ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో వజ్జ విష్ణేష్, పాలక యాదగిరి, దుప్పల మాధురి, పల్లి సోనియా బహుమతులు సాధించారు.

ఐతమ్ విద్యార్థుల ప్రతిభ

టెక్కలి, న్యూస్‌టుడే: యంత్రా ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ సంస్థ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. 11 మంది కొలువులు సాధించారని కళాశాల డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు తెలిపారు. వీరికి శిక్షణ అనంతరం రూ.6 లక్షల వార్షిక వేతనం ఇస్తారని చెప్పారు.

రూ.లక్షల పనులు.. పర్యవేక్షణ కరవు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: కోటబొమ్మాళి కోర్టులో రూ.26 లక్షల వ్యయంతో మరమ్మతులు చేపడుతున్నారు. ఎటువంటి పర్యవేక్షణ లేకుండా కార్మికులు వీటిని చేస్తున్నారు. అధికారులు, క్షేత్రస్థాయిలో కానరాని పరిస్థితి నెలకొందని పలువురు పెదవి విరుస్తున్నారు. రహదారుల పనుల నేపథ్యంలో ఇక్కడ ఉండటం సాధ్యపడటం లేదని ర.భ.శాఖ ఏఈఈ హరనాథ్ తెలిపారు.

యువకవికి గుర్తింపు

పోలాకి, న్యూస్‌టుడే: రాళ్లపాడు గ్రామస్థుడు యువకవి నీలం గేదెలకు గుర్తింపు లభించింది. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం మాతృభాషా దినోత్సవం సందర్భంగా కళాశ్రీ బిరుదు ప్రదానం చేసి సత్కరించారు.

భాజపా బలోపేతానికి కృషి

భాజపా బలోపేతానికి శ్రేణులు కృషిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైడి వేణుగోపాలరావు పిలుపునిచ్చారు. శనివారం టెక్కలిలోని భాజపా కార్యాలయంలో మండల అధ్యక్షుడు జర్జాన రాంజీ అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరె నరేంద్ర చక్రవర్తి, పూడి తిరుపతిరావు, అట్టాడ రవిబాబ్జి, అన్నెపు ఉమామహేశ్వరరావు, సింహాచలం పాల్గొన్నారు.– న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

ప్రాధాన్య క్రమంలో సమస్యల పరిష్కారం

పోలాకి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం సమస్యలను ప్రాధాన్య క్రమంలో పరిష్కరిస్తోందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. శనివారం మధ్యాహ్నం గొల్లలవలస గ్రామంలో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లు శుభ్రం చేసుకుంటున్నట్లుగా గ్రామాలు, వీధులు కూడా ఉంచాలని పిలుపునిచ్చారు. అనంతరం జి.ప.ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. గత ప్రభుత్వం నిర్వాకంతో నేడు ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆరోపించారు. తెదేపా నియోజకవర్గ కన్వీనర్ బగ్గు అర్చన ఉన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి చర్యలు

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. స్థానిక ఎర్ర చెరువు అభివృద్ధిలో భాగంగా గట్టుపై 'ఐ లవ్ పాతపట్నం' నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆడుదాం.. ఆత్మరక్షణ పొందుదాం

గట్కా క్రీడపై చిన్నారుల్లో పెరుగుతున్న ఆసక్తి

– న్యూస్‌టుడే, నరసన్నపేట

సిక్కు సంప్రదాయ యుద్ధ కలల్లో ఒకటైన గట్కా క్రీడపై చిన్నారుల్లో ఆసక్తి పెరుగుతోంది. ఇటీవల ఈ క్రీడాంశాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల ఆటల్లో చేర్చి విద్యార్థులకు ప్రోత్సాహన్నిస్తోంది. ఆత్మరక్షణ సమయంలో దాడి చేయడం, కత్తి, దండం వంటి ఆయుధాలతో విన్యాసాలు చేస్తూ ప్రతిభ చూపే గట్కా క్రీడ ఇటీవల స్థానికంగా ప్రాచుర్యంలోకి వచ్చింది.



సత్యవరంలో విద్యార్థులకు తర్ఫీదు ఇస్తున్న శిక్షకుడు ఖగేశ్వరరావు

నరసన్నపేట వారే అధికం

అండర్- 14, 17, 18, 21 విభాగాల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తుండగా.. నరసన్నపేట, శ్రీకాకుళం, టెక్కలి నియోజకవర్గాల విద్యార్థులు ప్రతిభ కనబరుస్తున్నారు. ముఖ్యంగా నరసన్నపేటలోని సత్యవరం, నరసన్నపేట, పిన్నింటిపేట ప్రాంతాల విద్యార్థులు ఈ పోటీల్లో రాణిస్తున్నారు. అండర్- 19 విభాగంలో గత నెల 5 నుంచి 11 వరకు లుధియానాలో, అండర్- 17కు సంబంధించి గత నెల 16 నుంచి 19 వరకు రాయ్‌పూర్‌లో జరిగిన జాతీయ స్థాయి గట్కా పోటీల్లో జిల్లా నుంచి 14 మంది పాల్గొన్నారు. వీరిలో ఒక్క నరసన్నపేట నియోజకవర్గం నుంచే 9 మంది ఉన్నారు. ఇక రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాకు చెందిన 32 మంది విద్యార్థులు పాల్గొనగా 28 మంది స్వర్ణ పతకాలు దక్కించుకున్నారు. నరసన్నపేట వారు 23 మంది ఉండటం విశేషం.

ఆసక్తికి అనుగుణంగా శిక్షణ

గొట్టిపల్లి సమీపంలోని మైదానంలో గట్కాపై తర్ఫీదునిస్తున్నాం. సత్యవరం, నరసన్నపేట పాఠశాలల విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా శిక్షణ ఇచ్చి ప్రతిభావంతులుగా తీర్చిదిద్ది రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధించేలా కృషి చేస్తున్నాం.

– బి.ఖగేశ్వరరావు, సూరపు సురేష్, విశ్రాంత ఆర్మీ ఉద్యోగులు, నరసన్నపేట

బాధిత కుటుంబ సభ్యుడికి చెక్కు అందిస్తున్న మేనేజర్ శ్రీనివాసరామం, సిబ్బంది

బీమా పథకాలతో భరోసా

కొత్తూరు, న్యూస్‌టుడే: బ్యాంకులు అందిస్తున్న బీమా పథకాలతో భరోసా లభిస్తుందని, వీటిని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కొత్తూరు యూనియన్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరామం అన్నారు. మండలంలోని ముల్లేలగూడ గ్రామానికి చెందిన సవర చిన్నారి (31) గతేడాది పిడుగుపాటుకు గురై మృతి చెందారు. ఈమె బ్యాంకు ఖాతాకు బీమా ఉండడంతో అధికారులు రూ.2 లక్షలు మంజూరు చేశారు. చిన్నారి తండ్రి పాదయ్యకు సిబ్బంది శనివారం చెక్కు అందించారు. రామకృష్ణ, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గిరిజన సమస్యలపై చిన్నచూపు

కొత్తూరు, న్యూస్‌టుడే: గిరిజన సమస్యలపై కూటమి సర్కారు చిన్నచూపు చూస్తోందని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి పేర్కొన్నారు. కాకరగూడ గ్రామంలో శనివారం ఆమె పర్యటించారు. గ్రామస్థులతో మాట్లాడి, సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.

కాకరగూడ గ్రామస్థులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

. గిరిజన గ్రామాల్లోని రహదారులు, తాగునీటి ఇబ్బందులపై పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమయ్యారని విమర్శించారు. అడవి బిడ్డలకు అండగా ఉద్యమిస్తామన్నారు. వైకాపా మండలాధ్యక్షుడు జి.ఆనందరావు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు చింతాడ సూర్యనారాయణ పాల్గొన్నారు.

(c) eenadu

శ్రీకాకుళం

● శ్రీకాకుళం ● ఆమదాలవలస ● ఎచ్చెర్ల

పనుల్లో నిర్లక్ష్యం.. ప్రజల్లో అసహనం

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: సరుబుజ్జిలి మండలంలోని అలికాం-బత్తిలి రహదారిలో సరుబుజ్జిలి పోలీస్‌స్టేషన్ నుంచి పెద్దలి బంద వరకు జరుగుతున్న రహదారి అభివృద్ధి పనుల్లో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిప్స్ వేసి వదిలేయడంతో ద్విచక్ర వాహనాలు, సైకిళ్లు జారి పడిపోతున్నాయని తెలిపారు. శనివారం సరుబుజ్జిలి సిబ్బందిని అడిగారు. సక్రమంగా పని చేయాలని కోరారు.

కళ్లలో దూళి.. కనిపించదు దారి

బూర్జ మండలం నీలాదేవిపురం కూడలి వద్ద రోడ్డు ఛిద్రం కావడంతో రాకపోకల వేళ దూళి రేగుతోంది. వాహనదారుల కళ్లలో పడుతుండటంతో ఇబ్బందులు పడుతున్నారు. ఆదమరిస్తే ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని, రోడ్డు మరమ్మతులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. అధికారులు వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. -న్యూస్‌టుడే, బూర్జ

తెరపై ఈనాడు

● సరస్వతి: పంక్ ● ఎస్‌వీసీ (రామలక్ష్మణ): మన శంకరవరప్రసాద్ గారు ● సమ్మూర్తి: హే బలవంత్ ● మారుతి: బూకి, ● కిన్నెర: విత్ లవ్ ● శ్రీరఘ: ఆల్హా, ● శ్రీరామ: నవాబ్ కేఫ్ ● సూర్య: కపుల్ ఫ్రెండ్లీ

— న్యూస్‌టుడే, పాతబస్టాండ్

మేమున్నాం... మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

మీ ప్రాంతంలో ఏ ప్రజాసమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్ చేసి వివరించొచ్చు. వాటిని బాధ్యులదృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

? బొజ్జపల్లిపేట, గేటు, లక్ష్మీనగర్‌లోని శ్మశాన వాటికలు ముళ్ల పొదలతో అధ్వానంగా మారాయి. - రాజారావు, స్థానికుడు

★ పొదలు తొలగిస్తాం. - జాన్సన్, మున్సిపల్ ఏఈ, ఆమదాలవలస

? పాతశ్రీకాకుళం శివారు వీధుల్లో మందుబాబులు హల్‌చల్ చేస్తున్నారు. రమేష్, స్థానికుడు

★ చర్యలు తీసుకుంటాం. - బాలరాజు, ఎస్ఐ, ఆమదాలవలస - న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

నైపుణ్యం.. భవిత బంగారం..!

-జి.సిగడాం, పొందూరు గ్రామీణం

పొందూరు కేజీబీవీలో తోటి విద్యార్థికి ఫేషియల్ చేస్తున్న బాలిక

బ్యూటీషియన్, టైలరింగ్‌పై విద్యార్థినులకు శిక్షణ

విద్యార్థి దశ నుంచే ఇతర నైపుణ్యాలు పెంపొందించేందుకు కృషి చేస్తే భవిష్యత్తుకు అవి ఎంతగానో ఉపయోగపడతాయి. ఆ దిశగా కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోంది. చదువుతో పాటు నైపుణ్యాలపై శిక్షణ ఇస్తోంది. కస్తూర్బా పాఠశాలల్లో 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు బాలికలకు బ్యూటీషియన్, వెల్‌నెస్, కుట్టు, అల్లికలు, టైలరింగ్ ఇతర అంశాలపై శిక్షణ అందిస్తోంది.

★ ఆమదాలవలస నియోజకవర్గంలో ఆమదాలవలస, పొందూరు, బూర్జ, సరుబుజ్జిలి మండలాల్లోని కస్తూర్బాగాంధీ బాలికోన్నత, ఆదర్శ పాఠశాలల్లో కూడా కార్యక్రమం అమలు జరుగుతోంది. విద్యార్థుల ఆసక్తి మేరకు ఆయా అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. ప్రత్యేక గదులు కేటాయించి.. రోజూ ఒక తరగతి చొప్పున శిక్షణ, వారంలో మూడు రోజులు ప్రాక్టికల్స్ నిర్వహిస్తున్నారు.

★ ప్రస్తుతం సౌందర్యం, వస్త్రధారణపై యువత నుంచి మహిళల వరకు మక్కువ చూపుతున్నారు. ఇలాంటి నైపుణ్యాలపై పట్టు సాధిస్తే.. స్వయం ఉపాధి పొంది.. ఆర్థికంగా స్థిరపడొచ్చు. దీనికి చదువు తోడైతే యువ వ్యాపారవేత్తలుగా రాణించొచ్చు.

★ సుమారు రూ. 2 లక్షల విలువైన సామగ్రి కొనుగోలు చేయగా, అనుభవజ్ఞులైన శిక్షకులను ఆధ్వర్యంలో కార్యక్రమం జరుగుతోంది. ప్రతిభ చూపితే.. ప్రోత్సాహం అందజేస్తున్నారు.

'బ్యూటీషియన్ కోర్సు నేర్చుకుంటున్నాను. పెడిక్యూర్, ఫేషియల్, వాక్స్ వంటివి చేయగలుగుతున్నాను. స్వయం ఉపాధికి ఎంతగానో ఉపయోగపడుతుంది.' అని పొందూరు కేజీబీవీలో 9వ తరగతి చదువుతున్న గురుగుబిల్లి నిహారిక తెలిపింది.

క్రీడలతో ఉల్లాసం.. ఆరోగ్యం..

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: క్రీడలతోనే మానసిక ఉల్లాసం, ఆరోగ్యం లభిస్తుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని జగ్గుశాస్త్రులపేట ఎన్టీఆర్ క్రీడా మైదానంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని క్రికెట్ కిట్లు అందించారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మొదలవలస రమేష్, తమ్మినేని గీతా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందిస్తున్న ఎమ్మెల్యే కూన రవికుమార్

కాలిపోతున్న టేకు వృక్షాలు

రెండెకరాలోని టేకు చెట్లు దగ్ధం

బూర్జ, న్యూస్‌టుడే: బూర్జ మండలంలోని ఓవీపేట పరిసరాల్లో శనివారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం జరిగింది. గ్రామానికి సమీపంలో రైతులకు చెందిన రెండు ఎకరాల విస్తీర్ణంలో టేకు, మరో రైతుకు చెందిన గడ్డివాములు కాలిబూడిదయ్యాయి. ఆమదాలవలస అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. సుమారు రూ.1.80లక్షల ఆస్తి నష్టం జరిగిందన్నారు.

ఉన్నా.. ఉపయోగం సున్నా!

జి.సిగడాం మండలం ఎస్.పి.ఆర్ పురం గ్రామ సమీపంలో చెత్త సంపద కేంద్రం నిరుపయోగంగా మారింది. దీంతో గ్రామస్థులు పారవేస్తున్న చెత్త ఏదో ఒక చోట పడేస్తుండటంతో అక్కడ పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. ఎంపీడీవో రామకృష్ణతో ప్రస్తావించగా సంపద కేంద్రం వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

–న్యూస్‌టుడే, జి.సిగడాం

అధ్వాన దారిలో వెళ్లేదెలా..?

శ్రీకాకుళం గ్రామీణ మండలం కుందువానిపేట నుంచి బీజీపేట వరకు ఉన్న మట్టి రహదారి గోతులు, ఇసుకమయంగా మారింది. సుమారు 2 కిలోమీటర్ల పొడవు ఉన్న ఈ మార్గంలో రాకపోకలు సాగించాలంటే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. వాహనాలు ఇసుకలో కూరుకుపోయి మరమ్మతులకు గురవుతున్నాయి. ఈ విషయమై పీఆర్ మండల ఇంజినీరు చంద్రశేఖరరావు వద్ద ప్రస్తావించగా ప్రతిపాదనలు పంపామని, నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం గ్రామీణం

నీరు పట్టాలంటే ఇబ్బందే

ఎచ్చెర్ల మండలం కొత్తపేట పంచాయతీ గొల్లపేట గ్రామంలోని తాగునీటి బోరు వద్ద ప్లాట్‌ఫాం నిర్మించకపోవడంతో గ్రామస్థులు బాధలు పడుతున్నారు. రోడ్డు పక్క నుంచి పారే మురుగు బోరు దగ్గర నిలిచి .. నీరు పట్టేందుకు ఇబ్బందికి ఉందన్నారు. ప్లాట్‌ఫాం నిర్మించాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి హనుమంతు రవి కాంత్ వివరణ కోరగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. –న్యూస్‌టుడే, ఎచ్చెర్ల

ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి

బూర్జ మండలంలోని పలు గ్రామాల్లో మురుగునీటి కాలువలు చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండి అధ్వానంగా మారాయి. మురుగు నిలిచిపోవడంతో దుర్వాసనతో పాటు దోమల బెడద ఎక్కువైందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. బూర్జ, కొల్లివలస, గంగంపేట, వీడీవలస, అన్నంపేట తదితర గ్రామాల్లో ఇదే పరిస్థితి. సమస్య పరిష్కరిస్తామని ఎంపీడీవో తిరుపతిరావు అన్నారు.

– న్యూస్‌టుడే, బూర్జ

మురుగు కదలదు.. సమస్య తీరదు

శ్రీకాకుళం నగరంలోని వన్ వే ట్రాఫిక్ రహదారి నుంచి డీసీసీబీ కాలనీకి వెళ్లే మార్గంలో ఐడీబీఐ బ్యాంకు సమీపంలో మురుగు నీరు నిలిచిపోతుంది. స్థానికులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో దుర్వాసనతో పాటు దోమలు విజృంభిస్తున్నాయని అంటున్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్. కూర్మారావును సంప్రదించగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

సాహితీవేత్తలు, కళాకారులకు సత్కారం

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ మాతృభాషా, ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా నగరంలో ప్రభుత్వ పురుషుల డిగ్రీకళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ క్లబ్ నిర్వహణలో సాహితీవేత్తలు, తెలుగు పండితులు, రంగస్థల కళాకారులకు అభినందన సత్కారం చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వై. పోలినాయుడు, స్టార్ వాకర్స్‌క్లబ్ ప్రతినిధులు గేదెల ఇందిరాప్రసాద్, జోగినాయుడు, గుప్తాలు పాల్గొని మాతృభాష విశిష్టతను గురించి మాట్లాడారు. అవధాని పైడి హరనాథరావు, పండితులు భాస్కర భట్ల శ్రీరామమూర్తి, భమిడిపాటి గౌరీ శంకర్‌లను, ప్రసిద్ధగాయని మల్లెమొగ్గల లక్ష్మి, రంగస్థల కళాకారులు జ్యోతిరాణి, ఆశాలతను సత్కరించారు.

కవులు, రచయితలకు సత్కరిస్తున్న క్లబ్ నిర్వాహకులు

అక్రమంగా రసాయనం తరలింపు

★ ఎపిటోరియా పరిశ్రమ ఉద్యోగుల అరెస్టు

రణస్థలం, న్యూస్‌టుడే: పైడిభీమవరంలోని ఎపిటోరియా పరిశ్రమ నుంచి ట్యాంకరుతో అక్రమంగా ఇథైల్ ఎసిటేట్ రసాయనం తరలిస్తుండగా పరిశ్రమ భద్రతా సిబ్బంది పట్టుకున్నారు. ట్యాంకు డ్రైవర్ రాకేశ్ యాదవ్ 19న పరిశ్రమ లోపలకు ఓ రసాయనాన్ని తీసుకెళ్లాడు. అన్‌లోడ్ చేసిన అనంతరం బయటకు తిరిగి వచ్చే సమయంలో రూ. 6 లక్షలు విలువైన 9 టన్నుల ఇథైల్ ఎసిటేట్ నింపుకొని వస్తుండగా భద్రతా సిబ్బంది పట్టుకున్నారు. డ్రైవర్‌కు సహకరించిన వేర్‌హౌస్ సూపర్‌వైజర్ ఎం. మోహన్‌కుమార్, ట్రాన్స్‌పోర్టు సూపర్‌వైజర్ జి. అప్పారావులపై భద్రతాధికారి అమరపాటి శంకరరావు ఫిర్యాదు చేయగా శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు.

ద్విచక్ర వాహనాలు ఢీ, ఇద్దరికి గాయాలు

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ఇద్దరు గాయపడ్డారని శ్రీకాకుళం ట్రాఫిక్ ఎస్సై ఐ. సుధాకర్ తెలిపారు. శ్రీకాకుళం నగరంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన గంటా రమేష్ కుటుంబంతో సూర్యమహల్ కూడలి నుంచి ద్విచక్ర వాహనం నడుపుతూ కర్నాటక బ్యాంకు సమీపంలో యూటర్న్ తీసుకున్నారు. ఈ సమయంలోనే ఎచ్చెర్ల మండలం కె. మత్స్యలేశంకు చెందిన సూరాడ అఖిల్ వేగంగా వచ్చి ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో రమేష్, కొడుకు సుశాంత్‌లకు గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు బాధితులను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

జూదరుల అరెస్టు

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం గ్రామీణ మండలం కుందువానిపేటలో జూద శిబిరంపై పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న 15 మందిని పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ. 8,090 నగదు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె. రాము తెలిపారు.

మెడికల్ కిట్లు పరిశీలన

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేయనున్న మందులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఐసీడీఎస్ పీడీ (ఎఫ్‌ఏసీ) జి. జయదేవి తెలిపారు. శ్రీకాకుళం అర్బన్ ప్రాజెక్టు కార్యాలయానికి శనివారం చేరిన మందుల కిట్లను ఆమె పరిశీలించారు. ఎచ్చెర్ల, శ్రీకాకుళం అర్బన్, గార, ఇచ్ఛాపురం, కోటబొమ్మాళి ప్రాజెక్టులకు శనివారం కిట్లు చేరాయని మరో రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో అంగన్‌వాడీ కేంద్రాలకు చేర్చనున్నట్లు వెల్లడించారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు ప్రాథమిక చికిత్సకు అవసరమైన మందులు కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయన్నారు. సీడీపీవో నాగరాణి, నోడల్ అధికారి మణెమ్మ పాల్గొన్నారు.

28న మండల స్థాయి క్విజ్ పోటీలు

జి.సిగడాం, న్యూస్‌టుడే: ఈ నెల 28న జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా సిగడాం మండలం బాతువ గ్రామస్థులు, యువత సహకారంతో మండల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. మండలంలోని ప్రతి పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు పాల్గొనాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవోలు రవి, శ్రీనివాసరావులు హాజరయ్యారు.

కరపత్రం ఆవిష్కరిసున్న ఉపాధ్యాయులు

అలరించిన విద్యార్థుల నృత్యం

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొందూరు మానసవేణి పాఠశాలలో 36వ వార్షికోత్సవం శనివారం జరిగింది. ఎంఈవో వాగ్దేవి పాల్గొని విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు అలరించాయి.

వర్సిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

లావేరు, న్యూస్‌టుడే: లావేరు మండలం గుంటుకుపేట గ్రామంలో శనివారం ఎచ్చెర్ల డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రథమచికిత్స, ఉచిత నేత్ర వైద్యశిబిరాలను రాగోలు జెమ్స్ ఆసుపత్రి సహకారంతో నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె. కరుణానిధి, జెమ్స్ వైద్యులు పవన్ కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ పోలీస్ స్టేషన్‌కు సామగ్రి వితరణ

శ్రీకాకుళం గ్రామీణ పోలీస్‌స్టేషన్‌కు క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ లిమిటెడ్ శ్రీకాకుళం శాఖ ఆధ్వర్యంలో ఫర్నీచర్‌ను సంస్థ సిబ్బంది శనివారం అందించారు. మూడు సీట్లు కలిపి ఉండే కుర్చీ, రెండు ఇనుప ర్యాక్‌లు, పది కుర్చీలు ఇచ్చారు. సంస్థ తరపున సామగ్రిని ఎస్సై కె. రాము, రైటర్ నాయుడికి అందజేసినట్లు ప్రాంతీయ మేనేజర్ పి. చక్రధరరావు, శాఖ మేనేజర్ బి. నాగలక్ష్మి తెలిపారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం గ్రామీణం

చెత్త సేకరణకు తోపుడు బండ్ల పంపిణీ

శ్రీకాకుళం గ్రామీణం, రణస్థలం, న్యూస్‌టుడే: పల్లెలే దేశానికి పట్టుగొమ్మలన్న గాంధీ ఆశయాన్ని నిజం చేద్దామని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. శ్రీకాకుళం ఎంపీడీవో కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో చెత్తబుట్టలు, నాలుగు చక్రాల తోపుడు బండ్లను పారిశుద్ధ్య సిబ్బందికి అందించారు. గ్రామీణ శానిటేషన్, ఎలక్ట్రికల్ సిబ్బందికి భద్రత కల్పించే బీమాకార్డులు అందించారు. ఎంపీడీవో ప్రకాశ్, ఈవోపీఆర్డీ సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఆరు పంచాయతీలకు..

గ్రామాల్లో పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని ఎమ్మెల్యే ఎన్. ఈశ్వరరావు అన్నారు. స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అందించిన ఆరు పంచాయతీలకు 12 తోపుడు బళ్లను అందించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందన్నారు.

సేవలోనూ సాగాలి

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యతోపాటు సేవా రంగంలో ముందుండాలని రాష్ట్ర సాంకేతిక విద్యా డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.ఎ.వి. రామకృష్ణ అన్నారు. శనివారం ఆమదాలవలస మండలం దన్నానపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరం ప్రారంభించారు. రక్తదానానికి యువత ముందుకు రావాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న విద్యార్థులు

నగర పరిశుభ్రతకు అంతా సహకరించాలి

శ్రీకాకుళం నగరం, కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: నగర పరిశుభ్రతకు అంతా సహకరించాలని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని కొత్తవంతెన వద్ద నాగావళి తీరంతో పాటు డీసీసీబీ కాలనీ తదితర ప్రాంతాల్లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో పరిసరాలను నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, స్థానికులతో కలిసి ఎమ్మెల్యే శుభ్రం చేశారు. పలుచోట్ల మొక్కలు నాటారు.

★ స్వచ్ఛభారత్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అంబేడ్కర్ విశ్వవిద్యాలయ ఉపకులపతి కె. ఆర్. రజని పిలుపునిచ్చారు. శ్రీకాకుళంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో శనివారం స్వచ్ఛ భారత్ నిర్వహించి మాట్లాడారు. అనంతరం కళాశాలలో మొక్కలు నాటారు.

నాగావళి తీరంలో వ్యర్థాలను సేకరిస్తున్న గొండు శంకర్

ఎక్కడ కూర్చుంటారు.. ఏం నేర్చుకుంటారు

–న్యూస్‌టుడే, లావేరు, ఎచ్చెర్ల

ఎచ్చెర్ల నియోజకవర్గం పరిధిలోని 413 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా... ఇందులో 152 అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. మిగిలినవి సొంత, సామాజిక భవనాలు, పాఠశాలల్లో కొనసాగుతున్నాయి. అద్దె భవనాల పరిస్థితి దయనీయంగా మారింది. పెంకుటిల్లు, ఇరుకు గదుల్లో నిర్వహిస్తున్నారు.

ఎచ్చెర్ల నియోజకవర్గంలో అంగన్‌వాడీ కేంద్రాలు ఇలా..			
మండలం	కేంద్రాలు	స్వంత భవనాల్లో	అద్దె భవనాల్లో
లావేరు	108	39	41
రణస్థలం	126	43	28
ఎచ్చెర్ల	106	34	50
జి.సిగడాం	73	24	33

★ ఒకే గదిలో సరకులు, గ్యాస్‌పొయ్యి, ఆట సామగ్రి వస్తువులు, చిన్నారులకు అందించే ఆహార పదార్థాలు.. ఉంచుతున్నారు. మరి కొన్ని చోట్ల మరుగుదొడ్ల సౌకర్యం కూడా లేని పరిస్థితి నెలకొంది. ఇరుకైన గదులు కావడంతో గాలి ఆడక బాలలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

సుభద్రాపురంలోని అద్దె గదిలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రం

★ నాడు-నేడు పథకంలో భాగంగా నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాలకు సంబంధించి రూ. 2. 70 కోట్ల నిధులతో 20 కొత్త భవనాలు మంజూరు చేశారు. ఒక్కొక్క భవనం రూ. 13. 50 లక్షల వ్యయంతో నిర్మాణ పనులు చేపట్టారు. భవనాలు 80 శాతం పనులు పూర్తి చేశారు. ఒక్క భవనం కూడా పూర్తి చేసి అప్పగించలేదు. ఆ నిర్మాణాలు ప్రస్తుతం అస్తవ్యస్తంగా తయారై.. అసాంఘిక కార్యకలపాలకు చిరునామాగా మారాయి.

'గతంలో పనులు చేపట్టి అసంపూర్తిగా నిలిచిపోయిన కేంద్రాల వివరాలను ఉన్నతాధికారులకు నివేదించడం జరిగింది. నిధులు మంజూరైన వెంటనే మిగతా పనులు పూర్తి చేసి అప్పగిస్తాం.' అని రణస్థలం, ఎచ్చెర్ల ఏఈఈలు జగదీష్, సురేష్‌లు తెలిపారు.

ఖాతాదారుల డిపాజిట్లపై అధిక వడ్డీ

పాతశ్రీకాకుళం, న్యూస్‌టుడే: యూనియన్ బ్యాంకు పరిధిలో ఖాతాదారులకు డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ రేట్లు అమలు చేస్తున్నామని, వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు బ్రాంచి మేనేజర్ బి. రామచంద్ర కోరారు. ఇందుకు సంబంధించి కరపత్రాలను ఆయన శనివారం వ్యాపారులు, ప్రజలకు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. 444 రోజులకు 6.6 శాతం వడ్డీ ఇస్తున్నామని, సీనియర్ సిటిజన్లకు 7.1 శాతం, సూపర్ సీనియర్లకు 7.35 శాతం వడ్డీ అమలు చేస్తున్నామన్నారు. గృహ, వాహన రుణాలు సైతం తక్కువ వడ్డీకే ఇస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన కార్యశాల

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: బీ.టెక్ చదువుతున్న విద్యార్థులు పరిశ్రమలకు అవసరమైన అధునాతన సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలని హైదరాబాద్‌కు చెందిన క్రల్పాటెక్ సంస్థ సీఈవో డా. మల్లేశ్వర్ అన్నారు. మండలం చిలకపాలెం సమీపంలోని స్థానిక శ్రీ శివాని ఇంజినీరింగ్ కళాశాలలో 5 రోజుల నుంచి జరుగుతున్న కార్యశాల శనివారం ముగిసింది. పైథాన్ బేసిక్స్, గిట్‌హబ్ వినియోగం, లింక్డిన్ ప్రొఫైల్ తయారీ, ఏఐ టూల్స్ వంటి సాంకేతిక అంశాలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యుడు డా. వై. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేద్దాం.. బాధ్యతగా ఉందాం..!

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా శనివారం వివిధ ప్రాజెక్టుల పరిధిలో స్వచ్ఛ ఆంధ్రా-స్వర్ణ ఆంధ్రా కార్యక్రమాలు చేపట్టినట్లు జిల్లా ఐసీడీఎస్ పీడీ జి. జయదేవి తెలిపారు. ప్రతి నెలా మూడో శనివారం నిర్వహించే ఎస్ఏఎస్ఏ కార్యక్రమం శతశాతం ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలోనూ నిర్వహించామన్నారు. పరిశుభ్రత, పరిసరాలను స్వచ్ఛంగా తీర్చిదిద్దుకోవడం, వీధుల్లో చెత్త పేరుకోకుండా చూసుకోవటం వంటి అంశాలపై అవగాహన కల్పించామన్నారు. శ్రీకాకుళం అర్బన్ ప్రాజెక్టు పరిధి అరసవల్లి సెక్టార్ కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పరిసరాలను పరిశుభ్రత ప్రతిజ్ఞను సీడీపీవో నాగరాణి చేయించారు.

స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయిస్తున్న అర్బన్ ప్రాజెక్టు సీడీపీవో నాగరాణి

ఉమారామలింగేశ్వరుని అభిషేకం

లావేరు మండలం బెజ్జిపురం గ్రామంలోని ఉమారామలింగేశ్వర స్వామి దేవస్థానంలో నిర్మించిన నవగ్రహ ఆలయ ప్రథమ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాభిషేకం, అర్చనలు చేశారు. పరిసర గ్రామాల భక్తులు పాల్గొన్నారు. –న్యూస్‌టుడే, లావేరు

26న కోదండ రామస్వామి ఆలయ ప్రారంభోత్సవం

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొందూరు మండలం వాలిపల్లి పేట గ్రామంలో కొత్తగా నిర్మించిన శ్రీ కోదండరామ స్వామి ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠోత్సవం 26న ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ తెలిపింది. 24 నుంచి పలు కార్యక్రమాలు జరుగుతాయని వెల్లడించింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరింది.

(c) eenadu

ఈనాడు తమిళనాడు

తిరుత్తణి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

తిరుత్తణి, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లాలోని ప్రసిద్ధ తిరుత్తణి సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో మాసి మాస బ్రహ్మోత్సవాలు శనివారం ధ్వజారోహణంతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తెల్లవారుజామున మూలమూర్తికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి అలంకరించారు. పది రోజులపాటు జరిగే ఉత్సవాల్లో ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం స్వామి, అమ్మవార్లను వివిధ వాహనాలపై మాడ వీధుల్లో ఊరేగిస్తారు. ఏర్పాట్లను ఆలయ జాయింట్ కమిషనర్ రమణి, ధర్మకర్తల మండలి అధ్యక్షుడు శ్రీధరన్, ధర్మకర్తలు సురేష్‌బాబు పర్యవేక్షిస్తున్నారు.

ధ్వజస్తంభానికి హారతిస్తున్న దృశ్యం. అలంకరణలో శ్రీ వల్లి దేవసేన సమేత స్వామివారు

నాలుగు జిల్లాలకు భారీవర్ష సూచన

ప్యారిస్, న్యూస్‌టుడే: బంగాళాఖాతంలో నెలకొన్న అల్పపీడనం కారణంగా తేని, దిండుగల్, మదురై, విరుదునగర్ జిల్లాల్లో ఆదివారం భారీవర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ పరిశోధన కేంద్రం తెలిపింది. నైరుతి బంగాళాఖాతం, భూ మధ్యరేఖ ఉన్న హిందూ మహాసముద్ర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడిందని, అది వాయువ్య దిశలో పయనించి ఆదివారం బలపడే అవకాశం ఉందని పేర్కొంది. ఈ కారణంగా ఆదివారం దక్షిణ తమిళనాడులో కొన్ని చోట్ల, ఉత్తర తమిళనాడులో ఒకటి రెండు చోట్ల, పుదుచ్చేరి, కారైక్కాల్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. అంతేకాకుండా తేని, దిండుగల్, మదురై, విరుదునగర్ జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షం కురిసే అవకాశం ఉందని, 23 నుంచి 25వ తేదీ వరకు రాష్ట్రంలో ఒకటి రెండుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

చెన్నైలో 27 అంతస్తులతో సెంట్రల్ స్క్వేర్

వచ్చే ఏడాదికి సిద్ధమవుతుందన్న సీఎంఆర్ఎల్

వడపళని, న్యూస్‌టుడే: డాక్టర్ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ స్టేషన్ ఎదురుగా చెన్నై మెట్రో రైల్ లిమిటెడ్ (సీఎంఆర్ఎల్) చేపట్టిన 27 అంతస్తుల సెంట్రల్ టవర్ నిర్మాణం వేగంగా సాగుతోంది. వచ్చే ఏడాదికి పూర్తవుతుందని సీఎంఆర్ఎల్ వర్గాలు పేర్కొన్నాయి. అనంతరం ఇది ఈ ప్రాంతంలో అతి పెద్ద 'ల్యాండ్ మార్క్'గా ఉండనుందన్నారు.

● లండన్‌లోని ట్రఫాల్గర్ స్క్వేర్, మాస్కోలోని రెడ్ స్క్వేర్, న్యూయార్క్‌లోని టైమ్స్ స్క్వేర్ తరహాలో రూ.350 కోట్లతో 119 మీటర్ల ఎత్తైన సెంట్రల్ స్క్వేర్ నిర్మాణం జరుగుతోంది. హోటల్, కార్యాలయాలతో మల్టీప్లెక్స్‌ను తలపించనుంది.

కొనసాగుతున్న నిర్మాణం

● ఎమ్మార్టీఎస్ స్టేషన్, సబర్బన్ రైల్వేస్టేషన్ చేరుకునేందుకు నడిచివెళ్లే వారికి వీలుగా ఉండేలా నిర్మాణం జరగనుంది. టవర్ బేస్‌మెంట్ చెన్నై సెంట్రల్ మెట్రోరైల్ స్టేషన్ అనుసంధానంగా ఉంటుందని సీఎంఆర్ఎల్ అధికారులు పేర్కొన్నారు. నమూనాను రూపొందించిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతస్థాయి కమిటీకి సమర్పించారు. పలుసార్లు సమావేశాలు, తర్జనభర్జనల తర్వాత ఆమోదం లభించింది.

● పరిసరాల్లోని చెన్నై సెంట్రల్ రైల్వేస్టేషన్, విక్టోరియా పబ్లిక్‌హాల్, రిప్పన్ భవనం తదితర వారసత్వ భవనాలకు తీసిపోని విధంగా సెంట్రల్ టవర్ డిజైన్ చేశారు. బేస్‌మెంట్ పార్కింగ్ సహా ఇప్పటివరకు 20 శాతం పనులు పూర్తయ్యాయని సీఎంఆర్ఎల్ వర్గాలు వెల్లడించాయి. కాంట్రాక్టు బాధ్యతలు అప్పగించిన 30 నెలల్లోపు పనులు పూర్తి కావాల్సి ఉందన్నారు.

● 24,154 చదరపు మీటర్ల విస్తీర్ణంలో జరుగుతున్న నిర్మాణంలో విశాలమైన భూగర్భ పార్కింగ్ అందుబాటులోకి రానుంది. ఇక్కడ 586 కార్లు, 1,652 ద్విచక్ర వాహనాలు నిలిపే వీలుంటుంది. మొదటి నాలుగు అంతస్తుల్లో పెద్ద మల్టీప్లెక్స్, రిటైల్ అవుట్‌లెట్లు ఏర్పాటు చేయాలని కూడా ప్రతిపాదించింది. 24వ అంతస్తు వరకు కార్యాలయాలు, 25వ అంతస్తు ఇతర సేవలకోసం, ఆ పైన రెండంతస్తులలో రూఫ్‌టాప్ హోటల్ రానుంది.

సర్దుబాటుకు నేడు శ్రీకారం

● కూటమి పార్టీలతో డీఎంకే చర్చలు

● డీఎండీకే రాకతో సమీకరణాల్లో మార్పు?

చెన్నై, న్యూస్‌టుడే: శాసనసభ ఎన్నికల నేపథ్యంలో కూటమి పార్టీలతో చర్చలను ఆదివారం డీఎంకే తెరతీయనుంది. జట్టులోకి డీఎండీకే రాకతో ఈ చర్చల స్వరూపం పూర్తిగా మారే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. చర్చల నేపథ్యంలో శనివారం ఆ కమిటీని డీఎంకే ప్రకటించింది. రెండంకెల సంఖ్యలో సీట్లు, అధికారంలో భాగస్వామ్యం వంటి డిమాండ్లు బలంగా వినిపించడంతో తన కూటమిని మరింత బలోపేతం చేసుకునే దృష్ట్యా సీట్ల సర్దుబాటు చర్చలను ఉద్దేశపూర్వకంగానే ఆలస్యం చేసినట్లు అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

చిన్న పార్టీలతో మొదలుపెట్టి..

కూటమిలోని చిన్న పార్టీలతో ముందుగా సీట్ల సర్దుబాటు చేయాలని, అది కొలిక్కి వచ్చిన తర్వాత మిగిలిన సీట్ల ఆధారంగా పెద్ద పార్టీలతో చర్చలు జరపాలని డీఎంకే అధిష్ఠానం భావిస్తోంది. ఆ మేరకు ఐయూఎంఎల్‌ను మొదటగా చర్చలకు ఆహ్వానించింది. ఆ పార్టీ అధ్యక్షుడు ఖాదర్ మొహిదీన్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల కమిటీ ఆదివారం సాయంత్రం 5 గంటలకు చర్చల్లో పాల్గొననుంది.

ఎక్కువ సీట్లు, అధికారంలో భాగస్వామ్యం డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్‌కు డీఎండీకే ఆగమనంతో స్టాలిన్ చెక్ పెట్టినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. డీఎండీకే ద్వారా కాంగ్రెస్ డిమాండ్లను సులభంగా డీఎంకే అధిగమించే అవకాశాలు ఉన్నాయని, ఆ స్థానం తొలిపోతే అవకాశాలు ఉన్నాయని, ఆ పార్టీకి 25 సీట్లు కన్నా ఎక్కువ కేటాయించకపోవచ్చని అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

సీట్లు తగ్గే అవకాశం

మెజారిటీ బలంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు 170-180 స్థానాల్లో డీఎంకే పోటీ చేయాల్సి ఉంది. 2021 శాసనసభ ఎన్నికల్లో డీఎంకే 173 స్థానాల్లో పోటీ చేసి మిగతా 61 స్థానాల్లో కాంగ్రెస్‌కు 25, కూటమిలోని మిగతా పార్టీలకు 36 స్థానాలను కేటాయించింది. ప్రస్తుతం కూటమిలోకి డీఎండీకే కొత్తగా రావడంతో ఈసారి కూటమి పార్టీలకు కేటాయించే 50-60 స్థానాల నుంచే ఆ పార్టీకి సర్దుబాటు చేయనున్నట్లు తెలుస్తోంది. గత శాసనసభ ఎన్నికల్లో ఆరేసి స్థానాల్లో పోటీ చేసిన కమ్యూనిస్టులు రెండు స్థానాలు చొప్పున మాత్రమే గెలిచారు. ఐయూఎంఎల్ పోటీ చేసిన మూడు నియోజకవర్గాల్లోనూ ఓడింది. ప్రస్తుత ఎన్నికల్లో ఈ పార్టీలకు కేటాయించే సీట్లలో భారీగా కోతపడే అవకాశాలు ఉన్నాయి.

ప్రత్యామ్నాయంగా ఉదయ సూర్యుడు

సర్దుబాటు చర్చల్లో సుముఖత రాకుంటే గట్టిగా పట్టుపట్టే పార్టీలకు తన ఉదయ సూర్యుడి గుర్తుతో పోటీ చేయించాలనే ప్రత్యామ్నాయ మార్గాన్ని డీఎంకే సిద్ధం చేసుకుందని సమాచారం. గత శాసనసభ ఎన్నికల్లోనే ఇదే తరహాలో కొన్ని చిన్నపార్టీలు 15 నియోజకవర్గాల్లో డీఎంకే గుర్తుతో అభ్యర్థులను బరిలోకి దించాయి. పార్టీ సొంత గుర్తుతో పోటీ చేసి నిర్ణీత శాతం ఓట్లను పొందితేనే ఆ పార్టీకి ఎన్నికల కమిషన్ గుర్తింపు లభిస్తుంది. కూటమి నాయకత్వ గుర్తుతో పోటీ చేసిన మనిదనేయ మక్కళ్ కట్చి, కొంగునాడు మక్కళ్ దేశీయ కట్చి వంటివి గత సెప్టెంబరులో ఎన్నికల కమిషన్ గుర్తింపును కోల్పోవడం గమనార్హం. ఈ సమస్య దృష్ట్యా కొన్ని పార్టీలు ఉదయ సూర్యుడి గుర్తుతో పోటీ చేయడానికి ముందుకు రాకపోవచ్చని, అప్పుడు సీట్ల సర్దుబాటు చర్చల్లో సాగదీత ఏర్పడవచ్చనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

● డీఎంకే కమిటీ.. చెన్నై, న్యూస్‌టుడే: కూటమి పార్టీలతో సీట్ల సర్దుబాటు చర్చలు జరిపేందుకు కమిటీని డీఎంకే ప్రకటించింది. ఆదివారం కూటమి పార్టీలతో చర్చలు ప్రారంభంకానున్న నేపథ్యంలో కోశాధికారి టి.ఆర్.బాలు నేతృత్వంలో కమిటీ శనివారం వెల్లడించింది. పార్టీ ముఖ్య కార్యదర్శి కె.ఎన్.నెహ్రూ, ఉప ప్రధాన కార్యదర్శులు ఎంపీలు తిరుచ్చి శివ, ఎ. రాజా, వ్యవస్థాపక కార్యదర్శి ఆర్.ఎస్.భారతి, ఉన్నతస్థాయి కమిటీ సభ్యులు వేలు, ఎం.ఆర్.కె. పన్నీర్‌సెల్వం ఉన్నారు.

మోదీ దిష్టిబొమ్మ కాల్చేయత్నం

☛ భాజపా, కాంగ్రెస్ కార్యకర్తల ఘర్షణ

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుచ్చేరిలో భాజపా, కాంగ్రెస్ వర్గీయుల మధ్య ఘర్షణ జరిగింది. పుదుచ్చేరి భాజపా యువజన విభాగ ప్రతినిధులు కామరాజర్ రోడ్డు నుంచి ర్యాలీగా కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం వద్దకు వచ్చి రాహుల్ దిష్టిబొమ్మను కాల్చేసి వెళ్లారు. ఈ విషయమై కాంగ్రెస్ నాయకుడు రాజ్‌మోహన్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దిష్టిబొమ్మను కాల్చిన వ్యక్తుల కోసం గాలించారు. శనివారం ఉదయం కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యలింగం, మాజీ ముఖ్యమంత్రి నారాయణసామి నేతృత్వంలో 100మందికిపైగా కార్యకర్తలు కామరాజర్ రోడ్డు నుంచి ర్యాలీగా వెళ్లి రెడ్డియార్‌పాళ్యం ప్రాంతంలో భాజపా కార్యాలయాన్ని ముట్టడించారు. వాళ్లను పోలీసులు అడ్డుకున్నారు. బారికేడ్లను దాటుకొని వెళ్లి మోదీ దిష్టిబొమ్మను కాల్చేయత్నం చేశారు. ఆ సందర్భంగా ఇరుపార్టీ వర్గాయుల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. అల్లర్లు జరిగే అవకాశం ఉండడంతో పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. రాళ్లు విసరడంతో ఇద్దరు పోలీసులు, ఇరు పార్టీలకు చెందిన ఆరుగురికి గాయాలయ్యాయి. పోలీసులు భాజపా కార్యాలయం వద్ద భద్రతా చేపట్టారు.

కార్యకర్తల వాగ్వాదం

డబ్బులు తీసుకొని డీఎంకేతో పొత్తు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: డబ్బులు తీసుకొని డీఎంకే కూటమిలో చేరుతున్నారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ ఆరోపించారు. తిరుచ్చి విమానాశ్రయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. డీఎంకే కూటమి బలహీనంగా ఉందన్నారు. మార్చి 11న ప్రధాని మోదీ తిరుచ్చి బహిరంగసభలో పాల్గొంటారని, వేదికను కూటమి పార్టీలతో చర్చించి ఖరారు చేస్తామన్నారు. 200 స్థానాల్లో ఎవరు గెలుస్తారనేది ప్రజలే నిర్ణయిస్తారని చెప్పారు. డీఎంకే ప్రభుత్వం ఎన్నికల హామీలు ఎంతవరకు నెరవేర్చిందనే విషయాన్ని ఆ పార్టీ నేతలే గందరగోళంగా చెబుతున్నారని తెలిపారు. 90 శాతం హామీలు నెరవేర్చలేదన్నారు. రానున్న ఎన్నికల్లో ఎన్డీయే కూటమి కచ్చితంగా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. డీఎంకే ఐదేళ్ల పాలనలో శాంతిభద్రతలు సరిలేవని, 33 లాకప్‌డెత్‌లు జరిగాయన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న నయినార్ నాగేంద్రన్

ఇతర భాషల సాయం తమిళానికి అవసరం లేదు

సైదాపేట, న్యూస్‌టుడే: ఇతర భాషల సాయం, జోక్యం లేకుండా తమిళం పని చేయగలదని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ తెలిపారు. తమిళ్- ఇండో- యూరోపియన్ భాషల మూల పదాల నిఘంటువు పథకం నాలుగో ఎడిషన్ పుస్తకావిష్కరణ శనివారం చెన్నై విక్టోరియా హాలులో జరిగింది. తమిళ పాఠ్యపుస్తకాలు, విద్యాసేవల కార్పొరేషన్, ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయ ప్రచురణ విభాగం కలిసి తయారు చేసిన ఈ నిఘంటువును ఆవిష్కరించిన అనంతరం అంతర్జాతీయ సదస్సు ప్రారంభించారు. ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ... పెరియార్ మొదటి భాషా పోరాటం 1937-38లో జరిగిందన్నారు. పాఠశాలల్లో హిందీ తప్పనిసరి పాఠ్యాంశంగా ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తూ పోరాటం జరిగిందని చెప్పారు. కలైజ్ఞర్ కరుణానిధి తన 14వ ఏట తిరువారూరులో ఈ ఆందోళనలో పాల్గొన్నారని తెలిపారు. ఇదే ఫిబ్రవరి 21, 1940లో హిందీని అధికారపూర్వకంగా రద్దు చేశారన్నారు. మిగతా రాష్ట్రాల్లో హిందీని ఆమోదించగా తమిళనాడు ఎందుకు వ్యతిరేకిస్తోందని చాలామంది సందేహంగా అడుగుతున్నారని తెలిపారు. వారికంతా ఒకటే సమాధానంగా.. ఇతర భాషల సాయం, జోక్యం లేకుండా పని చేయగల, మనుగడ సాధించగల సత్తా తమిళానికి తప్పకుండా ఉందని తెలిపారు. మంత్రులు సామినాథన్, శేఖర్‌బాబు, అన్బిల్ మహేష్ పొయ్యామొళి తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఉదయనిధి స్టాలిన్ తదితరులు

ఎన్ని సీట్లు కావాలో ఇప్పుడు చెప్పలేం: కమల్ హాసన్

ప్యారిస్, న్యూస్‌టుడే: డీఎంకే కూటమిలో ఎన్ని నియోజకవర్గాలు అడుగుతామో ఇప్పుడే చెప్పలేమని ఎంఎన్ఎం అధ్యక్షుడు, ఎంపీ కమల్‌హాసన్ తెలిపారు. మదురై విమానాశ్రయంలో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. కూటమిలో ముఖ్యమైన అంశం ఐక్యత, లక్ష్యమని, అవి తమలో స్పష్టంగా ఉన్నాయన్నారు. డీఎంకే కూటమిలోకి ఓపీఎస్ వస్తున్నారని విలేకరులు ప్రశ్నించగా అందరికీ స్వాగతమని సమాధానమిచ్చారు.

కూటమి నుంచి ఎవరూ బయటికెళ్లరు: మంత్రి రఘుపతి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: డీఎంకేతో డీఎండీకే కూటమిని విజయకాంత్ ఆత్మ అంగీకరించదని భాజపా చెప్పడానికి వారు వారసులేం కాదని మంత్రి రఘుపతి అన్నారు. పుదుకోట్టైలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఐదేళ్ల పాలనలో డీఎంకే ప్రభుత్వం శాసనసభలో పలు కొత్త పథకాలు ప్రకటించిందని గుర్తు చేశారు. 2016లో విజయకాంత్ ఉన్నప్పుడే డీఎండీకే డీఎంకేలో చేరాల్సిందన్నారు. దానిని నేడు విజయకాంత్ సతీమణి ప్రేమలత నెరవేర్చారన్నారు. ఇది తమిళనాడుకు అవసరమైన కూటమి అన్నారు. తమ కూటమి నుంచి ఎవరూ బయటికెళ్లరన్నారు.

టీవీకేకు ఎన్నికల పర్యవేక్షకుల నియామకం

చెన్నై, న్యూస్‌టుడే: శాసనసభ ఎన్నికలకు పార్టీ ఎన్నికల పర్యవేక్షకులను టీవీకే నియమించింది. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు విజయ్ విడుదల చేసిన ప్రకటనలో... ముఖ్య పర్యవేక్షకులుగా పార్టీ ప్రధాన కార్యదర్శి బుస్సి ఆనంద్, ఎగ్జిక్యూటివ్ కమిటీ చీఫ్ కో-ఆర్డినేటరు సెంగోట్టైయన్, ఎన్నికల ప్రచార నిర్వహణ ప్రధానకార్యదర్శి ఆదవ్ అర్జునలను నియమించగా రెవెన్యూ జిల్లాల వారీగా పలువురిని పర్యవేక్షకులు, సంయుక్త పర్యవేక్షకులుగా నియమించారు.

తిరువళ్లువర్‌కు కాషాయ వస్త్రం: కనిమొళి ధ్వజం

చెన్నై, న్యూస్‌టుడే: కాషాయ వస్త్రంతో తిరువళ్లువర్ ఉన్న చిత్రాన్ని ప్రతిపక్షనేత ఎడప్పాడి పళనిసామి తన సామాజిక మాధ్యమ ఖాతాలో వాడటంపై డీఎంకే ఎంపీ కనిమొళి ధ్వజమెత్తారు. ప్రపంచ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఎడప్పాడి పళనిసామి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు చెబుతూ తన 'ఎక్స్' ఖాతాలో తిరువళ్లువర్ చిత్రాన్ని వాడారు. భాజపాపై విశ్వాసం ఎడప్పాడి పళనిసామిని పూర్తిగా సంఘ్ పరివార్ సేవకుడిగా మార్చిందని ఎంపీ కనిమొళి తన 'ఎక్స్' పేజీలో విమర్శించారు. ఇప్పుడు వారిలాగే తిరువళ్లువర్‌కు కాషాయ రంగు పూయడం ప్రారంభించారని విమర్శించారు.

కాషాయ వస్త్రంతో తిరువళ్లువర్ చిత్రం

ఉగ్రవాద సంస్థలకు మద్దతుగా పోస్టులు

☛ తిరుప్పూర్‌లో ఆరుగురు బంగ్లాదేశీయుల అరెస్ట్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: సామాజిక మాధ్యమాల్లో ఉగ్రవాద సంస్థలకు మద్దతుగా కొందరు పోస్టులు చేస్తున్నట్లు దిల్లీ క్యూ బ్రాంచ్ పోలీసులు గుర్తించారు. తిరుప్పూర్ నుంచి పోస్ట్ చేస్తున్నట్లు తెలుసుకుని అక్కడికి చేరుకున్నారు. స్థానిక పోలీసుల సాయంతో దర్యాప్తు కొనసాగించారు. ఊత్తుకులి ప్రాంతంలో దాక్కొని ఉన్న ఇద్దరు, పల్లడంలో ముగ్గురు, తిరుమురుగన్‌పూండిలో ఒకరిని శనివారం తెల్లవారుజామున అరెస్ట్ చేశారు. 8 సెల్‌ఫోన్లు, 16 సిమ్‌కార్డులను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో వారు బంగ్లాదేశ్‌కు చెందిన మిజానూర్ రెహ్మాన్, ముహ్మద్ షాబాత్, ఉమర్, మహ్మద్ లిటన్, మహ్మద్ జాహిద్, మహ్మద్ ఉజ్జల్‌గా గుర్తించారు. కార్మికుల ముసుగులో తిరుప్పూర్‌కు వచ్చి బనియన్ కంపెనీల్లో పనిచేశారని పోలీసులు తెలిపారు. వాళ్లు తిరుప్పూర్ ఎందుకొచ్చారో తెలుసుకునేందుకు దిల్లీ పోలీసులు సమగ్ర దర్యాప్తు జరుపుతున్నారు. తిరుప్పూర్ కోర్టులో హాజరుపరిచి దిల్లీ తీసుకెళ్లాలని పోలీసులు నిర్ణయించారు.

మరిన్ని విమానాశ్రయాల్లో ఉడాన్ కేఫ్‌లు

☛ కోయంబత్తూర్ నుంచి ప్రారంభించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: విమానాశ్రయాలను మరింత ప్రత్యేకంగా మార్చుతున్నామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. కోయంబత్తూరు, ముంబై, సూరత్, మంగళూరు, త్రివేండ్రం విమానాశ్రయాల్లో ఉడాన్ యాత్రి కేఫ్‌లు, పోర్ట్ బ్లెయిర్, త్రివేండ్రం, సూరత్, మంగళూరు, నవీ ముంబై విమానాశ్రయాల్లో డిజియాత్ర సేవలను వర్చువల్‌గా ఆయన శుక్రవారం కోయంబత్తూర్ నుంచి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఇబ్బందుల్లేని, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని చేరువచేయడానికి దేశవ్యాప్తంగా ఇప్పటికే 44 విమానాశ్రయాల్లో ఉడాన్ యాత్రి కేఫ్‌లు, ఉచిత వైఫై, డిజియాత్ర, కిడ్స్ జోన్‌లను అందుబాటులోకి తెచ్చామన్నారు. కేఫ్‌ల్లో ఇప్పటివరకు 10 లక్షల మంది భోజనాలు ఆస్వాదించారని రామ్మోహన్ నాయుడు తెలిపారు. పెరిగే ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా కోయంబత్తూరు విమానాశ్రయంలో ఆధునిక టెర్మినల్ భవనం నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

కేఫ్ ఎదుట కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, సహాయ మంత్రులు ఎల్.మురుగన్, మురళీధర్ మొహోల్, కోవై ఎమ్మెల్యే వానతి శ్రీనివాసన్ తదితరులు

భాజపా గెలవలేని రాష్ట్రం తమిళనాడే

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: భాజపా గెలవలేని ఒకే రాష్ట్రం తమిళనాడు మాత్రమేనని వీసీకే అధ్యక్షుడు తిరుమావళవన్ అన్నారు. విలుపురం జిల్లాలో పార్టీ తరపున శుక్రవారం రాత్రి జరిగిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. అన్నాడీఎంకే, విజయ్ కూటమి నుంచి పిలుపు వచ్చిందని, డీఎంకే వెంటే నడుస్తానని చెప్పానన్నారు. అంబేడ్కర్, పెరియార్ లక్ష్యం సనాతన ధర్మాన్ని నాశనం చేయడమేనని చెప్పారు. హిందువులకు తాము విరోధులమంటూ భాజపా రాజకీయ చేస్తోందని విమర్శించారు. అంబేడ్కర్ ఆలోచనలను కాపాడటమే తమ ఏకైక లక్ష్యమని చెప్పారు. డీఎంకే కూటమిలో డీఎండీకే చేరడం ముఖ్యమంత్రి స్టాలిన్ రాజతంత్రం అన్నారు.

ప్రసంగిస్తున్న తిరుమావళవన్

విడివిడిగా పోటీ చేద్దాం!

☛ పుదుచ్చేరిలో డీఎంకే, కాంగ్రెస్ నేతల యోచన

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: కాంగ్రెస్ లేకుండా ఇండియా కూటమి పార్టీలు నిర్వహించిన సమావేశం పుదుచ్చేరి రాజకీయాలను వేడెక్కిస్తోంది. మరిన్ని సీట్లు, పాలనలో భాగస్వామ్యంపై కాంగ్రెస్ తమిళనాడులో గళం వినిపిస్తోంది.

పుదుచ్చేరి, తమిళనాడుల్లో ఎవరు అధికారంలో ఉన్నా అధికారంలో భాగస్వామ్యం లేకుండా చాలా ఏళ్లుగా కొనసాగుతున్నాయి. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పుదుచ్చేరిలో పగ్గాలు చేపట్టాలని డీఎంకే యోచిస్తోంది. 2021 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దారుణ ఓటమే అందుకు కారణమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. 13 స్థానాల్లో పోటీ చేసిన డీఎంకే ఆరుస్థానాల్లో గెలిచి ప్రతిపక్ష పార్టీ హోదా పొందింది.

సమావేశంలో లేకపోవడంతో..

2024 పార్లమెంట్ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి వైద్యలింగం విజయంతో కాంగ్రెస్ ఉత్సాహంగా ఉంది. రానున్న శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలో కూటమి, ప్రభుత్వం ఏర్పడాలని, ఇందుకు ఇష్టపడని పార్టీలు బయటికెళ్లిపోవచ్చని ఆ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి. తాము వేరుగా పోటీ చేస్తామని కాంగ్రెస్ నేత, మాజీ సీఎం నారాయణసామి చెబుతున్నారు. ఇరవై నియోజకవర్గాల్లో పోటీ చేస్తామని రెండు పార్టీలు ప్రకటిస్తున్నాయి. ఈ సందర్భంలోనే పుదుచ్చేరి డీఎంకే ఎన్నికల ఇన్‌ఛార్జి జగద్రక్షగన్ నేతృత్వంలో కొద్దిరోజుల కిందట జరిగిన ఎన్నికల సమావేశంలో వీసీకే, కమ్యూనిస్ట్ పార్టీలు పాల్గొన్నాయి. అందులో కాంగ్రెస్ లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ వర్గీయులు తమ నియోజకవర్గాలను టార్గెట్ చేసి పని చేస్తున్నారని, మరో అడుగు ముందుకేసి తిరుపువనై, మంగళంలో అభ్యర్థులను ప్రకటిస్తున్నారని డీఎంకే వర్గీయులు ఆరోపిస్తున్నారు. ఇది కూటమి ధర్మానికి విరుద్ధమని, రానున్న ఎన్నికల్లో వారు ఒంటరిగా నిల్చుంటే ఎంత శాతం ఓట్లు వస్తాయో తెలుస్తుందంటున్నారు. డీఎంకే ఆర్గనైజర్ శివ మాట్లాడుతూ.. ఆ రోజు సమావేశానికి కాంగ్రెస్‌ను ఆహ్వానించామని, పాదయాత్రలో ఉన్నందున మరోసారి వస్తామని చెప్పారన్నారు. మాజీ సీఎం నారాయణసామి మాట్లాడుతూ.. సమావేశానికి కాంగ్రెస్‌ని ఎవరూ ఆహ్వానించలేదన్నారు. కూటమి చర్చలు తమిళనాడులో ప్రారంభమైనప్పుడే పుదుచ్చేరిలోనూ మొదలవుతాయని, అంతలోనే అవసరమేముందని తెలిపారు.

మదురైలో నూతన వంతెన ప్రారంభం

ప్యారిస్, న్యూస్‌టుడే: మదురైలో కొత్త వంతెనను ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించారు. ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆయన చెన్నై నుంచి విమానంలో శనివారం ఉదయం మదురైకి చేరుకున్నారు. వడపళంజి ఎల్కాట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పినాకిళ్ ఇన్ఫోటెక్ కొత్త గ్లోబల్ సెంటర్ ఫర్ స్పెషల్ ఇంజినీరింగ్ భవనాన్ని ప్రారంభించారు. తముక్కం నుంచి నెల్‌పేట్టై అన్నా విగ్రహం వరకు రూ. 213.80 కోట్లతో నిర్మించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ వంతెనను అందుబాటులోకి తెచ్చారు. ఈ వంతెన ద్వారా సెల్లూర్, తల్లాకుళం, తముక్కం, నెల్‌పేట్టై, అన్నానగర్, మదురై కేంద్ర ప్రాంతాల మధ్య రాకపోకలు సులభతరమవడంతో పాటు ప్రయాణ సమయం తగ్గుతుంది. తిరుమంగలం-కళ్లిక్కుడి రైల్వేస్టేషన్ మధ్య రూ. 38.81 కోట్లతో నిర్మించిన వీరపాండ్య కట్టబ్రహ్మన రోడ్డు వంతెన, శివగంగై జిల్లా సూరకుళంలో రూ. 17 కోట్లతో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సమరయోధులు మరుదు సోదరుల విగ్రహాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. శ్రీ మీనాక్షి ప్రభుత్వ మహిళా ఆర్ట్స్ కళాశాలలో రూ. 50 లక్షలతో ఏర్పాటు చేసిన హెచ్‌పీ కంప్యూటర్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో మంత్రులు మూర్తి, పళనివేల్ త్యాగరాజన్, జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేతాజీ వంతెనను ప్రారంభిస్తున్న సీఎం స్టాలిన్

శాసనసభ ఎన్నికలకు పుదుచ్చేరిలో కొత్త కూటమి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుచ్చేరిలో శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఆమ్ ఆద్మీ, ఇతర పలు రాజకీయ పార్టీలు సంయుక్తంగా 'పుదుచ్చేరి పీపుల్స్ డిఫెన్స్ అలయన్స్' పేరిట కొత్త కూటమి ఏర్పాటు చేశాయి. ఇందుకు సంబంధించిన సమావేశం స్థానిక ఓ హోటల్‌లో శనివారం జరిగింది. ఆమ్ ఆద్మీ, రెవల్యూషనరీ మార్క్సిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా, రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ- తమిళనాడు, అఖిల ఇండియా మక్కల్ కళగం, ఇండియా యూనియన్ ముస్లిం లీగ్ పార్టీల ముఖ్య నిర్వాహకులు పాల్గొన్నారు. ఈ పార్టీలన్నీ సంయుక్తంగా పోటీ చేయాలని నిర్ణయించాయి. పార్టీల నిర్వాహకులు మాట్లాడుతూ... ప్రజల కోసం అందరం కూటమిగా ఎన్నికలు ఎదుర్కోనున్నామని చెప్పారు.

శుభ్రతా పనులకు వాహనాలు

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై మహానగర పాలకసంస్థ (జీసీసీ)లో చేపట్టే పనుల కోసం రూ. 2.28 కోట్ల విలువైన 23 వాహనాలను మేయర్ ప్రియ ప్రారంభించారు. కార్పొరేషన్ పరిధిలో రాకపోకలకు అంతరాయం కలిగించేలా రోడ్లపై తిరిగే పశువులను పట్టుకునేందుకు ఉపయోగించే వాహనాల్లో శిథిలావస్థలో ఉన్న వాటికి బదులుగా సీఎన్‌జీ ద్వారా నడిచే వాహనాలను ప్రవేశపెడుతున్నారు. ఆ మేరకు ప్రస్తుతం కొనుగోలు చేసిన 8 వాహనాలను, అన్నానగర్ జోన్‌లో చేపట్టనున్న శుభ్రతా పనుల కోసం కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అందించిన 10, ఫెడరల్ బ్యాంకు తరఫున అందించిన 5 బ్యాటరీ వాహనాలను మేయర్ శనివారం అందుబాటులోకి తీసుకొచ్చారు. పార్కులు, బహిరంగ ప్రదేశాల్లో పర్యావరణాన్ని అభివృద్ధి చేసేలా, సుందరీకరించేలా వాలంటీర్ల ద్వారా సూర్యకాంతి విత్తనాలు నాటే పనులను కూడా ప్రారంభించారు. రిప్పన్ బిల్డింగ్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మహేశ్‌కుమార్, కమిషనర్ కుమరగురుబరన్ తదితరులు పాల్గొన్నారు.

జెండా ఊపి వాహనాలు ప్రారంభిస్తున్న మేయర్

(c) eenadu

రంజాన్ వేళలు

ఇఫ్తార్: ఆదివారం(సా) 6.20
సహర్: సోమవారం(ఉ) 5.05

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

వన్నె రెడ్డి కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు వన్నె రెడ్డి కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు అత్యుత్తమ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', 'వన్నె రెడ్డి' కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (22 ఫిబ్రవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

సబర్బన్ ప్రయాణికులకు తప్పని తిప్పలు

● 45 రోజులు పరిమితంగా సేవలు
● ఎగ్మోర్ స్టేషన్‌లో పునరుద్ధరణ పనులే కారణం

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై ఎగ్మోర్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం, మౌలిక సదుపాయాల మెరుగుకు పునరాభివృద్ధి పనులు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో చెన్నై బీచ్-చెంగల్పట్టు సెక్షన్‌లో నడిచే సబర్బన్ రైళ్ల సేవల్లో ఫిబ్రవరి 20 నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు 45 రోజుల పాటు మార్పులు జరిగాయని దక్షిణ రైల్వే చెన్నై డివిజన్ గతంలోనే ప్రకటించింది. శుక్రవారం సాయంత్రం ప్రయాణికుల రద్దీ కలిగిన ఇబ్బందులపై దక్షిణ రైల్వే పత్రికా ప్రకటన ద్వారా వివరణ ఇచ్చింది.

పనులకు అనుగుణంగా మార్పులు

ఎగ్మోర్ స్టేషన్‌లో 11 ప్లాట్‌ఫారాలున్నాయని, ఇందులో 10, 11 ప్లాట్‌ఫారాలు సబర్బన్ రైళ్ల సేవలకు వినియోగిస్తున్నారని తెలిపింది. ప్రస్తుతం పూందమల్లి హైరోడ్డు వైపు ఉన్న ప్లాట్‌ఫారం 10, 11 వద్ద ప్రధాన పనులు జరుగుతున్నాయని, ఈ రెండు ప్లాట్‌ఫారాల మీద 115 పైల్స్, 27 పైల్ క్యాప్‌లు, 86 పెడస్టల్‌లను ఏర్పాటు చేయాల్సి ఉందని చెప్పింది. ఈ పనులు చేయడానికి 8 పైలింగ్ రిగ్‌లు, కాంక్రీట్ మిక్సర్లు, క్రేన్లు, ట్రక్కులు ఇతర పరికరాలతో పాటు భారీ యంత్రాలు మోహరించాల్సిన అవసరం ఉందని, పనులు పగలు, రాత్రి పూట జరుగుతుండటంతో 45 రోజులపాటు సబర్బన్ రైళ్ల సేవల్లో మార్పులు చేసినట్లు పేర్కొంది.

ఎగ్మోర్ స్టేషన్‌లో ప్రయాణికుల రద్దీ

తగ్గిన వేగం

గతంలో సబర్బన్ రైళ్లు ప్రత్యేకంగా వాటి కోసం కేటాయించిన 10, 11 ప్లాట్‌ఫారాల మీద వేగంగా నడిచేవి. ప్రస్తుతం 5, 6 నెంబర్ల మీదకు మార్చడంతో ఇతర ఎక్స్‌ప్రెస్ రైళ్ల రాకపోకలు కూడా ఉన్నాయని తెలిపింది. కావున వేగం 15 కి.మీకు పరిమితం చేశారని, ఈ క్రమంలో కొన్ని సందర్భాలలో రైళ్లకు ఆలస్యం కావచ్చని పేర్కొంది. దూర ప్రయాణికులు, రోజువారీ ప్రయాణికుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని సమర్థవంతంగా సేవలందించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించింది. స్టేషన్‌లో జరుగుతున్న పనుల దృష్ట్యా ప్రయాణికులు ముందుగానే ప్రణాళిక చేసుకుని, రైల్వేకి సహకరించాలని కోరింది.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

ప్రయాణికులకు ప్రత్యామ్నాయ సేవల కోసం దక్షిణ రైల్వే చెన్నై డివిజన్ 'సీఎంఆర్ఎల్', 'ఎంటీసీ' సంస్థలను సహకరించాలని కోరింది. 45 రోజులపాటు ఎంటీసీ ప్రత్యేక సేవలను అందించేందుకు అంగీకరించిందని తెలిపింది. కొన్ని మీడియా సంస్థలు, సామాజిక మాధ్యమ చానళ్లు తప్పుడు పట్టికలు, ప్రచురించినట్లు సమాచారాన్ని ప్రసారం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అనుచిత రైలు కదలికలను సూచిస్తున్న తప్పుడు నివేదికలున్నాయని పేర్కొంది. ఇలాంటి తప్పుడు సమాచారంతో ప్రయాణికుల్లో అనవసర గందరగోళం, ఆందోళన నెలకొంటుందని, అందరూ జరుగుతున్న అభివృద్ధి పనులను దృష్టిలో ఉంచుకుని సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేసింది.

తప్పుడు ప్రచారాన్ని ఆధారాలతో తిప్పికొట్టాలి: స్టాలిన్

యాప్‌ను ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి

చెన్నై, న్యూస్‌టుడే: ప్రత్యర్థుల దుష్ప్రచారానికి డిఫెన్స్ మాత్రమే కాకుండా అప్పుడప్పుడూ అటాకింగ్ మోడ్‌లోకి వెళ్లాలంటూ డీఎంకే ఐటీ విభాగ నిర్వాహకులకు ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్ పిలుపునిచ్చారు. డీఎంకే ఐటీ విభాగం తరఫున 'లోడింగ్ 2.0' పేరిట పార్టీ ఐటీ విభాగం నిర్వాహకుల మధ్య సమావేశం నందనంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. ముఖ్యమంత్రి 'ఉడుకకం-ఒకే తలైవర్' యాప్‌ను ఆవిష్కరించారు. ఆయన ప్రసంగిస్తూ... 2024 లోక్‌సభ ఎన్నికల్లో 40కి 40 స్థానాల్లో గెలిచి క్లీన్ స్వీప్ చేసినట్లే రాబోయే శాసనసభ ఎన్నికల్లోనూ అన్ని స్థానాలు గెలిచి ద్రవిడ మోడల్ 2.0 అధికారాన్ని ఏర్పాటు చేయాలన్నారు. దేశంలోనే బూత్‌స్థాయిలో డిజిటల్ ఏజెంట్లను కలిగిన రాజకీయపార్టీ డీఎంకే మాత్రమేనని చెప్పారు. తమ పార్టీ ప్రభుత్వ పథకాలే నేడు దేశానికే మార్గదర్శకంగా ఉన్నాయని, ఆధునిక తమిళనాడు అభివృద్ధి చరిత్రను తామే రాస్తున్నామని పేర్కొన్నారు. అలాంటి తమను కళంకపరిచి రాష్ట్రంలోకి చొరబడాలని చూస్తున్నవారు, దానికి దుష్ప్రచారాన్ని ఆయుధంగా ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. వాటికి డిఫెన్స్ మాత్రమే ఆడకూడదని, అప్పుడప్పుడు అటాకింగ్ మోడ్‌లోకి వెళ్లాలని సూచించారు. ఐదేళ్లలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసేందుకు భాజపా ప్రయత్నిస్తోందని, దాన్ని ఆధారాలతో సహా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి మాట, ప్రతి కంటెంట్ బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. 2019వ ఏడాది నుంచి ఎన్నికల్లో డీఎంకే కూటమి వరుసగా గెలుస్తున్నట్లే రాబోయే శాసనసభ బరిలోనూ విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ప్రభుత్వ సంక్షేమ సాయం పంపిణీ

ఓ దివ్యాంగురాలికి సాయం అందిస్తున్న మంత్రి రాజేంద్రన్

టీనగర్, న్యూస్‌టుడే: సేలం జిల్లా ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి రాజేంద్రన్ నేతృత్వంలో శనివారం పేదలకు ప్రభుత్వ సంక్షేమ సాయం పంపిణీ కార్యక్రమం సేలంలో జరిగింది. రూ.60 కోట్ల విలువైన సాయాన్ని లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా రాజేంద్రన్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలోని ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బృందా దేవి, ఎంపీ సెల్వగణపతి, రాజ్యసభ సభ్యుడు ఎస్ ఆర్ శివలింగం తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

వడపళని: విద్యుత్తుశాఖ చేపడుతున్న మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అంబత్తూర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, అంబత్తూర్ సిడ్కో ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం కలగనుందని అధికారులు ప్రకటనలో పేర్కొన్నారు.

శుభ్రతా కార్మికులకు సాయం అందజేత

సాయం అందిస్తున్న మంత్రి కె.ఎన్.నెహ్రూ

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై పుళియంతోప్పులోని డాన్ బాస్కో పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం జరిగిన 'మక్కళ్ ముదల్వరిన్ మనిదనేయ విళా'లో 1,800 మంది శుభ్రతా కార్మికులకు సంక్షేమ సాయాన్ని మంత్రులు పి. కె. శేఖర్‌బాబు, కె. ఎన్. నెహ్రూ అందజేశారు. శుభ్రతా కార్మికుల పలు డిమాండ్లను ముఖ్యమంత్రి స్టాలిన్ నెరవేర్చారని, వారికి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని మంత్రులు వెల్లడించారు. కార్యక్రమంలో మేయర్ ప్రియ, ఎంపీ కళానిధి వీరాసామి, ఎమ్మెల్యే తాయగం కవి, డిప్యూటీ మేయర్ మహేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సన్నాహాలపై సమాలోచన

నోడల్ అధికారులతో చర్చిస్తున్న రిటర్నింగ్ అధికారిణి కర్పగం

చెన్నై, న్యూస్‌టుడే: రాష్ట్ర శాసనసభ ఎన్నికలు సమీపించిన నేపథ్యంలో ఎన్నికల కమిషన్ తరఫున చెన్నై జిల్లాలోని 16 శాసనసభ నియోజకవర్గాల్లో పలు సన్నాహాలు చేపడుతున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా రిప్పన్ బిల్డింగ్ ప్రాంగణంలోని సమావేశ హాలులో అదనపు జిల్లా రిటర్నింగ్ అధికారిణియైన జీసీసీ జాయింట్ కమిషనరు (విద్య) కర్పగం అధ్యక్షతన నోడల్ అధికారులతో సమాలోచన శుక్రవారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా ఓటరు జాబితా పనులు, తపాలా ఓటు, పోలింగ్ బూత్‌లలో కనీస వసతుల కల్పన, ఎన్నికలపై అవగాహన కలిగించడం, నామినేషన్ల దాఖలు, శాంతిభద్రతలు, సమస్యాత్మకమైన పోలింగ్ బూత్‌ల పర్యవేక్షణ తదితర పలు అంశాలపై నోడల్ అధికారులకు సూచనలు అందించారు.

ప్రేమ పెళ్లే కష్టం

చెన్నై, న్యూస్‌టుడే: ప్రేమ పెళ్లే కష్టమైందని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ తెలిపారు. ముఖ్యమంత్రి స్టాలిన్ 73వ జన్మదినాన్ని పురస్కరించుకుని డీఎంకే తూర్పు జిల్లా తరఫున హార్బరు నియోజకవర్గంలో 73 జంటలకు వివాహాన్ని ఉప ముఖ్యమంత్రి జరిపించి సారె అందించారు. 76 మంది మహిళలకు మంత్రి పి. కె. శేఖర్‌బాబు తరఫున స్కూటీలు అందించారు. ఆయన మాట్లాడుతూ... ఇక్కడ 100 శాతం ప్రేమ వివాహాలు కావడం అదనపు సంతోషంగా ఉందన్నారు. తనదీ ప్రేమ వివాహమేనని తెలిపారు. ప్రేమ పెళ్లే కష్టమైందని, ప్రేమను వ్యక్తపరచడానికి చాలా ధైర్యం కావాలని పేర్కొన్నారు. అందుకు తమను తాము సిద్ధపరచుకోవాలని, తర్వాత పరస్పర సమ్మతి ఉండాలని తెలిపారు. ఒకరికి నచ్చినట్లు మరొకరు ఉండాలని, లేకుంటే అలా ఉన్నట్లు నటించాలని చమత్కరించారు. చివరకు పెద్దల సమ్మతి కోసం కొన్నిసార్లు ఏళ్ల తరబడి కూడా నిరీక్షించాల్సి ఉంటుందన్నారు. వారి సమ్మతి పొందినా సమీప బంధువులు కూడా అంగీకరించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రేమించుకునేటప్పుడు ఉన్న పరస్పర అవగాహన వైవాహిక జీవితమంతా కొనసాగాలని హితవు పలికారు. కార్యక్రమంలో మంత్రి పి. కె. శేఖర్‌బాబు, ఎంపీ కళానిధి వీరాసామి, ఎమ్మెల్యేలు తాయగం కవి, జోసెఫ్ సామువేల్, వెట్రియళగన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న ఉదయనిధి

● స్కూటీలు అందిస్తూ..

సంగీతం.. దివ్య ఔషధం

టీనగర్, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో ఏకాగ్రత పెంపొందించడానికి, ఒత్తిడి తగ్గించడానికి సంగీతం ఓ దివ్య ఔషధమని స్వరార్ణవ - ఓషన్ ఆఫ్ మ్యూజిక్ సహ వ్యవస్థాపకులు శైలేష్ జోస్లా పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి ఎస్‌కేపీడీ పాఠశాల ఆడిటోరియంలో విద్యార్థుల కోసం ప్రత్యేక సంగీత కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా శైలేష్ జోస్లా 'స్వరయోగ' అనే వినూత్న అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సంగీతంలోని స్వరాలను, యోగా ఆసనాలతో అనుసంధానిస్తూ సాగిన ఈ సెషన్ విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఎస్‌కేపీడీ మాజీ నిర్వాహకులు ఊటుకూరి శరత్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయులు ఓరుగంటి లీలారాణి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో శైలేష్ జోస్లా తదితరులు

పోలీసుశాఖకు భాజపా ఖండన

సైదాపేట, న్యూస్‌టుడే: చట్టవిరుద్ధ కార్యకలాపాలను ఎత్తి చూపేవారి సామాజిక మాధ్యమ వేదికలను పోలీసుశాఖ బ్లాక్ చేసేందుకు యత్నించటం ఖండించదగినదని తమిళనాడు భాజపా తెలిపింది. పార్టీ అధికార ప్రతినిధి ఏఎన్ఎస్ ప్రసాద్ విడుదల చేసిన ప్రకటనలో.. చెన్నైలో జరిగిన పుస్తక ప్రదర్శనలో కీళైక్కాట్రు ప్రచురణ సంస్థ తరఫున హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి. ఆర్. సామినాథన్‌ను కించపరుస్తూ పుస్తకం ప్రదర్శించారన్నారు. ఈ చట్టవిరుద్ధ చర్యలను ఖండిస్తూ సంబంధిత ప్రచురణ సంస్థపై చర్యలు తీసుకోవాలని డీజీపీ, కమిషనర్‌కు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు తన ఎక్స్ పేజీలో పోస్టు చేశానని, ఆ పేజీని సైబర్ క్రైం విభాగం బ్లాక్ చేసేందుకు యత్నిస్తుండటం ఖండించదగిందని తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా భాజపా ఆందోళన

సైదాపేట, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మత్తుపదార్థాల చలామణి పెరిగిపోతోందని, అడ్డుకోవడంతో డీఎంకే ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ భాజపా యువజన విభాగం తరఫున శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన జరిగింది. చెన్నైలో ఎగ్మూర్ రాజారత్నం స్టేడియం వద్ద జరిగిన ఆందోళనలో పలువురు భాజపా నేతలు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా అధికారుల ప్రవర్తన

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా అధికారుల ప్రవర్తన ఉందని పుదుచ్చేరి అన్నాడీఎంకే రాష్ట్ర కార్యదర్శి అన్బళగన్ తెలిపారు. పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. . పర్యాటకుల బోట్లు నడపడానికి రాష్ట్రంలో 80కు పైగా సంస్థలు ఉన్నాయని, సుమారు 800 మంది మత్స్యకార కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని చెప్పారు. కానీ అధికారులు ఈ ప్రాజెక్టును కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడం ద్వారా మత్స్యకారులను మోసం చేసే కుట్రలో నిమగ్నమై ఉన్నారని ఆరోపించారు. పర్యాటకశాఖ అనుమతి లేకుండానే 50కు పైగా పడవలను అంబాక్కరై పాళ్యం, వీరపట్టినం ప్రాంతాలలో నడుపుతున్నారని చెప్పారు. దీని గురించి అధికారులకు తెలిపినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అందుకే పడవ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఓ పడవ ప్రమాదం జరిగితే దానిని మాత్రమే నిషేధించాలని, అలాకాకుండా అన్ని పడవ సవారీలను నిలిపేసి కార్పొరేట్ సంస్థలకు అప్పగించే చర్యలకు అధికారులు పాల్పడుతున్నారని ఆగ్రహించారు. దీనిపై ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలన్నారు. పుదుచ్చేరిలో ఎన్డీయేలో అన్నాడీఎంకే కొనసాగింపుపై ప్రధానకార్యదర్శి ఎడప్పాడి పళనిసామి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు.

విలేకరులతో మాట్లాడుతున్న అన్బళగన్

EENADU Classifieds

REAL ESTATE

GENERAL

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్డు, ఇన్నర్ రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 9399955545.

LAND FOR SALE

GENERAL

సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా - 15 ఎకరాల కొబ్బరి తోట, 2 బోర్లు, డ్రిప్, NH-16 కి దగ్గరలో, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సంప్రదించవలసిన కాంటాక్ట్ నెంబర్: 9704322999, 7337228262.

JOBS

విజయవాడ అన్నదానంలో శాఖాహార వంటచేయుటకు అనుభవంగల వంటమేస్త్రీ కావలెను. హిందువులు మాత్రమే. వంటసమయం: 5AM to 7PM ✆9100427894

ప్రముఖ ప్లాస్టిక్ కంపెనీకి అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. H.O. విజయవాడ. ✆ 99494 78789

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

సినిమాల్లేక విజయ్ రాజకీయాల్లోకి రాలేదు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: సినిమాల్లేవని విజయ్ రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తి కాదని టీవీకే ప్రధానకార్యదర్శి బుస్సి ఆనంద్ అన్నారు. కడలూర్ జిల్లా ఎన్నికల ప్రచార బహిరంగ సభ పంజకుప్పం మైదానంలో జరిగింది. బుస్సి ఆనంద్ మాట్లాడుతూ.. విజయ్‌కు నచ్చిన జిల్లా కడలూర్ అన్నారు. సునామీ వచ్చినప్పుడు ప్రజలకు సాయం చేశారని తెలిపారు. తమ పాలనలో నిజాయతీ, శ్రమ ఉంటుందన్నారు. తన సినీ కెరీర్ అత్యున్నతస్థాయిలో ఉన్నప్పుడు ప్రజలకు సేవ చేయడానికి ఆయన వచ్చారని గుర్తు చేశారు. డీఎంకే పాలనలో ప్రజలకు ఏదీ చేయలేదన్నారు. కార్యక్రమంలో సెంగోట్టైయన్, ఆదవ్‌అర్జున తదితరులు పాల్గొన్నారు.

కత్తి చూపుతున్న బుస్సి ఆనంద్, సెంగోట్టైయన్, ఆదవ్‌అర్జున తదితరులు

ఊడిన బస్సు చక్రాలు.. తప్పిన పెను ప్రమాదం

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: మయిలాడుతురై జిల్లా సీర్కాళి రవాణా సంస్థ డిపోకి చెందిన ఓ బస్సు శనివారం మధ్యాహ్నం చిదంబరం నుంచి మయిలాడుతురైకి బయల్దేరింది. డ్రైవర్ చెల్లపాండి. బస్సు సీర్కాళి సమీపం సెందంకుడి రైల్వే వంతెన వద్ద వెళ్తుండగా ఉన్నట్టుండి వెనుక చక్రాలు ఊడి బయటికొచ్చాయి. దీంతో బస్సులోని ప్రయాణికులు భయంతో కేకలు వేశారు. వెంటనే డ్రైవర్ బస్సును చాకచక్యంగా నిలపడంతో పెను ప్రమాదం తప్పింది. తర్వాత ప్రయాణికులను వేరే బస్సులో ఎక్కించి పంపించారు.

చక్రాలు బయటకు వచ్చిన దృశ్యం

'డీఎంకే, డీఎండీకేది దోపిడీ కూటమి'

ప్యారిస్: డీఎంకే, డీఎండీకేది దోపిడీ కూటమని మాజీ మంత్రి రాజేంద్ర బాలాజీ విమర్శించారు. విరుదునగర్ జిల్లా శివకాశిలో డీఎంకే ప్రభుత్వ అపజయాలు, అవినీతి గురించి ఇంటింటికీ తిరిగి వివరించే కార్యక్రమం అన్నాడీఎంకే తరఫున శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో రాజేంద్ర బాలాజీ మాట్లాడుతూ... డీఎంకే కూటమిలో డీఎండీకే చేరిన తర్వాత డీఎండీకే సిద్ధాంతాలు, గతంలో డీఎంకే గురించి విజయ్‌కాంత్, ప్రేమలత, విజయ ప్రభాకరన్ చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారయన్నారు. ఆ మాటలు వింటే ఆ కూటమిపై అనుమానం కలుగుతోందన్నారు. వేసవికి నగదు ఇచ్చామని చెప్పడం ప్రజలను మోసగించడమని చెప్పారు.

'పీయూ'లో ఘనంగా 'ఆకాంక్ష-2026'

వడపళని, న్యూస్‌టుడే: పాండిచ్చేరి విశ్వవిద్యాలయంలోని పర్యాటక, అధ్యయన విభాగ ఆధ్వర్యంలో 'వార్షిక పరిశ్రమ - సంస్థ ఇంటర్‌ఫేస్' రెండు రోజుల కార్యక్రమాన్ని 'ఆకాంక్ష-2026' పేరిట ఘనంగా నిర్వహించారు. 25మందికి పైగా పరిశ్రమ రంగానికి చెందిన ఉన్నత ప్రతినిధులు, విద్యావేత్తలు, అంతర్జాతీయ ప్రతినిధులు, విద్యార్థులను ఒక చోటికి చేర్చేందుకు కార్యక్రమాన్ని నిర్వహించినట్టు వర్సిటీ శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. ఆతిథ్యం, ప్రయాణ సాంకేతికత, స్థిరత్వం, అనుభవపూర్వక పర్యాటకంలో తలెత్తుతున్న ధోరణుల మీద చర్చలు జరిగాయి. కార్యక్రమంలో పర్యాటక విభాగాధిపతి, ఆచార్యులు శివీ పీఎస్ ప్రసంగించారు. అసోసియేట్ ఆచార్యులు, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ షెర్రీ అబ్రహం బృంద చర్చలు, కార్యశాలలు నిర్వహించారు. చివరి రోజైన శనివారం కార్యక్రమంలో ఉపకులపతి, ఆచార్యులు పి. ప్రకాశ్‌బాబు పాల్గొని మాట్లాడారు. వర్సిటీలో 'హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్'లో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సును వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించనున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమానికి సమన్వయకర్తలుగా వ్యవహరించిన విద్యార్థులు కార్తీక్ బి, ఫాతిమా తెస్‌లీమాకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఆచార్యులు కె. తరనిక్కరసు అధ్యక్షత వహించారు.

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న వీసీ ప్రకాశ్‌బాబు

స్వాతంత్ర్య సమరయోధురాలు అంజలై అమ్మాళ్ వర్ధంతి సందర్భంగా టీవీకే ప్రధాన కార్యాలయంలో ఆమె చిత్రపటానికి శనివారం పార్టీ అధ్యక్షుడు విజయ్ పుష్పాంజలి ఘటించారు.

\- న్యూస్‌టుడే, చెన్నై

కొవిడ్ కాలంలో పనిచేసిన 668 మంది నర్సులకు ఉద్యోగాలు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: కరోనా కాలంలో పొరుగుసేవల కింద పని చేసిన 668 మంది నర్సులకు కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఉద్యోగ ఉత్తర్వులను శనివారం ఆరోగ్యశాఖ మంత్రి మా.సుబ్రమణియన్ చెన్నై తేనాంపేటలోని డీఎంఎస్ ప్రాంగణంలో అందించారు. వైద్యవిద్యార్థుల వైద్య శిక్షణ కోసం ఆన్‌లైన్ ఏజెన్సీని ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కొవిడ్ కాలంలో సేవలు అందించిన నర్సులు నష్టపోకూడదనే ఉద్దేశంతో వారికి అంచెలంచెలుగా ఉద్యోగ ఉత్తర్వులను అందిస్తున్నామని చెప్పారు.

ఉత్తర్వు అందిస్తున్న మంత్రి మా.సుబ్రమణియన్

'ఐసీఎఫ్'లో 15 బోగీల 'ఈఎంయూ' తయారీ

వడపళని, న్యూస్‌టుడే: చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ(ఐసీఎఫ్)లో 15 బోగీలతో కూడిన ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్ (ఈఎంయూ) తయారైంది. ఈ మేరకు ఐసీఎఫ్ ఓ ప్రకటనలో పేర్కొంది. సబర్బన్ ప్రయాణికులకు అధునాతన వసతులతో కూడిన ఈ రైలు ఉపయోగకరంగా ఉండనుందని, దేశ చరిత్రలో ఇలాంటి సబర్బన్ రైలు తయారవడం ఇదే మొదటిసారని తెలిపింది. ఈ రైలును త్వరలోనే ముంబయి సబర్బన్ సేవలకు తరలించనున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ఇందులో 7,555 మంది వరకు ప్రయాణించే వీలుందని, ముమ్మందు 12 బోగీలతో కూడిన రైళ్లను తయారు చేయనున్నట్టు తెలిపారు. రైలు తయారీకి కృషి చేసిన సిబ్బంది, బృందాన్ని జనరల్ మేనేజరు యు.సుబ్బారావు అభినందించారు. వెంట ప్రిన్సిపల్ చీఫ్ మెకానికల్ ఇంజినీర్ ఎన్ ఎస్ఆర్ ప్రసాద్ కూడా ఉన్నారు.

బోగీ లోపల పరిశీలించి అధికారులతో మాట్లాడుతున్న జీఎం యు.సుబ్బారావు

తనిఖీలో బయటపడిన విద్యుత్తు చోరీ

వడపళని, న్యూస్‌టుడే: టీఎన్‌పీడీసీఎల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డివిజన్ అధికారులు ఈనెల 11న ఆవడిలో తనిఖీలు నిర్వహించి 11 విద్యుత్తు చోరీ కేసులను గుర్తించారు. వారికి రూ. 8,77,593 జరిమానా విధించినట్లు శనివారం ప్రకటనలో తెలిపారు. విద్యుత్తు చోరీకి గురవుతున్నట్టు తెలిస్తే చెన్నైలోని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(ఎన్‌ఫోర్స్‌మెంట్) 94458 57591 నెంబరుకు ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు.

అర్ధనగ్న నిరసన అనాగరికం: అన్బుమణి

సైదాపేట, న్యూస్‌టుడే: అర్ధనగ్న నిరసన అసభ్యకరం, అనాగరికమని పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి రామదాస్ తెలిపారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... దిల్లీలో జరుగుతున్న అంతర్జాతీయ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో యువజన కాంగ్రెస్ సభ్యులు కొందరు అర్ధనగ్నంగా ఆందోళన చేయటం ఖండించదగిదన్నారు. దేశాన్ని, ప్రపంచాన్ని తర్వాతి శతాబ్దానికి తీసుకెళ్లటం ఎలా అనే విషయమై జరుగుతున్న సమావేశంలో సంస్కృతి, సంప్రదాయాన్ని వందల ఏళ్ల వెనక్కి తీసుకెళ్లేలా కాంగ్రెస్ సభ్యులు ప్రవర్తించారన్నారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

అన్నానగర్, న్యూస్‌టుడే: ప్రేమ వివాహం చేసుకున్న జంట రక్షణ కోరుతూ కాట్పాడి పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. వేలూర్ కాట్పాడి సమీపం కల్‌పుదూర్ ప్రాంతానికి చెందిన మంజునాథన్ అనే యువకుడు చెన్నై నంగనల్లూర్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. ఇతను, అదే ఆస్పత్రిలో పనిచేస్తున్న శ్వేత అనే యువతి రెండేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. యువతి ఇంట్లో పెళ్లికి ఒప్పుకోలేదు. దీంతో శుక్రవారం కాట్పాడి సమీపంలోని ఓ ఆలయంలో మంజునాథన్ తల్లిదండ్రుల సమక్షంలో వివాహం చేసుకున్నారు. తర్వాత యువతి కుటుంబ సభ్యులు తమను బెదిరిస్తున్నారని, తమకు రక్షణ కల్పించాలని కొత్తజంట పోలీసులను ఆశ్రయించింది. ఇరు కుటుంబాలను చర్చలకు పిలిచిన పోలీసులు పెద్దలను ఒప్పించారు.

నయినార్ నాగేంద్రన్‌తో జాన్ పాండియన్ భేటీ

టీనగర్, న్యూస్‌టుడే: భాజపా తమిళనాడు అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్‌తో తమిళగ మక్కల్ మున్నేట్ర కళగం వ్యవస్థాపకుడు జాన్ పాండియన్ శుక్రవారం భేటీ అయ్యారు. తిరునెల్వేలిలోని జాన్ పాండియన్ నివాసంలో జరిగిన సమావేశంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు, ప్రచార వ్యూహాలపై చర్చించినట్లు తెలిసింది.

నయినార్ నాగేంద్రన్‌తో భేటీ అయిన జాన్ పాండియన్

వేదారణ్యంలో సముద్రం అల్లకల్లోలం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: నాగపట్టినం జిల్లా వేదారణ్యం సమీపం ఆరుక్కాట్టుతురై, కొడియకరై, పుష్పవనం, వెళ్లపల్లం ప్రాంతాలలో జాలర్లు పెద్ద ఎత్తున నివసిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొడియకరై, చుట్టుపక్కల ప్రాంతాలలో శనివారం సముద్రం అల్లకల్లోలంగా ఉంది. దీంతో సుమారు 5 వేల మందికి జాలర్లు వేటకు వెళ్లకుండా బోట్లను తీరంలో నిలిపేశారు.

ఎక్స్‌ప్రెస్ రైళ్లకు 'మాంబలం' స్టేషనులో తాత్కాలిక హాల్ట్

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై ఎగ్మోర్‌లో 10, 11 ప్లాట్‌ఫారాల్లో జరుగుతున్న పునరాభివృద్ధి పనుల కారణంగా పలు రైళ్లు తాత్కాలికంగా మాంబలం స్టేషనులో ఆగుతాయని దక్షిణ రైల్వే శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది.

● **22675** చెన్నై ఎగ్మోర్-తిరుచ్చిరాపల్లి, **12633** ఎగ్మోర్-కన్నియాకుమారి, **16115** ఎగ్మోర్-పుదుచ్చేరి, **12661** ఎగ్మోర్-సెంగోట్టై, **12631** ఎగ్మోర్-తిరునెల్వేలి, **12637** ఎగ్మోర్-మదురై, **16179** ఎగ్మోర్-మన్నార్‌గుడి, **22153** ఎగ్మోర్-సేలం ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఫిబ్రవరి 22 నుంచి ఏప్రిల్ 6వ తేదీ వరకు 'మాంబలం' స్టేషనులో రెండు నిమిషాలు ఆగుతాయి.

నేడు పలు 'మెము' సర్వీసులు రద్దు

వడపళని: చెన్నై సెంట్రల్-గూడూరు సెక్షనులోని సూళ్లూరుపేట, తడ స్టేషన్ల మధ్య జరుగుతున్న ఇంజినీరింగు పనుల కారణంగా ఆదివారం పలు సబర్బన్ సర్వీసులు రద్దు చేసినట్టు దక్షిణ రైల్వే శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది. ● మూర్ మార్కెట్ కాంప్లెక్స్ (ఎంఎంసీ)-సూళ్లూరుపేట 05.40, సూళ్లూరుపేట-నెల్లూరు 07.50, నెల్లూరు-సూళ్లూరుపేట 10.20, సూళ్లూరుపేట-ఎంఎంసీ 12.35, ఆవడి-ఎంఎంసీ 04.25 సర్వీసులు రద్దయ్యాయి. ● ఎంఎంసీ-సూళ్లూరుపేట 07.30, 08.35, 10.15 సర్వీసులు ఎలావూరు వరకు నడుస్తాయి. ● సూళ్లూరుపేట-ఎంఎంసీ 10.00, 11.45, 13.15 సర్వీసులు ఎలావూరులో బయలుదేరుతాయి.

అరసన్ రెండో షెడ్యూల్ ప్రారంభం

చెన్నై, న్యూస్‌టుడే: వెట్రిమారన్ దర్శకత్వంలో తొలిసారి శింబు నటిస్తున్న చిత్రం 'అరసన్'. ఇందులో రెండు విభిన్నమైన కథాపాత్రల్లో ఆయన నటిస్తున్నారు. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. తొలి విడత చిత్రీకరణ పనులు తూత్తుకుడి జిల్లా కోవిల్‌పట్టిలో ముగిసిన నేపథ్యంలో రెండో విడత చిత్రీకరణ పనులను చెన్నైలో ప్రారంభించారు. ఈ చిత్రం నుంచి విజయ్ సేతుపతి తప్పుకున్నట్లు వినిపిస్తున్న వార్తలను ఆయన ఖండించారు.

చెల్లండా నీ ఎనక్కు మార్చి 6న విడుదల

చిత్రంలోని ఓ సన్నివేశ దృశ్యం

చెన్నై: ఆనంద్ శివం దర్శకత్వంలో వశీకరన్, నేహా జంటగా నటించిన చిత్రం 'చెల్లండా నీ ఎనక్కు'. కలైమగళ్ ప్రొడక్షన్స్ పతాకంపై సిరుమడై లింగం ఎస్.ఇంతఫ్ నిర్మిస్తున్న చిత్రానికి తాజ్‌నూర్ సంగీతం అందించారు. తల్లిని ద్వేషించే కుమారుడు, కొడుకును ప్రేమించే తల్లి కథాంశంతో ఈ చిత్రం రూపొందింది. బోస్ వెంకట్, 'పసంగ' సెంథిల్, అముదవాణన్, మీరా కృష్ణన్, రిషా తదితరులు ఇతర నటీనటులు. చిత్రాన్ని మార్చి 6న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

మీసైయ మురుక్కు-2 టీజర్...

చెన్నై: ఖుష్బూ సుందర్ నిర్మాణంలో 2017లో విడుదలైన చిత్రం 'మీసైయ మురుక్కు'. చిత్రానికి దర్శకత్వం వహించి కథానాయకుడిగా హిప్ హాప్ ఆది నటించారు. ప్రస్తుతం ఈ చిత్రానికి రెండో భాగం రూపొందుతుండగా దీనికి కూడా హిప్ హాప్ ఆది దర్శకత్వం వహించి నటిస్తున్నారు. సంగీతం కూడా ఆయనే అందిస్తున్నారు. ఇందులో యూట్యూబర్ హర్షద్ ఖాన్, చైత్ర ఆచార్, రమ్య రంగనాథన్, నాజర్, కరుణాస్ తదితరులు ఇతర ముఖ్యమైన పాత్రల్లో నటిస్తున్నారు. చిత్రం టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఇందులో దివంగత నటుడు వివేక్ స్వరం చోటుచేసుకోవడం గమనార్హం.

'డ్రాగన్-2'పై ప్రదీప్ రంగనాథన్ అప్డేట్

చెన్నై: అశ్వద్ మారిముత్తు దర్శకత్వంలో ప్రదీప్ రంగనాథన్ కథానాయకుడిగా నటించిన సూపర్‌హిట్ చిత్రం 'డ్రాగన్' విడుదలై ఏడాది పూర్తయింది. ఈ సందర్భంగా ఆ చిత్రం రెండో భాగంపై ప్రదీప్ రంగనాథన్ అప్డేట్ ఇచ్చారు. 2 డ్రాగన్లు ఉన్న ఫొటోను తన 'ఎక్స్' ఖాతాలో పంచుకుంటూ.. త్వరలో అని వెల్లడించారు. అశ్వద్ మారిముత్తు కూడా తన 'ఎక్స్'లో.. మళ్లీ తమ కాంబో కలవనుందని తెలిపారు. నటి కయాదు లోహర్ చిత్రీకరణ సమయంలో తీసిన ఫొటోలను పంచుకున్నారు.

జిమ్‌లో కుస్తీలు పడుతున్న విశాల్

చెన్నై: నటుడు విశాల్ ఇటీవలి కాలంగా జిమ్‌లో వ్యాయామం చేస్తూ తన శరీరాన్ని దృఢంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వ్యాయామం చేసే ఫొటోలను తన ఇన్‌స్టా పేజీలో ఆయన పంచుకున్నారు. వాటిని నెటిజన్లు పంచుకోవడంతో వైరలయ్యాయి.

ఎన్‌టీకే అభ్యర్థుల ప్రకటన

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికలకు నామ్ తమిళర్ కట్చి(ఎన్‌టీకే) తరఫున అభ్యర్థులను ఆ పార్టీ సమన్వయకర్త సీమాన్ ప్రకటించారు. తిరుచ్చి జిల్లా ఆలంబట్టిపుదూర్‌లో శనివారం సాయంత్రం మహానాడు జరిగింది. 234 నియోజకవర్గాల్లో పోటీ చేయనున్న అభ్యర్థుల పేర్లు వెల్లడించారు. 117మంది పురుషులు, 117 మంది మహిళా అభ్యర్థులను పరిచయం చేశారు. సీమాన్ తన సొంత జిల్లా శివగంగైలోని కారైక్కుడి నుంచి పోటీ చేయనున్నారు. వీరప్పన్ కుమార్తె విద్యారాణి మేట్టూర్ నుంచి బరిలో నిలవనున్నారు. దర్శకుడు కలంజియం థౌజండ్‌లైట్స్ నుంచి, మాజీ ఎంపీ అంబేత్ రాజన్ తిరుప్పోరూర్ నుంచి పోటీ చేయనున్నారు.

చెయ్యారులో మెగా ఉద్యోగ మేళా

తిరువణ్ణామలై: తిరువణ్ణామలై జిల్లా చెయ్యారులోని అరిజ్ఞర్ అన్నా ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఉద్యోగ మేళా శనివారం జరిగింది. ఇందులో 120కు పైగా ప్రైవేటు సంస్థలు పాల్గొన్నాయి. 7 వేలకు పైగా ఖాళీలకు ఇంటర్వ్యూలు జరిగాయి. 18 నుంచి 35ఏళ్లలోపు అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న ఆందోళనకారులు

హిందీకి వ్యతిరేకంగా ఆందోళన

అన్నానగర్, న్యూస్‌టుడే: అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా 'మే 17 ఇయక్కం' సంస్థ తరఫున చెన్నై ఎగ్మోర్ రైల్వే స్టేషన్‌లోని బోర్డులపై ఉన్న హిందీ అక్షరాలను చెరిపేందుకు శనివారం ప్రయత్నించారు. మే 17 ఉద్యమ సమన్వయకర్త తిరుమురుగన్ గాంధీ నేతృత్వం వహించారు. హిందీ అక్షరాలను బ్యానర్లను చింపేస్తూ, బోర్డులపై హిందీలో ఉన్న అక్షరాలను పేపరు తొలగిస్తూ నిరసన వ్యక్తం చేశారు. రైల్వే బడ్జెట్‌లో తక్కువ నిధులు కేటాయించడం ద్వారా తమిళనాడును కేంద్రం మోసం చేస్తున్నారని ఈ సందర్భంగా తిరుమురుగన్ గాంధీ ఆరోపించారు. పోలీసులు నిరసనకారులను అడ్డుకున్నారు.

ఆసుపత్రి నుంచి హెచ్.రాజా డిశ్చార్జి

సైదాపేట, న్యూస్‌టుడే: ఆసుపత్రి నుంచి భాజపా సీనియర్ నేత హెచ్.రాజా డిశ్చార్జి అయ్యారు. గతనెల 30న ఓ ప్రైవేటు ఛానల్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అకస్మాత్తుగా అస్వస్థతకు గురవడంతో చెన్నై అపోలో ఆసుపత్రిలో చేర్చారు. చికిత్స అనంతరం ప్రస్తుతం ఆయన కోలుకోవడంతో శనివారం ఇంటికెళ్లారు. నాలుగు వారాలు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించినట్లు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రంలో కలెక్టరు తనిఖీ

తిరువణ్ణామలై: తిరువణ్ణామలై జిల్లా తండరాంపట్టు తాలూకా కీలేసిరపాక్కం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టరు తర్పగరాజ్ శనివారం తనిఖీ చేశారు. కేంద్రంలో పిల్లలకు ఇస్తున్న పౌష్టికాహార వివరాలు, కనీస వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ దురైరాజ్, బీడీవో పళని తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులకు భూమిపూజ

తిరువణ్ణామలై: తిరువణ్ణామలై జిల్లా వందవాసి సమీపం ఆర్కాడు-దిండివనం రోడ్డును రూ.9 కోట్ల వ్యయంతో విస్తరిస్తున్నారు. అలాగే కాంచీపురం-వందవాసి-దిండివనం మార్గాన్ని రూ.48 కోట్లతో నాలుగు వరుసలుగా విస్తరిస్తున్నారు. ఈ పనులకు ఎమ్మెల్యే ఎం.ఎస్.ధరణివేందన్ శనివారం భూమి పూజ నిర్వహించారు. అదేవిధంగా వందవాసి-ఆర్కాడు-దిండివనం మధ్య 9 కి.మీ దూరానికి కొత్తగా నిర్మించనున్న రోడ్డు పనులకు భూమిపూజ చేశారు.

కామాక్షమ్మ ఆలయంలో మాసి ఉత్సవాలు ప్రారంభం

అలంకరణలో లక్ష్మీ, సరస్వతి సమేత కామాక్షి అమ్మవారు

ధ్వజారోహణ నిర్వహిస్తున్న వేదపండితులు

అన్నానగర్, న్యూస్‌టుడే: కాంచీపురంలోని ప్రసిద్ధ కామాక్షి అమ్మన్ ఆలయంలో మాసి మాసం వార్షిక ఉత్సవాలు శనివారం ధ్వజారోహణతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మూలమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీ, సరస్వతి సమేత కామాక్షి అమ్మవారి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు జరిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు ఉదయం, రాత్రి వేళల్లో ఉత్సవమూర్తులను వివిధ వాహనాలపై మాడ వీధుల్లో ఊరేగిస్తారు. 25న బంగారు పల్లకీ ఉత్సవం, 26న బంగారు చిలుక వాహన సేవ, 27న రథోత్సవం, మార్చి 1న వెండి రథోత్సవం, 4వ తేదీ విశ్వరూప దర్శనం ఉంటాయి.

కాశీ విశ్వనాథ క్షేత్రంలో...

గిండి: కుంభకోణం మహామహకుళం సమీపంలోని కాశీ విశ్వనాథస్వామి ఆలయంలో శనివారం మాసి మాస ఉత్సవాలు ధ్వజారోహణతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శ్రీ విశాలాక్షి సమేత విశ్వనాథస్వామి, వినాయకుడు, మురుగన్, చండికేశ్వరులను ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. మార్చి 2వ తేదీ వరకు ఉత్సవాలు జరగనున్నాయి. అదేవిధంగా ఆది కుంభేశ్వరుడు, వ్యాళసోమేశ్వరుడు, కాళహస్తీశ్వరుడు, అభిముఖేశ్వరుడు తదితర ఆలయాలలో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.

కనులపండువగా అంకాళ పరమేశ్వరి తెప్పోత్సవం

అలంకరణలో సేలంలోని అంకాళ పరమేశ్వరి

టీనగర్, న్యూస్‌టుడే: సేలం నగరంలోని నెత్తిమేడు ప్రాంతంలోని ప్రసిద్ధ తన్నీర్ పందల్ శ్రీ కాళియమ్మన్ ఆలయంలో మాసి మాస ఉత్సవాలు శుక్రవారం రాత్రి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ చేశారు. అదేవిధంగా ఎడప్పాడి సమీపం ఒట్టపట్టిలోని ప్రసిద్ధ అంకాళ పరమేశ్వరి, ఆనందాయి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి తెప్పోత్సవం కనులపండువగా జరిగింది. తెప్పపై అంకాళ పరమేశ్వరి, ఆనందాయి అమ్మవార్లు భక్తులకు దర్శనమిచ్చారు. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.

వైభవంగా కుంభాభిషేకం

కుంభాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా రెడ్‌హిల్స్ సమీపం పాడియనల్లూరు బర్మానగర్‌లో పురాతన అంకాళపరమేశ్వరి ఆలయం ఉంది. శిథిలావస్థకు చేరడంతో భక్తుల విరాళాలతో చేపట్టిన జీర్ణోద్ధరణ పనులు పూర్తవడంతో శనివారం కుంభాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా యాగపూజలు జరిపారు. పవిత్ర జలాలకు ప్రత్యేక పూజలు చేసి విమాన కలశాలపై అభిషేకించారు. రాష్ట్ర మంత్రి శేఖర్‌బాబు, ఎమ్మెల్యే సుదర్శనం, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

రామేశ్వరం జాలర్ల సమ్మె

ప్యారిస్, న్యూస్‌టుడే: నెడుంతీవు వద్ద ఈ నెల 16వ తేదీ చేపలు పడుతున్న కారైక్కాల్‌కు చెందిన 25 మంది జాలర్లను సరిహద్దులు దాటి వచ్చారని ఆరోపిస్తూ శ్రీలంక నావికా దళం అరెస్టు చేసింది. 18వ తేదీ రామేశ్వరం, మండపంకి చెందిన 22మంది మత్స్యకారులను అరెస్టు చేసింది. ఒక్క వారంలోనే 47 మందిని అరెస్టు చేయడంతో రాష్ట్ర జాలర్లు భయాందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో అరెస్టు చేసిన జాలర్లను విడిపించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ శనివారం రామేశ్వరం జాలర్లు సమ్మె చేపట్టారు. దీంతో 400కి పైగా పడవలు తీరంలో నిలిచాయి.

'ఐఐటీఎం'లో నూతన కోర్సు ప్రారంభం

ప్రసంగిస్తున్న డైరెక్టర్ వి.కామకోటి. చిత్రంలో గంగప్రియ చక్రవర్తి, సాజి మాథ్యూ, రాజీవ్ సి.లోచన్

వడపళని: ఐఐటీ మద్రాస్.. మేనేజ్‌మెంట్ అండ్ డేటా సైన్స్‌లో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ డిగ్రీ కోర్సును శనివారం ప్రారంభించింది. ఐఐటీలోని 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్(డీఓఎంఎస్)' కోర్సును అందిస్తోంది. ఐఐటీ మద్రాస్‌లోని 'సెంటర్ ఫర్ ఔట్‌రీచ్ అండ్ డిజిటల్ ఎడ్యుకేషన్(సీఓడీఈ)' ద్వారా ప్రవేశాలు, ప్లేస్‌మెంట్, కెరీర్ సపోర్ట్ వంటి కార్యకలాపాలు జరుగుతాయి. ఈ ఏడాది జూన్‌లో మొదటి బ్యాచ్ తరగతులు ప్రారంభం కానున్నాయి. అభ్యర్థులు మే 31వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలి. ప్రారంభ కార్యక్రమంలో ఫోర్డ్ మోటార్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, ఇండియా సైట్ హెడ్ గంగప్రియ చక్రవర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కోర్సు గురించి ఐఐటీ డైరెక్టర్ వి.కామకోటి, డీవోఎంఎస్ హెడ్ సాజి మాథ్యూ, గంగప్రియ చక్రవర్తి వివరించారు. డిప్లొమా చదివిన వారితో పాటు 12వ తరగతి సమాన అర్హత కలిగిన వారు కోర్సులో చేరేందుకు అర్హులు. వయోపరిమితి, సీట్ల పరిమితి వంటివి లేవు. మరో డిగ్రీ చదువుతున్న వారు, ఉద్యోగం చేస్తున్న వారు లేదా ఇదే కోర్సు చదవాలనుకున్న వారు కూడా చేరొచ్చు. కోర్సుకు సంబంధించిన పూర్తి వివరాలు https:///study.iitm.ac.in/mg లింకు ద్వారా తెలుసుకోవచ్చు. సుందరం ఫైనాన్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ రాజీవ్ సి.లోచన్ తదితరులు పాల్గొన్నారు.

తమిళాన్ని తర్వాతి తరాలకు చేర్చాలి

☛ నేతల మాతృభాషా దినోత్సవ సందేశం

చెన్నై: ప్రపంచ మాతృభాషా దినోత్సవం సందర్భంగా పలువురు నేతలు శనివారం రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు చెబుతూ సందేశ ప్రకటనలు విడుదల చేశారు. ముఖ్యమంత్రి స్టాలిన్ తన 'ఎక్స్' ఖాతాలో.. తమిళ భాషను పలువురు ప్రాణత్యాగం చేసి కాపాడారన్నారు. మన తమిళాన్ని కాపాడి, దానిని తర్వాతి తరాలకు చేర్చి సుసంపన్నంగా ఉంచడం ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమిళుల బాధ్యత అన్నారు. ఎంఎన్ఎం అధ్యక్షుడు కమల్‌హాసన్ తన 'ఎక్స్' ఖాతాలో.. జన్యువులో రూపొంది, తల్లిపాలలో ఆహారమై, కర్ణభేరిలో ధ్వనియై, శరీరానికి ప్రాణమై నిలబడేదే మాతృభాష అని అభివర్ణించారు. ఎవరి మాతృభాష వారికి జీవమని, మాతృభాషా ఎన్నటికీ తనకు శ్వాస అని తెలిపారు. భాషతో రూపొందానని, భాషతో జీవిస్తున్నానని పేర్కొన్నారు.

ఈసీఆర్‌లో అక్రమ నిర్మాణాల వ్యవహారం

అప్పీళ్లపై విచారణ మే నెలలోపు ముగించాలి

ప్యారిస్, న్యూస్‌టుడే: ఈసీఆర్‌లో నిబంధనలు ఉల్లంఘించి చేపట్టిన నిర్మాణాల వ్యవహారమై కార్పొరేషన్ పంపిన నోటీసుకు వ్యతిరేకంగా దాఖలైన అప్పీళ్లను మే నెలలోపు విచారించి ముగించాలని తమిళనాడు ప్రభుత్వానికి మద్రాసు హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. చెన్నై ఈసీఆర్‌లో నీలాంగరై నుంచి ఉత్తండి వరకు ఉన్న ప్రాంతాల్లో కోస్టల్ రెగ్యులేషన్ జోన్ నియమాలను ఉల్లంఘించి సముద్రతీరం నుంచి 500 మీటర్ల దూరంలో నిర్మించిన రిసార్టులు, బంగ్లాలను కూల్చేయాలని మద్రాసు హైకోర్టులో పిటిషన్లు దాఖలు అయ్యాయి. ఈ కేసుల్లో కోర్టు జారీచేసిన ఉత్తర్వుల మేరకు 798 నిర్మాణాల యజమానులకు చెన్నై మహానగర పాలక సంస్థ(జీసీసీ) నోటీసులు పంపింది. ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, నటుడు, ఎంఎన్ఎం అధ్యక్షుడు, ఎంపీ కమల్‌హాసన్, టీవీకే అధ్యక్షుడు విజయ్, పారిశ్రామికవేత్తలు, రాజకీయ ప్రముఖులు తదితరులకు నోటీసులు జారీచేసింది. ఈ కేసు ఆరేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో న్యాయమూర్తులు జస్టిస్ అనితా సుమంత్, జస్టిస్ సుదీర్‌కుమార్‌ల ధర్మాసనంలో శుక్రవారం విచారణకు వచ్చింది. జీసీసీ నోటీసులు సవాలు చేస్తూ 798 మంది యజమానుల్లో 440 మంది తమిళనాడు టౌన్ అండ్ కంట్రీ ప్రణాళిక చట్టం 1971 కింద అప్పీల్ చేశారని, 84 అప్పీళ్లను పరిష్కరించినట్లు, మిగిలినవి పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. అనంతరం పెండింగ్‌లో ఉన్న మిగిలిన అప్పీళ్లపై నిర్మాణాల యజమానులు వివరణ ఇచ్చేందుకు మార్చి 30 వరకు గడువు ఇచ్చి, అప్పీళ్లపై మే 31లోపు విచారణ పూర్తి చేయాలని జీసీసీకి ఉత్తర్వులు ఇచ్చి వాయిదా వేశారు.

28 మంది గ్రామ కార్యదర్శుల సస్పెన్షన్

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: పించను డిమాండ్‌తో గ్రామ కార్యదర్శులు చెన్నైలో 20 రోజులుగా నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు. ఇందులో తిరువళ్లూర్ జిల్లాకు చెందిన గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు. దీంతో పూండి, ఎల్లాపురం, తిరువళ్లూర్ యూనియన్లకు చెందిన 28 మందిని సస్పెండు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతాప్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 46 మందిని వేర్వేరు ప్రాంతాలకు బదిలీ చేసినట్లు తెలిపారు.

గవర్నర్ తీరుకు వ్యతిరేకంగా విద్యార్థుల ధర్నా

గిండి, న్యూస్‌టుడే: గవర్నర్ ఆర్.ఎన్.రవి తీరుకు వ్యతిరేకంగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) నేతృత్వంలో ధర్నా జరిగింది. విద్యాశాఖ విషయాల్లో జోక్యం చేసుకోకూడదంటూ ప్లకార్డులతో సైదాపేట పనగల్ మాళిగై నుంచి గిండి లోక్‌భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా నిర్వహించారు. ఎన్ఈపీ, నీట్‌లను రద్దు చేయాలని, తమిళనాడులోని 21 యూనివర్సిటీలకు వీసీలను నియమించాలని డిమాండ్ చేశారు. పోలీసులు వారిని తీసుకుని అరెస్టు చేసి బస్సుల్లో తరలించారు.

చెన్నైలోని లోక్‌భవన్ ప్రాంగణంలో అరుణాచల్‌ప్రదేశ్, మిజోరం రాష్ట్రాల ఆవిర్భావ వేడుకలు శుక్రవారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా రాష్ట్రాల సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించిన కళాకారుల బృందాలను గవర్నర్ ఆర్ఎన్ రవి సముచితంగా సత్కరించారు. - న్యూస్‌టుడే, చెన్నై

డీఎంకే జిల్లా కార్యదర్శులతో పార్టీ అధ్యక్షుడైన ముఖ్యమంత్రి స్టాలిన్ శుక్రవారం రాత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశమయ్యారు. 'వెల్లుం తమిళ్ పెణ్‌గళ్' పేరిట ఇంటింటి ప్రచార ఏర్పాట్ల గురించి చర్చించారు. - న్యూస్‌టుడే, చెన్నై

అన్నామలైకి జాతీయస్థాయి పదవి?

సైదాపేట, న్యూస్‌టుడే: తమిళనాడు భాజపా మాజీ అధ్యక్షుడు అన్నామలైకి జాతీయస్థాయి పదవి ఇవ్వనున్నట్లు సమాచారం. భాజపా అధ్యక్ష పదవిని గతేడాది అన్నామలై నుంచి మార్చిన తర్వాత ఆయనకు కొత్త బాధ్యతలు అప్పగించలేదు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని జాతీయ ప్రధాన కార్యదర్శి పదవిలో కొత్తవారిని నియమించేందుకు భాజపా నిర్ణయించినట్లు సమాచారం. ఈ జాబితాలో అన్నామలై పేర్లు ఉన్నట్లు తెలిసింది. తమిళనాడులో పార్టీ బలోపేతానికి అన్నామలై చేసిన కృషికి గుర్తింపుగా ఈ పదవి ఇవ్వనున్నట్లు సమాచారం.

రోడ్డు ప్రమాదంలో కూలీ మృతి

పళ్లిపట్టు, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా పళ్లిపట్టు తాలూకా కోనసముద్రం గ్రామానికి చెందిన బాబు(46) కూలీ. ఈయన పొదటూరుపేట నుంచి ఆటోలో అత్తిమాంజేరిపేటకు శనివారం సాయంత్రం బయలుదేరాడు. దారిలో కన్నిఅమ్మ ఆలయం వద్ద ఎదురుగా వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొంది. దానిని తప్పించే క్రమంలో ఆటో బోల్తాపడింది. అందులో ఉన్న బాబు తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతి చెందాడు. ద్విచక్ర వాహనంపై వచ్చిన భాస్కర్(36) తీవ్రంగా గాయపడి తిరుత్తణి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఘటనపై పొదటూరుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వెళ్లియంగిరి పర్వతంపై అస్వస్థతకు గురై వృద్ధుడు...

కోయంబత్తూరు: వెళ్లియంగిరి పర్వతాన్ని ఎక్కుతున్న వృద్ధుడు ఊపిరాడక మృతిచెందినట్లు అటవీశాఖ తెలిపింది. కోయంబత్తూర్ జిల్లాలోని పశ్చిమ కనుమల్లో పూండి వెళ్లియంగిరి పర్వతంపై శివాలయం ఉంది. ఏటా నిర్ణీత సమయంలో పెద్ద సంఖ్యలో భక్తులు కాలినడకన అసాధారణ మార్గంలో పర్వతం ఎక్కి, ఆలయాన్ని సందర్శిస్తారు. ఈ ఏడాది భక్తులు ఆలయానికి చేరుకునేందుకు ఫిబ్రవరి 1 నుంచి మే చివరి వరకు అటవీశాఖ అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం ఐదో పర్వతాన్ని ఎక్కుతున్న ఓ వృద్ధుడికి అకస్మాత్తుగా శ్వాస సమస్య తలెత్తి మరణించాడు. సమాచారం మేరకు అటవీశాఖ, రెస్క్యూ బృందాలు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పర్వతారోహణకు వివిధ ఆంక్షలు విధించిన నేపథ్యంలో ఈ ఘటనపై అధికారులు సమగ్ర దర్యాప్తు జరుపుతున్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ట్రెక్కింగ్ చేసే ముందు వైద్యుల సలహా తీసుకోవాలని అధికారులు మళ్లీ హెచ్చరించారు.

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఖైదీ...

రెడ్‌హిల్స్: చెన్నై ఎన్నూరుకు చెందిన సెంథిల్(47)ను 2014లో హత్య కేసులో పోలీసులు అరెస్టు చేసి పుళల్ కేంద్ర కారాగారంలో ఉంచారు. గత జనవరిలో స్నానపు గదిలో జారి కిందపడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. జైలు సిబ్బంది చెన్నై స్టాన్లీ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. పుళల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

డీఎంకే నేతపై హత్యాయత్నం

☛ కత్తితో గొంతులో పొడిచిన దుండగుడు

వీరసామినాథన్‌కు శాలువా కప్పుతున్న నిందితుడు మణి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: డీఎంకే వేడచందూర్ యూనియన్ కార్యదర్శి వీరాసామినాథన్‌పై కత్తితో దాడి చేసిన ఘటన దిండుగల్‌లో కలకలం సృష్టించింది. దిండుగల్ జిల్లా వేడచందూర్ ప్రాంతానికి చెందిన వీరసామినాథన్ శనివారం మదురైలో జరిగిన ముఖ్యమంత్రి కార్యక్రమానికి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఆ సమయంలో అక్కడకు వచ్చిన ఎరియేడు ప్రాంతానికి చెందిన మణి అనే వ్యక్తి వీరసామినాథన్‌కు శాలువా కప్పాడు. ఉన్నట్టుండి శాలువాలో దాచి తెచ్చిన కత్తితో వీరసామినాథన్‌ను గొంతులో పొడిచాడు. అడ్డుకోబోయిన ఆయన అనుచరుడు నాచ్చిముత్తుకు కూడా గాయాలయ్యాయి. దీంతో ఇద్దరిని అక్కడున్నవారు వేడచందూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. నిందితుడు మణిని పోలీసులు అరెస్ట్ చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హత్య కేసులో ముగ్గురికి జీవిత ఖైదు

అన్నానగర్, న్యూస్‌టుడే: చూలైమేడు ప్రాంతంలో 2013 జూన్ 1న జరిగిన కోటీశ్వరన్(42) హత్య కేసులో నిందితులకు చెన్నై సెషన్స్ కోర్టు శుక్రవారం జీవిత ఖైదు విధించింది. నిందితులు అమైందకరైకు చెందిన సిలంబరసన్, చూలైమేడుకు చెందిన రెహ్మాన్ అలియాస్ షేక్ ఇబ్రహిం, రాజ్ అలియాస్ రాజ్‌కుమార్‌లను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచి కస్టడీకు పంపారు. శుక్రవారం విచారణ అనంతరం న్యాయస్థానం ముగ్గురిని దోషులుగా నిర్ధారించి జీవిత ఖైదుతో పాటు తలా రూ.25 వేల జరిమానా విధించింది. జరిమానా చెల్లించకపోతే అదనంగా రెండేళ్ల కఠిన కారాగార శిక్ష విధించాలని తీర్పులో పేర్కొన్నారు.

మరో కేసులో తల్లి, కుమార్తెకు...

రెడ్‌హిల్స్: తిరువళ్లూర్ సమీపం నెమిలి గ్రామానికి చెందిన సభాపతి, ఆయన కోడలు గాయత్రి మధ్య తరచూ గొడవలు జరిగేవి. 2019లో గొడవ జరగడంతో ఆవేశంతో గాయత్రి తన తల్లి కలైవాణితో కలిసి మామ శరీరంపై కిరోసిన్ పోసి నిప్పంటించి హత్య చేసింది. కనకమ్మసత్రం పోలీసులు గాయత్రి, ఆమె తల్లిని అరెస్టు చేసి తిరువళ్లూర్ కోర్టులో కేసు దాఖలు చేశారు. కేసు విచారణ శుక్రవారం సాయంత్రం ముగిసింది. నేరం రుజువు కావడంతో గాయత్రి, కలైవాణికి జీవిత ఖైదుతో పాటు తలా రూ.5 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తస్నీం తీర్పునిచ్చారు. జరిమానా చెల్లించకుంటే అదనంగా ఏడాది పాటు జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించారు.

నెల్లై మేయర్ కారును ఢీకొన్న బస్సు

టీనగర్, న్యూస్‌టుడే: తిరునెల్వేలిలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తిరునెల్వేలి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ రామకృష్ణన్ ప్రయాణిస్తున్న కారు ధ్వంసమైంది. ఆయన తన అధికారిక కారులో వెళ్తుండగా తిరునెల్వేలి జంక్షన్ సమీపంలో వెనుక వచ్చిన ఓ ప్రైవేటు బస్సు అదుపుతప్పి ఢీకొట్టింది. ప్రమాదంలో కారు వెనుక భాగం పాక్షికంగా ధ్వంసమైంది. అదృష్టవశాత్తు రామకృష్ణన్ సురక్షితంగా బయటపడ్డారు. ప్రమాదంపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

పోలీసుపై దాడి చేసిన సైనికుడి అరెస్టు

చిదంబరం

వేలూర్, న్యూస్‌టుడే: తిరుపత్తూరు జిల్లాలో మద్యం మత్తులో పోలీసుపై దాడి చేసిన ఓ సైనికుడిని శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. చిన్నమూకనూర్ ప్రాంతానికి చెందిన చిదంబరం అనే యువకుడు సైనికుడు. ప్రస్తుతం దిల్లీలో విధులు నిర్వహిస్తున్నాడు. ఇతను గత జనవరి 10న సెలవుపై సొంతూరు వచ్చాడు. ఈనెల 21న సెలవులు పూర్తయి తిరిగి వెళ్లాల్సి ఉంది. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి నాట్రాంపల్లి సమీపం బందరాపల్లిలో ఉన్న టాస్మాక్ మద్యం దుకాణంలో చిదంబరం పూటుగా మద్యం తాగి ప్రజలను ఇబ్బందిపెట్టాడు. గ్రామస్థుల ఫిర్యాదుతో పోలీసులు అక్కడకు చేరుకుని చిదంబరాన్ని మందలించారు. దీంతో ఆక్రోశించిన అతను కానిస్టేబుల్‌తో వాగ్వాదానికి దిగి కిందకు తోశాడు. దీంతో పోలీసులు చిదంబరాన్ని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచి రిమాండుకు తరలించారు.

పొగాకు ఉత్పత్తులు తరలిస్తున్న నలుగురు...

గిండి: చెన్నై ఎలిఫెంట్‌గేట్ పోలీసులకు అందిన సమాచారం మేరకు వాల్‌టాక్స్ రోడ్డులో వాహనాల తనిఖీ చేపట్టారు. అటుగా వచ్చిన ఓ కారును ఆపారు. అందులోని వారిని విచారించగా పొంతనలేని సమాధానాలు చెప్పారు. దీంతో కారులో సోదా చేసి 309 కిలోల పొగాకు ఉత్పత్తులు గుర్తించారు. చెన్నైకు చెందిన రాజేష్‌కుమార్, రాజస్థాన్‌కు చెందిన సుక్‌దాన్, శ్రీకిషాన్ దేవాసి, ప్రైవేటు పార్సిల్ సర్వీసులో పనిచేసే శక్తివేల్‌ను అరెస్టు చేశారు. పొగాకు ఉత్పత్తులు, 4 సెల్‌ఫోన్లు, కారు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేశారు. వారిని శుక్రవారం కోర్టులో హాజరుపరచి రిమాండుకు తరలించినట్లు పోలీసులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

కార్పొరేషన్ భవనాలను ప్రారంభించిన మంత్రి

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై మహానగర పాలకసంస్థ తరఫున 169వ డివిజన్‌లోని అప్పావు నగర్, శాస్త్రినగర్ మెయిన్ రోడ్డులో రూ.33.50 లక్షల వ్యయంతో ఆధునిక జిమ్ ఏర్పాటు చేశారు. దానిని మంత్రి మా.సుబ్రమణియన్ శనివారం ప్రారంభించి సరదాగా వ్యాయామం చేశారు. ఇదే భవనం కింది అంతస్తులో పునరుద్ధరించిన బాలల కేంద్రాన్నీ ప్రారంభించారు. 133వ డివిజన్‌లోని పాండిబజారు, రాధాకృష్ణన్ వీధిలో నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ నిధి, దక్షిణ చెన్నై ఎంపీ నియోజకవర్గం అభివృద్ధి నిధి కింద రూ.2.40 కోట్ల వ్యయంతో నిర్మించిన అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనాన్నీ ప్రారంభించారు. వెంట డిప్యూటీ మేయర్ మహేశ్‌కుమార్, జోన్ అధికారి సెంథిల్ కుమరన్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు మురళి, ఎంపీ తమిళచ్చి తంగపాండియన్, ఎమ్మెల్యే కరుణానిధి, కార్పొరేషన్ కౌన్సిలరు ఏళుమలై తదితరులు ఉన్నారు.

ఒకే ప్రభుత్వంలో రెండు వేతన ఒప్పంద చర్చలు

☛ ఇది డీఎంకే ఘనత: మంత్రి ఎస్ఎస్.శివశంకర్

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: ఒకే ప్రభుత్వ హయాంలో రవాణాశాఖలో రెండు వేతన ఒప్పంద చర్చలు ముగించిన చరిత్ర స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకేకు మాత్రమే ఉందని మంత్రి శివశంకర్ తెలిపారు. విధి నిర్వహణలో మృతి చెందిన 127 మంది వారసులకు శనివారం అరియలూరులో నియామక ఉత్తర్వులు అందించారు. మంత్రి మాట్లాడుతూ అన్నాడీఎంకే హయాంలో ఈ తరహా ఉద్యోగాలు ఇవ్వలేదని ఆరోపించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

పదో తరగతి విద్యార్థులారా!

మీ సందేహాలు నివృత్తి చేసుకోండి..

- ఈనాడు- జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఫోన్ ఇన్
- నేడు ఉదయం 10 నుంచి 12 గంటల మధ్య

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలు మార్చి 16 నుంచి ప్రారంభం కానున్నాయి. పరీక్షల సమయంలో ఎలా ఉండాలి? ఏయే పాఠ్యాంశాలపై పట్టు సాధించాలి? ప్రణాళికలు ఎలా సిద్ధం చేసుకోవాలి.. ఇలాంటి అనుమానాలు, సబ్జెక్టులపై సందేహాలు నివృత్తి చేసుకోవడానికి 'ఈనాడు- జిల్లా విద్యాశాఖ' సంయుక్త ఆధ్వర్యంలో నేడు (ఆదివారం) ఫోన్ ఇన్ కార్యక్రమం జరగనుంది. ఉదయం 10 నుంచి 12 గంటల మధ్య ఈ కింద ఇచ్చిన ఫోన్ నంబర్లలో ఆయా సబ్జెక్టుల్లో నిపుణులైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటారు. మీ సందేహాలను ఫోన్ ద్వారా తెలియజేస్తే సమాధానాలు ఇస్తారు. ఎలాంటి ఆహారం తీసుకోవాలి.. ఒత్తిడిని ఎలా జయించాలో చెప్పడానికి మానసిక, న్యూట్రిషియన్ సైతం అందుబాటులో ఉంటారు.

ఉపాధ్యాయుడు	సబ్జెక్టు	నంబరు
యువశ్రీ మురళి	తెలుగు	9491312522
సి.కుమార్	హిందీ	9848212028
భాగ్యశేఖర్	ఆంగ్లం	9440002972
మురళీ	గణితం	8309831342
రుద్రయ్య	భౌతిక, రసాయన	9440319812
నీలకంఠం	జీవశాస్త్రం	8886026275
కె.సురేష్	సాంఘికశాస్త్రం	94417 75926

హేమలత, న్యూట్రీషియన్, మానసిక నిపుణురాలు: 94900 28939

ఇతర సమస్యలపై డీఈవో కుమార్, పరీక్షల నిర్వహణ ప్రత్యేకాధికారిణి సుధ 96528 86699 సమాధానాలు ఇస్తారు.

కన్నీరు కాదు.. కన్నెర్ర చేద్దాం

- పసిమనసుల్లో మృగాళ్ల భయం తొలగిద్దాం
- బాలల రక్షణకు మూడు అడుగుల వ్యూహం

ఈనాడు డిజిటల్ – తిరుపతి: అమ్మ కౌగిలిలో ఒదిగిపోయే వయసు.. నాన్న వేలు పట్టుకుని నడకలు నేర్చే ప్రాయం. కానీ, దుర్మార్గం ముసుగు వేసుకున్న మృగాళ్లు ఆ పసిమొగ్గలను చిదిమేస్తున్నారు. అన్నమయ్య జిల్లాలో వెలుగు చూసిన కలవర్దన్ ఉదంతం సమాజాన్ని ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. ఒక చిన్నారిపై పైశాచికంగా దాడి చేసి, ఒక మృగాడు చెరువులో శవమై తేలాడు.. పాపం పండింది. కానీ, బాలల గుండెల్లో గూడుకట్టుకున్న భయం, బాధిత కుటుంబాలు దిగమింగుతున్న అవమానం ఏ నీటిలో కడిగితే పోతుంది?

స్పర్శ వెనుక మర్మం.. రక్షణ మంత్రం..!

స్పర్శకు రెండు అర్థాలుంటాయి. ఒకటి ప్రేమనిస్తే.. రెండోది ప్రాణాన్ని తోడేస్తుంది.

గుడ్ టచ్..

- ఇది పిల్లల్లో భద్రతా భావాన్ని, ఆనందాన్ని నింపుతుంది.
- అమ్మ కౌగిలి, నాన్న ముద్దు, బంధువులు లేదా ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తూ వీపు తట్టడం లేదా చేతులు పట్టుకోవడం.
- ఈ స్పర్శ వల్ల పిల్లలు భయపడరు, సంకోచించరు. ముఖంలో చిరునవ్వు కనిపిస్తుంది.

బ్యాడ్ టచ్.. ఇది ప్రమాద హెచ్చరిక!

- ఎవరైనా పిల్లల అనుమతి లేకుండా, వారిని అసౌకర్యానికి గురిచేస్తూ తాకడం 'బ్యాడ్ టచ్'.
- రహస్య భాగాలు. లోదుస్తులు ధరించే ప్రాంతాల్లో ఎవరైనా తాకడం నేరం.

- వద్దంటున్నా బలవంతంగా తాకడం, ఎవరికీ చెప్పవద్దని బెదిరించడం లేదా చాక్లెట్లు ఇస్తామని ఆశ చూపడం.
- ఈ స్పర్శ వల్ల పిల్లలు బిగుసుకుపోతారు, భయపడతారు, లేదా వింతగా ప్రవర్తిస్తారు.

రక్షణకు 'మూడడుగుల' వ్యూహం!

పిల్లలకు స్కూల్ బ్యాగులో పుస్తకాలతో పాటు ఈ ఆయుధాలను కూడా ఇచ్చి పంపండి.

వద్దు: ఎవరైనా తప్పుగా తాకితే గట్టిగా 'వద్దు' అని అరవడం నేర్పండి. ఆ గొంతులో వణుకు కాదు.. వజ్రాయుధం ఉండాలి.

వెళ్లు: వెంటనే ఆ చోటు వదిలి జనం ఉన్న చోటుకు పరుగెత్తాలి.

చెప్పు: జరిగింది జరిగినట్టు తల్లిదండ్రులకు చెప్పాలి.

ఒక్క ఫోన్ కాల్ ఒక పసి మొగ్గను రాలిపోకుండా కాపాడుతుంది.

- చైల్డ్ లైన్: 1098
- మహిళా హెల్ప్ లైన్: 181

మన బాధ్యత.. వారి భద్రత!

ప్రభుత్వ 'కిశోరి వికాసం' వంటి కార్యక్రమాలు కేవలం దస్త్రాలకే పరిమితం కాకూడదు. పాఠశాల గోడలపై పోస్టర్లు మాత్రమే కాదు.. ప్రతి టీచర్, ప్రతి తల్లిదండ్రులు ఒక రక్షణ కవచంలా మారాలి. మనసుపై మాయని మచ్చ పడకముందే.. సమాజం తన కళ్లను తెరవాలి.

వెనక్కి లాగుతున్న ముందస్తు చెల్లింపు

పీఎం సూర్యఘర్ పథకానికి నామమాత్రపు స్పందన

ఈనాడు– చిత్తూరు, తిరుపతి: 'ప్రతి ఒక్కరూ సౌర విద్యుత్తు ఫలకాలు అమర్చుకోవడానికి ముందుకు రావాలి. ఇల్లే విద్యుత్తు తయారీ కేంద్రం కావాలి. దాన్ని విక్రయించి వినియోగదారులు డబ్బులు ఆర్జించాలి' పీఎం సూర్యఘర్ పథకంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తరచూ చెబుతోన్న వ్యాఖ్యలు. సొంత నియోజకవర్గం కుప్పంతో పాటు జిల్లాల పర్యటనకు వచ్చినప్పుడల్లా ఆయన ఈ పథకంపై అధికార యంత్రాంగానికి దిశానిర్దేశం చేస్తున్నారు. సీఎం ఆలోచనలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో అడుగులు పడటంలేదు. ఎస్పీడీసీఎల్ అధికారులు సౌర విద్యుత్తుపై అవగాహన కల్పిస్తుండటంతో భారీగా దరఖాస్తులు వస్తున్నా సౌర ఫలకాలు బిగించుకునే వారి సంఖ్య తక్కువగానే ఉంది.

నారావారిపల్లెలో ఇళ్లపై బిగించిన సౌర యూనిట్లు

అదనపు రాయితీలు

ఇంటిపై కప్పుపై సౌర ఫలకాలు అమర్చుకుంటే కిలో వాట్‌కు రూ.30 వేలు, రెండు కిలోవాట్లకు రూ.60వేలు, మూడు కిలోవాట్లకు రూ.78వేలు కేంద్ర ప్రభుత్వం నుంచి రాయితీ వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం అదనంగా బీసీలకు రూ.20 వేలు, ఎస్సీ, ఎస్టీ కుటుంబాల్లో నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగం ఉన్నవారికి 2 కిలోవాట్ల వరకు ఉచితంగా సౌర యూనిట్లు ఏర్పాటు చేస్తుంది. ఇందుకోసం వినియోగదారులు ముందుగా జాతీయ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. నిర్ణీత ఫీజు చెల్లించి సంబంధిత డిస్కంకు దరఖాస్తు సమర్పించాలి. అనంతరం ఎంప్యానల్ చేసుకున్న సంస్థల నుంచి ఎంచుకున్న కిలోవాట్ల సామర్థ్యానికి అనుగుణంగా డబ్బులు చెల్లించాలి. ప్రాజెక్టు ఏర్పాటయ్యాక పోర్టల్‌లో ఫొటోలు అప్‌లోడ్ చేస్తే డిస్కం అధికారులు పరిశీలించి స్మార్ట్‌మీటర్ బిగిస్తారు. ఇది పూర్తయిన 15 రోజుల్లో కేంద్రం నుంచి వినియోగదారుల బ్యాంకు ఖాతాల్లో రాయితీ సొమ్ము జమ అవుతుంది.

అపోహలూ ఎక్కువే

మరోవైపు ప్రస్తుతం యూనిట్లు బిగించుకున్న వారు సమస్యలు ఎదురైతే త్వరగా పరిష్కారం లభించడంలేదని వాపోతున్నారు. ఈక్రమంలోనే తాజాగా ఎస్పీడీసీఎల్ 1912 టోల్‌ఫ్రీ నంబరును ప్రకటించింది.

జిల్లా	రిజిస్ట్రేషన్లు	బిగించినవి	కిలోవాట్లలో
తిరుపతి	46,778	3,508	11,106
చిత్తూరు	36,092	1,208	4,103
కుప్పం (రెస్కో)	26,041	98	190

ముందస్తు చెల్లింపులతో వెనుకడుగు

- తిరుపతి జిల్లాలో 46,778 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా కేవలం 7.49 శాతం అంటే 3,508 మంది మాత్రమే యూనిట్లు బిగించుకున్నారు. ఒక్క నారావారిపల్లె క్లస్టర్ పరిధిలో 1,600 మంది ముందుకొచ్చారు.
- చిత్తూరు జిల్లాలో కుప్పం రెస్కోను మినహాయిస్తే ఇది మరింత తీసికట్టుగా ఉంది. 36,092 మంది రిజిస్ట్రేషన్‌కు ముందుకు రాగా 1,208 ఇళ్లపై మాత్రమే సౌర ఫలకాలు అమర్చుకున్నారు. కుప్పం రెస్కో పరిధిలో 98 గృహాలపై మాత్రమే బిగించుకున్నారు. అదీ సీఎం చంద్రబాబు పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన కుప్పం మండలం నడిమూరులో.
- ముందస్తు చెల్లింపుల కారణంగా చాలామంది ఆసక్తి చూపడం లేదని అధికారులు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అదనపు రాయితీ ఇస్తున్నా.. దీనిపై అవగాహన కొరవడింది.

దిల్లీ పరిస్థితి మనకు రానివ్వొద్దు: కలెక్టర్

పాత రాతపుస్తకాలు, పేపర్లు తీసుకొచ్చిన విద్యార్థులకు కొత్త రాతపుస్తకాలు ఇస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: పర్యావరణ కాలుష్యం కారణంగా దిల్లీ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, అలాంటి పరిస్థితి మనకు రానివ్వొద్దని కలెక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. తిరుపతి గ్రామీణ మండలం పెరుమాళ్లపల్లిలో శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా జీరో లిట్టర్ గవర్నెన్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా మూడో శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ నెల ప్రత్యేక థీమ్‌గా జీరో లిట్టర్ గవర్నెన్స్ అమలవుతోందన్నారు. చెత్త బయట వేయకుండా, ఇంటి వద్దే తడి చెత్త, పొడి చెత్త వేరుచేసి శాస్త్రీయంగా నిర్వహించడమే దీని ఉద్దేశమని తెలిపారు. స్వచ్ఛ రథం ద్వారా చెత్త సేకరణ విధానాన్ని ప్రదర్శించారు. ఇద్దరు విద్యార్థులు సుమారు 11 కిలోల పాత నోట్‌బుక్స్, పేపర్లు అందించి వాటి విలువగా వచ్చిన డబ్బుతో కొత్త నోట్ పుస్తకాలు, స్టేషనరీని కలెక్టర్ ద్వారా అందుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాధవరెడ్డి, సర్పంచి జోగిమోహన్, ఆర్డీవో రామమోహన్, డీపీవో సుశీలాదేవి, డీఆర్డీఏ పీడీ శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే): నేరుగా వచ్చే భక్తులకు 12 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. శుక్రవారం శ్రీవారిని 68,156 మంది భక్తులు దర్శించుకోగా రూ.3.46 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

FREE EDUCATION @ GERMANY
Get Admission to Top Public Universities
STUDY MASTER'S PROGRAMS | FREE COUNSELING | SEPTEMBER 2026 IN TAKE OPEN
EXPLORE NEW HORIZONS
FRANCE CYPRUS ITALY SWEDEN FINLAND HUNGARY IRELAND
TIRUPATI
Contact Us 9666 27 8888 950 590 2476
GLOBAL DEGREES EDUCATION & MORE

WANTED
We are looking for Sales Officers & Field Assistants for Anantapur, Chittoor, Nellore & Kadapa Districts to promote and sell fertilizers.
LOCATIONS
Anantapur District : Hindupur, Kadiri
Chittoor District : Tirupati, Madanapalle, Nayudupeta
Kadapa District : Kadapa (District Headquarters), Proddatur
Nellore District : Guduru, Kavali
Eligibility: Sales Officers: Minimum 3 years of experience in Fertilizer Sales; Field Assistants: Minimum 1 year of experience in Fertilizer Sales
FARMOVA CHEMICALS & FERTILIZERS PVT LTD
Plot No.45, Anusha Avenue, Road Number. 71, Jubilee Hills, Navanirman Nagar Colony, Hyderabad, 500033. TG.
E-mail: hr@farmova.com

JCR'S EDUVALLEY SCHOOL
(A Proposed CBSE School)
Bhakarapeta, Tirupati, A.P
WE ARE HIRING
CURRENT OPENINGS
Lead Teachers (Grades I - VI)
Co - Educators (Grades I - V)
Subject Specialist Teachers (Grades VI - IX)
Hostel Wardens (Male & Female)
Front Office Executive / Counsellor
WHY JOIN US ?
Calm, Green & Focused Learning Environment.
Strong academic vision with freedom to teach.
Supportive leadership & collaborative culture.
Growing institution with long - term opportunity.
Scan for Complete Role Details
SCAN HERE
WE INVEST IN TEACHERS WHO INVEST IN CHILDREN

పార్వతమ్మ అలక.. పరమేష్ఠి బుజ్జగింపు

రెండు పల్లకీల్లో ఊరేగుతున్న ఉత్సవమూర్తులు

సందడిగా సాగిన ప్రణయ కలహ మహోత్సవం

దర్పణంలో అమ్మవారి దివ్యస్వరూపం

జగత్తుకు ఆదిశక్తిగా పూజలందుకునే జ్ఞానాంబిక కోపగింపు.. వెనుక గంగాదేవితో కలసి సోమస్కందమూర్తి బుజ్జగింపుతో ప్రణయ కలహ పల్లకీ ఉత్సవం ఆద్యంతం రమణీయంగా సాగింది. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఈ విశేషోత్సవం నిర్వహించారు. వివాహ సమయంలో గంగాదేవి ప్రస్తావన రాకపోవడంపై ఆగ్రహానికి గురైన ఆదిశక్తి ముందు పల్లకీలో కోపంగా వెళ్లడం, ఆమెను బుజ్జగిస్తూ స్వామివారు వెంబడిస్తూ పురవీధుల్లో భక్తులకు దర్శనం ఇచ్చారు. అలిగిన ఆదిశక్తిని నేరుగా చూడటం కంటే ఆమె ఎదురుగా ఉంచిన దర్పణం గుండా భక్తులు ఆమెను దర్శించుకుని పరవశించిపోయారు. – న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

రైతు సమూహాలకు ధాన్యం కొనుగోలు బాధ్యతలు

తిరుపతి (రెవెన్యూ), న్యూస్‌టుడే: మండల స్థాయి సొసైటీ బ్యాంకు ఉద్యోగులు సమ్మెలో ఉన్నందున వరి కొనుగోలు బాధ్యతలను స్థానిక రైతు సమూహాలకు అప్పగించినట్లు జిల్లా పౌరసరఫరాల మేనేజర్ బాలకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. రైతు సేవా కేంద్రాలు (ఆర్ఎస్‌కే), మండల వ్యవసాయ కార్యాలయాల్లో వారు అందుబాటులో ఉంటారన్నారు. శనివారం వరకు జిల్లాలో 21811.400 టన్నుల ధాన్యం సేకరించగా 24 గంటల్లో 1,310 మంది రైతుల ఖాతాల్లో రూ.45.48 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు.

23న డీఆర్‌డీఏ ఉద్యోగ మేళా

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సీడాప్ ఆధ్వర్యంలో స్థానిక డీఆర్‌డీఏ కార్యాలయంలోని టీటీడీసీ ప్రాంగణంలో సోమవారం కోటక్ మహీంద్ర మైక్రో ఫైనాన్స్ సంస్థలో 'ట్రైనింగ్ సెంటర్ ఆఫీసర్' భర్తీకి ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు డీఆర్‌డీఏ పీడీ శోభన్‌బాబు శనివారం ప్రకటనలో తెలిపారు. చిత్తూరు, తిరుపతి జిల్లాల పరిధిలోని వివిధ మండలాల్లో 49 వరకు ఖాళీలు భర్తీ చేస్తారని, పది నుంచి పీజీ వరకు చదివి వయసు 21-25 సంవత్సరాల వారు అర్హులన్నారు. సమాచారం కోసం 87124 95517లో సంప్రదించాలని తెలిపారు.

అమెరికాలోని నాసా అంతరిక్ష కేంద్రంలో శాస్త్రవేత్తగా పని చేస్తున్న భరతనాట్యం కళాకారిణి డా.కావ్య కె.మణ్యపు నృత్య ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. ప్రముఖ వాగ్గేయకారులు రచించిన పలు కీర్తనలకు 'శ్రీనివాస శరణం' పేరుతో శనివారం సాయంత్రం స్థానిక నాదనీరాజనం వేదికపై నృత్యం చేసి అలరించారు. బృంద సభ్యులు డా.క్రిష్టి బుదోరీ, సింధూజ రామచంద్రన్ పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, తిరుమల

వరసిద్ధుడి దర్శనానికి నాలుగు గంటలు

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయకస్వామి దర్శనానికి భక్తులు శనివారం పోటెత్తారు. ఉదయం నుంచి భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. దర్శనానికి సుమారు నాలుగు గంటల సమయం పట్టింది. భక్తులకు కావాల్సిన వసతులను ఆలయ అధికారులు పర్యవేక్షించారు.

నాడు గుడిపల్లం.. నేడు గుడిమల్లం

మీకు తెలుసా?

దేశంలోని మొట్టమొదటి శివాలయంగా గుర్తింపు పొందిన శ్రీపరశురామేశ్వరస్వామి ఆలయంలో ఐదు అడుగుల ఏకశిల్పంపై బ్రహ్మ, విష్ణువు, మహేశ్వరులు కొలువుదీరిన అంతరాలయం పల్లంగా ఉంటుంది. దీంతో ఈ ప్రాంతాన్ని పూర్వీకులు గుడిపల్లంగా పిలిచేవారు. కాలక్రమేణా గుడిమల్లంగా మారింది. ఏర్పేడు మండలంలోని ఈ గ్రామానికి పక్కనే ప్రవహిస్తున్న స్వర్ణముఖినది నీరు 60 ఏళ్లకో పర్యాయం స్వామివారి పాదాలు తాకుతాయని చరిత్రకారులు చెబుతుంటారు. ఏటా ఉత్తరాయణం నుంచి దక్షిణాయంలోకి సూర్యభగవానుడు మారే సమయంలో కిరణాలు స్వామివారి పాదాలు తాకుతాయి. ముఖద్వారం నుంచి ఆలయ శిఖరపైభాగం కనువిందు చేస్తుండటం విశేషం. – న్యూస్‌టుడే, ఏర్పేడు

ఏకశిలపై కొలువుదీరిన బ్రహ్మ, విష్ణువు, మహేశ్వరులు

104FM Tirupati
104 Mee FM
ఈఎఫ్‌ఎం కార్యక్రమాలు
ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశి వాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - రా॥ 7
# హ్యాష్‌టాగ్	రా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

చిత్తూరు.. 20 తిరుపతి.. 16

- రాష్ట్రంలో జిల్లాల స్థానాలివి
- విద్యుత్తు సేవలపై ప్రజాభిప్రాయ సేకరణ

చిత్తూరు (మిట్టూరు), న్యూస్‌టుడే: వినియోగదారులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్తు సరఫరా లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంస్కరణలకు నాంది పలికింది. ప్రస్తుతం అందుతున్న సేవలపై ప్రజల సంతృప్తి స్థాయిని తెలుసుకునేందుకు ఇటీవల అభిప్రాయాలు సేకరించింది. మీకు నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా జరుగుతోందా..? నాణ్యమైన విద్యుత్తు ఇస్తున్నారా..? సిబ్బంది అందుబాటులో ఉన్నారా..? తదితర ప్రశ్నలకు సమాధానాలు రాబట్టారు. 77శాతం మంది సేవలపై సంతృప్తి వ్యక్తం చేయగా..23 శాతం అసంతృప్తి తెలియజేశారు. దీంతో రాష్ట్రంలో చిత్తూరు జిల్లా 20వ స్థానంలో ఉండగా..తిరుపతి జిల్లా 16వ స్థానం, అన్నమయ్య జిల్లా 23వ స్థానంలో ఉందని అధికారులు పేర్కొన్నారు.

కొన్ని ప్రాంతాల్లో ఇలా..

విద్యుత్తు సేవలపై చిత్తూరు రూరల్ ఆవలకొండ సెక్షన్‌లో 397 మందితో మాట్లాడగా 27.34 శాతం, పలమనేరు రూరల్‌లో 594 మందిని సంప్రదించగా 29.15 శాతం, బంగారుపాళ్యంలో 790 మందితో మాట్లాడగా 30.38 శాతం, పెద్దపంజాణిలో 615 మందిని సంప్రదించగా 28.33 శాతం మంది సక్రమంగా లేదని స్పష్టం చేశారు.

- పలమనేరు రూరల్‌లో 31.16 శాతం, బైరెడ్డిపల్లె 32.14 శాతం, బంగారుపాళ్యం 31.32 శాతం మంది నాణ్యమైన విద్యుత్తు అందడం లేదని చెప్పారు.

సిబ్బంది అందుబాటులో లేరని

కార్వేటినగరం 30.65 శాతం, బైరెడ్డిపల్లె 31.94 శాతం, గంగాధరనెల్లూరు 29.41 శాతం, పుంగనూరు అర్బన్ 30.77 శాతం, నగరి ఆపరేషన్ 30.34 శాతం, పాలసముద్రం 37.78 శాతం, గంగవరం 34.45 శాతం, వి.కోట 30.48 శాతం, సదుం 33.77 శాతం, పలమనేరు రూరల్ 32.56 శాతం, బైరెడ్డిపల్లె 31.94 శాతం మంది విద్యుత్తు సిబ్బంది అందుబాటులో లేరని చెప్పారు.

HDFC BANK
We understand your world
HDFC బ్యాంక్ లిమిటెడ్

ఇ- వేలం అమ్మకం ప్రకటన

స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం బహిరంగ ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) 9(1)లోని నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌గా ఉన్న HDFC బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖా పెట్టబడిన, HDFC బ్యాంక్ లిమిటెడ్ అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనత చేపట్టబడిన దిగువనీయబడిన స్థిరాస్తులు, HDFC బ్యాంక్ లిమిటెడ్‌కు 16.02.2026 నాటికి ఉన్న బకాయి మొత్తం రూ.77,17,781.71 మరియు వడ్డీ & వ్యయాలు రాబట్టుకొనుటకు "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే స్థితి" మరియు "తిరిగి ఆశ్రయింపవీలులేని ప్రాతిపదికన"న ఇ-బహిరంగ వేలం ద్వారా విక్రయింపబడతాయి.

ఆస్తి వివరాలు, రిజర్వు ధర మరియు ధరావతు వివరాలు దిగువ తెలుపబడినవి:-
రుణగ్రహీత, గ్యారంటర్లు మరియు తనఖా రుణగ్రస్తుల పేరు: 1. శ్రీ వంజవాక కోటయ్య తండ్రి వంజవాక మస్తయ్య, 2. శ్రీ వంజవాక మస్తయ్య తండ్రి వంజవాక లింగయ్య, 3. శ్రీమతి మామిడి లక్ష్మమ్మ (అలియాస్) వంజవాక జయలక్ష్మి భర్త వంజవాక కోటయ్య, 4. శ్రీ మామిడి పెంచలయ్య తండ్రి మామిడి పెంచలయ్య.
స్థిరాస్తి వివరం: ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా - కోట సబ్-రిజిస్ట్రేషన్ - కోట మండలం - కోట గ్రామ పంచాయతీ - కోట బిట్-I - కోట గ్రామం - సర్వే నెం.1346లో ఎక.2.36 సెంట్లు - రవి నగర్ - ప్లాట్ నెం.55 - వంజవాక జయలక్ష్మి పేరున గల 33.33 అంకణాలు లేదా 266.6 చ.గజాలు లేదా 223 చ.మీటర్ల విస్తీర్ణపు స్థలం. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.72, దక్షిణం: ప్లాట్ నెం.54, పడమర: రోడ్, ఉత్తరం: ప్లాట్ నెం.56.

రిజర్వు ధర	ధరావతు	బిడ్ పెంపుదల మొత్తం
రూ.29,99,250-	రూ.2,99,925/-	రూ.50,000/-

ఇ-వేలం అమ్మకం తేది మరియు సమయం: 24.03.2026 ఉ.11.00 గం.నుండి మ.12.00 గం.వరకు (5 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్‌తో)
ఇఎండి మరియు డాక్యుమెంట్ల దాఖలుకు చివరి తేది: 23.03.2026 మ.3.00 గం.లోగా.

ఆస్తి తనిఖీ: అధీకృత అధికారి నుండి ముందస్తు అనుమతి తీసుకున్న తర్వాత
ఇఎండి చెల్లింపు: దిగువ ఖాతా: 50200006492171లో NEFT/RTGS ద్వారా, ఖాతా పేరు: ఆన్‌లైన్ ఆక్షన్ అకౌంట్-RPM లీగల్, లబ్ధిదారు పేరు: HDFC బ్యాంక్ లిమిటెడ్, IFSC కోడ్: HDFC0000240
కాగోరు బిడ్డర్లు ఇ-వేలం వివరాలు, సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ బిడ్డింగ్ కొరకు సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఆక్షన్ టైగర్), అహమ్మదాబాద్ వారిని సంప్రదించవచ్చును.(సంప్రదించాల్సిన నెం.లు 079-6813 6842 / 6813 6837, మొబైల్: +91-92655 62821/18, సంప్రదించాల్సిన వ్యక్తులు: శ్రీ రాంప్రసాద్ శర్మ, సంప్రదించు నెం. 80000 23297, ఇ-మెయిల్: ramprasad@auctiontiger.net & support@auctiontiger.net ఆస్తి సంబంధిత సందేహనివృత్తి కొరకు సంప్రదించండి: పి.వి నంద కిషోర్ రెడ్డి (అధీకృత అధికారి), మొబైల్ నెం.9701960646, ఇ-మెయిల్ ఐడి: pulimivenkata.nandakishorereddy@hdfc.bank.in, వెబ్ పోర్టల్ చిరునామా: https://hdfcbank.auctiontiger.net, వెబ్‌సైట్ https://hdfcbank.auctiontiger.net మరియు బిడ్ ఫారంలో వివరించిన నియమ నిబంధనలను ఇ-వేలం అమ్మకం విధిగా పాటిస్తుంది.
SARFAESI చట్టం, 2002 లోని రూలు 9(1)తో చదువబడు రూలు 8(6) క్రింద చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం ప్రకటన. రుణగ్రహీతలు/ గ్యారంటర్లు ఇ-వేలం తేదీకి ముందు నేటి వరకు వడ్డీ మరియు అనుబంధ ఖర్చుల తోపాటు పైన తెలిపిన మొత్తాన్ని చెల్లించవలెనని తెలియజేయడమైనది. లేనిచో ఆస్తి వేలం వేయబడును/ విక్రయించబడును మరియు మిగులు బకాయిలు (ఉన్నచో) వడ్డీ మరియు వ్యయాలతో రాబట్టుకోబడును.
ప్రదేశం: ప్రొద్దుటూరు, తేది: 21.02.2026 అధీకృత అధికారి HDFC బ్యాంకు లిమిటెడ్ తరఫున
నమోదిత కార్యాలయం: HDFC బ్యాంక్ హౌస్, సేనాపతి బాపత్ మార్గ్, లోయర్ పరేల్, ముంబాయి - 400013.

(c) eenadu

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, వెబ్‌సైట్: www.shriramfinance.in.
బ్రాంచ్ కార్యాలయము : టి.కె.స్ట్రీట్, తిరుపతి-2

లాంఛనంగా స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022 వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది:30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది.**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002(యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (SCUF) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్ మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించవలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు8 ప్రకారం సంక్రమించిన ...

డిమాండ్ నోటీసు తేదీ: 23.09.2025
స్వాధీనం తీసుకున్న తేది: 16.02.2026

ప్రదేశం: తిరుపతి
తేది: 16.02.2026
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: అగరుబత్తీల ఉత్పత్తి సామర్థ్యాన్ని డిమాండుకు తగ్గట్టు మరింత పెంచాలని తితిదే జేఈవో డాక్టర్ శరత్ పేర్కొన్నారు. ఎల్ఎస్‌నగర్ వద్ద ఉన్న ఎస్వీ గోశాలను ఆయన శని

అగరబత్తీల ఉత్పత్తి మరింత పెంచాలి

అగరుబత్తీలను పరిశీలిస్తున్న జేఈవో డాక్టర్ శరత్

వారం పరిశీలించారు. ముందుగా అగరుబత్తీల తయారీ కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. ప్రస్తుతం ఆరు రకాలు తయారు చేస్తుండగా అదనంగా సంపంగి, వెయ్యి వరహాలు, తులసి సుగంధాలతో మరో మూడు కొత్త రకాల ఉత్పత్తిని ప్రారంభిస్తామన్నారు. అనంతరం గోశాలలో పర్యటించారు. పశువులకు దాణా, తాగునీరు, వైద్య సదుపాయం, పరిశుభ్రత, ఎస్వీ గోశాల నుంచి పాలను తరలించే సమయాన్ని తెలియజేసేలా సూచిక బోర్డులు ఏర్పాటుచేయాలని సూచించారు.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
శ్రీ కోదండరామ స్వామి దేవాలయం, చంద్రగిరి
శ్రీకేటీ దేవాలయాల సముదాయం

Roc.No.TTD-90021(31)/2/2026-Sri KT-TTD తేది:26.01.2026 & 21.02.2026

చంద్రగిరిలో గల శ్రీ కోదండరామస్వామి దేవాలయంనకు మాలలుగా కట్టిన పుష్పాలు, డెకరేషన్ పుష్పాలు, తమలపాకులు మరియు అరటిపళ్ళు సరఫరా నిమిత్తం సీలువేసిన టెండర్లు ఆహ్వానించడమైనది. టెండరు షెడ్యూళ్ళ జారీ ప్రారంభ తేదీ: **21-02-2026** మరియు టెండరు సమర్పణకు ఆఖరు తేదీ: **23-02-2026, ఉ.11-30 గం॥లు.** ఇతరత్ర వివరాల కొరకు టెండరుదారు డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారి కార్యాలయం, శ్రీ దేవాలయాల సముదాయం, కపిలతీర్థం దేవాలయం, తిరుపతి. సంప్రదించవలసిన ఫోన్ నెం:9110348543.

TTD-40021/10/2025-PRO SEC (Adv.No.408), Dt: 21.02.2026. కార్యనిర్వహణాధికారి

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
పుంగనూరు శాఖ-40003, తూర్పు పేట, పుంగనూరు, అన్నమయ్య జిల్లా - 517247
అధీకృత అధికారి వివరములు : శ్రీమతి జి. భవాని, ఛీఫ్ మేనేజర్, మొబైల్ నెం.: 98853 87267

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత : మెస్సర్స్ శ్రీ రామచంద్ర & కంపెనీ, ప్రొప్రయిటర్: శ్రీ జి. క్రిష్ణయ్య, తండ్రి: లేటు వెంకట రమణప్ప, డోర్ నెం. 26-154-4, బ్లాక్ నెం.26, తాటిమాకులపాళెం రోడ్డు, పుంగనూరు, అన్నమయ్య జిల్లా.
హామీదారు: శ్రీమతి జి. శ్రీదేవి, భర్త: క్రిష్ణయ్య, డోర్ నెం. 26-154-4, బ్లాక్ నెం.26, తాటిమాకులపాళెం రోడ్డు, పుంగనూరు, అన్నమయ్య జిల్లా.
A/c. Nos. 64110369261 (Cash Credit) and 39488855736 (GECL)
డిమాండు నోటీసు తేది: తేది.28.02.2025, డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.28.02.2025 వాటికి రూ.1,04,23,297/- + తేది.28.02.2025 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు. (ఏమైనా జమలు ఉన్నచో మినహాయించుకుని)

స్థిరాస్తి వివరములు : చిత్తూరు జిల్లా, ప్రస్తుతం అన్నమయ్య జిల్లా, పుంగనూరు సబ్ జిల్లా, పుంగనూరు మండలం, కుమ్మరనాథం (గ్రామ పంచాయతీ, బట్టందొడ్డి సర్వే గ్రూపు, కొల్లవారిపల్లె గ్రామం దాఖలా, సర్వే నెం. 12-2, డ్రై ఎకరా 2.56 సెంట్లు, అందు నిర్మించిన ప్రధాన ఫ్యాక్టరీ భవనం1: తూర్పు నుండి పడమర 30 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం144.6 అ॥లు, ప్రధాన ఫ్యాక్టరీ భవనం 2: తూర్పు నుండి పడమర 18 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం144.6 అ॥లు, ప్రధాన ఫ్యాక్టరీ భవనం 3: తూర్పు నుండి పడమర 16 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం144.6 అ॥లు, స్టోర్ రూమ్ (ఏ.సి. షీట్): తూర్పు నుండి పడమర 14 అ॥లు మరియు ఉత్తరం నుండి దక్షిణం 21 అ॥లు, ... ఉత్తరం నుండి దక్షిణం 92 అ॥లు ... ఉత్తరం: పెంచుపల్లికి వెళ్లే రహదారి, ... 30-10-2012తో ఉన్న స్థిరాస్తి శ్రీ జి.క్రిష్ణయ్య, ...

బిడ్ పెంపుదల : రూ.25,000/-
ఇ-వేలం తేది: 09-03-2026 సమయం: ఉ॥ 11.00 గం॥ నుండి సా॥ 04.00 గం॥ల వరకు
... (ముందస్తు అనుమతితో ఆఫీసు పని వేళల్లో)

... www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices ... M/s.PSB Alliance & M/s. Baanknet ... https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com ... ప్రీ-బిడ్ EMD మొత్తం PSB Alliance బ్యాంక్ ... రిజల్యూషన్ ఏజెంట్, మొబైల్ నెం. : 99482 26336

తేది : 16-02-2026, ప్రదేశం: పుంగనూరు సం/-అధీకృత అధికారి, భారతీయ స్టేట్ బ్యాంక్

శస్త్రచికిత్సల్లో కచ్చితత్వం

బంగారు పతకంతో డాక్టర్ జగదీష్‌ను సత్కరిస్తున్న నిర్వాహకులు

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: కీళ్ల మార్పిడిలో సాంకేతిక విప్లవం, కంప్యూటర్ నావిగేషన్ ఆధారిత శస్త్రచికిత్సలు కచ్చితత్వాన్ని మరింత పెంచుతాయని బర్డ్ సంచాలకులు డాక్టర్ గుడారు జగదీష్ పేర్కొన్నారు. కర్నూలు వైద్య కళాశాలలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స నిపుణుల వార్షిక వేడుకల్లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయనకు డా.నరసింహారెడ్డి స్మారక బంగారు పురస్కారం అందజేశారు. బర్డ్‌లో పేద రోగులకు అందిస్తున్న డాక్టర్ జగదీష్ సేవలను నిర్వాహకులు కొనియాడారు.

ముక్కంటి ఆలయానికి అనుబంధంగా గుడిమల్లం

కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడితో పాటు అధికారులకు జ్ఞాపిక అందజేస్తున్న ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్, ఈవో బాపిరెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సతీమణి రిషితారెడ్డి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సూచన మేరకు ముక్కంటి ఆలయానికి అనుబంధంగా పురాతన గుడిమల్లం ఆలయాన్ని చేసేలా సన్నాహాలు చేస్తున్నామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. మాజీ ఎంపీ గల్లా జయదేవ్‌తో కలిసి శ్రీకాళహస్తీశ్వరుని శనివారం దర్శించుకున్న ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయనకు ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా కార్యదర్శి సమీర్‌సిన్హా, ఛైర్మన్ విపిన్‌కుమార్, ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సతీమణి రిషితారెడ్డి, ఈవో బాపిరెడ్డి తదితరులు దర్శన ఏర్పాట్లు చేసి.. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుగు ప్రయాణంలో ఊరందూరులోని బొజ్జల సుధీర్‌రెడ్డి స్వగృహంలో ఆతిథ్యాన్ని స్వీకరించారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

గౌడ/శెట్టి బలిజ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు గౌడ/శెట్టి బలిజ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', "గౌడ/శెట్టి బలిజ" కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. తిరుపతి, దేవేంద్ర థియేటర్ రోడ్డు, రైల్వే కాలనీలోని ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (22 ఫిబ్రవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

EENADU Classifieds

BUSINESS SERVICES — BUSINESS OFFER — EDUCATION — COACHING CENTRES — FINANCIAL SERVICES — REAL ESTATE — GENERAL — FLAT FOR SALE — GENERAL — HOUSE FOR SALE — GENERAL — LAND FOR SALE — GENERAL — PLOT FOR SALE — GENERAL — LEASE/ RENT — GENERAL — LEASE/RENT — TO LET — TOLET/ LEASE — APARTMENTS — JOBS — MARKETING/ SALES — DRIVERS — TOURS AND TRAVELS

Contact 98486 26412

HEALTH & CARE ఆరోగ్యమే మహాభాగ్యం

CARDIOLOGY — RHEUMATOLOGY — NEURO — AYURVEDIC — CHEST PHYSICIAN — DENTAL — GYNAECOLOGY — PAEDIATRIC — HAIR CARE — PSYCHIATRIST

80085 13290
6303553359

సింహాద్రి మన్నెంతో కార్యవర్గ సభ్యులు

ఐసీఏఐ తిరుపతి అధ్యక్షుడిగా సింహాద్రి

తిరుపతి (జీవకోన), న్యూస్‌టుడే: భారత చార్టెడ్ అకౌంటెంట్స్ సంస్థ (ఐసీఏఐ) తిరుపతి బ్రాంచి నూతన అధ్యక్షుడిగా సీఏ సింహాద్రి మున్నెం ఎన్నికయ్యారు. ఐసీఏఐ సదరన్ ఇండియా రీజినల్ కౌన్సిల్ పరిధిలోని తిరుపతి బ్రాంచ్‌కు శనివారం ఎన్నికలు జరిగాయి. ప్రధాన కార్యదర్శిగా నరేంద్ర మాడపాటి, వైస్ ఛైర్మన్‌గా బాలాజీ కామిశెట్టి, కోశాధికారులుగా ఎ.తిరుమలేశ్వరనాయుడు, మదన్ మోహన్‌రెడ్డి ఎన్నికయ్యారు. మాజీ ఛైర్మన్ మధుసూదన బాబు నూతన అధ్యక్షుడికి బాధ్యతలు అప్పగించారు. సభ్యుల నైపుణ్యాభివృద్ధి, బ్యాంక్ ఆడిట్, జీఎస్టీ డేటా అనలిటిక్స్ వంటి సమకాలీన అంశాలపై నిరంతర విద్యా కార్యక్రమాలు నిర్వహిస్తామని, విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ శిబిరాలు, సీఏ పరీక్షలకు మార్గదర్శక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు నూతన అధ్యక్షుడు పేర్కొన్నారు.

భక్తులకు రూ.2 లక్షలున్న బ్యాగు అప్పగింత



భక్తుడికి నగదు అందజేస్తున్న అలిపిరి సెక్టార్ ఏవీఎస్‌వో రమేష్‌కృష్ణ

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: అలిపిరి తనిఖీ కేంద్రంలో రూ.2 లక్షలు ఉన్న బ్యాగును భక్తులు మరిచిపోగా తితిదే విజిలెన్స్ అధికారులు గుర్తించి తిరిగి అప్పగించారు. శనివారం ఉదయం హైదరాబాద్‌కు చెందిన అశ్వినీకుమార్ అగర్వాల్ అనే భక్తుడు కుటుంబ సభ్యులతో కలిసి ఇక్కడికి వచ్చారు. లగేజీ స్కాన్ చేశాక డబ్బులున్న బ్యాగును మరిచిపోయినవారు తిరుమలకు చేరుకున్నారు. ఆలోగా విజిలెన్స్ సిబ్బంది రమణ బ్యాగును గుర్తించి ఏవీఎస్‌వో రమేష్‌కృష్ణకు అందజేశారు. అశ్వినీకుమార్ తిరిగి వచ్చి రూ.500 నోట్ల కట్టలు నాలుగు బ్యాగులో ఉన్నట్లు చెప్పడంతో వారు నిర్ధారించుకుని తిరిగి అప్పగించారు.

తిరుమలలో ఘరానా దొంగల అరెస్టు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలోని అతిథిగృహాలు, ఇతర రద్దీ ప్రదేశాల్లో చోరీలకు పాల్పడే ఇద్దరు ఘరానా దొంగలను తిరుమల టూటౌన్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. సీఐ శ్రీరాముడు తెలిపిన వివరాలమేరకు. . తమిళనాడులోని తిరుత్తణికి చెందిన ఇ.సూర్య, తిరుచానూరుకు చెందిన ఎస్.సురేష్ ముఠాగా ఏర్పడి తిరుమలలో చోరీలకు పాల్పడేవారు. గత సంవత్సరం అక్టోబర్‌లో జీఎన్‌సీ కాటేజీలోని రూ.659-ఏ తాళం పగులగొట్టి అందులోని ఐదు సెల్‌ఫోన్‌లు, నగదు, బంగారు కమ్మలు చోరీ చేశారు. శుక్రవారం రాత్రి తిరుమల బస్టాండ్ సమీపంలో నిద్రిస్తున్న భక్తుల బ్యాగ్ నుంచి ఐదు సెల్‌ఫోన్‌లు, రూ.1500 నగదు చోరీచేశారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టి స్థానిక రాంభగీచా కార్‌పార్కింగ్ ప్రాంతంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వారిని అరెస్టు చేశారు. రూ.1500 నగదు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సూర్య చోరీ కేసులో జైలుకు వెళ్లివచ్చినట్లు గుర్తించారు.

విషాదం మిగిల్చిన ఈత సరదా

రేణిగుంట, న్యూస్‌టుడే: స్నేహితుడితో కలిసి ఈతకు వచ్చిన యువకుడు మృత్యువాత పడ్డాడు. పట్టణ పోలీసుల కథనం మేరకు.. చెన్నైకు చెందిన శ్రీనివాసన్, మణికంఠన్ అక్కడే ఓ ప్రైవేటు పరిశ్రమలో పనిచేస్తున్నారు. శనివారం ఉదయం చెన్నై నుంచి ద్విచక్రవాహనంపై రేణిగుంట మండలం మామండూరు జలపాతం వద్దకు వచ్చారు. కాసేపటికి మణికంఠన్ ఈత కొట్టేందుకు జలపాతంలో దిగాడు. ఈత రాని అతను గుంటలో మునిగిపోవడంతో స్థానికులు మణికంఠన్‌ను బయటకు తీశారు. అప్పటికే మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని పరీక్షల నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు. రేణిగుంట పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

తిరుపతి

• తిరుపతి • చంద్రగిరి

విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుకునే రోజుల్లో విలువైన సమయాన్ని వృథా చేసుకుంటే భవిష్యత్తులో నరకం చూడాల్సి వస్తుందని సినీనటుడు, మిమిక్రీ ఆర్టిస్టు శివారెడ్డి పేర్కొన్నారు. గొల్లపల్లిలోని సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమయాన్ని సద్వినియోగం చేసుకుని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. కళాశాల కార్యదర్శి ఆనందరెడ్డి, ప్రిన్సిపల్ రాజశేఖర్ మాట్లాడారు. ఈ సంవత్సరం ఎంటెక్‌లో సీఎస్, ఐటీ, ఏఐఅండ్ ఎంఎల్ కోర్సులు కళాశాలకు కొత్తగా వచ్చాయన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వైస్ ఛైర్మన్ విజయరెడ్డి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు తెదేపా కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: అవిలాల పరిధిలోని బాలాజీ డైయిరీ దగ్గర తెదేపా తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ భవన నిర్మాణ పనులకు ఆదివారం భూమిపూజ చేయనున్నట్లు పార్టీ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి తెలిపారు. శనివారం నిర్మాణ పనులు జరిగే ప్రాంతాన్ని మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, ఉపమేయర్ ఆర్సీ మునికృష్ణతో కలిసి ఆమె పరిశీలించారు. నాయకులు, ప్రజలకు అందుబాటులో ఉండేలా భవనాన్ని నిర్మిస్తున్నట్లు ఆమె చెప్పారు. పార్టీ నాయకులు మునిశేఖర్‌రాయల్, రేవతి, కోటేశ్వరరావు, యశ్వంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

WANTED
తిరుచానూరులోని ప్రముఖ ఆలయంలో పనిచేయుటకు పార్ట్ టైమ్ మహిళా క్యాష్ కౌంటర్ ఇన్‌ఛార్జ్ కావలెను.
6am to 9am
(మూడు గంటలు మాత్రమే)
Cont : 8332877277

WANTED
మా Wheels Zone కంపెనీ పాకల బ్రాంచ్ లో
సేల్స్ మేనేజర్ (Male)
పనిచేయుటకు కావలెను
జీతం: 20k ,విద్యార్హత: డిగ్రీ
ONLINE ఇంటర్వ్యూ
Near HDFC Bank, Mainroad
77990 28444

'హిందూమతంపై వైకాపా దాడి'

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: శ్రీవారిని అడ్డుపెట్టుకుని వైకాపా రాజకీయం చేయడం సరైందేనా? అని శాప్ ఛైర్మన్ రవినాయుడు ప్రశ్నించారు. శాసనమండలిలో వైకాపా సభ్యులు చెప్పులు ధరించి శ్రీవారి చిత్రపటాలతో నిరసన తెలపడాన్ని తప్పుబట్టారు. బొత్స సత్యనారాయణ పదేపదే అబద్ధాలు చెబుతున్నారని, దేవుడితో రాజకీయం వద్దంటున్న స్పీకర్‌ను ఇబ్బందులు పెట్టేలా వ్యవహరించారని ధ్వజమెత్తారు. వైకాపా సభ్యుల తీరు యావత్తు హిందువులపై దాడి చేసేలా ఉందన్నారు.

'జీర్ణించుకోలేకే నాటకాలు'

తిరుపతి (బైరాగిపట్టెడ) : తితిదేలో నెయ్యి కొనుగోళ్లకు సంబంధించి వైకాపా ప్రభుత్వం భారీ అవినీతికి పాల్పడిందని, ఈ కేసులో సిట్ నివేదికను జీర్ణించుకోలేకే ఆ పార్టీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని కూటమి నేతలు మండిపడ్డారు. శనివారం జరిగిన మీడియా సమావేశంలో తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, జనసేన ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్, భాజపా జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, ఎం.సుగుణమ్మ, నరసింహ యాదవ్, రుద్రకోటి సదాశివం తదితరులు మాట్లాడారు. చివరకు హెరిటేజ్ సంస్థపైనా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని వారు మండిపడ్డారు.

బడి చుట్టూ అపరిశుభ్రం

తిరుపతి గ్రామీణ మండలం పేరూరు పంచాయతీ విద్యానగర్‌లోని ప్రభుత్వ పాఠశాల వెనుక వ్యర్థాలు పేరుకుపోయాయి. పంచాయతీ సిబ్బంది వాటిని తొలగించడంలేదు. ఫలితంగా ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ విద్యార్థులు అపరిశుభ్రం పక్కనే చదువుకోవాల్సి వస్తోంది. దోమలు ఎక్కువగా ఉన్నాయని స్థానికులు వాపోతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాల్సి ఉంది. **- న్యూస్‌టుడే, తిరుపతి (గ్రామీణం)**

ప్రమాదం ఆగునా.. దుర్గంధం దాగునా!

స్థానిక అబ్బన్న కాలనీలో గత ఏడాది చివర్లో కురిసిన వర్షాలకు పెద్దకాలువ పైకప్పు తొలగించిన సిబ్బంది తిరిగి ఏర్పాటు చేయడం విస్మరించారు. దీంతో స్థానికులు దుర్వాసనకు ఇబ్బంది పడుతున్నారు. చివరకు దుకాణాల ముందు పట్టలు కప్పి నెట్టుకొస్తున్నారు. అధికారులు పర్యవేక్షించి పైకప్పు ఏర్పాటు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. **- ఈనాడు, తిరుపతి**

చెత్తరహిత నగరం సాధించుకుందాం

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక నగరం తిరుపతిని చెత్త రహిత, సుందర నగరంగా తీర్చిదిద్ది ప్రతిష్ఠ పెంపొందిద్దామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎ.మౌర్య పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఎమ్మార్‌పల్లె కూడలిలో స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించారు. తితిదే పాలకమండలి సభ్యులు పనబాక లక్ష్మి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్‌పర్సన్ సుగుణమ్మ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ హరిప్రసాద్, నగరపాలక ఉపమేయర్లు ముద్ర నారాయణ, ఆర్సీ మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు. నగరంలో ఇక నుంచి నాలుగు చెత్త కుండీల విధానం తీసుకువస్తున్నట్లు కమిషనర్ వివరించారు. అనంతరం దుకాణదారులకు గుడ్డ సంచులు అందించి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. అదనపు కమిషనర్ శారదాదేవి, వైద్యాధికారి డా. యువఅన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఎస్ఈ శ్యాంసుందర్, నేతలు శ్రీధర్‌వర్మ, ఊకా విజయకుమార్, దూది కుమారి, కుమారమ్మ, రుద్రకోటి సదాశివం పాల్గొన్నారు.

దుకాణదారులకు బ్యాగులు అందిస్తున్న అతిథులు

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయం

రామచంద్రాపురం: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే పార్టీ ధ్యేయమని భాజపా జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ అన్నారు. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ కార్యక్రమాన్ని శనివారం సి.రామాపురంలో నిర్వహించారు. నెల్లూరు జోన్ ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి హాజరై మాట్లాడారు.

నేటి నుంచి రాష్ట్ర చేనేత ప్రదర్శన మేళా.. తిరుచానూరు: స్థానిక శిల్పారామంలో ఆదివారం నుంచి 14 రోజుల పాటు రాష్ట్ర చేనేత ప్రదర్శన మేళా నిర్వహిస్తున్నట్లు ఏవోలు సుధాకర్, ఖాదర్‌వల్లీ శనివారం తెలిపారు. రాష్ట్రం నలుమూలల నుంచి కళాకారులు తరలివచ్చి తమ ఉత్పత్తులను విక్రయించనున్నట్లు పేర్కొన్నారు.

ఎస్వీయూలో రేపటి నుంచి అంతర్జాతీయ సదస్సు.. తిరుపతి (ఎస్వీయూ): ఎస్వీయూ భూగోళశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సోమవారం నుంచి మూడురోజుల పాటు అంతర్జాతీయ సదస్సు జరగనుందని ఆ విభాగాధిపతి ఆచార్య ఎన్.చెంగ్రాయుడు తెలిపారు.

నేడు ఎస్వీయూలో హాల్‌టికెట్ల పంపిణీ.. తిరుపతి (ఎస్వీయూ): శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఇయర్లీ ప్యాట్రన్ విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న డిగ్రీ పరీక్షల హాల్‌టికెట్ల పంపిణీ ప్రక్రియ ఆదివారం కొనసాగనుంది. ఉదయం 10 నుంచి సాయంత్రం 05 గంటల వరకు పరీక్షల విభాగం సిబ్బంది అందుబాటులో ఉంటారని విభాగం అధికారి డా.బి.రాజమాణిక్యం, పర్యవేక్షణ డీన్ డా.సురేంద్రబాబు తెలిపారు.

ప్రజాదర్బార్‌కు 54 వినతులు.. తిరుపతి (నగరం): మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ నివాసంలో శనివారం జరిగిన ప్రజాదర్బార్‌కు వినతులు వచ్చాయి. బుల్లెట్ రమణ, మునిశేఖర్‌రాయల్, ఆముదాల తులసీరామ్, విశ్వనాథం, రేవతి, హేమలత, సుజాతమ్మ, మురళి పాల్గొన్నారు.

జనసేన సభ్యత్వ నమోదుకు శ్రీకారం.. చంద్రగిరి: జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శనివారం నియోజకవర్గ బాధ్యులు దేవర మనోహర్ పార్టీ కార్యాలయంలో శ్రీకారం చుట్టారు. జనసేన అధ్యక్షులు మురళి, నాని, కిషోర్, గురు, హరి, యువరాజ్, రాకేష్, జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

'బిలీఫ్ బిఫోర్ సక్సెస్' పుస్తకం ఆవిష్కరణ.. తిరుపతి(గాంధీరోడ్డు): స్వీయ నమ్మకం, పట్టుదల, కృషి ద్వారా విజయాన్ని సాధించే మార్గాన్ని విద్యార్థులకు, యువతకు తెలియజేసే పుస్తకం 'బిలీఫ్ బిఫోర్ సక్సెస్' అని ప్రముఖ రచయితలు రోడ్డా సురేంద్ర, శ్రీమన్నారాయణ తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆంగ్ల ఉపాధ్యాయురాలు, రచయిత్రి ఉమా రాయపురి రచించిన 'బిలీఫ్ బిఫోర్ సక్సెస్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రముఖ సోషియాలజిస్ట్ డాక్టర్ కాటమరాజు, సోనియా తాజ్ పాల్గొన్నారు.

ఘనంగా మాతృభాషా దినోత్సవం

తిరుపతి (నగరం, మహిళా వర్సిటీ), పాకాల, న్యూస్‌టుడే: ఎంతటి ఉన్నతిని సాధించినా మాతృభాషను మరచిపోరాదని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్వీ రమేష్‌కుమార్ పేర్కొన్నారు. కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన మాతృభాషా దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ● శ్రీరామలువారి దక్షిణ మాడవీధిలోని చిగోరా ఆధ్యాత్మిక సేవా కేంద్రంలో జరిగిన వేడుకల్లో అంకాళమ్మ ఆలయ కమిటీ సభ్యులు జయలక్ష్మి, లీలావతి, రంగస్థల కళాకారుల సంఘం అధ్యక్షుడు గుండాల గోపినాథ్, సుబ్రహ్మణ్యంరెడ్డి, రవీంద్రబాబు, చిత్రపు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. ● శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ భువనేశ్వరిదేవి, అధ్యాపకులు మునేంద్ర, జయమ్మ, కల్పన, విద్యార్థినులు పాల్గొన్నారు.

పాకాల: మాతృభాషా దినోత్సవంలో పాల్గొన్న అధ్యాపకులు

రేడియో రెసిస్టెన్స్‌తో క్యాన్సర్ కణాల కట్టడి

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: రేడియో రెసిస్టెన్స్‌తో క్యాన్సర్ కణాలు కట్టడి చేయవచ్చని ముంబయికి చెందిన నానావతి ఆసుపత్రి చీఫ్ రేడియేషన్ ఆంకాలజిస్టు డా.నాగరాజ్ గురురాజ్ హులిగల్ పేర్కొన్నారు. స్విమ్స్ రేడియేషన్ ఆంకాలజీ విభాగం ఎనిమిదో వార్షిక ఫైర్ ఓరియేషన్ కార్యక్రమం శనివారం శ్రీపద్మావతి ఆడిటోరియంలో జరిగింది. 'రేడియోధార్మికతను అధిగమించడం - హైపర్థెర్మియా పాత్ర' అనే అంశంపై పవర్ పాయింట్ ద్వారా ఆయన అవగాహన కల్పించారు. అనంతరం ఆయన్ను బంగారు పతకంతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. స్విమ్స్ సంచాలకులు డా.ఆర్వీకుమార్, ఎంఎస్ డా.రామ్, విభాగాధిపతులు డా.బీవీ సుబ్రమణియన్, డా.నరేంద్ర, డా.రుగ్మంగద, డా.ప్రాణబంధుదాస్, డా.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

డా.నాగరాజ్ గురురాజ్‌కు పతకం అందజేస్తున్న స్విమ్స్ యాజమాన్యం

విద్యార్థి సంఘాల నిరసన

తిరుపతి (ఎస్వీయూ) : ఫీజు చెల్లించలేదన్న నెపంతో భవానీనగర్‌లోని ప్రైవేట్ కళాశాల , ఇంటర్ విద్యార్థికి హాల్‌టికెట్ నిరాకరించిందంటూ శనివారం విద్యార్థి నేతలు నిరసన కార్యక్రమం చేపట్టారు. తర్వాత హాల్‌టికెట్ ఇవ్వడంతో వారు శాంతించారు. ముత్యాలరెడ్డిపల్లిలోని నర్సింగ్ కళాశాల విద్యార్థులకు యాజమాన్యం సరైన ఆహారం అందించడం లేదని విద్యార్థి నేతలు ఆరోపించారు. ఎస్వీయూ ప్రధాన ద్వారం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం

చంద్రగిరి, పాకాల, న్యూస్‌టుడే: చంద్రగిరి కోట వద్ద శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర శాసనసభలో ఎమ్మెల్యే పులివర్తినాని ప్రతిపాదించడాన్ని కూటమి నాయకులు స్వాగతించారు. చంద్రగిరి, పాకాలలోని శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద శనివారం క్షీరాభిషేకం చేశారు. తెదేపా మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌రాయల్, మాజీ ఎంపీపీ బాలశంకర, డీఎస్ఎస్ అధ్యక్షుడు జింకలమిట్ట చంద్రశేఖర్, నాయకులు రామకృష్ణ, నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరిలో శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే నాని చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న కాపు నాయకులు

నినాదాలు చేస్తున్న యువ మోర్చా నాయకులు

'దేశాభివృద్ధిని అడ్డుకుంటోన్న కాంగ్రెస్'

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: దేశాభివృద్ధిని, సాంకేతిక పురోగతిని అడ్డుకునేలా కాంగ్రెస్ వ్యవహరించడం సరికాదని, ఆ పార్టీ తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని భాజపా యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పృథ్వీ అన్నారు. దిల్లీలో జరుగుతున్న ఇంపాక్ట్ సదస్సులో భారత యువజన కాంగ్రెస్ కార్యకర్తల తీరును ఖండిస్తూ స్థానిక నాలుగుకాళ్ల మండపం వద్ద యువమోర్చా ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు పార్థసారథి, నాయకులు జీవన్ రాయల్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

దర్శన సమయం మార్పుపై భక్తుడి విస్మయం

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి దర్శనార్థం వచ్చిన ఓ భక్తుడిని టికెట్‌లో ఉన్న సమయానికి అనుమతించకపోవడంపై సామాజిక మాధ్యమాల్లో వైరలైన ఘటన శనివారం వెలుగుచూసింది. సాధారణంగా అదనపు ఈవో, తితిదే ఛైర్మన్ కార్యాలయాల సిఫార్సుపై కొందరు భక్తులకు తెల్లవారుజామున మూడు గంటల స్లాట్ కేటాయిస్తారు. ఇది శుక్రవారం మినహా మిగిలిన రోజుల్లో ఉంటుంది. అయితే శుక్రవారం సదరు సమయంతోనే టికెట్ జారీ చేయడంతో సమస్య ఎదురైనట్లు తితిదే అధికారులు గుర్తించారు.

'నియామకాలు అటకెక్కించారు'

తిరుపతి(జీవకోన), న్యూస్‌టుడే: వేద పారాయణదారుల నియామక ప్రక్రియను కూటమి ప్రభుత్వం కావాలనే అటకెక్కించిందని తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ఆరోపించారు. పార్టీ కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడారు.

కల్యాణకట్ట ఉద్యోగి హఠాన్మరణం

తిరుమల, న్యూస్‌టుడే: కల్యాణకట్టలో విధులు నిర్వహిస్తున్న తితిదే ఉద్యోగి అకస్మాత్తుగా కుప్పకూలి మృతిచెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. చంద్రగిరికి చెందిన రాఘవులుశెట్టి(60) తిరుమలలోని జీఎన్సీ కల్యాణకట్టలో విధులు నిర్వహిస్తున్నారు. విధులు నిర్వహిస్తున్న క్రమంలో గుండెపోటుతో కుప్పకూలిపోయారు. తోటి ఉద్యోగులు అతడిని తితిదే అశ్విని ఆసుపత్రి ప్రాంగణంలోని అపోలో అత్యవసర వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.



వసుంధర

vasundhara@eenadu.in

సాంకేతిక రంగంలో మహిళల సంఖ్య పెరగడమే కాదు... ఉన్నత స్థానాల్లోనూ నిలబడి తమ సత్తా చాటుతున్నారు. తాజాగా గేమింగ్ రంగాన్నే శాసించే మైక్రోసాఫ్ట్ గేమింగ్ (ఎక్స్‌బాక్స్) విభాగానికి కొత్త సీఈఓగా భారత సంతతి మహిళ ఆశా శర్మ నియమితులయ్యారు. నాలుగు దశాబ్దాల పాటు మైక్రోసాఫ్ట్‌లో సేవలందించి రిటైర్ అవుతున్న దిగ్గజ నేత ఫిలిప్ స్పెన్సర్ స్థానంలో ఆమె ఈ బాధ్యతలు చేపట్టడం... ఇప్పుడు ఓ సంచలనం.

గేమింగ్ సామ్రాజ్యంలో 'ఆశా' కిరణం!

భారతీయ కుటుంబంలో, విలువలతో కూడిన వాతావరణంలో పెరిగారు ఆశ. చిన్నప్పటి నుంచీ చురుకైన అమ్మాయి. 'కష్టపడటం ఒక్కటే సరిపోదు, ఆ కష్టానికి స్పష్టమైన లక్ష్యమూ ఉండాలి' అని తల్లిదండ్రులు చెప్పిన మాటే మంత్రంగా ఆమె తన భవిష్యత్తు నిర్మించుకోవడం ఆరంభించారు. ఆశ బిజినెస్‌లో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ పట్టా పొందారు. 17 ఏళ్ల వయసులోనే ఎస్‌సీ జాన్సన్ అండ్ సన్‌లో మార్కెటింగ్ విభాగంలో పనిచేయడం ఆరంభించారు. ఈ అనుభవం ఆమె కెరియర్‌కు బలమైన పునాది వేసింది. ముఖ్యంగా కార్గిల్, డెలాయిట్, మైక్రోసాఫ్ట్ వంటి కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం తెచ్చిపెట్టింది. చదువయ్యాక ఆశ ఒక ఎన్జీవోను స్థాపించారు. మిలియన్ డాలర్లకంటే ఎక్కువగానే నిధులను సేవాకార్యక్రమాల కోసం సేకరించారట.

2011లో మైక్రోసాఫ్ట్‌లో చేరారామె. అయితే కొన్నాళ్లకే అంటే 2013లోనే ఆ సంస్థను వీడారు. ఆ తర్వాత పలు అంతర్జాతీయ టెక్ కంపెనీలలో పనిచేశారు. రెండేళ్ల క్రితం తిరిగి మైక్రోసాఫ్ట్‌లోని కోర్ ఏఐ విభాగంలో సీనియర్ అధికారి హోదాలో చేరారు. ప్లాట్‌ఫామ్‌ల నిర్మాణం, పార్ట్‌నర్‌షిప్‌లు, డిజిటల్ ఎకోసిస్టమ్స్‌లో ఆమెకు ఉన్న అపారమైన అనుభవం ఇప్పుడు ఆమెను గేమింగ్ విభాగానికి నాయకత్వం వహించేలా చేసింది.

దిగ్గజ సంస్థల్లో ముద్ర...

ఆశా శర్మ పేరు టెక్ లోకంలో మారుమోగడానికి కారణం ఆమె ఫేస్‌బుక్ మెటా, ఇన్‌స్టాకార్ట్ వంటి సంస్థల్లో పోషించిన కీలక పాత్రే. ముఖ్యంగా ఫేస్‌బుక్‌లో మెసెంజర్ విభాగానికి వైస్ ప్రెసిడెంట్‌గా ఆమె... కోట్లాది మంది ప్రజలకు చేరువయ్యారు. ఇన్‌స్టాకార్ట్‌లో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా క్లిష్ట సమయాల్లో కంపెనీని లాభాల బాట పట్టించడంలో ఆమె చేసిన వ్యూహాలు అద్భుతంగా పనిచేశాయి.

గత రెండు సంవత్సరాలుగా మైక్రోసాఫ్ట్‌లో పనిచేస్తూ సంస్థ అంతర్గత వ్యవస్థలు, గేమింగ్ వ్యాపార నిర్మాణం, స్టూడియోల సృజనాత్మక శక్తి.. వంటి విషయాలన్నీ లోతుగా అర్థం చేసుకున్నారు. అయితే, మైక్రోసాఫ్ట్ గేమింగ్ ఆదాయ వృద్ధి మందగించడం, గేమింగ్ కంటెంట్ కోసం ప్రపంచ మార్కెట్‌లో ఉన్న తీవ్రమైన పోటీని ఎదుర్కోవడం వంటివి ఆమె ముందున్న సవాళ్లు. ఏఐ సాంకేతికత కంటే, మనుషుల సృజనాత్మకతతో కూడిన ఆటలకే ప్రాధాన్యం అంటారామె.

వ్యక్తిగత జీవితం - కుటుంబం

ఆశ తన వ్యక్తిగత జీవితాన్ని చాలా గోప్యంగా ఉంచడానికి ఇష్టపడతారు. వందల కోట్ల డాలర్ల సామ్రాజ్యాన్ని శాసిస్తున్నా ఆమె కుటుంబానికీ ప్రాధాన్యం ఇస్తారు. తన విజయానికి కుటుంబం అందించిన నైతిక మద్దతే పునాది అని తరచుగా చెబుతుంటారామె. పాత పద్ధతులను ప్రశ్నించి, కొత్త దారిని వెతకడం. ఎంత ఎదిగినా తన మూలాలను, తన టీమ్ కష్టాన్ని మర్చిపోకపోవడం, టెక్నాలజీ మారుతున్నా, మానవీయ విలువలు తగ్గకూడదని నమ్మడం ఆమె బలాలు.

బంగారం - వెండి

21న ముగింపు

	బంగారం (24క్యా)	ఆర్నమెంట్ (22క్యా)	వెండి (కిలో)
హైదరాబాద్	1,62,500	1,46,400	2,61,444
విజయవాడ	1,57,625	1,46,000	2,74,000
ప్రొద్దుటూరు	1,55,800	1,43,340	2,68,000
రాజమహేంద్రవరం	1,59,280	1,46,000	2,90,000
విశాఖపట్నం	1,59,280	1,46,000	2,69,000
తమిళనాడు	-----	1,46,800	2,90,000

ప్రపంచంలో ఏ మూల ఉన్నా మనమంతా సోదరీమణులమే. ఒకరికొకరం సాయం చేసుకోవాలి. సమస్యల పట్ల అవగాహన పెంచుకుని, పరిష్కరించుకోవాలి. సాధికారత దిశగా అడుగులేయాలి.... అంటోంది 'వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ గర్ల్ గైడ్స్ అండ్ గర్ల్ స్కౌట్స్'. అందుకోసం ఏటా ఒక థీమ్‌తో 'వరల్డ్ థింకింగ్ డే'ను ఫిబ్రవరి 22న జరుపుతోంది. అలా ఈ ఏడాది 'మన స్నేహం' అన్నదాన్ని థీమ్‌గా ఎంపిక చేసుకుంది.

ఆలోచిద్దాం... స్నేహం చేద్దాం!

కాలచక్రం బుల్లెట్ రైలుతో పోటీపడుతోంది. రెప్ప మూసి తెరిచేలోగా రోజులు కరిగిపోతున్నాయి. ఏఐ ప్రపంచం కదా. అప్‌డేట్ కాకపోతే వెనకబడిపోతాం. ఇది సాంకేతికతకే కాదు. స్నేహబంధానికీ వర్తిస్తుంది. లేదంటే నేస్తాల్ని పోగొట్టుకుంటాం.

✦ మేహన, మేఘన ప్రాణ స్నేహితులు. చదువు, పెళ్లి, ఉద్యోగం, పిల్లలు... ఎవరి జీవితాల్లో వాళ్లు బిజీ. భౌతికంగా దూరంగా ఉన్నా ఆరునెలలకో ఏడాదికో కలిసినప్పుడు అదే ఆప్యాయత. కానీ ఈమధ్యే... ఏదో మార్పు. కలిసినప్పుడూ ఎవరి ఆలోచనలు వాళ్లవి. మాట్లాడుకున్నా పెదాలపై పూతలే... స్నేహంలో ఎక్కడో అపశృతి. 'ఒక వీడ్కోలు... కొత్త హలోకి దారితీస్తుంద'ని 'ది అల్కెమిస్ట్' రచయిత పాలో కొయిలో అన్నట్లు పాత స్నేహం కీబోర్డు ఫోన్‌లా బోరుకొట్టి ఉండొచ్చు... కొత్త పరిచయాలు స్మార్ట్ ఫోన్‌లా ఆకర్షిస్తుండొచ్చు. అలాగని దీన్ని తప్పుపట్టలేం. ఎందుకంటే కొన్ని స్నేహాలు కాలంతోపాటు వెనక్కెళ్లిపోతాయి. ఇది సహజం... పరిణామ సూత్రం. సమయం, ప్రాధాన్యతలు, ఆసక్తులు, విలువలు వేరయినప్పుడు బంధాలూ వేరవుతాయి. ఒక దశకే పరిమితమై అక్కడితో ఆగిపోతాయి. అలాగని కొత్త పరిచయాల్నైనా స్నేహంగా మలచుకోగలుగుతున్నామా అన్నది.. ఆలోచించాల్సిందే!

✦ ఈమధ్య స్నేహితులనేకాదు, అక్కచెల్లెళ్ల మధ్యా ఏదో అడ్డగీత. కనిపించని శూన్యం... స్పందన లోపించిన హృదయాలు, భావం లేని మాటలు... ఎందుకిలా? ఏం కొన్నారు, ఎలా జీవిస్తున్నాం... వీటిని మించిన మాటల్లేవా, తీపి జ్ఞాపకాలెటు పోయాయి? ఒక్కసారి టైమ్ మెషీనెక్కి వెనక్కెళితే ఎంత బాగుంటుందో... అని ఏ ఒక్కరికీ అనిపించడం లేదెందుకని? వీళ్లే కాదు, మిలీనియల్స్, జెన్ జీల్లోనూ ఇదే ధోరణి. హాయ్, హలో, వాట్సప్, వావ్‌లతోనే సరి.

'మనసు భారాన్ని పంచుకోవడానికి ఇద్దరు స్నేహితులైనా మిగిలున్నారా' అని ఎవరూ ఆలోచించడం లేదు. అందుకే థింక్ చేయండి. నెట్‌వర్క్ పెంచుకోండి. అందరితో స్నేహం చేయండి సంతోషంగా ఉండండి అంటున్నారు గర్ల్ గైడ్స్ అండ్ గర్ల్ స్కౌట్స్ సభ్యులు.

✦ 'ఫేస్‌బుక్‌లోనో ఇన్‌స్టాలోనో ఎంతమంది ఫాలో అవుతున్నారనేదీ కాదు. మనకంటూ కష్టం వస్తే ఒక్క క్షణం వెనకాముందూ ఆలోచించకుండా పరుగెత్తుకొచ్చే ప్రాణ స్నేహితులు ఒక్కరైనా ఉండాలి' అని అనుకుంటాం కదా. మరి మనమూ అలాగే ఉంటున్నామా అన్నదీ ఆలోచించండి. అలాంటి స్నేహితులు మీకున్నా మీరూ అలాగే ఉన్నా నిశ్చింతగా ఉండొచ్చు. అలా లేరనుకుంటే జీవనశైలిని మార్చుకోవాల్సిందే. లేకపోతే ఏదోక దశలో ఒంటరితనం వెతుక్కుంటూ వస్తుంది. అందుకే, ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని థింక్ చేద్దాం! సరిహద్దులూ సంస్కృతులతో సంబంధం లేకుండా చేయీ చేయీ కలుపుదాం. స్నేహంగా ఉందాం... స్నేహాన్ని పంచుదాం... సమస్యలకీ స్పందిద్దాం!

ఎలా మొదలైంది?

ప్రపంచ దేశాలకు చెందిన గర్ల్ గైడ్స్ అండ్ గర్ల్ స్కౌట్స్ ప్రతినిధులు 1926 నాటి సమావేశంలో తమ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఒక రోజు ఉండాలనుకున్నారు. దానికే 'థింకింగ్ డే'గా పేరు పెట్టి అందుకు ఫిబ్రవరి 22ను ఎంపికచేశారు. అలా మొదలైన ఈ థింకింగ్ డేకి నేటికి వందేళ్లు. ఈ గైడ్స్ అండ్ స్కౌట్స్ సంస్థకు మొత్తం ప్రపంచవ్యాప్తంగా ఐదు కేంద్రాలు ఉండగా అందులో ఒకటి మనదేశంలో 'సంగం' పేరుతో పుణెలో ఉంది.

నుదుటి మీద గీతలు తగ్గవా?

నా వయసు 35. ఈ మధ్య నుదిటి మీద గీతల్లా వస్తున్నాయి. ఇది వృద్ధాప్య ఛాయల్ని సూచిస్తుందని ఎక్కడో చదివాను. నిజమేనా? యూత్‌ఫుల్‌గా మారాలంటే నేనేం చేయాలి? - శ్రీనిత, ప్రొద్దుటూరు

డియర్ వసుంధర

- సూరపనేని పద్మావతి, డెర్మటాలజిస్ట్

నుదిటి మీద గీతలు రావడానికి రెండు రకాల కారణాలు. ఒకటి చర్మంలో ఎలాస్టిసిటీ, కొలాజెన్ తగ్గడం వల్ల నుదురు, కళ్లు, మూతి చుట్టూ వచ్చే సన్నటి గీతలు. వీటినే స్టాటిక్ లైన్స్ అంటాం. రెండోది మనం ఆశ్చర్యంగా, కోపంగా చూసినప్పుడు, నవ్వినప్పుడు... ఏర్పడే ఎక్స్‌ప్రెషన్ లైన్స్. ఇవి హావభావాలు పలికించినప్పుడు అక్కడ ఉండే ఫ్రంటాలిస్ అనే కండరం మూమెంట్స్ వల్ల వస్తాయి. నుదిటి మీద అడ్డంగానే కాదు, కళ్ల చివర, రెండు కనుబొమల మధ్య కూడా ఏర్పడతాయి. ఇవి చాలా రోజుల నుంచి ఉన్నా, వయసు పెరుగుతున్నా చర్మం మీద శాశ్వతంగా ఉండిపోతాయి. దాంతో మీరు ముఖంలో భావాలు పలికించకపోయినా, ఐబ్రోస్ ఎత్తి ఆశ్చర్యంగా చూడకపోయినా అవి అలానే కనిపిస్తాయి. ఇవి క్రీముల వల్ల తగ్గవు. ఎక్స్‌ప్రెషన్స్ పలికించినప్పుడు అతిగా స్పందించే కండరాన్ని రిలాక్స్ చేయాలి. ఇందుకోసం బొటులినం టాక్సిన్ అనే ఇంజెక్షన్ ఆ ప్రదేశంలో ఇస్తాం. అప్పుడు శాశ్వతంగా గీతలు రాకుండా కొంత ఆపొచ్చు. దీనివల్ల ఆరునెలల వరకూ ఆ గీతలు కనిపించవు. ఇలా ఏడాదికి రెండుసార్లు చేయించుకోవాలి. ఈ కండరాలకు ఉపశమనం కల్పించినా స్టాటిక్ లైన్స్ కనిపిస్తుంటాయి ఈ గీతలు తగ్గడానికి కొలాజెన్ స్టిములేషన్ ట్రీట్మెంట్స్ అందించొచ్చు.

మీకు తెలుసా!

మనకు కితకితలు పెడితే వెంటనే నవ్వొచ్చేస్తుంది కదా! దీనికి కారణం మనపై దాడి జరుగుతుందని శరీరంలో స్పర్శను గుర్తించే నాడులు మెదడుకి వేగంగా సంకేతాలు పంపిస్తాయట. అందుకే ఆ సమయంలో ఉలిక్కిపడటం, నవ్వడం చేస్తామట. పురుషులతో పోలిస్తే మహిళలు, చిన్నారుల్లో ఈ నాడులు సున్నితంగా ఉండటం వల్ల ఎక్కువగా నవ్వుతారని అధ్యయనాలు చెబుతున్నాయి.

అమ్మకి కావాలి రెండేళ్లు..!

పిల్లల మధ్య ఏడాది వయసు తేడా ఉంటే ఒకరికొకరు తోడుంటారు, కలిసి పెరుగుతారు అంటూ పెద్దవాళ్లు చెబుతుంటారు. దీన్నే 'టూ అండర్ టూ' పద్ధతిగా పిలుస్తున్నారు నిపుణులు. చూడ్డానికీ, వినడానికి ఇది బాగానే ఉన్నప్పటికీ తల్లికి మాత్రం మంచిది కాదంటున్నారు. మొదటికాన్పు తరవాత శారీరకంగా, మానసికంగా కోలుకోవడానికి రెండేళ్ల సమయం పడుతుందట. కటి భాగం కోలుకోవడానికీ, హార్మోన్లు సాధారణ స్థితికి రావడానికీ, నిద్రవేళలు గాడిలో పడటానికీ కొంతమందికి రెండు నుంచి ఐదేళ్లు కూడా పట్టొచ్చు అంటున్నాయి అధ్యయనాలు. అందుకే వెంటవెంటనే ఇద్దరు పిల్లలున్న అమ్మలు నిద్రలేమి, శారీరక శ్రమతో తొందరగా అలసిపోతున్నారట. రోగనిరోధక శక్తి తగ్గుతుంది. ఇలా తొలి శిశువు పుట్టిన పద్దెనిమిది నెలలలోపు మళ్లీ ప్రెగ్నెంట్ అయితే పుట్టబోయే బిడ్డ తక్కువ బరువుతో, నెలలు నిండకుండా పుట్టే అవకాశాలు ఉన్నాయని డబ్ల్యూహెచ్‌ఓ అంటోంది. అందుకే రెండో బిడ్డకి కనీసం రెండేళ్ల వ్యవధి పాటించమంటోంది.

మా లక్‌పతి దీదీలు మీరే!

హైదరాబాద్‌లోని స్టార్ హోటల్.. జాతీయ గ్రామీణ జీవనోపాధి పథకం 25వ జాతీయ స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరుగుతోంది. దానికి కేంద్ర జాతీయ గ్రామీణాభివృద్ధి, వ్యవసాయశాఖల మంత్రి శివరాజ్‌సింగ్ ముఖ్యఅతిథిగా హాజరవ్వగా... కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఐఏఎస్‌లు అధికారులతోపాటు 26 రాష్ట్రాల మహిళా స్వయం సహాయక సమాఖ్యల ప్రతినిధులూ పాల్గొన్నారు. ఆ వేదికపై ఇద్దరు సామాన్య మహిళలు వ్యాఖ్యాతలుగా చేశారు. ఉర్దూ, మరాఠీ, భోజ్‌పురి, బిహారీ, ఒరియా యాసల్లో మాట్లాడుతున్న వాళ్లని చూసి కేంద్రమంత్రి ఆరా తీశారు. ఇద్దరూ స్వయం సహాయక సంఘాల మహిళలని తెలిసి 'అద్భుతం... మా లక్‌పతి దీదీలంటే మీరే' అంటూ ప్రశంసించారు.

వాళ్లిద్దరిదీ వరంగల్ జిల్లానే. ఉప్పునూతుల శోభారాణిది వరంగల్ కాగా, సిరిమల్లె గీతది పెరికవేడు. మహిళా సంఘాల కార్యకలాపాల్లో చురుగ్గా వ్యవహరిస్తోన్న వీళ్లని 2007లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సూచన మేరకు ఇతర రాష్ట్రాలలోని మహిళా సంఘాలకు శిక్షణ ఇచ్చేందుకు ఎంపిక చేసింది. ఇందుకు హిందీ పరిజ్ఞానం అవసరమవ్వడంతో సెర్ప్ అధికారులు వీరిద్దరికీ ఓరుగల్లు జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏడాది శిక్షణ ఇప్పించారు. వీళ్లు పట్టుదలగా నేర్చుకుని, ఇతర రాష్ట్రాల్లోని మహిళా సంఘాలకు శిక్షణ ఇవ్వడం ఆరంభించారు. ప్రాంతమేదైనా వారి యాస, వాడుక పదాలను గమనించి మాట్లాడుతూ వారితో మమేకమవుతారు. ఆ మధ్య ముస్సోరీలో ఐఏఎస్‌లకూ ఎస్‌హెచ్‌జీల గురించి తరగతులు చెప్పారు. జీ20 సదస్సులోనూ వ్యాఖ్యాతలుగా మెప్పించారు. శోభ దూరవిద్యలో పీజీ చేసి, పీహెచ్‌డీ చేస్తున్నారు. గీత ఎంఏ చదివారు.

– ఆకారపు మల్లేశం, హైదరాబాద్

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా టి పి ఏరియా శాఖ

డోర్ నెం.66, కృష్ణా ఆర్కేడ్, నెహ్రూ వీధి, ప్రతాప్ థియేటర్ ఎదురుగా, తిరుపతి-517501

స్థిరాస్తుల విక్రయమునకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 6(2) & 8(6) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన [illegible]

ముఖ్యాంశాలు: మెస్సర్స్ SAMK ఎంటర్‌ప్రైజెస్ [illegible]

మొత్తం బకాయి: రూ.34,65,801/- + NPA తేదీ నుండి వడ్డీ [illegible]

ఈ వేలం తేదీ & సమయం: 12-03-2026 [illegible]

రిజర్వు ధర: రూ.3,50,10,000/- ... ధరావతు: రూ.35,01,000/- ... బిడ్ ఇంక్రిమెంట్ ధర: రూ.25,000/-

[illegible]

తేది: 21.02.2026, ప్రదేశం: తిరుపతి — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా, టి పి ఏరియా శాఖ

నేడు వేదనారాయణుని ఆలయ మహాకుంభాభిషేకం

విద్యుత్తు దీపాల అలంకరణలో వేదనారాయణుని ఆలయం

ఈనాడు, తిరుపతి; నాగలాపురం, న్యూస్‌టుడే: నాగలాపురంలోని వేద నారాయణస్వామి ఆలయాన్ని తితిదే 2023 డిసెంబరు 7న జీర్ణోద్ధరణకు సంకల్పించి రెండేళ్లపాటు విస్తృతంగా పునరుద్ధరణ పనులు చేశారు. ఆలయంలోని కలశాలు, మకర తోరణాలకు 10 కిలోల బంగారు తాపడం చేసి ఆలయంలో ప్రతిష్ఠించారు. గర్భాలయంతో పాటు పరివార దేవగణాల ఆలయాలకు మరమ్మతులు చేయటంతో పాటు అష్టబంధన కార్యక్రమాలు పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం మహాకుంభాభిషేకానికి తితిదే ఏర్పాట్లు చేసింది.

స్వర్ణ పోర్టల్‌లోనే పన్నులు చెల్లించాలి

తిరుపతి(గ్రామీణం): స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారానే పన్నులు చెల్లించాలని కలెక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. పెరుమాళ్లపలిలో శనివారం సదరు పోర్టల్ ద్వారా ప్రజల నుంచి పన్నులు కట్టించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో రూ.55 కోట్ల ఇంటి పన్నులు వసూళ్లు కావాల్సి ఉండగా రూ.38కోట్లు మాత్రమే వసూలయ్యాయని తెలిపారు. తిరుపతి గ్రామీణం, చంద్రగిరి, రేణిగుంట మండలాల్లో బకాయిలు ఎక్కువగా ఉన్నాయని, ప్రజలు సత్వరం చెల్లించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు.

నేడు జనసేన పార్టీ సమావేశం

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు సమన్వయకర్తగా స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును పార్టీ ప్రకటించింది. నియోజకవర్గాల వారీగా పార్టీ సభ్యులను చేర్చే అంశంపై ఆదివారం స్థానిక ప్రైవేటు హోటల్లో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నారు. సమావేశానికి నేతలు, కార్యకర్తలతోపాటు వీర మహిళలు హాజరుకావాలని ఎమ్మెల్యే ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో అపచారం

కాణిపాకం: శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో అపచారం చోటుచేసుకుంది. ఈ నెల 18న రాత్రి జర్మనీ, రష్యా తదితర దేశాలకు చెందిన భక్తబృందంతో శ్రీపీఠనిలయ భక్తిమార్గ్ కేంద్రం నిర్వాహకుడు శ్రీపరమహంస విశ్వనాథ గురూజీ స్వామిని దర్శించుకున్నారు. పీఠాధిపతి అంతరాలయంలో హారతి తీసుకుంటున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరలయ్యాయి. దీనిపై చర్యలు తీసుకుంటామని ఈవో పెంచల కిషోర్ తెలిపారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. వెబ్‌సైట్: www.shriramfinance.in. బ్రాంచ్ కార్యాలయము : టి.కె.స్ట్రీట్, తిరుపతి-2

లాంఛనంగా స్వాధీనతా ప్రకటన

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి [illegible]

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: రూ.25,83,046/- [illegible] రుణమొత్తం: రూ.12,00,000/- ... రుణ ఖాతా నెంబరు: TRPT2TF2011290004 ... డిమాండ్ నోటీసు తేదీ: 23.09.2025 స్వాధీనం తీసుకున్న తేదీ: 16.02.2026

[illegible]

ప్రదేశం: తిరుపతి, తేదీ: 16.02.2026 — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

వెబ్‌సైట్: www.shriramfinance.in/auction. ... కార్యాలయం, సూళ్లూరుపేట

మదన్‌కుమార్ లక్ష్మణ్ గారికి చెందిన స్థిరాస్తులు అమ్మకము కొరకు ఈ-వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002, 9(1) & 8(6)ల చదువబడే క్రింద స్థిరాస్తుల ఈ-వేలం అమ్మకం ప్రకటన

[illegible]

అగ్రిమెంటు నెంబరు	ఆస్తి యొక్క రిజర్వు ధర	ధరావత్తు	ధరావత్తు సమర్పణ వివరాలు	బిడ్ ఇంక్రిమెంటు మొత్తము	వేలం తేది	ధరావత్తు సమర్పణ తేది	ఆస్తుల తనిఖీ తేది
SLRPTTF 2103020002	రూ.1,39,94,000/- [illegible]	రూ.13,99,400/- [illegible]	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ [illegible]	రూ.50,000/-	25.03.2026	24.03.2026	23.03.2026

[illegible]

ప్రదేశము: సూళ్లూరుపేట తేదీ: 16.02.2026 — సం// అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

విజేతలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

జ్యోతి వెలిగించి పోటీలు ప్రారంభిస్తున్న శాప్ ఛైర్మన్ రవినాయుడు

తిరుపతి(క్రీడలు), న్యూస్‌టుడే: క్రీడాకారులు పతకాలు సాధిస్తే చప్పట్లు కొట్టి వదిలేసే ప్రభుత్వం తమది కాదని, ప్రతిభగల క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజేతలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ (శాప్) ఛైర్మన్ రవినాయుడు స్పష్టం చేశారు. శాప్ లీగ్ పోటీల్లో భాగంగా తిరుపతిలోని శ్రీశ్రీనివాస క్రీడా సముదాయం వేదికగా రెండ్రోజులపాటు జరగనున్న రాష్ట్రస్థాయి చదరంగం ఛాంపియన్‌షిప్ శనివారం అట్టహాసంగా మొదలైంది. శాప్ ఎండీ భరణి, తితిదే పాలకమండలి సభ్యురాలు పనబాక లక్ష్మి, ఏపీ హస్తకళల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డా.హరిప్రసాద్, తిరుపతి నగరపాలిక కమిషనర్ మౌర్యతో కలిసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రవినాయుడు మాట్లాడుతూ శాప్ లీగ్‌లో 31 క్రీడలను చేర్చి జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించేలా క్యాలెండర్ రూపకల్పన చేసినట్లు వివరించారు. తాతయ్యగుంట గంగమ్మ ఆలయ ఛైర్మన్ మహేష్ యాదవ్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వాసు, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

SRI VENKATESWARA UNIVERSITY :: TIRUPATI
Advertisement No.E-III(2&4)/2026, date:19.02.2026

WALK IN INTERVIEW

Walk in Interview for the Non-Teaching(Technical) post of Horticulturist at 11:00 A.M. on 04.03.2026 with Qualification: (1. B.Sc. / P.G.Degree in Horticulture of any recognized University of Agriculture. 2. Experience to plan and organize Agricultural extension of community development) and Sanitary Supervisor at 03:00 P.M. on 04.03.2026 with Qualification: (Passed SSC (or) Intermediate. Should have passed Government sanitary inspector's examination preference will be given to those trained in anti-malarial operations), Engineering Department, Sri Venkateswara University, Tirupati, Purely on temporary basis to work on consolidated wages at Engineering Department, Sri Venkateswara University, Tirupati.

The intended candidates can attend walk in interview in the Chambers of the Rector, Sri Venkateswara University, Tirupati, with the full Bio-Data, Educational Qualifications, along with originals and two sets of attested Photostat copies of certificates.

✦ No TA/DA will be paid thereon.
✦ The University reserves right to fill or not to fill the above post.

The wages for the said post will be finalized on the basis of receipt of their Bio-data as per the University rules.

Neelam Sanjeeva Reddy Bhavan,
Sri Venkateswara University,
Tirupati-517 502
Date:19.02.2026.

Sd/- REGISTRAR

(c) eenadu

శ్రీకాళహస్తి

• శ్రీకాళహస్తి • సత్యవేడు • రైల్వేకోడూరు

కుంభంతో ప్రాకారోత్సవం చేస్తున్న అర్చకులు, టీటీడీ సిబ్బంది

ఆగమోక్తంగా కుంభ ఆరాధనోత్సవం

నాగలాపురం, న్యూస్‌టుడే: నాగలాపురం వేదనారాయణుని మహాసంప్రోక్షణ కార్యక్రమంలో భాగంగా శనివారం వైభవంగా ఆగమోక్తంగా కుంభ ఆరాధన నిర్వహించారు. ఉదయం నిత్యకైంకర్యాల అనంతరం యాగమండపంలో పూర్ణాహుతి సమర్పించారు. 60 మంది రుత్విజులు కుంభ ఆరాధన కార్యక్రమాన్ని చేశారు. యాగశాల నుంచి మంత్రజల కుంభాలతో ప్రాకారోత్సవం చేసి గోపుర కలశాలను అభిషేకించారు.

వేడుకగా గణపతిపూజ

నాగలాపురం, న్యూస్‌టుడే: నాగలాపురంలో కొలువైన భద్రావళీభావనారుషుల వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. తొలి రోజున ఆలయంలో గణపతి పూజ, హోమాలు నిర్వహించారు.

విశేషాలంకరణలో గణపతి, భద్రావళీభావనారుషులు

గజ వాహనంపై శ్రీనివాసుడి దర్శనం

శ్రీకాళహస్తి గ్రామీణం (ఏర్పేడు), న్యూస్‌టుడే: వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొండమాన్‌పురంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామివారు శనివారం గజవాహనాన్ని అధిరోహించి గ్రామ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.

అలరించిన విసర్‌కు చెందిన నటరాజాంజలి బృందం నృత్యరూపకం

నృత్యం.. రసరమ్యభరితం

మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో సలక్షణ మహోత్సవాన్ని పురస్కరించుకుని నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఏర్పేడు మండలం విసర్‌కు చెందిన నటరాజాంజలి నృత్య బృందం నృత్యరూపకంతో ఆకట్టుకున్నారు. సంగీత విభావరి, పురాణ ప్రవచనాలు, పౌరాణిక నాటకాలతో కళాకారులు అలరించారు. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

ఘనంగా గ్రామోత్సవం

పుల్లంపేట, న్యూస్‌టుడే: కొత్తపేట పంచాయతీ అయోధ్యనగర్‌లో ఆదివారం నిర్వహించనున్న సీతారామ లక్ష్మణ, ఆంజనేయ విగ్రహ ప్రతిష్ఠకు అన్నీ సిద్ధం చేశామని గ్రామపెద్దలు తెలిపారు. శనివారం ఉత్సవ, మూలవిరాట్ విగ్రహాలకు ప్రత్యేక పూజలు, గ్రామోత్సవం చేపట్టారు.

వ్యక్తిగత శుభ్రత పాటించాలి

ప్రదర్శన నిర్వహిస్తున్న ఈవో పీఆర్‌డీ ప్రభురావు, ఇతర పంచాయతీ సిబ్బంది

రేణిగుంట, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటిస్తేనే ఆ ప్రాంతం పరిశుభ్రంగా ఉంటుందని ఈవోపీఆర్‌డీ ప్రభురావు తెలిపారు. శనివారం రేణిగుంట పంచాయతీలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం సందర్భంగా ప్రదర్శన నిర్వహించారు. గ్రామాలు, పరిసరాలు శుభ్రంగా ఉండాలంటే చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయరాదని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ ఏవో పిచ్చిరెడ్డి, సర్పంచి నాగేశం, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మండు వేసవి.. ముందే మేల్కోండి..!

ఈ చేతిపంపు కేవీబీపురం మండలం పాతపాళెం పంచాయతీ కేసీకండ్రిగ గ్రామంలోది. ఇక్కడ నివసించే 50 కుటుంబాల వారికి నేరుగా మంచినీటి మోటారు ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నారు. రెండు చేతిపంపులున్నా ఒక్కటీ పనిచేయదు. ఇక్కడ రక్షిత మంచినీటి పథకం లేదు. విద్యుత్ అంతరాయం ఏర్పడినా, మోటారు కాలిపోయినా వీరి గొంతు తడుపుకోవాలంటే కిలోమీటర్ల మేర పొలాల వద్దకు పరుగులు పెట్టాల్సిందే. ఇలాంటి పరిస్థితులు నియోజకవర్గంలో చాలా గ్రామాల్లో నెలకొంది.

- న్యూస్‌టుడే, కేవీబీపురం, నారాయణవనం

కేసీ కండ్రిగలో నిరుపయోగ చేతిపంపు

మండలం	ఎ	బి
కేవీబీపురం	353	70
బీఎన్‌కండ్రిగ	250	42
నారాయణవనం	260	24
సత్యవేడు	172	19
వరదయ్యపాళెం	257	35

ఎ: చేతిపంపులు బి: మొరాయించినవి

ప్రతి మండలంలో 25 నుంచి 55 కుగ్రామాల్లో రక్షిత మంచినీటి పథకం గానీ, చేతిపంపులు అందుబాటులో లేవు. వేసవిలో విద్యుత్ సమస్య, మోటార్లు నిత్యం కాలిపోవడం వంటి ఘటనలు చోటుచేసుకుంటే వాటిని బాగుచేసేందుకు కనీసం రెండు రోజులైనా పడుతుంది. దీంతో ప్రజలు తాగునీటికే కాదు పశువుల దాహార్తి తీర్చుకునేందుకు పక్కాగ్రామాలు, వ్యవసాయ మోటార్ల వద్దకు పరుగులు తీయాల్సిందే. ఈ పరిస్థితులు కేవీబీపురం, బీఎన్‌కండ్రిగ, పిచ్చాటూరు, నారాయణవనం మండలాల్లో కనిపిస్తాయి.

చేతిపంపులే ఆధారం

డైరెక్టు పంపింగ్ ద్వారా తాగునీరు అందించే చోట్ల చేతిపంపులే ఆధారంగా మారాయి. చేతిపంపులు ప్రజాప్రతినిధులకు ఆర్థిక వనరులుగా మార్చుకుంటున్నారే కానీ ఎక్కడా మరమ్మతులకు గురైన వాటిని బాగు చేసిన దాఖలాలు లేవు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు మాత్రం అన్ని చేతిపంపులు బాగున్నాయని.. ఏటా బాగు చేస్తున్నట్లు కాకిలెక్కలు చూపిస్తున్నా క్షేత్రస్థాయిలో అందుకు భిన్నంగా దర్శనమిస్తున్నాయి. వేసవి సమీపించేలోపైనా చేతిపంపులు అవసరమైన గ్రామాల్లో వాడుకలోకి తెస్తే దాహార్తి నుంచి ప్రజలు బయటపడినట్లే!

క్రాష్ కార్యక్రమంతో అందుబాటులోకి...

ఫిబ్రవరి నెల మొత్తం క్రాష్ కార్యక్రమం ద్వారా చేతిపంపులను సులభంగా వినియోగించేలా మెకానిక్ ద్వారా మరమ్మతు పనులు చేయిస్తున్నాం. అత్యవసరం అన్నచోట ఇప్పటికే ప్రతి మండలంలో చేతిపంపు పరికరాలు కొనుగోలు చేసి నిల్వ ఉంచాం. ముందస్తు చర్యలు ఇప్పటికే తీసుకున్నాం.

- వెంకటరమణ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి : 80085 74555
సత్యవేడు : 98854 43308
పుల్లంపేట : 99664 67525
రైల్వేకోడూరు : 97035 72572

శ్రీకాళహస్తి గ్రామీణం, న్యూస్‌టుడే: ? వేడాం పంచాయతీలోని పాతూరులో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంటుంది. దుర్వాసన వెదజల్లుతోంది. మురుగు వీధుల్లో ప్రవహిస్తుండటంతో దోమల బెడద అధికమైంది. **- మునిసేలు** ◆ పంచాయతీ సిబ్బందితో సమస్య పరిష్కరిస్తాం. **- పద్మజ, డిప్యూటీ ఎంపీడీవో**

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: ? తొండంబట్టు పంచాయతీ నాగనందాపురంలో తాగునీరు సక్రమంగా సరఫరా కావడం లేదు. మోటారు మరమ్మతులకు గురికావడంతో తాగునీరు అందక స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. **- వినీత్, స్థానికుడు** ◆ సోమవారంలోగా మరమ్మతు చేయిస్తాం. **- ఐసి రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో**

రేణిగుంట, న్యూస్‌టుడే: ? రేణిగుంట అంబేడ్కర్ కూడలి వద్ద డ్రైనేజీపై మూత ప్రమాదకరంగా మారింది. **- కుమార్, స్థానికుడు** ◆ వెంటనే ఇక్కడ బాగు చేస్తాం. **- రమేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి**

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ? పట్టణంలోని పీర్లచావిడి వీధిలో మురుగు కాలువను శుభ్రం సక్రమంగా జరగడం లేదు. **- నరసింహమూర్తి** ? రెవెన్యూ కాలనీలో చెత్తకుప్పలు నిత్యం తొలగించడం లేదు. ◆ ఈ సమస్యలను తక్షణం పరిష్కరిస్తాం. **- దామోదరం, పారిశుద్ధ్య పర్యవేక్షణ అధికారి**

మహాకుంభాభిషేక ఏర్పాట్లపై సమీక్ష

టీటీడీ అధికారులతో చర్చిస్తున్న సీవీ మురళీనాయుడు

నాగలాపురం, న్యూస్‌టుడే: వేదనారాయణస్వామి ఆలయ మహాకుంభాభిషేక ఏర్పాట్లపై టీటీడీ అధికారులతో సీవీ మురళీనాయుడు, ఎస్పీ సుబ్బరాయుడు శనివారం సమీక్షించారు. ఆలయంలో భక్తుల రద్దీతో సమస్యలు తలెత్తకుండా క్యూలైన్ల ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమ నిర్వహణ, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాట్లు పరిశీలించారు. భారీగా వాహనాలు రానున్న నేపథ్యంలో పార్కింగ్ సమస్య తలెత్తకుండా పంచాయతీ కార్యాలయం ఆవరణతో పాటు ప్రైవేటు స్థలాలు, పాఠశాల ఆవరణలో పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్నట్లు సీవీ తెలిపారు. ఆలయ సమీపంలో బారికేడ్ల ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు సంప్రదాయ దుస్తుల్లో ఆలయానికి వచ్చి దర్శనం చేసుకోవాలని టీటీడీ అధికారులు కోరారు.

గుడిమల్లం ఆలయ ఆదాయం రూ.21.62 లక్షలు

ఏర్పేడు, న్యూస్‌టుడే: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు గుడిమల్లం శ్రీపరశురామేశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం పెరిగింది. శనివారం స్వామి, అమ్మవార్లు, పరివార దేవతామూర్తుల హుండీలను అధికారులు లెక్కించారు. ఈ నేపథ్యంలో ఆర్జిత సేవలు, దర్శన టికెట్లు, దాతల చందాలు, హుండీలో కానుకల ద్వారా రూ.21,62,569 ఆదాయం సమకూరిందని ఈవో రామచంద్రారెడ్డి, ఛైర్మన్ గిరినాయుడు తెలిపారు.

ప్రజాపక్షమే అభిమతం

మాట్లాడుతున్న ఐద్వా జిల్లా కార్యదర్శి సాయిలత

శ్రీకాళహస్తి: ప్రజాపక్షమే కమ్యూనిస్ట్ పార్టీ అభిమతమని ఐద్వా జిల్లా కార్యదర్శి సాయిలత అన్నారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో శనివారం 'రాజ్యం.. విప్లవం' పేరుతో నిర్వహించిన రెడ్‌బుక్ డే సదస్సులో ఆమె మాట్లాడారు. సీపీఎం జిల్లా కార్యదర్శి పుల్లయ్య, మణి, గురవయ్య, కుమార్, గురునాథం, ఈశ్వరయ్య, రాధమ్మ, రేవతి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

సత్యవేడు: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని స్థానిక జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి వెంకటనాగరాజు స్పష్టం చేశారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శామ్యూల్ అరవింద్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి హరిప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాథమిక స్థాయిలో మాతృభాషలోనే బోధన

పుల్లంపేట: మాతృభాషలోనే ప్రాథమిక స్థాయిలో బోధన సాగాలని ఎంఈవో నాగతిరుమలరావు అన్నారు. శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని వ్యాసరచన పోటీల విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

విజేతకు బహుమతి ప్రదానం చేస్తున్న ఉపాధ్యాయులు

కేవీబీపురం: అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు తెలుగుభాషపై వక్తృత్వ, వ్యాసరచన, పద్య పఠన, క్విజ్ పోటీలు నిర్వహించినట్లు స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్ తెలిపారు. ప్రతి అంశంలో మొదటి మూడు విజేతలకు తెలుగు నిఘంటువులను బహుమతులుగా అందించారు. ఎంఈవోలు లక్ష్మీపతి, రవికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నిఘంటువు అందిస్తున్న ఎంఈవో లక్ష్మీపతి, ప్రధానోపాధ్యాయుడు సురేష్

శిరస్త్రాణధారణ తప్పనిసరి.. రేణిగుంట: వాహనం నడిపే సమయంలో ప్రతి ఒక్కరూ శిరస్త్రాణం ధరించాలని రేణిగుంట గ్రామీణ సీఐ మంజునాథ్‌రెడ్డి తెలిపారు. శనివారం మర్రిగుంట కూడలిలో 15 మంది వాహన చోదకులకు జరిమానాలు విధించి అవగాహన కల్పించారు.

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

విద్యార్థికి బహుమతి అందజేస్తున్న బొజ్జల రిషితారెడ్డి

శ్రీకాళహస్తి గ్రామీణం: విద్యార్థులు చదువుతో పాటు అన్నిరంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి రిషితారెడ్డి తెలిపారు. శనివారం శ్రీకాళహస్తి మండలం తొండమనాడు జడ్పీ ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో ఆమె మాట్లాడారు. ఉత్తమ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, కామేష్‌దవ్, వెంకటసుబ్బారెడ్డి, గ్రామీణ ఎస్సై వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు వాహనాలిస్తే చర్యలు

కేవీబీపురం, న్యూస్‌టుడే: పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు చేపడతామని శ్రీకాళహస్తి ఆర్టీవో దామోదరనాయుడు హెచ్చరించారు. శనివారం కేవీబీపురం మండలంలో ఎస్ఐ ఓబయ్యతో కలిసి వాహనాలు తనిఖీ చేశారు. గతంలో రోడ్డుప్రమాదాలకు గురైన వాహనాలు పరిశీలించారు. ఎలాంటి రికార్డులు లేని క్వారీకి చెందిన పలువురు లారీ చోదకులకు జరిమానా వేశారు.

ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట

ఏర్పేడు, న్యూస్‌టుడే: స్వర్ణముఖి నదిలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణాపై 'ఈనాడు'లో శనివారం 'అక్రమానికి రాచబాట' శీర్షిక కథనం ప్రచురితం కావడంతో తహసీల్దార్ భార్గవి స్పందించారు. ఆ ప్రాంత వీఆర్వోలతో సమావేశమై ఇసుక తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు నది నుంచి ఇసుక బయటకు తరలించకుండా కందకాలు తవ్వించాలని సూచించారు.

గంజాయి విక్రయదారులకు కౌన్సెలింగ్

చిట్వేలి, న్యూస్‌టుడే: చిట్వేలి మండలంలో గతంలో గంజాయి విక్రయించిన, సేవించిన వారిని పోలీసుస్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చామని సీఐ శ్రీనివాసులు, ఎస్సై వినోద్‌కుమార్ తెలిపారు. గంజాయి వాడకంతో వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ పరిస్థితులు, సమాజ శాంతిభద్రతలపై కలిగే తీవ్రమైన ప్రభావాలను వివరించారు.

● **ఏర్పేడు, న్యూస్‌టుడే:** వికృతమాల పంచాయతీ నీలాద్రి కాలనీలో శనివారం కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఎలాంటి ఆధారాలు లేని 14 ద్విచక్ర వాహనాలు సీజ్ చేశారు. సీఐలు శ్రీకాంత్‌రెడ్డి, జయచంద్ర, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వికృత చేష్టలకు క్షమాపణలు చెప్పాలి

శ్రీకాళహస్తి: తెదేపా నేతల నిరసన ప్రదర్శన

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: కలియుగ దైవమైన శ్రీవేంకటేశ్వర స్వామి చిత్రపటాలను వైకాపా సభ్యులు చెప్పులు వేసుకుని ప్రదర్శించడం క్షమించరాని తప్పని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఇందుకు ప్రాయశ్చిత్తంగా జగన్‌మోహన్‌రెడ్డితో పాటు వైకాపా సభ్యులందరూ క్షమాపణ చెప్పాలని ప్రదర్శన చేపట్టారు. ముక్కంటి ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టెసాయిప్రసాద్, ఎమ్మెల్యే సతీమణి రిషితారెడ్డి, నేతలు చెంచయ్యనాయుడు, రేణుకాదేవి పాల్గొన్నారు.

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: స్థానిక శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో డీసీఎంఎస్ అధ్యక్షుడు జయప్రకాష్ ఆధ్వర్యంలో తెదేపా నాయకులు శనివారం పూజలు చేశారు. జడ్పీటీసీ మాజీ సభ్యురాలు బండారు సుభద్రమ్మ, పఠాన్ మౌలా, పోగూరు శివయ్య, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

పారిశుద్ధ్యాంధ్ర కల సాకారం: ఎమ్మెల్యే కోనేటి

స్వచ్ఛరథాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

పిచ్చాటూరు: స్వచ్ఛరథాలతో పారిశుద్ధ్యాంధ్ర సాధన సాకారమవుతుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. పిచ్చాటూరులో ఆయన శనివారం స్వచ్ఛరథాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ.. ప్రతి గ్రామానికి వచ్చే వాహనాల్లో స్థానికులు ప్లాస్టిక్, ఇనుము, కాగితాల వంటి నిరుపయోగ వస్తువులను వేస్తే తగిన నగదు, నిత్యావసర సామగ్రిని అందిస్తామన్నారు. ఎంపీడీవో మహమ్మద్‌రఫీ, తహసీల్దారు సుబ్రహ్మణ్యం, ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఇళంగోవన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మురళి, జడ్పీటీసీ మాజీ సభ్యురాలు సుమాంజలి, రవిరెడ్డి పాల్గొన్నారు.

వైకాపా బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా మహేష్



రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: వైకాపా బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా తనను నియమించినట్లు రైల్వేకోడూరుకు చెందిన ఇనమాల మహేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం నుంచి నియామక ఉత్తర్వులు అందాయన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్ఠతకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

శ్రీసిటీని సందర్శించిన మాజీ డీజీపీ

మాజీ డీజీపీని సత్కరిస్తున్న శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి

శ్రీసిటీ (వరదయ్యపాళెం), న్యూస్‌టుడే: మాజీ డీజీపీ ఎం. మాలకొండయ్య శనివారం శ్రీసిటీని సందర్శించారు. ఎండీ రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు స్వాగతం పలికి శ్రీసిటీ పారిశ్రామిక ప్రగతి, కార్యకలాపాలను వివరించారు.

వ్యర్థం.. శుభ్రం

కైలాసగిరి ప్రదక్షిణ మార్గంలో 24 కిలోమీటర్ల పొడవునా పేరుకుపోయిన వ్యర్థాలను పురపాలిక కమిషనర్ భవానీప్రసాద్ నేతృత్వంలో పారిశుద్ధ్య కార్మికులు శనివారం శుభ్రం చేశారు. **- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

స్వచ్ఛరథం ప్రారంభం.. పెనగలూరు (పుల్లంపేట), న్యూస్‌టుడే: పెనగలూరు మండలంలో స్వచ్ఛరథాన్ని ఎంపీడీవో విజయరావు ప్రారంభించారు. ప్రజల నుంచి వ్యర్థాలు సేకరించి నిత్యావసర సరకులు అందజేశారు.

వామ్మో.. పుల్లంగేరు వంతెన

పుల్లంపేట, న్యూస్‌టుడే: పుల్లంగేరుపై ఏర్పాటు చేసిన బస్సు వంతెన ప్రమాదకరంగా మారిందని వాహన చోదకుల అంటున్నారు. వంతెనపై ఏర్పాటు ఇనుప కమ్ములపై ఉండాల్సిన రబ్బర్లు పాడైపోవడంతో వాటి మధ్యలో గుంతలు ఏర్పడటంతో వాహనాల రాకపోకల సమయంలో పెద్ద శబ్దాలు వస్తున్నాయి. వేగంగా వచ్చే వాహనాలు ఒక్కసారిగా ఆగితే వెనుక వచ్చే వాహనాలు ఢీకొనే ఘటనలు పలుమార్లు జరిగాయి. అధికారులు మరమ్మతులు చేపట్టి ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

సినిమా చూస్తున్న విద్యార్థులు

ఉల్లాసం నింపేందుకు నో బ్యాగ్ డే

పుల్లంపేట, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో ఉత్సాహం, ఉల్లాసంతో పాటు ఏకాగ్రత నింపడానికే ప్రభుత్వం నో బ్యాగ్ డే నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు మురళీమోహన్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక పాఠశాలలోని విద్యార్థులకు మేము అనే చిత్రాన్ని ప్రదర్శించారు. ఈ సినిమా నిడివి ఒక గంట ఉండటంతో అందరూ మౌనంగా చిత్రాన్ని తిలకించారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో ప్రదర్శించి విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు.

బహిరంగ ప్రకటన

[illegible]

సం/- ఆగిలి ఆనంద్‌కుమార్
ఎం.యస్.సి., ఎం.ఏ., బి.యల్., అడ్వొకేట్,
ఇంటి నెం.II-120/4, పూలవానిగుంట, రేణిగుంట రోడ్డు,
తిరుపతి-517507, సెల్ నెం: 9866509592

ప్రభుత్వం ఆర్థిక చేయూత.. సత్యవేడు, న్యూస్‌టుడే: పేరడం గ్రామానికి చెందిన గోవిందమ్మ ఇల్లు ఇటీవల అగ్నికి ఆహుతైంది. బాధితురాలికి శనివారం ప్రభుత్వం తరపున రూ.5వేలు, 20 కిలోల బియ్యాన్ని వీఆర్వో కలైవన్నన్ అందజేశారు.

అపరిచితులతో అప్రమత్తత.. పుల్లంపేట, న్యూస్‌టుడే: పుల్లంపేట మండలం శ్రీరాములపేటలో ప్రజలకు సైబర్ నేరాలపై సీఐ శ్రీనివాసులు అవగాహన కల్పించారు. ఎస్సై చిన్నరెడ్డెప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదుకు సన్నాహాలు.. పుల్లంపేట, న్యూస్‌టుడే: జనసేన పార్టీ సభ్యత్వ నమోదుకు సన్నాహాలు చేస్తున్నట్లు జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర అన్నారు. శనివారం పుల్లంపేట మండలం అనంతపల్లె పార్టీ కార్యాలయంలో స్థానిక నాయకులకు సభ్యత్వ నమోదుపై అవగాహన కల్పించారు. నాయకులు వెంకటరమణ మల్లి, సుధాకర్ పాల్గొన్నారు.

అన్నప్రసాదాల వితరణ.. శ్రీకాళహస్తి: బ్రహ్మోత్సవాల్లో పల్లకీసేవ మహోత్సవాన్ని పురస్కరించుకుని ముదిరాజ్ సంఘం నేతృత్వంలో అన్నప్రసాదాల వితరణ చేపట్టారు. కార్యక్రమంలో రమణయ్య, కోటేశ్వరరావు, గురుమూర్తి, అయ్యప్ప, మణి, అమరావతి, బత్తినయ్య, సునీత, గోవిందస్వామి, రాజేంద్ర పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలి
సత్యవేడు, న్యూస్‌టుడే: ప్రతి పంచాయతీ సొంత ఆర్థిక వనరులు పెంపొందించుకుని పల్లెల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీడీవో చంద్రశేఖర్ కోరారు. శనివారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఆర్థిక వనరులపై పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు.

విద్యా సామగ్రి వితరణ.. ఏర్పేడు, న్యూస్‌టుడే: ఆకాంక్ష స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని అంజిమేడు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం విద్యాసామగ్రి పంపిణీ చేశారు. యూనిఫాం, పలకలు, రాతపుస్తకాలు, బిస్కెట్లు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఈశ్వర్‌రావు, ప్రసాద్, కోదండరామిరెడ్డి, మునీశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

కంటి అద్దాల పంపిణీ.. పుల్లంపేట, న్యూస్‌టుడే: జిల్లా అంధత్వనివారణ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక బీపీ శేషయ్య సంస్కృత పాఠశాల, టి.కమ్మపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు వైద్యులు ఓబిలేసు తెలిపారు.

విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న వైద్యులు ఓబిలేసు, ఉపాధ్యాయులు

బస్సు కిటికీ బయట చేయి పెట్టిన బాలుడికి గాయం

గాయపడ్డ ఈశ్వర్

నాగలాపురం, న్యూస్‌టుడే: వజ్జావారికండ్రిగకు చెందిన ఈశ్వర్(11) నాగలాపురంలోని ప్రైవేటు పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నాడు. ఆర్టీసీ బస్సులో శనివారం ఉదయం నాగలాపురానికి వస్తున్న బాలుడు.. బస్సు కిటికీ వెలుపల చేయి పెట్టి కూర్చున్నాడు. ఎదురుగా ధాన్యం బస్తాలతో వచ్చిన లారీ బాలుడి చేతికి తగలటంతో అతని చేతికి తీవ్రగాయమైంది. బాలుడికి నాగలాపురంలో ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యసేవలకు తిరుపతి తరలించారు.

కాపర్ వైర్ల దొంగల అరెస్టు

సత్యవేడు, న్యూస్‌టుడే: శ్రీసిటీ పరిధిలోని ఎల్జీ పరిశ్రమ సమీపంలో కాపర్ వైర్ల దొంగతానికి పాల్పడ్డ నలుగురిని తమిళనాడు సరిహద్దు ప్రాంతం శ్రీసిటీ ఆరూరు వద్ద అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై సుధీర్‌రెడ్డి తెలిపారు. శిరణంబూదూరుకు చెందిన రవి, చంద్రబాబు, సింధు, డిల్లీబాబులు శ్రీసిటీ పరిధిలోని రోజుకో పరిశ్రమలో కూలీ పనులు చేసేవారు. వీరు పలు పరిశ్రమల్లో కాపర్‌వైర్లు తస్కరిస్తున్నారు. ఈ నెల 19న ఎల్జీ పరిశ్రమ ప్రతినిధులు వీరిపై ఫిర్యాదు చేయడంతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. శనివారం ఆరూరు వద్ద తనిఖీ చేయగా నిందితుల నుంచి రూ.2.30లక్షల విలువ చేసే కాపర్‌వైరు స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు యతిరాజులు పరారీలో ఉన్నాడు.

ఎస్.ఉప్పరపల్లె సమీపంలో జూదరులు..

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: ఎస్.ఉప్పరపల్లె సమీపంలో శనివారం జూదమాడుతున్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ లక్ష్మీప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. వారి నుంచి రూ.10,150 నగదుతోపాటు రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామని వివరించారు.

పరారైన నిందితుడు అదుపులో.. సత్యవేడు, న్యూస్‌టుడే: గంజాయి కేసులో పరారైన స్థానిక హరిజనవాడకు చెందిన కాళయప్పన్‌ను తమిళనాడు సరిహద్దు మాదరపాకం చెక్‌పోస్ట్ వద్ద శనివారం పట్టుకుని రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై సాయినాథ్ చౌదరి తెలిపారు. గత నెలలో స్థానిక ఉలవసేను వద్ద రెండు కిలోల గంజాయిని ద్విచక్రవాహనంలో తమిళనాడుకు తరలిస్తుండగా నిందితుడు మహేష్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032, వెబ్‌సైట్: www.shriramfinance.me
బ్రాంచ్ కార్యాలయము : పి.ఎం.ఆర్ కాంప్లెక్స్ మెయిన్‌రోడ్డు, రైల్వే కోడూరు, అన్నమయ్య జిల్లా

రూల్-8(3) స్వాధీనతా ప్రకటన

గమనిక: ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ కంపెనీ ఎన్.సి.ఎల్.టి. చెన్నై వారి ఆదేశాల మేరకు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైనది. అనంతరం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" తేది: 30.11.2022 నాటి సర్టిఫికేట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ కు అనుగుణంగా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా తేది: 30.11.2022 నుండి మార్చబడినది.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002(యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్(యస్‌యఫ్‌యల్) యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత ఈ క్రింది తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించవలసినదిగా క్రింద ఉదహరించినబడిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 14తో ప్రకారం సంక్రమించిన అధికారములను దిగువ సంతకందారు అయిన ఎస్ఎఫ్ఎల్ అధీకృత అధికారి వారు వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **మహారాజశ్రీ ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి, కడప వారి** ఆదేశాల మేరకు **ది.20.02.2026న** లాంఛనంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేడమైనది.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా:
1) **కొట్టూరు శ్రీనివాసుల ఆచారి,** తండ్రి కె.జగన్‌మోహన్‌ఆచారి, డి.నెం.10/451, లక్ష్మీనగర్, రైల్వేకోడూరు, అన్నమయ్య జిల్లా
2) **కొట్టూరు లలితా దేవి** భర్త కొట్టూరు శ్రీనివాసుల ఆచారి, డి.నెం.10/451, లక్ష్మీనగర్, రైల్వేకోడూరు, అన్నమయ్య జిల్లా
3) **యెడుగూరి బాల రాజు** తండ్రి యెడుగూరు చెంగల్ రాజు, డి.నెం.6/208, మజీద్ వీధి, రైల్వే కోడూరు, అన్నమయ్యజిల్లా

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.36,85,666/- (ముప్ఫై ఆరు లక్షల ఎనభై ఐదు వేల ఆరు వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, కాంట్రాక్టువల్ ఛార్జీలు, పెనాల్టీలు లతో సహా.

ఋణ ఖాతా నెంబరు:KODR2TF2304290003
డిమాండ్ నోటీసు తేది: 09.06.2025

స్థిరాస్తుల వివరములు:-
కడప జిల్లా, పుల్లంపేట సబ్ జిల్లా, కోడూరు మండలం, అనంతరాజుపేట గ్రామ పంచాయతీ & గ్రామలెక్కదాఖలా సర్వేనెం.938/1 లో ఎ.0.16 సెంట్లు లేదా 774.40 చ.గ. హద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: కడప టు తిరుపతి హైవే రోడ్డు, ఉత్తరం: బండిబాట, దక్షిణం: ఎ.నరసింహారెడ్డి భూమి.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (**SFL**) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: రైల్వే కోడూరు
తేది: 20.02.2026

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

బిల్వ వనం.. భక్తుని దాతృత్వం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మానవసేవను కొందరు మాధవసేవగా భావిస్తారు. మరికొందరు మొక్కల సేవను పరమాత్ముని సేవగా తరిస్తుంటారు. నెల్లూరుకు చెందిన కేశవరెడ్డి బిల్వవనాల అభివృద్ధితో తనభక్తి తత్పరతను చాటుకుంటున్నారు.

నాలుగు ఎకరాల్లో మూడు వేల మొక్కలు

● ముక్కంటి ఆలయానికి అనుబంధంగా ఉన్న భరద్వాజ తీర్థం సమీపంలో నాలుగు ఎకరాల్లో ఏకబిల్వం, త్రిదళం, అఖండ బిల్వం తదితర రకాలకు చెందిన మూడు వేల మొక్కలను వితరణగా ఇచ్చారు. అక్కడితో ఆగిపోలేదు. ఆలయ స్థలంలో బిల్వ మొక్కలు నాటించడం, వాటికి బిందు సేద్యంతో నీటి తడులు అందించేందుకు అయ్యే ఖర్చును భరించారు.

భరద్వాజతీర్థంలో బిల్వవనాల నుంచి పత్రాలు సేకరిస్తున్న ఉద్యానశాఖ సిబ్బంది

ప్రస్తుతం ఆయన ఇచ్చిన మొక్కలతో నాలుగు ఎకరాల్లో పలు చోట్ల బిల్వవనాలు సిద్ధమయ్యాయి.

శివయ్య పూజకు..

ఇది వరకు రోజుల్లో బిల్వార్చనకు అవసరమైన బిల్వం కోసం నానా ప్రయాసలు పడుతూ వచ్చారు. ప్రస్తుతం నాలుగు ఎకరాల్లో విస్తారమైన బిల్వవనాలు అభివృద్ధి కావడంతో రోజూ ఉద్యానశాఖ ఉద్యోగులు ఇక్కడి బిల్వ దళాలను పవిత్రంగా తీసుకెళ్లి ముక్కంటి ఆలయంలో అందజేస్తున్నారు. బిల్వ అర్చనతో పాటు అభిషేకం పూర్తయ్యాక శివయ్యపై ఇక్కడి బిల్వ పత్రాన్ని వాయులింగేశ్వరునికి రోజూ అలంకరిస్తున్నారు.

(c) eenadu

సూళ్లూరుపేట

• సూళ్లూరుపేట • వెంకటగిరి

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణ

వెంకటగిరి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని పలువురు బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పంపిణీ చేశారు. శనివారం తెలుగుగంగ అతిథిగృహంలో నేతలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి చెక్కులు అందించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ గంగాడు నాగేశ్వరరావు, ఎంపీపీ తనూజారెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ విశ్వనాథం, నేతలు రాజేశ్వరరావు, సత్యనారాయణ, రఘురామ్‌రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నవగ్రహాల నగరోత్సవం

వెంకటగిరి, న్యూస్‌టుడే: కుమ్మరగుంటలోని అయ్యప్పస్వామి ఆలయంలో నూతనంగా ప్రతిష్ఠించనున్న నవగ్రహాలను శనివారం పురవీధుల్లో ఊరేగించారు. ఈసందర్భంగా ఆలయంలో కలశస్థాపన, కుంభాలంకారం, విశేషహోమ పూజలు చేపట్టారు. అనంతరం నవగ్రహ, సకలదేవతా హోమాలు చేపట్టారు. నగరోత్సవం అనంతరం శయనాధివాసంలో నవగ్రహాలను ఉంచారు. నేడు నవగ్రహ ప్రతిష్ఠ, మహా పూర్ణాహుతి, సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులకు అన్నదానం చేశారు.

ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వ ప్రాధాన్యం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయశ్రీ

సూళ్లూరుపేట పట్టణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా సూళ్లూరుపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రిలోని రోగులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. శానిటేషన్ సిబ్బందితో మాట్లాడి ఎప్పటికప్పుడు చెత్త తొలగించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ ఆకుతోట రమేష్, సీనియర్ నాయకుడు సుధాకర్‌రెడ్డి, ఏజీ కిషోర్, సూపరింటెండెంట్ రమేష్ బాబు, తహసీల్దారు గోపీనాథ్‌రెడ్డి, పురపాలిక కమిషనర్ చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

మాతృభాష గొప్పతనం తెలుసుకోవాలి

ఉపాధ్యాయులతో కవుల వేషధారణలో ఉన్న విద్యార్థులు

తడ, న్యూస్‌టుడే: అమ్మ లాంటి మాతృ భాషను ఎప్పటికీ మరవద్దని మండల విద్యాశాఖాధికారి వేములు అన్నారు. తడ జడ్పీ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మాతృ భాష వైభవాన్ని చాటిన శ్రీకృష్ణదేవరాయలు, గిడుగు రామ్మూర్తి, గురజాడ అప్పారావు తదితరుల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలో అష్టదిగ్గజ కవుల వేషధారణతో భువన విజయ నాటకాన్ని ప్రదర్శించారు. కవితలు, నృత్యం పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం హరిత, ఉపాధ్యాయులు వెంగయ్య, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్‌లో మంటలు

రహదారిపై కమ్ముకుపోయిన పొగ

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని డంపింగ్‌యార్డ్ వద్ద ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. భారీగా పొగ రహదారిని కమ్మేయడంతో వాహనాలు కనిపించక ప్రమాద పరిస్థితి నెలకొంది. అక్కడున్న స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. రాకపోకలు పునరుద్ధరించారు.

ఖాళీ స్థలాలపై యాభై శాతం పన్ను తగ్గింపు

యజమానులకు తగ్గనున్న భారం

నాయుడుపేట పట్టణం, సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: ఖాళీ స్థలాలకు ఇకపై యాభై శాతం పన్ను తగ్గించడంతో యజమానులకు కొంత ఊరట లభించనుంది. స్థలాల యజమానులకు ప్రయోజనం కలిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మార్పులు చేస్తోంది. దీంతో పురపాలక సంఘాలకు నష్టం చేకూరినా ప్రజలకు మేలు చేసేలా నిర్ణయం తీసుకున్నారు.

● నాయుడుపేటలో ఖాళీ స్థలాలు రెండు నుంచి మూడు వేలు, వెంకటగిరిలో 847, సూళ్లూరుపేటలో వెయ్యి నుంచి రెండు వేల వరకు ఖాళీ స్థలాలున్నాయి. ఆ యజమానులకు లబ్ధి చేకూరనుంది.

0.2 శాతం సుంకం విధింపు

పురపాలక సంఘాల పరిధిలోని నిర్మాణాలు చేపట్టే ఖాళీ స్థలాలకు మూడేళ్లకు అధికారులు రిజిస్ట్రేషన్ విలువలో 0.2 శాతం పన్ను చెల్లించుకుంటున్నారు. తాజా నిర్ణయంతో ఇది కాస్త సగానికి తగ్గనుంది. దీంతో పురపాలక సంఘాలకు కొంత నష్టం ఏర్పడే అవకాశం ఉన్నా.. ప్రజలకు మేలు చేకూరనుంది. దీంతో నిర్మాణాలు పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

ఏటా వందల్లో నిర్మాణాలు

ఒక్కో పురపాలక సంఘం పరిధిలో ఏడాదికి 100 నుంచి 500 వరకు భవన నిర్మాణాలు జరిగే అవకాశముంది. భవన నిర్మాణ అనుమతులకు అధికారుల వద్దకు వెళితే ఖాళీ స్థలాలకు పన్ను చెల్లించుకుంటున్నారు. ఆన్‌లైన్‌లో నిర్మాణానికి దరఖాస్తు చేసిన వెంటనే రిజిస్ట్రేషన్ విలువ మేరకు చెల్లించాలని చూపిస్తోంది. యజమానులు ఖాళీ స్థలాల పన్ను చెల్లించి తర్వాత నిర్మాణ అనుమతులు పొందుతారు. కొత్త పద్ధతితో ఆన్‌లైన్‌లోనూ మార్పులు చేయాల్సి ఉంది. ఈ పద్ధతిని గత తెదేపా హయాంలోనే అమలు చేయాలని నిర్ణయించింది. తర్వాత వైకాపా పక్కన పెట్టింది. తాజాగా కూటమి ప్రభుత్వం అప్పట్లో ఇచ్చిన హామీ మేరకు నిర్ణయం తీసుకుంది.

పరిశుభ్రంగా ఖాళీ స్థలాలు

ఖాళీ స్థలాలకు పన్ను యాభైశాతం తగ్గడంతో పరిశుభ్రంగా మారనున్నాయి. ఇప్పటికే పురపాలక సంఘాల్లో అధికారులు ఖాళీ స్థలాలను శుభ్రం చేసి చెత్త చెదారం వేయకుండా చేసేందుకు బోర్డులు అమర్చింది. దోమలకు నిలయాలుగా మారుతున్నాయని సంబంధిత యజమానులు ఖాళీ స్థలాల్ని శుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పిస్తున్నారు.

నిర్మాణ రంగానికి ప్రోత్సాహం

పురపాలక సంఘాల్లో నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించేందుకు ఖాళీ స్థలాలకు యాభై శాతం పన్ను తగ్గిస్తున్నారు. నిర్మాణాలకు భారీగా నగదు ఖర్చు అయ్యే అవకాశముండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. వీఎల్‌టీ అనుమతులు పొందాక ఐదు అంతస్తుల భవన నిర్మాణాలు మూడేళ్లలో, ఐదు కంటే ఎక్కువ అంతస్తుల నిర్మాణాలను ఆరేళ్లలోపు పూర్తి చేయాల్సి ఉంది. ఈ నిబంధనల మేరకు నిర్మాణాలు చేపట్టిన వాటికే వీఎల్‌టీ వర్తించనుంది. ఈ విషయమై కమిషనర్ ఎస్‌కే.ఫజులుల్లా మాట్లాడుతూ జీవో ఉత్తర్వులు అమల్లోకి వచ్చాక ఖాళీ స్థలాలకు యాభైశాతం పన్ను తగ్గించి చెల్లించుకుంటామన్నారు.

బాధ్యతలు చేపట్టిన పుర కమిషనర్

కమిషనర్ కిరణ్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న మేనేజర్

వెంకటగిరి, న్యూస్‌టుడే: పురపాలక నూతన కమిషనర్‌గా కిరణ్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న కమిషనర్ వెంకట్రామిరెడ్డి బదిలీపై వెళ్లారు. ఈ క్రమంలో నెల్లూరు ఎన్టీఆర్ కార్పొరేషన్‌లో ఎగ్జిక్యూటివ్ ఆడిట్ అధికారిగా పనిచేస్తున్న కిరణ్ వెంకటగిరికి డిప్యుటేషన్‌పై వచ్చారు. గ్రామశక్తి పోలేరమ్మ దర్శనం అనంతరం కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. కమిషనర్‌కు ఇన్‌ఛార్జి కమిషనర్ సాంబశివరావు బాధ్యతలు అప్పగించారు. సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించి పన్నుల వసూళ్లు, పారిశుద్ధ్యం, సచివాలయాల పనితీరుపై సమీక్షించారు. అధికారులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

ఏడు కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు

నాయుడుపేట, న్యూస్‌టుడే: ఈనెల 23 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల పరీక్షలకు విద్యాశాఖ అధికారులు ఏడు పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశారు. నాయుడుపేట పట్టణంలో పెసలగురప్పశెట్టి ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఏపీఎస్‌డబ్ల్యూ బాలుర గురుకులం, శ్రీవేమ, విశ్వం జూనియర్ కళాశాలలతో పాటు సూళ్లూరుపేట పట్టణంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల, విక్రమ్ కళాశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులు రోజూ ఉదయం 8 గంటలకల్లా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు.

డాక్టరేట్ ప్రదానంపై అభినందనలు

చిట్టమూరు, న్యూస్‌టుడే: మండలంలోని కొత్తగుంట, నాయుడుపేటలోని శ్రీవేమ, టీఎంఆర్ విద్యాసంస్థల అధినేత తంబిరెడ్డి మనోహర్‌రెడ్డికి అమెరికన్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. శనివారం కళాశాల ఆవరణలో అభినందన సభ నిర్వహించారు. డైరెక్టర్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ రహంతుల్లా, మేనేజర్ శీనయ్య పాల్గొన్నారు.

కార్యకర్తలను పరామర్శించిన మాజీ ఎంపీ

మాజీ ఎంపీ వరప్రసాదరావు, నాయకులు

వాకాడు, న్యూస్‌టుడే: తిరుపతి మాజీ ఎంపీ, భాజపా నేత వెలగపల్లి వరప్రసాదరావు వాకాడు మండలంలో శనివారం పర్యటించారు. మండలంలోని అంజలాపురం గ్రామంలో వైకాపా నాయకులు బూడిదయ్య ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కల్లూరు సర్పంచి విజయభాస్కర్‌రెడ్డి మేనల్లుడు ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను వరప్రసాదరావు పరామర్శించారు. ఆయన వెంట భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు పాపారెడ్డి పురుషోత్తంరెడ్డి ఉన్నారు.

టిడ్కో ఇళ్లకు దరఖాస్తుల స్వీకరణ

నాయుడుపేట పట్టణం: బిరదవాడ వద్దనున్న ఖాళీ టిడ్కో ఇళ్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లుగా కమిషనర్ ఎస్‌కే.ఫజులుల్లా పేర్కొన్నారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

నేడు కరెంటు ఉండని వేళలు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని 33 కేవీ సబ్‌స్టేషన్ వెళ్లే 11కేవీ సప్తగిరి ఫీడర్ కండక్టర్ తీగలు దెబ్బతినడంతో కొత్తవి అమర్చేందుకు ఆదివారం మరమ్మతులు చేస్తామని, దీంతో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకూ విద్యుత్తు సరఫరా ఉండదని ఏఈ శివశంకర్ పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

నాయుడుపేట: 80085 73970
సూళ్లూరుపేట: 88979 08890
వెంకటగిరి: 80085 73966
సమయం 10 AM TO 1 PM

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: సమస్య: సూళ్లూరుపేట మండలంలోని వదిరి గ్రామంలో రాత్రిపూట విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి. - ప్రసన్న

సమాధానం: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - శేఖర్‌బాబు, ఏడీ, విద్యుత్తుశాఖ

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని సాయినగర్ సాయిబాబా గుడి సమీపంలో కాలువలో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు ముందుకు సాగడంలేదు. దుర్వాసన వస్తోంది. - భరత్, స్థానికుడు

సమాధానం: పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. - కె.చిన్నయ్య, పురపాలక సంఘ కమిషనర్

ఓజిలి, న్యూస్‌టుడే: సమస్య: కురుగొండలో తాగునీరు మూడు రోజులకు ఒకసారి సరఫరా చేస్తున్నారు. నీటి కోసం అవస్థలు పడుతున్నాం. - వెంకటయ్య, స్థానికుడు

సమాధానం: పైపులైన్లకు మరమ్మతులు చేపట్టి తాగునీరు అందించే విధంగా చర్యలు చేపడతాం. - సురేష్, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్

సమస్య: కురుగొండలో పట్టపగలే విద్యుత్తు దీపాలు వెలుగుతున్నాయి. - సుబ్రహ్మణ్యం, స్థానికుడు

సమాధానం: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - అనిల్‌కుమార్, విద్యుత్తుశాఖ, ఏఈ

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: పురపాలక సంఘంలో దోమల ఉద్ధృతి ఎక్కువగా ఉంది. దోమల మందు పిచికారీ చేయాలి. - రవీంద్రనాయుడు, స్థానికుడు

సమాధానం: దోమల మందు పిచికారీ చేస్తాం. - ఎస్‌కే.ఫజులుల్లా, కమిషనర్ నాయుడుపేట

తడ, న్యూస్‌టుడే: సమస్య: స్థానిక బీసీకాలనీకి వెళ్లే మార్గంలో విద్యుత్తు స్తంభానికి తీగలు అల్లుకున్నాయి. పశువులు, చిన్న పిల్లలు సంచరించే ప్రదేశం కావడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. - రమేష్, స్థానికుడు

సమాధానం: తీగలు వెంటనే తొలగిస్తాం. ఎలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చర్యలు చేపడతాం. - మురళి, డిస్కం ఏఈ

వెంకటగిరి, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని మసులాపేటలోని బంగారమ్మ ఆలయం వీధిలో కాలువలో వ్యర్థాలు తొలగించి నెలలు కావస్తోంది. దీంతో దుర్వాసన వస్తోంది. - వెంకటేశ్వర్లు, స్థానికుడు

సమాధానం: పరిశీలించి కాలువలో వ్యర్థాలను తొలగిస్తాం. - రామారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

యాచవరంలో ఆలయ పనుల పరిశీలన

బాలాయపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని యాచవరం గ్రామానికి శనివారం కమ్మగ్గొలలి ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి జెట్టి కుసుమకుమార్ వచ్చారు. దాతల సాయంతో నూతనంగా నిర్మిస్తున్న ఆలయ పనులను గ్రామస్థులతో కలిసి సందర్శించారు. దేవాదాయశాఖ స్థపతి విభాగం గౌరవ సలహాదారు సుందరరాజన్‌తో కలిసి పరిశీలించిన ఆయన నిర్మాణ తీరును అడిగి తెలుసుకున్నారు.

ఐదేళ్లుగా.. అసంపూర్తిగా!

నాయుడుపేట మండలంలోని ద్వారకాపురం గ్రామంలో నాడు నేడు ద్వారా చేపట్టిన అదనపు తరగతి గది నిర్మాణం అయిదేళ్లుగా అసంపూర్తిగా ఉంది. సగం పూర్తయ్యాక బిల్లుల చెల్లింపులో జాప్యం కారణంగా గుత్తేదారు పనులు ఆపేశారు. ఇందుకు సంబంధించిన రెండు వందల బస్తాల సిమెంటు కూడా గదిలో పనికి రాకుండా గడ్డకట్టింది. దీనిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నాయుడుపేట

తొట్టెలు కట్టారు.. నీరు మరిచారు

ఓజిలి మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా వేసవిలో పశువులు నీరు తాగేందుకు 34 నీటి తొట్టెలను ప్రభుత్వం మంజూరు చేసింది. తొట్టెలు కట్టారు కానీ అందులో నీరు నింపడం మరిచారు. వేసవికాలం ప్రారంభం కావడంతో మూగజీవాలు తాగునీటి కోసం అవస్థలు పడుతున్నాయి. అధికారులు స్పందించి నీరు నింపే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. - న్యూస్‌టుడే, ఓజిలి

నిరుపయోగంగా సంపద కేంద్రాలు

ఓజిలి మండలంలోని 17 పంచాయతీల్లో 2017లో అప్పటి ప్రభుత్వం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసింది. నాడు వీటిని బాగానే ఉపయోగించినా తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా పాలకులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేశారు. దీంతో అవి నిరుపయోగంగా మారాయి. అధికారులు స్పందించి ఈ కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. - న్యూస్‌టుడే, ఓజిలి

విన్నమాల కాలువ ఆక్రమణ

నాయుడుపేట రజక కాలనీ, బజారు వీధుల మీదుగా ప్రవహించే విన్నమాల కాల్వపై రోజురోజుకూ ఆక్రమణలు పెరుగుతున్నాయి. గతంలో యాభై అడుగులకు పైగా వెడల్పుతో ఉండే కాలువ క్రమేణా పిల్ల కాలువలా మారుతోంది. ఇరువైపులా ఆక్రమణలు పెరుగుతున్నా నీటి పారుదల శాఖ అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. - న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం

నిర్మించారు.. వదిలేశారు

నాయుడుపేట మండలం మేనకూరు ఎన్‌జేఆర్ కాలనీలో అంబేడ్కర్ జీవన్‌ధార ప్రాజెక్టు కింద నిర్మించిన తాగునీటి ట్యాంకు నిరుపయోగంగా మారింది. పదేళ్లక్రితం ఇక్కడ రూ.10 లక్షల వ్యయంతో ట్యాంకు నిర్మించారు. గ్రామ పంచాయతీ అధికారులు నిర్వహణ సరిగ్గా చేయకపోవడంతో అపరిశుభ్రంగా తయారైంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నాయుడుపేట

భూ ఆక్రమణలపై అధికారుల పరిశీలన

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని మన్నారుపోలూరులో జగనన్న కాలనీ సమీపంలో ప్రభుత్వ భూమి ఆక్రమణలపై అధికారులు తనిఖీలు చేపట్టారు. శనివారం తహసీల్దారు గోపీనాథ్‌రెడ్డి స్థానికులు ఇచ్చిన ఫిర్యాదులపై ప్రభుత్వ భూమిని పరిశీలించారు. కొలతలు చేపట్టి భూ పరిమితులు నిర్ధారించారు. సర్వే నంబర్ 102-2లో 5.03 ఎకరాల ప్రభుత్వ భూమిలో సుమారు 0.74 సెంట్లలో అక్రమ కట్టడాలు జరిగాయని తేల్చారు. పురపాలిక అధికారులు దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారన్నారు.

పరిశుభ్రత పాటించండి.. ఆరోగ్యంగా ఉండండి

ఓజిలి, న్యూస్‌టుడే: మండలంలోని కర్రబల్లువోలు, అత్తివరం, కురుగొండ, భట్లకనుపూరు, భువనగిరిపాళెం, తదితర గ్రామాల్లో పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో సచివాలయ, వైద్య సిబ్బంది శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో సచివాలయ సిబ్బంది, ఉపాధిహామీ వేతనదారులు మురుగు తొలగించారు. అనంతరం గ్రామాల్లో ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకొని, ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రేణుక, శశికుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించాలి

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌ను సత్కరించిన నాయుడుపేట నాయకులు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌ను శనివారం విజయవాడలోని పార్టీ కార్యాలయంలో నాయుడుపేట భాజపా నాయకులు కలిశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసికట్టుగా పని చేసి మంచి ఫలితాలు సాధించాలని, త్వరలో నాయుడుపేటకు వస్తామని మాధవ్ తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆశ చెంచుకృష్ణయ్య, నాయకులు అమరావతి రామయ్య, చంద్రారెడ్డి, ఎస్సీ సెల్ మాజీ రాష్ట్ర కార్యదర్శి విజయభాస్కర్ మాధవ్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

అపరిశుభ్రతపై మండిపాటు

వెంకటగిరి, న్యూస్‌టుడే: సామాజిక ఆరోగ్య కేంద్రంలో అపరిశుభ్రతపై ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మండిపడ్డారు. శనివారం ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మరుగుదొడ్లను పరిశీలించి సిబ్బందిపై మండిపడ్డారు. మరోసారి వచ్చే సమయానికి శుభ్రంగా ఉంచాలన్నారు. గుండెపోటుకు రూ.50 వేల విలువ చేసే మందులు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయన్నారు. గత ప్రభుత్వంలో మందులు లేక రోగులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వంలో అన్నిరకాల మందులు అందుబాటులో ఉంచామన్నారు. కార్యక్రమంలో వైద్యులు సాయి, నేతలు చంద్రమౌళిరెడ్డి, మురళి పాల్గొన్నారు.

సిమెంటు రోడ్లకు జడ్పీ నిధులు

తడ, న్యూస్‌టుడే: గ్రామాల్లో సిమెంటు రోడ్ల ఏర్పాటుకు రూ.30లక్షల జడ్పీ నిధులు మంజూరైనట్లు శనివారం ఎంపీడీవో శేఖర్ నాయక్ తెలిపారు. ఇందులో పూడి గ్రామంలో 207 మీటర్ల రహదారి నిర్మాణానికి రూ.10లక్షలు, భీములవారిపాళెంలో 430 మీటర్ల నిర్మాణానికి రూ.20లక్షల చొప్పున కేటాయించినట్లు చెప్పారు. ఈ పనులను వన్నెకుల క్షత్రియ డైరెక్టర్, మండల తెదేపా అధ్యక్షుడు కె.శెల్వం పరిశీలించారు.

దారి సమస్యకు పరిష్కారం

డక్కిలి, న్యూస్‌టుడే: డక్కిలి మండలం వెలికల్లులో పంట పొలాలకు వెళ్లే దారి ఆక్రమణలకు గురైందనే ఫిర్యాదుపై తహసీల్దారు శ్రీనివాసులు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతుల అవసరాలకు వినియోగించే దారిని ఆక్రమించడం సరికాదని సూచించారు. రాకపోకల కోసం 20 అడుగుల వెడల్పు కలిగిన దారి ఉండేలా ఒప్పించి సమస్య పరిష్కరించామన్నారు.

దుర్వాసన భరించాల్సిందేనా..?

పట్టణంలోని మన్నారుపోలూరులో రహదారి పక్కన చెత్త వేయడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. చెత్త తొలగించకపోవడంతో దుర్వాసన వస్తోందని వాపోతున్నారు. అధికారులు స్పందించి తొలిగించే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సూళ్లూరుపేట పట్టణం

జాలరికి చిక్కిన పెద్దచేప

వాకాడు, న్యూస్‌టుడే: మండలంలోని తూపిలిపాలెం సముద్రంలో శనివారం ఉదయం వేటకు వెళ్లిన జాలర్లకు 72 కిలోల పెద్ద టేకుచేప వలలో చిక్కింది. ఇలా అరుదుగా పెద్ద చేపలు దొరుకుతాయని మత్స్యకారులు చెబుతున్నారు. దాన్ని పలువురు ఆసక్తిగా చూశారు.

ఆగమోక్తంగా కుంభ ఆరాధనోత్సవం

కుంభంతో ప్రాకారోత్సవం చేస్తున్న అర్చకులు, తితిదే సిబ్బంది

నాగలాపురం, న్యూస్‌టుడే: నాగలాపురం వేదనారాయణుని మహా సంప్రోక్షణ కార్యక్రమంలో భాగంగా శనివారం వైఖానస ఆగమోక్తంగా కుంభ ఆరాధన నిర్వహించారు. ఉదయం నిత్య కైంకర్యాల అనంతరం మహామండపంలో పూర్ణాహుతి సమర్పించారు. 60 మంది రుత్వికులు కుంభ ఆరాధన కార్యక్రమాన్ని చేశారు. యాగశాల నుంచి మంత్రజల కుంభాలతో ప్రాకారోత్సవం చేసి గోపుర కలశాలను అభిషేకించారు.

కట్టెల సూత్రధారి.. పట్టని అధికారి

పేరిపాటితిప్ప వద్ద ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నరికిన కట్టెలు

చిట్టమూరు, న్యూస్‌టుడే: చిట్టమూరు మండలం బురదగాలి కొత్తపాలెం పంచాయతీలోని వన్యప్రాణి సంరక్షణ విభాగం అటవీ శాఖ పరిధిలోని ప్రభుత్వ భూముల్లో అక్రమంగా చెట్లు నరుకుతున్నారు. లక్షలాది రూపాయల విలువైన కర్రతుమ్మ చెట్లను గత నాలుగు రోజుల కిందట నరికేశారు. అంతలో గ్రామస్థులు అడ్డుకోవడంతో అధికారుల దృష్టికి వచ్చింది. పంచాయతీ పరిధిలోని కుమ్మరిపాలెం రెవెన్యూ పేరపాటితిప్ప గ్రామంలో పులికాట్ సరస్సు ప్రాంతంలో సర్వే నంబరు 254లోని చెరువు పోరంబోకు భూముల్లో నరికి కొంత మేర తరలించారు. ఈ విషయాన్ని గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో కూలీలను, వాహనాన్ని, పరికరాలను స్వాధీనం చేసుకొని పోలీసు స్టేషన్‌లో ఉంచారు. అనంతరం వారిని వదిలేశారు. గూడూరు నుంచి వచ్చిన వ్యక్తి అక్రమంగా చెట్లు నరికి తరలిస్తున్నారు.

పట్టించుకోని అటవీ, పంచాయతీ సిబ్బంది..

బురదగాలి కొత్తపాలెం పంచాయతీ పరిధి మొత్తం అటవీ శాఖ పరిధిలో ఉంది. అక్కడ చెట్లు నరకాలన్నా, రోడ్లు వేయాలన్నా, కనీసం రోడ్డుకు పడ్డ గండిని పూడ్చాలన్నా అటవీ శాఖ అనుమతులు తీసుకోవాలి. చెట్లు నరికివేత పులికాట్ సరస్సులో జరగడంతో వీరికి అనుమతులు ఎలా వచ్చాయన్నది ప్రశ్న.

అనుమతులు ఉండాలి..

పంచాయతీ పాలకులు, అధికారులు తీర్మానంతోనే కర్రతుమ్మ చెట్లు నరికి వేతకు అధికారుల ద్వారా వేలం నిర్వహించాలి. అలాంటిది ఏమీ లేకుండా గూడూరు నుంచి వచ్చి ఇక్కడ అక్రమంగా చెట్లు నరకడం వెనుక అటవీ శాఖ, పంచాయతీ సిబ్బంది ప్రమేయం ఉందని ఆ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. వైకాపాకు చెందిన సర్పంచి గత పది రోజులుగా చెట్లు నరికివేతకు అనుమతులు ఇవ్వాలంటూ అధికారుల చుట్టూ తిరుగుతున్నా అనుమతులు రాలేదు. మరో నెలన్నర రోజుల్లో ఆయన పదవీ కాలం పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో ఇక్కడ చెట్లు నరకడంపై సర్వత్రా చర్చనీయాంశమైంది.

నాటి నిర్లక్ష్యం..

గత ఐదేళ్ల వైకాపా పాలనలోనూ పంచాయతీ పాలకులు వేలం పాటలు లేకుండానే అక్రమంగా చెట్లు నరికివేత చేపట్టేవారని చెబుతున్నారు. ఇందులో అటవీశాఖ, పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం ఉందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై అటవీశాఖ రేంజర్ రమణయ్యను వివరణ కోరగా.. దీనిపై విచారిస్తామని తెలియజేశారు.

16 సవర్ల బంగారు ఆభరణాలు చోరీ

క్రైం కార్నర్

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని పండ్లూరు గ్రామం వద్ద జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న కిన్నెర హోటల్‌లో బంగారం చోరీకి గురైంది. శుక్రవారం రాత్రి జరిగిన ఓ వేడుకలో రేణిగుంట వాసి శిల్ప బ్యాగులో దాచిన 16 సవర్ల బంగారు ఆభరణాలను గుర్తు తెలియని వ్యక్తులు దోచుకెళ్లారు. దీంతో బాధితురాలు రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. సీఐ వెంకటేష్, సిబ్బంది దర్యాప్తు చేస్తున్నారు.

మనస్తాపంతో ఆత్మహత్య

చిట్టమూరు, న్యూస్‌టుడే: మండలంలోని మొలకలపూడి గిరిజన కాలనీకి చెందిన మచ్చా రవి(45) మనస్తాపంతో పురుగు మందు తాగి శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆయన భార్య అనారోగ్యంతో ఉండటంతో మనస్తాపానికి గురైనట్లు పోలీసులు తెలిపారు. ఆ మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై నాగరాజు తెలియజేశారు.

బహిరంగ ప్రకటన

[illegible]

షెడ్యూల్

[illegible]

సం/- ఆగిలి ఆనంద్‌కుమార్
ఎం.యస్.సి. ఎం.ఎ., బి.యల్., అడ్వొకేట్,
ఇంటి నెం.11-120/4, పూలవానిగుంట, రేణిగుంట రోడ్డు,
తిరుపతి-517507, సెల్ నెం: 9866509592

(c) eenadu

అడవిలో ఆతిథ్యం!

★ 'టైడా'లో టెంట్ సిటీ
★ లంబసింగిలో కొండలపై మరొకటి

ఈనాడు, విశాఖపట్నం

పర్యాటకులకు అరుదైన ఆతిథ్యాన్ని ఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) అందిస్తోంది. పచ్చని కొండలపై ప్రకృతి అందాల నడుమ సందర్శకులను ఆకట్టుకునేలా 'టెంట్ సిటీ'లు నిర్మిస్తోంది. అల్లూరి సీతారామరాజు జిల్లా టైడా, లంబసింగిలో ఈ ప్రాజెక్టులు చేపట్టారు. టైడాలో నిర్మాణాలు ఇప్పటికే పూర్తవ్వగా అందుబాటులోకి తీసుకొచ్చారు.

టైడాలో కొండపై పచ్చని చెట్ల నడుమ ఇలా...

రెండు నమూనాల్లో: కొరియా నుంచి దిగుమతి చేసిన ఫ్యాబ్రిక్‌తో ప్రత్యేకంగా టెంట్లు నిర్మిస్తున్నారు. ఒక్కో టెంట్ సైడ్ వాల్స్ ఏడు అడుగులుంటున్నాయి. మధ్యలో 12 అడుగుల ఖాళీ ప్రదేశం ఉంటుంది. వేడి, చల్లదనాన్ని నియంత్రించేలా మూడు, నాలుగు పొరలతో ఆకట్టుకునేలా నిర్మిస్తున్నారు. కొన్ని టెంట్లను త్రిభుజాకారం, మరికొన్నింటిని ఇగ్లూ నమూనాల్లో నిర్మిస్తున్నారు. లోపల అన్ని రకాల వసతులు కల్పిస్తున్నారు. ప్రత్యేక పడక గది, పందిరి మంచం, ఆరుబయట కుర్చీలు, విద్యుత్తు అలంకరణలు, టీవీ సౌకర్యం ఏర్పాటు చేశారు. ముఖ్యంగా పచ్చదనం మధ్యలో బయట వాతావరణం కనిపించేలా గ్లాసులతో టెంట్లు నిర్మించడం ఇక్కడి ప్రత్యేకత. వెన్నెల రోజుల్లో మరింత మనోహరంగా ఉంటుంది.

లోపల ఇలా..

రూ.4 కోట్లతో..

'టైడా' వద్ద జంగిల్ బెల్స్‌లో గతంలో వెదురుతో గదులు నిర్మించారు. అవి శిథిలమవగా వాటి స్థానంలో కొత్తగా టెంట్ సిటీ నిర్మించారు. ఇక్కడ 12 గదులు పర్యాటకులకు అందుబాటులో ఉంచారు. ఎంతో మంది ప్రముఖులు వీటిపై ఆసక్తి చూపుతున్నారు. ఒకసారి వచ్చిన వారు మళ్లీ మళ్లీ వస్తున్నారు.

● హైదరాబాద్ నుంచి ఐటీ ఉద్యోగులు వాహనాలు బుక్ చేసుకొని మరీ వస్తున్నారు. ఈ డిమాండు నేపథ్యంలో లంబసింగిలో 15 గదుల నిర్మాణ పనులు ఇప్పటికే ప్రారంభించారు. ఇందు కోసం రూ.4 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇక్కడ కొండలపై సమతల ప్రదేశాన్ని అభివృద్ధి చేసి ఇగ్లూ తరహా టెంట్లు నిర్మించనున్నారు.

గదులన్నీ నవీకరణ

అరకులో మయూరి రిసార్టులో 101 గదులు, వ్యాలీ రిసార్టులో 68 గదులను పూర్తిగా నవీకరించాం. ఆధునిక వసతులతో సిద్ధం చేశాం. మయూరి వద్ద బడ్జెట్లో నిర్మించిన అమీబా గదులు 12 అందుబాటులోకి వచ్చాయి. రూ.14 కోట్లతో పునరుద్ధరణ పనులు చేపట్టాం. విశాఖ అప్పూఘర్ రిసార్టులో వంద మందికి సరిపడే హాలు అన్ని రకాలుగా ఉపయోగించుకోవచ్చు. అరకులోనూ ఒక హాలు ఉంది. టైడాలోని టెంట్లకు... బడ్జెట్ రూ.2,940, ఏసీ ప్రీమియం రూ.4,200, ఏసీ డీలక్స్ రూ.3,360, ఏసీ లగ్జరీకి రూ.5,250గా ధరలు నిర్ణయించాం' అని ఏపీటీడీసీ డీవీఎం **జి.జగదీష్** పేర్కొన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు అన్ని కులాల సాఫ్ట్‌వేర్ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' అన్ని కులాల సాఫ్ట్‌వేర్ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెంలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది. ★ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, ఫిబ్రవరి 22న) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ★ వివరాలకు 9154918858, 8008621414 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు. - న్యూస్‌టుడే, అక్కయ్యపాలెం

SITE FOR SALE
P.M.PALEM, I.T. PARK CENTERలో 700 గజాలు అమ్మకం.
100, 200 చ॥గ॥ విడివిడిగా కూడా అమ్మబడును.
Per Sq.yd: 60,000
BOYAPALEMలో 1500 గజాలు అమ్మకంనకు కలదు.
Nr. 100 FT Rd, PARTSగా కూడా అమ్మబడును.
Per Sq.yd: 26000
8074219582

LITTLE ANGELS
ENGLISH MEDIUM SCHOOL, VISAKHAPATNAM
(Affiliated to CBSE, New Delhi)
SECTOR -3, MVP Colony, Visakhapatnam. 0891-2553221 / 2501951
Email: littleangels@yahoo.co.in
Website: www.littleangels.org.in

WANTED PASSIONATE TEACHERS AND SUPPORT STAFF FOR 2026-27 (A.Y)

Graduate / Postgraduate Teachers with B.Ed. in the subject concerned, possessing excellent communication skills in English, **may apply ONLINE only through the School Email ID or via the Careers section of the School Website.** Applicants are expected to demonstrate strong subject knowledge, effective classroom management, and high standards of teaching practice.

TET/CTET QUALIFIED TEACHERS WHO HAVE TAUGHT IN REPUTED CBSE SCHOOLS WILL BE PREFERRED

KINDERGARTEN TEACHER : Qualification - B.Ed./Montessori Trained/ Diploma and PG Diploma courses in Early Childhood Care and Education Program
PRIMARY CLASSES (1 to 3): Telugu, English, Social Studies
MIDDLE CLASSES (4 to 7) : Hindi, English, Maths, General Science, Social Science
SECONDARY CLASSES (8 to 10) : Hindi, Telugu, English, Maths, Physics, Biology, Computer Science, Social Science,
Music Teacher (Vocal) with a degree or diploma in Music from an institute recognized by the State/Central Government
PHYSICAL EDUCATION TEACHER (MALE) : with B.P.Ed. /M.P.Ed. with coaching skills in at least two games in any CBSE school. NIS Coaches will be preferred
SPECIAL EDUCATOR : with M.A or M.Sc. in Psychology with B.Ed. in Special Education or B.Ed. General with Post Graduate Professional Diploma in Special Education.
LADY OFFICE ASSISTANT : B.Com Graduates with experience in any reputed school and good knowledge of MS-Office, Secretarial Works and Tally
HR EXECUTIVE : BBA/MBA in HR with relevant experience and good knowledge of MS- Office.
HOUSEKEEPING/FACILITIES EXECUTIVE : Bachelor's degree or certification in facilities management, hospitality, or a related field is preferred
TRANSPORT EXECUTIVE : Diploma/Polytechnic in Mechanical Engineering with experience in Bus Workshops or Transport Organizations
OTHERS (PART-TIME POSITIONS) :
- Coach for Fine Arts (Theatre/Drama)
- Coach for Instrumental Music (Keyboard, Guitar & Pads)
- Lady Coach for Classical Dance /Western Dance
- Coach for Self-Defence Training (preferably lady)
- **NURSE :** B.Sc. Nursing

Candidates fulfilling the above qualifications only need apply ONLINE. Detailed biodata with recent photo affixed with contact number has to be sent to our mail: littleangelschoolsvizag@yahoo.co.in.
Any incomplete application and without recent photo will not be considered.

WANTED
Diploma / B.Tech, Civil, Mechanical, AUTO CAD, Solid Works
Experience 2-5 Years
Send Resume e-mail : design.rscs@gmail.com
RS ASSOCIATES
Dwarakanagar, VSKP-16

WANTED
Speciality Chemicals Manufacturer required the following personnel's for VIZAG.
Sr. SALES EXECUTIVE
Diploma / Graduate Engineers in Chemical / Mechanical having 5 Years experience in selling industrial products
SALES EXECUTIVE
Any Chemistry Graduate / B.Tech Mechanical having sales experience in Industrial Products (Preferably Water treatment chemicals for Boilers & Cooling System).
Candidates must have good communication skills, Fluency in English, Hindi & Two wheeler is must.
Interested candidates may send resume to E-mail: aaplvskp@gmail.com or Contact: 99633 77188
AARVEE AQUATECHS PVT. LTD.
MADHURAWADA, VISAKHAPATNAM

చెంతనే ఐటీ సంస్థలు.. అందుకోండి అవకాశాలు!

★ ఉపాధికి ఊతమిచ్చే అంశాలపై విద్యార్థులు దృష్టిసారించాలి
★ ఈవై గ్లోబల్ డెలివరీ సర్వీసెస్ ఎగ్జిక్యూటివ్ లీడర్ శాంతా మహేశ్వరి

ఈనాడు, విశాఖపట్నం

విశాఖలో త్వరలో గూగుల్ డేటా సెంటర్ అందుబాటులోకి రానుంది. వివిధ దిగ్గజ ఐటీ సంస్థలు నగరంలో కార్యకలాపాలు ప్రారంభించనున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులు భవిష్యత్తు అవకాశాలపై దృష్టి సారించాలని 'ఈవై గ్లోబల్ డెలివరీ సర్వీసెస్' సంస్థ ఎగ్జిక్యూటివ్ లీడర్ శాంతా మహేశ్వరి సూచించారు. గీతం విశ్వవిద్యాలయంలో ఓ కార్యక్రమానికి హాజరైన ఆమె 'ఈనాడు'తో మాట్లాడారు.

ఆవిష్కరణలపై ఆసక్తి: కొన్ని కళాశాలలు ఇన్నోవేషన్ సెంటర్స్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఇంక్యుబేషన్ ల్యాబ్స్ ఏర్పాటు చేస్తున్నాయి. వాటికి భారీగా నిధులు ఖర్చు చేస్తున్నాయి. ప్రతి కళాశాలలోనూ వీలైనంత త్వరగా అలాంటి ఏర్పాట్లు చేయాలి. తద్వారా విద్యార్థులకు ఆవిష్కరణలపై ఆసక్తి పెరుగుతుంది. వారిలో ఆంత్రప్రెన్యూర్లుగా మారాలనే కుతూహలం మొదలవుతుంది.

నైపుణ్యాలపై..: విశాఖ కేంద్రంగా గూగుల్ పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది. భవిష్యత్తులో మరిన్ని సంస్థలు వచ్చే సూచనలు ఉన్నాయి. పెద్ద ఎత్తున డేటా నిర్వహణ జరగనుంది. విద్యార్థులకు డేటా నిర్వహణ, క్లౌడ్ స్టోరేజ్, డేటా అనలిటిక్స్ తదితర అంశాల్లో అవకాశాలు ఉన్నాయి. వీటికి సంబంధించి ఇప్పటి నుంచే నైపుణ్యాలపై దృష్టి పెడితే మేలు. విశాఖ ప్రాంత విద్యార్థులు ఆ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సన్నద్ధం కావాలి.

అనుభవపూర్వకంగా: విద్యార్థులు ఎక్కువ శాతం అనుభవపూర్వకంగా నేర్చుకుంటారు. వారు కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం కాకుండా.. ప్రయోగాలు, ప్రాజెక్టులు రూపొందించేలా ప్రోత్సహించాలి. కళాశాల స్థాయి నుంచే దీనిపై అవగాహన కల్పించాలి. పరిశ్రమల సందర్శన ద్వారా అక్కడేం జరుగుతుందో ముందుగానే తెలుసుకుని, భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా సన్నద్ధమయ్యేందుకు వీలుంటుంది.

పాఠ్య ప్రణాళికల్లో మార్పులు: విశాఖ టెక్ హబ్‌గా అవతరించబోతుంది. పరిశ్రమల్లో రియల్‌టైమ్‌లో అనేక మార్పులు జరుగుతున్నాయి. నగర పరిసరాల్లోని కళాశాలలు, విద్యా సంస్థలు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికను పునఃపరిశీలించి సవరణ చేయాలి. పాఠ్య ప్రణాళికలో సాంకేతికత అంశాలు చేర్చడంతోపాటు సివిల్, మెకానికల్ ఇలా అన్ని విభాగాల విద్యార్థులకు సాంకేతికతపై అవగాహన కల్పించాలి.

కృత్యాలతో నేర్పేలా: పాఠశాలకు వెళ్లకముందు నుంచే చిన్నారులు చరవాణులు ఆపరేట్ చేస్తున్నారు. ఫోన్‌లో తమకు నచ్చిన కార్టూన్ వీడియోలు చూస్తున్నారు. ప్రతి అంశంలోనూ సాంకేతికత దాగి ఉంది. వీలైనంత త్వరగా చిన్నారులకు సాంకేతికతపై అవగాహన కల్పించాలి. సరదాగా కృత్యాలతో వాటిని నేర్పించడంపై దృష్టి పెట్టాలి.

మరింత లోతుగా నేర్చుకుంటే: సాంకేతికతను సరైన విధానంలో వినియోగిస్తే ప్రయోజనం చేకూరుతుంది. ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రాథమిక అంశాలతోపాటు సాంకేతికత గురించి మరింత లోతుగా నేర్చుకోవాలి. వికసిత్ భారత్ లక్ష్య సాధనకు అనుగుణంగా స్వదేశీ పరిజ్ఞానంతో ఉత్పత్తుల తయారీపై దృష్టి పెట్టాలి. వాటిని ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసేలా ప్రణాళికలు చేసుకోవాలి.

WANTED
A Reputed Corporate Company Required
* **ACCOUNTS MANAGER** (F)
Graduation with Accounting Background & Tally Knowledge.
Age : 25 to 35 Years,
Exp: 3 to 5 Years
* **RECEPTIONIST** (F)
Good looking, Graduation with Computer knowledge.
Age: 25 to 35 Years,
Exp: 3 to 5 Years.
PRASAD - Seethammadhara
Call: 96189 45 333

WALK - IN - INTERVIEW
Well Established Real Estate Company in Vizag. Required Young and Dynamic Candidates
- CHANNEL PARTNER
- MARKETING TEAM HEADS
- MARKETING MANAGERS
- MARKETING EXECUTIVES
with any Real Estates Experience is Must
- ACCOUNTANTS
Qlf: ICWAI INTER, CA INTER
Exp. 2 to 6 Yrs
Walk in : 23rd, 24th & 25 Feb-2026
SAN GROUP
RAMA TALKIES ROAD, VIZAG
8121816201

WANTED STAFF
మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు వర్క్ చేయుటకు

1. MBBS డాక్టర్స్ (APMC రిజిస్ట్రేషన్ ఉండాలి)	-	12
2. అకౌంటెంట్	-	01
3. నర్సస్ - B.Sc, ANM, GNM (Freshers can also apply)	-	18
4. రిసెప్షనిస్ట్స్	-	04
5. సెక్యూరిటీ గార్డ్స్	-	05
6. వార్డ్ బాయ్స్	-	10
7. ఆయాస్	-	05
8. స్వీపర్స్ (ఫ్రీ భోజనం వసతి కలదు)	-	10
9. ల్యాబ్ టెక్నిషియన్స్	-	03

ఇంటర్వ్యూ : తే 25-02-2026 ది బుధవారం ఉ॥ 10.00 నుండి మ॥ 2.00 గం॥
సంప్రదించండి : 9966963656
శ్రీ గురుదేవ హాస్పిటల్ NABH
మంగళపాలెం, కొత్తవలస మండలం, విజయనగరం జిల్లా
NTR వైద్య సేవలు (ఆరోగ్యశ్రీ) You may send Resume on : hospitalposts@gmail.com

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం, ఆర్-1 విశాఖపట్నం సౌత్
బాలాజీనగర్, విశాఖపట్నం-530003. ఫోన్: 94405 14624

లీజుకు ఆవరణ కావలెను

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, ఆర్-1 విశాఖపట్నం సౌత్ వారు శారదాపీఠం బ్రాంచ్‌ను ప్రత్యామ్నాయ ప్రాంగణానికి మార్చడానికి లీజు ప్రాతిపదికన కమర్షియల్/ఆఫీసు ప్రాంగణాల కోసం యజమానులు/పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్స్ నుండి టూ బిడ్ పద్ధతిలో సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తున్నారు. సుమారుగా అవసరమగు ఏరియా: 2500 చ॥అ॥లు నుండి 3000 చ॥అ॥లు లిఫ్ట్ మరియు పార్కింగ్ వంటి సౌకర్యాలతో గ్రౌండ్ ఫ్లోర్ లేదా మొదటి అంతస్తు, ప్రాధాన్యత ప్రదేశం: శారదాపీఠం మెయిన్ రోడ్డులోని ప్రస్తుతం ఉన్న బ్రాంచ్ ప్రదేశం నుండి 300 మీ॥ల వ్యాసార్థంలో.

ఆసక్తి గల బిడ్డర్లు బ్యాంక్ వెబ్‌సైట్ https://bank.sbi/web/sbi-in-the-news/procurement-news నుండి టెండర్ ఫారమ్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పూర్తి చేసిన దరఖాస్తులను సీల్డ్ కవర్‌లో "రీజనల్ మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, ఆర్-1 విశాఖపట్నం సౌత్, మూడవ అంతస్తు, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం-530003" వారికి తేది.09.03.2026 మధ్యాహ్నం 3.00 గం.ల లోపు సమర్పించవలెను.

తేది: 21.02.2026 సం/- రీజనల్ మేనేజర్

ఎన్‌ఏడీ-గోపాలపట్నం మధ్య శనివారం రాత్రి ట్రాఫిక్ రద్దీ ప్రయాణికుల సహనానికి పరీక్ష పెట్టింది. ఓ వైపు రహదారి పక్కన తవ్విన గోతులతో, మరో వైపు అడ్డదిడ్డంగా వచ్చిన వాహనాలతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోయి ప్రజలు అవస్థలకు గురయ్యారు. గత కొన్ని రోజులుగా ఈ మార్గంలో నిత్యం ఇదే పరిస్థితి. -ఈనాడు, విశాఖపట్నం

సరకు రవాణాలో 'తూ.కో.రైల్వే' రికార్డు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని 324 రోజుల్లో తూ.కో.(తూర్పు కోస్తా)రైల్వే 250 మిలియన్ టన్నుల సరకును రవాణా చేసి రికార్డు సాధించిందని వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. దీంతో దేశంలో 250 మిలియన్ టన్నుల మార్కును చేరుకున్న మొదటి జోన్‌గా తూ.కో.రైల్వే నిలిచిందన్నారు. గత ఏడాదితో పోల్చుకుంటే 31 రోజులు ముందుగానే లక్ష్యాన్ని సాధించి, 10.6 శాతం వృద్ధిని నమోదు చేసిందన్నారు.

GAYATRI VIDYA PARISHAD
INSTITUTE OF HEALTH CARE AND MEDICAL TECHNOLOGY, VISAKHAPATNAM
MANAGEMENT SEATS AVAILABLE
2025-26 సంవత్సరమునకు పారామెడికల్ (అల్లైడ్ హెల్త్ కేర్) కోర్సులు (MLT, Imaging Technology & Optometry)లలో MANAGEMENT QUOTA సీట్లకు ఈ టెలిఫోన్ నంబర్లకు (9490235902 & 7675855269), 9 AM TO 5 PM సమయంలో సంప్రదించగలరు. మరిన్ని వివరములకు మా వెబ్ సైట్ www.gvpmc.in చూడగలరు.

అమెరికా "అమ్మకు" అశ్రుతాంజలి

"I have fought the good fight, I have finished the race, I have kept the faith." - 2 Timothy 4:7

జననం 31-3-1935
మరణం 16-2-2026

Smt. DARLENE D LARGE (Late)
ఫౌండర్ ఆఫ్ - HOINA

ఖండాంతరాలు దాటి భారతదేశానికి వచ్చి HOINA సంస్థను స్థాపించి అనాథ పిల్లల మరియు నిరుపేదల సేవే పరమావధిగా భావించి ఎంతోమంది అనాథ పిల్లలను ఉన్నతులుగా తీర్చిదిద్దిన డార్లిన్ డీ లార్జ్ గారు మా నుండి భౌతికంగా దూరమైననూ వారి మార్గనిర్దేశం, మధురస్మృతులు మా మదిలో పదిలం. బాధాతప్త హృదయాలతో...

HOINA CHILDREN, GRADUATES, STAFF FAMILY MEMBERS & TRUSTEES

HOMES OF THE INDIAN NATION
కొత్తసుంకరపాలెం, కొత్తవలస



రంజాన్ వేళలు ఇఫ్తార్: ఆదివారం 6:04 గం॥లకు
సహరీ: సోమవారం 5:02 గం॥లకు

నేడు నీతి ఆయోగ్ సీఈఓ రాక

వన్‌టౌన్, న్యూస్‌టుడే : 'నీతి ఆయోగ్' ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈఓ) వీవీఆర్.సుబ్రహ్మణ్యం ఈ నెల 22న(ఆదివారం) ఉదయం విశాఖ రానున్నారు. స్థానికంగా ఏర్పాటు చేసే కార్యక్రమాల్లో పాల్గొని, 23న ఉదయం తిరుగు పయనమవుతారని జిల్లా అధికారులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

జీఎస్టీ ఎగవేత నిందితుడి అరెస్టు

ప్రభుత్వానికి రూ.11.54 కోట్లు నష్టం

విశాఖలీగల్, న్యూస్‌టుడే : వ్యాపార లావాదేవీలు నిర్వహించకుండా, వివిధ సంస్థల పేరిట రూ.81.25 కోట్ల విలువైన నకిలీ ఐటీసీలు జారీ చేసి, ప్రభుత్వానికి రూ.11.54 కోట్లు జీఎస్టీ ఎగ్గొట్టిన వ్యాపారిని అరెస్టు చేసినట్టు కేంద్ర జీఎస్టీ అధికారులు (విశాఖ జోనల్ యూనిట్) తెలిపారు. విశాఖపట్నానికి చెందిన నిందితుడి కార్యాలయాల్లో సోదాలు నిర్వహించి, ఆధారాలు సేకరించామన్నారు. శనివారం కేసు నమోదు చేసి, నిందితుడిని విశాఖలోని ఆర్థిక నేరాల నియంత్రణ న్యాయస్థానంలో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారని వారు పేర్కొన్నారు.



(c) eenadu

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు: పేరు: శ్రీ. వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు: 79951 98451

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) & 6(2) కు నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖాచేసిన స్థిరాస్తి & చరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి/ఆస్తుల ఇ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

1) ఋణగ్రహీతలు : 1) M/s ఎమినెంట్ పాలీ ఫిల్మ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిట్రిక్స్ శ్రీమతి జనుమల విజయ సుందరి, భర్త : పల్లెకొండ క్రాంతి ప్రకాష్, ప్లాట్ నెం.41 & 42, MIE బ్లాక్-D, ఆటో నగర్, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్-530012. 2) శ్రీమతి జనుమల విజయ సుందరి, M/s ఎమినెంట్ పాలీ ఫిల్మ్స్ యొక్క ప్రొప్రయిట్రిక్స్, భర్త : పల్లెకొండ క్రాంతి ప్రకాష్, డి నెం. 5-25-36, ఆటో నగర్, గాజువాక విశాఖపట్నం-530012. హామీదారులు : 1) శ్రీమతి జనుమల విజయ సుందరి, భర్త : పల్లెకొండ క్రాంతి ప్రకాష్, డి నెం.5-25-36, ఆటో నగర్, గాజువాక విశాఖపట్నం-530012. 2) శ్రీ పల్లెకొండ క్రాంతి ప్రకాష్, తండ్రి : ఇసాక్ ప్రకాష్ కుమార్, డి నెం.5-25-36, ఆటో నగర్, గాజువాక విశాఖపట్నం-530012.

డిమాండ్ నోటీసు తేది : 22.04.2025, డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.22.04.2025 నాటికి రూ.3,19,83,043/- + తేది.23.04.2025 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

ప్రస్తుత బకాయి మొత్తం : తేది.19.02.2026 నాటికి రూ.3,23,57,770/- + తేది.20.02.2026 నుండి భవిష్య వడ్డీ మరియు అన్ని ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

తెలిసిన జంఝాటములతో గల స్థిరాస్తి వివరములు

విశాఖపట్నం, వడ్లపూడి గ్రామం APIIC-IALA, ఆటో నగర్, ఇండస్ట్రియల్ పార్క్, సర్వే నెం.79 పార్ట్, ప్లాట్ నెంలు. 41 మరియు 42, నందు విస్తీర్ణం 461.72 చ॥గ॥లు (లేదా) 386 చ॥మీ॥లులోని భూమి & ఇండస్ట్రియల్ భవనం రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.5445/2020, తేది: 05.12.2020 ఎస్ఆర్ఓ, పెదగంట్యాడ ప్రకారం M/s ఎమినెంట్ పాలీ ఫిల్మ్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న యజమానురాలు శ్రీమతి జనుమల విజయ సుందరి, భర్త : పల్లెకొండ క్రాంతి ప్రకాష్ గారికి చెందినది. హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.40, దక్షిణం: 12 మీటర్ల రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 38 మరియు 39, పడమర: 12 మీటర్ల రోడ్డు. తెలిసిన జంఝాటములు: - లేవు-

రిజర్వు ధర : రూ.1,73,00,000/- ధరావత్తు : రూ.17,30,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-

తెలిసిన జంఝాటములతో గల హైపాథికేట్ చేయబడిన మెషినరీ వివరములు

(1) 50 MM poly Propylene single die -1, (2) Side seal Bag machine SS 600-1, (3) Hopper Loader AT2-MC 0.9 KW-1, (4) 10TR Two Circuits Air cooled water chiller with built in SS Storage tank-1. తెలిసిన జంఝాటములు: - లేవు-

రిజర్వు ధర : రూ.15,27,000/- ధరావత్తు : రూ.1,52,700/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేది : 25-03-2026 సమయం: ఉ॥ 11:00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది.23-02-2026 నుండి తేది 24-03-2026 వరకు ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు :

(1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇ.ఎమ్.డి. వేలం వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/bidder-registration & https://www.baanknet.com మరియు టోల్ ఫ్రీ నెంబర్లు +91 - 8291220220, మెయిల్ ఐడి: support.baanknet@psballiance.com ను సంప్రదించండి.
(2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు / అదనపు స్టాంపు డ్యూటీ / బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మొదలగునవి మరియు చట్ట పరమైన / నాన్ స్టేట్యూటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.

గమనిక-1: ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు పిఎస్‌బి అలయన్స్ నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి. మొత్తం మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ బ్యాంక్ అకౌంట్లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరచిన తరువాత మాత్రమే బిడ్డర్ యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు. కావున బిడ్డర్లు చివరి నిమిషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి.ను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించడమైనది.

గమనిక-2: ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ. 50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు అమ్మకం ధరలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం. 16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంక్ వారికి సమర్పించవలెను. (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది: 19.02.2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

28న జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం

37 అంశాలతో అజెండా సిద్ధం

కార్పొరేషన్, న్యూస్‌టుడే : మహా విశాఖ నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశాన్ని ఈనెల 28న నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మేరకు 37 అంశాలతో కూడిన అజెండా కాపీలను శనివారం కార్పొరేటర్లకు అందజేశారు. ఆయా అంశాల్లో ఉద్యోగులకు సంబంధించి కొన్నింటికి చోటిచ్చారు. విద్యుత్తు విభాగం ఒప్పంద కార్మికులు 68 మందిని కొనసాగించేలా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి వేతనాలు మంజూరు చేశారు. పారిశుద్ధ్యం, భూగర్భ మురుగునీటి వ్యవస్థలో పని చేస్తున్న కార్మికులకు పెంచిన వేతనాలు అమలు చేసేలా ప్రతిపాదించారు. అనకాపల్లి 81వ వార్డులో అభివృద్ధి పనులకు, రూ.5.57 కోట్ల వ్యయంతో డ్రైనేజీ ట్రాన్సిట్ వద్ద తాగునీరు, భూగర్భ మురుగునీటి వ్యవస్థ పైప్‌లైన్లు మార్చడానికి ప్రతిపాదించారు. రూ.4 కోట్ల వ్యయంతో 95వ వార్డులో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదించారు. రూ.4.49 కోట్ల వ్యయంతో ఒకటో వార్డులో కాలువల నిర్మాణ అంశాన్ని అజెండాలో చేర్చారు. 71వ వార్డులో రూ.1.83 కోట్లతో బీటీ రహదారి ఏర్పాటుకు, 17వ వార్డు ఎంవీపీకాలనీలో గెడ్డపై రక్షణ గోడ నిర్మాణానికి ప్రతిపాదించారు. వీటితో పాటు ఇతర అంశాలను పొందుపరిచారు. ప్రస్తుత పాలకవర్గానికి ఇదే చివరి సమావేశమయ్యే అవకాశాలు ఉన్నాయని పలువురు పేర్కొన్నారు.

ఏయూలో మేకపాటి గౌతమ్‌రెడ్డి ధ్యాన కేంద్రం ప్రారంభం

బుద్ధుని విగ్రహాన్ని తీసుకొస్తున్న దృశ్యం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో రూ.4కోట్ల వ్యయంతో నిర్మితమైన మహానేత మేకపాటి గౌతమ్‌రెడ్డి ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ మెడిటేషన్-ధమ్మ కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. పార్లమెంట్ మాజీ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి, మణిమంజరి దంపతులు ఈ కేంద్రాన్ని నిర్మించి మహాబోధి సొసైటీ, ఏయూకు బహూకరించారు. తమ కుమారుడు, మాజీ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి జ్ఞాపకార్థం ఈ కేంద్రాన్ని నిర్మించామన్నారు. సమాజంలో శాంతి, సంతోషాలను పెంచడానికి ఇది వేదికగా నిలవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయంలో ధ్యాన కేంద్రం ఏర్పాటు చేయడం ఇదే తొలిసారన్నారు. దాదాపు 15వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ధమ్మ(ధ్యాన) హాలును, మొదటి అంతస్తులో విపాసన మెడిటేషన్ హాల్, బౌద్ధ భిక్షువులు ఉండటానికి 5గదులు, విపాసన మెడిటేషన్ వచ్చే స్త్రీ, పురుషులకు వేర్వేరుగా రెండు డార్మిటరీలు, లిఫ్ట్ సదుపాయం కల్పించారు. త్రిపిటక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. మహాబోధి సొసైటీ అధ్యక్షుడు గురు బంటే కస్సప మహాథేర బంటే జీ, కార్యదర్శి ఆనంద ధీర బంటేజీ, ఇన్‌ఛార్జి బిక్కుధర్మ దత్త బంటేలు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. కార్యక్రమంలో దివంగత మేకపాటి గౌతమ్‌రెడ్డి సతీమణి కీర్తిరెడ్డి, కుమార్తె అనన్య రెడ్డి, కుమారుడు కృష్ణార్జున రెడ్డి, సోదరులు విక్రమ్‌రెడ్డి, పృథ్వీరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రాంగణంలో మేకపాటి గౌతమ్‌రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళి అర్పించారు.

మేకపాటి గౌతమ్‌రెడ్డి విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, కుటుంబ సభ్యులు

26 నుంచి టైలరింగ్‌లో ఉచిత శిక్షణ

హెచ్‌బీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంట్రప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా(ఎలిప్) ఆధ్వర్యంలో అడ్వాన్స్‌డ్ టైలరింగ్ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు కె.రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. కోర్సులో భాగంగా 45రోజులపాటు ఇండస్ట్రియల్ గార్మెంట్ తయారీపై ప్రామాణిక, ప్రాక్టికల్ శిక్షణ ఉంటుందన్నారు. ఈ నెల 26నుంచి ఏప్రిల్ 5 వరకు ప్రతిరోజు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు తరగతులు ఉంటాయన్నారు. ట్రెండ్‌కు అనుగుణంగా వివిధ రకాల బ్లౌజ్‌లు, చుడీదార్లు, లాంగ్ ఫ్రాక్స్ అంబ్రెల్లా ఫ్రాక్స్ తయారీపై ప్రత్యేక శిక్షణ ఇస్తామన్నారు. ఆసక్తిగల మహిళలు 63014 41183 ఫోన్ నెంబరులో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నాక్లయింటు విశాఖపట్నం బస్తీ వా॥లు ఇచ్చిన భోగట్టా ప్రకారం, ఈక్రింది షెడ్యూలు ఆస్తి మధురవాడ SROలో రిజిస్ట్రీకాబడిన క్రయ దస్తావేజు మూలంగా శ్రీ వాడపల్లి శ్రీనివాస్ గారి తరుపున జి.పి.ఏ. హోల్డరు శ్రీ జనపరెడ్డి సత్యారావు గారి వలన దస్తావేజు నెం.1733/2001రు ద్వారా విశాఖపట్నం బస్తీ, యల్.బి.కాలనీ, ఈస్ట్‌పాయింట్ కాలనీ, బీ-12, డిఫెన్స్ ఆఫీసర్స్ ఫ్లాట్స్ కా॥లు చమన వెంకట రామయ్య గారి కుమారుడు శ్రీ చమన వెంకట మాణిక్యాల రావు గార్కి క్రయలబ్ధమై దఖలు పడినది. పైన తెలిపిన శ్రీ చమన వెంకట మాణిక్యాల రావు గారి వద్ద నుండి నాక్లయింటు కొనుగోలు చేయ నిశ్చయించుకొని రిజిష్టర్డు క్రయము పొందుటకు సంసిద్ధులైఉన్నారు.

కావున ఈక్రింది షెడ్యూలు ఆస్తిపై ఎవ్వరికైనా ఎట్టి తనఖాలు, జప్తులు, క్రయపురోణీలు, హక్కులు వగైరాలు ఎట్టి అభ్యంతరములు, ఆక్షేపణలున్నయెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ లగాయితు 7 రోజుల లోపు ఈక్రింది అడ్రస్‌నకు లిఖితపూర్వకముగా తగు సాక్ష్యాధారములతో తెలియపర్చవలెను. లేనియెడల షెడ్యూలు ఆస్తి నిర్వివాదపు ఆస్తిగా నాక్లయింటు భావించి రిజిష్టర్డు క్రయము పొందుదురు. ఆ తరువాత వచ్చు అభ్యంతరములు, ఆక్షేపణలు నా క్లయింటు హక్కులను ఏవిధంగాను బంధింపజాలవు.

షెడ్యూలు ఆస్తి

విశాఖపట్నం జిల్లా, మధురవాడ SROలో చేరిన జి.వి.యం.సి. పరిధి, బక్కన్నపాలెం గ్రామం, పట్టా నెం. 51, సర్వే నెం. 41 & 42/1, ఉడా లే-అవుట్ యల్.పి.నెం. 28/85, ప్లాటు నెం. 107రు,266.66 చ॥గ॥లు లేక 222.216 చ॥మీ॥లు విస్తీర్ణం గల ఖాళీనివేశన స్థలము ఆస్తికి హద్దులు: తూర్పు: ప్లాటు నెం.108, పడమర: ప్లాటు నెం. 106, ఉత్తరం: 60 ఫీట్ రోడ్డు, దక్షిణం: ప్లాటు నెం. 113.

K. SANKAR, Advocate
#49-38-13, N.G.G.O's Colony, Akkayyapalem
Visakhapatnam. Cell: 98489 55228

THE DEFENCE EMPLOYEES COOPERATIVE HOUSE BUILDING SOCIETY LIMITED NO. B 1674, GAJUWAKA, VISAKHAPATNAM

GENERAL BODY MEETING NOTICE

All the general members of the Defence Employees Cooperative House Building Society Ltd., No. B 1674, Visakhapatnam are hereby informed to attend for the General Body meeting of the Society to be held on 08-03-2026 (SUNDAY) at 11-00 am., in the premises of the Society Office situated at Defence Colony, Road No.7, Bhanoji Thota, Gajuwaka-530 026 to discuss the following agenda.

1) To discuss on the maintenance of books and records of the society by the concerned Managing Committees.
2) To discuss on the conduct of audit on the accounts of the society as per APCS Act, 1964.
3) To discuss on the member-ship of the society as per Byelaws and APCS Act, 1964 with reference to statutory directions issued by the Registrar of Cooperative Societies, AP.,
4) To discuss and to take decision on the member-ship provided to certain persons in violation of the Byelaws and Act & Rules.
5) To discuss on the resolutions noted previously regarding conduct of elections to the Managing Committee with reference to APCS Act and Byelaws.
6) Any other subject with the permission of Chair.

Station: Visakhapatnam (G.V.ADINARAYANA)
Date : 21.02.2026 ASSISTANT REGISTRAR/ PERSON IN-CHARGE

గుప్త నిధుల పేరిట మోసం

నిందితులకు రిమాండ్

కొత్తకోట గ్రామీణం, న్యూస్‌టుడే : గుప్త నిధులున్నాయని, వాటిని బయటకు తీస్తామని నమ్మించి మోసం చేసిన నిందితులను శనివారం పోలీసులు రిమాండ్‌కు పంపించారు. తెలంగాణ రాష్ట్రం వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వర్‌రావు కొత్తకోట పోలీసు స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పెద్దేరుకు చెందిన కుమ్మరి వెంకటేష్ భార్య పద్మకు నాలుగేళ్ల క్రితం అనారోగ్యానికి గురైతే జోగులాంబ గద్వాల జిల్లా శాంతినగర్‌కు చెందిన బావమరిది నగేశ్‌కు చెప్పారు. ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా ఆదోని మండలం బైచిగేరి గ్రామానికి చెందిన జావలగిరి దుర్గా సింగ్ వద్దకు తీసుకెళ్లారు. పొలంలో లేదా ఇంట్లో గుప్త నిధులున్నాయని అందుకే పద్మ అనారోగ్యానికి గురవుతోందని, వాటిని బయటకు తీయకపోతే ఆమె ప్రాణాలకు ప్రమాదమని భయభ్రాంతులకు గురి చేశాడు. భయపడిన వెంకటేష్ వాటిని తీసేందుకు ఒప్పుకొన్నారు. ఉండవల్లిలోని పొలంలో దుర్గా సింగ్, విశాఖపట్నంకు చెందిన రవిశంకర్, హైదరాబాద్‌కు చెందిన ప్రవీణ్ కుమార్, అనన్య, విజయవాడకు చెందిన సాయిసూర్యతేజ్ కలిసి తవ్వకాలు జరిపారు. అక్కడ ఏమీ లభించక పోవడంతో పెద్దేరులోని ఇంట్లో పూజలు చేసి తవ్వకాలు జరిపారు. ఆ సమయంలో యజమానిని బయటకు పంపించి, ఇది వరకే హైదరాబాద్‌లో కొనుగోలు చేసిన లక్ష్మీదేవి విగ్రహాన్ని భూమిలో పాతి పెట్టారు. కొద్ది సేపటికి వెంకటేశ్, పద్మను పిలిచి వారి సమక్షంలో మళ్లీ గుంత తవ్వి లక్ష్మీదేవి విగ్రహాన్ని బయటకు తీశారు. బహిరంగ మార్కెట్లో విలువ రూ.150 కోట్లు నుంచి రూ.180 కోట్ల వరకు ఉంటుందని, దీన్ని విక్రయించాలంటే ఢిల్లీకి వెళ్లాలని, అక్కడ హైదరాబాద్‌కు చెందిన ముకుందం కుమార్, సాయిసూర్య విక్రయిస్తారని దుర్గాసింగ్ నమ్మించారు. అక్కడికి వెళ్లడానికి పలు విడతల్లో రూ.40 లక్షలు వసూలు చేశారు. విగ్రహం అమ్మకం కాకపోవడంతో మోసపోయామని గుర్తించిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు శనివారం దుర్గాసింగ్, ముకుందం కుమారులను అదుపులోకి తీసుకున్నారు. మిగతా వారు పరారీలో ఉన్నారని డీఎస్పీ వివరించారు. నిందితుల నుంచి రూ.12 లక్షల విలువ చేసే కారు, చరవాణులను స్వాధీనం చేసుకున్నారు.

సెంట్రల్ బ్యాంకులో రుణ ప్రోత్సాహకాలు అందజేత

సీతంపేట, న్యూస్‌టుడే: సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం రీజియన్ కార్యాలయం ఆధ్వర్యంలో శనివారం నగరంలోని ఒక హోటల్‌లో రిటైల్ క్రెడిట్ ఔట్‌రీచ్ కార్యక్రమం నిర్వహించారు. అర్హత సాధించిన ఖాతాదారులకు రుణ మంజూరు పత్రాలను రీజనల్ హెడ్ ఎ.వి.ఆర్.మూర్తి చేతులమీదుగా అందజేశారు. మొత్తం రూ.25 కోట్ల విలువైన రిటైల్ రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. విశాఖ పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ఖాతాదారులు పాల్గొన్నారు.



లబ్ధిదారుకు చెక్కు అందిస్తున్న బ్యాంకు అధికారులు

మెగా జాబ్‌మేళా 24న

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా నర్సీపట్నం రిషి డిగ్రీ కళాశాలలో ఈనెల 24న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు సంస్థ అనకాపల్లి జిల్లా అధికారి ఎన్.గోవిందరావు ఓ ప్రకటనలో తెలిపారు. జాబ్‌మేళాలో పది తరగతి, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ చదువుకొని, 18 నుంచి 40 ఏళ్ల వయస్సున్న యువత పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూపాయల్లో)

	వెన్‌కాబ్	బాగ్
ఫారం గేటు	115	110
లైవ్	142	130
డ్రెస్డ్	206	230
స్కిన్‌లెస్	234	240

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction
అధీకృత అధికారి & కార్యాలయ చిరునామా:- శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయం, డోర్ నెం.14-1-1/2బి, 2వ అంతస్తు, మోర్ ఎదురుగా, మహారాణిపేట, విశాఖపట్నం-530002.

శ్రీ తాంగి హరినారాయణ గారికి చెందిన స్థిరాస్తులకు సంబంధించి ఇ-వేలం అమ్మకం ప్రకటన

తేది 12.09.2025 నాటి ఉద్దేశిత అమ్మకం ప్రకటన 30 రోజుల గడువు ముగిసినందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 9 (1) తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన ఇప్పుడు జారీచేయడమైనది. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) తో చదువబడు సదరు చట్టం 54/2002 లోని సెక్షన్ 13 (8) ప్రకారం మీ విముక్తి హక్కును వినియోగించుకోవడంలో మీరందరూ విఫలమైనందున, ఇ-వేలం విక్రయానికి ఈ నోటీసు జారీ చేయబడింది. ఇది ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు/సహ-దరఖాస్తుదారులు/సహ-ఋణగ్రహీతలకు తెలియజేయడమైనది.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, దిగువ పేర్కొన్న ఋణగ్రహీత/హామీదారు(ల)కు SARFAESI చట్టం యొక్క U/s 13(2) తేది.17.10.2023 న జారీ చేయబడిన డిమాండ్ నోటీసు ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన బకాయి తేది.17.10.2023 నాటికి రూ.5,93,09,712/- మరియు తేది.18.10.2023 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు ఛార్జ్/తనఖాపెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తులను తేది. 31-03-2026 న ఉ॥ 11.00 గం. నుండి మ॥ 1.00 గం.ల వరకు ఇ-వేలంలో "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ముఖ్యంగా ఋణగ్రహీత, హామీదారు మరియు తనఖాదారులకు నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

అగ్రిమెంట్ నెం.MRNPTTF1207280004. ఋణగ్రహీత/హామీదారు(లు) పేరు మరియు చిరునామా : 1. తాంగి హరి నారాయణ, తండ్రి: ముసిలి నాయుడు, డోర్ నెం. 47-10-17, 1వ అంతస్తు, వరస్సి మెజెస్టిక్, ద్వారకానగర్, విశాఖపట్నం (ఋణగ్రహీత). 2. దంగేటి జితేంద్ర రమణ కుమార్, తండ్రి: డి సూర్యనారాయణ, డోర్ నెం.44-27-5/7, రైల్వే న్యూ కాలనీ, విశాఖపట్నం (హామీదారు).

స్థిరాస్తి వివరములు	ఇ-వేలం తేది & సమయం	సంప్రదించాల్సిన వ్యక్తి మరియు ఆస్తి తనిఖీ తేది.
పెదగంట్యాడ సబ్-రిజిస్ట్రార్, డాక్యుమెంట్ నెం.1708/2012 ప్రకారం తాంగి హరి నారాయణ గారికి చెందిన స్థిరాస్తి వివరములు: ఆస్తి వివరములు: విశాఖపట్నం జిల్లా, గాజువాక సబ్-జిల్లా, మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో, వడ్లపూడి గ్రామం, కూర్మన్నపాలెం ఏరియా, సర్వే నెం. 35/1ఎ & 2బి నందు మొత్తం 4000 చ॥గ॥ లేదా 3344.52 చ॥మీ॥లో పడమరవైపు నున్న 2000 చ॥గ॥ లేదా 1672.26 చ॥మీ॥ ఖాళీ స్థలానికి హద్దులు: తూర్పు: అమ్మకందారునికి చెందిన మిగతా భూమి, దక్షిణం: ఎన్‌హెచ్-5 రోడ్డు, పడమర: అమ్మకందారునికి చెందిన పెట్రోలు బంక్, ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు. కొలతలు: తూర్పువైపు: 122 అ॥ లేదా 37.18 మీ॥, దక్షిణంవైపు: 147.4 అ॥ లేదా 44.95 మీ॥, పడమరవైపు: 122 అ॥ లేదా 37.18 మీ॥, ఉత్తరంవైపు: 147.5 అ॥ లేదా 44.95 మీ॥.	తేది. 31-03-2026 సమయం: ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 01.00 గం.ల వరకు	Md. పరపరిష్, మొబైల్ నెం: 9000404168; వై. తాతాజీ, మొబైల్ నెం: 77806 27930; కస్టమర్ కేర్ నెం: 022-40081572; ఆస్తి తనిఖీ తేది: 28.03.2026, సమయం: ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 05.00 గం. ల వరకు.

రిజర్వు ధర : రూ.6,60,00,000/- (అక్షరాల ఆరు కోట్ల అరవై లక్షల రూపాయలు మాత్రమే)

ధరావత్తు (EMD): రూ.66,00,000/- (అక్షరాల అరవై ఆరు లక్షల రూపాయలు మాత్రమే)
ధరావత్తు (EMD) జమచేయు వివరాలు : ధరావత్తు (EMD) సొమ్మును D.D ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట జమ చేయవలెను.

బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/- (అక్షరాల పది వేల రూపాయలు మాత్రమే)

ధరావత్తు (EMD) సమర్పించుటకు ఆఖరు తేది: 30.03.2026, ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల లోపు

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ క్రియేట్ చేసుకోవడానికి, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్‌ను సమర్పించడం, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ, మొదలైనవాటిలో సహాయం కొరకు మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ వారిని సంప్రదించవచ్చును. పేరు: శ్రీ గౌరవ్ నంబూదిరి, ఫోన్ నెం. 9833922941 ఇ-మెయిల్ : gaurav.n@samil.in మరియు ఆస్తికి సంబంధించిన వివరాలు కోసం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి ఎమ్‌డి. పరపరీష్, ఫోన్: 9000404168, వై. తాతాజీ, ఫోన్: 7780627930 నందు ఆఫీసు పనివేళల నందు సంప్రదించవచ్చును.

ఎట్టి కారణములు చూపకుండానే ఏదేని లేదా అన్ని బిడ్లను తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి ఉంది. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ యొక్క వెబ్ సైట్ (https://eauctions.Samil.in/home) పై నిర్వహించబడును. టెండరు దాఖలు/ బిడ్ ఫారం పొందుటకు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ https://eauctions.Samil.in/home ను చూడగలరు. అమ్మకం యొక్క పూర్తి నియమనిబంధనల వివరాలకై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్లో ఇవ్వబడిన లింకు https://www.shriramfinance.in/auction ను చూడగలరు.

గమనిక: "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" NCLT చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది. తదనాంతరం 30-11-2022 తేదీనాటి పేరు మార్పుననుసరించి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.

తేది: 21.02.2026, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction
కార్యాలయ చిరునామా:- శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయం, డోర్ నెం.14-1-1/2బి, 2వ అంతస్తు, మోర్ ఎదురుగా, మహారాణిపేట, విశాఖపట్నం-530002 మరియు బ్రాంచ్ ద్వారకానగర్.

ద్వారపురెడ్డి మురళీ కృష్ణ గారికి చెందిన స్థిరాస్తులకు సంబంధించి ఇ-వేలం అమ్మకం ప్రకటన

తేది 05.03.2025 నాటి ఉద్దేశిత అమ్మకం ప్రకటన 30 రోజుల గడువు ముగిసినందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 9 (1) తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన ఇప్పుడు జారీచేయడమైనది. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) తో చదువబడు సదరు చట్టం 54/2002 లోని సెక్షన్ 13 (8) ప్రకారం మీ విముక్తి హక్కును వినియోగించుకోవడంలో మీరందరూ విఫలమైనందున, ఇ-వేలం విక్రయానికి ఈ నోటీసు జారీ చేయబడింది. ఇది రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు/సహ-దరఖాస్తుదారులు/సహ-రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, దిగువ పేర్కొన్న ఋణగ్రహీత/హామీదారు(ల)కు SARFAESI చట్టం యొక్క U/s 13(2) తేది.08.03.2023 న జారీ చేయబడిన డిమాండ్ నోటీసు ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన బకాయి తేది.08.03.2023 నాటికి రూ.76,65,483/- మరియు తేది.09.03.2023 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు ఛార్జ్/తనఖాపెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తులను తేది. 31-03-2026 న ఉ॥ 11.00 గం. నుండి మ॥ 1.00 గం.ల వరకు ఇ-వేలంలో "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ముఖ్యంగా ఋణగ్రహీత, హామీదారు మరియు తనఖాదారులకు నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

అగ్రిమెంట్ నెం.NRTFVIZ08E00006. ఋణగ్రహీత/హామీదారు(లు) పేరు మరియు చిరునామా : 1. ద్వారపురెడ్డి మురళీ కృష్ణ, తండ్రి: పాపి నాయుడు, ఇంటి నెం. 2-14-10, సెక్టార్-VI, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం. (ఋణగ్రహీత). 2. పి భాను మూర్తి, తండ్రి: కోటేశ్వర రావు, ప్లాట్ నెం. 203, ఎల్ బి కాలనీ, విశాఖపట్నం (హామీదారు).

స్థిరాస్తి వివరములు	ఇ-వేలం తేది & సమయం	సంప్రదించాల్సిన వ్యక్తి మరియు ఆస్తి తనిఖీ తేది.
పెందుర్తి సబ్-రిజిస్ట్రార్, డాక్యుమెంట్ నెం.2482/2008 ప్రకారం ద్వారపురెడ్డి మురళీ కృష్ణ గారికి చెందిన స్థిరాస్తి వివరములు: ఆస్తి వివరములు: విశాఖపట్నం జిల్లా, పూర్వం గోపాలపట్నం సబ్-జిల్లా, ప్రస్తుతం పెందుర్తి సబ్ జిల్లా, మహా నగరపాలక సంస్థ పరిధిలో, చినముషిడివాడ గ్రామ అకౌంట్స్, ఖాతా నెం.364, సర్వే నెం.140/7 భాగం, మొత్తం ఎ. 0.12 1/2 సెంట్లు లేదా 605 చ॥గ॥ విస్తీర్ణానికి హద్దులు: తూర్పు: ఎమ్. మహేశ్వర రావు పార్ట్‌నర్స్ యొక్క భూమి, పడమర: సర్వే నెం.140/2 భూమి, ఉత్తరం: సర్వే నెం.101 భూమి & ఎమ్. మహేశ్వర రావు పార్ట్‌నర్స్ యొక్క భూమి, దక్షిణం: సదరం సోమశేఖర శ్రీనివాస్‌కు అమ్మిన స్థలం.	తేది. 31-03-2026 సమయం: ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 01.00 గం.ల వరకు	Md. పరపరిష్, మొబైల్ నెం: 9000404168; వై. తాతాజీ, మొబైల్ నెం: 77806 27930; కస్టమర్ కేర్ నెం: 022-40081572; ఆస్తి తనిఖీ తేది: 28.03.2026, సమయం: ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 05.00 గం. ల వరకు.

రిజర్వు ధర : రూ.1,21,00,000/- (అక్షరాల ఒక కోటి ఇరవై ఒక్క లక్షల రూపాయలు మాత్రమే)

ధరావత్తు (EMD): రూ.12,10,000/- (అక్షరాల పన్నెండు లక్షల పది వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు (EMD) జమచేయు వివరాలు : ధరావత్తు (EMD) సొమ్మును D.D ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట జమ చేయవలెను.

బిడ్ పెంపుదల మొత్తం : రూ.25,000/- (అక్షరాల ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)

ధరావత్తు (EMD) సమర్పించుటకు ఆఖరు తేది: 30.03.2026, ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల లోపు

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ క్రియేట్ చేసుకోవడానికి, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్‌ను సమర్పించడం, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ, మొదలైనవాటిలో సహాయం కొరకు మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ వారిని సంప్రదించవచ్చును. పేరు: శ్రీ గౌరవ్ నంబూదిరి, ఫోన్ నెం. 9833922941 ఇ-మెయిల్ : gaurav.n@samil.in మరియు ఆస్తికి సంబంధించిన వివరాలు కోసం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి ఎమ్‌డి. పరపరీష్, ఫోన్: 9000404168, వై. తాతాజీ, ఫోన్: 7780627930 నందు ఆఫీసు పనివేళల నందు సంప్రదించవచ్చును.

ఎట్టి కారణములు చూపకుండానే ఏదేని లేదా అన్ని బిడ్లను తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి ఉంది. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ యొక్క వెబ్ సైట్ (https://eauctions.Samil.in/home) పై నిర్వహించబడును. టెండరు దాఖలు/ బిడ్ ఫారం పొందుటకు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ https://eauctions.Samil.in/home ను చూడగలరు. అమ్మకం యొక్క పూర్తి నియమనిబంధనల వివరాలకై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్లో ఇవ్వబడిన లింకు https://www.shriramfinance.in/auction ను చూడగలరు.

గమనిక: "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" NCLT చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది. తదనాంతరం 30-11-2022 తేదీనాటి పేరు మార్పుననుసరించి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.

తేది: 21.02.2026, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

విశాఖపట్నం మెయిన్-3 బ్రాంచ్, 29-2-35, అమరావతి కాంప్లెక్స్, జిల్లా కోర్టు ఎదురుగా, జగదాంబ సర్కిల్, విశాఖపట్నం-530020, ఫోన్: 0891-2567558, 9324901582. ఇ-మెయిల్ ఐడి: ubin0901580@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం మెయిన్-3 బ్రాంచ్ వారికి తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తి దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం మెయిన్-3 కు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 13.03.2026న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 13.03.2026, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును

ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): (1). M/s. ఆషి హోమ్స్, ప్రొప్రయిటర్: శ్రీ దిడ్ల అశోక్‌వర్ధన్, తండ్రి: శ్రీ డి. పురుషోత్తం, డి.నెం 4-63-2/4, ఇ-సేవ ఎదురుగా, శ్రీదేవి ఎన్‌క్లేవ్, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం-530017. (2) శ్రీ దిడ్ల అశోక్‌వర్ధన్, తండ్రి: శ్రీ డి. పురుషోత్తం, డి.నెం 4-63-2/4, ఇ-సేవ ఎదురుగా, శ్రీదేవి ఎన్‌క్లేవ్, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం-530017. 2వ చిరునామా: శ్రీ దిడ్ల అశోక్‌వర్ధన్, తండ్రి: శ్రీ డి. పురుషోత్తం, హెచ్.నెం. 305, కళ్యాణ్ పాత్ర ఎన్‌క్లేవ్, జాతర ప్రక్కన, విశాఖపట్నం-530041, (3) శ్రీమతి వేమన కృష్ణవేణి, భర్త: శ్రీ దిడ్ల అశోక్‌వర్ధన్, డి.నెం 4-63-2/4, ఇ-సేవ ఎదురుగా, శ్రీదేవి ఎన్‌క్లేవ్, లాసన్స్ బే కాలనీ, విశాఖపట్నం-530017. 2వ చిరునామా: శ్రీమతి వేమన కృష్ణవేణి, భర్త: శ్రీ దిడ్ల అశోక్‌వర్ధన్, హెచ్.నెం. 305, కళ్యాణ్ పాత్ర ఎన్‌క్లేవ్, జాతర ప్రక్కన, విశాఖపట్నం-530041. బకాయి మొత్తం: రూ. 9,38,820.27 (అక్షరాల తొమ్మిది లక్షల ముప్పై ఎనిమిది వేల ఎనిమిది వందల ఇరవై రూపాయలు మరియు ఇరవై ఏడు పైసలు మాత్రమే) తేది. 23.10.2023 నాటికి + వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తుల వివరములు

(భీమునిపట్నం ఎస్ఆర్ఓ, డాక్యుమెంట్ నెం.453/2016 ప్రకారం శ్రీమతి వేమన కృష్ణవేణి పేరున గల ఆస్తి). విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, భీమునిపట్నం మండలం, దాకమర్రి రెవిన్యూ గ్రామం మరియు గ్రామపంచాయితీ, సర్వే నెం. 498/1 మరియు 498/2, ఎ.పి. విశాఖపట్నం ఉడా వారిచే ఎల్.పి. నెం. 123/2015 ద్వారా ఆమోదం పొందిన "ప్రైడ్" నందు మొత్తం 435.6 చ॥గ॥ లేదా 364.27 చ॥మీ॥ విస్తీర్ణం గల ప్లాట్ నెం. 25. హద్దులు: తూర్పు: 40 అ॥ లే-అవుట్ రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 42, దక్షిణం: 40 అ॥ లే-అవుట్ రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 26.

రిజర్వు ధర: రూ. 38,99,000/- ధరావత్తు: రూ. 3,89,900/- బిడ్ పెంపుదల: రూ. 39,000/-

బిడ్‌ను సమర్పించే ముందు మరియు ఇ-వేలం అమ్మకపు ప్రక్రియలలో పాల్గొనే ముందు, వేలం అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్: https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్: https://www.unionbankofindia.bank.in/auction-property/view-auction-property.aspx లను పూర్తిగా పరిశీలించాలని బిడ్డర్లకు సూచించడమైనది. ఆస్తిపై బ్యాంకుకు తెలిసిన మేరకు ఎటువంటి ఎన్‌కంబ్రెన్సెస్ లేవు.

తేది : 17.02.2026, స్థలం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

రీజనల్ ఆఫీస్, డోర్ నెం.51-1-2/1, ఎమ్.ఆర్.ఓ. ఆఫీసు ఎదురుగా, పాత ఈనాడు జంక్షన్, సీతమ్మధార, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530013. ఫోన్ నెంబర్: 0891-2546721, ఇ-మెయిల్: cmcrldrovisakhapatnam@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే నిర్మాణాత్మ/భౌతికంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 27.03.2026, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును

విశాఖపట్నం మెయిన్-2 బ్రాంచ్ (06081), ఫోన్: 8928406081

1 ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): (1). శ్రీ సూరాపతి రాము, డోర్ నెం. 23-5-18, మట్టా వెంకటప్ప వీధి, గాంధీబొమ్మ దగ్గర, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530001. (2) శ్రీమతి సూరాపతి దానయమ్మ, భర్త: సూరాపతి రాము, డోర్ నెం. 23-5-18, మట్టా వెంకటప్ప వీధి, గాంధీబొమ్మ దగ్గర, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530001. (3) శ్రీ సూరాపతి నర్సింగరావు, తండ్రి: శ్రీ సూరాపతి రాము, డోర్ నెం. 23-5-18, మట్టా వెంకటప్ప వీధి, గాంధీబొమ్మ దగ్గర, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530001. (4) శ్రీమతి బెహర సుజాత, తండ్రి: బెహర లక్ష్మణ, డోర్ నెం. 21-27-1, గన్నేరు వీధి, వెలంపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530001.
బకాయి మొత్తం: రూ.22,77,553.28/- (అక్షరాల ఇరవై రెండు లక్షల డెబ్బై ఏడు వేల ఐదు వందల యాభై మూడు రూపాయలు మరియు ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే) తేది. 05.02.2026 నాటికి + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

విశాఖపట్నం జాయింట్ ఎస్ఆర్ఓ, రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 852/2005 ప్రకారం శ్రీ సూరాపతి రాము మరియు శ్రీమతి సూరాపతి ధనయమ్మ పేరున గల ఆస్తి). విశాఖపట్నం రిజిస్ట్రేషన్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, శివాలయం గుడి వార్డు, మట్టా వెంకటప్ప వీధి, బ్లాక్ నెం. 3, సర్వే నెం. 181, డోర్ నెం.23-5-18 నందు మొత్తం 131.07 చ॥గ॥ లేదా 109.591 చ॥మీ॥ విస్తీర్ణం స్థలం మరియు అందులోని ప్లింత్ ఏరియా 600 చ॥అ॥ ఆర్‌సిసి శ్లాబ్ ఇల్లు. హద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: టి. వెంకన్న శెట్టి ఆర్‌సిసి బిల్డింగ్, పడమర: సూరాపతి రాము స్థలం, ఉత్తరం: సిహెచ్. రాఘవరావు స్థలం. (ఇదే ఆస్తి 060830100068621 మరియు 060831100001307 రెండు లోన్ అకౌంట్‌లకు అటాచ్ అయినది).

రిజర్వు ధర: రూ. 54,50,000/- ధరావత్తు: రూ. 5,45,000/- బిడ్ పెంపుదల: రూ. 54,500/-

ఎ యు ఇంజనీరింగ్ కాలేజ్ బ్రాంచ్, విశాఖపట్నం. ఫోన్: 9324901582

2 ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు): 1) M/s శ్రీ భవ్య ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్. శ్రీమతి కోలా దివ్య, డి నెం.49-28-11/1, నాయుడు నిలయం, మధురానగర్, విశాఖపట్నం-530016. మరొక చిరునామా : అసెస్‌మెంట్ నెం.675, సర్వే నెం.44/6, అడ్డపుసీల గ్రామం, పార్వతీపురం, విజయనగరం-535501. 2) శ్రీమతి కోలా దివ్య, డి నెం.15-10-5, కృష్ణ నగర్, సాగర్ దుర్గ వెనుకవైపు, విశాఖపట్నం-530002. హామీదారు : శ్రీమతి జయంతి సూర్య రాధిక, భర్త : జె. గోపీ కృష్ణ, డి నెం.23-22-/1, వార్డు నెం.24, శివాలయం వీధి, గాంధీ విగ్రహం, విశాఖపట్నం-530001. మరొక చిరునామా : డి నెం.4-43-17/FF-2, మొదటి అంతస్తు, సర్వే నెం.38, వెంకటగిరి విల్లా, ఫ్లాట్ నెం.MIG-14, వార్డ్ నెం.7, చిన్న వాల్తేరు గ్రామం, విశాఖపట్నం-530017. బకాయి మొత్తం: రూ. 30,29,458.59/- (అక్షరాల ముప్పై లక్షల ఇరవై తొమ్మిది వేల నాలుగు వందల యాభై ఎనిమిది రూపాయలు మరియు యాభై తొమ్మిది మాత్రమే) + తేది. 19.09.2025 నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా యొక్క పరిధి, చినవాల్తేర్ గ్రామం యొక్క సర్వే నెం.38 నందు మొత్తం విస్తీర్ణం 624 చ॥గ॥లులోని అవిభాజ్యమైన & నిర్ధిష్టపరచని వాటాతో ఉన్న విస్తీర్ణం 25 చ॥గ॥లు లేదా 20.900 చ॥మీ॥లు స్థలంతో ఫ్లాట్ నెం.MIG-14 లోని "వెంకట గిరి విల్లా" మొదటి అంతస్తులోని విస్తీర్ణం 975 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలిపి) రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.2, డి నెం. 4-43-17/FF/2, ఆస్తి పన్ను అసెస్‌మెంట్ నెం.100002-41067, ఎలక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్‌తో, స్టిల్ట్ ఫ్లోర్‌లో 100 చ॥అ॥ కార్ పార్కింగ్ ఏరియాతో కలదు. స్థలానికి హద్దులు: తూర్పు: గుడి స్థలం, దక్షిణం: ఫ్లాట్ నెం.MIG-13, పడమర : 40 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: 40 అ॥ల వెడల్పు రోడ్డు. ఫ్లాట్ నెం.2 హద్దులు: తూర్పు: సెట్‌బ్యాక్, దక్షిణం: సెట్‌బ్యాక్, పడమర: కారిడార్, ఉత్తరం: ఫ్లాట్ నెం.1. (విశాఖపట్నం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, డాక్యుమెంట్ నెం.3057/2013, తేది.28.03.2013 ప్రకారం ఆస్తి శ్రీమతి జయంతి సూర్య రాధిక గారి పేరున గలదు).

రిజర్వు ధర: రూ. 51,24,000/- ధరావత్తు: రూ. 5,12,400/- బిడ్ పెంపుదల: రూ. 51,300/-

బిడ్‌ను సమర్పించే ముందు మరియు ఇ-వేలం అమ్మకపు ప్రక్రియలలో పాల్గొనే ముందు, వేలం అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్: https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్: https://www.unionbankofindia.bank.in/auction-property/view-auction-property.aspx లను పూర్తిగా పరిశీలించాలని బిడ్డర్లకు సూచించడమైనది. ఆస్తిపై బ్యాంకుకు తెలిసిన మేరకు ఎటువంటి ఎన్‌కంబ్రెన్సెస్ లేవు.

తేది : 17.02.2026, స్థలం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్
థియేటర్-1: హే బలవంత్
థియేటర్-2: ఆల్ఫా

పాత నేరస్థులకు కౌన్సెలింగ్

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని పూర్వ పోక్సో కేసులో నిందితులుగా ఉన్న వ్యక్తులకు శనివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. సీఐ మల్లికార్జునరావు తదితర పోలీసు సిబ్బంది పోక్సో కేసు నిందితులను స్టేషన్‌కు రప్పించి వారి ప్రస్తుత పరిస్థితులు, నివాస వివరాలు, కార్యకలాపాలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రవర్తన, కదలికలు, సామాజిక పరిస్థితుల గురించి విశ్లేషించారు. నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. చిన్నారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా వీరికి కౌన్సెలింగ్ నిర్వహించామని సీఐ తెలిపారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

సబ్బవరం, న్యూస్‌టుడే: ఇంటర్ పరీక్షలకు సంబంధించి సబ్బవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల సెంటర్‌లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరీక్షల సూపరింటెండెంట్ పి.సూర్యశ్రీ, డిపార్టుమెంటు ఆఫీసర్ బి.మురళీధర్ తెలిపారు. సోమవారం ఉదయం 9 నుంచి 12 గంటల వరకు జరిగే పరీక్షల్లో జనరల్ తెలుగు సబ్జెక్టులో 195 మంది, సంస్కృతం సబ్జెక్టులో 72 మంది వృత్తి విద్య జనరల్ కోర్సుల్లో 243 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారన్నారు. విద్యార్థులకు తాగునీరు, మెడికల్ సదుపాయం, కల్పించామన్నారు. పరీక్షలు పూర్తిగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతాయన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

వేపగుంట, న్యూస్‌టుడే: ?: లక్ష్మీపురం-పాపయ్యరాజుపాలెం రహదారిలో వీధి దీపాలు లేక రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నాం. –శ్రీనివాసరావు, లక్ష్మీపురం. ✓: వార్డుల్లో అవసరమైన చోట వీధి దీపాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. నిధులు మంజూరు కాగానే చర్యలు తీసుకుంటాం. –సోమేశ్వరరావు, వీధి దీపాల నిర్వహణ అధికారి.

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ గండివానిపాలెం, ప్రాథమిక పాఠశాల తదితర ప్రాంతాల్లోని నీరు నిలిచిపోయి దోమలు పెరుగుతున్నాయి. – శివ ✓: మీ ప్రాంతంలో సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తాం. – లలిత, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్.

సబ్బవరం న్యూస్‌టుడే: ?: సబ్బవరం శివారు పెదనాయుడుపాలెం సచివాలయం వెనుక వ్యర్థాలు పేరుకుపోయాయి. – ఎస్. నాగరాజు, పెదనాయుడుపాలెం. ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. వ్యర్థాలను తరలించే ఏర్పాటు చేస్తాం. – డి.ప్రసాదరావు, గ్రామ సర్పంచి, సబ్బవరం.

?: సబ్బవరంలో కుక్కలు బాగా పెరిగిపోయాయి. రాత్రివేళ రోడ్డుమీద వెళ్తుంటే వెంట పడుతున్నాయి. –ఆర్. మహాలక్ష్మి నాయుడు ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం కుక్కలను పట్టించే ఏర్పాటు చేస్తాం. – పి. ఆనందరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం.

పైపులైన్‌కు మరమ్మతులు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్ సి-2 జోన్‌లో పైపులైను లీకేజీతో నీరు వృథా అవుతున్న సమస్యపై ఇటీవల 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీంతో జీవీఎంసీ అధికారులు స్పందించారు. తమ సిబ్బందితో పైపులైన్ లీకేజీ మరమ్మతులు చేయించి నీటి వృథాను అడ్డుకట్ట వేశారు.

అడ్డంకులు తొలగే.. విస్తరణ సాగే..!

చకచకా రహదారి నిర్మాణ పనులు

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట- పినగాడి రహదారి విస్తరణ పనులు గత కొద్ది రోజుల నుంచి వేగం పుంజుకున్నాయి. నాలుగు రోజుల కిందట పెందుర్తి ఎమ్మెల్యే రమేశ్‌బాబు అధికార యంత్రాంగంతో ఏడు కిలోమీటర్ల పొడవులో పనులు జరుగుతున్న తీరును పరిశీలించి, పలు సూచనలు చేశారు.

వేపగుంట-పినగాడి మార్గంలో జరుగుతున్న పనులు

ఇది పరిస్థితి..!

★ ఈ రహదారి నిర్మాణం విషయంలో ఏడాదిన్నరగా ఆర్‌అండ్‌బీ, వీఎంఆర్‌డీఏ, జీవీఎంసీ శాఖల మధ్య గొడవ సాగుతూ వచ్చింది. ★ రహదారి మొత్తం ఆర్‌అండ్‌బీ పరిధిలో ఉన్నప్పటికీ ఆ శాఖ వద్ద తగిన నిధులు లేవని చేతులెత్తేసింది. ★ దీంతో వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో రహదారిని అభివృద్ధి చేయడానికి ముందుకొచ్చారు. ఆయా పనులను ఆర్‌అండ్‌బీ శాఖ అప్పగించింది. ★ స్పందించిన ఎమ్మెల్యే ఆర్‌అండ్‌బీ శాఖ నుంచి వీఎంఆర్‌డీఏకు ఎన్‌ఓసీని ఇప్పించగా, 150 అడుగుల మేర రహదారిని వెడల్పు చేయడానికి నిధులు లేవని వీఎంఆర్‌డీఏ వెనక్కి తగ్గింది. ★ దీనిపై జీవీఎంసీ కమిషనర్‌తో ఎమ్మెల్యే చర్చలు జరిపారు. 60 అడుగుల వెడల్పులో సగభాగం అభివృద్ధికి ఒప్పించారు. మిగిలిన సగభాగం వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో అభివృద్ధి చేయడానికి ఒప్పందం కుదిరింది. ★ దీంతో వేపగుంట నుంచి చింతలగ్రహారం వద్ద ఉన్న మేహాద్రి రిజర్వాయర్ బ్రిడ్జి వరకు జీవీఎంసీ, అక్కడ నుంచి పినగాడి వరకు వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో పనులు చేపడుతున్నారు.

నాలుగు నెలల్లో..

విస్తరణ పనులను నాలుగు నెలల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో అధికారులు పనులు చేయిస్తున్నారు. జీవీఎంసీ, వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో సుమారు రూ.29 కోట్లు ఖర్చు చేస్తున్నారు.

ఆక్రమణలకు అడ్డుకట్ట ఎప్పుడో..?

కనుమరుగవుతున్న ప్రభుత్వ స్థలాలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: పెందుర్తి జోన్ వేపగుంట పరిసరాల్లోని ప్రభుత్వ స్థలాల్లో ఇటీవల ఆక్రమణలు ఎక్కువవుతున్నాయి. కొందరు కబ్జాదారులు పేదల ముసుగులో స్థలాలను ఆక్రమిస్తున్నారు. భీమాలపల్లి, వరలక్ష్మీనగర్ కాలనీల శివారులోని ప్రభుత్వ స్థలంలో సుమారు 200కుపైగా తాత్కాలిక గుడారాలు ఏర్పాటు చేశారు. దీనిపై స్థానికులు ఇప్పటికే పెందుర్తి తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఆక్రమించిన స్థలం విలువ సుమారు రూ.25 కోట్లు ఉంటుందని పలువురు అంచనా వేస్తున్నారు.

కాలనీల శివారులో నిర్మించిన తాత్కాలిక గుడారాలు

ఇది జరిగింది..!

★ భీమాలపల్లి, వరలక్ష్మీనగర్ కాలనీల శివారులో కొందరు వ్యక్తులు దళిత సంఘం పేరిట అంబేడ్కర్ ఫ్లెక్సీ ఏర్పాటు చేసి గుడారాలను వేసుకున్నారు. వారిని చూసి, మరికొందరు గుడారాలు వేశారు. ★ రెవెన్యూ అధికారులు, పోలీసులు గత నెల 28న వాటిని తొలగించేందుకు వెళ్లగా, ఆక్రమణదారులు అడ్డుకున్నారు. దీంతో ఆర్డీవో ఎస్.సుధాసాగర్, పెందుర్తి తహసీల్దార్ వెంకట అప్పారావు కలిసి ఆక్రమణదారులతో మాట్లాడారు. ఇక్కడ స్థలాల కోసం దరఖాస్తులు చేసుకుంటే పరిశీలించి, మంజూరు చేస్తామన్నారు. అంతేకాని ఆక్రమణలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. వెంటనే గుడారాలు తొలగించాలని ఆదేశించారు. అయితే వాటిని ఖాళీ చేయకపోగా, ఇప్పుడు మరిన్ని గుడారాలు వెలిశాయి.

రాజకీయ అండతోనే..

★ ఇక్కడ ఆక్రమణల వెనుక అన్ని రాజకీయ పార్టీల నాయకుల హస్తం ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కో గుడారం వేయడానికి రూ.12 వేల నుంచి 15 వేలు వసూలు చేస్తున్నట్లు సమాచారం. ★ అలా ఆక్రమించిన స్థలానికి ప్రభుత్వ అనుమతులు వస్తే మళ్లీ దర నిర్ణయిస్తామని, అప్పుడు మిగిలిన డబ్బులు ఇవ్వాల్సి ఉంటుందని ముందుగానే ఒప్పందం చేసుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం..!

ఆక్రమణదారులను గతంలోనే హెచ్చరించాం. మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. విలువైన ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షిస్తాం. – వెంకట అప్పారావు, పెందుర్తి తహసీల్దార్.

కదలని వాహనాలు.. తప్పని ఇక్కట్లు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి బీఆర్‌టీఎస్ రహదారిలో శనివారం సాయంత్రం పెద్దఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. కూడలికి నలువైపులా వాహనాలు బారులు తీరాయి. నగరం నుంచి అరకు రోడ్డు వైపునకు భారీగా వాహనాలు తరలివచ్చాయి. అలాగే బీఆర్‌టీఎస్ రహదారిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల నేపథ్యంలో పలు చోట్ల తవ్వకాలు చేపట్టారు. రోడ్డుకు ఇరువైపులా తోపుడుబళ్లు, బడ్డీలతో ఆక్రమణలు పెరిగిపోయాయి. దీంతో రోడ్లు ఇరుకుగా మారాయి. పెందుర్తి కూడలి వద్ద రహదారి పూర్తిగా ధ్వంసమైంది. ఇలాంటి కారణాలతో వాహనాలు నెమ్మదిగా ముందుకు కదిలాయి. ట్రాఫిక్ సీఐ సురేశ్, ఎస్ఐ నరసింహమూర్తి ఆధ్వర్యంలో సిబ్బంది ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు. అయితే నిత్యం ఇదే సమస్యతో ఇబ్బంది పడుతున్నామని, శాశ్వత ప్రాతిపదికన సమస్యను పరిష్కరించాలని వాహనచోదకులు కోరుతున్నారు.

బంధువుల చెంతకు వృద్ధురాలు

పెందుర్తి, న్యూస్‌టుడే: మానసిక అనారోగ్య సమస్యలతో ఇంటి నుంచి తప్పిపోయిన వృద్ధురాలిని పెందుర్తి పోలీసులు చేరదీసి, బంధువుల చెంతకు చేర్చారు. శనివారం సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపిన వివరాలివీ. రోడ్డుపై ఒంటరిగా తిరుగుతున్న ఓ వృద్ధురాలిని గత ఏడాది అక్టోబరు 25న పోలీసులు గుర్తించి, చినముషిడివాడలోని శక్తిసదన్‌కు తరలించారు. ఆమె పూర్తిగా కోలుకున్న తర్వాత, వివరాలు సేకరించామన్నారు. పేరు ఇందల వీరేశమ్మ(65) అని, అనకాపల్లి నుంచి వచ్చానని చెప్పడంతో.. శనివారం ఆమె మనవడు కాండ్రేగుల శ్రీను, ఇతర బంధువులను పిలిపించి అప్పగించామన్నారు.

వృద్ధురాలిని అప్పగించిన పోలీసు, శక్తిసదన్ నిర్వాహకులు

సీఎం సహాయనిధితో ఆర్థిక భరోసా

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: అర్హులైన పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఆర్థిక భరోసా కల్పిస్తుందని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. శనివారం రత్నగిరినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని... పలువురి లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు, ప్రొసీడింగ్ పత్రాలు అందించారు. నియోజకవర్గంలో 21 మంది లబ్ధిదారులకు రూ.11.72 లక్షలు విలువైన సాయం మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో పెందుర్తి పీఏసీఎస్ అధ్యక్షుడు అయితి సింహాచలంనాయుడు, మండల జనసేన అధ్యక్షుడు కె.రామునాయుడు, వార్డు అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

అవీ ఇవీ

నేడు భూలోకమాంబ పండగ

అప్పన్నపాలెం(వేపగుంట), న్యూస్‌టుడే: అప్పన్నపాలెం భూలోకమాంబ అమ్మవారి పండగను ఆదివారం నిర్వహిస్తామని ఆలయ కమిటీ అధ్యక్షులు పీతల అప్పారావు తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, 10 గంటలకు అమ్మవారి ఉత్సవమూర్తుల ఊరేగింపు ఉత్సవం, రాత్రి 7 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.

24న పోలమాంబ ఉత్సవం

పరవాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వ వార్డు పరిధి జాజులవానిపాలెంలోని పోలమాంబ అమ్మవారి ఉత్సవాన్ని ఈనెల 24న నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం గ్రామ పురవీధుల్లో అమ్మవారి ఘటాల ఊరేగింపు, అనంతరం అనుపోత్సవం ఉంటుందన్నారు. రాత్రి 8 గంటల నుంచి సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఉంటాయని కమిటీ ప్రతినిధులు వెల్లడించారు.

తవ్వవానిపాలెంలో..

సబ్బవరం న్యూస్‌టుడే: సబ్బవరం మండలం తవ్వవానిపాలెం పరదేశమాంబ మహోత్సవం ఈనెల 24న జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. బోకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుమారు కోటి రూపాయలతో అంగరంగ వైభవంగా జరిపిస్తామని సర్పంచి బోకం సోమునాయుడు అన్నారు. శనివారం సబ్బవరం విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందులో భాగంగా ఈనెల 22న రాష్ట్రస్థాయి మహిళల వాలీబాల్ పోటీలు, 24న ఎడ్ల బండ్ల పోటీలు, గుర్రపు పరుగు పందెం ఉంటాయన్నారు. సంబంధిత గోడపత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బోకం అప్పలనాయుడు, అర్జునుడు, బండారు సింహాచలం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు లారీలను నిలుపుదల చేయాలని ఆందోళన

పరవాడ, న్యూస్‌టుడే: తీవ్ర కాలుష్యం వెదజల్లుతున్న బొగ్గు లారీలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ పరవాడ మండల పరిషత్తు కూడలిలో శనివారం గ్రామస్థులు ఆందోళన చేపట్టారు. సీపీఎం ప్రాంత కార్యదర్శి గనిశెట్టి సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. పరవాడ ప్రాంతం మీదుగా ఓవర్ లోడుతో రాకపోకలు సాగిస్తున్న బొగ్గులారీల వల్ల దుమ్ము, ధూళితో కూడిన కాలుష్యం వెదజల్లుతుందని పాటు సమీప దుకాణదారులు, నివాసితులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. బొగ్గులారీల వల్ల రోడ్లు ధ్వంసమై ప్రయాణికులు ప్రమాదాలబారిన పడుతున్నారన్నారు. కార్యక్రమంలో శ్రీను, నాగరాజు, రాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.

ముగిసిన వాలీబాల్ పోటీలు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే: కంచరపాలెం ప్రభుత్వ కెమికల్ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలు శనివారం ముగిశాయి. మొత్తం పదమూడు జట్లు తలపడగా, తుది పోటీలో పెట్రో కెమికల్ బ్రాంచ్ జట్టు ప్లాస్టిక్ అండ్ పాలిమర్స్ జట్టుపై విజయం సాధించింది. విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ చేతుల మీదుగా ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే గుర్తింపు ఉంటుందన్నారు.

మొక్కలతో పచ్చదనం పెంపు

మొక్కలు నాటుతున్న కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలను పెంచాలని 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు అన్నారు. వార్డు పరిధి లంకెలపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అందరూ భాగస్వాములై రాష్ట్రాన్ని పరిశుభ్రత వైపు నడిపించాలన్నారు. ఈ కార్యక్రమానికి విరాళం అందించిన టీచర్ సన్యాసిరావును అభినందించారు. హెచ్‌ఎం రౌతు నాగేశ్వరరావు, నాయకులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

వేంకటాద్రిపై శ్రీనివాస వైభవం

అలంకరణలో స్వామివారు

పెందుర్తి, న్యూస్‌టుడే : వేంకటాద్రిపై కొలువుదీరిన శ్రీనివాసుడి సన్నిధిలో శనివారం విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు మహర్ది రామానుజాచార్యులు నేతృత్వంలో అర్చకులు వేకువజామున శ్రీవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు జరిపారు. తోమాల సేవలో భాగంగా వివిధ పుష్పాలు, తులసీమాలలతో అలంకరించి సహస్రనామార్చన జరిపారు. ★ వేంకటాద్రిపై జరుగుతున్న ఫాల్గుణ పక్షోత్సవాల్లో భాగంగా మహాలక్ష్మీ అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిగాయి. అర్చకుల జగన్మాతను అలంకరించి శ్రీసూక్త సహిత కుంకుమార్చన జరిపారు.

సామూహిక పారాయణంలో పాల్గొన్న భక్తులు

పరవాడ, న్యూస్‌టుడే: ఈ.బోనంగి వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీహరికృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ.బోనంగిలో..

శాస్త్రోక్తంగా సుదర్శన హోమం

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: నాయుడుతోట సమీప రవినగర్ శేషాద్రి శిఖరంపై ఉన్న కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసస్వామి ఆధ్వర్యంలో సుదర్శనహోమం జరిపించారు. ఈఓ బండారు ప్రసాద్ దంపతులు, భక్తులు పాల్గొన్నారు. సాయంత్రం లక్ష తులసి పూజలు చేశారు.

పూర్ణాహుతిలో పాల్గొన్న ఈఓ ప్రసాద్, తదితరులు

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే : విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే వ్యక్తిగత శుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని పెందుర్తి జోనల్ కమిషనర్ శంకర్రావు సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం చినముషిడివాడ శాంతినగరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి, వివిధ అంశాలు వివరించారు. హెచ్‌ఎం శ్రీవాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 97వ వార్డు కార్పొరేటర్ వసంత తదితరులు పాల్గొన్నారు. ★ పెందుర్తి పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్‌ఐలు, సిబ్బంది స్టేషన్ పరిసరాలను శుభ్రం చేసి, మొక్కల సంరక్షణ చేపట్టారు.

★ పెందుర్తి మండల పరిషత్ కార్యాలయం, పెందుర్తి సీహెచ్‌సీలో స్వచ్ఛ కార్యక్రమాలు జరిగాయి.

శాంతినగరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న జెడ్సీ శంకర్రావు

కంటి ఆసుపత్రికి వైద్య పరికరం వితరణ

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వ ఉక్కు మంత్రిత్వ శాఖ పరిధిలోని మెటల్ స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ (ఎంఎస్‌టీసీ) సంస్థ సీఎస్‌ఆర్ విధుల్లో భాగంగా శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి ఆప్టికల్ బయోమీటర్ పరికరాన్ని వితరణగా అందించింది. శనివారం నాయుడుతోట సమీప శ్రీసాయి మాధవనగర్ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఎస్‌టీసీ సంస్థకు చెందిన రాష్ట్ర మేనేజర్ వి.గణేశ్‌మూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రూ.31 లక్షలతో కొనుగోలు చేసిన పరికరాన్ని ఫౌండేషన్ ట్రస్టీ కృష్ణకుమార్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు టి.రవీంద్ర, కృష్ణ, శిరీష, హెచ్‌ఎస్‌ఎల్ బి.శ్రీనివాసరావు, సంస్థ అధికారులు నరేంద్రమోహన్, హరీష్‌కుమార్, నాగరాజరావు, ఆసుపత్రి ప్రతినిధులు వి.రమేశ్‌కుమార్, కె.బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

పరికరాన్ని ఆవిష్కరిస్తున్న సంస్థ మేనేజర్ గణేశ్‌మూర్తి, తదితరులు

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

శిలాఫలకం వద్ద ఎమ్మెల్యే రమేశ్‌బాబు, తదితరులు

పరవాడ, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. ఆర్‌అండ్‌బీ నిధులు రూ.4.40 కోట్లు వెచ్చించి జాజులవానిపాలెం నుంచి పి.భోనంగి కలపాక మీదుగా దశాయిపాలెం వెళ్లే ప్రధాన ఆర్‌అండ్‌బీ రహదారి అభివృద్ధి పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వైకాపా ప్రభుత్వం రోడ్ల నిర్వహణను పట్టించుకోకపోవడంతో పూర్తిగా ధ్వంసమయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక విడతల వారిగా రోడ్డును అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు పైలా జగన్నాథరావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, సర్పంచి బండారు కల్పన, కూటమి నాయకులు నగిరెడ్డి చిన్నారావు, రాయవరపు దేముడు, బండారు రాజశేఖర్, గొంతిన రాము, తదితరులు పాల్గొన్నారు

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వ వార్డు పరిధి లంకెలపాలెం దుర్గమాంబ ఆలయం నుంచి పైవంతెన మీదుగా వెళ్లే శిథిల రహదారితో పాటు లంకెలపాలెం కూడలి నుంచి పెదముషిడివాడ వెళ్లే గుంతల రహదారిని శనివారం ఎన్టీపీసీ, హిందుజా పవర్ ప్లాంటు, ఫార్మాసిటీ జేఎన్‌పీసీ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ అసోసియేషన్, రాంకీ ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే రమేశ్‌బాబు పరిశీలించారు. ముఖ్యంగా ఈ మార్గంలో ఎన్టీపీసీ, హిందుజా పవర్ ప్లాంటులకు చెందిన లారీలు ఎక్కువగా తిరుగుతున్నాయని ఆయా సంస్థల యాజమాన్యాలు ముందుకొచ్చి రోడ్లకు రెండు, మూడు రోజుల్లో మరమ్మతులు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న రక్షణ గోడలు

దర్పణం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలంలో పలు కల్వర్టులు ప్రమాదాలకు నిలయంగా మారాయి. ఏళ్ల తరబడి అధికారులు కనీస మరమ్మతులు చేపట్టకపోవడంతో వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ★ నిత్యం వాహనాలతో రద్దీ: పరవాడ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. ఎన్టీపీసీ, ఫార్మాసిటీ, ఎస్ఈజెడ్, హిందుజా పవర్ ప్లాంటులు ఏర్పడడంతో సరకులను తరలించే భారీ వాహనాల రాకపోకలు పెరిగాయి. రహదారులు ఇరుగ్గా ఉండడంతో పాటు కల్వర్టుల రక్షణ గోడలు దెబ్బతిని దర్శనమిస్తున్నాయి. ఎదురెదురుగా వచ్చే వాహనాలు తప్పించుకునే క్రమంలో అదుపుతప్పి ప్రమాదాలబారిన పడుతున్నాయి. భారీ వాహనాలు బోల్తాపడి కల్వర్టులు ధ్వంసం కావడంతో పాటు చాలామంది గాయాలపాలైన సందర్భాలు ఉన్నాయి.

పరవాడ నుంచి భరణికం వెళ్లే రహదారిలో ఇలా..

పలు ప్రాంతాల్లో...

ఊటగెడ్డకూడలి సమీపంలోని కల్వర్టు, పరవాడ బాలుర వసతి గృహం సమీపం, మండల పరిషత్తు కూడలి, తహసీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలోని టింబరుడిపో, ముత్యాలమ్మపాలెం, దేశపాత్రునిపాలెం మలుపు, పరవాడ రెడిమిక్స్ ప్లాంటు, భరణికం సమీపంలో ప్రైవేటు పాఠశాల వద్ద, మరిశవానిపాలెం చెరువు, పి.భోనంగి వెళ్లే మార్గంలో, జల్లెలపాలెం, పెదముషిడివాడ, ధర్మారాయుడుపేట కూడలికి సమీపంలోని కల్వర్టు గోడలు దెబ్బతిన్నాయి. ఇక్కడ ప్రమాదాలు జరిగితే ట్రాఫిక్ సైతం నిలిచిపోతోందని ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి వీటికి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

రైతులు సాగునీటి పన్ను చెల్లించాలి

రైతులతో మాట్లాడుతున్న రెవెన్యూ అధికారులు

సబ్బవరం, న్యూస్‌టుడే: రైతులంతా సాగునీటి పన్ను చెల్లించాల్సిందేనని సబ్బవరం తహసీల్దారు బి.చిన్నికృష్ణ అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ సాగునీటి చెరువుల కింద సాగు చేసుకునే రైతులు తప్పనిసరిగా ఈ పన్ను చెల్లించాలన్నారు. మండలంలో 23 సాగునీటి చెరువుల కింద సుమారు 8 వేల మంది రైతులు భూములను సాగు చేస్తున్నారన్నారు. ఈ విషయంలో రైతులకు ఎటువంటి అనుమానాలున్నా రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకోవచ్చన్నారు. శనివారం బోదువలస, అయ్యన్నపాలెం, ఎల్లుప్పి గ్రామాల్లో రైతు సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచి నేబర్తి శ్రీనివాసరావు, ఆర్ఐ బి.వీరయ్య, వీఆర్వో రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ వసూళ్లకు పాల్పడితే చర్యలు

ఈనాడు కథనానికి స్పందన

కార్పొరేషన్, న్యూస్‌టుడే : బీపీఎస్ (భవన క్రమబద్ధీకరణ పథకం) దరఖాస్తుదారుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పట్టణ ప్రధాన ప్రణాళికాధికారి ఏ.ప్రభాకరరావు హెచ్చరించారు. శనివారం 'ఈనాడు'లో 'ధర'ఖాస్తు వద్దే తిర'కాసు' ంది!! శీర్షికతో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. ఎల్టీపీ(లైసెన్స్డ్ టెక్నికల్ పర్సన్)లు అక్రమ వసూళ్లకు పాల్పడితే, లైసెన్సులు రద్దు చేస్తామన్నారు. ఎల్టీపీలతో 24న సూర్యాబాగ్‌లోని కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి, వివిధ అంశాలపై ఆదేశాలు జారీ చేస్తామన్నారు. దరఖాస్తుదారులంతా ఆన్‌లైన్‌లోనే నిధులు జమ చేయాలని, ఎవరికీ నగదు రూపంలో ఇవ్వరాదని పట్టణ ఉప ప్రణాళికాధికారి కె.వెంకటేశ్వరరావు సూచించారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

సబ్బవరం, న్యూస్‌టుడే: బంగారమ్మపాలెంలో మార్చి 5న జరగనున్న ముత్యాలమ్మ పండగ పురస్కరించుకుని శనివారం గ్రామంలో క్రికెట్ టోర్నమెంటును గ్రామ పెద్దలు ఏర్పాటు చేశారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.10 వేలు నగదు బహుమతులను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో యువకులు పోలమరశెట్టి రామకృష్ణ, సంజీవ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

దేశపాత్రునిపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వ వార్డు పరిధి దేశపాత్రునిపాలెం గ్రామంలో పోలమాంబ అమ్మవారి పండగను పురస్కరించుకుని క్రికెట్ పోటీలు నిర్వహించారు. పోలమాంబ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోటీలను ఆలయ కమిటీ ఛైర్మన్ లక్కరాజు వరప్రసాదు ప్రారంభించారు. విజేతలకు నగదు బహుమతులతో పాటు జ్ఞాపికలు అందజేస్తామన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులు

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

లంకెలపాలెం (పరవాడ), న్యూస్‌టుడే: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పరవాడ సీఐ మల్లికార్జునరావు అన్నారు. జీవీఎంసీ పరిధి గొన్నవానిపాలెం ఏబీఎస్ పాఠశాలలో శనివారం మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో రాణించాలన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలను విక్రయిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతిఒక్కరూ పాటించాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పద్మజ, డైరెక్టర్ యు.దీపక్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐ మల్లికార్జునరావు

(c) eenadu

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

BUSINESS OFFER

Good Running Ladies Boutique Since 15 Years on PM Palem Main Road, Vizag is for sale. Contact: 9247268246.

Solar Business Franchise. No Investment. Locations: Madhurawada Gajuwaka Duvvada Pendurthi Anakapalli Kancharapalem. Ct.9063188191

Reputed take away food unit requires franchisees. Low investment. High returns. ✆ 9330941217

WANTED
BUSINESS INVESTOR/ SLEEPING PARTNER
for Corporate Saloon Business. Attractive rate of Interest for 3 Years. Interested can contact
93473 03629

ఫెన్సింగ్ వేయబడును. మీ రియల్ ఎస్టేట్‌లో, మీ పొలంలో గానీ వేయబడును. అన్ని రకాల మొక్కలు 3 Years Warrantyతో వేయబడును. C: 8074323184.

WANTED

Wanted Marketing Agents to book orders for roof top Solar Power, on salary and commission for a reputed solar power providers C: 9966722022.

FOR SALE

HASHTAG KITCHENS
Opp: SBI MADHAVADHARA RESTAURANT
for Sale. Fully equipped Multi Cuisine Restaurant
SELLING PRICE- 20,00,000/- Negotiable
Interior are done and Counter Seating Every thing Newly Constructed Ready to use
✆9949139009

Ladies Blouse & Dress Children Fashion Dot Pattern Cutting Software with Printer is for sale. Ph: 8985180700.

66% Partnership Available Well Established and Smoothly Running School for Sale in MVP Colony. ✆ 8074711510.

మంచి రన్నింగ్‌లో ఉన్న బట్టలషాపు చీరలు,డ్రెస్సులు, మ్యాచింగ్స్, ఫర్నీచర్, ఐరన్‌రాక్స్ మొత్తంగా కానీ, విడిగా కానీ అమ్మబడును. సంప్ర: 7981369049.

మంచి రన్నింగ్ లో ఉన్న టిఫిన్ & భోజనం సెంటర్ & దాబా goodwill కి అమ్మకమునకు కలదు. @వెంకన్నపాలెం, Nr.చోడవరం. ✆ 9121732661

BUILDING CONSTRUCTION

Premium Quality Constructions for Duplex, Villas, Individual Houses & Apartments with Modern Interiors ✆ 9676762671.

LRS BPS
INITIAL APPLICATION FEE ONLY Rs. 10,000/-
N. SAMPATH REDDY
Licensed Civil Engineer
9989966440, 9908613579

TDR
BUYING/SELLING
(TDR Specialist)
9393991299
9391002982

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

CONTACT FOR..
BPS LRS
✆8885594477

Sahitya Group an ISO Certified Com. ఇండివిడ్యువల్ హౌసెస్, అపార్ట్‌మెంట్స్ మెటీరియల్‌తో 1500/- per Sft. ✆ 9346843006.

WATER PROOFING

27 సం॥ Exp తో పాత, కొత్త వాల్ క్రాక్స్, చెమ్మలు, స్లాబ్, ట్యాంక్, బాత్‌రూమ్‌లీకేజ్, ప్రెజర్ గ్రౌంటింగ్, చెదలు, బొద్దింకలు, పెస్ట్‌కంట్రోల్, గ్యారంటీ 9676276693.

BOREWELLS

బోరువేయిస్తున్నారా! మాచే నీటిలభ్యత PQWT పరీక్షలు చేయించుకొని ఖర్చులు తగ్గించుకోండి. A.S.Rao వాటర్ డివైనర్స్. ✆ 8106103627/ 0891-2942568.

EDUCATION

Autism Care Centre IEP, Speach, Behaviour & Occupational Therapy, Remedial Education for Autism, ADHD & Special Children Pedawaltair & Muralinagar, VSP. Ct: 9550360835, 9866094524.

TUITIONS

BE, B.Tech, Polytechnic, Inter, EAMCET, ECET, ICSE, CBSE (4th-12th) Spoken English, Hindi, C, Java, Python, Tally, SAP. 9347046459.

COACHING CENTRES

SAINIK SCHOOL
ENTRANCE COACHING
LONG TERM 2026-27
We got 25 Seats in Aissee 2025
HOSTEL FACILITY AVAILABLE
RAO'S SAINIK ACADEMY
DWARAKANAGAR, VISAKHAPATNAM-16
9059131444

HOME TUITIONS

IIT- JEE Maths Home Tui/Tui (Exp. 15 yrs.) 6th- 10th, Inter +1, +2, Engg. (Maths) (On/Off Line Avl.) by M.Sc. Gold Medalist. ✆ 7989090341.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఎక్కడ ఉన్నా ఏసంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్ ఇవ్వబడును. 50లక్షలలోపు, అయోధ్య కోఆపరేటివ్ బ్యాంక్. ✆ 93969 99669.

ఇళ్ళు, స్థలాలు, పొలాలు, ఫ్యాక్టరీలు, స్థిరాస్తులు, కాలేజీలపై తక్కువ వడ్డీతో మార్టిగేజ్/ టేకోవర్ లోన్స్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ బ్యాంకు లోన్స్‌లో ఉన్నా ఇవ్వబడును. * నో సిబిల్/ నో బ్రోకర్స్. *MSR గ్రూప్, వైజాగ్. Ph: 9121314141

FOOD

రాజుల రుచికరమైన భోజనం : హాస్టల్స్, బ్యాచిలర్స్‌కు, ఓల్డేజ్ హోమ్స్ కు (VEG / NON VEG) ఆర్డరుపై తయారు చేయబడును. ఫోన్ : 6302297538

HEALTH & CARE

General Surgery, ENT, General Medicine, Depts. on Lease with Full Staff & Infrastructure. Low Budget. 100 Bed Running Hospital, Visakhaptnam. Call: 8919251313.

PILES

పైల్స్, భగందరం, ఫిషర్ స్పెషలిస్ట్: Dr.Prem Kumar, Mrs.Deepti వైజాగ్: సింగ్ హోటల్ జంక్షన్, జడ్జికోర్ట్ దగ్గర & గాజువాక: శ్రీహరిపురం చర్చ్‌డౌన్. సంప్రదించండి: 8309200608, 9866070593.

HOME NEEDS

PEST CONTROL

No Smell, No Pollution Safe & Genuine Specialists in Termite & Cockroach Control. Coastal Pest Control. ✆ 7416532121.

INDUSTRY

INDUSTRIAL SHED

Wanted Industrial Shed for Lease with 75 or 100 HP Power at Lankelapalem Area. Contact: 8688137660, 9396555668.

పెందుర్తి MSME ఇండస్ట్రియల్ పార్క్‌లో అద్దెకు షెడ్‌కలదు. సైజు (65x150) సంప్ర॥ 9848294957, 9494126429.

PERSONAL CLASSIFIEDS

LOST

DOCUMENT LOST
I , Arshia Zeenath w/o Mohammed Abdul Azeem, residing at Madhura hills Hyderabad., while travelling from RTC complex Visakhapatnam to my site situated at Muralinagar lost my site link original Document no.6943/1982 on 10.02.2026. at around 11.30 am, I sincerely request any one who found this document kindly call me at the following mobile nos or contact me in person at...
63053 95792
98499 44544
finder will be suitably rewarded

PERSONAL INTEREST COURSES

MUSIC & DANCE CLASSES

భరతనాట్యం, Keyboard, Vocal, సంగీతం అన్ని Crash Courses కలవు. వివరాలకై వెంటనే సంప్రదించగలరు. ✆ 8978666844.

PEOPLE CARE

OLD AGE HOME

Vizag Oldage Home: Nutritious Food, 24 Hrs. Medical Care, Homely Atmosphere. Cont: 9866134357, 9666347885.

Rs. 8000/- Monthly, Food, Bed, General Care, Pujari Bhavan, Highway Rd, Punjab Hotel Jn., Bus Stop, Vizag. ✆ 9553081763.

గోల్డేజ్ హాస్పిటల్
EX.ఆర్మీ డాక్టర్లచే 1979నుండి
100 Luxury Rooms
Sea, Hill & Forest View
RUSHIKONDA & MADHURAWADA
9248445590/91

శ్రీనిజ ఓల్డేజ్ హోమ్: వృద్ధులకు, పేషెంట్లకు ఏసీ, నాన్ ఏసీ రూములతో రిటైర్‌మెంట్ హోమ్స్, ఇంటి వద్దకే సేవలు. రామాటాకీస్. PG for Ladies also ఫోన్:8919106992, 9059595022

సీనియర్ సిటిజన్స్‌హోమ్ ఆహ్లాదకర వాతావరణం 24 గం॥ వైద్య సదుపాయం మీ ఇంటి వద్దకే సేవలు. మాధవధార. 8886020606, 9704713010.

అక్కయ్యపాలెం అబీద్‌నగర్‌లో మదర్ & ఫాదర్ రిటైర్మెంట్ హోమ్ ఆధునికవసతులతో డాక్టర్ & నర్సింగ్ పర్యవేక్షణలో వృద్ధులు & పేషెంట్లకు సేవలు 7794948777.

శ్రీవైష్ణవి రిటైర్మెంట్ హోమ్స్, హస్పిటల్, హోమ్ నర్సింగ్, బేబీకేర్, ఫీజియోథెరపీ, A/C, NonA/C @MVP/ సీతమ్మధార/ విశాలాక్షినగర్ /P.M.పాలెం. నరసింహారెడ్డి: 9676000633

REAL ESTATE

GENERAL

Sale/ Development 6000 SqY /3865 SqY Surrounded by Residential Area Near Tagarapuvalsa. Mob: 9848426532.

గుంటూరుసిటీలో, గోరంట్లలాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా,మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర:9399955545.

గూగుల్ డేటా సెంటర్ సమీపంలో రెడ్డిపల్లి దగ్గర కొత్తరిసార్ట్ వెంచర్లో 600Sq E/F Front 50"రోడ్ ప్లాట్స్ కలవు. Price 9,999/- ✆ 9398844051

FLAT FOR SALE

AKKAYYAPALEM

2 BHK 1050 Sft 3 Connecting Balconies at Akkayyaplem Main Rd, Comm. Building New Lift & Spacious Car Parking. 9848455833.

2BHK 900sft W/F, 4th Flr Flat with Fully Furnished Lift, Car Park, CC TV. @ Lalithanagar, Akkayyapalem. ✆ 9346301188

One BHK - 655 Sft. Flat No: 303 of 2003 Year at Srinivasa Nagar, Near Old Sangam Office Adjacent to GVMC Kalyana Mandapam is for sale. Contact: 8985180700.

Akkayypalem, 3BHK Flat for sale, 1515 Sft, UDS 51.20 Sq.yds North facing 3rd Floor, Vivas Grand. Ct: 7675846295.

Pre Booking Flat for Sale at Narasimhanagar, Akkayyapalem. 2000 Sft. and 3600 Sft. 40 Feet Road. ✆ 8367413839.

1200 & 1650 sft old flats lift & car parking at Narasimhanagar area reasonable price. ✆ 7075848889, 9581206148

New Dlx Flat 3 BHK 1850 Sft, W/F, 4th Flr, CarParking TV's, AC's, Fans, All Furnitures, TSN Colony Dondaparthi ✆ 8309594174.

ANAKAPALLI

2&3 BHK Dlx. 100 Ft Rd, Face with Carpark, Lift, Gen, @ Ring Road Nr. Railway Station, Anakapalli work in Progress. 7382357333.

2 & 3 BHK Deluxe Flats, Car Parking, Lift, Generator @New Colony, S.R. Hotel Backside Anakapalli Booking 9885657999.

BEACH ROAD

In Official Colony 3BHK Flat Resale, 1490Sft. Semi furnished Marble Floored 3sides open 4th Flr. with Pujaroom, Sea view, CC Camera, Security, Lift&Parking. 9051573038.

FLATS FOR SALE
SUPER PREMIUM LUXURY
3 BHK Flats (2500 Sq Ft)
with Premium Italian Marble, Luxury Kohler Fittings & Complete Luxury Interiors & Home Automation and Beach View at DASPALLA HILLS.
✆6302382058

2BHK 2 Flats in 2nd Floor with Car Parking & 1BHK Flat, No Lift, Rajyalakshmi Residency, D.No: 8-50-7, Old CBI Office Rd., Chinawaltair. ✆ 9849943175

3BHK 2550 Sft.+ 200 Sft. Car Park South Facing 2 Car Park 100 UDS, Furnished Flat @ Pandurangapuram. ✆ 9550131313.

3BHK 1550 Sft. Corner Flat S/F on 3rd Floor 11 Yrs. Old Opp. SBI Eastpoint Colony. 9949042258, 9440631901, 9493888373.

2 BHK 1320 Sft 1st Floor at Kurupam Towers, Beach Road, Corner of 4 Rd Junction of LB Colony-VUDA Park. Price 7,500/Sft. Phone: 9949028871, 7780277343

3 bhk 1550 sft flat west facing Sale at Siri Varshini Enclave , beach road , 93922 33668, 8639045966

CHODAVARAM

ICICI బ్యాంక్ పైన 3rd ఫ్లోర్‌లో 2 ఫ్లాట్స్ మాత్రమే అమ్మకుంకు కలవు. కావలసినవారు స్వయంగా చూడండి. అవసరమైనవి అన్నియు అందుబాటులో కలవు. ✆ 8019512349.

GAJUWAKA

FLATS FOR SALE
గాజువాకలో
2 బెడ్‌రూం ఫ్లాట్స్ కేవలం 33.49 లక్షలకే
3 బెడ్‌రూం ఫ్లాట్స్ కేవలం 38.49 లక్షలకే
3 ఫ్లాట్లు మాత్రమే
గృహ ప్రవేశానికి సిద్ధంగా కలవు
✆77939 31000
70938 14153

FLATS FOR SALE
READY TO OCCUPY
3 BHK 1272 SFT / 2 BHK 1069 SFT
NO GST
SPECIAL OFFER AVAILABLE
GAJUWAKA, VISAKHAPATNAM
✆9908734267

Group House 3 BHK 1400 Sft 1st Floor W/F Gajuwaka, VUDA Colony, Opp. Timpany School @ Out Rate 40 Lakhs. ✆ 9959515777.

2BHK 1015 Sft Flats for sale near JUG Junction, Srinagar, Gajuwaka. Contact: ✆ 9848298133, 9849797792.

JAGADAMBA

3BHK 1420 SFt. W/F Road Facing 2nd Floor Sai Lorven Towers Premasamajam Road, Dabagardens, Vizag. Ph: 9848267461.

3 BHK, West Facing, 4th Floor, 1450 Sft, New Flat, Prakash Rao Peta, Opp. Judge Court, VSP. ✆8328305699.

DABA Gardens, 2 BHK, 1075 S.Ft., 48 UDS, North Facing, 13 Yrs Old, Fully Furnished, Car Parking. 9493946120.

Flat for Sale B Block Fully Furnished near Near jagadham and Manorama Theatre. ✆ 8179985141

అల్లిపురం మెయిన్‌రోడ్‌కి దగ్గరలో 3వ ఫ్లోర్ 7 లక్షలు 2వ ఫ్లోర్ 10 లక్షలు, 1వ ఫ్లోర్ 11 లక్షలు, గ్రౌండ్ ఫ్లోర్ 12 లక్షలు. ✆ 9949247210.

KOMMADI

FLATS FOR SALE
FLATS FOR SALE
WEST FACING
HARE KRISHNA HOMES
2BHK AND 3BHK
@PARADESIPALEM VISAKHAPATNAM
CONT: 7382836588
7396583399

Flat For Sale: 3 BHK, South Facing 1650 Sft Loacation: Marikavalasa, Aditya College Backside. ✆ 9000140101, 6305929122.

Om Enclve New 2BHK 1100 Sft W/Facing Lift Car Park Ready to occupy BackSide Vijayam School @Kommadi. ✆ 8247227673

KURMANNAPALEM

2nd Sale 1220 Sft. 3BHK Semi Furnished Flat for Immediate Sale Opp. to Kurmannapalem Radio Station (Behind HP PetrolBunk) Car Park Available. 7013388590/ 9038985646

Kurmannapalem Ready to Occupy Bharatnagar ITI Road, 3BHK, 1570Sft, NorthFace Flats in 2nd & 5th Flrs For Sale 9849129992

2BHK 1088 Sft E/F 4th Flr, Cupboards, Lift at Matrusreenagar, Kurmanna palem Outrate. 48Lakhs ✆ 9849272411, 9701347353.

3 BHK 1223 Sft 4 Yrs Old S/W Facing with Cupboard/Lift/ Carparking, Vadlapudi, Nr. Sivalayam, VSEZ Road. Price 48L. ✆ 9949701827

3 BHK FLATS for SALE
888 559 4477

MADHURAWADA

3-BHK Flat For Re-Sale, South Facing, 2355 Sft, UDS 70 Sq.Yards, 2nd Floor, On PM-Palem Main Road. Call: 8800771193

3BHK 1580 Sft. E/F & 2BHK 1220 Sft. W/F Flats Sale 60Ft Road, Nr. 100Ft Road Opp. SBI Sai Priya Layout. ✆ 9966671599.

Excellent 3 BHK 1650 Sft East Facing with Woodwork, Near PM Palem Cricket Stadium Highway Just 100 Mtrs. ✆ 7842258866.

NEW FLATS FOR SALE
MIDHILAPURI VUDA COLONY
MADHURAWADA
3BHK - 1400 Sq.Ft. - EAST FACE
3BHK - 1400 Sq.Ft. - SOUTH FACE
READY TO OCCUPY
NO GST - OC ISSUED BY GVMC
BULK WATER SUPPLY RECEIVED
LAST FEW FLATS AT BEST PRICE
8822882828, 7075425471

FLAT FOR SALE
MADHURAWADA
1350 SFT - 3 BHK
Good Ventilation
Semi Furnished
UDS 53.4 SQ.YDS
✆ 98496 11547

1515 Sft., 3 B/R, W/F, 4 Flats for Sale. Vidhya Lakshmi Enclave, Sound 'N' Sound Layout, P.M.Palem Madhurawada. ✆ 9849084355.

2 BHK 3 BHK Gated Community Flats @ PM Palem Company Price - 5500/- Offer Price 4599/- Contact: 9912172672, 8978126373.

Madhurawada Chandrampalem E/F 1160 Sft Furnished 2 BHK Car Parking 80Sft 10yrs. Old Flat Nr. NH-5 For Sale. ✆ 8125920193

Ready to Occupy 1750+80 Sft 3 BHK Flat E/F With Cupboards & Ceiling Complete. Midhilapuri Colony. ✆9492959596, 9618427958

1100 Sft. 2 BHK Flat Sale, East Facing, Car Parking. Amrutha Arcades, Nr. Car Shed, P.M. Palem. No Brokers. ✆ 9966779784.

Ready to Occupy 2, 3 BHK Dlx Flats Sale. Putty, Car Parking, Generator, PM Palem Nr. 1st Bus Stop, No GST. ✆ 8106696666.

Two_New_3BHKs+Puja_Room, 1410_Sft, NE Entrance, 4200/Sft, 500 Mts from NH-16, Madhurawada. ✆ 9959556818

FLAT FOR SALE
3BHK 2000 Sft
5th Floor Ready to Occupy, Very Nr. to Highway Road
@ MADHURAWADA
Srivalli Nagar Behind GVMC Zonal Office (Cost 75 Lakhs)
Only 1Flat Available
PH: 8985079692

1BR, 2BR, 3BR అన్ని ఫ్లాట్‌లకు కార్‌పార్కింగ్, వరుణ్ బజాజ్ షోరూం దగ్గర చంద్రంపాలెం, కొత్త ప్రాజెక్ట్, వాస్తు, అద్దెలు, లోన్స్ వస్తాయి. ✆ 9396558800.

MVP COLONY

Pedawaltair 3 BHK East Facing 1490 Sft. & 4 BHK 3000 Sft. Near. Visakha Eye Hospital, Vijaynagar Palace Layout, Visakhapatnam. ✆ 9888859333.

Pre Launch Commercial spaces and Residential Flats available for Sale at Lawsons bay Colony. Ph: 9391742173

Pedawaltair Main Road, Oceana Apts Semi Gated 3 BHK, 1850 Sft, W/F 3rd Floor, Designer Interiors, Car Parking & Gen Set. ✆ 9948152724

Premium Flats available for Sale at MVP Colony and Siripuram. Contact: 8977612446.

3BHK 2000 sft East facing Flat for Sale, 2nd Floor, Ellamamba Nagar, old Venkojipalem. Contact: 9848616209

Ready to Occupy. New 3Bed Room, 1600 Sft., N/F Flats for sale @ Lawsons Bay Colony, Vizag. Ph: 9949292699

2000 Sft. 3BHK North Facing Semi Furnished Flat 5th Floor Opp. Lane to Satyasai School, MVP Colony. ✆ 9063014243.

3BHK 1250 Sft. Flat for Sale. 1st Floor S/F 12 Yrs. Old at Veternery Colony, Aadarshnagar Highway Face, Vizag. 9849137958.

2BHK Flat For Sale 1250 sft Apartment At Sector-2, MVP Colony, North East Facing With All Amenities. ✆ 9966438325

Pedawaltair Visakha Eye Hospital Opposite Flat for Sale. 3BHK N/F 2 Floor 1450 Sft 12 Years old ✆ 9542162799.

Peddawaltair 3BHK Spacious, 2nd Flr, 1640Sft UDS 69 Sq.Yds. Premium Construction, Car Park, Lift, Generator, Cup Boards, 24/7 Water, CC TV, 100% Vastu Peaceful area. No Agents please. 7658900696.

2 BHK-1115 Sqft E/F Fully Durnished Flat, 1st Flr Sree Complex, Venkojipalem, Direct Parties only. ✆ 8885696789.

MVP ఉషోదయ జంక్షన్ 3BHK 1400 sft NE/F 1st Floor కార్ పార్కింగ్, లిఫ్ట్, జనరేటర్, 6Yrs Old, కప్‌బోర్డ్స్. ఫోన్: 8885555513

MADDILAPALEM

2 Bed Room flat Near Krishna College (Under Construction) 800 Sft. Flat for Sale Contact: 9989143245.

2BHK Flat Sale 1st Floor, Carparking. At Resapuvanipalem. Nr. Audishowroom. Interested Buyers Contact : 9542777789.

ఫ్లాట్ అమ్మబడును. డైరెక్ట్ పార్టీస్ మాత్రమే. 2 BHK, 800 Sft , East Facing, KRM Colony , శివాలయం దగ్గర, VSP. ఫోన్: 72870 66419

ఫ్లాట్ అమ్మబడును. డైరెక్ట్ పార్టీస్ మాత్రమే. 2 BHK, 800 Sft , East Facing, KRM Colony , శివాలయం దగ్గర, VSP. ఫోన్: 72870 66419

4BHK 2540 Sft. ఫర్నిషర్డ్ ఫ్లాట్ 24 గం॥ మున్సిపల్ వాటర్, కార్ పార్కింగ్‌తో చెన్నకేశవ్ టవర్స్, మిస్టర్ కిచెన్ ఎదురుగా, క్రిష్టా కాలేజీరోడ్, వైజాగ్‌నందు అమ్మకం. 9063352202

MURALINAGAR

New 2 B.H.k flat for sale at Madhavadhara near East park E\F, car parkg & lift availble. ✆ 9866321992

1741 Sft, 3 BHK Flat with 74 Sq.yds UDS- Gated community @ Birla junction, Vizag. Call: 9866746122, 9515285952. www.hanureddyrealty.com

1050 Sft East Facing Flat Commercial/Residential @ Muralinagar Highway Road is for Sale. ✆ 8341893916, 9398889486.

1450 Sft 3 BHK S/F 5th Floor New Flat for Sale (Lift, Car Park, Generator) @ Pattabhireddy Gardens, No GST. ✆ 9494774074, 9848042661.

Pre Booking Flat for Sale at Madhavadhara 2000 Sft. North and South Facing 60 Feet Road. Contact: ✆ 8367413839.

1905 Sft 12 Yrs Old S/F 3Rd. Cornr Dlx 3BHK Flat @ Muralinagar (1.25L) & Sites Near Data Centre NH-5 for Sale. ✆ 7702212999.

2BHK, 1242 Sft, 5th Floor, W/F @ Birla Junction, Sree Lakshmi Nivasam (Gated Community) for Sale. Ph: 7995530458

Well maintained Semi Furnished 2BHK 8yrs old Flat 1150 sft+ Carpark, lift, Gen. Nr Lansum Greens Madhavadhara. ✆ 9133833338, 8919375062

N A D

1800Sft Penthouse 3B/R, Marble Flr, Direct Parties only, Sai Simha Towers, beside MVV Hill View, Gopalapatnam. 9440675676

గోపాలపట్నం దగ్గర కొత్తపాలెం D.R.నగర్‌లో న్యూ 2BHK 830 Sft S/F రెడీ టు అక్యుపై గల ఫ్లాట్@32L. కార్‌పార్కింగ్, లిఫ్ట్‌కలదు. ✆ 8520065501

PENDURTHI

New 2BHK 1250Sft. Luxury North face Flats (G+3House) Carparking, 30ft CC Road front at Pendurthi. ✆ 9949347651, 8096589747.

పెందుర్తి, చిన్నముషిడివాడ E/F800Sft 26L, S/F930Sft 30L, E/F 1280Sft 38L 2 BHK సెకండ్ హ్యాండ్స్ ఫ్లాట్స్ అమ్మకం. 7075553377

RAMNAGAR

3BHK 2720 Sft. South Facing Full Furnished 4 Years Old Balaji 99 Uplands Sft. 14,000/- Ph.: 7036209907.

1370 Sft, 2 BHK, N/F, 1st flr, 60 UDS, well-ventilated @ Facor Layout, Vizag. Call: 9000730302, 9985597645. www.hanureddyrealty.com

1 BHK North Facing Flat Sale, Car parking, 1st Floor, walkable distance from Circuit House & RTC Complex. ✆ 8341739285

SIRIPURAM

3BHK 2700 sft North facing flat With Servant Room UDS 112 sq.yds, Daspalla hills, per floor one flat. ✆ 9392959008

CHINAWALTAIR

3 BHK
East & West Facing
1539 SFT
Ready to Move in THREE Months
Road Opp. 3 Town Police Station
✆95734 93811

Sale 2 BHK flat in 2nd floor with all cupboards Old CBI down, Chinnawaltair colony, Vskp-3 Ph: 9885073345

CBM Compound 700 Mts from Siripuram Circle-Vizag. 1225 Sft., 60 Sq.Yds. S/F 22 Yrs. Old G/F. 9505383366, 8919385856.

1595 Sft, E/F, 3 BHK Flat with 57 Sq.yds UDS for sale in a Gated community @ Seashells, Siripuram, Vizag. Call: 9394547007, 9515285952. www.hanureddyrealty.com

Gated Community Balaji 99 Apartments 2720 Sqft Fully Furnished Flat with Car Parking S/F Flat Siripuram, Vizag. ✆ 9491911592, 8341055577.

SEETHAMMADHARA

2760 Sft. 4BHK 3rd Floor Fully Furnished Flat with 111 S.Yds. UDS at Seethammadhara North Extn. Ph.: 9849576519/ 9848327027.

FLATS FOR SALE
SEETHAMMADHARA
DOCTORS COLONY
3 BHK DELUXE
EAST SIDE ROAD
Road side balconies
South Facing Fully Ventilated Premium Flats
✆9912247666
7386857246

Pre Booking Flat for Sale at Seethammadhara, Vizag. 3600 Sft. North Facing 40 Feet Road. Contact: ✆ 8367413839.

విశాఖసిటీ సీతమ్మధార క్షత్రియకళ్యాణమండపం దగ్గర 2Bhk 1000sft ఈస్ట్‌ఫేసింగ్. Flat అమ్మకం బ్యాంక్‌లోన్ సదుపాయం Ct : 9912628899.

FLAT FOR SALE
1500 Sft. 3 BHK, South Facing, 12 Years Old, with Wood Work, 2nd FLOOR, Doctor's Colony, Seethammadhara, Direct Parties Only @ 1.14 Cr Negotiable
Cont: 99661 95222
81421 95222

SUJATHANAGAR

Ready to Occupy, 2B/R, 1000 Sft. East, West facing, RERA Appd. #SreeSaiMangal Enclave, Teachers Layout, Sujathanagar. 8886868053

3BHK 1904 Sft. N/F UDS 60 Sq.Yards 5 Flrs Teachers Layout 100 Mts from New 80 Ft. Rd. 1.5KM from Sujathanagar BRTS. Cont.: 6360956391, 8886343849.

Ready to Occupy East, South & North Facing 1400 Sft, Sujathanagar Very Close to Main Road, Simhadri Builders. Contact: 7386914448, 7386926668.

FLATS FOR SALE
3BHK -1690 Sft
EAST FACING
East Side Road-40'
North Side Road-30'
North East Corner Flat
7893249844

Sujathanagar New Luxury flats 3BHK E/F 1900 Sft. 30 Ft. Road 300 Mtrs. from Main Road Ready to move. Loan. 9908587901.

Sale Sale New 3BHK each Flr. (Total 515) 1990 Sft. Behind RK Function Hall 5Min. Walk to Main Rd. Sujathanagar. 6281051327.

3 BHK,1800 Sft, East Facing, 3rd Floor, 3 Yrs Old, Furnished, Teacher Layout, Sujathanagar. ✆ 8328305699.

New 2 BHK Extordinary Interior with Premium Flats for Sale now in ChinaMusidiwada. ✆ 7702892529.

260Sq.Yds. 5Flats 3BHK 1818Sft. @ 75L E/F in Krishnarayapuram 1.5KM from Vepagunta 500 Mtrs to BRTS Rd. Car Park. 9866116165

SHEELANAGAR

2 BHK North, 1025 Sft, UD-44 Sqyd, 15 Years Old, Corner Flat 5th Floor Renovated Sheelanagar. ✆ 9030036857, 9652236857.

2BHK 1025 Sft, North Facing Gated Community at Navya Nulife Apartment, Sheelanagar for sale. ✆ 7989983152.

960 Sft 2 BHK Flat for Sale, with Amenities of 60sft Parking, Lift & Generator At Sheelanagar. Mob: 9030134657.

TAGARAPUVALASA

2500 Sft. 3BHK W/F Fully Furnished Flat 1 Flat Per Floor @ ANITS Double Road, Tagarapuvalasa, Nr. Highway. Ph.: 6309524887.

YELAMANCHILI

East & West 3 BHK Ready Occupy Furnished Flat @ Yelamanchili Road (Good Rental) Atchutapuram. ✆ 8341893916, 9398889486.

YENDADA

2BHK Flat for Sale. W/F 1010 S.Ft, Car parking 9Yrs Old. 40 Sq.y UDS. MVV Builders, Prime Location NH Road Near By @ 45L. ✆ 98662 43026

3BHK New N/F with Pooja Room 1625 Sft. Canara Bank Backside, Nr. Sky Park, Yendada. No Brokers Pls. 7993861365/ 9866546660.

Yendada, MVV Signature Apartment 1250 Sft, 3 BHK, E/F, Flat for sale @ Yendada Petrol Bunk Back Side. ✆ 9666881222

MK one
@ YENDADA
FLATS FOR SALE
MK-ONE High-Rise
25 FLOORS
APARTMENT
Gated Commuiity
2350, 2580, 3030, 3510 Sft Available
733 733 9997

2BR 1015 Sft NF 4th Floor sea view 8yrs old sagar nagar nr. More with all amenities 46 Lakhs ✆ 9848199093, 9059582180.

GENERAL

3 BHK Flat for Sale Near Swarna Bharathi Indoor Stadium Resapuvanipalem Contact: 9948477979.

Flat For Sale P M Palem HPCL Layout Road No. 3 Kiran Arcade 1220+80 Sft ✆ 9440120230

1200 Sft. W/F 3rd Floor, Duvvada Rajivnagar, 1286 Sft. S/F 1st Floor, Vizag. 104 Area. Contact: 7981188649.

2BHK Flats for Sale. E/F, W/F, N/F 1055 & 1025 Sft. Ready to Occupy @ Bhagatsinghnagar, Kottapalem. 7901389997.

3BHK NORTH FACING 1300Sft. with Carparking (USD-33.89)2nd floor 9th Sector, Opp.: Samata College, MVP Colony. Cont:94945 76200

1000 Sft, 2BHK N/F, Lift, Car Parking, 1Min Walk to NH-5 NRI & 4th Town PS, Seetammadhara, Balayya Sastri Layout, Visakhapatnam. Contact : 9390619384.

ఫ్లాట్ అమ్మకం
విశాఖపట్నం, ఒక్కన్నపాలెం వద్ద "విరాట్ బ్లాక్" లోని "ఉత్కర్ష ఎబోడ్స్" యొక్క 4వ అంతస్తులో 1494 చ॥అ॥ల విస్తీర్ణంతో, కార్ పార్కింగ్‌తో సహా గల ఫ్లాట్ నెం.502 యొక్క కనీసపు ధర రూ.51,64,000/- గా నిర్ణయించి వేలము నందు అమ్మబడును.
99486 74546
92466 11933

Continued on Page No's 14 & 15

స్థలము అమ్మకమునకు కలదు
చెన్నై నుండి కలకత్తా వెళ్తున్న నేషనల్ హైవే ఫేసింగ్‌తో వేగంగా అభివృద్ధి చెందుతున్న మరియు ప్రసిద్ధిగాంచిన తాళ్ళపాలెం గ్రామం, అమలోద్‌బవి రెస్టారెంట్ దగ్గరలో ఒక ఎకరము స్థలము అమ్మకమునకు కలదు. కావలసినవారు ఈ క్రింది సెల్ నంబరును సంప్రదించగలరు.
Cont. 89770 75254

LUXURY FLATS FOR SALE
@ MADHURAWADA
LAST FEW FLATS AVAILABLE
All 3BHK Luxury Flats
North, East, West Facing
1335 - 1950sft
Next to Car Shed Signal, Madhurawada
SRI RAJASRI CONSTRUCTIONS
9000772798

TRIPLEX LUXERY VILLAS FOR SALE
RANGING FROM 5000 TO 6000 Sft.

EQUIPPED WITH ELEVATOR
ACCESS TO CLUB HOUSE & SWIMMING POOL
- PRIME LOCATION AT YENDADA
- CLOSE TO 100 FEET ROAD
- NH5 TO GITAM MEDICAL COLLEGE AND RUSHIKONDA BEACH

✆97036 98666

MVV BUILDERS — Building Trust Since 1995 —
100+ projects completed with a reputation for quality, integrity & timely delivery.
MVV GREEN FIELD LIVE THE PRIME LIFE
95179 91799
SPECIAL OFFER : ~~₹5999~~ ₹4999/- PER SFT ONWARDS
Available:1411-1723 sft., HURRY! LIMITED PERIOD OFFER

BEST PRICE IN YENDADA
NO COMPARISONS | NO COMPETITION
EXCLUSIVE CLUBHOUSE WITH TOP CLASS AMENTIES
READY TO MOVE | NO GST | 5 ACRES | 4 BLOCKS 3 BHK | 550 UNITS
HURRY UP LIMITED FLATS AVAILABLE

3 BHK FLAT@MADHURAWADA FOR THE PRICE OF 2 BHK@YENDADA MVV&GV SUNRISE
Nearest to all upcoming IT companies, Malls,Star Hotels & Metro stations
SPECIAL OFFER READY TO OCCUPY NO GST ~~4999/-~~ ₹ 3999/- sft
Limited period offer! hurry

3 BHK FLATS 1925 to 2258 Sft.
RTC Colony, MADHURAWADA
✆ 99486 61600
RERA Regd. No.P03280031929

MVV ORION

LUXURY 2&3 BHK FLATS
1100 sft -1765 sft.
KOMMADI
₹4999/- sft
✆ 99486 61600 GRAB NOW

MVV GV THE GRAND
Just Pay 10%
NO PRE EMI FOR 24MONTHS
Mega Luxurious Gated Community of Andhra Pradesh
RESORT STYLE LIFE STYLE

Railway Station in 30mins | Zoo Park in 10mins | Airport in 40mins | Highway in 1min | Beach in 10mins
2 & 3 BHK 1390 - 2090 SFT | 75000 SFT CLUBHOUSE | 9.15 Acres | 5-Towers 25 Floors
BLOCK 1: ~~₹6999/-~~ ₹6499/- Onwards
BLOCK 2, 3, 4, 5: ~~₹5999/-~~ ₹5499/- Onwards
OFFER VALID TILL 31ST MARCH 2026
99486 61600

MVV CRYSTAL HOMES NO GST
LOCATED IN MARIKAVALASA ~~3999/-~~ ₹3799/- sft
EAST FACING - 2 BHK: 1031 SFT & 1137 SFT

(c) eenadu

EENADU e Classifieds

HOUSE FOR SALE

ANANDAPURAM

3BHK 1600 Sft Premium Community Villas @ 72 Lakhs for sale @ Anandapuram Nr. Go Karting. ✆ 9849005627, 9160417227.

BHOGAPURAM

World class Villas with Lift provision Starting @ 1.5 Cr. 100% Vasthu Nr. Bhogapuram Airport and Beach. ✆ 8919342351.

DWARAKANAGAR

68 Sqyds N/F 4 Feet Passage Opposite V.T.High School, Dwarakanagar, Direct Registration, Parties Only. ✆ 9912362625.

GAJUWAKA

3 Floors, 6 Portions in 200 Sq.Yds. E/F Street No.:4 LV Nagar, Drivers Colony, Old GWK. Rental 50K getting. 9704619817.

Gajuwaka 315 Sq.Yds. Site, G+3 Bldg, @ Sree Kanya Theatre 2nd Lane Rightside 10th House for Sale ✆ 9704012866, 7760232232.

House for Sale VUDA Colony East Facing 111 Sq.Yds. Plot No. 189 MIG-1 Sriharipuram. Contact: 9885588346

గాజువాక పంతులుగారిమేడ వద్ద 205 గ॥ నార్త్ ఫేసింగ్ ఇల్లు అమ్మకం కలదు. 8790698889.

MADHURAWADA

311 N/F, 311 S/F Brand New Houses. 200 S/F, 111 E/F, 73 E/F, 67 E/F, 67 N/F, Old Houses. Madhurawada. (Om Sairam). ✆ 8309028771.

MVP COLONY

160 Sq.yds. 3 Floor Building for Sale at Shivajipalem, Nr. 6 Water Taps Jn., Per Monthly Rent: 50,000/- ✆ 7569411138.

MVP Col. 289 Sy Sec 12 N/W Rd 33' Rd 10 Yrs OLd 6432 Sft @ 5 CR 60L * East Point Col 350 Sy 33' Rd N/F @ 1.60 L Sy VUDA. ✆ 9849841915

MURALINAGAR

300 Sq.yds Individual House G+1 South West Facing, Car Parking @ Muralinagar, Nr.Ramalayam. ✆ 9704012866, 7760232232.

436 Sq.yds N/F Ind House @P.R. Gardens @ 5 Cr & 388 Sq.yds (50x90) E/F L.P. @ Chepaluppada, SVR-3. Face 2. ✆ 9849616474.

N A D

గోపాలపట్నం, చంద్రనగర్‌లో 128 గ॥ ఇల్లు అమ్మబడును (42L), 850 Sft, 2BHK Flat 30 లక్షలు. సెల్. 7731895046.

PENDURTHI

Pendurti-Juthada G+1 N/F 140 SYds & Duplex Houses W/F, W/S corner, 85 SqYd Houses for Sale. Loans avail. 9440165171, 9398796679

G+1 133 Sq.Yds East Facing Cellar+1st Floor New Construction @Rampuram Vepagunta to Pinagadi Road. ✆ 7702639416.

Residential And Commercial Houses For Sale Pendurthy Valimeraka Jutada East Facing 110 Sq.yds Contact: 9885260399 MKS Raj constructions.

పెందుర్తి 72 గజాల డబుల్ బెడ్‌రూమ్ ఇండివిడ్యువల్ ఇళ్ళు అమ్మకం. YSR Colony, జుత్తాడ 20 Lakhs. Cont: 9912701817.

SEETHAMMADHARA

359 Sq.yds. E/F 3 Floors Building for Sale at Seethammadhara, ASR Nagar, Genuine Buyers only. ✆ 9989441234, 9246676722.

267Sqy 6BHK Duplex Individual House(40x60) TPT Colony Back to Gurudwara Seethammadhara. Ph: 9894139146, 9000275115

VZM ROAD

VZM JNTU Jn. towards RK township Nr. Orissa Daba, E/F, 222 Sq.Y. (33.3x60) 3B/R Individual House for sale. Full residential area & vastu ✆: 9703116256.

GENERAL

284 Sq.Yds (32X80), 9-7-23 Sivajipalem East Facing 30 Feet Road, 1,20,000/- Sq.Yds No Mediator's Contact: 9493596458.

Ind House 300Sq.yds N/F Sale Official Colony Githanjali School Beside Srikakulam Direct Parties. Ph: 9702019779

వేపగుంటదరి లక్ష్మీపురంలో E/N/F 116, 125, 130 చ॥గ॥లో ఇండివిడ్యువల్ ఇల్లులు అమ్మబడును. బ్యాంక్‌లోన్ సౌకర్యం & స్థలాలు అమ్మకం. 8143142265

LAND FOR SALE

ANAKAPALLI

Land for Sale 48 Cents. Location Anakapalli Opp: Petrol Bunk near by Panjab Dhaba. Site visit serious Buyers only. Contact: 9949468456.

పెందుర్తి నుంచి ఆనందపురం వెళ్లే లైన్లో నీలకుండీలు జంక్షన్‌కు అతిచేరువలో 8 ఎకరాలు అమ్మకానికి ఉంది. గూగుల్‌డేటా సెంటర్‌కి 7KM దగ్గరలో ఉంటుంది. Cont.: 9392478947, +91 9100682263.

BHOGAPURAM

భోగాపురం ఎయిర్‌పోర్ట్ దగ్గర సవరవిల్లి జంక్షన్ 1 KM దూరంలో 60 సెంట్ల Land అమ్మకమునకు కలదు. Cont: 9440643206, 9966546635

విజయనగరం హైవే రఘు కాలేజ్ ఆపోజిట్ 800 మీటర్స్ 1000 గజాలు అమ్మకానికి కలదు. ఓన్లీ డైరెక్ట్ పార్టీస్. Ph: 8639398897.

భోగాపురం ఎయిర్‌పోర్ట్ దగ్గర్లో 1/2 KM 14 సెంట్లు 37 సెంట్లు అమ్మకానికి కలదు. ఓన్లీ డైరెక్ట్ పార్టీస్. Ph: 8639398897.

VZM ROAD

మామిడితోట మరియు జీడితోట మొత్తం ల్యాండ్ 18 ఎకరాలు దత్తివిలేజ్‌కి 1km దూరంలో ఉంది దత్తిరాజేరు మండలం, విజయనగరం జిల్లా ✆ 8877464748

GENERAL

14Acres Mango Farm Sale Nr. Ramabadrapuram to Rajam Road. VZM to Thatipudi Road Face Only Buyers. ✆ 9652441113.

Commercial Flats with Monthly Rentals Each 1000sft in Boyapalem & 1Acre Land for Sale @ Tarluvada. ✆ 9800729555

80 Cents Land for Sale at Vizianagaram Highway, Beside Fresh Choice Backery. Contact ✆ 9849137958.

Zirayati & D-Farm Lands For Sale within 30Kms Sarroundings only Purchasers Consult. Cont: 8886522999, 7799977100.

సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా - 15 ఎకరాల కొబ్బరి తోట, 2 బోర్లు, డ్రిప్, NH-16 కి దగ్గరలో, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సంప్రదించవలసిన కాంటాక్ట్ నెంబర్: 9704322999, 7337228262.

పూసపాటిరేగ 'మం' గోవిందాపురం రోడ్డు హైవేకి 1/2KM తారురోడ్డు ఫేసింగ్ 9&4 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం & హోటల్ లీజుకు కలదు. ✆ 9440255187.

54 సెంట్లు మెట్టుభూమి (NH16 కి 5KM దూరంలో) అమ్మకం బర్నికం పంచాయతీ, పరవాడ మం॥, అనకాపల్లి జిల్లా. Cont: 7013929308.

PLOT FOR SALE

ANANDAPURAM

New Gated Community Venture, Spot Reg., Loan Avail., E, N Available. Ready for Constr. Nr. NH. ✆ 8885506899/ 8688926789.

VUDA Bit 233 Sy 35x60 N/W 2 Rd Corner @ 31,000/- Sy * Nege'ble @ R,Tallavalasa Resdtal Area, Direct Owner Sale No Medt. ✆ 7780570156

Bhogapuram, Anandapuram & Bheemili Areas VMRDA Approved Layout Plot for Sale. Cont: 9553102330, 8688927947.

VUDA 100, 120, 238, 300 Syds, E/F, W/F , N//F, 100 Mtrs From Nh-16, Neela Kundilu Jn, Close To Google Data. Ph : 9502069015

Tallavalasa-Highway Facing Layout-Nakshatravanam 93 Sq.yds N/F Hasini Glorius Garden 200 Sq.y N/F Ramesh ✆ 9440849114.

600 SqYds. W/F P.No: B-18 Suvama Kuteer (80Ac) 80Ft. Cement Rd. Tangundibilli (Vi) Anandapuram Google Data Center 5KM. ✆ 8309494629, 9885180930.

PLOTS FOR SALE
560 Sq. yds at DORATHOTA ROAD, Beside Indore Stadium, Opp Varun college, BHIMILI.
300 Sq. yds at GANDIGUNDAM, Very near to national highway
URGENT SALE
✆ 9849999852

ఆనందపురం దగ్గరలో 600 గజాలు గజం॥ 13,000. అయినాడ 5KM 1800 గజాలు గజం॥ 4500. రఘు ఇంజనీరింగ్ కాలేజి 6KM 600 గజాలు. E/F 50' రోడ్. గజం॥ 9500. 9912104143.

ఆనందపురం తర్లువాడ, భీమిలి, భోగాపురం, తగరపువలసలలో తక్కువ రేట్లతో VMRDA అప్రూవల్ ప్లాట్స్ 90% బ్యాంకు లోన్ సౌకర్యంతో కలవు. 8919638291.

220 (33x60) స్క్వేర్ యార్డ్స్ VMRDA అప్రూవ్డ్ గోల్డెన్ సిటీలో నార్త్ ఫేసింగ్ ప్లాట్ ఫర్ సేల్ నీలకుండీలు జంక్షన్ సం॥ప్ర : 9000357980

ANAKAPALLI

Highway Facing 24 cents 15 Cents near Anakapalli & 4 Acrs. Sabbavaram. Contact: 8341216717.

అనకాపల్లి AMAL కాలేజీ వెనుక గజం 12 వేలు మాత్రమే 162 గ॥ N/F స్థలం RTC కాంప్లెక్స్‌కి 1.5 KM హైవే దగ్గరగా కలదు. 6302888458

BEACH ROAD

364Sq.Yd. (40x82) W/F 40'Rd. Facing 5 Plots with VMRDA & RERA Layout Per Sq.Yd. 35K 1/2KM to Beach Rd. at INS Kalinga. 8897956418

BHEEMILI

387 Sq.Yds. E&W Facing VMRDA approved Premium Plot for Sale. Backside of INS Kalinga, Bheemunipatnam. Contact: 8008000984.

Fortune Hills (VUDA), 267 & 534 SYDS, E/F, 40x60 & 80x60, Opp. Raghu Engg, Dakamarri, * 2.60Acres Rangapuram, L. Kota Ph: 9502069015

PLOTS FOR SALE
- 888.88 Sq.yds 2 Plots South facing (VUDA Approved layout)
- 444.44 Sq.yds North facing (LRS Applied Plots)

@ INS KALINGA, BHEEMILI
98488 77544, 91606 78799

Dorathota Road Facing Layout 280 SYd's West Facing, 200 SYd's Bheemili Plots for Sale. Contact ✆ 9989458845.

Bheemili Dorathota VUDA Approved 600 Sqyds South East Corner 289 Sqyds W/F Plots for sale. No Mediators, Only Direct Parties. ✆ 8073033857.

భీమిలి GPR లేవుట్ వుడా పంచాయతీ బిట్స్ అమ్మబడును కొనబడును. పంచాయతీ 300 గ॥ N/F @ 18K/-, 400 గ॥ &200 గ॥ @12K. 7386520369.

దాకమర్రి, భీమునిపట్నం రిజి.. సుభీభవ రియల్‌ఎస్టేట్స్ వారి శ్రీ దుర్గానగర్ వుడా లేఅవుట్ 40ఫీట్ రోడ్స్ N/ Wకార్నర్ 400చ॥గ॥(200x2) రెండు ప్లాట్స్ అమ్మబడును.Cont: 7842366856

భీమిలి దొరతోట రోడ్డు ముక్కామల ఎస్టేట్స్ లో 667గ. E/F పంచాయతి 700 గ. S/F కుమ్మరిపాలేం రోడ్లో ఫ్రెండ్స్ లేఔట్ లో 267గ. S/F. ✆ 8688380054

BHOGAPURAM

Bhogapuram VMRDA approved Plots 500 Mtrs. to Highway. Ready for Construction with all amenities. Ph: 9394143777.

200 Sqyds Plot for Sale at Bhogapuram, NH facing VMRDA & RERA Approved Layout contact: 6300043281, 9000562466.

Bhogapuram, Bheemili VMRDA Layouts New & Resale Plots 167, 267 500 1000 sq.yds near to Airport. ✆ 9966311167.

Icon Nest Prakruthi near highway/ Bhogapuram, 4 plots measuring 222 sq.yards each 2 north 2 south square bits for immediate sale contact: 9848605355

534 SqYds VUDA Approved 3 Roads Corner Plot in Raja Infra Layout @ Akkivaram Near Bhogapuram for Immediate Sale. Genuine Buyers only. ✆ 7032871499

Nathavalasa Tollplaza Highway Facing Layout Nr. Bhogapuram, 207 Sq.yds. W/F (56.6x33) LP No. 54/2008 for Sale. ✆ 9703110207.

Bhogapuram Highway attach layout Sunray Nr. Raghu College, VUDA Aprvd. Layout plots. Bank Loans. ✆ 9848126195.

Bhogapuram Airport Coastal Coridor & Beach, Nr. VMRDA Plots, 90% Bank Loan & Spot Registration. ✆ 9494371119, 9985543479.

Natavalasa Toll Gate From 3KM VUDA/ RERA. Approved 183 Sqyds Plots from This Site Airport 8KM Only. ✆ 7989080994.

366Sq.Yds North Facing, 700Sq.Yds & 1300Sq.Yds East Facing VUDA Approved Plots for Sale @ Bhogapuram. Ph: 9246672533

Rs.14900/-Per Sqy Bhogapuram Airport 500 Mtrs to Highway 167 sqy W/F with Fencing VUDA Approved Plot. ✆ 7780354216

Rs.23000/-Per Sqy Bhogarapurm Airport Opp.Gum City, Highway Facing, 60Ft Road Facing, Semi Commercial 300sqy S/F, Approved Plot. ✆ 9348738659

PLOT FOR SALE
SUNRAY BEACH FRONT
EAST FACING 871 SQ.YDS (Measurement 80x98) at Bhogapuram
9849279035

భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఫ్లైఓవర్ హైవే నుంచి 1/2KM దగ్గరలో S/F 1210 చ॥గ॥ తార్‌రోడ్ ఫేసింగ్ స్థలం అమ్మకానికి కలదు. ఓన్లీడైరెక్ట్ పార్టీస్. 9391889698, 9492746527

PLOT FOR SALE
భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్‌కి 12కి॥మీ॥ దూరంలో ఎవరు ఇవ్వలేని అతి తక్కువ ధరకే గజం ఇంటి స్థలం కేవలం
5999/- మాత్రమే
కేవలం కొద్దిరోజులు మాత్రమే
7660080270

భోగాపురం, సవరవిల్లి జంక్షన్‌లో ఎయిర్‌పోర్టుకి 4KM దూరంలో 1800 గ॥లు వుడా కమర్షియల్ సైట్ అమ్మకంనకు కలదు. ఫోన్ : 9866052773.

భోగాపురం విమానాశ్రయానికి చేరువలో హైవేకి 1.5 కిమీలో VMRDA అప్రూవ్డ్ 80 ఎకరాల గేటెడ్ లేఅవుట్‌లో ఇండ్ల స్థలాలు బ్యాంక్ లోన్/ స్పాట్ రిజితో అమ్మకంనకు కలవు. 9490962283

భోగాపురంలో గ॥ 9-20 వేలు, కొత్తవలస ఏరియా 6-15వేలు (ఫామ్‌ల్యాండ్ EMI సౌకర్యం 2సం॥) సబ్బవరం గ॥10-16వేలు ప్లాట్లు అమ్మకం. 8978666844

భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు 15KM దగ్గరలో పూసపాటిరేగ వద్ద రానున్నహెల్త్‌కేర్ & IT పార్క్ సమీపంలో 100 గ|| ఇళ్ల స్థలం 7L మాత్రమే. 9398216663.

Rs.16500/-చ||గ|| (Fixed) భోగాపురం ఎయిర్ పోర్ట్ ఫ్లై ఓవర్ దగ్గరలో హైవే ఫేసింగ్ లేఔట్లో 222చ||గ||లు S/F అప్రూవ్డ్ ప్లాట్ అర్జెంటు సేల్. ✆ 7893653636

2999వేలకే చ॥గజం భోగాపురం - రణస్థలం హైవేకి 8km లో 69 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీలో ల్యాండ్ కన్వర్షన్, చుట్టూ కాంపౌండ్, స్పాట్ రిజి. ✆ 7995031448

DWARAKANAGAR

Semi Commercial 910 Sqyds N/F Plot for Sale Opp Reliance Bunk, Seethampeta Rd., Nr. Dwarakanagar. ✆ 7075848889, 9581206148

GAJUWAKA

233 Sq.Yd Plot for Sale - East Facing - 20 Ft Road. 35x60 Feet Dimensions. Price Rs.28000 per Sq.Yd. Address: Sri Krishna Nagar. Near Jug Junction and "Shri-Ganga Swimming & Fitness Zone", Pedagantyada. Looking for serious buyers, Single settlement preferred. Contact: 9985764494.

120 Sq. Yds Plot for Sale Near Highway Vadlapudi, Gajuwaka, Vizag. Cont: 9603766669.

గాజువాక ఉడాకాలనీ ప్రగతిపార్కు వెనుక వెస్ట్ ఫేసింగ్ 30' అ|| రోడ్ (50x75) 417 S.Q. సేల్ 80K, బయర్ 2% కమీషన్ ఇవ్వాలి Cont: 9393127959

KOTHAVALASA

Santhapeta Near Kothavalasa 1 Km To Highway 40 Rds E/F DTCP, 3 Plots 202 sq.Yds (No Brokers) @Rs.6000/-Sq.Yd. ✆ 9542733399

Rs.9500/-Per Sq.Yds కొత్తవలస రైల్వే స్టేషన్ కి 3KMలో 222చ||గ|| VUDA అప్రూవ్డ్ అర్జెంటు సేల్ (నో మీడియేటర్స్) ఫోన్ : 9603434344

కొత్తవలస-రాయపూర్ హైవేకి1KMలో 516E పెందుర్తి-అరకు రానున్న హైవేకి 2KMలో VMRDA PLOTS గజం: 12వేలు. 7416862947, 9182857713

KOMMADI

325 Sq.yds 65'x45' NW Corner 30' Rd AU Teachers Layout Kommadi No Broker's. Call: 7993599575

KURMANNAPALEM

Kurmanapalem Size (30/60) 2000 Sq.Yd VUDA Plot 5th Phase North Face Contact: 8332093134.

KAPULUPPADA

Kapuluppada Cheppaluppada Beach near 400, 200 sqyds Tarluwada google data center Vuda Plots for Sale. ✆ 8822909999

LANKELAPALEM

PLOT FOR SALE
267 Sq.Yds,(40x60) PLOT West Facing, 4th bit from Highway @ RAJUPALEM,3KM from LANKELAPALEM (side road of APOLLO TYRES)
7349572001

లంకెలపాలెం జం॥ నుంచి 300 మీ॥ దూరంలో జాతీయ రహదారిని ఆనుకొని 209 చ॥గజాల స్థలం అమ్మకానికి కలదు. ✆ 9704614814.

MADHURAWADA

Excellent VUDA Approved A.U.Teachers Layout 311 Sqy N/F Plot, Opp. Park is for Sale at Madhurawada. Ph: 8978522999

583 Sq.yds. Panchayat Bit. Mahalaxminagar Layout Madhurakallivanipalem, Gambhiram. Cont: 7731919854, 7799188992.

Madhurawada 342 Sq.Yards 1072 Sft. RCC Slabbed House (VA) NGGO Colony, Ayodyanagar. Contact: 8074249575.

East facing, Vuda approved. 278 Sq.yrds. 300 mts from Highway. Contact - 8464088924

PM Palem Cricket Stadium Opp. 267 Sq. 60ft Road, Kommadi 530 Sq 2 Roads Corner, Ayodhyanagar 450 Sq. ✆ 6302379709.

Madhurawada VUDA Approved 200 Sq.yds South Facing Site for sale in Aiswarya Layout Direct Parties Only. ✆ 8073033857.

Site For Sale 191 Sq.yds North West Corner Baba College Road Last Bus Stop, PM Palem. ✆ 9440974059, 8688694166.

NARSIPATNAM

నర్సీపట్నం శారదానగర్ శ్రీరామరాజునగర్ నందు బైపాస్ రోడ్డు E/F, 2BH ప్లాట్స్ (మున్సిపల్ అప్రూవల్) అమ్మకానికి కలవు. SBI లోన్ సదుపాయం. 9908605656

PENDURTHI

40 Acrs VMRDA Gated Comm. Res. Layout with all Amenities 150, 183 & above 75% Loan Spot Regn. Pendurthi. ✆ 9849626454.

308 Sq.Y (N) S.R.Puram 200 Sq. (E) Sai Bharati (Desapatrunipalem) 200 Sq. (E) G+2 House (Midhilapuri Colony). ✆8555881570, 9912102520.

733 Sq.Yds. Site for Sale at Desapatrunipalem in between Kothavalasa-Pendurthi with North & South Facing. 9848606696.

Site for Sale at Duvvapalem Nr. to SR Puram to Juttada Line 768 Sq.Yds. 20 Feet Rd. E/F 245 Sq.Y. W/F 30x74. Ph.: 9963377199.

పెందుర్తి జం॥కి 3KM చింతలపాలెం జనచైతన్య సాయిభారతి P-II లో E/F 33x60, 220 గ॥ & E/F 700 గ॥లు 30' రోడ్స్. 8074870322.

పెందుర్తి BRTS దగ్గరలో డ్వాక్రా ఆఫీస్ దరి N/F 117, 127, 140 చ॥గ॥ 3 బిట్లు లేదా మొత్తంగా అమ్మకం. స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 9985344833.

పెందుర్తి దగ్గర P.S.N.L కంపెనీ ఎదురుగా హైవే ఫేసింగ్‌లో సాయి కామాక్షి ఉడా సైట్‌లో 320 చ||గ||లు N&E కార్నర్ 40 ఫీట్ రోడ్ స్థలం అమ్మకం. 9010115999, 7416860699

పినగాడి. జం॥ (అనకాపల్లి to ఆనందపురం వెళ్లే రోడ్) NH-16 ఫేసింగ్‌లో 5000 చ||గ||లు కమర్షియల్ సైట్ అమ్మకం. ✆ 9440335566

RUSHIKONDA

1400 Sqyds 700 Sq.yds, 267 Sqyds, VUDA Plots 60, 40 Ft Roads Nr. IT SEZ, Rushikonda. Pls Direct Buyers only. ✆ 9121967808.

SEETHAMMADHARA

233 Sq.Yds. North Facing with Old House for Sale at Seethammadhara, Vizag. Contact: 7207134455.

300 Sq.Yds N/W 40 Ft Road & 530 Sq.yds Corner at Seethammadhara. Pls Direct Buyers Only. ✆ 8309950167.

SUJATHANAGAR

వేపగుంట జం॥కి 2కి॥మీ॥ దూరంలో 100' రోడ్డు ఆనుకొని GVMC లిమిట్స్‌లో ఇళ్లు కట్టుకోవడానికి 150 చ॥గ॥ ఇళ్ళ స్థలాలు అమ్మకం. 9440633742

సుజాతనగర్ నాగమల్లి లేఅవుట్ ఉడా అప్రూవడ్ 194 గ॥ W/F & కూర్మన్నపాలెం శివాజీనగర్ 1625 Sft 3 BHK అమ్మకం కలదు. నో బ్రోకర్స్. 7386520369, 9247493949

SIMHACHALAM

Vuda Approved Plot For Sale Simhapuri Layout Phase 2 Simhachalam 168 Sq.yd Sambasivarao: 7675858526.

Vuda Plot 269 Sq.Yds (39X62) Survey No.164/3, W/F 50 ft. Road, Padmavathi Nagar, Main Road ✆ 9966633166, 8309494629.

VUDA Simhapuri Layout Face-2. South 40 Feet Road 267 Sq.Yds Simhapuri Colony. Contact: 8019141014, 9550234666.

167 SqYds. VUDA (30x50) 40Ft. Rd. S/F Simhapuri Colony Nr. BRTS Road, 1/2 km Vepagunta to Gosala. ✆ 8309494629, 9885180930.

Simhachalam Simhapuri Layout 162 Sqyds N/F & Madhurawada, Tagarapuvalasa, Bhogapuram PLots For Sale. ✆ 8074891666.

SHEELANAGAR

440+330=770 Sq. Yards West face at Dockyard Colony, Nearer Sheelanagar, Best Suitable Appartment Construction Cost Rs. 19000 C: 9966722022.

TAGARAPUVALASA

400 SqY, 770 SqY (VUDA approved), 3865 SqY Surrounded by Residential Area Near Tagarapuvalsa. Mob: 9848426532.

192.66 Sq.Yd. VUDA aprd. Plot E/S Corner V.V. Infra Beside Peram Group, Tatituru(V), Tagarapuvalasa. ✆ 8341644611/ 9392320109.

తగరపువలసలో 100 గజాల ఇళ్ళ స్థలం 12.5 లక్షలు మాత్రమే హైవేకి దగ్గరగా అన్ని వసతులతో రెడీగా ఇళ్ళు కట్టుకొనే విధంగా కలవు. 8688580541

YENDADA

Plot for sale in Yendada 76 Sqyds Cross Bit, (Square Portion 40 Sqyds) Suitable for small rooms, Warehouse. ✆ 7428290686.

VZM ROAD

167 Sq West, VMRDA Diamond City, Backside of Raghu Engg. College @ Fortune Hills VUDA Layout 5KM to Airport ✆ 8522814321

విజయనగరం టౌన్ రామనారాయణం గుడి వద్ద కేవీఆర్ లే-అవుట్‌లో ఈస్ట్ రోడ్డు పోటు Plots 80 గజాలు 9L 114 గజాలు 12L ✆ 9493707594.

TUNI

తుని, D.మార్ట్ ప్రక్కన మున్సిపల్ లే-అవుట్ 40x60 స్థలములు 265 చ||గ|| x 4. అమ్మకంనకు కలదు. నో బ్రోకర్స్. ✆ 98485 82586, 92474 69099.

తుని, D.మార్ట్‌కి ఎదురుగా NH.5కి ఆనుకొని 3500గజాలు (60x600) కమర్షియల్ స్థలము అమ్మకంనకుకలదు. నోబ్రోకర్స్. ✆ 9848582586, 9247469099

GENERAL

DTCP Approved Vishnu Sree Township Pydi Bhimavaram, 60 ft. Road, W/F, 40x60= 266.6 Sq. Front side 6 Line Highway, Back Sagarmala 6 Line Coastal Road. Contact: 8008344009, 7901481189.

VMRDA Approved S/F plots for sale LEGEND KANAK Phase-2, plot No.81 (274.55 Sq.Yards) and Plot No.82 (367.25 Sq.Yrds) at Sontyam. C: 9985234775, 9381538129.

VMRDA Approved Plot of 400 Sq.Yrds East Along with Borewell for Sale Tagarapuvalasa. Cont : 9000553355.

4 Cents 40x43 East Facing, 12 Feet CC Road, Petrol Bunk beside Main Road, Vaddadi. Contact: 9866184959, 9885684959.

Plot 26; 440 Sq.Yds. N/F 30' Rd. Behind Ginger Hotel Sriramnagar Panchayat Layout Vadlapudi. Sale/ Development 9110520262.

Resort Plots 100 Sq Yrds for Sale @ 3750 per Sq yrd at Bilakota, Gummakota. Contact: 8639045966

Papayaraju Palem (Nr. to Sujatha Nagar) LIC Colony, Sri Saisadhan Nagar Plot No: 99, 250 Sq.Yds (45x50) or (22.5x50) W/F Vuda, Fully Developed. ✆ 8688872357.

వైజాగ్ కొమ్మడి ABK వారి Valley గార్డెన్స్ లే అవుట్‌లో వెస్ట్‌ఫేసింగ్ గల 300 చ||గ|| ప్లాటు అమ్మకమునకు కలదు. సంప్ర: ✆ 99499 41777.

కలిదిండి గ్రూప్
అందిస్తున్న అద్భుతమైన రిసార్ట్ ప్లాట్లు
విజయనగరం మరియు అనకాపల్లి సమీపంలో
- కాపుకాస్తున్న మామిడి చెట్లతో కూడిన ప్లాట్లు
- 33 అడుగుల అంతర్గత రోడ్లు
- రిసార్ట్ సదుపాయాలతో
- 200, 500, 1000 చ॥గ॥లలో
- చ॥గ॥ 3999/- (అనకాపల్లిలో)
- 4999/- (విజయనగరంలో)

మరిన్ని వివరాలకు
కలిదిండి గ్రూప్
88860 88852
88860 88853

వైజాగ్ తర్లువాడ గూగుల్‌డేటాసెంటర్, ITహబ్ దగ్గర ఉడా 300గ॥ నీలకుండీలు-గిడిజాల ఉడా N/F 622,778&1555గ॥ 60&40' రోడ్స్ 9885166445

మధురవాడ- మిథిలాపురికాలనీ రెవిన్యూ లేఅవుట్ ఉడా అప్రూవ్డ్ బిట్ నెం. III, PlotNo: 192, 220చ॥గ॥ (34'x60') అమ్మకం, నోబ్రోకర్స్. 6303235803.

విశాఖలో పరవాడదగ్గర ఉడాఅప్రూవ్ లేఅవుట్‌లో 40 Ft. రోడ్డు, డ్రైనేజీ, పార్క్, విద్యుత్‌తో 267, 200, 167 చ.గ. ప్లాట్లు రిజి.తో గ॥ 8,000/- 9676196983

భోగాపురం ఎయిర్ పోర్ట్ దగ్గరలో VUDA అప్రూవల్ ప్లాట్స్ అమ్మకంకు కలవు. బ్యాంక్ లోను సదుపాయం, క్లబ్ హౌస్, స్విమ్మింగ్‌పూల్, Contact: 98668 20859.

లంకెలపాలెం శ్రీవాణినగర్ ఫేజ్ I వుడా లేఅవుట్‌లో P.No.: 71 W/F 200 గ॥లు అమ్మకం కలదు. 8985069410, 9502104434.

శ్రీకాకుళం దగ్గరలో సింగుపురం గ్రామాన్ని ఆనుకొని హైవేను ఆనుకొని, సర్వీస్ రోడ్ నందు మూడు సెంట్లు బిట్లు మూడు కలవు, 20 ఫీట్ రోడ్డుతో ఇల్లు కట్టుకోడానికి అనుకూలం. సెంటు 6.5 లక్షలు. కాల్ 9179897989

శ్రీకాకుళం దగ్గర సింగుపురం గ్రామాన్ని ఆనుకొని హైవే ఫేసింగ్, సర్వీస్ రోడ్ నందు, షాపులు కట్టుకొనుటకు అనుకూలమైన మూడు సెంట్లు బిట్లు 2 కలవు. సెంటు ధర 9 లక్షలు. కాల్ 9179897989

విజయనగరం, గరివిడి దగ్గర, ఫామ్ ల్యాండ్స్‌లో మనీబ్యాక్/ వడ్డీలేని సులభ వాయిదాల పద్ధతిలో స్థలాలు అమ్మకం. ✆ 8801045999, 8897751115, 9490333331.

PLOT FOR SALE
VUDA Approved 167 Sq.Yards 2 Plots for Sale Near Ramanarayanam Temple. Layout Facing to Chelluru-Gotlam Bypass Road Near to KVR Estate. Bank Loan Available.
✆ 9966044755/66

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

N&E Faced Office space (3250 Sft.) for sale @ Sheelanagar facing NH-16, Opp. D-Mart with rest rooms & 2 Parking ✆ 8885063890.

614 Sft Commercial Space Shop / Office First Floor for Sale at Pedawaltair, VSP. Ct : 9849743484.

Commercial Space for Sale. 2367 Sft. Ground Floor, Opp. BVK College Road, Good Rents (Monthly 75,000/-) Contact: 9885118135.

Commercial Space for sale: 2392 Sft Office space for sale with 3-covered C/P @ Off VIP Road, Vizag. Call: 9394547007, 9515285952. www.hanureddyrealty.com

4000 Sft. Commercial Space, UDS 92 Sq.Yds. (Bank Lease 1,36,000/- Rent PM) for Sale at Ramnagar @ 8999/- Per Sft. 9246643439.

For Sale 1900 sft Commercial Space, East facing, First floor, Road point @Railway New Colony. Contact : 95028 64730

For Sale 1900 sft Commercial Space, East facing, First floor, Road point @Railway New Colony. Contact : 95028 64730

ఊర్వశి జం॥ హైవే ఆనుకుని 1000 గ॥ల్లో 5 అంతస్తులు హాస్పిటల్ పరికరాలు + వసతులతో హాస్పిటల్ అమ్మకం. ✆ 9885390901 / 9347274924

SHOP FOR SALE

GENERAL

2795 Sft Commercial Shop for Sale at Allipuram Main Road, 1 KM Rly. Station 1.5 KM RTC Complex. ✆ 9885026216, 9951545625.

సింహపురి లేఅవుట్ సింహాచలంలో 40 ఫీట్ రోడ్ ఫేస్ 40 Sqyd లో షాపు + సింగిల్ బెడ్‌రూమ్ ఇల్లు అమ్మకంనకు కలదు. ✆ 9381302823.

LEASE

GENERAL

SHED FOR LONG LEASE
10000 Sft SHED, with 40HP Power Available for Long Lease
Main Road Facing Autonager Gajuwaka Suitable for Automobiles and any other Show Rooms.
Cont : 9848190265

LEASE/ RENT

GENERAL

LONG Lease/Rent (under Construction) 6000 sft, 4 Floors, New Building at PM Palem, 2nd Bus Stop. ✆ 99593 90009, 98481 44028.

Satyam Jn, NH-5 Facing, Commercial 17000 sft-1st, flr-2Halls, 4flrs-38rooms+ Attached Baths, Suitable for Hospitals/MNC's/Hostels / Colleges. ✆ 9866233935

Rent/Sale 2BHK N/E Independent House at Naiduthota, Ravi Nagar, Vepagunta, VSKP. Con: 9652845836, 9704303888.

LEASE / RENT
N.A.D. కొత్త రోడ్ దగ్గర N.S.T.L. ఫ్యామిలీ గేట్ దగ్గర 80' రోడ్ లో 4 అంతస్తుల కమర్షియల్ బిల్డింగ్ 10000 Sft లాంగ్ లీజుకు ఇవ్వబడును
✆ 9246616188

WANTED

GENERAL

Wanted Plots for Development upto 500 Sq.Yds in and around Vizag City Utkarsaa Enterprises, Kakaninagar. ✆ 8885516379

Wanted on Lease 2 to 5 Acres Agri. Land with Borewell within Radius of 100 Kms. from Vizag. Ph: 8008771799, 9949157072.

పెందుర్తి, చింతలపాలెంలో S.B.I వెనుక జనచైతన్య లేఅవుట్‌లో ఈస్ట్ ఫేసింగ్ స్థలం కావలెను. స్పాట్ రిజి॥. ✆ 9948745574, 9849222548.

LEASE/ SALE

GENERAL

SALE / LONG LEASE
Five floors building 12000 sft for commercial use. near IT SEZ Preferably Hospitals / IT companies
✆ 9397667799, 8464912345

7200 SFt స్కూల్స్/ కాలేజీ/ కోచింగ్ సెంటర్/హాస్టల్స్ 4 ఫ్లోర్ల బిల్డింగ్ మరియు సెల్లార్ అన్ని వసతులతో ఇవ్వబడును. లాసన్స్ బేకాలనీ-పెదవాల్తేర్ లీజ్/సేల్. ✆ 9676462462

TO LET

AKKAYYAPALEM

New 3 Bed Room Flat 1600 SFt. GF, Woodwork / Car Park / Lift @ NGGO's Col, Akkayyapalem for Resi. Ph: 8332825878, 9989024538.

BEACH ROAD

Tolet Defence Officers Flats 3BHK, 3rd Floor A 301, 2200 Sft. Sea Facing Opp. VUDA Park, Ph: 8130531551, 9392868961.

MADHURAWADA

Madhurawada, VSP Sampath Nagar, 2BHK, 1100 Sft # 402, MK Lotus Apt. with Car Park & Lift. Flat for Rent. ✆ 9849586088.

3BHK Brand New Flat 1660 Sft. Unfurnished 14th Floor Panoroma Hills, Madhurawada, VSP. ✆ 6281051327.

3BHK- To-Let- Family 1510 Sq.ft With Interiors- Gated Community- Mk Elite- Club+ Gym+ Swimming Pool- PM Palem. Call @9439192739

MADDILAPALEM

Ind 2nd/ Flr House with 3BHK/ 2Halls/ Kitchen/ 3Baths for Office/ Residence @Pitapuram Colony, Near Kalabharati. 8008131855.

For Rent 3BHK 3Bath E/F 2 Carpark 1850 Sft Only Families Pitapuram Colony Nr: Kalabarati ✆ 9848198421, 9110755406.

N A D

2BHK Deluxe Flats Fully Furnished 4Flats in One Building at Vimannagar 7th Lane, Opp. to Airport. 9885026216, 9951545625

SIRIPURAM

3BHK 1650 Sft. North facing Flat 301 in Saisree Pride near Timpany School, Narayana School, CBM Compound. ✆ 7013784978.

Flat No:102, Govinda Mansion, Beside Kalamandir, Siripuram. 1600Sft 3BHK Flat for Rent Suitable to Banks, Corporate Offices & MNC's ✆ 9347523008

2BHK, 1000Sft Premium Flat for Rent/ Sale. 202, MahaLaxmi Towers, Balaji Nagar, Near Siripuram Jn & AUCE, Vizag. Ph: 9121719429, 9703025220

GENERAL

2BHK Ground Floor with Cupboards in HB Colony for Rent for Vegetarians only. Brahmins preferred. ✆ 9818158258.

Ground Floor only office 100% Vastu, Lawsonsbay colony, Near Post Office. Contact: 7569847547, +91 9848522380.

Office Space with Seaview Available at beach Road for Shipping IT Companies Contact: 9848640500.

New 3bhk North facing flat for Rent in Madurawad near D-Mart, with all facilites, Contact Owner: 9393129718.

2 BHK, 3 BHK, 4 BHK Fully Furnished Flats for Rent with all amenities for Guest House, Office, Companies Etc. 1 KM from Rly. Station, VSP. 9885026216, 9951545625.

To-let 3 BHK Flat A4 Bhavaraju Nilayam, Near 3 Town Police Station Anupama Hotel Lane Rent 18000+ Mainten. ✆8309646707

COMMERCIAL

ANANDAPURAM

Rent at Anandapuram Jn., Shops of 400 Sft. Each @ Ground, 1st Flr. & 800 Sft. Each @ 2&3rd Floor. Cont: 9848798168, 7036775891.

AKKAYYAPALEM

3 Floors-Each Floor 1350 Sft Commercial Space For NBFCS, Offices, Service Centers, Institutes, Narasimhanagar. ✆ 9966611854

OFFICE SPACE FOR RENT
940 Sft. - 3rd Floor
SEMI-FURNISHED
at Kandarpa Complex, DONDAPARTHY Road, Near Fortune SreeKanya Hotel, Visakhapatnam. Contact:
✆ 75203 36699

1000 SFt. Semi Furnished Commercial Space for Office / Clinic. Opp: Maharani Parlour Akkayyapalem. ✆ 9542323000.

DWARAKANAGAR

2427Sft Commercial Space forRent 2ndFlr MainRoad Facing HDFC Bank Upstairs Nr.RTC Complex, Vizag. 9346963599, 9440577126

To-Let Flat:401 2B/R for Commercial with Car Parking. Eswar Homes, Dwarakanagar, 4th Floor. Contact: 8008655548/ 9908470687.

JAGADAMBA

3000 Sft. Commercial Space Ground Floor, East Facing for long lease, Opp. Melodi Theatre, Jagadamba Jn. 9494666686.

MADHURAWADA

3200 sft commercial space for rent in Ground & 1st floor in prime locality near NH16 Highway of PM Palem 80 feet road with lift and parking. Preferred for Office or Corporates Call or msg. ✆ 9059209162

1000 Sft. Space for Rent. Office or Hotel at Apollo Medical Upstair, Revellapalem, Madhurawada. ✆ 7981009452.

To-Let for Commercial Floor 1200 Sft. at Midhilapuri VUDA Colony, Madhurawada. Only Office/ Godowns. ✆ 6300014824.

MADDILAPALEM

Comml. Property for Rent Total 4 Flrs. Each Flr. 1500 Sft. Suitable Banks/ Guest House/ Corporate Office Opp. Kalabharati Auditorium, Pitapuram Colony, Maddilapalem. 9246640986, 9030090986.

N A D

2000 Sft. First Floor Santhinagar, NAD Jn., Behind Old Spencers for Offices / Schools / Coaching Centers Lease / Rent. Rs: 25,000/- M. ✆ 8522936667.

SEETHAMMADHARA

To-Let for Commercial 2600 SFt, 3rd Floor Beside AMG Hospital, Nakkavanipalem, Visakhapatnam. ✆ 9848579492, 7780396741.

LEASE
Commercial Prime Space
1500 Sq.ft., North facing, 3rd Floor, Car & Scooters Parking, 80' Balayya Sastri Layout, SEETHAMMADHARA, VIZAG.
For Banks / Corporate, IT offices / Hospitals / Shops.
✆ 93987 76428

GENERAL

Muralinagar NGGOs colony Main Road Shop and Godown or office for lease Contact:9949942688

2795 Sft Commercial Shop for Rent at Allipuram Main Road. 1 KM Rly. Station. 1.5 KM to RTC Complex. 9885026216, 9951545625

SECOND SALE

LED Video Walls/Screens, 11 Nos, meritt stitching machines, Christmas IRON Star. ✆ 8464068027

Sell& Buy Old Furniture/ Cots/ Almars/ Fridges/ Sofas etc. on your behalf Masetty &Co. Nehru Bazar, Dwk ✆ 0891-2798616, 2563759

JOBS

Wanted A/C Tech Supervisor / Helpers Project Engineer Diploma Holders for VRV ✆ 9912796400, 9848196400.

Computer Hardware, Networking CCTV Technicians Freshers and Experienced Can Apply ITI, Diploma or and Degree Location Visakhapatnam. Contact Whatsapp 8333868686 email: info@serviceat365.com Date 23-02-2026 10:00 Am to 5:00 Pm.

Wanted Sales Executives in a reputed Company in PM Palem male/Female Salary+ High Inventive. ✆ 6301109274

Wanted Faculties for all Subjects PRO's & Receptionists for Inter & Degree College at PM Palem. Contact: 8331906789 / 7981123965.

Wanted exp Female Tele Counsellor with IT background & Marketing Exe. for Software company. Call 8985431644

Req.Computer Operator/ Field Work Purpose (M) Q: Graduation Age: 35-40 Exp: Transport Field, Out Side Trucks Hire Exp. Sal: Based on Exp. Nr. Gajuwaka ✆ 9154900795

Wanted Sales Staff (M/F) Shridurga Enterprises. Exclusive Ayurvedic Showroom, Hotel Green Park Rd., Jagadamba Jn., 9440513448

Shriram Finance Wanted Managers for BDM Role M/F Sly: 20K-45K. Exp in Life, Health, Motor Prefered. Ph: 9391565225.

An environmental consultancy firm in Vizag is seeking a Technical Asst with a degree in Chemical/ Civil Engineering or M.Sc. Environmental Sciences, along with working knowledge of EIA/EMP preparation & environmental regulatory processes. GIS skills and strong technical documentation abilities will be an added advantage. ✆ 9609509999.

*** Accountant with Tally** Male Qlf: B.Com Min 1-2Yrs Exp. *Trainees (Air Conditioners) *Supervisors (Dip in Mech) Damayanti Engg. Systems Gurudwara. 9849983606/ 610

Wanted Lady Maths Teacher for Classes VII to IX Part Time/Full Time Cont: M.S.M School. Ph: 2711649, 93915 88015

Urgently wanted Good looking Part time Personal Assistant girl below 30 aged with pleasing and ultra modern personality. 12th pass or above. Freshers student girls allowed Starting salary 8000 above. Contact mail smartshiv580@gmail.com

Wanted Marketing Executives for Getondial App. M/F Sal : 15K + Petrol Allowance & Incentives, Q: Inter/ Degree Ct: 8688882233

Continued on Page No 15

(c) eenadu

బకాయిలు చెల్లించని గోదాము సీజ్

గాజువాక, న్యూస్‌టుడే: జీవీఎంసీకి ఆస్తి పన్ను బకాయిలు చెల్లించని గాజువాకలోని ప్రైవేటు కంపెనీ గోదామును శనివారం గాజువాక జోన్ రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.1.90కోట్ల బకాయిలు చెల్లించాలని నోటీసులు ఇచ్చినా గోదాము యాజమాన్యం పట్టించుకోకపోవడంతో సీజ్ చేసినట్లు రెవెన్యూ అధికారి రామనారాయణ, ఆర్‌ఐలు శివ, రెడ్డిమోహన్, రాజేంద్ర తెలిపారు. సకాలంలో బకాయిలు చెల్లించి సహకరించాలని వ్యాపార, వాణిజ్య సంస్థలకు సూచించారు.

గోదాము గేటుకు తాళం వేస్తున్న సిబ్బంది

గిరిజన పాఠశాలలపై గంజాయి స్మగ్లర్ల కన్ను

ఇక్కడి నుంచే రవాణా కార్యకలాపాలు
ఆందోళన వ్యక్తం చేసిన జడ్పీటీసీ సభ్యులు
తక్షణమే కట్టడి చేయాలని జడ్పీ ఛైర్‌పర్సన్ ఆదేశాలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని పలు చోట్ల గిరిజన ప్రాంత పాఠశాలల ఆవరణలోకి గంజాయి వస్తోందని, కొందరు స్మగ్లర్లు సరుకు రవాణాకు విద్యార్థులను వినియోగించుకుంటున్నారని జడ్పీటీసీ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని, పాఠశాలల చుట్టూ ప్రహరీలు నిర్మించాలని, ఉపాధ్యాయుల పర్యవేక్షణ పెరిగేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. శనివారం జడ్పీ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన జిల్లా పరిషత్ 1-7 స్థాయీ కమిటీ సమావేశాలు జడ్పీ సమావేశ మందిరంలో జరిగాయి. ఈ సందర్భంగా విద్య, వైద్య ఆరోగ్యశాఖల పనితీరుపై పలువురు సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

✦ అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణమూర్తి నాయక్ విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటున్నారని, వ్యవహార శైలి ఇబ్బందికరంగా ఉంటుందని, ఆయనను వెంటనే బదిలీ చేసి మరొక అధికారిని నియమించాలని సభ్యులు కోరడంతో జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర అంగీకరించారు.

✦ అనకాపల్లి వంద పడకల ఆసుపత్రిలో అవినీతి తారస్థాయికి చేరిందని, ప్రసూతి విభాగంలో, శవాగారం వద్ద బహిరంగంగానే వసూళ్లకు పాల్పడుతున్నారని పలువురు ఆరోపించారు.

✦ జడ్పీటీసీ సభ్యులు గంగరాజు, రోషిణి, సత్యనారాయణ, కర్రిసత్యం, గిరిబాబు తదితరులు పలు అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర మాట్లాడుతూ... ఆసుపత్రుల్లో పరిస్థితులు సమీక్షించాలని, పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పెంచాలని, పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, గృహనిర్మాణాలు సత్వరమే పూర్తి చేయాలని, అభివృద్ధి పనులు నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జడ్పీ సీఈఓ నారాయణమూర్తి, డిప్యూటీ సీఈఓ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్పీ ఛైర్‌పర్సన్ సుభద్ర, చిత్రంలో సీఈఓ నారాయణమూర్తి

హాజరైన జడ్పీటీసీ సభ్యులు, జిల్లా అధికారులు

సౌత్‌జోన్ చదరంగం పోటీలు ప్రారంభం

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం డీమ్డ్ వర్సిటీ వేదికగా అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయూ) ఆధ్వర్యంలో దక్షిణ మండల (సౌత్‌జోన్) అంతర విశ్వవిద్యాలయాల మహిళల చదరంగం పోటీలను గీతం వీసీ ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజా శనివారం ప్రారంభించారు. చదరంగం మానసిక సామర్థ్యాన్ని పెంపొందించే అద్భుతమైన క్రీడగా ఆయన పేర్కొన్నారు. ఈ నెల 23వ తేదీ వరకు జరిగే ఈ పోటీలకు లక్ష్మీబాయి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డీన్ (గ్వాలియర్) కృష్ణకాంత్ సాహు పరిశీలకులుగా వ్యవహరిస్తున్నారు. 80 విశ్వవిద్యాలయాల నుంచి 400 మంది క్రీడాకారిణులు తలపడనున్నారు. గీతం క్యాంపస్ లైఫ్ అసోసియేట్ డీన్ అరుణ్‌కార్తిక్, క్రీడా విభాగం డిప్యూటీ డైరెక్టర్ జి.శ్రీనివాస్, సీనియర్ మేనేజర్ కె.తపస్వి తదితరులు పాల్గొన్నారు.

పోటీల్లో తలపడుతున్న క్రీడాకారిణులు

26న క్రికెట్ ఫైనల్ పోరు

విశాఖ(క్రీడలు), న్యూస్‌టుడే: జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా జరుగుతున్న డాక్టర్ శేఖరయ్య స్మారక క్రికెట్ పోటీల ఫైనల్ పోరు 26న ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతుందని జిల్లా క్రికెట్ సంఘం కోశాధికారి గోపిద్రాజు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏసీఏ-వీడీసీఏ బి-మైదానంతో పాటు ఉక్కునగరం త్రిష్ట మైదానంలో 24న క్వార్టర్ ఫైనల్స్, 25న సెమీఫైనల్స్ మ్యాచ్‌లు జరుగుతాయన్నారు.

సమష్టిగా చందనోత్సవం విజయవంతం చేద్దాం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై ఏప్రిల్ 20న జరగనున్న చందనోత్సవం అన్ని శాఖల సమన్వయంతో సమష్టిగా విజయవంతం చేద్దామని సింహాచలం దేవస్థాన ఈవో జె.వెంకటరావు అన్నారు. చందనోత్సవ ఏర్పాట్లపై శనివారం సాయంత్రం సింహగిరిపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ భక్తులకు అధిక ప్రాధాన్యమిస్తూ చేసే ఏర్పాట్లకు అన్ని విభాగాలు సహకరించాలని కోరారు. గత అనుభవాల నేపథ్యంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా సమగ్ర ప్రణాళికతో చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డీబీవీ స్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు వేగవంతం చేయాలని నిర్ణయించారు.

» ఈ ఏడాది ఏప్రిల్ 20న ఉదయం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిజ రూప దర్శనం కల్పిస్తామన్నారు. అంతరాలయం దర్శనాలపై కలెక్టర్ అధ్యక్షతన జరిగే సమావేశంలో నిర్ణయిస్తామన్నారు.

» రూ.1,500 వీవీఐపీ టికెట్లు చరవాణి సందేశ ఆధారంగా బ్యాంకుల ద్వారా జారీ చేసే అంశంపై ఐటీ విభాగం చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ప్రవేశ ద్వారాల వద్ద క్యూఆర్ కోడ్ స్కానింగ్ వేగంగా జరిగేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

» బస్సుల సంఖ్యను వీలైనంతగా తగ్గించే అంశంపై చర్చించారు. ఫిట్‌నెస్ ఉన్న బస్సులనే నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు.

» అయిదు వరుసల క్యూలైన్లతో పాటు ప్రతి వంద మీటర్లకు అత్యవసర ద్వారం ఏర్పాటు చేయాలన్నారు. దివ్యాంగులు, వృద్ధుల కోసం ప్రత్యేక క్యూలైను ఏర్పాటు చేయాలన్నారు.

» భద్రత నేపథ్యంలో ఎస్డీఆర్‌ఎఫ్, ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలతో పాటు విద్యుత్తు, అగ్ని రక్షణ ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.

» సింహాచలంలో సివిల్ పనులను మార్చి నెలాఖరు, మిగిలిన ఏర్పాట్లను ఏప్రిల్ 17 నాటికి పూర్తి చేయాలని ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.

» సింహగిరిపై అత్యవసర వైద్య సేవల కోసం ఆరు పడకలతో ఆసుపత్రి ఏర్పాటుకు అంబులెన్సులు ఉంచాలని నిర్ణయించారు.

» చందనోత్సవం రోజున సింహాచలంలోని అన్ని దుకాణాలు, ఉప దేవాలయాలు మూసివేయాలని నిర్ణయించారు.

» సమావేశంలో దేవస్థానం, జీవీఎంసీ, వైద్య ఆరోగ్య, ఆర్టీసీ, అగ్నిమాపక, ఎక్సైజ్, విద్యుత్తు, రవాణా, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఈవో జె.వెంకటరావు

'అమ్మా'.. కడుపులో ప్రాణం పోశావ్.. కళ్లు తెరిచి లోకాన్ని చూడనీయలేదు..! ప్రసవ వేదన అనుభవించావ్.. నా ఊపిరి తీశావ్..! నవ మాసాలు మోశావ్.. గోనె సంచిలో వదిలేశావ్..! ఇంతకీ నేను చేసిన పాపం ఏంటమ్మా...!

వన్‌టౌన్, న్యూస్‌టుడే

ఏ కన్నతల్లి బిడ్డో.. భూతల్లి ఒడిలో..

కేజీహెచ్‌లో వెలుగులోకి వచ్చిన అమానవీయ ఘటన

- అంటూ కేజీహెచ్ ఆవరణలో మృతి చెందిన నవజాత శిశువు ఆత్మ ఘోషిస్తుంది. కేజీహెచ్‌లో ఆవరణలోని కార్డియాలజీ బ్లాక్ వెనుకభాగంలో నవజాత శిశువు (ఆడ) మృతదేహాన్ని శనివారం ఉదయం పోలీసులు గుర్తించారు. ఈగలు ముసిరి, పురుగులు పట్టి, తీవ్ర దుర్వాసన రావడంతో ఆసుపత్రి వర్గాలు అప్రమత్తమయ్యాయి.

✦ ఈ ఘటనపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి ఫిర్యాదుతో వన్‌టౌన్ స్టేషన్ సీఐ వరప్రసాద్, ఇతర సిబ్బంది కేజీహెచ్‌కు చేరుకుని విచారణ చేపట్టారు. శిశువు జన్మించి రెండు, మూడు రోజులు అవుతుందని వారు పేర్కొన్నారు. కేజీహెచ్‌లో ప్రసవం జరిగిన తర్వాత ఇక్కడ వదిలేశారా..? గుర్తుతెలియని వ్యక్తులు బయట నుంచి తీసుకొచ్చి ఇక్కడ పడేశారా..? అనే అంశాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. శిశువుకు సంబంధించి పూర్తి వివరాలు తెలిసిన తర్వాతే శవపరీక్ష చేయిస్తామన్నారు.

ఆధారాల సేకరణ: శిశువు మృతదేహం ఉన్న ప్రదేశానికి రెండు వైపులా సీసీ కెమెరాలు ఉన్నాయి. ఆయా సీసీ ఫుటేజీలను పోలీసులు నిశితంగా పరిశీలిస్తున్నారు. కేజీహెచ్ ప్రసూతి, పిల్లల విభాగంలో ఇటీవల ఎంతమంది పిల్లలు పుట్టారు..? ఎంతమంది చనిపోయారు.? అనే అంశాలపై రికార్డులు తనిఖీ చేశారు. ఇంకా ఎలాంటి స్పష్టత రాలేదు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి, అన్ని ఆధారాలు సేకరిస్తున్నామని సీఐ వరప్రసాద్ తెలిపారు.

గోనె సంచిలో శిశువు మృతదేహం

కేజీహెచ్ పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ ఐ.వాణితో చర్చిస్తున్న పోలీసులు, వైద్యులు

హిందువులకు జగన్ క్షమాపణలు చెప్పాలి

ఏపీ సాధుపరిషత్తు అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి డిమాండ్

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: వైకాపా ఎమ్మెల్సీలు కాళ్లకు చెప్పులు, బూట్లు వేసుకుని.. చేతుల్లో శ్రీవారి చిత్రపటాలను ప్రదర్శిస్తూ మండలిలో ఆందోళనకు దిగడం దురదృష్టకరమని, ఈ విషయమై మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో హిందువులకు క్షమాపణలు చెప్పాలని ఏపీ సాధుపరిషత్తు అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి డిమాండ్ చేశారు. శనివారం వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. "వెంకటేశ్వరస్వామి పవిత్రతను దెబ్బతీసేందుకు వైకాపా నాయకులు కంకణం కట్టుకున్నారు. ఆ పార్టీలోనూ హిందువులు ఉన్నారు. కాని పైనుంచి వచ్చే ఆదేశాలను అనుసరిస్తూ, హిందూ ధర్మాన్ని అపవిత్రం చేస్తున్నారు. జగన్‌కు హిందూ ధర్మంపై విశ్వాసం లేదు. అందుకే ఆయన ఏనాడు సతీసమేతంగా తిరుమలకు వెళ్లలేదు. రామాయణంలో సీతాదేవి జోలికి వచ్చిన రావణాసురుడికి ఏ గతి పట్టిందో... హిందూ ధర్మాన్ని అవహేళన చేస్తున్న జగన్‌కు అదే పరిస్థితి వస్తుంది. గతంలో వైకాపా హయాంలో హిందూ దేవాలయాలపై జరిగిన దాడులకు సంబంధించి కూటమి ప్రభుత్వం విచారణ చేయించాలి.." అని ఆయన కోరారు.

మాట్లాడుతున్న ఏపీ సాధుపరిషత్తు అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి

ఆకట్టుకుంటున్న పచ్చని అందాలు

ఆకాశాన్ని తాకిన నీలి మేఘాలు, పచ్చని కొండలు, ఆ మధ్య విస్తరించిన భవన సముదాయాలు ఆకట్టుకుంటున్నాయి కదూ! వీటన్నింటి మధ్య అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం మరింత ఆకర్షణీయంగా నిలిచింది. 'కంబాలకొండ' ట్రెక్కింగ్‌కు వెళ్లే పర్యాటకులకు కనువిందు చేస్తున్న మధురవాడ ప్రాంతమిది.
- న్యూస్‌టుడే, పీఎంపాలెం

నూతన నియామకం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: కన్జ్యూమర్ రైట్స్ కౌన్సిల్(సీఆర్‌సీ) విశాఖ జిల్లా అధ్యక్షునిగా శరత్‌చంద్ర నియమితులయ్యారు. శనివారం రామ్‌నగర్‌లోని సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వికాస్‌పాండే చేతుల మీదుగా ఆయన నియామకపత్రం అందుకున్నారు. వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని శరత్‌చంద్ర పేర్కొన్నారు.

ఆరోగ్య భద్రతకు తొలి ప్రాధాన్యం

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: ఆరోగ్య భద్రతకు ప్రతి ఒక్కరూ తొలి ప్రాధాన్యం ఇవ్వాలని వాల్తేర్ డీఆర్‌ఎం లలిత్‌బోహ్రా అన్నారు. శనివారం వాల్తేర్ రైల్వే ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన 'సమగ్ర ఆరోగ్య తనిఖీ శిబిరాన్ని' ఆయన ప్రారంభించారు. నిత్యం పోషకాహారం తీసుకోవడంతో పాటు, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సురక్షితమైన రైల్వే కార్యకలాపాలకు ఆరోగ్యకరమైన శ్రామికశక్తి అవసరమన్నారు. అనంతరం వైద్యులు సేవలు అందించారు. కార్యక్రమంలో చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శరత్‌బాబు, ఏసీఎంఎస్‌లు లక్ష్మణరావు, చారుమతి, మెడికవర్ ఆసుపత్రి మానసిక వైద్యులు శంకర్‌శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

హోటల్ బుకింగ్ పేరిట 'సైబర్' వల

నిందితుడి అరెస్టు

ఎండాడ, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా పేరొందిన ప్రముఖ హోటళ్ల పేరుతో నకిలీ వెబ్‌సైట్లు సృష్టించి అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తున్న అంతరాష్ట్ర సైబర్ ముఠా గుట్టును సైబర్ క్రైం పోలీసులు రట్టు చేశారు. నగరంలోని ఓ హోటల్ పేరుతో జరిగిన మోసంపై ఇటీవల సైబర్ క్రైం స్టేషన్‌లో కేసు నమోదైంది. దీంతో సీపీ శంఖబ్రత బాగ్చీ ఆదేశాలతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో డిజిటల్ మార్కెటింగ్ నైపుణ్యాన్ని అడ్డు పెట్టుకుని తూర్పు దిల్లీలోని గురురామ్‌దాస్ నగర్‌లోని లక్ష్మీనగర్ ప్రాంతానికి చెందిన యతేంద్ర జాతవ్ (22) మోసాలకు పాల్పడినట్లు గుర్తించారు. ఇతను ప్రముఖ హోటళ్ల పేర్లతో డొమైన్లను సృష్టించేవాడు. గూగుల్ సెర్చ్‌లో ఎవరైనా హోటల్ కోసం వెతికినప్పుడు తన నకిలీ వెబ్‌సైట్లు వారికి పైన కనిపించేలా గూగుల్ యాడ్స్ ద్వారా ప్రచారం చేసేవాడు. నిజమైన వెబ్‌సైట్ అనుకుని ప్రజలు వాటిని సంప్రదించగానే ఫోన్ నెంబర్లు, క్యూఆర్ కోడ్‌ల ద్వారా గదుల బుకింగ్ పేరుతో నగదు వసూలు చేసి మోసానికి పాల్పడేవాడు. గోడాడీ, గూగుల్ యాడ్స్ వంటి సంస్థల నుంచి సేకరించిన సాంకేతిక ఆధారాలతో నిందితుడు దిల్లీలో ఉన్నట్లు గుర్తించిన పోలీసుల ప్రత్యేక బృందం అతడిని అరెస్టు చేసింది. నిందితుడి నుంచి ఐఫోన్-13, ల్యాప్‌టాప్ స్వాధీనం చేసుకున్నారు. ఆన్‌లైన్ ద్వారా హోటల్ బుకింగ్ చేసే క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ పోలీసులు సూచిస్తున్నారు. వెబ్‌సైట్‌లో డొమైన్ పేరును క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అపరిచిత వ్యక్తులు పంపే క్యూఆర్ కోడ్‌లు, వ్యక్తిగత యూపీఐ ఐడీలకు నగదు పంపకూడదన్నారు. సైబర్ మోసానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

యతేంద్రజాతవ్ (పాతచిత్రం)

EENADU eClassifieds

JOBS

Wanted Banking Telecallers (Female) Salary+ Incentives (Freshers Only) Contact: 9160694888.

Wanted Exp. Marketing Field Staff to Promote SS Kitchenware items. Two Wheeler is must. ✆ 9346519358, 7993640075.

Female Customer Care Executives. Maruti Suzuki Authorized Service Center, PM Palem. ✆ 8977799888, 9494108108.

Wanted Cooks, Assistant Cooks (Full Time/Part Time) for Guest House in Beach Road Contact : 9848640500.

Wanted Principal, Vice principal, Admin officer, Accountant Min. 5Yrs Exp. Vinex Degree College, Dwarakanagar, VSP. Ph: 9848053431, 9494153431

Wanted A/C Technicians, Assistants & Helpers. Qlf : ITI /10th/Inter. Exp & Freshers are preferable. ✆ 9494992999, 9392444199

Wanted Staff for a Real Estate Company Akkayyapalem Telecallers, Accountant, Executives & Receptionists. Contact: 8186858232, 9888789369.

Wanted Male Admin Incharges, Marketing Staff and Female Telecallers (Must be Married) Qualification any Degree, Age limit: 25to45 Years. Salary: 12000/- to 22000/-. Working Location: Master Minds College, Vizag. Contact: 80085 57071, 92487 22267.

Office Asst. Reqd at FAPCCI. Degree & office exp. preferred. MS Word, Excel skills. Good communication skills. Send Resume: info@fapcci.in or WhatsApp: 9391422821.

Wanted Fresh or Experience Quality Engineers, Production and Site Supervisors, Security and Drivers for Readymix Concrete Company in Madhurawada, Vizag. ✆ 91333 34925, 63040 72436.

Wanted Female Junior Accountant/ Tally Operator to work in Electrical Shop at Dabagardens. ✆ 98481 99780.

Wanted B.com Staff with computer Knowledge and an accountant, work Place Madhurawada. Ph:9848065643

Hiring Sales & Mktg Staff (F): Flexible Hours, Attractive Income, Training, Growth Opportunities. Call/Whatsapp. ✆ 7993336046.

WANTED
❖ SALES EXECUTIVES
❖ SPARE PARTS INCHARGE
❖ CRM ❖ TELE CALLERS
❖ WATER WASH ASSISTANT
☛Job Location: Murali Nagar, NAD, Pendurthi
☛Salary: 10,000 to 15,000 (Additional Monthly Incentives)
☛Experience: Not Required
HAMSA HONDA
Mourya Chambers, NH-16 Muralinagar, Madhavadhara Visakhapatnam - 530007
✆ 8008694567 8008684567

URGENTLY REQUIRED
◆ School Correspondent- 2 (female only)
Basil woods Junior School
HKMCF-AP GAMBHEERAM,VSP
Contact : 8790160114
Email:hrexecutive@hkmvizag.org
Send your CV's to the contact details above

WANTED
RECEPTIONIST (FEMALE)
for front office operations.
Requirements
● Min 3 years of experience in a similar role
● Bachelor's Degree in any discipline
● Good communication and interpersonal skills
● Proficiency in MS Office
● Presentable and well-organized
Interested candidates may apply with their updated resume. e-mail: Vrindap2020@gmail.com
VRINDA OFFSHORE LOGISTICS
VIP Towers, VIP Road, Vizag

WANTED
ప్రముఖ ఆటోమొబైల్ షోరూమ్ (2W/3W) సంస్థకి వైజాగ్, గాజువాక, అనకాపల్లి, మధురవాడ ఏరియాలకి సంబంధించి 10th, 12th, Degree చేసిన Freshers / Experienced Male Executives కావలెను.
Srinivasa Rao
Madhurawada, Vizag
9666838334, 8712644055

WANTED
మీరు ఉద్యోగులా! నిరుద్యోగులా! ఏమైనప్పటికీ, మంచి వాక్చాతుర్యం, పరిచయాలు, కష్టపడి పనిచేసే స్వభావం, రియల్ ఎస్టేట్ రంగంలో పనిచేయాలని మరియు డబ్బు సంపాదించాలని ఆసక్తి కలిగిన యువతీ యువకులు, రిటైర్డ్ పర్సన్స్, ఎంప్లాయిస్, హౌస్ వైఫ్స్, ఏదేని మార్కెటింగ్ రంగంలో అనుభవం కలిగినవారు ఇంటర్వ్యూ కు హాజరుకాగలరు
ఆకర్షణీయమైన జీతము + కమీషన్ ఇవ్వబడును.
Walk in interview on today 10am to 5 pm
TV Ranganadha
YELLOW STONE INFRA
Sampath Vinayaka Temple Road, Vizag
✆ 9398328852, 9100428852

WANTED
BTAH, Gajuwaka, Vizag.
1. OPERATORS for Loaders
2. OPERATORS for Excavators
3. SUPERVISORS Mechanical for dumpers
4. WELDERS
5. ELECTRICIAN For Dumpers
6. MECHANICS for Loaders & Excavators
7. SUPERVISORS (STORE) for Dupers Spares
7799506762

WANTED
GODOWN INCHARGE
for a reputed TILES Company in GAJUWAKA.
Telugu, Hindi & English Languages with Computer knowledge is must.
Qualf: ANY DEGREE
PARITAS CERAMICA LLP
✆ 9705160311

క్రాంతి రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వైజాగ్ ఆటోనగర్ బ్రాంచ్ ఆఫీస్ నందు గుమాస్తాలుగా పనిచేయుటకు 10 ఆపై చదివిన వారు మరియు ట్రాన్స్‌పోర్ట్ రంగంలో అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను సంప్ర: ✆ 70324 00999.

కపిల్ చిట్స్ (కోస్తా) ప్రై లిమిటెడ్ వైజాగ్ లీగల్‌సెల్‌లో పనిచేయుటకు కలెక్షన్ అసిస్టెంట్స్ రాజమండ్రి ప్రాంతం అభ్యర్థులు కావలెను. 30 సం||లో వారు. ✆ 9912347892/ 9705909595.

ప్రముఖ పేరుపొందిన కంపెనీలో పనిచేయుటకు రిటైర్డ్ పర్సన్స్ / హౌస్‌వైఫ్స్ టెలీకాలర్స్ M/F కావలెను. స్త్రీలకు ప్రాధాన్యత కలదు. సంప్ర॥ 8137086677.

ఇంట్లో అన్ని పనులు చేయుటకు సీతమ్మధార దగ్గరలో ఉన్న 25 సం.లోపు పనిమనిషి కావలెను. టైమింగ్స్: ఉ.10:00- సా: 6:30. ఫోన్: 8977574803

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు స్త్రీ / పురుషులు కావలెను. రిటైర్డ్ ఉద్యోగులు /హౌస్ వైఫ్స్‌కి ప్రాధాన్యత. ఫిక్స్‌డ్ శాలరీ + కమీషన్ కలదు. @ 9462555999

వైజాగ్ VZM SKL జిల్లాలో ఔట్‌సోర్సింగ్ & కాంట్రాక్ట్‌లో పనిచేయుటకు MRI X-Ray CT Lab (Tech) స్టాఫ్‌నర్స్ ANM GNM 2-4Yrs (Exp) సూపర్‌వైజర్స్ కమర్షియల్ & బుకింగ్ క్లర్క్స్ జూ||& రి.అసిస్టెంట్స్ DEO's PO's అటెండర్స్ GTE ట్రైనీ Eng 10th Inter, ITI ఆల్ డిప్లొమా, బి.టెక్, డిగ్రీ MBA MCA జీ:19-50K Age:18-42 ఇంటర్వ్యూ: 2,3,4 10-4PM ✆ 9030022830.

పూజారి కావలెను: విశాఖపట్నం సీతమ్మధారలోని ఉన్నతమైన వారి ఇంటివద్ద పూజామందిరంలో ఉదయం, సాయంత్రం నిత్యపూజ చేయుటకు ఏదైనా వేదములోగాని, స్మార్తంలోగాని తగిన విద్యార్హత కలిగి, ఆయా పర్వదినాలకు అనుగుణంగా విశేషంగా పూజాదికాలు చేయగలిగి నిత్యపూజల్లో 10సం॥ఆపై అనుభవంఉండి వివాహంఅయ్యి కుటుంబంతోఉన్న పూజారులు కావలెను. అర్హత కలవారికి నెలవారి పారితోషికం కలదు. 9573497799.

ప్రముఖ కార్పొరేట్ సంస్థకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్ వైఫ్స్, Rtd, VRS టీచర్స్ కావలెను. F/Pటైం, శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. సంప్రదించండి. 9440191736

వర్కర్స్ కావలెను: విశాఖపట్నంకి దగ్గర్లోఉన్న వ్యవసాయక్షేత్రం దానికి అనుబంధంగా ఉన్న గోశాలలో పనిచేయుటకు వర్కర్స్ కావలెను, ఎవరైనా కుటుంబంతో సహావచ్చి పనిచేసుకునే అవకాశంకలదు. ఈ గోశాలలో పనిచేయడానికి భార్యాభర్తలిద్దరికీ వేరువేరుగా తగినజీతం, ఫ్రీ వసతి, ఫ్రీ భోజనం ఏర్పాటుచేయబడును. అర్హత గలవారు వెంటనే సంప్ర॥ 7399663399.

గోశాల అసిస్టెంట్ కావలెను: విశాఖపట్నంకి 30 కిలోమీటర్ల దూరంలోఉన్న గోశాలలో పనిచేయుటకు అసిస్టెంట్ కావలెను. గోవులకి కావలసిన ఫీడ్, మేత వేయుటకు, గోమాతల ఎడల శ్రద్ధశక్తులు, భక్తిభావంఉన్న అసిస్టెంట్ కావలెను, గోవులకు సంబంధించిన అన్నిపనులు చేయగలిగినవారై ఉండవలెను, అర్హత గలవారికి తగినజీతం, ఫ్రీ భోజనం, ఫ్రీ వసతి ఏర్పాటు చేయబడును. 7680883967.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ
SUBHAGRUHA
ఉద్యోగావకాశాలు
SALARY + INCENTIVES
8106863499
9010988707

Male/ Female హౌస్‌కీపింగ్ స్టాఫ్ ఫ్యామిలీతో PM Palem నందు ఉన్న ఫంక్షన్ హాల్‌కు కావలెను. Ph: 9346184828

ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్‌లో Exp. గల యువతీ/ యువకులు, గృహిణులు 30 సం॥పైబడినవారు జీతం+ ఇన్సెంటివ్స్ కలవు. 6309307426.

సీతమ్మధారలో ప్రముఖ సంస్థకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఫుల్ టైం/ పార్ట్ టైం కావలెను. 8790698889.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో చేయుటకు మార్కెటింగ్ డైరెక్టర్స్, ఎగ్జిక్యూటివ్స్ లీడర్స్ కావలెను. కమీషన్ + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. 9866820859

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలీకాలర్స్ M/F కావలెను. భోగాపురంలో ప్లాట్స్ అందుబాటులో కలవు. సంప్రదించండి: ✆ 9014367399.

టి.వి.యస్. షోరూమ్ మల్కాపురం నందు పనిచేయుటకు సేల్స్, డెమో ఎగ్జిక్యూటివ్‌లు, మెకానిక్‌లు కావలెను. ఆకర్షణీయమైన జీతం+ఇన్సెంటివ్ ఇవ్వబడును అనుభవంగలవారికి ప్రాధాన్యత ✆ 9951312909.

MVPలో గల రెస్టారెంట్‌లో పనిచేయుటకు వెయిటర్స్ & క్యాషియర్ (F) కావలెను. Qlf: B.Com/B.Tech. ఫోన్ : 6301169467 / 8247721345.

విశాఖ సీటీలో ప్రముఖ Youtube చానల్‌కు వీడియో ఎడిటర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత సంప్రదించగలరు: 9985388699.

శీలానగర్ సత్తివానిపాలెం వద్ద సైట్‌లో మేకలు పెంపకానికి భర్త భార్య 50 సం॥ లోపు కావలెను. జీతం నెలకి 20,000/-. రూమ్ ఫ్రీ. Ph: 9948088750.

ప్రముఖ FMCG సంస్థలో పనిచేయుటకు ఫ్రెషర్స్ (M) సేల్స్/ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం, పెట్రోల్+ Inc. ✆ 9390918114, 8367797975.

లాడ్జి నందు పనిచేయుటకు వయస్సు 50 సం.లోపు క్లర్క్ (Male), రూమ్‌బోయ్, స్వీపర్ (Female) కావలెను. లాడ్జి విశ్వభవన్, వైజాగ్. ✆ 9849181583.

మెకానిక్ వర్క్‌షాపులో పనిచేయుటకు 18-30 సం॥లోపు ఉత్సాహవంతులైన హెల్పర్ కావలెను. మధురవాడ కొమ్మాది Time: 10AM to 7.30PM జీ మొదటి నెల 10,000/- 2వనెల నుండి 13,000/- 9849259919

2 సం॥ల అనుభవంగల మెకానిక్స్ కావలెను. Maruti Suzuki Authorized Service Centre. ✆ 8977799888, 9494108108

వైజాగ్‌లో రియల్ ఎస్టేట్‌ను కెరీర్‌గాభావించి మంచి ఆదాయం సంపాదించు కోవాలనుకునే ఆలోచన ఉన్న వ్యక్తులు ఫుల్/ పార్ట్‌టైమ్ బేసిస్‌లో పనిచేయుటకు కావలెను. 8919144337, 9398216663

సీతమ్మధార బాలయ్య శాస్త్రి లేఅవుట్‌లో ఇంటిలో ఇంటిపని, వంటపని, చేసుకొని ఇంటిలో ఉండిపోవుటకు ఆడ పనిమనిషి కావలెను. Ph: 8106499542

లంకెలపాలెం to అనకాపల్లి హైవే పెట్రోల్‌బంక్‌లో పనిచేయుటకు పంప్‌బాయ్స్, గర్ల్స్, సూపర్‌వైజర్స్ & ఎయిర్ బాయ్స్ కావలెను మంచి జీతం ✆ 9866530876

కౌంటర్ సేల్స్‌మెన్స్ Q: ఇంటర్/ డిగ్రీ, వ॥ 30 సం॥ లోపు కావలెను. భువనేశ్వర్ పెయింట్స్ & హార్డ్వేర్, రామాటాకీస్, మర్రిపాలెం, వైజాగ్ 9703009555.

విజయవాడ అన్నదానంలో శాఖాహార వంటచేయుటకు అనుభవంగల వంటమేస్త్రీ కావలెను. హిందువులు మాత్రమే. వంటసమయం: 5AM to 7PM ✆ 9100427894

గాజువాకలో ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు లేడి PRO's కావలెను. Qlf: Degree. జీతం: 10K. ✆ 9848677745.

ప్రముఖ ఓల్డ్ ఏజ్ హోమ్ లో పనిచేయుటకు ఆయాలు, వార్డు బాయ్స్, నర్సులు కావలెను. భోజనం, వసతి కలదు. ✆ 8919106992

డిజైనింగ్ వచ్చిన DTP ఆపరేటర్స్ సీనియర్స్/ జూనియర్స్ కావలెను. (Page Maker, ఫొటోషాప్, Coreldraw, Illustrater etc.) Rjy, 9246657116

SBI బ్యాంకులో CSE (కస్టమర్ సపోర్ట్ స్టాఫ్) కావలెను. (ఔట్ సోర్సింగ్ జాబ్) Qlf: డిగ్రీ, B.Tech, MBA. Age: 30లోపు M/F. ✆ 8179805919.

వస్త్ర తయారీ కంపెనీలో పనచేయుటకు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సొంత 2 వీలర్ కల్గి ఉండాలి. వ. 20 to 35 సం॥. 8919644821, 9866394074.

అచ్యుతాపురం ప్రముఖ ఇండస్ట్రీయల్‌లో పనిచేయుటకు ఎలక్ట్రీషియన్ Qlf: ITI& Dip. ఇన్ఫర్‌మేషన్ టెక్నాలజీలోని కేబుల్ లైన్స్ & కెమెరా వర్క్ ITI ఫిట్టర్స్: లేత్ మిషన్, మిల్లింగ్, గ్రైండింగ్ మెకానిక్‌లో అసెంబ్లీ & మెయింటెనెన్స్. 8143119966

కేర్‌టేకర్ కావలెను. విశాఖలో ప్రభుత్వరంగ గెస్ట్ హౌస్‌లో స్థిరనివాస డ్యూటీలో ఉండి అక్కడే వంటపని, లాండ్రి ఇతర మెయింట్‌నెన్స్ పనులు చేయుటకు కేర్ టేకర్ కావలెను. ✆ 9989591215, 9848263841.

ఏదైనా ఉద్యోగం & మార్కెటింగ్ రంగంలో అనుభవం ఉన్నవారు డిప్యూటీ డైరెక్టర్‌గా, టీమ్ మేనేజర్స్, మహిళా సూపర్‌వైజర్‌గా వయస్సు: 35+ కల్గి ఫుల్/ పార్ట్‌టైమ్ చేయుటకు కావలెను. జీతం: 15K + ఇన్సెంటివ్. 9912411477

ఐస్‌క్రీం తయారు చేయడంలో 40 సంవత్సరాల అనుభవం గల సంస్థతో కలిసి పనిచేయడానికి ఉభయ గోదావరి, వైజాగ్, ప్రకాశం జిల్లాలలో డిస్ట్రిబ్యూటర్స్ & ఐస్‌క్రీమ్ పుష్‌కార్టు డిస్ట్రిబ్యూటర్స్ & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 98485 10168.

హైదరాబాద్ యూనిట్ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే మొదటినెల 5వేలు కమీషన్. వర్కర్స్ జీ:15K, ఫ్రీవసతి,ఫుడ్. 8121541212

WANTED
SUPERVISORS
DIPLOMA & CIVIL
Candidates to work for a Construction Company
SPLENDID ABODES LLP, Ganesh nagar Road, Kommadi Jn. Madhurawada
Ph:9494490079
splendidabodesllp@gmail.com

MARKETING/ SALES

Medical Equip Sales & Service rep. Any deg salary 15000+allowance field travel. Fresher and exp. Ph: 9444343595

సబ్బవరంలో EV 3 వీలర్ షోరూం నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన / ఫ్రెషర్స్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Ph.7661999907

FACULTY/ TEACHERS

Wanted Mother Teachers 1, 2nd Std (Eng Fluency Must) Soc & PET for High School. Shree Chaitanya EM School. ✆ 9704189762.

Wanted Academic floor incharges for classes VI to X(E.M) Attractive salary. Contact: Sri Gayatri Vidyanilayam, Maddilapalem Ph: 9246612798, 9246742789

Wanted 10th Class Staff to Teach Polytechnic Entrance Coaching (Maths, Physics, Chemistry) KU Mar's Coaching Centre Baji JN, Bopalpatnam ✆ 8919818642, 9494410163.

గాజువాకలో విశాఖ డిఫెన్స్ అకాడమీ కొరకు టెలీకాలర్స్ Female కావలెను. ఇంటర్/ డిగ్రీ, జీ॥ 8K. 9AM to 6PM. 9848577745/ 9666694545

DRIVERS

Wanted driver for Mahindra Jeeto vehicle and electricians for solar works in VSP/VZM Contact: 7382656789

సీతమ్మధార, బాలయ్యశాస్త్రీ లేఅవుట్‌లో ఇంటి దగ్గర పనిచేయుటకు అనుభవం ఉన్న డ్రైవర్ కావలెను. సంప్రదించండి. ✆ 8106499542.

పరవాడ ప్లాస్టిక్ కంపెనీకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్&డ్రైవర్స్ (హెవీ/ లైట్) మరియు హెల్పర్స్ కావలెను. జీతం:15 నుండి 20వేలు సంప్ర 9493969749/9848899279

డ్రైవర్ కమ్ వర్కర్ కావలెను: Dosth బండి డ్రైవింగ్ చేయుటకు అనుభవంగల డ్రైవర్ కమ్ వర్కర్ వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతం ✆ 9959512898

ACCOUNTING

Learn GST, TDS, EPF, ESI returns in 9 Sundays with live examples- Institute For Accountants. ✆ 9292959527, 9640054074

HUMAN RESOURCES

Wanted Billing Boys/ Girls, Gumasta, Male Helpers, Sales Girls (Surrounding People is preferable) Daliraju Super Market, Akkayyapalem main road, Visakhapatnam-16. Ph: 98482 98705, 99484 48459

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డులు, సెక్యూరిటీ ఆఫీసర్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్ (Male) కావలెను. (గాజువాక & వైజాగ్ సిటీ) మంచి జీతం ఇవ్వబడును. ఫోన్ : 9642333199.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

కాశీ చార్‌ధామ్ నేపాల్ + ముక్తినాథ్ కర్ణాటక, కేరళ +శబరి గంగాసాగర్+ కామాఖ్య, కులుమనాలి ద్వారకలు+జో॥ సిక్కిం, మేఘాలయ. సాయిచరణ్. ✆ 93983 36779.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

డ్రగ్స్, గంజాయి కేసుల్లో..

వైకాపా నాయకులు

ఈనాడు-విశాఖపట్నం: గత వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రాన్ని గంజాయికి చిరునామాగా మార్చేశారు. అప్పట్లో ఇతర రాష్ట్రాల్లో ఎక్కడ పట్టుబడినా విశాఖ పేరే తెరపైకి వచ్చేది. అంతలా మత్తుతో వ్యాపారం చేసిన కొందరు వైకాపా నాయకులు ఇప్పటికీ ఆ వ్యవహారాలు వీడలేదు. గంజాయి తరలిస్తూ ముఠాను పట్టుకునే ప్రయత్నం చేయగా జొన్నాడ టోల్‌గేట్ సిబ్బందిని వాహనంతో ఢీకొట్టి పరారైన కేసు గతంలో నమోదైంది. ప్రస్తుతం ఈ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. నాడు పరారైన రాజస్థాన్ ముఠాతో వైకాపా నేత, భీమిలి మండలం దాకమర్రి ఎంపీటీసీ సభ్యుడు చెల్లూరి నగేష్‌బాబుకు సంబంధాలున్నట్లు గుర్తించి జగ్గంపేట పోలీసులు అరెస్టు చేశారు. గంజాయి ముఠాతో సంబంధాలు, నాయకుల పాత్ర తదితర అంశాలు విచారణలో వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

నాడు.. వైకాపా విద్యార్థి విభాగం విశాఖ అధ్యక్షుడు: గతేడాది నవంబరులో వైకాపా విద్యార్థి విభాగం విశాఖ అధ్యక్షుడు కొండారెడ్డిని డ్రగ్స్ కేసులో అరెస్టు చేశారు. కొందరు ఎల్ఎస్‌డీ మత్తు (స్ట్రిప్స్) బెంగళూరులో కొనుగోలు చేసి విశాఖ తీసుకురాగా రైల్వేస్టేషన్‌లో డ్రగ్స్ రాకెట్‌లో కీలక వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అందులో కొండారెడ్డి కూడా ఉన్నారు. డ్రగ్స్ దందా డబ్బులతో వైకాపా నేతలను ప్రసన్నం చేసుకునేందుకు రూ.లక్షల్లో ఖర్చు చేసినట్లు వెలుగులోకి వచ్చింది. వైకాపా హయాంలో మంత్రిగా చేసిన ఓ నేతకు హైదరాబాద్ ఎయిర్ పోర్టులో చెప్పులు, ఇతర షాపింగ్‌కే రూ.3లక్షలు ఖర్చు చేసినట్లు సామాజిక మాధ్యమాల్లో అప్పట్లో వైరల్ అయింది.

అంతర్జాతీయ క్రూజ్ టెర్మినల్

లోపల... భారతీయ సంప్రదాయ నృత్య చిత్రాలు

సంప్రదాయం... అత్యాధునికం... క్రూజ్ టెర్మినల్!

రాష్ట్రంలో ఎక్కడా లేని రీతిలో విశాఖ పోర్టులో అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యాధునికంగా నిర్మించిన క్రూజ్ టెర్మినల్ అబ్బురపరుస్తోంది. విశాఖకు క్రూజ్ నౌకల రాకపోకలు పెరుగుతుండటంతో పర్యాటక రంగానికి ఊతం ఇచ్చేలా ఈ టెర్మినల్‌ను నిర్మించారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలు కళ్లకు కట్టేలా, పర్యాటక ప్రాంతాల గురించి తెలిసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తనిఖీ, ఇమ్మిగ్రేషన్ కేంద్రాలు, వీఐపీ గేట్లు వంటివి విలాసంగా నిర్మించారు. విశాఖ తీరంలో జరిగిన ఐఎఫ్ఆర్, మిలన్-2026 నిమిత్తం వివిధ దేశాల నుంచి నౌకాదళాల అధికారులు, సిబ్బంది రావడంతో సందడి నెలకొంది. టెర్మినల్‌ను, ఇక్కడి కట్టడాలను వారు ఆసక్తిగా తిలకించారు. -ఈనాడు, విశాఖపట్నం

టెర్మినల్ ప్రాంగణంలో సాగరం చెంత పడవలను పోలిన నిర్మాణాలు

మహిళల ఆర్థిక స్థిరత్వానికి కృషి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మహిళల ఆర్థిక స్థిరత్వానికి కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని, ప్రతిఒక్కరూ స్వయం ఉపాధి కల్పనే ధ్యేయంగా కృషి చేస్తున్నారని దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. శనివారం జగదాంబకూడలి సమీప అంబికాబాగ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశాఖ పోర్టు అథారిటీ సమకూర్చిన 100 కుట్టుమిషన్లను దక్షిణ పరిధిలోని పలువురి మహిళలకు అందించారు. సీఎస్ఆర్ కార్యక్రమాల్లో భాగంగా వివిధ సంస్థలు అందిస్తున్న చేయూతను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోర్టు అధికారులు శ్రీనివాస్, సింగ్, నాయక్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలకు కుట్టుమిషన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

ఆసుపత్రికి వెళ్తూ అనంతలోకాలకు..

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్తున్న యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దువ్వాడ పోలీసులు తెలిపిన వివరాలివి. విజయనగరం జిల్లా వేపాడ మండలం జాకేరు గ్రామానికి చెందిన కె.కల్యాణ్ (25) గాజువాక శ్రీకృష్ణానగర్‌లోని తాత శంకర్రావు వద్ద ఉంటున్నాడు. కూర్మన్నపాలెంలోని ఓ షిప్‌యార్డ్ దుకాణంలో పనిచేస్తున్నాడు. చెవినొప్పి ఎక్కువగా ఉండటంతో కల్యాణ్ తన తాత శంకర్రావుతో కలిసి శనివారం ద్విచక్రవాహనంపై అగనంపూడి ప్రాంతీయ ఆసుపత్రికి బయలుదేరాడు. అగనంపూడి కూడలి సమీపంలో ఓ లారీ వెనుక నుంచి ఢీకొట్టడంతో వెనుక కూర్చున్న కల్యాణ్ తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స కోసం కేజీహెచ్‌కు తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. శంకరరావుకు గాయాలవడంతో చికిత్స పొందుతున్నారు. తల్లిదండ్రులు మృతి చెందడంతో కల్యాణ్ తాతవద్ద ఉంటున్నాడు. కళ్లముందే మనవడు మృతి చెందడంతో తాత కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మృతుడి చిన్నాన్న రామచంద్రరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దువ్వాడ పోలీసులు కేసు నమోదు చేశారు.

దంత వైద్య ఆవిష్కరణలకు..

'డెంటెక్ వరల్డ్'

విశాఖ మెడ్‌టెక్ జోన్‌లో కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు

ఈనాడు, విశాఖపట్నం: ప్రమాదవశాత్తూ దంతాలు కోల్పోయినా, ఊడిపోయిన వాటి స్థానంలో దంత వైద్యులు ఇంప్లాంట్లు అమరుస్తారు. రోగి భద్రత, క్లినికల్ ఫలితాలను మెరుగుపరచడానికి, నియంత్రణ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవడానికి వాటిని ట్రాక్ చేయాల్సిన అవసరముంది. రోగులకు ఇంప్లాంట్లు అమర్చడం వల్ల కలిగే ప్రయోజనాలు, దుష్పరిణామాలు, ఇబ్బందులను కచ్చితంగా నమోదు చేయాలి. మరోవైపు దేశంలో దంత వైద్య ఆవిష్కరణల కోసం ప్రత్యేకంగా కేంద్రం లేదు. ఈ నేపథ్యంలో దేశంలోనే తొలిసారిగా దంత పరికరాలను ట్రాక్ చేయడానికి విశాఖలోని మెడ్‌టెక్ జోన్‌లో 'డెంటెక్ వరల్డ్' ఏర్పాటు చేస్తున్నారు. ఇది త్వరలో అందుబాటులోకి రానుంది. తాజాగా ఆ సంస్థ ఆస్ట్రేలియాకు చెందిన కంపెనీతో ఒప్పందం చేసుకుంది. ఆయా సంస్థలు కలిసి డెంటల్ ఇంప్లాంట్ రిజిస్ట్రీని ఏర్పాటు చేయనున్నాయి. ఉమ్మడి విశాఖకు చెందిన ఇంకొల్లు కృష్ణసాయి దీనికి సీఈవోగా వ్యవహరిస్తున్నారు. దాదాపు 15 మంది ఈ కేంద్రంలో పనిచేస్తున్నారు.

అంకుర సంస్థలకు ప్రయోజనం..

● దంత వైద్య విభాగంలో సాంకేతికతను ఉపయోగించి ఆవిష్కరణలు, పరికరాల తయారీకి 'డెంటెక్ వరల్డ్' ద్వారా సహకారం అందించనున్నారు.

● అత్యంత ఏఐ ఇమేజింగ్, డెంటల్ డిజైన్ స్టూడియో తదితర అత్యాధునిక ప్రయోగశాలలు అందుబాటులోకి రానున్నాయి. ● ఆ విభాగంలో పనిచేస్తున్న అంకుర సంస్థలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ఇక్కడి సదుపాయాలను వినియోగించుకోవచ్చు. వారు తయారు చేసిన పరికరాలను ఇక్కడ పరీక్షించేందుకు వీలుంది. ● వినూత్న ఆవిష్కరణలు చేసే అంకుర సంస్థలను ఎంపిక చేసి, నిధులు కూడా మంజూరు చేస్తారు. ఆయా పరికరాలను మరింత అభివృద్ధి చేయడానికి, వాటిని అంతర్జాతీయ విపణిలో విక్రయించేందుకు వీలుగా అక్కడికి మార్కెట్‌కు తగ్గట్టుగా అవసరమైన మార్పులు సూచిస్తారు.

● భవిష్యత్తులో ఈ కేంద్రంలో కొత్త ఇంప్లాంట్లను డిజైన్ చేసేందుకు వీలుంది. వాటి సామర్థ్యం తెలుసుకునేందుకు, క్లినికల్ స్టడీస్ కూడా చేయొచ్చు.

● దేశంలోని ఏ ప్రాంతంలోని దంత వైద్యులైనా ఇక్కడి సదుపాయాలను వినియోగించుకోవచ్చు. దంత వైద్యులకు ఏమైనా వినూత్న ఆలోచనలు ఉంటే.. ఇక్కడకు వచ్చి ప్రయోగాలు చేసుకోవచ్చు.

విశాఖ నలువైపులా.. విశాల దారులు!

బృహత్తర ప్రణాళికలో పేర్కొన్న వీఎంఆర్‌డీఏ

ఈనాడు, విశాఖపట్నం : విశాఖ మహా ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) రూపొందించిన ముసాయిదా మాస్టర్ ప్లాన్-2041లో పలు రహదారులు ప్రతిపాదించారు. కీలక ప్రాంతాలకు సులభంగా చేరుకునేలా వీటికి ప్రణాళిక చేశారు. విశాఖ, అనకాపల్లి, విజయనగరం జిల్లాల్లో మొత్తంగా 3,961 కిలోమీటర్ల మేర రహదారులను ముసాయిదాలో పేర్కొన్నారు. పునఃపరిశీలన సమయంలో చాలా మంది కొన్ని రోడ్లు తొలగించాలని, వెడల్పు తగ్గించాలని అభ్యర్థించారు. వాటిల్లో కొన్నింటినే పరిగణనలోకి తీసుకున్నారు.

మీటర్లు	(కి.మీ.లలో)	మీటర్లు	(కి.మీ.లలో)	మీటర్లు	(కి.మీ.లలో)
10	5.6	25	2.9	70	6.3
12	35.6	30	592.2	75	21.8
15	1.9	40	23.4	80	232.3
18	1901.6	45	270.7	90	5.2
20	17.6	60	292.8	100	58.2
24	493.2				

ఆయా మీటర్ల మేర ప్రతిపాదించిన రోడ్ల పొడవు ఇలా (కి.మీ.లలో)

16 రకాల రోడ్లతో: ఆయా ప్రాంతాల అభివృద్ధి, డిమాండ్, వాహనాల రాకపోకలు, పరిశ్రమల ఏర్పాటు, ప్రజల అవసరాల ఆధారంగా వీఎంఆర్‌డీఏ రోడ్లు ప్రతిపాదిస్తోంది. ఇలా సుమారు 16 రకాల రోడ్లను మూడు జిల్లాల్లో ప్రణాళికలో పొందుపరిచారు. వీటిల్లో అత్యధికంగా 18 మీటర్ల రోడ్లను 1901.6 కి.మీ. మేర నిర్మించాలని ప్రతిపాదించారు.

అభ్యంతరాల్లో..: గత ప్రభుత్వంలో మాస్టర్‌ప్లాన్ ఇష్టానుసారంగా ప్రతిపాదించారు. కూటమి ప్రభుత్వం పునఃపరిశీలనకు అవకాశం కల్పించడంతో రహదారులపై అభ్యంతరాలే అధికంగా వచ్చాయి. ప్రతిపాదించిన రోడ్లకు రీఎలైన్‌మెంటు కోరుతూ 134, వెడల్పు తగ్గించమని 97, రోడ్డు మరికొంత విస్తరించాలని 39, రోడ్డు తొలగించాలని 40, కొత్త రోడ్లు కోసం 80 అభ్యంతరాలొచ్చాయి.

మార్చి 10 వరకు అవకాశం: 'మాస్టర్ ప్లాన్‌లో ప్రతిపాదిత రహదారుల పాత్ర కీలకం. ఈ ప్లాన్ పునఃపరిశీలనలో రోడ్ల మీదే ఎక్కువ అభ్యంతరాలొచ్చాయి. వాటిల్లో పరిగణనలోకి తీసుకున్నవి 222 ఉన్నాయి. వీటిపై అభ్యంతరాలుంటే మళ్లీ ఫిర్యాదు చేయొచ్చు. ఇందుకు మార్చి పది వరకు అవకాశం ఉంది' అని వీఎంఆర్‌డీఏ కమిషనర్ **తేజ్‌భరత్** పేర్కొన్నారు.

డీఎల్ఎస్‌ను పరిశీలిస్తున్న డీఆర్ఎం లలిత్ బోహ్రా, ఉన్నతాధికారులు

వాల్తేరు డీఆర్ఎం డీజిల్ లోకోషెడ్ సందర్శన

కరాస, న్యూస్‌టుడే: మర్రిపాలెం సమీపంలోని డీజిల్ లోకోషెడ్(డీఎల్ఎస్)ను వాల్తేర్ డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా శనివారం సందర్శించారు. అక్కడ కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, నవీకరణ, నిర్వహణ ప్రమాణాలు, సాంకేతిక వినియోగాన్ని పరిశీలించారు. మూడు వందల లోకోమోటివ్‌ల నిర్వహణ కోసం చేపట్టిన సిమెన్స్ ప్రాజెక్ట్ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే డివిజన్‌లో సరకు రవాణాను మరింత ఎక్కువగా పెంచడానికి దోహదపడుతుందని డీఆర్ఎం పేర్కొన్నారు. ఆయన వెంట సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజినీర్ ఎంకే సాహూ, ఏడీఆర్ఎం(ఆపరేషన్స్) రామారావు, డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ సంజీవ్ దీక్షిత్ సిబ్బంది పాల్గొన్నారు.

రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం

★ 85 కేంద్రాల్లో జంబ్లింగ్ విధానంలో నిర్వహణ

★ ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతిలేదు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలు సోమవారం నుంచి మార్చి 24 వరకు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశామని ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షకులు (ఆర్.ఐ.ఒ.) పి.మురళీధర్ తెలిపారు. జంబ్లింగ్ పద్ధతిలో 85 కేంద్రాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. విద్యార్థులు 30నిమిషాలు ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి ఇవ్వరన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు, కళాశాల కోడ్, చిరునామా వివరాలతో కూడిన సూచిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

★ విద్యార్థులు హాల్‌టికెట్లను నేరుగా bie.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. ప్రథమ విద్యార్థులు పదోతరగతి హాల్ టికెట్ నెంబరు, ద్వితీయ విద్యార్థులు మొదటి సంవత్సరం హాల్‌టికెట్ నెంబరు, ఆధార్ నెంబరు, పుట్టిన తేదీ వివరాలు నమోదు చేసి హాల్‌టికెట్లు పొందవచ్చన్నారు. అదే విధంగా మనమిత్ర వాట్సప్ నెంబరు 9552300009కు హాయ్ అనే మెసేజ్‌పెట్టి పొందవచ్చన్నారు. హాల్ టికెట్లపై ప్రిన్సిపల్ సంతకం, స్టాంప్ అవసరం లేదన్నారు.

హాజరుకానున్న విద్యార్థులు:
80,956 మంది
ప్రథమ: 40,158
ద్వితీయ: 40,798

★ పరీక్ష కేంద్రాలపై హైపర్ కమిటీ, నాలుగు ఫ్లయింగ్, నాలుగు సిట్టింగ్ స్క్వాడ్ల పర్యవేక్షణ ఉంటుందన్నారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రాల వద్ద ఇబ్బందులు ఎదురైతే 0891-2567561, 9441058084 టోల్ ఫ్రీ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

సబ్బవరంలో జాతీయ వీల్‌ఛైర్ క్రికెట్ పోటీలు

టోర్నమెంట్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

పీఎంపాలెం, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం గుల్లేపల్లిలో 5వ జాతీయ వీల్‌ఛైర్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించనున్నట్లు ఏసీఏ డిఫరెంట్ ఏబుల్ కమిటీ ఛైర్మన్ ఎస్.రామన్‌సుబ్బారావు, కార్యదర్శి వై.సూర్యనారాయణ తెలిపారు. శనివారం పీఎంపాలెం ఏసీఏ-వీడీసీఏ బి-మైదానంలో సంబంధిత వివరాలను వెల్లడించారు. ఏసీఏ ఆధ్వర్యంలో వీల్‌ఛైర్ క్రికెట్ అసోసియేషన్ (డబ్ల్యూసీఏఐ), దివ్యాంగుల క్రికెట్ అసోసియేషన్ (డీసీఏ) సంయుక్తంగా ఈ నెల 23 నుంచి 26 వరకు పోటీలు జరుగుతాయన్నారు. ఈస్ట్ జోన్ విభాగంలో ఏపీ, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల జట్లు పోటీల్లో పాల్గొంటాయన్నారు. సంబంధిత టోర్నీ బ్రోచర్‌ను ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ (చిన్ని), ఎంఎస్ఎంఈ ఛైర్మన్ టి.శివశంకర్‌రావు, ఎమ్మెల్యే పంచకర్ల సందీప్, నాయకులు గండి బాబ్జీ తదితరులు వేర్వేరుగా ఆవిష్కరించారన్నారు. ఏపీ పవర్ కమిటీ సభ్యుడు బొడ్డేపల్లి రఘు, అభయ్‌ప్రతాప్‌సింగ్ తదితరులు హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులు సంబంధిత టోర్నమెంట్ బ్రోచర్‌ను ప్రదర్శించారు.

ఏబీవీపీ విద్యార్థుల ఆందోళన ఉద్రిక్తం

ఎండలో సొమ్మసిల్లిన విద్యార్థికి నీడగా అడ్డుపెట్టిన బ్యానర్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో శనివారం ఏబీవీపీ విద్యార్థులు, ఆర్ఎస్ఎస్ కార్యకర్తల ఆందోళనతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. శుక్రవారం ఉదయం ఏయూ ఆర్ట్స్ కళాశాలలో కొందరు ఎస్ఎఫ్ఐ విద్యార్థులు ఆర్ఎస్ఎస్‌కు వ్యతిరేకంగా కరపత్రాలు పంచడాన్ని ఏబీవీపీ విద్యార్థులు నిలదీశారు. సెక్యూరిటీ డీన్ ఆయా కరపత్రాలు స్వాధీనం చేసుకొని 8మంది విద్యార్థులపై వర్సిటీ అధికారులకు రాతపూర్వక ఫిర్యాదు చేశారు. ఏయూ ఆర్ట్స్ కళాశాలలో ఓ అతిథి అధ్యాపకురాలు, ఓ ఆచార్యుడు ఎస్ఎఫ్ఐకు మద్దతు తెలుపుతున్నారని వారిపైనా చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు చర్యలు తీసుకుంటామని వీసీ హామీ ఇవ్వడంతో సాయంత్రానికి సద్దుమణిగింది.

★ అయితే శనివారం ఉదయానికి కూడా వారిపై చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తూ ఏబీవీపీ విద్యార్థులతో పాటు మద్దతు దారులు పెద్ద సంఖ్యలో ఏయూ ప్రధాన ద్వారం వద్దకు చేరుకొని నిరసన తెలిపారు. లోపలికి చొచ్చుకొని వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు నిలువరించారు. దీంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సీపీ శంఖబ్రత బాగ్చీ అక్కడికి చేరుకొని విద్యార్థులతో చర్చించారు. ఉపకులపతి ఆచార్య జీపీ రాజశేఖర్, రెక్టార్ ఆచార్య పి.కింగ్, ఆర్డీవో సుధాసాగర్, ఏసీపీ లక్ష్మణమూర్తి, కళాశాలల ప్రిన్సిపాళ్ల సమక్షంలో వారితో చర్చలు జరిపారు. అనంతరం వివాదం సద్దుమణిగినట్లు ఉపకులపతి ప్రకటించారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న సీపీ శంఖబ్రత బాగ్చీ

ఏయూ ప్రధాన ప్రవేశ ద్వారం వద్ద నినాదాలు చేస్తున్న ఏబీవీపీ విద్యార్థులు

ఖాళీ స్థలం..

వీఎల్టీ తగ్గింపుతో జీవీఎంసీకి రూ.15 కోట్లు నష్టం

పన్ను వసూళ్లలో నిర్లక్ష్యం..!

కార్పొరేషన్, న్యూస్‌టుడే: భవనాల నిర్మాణ సమయంలో విధించే వీఎల్టీ (ఖాళీ స్థలాల పన్ను)ని 50 శాతం వరకు తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో మహా విశాఖ నగర పాలక సంస్థకు ఏటా రూ.15 కోట్లు వరకు నష్టం వాటిల్లే అవకాశం ఉంది.

★ నగరంలోని ఖాళీ స్థలాలకు జీవీఎంసీ రెవెన్యూ విభాగం పన్నులు విధిస్తుంటుంది. మార్కెట్ విలువలో 0.5 శాతాన్ని వీఎల్టీగా నిర్ణయిస్తారు.

★ స్థల యజమానులు భవన నిర్మాణానికి సంబంధించిన ప్లాన్ కోసం దరఖాస్తు చేసే వరకు, వీఎల్టీ విధింపునకు దరఖాస్తు చేయడం లేదు.

★ భవన నిర్మాణ సమయంలో పట్టణ ప్రణాళికాధికారులు గుర్తించి, వీఎల్టీ కోసం దరఖాస్తు చేయిస్తున్నారు. అప్పటికి గడిచిన మూడేళ్లకు వీఎల్టీ విధించి వసూలు చేస్తున్నారు.

★ జీవీఎంసీలో విలీనమైన ప్రాంతాల్లో చాలా వరకు నిర్మాణాలకు సిద్ధంగా ఉన్న ప్రైవేటు స్థలాలకు వీఎల్టీ విధించడంలో రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. క్షేత్రస్థాయిలో స్థల యజమానుల నుంచి వసూళ్లకు పాల్పడుతూ.. పన్నులు విధించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.

● జీవీఎంసీ పరిధిలో వీఎల్టీ అసెస్‌మెంట్లు 65,642 ఉండగా, రూ.70 కోట్ల వరకు ఆదాయం వస్తోంది. ఇప్పుడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో భవన నిర్మాణ పనులు జరుగుతున్న స్థలాలకు 50 శాతం రాయితీ ఇవ్వడంతో, జీవీఎంసీకి రూ.15 కోట్ల మేర నష్టం రానుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

● ప్రస్తుతం జీవీఎంసీకి వచ్చిన నష్టాన్ని అధిగమించాలంటే... వీఎల్టీ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి. ఖాళీ స్థలాల యజమానుల వివరాలు తెలుసుకుని పన్ను నోటీసులు జారీ చేయాలి. అలా చేస్తే ఏటా వీఎల్టీ ద్వారా రూ.150 కోట్లు వచ్చే అవకాశాలు ఉన్నాయని అధికారులంటున్నారు.

'కల్తీలు గుర్తించే ప్రయోగశాలలు అవసరం'

సింహాచలం, న్యూస్‌టుడే: 'శాసనమండలిలో వేంకటేశ్వర స్వామి చిత్రపటాలు పడి ఉండటం టీవీల్లో చూస్తుంటే బాధేసింది. మనం ఏం చేసినా గౌరవంగా చేయాలి, అవమానించకూడదు' అని గోవా రాష్ట్ర గవర్నర్, సింహాచలం దేవస్థానం అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన సతీ సమేతంగా సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. రసాయనాలు కలిసిన నెయ్యి నైవేద్యాలకు వాడటంపై ఆందోళన వ్యక్తం చేశారు. కల్తీలు బయటకు రావాలంటే రాష్ట్రంలో అలాంటి పదార్థాలను తనిఖీ చేసే ల్యాబొరేటరీలు ఉండాలని అభిప్రాయపడ్డారు. ఇటీవల రాష్ట్రంతో పాటు దేశంలో ఆహార కల్తీ ఘటనలు చూస్తున్నామన్నారు. నెయ్యి కల్తీతో పాటు సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లోనూ ఫుడ్ పాయిజనింగ్ వంటి కేసులు జరుగుతున్నాయని గుర్తు చేశారు. అలాంటి సందర్భాల్లో పదార్థాలను తనిఖీ చేయడానికి రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన 13 చోట్ల ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.

గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజుకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న ఈవో వెంకటరావు

వాహన రిజిస్ట్రేషనా.. అ'ధనం' ఇవ్వాల్సిందే!

ఐవీఆర్ఎస్‌లో కొనుగోలుదారుల ఫిర్యాదు

మాధవధార, న్యూస్‌టుడే: రాష్ట్రంలో రవాణా సేవలన్నింటినీ ఆన్‌లైన్ ద్వారా ప్రజలకు నేరుగా అందేలా సులభతరం చేశారు. ప్రజలు కార్యాలయానికి రాకుండానే ఓటీపీ ద్వారా సేవలు పొందేలా చర్యలు తీసుకున్నారు. ఎల్ఎల్ఆర్, డ్రైవింగ్ లెసెన్స్(డీఎల్)ను పూర్తిగా కంప్యూటరైజ్ చేసి ఆటోమేటిక్ డ్రైవింగ్ ట్రాక్‌ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. కానీ వాహన విక్రయ షోరూంలలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ చేపట్టడం, కామన్ సర్వీస్ సెంటర్స్(సీఎస్‌సీ) ద్వారా సేవలు అందిస్తున్న వారు మాత్రం చేతివాటం ప్రదర్శిస్తున్నారు. రిజిస్ట్రేషన్లకు ఆర్టీవో కార్యాలయ మామూళ్లు, సర్వీస్, ఇతర ఛార్జీలంటూ కొన్ని చోట్ల షోరూం సిబ్బంది, సీఎస్‌సీ కేంద్రాల్లో అదనంగా వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం నిర్వహించే ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్(ఐవీఆర్ఎస్) సర్వేలో ఈ విషయాలపై ఎక్కువగా ఫిర్యాదులు చేస్తున్నారు.

★ సిబ్బంది చేతివాటం: ఏదైనా కొత్త వాహనం కొనుగోలు చేస్తే ఆ షోరూంలోనే తాత్కాలిక రిజిస్ట్రేషన్ చేస్తారు. ద్విచక్ర వాహనం ఫైనాన్స్ లేకుండా కొనుగోలు చేస్తే తాత్కాలిక రిజిస్ట్రేషన్, ఇతర రుసుముల రూ.950 తీసుకోవాలి. ఆర్టీవో కార్యాలయ ఛార్జీలంటూ రూ.2 వేల నుంచి రూ.3 వేలు లాగేస్తున్నారు. కారు ఫైనాన్స్‌లో కొనుగోలు చేస్తే రిజిస్ట్రేషన్ ఛార్జీలన్నీ కలిపి రూ.2100 తీసుకోవాలి. కొన్ని షోరూంల సిబ్బంది రూ.5 వేలు వరకు తీసుకుంటున్నాయని ఫిర్యాదులో పేర్కొంటున్నారు. సీఎస్ఎస్ కేంద్రాల ద్వారా ఎల్ఎల్ఆర్, డీఎల్‌కు, రెన్యువల్, బదిలీ ఇతర సేవలు కోసం స్లాట్ బుకింగ్ చేసుకుంటున్న వారి నుంచి రవాణా శాఖకు చెల్లించే రుసుములు కన్నా సర్వీస్, ఇతర ఛార్జీలని ఒక్కొక్క వ్యక్తి నుంచి రూ.300 నుంచి రూ.500 పిండుతున్నారు. ప్రతి నెలా ప్రభుత్వం ఐవీఆర్ఎస్ ద్వారా కొనుగోలుదారుల అభిప్రాయం సేకరిస్తున్నప్పుడు ఈ అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. దీనిపై గత నెలలో వాహన షోరూంల డీలర్లతో రవాణాశాఖ అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కార్యాలయంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించి నేరుగా సేవలు అందిస్తున్నారు. దీంతో డిసెంబరు కంటే జనవరిలో ఐవీఆర్ఎస్ సంతృప్తి స్థాయి కొంత శాతం మెరుగుపడిందని చెబుతున్నారు.

★ సేవల్లో అవినీతి ఉందని 45.2 శాతం మంది, జిస్ట్రేషన్‌లో అదనపు వసూళ్లు చేస్తున్నారని 45.3 మంది ఐవీఆర్ఎస్‌లో అభిప్రాయం వ్యక్తం చేశారు.

జిల్లాలో జనవరిలో ఐవీఆర్ఎస్ ద్వారా గుర్తించిన అంశాలు సంతృప్తి స్థాయి (శాతంలో) పరిశీలిస్తే ఇలా..

వాహన్ పోర్టల్ సేవలు 68.4; పన్ను, సామర్థ్య పత్రాలు పొందడంలో 62.2; రవాణా శాఖ పన్నుల వసూలుపై 55.2.

స్వచ్ఛత..

అందరి బాధ్యత..!

కేజీహెచ్‌లో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

వన్‌టౌన్, న్యూస్‌టుడే : స్వచ్ఛత అనేది అందరి బాధ్యత అని పలువురు వక్తలు పేర్కొన్నారు. 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర' పేరిట శనివారం జిల్లా ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించారు. ఎక్కడికక్కడ పరిసరాలను శుభ్రం చేసి, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటారు. కేజీహెచ్‌లో ఆసుపత్రి పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ ఐ.వాణి ఆధ్వర్యంలో వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి కార్యాలయంలో డీడీ సదారావు, ఇతర సిబ్బంది శ్రమదానం చేశారు. జడ్పీ ఆవరణలో నిర్వహించిన స్వచ్ఛ ర్యాలీలో సీఈఓ నారాయణమూర్తి, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో..

వ్యూహాలు కోటల్లో.. అక్రమాలు రూ. కోట్లలో!!

'ఒక సెంటు' గృహ నిర్మాణాల్లో అవినీతి

ఈనాడు, విశాఖపట్నం: జిల్లాలో 'ఒక సెంటు' స్థలాల్లో నిర్మించిన గృహ నిర్మాణాల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయి. సామగ్రి పక్కదారి పట్టించడంలో, పునాదుల నిర్మాణంలోనూ కక్కుర్తిపడ్డారు. రూ.కోట్ల ప్రజాధనం మింగేసిన అంశంపై విచారణ జరిపిన కూటమి ప్రభుత్వం రాక్రీట్ సంస్థ చేపట్టిన నిర్మాణాల్లో అవకతవకలు చోటు చేసుకున్నట్లు గుర్తించింది. రాష్ట్రంలో అనంతపురం జిల్లా తర్వాత ఉమ్మడి విశాఖలోనే అత్యధిక మోసం జరిగినట్లు తేల్చింది. దాదాపు రూ.22 కోట్ల మేర రికవరీకి ప్రభుత్వం ఆదేశించడం గమనార్హం.

★ జిల్లాలో 'ఆప్షన్-3' ఇచ్చిన వారికి 'రాక్రీట్' సంస్థ ఇళ్ల నిర్మాణాలు చేపట్టింది. వైకాపా నేతకు చెందిన ఈ సంస్థ జిల్లాలోని పలు మండలాల్లో 14,627 గృహాల నిర్మాణం చేపట్టింది. గంగవరం, నంగినారపాడు, గొల్లలపాలెం, నడుపూరు, పైడివాడఅగ్రహారం లేఅవుట్లలోని నిర్మాణాల్లో భారీగా అక్రమాలు చోటు చేసుకున్నట్లు విజిలెన్స్ విచారణలో గుర్తించారు. దశల వారీగా కాకుండా ఇష్టానుసారంగా నిర్మించడంతో రూ.5.88 కోట్ల అక్రమాలకు పాల్పడ్డారు. సిమెంటు, ఇనుము అవసరం మేరకు కాకుండా తక్కువ సరఫరా చేసి ఎక్కువ బిల్లులు వసూలు చేశారు. ఇలా రూ.11.87 కోట్లు కొట్టేశారు. పునాదుల నిర్మాణంలో ఆరు అడుగులు తవ్వినా... పది అడుగులు తవ్వినట్లు చూపించి రూ.5 కోట్లు తినేశారు. ప్రభుత్వ తనిఖీల్లో మొత్తంగా రూ.22 కోట్ల వరకు అవకతవకలకు పాల్పడినట్లు బయటపడింది.

పైడివాడ అగ్రహారంలో నాసిరకం నిర్మాణం

● పైడివాడ అగ్రహారం లేఅవుట్‌లో అప్పటి సీఎం చేతుల మీదుగా ప్రారంభించిన నమూనా ఇంటిని మాత్రమే ఆ సంస్థ కొంత నాణ్యతగా చేపట్టగా కొద్ది రోజులకు అదీ దెబ్బతింది.

కుంగిన పునాదులు.. బీటలు వారిన గోడలు

● ఏ లేఅవుట్‌లోనూ నాణ్యతగా ఇళ్లు నిర్మించలేదు. చాలా చోట్ల పునాదులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. గోడలకు బీటలు వారాయి. కిటికీలు ఊడి పడ్డాయి. సబ్బవరం మండలం పైడివాడ అగ్రహారంలో నిర్మించిన ఇళ్లు చిన్నపాటి వర్షానికే పునాదులతో సహా కొట్టుకుపోయాయి. లోతుగా నిర్మించాల్సిన పునాదులు పైపైన కట్టడంతో వరద ప్రవాహానికి చాలా వరకు కొట్టుకుపోయాయి.

● నడుపూరు, గంగవరం, నంగినారపాడులో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలు అసంపూర్తిగా ఉండిపోయాయి.

● సంస్థ నిర్మించిన మొత్తం ఇళ్లలో పది వేలు పునాదుల దశలోనే ఉండిపోయాయి. మరో 700 ఇళ్లను గోడలు, పైకప్పు వరకు నిర్మించింది.

● ఇన్ని అక్రమాలు జరుగుతున్నా గుర్తించాల్సిన అధికారులు అప్పట్లో కళ్లు మూసుకోవడంపైనా విమర్శలు వస్తున్నాయి.

(c) eenadu

భీమిలి

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గణేశ్ - మన శంకర వరప్రసాద్ గారు
రాములమ్మ - భర్త మహాశయులకు విజ్ఞప్తి
తాతా - హే బల్వంత్!
సప్తగిరి - కపుల్ ఫ్రెండ్లీ

రేపు అనంతుని పెళ్లిరాట ఉత్సవం

పద్మనాభం, న్యూస్‌టుడే: పద్మనాభ క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీఅనంత పద్మనాభ స్వామివారి వార్షిక తిరు కల్యాణోత్సవాల్లో భాగంగా ఈ నెల 23న స్వామివారి పెళ్లి రాట ఉత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో పీఎన్ఎన్.రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం పదిన్నర గంటలకు కొండ దిగువున ఉన్న కుంతీమాధవ స్వామి ఆలయం వద్ద పెళ్లి రాట ఉత్సవం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ, స్వామివారి భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థులకు క్రీడా సామగ్రి వితరణ

భీమునిపట్నం, న్యూస్‌టుడే: నాంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో భీమిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పొన్నగంటి రమణ, సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గౌరి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రితో భీమిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: స్వతంత్రనగర (మధురవాడ)లో జీఆర్‌కే లేఅవుట్‌లోని కాలువల్లో పూడిక తొలగించక దుర్వాసన వెదజల్లుతోంది. – స్థానికులు, ✓: పూడికలు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. – శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: రాజీవ్‌నగర్‌కాలనీ(ఎండాడ)లో కాలువలు అధ్వానంగా ఉన్నాయి. – కాలనీవాసులు, ✓: కాలువల శుభ్రతకు చర్యలు తీసుకుంటాం. – రవి, శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: పోర్టు కాలనీ (మధురవాడ) నగరపాలెం రోడ్డులో పందుల బెడద తీవ్రంగా ఉంది. – మధు, ✓: పందుల నివారించేలా చేస్తాం. – రాజా రవికుమార్, ఆరోగ్య అధికారి

?: ఎస్సీకాలనీ(ఎండాడ)లో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. – రమణ, ✓: వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకుంటాం. – రాజా రవికుమార్, ఆరోగ్య అధికారి

?: ఎండాడలో రాడిసన్ బ్లూ ఎదురుగా ఉన్న మద్యం దుకాణం వద్ద ఫుట్‌పాత్ ఆక్రమించి వాహనాలు పెడుతున్నారు. – స్థానికులు, ✓: మందుబాబులపై చర్యలు తీసుకుంటాం. – నాయుడు, గస్తీ పోలీస్

?: సాగర్‌నగర్ మీదుగా ముసలయ్యపాలేనికి వెళ్లే దారిలో మురుగునీరు రోడ్డుపైకి వచ్చేస్తోంది. – మురళీకృష్ణ, ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – రవి, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్

చర్యలు వద్దు.. వెనక్కి వచ్చేయండి..!

అక్రమ నిర్మాణాల విషయంలో ఉన్నతాధికారుల తీరు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: మధురవాడ జోన్‌లో అక్రమ నిర్మాణాల పర్వం అడ్డూఅదుపు లేకుండా సాగుతోంది. నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న అంతస్తుల వెనక ఉన్నతాధికారులు, రాజకీయ నాయకుల హస్తం స్పష్టంగా కనిపిస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు. క్షేత్రస్థాయిలో వీటిని అడ్డుకోవాల్సిన సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు ఈ నిర్మాణాల క్రీడలో బలి పశువులుగా మారుతున్నారు.

ఫోన్ వస్తే తిరిగి రావాల్సిందే..: ఎక్కడైనా అక్రమ నిర్మాణం జరుగుతుందని తెలిసి సచివాలయ సిబ్బంది వెళ్తే 'చర్యలు వద్దు.. వెనక్కి వచ్చేయండి' అంటూ ఉన్నతాధికారులు ఫోన్ చేసి వెనక్కి రప్పిస్తున్నారు. దీంతో నిస్సహాయంగా వెనుదిరగాల్సిన పరిస్థితి సచివాలయ సిబ్బందికి ఎదురవుతోంది. స్థానిక రాజకీయ నేతల సిఫార్సులు, ఉన్నతాధికారుల మౌఖిక ఆదేశాల మధ్య ఉద్యోగులు ఒత్తిడికి గురవుతున్నారు. మధురవాడ జోన్‌లో అక్రమ నిర్మాణాల విషయంలో ఉన్నతాధికారులు భవన యజమానులతో లోపాయికారీ ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారని బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతా సవ్యంగా జరిగినప్పుడు యంత్రాంగం మామూళ్ల మత్తులో జోగుతోంది. తీరా విజిలెన్స్, సీసీపీ స్థాయి అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు ప్లేటు ఫిరాయిస్తున్నారు. మాకు తెలియకుండానే ఇదంతా జరిగిపోయిందని జోనల్ స్థాయి అధికారులు చేతులు దులుపుకొంటున్నారు. మొత్తం నెపాన్ని సచివాలయ కార్యదర్శులపై నెట్టేసి వారి చేతుల్లో షోకాజ్ నోటీసులు పెడుతున్నారు. ఈ తరహా కారణాలతో మధురవాడ జోన్‌లో గతేడాది ముగ్గురు ప్రణాళిక విభాగం కార్యదర్శులు సస్పెండ్‌కు గురయ్యారు.

'మేము అడ్డుకోవాలని వెళ్తే పైఅధికారులు వద్దంటారు. తీరా విచారణ జరిగితే మమ్మల్ని సస్పెండ్ చేస్తామని బెదిరిస్తారు. మాపై ఒత్తిడి తెచ్చి విధులకు ఆటంకం కలిగిస్తున్నారు. భయంతో విధులు నిర్వహించాల్సి వస్తోంది' అని ఓ సచివాలయ కార్యదర్శి న్యూస్‌టుడే వద్ద ఆవేదన వ్యక్తం చేశారు.

స్వచ్ఛత జీవితంలో భాగం కావాలి

సింహాచలం, న్యూస్‌టుడే: స్వచ్ఛత ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని సింహాచలం దేవస్థానం ఈవో జె.వెంకటరావు అన్నారు. సింహగిరిపై శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం జరిగింది. ఈవో సింహగిరిపై పలు ప్రాంతాలను సందర్శించి పరిశుభ్రత చర్యలకు ఆదేశించారు. ఆలయ రాజగోపురం ఎదుట అధికారులు, సిబ్బందితో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈవో సింగం రాధ, ఏఈవోలు రమణమూర్తి, పంతం శ్రీనివాస్, పర్యవేక్షకులు సునీల్, జీవీఎస్కే ప్రసాద్, రమణ, తదితరులు పాల్గొన్నారు. ▌జీవీఎంసీ 98వ వార్డు అడివివరం శివారు సింహాచలనగర్ కాలనీలో ఉన్నత ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జి.సన్యాసిరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.

సింహగిరిపై ప్రతిజ్ఞ చేస్తున్న ఈవో వెంకటరావు, అధికారులు, సిబ్బంది

భీమునిపట్నం, న్యూస్‌టుడే: ప్రజారోగ్య విభాగం ఆధ్వర్యంలో భీమిలిలో విస్తృతంగా పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. తెడ్డివా రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివ, మేస్త్రీ రేగాని రవి, శానిటేషన్ కార్యదర్శులు సురేష్, త్రివేణి, మనోజ్, ప్రదీప్ పాల్గొన్నారు.

ఆనందపురం, న్యూస్‌టుడే: స్వర్ణ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి తడి-పొడి చెత్త సేకరించేందుకు పరికరాలను గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో వి.జానకి శనివారం అందజేశారు. 26 గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో పారిశుద్ధ్య సిబ్బంది తిరిగేందుకు బండ్లు, డస్ట్ బిన్లు అందించారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రతి కుటుంబం తడి-పొడి చెత్తను వేరు చేసి ఇంటికే వచ్చే సిబ్బందికి అందించాలని ప్రజలను కోరారు. డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కొమ్మాది, న్యూస్‌టుడే: జీవీఎంసీ 5వ వార్డులో జరిగిన స్వర్ణఆంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జోన్ కార్పొరేటర్ మొల్లి హేమలత పాల్గొని పారిశుద్ధ్య నిర్వహణపై అవగాహన కల్పించారు. అనంతరం కొమ్మాది కూడలి నుంచి శివశక్తినగర్ వరకు ర్యాలీగా వెళ్లి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఏఎంహెచ్‌వో డాక్టర్ ఎల్.రాజారవికుమార్, శానిటరీ సూపర్‌వైజర్ శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కాకర శ్రీనివాస్, సచివాలయ శానిటరీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

శివశక్తినగర్‌లో..

అప్పన్న స్వామిని దర్శించుకున్న అశోక్ గజపతిరాజు

సింహాచలం, న్యూస్‌టుడే: గోవా గవర్నర్, సింహాచలం దేవస్థానం అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు సతీ సమేతంగా శనివారం సింహాద్రినాథుడిని దర్శించుకున్నారు. ఆయనకు ఈవో జె.వెంకటరావు, ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడామండపం ప్రదక్షిణం చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. బేడామండపంలో పండితులు వేదమంత్రాలతో అశోక్ దంపతులను ఆశీర్వదించారు. ఈవో వెంకటరావు స్వామివారి ప్రసాదం, చిత్రపటం అందించి శేషవస్త్రాలతో సత్కరించారు. ▌గూగుల్ వంటి సంస్థలకు దేవస్థానం భూములు కేటాయించడంపై మీడియాతో మాట్లాడుతూ అలాంటి సంస్థలు రావడంతో యువతకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. గత ప్రభుత్వంలో తనకు కారు ఇవ్వకపోయినా సొంత కారులోనే వచ్చి ధర్మాన్ని నిర్వర్తించానన్నారు. 800 ఎకరాల భూమిని మింగేశానని ఆరోపణలు చేశారని, ఆ వివరాలు అడిగితే ఇవ్వలేదని పేర్కొన్నారు. అలాంటి అయోమయ పరిస్థితులను కొందరు ఇంకా ముందుకు తీసుకెళ్లాలని ప్రయత్నిస్తున్నారన్నారు.

అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి నగరంలోని ఎంవీపీ కాలనీకి చెందిన జయంతి వెంకట రాజ్యలక్ష్మి శనివారం రూ.లక్ష విరాళంగా అందజేశారు. విరాళాన్ని చెక్కు రూపంలో అన్నప్రసాద విభాగం పర్యవేక్షకుడు పాలూరి నరసింగరావుకు అందజేశారు. అధికారులు దాత కుటుంబానికి స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. అధికారులు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

పర్యవేక్షకుడు నరసింగరావుకు విరాళం చెక్కు అందిస్తున్న దాత వెంకట రాజ్యలక్ష్మి

అవీ ఇవీ

అమ్మవార్ల కలశ ప్రదర్శన

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: బీచ్‌రోడ్డులోని గంగడిపాలెం, గోవుపేట, చీపుళ్లపాలెం గ్రామాల దేవత పరిదేశమ్మ తల్లి సహిత నవశక్తి అమ్మవార్ల ఆలయ ప్రారంభోత్సవంలో భాగంగా శనివారం కలశ ప్రదర్శన నిర్వహించారు. మూడు గ్రామాల్లోని మహిళలు 308 కలశాలతో మంగమారిపేట ఎరిణమ్మతల్లి ఆలయం నుంచి గంభీరం గెడ్డ సమీపంలోని పరిదేశమ్మతల్లి ఆలయం వరకూ ప్రదర్శనగా వెళ్లారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానాన్ని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, తదితరులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: చిట్టివలస శారద ఉన్నత పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా శ్రీనివాస కల్యాణ మండపంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. విద్యార్థులు ప్రదర్శించిన శ్రీనివాస కల్యాణం నృత్య రూపకం ఆకట్టుకుంది. పాశ్చాత్య, జానపద నృత్యాలతో సందడి చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఛైర్‌పర్సన్ అనుపమ జ్యోతిర్మయి, డైరెక్టర్ చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడిని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం-విశాఖపట్నం రహదారిలో బోయపాలెం సమీపంలో శనివారం రోడ్డు దాటుతున్న ఓ వృద్ధుడిని ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు వివరాలిలా.. శ్రీకాకుళం జిల్లాకు చెందిన కె.అప్పారావు (70) బోయపాలెం వద్ద రోడ్డు దాటుతుండగా ఆనందపురం వైపు నుంచి విశాఖపట్నం వెళ్తున్న విజయనగరం డిపోనకు చెందిన బస్సు ఎదురుగా వచ్చే వాహనాన్ని తప్పించే క్రమంలో వృద్ధుడిని ఢీకొట్టింది. అతడికి తీవ్రగాయాలు కావడంతో మధురవాడలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. భార్య రూప ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వాసునాయుడు పేర్కొన్నారు.

పన్ను బకాయి వసూళ్లపై ప్రత్యేక దృష్టి

కొమ్మాది, న్యూస్‌టుడే: జీవీఎంసీ మధురవాడ జోన్ పరిధిలో ఆస్తి, నీటి, ఖాళీస్థలాల పన్ను వసూళ్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. వచ్చే నెలతో ఆర్థిక సంవత్సరం గడువు ముగియనుండటంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పన్ను బకాయిలు వసూలు చేస్తున్నారు. జెడ్సీ అయ్యప్పనాయుడు సారథ్యంలో ఆర్‌వోలు నాగేంద్రకుమార్, అచ్చింనాయుడు, ఆర్ఐలు సుభాన్, ప్రదీప్, రమేష్, నవితేజ, బి.సురేష్, అనిల్ పన్నులు చెల్లించని వారందరికీ జప్తు నోటీసులు జారీ చేస్తున్నారు. బక్కన్నపాలెంలో ఓ ఇంటి యజమాని రూ.91,061 చెల్లించకపోవడంతో ఆ ఇంటి బోరును కట్ చేసి నీటిని నిలిపివేశారు. సాయిప్రియాగార్డెన్స్ లే-అవుట్ సమీపంలో ఎంవీవీ జీవీ హౌసింగ్ ప్రాజెక్టుకు చెందిన ఖాళీస్థల పన్ను రూ.1.31 కోట్లు చెల్లించకపోవడంతో జప్తు నోటీసును గోడకు అంటించారు. పీఎంపాలెంలో ఓ వ్యక్తి రూ.98,600 ఆస్తి పన్ను చెల్లించకపోవడంతో ఆస్తిని సీజ్ చేశారు. ఎంతటి వారైనా పన్నులు చెల్లించని వారి ఆస్తులు జప్తు చేయడం జరుగుతుందని, ఇప్పటికైనా వెంటనే పన్నులు చెల్లించాలని జెడ్సీ అయ్యప్పనాయుడు సూచించారు.

సీపీఎం కార్యాలయంలో 'రెడ్‌బుక్ డే'

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: చిట్టివలసలోని సీపీఎం కార్యాలయంలో పార్టీ భీమిలి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రెడ్‌బుక్ డే శనివారం నిర్వహించారు. డివిజన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి, సహాయ కార్యదర్శి ఎస్.అప్పలనాయుడు మాట్లాడుతూ పెట్టుబడిదారీ, సామ్రాజ్యవాద విధానాలతో బడుగు, బలహీన కార్మిక, కర్షక, అసంఘటిత రంగాలకు జరిగే నష్టాన్ని వివరించారు. నాయకులు పంపాన సూర్యనారాయణ, వాళ్ల నాగరాజు, దామోదర బాబ్జీ, నాగరాణి, కిమిడి చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌ను ముందుగా గుర్తించొచ్చు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించ వచ్చునని ప్రముఖ అంతర్జాతీయ జీవశాస్త్రవేత్త డాక్టర్ రఘు కల్లూరి అన్నారు. గీతం డీమ్డ్ వర్సిటీ స్కూల్ ఆఫ్ సైన్స్‌లో జరుగుతున్న క్యాన్సర్ రీసెర్చి అంశాలకు సంబంధించి శనివారం నిర్వహించిన సమావేశంలో టెక్సాస్ యూనివర్సిటీ (అమెరికా)లోని ఎండీ ఆండర్సన్ క్యాన్సర్ సెంటర్ బయాలజీ విభాగాధిపతి డాక్టర్ రఘు మాట్లాడారు. క్యాన్సర్ నిర్ధారణ, చికిత్స విధానాల్లో భవిష్యత్తు మార్పులను వివరించారు. భారత్-అమెరికా శాస్త్రవేత్తల భాగస్వామ్యంతో గీతం వంటి సంస్థల మధ్య అంతర్జాతీయ సహకారం అవసరమన్నారు. గీతంలో క్యాన్సర్‌పై చేపడుతున్న అధ్యయనాలను ప్రొఫెసర్ మళ్ల రామారావు తెలియజేశారు.

కేజీబీవీలో స్టెమ్ ల్యాబ్ ఏర్పాటు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: ఇన్ఫోసిస్ సంస్థ తోడ్పాటుతో భీమిలిలోని కేజీబీవీ పాఠశాలలో ఏర్పాటు చేసిన స్టెమ్ ల్యాబ్‌ను శనివారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా ఇన్ఫోసిస్ ప్రతినిధి కిశోర్ ల్యాబ్‌ను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థినులు ల్యాబ్‌ను ఉపయోగించుకుని ఎక్కువ ప్రాజెక్టులను తయారు చేయాలన్నారు. కష్టపడి చదివి ఇన్ఫోసిస్‌లో ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. నిర్మాణ్ ఆర్గనైజేషన్ సీఈఓ మయూర్ మాట్లాడుతూ విద్యార్థినులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ చందవరపు కుమార్, నిర్మాణ్ ఆర్గనైజేషన్ సభ్యులు సౌమ్య, యశ్వంత్, దుర్గాప్రసాద్, సందీప్, విద్యాలయం ఇన్‌ఛార్జి ప్రమీల, ఉపాధ్యాయినులు స్రవంతి, సంతోషి, పావని, శాంతి పాల్గొన్నారు.

స్టెమ్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఇన్ఫోసిస్ ప్రతినిధి కిశోర్, ఇతర ప్రతినిధులు

'దుకాణాల తొలగింపు అన్యాయం'

మధురవాడ, న్యూస్‌టుడే: మధురవాడ పీహెచ్‌సీ ప్రహరీకి చేరువగా ఉన్న దుకాణాలను అర్ధాంతరంగా తొలగించడాన్ని నిరసిస్తూ శ్రీ పైడితల్లమ్మ చేతివృత్తుల సంక్షేమ సంఘం (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో శనివారం బాధితులు ధర్నా చేశారు. జీవీఎంసీ అధికారులు స్పష్టమైన హామీ, ప్రత్యామ్నాయం చూపకుండా దుకాణాలు తొలగించడం అన్యాయమని సంఘం నేతలు మండిపడ్డారు. ఎన్నో ఏళ్లుగా 30కి పైగా కుటుంబాలు ఇక్కడ వ్యాపారం చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు నెలలుగా తమ జీవనోపాధి దెబ్బతిని అప్పుల ఊబిలో కూరుకుపోతున్నామన్నారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బర్ల శ్రీను, వి.శ్రీను, స్థానిక నాయకులు వి.సత్యనారాయణ, బాధితులు పి.సంతోష్‌కుమార్, కె.వీరశెట్టి, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

మధురవాడలో పై వంతెన పక్కన నిరసన తెలుపుతున్న దుకాణదారులు, సంఘం ప్రతినిధులు

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, Madhurawada Branch, Visakhapatnam,** I issue the following notice to general public. My client intends to grant loan to **Mr. CHINTHAPALLI ADI NARAYANA** S/o Ch Narasinga Rao by keeping the below mentioned schedule property of **SMT. CHINTHAPALLI RAMAYAMMA** W/o Ch Narsinga Rao as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE IMMOVABLE PROPERTY

Visakhapatnam District, Anandpauram Sub-District, Bheemunipatnam Mandalam, Tatituru Gram panchayat and village accounts zeriothy dry land covered by S. No.238-7 an extent of Ac.0.28 cents converted for non-agriculture purpose (As per orders of the RDO, Visakhapatnam dated 18.07.2019) 1355.2 Sq. yards or 1133.11 Sq. meters of vacant land is bounded by: **EAST:** Dry land of Valamsetti Appala Konda; **SOUTH:** Dry land of Surenti Manga; **WEST:** Canal presently CC road; **NORTH:** Dry land of Gopisetti Suresh

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu Bazar Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam Dt.21.02.2026. **Mobile No.9885166648**
Mail: sreenivaskoduri@gmail.com

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

విద్యార్థుల సాహస విన్యాసం

ఆనందపురం, న్యూస్‌టుడే: మండలంలోని గొట్టిపల్లి సమీపంలోని న్యూలైఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వార్షికోత్సవం సందర్భంగా శనివారం చిన్నారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఏయూ అంతర్జాతీయ సంబంధాల విభాగం డీన్ డా.పాల్ డగ్లస్ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ.. విద్యార్థుల్లో మానసిక చైతన్యం తీసుకురావడానికి క్రీడలు, శారీరక వ్యాయం ఎంతగానో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో మెడికవర్ వైద్యులు డా.కె.ప్రవళిక, స్కూల్ డైరెక్టర్ కె.శ్యామ్ మాథ్యూస్, కరస్పాండెంట్ కె.జయ శ్యామ్, ప్రిన్సిపల్ కె.రమేష్, ఉపాధ్యాయులు డబ్బీరు విజయ్‌కుమార్, దొంతల శ్రీను, చిప్పాడ పాపునాయుడు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన హ్యాకథాన్ పోటీలు

ఆనందపురం, న్యూస్‌టుడే: శొంఠ్యాం ఎన్ఎస్ఆర్ ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో ట్రై మొబిలిటీ ఛాలెంజ్ 24 గంటల హ్యాకథాన్ శనివారం ముగిసింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బోష్ గ్లోబల్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ ప్రతినిధి డా.అంబలగన్ తంగవేల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు రూ.1.80 లక్షలు నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కళాశాల ప్రధానాచార్యుడు శంభుప్రసాద్, అధ్యాపకుడు ఆర్.కృష్ణంనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందిస్తున్న కళాశాల యాజమాన్యం

35 పట్టాల క్రమబద్ధీకరణ నిలిపివేత

మధురవాడ, న్యూస్‌టుడే

జీవీఎంసీ 8వ వార్డు ఐటీహిల్స్ రోడ్డులోని వికలాంగుల కాలనీలో ఇటీవల జీవో సంఖ్య 30లో క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసిన 35 పట్టాలను రూరల్ రెవెన్యూ అధికారులు పక్కన పెట్టారు. ఈ కాలనీలో కొందరు వ్యక్తులు ముఠాగా ఏర్పడి నకిలీ పట్టాలతో భూములు కొట్టేసే ప్రయత్నాలు చేస్తున్నారని గతంలో 'ఈనాడు'లో పలు కథనాలు ప్రచురితమయ్యాయి. దీనిపై భీమిలి ఆర్డీఓ సంగీత్‌మాథుర్, తహసీల్దార్ పాల్‌కిరణ్ స్పందించారు.

▼ ▌క్షేత్రస్థాయిలో పక్కాగా పరిశీలన చేసే వరకు సంబంధిత పట్టాల క్రమబద్ధీకరణ నిలిపి వేయాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఆ కాలనీలో కొత్తగా ఒక్క పట్టాను కూడా క్రమబద్ధీకరించలేదని రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు.

గత క్రమబద్ధీకరణలో ఎన్నో మోసాలు: వైకాపా ప్రభుత్వ హయాం(2023)లో ఈ కాలనీలో జరిగిన కొన్ని పట్టాల క్రమబద్ధీకరణలో అనేక మోసాలు చోటు చేసుకున్నాయి. గతంలో వుడా (వీఎంఆర్డీఏ) వికలాంగుల కాలనీ పేరుతో లేఅవుట్ వేసి ఒక్కో లబ్ధిదారునికి 90 గజాల చొప్పున పట్టాలు మంజూరు చేసింది. కాలనీలో కొందరు వ్యక్తులు ముఠాగా ఏర్పడి అప్పటి రెవెన్యూ అధికారులతో కుమ్మక్కయ్యారు. పట్టాలో ఉన్నట్టుగా 90 గజాలు ఉండాల్సిన స్థలాలు క్రమబద్ధీకరణ పేరుతో ఏకంగా 99, 107, 143, 173, 175, 247 గజాలుగా మారిపోవడం గమనార్హం. రెండు స్థలాలు కలిపితే 180 గజాలు ఉండాల్సింది పోయి రికార్డుల్లో పట్టా కంటే ఎక్కువగా చూపిస్తూ క్రమబద్ధీకరణలో ప్రభుత్వ భూములను యథేచ్ఛగా కాజేశారు. మళ్లీ పాత పట్టాల స్థానంలో నకిలీవి సృష్టించి విలువైన భూములు కబ్జా చేసేందుకు ఈ ముఠా ప్రయత్నిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

అప్పన్న సన్నిధిలో మహారాష్ట్ర మంత్రి

సింహాచలం, న్యూస్‌టుడే: మహారాష్ట్రకు చెందిన పట్టణాభివృద్ధి, రవాణా, సామాజిక న్యాయశాఖ మంత్రి మాధురి మిసల్ శనివారం సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ పర్యవేక్షకుడు కె.వెంకటేశ్వరరావు, అర్చకులు సంప్రదాయ స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడామండపం ప్రదక్షిణం చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. అధికారులు స్వామివారి ప్రసాదం, చిత్రపటం, శేషవస్త్రంతో సత్కరించారు.

మంత్రి మాధురి మిసల్‌కు స్వామివారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

అక్రమ మట్టి తరలింపు.. రెండు లారీలు, ఒక పొక్లెయిన్ సీజ్

ఆనందపురం, న్యూస్‌టుడే: మండలంలోని బోని రెవెన్యూ గ్రామంలో ఇనాం భూముల్లో అక్రమంగా ఇటుక బట్టీలకు బంకమట్టి తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు గనుల శాఖ అధికారులు అడ్డుకుని మూడు వాహనాలను సీజ్ చేశారు. విజయనగరం- సింహాచలం రహదారికి ఆనుకుని ఉన్న ఇనాం భూముల్లో ఇష్టారాజ్యంగా బంకమట్టి తరలింపు మూడు రోజులుగా సాగుతోంది. దీనిపై గ్రామస్థులు రెవెన్యూ అధికారులకు చెప్పినా పట్టించుకోకపోవడంతో జిల్లా గనుల శాఖ అధికారులను ఆశ్రయించారు. దీంతో రెండు లారీలు, ఒక పొక్లెయిన్‌ను అధికారులు సీజ్ చేసి ఆనందపురం పోలీసు స్టేషన్‌కు తరలించారు. బోని వీఆర్వో ఎల్.అప్పారావు సంబంధిత భూములను పరిశీలించి నివేదికను శనివారం తహసీల్దార్‌కు అందజేశారు.

Estd. 1978 SUN FLOWER SCHOOL FLYING HIGH IN FLYING COLOURS !

సన్‌ఫ్లవర్ సిల్వర్ జూబ్లీ స్కూల్ 48 YEARS OF

(An English Medium School (Recognised by the Govt. of A.P)

Mithilapuri VUDA Colony, Madhurawada, Visakhapatnam-41.

ACADEMIC CO-ORDINATORS
QUALIFIED WITH P.G TO LEAD A TEAM FOR STD I TO X

TEACHING FACULTY QUALIFIED TEACHERS FOR ALL SUBJECTS FOR L.K.G. to Std X, with good Communication Skills in English

Interview dts: 21st 22nd 23rd Feb 2026

Interested Candidates can send resumes to kumarisunflowerspl@yahoo.com Ph: 9849912049 | 2713326

Admissions are in progress **Nursery to 9th Std.**

మాతృభాష మనుగడతోనే మానవజాతి ప్రగతి

భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాట్లాడుతున్న ప్రధానాచార్యులు డా.పి.సురేఖ

భీమునిపట్నం, న్యూస్‌టుడే: తెలుగు భాష అభివృద్ధి, ఔన్నత్యాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డా.పి.సురేఖ పేర్కొన్నారు. కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. ప్రధానాచార్యులు సురేఖ మాట్లాడుతూ జాతి సంస్కృతి, సంప్రదాయాలకు ఆనవాళ్లగా నిలిచే భాషను ఆచరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డా.సి.హెచ్.కేశవరావు, భీమిలి కళాశాల తెలుగు విభాగం అధిపతి డా.డి.ప్రవీణ, అధ్యాపకులు వెంకటరావు, ప్రసాదరావు, విష్ణుమూర్తి పాల్గొన్నారు.

కొమ్మాది, న్యూస్‌టుడే: చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. తెలుగు విభాగ అధ్యాపక బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు పద్యపఠనం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు జరిపారు. న్యాయనిర్ణేతలుగా పి.వి.కె.ఎం.లక్ష్మి, ఎన్.నాగేంద్ర వ్యవహరించారు. ప్రధానోపాధ్యాయులు మొలుగు వెంకటరావు చేతులమీదుగా బహుమతులు అందించారు. ప్రతి నెలా పద్య పఠనంపై విద్యార్థులకు తర్ఫీదునిచ్చి పోటీలు నిర్వహిస్తున్నామని, ప్రతిభ చాటిన వారికి విశ్రాంత అదనపు ఎస్పీ టీఎస్ఆర్.ప్రసాద్ ఆర్థిక సహాయంతో బహుమతులు అందజేస్తున్నామన్నారు.

చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో విజేతలకు బహుమతులు అందించిన అధ్యాపకులు

'జీవీపీ'లో అతిథి రాజరాజేశ్వరీప్రసాద్‌ను సత్కరిస్తున్న ఉపాధ్యక్షుడు దక్షిణామూర్తి తదితరులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ గాయత్రీ విద్యాపరిషత్ (జీవీపీ) డిగ్రీ అండ్ పీజీ కోర్సుల కళాశాలలో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథి భాషా సాహిత్యవేత్త ఓరుగంటి రాజరాజేశ్వరీప్రసాద్, జీవీపీ ఉపాధ్యక్షులు డి.దక్షిణామూర్తి, పి.రాజగణపతి మాట్లాడారు. మాతృభాష మనుగడతోనే మానవ జాతి ప్రగతి సాధ్యమన్నారు. సమాజంలో మాతృభాష పరిరక్షణ ద్వారానే సంస్కృతి సంప్రదాయాలు, విలువలు, మానవీయ బంధాలు బలపడతాయన్నారు. అతిథుల్ని సత్కరించారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.ఎస్.బోస్, ఎన్ఎస్ఎస్ విభాగాధికారి డాక్టర్ జి.లక్ష్మీనారాయణ, వి.పద్మజా ఉదయపూర్ణిమ, డాక్టర్ ఎ.సాయిబాల, డాక్టర్ వారణాసి వెంకటేశ్వరశర్మ తదితరులు పాల్గొన్నారు.

FORT CITY SCHOOL
STATE & CBSE
100 Feet Ring Road, Near Varun Motors, Vizianagaram-535002
Ph: 9110541171, 8008363616

WE ARE HIRING !!

WALK-IN-INTERVIEW

Candidates for the following posts are invited.

- ENGLISH (Primary, Middle & High School)
- MATHS (Primary, Middle & High School)
- PHYSICS (High School)
- BIOLOGY (High School)
- Mother Teachers (Primary)
- DANCE
- HINDI (High School)

Qualification: Post Graduation or Graduation along with B.Ed/D.Ed is mandatory.
Attractive Salary for Passionate Candidates. Join us in Shaping the Future!

Date: Sunday, February 22, 2026
Time: 09:30 am to 12:30 pm

VENUE: Fort City School Vizianagaram, Andhra Pradesh

NOTE: Attend the Walk-in-interview along with your original documents.

For any queries: Call: 91105 41171 | email: principal.fortcity@gmail.com

Send your resume/CV to the above mail if you aren't able to attend on the day of interview.

(c) eenadu

విశాఖ తూర్పు

కొనసాగుతున్న రిలే నిరాహారదీక్ష

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: శ్మశానవాటిక అభివృద్ధిని దేవాదాయ, రెవెన్యూశాఖల అధికారులు అడ్డుకోవద్దని కోరుతూ కొత్తవెంకోజీపాలెం గ్రామ సేవా సంఘం, పాతవెంకోజీపాలెం గ్రామస్థులు, శ్రీసీతారామా సంఘం సభ్యులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష కొనసాగుతోంది. పూర్వీకుల నుంచి వినియోగిస్తున్న శ్మశానవాటిక అభివృద్ధికి అధికారులు అడ్డుపడటం తగదని గ్రామసేవా సంఘం అధ్యక్షుడు ఆదారి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పీలా ప్రేమ్‌కిరణ్, కె.వి.ఎస్.అప్పారావు, కాళ్ల వరహాలు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని, లేనిపక్షంలో సొంత నిధులతో ఏర్పాటు చేసిన సిమెంట్ రోడ్డుకు రెండు వైపులా రక్షణ గోడలను నిర్మిస్తామని స్పష్టం చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769

మద్దిలపాలెం: 9912120229

ఆటోమోటివ్(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 22వ వార్డు న్యూరేసపువానిపాలెంలో రహదారిపై చెత్త పోగులు దర్శనమిస్తున్నాయి. దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. – రామకృష్ణ, న్యూరేసపువానిపాలెం. ✓: వెంటనే చెత్తను తొలగిస్తాం. – శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: 13వ వార్డు కామాక్షినగర్ కొండ దరి వీధిలో రెండు వీధి దీపాలు వెలగడం లేదు. – సన్యాసిరావు, కామాక్షినగర్ ✓: త్వరలో వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. – ఎం.రామకృష్ణ, వీధి దీపాల పర్యవేక్షకులు.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ?: విశాలాక్షినగర్ పరిధి కనకమహాలక్ష్మినగర్, కోఆపరేటివ్ లేఅవుట్‌లలో దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. – కల్యాణి, స్థానికులు ✓: వెంటనే మీ ప్రాంతంలో ఫాగింగ్ చేయిస్తాం. – శ్రీనివాస్, మలేరియా అధికారి

సుందర్‌నగర్(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే : ?: సుందర్‌నగర్ కావ్య ఆసుపత్రి ఎదురు కొండ చివరి భాగంలో భవన నిర్మాణ వ్యర్థాలు, చెత్త పోసేస్తున్నారు. – కృష్ణారావు, సందర్‌నగర్. ✓: పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. – శివస్వామి నాయుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

స్పందనకు వందన

ఎంఎంటీసీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: 15వ వార్డు ఎంఎంటీసీకాలనీ, ఏపీఎస్‌ఈబీలేఅవుట్‌లలోని కాలువల్లో వ్యర్థాలు తొలగించడం లేదని శనివారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిషోర్ స్పందించారు. వెంటనే సిబ్బంది చేత పూడికలు తొలగించారు.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : హనుమంతువాక రామలింగేశ్వర ఆలయం ప్రాంతంలో వీధి దీపాలు వెలగడం లేదని శనివారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి వీధి దీపాల విభాగ పర్యవేక్షకుడు రామ్‌శంకర్ స్పందించారు. సిబ్బందితో దీపాలను బాగు చేయించి వెలిగేలా చర్యలు తీసుకున్నారు.

స్టాళ్ల కొరత..రవాణా ఖర్చుల మోత..!

ఆరిలోవ రైతుబజారులో ఇదీ పరిస్థితి

చినగదిలి (ఆరిలోవ), న్యూస్‌టుడే

నేలపైనే ఆకు కూరల విక్రయం

ఆరిలోవ రైతుబజారులో స్టాళ్ల కొరత.. కూరగాయల రవాణా ఖర్చుతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గతేడాది అక్టోబరులో ఈ రైతుబజారు ప్రారంభమైంది. కె.కోటపాడు, ఆనందపురం, సబ్బవరం, పెందుర్తి, దేవరాపల్లి మండలాల నుంచి సుమారు 100 మంది రైతులు నిత్యం 120 క్వింటాళ్ల కూరగాయలను ఇక్కడికి తెచ్చి అమ్ముతున్నారు. ఆరిలోవ పరిసర ప్రాంతాలు, హనుమంతువాక, ధారపాలెం వరకు వినియోగదారులు రైతుబజారును ఉపయోగించుకుంటున్నారని ఎస్టేట్ మేనేజర్ టీవై నాయుడు తెలిపారు. అన్ని రకాల తాజా కూరగాయలు, ఆకు కూరలతో పాటు చిక్కుడు పిక్కలు, డబుల్ బీన్స్ పిక్కలు, రాజ్మా, జునుములు లభ్యమవుతున్నాయని, త్వరలో రాగులు, కొర్రలు, జొన్నలు, చోళ్ల తదితర చిరుధాన్యాలు అందుబాటులోకి తెస్తామన్నారు.

రైతుల ఇబ్బందులు ఇవీ.. ■ కూరగాయలు తెచ్చే రైతులకు బస్సు సౌకర్యం లేదు. దీంతో రవాణాకు ఎక్కువ ఖర్చు అవుతోందని, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు విక్రయించాలంటే గిట్టుబాటు కావడం లేదని రైతులు వాపోతున్నారు. ఎంవీపీ, సీతమ్మధార రైతుబజారులకు ఏర్పాటు చేసిన తరహాలో ఆరిలోవ రైతుబజారుకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు. ప్రస్తుతం 43 స్టాల్స్ ఉన్నాయి. ఎక్కువ మంది రైతులు వచ్చినప్పుడు ఆవరణలోనే ఎండలో కూరగాయలు అమ్మాల్సి వస్తోంది. ఆకు కూరలు, కరివేపాకు, కొత్తిమీర, చామంతులు, తదితర పువ్వులను గొడుగు నీడల కింద విక్రయిస్తున్నారు.

■ రైతుబజారు సమీపంలో ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయాలని, సాయంత్రం రోడ్డుపై నుంచి రైతుబజారుకు వెళ్లాలంటే చీకటిగా ఉంటోందని, వీధి దీపాలు అమర్చాలని మహిళలు కోరుతున్నారు. వాహనాలకు పార్కింగ్ లేకపోవడంతో రోడ్డుపై నిలుపుదల చేస్తుండటంతో రాకపోకలకు ఆటంకం కలుగుతోంది.

■ **త్వరలో సమస్యలను పరిష్కరిస్తాం:** రైతు బజారులో అదనంగా స్టాల్స్ ఏర్పాటుకు అధికారులతో మాట్లాడా. ఆరిలోవ వెళ్లే సిటీ బస్సులు ఎర్నిదుర్గమాంబ ఆలయం వద్ద ఆగేలా ఆర్టీసీ అధికారులకు సూచిస్తా. అదే విధంగా రైతుబజారుకు వెళ్లే దారిలో వీధి దీపాలు అమరుస్తాం. పక్కనే చేపలబజారు నిర్మాణానికి కేటాయించిన స్థలంలో కొంత వాహనాల పార్కింగ్‌కు అవకాశం కల్పించాలని అధికారులకు చెప్పా. త్వరలో ఆయా సమస్యలన్నీ పరిష్కరిస్తాం. – వెలగపూడి రామకృష్ణబాబు, తూర్పు ఎమ్మెల్యే

రూ.10లక్షల పోలియో నిధుల సేకరణ

కల్యాణ్‌చక్రవర్తికి పుష్పగుచ్ఛం ఇస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: రోటరీ డిస్ట్రిక్ట్ 3020 గవర్నర్ వై.కల్యాణ్‌చక్రవర్తి పోలియో నిధుల కోసం ఇచ్ఛాపురం నుంచి విశాఖ వరకు సైకిల్ ర్యాలీ చేపట్టారు. శనివారం విశాఖ చేరుకున్న ఆయనకు రోటరీ సంఘాల సభ్యులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్‌లు పోలియో ఫండ్ కోసం లక్షలు విరాళంగా అందజేశారు. ఇందులో రోటరీ వైజాగ్ రూ.10 సభ్యులు కంటిపూడి వెంకటేశ్వరరావు రూ.లక్ష అందజేశారు. సంస్థ ప్రతినిధులు పార్థసారథి, రాంబాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక విద్య మాతృభాషలోనే జరగాలి..

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ విజయబాబు

ఆటోమోటివ్(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ వీఎస్‌కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ.విజయబాబు అన్నారు. శనివారం కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రాథమిక విద్య మాతృభాషలోనే జరగాలని కోరారు. వైస్ ప్రిన్సిపల్ పి.జయ, అధ్యాపకులు పి.గోపాలనాయుడు, ఎన్.శారద, పి.ఉమామహేశ్వరరావు, శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుతల్లి విగ్రహం వద్ద పరవస్తు సూరి, సాహితీవేత్తలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ప్రాథమిక విద్య మాతృభాషలోనే కొనసాగించాలని తెలుగు దండు అధ్యక్షుడు పరవస్తు సూరి అన్నారు. శనివారం మద్దిలపాలెం కూడలిలోని తెలుగుతల్లి విగ్రహం వద్ద అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ సమావేశాల్లో తెలుగు భాష పరిరక్షణకు బిల్లు ప్రవేశపెట్టాలని కోరారు. సాహితీవేత్తలు ఎ.రామకృష్ణ, చినసూర్యనారాయణ, ఆచార్య ప్రసాద్, ప్రజాగాయకుడు దేవిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

దుర్వాసన వ్యాపించి.. దోమలు వృద్ధి చెంది..!

కేఆర్ఎంకాలనీ, మద్దిలపాలెం శివాలయం ప్రాంతంలో పారిశుద్ధ్యం అధ్వానంగా మారింది. ఆ ప్రాంతంలో సుమారు నెలరోజులుగా కాలువల్లో పూడికలు తొలగించలేదని స్థానికులు బాబ్జీ తెలిపారు. దీంతో కాలువల్లో మురుగు నిలిచిపోయి దోమలు వృద్ధి చెంది ఇళ్లలోకి ప్రవేశిస్తున్నాయని వాపోయారు. శివాలయం ప్రాంతం గెడ్డలో వ్యర్థాలు నిలిచిపోయి దుర్వాసన వెదజల్లుతోందని పేర్కొన్నారు. తక్షణమే సిబ్బంది కాలువ, గెడ్డలో పూడిక తొలగించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మద్దిలపాలెం

ఇంకెంతకాలం 'నడక' యాతన!

ధారపాలెం శివారు ప్రాంతాల్లో రహదారి సౌకర్యం లేక స్థానికులు సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ సుమారు ఎనిమిదేళ్ల క్రితం భవన నిర్మాణాలు, అపార్టుమెంట్లు వెలిశాయి. ఇప్పటికీ మట్టి రోడ్లు ఉండటంతో స్థానికులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. జీవీఎంసీ అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నా స్పందన లేదని స్థానిక కాలనీ సంఘం సభ్యులు వాపోతున్నారు. ఇప్పటికైనా రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ధారపాలెం(ఆరిలోవ)

నత్తనడకన పనులు.. తప్పని అవస్థలు

జీవీఎంసీ 15వ వార్డు హెచ్‌బీకాలనీ, సింహాద్రిపురం ప్రాంతాల్లో భూగర్భ విద్యుత్తు పనులు నత్తనడకన సాగుతుండటంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. కార్లు, ద్విచక్రవాహనాలను అపార్టుమెంట్ల సెల్లార్ నుంచి బయటకు తీసుకురావడానికి వీలులేకుండా పోతోందని నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత గుత్తేదారుడు, అధికారులు స్పందించి పనులు వేగవంతం చేయాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, హెచ్‌బీకాలనీ(మద్దిలపాలెం)

పగలూ.. వెలుగులే..!

పెదగదిలి సేవా మార్గంలో వీధి దీపాలు ఉదయం 8 గంటల వరకు వెలుగుతూనే ఉంటున్నాయి. రాత్రి బాగా చీకటి పడితేగాని వెలగడం లేదు. దీంతో రాత్రుళ్లు స్థానికులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. నిర్వహణ లోపంతో ఇలా జరుగుతోందని, అధికారులు దృష్టి పెట్టి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, చినగదిలి (ఆరిలోవ)

నోటీసు

మహారాజశ్రీ పెద్దాపురం అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

FDP 7/2024. O.S. 37/2012

Between:

[illegible]

...ప్లీడరు గారు ద్వారా కాపీ పై కోర్టు యందు ది.05-03-2026న ఉదయం 10:30 ని॥లకు హాజరై ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

పెద్దాపురం, ది. 21-02-2026.

ఎన్.వి.యస్.మూర్తి (బాలు)
కె.ఎం.ఎల్.గణేష్
అడ్వకేట్స్, పెద్దాపురం,
సెల్ నెం. 93947 11830

26న జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ పోటీలు

బీచ్‌రోడ్డు (పెదవాల్తేరు), న్యూస్‌టుడే: గీతం డీమ్డ్ వర్సిటీలో ఈనెల 26 నుంచి జిల్లా స్థాయి యూత్ పార్లమెంట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు మై భారత్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ జి.మహేశ్వరరావు తెలిపారు. 25 ఏళ్లలోపు యువతీ, యువకులు అర్హులన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తామన్నారు. రాష్ట్ర స్థాయి విజేతలను జాతీయ స్థాయి పోటీలకు ఎంపికచేసి డిల్లీ వేదికగా జరిగే యూత్ పార్లమెంట్ పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తామన్నారు. ప్రతి రాష్ట్రం నుంచి ముగ్గురు చొప్పున ఎంపిక చేస్తారని పేర్కొన్నారు.

ముగిసిన వాలీబాల్ పోటీలు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : కంచరపాలెం ప్రభుత్వ కెమికల్ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలు శనివారం ముగిశాయి. మొత్తం ఎనిమిది జట్లు తలపడగా, తుది పోరులో పెట్రో కెమికల్ బ్రాంచ్ జట్టు ప్లాస్టిక్ అండ్ పాలిమర్స్ జట్టుపై విజయం సాధించింది. విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ చేతుల మీదుగా ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే గుర్తింపు ఉంటుందన్నారు. కళాశాల ఇన్‌ఛార్జి పీడీ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

మూర్తి సేవలు మరువలేనివి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర ఛైర్మన్‌గా కేఎస్ఎన్.మూర్తి అందించిన సేవలు మరువలేనివని అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీవీ.మురళీ అన్నారు. శనివారం జీవీఎంసీ 36వ వార్డులోని సంఘం కార్యాలయంలో మూర్తి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు నివాళి అర్పించారు. ప్రైవేటు విద్యా సంస్థల అభివృద్ధికి, యాజమాన్యాల హక్కుల సాధనకు మూర్తి ఎంతో కృషి చేశారని సభ్యులు గుర్తు చేసుకున్నారు.

భారతదేశం శాస్త్రాలకు పుట్టినిల్లు

ఎంవీపీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: భారతదేశం శాస్త్రాలకు పుట్టినిల్లు అని ప్రవచన కర్త సామవేదం షణ్ముఖశర్మ అన్నారు. విశాఖ రుషిపీఠం, సత్సంగం ఆధ్వర్యంలో ఎంవీపీకాలనీ సెక్టార్-6లోని ఏబీసీ పార్కులో శ్రీమద్భాగవతం ప్రవచన యజ్ఞం శనివారం కొనసాగింది. షణ్ముఖశర్మ మాట్లాడుతూ సృష్టిలో పంచభూతాలు ఉన్నాయన్నారు. మన చుట్టూ ఉన్న ప్రకృతికి కారకుడైనవాడు ఈశ్వరుడు అని తెలియజేశారు. బుద్ధిని ఏకాగ్ర పరచేది తపస్సు అని, సృష్టికర్త మానవాళికిచ్చిన మొదటి సందేశం తపస్సే అని వివరించారు.

ప్రవచిస్తున్న సామవేదం షణ్ముఖశర్మ

అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి నగరంలోని ఎంవీపీ కాలనీకి చెందిన జయంతి వెంకట రాజ్యలక్ష్మి శనివారం రూ.లక్ష విరాళంగా అందజేశారు. విరాళాన్ని చెక్కు రూపంలో అన్నప్రసాద విభాగం పర్యవేక్షకుడు పాలూరి నరసింగరావుకు అందజేశారు. అధికారులు దాత కుటుంబానికి స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. అధికారులు స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

పర్యవేక్షకుడు నరసింగరావుకు విరాళం చెక్కు అందిస్తున్న దాత వెంకట రాజ్యలక్ష్మి

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ప్రథమ స్థానమే ధ్యేయం

విభాగాల అధికారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అదనపు కమిషనర్ పల్లి నల్లనయ్య

ఎంవీపీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నగరాన్ని ప్రథమ స్థానంలో నిలపడమే ధ్యేయంగా పనిచేయాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ పల్లి నల్లనయ్య కోరారు. శనివారం లాసన్స్‌బేకాలనీలో బీచ్ పార్కులో 'స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ తడి, పొడి చెత్తను వేరు చేసి సిబ్బందికి ఇవ్వాలన్నారు. రహదారులు, కాలువలు, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేయవద్దన్నారు. జీవీఎంసీ ప్రధానవైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి.నరేష్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటిసారిగా 'నో బిన్- నోఫ్యూయల్' అనే కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. అన్ని పెట్రోల్ బంకుల్లో డస్టుబిన్ లేని వాహనాలకు ఇంధనం ఇవ్వవద్దని సూచించామన్నారు. ఈ సందర్భంగా అన్ని విభాగాల సిబ్బందితో స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బి.రాము, తూర్పు జోన్ కమిషనర్ కె.శివప్రసాద్, బీచ్ పార్కు అధ్యక్షుడు దశరథ రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

లాసన్స్‌బేకాలనీ (పెదవాల్తేరు), న్యూస్‌టుడే: ఎంవీపీ కాలనీ రైతుబజారులో శనివారం ఉదయం జరిగిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో అదనపు కమిషనర్ నల్లనయ్య పాల్గొన్నారు. జోన్ కమిషనర్ శివప్రసాద్, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ మొల్లి శోభ, వినియోగదారుల కమిటీ సభ్యులు భాస్కరరావు, సమత కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు, జీవీఎంసీ సిబ్బంది రైతుబజారును శుభ్రం చేశారు.

అవగాహన కల్పిస్తున్న ప్రజారోగ్య విభాగ అధికారులు

ప్రతిజ్ఞ చేస్తున్న వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్, అధికారులు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: తొమ్మిదోవార్డు ప్రజారోగ్య విభాగం ఆధ్వర్యంలో కైలాసగిరి కూడలి నుంచి ర్యాలీ నిర్వహించారు. పరిసరాల శుభ్రత, దోమల నివారణ, ప్లాస్టిక్ అనర్థాలతో కూడిన కరపత్రాలను స్థానికులకు పంచిపెట్టారు. కూటమి నాయకులు, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో..

సిరిపురం(ఏయూ ప్రాంగణం), న్యూస్‌టుడే: వి.ఎం.ఆర్.డి.ఎ. ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ ఆధ్వర్యంలో ఉద్యోగులు ఉద్యోగి భవన్ పరిసరాల్లో వ్యర్థాలను తొలగించి శుభ్రపరిచారు. అనంతరం కార్యదర్శి మురళీకృష్ణ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేయించారు.

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, Madhurawada Branch, Visakhapatnam,** I issue the following notice to general public. My client intends to grant loan to **Mr. CHINTHAPALLI ADI NARAYANA** S/o Ch Narasinga Rao by keeping the below mentioned schedule property of **SMT. CHINTHAPALLI RAMAYAMMA** W/o Ch Narsinga Rao as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE IMMOVABLE PROPERTY

Visakhapatnam District, Anandpauram Sub-District, Bheemunipatnam Mandalam, Tatituru Gram panchayat and village accounts zeriothy dry land covered by S. No.238-7 an extent of Ac.0.28 cents converted for non-agriculture purpose (As per orders of the RDO, Visakhapatnam dated 18.07.2019) 1355.2 Sq. yards or 1133.11 Sq. meters of vacant land is bounded by: **EAST:** Dry land of Valamsetti Appala Konda; **SOUTH:** Dry land of Surenti Manga; **WEST:** Canal presently CC road; **NORTH:** Dry land of Gopisetti Suresh

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu Bazar Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam Dt.21.02.2026.
Mobile No.9885166648
Mail: sreenivaskoduri@gmail.com

బోరుబావిలోకి మురుగు నీరు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే

కాలువపై ఏర్పాటు చేసిన పలకలు

బీచ్‌రోడ్డు దరి ఈస్టుపాయింట్ కాలనీ సన్ ఎన్ సీ అపార్టుమెంట్ వద్ద మురుగు నీరు బోరుబావిలోకి వెళ్తోందని స్థానికులు అజయ్‌కుమార్ చెబుతున్నారు. సంవత్సర కాలంగా ఈ పరిస్థితి నెలకొందన్నారు. అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. బోరులో నుంచి వచ్చే నీరు దుర్వాసన వస్తోందని వాపోయారు. కాలువపై స్లాబ్‌లు వేయడంతో మురుగు నిలిచిపోతోందని తెలిపారు. దీనిపై 20వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌ను వివరణ కోరగా రెండు రోజుల్లో సిబ్బందిని పంపించి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు.

నిలిచిపోయిన మురుగు

Estd. 1978 SUN FLOWER SCHOOL FLYING HIGH IN FLYING COLOURS !
సన్‌ఫ్లవర్ సిల్వర్ జూబ్లీ స్కూల్
An English Medium School (Recognised by the Govt. of A.P)
Mithilapuri VUDA Colony, Madhurawada, Visakhapatnam-41.
48 YEARS OF
ACADEMIC CO-ORDINATORS
QUALIFIED WITH P.G TO LEAD A TEAM FOR STD I TO X
TEACHING FACULTY QUALIFIED TEACHERS FOR ALL SUBJECTS FOR L.K.G. to Std X, with good Communication Skills in English
Interview dts: 21st 22nd 23rd Feb 2026
Interested Candidates can send resumes to kumarisunflowerspl@yahoo.com Ph: 9849912049 | 2713326
Admissions are in progress Nursery to 9th Std.

కార్యక్రమంలో తెలుగుశాఖ ఆచార్యులు, విద్యార్థులు

మాతృభాషతోనే జ్ఞాన వికాసం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వకళాపరిషత్, సమైక్య భారతి సంయుక్తంగా శనివారం తెలుగుశాఖ సమావేశమందిరంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య జర్రా అప్పారావు మాట్లాడుతూ తెలుగు భాషను అంతర్జాతీయ మాతృభాషగా గుర్తించడమే ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలన్నారు. తెలుగు భాష అభివృద్ధికి ప్రజలు ప్రభుత్వంతో కలిసి పనిచేయాలన్నారు. హిందీ శాఖాధిపతి ఆచార్య నల్ల సత్యనారాయణ మాట్లాడుతూ అమెరికా, జపాన్ దేశాలు మాతృభాషలోనే బోధన చేస్తున్నాయన్నారు. మాతృభాషతోనే జ్ఞాన వికాసం లభిస్తుందని, రోజువారీ వినియోగంలో తెలుగును భాగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆచార్య సాల్మన్ బెన్నీ, ఆచార్య వి.ధనరాజ్, ఆచార్య యోహన్ బాబు, ఆచార్య వెలమల సిమ్మన్న, తదితరులు పాల్గొన్నారు.

'ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలను నియంత్రించాలి'

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలను నియంత్రించాలని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేశాయి. శనివారం ఆర్డీవో సమక్షంలో విద్యార్థి సంఘాల నాయకులతో జరిగిన చర్చల్లో యూనివర్సిటీ యాజమాన్యం ఆర్ఎస్ఎస్‌కు అనుకూలంగా వ్యవహరించిందని ఎస్.ఎఫ్.ఐ. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.అజయ్, డి.వెంకటరమణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాజు, వర్సిటీ కార్యదర్శి జె.అబిషేక్, పీడీఎస్‌వో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు విశ్వనాథ్, లక్ష్మి ఒక సంయుక్త ప్రకటనలో ఆరోపించారు.

ఏయూ సమాచారం

వివాదాల పరిష్కారానికి శాంతి కమిటీ ఏర్పాటు

సమావేశంలో మాట్లాడుతున్న వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో గత కొన్ని రోజులుగా విద్యార్థి సంఘాల మధ్య నెలకొన్న వివాదాల పరిష్కారానికి శాంతి (పీస్) కమిటీ ఏర్పాటు చేశారు. వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ సమక్షంలో రెక్టార్ ఆచార్య పి.కింగ్, ఆర్డీవో సుధాసాగర్, తూర్పు ఏసీపీ లక్ష్మణమూర్తి శనివారం విద్యార్థి సంఘాలతో సమావేశమయ్యారు. కమిటీ సభ్యులు రెండు విద్యార్థి సంఘాల అభ్యంతరాలు విన్నారు. వివాదానికి సంబంధించిన ఆధారాలు సోమవారం మధ్యాహ్నానికి రిజిస్ట్రార్‌కు అందించాలని వీసీ సూచించారు. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ తరపున 11, ఏబీవీపీ తరపున 11 మంది విద్యార్థులు సమావేశంలో పాల్గొని తమ వాదనలు వినిపించారు. అనంతరం వీసీ మీడియాతో మాట్లాడుతూ మార్చి 2న శాంతి కమిటీ మరోమారు సమావేశమై తుది నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఆ నిర్ణయానికి విద్యార్థి సంఘాలు కట్టుబడి ఉండాలన్నారు. అంతవరకు ఏయూ ప్రాంగణంలో ఎలాంటి నిరసనలు చేపట్టరాదన్నారు. సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, ప్రిన్సిపాళ్లు ఆచార్య ఎం.వి.ఆర్.రాజు, ఆచార్య జాలాది రవి, ఆచార్య కె.సీతామాణిక్యం, ఆచార్య డి.నగరాజకుమారి, ఆచార్య ఆర్.పద్మశ్రీ, ఆచార్య జి.గిరిజా శంకర్, ఆచార్య ఎం.శశి, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో లక్ష కుంకుమార్చన



విశేష అలంకరణలో విజయదుర్గమ్మ

హనుమంతువాక (విశాలాక్షినగర్), న్యూస్‌టుడే: హనుమంతువాకలో విజయదుర్గమ్మ ఆలయ 24వ వార్షికోత్సవం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సామూహిక లక్షకుంకుమార్చనలో పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఆలయ ప్రధానార్చకులు మావుడూరు సంపత్‌కుమార్ శర్మ పర్యవేక్షణలో కుంకుమార్చన నిర్వహించారు. మాజీ మేయర్ గొలగాని హరివెంకటకుమారి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం 3వేల మందికి అన్నవితరణ చేశారు. సాయంత్రం పురవీధులలో పల్లకిసేవ జరిపారు.

కుంకుమపూజల్లో పాల్గొన్న మహిళలు

నిర్యాణం

జననం: 21-07-1947
మరణం: 20-02-2026
కీ॥శే॥ పేకేటి జగన్నాధరావు గారు
Retd. AGM, విశాఖ స్టీల్‌ప్లాంట్
విద్యానగర్, పెదవాల్తేర్, విశాఖపట్నం
కీ॥శే॥ పేకేటి జగన్నాధరావు గారు తేది. 20-02-2026న స్వర్గస్థులైనారని తెలియజేయుటకు దుఃఖిస్తూ... శోకతప్త హృదయాలతో..
అంతిమయాత్ర: తేది. 22-02-2026 ఆదివారం ఉ॥ 9 గం॥లకు మా స్వగృహం సూర్యకృష్ణ రెసిడెన్సీ (విద్యానగర్, పెదవాల్తేర్, వైజాగ్) నుండి బయలుదేరును.
భార్య: పేకేటి విజయలక్ష్మి
కుమార్తెలు - అల్లుళ్ళు : ప్రశాంతి లింగమల్లు - శ్యామ్ ప్రసాద్ లింగమల్లు
శ్రీకాంతి పేకేటి - నీలలోహిత్ జిల్లుడుమూడి
మనుమరాలు : అనన్య లింగమల్లు
పేకేటి మరియు జిల్లుడుమూడి వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు
పెద్దకర్మ: తేది. 02-03-2026 సోమవారం నాడు కాశీ క్షేత్రంలో జరుపబడును.

(c) eenadu

విశాఖ ఉత్తరం

• విశాఖ ఉత్తరం • విశాఖ దక్షిణం

అక్రమ వసూళ్లకు పాల్పడితే చర్యలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: బీపీఎస్ (భవన క్రమబద్ధీకరణ పథకం) దరఖాస్తుదారుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పట్టణ ప్రధాన ప్రణాళికాధికారి ఎ.ప్రభాకరరావు హెచ్చరించారు. శనివారం ‘ఈనాడు’లో ‘దర’ఖాస్తు వద్దే తిర‘కాసు’ ఎందుకు!! శీర్షికతో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. ఎల్టీపీ(లైసెన్స్డ్ టెక్నికల్ పర్సన్)లు అక్రమ వసూళ్లకు పాల్పడితే, లైసెన్సులు రద్దు చేస్తామన్నారు. ఎల్టీపీలతో 24న సూర్యాబాగ్‌లోని కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి, వివిధ అంశాలపై ఆదేశాలు జారీ చేస్తామన్నారు. దరఖాస్తుదారులంతా ఆన్‌లైన్‌లోనే నిధులు జమ చేయాలని, ఎవరికీ నగదు రూపంలో ఇవ్వరాదని పట్టణ ఉప ప్రణాళికాధికారి కె.వెంకటేశ్వరరావు సూచించారు.

కనకమహాలక్ష్మికి తులసీదళార్చన

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం బురుజుపేటలో కొలువైన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి శనివారం సహస్ర తులసీదళార్చన వేడుకగా జరిగింది. ఆలయ అర్చకులు, వేదపండితుల సమక్షంలో జరిగిన పూజల్లో పలువురు భక్తులు పాల్గొన్నారు. అమ్మవారికి పుష్పాలు నివేదించి ఆయా పూజలు కొనసాగించారు. మధ్యాహ్నం ఆలయంలో అన్నదానం చేశారు.

అమ్మవారి పూజల్లో పాల్గొన్న భక్తులు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796
విశాఖ దక్షిణం: 8008574977

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: టీపీటీకాలనీలో పలు స్తంభాలకు ఉన్న వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రుళ్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. – సత్యనారాయణ, ✓: సిబ్బందిని పంపించి మరమ్మతులు జరిపిస్తాం. – వీధి దీపాల నిర్వహణ కార్యదర్శి

జ్ఞానాపురం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 41వ వార్డులో కుక్కల బెడద అధికంగా ఉంది. చీకటి పడితే రాకపోకలు సాగించలేని పరిస్థితి నెలకొంది. – రాజు,జ్ఞానాపురం, ✓: వెంటనే అధికారులతో మాట్లాడి, కుక్కల్ని పట్టించేలా చర్యలు తీసుకుంటాం. – డాక్టర్ కృష్ణంరాజు, ఏఎంహెచ్‌వో

అల్లిపురం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 34వ వార్డులోని కాలువలు, కల్వర్టులపై సిమెంట్ పలకలు లేక రాకపోకలు సాగించే స్థానికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. – నాగేశ్వరరావు, కొబ్బరితోట ✓: ఇంజినీరింగ్ అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన చేయించి, సమస్య పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేస్తాం. – ఎం.మల్లయ్యనాయుడు, జేడీ.

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 29వ వార్డు వెంకటేశ్వరపురంగేట్ ప్రేమ ఆసుపత్రి రోడ్డులో వీధి దీపాలు వెలగడం లేదు. – రుక్మిణి, స్థానిక మహిళ ✓: పరిశీలించి, మరమ్మతులు చేయిస్తాం. –భాస్కరరావు, ఏఈ

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 51వ వార్డు మాధవధార వుడాకాలనీలోని కాలువలు వ్యర్థాలు పేరుకుపోవడంతో తీవ్ర దుర్వాసనతో పాటు దోమలు విజృంభిస్తున్నాయి. – ఎస్.కె.రాము, ✓: సిబ్బందిని పంపించి కాలువలను శుభ్రం చేయిస్తాం. – వెంకటరమణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

రహదారులు ఇలా.. రాకపోకలెలా..!

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే

నగరంలోని పలువురు భవన యజమానులు గుట్టుచప్పుడు కాకుండా భవన నిర్మాణ వ్యర్థాలను గుట్టు రహదారుల పక్కన పడేయడంతో స్థానికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. తాటిచెట్లపాలెం పరిసర ప్రాంతాల్లో ఈ తరహా ఘటనలు తరచూ చోటు చేసుకుంటున్నాయని పరిసర కాలనీవాసులు వాపోతున్నారు. భవన నిర్మాణ యజమానులు, గుత్తేదారులు పాత భవనాల వ్యర్థాలు, మట్టి తీసుకువచ్చి ఇక్కడ రహదారి ఇరువైపుల కుప్పలు కుప్పలుగా పోయడంతో రాకపోకలకు కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెడ్డి తాటిచెట్లపాలెం ప్రాంతంలో ఓ వ్యక్తి పాత భవనాన్ని తొలగించి వాటికి సంబంధించిన వ్యర్థాలను అక్కడున్న డ్రైనేజీపై వేయడంతో అందులోని మురుగు నీరు రహదారిపై ప్రవహిస్తోంది. దీంతో రోడ్డంతా బురదగా తయారవ్వడంతో తీవ్ర దుర్వాసనతో వాహన చోదకులు, చుట్టుపక్కల ప్రజలు ఇళ్లల్లో ఉండలేకపోతున్నారు. మురుగు నీటిలోనే రాకపోకలు సాగించాల్సి వస్తోంది.

రెడ్డితాటిచెట్లపాలెంలో రహదారిపై నిలిచిన మురుగు, భవన నిర్మాణ వ్యర్థాలు

✦ తాటిచెట్లపాలెం 80 అడుగుల రోడ్డులో కూడా వ్యర్థాలను రాత్రివేళల్లో గుట్టుచప్పుడు కాకుండా డంపింగ్ చేస్తుండటంతో రాత్రి సమయంలో వాటిని ఢీకొని పలువురు చోదకులు గాయాలపాలవుతున్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

అప్పన్న స్వామిని దర్శించుకున్న అశోక్ గజపతిరాజు

సింహాచలం, న్యూస్‌టుడే: గోవా గవర్నర్, సింహాచలం దేవస్థానం అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు సతీ సమేతంగా శనివారం సింహాద్రినాథుడిని దర్శించుకున్నారు. ఆయనకు ఈవో జె.వెంకటరావు, ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడామండపం ప్రదక్షిణం చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. బేడామండపంలో పండితులు వేదమంత్రాలతో అశోక్ దంపతులను ఆశీర్వదించారు.

సృజనాత్మక విద్యతో ఉన్నత శిఖరాలకు చేరవచ్చు

మాధవధార, న్యూస్‌టుడే: తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చూపిన మార్గంలో పిల్లలు నడుచుకుంటూ సృజనాత్మకతతో కూడిన విద్యను నేర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ పేర్కొన్నారు. జీవీఎంసీ 50వ వార్డు మాధవధారలోని మురళీ మాధవ విద్యాలయం వార్షికోత్సవాన్ని శనివారం నిర్వహించారు. సీపీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యతో పాటుగా సమాజంలో జరిగే మంచి విషయాలను విద్యార్థులకు తెలియజేయాలన్నారు. చెడు అలవాట్లు, చరవాణికి దూరంగా ఉండాలని పిల్లలకు సూచించారు. పోక్సో చట్టంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలపై ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్, అప్సా అధ్యక్షుడు కె.రామకృష్ణ, కార్యదర్శి డి.వి.శ్రీనివాసరావు, పాఠశాల ప్రతినిధులు ఎస్.మురళీధర్, సత్యవతి, నాయకుడు ఎస్.వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీ శంఖబ్రత బాగ్చీ

తెలుగుభాష ఔన్నత్యాన్ని చాటిన కవి సమ్మేళనం

సీతంపేట, న్యూస్‌టుడే: విశాఖ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో పౌర గ్రంథాలయంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. సభకు ఆచార్య కోలవెన్ను మలయవాసిని అధ్యక్షత వహించగా సహ కార్యదర్శి డాక్టర్ డి.వి.సూర్యారావు మాట్లాడారు. తెలుగు భాషను బతికించుకోవడానికి కవులందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మాతృభాష ఇతివృత్తంగా జరిపిన సమ్మేళనం ఆకట్టుకుంది. పలువురి వెంకటరామకుమార్, సరగడ సూరిఅప్పారావురెడ్డి, ఘండికోట విశ్వనాథం, ద్విభాష్యం రాజేశ్వరరావు, శారద, కల్లూరి శ్యామల, దేశరాజు వెంకటరావు, కందాళ కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమ్మేళనంలో పాల్గొన్న కవులు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : మాతృభాషను ప్రతి ఒక్కరూ ప్రేమించాలని మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్.శర్మ అన్నారు. శనివారం డాబాగార్డెన్స్ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నేటితరం బాలలు తెలుగు భాషపై పట్టు సాధించేలా ఇంట్లో తల్లిదండ్రులు, పాఠశాలల్లో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థులకు తెలుగులో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. విజ్ఞాన కేంద్రం ప్రతినిధులు జి.ఎస్.రాజేశ్వరరావు, బుజ్జి, సత్యనారాయణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్.శర్మ

ప్లాస్టిక్ వినియోగిస్తే కఠిన చర్యలు

మాధవధార, న్యూస్‌టుడే: దుకాణదారులు, చిరు వ్యాపారులు ప్లాస్టిక్ సంచులు విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని 50వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్ హెచ్చరించారు. వార్డులోని పలు దుకాణాల్లో శనివారం తనిఖీలు నిర్వహించారు. ప్లాస్టిక్ కవర్లు, ప్లేట్లు, గ్లాసులు విక్రయించిన వారికి జరిమానా విధించారు. అనంతరం ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలపై వారికి అవగాహన కల్పించారు.

వృద్ధుడి అదృశ్యంపై కేసు నమోదు

గురుద్వారా, న్యూస్‌టుడే: ఇంటి నుంచి వెళ్లిన వృద్ధుడు అదృశ్యమైన ఘటనకు సంబంధించి నాల్గో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అక్కయ్యపాలెం ప్రాంతానికి చెందిన అనుపోజు కిషోర్‌కుమార్(56) గతేడాది డిసెంబర్‌లో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అప్పటి నుంచి ఆయన బంధువుల ఇళ్లల్లో వెతికినా ఎలాంటి ఆచూకీ లభించకపోవడంతో చివరకు పోలీసులను ఆశ్రయించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

పచ్చదనంపై వేటు

జీవీఎంసీ 39వ వార్డు లక్ష్మీటాకీస్ సమీప పార్కులో పచ్చదనానికి కొందరు వ్యక్తులు తూట్లు పొడుస్తున్నారు. రెండురోజుల కిందట కొంత మంది వ్యక్తులు పార్కులోకి చొరబడి ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మల్ని తొలగిస్తుండగా స్థానికులు వారించారు. ఇప్పటికే పోర్టు కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతుంటే, అందుబాటులో ఉన్న కొద్దిపాటి పచ్చదనాన్ని తొలగించడం సరైంది కాదని వారు వాపోయారు. పార్కును సక్రమ నిర్వహణ లేకపోవడంతోనే కొందరు వ్యక్తులు తమ సొంత ప్రయోజనాలకు వీలుగా చెట్ల కొమ్మల్ని తొలగించారని నివాసితులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. – న్యూస్‌టుడే, కార్పొరేషన్

ప్రహరీ.. కూలితే ప్రమాదమే..!

జీవీఎంసీ 29వ వార్డు సెయింట్ ఆంథోని పాఠశాల చుట్టూ ఏళ్ల కిందట నిర్మించిన ప్రహరీ శిథిలమై ప్రమాదకరంగా మారింది. దీంతో పాఠశాల యాజమాన్య ప్రతినిధులు ‘ప్రహరీ కూలేందుకు సిద్ధంగా ఉంది’ అని హెచ్చరిక బోర్డు పెట్టి వదిలేశారు. రోజూ ప్రహరీ పక్క నుంచే పాఠశాల విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. అలాగే ప్రహరీకి ఆనుకుని ఉన్న మురుగు కాలువపై పలకలు లేవు. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పాఠశాల యాజమాన్యం గాని, జీవీఎంసీ అధికారులు గాని స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని నివాసితులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, జగదాంబకూడలి

శుభ్రతకు నోచుకోని గెడ్డ

జీవీఎంసీ 51వ వార్డు వుడా కాలనీలోని శాంతి ల్యాండ్ మార్క్ అపార్ట్‌మెంట్ ఆనుకొని ఉన్న ప్రధాన గెడ్డ వ్యర్థాలతో నిండిపోయింది. దీంతో ఎక్కడికక్కడ మురుగు నిలిచిపోయి, తీవ్ర దుర్వాసన వెదజల్లుతూ దోమలు వృద్ధి చెంది ఇళ్లల్లోకి చేరి రాత్రుళ్లు కంటి మీద కునుకులేకుండా చేయడంతో పాటు తరచూ జ్వరాల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చుట్టుపక్కల చిరు వ్యాపారులు, కొంతమంది పారిశుద్ధ్య కార్మికులు వివిధ రకాల వ్యర్థాలను తీసుకొచ్చి గెడ్డలో పారబోస్తున్నారని చెబుతున్నారు. సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించినా చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి శుభ్రతకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మాధవధార

కాలువల్లో వ్యర్థాలు.. రహదారిపై మురుగు..

కాలువలు పూడిక, వ్యర్థాలతో నిండిపోవడంతో అందులోని మురుగు రోడ్లపై ప్రవహిస్తోంది. జీవీఎంసీ 27వ వార్డు ద్వారకానగర్ రెండో లేన్ సంగంశరత్ సినిమా హాలు పక్క రోడ్డులో డ్రైనేజీ లీకై మురుగంతా రహదారిపై పారడంతో వాహన చోదకులు, స్థానికులు నానా అవస్థలు పడుతున్నారు. వాహనాలు ప్రయాణించే సమయంలో మురుగు ప్రయాణికులపై తుళ్లుతోందని వాపోతున్నారు. వారం రోజుల నుంచి ఈ సమస్య తీవ్రమవుతోందని కాలనీవాసులు చెబుతున్నారు. సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని వాపోతున్నారు. – న్యూస్‌టుడే, అక్కయ్యపాలెం

సేవలు మరువలేనివి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర ఛైర్మన్‌గా కేఎస్ఎన్.మూర్తి అందించిన సేవలు మరువలేనివని అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీవీ.మురళీ అన్నారు. శనివారం జీవీఎంసీ 36వ వార్డులోని సంఘం కార్యాలయంలో మూర్తి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు నివాళి అర్పించారు. ప్రైవేటు విద్యా సంస్థల అభివృద్ధికి, యాజమాన్యాల హక్కుల సాధనకు మూర్తి ఎంతో కృషి చేశారని సభ్యులు గుర్తు చేసుకున్నారు. సంఘం ప్రతినిధులు కొణతాల శ్రీనివాసరావు, ప్రమీల, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న సంఘం సభ్యులు

రోగులకు సురక్షితమైన తాగునీరు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. విశాఖ పోర్టు అథారిటీ (వీపీఏ) సీఎస్ఆర్ కార్యక్రమాల్లో భాగంగా పాతనగరం ఘోషాసుపత్రిలో (వీజీహెచ్)లో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులకు సురక్షితమైన తాగునీరు అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ప్లాంట్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసుపత్రిలో మరిన్ని వసతులు కల్పిస్తామని, పాత భవనాల స్థానే కొత్త భవనాలు నిర్మిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ ఉషాప్రసాద్, తెదేపా నాయకుడు జి.నర్సింహాచారి, ఇతర కూటమి నాయకులు, ఆసుపత్రి వైద్యాధికారులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ, డాక్టర్ ఉషాప్రసాద్, తదితరులు

అల్పాహార దుకాణంలో మంటలు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: అక్కయ్యపాలెం 80 అడుగుల రోడ్డు పక్కన కొంతకాలంగా శీల లక్ష్మణరావు, లక్ష్మి దంపతులు అల్పాహారం దుకాణం నడుపుతున్నారు. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో దుకాణం నుంచి మంటలు చెలరేగాయి. దుకాణం మొత్తం పూర్తిగా ఖాళీ బూడిదైంది. విషయం తెలుసుకున్న వార్డు తెదేపా ఇన్‌ఛార్జి, రాష్ట్ర బి.సి.సెల్ ఉపాధ్యక్షుడు కొయిలాడ వెంకటేశ్ సంఘటన స్థలానికి వెళ్లి బాధితులను పరామర్శించారు. తక్షణ సాయంగా రూ.5 వేలు అందజేశారు. గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించి ఉంటారని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వార్డు తెదేపా అధ్యక్షుడు గారపాటి సతీష్, ప్రధాన కార్యదర్శి పందిరిపల్లి శ్రీనివాసరావు, కూటమి నాయకులు బాధితులను పరామర్శించారు.

దుకాణదారులతో మాట్లాడుతున్న తెదేపా నాయకులు

పగలే వెలుగులు

మాధవధార, న్యూస్‌టుడే: కొన్నిప్రాంతాల్లో వీధి దీపాలు వెలగక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. మరికొన్ని ప్రాంతాల్లో నిరంతరం వెలుగుతూ విద్యుత్తు వృథా అవుతోంది. మాధవధార వుడాకాలనీలో గత మూడు రోజులుగా వీధి దీపాలు రాత్రి, పగలు తేడా లేకుండా వెలుగుతూనే ఉన్నాయి. వీటి నిర్వహణ సక్రమంగా చేపట్టడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పాడైన వాటికి మరమ్మతులు చేయడం లేదని, పగలు వాటిని సక్రమంగా ఆర్పడం లేదని చెబుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి దీపాలు నిర్వహణను సక్రమంగా చేపట్టాలని కోరుతున్నారు.

ఈ ఎదురుచూపు ప్రమాదకరం..!

వంతెన రక్షణ గోడపై ప్రమాదకరంగా కూర్చున్న కూలీలు

వంతెన రక్షణ గోడపై కూలీలంతా కూర్చుని ఉన్న ఈ దృశ్యాన్ని కంచరపాలెం మెట్టు వద్ద ‘న్యూస్‌టుడే’ క్లిక్‌మనిపించింది. సమీప ప్రాంతాల్లో నివసించే కూలీలంతా క్యారియర్‌లతో మెట్టు వంతెన వద్దకు ఉదయాన్నే చేరుకుంటారు. గంటల తరబడి అక్కడే ఎదురుచూస్తుంటారు. ఎవరైనా పిలిస్తే పనికి వెళ్తారు. లేకుంటే తిరిగి ఇంటికి వెళ్లిపోతారు. పని దొరికే వరకు వంతెన రక్షణ గోడపై ప్రమాదకరంగా కూర్చుని సెల్ చూసుకుంటూ ఉంటుంటారు. ఏ మాత్రం అదుపుతప్పి వెనక్కి పడినా ప్రాణాపాయం తప్పదు. అలా ప్రమాదకరంగా కూర్చోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు సూచిస్తున్నారు. – న్యూస్‌టుడే, అక్కయ్యపాలెం

వివాదాల పరిష్కారానికి శాంతి కమిటీ ఏర్పాటు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో గత కొన్ని రోజులుగా విద్యార్థి సంఘాల మధ్య నెలకొన్న వివాదాల పరిష్కారానికి శాంతి(పీస్) కమిటీ ఏర్పాటు చేశారు. వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్ సమక్షంలో రెక్టార్ ఆచార్య పి.కింగ్, ఆర్డీవో సుధాసాగర్, తూర్పు ఏసీపీ లక్ష్మణమూర్తి శనివారం విద్యార్థి సంఘాలతో సమావేశమయ్యారు. కమిటీ సభ్యులు రెండు విద్యార్థి సంఘాల అభ్యంతరాలు విన్నారు. వివాదానికి సంబంధించిన ఆధారాలు సోమవారం మధ్యాహ్నానికి రిజిస్ట్రార్‌కు అందించాలని వీసీ సూచించారు. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ తరఫున 11, ఏబీవీపీ తరఫున 11 మంది విద్యార్థులు సమావేశంలో పాల్గొని తమ వాదనలు వినిపించారు. అనంతరం వీసీ మీడియాతో మాట్లాడుతూ మార్చి 2న శాంతి కమిటీ మరోమారు సమావేశమై తుది నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఆ నిర్ణయానికి విద్యార్థి సంఘాలు కట్టుబడి ఉండాలన్నారు. అంతవరకు ఏయూ ప్రాంగణంలో ఎలాంటి నిరసనలు చేపట్టరాదన్నారు. సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, ప్రిన్సిపాళ్లు ఆచార్య ఎం.వి.ఆర్.రాజు, ఆచార్య జాలాది రవి, ఆచార్య కె.సీతామాణిక్యం, ఆచార్య డి.నగరాజకుమారి, ఆచార్య ఆర్.పద్మశ్రీ, ఆచార్య జి.గిరిజా శంకర్, ఆచార్య ఎం.శశి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వీసీ జీపీ రాజశేఖర్

ప్రతిన బూని.. పరిశుభ్రం చేసి..

గురుద్వారా, న్యూస్‌టుడే: సీతమ్మధార రైతుబజార్‌లో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఎస్టేట్ అధికారి కృష్ణమూర్తి, సతీశ్, పారిశుద్ధ్య అధికారి సత్యనారాయణ, రైతులతో కలిసి బజారును శుభ్రంగా ఉంచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.

తాటిచెట్లపాలెం, అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 43వ వార్డు వెంకటేశ్వరకాలనీలో వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ అప్పారావు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య సిబ్బంది ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే సమాజం ఆరోగ్యకరంగా ఉంటుందన్నారు. కార్పొరేటర్ ఉషశ్రీ, వార్డు తెదేపా అధ్యక్షురాలు బొడ్డేటి శ్రీదేవి, బొడ్డేటి మోహన్, కన్నబాబు పాల్గొన్నారు.

వెంకటేశ్వరకాలనీలో అవగాహన కల్పిస్తున్న జీవీఎంసీ అధికారులు, నేతలు

కంచరపాలెం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాలిటెక్నిక్, ప్రభుత్వ కెమికల్ పాలిటెక్నిక్ కళాశాలల ఆవరణలో వ్యర్థాలు, పిచ్చి మొక్కలను విద్యార్థులు తొలగించారు. అనంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ, సెట్విన్ అధికారి సుధాకర్, స్టూడెంట్స్ అడ్వయిజర్ ఎస్.వి.రమణ పాల్గొన్నారు.

సీతంపేట, న్యూస్‌టుడే: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు, ఉద్యోగులు కార్యాలయాన్ని శుభ్రం చేశారు. అనంతరం కార్యాలయాన్ని శుభ్రంగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేశారు.

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలని విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆర్.మంజుల అన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని కళాశాల పరిసరాలను శుభ్రం చేశారు. ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటారు. అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. అధ్యాపకులు నిర్మలాకుమారి, తదితరులు పాల్గొన్నారు. కలెక్టరేట్ సమీప జడ్పీ ఆవరణలోనూ స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించారు.

సీతమ్మధార రైతుబజారులో ప్రతిజ్ఞ చేస్తున్న రైతులు, అధికారులు

ప్రభుత్వ కెమికల్ పాలిటెక్నిక్ కళాశాలలో..

డీఎంహెచ్‌వో కార్యాలయంలో..

మహిళా కళాశాలలో..

జడ్పీ ఆవరణలో ర్యాలీ

ముగిసిన వాలీబాల్ పోటీలు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : కంచరపాలెం ప్రభుత్వ కెమికల్ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలు శనివారం ముగిశాయి. మొత్తం ఎనిమిది జట్లు తలపడగా, తుది పోరులో పెట్రో కెమికల్ బ్రాంచ్ జట్టు ప్లాస్టిక్ అండ్ పాలిమర్స్ జట్టుపై విజయం సాధించింది. విజేతలకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ చేతుల మీదుగా ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే గుర్తింపు ఉంటుందన్నారు. కళాశాల ఇన్‌ఛార్జి పీడీ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న ప్రిన్సిపల్ రమణ తదితరులు

కాలువపై ఆక్రమణల తొలగింపు

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: తాటిచెట్లపాలెం - రైల్వేన్యూకాలనీ రోడ్డులోని కాలువల పైనున్న ఆక్రమణలను ఎట్టకేలకు జీవీఎంసీ అధికారులు తొలగించారు. ఈ ప్రాంతంలో దుకాణాల ముందున్న ఖాళీ స్థలాలను, డ్రైనేజీలను కొందరు ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారు. దీంతో నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. మురుగు తొలగింపులు సైతం కష్టంగా మారుతోంది. ప్రజల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో పాటు ఆక్రమణలు తొలగించి కొత్తగా డ్రైనేజీలు నిర్మిస్తున్నట్లు జీవీఎంసీ అధికారులు తెలిపారు.

ఆక్రమణలు తొలగిస్తున్న సిబ్బంది

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, MVP Colony Branch, Visakhapatnam,** I issue the following notice to general public. My client intends to grant loan to **Mr. GANTA SESHKANTH** S/o G Rajendra Prasad by keeping the below mentioned schedule property of **Mr. GANTA SREEKANTH** S/o G Rajendra Prasad as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE IMMOVABLE PROPERTY

Schedule 'A': All that total site measuring an extent of 888 Sq. yards or 742.483 Sq. meters, bearing Plot No.198-B, situated at Dondaparthi of Dwaraka Nagar, covered by old T S Nos.653 to 683 and present S. No.654 part, (As per Enquiry report of the Town Surveyor vide computer No.422930 & File No. GVMC -EST /269/2025-T S (ZONE-III) T P-GVMC dated 22.08.2025) issued by Pappala Sanyasi Naidu, EO (PSN)-EO (TO)- GVMC, Visakhapatnam) of Allipuram Ward, now in Seethammadhara Mandalam within the limits of Greater Visakhapatnam Municipal Corporation, Visakhapatnam and in the Jurisdiction of Dwaraka Nagar Sub-District, Visakhapatnam district is bounded by: **EAST:** Hotel Jyothi Swaroop; **SOUTH:** 40 feet wide road; **WEST:** 40 feet wide road; **NORTH:** Eskay Lodge

Schedule- 'B': Out of the aforesaid Schedule 'A' extent, an undivided and unspecified share measuring an extent of 30 Sq. yards or 25.083 Sq. meters of site together with residential unit bearing Flat No.1 with a plinth area of 1260 SFT (Inclusive of all common areas and balconies) and thereon with D. No.47-11-1/20, Municipal property tax assessment No.1086122088 in Fourth Floor in Eswar Arcade and the flat is bounded by: **EAST:** Flat No.2; **SOUTH:** Open space; **WEST:** Open space ; **NORTH:** Stair case, lobby and Flat No.4

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Seethammadhara,
Visakhapatnam-13.
Mobile No.9885166648
Mail: sreenivaskoduri@gmail.com

Visakhapatnam
Dt.21.02.2026

(c) eenadu

గాజువాక

•గాజువాక •విశాఖ పశ్చిమం

జాతీయ కబడ్డీ పోటీలకు ఎంపిక

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ఈనెల 24 నుంచి 27వరకు గుజరాత్ రాష్ట్రం వడోదరలో నిర్వహించే 72వ సీనియర్ జాతీయ కబడ్డీ పోటీలకు గంగవరం గ్రామానికి చెందిన **ఎన్.తేజ** ఎంపికయ్యారు. అదానీ ఫౌండేషన్ స్పోర్ట్సు విభాగంలో కోచ్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన్ను జాతీయ పోటీలకు ఎంపిక చేస్తూ జాతీయ స్పోర్ట్స్ విభాగం నిర్ణయం తీసుకుందని నిర్వాహకులు తెలిపారు. తేజ కబడ్డీలో మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించి గుర్తింపు తెచ్చుకున్నారు. అదానీ పోర్టు అధికారులు, జిల్లా సంఘం ప్రతినిధులు అభినందించారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: తుంగ్లాంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం జరుగుతుందని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి, పవన్ సాయి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరం జరుగుతుందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

గాజువాక: 98494 65088

పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 92వ వార్డు ఎస్సీ బీసీ కాలనీలోని కాలువల్లో పూడికలు తీయడం లేదు. – నాయుడు
✓: తొలగించేందుకు చర్యలు చేపడతాం. – గోపీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 92వ వార్డు ఆర్.ఆర్.వి.పురం రోడ్డులో వీధి దీపాలు వెలగడం లేదు. – సూకరాజు
✓: దీపాలకు మరమ్మతులు చేపడతాం. – గోవిందరావు, వీధి దీపాల నిర్వాహకులు

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ?: దళ్లివానిపాలెం నుంచి సమతానగర్, వెంపల్లినగర్ దారిలో పైపులైను మెటీరియల్ అడ్డుగా ఉంది. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. – సంజీవరావు, అమర్, 74వవార్డు
✓: సిబ్బందిని పంపించి మెటీరియల్‌ను తొలగిస్తాం. – వెంకటరావు, ఏఈపీ

స్పందనకు వందనం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: భానోజీతోట, బీసీరోడ్డు, సంజీవగిరికాలనీ, హైస్కూలు రోడ్డులో ఎల్ఈడీ దీపాలు పనిచేయడం లేదని ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తలకు జీవీఎంసీ వీధి దీపాల సిబ్బంది స్పందించారు. వెంటనే వాటికి మరమ్మతులు చేయించి వెలిగేలా చర్యలు తీసుకున్నారు.

బకాయిదారులపై కొరడా.. కుళాయిలకు బిరడా!

నీటి ఛార్జీల వసూలుపై కసరత్తు ❑ 13వేల మందికి నోటీసులు

గాజువాక(పెదగంట్యాడ), న్యూస్‌టుడే

నీటిఛార్జీల బకాయిలు పేరుకు పోవడంతో మహావిశాఖ నగర పాలక సంస్థ(జీవీఎంసీ) గాజువాక జోనల్ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. బకాయిదారుల ఇళ్లకు వెళ్లి కుళాయి కనెక్షన్లను తొలగిస్తుండటంతో నివాసితులు ఆందోళన చెందుతున్నారు. పలుమార్లు నోటీసులు ఇచ్చినా చలనం లేకపోవడంతో జీవీఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నామని నీటిసరఫరా విభాగ సిబ్బంది స్పష్టం చేస్తున్నారు.

■ **అరకొర వసూళ్లు..:** మరో నెలరోజుల్లో ఈ ఆర్థిక సంవత్సరం(2025-26) ముగియబోతోంది. 20 వార్డులతో విస్తరించి ఉన్న గాజువాక నియోజకవర్గంలో ఇంటిపన్ను వసూళ్లు ఆశాజనకంగానే ఉన్నా నీటి ఛార్జీల బకాయిలే భారీగా పేరుకుపోతున్నాయి. పలుమార్లు నోటీసులు ఇచ్చినా ఇళ్ల యజమానులు కేవలం ఆస్తి పన్నులు చెల్లించి నీటిఛార్జీలను పట్టించుకోవడం లేదు.

■ గాజువాకలో ఏడాదికి నీటి వ్యయం రూ.40కోట్ల వరకూ ఉండగా వసూళ్లు అరకొరగా ఉంటున్నాయి. దీంతో నీటి పథకాల నిర్వహణ భారంగా పరిణమించింది. ఈ దృష్ట్యా నూరుశాతం వసూళ్ల లక్ష్యంగా ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి చర్యలకు ఉపక్రమించాయి. జెడ్సీ శేషాద్రి, ఆర్వో రామనారాయణ, ఆర్ఐ సింహాచలం పర్యవేక్షిస్తున్నారు. దీంతో ఇప్పుడిప్పుడే బకాయిలు చెల్లించి కుళాయి కనెక్షన్లను పునరుద్ధరించుకోవడానికి పలువురు ముందుకు వస్తున్నారు.

పెదగంట్యాడలో కుళాయి కనెక్షన్ తొలగిస్తున్న రెవెన్యూ సిబ్బంది

ఇదీ సంగతి...

☛ గాజువాకలో మొత్తం కుళాయి కనెక్షన్లు: 45,458

☛ ఏడాదికి రావాల్సిన మొత్తం : రూ.18.92 కోట్లు

☛ ఇప్పటికి వసూళ్లు : రూ.4.36కోట్లు

☛ బకాయిలు: రూ.14.56కోట్లు

■ **టాప్ 100 జాబితాలతో..:** గాజువాక పట్టణంలో రూ.5వేల నుంచి రూ.50వేల వరకూ బకాయి పడ్డ 13,150 మంది అసెస్‌మెంటుదారులకు తాజాగా నోటీసులు ఇచ్చారు. 15 రోజుల్లోపు నీటి ఛార్జీలు చెల్లించాల్సి ఉన్నా అనేక మంది మిన్నకుండడంతో సిబ్బంది రంగంలోకి దిగి టాప్ 100 జాబితాల ఆధారంగా కుళాయి కనెక్షన్లు తప్పిస్తున్నారు. జీవీఎంసీకి ఛార్జీలు చెల్లించి సహకరించాలని అధికారులు వార్డుల్లో విస్తృత ప్రచారం సాగిస్తున్నారు. బకాయిలు చెల్లించిన వారికి తక్షణమే కనెక్షన్ పునరుద్ధరిస్తున్నట్లు జోనల్ అధికారులు తెలిపారు.

ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

మల్కాపురం, న్యూస్‌టుడే: అమృతంలాంటి అమ్మ భాషను మరువొద్దని మల్కాపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని లంక అరుణకుమారి అన్నారు. పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అరుణకుమారి మాట్లాడుతూ మాతృభాషలో నేర్చుకున్న విషయాలు సులభంగా అర్థమవుతాయన్నారు. విద్యార్థులు పలు కవుల చిత్రపటాలు ప్రదర్శించారు. ● తెలుగు భాషను మనమందరం గౌరవించాలని త్రినాథపురం జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరికృష్ణ తెలిపారు. విద్యార్థులు వివిధ వేషధారణలతో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు సింహాచారి, శైలజ, నీలాకుమారి, లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడి ధర్మసత్రం కూడలిలో మహాత్మా గాంధీ స్వచ్ఛంద సేవా సంఘం అధ్యక్షుడు చిత్తా రామారావు ఆధ్వర్యంలో శనివారం మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తెలుగు భాష గొప్పదనం గురించి వివరించారు. సంఘం ప్రతినిధులు పి.గురుప్రసాద్, ముత్యాల అప్పారావు, సి.హెచ్.రమణారెడ్డి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

గోపాలపట్నం, న్యూస్‌టుడే: స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పశ్చిమం ఎమ్మెల్యే పి.గణబాబు అధికారులను ఆదేశించారు. గోపాలపట్నంలోని ఎస్.ఆర్ ఆసుపత్రిలో స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వ్యాధులు సోకకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజల భాగస్వామ్యం తోడవ్వాలని సూచించారు. ★ గోపాలపట్నం రైతుబజార్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎస్టేట్ అధికారి ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు. ★ జీవీఎంసీ 89వ వార్డు గణపతినగర్‌లోని ప్రజలకు పశ్చిమ జోన్ జెడ్సీ హైమావతి, కార్పొరేటర్ దాడి వెంకటరమేశ్ శుభ్రతపై అవగాహన కల్పించారు.

మల్కాపురం, న్యూస్‌టుడే: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కోరాడ శ్రీనివాసరావు పేర్కొన్నారు. జీవీఎంసీ 58వ వార్డు శ్రీహరిపురంలో వార్డు శానిటేషన్, మల్కాపురం మలేరియా విభాగం అధికారి రవికుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చీపుర్లు పట్టుకొని వీధులను శుభ్రం చేశారు. కూటమి నాయకులు శీరం ఉమామహేశ్వరి, రామకృష్ణ, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

గోపాలపట్నం రైతుబజార్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న రైతులు

58వ వార్డు కోడిపందేలదిబ్బలో..

సామూహిక స్వచ్ఛత ప్రతిజ్ఞ

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర..స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా జీవీఎంసీ ఆధ్వర్యంలో గాజువాక 74,75,66,67,76వార్డుల్లో శనివారం అవగాహన ర్యాలీ, సామూహిక ప్రదర్శన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. సీతానగరం, అజీమాబాద్, దయాల్‌నగర్‌లో జరిగిన కార్యక్రమాల్లో ఏఎంఓహెచ్ డాక్టర్ శరత్‌కుమార్, మాజీ కార్పొరేటర్ ఎండీ రఫీ, కూటమి నాయకులు గోమాద వాసు, సమ్మి అప్పారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నగేశ్, అప్పలరాజు, తాతారావు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని సామూహిక ప్రతిజ్ఞ నిర్వహించారు.

అజీమాబాద్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, సిబ్బంది

శివార్లలో ఫాగింగ్ ఆపరేషన్

చినగంట్యాడ (పెదగంట్యాడ), న్యూస్‌టుడే: దోమల బెడద, మురుగు సమస్యపై ప్రజల నుంచి ఫిర్యాదులు వెల్లడంతో జీవీఎంసీ అర్బన్ మలేరియా విభాగం, పబ్లిక్ హెల్ విభాగాల సిబ్బంది కదిలారు. దీనిలో భాగంగా వడ్లపూడి, పెదగంట్యాడ, చినగంట్యాడ శివార్లలో స్పెషల్ డ్రైవ్ పేరుతో అదనపు సిబ్బందిని రంగంలోకి దింపి మినీ ఫాగింగ్ మిషన్లతో దోమల పొగను వదిలారు. యాంటీలార్వా ఆపరేషన్, స్ప్రేయింగ్, సర్వెలెన్స్ పనుల్లో సిబ్బంది నిమగ్నమయ్యారు.

'వైకాపా నాయకులు క్షమాపణ చెప్పాలి'

పాతకర్నవానిపాలెం(గాజువాక), న్యూస్‌టుడే: హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ వెంకటేశ్వరస్వామి చిత్రపటాలను మండలిలో చెప్పులు ధరించి ప్రదర్శించిన వైకాపా నాయకులు క్షమాపణ చెప్పాలని భాజపా గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు డిమాండ్ చేశారు. శనివారం పాత కర్నవానిపాలెం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక చట్టివానిపాలెం భాస్కర్ విద్యానికేతన్‌లో శనివారం ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. విద్యార్థులు 100 ప్రాజెక్టులను ప్రదర్శించి వాటి ప్రయోజనాలను తెలియజేశారు. ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.ప్రేమకుమార్ పాల్గొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. స్కూలు డైరెక్టర్లు పి.భాస్కరరావు, రమాదేవి అధ్యక్షత వహించారు. టీఎన్‌పీఎస్ సొసైటీ ఆధ్వర్యంలో పాతనాణేలు, స్టాంపుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎంఈఓ త్రినాథ్, జిప్సా అధ్యక్షుడు బి.శ్రీనివాస్, కార్యదర్శి షణ్ముఖరావు, మురళీ, మౌళీ, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శనను తిలకిస్తున్న డీఈఓ ప్రేమకుమార్ తదితరులు

గురుడాద్రిపై మహా సమారాధన

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: వాంబేకాలనీలో కొలువైన గురుదాద్రి వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం శ్రీవారికి విశేష పూజలు, మధ్యాహ్నం మహా అన్న సమారాధన నిర్వహించారు. పురోహితులు ప్రత్యేక పీఠంపై శ్రీవారిని అలంకరించి భక్తులకు దర్శనాలు కల్పించారు. ఆలయ ధర్మకర్త మంజుల, ఛైర్మన్ రమణ, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అలంకరణలో శ్రీవారు

దుకాణాల ముందు తవ్వకాలు

అనధికార కట్టడాల తొలగింపు

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక కణితిరోడ్డు విస్తరణలో భాగంగా డ్రైనేజీ నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న అనధికార కట్టడాలను జీవీఎంసీ పట్టణ ప్రణాళిక సిబ్బంది తొలగించారు. 16వ ఆర్థిక సంఘం నిధుల నుంచి సుమారు రూ.8కోట్లతో కొత్తగాజువాక నుంచి కణితిరోడ్డు కూడలి మీదుగా పెదగంట్యాడ వరకు 130అడుగుల రోడ్డును తీర్చిదిద్దుతున్న క్రమంలో కాలువలపై ఏళ్లతరబడి ఉన్న దుకాణాల షెడ్లు, పక్కా కట్టడాలను రెండు జేసీబీల సాయంతో నేలకూల్చారు. వ్యాపారులు గగ్గోలు పెట్టినా మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా చర్యలు చేపట్టామని, ఎవరికీ నష్టం కలగదంటూ నచ్చజెప్పి తొలగింపులు కొనసాగించారు.

సంతోషిమాత ఆలయ నిర్మాణానికి విరాళం

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 69వ వార్డు తుంగ్లాంలోని సంతోషిమాత ఆలయ పునః నిర్మాణానికి మిందికి ప్రాంతానికి చెందిన వైద్య చంద్రశేఖరరావు, లక్ష్మీ ప్రసన్న దంపతులు రూ.1,00,116 విరాళంగా ఇచ్చారు. శనివారం ఆలయ ప్రాంగణంలో వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి చేతుల మీదుగా ఆలయ కమిటీకి నగదు అందజేశారు. గోవిందరెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు దాతను సత్కరించారు.

కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డికి నగదు అందజేస్తున్న దాత చంద్రశేఖరరావు దంపతులు

23నుంచి అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న గ్రామ సంఘాల సభ్యులు, తదితరులు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: పెదగంట్యాడ నెల్లిముక్కు గ్రామ ఆరాధ్య దేవత పెంటమాంబ ఆలయ ప్రాంగణంలో ఈనెల 23నుంచి 26వరకు అమ్మవార్ల విగ్రహ, శిఖర ప్రతిష్ఠాపనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ, గ్రామ సంఘాల ప్రతినిధులు గొందేశి మహేశ్వరరెడ్డి, పులి రమణారెడ్డి, గొందేశి అప్పలరెడ్డి, గొందేశి సత్యారావు తెలిపారు. శనివారం ఆలయ ప్రాంగణంలో ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. వీరు మాట్లాడుతూ ఉపాలయాల్లో మహాశక్తి, భూలోకమ్మ, దుర్గాలమ్మ, కుంచమాంబ, శ్రీశక్తి, మరిడిమాంబ అమ్మవార్లను ఏకకాలంలో ప్రతిష్ఠించనున్నామన్నారు. కమిటీ ప్రతినిధులు యెల్లేటి శ్రీనివాస్, గంట్యాడ పైడిరాజు, పిట్ల కుందరావు, మొల్లిరమణ, పరదేశి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమష్టి కృషితోనే కర్మాగారం అభివృద్ధి

విజయానంద్‌ను సత్కరిస్తున్న ఇంటక్ నాయకులు

కూర్మన్నపాలెం (ఉక్కునగరం), న్యూస్‌టుడే: ఉద్యోగులు సమష్టిగా పనిచేస్తే ఉక్కు అభివృద్ధికి పాటుపడాలని ఆర్‌ఎస్ అండ్ ఆర్‌ఎస్ విభాగాధిపతి ఎస్‌వీ విజయానంద్ సూచించారు. శనివారం విభాగాధిపతిగా బాధ్యతలు సేకరించిన ఆయన్ను ఇంటక్ నాయకులు కలిసి సత్కరించారు. కార్మికుల ప్రధాన సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఇంటక్ నాయకులు ఎ.దుర్గాప్రసాద్, మధు, ఎంవీ రమణ, కె.దేవాది, జయరాజు, సత్యనారాయణ, రాజు, బాబూరావు, నరసింహారావు, గంగవరం గోపి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి అందజేత

ఎన్ఏడీ కూడలి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 89వ వార్డుకు చెందిన డి.ఆదినారాయణ ఇటీవల తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ మేరకు మృతుడి ఇంటికి వెళ్లి సీఎంఆర్ ఎఫ్ కింద మంజూరైన రూ.6 లక్షల విలువైన చెక్కును మృతుడి భార్య వెంకటలక్ష్మికి ఎమ్మెల్యే గణబాబు అందజేశారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ వెంకటరమేశ్, తెదేపా అధ్యక్షుడు బొడ్డేటి విజయ్‌కుమార్, దాడి సురేశ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బాధితుడి కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే గణబాబు

క్షయవ్యాధిపై అవగాహన

ఆర్బీ పేట పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

కరాస, న్యూస్‌టుడే: క్షయవ్యాధి నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా రామ్మూర్తిపంతులు(ఆర్బీ)పేట యూపీహెచ్‌సీ టీబీ యూనిట్ ఆధ్వర్యంలో స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి శనివారం కంచరపాలెంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి ఎం.కోటేశ్ మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, తరచూ జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, కఫంలో రక్తపు జీరలు, ఛాతీలో నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. క్షయరోగికి ప్రభుత్వమే ఆరు నెలలు ఉచితంగా మందులు ఇవ్వడంతో పాటు నెలకు రూ.వెయ్యి చొప్పున రోగి ఖాతాలో జమ చేస్తుందన్నారు. ఆరోగ్య సిబ్బంది ఇసాక్, శరత్, ఎస్.పైడిరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువత గంజాయికి బానిస కావొద్దు

మల్కాపురం, న్యూస్‌టుడే: గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) మల్కాపురం జోన్ అధ్యక్షుడు బి.శ్రీను యువతకు సూచించారు. జీవీఎంసీ 60వ వార్డు వెంకన్నపాలెం సీఐటీయూ కార్యాలయంలో శనివారం మల్కాపురం జోన్ కమిటీ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయని ఆరోపించారు. స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు ఉపాధి దొరకకపోవడంతో వారంతా వ్యసనాలకు దగ్గరవుతున్నారన్నారు. అనంతరం 'జన జాగృతి బైక్ యాత్ర..!' పేరుతో రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈనెల 22న శ్రీహరిపురం నుంచి బైక్ యాత్ర ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. డీవైఎఫ్ఐ సభ్యులు ఎస్.వాసు, సమీర్, నరేష్, ప్రశాంత్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న డీవైఎఫ్ఐ సభ్యులు

శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

గోపాలపట్నం, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పని చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమకుమార్ పేర్కొన్నారు. గోపాలపట్నం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండలంలోని ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. కాంప్లెక్స్ సమావేశాల తీరు, నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. బోధనలో మెలకువలు, పాఠ్యాంశాల పూర్తి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. 100 రోజుల ప్రణాళిక అమలు ప్రగతిని సమీక్షించారు. కార్యక్రమంలో ఎంఈవో దివాకర్, ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతుబజారుల అభివృద్ధికి కృషి

గోపాలపట్నం, న్యూస్‌టుడే: నగరంలోని రైతుబజారుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు జిల్లా వ్యవసాయ, మార్కెట్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. గోపాలపట్నంలోని జిల్లా కార్యాలయంలో శనివారం కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన రూ.322 కోట్ల లక్ష్యాన్ని అధిగమించడంతో వారంతా హర్షం వ్యక్తం చేశారు. ప్రైవేట్ రంగ ప్లాట్‌ఫామ్‌లతో పోటీపడుతూ ఆన్‌లైన్‌లో డోర్ డెలివరీ సేవలు అందుతున్నాయన్నారు. త్వరలో గోపాలపట్నం రైతుబజారును మోడ్రన్ బజారుగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. సాంకేతిక సమస్యల కారణంగా పెండింగ్‌లో ఉన్న కూర్మన్నపాలెం, దువ్వాడ రైతుబజార్ల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కమిటీ వైస్‌ఛైర్మన్ వెంకుమహంతి చంద్రశేఖర్, ఏఎంసీ సెక్రటరీ రవికుమార్, సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ సభ్యులు

ఎంబీఏ విద్యార్థుల పారిశ్రామిక సందర్శన

కూర్మన్నపాలెం(దువ్వాడ), న్యూస్‌టుడే: దువ్వాడ విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కళాశాల ఎంబీఏ విద్యార్థులు అచ్యుతాపురంలోని ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్ శనివారం సందర్శించారు. ఆధునిక పారిశ్రామిక విధానాలు, ఎంఎస్ఎంఈ కార్యకలాపాలు, ఉత్పత్తుల తయారీ ప్రక్రియ, వ్యాపారం అభివృద్ధికి రూపొందించే అంశాలపై అవగాహన పొందారు. ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్, ప్రొడక్షన్ ప్లానింగ్ వంటి నిర్వహణ సూత్రాలు పరిశ్రమల్లో ఎలా అమలవుతున్నాయో ప్రత్యక్షంగా పరిశీలించారు. కళాశాల ప్రిన్సిపల్ జె.సుధాకర్, రెక్టార్ వి.మధుసూదనరావు, ఎంబీఏ విభాగాధిపతి బి.చంద్ర, సంస్థ అధికారులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: మింది విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో మరమ్మతుల కారణంగా కాళికానగర్, పంప్‌హౌస్, పోర్టు రోడ్డు, ఆర్‌సీఎల్, టోల్‌గేటు ప్రాంతం, కోకోకోలా గోదాము పరిసర ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని జోన్-2 ఈఈ బీకే నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

అర్హులందరికీ ఇళ్ల మంజూరు

గోపాలపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అర్హులందరికీ ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేస్తోందని పశ్చిమం ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. సెంటు స్థలాల లబ్ధిదారులకు గోపాలపట్నంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శనివారం పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం సెంటు స్థలం మంజూరు చేసినప్పటికీ ఎటువంటి పురోగతి లేదని మొండి గోడలే దర్శనమిచ్చాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వాటికి పూర్వవైభవం తీసుకొచ్చిందన్నారు. త్వరలో టిడ్కో లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు నిర్వహించనున్నామని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బొమ్మిడి రమణ, దాడి వెంకటరమేశ్, ఏపీడీ చిరంజీవి, కూటమి నాయకులు బొడ్డేటి విజయ్‌కుమార్, దాడి సురేశ్, ప్రసాద్, ఆనంద్, అరుణ్‌కుమార్, సత్తిరాజు, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే గణబాబు

శ్రద్ధాంజలి

జననం: 30-12-1933 మరణం: 03-02-2026

కీ॥శే॥ గొల్ల మెర్సి అన్నమ్మ గారు

Retd. Dy. Educational Officer, Vizag

W/o (లేటు) డా॥ రావి ప్రసాదరావు గారు

మంచికి, మమతానురాగాలకు మారుపేరుగా నిలిచి, మమ్మల్ని కంటికి రెప్పలా కాపాడిన మీరు మాకుండి భౌతికంగా దూరమైనందుకు చింతిస్తూ... మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ ప్రభువుని ప్రార్థిస్తూ...

కుమారుడు : రావి సుమన్‌ప్రసాద్

కుమార్తె : రావి శాంతిశ్రీ

మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు

స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణ పనుల పరిశీలన

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: కణితి నిర్వాసిత కాలనీ కళింగవీధి సమీపంలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను వార్డు కార్పొరేటర్ బొండా జగన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అథ్లెటిక్స్ కమిటీ శనివారం పరిశీలించింది. అనంతరం గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును కలిసి అథ్లెటిక్స్ క్రీడాకారులకు ఉపయోగపడే పరికరాలు ఏర్పాటు చేయాల్సి ఉందని వివరించింది. కార్యక్రమంలో రాష్ట్ర అథ్లెటిక్స్ కమిటీ ప్రతినిధులు నారాయణరావు, అనంతలక్ష్మి, వైకుంఠరావు, మంగవరప్రసాద్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల నెరవేరుస్తాం: పల్లా

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటికలను సాకారం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. శనివారం 76వ వార్డు బర్మాకాలనీలో టిడ్కో గృహ సముదాయాన్ని ఆయన ప్రారంభించి లబ్ధిదారులకు ఇళ్ల తాళాలను అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లబ్ధిదారుల అవసరాలను గుర్తించి సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వార్డులో కృష్ణవేణి అనే దివ్యాంగురాలికి గృహాన్ని కేటాయించాలని అధికారులను ఆదేశించారు. డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి మాట్లాడుతూ గాజువాకలో మిగిలిన టిడ్కో ఇళ్లను ఉగాది నాటికి అందించడానికి కూటమి సర్కారు సిద్ధంగా ఉందన్నారు. వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, కార్పొరేటర్ పల్లా శ్రీనివాస్, జెడ్సీ శేషాద్రి, టిడ్కో ఇ.ఇ సుధాకర్, వార్డు అధ్యక్ష, కార్యదర్శులు జుత్తుక రాజు, కూన వెంకటరావు, సీపీఐ, భాజపా నాయకులు కె.సత్యనారాయణ, జీలకర్ర రమణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గొయ్యి.. ఆచితూచి అడుగెయ్యి

బీసీ రోడ్డు(గాజువాక), న్యూస్‌టుడే: వివిధ పనుల నిమిత్తం రహదారిపై తవ్వుతున్న గోతులు పాదచారులు, వాహన చోదకులకు ప్రాణ సంకటంగా మారాయి. 66వ వార్డు సీతారామ్‌నగర్, శివాజీనగర్ మీదుగా సింహగిరికాలనీకెళ్లే దారి పక్కన ఆరు చోట్ల పైపులైను, భూగర్భ పైపుల కోసం గోతులను తవ్వారు. ఆయాచోట్ల కనెక్షన్ల పనుల్లో జాప్యం జరగడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. త్వరితగతిన పనులు పూర్తిచేయాలని పలువురు కోరుతున్నారు.

WANTED STAFF

Young, dynamic Graduate / PG teachers with B.Ed. in the subject concerned with good communication skills in English only need apply.

TET/CTET QUALIFIED TEACHERS WHO HAVE TAUGHT IN REPUTED CBSE SCHOOLS WILL BE PREFERRED

English, Hindi, Maths, Science & Social Studies Teacher (for Primary classes)

Maths, Social Science, Computer Science & Physics Teacher (for Secondary classes)

Student Counsellor : (Female) M.A or M.Sc. in Psychology

Part Time : Instrumental Music, Cricket Coach.

Lady Office Assistant : (with good knowledge of MS-Office & good communication skills)

Music Teacher : (Female) (Degree/ Diploma in Vocal Music from a recognised college / university)

Lady Physical Education Teacher (with B.P.Ed or M.P.Ed & good communication skills)

Note: Candidates applying for the post of Primary teacher, Secondary teacher and Lady Physical Education Teacher should also be willing to work as a caretaker for NCC girls in the school.

Walk in from 23rd February, 2026 between 10:00 am & 1:00 pm on any working day

LITTLE ANGELS
ENGLISH MEDIUM SCHOOL
Sector 9, Ukkunagaram, Visakhapatnam Steel Plant Township
Ph: 2751222, Mobile : 63027 96256. Website: www.littleangels.org.in

Interested candidates may walk-in/send the detailed biodata along with certificates of all the qualifications with recent photo affixed with contact number to our email : littleangels.ukku.vsp@gmail.com

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

శిష్టకరణం (పట్నాయక్) అవివాహితులకు సువర్ణావకాశం
నేడు అవివాహితులకు ఈనాడు పెళ్లిపందిరి
ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, శిష్టకరణం (పట్నాయక్) అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (22 ఫిబ్రవరి 2026 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ మరిన్ని వివరాలకు 91549 18858, 80086 21414 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు. ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ చేయదలచిన అవివాహితుల బయోడేటా, ఫొటోలు పైన తెలియచేసిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

28న చీపురుపల్లిలో ముఖ్యమంత్రి పర్యటన

గరివిడి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 28న చీపురుపల్లిలో పర్యటించనున్నారు. ఈ మేరకు అధికారికంగా షెడ్యూల్ ఖరారైనట్లు ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు శనివారం తెలిపారు. మండలంలోని రావివలసలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం గ్రామంలో పింఛనుదారులతో ముఖాముఖిలో పాల్గొంటారు. తర్వాత పార్టీ శ్రేణులతో సమావేశం అవుతారు. ఆ మేరకు అధికార యంత్రాంగం, తెదేపా శ్రేణులు ఏర్పాట్లకు సన్నద్ధమవుతున్నాయి. హెలీకాప్టర్ ద్వారా నేరుగా రావివలసకు సీఎం చేరుకుంటారు.

కొత్త జీవుల అన్వేషణకు శ్రీతోద్భవ్ సూత్రం..

● విజయనగరం యువకుడికి గుర్తింపు
● అంతర్జాతీయ సదస్సుకు ఆహ్వానం

న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

మనం నివసిస్తున్న భూ గ్రహంపై అనేక జీవులున్నాయి. ఇతర గ్రహాలపైనా జీవం మనుగడ ఉందా? లేదా? అన్నదానిపై అన్వేషణలు కొనసాగుతున్నాయి. ఆ విషయాలను ఏ విధంగా తెలుసుకోవచ్చో 'సెర్చ్ ఫర్ ఎక్స్ట్రా టెరెస్ట్రియల్ లైఫ్ త్రూ కాస్మిక్ లైఫ్ వియబిలిటీ మెట్రిక్' అనే పరిశోధనాత్మక వ్యాసంలో పేర్కొన్నాడు విజయనగరానికి చెందిన తెలికిచర్ల శ్రీతోద్భవ్. ఇందుకోసం రూపొందించిన ఫార్ములాతో గుర్తింపు పొందాడు. ఇస్రో ఆధ్వర్యంలో జరగనున్న ఎన్ఎస్ఎస్ఎస్- 2026 అంతర్జాతీయ శిఖరాగ్ర సమావేశాలకు అతని వ్యాసం ఎంపికైంది. ఆ వివరాలు మనోడి మాటల్లోనే..

అక్కడ వివరిస్తా...

దెహ్రాడూన్‌లో యూపీఈఎస్‌లో(యూనివర్సిటీ ఫర్ పెట్రోలియం అండ్ ఎనర్జీ సైన్సెస్) ఖగోళశాస్త్రం విభాగంలో డిగ్రీ చదువుతున్నా. ఇంటర్ తర్వాత వ్యాసాన్ని రాశాను. గతేడాది సెప్టెంబరులో ఇంటర్నేషనల్ జర్నల్ ఫర్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో తొలుత ప్రచురితమైంది. నవంబరులో ఆన్‌లైన్‌లో ఇస్రోకు పంపించా. తాజాగా గుర్తింపు లభించింది. మేఘాలయలో ఈ నెల 23 నుంచి 27 వరకు అయిదు రోజుల పాటు జరిగే సమావేశాల్లో ఇస్రో, అంతర్జాతీయ, అంతరిక్ష పరిశోధకులకు నా జర్నల్‌ను వివరించనున్నా.

ఆస్ట్రో ఫిజిక్స్‌పై ఆసక్తి

తల్లిదండ్రులు సౌమ్య, అనిల్. తండ్రి జడ్పీలో సీనియర్ సహాయకుడిగా పనిచేస్తున్నారు. తల్లి డ్యాన్స్ స్కూల్ డైరెక్టర్. చిన్నప్పటి నుంచి ఆస్ట్రో ఫిజిక్స్‌పై ఆసక్తి. ఇంటర్‌లో ఎంపీసీ పూర్తిచేసి, యూనివర్సిటీ రాత పరీక్ష, ముఖాముఖి ద్వారా సీటు సాధించా. 2020లో బెంగళూరులో సెలస్టియల్ పెర్‌ఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకున్నా. శాస్త్రవేత్త కావాలన్నదే లక్ష్యం అని మన శ్రీతోద్భవ్ పేర్కొన్నాడు.

అడ్డదారుల్లో దాటేస్తే నిఘా కళ్లతో చుట్టేస్తాం

ఈనాడు, విజయనగరం

గంజాయి అక్రమ సాగు, రవాణా, అమ్మకాలు, వినియోగాన్ని అరికట్టేందుకు కూటమి ప్రభుత్వం పటిష్ఠ చర్యలు చేపట్టింది.. పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది.. మత్తు వద్దు బ్రో అంటూ యువతకు పిలుపునిస్తోంది. గ్రామాల్లో, విద్యా సంస్థల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఉమ్మడి జిల్లాల పోలీసు అధికారులు, ఈగల్ బృంద సభ్యులు ప్రత్యేక నిఘాతో అక్రమార్కులకు ముకుతాడు వేస్తున్నారు.

యువకులే ఎక్కువ..

★ జల్సాలకు, సులువుగా సంపాదనకు అలవాటుపడిన కొందరు అక్రమార్కులు గంజాయి రవాణా, అమ్మకాలకు పాల్పడుతున్నారు. వీరిలో ఎక్కువగా యువకులు కావడం గమనార్హం.

★ మన్యం జిల్లా నుంచి ఇద్దరి కింగ్ పిన్లపై చర్యలకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. అనుమతి రాగానే ఎన్‌డీపీఎస్ చట్టం కింద చర్యలు తీసుకుంటారు. ఇటీవల పాత కేసుల్లోని 12 మందిని అరెస్టు చేశారు.

★ విజయనగరం జిల్లాలో ఇప్పటి వరకు ఎనిమిది మంది కింగ్ పిన్‌లను గుర్తించారు. వారిలో ఏడుగురిని అరెస్టు చేయగా, ఒకడు పరారీలో ఉన్నాడు. వీరితో పాటు మరో ఇద్దరిని పీడీ యాక్ట్ కింద జైలుకు పంపించారు.

చెక్ పోస్టుల పెంపు..

గతంలో రెండు జిల్లాల్లో మూడు చెక్‌పోస్టులుండేవి. ఇప్పుడు బొడ్డవర, గ్రీన్‌ఫీల్డ్ హైవే, మెంటాడ, రామభద్రపురం, గంట్యాడ, పి.కోనవలస, కొమరాడ, ఎల్విన్‌పేట, బత్తిలిలో ఏర్పాటు చేశారు. ఒడిశా పోలీసులతో సంయుక్త దాడులు, క్లూస్, డాగ్ స్క్వాడ్, రైళ్లలో తనిఖీలు, హాట్ స్పాట్స్ చెకింగ్, డ్రోన్లతో నిఘా పెంచారు.



గంజాయి తరలిస్తున్నది ఈ మార్గాల్లోనే..

నాడు విచ్చలవిడి.. నేడు కట్టడి..

గత ప్రభుత్వ హయాంలో అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో గంజాయి సాగు చేసి, ఉమ్మడి జిల్లా మీదుగా దేశంలోని వివిధ ప్రాంతాలకు అక్రమంగా రవాణా చేసేవారు. ఒడిశా నుంచి కూడా వచ్చేది. విజయనగరం, పార్వతీపురం, బొబ్బిలి, గజపతినగరం, సాలూరు, రామభద్రపురం, గరివిడి, రాజాం, పాలకొండ పట్టణాలకు సులువుగా చేరేది. ప్రస్తుతం కొంతమేర కట్టడి చేశారు. డ్రోన్ల సాయంతో గుర్తించి పంట ధ్వంసం చేశారు. మన్యం ఎస్పీ మాధవరెడ్డి ఒడిశా పోలీసులతో మాట్లాడి కట్టడికి చర్యలు తీసుకుంటున్నారు.

గంజాయి అక్రమార్కులకు ముకుతాడు

నిర్మూలనకు పోలీసుల ప్రత్యేక చర్యలు

గత రెండేళ్లలో నమోదైన కేసులు...

జిల్లా	2024	2025
మన్యం	39	19
విజయనగరం	83	87

కఠినంగా శిక్షిస్తాం..

గంజాయి అమ్మకాలు, వినియోగం వీడకపోతే చట్ట ప్రకారం కఠినంగా శిక్షిస్తాం. మూడంచెల విధానంలో ప్రత్యేక నిఘా పెట్టాం. రైళ్లలోనూ తరలించకుండా దాడులు చేస్తున్నాం. పూర్తిస్థాయిలో రవాణా, విక్రయాలకు అడ్డుకట్ట వేస్తాం.

– ఏఆర్ దామోదర్, ఎస్పీ, విజయనగరం

వినతిపత్రమే కాదూ.. పర్యూ ఉండాలి

● అర్జీదారుల నుంచి వసూళ్లు
● ఐవీఆర్ఎస్ సర్వేలో తేటతెల్లం

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ప్రజల నుంచి వస్తున్న అర్జీల్లో అధిక శాతం రెవెన్యూ విభాగానికే అందుతున్నాయి. ఈక్రమంలో వాటి పరిష్కారానికి అధికారులు సకాలంలో చర్యలు తీసుకోవడం లేదు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు నుంచి ఆమోదం వరకు ప్రతీ అంశంలోనూ జాప్యం జరుగుతోంది. వినతిపత్రానికి ప్రాథమికంగా నోటీసులు కూడా ఇవ్వని పరిస్థితి నెలకొంది. పైగా నగదు డిమాండు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఐవీఆర్ఎస్ సర్వేలో ఈ విషయం స్పష్టమవుతోంది. వసూళ్లకు సంబంధించి 60 శాతం మంది అవుననే సమాధానం చెప్పారు. ఒక్క జనవరి నెలలోనే 40 శాతం మంది ఫిర్యాదు చేశారు. గంట్యాడ, పెనసాం, కొత్తవలస, సంతపాలెం, బాడంగి, కోడూరు తదితర ప్రాంతాల వారి నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

పరిష్కరించేనా?

ఈనెల 2న జరిగిన పీజీఆర్ఎస్‌కు 380 వినతులు రాగా.. అందులో 188 వరకు రెవెన్యూ సమస్యలే ఉన్నాయి. 9న వచ్చిన 260 అర్జీల్లో 100 వరకు, 15న 93 వరకు భూములకు సంబంధించినవే ఉన్నాయి. జిల్లాలో ఇలాంటి సమస్యలను పరిష్కరించేందుకు ఇప్పటికే రెవెన్యూ క్లినిక్‌లను ప్రారంభించారు. అయినప్పటికీ చర్యలు కానరావడం లేదు. ఫిర్యాదులను పరిశీలించి, సకాలంలో చర్యలు తీసుకుంటామని జిల్లా రెవెన్యూ అధికారి ఇ.మురళీ తెలిపారు. వసూళ్లకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

ప్రశ్నల వారీగా ప్రజా స్పందన ఇలా.. (శాతాల్లో)

ప్రశ్న	అవును	కాదు
అర్జీకి నోటీసు ఇచ్చారా?	39.31	60.69
విచారణ జరిపారా?	57.09	42.91
డబ్బులేమైనా అడిగారా?	59.02	40.81
ఆర్డర్‌కాపీ అందిందా?	56.28	43.73
వీఆర్వో సంతకం అడిగారా?	42.62	57.38

'వైకాపాకు హిందువులపై గౌరవం లేదు'

మాట్లాడుతున్న కిమిడి నాగార్జున

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, ఆ పార్టీ ఎమ్మెల్సీలకు రాజీనామా చేసే దమ్ముందా? అని తెదేపా విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జున ప్రశ్నించారు. శనివారం విజయనగరంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వైకాపా హయాంలో తితిదే ప్రతిష్ఠను దెబ్బతీశారని, లడ్డూ ప్రసాదాన్ని సైతం కల్తీ చేశారని మండిపడ్డారు. అనేక ఆలయాలపై దాడులు చేశారని ఆరోపించారు. వైకాపా ఎమ్మెల్సీలు చెప్పులు వేసుకుని దేవుని చిత్రాలు ప్రదర్శించడం హిందువులను అగౌరవపరచడమేనన్నారు. నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి మాట్లాడుతూ జగన్ అండ్ కోకు దేవాలయాలన్నా, హిందువులన్నా గౌరవం లేదని విమర్శించారు. రామతీర్థంలో రాముడి విగ్రహాన్ని ధ్వంసం చేశారన్నారు. ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ మాట్లాడుతూ బొత్స మాటలన్నీ అబద్ధాలేనన్నారు. దేవుడిని రాజకీయాల కోసం వాడుకునే నీచస్థాయికి చేరారని భాజపా జిల్లా అధ్యక్షుడు రాజేష్‌వర్మ అన్నారు.

అమ్మభాషతోనే ఆత్మవిశ్వాసం

జ్యోతి వెలిగిస్తున్న పి.విక్రమ్

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: అమ్మభాషతోనే ఆత్మవిశ్వాసం, గౌరవం లభిస్తాయని రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు విక్రమ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శనివారం విజయనగరంలోని గురజాడ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. మాతృభాష వాడుకలో ఉన్నంత కాలం మనుగడ ఉంటుందన్నారు. అనంతరం ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలల విద్యార్థినులు తయారు చేసిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. తెలుగు విభాగాధిపతి శాంతి అవార్డును స్వీకరించారు. సమితి అధ్యక్షుడు సముద్రాల గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మి జాతరకు వేళాయె

చీపురుపల్లి, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం కనకమహాలక్ష్మి జాతర ఈనెల 22 నుంచి మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. మూడురోజుల పాటు నిర్వహించే ఈ వేడుకను తిలకించేందుకు ఒడిశాతోపాటు చుట్టు పక్కల జిల్లాల నుంచి లక్షల మంది భక్తులు తరలిరానున్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలు, పూలతో అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా దర్శనాలకు భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా 500 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ ఎ.పి.సౌమ్యలత తెలిపారు. శనివారం ఏర్పాట్లను ఆమె పరిశీలించారు.

పల్లెల పరిశుభ్రతే లక్ష్యం

గజపతినగరం, గంట్యాడ గ్రామీణం: పల్లెలు పరిశుభ్రంగా ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యమని జిల్లా పంచాయతీ అధికారి మల్లికార్జునరావు అన్నారు. శనివారం పురిటిపెంట, గజపతినగరం పంచాయతీల్లో, గంట్యాడ మండలంలోని పలు గ్రామాల్లో స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్రలో భాగంగా పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. 8 పంచాయతీల్లో స్వయం సహాయక సంఘాల ద్వారా పారిశుద్ధ్య పర్యవేక్షణ చేపట్టనున్నట్లు చెప్పారు.

అగ్రికల్చరల్ ల్యాండ్ లీజు కొరకు కావలెను
రైతులకు ఫిక్స్‌డ్ ఆదాయ అవకాశం
వ్యవసాయ భూమి 15 సంవత్సరాల లీజు కొరకు కావలెను.
విస్తీర్ణం : 1000 ఎకరాలు
ఏరియా : విజయనగరం జిల్లా & పరిసర ప్రాంతాలు
మండలాలు : [illegible]
63091 25656
72079 04289

వస్తోంది.. యువ భారత్

● ప్రతిభ వెలికితీసేలా.. ● గ్రామీణ సేవలో తరించేలా.. ● పంచాయతీకో యూత్ క్లబ్ ఏర్పాటు

న్యూస్‌టుడే, విజయనగరం మయూరి కూడలి

గ్రామీణ యువతలో నైపుణ్యం, ప్రతిభ గుర్తించడం.. యూత్ క్లబ్‌లు, సభ్యులను ఎంపిక చేసి, వారి ద్వారా పథకాలు, కార్యక్రమాలపై అవగాహన, మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా 'మేరా యువ భారత్' కేంద్రం ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది ప్రభుత్వం. యూత్ పార్లమెంటు, క్విజ్ పోటీలు నిర్వహించేందుకు ప్రణాళికలు వేస్తోంది. గతంలో ఏటా యువత నైపుణ్యాలు గుర్తించేందుకు నెహ్రూ యువ కేంద్రం ద్వారా కార్యక్రమాలు నిర్వహించేవారు. ఇప్పుడు ఆ పేరును 'మేరా యువ భారత్'గా మార్చారు.

వృద్ధుల ఆశ్రమంలో చిన్నారులతో ప్రదర్శన చేయిస్తున్న సభ్యులు

వలంటీర్ల సేవలు..

ప్రభుత్వ పథకాలపై అవగాహన, రక్తదాన శిబిరాల నిర్వహణ, స్వచ్ఛత కార్యక్రమాలు, వ్యాధులపై అవగాహన, చదువు, క్రీడలు, ట్రాఫిక్ సమస్యలు, సైబర్ నేరాలు ఇలా ప్రతి అంశంపై యువతకు అవగాహన కల్పించడానికి మేరా యువ భారత్ పోర్టల్‌లో వలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చింది. 18-29 ఏళ్ల వయసు ఉన్న వారికి వలంటీర్లుగా అవకాశం కల్పిస్తారు. వీరు రెండేళ్ల పాటు సేవలందిస్తారు. గౌరవ వేతనం నెలకు రూ.5,000 ఇస్తారు. దరఖాస్తు చేసుకున్న వారికి త్వరలో మౌఖిక పరీక్షలు ఉంటాయి.

ప్రధానితో మాటామంతి..

ఇటీవలే కేంద్రం తీసుకొచ్చిన బడ్జెట్‌పై యువతకు అవగాహన కలిగించేందుకు ఆన్‌లైన్‌లో https://mybharat.gov.in/quiz అనే లింక్ ద్వారా క్విజ్ నిర్వహిస్తోంది. ఇందులో 30 మార్కులకు బడ్జెట్‌పై ప్రశ్నలు ఉంటాయి. ఇందులో జవాబులు బాగా చేసిన వారిని రాష్ట్రస్థాయిలో ఎంపిక చేసి, వారిని బడ్జెట్‌పై నేరుగా ప్రధానితో మాటామంతి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పిస్తారు.

పోటీలు ఇలా..

క్రీడల్లో యువతను ప్రోత్సహించేందుకు ఖోఖో, వాలీబాల్, 100, 200 మీటర్ల పరుగు, షటిల్, షాట్‌పుట్ పోటీలు నిర్వహిస్తుంది. నాలుగు బ్లాక్ స్థాయిల్లో ఇప్పటికే నిర్వహించిన వివిధ పోటీల్లో సుమారు 112 మంది క్రీడాకారులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.

యూత్ పార్లమెంటు..

వివిధ కళాశాలల్లో చదువుతున్న యువతతో యూత్ పార్లమెంటు కార్యక్రమం జేఎన్టీయూలో నిర్వహించడానికి ప్రణాళికలు వేశారు.

గ్రామీణులకు మేలు చేసేలా..

గ్రామీణులకు పథకాలపై అవగాహన కల్పించేందుకు ప్రతి పంచాయతీలో ఓ యూత్ క్లబ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో 20 క్లబ్‌లు ఉన్నాయి. ఒక్కో దానిలో 15 మంది ఉంటారు. మొత్తం 350 మంది సేవలు అందిస్తున్నారు. ఇకపై పంచాయతీకి ఓ క్లబ్ ఏర్పాటు కానుంది. త్వరలో యూత్ పార్లమెంటు నిర్వహిస్తాం.

– ప్రేమభరత్ కుమార్, జిల్లా యూత్ అధికారి, మేరా యువ భారత్, ఉమ్మడి జిల్లా

శ్రద్ధాంజలి

ప్రేమానురాగాలకు మారుపేరుగా నిరంతరం మా శ్రేయస్సు కోసం కృషి చేసిన మీరు మా నుండి భౌతికంగా దూరమైనందుకు చింతిస్తూ మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ...

భార్య: బొర్రా పార్వతి

కీ.శే. శ్రీ బొర్రా సత్యనారాయణ గారు
(డ్రాయింగ్ మాస్టర్) B.A., B.Ed
Rtd. స్కూల్ అసిస్టెంట్ (సోషల్), సాలూరు
జననం: 15-12-1940, మరణం: 10-02-2026

కుమార్తె: కర్రోతు రాణి
అల్లుడు: [illegible] (లేటు)
కుమారులు: రవిచంద్, మధుసూదన్
కోడళ్లు: వసుంధర, శిరీష
మనుమలు, మనుమరాండ్రు: అజయ్, సాయిదినేష్, సాయినివేదిత షాలిని, సాయిజ్ఞానేష్, సాయిప్రణతి

పెద్దకర్మ: తే: 23-02-2026 ది సోమవారం సాలూరులో మా స్వగృహమునందు జరుపబడును.

ఎగ్‌కార్టులతో మహిళలకు ఉపాధి

దరఖాస్తులు పరిశీలిస్తున్న ఎన్ఈసీసీ రీజనల్ కో-ఆర్డినేటర్ అరవింద్

విజయనగరం పట్టణం: మహిళలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ఎగ్‌కార్టులు మంజూరు చేస్తున్నామని ఎన్ఈసీసీ(నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ) రీజనల్ కో-ఆర్డినేటర్ అరవింద్ తెలిపారు. నగరంలోని మెప్మా కార్యాలయంలో శనివారం సంబంధిత దరఖాస్తులను పరిశీలించారు. తొలి దశలో విజయనగరం, బొబ్బిలి, రాజాం, నెల్లిమర్లలోని 10 మందికి అందిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని 50 మందికి అవకాశం కల్పిస్తామన్నారు. అభిప్రాయాలు తెలుసుకుని యూనిట్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. గుడ్ల వంటకాలతో పాటు మాంసాహారాన్ని కూడా అమ్ముకోవచ్చన్నారు.

అడ్డుకట్ట వేయాల్సింది నిర్లక్ష్యానికి!

నెల్లిమర్ల చంపావతి నది నుంచి ప్రధాన కాలువ ద్వారా సుమారు 3వేల ఎకరాలకు సాగునీరు అందుతోంది. దీని నుంచి పిల్ల కాలువలకు నీరు మళ్లించేందుకు పలు చోట్ల ఏర్పాట్లు చేసిన షట్టర్లు, మదుముల మరమ్మతులకు గురవ్వడంతో సాగునీరు వృథాగా పోతోంది. నిర్వహణలో సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ పరిస్థితి ఎదురవుతోంది. కుమిలి ఛానల్ పరిధిలో షట్టర్లు మరమ్మతులకు గురవ్వడంతో నీరు వృథాగా కాలువలోకి పోతోంది. దీనికి అడ్డుకట్ట వేసేందుకు ఇసుక బస్తాలను షట్టర్ల వద్ద పెట్టిన దృశ్యం సమస్య తీవ్రతకు అద్దం పడుతోంది. – న్యూస్‌టుడే, నెల్లిమర్ల

పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో ఆరోస్థానం

● ఎస్‌హెచ్‌జీల ద్వారా సంపద సృష్టి కేంద్రాల నిర్వహణ
● 8 పంచాయతీల్లో పైలెట్ ప్రాజెక్టు

న్యూస్‌టుడే, కొత్తవలస

పన్నుల వసూలులో జిల్లా రాష్ట్రంలో ఆరో స్థానంలో నిలిచిందని జిల్లా పంచాయతీ అధికారి డి.వి.మల్లికార్జునరావు అన్నారు. పంచాయతీలకు చెల్లించాల్సిన పన్నులు ఆన్‌లైన్‌లోనే తీసుకుంటున్నందున ఇందు కోసం పీవోఎస్ యంత్రాలు సమకూర్చడానికి ఎస్‌బీఐ ముఖ్య ప్రబంధకుడు ముందుకొచ్చారని తెలిపారు. గ్రామాల నుంచి పొడి చెత్త సేకరణకు మొదటి దశలో 20 మండలాల్లో 'స్వచ్ఛ రథాలు' ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద 8 పంచాయతీలను ఎంపికచేసి స్వయం సహాయక సంఘాల ద్వారా సంపద సృష్టి కేంద్రాల నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. కొత్తవలసకు వచ్చిన ఆయన 'న్యూస్‌టుడే'తో ముఖాముఖిలో మాట్లాడారు.

76 పంచాయతీల్లో వంద శాతం

జిల్లాలో 777 పంచాయతీల నుంచి ట్యాక్స్, నాన్ ట్యాక్స్ కింద రూ.30.66 కోట్లు వసూలు చేయాలి. ఇప్పటికి రూ.17.88 కోట్లు వసూలైంది. ఇందులో ఇంటి పన్నుల కింద రూ.25.18 కోట్లకు గానూ రూ.15.12 కోట్లు, నాన్ ట్యాక్సు కింద రూ.5.50 కోట్లకు గానూ రూ.2.70 కోట్లు వచ్చింది. 17 మేజరు పంచాయతీల్లో అత్యధికంగా 80 శాతం బకాయిలున్నాయి. 76 పంచాయతీల్లో వంద శాతం వసూలు చేశాం. మార్చి 15 లోగా పూర్తిచేస్తాం.

ముఖాముఖి

నిర్ణయించిన ధరకు పొడిచెత్త కొనుగోలు.. స్వచ్ఛ రథాలు గ్రామాల్లో తిప్పడానికి మండల పరిషత్తుల నుంచి ప్రతినెలా రూ.25 వేలు చెల్లిస్తారు. నెలలో 20 రోజులు ఇవి తిరగాలి. రోజుకు 200 కిలోల పొడిచెత్త సేకరించాలి. ఎంపీడీవోలు నిర్ణయించిన షెడ్యూలు ప్రకారం వాహనం గ్రామాలకు వెళ్తుంది. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు పొడిచెత్తను వీరు ప్రజల నుంచి సేకరిస్తారు. సామగ్రికి బదులు నిత్యావసరాలు/డబ్బులు కావాలంటే వాహనదారులు ఇస్తారు. రెండో దశలో మేజర్ పంచాయతీకి ఒకటి ఇవ్వాలని ప్రతిపాదించాం.

త్వరలో అమలు..

పంచాయతీరాజ్ శాఖ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, సెర్ప్ ఆధ్వర్యంలో పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాలో 8 పంచాయతీలను ఎంపికచేసి మహిళాసంఘాల ద్వారా సంపద సృష్టి కేంద్రాల నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నాం. త్వరలో మంత్రి ప్రకటిస్తారు.

అమెరికా "అమ్మకు" అశ్రుతాంజలి

"I have fought the good fight, I have finished the race, I have kept the faith." - 2 Timothy 4:7

జననం 31-3-1935
మరణం 16-2-2026

Smt. DARLENE D LARGE (Late)
ఫౌండర్ ఆఫ్ - HOINA

ఖండాంతరాలు దాటి భారతదేశానికి వచ్చి HOINA సంస్థను స్థాపించి అనాథ పిల్లల మరియు నిరుపేదల సేవే పరమావధిగా భావించి ఎంతోమంది అనాథ పిల్లలను ఉన్నతులుగా తీర్చిదిద్దిన డార్లిన్ డి లార్జ్ గారు మా నుండి భౌతికంగా దూరమైననూ వారి మార్గనిర్దేశం, మధురస్మృతులు మా మదిలో పదిలం. బాధాతప్త హృదయాలతో...

HOINA CHILDREN, GRADUATES, STAFF FAMILY MEMBERS & TRUSTEES

HOMES OF THE INDIAN NATION
కొత్తసుంకరపాలెం, కొత్తవలస

S.K. DEGREE COLLEGE
AYYANNAPETA, VIZIANAGARAM
STAFF REQUIRED
- Computer Faculty (Minimum 2 years exp)
- Lady Warden/Care Taker (Experienced candidates preferred)
- Public Relation Officers

CONTACT: 9182647502

డీసీసీ కార్యాలయం వద్ద భాజపా ఆందోళన

విజయనగరంలోని డీసీసీ కార్యాలయం వద్ద ఫ్లెక్సీలను దహనం చేస్తున్న ← భాజపా నాయకులు

మయూరి కూడలి, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులను వెంటనే అరెస్టు చేయాలని భాజపా జిల్లా అధ్యక్షుడు రాజేష్‌వర్మ, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రమణ డిమాండు చేశారు. దేశ ప్రతిష్ఠను దిగ జార్చేలా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ శని వారం విజయ నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను, ఫ్లెక్సీలను దహనం చేశారు. తప్పు జరిగితే రాజకీయాలను మాను కోవాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పతివాడ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నాయకులపై చర్యలు తీసుకోవాలి..

తమ పార్టీ కార్యాలయం వద్దకు వచ్చి ఫ్లెక్సీలు, జెండాలను తగులబెట్టడం దారుణమని, శాంతి యుతంగా నిరసన తెలుపుతున్న వారిపై దాడులు చేయడం తగ దని డీసీసీ అధ్యక్షుడు మరిపి విద్యాసాగర్ ఆవేదన చెందారు. పోలీసులు స్పందించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు.
★ కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు మేరకు భాజపా, బీజేవైఎం నాయకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.

WANTED STAFF
మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు వర్క్ చేయుటకు

1. MBBS డాక్టర్స్ (APMC రిజిస్ట్రేషన్ ఉండాలి)	- 12
2. అకౌంటెంట్	- 01
3. నర్సస్ - B.Sc, ANM, GNM (Freshers can also apply)	- 18
4. రిసెప్షనిస్ట్	- 04
5. సెక్యూరిటీ గార్డ్స్	- 05
6. వార్డ్ బాయ్స్	- 10
7. ఆయాస్	- 05
8. స్వీపర్స్ (ఫ్రీ భోజనం వసతి కలదు)	- 10
9. ల్యాబ్ టెక్నీషియన్స్	- 03

ఇంటర్వ్యూ: తేదీ 25-02-2026 ది బుధవారం ఉ॥ 10.00 నుండి మ॥ 2.00 గం॥
సంప్రదించండి: 9966963656
శ్రీ గురుదేవ హాస్పిటల్ NABH
మంగళపాలెం, కొత్తవలస మండలం, విజయనగరం జిల్లా
NTR వైద్య సేవలు (ఆరోగ్యశ్రీ) You may send Resume on : hospitalposts@gmail.com

పెళ్లింట విషాదం

● చెట్టును ఢీకొన్న కారు ● వరుడి సోదరి మృతి

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: పెళ్లి వేడుక ముగిసి కొద్దిసేపటికే గడవక ముందే ఆ ఇంట తీవ్ర విషాదం అలు ముకుంది. అప్పటివరకు పెళ్లిబాజాలు మోగిన వధువు పెళ్లింట్లో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల రోదనలు మిన్నంటాయి. వధూవరులు ప్రయా ణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. ఈ ఘట నలో వరుడి సోదరి మృతి చెందగా నవదంప తులు తీవ్రంగా గాయపడ్డారు. బుచ్చెయ్యపేట మండలం విజయరామరాజుపేటకు చెందిన ముత్యాల జగన్నాథరావుకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. చిన్న కుమారుడు మోహన్‌కు మార్ మాడుగుల మండలం ఎం.కోటపాడు సచివాలయంలో సర్వేయరుగా పనిచేస్తున్నారు. శ్రీకాకుళం పట్టణానికి చెందిన సునందతో శుక్ర వారం రాత్రి వివాహమైంది. పెళ్లి వేడుక ముగిసిన తర్వాత శనివారం ఉదయం కారులో శ్రీకాకుళం బయ లుదేరారు. కారులో వధూ వరులతోపాటు పెళ్లికొ డుకు సోదరి లావణ్య, హరీష్, ప్రదీప్ ప్రయాణి స్తున్నారు. కె.కోటపాడు సమీపంలో బత్తినపాలెం పెట్రోల్ బంకు వద్ద కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. లావణ్య తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను ఆసుపత్రికి తరలిస్తుం డగా మార్గమధ్యలో మృతిచెం దింది. మోహన్‌కుమార్, సునంద, మృతురాలి భర్తకు తీవ్ర గాయా లయ్యాయి.

లావణ్య(పాతచిత్రం)

తొమ్మిది నెలల కిందటే వివాహం

వరుడి సోదరి లావణ్యకు గతే డాది జూన్‌లో విజయనగరం జిల్లా రాచకిండాం గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహమైంది. అన్నయ్య పెళ్లి కోసం భర్తతో విజయరామరా జుపేట గ్రామానికి వచ్చిందామె. పెళ్లి వేడుకలో ఉదయం నుంచి అందరితో సరదాగా డాన్సు వేస్తూ సందడి చేసింది. రోడ్డు ప్రమా దంలో మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు శోకసంద్రంలో మునిగిపోయారు. లావణ్య తల్లి గుండెలవిసేలా ఏడుస్తూ సొమ్మసిల్లి పడిపో యారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆసుపత్రికి వెళ్తూ అనంతలోకాలకు..

కుర్పాం/పాలెం: ఆసుపత్రికి వెళ్తూ రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. వేపాడ మండలం జాకేరుకు చెందిన కె.కల్యాణ్(25) గాజువాక శ్రీవెన్నెపాలెంలో తాత శంకరరావు వద్ద ఉంటున్నాడు. పరిశ్రమ దుకాణంలో పనిచేసేవాడు. చెవినొప్పి బాధిస్తుండటంతో తాతతో కలిసి శనివారం బైక్‌పై అగనంపూడి ప్రాంతీయాసుపత్రికి వెళ్తుండగా లారీ ఢీకొనడంతో వెనుక కూర్చున్న కల్యాణ్ తీవ్రగాయాలయ్యాయి. కేజీహెచ్‌కు తీసుకెళ్తుండగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. శంకరరావు గాయాలతో చికిత్స పొందుతున్నారు. తల్లిదండ్రులు మృతి చెందడంతో కల్యాణ్ తాతవద్దే ఉండేవాడు. ఈ ఏడాది వివాహం చేయాలనుకున్నామని, ఇంతలోనే ఘోరం జరిగిందని తాత కన్నీరుమున్నీరుగా విలపిస్తు న్నారు. కల్యాణ్ చిన్నాన్న రామచంద్రరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దువ్వాడ పోలీసులు తెలిపారు.

అమ్మాయిలపై వేధింపుల ఘటనలో ఇద్దరిపై కేసు

అధికార పార్టీ నాయకుడి కుమారుడ్ని తప్పించడంపై విమర్శలు

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి మండలం కోమటిపల్లి సమీపంలో ఈనెల 18న కళాశాలకు వెళ్తున్న అమ్మాయిలను ఇబ్బంది పెట్టిన యువకులపై శనివారం కేసు నమోదు చేసినట్లు సీఐ నారాయణరావు తెలిపారు. అదే గ్రామానికి చెందిన ఆలూరు మోహనరావు, పెంట వినయ్ అసభ్యకరంగా ప్రవర్తించి, కించపరిచే విధంగా మాట్లాడినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని సీఐ పేర్కొన్నారు. ఆకతాయిలకు మద్దతుగా వచ్చిన ఇద్దరు యువకుల ప్రమేయం ఇందులో లేకపోవడంతో కౌన్సెలింగ్ ఇచ్చి సరిపెట్టినట్లు పోలీసులు చెబుతున్నారు. కేసు నమోదైన ఇద్దరిలో ఒకరు అధికార పార్టీ నాయకుడి కుమారుడు. సదరు అధికార పార్టీ నాయకుడి కుమారుడ్ని కేసు నుంచి తప్పించడం విమర్శలకు తావిస్తోంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న మోహనరావు రైల్వేశాఖలో గుత్త పద్ధతిలో ఉద్యోగిగా పనిచేస్తున్నట్లు సమాచారం.

భవనం పైనుంచి పడి వ్యక్తి దుర్మరణం

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: కాలు జారి భవనం పైనుంచి పడటంతో ఓ వ్యక్తి దుర్మరణం చెందిన ఘటన విజయనగరంలో జరిగింది. రెండో పట్టణ ఎస్సై వెంకటరావు వివరాల ప్రకారం.. నగరానికి చెందిన **లక్ష్మణ ఆనంద భార్గవ**(29) నాయీబ్రాహ్మణ వృత్తి చేసు కొని జీవిస్తున్నారు. అంబటిసత్రం సమీపంలోని కాలనీ దిలో భార్య, మూడేళ్ల చిన్నారితో కలిసి ఉంటున్నారు. శనివారం తన ఇంటిపైనున్న నీళ్ల ట్యాంకును శుభ్రం చేస్తుండగా కాలు జారి కింద పడిపోయారు. తీవ్రగాయాలు కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే మహారాజా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృత్యు వాత పడినట్లు వైద్యులు నిర్ధారించారు. భార్గవకు నాలుగే ళ్ల కిందట ప్రేమ వివాహమైంది. అన్యోన్యంగా సాగు తున్న తమ జీవితాన్ని మృత్యువు వెంటాడిందని భార్య లక్ష్మి బోరుమన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చికెన్ ధరలు

రకం	బ్రాయిలర్	బ్రైడర్	స్కిన్‌లెస్
బాయిలర్	130	230	240

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా / यूनियन बैंक ऑफ इंडिया
కంటోన్మెంట్ బ్రాంచ్ 13341, MIG-24, ఆర్ & బి గెస్ట్ హౌస్ దగ్గర, కంటోన్మెంట్-535003, విజయనగరం. ఫోన్ నెం.08922-278384, ఇ-మెయిల్ : ubin0813346@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కంటోన్మెంట్ బ్రాంచ్ వారికి తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**, కంటోన్మెంట్ బ్రాంచ్‌కు రావలసిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 13-03-2026న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 13-03-2026, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
ధరావత్తును సమర్పించుటకు ఆఖరి తేది: వేలం ప్రక్రియలో పాల్గొనే ముందుగా ధరావత్తును డిపాజిట్ చేయాలి

ఋణగ్రహీత : శ్రీ గురునాథ్ దుక్కా, S/o. డి. రామారావు, డోర్ నెం.8-11-67, సున్నంబట్టి, రైల్వేస్టేషన్ రోడ్డు, విజయనగరం, ఆంధ్రప్రదేశ్-535003 & ఫ్లాట్ నెం.4/302, గ్రౌండ్ ఫ్లోర్, బ్లాక్-4, డోర్ నెం.8-11-3, వసంత్ విహార్, వెస్టర్న్ బ్రాంచ్ రోడ్డు, రైల్వేస్టేషన్ ఎదురుగా, విజయనగరం మున్సిపాలిటీ, విజయనగరం జిల్లా

బకాయి మొత్తం: తేది.17-02-2026 నాటికి రూ. 13,43,543.91 (అక్షరాల పదమూడు లక్షలు నలభై మూడు వేల ఐదు వందల నలభై మూడు రూపాయలు మరియు తొంభై ఒక్క పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఎ: విజయనగరం జిల్లా మరియు టౌన్, విజయనగరం ఎస్ఆర్‌ఓ, విజయనగరం మున్సిపాలిటీ, రైల్వేస్టేషన్ ఎదురుగా, వెస్టర్న్ బ్రాంచ్ రోడ్డు, ఎమ్‌సి వార్డు నెం.8, సంతపేట దక్షిణం వార్డు నందు డోర్ నెం. 8-11-3 యొక్క లేన్ వద్ద గల టి.ఎస్. నెం.1051/ఎ మరియు 1051/బి నందు విస్తీర్ణం 2420 చ॥గ॥లు లోని స్థలం. స్థలం యొక్క హద్దులు : ఉత్తరం : 30 అ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు : వల్లూరి అరుణ కుమారి గారికి చెందిన స్థలం, దక్షిణం : రోడ్డు, పడమర : రోడ్డు. పైన చెప్పబడిన విస్తీర్ణం 2420 చ॥గ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటా 35 చ॥గ॥లు.

షెడ్యూల్-బి : పై "ఎ" షెడ్యూల్ మొత్తం స్థలం నందు నిర్మించబడిన "వసంత్ విహార్" అను పేరుతో గల భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్ నందు ప్లింత్ ఏరియా 1250 చ॥అ॥లుతో అన్ని ఏరియా కలిపి (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో మినహాయించి) ఆర్‌సిసి నివాసయోగ్యమైన ఫ్లాట్ నెం.4/302. ఫ్లాట్‌కు హద్దులు: ఉత్తరం : ఫ్లాట్ నెం.4/303, తూర్పు : సిమెంట్ రోడ్డు, దక్షిణం : ఫ్లాట్ నెం.4/301, పడమర : సిమెంట్ రోడ్డు.

రిజర్వు ధర: రూ.24,10,000/- ధరావత్తు: రూ. 2,41,000/- బిడ్ పెంపుదల: రూ. 25,000/-

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.
1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును.
2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://baanknet.com దర్శించండి మరియు లాగిన్ & రిజిస్ట్రేషన్ కొరకు వెబ్‌సైట్ హోమ్‌పేజీలో "బయ్యర్ రిజిస్ట్రేషన్" లింక్‌ను దయచేసి క్లిక్ చేయండి.
3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

తేది : 18-02-2026, స్థలం : విజయనగరం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

దిల్లీలో మన విద్యార్థినుల ప్రతిభ

స్టాలును సందర్శించిన ప్రతినిధులు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: కేంద్ర ఎలక్ట్రానిక్, ఐటీ శాఖ సంయుక్తంగా దిల్లీలోని భారత మండపంలో 16 నుంచి 20 వరకు నిర్వహించిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో చీపురుపల్లి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థినులు హర్షిత, ప్రణవి రూపొందించిన ఏఐ ప్రాజె క్టును ప్రదర్శించారు. పాఠశాలలోని అర్టిఫిషియల్ ఇంటె లిజెన్స్ ప్రయోగశాలలో వీరు తయారుచేసిన ఈ-సేటి జన్ కార్నర్ ప్రాజెక్టు 'ఇండియా ఏఐ టింకర్‌ప్రెన్యూర్' కార్యక్రమంలో పోటీపడి ప్రదర్శనకు ఎంపికైంది. వీరి ప్రదర్శన ఉత్తమంగా నిలిచి, ఇండియా అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇంపాక్ట్ ఫెస్టివల్‌లో ఈ నెల 20న ప్రాజెక్టును ప్రదర్శించారు. వివిధ కంపెనీల ప్రతినిధులు సందర్శించి బాలి కలను అభినందించారని ఏఐ టీచర్ వెల్లిన భౌతి కశాస్త్రం ఉపాధ్యాయురాలు అనురాధ తెలిపారు.

27 నుంచి జనగణనపై శిక్షణ తరగతులు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో మే నుంచి జనగణన ప్రారంభమవుతుందని కలెక్టర్ ఎస్. రాంసుందర్‌రెడ్డి తెలిపారు. ఎంపీడీఓ, కళాశాలలో ఈనెల 27 నుంచి మూడు రోజుల పాటు జిల్లా, మండలాధికారులు, సాంకేతిక సిబ్బందికి శిక్షణ తరగ తులు నిర్వహిస్తామన్నారు. శనివారం తన ఛాంబర్లో సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. డీఆర్వో ఇ. మురళీ, సీపీవో పి.బాలాజీ, కలెక్టరేట్ పరిపాలనాధి కారి దేవప్రసాద్ పాల్గొన్నారు.

జేఏసీగా జేఎన్‌టీయూ అధ్యాపకులు

విద్యానగరం, న్యూస్‌టుడే: జీతాల చెల్లింపులో కొన సాగుతున్న జాప్యంపై జేఎన్‌టీయూ గురజాడ విశ్వవి ద్యాలయం పరిధిలోని రెగ్యులర్, ఒప్పంద అధ్యాపకులు ఆందోళన పథంలో చేస్తున్నారు. వారంతా జేఏసీగా ఏర్పా టయ్యారు. రెగ్యులర్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షురా లిగా డా. వి.ఎస్. వకుల, కార్యదర్శిగా కె.శ్రీనివాస్ ప్రసాద్, ఒప్పంద ఉపాధ్యాయుల అసోసియేషన్ అధ్యక్షుడిగా వై. వి.అమర్‌దీప్, కార్యదర్శిగా పి.శివకుమార్ నియమితుల య్యారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే విడు దల చేయాలని డిమాండు చేశారు.

FORT CITY SCHOOL
STATE & CBSE
100 Feet Ring Road, Near Varun Motors, Vizianagaram-535002
Ph: 9110541171, 8008363616
WE ARE HIRING !
WALK-IN-INTERVIEW
Candidates for the following posts are invited.
- ENGLISH (Primary, Middle & High School)
- MATHS (Primary, Middle & High School)
- PHYSICS (High School)
- BIOLOGY (High School)
- Mother Teachers (Primary)
- DANCE
- HINDI (High School)

Qualification: Post Graduation or Graduation along with B.Ed/D.Ed is mandatory.
★ Attractive Salary for Passionate Candidates. Join us in Shaping the Future!

Date: Sunday, February 22, 2026
Time: 09:30 am to 12:30 pm
VENUE: Fort City School, Vizianagaram, Andhra Pradesh
NOTE: Attend the Walk-in-interview along with your original documents.
For any queries: Call: 91105 41171 | email: principal.fortcity@gmail.com
Send your resume/CV to the above mail if you aren't able to attend on the day of interview.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

ఫెన్సింగ్ వేయబడును. మీ రియల్ ఎస్టేట్‌లో, మీ పొలంలో గానీ వేయబడును. అన్ని రకాల మొక్కలు 3 Years Warrantyతో వేయబడును. C: 8074323184.

BUILDING CONSTRUCTION

VZM & VSPలలో 30 సం॥ ఎక్స్‌పీరియన్స్‌తో ఎన్నో ప్రాజెక్ట్‌లు చేసిన ఇంజినీర్స్ టీమ్‌తో, మీరుకోరిన క్వాలిటీతో, 100% వాస్తుతో మీ బిల్డింగ్ కన్‌స్ట్రక్ట్‌చేసి ఇవ్వగలము ✆ 8897745999, 9440932509.

FINANCIAL SERVICES

ఇళ్లు, స్థలాలు, పొలాలు, ఫ్యాక్టరీలు, స్థిరాస్తులు, కాలేజీలపై తక్కువ వడ్డీతో మార్టగేజ్/ టేకోవర్ లోన్స్ వెంటనే ఇవ్వబడును. ప్రభుత్వ ఉద్యోగులకు పర్సనల్ లోన్స్ బ్యాంకు లోన్స్‌లో ఉన్నా ఇవ్వబడును. * నో సిబిల్/ నో బ్రోకర్స్. *MSR గ్రూప్, వైజాగ్. Ph: 9121314141

HEALTH & CARE

NEURO

నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్
మెదడు, నరముల & వెన్నెముక వ్యాధి నిపుణులు
Dr.Nirmala Vangapandu M.D.(Gen.Med) DM (Neuro) JIPMER Specialist in Brain & Nerve Problems & General Physician
★ ఆదివారం నుండి శుక్రవారం వరకు ఉ 9 గం॥ నుండి సా॥ 6 గం॥ వరకు
R.T.C.కాంప్లెక్స్ ఎదురుగా, INOX మల్టీప్లెక్స్ వెనుక వైపు,VZM
FOR APPOINTMENT : 63054 71147

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్

MARRIAGE SERVICES

FUNCTION HALLS

శ్రీసాయి వాసవి తిరుమల కళ్యాణమండపం, మీ వివాహాది శుభకార్యములకు A/C ఫంక్షన్‌హాల్ సరికొత్త హంగులతో లభించును. వడమ రోడ్, పాలకొండ ప్రొ॥ H.V. సూర్యారావు ✆ 9440414683.

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్లలాం, JKCరోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర:9399955545.

FLAT FOR SALE

Premium 2 BHK & 3BHK (East & North) Flats with cupboards & Ceiling at Balaga Near to Highway Bumper Offer First 2 Flats ✆ 9040832295, 8639417748.

Duplex Flat Ground 2BHK & 1st Floor 2 BHK N/F Each 960 Sft. Zidduvari Street, Suvarna Towers, Vizianagaram ✆ 9440250938

3 BHK Flat 1540 Sft. E/F 1st floor at Thotapalem, Naidu Colony, (opp.) Subham Function Hall, Global Towers ✆ 9440250938

Flats for sale 3BHK, 1575Sft South Facing Housing Board Colony, Srikakulam. Ph: 9110585057, 9703631656

VZM టౌన్ ఉడా కాలనీ సాయిబాబా గుడి దగ్గర గోపాల్ ఎన్‌క్లేవ్ గ్రూప్ హౌస్‌లో 1200 Sft 2BHK ఫ్లాట్ అన్ని సౌకర్యాలతో ఫర్ సేల్. ✆ 9985648460.

HOUSE FOR SALE

VZM JNTU Jn. towards RK township Nr. Orissa Daba, E/F, 222 Sq.Y. (33.3x60) 3B/R Individual House for sale. Full residential area & vastu ✆: 9703116256.

ఉడా ఇండిపెండెంట్ హౌసెస్ ఫర్ సేల్. పాత రేట్లకే ఈ ఒక్క ఆదివారం మాత్రమే. 1.5KM ఫ్రమ్ గంటస్తంభం, VZM. Con : 9652265417.

VZM, బాబామెట్టలో 123 చ॥గజాల 2BHK ఇండివిడ్యువల్ ఇల్లు (S/F, LIG 171) అమ్మకమునకు కలదు. Con : 9885244771.

167 Sq. Yds East Facing Independent House LIG-150, Babametta, VUDA Layout Ready for immediate Possession in Vizianagaram ✆ 8125120285, 9948353901.

Ind House 300Sq.yds N/F Sale Official Colony Githanjali School Beside Srikakulam Direct Parties. Ph: 9702019779

VUDA- అయ్యప్పనగర్- పూల్‌బాగ్- 3 BHK హోమ్ థియేటర్‌తో కూడిన విల్లా - West Facing. ✆ 8374852662

LAND FOR SALE

సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా - 15 ఎకరాల కొబ్బరి తోట, 2 బోర్లు, డ్రిప్, NH-16 కి దగ్గరలో, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సంప్రదించవలసిన కాంటాక్ట్ నెంబర్: 9704322999, 7337228262.

Land for Sale 50 Cents Two Road Corner Mango Garden Site Suitable for Farm House Near Bobbili ✆ 9885204366.

మామిడితోట మరియు జీడితోట మొత్తం ల్యాండ్ 18 ఎకరాలు దత్తివలేజ్‌కి 1km దూరంలో ఉంది దత్తిరాజేరు మండలం, విజయనగరం జిల్లా ✆ 8877464748

PLOT FOR SALE

CMR Layout 267 Sq.y (40x60) S/F Site for sale Near to Vizag Road. Vizianagaram C: 8074031348, 9705563456

DTCP Approved Vishnu Sree Township Pydi Bhimavaram, 60 ft. Road, W/F, 40x60= 266.6 Sq. Front side 6 Line Highway, Back Sagarmala 6 Line Coastal Road. Contact: 8008344009, 7901481189.

167 SQ.Y Residential Plot, Municipal Approval N/F, S/F, W/F Near R&B Junction, VZM Con: 9347695354.

Plots for Sale KVR Sakthidhar Phase-4లో Plots 24, 42 అమ్మకానికి కలవు. సం॥ప్ర 7396291456.

భోగాపురం ఎయిర్‌పోర్ట్ ఫ్లైఓవర్ హైవే నుంచి 1/2KM దగ్గరలో S/F 1210 చ॥గ॥ తార్‌రోడ్ ఫేసింగ్ స్థలం అమ్మకానికి కలదు. ఓనర్‌డైరెక్ట్ పార్టీస్. 9391889698, 9492746527

167 Sq West, VMRDA Diamond City, Backside of Raghu Engg. College @ Fortune Hills VUDA Layout 5KM to Airport ✆ 8522814321

Site for Sale 183 Sq. Yd Highway N/F Layout at Bobbili Town limit & 72 Sq.Yd Lanka St., North old House ✆ 9885204366.

VMRDA Approved S/F plots for sale LEGEND KANAK Phase-2, plot No.81 (274.55 Sq.Yards) and Plot No.82 (367.25 Sq.Yrds) at Sontyam. C: 9985234775, 9381538129.

Nathavalasa Tollplaza Highway Facing Layout Nr. Bhogapuram, 207 Sq.yds W/F (56.6x33) LP No. 54/2008 for Sale. ✆ 9703110207.

అర్జెంట్ సేల్
విజయనగరం గంట్యాడ నేషనల్ హైవేకి ఒక కిలోమీటర్ దూరంలో ఉన్న VMRDA లే అవుట్‌లో పడమర ఫేసింగ్ ఆఖరి ఎనిమిది ప్లాట్లు అతి తక్కువ ధరకు ఇవ్వబడును
8977 339 289

కలిదిండి గ్రూప్
అందిస్తున్న అద్భుతమైన రిసార్ట్ ప్లాట్లు విజయనగరం మరియు అనకాపల్లి సమీపంలో
- కాపుకాస్తున్న మామిడి చెట్లతో కూడిన ప్లాట్లు
- 33 అడుగుల అంతర్గత రోడ్లు
- రిసార్ట్ సదుపాయాలతో
- 200, 500, 1000 చ॥గ॥లలో
- చ॥గ॥ 3999/- (అనకాపల్లిలో)
- 4999/- (విజయనగరంలో)

మరిన్ని వివరాలకు
కలిదిండి గ్రూప్
88860 88852
88860 88853

గొట్లాం గ్రామములో మెయిన్‌రోడ్‌ను ఆనుకొని ఉన్న సూర్యనగర్ లేఅవుట్‌నందు 170 చ॥అ N/F స్థలము అమ్మబడును. వివరాలకు ✆ 9440932509.

విజయనగరం సిటీ లిమిట్స్ భోగాపురం రోడ్ ఆనుకొని లోన్ సదుపాయంతో ఉడా ప్లాట్స్ కలవు. సంప్రదించండి: 7799334841

ఆనందపురం దగ్గరలో 600 గజాలు గజం 13,000. అయినాడ 5KM 1800 గజాలు గజం 4500. రఘు ఇంజనీరింగ్ కాలేజ్ 6KM 600 గజాలు. E/F 50' రోడ్. గజం 9500. 9912104143.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

భోగాపురం, సవరవిల్లి జంక్షన్‌లో ఎయిర్‌పోర్ట్‌కి 4KM దూరంలో 1800 గ॥లు వుడా కమర్షియల్ సైట్ అమ్మకంనకు కలదు. ఫోన్ : 9866052773.

శ్రీకాకుళం దగ్గరలో సింగుపురం గ్రామాన్ని ఆనుకొని హైవేను ఆనుకొని, సర్వీస్ రోడ్ నందు మూడు సెంట్లు బిట్లు మూడు కలవు, 20 ఫీట్ రోడ్డుతో ఇల్లు కట్టుకోడానికి అనుకూలం. సెంటు 6.5 లక్షలు. కాల్ 9179897989

శ్రీకాకుళం దగ్గర సింగుపురం గ్రామాన్ని ఆనుకొని హైవే ఫేసింగ్, సర్వీస్ రోడ్ నందు, షాపులు కట్టుకొనుటకు అనుకూలమైన మూడు సెంట్లు బిట్లు 2 కలవు. సెంటు దర 9 లక్షలు. కాల్ 9179897989

విజయనగరం, గరివిడి దగ్గర, ఫామ్ ల్యాండ్స్‌లో మనీబ్యాక్/ వడ్డీలేని సులభ వాయిదాల పద్ధతిలో స్థలాలు అమ్మకం. ✆ 8801045999, 8897751115, 9490333331.

విజయనగరం టౌన్ రామనారాయణం గుడి వద్ద కేవీఆర్ లే-అవుట్‌లో ఈస్ట్ రోడ్డు పోటు Plots 80 గజాలు 9L 114 గజాలు 12L ✆ 9493707594.

PLOT FOR SALE
VUDA Approved 167 Sq.Yards 2 Plots for Sale Near Ramanarayanam Temple. Layout Facing to Chelluru-Gotlam Bypass Road Near to KVR Estate. Bank Loan Available.
✆ 9966044755/66

PROPERTY FOR SALE

2 BHK Premium Flat For Sale, 1150 SFT, New Construction with all amenities at Phoolbagh Colony Vizianagaram. Ph: 7075737797.

CONSULTANCY

We are construct ur independent, duplex & group house. quality material work in time. cost per sft 1725/- ✆ 9849155577

REPAIRS

TV REPAIR

భాస్కర్ ఎలక్ట్రానిక్ 32" LEDTV రూ.8,999/- 2సం॥లు వారంటీతో S.కోట నుండి 30కి॥మీ॥లోపు LEDTV ఇంటికి వచ్చి బాగు చేయబడును. C:8500188608.

TO LET

COMMERCIAL

VZM, పద్మావతినగర్ 2వ రోడ్డులో 3 BHK ఇల్లు ఆఫీసుకు / ప్లే స్కూలుకు / సర్వీసింగ్ సెంటర్ మొ॥ అద్దెకు ఇవ్వబడును ✆ : 9441070368.

2200 Sft. 1st floor for Rent Opp. అశోక్‌బంగ్లా, Vespa Showroomపైన, VZM C:8497961518.

VZM Town Siddarthanagar GST Office Opposite, Ground floor 2100 Sft suitable Banks, Office near RTC Complex road ✆ 9701129889, 9100994599.

JOBS

Youngsters Required for Office Boy / CC Helper in an Engineering firm Qf: 10 + Pass C: 8897955558, 9246613599.

Computer Hardware, Networking CCTV Technicians Freshers and Experienced Can Apply ITI, Diploma or and Degree Location Visakhapatnam. Contact Whatsapp 8333868686 email: info@serviceat365.com Date 23-02-2026 10:00 Am to 5:00 Pm.

Haier Exclusive Service Centerలో M.S.ఆఫీస్ సాఫ్ట్ స్కిల్స్ అనుభవజ్ఞులైన Female కావలెను. VZM ✆ 9381973800.

వైజాగ్ VZM SKL జిల్లాలో ఔట్‌సోర్సింగ్ & కాంట్రాక్ట్‌లో పనిచేయుటకు MRI X-Ray CT Lab (Tech) స్టాఫ్‌నర్స్ ANM GNM 2-4Yrs (Exp) సూపర్‌వైజర్స్ కమర్షియల్ & బుకింగ్ క్లర్క్స్ జూ॥& సి.అసిస్టెంట్స్ DEO's PO's అటెండర్స్ GTE ట్రైనీ Eng 10th Inter, ITI ఆల్ డిప్లొమా, బి.టెక్, డిగ్రీ MBA MCA జీ:19-50K Age:18-42 ఇంటర్వ్యూ: 2,3,4 10-4PM ✆ 9030022830.

వర్కర్స్ కావలెను: విశాఖపట్నంకి దగ్గర్లోఉన్న వ్యవసాయక్షేత్రం దానికి అనుబంధంగా ఉన్న గోశాలలో పనిచేయుటకు వర్కర్స్ కావలెను, ఎవరైనా కుటుంబంతో సహావచ్చి పనిచేసుకునే అవకాశంకలదు. రః గోశాలలో పనిచేయడానికి బార్యాభర్తలిద్దరికీ వేరువేరుగా తగినజీతం, ఫ్రీ వసతి, ఫ్రీ భోజనం ఏర్పాటుచేయబడును. అర్హత గలవారు వెంటనే సంప్ర॥ 7399663399.

గోశాల అసిస్టెంట్ కావలెను: విశాఖపట్నంకి 30 కిలోమీటర్ల దూరంలోఉన్న గోశాలలో పనిచేయుటకు అసిస్టెంట్ కావలెను. గోవులకి కావలసిన ఫీడ్, మేత వేయుటకు, గోమాతల ఎడల శ్రద్ధశక్తులు, భక్తిభావంఉన్న అసిస్టెంట్ కావలెను, గోవులకు సంబంధించిన అన్నిపనులు చేయగలిగినవారై ఉండవలెను. అర్హత గలవారికి తగినజీతం, ఫ్రీ భోజనం, ఫ్రీ వసతి ఏర్పాటు చేయబడును. 7680883967.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ
SUBHAGRUHA
ఉద్యోగావకాశాలు
SALARY + INCENTIVES
8106863499
9010988707

Wanted A/C Technicians, Assistants & Helpers. Qlf : ITI /10th/Inter. Exp & Freshers are preferable. ✆ 9494992999, 9392444199

Wanted Staff for a Real Estate Company, Ring Road Vizianagaram Telecallers, Accountant, Executives & Receptionists. 8186858232, 9888789369

విజయవాడ ప్లాస్టిక్ పరిశ్రమ నందు పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. అర్హత: 10th, ఇంటర్, ITI, డిప్లొమా. Email: infoampp2016@gmail.com ✆ 62810 45178. అడ్రస్: అమరావతి పాలీప్యాక్, D.No: 25-38, 4వ క్రాస్ రోడ్, కబేళా, VJA-12

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/నర్సులు/ పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

VZM ప్రముఖ హనెస్ట్ హోమ్స్ కంపెనీ నందు పనిచేయుటకు కస్టమర్ కేర్ Tele (5) F, ప్రాజెక్టు ప్రమోటర్స్ (10) M/F, కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజర్ (5) M/F, ప్రాజెక్టు మేనేజర్ (3) M, బిజినెస్ డెవలప్మెంట్ ఆఫీసర్ MBA(2) వంటమనిషి, హెల్పర్, అకౌంటెంట్ M, డ్రైవర్ M, ఉత్సాహవంతులైన M/F కావలెను. ట్రైనింగ్ & సపోర్ట్ ఇవ్వబడును. ✆8688796746.

HDFC ఫైనాన్సియల్ కన్సల్టెంట్స్ కావలెను. 10 to డిగ్రీ, జీతం 15-30k, Age:25-55y, విజయనగరం జిల్లా అంతటా పని చేయాలి ✆: 8919867018.

శ్రీతిరుమల ఆటోఫైనాన్స్ (3 వీలర్) నందు పనిచేయుటకు బిజినెస్ & కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. జీతం: 18K+2K పెట్రోల్ & ఇన్సెంటివ్ లొకేషన్ విజయనగరం, S. కోట. 9100960677.

వైజాగ్ హాస్టల్ లో పనిచేయుటకు క్లీనింగ్ స్టాఫ్ మగ పనివారు కావలెను, ఉచిత భోజనం, వసతి కల్పించబడును. ✆ 6300442703, 7670855466

సీతమ్మధార బాలయ్య శాస్త్రి లేఅవుట్ లో ఇంటిలో ఇంటిపని, వంటపని, చేసుకొని ఇంటిలో ఉండిపోవుటకు ఆడ పనిమనిషి కావలెను. Ph: 8106499542

VZM, కోట జంక్షన్, DTDC కొరియర్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ (F) కావలెను. 3.00 to 9.30, జీ: 8,500/- Con: 9885980790.

విజయవాడ అన్నదానంలో శాఖాహార వంటచేయుటకు అనుభవంగల వంటమేస్త్రీ కావలెను. హిందువులు మాత్రమే. వంటసమయం: 5AM to 7PM ✆9100427894

SBI బ్యాంకులో CSE (కస్టమర్ సపోర్ట్ స్టాఫ్) కావలెను. (ఔట్ సోర్సింగ్ జాబ్) Qlf: డిగ్రీ, B.Tech, MBA. Age: 30లోపు M/F. ✆ 8179805919.

విజయనగరం జిల్లాలో గల శ్రీరామ్ గ్రూప్ రాజాం పరిధిలోగల రూరల్ & అర్బన్ ప్రాంతాల్లో Incharges & BDE's కావలెను. Any డిగ్రీ or డిప్లొమా కలిగి ఉండాలి. మంచి Salary, PF, ESI, Yearly బోనస్ 28,000/- కలవు. అర్బన్ బ్రాంచెస్‌లో Executive Trainee (MBA or PG) (20,000) అందరికీ వయసు 36 సం.రాలు లోపు కలిగి ఉండి, మంచి అనుభవం ఉన్నవారికి మంచి శాలరీ, ప్రాధాన్యత కలదు. Products, కలెక్షన్స్, డిపాజిట్స్, చిట్స్, లైఫ్ ఇన్సూరెన్స్ ✆ 9849824071.

ఏదైనా ఉద్యోగం & మార్కెటింగ్ రంగంలో అనుభవం ఉన్నవారు డిప్యూటీ డైరెక్టర్‌గా, టీమ్ మేనేజర్స్, మహిళా సూపర్‌వైజర్‌గా వయస్సు: 35+ కల్గి ఫుల్/ పార్ట్‌టైమ్ చేయుటకు కావలెను. జీతం: 15K + ఇన్సెంటివ్. 9912411477

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

హైదరాబాద్ యూనిట్ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే మొదటినెల 5వేలు కమీషన్. వర్కర్స్ జీ:15K, ఫ్రీవసతి,ఫుడ్. 8121541212

SOLAR JOBS @ N Solutions
1. Electrical Helpers - 4 No's
2. Civil Works Helpers - 4 No's
3. Panels Cleaning Helpers - 6 No's
4. Solar Technicians - 4 No's
5. Marketing Executives - 2 No's
Contact: 9492731212, 9494703452

WANTED
Sales Girl Required - Saree Showroom (Pradeep Nagar, Vizianagaram)
Looking for a sales girl with minimum 1 year experience in Saree / Showroom Sales.
Good communication skills and customer handling required.
Immediate joining preferred.
Location: D.N. Kumar Pradeep Nagar, Vizianagaram.
Call: 8247482361

WANTED
- టెలీకాలర్స్ (Internet Experience) (8K to 10K)
- ఆఫీస్ బాయ్-01 (6K to 8K)
- ఆఫీస్ అసిస్టెంట్-01 (8K to 12K)
- ఆయా - (పార్ట్‌టైమ్)

పూర్తి బయోడేటాతో ఈ క్రింది అడ్రసుకు హాజరుకాగలరు.
ఇంటర్వ్యూ తేది: 23-02-2026 (4PM to 7PM)
FIRE CHESS SCHOOL Town Central Layout, Ring Rd. VZM
Ph:7416666567 (Only Whatsapp Message)

MARKETING/ SALES

విజయనగరంలో పని చేసేందుకు లేడీ స్టాఫ్ కావలెను. జీతం: 15000/ రియల్ ఎస్టేట్ వారికి ప్రాధాన్యత. స్వర్ణ: 9908224693

FACULTY/ TEACHERS

గాజువాక విశాఖడిఫెన్స్ అకాడమీలో హాస్టల్లో ఉండి పనిచేయుటకు Physical Education Teacher కావలెను. జీ:10K+ ఫుడ్& అకామిడేషన్. 9848577745, 9666694545

TOURS AND TRAVELS

శ్రీలంక 4/8న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

(c) eenadu

బొబ్బిలి
•బొబ్బిలి •రాజాం •గజపతినగరం •చీపురుపల్లి

సంక్షేమ పథకాల పునరుద్ధరణకు చర్యలు
చీపురుపల్లి, న్యూస్‌టుడే: భవన నిర్మాణ, ఇతర కార్మికుల సంక్షేమ పథకాల పునరుద్ధరణకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని చీపురుపల్లి సహాయ కార్మిక శాఖ అధికారిణి విజయశ్రీ తెలిపారు. శనివారం కార్మిక సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. గుర్తింపు కార్డుల స్థితి తెలుసుకోవడానికి కార్మికశాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. వివరాలకు 94925 55032 నంబరును సంప్రదించాలన్నారు.

బొబ్బిలిలో స్వచ్ఛ రథం ప్రారంభం
బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ రథాన్ని ఎమ్మెల్యే బేబీనాయన మండల పరిషత్తు కార్యాలయం వద్ద శనివారం ప్రారంభించారు. గ్రామాల్లో వినియోగించకుండా పడేసిన వస్తువులు, పాతదుస్తులు, సీసాలు తెచ్చి వాహనాల వద్ద ఇచ్చి ధర కట్టి నిత్యావసరాలు అందిస్తారు. ఎంపీపీ శంబంగి లక్ష్మి, డీవో కిరణ్‌కుమార్, ఎంపీడీవో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బోదవ్యాధి నివారణే ధ్యేయం
గుర్ల, న్యూస్‌టుడే: బోదవ్యాధి నివారణకు మాత్రల పంపిణీ కార్యక్రమం పూర్తిచేయాలని ఆ విభాగం కేంద్ర కన్సల్టెంట్ లక్ష్మణ సూచించారు. శనివారం గుర్ల, తెట్టంగిలో వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. ఈనెల 27 నాటికి మాత్రల పంపిణీ పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి సింహాచలం, గుర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

సంగమేశ్వరస్వామి హుండీ ఆదాయం లెక్కింపు
వంగర, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సంగాం సంగమేశ్వరస్వామి దేవాలయం వద్ద మహాశివరాత్రి సందర్భంగా వారం రోజులు ఘనంగా జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా టికెట్లు, హుండీ ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఈవో శ్యామలరావు, అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బోను ఆనందరావు సమక్షంలో శనివారం లెక్కించారు. మొత్తం రూ.6.31 లక్షలు వచ్చినట్లు తెలిపారు.

'భక్తుల మనోభావాలు దెబ్బతీశారు'

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బేబీనాయన, కూటమి నాయకులు

బొబ్బిలి, న్యూస్‌టుడే: వైకాపా నాయకులు తిరుపతి లడ్డూను కల్తీ చేసి కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారని ఎమ్మెల్యే బేబీనాయన, కూటమి నేతలు ఆరోపించారు. శనివారం కోటలో విలేకరులతో మాట్లాడారు. వారు చేసిన తప్పులను కూటమి ప్రభుత్వంపై నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. మండలంలో వైకాపా సభ్యులు పాదయాత్రలో వేంకటేశ్వరస్వామి చిత్రపటాలను పట్టుకుని నిరసన చేయడం తగదన్నారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి గిరడ అప్పలస్వామి, భాజపా నాయకుడు గిరిబాబు, హిందూ ఉత్సవ సమితి ప్రతినిధి మెంట స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.
గజపతినగరం: వైకాపా నాయకులను వేంకటేశ్వరస్వామి క్షమించరని జనసేన పీఏసీ సభ్యురాలు పడాల అరుణ అన్నారు. గజపతినగరంలో మాట్లాడారు.

అకడమిక్ కౌన్సిలర్‌గా నియామకం
బొబ్బిలి, న్యూస్‌టుడే: ఏపీటీఎఫ్ రాష్ట్ర అకడమిక్ కౌన్సిలర్‌గా బొబ్బిలికి చెందిన జేసీ రాజు రెండోసారి ఎంపికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల నుంచి సమాచారం వచ్చినట్లు శనివారం ఆయన తెలిపారు. ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటం చేయనున్నట్లు వెల్లడించారు. జిల్లా నాయకులు ఎం.మదన్ మోహన్, శ్రీను, ప్రవీణ కుమార్, చిన్నారావు, శర్మ అభినందనలు తెలిపారు.

పశువైద్య విద్యార్థులకు యాంటీ రేబిస్ టీకాలు
గరివిడి, న్యూస్‌టుడే: జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధుల నుంచి రక్షణ పొందేందుకు యాంటీ రేబిస్ టీకాలు ఉపయోగపడతాయని గరివిడి పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ మక్కేన శ్రీను అన్నారు. జూనోటిక్ వ్యాధుల నివారణ దినోత్సవంలో భాగంగా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రేబిస్ నిరోధక టీకాలను శనివారం వేశారు.

ఆరాధ్య దేవత.. అభయ ప్రదాత
నేటి నుంచి పోలిపల్లి పైడితల్లి 100వ జాతర

న్యూస్‌టుడే - రాజాం గ్రామీణం, రాజాం: ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం రాజాం పట్టణంలోని పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ జాతరకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈనెల 22 నుంచి 24 వరకు రాష్ట్ర పండగగా జరగనుంది. ప్రభుత్వం రూ.50 లక్షలు కేటాయించడంతో మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించనున్నారు. క్యూలైన్లు, బారికేడ్లు, విద్యుత్తు దీపాల అలంకరణ ఏర్పాట్లు జరిగాయి.

సీసీ కెమెరాలు, డ్రోన్లతో పర్యవేక్షణ..
చీపురుపల్లి డీఎస్పీ రాఘవులు, రాజాం సీఐ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో 300 మంది పోలీసులు.. 21 సీసీ కెమెరాలు, డ్రోన్లతో పర్యవేక్షించనున్నారు. మార్కెట్ యార్డు, ఆర్‌సీఎం చర్చి స్థలం, పోలీసు క్వార్టర్స్, ఫైర్ స్టేషన్, పలలక్ష్మి స్కూల్ ప్రాంతాల్లో ద్విచక్రవాహనాలు, కార్ల పార్కింగ్‌ను కేటాయించారు. భక్తులకు తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. యాత్రలో పారిశుద్ధ్య నిర్వహణకు 50 మంది కార్మికులను తీసుకొచ్చారు.

ప్రత్యేక పూజలు..
ఆలయ ధర్మకర్త కుటుంబ సభ్యుల తొలి పూజతో ఆదివారం జాతర ప్రారంభమవుతుంది. మొదటిరోజు ప్రత్యేక పూజలు జరుగుతాయి. రెండోరోజు ప్రత్యేకాలంకరణ చేపట్టి దర్శనం కల్పిస్తారు. చివరి రోజు మంగళవారం ప్రత్యేక పుష్పాలంకరణ, ఘటాల ఊరేగింపు తదితర కార్యక్రమాలు జరుగుతాయి.

సాంస్కృతిక కార్యక్రమాలు..
22న ఉత్తరాంధ్రస్థాయి నృత్య పోటీలు, సినీ గాయకుల బృందంతో ఆర్కెస్ట్రా ఉంటుంది. 23న ఈటీవీ నటుల ప్రత్యేక కార్యక్రమం, డ్యాన్స్ హంగామా. 24న చివరిరోజు ఈటీవీ, మాటీవీ గాయకులతో పలు కార్యక్రమాలు ఉంటాయి. బాణసంచా కార్యక్రమం నిర్వహిస్తారు.

పోలిపల్లి పైడితల్లి

దర్శనం ఇలా..
భక్తులకు ఉచిత దర్శనం కల్పిస్తారు. చీర మొక్కుబడికి రూ.20, ప్రత్యేక దర్శనానికి రూ.50 టికెట్ పెట్టారు. ఉచిత, మొక్కుబడి దర్శనాలను ఒకే క్యూలైనులో అనుమతిస్తారు. చేతిలో చీర, కోడి ఉంటే టికెట్ తీసుకోవాలి. ఈ రెండు క్యూలైన్లు ఆలయం ముందు నుంచి ఏర్పాటు చేశారు. రూ.100 శీఘ్ర దర్శనం టికెట్ తీసుకున్న వారు ఆలయం వెనుక నుంచి వెళ్లాలి.

పాఠశాలలు శిథిలమవుతున్నా పట్టించుకోరా?
బాడంగి, న్యూస్‌టుడే: మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ యజ్జల లక్ష్మీ అధ్యక్షతన శనివారం సర్వసభ్య సమావేశం జరిగింది. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరుకుందని, పట్టించుకోవడంలేదని సర్పంచి కండి రమేష్ ఎంఈవో లక్ష్మణదొరపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు సభ్యులు తమ పరిధిలోని సమస్యలను లేవనెత్తారు. వైస్ ఎంపీపీ పాలవలస గౌరు, జడ్పీటీసీ పెద్దింటి రామారావు, మాజీ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కరరావు, ఎంపీడీవో శంబంగి రామకృష్ణ పాల్గొన్నారు.

అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు కల్పించాలి
గుర్ల, న్యూస్‌టుడే: పరిశ్రమల పేరిట భూసేకరణ వద్దని మండల సమావేశంలో తీర్మానించినట్లు ఎంపీపీ ప్రమీల తెలిపారు. శనివారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. గ్రామాల్లో ఉపాధి పనులు కల్పించడానికి ఇబ్బందులేమిటని ప్రశ్నించారు. అన్ని గ్రామాల్లో పనులు కల్పించాలని ఆదేశించారు. సభ్యులు పలు సమస్యలు తెలిపారు. ఎంపీడీవో రవికుమార్, వైస్ ఎంపీపీలు తిరుపతిరావు, లక్ష్మి పాల్గొన్నారు.

పాసుపుస్తకాల్లో తప్పులు సరిచేయండి
రామభద్రపురం, న్యూస్‌టుడే: మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. పట్టాదారు పాసుపుస్తకాల్లో తప్పులు వస్తున్నాయని సభ్యులు లేవనెత్తారు. ఇరిగేషన్ అధికారులకు బదులు లస్కర్లు సమావేశానికి రావడంపై మండిపడ్డారు. జడ్పీటీసీ సభ్యురాలు అప్పికొండ సరస్వతమ్మ, ఎంపీడీవో రత్నం పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి అందజేత.. తెర్లాం: తెర్లాం గ్రామానికి చెందిన శనపతి రాము కుమార్తె జ్ఞానవర్షిణి అనారోగ్యంతో బాధపడుతోంది. ఎమ్మెల్యే బేబీనాయన విషయం తెలుసుకుని సీఎం సహాయనిధి నుంచి రూ.లక్ష మంజూరు చేయించారు. చెక్కును కోటలో అందజేశారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పట్టణంలోని ఐరిస్ ఉన్నత పాఠశాలలో శనివారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం జరిగింది. విద్యార్థులు సరైన దారిలో వెళ్లాలని పాఠశాల కరస్పాండెంటు వి.విజయకుమార్, డైరెక్టర్ వసంత కుమారి సూచించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపల్ శంకరరావు పాల్గొన్నారు.

కొత్తబగ్గాంలో అగ్నిప్రమాదం
గజపతినగరం, న్యూస్‌టుడే: మండలంలోని కొత్తబగ్గాం గ్రామంలో ఓ వ్యక్తి కాల్చి పడేసిన సిగరెట్ అంటుకుని దాన చంద్రరావుకు చెందిన గడ్డివాము కాలిపోయిన ఘటన శనివారం చోటుచేసుకుంది. అగ్నిమాపక కేంద్రానికి సమాచారమివ్వడంతో మంటలను అదుపు చేశారు. రూ.20 వేలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయారు.

చీపురుపల్లి శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవ శుభాకాంక్షలు
Advt.Special Feature

చీపురుపల్లి: చీపురుపల్లిలో ఈనెల 22 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న జాతరకు 500 మంది పోలీసులతో భారీ బందోబస్తు

కనకమహాలక్ష్మి జాతర ఏర్పాట్ల పరిశీలన
ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా అదనపు ఎస్పీ పి.సౌమ్యలత తెలిపారు. ఈ మేరకు దేవాదాయశాఖ సహాయ కమిషనర్ కె.శిరీష, డీఎస్పీ ఎస్.రాఘవులతో కలిసి ఆమె శనివారం పరిశీలించారు. వీఐపీల దర్శనాల సమయంలో భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. క్యూలైన్ల ఏర్పాటు, వీఐపీ దర్శనాల మార్గం, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగే ప్రాంగణాన్ని పరిశీలించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ గవిడి నాగరాజు, ఈవో ఎస్.నానాజీబాబును అడిగి తెలుసుకున్నారు. 22, 23, 24 తేదీల్లో పుర్రేయవలస కూడలి వద్ద గల మైదానంలో శ్రీకాకుళం- చీపురుపల్లి బస్సులు నిలుపుదల చేయాలని ఎస్సై దామోదర్ తెలిపారు. భారీ వాహనాలను అనుమతించేది లేదని స్పష్టం చేశారు.

చీపురుపల్లికి పండగొచ్చింది

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లి పట్టణంలో నేటి నుంచి మూడు రోజుల పాటు జరగనున్న కనకమహాలక్ష్మి జాతర నేపథ్యంలో పట్టణాన్ని ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. విజయనగరం- పాలకొండ, శ్రీకాకుళం ప్రధాన రహదారులు విద్యుత్తు దీపాలంకరణతో మెరుస్తున్నాయి. దేవస్థానం, జాతర ప్రాంగణం సందడిగా మారింది. పట్టణంలో సందడి నెలకొంది.

రాజాం ముస్తాబైంది


రాజాం గ్రామీణం, న్యూస్‌టుడే: రాజాం పట్టణంలో నేటి నుంచి మూడు రోజుల పాటు జరగనున్న పోలిపల్లి పైడితల్లి జాతరకు సర్వం సిద్ధం చేశారు. పట్టణాన్ని ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. విద్యుత్తు దీపాల కాంతులతో ఆకర్షణీయంగా కనిపిస్తోంది. జనాలతో పండగ వాతావరణం వచ్చింది.





విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

మర్యాదపూర్వక కలయిక

విజయనగరం అర్బన్, గ్రామీణం: కలెక్టర్ ఎస్. రాంసుందర్‌రెడ్డి శనివారం సాయంత్రం గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజును బంగ్లాలో మర్యాదపూర్వకంగా కలిశారు. మొక్క అందించారు. ❖ జొన్నవలసకు చెందిన రాజేష్‌బాబు తండ్రి పీఎల్ఎన్.రాజు ఇటీవల మరణించగా.. బాధిత కుటుంబాన్ని అశోక్ పరామర్శించారు.

వ్యర్థాల రహిత సమాజ నిర్మాణానికి కృషి

విజయనగరం పట్టణం, నెల్లిమర్ల, ఎల్.కోట, న్యూస్‌టుడే: వ్యర్థ, చెత్త రహిత సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని, ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలని సహాయ కమిషనరు కె.అప్పలరాజు పిలుపునిచ్చారు. శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా విజయనగరంలోని ఎంఆర్ ఫార్మసీ కళాశాల ప్రాంగణంలో జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడారు. కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఒకటో పట్టణ పోలీసు స్టేషన్ ఎదురుగా ఉన్న చిరు వ్యాపారులకు చెత్త బుట్టలను అందజేశారు. ప్రజారోగ్య అధికారి కె.సాంబమూర్తి, ఉద్యాన శాఖ ఏడీ సంతోష్, కళాశాల ప్రిన్సిపల్ ఎం.రామయ్య తదితరులు పాల్గొన్నారు. ● ఎల్.కోటలో ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, నెల్లిమర్లలో ఛైర్‌పర్సన్ బంగారు సరోజని, కమిషనరు ఎస్.జనార్దనరావు, ఎంపీడీవో రామకృష్ణారావు ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి.

ఫార్మసీ కళాశాల ఆవరణలో మొక్క నాటుతున్న సహాయ కమిషనరు

మాతృభాషా దినోత్సవం

వేపాడ మండలంలోని బక్కునాయుడుపేట అంబేడ్కర్ గురుకులంలో శనివారం మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన తెలుగు తల్లి నృత్యం అందర్నీ ఆకట్టుకుంది. ప్రిన్సిపల్ టి.జయశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, వేపాడ

రూ.5.64 కోట్లతో 40 పనులు

ఆర్థిక సంఘం నిధుల వినియోగానికి చర్యలు

- న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలో 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగానికి ఏడీపీ(యాక్షన్ డెవలప్‌మెంట్ ప్లాన్) పచ్చజెండా ఊపింది. ఈమేరకు రూ.5.64 కోట్లతో 40 పనులు చేయనున్నారు. టెండర్ల అనంతరం ప్రారంభం కానున్నాయి. 2021-24 మధ్య కాలంలో వచ్చిన నిధులను మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతిపాదించకపోవడంతో ఆమోదం లభించలేదు. కాలువలు, రోడ్లు.. ఇతర ప్రక్రియలను అన్నింటినీ ఒకే పద్దు కింద నమోదు చేశారు. దీంతో వాటిని రద్దు చేసి, కొత్త వాటిని ప్రతిపాదించారు.

ధర్మపురిలోని విల్లాస్ దారిలో రూ.13.78 లక్షల నిధులతో రోడ్డు వేయనున్నారు

ముందుకొస్తున్న గుత్తేదారులు..

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గుత్తేదారులకు సకాలంలో బిల్లు చెల్లింపులు జరుగుతుండటంతో సాధారణ, గ్రాంట్ నిధులతో పనులు చేయడానికి ముందుకు వస్తున్నారు. ఇటీవల సంక్రాంతికి ముందు రూ.3.20 కోట్ల పెండింగ్ బిల్లులు విడుదలయ్యాయి.

ఇంత వరకు ఇలా..

15వ ఆర్థిక సంఘం నిధుల్లో ఇప్పటివరకు రూ.7.44 కోట్లతో 57 పనులు ప్రతిపాదించారు. వాటిలో రూ.4.20 కోట్లతో 35 పూర్తయ్యాయి. మరో అయిదు ప్రగతిలో ఉన్నాయి. రూ.60.69 లక్షల విలువైన ఎనిమిది పనులు ప్రారంభం కావాలి.

కేటాయింపుల్లో కొన్ని(రూ.లక్షల్లో)

- ❖ గాయత్రీనగర్‌లో సీసీ కాలువలు: 30
- ❖ ద్వారకానగర్-1లో సీసీ రోడ్డుకు: 20
- ❖ ధర్మపురి విల్లాస్ దారిలో ప్రధాన రహదారి అభివృద్ధి: 13.78
- ❖ ఆర్టీసీ జోనల్ వర్క్‌షాపు దారిలో డ్రైన్: 14
- ❖ సృష్టి రెసిడెన్సీ- జగన్నాథ ఎన్‌క్లేవ్ మధ్య డ్రైన్: 11.40
- ❖ మేదరవీధి కెటిల్ డిపో షెడ్ దగ్గర రోడ్డు: 26.75
- ❖ కామాక్షినగర్‌లో సీసీ దారి: 12.86
- ❖ తిరుమలనగర్‌లో రహదారి: 15.09
- ❖ కంటోన్మెంట్ ప్రాంతంలో బీటీ రోడ్డు: 30
- ❖ తాగునీటి పనులు: రూ.1.25 కోట్లు
- ❖ ఇతరత్రా వాటికి: రూ.41 లక్షలు

త్వరలో టెండర్లు..

'ఉన్నతాధికారుల ఆమోదం మేరకు త్వరలో టెండర్లు పిలవనున్నాం. టైడ్, అన్‌టైడ్ నిధులను వినియోగిస్తున్నాం. తొలి దశలో రోడ్లు, కాలువలకు ప్రాధాన్యం ఇస్తున్నాం' అని నగరపాలక సంస్థ ఈఈ ప్రసాద్ తెలిపారు.

● ఎన్సీఎస్: ఫంకీ ● శ్రీకృష్ణ: కపుల్ ఫ్రెండ్లీ ● ఆదిత్య: నిలవే ● లీలామహల్: నారీ నారీ నడుమమురారీ, మన సంతా నువ్వే ● రంజనీ స్క్రీన్-1: హేయ్ బల్వంత్ ● శివరంజనీ స్క్రీన్-2: మన శంకరవరప్రసాద్‌గారు, నవాబ్ కాఫీ ● హిమగిరి: మన శంకరవరప్రసాద్‌గారు ● సప్తగిరి: హేయ్ బల్వంత్ - న్యూస్‌టుడే, కంటోన్మెంట్

తెరపై ఈనాడు

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

విజయనగరం పట్టణం	80089 02900
విజయనగరం గ్రామీణం	80085 74317
ఎస్.కోట	80085 74326
భోగాపురం	70959 54646

?: వైఎస్సార్ నగర్ సమీపంలో 15 వీధి దీపాలు వెలగడం లేదు. - స్థానికులు
❖ సిబ్బందిని పంపించి, బాగు చేయిస్తాం. - రత్నాకర్, డీఈఈ, విద్యుత్తుశాఖ

?: రింగురోడ్డు నుంచి జొన్నగుడ్డి పాఠశాలకు వెళ్లే దారి అధ్వానంగా మారింది. - స్థానికులు
❖ పరిశీలించి, మరమ్మతులు చేయిస్తాం. - ప్రసాద్, ఈఈ, నగరపాలక సంస్థ

?: దాసన్నపేట రైతుబజారు, వినాయకనగర్ దారిలో కుక్కలు ఎక్కువగా ఉన్నాయి. - స్థానికులు
❖ కుక్కలకు సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు చేయిస్తాం. - కె.సాంబమూర్తి, ప్రజారోగ్య అధికారి

- న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

నెల్లిమర్ల: ఉపాధ్యాయుల యూనియన్ నాయకుడు ఎ.బ్రహ్మానందం సేవలు చిరస్మరణీయమని డీసీసీబీ మాజీ ఉపాధ్యక్షుడు, జనసేన పార్టీ నాయకుడు వెంకటరమణ అన్నారు. నెల్లిమర్లలో బ్రహ్మానందం వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన జ్ఞాపకార్థం 'మతమా మానవత్వమా' నాటకాన్ని ప్రదర్శించారు. ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన 15 మందిని సత్కరించారు. ఎంఈవోలు సూర్యనారాయణమూర్తి, రామారావు పాల్గొన్నారు.

ముందుంది నుయ్యి.. చూసి అడుగెయ్యి

వేపాడ మండలంలోని భర్తవానిపాలెం నుంచి బల్లంకి వెళ్లే రహదారిలో నేలబావి ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. సమీపంలోని బోరు బావి నుంచి వచ్చే మురుగు నీటిని దీనిలోకి మళ్లించారు. రాత్రి సమయంలో ఈ మార్గంలో ప్రయాణించేవారికి ప్రమాదం పొంచి ఉంటోందని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించకుంటే భారీ ప్రమాదం సంభవిస్తుందని వాపోతున్నారు. - న్యూస్‌టుడే, వేపాడ

ప్రమాదకరంగా ప్రయాణం

జిల్లాలోని పలు మార్గాల్లో విద్యార్థులు ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నారు. ఆయా రూట్లలో బస్సులు లేకపోవడం, ఆటో చోదకులు పరిమితికి మించి ఎక్కించుకుంటుండటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక్కో వాహనంలో 20 మందికి మించి ప్రయాణిస్తున్నారు. ఏమాత్రం అదుపు తప్పినా ముప్పు తప్పదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, ఈ పరిస్థితి అదుపు చేయాలని డిమాండు వినిపిస్తోంది. - న్యూస్‌టుడే, విజయనగరం మయూరి కూడలి

అధ్వానంగా సాగునీటి కాలువ

చిత్రంలో కనిపిస్తోంది డ్రైన్ కాదండోయ్. జామి అన్నమరాజుపేట కాలువ. తాటిపూడి జలాశయం నుంచి మిగులు జలాలు వస్తాయి. జామి, భీమసింగి, అన్నమరాజుపేటకు చెందిన 2,200 ఎకరాలకు సాగు నీరు అందుతుంది. చాలా ఏళ్ల నుంచి పూడికలు తీయలేదు. దీంతో చెత్తా చెదారంతో నిండి అధ్వానంగా దర్శనమిస్తోంది. ఉపాధిహామీ నిధులతో పనులు చేయాల్సి ఉన్నా.. చర్యలు కానరావడం లేదు. సమస్యను నీటిపారుదల శాఖ ఏఈ సంతోష్‌కుమార్ వద్ద ప్రస్తావించగా రూ.10 లక్షలతో ప్రతిపాదనలు పంపామని, నిధులు వచ్చాక పనులు ప్రారంభిస్తామన్నారు. - న్యూస్‌టుడే, జామి

ప్రధాన దారిలో గుంతలు

నగరంలో ప్రధాన దారులు గుంతలతో అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. ఏటా వీటిని పూడ్చడానికి నిధులు కేటాయిస్తున్నా, మరమ్మతులు మూణ్నాళ్ల ముచ్చటగానే మిగులుతున్నాయి. స్థానిక కంటోన్మెంట్ నుంచి గూడ్స్ షెడ్డు కూడలికి వెళ్లే రహదారి గోతులమయంగా మారింది. నిత్యం ఈ దారిలో వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గంట్యాడ, గజపతినగరం వైపునకు వెళ్లడానికి ఇదే ప్రధాన మార్గం. పరిశీలించి చర్యలు తీసుకుంటామని ర.భ.శాఖ జేఈ విజయ్ తెలిపారు. - న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

కల్వర్టుతో కలవరం

విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలో కొన్ని నెలలుగా కల్వర్టులు మరమ్మతులకు నోచుకోవడం లేదు. శిథిలమై అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. పలుచోట్ల కాలువలు నిర్మిస్తున్నప్పటికీ వాటిపై పలకలు వేయడం లేదు. స్థానిక పావనీనగర్‌లో కల్వర్టుపై పలకలు లేక రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని స్థానికులు చెబుతున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఈఈ ప్రసాద్ తెలిపారు. - న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

కవులు, రచయితలకు సన్మానం

కంటోన్మెంట్, డెంకాడ, నెల్లిమర్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వ కార్యాలయాల్లో అన్ని కార్యకలాపాలను తెలుగు భాషలోనే కొనసాగించాలని సవ్యాంధ్ర గ్రంథాలయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.షణ్ముఖరావు, తప్ప విజయకుమార్ విజ్ఞప్తి చేశారు. మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయనగరం జిల్లా ప్రజా గ్రంథాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. అనంతరం కవులు, రచయితలు చీకటి దివాకర్, నాలుగెస్సుల రాజు, గంట్రెడ్డి శ్రీను, బోడి ఆదినారాయణను సత్కరించారు. ● అంబటివలస చింతపల్లి వారి స్కూల్‌లో ప్రభుత్వ చెల్లూరి రమణ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. లోని మండల పరిషత్తు పాఠశాలలో వేడుకలు జరిగాయి. చిన్నారుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. ● డెంకాడ మండలంలోని రఘుమండ పాఠశాలలో 'నా తరగతి గది ఒక దేవాలయం' నాటిక ఆకట్టుకుంది. ● ఎ.రేణుక రాసిన 'రవికె' కవిత సంపుటిని సాహితీ స్రవంతి విజయనగరం శాఖ ఆధ్వర్యంలో గురజాడ గృహంలో ఆవిష్కరించారు. ● విజయనగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ కె.రేఖ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

'నీచ రాజకీయాలకు పరాకాష్ఠ'

డెంకాడ, న్యూస్‌టుడే: వైకాపా నాయకులు చెప్పులు వేసుకుని వేంకటేశ్వరస్వామి ఫొటోలను పట్టుకుని నినాదాలు చేయడం వారి నీచ రాజకీయాలకు పరాకాష్ఠ అని నెల్లిమర్ల ఎమ్మెల్యే మాధవి అన్నారు. డెంకాడ మండలంలోని గంట్లాం వేంకటేశ్వరస్వామి ఆలయంలో కూటమి నాయకులతో కలిసి శనివారం పూజలు చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం దేవుణ్ని వాడుకోవడం అత్యంత హేయనీయమైన చర్య అన్నారు. ❖ ఎస్.కోట: మండలంలోని భర్తవానిపాలెం కలియుగదైవం కళ్యాణ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పూజలు చేశారు. శాసన మండలిలో వైకాపా సభ్యులు చెప్పులు వేసుకుని వెంకన్న చిత్రపటాలు పట్టుకుని అపచారానికి పాల్పడ్డారన్నారు. పీఏసీఎస్ ఛైర్మన్ జీఎస్.నాయుడు, తెదేపా మండలాధ్యక్షుడు బోకు తదితరులు పాల్గొన్నారు.

గంట్లాంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు

వేపాడ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. వేపాడ మండలంలోని భర్తవానిపాలెం- బల్లంకి రోడ్డుకు ఇరువైపులా రూ.20 లక్షలతో నిర్మించనున్న రక్షణ గోడ నిర్మాణానికి శనివారం భూమి పూజ చేశారు. అనంతరం నీలకంఠాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో తాగునీటి సౌకర్యాన్ని ప్రారంభించారు. సర్పంచి దేవి, తెదేపా వేపాడ మండలాధ్యక్షుడు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

రక్షణ గోడ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే

నాణ్యతతో పనులు.. నెల్లిమర్ల, భోగాపురం, న్యూస్‌టుడే: అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించకూడదని ఎమ్మెల్యే నాగమాధవి అన్నారు. కొండవెలగాడ నుంచి విజయనగరం మద్దువలస వరకు రహదారి పనులకు శనివారం భూమి పూజ నిర్వహించారు. ● ముంజేరులోని పార్టీ కార్యాలయంలో 9 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు.

మహిళా సంఘాల బలోపేతానికి చర్యలు

విజయనగరం మయూరి కూడలి, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల బలోపేతానికి సమష్టి కృషి చేయాలని డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్ అన్నారు. శనివారం విజయనగరంలోని జిల్లా సమాఖ్య భవనంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. కార్యవర్గ సభ్యులు బాధ్యతలను తెలుసుకుని, విధిగా నిర్వహించాలన్నారు. జవాబుదారీతనం తప్పనిసరి అని పేర్కొన్నారు. ప్రతి సభ్యురాలికీ పథకాలు అందేలా చూడాలన్నారు. ఏపీడీ సావిత్రి, డీపీఎంలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్

26 నుంచి రాజగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలోని కొత్తపేట మండపం వీధిలో కొలువుదీరిన రుక్మిణీ సత్యభామ సమేత మన్నార్ రాజగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను ఈనెల 26 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఈవో ఎం.వంశీలక్ష్మి తెలిపారు. శనివారం ఆలయ కమిటీ సభ్యులతో ఉత్సవాల ఆహ్వానప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తొలిరోజు ఉదయం పుణ్యాహవచనం, పరిషత్తు ప్రార్థన, దీక్షాధారణ, 27న యాగశాల, అగ్ని ప్రతిష్ఠాపన, గరుడ దేవత హోమం, ధ్వజారోహణ, సాయంత్రం తిరువీధి ఉత్సవం, కల్యాణం, 28న నిత్య హోమాలు, దీపోత్సవం తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు.

ఆహ్వాన ప్రతులు ఆవిష్కరిస్తున్న ఈవో వంశీలక్ష్మి, ఆలయ కమిటీ సభ్యులు



శృంగవరపుకోటలోని సర్వేపల్లి పాఠశాలలో శనివారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కరస్పాండెంటు సన్యాసిరావు, డైరెక్టర్లు వెంకట్రావు, సుశీల, ప్రిన్సిపల్ పైడిరాజు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, ఎస్.కోట

హుండీ ఆదాయం రూ.15.30 లక్షలు

ఎస్‌కోట: పుణ్యగిరి క్షేత్రానికి మహాశివరాత్రి సందర్భంగా రూ.15,30,890 ఆదాయం వచ్చినట్లు ఈవో నాగేంద్ర తెలిపారు. టిక్కెట్లు ద్వారా రూ.5,32,400, ప్రసాదాలు- రూ.1,67,400, కానుకలు- రూ.34,004, హుండీ రూ.7,85,086, కేశఖండన ద్వారా రూ.12,000 వచ్చాయన్నారు.

జామి జాతరకు బస్సులు

ఎస్‌కోట: జామి ఎల్లారమ్మ జాతర సందర్భంగా ఈనెల 24న జామి- కొత్తవలస మధ్య 8 ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని డిపో మేనేజరు కె.సుదర్శనరావు తెలిపారు.

విజయవంతానికి పిలుపు

కొత్తవలస: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మార్చి 2, 3వ తేదీల్లో కేంద్రాలను మూసివేసి విజయవాడలో నిరసన చేపట్టనున్నట్లు యూనియన్ అధ్యక్షురాలు సీహెచ్.తులసి తెలిపారు.

భోగాపురం సబ్ రిజిస్ట్రార్‌గా తేజ

భోగాపురం: భోగాపురం సబ్ రిజిస్ట్రార్‌గా తేజ శనివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన ఎస్.కోట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విధులు నిర్వహించారు. ప్రజలకు పారదర్శకంగా సేవలందిస్తామన్నారు.

అవీ..ఇవీ..అన్నీ

క్రీడలతో మానసికోల్లాసం

విజయనగరం బాబామెట: యువతీయువకుల్లో ప్రతిభను వెలికితీసేందుకు కేంద్రం మేరా యువ భారత్ పేరిట క్రీడాపోటీలు నిర్వహిస్తోందని జిల్లా యువజన అధికారి ప్రేమ్‌భరత్ కుమార్ అన్నారు. క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. విజయనగరంలోని అయోధ్య మైదానంలో వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ తదితర పోటీల్లో క్రీడాకారులు తలపడ్డారు.

సద్వినియోగం చేసుకోవాలి

భోగాపురం: రీసర్వే ద్వారా భూముల తగాదాలు తొలగుతాయని, సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దారు రమణమ్మ అన్నారు. గూడెపువలసలో గ్రామసభ నిర్వహించి అవగాహన ర్యాలీ చేపట్టారు. సర్వే సిబ్బందికి సహకరించాలని రైతులకు సూచించారు.

రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

జరజాపుపేట(నెల్లిమర్ల): రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను సక్రమంగా వియోగించుకోవాలని రాష్ట్ర నాగవంశం డైరెక్టర్ సత్యవతి అన్నారు. జరజాపుపేటలోని సీసీ రహదారి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.

చికిత్సాలయానికి తరలింపు

ఎస్.కోట: ఎస్.కోటలో మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న 47 ఏళ్ల మహిళకు రెడ్‌క్రాస్ ప్రతినిధులు అండగా నిలిచారు. మనోబంధు ఫౌండేషన్ సహకారంతో విశాఖలోని మానసిక చికిత్సాలయానికి తరలించారు.

రాములోరికి పూజలు

జామి, న్యూస్‌టుడే: మండలంలోని పాత అంబేడ్కర్ నగర్‌లో గల సీతారామలక్ష్మణ సమేత ఆలయ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహాలకు పాలాభిషేకం చేశారు. ఎస్బీఐ విశ్రాంత జనరల్ మేనేజరు అప్పారావు పాల్గొన్నారు.

నీరు వస్తేనే చెల్లింపులు

ఎల్.కోట: జల్‌జీవన్ మిషన్ పనుల్లో లోపాలు కనిపించినా, రక్షిత నీరు రాకపోయినా చెల్లింపులు నిలిపివేస్తామని విజిలెన్స్ డీఈఈ రమణ ప్రభాత్ తెలిపారు. కోనమసివానిపాలెంలో ఇంటింటి కుళాయిలను పరిశీలించారు.

ఎల్లమ్మ తల్లికి మొక్కులు

కంటోన్మెంట్: రంజనీ థియేటర్ సమీపంలోని ఎల్లమ్మతల్లి సిరుల మహోత్సవం ఈనెల 22 నుంచి మూడు రోజుల పాటు జరగనుంది. ఇందులో భాగంగా జొన్నగుడ్డి వద్ద గల వనంగుడిలో పూజలు నిర్వహించారు.

క్షేత్ర స్థాయిలో పరిశీలన

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస మేజరు పంచాయతీకి చెందిన వాణిజ్య సముదాయాల్లోని దుకాణాల కేటాయింపు గడువు ఈ మార్చితో ముగుస్తుండటంతో కొత్తగా వేలం వేసేందుకు డీఎల్‌పీవో శిరీషారాణి శనివారం క్షేత్రస్థాయిలో పరిస్థితిని తెలుసుకున్నారు. తమ జీవనోపాధి దెబ్బతినకుండా ఇవ్వాలని పలువురు దుకాణదారులు కోరారు. అద్దె తగ్గించాలని కోరారు. డిప్యూటీ ఎంపీడీవో ఎం.శ్రీదేవి, ఇన్‌ఛార్జి కార్యదర్శి కృష్ణతో సమీక్షించారు. బకాయిలపై ఆరా తీశారు. ● కొత్తవలస, న్యూస్‌టుడే: పరిసరాల శుభ్రతకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని డీఎల్‌పీవో అన్నారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో భాగంగా కొత్తవలస కూడలిలో మానవహారం నిర్వహించి పారిశుద్ధ్య కార్మికులు, పంచాయతీ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.

దుకాణదారులతో మాట్లాడుతున్న డీఎల్‌పీవో శిరీషారాణి

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, Vizianagaram Branch-I, Vizianagaram**, I issue the following notice to general public. My client intends to grant loan to **SMT. GUDIVADA SWARNA KUMARI** W/o G Thammi Naidu by keeping the below mentioned schedule property as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Vizianagaram District, Chipurupalli Sub-District, Garividi Mandalam, Kapusambam Gram panchayat and village accounts covered by S.No.131-1 in which **Plot No.237** an extent of 83.33 Sq. yards or 70.56 Sq. meters of vacant site is measured and bounded by:
East: Plot No.236 site - 50 feet or 15.00 meters, **South:** 20 feet wide road -15 feet or 4.50 meters, **West:** Plot No.238 site - 50 feet or 15.00 meters, **North:** Plot No.203 site - 15 feet or 4.50 meters

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates
S-2, Bharat Apartments, Behind Rythu bazar, Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam Dt.21.02.2026
Mobile No. 9885166648
Mail: sreenivaskoduri@gmail.com

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, Vizianagaram Branch-II, Vizianagaram**, I issue the following notice to general public. My client intends to grant loan to **Mr. SABBAVARAPU MAHESH** S/o S Madhava Rao by keeping the below mentioned schedule property of **SMT. SABBAVARAPU APPALA NARASAMMA** W/o S Madhava Rao as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULES OF THE PROPERTY

Vizianagaram District, Nellimarla Sub-District, Nellimarla Mandalam, Saliwada Gram panchayat and village accounts covered by S. No.73-20, New S. No.73-19 part an extent of Ac.0.13.5 cents and old No.73-21, New S. No.73-20 an extent of Ac.0.08 cents totaling Ac.0.21.5 cents or 1040.6 sq. yards or 870.073 Sq. meters of site together with RCC building with plinth area of 2500 SFT bearing D.No.1-170, assessment No.170 is bounded by: **EAST :** Dry land of Kuppili Narayana Rao Pastor Gari Land; **SOUTH :** 3 feet width water flowing canal between this property and property of Chandaka Suryanarayana; **WEST:** Remaining land of vendors; **NORTH :** Road

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu bazar, Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam Dt.21.02.2026
Mobile No.9885166648
Mail: sreenivaskoduri@gmail.com

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, Vizianagaram Branch-I, Vizianagaram**, I issue the following notice to general public. My client intends to grant loan to **Mr. PATHIVADA GANAPTHI RAO** S/o P Sanyasi Naidu by keeping the below mentioned schedule property as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Vizianagaram District, Vizianagaram Sub-District, Vizianagaram Mandalam, erstwhile Dharmapuri Gram panchayat, presently Vizianagaram Municipal Corporation Area, Dharmapuri Village accounts covered by S. Nos. 86-6P, 86-7 to 31, 87-1 to 32, 88-7P, 8, 9, 10P part, approved by VMRDA vide LP No.31/2022/1093/VMRDA/DPMS in the name of Sri Lakshmi Ganpathi G.P. Township in which **Plot No.84** Triangular bit an extent of 226 Sq. yards or 188.936 Sq. meters of vacant site is measured and bounded by:
Measurements:
East wing : 55.3 feet or 16.84 meters; **South wing** : 73.6 feet or 22.40 meters; **West wing** : 91.11 feet or 30.45 meters; **North wing** : no measurement
Bounded by: **EAST** : Plot No.85 site; **SOUTH:** Open space; **WEST** : 60 feet wide layout road; **NORTH** : 60 feet wide layout road

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu bazar, Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam Dt.21.02.2026
Mobile No.9885166648
Mail: sreenivaskoduri@gmail.com

PUBLIC NOTICE

Under the instructions of my client **M/S SHRIRAM FINANCE LIMITED, Vizianagaram Branch-I, Vizianagaram**, I issue the following notice to general public. My client intends to grant loan to **Mr. KALIVARAPU JAGADEESH** S/o K Adi Narayana by keeping the below mentioned schedule property as security by way of Registered Mortgage. As such if any one have any claims, charges, mortgages Sale Agreements, Court Attachments, Court disputes etc., shall be informed to the address mentioned below in-writing within seven days from the date of this notices. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULES OF THE PROPERTY

Vizianagaram District, Cheepurupalli Sub-District, Garividi Mandalam, Kondapalem Gram panchayat, Garividi village accounts covered by S. No.109-8, 5th block, Garbam Road in side, site measuring East to West 42 feet or 12.60 meters and North to South 44.90 feet or 13.47 meters totaling 209.53 Sq. yards or 176 sq. meters of vacant site is bounded by: **EAST:** Vacant site of Majji Appala Naidu; **SOUTH** : Dry land of Karrothu Ramu etc.,; **WEST:** Land of vendor; **NORTH** : 20 feet wide road

KODURI SREENIVASA RAO
SMT. SIVA KUMARI JALADI
Advocates,
S-2, Bharat Apartments, Behind Rythu bazar, Seethammadhara, Visakhapatnam-13.
Visakhapatnam Dt.21.02.2026
Mobile No.9885166648
Mail: sreenivaskoduri@gmail.com

(c) eenadu

తీగను టవర్‌పైకి చేరుస్తూ..

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణ పరిధిలో డ్రోన్‌తో ప్రయోగాత్మకంగా విద్యుత్తు లైన్ల ఏర్పాటు పనులను ఈఈ కె.మధు కుమార్ శనివారం ప్రారంభించారు. ఈ పనుల్లో తొలిసారిగా డ్రోన్‌ను వినియోగించారు. పట్టణం నుంచి యలమంచిలి మండలం కాజ వరకు సుమారు రూ.75 లక్షలతో 15 కిలో మీటర్ల మేర 33 కేవీ లైన్ల ఇంటర్ లింకింగ్ పనులను ఇటీవల చేపట్టారు. కార్మికులు 7 గంటల్లో 300 మీటర్ల మేర ఒక తీగను అమర్చగలిగారు. తాజాగా డ్రోన్‌ను అద్దె ప్రాతిపదికన తీసుకువచ్చి ఈ పనుల్లో వినియోగించగా అదే సమయంలో కిలోమీటరు మేర మూడు తీగలు అమర్చినట్లు ఈఈ తెలిపారు. టవర్‌పై ఉన్న కార్మికులకు డ్రోన్ సాయంతో విద్యుత్తు తీగలు అందించారు. దీంతో పనులు వేగంగా జరిగాయని ఈఈ తెలిపారు. మరో మూడు పర్యాయాల్లో వచ్చే నెల 5వ తేదీ నాటికి ఈ పనులు పూర్తిచేసి నూతన ఫీడర్‌ను వినియోగంలోకి తెస్తామని ఆయన పేర్కొన్నారు.

శుభ్రతతో ఆహ్లాదం.. ఆరోగ్యం

చెత్త తొలగిస్తున్న ఉపసభాపతి రఘురామకృష్ణరాజు, కలెక్టర్ నాగరాణి

దుంపగడప (ఆకివీడు), న్యూస్‌టుడే: మన ఇల్లు.. పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే ప్రజలంతా ఆహ్లాదకర వాతావరణంలో ఆరోగ్యంగా జీవించవచ్చని ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు, కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. శనివారం దుంపగడపలో నిర్వహించిన 'స్వచ్ఛ భారత్' కార్యక్రమంలో వారిద్దరూ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా స్వచ్ఛ రథానికి జెండా ఊపి ప్రారంభించారు. పనికిరాని ప్లాస్టిక్, ఇనుప వస్తువులు, పుస్తకాలు తదితర సామగ్రి ఈ వాహనంలో అందిస్తే వాటికి బదులుగా నిత్యావసరాలు ఇచ్చే ప్రక్రియను పరిశీలించారు. సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని కచ్చితంగా అమలు చేసే బాధ్యత అధికారులతో పాటు ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం ఉపసభాపతి, కలెక్టర్ అధికారులతో కలిసి చీపురుపట్టి చెత్తను శుభ్రం చేశారు. జిల్లా పంచాయతీ అధికారి ఎన్.రామనాథ్‌రెడ్డి, డీఎల్‌డీవో వై.దోసిరెడ్డి, సర్పంచి ముద్దే విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

కట్టడం శిథిలం.. నిర్లక్ష్యం పదిలం

ఈనాడు డిజిటల్, భీమవరం, నరసాపురం, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రధాన పట్టణాల్లో పదుల సంఖ్యలో పాత భవనాలు దెబ్బతిని శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా ఉన్నాయి. వాటి తొలగింపులో పురపాలిక అధికారులు జాప్యం చేస్తున్నారు. అందినకాడికి తీసుకుని నోటీసులిచ్చి మమ అనిపిస్తున్నారు.

గుర్తించినా పట్టించుకోవడం లేదు: జిల్లాలో భీమవరం, నరసాపురం, తణుకు, పాలకొల్లు, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలు, ఆకివీడు నగర పంచాయతీలో కాలం చెల్లిన, శిథిలస్థితిలో ఉన్న భవనాలున్నాయి. శిథిల భవనాలు, ఇళ్లను గుర్తించాలని ప్రభుత్వం, ఉన్నతాధికారులు సూచించినా సంబంధిత సిబ్బంది కొందరు పట్టించుకోవడం లేదు. మున్సిపాలిటీల్లో పాత ఇళ్లను గుర్తించినా, సంబంధిత సిబ్బంది కొందరు వారి దగ్గర నుంచి అందినకాడికి పుచ్చుకున్నారని, అందుకే ఏళ్లుగా ఖాళీ చేయించడం లేదనే ఆరోపణలున్నాయి.

☛ ఈ చిత్రంలో కనిపిస్తున్నది భీమవరం పాత బస్టాండ్లో పురపాలికకు చెందిన దుకాణ సముదాయం. భవనం శిథిల స్థితిలో ఉందంటూ ఇంజినీరింగ్ సిబ్బంది 2020లో నిర్ధారణ చేసి కూల్చేయాలని తేల్చారు. నేటికీ ఎటువంటి చర్యలు చేపట్టలేదు.

☛ ఇది.. నరసాపురం పట్టణంలో నిత్యం రద్దీగా ఉండే దుకాణ సముదాయం. భవనానికి కాలం చెల్లడంతో కూల్చివేయాలంటూ సుమారు రెండేళ్ల కిందట మున్సిపల్ అధికారులు నోటీసులిచ్చారు. అయినా ఎటువంటి చర్యలు లేవు.

ముప్పుందన్నా ఉదాసీనమే

ఇవీ ఉదాహరణలు

గతంలో భీమవరం, ప్రకాశం చౌక్‌లో మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ శిథిలస్థితికి చేరుకున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో సగ భాగం, టూటౌన్ పరిధిలోని ఓ అపార్ట్‌మెంట్ కాలం చెల్లినా వదిలేయడంతో వర్షాలకు, ఈదురుగాలులకు పడిపోయాయి. రెండు చోట్లా ప్రాణ నష్టం లేకపోయినా గాయాలతో బయట పడ్డారు. తాడేపల్లిగూడెం జూబ్లీ రోడ్డులో కాలం చెల్లిన పలు దుకాణాలు, గృహ నిర్మాణాలు శిథిలావస్థలో ఉన్నాయి. గతంలో ఇదే ప్రాంతంలో రెండు పాత భవనాలు వర్షాలకు చెమాయింపు వచ్చి అప్పటికప్పుడు కూలిపోవడంతో అందులో ఉన్న వారు గాయాలతో బయటపడ్డారు.

ప్రజల ప్రాణాలకు ముప్పు

మూడు నెలల ముందు వచ్చిన తుపానుకు, ఈదురుగాలులకు తాడేపల్లిగూడెం, పాలకొల్లు, నరసాపురం పురపాలికల్లో పాత భవనాల్లో ఉన్నవారు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఏటా వర్షాకాలానికి ముందే శిథిల కట్టడాలను పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు గుర్తించి, వాటిని తొలగించాలని యజమానులకు నోటీసులు జారీ చేస్తారు. స్పందించకుంటే భవనాలను తొలగించే అధికారం పురపాలక కమిషనర్లకు ఉంది. అయినా ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు.

నోటీసులిచ్చిన పాత భవనాలు	
భీమవరం	74
పాలకొల్లు	18
నరసాపురం	45
తణుకు	98
తాడేపల్లిగూడెం	56

కాపు/తెలగ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కాపు/తెలగ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, **కాపు/తెలగ** కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (22 ఫిబ్రవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **92475 28829 & 92475 20500** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

చిరునామా: ఈనాడు లోకల్ ఆఫీస్, హోటల్ గ్రాండ్ ఆర్య & మార్గదర్శి రోడ్డు, నరసింహారావు పేట, ఏలూరు

సొసైటీలకు సూపర్‌వైజర్లు

జిల్లాలో 90 మందికి బాధ్యతలు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: సహకార సంఘాల లావాదేవీలకు ఇబ్బందులు లేకుండా ఆ శాఖ ఉన్నతాధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. తమ డిమాండ్ల సాధనకు కొన్నాళ్లుగా సహకార సంఘాల ఉద్యోగులు ఆందోళన చేస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా రాష్ట్ర ఐకాస పిలుపు మేరకు డిసెంబరు నుంచి వివిధ దశల్లో ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఉమ్మడి జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పరిధిలోని 258 పీఏసీఎస్‌ల్లో సుమారు 1,100 మంది ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారు. ఉద్యోగుల ఆందోళన కారణంగా సహకార సంఘాల్లో లావాదేవీలు, ఇతర కార్యకలాపాలకు ఇబ్బందులు తలెత్తకుండా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. జిల్లాలో 90 సూపర్‌వైజర్లను ఏర్పాటు చేశారు. ఒక్కో సూపర్‌వైజర్‌కు రెండు నుంచి మూడు సొసైటీలను అప్పగించనున్నారు. వీరంతా అక్కడి కార్యకలాపాలు, ఇతర వ్యవహారాలను పర్యవేక్షించనున్నారు.

నత్త సర్వే ముందా..

జిల్లాలో పరిస్థితి ఇదీ

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వివిధ సర్వేలు జిల్లాలో నత్తను తలపిస్తున్నాయి. ఏకీకృత కుటుంబ సర్వే ఈ వారంలో పూర్తి చేయాలని రెండ్రోజుల కిందట కలెక్టర్ నాగరాణి స్పష్టం చేశారు. ఈకేవైసీ వేగంగా కావాలని ఆదేశించారు. అప్సడాలో నమోదు ఫిబ్రవరి 10కే పూర్తి చేయాలన్నా ఇప్పటికీ లక్ష్యం పూర్తికాలేదు.

ఏకీకృత కుటుంబ సర్వే జిల్లాలో 6,30,855 గృహాలు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 4,10,587 పూర్తి చేశారు. ఏ ప్రాంతంలో ఎన్ని ఇళ్లున్నాయి. వాటిలో ఎంత మంది నివసిస్తున్నారు. ప్రతి ఇంట్లో ఏఏ వస్తువులు ఉన్నాయి అనే వివరాలు సేకరిస్తున్నారు. ఈ వివరాల ఆధారంగానే రానున్న రోజుల్లో సంక్షేమ పథకాలు అమలు చేయనున్నారు.

ఈకేవైసీ.. అధికారిక గణాంకాల ప్రకారం జిల్లాలో 18.45 లక్షల మంది ఉన్నారు. వారంతా ప్రస్తుతం స్థానికంగా ఉన్నారా లేదా అనేది తెలుసుకునేందుకు గత ప్రభుత్వ హయాంలో ఈకేవైసీ ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వేగం పెంచింది. ఇంకా 1,39,469 మందికి ఈకేవైసీ చేయలేదు. దీంతో రెండు నెలలుగా మరింత దృష్టి సారించినా 83,817 మంది మిగిలి ఉన్నారు.

అప్సడా.. జిల్లాలో ఆక్వా రైతుల సాగు వివరాలను కచ్చితంగా అప్సడాలో నమోదు చేయించుకోవాలి. అప్పుడే ప్రభుత్వ పథకాలు అందుతాయి. ప్రధానంగా విద్యుత్తు రాయితీ వంటివి అందాలంటే నమోదు తప్పనిసరి. జిల్లాలో 1,31,436 ఎకరాల్లో ఆక్వా సాగు జరుగుతోంది. ఇప్పటి వరకు 77,360 ఎకరాల వివరాలు మాత్రమే నమోదు చేశారు.

వేగంగా పూర్తి చేస్తాం.. ఆదిలో సిబ్బంది తక్కువగా ఉండటం వల్ల ఏకీకృత సర్వే ఆలస్యమైంది. ఇటీవల వరకు వివిధ శాఖల ఉద్యోగులు ఇతర సర్వేల్లో నిమగ్నమై ఉండటంతో జాప్యం జరిగింది. 15 రోజులుగా ప్రక్రియ వేగంగా జరుగుతోంది. దీంతో పాటు ఈకేవైసీ కూడా ఈనెలాఖరుకు పూర్తి చేస్తామని స్వర్ణ గ్రామ-స్వర్ణవార్డు సచివాలయాల జిల్లా అధికారి దోసిరెడ్డి తెలిపారు.

హైవే ప్రాజెక్టు రెండో దశకు సహకరించండి

పెదపుల్లేరులో రైతులతో మాట్లాడుతున్న కృష్ణబాబు

ఉండి, న్యూస్‌టుడే: దిగమర్రు-పామర్రు 165 జాతీయ రహదారి రెండో దశ నిర్మాణంతో వాణిజ్య, వ్యవసాయ రంగాలు బలోపేతమవుతాయని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు తెలిపారు. రహదారి అలైన్‌మెంట్‌లో ఉన్న ఆకివీడు మండలం అజ్జమూరు, ఉండి మండలం పెదపుల్లేరు, చినపుల్లేరు, వాండ్రం తదితర గ్రామాల్లో జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డితో కలిసి శనివారం పర్యటించారు. రూట్ మ్యాప్ ప్రకారం ఉన్న పాయింట్లను పరిశీలించి స్థానిక రైతులు, ప్రజలతో ఆయన మాట్లాడారు. ప్రజలు ముందుకొచ్చి ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఆర్డీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఆర్అండ్‌బీ డీఈఈ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

త్వరగా బైపాస్ నిర్మించండి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పార్లమెంట్ పరిధిలోని జాతీయ, ర.భ శాఖ రహదారుల అభివృద్ధిపై ఉన్నత స్థాయి సమావేశాన్ని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ నిర్వహించారు. భీమవరంలోని ఆయన కార్యాలయంలో జరిగిన సమీక్షలో ఎం.టి.కృష్ణబాబు, విజయవాడ ప్రాంతీయ అధికారి హరికృష్ణ, కలెక్టర్ చదలవాడ నాగరాణి, జేసీ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి, ఈఈ విజయరత్నం పాల్గొన్నారు. నరసాపురం బైపాస్ నిర్మాణం త్వరితంగా చేపట్టాలని కోరారు.

FREE EDUCATION @ GERMANY
Get Admission to Top Public Universities
STUDY MASTER'S PROGRAMS
FREE COUNSELING
SEPTEMBER 2026 IN TAKE OPEN
EXPLORE NEW HORIZONS
FRANCE CYPRUS ITALY SWEDEN FINLAND HUNGARY IRELAND
Benz Circle, Vijayawada
Contact Us
9666 27 8888
950 590 2476
GLOBAL DEGREES
EDUCATION & MORE

కూలతా.. ఏదో రోజు

చెరుకువాడ గ్రామంలో ఉండి ప్రధాన పంట కాలువపై బ్రిటిష్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరి ప్రమాదభరితంగా మారింది. కాపులపేట నుంచి గ్రామంలోని వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లేందుకు ఇదే ప్రధాన ఆధారం. జల వనరుల శాఖ ఏఈ ఫణిశంకర్ మాట్లాడుతూ కొత్త వంతెనకు ప్రతిపాదనలు తయారు చేస్తామని తెలిపారు. **- న్యూస్‌టుడే, చెరుకువాడ (ఉండి)**

మహిళల భద్రతకు ప్రాధాన్యం: ఐజీ

మాట్లాడుతున్న అశోక్‌కుమార్

ఆచంట, న్యూస్‌టుడే: మహిళలు, చిన్నారుల భద్రతతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణ, గంజాయి నియంత్రణపై పోలీసు శాఖ ప్రత్యేకంగా దృష్టి సారించిందని ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ తెలిపారు. వార్షిక తనిఖీలో భాగంగా శనివారం ఆయన ఆచంట మోడల్ పోలీస్ స్టేషన్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే 23 ప్రాంతాలను గర్తించామన్నారు. నరసాపురం పట్టణం, పెంటపాడు, తణుకు, తాడేపల్లిగూడెం ప్రాంతాల్లో ప్రమాదాల సంఖ్యలో తొలి నాలుగు స్థానాల్లో ఉన్నాయని.. సంబంధిత హైవే అధికారులతో చర్చించి ప్రమాదాల నియంత్రణకు కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. మహిళలు, చిన్నారుల భద్రత కోసం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. గంజాయి నియంత్రణలోనూ పురోగతి సాధించామని చెప్పారు. జిల్లాలో తణుకు, భీమవరం పోలీస్ స్టేషన్లను మోడల్ స్టేషన్లుగా తీర్చిదిద్దుతామన్నారు. అంతకు ముందు స్థానిక పోలీసు అధికారులు ఐజీకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఐజీ మొక్కలు నాటారు. ఎస్పీ అద్నాన్ నయిం ఆస్మి, నరసాపురం డీఎస్పీ శ్రీవేద తదితరులు పాల్గొన్నారు.

శక్తి స్వరూపిణి పెద్దింట్లమ్మ

కైకలూరు, న్యూస్‌టుడే: కొల్లేటి తీరాన కొలువుదీరిన ఆదిశక్తి స్వరూపిణి పెద్దింట్లమ్మా శరణు.. శరణు.. అంటూ భక్తిశ్రద్ధలతో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి జాతర శనివారం 4వ రోజు కొనసాగింది. దేవస్థాన ప్రధాన అర్చకుడు పరమేశ్వర శర్మ ఆధ్వర్యంలో జల దుర్గా సమేత పెద్దింట్లమ్మకు పంచామృతాభిషేకం, ద్రవ్య పూజ, చతుర్థావరణ కలశార్చన, పుష్పాలంకరణ, బాల భోగం, ధూప సేవ పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు పాల పొంగళ్లు వండి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. మండలంలోని వరహాపట్నానికి చెందిన భక్త బృందం మురళీ కోలాట ప్రదర్శన నిర్వహించారు. దేవస్థాన ఛైర్మన్ జల్లూరి వెంకన్నబాబు, ఈవో కె.శ్రీనివాస్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

OPENING NOW AT BHIMAVARAM.
MRF T&S
MRF TYRES & SERVICE
RAO TYRES - At J P Road, Bhimavaram.
Your best bet for a superior wheel and tyre service.

You can't miss it! - Drive in to experience the comfort of tyre shopping and service.

RAO TYRES
RS No.93/2, 94/2, J P Road,
Bhimavaram, West Godavari - 534 202,
Andhra Pradesh.
Mobile: 98667 69070



The MRF T&S Experience: Range of MRF Tyres • Automated Tyre Changing • Computerised Wheel Balancing & Alignment • Tubeless Tyre Repair • Nitrogen Filling • MRF Trained Service Personnel • Air-Conditioned Comfort

DEALERSHIP: MRF Limited advises the public that it has no Websites other than www.mrftyres.com seeking dealership applications.
The public is further cautioned that there could be FAKE Websites claiming to be MRF. For Dealership Requests, please send an email to "write2us@mrftyres.com"

(c) eenadu

EENADU e Classifieds

BUILDING CONSTRUCTION

TDR
AP & TELANGANA
BONDS
BUY & SALE
KAMESH
92 92 15 15 15

WATER PROOFING

తరుణ్ స్లాబ్ లీకేజీ వర్క్స్ ★25 సం||ల అనుభవం ★5 సం||ల గ్యారంటీతో వర్క్స్ ★బాత్‌రూమ్ లీకేజీకి గ్రౌటింగ్ ఎపాక్స్. ✆ 9494002285, 9951607504.

FINANCIAL SERVICES

ఉద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులు, వ్యాపారస్థులకు కేవలం 1రూ వడ్డీతో 5 లక్షల వరకు రుణాలు. నోట్: సిబిల్ స్కోర్ బాగా ఉండవలెను. Contact: 90002 54511.

HOME NEEDS

PEST CONTROL

తరుణ్ పెస్ట్ ★25సం|| అనుభవం, 5సం|| గ్యారంటీ ★వాసనలేని, మరకలుపడని బేయర్‌కెమికల్స్ ★ చెదలు, బొద్దింకల నివారణ. 9494002285, 9951607504

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్లలాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్ రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 9399955545.

FLAT FOR SALE

ఏలూరు అశోక్‌నగర్ మహాలక్ష్మీ డివైన్‌లో వెస్ట్‌ఫేస్‌గల 2BHK ఫ్లాట్ అన్ని వసతులతో అమ్మకమునకు కలదు. ✆ 97045 20535.

ఏలూరు శ్రీరామ్‌నగర్ 9 వ రోడ్ భారత్ రెసిడెన్సీ శ్రీశ్రీ అపార్ట్‌మెంట్స్ 1400 SFT వెస్ట్‌ఫేస్ 3BHK అన్ని వసతులతో అమ్మకము. ✆ 94908 32541.

ఏలూరు తంగెళ్ళమూడి వంతెన దగ్గర నిర్మాణంలో ఉన్న తూర్పు ఫేస్ 2BHK, 1BHK ఫ్లాట్స్ బుకింగ్ జరుగుచున్నవి. 80% లోన్ సౌకర్యం. ✆ 93934 33333.

ఏలూరు ఆశ్రమం దగ్గర పిచ్చుకల నాగేశ్వరరావు వెంచర్ మహీ మెన్షన్‌లో 2BHK 1300 sft ఫ్లాట్ అమ్మకం. ✆ 94401 88188, 95539 66666.

ఏలూరు ఆశ్రమం దగ్గర పిచ్చుకల నాగేశ్వరరావు వెంచర్‌లో సూర్యరెసిడెన్సీ 3BHK 2040 SFT అపార్ట్‌మెంట్స్ అమ్మకం. 94401 88188-95539 66666

భీమవరం ASRనగర్‌లో కళ్యాణ్ రెసిడెన్సీ, 4th ఫ్లోర్, 2BHK, 1175sft, కార్ పార్కింగ్ Flat తో అమ్మబడును. శ్రీనివాస్: 9849179618

T.P.గూడెం సుబ్బారావుపేట, వెంకట్రామ & కో టవర్స్ నందు 2 బెడ్‌రూమ్ పుల్లీ ఫర్నీచర్ గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లాట్ (విత్) కార్ పార్కింగ్ అమ్మకము. ✆ 93464 74893.

ఏలూరు- శాంతినగర్ మెయిన్‌రోడ్, ఆంజనేయస్వామి గుడి వద్ద 3 BHK 1400 Sft, E F ఫ్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 82476 32961.

HOUSE FOR SALE

ఏలూరు సత్రంపాడు MRC కాలనీకు అనుకొని వెంకటకృష్ణ నగర్‌లో ఈస్ట్, వెస్ట్, నార్త్ ఫేస్‌గల ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ అమ్మకమునకు కలవు. ✆ 90598 45535, 90595 24018.

తాడేపల్లిగూడెం సుబ్బారావుపేట, D.S. చెర్వు దగ్గర 1000 చ||గ|| స్థలంతో కూడిన ఇల్లు అమ్మబడును. ఉత్తరం, పడమర, తూర్పు రోడ్ కలదు. ✆ 97010 37775, 73966 22137.

భీమవరం- విస్సాకోడేరు బస్‌స్టాప్ ప్రక్కన 240 చ.గ. తూర్పు ఫేసింగ్ 3 స్టేర్ బిల్డింగ్ అన్ని వసతులతో అమ్మబడును. కాంటాక్ట్: 83176 66850.

భీమవరం శ్రీనివాస్ సెంటర్ దగ్గర్లో బండారు మల్లికార్జునరావు గారి వీధిలో 72 గజములలో G+2 బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ 98499 98018.

భీమవరం వర్మ హాస్పటల్‌కు అతి దగ్గరలో 203 చ||గ|| నివాస వసతి గల పెంకుటిల్లు అమ్మకమునకు కలదు. Cell No: 98499 98018.

ప||గో|| జిల్లా తణుకు లక్ష్మీగణేష్ నగర్ రోడ్ నెం: 15B లో 168 చ||గ||లో 2BHK బిల్డింగ్ అమ్మకానికి కలదు. Cont: 95504 56565.

LAND FOR SALE

సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా - 15 ఎకరాల కొబ్బరి తోట, 2 బోర్లు, డ్రిప్, NH-16 కి దగ్గరలో, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సంప్రదించవలసిన కాంటాక్ట్ నెంబర్: 9704322999, 7337228262.

కృష్ణాజిల్లా మల్లవల్లి A.P. ఇండస్ట్రియల్ ఫుడ్‌పార్క్‌కు ఆనుకుని 6 ఎకరములు ఆదాయం వచ్చు మామిడితోట అమ్మకము. కాంటాక్ట్: 98483 16161.

ఏలూరు దుగ్గిరాల NH ఫేసింగ్ 2 1/2 ఎ|| కమర్షియల్ ల్యాండ్ & అశోక్‌నగర్ ఆయుష్ హాస్పిటల్ దగ్గర N/S రోడ్స్‌తో 2400 చ||గ||లు అమ్మకం. ✆ 92969 57239.

బొమ్మిడి గ్రామం, ఉంగుటూరు మండలం, బాదంపూడి సమీపాన 4.5 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకం. Cont: 97010 37775, 73966 22137.

తాడేపల్లిగూడెం దగ్గరలో 10 ఎకరాల పామాయిల్ తోట (పొలము) అమ్మకం మరియు తాడేపల్లిగూడెంలో 300 చ||గ|| దక్షిణ ఫేసింగ్ స్థలము అమ్మకం. నో బ్రోకర్స్. సంప్ర: ✆ 97042 01159, 95153 24369.

PLOT FOR SALE

ఏలూరు అమీనాపేట NGO's కాలనీ 1 వ రోడ్డులో సౌత్‌ఫేస్ గల 630 చ||గ|| స్థలము అమ్మబడును. ✆ 97045 20535.

ఏలూరు RRపేట, మాగంటివారి వీధిలో 600 చ||గ||ల తూర్పు ఫేస్ స్థలము (కొలతలు 60x90) అమ్మబడును. ✆ 99082 44621, 87904 61025.

ఏలూరు, పడమర వీధి, అంబికా థియేటర్ సెంటర్ నుండి వెంకటేశ్వర స్వామి గుడిపైపు 114 గ|| తూర్పుఫేస్ కమర్షియల్ స్థలము అమ్మకం. 78339 97777.

ఏలూరు- కొత్తపేట దాసరివారి వీధిలో 158 చ||గ|| స్థలం తూర్పుఫేసింగ్ గలది అమ్మకమునకు కలదు. సెల్: 63093 70495, 77939 74822.

ఏలూరు నిమ్మకాయల యార్డ్ SMR ఇంటి దగ్గర ప్లాట్‌నెం. 183 240 చ||గ|| ఇంటి నిర్మాణమునకు అనువైన స్థలము అమ్మకము. ✆ 93810 31966.

భీమవరం మున్సిపాలిటీ పరిధిలో మారుతినగర్ layout నందు EF 33 అడుగుల రోడ్డులో 300 గజాల P.No.13,14 లను అమ్మబడును. 94922 93754

తాడేపల్లిగూడెం టీచర్స్ కాలనీలో పడమర ఫేసింగ్ గల 310 చ||గ|| ఖాళీ స్థలము అమ్మకమునకు కలదు. సంప్ర: 70135 64949.

కె.సావరం రోడ్డులో భారతీ కాన్వెంట్ ఎదురుగా 262 చ.గ., 500 చ.గ. స్థలాలు అమ్మబడును. వివరాలకు 92472 27391 సంప్రదించండి.

తణుకు- వేల్పూరు రోడ్ కరెంటు ఆఫీసు ఎదుట రామాలయం వీధిలో ద|| ఫే|| 230 చ||గ|| స్థలం బిల్డింగ్‌తో సహా అమ్మకం. కాంటాక్ట్ సెల్: 92466 56666.

తాడేపల్లిగూడెంలో 515 చదరపు గజముల స్థలము N/F అమ్మకమునకు కలదు. కావలసినవారు సంప్రదించండి. 9491625970 నాగేశ్వర్‌రావు.

నూజివీడు, గాంధీనగర్, రొట్టెల కంపెనీ ఎదురుగా సౌత్/వెస్ట్ కార్నర్ 500చ||గ|| కాంపౌండ్ వాల్ కలిగిన స్థలం అమ్మబడును. ✆ 79895 82124, 89190 50128.

ఏలూరు తంగెళ్ళమూడి లూనాని నగర్‌లో 225 చ||గ|| ఈస్ట్‌ఫేసింగ్ మరియు 266 చ||గ|| వెస్ట్‌ఫేసింగ్ DTCP లేఅవుట్ గల స్థలములు అమ్మబడును. ✆ 96182 66166, 99856 49535.

ఏలూరు జంగారెడ్డిగూడెం రోడ్డులో భీష్మపురి కాలనీలో నార్త్, వెస్ట్ కార్నర్ బిట్టు ప్లాటు నెం- C5 350 చ||గ|| స్థలము అమ్మకము. ✆ 91827 96629.

ఏలూరు ఇంద్రకీలగూడెం సెంటర్ శుభం పంక్షన్‌హాలు ఎదురు మెయిన్ రోడ్డుకి 2వ బిట్టు 160, 160 (320) చ||గ|| స్థలము అమ్మకము. ✆ 98485 33799.

ఏలూరు శ్రీరామ్‌నగర్ 4వ రోడ్డు మెయిన్ రోడ్డుకి 3వ బిట్టు 200 చ||గ|| (30X60) వెస్ట్‌ఫేస్ స్థలము అమ్మబడును. కాంటాక్ట్: ✆ 94413 89459.

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం గ్రామం అశ్వారావుపేట రోడ్డు వినాయక గుడి సమీపాన 252 గ|| ఖాళీ స్థలము అమ్మకము. ✆ 8341566298, 9441149911

తూ.గో.జిల్లా, రావులపాలెం దగ్గర ఆత్రేయపురంలో తూర్పుఫేసింగ్ 638 చ||గ|| (33అ x 174 అ) స్థలం అమ్మబడును. ✆ 8019185145, 9393872125

ఏలూరు పవరుపేట నార్ని వీరేశలింగం వీధిలో గుడి దగ్గర (74 x 12) సు. 100 గ|| పడమర ఫేస్ స్థలం అమ్మకమునకు కలదు. ✆ 92462 17749.

భీమవరం PP రోడ్, భారతీయ విద్యాభవన్ స్కూల్ దగ్గరలో 200 చ||గ|| స్థలం ఫెన్సింగ్‌తో ఉన్నది. అమ్మకమునకు కలదు. సెల్: 9392122526.

ఏలూరు N.R.పేట స్థలము అమ్మకము
జాన్ వీధి, సిరి హాస్పటల్ ప్రక్కన కార్నర్ బిట్టు 500 చ||గ|| స్థలము (క్లియర్ టైటిల్)తో అమ్మకము
✆ 94906 11223

COMMERCIAL SPACE FOR SALE

కమర్షియల్ పొలము అమ్మకము
ఏలూరు- దొండపాడు దత్తాశ్రమము ఇన్ గేట్ ఎదురు రోడ్డులో టేకు తోట గల 1 ఎకరము కమర్షియల్ పొలము అమ్మకము.
✆ 94906 11223

LEASE

ఏలూరు శనివారపుపేట రోడ్ దత్తాశ్రమం దగ్గర కోళ్ళ ఫారములు, గేదెల ఫారములు అన్ని వసతులు గలవి లీజుకు ఇవ్వబడును. సంప్రదించండి: ✆ 99498 65108

WANTED

పొలము కావలెను. ★విజయవాడ నున్న వెస్ట్ బైపాస్‌ని ఆనుకొని మరియు బందరురోడ్డు, గొల్లపూడి, తాడేపల్లికి దగ్గరలో వెంచర్స్‌కు అనువైన 3ఎకరములు నుండి 5ఎకరముల పొలము కావలెను. సంప్ర ✆ 91339 79997

AGRICULTURE LANDS

వెస్ట్ గోదావరి జిల్లాలోని పెద్దెవంలో 2.22 ఎకరాల పొలం అమ్మబడును. ఎకరం రూ.55 లక్షలు. ఫోన్ : 9502484814

TO LET

ఏలూరు- సత్రంపాడు సెంటర్‌లో 3 బెడ్‌రూములు అపార్ట్‌మెంట్ ఫ్లాటు అన్ని వసతులతో అద్దెకు ఇవ్వబడును. కాంటాక్ట్: 81066 42274.

COMMERCIAL

Commercial Space for Rent. 1175 + 1175 (Total : 2350 Sft.), Main Road, Tanuku, Contact Cell: 98491 95699, 93925 85699.

ఏలూరు శనివారపుపేట సొసైటీ బ్యాంక్ ప్రక్కన మెయిన్‌రోడ్‌కు అనుకుని G+1 కమర్షియల్ బిల్డింగ్ వ్యాపార సంస్థలకు అద్దెకు. ✆ 99700 00901.

భీమవరంలో రన్నింగ్‌లో ఉన్న అన్ని వసతులు కలిగి మెయిన్ రోడ్‌లో ఉన్న లాడ్జి అద్దెకు ఇవ్వబడును. ✆ 89853 11167.

భీమవరం బైపాస్ రోడ్‌లో SR కాలేజ్ ఎదురుగా ఉన్న బెంగళూరు బేకరి షాపు, గొడౌన్ మరియు ప్రక్క షాపు అద్దెకు కలవు. కాంటాక్ట్: 98495 34774.

JOBS

Wanted A/C Technicians, Assistants & Helpers. Qlf : ITI /10th/Inter. Exp & Freshers are preferable. ✆ 9494992999, 9392444199

Required Accountant Cum Computer Operator with Tally Knowledge for Reputed NGO Rides to work in Nuzvid, Eluru Dist. ✆ 96037 44555, Mail: noblenagesh@gmail.com

ప్రతి గ్రామంలో డెలివరి కొరియర్ పిక్ అప్ పాయింట్ ఏజెంట్ I.D. & ATM ఫ్రాంచైజీలు ఇవ్వబడును. ✆ 63022 77336 (10 AM to 6 PM).

గాయత్రి హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/నర్సులు/పురుషులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును ✆ 7569103916.

అబిడ్స్ నందు గల హోటల్ గీతాంజలి కొరకు రూమ్ బాయ్స్ మరియు హౌస్‌కీపింగ్ లేడీస్ కావలెను. సంప్రదించండి: 9908137666.

భీమవరంలోని శ్రీరాంపురం ఏరియాలో ఇంస్టామార్ట్‌లో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ కావలెను. శాలరీ 18000+EPFO+ESI. ✆ 9885295999, 9885287999.

పౌల్ట్రీ ఫారమ్స్‌లో పనిచేయుటకు షెడ్ సూపర్‌వైజర్లు కావలెను. (అర్హత: 10thపాస్). వివరాలకు: 94910 37194 చిరునామా: లీలానగర్‌గ్రామం, నూజివీడు-విస్సన్నపేట రోడ్డు

విజయవాడ అన్నదానంలో శాఖాహార వంటచేయుటకు అనుభవంగల వంటమేస్త్రీ కావలెను. హిందువులు మాత్రమే. వంటసమయం: 5AM to 7PM ✆9100427894

హైద్రాబాద్‌లో 24గ|| ఇంటివద్దనే ఉంటు ఇంటిపని లేదా బేబీకేర్ చేయడానికి 50సం||లోపు మహిళ కావాలి. జీతం+భోజన వసతి డైరెక్టు జాబ్ ✆ 7989713892

తాడేపల్లిగూడెంలో శ్రీ బాలాజీ ఏజన్సీస్ నందు కంప్యూటర్ డేటా ఎంట్రీ ఆపరేటర్, ఆఫీస్ స్టాఫ్ (క్లర్క్) M/F కావలెను. ✆ 93464 74893.

SBI బ్యాంక్‌లో CSE (కస్టమర్ సపోర్ట్ స్టాఫ్) కావలి. (బొట్ సోర్సింగ్ జాబ్) Qlf: డిగ్రీ, B.Tech, MBA. Age: 30 లోపు. M/F ✆ 8121847899.

ఐస్‌క్రీం తయారు చేయడంలో 40 సంవత్సరాల అనుభవం గల సంస్థతో కలిసి పనిచేయడానికి ఉభయ గోదావరి, వైజాగ్, ప్రకాశం జిల్లాలలో డిస్ట్రిబ్యూటర్స్ & ఐస్‌క్రీమ్ పుష్‌కార్ట్స్ డిస్ట్రిబ్యూటర్స్ & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 98485 10168.

శివ కార్తికేయ హోంకేర్‌లో వృద్ధులు, పేషంట్స్, పిల్లలను చూసుకొనుటకు నర్సులు, వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి, భోజి. 20K. ✆ 99120 11499, 99120 11899

FACULTY/ TEACHERS

Wanted faculty Urgently Required Maths Faculty for IPE & JEE Mains. Contact: 86390 45758.

SECURITY GUARDS

ఏలూరు సత్రంపాడు, వట్లూరు, తాడేపల్లిగూడెంలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. లోకల్ వారికి మాత్రమే. ✆ 93927 11998, 08812-235528.

భీమవరంలోని AVR బజాజ్ ఆటో షోరూం నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Contact: 9701495202, 8886631234

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాద్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమరనాద్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 4.90 పై||
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
CLASSIFIEDS

కవుల చిత్రపటాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

తెలుగు.. వెలుగు

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా అంవేంద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు జీవీవీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కవుల చిత్రపటాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా తెలుగు భాషా గొప్పదనాన్ని వివరించారు. విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు పంపన సాయిబాబు, వి.శ్రీధర్ పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, పాలకోడేరు**

పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకం



మాట్లాడుతున్న శ్రీహరి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: క్షేత్రస్థాయి పాలన పటిష్ఠం, గ్రామ పంచాయతీల్లో సేవల మెరుగు, దస్త్రాల నిర్వహణ, పంచాయతీ ఆస్తుల పరిరక్షణ తదితరాల్లో పంచాయతీ అధికారుల పాత్ర కీలకమని జడ్పీ సీఈవో ఎం. శ్రీహరి తెలిపారు. స్థానిక సామాజిక సేవల శిక్షణ కేంద్రంలో గ్రేడ్- 4, 5 పంచాయతీ అధికారుల శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ.. పంచాయతీల్లో సొంత ఆదాయ వనరుల పెంపు, వంద శాతం పన్నులు, పన్నుయేతర వసూళ్ల లక్ష్య సాధనపై దృష్టి సారించాలని సూచించారు.

మరియమ్మను అభినందిస్తున్న అధ్యాపకులు

అమరావతి శిబిరానికి విద్యార్థిని ఎంపిక

గణపవరం, న్యూస్‌టుడే: రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, ఏపీ ఉన్నత విద్యా శాఖ కమిషనరేట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యమ ధారిత్వ అభివృద్ధి శిబిరానికి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని మరియమ్మ ఎంపికయ్యారు. కళాశాలలో బీఏ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని.. గుంటూరు సమీప ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈ నెల 23 నుంచి 27 వరకు జరగనున్న శిబిరంలో పాల్గొననున్నారు. విద్యార్థినిని ప్రధానాచార్యురాలు నిర్మలకుమారి, అధ్యాపకులు శనివారం అభినందించారు.

పద్మశ్రీకి వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు

ఖాళీ పోస్టుల భర్తీకి వినతి

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: జడ్పీ ఉన్నత పాఠశాలల్లో పాలనా సౌలభ్యం నిమిత్తం జూనియర్, రికార్డ్ అసిస్టెంట్ల పోస్టులను భర్తీ చేయాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక ప్రతినిధులు విజ్ఞప్తి చేస్తున్నారు. స్థానిక కార్యాలయంలో జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. పాఠశాలల్లో జూనియర్, రికార్డ్ అసిస్టెంట్లు లేకపోవడంతో.. జీతాల బిల్లులు, సర్వీస్ రిజిస్టర్లు, స్కాలర్‌షిప్‌లు, ధ్రువపత్రాల జారీ, ఆన్‌లైన్ నమోదు, మధ్యాహ్న భోజనం వివరాలు, సమవస్త్రాలు, పాఠ్య పుస్తకాల పంపిణీ తదితర పనులన్నీ ఉపాధ్యాయులే నిర్వహించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆటో బోల్తా.. చోదకుడి మృతి

చింతలపూడి, న్యూస్‌టుడే: ఆటో బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన ఘటన లింగపాలెం మండలం ములగలంపాడులో శనివారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై వెంకన్న కథనం మేరకు..లింగపాలెం మండలం ఆశన్నగూడెం గ్రామానికి చెందిన ఎస్.సోంబాబు(50) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. శనివారం రాత్రి కూలీలను ములగలంపాడులో దింపి ఇంటికి తిరిగి వస్తుండగా ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో సోంబాబుకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందారు. ఎస్సై వెంకన్న ఘటనా స్థలానికి వచ్చి వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు.

కారు ఢీకొని వృద్ధుడు..

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం మండలం నందాపురంలో శనివారం రాత్రి ఒక కారు ఢీకొని గ్రామానికి చెందిన పావెల సుబ్బారావు(60) దుర్మరణం పాలయ్యారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుబ్బారావు ఇంటి నుంచి ఒక దుకాణానికి వెళుతుండగా ..కన్నాపురం వైపు నుంచి బుట్టాయగూడెం వైపు వెళుతున్న కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో సుబ్బారావు సుమారు 25 అడుగుల దూరాన ఎగిరి పడ్డారు. తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతిచెందారు. కారు ఢీకొన్నప్పుడు పెద్ద శబ్దం వచ్చిందని స్థానికులు తెలిపారు.

బాలికపై మారు తండ్రి లైంగిక దాడి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: బాలికపై లైంగిక దాడికి పాల్పడిన మారు తండ్రిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. నగరంలోని ఓ ప్రాంతానికి చెందిన సందక జగదీశ్ కుమార్ భర్త చనిపోయి ఇద్దరు పిల్లలున్న మహిళను కులాంతర వివాహం చేసుకున్నాడు. ఆమె కుమార్తెతో జగదీశ్‌కుమార్ లైంగిక దాడికి పాల్పడటంతో.. బాధితురాలి తల్లి మహిళా పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దాంతో నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేశారు.

మునగ.. కాసింది విరగ

పెదవేగి మండలం భోగాపురంలోని ఓ ఇంటి ఆవరణలో మునగచెట్టు నిండా కాయలతో కనువిందు చేస్తోంది. వెయ్యికిపైగా కాయలు ఉన్నాయని యజమాని తెలిపారు. కాలువపక్కనున్న ఈ చెట్టుకు ఎటువంటి సస్యరక్షణ చర్యలు చేపట్టలేదన్నారు. **- ఈనాడు, పెదవేగి**

ఏకీకృత సర్వేకు అధిక ప్రాధాన్యమివ్వండి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏకీకృత కుటుంబ సర్వేకు అధిక ప్రాధాన్యమివ్వాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. కలెక్టరేట్‌లో అధికారులతో శనివారం నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడారు. జిల్లాలో 6,30,947 కుటుంబాలకు 4,73,507 కుటుంబాల సర్వే జరిగిందన్నారు. మిగిలిన లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ★ కేంద్ర ప్రాయోజిత పథకాల కింద జిల్లాకు కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ నాగరాణి ఆదేశించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, ఉద్యాన, పంచాయతీరాజ్, సర్వే, ఐసీడీఎస్ తదితర శాఖల అధికారులతో కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. నిధులు మంజూరు, ఖర్చుపై సమీక్ష జరిపారు. ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా ఒక నెల మాత్రమే గడువు ఉన్నందున ఉన్న నిధుల్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ -2 - హైదరాబాద్
1వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్ - 500001. ఫోన్ : 040-24756467.

ఇ-వేలం ద్వారా అమ్మకపు ప్రకటన

RP No.1124 of 2024 తేది:11.02.2026

(బ్యాంక్‌లు మరియు ఫైనాన్సియల్ సంస్థల ఋణ బకాయిల వసూలు చట్టం, 1993తో చదువబడే ఆదాయపుపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూల్ రూల్ 38, 52(2) ప్రకారం అమ్మకం ప్రకటన)

(సిహెచ్-1): స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్స్‌డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్ బ్రాంచ్, 5వ అంతస్తు, వెనుక బ్లాక్, హెచ్‌ఎమ్‌డబ్ల్యుఎస్ఎస్‌బి కాంపౌండ్, డి.నెం.6-2-915, ఖైరతాబాద్, హైదరాబాద్ - 500004. ప్రాతినిధ్యం వహిస్తున్న అసిస్టెంట్ జనరల్ మేనేజర్. ... సర్టిఫికేట్ హోల్డర్

(సిడి-1) మెస్సర్స్ పల్లవి ఎంటర్‌ప్రైజెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్, డి.నెం.6-22, ఎనికెపాడు, విజయవాడ - 521108.
(సిడి-2) గిరిజ మోడరన్ రైస్‌మిల్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్, డి.నెం.6-22, ఎనికెపాడు, విజయవాడ - 521108.
(సిడి-3) శ్రీమతి తాటికొండ సావిత్రి, భర్త: విశ్వనాథం, డి.నెం.29-2-12, రామ మందిరం వీధి, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002.
(సిడి-4) శ్రీమతి ఎ. వెంకట లక్ష్మీ గిరిజ, భర్త : రవి కుమార్ అట్లులూరి, వృత్తి : బిజినెస్, డి.నెం. 29-1-30 & 29-1-23, మాలాది వారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ - 520002.
(సిడి-5) శ్రీమతి పోతూరి వెంకట రామ వనజ, భర్త: పి. శ్రీనివాస కుమార్, వృత్తి : బిజినెస్, నివాసం : డి.నెం. 40-15-2, నందమూరి వీధి, లైఫ్ స్టైల్, లబ్బీపేట, విజయవాడ - 520010.
(సిడి-6) పోతూరి శ్రీనివాస కుమార్, తండ్రి : పి. వెంకట రత్నం, వృత్తి : బిజినెస్, నివాసం : డి.నెం. 40-15-2, నందమూరి వీధి, లైఫ్ స్టైల్, లబ్బీపేట, విజయవాడ - 520010.
(సిడి-7) కరమూరి వెంకట పల్లవి, భర్త: కె.వి. ఉదయ్ మాధవ్, వృత్తి : బిజినెస్, డి.నెం.22-12-1/3, కారుమూరి వారి వీధి, ఎలిమెంటరీ స్కూల్ ఎదురుగా, గ్రామకంఠం, భీమవరం - 534201.
(సిడి-8) పూటుకూరి వైశాలి, భర్త: వెంకట అజయ్ కృష్ణ, వృత్తి : బిజినెస్, డి.నెం. 29-2-12, రామ మందిరం వీధి, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002.
(సిడి-9) పూటుకూరి వెంకట అజయ్ కృష్ణ, తండ్రి : వెంకట వీరేశ్వరరావు, వృత్తి : బిజినెస్, డి.నెం.29-2-12, రామ మందిరం వీధి, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002.
(సిడి-10) తాటికొండ విశ్వనాథం, తండ్రి : లక్ష్మీ కాంతయ్య, వృత్తి : బిజినెస్, డి.నెం.29-2-12, రామ మందిరం వీధి, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002.
... సర్టిఫికేట్ డెటార్స్

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్‌లు మరియు ఫైనాన్సియల్ సంస్థల ఋణ బకాయిల వసూలు చట్టం 1993 యొక్క 19(22) విభాగం పరిధిలో మహారాజశ్రీ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-2, హైదరాబాద్ వారిచే రికవరీ సర్టిఫికేట్ ఆర్‌పి నెం.1124/2024, తేది.10.12.2024న జారీచేయబడినది.

రికవరీ సర్టిఫికేట్‌లో సూచించిన రూ.34,33,41,486.23 పై (అక్షరాల ముప్పై నాలుగు కోట్ల ముప్పై మూడు లక్షల నలభై ఒక్క వేల నాలుగు వందల ఎనభై ఆరు రూపాయల ఇరవై మూడు పైసలు మాత్రమే) తో పాటు వడ్డీ, ఖర్చులు వగైరాలు సర్టిఫికేట్ డెటార్స్‌నుండి ఆదాయపు పన్ను చట్టం, 1961 యొక్క రెండవ మరియు మూడవ షెడ్యూల్‌ల ప్రకారం వసూలు చేయుటకు ఆర్.పి.నెం.1124/2014 నందలి తీర్మానములు అమలుపరచుటకు క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.

రికవరీ సర్టిఫికేట్‌ను సంతృప్తి పరచే విధంగా దిగువ సంతకందారు ఇక్కడ జత చేయబడిన షెడ్యూల్‌లో పేర్కొన్న తనఖా/అటాచ్ చేసిన ఆస్తులను విక్రయించమని ఆదేశించినారు. తేది.12-02-2026 (విక్రయానికి నిర్ణయించిన తేది) నాటికి బకాయి మొత్తం రూ.34,33,41,486.23 పై (అక్షరాల ముప్పై నాలుగు కోట్ల ముప్పై మూడు లక్షల నలభై ఒక్క వేల నాలుగు వందల ఎనభై ఆరు రూపాయల ఇరవై మూడు పైసలు మాత్రమే) (డిక్రీ మొత్తం) దరఖాస్తు తేది నుండి వడ్డీతో సహా అసలు, ఖర్చులు మొదలైనవి గౌరవనీయులైన ప్రిసైడింగ్ ఆఫీసర్, డీఆర్‌టి జారీ చేసిన రికవరీ సర్టిఫికేట్ ప్రకారం మెస్సర్స్ పల్లవి ఎంటర్‌ప్రైజెస్ & ఇతరుల నుండి రికవరీ చేయబడును (ఇప్పటికే రికవరీ అయిన మొత్తం మినహాయించి, ఏదైనా ఉంటే).

వాయిదా ఉత్తర్వులు లేనట్లయితే, సదరు ఆస్తిని తేది.26.03.2026న ఇ-వేలం ద్వారా విక్రయించనున్నట్లు ఇందుమూలముగా నోటీసు ఇవ్వబడినది మరియు సర్వీసు ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ద్వారా బిడ్డింగ్ జరుగుతుంది. [illegible]

12. కృష్ణాజిల్లా, విజయవాడ, గుణదల సబ్ రిజిస్ట్రార్, కృష్ణాజిల్లా, విజయవాడ రూరల్, ఎనికెపాడు గ్రామం - 521108, ఆర్.ఎస్.నెం.159/1 లోని ఎ.0.02.1/8 సెంట్లు విస్తీర్ణం గల ఫ్యాక్టరీ స్థలం శ్రీ తాటికొండ విశ్వనాథం, తండ్రి : లక్ష్మీ కాంతయ్య గారికి చెందినది. హద్దులు: ఉత్తరం : తాటికొండ విశ్వనాథం గారి భూమి, దక్షిణం : పొట్లూరి జనార్ధన మూర్తి గారి భూమి, తూర్పు : తాటికొండ విశ్వనాథం గారి భూమి కొంతమేర మరియు పొట్లూరి జనార్ధన మూర్తి గారి భూమి కొంతమేర, పడమర : తాటికొండ విశ్వనాథం గారి భూమి.
13. కృష్ణాజిల్లా, విజయవాడ, గుణదల సబ్ రిజిస్ట్రార్, కృష్ణాజిల్లా, విజయవాడ రూరల్, ఎనికెపాడు గ్రామం - 521108, ఆర్.ఎస్.నెం.159/1 లోని ఎ.0.04.1/4 సెంట్లు విస్తీర్ణం గల ఫ్యాక్టరీ స్థలం శ్రీ తాటికొండ విశ్వనాథం, తండ్రి : లక్ష్మీ కాంతయ్య గారికి చెందినది. హద్దులు: ఉత్తరం : తాటికొండ విశ్వనాథం గారి భూమి, దక్షిణం : పొట్లూరి జనార్ధన మూర్తి గారి భూమి, తూర్పు : తాటికొండ విశ్వనాథం గారి భూమి కొంతమేర మరియు పొట్లూరి జనార్ధన మూర్తి గారి భూమి కొంతమేర, పడమర : తాటికొండ విశ్వనాథం గారి భూమి.

పైన తెలిపిన ఆస్తులు మొదటగా ప్రతివాది నెం.2 అనగా గిరిజ మోడరన్ రైస్‌మిల్స్‌నకు తనఖా పెట్టినారు. అవే ఆస్తులను ప్రతివాది నెం.1 అనగా పల్లవి ఎంటర్‌ప్రైజెస్‌కు మంజూరు చేసిన రుణ సౌకర్యాలను కవర్ చేయడానికి పొడిగించారు.

షెడ్యూలు - డి:

వ. సం.	మెషినరీ / ఎక్విప్‌మెంట్ వివరములు	తయారీ / సప్లయిర్ / మోడల్	వయస్సు (సం||లలో)	పరిమాణం	మెషినరీ యొక్క సామర్థ్యం
1	Steam Boiler (husk fired) with FD Fan-1 No., PPA Fan-1 No., ID Fan-1 No., Fuel Handling System, Ash Handling, Bag Filer-2 No., Cyclone Filter-1 No., Boiler Feed, Water Pumps-2 Nos., Electrical panels, cables & fittings, Steam lines & Supporting structures etc.,	Thermax	15	1	25 TPH
2	Steam Turbo generator set	Triveni/Toyo Denki Power Systems	15	1	2.5 MW/3125 KVA
3	Distributed Control System (DCS)	Rock Well Automation	15	1	....
4	Battery System	Micro Power System	15	1	....
5	Water Treatment Plant incl. RO & DM plants	.....	15	1	30 TPH
6	EOT Crane	Grip Engineers Pvt Ltd.	15	1	5 Ton
7	Cooling Tower (2 Cell)	Paharpur	15	1	....
8	Air Compressor with Dryer & Receiver	Elgi/E30	15	1	....
9	Air Compressor with Dryer & Receiver	Atlas Capco/GA45	15	129 LPS	....

వేలం వివరములు

వేలం తేదీ	బిడ్ సమర్పించుటకు చివరి తేది	వేలం సమయం	రిజర్వు ధర	ధరావత్తు (10%)	బిడ్ పెంపుదల మొత్తం
26-03-2026	24-03-2026	ఉ|| 11.30 గం.ల నుండి మ|| 12.30 గం.ల వరకు	రూ. 115,83,88,000/-	రూ. 11,58,38,800/-	రూ. 1,00,000/-

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో హైదరాబాద్ వద్ద 11వ రోజు ఫిబ్రవరి, 2026న జారీచేయబడినది)
సం/- (డి.వి. సుబ్రహ్మణ్యం), రికవరీ ఆఫీసర్,
డెట్ రికవరీ ట్రిబ్యునల్ - 2, హైదరాబాద్ - 500001

ప్రగతి ప్రదాత శివవర్మ

రూ.3 కోట్ల పనులు ప్రారంభం

విద్యార్థినుల నృత్య ప్రదర్శన

ప్రాతళ్లమెరక (కాళ్ల), న్యూస్‌టుడే: ప్రగతి ప్రదాత శివవర్మ అని ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు అన్నారు. కాళ్ల మండలం ప్రాతళ్లమెరకలో విజయలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ 30వ వార్షికోత్సవం సందర్భంగా రూ.3 కోట్లతో పూర్తి చేసిన పలు అభివృద్ధి పనులను కలెక్టర్ చదలవాడ నాగరాణి, బాపట్ల ఎమ్మెల్యే వేగేశ్న నరేంద్రవర్మ, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, బాపట్ల మాజీ ఎమ్మెల్యే మంతెన అనంతవర్మతో కలిసి శనివారం ప్రారంభించారు. రఘురామ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి వెనుక ట్రస్ట్ అధ్యక్షుడు వేగిరాజు శివవర్మ కృషి ఎంతో ఉందన్నారు. ఊరికొక్కరు ఆయన లాంటి వారుంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. గ్రామాల అభివృద్ధికి శివవర్మను ఆదర్శంగా తీసుకుని దాతలు ముందుకు రావాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు. ఇక్కడ ప్రగతి చూసి తన గ్రామానికి కూడా సేవ చేయాలనే ఆలోచన వచ్చిందని బాపట్ల ఎమ్మెల్యే వేగేశ్న నరేంద్రవర్మ అన్నారు. ముందుగా రూ.కోటి వ్యయంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల వ్యవస్థ, మంచినీటి పైపులైను, మైక్రోఫిల్టర్, రూ.1.25 కోట్లతో మురుగునీటి పారుదల, రూ.50 లక్షలతో చినపేట మంచినీటి చెరువు సంరక్షణ గోడ, వాకింగ్ ట్రాక్, సీసీ రహదారులు, రూ.25 లక్షలతో వత్సవాయి రాధామణి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, వత్సవాయి సూర్యనారాయణ రాజు ప్రజా వైద్యశాల పునఃప్రారంభం, అంబులెన్స్‌ను సంయుక్తంగా ప్రారంభించారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న వేగిరాజు శివవర్మ, సుజాత దంపతులను అభినందించారు. రాత్రి గ్రామస్థులకు భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచి కంతేటి ఉషశ్రీనివాసరాజు, కంతేటి వెంకటరాజు, మంతెన పెద నర్సింహమూర్తిరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల శిలాఫలకం ప్రారంభిస్తున్న ఉప సభాపతి రఘురామ, ఏపీఐఐసీ ఛైర్మన్ రామరాజు, కలెక్టర్ నాగరాణి, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మ, దాత శివవర్మ, మాజీ ఎమ్మెల్యే అనంతవర్మ

కవరు కడితే.. అధరహో..

చింతలపూడి మండలం యర్రంపల్లి, మంకొల్లు మామిడితోటల్లోని కాయలకు రైతులు కవర్లు తొడుగుతున్నారు. ఈ విధానంలో మామిడి కాయ 50-100గ్రాములు ఉన్నప్పుడు కవర్లు తొడిగితే పండు ఈగ, మసితెగులు, బ్యాక్టీరియా మచ్చతెగులు, పక్షికన్ను తెగుళ్ల బెడద తప్పుతుంది. పురుగుమందులు కొట్టాల్సిన అవసరం లేకపోవడంతో పండ్లలో హానికర పురుగుమందుల అవశేషాలు ఉండవు. ఉడుతలు, పక్షుల నుంచి నష్టం ఉండదు. అధిక ఉష్ణోగ్రతలు, అకాల వర్షాల నుంచి ముప్పు ఉండదు. మచ్చలు లేకుండా మంచి రంగు రావడంతో ఆకర్షణీయంగా ఉంటాయి. అధిక బరువు పెరిగి త్వరగా పక్వానికి వస్తుంది. కాయలు కోసిన తర్వాత ఎక్కువ రోజులు నిల్వ ఉండటంతో ఎగుమతులకు అనుకూలంగా ఉంటాయని నూజివీడులోని మామిడి పరిశోధనా స్థానం ఉద్యాన విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాధారాణి తెలిపారు. దీనిపై నూజివీడు ఉద్యానశాఖ అధికారి ఆర్. హేమ మాట్లాడుతూ కవర్లకు హెక్టారుకు రూ.15వేలు చొప్పున అయిదెకరాలకు రూ.30 వేలు రాయితీ ఇస్తున్నామన్నారు. రైతుల దుకాణాల్లో రూ.2 చొప్పున కవర్లు కొనుగోలు చేసి సంబంధిత బిల్లులను, తోట ధ్రువపత్రాలను సమీపంలోని రైతు సేవా కేంద్రాల్లో అందించాలని తెలిపారు. **- ఈనాడు, చింతలపూడి.**

మందులోళ్లు.. మాయలోళ్లు..

వ్యాపారులతో అంటకాగుతున్న ‘ఔషధ’ అధికారులు ● నాలుగు మాసాలుగా తనిఖీలకు సెలవు

ఈనాడు-ఏలూరు: మందుల వ్యాపారుల అక్రమాలను కట్టడి చేయాల్సిన ఔషధ నియంత్రణ శాఖ అధికారులు వారితోనే అంటకాగుతున్నారు. ఒకవైపు జిల్లాలో పెద్దఎత్తున గర్భస్రావాలు నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంటే ఏ ఒక్క మందుల దుకాణంతో తనిఖీలు చేయకపోవడం ఔషధ నియంత్రణ శాఖ తీరుకు అద్దంపడుతోంది. తాజాగా జంగారెడ్డిగూడెం డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కంపా సురేశ్‌కుమార్ అనిశాకు పట్టుబడిన ఉదంతంతో వారు ఎలా అంటకాగారో వెలుగులోకి వచ్చింది. తనకు లంచాలు వసూలు చేసి ముట్టజెప్పడానికి ఏకంగా మెడికల్ అసోసియేషన్ నాయకుడినే దళారిగా పెట్టుకోవడం వారి అవనీతికి పరాకాష్ఠగా మారిందని ప్రజాసంఘాలు విమర్శిస్తున్నాయి.

వర్క్ ఆర్డర్‌పై వచ్చి..

అనిశాకు చిక్కిన సురేశ్ వర్క్ ఆర్డర్‌పై జంగారెడ్డిగూడెంలో పనిచేస్తున్నారు. అంతకు ముందు నందిగామలో పనిచేస్తూ పరిపాలనాపరమైన కారణాలతో ప్రధాన కార్యాలయానికి అటాచ్ అయ్యారు. ఆయనకే కీలకమైన జంగారెడ్డిగూడెం ఎఫ్ఏసీ బాధ్యతలు అప్పగించడం వెనక పెద్ద లాబీయింగ్ నడిచిందనే ఆరోపణలు ఉన్నాయి. ప్రధాన కార్యాలయానికి వెళ్లినా జాగ్రత్త పడలేదు.

జంగారెడ్డిగూడెం, బుట్టాయిగూడెం, కొయ్యలగూడెం, జీలుగుమిల్లి, పోలవరం, ద్వారకాతిరుమల మండలాల్లోని పలు మందుల దుకాణాల్లో అబార్షన్ కిట్లు, గర్భవిచ్ఛిత్తి మందుల్ని అనధికారికంగా పెద్దఎత్తున విక్రయిస్తున్నారు. ఆరేడు మాసాల కిందట ఈ విషయం తెలిసిన ఔషధ అధికారులు ప్రత్యేక బృందాలుగా వెళ్లి దాడులు చేశారు. ఈ క్రమంలో ఏడు షాపుల లైసెన్సులు రద్దు చేశారు. ఆ తర్వాత తనిఖీలే లేకపోవడం గమనార్హం.

ఏడీ అనుమతించినా..

జంగారెడ్డిగూడెంలో మందుల దుకాణ లైసెన్స్ కోసం వెంకట దుర్గా సాయి అనే వ్యక్తి ఈ నెల 6న దరఖాస్తు చేసుకోగా పత్రాలన్నీ సవ్యంగా ఉన్నాయని ధ్రువీకరించుకుని 17న ఏడీ లైసెన్స్ మంజూరు చేస్తూ దరఖాస్తుదారుడికి మెయిల్ సమాచారమిచ్చారు. దీంతో డ్రగ్‌ఇన్‌స్పెక్టర్ సురేశ్‌ను కలిసి అనుమతిపత్రాలు డౌన్‌లోడ్ చేసి ఇవ్వాలని దరఖాస్తుదారు కోరగా స్థానిక మెడికల్ అసోసియేషన్ కోశాధికారి తడిక మళ్ల శివరామకృష్ణను కలవాలని సూచించారు. రామకృష్ణను సంప్రదించగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు రూ.20 వేలు లంచం ఇవ్వాలని చెప్పగా విసిగిపోయిన బాధితుడు అనిశా అధికారులను ఆశ్రయించి, పట్టించిన సంగతి తెలిసిందే.

‘17వ తేదీన లైసెన్స్‌కు అప్రూవల్ ఇచ్చాం. ఆ రోజు వరకు ఏ ఒక్క దరఖాస్తు నా లాగిన్‌లో పెండింగ్ లేదు. ఈ నాలుగు మాసాల్లో జంగారెడ్డిగూడెం పరిధిలోని ఔషధ దుకాణాల్లో ఎలాంటి తనిఖీలు జరగలేదు. అక్రమాలు గుర్తించలేదు.’ అని ఏడీ చక్రవర్తి వెల్లడించారు.

అడగనిదే.. ఇవ్వరు..!

బ్యాంకు ఖాతాల్లో మూలుగుతున్న డబ్బు

చింతలపూడి, న్యూస్‌టుడే: మనుగడలో లేని వాటితోపాటు కొన్ని వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో భారీగా నగదు నిల్వలు ఉన్నా.. ఖాతాదారులు వాటిని తీసుకునేందుకు ఆసక్తి చూపడం లేదు. అవగాహన లేమి, బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తుందేమోనన్న అపోహతో చాలా మంది అటువైపు వెళ్లడం లేదు. జిల్లాలో ఐదు శాతం మంది కూడా వారి ఖాతాల్లోని డబ్బు తీసుకోకపోవడం గమనార్హం.

కేవలం రూ.3.47 కోట్లు.. జిల్లాలో 6 లక్షలకు పైగా అన్‌క్లెయిమ్డ్ బ్యాంకు ఖాతాలు ఉండగా.. వీటిలో రూ.106 కోట్లు ఉన్నాయి. ఇప్పటివరకు 792 ఖాతాలకు సంబంధించిన రూ.3.47 కోట్లు మాత్రమే ఖాతాదారులు క్లెయిమ్ చేసుకున్నారు. గత పదేళ్లుగా లావాదేవీలు నిర్వహించని ఖాతాలను అన్‌క్లెయిమ్డ్‌గా గుర్తించారు. ఈ అంశంపై దృష్టి పెట్టాలని ఇటీవల సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. అయితే ప్రభుత్వ ఖాతాల్లో ఉన్న నగదును పక్కన పెడితే.. వ్యక్తిగత ఖాతాల్లో ఉన్న నగదును క్లెయిమ్ చేసుకునేందుకు ప్రజలు ముందుకు రాకపోవడం గమనార్హం. వీటిలో 2015-16లో తెరిచిన జన్‌ధన్ ఖాతాలు ఎక్కువగా ఉన్నాయి. నగదు తీసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని బ్యాంకులకు చెబుతున్నా.. అనుకున్న స్థాయిలో ఈ ప్రక్రియ ముందుకు సాగడం లేదు.

ప్రక్రియ ఇలా.. ● అన్‌క్లెయిమ్డ్ ఖాతాల వివరాలు తెలుసుకోవడానికి యూడీజీఏఎం(ఉద్గమ్) వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలి. ● ఫోన్ నంబర్, ఆధార్, పాన్ కార్డు నంబర్లు నమోదు చేసి అన్‌క్లెయిమ్డ్ వివరాలు తెలుసుకోవచ్చు. ● సంబంధిత పత్రాలు జతచేసి... బ్యాంకులో కొత్తగా కేవైసీ చేసుకుని సొమ్మును పొందవచ్చు. ● చరవాణి నంబరు, చిరునామా మార్చుకుని ఉంటే.. బ్యాంకులో కేవైసీ తప్పనిసరి. ● ఆ తర్వాతే ఆర్‌బీఐ నుంచి సొమ్ము తిరిగి తీసుకునే అవకాశం ఉంది.

ఏలూరు జిల్లాలో బ్యాంకులు..	ప్రభుత్వ -247 ప్రైవేటు-64
	ఖాతాలు- 26 లక్షలు

సద్వినియోగం చేసుకోవాలి.. ‘ఖాతాదారులు బ్యాంకుకు వెళ్లి అన్‌క్లెయిమ్డ్ ఖాతాల వివరాలు తెలుసుకోవచ్చు. ఒకవేళ ఖాతాలో నగదు ఉంటే బ్యాంకు సిబ్బంది ఖాతాదారునికి ఇచ్చేస్తారు. ఈ అవకాశాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలి’ అని లీడ్ బ్యాంక్ మేనేజర్ నీలాద్రి తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

(కిలో 1 కి రూ.ల్లో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206 చికెన్ స్కిన్‌లెస్ - 234.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

ఆదివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్	ఉ॥ 7 - ఉ॥ 9
రాశివాసి	ఉ॥ 9 - ఉ॥ 10
ఎక్స్‌ట్రా డోస్	ఉ॥ 10 - మ॥ 2
ఈవారం అతిథి	మ॥ 2 - సా॥ 5
టెస్ట్ డ్రైవ్	సా॥ 5 - సా॥ 7
హ్యాష్ ట్యాగ్	సా॥ 7 - రా॥ 9
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 9 - ఉ॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact

9000180626, 9989993175

సహకార సంఘాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారంలో బాబ్జి, తాతాజీ తదితరులు

కొమ్ముగూడెం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల సహకారంతో సహకార సంఘాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ భవన నిర్మాణ ఇతర కార్మికుల సంక్షేమ బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జి అన్నారు. కొమ్ముగూడెం సొసైటీ త్రిసభ్య కమిటీ ఛైర్మన్ అల్లిన వీరవెంకట్రావు, సభ్యులు కారింకి గంగయ్య, పప్పు రామకృష్ణల ప్రమాణ స్వీకారోత్సవం శనివారం జరిగింది. తాతాజీ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం సొసైటీలను అవినీతిమయంగా మార్చిందని, నేడు కూటమి ప్రభుత్వం అభివృద్ధి బాటలో ముందుకు వెళ్తున్నాయన్నారు. తాతాజీ మాట్లాడుతూ రైతులు సహకార సంఘంలో అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. సొసైటీ ముఖ్య కార్యనిర్వహణాధికారి శర్మ, సహాయ కార్యదర్శి త్రిమూర్తులు, కూటమి నాయకులు ఆకాశపు స్వామి, పాతూరి రాంప్రసాద్ చౌదరి, పరిమి రవికుమార్, కొలిశెట్టి నాగేశ్వరరావు, గంధం సతీష్, ముత్యాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో భక్తుల రద్దీ



ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. దీంతో ఆలయ పరిసరాలు, దర్శన క్యూలు, ప్రసాదం కౌంటర్లు, అన్నదానం భవనం, కేశ ఖండనశాల భక్తులతో కిటకిటలాడాయి. సామాన్య భక్తులు స్వామిని దర్శించుకునేందుకు సుమారు 3 గంటల సమయం పట్టింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

మాట్లాడుతున్న పార్థసారథి

హిందువుల మనోభావాలంటే లెక్కలేని జగన్

మంత్రి కొలుసు ఆగ్రహం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: మాజీ సీఎం జగన్‌కు హిందువుల మనోభావాలంటే లెక్కలేదని మంత్రి కొలుసు పార్థసారథి ధ్వజమెత్తారు. స్థానిక తెదేపా జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. హిందూ మత విశ్వాసాలు, తితిదే సంప్రదాయాలు, సంస్కృతిపై జగన్‌కు ఎప్పుడూ చిన్న చూపేనన్నారు. శాసనమండలిలో వైకాపా ఎమ్మెల్సీలు ఐటీడీపీ ప్రవర్తించిన తీరే ఇందుకు నిదర్శనమన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో వెంకటేశ్వరస్వామి ప్రసాదంలో జంతు కొవ్వు ప్రసాదం రసాయనాలు కలిపారని సిట్ నివేదిక ఇచ్చిందని, దీనికి విరుద్ధంగా వైకాపా నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మండలిలో శ్రీవారి చిత్రాలు ప్రదర్శిస్తూ.. పాదరక్షలు చూపుతూ దిగజారుడు రాజకీయాలు చేశారన్నారు. జగన్ జమానాలో తితిదే నిధులను దారి మళ్లించి రూ.కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. బ్రహ్మోత్సవాల సమయంలో సతీసమేతంగా శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించకుండా జగన్ ఒక్కరే వెళ్లి హిందూ సంప్రదాయాలను కాలరాశారని దుయ్యబట్టారు. పోలవరం, చింతలపూడి ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, రోషన్‌కుమార్, ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు, బాపట్ల జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిశోర్, నాయకులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి కోసమే చెరువు తవ్వకం

అప్పారావుపేట (తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: మంచినీటి చెరువు ఏళ్ల తరబడి మట్టి పేరుకుపోయి నీరు దుర్వాసన రావడంతో పంచాయతీ తీర్మానం మేరకు చెరువు తవ్వకం చేపట్టినట్లు సర్పంచి ఆకుల శ్రీనివాస్ అన్నారు. శనివారం చెరువు వద్ద నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. చెరువు అభివృద్ధి చేసి చెరువు నుంచి వచ్చిన మట్టిని శ్మశాన వాటిక, కేంద్రాలు అభివృద్ధికి ఇతర ప్రభుత్వ స్థలాల మెరక చేసేందుకు వినియోగిస్తున్నామని తెలిపారు. చెరువు అభివృద్ధి పనులపై దుష్ప్రచారం చేయడం తగదన్నారు. కొండపల్లి భగవాన్, అడపా విష్ణు, మాజీ సర్పంచి కొండపల్లి నగేష్, కొండపల్లి ఇంద్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

ప్రధాన కార్యాలయం : లెవెల్ - 3, ఓక్‌హార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబాయి - 400051. ఫోన్ : 022-42410400, 022-40603100, వెబ్‌సైట్ : http://www.shriramfinance.in./auction

కార్యాలయ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.22బి-13-8, 2వ అంతస్తు, వెంకట రామ పవర్ ప్రెస్ రోడ్డు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్‌పేట, ఏలూరు - 534002. బ్రాంచ్ ఆఫీస్ : నరసాపురం

అనుబంధం - IV-A (రూల్ 8(6) r/W 9(1) యొక్క నిబంధనను చూడండి) స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) r/w 9(1) నందలి నిబంధనతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు తెలియజేయునది ఏమనగా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తనఖా పెట్టబడిన / ఛార్జి చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"(గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది) యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనపర్చుకోబడినవి మరియు పట్టికలో ఇవ్వబడిన విధంగా సదరు రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క మిగతా బకాయిని రాబట్టుకొనుటకు తేది.25-03-2026న ఉ॥ 11.00 గం. నుండి మ.1.00 గం. మధ్య ఇ-వేలంలో "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే" ప్రాతిపదికన విక్రయించబడును. రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల వివరాలు, బకాయి సొమ్ము, స్థిరాస్తి సంక్షిప్త వివరం మరియు తెలిసిన ఎన్‌కంబరెన్స్‌లు, స్వాధీనత రకం, రిజర్వు ధర మరియు ధరావతు మరియు పెంపుదల దిగువనీయబడినవి :

ఋణగ్రస్తులు/సహ ఋణగ్రస్తులు / గ్యారంటీదారులు / మార్టిగేజిదారుల పేరు	తేది & మొత్తం 13(2) డిమాండ్ నోటీసు	డిమాండ్ నోటీసు తేది	ఆస్తి వివరాలు శ్రీ నేరెళ్ళ వెంకట రామ మోహనరావు గారికి చెందినది	ఎర్నెస్టు మనీ డిపాజిట్ వివరాలు (ఇఎండి) వివరాలు	వేలం జరిగే తేది & సమయం	సంప్రదించబడాల్సిన వ్యక్తి మరియు తనిఖీ తేది
1. నేరెళ్ళ వెంకట రామ మోహనరావు, తండ్రి : రాములు, బిజినెస్ : బ్లూ పార్క్ సీ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, నివాసం: డి.నెం.17-74/3, రామాలయం దగ్గర, చిలుకూరి వారి వీధి, ఆకివీడు, పశ్చిమ గోదావరి జిల్లా - 534235. 2. నేరెళ్ళ వెంకట రుక్మిణీ సుజాత, భర్త : వెంకట రామ మోహన్‌రావు, డి.నెం.17-74/3, రామాలయం దగ్గర, చినుకూరి వీధి, ఆకివీడు, పశ్చిమ గోదావరి జిల్లా - 534235. 3. కొత్తా సుబ్బారావు, తండ్రి : సాయిబాబా ప్రసాద్, డి.నెం.19-25-10/8ఎఫ్, ఆక్వా ఎక్స్‌పోర్ట్ బిజినెస్, రెడ్డి కాలనీ, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా - 534201.	చెల్లించాల్సిన మొత్తం రూ.4,27,00,088/- (అక్షరాల నాలుగు కోట్ల ఇరవై ఏడు లక్షల ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే) (25.02.2023 వరకు వడ్డీ చార్జీ చేయబడింది) తో పాటు రుణ ఒప్పందం నెం. NRSPRTF1604280001 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడిన తదుపరి వడ్డీ ప్లస్ చార్జీలు	25-02-2023 ఏవైనా ఎన్‌కంబరెన్స్‌లు : లేవు	పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం, భీమవరం సబ్ డిస్ట్రిక్ట్, భీమవరం మున్సిపల్ ఏరియా, భీమవరం టౌన్, జిరాయితీ మెట్ట భూమి ఆర్.ఎస్.నెం.659 లోని ఎ.1.83 సెంట్లు, ఆర్.ఎస్.నెం.24/3ఎ లోని ఎ.3.26 సెంట్లు, మొత్తం ఎ.5.00 సెంట్లు, దీనిలో పడమర వైపు ఎ.1.00 సెంట్లు, దీనిలో ఎ.0.18 సెంట్లు లేదా 871.2 చ॥గ॥లు లేదా 728 చ॥మీ॥ల విస్తీర్ణంతో డి.నెం.1-3-18 దగ్గర గల స్థలం. హద్దులు: తూర్పు : ఉమ్మడి దారి, 135 లింకులు, దక్షిణం : రైల్ రోడ్డు కొంతమేర మరియు ఇరిగేషన్ కాలువ కట్ట కొంతమేర, 139 లింకులు, పడమర : ఇరిగేషన్ కాలువ కట్ట, 85 లింకులు, ఉత్తరం : జి. లక్ష్మీ ఈశ్వరమ్మ & కె. లక్ష్మీ దేవమ్మ గార్ల ద్వారా స్థాపించబడిన ఉమ్మడి దారి, 189 లింకులు. రిజర్వు ధర మొత్తం : రూ.2,66,52,600/-, ఇఎండి మొత్తం : రూ.26,65,260/-, బిడ్ పెంపుదల : రూ. 50,000/- మరియు అలాంటి గుణిజాల్లో గల పెంపుదల. ఇఎండి సమర్పించుటకు చివరి తేది : 23-03-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుంచి సా॥ 5.00 గం॥ల వరకు	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట డిడి	25 మార్చి, 2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుంచి మ॥ 1.00 గం॥ వరకు	కె. సత్యనారాయణ రెడ్డి, సంప్రదించు నెం. 9177722514 విఘ్నేష్ 8074244674 కస్టమర్ కేర్ : 022 -40081572 ఆస్తి తనిఖీ చేయు తేది : 20-03-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

ఇ-వేలం తేది అనగా ఇ-వేలం ప్రక్రియ ప్రారంభమైనప్పుడు లేదా ముందు తేది.25-03-2026లోగా పైన తెలిపిన మొత్తముతోపాటు చెల్లింపు తేదీనాటికి వడ్డీ మరియు అనుబంధ ఖర్చులను చెల్లించవల్సిందిగా లేని యెడల సదరు ఆస్తి వేలం వేయబడునని / విక్రయించబడునని తెలియజేస్తున్నాము.

ఆసక్తి గల బిడ్డర్‌లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి శ్రీ గౌరవ్ నంబూదిరి, మొబైల్ నెం.9833922941, Mr. GAURAV NAMBOODIRI <gaurav.n@samil.in> మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, కె. సత్యనారాయణ రెడ్డి, మొబైల్ నెం. 9177722514 నందు సంప్రదించగలరు. బకాయి శేషం ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ "శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్" యొక్క వెబ్‌సైట్ (https://eauctions.Samil.in/home) పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ https://eauctions.Samil.in/home ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింకు https://www.shriramfinance.in/auction ను చూడండి.

గమనిక : "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పునునుసరించి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.

ప్రదేశం : ఏలూరు, తేది : 21-02-2026 అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

ప్రధాన కార్యాలయం : లెవెల్ - 3, ఓక్‌హార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబాయి - 400051. ఫోన్ : 022-42410400, 022-40603100, వెబ్‌సైట్ : http://www.shriramfinance.in./auction

కార్యాలయ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.22బి-13-8, 2వ అంతస్తు, వెంకట రామ పవర్ ప్రెస్ రోడ్డు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్‌పేట, ఏలూరు - 534002. బ్రాంచ్ ఆఫీస్ : నరసాపురం

అనుబంధం - IV-A (రూల్ 8(6) r/W 9(1) యొక్క నిబంధనను చూడండి) స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) r/w 9(1) నందలి నిబంధనతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు గ్యారంటర్లకు తెలియజేయునది ఏమనగా "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తనఖా పెట్టబడిన / ఛార్జి చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"(గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది) యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనపర్చుకోబడినవి మరియు పట్టికలో ఇవ్వబడిన విధంగా సదరు రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల నుండి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క మిగతా బకాయిని రాబట్టుకొనుటకు తేది.25-03-2026న ఉ॥ 11.00 గం. నుండి మ.1.00 గం. మధ్య ఇ-వేలంలో "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే" ప్రాతిపదికన విక్రయించబడును. రుణగ్రహీతలు మరియు గ్యారంటర్ల వివరాలు, బకాయి సొమ్ము, స్థిరాస్తి సంక్షిప్త వివరం మరియు తెలిసిన ఎన్‌కంబరెన్స్‌లు, స్వాధీనత రకం, రిజర్వు ధర మరియు ధరావతు మరియు పెంపుదల దిగువనీయబడినవి :

ఋణగ్రస్తులు/సహ ఋణగ్రస్తులు / గ్యారంటీదారులు / మార్టిగేజిదారుల పేరు	తేది & మొత్తం 13(2) డిమాండ్ నోటీసు	డిమాండ్ నోటీసు తేది	ఆస్తి వివరాలు శ్రీమతి తాళ్ళూరి లక్ష్మి గారికి చెందినది	ఎర్నెస్టు మనీ డిపాజిట్ వివరాలు (ఇఎండి) వివరాలు	వేలం జరిగే తేది & సమయం	సంప్రదించబడాల్సిన వ్యక్తి మరియు తనిఖీ తేది
1. తాళ్ళూరి వెంకట సత్య సుబ్బారావు, తండ్రి : పుల్లారావు, డి.నెం.26-5-3/6, సూర్యతేజ నగర్, పాలకొల్లు - 534260, పశ్చిమ గోదావరి జిల్లా. 2. తాళ్ళూరి లక్ష్మి, భర్త : వెంకట సత్య సుబ్బారావు, డి.నెం.26-5-3/6, సూర్యతేజ నగర్, పాలకొల్లు - 534260, పశ్చిమ గోదావరి జిల్లా. 3. మేడికొండ శ్రీనివాసరావు, తండ్రి : నాగేశ్వరరావు, డి.నెం.11-1-15, శ్రీరామ్ పేట, పాలకొల్లు - 534260, పశ్చిమ గోదావరి జిల్లా.	చెల్లించాల్సిన మొత్తం రూ.7,88,62,532/- (అక్షరాల ఏడు కోట్ల ఎనభై ఎనిమిది లక్షల అరవై రెండు వేల ఐదు వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) (13.10.2022 వరకు వడ్డీ చార్జీ చేయబడింది) తో పాటు రుణ ఒప్పందం నెం. NRSPRTF1703140001, NRSPRTF1803050001, NRSPRTF1808290003 & NRSPRTF1904230002 ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి బకాయిపడిన తదుపరి వడ్డీ ప్లస్ చార్జీలు	13-10-2022 ఏవైనా ఎన్‌కంబరెన్స్‌లు : లేవు	ఐటమ్ నెం.1:(డాక్యుమెంట్ నెం.636/2008 ప్రకారం గల ఆస్తి): పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు మండలం, పాలకొల్లు సబ్ డిస్ట్రిక్ట్, పాలకొల్లు మున్సిపల్ ఏరియా, జిరాయితీ మాగాణి భూమి ఆర్.ఎస్.నెం.201, టి.ఎస్.నెం.955 లోని ఎ.3.79 సెంట్ల మొత్తం విస్తీర్ణంలోని మధ్య విస్తీర్ణం ఎ.1.072/3 సెంట్లు, దీనిలో దక్షిణం వైపు ఎ.0.55.1/4 సెంట్లు లేదా 2,674.1 చ॥గ॥లు విస్తీర్ణం గల ఆస్తి. హద్దులు : సమీప డి.నెం.26-5-3/6: తూర్పు: షేక్ మీరా సాహెబ్ గారి నుండి కొనుగోలు చేసిన ఆస్తి, దక్షిణం: ఇదే సర్వే నెంబర్‌లోని పేరాబత్తుల సత్యనారాయణ గారికి చెందిన భూమి, పడమర : ఇదే సర్వే నెంబర్‌లోని గాదె సింధు అలేఖ్య మొ॥ వారికి చెందిన భూమి, ఉత్తరం : ఇదే సర్వే నెంబర్‌లోని గాదె సింధు అలేఖ్య మొ॥ వారికి చెందిన భూమి. రిజర్వు ధర మొత్తం (ఐటమ్ -1) : రూ.2,98,16,100/- ఐటమ్ నెం.2:(డాక్యుమెంట్ నెం.1059/2008 ప్రకారం గల ఆస్తి): పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు మండలం, పాలకొల్లు సబ్ డిస్ట్రిక్ట్, పాలకొల్లు మున్సిపల్ ఏరియా, జిరాయితీ మాగాణి భూమి ఆర్.ఎస్.నెం.201, టి.ఎస్.నెం.955 లోని ఎ.3.79 సెంట్లు, దీనిలో ఎ.0.30 సెంట్లు లేదా 1452 చ॥గ॥లు విస్తీర్ణం గల ఆస్తి. హద్దులు : సమీప డి.నెం.26-5-3/6: తూర్పు : ఎస్.నెం. 956 లోని జి.సుబ్బారావు మొ॥ వారికి చెందిన భూమి, దక్షిణం : ఇదే సర్వే నెంబర్‌లోని టి. లక్ష్మి గారికి చెందిన భూమి, పడమర : ఇదే సర్వే నెంబర్‌లోని గాదె సింధు అలేఖ్య మొ॥ వారికి చెందిన భూమి, ఉత్తరం : ఇదే సర్వే నెంబర్‌లోని పేరాబత్తుల సత్యనారాయణ గారికి చెందిన భూమి. రిజర్వు ధర మొత్తం (ఐటమ్ -2) : రూ.1,61,95,173/- రిజర్వు ధర మొత్తం (ఐటమ్ -1 & ఐటమ్ -2): రూ.4,60,11,273/-, ఇఎండి మొత్తం : రూ.46,01,127/-, బిడ్ పెంపుదల : రూ. 50,000/- మరియు అలాంటి గుణిజాల్లో గల పెంపుదల. ఇఎండి సమర్పించుటకు చివరి తేది : 23-03-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుంచి సా॥ 5.00 గం॥ల వరకు	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట డిడి	25 మార్చి, 2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుంచి మ॥ 1.00 గం॥ వరకు	కె. సత్యనారాయణ రెడ్డి, సంప్రదించు నెం. 9177722514 విఘ్నేష్ 8074244674 కస్టమర్ కేర్ : 022 -40081572 ఆస్తి తనిఖీ చేయు తేది : 20-03-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

ఇ-వేలం తేది అనగా ఇ-వేలం ప్రక్రియ ప్రారంభమైనప్పుడు లేదా ముందు తేది.25-03-2026లోగా పైన తెలిపిన మొత్తముతోపాటు చెల్లింపు తేదీనాటికి వడ్డీ మరియు అనుబంధ ఖర్చులను చెల్లించవల్సిందిగా లేని యెడల సదరు ఆస్తి వేలం వేయబడునని / విక్రయించబడునని తెలియజేస్తున్నాము.

ఆసక్తి గల బిడ్డర్‌లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించాల్సిన వ్యక్తి శ్రీ గౌరవ్ నంబూదిరి, మొబైల్ నెం.9833922941, Mr. GAURAV NAMBOODIRI <gaurav.n@samil.in> మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, కె. సత్యనారాయణ రెడ్డి, మొబైల్ నెం. 9177722514 నందు సంప్రదించగలరు. బకాయి శేషం ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ "శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్" యొక్క వెబ్‌సైట్ (https://eauctions.Samil.in/home) పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ https://eauctions.Samil.in/home ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింకు https://www.shriramfinance.in/auction ను చూడండి.

గమనిక : "ఇందుమూలముగా తెలియజేయునదేమనగా "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ఎన్‌సిఎల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" లో విలీనమైనది. తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పునునుసరించి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది.

ప్రదేశం : ఏలూరు, తేది : 21-02-2026 అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

బ్యాంక్ ఆఫ్ బరోడా

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

వన్‌టౌన్ భీమవరం బ్రాంచ్, డి.నెం.23-2-36, త్యాగరాజ భవన్ వీధి, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534201.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు మాత్రమే)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1)తో చదువబడే Appendix IV ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము బ్యాంక్ ఆఫ్ బరోడా, వన్‌టౌన్ భీమవరం బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత: మెస్సర్స్ సమతం బిల్డర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్, డి.నెం.27.11.10/6, గుండువారి పేట శ్రీరామపురం, భీమవరం, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్ - 534202. మేనేజింగ్ పార్ట్‌నర్స్: 1. శ్రీ సమతం వెంకట రామకృష్ణ సుబ్రహ్మణ్యం (లేటు), డి.నెం.27.11.10/6, గుండువారి పేట శ్రీరామపురం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534202. 2. శ్రీ సమతం హేమంత్ సంతోష్ కుమార్, డి.నెం.27.11.10/6, గుండువారి పేట శ్రీరామపురం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534202. 3. శ్రీమతి సమతం కోటి సూర్య కుమారి, డి.నెం.27.11.10/6, గుండువారి పేట శ్రీరామపురం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534202. 4. శ్రీ బోనం శ్రీనివాసరావు, డి.నెం.27.11.10/6, గుండువారి పేట శ్రీరామపురం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534202. హామీదారులు: 1. శ్రీ సమతం వెంకట రామకృష్ణ సుబ్రహ్మణ్యం, ప్రాతినిధ్యం వహిస్తున్న వారి లీగల్ వారసురాలు శ్రీమతి సమతం కోటి సూర్య కుమారి, డి.నెం.27.11.10/6, గుండువారి పేట శ్రీరామపురం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534202. 2. శ్రీ సమతం వెంకట రామకృష్ణ సుబ్రహ్మణ్యం, ప్రాతినిధ్యం వహిస్తున్న వారి లీగల్ వారసుడు శ్రీ సమతం హేమంత్ సంతోష్ కుమార్, డి.నెం.27.11.10/6, గుండువారి పేట శ్రీరామపురం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534202. 3. శ్రీమతి సమతం కోటి సూర్య కుమారి, డి.నెం.27.11.10/6, గుండువారి పేట శ్రీరామపురం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534202. 4. శ్రీ బోనం శ్రీనివాసరావు, డి.నెం.27.11.10/6, గుండువారి పేట శ్రీరామపురం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534202. 5. శ్రీ సమతం హేమంత్ సంతోష్ కుమార్, డి.నెం.27.11.10/6, గుండువారి పేట శ్రీరామపురం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534202. వారు చెల్లించవలసిన బకాయి మొత్తం తేది.30.11.2025 నాటికి రూ.2,27,40,763.25/- (అక్షరాల రెండు కోట్ల ఇరవై ఏడు లక్షల నలభై వేల ఏడు వందల అరవై మూడు రూపాయల ఇరవై ఐదు పైసలు మాత్రమే) + ఇతర ఛార్జీలు, మొదలగునవి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.03-12-2025న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత / తనఖాదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి రూలు 9 ప్రకారము తేది.20-02-2026న దిగువ పేర్కొన్న ఆస్తి స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/ తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం రూ.2,27,40,763.25/- (అక్షరాల రెండు కోట్ల ఇరవై ఏడు లక్షల నలభై వేల ఏడు వందల అరవై మూడు రూపాయల ఇరవై ఐదు పైసలు మాత్రమే) + తేది.30.11.2025 నుండి ఇంకా విధించని వడ్డీ, ఛార్జీలు, ఇతర ఖర్చులు, మొదలగునవి బ్యాంక్ ఆఫ్ బరోడా, వన్‌టౌన్ భీమవరం బ్రాంచ్ వారి యొక్క ఛార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు/ తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తుల వివరములు:

ఆస్తి నెం.1:- పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం సబ్-డిస్ట్రిక్ట్, గునుపూడి గ్రామం, భీమవరం మున్సిపల్ కార్పొరేషన్ / గ్రామ పంచాయితీ ఏరియా వద్ద సమీప డోర్ నెం.9-4-13, ఆర్.ఎస్.నెం.583 & 584 లోని 2251 చ॥గ॥లు లేదా 1881.83 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : ఇతరుల స్థలం, పడమర : రోడ్డు, ఉత్తరం : బి.హెచ్.వి. సత్యనారాయణ రాజు గారి స్థలం, దక్షిణం : బి.హెచ్.వి సత్యనారాయణ రాజు మరియు కె. ఆదిత్య గార్ల స్థలం.

ఆస్తి నెం.2:- పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం సబ్-డిస్ట్రిక్ట్, గునుపూడి గ్రామం, భీమవరం మున్సిపల్ కార్పొరేషన్ / గ్రామ పంచాయితీ ఏరియా వద్ద సమీప డోర్ నెం.9-4-13, ఆర్.ఎస్.నెం.583 & 584 లోని 2020 చ॥గ॥లు లేదా 1638.72 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : ఇతరుల స్థలం, పడమర : కట్టమూరి ఆదిత్య మరియు ఇతరుల స్థలం, ఉత్తరం : బి.హెచ్.వి. సత్యనారాయణ రాజు గారి స్థలం, దక్షిణం : ఇతరుల స్థలం.

ఆస్తి నెం.3:- పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం సబ్-డిస్ట్రిక్ట్, గునుపూడి గ్రామం, భీమవరం మున్సిపల్ కార్పొరేషన్ / గ్రామ పంచాయితీ ఏరియా వద్ద సమీప డోర్ నెం.9-4-13, ఆర్.ఎస్.నెం.583 & 584 లోని 2251 చ॥గ॥లు లేదా 1881.83 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : ఇతరుల భూమి, పడమర : రోడ్డు, ఉత్తరం : అల్లు ప్రసాద్ మరియు ఇతరుల స్థలం, దక్షిణం : బి.హెచ్.వి సత్యనారాయణ రాజు గారి స్థలం.

ఆస్తి నెం.4:- పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం సబ్-డిస్ట్రిక్ట్, భీమవరం మున్సిపల్ కార్పొరేషన్ / గ్రామ పంచాయితీ ఏరియా వద్ద, శ్రీరామపురం గ్రామం ఆర్.ఎస్.నెం.95/5ఎ, డి.నెం.27-11-10/6, 750 చ॥అ॥లు, 56 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటాతో ది భీమవరం కో-ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్, నెం.477, బ్లాక్-సి, ఫ్లాట్ నెం.20 నందు గల "శ్రీ మాతా నిలయం" అపార్ట్‌మెంట్ 3వ అంతస్తు నందు 1293.75 చ॥అ॥ల ప్లింత్ ఏరియా మరియు 1035 చ॥అ॥ల కార్పెట్ ఏరియాతో ఉన్న సి-బ్లాక్, నివాస అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెం.20 యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : ఆర్‌జి సత్య సాయి రామ్ & ఇతరుల స్థలం - 68'-00" అ॥లు, పడమర : రాజా వీధి - 66'-9" అ॥లు, ఉత్తరం : రాజా వీధి - 66'-9" అ॥లు, దక్షిణం : దండు రామరాజు గారి స్థలం - 44'-86" అ॥లు.,

తేది : 20-02-2026 సం/- అధీకృత అధికారి

ప్రదేశం : వన్ టౌన్ బ్రాంచ్, భీమవరం బ్యాంక్ ఆఫ్ బరోడా

శ్రీ సోమేశ్వర జనార్ధన స్వామి వార్ల దేవస్థానం

గునుపూడి గ్రామం, భీమవరం మండలం, ప॥గో॥జిల్లా. ఫోన్ నెం.08816-235410, సెల్ నెం.94910 09678

ఆర్‌సి సంఖ్య : 09/2026-1 ఇ-ప్రొక్యూర్ మెంట్ టెండర్ ప్రకటన తేది: 21-02-2026

శ్రీ సోమేశ్వర జనార్ధన స్వామి వార్ల దేవస్థానం, గునుపూడి నకు ఈ క్రింది తెల్పిన ఐటమ్ నకు ఇ-ప్రొక్యూర్ మెంట్ టెండర్లు కోరబడుచున్నవి.

వ. నెం.	వివరములు	టెండర్ స్వభావం	కాల పరిమితి	ధరావత్తు సొమ్ము	టెండర్ షెడ్యూల్ జారీ చేయు తేది	టెండర్ దాఖలు చేయుటకు ఆఖరు తేదీ, సమయం	ఇ-టెండరు తెరచు తేది
1.	ప్రొవిజన్స్ (కిరాణా సరుకులు) సప్లయి చేయుట	ఇ-ప్రొక్యూర్ మెంట్ టెండరు	ది.01-04-2026 నుండి ది.31-03-2027 వరకు	రూ. 20,000/-	ది.23-02-2026 సాయంత్రం గం.4-00ల నుండి	ది.08-03-2026 సాయంత్రం గం.5-00ల వరకు	ది.09-03-2026 ఉదయం గం. 10-00లకు

పై ఐటమ్‌నకు ఇ-ప్రొక్యూర్ మెంట్ ద్వారా ఇ బిడ్స్ కోరబడుచున్నవి. టెండరు దాఖలు చేయు వారు https://tender.apeprocurement.gov.in ద్వారా లాగిన్ అయి టెండర్ దాఖలు చేయవచ్చును. 1. టెండరు షెడ్యూలు సేల్ ప్రారంభం ది.23-02-20206 సాయంత్రం గం.4.00 ల నుండి. 2. సేల్ ముగింపు ది.08-03-2026వ తేదీ మధ్యాహ్నం గం.4.00 గం.వరకు 3. బిడ్ సమర్పించుటకు ఆఖరి తేది.08-03-2026వ తేదీ సా.5.00ల వరకు. 4. టెక్నికల్ బిడ్ ది.09-03-2026. 5. ప్రైస్ బిడ్ తెరచు తేది.09-03-2026 ఉ.గం.10.00 లకు. 6. ఇతర వివరములకు కార్యాలయం పనివేళలయందు సంప్రదించగలరు.

శ్రీ స్వామి వారి సేవలో

గునుపూడి, తేదీ: 21-02-2026 ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు కార్యనిర్వహణాధికారి

గమనిక: భక్తులు www.aptemples.ap.gov.in ద్వారా లాగిన్ అయ్యి శ్రీ స్వామి వార్కి ఈ హుండీ, ఈ-విరాళములు, ఈ-పరోక్ష సేవల యందు పాల్గొనవచ్చును.

భీమవరం

•భీమవరం •ఉండి

పథకాల లబ్ధికి గుర్తింపు కార్డులుండాలి

తాపీ పనివార్లతో కార్మిక శాఖ అధికారులు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ పథకాలను భవన నిర్మాణ కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కార్మిక శాఖ జిల్లా సహాయ కమిషనర్ లక్ష్మి సూచించారు. భీమవరం తాలూకా తాపీ పనివార్ల సంఘం కార్యాలయంలో సంఘ సమావేశం శనివారం జరిగింది. భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా అమలు చేసే పథకాలు పొందాలంటే కార్మికులకు గుర్తింపు కార్డులు తప్పనిసరిగా ఉండాలన్నారు. సిబ్బంది మహేష్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన

ఉండి, న్యూస్‌టుడే: ఉండి ఉన్నత పాఠశాలలో ప్రజల సంస్థ శిక్షణ ఆధ్వర్యంలో ఆడపిల్లల సంరక్షణలో యువకుల పాత్ర అనే అంశంపై శనివారం అవగాహన కల్పించారు. ఎంఈవో లక్ష్మీనారాయణ, ప్రజల సంస్థ శిక్షణ కో-ఆర్డినేటర్ అంబర్‌లింగ్ చట్టాలు, పోక్సో నిబంధనలపై అవగాహన కల్పించారు. హెచ్‌ఎం రామలక్ష్మి పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

పాలకోడేరు, న్యూస్‌టుడే: పాలకోడేరు మండలం రేషన్ డీలర్ల అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా డి.కృష్ణ, ఉపాధ్యక్షురాలిగా దుర్గా సుజాత, ప్రధాన కార్యదర్శిగా సోమ సాయిరామకృష్ణ, కోశాధికారిగా కొల్లా సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తహసీల్దార్ లక్ష్మి, ఎంఎస్‌ఓ రవికుమార్, డీటీ ఆదిశేషయ్య నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు.

నీళ్లు కాదు.. వ్యాధులొస్తాయి

శ్రీరామపురం: డ్రెయిన్‌లో పైపులైన్లు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం పట్టణంలో కుళాయి నీళ్లు దుర్వాసన వస్తున్నాయి. కలుషితమై రంగు మారడంతో తాగలేకపోతున్నామంటూ నిత్యం అధికారులకు.. పుర యాప్‌లో ఫిర్యాదులు వస్తున్నాయి. సమస్య పరిష్కారంలో భాగంగా ఇంటింటి కుళాయి గొట్టాలను పురపాలక అధికారులు పరిశీలించారు. చాలాచోట్ల డ్రెయిన్లలో ఉండటంతో పాటు గొట్టం ఎక్కడైనా చిల్లు పడితే మురుగు చేరుతున్నట్లు గుర్తించారు. వాటిని డ్రెయిన్ పైకి ఏర్పాటు చేసుకోవాలని సచివాలయ సిబ్బంది ద్వారా యజమానులకు సూచిస్తున్నారు. నీటి కలుషిత కారణాలు చెప్పడంతో పాటు వ్యాప్తి చెందే వ్యాధులు, వాటి లక్షణాలను వివరించనున్నారు. అన్ని సచివాలయాల్లో నీటి పరీక్షలు చేస్తున్నామని కమిషనర్ కె.రామచంద్రారెడ్డి తెలిపారు.

ఇంటి కుళాయిలు - 26,243
డ్రెయిన్లలో ఉన్న గొట్టాలు - 18 శాతం

స్వయం ఉపాధి పెన్నిధి స్వనిధి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి వీధి వ్యాపారుల ఆత్మ నిర్భర్ నిధి (పీఎం స్వనిధి)ని భీమవరం పట్టణ మెప్మా సభ్యులు సద్వినియోగం చేసుకుంటున్నారు. రుణాలతో వ్యాపారాలను వృద్ధి చేసుకుంటూ ఆర్థికంగా ముందుకెళ్తున్నారు. ఇంకొందరికి ఉపాధి కల్పిస్తున్నారు. రుణాలను సకాలంలో చెల్లిస్తూ రాయితీ పొందుతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. పట్టణంలోని 1032 మంది లబ్ధిదారులకు పీఎం స్వనిధి రుణాలు ఇవ్వాలని లక్ష్యం కాగా ఇప్పటి వరకు 811 మందికి రూ. 1.92 కోట్లు అందజేశారు. రూ.15 వేలు, రూ.25 వేలు, రూ.50 వేలు చొప్పున మూడు విడతలుగా రుణం మంజూరు చేశారు. రుణాన్ని సకాలంలో తిరిగి చెల్లిస్తే 7 శాతం రాయితీ ప్రభుత్వం చెల్లిస్తోందని మెప్మా జీవనోపాధుల విభాగాధికారి సీహెచ్ నానిబాబు తెలిపారు. వీధి వ్యాపారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన వారికి మార్చిలో రెండో విడత రుణాలు అందజేస్తామని పేర్కొన్నారు.

మొత్తం సంఘాలు 2500
పీఎం స్వనిధి లబ్ధిదారులు
దాదాపు 1500 మంది

స్వనిధి రూపేణ కార్డు అందుకుంటున్న వ్యాపారులు

డి.కాంత పీఎం స్వనిధి నుంచి రూ.25 వేలు రుణం తీసుకున్నారు. ఆమె తోపుడు బండిపై కూరగాయలు అమ్మి కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం:	80085 74471	గునుపూడి:	80085 74474
భీమవరం రూరల్:	80085 74533	వీరవాసరం:	80085 74475
పాలకోడేరు:	80085 74467	ఉండి:	80085 74526
ఆకివీడు:	80085 74525	కాళ్ల:	94401 04042

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే ? మావుళ్లమ్మ గుడి వీధి, ఆదివారం బజారు, ఛాంబర్ భవనం ప్రాంతాల్లో డ్రెయిన్లు శుభ్రం చేయడం లేదు. దుర్గంధం, దోమల బెడద ఎక్కువగా ఉంది. - టి.శేషగిరిరావు, స్థానికుడు

✔ ఆ ప్రాంతాలు పరిశీలించి శుభ్రం చేయిస్తాం. - ఎన్.స్వామి, పురపాలక పారిశుద్ధ్య అధికారి

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: 17వ వార్డులోని అయ్యగారి వీధి, దాసాంజనేయస్వామి ఆలయ ప్రాంతంలో చెత్త గుట్టలతో దుర్గంధం వెదజల్లుతుందని వార్తా రాగా.. పురపాలక పారిశుద్ధ్య అధికారి జె.సత్యనారాయణరాజు స్పందించి తొలగింపజేసి శుభ్రం చేయించారు.

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే ? 19వ వార్డు, పెద మసీదు నుంచి భీమేశ్వరస్వామి ఆలయం వైపు వచ్చే రహదారిలోని డ్రెయిన్లు శుభ్రం చేయడం లేదు. దీంతో దోమల బెడద ఎక్కువగా ఉంది. - ఎ.సత్యనారాయణ, స్థానికుడు

✔ ఆ ప్రాంతాలు పరిశీలించి శుభ్రం చేయిస్తాం. - చంటి, పురపాలక పారిశుద్ధ్య అధికారి

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే ? కొమరాడ పంట కాలువ వెంబడి రాయలం పరిధిలో ఆక్రమణలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. - బాబి

✔ పరిశీలించి చెత్త తొలగిస్తాం. - ప్రసాదరాజు, జల వనరుల శాఖ ఏఈ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం పట్టణంలోని రహదారులపై గుంతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై వార్త రాగా రూ. 4.50 లక్షలతో అన్నిచోట్ల మరమ్మతులు చేయిస్తున్నామని కమిషనర్ కె.రామచంద్రారెడ్డి తెలిపారు.

ఉండి, న్యూస్‌టుడే: ఉండిలో 'ప్రక్షాళనకు నోచుకోని మంచినీటి చెరువులు' శీర్షిక ఈనాడులో 19న ప్రచురితమైన వార్తకు గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి అనిల్‌కుమార్ స్పందించి శనివారం శుభ్రం చేయించారు.

నేనెక్కడ ఉన్నానో చెప్పుకోండి

వాహన చోదకులను అప్రమత్తం చేసేందుకు, ప్రమాదాలను అరికట్టేందుకు జాతీయ రహదారి పక్కన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తారు. వాటి నిర్వహణ లోపం వల్ల తరచు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నా మనకెందుకులే అన్నట్లు అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. కాళ్ల మండలం జువ్వలపాలెం వంతెన వద్ద పిచ్చిమొక్కల మాటున దాగి ఉందీ బోర్డు. **- న్యూస్‌టుడే, జువ్వలపాలెం (కాళ్ల)**

వాలి ఉంది.. కూలడానికి సిద్ధంగా!

బుధవారం సంత మార్కెట్ పెద్ద గోడ వైపు 11, 33 కేవీ లైన్ల మధ్య ఉన్న ఈ విద్యుత్తు స్తంభాన్ని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో వంగిపోయి ఒకవైపునకు ఒరిగిపోయింది. స్తంభం కింది భాగం విద్యుత్తు పట్టి ఉండటంతో ఏ సమయంలోనైనా కూలేందుకు సిద్ధంగా ఉంది. స్తంభాన్ని మారుస్తామని ఆ శాఖ ఏఈ ఎ.సునీత తెలిపారు. **- న్యూస్‌టుడే, భీమవరం గునుపూడి**

2న విజయవాడలో అంగన్‌వాడీల మహాధర్నా

మాట్లాడుతున్న సంఘం జిల్లా కార్యదర్శి కల్యాణి

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలపై నిర్లక్ష్య ధోరణితో ఉన్నాయని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.రాజా రామ్మోహన్‌రాయ్ అన్నారు. భీమవరం సీఐటీయూ కార్యాలయంలో జిల్లా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సమావేశాన్ని జిల్లా అధ్యక్షురాలు కె.ఝాన్సీ అధ్యక్షతన నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి బి.వాసుదేవరావు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలను బట్టి బడ్జెట్ కేటాయింపులు లేకపోవడంతో అంగన్‌వాడీలపై భారం పెరుగుతుందన్నారు. యూనియన్ జిల్లా కార్యదర్శి డి.కల్యాణి మాట్లాడుతూ మార్చి 2న విజయవాడలో మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.

మహిళా సాధికారత ఎంతో ముఖ్యం

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: సమాజాభివృద్ధికి మహిళా సాధికారత ఎంతో ముఖ్యమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మానస అన్నారు. ఆ సంఘం ఆధ్వర్యంలో మార్చి 7న నిర్వహించబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఆహ్వానపత్రాలను భీమవరంలో శనివారం ఆవిష్కరించారు.

నాణ్యమైన విద్యుత్తు సరఫరా లక్ష్యం

కొణితివాడ (వీరవాసరం), న్యూస్‌టుడే: ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, ఎంపీ పాకా వెంకట సత్యనారాయణ అన్నారు. భీమవరం నుంచి కొణితివాడ విద్యుత్తు ఉపకేంద్రానికి రూ. 3.48 కోట్లతో ఏర్పాటు చేసిన 33 కేవీ ఫీడర్‌ను ప్రారంభించారు. సర్పంచి భీశెట్టి లక్ష్మి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ ప్రజలు, ఆక్వా రైతులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఏపీఈపీడీసీఎల్ అధికారి టీవీ.సూర్యప్రకాశ్, ఎంపీపీ వీరవల్లి దుర్గాభవాని, జడ్పీటీసీ సభ్యుడు గుండా జయప్రకాశ్‌నాయుడు, నాయకులు మెంటే పార్థసారథి, కోళ్ల నాగేశ్వరరావు, ఎస్ఈ పి.ఉషారాణి, ఈఈ ఎన్.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

శిలాఫలకం వద్ద ఎమ్మెల్యే రామాంజనేయులు, ఎంపీ వెంకట సత్యనారాయణ

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు 34 మంది లబ్ధిదారులకు రూ.27.15 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు శనివారం పంపిణీ చేశారు. ఇప్పటి వరకు 576 మందికి రూ.4.79 కోట్లు అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ముఖద్వారం ప్రారంభం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పట్టణాభివృద్ధికి దాతల సహకారం ఎనలేనిదని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. పంచారామ క్షేత్రం గునుపూడి సోమేశ్వర జనార్దనస్వామి ఆలయానికి తాడేరు నుంచి భీమవరం వచ్చే ప్రారంభంలో విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ ఏర్పాటు చేసిన సోమేశ్వరాలయ ముఖద్వారాన్ని ఆయన ప్రారంభించారు. ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ చింతలపాటి బంగ్రారాజు, సభ్యులు, ఈవో డి.కృష్ణంరాజు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ వద్దు.. పఠనం ముద్దు

దుంపగడప (ఆకివీడు), న్యూస్‌టుడే: దుంపగడప ఉన్నత పాఠశాల అదనపు తరగతుల నిర్మాణానికి ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు, కలెక్టర్ చదలవాడ నాగరాణి శంకుస్థాపన చేశారు. వీటి నిర్మాణానికి విశాఖ దేవి సీఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఛైర్మన్ అండ్ డైరెక్టర్ పి.బ్రహ్మానందం సీఎస్ఆర్ నిధులు రూ.40 లక్షలు మంజూరు చేశారు. డీఈవో నారాయణ, సర్పంచి ముద్దే విశ్వేశ్వరరావు, ఏఎంసీ ఛైర్మన్ బొల్లా వెంకట్రావు పాల్గొన్నారు. ★ విద్యార్థి దశ ఎంతో కీలకమైందని, విద్యపై పూర్తి దృష్టి సారించాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి విద్యార్థులకు సూచించారు. దుంపగడపలోని వీవీ గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సెల్‌ఫోన్ వినియోగం తగ్గించాలని, సమయాన్ని వృథా చేయకుండా గ్రంథాలయానికి వెళ్లి పుస్తక పఠనం చేయాలని హితవు పలికారు. డిగ్రీ ఆఖరి సంవత్సరంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని శోభారాణికి రూ.3 వేలు నగదు అందజేశారు. ప్రిన్సిపల్ కె.సుజాత, అధ్యాపకులు ఉన్నారు.

విద్యార్థులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ నాగరాణి

నేడు ఉచిత వైద్య శిబిరం

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు భగత్‌సింగ్ సేవా విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ ఆధ్వర్యంలో మెంటేవారితోట సుందరయ్య భవనంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ ఛైర్మన్ బి.బలరాం తెలిపారు.

ఆకివీడు, న్యూస్‌టుడే: పామర్రు-దిగమర్రు జాతీయ రహదారి రెండో దశ నిర్మాణంపై రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు శనివారం ఆకివీడు తహసీల్దార్ కార్యాలయంలో ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజుతో చర్చించారు.

కొత్త తలుపుల ఏర్పాటు

పాలకోడేరు, న్యూస్‌టుడే: ప్రధాన, ఉప కాలువలపై తుప్పు పట్టిన స్లూయిజ్‌ల తలుపుల స్థానంలో కొత్తవి ఏర్పాటుకు ఇరిగేషన్ శాఖ చర్యలు చేపట్టింది. పాలకోడేరు మండల పరిధిలోని కాలువలపై తలుపులు శిథిలావస్థకు చేరడంతో సాగునీరు సక్రమంగా అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై 'ఈనాడు'లో వచ్చిన కథనాలకు అధికారులు స్పందించి నీటి సంఘాల ప్రతినిధుల సూచనల మేరకు కొత్త తలుపుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. విస్సాకోడేరు తల్లికోడు ఛానల్‌పై తుప్పుపట్టి రంధ్రాలు పడిన తలుపులను తొలగించి కొత్తవి అమర్చారు. మిలిగిన చోట్ల ఏర్పాటు, మరమ్మతులకు చర్యలు తీసుకుంటున్నట్లు ఇరిగేషన్ ఏఈ వెంకటేశ్వరరావు తెలిపారు.

వెలివర్రులో ఆక్రమణల తొలగింపు

ఉండి, న్యూస్‌టుడే: తమ ప్రాంతంలో సాగునీటి పారుదలకు ఆటంకం కలిగిస్తున్న ఆక్రమణలు తొలగించి.. ఛానల్‌లో పూడిక తీయాలని వెలివర్రు రైతులు ఇటీవల అధికారులకు అర్జీ ఇచ్చారు. ఆ మేరకు ప్రభుత్వ భూహద్దులు నిర్ధారించి ఆక్రమణల తొలగింపు ప్రారంభించామని తహసీల్దార్ కె.నాగార్జున, జల వనరుల శాఖ ఏఈ ఫణిశంకర్ తెలిపారు. ఉండి డీసీ ఛైర్మన్ తోట ఫణిబాబు, వైస్ ఛైర్మన్ మంతెన సాయిలచ్చిరాజు, జల వనరుల శాఖ ఏఈ ఫణిశంకర్, ఉప సర్పంచి ముదునూరి శ్రీనివాసరాజు, గ్రామ తెదేపా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు పర్యవేక్షించారు. ఆకివీడు సీఐ జగదీశ్వరరావు, ఎస్సై నసీరుల్లా, పోలీసులతో కలిసి రికార్డు ప్రకారమే పోరంబోకు భూమిలో ఆక్రమణలు తొలగింపు పనులు చేపట్టామని రెవెన్యూ, జల వనరుల శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా తన పార్టీ కార్యాలయాన్ని, నివాసాన్ని కూల్చేస్తున్నారంటూ మాజీ సర్పంచి వెంకటేశ్వరరాజు అస్వస్థతకు గురయ్యారు. ఆయన్ను కుటుంబ సభ్యులు భీమవరంలోని ప్రైవేటు ఆసుపత్రికి, అక్కడి నుంచి విజయవాడకు తరలించారు.

శ్రీనివాసుడికి దీపార్చన

జువ్వలపాలెం రోడ్డులోని డీజేఆర్ సత్రం అనుబంధ సంస్థ పద్మావతి వేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి సహస్ర దీపాలంకరణ, ఊయలసేవ శనివారం వైభవంగా నిర్వహించారు. **- న్యూస్‌టుడే, భీమవరం ఆధ్యాత్మికం**

మావుళ్లమ్మకు స్వర్ణం విరాళం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పట్టణ ఇలవేల్పు మావుళ్లమ్మకు పూలపల్లికి చెందిన మాదు మాణిక్యాలరావు దంపతులు ఆరు గ్రాముల బంగారం సమర్పించారు. ధర్మకర్తలు వారికి అమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందించినట్లు ఆలయాధికారి నగేష్ తెలిపారు.

రూ.50 వేలు అందజేత

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడులో మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రాజులపేట గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు కలిదిండి సుదీంద్రరాజు రూ. 50 వేలు శనివారం ధర్మకర్తల మండలి ఛైర్మన్ వేమూరు వెంకటరామశాస్త్రికి అందజేశారు. కార్యక్రమంలో ఈవో అల్లూరి సత్యనారాయణ రాజు, కిమిడి నాగరాజు పాల్గొన్నారు.

ఈ-పంటతో ప్రయోజనాలెన్నో

కాళ్ల, న్యూస్‌టుడే: రబీ సీజనులో ఈ పంట నమోదు ప్రక్రియ ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. దీంతో వ్యవసాయశాఖ సిబ్బంది ప్రక్రియ వేగవంతం చేశారు. ఆకివీడు సబ్ డివిజన్ పరిధిలోని కాళ్ల, ఆకివీడు, ఉండి మండలాల్లో దాదాపు 80 శాతం నమోదు పూర్తయింది.

మండలాల వారీగా ఇలా..

మండలం	ఎకరాలు	రైతులు	నమోదు ఎకరాల్లో	మిగిలిన రైతులు
కాళ్ల	3710	1346	3354	1242
ఉండి	10896	4853	9631	4203
ఆకివీడు	4662	1915	3662	1458
మొత్తం	19268	8114	16647	6903

గతంలో సాగైన పంటనే నమోదు చేసేవారు. ప్రస్తుతం సాగు కాని భూములు కూడా నమోదు తప్పనిసరి చేశారు.

- కొనుగోలు కేంద్రాలకు పంట తరలించి విక్రయించుకోవాలన్నా, బీమా వర్తించాలన్నా, ప్రకృతి వైపరీత్యాల సమయంలో పంట పోతే పరిహారం పొందాలన్నా ఈ-పంట నమోదు ముఖ్యం. ప్రస్తుతం రబీలో ఓ వైపు పంట సాగు, మరో వైపు ఈ ప్రక్రియ వేగంగా నడుస్తోంది. రైతు ఫోన్‌కు నమోదుకు ముందు.. తర్వాత, ధ్రువీకరణ కోసం మూడు సార్లు సందేశాలు వస్తాయి.

చినకాపవరంలో పంట నమోదు పరిశీలిస్తున్న జేడీ వెంకటేశ్వరరావు, అధికారులు

దీంతోపాటు పీఎం కిసాన్ రిజిస్ట్రేషన్ కూడా చేయించుకోవాలి. రిజిస్ట్రేషన్ కాకపోతే డబ్బులు జమ కావు. రైతులు స్థానిక వీఏ, వ్యవసాయాధికారిని సంప్రదించి పీఎం కిసాన్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి.

- కె.ప్రతాప్ జీవన్, ఏడీఏ, ఆకివీడు డివిజన్

అరెస్టు చేయాలని నిరసన

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: దిల్లీలో జరుగుతున్న గ్లోబల్ ఏఐ సమ్మిట్‌లో అక్రమంగా చొరబడి దేశ ప్రతిష్ఠను దిగజార్చేలా ప్రవర్తించిన యూత్ కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని బీజేవైఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ప్రకాశంచౌక్‌లో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వినోద్‌వర్మ, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు గోపాలకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పైడికొండల సింధు, రాష్ట్ర కార్యదర్శి వినయ్ దహనం చేశారు.

మత్తు పదార్థాలతో జీవితం నాశనం

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు

ఆకివీడు, న్యూస్‌టుడే: మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితం సర్వనాశనం అవుతుందని ఎక్సైజ్ సీఐ ఎం.శ్రీనివాసరావు సూచించారు. ఆకివీడులో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో నిర్వహించిన అవగాహన సదస్సుల్లో మాట్లాడారు. ఈ సందర్భంగా డ్రగ్స్, గంజాయి తదితర మత్తు పదార్థాల వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, నష్టాలను తెలియజేశారు. ఎస్సై వి.కరుణప్రియ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరంలో శెట్టిబలిజ శ్మశానవాటికలో రూ.12 లక్షలతో పూర్తి చేసిన అభివృద్ధి పనులను ఎంపీపీ వీరవల్లి దుర్గాభవాని, సర్పంచి చికిలే మంగతాయారు శనివారం పరిశీలించారు. మండల పరిషత్ నిధులు రూ.5 లక్షలు, శెట్టిబలిజ సంఘ నిధులు రూ.7 లక్షలతో శ్మశానవాటికలో బీడు పొయ్యిలు, భవనం, స్నానరేవు నిర్మించారు.

కాలువలోకి దూసుకెళ్లిన ప్రైవేటు బస్సు

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: యనమదుర్రు పరిధిలో ఓ ప్రైవేటు బస్సు అదుపు తప్పి పక్కనే ఉన్న పంట కాలువలోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో దానిలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం జరగలేదు. స్థానికంగా ఉన్న ఓ ఆక్వా సంస్థ వద్ద కార్మికులను దింపి తిరిగి వెళ్తుండగా ఈ ఘటన జరిగినట్లు ఎస్సై వీర్రాజు తెలిపారు.

సమస్యలపై మండలిలో చర్చించండి

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: సహకార ఉద్యోగుల సమస్యలను శాసనమండలిలో చర్చించి అవి పరిష్కారమయ్యేలా చూడాలని సహకార ఉద్యోగ సంఘాల నాయకులు శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేనురాజుకు వినతిపత్రం అందజేశారు. భీమవరం డీసీసీబీ కార్యాలయం వద్ద ఉద్యోగులు సమ్మె కొనసాగించారు. ఐకాస సభ్యుడు నందమూరి సుబ్బారావు, సంఘ జిల్లా కన్వీనర్ నరసింహరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రకాశ్‌వర్మ పాల్గొన్నారు. వీరవాసరం డీసీసీబీ బ్రాంచి వద్ద ఉద్యోగులకు సీఐటీయూ, సీపీఎం నాయకులు మద్దతు తెలిపారు.

శాసనమండలి ఛైర్మన్ మోషేనురాజుకు వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

26 నుంచి పాదయాత్ర

ఆకివీడు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఎం ఆధ్వర్యంలో 26 నుంచి మార్చి 23 వరకు నిర్వహించనున్న పాదయాత్రను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బి.బలరాం కోరారు. సీపీఎం జిల్లా కార్యదర్శి జేఎన్‌వీ గోపాలన్ నేతృత్వంలో ఆకివీడు తాళ్లకోడులోని 74 ఎకరాల లేఅవుట్ ప్రాంతం నుంచి యాత్ర ప్రారంభించనున్నట్లు చెప్పారు.

కాలనీ గొప్ప.. సమస్యల దిబ్బ

24 వార్డు నివేదన
జనాభా- 3600

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం పట్టణంలోని శివారు ప్రాంతాల్లో ఒకటి 24 వార్డు. అభివృద్ధిలో ముందంజలో ఉంది. విద్యావంతులు, ప్రైవేటు ఉద్యోగులు, రాజకీయ నాయకులు, వ్యాపారులతో పాటు రోజువారీ పనులు చేసుకునే వారితో సమ్మిళితమై ఉంటుంది. ఇక్కడ అంతర్గత దారులు, డ్రెయిన్ల నిర్మాణం పూర్తయింది. కొన్ని చోట్ల అసంపూర్తి పనులు చేయాల్సి ఉంది.

బ్యాంకు కాలనీలోకి వెళ్లేందుకు దగ్గరి దారి ఇది. కొన్నేళ్లుగా అభివృద్ధికి నోచుకోలేదు. ఇది బాగుచేస్తే తాడేరు రోడ్డు, రెస్ట్‌హౌస్ రోడ్డు మీదుగా వాహనాలను మళ్లించవచ్చు. పట్టణంలో ట్రాఫిక్‌ను కొంత నియంత్రించవచ్చు.

ప్రాంతాలు- మినీ షిర్డీ, రామాయణవారి తోట, చినఅప్పారావుతోట, గ్రంధి భాస్కరరావు, రామరాజు భూషణం, రావూరి వారి వీధులు.

సమస్యలు ఇవీ.. ★ చెత్త సకాలంలో తీయరు. మురుగుతో ఇబ్బంది ఉంది. డ్రెయిన్లను శుభ్రం చేయడానికి సిబ్బంది సరిగ్గా రావడం లేదు. వీధి దీపాలు సక్రమంగా వెలగవు. ★ పైపులైన్ల లీకేజీలతో పాటు కలుషిత నీరు వస్తుంది. కుక్కలతో భయమేస్తుంది. పిల్లల్ని ఒంటరిగా బయటకు పంపించాలంటే ఎక్కడ వెంబడిస్తాయోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

● వార్డులోని సమస్యలన్నీ వెంటనే పరిష్కరిస్తాం. సిబ్బందిని పంపించి చెత్త తీయించి, డ్రెయిన్లను శుభ్రం చేయిస్తాం. కుక్కల సంతతి నియంత్రణకు శస్త్రచికిత్సలు చేయిస్తున్నాం. **- ఎ.రాంబాబు, భీమవరం సహాయ కమిషనర్**

జీవించి ఉండగానే విగ్రహం ఏర్పాటు

శృంగవృక్షం (పాలకోడేరు), న్యూస్‌టుడే: శృంగవృక్షం గ్రామానికి రెండుసార్లు సర్పంచిగా చేసిన బూరాబత్తుల సత్యనారాయణ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసి స్థానికుల మన్ననలు పొందారు. తాజాగా సొంత నిధులతో రామాలయాన్ని పునర్నిర్మించారు. శనివారం ఆయనతో పాటు కుమారుడు కృష్ణ, చంద్రకళ దంపతులు ఆలయాన్ని ప్రారంభించారు. గన్నవరం ఎస్సై బళ్లా రవికుమార్, విజయలక్ష్మి దంపతులు సీతాదేవి విగ్రహానికి 3 బంగారు శతమానాలు అందజేశారు. అనంతరం గుడి ప్రాంగణం రావిచెట్టు సెంటర్‌లో స్థానిక శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో సత్యనారాయణ విగ్రహాన్ని ఏర్పాటు చేయగా, కుటుంబ సభ్యులు ఆవిష్కరించారు. తర్వాత ఆయన్ను గ్రామస్థులు సత్కరించారు.

ప్రజల సహకారంతోనే స్వచ్ఛత

కాళ్లకూరు (కాళ్ల), న్యూస్‌టుడే: స్వచ్ఛత లక్ష్యం నెరవేరాలంటే ప్రజలు సహకరించాలని పర్యాటక శాఖ జిల్లా అధికారి ఏ.వెంకటఅప్పారావు అన్నారు. కాళ్లకూరులో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: పచ్చదనం పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఇన్‌ఛార్జి జిల్లా ప్రజా రవాణాధికారి గిరిధర్‌కుమార్ అన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా గ్యారేజీ కార్మికులు, ఆర్టీసీ ఉద్యోగులు డిపో పరిసరాలను శుభ్రం చేసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

ప్రతిజ్ఞ చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

శ్రీ సోమేశ్వర జనార్ధన స్వామి వార్ల దేవస్థానం,
గునుపూడి గ్రామం, భీమవరం మండలం, ప.గో.జిల్లా.
ఫోన్ నెం.08816-235410, సెల్ నెం.94910 09678

ఆర్‌సి సంఖ్య: 10/2026-1 తేది: 21-02-2026

పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, గునుపూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీ సోమేశ్వర జనార్ధన స్వామి వార్ల దేవస్థానమునకు ఈ క్రింది తెల్పిన ఐటమ్స్‌నకు సీల్డ్ టెండర్ల ద్వారా కోరబడుచున్నవి.

వ. నెం.	వివరములు
1.	కూరగాయలు సప్లయి చేయుట
2.	పూలు, పూలదండలు సప్లయి చేయుట
3.	ప్రసాదం తయారీ చేయుట
4.	పాలు, పెరుగు సప్లయి చేయుట
5.	వస్త్రములు సప్లయి చేయుట
6.	కొబ్బరి కాయలు, అరటి పండ్లు సప్లయి చేయుట

టెండర్ స్వభావము : సీల్డు టెండరు
కాల పరిమితి : ది.01-04-2026 నుండి ది.31-03-2027 వరకు (1 సంవత్సరమునకు)
ధరావత్తు సొమ్ము : రూ.2,000/- టెండర్ షెడ్యూల్ ఖరీదు : రూ.1,00/-
టెండర్ షెడ్యూల్ జారీ చేయు తేది : ది.22-02-2026, ఉ.గం.10-00 నుండి ది.04-03-2026 సా.05-00ల వరకు
టెండర్ దాఖలు చేయుటకు ఆఖరు తేదీ, సమయం : ది.05-03-2026, ఉ.గం. 09-00ల వరకు
టెండర్ తెరుచు తేదీ, సమయం : ది.05-03-2026, ఉ.గం.10-00 లకు

ఇతర వివరములకు దేవాలయం కార్యాలయం పనివేళల యందు సంప్రదించగలరు.
శ్రీ స్వామి వారి సేవలో
గునుపూడి, తేది. 21.02.2026
గమనిక : భక్తులు www.aptemples.ap.gov.in ద్వారా లాగిన్ అయ్యి శ్రీ స్వామి వార్కి ఈ- హుండి, ఈ-విరాళములు, ఈ-పరోక్ష సేవల యందు పాల్గొన వచ్చును.
ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు కార్యనిర్వహణాధికారి

(c) eenadu

నరసాపురం

● నరసాపురం ● పాలకొల్లు ● ఆచంట

కనకదుర్గమ్మ శోభాయాత్ర

కలశాలతో ఊరేగింపుగా వస్తున్న భక్తులు

వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: ములపర్రు శివారు పితానివారిపాలెం గ్రామంలో ఉన్న కనకదుర్గమ్మ ఆలయంలో శనివారం ఉదయం అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శృంగవృక్షంలోని దత్త పీఠాధిపతి శ్రీ సాయి దత్త నాగానంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో శెట్టిబలిజ సంఘం సభ్యులు పూజలు చేశారు. అనంతరం సుమారు 300 మంది మహిళలు కలశాలతో గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం గ్రామ దేవత వెదుళ్లమ్మకు ప్రత్యేక పూజలు చేశారు.

ప్రకృతి సేద్యంతో భూసారం వృద్ధి

వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రకృతి సేద్యంతో భూసారాన్ని కాపాడుతూ ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులు పొందవచ్చని ఆ విభాగం భీమవరం జోన్ సమన్వయకర్త వీరాస్వామి పేర్కొన్నారు. ఇలపర్రు గ్రామంలో శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారిస్తే రైతులు అధిక లాభాలు పొందవచ్చన్నారు.

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: సేంద్రియ సేద్యంలో డ్వాక్రా స్వయం సహాయక సంఘాల మహిళలు భాగస్వాములు కావాలని డీఆర్డీఏ పీడీ వేణుగోపాల్ సూచించారు. మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో నరసాపురం, పాలకొల్లు, వీరవాసరం మండలాలకు చెందిన వెలుగు సిబ్బంది, మహిళలకు ఫుడ్ బాస్కెట్ కార్యాచరణ అమలుపై శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

వేంకటేశ్వర స్వామికి అభిషేకాలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణ పరిధి పాతబజారు వద్ద ఉన్న భూ సమేత వరాల వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఉదయం సుప్రభాత సేవ, పంచామృతాభిషేకాలు, సహస్ర నామార్చనలు చేశారు. వస్త్రాదువారి వీధిలోని వేంకటేశ్వర స్వామి, ఆదికేశవ ఎంబెరుమానారు స్వామి ఆలయాల్లో అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిగాయి.

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లు కెనాల్‌రోడ్డులో, కూరగాయల మార్కెట్ వద్ద ఆలయాల్లో వేంకటేశ్వరస్వామిని తులసి మాలలతో ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.

జట్లమ్మ ఆలయ వార్షికోత్సవం

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణంలోని శ్రీహరిపేటలో ఉన్న జట్లమ్మ ఆలయ వార్షికోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. గణపతి పూజ అనంతరం అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

నేత్రపర్వంగా.. తెప్పోత్సవం

విద్యుద్దీప కాంతుల్లో హంస వాహనం

యలమంచిలి, న్యూస్‌టుడే: యలమంచిలి గ్రామదేవత మూలస్థానేశ్వరి దేవి ఆలయ ప్రతిష్ఠాపనోత్సవాలు శనివారంతో ముగిశాయి. శుక్రవారం రాత్రి స్థానిక తాళ్లచెరువులో అమ్మవారి తెప్పోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. పడవను హంస రూపంలో తీర్చిదిద్ది విద్యుద్దీపాలతో అలంకరించారు. దానిలో అమ్మవారి ఉత్సవమూర్తిని ఉంచి జల విహారం చేయించారు.

గౌరవ వేతనాలు చెల్లించాలంటూ నిరసన

పెనుమంట్ర, న్యూస్‌టుడే: గౌరవ వేతనాలు చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ పెనుమంట్ర మండల పరిషత్తు పాలకవర్గ సభ్యులు శనివారం నిర్వహించిన సర్వ సభ్య సమావేశాన్ని బహిష్కరించారు. మండల పరిషత్తు సమావేశ మందిరంలో ఎంపీడీవో కృష్ణమూర్తి సమావేశం నిర్వహించగా.. పలువురు సభ్యులు మాట్లాడుతూ తమకు 36 నెలలుగా గౌరవ వేతనాలు చెల్లించడం లేదని పేర్కొన్నారు. బకాయిలు చెల్లించే వరకు సమావేశాలకు హాజరయ్యేది లేదంటూ బయటకు వచ్చి నిరసన తెలిపారు. ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి మాట్లాడుతూ అయిదేళ్ల కాలంలో కేవలం 15- 18 నెలల గౌరవ వేతనం మాత్రమే చెల్లించారన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించాలంటే ముందుగా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం ఇవ్వాల్సిన అవసరం ప్రభుత్వాలపై ఉందన్నారు. వైస్ ఎంపీపీ ఈది అనిత, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

తాగి నడుపుతూ.. చిక్కితే.. చుక్కలే!

అన్ని ప్రాంతాల్లో వాహన తనిఖీలు విస్తృతం

మార్టేరు, న్యూస్‌టుడే: అధిక శాతం రహదారి ప్రమాదాలకు అతివేగం, మద్యం మత్తే కారణమని పోలీసు నివేదికలు వెల్లడిస్తున్నాయి. పోలీసు, రవాణా శాఖల ఆధ్వర్యంలో వాహన చోదకులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా కొందరిలో మార్పు రావడం లేదు. దీంతో ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించాలని ఆదేశించిన నేపథ్యంలో పోలీసులు అన్ని ప్రాంతాల్లోనూ వాహన తనిఖీలు విస్తృతం చేశారు. మద్యం మత్తులో వాహనం నడుపుతూ పట్టుబడిన వారికి గతంలో జరిమానా విధించి వదిలేశారు. ఇప్పుడు మాత్రం వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తున్నారు. ఈ నెల ప్రారంభం నుంచి నరసాపురం డివిజన్ పరిధిలో అన్ని మండలాల్లోనూ పదుల సంఖ్యలో కేసులు నమోదు చేశారు.

మార్టేరులో వాహనదారులకు శ్వాస పరీక్షలు చేస్తున్న ఎస్సై స్వామి

తొలిసారి రూ.10 వేల జరిమానా.. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదైతే వాహనాన్ని స్వాధీనం చేసుకోవడంతో పాటు చోదకుడిని మరుసటి రోజు స్థానిక కోర్టులో న్యాయమూర్తి ఎదుట హాజరు పరుస్తున్నారు. తొలిసారి పట్టుబడిన వారికి న్యాయమూర్తులు రూ.10 వేల వరకు జరిమానా విధిస్తున్నారు. తరచూ పట్టుబడినా, అతిగా మద్యం తాగి వాహనం నడిపినట్లు బ్రీత్ అన్‌లైజర్ రీడింగ్ సూచించినా జరిమానాతో పాటు 2 నుంచి 7 రోజుల జైలు శిక్ష విధిస్తున్నారు.

తరచూ ఘటనలు ఈ ఏడాదిలో పెనుమంట్ర మండలంలో జరిగిన పలు ప్రమాదాలకు మద్యం మత్తే కారణంగా నిర్ధారణ అయింది. ఆచంట, పాలకొల్లు, నరసాపురంలో ఈ తరహా ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయి. కొందరు ఈ మత్తులో అతి వేగంతో వాహనాలు నడిపి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్ని ప్రాంతాల్లో వాహన తనిఖీలు చేస్తున్నామని వాసవీ పెనుగొండ సీఐ విజయకుమార్ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం	: 80085 74504	ఆచంట	: 90631 44737
పాలకొల్లు	: 80085 74510	వాసవీ పెనుగొండ	: 80085 74469
పోడూరు	: 90631 44741	పెనుమంట్ర	: 91212 29087

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: ? చెరుకువాడలో యర్రా నారాయణస్వామి, అంబేడ్కర్ కాలనీలు, బైపేవారి పేట ప్రాంతాల్లో దోమల బెడద ఎక్కువగా ఉంది. **- సి.పరబ్రహ్మం**

✔ మందులు పిచికారీ చేయిస్తాం. **- టి.కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి**

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? దేవునితోట ప్రాంతంలో డ్రెయిన్లలో పూడికను సక్రమంగా తొలగించడం లేదు. దోమల బెడద పెరిగిపోతోంది. **-సత్యనారాయణరావు**

✔ డ్రెయిన్లను శుభ్రం చేయిస్తాం. **- పాత్రుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ? పాలకొల్లు మండలం భగ్గేశ్వరం ఎంపీపీ పాఠశాల వద్ద డ్రెయినేజీ పూడిపోయి మురుగు రహదారిపై నిలిచిపోతోంది. **- కోటయ్య**

✔ పూడిక తొలగిస్తాం. **- సునీతాదేవి, పంచాయతీ కార్యదర్శి**

పోడూరు: ? పోడూరులో పందులు స్వైర విహారంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. **- స్థానికుడు**

✔ పందులను మరో ప్రాంతానికి తరలించేందుకు చర్యలు తీసుకుంటాం. **- వెంకటలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి**

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? మొగల్తూరు- 1 పాఠశాల సమీపాన విద్యుత్తు పరివర్తకం చుట్టూ పొదలు పెరిగి ప్రమాదకరంగా మారాయి. **- ముత్యాలరావు, స్థానికుడు**

✔ పనులు చేయిస్తాం. **- ప్రభాకరరావు, ఇన్‌ఛార్జి ఏఈ**

ప్రజా భాగస్వామ్యంతో స్వచ్ఛత

వాహనాలను ప్రారంభిస్తున్న నాయకర్

నరసాపురం, న్యూస్‌టుడే: ప్రజా భాగస్వామ్యంతోనే స్వచ్ఛత సాధ్యమని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. నరసాపురం, మొగల్తూరు మండలాలకు కేటాయించిన స్వచ్ఛరథాలను ఆయన శనివారం పట్టణంలోని జనసేన కార్యాలయం వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

పెనుమంట్ర, న్యూస్‌టుడే: బ్రాహ్మణచెరువు ఎంపీడీవో కార్యాలయం వద్ద స్వచ్ఛ రథాన్ని ఎంపీపీ కర్రి వెంకట నారాయణ రెడ్డి ప్రారంభించారు.

పోడూరు, న్యూస్‌టుడే: పల్లెలను స్వచ్ఛంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పోడూరు ఎంపీపీ సబ్బితి సుమంగళి అన్నారు. మండలానికి కేటాయించిన స్వచ్ఛ రథాన్ని ఆమె మండల పరిషత్తు కార్యాలయం వద్ద శనివారం జెండా ఊపి ప్రారంభించారు. ఎంపీడీవో మంగాకుమారి మాట్లాడుతూ నెలకు రెండు రోజుల చొప్పున స్వచ్ఛ రథం ప్రతి గ్రామానికి వస్తుందన్నారు. పనికిరాని వస్తువులను ఈ వాహన సిబ్బందికి విక్రయించి తగిన ప్రతిఫలం పొందవచ్చన్నారు. సర్పంచి చెట్టిబత్తుల సువర్ణ రాజు, ఉపసర్పంచి జయరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంటలో ఎంపీపీ సూర్యకుమారి, జట్పీటీసీ సభ్యుడు సురేశ్‌బాబు స్వచ్ఛరథాన్ని ప్రారంభించారు. ఎంపీపీ బి.కృష్ణమోహన్ మాట్లాడుతూ ప్రజలు తడి, పొడి చెత్తను వేరే చేసి పారిశుద్ధ్య సిబ్బంది అందించాలని కోరారు.

పరిశుభ్రతతో ఆరోగ్యం

ప్రదర్శనలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పరిసరాలను శుభ్రంగా ఉంచుకొంటే ఆరోగ్యంగా జీవించవచ్చని పాలకొల్లు పురపాలక కమిషనర్ బి.విజయసారథి అన్నారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆయన ఆధ్వర్యంలో పురపాలక ఉద్యోగులు శనివారం పట్టణంలో చైతన్య ప్రదర్శన నిర్వహించారు. అనంతరం విద్యార్థులు, డ్వాక్రా మహిళలకు తడి, పొడి చెత్తను వేరు చేయడం, వర్మీకంపోస్టు తయారీపై అవగాహన కల్పించారు.

జూన్ నాటికి టిడ్కో గృహాలు సిద్ధం

అధికారులకు సూచనలిస్తున్న మంత్రి నిమ్మల

పాలకొల్లు, న్యూస్‌టుడే: వచ్చే జూన్ నాటికి టిడ్కో లబ్ధిదారులందరికీ గృహాలు అప్పగిస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు టిడ్కో సముదాయంలో, 27వ వార్డులో క్రిస్టియన్ శ్మశాన వాటిక, వంద పడకల ఆసుపత్రి పనులను మంత్రి శనివారం పరిశీలించారు. పనులను వేగవంతం చేయడంతో పాటు నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. టిడ్కో సముదాయంలో 111 బ్లాకుల్లో పనులు పెండింగ్‌లో ఉండగా.. కూటమి ప్రభుత్వం వచ్చాక 60 బ్లాకులను పూర్తి చేశామన్నారు. రాష్ట్ర ఆర్థిక స్థితి అంతంతమాత్రంగా ఉన్నా.. హడ్కో నుంచి రుణం తెచ్చి పనులు చేస్తున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో నియోజకవర్గాన్ని ముందుంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు.

హిందూమతంపై వైకాపాకు గౌరవం లేదు: తెదేపా

మాట్లాడుతున్న రామరాజు, పాల్గొన్న నాయకులు

నరసాపురం, న్యూస్‌టుడే: హిందూమతంపై వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి, ఆ పార్టీ నాయకులకు నమ్మకం, గౌరవం లేదని.. అందుకే శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వినియోగించి అపవిత్రం చేశారని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు అన్నారు. పట్టణంలోని తెదేపా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా ప్రభుత్వ హయాంలో తితిదే నిధులను మళ్లించారన్నారు. మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఏఎంసీ ఛైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

తెలుగు కవుల చిత్రపటాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

మాతృభాష పరిరక్షణ అందరి బాధ్యత

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నరసాపురంలోని ఎస్ఎన్ఎస్ పురపాలక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యు. పెద్దిరాజు అన్నారు. ఆ పాఠశాలలో శనివారం మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు పద్యాలపై విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం తెలుగు కవుల చిత్రపటాలను విద్యార్థులు ప్రదర్శించారు.

మహిళా సాధికారత ఎంతో ముఖ్యం

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: సమాజాభివృద్ధికి మహిళా సాధికారత ఎంతో ముఖ్యమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మానస అన్నారు. ఆ సంఘం ఆధ్వర్యంలో మార్చి 7న నిర్వహించబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఆహ్వానపత్రాలను భీమవరంలో శనివారం ఆవిష్కరించారు.

వినియోగించక.. వృథాగా!

పోడూరు, న్యూస్‌టుడే: పోడూరు మండలం తూర్పుపాలెంలో ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం ఇది. దీంతో పాటు పలు గ్రామాల్లో ఈ కేంద్రాలను వినియోగించకుండా వృథాగా వదిలేశారు. వర్మీ కంపోస్టు తయారీ కోసం నిర్మించిన తొట్టెలు శిథిలమవుతున్నాయి. చాలా పంచాయతీల్లో చెత్తను గ్రామ శివార్లలో, కాలువగట్లపై పోసి నిప్పంటిస్తున్నారు. త్వరలోనే కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి ఘన వ్యర్థాల కేంద్రాలను వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటామని డిప్యూటీ ఎంపీడీవో పడాల నాగిరెడ్డి తెలిపారు.

తీగలపైకి పొదులు.. సరఫరాకు అవరోధాలు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: కొప్పర్రు గ్రామ సచివాలయం-1 వెనుక ప్రాంతంలో విద్యుత్తు స్తంభంపై ఇలా పొదులు దట్టంగా అల్లుకున్నాయి. దీంతో విద్యుత్తు సరఫరాకు అంతరాయం తరచూ అంతరాయం ఏర్పడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని విద్యుత్తు ఏఈ కొల్లి సుధాకర్ తెలిపారు.

ఆదమరిస్తే.. కాలువలోకే..!

నత్తారామేశ్వరం శివారు నుంచి పాలి గ్రామానికి వెళ్లే రోడ్డులో పంట కాలువలపై కల్వర్టు ప్రమాదకరంగా మారింది. రక్షణ గోడలు పూర్తిగా కూలిపోయాయి. ఈ ప్రాంతంలో మలుపు ఉండటం, అక్కడే రహదారి కోతకు గురై ఖాళీ ఏర్పడటంతో వాహనదారులు బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగిస్తున్నారు. ఇటీవల ఓ ద్విచక్ర వాహనదారుడు అదుపు తప్పి పడిపోయి గాయపడ్డారు. ఆ కల్వర్టుకు మరమ్మతులు చేయించేలా చర్యలు తీసుకుంటామని ఆర్అండ్‌బీ ఏఈ యశ్వంత్ చెప్పారు. **- న్యూస్‌టుడే, పెనుమంట్ర**

భవనం శిథిలం.. బోర్డు పదిలం!

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: ఎల్బీచర్లలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల భవనం ఇలా శిథిలస్థితికి చేరుకుంది. దీంతో పక్కనే ఉన్న రైతు సేవా కేంద్రంలో వైద్యశాలను నిర్వహిస్తున్నారు. ఇక్కడ నూతన భవనం నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎల్బీచర్ల, పసలదీవి, చామకూరిపాలెం తదితర గ్రామాల ప్రజలు కోరుతున్నారు. సమస్యను ఆయుష్‌శాఖ ప్రాంతీయ సంచాలకురాలు పి.కృష్ణవేణి దృష్టికి తీసుకెళ్లగా భవన నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని పేర్కొన్నారు.

దారి ఇలా.. రాకపోకలు ఎలా?

వడలి (వాసవీ పెనుగొండ), న్యూస్‌టుడే: వడలి- దొంగరావిపాలెం పుంత రహదారి అధ్వానంగా మారడంతో వాహనదారులు, రైతులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. సుమారు మూడు కిలోమీటర్ల మేర విస్తరించిన ఈ మార్గంలో పలు చోట్ల గుంతలు ఏర్పడటంతో పాటు కొన్ని చోట్ల రోడ్డు కుంగిపోయింది. రాత్రి వేళ గోతుల్లో పడి పలువురు గాయపడుతున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ అంశంపై ఏఎంసీ సెలక్షన్‌గ్రేడ్ కార్యదర్శి పి.రామారావు స్పందిస్తూ త్వరలో పుంత రహదారుల అభివృద్ధికి చర్యలు చేపడతామన్నారు.

నేడు సామూహిక అక్షరాభ్యాసాలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురంలోని రాజగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో కొలువైన లక్ష్మీ హయగ్రీవ స్వామి సన్నిధిలో ఆదివారం ఉదయం 10 గంటలకు సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహిస్తున్నట్లు అర్చకుడు శ్రీధర్ తెలిపారు

బాల్య వివాహాలతో అనర్థాలు

పోడూరు, న్యూస్‌టుడే: బాల్య వివాహాలతో అనర్థాలు తప్పవని వక్తలు పేర్కొన్నారు. మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిన్నూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ప్యానల్ న్యాయవాది కర్రి యోహాను మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసిన వారితో పాటు ప్రోత్సహించిన వారు కూడా చట్టరీత్యా నేరస్థులవుతారన్నారు.

ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణం, మండల పరిధిలో ఉపాధ్యాయులకు నరసాపురం ఎస్ఎన్ఎస్ పురపాలక ఉన్నత పాఠశాలలో శనివారం శిక్షణ తరగతులు నిర్వహించారు. పాఠ్యాంశాల ప్రణాళిక, విద్యా పరమైన కార్యక్రమాల అమలు, పదో తరగతిలో ఉత్తీర్ణత పెంపునకు అనుసరించాల్సిన ప్రణాళికపై చర్చించారు.

మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: మద్యం, గంజాయి, పొగాకు, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దని పాలకొల్లు ఎక్సైజ్ ఎస్సై మహేశ్ విద్యార్థులకు సూచించారు. పాలకొల్లు బీవీఆర్ఎం ఉన్నత పాఠశాలలో ఎక్సైజ్ సీఐ ఎం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మత్తుకు బానిసలైతే ఆరోగ్య సమస్యలు, చట్టపరమైన శిక్షలు, సామాజిక దుష్ప్రభావాలతో భవిష్యత్తు అంధకారమవుతుందని పేర్కొన్నారు. హెచ్ఎం ఝాన్సీలక్ష్మీబాయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మార్గం మధ్యలో ముప్పు!

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం రాయపేట పరిధిలో యూనియన్ బ్యాంకు రోడ్డులో మ్యాన్‌హోల్‌పై మూత ప్రమాదకరంగా మారింది. రహదారి కంటే తక్కువ ఎత్తులో మూతను ఏర్పాటు చేయడంతో పాదచారులు, వాహన చోదకులు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ వీధిలో ప్రయివేటు విద్యా సంస్థలు ఉండటంతో నిత్యం విద్యార్థులతో రద్దీగా ఉంటుంది. సమస్యను పురపాలక డీఈ ఆర్.గంగా వెంకటరమణ దృష్టికి తీసుకువెళ్లగా ఆ ప్రాంతాన్ని పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు.

సాధన చేసి.. విజయాలతో అదరగొట్టి!

క్రీడల్లో రాణిస్తున్న ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ విద్యార్థులు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే

చదువుతో పాటు క్రీడల్లోనూ సత్తాచాటుతున్నారు నరసాపురం మండలం సీతారాంపురం సౌత్‌లోని స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో ఇటీవల జరిగిన క్రీడా పోటీల్లో రాణించిన వీరు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. భవిష్యత్తులో ఉత్తమ క్రీడాకారులుగా గుర్తింపు పొందడమే లక్ష్యమని తెలిపారు.

బ్యాడ్మింటన్‌లో..

విశాఖలోని గీతం వర్సిటీలో జరిగిన సెంట్రల్ జోన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచా. జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించడమే లక్ష్యంగా పట్టుదలతో సాధన చేస్తున్నా. **- షేక్ నర్మీన్**

సైన్యంలో చేరాలని..

వాలీబాల్‌లో కొన్నేళ్లుగా సాధన చేస్తున్నా. గతేడాది డిసెంబరులో ఎఆర్ఎం విశ్వవిద్యాలయంలో, గుంటూరు హిందూ కళాశాలలో, భీమవరం ఎస్‌కేఆర్ కళాశాలలో జరిగిన జరిగిన జాతీయ స్థాయి టోర్నీల్లో పాల్గొని రాణించా. ఇదే స్ఫూర్తితో జాతీయ స్థాయి పోటీల్లో రాణిస్తా. భవిష్యత్తులో భారత సైన్యంలో చేరడమే నా లక్ష్యం. **- పెన్నాడ రోషన్**

టేబుల్ టెన్నిస్‌లో..

ఈ ఏడాది జనవరిలో విశాఖలోనే గీతం వర్సిటీలో జరిగిన రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌లో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచా. ఈ విజయంతో క్రీడల్లో మరింతగా రాణిస్తాననే నమ్మకం ఏర్పడింది. టేబుల్ టెన్నిస్‌లో జాతీయ స్థాయి క్రీడాకారిణిగా గుర్తింపు పొందడమే నా లక్ష్యం. **- డి.సునీత**

ఉత్తమ గుర్తింపు కోసం

కాకినాడలో ఇటీవల జరిగిన పాలిటెక్నిక్ కళాశాల క్రీడోత్సవాల్లో పాల్గొని రాణించా. వాలీబాల్ విభాగంలో సెంట్రల్ జోన్ క్రీడా పోటీలకు అర్హత సాధించా. క్రీడల్లో ఉత్తమ ఫలితాలు సాధనకు కళాశాలలో ఇచ్చిన శిక్షణ ఎంతో ఉపయోగపడింది. భవిష్యత్తులో ఉత్తమ క్రీడాకారుడిగా గుర్తింపు పొందడంతో పాటు రైల్వేలో ఉద్యోగం సాధించడమే నా లక్ష్యం. **- మల్లిపూడి సూర్య ప్రకాశ్**

ఆచంట సీహెచ్‌సీ వద్ద పునాదుల దశలో పనులు

రూ.కోటితో డయాలసిస్ కేంద్రం

ఆచంట, న్యూస్‌టుడే: మూత్రపిండాల రోగుల కోసం ఆచంట సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో రూ.కోటితో చేపట్టిన డయాలసిస్ కేంద్రం పనులకు రెండు నెలల క్రితం శంకుస్థాపన జరిగింది. జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ(ఎన్ఎండీసీ) ద్వారా సీఎస్ఆర్ నిధులు కేటాయించారు. కొద్ది రోజుల కిందట పనులు ప్రారంభం కాగా ప్రస్తుతం పునాదుల దశకు చేరాయి.

పథకాల లబ్ధికి గుర్తింపు కార్డులుండాలి

సంఘం ప్రతినిధులతో కార్మిక శాఖ అధికారులు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ పథకాలను భవన నిర్మాణ కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కార్మిక శాఖ జిల్లా సహాయ కమిషనర్ లక్ష్మి సూచించారు. భీమవరం తాలూకా తాపీ పనివార్ల సంఘం కార్యాలయంలో సంఘ సమావేశం శనివారం జరిగింది. భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా అమలు చేసే పథకాలు పొందాలంటే కార్మికులకు గుర్తింపు కార్డులు తప్పనిసరిగా ఉండాలన్నారు. సిబ్బంది మహేష్ పాల్గొన్నారు.

2న అంగన్‌వాడీల మహాధర్నా

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలపై నిర్లక్ష్య ధోరణితో ఉన్నాయని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.రాజా రామ్మోహన్‌రాయ్ అన్నారు. భీమవరం సీఐటీయూ కార్యాలయంలో జిల్లా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సమావేశాన్ని జిల్లా అధ్యక్షురాలు కె.ఝాన్సీ అధ్యక్షతన నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి బి.వాసుదేవరావు మాట్లాడుతూ బడ్జెట్ కేటాయింపులు లేకపోవడంతో అంగన్‌వాడీలపై భారం పెరుగుతుందన్నారు.

నాలుగు కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు స్థానిక ఎస్వీకేపీ పితాని వెంకన్న జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కొల్లి వెంకటరామసూర్యనారాయణ తెలిపారు. వాసవీ పెనుగొండలోని నాలుగు కేంద్రాల్లో ఈ నెల 23న ప్రథమ సంవత్సరం, 24న ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రారంభమవుతాయన్నారు. విద్యార్థులు అరగంట ముందే వారికి కేటాయించిన పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. విద్యార్థులు కాలిక్యులేటర్లు, చరవాణులు, స్మార్ట్ వాచ్‌లు, ఎలక్ట్రానిక్ వాచీలను తీసుకురావద్దని సూచించారు.

అదనపు నైపుణ్యాలతో ఉపాధి అవకాశాలు

కొలువులు పొందిన విద్యార్థులతో కళాశాల ప్రతినిధులు

పాలకొల్లు, న్యూస్‌టుడే: చదువుతో పాటు అదనపు నైపుణ్యాలు పెంచుకుంటే చక్కటి ఉపాధి అవకాశాలు సొంతమవుతాయని నైపుణ్యాభివృద్ధి సంస్థ మేనేజర్ కె.రాధిక పేర్కొన్నారు. స్థానిక ఛాంబర్స్ డిగ్రీ కళాశాలలో వారం రోజులుగా నిర్వహిస్తున్న నైపుణ్య శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో కళాశాల ఛైర్మన్ కేవీఆర్ నరసింహారావు, వక్తలు మాట్లాడుతూ సాంకేతికత, బ్యాంకింగ్ రంగాల్లో కొలువులు పొందాలంటే నైపుణ్యాలు తప్పనిసరని.. విద్యార్థులు ఈ దిశగా దృష్టి సారించాలని చెప్పారు. అనంతరం శిక్షకులను సత్కరించారు. ఇటీవల ప్రముఖ సంస్థల్లో కొలువులు సాధించిన విద్యార్థులు టి.విద్యామాధురి, ఎన్.సూర్యతేజలను కళాశాల ప్రతినిధులు అభినందించారు.

హక్కుల సాధన కోసమే సమ్మె

నిరసన తెలుపుతున్న సహకార శాఖ ఉద్యోగులు

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: హక్కుల సాధన, సమస్య పరిష్కారం కోసమే సహకార సంఘాల ఉద్యోగులు సమ్మె చేపట్టారని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు ఎస్.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక డీసీసీబీ కార్యాలయం వద్ద ఉద్యోగుల నిరసన శిబిరాన్ని ఆయనతో పాటు పలువురు నాయకులు శనివారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఉద్యోగుల సంఘం నాయకుడు నక్కా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగిస్తామని వివరించారు.

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లులో డీసీసీబీ శాఖ ఆవరణలో సీఈవోలు, సిబ్బంది శనివారం నిరసన తెలిపారు. నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు.

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: సహకార సంఘాల ఉద్యోగులు శనివారం నరసాపురంలో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, డీసీఎంఎస్ ఛైర్మన్ చిన్నాలను కలిసి తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ వినతిపత్రాలు అందించారు.

షార్ట్‌సర్క్యూట్‌తో తాటాకిల్లు దగ్ధం

మొగల్తూరు, న్యూస్‌టుడే: శేరేపాలెం పంచాయతీ పరిధి గాంధీనగర్‌లో శనివారం తాటాకిల్లు దగ్ధం కావడంతో రెండు కుటుంబాల వారు ఆశ్రయం కోల్పోయారు. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన విల్లూరి నథానియేలు, కుమార్‌బాబులు తండ్రీ కొడుకులు. వారు కుటుంబాలతో కలిసి తాటాకుల ఇంట్లో నివసిస్తున్నారు. విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్‌తో శనివారం ఇంటికి నిప్పంటుకుని సామగ్రి మొత్తం కాలిపోయింది. ఘటనా స్థలాన్ని తహసీల్దారు కె.రాజకిశోర్, సర్పంచి తణుకుల మునేశ్వరరావు సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు.

(c) eenadu

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

వైకాపా నాయకులు క్షమాపణ చెప్పాలి

గణేష్‌నగర్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తిరుమల ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వైకాపా నాయకులు ప్రజలకు క్షమాపణ చెప్పాలని కూటమి నాయకులు కోరారు. గణేష్‌నగర్‌లోని ఎమ్మెల్యే వివిధ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. అపవారం చేయడమే కాకుండా దాన్ని కప్పిపుచ్చేందుకు ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నాలు ప్రారంభించారని మండి పడ్డారు. శాసన మండలిలో పవిత్రమైన వెంకటేశ్వరస్వామి చిత్ర పటాన్ని అవమానిస్తూ హిందువుల మనో భావాలను దెబ్బతీసేలా ప్రవర్తించారని విమర్శించారు. కూటమి నాయకులు వెంకటలక్ష్మి, గొర్రెల శ్రీధర్, నరిశే సోమేశ్వరరావు, కలపర్తి వెంకట్రావు, వర్ధనపల్లి కాశీ, పుల్లా బాబి, పట్నాల రాంబాబు, వాడపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు అందడం లేదా? చెత్త తీయడం లేదా?

రేపు 'డయల్ యువర్ మున్సిపల్ కమిషనర్'

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: మీ ప్రాంతానికి తాగునీరు సక్రమంగా రావడం లేదా? పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేక ఇబ్బంది పడుతున్నారా? దోమల బెడద తీవ్రంగా ఉందా? విద్యుత్తు దీపాలు వెలగడం లేదా? పింఛన్లు, రేషన్‌కార్డులు, రహదారి సమస్యలున్నాయా..? మీ ఇబ్బందుల్ని మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో 'డయల్ యువర్ కమిషనర్' కార్యక్రమం నిర్వహిస్తోంది. మీరు చేయాల్సిందల్లా కింద పేర్కొన్న ఫోన్ నంబరుకు ఫోన్‌చేసి నేరుగా మున్సిపల్ కమిషనర్ ఏసుబాబుతో మాట్లాడి సమస్య తెలియజేయవచ్చు. మరెందుకు ఆలస్యం ఫోన్ తీసుకొని నంబరు కొట్టేయండి. సమస్య చెప్పేయండి.

తేదీ: 23.02.2026 సోమవారం

సమయం: ఉదయం 9.00 నుంచి 10.00 గంటల వరకు

ఫోన్ నంబరు: 08818-224188

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	99488 53114
తణుకు	85558 50851
తణుకు గ్రామీణం	63005 79402
అత్తిలి	91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? సత్యనారాయణపేట నుంచి బ్రహ్మానందరెడ్డి మార్కెట్‌కు వెళ్లే రహదారిలో కల్వర్టు దిమ్మలు పగిలి రాకపోకలకు ఇబ్బంది ఉంది. - ప్రకాష్, స్థానికుడు

✔ కల్వర్టు దిమ్మలకు మరమ్మతులు చేయిస్తాం - ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్

? మహాలక్ష్మి నగర్‌లో పందుల సంచారంతో పరిసరాలు కలుషితమవుతున్నాయి. - విజయ్, స్థానికుడు

✔ పందుల సంచారం అరికట్టేలా చర్యలు చేపడతాం - సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

ప్రచారం ఎక్కువ.. ఆచరణ తక్కువ

అస్తవ్యస్తంగా సంపద కేంద్రాల నిర్వహణ

వ్యర్థాలకు నిప్పు పెట్టడంతో దట్టంగా కమ్మేసిన పొగ

ఇరగవరం, న్యూస్‌టుడే: గ్రామాల్లో చెత్త సంపద కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. పంచాయతీల్లో వనరులు, పారిశుద్ధ్య కార్మికుల కొరత వేధిస్తోంది. పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కొరవడటంతో పరిసరాలు దుర్గంధభరితంగా మారుతున్నాయి. దీనికి తోడు ఒక్కసారి వినియోగించి పడేసే ప్లాస్టిక్ కవర్ల వాడకం విపరీతంగా పెరగడంతో చెత్త శుద్ధి సమస్యకు తీవ్ర ప్రతిబంధకంగా తయారైంది. పంచాయతీలకు కొత్త పాలక వర్గాలు ఏర్పడిన కొత్తలో పదవిలోకి వచ్చిన సర్పంచులు తొలుత చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలపై దృష్టి సారించినా, ప్రతి రోజూ పరిసరాలు మిన్నకుంటున్నారు. పంచాయతీ ఖర్చు చేస్తున్న దానికి వచ్చే ఆదాయానికి పొంతన లేకుండా పోయింది. దీంతో స్వచ్ఛాంధ్ర ప్రచార ఆర్భాటమే తప్ప క్షేత్రస్థాయిలో మాత్రం తడిచెత్త, పొడి చెత్త వేర్వేరుగా ఉంచాలన్న ప్రాథమిక లక్ష్యం నెరవేరడం లేదు. చెత్త నుంచి సంపద సృష్టికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తేనే గాని గాడిన పడేలా లేదని పాలకులు చెబుతున్నారు.

15వ ఆర్థిక సంఘ నిధులున్నా...

ఆర్థిక సంఘ నిధులు 50శాతం మేర చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలకే వెచ్చిస్తే మిగిలిన తాగునీరు, డ్రెయిన్ శుభ్రత, వీధి దీపాల నిర్వహణకు నిధులు సరిపోవడం లేదన్నది కార్యదర్శులు చెబుతున్నారు. జనాభా సంపద పారిశుద్ధ్య కార్మికులు లేరు.

రోజూ 45 టన్నుల చెత్త

నియోజకవర్గంలో 48 గ్రామాలుండగా, ఆయా గ్రామాల నుంచి రోజూ 40నుంచి 45 టన్నుల చెత్త వస్తోంది. వేల్పూరు, అత్తిలి, దువ్వ, రేలంగి తేతలి, మండపాక, ఇరగవరం గ్రామాల నుంచి చెత్త అధికంగా వస్తోంది. ఈ గ్రామాల్లో ఎక్కడా పూర్తి స్థాయిలో చెత్త నుంచి సంపద సృష్టి జరగడం లేదు. కొన్ని చోట్ల తడి, పొడి చెత్త గ్రేడింగ్ షెడ్లు ఏర్పాటు చేశారు. మిగిలిన చెత్తంతా ఊరు బయట రహదారి వెంబడి పడేసి నిప్పు పెడుతున్నారు. చెత్తలో 90శాతం ప్లాస్టిక్ కవర్లు ఉండటంతో పరిసరాల్లోని దట్టమైన పొగ కమ్మేసి వాయు కాలుష్యంతో జనం ఉక్కిరి బిక్కిరవుతున్నారు.

ప్రకటన

మా క్లయింటు పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, రామారావు పేట, ... డోర్ నెం. 2-4-10/7B ... నారాయణరావు గారి కుమారుడు శ్రీనివాస్ ... K1694255 ... 8-2-2026 ... 10.30 ... పోగొట్టుకున్నారు ... ఈ దస్తావేజులు ఎవరికైనా దొరికినచో ... మా క్లయింటు అమలనాథ శ్రీనివాస్ S/o. నారాయణరావు పోస్టాఫీసు పేట, తాడేపల్లిగూడెం, సెల్: 63055 09127

సం/- శీలగోడి విజయకుమార్, న్యాయవాది, తాడేపల్లిగూడెం, సెల్: 94401 11251

కూటమి ప్రభుత్వంలో విద్య, వైద్యానికి పెద్దపీట

మందులు అందజేస్తున్న ఎమ్మెల్యే

వేల్పూరు (తణుకు గ్రామీణం), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కార్పొరేట్ వైద్యాన్ని పేదలకు అందుబాటులోకి తెచ్చామని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో విద్య, వైద్యానికి పెద్దపీట వేసినట్లు చెప్పారు. వేల్పూరులో విశ్వనాథ ట్రస్ట్, మాజీ సర్పంచి పెనుమర్తి సోమ సూర్యచంద్రరావు సంయుక్తాధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పెనుమర్తి సోమ సూర్య చంద్రరావు, వెంకటలక్ష్మి దంపతులు కొన్నేళ్లుగా వైద్య శిబిరాలు నిర్వహిస్తూ గ్రామ ప్రాంతాల్లోని పేద, దిగువ మధ్య తరగతి కుటుంబాలకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు. ఏలూరు ఆశ్రం ఆసుపత్రి ఆధ్వర్యంలో 8 విభాగాల వైద్యులు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేయడం అభినందనీయమని తెలిపారు. ముఖ్యంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం పట్ల ఆయన నిర్వాహకులను అభినందించారు. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేంకన్నకు ప్రత్యేక పూజలు

విశేష అలంకరణలో వరాల వేంకటేశ్వరుడు

అత్తిలిలో...

అత్తిలి (గ్రామీణం), న్యూస్‌టుడే: ఈపూరులోని వరాల వేంకన్న, అత్తిలి రైల్వేస్టేషన్‌కు వెళ్లే మార్గంలోని భూ సమేత వేంకటేశ్వరుడికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుప్రభాత సేవలో భాగంగా వేకువ జామునే మంగళవాయిద్యాలతో స్వామిని మేల్కొలిపి, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వివిధ పుష్పాలు, తులసి మాలలతో, స్వర్ణాభరణాలతో స్వామిని శోభాయమానంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

లక్ష్మి గణపతికి... తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ఏలూరు రోడ్డులోని వాసవీ కన్యకాపరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో ఫల్గుణమాసం చవితి తిథి పురస్కరించుకొని లక్ష్మీ గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం విఘ్నేశ్వర పూజ, మహన్యాసం, లక్ష్మీ గణపతి మూలవిరాట్‌కు పంచామృతాలతో అభిషేకం చేశారు. ఆర్యవైశ్య సంఘ కార్యదర్శి నున్న బాలత్రిపుర సుందరరావు, పేరూరి కాశయ్య, ఆలయ కార్యదర్శి ఆలపాటి సత్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు.

పర్యావరణంపై అవగాహన అవసరం

ఎన్టీఆర్ కూడలి వద్ద కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ సిబ్బంది

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: పర్యావరణంపై ప్రజలందరికీ అవగాహన ఉండాలని తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు అన్నారు. శనివారం పట్టణంలోని ఎన్టీఆర్ కూడలి వద్ద మున్సిపల్ అధికారులు, సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, ఇంటి నుంచి వచ్చే తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఉంచి శానిటరీ సిబ్బందికి రోజూ అందజేయాలన్నారు. ప్లాస్టిక్‌కు బదులు కాగితం, జనపనార, వెదురు తదితర సహజ వనరులతో తయారైన వస్తువులు వినియోగించాలని పిలుపునిచ్చారు. పురపాలక సంఘ అధికారులు, సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

★ మున్సిపల్ కౌన్సిల్ హాల్లో శనివారం ఉదయం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ తాడేపల్లిగూడెం కార్యక్రమంలో 5 నుంచి తొమ్మిదో తరగతి వరకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులతో పర్యావరణంపై చర్చలు, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేశారు. స్వచ్ఛ ఆంధ్ర జిల్లా కో-ఆర్డినేటర్ రాహుల్ పాల్గొని విద్యార్థుల్లో పర్యావరణం, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి వారికి అవగాహన కల్పించారు.

పెదతాడేపల్లి, పెంటపాడు (తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రతి ఒక్కరూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటేనే ప్రజారోగ్యం మెరుగు పడుతుందని తాడేపల్లిగూడెం డీఎల్‌పీవో ఎం.ప్రభాకర్ తెలిపారు. మండలంలోని పెదతాడేపల్లి గ్రామంలో ఎంపీడీవో వి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పెంటపాడు మండల ఎంపీడీవో కట్టుబోయిన వెంకట లక్ష్మి స్వచ్ఛ రథాలను ప్రారంభించారు.

విగ్రహం ప్రతిష్ఠించాలని పార్లు దండాలు

అత్తిలి (గ్రామీణం), న్యూస్‌టుడే: అత్తిలి బస్టాండు కూడలిలో సుబ్బారాయుడి విగ్రహ ప్రతిష్ఠ అనుమతి కోరుతూ అత్తిలిలో హనుమాన్ శక్తి జాగరణ సమితి భక్తుల ఆధ్వర్యంలో 29 రోజులుగా నగర సంకీర్తన సేవలు నిర్వహించారు. శనివారం 30వ రోజు అత్తిలి సంతమార్కెట్ తూర్పు వీధి రామాలయం నుంచి అత్తిలి బస్టాండు కూడలి వరకు సుబ్బరాయుడి విగ్రహ ఏర్పాటులో అవరోధాలు తొలగిపోవాలంటూ పొర్లు దండాల యాత్ర చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కనకదుర్గమ్మకు పూజలు.. పెంటపాడు, న్యూస్‌టుడే: ఉమా మహేశ్వరంలో నూతనంగా నిర్మించిన దుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు లలితా సహస్రనామ పారాయణం చేశారు.

అంజన్నకు సిందూరార్చన

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ఎస్వీఆర్ కూడలిలోని సువర్చలా సహిత అభయాంజనేయస్వామి ఆలయంలో అర్చకుడు ఇరగవరపు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో శనివారం ఉదయం స్వామికి సిందూర పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

బయోమెడికల్ వ్యర్థాల సేకరణ పరిశీలన

తణుకు, న్యూస్‌టుడే: ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులతోపాటు లేబొరేటరీల్లో ఉత్పత్తి అయ్యే బయో మెడికల్ వ్యర్థాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం తణుకు జిల్లా ఆసుపత్రిలో శానిటేషన్ సిబ్బందితో మాట్లాడి వ్యర్థాలను సేకరించే విధానం పరిశీలించారు. అనంతరం చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి పరిశుభ్రత ప్రమాణాలపై ఆరా తీశారు. ప్రైవేటు ఆసుపత్రులు సైతం బయో మెడికల్ వ్యర్థాలను నిర్మూలించడానికి సహకరించాలని కోరారు. ఆసుపత్రి అభివృద్ధి సలహా మండలి సభ్యులు, వైద్యులు, సిబ్బందితోపాటు వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తడి చెత్త విడిగా ఇవ్వండి

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ఇళ్లకు వచ్చే మున్సిపల్ సిబ్బందికి గృహస్థులు తడి చెత్తను విడిగా ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం పెదతాడేపల్లిలో బాలాజీయ విద్యావర్సన్ ఎదురుగా ఉన్న వెంకట్ ఎరువు మిక్సర్ ... ... కేంద్రాన్ని మున్సిపల్ అధికారులు, సిబ్బంది సందర్శించారు. ఈ ఎరువు వాడకం వల్ల పొలాలు ఎరువు తయారీ కేంద్రాన్ని మున్సిపల్ అధికారులు ... సురక్షితమైన ఆహారం ప్రజలకు అందజేయొచ్చని, రైతులు రసాయన ఎరువుల భారం తగ్గించుకోవాలని నిర్వాహకులు తెలిపారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

హౌసింగ్‌బోర్డుకాలని (తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: హౌసింగ్‌బోర్డ్ కాలనీలోని విద్యుత్తు ఉపకేంద్రంలో వార్షిక మరమ్మతుల్లో భాగంగా ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు తూర్పు ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ కార్యనిర్వాహక ఇంజినీర్ కె.నరసింహమూర్తి తెలిపారు. ఇందులో భాగంగా విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని అన్ని ప్రాంతాలకు సరఫరా నిలుపుదల ఉంటుందన్నారు.

18వ వర్ధంతి

మీరు మా నుండి భౌతికంగా దూరమై 18 సంవత్సరాలు గడిచినను మీ జ్ఞాపకాలు మా మదిలో ఎల్లప్పుడూ సదా చిరస్మరణీయం. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ..

ఆకాశపు స్వామి, చైర్మన్, AP టైలర్స్ ఫెడరేషన్ మరియు కుటుంబసభ్యులు

డిపోల మూసివేత నిలుపుదల చేయాలి

తణుకు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఆర్టీసీ డిపోల మూసివేత చర్యలు నిలుపుదల చేయాలని స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. శనివారం డిపో ఎదురుగా ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. జిల్లా నాయకుడు కామన మునిస్వామి, ఎస్‌డబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్షుడు టీవీఎస్.మూర్తి, డిపో కార్యదర్శి శ్రీనివాసు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేస్తే కార్మికులకు మేలు జరుగుతుందని భావించారన్నారు. కానీ మేలు కన్నా కీడు జరుగుతోందన్నారు.

దీ ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

D.No.20-7-2/1, వల్లూరివారి వీధి, తణుకు బ్రాంచ్, 08819-223144

ఋణగ్రహీత(లు) / హామీదారులు/ చట్టరీత్యా వారసులకు నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) కు లోబడి జారీ చేయబడిన నోటీసు.

ఋణగ్రహీత యొక్క చట్టరీత్యా వారసులు:

1) శ్రీమతి యల్లమిల్లి రామలక్ష్మి (లోన్ అప్లికేషన్‌లో ఉన్న ఫ్యామిలీ మెంబర్ సమాచారం మేరకు), W/o యల్లమిల్లి సుబ్బారావు, D.No.24-25-17, కొండాలమ్మ వీధి, సజ్జాపురం, తణుకు, ప॥గో॥ జిల్లా - 534211.
2) యల్లమిల్లి వీరబాబు (లోన్ అప్లికేషన్‌లో ఉన్న ఫ్యామిలీ మెంబర్ సమాచారం మేరకు), S/o యల్లమిల్లి సుబ్బారావు, D.No.24-25-17, కొండాలమ్మ వీధి, సజ్జాపురం, తణుకు, ప॥గో॥ జిల్లా - 534211
3) శ్రీ యల్లమిల్లి సత్తిపండు (లోన్ అప్లికేషన్‌లో ఉన్న ఫ్యామిలీ మెంబర్ సమాచారం మేరకు), S/o యల్లమిల్లి సుబ్బారావు, D.No.24-25-17, కొండాలమ్మ వీధి, సజ్జాపురం, తణుకు, ప॥గో॥ జిల్లా - 534211
4) శ్రీ యల్లమిల్లి కృష్ణ (లోన్ అప్లికేషన్‌లో ఉన్న ఫ్యామిలీ మెంబర్ సమాచారం మేరకు), S/o యల్లమిల్లి సుబ్బారావు, D.No.24-25-17, కొండాలమ్మ వీధి, సజ్జాపురం, తణుకు, ప॥గో॥ జిల్లా - 534211

ఋణగ్రహీత: శ్రీ యల్లమిల్లి సుబ్బారావు, S/o సత్యం, D.No.24-25-17, కొండాలమ్మ వీధి, సజ్జాపురం, తణుకు, W.G.Dt.-534211

డిమాండ్ నోటీస్ తేది: 16-05-2025 లోన్ పేరు మరియు అకౌంట్ నెం.Mort Loan A/c No.:116

చెల్లించవలసిన బకాయి మొత్తం: 30-04-2025 నాటికి చెల్లించవలసిన బకాయి 4,56,488/- (అక్షరాల నాలుగు లక్షల యాభై ఆరువేల నాలుగు వందల ఎనభై ఎనిమిది మాత్రమే) మరియు 1-5-2025 నుండి జమకూడు తదుపరి వడ్డీ + ఇతర ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.

బ్యాంకునకు తనఖా ఉంచిన స్థిరాస్తి వివరాలు

రిజిస్టర్డ్ పార్టీషన్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2479/2009, తేది: 13-08-2009 యొక్క EM శ్రీ యల్లమిల్లి సుబ్బారావు, తండ్రి సత్యం, పశ్చిమగోదావరి జిల్లా, తణుకు మండలం, తణుకు మునిసిపల్ కార్పొరేషన్, సజ్జాపురం సబ్ డివిజన్, సజ్జాపురం సబ్-రిజిస్ట్రీ, RS నెం. 11/3 పూర్తి విస్తీర్ణం 193 చ॥గ॥లు నందు పడమర వైపు 87 చ॥గ॥లు స్థలం RCC భవనంతో డోర్ నెం. 24-25-17 వాటికి హద్దులు: తూర్పు: Y.శివనాగన్న వాటా స్థలం మరియు ఇల్లు 41.70 అ॥లు; దక్షిణం: శ్రీ Y.సుబ్బారావుకు చెందిన టిన్ షీట్ షెడ్డు 25.60 అ॥లు; పడమర: ఉమ్మడి దారి 41.00 అ॥లు; ఉత్తరం: శ్రీ దానిరెడ్డి వెంకటరావుకు చెందిన భవనం 28.60 అ॥లు.

ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, తణుకు బ్రాంచ్, తణుకు నందు తనఖా ఋణాన్ని పొందిన పైన పేర్కొన్న ఋణగ్రహీత మరియు వారియొక్క చట్టరీత్యా వారసులు తీసుకున్న ఋణ సదుపాయములు తిరిగి చెల్లించుటలో విఫలమైన కారణం చేత సంబంధిత ఋణగ్రహీతలు యొక్క పేరున ఉన్న ఆస్తులపై తనఖా ద్వారా భద్రపరుస్తున్నాము. పైన పేర్కొన్న ఋణగ్రహీతలు యొక్క తనఖా ఖాతా సక్రమంగా లేని కారణంతో తనఖా మంజూరు యొక్క షరతులు, నిబంధనలకు కట్టుబడి మరియు ఆర్‌బిఐ మార్గదర్శకాల చట్టం క్రింద పైన తెలిపిన తేదీలలో NPAగా నిర్దేశించాము. SARFAESI Act. 2002 ద్వారా జారీచేయబడిన నోటీసులో ఉన్న చిరునామా అందుబాటులో లేకపోవడం వలన బట్వాడా చేయబడలేదు. డిమాండ్ నోటీసులను తిరస్కరించిన కారణం చేత ఋణగ్రహీతలు మొత్తం ఒప్పంద వడ్డీ రేటు, ఖర్చులు, చార్జీలు మొదలైన మొత్తాలు అన్ని జరిస్తూ ఈ ప్రకటన ప్రమరించిన తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించవలసి ఉంటుంది. లేనియెడల పైన పేర్కొన్న చట్టం క్రింద బ్యాంక్ బకాయిలను గ్రహిస్తూ చర్య తీసుకోవడానికి దిగువ సంతకందారు నిర్బంధించబడవచ్చు.

తేది: 20-02-2026 సం/- అధీకృత అధికారి

ప్రదేశం: తణుకు దీ ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

ప్రకటన

మహారాజశ్రీ తణుకు సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

EP NO: 20/2023 OS NO: 105/2009

పిటీషన్;

చేపూరి బాలరామయ్య (died) వగైరా ...డి.హెచ్.ఆర్స్ / వాదులు

మరియు

నందంపూడి సత్యనారాయణ ...జె.డి.ఆర్ / ప్రతి వాది

పై నెంబరు దావా లో డిక్రీ బాకీ రికవరీ నిమిత్తం ఈ జె.డి.ఆర్ తాలూకు E.P. schedule దాఖలా ఆస్తి ది.13.02.2026 సం.రం. తేదీన ఉదయం గం.10-30 ని. లగాయితు వేలం వేయబడును. కావలసిన వారు పాడుకొనవచ్చును.

వేలం కాబడే ఆస్తి వివరం

A Terraced building along with vacant site in R.S.No.205/2 bearing D.No.8-26 situated at Pekeru Gram Panchayat area, Iragavaram Mandal and Penugonda sub-Registry area, W.G.Dt. is as bounded by: East: Site of Kolli Veeranna and Yedla Satti Raju 30.6 Feets, West: Site of Karri Subbi Reddy 22 feets, North: Site of Dwarampudi Raja Reddy & Karri Subbi Reddy 44 feets, South: Road 47 feets. Within the above boundaries an extent of 132.6 Sq.Yards of site along with terraced building therein with all fruit bearing trees, easementary rights and fixtures therein etc.

DHR's value is: Rs.1,70,000/-
Amin Value (test) is: Rs.10,00,000/-
Market Value is: Rs.5,31,900/-
Jdr value is: not mentioned
Upset price fixed by the Hon'ble court: Rs. 4,95,000/-

// BY ORDER //

ఇందుకూరి వెంకట నరసింహరాజు, డి.హెచ్.ఆర్స్ తరుపు న్యాయవాది, తణుకు, సెల్: 9948193227

మాతృ భాషే మన గౌరవం

తణుకు, న్యూస్‌టుడే: మాతృ భాషే మన గౌరవం అని తాడినాడ భాస్కరరావు అన్నారు. సాహితీ సామ్రాజ్యం వ్యవస్థాపకుడు భాస్కరరావు అధ్యక్షతన స్థానిక యాపిల్ బీఎస్సీ నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ అనుపోజు దినేష్‌బాబు, ప్రిన్సిపల్ కొత్తపల్లి సౌజీ ప్రసన్న, సువర్ణ జ్యోతి ఎడిటర్ గుమ్మడి ఆంజనేయులను నిర్వాహకులు సత్కరించారు.

★ మాతృభాష మన ఆస్తి, మన గౌరవం అని సినీ, నాటక రంగం కళాకారుడు కోట రామప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక ఎస్‌సీఐఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మాతృభాషా దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయనకు కళాశాల అధ్యాపకులు సత్కరించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ కె.రవీంద్రబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కడకట్ల (తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: నన్నయ వర్సిటీలోని ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ అధికారి కేవీఎస్‌ఎన్ రాజు, ఎస్.ప్రశాంతి ఆధ్వర్యంలో శనివారం మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ టి.అశోక్ మాట్లాడారు.

అప్రమత్తంగా వ్యవహరించాలి

అవగాహన కల్పిస్తున్న అధికారులు

తణుకు, న్యూస్‌టుడే: అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని తణుకు అగ్నిమాపక అధికారి ఎ.అజయ కుమార్ సూచించారు. అగ్ని మాపక శాఖ ఆధ్వర్యంలో శనివారం స్థానిక మాంటిస్సోరి పాఠశాల, జూనియర్ కళాశాలలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. పాఠశాల డైరెక్టర్ అనపర్తి ప్రకాశరావు, హెడ్‌మిస్ట్రెస్ ఎం.లక్ష్మి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ.జ్ఞానమంజరి, కళాశాల అకడమిక్ డైరెక్టర్ పి.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తాడేపల్లిగూడెం మండల విద్యాశాఖాధికారిణి పి.ఎం.కె.జ్యోతి అన్నారు. శనివారం తాడేపల్లిగూడెం జిల్లా పరిషత్తు హైస్కూల్ భవనంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆమె ప్రసంగించారు. విద్యార్థులకు స్వచ్ఛభారత్ కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని, వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. దివ్యాంగ పాఠశాల ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్.కె.బాల ఈశ్వరయ్య, ఎం.చంద్రకుమారి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇరగవరం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని మండల విద్యాశాఖాధికారి ఎస్.శ్రీనివాసరావు అన్నారు. ఇరగవరం, ఏలేటిపాడు, రేలంగి, తూర్పువిప్పర్రు ఉన్నత పాఠశాలల్లో శనివారం క్లస్టర్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలు సమీపిస్తుండటంతో ప్రత్యేక తరగతులకు విద్యార్థులంతా హాజరయ్యేలా చూడాలని, ఉత్తీర్ణత శాతంతోపాటు ఎక్కువ మార్కులు పొందేలా ప్రోత్సహించాలన్నారు. ఎంఈవో-2 ప్రసాదరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యుయమ్ఎఫ్‌బి బ్రాంచ్-తణుకు

యన్.యస్.సి.బోస్ రోడ్, తణుకు-534211, ప.గో.జిల్లా, ఆం.ప్ర., మొబైల్ నెం.: 96536 08842

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ 30 రోజుల ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)

దిగువ వారికి,

ఋణగ్రహీత : 1 (ఎ) మెసర్స్ దేవి ఫాబ్రిక్ అండ్ ట్రేడ్స్, ప్రొప్రయిటర్: శ్రీమతి గమిడి శ్యామల, యూనిట్ చిరునామా (యాజమాన్యం): దేవి ఎన్‌క్లేవ్ డో.నెం.2-145/1, చివటం టు వడ్లూరు రోడ్ ఉండ్రాజవరం, ప॥గో॥ జిల్లా, ఆంధ్రప్రదేశ్-534218. నివాస చిరునామా: శ్రీ గమిడి శ్రీనివాస్‌రావు, డో.నెం.33/3/6 రామినీడి వారి వీధి ఇండియన్ పబ్లిక్ స్కూల్ దగ్గర, తణుకు పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534211 మరియు హామీదారు : 2 (ఎ) శ్రీ గమిడి శ్రీనివాస్, డో.నెం.33/3/6, రామినీడి వారి వీధి, ఇండియన్ పబ్లిక్ స్కూల్ దగ్గర, తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534211.

విషయము : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తము రాబట్టుటకు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద శ్రీ గమిడి శ్రీనివాస్‌రావు గారికి చెందిన ఆస్తులు విక్రయించుటకు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, UMFB తణుకు బ్రాంచ్ (08842) వారి సెక్యూర్డ్ క్రెడిటార్ మీరు బకాయిలు చెల్లించవలసినదిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం తేది.01.10.2025 న డిమాండ్ నోటీసును జారీ చేసినారు. నిర్దేశించిన సమయంలో, నిర్ధిత వ్యవధిలో మీరు నోటీసులో పేర్కొన్న బకాయి రూ.23,90,494.20 పై. (అక్షరాల ఇరవై మూడు లక్షల తొంభై వేల నాలుగు వందల తొంభై నాలుగు రూపాయలు మరియు ఇరవై పైసలు మాత్రమే) చెల్లించడంలో విఫలమైనందున అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 6(2) / 8(6)తో చదివే చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం స్థిరాస్తిని తేది.05.01.2026 న స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తరువాత కూడా మీరు బ్యాంకుకు చెల్లించవలసిన మొత్తాన్ని చెల్లించలేదు. కావున ఈ నోటీసు అందిన తేది నుండి 30 రోజుల తరువాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా దిగువ పేర్కొన్న ఆస్తిని విక్రయించడం కొరకు ఇ-వేలం తేది మరియు సమయంతో పాటు ఆస్తి యొక్క రిజర్వు ధర మరియు నిర్వహించాల్సిన సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

కావున, మీరు బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని అనగా రూ.23,90,494.20 పై. విక్రయ నోటీసును ప్రచురించే తేదీకి ముందు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాలతో పాటు బ్యాంక్‌కు చెల్లించినట్లయితే ఆస్తి అమ్మకం పై తదుపరి చర్యలు తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ ఆస్తిని విడిపించుకోవచ్చు.

షెడ్యూల్ ఆస్తి వివరములు

ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, ఉండ్రాజవరం మండలం, చివటం గ్రామ పంచాయతీ, డోర్ నెం.1-61 సమీపంలో ఉన్న ఆర్.ఎస్.నెం. 27/8లో 240చ.గ.ల ఖాళీ స్థలంలో ఉన్న ఆస్తికి హద్దులు: తూర్పు: పర్వతం సోమేశ్వరరావు గోడ, దక్షిణం: దాసరి సత్యనారాయణ మరియు ఇతరుల స్థలం 42.9 అడుగులు, పడమర: గమిడి శ్రీనివాసరావు స్థలం 50 అడుగులు, ఉత్తరం: పంచాయతీ రోడ్డు 43 అడుగులు.

తేది : 31.01.2026 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి

ప్రదేశం : భీమవరం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అవి ఇవి అన్నీ

తుప్పలకు నిప్పు..తప్పిన ముప్పు.. తణుకు, న్యూస్‌టుడే: ఖాళీ స్థలంలోని తుప్పలకు నిప్పంటుకొని మంటలు చెలరేగిన ఘటన స్థానికులను భయాందోళనకు గురిచేసింది. అగ్నిమాపక అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సజ్జాపురం, తేతలి మహాలక్ష్మీనగర్ సరిహద్దులోని రైల్వేట్రాక్ సమీపాన ఖాళీ స్థలంలోని వ్యర్థాలకు నిప్పు అంటుకుని పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక అధికారులు ఎస్సై అజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేరుకొని మంటలు అదుపు చేయడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

మత్తు, మాదకద్రవ్యాలపై అవగాహన.. తణుకు, న్యూస్‌టుడే: మత్తు, మాదకద్రవ్యాలు వినియోగించడం ద్వారా శరీర అవయవాలతోపాటు, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తణుకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఎస్.మణికంఠ రెడ్డి పేర్కొన్నారు. ఇరగవరం మండలం రేలంగిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో కేర్ కమిటీ ఆధ్వర్యంలో మత్తు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయిని ఆర్.మణి భారతి పాల్గొన్నారు.

ఘనంగా రెడ్‌బుక్ డే.. తణుకు, న్యూస్‌టుడే: అసమానతలు లేని సమాజం రావాలంటే మార్క్స్ అందించిన సాహిత్యం చదవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పీవీ ప్రతాప్ అన్నారు. శనివారం స్థానిక అమరవీరుల భవనంలో సీపీఎం ఆధ్వర్యంలో రెడ్ బుక్ డే నిర్వహించారు. ప్రతాప్, పట్టణ కార్యదర్శి ఎ.అజయ కుమారి మాట్లాడారు. ఈ సందర్భంగా లెనిన్ రాసిన సామ్రాజ్యవాదం అత్యున్నత దశ పుస్తకంపై చర్చించారు. తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: సీపీఎం తాడేపల్లిగూడెం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో జవ్వాది శ్రీను అధ్యక్షతన రెడ్‌బుక్‌డే నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు మాట్లాడారు.

అవర్ వరల్డ్ ఫ్రెండ్‌షిప్ అంశంపై పోటీలు.. సుబ్బారావుపేట (తాడేపల్లిగూడెం వన్‌టౌన్): వరల్డ్ థింకింగ్ డే పురస్కరించుకొని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు అవర్ వరల్డ్ ఫ్రెండ్‌షిప్ అంశంపై ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు సీహెచ్‌బీ రవికుమార్ ఆధ్వర్యంలో చిత్రలేఖనం, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఎన్‌సీసీ అధికారి కేవీ గణపతిరావు, గైడ్ కెప్టెన్ పి.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి.. తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని తణుకు బార్ అసోసియేషన్ న్యాయవాదులు కౌరు వెంకటేశ్వర్లు, పోణంగి శ్రావణి సమీర అన్నారు. కొమరవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ చిన్నప్పటి నుంచి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం మాదక ద్రవ్యాల వాడకం, వాటి అనర్థాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.

రైతులకు మొంథా తుపాను నష్టపరిహారం ఇవ్వాలి.. పెంటపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్): రైతులకు మొంథా తుపాను నష్టపరిహారం చెల్లించి, కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ వర్తింపజేయాలని ప్రజా సంఘ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. పెంటపాడు మండలం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కార్యాలయం వద్ద శనివారం నిరసన తెలిపారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చిర్లపల్లారెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సిరపరపు రంగారావు, నాయకుడు బంకురు నాగేశ్వరరావు మాట్లాడారు. మొంథా తుపానుతో లక్షల ఎకరాలు రైతులు నష్టపోయారని తెలిపారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | SME బ్రాంచ్, తాడేపల్లిగూడెం (20342)

ఎన్.కె. గ్రానైట్ బిల్డింగ్, భీమవరం మినీ బైపాస్ రోడ్, తాడేపల్లిగూడెం, ప.గో.జిల్లా-534102

అధీకృత అధికారి పేరు : శ్రీ కొమ్మిన శివానంద, మొబైల్ నెం. : 90000 94888

ఆస్తి తనిఖీ కొరకు : శ్రీ బి.వి.వి.సత్యనారాయణ, మొబైల్ నెం. : 99126 97993

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (నెం.54) క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకము

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME బ్రాంచ్, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా అధీకృత అధికారిగా దిగువ సంతకం దారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీ వేంకటేశ్వర ట్రేడర్స్, ప్రొప్రయిటర్ : శ్రీమతి కొవ్వూరి లక్ష్మీ దుర్గ, భర్త : శ్రీ కె.సుధాకర్ రెడ్డి, డోర్ నెం.10-1-97, పుంతల ముసలమ్మ దేవాలయం పక్కన, తాళ్లముదునూరుపాడు, తాడేపల్లిగూడెం పశ్చిమగోదావరి జిల్లా-534102. మరొక చిరునామా : శ్రీమతి కొవ్వూరి లక్ష్మీ దుర్గ, భర్త : కె.సుధాకర్ రెడ్డి, డోర్ నెం.10-22-18/8, పుంతల ముసలమ్మ గుడి వీధి, తాళ్లముదునూరుపాడు, తాడేపల్లిగూడెం, పశ్చిమగోదావరి జిల్లా-534102. హామీదారు : శ్రీ కొవ్వూరి సుధాకర్ రెడ్డి, తండ్రి : కె..నారాయణ రెడ్డి, డోర్‌నెం.10-22-18/8, పుంతల ముసలమ్మ గుడి వీధి, తాళ్లముదునూరుపాడు, తాడేపల్లిగూడెం పశ్చిమగోదావరి జిల్లా-534102.

ప్రస్తుత బకాయి : తేది.20.02.2026 నాటికి క్యాష్ క్రెడిట్ లోన్ ఖాతా నెం.39665416925 కు రూ.16,61,984.00 (అక్షరాలా పదహారు లక్షల అరవై ఒక్క వేల తొమ్మిది వందల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే) మరియు తేది.21.02.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్, ఛార్జీలు మొదలగునవి.

బ్యాంకు వారికి తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు

తాడేపల్లిగూడెం యస్‌ఆర్‌ఓ నందలి రిజిస్టర్డు అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.10822/2019, తేది.11-12-2019 ప్రకారం శ్రీ కొవ్వూరి సుధాకర్ రెడ్డి, తండ్రి : కె..నారాయణ రెడ్డి గారి పేరున గల ఆస్తి.: పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం సబ్ డివిజన్ పరిధిలోని తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, వార్డు నెం.18, తాళ్ళముదునూరుపాడు ఏరియా లోని ఆర్.యస్.నెం.23/2, సమీప డి.నెం.10-22-16 వద్ద మొత్తం 145 చ.గ.లు విస్తీర్ణం గల నివాస స్థలం శ్రీ కొవ్వూరి సుధాకర్ రెడ్డి, తండ్రి : కె.నారాయణరెడ్డి గారికి చెందినది. హద్దులు : తూర్పు : ద్వారంపూడి దానమ్మ గారి భూమి, దక్షిణం : కొవ్వూరి సుధాకర్ రెడ్డి గారి ఇల్లు, పడమర : 21.9' అ.లు మున్సిపల్ రోడ్డు, ఉత్తరం : గుడిమెట్ల శ్రీనివాసరెడ్డి గారి భూమి.

ఎ) రిజర్వు ధర : రూ.21,00,000/- బి) ధరావత్తు : రూ.2,10,000/- సి) బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

ఇ-వేలం తేది : 24.03.2026, సమయం : మధ్యాహ్నం 12.00 గం॥ల నుండి మధ్యాహ్నం 1.00 గం॥ వరకు (అపరిమిత కాల పొడిగింపు 5 ని॥లు)

ఇ.ఎమ్.డి. మరియు కెవైసి డాక్యుమెంట్స్ సమర్పించుటకు ఆఖరి తేది & సమయం: 23-03-2026 సాయంత్రం గం॥ 4.00 ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది.25-02-2026 నుండి తేది.23-03-2026 వరకు ఉదయం గం.10.00 నుండి సాయంత్రం గం.04.00 లోపు ఏదైనా బ్యాంక్ పనిదినములలో, కార్యాలయ పనివేళలలో ముందస్తు సమాచారం మరియు పరస్పరం అంగీకార తేది మరియు సమయములలో.

ఈ-వేలం యొక్క నియమ నిబంధనలు :

(1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్‌సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్,ఇ.ఎమ్.డి. వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ C1 India Pvt. Ltd, ఇ-వేలం పోర్టల్ : https://www.baankeauctions.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.91-120-4888888.
(2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు, బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్ట పరమైన / నాన్ స్టేట్యూటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.
(3) ఆసక్తి కలిగిన బిడ్డర్లు Login ID & Password సృష్టించడం, డేటా అప్‌లోడ్ చేయడం, ఇఎండి అకౌంట్ నెం.37608378311, IFSC Code: SBIN0020342 కి జమచేయగలరు. ఈ-వేలం ప్రక్రియపై శిక్షణ మొదలైన వాటికి సహాయం కావలసినచో, దయచేసి M/s C1 India Pvt. Ltd, సి-104, సెక్టార్-2, నోయిడా-20301 (ఉత్తరప్రదేశ్) సంప్రదించండి. హెల్ప్‌లైన్ నంబర్లు: +91-120-4888888, +91-90081 53492, శ్రీ ధరణీకృష్ణ గారు, మొబైల్ నంబర్: 99481 82222, ఇమెయిల్: support@bankeauctions.com ఆస్తికి సంబంధించి ఎటువంటి సమాచారం కావలసినచో, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME బ్రాంచ్, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా, ఇ-మెయిల్: sbi.20342@sbi.co.in వారిని పని వేళలలో సంప్రదించగలరు.
4) బిడ్డర్లు తమ బిడ్లు సమర్పించే ముందు మరియు ఈ-వేలంలో పాల్గొనే ముందు M/s C1 India Pvt., Ltd., యొక్క వెబ్ పోర్టల్ https://www.bankeauctions.comలో అందుబాటులో ఉన్న వివరమైన నిబంధనలు మరియు షరతులను పూర్తిగా చదవాలని సూచించబడుతోంది.

తేది : 21.02.2026, ప్రదేశం : తాడేపల్లిగూడెం సం/-అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

ఈనాడు
వైఎస్సార్ కడప
ఆదివారం ఫిబ్రవరి 22, 2026

కుంగిన అలగనూరు ప్రాజెక్టు కట్ట ప్రాంతం

అలగనూరుకు ఆయువు పోసేలా!

నిధుల కేటాయింపునకు సీఎం సుముఖం

ఈనాడు, కడప: రాయలసీమలో సాగు, తాగునీటికి ప్రాణాధారం కర్నూలు- కడప(కేసీ) కాలువ. సుమారు 105 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ కాలువకు ఇప్పుడు మరింత మహర్దశ పట్టనుంది. అలగనూరు ప్రాజెక్ట్ ద్వారా ఏడాది పొడవునా నీటిని పారించే ప్రయత్నాలే అందుకు కారణం. ఇందుకు అవసరమైన నిధుల కేటాయింపునకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల ఆమోద ముద్ర వేశారు.

● **సాగు, తాగు నీటికి కీలకం:** తుంగభద్ర నదిపై కర్నూలు జిల్లా సుంకేశుల సమీపంలో నిర్మించిన ఆనకట్ట నుంచి కేసీ కాలువ ప్రారంభమవుతుంది. జిల్లాలో 71 కి.మీ ప్రవహిస్తుంది. ● జిల్లాకు తాగు, సాగునీటి భరోసా కల్పించడంలో అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ది కీలక పాత్ర. వర్షాకాలంలో వచ్చే అదనపు నీటిని నిల్వ చేసి వేసవిలో ఆయకట్టుకు అందించేలా మూడు టీఎంసీల నిల్వ సామర్థ్యంతో ఉమ్మడి కర్నూలు జిల్లా మిడుతూరు మండలం అలగనూరు వద్ద ఇది నిర్మితమైంది.

● **వైకాపా హయాంలో నిర్లక్ష్యం:** కేసీ కెనాల్ కింద జిల్లాలో 92 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. మైదుకూరు నియోజకవర్గంలో అత్యధికంగా 55,624 ఎకరాల ఆయకట్టు ఉంది. ఇంతటి కీలకమైన ప్రాజెక్ట్ కట్ట 2018లో కుంగింది. అయినా గత వైకాపా ప్రభుత్వం మరమ్మతులు చేపట్టకపోవడంతో ఏడేళ్లుగా నీరు నిల్వ చేయలేని దుస్థితి తలెత్తింది.

● **అందుబాటుతో అదనపు ఆదాయం:** అలగనూరు ప్రాజెక్టుతో కేసీ కాలువ ద్వారా ఏడాది పొడవునా నీరందించవచ్చు. ఇందుకుగాను రూ. 36 కోట్లు వెచ్చించి మరమ్మతులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రెండు పంటల సాగు ద్వారా ఏటా రైతులకు రూ.200 కోట్ల అదనపు ఆదాయం సమకూరనుందని అంచనా.

కనులపండువగా శ్రీవారి కల్యాణం

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: డాక్టర్ ఎంవీఆర్ ఆర్టీపీపీలోని వెంకటేశ్వరస్వామి దేవస్థానం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని చేపట్టిన బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కల్యాణాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు చేశారు. తిరుమల నుంచి వచ్చిన శేష వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను మేళతాళాల మధ్య ఊరేగింపుగా తోడ్కొని వెళ్లారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సహిత వెంకటేశ్వరస్వామి కల్యాణాన్ని నిర్వహించారు. ఆర్టీపీపీ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరులో కోడి.. లంచాలు మేస్తోంది

● మాంసం మార్కెట్ పేరిట వసూళ్లు ● పుర ఖజానాకు చేరని వ్యాపారుల సొమ్ము

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ఎక్కడైనా కోడి దాణా తింటుంది కానీ లంచాలు తింటుందా అని అంటారా! ప్రొద్దుటూరులో పరిస్థితిని పరిశీలిస్తే మీరే అంటారు మరి. కోడిని అడ్డుపెట్టుకుని కొందరు లంచాలు మేస్తున్నారు. పుర ఖజానాకు చేరాల్సిన వ్యాపారుల సొమ్మును తమ జేబుల్లోకి నెట్టి నింపుకొంటున్నారు. ఈ విషయమై అటు వ్యాపారులు, ఇటు రాజకీయ పార్టీలు గగ్గోలు పెడుతున్నా అధికారులు తమకేం తెలియదనడం ఇక్కడ గమనార్హం.

రసీదు ఇవ్వకముందు వ్యాపారి నుంచి డబ్బులు తీసుకుంటున్న ప్రైవేట్ వ్యక్తి

దోపిడీకి ఇలా బాటలు

ప్రొద్దుటూరు పట్టణ పరిధిలో చేపల, మాంసపు మార్కెట్ నిర్వహించే వ్యాపారుల నుంచి రోజూ వారీగా పన్ను వసూలు చేస్తుండటం ఆనవాయితీగా వస్తోంది. వేలం పాట ద్వారా ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తుంటారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పన్ను వసూలు వ్యవహారం న్యాయస్థానంలో ఉంది. దీంతో వసూలు బాధ్యతను సిబ్బందికి పురపాలక అధికారులు అప్పగించారు. ఇంతవరకు బాగానే ఉంది. సదరు సిబ్బంది తమ బాధ్యతను విస్మరించారు. వసూలు వ్యవహారాన్ని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించారు. ఇదే దోపిడీకి దారి పడేలా చేసింది.

తీసుకునేది రూ. లక్షలు.. ఇచ్చేది రూ. వేలు

పట్టణంలో దాదాపు 300 వరకు చేపలు, మాంసం విక్రయించే దుకాణాలున్నాయి. ఒక్కో దుకాణం నుంచి రోజూ రూ. 50 వసూలు చేయాలనేది నిబంధన. అందుకుగాను అధికారికంగా రసీదు ఇస్తారు. ప్రస్తుతం ఈ తీరు సాగడం లేదు. ప్రైవేట్ వ్యక్తులు పదిహేను రోజులకోసారి పన్ను వసూలు చేస్తున్నారు. రసీదులపై సీరియల్ నంబర్లు, కమిషనర్ సంతకం, ముద్ర, నిర్ణీత ధర వంటివేమీ లేవు. సేకరించిన వాటిల్లో రూ. 25,000 చొప్పున నెలకు రూ. 50,000 పుర ఖజానాకు చెల్లిస్తున్నారు. వాస్తవానికి దుకాణాల నుంచి రూ. 4 లక్షల వరకు వసూలు ఉంటోంది. మిగిలిన మొత్తం ప్రైవేట్‌తో పాటు కొందరు సిబ్బంది జేబుల్లోకి వెళ్తోంది. ఈ విషయమై మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ.. పన్ను వసూలు అంశాన్ని పరిశీలిస్తామన్నారు. నకిలీ రసీదుల అంశం తెలియదని, సమాచారం సేకరించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ధైర్యే.. సాహసే.. హరిత

బద్వేలు, బి.కోడూరు, న్యూస్‌టుడే: ఆమె పేరు హరిత. స్వస్థలం గుంటూరు జిల్లా రేపల్లె. జీవనోపాధి నిమిత్తం బద్వేలు- పోరుమామిళ్ల ప్రధాన రహదారిపై బి.కోడూరు మండలం పాయలకుంట్ల గ్రామ సమీపంలో తోపుడు బండిపై అరటి పండ్లు విక్రయిస్తోంది. శనివారం మధ్యాహ్నం ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై అక్కడికి వచ్చి దజను కావాలని అడిగారు. ఆమె వెనక్కి తిరగగానే మెడలోని బంగారు గొలుసు లాక్కునేందుకు ప్రయత్నించారు. హరిత ప్రతిఘటించడంతో గొలుసు తెగి కింద పడింది. కేకలు వేస్తున్న ఆమెను కత్తితో బెదిరించినా భయపడలేదు. ఆమె కూడా తన వద్ద ఉన్న అరటి పండ్ల కత్తితో ప్రతి దాడి చేసింది. దీంతో దొంగలు భయపడి ద్విచక్ర వాహనంపై పరారయ్యారు. సమాచారం అందుకున్న బద్వేలు పోలీసులు అప్రమత్తమై ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులు నందలూరు గ్రామానికి చెందిన శివశంకర్, శంకరయ్యగా గుర్తించారు.

ప్రమాదం నెత్తినెక్కి.. నిర్లక్ష్యంగా ప్రయాణం

ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా. . పోలీసులు తనిఖీలు చేపడుతున్నా.. కొందరు మాత్రం నిర్లక్ష్యపు ప్రయాణాలు మానుకోవడం లేదు. అందుకు పులివెందుల ప్రధాన రహదారిలో కనిపించిన ఈ దృశ్యమే నిదర్శనం. అరటి పంటను తీసుకుని వెళ్లే సమయంలో వాహనంపై కూలీలు ఇలా ప్రయాణిస్తూ కనిపించారు. ఏమాత్రం అదుపు తప్పినా ప్రమాదమని.. కుటుంబాలు కష్టాల్లో పడతాయని తెలిసీ రాకపోకలు సాగించడాన్ని పలువురు ఆక్షేపిస్తున్నారు.
- న్యూస్‌టుడే, పులివెందుల

వైకాపా జెండా పీకేస్తున్నారు!

తెదేపా గూటికి ఐదుగురు కార్పొరేటర్లు

కడప నగరపాలక, న్యూస్‌టుడే: ఎదురే లేదన్నచోట వైకాపాకు ఎదురీత మొదలైంది. ఒక్కొక్కరుగా ఆ పార్టీని వీడుతుండడంతో ఆలోచనలో పడింది. ఇప్పటికే పలువురు ఆ పార్టీని వీడారు. తాజాగా మరో ఐదుగురు కార్పొరేటర్లు జెండా పీకేస్తున్నారు. త్వరలో సైకిల్ ఎక్కడానికి సిద్ధమయ్యారు.

● **నిన్న కలహం.. నేడు రాయబారం:** సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తర్వాత చోటుచేసుకున్న పలు పరిణామాలతో వైకాపాలోని కీలక నేత ఒకరికి తెదేపా నాయకుడికి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి. ఈ నేపథ్యంలో ఆ నాయకుడి వర్గంగా కొనసాగుతున్న కార్పొరేటర్లు పార్టీ మారడానికి ఇప్పుడు సిద్ధపడ్డారు. సదరు నేతకు అత్యంత సన్నిహితులుగా, ముఖ్య అనుచరులుగా ముద్రపడిన ఆ ఐదుగురు ప్రజాప్రతినిధులు తెదేపాలోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు తెదేపా కీలక నేతతో ఇప్పటికే భేటీ అయ్యారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తాము ప్రాతినిధ్యం వహిస్తున్న స్థానాలనే తమకు కేటాయిస్తే చాలని రాయబారం నడిపినట్లు సమాచారం.

● **బలహీన పడుతున్న వైరిపక్షం:** వైకాపా నాయకుల మధ్య సాగుతున్న ఆధిపత్య పోరుతో ఆ పార్టీ శ్రేణులు విసిగి వేసారుతున్నాయి. నగరంలో ఆ పార్టీ ఇప్పటికే బలహీనపడింది. ఇలాంటి పరిస్థితులతో రానున్న స్థానిక సమరంలో తెదేపాతో ఢీకొట్టడం దుస్సాహసం అనే అభిప్రాయానికి కొందరు వచ్చినట్లు తెలిసింది. అదే సమయంలో అధికార పార్టీ తెదేపా కూడా ఆచితూచి వ్యవహరిస్తోంది. వైకాపా కోర్ టీంగా భావించే నాయకులు జెండా మార్చించడం వెనుక రాజకీయ వ్యూహాలున్నాయనే విషయమై ఆలోచిస్తోంది.

జనగణన శిక్షణకు ఉన్నతాధికారులు

ఈనాడు, కడప: కీలక ఘట్టమైన జనగణనకు ప్రభుత్వం ముమ్మర కసరత్తు చేపట్టింది. యంత్రాంగాన్ని సన్నద్ధం చేయడానికి పలు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా అమరావతిలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి శిక్షణకు కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరనాయుడు శనివారం హాజరయ్యారు. ● జిల్లాలో 5.06 లక్షల కుటుంబాలున్నాయి. జనగణన సర్వేకు 350 నుంచి 400 నివాసాలు/ 750 నుంచి 1,000 మంది జనాభాకు ఒక ఎన్యుమరేటర్‌ను నియమించాలనే అంచనాతో అధికారులున్నారు. ● ఎన్యుమరేటర్లపై సూపర్‌వైజర్లు, మండల స్థాయి పర్యవేక్షకులుంటారు. ● ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు, మండల స్థాయి పర్యవేక్షకులుగా దాదాపు మూడు వేల మంది నియామకానికి కసరత్తు చేస్తున్నారు. ● ప్రక్రియ నిర్వహణ తీరుపై మార్చిలో అధికారులకు, ఏప్రిల్‌లో ఎన్యుమరేటర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ● మే నెల నుంచి ఇంటింటికీ ఎన్యుమరేటర్లు వెళ్లి వివరాలు నమోదు చేస్తారు. ● యజమాని, ఇతర కుటుంబ సభ్యుల పేర్లు, వయస్సు, విద్యార్హతలు, వృత్తి వివరాలు నమోదు చేయనున్నారు.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ ఆదివారం (సా)	సహర్ సోమవారం (ఉ)
కడప	6.27	5.20
ప్రొద్దుటూరు	6.28	5.24

అంగన్‌వాడీలకు బీమా రక్ష

● జిల్లాలో 3,089 మందికి లబ్ధి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీలకు అనుకోని ప్రమాదం వాటిల్లితే ప్రమాద బీమా చెల్లించేలా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ప్రధాన మంత్రి జీవన జ్యోతి యోజన అమలుకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ చర్యలు తీసుకుంది. తద్వారా అంగన్‌వాడీ కార్యకర్తలకు లబ్ధి చేకూరనుంది.

● 18- 50 ఏళ్ల మధ్య నున్న సుమారు 3,089 మందికి పీఎంజేజేవై పథకం ద్వారా లబ్ధి చేకూరనుంది. ఇందుకోసం ఏటా ఒక్కొక్కరు రూ. 436 చెల్లించాల్సి ఉంటుంది. తద్వారా ఏదేని ప్రమాదం చోటుచేసుకుని మృతి చెందినా, సహజ మరణం పొందినా రూ. 2 లక్షల మొత్తం బాధిత కుటుంబాలకు అందుతుంది. యాభై ఏళ్లు పైబడిన జిల్లాలోని 1,279 మందికి ఈ పథకం వర్తించదు.

● ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కూడా అంగన్‌వాడీలకు వర్తింపజేస్తున్నారు. ఇందుకు గాను ప్రీమియంగా ఏడాదికి కేవలం రూ. 20 చెల్లిస్తే సరిపోతుంది. ఈ పథకం జిల్లాలో 4,368 మందికి వర్తిస్తోంది. ఇది కేవలం అనుకోని ప్రమాదం వాటిల్లినా వైకల్యం చెందినా బీమా వర్తిస్తుంది. మృతిచెందితే రూ. 2 లక్షలు, పూర్తి స్థాయి వైకల్యానికి రూ. 2 లక్షలు చెల్లిస్తారు. పాక్షిక వైకల్యానికి రూ. లక్ష చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

నిఘా నీడలో ఇంటర్ పరీక్షలు

నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

న్యూస్‌టుడేతో ఆర్ఐవో వెంకటేశ్వర్లు

కడప విద్య, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఈ నెల 23 నుంచి, రెండో సంవత్సరం విద్యార్థులకు 24 నుంచి పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని ఇంటర్మీడియట్ ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి(ఆర్ఐవో) వెంకటేశ్వర్లు తెలిపారు. కేంద్రాలన్నింటిలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేశామని, ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొనసాగుతుందని చెప్పారు. జిల్లాలో పరీక్షల నిర్వహణపై ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. ఇవీ ఆ వివరాలు...

బుక్‌లెట్ ఇస్తారు ● రెండో సంవత్సరం విద్యార్థులకు మాత్రం పాత విధానంలోనే పరీక్షలు సాగుతాయి. వారికి 24 పేజీల బుక్‌లెట్ ఇస్తారు. ● ఈ ఏడాది ఇంటర్‌లో ప్రభుత్వం సంస్కరణలు తెచ్చింది. మొదటి సంవత్సరం విద్యార్థులకు కొత్త విధానంలో పరీక్షలు నిర్వహిస్తాం. మొదటిసారి ఒక్క మార్కు ప్రశ్నలను ప్రవేశపెట్టారు. జవాబులు రాసేందుకు 32 పేజీల బుక్‌లెట్ ఇస్తాం.

మొత్తం 62 కేంద్రాలు

జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల నుంచి మొదటి సంవత్సరం 17,100 మంది, రెండో సంవత్సరం 16,564 మంది పరీక్షలు రాయనున్నారు. అందుకోసం 62 కేంద్రాలను ఏర్పాటుచేశాం. ● ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ పరీక్షలుంటాయి. నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశాం.

ఇదీ పరీక్షా స్వరూపం

విద్యార్థులు: 17,100(మొదటి), 16,564(ద్వితీయ)
● సమస్యాత్మక కేంద్రాలు: 09
(ఉప్పరపల్లె ఎస్‌బీఆర్ఎస్ జూనియర్ కళాశాల, ఖాజీపేట ఆదర్శ జూనియర్ కళాశాల, బి.మఠం ఏపీఎస్‌డబ్ల్యూఆర్ జూనియర్ కళాశాల, దువ్వూరు శ్రీనివాస జూనియర్ కళాశాల, కొండాపురం సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాల, యర్రగుంట్ల, వేముల, పెండ్లిమర్రి, చక్రాయపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలు)
● ఇన్విజిలేటర్లు: సుమారు 800 మంది
● ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు: 03
(ఒక్కో బృందంలో తహసీల్దార్ స్థాయి, ఏఎస్సై స్థాయి ఒక్కొక్కరు, ఒక సీనియర్ లెక్చరర్ ఉంటారు)
● సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు: 05
(ఒక్కో బృందంలో ఇద్దరు సీనియర్ లెక్చరర్లు ఉంటారు)

వసతులు.. బందోబస్తు

నిర్వహణకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లకు ఇప్పటికే శిక్షణ తరగతులు నిర్వహించాం. అన్ని కేంద్రాల వద్ద తాగునీరు, ఇతర వసతులు కల్పిస్తున్నాం. పోలీసు బందోబస్తు ఏర్పాటుచేస్తున్నాం.

ముందే పరిశీలించుకుంటే మేలు

విద్యార్థులు పరీక్ష సమయానికి అరగంట ముందుగానే పరీక్ష కేంద్రం వద్దకు హాజరుకావాలి. కేంద్రాల చిరునామాను ముందే ఒకసారి వెళ్లి చూసుకుంటే మంచిది. ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు ప్రశాంతంగా రాయాలి. ఏవైనా సందేహాలుంటే ఇన్విజిలేటర్లను మాత్రమే అడగాలి. కాపీయింగ్‌కు పాల్పడితే చర్యలు తప్పవు.

● హాల్‌టికెట్లు ఆపలేరు

విద్యార్థులు కళాశాలలకు ఫీజు బకాయిలున్నా హాల్‌టికెట్‌లను ఆపడానికి లేదు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తించాలి. వెబ్‌సైట్, వాట్సప్ ద్వారా నేరుగా హాల్‌టికెట్ పొందే అవకాశాన్నీ ప్రభుత్వం కల్పించింది. పరీక్షల దరఖాస్తులో నమోదైన ఫోన్ నంబర్‌తో నేరుగా హాల్‌టికెట్ తీసుకోవచ్చు. ప్రిన్సిపల్ సంతకం, కళాశాల స్టాంప్ అవసరం లేదు.

● **సందేహాల నివృత్తికి ఇదిగో నంబరు :** పరీక్షలను పూర్తిగా సీసీ కెమెరాల నిఘాలో నిర్వహించనున్నాం. అవి ఇంటర్ బోర్డుకు అనుసంధానమై ఉంటాయి.

విద్యార్థులు ఏవైనా సమస్యలుంటే కంట్రోల్ రూం నంబర్ 08562 - 244171కి ఫోన్ చేయొచ్చు.

యురేనియానికి ఇక రయ్ రయ్

వేముల, న్యూస్‌టుడే: ఎం.తుమ్మలపల్లె సమీపంలోని యురేనియం పరిశ్రమకు ప్రస్తుతం మబ్బుచింతలపల్లె, తుమ్మలపల్లె మీదుగా వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఒక వరుస రహదారి కావడంతో ఇరుకుగా ఉండి భారీ వాహనాలు వెళ్లేందుకు కష్టంగా ఉంటోంది. మలుపులు కూడా అధికంగా ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం చోటుచేసుకుంటుందోనని బిక్కుబిక్కుమంటూ ప్రయాణించాల్సిన దుస్థితి. ఈ నేపథ్యంలో కష్టాలు తీర్చేలా అధికారులు ప్రత్యామ్నాయంగా కొత్త రహదారి నిర్మాణాన్ని చురుగ్గా నిర్మిస్తున్నారు.

చురుగ్గా సాగుతున్న వంతెన నిర్మాణ పనులు

● కొత్త రహదారి యురేనియం భవన సముదాయం సమీపంలో ప్రారంభమవుతుంది.

● నాలుగు రోడ్ల కూడలి నుంచి మబ్బుచింతలపల్లె, తుమ్మలపల్లెకు సంబంధం లేకుండా పరిశ్రమ వరకు 6.72 కిలో మీటర్ల మేర ఉంటుంది.

● 5.04 కిలో మీటర్లు పూర్తిగా కొండ ప్రాంతంలోనే నిర్మిస్తున్నారు.

● రహదారిలో ఆరు వంతెనలు, 14 కల్వర్టులు ఏర్పాటు చేస్తారు.

● మార్గమధ్యంలోని భూమయ్యగారిపల్లె, రాచకుంటపల్లె గ్రామాలకు వెళ్లే పీఆర్ రోడ్డుకు ఇబ్బందులు లేకుండా వెక్యులర్ అండర్ పాస్ నిర్మిస్తారు.

● నిర్మాణానికి సంస్థ రూ. 49 కోట్లు వ్యయం చేస్తుండగా.. ఇందులో రూ. 30.86 కోట్లు రహదారికి, మిగిలిన రూ. 18.14 కోట్లు భూసేకరణ, ఇతరత్రా వాటికి వెచ్చిస్తున్నారు.

డీసీసీబీకి బాధ్యతలు

కడప గ్రామీణ: సహకార వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో పని చేసే సిబ్బంది సమ్మె బాట పట్టిన నేపథ్యంలో.. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, ఉప శాఖల్లో పనిచేసే వారిని ఇన్‌ఛార్జిలుగా నియమించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

ఎవరు వాళ్లు? ఎందుకొస్తున్నారు? ఏం చేస్తున్నారు?

● పని చూపిన యజమాని ఇంట్లోనే చోరీకి ఉత్తరప్రదేశ్‌కు చెందిన యువకులు పథకం పన్నారు. అడ్డొస్తే కుటుంబ సభ్యులను హతమార్చేందుకూ సిద్ధమయ్యారు. పోలీసుల రాకతో అడ్డుకట్ట పడింది.

● ఇటీవల కాలంలో జిల్లాలో చెడ్డీగ్యాంగ్‌లు సంచరించాయి. మహారాష్ట్రకు చెందిన ఈ ముఠా సభ్యులు పగలు రెక్కీలు చేసి రాత్రిళ్లు చోరీలకు పాల్పడుతుంటారు.

జిల్లాలో సమాధానం లేని ప్రశ్నలు

పూర్తిగా జల్లెడ పట్టని పోలీసుల కళ్లు

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లా జనాభా సుమారు 24 లక్షలు. ఇందులో దాదాపు అయిదారు లక్షల మంది వరకు ఇతర రాష్ట్రాలకు చెందిన వారున్నారు. వీరిలో చాలా మంది ఏళ్ల తరబడి నుంచి ఇక్కడే ఉంటూ వివిధ రకాల వ్యాపారాలు చేస్తూ ఇక్కడి వాసుల్లో ఒకరిగా కలిసిపోయి ప్రశాంత జీవనం సాగిస్తున్నారు. ఇటువంటి వారితో ఎలాంటి సమస్యా లేదు. కొందరు మాత్రం వివిధ రకాల పనుల పేరుతో వచ్చి తాత్కాలిక నివాసం ఏర్పరచుకుంటున్నారు. అడ్డదారుల్లో డబ్బు సంపాదించి తమ ప్రాంతంలో దర్జాగా బతకొచ్చని అత్యాశకు పోతున్నారు. ఇటువంటి వారు నేరాల వైపు మొగ్గుతున్నారు. వీరిపై పోలీసు శాఖ నిఘా అంతగా ఉండటం లేదనే విమర్శలున్నాయి. ఎవరు.. ఎందుకొస్తున్నారు.. ఏం చేస్తున్నారనే వివరాలేవీ జిల్లా పోలీసు శాఖ వద్ద లేవు. దీంతో ఏదేని నేరం చోటుచేసుకుంటే నిందితుల గుర్తింపు కష్టమవుతోంది.

● **ఒక్క కడపలోనే అయిదు వేల వరకు:** జిల్లా కేంద్రమైన కడప నగరంలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన తాత్కాలికంగా నివాసం ఉంటున్న వారి సంఖ్య సుమారు అయిదు వేల వరకు ఉంటుందని అంచనా. వీరిలో చాలా మంది వివిధ కర్మాగారాల్లో పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. మరి కొందరు నేరాలకు పాల్పడేందుకు అడ్డాగా చేసుకుంటున్నారు. ఇటువంటి వారు ఎక్కువగా నివసించే ప్రదేశాల్లో పోలీసులు కనీసం నెలలో రెండు సార్లు కార్డన్ సెర్చ్ నిర్వహిస్తే మేలు. ఆ దిశగా దృష్టిసారించకపోవడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ విషయమై కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పూర్తి సమాచారం సేకరించిన తర్వాతే ఎవరినైనా పనుల్లో పెట్టుకోవాలని సూచించారు. త్వరలో కార్డన్ సెర్చ్‌లు విస్తృతంగా చేపడతామని తెలిపారు.

(c) eenadu

వేంకటేశ్వరా.. వైకాపా నేతలకు సద్బుద్ధిని ప్రసాదించవా

● దేవుని కడపలో కూటమి నేతల ప్రత్యేక పూజలు

మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి చిత్రంలో కూటమి నేతలు భూపేష్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, శ్రీనివాస్ తదితరులు

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: వైకాపా కుట్రల నుంచి రాష్ట్రాన్ని కాపాడేలా చూడాలని. . వారికి సద్బుద్ధిని ప్రసాదించేలా చూడాలంటూ కూటమి నేతలు వేంకటేశ్వరస్వామిని వేడుకున్నారు. దేవుని కడపలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి, భాజపా జిల్లా అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ లంతా కలిసి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ. . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు వైకాపా నేతలు కుట్రలు పన్నుతున్నారన్నారు. శ్రీవారి లడ్డూను కల్తీ చేసి తిరుమల తిరుపతి దేవస్థానాన్ని అపవిత్రం చేశారన్నారు. అంతేకాకుండా భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వైకాపా నేతలు అపచారం చేస్తున్నారని.. అందులో భాగంగానే శాసనమండలికి చెప్పులు ధరించి వేంకటేశ్వరస్వామి చిత్రపటాలతో వెళ్లి విసిరేశారని ఆరోపించారు. వైకాపా వ్యవహార శైలిపై కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తున్నట్లు వారు వివరించారు. తెదేపా నగర అధ్యక్షుడు మన్సూర్‌అలీఖాన్, రాంప్రసాద్‌రెడ్డి, మనోజ్ కుమార్, మలిరెడ్డిచంద్రశేఖర్‌రెడ్డి, మాసాపేటశివ, శంకర్, సిలాస్, చిన్నబాబు, జీటీకుమార్ పాల్గొన్నారు.

ఎయిడెడ్ పాఠశాలలపై వేలాడుతున్న కత్తి

● తప్పుడు సమాచారంపై ఉన్నతాధికారుల విచారణ

కడప విద్య, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఎయిడెడ్ పాఠశాలలపై విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఏళ్ల తరబడి ఆరోపణలతో నిర్వహణ కొనసాగిస్తున్న వాటిపై కొరడా ఝులిపించేలా అడుగులు వేస్తోంది. రిజిస్టర్‌లో ఉన్న, ఆన్‌లైన్‌లో నమోదు చేసిన సంఖ్యకీ.. క్షేత్రస్థాయిలో పాఠశాల తరగతి గదిలో ఉన్న విద్యార్థులకు ఏ మాత్రం పొంతన లేకుండా ఉండటం, వసతుల కల్పనకు సంబంధించి పలు యాజమాన్యాలు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వంటి అక్రమాలపై విచారణ చేపడుతున్నారు. అందులో భాగంగా 40 మంది కన్నా తక్కువ సంఖ్యలో విద్యార్థులున్న బడులకు తాళం వేసేలా ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది.

యాజమాన్యాల అక్రమాలు

కడప నగరం, పులివెందుల, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు ప్రాంతాలలో పలు ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యపై, ఉపాధ్యాయుల నియామకాలకు సంబంధించి అనేక ఆరోపణలు ఉన్నాయి. కడప నగరం, పులివెందుల ప్రాంతాలలో విద్యాశాఖలోని పలువురు అధికారుల ప్రోద్బలంతో పలు ఎయిడెడ్ యాజమాన్యాలు ఇష్టానుసారంగా అక్రమాలకు పాల్పడ్డాయన్న విమర్శలున్నాయి. క్షేత్రస్థాయిలో విద్యార్థుల సంఖ్య తక్కువగా కలిగి ఉండటం, కాగితాలపై ఆ సంఖ్యను ఎక్కువగా చూపి నియామకాలు జరుపుకొనేలా చక్రం తిప్పడం, విద్యాశాఖలో అవినీతి పరుల సహకారం పరిపాటిగా మారిందని చర్చ సాగుతోంది.

విద్యాశాఖకు తప్పుడు సమాచారమిస్తూ..

ఆయా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను ఇకపై పెంచుకోకపోతే చర్యలు తప్పవని ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. విద్యార్థుల సంఖ్య పెంచని పాఠశాలలకు నోటీసులు జారీ చేసినా పరిస్థితిలో మార్పు రాకపోతే వాటిని మూసివేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఆ మేరకు జిల్లా వ్యాప్తంగా 19 పాఠశాలలను గుర్తించి ఇప్పటికే వాటికి నోటీసులు జారీ చేశారు. ఆన్‌లైన్ నమోదుకు, పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు మధ్య తేడా గమనించి పాఠశాలల సమగ్ర సమాచారాన్ని విద్యాశాఖ ఉన్నతాధికారులు సేకరించారు. తప్పుడు సమాచారాన్ని శాఖకు చేరవేస్తున్న ఆయా యాజమాన్యాలపైనా చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి.

నోటీసులు జారీ.. అనంతరం చర్యలు

ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం వచ్చాక నూతనంగా నియామకాలు చేపట్టకపోవడం, విద్యార్థుల సంఖ్యపై, ఆ యా పాఠశాలల్లో వాస్తవ స్థితిగతులపై పర్యవేక్షణ జరుగుతుండటంపై సానుకూల స్పందన కనిపిస్తోంది. ఈ విషయమై డీఈవో షంషుద్దీన్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిబంధనలు పాటించని ఎయిడెడ్ యాజమాన్యాలకు నోటీసులు జారీ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

కమ్మ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కమ్మ అవివాహిత వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' కమ్మ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఆదివారం, ఫిబ్రవరి 22న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 9154366099 & 9154772006 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● వధూవరుల బయోడేటా & ఫోటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు.

లౌకికవాదాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిది

మాట్లాడుతున్న రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్

కడప విద్య, న్యూస్‌టుడే: భారతదేశ లౌకికవాదాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్ అన్నారు. స్థానిక హరిత హోటల్‌లో శనివారం కడప సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో 'కూలిపోతున్న ప్రజాస్వామ్యం-చెదిరిపోతున్న స్వప్నం' అనే అంశంపై మాటామంతీ నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల మాట్లాడుతూ దేశ ప్రజల తలసరి ఆదాయం బాగా వెనుకబడిన ఆఫ్రికా దేశాల తలసరి ఆదాయం కన్నా తక్కువగా ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మన దేశం ఎలా విశ్వగురువుగా మారుతుందని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వాలను ప్రశ్నించకుండా, వారి ప్రజా వ్యతిరేక చర్యలను ప్రతిఘటించకుండా దేశం అభివృద్ధి చెందదన్నారు. కేంద్ర ప్రభుత్వం వారిని కీర్తించే వందిమాగదులు మత విద్వేషాలను ప్రచారం చేసుకుంటూ మతసామరస్యాన్ని దెబ్బతీస్తోందన్నారు. ఫోరం కన్వీనర్ డాక్టర్ రాజావెంగల్‌రెడ్డి, గోపాల్, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జవివే జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాం, రిటైర్డ్ ఎంఈవో నాగమునిరెడ్డి, ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ వీరసుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జల వనరుల శాఖ సీఈగా రవికిరణ్

కడప గ్రామీణ: జిల్లా భారీ నీటిపారుదల శాఖ సీఈగా రవికిరణ్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలోని నీటిపారుదల శాఖ కన్‌స్ట్రక్షన్ విభాగం ఎస్ఈగా పని చేస్తున్న ఆయనకు సీఈగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించగా శనివారం బాధ్యతలు చేపట్టారు.

విజిలెన్స్ తనిఖీలు

ఖాజీపేట: స్థానిక శ్రీ నరసింహా ఎరువుల దుకాణంపై విజిలెన్స్ అధికారులు శనివారం తనిఖీలు నిర్వహించారు. రికార్డులను పరిశీలించగా తనిఖీలలో వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించి రూ.5.29 లక్షల విలువైన ఎరువులను స్వాధీనం చేసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
క్రీడలు మరియు యువజనుల శాఖ
డాక్టర్ వై.యస్.ఆర్. రాష్ట్ర క్రీడా పాఠశాల, కడప.

టెండర్ తేదీ పొడిగింపు

ఆర్.సి.నెం. వై.యస్.ఆర్.యస్.యస్./కడప/కొనుగోలు/2025-26 తేదీ. 21.02.2026

17.02.2026వ తేదీన ఈనాడు దిన పత్రికలో క్రీడా పాఠశాలలో వినియోగ క్రీడా సామగ్రి కొనుగోలు చేయుటకు టెండరు ప్రకటించబడినది. కొన్ని అనివార్య కారణముల చేత సదరు టెండరు చివరి తేదీ 28.02.2026 వరకు పొడిగించినటు ఈ క్రింది విధముగా తెలియజేయడమైనది.

1	[illegible]	Date: 28.02.2026	Time: 01:00 PM
2	[illegible]	Date: 28.02.2026	Time: 03:00 PM
3	[illegible]	Date: 28.02.2026	Time: 05:00 PM

[illegible] 9000182966, +91 9989441014.

సం/- జాయింట్ కలెక్టర్ & అధ్యక్షులు, జిల్లా కొనుగోలు కమిటీ, కడప.

ప్రత్యేక అధికారి, డాక్టర్ వై.యస్.ఆర్. క్రీడా పాఠశాల మరియు జాయింట్ కలెక్టర్, కడప.

ఎర్రచందనం అక్రమ రవాణా కట్టడికి చర్యలు

నచికేత్ విశ్వనాథ్, ఎస్పీ

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లాలో ఎర్రచందనం అక్రమ రవాణాను కట్టడి చేసేందుకు కృషి చేయాలని ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ అన్నారు. మహిళల భద్రతపై గ్రామీణ కాలనీల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం మైదుకూరు, రాజంపేట పోలీసు సబ్ డివిజన్ల పోలీసులతో ఎస్పీ సమీక్ష నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై తనిఖీలు చేపట్టాలన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో రౌడీషీటర్లు, గొడవలు సృష్టించే వారిపై నిఘా ఉంచాలన్నారు. గ్రామాల్లో పల్లెనిద్ర చేపట్టాలన్నారు. చోరీ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. నేర చరిత్ర కలిగిన వారిపై నిఘా ఉంచాలన్నారు. సమావేశంలో ఏఎస్పీ ప్రకాష్‌బాబు, రాజంపేట ఏఎస్పీ మనోజ్‌రామనాథ్ హెగ్డే, డీఎస్పీలు రాజేంద్రప్రసాద్ సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

గజ్జల మల్లారెడ్డి జీవన సాఫల్య పురస్కారాల ప్రదానోత్సవం

వైవీయూ, న్యూస్‌టుడే: పాత్రికేయ రంగంలో విలువల వైతాళికులు గజ్జల మల్లారెడ్డి అని తెలంగాణ అంబేడ్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య గంటా చక్రపాణి అన్నారు. కడపలో యోగి వేమన విశ్వవిద్యాలయంలో గజ్జల మల్లారెడ్డి ట్రస్ట్, వైవీయూ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం గజ్జల మల్లారెడ్డి జీవన సాఫల్య పురస్కారాలను పలువురికి ప్రదానం చేశారు. ఆంధ్రజ్యోతి దినపత్రిక పూర్వ సంపాదకులు కండ్లకుంట శ్రీనివాస్ (2022-23) సంవత్సరానికి, ప్రజాశక్తి పూర్వ సంపాదకులు తెలకపల్లి రవికి (2023-24)కి, సీనియర్ పాత్రికేయులు రామచంద్రమూర్తికి (2024-25) సంవత్సరానికి గజ్జల మల్లారెడ్డి జీవన సాఫల్య పురస్కారాలు అందజేసి రూ.50 వేల నగదు, జ్ఞాపికలతో సత్కరించారు. గజ్జల మల్లారెడ్డి ట్రస్ట్ కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి, చక్రపాణి, వైవీయూ వీసీ రాజశేఖర్, పాల్గొన్నారు.



గజ్జల మల్లారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన మల్లారెడ్డి జీవన సాఫల్య పురస్కార గ్రహీతలతో ప్రముఖ అతిథులు

భార్య సంతాప సభకు వచ్చి.. తిరిగి రాని లోకాలకు



హేమసుందర్ (పాత చిత్రం)

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: భార్య సంతాప సభకు వచ్చిన భర్త రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన కడప ట్రాఫిక్ ఠాణా పరిధిలో చోటు చేసుకుంది. ట్రాఫిక్ సీఐ సురేశ్‌రెడ్డి వివరాల ప్రకారం. . కడప మహావీర్ కూడలి సమీపంలోని బహుళ అంతస్తు భవనంలో నివాసముంటున్న హేమసుందర్ (56) హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో సివిల్ ఇంజినీర్‌గా పని చేస్తున్నారు. ఆయన భార్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో రెండు రోజుల కిందట నిర్వహించిన సంతాప సభకు కడప వచ్చారు. అనంతరం తిరిగి వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకునే క్రమంలో శనివారం మహావీర్ కూడలి సమీపంలో నడుచుకుంటూ వెళ్తుండగా కలెక్టరేట్ వైపు నుంచి వస్తున్నఓ లారీ డ్రైవర్ అతి వేగంగా వచ్చి ఆయన్ను ఢీకొట్టడంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడి సోదరుడు పార్థసారథి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

ఇద్దరు నేరస్థుల అరెస్టు

● రూ.25 లక్షల విలువైన బంగారు, వెండి నగల స్వాధీనం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: జల్సాలకు అలవాటుపడి ఖర్చుల కోసం దొంగతనాలను ఎంచుకున్న ఇద్దరు నిందితులు అనంతపురం, కడప నగరాల్లో జరిగిన పలు చోరీ కేసుల్లో పట్టుబడి కటకటాలపాలయ్యారు. నగర డీఎస్పీ శ్రీనివాసరావు శనివారం వివరాలు వెల్లడించారు. తొలుత నిందితులు బాషా అలియాస్ కురుబ రామంజనేయులు (నవోదయ కాలనీ, అనంతపురం), వల్లెపు ప్రసాద్ (శ్రీరామ్‌నగర్, కడప)ను విలేకరుల ఎదుట ప్రవేశపెట్టారు. నిందితుల్లో ఒకడైన బాషా బేల్దారి పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. కూలీ డబ్బులు జల్సాలకు సరిపోక సులువుగా డబ్బు సంపాదనకు చోరీలను ఎంచుకున్నాడు. ఇతడిపై పామిడి పోలీస్‌స్టేషన్‌లో పోక్సో కేసు కూడా ఉంది. ఈ కేసులో కడప జైలుకు పంపగా.. అక్కడ వల్లెపు ప్రసాద్‌తో పరిచయమైంది. జైలు నుంచి విడుదలయ్యాక ఇద్దరూ కలిసి మళ్లీ చోరీల బాట పట్టారు. ఈ క్రమంలో కడప నగరంలో రెండు ద్విచక్ర వాహనాలు, గుత్తి, బుక్కరాయసముద్రం, అనంతపురం పోలీస్‌స్టేషన్ల పరిధిలో తాళం వేసిన ఇళ్లకు కన్నాలేసి బంగారు, వెండి నగలు దొంగలించారు. చోరీ సొత్తును బాషా ఇంట్లో దాచి పెట్టారు. వాటిని అమ్మేందుకు శనివారం అనంతపురంలోకి ద్విచక్ర వాహనంపై వస్తూ పోలీసులకు చిక్కారు. నిందితుల నుంచి సుమారు రూ.25 లక్షలు విలువచేసే నెక్లెస్‌లు, గొలుసులు, ఉంగరాలు, కమ్మలు, కాళ్లపట్టీలు, కడియాలు, రెండు బైకులు స్వాధీనం చేసుకున్నారు.

వివరాలు వెల్లడిస్తున్న అనంతపురం నగర డీఎస్పీ శ్రీనివాసరావు

విద్యుదాఘాతంతో అడవి పంది మృతి

● నలుగురిపై కేసు నమోదు

దువ్వూరు, న్యూస్‌టుడే: దువ్వూరు మండలం నీలాపురం అటవీ పరిధిలో విద్యుదాఘాతంతో అడవి పంది మృతి చెందింది. నీలాపురం గ్రామానికి చెందిన రైతు వన్యప్రాణుల నుంచి పంట రక్షణకు ఏర్పాటు చేసిన విద్యుత్తు తీగలు తగిలి అడవి పంది మృతి చెందినట్లు వనిపెంట అటవీ అధికారి చలపతి నాయుడు తెలిపారు. దానిని నిందితులు కోసి మాంసపు ముద్దలుగా చేశారు. సమాచారం అందుకున్న అటవీ అధికారులు యజమానితో పాటు మరో ముగ్గురిపై కేసు నమోదు చేశారు.

ఏడు తులాల బంగారం అప్పగింత

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: రాత్రి వేళల్లో తాళం వేసిన ఇళ్లనే లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. కేసు వివరాలను శనివారం సాయంత్రం ఏఎస్పీ విభుకృష్ణ వెల్లడించారు. ప్రొద్దుటూరు పెన్నానగర్‌కు చెందిన షేక్ నౌమాన్ అలియాస్ మస్తాన్‌ను తాళం వేసిన ఇళ్లనే లక్ష్యంగా చేసుకుని ఆభరణాలు, నగదు, బైకులు దొంగలిస్తున్నాడు. గత నెల జనవరిలో ప్రొద్దుటూరులోని బాలాజీనగర్-2లో చోరీకి పాల్పడ్డాడు. ఈ క్రమంలో మోడంపల్లి క్రాస్‌రోడ్డు వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానం రావడంతో అదుపులోకి తీసుకుని విచారించగా చోరీల విషయం వెలుగులోకి వచ్చింది. 7 తులాల బంగారం, బైక్ స్వాధీనం చేసుకున్నారు. అతనిపై పలు ప్రాంతాల్లో చోరీ కేసులు నమోదయ్యాయి. రెండో పట్టణ ఠాణా సీఐ వంశీనాథ్, ఎస్.ఐలు మహబూబ్‌బాషా, రాఘవేంద్రరెడ్డి, సిబ్బందిని ఏఎస్పీ అభినందించారు.

వివరాలు వెల్లడిస్తున్న ఏఎస్పీ విభుకృష్ణ చిత్రంలో పోలీసులు

పంజాబ్ నేషనల్ బ్యాంక్ punjab national bank
స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ (CO-SAM)
[illegible] విజయవాడ-520007.

రుణగ్రహీత/హామీదార/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

[illegible] సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (SARFAESI) [illegible] రుణ ఖాతా నెం. 591700NC00000193. [illegible]

591700NC00000193 TLPHL	24,12,000	23,71,176	51,775.82	0.00	0.00		24,22,951.82

[illegible]

తేది: 20.02.2026, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

ఇండియన్ బ్యాంక్ Indian Bank ALLAHABAD
కడప బ్రాంచ్, [illegible] ఫోన్ నెం.: 08562-241816

స్థిరాస్తుల విక్రయమునకు అమ్మకం ప్రకటన "అపెండిక్స్-IV-A" (నిబంధన 8(6) అంశాలు చూడండి)

[illegible]

1. M/s MDH Wheels Private Limited [illegible]
2. [illegible] (M/s MDH Wheels Private Limited [illegible])
3. [illegible] (M/s MDH Wheels Private Limited [illegible])
4. [illegible] (M/s MDH Wheels Private Limited [illegible])
5. [illegible] (M/s MDH Wheels Private Limited [illegible])
6. [illegible] (M/s MDH Wheels Private Limited [illegible])
7. M/s MDH TVS [illegible]

[illegible] రిజర్వు ధర: రూ.2,51,10,000/- [illegible] రూ.25,11,000/- [illegible] రూ.1,00,000/- [illegible]

ఇ-వేలం తేది & సమయం : 13-03-2026 ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం గం.04.00

[illegible] https://baanknet.com [illegible] support.BAANKNET@psballiance.com [illegible] 8291220220 [illegible]

తేది: 20.02.2026, ప్రదేశం: కడప సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెని 7382114647.

HEALTH & CARE

మనోహరి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్
యూరాలజీ & ఐవిఎఫ్ సెంటర్
548, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి,
0877-2220244, 7659077770
కిడ్నీలో రాళ్ళు?
ఇప్పుడు ప్రపంచంలోనే అత్యాధునిక థూలియం లేజర్ ద్వారా కుట్టు, కోత లేకుండా చికిత్స
కిడ్నీ మూత్ర, లైంగిక, సంతాన లేమి & క్యాన్సర్ సమస్యలు
యూరాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రో, ల్యాపరోస్కోపి, టెస్ట్‌ట్యూబ్ బేబి సెంటర్
Dr. K.HARSHA
MBBS, MS, MCH(Urology), FEU, FMAS, DMAS
CONSULTANT UROLOGIST & ANDROLOGIST

GYNAECOLOGY

ఇందిర హాస్పిటల్
స్త్రీ సంబంధిత వ్యాధులు, ప్రసూతి వైద్యశాల
శివశక్తి కళ్యాణ మండపం దగ్గర, ప్రశాంతి నగర్, తిరుపతి.
గత 20 సం॥లుగా రెడ్డి & రెడ్డి కాలనీ ఇందిర క్లినిక్‌లో సేవలందించిన డా॥ యం.మమత గారిచే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడుతున్న హాస్పిటల్
డా॥ యం.మమత MBBS, MD(OBG) స్త్రీల వైద్యనిపుణులు
0877-2222606
7337556382

CARDIOLOGY

డా॥సి.వెంకటరమణ, M.D., D.M., (కార్డియాలజీ) ప్రముఖ గుండె వైద్యనిపుణులు, సంపూర్ణ గుండె చికిత్స ఇ.సి.జి.2డి & కలర్ డాప్లర్, చిన్నపిల్లలు గుండె స్కానింగ్, ఫేస్‌మేకర్, ఇంప్లాంటేషన్, 24 గం.లు ఇంటెన్సివ్‌కేర్ స్త్రీ వైద్యనిపుణులు డా॥ఆర్.నిరుపమ MBBS, D.G.O. (24 గం.లు ఎమర్జెన్సీ, ICU, Cathalab CTOT OT, అడ్వాన్స్‌డ్ సర్జికల్, లేబర్‌రూమ్ కలదు.) Dr. ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ, EHS, WJHS, All Types of ఇన్సూరెన్స్ కలవు. APSPDCL, ప్రభుత్వ ఉద్యోగులకు రీ ఎంబర్స్‌మెంట్ కలదు. వెంకటరమణ హార్ట్ & మెటర్నిటి హాస్పిటల్, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 0877-2258183, 94901 09100.

CHEST PHYSICIAN

S.V. అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, డా॥ ఎస్. సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశ వ్యాధుల నిపుణులు New Address. 1st లైట్‌క్రాస్, D.B.R. రోడ్, తిరుపతి. ✆ 74161 10259.

డా॥ గండికోట గురుప్రసాద్, M.D., (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌సైన్ హాస్పిటల్, # 18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), కె.టి.రోడ్డు, తిరుపతి. ✆ 80999 37392, 80999 37393.

RHEUMATOLOGY

డా॥ దామోదరం, MD, DM (NIMS), సీనియర్ రుమటాలజిస్ట్, కీలవాతం నిపుణులు, శుభోదయ రుమటాలజీ హాస్పిటల్, Opp: Raj Tyres, రామానుజ సర్కిల్ దగ్గర, తిరుచానూరు రోడ్డు, తిరుపతి. సంప్ర: 77023 22499.

NEURO

సుధాకర్ న్యూరో క్యూర్
★ పక్షవాతం, మూర్ఛ వ్యాధి
★ తలనొప్పి, మెడ నొప్పి, నడుమునొప్పి
★ నరములు, కండరముల జబ్బులు
★ మెదడు & వెన్నెముక ఇన్‌ఫెక్షన్
★ తల, కాళ్లు చేతులు వణుకుట
★ మతిమరుపు, నిద్ర & మానసిక సమస్యలు
డా॥ యమ్. సుధాకర్ రావు
MD(GOLD MEDALIST), DM (NEURO), EX-ASSISTANT PROFESSOR (SVIMS) CONSULTANT NEUROLOGIST
మెదడు, వెన్నెముక, నరముల వైద్య నిపుణులు
10-3-206/ఎ2, వెంకటరమణ హార్ట్ మెటర్నటీ హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి
0877-2250600
9246770603

Dr. T.M.NAGESH, M.D., D.M. (Neuro), 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యూ, పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి, వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సంప్ర॥ పద్మావతి మల్టీ స్పెషాలిటీ, 1-6-12E, ఆర్.ఎస్. గార్డెన్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్ ప్రక్కన, రామవేంద్ర స్వామి మఠం దగ్గర, తిరుపతి. ✆ 0877-2231599, 2230331, 85005 15515.

డా॥ నిరంజన్‌బాబు, MD (MED), DM, Neuro, పక్షవాతం Stokes, I.C.U (24 hrs), ఫిట్స్ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, తల తిరుగుట, తిమ్మిర్లు, మెడ, నడుము, కండరాల నొప్పులు. సంప్ర॥ సాయినారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, DBR హాస్పిటల్ వెనుక, మారుతీ నగర్, తిరుపతి. ✆ 94944 03825.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్

REAL ESTATE

గుంటూరుసిటీలో, గోరంట్లలాం, JKC రోడ్డు, ఇన్నర్‌రింగ్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర : 9399955545.

HOUSE FOR SALE

ప్రొద్దుటూరు వసంతపేట, టెలిఫోన్ కాలనీలో ఉన్న 4.2 సెంట్లు స్థలంలో ఉన్న 2 ఇళ్ళు అమ్మకానికి కలవు. Cont: 8806514048, 9849824270.

LAND FOR SALE

సూరప్పగూడెం, భీమడోలు, ఏలూరు జిల్లా - 15 ఎకరాల కొబ్బరి తోట, 2 బోర్లు, డ్రిప్, NH-16 కి దగ్గరలో, ప్లాట్స్ /రియల్ ఎస్టేట్‌కి అనుకూలం. సంప్రదించవలసిన కాంటాక్ట్ నెంబర్: 9704322999, 7337228262.

PLOT FOR SALE

Plot for sale. 5cents in A1 Colony, Saipeta, near Vinayaka Nagar, Kadapa. Interested parties can call to below number for further details. Contact: 9764770492.

JOBS

Wanted Teachers L.K.G to V Class & VI to X Class Part time/Full time Hostel Facility for Non Local, Kadapa. ✆ 9866300506.

ప్రొద్దుటూరు శ్రీ వాసవి పారా మెడికల్ కాలేజి నందు పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Qua: డిగ్రీ సెల్: 8341041767, 9885837730.

పల్లా హాస్పిటల్ 7 రోడ్స్ సర్కిల్ కడప నందు పనిచేయుటకు వార్డు బాయిస్, O.T. టెక్నీషియన్స్, నర్సింగ్ స్టాఫ్ కావలెను. Cont: 9849040153.

విజయవాడ అన్నదానంలో శాఖాహార వంట చేయుటకు అనుభవం గల వంటమేస్త్రీ కావలెను. హిందువులు మాత్రమే. వంట సమయం: 5AM to 7PM ✆9100427894

హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు మంచి అవకాశం, మీరు వర్కర్స్‌ని పంపితే మొదటినెల 5వేలు కమీషన్, వర్కర్స్ జీ:15k, ఫ్రీవసతి,ఫుడ్. 8121541212

కడప జిల్లా వేంపల్లె లోని ప్రముఖ హైస్కూల్‌లో పనిచేయుటకు టీచర్స్, ఆయమ్మ, సెక్యూరిటీగార్డ్, ఫ్లోర్ ఇన్‌చార్జ్, కేర్‌టేకర్లు కావలెను. భోజనం, వసతి కల్పించబడును. సం॥: 7396879051, 9502485242.

MARKETING/ SALES

ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. అనుభవం కలవారికి ప్రాధాన్యత, ఆకర్షణీయమైన జీతం. మీ బయోడేటా & ఫోటోను What's app ద్వారా పంపగలరు. సెల్: 9848043344.

FACULTY/ TEACHERS

Wanted Teachers for all the Subjects. Pre-Primary, Primary and Higher Classes. Contact: 7989434503.

DRIVERS

JCB/ LORRY/ TRACTOR డ్రైవింగ్ లైసెన్స్ మరియు అనుభవము కలిగిన డ్రైవర్లు కావలెను. Contact No: 92468 73222.

TOURS AND TRAVELS

శ్రీలంక 4/3న, 4/4న ముక్తినాథ్, నేపాల్, 26/5న యమునానది పుష్కరాలకు చార్‌ధామ్, జులైలో అమర్‌నాథ్, జూన్‌లో కైలాస్ మానస సరోవరం, శ్రీదుర్గా టూర్స్. ✆ 94901 19768

ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
రూ॥ 330/- మాత్రమే
Contact:
KDP: 9989997626
8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

SAVE TIME AND MONEY BY BOOKING EENADU CLASSIFIED

(c) eenadu

40 సంవత్సరాల అనుబంధం ఇప్పుడు సరికొత్త రూపంలో
40 YEARS OF TRUST
అద్భుతమైన వెరైటీలు.. అన్‌లిమిటెడ్ ఆఫర్లు
మన.. రాజంపేట లో అంతులేని వస్త్ర వైభవం
నేడే శుభారంభం
ఉదయం 10:30 ని॥లకు
CHANDANA SHOPPING MALL
నిధి అగర్వాల్ చేతుల మీదుగా గొప్ప ప్రారంభం
ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న విశిష్ట అతిథులు
శ్రీ పెద్దిరెడ్డి మిదున్ రెడ్డి గారు
పార్లమెంట్ సభ్యులు
శ్రీ A అమరనాథ్ రెడ్డి గారు
శాసనసభ సభ్యులు
శ్రీ పోలా శ్రీనివాస రెడ్డి గారు
మునిసిపల్ చైర్మెన్ రాజంపేట
శ్రీ జగన్ మోహన్ రాజు గారు
రాజంపేట నియోజకవర్గ ఇంచార్జి
శ్రీ చెంగలరాయుడు గారు
మాజీ శాసన మండలి సభ్యులు
శ్రీ మేడా రఘునాథ రెడ్డి గారు
రాజ్య సభ సభ్యులు
శ్రీ పోతుగుంట రమేష్ నాయుడు గారు
శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్
శ్రీ సాయి లోకేష్ గారు
రాజంపేట BJP ఇంచార్జి
శ్రీ చొప్ప ఎల్లారెడ్డి గారు
అన్నమయ్య యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్
శ్రీ ఎల్లటూరి శ్రీనివాస రాజు గారు
జనసేన నాయకులు
ప్రారంభోత్సవ ఆఫర్లు మిస్ కాకండి !!
SAREE WEAR
2 NOS. షిఫాన్ శారీస్ / డోలా శిల్క్ శారీస్ ₹349
2 NOS. సూరత్ శారీస్ ₹399 ₹444
2 NOS. బెనారస్ ఫ్యాన్సీ శారీస్ ₹444 ₹555
2 NOS. లెనిన్ శిల్క్ శారీ ₹666
2 NOS. కుప్పడం పట్టు శారీ ₹899 ₹999
2 NOS. ధర్మవరం లెహంగా ₹1499
2 NOS. డిజిటల్ లెహంగా ₹1099
2 NOS. పట్టు శారీ ₹1699 ₹1899
2 NOS. మార్బుల్ షిఫాన్ ₹399
2 NOS. శిల్క్ కోటా శారీస్ ₹1599
2 NOS. సూరత్ క్యాట్‌లాగ్ ₹1299
2 NOS. పట్టు శారీ ₹555 ₹666
KIDS WEAR
3 NOS. బాయ్స్ షర్ట్స్ ₹599
2 NOS. బాయ్స్ కాప్రి ₹299
2 NOS. గర్ల్స్ ఫ్యాన్సీ ఫ్రాక్ ₹799
3 NOS. బాయ్స్ ఫ్యాంట్స్ ₹499
4 NOS. బాయ్స్ నిక్కర్ ₹499
5 NOS. గర్ల్స్ టి షర్ట్స్ ₹499
2 NOS. కుర్తాపైజమా ₹499
2 NOS. బాయ్స్ ఫుల్ సూట్ ₹1199
5 NOS. గర్ల్స్ స్కర్ట్స్ ₹299
2 NOS. బాయ్స్ షేర్వానీస్ ₹699
2 NOS. గర్ల్స్ గాగ్రాస్ ₹1199
5 NOS. గర్ల్స్ ప్లాజో ఫ్యాంట్స్ ₹399
1 NOS. లెగ్గిన్ / కుర్తా / చున్నీ ₹99
3 NOS. ప్లాజో బాటమ్ ₹499
2 NOS. జైపూర్ కుర్తీ ₹599
3 NOS. ఆఫర్ కుర్తీస్ ₹499 ₹599
5 NOS. డ్రెస్ మెటీరియల్ ₹999
2 NOS. పటియాలా సెట్స్ ₹1399
2 NOS. లాంగ్ ఫ్రాక్స్ ₹1999
2 NOS. కాటన్ నైటీస్ ₹249
ఫ్యాంట్ బిట్ / షర్ట్ బిట్ ₹199
Raymond ఫ్యాంట్ - షర్ట్ బిట్ 2+1
TWILLS UPTO 40%
Reid & Taylor ఫ్యాంట్ బిట్ 2 @ ₹499
THE ARVIND STORE ఫ్యాంట్ - షర్ట్ బిట్ ₹333
* T&C APPLY
డబుల్‌కాట్ బెడ్‌షీట్ 1 @ ₹333
కాటన్ బ్లాంకెట్ 1 @ ₹130
దివాన్ సెట్స్ 2 @ ₹599
పిల్లో కవర్స్ 2 @ ₹79
CHANDANA SHOPPING MALL
Infinite choices for every occasion
శారీస్ • ఉమెన్స్‌వేర్ • మెన్స్‌వేర్ • కిడ్స్‌వేర్
/chandanashoppingmall
అంతర్జాతీయ ఫ్యాషన్లు ₹99 నుండే ప్రారంభం
R.S రోడ్, రాజంపేట
Ph : 9133388706

(c) eenadu

రాజంపేట

•రాజంపేట • బద్వేలు

కోదండ రాముడి అభిషేకం నయనానందం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట కోదండ రామాలయంలో వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ అభిషేక క్రతువు నయనానందంగా సాగింది. స్వామివారికి శనివారం తితిదే ఉద్యోగి మధు పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం మూలవరులను సుందరంగా అలంకరించారు. పురుషోత్తముడి దర్శన భాగ్యం కోసం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో కోలాహలం నెలకొంది.

పట్టువస్త్రాలు తీసుకొస్తున్న తితిదే ఉద్యోగి మధు →

వైభవం.. మల్లేశ్వర స్వామి కల్యాణం

నందలూరు : మండలంలోని చింతకాయలపల్లెలో వెలసిన శ్రీ బోళ మల్లేశ్వరస్వామి ఆలయంలో శనివారం కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. మాజీ సర్పంచ్ గంగినాయుడు ఆధ్వర్యంలో స్వామివారిని ముందుగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం ఎద్దుల బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి ప్రారంభించారు. ఈ పోటీల్లో ఓబులంపల్లెకు సతీష్ కుమార్ రెడ్డి వృషభాలు ప్రథమస్థానంలో నిలిచాయి. అట్లూరు మండలం కోనరాజుపల్లెకు చెందిన వీరారెడ్డి, చాపాడుకు చెందిన శ్రీకాంత్ రెడ్డి వృషభాలు ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి.

గోపవరం, బద్వేలు గ్రామీణ : బద్వేల్, రాజుగారి వీధిలోని ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఆలయ వార్షికోత్సవాన్ని శనివారం కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం దర్శనం కల్పించారు. బద్వేలు ఎమ్మెల్యే సుధ, పురపాలక ఛైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, పలువురు వైకాపా నాయకులు పాల్గొని ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తెలుగు భాషాభివృద్ధికి కృషి

కొత్తమాధవరం(ఒంటిమిట్ట), న్యూస్‌టుడే: నేటితరం యువత మాతృభాష తెలుగుకు పట్టం కట్టాలని కొత్తమాధవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గుడిమి అంబేడ్కర్ అన్నారు. ఈ పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఆధునిక యుగంలో అమ్మభాషను అటకెక్కించి అన్నిచోట్ల పరభాషను విధిగా వాడేస్తున్నారని వివరించారు. తెలుగు భాష పరిరక్షణకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ప్రతిభ చాటిన వారికి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు కేశవరెడ్డి, చెంచయ్య, గోపీనాథ్ పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రింటర్ వితరణ

సుండుపల్లి, న్యూస్‌టుడే: సుండుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు పోలిమేరపల్లె గ్రామ తెదేపా నాయకుడు రెడ్డిశేఖర్‌రాజు ప్రింటర్ వితరణగా అందించారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి మహేష్‌నాయుడు, మండల అధ్యక్షుడు రమేష్ నాయుడు చేతుల మీదుగా శనివారం పాఠశాలకు అందజేశారు. దాతను హెచ్‌ఎం షకీర బేగం, ఉపాధ్యాయులు అభినందించారు.

అధిక ధరకు యూరియా పంపిణీ

బి.కోడూరు, న్యూస్‌టుడే: మండల పరిధి మున్నెల్లి గ్రామ రైతు సేవా కేంద్రంలో శనివారం అధిక ధరలకు యూరియా పంపిణీ చేశారని ఐత్రంపేట తెదేపా సర్పంచి భర్త పవన్ ఆరోపించారు. రూ.300 ధరకు అమ్మాల్సిన సిబ్బంది.. రూ.420 విక్రయించారని విమర్శించారు. జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బాలలు.. కరాటే వీరులు

సుండుపల్లి, న్యూస్‌టుడే: ఆటపై ఉన్న ఇష్టం.. నిరంతర సాధన వాటి ఫలితమే విజయం అని నిరూపిస్తున్నారు సుండుపల్లికి చెందిన పలువురు విద్యార్థులు. క్రమం తప్పకుండా శిక్షణ తీసుకుంటూ చదువుతో పాటు కరాటేలో రాణిస్తున్నారు. ఇటీవల విశాఖపట్టణంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో పాల్గొని.. పలు విభాగాల్లో బంగారు, వెండి, రజత పతకాలు కైవసం చేసుకున్నారు. ఆ విద్యార్థుల మనోగతం వారి మాటల్లో..

సుండుపల్లి: కరాటే సాధనలో విద్యార్థులు

మరిన్ని పతకాలు సాధిస్తా

రాష్ట్ర స్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించడం ఆనందంగా ఉంది. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధిస్తా. నాన్న రవీంద్రనాయుడు బాగా ప్రోత్సహిస్తారు. తరచూ శిక్షణకు హజరై.. మెలకువలు నేర్చుకుంటా.

- అభినాష్, తొమ్మిదో తరగతి

ఆనందంగా ఉంది

కరాటే పోటీల్లో బంగారు పతకం సాధించడం ఆనందంగా ఉంది. రెండేళ్లుగా చేస్తున్న సాధనకు తగిన ఫలితం దక్కింది. తండ్రి నాగరాజ సూచనలతో, ఉపాధ్యాయుల సలహాలతో మరింత సాధన చేసి ప్రతిభ చూపుతా.

- అనంతరామ్, ఏడో తరగతి

జాతీయ స్థాయిలో రాణిస్తా

మా నాన్న వెంకటరమణ ప్రథమ చికిత్స నిపుణుడిగా సేవ లందిస్తున్నారు. మా తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల సహకారంతో రెండేళ్లుగా కరాటేలో శిక్షణ తీసుకుంటున్నాను. జనవరిలో విశాఖపట్టణంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో స్వర్ణ పతకం సాధించాను. మరింత శిక్షణతో జాతీయ స్థాయిలో రాణించాలన్నదే లక్ష్యం.

- దీక్షిత, ఏడో తరగతి

మరింత సాధన చేస్తా

మా నాన్న వెంకటేశ్వర్లు ప్రోత్సాహం, ఉపాధ్యాయుల శిక్షణతో రెండేళ్లుగా కరాటేలో సాధన చేస్తున్నా. మెలకువలు నేర్చుకున్నా. జనవరిలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించాను. మరింత కష్టపడి భవిష్యత్తులో ఉన్నతస్థాయికి వెళ్లాలని కోరిక.

- నవనీత్, అయిదో తరగతి

'దేవుడి పేరుతో భూములు ఆక్రమించారు'

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: దేవుడు పేరుతో భూములు ఆక్రమించుకున్న ఘనత రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటికే దక్కుతుందని నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు విమర్శించారు. పట్టణంలోని తెదేపా కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. పేదలకు కోసం నిర్మించిన తితిదే కల్యాణ మండపం, ఆకేపాటి ఎస్టేట్‌లో ఎలా నిర్మించారని ప్రశ్నించారు. ఆకేపాటి భూ దందాపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ సుబ్బనరసయ్యనాయుడు, ఒంటిమిట్ట జడ్పీటీసీ ముద్దుకృష్ణారెడ్డి, తితిదే రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్ పాల్గొన్నారు.

స్పందించారు.. పరిష్కరించారు

సుండుపల్లి, న్యూస్‌టుడే: సుండుపల్లి కె.బి.వీధిలోని మురుగునీటి కాలువలో పంచాయతీ సిబ్బంది పూడిక తొలగించారు. ఈ సమస్య 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికన ప్రచురితమైంది. దీనిపై స్పందించిన అధికారులు పూడికను తొలగించేలా చర్యలు తీసుకున్నారు.

రోడ్డుపై మురుగు.. పట్టించుకునేది ఎవరు!

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: బద్వేలు పురపాలికలోని పోరుమామిళ్ల రోడ్డులో కాల్వ గట్టు దర్గా వద్ద అపరిశుభ్రంగా మారింది. దీంతో అటుగా వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఇక్కడ మురుగు కాలువను నిర్మించాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని అక్కడి వారు అంటున్నారు. ఈ విషయమై పురపాలిక కమిషనరు నరసింహారెడ్డిని వివరణ కోరగా త్వరలోనే అక్కడ మురుగు కాలువను నిర్మిస్తామన్నారు.

ఉపాధ్యాయల సమస్యల పరిష్కారానికి వినతి

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: ఉపాధ్యాయల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యామ్‌సుందర్‌రెడ్డి కోరారు. స్థానిక కార్యాలయంలో శనివారం జోనల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల వేళ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ నెల 26 నుంచి చేపట్టే దశలవారీ ఉద్యమాలకు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. నాయకులు శ్రీనివాసులరెడ్డి, సర్దార్, సురేంద్రనాథ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, గురయ్య రమణారెడ్డి, భూపాల్‌రెడ్డి, సుబ్బయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యామ్‌సుందర్‌రెడ్డి

అచ్చుల తొలగింపునకు చర్యలు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్టలో తితిదే పరిపాలన, విశ్రాంతి భవనం వద్ద కుంగిపోయిన సిమెంటు అచ్చులను సివిల్ ఇంజినీర్ల ఆధ్వర్యంలో శనివారం తొలగింపునకు చర్యలు తీసుకున్నారు. ఈ ప్రాంతంలోని మార్గం ఎగుడు దిగుడుగా ఉంది. దీంతో రాములోరి దర్శనానికి వస్తున్న వారు ఇబ్బంది పడుతున్నారు. ఈ పనులకు గాను తితిదే అధికారులు రూ.25 లక్షలు అనుమతిచ్చారు. టెండర్లు పిలవడంతో ఒక గుత్తేదారు దక్కించుకున్నారు. రామయ్య క్షేత్రంలో వచ్చే నెల 26 నుంచి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. అప్పటిలోగా పునర్నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ఈ నేపథ్యంలో రెండు రోజుల నుంచి ఈ పనులను చేపడుతున్నామని ఏఈ కె.అమరనాథ్‌రెడ్డి తెలిపారు.

బ్రహ్మోత్సవాల గోడపత్రాలు ఆవిష్కరణ

గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నాయకులు

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని లక్ష్మీపాళెం వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల గోడపత్రాలు, పుస్తకాలను మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆవిష్కరించారు. ఈ నెల 26 నుంచి వచ్చే 8వ తేదీ వరకు ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు. ఆలయ ఛైర్మన్ సంజీవకుమార్, ఈవో రామలింగారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బద్వేలు: తెదేపా మండల పార్టీ మాజీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి(60) మృతి పార్టీకి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ అన్నారు. శనివారం చంద్రయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

చేతులు కలిపారు.. చెత్త తొలగించారు

బద్వేలు గ్రామీణ : కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీవో చంద్రమోహన్, అధికారులు

గోపవరం: స్వచ్ఛరథంలో సరకులు అందజేస్తున్న డీడీవో వెంకటశేషయ్య, ఎంపీడీవో సురేష్‌బాబు

రాజంపేట: ర్యాలీ నిర్వహిస్తున్న తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి జగన్‌మోహన్‌రాజు, అధికారులు, కూటమి నేతలు

స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం బద్వేలు, రాజంపేట నియోజకవర్గాల వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛాంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని వక్తలు పిలుపు నిచ్చారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని పలు వీధులు, ఆలయాల్లో చెత్త శుభ్రం చేసే కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. మరి కొన్నిచోట్ల స్వచ్ఛ రథాలను ప్రారంభించారు. బద్వేలులోని లంకమల క్షేత్ర పరిసరాల్లోని చెత్తను ఆర్డీవో చంద్రమోహన్ ఇతర శాఖల అధికారులతో కలిసి శుభ్రం చేశారు. రాజంపేటలో తెదేపా నియోజకవర్గ బాధ్యుడు చమర్తి, మార్కెట్ యార్డు ఛైర్మన్ సుబ్బనరసయ్యనాయుడు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, రాజంపేట క్లస్టర్ బృందం

వీరబల్లి: ర్యాలీ చేస్తున్న విద్యార్థులు, అధికారులు

భావితరాలకు వారసత్వ సంపద

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని జలవనరుల శాఖ కడప ప్రాజెక్టుల ఇన్‌ఛార్జి సీఈ ఎన్.రవికిరణ్, ఆయన సతీమణి శ్రీవల్లితో కలిసి శనివారం సందర్శించారు. గర్భాలయంలో కొలువైన సీతారామలక్ష్మణమూర్తులను దర్శించారు. అనంతరం ఆలయ మర్యాదలతో వారిని అర్చకులు శాలువా కప్పి సత్కరించి వేదాశీర్వచనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రంగ, ముఖ, కల్యాణ మండపంలో శిల్ప సంపద చాలా అద్భుతంగా ఉందన్నారు. వారసత్వ సంపదను భావితరాలకు అందించాల్సిన బాధ్యత నేటితరంపై ఉందన్నారు.

బలిపీఠం వద్ద పూజలు చేస్తున్న ఇన్‌ఛార్జి సీఈ రవికిరణ్ దంపతులు

వృద్ధుడికి సాంత్వన

గోపవరం : గోపవరం మండలం, రేకలకుంటకు చెందిన కొండయ్య(72)ను డీఆర్డీవో రాజ్యలక్ష్మీ శనివారం బద్వేలులోని ఆనంద నిలయం నిరాశ్రయుల భవనంలో చేర్పించారు. అతని ఇళ్లు సోమశిల వెనుక జలాల కింద మునిగిపోవడంతో పీపీ కుంటలో చెట్టు కింద నివాసం ఉంటున్నారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న కడప డీఆర్డీవో రాజ్యలక్ష్మి అతనిని కలిసి వైద్య పరీక్షలు చేయించి నిరాశ్రయుల భవనంలో చేర్పించారు. మండల మహిళా సమాఖ్య భవన్ ఏపీవో ప్రకాష్‌రావు, పాల్గొన్నారు.

ఇద్దరు గొలుసు దొంగల అరెస్ట్

బద్వేలు, బి కోడూరు, న్యూస్‌టుడే: ఇటీవల జరిగిన గొలుసు చోరీ ఘటనల్లో ఇద్దరు దొంగలను పోలీసులు శనివారం రాత్రి అరెస్ట్ చేశారు. వారి నుంచి బంగారు తాళి, సరడులతోపాటు చోరీలకు వినియోగించిన ద్విచక్రవాహనం, రెండు కత్తులు స్వాధీనం చేసుకున్నారు. పోరుమామిళ్ల, బద్వేలు గ్రామీణ పోలీసుల వివరాల మేరకు ఈనెల 17న దంతెలపల్లె 19న బి.కోడూరు పోలీస్‌స్టేషన్ సమీపంలో బైక్‌పై వెళ్తున్న మహిళలను వెంబడించి వారి మెడలోని బంగారు గొలుసులను లాకెళ్లారు. ఈ ఘటనలకు సంబంధించిన దుండగులను పోలీసులు పోరుమామిళ్ల కొమరోలు రోడ్డు వద్ద.. కాశినాయన మండలం ఉప్పులూరుకు చెందిన రవికుమార్, బద్వేలు పట్టణం నాగుల చెరువు కట్టకు చెందిన వాక చరణ్‌లుగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. బద్వేలు న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు వారు తెలిపారు.

ముఖాముఖిలో విద్యార్థుల ఎంపిక

కలసపాడు, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని శ్రీ షిర్డిసాయిబాబా ఐటీఐ కళాశాలలో శనివారం హోసూర్‌కు చెందిన స్పార్క్ మిండా కంపెనీ ప్రతినిధులు ద్వితీయ సంవత్సరం పూర్తయిన విద్యార్థులకు ముఖాముఖి నిర్వహించారు. 50 మంది విద్యార్థులు హాజరుకాగా 37 మంది శిక్షణ కోసం ఎంపిక చేశారని ప్రిన్సిపల్ రమేష్‌బాబు అన్నారు. వీరికి నెలకు రూ.18 వేలు వేతనం ఇస్తారన్నారు.

ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్ రమేష్‌బాబు, సిబ్బంది

సందడిగా వార్షికోత్సవం

ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శన

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: క్రమశిక్షణతో చదువుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని రాజు పాఠశాలల ఛైర్మన్, రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు తెలిపారు. శనివారం ఆ పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మన్నూరు సీఐ లింగప్ప, ఆర్టీవో వినోద్‌కుమార్, ఎంఈవోలు, రఘునాథ్‌రాజు, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

చలో విజయవాడ విజయవంతానికి వినతి

కలసపాడు, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై ఈ నెల 25న చేపట్టే ఎస్టీయూ చలో విజయవాడను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర నాయకుడు రమణారెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం ఆ సంఘం శ్రేణులు, ఉపాధ్యాయులతో కలిసి ఆయన గోడపత్రాలను విడుదల చేశారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శేఖర్ బాబు, ఆర్థిక కమిటీ సభ్యుడు సత్యనారాయణ, సభ్యులు ప్రసాద్, రమణారెడ్డి, మండలశాఖ అధ్యక్షుడు సత్యనారాయణ, బాలరాజు నాయక్ పాల్గొన్నారు.

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: ఎస్టీయూ ఆధ్వర్యంలో ఈ నెల 25న విజయవాడలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కౌన్సిలర్ పుల్లయ్య కోరారు. ఎస్టీయూ కార్యాలయంలో శనివారం సమర శంఖారావం పోస్టర్లను ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం దృష్టిసారించాలని తెలిపారు. బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రాజు, చంద్రకుమార్, జనార్దన్‌శెట్టి పాల్గొన్నారు.

బద్వేలు, న్యూస్‌టుడే: 12వ పీఆర్సీకోసం ఉపాధ్యాయులంతా సంఘటితం కావాలని ఎస్టీయూ రాష్ట్ర కమిటీ కన్వీనర్ రామచంద్రారెడ్డి అన్నారు. బద్వేలు హైస్కూల్లో శనివారం జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ నెల 25న నిర్వహించనున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

జలాశయం లీకేజీ.. వృథాగా పోతున్న నీరు

సుండుపల్లి, న్యూస్‌టుడే: వై.ఆదినారాయణరెడ్డి పింఛ జలాశయం గేట్ల రబ్బర్ సీళ్లు దెబ్బతినడంతో నీరు వృథాగా పోతోందని ఆయకట్టు దారులు వాపోతున్నారు. ప్రస్తుతం జలాశయంలోకి వస్తున్న నీరు పూర్తిగా నిలిచిపోయింది. కాలువలకు వదులుతున్న నీటితో పాటు నదిలోకి వెళ్లే లీకేజీ అధికంగా ఉంటుంది. జలాశయంలో నీటి మట్టం తగ్గుముఖం పట్టి ఇప్పటికే సుమారు రెండు అడుగులు తగ్గింది. ఈ విషయంపై త్వరలో ఇన్‌ఛార్జి ఏఈగా బాధ్యతలు చేపట్టనున్న మధుసూదనరావును వివరణ కోరగా.. రెండు రోజుల్లో వరద గేట్లకు మరమ్మతులు చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు.

కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని నిరసన

బద్వేలు, న్యూస్‌టుడే: కడపలో తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో పాత పురపాలక కార్యాలయం ఎదుట పారిశుద్ధ్య కార్మికులు నిరసన చేపట్టారు. కడప నగరపాలక సంస్థలో చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు మద్దతు తెలిపారు. మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నాగేంద్రబాబు మాట్లాడారు. చెత్త పన్ను వసూలు చేశారని కడపలో ఔట్‌సోర్సింగ్ విభాగంలో పనిచేస్తున్న వారిని తొలగించడం అన్యాయమన్నారు. నాయకులు సత్యరాజు, హరి తదితరులు పాల్గొన్నారు.

ఏఐతో అద్భుత ఫలితాలు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రపంచంలోని అన్ని రంగాల్లో కృత్రిమ మేధ కీలకంగా మారిందని, ఏఐతో అద్భుత ఫలితాలు సాధిస్తున్నట్లు అన్నమాచార్య ప్రోఛాన్సులర్ అభిషేక్‌రెడ్డి, మాజీ ఐపీఏ అధ్యక్షుడు డాక్టర్ టీవీ, నారాయణ తెలిపారు. రాజంపేట అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో శనివారం స్పార్క్ ఆర్ పెచ్ ఔషధ ఆవిష్కరణలో కృత్రిమ మేధస్సు ఉపయోగించడం అనే అంశంపై జాతీయ సదస్సు జరిగింది.

పరిశోధనా పత్రాలను అందజేస్తున్న దృశ్యం

అనంతరం వివిధ అంశాలపై రూపొందించిన పత్రాలను విద్యార్థులు వారికి అందజేశారు. వీసీ సాయిబాబారెడ్డి, ప్రిన్సిపల్ స్వర్ణలత, శాస్త్రవేత్త జనార్దన్ శ్రీధర్, గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నమాచార్య ప్రొఫెసర్‌కు జాతీయ పురస్కారం



గోపిని అభినందిస్తున్న వీసీ సాయి బాబారెడ్డి

రాజంపేట గ్రామీణ : అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో ఈఈఈ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ పసల గోపికి జాతీయ పురస్కారం అందినట్లు వీసీ సాయిబాబారెడ్డి తెలిపారు. విద్యారంగంలో అత్యుత్తమ సేవలు, అంకితభావం, నైపుణ్యం తదితర సేవలు అందించినందుకు గాను.. ఆయనకు అథర్ రేడియన్స్ అవార్డును మీరఠ్‌లోని ఆరాధయ ఏక్ ఎహ్సాస్ ఫౌండేషన్ వారు ప్రదానం చేసినట్లు తెలిపారు.

ఉపాధి కల్పించండి సారూ!

◆ కుటుంబ పోషణకు అవస్థలు పడుతున్న కూలీలు

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: పనులు లేక వలసలు వెళ్తున్న వారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లక్ష్యం నీరుగారుతోంది. ఉపాధి హామీ చట్టం ప్రకారం జాబ్ కార్డు ఉండి కూలీ పని అడిగితే తప్పకుండా చూపించాలి. అయితే కూలీల డిమాండ్ మేరకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. దీంతో శ్రామికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కుటుంబాన్ని పోషించుకోడానికి కొందరు రైతుల వద్ద పనులకు పోతుంటే మరికొందరు ఇటుకుల బట్టీల పనులకు వెళ్తున్నారు. సాధారణంగా ప్రభుత్వం ఆర్థిక సంవత్సరంలో 100 రోజుల పనులు కూలీలకు కేటాయించాల్సి ఉంటుంది. అయితే ఫిబ్రవరి నెల ముగుస్తున్న బద్వేలు నియోజక వర్గంలో పనులు మాత్రం ఇంకా పూర్తి చేయలేదు. మార్చి నెలకు 100 రోజుల పని పూర్తి కాకుంటే వృథాగా పోతాయి. నియోజకవర్గంలో 46,631 జాబ్‌కార్డులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ జాబ్‌కార్డుల్లో 82,516 మంది శ్రామికులున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులు వెంటనే చేపట్టాలని కోరుతున్నారు.

పొలంలో పనులు చేస్తున్న కూలీలు

మండలం	మంజూరైన కార్డులు	శ్రామికుల సంఖ్య
బి.కోడూరు	5,565	10,474
కలసపాడు	6,922	13,210
పోరుమామిళ్ల	11,475	18,630
బద్వేలు	5,194	9,309
గోపవరం	4,609	7,647
అట్లూరు	5,096	8,749
కాశినాయన	7,770	14,497
మొత్తం	46,631	82,516

వ్యవసాయ పనులకు వెళ్తున్నాం

ప్రతి ఏటా ప్రభుత్వం ఉపాధి హామీ పనులు జనవరి మాసం నుంచే ప్రారంభించేవారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు పనులు కల్పించ లేదు. పనులు లేకుంటే పూట గడవని కుటుంబాలు అధికంగా ఉన్నాయి. ఈ ఏటా పనులు కల్పించక పోతే పనిదినాలు వృథాగా పోతాయి.

- గౌసియాబేగం, శ్రామికురాలు,

చర్యలు తీసుకుంటాం

పెండింగ్‌లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నాం. ప్రతి పంచాయతీలో 20 పనుల లోపు ఉంటే శ్రామికులకు పనులు కల్పిస్తున్నాం. అంతకంటే ఎక్కువ పనులుంటే సాంకేతిక కారణాలతో పనులు కల్పించలేకపోతున్నాం. ఈ సమస్యను పరిష్కారిస్తాం. శ్రామికులకు పనులు కల్పిస్తాం.

- మైథిలి, ఏపీడీ

సంప్రదాయ కళారూపాలను పరిరక్షిస్తాం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: భారతీయ సంప్రదాయ కళారూపాలను మరుగున పడకుండా భావి తరాలకు అందించడానికి తమ వంతు కృషి చేస్తామని హైదరాబాద్‌కు చెందిన వాగ్దేవి కళా సమితి అధ్యక్షుడు నెల్లుట్ల శ్రవణ్‌కుమార్ అన్నారు. ఒంటిమిట్ట రామాలయంలో శనివారం నాదోపాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ఎస్వీకేఎస్ కార్యదర్శి ఎన్. ఆండాల్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మందిరాలు దేవతార్చనలకే పరిమితం కాలేదన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రాలు కళలు, సాహిత్యం, ఆధ్యాత్మిక భావాల వికాసానికి దోహదపడుతున్నట్లు వివరించారు. అనంతరం అన్నమాచార్యుల కీర్తనలను గాయకుడు పి. శ్రీనివాస్‌కుమార్ ఆలపించారు. సీతారామ కల్యాణం హరికథను భాగావతారిణి జయంతి సావిత్రి వినిపించారు. వయోలిన్ జి.చక్రపాణి, మృదంగం పి.నరసింహన్ చేశారు. కోశాధికారి ఎ.సుధారాణి, సభ్యురాలు ఆర్.కవిత, ఆలయ తనిఖీ అధికారి నవీన్‌కుమార్, అర్చకులు వీణా రాఘవాచార్యులు, ఎ.శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

కీర్తనలను గాత్రం చేస్తున్న శ్రీనివాస్‌కుమార్

వైద్య పరికరాల అందజేత

కలసపాడు, న్యూస్‌టుడే: సామాజిక సేవ ప్రతి ఒక్కరి బాధ్యత అని కలసపాడు ఎస్బీఐ మేనేజరు కల్యాణచక్రవర్తి అన్నారు. స్థానిక పీహెచ్‌సీకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అవేర్ గ్రూప్ అందించిన రూ.2 లక్షల విలువైన పరికరాలను రాజంపేట రీజనల్ మేనేజరు కోటి రెడ్డి ఆధ్వర్యంలో ఆయన శనివారం ప్రారంభించారు. వైద్యాధికారి సాయితేజ, సామాజిక ఆరోగ్య అధికారి వెంకటసుబ్బమ్మ, హెల్త్ అసిస్టెంట్ రామతీర్థం పాల్గొన్నారు.

పరికరాలతో మేనేజరు కల్యాణ చక్రవర్తి, వైద్యాధికారులు

రాజంపేట గ్రామీణ: మండలంలోని ఆకేపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇన్వెటర్, మంచాలు, టేబుల్, ఆరోప్లాంట్, గీజర్ పరికరాలను స్థానిక ఎస్బీఐ మేనేజర్ సాయి కృష్ణ అందజేశారు. వైద్యులు బ్రహ్మేంద్ర, నరేష్ పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

40 సంవత్సరాల అనుబంధం ఇప్పుడు సరికొత్త రూపంలో
40 YEARS OF TRUST
అద్భుతమైన వెరైటీలు.. అన్‌లిమిటెడ్ ఆఫర్లు
మన.. రాజంపేట లో
అంతులేని వస్త్ర వైభవం
CHANDANA SHOPPING MALL
నేడే శుభారంభం
ఉదయం 10:30 ని॥లకు
నిధి అగర్వాల్
చేతుల మీదుగా గొప్ప ప్రారంభం
ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న విశిష్ట అతిధులు
శ్రీ పెద్దిరెడ్డి మిదున్ రెడ్డి గారు
పార్లమెంట్ సభ్యులు
శ్రీ A అమరనాథ్ రెడ్డి గారు
శాసనసభ సభ్యులు
శ్రీ పోలా శ్రీనివాస రెడ్డి గారు
మునిసిపల్ ఛైర్మెన్ రాజంపేట
శ్రీ జగన్ మోహన్ రాజు గారు
రాజంపేట నియోజకవర్గ ఇంచార్జి
శ్రీ చెంగలరాయుడు గారు
మాజీ శాసన మండలి సభ్యులు
శ్రీ మేడా రఘునాథ రెడ్డి గారు
రాజ్య సభ సభ్యులు
శ్రీ పోతుగుంట రమేష్ నాయుడు గారు
శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు ఛైర్మన్
శ్రీ సాయి లోకేష్ గారు
రాజంపేట BJP ఇంచార్జి
శ్రీ చొప్ప ఎల్లారెడ్డి గారు
అన్నమయ్య యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్
శ్రీ ఎల్లటూరి శ్రీనివాస రాజు గారు
జనసేన నాయకులు
ప్రారంభోత్సవ ఆఫర్లు మిస్ కాకండి !!
SAREE WEAR
2 NOS. షిఫాన్ శారీస్ / డోలా శిల్క్ శారీస్ ₹349
2 NOS. సూరత్ శారీస్ ₹399 ₹444
2 NOS. బెనారస్ ఫ్యాన్సీ శారీస్ ₹444 ₹555
2 NOS. లెనిన్ శిల్క్ శారీ ₹666
2 NOS. కుప్పడం పట్టు శారీ ₹899 ₹999
2 NOS. ధర్మవరం లెహంగా ₹1499
2 NOS. డిజిటల్ లెహంగా ₹1099
2 NOS. పట్టు శారీ ₹1699 ₹1899
2 NOS. మార్బుల్ షిఫాన్ ₹399
2 NOS. శిల్క్ కోటా శారీస్ ₹1599
2 NOS. సూరత్ క్యాట్‌లాగ్ ₹1299
2 NOS. పట్టు శారీ ₹555 ₹666
KIDS WEAR
3 NOS. బాయ్స్ షర్ట్స్ ₹599
2 NOS. బాయ్స్ కాప్రి ₹299
2 NOS. గర్ల్స్ ఫ్యాన్సీ ఫ్రాక్ ₹799
3 NOS. బాయ్స్ ఫ్యాంట్స్ ₹499
4 NOS. బాయ్స్ నిక్కర్ ₹499
5 NOS. గర్ల్స్ టి షర్ట్స్ ₹499
2 NOS. కుర్తాపైజమా ₹499
2 NOS. బాయ్స్ ఫుల్ సూట్ ₹1199
5 NOS. గర్ల్స్ స్కర్ట్స్ ₹299
2 NOS. బాయ్స్ షేర్వానీస్ ₹699
2 NOS. గర్ల్స్ గాగ్రాస్ ₹1199
5 NOS. గర్ల్స్ ప్లాజో ఫ్యాంట్స్ ₹399
1 NOS. లెగ్గిన్ / కుర్తా / చున్నీ ₹99
3 NOS. ప్లాజో బాటమ్ ₹499
2 NOS. జైపూర్ కుర్తీ ₹599
3 NOS. ఆఫర్ కుర్తీస్ ₹499 ₹599
5 NOS. డ్రెస్ మెటీరియల్ ₹999
2 NOS. పటియాలా సెట్స్ ₹1399
2 NOS. లాంగ్ ఫ్రాక్స్ ₹1999
2 NOS. కాటన్ నైటీస్ ₹249
ఫ్యాంట్ బిట్ / షర్ట్ బిట్ ₹199
Raymond ఫ్యాంట్ - షర్ట్ బిట్ 2+1
TWILLS UPTO 40%
Reid & Taylor ఫ్యాంట్ బిట్ 2 @ ₹499
THE ARVIND STORE ఫ్యాంట్ - షర్ట్ బిట్ ₹333
* T&C APPLY
డబుల్‌కాట్ బెడ్‌షీట్ 1 @ ₹333
కాటన్ బ్లాంకెట్ 1 @ ₹130
దివాన్ సెట్స్ 2 @ ₹599
పిల్లో కవర్స్ 2 @ ₹79
CHANDANA SHOPPING MALL
Infinite choices for every occasion
• శారీస్ • ఉమెన్స్‌వేర్ • మెన్స్‌వేర్ • కిడ్స్‌వేర్
/chandanashoppingmall
అంతర్జాతీయ ఫ్యాషన్లు ₹99 నుండే ప్రారంభం
R.S రోడ్, రాజంపేట
Ph : 9133388706

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • మైదుకూరు

వీరబ్రహ్మేంద్రస్వామి మఠాధిపతి పట్టాభిషేకం 26న

మఠాధిపతి దంపతులకు పట్టు వస్త్రాలు అందిస్తున్న ఆర్యవైశ్యులు

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: వీరబ్రహ్మేంద్రస్వామి మఠాధిపతిగా ఈ నెల 26న వెంకటాద్రిస్వామి పట్టాభిషేక మహోత్సవం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మఠాధిపతి దంపతులకు శనివారం అమరావతి బ్రహ్మం, కుమారి దంపతులు పట్టు వస్త్రాలను ఆర్యవైశ్యులు, ప్రసాద్, శేషయ్య, నాగేశ్వర రావు, మహిళలతో కలిసి అందజేశారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

బి.మఠం: పోలేరమ్మ

రాజుపాళెం, మైలవరం, బి.మఠం, న్యూస్‌టుడే: వివిధ ప్రాంతాల్లోని ఆలయాల్లో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. బి.మఠం పోలేరమ్మ అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. మైలవరం మండలం జి.ఉప్పలపాడులో అభయాంజనేయ స్వామి ఆలయంలో భజన, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. రాజుపాళెం మండలం వెల్లాలలో సంజీవరాయుని స్వామి ఆలయంలో భక్తులు పూజలు చేశారు.

జి.ఉప్పలపాడులో ఆంజనేయస్వామి

నేటి నుంచి పెద్దమ్మ దేవర

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: పెద్దమ్మ దేవర ఈ నెల 22వ తేదీ నుంచి మార్చి ఒకటో తేదీ వరకు జరుగుతుందని కమిటీ అధ్యక్షుడు తాతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి శనివారం తెలిపారు. అందులో భాగంగా ఆదివారం 1,050 కలశాలతో ఊరేగింపు ఉంటుందన్నారు. వివిధ కార్యక్రమాలు ఉంటాయన్నారు.

వ్యర్థాలివ్వండి.. నిత్యావసర సరకులు తీసుకెళ్లండి

రాజుపాళెంలో స్వచ్ఛరథాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి

జమ్మలమడుగు గ్రామీణ, రాజుపాళెం, న్యూస్‌టుడే: స్వచ్ఛరథం కార్యక్రమాన్ని ఆయా ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు శనివారం ప్రారంభించారు. రాజుపాళెం జడ్పీ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి హాజరై స్వచ్ఛరథాలను ప్రారంభించారు. వ్యర్థాలు ఇస్తే నిత్యావసర సరకులు ఇస్తారని వివరించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఓబులమ్మ, డీఎల్‌డీవో రామాంజనేయులు, అధికారులు పాల్గొన్నారు. జమ్మలమడుగు మండలం ఎస్.ఉప్పలపాడులో ఎంపీడీవో సయ్యద్‌ఉన్నిసా, అధికారులు స్వచ్ఛరథం వాహనాన్ని ప్రారంభించారు.

స్త్రీ నిధి.. మహిళల పెన్నిధి

● విద్య, వివాహాలకు తక్కువ వడ్డీతో రుణం మంజూరు

ప్రొద్దుటూరు గ్రామీణ, మైదుకూరు, న్యూస్‌టుడే: పురపాలక, నగరపాలక సంస్థ, మండలాల పరిధిలోని పొదుపు సంఘాల సభ్యులకు (ఎస్‌హెచ్‌జీ) కూటమి ప్రభుత్వం తీపికబురు అందించింది. వచ్చే నెల మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ విద్యాలక్ష్మి, ఎన్టీఆర్ కల్యాణలక్ష్మి పథకాల అమలుకు చర్యలు తీసుకుంది. స్త్రీనిధి రుణాలను అందజేసి పావలా వడ్డీ చెల్లింపు పద్ధతిలో ఈ రెండు పథకాలను లాంఛనంగా అమలు చేసేందుకు సన్నద్ధంగా ఉంది. దీంతో మహిళలకు లబ్ధి చేకూరనుంది.

● విద్యాలక్ష్మి పథకంలో భాగంగా పిల్లల చదువు, కల్యాణ లక్ష్మి కింద కుమార్తె వివాహం సందర్భంగా రూ.10 వేలు నుంచి రూ.లక్ష వరకు స్త్రీనిధి రుణం ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు. వీటికి సంబంధించి వివిధ పత్రాలను పరిశీలించిన తర్వాత పొదుపు సభ్యుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తారు. దీనిని 48 వాయిదాల్లో చెల్లించాల్సి ఉంటుంది. బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి రుణాలు తీసుకున్న సంఘాల్లోని మహిళలు సక్రమంగా చెల్లింపులు చేస్తున్న వారికి ఏవిధమైన ఆంక్షలు, పరిమితులు లేకుండా ఆర్థికంగా చేయూత ఇవ్వనున్నారు.

● ప్రొద్దుటూరు పురపాలకలో 2,720, ప్రొద్దుటూరు మండలంలో 2,021, రాజుపాళెం మండలంలో 686, మైదుకూరు పురపాలక సంఘంలో 1182, నియోజకవర్గంలోని మండలాల్లో మొత్తం 16,042 పొదుపు మహిళా సంఘాలున్నాయి.

ప్రొద్దుటూరు మండల పరిధిలోని పొదుపు మహిళలు

అదనపు ప్రయోజనం

మాది ప్రొద్దుటూరు మండలం ఖాదరాబాదు. నిహారిక పొదుపు సంఘంలో సభ్యురాలిగా ఉన్నాను. బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి ద్వారా తీసుకున్న రుణాలతో వివిధ వ్యాపారాలను విస్తరించుకున్నాను. ప్రస్తుతం విద్యాలక్ష్మి పథకం ద్వారా పేద, మధ్య తరగతి పొదుపు సభ్యుల పిల్లల చదువుకు ఎంతో ఉపయోగపడుతుంది. - కె.లక్ష్మి

కుటుంబానికి ఆసరా

మాది రాజుపాళెం మండలం గోపాయపల్లె. పద్మావతి ఎస్‌హెచ్‌జీ సభ్యురాలిగా ఉన్నాను. ఎన్టీఆర్ కల్యాణలక్ష్మి పథకం ద్వారా కుమార్తె వివాహానికి అవసరమైన నగదు అందుతుంది. పావలా వడ్డీతో తిరిగి అప్పు చెల్లింపులకు సౌకర్యవంతంగా ఉంటుంది. ఈ పథకం ద్వారా రుణం తీసుకుని కుటుంబానికి ఆసరాగా ఉండొచ్చు. - హుస్సేనమ్మ

ప్రొద్దుటూరు గ్రామీణ, ఎర్రగుంట్ల, రాజుపాళెం, న్యూస్‌టుడే : జడ్పీ సీఈవో ఓబులమ్మ వివిధ ప్రాంతాల్లో శనివారం పర్యటించారు. రాజుపాళెంలో జడ్పీ పాఠశాలలోని స్మార్ట్ కిచెన్ భవనాన్ని ఆమె పరిశీలించారు. ప్రొద్దుటూరు మండలం చౌటపల్లె, ఎర్రగుంట్ల మండలం చిలమకూరు ప్రాంతాల్లోని సంపదసృష్టి కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు. సేంద్రియ ఎరువుల తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.

సంపద సృష్టి కేంద్రం పరిశీలన

చౌటపల్లెలో ఎరువుల తయారీ పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో ఓబులమ్మ, అధికారులు

అధికారుల పనితీరుపై కౌన్సిలర్ల అసంతృప్తి

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరులో ఆక్రమణల తొలగింపు అనంతరం రహదారి పనులు ఎందుకు చేపట్టలేదని ఇంజినీరింగ్ అధికారుల పనితీరుపై కౌన్సిల్ అసంతృప్తి వ్యక్తం చేసింది. పురపాలక కౌన్సిల్ అత్యవసర సమావేశాన్ని శనివారం ఛైర్‌పర్సన్ బి.లక్ష్మీదేవి అధ్యక్షతన నిర్వహించారు. అజెండాలో 37 అంశాలను చేర్చగా ఒకటి మినహా మిగతా అంశాలను ఆమోదించారు. కౌన్సిలర్లు ఆక్రమణలు తొలగించిన వెంటనే రోడ్డు నిర్మించే ప్రతిపాదనలను అజెండాలో ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. వివిధ అంశాలను ప్రస్తావించారు. కమిషనర్ రవిచంద్రారెడ్డి సమావేశానికి హాజరు కాకపోవడంతో సహాయ కమిషనర్ మంజునాథగౌడ్ ఇన్‌ఛార్జిగా వ్యవహరించారు.

సమావేశంలో పాల్గొన్న ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి

రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: రైతన్నల ఆర్థికాభివృద్ధి కోసమే శనగల కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి సూచించారు. శనివారం ఏఎంసీ ఆవరణలో శనగల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. మార్క్‌ఫెడ్ డీఎం పరిమళజ్యోతి, రాష్ట్ర షేక్ కార్పొరేషన్ ఛైర్మన్ ముక్తియార్, ఏఎంసీ ఛైర్మన్ సురేఖ బాలుడు, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపీపీ రాఘవరెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి పాల్గొన్నారు.

మానవత్వాన్ని పెంపొందించేలా రచనలు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: మానవత్వం పెంపొందించేలా రచనలు ఉండాలని రచయిత పలమనేరు బాలాజీ పేర్కొన్నారు. శనివారం చికాగో సాహితీ మిత్రుల ఆధ్వర్యంలో అనిబిసెంటు పురపాలక ఉన్నత పాఠశాల మైదానంలోని గ్రంథాలయంలో 'సామాజిక పోకడలు రచయితల పాత్ర' అనే అంశంపై సాహిత్య సదస్సు నిర్వహించారు. చికాగో సాహితీ మిత్రుల ప్రతినిధి మెట్టుపల్లి జయదేవ్, రచయితలు, కవులు బాలాజీ, భారతి, దాదాహయత్, పాలగిరి విశ్వప్రసాద్, బసవరాజు వేణుగోపాల్, జింకా సుబ్రహ్మణ్యం, తవ్వా వెంకటయ్య, పద్మనాభరెడ్డి, రామయ్య, వరలక్ష్మీ, మహమూద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పలమనేరు బాలాజీ, వేదికపై రచయితలు, కవులు

వ్యవసాయ యాప్‌తో సమగ్ర సమాచారం

మైలవరం: వ్యవసాయ యాప్‌తో రైతులు పూర్తి సమాచారం తెలుసుకోవచ్చని మైలవరం ఏవో గురుభాస్కర్ అన్నారు. శనివారం వ్యవసాయ శాఖ కార్యాలయంలో మాట్లాడారు. యాప్‌లతో రైతులకు అవసరమైన సమాచారం అందుతుందన్నారు.

సంక్షిప్త సమాచారం

చేనేత గర్జన విజయవంతం చేయండి: ప్రొద్దుటూరు: చేనేతల సమస్యలను వెంటనే పరిష్కరించి ఆదుకోవాలని ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.ఓబులేసు, వి.శివనారాయణ డిమాండ్ చేశారు. ఈ నెల 22న మంగళగిరిలో నిర్వహిస్తున్న చేనేత గర్జనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రొద్దుటూరుకు పల్లెవెలుగు బస్సులు: జమ్మలమడుగు: ఈ నెల 26వ తేదీ నుంచి ప్రొద్దుటూరుకు అన్నీ ఆర్డినరీ బస్సులే నడుస్తాయని డిపో మేనేజరు సుబ్బమ్మ శనివారం పేర్కొన్నారు. స్త్రీ శక్తి పథకాన్ని దృష్టిలో ఉంచుకుని సర్వీసులను పల్లెవెలుగు బస్సులుగా మారుస్తున్నట్లు తెలిపారు.

బడ్జెట్‌లో ప్రాజెక్టుల ఊసేదీ?: జమ్మలమడుగు: కూటమి ప్రభుత్వం మూడోసారి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాజోలి, గండికోట జలాశయం నిర్వాసితులను ఆదుకునేందుకు ఎలాంటి నిధులు కేటాయించలేదని వైకాపా ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి విమర్శించారు. శనివారం స్థానిక వైకాపా కార్యాలయంలో మాట్లాడారు.

చరవాణి సేవలు విస్తృతం: చాపాడు: ఆధునిక కాలంలో ఎన్నో ఉపయోగాలను చరవాణి అందిస్తోందని, భవిష్యత్తులో విద్యార్థులు వీటి ద్వారా మరింత సేవలు పొందుతారని డీఆర్‌డీవో శాస్త్రవేత్త వెంకటరమణ తెలిపారు. శనివారం స్థానిక సీబీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ స్థాయి కాన్ఫరెన్స్ (ఎన్‌సీఐఈసీ-2కె26) నిర్వహించారు. ప్రాజెక్టు పత్రాలను ప్రిన్సిపల్ శృతి ఆవిష్కరించారు.

పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదు: చాపాడు: మండలంలోని మడూరు పంచాయతీ కార్యదర్శి పేదలను ఇబ్బందులు పెడుతున్నారని రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు ఎంపీడీవో వీరకిషోర్‌కు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ విషయమై కార్యదర్శి సుబ్బరాయుడిని వివరణ కోరగా గ్రామ కంఠానికి సంబంధించిన స్థలం విషయమై తాఖీదులు ఇచ్చినందుకు తనపై ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

యువకుల మృతిపై విచారణకు డిమాండ్: బ్రహ్మంగారిమఠం: దళిత యువకుల మృతిపై అనుమానాలున్నాయని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండువీరయ్య, కార్యదర్శి ఆంజనేయులు, డప్పుకళాకారుల అధ్యక్షుడు నాగభూషణం ఆరోపించారు. శనివారం కక్కయ్య స్వామిమఠంలో సమావేశం నిర్వహించారు.

ద్విచక్ర వాహనాల స్వాధీనం: జమ్మలమడుగు: రాజీవ్ నగర్ కాలనీలో జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఎలాంటి పత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలు, ఎనిమిది ఆటోలు స్వాధీనం చేసుకుని పట్టణ పోలీసు స్టేషన్‌కు తరలించారు.

బీమా సంకల్ప్ విజయోత్సవ వేడుక: ప్రొద్దుటూరు గ్రామీణ: ప్రొద్దుటూరు డివిజనులో ఈ నెల 18 నుంచి 20 వరకు నిర్వహించిన బీమా సంకల్ప్ 3.0 మేళాలో రూ.1.63 కోట్ల తపాలా బీమా పాలసీలు నమోదు కావడంపై పోస్టల్ ప్రాంతీయ అధికారి వెంకటరెడ్డి, ఎస్పీ కిరణ్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక అయోధ్యనగర్‌లో విజయోత్సవ సమావేశం ఏర్పాటు చేశారు.

పదిలో శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యం: దువ్వూరు: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదోతరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని డీఈవో షంషుద్దీన్ ఉపాధ్యాయులను ఆదేశించారు. దువ్వూరు జడ్పీ ఉన్నత పాఠశాలను శనివారం డీఈవో తనిఖీ చేశారు. ఎంఈవో రమణయ్య, హెచ్ఎంలు శ్రీనివాసులు, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు

మహిళ అదృశ్యం: ఎర్రగుంట్ల: నంద్యాల జిల్లా గౌరివిమానుపల్లెకు చెందిన ముక్క ధనలక్ష్మి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు శనివారం ఎర్రగుంట్ల రైల్వేపోలీసులు తెలిపారు. ధనలక్ష్మి తన భర్త జగదీశ్వరరెడ్డితో కలిసి ధర్మవరం-మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్‌లో స్వగ్రామానికి వెళ్తుండగా ఎర్రగుంట్ల రైల్వే స్టేషన్ వద్ద నుంచి అదృశ్యమైనట్లు తెలిపారు.

ఇదిగో.. ఇలా మంటలార్పుదాం

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: అగ్నిప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక జిల్లా అధికారి శరత్‌బాబు, సహాయ జిల్లా అధికారి బసివిరెడ్డి విద్యార్థులకు సూచించారు. ప్రొద్దుటూరు నారాయణ టెక్నో పాఠశాలలో శనివారం ఫైర్ మాక్ డ్రిల్ కార్యక్రమం నిర్వహించారు. అగ్నిమాపక పరికరాలను ఉపయోగించే విధానంపై విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు.

పిల్లలతో మాట్లాడుతున్న అగ్నిమాపక జిల్లా అధికారి శరత్‌బాబు

లబ్ధిదారుల సొమ్ము చెల్లించాలని ఆందోళన

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: జగనన్న కాలనీ పేరుతో లబ్ధిదారుల నుంచి కాంట్రాక్టర్లు సేకరించిన డబ్బులను తిరిగి ఇవ్వాలని సీపీఎం పట్టణ కార్యదర్శి సత్యం డిమాండ్ చేశారు. శనివారం పురపాలక సంఘ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. గత వైకాపా హయాంలో 26 వేల మందికి జగనన్న కాలనీల్లో మంజూరైన గృహాలకు ప్రభుత్వం ఇచ్చిన డబ్బులు సరిపోవని రూ.35000 నుంచి రూ.లక్ష వరకు లబ్ధిదారుల నుంచి కాంట్రాక్టర్లు, సచివాలయ ఇంజినీర్లు వసూలు చేశారని ఆరోపించారు.

నిరసన తెలుపుతున్న సీపీఎం, కార్మిక సంఘం నాయకులు

ప్రాజెక్టుల ప్రాంతీయ సదస్సు 1న

మైదుకూరు: మైదుకూరులో మార్చి 1న రాయలసీమ జిల్లాలతోపాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాల ప్రాజెక్టుల ప్రాంతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర తెలిపారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

నిప్పంటించుకుని యువకుడి ఆత్మహత్యాయత్నం

ముద్దనూరు, న్యూస్‌టుడే: భార్య విడిచి వెళ్లిందని చంద్రశేఖర్ అనే యువకుడు మనస్తాపంతో శనివారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు సీఐ నాగేష్‌బాబు తెలిపారు. ముద్దనూరుకు చెందిన చంద్రశేఖర్‌ను వదిలి ఏడాదిగా అతని భార్య వేరుగా ఉంటోంది. ఈ క్రమంలో మనస్తాపం చెంది ఇంట్లో మద్యం మత్తులో ఉండి శరీరంపై పెట్రోల్ పోసుకోని నిప్పంటించుకున్నాడు. జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మాతృభాష పరిరక్షణకు కృషి

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: మాతృభాష పరిరక్షణ బాధ్యత మాతృమూర్తులదేనని సాహితీవేత్త జింకా సుబ్రహ్మణ్యం అన్నారు. శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పురపాలక గాంధీ పార్కులో తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాగచలపతిరావు, కొత్తపల్లి శీను, కంభం పాములేటి, బాలగంగాధర్ తిలక్, కాలే దేవానంద్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

మహిళ మృతదేహం లభ్యం

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: మండల పరిధిలో పోట్లదుర్తి సమీపంలోని పెన్నానది వద్ద గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు శనివారం ఎర్రగుంట్ల సీఐ విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. సుమారు 30 ఏళ్ల వివాహిత మృతదేహాన్ని చేపల వేటకు వచ్చిన యువకులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆచూకీ తెలిసిన వారు ఎర్రగుంట్ల పోలీసులను సంప్రదించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

ముద్దనూరు, న్యూస్‌టుడే: ముద్దనూరులోని జమ్మలమడుగు రోడ్డులో రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి .వేల్పుచేర్లకు చెందిన ప్రసాద్‌రెడ్డి ద్విచక్రవాహనంలో ఇంటికెళ్తుండగా మరో బైకు ఢీకొంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతడిని కర్నూలు ఆసుపత్రికి తరలించారు.



కడప

• కడప • పులివెందుల • కమలాపురం

నగరంలో అగ్నిమాపక కేంద్ర భవనం నిర్మాణానికి వినతి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవి

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప నగరంలో ఏదైనా విపత్కర పరిస్థితులు ఎదురైతే వెంటనే వెళ్లి ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడే అగ్నిమాపక సిబ్బందికి సరైన భవనం లేదు. కడపలో ఉన్న అగ్నిమాపక కేంద్ర భవనం శిథిలావస్థకు చేరుకుంది. ఎప్పుడో బ్రిటిష్ హయాంలో నిర్మించి భవనంలో అగ్నిమాపక సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఇటీవల తానే స్వయంగా వెళ్లి అగ్నిమాపక కేంద్రాన్ని పరిశీలించామన్నారు. సరైన వసతులు లేవని.. వీటిన్నింటి దృష్ట్యా కడపలో అత్యాధునిక అగ్నిమాపక కేంద్రాన్ని నిర్మించాలని ఎమ్మెల్యే మాధవి అసెంబ్లీలో సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

జాతీయ రహదారి నిర్మాణ పనుల పరిశీలన

అధికారులతో మాట్లాడుతున్న బీటెక్ రవి, తదితరులు

తొండూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని తొండూరులో జరుగుతున్న జాతీయ రహదారి పనులను పులివెందుల నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి శనివారం పరిశీలించారు. అభివృద్ధి పనులు నాణ్యతతో జరగాలని అధికారులకు ఆయన సూచించారు. స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుంగా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అనంతరం ఎస్సీ కాలనీవాసులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో నాయకులు రఘునాథరెడ్డి, శివమోహన్‌రెడ్డి, నాగిరెడ్డిలు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ యూనిట్-2 విద్యార్థులు

వైవీయూ, న్యూస్‌టుడే: యోగివేమన విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛాంధ్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పీవో వెంకటరమణ, సమన్వయకర్త వెంకట్రామిరెడ్డి మార్గదర్శకంలో వైవీయూలోని అన్ని విభాగాల్లోని పరిసర ప్రాంతాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించారు. జీరో లిట్టర్ గవర్నెన్స్, ప్లాస్టిక్ రహిత ప్రాంగణం లక్ష్యంగా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. అన్నిశాఖల విద్యార్థులు పాల్గొన్నారు.

చెన్నూరు : మనతో పాటు చుట్టూ ఉన్న పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతగా గుర్తిస్తే అదే స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర అని ఎంపీడీవో కిరణ్‌మోహన్‌రావు అన్నారు. శనివారం చెన్నూరులోని ఎస్‌డబ్ల్యూపీసీ పాత బస్టాండ్ కూడలిలో విద్యార్థులు, ఆశా వర్కర్లు, పంచాయతీ సిబ్బందితో మానవహారం నిర్వహించారు. జీరో లిట్టర్ గవర్నెన్స్‌లో భాగంగా తడి, పొడి చెత్త సేకరణ, వేరు చేయడం, తరలింపు తదితర అంశాలపై వివరించారు. ఏపీఎం గంగాధర్, ఏపీవో శైలజ, ఎంఈవో గంగిరెడ్డి పాల్గొన్నారు.

పీబీసీ నీరు.. పంటలకు చేరు

కాలువ నుంచి పంటకు అందుతున్న నీరు

వేముల, న్యూస్‌టుడే : సాగులో ఉన్న పంటలకు పీబీసీ నీరు ఊరటనిస్తోంది. రబీ సీజన్‌లో నియోజకవర్గంలో వేరుసెనగ, మినుము, నువ్వు పంటలు సాగుచేశారు. పంటలు పక్వానికి సాగునీరు లేదనుకున్న సమయంలో నెల రోజుల కిందట చిత్రావతి జలాశయం నీటిని పీబీసీకి విడుదల చేశారు. ఈ నీటితో రైతులు పంటలకు నీటిని అందిస్తున్నారు. విద్యుత్తు సరఫరా అందుబాటులో రైతులు మోటార్లతో నీటిని అందిస్తున్నారు. మరి కొంతమంది రైతులు ఇంజిన్ల సాయంతో నీటి తడులు అందిస్తున్నారు. కష్టకాలంలో కాలువలో నీరు పారుతుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అవకాశం ఉన్న ప్రదేశంలో కాలువనీరు వంకలకు వెళుతోంది. దీంతో గొట్టపుబావుల్లో నీటిమట్టం పెరుగుతోంది.

దిగుబడి వచ్చేవరకు.. ప్రస్తుతం సాగులో ఉన్న పంట దిగుబడి వచ్చేవరకు కాలువకు నీటిని సరఫరా చేస్తామని పీబీసీ ఈఈ వెంకటేశ్వరరావు తెలిపారు. పంట సాగు చేసిన రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. నీటిని దుర్వినియోగం చేయకుండా పంటలకు నీటి తడులు అందించాలని రైతులకు సూచించారు.

చెత్త నుంచి సంపదను సృష్టించడమే ధ్యేయం

స్వచ్ఛ రథాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు లతారెడ్డి, చిత్రంలో ఎంపీడీవో కృష్ణమూర్తి

పులివెందుల, న్యూస్‌టుడే: చెత్త నుంచి సంపదను సృష్టించి.. వ్యర్థ రహిత సమాజాన్ని నిర్మించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పులివెందుల జడ్పీటీసీ సభ్యురాలు మారెడ్డి లతారెడ్డి అన్నారు. పులివెందులలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద శనివారం స్వచ్ఛ రథాన్ని ఎంపీడీవో కృష్ణమూర్తితో కలిసి ఆమె ప్రారంభించారు. చెత్తను ఇవ్వండి.. సరకులను పట్టుకెళ్లండి అనే కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విశ్వనాథరెడ్డి, ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ రామాంజనేయులురెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

వేముల: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ రథం కార్యక్రమం పరిశుభ్రతకు తొలి అడుగని ఎంపీడీవో గంగాదేవి అన్నారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద స్వచ్ఛరథాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో తెదేపా నాయకుడు శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆసక్తికరంగా ఎడ్ల బల ప్రదర్శన

ఎడ్ల బల ప్రదర్శనను ప్రారంభిస్తున్న నర్రెడ్డి శివప్రకాష్‌రెడ్డి

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందుల మండలం యర్రంరెడ్డిపల్లెలోని శ్రీహరిస్వామి ఆలయంలో శనివారం ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడ్ల బల ప్రదర్శన ఆసక్తికరంగా సాగింది. ఇందులో పాల్గొన్న గుంటూరు జిల్లా మునుగోడుకు చెందిన కె.శ్రీనివాసరావు ఎద్దులు ప్రథమ స్థానంలో నిలిచాయి. కడప జిల్లా గొల్లపల్లికి చెందిన చంద్రఓబుల్‌రెడ్డి ఎద్దు ద్వితీయ, జమ్మలమడుగు మండలం చెర్లోపల్లెకు చెందిన గురువిజయ్‌కుమార్‌రెడ్డి ఎద్దు తృతీయ స్థానాన్ని సొంతం చేసుకున్నాయి. ప్రథమ బహుమతి కింద రూ.60 వేల నగదును మాజీ మంత్రి వైఎస్ వివేకా సతీమణి సౌభాగ్యమ్మ అందజేశారు. ద్వితీయ బహుమతిగా రూ.50 వేలను ఎన్ఎస్‌పీఆర్ అధినేత ఎన్.శివప్రకాష్‌రెడ్డి కుటుంబ సభ్యులు, తృతీయ బహుమతిగా రూ.40 వేలు ఎం.రవికుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులు విజేతలకు అందజేశారు.

మొక్క నాటుతున్న విద్యార్థులు, అధ్యాపకులు

పర్యావరణ పరిరక్షణకు కృషి

కడప విద్య, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కడప ప్రభుత్వ పురుషుల కళాశాల (ఆర్ట్స్) ప్రిన్సిపల్ డాక్టర్ రవికుమార్ అన్నారు. స్థానిక శివానందపురంలో శనివారం కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్ 2 ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు యూరియా పంపిణీ

వల్లూరు, న్యూస్‌టుడే: పంటలు సాగు చేసిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో యూరియా అందించాలని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి అధికారులను కోరారు. వల్లూరులోని సహకార పరపతి సంఘం కార్యాలయంలో రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. అవసరం ఉన్నంత మేరకు మాత్రమే యూరియా తీసుకెళ్లాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సహకార బ్యాంకు అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, ఏడీఏ నరసింహారెడ్డి, తెదేపా నాయకులు జయసుబ్బారెడ్డి, రామకృష్ణారెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతుకు యూరియా బస్తా అందిస్తున్న పుత్తా నరసింహారెడ్డి

ప్లకార్డులతో ప్రదర్శనగా వస్తున్న అధికారులు, విద్యార్థులు

స్వచ్ఛాంధ్ర.. స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యం

పులివెందుల, న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్ర.. స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా పని చేయాలని పులివెందుల పురపాలక ఛైర్మన్ వరప్రసాద్, కమిషనర్ మునికుమార్ అన్నారు. పులివెందులలోని బీవీఎస్ఎల్ కార్యాలయం వద్ద శనివారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో చెత్త రహిత పాలనపై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో హజ్ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ మహబూబ్‌బాషా, కౌన్సిలర్ కిషోర్, పురపాలక సిబ్బంది, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ బాలనారాయణ, విద్యార్థినులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

కడప విద్య, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతోందని కడప మండల విద్యాశాఖాధికారి షేక్ ఇర్షాద్ అహ్మద్ అన్నారు. స్థానిక శ్రీరామనగర్ కాలనీలోని మండల పరిషత్ మోడల్ ప్రైమరీ పాఠశాలలో శనివారం 'ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల చేరికలు' కరపత్రాలను ప్రధానోపాధ్యాయులు తిరుపాలయ్య, ఎస్ఎంసీ ఛైర్మన్ రాణితో కలిసి ఆవిష్కరించారు. అనంతరం పలు పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు సుభాషిణి, గంగాదేవి, అంజనకుమారి, వరప్రసాద్ పాల్గొన్నారు.

తెలుగు ఉపాధ్యాయులకు సత్కారం

చక్రాయపేట,(న్యూస్‌టుడే), న్యూస్‌టుడే: ప్రపంచంలో ఎక్కడున్నా మాతృభాషను మరిచిపోకూడదని మాజీ ఎంపీ తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి నిర్వహించారు. ట్రిపుల్ ఐటీ తెలుగు అధ్యాపకురాలు ఉషారాణితో పాటు తెలుగు ఉపాధ్యాయులను ఆయన సన్మానించారు. ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షులు సంగమేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, ఉత్తన్న, రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

సన్మానం అందుకున్న ఉపాధ్యాయులతో తులసిరెడ్డి

నగరంలో అర్ధరాత్రి తనిఖీలు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాలతో డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నగరంలోని అన్ని ఠాణాల సీఐలు, ఎస్సైలు, స్పెషల్‌పార్టీ పోలీసులు శనివారం రాత్రి 10 గంటల నుంచి అర్ధరాత్రి వరకు నాకాబందీ నిర్వహించారు. 'ఈనాడు'లో శనివారం ప్రచురితమైన 'వీడుల్లో గంజాయి బూతాలు' కథనానికి స్పందించి ఎస్పీ కార్డన్ సెర్చ్ చేపట్టాలని పోలీసులను ఆదేశించారు. దీంతో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. సీఐలు చిన్నపెద్దయ్య, ప్రసాద్‌రావు, రామకృష్ణారెడ్డి, రెడ్డెయ్య, ఓబులేసుతో పాటు ఎస్సైలు ప్రదీప్, అమర్‌నాథ్‌రెడ్డి, రామకృష్ణ, మహమ్మద్ రఫీ, సుభాష్‌చంద్రబోస్ పాల్గొన్నారు.

అల్మాస్‌పేట వద్ద డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోదాలు

డాక్యుమెంట్ పోయినది

[illegible]

కడప పోలీసు కార్యాలయంలో పరిసరాలను శుభ్రం చేస్తున్న పోలీసులు

కార్యాలయాల్లో శ్రమదానం

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: కలెక్టర్ కార్యాలయంలో ఉద్యోగులు శ్రమదానం చేశారు. కడప కలెక్టరేట్‌లోని ఓ బ్లాక్ శనివారం పలు శాఖ అధికారులు, ఉద్యోగులు స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాలను శుభ్రం చేశారు. సమాచార పౌర సంబంధాల శాఖ ఏడీ పద్మజ మాట్లాడుతూ కార్యాలయాల చుట్టూ పరిసరాలను శుభ్రం చేసుకునేలా ఉద్యోగులు కలిసి రావడం సంతోషకరమన్నారు.

కడప చిన్నచౌకు: ప్రతి ఒక్కరూ వారు ఉంటున్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఏఆర్ అదనపు ఎస్పీ రమణయ్య అన్నారు. మూడో శనివారం సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో ఏఆర్ పోలీసులు పరిసరాలను శుభ్రం చేశారు. ఆర్ఐ శివరాముడు, ఆర్ఎస్సై వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పీఆర్సీ అమలుకు పోరాడతాం

చక్రాయపేట (వేంపల్లె), న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన 12వ పీఆర్సీ అమలుకు పోరాటం చేస్తామని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు సంగమేశ్వర్‌రెడ్డి చెప్పారు. వేంపల్లె బాలుర ఉన్నత పాఠశాలలో త్వరలో చేపట్టనున్న చలో విజయవాడ కార్యక్రమ కరపత్రాలను ఉపాధ్యాయులతో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఉద్యోగుల సంక్షేమాన్ని విస్మరించడం తగదన్నారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు ధర్మారెడ్డి, ప్రతాపరెడ్డి, గోవిందు, భాస్కర్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు

కడప పట్టణం యర్రముక్కపల్లి, గాంధీ నగర్ స్కూల్ దగ్గర

శ్రీ సి.ప్రతాప్‌రెడ్డి గారు, శ్రీమతి సి.పద్మావతి గారు

శ్రీ సి.ప్రతాప్‌రెడ్డి గారు, శ్రీమతి పద్మావతి గారు నూతన గృహ ప్రవేశం చేయుచున్న శుభ సందర్భంగా వారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

ఉప్పర లక్ష్మయ్య

UL కన్‌స్ట్రక్షన్ (బిల్డర్), కడప.

Cell: 7981787374

బంగారు ఆభరణాల అపహరణపై ఫిర్యాదు

కమలాపురం, న్యూస్‌టుడే: ఖాజీపేట మండలం త్రిపురవరానికి చెందిన శ్రీదేవి అనే మహిళ తన వద్దనున్న 15 తులాల బంగారు ఆభరణాలు అపహరణకు గురైనట్లు ఫిర్యాదు చేశారని కమలాపురం పోలీసులు తెలిపారు. బాధితురాలు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీదేవి భర్త, పిల్లలతో కలిసి కొంతకాలంగా కడపలో నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో స్వగ్రామంలో జరిగే శుభకార్యానికి హాజరై బంధువులకు చెందిన కారులో కమలాపురం క్రాస్‌రోడ్డు వద్దకు వెళ్లారు. అక్కడి నుంచి కడపకు వెళ్లే ఆర్టీసీ బస్సులో ఎక్కారు. కొద్ది దూరం వెళ్లగానే తన వద్ద ఉండాల్సిన 15 తులాల బంగారు ఆభరణాల పెట్టె కనిపించలేదు. ఆ విషయాన్ని కండక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో సమీపంలోని వల్లూరు పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఘటన జరిగిన ప్రాంతం తమ పరిధిలోని కాదని వారు చెప్పడంతో తిరిగి కమలాపురం ఠాణాకు తీసుకెళ్లి ఫిర్యాదు చేశారు. ఎస్సై విద్యాసాగర్ మాట్లాడుతూ.. నగల పెట్టె ఎక్కడ మాయమైందనే విషయంపై వివిధ కోణాల్లో పరిశీలిస్తున్నామన్నారు.

భూ వివాదమై ఇరువర్గాల ఘర్షణ

చెన్నూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఓ కళాశాల ఆవరణలో శనివారం ఆ కళాశాల కరెస్పాండెంట్, మరో వర్గానికి చెందిన వారు ఓ స్థలం విషయమై శనివారం పరస్పరం దాడులకు పాల్పడ్డారు. కొన్ని రోజులుగా ఇరు వర్గాల మధ్య భూ వివాదం నడుస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా అదే స్థలంలో ఓ వర్గం వారు నిర్మాణ పనులు చేపట్టడంతో మరో వర్గం వారు వచ్చి గొడవకు దిగారు. ఈ దాడిలో ఒకరికి తీవ్రగాయాలు కాగా మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ విషయమై పోలీసులను వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు.

రైతుబజారులో కూరగాయల ధరలు..



కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: రైతు బజారులో కూరగాయల ధరలు కిలో (నిన్నటివి) ఇలా... బంగాళదుంప-40, క్యాబేజి-30, క్యారెట్-40, బీన్స్-60, బీట్‌రూట్-35, కీర-40, దోస-40, దొండకాయలు-45, ముల్లంగి-30, అల్లం-90, కాలీఫ్లవర్-25, క్యాప్సికం-60, టమాట-12, మిరపకాయలు 45, వంకాయలు-20, బెండకాయలు-30, బీర-40, కాకర-40, మటిక్కాయ-40, చిక్కుడు-30, అలసందకాయలు-30, అనపకాయలు-35, ఉల్లిపాయలు-25.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 99899 97626

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 91771 11468

సంక్షిప్త సమాచారం

విశ్వవిద్యాలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలి : కడప విద్య : యోగి వేమన విశ్వవిద్యాలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఓబులేశుయాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యోగి వేమన విశ్వవిద్యాలయంలో శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ వైవీయూ నిర్మాణ దశలో ఆగిపోయిన ప్రధాన పరిపాలన భవనం, బిజినెస్ మేనేజ్‌మెంట్ బిల్డింగ్, ఆసుపత్రి, ప్రహరీ తదితరాలకు నిధులు కేటాయించాలన్నారు. అడ్మిషన్లు పెరగాలంటే ఉమ్మడి సెట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇంజినీరింగ్, ఫార్మసీ, బీఎడ్, లాకోర్సులు ఏర్పాటు చేయాలన్నారు.

23న రైతాంగ సమస్యలపై ధర్నా : మారుతీనగర్: కూటమి ప్రభుత్వం కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయాలని ఈ నెల 23న కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్నట్లు ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో పెండింగ్‌లోని సాగునీటి ప్రాజెక్టులకు 15 శాతం నిధులు కేటాయించాలని.. తదితర డిమాండ్లపై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ధర్నా జరుగుతుందని వివరించారు. రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు.

ఉద్యోగ మేళా రేపు : చక్రాయపేట : చక్రాయపేటలోని ఆంజనేయపురం ప్రభుత్వ ఐటీఐలో ఈ నెల 24వ తేదీన జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ రాధాకృష్ణయ్య శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జాబ్‌మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి: బిల్లప్, కడప: మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని మత్స్య సహకార సంఘాల సమాఖ్య ఛైర్మన్ యాటగిరి రాంప్రసాద్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 2018 నుంచి పెండింగ్‌లో ఉన్నా బీమా సొమ్ము 95 మందికి గాను రూ4.75 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు.

నేడూ విద్యుత్తు బిల్లులు చెల్లించవచ్చు: కడప గ్రామీణ: బిల్లు వసూలు కేంద్రాలు ఆదివారం అయినా నేడు పని చేస్తాయని ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ఈ రమణ ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని కేంద్రాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. వినియోగదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నిబంధనలు పాటించని కళాశాలలపై చర్యలకు వినతి: కడప ఏడురోడ్లు: ప్రభుత్వ నిబంధనలు పాటించని బీఈడీ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఆలిండియా బంజారా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు జగన్‌నాయక్ డిమాండ్ చేశారు. స్థానిక ఐటీఐ కూడలిలోని గాంధీ విగ్రహం వద్ద శనివారం వారు నిరసన చేపట్టారు. వైవీయూ పరిధిలోని బీఈడీ కళాశాలలు రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలను ఏమాత్రం పాటించడం లేదన్నారు. సంఘం నాయకులు జస్వంత్, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చలికోట్ల పంపిణీ : సింహాద్రిపురం: స్థానిక కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలోని 242 మంది విద్యార్థినులకు శుక్రవారం పోరుమామిళ్లలోని చిత్తాశౌరి రెడ్డి మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సహకారంతో చలికోట్లు అందించారు. ఆ సంస్థ ప్రతినిధి ప్రసాద్‌రెడ్డి మాట్లాడులూ.. చలికి విద్యార్థినులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో పంపిణీ చేశామన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దు : పెండ్లిమర్రి: గొడవలకు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని పెండ్లిమర్రి గ్రామీణ సీఐ చల్లని దొర, ఎస్సై తులసీ నాగప్రసాద్ అన్నారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో శనివారం రౌడీషీటర్లు, అనుమానితులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. నేర ప్రవృత్తికి స్వస్తి పలికి.. సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు.

పులివెందుల : మహిళలకు గొలుసు చోరీల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పులివెందుల పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. పులివెందులలోని పలు కూడళ్లలో బస్సులకోసం వేచివున్న మహిళలకు అపరిచిత వ్యక్తుల పట్ల ఎలా వ్యవహరించాలి ఏవిధంగా సంరక్షించుకోవాలని తెలియజేశారు.

సీఈని కలిసిన ఎన్జీవోలు : కడప గ్రామీణ : ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా నేతలు నీటి పారుదల శాఖ సీఈ రవికిరణ్‌ను కలిశారు. శనివారం ఆయన్ను కలిసి శాలువా కప్పి సత్కరించారు. కొత్తగా బాధ్యతలు చేపడుతున్న ఆయనకు అభినందనలు తెలిపారు. ఆయన్ను కలిసిన వారిలో ఎన్జీవో సంఘ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, పద్మనాభరావు, శైలేశ్వరరెడ్డి, రాఘవరెడ్డి, రామకృష్ణారెడ్డిలున్నారు.

పక్కాగా అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ

అధికారులకు సూచనలిస్తున్న ఐసీడీఎస్ పీడీ రమాదేవి

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ పక్కాగా ఉండాలని జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖాధికారి రమాదేవి సూచించారు. కడప నగరంలోని ఐసీడీఎస్ పీడీ కార్యాలయంలోని తన ఛాంబరులో శనివారం క్షేత్రస్థాయి అధికారులతో ఆమె సమీక్ష చేసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా చిన్నారులతో పాటు గర్భిణి, బాలింతలకు పౌష్టికాహారం అందించాలన్నారు. ప్రతి వారం ఆరోగ్య పరీక్షలు చేయించాలన్నారు. త్వరలోనే అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల పోస్టుల భర్తీ చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఖాళీగా ఉన్న స్థానాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి పౌష్టికాహారం అందించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో పలువురు సీడీపీవోలు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

లీకుతో ముప్పు.. ఎప్పటికో కనువిప్పు

రానున్నది వేసవి కాలం. చుక్క నీరు వృథా అయినా వేసవిలో తాగునీటి ఎద్దడి తప్పదు. ఇప్పటి నుంచే నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన పరిస్థితి. అయితే మండలంలోని చదిపిరాళ్లలోని ఓహెచ్‌ఆర్ ట్యాంకు నుంచి తాగునీరు గంటల తరబడి నీరు వృథాగా పోతున్నాయి. అయినప్పటికీ అధికారులు స్పందించకుండా మాకెందుకులే.. అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ట్యాంకు నీటి వృథాని పట్టించుకునే నాథుడే లేరని గ్రామస్థులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, కమలాపురం

బ్యాంక్ ఆఫ్ బరోడా

హాస్పిటల్ రోడ్డు బ్రాంచ్, కడప, ఓల్డ్ రిమ్స్ రోడ్డు, కడప - 516001

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

[illegible]

తేది: 18.02.2026, ప్రదేశం: కడప — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా